శ్రీ

# ఆంధ్రవాచస్పత్యము

మూఁడవ సంపుటము

## త మొదలు మ

వఱకు

ఇది

## కొట్ర శ్యామల కామశాస్త్రిచే

వ్రాయఁబడి

ప్రకటింపఁబడినది.

శ్రీ లక్ష్మీ ముద్రాక్షరశాల,

జగన్నాథపురము, కాకినాడ.

1938

మూఁడవ సంపుటము
వెల రు. 5-0-0.

All Rights Reserved.

మొత్తము వెల రు. 25-0-0.

శ్రీ

# ఆంధ్ర వాచస్పత్యము

శ్రీ పితృభ్యోనమః



లక్ష్మీనారాయణీయమునకు కర్తలును ఆంధ్రవాచస్పత్యకర్తకు జనకతండ్రిగారును అగు
కీ॥ శే॥ కొట్ర లక్ష్మీనారాయణ శాస్త్రిగారు.

లక్ష్మీనారాయణీయమునకు లేఖరియును, ఆంధ్రవాచస్పత్యకర్తయును నగు
బ్ర॥ కొట్ర శ్యామలకామశాస్త్రి గారు.

ఫొ. లక్ష్మీనారాయణీయము అచ్చు అగుచున్నప్పుడు 1906 సం॥రములో తీయఁబడిన ఛాయాపటము.

శ్రీ

# ఆంధ్ర వాచస్పత్యము

భాషోద్ధారకులు.



ఆంధ్రవాచస్పత్యకర్త,
ఆంధ్రవిద్యావాచస్పతి,
శ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రి
గారు.

ఆంధ్రవాచస్పత్యకర్తకు ధర్మపత్నియును, ఆంధ్రమాతకనుంగుబిడ్డయును,
మహాభక్తురాలును అగు
శ్రీమతి కొట్ర వేంకరమణమ్మ
గారు.

ఈ నిఘంటువు వ్రాయ మొదలిడిన 1910 సం॥రమున తీయంబడిన ఛాయాపటము.

# పండితాభిప్రాయములు.

ఆంధ్రభూసురసందేశాది గ్రంథకర్త బ్రహ్మశ్రీ భమిడిపల్లి సీతారామ కవిగారు. పోష్టుమేష్టరు, కర్నూలు.

శా॥ ప్రాచీనాంధ్ర నిఘంటు కావ్యముల సం ♦ పత్తిన్విలోకించి య
ర్వాచీనంబగు పద్ధతిన్ దెలిసి కో ♦ ట్రి శ్యామలాభిఖ్యుఁడీ
వాచస్పత్యము నాంధ్ర పండితులు సం ♦ భావింపఁగా వ్రాసినాఁ
డాచంద్రార్కము వర్ధిలున్ జగతి వి ♦ ద్యార్థుల్ ప్రశంసింపఁగన్.

మ॥ పరమార్థ ప్రతిపాదకంబచుల శ ♦ బ్దజ్ఞాన సంధాన మా
భరణం బాంధ్ర సరస్వతీసతికి వి ♦ ద్వద్వంద్యమున్ సుందరా
క్షర రమ్యంబుపయోగ కారకము వా ♦ చస్పత్యనైఘంటికం
బరయన్ వర్తిలు నాంధ్రభూతలము నం ♦ దాచంద్రసూర్యంబుగన్.

ఉ॥ దేశము కాలమున్ మిగుల ♦ దీర్ఘము లెల్లెడ కేఁగి పండితో
ద్దేశము సంగ్రహించి ప్రకృ ♦ తి ప్రజ భాషణ మాలకించి భ
వ్యాశయ పూర్వకావ్యముల ♦ నారసి వ్రాయవలెన్ నిఘంటువుల్
కోశము కష్టసాధ్యమది ♦ కోట్రి బుధాగ్రణి పూనె ధీరుఁడై

తే॥ శబ్దరత్నాకరాది కో ♦ శములకంటె
మూల్యమెచ్చె వాచస్పత్య ♦ మునకుఁగాన
నిద్ది యుపయోగకరముగా ♦ నెసఁగుఁగాత!
కవులు విద్యార్థులున్ ♦ మెచ్చఁగాధరిత్రి.

సంగీత సాహిత్య విద్వాన్ ఆంధ్రభారతీ తీర్థోపాధ్యాయ, వీణకళాప్రవీణ, సంగీత ప్రొఫెసర్ శ్రీ సత్యవోలు రాధామాధవరావు కవిగారు, కొత్తపల్లి.

పీఠికాపురము.

సీ. శ్రీమత్కోట్రి వం ♦ శామల శ్యామల
కామశాస్త్రి బుధుండు ♦ ఘనత మెఱయ
సకల శాస్త్ర పురాణ ♦ సత్కావ్య వివిధ ప్ర
బంధ జాలమునుండి ♦ ప్రకటమైన
సంస్కృతాంధ్రాది భా ♦ షాశబ్దములకన్ని
యర్థవిశేషంబు ♦ లగసి యరసి
"ఆంధ్రవాచస్పత్య ♦ మ"న వ్రాసి ప్రకటించె
కవిబుధపండితుల్ ♦ గాంచి మెచ్చ

గీ. ఆంధ్రలోకంబు నందిపు ♦ డవయ నిట్టి
వేఱ్కని నిఘంటు మఱిలేదు ♦ పెక్కులేల ?
దీనికీడు సాటి భళి ! భళి! ♦ యీనిఘంటు
వవని నాచంద్రతారార్క ♦ మలరుఁగాత !!

## P. W. D. సూపరువైజరు బ్ర॥ కాలనాథభట్ట జగన్నాథశాస్త్రిగారు, కన్ననూరు, (మలబారు జిల్లా)

సోదరవర్యా! నమస్కారములు,

మీరు దయతో పంపుచుండిన "ఆంధ్రవాచస్పత్యము" అను గ్రంథరత్న తల్లజమును జూచి చాల ముదమందితిని. వేర్కొనినపద్ధతిని అర్థములు నానార్థములు, ప్రయోగములు, పర్యాయపదములులోనగు విశేషాంశములతో సర్వజనోపయోగముగనున్నదని నేను నొక్కి చెప్పుచున్నాను.

---

## బ్రహ్మశ్రీ, కావ్యకంఠ, గొర్తి సూర్యనారాయణశాస్త్రిగారు, విజయనగరము,

ఆర్యా!

ఈమధ్య నాచేసిన పుణ్యమువలన భవద్విరచితంబగు "నాంధ్రవాచస్పత్యము"ను స్థాలీపులాకన్యాయంబునఁజూచి బ్రహ్మానందమును బొందితిని. ఆంధ్రవాఙ్మయమునకట్టి మహోపకార మొనర్చుచున్న మిమ్ములనుగుఱించి యేమినుడువుటకును ముఖమునకేకాదు; లేఖినీ ముఖమునకును శక్తిచాలదు. అచిరకాలములో గ్రంథము సమాప్తినొందునట్లనుగ్రహింపుమని మాపరమేశ్వరుని బదింబదిగఁ బ్రార్థించుచున్నవాఁడను.

---

## బ్రహ్మశ్రీ॥ ముత్యసుబ్బారావుగారు, కీర్లంపూడి.

మహాశయా! నమస్కృతులు.

తమచే విరచింపఁబడుచున్న "ఆంధ్రవాచస్పత్యము" అత్యుత్తమపద్ధతులతో వెలువడుచున్నది. కబుర్లు చెప్పవచ్చును. కాగితముపై వ్రాయుటకష్టము. ఈమధ్య "ఆంధ్రవాచస్పత్యము" పైరాఁబడిన విమర్శనము, ప్రతివిమర్శనము, అందుపైరాఁబడిన పండితులజాబులు చూచుభాగ్యము లభించినది. విమర్శకుల విమర్శనము అహంకారభూయిష్ఠమై వ్రాయఁబడినదనవచ్చును. నిందావాక్యములతో నిండియున్నదనవచ్చును. సరస్వతిని తూలనాడిరనవచ్చును. ఆహా! వారిహృదయమటులనే పరిణమించుగాక! అది యటుండనిండు. వారివిమర్శనము చూచినంతనే యీ క్రిందిపద్యము జ్ఞప్తికివచ్చినది.

> "చ. క్షితిపయి పట్టి మ్రొక్కులు జి ♦ గిర్ప వసంతుఁడుదార సోమ గుం
> ఫితపదవాసనల్ నెఱప ♦ మెచ్చక చందురుఁడు మిన్నునంబ్రస
> న్నతయును సౌకుమార్యముగ ♦ నంబడరాల్ గరగంగఁజేసినే
> గతిరచియించిరేని సమ ♦ కాలమువారలు మెచ్చరే కదా!"
>
> (విజయవిలాసము)

కావున వీరివ్రాఁతలకు సమాధానమువ్రాయుట కట్టిపెట్టి నిఘంటువు పూర్తి చేసి సరస్వతీదేవిని ఉద్ధరింతురుగాక ! "తల్లికంటెనువేరు దైవంబుగలదె" యనునటుల నీనిఘంటు రాజమును తల్లులకు కృతియిచ్చి ధన్యులైన మిమ్ము శ్రీకృష్ణభగవానుఁడు రక్షించుగాక!

---

## ఆశుకవి చక్రవర్తి, అవధానిపంచానన, ప్రౌఢసరస్వతీత్యాది బిరుదాంకితులగు

## కొప్పరపు సోదరకవులు (శతావధానులు)

భాషోపకారి నిఘంటునిర్మాణప్రతులగు బ్రహ్మశ్రీ కోట శ్యామలకామశాస్త్రి గారికి నమస్కారములు.

ఆర్యా ! ... ... ... ... వాచస్పత్యమునందు సంస్కృతపదములును, ఆంధ్రపదములును విభజించి యేమొత్తమున కామొత్తము వేర్వేఱుగా రచించుటవలనఁ బాఠకులకు సౌకర్యము గలిగించినవారైతిరి. సామాన్యపదములకు వ్రాయకున్నను, కొంచెము గూఢముగానుండిన పదములకు శబ్దరత్నాకరంబునందువలెఁ బ్రామాణిక గ్రంథములనుండి లక్ష్యములను వ్రాయించనియెడల గ్రంథప్రాశస్త్యమున కది కొఱంతకాకపోదు. శ్రమలో శ్రమయని తచ్ఛ్రమకును తమరు సహింపవలెననియే మా యాశయము.

---

## శ్రీసాహితీశిరోమణి, బ్ర. వెంపటి వేంకటేశ్వరశాస్త్రిగారు, సంస్కృతాంధ్ర పండితులు, బోర్డుహైస్కూలు, గుడివాడ. (కృష్ణాజిల్లా.)

అయ్యా!

తమరు రచించుచున్న "ఆంధ్రవాచస్పత్యము"ను సాంగముగాఁ బరికించితిని. ఇయ్యది సహృదయులకు మనోజ్ఞముగానుండి యన్వర్థనామము గలదగును. ఈగ్రంథ రాజము విద్యార్థులకు బాలుగములకు గవులకు నత్యంతోపయుక్తమగును. ఘనదుష్కృ యగు నియ్యది బహు పదార్థాసబోధకంబగుచు సకలకోవిదాదరణీయంబై యచిరకాలమునఁ బ్రచురింపఁబడి వర్ధిల్లుగాతయని భగవంతునిఁ బ్రార్థించుచున్నాను.

---

## బ్ర॥ శ్రీ॥ ఉభయభాషాప్రవీణ, తులసి లక్ష్మీనారాయణశాస్త్రిగారు. ఇంజరము. (యానాం)

## బ్రహ్మశ్రీ కోట శ్యామలకామశాస్త్రిగారి దివ్యసముఖమునకు.

మహాశయా !

తమ యాంధ్రవాచస్పత్య రచనను విని కని చాల సంతసించితిని. మీరు తలపెట్టిన ఘన కార్య మనితరసాధ్యము. సుమారు 15 సంవత్సరములనుండి శ్రమించివ్రాయుచు "ప్రారబ్ధ

ముత్తమ జనాన పరిత్యజన్తి" యను న్యాయము సర్థవంతముగాఁజేసి మధ్యనువిడనాడక నేఁటి కాంధ్రుల యదృష్టవశమునఁ బ్రకటించుచుఁ గృతకృత్యులై మీరాంధ్రవిద్యావాచస్పతులౌట సర్వసంవేద్యము. మీయుద్యమము సర్వసంశ్లాఘ్యము.

మఱియు గ్రంథపరిసమాప్తిసూచక సత్పథమునందే మీదృష్టియుండుటంజేసియు మీరసహాయులగుటఁదీరికజిక్కమిఁ జేసియు మీగ్రంథమున నచ్చటచ్చట స్వర శ్లేష, శకట రేఫార్ధానుస్వార వ్యత్యాస రూప దోషములు దొర్లిన దొర్లియుండవచ్చును. వానినిఁబాఠకులు దోషముగా నెంచఁదగదని నాయభిప్రాయము. అట్టిదోసఁగులను మీరు గ్రంథరచనానంతర మున నెట్లును బరిహరింతురు. మీరు ధనాభావముచేతనో, కొనువారలకు సులభముగానుండు నని యెంచియో, నెలకొక 100 పారటల ప్రతినిమాత్రమే ప్రకటించుటంజేసి యిట్టిదోసఁ గులైనను ముద్రాపకులవల్లనో, పైకారణములవల్లనో దొరలియుండును. కాని గ్రంథమునంతె నొక్కతరిఁ బూర్తిఁజేసి బాగుగసంస్కరించి ప్రకటించిన నిట్టిప్రమాద పతితములుకూడ మృగ్యములైయుండెడివని నానమ్మకము. ఎటులైన నిట్టిగ్రంథము నొక్కతరిఁ బూర్తిఁజేయుట దుస్సాధ్యము. కాళిదాస మయూరాది కవుల గ్రంథములలోఁగూడ నెఱసులు తప్పినవికావు.

దోషోద్ఘాటనపరులును, తమకెఱిఁగినదితక్క నితరములేదని "కూపగత కూర్మముల" వోలెఁదలఁచుచు మీగ్రంథస్థవిషయములను మృగ్యములని తలఁచు నహంకారపరులును, మీ రిట్టి ఘనకార్యమును జేయుచుండఁజూచి యోర్వలేని యసూయాపరులునగు కొందఱు పండిత మన్యమానులగు విమర్శకులు మిమ్మధిక్షేపింపవచ్చును. అంతమాత్రమున నిరుత్సాహులుగాక వారివ్రాఁతల నుపేక్షామాత్రములుగ నూహించి మీయుద్యమమును బూర్తిచేయఁగోరుచు న్నాఁడను. ఇట్టి బాధ ననుభవించియే భవభూతికూడఁ దన్ను నిరసించిన వారిని "యేనామకే చిదిహనః ప్రథయన్త్యవజ్ఞాం। జానన్తితే కిమపితాన్ ప్రతినైషయత్నః। ఉత్పత్స్యతేస్తిమ మకోపిసమానధర్మా। కాలోహ్యయం నిరవధిర్విపులాచపృథ్వీ" అని తిరస్కరించినాఁడు.

కావున మీరిట్టి దోషోద్ఘాటనపరుల వ్రాఁతలకు సమాధానమువ్రాయుచు మీగ్రంథ రచన కాటంకము గలిగించుకొనుట యనావశ్యకము. మీరువ్రాసిన దంతయు గ్రంథ ప్రమాణముగలది. మీకార్యాలయమునకు వచ్చి మీరు గ్రంథవిమర్శన పూర్వకముగా నీగ్రంథమును వ్రాయుచుండుట నేనుపలుమాఱులు చూచియుండుటచే మీవాచస్పత్యమునందు వ్రాయఁ బడిన ప్రత్యంశమును ప్రమాణీకరింపఁదగినదని దృఢముగానమ్మియున్నాను.

---

బ్రహ్మశ్రీ భమిడిపాటి అప్పయ్యశాస్త్రిగారు. శతావధాని,
సంస్కృతపండితులు. బోర్డుహైస్కూలు. గుడివాడ, కృష్ణాజిల్లా.

ఉ॥ శ్రీరుచిరప్రసాదమును ♦ జేకొని భారతి సంగ్రహించి గా
రీరుచిశక్తిఁగైకొని స్మ ♦ రించి పరోపకృతి ప్రభావమున్
సూరివరేణ్యుఁడుత్తమ వ ♦ చోనిధి శ్యామలకామశాస్త్రి గం
భీర నిఘంటువిచ్చెను జే ♦ విన్ గని ధీవరు లుల్లసిల్లఁగాన్.

చ॥ వినువక రెండుబాసలు వి ♦ వేకము మైఁ దలపోసి చూచి సం
తసమును జెంది యెల్లరకుఁ ♦ దావిడు మేల్మి నిఘంటువుంచి యా
కసమునఁ జంద్రురీతి నుతి ♦ గాంచెను శ్యామలకామశాస్త్రి సా
గసము రసస్ఫుటంబునను ♦ రాగమొసంగదె యెల్లవారికిన్.

మ॥ సరస శ్యామల కామశాస్త్రి కృత వా ♦ చస్పత్య మీక్షించినన్
గురుబోధామృతసారపూరమువలెన్ ♦ గుల్కుల్ పిసాళించు ప
ల్కురలే కంటివికాసమిచ్చుటను వి ♦ ద్యాగంధమున్ లేని పా
మరులున్ బండితులై చరింతురభిరా ♦ మంబిచ్చు నెవ్వారికిన్.

చ॥ పదములరీతి యర్థముల ♦ వైఖరి పూర్వకవిప్రయోగముల్
సదమలబుద్ధి నేఱిచి ప్ర ♦ శస్తవిధిన్ గుమిఁగూర్చి యొక్కెడన్
బొదివి ముదంబు పెంపెసఁగ ♦ పొత్తము శ్యామల కామశాస్త్రి నె
మ్మదినిడి యాంధ్రదేశ మభి ♦ మానముగాంచె నుదారమూర్తియై.

ఉ॥ సంస్కృతపండితుల్ తెలుఁగు ♦ చెప్పఁగఁజూతురు తెల్గుపండితుల్
సంస్కృతపండితోత్తముని ♦ ఛాందసబుద్ధి నిరాకరింత్రిటుల్
సంస్కృతమాంధ్రమున్ నెఱపి ♦ సత్కృష శ్యామల కామశాస్త్రి వా
క్సంస్కృతికై నిఘంటువిడి ♦ జ్ఞానపదంబునొసంగె వహ్వారే!

---

## మ॥ చాగంటి సుబ్బారాయఁడుగారు.

(రిటైర్డు కరణము. ఏనుఁగులక్ష్మణకవి దౌహిత్రులు. కరప, కాకినాడ.)

ఆర్యులారా, మహాశయులారా!

నాకు గురుసర్యులగు బ్ర. కోట్ర లక్ష్మీనారాయణశాస్త్రిగారికి పుత్రులును, నాకు ఆబాల్యమిత్రులును అగు బ్ర. కోట్ర శ్యామలకామశాస్త్రిగారు తండ్రిగారి యాజ్ఞానుసారము "లక్ష్మీనారాయణీయమను శుద్ధాంధ్ర ప్రతిపదార్థపర్యాయపద నిఘంటువు"ను వ్రాసి ముద్రణాలయమున నక్షరసంధానోద్యోగిగాఁగుదిరి అచ్చొత్తించి పితృఋణమును తీర్చికొనిన సుప్రసిద్ధపండితులు. కావుననే శ్రీ శాస్త్రిగారికి శబ్దజాలమంతయు కనులఁగట్టినట్లుండును. నలువరాణి నాలుకపై నాట్యమాడుచుండును. బుద్ధికి మెదడు పుట్టినిల్లు. కావున నామె నాఁడు మొదలు నేఁటిదనుఁక వారిని విడక యపూర్వ ప్రక్రియనహోరాత్రము లుత్సాహపూరితునిం జేసి "ఆంధ్రవాచస్పత్యము" అను పేరుతో నొక నిఘంటురాజమును వ్రాయించుకొని తన ఋణముతీర్చికొని ధన్యునిగాఁజేసినది. నేఁడుగదా ఆమె కడుపు ఫలించినది. శ్రీశాస్త్రిగారామె ఋణముతీర్చుటయేగాక తన జనకతల్లి శేషమాంబగారికిని, దత్తతతల్లి సుబ్బమాంబగారికిని కృతినొసఁగి ఇద్దఱుతల్లుల ముద్దుబిడ్డఁడై మాతృఋణము తీర్చుకొనిరి.

శ్రీశాస్త్రిగారివలన మాగ్రామనామము చిరప్రతిష్ఠాపకమైనదనియు నూతనాలంకారముపొందినదనియు, ఆంధ్రభాషాయోషామణి గర్భము ఫలించినదనియు మేము గర్వించుచున్నారము.

కావున యావదాంధ్రమండలమూ చదువుల వెలందికనుంగుబిడ్డలై గాన నిఘంటురాజమచిరకాలములో ముద్రితమగుటకు నిఘంటుకర్తగారికి చేయూఁతనొసంగి తమ వదాన్యతను తల్లికి సమర్పించి సంతసించెదరు గాక!

---

## బ్ర. వంగల శ్రీరామ అవధానిగారు, బి. ఏ.
## గుంటూరు, ఆంధ్రక్రిస్టియన్ కాలేజి.

మహాశయులారా!

నేను కొట్ర శ్యామలకామశాస్త్రిగారిచే రచియింపఁబడిన "ఆంధ్ర వాచస్పత్యము" అను నిఘంటువుయొక్క స్వరూపమును వారు ప్రకటించిన మచ్చు పదముల పట్టికలో చూచితిని. జగమెఱిఁగిన కొట్ర శ్యామలకామశాస్త్రిగారివంటి ప్రఖ్యాతపండిత సింహుల విషయములో వారిపాండిత్యమును గూర్చి యిట తడవుట నాబోటివానికి సాహసమే యగును. వారుపండితవంశములోనివారు. తండ్రిగారగు లక్ష్మీనారాయణశాస్త్రిగారుప్రామాణికతో రచించిన "లక్ష్మీనారాయణీయమను అచ్చతెనుఁగు ఆంధ్రనిఘంటువు"లో వీరు తండ్రిగారికి కుడిహస్తముగనుండి పనిఁజేసిరి. అప్పటినుండియు వీరు అనేకరాత్రులకోర్చి, దేహశక్తిని ఛేదించి శక్యముగాని ఆంధ్రసంస్కృతభాషలను విడదీసి శబ్దరూపములను, పర్యాయపదములను ఒకసంపుటిగాఁజేర్చి యీవిపులమగు నిఘంటువును ప్రసాదించి శాశ్వతమగు సేవఁజేసియుండిరి.

ఇందు 50,000 సంస్కృతపదములును, 20,000 ఆంధ్రపదములును చేరియున్నవి. పర్యాయపదముల అనుక్రమణిక యీనిఘంటువు ప్రసాదించిన [illegible]లలో నొకటి. కవిత్వము వ్రాయువారలకిట్టి నిఘంటువు అత్యంతోపయుక్తమగునని యనుటకు సందియములేదు. గ్రంథము అకారాదిసంజ్ఞతో నేప్రకటింపఁబడియున్నది. ఇట్టివిపులమగు నిఘంటువు ఇదివరకున్న నిఘంటువులకన్న చాలఉపయోగకారిగనుండఁగలదని నావిశ్వాసము. ఇట్టిగ్రంథము త్వరగ లోకప్రకటింపఁజేసి ధన్యులగుదురుగాక!

---

## మ. శ్రీ శృంగారకవి సర్వారాయకవిగారు, కాకినాడ.
## (పిఠాపురము మహారాజావారి కాలేజీ రిటైర్డు ఆంధ్రపండితులు.)

బ్రహ్మశ్రీ కొట్ర శ్యామల కామశాస్త్రిగారు వ్రాసి ప్రకటించుచున్న "ఆంధ్ర వాచస్పత్యము" యొక్క యుద్యమము లోకోపకారకము. చిరప్రతిష్ఠాపకము. ఇక్క[illegible] [illegible]నుపక్రమించిరి. కానిందు. వీరపరిశ్రమ బరికింప, ప్రకృతకాలమున బహువ్యాపకముఁ గన్న 'శబ్దరత్నాకరము'నకన్న భాషాభాగవిభజనము, తత్సమములకుం దద్భవనిరూపణము, అర్థాంతర శబ్దాంతర రూపాంతర వివరణము, గూఢపద ప్రయోగప్రదర్శనము, ప్రమాణపాఠము కడ ప్రత్యర్థమునకును ఉభయభాషలలోని పర్యాయపదములు మున్నగు విశేషాంశము లెందు గన్పట్టుచున్నవి.

మొదట "ఉభయభాషావాచస్పత్యము" యొక్క మచ్చుపదముల సంచికను ప్రకటించిరి. పిదప కొన్నికొన్ని సవరణలు వారే కావించుకొనిరి. ఆంధ్రశబ్దమందె యున్న భాషార్థమిమిడి యుండుటంజేసి "ఆంధ్రవాచస్పత్య"మను నామముంచుట సమంజస మనియే నామతము.

వ్యయప్రయాసలకోర్చి యిట్టిపనికి సాహసించిన గ్రంథకర్తగారికి విద్యాధనాధికులు సముచిత సహాయ సంపదలచే నుత్సాహప్రోత్సాహములు గల్గించి నిర్విఘ్న పరిసమాప్తిఁ గావింతురుగాక!!

## మ॥ రెడ్నం సూర్యారావుగారు బి. ఏ. (ఆనర్సు)
## రెడ్నమ్సుగార్డెన్, విశాఖపట్టణము.

బ్రహ్మశ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రిగారు నాకు చిరపరిచితులు. వీరు వ్రాయు చున్న "ఆంధ్రవాచస్పత్యము" యొక్క పరిశ్రమము వర్ణనాతీతము. అప్పటప్పట నేనాగ్రామును వెళ్లినప్పుడు శ్రీశాస్త్రిలవారహోరాత్రములు ప్రబంధాదులనొక యంగడిపగిది పెట్టుకొని యానడమ్మకూర్చుండి యొంటరిగా వ్రాయుట చూచెడివాఁడను.

నిమిషమొక గంటగాను, గంట నొకరోజుగాను వాడుకొనుచు పదినిమిషములలో భోజనముచేసి మాబోంట్లతో మాట్లాడుటకైన నావకాశమియ్యక మరల తమ "సరస్వతీమండలిం"చేరి భాషార్ణవంబున మునిఁగి తేలుచుండుటఁజూడ యీయన యొక యవతారమూర్తి యనియు,ఈయనకా నలువరాణి వరమొసఁగి యుండుననియు స్ఫురింపకమానదు. వీరిపరిశ్రమకు ఆంధ్రభూమి ఋణపడియున్నది.

"తల్లికంటెను వేఱె దైవంబుగలదె" యను నార్యోక్తి సుప్రసిద్ధము. కావున విద్యాధిపులును, ధనికులును, రాజులును, రాజాధిరాజులును, వదాన్యులును శీఘ్రకాలములో తోడ్పడి ముద్రణము పూర్తిగావించి మాతృఋణము తీర్చుకొందురుగాకయని కోరుచున్నాఁడను.

## మ॥ న్యాపతి కృష్ణారావు పంతులుగారు అడ్వొకేటు,
## అమలాపురము.

బ్ర॥ కొట్ర శ్యామలకామశాస్త్రిగారచ్చొత్తించే "ఆంధ్రవాచస్పత్యము" జానపదులకు విస్తారముపయోగ ముండనోపు. ప్రజాబాహుళ్య ప్రచురణలక్షణమున వలసినవి అట్టి మహాదాశయములతో ప్రారంభించువారికి ప్రేమాభినందనములతోఁగూడిన సిరిసంపత్తులు తమంతటఁ పరుగిడి వచ్చుననుటకు సందేహింపను. అమరకోశమును, ఆంగ్లేయనైఘంటును కలపి తేటతెల్లపఱచునది యిది ప్రథమమని నాబుద్ధికితోఁచెడిని............ఆబాల గోపాలము నిఘంటువని పలతురని నమ్మెదను. శాస్త్రిగారి యంజ జయసూచకమగుగాక!

## మ॥ మిత్తింటి మందేశ్వరరావు పంతులుగారు. ప్లీడరు,
## రామచంద్రపురము.

బ్ర॥ కొట్ర శ్యామలకామశాస్త్రిగారచ్చొత్తించుచున్న నిఘంటుపద్ధతులేభాషయందును లేవనుటకు సందేహములేదు. ఈనిఘంటువు పండితులకును, పామరులకును, ఉపాధ్యాయులకును, విద్యార్థులకును నిత్యము నుపయోగపడును.

ఈనిఘంటురాజ మాంధ్రభాషామతల్లికి నూతనాలంకారము గల్పించి నవీనశోభను దెచ్చును.

ఇటువంటి సకలజనోపయోగమగు నిఘంటువు వ్రాసి భాషాసేవగావించిన శ్రీశాస్త్రి గారికి భగవంతుఁ డాయురారోగ్యైశ్వర్యాదుల నొసంగుఁగాత!

---

### మ॥ తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తి పంతులు గారు.
### రిటైర్డు ప్లీడరు. గుడివాడ, కృష్ణాజిల్లా.

అయ్యా!

మీరు ముద్రింపించుచున్న "ఆంధ్రవాచస్పత్యము" ఇప్పటికి ప్రచురణములయి యున్న తెనుఁగులిపి నిఘంటువులకన్నను మిక్కిలి విపులముగనునుండి సలక్షణముగను పండితులు నవ చదువరులందఱకును మిగుల నుపయోగకారిగ నుండుననియు మీయెడ నందఱు కృతజ్ఞులై యుండక తప్పదనియు చెప్పుటకేమియు సందేహము లేదు.

### మ॥ ఏనుఁగు తమ్మిరాజు పంతులుగారు, తాపేశ్వరము,
### రామచంద్రపురము తాలూకా.

ఆర్యా!,

తమరు ముద్రింపించుచున్న నిఘంటురాజమిదివఱలో మనభాషలో వెల్వడిన నిఘంటువులకన్న మిన్నయనియు, భాషాప్రియులకు పండితులకు కవులకు కల్పవృక్షమనియు, నింతటి మహోపకారము ఆంధ్రులకు నేటికి తమతో కలిగినదనియు విన్నవించుచు తమకు పరమేశ్వరుఁ డాయురారోగ్యైశ్వర్యముల నొసంగుఁగాతమని ప్రార్థించుచున్నాఁడను.

### మ॥ పెద్దాడ వేంకటేశ్వరరావు పంతులుగారు, మాడుగుల.
### (విశాఖపట్టణము.)

బ్ర॥ కొట్రి శ్యామలకామశాస్త్రిగారు ముద్రింపించుచున్న "ఆంధ్రవాచస్పత్య" మను ఆంధ్రప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువు" విద్యార్థులకును, కవులకును, పౌరాణికులకును వారు వీరననేల యందఱకును కల్పవృక్షమువలె నున్నది. భాషాభిమానులు తగుకీర్తిని గ్రంథకర్తగారికి తోడ్పడి ముద్రింపించి గ్రంథమును లోకమున బ్రసాదింతురుగాక!!

---

శ్రీ

# ఆంధ్ర వాచస్పత్యము.

## మహారాజపోషకులు.



ఆంధ్ర సంస్కృత భాషాభిజ్ఞులును, సరసకవితా సంపన్నులును,

సాహిత్య విశారదులును నగు,

మహారాజరాజశ్రీ డాక్టరు. కోటంరాజు కోటీశ్వరరావుపంతులుగారు,

తెలుగు పండితులు, బి. హెచ్. యి. యస్. గూడపల్లి,

రేపల్లెతాలూకా, (గుంటూరుజిల్లా.)

శ్రీ విజయేశ్వర స్వామినే నమః

# శ్రీ ఆంధ్ర వాచస్పత్యము.


మహారాజ పోషకులు.

శ్లో॥ మాతా బ్రహ్మైవ స్త్రీశ్వరీనః



పితాఽపి విజయేశ్వరః ।

శ్లో॥ వందే మాతర మాద్యా ।



శ్రుత్యుక్త్యా పితర మాన్తరే జగతః

పండితభూషణ, శతావధాని బ్ర॥ వేమూరి శ్రీరామశాస్త్రిగారు, గురుకులాశ్రమము, బెజవాడ.

# శ్రీ ఆంధ్ర వాచస్పత్యము.

## మకారాంతము వఱకు పదముల పట్టిక.

| [illegible] | శబ్దార్థకల్పతరుకోశము 25344 | | ఆంధ్ర వాచస్పత్యము 52, 328, | | | | | | | | లక్ష్మీనారాయణీయం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం | తె | సం | తె | అం | పా | జా | ఆంగ్ల పరిభాష | వాడుక | లోకోక్తులు | అచ్చ తెనుఁగు పదములు |
| 'అ' మొదలు 'ణ' వఱకు | 5670 | 6740 | 13445 | 11838 | 1194 | 1908 | 143 | 295 | 608 | 67 | 11317 |
| త | 452 | 1324 | 779 | 2143 | 191 | 71 | 45 | — | 174 | 9 | 2093 |
| థ | — | — | 4 | — | — | — | — | — | — | — | — |
| ద, ధ | 708 | 622 | 1046 | 938 | 349 | 26 | 4 | — | 128 | 4 | 900 |
| న | 767 | 986 | 885 | 1395 | 206 | 35 | 18 | — | 189 | 3 | 1394 |
| ప, ఫ | 1751 | 2356 | 2292 | 3281 | 372 | 75 | 48 | — | 808 | 11 | 3262 |
| బ, భ | 651 | 869 | 1033 | 1384 | 175 | 15 | 8 | — | 424 | 5 | 1332 |
| మ | 706 | 1742 | 1243 | 2512 | 242 | 40 | 34 | — | 186 | 3 | 2500 |
| మొత్తము | 10705 | 14639 | 20727 | 23491 | 2729 | 2170 | 300 | 295 | 2512 | 102 | 22798 |

# త

త. ఒకయక్షరము. సం.వి. అ. పుం. 1. అంటు: చూ, సంయోగము; 2. నిశ్చయము: చూ, సత్యము; 3. కోపము: చూ, రోషము; 4. తోఁక, పందితోఁక (అనికొందఱు): చూ, వాలము. 1; 5. పరస్పరవిరోధమును గలుగఁజేయు మాట: చూ, శబ్దము. 2; 6. దొంగ: చూ, ముచ్చు. 1; పుం. న. 7. ఆడుట; విణ. 8. ఆడించువాఁడు; 9. ప్రస్తుతప్రయోజనపుమాట: చూ, శబ్దము. 2; 10. కారణము: చూ, హేతువు.1; 11.లక్ష్మీముఖము; అం. 12. దంత్యములలో నొకటి: చూ, దంత్యములు; 13. పరుషములలో నొకటి: చూ, పరుషములు.

తంకర. దే. వి. తుచ్ఛధాన్యము: చూ, ధాన్యము.

తంగు. దే. వి: చూ, రూ-టంగు.

తంగువాఱు. దే. వి: చూ, రూ-టంగువాఱు.

తంగడు. దే. వి. రూ-తంగేడు*: చూ, హేమపుష్పకము.

తంగేటిజున్ను. జా. సులభము[illegible] లభించునది. "[illegible] చేనాన్న వానికిఁదంగేటి జున్ను[illegible]ంగరాఱు." కవికర్ణరసాయనము

తంగేడు. [illegible]. వి: చూ, రూ-తంగేడు *.

తంట. దే. వి. రూ-తంటము. 1. అప్పు: చూ, [illegible]. 2; 2. మోసము: చూ, వంచన; 3 [illegible]: చూ, [illegible]. 1; 4. కలహము: చూ, యుద్ధము; 5: కొండెము-రూ-కొండెము. [illegible]

తంటాలమారి. దే. విణ. రూ-తంటాలమారి. కలహకారి: చూ, [illegible]. 1.

తంటసము. వా. వి. 1: చూ, తండసము. (1); 2: చూ, తండసము. (2).

తంటా. దే. వి: చూ, రూ-తంట.

తంటెయము. దే. వి. రూ-తంటెము *: చూ, ప్రపున్నాటము. (దీని ఆకులలోను విత్తులలోను 'క్రైసోఫానిక్ ఆసిడ్' గలదు. ఇది తామరకు సిద్ధౌషధము.)

తంటెము. దే. వి. —పై.—

తండకము. సం. వి. అ. పుం. 1. = దంతియు. ఇంటిదూలము: చూ, మదనచేతులు; 2. కాటుకపిట్ట: చూ, పిచ్చుక; 3. నురుగు: చూ, ఫేనము; 4. కాలికివేసికొనెడునగ : చూ, భూషణము. 2.

తండము. సం. వి. అ. పుం. = తండా. లంబాడీల గుంపు: చూ, సమూహము.

తండసము. సం. వి. అ. పుం. 1.కమ్మరకొలిమి: చూ, రంధ్రము. 1; దే. వి. (1) మంగలి పెండ్రికల నూడఁబెఱికెడి పనిముట్టు: కుటిలిక, తంటసము; వా. (2) జెరిమానా, తంటసము.

తండా. హై. వి. 1.= తండ. లంబాడీల గుంపు: చూ, సమూహము; 2. సరకునింపిన గోనెల సమూహము.

తండిరి. దే. వి. రూ-తండ్రి: చూ, పితరుఁడు.1.

తండు. దే. స. క్రి. ఇవ్వవలసినధనమును పోయియడుగు. (దండుకొనుఅనియు)

తండుగోల. దే. వి. (తండు + కోల) చేఁపలఁబొడిచెడు చిల్లకోల, మండము. పంచ. వేం. 1, ఆ. 614: చూ, సర్వల.

తండులీయము. సం. వి. అ. పుం. 1. [illegible]: చూ, శుక్తము. 1; 2. కీటకము: చూ, పురుగు; 3. బొబ్బసిలు: చూ, ధాన్యము.

తండులకాలింగనము. అం. ఆలింగనములు పదునాలుగింటిలో నొకటి: చూ, ఆలింగనములు.

తండులఫల. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి *: చూ, శొంఠి.

తండులము. సం. వి. అ. పుం.1: చూ, బియ్యము; 2: చూ, వాయువిడంగము*. (ఇట్లు తండు లీయిక- తండులువు.)

తండులాంబువు. సం. వి. ఉ. న. పులికడుగు: చూ, శుక్తము. 1. [ఢండీరము.

తండులి. సం. వి. ఈ. స్త్రీ. చిట్టి *: చూ,

తండులీకము. సం. వి. అ. పుం. —పై.—

తండులీయకము. సం. వి. అ. పుం. —పై.—

తండులీయము. సం. వి. అ. పుం.1.—పై.—; 2. ఒకానొక ధాన్యము: చూ, ధాన్యము; 3: చూ, వాయువిడంగము*.

తండులేరము. సం. వి. అ.పుం: చూ, తండులి*.

తండులోత్థము. సం. వి. అ. న: చూ, తండులాంబువు.

తండులోదకము. సం. వి. అ. న.—పై.—

తండువు. సం. వి. ఉ. పుం, ఊ. స్త్రీ. 1.= తెడ్లు-తెడ్డు. రూ-తండువు-తర్దువు. హస్తాకారమైన దారువు: చూ, దర్వి. 1. (చూ, పాత్రము. 6.) ; 2.= తెడ్లు-తెడ్డు. రూ-తండువు-తర్దు-తడ్డు-తడ్డువు-తర్దువు. నావ నడపు తెడ్డు: చూ, పీలి. 2; ఉ. పుం. 3. నందీశ్వరుఁడు(శ.ర.) (తుండిఅనిఅమరము): చూ, వృషభము. 1.

తండేలు. దే. వి. రూ-తండేలు: చూ, సరంగు.

తండేలు. దే. వి.—పై.—

తండోప తండము. మి. వి. 1: అహమహమిక, అహంపూర్వికి; వా. వి. బ. 2. గుంపులు గుంపులు. "తప్పులెన్నువారు తండోపతండంబులు" వేమన శతకము.

తండ్రి. దే. వి, 1: చూ, పితరుఁడు. 1; అం. 2. స్త్రీరత్నకు లాలుగురిలో నొకఁడు: చూ, స్త్రీరత్నకులు; 3. గయాపిండ దానార్హులలో నొకఁడు: చూ, గయాపిండదానార్హులు.

తండ్రికి పూర్ణాయుర్దాయమునిచ్చు జాతకుఁడు. పా. (ఎ) నవమాధిపతి స్వక్షేత్రమునందున్నను, ఉచ్చయందున్నను, పాపగ్రహసంబంధము లేక శుభగ్రహ సంబంధమున్నపుడును, (బి) పితృస్థానమందు శుభులుండి పాపగ్రహ సంబంధము లేకుండినను, (సి) పితృస్థానము కర్కాటకమయి యచ్చోట గురుఁడుండి పాపగ్రహసంబంధము లేకుండినను, (డి) పితృస్థానాధిపతి పాపసంబంధము లేక శుభసంబంధుఁడైనను, (ఇ) పితృస్థానము శుభగ్రహస్వక్షేత్రమయి యుండునపుడును, (ఎఫ్) పాపసంబంధము లేక పితృస్థానమందు శుభులుచ్చస్థులై యుండునపుడును, (జి) నవమాధిపతి పరమోచ్చ స్థానమందుండి గురునితోఁ గలసినను, లగ్నమునకుఁ గేంద్రములయందు శుక్రుఁడున్నను తండ్రికి దీర్ఘాయుర్దాయము గలుగును. [హంసము. 1.

తండ్రితండ్రి. దే. వి. తాత. చూ, పితామ

తండ్రిని గర్భములో నుండునపుడు చంపెడి(శిశువు) జాతకుఁడు. పా. (ఎ) సూర్యుఁడు 6—8—12 స్థానములలో నుండి, అష్టమాధిపతి సప్తమమునను నుండి, వ్యయాధిపతి లగ్నమునను నుండి, సప్తమాధిపతి పంచమమునను నుండునపుడును, (బి) దివమందు జననమై, రవి పాపులతో సంబంధించి, రవికిఁ బంచమ నవమములయందుఁ బాపగ్రహములుండి, జననకాలమునను వీరిలో నెవరిదయిన దశ వచ్చినపుడును, (సి) రాత్రి జననమై, శనిపాపులతో సంబంధించి యట్టిశనికి బంచమనవమములయందుఁ బాపగ్రహములుండి, వీరలలో నెవరిదయిన దశ జననకాలమునకు వచ్చినపుడును శిశువు గర్భములో నుండఁగ తండ్రి చనిపోవును.

తండ్రిని బాల్యమందుఁ జంపెడి జాతకుఁడు. పా. (ఎ) రవిశనులుగూడి 12 వ స్థానమందుండి. క్షీణచంద్రుఁడు సప్తమస్థానమునందుండి,

శుభగ్రహసంబంధములేక జననకాలమునకు వీరిలో నెవరిదశయైన వచ్చినయెడలను, (బి) ద్వాదశమున శనిరాహువులుండి, క్షీణ చంద్రుఁడు సప్తమముననుండి, శుభగ్రహ సంబంధము లేనియెడలను, (సి) రవిపాపుల తోఁగలసి, 9న స్థానమందుండి, జననకాలము నకు వీని మహాదశవచ్చినయెడలను, (డి) రవి కుజశనులు, లగ్నపంచమ నవమ ద్వాదశ ములలో నెచ్చటనైననుండి, శుభగ్రహసంబం ధములేక వీరిలో నెవరిదైన మహాదశ జనన కాలమునకు వచ్చినయెడలను,(ఇ)నవమమందు రాహువుగాని, కేతువుగాని యుండి జనన కాలమునకు వీరి దశవచ్చిన యెడలను, (ఎఫ్) పితృస్థానాధిపతియున్న రాశ్యధిపతి పితృస్థాన మందుండి రవి రాహువుతోఁ గలిసి శుభసంబంధములేక జననకాలమునకు వీరి దశవచ్చినయెడలను, (జి) నవమాధిపతి రాహువుతో గలిసి, నవమమందుండి, జనన కాలమునకు నీరాహుదశ వచ్చినయెడలను (హెచ్) పితృస్థానాధిపతి రవితోఁగాని రాహువుతోఁగాని కలిసి నవమాధిపతి సం బంధముండి, శుభసంబంధములేక జననకాల మునకు వీరిదశవచ్చిన యెడలను (ఐ) పితృ స్థానాధిపతికి రవిరాహువులు అష్టమ మం దుండి శుభసంబంధము లేనపుడును, (జే) పితృస్థానాధిపతికిని రాహువునకును షష్టా ష్టమముగలిగి, వీరిలో నెవరిదైన దశవచ్చినపు డును, (కే) ఏగ్రహములయిన పితృస్థాన మందుచ్చ యందుండి, రాహువుతో గలిసి వీరిదశవచ్చియుండిన యెడలను,(ఎల్)నవమ మందు పాపులు శుభసంబంధములేకయుండి, వీరిదశ వచ్చియుండునపుడును, (ఎమ్) సిం హమందు రాహువుగాని, కేతువుగాని యుండి, పాపగ్రహములతోఁగూడి, వీరిదశ వచ్చినపుడును, (ఎన్) జననకాలమునకు రాహుమహాదశవచ్చి యీరాహువు పితృ స్థానాధిపతితోఁగూడి, శుభగ్రహ సంబం ధము లేనపుడును బాల్యమున తండ్రి చేసి పోవును.

తంతి. సై. వి. 1=తంత్రి. తీఁగియ: చూ, సూత్రము. 1; 2. పీకె మొదలగు వానికి వేసెడు ఉక్కు కమ్మి: చూ, సారణి. 3; వా. వి. 3. వార్తలనందించెడి ఉక్కుతీఁగె, తంతువు.

తంతియ దే. వి. రూ-తంతె. మెట్టు: చూ, సోపానము. (బ. తంతియలు=మెట్లు.)

తంతీపు. దే. వి: చూ, సంగ్రామము. ఆం, భా. ప్ర. 140. (తరితీపు అని కొందఱు)

తంతు. సై. వి. 1. = తంత్ర. క్షుద్రదేవత కొలుపు. (దేశ్యమని శ. ర.): చూ, పండుగ. 2; 2.=తంత్రమ్. ఉభయార్థసాధకమైన ఉపాయము: చిట్టె. (సం.ప.).—తంత్రము; 3. వివాహాదులలోఁజేయు కార్యవిశేషము.

తంతుకాష్ఠము. సం. వి. అ. న. 1. సాలెవాని నాడె: చూ, నాడె; 2. నూలు నడికెడు కదురు: చూ, తర్కు.

తంతుకీటము. సం. వి. అ. పుం. పట్టు పురుగు: చూ, పురుగు.

తంతునాగము. సం. వి. అ. పుం. నెగడు: చూ, మత్స్యము. 1.

తంతునాభము. సం. వి. అ. పుం: చూ, సాలెపురుగు.

తంతుభము. సం. వి. అ. పుం. ఆవాలు: చూ, సర్షపము.

తంతువాయము. సం. వి. అ. పుం: చూ, సాలెపురుగు.

తంతువాయుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సాలెవాఁడు; ఆం. 2: చూ, జాలులు.

తంతువు. సం. వి. ఉ. పుం. 1. నూలిపోఁగు: చూ, సూత్రము. 1; 2: చూ,తంతునాగము; 3: చూ, తంతి. 2; 4: చూ, తంతి. 3.

తంతుస్నేహము. సం. వి. అ. పుం: చూ, తంతుభము.

తంతె. దే. వి: చూ, రూ- తంతియ.

తంత్రికము. సం. విణ. క్రొత్తది (బట్ట): చూ, వస్త్రము.

తంత్రభేదము. అం. శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములలో నొకటి: చూ, తంత్రములు.

తంత్రము. సం. వి. అ. న. 1: చూ, తంతు.2; 2. స్వరాష్ట్రచింత. (చూ, ఆవాపము. 4); 3. వ్యాకరణ శాస్త్రము: చూ, శాస్త్రములు; 4. కుటుంబవ్యాపారము; 5. ఉత్తమమైన ఔషధము: చూ, మందు. 1; 6.నవవిధజ్యోతిషగ్రంథములు: చూ,సిద్ధాంతము.2. (చూ, జ్యోతిషము.); 7. ప్రధానము: చూ, శ్రైష్ఠ్యము; 8. నూలుపడుగు: చూ, మగ్గము; 9. పరిజనము:చూ, పరివారము.1; 10.ఒకానొక వేదశాఖ: చూ, వేదము; 11. కారణము:చూ, హేతువు.1;12. ఇట్లుచేయఁదగినదనుట; 13. ఒకపదమునకు రెండర్థములు గలిగియుండుట; 14.=తంతు. క్షుద్రదేవతారాధనము: చూ, పండుగ. 2; 15. అగమములు ఇరువదెనిమిదింటిలో నొకటి: చూ, ఆగమములు. (చూ, ఉపవిద్యలు)

తంత్రములు. అం. 1. మిత్రలాభము, మిత్రభేదము, సంధివిగ్రహము, లబ్ధనాశము, అసంప్రేక్ష్యకారిత్వము. (5); 2. అవ్యాజపాలిన్యాది.— అవ్యాజపాలినీ, రాజ్యలక్ష్మీ ప్రసాదక, సర్వసామ్రాజ్య, అంగారగమన, రాజ్యపాలన, శ్రీబాలరాజ, చామరద్వంద్వ, ప్రహర్ష రాజ, ధీర, గ్రామపాలన,మిత్రలక్ష్మీప్రయోగ, దుర్గపాలన, ప్రాణలక్ష్మీప్రయోగ,ప్రభాలక్ష్మీప్రయోగ, తోయలక్ష్మీప్రయోగ,గంధలక్ష్మీప్రయోగ, పుష్పలక్ష్మీప్రయోగ,కామరూప, కళాజీవనిక, కుంజకంబళ, కనకప్రయోగ, బోధినీ, సత్యలక్ష్మీప్రయోగ,పాదుక, ప్రజ్ఞాలక్ష్మీప్రయోగ,ఖేటక,చాపలేప, శల్య,భీమలక్ష్మీప్రయోగ, మణిస్థానప్రయోగ, పాతాళగమన, మర్దిని, స్ఫులింగలక్ష్మీ, శంఖమర్దళ, చక్రాయుధప్రయోగ, భైరవాది ప్రయోగ, సూపతంత్ర, లేఖతంత్ర, పృథివి, అశ్వ, గజ, గోరక్ష, ఐశ్వర్యలక్ష్మీ, శుల్క, మిత్రలక్ష్మీప్రయోగ, జీవని, గిరి, వన, స్థానాపత్యప్రయోగ, శ్రీసర్వదండిని, విఘ్నచ్ఛేద, శరత, శృంగకాద్యప్రయోగ, వరవాహన, స్తంభిని, దాహిని, మారిణి, ద్వేషిణి, మృతసంజీవని, ఉచ్చాటన, తోషణి, ఆకర్షణ, హా, మేఖలికా తంత్రములు (60); 3. శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములు.— మహామాయాశంబరము, యోగినీ జాలశంబరము, తత్వశంబరము, సిద్ధభైరవ తంత్రము, కాలాగ్నిభైరవ తంత్రము, అగ్నిభైరవ తంత్రము, శక్తిభైరవ తంత్రము, యోగినీ భైరవ తంత్రము, మహాభైరవ తంత్రము, ప్రధానభైరవ తంత్రము, బ్రాహ్మీతంత్రము, మహేశ్వరీ తంత్రము, కౌమారీ తంత్రము, వైష్ణవీ తంత్రము, వారాహీ తంత్రము, ఇంద్రాణీ తంత్రము, చాముండా తంత్రము, శివదూతీ తంత్రము, యామళాష్టక తంత్రము, చంద్రజ్ఞాన తంత్రము, మాలినీవిద్య, మహాసమ్మోహనము, వామజుష్ట తంత్రము, మహాదేవ తంత్రము, వాతూలము, వాతూలోత్తరము, కామికము, హృద్భేద తంత్రము, తంత్రభేదము, గుహ్యతంత్రము, కలావాదము, వాచ్యాయ నాదికము, కళాసారము, కుండికామతము, మతోత్తరము, వీణాఖ్యము, తోత్రలము, తోత్రలోత్తరము, పంచామృతము, రూపభేదము, భూతోడ్డామరము, కులసారము, కులోడ్డీశము, కులచూడామణి, సర్వజ్ఞానోత్తమము, మహాకాళీ మతము, అరుణేశము, మోదినీశము, వికుంఠేశ్వరము,

పూర్వము, పశ్చిమము, దక్షిణము,ఉత్తరము, నిరుత్తరము, విమలము, విమలోద్ధము, దేవీమతము, శుభాగమపంచకము, వశిష్ఠసంహిత, సనకసంహిత, శుకసంహిత, సనందనసంహిత, సనత్కుమారసంహిత (మహావిద్యలు 18 యును ఉపవిద్యలు 46 ను గూడిచతుష్షష్టివిద్యలయ్యె.స.సార.సం75పా.

తంత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1.=తంతి. లోహపుతీఁగె: చూ, సారణి. 3; 2. తిప్పతీఁగె*: చూ, సోమవల్లి; 3. నాడి: చూ, నరము.(1)

తంత్రిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, తంత్రి. 2.

తంత్వాతర్చనము. సం. వి. అ. న. అనుగ్రీవి: చూ, మగ్గము.

తందనము. వై. వి.=తానః. మాటిమాటికి తానశబ్దపూర్వకముగా చేసెడు రాగాలాపము. కళా. 3, ఆ. 197: చూ, స్వరము. 2.

తందర. వై. వి.=తంద్రి. 1. తూఁగు, కునికిపాటు: చూ, ప్రమీల; 2. నిద్దుర: చూ, స్వప్నము. 2. [లోదకము.

తందురీణము. సం. వి. అ. పుం: చూ, తందు

తందువు. సం. వి. ఉ. పుం: చూ, రూ-తందువు. [తండురీణము.

తండూరీణము. సం. వి. అ. పుం: చూ, రూ-

తంద్రి. సం. వి. అ. స్త్రీ=తందర. చూ, తందర.

తంద్రి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

తంద్రిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

తంపటి. వా. వి. కుండలో తేగలులోనగు వానినినుంచిభోరగిలఁబెట్టిగడ్డిలోనగువానిచేతనుడికించుట.

తంపటిపోసకాయ. జా. క్రమవిరుద్ధముగా తయారైనది. [పద్మము. 1.

తంపర. దే. వి. తామరగుంపు, షండము: చూ,

తంపి. దే. వి. రూ-త్రింపి. 1. జాలిగుంట:చూ, రంధ్రము. 1; 2. కయ్యము:చూ, యుద్ధము.

తంబ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆవు: చూ, ధేనువు; దే. వి. (1) తంబతీఁగె*: చూ, శింబి.

తంబళ. దే. వి. రూ-తంబలి-తంబన-తమ్మళి-తంబిగ. 1. శివార్చనచేసి బ్రదికెడు జాతి. (తంబళవాఁడు, తంబళది); 2. అర్చకుఁడు: చూ, పూజారి; 3. శివార్చకుఁడు: చూ, పూజారి; 4. విష్ణ్వర్చకుఁడు:చూ, పూజారి.

తంబలి. దే. వి.—పై.—

తంబిగ. దే. వి.—పై.—

తంబు.దే.వి.రూ-తమ్ముఁడు:చూ,సహోదరుఁడు. (ఇది వాత్సల్య సంబోధనమునందు వాడఁబడును.)

తంబుగ. దే. వి. మెడ నిడుపుగా నుండెడు చెంబు: చూ, పాత్రము. 6.

తంబుర. వై. వి.=తుంబురు. రూ-తంబురా-తంబుఱ-తంబుఱా. ఉ, రా. 6, ఆ. 116: చూ, వీణె.

తంబురా. వై. వి.=—పై.—

తంబుఱ. వై. వి.=—పై.— (తంతి + బుఱ్ఱ) (ద్వయమని శబ్దరత్నాకరము) ఉ, రా. 6, ఆ. 116. (వైకృతమనికొందఱు)

తంబుఱా. వై. వి.=—పై.—

తక. పా: చూ, కిట.

తకతక. దే. వి. తాళమునందగు ధ్వన్యనుకరణము: చూ, హాహాహూహూ.

తకపికలాడు. దే. అ. క్రి. (తకపికలు + ఆడు) ఇట్టట్టుచలించు. శకాం. 4, ఆ. 81: చూ, సళించు.

తకపికలుసేయుట. జా. ఎచ్చుతగ్గులు సేయుట. "మకరాంకుని యనుఁగు మేనమామకు నీకుం దకపికలు సేయవలదనుము." విజ. 2,ఆ.196.

తకరరు. వా. వి: చూ, రూ-తకరారు.

తకరారు. వా. వి. 1. భేదము; 2. వివాదము.

తకాలి. హిం. వి. సేద్యముచేయుటకై సహాయముగా నియ్యఁబడెడు సొమ్ము.

తక్ఱ. దే. అవ్య. కాక: చూ, వినా.

తక్ఱటి. దే. వి. మూఁడు ముఖములుగల దీపారాత్రికపు తట్ట.

తక్ఱడ. వై. వి.1.=తర్కారి. రూ-తక్కిఱడ-తక్కెఱడ. కూరనెల్లి*: చూ, శ్రీపర్ణము. 1; వై. వా. వి. 2.=త్ర్యంకటమ్. (పేముతట్టలు వ్రేలవేసిన) తక్కెఱడ- రూ-తక్కిఱడ-తక్కిఱడి-తక్కెఱడ: చూ, త్రాసు.

తక్ఱరి. వై. వి. 1.=తర్కారి*: చూ, వైజయంతి.4; వై.విశ. రూ-టక్ఱరి.(తక్కు+అరి) 2. మోసకాఁడు. జై. 8, ఆ. 111: చూ, వంచకుఁడు; 3. వంచకురాలు: చూ, స్త్రీ.

తక్ఱలి. వై. వి.=: చూ, రూ-తక్ఱరి. 1. *

తకాఱరి. వై. వి.=:—వై.—

తకాఱలి. వై. వి.=:—వై.—

తక్కిఱడ. వై. వి: చూ, రూ-తక్ఱడ. 1—2.

తక్కిఱడి. వై. వి. 1.=తస్కర. మోసము: చూ, వంచన; 2.=తర్కారి. జయంతి*: చూ, వైజయంతి. 4; 3: చూ, రూ-తక్ఱడ. 2.

తక్కిఱడికాఁడు. వై. విశ. మోసకాఁడు. అచ్చ. సుం, కాం. 47: చూ, వంచకుఁడు. 1.

తక్కిఱల. వై. వి.=తర్కారి*: చూ, వైజయంతి.4.

తక్కిఱలి. వై. వి.=—వై.—

తక్కుఱ. వై. వి.=తక్ఱ. రూ-టక్కుఱ. 1. మోసము: చూ, వంచన; 2. అసత్యము: చూ, వితథము; 3. న్యూనము: చూ, వెలితి. 2; దే. వి. 4. మిగులు. భార. సౌ. 2, ఆ. 80: చూ, శేషము. 1; దే. విశ. 5. ఇతరము: చూ, పరాయి; దే. అ. క్రి. 6. తప్పు. భార. సౌ. 2, ఆ. 190: చూ, మిడివోవు; దే. స. క్రి. 7. విడుచు. భార. భీష్మ. 3, ఆ. 306: చూ, విసర్జించు; వై. అ. క్రి. 8. టక్కుఱచేయు: చూ, వంచించు.

తక్కుఱడు. దే. వి. తక్కుఱటు. నిర్వ. 4, ఆ. 66.

తక్కుఱలాఁడి. ద్వ. విశ. (తక్కుఱలు + ఆఁడి): చూ, రూ-టక్కుఱలాఁడి.

తక్కుఱలాఁడు. ద్వ. విశ. (తక్కుఱలు + ఆఁడు): చూ, రూ-టక్కుఱలాఁడు.

తక్కుఱవ. దే. వి. కొఱత: చూ, వెలితి. 2.

తక్కుఱవపడు. ద్వ. అ. క్రి: చూ, లోపించు.2.

తక్కుఱవపఱచుట. దే. వి: అధఃకరణము, తిరస్కారము.

తక్కుఱవపాటు. ద్వ. వి. 1. కొఱతపాటు. భార. ఆర. 6, ఆ. 17: చూ, లోపము. 2; 2. న్యూనము: చూ, వెలితి. 2.

తక్కెఱ. దే. వి.1. రెండువీసెలయెత్తు. రూ-తక్కెడు, ఎత్తు, ఎత్తెడు, రెండువీసెలు; వై. వి. 2.=తర్కారి*: చూ, వైజయంతి. 4.

తక్కెఱడ. వై. వి. 1.=తర్కారీ. తక్కిఱరి, తకోఱలకము.*: చూ, వైజయంతి. 4; 2.=తర్కారీ. కూరనెల్లి*: చూ, శ్రీపర్ణము. 1; 3.=త్ర్యంకటము: చూ, తక్ఱడ. 2.

తక్కెఱడు. దే. వి.=: చూ, రూ-తక్కెఱ. 1.

తక్కెఱఱ. దే. విశ. అల్పము: చూ, స్వల్పము.

తక్కెఱల. వై. వి.=: చూ, రూ-తక్కెఱడ. 1.

తక్కేఱడ. వై. వి.=—వై.—

తక్కేఱల. వై. వి.=:—వై.—

తకోఱను. దే. అ. క్రి: చూ, యత్నించు. భార. ఆది. 4, ఆ. 79.

తకోఱలకము. సం. వి. అ. న. రూ-కోలకము*. చూ, తక్కెఱడ. 1. (తకోఱలఫలమని కొందఱు.)

తక్కోలము. సం. వి. అ.న:చూ, తక్కోలకము
తక్కోలబుట్లు. మి. వి: చూ, కటిఫలము.
తక్తు. వా. వి. సింహాసనము: చూ, తఖ్తు.
తక్రము. సం. వి. అ. న. పాతికపాలు నీళ్లుచేర్చిన మజ్జిగ: చూ, మజ్జిగ.
తక్రాటము. సం. వి. అ. పుం. పెరుఁగుచిలికెడు కవ్వము: చూ, మంథానము.
తక్షకుఁడు. సం. వి. అ. పుం. 1. తక్షకుఁడను సర్పరాజు: చూ, సర్పము; 2. వడ్లవాఁడు. రూ-తక్షుఁడు-తక్షానుఁడు (క్రౌర్యము గాఁజేయువాఁడు): చూ, స్వర్ణకారుఁడు.
తక్షణము. సం. వి. అ. న. 1. (మ్రాను) చెక్కుట; వా. వి. 2. జరుగుడు, వెంటనే: చూ, అకస్మాత్తు, డబ్బాటు.
తక్షిణి. సం. వి. ఈ. స్త్రీ. బాడిస:చూ, వాశి.
తక్షశిల. సం. వి. ఆ. స్త్రీ. తక్షశిలయను దేశము: చూ, దేశము. [కుఁడు. 2.
తక్షుఁడు. సం. వి. న్. పుం: చూ, రూ-తక్ష
తగటి. దే. విణ. (తగటు + ఇ) రూ-తగటీ. సరిగది: చూ, వస్త్రము.
తగటీ. దే. విణ.—పై.— [193: చూ, సరిగ.
తగటు. దే. వి. జలతారు. అచ్చ. బాల, కాం.
తగడు. దే. వి. బంగారు లోనగుకాని రేకు. పాండు. 3, అ. 202: చూ, సరిగ.
తగణము. పా. రెండుగురువులు ఒకలఘువు గలది. ఉదా.— శ్రీరామ (చూ, అష్టగణ లక్షణము) [(చూ, ఉపగణములు.)
తగము. పా. త + గ. ఉదా.— విశ్వేశ్వరా.
తగరపాదికము. సం. వి. అ. న. తగరము: చూ, లోహము. 1.
తగరము. సం. వి. అ. పుం. 1.=తగరు. పొట్టేలు: చూ, మేషము. 1; 2. జిహ్మము*: చూ, నందివర్ధనము; వై. వి. (1).=తెమల-త్రిపుల. రూ-తవరము: చూ, లోహము. 1.
తగరు. వై. వి. 1.=తగర. పొట్టేలు: చూ, మేషము. 1; అం. 2. దిక్పాల వాహనములు ఎనిమిదింటిలో నొకటి: చూ, దిక్పాల వాహనములు.
తగరురవుతు. వై. వి.=తగర రాహుత్త. అగ్ని: చూ, వహ్ని. 1. (ఇట్లు తగర బాబాసామి)
తగవరి. దే. వి. (తగవు + అరి) రూ-తగువరి. న్యాయాధిపతి: చూ, స్వామి. 3.
తగవు. దే. వి. రూ-తగువు. 1. న్యాయము. భార. ఉద్యో. 2, ఆ. 64: చూ, సత్యము.1; 2. తగుట; 3. ధనాది నిమిత్తమైన జగడము: చూ, యుద్ధము; 4. పెండ్లప్పుడు పెండ్లికూఁతునకు తల్లిదండ్రులిచ్చెడు బహుమానము; విణ. 5. తగినది, యుక్తము. భార. స్త్రీ. 2, ఆ. 62: చూ, సమీచీనము. 1; వా. వి. 6.తగాదా."తగవు తెచ్చినాఁడు."
తగవుగోరి. దే. విణ. (తగవు + కోరి) సంధిచేయువాఁడు: చూ, మధ్యస్థుఁడు.
తగాదా. వా. వి. 1. తగవు; 2. వ్యాజ్యము.
తగాయిదా. వా. వి.—పై.—
తగిరిస. దే. వి. తంటెము*:చూ, ప్రపున్నాటము.
తగు. దే. అ. క్రి. 1. ఒప్పు. ఆం, భా. తృ. 83: చూ, సమ్మతించు; 2. యుక్తమగు: చూ, సరిపడు. 2.
తగుకత్తి. ద్వ. వి. సాదవకు ఉభయయుక్తమైన కత్తి: చూ, రిష్టి. 2.
తగులఁగట్టు. దే. స. క్రి. (తగులన్ + కట్టు) తగిలించు: చూ, తగులఁబెట్టు.
తగులఁబడు. ద్వ. అ. క్రి. (తగులన్ + పడు) తగులు, చిక్కు (స్వార్థమునపడు): చూ, లోఁబడు.
తగులఁబెట్టు. దే. స. క్రి. (తగులన్ + పెట్టు) 1: చూ, తగులఁగట్టు; 2. కాల్చు: చూ, దహించు.

తగులము, దే. వి. రూ-తగులు-తవులు-తౌలు 1. చొక్కు: చూ, వలపు. 2; 2. ఆసక్తి. భార. విరా. 2, ఆ. 261: చూ, వాంఛ; 3. అడ్డపాటు: చూ, వారణము. 1.

తగులాటకత్తె. ద్వి. వి. (తగులాటము + కత్తె) తగులాటముగల ఆఁడుది: చూ, స్త్రీ.

తగులాటము. దే. వి. (తగులు + ఆట) తగులు: చూ, బంధము. 1. (ఇది పోరాటము మాటాటము వంటిది.)

తగులు. దే. వి. 1. రూ- తవులు-తౌలు. ఆసక్తి. భార. ఆర. 2, ఆ. 62 : చూ, వాంఛ; 2. చొక్కు, అభిలాష: చూ, వలపు. 2; 3. పసువు మెడతాడు. అం, భా. ద్వి. 231: చూ, మూతిత్రాడు. 1; 4. తగులాటము. కళా. 4, ఆ. 43: చూ, బంధము. 1; అ. క్రి. 5. చిక్కు: చూ, లోఁబడు; 6. తాఁకు: చూ, స్పృశించు; 7. సక్తమగు: చూ, మేళగించు. 1; 8. అంటు: చూ, లంకించు. 1; 9. పొసఁగు: చూ, పొసఁగు; 10. పట్టు: "ఆయిల్లు కట్టుటకు ఖర్చు వేయి తగిలెను.": చూ, పట్టు; అం. ప్రే. 11. తగులఁజేయు. కళా. 3, ఆ. 137. తగులుచు-రూ- తగుల్చు-తవులుచు-తౌలుచు-తౌల్చు. (సం. వ.)— క్రీడించు; స. క్రి. 12: చూ, వెంబడించు.

తగులుకొను. దే. అ. క్రి. 1. ముంటదగులుకొను. "ఆకుడిపి తగులుకొన్నది." : చూ, కాలు; స. క్రి. 2. కామించు, రూ- తవులుకొను- తౌలుకొను: చూ, సంభోగించు.

తగులుకోలు. దే. వి. తగులుకొనుట : చూ, లంకెపాటు.

తగులుగొండి. దే. విశే. (విటుని) తగులుకొను నట్టిది. (ఆఁడుది.): చూ, విటుపట్టాఁడి.

తగులుచు. దే. ప్రే: చూ, రూ-తగులు. 11.

తగుల్చు. దే. ప్రే. —పై.—

తగులుడు. దే. వి. 1 : చూ, తగులుకోలు; 2. పెట్టుబడి: చూ, వ్యయము.

తగులుదల. దే. వి. —పై.—

తగులుబడి. దే. వి. —పై.— [పడు.

తగులుపడు. ద్వి. అ. క్రి. చిక్కు: చూ, లోఁ

తగులువాటు. ద్వి. వి. తగులుపడుట.

తగువు. దే. వి: చూ, రూ- తగవు.

తగ్గించు. దే. స. క్రి: అపకరించు, [illegible]. ప్రే.— క్రించునట్లుచేయు. అ. క్రి.— అలుగు వడు, ఓసరిలు- రూ- [illegible]- ఓసరు. సన్ను, తఱుఁగు- రూ- తఱుగు. (సం. వ.)— అ. క్రి.— అల్పత నొందు. (సం. వ.) స. క్రి.— అపకరించు.

తగ్గింపు. దే. వి. [illegible]: చూ, [illegible]. 1.

తగ్గు. దే. వి. 1. తక్కువ. రూ- తగ్గువ: చూ, [illegible]. 2; అం. 2. తగ్గినట్టుమంచోట: [illegible] ప్రయాను. (తిగ్గిన్నట్టులు.— [illegible] వృద్ధులు.— తగ్గు నిల్చు [illegible]): చూ, పగ్గములు; దే. అ. క్రి. 3. తక్కువను: చూ, సుగ్రిక్కు. 4; 4. ఓసరిలు. అం, [illegible]. 36. చూ, తగ్గించు; 5. [illegible]: చూ, [illegible]; 6. [illegible]. [illegible]. విరా. 4, ఆ. 87.

తగ్గుపల. దే. వి: చూ, రూ- గగ్గు. 1.

తచ్చన. దే. వి. 1. [illegible]: చూ, [illegible]; 2. కపటము: చూ, [illegible]. 1.

తచ్చనలాడు. దే. అ. క్రి. [illegible]. చూ, పిసాళించు.

తచ్చనవేయు. ద్వి. స. క్రి. (తచ్చన + వేయు) —పై.— పాండు. 1, ఆ. 133.

తటకా. దే. వి. [illegible]: చూ, [illegible].

తటకాపడు. ద్వి. అ. క్రి. [illegible]. 2, ఆ. 37.

తటకాపాటు. ద్వి. వి. రూ- తటుకుపాటు. ఆశ్చర్యము: చూ, వింత. 1.

తటతట. దే. వి. గుండెలదరుటలోనగువాని యందగునసుకరణము. ప్రభా. 3, ఆ. 126: చూ, హుఱాహుఱా.

తటపటాయించు. వా. అ. క్రి. 1. వెనుకముందులు ఆలోచించు; 2. సందేహించు.

తటమట. దే. వి. 1. మోసము: చూ, వంచన; విణ. 2. మోసముగలది. రూ- తటవట: చూ, వంచకము; 3. కలఁతనొందినది. లక్ష్మీ. 4, ఆ. 172: చూ, వ్యాకులము.

తటమటించు. దే. స. క్రి. 1. మోసపుచ్చు. చూ, వంచించు; 2. కలఁచు. భాగ. 4, స్కం. 746: చూ, కలగుండువెట్టు.

తటము. సం. వి. అ. న. 1. పరిమడి : చూ, భూమి. 1. (చూ, పొలము); పుం, న. 2.— తట్టు. రూ-తటి. ఏటిఒడ్డు : చూ, గోధస్సు; 3. చోటు: చూ, స్థానము. 1; పుం. 4. కొండచేఱియ: చూ, పర్వతము.

తటపట. దే. వి: చూ, రూ- తటమట. 1-2-3; 4. కల్ల: చూ, వితథము.

తటసటచేయు. దే. స. క్రి: చూ, వంచించు.

తటవిటలు. వా. వి. బ. చిక్కులు.

తటవిట్లు. వా. వి. బ. —పై.—

తటస్థము. సం. విణ. 1. సమీపమందున్నది: చూ, సమీపము. 1; 2. ఒనఁగూడినది: చూ, సిద్ధము. 3; వా. వి. 3. కలుగఁజేసికొనకపోవుట. "తటస్థవృత్తి."

తటస్థించు. సం. అ. క్రి. 1: చూ, సమీపించు; 2: చూ, సిద్ధించు.

తటస్థుఁడు. సం. విణ. 1. న్యాయస్థుఁడు: చూ, సత్యసంధుఁడు; వా. 2. కలుగఁజేసికొనని వాఁడు.

తటాకపరివాహన్యాయము. వా. చెఱువు నీరు తూముగుండా కొంచెముగానైన విడువని యెడల గట్టు బ్రద్దలయి నీరంతయుఁ బోవును అను విధము.

తటాకము. సం. వి. అ. పుం. రూ-తటాగము-తడాకము- తడాగము. చెఱువు: చూ, సరస్సు. 1: అం. 2. సంతానములు ఏడింటిలోనొకటి: చూ, సంతానములు.

తటాగము.—పై.—

తటాన. దే. ద్రి. క్రి. విణ. రూ-తటాలున-తటుకున-తటుక్కున - లటుకున. దబ్బున: చూ, వేగము. 3.

తటాయించు. దే. స. క్రి. అడ్డగించు: చూ, వారించు.

తటారించు. దే. అ. క్రి. చొచ్చు. అం, భా. తృ. 122: చూ, సోఁకు. 4.

తటాగ్దము. సం. వి. అ. పుం. దున్న: చూ, మహిషము.

తటాలు. దే. వి: చూ, తటతట. జై. 6, ఆ.13.

తటాలున. దే. ద్రి. క్రి. విణ: చూ, రూ-తటాన. వసు. 2, ఆ. 83.

తటి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, తటము. 2; 2: చూ, తటము. 3.

తటిత. సం. వి. త్. స్త్రీ. రూ-తటిత్తు-స్తటిత్తు. మెఱపు: చూ, విద్యుత్తు.

తటిత్తు. సం. వి. త్. స్త్రీ.—పై.—

తటిత్పతి. సం. వి. ఇ. పుం. 1. మబ్బు: చూ, మేఘము. 1; అం. 2. విద్యుత్తులు ఏడింటిలోనొకటి: చూ, విద్యుత్తులు.

తటిత్వంతము. సం. వి. త్. పుం. రూ-తడిత్వంతము. మబ్బు: చూ, మేఘము. 1.

తటిని. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు: చూ, నది.

తటుకున. దే. ద్రి. క్రి. విణ: చూ, రూ. తటాన. జై. 4, ఆ. 107.

తటుక్కున. దే. ద్రి. క్రి. విణ.—పై.—

తటుకుపాటు. ద్వ. వి: చూ, రూ-తటకాపాటు. అం, భా. ప్రి. 132.

తట్ట. దే. వి. 1. తబుకు: చూ, పాత్రము. 6; 2. వెదురుబద్దలులోనగు వానితో నల్లిన పల్లిక, చిన్నగంప (అనికొందఱు) " ఎండు పుతట్టతక్కెడతట్ట." మొ: చూ, సజ్జ. 1.

తట్టగిల్లు. దే. అ. క్రి. తట్టయగు. [ఆ. 62.

తట్టము. దే. వి: చూ, టంగువాలు. కళా. 3,

తట్టన. వై. వి. స్థైర్యము. ఉ, హరి. 3, ఆ. 123: చూ, స్థైర్యము. 1.

తట్టాడు. దే. స. క్రి. (తట్టు + ఆడు) (అడుగులు) ఇట్టట్టుఇడు. లక్ష్మీ. 3, ఆ. 147.

తట్టి. దే. వి. 1. కంచెము: చూ, పాత్రము.6; 2. తెర. నిర్వ. 5, ఆ. 100: చూ, వేటతెర.

తట్టు. వై. వి. 1.=తటమ్. ఒడ్డు: చూ, రోధస్సు; 2. వైపు: చూ, పార్శ్వము. 2; 3.=దండ. రూ-తట్టువ-తట్టువము. గుఱ్ఱము: చూ, హయము; 4.=దండ. రూ-తట్టువ-తట్టువము. కుఱ్ఱతాళ్వము, పొట్టిగుఱ్ఱము (అనికొందఱు): చూ, హయము; దే. వి. 5. శబ్దదోషములలో నొకటి; అ. క్రి. 6. కలుగు: చూ, పుట్టు. 2; 7. తోఁచు: చూ, స్ఫురించు. 2; స. క్రి. 8. వేఁయు: చూ, పటరించు.

తట్టుగాలి. వా. వి. 1. పక్కగాలి; 2. కోపము; 3. చిరాకు; 4. పోవుకాలము (పోయికాలము) " నీకు ఏమిటెట్టుగాలి వచ్చినదిరా."

తట్టుచేయు. ద్వ. వి. కోటకొమ్మమీఁది అవయవము: చూ, సదనము. 1.

తట్టుపునుఁగు. ద్వ. వి. తట్టిరొయెత్తిన మేలైన పునుఁగు: చూ, పూతిపునుఁగు.

తట్టుముట్టాడు. ద్వ. స. క్రి. (తట్టుముట్టి + ఆడు) (దారిద్ర్యము) చుట్టుకొను: చూ, వేష్టించు.

తట్టువ. వై. వి. =: చూ, రూ-తట్టు. 3-4. (అశ్వము.—స్వా. 4, ఆ. 118).

తట్టువడు. ద్వ. అ. క్రి. (తట్టు + పడు): చూ, బాధపడు. స్వా. 4, ఆ. 37.

తట్టువము. వై. వి.=: చూ, రూ-తట్టు. 3-4 (కుఱ్ఱతాళ్వము.-అచ్చ. బాల, కాం. 37)

తట్టువా. వై వి.= —పై.—

తట్టువిఱుగఁబడు. ద్వ. అ. క్రి. తొప్పరఁబడు. ఆం, భా. త్రి. 101: చూ, [illegible]లు.3.

తటరి. వై. వి.=త్వష్టృ. బంగారు పనిచేసే (బంగారు) కడి జాతి (రెటరివాఁడు-తటరిది): చూ, స్వర్ణకారుఁడు.

తటురి. వై. వి.= —పై.—

తడ. దే. వి. 1. ధన్వము * (వినిశేషము గూఁజ తడ) (గాత్రిస్యుశము): చూ, మహాబల; 2. అడ్డి: చూ, వారణము. 1; 3. కడ: చూ, సమీపము. 1.

తడఁబడు. ద్వ. అ. క్రి. (తడ + పడు) 1. తొట్రుపడు: చూ, సంక్షోభించు; 2. వ్యత్యాసపడు. కళా. 3, ఆ. 10: చూ, వ్యత్యస్తమగు; 3. చలించు: చూ, చలించు. (ప్రే. తడఁబఱచు.)

తడఁబాటు. ద్వ. వి. 1: చూ, వ్యత్యాసము. స్వా.4, ఆ. 52; 2. చలనము: చూ, గోలము.

తడక. దే. వి. రూ-తడికె-తడికె-తడుక. 1.=కి, ఈఁతబద్దలు లోనగువానితో నల్లి కుటీరలకు అమర్చెడు తలుపు: చూ, వాకిలి; 2. పక్షుల వేఁటాడువాఁడు మాఱుఁగుగా నుంచుకొనెడుసాధనము. భాగ.7, స్కం.53; వా. 3. ఒకానొకధ్వని. " తక్తడక తడక ."

తడకట్టు. దే. వి. 1. అడ్డగింత. రా, ప. 3, ఆ. 8: చూ, వారణము. 1; స. క్రి. 2. అడ్డగించు: చూ, వారించు.

తడకదోపరి. దే. వి. తడికతోసి పోవలదూరెడు దొంగ. రూ-తడికదోపరి-తడికదోపరి: చూ, ముచ్చు. 1.

తడకాలు. దే. వి. మల్లబంధవిశేషము. అం,భా. ద్వి. తు. 209 (చూ; విన్నాణములు.)

తడగము. దే. వి. రూ-తణగము- తణగాము- తటాకము. పక్కాలి, పద్మాకరము, ఎద్దు మీఁద నీళ్లుతెచ్చెడు తోలుసంచి: .చూ సంచి. [నడి. 3.

తడప. దే వి. కట్టుగానుండు నార: చూ, తడపెట్టు. దే. స. క్రి. తడఁబఱచు.

తడయు. దే. అ. క్రి. ఆలస్యముచేయు: చూ, వివరించు. 3. [డియు.

తడవ. దే. వి: తరవాయి, ఆవృత్తి: చూ, వెం

తడవాడు. దే. అ. క్రి. (తడవి + ఆడు)1:చూ, డోఁగాడు; 2. తడఁబడు: చూ, లుకటుక లాడు.

తడవియాడు. దే. అ. క్రి: చూ, డోఁగాడు.

తడవిల్లు. దే. వి. తడబ్రిద్దల విల్లు: చూ, బాణము. 1.

తడవు. దే. వి. 1. రూ-తడువు. ఆలస్యము. భార.ఉద్యో. 4,ఆ. 195: చూ, విలంబము.1; 2. రూ-తడువు. చిరకాలము. (అంతమొదలగు శబ్దములు ముందువచ్చునపుడు ఇది కేవలము కాలవాచకమగును. ఉదా.—అంతతడవు-ఇంతతడవు-ఎంతతడవు-కొంతతడవు మొ.); అ. క్రి. 3. చేతులలో అట్టిట్టు ప్రాఁకు. భార. ఆది. 6, ఆ. 160: చూ, ప్రాఁకు. 4; 4: చూ, డోఁగాడు; స. క్రి. 5: చూ, నిమురు. భార. ద్రో. 3, ఆ. 151; 6: చూ, వెదకు; 7. ప్రస్తావించు. కళా. 3, ఆ. 38: చూ, వచించు; 8: చూ, విచారించు. కళా. 8, ఆ. 256; 9: చూ, రక్షించు. [శివుఁడు. వేం. అం. 2.

తడవుఁగనిసెపట్టిఁగన్నయ్య. ద్వ. వి: చూ,

తడవుట. దే. వి: చూ, వెదకుట. అం, భా. ద్వి. 178.

తడవుడు. దే.వి.1:చూ,తడవుట; 2. పరామరిక: చూ, విమర్శనము.

తడవుదాల్పు. దే. వి. బ్రహ్మచారి: చూ, వటువు.

తడ(డు)వులనిడుపడు. దే. వి. శేషుఁడు. అచ్చ. యు, కాం. 449: చూ, సర్పము.

తడాకము. సం. వి. అ. పుం: చూ, రూ-తటాకము.

తడాకా. వా. వి. శక్తి. "నాతడాకా చూడుము"; (గోదావరి జిల్లాప్రాంతమున వాడుక)

తడాగము. సం. వి. అ. పుం. 1: చూ. రూ-తటాకము; 2. బంగారు కడియము: చూ, భూషణము. 2.

తడి. దే. వి. 1. తేమ: చూ, పదను. 2; 2. నీరు: చూ, సలిలము; విశే. 3. తేమగలది: చూ, ఆర్ద్రము.

తడిక. దే. వి: చూ, రూ-తడక.

తడికదొ్రపరి. దే. వి. (తడిక + తొ్రపరి): చూ, రూ-తడక దోపరి.

తడికె. దే. వి: చూ, రూ-తడక.

తడికెదోపరి. దే. వి: చూ, రూ-తడకదోపరి.

తడిత్తు. సం. వి. త్. స్త్రీ: చూ, తటిత్తు.

తడితీయు. దే. అ. క్రి. ఆఱు: చూ, మిడుకు.8.

తడిత్వంతము. సం. వి. త్. పుం: చూ, రూ-తటిత్వంతము. [గానుండునది.

తడిపొడి. దే. విశే. కొంచెము తడిగలిగి పొడి

తడిప్రాఁతను గొంతుఁగోయుట. జా. చేఁప క్రిందినీటివలె తెలియనీయకుండఁగ అపాయపెట్టు చేయుట. "ఉడుపతి హిమఘృణిచేఁ బలెఁ, దడిప్రాఁతం గొంతుఁగోయ తగఁబు తేఁగితివో." (పాంచాలీపరిణయము)

తడిబట్ట. దే. వి. తడిసినబట్ట: చూ, వస్త్రము.

తడియు. దే. అ. క్రి. ఇవముకొను: చూ, నాను-

తడియొత్తు. దే. వి. (తడి + ఒత్తు) తడితుడుచుకొనుగుడ్డ: చూ, వస్త్రము.

తడుక. దే. వి: చూ, రూ-తడక.

తడుకు. దే. వి. 1. తోఁట లోనగువానిచుట్టు నేర్పఱచెడు వెలుగు. స్వా. 4, ఆ. 37: చూ, ప్రాచీనము. 1; 2. తెట్టుకొఱకు ముండ్లనల్లిన తడుక. అం, భా. తృ. 34: చూ, బొందెను. [కున.

తడుకున. దే. ద్రి. క్రి. విశ: చూ, రూ-తటు

తడుపంచె. దే. వి. 1. చిన్నబట్ట. రూ-తడుపంచె-తడుపు, పొత్తియ-రూ-పొత్తె: చూ, వస్త్రము; 2. తడిసినబట్ట: చూ, తడిబట్ట.

తడుపంచె. దే. వి. —పై.—

తడుపాత. వా. వి. —పై.—

తడుపు. దే. వి. 1. గోఁచి: చూ, బొట్టము; 2. చిన్నబట్ట. జై. 8, ఆ. 26: చూ, తడుపంచె. 1; 3. తడిసినబట్ట. కాశీ. 3, ఆ. 75: చూ, తడుపంచె. 2; విశ. 4. తడిసినది (వస్త్రము); ప్రే. 5. తడియఁజేయు.

తడుపుదాలుపు. దే. వి. (తడుపు + తాలుపు) బ్రహ్మచారి: చూ, వటువు.

తడుము. దే.స. క్రి. 1: చూ, నిమురు. స్వా.4, ఆ. 80; అ. క్రి. 2: చూ, యోచించు.

తడువు. దే. వి: చూ-రూ-తడవు. 1.2.

తడువుతీర్పు. దే. వి. విలంబితము. [తెడ్డు.

తడ్డు. సం. వి. ఉ. పుం. నావనడపుతెడ్డు: చూ,

తడ్డువు. సం. వి. ఉ. పుం.—తెడ్డు. —పై.—

తణగము. దే. వి: చూ, రూ-తడగము.

తణగాము. దే. వి. —పై.—

తణగామొద్దు. దే. వి. నీళ్లుతెచ్చెడి యెద్దు: చూ, వృషభము. 1.

తత్. సం. థిన. స. 1. మఱియొకటి; అవ్య. 2. కారణము: చూ, హేతువు. 1.

తతగము. సం. వి. అ. పుం. గాలి: చూ, వాయువు

తతము. సం. వి. అ. పుం, 1: చూ, తతగము; విశ. 2. విరివియైనది; 3. వ్యాపించినది: చూ, విపులము; అం. 4. వాద్యచతుష్టయమునందొకటి: వాదిత్రము (చూ, ఆతోద్యము) (చూ, వీణె) (చూ, తతవాద్యములు.)

తతవాద్యములు. అం. పరివాదిని, చతుర్దశి, ఏకాదశి, త్రియోదశి, మహతి, బృహతి, కలావతి, కచ్ఛపి, వితతము, పినాకిని, ఘోషణి, రావణహస్తము, ఉదుంబరము, షట్కర్ణము, హస్తభము, సారంగి, అలాపిని, రుద్రవీణ, వ్యాళీముఖము, ఇల. (20) (వీణాదులు తతములు.): చూ, వాద్యములు.

తతి. సం. వి. ఇ. స్త్రీ. 1. గుంపు: చూ, సమూహము; దే. వి. (1) కాలము. య.1, ఆ.95: చూ, సమయము.

తతిమ్మా. వా. విశ. మిగతా, తక్కిన.

తత్క్షణము. వా. సం. అవ్య. అప్పుడు: చూ, సద్యము.

తత్తడి. దే. వి. గుఱ్ఱము: చూ, హయము.

తత్తడిపెక్కుదంట. దే. వి. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు. [సేన. 1.

తత్తబడ. దే.వి.దండు. ఉ, హరి.3,ఆ.118. చూ,

తత్తరపాటు. జై. వి.—తొందర. రూ-తత్తరము-తత్తఱ - తత్తఱపాటు - తత్తఱము: చూ, సంభ్రమము. 1.

తత్తరము. జై. వి.—పై—

తత్తఱ. జై. వి.—పై.—(దేశ్యమని శ. ర.)

తత్తఱపడు. ద్వ్య. అ. క్రి: చూ, సంభ్రమించు.

తత్తఱపాటు. జై. వి: చూ, రూ-తత్తరపాటు (ద్వ్యయము అని శ. ర.)

తత్తఱపెట్టు. దే. స. క్రి. తత్తఱపఱచు.

తత్తఱము. జై. వి: చూ, రూ-తత్తరము. (అం, భా. ప్ర. 140)

తత్తఱించు. దే. అ. క్రి. రూ-తత్తఱిలు-తత్తఱిల్లు. 1: చూ, సంభ్రమించు; 2: చూ, సలించు. [7, ఆ. 76.)

తత్తఱిలు. దే. అ. క్రి.___పై-(చలించు.-కళా.

తత్తఱిల్లు. దే. అ. క్రి.___పై.___

తత్తెర. దే. వి. సారాయిపోసెడుతిత్తి: చూ, సారాయితిత్తి. [చూ, లుబ్ధుఁడు. 2.

తత్పరుఁడు. సం. విణ. (ఒకట) ఆసగలవాఁడు:

తత్పురుషము. వ్యా. తత్పురుషమునే వ్యధికరణము, అసమానాధికరణము అనివాడెదరు. ప్రథమాతత్పురుష, నఞ్ తత్పురుష, సంస్కృతమందు మాత్రమే కలవు. నిర్గమములోనగు వానిని కొందఱునఞ్ తత్పురుషలను కొందురు. అదికాదు. అవి అవ్యయీభావసమాసములు. అయోగ్యము, అశక్తి, అనేకము మొదలైనవి నఞ్ తత్పురుషములు. ద్వితీయాతత్పురుషము-నెలదాల్పు; తృతీయా-నెలతక్కువ, చతుర్థి-బ్రాహ్మణ సంతర్పణము, పంచమి-చోరభయము, షష్ఠి-మల్లెపూవు, సప్తమి-దైవభక్తి. అతిందుర్రుఁడు, కుంభకారుఁడు, తత్త్వజ్ఞుఁడు ప్రభృతులు సంకరతత్పురుషములని తెలియునది) తత్పురుషము అయిదు విధంబులు.___ సమానాధికరణము, వ్యధికరణము, నఞ్, ప్రాది, ఉపపదము: చూ, సమాసము. 1; అం. 2. శివాననములుఅయిదింటిలో నొకటి: చూ, శివాననములు.

తత్ర. సం. అవ్య. 1. తత్రార్థకము. (తె. ప):- అందు, అట, అక్కడ, అగ్గెడ, అచేట-మా-అచ్చేట-అచ్చోట, అయ్యెడ- రూ- అమెడ-అడ; 2. తూడుకొనియుండుట; 3. పాటిపోవుట.

తత్రత్యము. సం. విణ. అక్కడకలిగినది.

తత్రభవానుఁడు. సం. వి. త్. పుం: చూ, శ్లాఘ్యుఁడు. [చూ, హంసుఁడు.2.

తత్త్వజ్ఞుఁడు. సం. విణ. తత్త్వము తెలిసినవాఁడు;

తత్త్వము. సం. వి. అ. న. 1. పరమాత్మ : చూ, హంసుఁడు. 2; 2. స్వభావము : చూ, రూపు. 3; 3: చూ, ఘనము. 1; (పంచవింశతితత్త్వములు.___ అష్టప్రకృతులు షోడశవికారములు పురుషుఁడు.);4. పదార్థము: చూ, వస్తువు; అం. 5 ఆకాశములుఅయిదింటిలో నొకటి: చూ, ఆకాశములు.

తత్త్వశంబరము. అం. శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములలో నొకటి: చూ, తంత్రములు:

తత్సతి. సం. వి. ఈ. స్త్రీ. ఆమె: చూ, స్త్రీ.

తత్సమక్రియలు. వ్యా. సంస్కృతధాత్వాదులకు 'ఇంచు' చేర్పఁగానైనవి తత్సమక్రియలు: చూ, క్రియలు.

తత్సమము. వ్యా. సంస్కృతశబ్దములోను ప్రాకృతశబ్దములోను సమానమైనరూపముగలది.

తత్సము. సం. వి. అ. పుం. ఎరవేసినమాంసము: చూ, మాంసము.

తథా. సం. అవ్య. 1. వలెను. పోలికయందు వర్తించును. (వత్, వా, యథా, తథా, ఇవ, ఏవం ఈఆఱును పోలికయందు వర్తించును.); 2: అలాగు- రూ- అలాగు; 3. పరస్పరనిరపేక్షములగు నవయవవస్తువులకు నొక క్రియతో సంబంధముగలుగుట; 4. సమాప్తము; 5. ఉత్తరువుచేయుట; 6. నిశ్చయము: చూ, సత్యము; 7. నిజంచుట; 8. లెస్స: చూ, శుభము. 1; 9. సాంగము; 10. యోగ్యమగు పని.

తథాగతుఁడు. సం. వి.అ.పుం:చూ,బుద్ధుఁడు.1.

తథ్యము. సం. వి. అ. న. 1: చూ, సత్యము; విణ. 2. సత్యమైనది: చూ, సత్యము.

తథ్యానుజుఁడు. సం. వి. అ. పుం. బృహస్పతిగ్రహము : చూ, రాహువు. 2.

తదా. సం. అవ్య. అప్పుడు: చూ, సద్యము.

తదాత్వము. సం. వి. అ. న. అకాలము.

తదాముఖము. సం. వి. అ. న. ఆరంభము: చూ, యత్నము.

తదియ. వై. వి.= తృతీయా. రూ- తద్దె. 1. పక్షమునందు మూఁడవతిథి: చూ, హరివాసము; అం. 2. శుక్లపక్షతిథులు పదునేనింటిలో నొకటి: చూ, శుక్లపక్షతిథులు; 3. కృష్ణపక్షతిథులు పదునేనింటిలో నొకటి: చూ, కృష్ణపక్షతిథులు.

తదీయము. సం. విణ. తత్సంబంధమైనది.

తద్గుణము. అం. 1. అలంకారములునూటింటిలో నొకటి (తనగుణమువిడిచి యన్యసంపర్కముచే తద్గుణమువచ్చుట." "చెలిముత్తెమధర కాంతచేఁ బవడమయ్యె": చూ, అలంకారము. 3; 2. అగుణము.

తద్ద. దే. అవ్య. భృశార్థకము. "తద్దతగదు, తద్దనెమ్మి". చూ, నెట్టన.

తద్దయు. దే. ద్రి.—పై.—

తద్దినము. సం. వి. అ. న. 1. ఆదినము, ప్రత్యాబ్దికము (వాడుకయందు మృతిఁబొందిన దినము), ఏఁడుడి, ఆబ్దికము: చూ, సాంవత్సరికము.

తద్దు. సం. వి. ఉ. పుం.= తెడ్డు, నావ నడపునది, తండువు: చూ, పీలి. 2.

తద్దె. దే. వి. 1. ఉత్సవము. "అట్లతద్దె, ఉండ్రాళ్ళతద్దె.": చూ, పండుగ. 2; వై. వి. 2.=: చూ, రూ-తదియ.

తద్ధర్మ్యాద్యర్థకము. (లాట్టు) వా. తద్ధర్మ్యాద్యర్థకంబున డుజేతరంబులు ళరంబులగునపుడు దుగాగమంబగు. ఉ చేయుదును= చేయుదుము= మ. చేయుదువు = చేయుదురు. ప్ర. చేయును= చేయుదురు. (డుజేతరంబులు= డుజ్ఞునకంటె నన్యములైనవి)

తద్భవము. వా. వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములచేఁదద్భవంబులగు. (వర్ణలోపము.- భోజనమ్-బోనము. ఇటజకారమునకు లోపము; వర్ణాగమము.— రథః- అరదము. ఇచట "అ"యాగమము; వర్ణవ్యత్యయము.- శుచిః-చిచ్చు, కక్షః- చంక, చంద్రః-చందురుఁడు, సముద్రుఁడు-సంద్రము ఇవిసంస్కృతభవములు. ప్రియావిష్-పవడము, కాంస్యమ్-కంచు ఇవి ప్రాకృతభవములు.)

తద్భవిష్యము. సం. విణ. దైవపరము, ఏభ్యరాశి.

తనంతగలయతఁడు. వా. వి. నలువ: చూ, బ్రహ్మ. 1.

తనకన్నమిడినవాఁడు. అం. గయాపిండదానార్హులలో నొకఁడు.(ఇట్లు గయాపిండదానార్హులలో చేరెదువారు తనతోఁబుట్టువు, తనదాయాదులు, తనపెదతండ్రి, తనబిడ్డలు, తనభార్య, తనయన్నదమ్ములు లోనగువారు): చూ, గయాపిండదానార్హులు.

తనకలి. దే. వి. 1. చిక్కు, సంకటము: చూ, శోకము; విణ. 2. చిక్కుఁగలది; 3. చిక్కులఁబెట్టువాఁడు. ఉ, హరి. 3. ఆ. 133: చూ, సూచకుఁడు. 1. [కము.

తనకా, తనఖా. వా. వి. తాకట్టు: చూ, నావ

తనిక్, తనిఖీ. వా. వి. శోధన.

తనజన్మనక్షత్రము. అం. తానుపుట్టిననక్షత్రము, ప్రకాశింపఁజేయఁగూడనివగు పదునొకండింటిలో నొకటి: చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి. [మాలిలు.

తనతల్లి. అం. మాతలయిదుగురిలో నొకతె: చూ,

తనదీపమని ముద్దుపెట్టుకొనిన నోరుకాలును. లో. ఉదా.— "ఇంటిదీపమనుచు నిగిలించుకొని ముద్దు, పెట్టుకొన్న నోరుబెట్టుగాలు, నృపుల సమ్ముఖంబు నెనరు మించుచే జనవాఁడు మిగులఁ బరిభవంబునొందు." (కుచే లోపాఖ్యానము.)

తనము. సం. వి. అ. పుం. 1. చందనము: చూ, వాసన. 1; 2. చిత్రము: చూ, హృదయము, 2;

వై. అప. (1)=త్వమ్: భావార్థమునందు వచ్చెడు ఒకప్రత్యయము. "గొప్పతనము. చిన్నతనము." మెం. [పుత్రిక. 1.

తనయ. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు: చూ,

తనయుఁడు. సం. వి. అ. పుం. కొడుకు: చూ, పుత్రుఁడు. 1.

తనరారు. ద్వ. అ. క్రి. (తనరు + ఆరు) రూ-తనరు. 1. అతిశయించే: చూ, ముమ్మరించే; 2. ఉన్నతమగు, నిక్కు. భార. విరా. 1, ఆ. 162: చూ, పొడుగు. 6.

తనరు. వై. వి. 1. మంజులము: చూ, హృద్యము; అ. క్రి. రూ-తనరారు. 2. అతిశయించే. భాగ. ఆది. 7, ఆ. 180: చూ, ముమ్మరించే; 3: చూ, తనరారు. 2; 4. ఒప్పు: చూ, సమ్మతించే; 5.=తేనర్: చూ, విజృంభించే. భార. విరా. 2. ఆ. 133.

తనరుచే. వై. అ. క్రి. రూ- తనర్చు: చూ, రూ- తనరు. 2-3-4-5; అం. పేౖ. 6. తనరఁజేయు. లక్ష్మి. 4, ఆ. 8.

తనర్చు. వై. అ. క్రి. —పై.—

తనరుపు. వై. వి. రూ-తనర్పు. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. ఉన్నతము: చూ, పొడవు 2; 3. విశాలము: చూ, విస్తారము.1; 4: చూ, సంతోషము.

తనర్పు. వై. వి. —పై.— (పొడవునకు.—భార. సభా. 1, ఆ. 62; అతిశయమునకు.—భాగ. స్త్రీ. 1, ఆ. 88)

తనవఁటుస్సు. అం. తన యొండ్లు. పరీక్షింపఁజేయఁగూడనివగు పదునొకండింటిలో నొకటి: చూ, పరీక్షింపఁ జేయఁగూడనివి.

తనాబి. దే. వి. స్తంభములమీఁదిగోడకు క్రింద వేసెడు పెద్దపలక: చూ, మదనచేతులు.

తని. వై. విశ. 1. అల్పము. శై. 6, ఆ. 85: చూ, స్వల్పము; 2.=తనుః. అలఁతి: చూ, సూక్ష్మము. 4.

తనిమము. సం. వి. న్. పుం. 1. కార్శ్యము: చూ, అవస్థలు; 2: చూ, విస్తారము. 1; 3. శరీరత.

తనియు. దే. అ. క్రి: చూ, తృప్తిపడు.

తనియువాఁడు. దే. వి: ఆపోవువాఁడు. (సం. ప).—ఆప్యాయిత. [సాహిత్యము.

తనివి. దే. వి. రూ-తనువు. తృప్తి: చూ,

తనివిలేనివాఁడు. దే. వి: చూ, అతృప్తుఁడు.

తనివు. దే. వి: చూ, రూ-తనివి.

తనివెచ్చే. దే. వి. ఇసుమంతకాఁక: చూ, మందోష్ణము (చూ, వేఁడిమి.)

తనివోవు. దే. అ. క్రి. (తనివి + పోవు): చూ, తనియు.

తనిసను. దే. అ. క్రి. (తనివి + చేను) —పై.—

తనిసినవాఁడు. దే. వి: చూ, ఆప్యాయితుఁడు.

తను. దే. విశ. వృత్తియందు తనువుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. నిర్వ. 4, ఆ. 78.

తనుకాంతి. పా. దీనికి ఉపమానములు.—బంగరువు, మెఱుపుతీఁగె, కుందనము, పచ్చెపసుపుకొమ్ము.

తనుకు. దే. వి. 1. రూ-తనుకు. తాపము: చూ, సంతాపము; అ.క్రి. 2.కలుగు. భార.సభా.1, ఆ. 42: చూ, పుట్టు. 2; 3. జ్వలించే.భార. ఆది. 2, ఆ. 199: చూ, మండు.1; 4: చూ, పరికాశించే. ఉ. హరి. 4, ఆ. 89; 5.తపించు. చూ, సంతాపించే.

తనుగంధము. పా. దీనికి ఉపమానములు.—కర్పూరము, ఉత్పలము, పాటలపుష్పము, పద్మము, పువ్వు, మంచిగంధము, మొగలి

తనుజ. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు: చూ, పుత్త్రిక. 1.

తనుజుఁడు. సం. వి. అ. పుం. కొడుకు: చూ, పుత్త్రుఁడు. 1. [వారవారణము.

తనుత్త్రము. సం. వి. అ. న. కవచము: చూ,

తనుత్రాణము. సం. వి. అ. న. —పై.— (శిరస్త్రాణము శిరస్కము, ముఖత్రాణము దలవము, ఉదరత్రాణము నాగోదము, జంఘాత్రాణము మంఖణము, బాహుత్రాణము బాహులము, అంగులీత్రాణము గోధ.)

తనుత్వచ. సం. వి. చ్. స్త్రీ. —పై.—(ఇట్లు తనుత్వచము,తనుపత్త్రము.)

తనుపారు. దే. అ. క్రి. (తనుపు + ఆరు) 1: చూ, తృప్తిపడు; 2. చేల్లబడు. ఉ. హరి. 4, ఆ. 31: చూ, శైత్యించు.

తనుపు. దే. వి. ర్యూ-తన్పు. 1. ఇగము: చూ, శైత్యము: 2: చూ, సంతోషము; 3. పితృయజ్ఞము; 4.నజ్రికాంతి. ఆం, భా. తృ. 42: చూ, వెలుతురు. 1; 5. రూ-తన్పు-తనివి-తన్వి. భార. విరా. 1, ఆ. 310: చూ, సౌహిత్యము; 6: శైత్యోపచారము; 7.తడి: చూ, పదను. 2; ప్రే. 8. రూ-తన్పు-తనియఁజేయు.

తనుపత్రజాత. అం. దూతీచతుష్టయము నందలి మొదటిదానిలోని ఆఱింటిలో నొకటి: చూ, దూతీచతుష్టయము.

తనుభస్త్ర. సం. వి. ఆ. స్త్రీ: చూ, ముక్కు.

తనుమధ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. సన్నని నడుముగల ఆఁడుది: చూ స్త్రీ; ఛం. 3. ఒకానొక వృత్తము. ఒక్కొక్కపాదమునకు ఒకతగణము ఒకయగణముఁగలదై యాఱక్షరఛందమ్మునందుఁ బుట్టిన వృత్తము. ఉదా.— "కామించలి వానున్, కేమెంతయునలగన్, శ్యామా తనుమధ్యన్, భూమిన్ దయలొప్పన్.": చూ, వృత్తము. 1. [స్వేదము.

తనురసము. సం. వి. అ. పుం. చెమట: చూ,

తనురుహము. సం. వి. అ. న. రూ- తనూరుహము. 1. రోమము: చూ, వెంట్రుక. 1; 2. పక్షిఱెక్క: చూ, ఱెక్క.

తనువడు. ద్వా. అ. క్రి. (తనుపు + పడు) చేల్లనగు: చూ, శైత్యించు.

తనువు. సం. వి. ఉ. స్త్రీ. 1. రూ-తనుస్సు: చూ, శరీరము; 2. తోలు: చూ, చెర్మము; విశే. 3.=తని. చిన్న: చూ, స్వల్పము; 4. బక్క: చూ, పేలవము; 5. సన్నము. (విస్తరింపఁబడు సన్నని నూలుపోఁగు): చూ, సూత్రము. 1; అం. 6. ధ్యానములు పండ్రెండింటిలో నొకటి: చూ, ధ్యానములు.

తనువెచ్చ. దే. వి: చూ, రూ- తనివెచ్చ.

తనుహ్రదము. సం. వి. అ. న: చూ, ముష్టి.

తనూకృతము. సం. విశే: చూ, తెప్పము.

తనూజుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ- తనుజుఁడు.

తనూనపాత్తు. సం. వి. త్. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; అం. 2. గహీనతానము లుఏడింటిలోనొకటి: చూ, గహీనతానములు (చూ, తానములు. 2.) [చూ, తనుజుఁడు.

తనూభవుఁడు. సం. వి. అ. పుం. కొడుకు:

తనూరుహము. సం. వి. అ. న: చూ, రూ- తనురుహము.

తనూహ్రదము. సం. వి. అ. న: చూ, రూ- తనుహ్రదము.

తన్కు: చూ, రూ- తనుకు. 1.

తన్ను. దే. వి. 1. పాదతాడనము; స. క్రి. 2. అడుగుతాటించు, గుదిత్రోయు, తన్నుతాఁచు. (సం. వ)— అంఘ్రితాడించు; 3. ఒరయు: చూ, దువ్వు. 1.

తన్నుఁగోల. దే. వి. (తన్ను+కోల) ఏటవాలుగా పోటిపెట్టిన కోల: చూ, బోటు. 4.

తన్నుగట్టఁదాళ్ళుకృతానే తెచ్చుకొన్నట్లు. లో. స్వయంకృతాపరాధము. ఉదా.— "తన్నుగట్టఁదాళ్లుతానై, కొనివచ్చిన జోడయనుచుఁ గుదియించి కరంబునఁ బాశముఁగొని దాన ననధీశునిఁగట్టె ననురవర్యుండాజిన్." (కవికర్ణరసాయనము.)

తన్నుగన్నవాఁడు. అం. పితలు అయిదుగురిలో నొకఁడు: చూ, పితలు.

తన్నుగోడ. దే. వి. అండగోడ: చూ, ముట్టుగోడ. (చూ, మఱుఁగుగోడ.)

తన్నుబల్ల. దే. వి. ద్వారముయొక్క అరిఁగాళ్ల మీఁదవేసెడు పలక: చూ, మదనచేతులు.

తన్నుబిల్ల. దే. వి: చూ, బాలక్రీడ.

తన్నుమానినధర్మము-మొదట చెడ్డబేరము గలదా? లో. ఉదా.— "తన్నుమాని పరుల రక్షింపవలెననుట నీతికాదు. తన్నుమానిన ధర్మము- మొదట చెడ్డబేరము గలదా? యనులోకోక్తి విన్నాఁడవుగావా? (నీతిచంద్రిక- మిత్రలాభము)

తన్నులాడు. దే. అ. క్రి. (తన్నులు+ఆడు) ఒకరినొకరు తన్నుకొను.

తన్వు: చూ, రూ-తనువు.

తన్మనము. సం. వి. అ. పుం. ఏనుఁగు వెన్నెముకయొక్క మాంసాదిభాగము:చూ,హస్తి.

తన్మయము. సం. విణ. తత్స్వరూపమైనది.

తన్మాత్రము, సం. వి. అ. న. శబ్దాది-పంచతన్మాత్రములు.—శబ్దము,స్పర్శము,రూపము, రసము, గంధము.

తన్వి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. కృశించిన దేహముగల ఆఁడుది: చూ, స్త్రీ; దే.వి.(1)రూ-తనివి.తృప్తి. విజ. 2, ఆ. 109: చూ, సాహిత్యము; (2) ఒకానొకవృత్తము. ఒక్కొక్క పాదమునందు భ, త, న, స, భ, భ, న, యగణములు గలిగి పదునాలుగింట యతిగల ఇరువదినాలుగవ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.

తపతప. దే. వి. ఎక్కులు గుండెలులోనగునవి కొట్టుకొనుట యందగు ననుకరణము. కళా. 8, ఆ. 24: చూ, హూహూ,

తపతి. సం. వి. ఈ. స్త్రీ. శనితల్లి: చూ, వరి.

తపనతనయ. సం. వి. ఆ. స్త్రీ. 1. జమ్మి*; చూ, శమి; 2. యమునానది: చూ, నది.

తపనమణి. సం. వి. ఇ. పుం. సూర్యకాంతమణి: చూ, రత్నము. 1.

తపనము. సం. వి. అ. న. 1. తాపము: చూ, సంతాపము; 2. నాయికకు ప్రియవియోగకాలమందున్మథావేశముచేతగలిగెడు చేష్ట; చూ, సంయోగము; పుం. 3. వేసవికాలము, (జ్యేష్ఠ ఆషాఢ మాసములు): చూ, మాసద్వయము;4. నరకములాతింటిలోనొకటి.(పాపులనుదపింపఁజేయునది): చూ, నరకములు; 5. జీడి*:చూ, ఫల్లాతకి; 6. పిన్నవెల్లి *: చూ, శ్రీపర్ణము. 1;7.వెచ్చేన:చూ,వేఁడిమి.

తపనీయకము. సం. వి. అ. న. బంగారు;చూ, లోహము. 1.

తపనీయము. సం. వి. అ. న.—పై—

తపనుఁడు. సం. వి. అ. పుం. రూ-తపానుఁడు_తాపనుఁడు: చూ, సూర్యుఁడు.

తపము. సం. వి. అ. పుం. వా-తపస్సు. 1:చూ, తపనము. 3; వి. న. 2: రూ-తపస్సు, అక్షరము, జపము-రూ-జాపము, మంత్రావృత్తి, (తె.ప.).— కాక-రూ-కాక్రి, తబము; 3. రూ-తపస్సు. తపోలోకము: చూ, లోక

ము. 1; 4. రూ-తపస్సు. చాంద్రాయ
ణాది పుణ్యకర్మము (కృఛ్రాదికర్మ);
స్. పుం. 5. రూ-తపస్సు. శిశిరఋతువు
(మాఘ-ఫాల్గుణమాసములు); చూ, మాసద్వ
యము; 6. రూ-తపస్సు. మాఘమాసము:
చూ, మాసము. 1; 7 పక్షి: చూ, పక్షి.

తపసి. వై. వి. 1.=తపస్వి. జడదారి: చూ,
ముని. 1; 2. గార*. స్వా. 3, ఆ. 77:
చూ, హింగుది. [హిమాంశువు.

తపసికన్యాపతి. ద్వ. వి. చంద్రుండు: చూ,

తపసుండు. సం. వి. అ. పుం.—పై—

తపస్తంభుండు. సం. వి. అ. పుం. ఇంద్రుండు:
చూ, వేలుపుఱేండు.

తపస్తక్షుండు. సం. వి. అ. పుం.—పై—

తపస్థలి. సం. వి. ఈ. స్త్రీ. కాశీపట్టణము:
చూ, దేశము.

తపస్యా. సం. వి. ఆ. స్త్రీ. వ్రతానుష్ఠానము,
వ్రతచర్య (పనినిమిత్తము తిరుగులాడుట)

తపస్యము. సం. వి. అ. పుం. 1. ఫాల్గుణమా
సము: చూ, మాసము. 1; అ. న. 2, కుంద
పువ్వుము.

తపస్వి సం. వి. న్. పుం. 1.=తపసి-తబిసి.
తాపసుండు, వ్రతి: చూ, ముని. 1; విశే.
2. కనికరింపందగినవాండు.

తపస్విని. సం. వి. ఈ. స్త్రీ. 1. తాపసురాలు:
చూ, స్త్రీ; 2. కటుకరోహిణి*: చూ, కదు
లాదని; 3. జటామాంసి*: చూ, మాంసి. 1

తపస్సు. సం. వి. స్. న.=తబిసు-డబము: చూ,
రూ-తపము.

తపాత్యయము. సం. వి. అ. పుం. వర్షకాలము
(శ్రావణ-భాద్రపద మాసములు): చూ,
మాసద్వయము. [నుండు.

తపానుండు. సం. వి. అ. పుం: చూ, రూ-తప

తపారము. దే. వి. రూ-తపారు. ఒకరకము
కుళ్ళాయి: చూ, వస్త్రము.

తపారు. దే. వి.—పై.—

తపించు. సం. అ. క్రి. 1: చూ, సంతాపించు;
2: చూ, జపించు.

తపిసీలు. వా. వి. అరా, వివరము, రూ-తఫిసీలు.

తపువు. సం. వి. స్. పుం. 1. నిప్పు: చూ,
వహ్ని. 1; 2: చూ, తపనుండు.

తపేల. దే. వి. రూ-తపేలా-తప్పేల-తప్పేలా.
పచనపాత్రము: చూ, పాత్రము. 6.

తపేలా దే. వి.—పై.— [ఘండీరము. 2.

తపోధని. సం. వి. ఈ. స్త్రీ. చిత్తికూర*: చూ,

తపోధనుండు. సం. వి. అ. పుం. తపస్సే ధన
ముగా గలవాండు: చూ, ముని. 1.

తపోధనులను బ్రాహ్మణులు. పా. సూరతు-
దేశమున తపతీనదికి సమీపముననుండు
బ్రాహ్మణులు. శివాలయములందు పూజారు
లుగానుండి శివార్పిత ద్రవ్యముల భుజించె
దరు. భూమిని సాగుబడి చేసి జీవించెదరు.
ఋగ్వేదులు: చూ, బ్రాహ్మణులు. [ర్యుండు.

తపోవహుండు. సం. వి. హా. పుం: చూ, సూ

తపోలోకము. అం. ఊర్ధ్వలోకములు ఏడింటిలో
నొకటి: చూ, ఊర్ధ్వలోకములు (చూ,
అధోలోకములు. [దేశము: చూ, దేశము.

తపోవటము. సం. వి. అ. పుం. బ్రహ్మపుత్త్ర

తపోవృద్ధు. అం. వృద్ధులు ముగ్గురిలో నొకండు:
చూ, వృద్ధులు.

తప్తకాంచనము. సం. వి. అ. పుం. మేలిమి
బంగారము: చూ, లోహము. 1.

తప్తకుంభము. సం. వి. అ. పుం. తప్తకుంభమను
నరకము: చూ, నరకములు.

తప్తకృఛ్రము. సం. వి. అ. పుం. ఒకానొక
వ్రతము. మూండుదినాలు వేడినీరును,

మూఁడురోజులు వేఁడిపాలును, మూఁడు రోజులు వేఁడినేయియును, త్రాగి, మూఁడురోజులు ఏమియును త్రాగక ఉపవసించుట. (6 పలముల నీరును- 3 పలములపాలును- 1 పలము నేయియును త్రాగవలెను): చూ, కృఛ్రము.

తప్తతైలాంబున్యాయము. పా. కాగిననూనెపై నీటిబొట్టువేసిన భగ్గునమండునరీతి.

తప్తపాషాణకుండము. సం. వి. అ. న: చూ, తప్తకుంభము.

తప్తము. సం. విణ. తపింపఁజేయఁబడినది. కాఁచబడినది: చూ, శాణ. 2. [లోహము. 1.

తప్తరూపకము. సం. వి. అ. న. వెండి: చూ,

తప్తరూపము. సం. వి. అ. పుం.—పై.—

తప్తవాలుకము. సం. వి. అ. పుం. తప్తవాలుకమను నరకము: చూ, తప్తకుంభము.

తప్తశిలారోహణము. అం. బౌద్ధధర్మములలో నొకటి చూ, బౌద్ధధర్మములు.

తప్తశూర్మికుండము. సం. వి. అ. పుం: చూ, తప్తకుంభము.

తప్తసురాకుండము. సం. వి. అ. పుం.—పై-

తప్తాయఃపిండన్యాయము. పా. కాలిన యినుపగుండునకు పొగయుండదుగాని తక్కిన యగ్నిలక్షణములన్నియుఁ గలిగియుండునను రీతి.

తప్తాయసపత్రబిందున్యాయము. పా. కాలిన యినుపరేకుపై నీటిబొట్టుపడిన యెడల నామరూపములు లేక నశించునరీతి.

తప్తు. వా. వి. సింహాసనము: చూ, తక్తు.

తప్తుఁడు. సం. విణ. తాపయుక్తుఁడు.

తప్ప. దే. వి. 1. గింజపట్టని ధాన్యము: చూ, ధాన్యము; అవ్య. 2. కాక: చూ, వినా.

తప్పకనుజూచు. దే. స. క్రి: చూ, పాఱఁజూచు. అం, భా. తృ. 133.

తప్పకాయ. దే. వి: చూ, తప్ప. 1.

తప్పట. వై. వి.=తమ్మట: చూ, వీణె.

తప్పితము. వై. వి.=దంభ. రూ-తప్పిదము-తప్పు: చూ, నేరము (ద్వాయమని శ. ర.)

తప్పిదము. వై. వి.=దంభ (తప్పు + ఇదము) —పై.—

తప్పిదారి. జా. పొరపాటున. "ఈపరమగోప్యమో పుత్రియో పురంధ్రి తప్పిదారియొ యెఱింగింపఁ దరముగాదు." (పాండురంగమహాత్మ్యము) (వాడుక తప్పిజాఱిఅనియు)

తప్పిపోవు. ద్వ. వి: చూ, అసిపోవు.

తప్పు. వై. వి. 1.=దమ్భః: చూ, తప్పితము (దోషమని శ. ర.); దే. స. క్రి. 2. అతిక్రమించు, భార. అది. 3, ఆ. 14: చూ, దాఁటు. 6; అ. క్రి. 3. తక్కు. జై. 7, ఆ. 68: చూ, మిడివోవు; వై. అ. క్రి. 4. తప్పుచేయు.

తప్పుడు. వై. వి. తప్పుట: తప్పుదల. [పక్షి.

తప్పుడుగాయ. ద్వ. వి. ఒకానొకపక్షి: చూ,

తప్పుడువడు. వై. అ. క్రి. (తప్పుడు + పడు) 1.తప్పుపడు; 2. సరితప్పు. [ము. 1.

తప్పుత్రోవ. ద్వ. వి. తప్పుదారి: చూ, మార్గ

తప్పుదల. ద్వ. వి: చూ, తప్పుడు.

తప్పుదారి. ద్వ. వి: చూ, తప్పుత్రోవ.

తప్పుదెబ్బలు. ద్వ. వి. బ. 1. బడులయందు పాఠ్రిద్దుపోయి వచ్చినందులకై వచ్చిన క్రమముసుబట్టి బాలురను ఉపాధ్యాయులుకొట్టెడు ఒకటిరెండు (పిఱిచేక్కు) మొదలగు దెబ్బలు; వా.2. నేరనిస్థుకి విధించు దెబ్బలు.

తప్పెట. వై. వి. 1.=తమ్మట: చూ, వీణె;2. చూ, వాయసోలి*; 3. అడవిఉలవ*: చూ, సరటి.

తప్పేల. వా. వి: చూ, రూ-తపేల.

తప్పేలా. వా. వి.——పై.——

తఫావతు. వా. వి. మాటతేడా, భేదము, లోపము, తక్కువ. (తభావతుఅనియు)

తబక. దే. వి: చూ, తప్ప. 1.

తబము. వై. వి.=తపస్సు: చూ, తపము. 2.

తబిస. వై. వి.=తపస్వి. ఋషి: చూ, ముని. 1.

తబిసి. వై. వి.=——పై.——

తబుకు. దే. వి. 1. తాంబూలపాత్రము: చూ, పాత్రము.6; 2. పాత్రి: చూ, పాత్రము.6.

తబుసు. వై. వి=తపస్సు: చూ, తపము. 2.

తబేలా. వా. వి. గుఱ్ఱపులాయము.

తబ్బిబ్బు. దే. వి. తడఁబాటు. స్వా. 3, ఆ. 28: చూ, వ్యత్యయము.

తబ్దీలు. వా. వి. మార్పు.

తమ. సం. వి. ఆ. స్త్రీ. 1. రేయి:చూ, రాత్రి; వా. అప. (1) మీయొక్క. "తమసంబంధము."

తమంగము. సం. వి. అ. పుం; రూ-తమగము: చూ, మంచె. (మండపము అనికొందఱు)

తమకపడు. ద్వి. అ. క్రి. (తమకము + పడు) 1. త్వరపడు. జై. 2, ఆ. 22: చూ, సంభ్రమించు; 2. మోహించు, రూ-తమకించు-తమికొను-కమకు: చూ, వలచు. 3.

తమకము. దే. వి. 1. చెలిమి: చూ, స్నేహము. 1; 2. యువయువతి సంభృతప్రేమ: చూ, వలపు. 2; 2. త్వర. ఉ. హరి. 4, ఆ. 253: చూ, సంభ్రమము. 1.

తమకి. దే. విణ. (తమకము + ఇ) 1: చూ, వేగిరకాఁడు; 2: చూ, వలపుకాఁడు.

తమకించు. దే. అ. క్రి. 1: చూ, సంభ్రమించు; 2: చూ, వలించు. పంచ. నా. 2, ఆ. 11.

తమకు. దే. వి. 1. రీతి. పాండు. 3, ఆ. 79: చూ, విధము. 1; అ. క్రి. 2: చూ, వలించు.

తమగము. వై. వి.=తమంగః: చూ, తమంగము.

తమట. దే. వి. అగ్నిజ్వాల; చూ, వహ్ని. 1.

తమటము. సం. వి. అ. పుం.=తేమటః. రూ-తమ్మటము. 1. తప్పెట: చూ, వీణె; వై.వి. (1)=తమట. తప్పెట: చూ, వీణె.

తమము. సం. వి. న్. న.1. చీఁకటి: చూ, మేచకము. 1; 2. గుణములు మూఁడింటిలో నొకటి: చూ, గుణములు; 3. ఏడుపు: చూ, శోకము; పుం, న. 4. రాహుగ్రహము: చూ, రాహువు. 2; అం. 5. మేఘములు తొమ్మిదింటిలో నొకటి: చూ, మేఘములు.

తమరకము. సం. వి. అ. న. తగరము: చూ, లోహము. 1.

తమరము. సం. వి. అ. న.——పై.——

తమరు. దే. వి. రూ-తాము-తాను. తానునకు బహువచనము. (ఆత్మన్ శబ్దబహువచనము)

తమలపాకు. దే. వి. తములపుటాకు (ఏకారణముచేతనైనను చేఁబాలను నిలుపఁదలఁచినపుడు తమలపాకులను వెచ్చచేసి స్తనములమీఁదవేసినపాలుపుట్టకుండును. మాంసగ్రంథి సంబంధమగు ఉబ్బులను పోఁగొట్టును.): చూ, రూ-తములపాకు.

తమలపాకుతీఁగె. ద్వి. వి: చూ, నాగవల్లి.1.*.

తమలము. వై. వి.=తాంబూలమ్. రూ-తములము-తమ్మలము-తమ్ములము: చూ, వీడియము.

తమసము. సం. వి. అ. న. 1. చీఁకటి: చూ, మేచకము. 1; 2. ఒకనరకము: చూ, నరకములు; 3: చూ, నుయ్యి.

తమసుఁడు. వై. వి: చూ, తమస్సు. 4.

తమస్విని. సం. వి. ఈ. స్త్రీ. 1. త్రియామ: చూ, రాత్రి; 2. పసుపు: చూ, వర్ణము. 6-

తమస్సర్గము. అం. సృష్టిసర్గములు తొమ్మిదిం టిలో నొకటి: చూ, సృష్టిసర్గములు.

తమస్సు. సం. వి. స్. న. 1. రూ-తప-తమి: చూ, రాత్రి; పుం. 2 ధూళి:చూ, రేణువు. 1; 3. ముట్టు: చూ, రేతస్సు. 1; 4. రాహు గ్రహము: చూ, రాహువు. 2.

తమాము. వా. అప. బొత్తిగా; అంతయు.

తమాయించు. దే. అ. క్రి. 1. అడఁగు: చూ, సుక్కు-. 4; అ. క్రి. 2. స్తిమితమగు.

తమాలపత్రము. సం. వి. అ. న. 1. నొసటి బొట్టు: చూ, బొట్టు. 1; 2. మకరికా పత్రము: 3. చీఁకటిమ్రాను*: చూ, తమా లము. 1.

తమాలము. సం. వి. అ. న. 1: చూ, తమాల పత్రము. 1; పుం. 2. కత్తి: చూ, రిష్టి. 2; 3. ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము; 4: కాలస్కంధము, కృష్ణస్కంధము, తమా లపత్రము, తాపింఛము. (తెప).- చీఁకటి చెట్టు, చీఁకటిమ్రాను; 5. నేలయుసిరిక*: చూ, భూమ్యామలకి; 6: చూ, నిమ్మ*.

తమాసా. వా. వి. 1. గమ్మత్తు; 2. వేడుక; 3. ప్రజ్ఞ; 4. శక్తి;5 మాయ.(రూ-తమాషా.)

తమి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, తమస్సు.1; 2. చీఁకటి: చూ, మేచకము. 1; దే. వి. (1) త్వర. కళా. 5, ఆ. 44: చూ, సం భ్రమము. 1; (2) కుతూహలము. అచ్చ. అ. కాం. 117: చూ,వ్యసనము. 8;న.(3)కోరిక: చూ, వాంఛ; (4) చొక్కు-:చూ, వలపు.2.

తమిఁద. దే. వి. రూ-తమిఁదె-తవిఁద-తవ్విఁద. రాగిపైరు: చూ, సస్యము. 1; బ. 2. రాగు లు: చూ, ధాన్యము.

తమిఁదె. దే. వి. —పై.—

తమికొను. దే. అ. క్రి. 1. త్వరపడు: చూ, సంభ్రమించు; 2. కుతూహలపడు: చూ, సంతోషించు; 3. కోరు: చూ, వాంఛించు; 4. మోహపడు: చూ, వలచు. 3; పేర్చి. 5. తమికొల్పు, మోహపఱచు. అచ్చ. అర. కాం. 58.

తమిరె. దే. వి. కాఁడినడిమిచీల: చూ, శమ్య.

తమిస్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. చీఁకటిరేయి: చూ, రాత్రి; 2. చిమ్మచీఁకటి: చూ, మేచకము. 1.

తమిస్రము. సం. వి. అ. న. 1. చీఁకటి: చూ, మేచకము. 1; 2. కోపము: చూ, రోషము.

తముకు. వై. వి.=తమటము.తుడుము: చూ,వీణె. (దేశ్యమని శ. ర.)

తములపాకు. ద్వ. వి. (తములము + ఆకు): రూ- తములపుటాకు- తమలపాకు, ఆకు.

తములము. వై. వి.=తాంబూలమ్: చూ, రూ- తమలము.

తమోదీపన్యాయము. పా. దీపమున్నయెడల చీఁకటి యుండదనురీతి (దీపమును బట్టుకొని చీఁకటిని వెదకినరీతి)

తమోఘ్నుఁడు. సం. వి. అ. పుం. 1. నిప్పు: చూ, వహ్ని. 1; 2: చూ, సూర్యుఁడు; 3: చూ, హిమాంశువు; 4. బుద్ధుడు: చూ, బుద్ధుఁడు. 1; 5. కేశవుఁడు: చూ, విష్ణువు. 1; 6: చూ, శివుఁడు.

తమోనుత్తు. సం. వి. ద్. పుం. 1. నిప్పు: చూ, వహ్ని. 1; 2: చూ, హిమాంశువు; 3: చూ, సూర్యుఁడు; 4: చూ, దివిటి. [సూర్యుఁడు.

తమోనుదుఁడు. సం. వి. అ. పుం: చూ,

తమోపహుఁడు. సం. వి. అ. పుం: చూ, తమో ఘ్నుఁడు. 1—2—3—4.

తమోమత్తు. సం. వి. న్. పుం. చందురుడు:చూ, హిమాంశువు.

తమ్మ. వై. వి.1.=తాంబూలమ్. నమలిన తాం

బూలము, చెమ్మ, ఆపేలము: చూ, వీడియము (దేశ్యమని శ. ర.); దే. వి. 2. తంబ*: చూ, శింబ.

తమ్మంటు. దే వి. (తమ్మె + అంటు) చెవినగ. పాండు. 1, ఆ. 165: చూ, భూషణము. 2. (తమ్మెట్టు అనియు వాడుక)

తమ్మటము. సం. వి. అ. పుం. 1.=తప్పెట. రూ-తమటము. కళా. 7, ఆ. 69; వసు. 6, ఆ. 9: చూ, వీణె; వై. వి. (1)=తమట. —పై.—. (పురుషోత్తమకవీయము)

తమ్మతనుకు. దే. వి. తమ్మపడిగము: చూ, పాత్రము. 6. [పడిగె.—పై.—

తమ్మపడిగ. ద్వ. వి. రూ-తమ్మపడిగ-తమ్మ

తమ్మపడిగము. ద్వ. వి.—పై.—

తమ్మపడిగె. ద్వ. వి.—పై.—

తమ్మలము. వై. వి.=తాంబూలమ్. రూ-తమలము: చూ, వీడియము.

తమ్మళి. దే. వి: చూ, రూ-తంబళి.

తమ్మళి. దే. వి.—పై.—

తమ్మి. వై. వి. 1.=తామరసమ్. రూ-తామర: చూ, పద్మము. 1; 2. పద్మవ్యూహము; దే. వి. 3. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

తమ్మికంటి. ద్వ. వి. (తమ్మ + కన్ను) 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. కమలములవంటి కన్నులుగల ఆఁడుది: చూ, స్త్రీ; 3. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1. (ఇట్లు తామరకంటి.)

తమ్మికెంపు. ద్వ. వి: చూ, తమ్మితాయి.

తమ్మిగద్దియదళవాయి. ద్వ. వి. నలువ: చూ, బ్రహ్మ. 1. [పాం. 1, ఆ. 9.

తమ్మిచేక్కిలిగింత. ద్వ. వి: చూ, తమ్మిదొర.

తమ్మిచేట్టము. ద్వ.వి.-పై.- ఆం, భా. ప్ర.81.

తమ్మిచూలి. ద్వ. వి. పద్మయోని. భాగ. 1, స్కం. 19: చూ, బ్రహ్మ. 1.

తమ్మిదీవి. వై. వి. 1. పుష్కరద్వీపము: చూ, లంక. 1; అం. 2. ద్వీపములు ఏడింటిలో నొకటి: చూ, ద్వీపములు.

తమ్మిదొర. ద్వ. వి. పద్మినీవల్లభుఁడు: చూ, సూర్యుఁడు. [హిమాంశువు.

తమ్మిపగతుఁడు. ద్వ. వి. అబ్జారి: చూ,

తమ్మిపుట్టు. ద్వ. వి: చూ, తమ్మిచూలి.

తమ్మిబిడారంపు గరితమిన్న. ద్వ. వి: చూ, తమ్మియింటిగరిత.

తమ్మియ. దే. వి. రూ-తమ్మె. 1. చెవితమ్మె: చూ, భూషణము. 2; పలుపుతమ్మె: చూ, రూ-తమ్మె; 3. చెవియొక్క అడుగు భాగము. [లక్ష్మి. 1.

తమ్మియింటి గరిత. ద్వ. వి. పద్మాలయ: చూ,

తమ్మితాయి. ద్వ. వి. పద్మరాగమణి: చూ, రత్నము. 1. [దొర.

తమ్మివాల్గంటి మగఁడు. ద్వ. వి: చూ, తమ్మి

తమ్ముఁడు. దే. వి. రూ-తమ్మువాఁడు-తంబు: చూ, సహోదరుఁడు. (వృత్తియందు తమ్ము గమి-తమ్ముగుజ్జు-తమ్ముదోయి- తమ్ముపోత్రువు మొ.) [తుఁడు.

తమ్ముల పగవాఁడు. ద్వ. వి: చూ, తమ్మిపగ

తమ్ములము. వై. వి.=: చూ, రూ-తమలము. వై. 6, ఆ. 141.

తమ్ములవిందు. ద్వ. వి: చూ, తమ్మిదొర.

తమ్మువాఁడు. దే. వి: చూ, రూ-తమ్ముఁడు.

తమ్మె. దే. వి: చూ, రూ-తమ్మియ.

తయనాయతి. వా వి కాఁచికొని యుండుట: రూ-తయినాయితి. [యతి.

తయారు. వా. వి: చూ, సిద్ధము.

తయినాయితి. వా. వి: చూ, రూ- తయనా

తయిరు. వా. వి. రూ- తైరు: చూ, పెరుఁగు. 1.

తరంగన్యాయము. పా. ఒకదానివెంబడి నొకటి విడువకవచ్చునను రీతి.

తరంగప్రతిబింబన్యాయము. పా. తరంగము నందుఁ ప్రతిబింబించే సూర్యుఁడొక్కఁడైనను, ప్రతిబింబములు తరంగములయందుఁ జాల గాన్పించునను రీతి. [చూ, వీచి. 1.

తరంగము. సం. వి. అ. పుం.= తరగ. అల:

తరంగిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఏఱు: చూ, నది; అం. 2. భాషాంగములు పదునొకటింటిలో నొకటి: చూ, భాషాంగములు.(చూ, భాష. 1.)

తరండము.సం. వి.అ. పుం, న.1. ఓడ,ఏఱుదాఁటుపుట్టి. (అని కొందఱు):చూ, హోడము; 2. గాలపుదారము కట్టిన కొయ్యలోనగునది.

తరఁగ. వై. వి.= తరంగః: చూ, వీచి. 1.

తరక. సం. వి. ఆ. స్త్రీ. కోరింద : చూ, ముర్మరి. [వాదించే.

తరకటించే. వై. అ. క్రి.= తర్కించే: చూ,

తరకటింపు. వై. వి.= తర్కః:చూ,వాదము.1

తరకసము. దే. వి. రూ- తరకసా. అమ్ముల పొది. స్వా. 4, ఆ. 28: చూ, బాణము. 1.

తరకసా. దే. వి.1.___వై-___;2:చూ,తరకటింపు

తరక్షువు. సం. వి. ఉ. పుం: చూ, సివఁగి. 1.

తరగంపియ. దే. వి. రూ-తరగంపె. ఒకానొక అంపము: చూ, అంపము.

తరగంపె. దే. వి. ___వై.___

తరగతి. వా. వి. (తరము + గతి) 1. తరమును దెలిపెడు భాగము; 2, క్లాసు. “మాబడి యందు నాలుగు తరగతులు గలవు ”

తరగతిగుండ్లు. మి. వా. వి. బ. ఆఁడుదాని మెడనగ: చూ, భూషణము. 2.

తరటు. దే. వి. 1. రూ-తఱటు. చేబుకు:చూ, మునికోల. 2; 3. అశ్వాదుల శీఘ్రలంఘనము: చూ, హయము; 3. తోలునారి:చూ, మౌర్వి. 1.

తరణము. సం. వి. అ. న. 1. (ఏఱు మొదలైనవి) దాఁటుట: చూ, లంఘ; పుం.2.ఓడ: చూ, హోడము.

తరణి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ- తరము- తరి. తర్ణి, ఓడ: చూ, హోడము; 2. ఏఱు: చూ, నది; 3. దాఁటుట : చూ, లంఘ; 4. పిన్నగోరఁట *: చూ, మహాసహ; 5. కుమారియను మందు; 6: చూ, సేమంతి *; పుం. 7: చూ, సూర్యుఁడు; 8: చూ, సముద్రము. [చూ, వాసి. 4.

తరతమభావము. సం. వి. అ. న. తారతమ్యము:

తరతరము. దే. అవ్య. క్రి. విశ. 1. క్రమక్రమముగా. భార. ఆది. 2, ఆ. 4; 2. పరంపరగా.

తరపణ్యము. సం. వి. అ. న. అతరము, ఆవాపము. (తె. ప).___ ఓడకేవు, కేవు.

తరపణ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, మాలిమి. 3.

తరపు. దే. స. క్రి. 1. పోఁగొట్టు. భాగ. 6, స్కం. 89:చూ, భంగించే; వా. వి. 2.రూ- తరఫు. పక్షము, ఒకవైపు.

తరబడి. దే. వి. (తరము + బడి) రూ-తరము- 1: చూ, పురుషాంతరము: 2. మానము:చూ, తరము; 3. సామ్యము: చూ, సమానము. 2; 4. వరుస: చూ, పంక్తి. 1; 5. వస్తువు:చూ, సరకు. 2. [అనియు)

తరబియతు. వా. వి. నేర్పు (రూ- తరిఫియ్యత్తు

తరము. సం. వి. అ. పుం. 1. దాఁటుట: చూ, లంఘ; 2. పడవ, పుట్టి (అని కొందఱు): చూ, హోడము; 3. నిప్పు: చూ, వహ్ని.1: 4. చెట్టు: చూ, వృక్షము; న. 5. వడి: చూ, వేగము. 3; 6: చూ, మాంసము

7. బలము: చూ, శక్తి. 1; వా. 8. భూమి

తరము; దే. వి. రూ- తరబడి(1): చూ, తరబడి. 1. భార. ఆది. 4, ఆ.220; (2): చూ, తరబడి. 2. భార. ఉద్యో. 4, ఆ. 218; (3): చూ, తరబడి. 3. వసు. 1, ఆ. 41; (4): చూ, తరబడి. 4. స్వా. 4, ఆ. 40; (5): చూ, తరబడి. 5. విజ. 1, ఆ. 214; విణ. (6): చూ, శక్యము; (7): చూ, శక్తము. ఉ. హరి. 4, ఆ. 131; (8): చూ, సమానము. 2. వై. 3, ఆ. 156; (9): చూ, సంభ్రమము; (10): చూ, శైఘ్ర్యము. ఆం, భా. తృ. 15; (11) ఇద్దఱు మోయుబరువు.

తరమిడి. వా. వి. 1. శీఘ్రము: చూ, వేగము. 3; క్రి. విణ. 2: చూ, మఱిమఱి.

తరలము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-తరళము. 1; 2. సాలెవాండ్లపల్లె: చూ, దేశము; విణ. 3. మెఱయునట్టిది.

తరలి (తరళి). పా. ఒకానొక వృత్తము. ఒక్కొక్కపాదమునందు భ, స, జ, న, ర, గణములుగలిగి పదునొకటింట యతిగల పదునెనిమిదవ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము.(సులక్షణసారము 52 ప): చూ, వృత్తము. 1.

తరలిక. వా. వి: చూ, ప్రయాణము.

తరలు. దే. అ. క్రి. రూ-తర్లు. ప్రయాణమగు: చూ, వెళ్ళు. 3.

తరలుఁడు. సం. వి. అ. పుం. చూ, అంకుసుగాఁడు.

తరలుఁడు. వా. వి: చూ, తరలిక.

తరవరి. వై. వి.=తరవారిః. రూ_తరవలి_తరవళి. 1. పట్టాకత్తి. (ముప్పదియంగుళములకు మించినది) ఉ. హరి. 6, ఆ. 50: చూ, రిష్టి. 2; 2. కత్తి: చూ, రిష్టి. 2.(చూ, బాణము. 1.)

తరవలి. వై. వి.=___పై.___ఉ. హరి.4,ఆ.229.

తరవళి. వై. వి.=___పై.___

తరవాణి. దే. వి. కూటినీళ్ళు: చూ, శుక్తము.1.

తరవాయి. దే. వి. 1. కాలము: చూ, సమయము. 1; 2. ఉపక్రమము: చూ, యత్నము; 3. అనుక్రమము. భార. కర్ణ. 1, ఆ. 249: చూ, పరిపాటి; 4. ఆవృత్తి: చూ, తడవ; విణ. 5. మిగిలినది.

తరవారి. సం. వి. ఇ. పుం.=తరవరి-తరవలి-తరవళి: చూ, తరవరి.

తరవు. వై. వి.=త్వర. శీఘ్రము: చూ, వేగము.3.

తరసము. సం. వి. అ. న. పొల: చూ, మాంసము.

తరస్వి. సం. వి. న్. పుం. 1. పులి: చూ, శార్దూలము. 1; విణ. 2. బలిమిగలవాఁడు: చూ, లావరి; 3. వడిగలవాఁడు: చూ, వేగిరకాఁడు.

తరస్సు. సం. వి. స్. పుం. 1. బలిమి: చూ, శక్తి. 1; 2. వడి: చూ, వేగము. 3.

తరహా. వా. వి. రీతి: చూ, విధము. 1.

తరళ. సం. వి. ఆ. స్త్రీ. 1. కాఁపుడుగంజి: చూ, సాదము (1); 2. కల్లు: చూ, సుర. 1; పా. 3. రూ-తరళము. ఒకానొక వృత్తము. ఒక్కొక్కపాదమునందు న, భ, ర, స, జ, జ, గురువులుగలిగి పండ్రెండవయింట యతిగల ఏకోన వింశచ్ఛందస్సునందుఁబుట్టిన వృత్తము. (దీనినే ధ్రువకోకిల యనియు అందురు): చూ, వృత్తము 1.

తరళము. సం. వి. అ. పుం. 1. రూ-తరలము. హారమధ్య రత్నము: చూ, రత్నము. 1.(చూ, భూషణము. 2.); 2. నెమ్మి*: చూ, పంజులము. 2; 3: చూ, రూ-తరళ. 3; విణ. 4.=తల్లడము. చలించునది: చూ, చలితము. 3; 5. అనురాగముగలది: చూ, వల్లభము; 6. ప్రకాశించునది: చూ, శుభ్రము. 4.

తరళితము. సం. విణ. చలించినది, ప్రేంఖోలితము: చూ, చలితము. 3.

తరళేక్షణ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది:

చూ, స్త్రీ; 2. చలించే కన్నులుగల ఆఁడుది, క్రాలుగంటి: చూ, స్త్రీ.

తరాజే. వై. వి.=ఆరాచి. రూ-తరాసు: చూ, త్రాసు (దేశ్యమని శ.ర.) [చూ,హోడము.

తరాస్థువు. సం. వి. ఉ. పుం. ఒకానొకఓడ:

తరాలువు. సం. వి. ఉ. పుం.—పై.—

తరాసు. వై. వి.=: చూ, రూ-తరాజే. (దేశ్యమని శ. ర.)

తరి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఓడ:చూ,హోడము, 2: చూ, పొగ; 3. మబ్బు: చూ, మేఘము. 1; 4. మాగాని: చూ, భూమి. 1; 5. బట్టలులోనగు వానిపెట్టె; 6. ఓడతెడ్డు: చూ, పీలి. 2. (అగప); వై. వి. (1)=తృ. త్రచ్చుట: చూ, మధనము; వై. వి. బ. (2)=తరంగః. రూ-తఱి: చూ, వళి. 1.

తరించే. సం. స. క్రి. = తఱియు.1. సముద్రములోనగు వానిని ఓడలోనగు సాధనములచే దాఁటు: చూ, లంఘించే. 2;వా. 2. మోక్షమునొందు. "మీరాకచేమాపెద్దలుతరించిరి."

తరిక. సం. వి. ఆ. స్త్రీ. పడవ:చూ,హోడము.

తరికము. సం. వి. అ. పుం.—పై.—

తరికాఁడు. వై. విణ. త్రిచ్చువాఁడు.

తరిగంబము. వై. వి. (తరి + కంబము) చేల్లరాడు: చూ, దండవిష్కంభము.

తరిగట్టు. వై. వి. కవ్వంపుమల:చూ, పర్వతము.

తరిగట్టుత్రాడు. ద్వ. వి. శేషఫణి. సాం. తిర్య. 10: చూ, సర్పము.

తరిగడవ. వై. వి. (తరి + కడవ) మంథని, పెరుఁగు త్రిచ్చెడుకుండ:చూ, భాండము.3.

తరిగొండ. వై. వి. (తరి + కొండ): చూ, తరిగట్టు. కాశీ. 6, ఆ. 131. [హాలిని

తరిగొఱ్ఱు. ద్వ. వి.రూ-తఱిగొఱ్ఱు. లాంగలి*:చూ,

తరిగోల. ద్వ. వి. (తరి + కోల) కవ్వము: చూ, మంథానము. [నివేదనముచేయు.)

తరిచేట్టు. ద్వ. స. క్రి. (పెరుఁగు దేవతాదులకు

తరిటి. దే. వి. రెండుపెండెలు బిగించెడు గోనెచుట్ట. రూ-తరిటీ.

తరిటీ. దే. వి.—పై.—

తరిణి. సం. వి. ఈ. స్త్రీ. ఓడ:చూ,హోడము.

తరితీపు. ద్వ. వి. 1. అశ్రద్ధ. ఉ. రా. 6, ఆ. 51: చూ, మందెమేలము. 1; 2. ఉద్ధృతి. స్వా. 5, ఆ. 7: చూ, విలంబము. 1; 3. గర్వము. శశాం. 2, ఆ. 91: చూ, హంకారము; 4. చెలిమి: చూ, స్నేహము. 1, 5. కోరిక: చూ, వాంఛ.

తరితీపుసేయు. ద్వ. అ క్రి.(తరితీపు + చేయు.) 1. గర్వించే: చూ, హంకరించే; స. క్రి. 2: ఒప్పరికించే, కన్నడించే. (సం. ప.).-ఉపేక్షించే. [నూత్రము. 1.

తరిత్రాడు. ద్వ. వి. త్రిప్పుత్రాడు: చూ,

తరిదాలుపు. ద్వ. వి. (తరి + తాలుపు) మంథరపర్వతమునుధరించినవాఁడు,రూ-తరిదాల్పు. లక్ష్మీ. 1, ఆ. 54: చూ, విష్ణువు. 1.

తరిదాల్పు. ద్వ. వి.—పై.—

తరిపిదూడ. దే.వి.(రూ-తరుపు-తఱిపి-తఱుపు.) బష్కయము (ఆఱునెలల దూడ యనికొందఱును, ఏఁడాదివయస్సు చెల్లిన ఆఁడుదూడ యని కొందఱును): చూ, ధేనువు.

తరిపట్టు. దే. స. క్రి. (తరి + పట్టు) దేవతలనుద్దేశించి పెరుఁగును త్రిచ్చేకనిలుపు. ఉ. హరి. 4, ఆ. 308.

తరివె. దే. వి: మ్రానుచిలుకుట. రూ-తరుపడి-తఱిమెన.

తరీష. సం. వి. ఆ. స్త్రీ. ఓడ:చూ,హోడము.

తరుచే. వై. స. క్రి.= తఱు. రూ- తర్చుచిలుకు. భార. భీష్మ. 3, ఆ. 194: చూ, మథించే.

తరుచేట. దే. వి: రూ- తర్చుట-త్రిచ్చేట.

తరుణజ్వరము. పా. సప్తాహావధియను జ్వరము.

తరుణదధి. సం. ఇవి. న. ఐదుదివసముల పెరుఁగు: చూ, పెరుఁగు. 1.

తరుణము. సం. వి. అ. న. 1. కుబ్జపుష్పము. (ఇదె విరజాజిపువ్వు): చూ, విరజాజి; పుం. 2. ఆముదపుఁజెట్టు: చూ, వ్యడంబకము; విశే. 3. యౌవనముగలది, క్రోడె: చూ, పడుచేది, 4. క్రొత్తది: చూ, నూతనము; దే. వి. (1) కాలము: చూ, సమయము. 1.

తరుణి. సం. వి. ఈ. స్త్రీ. రూ- తలుని. 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. యౌవనముగల ఆఁడుది: చూ, స్త్రీ. [వయస్సు. 1.

తరుణిమ. సం. వి. న్. పుం. జవ్వనము: చూ,

తరుణుఁడు. సం. విశే. రూ- తలునుఁడు: చూ, యౌవనుఁడు. [చూ, వాయువు.

తరుతూలిక. సం. వి. ఆ. స్త్రీ. సుడిగాలి:

తరునలము. సం. వి. అ. పుం. ముల్లు: చూ, సితాగ్రము.

తరుపు. దే. వి. 1: చూ, తరిపిదూడ; 2.ముదురుతోరమల్లి*; 3.దృఢము:చూ, స్థైర్యము.1.

తరురాగము. సం. వి. ఇ. పుం. చిగురు: చూ, విద్రుమము. [చూ, శ్రీతాళము.

తరురాజము. సం. వి. అ. పుం. తాటిచెట్టు:

తరువడి. దే. వి: చూ, తరివె, కళా. 2, ఆ.15.

తరువాత. దే. వి. రూ- తరువాయి : చూ, పిమ్మట.

తరువాయి. దే. వి.—పై.—(రూ-తరవాయి) నిర్వ. 4, ఆ. 18. [వారి.

తరువారి. సం. వి. ఇ. పుం: చూ, రూ- తర

తరువు. సం. వి. ఉ. పుం. 1. చెట్టు: చూ, వృక్షము; అం. 2. స్వామ్యములు ఎనిమిదింటిలో నొకటి: చూ, స్వామ్యములు; దే. వి. (1) ఇయ్యవలసినధనాధికమును ఇమ్మని చేయుఁ నిర్బంధము: చూ, బలవంతము; (2) పెక్కుమందికలసి ఆయుధాదుల మోయుట (మోయించుట, లేక ఎత్తుట.) [చూ, స్త్రీ.

తరువుకత్తె. ద్వ. విశే. తరువువచ్చినది(ఆఁడుది):

తరువుకాఁడు. దే. విశే. తరువవచ్చినవాఁడు.

తరువోజ. పా. ఒకానొక వృత్తము. మూఁడింద్రగణములు, ఒక సూర్యగణము, మరల మూఁడింద్రగణము లొకసూర్యగణము 4-7 గణముల యాదియక్షరములు యతులు రెండు గలిగియుండును. ఉదా.— శతముఖ, ద్రుహిణాది- సకలద్యు, భవులు, సతతమీ,ప్సితసిద్ధి- చేనఁగొల్తు, రెదల.": చూ, వృత్తము.1.

తరుశాయి. సం. వి. న్. పుం. పక్కి: చూ, పక్షి.

తరెర. దే. వి. తలనొప్పి: చూ, శిరోభారము.

తర్కము. సం. వి. అ. పుం. 1. రూ- వితర్కము. ఊహ: చూ, హృల్లేఖము. 3; 2. అధ్యాహారము: చూ, హంసపాదము; 3.కారణము: చూ, హేతువు. 1; 4. కోరిక : చూ, వాంఛ; 5.= తరగటింపు (తర్కశాస్త్రము రెండు విధములు.— న్యాయశాస్త్రము, కణాదశాస్త్రము): చూ, కాణాదము (చూ, శాస్త్రము); 6: చూ, విచారణ.

తర్కారి . సం. వి. ఈ. స్త్రీ.= తక్కిలి*: చూ, వైజయంతి.

తర్కించే . సం. అ. క్రి. తర్కము చేయుఁ.

తర్కుటము. సం . వి. అ. న: (నూలు)వడుకుట: చూ, వడుకుడు.

తర్కుపీఠి. సం. వి. ఈ . స్త్రీ. రాటపుచెవి, రాటముయొక్క అడుగుచేట్టము (అనికొందఱు): చూ, వర్తని. [లము.

తర్కులాసకము. సం. వి. అ. పుం: చూ, ఝల్లో

తర్కువు. సం. వి. ఉ. పుం. (నూలువడికెడు) కదురు : కపాలనాలిక, కార్పాసనాలిక, తంతుకాష్ఠము. (తె.ప).—కదురు,తిక్కడి.

తర్కుశాణము. సం. వి. అ. న. కదురునూఱు సాన, సామకము: చూ, రాయి.

తర్చు. వై. స. క్రి: చూ, రూ- తరుచే.

తర్జనము. సం. వి. అ. న. 1: (తె. వ).— అదలుపు- రూ-అదల్పు, దట్టన; అం.2.హస్త క్రియలు ఇరువదింటిలో నొకటి:చూ, హస్త క్రియలు. [వేలు. 2.

తర్జని. సం. వి. ఈ. స్త్రీ. జొట్టనవ్రేలు: చూ,

తర్జించే. సం. స. క్రి: చూ, బెదరించే.

తర్జుమా. వా. వి. 1. భాషాంతరము; 2. విమ ర్శించి నిజమును తెలిసికొనుట.

తర్దువు. సం. వి. ఊ. స్త్రీ.= త్రెడ్డు, మ్రాని గరిటె: చూ, తండువు. 1-2.

తర్ణకము. సం. వి. అ. పుం. 1. అప్పుడు పుట్టిన దూడ: చూ, ధేనువు; 2. దిరిసెన *: చూ, శిరీషము.

తర్ణి. సం. వి. ఇ. పుం. 1. రూ- తరణి: చూ, హోడము; 2: చూ, సూర్యుఁడు.

తర్తనికము. సం. వి. అ. పుం. కాకిగూఁడు: చూ, సదనము. 1.

తర్తరీకము. సం. వి. అ. న: చూ, తర్ణి. 1.

తర్దువు. సం. వి. ఉ. పుం: చూ, సూర్యుఁడు.

తర్పణము. సం. వి. అ. న. 1. తనివి: చూ, సౌహిత్యము; 2. పితృయజ్ఞము; 3. ప్రీణ నము, తృప్తిపొందుట; 4. యజ్ఞకాష్ఠము; 5. తర్పణములు.— ప్రాతస్సంధ్యా తర్ప ణము.— సంధ్యాంతర్పయామి, గాయత్రీం తర్పయామి, బ్రాహ్మీంతర్పయామి, నిమృ జీంతర్పయామి; మాధ్యాహ్నికతర్పణము.- సంధ్యాంతర్పయామి, సావిత్రీంతర్పయామి, రౌద్రీంతర్పయామి, నిమృజీం తర్పయామి; సాయంకాల తర్పణము.— సంధ్యాం తర్ప యామి, సరస్వతీంతర్పయామి, వైష్ణవీంతర్ప యామి, నిమృజీంతర్పయామి అని త్రివి ధము.

తర్మము. సం. వి. న్. న. యూపస్తంభపుకొన.

తర్లు. దే. అ. క్రి: చూ, రూ- తరలు.

తర్షణము. సం. వి. అ. న. దప్పిగొనుట.

తర్షము. సం. వి. అ. పుం. 1. దప్పి: చూ పిపాస; 2. కోరిక: చూ, వాంఛ; 3. కడలి: చూ, సముద్రము; 4. తెప్ప:చూ, హోడము.

తర్షితుఁడు. సం. విణ. రూ-తృషితుఁడు. దప్పి గొన్నవాఁడు: చూ, సతృట్టు.

తర్షుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

తర్వాత. దే. వి: చూ, రూ-తరువాత. ఆం, భా. తృ. 73. [చూ, ధాన్యము.

తఱక. దే. వి. రూ-తలకపొల్లు-తబక, తప్పవడ్లు:

తఱచే. దే. వి. రూ-తఱుచే. 1. బాహుళ్యము- భార. భీష్మ. 2, ఆ. 188: చూ, విస్తారము. 1; విణ. 2 బహుళము: చూ, మొత్తము; 3. అధికము. స్వా. 3, ఆ. 84: చూ, హెచ్చు. 1. [ఒత్తు: చూ, మునుము.

తఱచేఁదనము. దే. వి. రూ-తఱుచేఁదనము.

తఱచేరోగముగల జాతకుఁడు. పా. అష్టమాధి పతిగాని, షష్ఠాధిపతిగాని లగ్నమున నున్న పుడును; చతుర్థాధిపతి రవికుజులతో గలిసి నను, పాపాంశల యందున్నను, శుభసంబం ధము లేనపుడును; లగ్నాధిపతి షష్ఠాష్టమ ద్వాదశములలోనుండి పాపులచేఁ జూడఁ బడినను తఱచే రోగవంతుఁడగును.

తఱటు. దే. వి. 1: చూ, రూ-తరటు. 1; 2. మోటుతనము. భార. అర. 1, ఆ. 300: చూ, మౌర్ఖ్యము; విణ. 3. మూర్ఖము: చూ,

మౌర్ఖ్యము; స. క్రి. 4. కశతోఁ గొట్టు: రూ- తఱటుగొను, తఱటుసేయు.

తఱటుగొను. దే. స. క్రి. (తఱటు + కొను): చూ, తఱటు. 4.

తఱటుసేయు. ద్వ. స. క్రి. (తఱటు + సేయు) —పై.—. పాండు. 1, ఆ. 163.

తఱతఱ. దే. వి. తత్తఱ: చూ, సంభ్రమము.1.

తఱతఱలాడు. దే. అ. క్రి.(తఱతఱలు + ఆడు) తత్తఱపడు: చూ, సంభ్రమించు.

తఱపి. దే. వి. 1: చూ, తరిపిదూడ; 2. యౌవనము. పాండు. 4, ఆ. 286:చూ, వయస్సు. 1; విశే. 3. లేఁతది. కాశీ. 1, ఆ. 123: చూ, లేఁత. 1.

తఱపియావు. దే. వి. (తఱపి + ఆవు) బహుకాలమునకు ముందీనినయావు, బష్కయణి: చూ, ధేనువు.

తఱలు. దే. అ. క్రి. 1: చూ,సలించు; 2:చూ, సంభ్రమించు; స. క్రి. 3. విడుచు: చూ, విసర్జించు.

తఱలుచు. దే. ప్రే. తఱలఁజేయు. రూ-తఱల్చు.

తఱల్చు. దే. ప్రే.—పై.—

తఱి. దే. వి. 1. రూ-తరి. కాలము: చూ, సమయము.1; 2. దగ్గఱ. అచ్చ.బాల,కాం. 146: చూ, సమీపము. 1; 3. త్రాడులోనగు వాని యొత్తెడురేఖ. కాశీ. 5, ఆ. 284; 4. వృత్తియందు తఱిమెన శబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము. తఱిగోడు మొ; వై. వి. బ. 5.=తరంగః: చూ, వళి. 1. (దేశ్యమని శ.ర.); 6.=తరంగః. అల: చూ, వీచి. 1.

తఱిగట్టుదారి. ద్వ. వి. వెన్నుఁడు. ఆం, సం. దే. 7: చూ, విష్ణువు. 1. [యత్నించు.

తఱిగొను. దే. అ. క్రి. (తఱి+కొను): చూ,

తఱిగొట్టి. ద్వ. వి: చూ, రూ- తరిగొట్టి*.

తఱిపడు. దే. అ. క్రి. ఒత్తుడుపడు: రూ- తఱివడు. [వెన్నెల.

తఱిపివెన్నెల. ద్వ. వి. పండువెన్నెల: చూ

తఱిమెన. దే. వి: చూ, తరివె. (దీనికి వృత్తియందంత్య వర్ణములోపించును:చూ, తఱి.4)

తఱిమెనఁబెట్టు. దే. స. క్రి. (రూ-తఱిమెనఁబట్టు) మ్రానుచిలుకు: చూ, మలుచు. 2.

తఱియఁబడు. వై. అ. క్రి.(తఱియన్ + పడు) తఱియు. (స్వార్థమునపడు) భాగ. విరా.- 4, ఆ. 213: చూ, సమీపించు.

తఱియు. దే. అ. క్రి. 1. —పై.— భార. విరా. 5, ఆ. 16; వై. స. క్రి. 2.= తౄ. అతిక్రమించు: చూ, దాఁటు. 6; 3.= తౄ.- దాఁటు. భార. అర. 6, ఆ. 111: చూ, తరించు. 1; 4.=. చూ, తరించు 2.

తఱివడు. దే. అ. క్రి: చూ, రూ-తఱిపడు.

తఱుఁగు. దే. అ. క్రి. 1. తగ్గు. భార. అర. 7, ఆ. 158; నిర్వ. 5, ఆ. 105: చూ, స్రుక్కు. 9; 2: చూ, తగ్గించు. [కాఁడు.

తఱుగరి. దే. వి. (తఱుగు+అరి) తఱుగు బేర

తఱుగాకు. దే. వి. (తఱుగు+ఆకు) కొయ్యగూర*: చూ, మారిషము.

తఱుగు. దే. వి. 1. అమ్మెడువానికిని గొనెడువానికిని నొకసరకును వెలకుదీర్చి తీసియిచ్చి వారివద్ద నూటికింతయని దీసికొను ద్రవ్యము.- (కమీషన్, రుసుము, బ్రోకరేజీ, లంచము ఇత్యాదులు); స. క్రి. 2. ఖండించు: చూ, సెలగు; 3. చించు. భార. అర. 2, ఆ. 157: చూ, ఛేదిల్లు. 1; అ. క్రి. 4: చూ, తగ్గించు. ఆం, భా. తృ. 98; 5. క్షతిచేయు. ఆం, భా. తృ. 132. [కము

తఱుగుబేరము. ద్వ. వి. అడిసాటా: చూ, వర్త

**తఱుచే.** దే. వి: చూ, రూ-తఱచే. [దనము.

**తఱుచేఁదనము.** దే. వి: చూ, రూ-తఱచే

**తఱుపు.** దే. వి. 1: చూ, తరిపిదూడ; 2. వజ్ర ప్రతినిధి: చూ, రత్నము. 1.

**తఱుము.** దే. అ. క్రి. 1. కవియు. భార. ఉద్యో. 4, ఆ. 150: చూ, వ్యాపించే: 2. త్వరపడు. భార. విరా. 1, ఆ. 147: చూ, సంభ్రమించే; స. క్రి. 3: చూ, వెంబడించి పరుగెత్తించే. భార. ద్రో. 1, ఆ. 331; 4: చూ, బలాత్కరించే; 5: చూ, తటిమెనఁబెట్టు; 6: చూ, వెళ్ళగొట్టు.

**తఱులమెకము.** ద్వ. వి. వలీముఖము. అచ్చ. యు, కాం. 197: చూ, వానరము.

**తఱులమోరమెకము.** ద్వ. వి.—పై— అచ్చ. యు, కాం. 81.

**తఱువు.** దే. అ. క్రి. 1. తగ్గు: చూ, సుక్కు. 9; స. క్రి. 2. ఖండించే: చూ, సెలగు.

**తఱుసలి.** దే. విణ. 1. ఉద్ధతుఁడు: చూ, పొగరుఁబోతు; 2. ఉద్ధతురాలు: చూ, స్త్రీ.

**తఱ్ఱి.** దే. విణ. రూ-తఱ్ఱు. నీచుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

**తఱ్ఱు.** దే. విణ.—పై.—

**తల.** దే. వి. 1. జిత్తు. భార. ఉద్యో. 1. ఆ. 75: చూ, యుక్తి; 2. చివర: చూ, సుద. 3; 3. గుంపు: చూ, సమూహము; 4. నెత్తి: చూ, శిరము. 1; 5. తలమీఁది వెండ్రుకలు; 6. పూనిక: చూ, యత్నము; 7. ముందుభాగము. భార. భీష్మ. 3, ఆ. 70: చూ, ముందఱ. 1; 8. మొత్తము. భార. శల్య. 1, ఆ. 100: చూ, వెరసి. 1; 9. ఎడ. వ్యవహారము: చూ, సత్యము. 1; 10. కాలము. నిర్వ. 7, ఆ. 31: చూ, సమయము. 1; విణ. 11. మొదటిది. భార. ఉద్యో. 4, ఆ. 268: చూ, మొదలు. 4; వై. వి. 12.=స్థలమ్. తావు: చూ, స్థానము. 1; 13. ఎఱుక. భార. భీష్మ. 2, ఆ. 258: చూ, సోడె; 14. పక్షము. భార. ఉద్యో. 2, ఆ. 135: చూ, ప్రక్క. 2; అం. 15. కళాస్థానములు పదునాఱింటిలో నొకటి: చూ, కళాస్థానములు.

**తలంటు:** చూ, రూ-తలయంటు.

**తలఁకించే.** దే. అ. క్రి. 1: చూ, సలించే; ప్రే.2. తలఁకఁజేయు.

**తలఁకు.** దే. వి. 1. రూ-తలరు: చూ, వెఱపు; 2. చలనము: చూ, లోలము; అ. క్రి. 3. చలించే. ఉ. హరి. 6, ఆ. 205: చూ, సలించే; 4: చూ, భయపడు. భార. ఆది. 8, ఆ. 8.

**తలఁగు.** దే. అ. క్రి.రూ-తల్గు-తలవు.తొలఁగు. భార. అర. 2, ఆ. 64: చూ, విరియు. 5

**తలఁగుడు.** దే. వి: చూ, విమోచనము.

**తలఁచే.** దే. స. క్రి. రూ-తల్చు-తలఁపుచేయు. 1. ఎంచే, ఊహించే: చూ, యోచించే; 2: చూ, ధ్యానించే; 3: చూ, స్మరించే.

**తలఁచేట.** అం. దశావస్థలలో నొకటి: చూ, దశావస్థలు.

**తలఁడు.** దే. వి. (రూ-తలఁకు-తలరు-తల్లడింపు-తల్లడము.) భయము: చూ, వెఱపు.

**తలఁదన్నుట.** జా. అతిశయించేట. "లోకము నందన్ను దలదన్ను వాఁడు లేకుండనే." "జ్ఞానదలదన్నం జేసునట్లు మించెననినం దప్పేమి యొప్పేయగున్." (కళాపూర్ణోదయము.)

**తలఁపు.** దే. వి. 1. గుండె. ఉ. హరి. 2, ఆ. 142: చూ, హృదయము. 2; 2. చింత. భార. అర. 7, ఆ. 128; అభిప్రాయము (అనికొందఱు) భార. సౌ. 1, ఆ. 45: చూ,

పశ్చాత్తాపము; 3. కోరిక. భార. విరా. 1, ఆ. 187: చూ, వాంఛ; 4. జ్ఞప్తి. కళా. 7, ఆ. 38: చూ, స్మృతి. 1; 5. భావన, తలఁచేట. భార. ఉద్యో. 1, ఆ. 7: చూ, యోచన. [సరస్సు. 1.

తలఁపుకేళాకూళి. ద్వ. వి. మానస సరస్సు: చూ,

తలఁపుచేయు. దే. అ. క్రి. భావించే: చూ, యోచించే. [ఘుఁడు.

తలఁపుమోలి. దే. వి. భావజుఁడు: చూ, మన్మ

తలఁపుమానికముగలాఁడు. ద్వ. వి. ఇంద్రుఁడు. సాం. దే. 11: చూ, వేలుపుఱేఁడు. (ఇట్లు తలఁపుఱాయి సంతరించినదొర.)

తలఁపుమిన్న. ద్వ. వి. చింతామణి: చూ, రత్నము. 1. (ఇట్లు తలఁపురతనము-తలఁపుఱాయి.)

తలఁపుసాకిరి. ద్వ. విణ. ఈకార్యము నీవటెంగి యొంగుమని పలుమాఱు వాదిచే తెలిపింపఁబడినసాక్షి, స్మారితుఁడు: చూ, సాక్షి.

తలఁబట్టుట. జా. సమగ్రముగాఁ దెలియుట. "చేదివిన పురాణములన్నియు నాకు దలఁబట్టిపోయినవి. (ధర్మజ రాజసూయము)

తలఁబ్రాలు. ద్వ. విణ. (తలన్ + ప్రాలు): చూ, సేసఁబ్రాలు.

తలకట్టు. దే. వి. 1. కిరీటము: చూ, సీసకము 1; 2. తలచుట్టు: చూ, పాగ. 2. (చూ, వస్త్రము.); 3. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము; 4. పాగకట్టుట: చూ, తలచుట్టు. 1; 5. అకారము యొక్క రూపాంతరము: చూ, వర్ణము. 1; 6: చూ, శ్రేష్ఠుఁడు; విణ. 7. ముఖ్యమైనది: చూ, శ్రైష్ఠ్యము.

తలకడచు. దే. స. క్రి. తలమీఱు. భార. భీష్మ. 2, ఆ. 245: చూ, దాఁటు. 6.

తలకపోల్లు. ద్వ. వి. గింజపట్టనివడ్లు: చూ, ధాన్యము. [మత్స్యము. 1.

తలకప్ప. దే. వి. ఎరచిల్లపులుఁగు: చూ,

తలకాఁడి. దే. వి. కాఁడికిముందటికాఁడి, ప్రాసంగము: చూ, యుగము. 5.

తలకాయ. దే. వి. తల. హరిశ్చ. 3, ఆ. 91: చూ, శిరము. 1.

తలకూడు. దే. అ. క్రి. 1: చూ, సిద్ధించే. భార. అర. 7, ఆ. 316; ప్రే. 2. తలకూర్చు. పంచ. నా. 1, ఆ. 242.

తలకడవు. దే. విణ. 1: రూ-తల్లకడవు, తలక్రిందు- రూ-తల్లక్రిందు. (సం. వ.)— అధోముఖము; 2. అవరోహణ క్రమము గలది. రూ-తల్లకడవు, తలక్రిందు-రూ-తల్లక్రిందు: చూ, విలోమము.

తలకొట్టుట. జా. పరాభవముచేయుట, నిర్జీవముచేయుట "కట్టా ! నాకుఁ దలకొట్టిన యట్టుల నట్టిపలుకులు నీయెడఁబుట్టఁజేను నే" (ధర్మజ రాజసూయము.)

తలకొట్లమారి. దే. వి. (తలకొట్లు + మారి) 1. శిరచ్ఛేదనము పొందినవాఁడు, దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. అవినీతుఁడు: చూ, సముద్ధతుఁడు.

తలకొను. దే. అ. క్రి. 1. కలుగు: చూ, పుట్టు. 2; 2: చూ, యత్నించే; స. క్రి. 3. తాల్చు చూ, వహించే; ప్రే. 4. తలకొల్పు. కళా. 8, ఆ. 244.

తలకొను తెంచే. దే. అ. క్రి. (తలకొను + తెంచే): చూ, తలకొను. 1. (స్వార్థమున తెంచే) భార. ఆది, 3, ఆ. 191.

తలకొరివి. దే. వి. అపరకర్మము చేయువాఁడు (తలగోరు పట్టినవాఁడు) శవము ఱొమ్మున నుంచెడు నిప్పు: చూ, వహ్ని. 1.

తలకోల. దే. వి. సాధువుకాని యావును పిదుకు

నపుడు కొనను త్రాడుకట్టి దానికొమ్ములకు తగిలించి పట్టుకొనెడు కోల.

**తలకోలు.** దే. వి. తలకొనుట.

**తలకిందగుట.** జా. వ్యత్యస్తమగుట. [కిడపు.

**తలకిందు.** దే. విణ రూ-తల్లకిందు: చూ, తల

**తలగడ.** ద్వ. వి. (తల + కడ) 1. ఉపధానము. రూ-తలయంపి- తలాట - తలాటి - తలాడు-తలాడ-తలాపి- తలాపు-తల్లడ-తల్లపి:చూ, లోడు; 2.(పండుకొనునపుడు) తలయుంచేకొనెడు దిక్కు: రూ- తలయంపి-తలాట-తలాటి- తలాడు-తలాడ- తలాపి-తలాపు-తల్లడ-తల్లపి: చూ, హరిత్తు.

**తలగడుగు.** దే. వి. (తల+కడుగు): చూ, తలయంటు. 1. పాండు. 3, ఆ. 9.

**తలగాము.** ద్వ. వి. రాహువు:చూ,రాహువు. 2

**తలగిల్లి మొలవేయుట.** జా. తల త్రుంచి పాతిపెట్టుట. అనగా నాశనము చేయుట. "సన్నేమో మీరు తలగిల్లి మొలవేయుదురని భీతిల్లబోను." (ధర్మజరాజసూయము)

**తలగుంజె.** ద్వ. వి. నిట్టరాడు:చూ,స్తంభము. 1.

**తలగోరుపట్టుట.** వా.వి. అపరకర్మ చేయువాడు శవముతో నిప్పుతీసికొనిపోయి శవము బొమ్మన నిప్పుముట్టించి కర్మచేయుట. (ఉత్తర సర్కారులలో వాడుక.)

**తలచేమురు.** దే. వి. కమ్మనూనియ: చూ, స్నేహము. 2.

**తలచావడి.** దే. వి. అజారము, ఇంటిముందటి చావడి: చూ, హజారము (చూ,సదనము.1.)

**తలచీల.** దే. వి. మీటను మునసను జేర్చి బిగించెడు చీల: చూ, శూలము.

**తలచుట్టు.** దే. వి. 1. పాగకట్టుట: భార. విరా. 5, ఆ. 210 చూ, తలకట్టు. 4; 2. పాగ: చూ, తలకట్టు. 2. (చూ, వస్త్రము)

**తలచూపు.** దే. అ. క్రి. 1. ఎదుర్కొను: చూ, మోహరించు; 2. తోచు: చూ, పొడచూపు.

**తలడించు.** దే. అ. క్రి. (రూ-తలడిల్లు-తల్లడకుచు- తల్లడపడు- తల్లడిలు- తల్లడిల్లు-తల్లడించు-తలరు-తలకు-తలకించు.)చలించు: చూ, సలించు.

**తలడిల్లు.** దే. అ. క్రి.—పై—

**తలతల.** దే. అవ్య. మనుష్యునికి మనుష్యునికి.

**తలతలము.** వా.అవ్య. తొలగుము తొలగుము.

**తల తాకట్టు పెట్టుట.** జా. తానమ్ముడువోవుట. "ఎచ్చటనో తల తాకట్టుపెట్టి తెచ్చి." (ధర్మజరాజ సూయము)

**తలతిక్క.** వా. వి. పట్టినపట్టు వదలకుండుట.

**తలత్రాడు.** దే. వి. ఎద్దుకొమ్ములకు గట్టెడు కుచ్చులతోలు త్రాడు: చూ, సూత్రము. 1.

**తలదువారము.** ద్వ. వి. తలవాకిలి. అచ్చ. అ, కాం. 10: చూ, హజారము (చూ, సదనము. 1.) [లెండు:దొంవు.

**తలనట్టు.** దే. వి. వేరుపురుగు కొటికి మోవు

**తలనొచ్చు.** దే. అ. క్రి: చూ, ఏర్చు. 1.

**తలనొప్పి.** వా. వి: చూ, తరెర.

**తలపట్టులు పట్టుకొనుట.** జా. వివాదపడుట, జుట్టు పట్టుకొని కయ్యమాడుట. "తమలోదాము తలపట్టులు పట్టుకొనుచు కష్టనష్టముల పాలగుదురు." (ధర్మజ రాజసూయము); "లోదలపట్లు పట్టుకొని కుయ్యోయ్యయంచు మొట్టోయటంచును క్షోభిల్లుచు." (చాటుధార.)

**తలపట్లు.** జా. సిగపట్లు. "వాక్యోపవాక్యంబులం, గాకై ముందలపట్లకుం దొడగిరా కళ్యాణ వేదిస్థలిన్." (పాంచాలీ పరిణయము)

**తలపడు.** దే. స. క్రి. 1. ఎదిరించు భార. ద్రో. 5, ఆ. 118: చూ, ప్రతిఘటించు;

2. తాఁకు. భార. విరా. 3, ఆ. 184; భార. శల్య. 2, ఆ. 267: చూ, స్పృశించు; అ. క్రి. 3. ప్రారంభించు. జై. 7, ఆ. 178: చూ, యత్నించు; 4. ఏర్పడు: చూ, సిద్ధించు.

తలపాగ. వా. వి: చూ, పాగ. 2.

తలపాటు. ద్వ. వి. 1. ప్రారంభము. నిర్వ. 10, ఆ. 11: చూ, యత్నము; 2. ఎదిరించుట: చూ, లూటీ. 4.

తలపాలు. వా. వి. 1. తలపైపు; 2. పుట్టి. అం, సం. మా. 28: చూ, శల్యము. 1.

తల పుండ్లు గడగుట. జా. సహాయ సంరక్షణాదులు చేయుట. "తలపుండ్లు గడిగించి తను బ్రదికించె,గాయడవి జోరాహతుండయినఁ దెచ్చి." (పాండురంగ మహాత్మ్యము).

తలపుష్పపుటము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

తలపూ వాడకయుండుట. జా. ఆయాసపడకుండుట. "తలపూ వాడకయుండుము." (పారిజాతాపహరణము.)

తలపెట్టు. దే. అ. క్రి. 1 ప్రారంభించు. భార. కర్ణ. 3, ఆ. 115; చూ, యత్నించు; స. క్రి. 2. ప్రస్తాపించు. శా. 5, ఆ. 57: చూ, వచించు; ప్రే. 3. తలపడఁజేయు, ఎదిరింపఁజేయు.

తలపొలము. దే. వి. పొలిమేర వెంబడినున్న పొలము. భార. ఉద్యో. 2, ఆ. 13: చూ, భూమి. 1.

తలపోఁత. దే. వి. 1. చింత: చూ, తలఁపు. 2[illegible]ోచన, విచారము. భార. ఉద్యో. [illegible]: చూ, యోచన.

తలప[illegible]. వి. అ. పుం. తంగేడు*: చూ, హేమపుష్పకము.

తలపోయు. దే. అ. క్రి. (తలఁపు+పోయు.) 1: చూ, యోచించు; 2: చూ, పశ్చాత్తాపపడు; 3. పురాతనవిషయములు ఆడిపోసికొనుచు ఏడ్చు.

తలప్రాణము తోఁకకు వచ్చుట. జా. ప్రాణాంతమునకు వచ్చుట. "పాముతల నణుక ప్రాణము తోఁకబట్టును."

తలబంటి. దే. వి. శిరఃప్రమాణము: తలమునుక-రూ-తలమున్క. [7, ఆ. 103.

తలబీకినకాయ. దే. విశే. కలఁతనొందినది. జై.

తలబీకరకాయ. వా. విశే.——పై.——

తలమాటు. దే. వి. చేటు. నిర్వ. 9, ఆ. 66: చూ, రక్త.

తలమానికము. ద్వ. వి. 1. అలంకారార్థము శిరమునందుంచుకొనెడు రత్నము: చూ, రత్నము. 1; విశే. 2: చూ, శ్రేష్ఠము.

తలమించు. దే. అ. క్రి. ముందుమించు.

తలమిగులు. దే. అ. క్రి. ముందుమిగులు. భార. ద్రో. 1, ఆ. 376.

తలమీఁదివారు. జా. తనపై యధికారులు, తనకంటె నెక్కుడువారు. [4, ఆ. 281.

తలమీటు. దే. అ. క్రి. ముందుమీటు. పాండు.

తలము. సం. వి. అ. న. 1. వింటిదెబ్బ తగులకుండ చేతికి తొడుగుకొనెడి అస్త్రము: చూ, వారవారణము; 2. అడవి: చూ, విపినము; 3. కారణము: చూ, హేతువు. 1; 4. పాతాళలోకము: చూ, లోకము. 1; పుం. న. 5. స్వరూపము: చూ, రూపు. 3; 6. క్రిందిభాగము: చూ, దిగువాటు; 7. రూ-తాలము, కాళ్లు చేతుల క్రిందిభాగము; 8. తాటి*: చూ, శ్రీతాళము; 9.[illegible]వినవేళ్లుగల అఱచేయి: చూ, హస్త[illegible]కత్తియొక్క పిడి: చూ, పిడి; 1[illegible] చేతి తంతిమీటు: చూ, స్వరము. 2;

12. అఱచేతి దెబ్బ, చెంపదెబ్బ (అని కొందఱు); న. 13, ఆలవాలము: చూ, పాదు. 1; పా. 14. త + ల. ఉదా:=—దామోదర. (చూ, ఉపగణములు.); దే. వి. (1) చోటు: చూ, స్థానము. 1; (2): పీతము-రూ-పీఠము: (సం. ప).—అరఘట్టము, ఉద్ఘటనము-రూ-ఉద్ఘాటనము, ఉద్ధరణి-రూ-ఉద్ధరిణి, ఘటీయంత్రము-రూ-ఘటీయంత్రము; తద్వి.-(ఎ) మళ్ళకునీళ్ళెత్తెడు తాటిదోనె. (తె.ప).-కారెము;(బి) గిలక.-(తె. ప).- కప్పి, గిలక; (సం. ప).-ఉద్ధరణి-రూ-ఉద్ధరిణి; విణ. (3) సాధ్యము. సా. 2, ఆ. 12: చూ, శక్యము.

తలముఖము. అం. నృత్తహస్తములు ఇరువదితొమ్మిదింటిలో నొకటి: చూ, నృత్తహస్తములు.

తలముదప్పు. దే. అ. క్రి. (తలము + తప్పు) అశక్యమగు: డెప్పరించే.

తలమునక. దే. వి. రూ-తలమున్క. 1. శిరస్స్నానము: చూ, స్నానము. 1; 2. శిరఃప్రమాణము. విజ. 3, ఆ. 15: చూ, తలబంటి.

తలమున్క. దే. వి.—పై.—

తలముళ్ళు. దే. వి. బ. 1. వేటకాని సాధనము: చూ, వాగుర; 2. దొంగయొక్క సాధనము; చూ, ములుబంతి; వా. 3. జోట్టుముళ్ళు.

తలయంటు. దే. వి. (తల + అంటు) 1. తలమీఁద (నూనెపెట్టి) రాచేట.రూ-తలంటు: చూ, స్నానము. 1; అ. క్రి. 2. తలమీఁద (నూనెపెట్టి) రాచే. రూ-తలంటు; చూ, రుద్దు. 1; వా. 3. నెత్తికొట్టు. "దొంగఆమె నగలను తలయంటి దొంగిలించెను" (ఉత్తర సర్కారులలో వాడుక.)

తలయంపి. దే. వి. రూ-తలాఁపి: చూ, తలగడ. 1. భార, ఉద్యో. 1, ఆ. 88.

తలయేరు. దే. వి. తలనొప్పి: చూ, శిరోభారము.

తలయేఱు. దే. వి. గగనగంగ: చూ, నది.

తలయొత్తు. దే. అ. క్రి. 1: చూ, వర్థిల్లు; 2: చూ, మొలకెత్తు. పాండు. 2, ఆ. 52.

తలరు. దే. వి. 1. భయము. అం, భా. ప్ర. 133: చూ, వెఱపు; అ. క్రి. 2. చలించే. భార. సభా. 1, ఆ. 244; చూ, సలించే; 3. ఒప్పు: చూ, సమ్మతించే; 4. చింతించే. భార. ఉద్యో. 1, ఆ. 118: చూ, పశ్చాత్తాపపడు; 5. కలఁగు. భార. అర. 7, ఆ. 340: చూ, సంక్షోభించే; 6: చూ, సంభ్రమించే. అచ్చ. యు, కాం. 473.

తలలోనాలుక. జా. అత్యంతమైత్రి. (అవినాభావ సంబంధము) "తలలోపల నాలుక పూ, సలలోదారంబు." పాండు. 3, ఆ. 53.

తలవంపు. దే. వి. 1. తలవంచేట; 2. మానభంగము.

తలవకారము. అం. ఉపనిషత్తులు పదింటిలో నొకటి: చూ, ఉపనిషత్తులు.

తలవరి. వై. వి.=దళవర. రూ-తలారి. దొంగలఁ బట్టుబంటు: చూ, రక్షకుఁడు.

తలవాకిటను మెలంగు చెలువ. ద్వ. వి: చూ, సరస్వతి.

తలవాకిలి. దే. వి. ఇల్లులోనగువాని మొదటి ద్వారము: చూ, హజారము (చూ, సదనము. 1.)

తలవాడి. దే. వి. రూ-తలవాడు-తలవాడె, దవ, ఇక్ష్వగ్రము: చూ, వాడెదవ.

తలవాడు. దే. వి.—పై.—

తలవాడె. దే. వి.—పై.—

తలవిడి. దే. వి. తలఁటికిన తాటిచెట్టులోనగు తృణద్రుమముయొక్క తలతుండు.

తల విలాసితము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

తలవీడు. దే. వి. 1. పురఃప్రదేశము; 2. సమీప ప్రదేశము.

తలవు. దే. అ. క్రి. రూ-తలఁగు. 1. తొలఁగు:చూ, విరియు. 5; అం. ప్రే. 2.రూ-తలఁగు. తొలఁగించు.

తలవెఱ్ఱి. జా. బుద్ధిమాంద్యము."మ.తలవెఱ్ఱిపచేరింప నేటికి సమిద్ధానంబు దానంబు." పాండు. 4. ఆ. 98.

తలసంఘటితము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

తల సంస్ఫోటితము. అం.—పై—

తలసాల. ద్వ. వి: చూ, తలదువారము.

తలా. దే. అవ్య. క్రి. విణ. చెటి. ప్రభా. 5, ఆ. 89: చూ, మిథము.

తలాఁడు దే. వి: చూ, రూ-తలగడ. 1—2.

తలాఁపి. దే. వి. (తల + అఁపి) రూ- తల్లఁపి: —పై.—(దిండునకు-ఉ,హరి.5,ఆ. 204.)

తలాఁపు. దే. వి.—పై.—

తలాజీయ బ్రాహ్మణులు. పా. శుక్లయజుర్వేదులు. మాధ్యందిన శాఖవారు: చూ, బ్రాహ్మణులు.

తలాట. దే. వి: చూ, రూ-తలగడ. 1—2.

తలాటగుమ్మము. వా. వి. సింహద్వారము.

తలాటము. దే. వి. (తల + ఆట) 1. పికిలిపిట్టఱెక్కలు లోనగువానిచే నేర్పఱచి గుజ్జము నెత్తిని నిలువుగా నమర్చెడుతురాయి, లేవ. స్వా. 4, ఆ. 28: చూ, భూషణము. 2; వా. 2. తల: చూ, శిరము. 1; 3. జీవనము. "నీతలాటము సుఖముగా జరుగును"

తలాటి. దే. వి. చూ, రూ-తలాట.

తలాడ. ద్వ. వి.—పై.—

తలాతలము. సం. వి. అ. న. ఏడవక్రిందిలోకము, అధోలోకములు ఏడింటిలో నొకటి: చూ, అధోలోకము.

తలారి. వై. వి.=పళివర: చూ, రూ-తలవరి.

తలారించు. దే. అ. క్రి. మరలు: చూ,వట్రిల్లు

తలారిదొర. ద్వ. వి: చూ, కొత్వాలు.

తలి. దే. వి: చూ, రూ-తల్లి (1).

తలికె. దే. అవ్య. ముందు: చూ, ముందఱ. 1.

తలిమము. సం. వి. అ. న. 1.=తలిపము- తడిమము. దూదిపఱుపు: చూ, శయ్య. 1; 2. మేలుకట్టు:చూ,వితానము; 3. ఱాతికట్టిన పునేల: చూ, భూమి. 1; 4. కత్తి: చూ, రిష్టి. 2; 5. రమ్యము:చూ, హృద్యము; విణ. 6. మెత్తనిది: చూ, మృదువు; 7. కుట్టిమము: చూ, భూమి. 1.

తలియ. వై. వి.=స్థాలికా-స్థాల. రూ-తలిగ-తళియ-తెలిగ-తెలియ-తెల. భోజనపాత్రము: చూ, పాత్రము. 6.

తలిరు. దే. వి. చిగురు. భార. భీష్మ. 3,ఆ.223: చూ, విద్రుమము.

తలిరుచు. దే. అ. క్రి. రూ-తలిర్చు. 1: చూ, పల్లవించు; 2: చూ, సంతోషించు; 3:చూ, ముమ్మరించు. [శూద్రుఁడు.

తలిరుదాసరి. ద్వ. వి. ఒకానొకదాసరి: చూ,

తలిరుదిండి. దే. వి. (తలిరు + తిండి) కోయిల. విజ. 3, ఆ. 39: చూ, పికము.

తలిరుఁబోఁడి. దే. వి. (తలిరు + పోఁడి) 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. చిగురువలె మనోజ్ఞాంగాలగు ఆఁడుది: చూ, స్త్రీ.

తలిరుపు. దే. వి. తలిరుచుట. రూ-తలిర్పు.

తలిరుమేఁతరి. ద్వ. వి: చూ, తలిరుదిండి. సాంబ. తిర్య. 7.

తలిరువిలుకాఁడు. దే. వి.రూ-తలిరువిల్కాఁడు: చూ, మన్మథుఁడు. (ఇట్లుతలిరువిలుతుఁడు-తలిరువిల్తుఁడు)

తలిర్చు. దే. అ. క్రి: చూ, రూ-తలిరుచు. (సంతోషించుటకు—భార. ద్రో. 1, ఆ, 211;

అతిశయించేటకు.—భార. అర. 7, ఆ. 180.)

తలిర్పు. దే. వి: చూ, రూ-తలిరుపు.

తలివము. వై. వి.=తల్ప:చూ,రూ-తలిమము. 1.

తలుకు. దే. వి. రూ-తళుకు. అధికప్రకాశము. అచ్చ. సుం, కాం. 83: చూ, వెలుతురు.1.

తలుగు. దే. వి. రూ-తల్లు. పసులఁగట్టెడు పలుపు, సంధానము: భార. విరా. 1, ఆ. 275: చూ, సూత్రము. 1.

తలుని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-తరుణి.

తలునుఁడు సం. విణ: చూ, రూ-తరుణుఁడు.

తలుపు. దే. వి. రూ-తల్పు: చూ, వాకిలి.

తలేఖు. వా. వి: చూ, తలనొప్పి. [స్త్రీ.

తలోదరి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుది: చూ,

తల్గడ. ద్వ. వి: చూ, రూ-తలగడ.

తల్గు. దే. వి. 1: చూ, రూ-తలుగు; అ. క్రి. 2. అపసరిల్లు. భార. అర. 6, ఆ. 336: చూ, రూ-తలఁగు.

తల్చు. దే. స. క్రి: చూ, రూ-తలఁచే.

తల్పము. సం. వి. అ. న. 1.=తలివము. దూది పఱుపు:చూ,శయ్య.1; 2. అట్టడి, కొత్తళము మీఁదియిల్లు:చూ,సదనము. 1; 3. పెండ్లాము: చూ,భార్య;4.అన్నము:చూ, సాదము. (1).

తల్పు. దే. వి: చూ, రూ-తలుపు. [3, ఆ. 28.

తల్లఁపి. దే. వి: చూ, రూ- తలాఁపి. రా,వి.

తల్లకెడవు. దే. వి: చూ, రూ-తలకెడవు.

తల్లక్రిందు. దే. వి.—పై.—జై. 2, ఆ. 78.

తల్లజము. అం. శ్రేష్ఠవాచకము లైదింటిలో నొకటి: చూ, శ్రేష్ఠవాచకములు. (వృత్తియందు ఉత్తరపదమై శ్రేష్ఠతను దెలుపును. "కుమారీ తల్లజము.")

తల్లడకుడుచే. ద్వ. అ. క్రి. (తల్లడము + కుడుచే) రూ-తల్లడించే-తల్లడపడు-తల్లడిలు-తల్లడిల్లు. చలించే: చూ, సలించే.

తల్లడపడు. వై. అ. క్రి. (తల్లడము + పడు) —పై.— భార. అర. 1, ఆ. 165.

తల్లడపాటు. దే. వి. 1. చలనము: చూ, లోలము; విణ. 2. కలఁత నొందినది: చూ, వ్యాకులము.

తల్లడపెట్టు. ద్వ. స. క్రి. (తల్లడము + పెట్టు) 1. బాధపెట్టు: చూ, బాధించే; 2. చలింపఁజేయు.

తల్లడము. వై. వి. 1.=తరళమ్. చలనము: చూ, లోలము; 2. బెదరు: చూ, వెఱపు.

తల్లడించే. దే. అ. క్రి. చలించే:చూ, సలించే.

తల్లడింపు. వై. వి.1.=తరళమ్:చూ,తల్లడము.1; 2: చూ, తల్లడము. 2; విణ. 3: చూ, తల్లడపాటు. 2.

తల్లడిలు. వై. అ. క్రి. చలించే. స్వా. 5, ఆ. 81; భార. సభా. 1, ఆ. 267: చూ, సలించే.

తల్లడిల్లు. వై. అ. క్రి.—పై.—

తల్లి. సం.వి. ఈ. స్త్రీ. 1. యౌవనముగల ఆఁడుది, జైవరాలు: చూ, స్త్రీ; దేవి. (1). రూ-తలి: చూ, మాత. 1;విణ.(2) మొదటిది: చూ, ప్రథమము. 1; (3) ముఖ్యము: చూ, శ్రేష్ఠము. ఉదా. —"తల్లి కొండ్రి-తల్లి గోడ." మొ; అం. 4. గయాపిండ దానార్థులలో నొకతె: చూ, గయాపిండ దానార్థులు.

తల్లికొండ్రి. దే. వి. మొదటికొండ్రి: చూ, లాంగలము.

తల్లిగోడ. ద్వ. వి. పునాది, ఇంటికి ముఖ్యమైన ప్రక్కగోడ (అని శ. ర): చూ ,మఱుఁగుగోడ.

తల్లితండ్రి. వా.వి.తాత: చూ,మాతామహుఁడు.

తల్లితల్లి. దే. వి. 1: చూ, లక్ష్మి; 2. అమ్మమ్మ: చూ, మాతామహి; అం. 3. గయాపిండ దానార్హులలో నొకతె: చూ, గయాపిండ దానార్హులు.

తల్లికి దీర్ఘాయువునిచ్చే జాతకుఁడు. పా. 1. మాతృస్థానాధిపతి కేంద్ర కోణములలో నుండునపుడును, 2. మాతృస్థానమందు శుభులుండి, మాతృకారకుఁడు శుభులతోఁగూడి, మాతృస్థానాధిపతి బలవంతుఁడైనను, 3. చంద్ర శుక్రులు బలవంతులై, శుభసంబంధమున్నను శుభగ్రహాంశలయందున్నను, 4. మాతృస్థానమునకు నాలుగింట శుభులుండునపుడును, 5. మాతృస్థానాధిపతి స్వక్షేత్ర, ఉచ్చ, మూల, త్రికోణముల యందున్నపుడును, 6. మాతృస్థానాధిపతికి, పాపసంబంధములేక, శుభసంబంధముండు నపుడును తల్లికి దీర్ఘాయువు కలుగును.

తల్లియిల్లు. జా. చోరవగాఁ బ్రవేశించుటకుఁ దగిన స్థలము, సమస్తమగు కోరికలనుదీర్చు స్థలము, ఉనికిపట్టు. "అశేషధర్మ విశేషములకుం దల్లియిల్లై." (ధర్మజ రాజసూయము.)

తవక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. కర్మరి * చూ, వంశరోచన.

తవన. దే. వి. కొద్దికాలము. [లోహము. 1.

తవరము. వై. వి.=తమరమ్. తగరము: చూ,

తవర్గము. పా. త థ ద ధ న: చూ, కవర్గము.

తవళి. దే. వి. 1. రూ-టవళి. అసత్యము: చూ, వితథము; 2. దొంగ: చూ, ముచ్చు. 1.

తవాక్షీరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-తవక్షీరి*.

తవాయి. దే. వి. 1: చూ, తళ్లు 1; 2: చూ, యుద్ధము; వా. 3. దండుగ.

తవిఁద. దే. వి: చూ, రూ-తమిఁద-తమిఁదె.

తవు: చూ, రూ-తగు.

తవుకోల. వా. వి: రూ-తవ్వుకోల. అం, భాగ. ద్వి. 230: చూ, ముద్గరము. [పడుము.

తవుటికి పొడుచుకొనుము. జా. వెట్టికి సిద్ధ.

తవుటిపాము. దే. వి. (తవుడు + పాము) రూ-తౌటిపాము. మలుగుచేఁప: చూ, మత్స్యము. 1.

తవుడు. దే. వి: రూ-తౌడు. (సం. ప).—కంజాకము-రూ-కంబూకము, కండనము.

తవులఁబడు. ద్వ. అ. క్రి. తగులు. భార. ఉద్యో. 2, ఆ. 195: చూ, లంకించే. 1.

తవులు: చూ, రూ-తగులు. (చిక్కు-టకు.—భార. అర. 1, ఆ. 211.)

తవులుకొను: చూ, రూ-తగులుకొను; ప్రే. 3. తవులుకొలుపు. జై. 8, ఆ. 114.

తవులుచే. దే. ప్రే. తగులఁజేయు: చూ, తగులు. 11. [పడు.

తవులువడు. ద్వ. అ. క్రి: చూ, రూ-తగులు

తవులు్చ. దే. ప్రే: చూ, రూ-తవులుచే.

తపెల. దే. వి. పెద్దనోటికుండ. రా, వి. 3, ఆ. 103: చూ, పాత్రము. 6.

తవ్వ. దే. వి. మానికెలోసగము, అర్ధశేరు: రూ-త్రవ్వ, పడి.

తవ్విఁద. దే. వి: చూ, రూ-తమిఁడ. జై. 4, ఆ. 95. [గోటులు.

తవ్విదండములు. వా. విణ. బ: చూ, కోటానఁ

తవ్వుగోల. వా. వి: చూ, రూ-తవుకోల.

తష్టము. సం. విణ. రూ-త్వష్టము. బాడిసలో నగు వానిచే చెక్కఁబడినది. చెక్కఁబడిన కాష్ఠాదులు: చూ, తనూకృతము.

తష్టి. వా. వి. కోరిక. "తష్టి తీరినదా?"

తసరబు. వా. వి. వశము.

తసరము. సం. వి. అ. పుం: చూ, రూ-త్రసరము. [రూ-సడయి.

తసి. దే. వి. దట్టమగునాలు వరుస: సడ-

తసిలీబు. వా. వి. బహుమానము.

తసుకు. దే. వి. 1. అసత్యము: చూ, వితథము; 2: చూ, వంచన; 3. ప్రేమ గలిగినట్టు చేయుచేష్ట; అ. క్రి. 4. ప్రేమగలిగినట్టు చేష్టించే.

తసుకులాఁడి. దే. విణ. (తసుకులు + ఆఁడి) తసుకులుగలది. (ఆఁడుది): చూ, స్త్రీ.

తస్కరము. సం. వి. అ. పుం. 1. మ్రింగ*: చూ, శ్వసనము. 1; 2. కాకిదొండ*: చూ, దొండ; 3. తోఁడేలు: చూ, వృకము; 4.= తక్కలి, మోసము: చూ, వంచన; 5.= టెక్కలి. దొంగతనము. (తస్కరణము అనియువాడుక): చూ, మ్రిచ్చిలి.

తస్కరి. సం. వి. ఈ. స్త్రీ. ఒట్టికసింద*: చూ, షడ్గ్రంథ.

తస్కరించే. సం. స. క్రి. చూ, మ్రిచ్చిలించే.

తస్కరుఁడు. సం. వి. అ. పుం. దొంగ: చూ, మ్రిమ్చే. 1.

తస్స. దే.వి. దుర్మాంసము. "నీతస్స చెక్కదను"

తహతహ. దే. వి. 1: చూ, సంభ్రమము. ఆం, భా. ప్రి. 140; 2: చూ, శ్రమము. 1; 3. తమి:చూ, వ్యసనము. 8.

తహతహపడు. ద్వ. అ. క్రి: చూ, సంభ్రమించే.

తహతహపెట్టు. దే. స. క్రి. తమకపఱచే: చూ, సంభ్రమించే.

తహశ్శీలు. వా. వి. రివెన్యూ, వసూలు.

తహశ్శీలుదారు. వా. వి. రివెన్యూ వ్యవహారములఁజూచే ఉద్యోగస్థుఁడు, తాలూకాపై యధికారి, జల్లాకలెక్టరుకిృంది యుద్యోగి.

తళతళ. దే. వి. 1. (మిఱుమిట్లుకొలుపు) భార. ఉద్యో. 2, ఆ. 114: చూ, వెలుతురు. 1; 2. మెఱయుట యందగునను కరణము. భార. భీష్మ.2, ఆ. 174: చూ,హూహూ.

తళిగ. వై. వి. రూ-తళియ. 1. స్థాలికా-స్థాల. కంచేము: చూ, పాత్రము. 6; 2. భగవన్ని వేదనార్థమైన యన్నము: చూ, సాదము. (1).

తళియ. వై. వి.=—పై.—

తళుకు. దే. వి. 1. రూ-తళుక్కు-తళ్కు. కిరణము. ఆం, భా. ప్రి. 82: చూ, హాయనము. 2; 2. రూ-తళుక్కు-తళ్కు. అధిక ప్రికాశము: చూ, వెలుతురు. 1; 3. ఒకానొకడేగ: చూ, శ్యేనము; 4. ఆఁడుడేగ: చూ, శ్యేనము.

తళుకొత్తు. దే. అ. క్రి. (తళుకు + ఒత్తు) మిక్కలి ప్రికాశించే. భార. అర. 7, ఆ. 210: చూ, ప్రికాశించే. 1.

తళుక్కు. దే. వి. 1: చూ, రూ-తళుకు. 1; 2: చూ, రూ-తళుకు. 2; 3. మెఱయుట యందగు నను కరణము. శశాం. 3, ఆ. 9: చూ, హూహూ.

తళ్కు. దే. వి.—పై.—

తళ్లు. దే. వి. బ. 1. చెఱువులోనగువానియందు గాలిచేత ఉబికి దరిని మోఁదెడు చిన్న చిన్న అలలు, తవాయి: చూ, వీచి. 1; వా. బ. 2. పంటభూమియందు అప్పుడప్పుడు నీరుపాతించుట. "వరిచేను ఎండకుండఁగ పెక్కుతళ్లు కట్టుటచే ఫలించినది." (గోదావరీ మండలమున వాడుక)

## తా

తా. సం. వి. ఆ. స్త్రీ. 1. కరుణ: చూ, దయ; దే. స. (1) తాను అనుదానికి ప్రాతిపదికము.

తాండవతాలికుఁడు. సం. వి. అ. పుం. నందికేశ్వరుఁడు: చూ, శాలంకాయనుఁడు.

తాండవము. సం. వి. అ. పుం, న. 1. ఉద్ధతమైన నృత్యము. (మృదుమధురమైన నాట్యములాస్యమనఁబడును): చూ, ఉద్ధతము. 2. (చూ, నాట్యము;) 2. తృణవిశేషము: చూ, తృణము. 1; అం. 3. గతులు పండ్రెండింటిలో నొకటి: చూ, గతులు.

తాండవించు. సం. అ. క్రి. ఉద్ధతముగా నృత్యముచేయు.

తాండ్రి. దే. వి. రూ-తాఁడి-తాఁడికాయ-తాఁడె*: చూ, విభీతకము.

తాండ్రిపురుగు. ద్వి. వి: చూ, సాలెపురుగు.

తాంతము. సం. విణ. బడలినది (క్లాంతము.)

తాంతి. సం. వి. ఇ. స్త్రీ. బడలిక: చూ, శ్రమము. 1.

తాంత్రికుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్య సోమసిద్ధాంతముల నెఱిఁగినవాఁడు: చూ, జ్ఞాతసిద్ధాంతుఁడు; 2. విషవైద్యుఁడు, గారడీఁడు: చూ, వ్యాళగ్రాహి; 3. తాంత్రిక మతస్థుఁడు; వా.4.శంపి పెంచువాఁడు.

తాంబాళము. దే. వి. తాంబూలము మొదలగునవి యుంచుకొనుటకు ఉపయోగమగు ఇత్తడిలోనగు వానితోఁజేయు పెద్దతట్ట (చూ, హడపము. 1.) చూ, పాత్రము. 6.

తాంబూలదాని. సం. వి. ఈ. స్త్రీ. వక్కలాకుల తిత్తి: చూ, హడపము. 1.

తాంబూలదానిని. సం. వి. ఈ. స్త్రీ. వక్కలాకులతిత్తిగల ఆఁడుది: చూ, స్త్రీ.

తాంబూలదుఁడు. సం. వి. అ. పుం. తాంబూలమిచ్చువాఁడు: చూ, వాగ్గులికుఁడు.

తాంబూలము. సం. వి. అ. న. 1.తమ్ములము. తమ్మ, వక్కాకు: చూ, విడెము; 2: చూ, పోఁక*; అం. 3. ఉపచారములు పదునాఱింటిలో నొకటి: చూ, ఉపచారములు; 4. అర్చన లెనిమిదింటిలో నొకటి: చూ, అర్చన; 5. భోగములు ఎనిమిదింటిలో నొకటి: చూ, అష్టభోగములు. (భోగములు)

తాంబూలవల్లి. సం. వి. ఈ. స్త్రీ. రూ-తాంబూలవల్లిక. తమలపాకు తీఁగె*: చూ, నాగవల్లి.

తాంబూలవల్లిక. సం. వి. అ. స్త్రీ.—పై.—

తాంబూలసమయము.అం.గృహసమయములలో నొకటి (స్త్రీలవలన విశేషసౌఖ్యము కలుగును): చూ, గృహసమయములు.

తాంబూలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, తాంబూలవల్లి*.

తాఁకించు. దే. స. క్రి. 1. శ్రమపఱుచు: చూ, శ్రమపెట్టు; ప్రే. 2. తాఁకఁజేయు.

తాఁకు. దే. వి. 1. రూ-తాఁకుడు. ముట్టు: చూ, స్పర్శము. 1; అ. క్రి. 2. మార్కొను: చూ, ప్రతిఘటించు; స. క్రి. 3. అంటు: చూ, స్పృశించు; 4. (యుద్ధమున) ముట్టు. భార. ద్రో. 1, ఆ. 200. [ఆ. 197.

తాఁకుడు. దే. వి: చూ, తాఁకు. 1. సా. 2,

తాఁకుడువేఁకి. దే. వి. వరుస మేరకువచ్చెడు జ్వరము: చూ, రోగము. 1.

తాఁకుదల. దే. వి. (తాఁకు+తల) యుద్ధప్రారంభము: చూ, యుద్ధము.

తాఁగలి. దే. వి. పల్లపుమడి: చూ, భూమి. 1.

తాఁచు. వా. వి. 1: చూ, రూ-త్రాఁచు; దే. స. క్రి: చూ, తన్ను. 2. భార. విరా. 2, ఆ.128.

తాఁజెడ్డకోఁతి వనమెల్లఁజెఱచె. లో. ఉదా-తాఁజెడ్డకోఁతివనమెల్లఁజెఱచినదన్నట్టు దుర్జనుండు తాను జెడుట చాలక తనవారికిఁ గూడ కీడనికీడుఁ దెచ్చిపెట్టును." (నీతిచంద్రిక-విగ్రహము)

తాఁట. దే. వి. 1: చూ, వంచన; 2 రూ-తడప. చెట్టుపైపట్ట: చూ, బెరడు.

తాఁటకత్తె. ద్వ. వి. మోసకత్తె: చూ, స్త్రీ

తాఁటదమ్మఁడు. ద్వ. వి. జీవనార్థము సన్న్యాసి వేషము ధరించినవాఁడు, లింగి : చూ, ముని. 1.

తాఁడి. దే. వి. 1: చూ, రూ-తాండ్రి *; అం. 2. కరక-తాఁడి-ఉసిరిక-ఈ ఫలములుమూడింటిలో నొకటి: చూ, ఫలములు (చూ, త్రియము.)

తాఁడికాయ. దే. వి. తాడిచెట్టుకాయ (కఫము, దగ్గు, దాహము, వాంతి తగ్గించును.)

తాఁడె. దే. వి: చూ, రూ-తాఁడి.*.

తాఁపు. దే. వి. తన్ను: చూ, హతి.

తాఁబెట్టినదే భిక్షము. జా. తనవలననే యారంభమైనది. "సక్కల్లకృత్యమ్ములయందుఁ దాఁబెట్టినదేభిక్షమనుచే సేని నధిక్షేపించుచే" (ధర్మజరాజసూయము.)

తాఁబేటిపెంకు భస్మము. పా. తాఁబేటి (డిప్ప-బొరుసు) పెంకును ఒకదినము నిమ్మపండ్ల రసములో నానఁబెట్టి వేఁడినీళ్ళతో చక్కఁగా కడిగి రెండు మూఁకుళ్ళనడుమ నుంచి చీలమునిచ్చి 100 పిడకలతో పుటము వేయ భస్మమగును.

తాఁబేలు. దే. వి: రూ-తాఁమేలు, దాసరయ్య-రూ-దాసరిగాఁడు, నల్లదాసరిగాఁడు, మొగపిచికి. (సం. ప).—అ, ఉద్భటము, కచ్ఛపము, కఠినపృష్ఠకము, కమఠము, కూపాలయము, కూర్మము, క్రోడపాదము, క్రోడాంఘ్రి, గూఢాంగము, చతుర్గతి, వృత్తము; తద్విశేషములు.-ఆఁడుతాఁబేలు.-(తె.ప:)-ఆఁడుతాఁబేలు; (సం. ప). — కచ్ఛపి, కమఠి, గరణము, ఢులి-రూ-ధులి-తులి-(చూ, వృత్తము. 4.)

తాకట్టు. దే. వి. (తాఁకు + కట్టు) అప్పుతీసికొనినవానియొద్ద నుంచెడు ఈడు: అగావు, అడ్డము, ఆయకము. ఈడు, ఉద్దనవు, ఉద్దర- రూ- ఉద్దరువు, ఎగుదల, ఏపు, కుదువ, కోరు, గిరవు, గీవు, తనకా-రూ-తనఖా, తాకట్టు, తేగడ, పాయిదా, పెనుపు, బందకము, బోది, రో-రూ-రోయి, వారకము; (సం. ప).—ఆధి, ఆహకము, బంధకము- (చూ, వారకము.)

తాకట్టుంచే. వా. స. క్రి: చూ, కుదువపెట్టు.

తాగడించే. దే. స. క్రి. (తాఁకు + గడించే) నిర్బంధించే: చూ, వారించు.

తాగాఁడ. దే. వి. నూతిమీఁది కొయ్య. రూ-తాగాఁడి- తాగాఁడు-తాగాఁడె-తాగాణి: చూ, స్త్రీవాపాము

తాగాఁడి. దే. వి.—పై.—

తాగాఁడు. దే. వి.—పై.—

తాగాఁడె. దే. వి.—పై.—

తాగాణి. దే. వి.—పై.—

తాగు. దే. స. క్రి.(నీళ్ళులోనగునవి) త్రాగు. రూ త్రాగు-త్రావు.

తాగుఁబోతు. దే. విణ. నియతి లేక మద్యపానము చేయు స్వభావముగలవాఁడు: చూ, లొట్టిముచ్చు.

తాచే. వై.స.క్రి.1.=స్థా.తోలుచే:చూ,వారు.1; 2.రంధ్రముచేయు:చూ, మల్చు, 3. అవలంబించే; చూ, ప్రాపుగొను; 4. నిలుపు. ఆం. భా. తృ. 122: చూ, స్థాపించే.

తాజో. వా. వి. క్రొత్తది. పైనవ్రాయుటము అచి క్రిందవ్రాయఁబడిన విషయము.

తాజో. దే. వి. చూ, కుళాయ.

తాట. వా. వి. పలచన, బలములేమి. "తాటా చెక్కలు."

తాటంకము. సం. వి. అ. పుం. రూ-తాడంకము. దంతములోనగు వానిచేఁ జేయఁబడిన చెవి కమ్మ: చూ, భూషణము. 2.

తాటపక్క వేయుట. జా. చిదుకఁగొట్టుట. "తప్పుచేసినవానిని తాటపక్క వేయుట ధర్మము."

తాటాకు. వా. వి: చూ, ఆకు. 4.

తాటాకుచేక్కర. వా. వి: చూ, బాలక్రీడ.

తాటాకుచేప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు. జా. బెదరింపుమాటలకు లక్ష్యముచేయకుండుట.

తాటాదూటము. దే. విణ. చేక్కిన తప్పినది. అప్ప. 4, ఆ. 381.

తాటాబూటము. వా. విణ. —పై.—

తాటి. వై. వి.=తాళ: చూ, శ్రీతాళము.

తాటించే. వై. స. క్రి.=తాడన. కొట్టు: చూ, మొత్తు. 2. [చెట్లవరుస.

తాటికట్టువ. వా. వి. హద్దుగానేర్పడిన తాటి

తాటికట్టెడ. ద్వ. వి. తాటిచెట్టుమీఁది పాము: చూ, సర్పము.

తాటికల్లు. వై. వి. తాలతి: చూ, సుర. 2.

తాటిగిఱిపాము. ద్వ. వి. రూ-తాడిగిఱిపాము: చూ, సర్పము.

తాటిడాల్‌దొర. ద్వ. వి. 1: చూ, బలరాముఁడు; 2: చూ, భీష్ముఁడు.

తాటిపడగవాఁడు. ద్వ. వి.—పై.—

తాటిబెల్లము. వా. వి. ఒకరకము బెల్లము:చూ, బెల్లము. (వేఁడినిచ్చును.

తాటిరిక్క. వై. వి. జ్యేష్ఠానక్షత్రము: చూ, నక్షత్రము. 1. [చూ, మాసము. 1.

తాటిరిక్కనెల. ద్వ. వి. జ్యేష్ఠమాసము, పెద్దనెల:

తాటిసవతురిక్క. వై. వి: చూ, తాటిరిక్క.

తాటోటు; దే. వి. 1. టక్కు, అసత్యము: చూ, వితథము; 2: చూ, వంచన; 3: చూ, బొంకులాఁడు; 4: చూ, వంచకుఁడు.

తాండకము. సం. వి. అ. పుం: చూ, రూ—తాటంకము.

తాడఘ. సం. వి. ఆ. స్త్రీ: చూ, సుత్తె.

తాడనము. సం. వి. అ. న. 1.=తాటింపు: చూ, హతి; అం. 2. హస్తక్రియలు ఇరువదింటిలో నొకటి: చూ, హస్తక్రియలు.

తాడనములు. అం. సమతల తాడనము, ముష్టి తాడనము (2)

తాడించే సం. స. క్రి.=:చూ, తాటించే.

తాడి. వై. వి.= తాళ. తాటిచెట్టు: చూ, శ్రీతాళము.

తాడిఁదన్నువానికిఁ దలఁదన్ను వాఁడుండును. లో. ఒకనిమించి యొకఁడుండును. ఉదా.— "కడుఁబె[illegible] ధుర్కీణుఁడీతఁడయినన్... సంక్షోభించున్ దాడిఁద,న్నెడు వానిందలఁదన్ను వాఁడుగలఁడన్వేషింప నంచెన్నితిన్." కళా. 2, ఆ. 86.

తాడిగిఱిపాము. ద్వ. వి: చూ, రూ-తాటిగిఱిపాము.

తాడిత. అం. భూచారులు పదునాఱుగురిలో నొకఁడు: చూ, భూచారులు.

తాడితము. సం. విణ. కొట్టఁబడినది: అయస్తము, ఆవిద్ధము, ఆహతము.

తాడితాంగములు. అం. శిరము, ఱొమ్ము, పార్శ్వము, వీఁపు, యోని (5)

తాడు. దే. వి. 1. రూ-త్రాడు: చూ, సూత్రము. 1; వై. వి. 2.=తాళ. తాటి చెట్టు: చూ, శ్రీతాళము.

తాత. సం. వి. అ. పుం. 1. తండ్రి: చూ, పితరుఁడు; అం. 2. గయాపిండదానార్హులలో నొకఁడు: చూ, గయాపిండదానార్హులు; విణ. 3. కనికరింపఁదగినవాఁడు: చూ, సురతుఁడు; వై. వి. (1).=ధాతా: అచ్చ

యు, కాం. 428: చూ, బ్రహ్మ. 1; (2)=త్రాత. తండ్రికి తండ్రి: చూ, పితామహుఁడు; (దేశ్యమని కొందఱు) (3) తల్లికి తండ్రి: చూ, మాతామహుఁడు. 5. [దే. 10.

తాతతల్లి. ద్వ. వి: చూ, లక్ష్మి. 1. (ఆం. సం.

తాత పనఁటివెల్లి. ద్వ. వి. గంగ: చూ, నది

తాతాచార్యులుగారి ముద్ర. జా. 1. తిరుగులేని తీర్మానము. (ఉత్తరసర్కారులలో వాడుక) వా. 2. చక్రాంకితము, పంచసంస్కారము, సమాశ్రయణము.

తాత్పర్యము. సం. వి. అ. న. 1. అభిప్రాయము: చూ, స్మృతి. 1; వా. వి. 2. సారాంశము.

తాదృక్పండుఁడు. సం. వి. అ. పుం: చూ, బ్రహ్మచారి. [వంటిది.

తాదృక్షము. సం. విణ. రూ-తాదృశము. అటు

తాదృశము. సం. విణ.—పై—

తానకము. వై. వి. 1.=స్థానకమ్. జెట్టునిలుచుటయందలి భేదము; 2.= స్థానమ్. చోటు: చూ, స్థానము. 1.

తానజభాష. అం. తానోద్భవ: చూ, భాష. 1.

తానదసీల. అం. టక్కజభాషలుఇరువదియొకటింటిలో నొకటి: చూ, టక్కజభాషలు (చూ, భాష. 1.)

తానము. సం. వి. అ. పుం. 1.=తందనము. తన్నకారముతో పాడెడుపాట: చూ, స్వరము. 2; వై. వి. (1)=స్నానమ్; చూ, స్నానము. 1; (2)=స్థానమ్. రా. వి. 2, అ. 1: చూ, స్థానము. 1; అం. (3) అష్టాదశ పదార్థములలో నొకటి: చూ, అష్టాదశపదార్థములు. అష్టాదశ పదార్థములయందుఁ గలుగు భేదములు.— నాదము ౨:—ఆహతము, అనాహతము; శ్రుతులు ౨౨:— తీవ్ర, కుముద్వతి, మంద, ఛందోవతి, దయావతి, రంజని, రక్తిక, రౌద్రి, క్రోధ, వజ్రిక, ప్రసారిణి, ప్రీతి, మార్జని, క్షితి, రక్తా, సందీప, ఆలాపి, మదంతి, రోహిణి, రమ్యా, ఉగ్ర, క్షోభిణి; స్వరము ౭:— షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవ నిషాదము; స్థాయి 3:— మంద్రము, మధ్యము, తారము; గ్రామము 3:— షడ్జగ్రామము, మధ్యమగ్రామము, గాంధారగ్రామము, షడ్జగ్రామగత మూర్ఛనలు ౭:- త్రాఁమాద్రి, రజని, ఉత్తరాయత, శుద్ధషడ్జ; మత్సరకృత్తు, అశ్వక్రాంత, అభిరుద్గత, మధ్యమగ్రామగత మూర్ఛనలు ౭:- సౌవీరి, హరిణాశ్వ, కలోపనత, శుద్ధమధ్య, మార్గి, పౌరవి, హృష్యక; గాంధారగ్రామగతమూర్ఛనలు, ౭:— నంద, విశాల, సుముఖి, చిత్ర, చిత్రవతి, సుఖ, ఆలాప: (చూ, తానములు.)

తానములు. అం. తానముల వివరము షడ్జమధ్యమ గ్రామములలోఁ జెప్పఁబడిన మూర్ఛనా సప్తకద్వయములో ప్రత్యేకమవాంతర భేదములు నాలుగు కలవు. వాటిచేత నొక్కొక్క సప్తకము ఇరువదెనిమిది భేదములుగా నైనది. అవాంతరభేదములు 4.-శుద్ధమూర్ఛన, కాకలీమూర్ఛన, అంతరమూర్ఛన, కాకల్యంతరమూర్ఛన; తానములు మూఁడు.—శుద్ధతానములు 28, కూటతానములు 28, సర్వతానములు 28: (చూ, స్వరము. 2.)

తానములు. 3. (చూ, ఉపవిద్యలు).

శుద్ధ. 28. — కూట. 28. — సర్వ. 28.

| శుద్ధ: సహీన. 7. | రిహీన 7 | నహీన 7. | నిహీన 7. | కూట: రహీన 7. | రిహీన 7. | గహీన 7. | మహీన 7. | సర్వ: స-మహీన7 | ప-రిహీన 7 | రి-ధహీన7. | ని-గహీన 7 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అగ్నిష్టోమము | స్విష్టకృత్తు | అశ్వక్రాంతము | చాతుర్మాస్యము | సావిత్రి | అగ్నిచిత్తు | సర్వస్యదక్షిణము | ఇడ | జ్యోతిష్టోమము | సౌభాగ్యకృత్తు | త్రైలోక్యమోహనము | భైరవము |
| అత్యగ్నిష్టోమము | బహుసువర్ణము | యవక్రాంతము | సంస్థ | అర్ధసావిత్రి | ద్వాదశాహము | దీక్ష | పురుషమేధము | దర్శము | శారీరి | వీరము | కామదము |
| వాజపేయము | గోసవము | విష్ణుక్రాంతము | శస్త్రశ్లోకము | సర్వతోభద్రము | సప్తాహము | సోమము | శ్యేనము | నాంది | శాంతి | కందర్పబలశాసనము | గర్భదము |
| షోడశి | మహావ్రతము | సూర్యక్రాంతము | చతుర్దశి | ఆదిత్య | సోమము | సమిత్తు | వజ్రము | పౌర్ణమాసి | పుష్టికృత్తు | శంఖచూడము | అష్టాకపాలకము |
| పౌండరీకము | విశ్వజిత్తు | జగత్క్రాంత | సౌత్రామణి | గవామయనము | అశ్వప్రతిగ్రహేష్టి | స్వాహాకారము | ఇషువు | రాత్రిసత్రము | వైనతేయము | గజచ్చోటీయము | స్విష్టకృత్తు |
| అశ్వమేధము | బ్రహ్మయజ్ఞము | వలభితు | చిత్రి | సర్పాణామయనము | బర్హి | తనూనపాత్తు | అంగిరస్సు | సౌరభము | ఉచ్చాటనము | రౌద్రము | వషట్కారము |
| రాజసూయము | ప్రాజాపత్యము | నాగయక్షకము | ఉద్భిత్తు | కౌండపాయనము | అభ్యుదయము | గోదోహము | కంకము | చింత్యము | వశీకరణము | విష్ణుక్రమము | మోక్షదము |

☞ (చూ, వర్ణచతుష్కము; అలంకారము. 3; గమకములు; అంశములు; జాతులు; రాగములు; రాగాంగములు మొదలగునవి; మఱియు మతంగముని మతప్రకారమున (స్త్రీ) పురుషరాగములును గలవు.)

తానవము. సం. వి. అ. న. తనుత్వము.

తానాంబ. అం. టక్కజభాషలు ఇరువదియొక టింటిలో నొకటి: చూ, టక్కజభాషలు. (చూ, భాష. 1.) [నము.

తాను. దే. స. తాశబ్దమునకు ప్రథమైక వచ

తానుజేసిన ధర్మము. అం. ప్రకాశింపఁజేయఁ గూడనివి పదునొకటింటిలో నొకటి: చూ, ప్రకాశింపఁ జేయఁగూడనివి.

తానుబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళు. లో. ఉదా.—"నాకుందోఁచినంత యెత్తిచెప్పితి. ఎంతిచెప్పిన నతండు తానుబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళనుచున్నవాఁడు." (నీతిచంద్రిక —మిత్రభేదము.) [చూ, సుడి.

తానూరము. సం. వి. అ. న. సుడిగుండము:

తానొకటిదలఁచిన దైవమొకటితలఁచును. లో. ఉదా.— "పూనుకొని తనప్రయత్నము, లే నిజములు దైవఘటన లిల లేకున్నన్, మానవుఁడొకటి తలంచినం, దానొక్కటి తలంచుఁగాక దైవంబబలా." (కుచేలో పాఖ్యానము.)

తానోద్భవ. అం. 1. పంచమిజభాషలు (చూ, భాష. 1); 2. తాజనభాష. (చూ, భాష.1.)

తాప. దే. వి. 1: చూ, నిచ్చెన. పా. 2, ఆ. 93; 2. మెట్టు: చూ, సోపానము.

తాపత్రియములు. అం. అ(ఆ) ధ్యాత్మికము, ఆధి భౌతికము, ఆధి దైవికము. (చూ, త్రియము)

తాపనము. అం. (తాపసము) నరకములు ఇరువది యొకటింటిలో నొకటి: చూ, నరకములు.

తాపనుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ.. తపనుఁడు.

తాపము. సం. వి. అ. పుం. 1: చూ, సంతాపము; 2. బాధ: చూ, శోకము; 3.=దూప. దప్పి: చూ, పిపాస.

తాపములు. అం: చూ, తాపత్రియములు.

తాపరము. వా. వి: చూ, తాప. 2.

తాపసతరువు. సం. వి. ఉ. పుం. గార*: చూ, హింగుది.

తాపసము. అం: చూ, తాపనము.

తాపసుఁడు. సం. వి. అ. పుం. 1. తపస్సు చేయువాఁడు: చూ, ముని. 1; 2. కృఛ్రచాంద్రాయణాదివ్రతముల నాచరించు వాఁడు.

తాపి. సం. వి. అ. పుం. 1. బుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు. 1; దే. వి. రూ.— తాపీ. (1)కీలకము: చూ, మర్మము. 1; (2) జోడు: చూ, సూచన. 1; వై. వి. (3) బేలుదారి; (4) సున్నముపూయు ఇనుపపనిముట్టు:చూ, చెక్కతాపె.

తాపించే. వై. స. క్రి. 1.=స్థాపన. నిలుపు, నెలకొలుపు: చూ, స్థాపించు; 2. చెక్కు: చూ, వారు. 1; 3. మోదు. కాశీ. 7, ఆ. 91: చూ, మొత్తు. 2.

తాపింఛము. సం. వి. అ. పుం. (సముద్రసమీప మందలి నల్లనియాకులుగల)-చీఁకటిమ్రాను*: చూ, తమాలము.

తాపికత్తియ. ద్వ. వి. రూ-తాపికత్తె-తారుపు కత్తియ- తారుపుకత్తె- తారుపుది-తార్పు కత్తియ-తార్పుకత్తె. కుట్టని (సంధానము చేయునది): చూ, శంభళి.

తాపికత్తె. ద్వ. వ.—పై—

తాపికాఁడు. దే. వి. సంధానముచేయువాఁడు. భారం. ఆది. 4, ఆ. 261.

తాపిత. దే. వి. రూ-తాపితా. మేలైన పట్టు బట్ట: చూ, వస్త్రము. [చూ, సంతాపితము.

తాపితము. సం. విణ. తపింపఁజేయఁబడినది:

తాపితా. దే. వి: చూ, రూ-తాపిత.

తాపివాఁడు. వా. వి: చూ, రూ-తాపీవాఁడు.

తాపీ. దే. వి. వై. వి: చూ, రూ-తాపి.

తాపీవాఁడు. వా. వి. రూ-తాపివాఁడు. సున్నముపూయువాఁడు: చూ, సూనరి.

తాపు. దే. వి. 1.=స్థాపనమ్. అవలంబము: చూ, పాఁపు. 2; వై. స. క్రి. 2. చెక్కు: చూ, వారు. 1; 3.=స్థాపన. పీగ్వఅచే: చూ, తాపించే. 1. [వస్త్రము.

తాబందు. దే. వి. పావడ, గాగర: చూ,

తాబేదారు. వా. వి. తనక్రింది సేవకుఁడు.

తామర. వై. వి. 1.=తామరసమ్. తామరపువ్వు, కమలము: చూ, పద్మము. 1; 2. మండలాకారకుష్ఠము. రూ-దామర, పడదామర, పొడదామర: చూ, మండలము. 3.

తామరకెంపు. ద్వ. వి. పద్మరాగమణి: చూ, రత్నము. 1. [సూర్యుఁడు.

తామరచెలి. ద్వ. వి. పద్మమిత్రుఁడు: చూ,

తామరతంపము. ద్వ. వి. రూ- తామర తంపర-తామరదంపము. 1. కమలసండము: చూ, పద్మము. 1; 2. అభివృద్ధి: చూ, సమృద్ధి.

తామరతంపర. ద్వ. వి. —పై—

తామరదంపము. ద్వ. వి.—పై—

తామరతంపరలు. జా. సమృద్ధి. తామరవలె వృద్ధిగా నుండునవి. తామరలయొక్క సముదాయము. "అఖిలైకధర్మములు తామర తంపరలై చెలంగె." (విజయ); "ప్రబలి తామరతంపరలై వరిఢవిల్లి." (సారంగధర); "ఉత్తమతనయాదిసంపదలు తామరతంపరలై పరివర్ధిలన్." (కళాపూర్ణోదయము); "సంపదతామరతంపరయై పొదలెన్" (రామాభ్యుదయము). [పద్మము. 1.

తామరతీఁగె. వై. వి. కందారము: చూ,

తామరతూపరి. ద్వ. వి. (తామరతూపు + అరి): చూ, మన్మథుఁడు. [తంపము.

తామరదంపము. ద్వ. వి: చూ, రూ-తామర

తామరదుంప. ద్వ. వి: చూ, పద్మకందము.

తామరదుద్దు. ద్వ. వి. కర్ణికః చూ, మిద్దె. 2 (చూ, పద్మము. 1.)

తామరపాకు. ద్వ. వి. (తామర + ఆకు)1. పద్మపత్రము; 2. పత్రపాత్రము: చూ, విస్తరి.

తామరపువ్వు. వై. వి. కమలము: చూ, పద్మము. 1.

తామరపూస. ద్వ. వి: చూ, తామరదుద్దు.

తామరపొక్కిలివాఁడు. ద్వ. వి. వెన్నుఁడు. సాంబ. దే. 4: చూ, విష్ణువు.

తామరబావి. వై. వి: చూ, సరస్సు. 1.

తామరబాయి. ద్వ. వి: చూ, తామరకెంపు.

తామరరేకు. ద్వ. వి. తామరపువ్వుయొక్క దళము: చూ, పద్మము. 1.

తామరసము. సం. వి. అ. న. 1.=తమ్మి. తామర: చూ, పద్మము. 1; 2. బంగారు: చూ, లోహము. 1; 3. రాగి: చూ, లోహము. 1.

తామలకి. సం. వి. ఈ. స్త్రీ. నేలయుసిరిక*: చూ, భూమ్యాలకి.

తామలిప్తము. సం. వి. అ. పుం. వేలాకూలమను దేశము: చూ, దేశము.

తామలిప్తి. సం. వి. ఇ. పుం.—పై—

తామసమనువు. అం. మనువులు పదునలుగురిలో నొకఁడు: చూ, మనువులు.

తామసము. సం. వి. అ. పుం. 1. పాము: చూ, సర్పము; విణ. 2. తమోగుణముగలది; దే. వి. (1) ఆలస్యము. పా. 4, ఆ. 11: చూ, విలంబము.1; సం.అం. 3. అస్త్రములుపేఁబది మూఁడింటిలో నొకటి: చూ, అస్త్రములు.

తామసి. సం. వి. ఈ. స్త్రీ. 1. చీకటి: చూ,

మేచకము. 1; 2. కటికచీఁకటిగలరాత్రి (అధికమైన తమస్సుగలది): చూ, రాత్రి; 3: చూ, పార్వతి. 1; వై. వి. (1)=తామసుఁడు. కోపి: చూ, రోషణుఁడు; (2) దుష్టుఁడు: చూ, వ్యాఘుఁడు. 2.

తామసించే. దే. అ. క్రి. ఆలస్యముచేయు. జై. 3, ఆ. 10: చూ, వివరించే. 3.

తామసుఁడు. సం. విణ. 1. తమోగుణము గల వాఁడు; 2: చూ, రూ- తామసి. (2)

తామిస్రము. సం. వి. అ. న. 1. చీఁకటి: చూ, మేచకము. 1; అం. 2. చీఁకటిమయమైన నరకము, నరకములు ఇరువదియొకటింటిలోనొకటి: చూ, నరకములు.

తామేలు. దే. వి: చూ, రూ-తాఁబేలు.

తామ్రకము. సం. వి. అ. న. రాగి: చూ, లోహము. 1.

తామ్రకర్ణి. సం.వి.ఈ.స్త్రీ:చూ,తామ్రవర్ణి 2.

తామ్రకుట్టకుఁడు. సం. వి. అ. పుం. రాగిపని వాఁడు: చూ, స్వర్ణకారుఁడు.

తామ్రకృమి. సం. వి. ఈ. స్త్రీ. ఆరుద్ర పురుగు: చూ, పురుగు.

తామ్రచూడము. సం. వి. అ. పుం. 1. కోడి: చూ, పుంజో; 2. తామ్రచూడమను అభినయహస్త విశేషము: చూ, వ్యంజకము. 1; అం. 3. అసంయుతహస్తములు నలుబదియైదింటిలోనొకటి: చూ, అసంయుత హస్తములు. [యోని *

తామ్రపత్రిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, అశ్మ

తామ్రపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. తామ్రపర్ణియను నది. (తిరునల్వేలి జిల్లాలో నున్నది): చూ, నది; 2. పడమటిదిక్కునందుండెడు ఆఁడేనుఁగు, వరుణదిగ్గజముభార్య, రూ- తామ్రకర్ణి; చూ, హస్తి; అం. 3. దిగ్గజ భార్యలు ఎనమండ్రిలోనొకతె: చూ, దిగ్గజ భార్యలు. [చూ, హేమపుష్పము.

తామ్రపల్లవము. సం. వి. అ. పుం.అశోకము*:

తామ్రపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. కాకిదొండ*: చూ, దొండ.

తామ్రము. సం. వి. అ. న. 1. రాగి: చూ, లోహము. 1; పుం. 2. ఎఱుపు: చూ, వర్ణము. 6; విణ. 3. ఎఱ్ఱనిది: చూ, వర్ణిము. 6; అం. 4. ఒకానొకభస్మము: చూ, భస్మములు; 5. ఖండములు తొమ్మిదింటిలోనొకటి: చూ, ఖండములు.

తామ్రవృత్తము. సం. వి. అ. పుం. ఉలవ*: చూ, సరటి. (చూ, ధాన్యము.)

తామ్రాక్షము. సం. వి. అ. పుం. 1. కోయిల: చూ, పికము; విణ. 2. ఎఱ్ఱని కన్నులు గలది. [లోహము. 1.

తామ్రార్థము. సం. వి. అ. న. కంచు: చూ,

తామ్రిక. సం. వి. ఆ. స్త్రీ. గురివెంద*: చూ, శ్వేతపాకి. [తాయిల్లము.

తాయము. దే. వి. తినఁదగిన మఱుఁగువస్తువు:

తాయి. వై. వి.=దాయీ-తాయిస్త్రీ. తల్లి: చూ, మాత. 1.

తాయిత. ద్వ. వి. (రూ-తాయిత్తు-తాయెత-తాయెతు- తాయెత్తు- తాయెదు- తావీజో.) 1. జొబ్బ, కేయూరము: చూ, భూషణము. 2; 2. తల్లి బిడ్డలకుఁగట్టు రక్షాబంధనము: చూ, రక్ష. 2.

తాయిత్తు. ద్వ. వి.—పై.—

తాయిల్లము. వా. వి: చూ, రూ-తాయము. (గోదావరీమండలమున వాడుక) (ఏమన్నా అనుపదమువంటిది.)

తాయెత. ద్వ. వి: చూ, రూ-తాయిత.

తాయెతు. ద్వ. వి.—పై.—

తాయెత్తు. ద్వ. వి. (తాయి + ఎత్తు)—పై.—

తాయెదు. ద్వ. వి.—పై—

తార. సం. వి. ఆ. స్త్రీ. 1. బృహస్పతిభార్య: చూ, భార్య; 2. వాలిభార్య, సుగ్రీవుని భార్య (అని కొందఱు): చూ, భార్య; 3. బౌద్ధదేవి: చూ, భార్య; 4. ఓంకారము: చూ, ప్రణవము (చూ, ఓమ్); అం. 5. కన్యకలు అయిదుగురిలో నొకతె: చూ, కన్యకలు; దే. వి. (1) సుషిరవాద్యము: చూ, స్వరము. 2.

తారకమంత్రము. పా. శ్రీరామ మంత్రము: చూ, మంత్రము. 1. [చూ, స్కందుఁడు.

తారకజిత్తు. సం. వి. ద. పుం. కుమారస్వామి;

తారకము. సం. వి. ఆ. స్త్రీ. అ. న. 1. కంటి నల్లగ్రుడ్డు: చూ, లోచనము; 2. రిక్క: చూ, నక్షత్రము. 1; అ. న. 3. కన్ను: చూ, లోచనము; అం. 4. ఆకాశములు అయిదింటిలో నొకటి: చూ, ఆకాశములు.

తారకాణ. దే. వి. (రూ-తారకాణము-తారుకాణము- తార్కాణ- తార్కాణము) మూదల-రూ-మూదలిక. దృష్టాంతము: చూ, రుజువు.

తారకాణము. దే. వి.—పై.—

తారకాణించు. దే. స. క్రి. రూ. తార్కాణించు, దృష్టాంతపఱచు. సా. 2. ఆ. 279: చూ, రుజువుపఱచు.

తారకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సరంగు; 2. తారకుఁడను రక్కసుఁడు: (తారకాసురుఁడు): చూ, రాక్షసుఁడు. 1; విణ. 3. దాఁటించు వాఁడు.

తారణ. అం. 1. సంవత్సరములు అఱువదింటిలో నొకటి: చూ, సంవత్సరములు; సం. విణ. 2. తరింపఁజేయునది. [హోడము.

తారటి. సం. వి. ఈ. స్త్రీ. కడప: చూ,

తారణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, తారటి.

తారతమ్యము. సం. వి. అ. న. తరతమ భావము, న్యూనాధిక్యము: చూ, వాసి. 4.

తారపీఁట. ద్వ. వి. ఎద్దు వెన్నుపై వేయుపీఁట: రూ-తారాపీఁట: చూ, పీఁట.

తారమంద్రప్రసన్నము. అం. అలంకారములు ఏడింటిలో నొకటి: చూ, అలంకారము. 3.

తారమంద్రము. అం. షడ్జగ్రామగతమూర్ఛనలు ఏడింటిలో నొకటి: చూ, షడ్జగ్రామగతమూర్ఛనలు.

తారమాక్షికము. సం. వి. అ. పుం. తైల వర్ణముగల తేనె: చూ, మధువు. 5.

తారమాక్షికముశుద్ధి. పా. నిమ్మపండ్లరసమున 3 దినములు భావనచేసి తీవ్రమైనయెండలో నెండించిన శుద్ధియగును.

తారము. సం. వి. అ. న. 1. వెండి: చూ, లోహము. 1; 2. కనుగ్రుడ్డు: చూ, లోచనము; 3. రిక్క: చూ, నక్షత్రము. 1; పుం. 4. పులుగడిగినముత్యము: చూ, రత్నము. 1; 5. ముత్తెము పులుగడుగుట; విణ. 6. తలలోనుంచి పలుకఁబడిన గొప్ప మ్రోఁత: చూ, స్వరము. 2; దే. వి. (1) నాలుగుకాసులనాణెము: చూ, దమ్మము; (2) మౌక్తిక విశేషము: చూ, రత్నము. 1.

తారలు. అం. 1. జన్మాది.—జన్మము, సంపత్తు, విపత్తు, క్షేమము, ప్రత్యక్కు, సాధనము, నైధనము, మిత్రము, పరమమైత్రి (9); 2. పురుషలక్షణాంగములు 58 లో నొకటి: (తారలు= నల్లగ్రుడ్లు.-తేనెవలెను తేనెటీఁగవలెను పచ్చనై యున్న శుభకరము): చూ, లక్షణాంగములు; 3. స్త్రీ లక్షణాంగములు 58 లో నొకటి: (తారలు=నల్లగ్రుడ్లు.— నల్లనైన భాగ్యవతి యగు): చూ, స్త్రీలక్షణాంగములు;

4. నాట్యోపయోగాంగములు 19లో నొకటి (చూ, అంగము. 9): చూ, నాట్యోపయోగాంగములు.

తారసము. దే. వి. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; 2. తలపాటు. జై. 5, ఆ. 415: చూ, యత్నము; విణ. 3. సమీపించినది. స్వా. 5, ఆ. 81: చూ, సమీపము. 1.

తారసించు. దే. అ. క్రి. 1. రూ-తారసిలు-తారసిల్లు-తారు: చూ, సమీపించు; 2 : చూ, వ్యాపించు.

తారసిలు. దే. అ. క్రి.—పై.—(సమీపించుటకు.—కళా. 8, ఆ. 91; వ్యాపించుటకు.-ఉ. రా. 1, ఆ. 127.)

తారసిల్లు. దే. అ. క్రి.—పై.—

తారస్థాయి. అం: చూ, ఉచ్చతమము.

తారాక్రియలు. అం. లేపనము, చలనము, పాతము, భ్రమణము, బ్రవేశనము, నివర్తనము, నిష్క్రమము, సముద్వృత్తము, ప్రాకృతము. (9).

తారాజివ్వ. వా. వి: చూ, బాణసంచు.

తారాడు. దే. అ. క్రి. 1. (తారి + ఆడు): చూ, తిరుగులాడు; 2: చూ, జీరాడు.

తారాపథము. సం. వి. అ. పుం. ఆకాశము: చూ, వ్యోమము. 1.

తారాపీఁట. వ్య. వి: చూ, రూ- తారపీఁట.

తారాప్రేషణము. పా. (టెలెగ్రాఫీ)తద్వి.—ద్విముఖి తారాప్రేషణము, బహుముఖి తారాప్రేషణము, తారాహీన తారాప్రేషణము ఇత్యాది. (ఇట్లు రేడియో, టెలిఫోన్).

తారాబల నిర్ణయము. పా. జన్మనక్షత్రము మొదలు చంద్రుఁడుండు నక్షత్రమువఱకు పలుమాఱు తొమ్మిదినక్షత్రములు గణన చేయవలయును. అట్లు గణన చేయఁగా నవతారలగు. అట్టి తారలలో పరమమైత్రి మనఁగాఁ దొమ్మిదవతారతోఁగూడ సమతారలు శుభ ఫలదములనియు మిగత జన్మ-విపత్-ప్రత్యక్-నైధనములనెడి నవమాది విషమ రిక్తతారలు నిషేధములనియు, ఇట్లు నిషేధింపఁబడిన జన్మాది నైధనాంత విషమతారలలో జన్మతారయందుఁ దృతీయపాదము విపత్తారయందాద్య పాదము ప్రత్యక్తారయందు నాల్గవపాదము నైధనతారయందు రెండవపాదము నశుభకరములు గాన నీపాదములను నిషేధింపఁగా శేషించిన పాదములు దానపూర్వకముగ యాత్రోపాదేయములనియు నది యెట్లనిన.-జన్మతారకు శాకమును,విపత్తారకుగుడమును,ప్రత్యక్తారకు లవణమును, నైధనతారకు నువ్వులతోఁ గూడిన సువర్ణమును దానముచేసిరేని నిషిద్ధ వ్యతిరిక్తపాదములు శుభకరములు. (చూ, తారలు.)

తారాలగ్నము. పా. జన్మ ఋక్షాద్యంతమును పండ్రెండు ఖండములుగా భాగించినయెడల నందు జన్మకాల నక్షత్రభుక్తి ఎన్నవ ఖండమునందుఁ బడునో యాఖండసంఖ్యను జన్మలగ్నము మొదలు లెక్కింపఁగా వచ్చు లగ్నము తారాలగ్నమనఁబడును. (లేక) జననకాల మహాదశాపరిమాణమును 12 భాగములుగ భాగించినయెడల నందు జననకాల మహాదశగర్భభుక్తి ఎన్నవ ఖండములోఁ బడునో జన్మ లగ్నమునకు నన్నవలగ్నము తారాలగ్నమగును.

తారి. వై. వి. ఆటాడించెడు సూత్రధారి: చూ, సూత్రధారుఁడు.

తారిణి. సం. వి. ఈ. స్త్రీ. బౌద్ధదేవి: చూ, భార్య.

తారీఖు. వా. వి: చూ, రోజు: చూ, దినము.

తారు. దే. అ. క్రి. 1. తిరుగు. రాఘ. 1, ఆ. 19: చూ, సంచరించు; 2. పోవు: చూ, వెళ్లు. 3; 3. కదియు. స్వా. 3, ఆ. 16: చూ, సమీపించు.

తారుకాణము. దే. వి: చూ, రూ-తారకాణ.

తారుకొను. దే. స. క్రి. రూ-తార్కొను. 1. కదియు: చూ, ప్రాపించు; ప్రే. 2. తాఱుకొలుపు. [తారఁజేయు.

తారుచు. దే. ప్రే. రూ-తార్చు. కదియించు,

తారుచువాఁడు దే. వి. రూ-తార్చువాఁడు: చూ, దూతుఁడు. [ఖండములు.

తారుణి. అం. ఖండములు 9 లో నొకటి: చూ,

తారుణ్యము. సం. వి. అ. న. యౌవనము: చూ, వయస్సు. 1.

తారుపు. దే. వి. రూ-తార్పు. 1. తార్చుట; 2. బరిణె: చూ, పాత్రము. 6.

తారుపుకత్తియ. ద్వ. వి: చూ, రూ- తాపి కత్తియ.

తారుపుకత్తె. ద్వ. వి.—పై.— [నర. 66.)

తారుపుది. దే. వి.—పై.—(అం. పదా.

తారుమారగు. దే. అ. క్రి. రూ-తాఱు మాఱగు. అం. సం. మా. 66: చూ, వ్యత్యస్తమగు. [వ్యత్యయము.

తారుమారు. దే. వి. రూ-తాఱుమాఱు: చూ,

తారేయుఁడు. సం. వి. అ. పుం. 1. అంగ దుఁడు: చూ, వానరము; 2. బుధుఁడు: చూ, రాహువు. 2. [ప్రభా. 3, ఆ. 85.

తార్కాణ. దే. వి: చూ, రూ-తారకాణ.

తార్కాణము. దే. వి.—పై.—

తార్కాణించు. దే. స. క్రి: చూ, రూ-తార కాణించు. ప్రభా. 4, ఆ. 115.

తార్కిక ప్రమాణములు. అం. ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శాబ్దము. (4).

తార్కికుఁడు. సం. వి. అ. పుం. తర్క శాస్త్రము తెలిసినవాఁడు: అక్షపాదకుఁడు, ఘటకాసి.

తార్కొను: చూ, రూ-తారుకొను (కదియు.- పంచ. నా. 1, ఆ. 338; తార్కొలుపు.— భాగ. 3, స్కం. 927.)

తార్క్ష్యశైలము. సం. వి. అ. న. గరుడ పచ్చ తాళ్ళవలనఁ బుట్టినది: చూ, రసాంజనము.

తార్క్ష్యుఁడు. సం. వి. అ. పుం. 1. గరుత్మం తుఁడు: చూ, హరివాహనుఁడు; 2. అనూ రుఁడు: చూ, సూరసూతుఁడు.

తార్చు. దే. ప్రే: చూ, రూ-తారుచు.

తార్చువాఁడు. దే. వి: చూ, రూ-తారుచు వాఁడు.

తార్పు. దే. వి: చూ, రూ- తారుపు.

తార్పులాడు. దే. అ. క్రి. (తార్పులు + ఆడు) (పెంపుడు పొట్టేలు కోడి మొదలగు నవి) జగడమాడు: చూ, పోటులాడు.

తార్పుకత్తియ. ద్వ. వి: చూ, రూ-తాపి కత్తియ.

తార్పుకత్తె. ద్వ. వి.—పై.—

తార్యము. సం. విశ. తరింపఁదగినది.

తాఱు. దే. అ. క్రి. 1. అడఁగు.ఉ,హరి. 3, ఆ. 58: చూ, సుప్తము. 4; 2: చూ, మఱుఁగు పడు.

తాఱుమాఱు. దే. వి. క్రమముతప్పుట: చూ, వ్యత్యాసము; విశ. 2. క్రమము తప్పినది: చూ, వ్యత్యస్తము.

తాఱుమాఱుపడు. ద్వ. అ. క్రి. (తాఱు మాఱు + పడు): చూ, వ్యత్యస్తమగు.

తాలకి. సం. వి. ఈ. స్త్రీ. తాటికల్లు. చూ, సుర. 2.

తాలతి. సం. వి. ఈ. స్త్రీ: చూ, తాలకి.

తాలధ్వజుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బలరాముఁడు; 2. భీష్ముఁడు: చూ, శాంతనవుఁడు.

తాలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. మురయనెడు గంధద్రవ్యము*: చూ, రాజార్హము.

తాలభృత్తు. సం. వి. ద్. పుం: చూ, బలరాముఁడు.

తాలమర్దలము. సం. వి. అ. పుం. ఒకానొక వాద్యము: చూ, స్వరము. 2.

తాలము: చూ, రూ-తాళము.

తాలవ్యములు. పా. 1. "ఇ ఈ చ ఛ జ ఝ ఞ య శ";2. ఇ ఈ ఎ ఏ లం గూడిన చేజేలు తాలవ్యంబులు.

తాలాంక. సం. వి. అ. స్త్రీ. యమునా నది: చూ, నది.

తాలాంకుఁడు. సం. వి. అ. పుం: చూ, బలరాముఁడు.

తాలి. సం. వి. ఈ. స్త్రీ. 1. నేలయుసిరిక*: చూ, భూమ్యాలకి; దే. వి. (1) పుస్తె. పాండు. 4, ఆ. 144: చూ, మంగళసూత్రము (చూ, భూషణము. 2.)

తాలించే. దే. స. క్రి. కూరలు మొదలగునవి తిరుగఁబోయు: తిరుగఁబోయు.

తాలింపు. దే. వి. 1. తిరుగఁబోఁత: చూ, పోతాలింపు; 2. తాలించినకూర. పాండు. 2, ఆ. 24: చూ, శాకము. 5.

తాలిక. దే. వి. మెలిక: చూ, లంకె.

తాలిబొట్టు. ద్వ. వి. 1: చూ, తాలి (1); 2. మంగళసూత్రపుబొట్టు, బొట్టు, మినుకు: చూ, భూషణము. 2.

తాలిమి. దే. వి. రూ-తాల్మి-తాళిక. 1. ఓరిమి: చూ, శాంతము. 1; 2. ధైర్యము. కళా. 7, ఆ. 206: చూ, స్థైర్యము. 1.

తాలిమికత్తియ. ద్వ. విశ. రూ-తాలిమికత్తె. క్షమావంతురాలు: చూ, స్త్రీ.

తాలిమికత్తె. ద్వ. విశ.—పై.—

తాలిమికాఁడు. దే. విశ: చూ, సహనుఁడు.

తాలీశివ. సం. వి. అ. స్త్రీ: చూ, తాలి.1. *.

తాలీసపత్రము. సం. వి. అ. న. 1: చూ, తాళిసపత్రి; 2: చూ, తాలి. 1.*.

తాలు. దే. వి. ఎన్నుతీసి యెండిపోయినపైరు, తుచ్ఛధాన్యము: చూ, ధాన్యము.

తాలుచే. దే. స. క్రి. రూ-తాల్చు. 1. ధరించే: చూ, వహించే; 2. నూలు పిరిపెట్టు; 3. తిరికలు చేయు; 4. దారములోనగు వాని పేను; 5. పిండిలోనగువానిని, మెతికలులోనగు వానిని చేటతో తట్టియెత్తు.

తాలుపు. దే. వి. ధరించుట, రూ-తాల్పు: చూ, పెట్టుకొనుట.

తాలుమూలము. సం. వి. అ. న: చూ, అంకిలి. 1.

తాలువు. సం.వి. ఉ. న.=దాలువ-దవడ-దవుడ-దౌడ: చూ, సెలవి.

తాలువులు. అం. 1. పురుష లక్షణాంగములు 58 లో నొకటి. (తాలువులు=సెలవులు.—పద్మదళసమమైన రాజగును. రక్తవర్ణముగైన ధనభోక్తయగును. నీలవర్ణముగైన దరిద్రుఁడగును.): చూ, లక్షణాంగములు; 2. స్త్రీ లక్షణాంగములు 58 లో నొకటి. (తాలువులు=సెలవులు.—ఎఱ్ఱగనున్న శుభపతియు అదృష్టవతియు నగును. తెల్లనైన దాసియగును. నల్లనైన దరిద్రురాలును, దుఃఖవంతురాలును అగును): చూ, స్త్రీ లక్షణాంగములు.

తాలూకా. వా. వి. పరగణా. జిల్లాలో నొక భాగము. "కాకినాడ తాలూకా."

తాలూకు. వా. వి. యొక్క; విణ. చెందినది; సంబంధించినది. "నాతాలూకు ఆస్తి."

తాల్చు. దే. స. క్రి: చూ, రూ-తాలుచు (దారములోనగు వాని పేనుటకు.— ఉ, హరి. 5, ఆ. 131.)

తాల్పు. దే వి: చూ, రూ-తాలుపు.

తాల్మి. దే. వి: చూ, రూ-తాలిమి.

తావకాల్లు. దే. వి. బ. (తావలము+కాళ్ళు) ఏతమెత్తువాఁడు కాళ్లుచేఁచుకొనుటకు అమర్చిన పట్టెలు: రూ-తావకోళ్ళు.

తావకీనము. సం. విణ. నీది, త్వదీయము.

తావకోళ్ళు. దే. వి. బ: చూ, రూ-తావకాల్లు.

తావడము. దే. వి. 1. రూ-తావళము. రుద్రాక్షలులోనగునవి గ్రుచ్చిన హారము. వై. 8, ఆ. 170: చూ, భూషణము. 2; 2. కందుకము: చూ, బంతి. 3.

తావత్. సం. అవ్య. 1. అంతయు: చూ, యావత్తు: 2: అందాఁక. అందనుఁక; 3. అంతమాత్రము; 4. ప్రశంసనార్థకము: చూ, సెబాసు; 5. పున్నమ అమవసలు.

తావత్తు. వా. వి. తకారములోనగు అక్షరముల క్రిందవ్రాయఁబడు ద్విత్వము "—" "అత్త, "కత్తి, తుత్తుమురు, బత్తెము, ముక్తి" మొ.

తావరము. వై. విణ.= స్థావర. స్థిరమైనది, స్థిరమైయుండునది.

తావలము. దే. వి. 1. చోటు: చూ, స్థానము. 1; 2. ఆధారము. భార. అర. 5, ఆ. 47: చూ, ప్రాపు; 3. ఇల్లు: చూ, సదనము. 1.

తావళము. దే. వి: చూ, రూ-తావడము.

తావారము. దే. వి: చూ, రూ-తాళ్వారము.

తావి. దే. వి. 1. పరిమళము: చూ, వాసన. 1; 2. కమలధాన్యము: చూ, ధాన్యము.

తావిగట్టు. ద్వ. వి. మలయపర్వతము: చూ, పర్వతము.

తావిగుబ్బలి. ద్వ. వి.—పై.—

తావితోఁ బెనఁచినది. ద్వ. విణ. వంటచేయఁబడినది. పొనటినది, పోగటినది: చూ, సంస్కృతము. 6.

తావినూనె. దే. వి. తావిగలనూనె, అత్తరు: చూ, పరిబోధనము. [చూ, వాయువు.

తావిమోపరి. దే. వి. గంధవహుఁడను గాలి:

తావివిలుకాఁడు. దే. వి: చూ, మన్మథుఁడు.

తావీజు. వా. వి: చూ, రూ-తాయితు. 1—2.

తావు. వై. వి.=స్థానమ్. రూ-టావు. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చోటు: చూ, స్థానము. 1; వా. వి. 3. ఒకబందు కాగితము: రూ-టావు-తావు; 4: చూ, వటపత్రము.

తావుకొను. దే. అ. క్రి. నెలకొను: చూ, స్థిరపడు.

తావేజు. వా. వి: చూ, రూ-తావీజు.

తావేలు. వా. వి. తహవ్వేలు: రుజువు; ఆరా.

తాసికీలు. వా. వి. బ. కొండెములు.

తాసీలు. వా. వి. బ.—పై.— [దారు.

తాసీలుదారు. వా. వి: చూ, రూ-తహశ్శీలు

తాహతు. వా. వి. గొప్ప, మరియాద.

తాళ. సం. వి. ఆ. స్త్రీ. తాటిచెట్టు: చూ, తాడి. 1.

తాళకము. సం. వి. అ. న. 1. పర్వత ధాతు విశేషము; 2: చూ, హరిదళము; 3. తొగరిమన్ను: చూ, సురాష్ట్రజము. 2; 4. చిన్న బీగము: చూ, బీగము; పా. 5. ఇదిసున్నపు నీటితో డోలాయంత్రమున రెండు జాములు వండిన శుద్ధియగును; అం. 6. తాళకభస్మము: చూ, భస్మములు.

తాళకళలు. అం. చంచత్పుటము-రూ-చాచత్పుటము, షట్పితాపుత్రిక, సంపద్వేష్టము, ఉద్ఘట్టము. (5): (చూ, తాళము. 2.)

తాళక్రియలు. అం. మార్గక్రియలు, దేశ్య క్రియలు. (2).

తాళగించే. వై. అ. క్రి. తాళమువేయు. లక్ష్మీ. 2. ఆ. 82: చూ, తాళించే. 1. 2.

తాళగిరి. వై. వి. తాళమువేయువాఁడు: చూ, సీకారి.

తాళజాతులు. అం. చతురశ్రము, తిశ్రము, మిశ్రము, ఖండము, సంకీర్ణము. (5): (చూ, తాళము. 2.)

తాళపత్రము. సం. వి. అ. న. 1: ఆకు, కమ్మ, తాటాకు; 2. చెవ్వాకు: చూ, భూషణము. 2.

తాళప్రాణములు. అం. గాంధర్వ వేదమునందలి తాళాధ్యాయమునందున్నవి. 10.— కాల ప్రాణములు 12, మార్గప్రాణములు(తాళమార్గములు)6. నిశ్శబ్దక్రియలు4+ దేశీయక్రియలు 4=8, అంగప్రాణములు6, గ్రహప్రాణములు 4, జాతిక్రియలు 5, ముఖ్యకళాప్రాణములు 5 + జన్యతాళములు 96=101, లయప్రాణములు 3, యతిప్రాణములు 6, ప్రస్తార ప్రత్యయ ప్రాణములు19. మొత్తము (170) మఱియు సూడకములు (సూళాదిసప్త తాళములు) 7— వాద్యములు 4, తతవాద్యములు 20, ఆనద్ధవాద్యములు 18, సుషిర వాద్యములు 10, ఘనవాద్యములు 6, పంచ మహావాద్యములు 5. మొత్తము (63.) (చూ, స్వరము. 2.) చూ, ఉపవిద్యలు.

తాళమార్గములు. అం. (మార్గప్రాణములు.) దక్షిణము, వార్త్తికము, చిత్రము, చిత్రతరము, చిత్రతమము6. అతిచ్ఛిద్రము, 7. (అతిచిత్రతమము)

తాళము. సం. వి. అ. న. రూ-తాలము. 1: చూ, బీగము. (పుం. అనికొందఱు); పుం. 2. పాడునపుడు చేతులతో వేఱచెడు చేఱపు. తద్విశేషములు.-తాళప్రాణ కళాభేదములు - (సం.—ప.) అద్వితీయకము, అప్రతితాళము, అవిజ్ఞేయము, ఉత్తరక్రీడ, ఉద్ఘట్టము, ఉద్దీక్షణము, ఉద్దీర్ణము, ఏక తాళము, కరుణాఖ్యము, కల-రూ-కళ, కాష్ఠ, కుడుక్కకము, కృష్ణ, క్రియ, క్రీడము, ఖండము, గరుడతాలము, తాళ తృతీయకము. మొ. (చూ, స్వరము. 2,) తాళమానాష్ట లవకాలము. (సం. ప.)— కాష్ట; తాళప్రాణక్రియాభేదము.(సం.ప.)- ఆవాపము; తాళాప్రాణ జాతివిశేషము.— (సం. ప.)-ఖండము; ఎనిమిది యక్షరముల కాలము.- (సం. ప).—ఆదితాళము; నృత్త గీతాదులకాలము.—: చూ, ఘనము. 1; లఘ్వక్షరముయొక్క చతుర్థభాగోచ్చారణము చేయునంతటికాలము.-త్రుటి. (మిగత విశేషాంశములకు 'స్వరము. 2.' చూడుము.) 3.=తాడి. రూ-తాడము. తాటిచెట్టు: చూ, శ్రీతాళము; 4. కత్తిపరుజో: చూ, పిడి. 2; 5. తాళమువేసెడు కంచువాద్యము: చూ, వీణె; 6. లాఁడితెడుకంటె హెచ్చు; 7. యక్షధూపము; చూ, సర్జరసము; 8: చూ, హరిదళము; 9. విల్లు: చూ, బాణము. 1; 10. అఱచెయ్యి: చూ, హస్తము; అం. 11. సశబ్దక్రియలు నాలుగింటిలో నొకటి: చూ, సశబ్దక్రియలు; 12. ఘనవాద్యములు ఆఱింటిలో నొకటి: చూ, ఘనవాద్యములు; 13 ప్రణవనాదములుపదింటిలో నొకటి: చూ, ప్రణవనాదములు; దే. వి. (1) మల్లబంధ విశేషము. భార. విరా. 2, ఆ. 19: చూ, మల్లశాస్త్రము; వై. వి. (2)=తాల. తలుపు లోనగు వానికి వేసెడు తాళము: (చూ, తాళము. 1.) చూ, బీగము.

తాళముచెవి. వా. వి. తాళము వేయుటకును తీయుటకును తగిన పాడవగు పనిముట్టు(కీ): చూ, బీగము.

తాళములు. అం. ధ్రువము, మఠిమను (మఠ్యము), రూపకము, త్రిపుట. జంపె, అట, ఏకము (7): (చూ, తాళము. 2.)

తాళమాలిక. సం. వి. అ. స్త్రీ. నేలతాడు*: చూ, శిలీంధ్రికము.

తాళవర్జితము. అం. గాయకదోషములు 14 లో నొకటి: చూ, గాయకదోషములు.

తాళవృంతము. సం. వి. అ. న: చూ, విసనకఱ్ఱ.

తాళశ్రుతీయకము. సం. వి. అ. పుం. తాళ ప్రాణకళాభేదము: చూ, తాళము. 2.

తాళసపత్రము. సం. వి. అ. న.=: చూ, తాళిస పత్తిరి.

తాళాంగములు (అంగప్రాణములు). అం. అను ద్రుతము (విరామము), ద్రుతము, లఘువు, గురువు, ప్లుతము, కాక పాదము. (6)

తాళాధిరోహణన్యాయము. పా. తాటిచెట్టెక్కు వాని నెంతదనుక నెగఁదోయుదురనురీతి.

తాళాధ్యాయము. పా. 1. శివశక్తుల సామర స్యాత్మక రూపమే తాళము. మఱియు ఘాతజధ్వనులతో తన్మధ్యస్థము లయిన విరామకాలములతోనయిన నృత్యగీతవాద్య కాల పరిచ్ఛేదనమే తాళశబ్దార్థము. దీనిని గుఱించి తెలుపునది తాళాధ్యాయము; వా. 2. కొట్టుట, తన్నుట. "నీకు పాఠము రాకున్నచో తాళాధ్యాయముతప్పదు."

తాళాలు. వా. వి.బ: చూ, కన్నాత. ఆం. భా. ద్వి. 207. (తాళములు)

తాళి. సం. వి. ఈ. స్త్రీ. 1.=తాడి*: చూ, శ్రీతాళము; దే. వి. రూ-తాళీ. (1) పత కము, హారము నడుమనుండెడు రత్నపు బిళ్ల: చూ, -భూషణము. 2; (2) రూ- తావడము-తావళము, ఒకానొకహారము. ఉ, రా. 5, అ. 305: చూ, భూషణము. 2.

తాళించే. దే. స. క్రి. 1. జూదమాడునపుడు క్రింద వేయుటకై పాచికలను చేతనుంచే కొని యిటు నటు త్రిప్పు. ఉ. హరి. 3, ఆ. 64; వై. అ. క్రి. 2. తాళమువేయు. లక్ష్మీ. 2. ఆ. 82: తాళగించే, దరువువేయు.

తాళిక. దే. వి. 1. ఓర్పు: చూ, శాంతము. 1; విణ. 2. చౌలినది: చూ, శాంతము. 3.

తాళికయగు. దే. అ. క్రి. తాళు: ఆఁటు.

తాళితాఁకు. దే. అ. క్రి. మూర్ఛిల్లు. సాంబ. మా. 42: చూ, సొమ్మసిల్లు.

తాళిసపత్తిరి. వై. వి.=తాళిసపత్రి. (సం. ప)- తాలీసపత్రము- రూ-తాళసపత్రము. (జ్వర హరము. అగ్ని దీప్తినిచ్చును. శ్లేష్మహరము. తాళిసాది చూర్ణములలో నిది కలియును. బంగాళాదేశములోని స్త్రీలకు ప్రసవించిన తరువాత నిది టానిక్ గా(బలముకలుగుటకు) నిచ్చెదరు. [భస్మములు.

తాళిసము. అం. ఒకానొకభస్మము: చూ,

తాళిసాదిచూర్ణము. పా. తాళిసపత్రము, లవం గాలు, దాల్చినచెక్క, వాయువిళంగాలు, తవాక్షీరి, జాపత్రి, జాజికాయలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తాడి కాయలు, ఉసిరికపప్పు, ఏలక్కాయల లోని గింజలు, రససిందూరము వీనిని సమ భాగములుగ చూర్ణించేది.

తాళీ. దే. వి: చూ, రూ-తాళి (1) (2). (హారవిశేషమునకు.-అచ్చ. సుం, కాం. 84.)

తాళీకుఁడు. దే. విణ. కార్యకర్త: చూ, వ్యవ హర్త. 2.

తాళు. దే. అ. క్రి. 1: తాళికయగు: చూ, శాంతించే; 2: చూ, సహించే; 3. ఆత్రి పడకవిచారించే:రూ-తాళుకొను,నిదానించే, నిబ్బరించే.

తాళుకొను. దే. అ. క్రి.—పై.—

తాళ్ళపాము .వా.వి.1.ఒకానొకబాలక్రీడ: చూ, బాలక్రీడ; 2. ఒకానొకపాము: చూ, సర్పము. (ఇట్లుతాడిల్లిపాము)

తాళ్వారము. దే. వి. రూ-తావారము. స్తంభముల మీఁదికి దించిన సోపా: చూ, సదనము. 1.

## తి

తి. పా. వ్యాకరణంబున.-1. అజ్ఞు మొదలగుశబ్దంబుల తివర్ణంబంతాగమంబును రేఫంబునకొక్కటికి లోపంబునగు; 2. విభక్తిపరంబగునపుడు గోయిసప్రభృతులతుది యక్షరంబు తివర్ణంబగు; 3. టి-తివర్ణంబులు పరంబులగునపు డుత్వంబున కిత్వంబగు; 4. టి వర్ణంబు పరంబగునపుడు క్రింద- మీఁదు- ముందు పువర్ణంబుల యుత్వంబున కత్వంబగు; 5. ఔపవిభక్తికములతృతీయాసప్తములకత్వంబాదేశంబు బహుళంబుగానగు. (4—5 అర్థంబుల యంశంబులు'తి.'కి సంబంధించినవిగాన నిటవివరింపఁబడియె.)

తింట. దే. వి. తినుట: చూ, సాపాటు.

తిండి. దే. వి. 1. భోజనము: చూ, సాపాటు; 2. ఆహారము. జై. 3, ఆ. 34: చూ, సాదము. (1).

తిండికత్తియ. ద్వ. విణ. రూ-తిండికత్తె. తిండిపోతు: చూ, స్త్రీ. [భక్షకుఁడు.

తిండికాఁడు. దే. విణ. రూ-తిండీఁడు: చూ,

తిండిపోతు. దే. విణ. 1: చూ, తిండికత్తియ; 2: చూ, తిండికాఁడు.

తిండీఁడు. దే. విణ: చూ, రూ-తిండికాఁడు.

తిండుకిని. సం. వి. ఈ. స్త్రీ: అగ్నిమేడి*.

తింతిరి. సం. వి. ఈ. స్త్రీ. చింత*: చూ, బహుపత్రి.

తింతిడ. సం. వి. ఆ. స్త్రీ.—పై:—

తింతిడము. సం. వి. అ. పుం. 1: చూ, తింతిరి*; న. 2. చింతపండు: చూ, తింత్రిణీకము.

తింతిడి. సం. వి. ఈ. స్త్రీ: 1: చూ, తింతిరి*: 2. జూదము: చూ, వ్యవహారము. 4.

తింతిడిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, తింతిరి*.

తింతిడీకము. సం. వి. అ. న: చూ, తింతిడము.

తింతిలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, తింతిరి*:

తింతిలిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

తింత్రిడీకము. సం. వి. అ. న: చూ, రూ-తింతిడీకము-తింత్రిణీకము.

తింత్రిణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, తింతిరి*:

తింత్రిణీకము. సం. వి. అ. న: చూ, రూ-తింత్రిడీకము. [చూ, ఆసవములు.

తింత్రిణ్యాసవము. అం. ఆసవములలోనొకటి:

తిందుకము. సం. వి. అ. పుం. =చూ, తుమ్మికి- తుమికి: (ఆషాఢమాసమందు చెట్టుమొదటను గొప్పతవ్విన పరిమళయుక్తములు,మధురయుక్తములు అగు గొప్ప పండ్లు పండును: చూ, దోహదశాస్త్రము.)

తికమక. దే. వి. 1. కలఁత. సా. 1, ఆ. 94: చూ, సంతాపము; 2: చూ, సంభ్రమము; 3. అంగములయొక్క అస్వాధీనత. భాగ. 6, స్కం. 308.

తికమకగొను. దే. అ. క్రి. (తికమక + గొను) 1: చూ, సంభ్రమించు. భాగ.6, స్కం. 275; 2. అంగములయొక్క అస్వాధీనతను పొందు: తికమకలాడు.

తికమకలాడు. దే. అ. క్రి.—పై.—

తికము. వై. వి. 1.=త్రిక. ముడ్డిపూస: చూ, రూ-టి; వై. న. 2.=త్రిక. మూఁడు: చూ, మూఁడు.

తికోషము. సం. వి. అ. పుం: చూ, తిమి. 2.

తిక్క. దే. వి. రూ- త్రిక. 1. పిచ్చి: చూ,

వెఱ్ఱి. 1; 2. పిచ్చివాఁడు: చూ, వెఱ్ఱివాఁడు; 3: చూ, పైత్తము (చూ, ధాతువు.)

తిక్కగొను. దే. అ. క్రి. (తిక్క + కొను) పిచ్చెత్తు: చూ, వెఱ్ఱెత్తు.

తిక్కటమక్కట. దే. వి. కలఁత: చూ, సంతాపము. [తిక్కణిక.

తిక్కటిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-

తిక్కడి. దే. వి. నూలువడికెడు చిప్పకదురు: చూ, తర్కువు. [పగడము.

తిక్కణిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మట్టి

తిక్కన. అం. కవులు ముగ్గురిలోనొకఁడు: చూ, కవులు.

తిక్కశంకరయ్య జా. పట్టు వీడని వాఁడు

తిక్త. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి*: చూ, శకులాదని. 1.

తిక్తకర్కోటకి. సం. వి. ఈ. స్త్రీ. కందవల్లి*: చూ, వంధ్యాకర్కోటకి.

తిక్తగుంజ. సం. వి. ఆ. స్త్రీ. కాన్నుగ *: చూ, శాదఘ్నము.

తిక్తబీజ. సం. వి. ఆ. స్త్రీ. పెద్ద చేఁదు అనుగు *: చూ, సొఱ.

తిక్తము. సం. వి. అ. న. 1. చేఁతిపొట్లు*: చూ, పొట్ల; పుం. 2: కసరు, చేఁదు. (సం. వ).—కటువు; విశే. 3. సుగంధము గలది, కషాయము, సురభి: చూ, వాసన; 4. చేఁదైనది.

తిక్తవారము. సం. వి. అ. పుం. 1. తుమ్మెదల మైథునము: చూ, సంయోగము; 2. పిశాచము పట్టినమనస్సు: చూ, హృదయము. 2.

తిక్తశాకము. సం. వి. అ. పుం. 1. ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము; 2. చేండ్రి*: చూ, వెలిచేండ్రి. [చూ, సొఱ.

తిక్తాలాబువు. సం. వి. ఉ. పుం. చేఁతిసొఱ*:

తిగ. సై. స.=త్రికమ్. రూ-తివ-తీ. "తే. ఉన్నవాఁడీతఁడే తిగ-కన్ను లేని, శంభుఁడవుచేసు." (చంద్రాలోకము. 15): చూ, మూఁడు.

తిగకంటి. ద్వ. వి (తిగ + కన్ను) ముక్కంటి. అచ్చ. అ, కాం. 13: చూ, శివుఁడు.

తిగకాళ్ళదేవర. ద్వ. వి. నిప్పు: సాం. దే. 12: చూ, వహ్ని. 1.

తిగపోరిలుదాయ. ద్వ. వి: చూ, శివుఁడు. (ఇట్లు తిగపోరిలు వేఁటకాఁడు.)

తిగవంచ. ద్వ. స. రూ-తీవంచ: చూ, నాలుగు.

తిగియు. దే. స. క్రి. రూ-తివియు. ఆకర్షించే: చూ, రెమ్ము.

తిగుచే. దే. స. క్రి. రూ-తివుచే.

తిగుచేవాఁడు. ద్వ. వి: ఈడ్చువాఁడు. (సం.వ)—కర్షకుఁడు-రూ-కార్షకుఁడు.

తిగ్మము. సం. వి. అ. న. 1. వెట్ట: చూ, వేఁడిమి; విశే. 2. వేఁడిమికలది: చూ, వేఁడిమి. [భార.విరా.5.ఆ.154: చూ, శాశి.1.

తిట్ట. దే. వి. గుట్ట. భార. ద్రోణ. 5, ఆ. 193;

తిట్టాట. దే. వి: చూ, శాపము. 1.

తిట్టాడు. దే. స. క్రి. (తిట్టు + ఆడు) తిట్టు: చూ, శపించే.

తిట్టు. దే. వి. 1: చూ, తిట్టాట. పాండు. 5, ఆ. 270; 2. అపదూఱు: భార. ఉద్యో. 1, ఆ. 331: చూ, నింద. 1; స. క్రి. 3: చూ, తిట్టాడు. కళా. 4,ఆ.19; 4. దూఱు: చూ, నిందించే. [వీటిబోవు.

తిట్టువడు. ద్వ. అ. క్రి. (తిట్టు + పడు): చూ,

తిట్టువాటు. ద్వ. వి: చూ, తిట్టు. 2.

తిడిమ్మి. దే. వి. 1. రథము పాఱునప్పటి మ్రోఁత యందగుధ్వన్యను కరణము: చూ, హూహూ; 2. రథము పాఱునప్పటి మ్రోఁత: చూ, స్వరము. 2.

తిణేంగిణి. అం. విన్నాణములు 32 లో నొకటి: చూ, విన్నాణములు.

తిణేఁగి. అం.—వై.—(ఇట్లుసింగిణి.)

తితఉవు. సం. వి. ఉ. పుం. న: రూ-తీతఉవు. చాలని. (తె. ప).—జల్లి-జల్లెడ.

తితిక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. ఓర్పు: చూ, శాంతము. 2; అం. 2. శమాదులు ఆఱింటిలో నొకటి: చూ, శమాదులు.

తితిక్షువు. సం. విణ. ఉ: చూ, సహనుఁడు.

తిత్తి. వై. వి.=శుత్రి 1. కొలిమితిత్తి: చూ, భస్త్రి; 2. మృగములతోలు. స్వా. 4, ఆ. 60: చూ, బెరడు. 1; 3. ఒలిచి సుతిపో యుంట కేర్పఱచినతోలు: చూ, బెరడు. 1; 4: చూ, తత్తెర; 5. కత్తులతిత్తి: చూ, పాడపము. 2; 6. వక్కాకుల తిత్తి: చూ, హడపము. 2; 7. అసిమి: చూ, సంచి.

తిత్తికాఁడు. వై. విణ: చూ, సుతికాఁడు.

తిత్తిరి. సం. వి. ఇ. పుం=:చూ, తీతువు.

తిథి. సం. వి. ఇ. పుం. స్త్రీ. 1.=తేది. పాడ్య మిలోనగునది. (శుక్లపక్షము మొదటనుండి క్రమముగా ఐదేసి తిథులు నంద, భద్ర, జయ, రిక్త, పూర్ణ యను నామములుకలవి యగును.):చూ,తిథులు;2.ఆబ్దికము,శ్రాద్ధదిన ము:చూ,సాంవత్సరికము;అం. 3. పంచాంగ ములలోనొకటి:చూ, పంచాంగములు :(చూ, అంగము. 9); 4. దినాంగములు అయిదిం టిలో నొకటి: చూ, దినాంగములు; 5.తద్వి.— మూఁడువారములుకూడినతిథికి.- అవమము, త్రిద్యుస్పృక్కు: (చూ, దినము)

తిథిప్రణి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

తిథులకు అధిపతులు. పా. పాడ్యమికి-అగ్ని, వి-బ్రహ్మ, త-పార్వతి, చ-విఘ్నేశ్వరుఁడు, పం- ఆదిశేషుఁడు, ష- కుమారస్వామి, స-సూర్యుఁడు,అ-శివుఁడు, న-అష్టవసువులు, ద-దిగ్గజములు, ఏ-యముఁడు, ద్వా-విష్ణువు, త్రి-మన్మథుఁడు, చతు-కలిపురుషుఁడు, పౌ-చంద్రుఁడు, అమా-పితృదేవతలు.

తిథులు. అం. తిథులు చంద్రునివలన నేర్పఱుపఁ బడినవి. తిథియనఁగా అఱువదిగడియలచే విస్తరింఁబడునది. (పాడ్యమి మొదలగువాని సంజ్ఞలును, పర్యాయపదములును "హరివాస రము" అను పదము కడఁజూచికొనవలెను.) :(చూ, తిథి)

తినాసము. వై. వి.=తినిశము. నెమ్మి*:చూ, స్యందనము.

తినిపించు. దే. స. క్రి. తినునట్లుచేయు.

తినిపించువాఁడు. దే. వి: చూ, ఆశయిత.

తినిశము. సం. వి. అ. పుం.=:చూ, తినాసము.

తిను. దే. స. క్రి: చూ, సాపడు.

తినుకు. దే. వి. 1. ముక్కి-ముక్కి విష్టించుట: చూ, యాతన; అ. క్రి. 2. ముక్కి-ముక్కి విష్ఠించు: చూ, విష్ఠించు.

తినుట. దే. వి. తినఁబడుట: చూ, భుక్తము. 1.

తినువాఁడు. దే.వి.కుడుపరి:చూ,మ్రింగువాఁడు.

తిన్న. దే. విణ. 1 మనోజ్ఞము: చూ, హృ ద్యము; 2. యుక్తము. పాండు. 2, ఆ. 121: చూ, యోగ్యము. 2; 3. తిమ్మ, నిమ్మళము: చూ, స్వస్థము; 4. సూటి, ఋజువు (అనియు): చూ, లక్ష్యము. 1; 5. సౌమ్య ము. భార. సౌ. 1, ఆ. 80: చూ, సవరణ- రూ-సవరణము: (చూ, సౌమ్యము.)

తిన్నఁగా. దే. క్రి: చూ, ఒయ్య. 1.

తిన్నఁదనముగలవాఁడు. దే. వి:చూ, సరళుఁడు.

తిన్నన. దే. వి. 1. మనోజ్ఞత. అం, భా. తృ. 14: చూ, హృద్యము; 2. యుక్తత: చూ, యోగ్యము. 2; 3. తిమ్మన, స్వస్థత: చూ,

స్వస్థము; 4. మయివడి-రూ-మెయివడి-వైవడి: చూ, సౌమ్యత; 5. ఋజుభావము. పాండు.3,ఆ. 94: చూ,హృద్యము

తిన్నియ. దే. వి. రూ-తిన్నె-తీనియ-తీనె. అచ్చ. అ, కాం. 10: చూ, వేదిక.

తిన్నె. దే. వి. 1.—వై.—; 2. గవనివాకిట వాటముగ నేర్పఱచిన మట్టిదిబ్బ, హస్తినఖము: దిబ్బ.

తిపరతాండము. వా. వి. మనస్సునకు కుదురుపాటులేకుండఁ జేయుట. (తిపరతాండ్రము అనియు)

తిపిరి. వా. వి: చూ, సొఱకాయ.

తిపిరికిన్నెర. వా. వి. సొఱకాయచే రచించిన వాద్యము: చూ, వీణె.

తిపురుకట్టు. దే. అ. క్రి: చూ, వ్యాపించే.

తిప్ప. వై. వి.=ద్వీప. 1. కొండ: చూ, పర్వతము; 2. చిన్నకొండ: చూ, పర్వతము; 3. ఉద్ద. వసు. 1, ఆ. 137: చూ, రాశి. 1.

తిప్పకాయ. దే. విశే. ఆకతాయి: చూ, వ్యాఘుఁడు. 2. (ఇట్లు డిప్పకాయ)

తిప్పతీఁగ. దే. వి. రూ-తిప్పతీఁగె *: చూ, సోమవల్లి (దీనినుండి తిప్పసత్తు తీయుదురు. ఇది జ్వరములమీఁద పనిచేయును.)

తిప్పతిమ్మరి. ద్వ. వి. 1. కోఁతి. అచ్చ. కిష్కిం. కాం. 28: చూ, వానరము; 2. కొండచిలువ: చూ, సర్పము.

తిప్పతెల్లు. ద్వ. వి. ఇక్షుకము*: చూ, బాణ.

తిబిరి. దే. వి. 1 మాఱుపాటు: చూ, వ్యత్యయము; విశే. 2. అల్పము: చూ, స్వల్పము; వా. వి. 3. లెక్కలోనిపొరపాటు.(తే గా)

తిబ్బి. దే. వి. ముందటికి కుట్టు పోనిచ్చేచో వెనుకకు మరలించి మరలించి కుట్టెడు గట్టికుట్టు: చూ, స్యూతి. 1.

తిమి. సం. వి. ఇ. పుం. 1. నూఱుయోజనముల పొడవుగలచేఁప: చూ, మత్స్యము. 1; 2. మున్నీరు: చూ, సముద్రము.

తిమింగిలము. సం. వి అ. పుం. తిమిని మ్రింగెడుచేఁప: చూ, మత్స్యము. 1.

తిమిటము. సం. వి. అ. పుం. నాటామ్రమను ఫలవిశేషము: నాటామ్రము, నేటువు.

తిమితము. సం. విశే. 1.తడిసినది: చూ,వోదము. వా. వై. వి. (1)=స్తిమితము. నెమ్మది.

తిమిరము. సం. వి. అ. న. 1. రూ-తీమిరము. చీఁకటి: చూ, మేచకము. 1; 2. కంటితెవులు: చూ, బిడాలము. 2; 3.=తిమిరి. రూ-తిమ్మిరము: చూ, తిమ్మిరి.

తిమిరి. వై. వి.=తిమ్మిర: చూ, రూ- -తిమ్మిరి. (దేశ్యమని శ. ర.)

తిమిరిమీను. ద్వ. వి. ఒకరకముచేఁప: చూ, మత్స్యము. 1.

తిమీతిమింగిలము. జా. తిమిని మ్రింగినచేఁపను మ్రింగెడుపెద్దచేఁప (గుడిని గుడిలోని లింగమును మ్రింగెడి యూహగల వానియందు వాడెదరు)

తిమురు. వై. వి.=తిమ్మిర.1: చూ, రూ-తిమ్మిరి (దేశ్యమని శ. ర); దే. వి. 2. గర్వము: చూ, హంకారము; అ. క్రి. 3: చూ, సంభ్రమించే; 4: చూ, విజృంభించే; 5. ఒళ్లు విఱుచే; 6. గర్వించే: చూ, హంకరించే.

తిమురుకొను. దే. అ క్రి. అగ్రహముతో పెనఁగులాడి పదలించేకొను.

తిమురుపట్టు. దే. అ. క్రి. కొఱడుపాఱు.

తిమ్మ. దే. విశే:చూ,తిన్న.3. చూ,వానరము.

తిమ్మఁడు. దే. వి. (తిరుమల+ఁడు) కోఁతి:

తిమ్మదియ్యము. దే. వి. (తిమ్మ+తియ్యము) రత్యుత్పత్తి: చూ, సంయోగము.

తిమ్మన. దే. వి. 1. స్వస్థత: చూ, స్వస్థము; 2.మంజులము. ఆం. సం. మాన. 52: చూ, హృద్యము; 2. ఒకానొకకవి. "ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు." పాం. పీఠిక.

తిమ్మనము. వై. వి.=తేమనమ్. పేల్లపులుసు: చూ, మజ్జిగ.

తిమ్మిని బ్రహ్మిని బ్రహ్మిని తిమ్మినిఁజేయు వాఁడు. జా. తలలు తీసి తలలు పెట్టు (మార్చు)వాఁడు.

తిమ్మప్ప. ద్వ. వి. వేంకటేశ్వరస్వామి. రూ-తిమ్మప్పఁడు: చూ, వేలుపు.

తిమ్మప్పఁడు. ద్వ. వి. (తిరుమల + అప్పఁడు) —వై.—రా, వి. 1, ఆ. 26.

తిమ్మవడు. ద్వ. అ. క్రి. (తిమ్మ + పడు) సేద దేఱు: చూ, రెక్కొను. [తిమ్మిరి.

తిమ్మిరము. సం. వి. అ. న.=తిమురు: చూ,

తిమ్మిరి. వై. వి.=తిమ్మిర. స్పర్శము తెలియని రోగము) (రూ-తిమిరి-తిమురు) (దేశ్యమని శ.ర): చూ, బోమ.

తిమ్ము. వా. స. క్రి: చూ, దీవించు.

తియ్య. దే. విశే. కమ్మనిది. లక్ష్మి. 1, ఆ. 47: చూ, మధురము.

తియ్యఁబోఁడి. దే. వి. (తియ్య + పోఁడి) 1. చెఱకువలె మనోజ్ఞురాలగు ఆఁడుది:చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

తియ్యకంద. మి. వి. కనరులేనికంద, చిరుగడము*: చూ, సూరణము.

తియ్యగూర. ద్వ. వి. (తియ్య + కూర) పులుసు చేరని కమ్మకూర. కాశీ, 7, ఆ. 186:చూ, వ్యంజకము. 1: (చూ, శాకము. 1.)

తియ్యఁదనము. దే. వి. కమ్మన: చూ, మధురము. [మ్మ*: చూ, రక్తబీజకము.

తియ్యదానిమ్మ. ద్వ. వి. తియ్యనివిత్తులుగలదాని

తియ్యన. దే. వి: చూ, తియ్యఁదనము (విశేషణ మగుచో "తియ్యనిపలుకులు")

తియ్యనినోరఁ జేఁదుమేయుట. జా. మంచివాఁడై యుండియుఁ జెడ్డతనముచూపించుట. "నీయట్టి గట్టి దొరకు నుచితంబే తియ్యని నోరంజేఁదు మేయుట నాయంబుగాదని." (ప్రభావతీ ప్రద్యుమ్నము.) [రాంకము.

తియ్యనిమ్మ. దే. వి. కమ్మనిమ్మ*: చూ, శర్క-

తియ్యమాను. దే వి. చెఱకు, రూ-తీయమ్రాను. మధుతృణము*: చూ, రసాలము. 3.

తియ్యమామిడి. దే. వి. ఎలమావి, సహకారము* చూ, మామిడి.

తియ్యము. దే. వి. (రూ-తియ్య-తియ్యన-తీయ-తీయము.) 1.ప్రియవచనము. ఉ.హరి.5, ఆ. 31: చూ, శబ్దము. 2; 2. ప్రేమము. భార. ఆర. 6, ఆ. 184: చూ, స్నేహము. 1; 3.మంజులము. ఆం, భా. తృ. 14: చూ, హృద్యము. [శిగ్రువు. 1.

తియ్యమునగ. ద్వ. వి. ఎఱ్ఱమునగ*: చూ,

తియ్యమ్రాను. దే. వి: చూ, రూ-తియ్యమాను.

తియ్యవిలుకాఁడు. దే. వి: చూ, మన్మథుఁడు.

తిరగలి. దే. వి: చూ, రూ-తిరుగలి.

తిరపడు. వై. అ. క్రి. (తిరము + పడు): చూ, స్థిరపడు. ఉ, హరి. 3, ఆ. 91. [4,ఆ.162.

తిరము. వై. విశే.=:చూ, స్థిరము. ఉ, హరి.

తిరశ్చీనము. సం. విశే. 1. అడ్డముగాఁబోవునది; అం. 2. గ్రీవాభేదములు నాలుగింటిలో నొకటి: చూ, గ్రీవాభేదములు.

తిరస్కరించు. సం. స. క్రి: చూ, భంగించు.

తిరస్కర (రి) ణి. సం. వి. ఈ. స్త్రీ.=తెర: చూ, వస్త్రము. [చూ, వహేలనము.

తిరస్కారము. సం. వి. అ. పుం. తెగడిక:

తిరస్కృతము. సం. విశే. తెగడఁబడినది:చూ, వహేలనము. [స్కారము.

తిరస్క్రియ. సం. వి. ఆ. స్త్రీ : చూ, తిర

తిరస్తు అం. (రాష్ట్రము)రాజ్యాంగములు ఏడింటిలోనొకటి: చూ, రాజ్యాంగములు.

తిరి. దే. వి. జెడ. ఉ. రా. 3,ఆ. 106: చూ, వేనలి. 1; 2. సుడి: చూ, సుడి. 1.

తిరిక. దే. వి. మెలిక: చూ, లంకె.

తిరిగివచ్చు. దే. అ. క్రి. 1. ప్రదక్షిణమగు: చూ, వలగొను; స. క్రి. 2. పరివేష్టించు ఉ. హరి. 2, ఆ. 169: చూ, వేష్టించు.

తిరితీపులాడు. దే. అ. క్రి. (తిరితీపులు+ఆడు) పెనఁగులాడు: చూ, పెంటిగొను.

తిరిపగాఁడు. దే. వి. (తిరిపము + కాఁడు)(రూ-తిరిపరి-తిరిపె-తిరిపెగాఁడు) భిక్షుకుఁడు: చూ, యాచకుఁడు.

తిరిపగొట్టు. దే. విశే. విడువని బిచ్చగాఁడు, అవిరక్తభిక్షుకుఁడు: చూ, యాచకుఁడు.

తిరిపము. దే. వి. బిచ్చము: చూ, యాచన.

తిరిపమెత్తికొను. దే. స. క్రి: చూ, యాచించు.

తిరిపరి. దే. విశే. (తిరిపము + అరి): చూ, తిరిపగాఁడు. కాశీ. 7, ఆ. 52.

తిరిపె. దే. విశే.—పై.—

తిరిపెగాఁడు. దే. విశే.—పై.—

తిరిపెము. దే. వి: చూ, రూ-తిరిపము.

తిరియు. దే. స. క్రి. రూ-తిరుచు. భిక్షమెత్తు. భార. సౌ.1, ఆ.217: చూ, యాచించు.

తిరిర. దే. వి. తిఱికి యనుచేఁప: చూ, మత్స్యము. 1.

తిరివడు. ద్వ. అ. క్రి. (తిరి + పడు) కలఁతపడు: చూ, సంక్షోభించు.

తిరివెట్టు. దే. స. క్రి. (తిరి + పెట్టు) కలఁతపఱచు: చూ, సంక్షోభించు.

తిరీటకము. సం. వి. అ. పుం. రూ-తిరీటము: చూ, లొద్దుగు*

తిరీటము. సం. వి. అ. పుం. 1.—పై.—; న. 2. కిరీటము: చూ, సీసకము. 1.

తిరు. వై. విశే.=శ్రీ. శ్రీప్రదము, శుభకరమైనది: చూ, శుభము. 4. "తిరునామము, తిరుమేను" మొ. (దేశ్యమని శ.ర.)

తిరుఁడు. వై. విశే.=స్థిరః: చూ, స్థిరుఁడు.

తిరుకాపు. ద్వ. వి. భగవంతునియొక్క అలంకారము: చూ, భూషణము. 2.

తిరుకొలను. వై. వి. రూ-తిరుకొళంబు. పుష్కరిణి: చూ, సరస్సు. 1. (దేశ్యమని శ. ర.)

తిరుకొళంబు. వై. వి.—పై.—

తిరుక్షౌరము. జా. ఏమియులేకుండఁజేయుట.

తిరుగఁబడు. ద్వ. అ. క్రి. (తిరుగన్ + పడు) 1. ఎదిరించు: చూ, ప్రతిఘటించు; 2. తిరుగు: చూ, అల్లాడు. 2; 3. మరలు. భార. ఉద్యో. 4, ఆ. 61: చూ, వట్రిల్లు; 4. ఎదురెక్కు. లక్ష్మి. 4, ఆ. 69: చూ, పల్లటిల్లు; వా. 5. పీఁపుక్రిందగు, వెలకిలఁబడు: చూ, వెలికిలు. (స్వార్థమునపడు)

తిరుగఁబోఁత. దే.వి. రూ-తిఱుఁగబోఁత. తిరుగఁబోయుట, తాలింపు. రా, వి. 2, ఆ. 101: చూ, సాతాళింపు.

తిరుగఁబోయు. దే. స. క్రి. (తిరుగన్ + పోయు) తాలించు: చూ, సాతాళించు.

తిరుగడ. ద్వ. వి. (తిరుగు + గడ) మరపెట్టిన గొట్టము: చూ, మరచెట్టు.

తిరుగలి. దే. వి. 1.(తిరుగు + కలు) పిండిలోనగునవి విసరెడు శిలాయంత్రము: రూ-తిరగలి-తిఱుగల్లు, జేక్క. (సం. ప).—ఘరట్టము, చక్రికాయంత్రము; వా. 2. బియ్యముపైనఁగల ఎఱ్ఱనిచౌరపోకుండునట్లు విసరెడు గఱుకులగళ్ళు గల పడ్డ తిరగలి. (ఈబియ్యము మరబియ్యముకంటె ఆరోగ్యప్రదము); దే. వి. 3. (తిరుగు+కలి) భ్రమము: చూ, విహారము. 1.

తిరుగాడు. దే. అ. క్రి. (తిరుగు+ఆడు) తిరుగు. జై. 8, ఆ. 125: చూ, సంచరించు.

తిరుగు. దే. వి. 1. రూ-తిరుగుడు. తిరుగుట. పాండు. 4, ఆ. 275: చూ, విహారము.1; 2. రూ-తిరువు. అపజయము. ఆం, భా. ద్వి. 224: చూ, పరాజయము; అ. క్రి. రూ-

తిరవు. 3: చూ, సంచరించే. ఉ. హరి. 6, ఆ. 140; 4: చూ, పరిభ్రమించే; 5. వెనుకకు మరలు: చూ, వెనుదీయు. 1; 6: చూ, వటిల్లు. భాగ. 1, స్కం. 82; స. క్రి. రూ-తిరవు, 7. పరివేష్టించే. పాండు. 4, ఆ. 275; నై. 2, ఆ. 4: చూ, వేష్టించే

తిరుగుఁబోతు. దే. విణ. (తిరుగు+పోతు) 1. తిరుగునట్టి స్వభావముగలవాఁడు; 2. తిరుగునట్టి స్వభావముగలది: చూ, (స్త్రీ); 3. కుంట: చూ, అంకులాఁడి; 4. లంజెకాఁడు: చూ, విటుఁడు.

తిరుగుడు. దే. వి. రూ-తిఱుగుడు. 1. తిరుగుట: చూ, విహారము. 1; 2: చూ, సంభ్రమము; 3: చూ, వ్యత్యయము; 4. తిరుగుడునొక్కు: చూ, మ(ఱ)ర ; 5. చక్రము: చూ, శకటము. 1: (చూ, చక్రము. 10.)

తిరుగుడు-చీల. దే. వి. రూ-తిఱుగుడు-చీల. తిరుగుడు నొక్కులుగల చీల: చూ, మ(ఱ)ర.

తిరుగుడుత్రాడు. దే. వి. పక్షులను బట్టెడు సాధనము, తిప్పుడుత్రాడు: చూ, సూత్రము 1.

తిరుగుడునొక్కు. దే. వి. (రూ-తిరుగుడు-తిఱుగుడు-తిఱుగుడునొక్కు): చూ, మ(ఱ)ర.

తిరుగుడుపడు. ద్వ. అ. క్రి: చూ, పరిభ్రమించే.

తిరుగుడుపాటు. ద్వ. వి. తిరుగుడుపడుట: నిర్వ. 3, ఆ. 2. [చూ, భూషణము. 2.

తిరుగుడుబిల్ల. దే. వి. స్త్రీల శిరోభూషణము :

తిరుగుడుబిల్లలు. దే. వి: చూ, బాలక్రీడ.

తిరుగుదల. దే. వి. మరలుట: చూ, మరలఁబాటు.

తిరుగుమొగము. ద్వ. విణ. 1. అభిముఖము. "వ్యాధి కొంచెము తిరుగుమొగము పట్టినది.": చూ, ముందఱ. 1; 2. విముఖము: చూ, సొలయిక.

తిరుగులాడు. దే. అ. క్రి: తారాడు.

తిరుగువాఱు. దే. స. క్రి. (తిఱుగు + పాఱు) పరివేష్టించే. పంచ. నా. 1, ఆ. 247: చూ, వేష్టించే. [వాద్యము: చూ, వీణె.

తిరుచిన్నము. ద్వ. వి. సన్నగాళె. ఒకానొక

తిరుచే. దే. స క్రి: చూ, తిరియు.

తిరుచూర్ణము. మి. వి. పసుపుబియ్యముచేర్చి చేసి వైష్ణవులు నొసటనుంచుకొనెడు పొడి: చూ, బొట్టు. 1. [బొట్టు. 1.

తిరునామము. ద్వ. వి. తిరుమణిబొట్టు: చూ,

తిరునాళ్ళ. దే. వి. రూ-తిర్నునాళ్లు. దేవోత్సవము: చూ, పండుగ. 2.

తిరునాళ్ళు. దే. వి.—పై.—

తిరునీఱు. దే. వి. శైవులు నొసటనుంచుకొనెడు గోమయపిండ భస్మము: చూ, భస్మము.

తిరుపగూడ. దే. వి. (తిరు + గూడ) గూడ, వైష్ణవులు తిరుమణిపెట్టె మొదలైనవియుంచి చేంకను దగిలించుకొనెడు తాటాకుల బుట్ట: చూ, సజ్జె. 1.

తిరుపతి. దే. వి. తిరుమల (చిత్తూరుమండలములోనిది)విష్ణుక్షేత్రము, వేంకటాచలము: చూ, పర్వతము.

తిరుపు. దే. వి. తిరుగుట: చూ, విహారము. 1.

తిరుపులుగట్టు. దే. అ. క్రి. (తిరుపులు+కట్టు): చూ, వ్యాపించే. పంచ. వేం. 4, ఆ. 147.

తిరుప్పాణియాళ్వారు. అం: చూ, ఆళ్వారులు.

తిరుమంగయాళ్వారు. అం.—పై—

తిరుమజ్జనము. మి. వి. భగవంతుని యభిషేకము: చూ, స్నానము. 1.

తిరుమణి. వై. వి.=శ్రీమృణ్. (తిరు+మన్ను) రూ-తిరుమన్ను. వైష్ణవులు నొసటనుంచుకొనెడు ధవళమృత్తిక: చూ, బొట్టు. 1. (ద్వయమని శ. ర).

తిరుమణివడము. మి. వి. తామరపూసల దండ: చూ, భూషణము. 2.

తిరుమన్ను. వై. వి.—: చూ, రూ-తిరుమణి.

తిరుమల. ద్వా. వి: చూ, తిరుపతి.

తిరుమాళిగ. ద్వా. వి. ఇల్లు: చూ, సదనము. 1.

తిరుముడి. దే. వి. వైష్ణవుఁడు: చూ, బ్రాహ్మణుఁడు.

తిరుమషియాళ్వారు. అం: చూ, ఆళ్వారులు.

తిరువడికోల. దే. వి. దాసరివాని దీపస్తంభము: చూ, స్తంభము. 1.

తిరువరంగములు. దే. వి. బ. శాలిధాన్యము: చూ, ధాన్యము.

తిరువరాధనము. మి. వి. (తిరు + ఆరాధనము) (వైష్ణవుల భాషయందు) దేవతార్చన: చూ, సపర్య. (తిరుశబ్దమువిశిష్టాద్వైత మతస్థుల భాషలోనిది)

తిరువు. దే. అ. క్రి, స. క్రి: చూ, రూ-తిరుగు.

తిర్గు. దే. అ. క్రి, స. క్రి.—పై.—

తిరోధానము. సం. వి. అ. న. మఱుఁగుపాటు: చూ, వ్యవధానము. 3.

తిరోభావము. సం. వి. అ. పుం. మఱుఁగుపడుట: చూ, వ్యవధానము. 3. [పడు.

తిరోహితమగు. మి. అ. క్రి: చూ, మఱుఁగు

తిరోహితుఁడు. సం. విశే: మఱుఁగుపడినవాఁడు.

తిర్యక్కరణబంధములు. అం. సముద్గతము, పరివర్తితము, సమాంగకము, అభితిర్యకము, సంపుటము, వేణుకాఖ్యము, కుక్కుటము, మానితము. (8).

తిర్యక్కరణము. అం. బంధము లైదింటిలో నొకటి (శుకి వాణి ప్రక్కవాటుగఁబవ్వళింప పురుషుఁడెదురుగ బవ్వళించికూడుట): చూ, బంధములు.

తిర్యక్కు. అం. 1. రతులు నాలుగింటిలో నొకటి: చూ, రతులు; 2. బాహుపరిచారములు పదింటిలోనొకటి : చూ, బాహు పరిచారములు.

తిర్యక్కోశము. సం. వి అ. పుం. ఉపస్థలోపల నడ్డమగు మొగ్గగలది, భగభేదము: చూ, భగము. 12. [నొకటి:చూ,కంఠక్రియలు.

తిర్యక్ప్రీన. అం. కంఠక్రియలు నాలుగింటిలో

తిర్యక్సర్గము. అం. సృష్టిసర్గములు తొమ్మిదింటిలోనొకటి: చూ, సృష్టిసర్గములు.

తిర్యగము. అం. 1. చుంబనములుపదింటిలోనొకటి: చూ, చుంబనములు; 2. చుంబనములు పదునైదింటిలోనొకటి: చూ, చుంబనములు.

తిర్లిక. దే. వి. రూ-తిర్వళిక. దీపము: చూ, స్నేహాశము. (తిరువరాధనసమయమున వెలిగించెడు దీపము): చూ, తిరువరాధనము.

తిర్వళిక. దే. వి —పై.—

తిటి. దే. వి. 1. మెలి: చూ, లంకె; 2. కర్ణరంధ్రాదులలోఁ దిరిప్పెడువత్తి: చూ, పత్తి.

తిటికి. దే. వి. తిరిరఅనుచేఁప: చూ, మత్స్యము. 1.

తిటిగొట్టు. దే. వి. (రూ- తిటిపగొట్టు-తిరిపగొట్టు-తిత్తిగొట్టు-తిత్తి-తిత్తై): చూ, యాచకుఁడు.

తిటిపగొట్టు. దే. వి.—పై.— [ళింపు.

తిఱుగఁబోఁత. దే. వి. తాలింపు: చూ, సాఁతా

తిఱుగల్లు. దే. వి: చూ, రూ-తిరుగలి. 1-2.

తిఱుగుడు. దే. వి. 1: చూ, రూ-తిరుగుడు. 4; 2. భ్రమణము: చూ, విహారము. 1.

తిఱుగుడునొక్కు. దే. వి: చూ, రూ-తిరుగుడు. 4.

తిత్తి. దే. వి. 1: చూ, రూ-తిటిగొట్టు. ఆం, భా. ద్వి. 176; 2: చూ, కొడమ: (చూ, వల. 1.)

తిత్తిగొట్టు. దే. విశే: చూ, రూ-తిటిగొట్టు.

తిత్తై. దే. వి.—పై.—

**తిలకధారణ సమయము.** అం.గ్రహసమయములు 27లో నొకటి. (క్షేమమును బొందును)' చూ, గ్రహ సమయములు.

**తిలకము.** సం. వి. అ. న. 1. సౌవర్చలమనెడి యుప్పు:చూ, లవణము.1;2. కడుపులో కుడి ప్రక్కనుండెడు ఎఱ్ఱనిమాంసము. నీరుతిత్తి (అనికొందఱు): చూ, మాంసము; పుం. న. 3. నుదుటిచుక్క: చూ, బొట్టు. 1; పుం 4. నల్లగుఱ్ఱము: చూ, హయము; 5: చూ, పుట్టుమచ్చ; 6. బొట్టుగు*: చూ, (దీనికిని హదక్రియ వీక్షణము): చూ, నువ్వులు; 7: చూ, పొట్లు*; విణ. 8: చూ, శ్రైష్ఠ్యము; అం. 9. సంయుతహస్తములు 32లో నొకటి: చూ, సంయుతహస్తములు.

**తిలకాలకము.** సం. వి. అ. పుం: చూ, పుట్టుమచ్చ.

**తిలకించు.** దే. స. క్రి. 1. చూచు: చూ, వీక్షించు; అ. క్రి. 2.ప్రకాశించు. లక్ష్మీ. 3, ఆ. 97:చూ, హావణిల్లు; 3. ప్రసన్నతనొందు,తెలియు, తేఱు: చూ,వెలయు.

**తిలఘాతకుఁడు.** సం. వి. అ. పుం. 1.=: చూ, తెలుకులవాఁడు; అం. 2. జాతులు 18 లో నొకఁడు: చూ, జాతులు.

**తిలతండులన్యాయము.** పా. నువ్వులును బియ్యమును గలిపినఁగలియును, విడఁదీసిన విడును అనురీతి.

**తిలతండులము.** పా. 1. బాహ్యసంభోగాలింగన విశేషము: చూ, రతిబంధము; అం. 2. జాత స్మరాలింగనములు ఎనిమిదింటిలోనొకటి: చూ, జాత స్మరాలింగనములు: (చూ, ఆలింగనములు )

**తిలపర్ణి.** సం. వి. ఈ. స్త్రీ, న్. పుం. రక్త చందనము: చూ, వాసన.

**తిలపింజము.**సం.వి.అ. పుం:చూ,రూ-తిలపేజము.

**తిలపిష్టము.** సం. వి. అ. న.=:చూ, తెలికపిండి.

**తిలపుష్పనాసిక.** సం. వి. ఆ. స్త్రీ. సుఖానుభవముగలిగెడు ఆఁడుది: చూ, స్త్రీ.

**తిలపేజము.** సం. వి. అ. పుం.పొల్లునువ్వులు: తిలపింజము: (చూ, నువ్వులు).

**తిలబీజ.** సం. వి. ఆ. స్త్రీ. గురివెంద*: చూ, శ్వేతపాకి.

**తిలభావి.** సం. వి. న్. పుం. నారింజ*: చూ, శర్కరాంకము.

**తిలభావిని.** సం. వి. ఈ. స్త్రీ. జాజి, మాలతి*: చూ, సుమనస్సు.

**తిలమయూరము.** సం. వి. అ. న. గురుంటకము: చూ, మయూరము.

**తిలయంత్రము.** సం. వి. అ. న. గానుఁగ: చూ, పరంజము. 1.

**తిలలు.** సం. వి. అ. పుం. బ.= తెలకలు. 1:చూ, నువ్వులు.(ఇది సంస్కృతమున నిత్య బహువచనాంతముకాదు); అం. 2. దానములు పదింటిలోనొకటి: చూ, దానములు; 3. దానములు పదునాఱింటిలో నొకటి: చూ, దానములు; 4. మహాదానములు పదునాఱింటిలో నొకటి: చూ, మహాదానములు.

**తిలిత్సము.** సం. వి. అ. పుం. తిలిప్సము-రూ-తిలీప్సము, కొండచిలువ: చూ, సర్పము.

**తిలౌదనము.** సం. వి. అ. న. నువ్వులపులగము, కృసరవిశేషము: చూ, సాదము. (1).

**తిల్వకము.** సం. వి. అ. పుం. పట్టికాలోధ్రము*: చూ, లొద్దుగు.

**తిల్వము.** సం. వి. అ. పుం. ఎఱ్ఱలొద్దుగు*: చూ, లొద్దుగు.

**తిల్యము.** సం. విణ. రూ-తైలీనము. 1. తిలలు పండునది (పొలము)' చూ, భూమి. 1; అ.న. 2. నూనె: చూ, స్నేహము. 2.

**తిల్లిక.** వా. వి: చూ, రూ-తిల్లిక.

**తిల్వకము.** సం. వి. అ. పుం. తిల్వకమను గ్రంథ్యము: చూ, రాజార్హము.

**తిల్వము.** సం. వి. అ. పుం: చూ, లొద్దుగు*.

**తివ.** వై. స.=త్రికమ్: చూ, రూ-తిగ.అచ్చ. సుం, కాం. 58.

తివారిబ్రాహ్మణులు. పా. వీరు కన్యాకుబ్జులు. వీరుసామవేదులు. కౌతుమశాఖ. గోబిలసూత్రమువారు నైయున్నారు: చూ, కన్యాకుబ్జులు. :(చూ, బ్రాహ్మణులు.)

తివాసి. వై. వి.=శ్రీభాసి. రూ-త్రివాసీ.-మేలైన చిత్రాసనము. ఉ, రా. 6, ఆ. 128: చూ, రల్లకము.

తివాసీ. వై. వి.=—పై.—

తివియు. దే. స. క్రి. (రూ-తివుచు-తిగియు-తిగుచు.) ఆకర్షించు: చూ, రెమ్మ.

తివుచు. దే. స. క్రి.—పై.—

తివుట. దే. వి. 1. రూ-తివురు. శీఘ్రము. ఆం, భా. ప్ర. 65: చూ, వేగము. 3; 2. కోరిక: చూ, వాంఛ.

తివురు. దే. వి. 1. రూ-తివుట. శీఘ్రము. ఆం, భా. ప్ర. 65: చూ, వేగము. 3; స. క్రి 2. కోరు. భార. ఆది. 8, ఆ. 242: చూ, వాంఛించు; వై. అ. క్రి. 3.=తీవ్ర. త్వరపడు. భార. ఆది. 7, ఆ. 115: చూ, సంభ్రమించు; 4. కుతూహలపడు. భార. ఆది. 4, ఆ. 251: చూ, సంతోషించు; 5:చూ, యత్నించు. భార. అర. 3, ఆ. 3; 6. మ్రోఁగు: చూ, శబ్దించు; 7. కోపించు. హరిశ్చ. 3, ఆ. 96: చూ, రోషించు.

తివ్వ. వై. వి.=దీర్ఘ.(రూ-తీఁగ-తీఁగియ-తీఁగె-తీవ-తీవియ- తీవె): చూ, లత. 1.

తిష్యఫల: సం. వి. ఆ. స్త్రీ. రూ-తిష్యఫలి. ఉసిరిక*. చూ, శ్రీఫలి. 1.

తిష్యము. సం. వి. అ. పుం. 1. రూ-త్విష్యము. పుష్యమి: చూ, నక్షత్రము. 1; 2. పుష్యమాసము, పుష్యము: చూ, మాసము. 1; 3. కలియుగము: చూ, యుగములు.

## తీ

తీ. వై. స. వృత్తియందు తీగ శబ్దమునకగు ఆదేశము. "తీవంచే"; 2.=తీ్రి: చూ, రూ-తిగ.

తీంట్రము. దే. వి. తీఁట, దురద: చూ, విదర్చిక.

తీండ్ర. దే. వి. 1. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 2. తీక్ష్ణము: చూ, మిడి. 4; 3. తేజము,ఉష్ణము(అనియు). పాండు. 3,ఆ. 110: చూ, వేఁడిమి; 4. ప్రతాపము: చూ, వాఁడిమి; 5. చేఁఋకు. స్వా. 5, ఆ. 17; పాండు. 2,ఆ.208: చూ, వేగము. 3.

తీండ్రము. వై. విణ.=తీక్ష్ణ. రూ-తీవ్రము. వెట్ట, భీకరము. భాగ. 7, స్కం. 345:చూ, మిడి. 4. (దేశ్యమని శ. ర.)

తీండ్రించు. దే. అ. క్రి. ప్రకాశించు. స్వా. 6, ఆ. 39: చూ, హవణిల్లు; 2. జ్వలించు. స్వా. 4, ఆ. 17: చూ, మండు. 1.

తీఁగ. వై. వి.=దీర్ఘ. 1. వీణె మొదలగు వానికి వేసెడు ఉక్కు-తీఁగె: చూ, సారణి. 3; 2: చూ,రూ-తివ్వ. నై. 3,ఆ.88; 3. మొలనూలు: చూ, భూషణము. 2; 4. స్త్రీల మెడను ధరించెడు బంగారపునగ. కళా. 8, ఆ. 137: చూ, భూషణము. 2.

తీఁగఁబోఁడి. ద్వ. వి. (తీఁగ + పోఁడి) రూ-తీవఁబోఁడి. 1. తీఁగవలె మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది:చూ,స్త్రీ.

తీఁగకానుగు. ద్వ. వి: చూ, శాదఘ్నము*.

తీఁగగజ్జిక. ద్వ. వి: చూ, తృణము.1.*

తీఁగజాజి. వై. వి :చూ, సుమనస్సు*.

తీఁగతుమడి. ద్వ. వి: చూ, దీర్ఘమూల*.

తీఁగపాఁచి. ద్వ. వి: చూ, శైవలము*.

తీఁగపాల. ద్వ. వి: చూ, మనుపాల*.

తీఁగపేరికల్కి—మగఁడు. ద్వ. వి. కుమారస్వామి: చూ, స్కందుఁడు. [బచ్చెలి.

తీఁగబచ్చెలి. ద్వ. వి. అల్లుబచ్చెలి*: చూ,

తీఁగమల్లియ. వై. వి. 1. ఒకానొకమల్లె*: చూ, మల్లె; బ. 2. ఒకరకమువడ్లు: చూ, ధాన్యము.

తీఁగమెఱుఁగు ద్వ. వి. 1. ఉఱుములేనిమెఱుపు: చూ, విద్యుత్తు. 1; 2. ప్రొద్దుతిరుగుడు*: చూ, సూర్యానువర్తిని.

తీఁగమోడి. ద్వ. వి. గొలుసుమోడివ్రేఁత: చూ, వ్రేఁత. [చూ, సదనము. 1.

తీఁగయిల్లు. ద్వ. వి. (తీఁగ+ఇల్లు) పొదరిల్లు:

తీఁగయెలుఁగు. ద్వ. వి. (తీఁగ+ఎలుఁగు) హీనస్వరము: చూ, స్వరము. 2.

తీఁగలువాఱు. ద్వ. అ. క్రి. (తీఁగలు + పాఱు): చూ, వ్యాపించు.

తీఁగవిలుకాఁడు. ద్వ. వి: చూ, మన్మథుఁడు.

తీఁగసరులు. వై. వి. బ. ఒకరకమువడ్లు: చూ, ధాన్యము. [వరిల్లు.

తీఁగసాఁగు. ద్వ. వి. (తీఁగ+చాఁగు): చూ,

తీఁగియ. వై. వి.=దీర్ఘ: చూ, రూ-తీఁగ.

తీఁగె. వై. వి.=—పై.—

తీఁగెమెడనూలు. ద్వ. వి. మెడనగ: చూ, భూషణము.2.

తీఁట. దే. వి.(రూ-తీంట్రము-తీవిరము.)దురద: చూ, విదర్చిక. (ఒకరకముగజ్జి).

తీఁటకసింద. దే. వి: చూ, సముద్రాంత*. (దీని కషాయము గర్భాశయ ఉన్మాదములలో మంచి పనిచేయును.) [ద్వి. 54.)

తీఁటకసివింద. దే. వి.—పై.—(ఆం, భా.

తీఁటకసివెంద. దే. వి.—పై.—

తీఁటకోవెల. దే. వి. 1.—పై.—; 2. దూలగొండి*: చూ, శూకశింబి.

తీఁడిరించు. దే. అ. క్రి. ప్రకాశించు. కాశీ. 3, ఆ. 235: చూ, పావణిల్లు.

తీఁపురము. దే. వి. తప్పు: చూ, నేరము.

తీక్ష్ణ. సం. వి. ఆ. స్త్రీ. ఊరగోఁగు*: చూ, మృదుద్రుమము. [వేశ*.

తీక్ష్ణకంటక. సం. వి. ఆ. స్త్రీ: చూ, దుస్పృ

తీక్ష్ణకర్మ. సం. వి. న్. పుం. తీక్ష్ణమగు కర్మగలవాఁడు: చూ, అయశ్శూలికుఁడు.

తీక్ష్ణగంధ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఓమము: చూ, యవాని; 2. నల్లావలు: చూ, సర్షపము.

తీక్ష్ణగంధము. సం. వి. అ. పుం. 1. మునగ*: చూ, శిగ్రువు. 1; 2. పెద్దతుమ్మి*: చూ, తుమికి; 3. నెరవెంద*: చూ, సరనెంద.

తీక్ష్ణతుండము. సం. వి. అ. పుం. దోమ: చూ, మశకము. 1. [లవణి.

తీక్ష్ణపత్రి. సం. వి. ఆ. స్త్రీ. ఉప్పి*: చూ,

తీక్ష్ణము. సం. వి. అ. న. 1.=తీండ్రము. వెట్ట: చూ, వేఁడిమి; 2. విషము: చూ, విసము. 1; 3. పోరు: చూ, యుద్ధము; 4. ఇందుప్పు: చూ, లవణము. 1; 5. ఇనుము: చూ, లోహము. 1; పుం. 6. గాజుప్పు: చూ, లవణము. 1; విణ. 7. చుఱుకైనది: చూ, రౌద్రము. 3; 8. వాఁడియైనది: చూ, మిడి. 4.

తీక్ష్ణసారము. సం. వి. అ. పుం. ఇప్ప* : చూ, మధూకము. [2, ఆ. 197.

తీడు. దే. స. క్రి. వాఁడిచేయు. పంచ. వేం.

తీతువు. వై. వి.=తిత్తిరి. (సం. ప).—అర్ధపారావతము, ఖరకోణము, ఖరక్వాణము, తిత్తిరి; తద్వి-తిత్తిరి పక్షుల సమూహము.—(సం. ప).—తైత్తిరము.

తీన్‌తేఱ. వా. అవ్య. నీరసము.

తీనియ. దే. వి. రూ-తిన్నియ. అచ్చ. యు, కాం. 439: చూ, వేదిక.

తీనె. దే. వి.—పై.— [మనోజ్ఞమగు.

తీపారు. దే. అ. క్రి. (తీపు+ఆరు): చూ,

**తీపి.** దే. వి. 1. తీపు. కమ్మనిరసము: చూ, మాధుర్యము; 2. కోరిక: చూ, వాంఛ; విశే. 3. కమ్మనిది: చూ, మధురము.

**తీపు.** దే. వి. 1. కమ్మన: చూ, మాధుర్యము; 2: చూ, యాతన; 3. అరఁటిగెలలోనిఅత్త ము. ఆం, భా. ద్వి. 58: చూ, పూగుత్తి; విశే. 4. కమ్మనిది: చూ, మధురము; అం 5. రసములుఆఱింటిలో నొకటి: చూ, రసములు.

**తీపుదాఁడు.** దే. వి. (తీపు+తాఁడు) వేఁటా డుటకుఁదగిన సాధనము: చూ, వాగుర.

**తీమునగ.** ద్వ. వి: చూ, రూ-తియ్యమునగ*. ఆం, భా. ద్వి. 44.

**తీయ.** దే. విశే: చూ, తీపి. 3.

**తీయదోస.** దే.వి. తియ్యనిదోస*: (చూ, దోస.) చూ, హరివాలుకము.

**తీయన.** దే.వి:చూ, తీపు. 1.5. [3, ఆ. 182.

**తీయము.** దే. వి: చూ, రూ-తియ్యము. విజ,

**తీయమునగ.** ద్వ. వి: చూ, రూ-తియ్యమునగ.

**తీయు.** దే అ. క్రి. 1. తొలఁగు: చూ, విరియు. 5; 2. కృశించు: చూ, సొటసొట వోవు; 3. తగ్గు: చూ, సుశ్రుక్కు. 9; స. క్రి. 4. ఈడ్చు; చూ, రెమ్మ; 5. కొను: చూ, విలుచు; 6. వెలయిచ్చికొను; 7. వేయు. హరిశ్చ. 4, ఆ. 119: చూ, విసరు. 8.

**తీయువాఁడు.** దే. వి: చూ, గ్రహీత.

**తీరబకన్యాయము.** పా. ఒడ్డున కొంగ జపము చేయుచున్నట్లుండి చేప చేరువకురాఁగా లటుక్కునఁబట్టిమ్రింగునసురీతి.

**తీరము.** సం. వి. అ. న. 1.=దరి. ఒడ్డు: చూ, రోధస్సు; 2. తగరము: చూ, లోహము. 1.

**తీరు.** దే. వి. రూ-తీఱు. 1. న్యాయము: చూ, సత్యము. 1; 2. శరము: చూ, బాణము. 1; 3. రీతి: చూ, విధము. 1; 4. మంజులము. వేం. ఆం. 56: చూ, హృద్యము; 5. సొగసు: చూ, సౌందర్యము; 6. సంధి: చూ, సాప్తపదీనము; అ క్రి. 7. చేచ్చు: చూ, మరణించు; 8. చేకూఁడు, యుక్తమగు: చూ, సరిపడు. 2; 9. శక్యమగు. నిర్వ. 7, ఆ. 76: చూ, సిద్ధించు; 10. చెడు: చూ, నశించు; 11. పాయు: చూ, విరియు. 1; 12. అవకాశపడు.

**తీరుకు.** దే. వి. ఒకానొక నాట్యగతి: చూ, నాటకము. 1. (తీరుకులు=కోపులు)

**తీరుచు.** వై. ప్రే.=తీర. (రూ-తీర్చు-తీఱుచు తీఱుపు)(దేశ్యమని శ. ర). 1. నెఱవేర్చు, తీర్పుచేయు (అనికొందఱు): చూ, సవరించు; 2. చేకూఁబఱచు, దిద్దు. విజ. 1. ఆ. 132: చూ, సవరించు; 3. నృత్తగీతవాద్యములు సమముకావించు; 4. నాశముచేయు. 5. పాయఁజేయు. చూ, పాపు.

**తీరుపరి.** దే. వి. రూ-తీర్పరి. (తీరుపు+అరి) 1. న్యాయాధిపతి: చూ, స్వామి. 3; 2. చారుఁడు: చూ, వేగువాఁడు; విశే. 3. అధిపతి: చూ, ప్రభువు. 2; 4. కార్యనిర్వాహకుఁడు. జై. 8, ఆ. 57: చూ, సమర్థుఁడు.

**తీరుపు.** దే. వి. రూ-తీర్పు. 1. న్యాయము, తెగతెంపు (జడ్జిమెంటు). ఉ. రా. 6, ఆ. 139: చూ, సత్యము. 1; 2. చేకూఁబాటు; 3. తాళమానలయ: చూ, నాటకము. 1; 4. బాకీనితీర్చుట; వా. 5. ధాన్యాదులుగొనినవారు అమ్మినవారికిచ్చెడు పద్దు.

**తీరువ.** దే. వి. (రూ-తీరువాయి-తీర్వ.) పంట పెట్టువాఁడురాజునకిచ్చెడు నీటిపన్ను: చూ, సిస్తు. 1.

**తీర్చు.** వై. ప్రే: చూ, రూ-తీరుచు. (దేశ్యమని శ ర.) (చేకూఁబఱచుటకు.—భార.

విరా. 1, ఆ. 101; నాశముచేయుటకు.— భార. ఉద్యో. 2, ఆ 273; సంహరించుటకు.— భార. విరా. 1, ఆ. 54; నృత్తగీతవాద్యములు సమముకాఁజేయుటకు.—ఉ, రా. 6, ఆ. 133).

తీర్ణము. సం. విణ. దాఁటఁబడినది: చూ, లంఘు.

తీర్థంకరుఁడు. సం. విణ. తీర్థకరుఁడు, బుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

తీర్థకరుఁడు. సం. విణ.—పై.—

తీర్థకాకన్యాయము. పా. కాకి గంగాదితీర్థములయందు మునుఁగునుగాని దానివలనఁగలుగు ఫలము నెఱుఁగదను రీతి.

తీర్థమాట. మి. వి. తీర్థమాడుట. కాశీ. 5, ఆ. 48: చూ, స్నానము. 1.

తీర్థమాడు. మి. అ. క్రి. (తీర్థము + ఆడు) స్నానముచేయు: చూ, నీళ్ళాడు; ప్రే. 2. తీర్థమార్చు. కాశీ. 6, ఆ. 270.

తీర్థము. సం. వి. అ. న. 1. మహర్షులు స్నానముచేసిన పుణ్యోదకము: చూ, సలిలము; 2. పుణ్యనది: చూ, నది; 3: చూ, రేవు. 1_2; 4. నూతి దగ్గఱనుండెడు తొట్టి: చూ, నిపానము. 1; 5. పుణ్యక్షేత్రము: చూ, భూమి. 1; 6. జన్నము: చూ, యజ్ఞము; 7. నియమనగ్రంథము: చూ, శాస్త్రము; 8. ఉపాయము: చూ, వెరవు; 9. భాజనము: చూ, పాత్రము. 6; 10. స్త్రీరజస్సు, ముట్టునెత్తురు: చూ, రేతస్సు. 1; 11. ఉపాధ్యాయుఁడు. (శ.ర): చూ, తీర్థుఁడు; 12. మంత్రి (శ. ర): చూ, తీర్థుఁడు.

తీర్థయాత్ర. అం. శకునరహితములు పదింటిలోనొకటి. (గంగాది తీర్థములు సేవించుట):చూ, శకునరహితములు.

తీర్థరాజి. సం. వి. ఇ. పుం. కాశి:చూ, దేశము.

తీర్థవాసి. సం. విణ. (న్. ఈ. న్) తీర్థసేవ చేయువాఁడు: తైర్థికుఁడు. [11_12

తీర్థుఁడు. సం. వి. అ. పుం: చూ, తీర్థము.

తీర్పరి: చూ, రూ- తీరుపరి.

తీర్పు. దే వి: చూ, రూ- తీరుపు. (చేకొనఁబోటుటకు.—భార ఉద్యో 4, ఆ. 193.)

తీఱమి. దే వి. అక్కఱ, పోరామి, భార. విరా. 1, ఆ. 128: చూ, వ్యాపారము. 1.

తీఱిక దే. వి. తీఱుబడి, అవకాశము: చూ, సందు. 6.

తీఱు. దే. వి, అ. క్రి: చూ, రూ-తీరు. (నశించుటకు.- భార. ఉద్యో. 4, ఆ, 273; పాయుటకు. -భార. ఆది. 4, ఆ. 13; అవకాశపడుటకు.—భార, ఉద్యో. .3, ఆ 102.)

తీఱుగడ. దే. వి. 1. రూ-తీఱుదల. తేఱుగడ ముగియిక: చూ, సమాప్తి. 1; 2: చూ, తీఱిక.

తీఱుచే వై. ప్రే.=తీర: చూ, రూ-తీరుచే.

తీఱుదల. దే. వి: చూ, రూ-తీఱుగడ. ఉ,రా, 6, ఆ. 302. [వేం. 1, ఆ. 696.

తీఱుపడు. ద్వ. అ. క్రి: చూ, నశించే. పంచ.

తీఱుపాటు. ద్వ. వి: చూ, తీఱిక.

తీఱుపు వై ప్రే: చూ, రూ-తీఱుచే రాఘ 1, ఆ. 42 (దేశ్యమని శ. ర)

తీఱుబడి. దే. వి: చూ, తీఱిక.

తీలగు. దే. అ. క్రి. (తీలు + అగు) రూ-తీలుపడు. అడఁగు: చూ, సుర్కు. 4.

తీలు. దే. వి. లోపలనణఁగియుండుట: చూ, స్తబ్ధము. [18: చూ, సుర్కు. 4.

తీలుపడు. ద్వ. అ. క్రి. తీలగు. పాండు.4, ఆ.

తీలుపాటు. ద్వ. వి: చూ, పీలుపాటు. నై. 7, ఆ. 52.

తీవ. వై. వి =దీర్ఘ: చూ, చూ, రూ-తీఁగ.

తీవంచే. ద్వ. స. (తీగ + వంచే) మూఁడునొకటి. "సీ. వామాక్షియొకతె తీ- వంచేచేయు

మటన్న, నదిశిల్పిరాకయె-ట్లగునటంచు" చ
మ. 1, ఆ. 43; "ద్వి. నాకునాతీవంచే-నయె
గెలుపంచే, నాకాంక్షదీవంచే యనిదాయ
మాడు" పండి. పురా, 125, షా.

తీవంచేమోములదిట్ట. ద్వ. వి. నల్మోము దేవర.
సాం. దే.5: చూ, బ్రహ్మ. 1.

తీవరపడు. వై. అ. క్రి. (తీవరము + పడు)
చూ, సంభ్రమించు.

తీవరపాటు. వై. వి. తీవరపడుట: చూ, సంభ్ర
మము. 1. [వేగము.3.

తీవరము. వై. వి =తీవ్రము. త్వరితము: చూ,

తీవరించు. వై. స. క్రి.త్వరితపఱచు. శశాం. 4,
ఆ. 24.

తీవరుఁడు. సం. వి. అ. పుం. 1. చేఁపలఁబట్టు
వాఁడు: చూ, వలకాఁడు (శ. ర); 2. స
ముద్రుఁడు: చూ, సముద్రము; వై. వి.
(1).=ధీవరః. చేఁపలుబట్టువాఁడు:చూ, వల
కాఁడు (పురుషోత్తమ కవీయము.)

తీవియ. వై. వి.=దీర్ఘ: చూ, రూ-తీఁగ. అచ్చ.
బాల, కాం. 189.

తీవిరను. దే. క్రి: చూ, రూ-తీఁట.

తీవె. వై. వి.=దీర్ఘ: చూ, రూ-తీఁగ. [ము.

తీవెసరులు. వై.వి. ఒకరకముపెసలు: చూ, ధాన్య

తీవ్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లావలు: చూ,
సర్షపము;2. కటుకరోహిణి: చూ, కటుకరో
హిణి. 1; 3. తీఁగగఱిక*: చూ, తృణము. 1.

తీవ్రగంధ. సం. వి. ఆ. స్త్రీ. ఓమము. చూ,
యవాని. [చూ, బుడమ.

తీవ్రగంధము. సం. వి. అ. పుం. కారుబుడమ*:

తీవ్రము. సం. వి. అ. న. 1. హెల్లు: చూ,
హెచ్చు. 2; విణ. 2. అధికము: చూ,
హెరాళము; 3. మిక్కిలి వేఁడిమిగలది:
చూ, వేఁడిమి; 4. కారముగలది: చూ,
కారము. 1; 5.=తీవరము. శీఘ్రము: చూ,
వేగము. 3; అం. ఋత్విజులు 22 లో
నొకటి: చూ, ఋత్విజులు.

తీసికొను. దే. స. క్రి: చూ, కొను. 6. [సము.

తీసివేఁత. వా. వి. ఎత్తివేఁత: చూ, వ్యవక

తీసివేయు. దే. స. క్రి. 1. ఖండించు: చూ,
సెలగు; 2. తగ్గించివేయు: చూ, ఎత్తివేయు.
1; 3: చూ, తగ్గించు; అ. క్రి. 4: చూ,
వ్యయించు.

## తు

తు. సం.అవ్య.1. పాదపూరణమందు వర్తించును:
"తతస్తురాజంతం," త్వర్యాహేత్యః పాద
పూర్త్యా వితిశేషఃచూ,చ.1;2.అయ్యావే;3.విశే
షమందువర్తించును "పూజ్యాగౌః కపి
లాతు పూజ్యతరా.". చూ, హెచ్చు. 2;
4. నిశ్చయార్థకము. "వేదాస్తుప్రమాణం.":
చూ, సత్యము; 5. మర్యాదయందు వర్తిం
చును. (పూజయందు వర్తించును.) "వేదా
ధ్యస్తుద్విజాతీనాం.": చూ, సన్మానము;
6. హేత్వర్థకము. "ద్విజస్తుజలదైశ్చనాభ
వితీవృష్టిసంహతిః.": చూ, హేతువు. 1;
7. అభిప్రాయము: చూ, స్మృతి. 1; 9. నిద్ద
-ర: చూ, స్వప్నము. 2; 9. దూరమునుండి
పిలుచుట: చూ, సంబోధనము; 10. గుం
డ్రింపు: చూ, వికారము. 1; 11. మేలు:
చూ, శుభము. 12: చూ, లుఠనము. 1.

తుంగ. సం. వి. ఆ. స్త్రీ. 1. జమ్మి*: చూ,
శమి; దే. వి. (1) తుంగముస్తె, నిడుముస్తె,
(అనికొందఱు)*: చూ, తృణము. 1.

తుంగభద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. తుంగభద్రా
నది: చూ, నది; అం. 2. గంగలు 5 లో
నొకటి: చూ, గంగలు. (చూ, నది.)

తుంగభద్రము. సం. వి. అ. పుం. మదపుఏనుఁ
గు: చూ, హస్తి.

తుంగము. సం. వి. అ. పుం. 1. కొండ: చూ,

పర్వతము; 2. కొబ్బరి*: చూ, నారికేళము; 3: చూ, పొన్న*; విణ. 4. పొడవైనది: చూ, పొడవు. 2.

తుంగముస్తె. వై. వి: చూ, తుంగ. (1)

తుంగి. సం. వి. ఈ. స్త్రీ 1:చూ,వాయింట*; 2: చూ, రాత్రి. [హిమాంశువు.

తుంగీపతి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు: చూ,

తుంట. దే. వి. 1. తునుక: చూ, శకలము. 4; 2. చెఱకు*: చూ, సాలము. 3; వై.విణ. 3.=శుంఠ-దుష్ట (రూ-తుంటరి-తూఁట-తూఁటరి-తూఁడరి) దుష్టుఁడు. వసు. 3, ఆ. 176: చూ, వ్యాధుఁడు. 2.

తుంటరి. మి. విణ. (ద్వయమని శ.ర; వై. అని మతికొందఱు) (తుంట+అరి) (తుంట. వై; అరి. సం. అని శ.ర.) (తుంటరి=శుంఠ-దుష్ట. అని పురుషోత్తమకవీయము) దుష్టుఁడు:చూ, వ్యాధుఁడు. 2.

తుంటరితనము. ద్వ. వి: చూ, ఒశుపరితనము.

తుంటవిలుతుఁడు. దే. వి. ఇక్షుధన్వుఁడు: చూ, మన్మథుఁడు.

తుంటి. దే. వి. కంటిపార్శ్వభాగము, మలుగు. స్వా. 4, ఆ. 17: చూ, రొండి.

తుంటికూర. ద్వ. వి: చూ, శైవలము.

తుండకేరి. సం. వి. ఆ. స్త్రీ.=దొండ*: చూ, రక్తఫల.

తుండము. సం. వి. అ. న.=తొండము. 1. పక్షిముక్కు: చూ, ముక్కు; 2. నోరు: చూ, వదనము. 2; 3. మొగము: చూ, వదనము. 1; 4. ఏనుఁగుముక్కు (ఇదివైకృతమనికొందఱు): చూ, హస్తి; వై. వి. (1)=త్వష్ట. ఖండము: చూ, శకలము. 4.

తుండి. సం. వి. ఇ. స్త్రీ. 1. రూ-తుంది. ఊఱుసుడుబొడ్డు, ఊదబొడ్డు: చూ, బొడ్డు. 1; పుం. 2. పక్షిముక్కు: చూ, తుండము 1; 3. మొగము: చూ, వదనము. 1; న్. 4. పక్కి: చూ, పక్షి; 5. పందొమ్మిది యేండ్ల యేనుఁగు: చూ, హస్తి.

తుండించు. వై. స. క్రి. ఖండించు, ఛేదించు. ఉ, హరి. 6, ఆ. 123: చూ, సెలగు.

తుండికేరి. సం. వి. ఈ. స్త్రీ. 1. దొండ*: చూ, రక్తఫల; 2: చూ, ప్రత్తి*.

తుండిభుఁడు. సం. విణ. రూ-తుందిభుఁడు-తుండిలుఁడు. పొడవైన బొడ్డువాఁడు:చూ, బొడ్డువాఁడు.

తుండిలుఁడు. సం. విణ.—పై.—

తుండు. వై. వి.=ఖండ. తుండెము: చూ, శకలము. 4.

తుండె. వై. వి.=కోడన.—పై.—

తుండెము. వై. వి.=తోడన—పై—

తుద్యుపాంగములు. అం. ఛాయాతుండి, తుష్కతుం. (చూ, అంగము. 9.)

తుంతుర్వము. సం. వి. అ. పుం. తుంపురు: చూ, శీకరము.

తుందకూపి. సం. వి. ఈ. స్త్రీ. పొక్కిలి: చూ, బొడ్డు. 1. [సోమరి.

తుందపరిమృజుఁడు. సం. వి. అ. పుం: చూ,

తుందము. సం. వి. అ. న. కడుపు: చూ, భ్రూణము. 1.

తుంది. సం. వి. ఇ. న. 1. —పై.—; పుం. 2:చూ, రూ-తుండి. 1; విణ. (న్.ఈ.న్.) 3.=తొంద.(రూ-తుందిలుఁడు-తుందిభుఁడు-తుందికుఁడు.) బొజ్జకడుపువాఁడు: చూ, బొజ్జవాఁడు. [కూపి.

తుందికరము. సం. వి. అ. పుం: చూ, తుంద

తుందికుఁడు. సం. విణ: చూ, రూ-తుంది. 3.

తుందిభుఁడు. సం. విణ. 1.=దొడ్డ: చూ, రూ-తుంది. 3; 2. చూ, రూ-తుండిభుఁడు.

తుందిలుఁడు. సం. విణ.—పై.—

తుందుడుకు. దే. వి. (తుడుకు + దుడుకు) 1. ఆరాటము: చూ, సంతాపము; 2. మనోవ్యథ: చూ, శోకము; 3 విచారము. ఉ, రా. 6, ఆ. 212: చూ, సంతాపము; 4 కలఁత: చూ, సంతాపము; విణ. 5. యోచింపక త్వరపడి చేయువాఁడు.

తుందునుకలు. దే. వి. బ. (తునుకలు + తునుకలు) తుత్తునియలు: చూ, శకలము. 4.

తుందుభము. సం. వి. అ. పుం. ఆవాలు: చూ, సర్షపము.

తుంపర. వై. వి.= తుపార. రూ- తుంపురు. గాలిచే చెదరిపడు వానలోనగు వాని నీటి బొట్టు: చూ, శీకరము: (చూ, వాన. 1.); 2. తప్రిస్సు: చూ, పప్రిస్సు.

తుంపిళ్ళు. దే. వి. బ. తూరవాన: చూ, వాన. 1.

తుంపురు. వై. వి.=: చూ, రూ_తుంపర.

తుంపెసలాడు. దే. అ. క్రి. (తుంపెసలు + ఆడు). 1: చూ, సలించు; 2: చూ, వేగ్రిలాడు; 3. నర్తించు. పా. 2, ఆ. 9: చూ, మలపుగొను.

తుంపెసలు. దే. వి చలనము: చూ, లోలము.

తుంపెసలు గునియు. దే. అ. క్రి: చూ, సలించు.

తుంబ. సం. వి. అ. స్త్రీ. 1. పాలుపితుకు చెంబు: చూ, పాత్రము. 6; వా. వి. 2: చూ, తుండు. 2.

తుంబకము. సం. విణ. నంగిమాట: చూ, శబ్దము. 2.

తుంబి. సం. వి. ఈ. స్త్రీ. 1.=తుమ్మి*: చూ, తుమికి; 2. ఆనబ*: చూ, సొఱ.

తుంబిక. సం. వి. అ. స్త్రీ. 1.=తూము. బండి చక్రము నడిమిరంధ్రము: చూ, రంధ్రము. 1; 2: చూ, తుంబి. 2*.

తుంబీవికల వీణాన్యాయము. పా. తుంబకాయ బుఱ్ఱ లేనిదే వీణ పాడదనురీతి.

తుంబురి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుకుక్క, సరమ, శుని: చూ, శునకము; అం. 2. ఆనద్ధవాద్యములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, ఆనద్ధవాద్యములు.

తుంబురు. అం. 1. భిన్నషడ్జకజభాషలు 17 లో నొకటి: చూ, భిన్నషడ్జకజభాషలు: (చూ, భాష. 1.); 2.=తెంబురా. ఒకానొక తంత్రీవాద్యము: చూ, వీణె.

తుంబురుగ్యాదిచూర్ణము. అం. ఒకానొక చూర్ణము: చూ, చూర్ణములు.

తుకతుక. దే. వి. 1. కలఁత: చూ, సంతాపము; 2. కోపము: చూ, రోషము: 3. ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 4. కాఁగుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

తుకము. దే. వి. విత్తనాల చేల్లకపు అంచేన.

తుకాక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. తవాక్షీరి *: చూ, వంశరోచన.

తుకాటము. దే. విణ. మిక్కిలి పాఁతది: చూ, పురాతనము.

తుక్కు. దే. విణ. 1. అల్పము: చూ, స్వల్పము; 2. గాదముపట్టు, చెత్త: చూ, పెంట. 1; వా. 3. పనికిమాలినది, తుక్కుడు.

తుక్కుడు. దే. వి. 1: చూ, తుక్కు. 2; వా. 2: చూ, తుక్కు. 3.

తుక్ఖారము. సం. వి. అ. పుం. గుఱ్ఱము: చూ, హయము.

తుగాక్షీరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ- తుకాక్షీరి.*

తుచ్ఛ. సం. వి. అ. స్త్రీ. చిట్టేలకి*: చూ, పత్రిల.

తుచ్ఛుఁడు. సం. విణ.=తోచ్చేషు_తోఁచే: చూ, వ్యాధుఁడు. 2.

తుజాలకము. సం. వి. అ. పుం. అరుహొండ*: చూ, రక్తఫల.

తుజోగు. దే. విణ: చూ, వేగిరకాఁడు.

తుటాయించు. దే. స. క్రి. అలక్ష్యముచేయు.

తుటారము. దే. వి. 1. పరుషవచనము, కట్టె విరుపుమాట: చూ, శబ్దము. 2; 2. దిట్టతనము. అచ్చ. అ. కాం. 38: చూ, హాంత; 3. అతిక్రమణము: చూ, పర్యయము; 4. తుచ్ఛవచనము, తోచ్చెము: చూ, శబ్దము. 2.

తుటారి. దే. విశే. (తుటారము + ఇ) రూ-తుటారికత్తియ-తుటారికత్తె. 1. దిట్టతనము గలది: చూ, స్త్రీ; 2. పారుష్యముకలది: చూ, స్త్రీ.

తుటారించే. దే. స. క్రి. 1. తిరస్కరించే: చూ, భంగించే; 2. అతిక్రమించే చూ, దాటు. 6.

తుటారికత్తియ. ద్వ. విశే: చూ, రూ-తుటారి.

తుటారికత్తె. ద్వ. విశే.—పై —

తుటారికాడు. దే. విశే. 1. దిట్టతనము గలవాడు: చూ, దిట్టడు; 2. పారుష్యము గలవాడు. (స్వార్థమునకాడు.)

తుటుక్కు. దే. వి. గుండెలు అదరుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హుాహూ.

తుటుమము. సం. పే. అ. పుం. ఎలుక: చూ, మూషికము.

తుటుము. దే. వి. 1. (రూ-తుట్టియ-తుట్టె-తుట్టియ-తుట్టె-తుడుము) గుంపు: చూ, సమూహము; 2. దండు. ఆం, పదా. నర. 111: చూ, సేన. 1: 3. పరి, పరిగమి, చతురంగబలసేన. అచ్చ. యు, కాం. 480: చూ, సేన. 1.

తుట్ట. వా. వి. 1. లేనినింద ఆరోపించుట: చూ, నింద. 1; 2. మండుచే గాలిచేనెగిరి మఱియొకచోట పడెడు గడ్డిలోనగువాని చెట్ట: చూ, వహ్ని. 1; 3. లేనిమాట పుట్టించుట; 4. అసత్యము. [చూ, సుద. 3.

తుట్టతుద. దే. వి. (తుద + తుద) కట్టకడ: తుట్టపురుగు. వా. వి. పెంటపోగులులోనగువానియందుండెడు తుట్టవంటి పురుగు: చూ, పురుగు.

తుట్టమర. దే.అవ్య.క్రి.విశే.బొత్తిగా. (శ. ర.)

తుట్టియ. దే. వి. రూ-తుట్టె. 1. వర్గము: చూ, సమూహము; 2. తేనెతుట్టె: చూ, మధుపటలము.

తుట్టు. దే. వి. 1. దండుగ: చూ, సేగి; విశే. 2. నాశకుడు. రా, వి. 3, ఆ. 8: చూ, వేరువిత్తు.

తుట్టె. దే. వి: చూ, రూ-తుట్టియ.

తుట్టెగట్టు. దే. అ. క్రి. (తుట్టె + కట్టు) (పురుగులుపట్టి) ఉండలుగట్టు. సర్పము.

తుట్టెపురుగు. ద్వ. వి. సామాన్యసర్పము: చూ,

తుట్టెపురుగుగొంగ. ద్వ. వి. గరుడుడు. వేం. ఆం. 18: చూ, హరివాహనుడు.

తుటరి. దే. వి. 1. మంచువంటి తూరవాన, తుఱ్ఱు: చూ, వాన. 1; వా. 2. ఊడ్చిన పెంటకుప్ప.

తుడుచే. దే. స. క్రి. రూ-తుడుచు. 1. తడిపోవనొత్తు: చూ, ప్రాము. 4; 2. ఊడుచే. భార. సభా. 2, ఆ, 200: చూ, సమ్మార్జించే.

తుడుపు. దే. వి. రూ-తుడ్పు. 1. తుడుచుట: చూ, రుద్దుడు; 2. తప్పు వ్రాలను గిఱికిన గిఱుకు: చూ, గిఱుకు. 1; 3. పేట్లాటలోని గెలుపురంగు. రూ- తురుపు; 4 : చూ, ఊడుపు.శి. వా. వి.5. తప్పిన అక్షరములపైన గీచిన గీత.

తుడుము. దే. వి. 1. రూ-తుముకు. మద్దువు. అచ్చ. సుం. కాం. 103: చూ, వీణె; 2.గుంపు. రూ-తుటుము:చూ, సమూహము.

తుడ్చు. దే. స.క్రి: చూ, రూ-తుడుచే.

తుడ్పు. దే. వి: చూ, రూ-తుడుపు.

తుతినాగము. దే.వి. తుత్తము:చూ,లోహము.1

**తుతె.** దే. వి. తంతియ. ఆం, పదా. సర. 44: చూ, సోపానము.

**తుత్తనాగము.** దే. వి: చూ, రూ-తుతినాగము.

**తుత్తము.** దే. వి.—పై.—

**తుత్తి.** దే. వి. కంగునీపక్షియు*: తుత్తిరి.

**తుత్తిరి.** దే. వి—పై.—

**తుత్తుంభిక.** సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక వాద్యము: చూ, వీణె.

**తుత్తునియలు.** దే.వి.బ. (తునియలు + తునియలు) చిన్నచిన్న తునుకలు: చూ, శకలము. 4.

**తుత్తుమురు.** దే. వి. (తుమురు + తుమురు) మిక్కిలి తుమురు (తుమురు=పొడి).

**తుత్థ.** సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-తుచ్ఛ. చిట్టేలకి*: చూ, పత్రిల; 2. నీలి*: చూ. రంజని.

**తుత్థము.** సం. వి. అ. న. 1. మాగ్రినిపసుపుపచ్చ వండిన అంజనవిశేషము: చూ, రసాంజనము; పుం. 2. అగ్ని: చూ, వహ్ని. 1; అం. 3. ఒకానొకభస్మము: చూ, భస్మములు.

**తుత్థాంజనము.** సం. వి.అ. న. మయిలుతుత్తము; చూ, రసాంజనము.

**తుద.** దే. వి. రూ-సుద. 1. అగ్రము. చివర: చూ, సుద. 3; 2. అంతము, కడ: చూ, సుద. 3.

**తుదకులముసేర్పరి.** ద్వి. వి. కాలిపుట్టువు. సాం. మాన. 3: చూ, శూద్రుఁడు.

**తుది.** దే. వి. 1. కడ, అంతము: చూ, సుద. 3; 2. చావు: చూ, మరణము. [శివుఁడు.

**తుదిదిక్కువెంకి.** ద్వి. వి. ఈశానుఁడు: చూ,

**తుదిమిట్టు.** దే. అ. క్రి. చేచ్చు: చూ, మరణించు.

**తుదిరేయి.** దే. వి. బ్రహ్మదిన ప్రళయము, కల్పాంతము: చూ, సంవర్తము. 1.

**తుదివాఁడు.** దే. విశే. కనిష్ఠుఁడు: చూ, సహోదరుఁడు.

**తునక.** దే. వి: చూ, రూ-తునుక.

**తునికోల.** దే. వి. (తూనిక + కోల) తూఁచునట్టికోల: రూ- తూనికకోల- తూనికోల- తూనుకోల, దండి-రూ-దండె. (సం. ప).- తులాదండము.

**తునికోలదుడ్డు.** దే. వి. గవుండ్లవాఁడు బుడ్డితగిలించుకొనిపోయెడు తునికోలవంటి దుడ్డుకోల.

**తునియ.** దే. వి. రూ-తునె: చూ, తునక.

**తునియు.** దే. అ. క్రి. రూ-తునుఁగు, ఖండితమగు: చూ, వ్రక్కలాఱు.

**తునుఁగు.** దే. అ. క్రి. .—పై.—అచ్చ. ఆర, కాం. 101; 2. క్రివ్వు:చూ, మడియు.

**తునుక.** దే. వి. రూ-తున్క: చూ,శకలము. 4.

**తునుమాడు.** దే. స క్రి. (రూ-తునుము-తున్మాడు-తున్ము)(తునుము + ఆడు) 1. ఖండించు: చూ, సెలగు; 2. చంపు. భై. 5, ఆ. 73: చూ, సంహరించు.

**తునుము.** దే. స. క్రి.—పై.—(ఖండించు.— ఉ, హరి. 3, ఆ. 22).

**తునుముట.** దే. వి. హింస: చూ, వధము.

**తునె.** దే. వి: చూ, రూ-తునియ.

**తున్నకము.** సం. వి. అ. పుం: చూ, నంది*.

**తున్నవాయము.** సం. వి. అ. పుం. బట్టలుకుట్టుట: చూ, సౌచికము.

**తున్నవాయుఁడు.** సం. వి. అ. పుం. కుట్రపువాఁడు: చూ, సౌచికుఁడు.

**తున్మాడు.** దే. స. క్రి: చూ, రూ-తునుమాడు.

**తున్ము.** దే. స. క్రి.—పై.—

**తుపర.** వై. వి.=తుపార, రూ-తుంపర: చూ, శీకరము: (చూ, వాన. 1.)

**తుపాకి.** దే. వి. సిపాయిలు మందుగుండువేసి దట్టించి కాల్చెడు ఇనుపక్రోవి: చూ, బాణము. 1.

తుఫాను. దే. వి. గాలివాన: చూ, వాన. 1.
తుపానుగాలి. దే. వి. ఈదురు: చూ, వాయువు. [సీసకము. 1
తుపారము. గే. వి. వస్త్రముకుట భేదము: చూ,
తుపాసి. వై. వి.=ద్విభాషీ. ఒకభాషను మతి యొకభాషతో చెప్పెడువాఁడు.
తుపుక్కు. దే. వి. ఉమియుట, కాండ్రించి ఉమియుటలోనగు వానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
తుప్ప. దే. వి. 1. చిన్నపొద, గుల్మము: చూ, పొద. 2; వా. 2. పాత్రిణము, దువ్వెనతో దువ్వనితల వెండ్రుక లగుంపు(అవి కొందఱు) "నీతుప్ప తీసెదను"
తుప్పటిల్లు. వై. అ. క్రి.=తృప్తి. తసియు.స్వా. 2, ఆ. 11: చూ, తృప్తిపడు.
తుప్పర. వై. వి.=తుషార: చూ, రూ-తుంపర.
తుప్పలుదూలు. దే. అ. క్రి. (తూలు+తూలు). మిక్కిలి చలించు: చూ, సలించు.
తుప్పు. దే.వి. రూ-తుప్పు. 1. లోహమలము: చూ, లోహము. 1; 2: చూ, తుపుక్కు. హరిశ్చ. 4, ఆ 162; వా. 3. ముక్కుటు(కంపు) "తడియుటచేధాన్యము తుప్పు (కంపు) కొట్టుచున్నవి."
తుబరము. సం. వి. అ. పుం: చూ, రూ-తూబరము. [మేషము. 1.
తుభము. సం. వి. అ. పుం. మేఁకపోతు: చూ,
తుమిక. వై. వి.=తిందుక.*: చూ, న్యూఖర్జకము.
తుమికి. వై. వి.=—పై.—
తుమురు దే. వి. 1. ధూళి: చూ, రేణువు; 1; 2. సూక్ష్మఖండము. భార, శల్య, 2. ఆ. 256: చూ, శకలము. 4.
తుములము. సం. వి. అ. న. 1.=దొమ్మి. దొమ్మి యుద్ధము: చూ, యుద్ధము; పుం. 2: చూ, తాండ్ర*.
తుమ్మ. దే. వి. అరిమేదము*: చూ, విట్ఖదిరము.
తుమ్మకట్టు. వా. వి. 1. తుమ్మచెట్టు కట్టు; 2. క్షుతము చేయవలదు (వ్యతిరేకమందు.— దగ్గకట్టు, ఇట్లుతినకట్టు మొ.)
తుమ్మకుటుంబము. సా. లెగూమినాసే కుటుంబములోని చిక్కుడు, రేల, తుమ్మకుటుంబములలో నిది యొకటి. తెల్లతుమ్మ, నల్లతుమ్మ, బండిగురిగింజ, దిరిసెన, సీమచింత మొదలగునవి తుమ్మకుటుంబములోనివి. ఈజాతిలక్షణములు.— ఆకులు దట్టము గానుపక్షాకృతి కలవిగాను ఉండును.-చిక్కుడాకులవలెనే రాత్రులయందును, పగలు ఎండవేళలయందును ముడుచుకొనును. ఆకులమొదలు నుండు ముండ్లు శత్రువులనుండి చెట్లనురక్షించును. పువ్వులు బంతి యాకృతి గలవిగా నుండును. ఈచెట్టుయొక్క తాట మీఁద జిగురుండును: చూ, చిక్కుడు కుటుంబము.
తుమ్మి. వై. వి.=తుంబీ. ద్రోణ*: చూ,తుమిక.
తుమ్మిక. వై. వి.=—పై—
తుమ్మికి. వై. వి.=—పై— [చూ, ధాన్యము.
తుమ్మిపూరాజనాలు. ద్వి. వి. ఒకరకముపడ్లు:
తుమ్ము. దే. వి: (సం. ప.)— కాశము, క్షవథువు, క్షవము, క్షుత, క్షుతము; అ. క్రి. 2. క్షుతము చేయు.
తుమ్మెద. దే. వి. పూఁదేనెఁద్రావెడి యొకరకము నల్ల రెక్కలపురుగు:చూ,భ్రమరము.
తుమ్మెదకంటు. ద్వి. వి: చూ, సంపెఁగ*.
తుమ్మెదమామిడి. దే. వి. కోశామ్రము*: చూ, మామిడి.
తుమ్మెదయల్లె. అం. మన్మథుని మొదటిదియగు వింటియొక్క నారి. (వీనిబాణములు.— కలువ, తొగురు, మావిపూలు) (చూ, బాణము. 1.) వేం. అం. 9: చూ, మార్వి. 1. (చూ, మన్మథబాణములు)

**తుమ్మెదరేపుడు.** దే. వి: చూ, బాలక్రీడ.

**తురంగమము.** సం. వి. అ. పుం.= తురకీ. గుఱ్ఱము: చూ, హయము.

**తురంగము.** సం. వి. అ. పుం.=__పై.__

**తురంగలీల.** అం. జన్యతాళములలో నొకటి: చూ, జన్యతాళములు.

**తురక.** వై. వి.= తురుష్కు: చూ, మ్లేచ్ఛుఁడు.

**తురకదొగ్గలి.** ద్వ. వి. ఒకరకము దొగ్గలి*: చూ, గక్తబాష్పము. [పికిలిపిట్ట

**తురకపికిలి.** ద్వ. వి. ఒకరకము పికిలిపిట్ట: చూ,

**తురకఱాయి.** ద్వ. వి. బొంతఱాయి: చూ, ఱాయి.

**తురకవేము.** ద్వ. వి. తృణనింబము* (ఋతురక్తమును జారీచేయును): చూ, వేము.

**తురగజాతి.** అం. అంతరజాతి త్రియములో నొకటి: చూ, అంతరజాతిత్రియము.

**తురగబ్రహ్మచర్యకము** సం. వి. అ. న. అభావముచే బ్రహ్మచర్యము వహించుట. (లేకపోవుటవల్ల ఆఁడుదానిని వదలుట.)

**తురగము.** సం. వి. అ. పుం. 1: చూ, రూ_తురంగమము; 2. గుండె: చూ, హృదయము. 2; పా. 3. ఒకానొకవృత్తము. ఒక్కొక్క పాదము న-న-న-న-స-జ-జ గురువులతోఁగూడి పదునేనవయింటయతి గల ద్వావింశ చ్ఛందస్సు నందుద్భవించిన వృత్తము. అప్ప. 4, ఆ. 248: చూ, వృత్తము.

**తురగములు.** అం. సేనాంగములు నాలుగింటిలో నొకటి. (గుఱ్ఱములు): చూ; సేనాంగములు (చూ, అంగము. 9) (చూ, చతురంగములు)

**తురగవల్గనము.** పా. నవవిధరగడలలో నొకటి. ఒకొక్క పాదముహయప్రచారగతిగ రెండు పాదములు కలిసిఒకపాదముగాఁఅగును. యతి యయిదవగణాద్యక్షరము: చూ, రగడ. (చూ, వృత్తము.)

**తురగి.** సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, పెన్నేరు*; 2. ఆఁడుగుఱ్ఱము: చూ, హయము; అం. 3. అవాంతరజాతులు మూఁడింటిలోనొకటి: చూ, అవాంతరజాతులు.

**తురా.** దే. వి. రూ తురాయి. 1. నిడువుకాఁడ బెట్టి కట్టిన పూబంతి: చూ, పూబంతి; 2. తలనుంచెడు ఒకానొక-భూష. శకాం. 5, ఆ. 7: చూ, భూషణము. 2.

**తురాయణము.** సం. వి. అ. న. తడఁబడకుండ చేదువ్రటు: చూ, పతనము.

**తురాయి.** దే. వి: చూ, తురా.

**తురాషాహుఁడు.** సం. వి. హ్. పుం. ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు.

**తురి.** సం. వి. ఈ. స్త్రీ. కండెలుంచి నేసెడు యంత్రము: చూ, నాడె.

**తురికి.** వై. వి. 1: చూ, కచ్చి; 2.=తురంగి. గుఱ్ఱము: చూ, హయము. [వేగము. 1.

**తురితము.** వై. అవ్య. క్రి. విశ.=త్వరితమ్: చూ,

**తురితు.** వై. అవ్య. క్రి. విశ.=__పై__

**తురీన.** వై. ద్రి. క్రి. విశ.=__పై.__

**తురీయము.** సం. వి. అ. న. 1. బ్రహ్మము, పరమాత్మ: చూ, హంసుఁడు; విశ. 2. నాలవయవస్థ: చూ, తుర్యము.

**తురుంభము.** సం. వి. అ. పుం.=తుఱుము. పూలదండలు మొదలగునవి తుఱిమినకొప్పు: చూ, వేనలి.

**తురుజె.** దే వి: చూ, గండీరము*.

**తురుతు.** వై. అవ్య. క్రి. విశ: చూ, తురితము.

**తురుపు.** వా. వి: చూ, రూ_తుఱుపు.

**తురుఫు.** వా. వి. 1. గుఱ్ఱపుదంతు; 2. పేకాటయందలి నాలుగురంగులలోను గెలుపుకొఱకు చెప్పెడు యొకానొకరంగు. (ఇస్పేటు తురుఫు, కళావరు తురుఫ, అరఖుతురుఫు, డైమాను తురుఫు: తురుఫు తుఱుపుఅనియు)

తురుము. వై. వి. 1.=తురంభ: చూ, రూ-తుఱుము. 1; దే. వి. 2: చూ, రూ-తుఱుము. 2; 3. కాయ పెండలము: చూ, సముష్టిల.

తురుష్క-తుండి. అం: చూ, తుంస్యుపాంగములు. (చూ, అంగము. 9.)

తురుష్కము. సం. వి. అ. పుం. 1. చిల్లమడ్డి తురుష్కమను గ్రంధ్యము. (కపియను గంధద్రవ్యము): చూ, రాజార్హము. (సువాసనకొఱకు దీనిని తైలములో కలిపెదరు. టించర్ బెంజాయిన్ అనే యింగ్లీషు మందులో కలియును. ఇది శ్వాస కోశములలో పని చేయును); 2. తురుష్కదేశము: చూ, దేశము; 3. టికము: చూ, ముడ్డిపూస; స. 4. తిగ: చూ, మూఁడు.

తురుష్కుఁడు. సం. వి. అ. పుం.=తురక. (మాలవానికంటె నితరమగు పండ్రెండు కడపటి జాతులలోని నొకఁడు): చూ, మ్లేచ్ఛుఁడు.

తుర్య. సం. వి. ఆ. స్త్రీ: చూ, తురి.

తుర్యతుండి. సం. వి. ఈ. స్త్రీ. పిండిదొండ*: చూ, రక్తఫల.

తుర్యము. సం. విణ: చూ, తురీయము: (చూ, అవస్థలు)

తుఱఁగలి. దే. వి. ప్రకాశము. భార. విరా. 1, ఆ. 294: చూ, వెలుతురు. 1.

తుఱఁగలించు. దే. అ. క్రి. 1. ప్రకాశించు. భార. భీష్మ. 2, ఆ. 155: చూ, హవణిల్లు; 2. అతిశయించు. విజ. 3, ఆ. 42: చూ, ముప్పిరించు; 3. ఒప్పు. అం, భా. తృ. 83: చూ, సమ్మతించు.

తుఱఁగలిగొను. దే. అ. క్రి. —పై—

తుఱుగు. దే. స. క్రి. (బలవంతమున లోపల వేసి) క్రుక్కు: చూ, దోపు. 5.

తుఱుతు. వై. వి.=త్వర. 1. వేగిరపాటు: చూ, వేగము. 3; క్రి. విణ. 2. శీఘ్రము: చూ, వేగము. 3.

తుఱుము. వై. వి. 1.=తురంభ. రూ-తురుము. పూలుముడిచిన కొప్పు, కొప్పు (అనియు): చూ, వేనలి; దే. వి. 2. రూ-తురుము. పొడి: చూ, సురుము; స. క్రి. 3. తుఱుముపీఁటతో పొడిచేయు; వై. స. క్రి. 4. (కొప్పుగా) ముడుచు. భార. విరా. 1, ఆ. 291; 5. (కొప్పున) చెరుపు. స్వా 3, ఆ. 84.

తుఱుముపీఁట. ద్వ. వి. తుఱుముటకనువుగా చివరను పండ్లేర్పఱచిన యినుపకమ్మి చెక్కిన పీఁట: చూ, పీఁట.

తుఱ్ఱు. దే. వి: చూ, తుట్ట అం.పదా.సు.46.

తుఱ్ఱు. వై. వి. 1.=త్వర: చూ, రూ-తుఱుతు; 2. పిట్ట ఎగురుటయందగు ధ్వన్యనుకరణము. "పిట్ట తుఱ్ఱున యెగిరిపోయినది. ": చూ, హూహూ.

తుల. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, త్రాసు; 2.=దూలము. తనాబి, కడయొత్తు; చూ, దూలము; 3. నూఱు పలముల కొలఁది; 4. పోలిక: చూ, సామ్యము; 5. ఒకరాసి: చూ, రాశి. 2; అం. 6. రాసులు పండ్రెండింటిలో నొకటి. (తులారాశి): చూ, రాసులు. (తులాసూత్రము ప్రగ్రాహము)

తులకించు. దే. అ. క్రి. 1. ప్రకాశించు: చూ, హవణిల్లు; 2. కుతూహలపడు: చూ, సంతోషించు.

తులకింపు. దే. వి. ప్రకాశము. విజ. 1, ఆ. 196: చూ, వెలుతురు. 1.

తులము. దే. వి. పలమునందు మూఁడవభాగము. (రూపాయయెత్తు)

తులసి. సం. వి. ఈ. స్త్రీ.=తొళసి: చూ, హరిప్రియ. (తులసి రసము విషములకు విఱుగుడు. దోమలు చేరవు.)

తులసిసేవనము. అం. సుజ్ఞానదాయకములు14లో నొకటి: చూ, సుజ్ఞానదాయకములు.

తులాకోటి. సం. వి. ఇ. పుం. అందె, నూపురము: చూ, భూషణము. 2.

తులాదండన్యాయము. పా. త్రాసుబరువుగా నున్నవైపు క్రిందికి, తేలికగా నున్నవైపు మీఁదికినిఁబోవుననురీతి.

తులాదండము. సం. వి. అ. న: చూ, తునికోల.

తులాదివ్యము. అం. దివ్యములు అయిదింటిలో నొకటి: చూ, దివ్యములు.

తులాపురుషకృఛ్రము. పా. ఒకానొక కృఛ్రము: చూ, కృచ్ఛ్రము.

తులాపురుషము. అం. 1. మహాదానములు 16లో నొకటి: చూ, మహాదానములు; 2. తెలికపిండి, పచ్చివస్తువులు, మజ్జిగ, జలము, పిండి ఈ యైదుకలిసినది తులాపురుషము.

తులాబీజము. సం. వి. అ. పుం. గురివెంద*: చూ, శ్వేతపాకి.

తులామానము. సం వి. అ. న. త్రాసుతూఁచెడుతూనిక. (త్రాసు, తక్కెడ, కాటాలో నగువానిచే తూఁచెడు తూనికలు.) ఇందుకు సంబంధించినమానములు.—
(1) ట్రాయిలేక వెండిబంగారు తూనికలు; (2) వ్యాపారపుతూనికలు; (3) వైద్యులతూనికలు; (4) చెన్నపురిగొర్నమెంటుతూనికలు; (5) దొరలవ్యాపారతూనికలు; (6) సామ్రాజ్యపుతూనికలు (రైలుకాటా తూనికలు); (7) ఫ్రెంచితూనికలు మొదలగునవి గలవు.

తులితము. సం. విణ. 1. సరిపోల్పఁబడినది: చూ, సుషమ; 2. తూఁచేఁబడినది.

తులుచే. దే. విణ. వేగముగలది: చూ, వేగము.3.

తులువ. దే. విణ. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు.2.

తులువకత్తి. ద్వ. వి. వంఘుచేరకత్తి: చూ, రిష్టి. 2.

తులువగుఱ్ఱము. దే. వి. నీచాశ్వము: చూ, హయము.

తుల్యమగు. మి. అ. క్రి. సరియగు, సమానమగు

తుల్యము. సం. విణ. సమము, సరి: చూ, సమానము. 2.

తుల్యయోగిత. అం. అర్థాలంకారములలో నొకటి: (వర్ణ్యమునకితరవస్తువునకును ధర్మైక్యము చెప్పుట. ఉదా:— కసులములు ముడిగెను. జారిణుల వదనములు ముడిగెను): చూ, అలంకారము. 3.

తువర. వై. వి. 1.=తొగర. ఒగరు—వగరు. రుచి, రూ—తువ్వర—తూవర: చూ, రసము. 5; దే. వి. 2. రూ—తువ్వర—తూర. చినుకు: చూ, వాన. 1.

తువరము. సం. వి. అ. పుం. 1.=తువర: చూ, తువర. 1; విణ. 2. ఒగరైనది: చూ, తువర. 1. (చూ, రసము. 5.)

తువరయావనాల(ళ)ము. సం. వి. అ. పుం. కషాయ యావనాళ ధాన్యము: చూ, ధాన్యము.

తువరి. సం. వి. ఈ. స్త్రీ.=: చూ, తొగరి.

తువాలు. వా. వి. రూ—తువ్వాలు. రుమాలు, చేతిగుడ్డ: చూ, వస్త్రము.

తువ్వర. దే. వి. రూ—తువర—తువర. 1. సన్నవాన. జై. 4, ఆ. 138: చూ, వాన. 1; 2. దూళి: చూ, రేణువు. 1.

తువ్వాయి. వా. వి. అప్పుడే పుట్టినదూడ. "మాఆవునకు తువ్వాయిపుట్టినది"; 2. పాలు త్రాగెడుదూడ.

తువ్వాలు. వా. వి: చూ, రూ—తువాలు.

తుషము. సం. వి. అ. పుం. 1: రూ—తుసము, ఉమక—రూ—ఉముక—ఊఁక, నూఁకపొట్టు, పొట్టు. (సం. ప).—కంకపత్రము, కటంగరము; 2: చూ, తాండ్ర *.

తుషాగ్రహుఁడు. సం. వి. అ. పుం. అగ్నిహోత్రుఁడు: చూ, వహ్ని. 1.

తుషానలము. సం. వి. అ. పుం. ఊఁకనిప్పు: చూ, వహ్ని. 1.

తుషారము. సం. వి. అ. పుం. 1. మంచు: చూ, హి-

మము; 2.=తుంపర. జల్లు: చూ, వాన. 1; విశే. 3. చల్లనిది: చూ, శీతలము. 5.

తుషారాట్టు. సం. వి. జ్. పుం. ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు.

తుషితుఁడు. సం. వి. అ. పుం. గణదేవతావిశేషము (వీరు ముప్పదియాఱుగురు): చూ, గణదేవతలు. (కకారాది అనుబంధములో)

తుషోదకము. సం. వి. అ. న. పులిగడుగు: చూ, శుక్తము. 1.

తుష్టి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సంతోషము.

తుష్టుఁడు. సం. విశే: చూ, హృష్టుఁడు.

తుసము. వై. వి: చూ, రూ-తుషము.

తుస్సి. దే. విశే. తువరభూమి, రూ-తుస్సె. తొవర: చూ, సురాష్ట్రజము. 2.

తుస్సు. వై. విశే. 1. అధమము: చూ, హీనము. 1; వా. వి. 2. ఆపానవాయువు విడుచుట యందలి ధ్వన్యనుకరణము. "తుస్సుపిత్తు": చూ, హూహూ; 3. టపాకాయ, సిసింద్రీ చిచ్చు బుడ్డిలోనగునవి పేలకను, సరిగా కాలకను చీఁదుట లోనగువానియందలి ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

తుస్సుపెంజెర. ద్వ. వి. పెంజెరభేదము. ఒక రకము కొండచిలువ (చూ, పెంజెర): చూ, సర్పము. [ద్వి. 4.

తుస్సె. దే. విశే: చూ, రూ-తుస్సి. ఆం, భా.

తుహినకరుఁడు. సం. వి. అ. పుం. చలివెలుఁగు: చూ, హిమాంశువు. [హిమము.

తుహినము. సం. వి. అ. న. మంచు: చూ,

తుళువము. ఆం. దేశములుఏఁబదియాఱింటిలో నొకటి: చూ, దేశము.

## తూ

తూ. దే. వి. 1. తూపాడుచేటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూ హూ; వా. 2.బాలబాలికలయొక్క ఆటలయందలిఒట్టు."తూ నాబొడ్డుకుతూ" (తూతూఅనియు)

తూఁగాడు. దే. అ. క్రి. (తూఁగి + ఆడు) 1:చూ, సలించు. భార. ఉద్యో. 4, ఆ 344; 2: చూ, వ్రేలాడు.

తూఁగియాడు. దే. అ. క్రి.—పై.—

తూఁగు. దే. వి. 1. నిద్ర: చూ, స్వప్నము. 2; 2. కూరుకుపాటు: చూ, ప్రమీల; అ. క్రి. 3. ఊఁగు: చూ, వ్రేలాడు; 4. కూరుకు: చూ, నిద్రించు; 5. రూ-తూఁగాడు-తూఁగియాడు, తూలు-రూ-తూలియాడు: చూ, సలించు; 6. తూనికపడు; 7. నడచు: చూ, వెళ్ళు. 3.

తూఁగుటుయ్యాల. ద్వ. వి. తూఁగుమంచము. కళా. 2, ఆ. 17: చూ, పాలకి.

తూఁగుపలక. ద్వ. వి. తాఁపివాఁడు గోడల మట్టముచూచుటకై దారమువ్రేలఁగట్టిన నిడుపాటుపలక.

తూఁగుమంచము. ద్వ. వి: చూ,తూఁగుటుయ్యాల.

తూఁచు. దే. ప్రే.తూఁగఁజేయు·దడకట్టు.

తూఁట. దే. వి. 1. రూ-తుంట. ఖండము: చూ, శకలము. 4; పై. విశే.2.=దుష్ట. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

తూఁటకట్ట. వా. వి. గడ్డిని జడగానల్లి నిప్పు ముట్టించెడుకట్ట. [ప్రక్క-వాలు.

తూఁటకట్టు. దే. అ. క్రి. కోఁతపడు: చూ,

తూఁటరి. పై. విశే. (తూఁట + అరి)=మంథ. దుష్టుఁడు. రూ-తూఁడరి. భాగ. 6, స్కం. 182: చూ, వ్యాధుఁడు. 2.

తూఁటాడు. దే. స. క్రి. (తూఁటు + ఆడు): చూ, వేధించు. జై. 7, ఆ. 4.

తూఁటి. దే. వి.నళి,తుంటికూర: చూ, శైవలము.

తూఁటికూర. ద్వ. వి.—పై.—(దేశ్యమనిశ.×)

తూఁటిగానపు తేజిగలబోటి. ద్వ. వి: చూ, సరస్వతి. ఆం, భా. ప్ర. 42.

తూఁటు. దే. వి. రూ-తూము. 1. కనుమ. ఆం, భా. ప్ర. 145: చూ, రంధ్రము. 1; 2. చిల్లి: చూ, రంధ్రము. 1.

తూఁటుకట్టు. దే. అ. క్రి. తూఁటుపడు, తూఁటుపోవు. భార. ఉద్యో. 4, ఆ. 131: చూ, తొంటలువాఱు.

తూఁడరి. వై. విణ=కుంఠ: చూ, రూ-తూఁటరి.

తూఁడు దే. వి. తామరపువ్వులోనగువానివేరు, బిసము. విజ. 1, అ. 199: చూ, పద్మము.1.

*తూఁడుదిండి. దే.వి.(తూఁడు + తిండి) తెలిపిట్ట. అచ్చ. యు, కాం. 30: చూ, హంస. 1.

తూఁడునూలునారి. ఆం. మన్మథుని మూఁడవది యగు వింటియొక్క నారి. (దీనిబాణములు.- మంకెన, అసోక, మల్లెపూలు.) వేం. ఆం. 9: చూ, మౌర్వి. 1. (చూ, బాణము. 1.) (చూ, మన్మథబాణములు) [వేం. ఆం. 8.

తూఁడువిల్తుఁడు. దే. వి: చూ, మన్మథుఁడు.

తూఁతకొమ్ము. దే. వి. మురళి, వంశనాళవాద్యము: చూ, వీణె. (తూఁతూబాకా అనియు)

తూఁతూబాకా. వా. వి.—పై.—

తూకము. దే. వి. రూ-తూకు. 1. పూనిక. జై. 7, ఆ. 40:చూ, యత్నము; అం.2. నాట్యములోని పదునాలుగు అంగములలో తూకయనునది ఒకానొకయంగము: (చూ, నాటకము. 1.)

తూకు. దే. వి.—పై.—

తూకొను. దే. అ.క్రి.(తూకు + కొను)1.పూను: చూ, యత్నించు; 2. ప్రవేశించు. ఆం, భా. తృ. 122: చూ, సోఁకు. 4.

తూణము. సం. వి. అ.పుం.=దొన. రూ-తూణి- తూణీరము. అమ్ములపొది (ఇది అ. స్త్రీ. గాను, ఈ. స్త్రీ. గానుగలదు):చూ, బాణము. 1.

తూణీరము. సం. వి. అ. పుం. —పై.—

తూదము. సం. వి. అ. పుం. గంగరావి*: చూ, రావి. [మిడి*: చూ, మామిడి.

తూదసస్యకము. సం. వి. అ. పుం. పోఁకమా

తూనరతుక్కము. దే. వి: చూ, బాలక్రీడ.

తూనిక. దే. వి: చూ, తులామానము. (రూ- తూనికె)

తూనికకోల. దే. వి: చూ, రూ-తునికోల.

తూనికవేయు. దే. స. క్రి: చూ, తూఁచు.

తూనికె. దే. వి: చూ, రూ-తూనిక.

తూనికోల. దే. వి: చూ, రూ-తునికోల.

తూనీఁగ. దే. వి. పతంగిక. రూ-తూనీఁగ: చూ, మక్షిక.

తూనీఁగ. దే. వి.—పై.—

తూనీఁగతానిగ. దే. వి: చూ, బాలక్రీడ.

తూనుకోల. దే. వి: చూ, రూ-తునికోల.

తూనెకొట్లాట. దే. వి: చూ, బాలక్రీడ.

తూపరము. దే. వి. 1. చిల్లి: చూ, రంధ్రము. 1; 2. కనుమ. ఆం, భా. ప్ర. 145: చూ, రంధ్రము. 1.

తూపరాణ. దే. వి. (రూ-తూపరాణి-తూపరాణము)తూము,నీళ్ళుబయటికివచ్చేతూము: చూ, తూము. 2.

తూపరాణము. దే. వి. 1. —పై.—;2. ఒడపి: చూ, రంధ్రము. 1.

తూపరాణి. దే. వి: చూ, రూ-తూపరాణ.

తూపి. వై. వి.=స్తూప. గుడిలో మూలవిగ్రహము ఉండెడుచోటికి మీఁద విమానమువలె ఎత్తుగా కట్టిన కట్టడము.

తూపు. దే. వి. అమ్ము: చూ, బాణము. 1.

తూపురాపి. ద్వ. వి: చూ, తూము. 2.

తూపురిక్క. ద్వ. వి. శ్రవణనక్షత్రము, కరివేల్పురిక్క: చూ, నక్షత్రము. 1.

తూపురాపురిక్క. ద్వ: వి. చూ, తూపురిక్క.
తూపురిక్కనెల. ద్వ. వి. శ్రావణమాసము: చూ, మాసము. 1.
తూపొడుచే దే. స. క్రి: ఉమియు, క్రాయు.
తూబరము. సం. వి. అ. పుం. రూ-తుబరము. కాలమున కొమ్ములు మొలవని యెద్దు: చూ, వృషభము. 1.
తూబరుఁడు. సం. వి. అ. పుం. రూ-తుబరుఁడు. 1. పేడిమూతివాఁడు, ప్రాయమున గడ్డము మీసము రాని మగవాఁడు: చూ, సౌవిద ల్లుఁడు; 2. అంతఃపుర కావలివాఁడు: చూ, సౌవిదల్లుఁడు.
తూము. వై. వి. 1.=తుంబికా. బండిచక్రము నడిమిరంధ్రము: చూ, రంధ్రము. 1; 2. నీళ్లు బయటికి వచ్చేనట్లు కట్టినకట్టడము. వసు 5, ఆ. 17: చూ, మరిగొమ్మ; 3. నాలుగు కుంచేములకొలఁది: చూ, ప్రస్థము; 4. నూది చెవి: చూ, రంధ్రము. 1; 5. నగలమోపు నందలి రంధ్రము: చూ, రంధ్రము. 1; 6. కన్నము: చూ, రంధ్రము. 1; వా. 7. పంట కాలువకు ప్రక్కను చేర్చివేసెడికుండతూర. "కుండతూము":- చూ, తూర. 4. (చూ, మరిగొమ్మ.)
తూర. దే. వి. 1. వానబొట్టు: చూ, వాన. 1; 2. తుంపర: చూ, సీకరము; 3. రూ-తూల. పండుచేఁప:చూ, మత్స్యము. 1; వా. వి. 4: చూ, తూము. 7. "కుండతూర, తాటితూర." మొ.
తూరజల్లు. ద్వ. వి. ధారావర్షము:చూ, వాన.1.
తూరనగోలలు. దే. వి. బ: చూ, బాలక్రీడ.
తూరనడుక్క. దే. వి. —పై.—
తూరనతుంకములు. దే. వి. బ.—పై.—
తూరి. దే. వి. తడవ, ఆవృత్తి (ఇదిఏకాద్యర్థక శబ్ద పూర్వకముగానే ప్రయోగింపఁబడును. ఉదా"ఒకతూరి-ఈతూరి"): చూ, సారి.2.
తూరు. దే. వి. 1. తుచ్ఛధాన్యము: చూ, ధాన్యము; అ. క్రి. 2. సన్నగాతూరపడు.
తూరుపాఱ. దే. వి. 1. ఒకానొకగాలి. రూ-తూర్పాఱ, తూర్పిడి: చూ, వాయువు; 2. తుచ్ఛధాన్యోత్క్షేపణము: తూరుపాఱఁ బట్టుట.
తూరుపాఱఁబట్టుట. జా. 1. ధాన్యము తూరు (అనఁగాఁబొల్లు) గాలిలోనెగురునట్లు పట్టుట; 2. ఎగురఁగొట్టుట; 3. తేలికచేయుట. "నాలుక తుదిపలుకులైననూరకతూరుపాఱఁ బట్టుచున్నాఁడవు."(ధర్మజరాజనూయము)
తూరుపాఱఁబట్టు. దే. స. క్రి. (తూరు + పాఅన్ + పట్టు) రూ-తూర్పాఱఁబట్టు. గల్లపాట్టు లోవగునవి యెగిరిపోవునట్లుగా చేటలోనగువానితో ధాన్యములోనగు వానిని పైకెత్తి క్రిందుగాఁబోయు.
తూరుపు. దే. వి: చూ, రూ-తూర్పు.
తూరుపుఁగొండ. ద్వ. వి. ఉదయాద్రి: చూ, పర్వతము.
తూరుపుదణి. ద్వ. వి. ఇంద్రుఁడు. ఆం, భా. వ. 46: చూ, వేలుపుఱేఁడు.
తూరుపుఱేఁడు. దే. వి.—పై.—
తూరుపెత్తు. దే. వి. (తూరుపు + ఎత్తు) రూ-తూర్పెత్తు. 1: చూ, ఎగరఁబోఁత; స. క్రి. రూ-తూర్పెత్తు. 2. ధాన్యాదికమును ఎత్తి తూర్పుగాలికివిడుచే; 3.ఏదేని గాలివాటము గాఎత్తివిడుచే; 4. వెండ్రుకలు పాయఁదీసి అడ్డముగా మీఁదికెత్తిపట్టు. పాండు. 3, ఆ. 30.
తూర్చు. దే. ప్రే. రూ-దూర్చు. గ్రుచ్చు. వై. 4, ఆ. 81: చూ, రూ-తూఱుచే.
తూర్ణము. సం. క్రి. విణ. అ. న. 1. త్వరితము: చూ, వేగము. 3; విణ. 2. వడిగలది: చూ, వేగము. 3.

తూర్పాఱ. దే. వి: చూ, రూ-తూరుపాఱ. 1.
తూర్పాఱఁబట్టు. దే. స. క్రి: చూ,రూ-తూరు పాఱఁబట్టు.
తూర్పిడి. దే. వి: చూ, తూరుపాఱ. 1.
తూర్పు. దే. వి. (రూ- తూరుపు-తూఱుపు.) 1. ప్రాగ్దిశ: చూ, హరిత్తు; అం. 2. దిశలు నాలుగింటిలో నొకటి: చూ, దిశలు; 3. దిశలు పదింటిలో నొకటి: చూ, దిశలు; 4. దిక్కులు ఎనిమిదింటిలో నొకటి: చూ, దిక్కులు.
తూర్పెత్తు. దే.స.క్రి:చూ, రూ-తూరుపెత్తు.
తూర్యగంజ. సం. వి. ఆ. స్త్రీ. ద్రగడమను వాద్యము: చూ, వీణె.
తూర్యత్రియకాశలము. అం. సుగుణములు ఇరువదెనిమిదింటిలో నొకటి:చూ, సుగుణములు.
తూర్యము. సం. వి. అ. న. 1. వాద్యము: చూ, వీణె; పుం. న. 2. వాద్యపుమ్రోఁత: చూ, స్వరము. 2.
తూఱఁబడు. ద్వ. అ. క్రి. (తూఱన్ + పడు) తూఱు, ప్రవేశించు. నిర్వ. 4, ఆ. 76: చూ, సోఁకు. 4. [2, ఆ. 398.
తూఱు. దే. అ. క్రి.—పై— భార. భీష్మ.
తూఱుచు. దే. ప్రే. తూఱఁజేయు: గ్రుచ్చు, తూర్చు-రూ-దూర్చు. (ఎక్కించుఅనియు.)
తూఱుపు. దే. వి: చూ, రూ-తూరుపు-తూర్పు.
తూల. దే. వి. తూర. పండుచేఁప: చూ, మత్స్యము. 1.
తూలఁబాటు. దే. అ. క్రి. (తూలన్ + పాటు) 1. తూలు, చలించు: చూ, సలించు, 2. తొలఁగు: చూ, విరియు. 5.
తూలకంటకము. సం. వి. అ. పుం. గొబ్బి*: చూ, మొగబీర.
తూలకార్ముకము. సం. వి. అ. న. దూదియేకు విల్లు, పింజనము: చూ, బాణము. 1.
తూలనాసిక. సం. వి. ఆ. స్త్రీ:చూ,దూదిచెట్టు.
తూలనాళిక. సం. వి. ఆ. స్త్రీ.—పై—
తూలపోవు. మి. అ. క్రి. (తూలము + పోవు) చిన్నవోవు. భార. భీష్మ. 2, ఆ. 259: చూ, విన్నవోవు. (ప్రే. తూలపుచ్చు. భార. ఉద్యో. 3. ఆ. 298.)
తూలము. సం. వి. అ. న. 1. గంగరావి*:చూ, రావి; 2. ఆకాశము: చూ, వ్యోమము; పుం, న. 3.=దూది. విత్తులుతీసినప్రత్తి, పిచువు: చూ, ప్రత్తి.
తూలాడు. దే. అ. క్రి. (తూలి + ఆడు) రూ-తూలియాడు-తూలు. చలించు. భార. విరా. 5, ఆ. 184: చూ, సలించు.
తూలి. సం. వి. ఈ. స్త్రీ. 1. తూలిక: చూ, ఈక. 1; దే. వి. (1.) (తూల + ఇ) చేఁపలనుబట్టి జీవించెడి యొకానొక జాతివాఁడు: చూ, వలఱేఁడు; (2.) తూలికాఁడు. మేఁకలనుబట్టి జీవించెడి యొకానొక జాతి వాఁడు.
తూలిక. సం. వి. ఈ. స్త్రీ. 1. చిన్నయీఁక: చూ, ఈక. 1; 2. వ్రాసెడుకలము:చూ, లేఖిని; 3. (చిత్రమువ్రాసెడు) వాగగ, జాలిని: చూ, వాగఱ; వా. 4.=తూలిక: చూ, తూలిక. (1); సై. వి.=తూలిక. (1) మాల్యగ్రంధి. ఆం. పదా. 4.39: చూ, పూవులపొట్లము.
తూలికాఁడు. దే. వి: చూ, తూలి. (1), (2).
తూలించు. దే. స. క్రి. చెంపు. సాంబ. మా, 32: చూ, సంహరించు. [సై. 7, ఆ. 92.
తూలియాడు. దే.అ. క్రి: చూ, రూ-తూలాడు.
తూలు. దే. అ. క్రి. 1.—పై.—; 2. అపసరిల్లు: చూ, విరియు. 5; 3. ఉపశమిల్లు. అం, భా. తృ. 87: చూ, స్రుక్కు. 4.

**తూలుచు.** దే. క్రి. రూ-తూల్చు. 1. చలింపఁజేయు; 2. తొలఁగించు. సా. 1, ఆ. 101.

**తూలుమాటలు.** వా. వి. తిట్లు, బండబూతులు, కుచ్చితపుతిట్లు.

**తూల్చు.** దే. క్రి: చూ, రూ-తూలుచు.

**తూవర:** చూ, రూ-తువర.

**తూవరము.** నై. వి.—పై—(సం.అనికొండము)

**తూషణము.** అం. ముఖరతులు నాలుగింటిలో నొకటి: చూ, ముఖరతులు.

**తూష్ణీమ్.** సం. అవ్య. మౌనమందు వర్తించును, తూష్ణీకామ్: చూ, మౌనము.

**తూష్ణీంశీలుఁడు.** సం. విశ. మాటలాడక ఊరకుండువాఁడు. రూ-తూష్ణీకుఁడు.

**తూష్ణీకామ్.** సం. అవ్య: చూ, తూష్ణీమ్.

**తూష్ణీకుఁడు.** సం. విశ: చూ, తూష్ణీంశీలుఁడు.

**తూస్తము.** సం. వి. అ. న. దుష్కృతము: చూ, పాపము.

## తృ

**తృటము.** సం. వి. అ. పుం.=చిటిక. తృటి: చూ, స్వరము. 2.

**తృటి.** సం. వి. ఇ. పుం. 1.=చిటిక.—పై.—; ఈ. స్త్రీ. 2. చిట్టేలకి*: చూ, పత్రాల.

**తృట్టు.** సం. వి. ష్. స్త్రీ. 1. రూ-తృషము—తర్షము. దప్పి. పాండు. 5, ఆ. 179: చూ, పిపాస; 2. ఇచ్ఛ: చూ, వాంఛ.

**తృణకుటి.** సం. వి. ఈ. స్త్రీ. పూరిగుడిసె: చూ, సదనము. 1.

**తృణకేతువు.** సం. వి. ఉ. పుం. వెదురు*: చూ, వేణువు.

**తృణగండము.** సం. వి. అ. పుం. ఉచ్చింగటుఁడను చేప: చూ, మత్స్యము. 1.

**తృణగ్రాహి.** సం. వి. న్. పుం. పచ్చ, మరకతము: చూ, రత్నము. 1.(చూ,తృణమణి.2.)

**తృణజలూక.** సం. వి. ఆ. స్త్రీ. జలగవలెనుండి గడ్డిలో తిరుగు పురుగు: చూ, పురుగు.

**తృణజలూకన్యాయము.** పా. గడ్డిపైపురుగు మూతికి సమీపమందు రెండుకాళ్లను వెనుకపైపున చివర రెండుకాళ్లను గలది. అదివెనుకకాళ్లతో నిలఁబడి ముందునిలుచోటకాధారము చూచుకొని ముందుకాళ్లనక్కడబెట్టి తరువాత వెనుకకాళ్లు తీయుననురీతి.

**తృణత.** సం. వి. ఆ. స్త్రీ. 1. తృణభావము; 2. (రూ-తృణిత-త్రిణత) విల్లు: చూ, బాణము. 1.

**తృణతతి.** సం. వి. ఈ. స్త్రీ. గడ్డిమేటి: చూ, మేటి.

**తృణద్రుమములు.** సం. వి.అ.పుం.బ. తాటి, కొబ్బరి, ఈఁత, ఖర్జూరము మొ.

**తృణధాన్యము.** సం. వి. అ. న. 1. విత్తక పండెడు గునుకు నివ్వరిదూసరిలోనగునవి:చూ, ధాన్యము; వా. 2. గడ్డిజాతి సస్యములు-వరి, జొన్న, గోధుమలోనగునవి.

**తృణధృక్కు.** సం. వి. హ్. పుం. బడబాగ్ని, కాకధ్వజము: చూ, వహ్ని. 1.

**తృణధ్వజము.** సం. వి. అ. పుం. వెదురు*:చూ, వేణువు.

**తృణనింబము.** సం. వి. అ. పుం. నేపాళవేము*: చూ, అశ్వత్థము.

**తృణపంచమూలము.** అం. వరి, దర్భ, గనపదంటు, చెఱకు, కామంచిగడ్డి (5) (పిత్తజ్వరము, దాహము, రక్తపిత్తము, మూత్రకృఛ్రము వీనిని హరించును)

**తృణపుష్పిక.** సం. వి. ఆ.స్త్రీ.కొండయల్లము*: చూ, శృంగబేరము.

**తృణపూలి.** సం. వి. ఈ. స్త్రీ. గడ్డిబొమ్మ, చంచ: చూ, బింబము. 3.

**తృణమణి.** సం. వి. ఇ. పుం, స్త్రీ. నీలము:చూ, రత్నము. 1; పా. 2. తృణగ్రాహి(అంబర్), ఉన్నిగుడ్డతో రాచిన గడ్డిపోఁచలు మొదలగువాని నాకర్షించే వస్తువు.

**తృణమత్కృణుఁడు.** సం. విశ. జూదములో జామీనతు ఇచ్చేవాఁడు: చూ, లగ్నకుఁడు.

తృణము. సం. వి. అ. న. 1. (కిక్కిసలోనగు) గడ్డి: అంబరీషము, అర్జునము, ఆళు, ఋళము, కత్తృము, కచపము, కచ్ఛరుహ, క్షేత్రియము, గవాదనము, ఘాసము, తృణము (తె. ప).— కవను, కసవు, గడ్డి, గవతము, గాదము, చెత్త, పిల్లు-పులు-రూ-పుల్లు, పూరి: (చూ, హరిత. 1.) తృణవిశేషములు.- ఊర్ధ్వమూలము, ఋషిశస్త్రము, కుందరము, ఖుంజ, ఖుగ్గడము, ఖుగచ్ఛదము, జయ, తాండవము, వారుణి. (తె.ప)- ఉలస, ఊదర, కాండ్రి, గాబ, గాబము, గునుకు, గోలివె, గోళ్లగొండి, దూసరి, నాలికచేఱు, నెండ్రి, బరపట, బూరగడ్డి, వంచేబిదియ, వెఱ్ఱిచెఱకు; అంటిగ్రింతగడ్డికి.— (తె. ప.)—అంటిస-అంటిగ్రింత, చిగిరింత; అడవికిక్కిసకు.— దేవనాళము. (తె. ప.)- అడవికిక్కిస; అడవిగెనసునకు.- పిండాంశుకము, పిండాలువు. (తె. ప).—అడవిగెనసు; అవురుకసవునకు.—కుమారము, వీరణము, వీరతరము, వీరతృణము. (తె. ప.)—అగురు-అవురు-ఔరు; అశ్వలాయనదర్భకు.—అశ్వలాయకము, అశ్వవాలకము, కాశ, కాశగర్భము, కాశము, శరము; ఉప్పుగడ్డికి.— (తె. ప).—కాను, కారె; కాకి చెఱకునకు (కుందుఱెల్లు).— ఇంద్రము, ఇక్ష్వారిక-రూ-ఇక్ష్వాలిక, కాండేక్షువు, కాకేక్షువు, కాశము, కాశేక్షువు, క్షురచ్ఛదము, గుంద్రి, గుంద్రము, గుచ్ఛపుష్పిక, తేజనకము, ముంజము, ముంజేక్షువు, వాయసేక్షుకము, వాయసేక్షువు, శరము, శ్వేతచామరకము. (తె. వ).- కాకిచెఱకు, కాకిఱెల్లు, కుందుఱెల్లు, పౌనిక, ఱెల్లు; ఱెల్లుకు.- కటుకము, కాండకాండకము, చామరపుష్పము, ఇణము.(తె.ప).-కనపపులు, కనుము, రెల్ల-రెల్లు-ఱెల్లు; పెద్దఱెల్లుకు.—ఖుడ్గటము, బృహత్కాశము; ఱెల్లుగడ్డికి.— ఇక్షుగంధ, కాశము, పోటగళము, బల్బజము; కామంచికి.—కత్తృణము-రూ-కాత్తృణము, కాకధాతువు, కాకమాలి, కాకమాచి, కామంచిక, గంధకతృణము, గుడఫల, చపలము, ఛత్రి, ఛత్రాతిఛత్రము, జలనాథము, జాత్యంభము, దేవగంధిక, దేవజగ్ధకము, దేవజగ్ధము, దేవజగ్ధిక, ధ్యామకము, ధ్యామయము, పౌరము, బిందుచిత్రము, రౌహిషము, వాయసి, సౌగన్ధికము. (తె.ప).—కామంచి-కావంచి; గుర్రిడ్డికామంచికి.—అతిఛత్రి-అతిఛత్రము, ఆతపత్రము, గుహ్యము, చుకనాశనము, ఛత్రి, ఛత్రాతిఛత్రము, తృణరాజము, పలఘ్నము- పాలఘ్నము, బీజకము, భూస్తృణము, మాలాతృణకము, రౌహిషము. (తె. ప).—గుడ్డికామంచి- గుర్రిడ్డికామంచి, గొడుగుగడ్డి; కిక్కిసకసవునకు (క్రోవి వంటితృణము).—ధమనము, నడము-నలను-నళము-నళ-నళిక-నాళిక, నడ్య, పోటగళము, మృదుపుష్పము, నూన్యమధ్యము. (తె. ప).—కిక్కిసకసవు, క్రోలుకసవు, గనుపదంటు; కుశదర్భకు.—కర్మమూలము, కుతపము, కుథము, కుశము, కూర్చ, క్షురపత్రము, దర్భ, పవిత్రము. (తె.ప).— కొస్సె, దబ్బ; గండదూర్వకు.—కలాయ, గండదూర్వ, గండాలి, గ్రంథిపర్ణి, శకులాక్షి; గడ్డిదుబ్బునకు.(తృణస్తంభము)—కాండము, గుచ్ఛము, గుత్సము, (తె. ప)—కరుగు, కరువు, గంట, గంటకట్టు, దుబ్బు, పైరుదుబ్బు, పొట్టకట్టు (మా, పొట్టకట్టు); గడ్డిపరకకు.-(సం.ప).-త్రసకము; గఱికకు.- అనంత, అమర, గుణ, దూర్వ, భార్గవి, రసాల, లత, శతపర్వక, సహస్రవీర్య, హరిత-హరిత్తు. (తె. ప).—గరిమిడి, గఱిక; నల్లగఱికకు.-శష్పము, శాంభవి.(తె.ప).—

నల్లగఱిక; తెల్లగఱికకు. (శ్వేతదూర్వ):— అనంతసముద్భవ, గండాలి, గోలోమి, శకులాక్షకము, శతవీర్య, సహస్రవీర్య, సిత (తె. ప.) :—తెల్లగఱిక; తీఁగెగఱికకు:— గండాలి, తీవ్రి, శకులాక్షకము. (తె. ప.)- తీఁగగఱిక- తీఁగెగఱిక, నిడుపుగఱిక; గింజెలేనివరపోచకు:—కిర్మి, రులాలము. (తె.ప.) మోడు; గుండ్రిమూలాతృణమునకు:—వీరక. గుండ్రమూల; గుచ్ఛబంధా తృణమునకు.— ఆశయు, గుండాల, గుండాసిని, గుచ్ఛబంధ, గుచ్ఛభద్ర, గుచ్ఛమూలిక; గోమూత్రికాతృణమునకు:—కృష్ణభూమిజ, గోమూత్రిక; చణికతృణమునకు:—గోదుగ్ధిక, చణిక; చించోటకమనుగడ్డికి:—క్రాంచాదనము, చించోటకము; చిప్పగడ్డికి:— కేశి, గుహ్యబీజము, గోమయప్రియము, భూతకేశి, భూతికము, భూతృణము- భూస్తృణము, మాలాతృణము. (తె.ప.):—చిప్ప, చిప్పకసవు, చిప్పగడ్డి, చిప్పర; జరడీతృణమునకు:— గర్మోటిక, జరడి; జలతృణవిశేషమునకు: చూ, శైవలము; జెమ్మునకు :—(తె. ప.).— జెంబు- జెమ్ము; తుంగగడ్డికి:— అంత్యము, అబ్దము, కర్ణపూరము, కర్తనము, కలాపిని, కాండగుండము, తోయదము, నాగరముస్త. (తె. ప.):—తుంగ; గుండ్రతుంగకు:— గుండము, గుండాల, గుండాసిని, చలదళము, జలాశ్రయము, దీర్ఘరాజము, శూలపత్రిము; (తె. ప.):—గుండతుంగ- గుండ్రతుంగ, గుండ్రా; తుంగముస్తకు:—అబ్దము, కశేరువు, కుతరము, కురువిందము (పచ్చతుంగముస్తె, భద్రముస్తకము, వటుశ్రముస్తె, కోలతుంగముస్తె, తుంగముస్తె లోనగువానియొక్క పర్యాయపదములు "ముస్తకము" అనుపదముకడఁ జూచుకొనవలెను); పర్పాటకమునకు:-కవచము, తృణాఘ్నము. (తె. ప.):—పర్పాటకము; పశ్వాదులకసవునకు. (తెంతకసవు):— ఘాసము, బాలతృణము, యవసము; పొల్లుకసవునకు:— కడంగరము, బుసము- బుషము. (తె. ప.) :— పొల్లుగడ్డి; పూచికకు: —(తె. ప.):—పూచి- పూచిక, పూసికామంచి; మొదవుగడ్డికి:— అనుమత, ఇక్ష్వాలిక- ఇష్వాలిక, బల్బజము. (తె.ప.):—బోద, మొదవ-మొదువు, మోదయము; పొనుఁగునకు:-(తె .ప.):-పొణుకు గడ్డి, పొనుఁగు; మూఁడంచుల తుంగకు:— (తె. ప.):— ముయ్యంచుతుంగ; యావనాలశరమునకు —ఖరపత్రము, యావనాలశరము; రక్తతృణమునకు:—(తె ప.):-చెంగలి; లఘుతృణమునకు :— ఖడము; వాసనగడ్డికి:— కరేందుకము, కర్పూరతృణము, గంధతృణము, భూతికము, భూతృణము, భూస్తృణము. (తె. ప.)—వాసనగడ్డి; వృత్తతృణమునకు:- గుచ్ఛము; శిల్పికాదితృణవిశేషమునకు:- క్షేత్రజ, గోమూత్రిక, చణిక, శిల్పిక; శూకతృణమునకు:-కనిష్ఠకము. (ఇందలివిశేషములకును మిగతవిశేషములకునుగలపర్యాయపదాదులకు "హరిత.1." చూడుము ); 2. చామలోనగు పైరు: చూ, సస్యము. 1.

తృణరజ్జున్యాయము. పా. బలములేనిగడిపరకలు పేఁగుఁజేసి త్రాడల్లి యేనుఁగునైనం గట్టవచ్చుననురీతి.

తృణరాజము. సం. వి. అ. పుం. 1. తాటిచెట్టు: చూ, శ్రీతాళము; 2. గిఱకతాటిచెట్టు: చూ, హింతాళము; 3. కొబ్బరి*: చూ, నారికేళము.

తృణవీరుదాఢ్యము. అం. అశ్వసంచారమార్గములలో నొకటి:చూ, అశ్వసంచార మార్గములు.

తృణశూన్యా. సం. వి. ఆ. స్త్రీ. రూ-తృణశూన్యము. తృణశూల్యా-తృణశూల్యము. మల్లె*: చూ, హసంతి. 2.
తృణశూన్యము సం. వి. అ. న. 1._పై._ (ఆకారాంత స్త్రీలింగమును అగును); అ. పుం, న, ఆ. స్త్రీ. 2. మొగలిపండు: చూ, మొగలి; విణ. 3. తృణములేనిది.
తృణశూల్యా. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-తృణశూన్యా.*
తృణశూల్యము: చూ, రూ-తృణశూన్యము. 1_2_3.
తృణషట్పదము. సం. వి. అ. పుం. కందురీఁగ: చూ, మక్షిక. [రంభ. 2.
తృణసార. సం. వి. ఆ. స్త్రీ. అరఁటి*: చూ,
తృణహర్మ్యము. సం. వి. అ. న. గడ్డిమేడ, మఱుటము: చూ, సదనము. 1.
తృణిత. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-తృణత.
తృణీకరించు. సం. స. క్రి. అలక్ష్యముచేయు.
తృణ్యా. సం. వి. ఆ. స్త్రీ. గడ్డిమోపు: చూ, మోపు. 5.
తృతీయ. సం. వి. ఆ. స్త్రీ.=తదియ- రూ-తద్దె. మూఁడవతిథి: చూ, తిథులు, తిథి.
తృతీయకము. అం. జన్యతాళములలో నొకటి: చూ, జన్యతాళములు.
తృతీయప్రకృతి. సం. వి. ఇ. స్త్రీ. రూ-తృతీయాప్రకృతి. నపుంసకుఁడు, పేడి: చూ, సొజదల్లుఁడు.
తృతీయము. సం. స. 1. మూఁడవది; అం. 2. లగ్నకారకత్వములు పండ్రెండింటిలో నొకటి (ధైర్యము, సోదరుఁడు, యుద్ధము, పాత్ర, ఆభరణము, కంఠము, భటులు, శాంతము, మిత్రులు, ఉపాయము, ఆయువు, సహజము, భాగ్యము, విక్రమము): చూ, లగ్నకారకత్వములు; 3. పక్షమందుమూఁడవతిథి: చూ, తృతీయ.
తృతీయాకృతము సం. విణ. మూఁడుచాళ్లు దున్నినది (నేల): చూ, భూమి. 1.
తృతీయాతిరాత్రము. అం. క్రతుచతుష్టయము నం దొకటి: చూ, క్రతుచతుష్టయము.
తృతీయాప్రకృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, రూ-తృతీయప్రకృతి.
తృతీయావిభక్తి. అం. కర్తృ, కరణ, హేతు, ప్రకృతి, గోత్ర, గ్రహ్యాదులకుం జేరునది. మూఁడవవిభక్తి-ప్రత్యయములు._ చేత_ చే, తోడ-తో: చూ, విభక్తులు.
తృప్తము. సం. వి. అ. పుం. 1: చూ, పురోడాశము. 1-2_3; విణ. 4. తృప్తిపొందినది. [త్యాగము.
తృప్తి. సం. వి. ఇ. స్త్రీ.=తనివి: చూ, సౌహి
తృప్తిపడు. మి. అ. క్రి. (తె. ప.)._ ఆదటవోవు, ఆపోవు, తనియు, తనివోవు, తనిసను, తనుపారు, తుప్పటిల్లు.
తృప్తుఁడు. సం. విణ. తనివినొందినవాఁడు.
తృఫల. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-త్రిఫల.
తృష. సం. వి. ఆ. ష్. స్త్రీ. 1. దప్పి: చూ, పిపాస; 2. కోరిక: చూ, వాంఛ.
తృషితుఁడు. సం. విణ. 1. దప్పిఁగొన్నవాఁడు: చూ, సతృట్టు; 2. ఇచ్ఛఁగొన్నవాఁడు: చూ, లుబ్ధుఁడు. 2.
తృష్ణ. సం. వి. ఆ. స్త్రీ: చూ, తృష. 1_2; అం. 3. షడూర్ములలో నొకటి. (చూ, రసనా మలము): చూ, ఊర్ములు.
తృష్ణక్కు_. సం. విణ. జ్: చూ, తృషితుఁడు.
తృష్ణాఘ్నము. సం. వి. అ. పుం. పర్పాటకమనుగడ్డి: చూ, తృణము. 1.

## తె

తెంకాయ. దే. వి: చూ, రూ-టెంకాయ. [ట్టు.
తెంకాయచెట్టు. దే. వి: చూ, రూ-టెంకాయచె

ౌెంకి. దే. వి. రూ-తెంకి. చోటు: చూ, స్థానము. 1; 2. ఇల్లు: చూ, సదనము 1. (దేవళము అనికొందఱు)

ౌెంచు. దే. ప్రే. తెగఁజేయు: రూ-త్రెంచు. తెంపు-త్రెంపు.

త్రెండు. దే. అ. క్రి. 1. పరుండు: చూ, శయనించు; వా. 2. తీసికొనిరండు. "ఆపండు త్రెండు."

త్రెందెప్పలు. దే. విశే. బ.(తెప్పలు + లెప్పలు) రూ-తెందేపలు. దరిలేనిది. సా. 1, ఆ. 67: చూ, అపారము.

తెందేపలు. దే. విశే. బ.—పై—

ౌెంపరి. దే.విశే. (తెంపు + అరి) 1. తెగుదారి: చూ, సాహసికుఁడు; 2. శూరుఁడు. జై. 2, ఆ. 46: చూ, హంవీరుఁడు.2.

తెంపి. దే. వి. 1. అనాధ: చూ, విధవ; 2. తెగువ: చూ, సాహసము; 3. తెగుట: తెంపు. భార. విరా. 5, ఆ. 61.

ౌెంపు. దే. వి. 1. తెగువ: చూ, సాహసము; 2. తెగుట: చూ, తెంపి. 3; ప్రే. 3: చూ, రూ-తెంచు.

తెకతెక. దే. వి. ఉడుకుట, క్రాఁగుట, ఎగయుటయందగు ధ్వన్యనుకరణము. రామా. 5, ఆ. 22: చూ, హుహూహూ.

త్రెకతేర. దే. విశే. (తేర + తేర) 1. బొత్తిగా సంబంధములేనిది. పా. 4, ఆ. 58; క్రి. విశే. 2. మిక్కిలివ్యగ్రము. కళా. 3, ఆ. 191: చూ, వ్యాహతము. 2.

తెక్కరము. దే. వి. అగ్గలిక: చూ, విలాసము.

తెక్కలి. వై. వి. 1.=తస్కర. చౌర్యము: చూ, ముచ్చిలి; 2. మోసము. భార. శల్య. 2, ఆ. 401: చూ, వంచన; 3. ఏమరిక: చూ, ప్రమాదము: విశే. 4. మోసముచేయునది. భాగ. 6, స్కం. 352: చూ, వంచన.

తెక్కలికాఁడు. వ్య. వి. 1. దొంగ: చూ, ముచ్చు. 1; విశే. 2: చూ, వంచకుఁడు. భార. స్త్రీ. 2, ఆ. 137.

తెక్కలిపాటు. వై. వి. ఆపద.భాగ. 6, స్కం. 349: చూ, విపత్తు.

త్రెక్కు. దే. వి. 1. పసుచేఁదనపు టెక్కు: రూ-టక్కు- టిక్కు- టెక్కు- టెక్కువ- తెక్కర, నిక్కు; 2. అగ్గలిక. పా. 5, ఆ. 10: చూ, విలాసము.

త్రెగ. దే. వి. 1. రూ-తెవ. గుంపు. అచ్చ. యు, కాం. 233; చూ, సమూహము; 2. జాతీయసమూహము: చూ, సమూహము; 3. పక్షము. ఉ, రా. 6, ఆ. 99: చూ, ప్రక్క. 2; 4 (ఎక్కుపెట్టిన) అల్లెత్రాఁడు. ఉ,హరి.3,ఆ 53:చూ,మౌర్వి.1;5. జ్యాకృష్టి, ఎక్కుపెట్టుట; 6. రీతి: చూ, విధము. 1; 7. దీర్ఘము:చూ, నాడవు. 2; ద్రి. 8. విశ్వేషముగా; 9. ఖండితముగా. "త్రెగనాడవలదు సభలను."

తెగఁగొట్టు. దే. స. క్రి. (తెగన్ + కొట్టు) 1. నఱకు: చూ, ఖండించు: వా.2.మధ్యవర్తిగానుండి స్థిరపఱచు.

తెగఁజూచు. దే. స. క్రి. (తెగన్ + చూచు) చంపు. భార. విరా. 1, ఆ. 324: చూ, సంహరించు.

తెగఁబడు. వ్య. అ. క్రి. (తెగన్ + పడు) తెగించు: చూ, సాహసించు.

తెగఁబాటు. దే. అ. క్రి. (తెగన్ + పాటు): చూ, తెగఁబడు.

తెగచు. దే. అ. క్రి.కలఁగు:చూ, సంక్షోభించు.

త్రెగటాఱు. దే. అ. క్రి: (తెగటు + ఆఱు): చూ, మరణించు.భార. ఆర.4, ఆ. 254.

త్రెగటాఱుచు. దే. ప్రే. త్రెగటాఱఁజేయు: రూ- తెగటార్చు.

త్రెగటార్చు. దే. ప్రే.—పై—

తెగటార్చు. దే. వి. హింస. ఆం, భా. ద్వి. 224: చూ, వధము.

తెగటు. దే. వి. 1. తుళ్లు, గర్వము: చూ, హంకారము; అ. క్రి. 2. త్రుళ్లు, గర్వించు. భార. ఉద్యో. 1, ఆ. 377: చూ, హంకరించు.

తెగడ. వై. వి.=త్రిఘటా. త్రివృతా.* (దీని భేదములు.—తెల్లతెగడ, నల్లతెగడ. ఇదే తెల్లతెగడ): చూ, సర్వానుభూతి. (ఆవు పాలలో ఉడికించిన శుద్ధి. విరేచనకారి.)

తెగడిక. దే. వి. రూ—తెగడు: చూ, నింద. 1.

తెగడికమానిసి. ద్వ. వి: అవగణితుఁడు.

తెగడు. దే. వి. 1: చూ, రూ—తెగడిక. భార. కర్ణ. 1, ఆ. 313; అ. క్రి. 2. ఉపేక్షింపఁబడు; స. క్రి. 3. తిరస్కరించు: చూ, భంగించు; 4. ఉపేక్షించు: అచ్చ. బాల, కాం. 112: చూ, కన్నడించు; 5. దూఱు. నిర్వ. 10, ఆ. 12: చూ, నిందించు.

తెగనీలుగుట. వా. వి. 1. చెప్పినమాట వినకపోవుట; 2. నాకేమనెడిగర్వము: చూ, హంకారము. (ఉత్తరసర్కారులలో వాడుక.)

తెగవేయు. దే. స. క్రి. నఱకు: చూ, సెలగు.

తెగసాఁగుట. వా. వి: చూ, తెగనీలుగుట.

తెగించు. దే. అ. క్రి: చూ, తెగఁబడు.

తెగు. దే. అ. క్రి. రూ—త్రెగు—త్రెయ్యు. 1: చూ, మరణించు; 2. ఛిన్నమగు: చూ, భేదిల్లు. 2; 3. ఖండితమగు: చూ, వ్రిక్కవాఱు; 4. తీర్పగు. రూ—త్రెగు—త్రెయ్యు శై. 8, ఆ. 209; 5: చూ, తెగఁబడు. ఉ, హరి. 4, ఆ. 205. [ద్వి. 225.

తెగుట. దే. వి: చూ, మరణము. ఆం, భా.

తెగుడు. దే. వి. నఱకుడు: చూ, విచ్ఛేదనము.2.

తెగుదల. దే. వి. 1. అంశము. నిర్వ. 9, ఆ. 53: చూ, నుద. 2; 2. క్షయము. భార. ఆర. 5, ఆ. 340: చూ, రుత్త.

తెగుదారి. దే. విశ. (తెగువ+దారి) 1. తెంపరి: చూ, సాహసికుఁడు; 2. ఈఁగెకాఁడు. ప్రభా. 1, ఆ. 48: చూ, దాత; 3. సాహసికుఁడు, సాహసికురాలు. ఉ, రా. 6, ఆ. 240.

తెగుదెంపు. దే. వి. (తెగు+తెంపు) తీర్పు. శై. 8, ఆ. 210: చూ, సత్యము. 1. (తెగదెంపు అనియు వాడుక)

తెగుబడి. దే. వి. 1: చూ, తెగుడు; 2. దుక్కి: చూ, వ్యవసాయము. 2; 3. అమ్మకము: చూ, విక్రయము.

తెగులు. దే. వి. రూ—తెవులు. 1. వ్యాధి: చూ, రోగము. 1; 2. సస్యరోగము: చూ, నావి.

తెగులుగొంటు. దే. విశ. రూ—తెవులుగొంటు—తెవ్లుగొంటు. 1. వ్యాధిగ్రస్తుఁడు: చూ, వ్యాధితుఁడు; 2. వ్యాధిగ్రస్తురాలు: చూ, స్త్రీ; 3. వ్యాధిగ్రస్తము: చూ, రోగము. 1.

తెగులుగొను. దే. అ. క్రి. (తెగులు + కొను): రూ—తెవులుగొను, తెవులువడు.

తెగువ. దే. వి. 1. తెంపు: చూ, సాహసము; 2. దాతృత్వము: చూ, వితరణము.

తెగువడు. ద్వ. అ. క్రి. (తెగుడు + పడు) భేదపడు: చూ, వేఱుపడు.

తెచ్చు. దే. స. క్రి. తీసికొనివచ్చు: కొనివచ్చు. (సం. వ.):—ఆనయించు.

తెచ్చుట. వా. వి. పొందుట: (సం. వ.)—ఆనయము—రూ—ఆనేయము, ఆహరణము, ఆహరము, ఆహృతి; తద్వి:—పొందింపఁదగినది:—ఆనేతవ్యము.

తెచ్చువాఁడు. వా. వి. చూ, ఆనేత.

తెటిక. దే. వి. తెప్ప: చూ, హోడము.

తెటుకు. వా. వి. వంపు, ఎగుడు దిగుడు. "మంచేపుపట్టెలు తెటుకుగానున్నవి"; 2. తేడా, భేదము. "నీమాట తెటుకుగనున్నది."

తెట్ట. వై. వి.=ఘట్ట. ప్రోవు: చూ, రాశి. 1.

తెట్టగిలఁబడు. ద్వ. అ. క్రి. (తెట్టగిలన్+పడు) రూ- తెట్టగిలు—తెట్టగిల్లు, తెల్లవాఱు: చూ, పాల్పడు (స్వార్థమునపడు.)

తెట్టగిలు. దే. అ. క్రి —పై—

తెట్టగిల్లు దే. అ. క్రి.—పై.—

తెట్టతెన్ను. ద్వ. వి. ఘంటాపథము, సంసరణము, ఘంటలతోఁగూడిన యేనుఁగుల దారి: చూ, మార్గము. 1.

తెట్టతెరువు. ద్వ. వి. —పై.—

తెట్టి. దే. వి. (రూ—తెట్టియ- తెట్టువ-తెట్టె- తొట్టి- తొట్టువ.) 1. నీటిమీఁదిమడ్డి; 2 పెరుఁగుమీఁదితెట్టె: చూ, మీఁగడ.

తెట్టియ. వై. వి. రూ-తెట్టె. 1.—పై.—; 2. తేనెపెర, తెట్టె: చూ, మధుపటలము; 3. తృణకాష్ఠాదిభారము: రూ- తెట్టువ- తెట్టె.

తెట్టు. దే. వి. కంచెకోట: చూ, ప్రాచీనము. 1.

తెట్టువ. వై. వి. 1. నీటియందుగాలికొక ప్రక్కఁజేరిన తృణాదిసమూహము. లక్ష్మీ. 3, ఆ. 110: చూ, రూ- తెట్టియ. 3; 2. వర్గము. ఉ, రా. 3, ఆ.78: చూ, సమూహము.

తెట్టువగట్టు. ద్వ. అ. క్రి. (తెట్టువ+కట్టు) నీటియందు తృణాదికము గాలికొక ప్రక్కఁజేరు. నిర్వ. 1, ఆ. 51. రూ- తెట్టువలుగట్టు- తెట్టెగట్టు, తెట్టువలుగొను- తెట్టెలుగొను.

తెట్టువలుగట్టు. ద్వ. అ. క్రి.—పై—

తెట్టువలుగొను. ద్వ. అ. క్రి.—పై—

తెట్టువు. దే. వి. కంచెకోట: చూ, ప్రాచీనము. 1.

తెట్టె. వై. వి. 1: చూ, రూ- తెట్టియ. 1-2-3; 4. రూ- తెట్టెము. గుంపు:చూ,సమూహము.

తెట్టెము. వై. వి: చూ, రూ—తెట్టె.

తెట్టెలుగట్టు, ద్వ. అ. క్రి. (తెట్టెలు+కట్టు) ప్రోవుకొను: చూ, రాసిపడు.

తెట్టెలుగొను. ద్వ. అ. క్రి.(తెట్టెలు+కొను) —పై—ఉ, హరి. 3, ఆ. 27.

తెడ్డు. వై. వి. = తండువు- తండూ. రూ- తెడ్డు. 1. కొయ్యగరిఁటె: చూ, దర్వి. 1. (చూ, పాత్రము. 6.); 2. పడవత్రోసెడు పలక: చూ, పీలి. 2.

తెడ్డునకుఁ బాకగుణము తెలియునా. లో. ఉదా.—"ఉ. కర్తవుగావు హర్తవునుగా వభిరక్షివిగావు నీవుస, త్కీర్తిధురీణ యింత కును గృష్ణుఁడె మూలము గాన పుణ్యవి, స్ఫూర్తియుఁ బాపవైకృతముఁ బూరుషుఁ బొందునె యస్వతంత్రతన్, వర్తిలుచుండుఁ దెడ్డునకు వచ్చునె పాకగుణాగుణావళుల్" (పాండురంగ మాహాత్మ్యము. 5, ఆ. 45.)

తెడ్డుమూతికొంగ. ద్వ. వి. జలపక్షివిశేషము: చూ, బకము.

తెనమలు. దే. అ. క్రి. పరుండు: చూ, శయనించు.

తెనుంగు. తెనుఁగు.వై.వి.=త్రిలింగ.రూ-తెలుఁగు. ఆంధ్రభాష. య.1, ఆ. 1: చూ, భాష. 1.

తెనుఁగువాఁడు. ద్వ. వి: చూ, రూ-తెలుఁగువాఁడు.

తెన్గువాఁడు. వా. వి.—పై.—

తెన్నిడి. దే. వి. రీతి: చూ, విధము. 1.

తెన్ను. దే. వి. 1. దారి: చూ, మార్గము. 1; 2. కుష్ఠము: చూ, మండలము. 3.

తెన్నుండు. దే. అ. క్రి. రూ-తొన్నుండు. పరుండు: చూ, శయనించు.

తెప్ప. దే. వి. 1. రూ-తేప-తేపిక: చూ, హోడము; 2. రూ-తేప. ప్రోవు. వసు. 1, ఆ. 139: చూ, రాశి. 1.

తెప్పదెరలఁగ. దే. ద్రి. క్రి. విణ అతిశీఘ్ర

ముఁగ: చూ, వేగము. 3.

తెప్పలఁదేలు. దే. అ.క్రి.1.(తెప్పలన్ + తేలు) 1. ఓలలాడు: చూ, తేలు. 4; ప్రే. 2. తెప్పలఁదేల్చు. కళా. 6, ఆ. 262.

తెప్పలుఁదేలుట. జా. ఓలలాడుట. "నిచ్చనిచ్చలుగ్రొత్తలై యెచ్చరించు ఖేలనంబులఁదెప్పలుఁదేలుచుండె." (కవికర్ణరసాయనము.)

తెప్పి. వా. వి. మగగుటి తుదనుచర్మములోపల నుండెడు ఎఱ్ఱనికండ: రూ-తొప్పి.

తెప్పిర్లు. దే. అ. క్రి. అపాయమునుండి తేలు. (రూ-తెప్పిజిలు-తెప్పిజిల్లు-తెప్పిలు-తేలు) ఉ, రా. 3, ఆ. 353: చూ, సేకరించు.

తెప్పిజిలు. దే. అ. క్రి.—పై.—

తెప్పిజిల్లు. దే. అ. క్రి.—పై.—

తెప్పిలు. దే. అ. క్రి.—పై.—

తెప్పున. దే. దఎ. క్రి.విశ: చూ, తెప్పదెరలఁగ.

తెబక. దే. వి. 1.మొత్తము:చూ, సమూహము; వా. 2. తేరగావచ్చినసొమ్ము,లాటరీలోవచ్చినసొమ్ము.(ఉత్తరసర్కారులలోవాడుక)

తెమడ. దే. వి: చూ, శ్లేష్మము.

తెమలు. దే. అ. క్రి. 1. చలించు. పంచ. నా. 2, ఆ. 209: చూ, చలించు; వా. 2. తెలిపిచేసికొను. [తెమల్చు

తెమలుచు. దే. ప్రే తెలిపిచేసికొను. రూ-

తెమల్చు. దే. ప్రే.—పై—

తెమ్మ. వై. వి. 1.=తేమ. చెమ్మ:చూ, పదను. 2; 2. లోష్టము, మంటిగడ్డ:చూ, భూమి.1

తెమ్ము. వా. స. క్రి: చూ, రూ-తే.

తెమ్మెర. దే. వి. (తెమ్మ + ఎర) 1. చల్లగాలి, మలయమారుతము. విజ. 3, ఆ, 40: చూ, వాయువు; 2. చిఱుగాలి, మందమారుతము: చూ, వాయువు (ఎరశబ్దమునకువృత్తియందు గాలియర్థమని తెలియవలయును.)

తెమ్మెరకొడుకు. ద్వ. వి: చూ, భీముఁడు. సాం. మా. 12.

తెమ్మెరచెలి. దే. వి. అగ్ని. సాం. దే. 12: చూ, వహ్ని. 1.

తెయితక్కలు. వా. వి. బ. 1. ఒకరకము గంతులు."తెయితక్క తెయ్యి అనిఆడెను"; 2. కపటనాటకము. "నీతెయితక్కలును నీతమాషాలును నాదగ్గఱపనికిరావు."

తెర. వై. వి. 1. = తరంగ. అల. ఉ, హరి. 4, ఆ. 216: చూ, వీచి. 1; 2. ముఱుఁగు చీర. భార. సౌ. 1, ఆ. 147: చూ, వస్త్రము; 3. అడ్డుపల : చూ, పల. 1; 4. తిరస్కరిణి. గండపడము: చూ, వస్త్రము; 5. తట్టి: చూ, వేఁటతెర; బ. 6: చూ, పరంపర. భార. సభా. 1, ఆ.226; 7. అడ్డపాటు: చూ, వ్యవధానము.3; వా. 8.నాటకాదులయందు క్రిందకును మీఁదకును లాగఁడుచిత్రవర్ణములుగల(నీను) అడ్డువస్త్రము; 9. తోలుబొమ్మలులోనగు ఆటలయందు బొమ్మలనాడించుట కనువుగఁగట్టిన తెల్లని బట్ట.

తెరఁగు. గే. ని. రూ- తెఱఁగు. 1. రీతి: చూ, విధము. 1; 2. దారి: చూ, మార్గము. 1.

తెరచాఁప. ద్వ. వి. దమాను, ఓడకొయ్యకుఁగట్టు తంతుపటము: చూ, చాఁప. 2.(చూ, వస్త్రము )

తెరతెర. వై. వి. (ఉదుకసాగునది) కాలువ, (పరంపర) చూ, వెల్లి. 4; వా. 2. పరంపర. "వానికిపిచ్చితెరతెరగావచ్చుచున్నది."

తెరనాటకపుజెంగాలు. మి. వి. బ:చూ, బొమ్మలాటవాండ్రు.

తెరపి. దే. వి: చూ, తెర. 7.

తెరయీఁగ. దే. వి. తూనీఁగ. ఆం, భా. ద్వి. 65: చూ, మక్షిక.

తెరలు. దే. వి. కబళము: చూ, సాపాటు.

తెరలఁబాఱు. దే. అ. క్రి (తెరలన్ + పాఱు) తొలఁగు: చూ, విరియు.(స్వార్థమునపాఱు.)

తెరలిక. దే. వి. గుంపు: చూ, సమూహము.

తెరలు. దే. వి. 1. రూ-తెరతెర-తెర్లు. పరం పర. పాండు. 1, ఆ. 184: చూ, నెల్లి. 4; అ. క్రి. 2. తొలఁగు: చూ, విరియు. 5; 3. బయలుదేఱు. శై. 3, ఆ. 57; చూ, వెళ్ళు. 3; 4. కలఁగు. భాగ. కర్ణ. 3, ఆ. 52; లక్ష్మీ. 3, ఆ. 36: చూ, సంక్షోభించు; 5. చెచ్చె. ఆం, భా. త్మ. 87: చూ, మర ణించు: 6. నీళ్ళులోనగునవి కాఁగి సలసల పొంగు: రూ-తెర్లు.

తెరలుచు. దే. ప్రే. తెరలఁజేయు. రూ-తెరల్చు. భాగ. ద్రో. 4, ఆ. 147.

తెరల్చు. దే. ప్రే.—పై.—

తెరలుడు. దే. వి: చూ, ప్రయాణము.

తెరవ. దే. వి. రూ-తెఱవ. ఆఁడుది: చూ, స్త్రీ.

తెరవాటు. ద్వ. అ. క్రి. (తెర + పాటు) జిడ్డు దేటి తెరగట్టు (తెర=అల).

తెరవు. దే. వి. (రూ-తె'ఁగు-తెరువు-తెరువు-తెర్వు-తెఱవు) దారి: చూ, మార్గము. 1.

తెరవేఁట. ద్వ. వి. తెరయెత్తి ఆడెడువేఁట: చూ, వేఁట. 3.

తెరవేఁటకాఁడు: ద్వ. వి. తెరయెత్తి వేఁటా డెడువేఁటకాఁడు. స్వా. 4, ఆ. 40: చూ, వేఁటకాఁడు.

తెరువు. దే. వి. దారి: చూ, రూ-తెరవు.

తెరుపుమఱపు. దే. వి. రూ-తెఱపుమఱపు. అప స్మారము: చూ, విస్మృతి.

తెరువరి. దే. విశ. (తెరువు + అరి) దారినడచు వాఁడు: చూ, పాంథుఁడు.

తెరువాటీఁడు. దే. విశ. (తెరువాటు + ఈఁడు) రూ-తెరువాటుకాఁడు. దారిదొంగ: చూ, ముచ్చు. 1.

తెరువాటు. దే. వి. (తెరువు + ఆటు) (దొం గలు) దారికొట్టుట, అభిగ్రహణము: చూ, ముచ్చిలి.

తెరువాటుకాఁడు. దే. విశ: చూ, రూ-తెరు వాటీఁడు.

తెరువు. దే. వి. దారి. ఉ, హరి. 6, ఆ. 28: చూ, రూ-తెరవు.

తెర్లు: చూ, రూ-తెరలు.

తెర్వు. దే. వి: చూ, రూ-తెరవు.

తెఱ. దే. వి. రూ-తెఱ్ఱ. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; విశ. 3. తెఱపయినది.

తెఱఁగు. దే. వి. 1. రూ-తెరఁగు. రీతి. అచ్చ. యు, కాం. 37: చూ, విధము. 1; 2. చె క్కువ. భార. ఆర. 7, ఆ. 158: చూ, సౌందర్యము; 3. సంధి. భార. ఉద్యో. 3, ఆ. 262: చూ, సాప్తపదీనము.

తెఱఁగువడు. ద్వ. అ. క్రి. (తెఱఁగు + పడు) 1. సంధియగు, ముడివడు. భార. ఉద్యో. 1, ఆ. 21: చూ, సంధించు; ప్రే. 2. తె ఱఁగుపఱచు

తెఱువ. దే. వి. 1. తెలివి. భాగ. 1, స్కం. 99: చూ, బుద్ధి; 2. ఉపాయము. స్వా. 2, ఆ. 20: చూ, తెరవు.

తెఱకొను. దే. అ. క్రి. (తెఱలు + కొను) బయలువెడలు: తెఱలు.

తెఱగంటి. దే. వి. (బ. తెఱగంటులు) (తెఱ + కన్ను) 1. అనిమిషుఁడు. ఉ, రా. 4. ఆ. 343: చూ, వేలుపు; 2. అనిమిష స్త్రీ: చూ, వేలుపులు. 2; 3. చేఁప, అనిమిషము: చూ, మత్స్యము. 1.

తెఱగంటిబోనముతెచ్చినలావరి. ద్వ. వి. గరు త్మంతుఁడు. వేం. ఆం. 18: చూ, హరివా హనుఁడు.

తెఱగంటిమ్రాఁకు. దే. వి. కల్పవృక్షము. సాం. దే. 13: చూ, వేలుపుఁజెట్టు.

తెఱగంటియన్నులు. దే. వి. బ: చూ, అచ్చె రలు.

తెఱగంటిఱేఁడు. దే. వి. ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు.

తెఱచు. దే. స. క్రి. తెఱపిఁజేయు.

తెఱచేట. దే. వి: తెఱప. (సం. ప.).— ఉద్ఘాటనము.

తెఱనోటిమెకము. ద్వ. వి. (తెఱనోరు + మెకము): చూ, సింహము.

తెఱప. దే. వి. 1: చూ, తెఱచేట; 2. ఓర్పు: చూ, శాంతము. 1; 3. అడ్డపాటు; చూ, వ్యవధానము. 3; విశే. 4. మఱుఁగులేనిది: చూ, తెఱపి. 3. వా. 5. సుఖము: తెఱపి.

తెఱపి. దే. వి. 1. అవకాశము. భార. అర. 6, ఆ. 350: చూ, సందు. 6; 2. తలపైబరువుదిగిపోవుట; విశే. 3. మఱుఁగులేనిది: తెఱప-రూ-తెఱిపి. (సం. ప.).— అవకాశము; వా. 4. ఖాళీ; 5: చూ, తెఱప. 5.

తెఱపుమఱపు. ద్వ. వి. 1. (చిత్తస్వాస్థ్యము తప్పినప్పుడు కలుగు) మఱపు: చూ, రూ-తెరపుమఱపు; 2. అకటవికటము: చూ, వ్యత్యయము.

తెఱమొగము మెకము. ద్వ. వి: చూ, సింహము.

తెఱలు. దే. అ. క్రి. 1. (వాసన) బయలువెడలు: చూ, తెఱకొను; 2: చూ, మరణించు. సాం. మా. 36.

తెఱవ. దే. వి. (తెఱ + వా.) ఆఁడుది. భార. అర. 4, ఆ. 295: చూ, రూ-తెరవ.

తెఱవామెకము. ద్వ. వి: చూ, సింహము.

తెఱవు. దే. అ. క్రి. 1. దారి: చూ, రూ-తెరవు. 2. రూ-తెఱఁగు. రీతి. అచ్చ. అ, కాం. 22: చూ, విధము. 1.

తెఱవుగాపరి. ద్వ. వి. కోల్పులి. సాం. తిర్య. 1: చూ, శార్దూలము.

తెఱిపి. దే. వి. రూ-తెఱప-తెఱపి-తెరపి. 1. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 2. అరతి: చూ, విరామము; విశే. 3: చూ, తెఱపి. 3.

తెఱుకువ. దే. వి. తెలివి: చూ, బుద్ధి.

తెఱ్ఱు. దే. విశే. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2: చూ, తెఱ. 2.

తెల. వై. విశే.=ధవళ. రూ-తెల్ల. (ఆమ్రేడితమందు తెలతెల) శుక్లవర్ణము. పంచ. నా. 5, ఆ. 19: చూ, వర్ణము. 6.

తెలకపిండి. వై. వి.=తిలపిష్టము: చూ, రూ-తెలికపిండి.

తెలకలు. వై. వి. బ.=తిల: చూ, నువ్వులు.

తెలకవాఁడు. వై. వి.=తిలఘాతుక: చూ, తెలుకులవాఁడు.

తెలగ. వై. వి.=త్రిలింగ. రూ-తెలగా. 1. త్రిలింగదేశ శూద్రుఁడు, నాలవకొలమువాఁడు: చూ, శూద్రుఁడు; 2. త్రిలింగదేశమునందలి యొకానొక శూద్రజాతి: చూ, శూద్రుఁడు; బ. 3. ఆజాతివారు(వ్యుత్పత్తియందు దీర్ఘమునకు హ్రస్వము. ఉదా — తెలగ(గా) బలిజెలు. (బ. తెలగలు- తెలగాలు)

తెలగాణ్యబ్రాహ్మణులు. పా. కృష్ణయజుర్వేదులును, ఋగ్వేదులును కలరు. వీరు క్రమముగా ఆపస్తంబ ఆశ్వలాయన కాత్యాయన సూత్రముల ననుష్ఠించువారు. వీరిలో దుంపతెలగాణ్యమని, చేపటితెలగాణ్యమని ద్వివిధము. వీరిలో గ్రామపాచకారి (పురోహిత) వృత్తివలన జీవించువారు కొంతకాలమువఱకు నింద్యముగఁ జూడఁబడిరి: చూ, బ్రాహ్మణులు.

తెలచు. దే. స. క్రి: చూ, రూ- తెలుచు. (ఇది వెలచు క్రియ వంటిదిగా నుండవచ్చును.)

తెలతెలఁబోవు. ద్వ. అ. క్రి. (తెలతెల + పోవు): చూ, వెల్వెలఁబాఱు.

తెలతెలవాఱు. ద్వ. అ. క్రి. 1.—వై.—అచ్చ. బాల, కాం. 78; 2. తెల్లతెల్లవాఱు: చూ, వేగు.

తెలతెలవాఱు. ద్వ. అ. క్రి. (తెలతెల+పాఱు) 1.—పై—అచ్చ. బాల, కాం. 78; 2. తెల్లగాతెల్లవాఱు: చూ, వేవు.

తెలనాకు. ద్వ. వి. తెల్లనిసన్నపుత్తములపాకు. రూ-తెల్లనాకు. కళా. 2, ఆ. 17.

తెలవాఱు. ద్వ. అ. క్రి. రూ — తెల్లవాఱు. 1. ఉదయమగు: చూ, వేవు; 2. తెల్లనగు: చూ, వెల్లబాఱు.

తెలి. వై. విశ. 1. = ధవళ. తెల్లనిది. "తెలినవ్వు": చూ, వర్ణము. 6; 2. నిర్మలము, తేట, నిచ్చలము: చూ, నిర్మాల్యము; 3. కంచేము. రూ- తెలె: చూ, పాత్రము. 6; 4. పక్వాఘృతము: చూ, హవిస్సు. 1.

తెలికపిండి. వై. వి: రూ- తెలకపిండి గానుగపిండి. (సం. ప)— తిలపిష్టము, పిణ్యాకము.

తెలికలు. వై. వి. బ.= తిలః. నువు-రూ-నువ్వు, నూగు- రూ- నూవు. బొట్టుగు- రూ - బొట్టువు (వృత్తియందు ఏకవచనాంతము. తెలికపిండి మొ): చూ, నువ్వులు.

తెలికవాఁడు. వై. వి. = తిలఘాతుక : చూ, రూ - తెలుకులవాఁడు.

తెలికాకి. వై. వి. ధూంత్క్రము: చూ, వాయసము. 1.

తెలిగ. వై. వి. = స్థాలికా. కంచేము: చూ, పాత్రము. 6.

తెలిగంటి. ద్వ. వి. (తెలి + కన్ను) ధవళాక్షి, ఆఁడుది. ఉ, రా. 2, ఆ. 137: చూ, స్త్రీ.

తెలిగాము. వై. వి. = ధవళగ్రహ. శుక్రుఁడు: చూ, రాహువు. 2.

తెలిగిబ్బ. ద్వ. వి. ఈశవృషభము. ఆం, భా. వ్రి. 54: చూ, వృషభము. 1.

తెలిగొను. ద్వ. అ. క్రి. (తెలి + కొను) పరిమాణముచేయించే.



తెలిదమ్మి. వై. వి. (తెలి + తమ్మి) (రూ- తెల్లదమ్మి- వెలిదమ్మి- వెల్లదమ్మి) పుండరీకము: చూ, పద్మము. 1.

తెలిదమ్మికంటి. ద్వ. వి. (తెలిదమ్మి + కన్ను) పుండరీకాక్షుఁడు: చూ, విష్ణువు. 1.

తెలిదీవిమన్నీఁడు. ద్వ. వి. —పై—

తెలిదమ్మకరి. ద్వ. వి. ఎరచిల్లపులుఁగు (ఒకానొకచేఁప అని కొందఱు). చూ, మత్స్యము. 1

తెలిపక్కము. వై. వి. = ధవళపక్షము. రూ- తొలుపక్కము. శుక్లపక్షము: చూ, పక్షము. 1.

తెలిపిట్ట. వై. వి. = ధవళపిత్సన్. శ్వేతగరుత్తు: చూ, హంస. (ఇట్లుతెలిపులుఁగు)

తెలిపెడువాఁడు. వా. వి: చూ, ఆవేదకుఁడు.

తెలిమెకము. వై. వి. = ధవళమృగ: చూ, సింహము.

తెలిమొదవు. ద్వ. వి. కామధేనువు. చూ, ధేనువు.

తెలిమోముపక్కి. వై. వి. = ధవళముఖపక్షి. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు.

తెలియ. వై. వి.=స్థాలికా: చూ, రూ-తెలె.

తెలియమి. వా. వి. అప్రసిద్ధి: చూ, రహస్యము.

తెలియు. దే. అ. క్రి. 1. ఎఱుకపడు: భార. ఉద్యో. 2, ఆ. 102: చూ, [illegible]మగు; 2. తేటపడు. భా. 8, ఆ. 63: చూ, [illegible]దమగు; 3. మేలుకొను: చూ, లేచే. 2; 4. ప్రసన్నతనొందు. భార. భీష్మ. 1, ఆ. 102: చూ, వెలయు; స. క్రి. 5: ఎర్గు - రూ- ఎఱుఁగు, కను, కనుగొను- రూ - కన్గొను.

తెలియేఱు. ద్వ. వి. ఆకాశగంగ: చూ, నది.

తెలివరి. వా. వి: చూ, విద్వాంసుఁడు.

తెలివాఁక. ద్వ. వి: చూ, తెలియేఱు. సాంబ. దే. 16.

తెలివి. దే. వి. 1. ప్రసన్నత, తేట, తేఱు.

భార. ఉద్యో. 3, ఆ. 263: చూ, శుద్ధము. 3; 2. ప్రకాశము, కాంతి: చూ, వెలుతురు. 1; 3. రూ- తెలివిడి, వివేకము. భార. ద్రో. 2, ఆ. 213: చూ, బుద్ధి; 4. తెలుపు. స్వా. 3, ఆ. 23: చూ, వర్ణము. 6; 5. దేహాత్మాది భేదజ్ఞానము: చూ, బుద్ధి (ఇందలి 3 వ అర్థము చూడుము); 6. గెలివి. భార. ద్రో. 2, ఆ. 375: చూ, వికాసము; 7. (నీళ్ళు) తేఱుట. స్వా. 3, ఆ. 23.

తెలివికత్తె. ద్వ. విశే. ప్రాజ్ఞ, వివేకముగలది (ఆఁడుది): చూ, స్త్రీ.

తెలివికాఁడు. దే. విశే. రూ- తెల్వికాఁడు. 1. ప్రాజ్ఞుఁడు: చూ, విద్వాంసుఁడు; 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

తెలివిడి. దే. వి. 1. తెలివి: చూ, బుద్ధి; 2. దృష్టాంతము: చూ, నిదర్శనము. 1; 3. తెలియఁజేయుట.

తెలివితేటలు. జా. నిర్మలమైనబుద్ధి. "నీతెలివితేటలుమంచివి." "వాఁడు తెలివితేటలుగలవాఁడు."

తెలివిలేనితనము. వా. వి: చూ, మఱపు. 2.

తెలివిలేనివాఁడు. వా. వి: చూ, మూఢుఁడు.

తెలివిల్లుఁడు. ద్వ. వి: చూ, మన్మథుఁడు. వేం. ఆం. 8.

తెలివేల్పు. వా. వి: చూ, శివుఁడు. ఆం. పదా. సుర. 10.

తెలుకులవాఁడు. వై. వి. = తిలఘాతకః: రూ- తెలకవాఁడు - తెలుకులి- గాండ్లవాఁడు. (సం. ప.)—తిలఘాతకుఁడు.

తెలుంగు. తెలుఁగు. వై. వి. = త్రిలింగః: చూ, రూ- తెనుఁగు.

తెలుఁగువాఁడు. ద్వ. వి: రూ- తెల్గువాఁడు. తెనుఁగువాఁడు- తెన్గువాఁడు.(సం. ప.)—ఆంధ్రుఁడు.

తెలుకులి. వా. వై. వి.=: చూ, తెలుకులవాఁడు.

తెలుచు దే. స. క్రి. రూ- తెలచు- తెల్చు. 1. మ్రొక్కు. రాఘ. 1, ఆ. 5: చూ, నమస్కరించు, 2. తేర్చు: చూ, తెలుపు. 9. భార. విరా. 4, ఆ. 227; 3. ప్రార్థించు. కళా. 6, ఆ. 268: చూ, వేఁడికొను.

తెలుపాఱు. ద్వ. అ. క్రి. (తెలుపు+ఆఱు) (రూ- తెలుపువాఱు - తెల్లవాఱు- తెలవాఱు- తెల్లాఱు.) 1. తెల్లనగు: చూ, వెల్లబాఱు; 2. ఉదయమగు: చూ, వేవు.

తెలుపు. దే. వి. 1. ఊఱట: చూ, విశ్రాంతి. 2; వై. వి. 2.=ధవళ. (రూ- తెల్ల- తెల్లన- తెలి- తెల్ల.) ధావళ్యము: చూ, వర్ణము. 6; 3. మిక్కిలిగరగర: చూ, పరిశుద్ధి; 4. మహారోగము: చూ, రోగము. 1; విశే. 5. తెల్లనిది· చూ, వర్ణము. 6; అం. 6. పంచరంగులలో నొకటి. చూ, రంగులు; ప్రే. 7. ఎఱిఁగించు: చూ, బోధించు; 8. మేలుకొలుపు. భార. అర. 7, ఆ. 252: చూ, శుభోదయము; 9. తేర్చు: చూ, తెలుచు. 2; 10. తెలియఁజేయు.

తెలుపుడు. దే. వి. ఎఱుక. రూ- తెల్పుడు: చూ, సూచకము.

తెలుపుడుసేయు. ద్వ. స. క్రి. (తెలుపుడు + చేయు) ఎఱిఁగించు: చూ, సూచించు. (రూ- తెల్పుడుసేయు)

తెలుపువాఱు. ద్వ. అ. క్రి. (తెలుపు+వాఱు) తెలుపాఱు. లక్ష్మీ. 3, ఆ. 131: చూ, వెల్లబాఱు.

తెలె. వై. వి.=స్థాలికా. స్థాలమ్. భోజనపాత్రము,. కంచెము. రూ- తెలియ: చూ, పాత్రము. 6.

తెల్గువాఁడు. వా. వి: చూ, రూ- తెలుఁగువాఁడు.

తెల్చు. దే. స. క్రి: చూ, రూ- తెలుచు.

తెల్పుడు. దే. వి: చూ, రూ- తెలుపుడు.

తెల్పుడుసేయు. ద్వ. స. క్రి: చూ, రూ-తెలుపుడుసేయు.

తెల్ల. వై. విణ. 1.=ధవళః. రూ-తెల. తెల్లనైనది: చూ, వర్ణము. 6; 2. రూ-తెల్లమి-తెల్లము, తేట-రూ-తేటతెల్ల: చూ, స్పష్టము.

తెల్లఉల్లి. వా. వి: చూ, వెల్లుల్లి.*

తెల్లకణములు. వా. వి. రక్తమునందు బేడకాసులవలె నుండెడుకణములు. (ఇవిప్రాకాధారమైనవి.) (వైట్ కార్పసెల్సు.)

తెల్లకలిగొట్టు. ద్వ. వి. కాష్ఠపాటలి*: చూ, స్థాలి. 2.

తెల్లకలువ. వై. వి.=ధవళకైరవ. రూ-తెల్లకల్వ. కైరవము*. ఆం, భా. ప్ర. 164: చూ, పద్మము. 1.

తెల్లకల్వ. వై. వి.=—పై.—

తెల్లకాకి. వై. వి: చూ, రూ-తెలికాకి.

తెల్లకొక్కెర. వై. వి. బలాకః: చూ, బకము.

తెల్లగగ్గెర. ద్వ. వి. అర్జకము*: చూ, పర్ణాసము.

తెల్లగడ్డ. వై. వి: చూ, వెల్లుల్లి*.

తెల్లగన్నేరు. ద్వ. వి: చూ, హయమారకము*.

తెల్లగఱిక. ద్వ. పు. శతవీర్య*: చూ, తృణము. 1.

తెల్లగలిజేరు. ద్వ. వి: చూ, వర్షకేతువు* (ఆవుపాలతో ఉడికించినశుద్ధి. మూత్రముజారీ జేయును.)

తెల్లగలువ. వై. వి=: చూ, రూ—తెల్లకలువ.*

తెల్లగినియ. వై. వి: చూ, శిరీషపత్ర*.

తెల్లగిసె. వై. వి: చూ, శుకనాసము. 1.

తెల్లగుబ్బలి. ద్వ. వి. కైలాసపర్వతము. వేం. ఆం. 77: చూ, పర్వతము.

తెల్లగురిగింజ. ద్వ. వి: చూ, శ్వేతపాకి*.

తెల్లగురిజ. వై. వి.—పై—

తెల్లగోరంట. వై. వి. సైరేయకము*: చూ, మహాసహ.

తెల్లచెన్నంగులు. ద్వ. వి. బ. ఒకరకమువడ్లు: చూ, ధాన్యము. [చూ, తృణము. 1.

తెల్లచెఱకు. ద్వ. వి. తేజనకము*: చూ, హరిత. 1.

తెల్లచెఱకుపండు. జా. అతిమధురముకైకల్పనఁ జేసినవస్తువు. ఉదా.—"కుందనము కమ్మవలపుం, జెందినచేందమునఁ దెల్లచెఱకునఁ బండై, సుందరియగు నక్కన్నియ, యందెలఁ బ్రాయంబువిడువ నాయితమాయెన్." (కవికర్ణరసాయనము.)

తెల్లజెనము. వై. వి. రూ-తెల్లజెనుము. వృత్తపర్ణి*: చూ, శణము.

తెల్లజెనుము. వై. వి.—పై—

తెల్లజిలకఱ్ఱ. వై. వి. శ్వేతజీరకము*: చూ, సుషవి. 2. [ణము.

తెల్లజిల్లేడు. ద్వ. వి. అల్కరము*: చూ, వికీర

తెల్లడాలుమెకము. ద్వ. వి: చూ, సింహము.

తెల్లతగరము. వై. వి. ఖురకము: చూ, లోహము. 1.

తెల్లతుమ్మ. ద్వ. వి. సోమవల్కము*: చూ, విట్ఖదిరము.

తెల్లతెగడ. వై. వి. త్రివృత*: చూ, సర్వానుభూతి. [హయము.

తెల్లతేజి. ద్వ. వి. ఉచ్చైశ్శ్రవము: చూ,

తెల్లతోళసి. వై. వి. కటుపత్రము*: చూ, హరిప్రియ.

తెల్లఁదనము. వై. వి. తెల్లన: చూ, వర్ణము. 6.

తెల్లదమ్మి. వై. వి: చూ, రూ-తెలిదమ్మి.

తెల్లదామర. వై. వి.—పై.—

తెల్లదింటెన. ద్వ. వి. అశ్వఖురము*: చూ, దింటెన. [చూ, లంక. 1.

తెల్లదీవి. వై. వి.=ధవళద్వీప. శ్వేతద్వీపము.

తెల్లన. వై. వి.=ధవళ. 1. శుక్లవర్ణము: చూ, వర్ణము. 6; విణ. 2. తెల్లనిది. అచ్చ. బాల, కాం. 5: చూ, వర్ణము. 6.

తెల్లనాకు. ద్వ. వి.(తెల్లని + ఆకు): చూ, రూ-తెలనాకు (తెల్లన=తెల్లనాకు)

తెల్లనార. ద్వ. వి. ఒకానొకచేఁప: చూ, మత్స్యము. 1.

తెల్లనిదొర. ద్వ. వి. 1: చూ, శివుఁడు. విజ. 1, ఆ. 116; 2: చూ, బలరాముఁడు.

తెల్లనిపిట్ట. వై. వి: చూ, హంస.సాంబ.తిర్య,7.

తెల్లనిబట్ట. వా. వి. శ్వేతవస్త్రము: చూ, వస్త్రము.

తెల్లనిమయిదంట. ద్వ. వి: చూ, బలరాముఁడు.

తెల్లనీరుల్లి. వా. వి. తెల్లనినీరుల్లిగడ్డ: చూ, పలాండువు.

తెల్లనేలగుమ్మడు. ద్వ. వి. విదారి*: చూ, భూమికర్కారువు. [వాతంగిని.

తెల్లపులుగుడు. ద్వ. వి. శ్వేతవాతంగిని*: చూ,

తెల్లపుటము. ద్వ. వి. కుష్ఠము, శ్విత్రము: చూ, మండలము. 3.

తెల్లబల్లి. వా. వి. తెలుపురంగుగలబల్లి: చూ, బల్లి. [ధాన్యము.

తెల్లబుడమలు. ద్వ. వి. ఒకరకముపడ్లు: చూ,

తెల్లమి. వై. విశ. రూ-తెల్లము: చూ, స్పష్టము.

తెల్లము. వై. విశ.—పై.—

తెల్లములక. ద్వ. వి. శ్వేతబృహతి* (ములక అనునది కవరిములక, తెల్లములక, పెద్దములక అని త్రివిధము.): చూ, హింగులి.

తెల్లమెదవు. ద్వ. వి: చూ, రూ-తెలిమెదవు.

తెల్లమ్రాను. ద్వ. వి. కల్పవృక్షము: చూ, తెలుపుఁజెట్టు.

తెల్లయిలుగుడు. ద్వ. వి. శ్వేతపత్రము *: చూ, శింశుప.

తెల్లయుప్పు. ద్వ. వి. మౌక్తికఫల *: చూ, లవణి.

తెల్లయురగ పిల్లవేర్ళ్ళది. ద్వ. వి. కోడిజేగ: చూ, పుంజో.

తెల్లయేనుఁగు. వై. వి. (తెల్ల + ఏనుఁగు) ఐరావతము: చూ, హస్తి.

తెల్లలొద్దుగు. వై. వి. జీర్ణవృంతము *: చూ, లొద్దుగు.

తెల్లవట్టివేరు. ద్వ. వి. లామజ్జకము *: చూ, వట్టివేరు.

తెల్లవస. వై. వి. హైమవతి *: చూ, విష.

తెల్లవాఁకుడు. వై. వి. శ్వేతకంటకారిక *: చూ, వాఁకుడు.

తెల్లవాఱగ. ద్వ. వి. రూ-తెల్లవాఱి-తెల్లవాఱుగడ: చూ, వేగుజాము.

తెల్లవాఱి. ద్వ. వి.—పై.—

తెల్లవాఱు. ద్వ. అ. క్రి. (తెల్ల + పాఱు) 1.ఉదయమగు: చూ, రూ-తెలవాఱు. 1; 2.తెల్లనగు. భాగ. ఉద్యో. 2, ఆ.112: చూ, రూ-తెలవాఱు. 2; 3: చూ, తెట్టగిలఁబడు. "వాని పని తెల్లవాఱెను."

తెల్లవాఱుగడ. ద్వ. వి: చూ, రూ-తెల్లవాఱగ.

తెల్లవాలు. ద్వ. వి. రూ-తెల్లావలు.వెల్లియావాలు, సిద్ధార్థము: చూ, సర్షపము.

తెల్లవావిలి. ద్వ. వి. శ్వేతసురస, పుల్లవావిలి, బండెడ *: చూ, వావిలి.

తెల్లవెంపలి. ద్వ. వి. శ్వేతపుంఖము.*: చూ, వెంపలి. [చూ, శారిబ.

తెల్లసుగంధిపాల. మి. వి. ఉత్పల శారిబ*:

తెల్లావలు. ద్వ. వి: చూ, రూ-తెల్లవాలు.

తెల్లి. వై. వి.=ధవళ. తెల్లఁదనము: చూ, వర్ణము. 6.

తెల్వికాఁడు. దే. వి: చూ, రూ-తెలివికాఁడు.

తెవ. దే. వి. రూ-తెగ. గుంపు. అచ్చ. బాల, కాం. 189: చూ, సమూహము.

తెవడు. దే. స. క్రి: చూ, రూ-తెగడు.

తెవులు. దే. వి: చూ, రూ-తెగులు.

తెవులుగొంటు. దే. విణ: చూ, రూ-తెగులు గొంటు-తెవ్వుగొంటు. భార. విరా. 1, ఆ. 101.

తెవులుగొను. దే. అ. క్రి. రూ-తెగులుగొను, తెగులుపడు-రూ-తెవులువడు: చూ, రోగ పడు.

తెవులువడు. దే. అ. క్రి. (తెవులు + పడు —పై—కాశీ. 4, ఆ. 60. (టు.

తెవ్వుగొంటు. దే. విణ: చూ, రూ-తెవులుగొం

తెస్సుబాఱు. వా. అ. క్రి. వెల్వెలబాఱు. "నీతెలివితెస్సుబాఱుచున్నది;( ఇట్లు తెస్సు ఓడు-తెస్సోడుఅనియు ఉత్తరసర్కారుల లో వాడుక.)

## తే

తే. వా. క్రి. తీసికొనిరమ్ము: తెమ్ము. (చూ, తెచ్చు)

తేఁకు. దే. వి: చూ, రూ-టేఁకు. *.

తేఁకువ. దే. వి. 1. ధైర్యము: చూ, స్థైర్యము. 1; 2. తెలివి:చూ, బుద్ధి; 3. భయము.భార. ద్రో. 2, ఆ. 19: చూ, వెఱపు; 4. నిలుకడ: చూ, పాదు.

తేఁజెట్టు. దే. వి. 1. తెంకాయ*: చూ, నారికేళము; వా. వి. 2. తేయాకుచెట్టు.

తేఁటగీతము. తేఁటగీతి. పా. ఉపజాతులలో నొకటి. నాలుగుపాదములు సరియైనవే. ఒక్కొక్కపాదమున ఒక సూర్యగణము రెండింద్రగణములు మఱిరెండు సూర్యగణములు గలిగి నాలుగవ గణాద్యక్షరము యతిగాగల పద్యము. (గీతి-గీతము-ఎత్తుగీతి.) "ఉదా. రామ, నామీఁద, నీకింతప్రేమ, రాదె.": చూ, వృత్తము. 1.

తేఁటి. దే. వి. తుమ్మెద: చూ, భ్రమరము.

తేఁటితెగదంటి. ద్వ. వి: చూ, మన్మథుఁడు.

తేఁటియల్లెవాఁడు. దే. వి.—పై—

తేఁటియల్లెవింటివాఁర. దే. వి.—పై.—.ఆం, భా. ప్ర. 45.

తేఁడు. దే. అ. క్రి. 1.తెండు:చూ,కయనించే; వా. 2. తీసికొనిరాఁడు. (వ్యతి.)

తేగ. దే. వి. తాటిమొలక. కొంగట-రూ-గెంగెట. (సం. వ).—అర్కోపఘ్న. (దీనిని కాల్చుకొని తిందురు. విరోచనకారి.)

తేగడ. దే. విణ. 1. తేసినది (సాహసము):చూ, లోహము. 1; 2. వృద్ధి: చూ, వారకము.

తేగము. వై. వి.=త్యాగము: చూ, వితరణము.

తేగాకత్తి. ద్వ. వి. చేరకత్తి: చూ, రిష్టి. 2.

తేజఃప్రదము. అం. అస్త్రములు ఏఁబదిమూఁడింటిలో నొకటి: చూ, అస్త్రములు.

తేజఃఫలము. సం. వి. అ. పుం: చూ, కంటవృక్షము.

తేజనకము. సం. వి. అ. పుం. కాకివెదురు(ఇదె తెల్లచెఱుకు అని శ. ర) *: చూ, హారిత.1. (చూ, తృణము. 1.)

తేజనము. సం. వి. అ. పుం. వెదురు *: చూ, వేణువు. [స్రవ.

తేజని. సం. వి. ఈ. స్త్రీ. చాఁగ*: చూ,

తేజము. సం. వి. స్. న.=తేజో. రూ-తేజస్సు. 1. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 2. కోశబలమువలనఁ గలిగిన తేజస్సు: చూ, ప్రభావము; 3. పరాక్రమము, శౌర్యము: చూ, శక్తి. 1; 4. ఇంద్రియము: చూ, రేతస్సు. 1; అం. 5. ద్రవములు తొమ్మిదింటిలో నొకటి: చూ, ద్రవములు; 6. మూర్తులు ఎనిమిదింటిలో నొకటి: చూ, మూర్తులు; 7. గుణములు ఆఱింటిలో నొకటి: చూ, గుణములు; 8. భూతములు ఆఱింటిలో నొకటి: చూ, భూతములు.

తేజస్తి మిరన్యాయము. పా. వెలుఁగున్నచోటఁ జీఁకటి యుండదను రీతి.

తేజస్వి. సం. విణ. (న్. ఈ. న్.) తేజస్సుగలవాఁడు.

తేజస్విత (పరాక్రిమ). అం. నాయకగుణములలో నొకటి: చూ, నాయకగుణములు.

తేజస్సు: చూ, రూ-తేజము.

తేజి. దే. వి. రూ-తేజీ. 1. గుఱ్ఱము: చూ, హయము; 2. పూజ్యాశ్వము: చూ, హయము. (ఇది ఉన్నతవాజి.)

తేజితము. సం. విణ. వాఁడి చేయఁబడినది, శాతము: చూ, శితము. 1.

తేజీ. దే. వి: చూ, రూ-తేజి.

తేజోపకర్షణము. అం. అస్త్రములు ఏఁబది మూఁడింటిలో నొకటి: చూ, అస్త్రములు.

తేజోవతి. అం. దిక్పాలపట్టణములు ఎనిమిదింటిలో నొకటి: చూ, దిక్పాలపట్టణములు.

తేజేరిలు. వై. అ. క్రి.=తేజః.రూ-తేజేరిల్లు: చూ, ప్రకాశించు. 1.

తేజేరిల్లు. వై. అ. క్రి. —పై—

తేజో. వై. వి.=తేజః. 1. ప్రకాశము, కాంతి. అచ్చ. బాల, కాం. 26: చూ, వెలుతురు.1; 2. కోశబలము వలన కలిగిన తేజము, ప్రతాపము. అచ్చ. బాల, కాం. 43: చూ, ప్రభావము. 1; 3: చూ, తేజము. 2.

తేట. దే. వి. 1. ప్రసన్నత: చూ, శుద్ధము. 3; 2. నైర్మల్యము: చూ, నిర్మాల్యము; 3. తేటనమజ్జిగ లోనగునది; విణ. 4. నిర్మలము. "నీళ్లుమిక్కిలి తేటగా నున్నవి.": చూ, నిర్మాల్యము; 5. ప్రసన్నము. "తెలివితేటలు" "ఇప్పుడు వీనిమొగము తేటగా నున్నది.": చూ, శుద్ధము. 3; 6. విశదము. "నీవు తేటగా మాటాడుము.": చూ, స్పష్టము.

తేటతెల్ల. ద్వ. విణ. 1. మిక్కిలి స్పష్టము: చూ, స్పష్టము; 2. వెల్లడి, విశదము. హరిశ్చ. 4, ఆ. 33: చూ, స్పష్టము

తేటపడు. ద్వ. అ. క్రి: చూ, విశదమగు. వసు. 2, ఆ. 75.

తేటిక. దే. వి. చెప్పు: చూ, పాదము

తేడా. వా. వి. 1. భేదము. "ఏనుఁగునకును దోమకును ఎంత తేడాకలదో నీకును నాకును అంత తేడాకలదు." వా. వి. 2. పెచ్చు.

తేడామాట. వా. వి: చూ, మాటతేడా.

తేణువు. దే. వి. రూ-తేఁపు-తేన్పు: చూ, రూ-త్రేనుపు.

తేది. వై. వి.=తిథి. 1. (సౌరమాసమునందు) దిని, దినము: చూ, రోజు; 2. ఇంగ్లీషు తారీఖు. (డేట్)

తేనియ. దే. వి. రూ-తేనె: చూ, మధువు. 5.

తేనియతిండి. దే. వి. రూ-తేనెతిండి. తుమ్మెద, మధుపము: చూ, భ్రమరము.

తేనీఁగ. దే. వి: చూ, రూ-తేనెటీఁగ. అం, భా. ద్వి. 95.

తేనీరు. వా. వి. తేయాకువేసికాఁచినకషాయము. (టి, టివాటర్)

తేనె. దే. వి. 1: చూ, రూ-తేనియ(పుట్టతేనె, పెరతేనె లోనగు రకములుకలవు); అం. 2. పంచామృతములలో నొకటి:చూ, అమృతములు; 3. అర్ఘ్యములు ఎనిమిదింటిలో నొకటి: చూ, అర్ఘ్యములు.

తేనెగద్ద. ద్వ. వి. ఒకరకముగ్రద్ద: చూ, హరివాహనుఁడు.

తేనెగాజు. దే. వి. కాచవలయవిశేషము:చూ, భూషణము. 2.

తేనెటీఁగ. దే. వి (తేనె+ఈఁగ) సరఘు: చూ, మధుమక్షిక.

తేనెతిండి. దే. వి: చూ, రూ-తేనియతిండి.

తేనెతుట్ట. దే. వి: చూ, మధుపటలము.

తేనెతెర. దే. వి: చూ, తేనెతుట్ట.

తేనెతోన. దే. వి. రూ-తేనెతోల,1.ఒకరకము తియ్యనిభక్ష్యము: చూ, భక్ష్యము; వా. 2: చూ, తేనెతుట్ట.

తేనెతోల.—పై.—

తేనెదానిమ్మ. ద్వ. వి. తియ్యదానిమ్మ*: చూ, దానిమ్మ.

తేనెపటికబెల్లము. ద్వ. వి. చిన్నిపూవుతేనె: చూ, బెల్లము. 1.

తేనెపట్టు: చూ, తేనెతోన.

తేనెపూసినకత్తి. జా. పైకినెమ్మదిగాఁ గాన్పించుచు లోనఁగ్రౌర్యముగలవాఁడు. " తేనెపూసినకత్తిఘాతీనురుండు." (పాండురంగమాహాత్మ్యము.)

తేనెమామిడి. దే. వి. తియ్యమామిడి*: చూ, మామిడి.

తేనెమ్రాను. దే. వి: చూ, కేశముష్టి. 3.*.

తేనెయరఁటి. దే. వి. (తేనె + అరఁటి) బూడిదెవర్ణపుపండ్లుగలనల్లనిఅరఁటి*:చూ,రంభ.2.

తేనెలుట్టిపడుట. జా. మధురములుగనుండుట, ఆనందముచే తియ్యనిలాలాజలము ఊరుట. " పలుకులఁదేనెలుట్టిపడఁబల్కు—వు నేఁడిది యేమి." (పారిజాతాపహరణము)

తేనెసారాయి. ద్వ. వి. తేనెతోఁజేసినమద్యము: చూ, సుర. 2.

తేప. దే. వి. 1. తడవ: చూ, వెండియు; 2. రూ-తెప్ప. భార. భీష్మ. 2, ఆ. 160: చూ, పోడము.

తేపిక. దే. వి: చూ, రూ-తేప. 2. ఆం, భా. ప్ర. 157.

తేమ. వై. వి.=తేమః. 1. రూ-తెమ్మ: చూ, స్తేమము; విశ. 2. తడిసినది: చూ,స్తేమము.

తేమగిల్లు. వై. అ. క్రి. చెమ్మగిల్లు: చూ, పదనుకొను.

తేమనము. సం. వి. అ. న. 1.=తెమ్మ. తడియుట: చూ, స్తేమము; 2.=తిమ్మనము, మజ్జిగపులుసు: చూ, మజ్జిగ.

తేమము. సం. వి. అ. పుం.=తెమ్మ. చెమ్మ: చూ, స్తేమము.

తేమానము. దే. వి: చూ, పడ్డి.

తేమ్రాను. దే. వి. 1. కొబ్బరి*: చూ, నారికేళము; వా. 2. తేయాకుచెట్టు.

తేయాకు. వా. వి. (తే + ఆకు) తే అను ఒకానొక చెట్టుఆకు. (తే. అన్యదేశ్యము)

తేయు. దే. అ. క్రి: చూ, జీర్ణించే.

తేర. దే. వి. 1. తేట: చూ, శుద్ధము. 3; 2: సంబంధములేమి; విశ. 3. సంబంధములేనిది; క్రి. విశ. 4. వ్యర్థముగా: తేరకు; 5. అనాయాసముగా. " వానికీసొమ్ము తేరగావచ్చెను. (తేర=తేరగా) జై. 6,ఆ.203: తేరకు; తద్వి.—సునాయాసముగా.- తేరకుఁదేర.

తేరకత్తియ. ద్వ. విశ.రూ-తేరకత్తె. 1. సంబంధములేనిది (అఁడుది), రిత్తకత్తె: చూ, స్త్రీ; వా. 2. తేరగావచ్చినయాఁడుది.

తేరకత్తె. ద్వ. విశ.—పై—

తేరకాఁడు. దే. విశ. సంబంధము లేనివాడు: చూ, పరాయివాఁడు. (ఈపదమునకుఁ తేరకడనుండెడు అర్థములనుబట్టి ఇతర అర్థములను ఊహించునది.)

తేరకు. దే. ద్రి. క్రి. విశ: చూ, తేర. 4-5.

తేరకుఁదేర. దే. అవ్య. క్రి. విశ: చూ, తేర. 5. పాండు. 3, ఆ. 67.

తేరకొను. దే. అ. క్రి. తేటపడు. స్వా. 3, ఆ. 91: చూ, విశదమగు.

తేరినది. దే. వి. ప్రసన్నము. ఆం. భా. ప్ర. 158: చూ, శుద్ధము. 3.

తేరు. దే. వి. 1. రథము: చూ, శకటము. 1; 2. బండి: చూ, శకటము. 1; 3. జలా-

దుల నైర్మల్యము: చూ, నిర్మాల్యము; అ. క్రి. 4. కలుగు. రాఘ. 1, ఆ. 19: చూ, పుట్టు. 2.

తేరుకాఁడు. దే. వి: చూ, రథికుఁడు.

తేరుపూన్పరి. దే. వి. (తేరుపూన్పు + అరి): చూ, సారథి. అచ్చ. అ, కాం. 118.

తేర్చు. దే. స. క్రి. 1: చూ, తెలుచు. 2; ప్రే. 2: చూ, రూ-తేఱుచు. 1—2.

తేటి. దే. వి. కాఁచఁగా తేటిన నెయ్యి: చూ, హవిస్సు. 1. [వీక్షణము.

తేటిచూపు. దే. వి. తేరకొనఁజూచుట: చూ,

తేటిపాఱచూపు. దే. వి.—పై.—

తేఱు. దే. వి. 1. ప్రసన్నత. ఆం, భా. ప్ర. 50: చూ, శుద్ధము. 3; అ. క్రి. 2. చచ్చు. సాంబ. మాన. 36. చూ, మరణించు; 3: చూ, తేటపడు. స్వా. 3, ఆ. 23; 4. ప్రసన్నతనొందు: చూ, వెలయు; 5. ఉపశమిల్లు: చూ, సుక్కు. 4; 6 స్వస్థమగు, తేఱుకొను: చూ, రెక్కొను; 7. తెప్పిఱిలు: చూ, సేకరించు; 8. కలుగు: చూ, పుట్టు. 2; 9. సమాప్తమగు: చూ, సరిపోవు. 3; 10: చూ, తేరకొను. అచ్చ. అర, కాం. 107.

తేఱుకొను. దే. అ. క్రి: చూ, తేఱు. 6.

తేఱుగడ. దే. వి. 1. ముగియిక: చూ, సమాప్తి. 1; 2. తెలివిడి, దృష్టాంతము: చూ, నిదర్శనము. 1.

తేఱుచు. దే. ప్రే. రూ-తేర్చు. 1. ప్రసన్నతనొందు; 2. చంపు: చూ, మరణించు.

తేలఁగిలఁబడు. ద్వ. అ. క్రి. (తేలఁగిలఁ + పడు) 1. పైకితేలు: రూ-తేలగిలు-తేలగిల్లు-తేలు-తేలాడు-తేలిపోవు, తేలియాడు; 2. పరవశమగు. రూ-తేలగిలు-తేలగిల్లు-తేలు: చూ, విస్మృతినొందు. (స్వార్థమునపడు)

తేలగిలు. దే. అ. క్రి: చూ, తేలఁగిలఁబడు.

తేలగిల్లు. దే. అ. క్రి.—పై.—

తేలవేయు. దే. స. క్రి. తేలగిలవేయు.

తేలాడు. దే. అ. క్రి. (తేలి + ఆడు): చూ, తేలఁగిలఁబడు. 1.

తేరించు. దే. స. క్రి. జయించు: చూ, విజయమునొందు.

తేలిక. దే. వి. 1. లఘుత్వము: చూ, లాఘవము; విణ. 2. లఘువు: చూ, లాఘవము.

తేలికగాలి. వా. వి. ఉలకనగాలి: చూ, వాయువు.

తేలికపఱచు. దే. అ. క్రి. లాఘవపఱచు: చూ, తిరస్కరించు.

తేలిపోవు. దే. అ. క్రి. 1. హానిచేయక తొలఁగిపోవు: చూ, విరియు. 5; 2. తొలఁగిపోవు: చూ, విరియు. 5; 3: చూ, తేలు. 2; 4: చూ, తేలఁగిలఁబడు. 1.

తేలియాడు. దే. అ. క్రి: చూ, తేలఁగిలఁబడు. 1.

తేలీబ్రాహ్మణులు. పా. వీరుఋగ్వేదులును శుక్లయజుర్వేదులును కూడకలరు. వీరు తిలఘాతకులకు పురోహిత్యము చేయువృత్తికలవారుగా నున్నారు: చూ, బ్రాహ్మణులు.

తేలు. దే. వి. 1. పొట్టియ: చూ, వృశ్చికము. 1; అ. క్రి. 2. నీళ్ళలోమునుఁగక మీఁద సంచరించు: ఓలలాడు-రూ-ఓలాడు, జేలకమాడు, తెప్పలదేలు, తేలిపోవు; 3. మునుకవేయు, నీళ్ళలోక్రీడించు (అనికొందఱు). విజ. 1, ఆ. 94: చూ, నీళ్ళాడు. 2; 4. పైకితేలు. పాండు. 3, ఆ. 65: చూ, తేలఁగిలఁబడు. 1; 5. తలచూపు: చూ, పొడచూపు; 6. పరవశమగు: చూ, తేలఁగిలఁబడు. 2; వా. 7. వెల్లడియగు "వాండ్రి గుసగుసల లోనిసంగతి తేలినది."; 8. తెంపియగు. "ఉభయవాదులును చెటిరొుకనూఱురూపాయలు దండుగతోను తేలిరి."

తేలుకుట్టు. దే. అ.క్రి. తేలుకొండెతో పొడుచు
తేలుకొండి. దే. వి. వృశ్చికాళి*: చూ, వృశ్చికము. 2. [ఆళము.
తేలుకొండిముల్లు. దే. వి: అలము-రూ-అలము-
తేలుచు. దే. ప్రే. తేలఁజేయు: రూ-తేల్చు.
తేలుతోఁక. దే. వి. కొండె: చూ, వాలము.1.
తేలుబాణము. మి. వి. ఒకరకము బాణసంచు: చూ, బాణసంచు.
తేలుమణి. మి. వి: చూ, తేలుకొండి*.[ము.1.
తేలుమీను. ద్వ. వి. చిలిచినుము: చూ, మత్స్య
తేలుమేపరి. దే. వి: చూ, బిలేళయ.
తేలుమొన. దే. వి: చూ, తేలుకొండి*.
తేలురాసి. ద్వ. వి. వృశ్చికరాశి: చూ, రాశి.2.
తేలువాలు. దే. అ. క్రి. (తేలు + పాలు) జనించు: చూ, పుట్టు. 2.
తేల్చు. దే. ప్రే: చూ, రూ-తేలుచు. [డుగ.2.
తేవ. దే. వి. ఒకానొక పండుగ: చూ, పం
తేవనము. సం. వి. అ. న. 1. ఆటతోఁట: చూ, వనము. 2; 2. ఆట: చూ, విలాసము. 1.

## తై

తైజసము. సం వి. అ. న. 1. బంగారు వెండి లోనగు ధాతుద్రవ్యము: చూ, లోహము. 1; పుం. 2. రాజసగుణము. సత్త్వాదిగుణములు మూఁడింటిలో నొకటి: చూ, గుణములు. 2. (చూ, త్రియము.)
తైజసావర్తని. సం. వి. ఈ. స్త్రీ. బంగారు లోనగునవి కరఁగుమూస: చూ, మూస.
తైతిల. వా. అం: చూ, రూ-తైతుల.
తైతిలము. సం. వి. అ. న. 1: చూ, రూ-తైతుల; పుం. 2. మండెఁగ: చూ, భక్ష్యము.
తైతుల. అం. రూ-తైతిల-తైతిలము. కరణములు పదునొకటింటిలో నొకటి: చూ, కరణము. 14; కరణములు. 2. [చూ, తీతువు.
తైత్తిరము. సం. వి. అ. న. తిత్తిరిపిట్టలగుంపు:
తైత్తిరీయబ్రాహ్మణము. పా. ఇందు

| అష్ట. | ప్ర | అను |
|---|---|---|
| 1 | 8 | 78 |
| 2 | 8 | 76 |
| 3 | 12 | 164 |
| | 28 | 338 |
| ఆరణ్యకమున | 10 | 218 |
| పరిశిష్టదశమ ప్రపాఠకమున | ... | 80 |

సంహితలోని 44 ప్రశ్నలును, బ్రాహ్మణారణ్యకముల 38 ప్రశ్నలును గలసి మొత్తము 82 ప్రశ్నలు. ఈమొత్తము కృష్ణయజుర్వేదమనఁబడును. ఆర్షక్రమమునుబట్టి కాండానుక్రమణిక యీ82 ప్రశ్నలను 52 కాండములనుగా విభజించినది. అందుచేఁ జెప్పఁబోవు కాండము లాయాఋషులు దర్శించిన వేదభాగముల గుంపులని యెఱుంగునది.
కాండములు.—ఋషులు.
ప్రాజాపత్యకాండములు9.—పౌరోడాశికమంత్రములు.— యాజమానమంత్రములు.—యాజమానవిధి— దార్శికహౌత్రవిధి—దార్శికహౌత్రమంత్రములు— పౌరోడాశికవిధి—హోతృవిధి— హోతృమంత్రములు——పితృమేధము అనునవి. వీనికిఁబ్రజాపతి ఋషి. వీనిలో మొదటి 4 ను సంహితలోనివి. తరువాతిమూఁడును బ్రాహ్మణములోనివి. కడపటి రెండునారణ్యకము లోనివి.
సౌమ్యకాండములు. 9.—అధ్వరము-గ్రహములు—దక్షిణలు—అధ్వరవిధి గ్రహావిధి దక్షిణావిధులు— వాజపేయమంత్రములు—వాజపేయవిధి—సవములు— ప్రవర్గ్యము—ప్రవర్గ్యవిధి అనునవి. వీనికి సోముఁడుఋషి.

ఇందు మొదటి 5 ను సంహితలోనివి తరువాతి 2 ను బ్రాహ్మణము లోనివి. కడపటి రెండునారణ్యకము లోనివి.

ఆగ్నేయకాండములు 7.—పునరాధేయమంత్రములు పునరాధేయవిధి— అగ్న్యుపస్థానమంత్రములు తద్విధులు— అగ్నిలేకచయయనమంత్రములు— చయనవిధులు- చయనోపానువాక్యములు— అగ్న్యాధేయమంత్రములు తద్విధులు— అగ్నిహోత్రవిధి అనునవి. ఇందు మొదటి 5 ను సంహితలోనివి. తక్కినవి 2 ను బ్రాహ్మణములోనివి.

వైశ్వదేవకాండములు.16.-రాజసూయము-రాజసూయ బ్రాహ్మణాను బ్రాహ్మణములు-కామ్యపశువులు— కామ్యేష్టులు— ఉపానువాక్యములు— యాజ్యలు— అశ్వమేధమంత్రములు— సాత్రాయణము— అశ్వమేధవిధి— సాత్రాయణవిధి— ఉపహోమములు— కాకిలి (లేక) సౌత్రామణి— సూక్తములు — నక్షత్రేష్టి — అచ్ఛిద్రములు—పాశుకహౌత్రము— నృమేధము అనునవి. వీనికి విశ్వేదేవులు ఋషులు. ఇందు మొదటి 7 ను సంహితములోనివి. తక్కినవి 9 బ్రాహ్మణములోనివి.

ఉపనిషత్కాండములు. 3.-ఆరణ్యకములోని సప్తమప్రపాఠకము సాంహితీయము. దీనికి సాంహిత్యుపనిషత్తు ఋషి.

ఆరణ్యకములోని 8—9ప్రపాఠకములువారుణీయము. దీనికి వారుణ్యుపనిషత్తు ఋషి. 10 వ ప్రపాఠకము యాజ్ఞికీయము. దీనికి యాజ్ఞిక్యుపని షత్తు ఋషి. ఇట్లుపై 44 కాండములును తిత్తిరిశాఖా కాండములనఁబడును. ఇంక.—

కాఠకములు.8.—అందుసావిత్రము—నాచికేతము—చాతుర్హోత్రము— వైశ్వసృజము అను 4 ను హవ్యవాహీయములు. దీనికి హవ్యవాహుఁడు ఋషి. ఇవి బ్రాహ్మణములోనివి. ఆరణ్యకములోని మొదటి ప్రపాఠకమారుణకేతు చిత్యము, దీని కరుణులు ఋషులు. దివశ్శ్యేనేష్టులు—అపాఘేష్టులు- అనునవి వైశ్వదేవకాండమనఁబడును. దీనికి విశ్వేదేవులు ఋషులు. ఆరణ్యకము ద్వితీయప్రపాఠకము స్వాయంభువ కాండము. దీనికి స్వయంభువుఋషి. ఇట్లు చూపిన 58 కాండములుగాక, సప్తస్మృగ్మన్నేతి ప్రశ్నద్వయమును గొన్ని వైశ్వదేవ మంత్రములును, ఏకాగ్నికాండమనఁబడుచున్నవి. ఈకాండమునకు విశ్వేదేవులు ఋషులు. ఇత్యాది —(చూ, యజుర్వేదము—ఉపవిద్యలు): చూ, బ్రాహ్మణము.

**తైత్తిరీయసంహిత.** పా. ఈసంహితయందలి ప్రధానభాగములు కాండములులేక, అష్టకములు. ఒక్కొక్కయష్టకము, ప్రపాఠకములు లేక ప్రశ్నములు గాను; ఒక్కొక్క ప్రశ్నమనువాకములుగాను; ఒక్కొక్క యనువాకము, కండికలులేక పంచాశత్తులు గాను విభజింపఁబడినవి.

| అష్ట. | ప్ర. | అను |
|---|---|---|
| 1 | 8 | 146 |
| 2 | 6 | 75 |
| 3 | 5 | 55 |
| 4 | 7 | 82 |
| 5 | 7 | 120 |
| 6 | 6 | 66 |
| 7 | 5 | 107 |
| | 44 | 651 |

| అను | కండికలు |
|---|---|
| 651 | 2198 (ఏఁబదిపదముల సమూహము పంచాశత్తనఁ బడును) (ఇది తెనుఁగుదేశ |

మున పనస యని చెప్పఁబడుచున్నది. పదపాఠ మునుబట్టి వచ్చినపదములసంఖ్య 19290. అక్షరములసంఖ్య 253868. శాఖావాక్యములయొక్క సంఖ్య 19488. పైనఁజూపిన 44 ప్రశ్నలు=సంహిత)ఇత్యాది. (చూ, యజుర్వేదము.)

తైరు. దే. వి. దధి: చూ, పెరుఁగు. 1.

తైర్థికుఁడు. సం. విణ: చూ, తీర్థవాసి.

తైలకంద. సం. వి. ఆ. స్త్రీ. కరవీరకంద*: చూ, సూరణము.

తైలంగసామవేద బ్రాహ్మణులు. పా. వీరు రణాయనశాఖవారు. వీరిలో భరద్వాజ, వాధూలస, గౌతమ, అత్రి, నితుందిల (నిత్యుందిన), వాసిష్ఠ, కౌండిన్యులను సప్తగోత్రముల వారునుగలరు. వీరిది ద్రాహ్యాయణ సూత్రము: చూ, బ్రాహ్మణులు.

తైలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. చిల్లమడ్డి (దేవదారుబంకచేఁ జేయఁబడి సరళద్రవమను పేరుగలది): చూ, సల్లకి. 3; 2. పీతచందనము: చూ, వాసన.

తైలపాయిక. సం. వి. ఆ. స్త్రీ. 1: ఖిలాధార. (తె. ప).— గబ్బిడము- రూ- గబ్బిడా- గబ్బిడాయి-గబ్బిరాయి- గబ్బిలము- గబ్బిలాయి, జిబ్బటీ-రూ-జిబ్బడాయి; గబ్బిలపుజాతి భేదములు.— అజినపత్రి, చర్మచటక-రూ- చర్మచటి, జతుక-రూ- జతూక. (తె. ప).—చివుక- చివుకపిట్ట, చీకురాయి-రూ- చీకురువాయి-చీకువాయి, జివుక-రూ-జీవుక; 2. ఎఱ్ఱతోఁటకూర *: చూ, మారిషము.

తైలపిపీలి. సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱచీమ: చూ, పిపీలిక.

తైలపిపీలిక. సం వి. ఆ. స్త్రీ. —పై—

తైలము. సం. వి. అ. న. నూనె (ఇది ఏరండాది శబ్ద పూర్వకమైనపుడు తత్తద్రవద్రవ్యమును తెలియఁజేయును. ఏరండ తైలము మొ.) (నూనె=చేమురు కలుగఁజేసెడు విత్తులుగల చెట్టునకు వెనుక వచ్చినప్పుడు ఆయాయి చేమురున కర్థమగును. ఉదా.—ఇప్పనూనె, వేపఁనూనెమొ): చూ, స్నేహము. 2. (చూ, తైలములు.) (చూ, హవిస్సు).

తైలములు. అం. కర్పూర తైలము, కేతకీ తైలము, ధన్వంతరీ తైలము, పంచార్క తైలము, పాశ్చాత్యనింబ తైలము, పూతికా తైలము, భూనాగ తైలము, భృంగామలక తైలము, మట్టి తైలము, మైనపు తైలము, లక్ష్మీనారాయణ తైలము, లాక్షాది తైలము, వాతాంతక తైలము, విషముష్టి తైలము, శంఖపుంఖాది తైలము, స్నేహార్క తైలము ఇత్యాది. (చూ, తైలము)

తైలికుఁడు. సం. వి. అ. పుం: చూ, తెలుకుల వాఁడు.

తైలీనము. సం. విణ. తిలలు పండునది (పొలము): చూ, భూమి. 1

తైషము. సం. వి. అ. పుం. పుష్యమాసము, పౌషము: చూ, మాసము 1.

## తో

తోంక. దే. వి. రూ-తోఁక. అచ్చ. సుం, కాం. 105: చూ, వాలము. 1.

తోంగలి. దే. వి. 1. ప్రకాశము: చూ, వెలుతురు. 1; విణ 2. వాలునది. స్వా. 2, ఆ. 32: చూ, వాలువు; 3. స్రవించునది: చూ, స్రావకము.

తోంగలించు. దే. అ. క్రి. 1. అలరు: చూ, వికసించు; 2. అతిశయించు. భాగ. 3, స్కం. 47: చూ, ముమ్మరించు; 3: చూ, ప్రకాశించు; 4: చూ, వర్ధిల్లు; 5: చూ, స్రవించు; 6. నిక్కు: చూ, వీఁగు.

తోంగలిగొను. దే. అ. క్రి: చూ, తోంగలించు.

తోంగలిపాట్లు. ద్వ- వి. బ: చూ, నమస్కారము.

తొంగలిరెప్ప. దే. వి. ఘనపక్ష్మము: చూ, రెప్ప. [చూ, బొట్టు. 6

తొంగిళ్లు. దే. వి. బ. నీళ్లులోనగువాని బొట్లు

తొంగు. గే. అ. క్రి. 1: చూ, శయనించు; 2. వాలు.విజ. 3, ఆ. 29: చూ, వ్రాలు. 3

తొంట. దే. వి. 1. చెట్టుపట్టు చూ, బెరడు; 2. కసవుపెంటి, పిరి: చూ, పెంటి

తొంటచేతివాఁడు ద్వ. వి. (తొంటచేయి + వాఁడు) ఈచేఁబోయిన చేయికలవాఁడు, కుకరుఁడు, కోణి: చూ, వంకరచేతులవాఁడు.

తొంటచేయి. ద్వ. వి. ఈచేఁబోయినచేయి: చూ, హస్తము. [చూ, తొలి. 5.

తొంటి. దే. విణ. తొల్లిటి. "తొంటిపువ్వు.":

తొంటె. దే. వి. పూర్వము—పై —

తొండ. దే. వి: చూ, సరటము.

తొండపుఁద్రాడు. ద్వ. వి. (తొండము + త్రాడు) కపిలెబొక్కెనతోఁకకు కట్టెడుత్రాడు. రూ-తొండాపుఁద్రాడు: చూ, సూత్రము. 1.

తొండపుదోమ. ద్వ. వి (తొండము + దోమ) ఏనికదోమ: చూ, మశకము. 1.

తొండము. శై. వి.=శుండ. 1. గజహస్తము: చూ, హస్తి; 2. పక్షిముక్కు: చూ, ముక్కు; 3. ఈఁగముక్కు: చూ, ముక్కు; వా. 4. కపిలెబొక్కెన తోఁక. (వంపుగనుండుగొట్టములు లోనగువానిని తొండము అనియే వాడెదరు.)

తొండముచివర. ద్వ. వి: అంగురి.

తొండరప్పొడియాళ్వారు. అం. ఆళ్వారులు పండ్రెండుగురిలో నొకరు: చూ, ఆళ్వారులు.

తొండరూపురిక్క. ద్వ. వి. పుష్యమి, పొట్లరూపురిక్క: చూ, నక్షత్రము. 1.

తొండాడు. దే. స. క్రి. త్వరపఱచు.

తొండాపుఁద్రాడు. ద్వ. వి: చూ, రూ-తొండపుఁద్రాడు.

తొండి. దే. వి: చూ, రూ-దొంగి.

తొండు. దే. వి. రూ-తొండొరు. చెండిపోతు: చూ, సోమరి.

తొండుతనము. దే. వి. రూ-తొండొరుతనము, అలసత్వము: చూ, విలంబము.

తొండొరు. దే. వి: చూ, రూ-తొండు.

తొండొరుతనము. దే. వి: చూ, రూ-తొండుతనము. [ఆ. 11: చూ, వృక్షము.

తొండ్లి. దే. వి. తొండ్లియనుచెట్టు. హంస. 4,

తొంద. వై. వి.=తుందీ. రూ-తొందు. బొజ్జవాఁడు: చూ, లండ.

తొందర. వై. వి. (తొర + తొర) రూ-తొందఱ=త్వర.1.జాఱుపాటు: చూ, స్ఖలనము.2; 2. వేగిరపాటు: చూ, సంభ్రమము. 1; 3. బాధ: చూ, శోకము; 4.=త్వరా. మిక్కిలిసంభ్రమము: చూ, సంభ్రమము. 1.

తొందరచేయు. వై. స. క్రి. 1. ఏఁచు. చూ, బాధించు; వా. 2. తొందరపెట్టు, చుఱుకుఁదనము కలుగఁజేయు.

తొందరపడు. వై. అ. క్రి: చూ, సంభ్రమించు.

తొందరపాటు. వై. వి: చూ, తొందర. 2.

తొందఱ. వై. వి.=త్వర: చూ, రూ-తొందర.

తొందఱచేయు. వై. స. క్రి: చూ, రూ-తొందరచేయు. [దరపడు.

తొందఱపడు. వై. అ. క్రి: చూ, రూ-తొం

తొందఱపాటు. వై. వి: చూ, రూ-తొందరపాటు. [శబ్దము. 2.

తొందఱమాట. ద్వ. వి. కొచ్చెమాట: చూ,

తొంపళము. దే. వి. 1. కొళంబు: చూ, పులుసు. 2; వా. 2. కలగలపు.

తొందు. వై. విణ.=తుందీ: చూ, రూ-తొంద.

తొంబ. వా. వి. గుంపు: చూ, సమూహము.

తొంబండ్రు. ద్వ. స. బ. తొంబదిమంది (తొంబదికి మహన్మహత్వర్థకరూపము.)

తొంబందుము. ద్వ. వి. బ. అష్టకనవకము: రూ-తొమ్మందుము.

తొంబది. ద్వ.స.బ.తొమ్మిదిపదులు:(సం.ప.)— నవతి.

తొంబదితొమ్మిది. ద్వ. స. బ. (99.) నిర్వ. ఉ. రా. 8, ఆ. 84; "నూటికితొంబదితొమ్మండ్రు ఉత్తీర్ణులైరి."

తొంబదినూఱు. ద్వ.స. బ: రూ-తొంబనూఱు-తొంబన్నూఱు-తొమ్మనూఱు-తొమ్మన్నూఱు. (తొంబదినూఱులు.)

తొంబనూఱు. ద్వ. స. బ.—పై—

తొంబన్నూఱు.ద్వ. స. బ.—పై—(ఇట్లుతొంబదివేలకు.— హరి. పూ. 3, ఆ. 7.)

తొకతొక. దే. విశే. తొక్కుమాట: చూ, శబ్దము. 2.

తొక్క. వై. వి. 1.=త్వక్. చెట్టులోనగువాని తోలు, పట్ట: చూ, బెరడు; వా. 2. నిర్లక్ష్యమునందుపయోగించుమాట. "పో పో తొక్కకబుర్లు చెప్పినావు."

తొక్కట. దే. వి. రూ-తొక్కటము-త్రొక్కట-త్రొక్కటము. 1. అనరు. శశాం 5,ఆ. 121: చూ, సంకటము; 2. వ్యథ:చూ, శోకము.

తొక్కటము. దే. వి.—పై—

తొక్కటపడు. ద్వ. అ. క్రి. రూ-త్రొక్కటపడు. ఇంట్రిపడు: చూ, సంతాపించు.

తొక్కటపాటు. ద్వ. వి. రూ-త్రొక్కటపాటు: చూ, సంకటపాటు (చూ, శోకము)

తొక్కిస. అం. మల్లబంధములలో నొకటి:చూ, మల్లశాస్త్రము.

తొక్కు. దే. వి. 1. ఉప్పును కారమును చేర్చి మామిడి కాయలోనగు వానినిఱోటిలో వేసి త్రొక్కిన ముద్ద, పచ్చడి. చూ, భక్ష్యము; 2. ఊరుబిండి: చూ, భక్ష్యము; 3. అశక్యము: చూ, లావు. 7; 4. అవ్యక్తము (బిడ్డలమాట) భార. ఆది. 6, ఆ. 260: చూ, శబ్దము. 2; వై. వి. 5=త్వక్.చర్మము:చూ, రూ-తొక్క. 1; దే. స. క్రి. 6. ఉప్పును కారమునుచేర్చి మామిడికాయ లోనగు వానిని ఱోటిలోవేసి చిదియఁగొట్టు.

తొక్కుడు. దే. వి: చూ, తొక్కు. 1-2.

తొక్కుడుఁగమ్మి. ద్వ. వి. గడపకిందికమ్మి-రూ- త్రొక్కుడుఁగమ్మి-తొక్కుడుపట్టె-త్రొక్కుడుపట్టె.

తొక్కుడుపచ్చడి. దే. వి. ఉప్పును కారమును చేర్చి ఱోటిలోవేసి తొక్కిన మామిడికాయ లోనగువాని వ్యంజనము: చూ, భక్ష్యము.

తొక్కుడుపట్టె. ద్వ. వి. 1: చూ, తొక్కుడుఁగమ్మి; వా.2. తొక్కుడుపీఠముమీఁదిపట్టె. (చూ, పీఠము.)

తొగ. వై. వి. 1. కష్టము: చూ, శోకము;విశే. 2: అగచాట్లపోటు, అగచాట్లమారి-రూ-అగసాట్లమారి, కడగండ్లమారి. (సం. ప.).— అభిపన్నుఁడు, కిష్టశీలుఁడు, కష్టాత్ముఁడు, కృచ్ఛ్రుఁడు; దే. వి. 3. కలువ: చూ, పద్మము. 1; 4. గుంపు. విజ. 3, ఆ. 64: చూ, సమూహము; 5. రీతి: చూ, విధము. 1.

తొగకంటి. దే. వి. (తొగ+కన్ను) 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. తొగలవంటి కన్నులు గల ఆఁడుది: చూ, స్త్రీ.

తొగకొమ్మతొలఁగుబావ. ద్వ. వి: చూ, సూర్యుఁడు. వేం. అం. 11.

తొగచెలికాఁడు. దే. వి. కుముదబాంధవుఁడు, చేందురుఁడు: చూ, హిమాంశువు.

తొగట. దే. వి. 1. గుడ్డలునేసి బ్రదికెడుజాతి. "తొగటవాఁడు, తొగటది, తొగటసెట్టి."; 2. సాలె: చూ, సాలెవాఁడు.

తొగడు. దే. వి. లోపలికణఁగుట.

తొగర. వై. వి.=తువరి. రూ-తొవర. ఒగరు: చూ, రసము. 5.

తొగరి. వై. వి.=తువరి. రూ-తొవరి. 1. తొవరి, కంది*: చూ, సురాష్ట్రిజము. 1; 2. తొవరిమన్ను, సురాష్ట్రదేశపుమన్ను: చూ, సురాష్ట్రిజము. 2; 3. అడవితొగరితీఁగె, అడవి కందితీఁగె: చూ, సురాష్ట్రిజము. 3.

తొగరు. దే. వి. రూ-తొవరు. 1. ఎఱుపు, రక్తవర్ణము: చూ, వర్ణము. 6; 2. ఎఱ్ఱనూలు: చూ, పోఁగు 1; విశే. 3 ఎఱ్ఱనిది. పాండు. 4, ఆ. 9: చూ, వర్ణము. 6. [గరుకొలుపు.)

తొగరుకొను. దే. అ. క్రి ఎఱ్ఱనగు (ప్రే. తొ

తొగరుముక్కుపులుఁగు. ద్వ. వి. చిలుక. ఆం, సం. తిర్య. 13: చూ, శుకము. [99.

తొగరుమోముపుల్గు. ద్వ. వి.—పై.—వేం.ఆం.

తొగఱేఁడు. దే. వి. రూ-తొగలఱేఁడు, చంద్రమామ: చూ, హిమాంశువు. (ఇట్లు తొగదొర)

తొగలఱేఁడు. దే. వి.—పై.—

తొగలవాఁడు. దే. వి: చూ, తొగట. 2.

తొగవిందు. దే. వి: చూ, తొగచెలికాఁడు.

తొగసూఁడు. దే. వి: చూ, సూర్యుఁడు.

తొచ్ఛియము. వై. వి.=తుచ్ఛమ్. తుచ్ఛవచనము. రూ-తొచ్చెము: చూ, శబ్దము. 2.

తొచ్చెము. వై. వి.=—పై.—

తొటతొట. దే. వి. తొఱఁగుట, పడుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ. (తుటతుటఅనియు.)

తొట్ర. దే. వి. 1. కోటరము. (రూ-తొటి-తొటుి-తొఱ-తొఱట-తొఱ్ఱ-దొఱట-దొఱ్ఱట): చూ, రంధ్రము. 1; విశే. 2. పలుచ: చూ, స్థూలము. 2.

తొట్రగిలఁబడు. ద్వ. అ. క్రి. (తొట్రగిలన్ + పడు) తొట్రుపడు. పాండు. 4, ఆ. 165: చూ, సంభ్రమించు.

తొట్రగిలు. దే. అ. క్రి. రూ-తొట్రగిల్లు. 1. అతిశయించు: చూ, ఘుమ్మరించు; 2 కలుగు: చూ, పుట్టు. 2; వా. 3. వంపగు. "మంచము తొట్రగిలినది"

తొట్రగిల్లు. దే. అ. క్రి.—పై.—

తొట్టి. దే. వి. 1: చూ, తెట్టి. ఆం, భా. ప్ర. 157; 2. నోరువెడల్పును అడుగుసన్నమునైన గంపవంటి పాత్రము: చూ, పాత్రము. 6; 3. పసులు నీళ్లు త్రాగుటలోనగువాని కుపయుక్తముగ ఱాతితో కట్టినకట్టడము: చూ, నిపానము; 4. కొప్పెర: చూ, పాత్రము. 6; 5: చూ, గాఁడి. 3; అం. 6. విన్నాణములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, విన్నాణములు

తొట్టికట్టు. దే. వి. 1. లోఁగిలి: చూ, సదనము. 1; 2. అంకణము: చూ, ముంగిలి. 2.

తొట్టియ. దే. వి. రూ-తొట్టె 1. నేయువాఁడు నూలుకంటె నుంచుకొనెడు నాడె: చూ, నాడె; వై. వి. 2.=డోల. ఉయాల. (రూ-తొట్టె - తొట్ల - తొట్లియ - తొట్లె): చూ, పాలకి. [ఆ. 21: చూ, పాలకి.

తొట్టిల. దే. వి. తొట్ల-రూ-తొట్టెల. పసు. 3,

తొట్టు. దే. వి. 1. చెఱువులోపలిపొలము: చూ, భూమి. 1; 2. స్పృక్కు: చూ, స్పర్శము. 1; 3. పాము: చూ, సర్పము; 4. పడుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 5. గుంపు, తెట్టువ: చూ, సమూహము; అ. క్రి. 6: చూ, వ్యాపించు; 7: చూ, ప్రవహించు. భార. ఆర. 5, ఆ. 421; 8: చూ, స్రవించు; 9: ఎగఁబట్టు, ఎత్తిపెట్టు. (సం. ప.)— ఉద్వహించు; 10. నిండుకొను. పా. 4, ఆ. 66: చూ, మెండుకొను; 11. నాటు: చూ, మొలవేయు; 12. జేరగు: చూ, సాగు; స. క్రి. 13. అంటు: చూ, స్పృశించు; 14. అవలంబించు: చూ, పొరిపుగొను

15. మొదలుకొను. భార. ఆది. 3, ఆ 154. చూ, వహించు.
తొట్టుకొను. దే. అ. క్రి: చూ, రూ-తొట్టు. 6 మొదలు 15 వఱకు. (స్వార్థమునకొను.)
తొట్టువ. దే. వి: చూ, రూ-తెట్టువ.
తొట్టె: చూ, రూ-తొట్టియ.
తొట్టెల. దే. వి: చూ, రూ-తొట్టిల.
తొట్రు. దే. వి. తొట్రు: చూ, రూ-తొట్టు. 1.
తొట్రిల్లు. దే. అ. క్రి: చూ, రూ-తొట్రిలు.
తొట్రిల్లుట. దే. వి. ఉరియాట. ఆం, భా. ప్ర. 143: చూ, స్ఖలనము. 2.
తొట్రిలఁబడు. ద్వ. అ. క్రి. (తొట్రిలన్ + పడు): చూ, సంభ్రమించు. భార. విరా. 2, ఆ. 104.
తొట్రిలు. దే. అ. క్రి. రూ-తొట్రిల్లు-తొట్రిల్లు. 1.తడఁబడు: చూ, లుకలుకలాడు; 2. భేదిల్లు: చూ, వేఱుపడు. [7, ఆ. 213.
తొట్రిల్లు. దే. అ. క్రి.—పై.—భార. ఆర.
తొట్రు. దే. వి. 1. తొందర: చూ, సంభ్రమము. 1; 2: చూ, తొట్రిల్లుట; 3: చూ, రూ-తొట్టు. 1. [ప్రే. తొట్రుకొలుపు.)
తొట్రుకొను. దే. అ. క్రి: చూ, సంభ్రమించు
తొట్రుపడు. ద్వ. అ. క్రి. 1.—పై—భార. విరా. 4, ఆ. 51; 2: చూ, తొట్రిలు. 1.
తొట్రుపాటు. ద్వ. వి: చూ, తొట్రిల్లుట భార. విరా. 2, ఆ. 106.
తొట్ల. వై. వి.=డోల. ఉయ్యాల: చూ, రూ-తొట్టియ. 2. (దేశ్యమని శ. ర.)
తొట్లియ. వై. వి.=—పై.—కళా. 5, ఆ. 2. (దేశ్యమని శ. ర)
తొట్లె. వై. వి =—పై.— (దేశ్యమని శ.ర.)
తొడ. దే. వి. గజ్జకును మోఁకాలికిని నడిమి భాగము: చూ, జకురు, కుఱువు. (సం. ప.)- అంకపాళిక, ఉత్సంగము, ఊరువు. తద్వి.— తొడపైభాగము.— ఒడి. (సం. ప.)— అంకము, ఉత్సంగము, ఉపస్థ, కోలము, క్రోడము, అవ్య. ఆరాత్; తొడలోపలి భాగము.—క్రిందొడ.
తొడఁకు. దే. అ క్రి: రూ-తొణఁకు-తొనఁకు. తొలకాడు- తొలఁకు, చిందు.
తొడఁగు. దే. అ. క్రి. 1. ప్రారంభించు. చూ, యత్నించు; 2. మొదలుకొను. భార. ఆర. 6, ఆ 115: చూ, వహించు.
తొడగు. దే. వి: చూ, రూ-తొడవు.
తొడతొక్కిడి. వా. వి.1.ఇఱుకు, జనసమ్మర్దము; 2. అధికము: చూ, హెచ్చు. 1.
తొడప. దే. వి 1. త్వక్కు. ఆం, భా. ద్వి. 131: చూ, బెరడు; 2. బండికల్లు లోనగు వాని మొనను వేసెడు లోహవలయము: చూ, శంబరము.
తొడపటము. దే. వి. 1.రూ-తొరపణము. వారువుల రంధ్రము చేయు పనిముట్టు. (చూ, పిడసాన); వా. 2 పెక్కుమంది గలిగి వివరము తెలియని దొమ్మి: చూ, లటపటము. "వారును వీరును తగవుపడి తొడపటమై కొట్టుకొనిరి; 3 చూ, తొత్తడము; 4. వేన్నీళ్ళు చల్లార్చుట. (గోదావరీ మండలప్రాంతమున వాడుక.) (తొడపడము - తొరపడము అనియు)
తొడపాశము. వా. మి. వి తొడను బొట్టనచూపుడు వ్రేళ్ళతో నొక్కుట: చూ, సొంటిపిక్క (ఉత్తరసర్కారులయందు వాడుక)[క్ష్వేఁడు
తొడపుట్టువు. దే. వి. ఊరుజుఁడు: చూ, వై
తొడబిడ్డ. దే. వి.—పై.— సాంబ. మాన. 2.
తొడజెల్లము. దే. వి: చూ, తొడపాశము.
తొడయు. దే. స. క్రి. 1 ఊడుచు: చూ, సమ్మార్జించు; 2. కడుగు: చూ, ప్రక్షాళించు.
తొడరిక. దే. వి. అనుసరణము: చూ, వెంబడి.
తొడరు. దే. వి. 1. ఉత్సాహము: చూ, యత్నము; 2. ఆయతము: చూ, యత్నము; 3. అభిముఖము: చూ, ముందఱ. 1; అ. క్రి. 4. [illegible]—లక్ష్మీ. 4, ఆ. 114: చూ, [illegible] 2; [illegible] యత్నించు: భార. విరా. 1,

ఆ, 127; 6. సక్తమగు: చూ, మేళగించే.1; 7. తొట్రుపడు. భార. అర. 2, ఆ. 85: చూ, సంభ్రమించే; స. క్రి. 8. ఎదిరించే: భార. సభా. 1, ఆ. 123; భార. విరా. 1, ఆ. 74: అభిగమనమగు (అనికొందఱు): చూ, ప్రతిఘటించే; 9. అనుసరించే: చూ, వెంబడించే; 10. పొందు: చూ, ప్రాపించే; 11. అనుకరణముచేయు. పా. 4, ఆ. 28: చూ, అనుకరించే.

తొడరువు. దే. వి. 1. అయతము. భార. శల్య. 1, ఆ. 349: చూ, యత్నము; విణ. 2. మొదటిది.

తొడలు. అం. 1. నఖక్షతస్థానములు తొమ్మిదింటిలో నొకటి: చూ, నఖక్షతస్థానములు; 2: చూ, కళలుండు స్థలములు; పా. 3.దీనికి ఉపమానములు.— ఏనుఁగుతొండము, అరఁటికంబము.

తొడలేనివాని సైఁదోడు. ద్వ. వి. గరుడుఁడు. సాం. దే. 15: చూ, హరివాహనుఁడు.

తొడవసము. దే. వి. త్వక్కు. అం, పదా. నర. 70: చూ, బెరడు.

తొడవిల్లు. దే. వి.బాణమును సంధించిన కార్ముకము: చూ, బాణము. 1. [భూషణము.2.

తొడవు. దే. వి. రూ-తొడగు. నగ: చూ,

తొడి. దే. వి. త్వర: చూ, సంభ్రమము.

తొడిఁబడు దే. అ. క్రి. (తొడిఁ + పడు) 1. చలించే: చూ, సలించే; 2.చెదరు.కళా. 6, ఆ. 64: చూ, వెల్లివిరియు; 3 తొట్రుపడు: చూ, సంభ్రమించే; వా. 4. (తొదఱుచేతను నత్తివలనను)ఉచ్చారణలోపము కలుగు.

తొడికిలు. దే. స. క్రి: చూ, లంఘించే.

తొడికొను. దే. స. క్రి. (రూ- తొడుకొను-తోడికొను-తోడుకొను-తోకొను-తోడ్కొను) పిలుచుకొను: చూ, వెంటఁదీసికొను.

తొడితెచ్చు. దే. స. క్రి: చూ, రూ-తోడితెచ్చు. [ము.

తొడిమ. దే. వి. రూ-తొడిమె: చూ, వృంతము.

తొడిమె. దే. వి.— పై.—

తొడు. దే. స. క్రి. 1. సొమ్ములు లోనగువాని తొడుగు. భార. ఆది. 7, ఆ. 165: చూ, తొడుగు. 8; 2. బాణముతొడుగు. భార. భీష్మ. 3, ఆ. 40: చూ, తొడుగు. 9.

తొడుకు. దే. వి. 1. గోమహిష్యాదులు: చూ, పసులము: 2. ఆవు. అచ్చ. అ, కాం. 92: చూ, ధేనువు; 3. దొంగమేఁత: చూ, మేఁత; స. క్రి. 4. పట్టు. పాండు. 5, ఆ. 181: చూ, ప్రాపుగొను; 5. ఒడిసిపట్టు; 6. ఒడియు: చూ, రెమ్ము. 2; (చూ, లంఘించే); 7. గ్రహించే: చూ, పుచ్చుకొను. [అం. 2.

తొడుకుసామి. ద్వ. వి: చూ, శివుఁడు. వేం.

తొడుకుసాహిణిమామ. ద్వ. వి. హిమాద్రి.వేం, అం. 77: చూ, పర్వతము.

తొడుకొను. దే. స. క్రి. 1: చూ, రూ-తోడికొను; 2. తొడుగుకొను.

తొడుగఱ. దే. వి. (తొడుగు + కఱ్ఱ)(రూ.తొడుగఱ్ఱ-తొడుగు-తొడువు-తొడ్గు) ముండ్లకంపమోపు, ముండ్లకంప (అనికొందఱు) స్వా. 3, ఆ. 130: చూ, ప్రాచీనము. 1.

తొడుగఱ్ఱ. దే. వి.—పై.—

తొడుగు. దే. వి. రూ-తొడ్గు-తొడువు. 1.— పై.—స్వా. 4, ఆ. 54; 2. ఆభరణము,నగ: చూ, భూషణము. 2; 3. దుప్పటి: చూ, వస్త్రము; 4. గదాదండములు లోనగువానికి వేసెడు ఇనుము లోనగువాని కడియము: రూ- తొడుపు- తొడువు- తొడ్గు, అనుసు; 5. కవచము. జై. 2, ఆ. 78: చూ, వారవాణము; 6. శరము: చూ, బాణము. 1; 7. గవుసెన, వీణె మొదలగువానియొఱ: చూ,

నిచోళము; స. క్రి. 8. రూ-త్రొడు (భూష
ణాదులను) ధరించే: చూ, పహించే;
9. రూ-తొడు (వింటబాణము) సంధించే.
రూ-తొడుపు-త్రొడ్గు: చూ, సంధించే. 4.
తొడుపు. దే. వి. 1. అనుసు: చూ, రూ-తొ
డుగు. 4; 2. కవచము: చూ, వారవార
ణము; 3. చెప్పినది మరలచెప్పుట: చూ,
ప్రస్తాగము. 2.
తొడువు: చూ, రూ-త్రొడుగు.
తొడుసు. దే. వి. 1. చుట్టరికము: చూ, సంబం
ధము; 2. భోగవనిత: చూ, స్త్రీ; 3 చిక్కు:
చూ, సుక్కు. 3.
తొడ్గు: చూ, రూ-తొడుగు(భూషణముధరించే
టకు._ భార. ఆది. 1, ఆ. 114.)
త్రొణఁకు. వా. అ. క్రి: చూ, రూ-త్రొడఁకు.
"బిందెలోని నీరుత్రొణఁకుచున్నది.": తొణి
కిలు.
త్రొణికిలు. దే. స. క్రి: చూ, రూ-తొడికిలు;
వా. అ. క్రి. 2: చూ, తొణఁకు.
త్రొత్తటము. దే. వి. భేదముతెలియనికూడిక,
తొడపటము: చూ, సంకరము. 1.
తొత్తటికము. దే. వి. (తొత్తు + అటికము)
తొత్తుదనము. [ముది: చూ, వేశ్య.
తొత్తు. దే. వి. 1. దాసి: చూ, బానిస; 2. భోగ
త్రొత్తుకొడుకు. వా. ద్వ. వి. 1. భోగముదాని
కొడుకు; 2. దాసీదానికొడుకు; 3. తప్పుచే
సినవానిని తిట్టెడుతిట్టు. "నీవుదొంగతొ
త్తుకొడుకువురా.?" "తొత్తుకొడకా?" అని
యు) (ఉత్తరసర్కారులలో వాడెదరు.)
త్రొత్తులమారి. దే. విశ. తొత్తులయిండ్లకుఁబోవు
స్వభావముకలవాఁడు.
తొన. దే. వి. 1. పనసపండులోనితొల: రూ-
తొల; విశ. 2. అధికము. జై. 1, ఆ. 105:
చూ, రక్షకము; వా. 2. కడుపుమీఁది
మకుపు: చూ, మదత. 3.
తొనఁకు. దే. వి. త్రొటుప్రిపాటు. భార. కర్ణ.
1, ఆ. 110; చూ, సంభ్రమము. 1; అ. క్రి.
2. చింద: చూ, త్రొడఁకు; 3. చలించే.
పను. 3, ఆ. 150; ఆం, భా. తృ. 83: చూ,
సలించే. [చూ, శయనించే.
తొన్నుండు. దే. అ. క్రి. రూ-తెన్నుండు:
తొపారము. దే. వి. దేగలముఖమునఁగట్టెడుతో
లుగంత: రూ-తోపారము.
తొప్పఁదోఁగు. దే. అ. క్రి.(తోఁగు+తోఁగు)
1. మిక్కిలితోఁగు. రూ-తొప్పఁదోఁగు.
భార. ఆర. 7, ఆ. 76; ప్రే. 2. త్రొప్పఁ
దోఁచు
త్రొప్పఁదోఁగు.—పై—
త్రొప్పజిలఁబడు. దే. అ. క్రి. తట్టువిఱుగఁబడు:
చూ, వ్రాలు. 3. [జిల్లు-తొప్పలు.)
తొప్పజిలు. దే. అ. క్రి.—పై—(రూ-తొప్ప
తొప్పజిల్లు. దే. అ. క్రి.—పై.—
తొప్పలు. దే. అ. క్రి.—పై.— [గోటులు.
తొప్పలుదోరలు. దే. విశ. బ: చూ, కోటానఁ
తొప్పి. దే. వి. 1: చూ, రూ-టోపి; వా. 2:
చూ, రూ-తెప్పి. [లోనగునది)
త్రొబక. దే. విశ. విత్తులురాలినది (మిరపకాయ
తొమ్మండ్రు. దే. స. బ. త్రొమ్మిదిమంది. (తొ
మ్మిదికి మహన్మహత్వార్థకరూపము "సీ. తొ
మ్మండ్రుకొడుకులఁ." ఉ, హరి. 2, ఆ.144.
త్రొమ్మందము. ద్వ. వి.బ.(త్రొమ్మిది+తూము):
చూ, రూ-తొంబందుము.
త్రొమ్మనూలు. దే. స. బ. (తొమ్మిది+నూఱు)
త్రొమ్మిదినూఱులు. రూ-తొమ్మన్నూఱు.
నిర్వ. ఉ, రా. 8, ఆ. 84.
తొమ్మన్నూఱు. దే. స. బ.—పై.—
తొమ్మాడు. దే. వి. నాశము. "దానినితొక్కి
తొమ్మాడుచేసినారు.": చూ, రుత్త.

తొమ్మిది. దే. స. ఖండము, నవకము. చూ, ముమ్మూఁడు. భార. ద్రోణ. 4, ఆ. 189; భార. భీష్మ. 2, ఆ. 34; భార. ద్రోణ. 3, ఆ. 207; కాశీ. 3, ఆ. 181; (తొమ్మిదికి బహువచనరూపము 'తొమ్మిదులు' గాని 'తొమ్ముదులు' గాదని తెలియునది.):(చూ, ఓమ్.)

తొమ్మిదియంకములుగలవి. అం. పాశములు, ఆత్మలు, వర్షములు, ఖండములు, గ్రహములు, బ్రహ్మలు, రసములు, రత్నములు, ధాన్యములు, నిధులు, రంధ్రములు, వ్యాకరణములు, స్థాయీభావములు, తారలు, మేఘములు, భక్తులు, చక్రములు, ద్రవ్యములు, శిరోభేదములు, చేతనరత్నములు, అప్రకాశములు, అజ్ఞానదాయకములు, భక్తిలక్షణములు, గతిభేదములు, సంబంధములు, సృష్టిసర్గములు మొ.

తొయ్యలి. దే. వి. ఆఁడుది: చూ, స్త్రీ.

తొర. వై. వి. 1.=త్వర. వేగిరపాటు: చూ, వేగము. 3; 2 అపద. హరిశ్చ. 4, ఆ. 108: చూ, విపత్తు; విణ. 3.=త్వర. త్వరితము: చూ, వేగము. 3.

తొరఁగు. దే. అ. క్రి. 1. రూ-తొరుఁగు. విజ. 1, ఆ. 179: చూ, స్రవించు; 2. ప్రవహించే. భార. విరా. 1, ఆ. 12: చూ, వెల్లిగొను; 3. పడు. భార. అర. 1, ఆ. 183-184: చూ, దొరలు; 4: చూ, తొప్పతిలఁబడు.

తొరపడు. వై. అ. క్రి: చూ, సంభ్రమించే.

తొరపణము. దే. వి: చూ,రూ-తొడపటము.1.

తొరపుట. వా. వి: చూ, తొడఫటము. 4.

తొరలించే. దే. ప్రే. వెన్నిచ్చుచెల్లార్చు: రూ-తొరుపు-తొర్లించే-తొల్లించే.

తొరలు. దే. అ. క్రి. 1. కలుగు: చూ, పుట్టు.2; 2. వేఱురూపమగు: మాఱు.

తొరలుచే. దే. ప్రే. రూ-తొరల్చు.బదిలించే: చూ, మార్చు. 3.

తొరల్చు. దే. ప్రే.—పై.—

తొరితొరి. దే. అవ్య. క్రి. విణ. లెస్సగా:చూ, [లెస్స. 2.

తొరుఁగు. దే అ. క్రి: చూ, రూ-తొరఁగు.

తొరుపు. దే. స. క్రి: చూ, తొరలించే.

తొర్లించే. దే. ప్రే.—పై.—

తొఱ. దే. వి. రూ-తొఱ్ఱ: చూ, రంధ్రము. 1.

తొఱఁగు. దే. వి. 1. విడిపడుట. రూ-తొఱవు; స. క్రి. 2. విడుచే. కళా. 7, ఆ. 225: చూ, విసర్జించే, వా. 3: చెఱచే: చూ, త్రెక్కొను. 1.

తొఱఁగుచొచ్చే. దే. అ. క్రి. (పనులు) తప్పించుకొనిపోవు.: రూ-తొఱఁగువోవు.

తొఱఁగువోవు. దే. అ. క్రి.—పై.— భార. విరా. 1, ఆ. 279.

తొఱఁగుట. దే. వి: చూ, విమోచనము.

తొఱట. దే. వి: చూ, తొఱ.

తొఱటలువాఱు దే.అ.క్రి.(తొఱటలు + పాఱు) చిల్లులుపడు. జై. 7, ఆ. 101: చిందరవోవు, చిల్లులువోవు, చీఁదఱగొను, చీఁదఱలువోవు, తూఁటుకట్టు.

తొఱతేనె. దే. వి. పుట్టతేనె: చూ, మధువు.5.

తొఱవు: చూ, రూ-తొఱఁగు.

తొఱుద్రొక్కు. దే. వి. (త్రొక్కు + త్రొక్కు) గట్టిత్రొక్కుడు.

తొఱ్ఱ. దే. వి. (రూ-తొఱ-తొఱట-తొట్ట-తొట్రి-తొట్రు-దొఱట- దొఱ్ఱ) : చూ, రంధ్రము. 1.

తొఱ్ఱి. దే. వి. 1.ముందటిపండ్లులేనినోరు: చూ, వదనము. 1; 2: చూ, తొడుకు. 1. ఆం. భా. ద్వి. 261; 3. రిప్పు, పీసర-రూ-పీసరము: చూ, వెలితి.

తొఱ్ఱివాఁడు. దే. విణ. తొఱ్ఱినోటివాఁడు, పతితదంతుఁడు. [చూ, ధేనువు.

తొఱ్ఱు. దే. వి. ఆవు. పాండు. 5, ఆ. 240

తొఱ్ఱుపట్టు. దే. వి. ఆవులమంద. భార. ఆది. 8, ఆ. 210: చూ, ధేనువు.

తొల. దే. వి: చూ, రూ-తొన. 1.

తొలఁకాడు. దే. అ. క్రి. (తొలఁకి + ఆడు) 1. చిందు: చూ, తొడఁకు; 2 చలించు. చూ, సలించు; 3. అతిశయించు: చూ, ముమ్మరించు; 4. ప్రకాశించు: చూ, హవణిల్లు.

తొలఁకియాడు. దే. అ. క్రి.—పై.—

తొలఁకు. దే. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 3. అల: చూ, వీచి. 1; 4. చలనము: చూ, లోలము; అ. క్రి. 5. చలించు: చూ, సలించు; 6: చూ, తొడఁకు. పా. 5, ఆ. 88; 7. అతిశయించు: చూ, ముమ్మరించు; 8: చూ, తొలఁకాడు. 4. కళా. 4, ఆ. 105.

తొలఁగఁబాఱు. దే. అ. క్రి. (తొలగన్ + పాఱు) తొలఁగు: చూ, విరియు. 5.

తొలఁగించు. దే. స. క్రి. ఈఁగు: చూ, విసర్జించు.

తొలఁగింపు. వా. వి. త్యక్తము.

తొలఁగు. దే. అ. క్రి: చూ, తొలఁగఁబాఱు.

తొలఁగుడు. దే. వి: చూ, రూ-తలఁగుడు

తొలఁగుబావ. ద్వ. వి: చూ, శత్రువు.

తొలఁచు. దే. ప్రే. తొలఁగఁజేయు. పాండు. 2, ఆ. 53. [చూ, బెరడు.

తొలక. దే. వి. రూ-తోలు. చెట్టుపైపట్ట:

తొలకరి. ద్వ. వి. రూ-తొలుకరి-తొల్కరి-తొలుకారు-తొల్కారు. 1. (చైత్రవైశాఖమాసములయందు కురియు) వాన "తొలకరివానలు" చూ, వాన. 1; 2. వర్షర్తువు. వసు. 3, ఆ. 15: చూ, మాసద్వయము.

తొలకరించు. దే. అ. క్రి. రూ-తొల్కరించు. 1. (చైత్రవైశాఖమాసములయందు) వానకురియు: చూ, వర్షించు; 2. వానకురియు: చూ, వర్షించు; 3. కలుగు: చూ, పుట్టు. 2.

తొలకరిమెఱుపు. ఆం. 1. మల్లయుద్ధగతిభేదము, కాయమానములు పండ్రెండింటిలో నొకటి: చూ, కాయమానములు; దే. వి. 2. వర్షకాలారంభమందలి తటిత్తు. రూ-తొలుకరిమెఱుపు: చూ, విద్యుత్తు 1 [ఆం. 97.

తొలకరిగల్గుగువ్వ. దే. వి: చూ, హంస. వేం,

తొలకరినూఁడు. దే. వి.—పై.—

తొలకు. దే. వి. మృగముల వెనుకకాలి మూలమునకును ప్రక్కకును నడిమిచోటు: చూ, ఉపరంధ్రము.

తొలతేనె. దే. వి. ఒరకము తేనె: చూ, మధువు. 5.

తొలసి. వై. వి.=తులసీ, తొళసి*: చూ, హరిప్రియ.

తొలి. దే. వి. రూ-తొల్లి. 1. కందరము. ఆం, భా. ప్ర. 145: చూ, రంధ్రము. 1; 2. కన్నము: చూ, రంధ్రము. 1; 3. తొఱ్ఱ: చూ, రంధ్రము. 1; 4. బండికంటినడిమితూము, పిండిక: చూ, రంధ్రము. 1; 5. ముందు, పూర్వకాలము. (రూ-తొల్లి-తొలుత-తొల్త-తొలితొలుత-తొంటి-తొంటె) చూ, మొదలు. 4; 6. ఎత్తనగోలు. లక్ష్మి. 3, ఆ. 79: చూ, మొదలు. 4 (ఆమ్రేడితమందు తొలి తొలి); విణ. 7. ముందటిది. "తొలిబాము": రూ, తొల్లి. వెనుక-రూ-వెన్క: చూ, పూర్వము. 1; 8. మొదటిది. "తొలిముద్ద": చూ, మొదలు. 6; అవ్య. 9. పురార్థకము. ఆం, భా. తృ. 78. రూ-తొల్లి-తొలుత-తొలుదొల్త: చూ, మొదలు. 4.

తొలిక. దే. వి. ఒడపి: చూ, రంధ్రము. 1

తొలికోడి. వా. వి. తెల్లవారుజామున మొట్టమొదట కూసెడుకోడి: చూ, పుంజు.

తొలిచేదువులు. దే. వి. బ. మొదటిమినుకులు. రూ-తొల్చదువులు: చూ, వేదము. (ఇట్లు తొలుపలుకులు, తొలుమినుకులు.)

తొలిమోలావు. వా. వి. ఉపసర్గ్యా: చూ, ధేనువు.

తొలిదుక్కి. దే. వి. ఆద్యకృషి, మున్నరక. ఆం, భా. ద్వి. 233: చూ, లాంగలము. 1

తొలినాఁడు. దే. వి. రూ-తొలునాఁడు. అన్యదిన పూర్వదినము: చూ, రోజు.

తొలివారము. మి. వి. అ. పుం. భాను (ఆది) వారము: చూ, వారము. 2.

తొలివేలుపు. దే. వి. రూ-తొలువేలుపు. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2. అసురుఁడు, పూర్వదేవుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

తొలివేల్పుపగతురు. ద్వ. వి. బ. దేవతలు. సాం. దే. 18: చూ, వేలుపు.

తొలు. దే. విశే. వృత్తియందు తొలుతశబ్దమునకును తొలుకుశబ్దమునకును మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. "తొలు **చూలు, తొలుమబ్బు.**" మొ.

తొలుక. వై. వి.=త్వక్: చూ, బెరడు.

తొలుకరి. ద్వ. వి: చూ, రూ-తొలకరి.

తొలుకరిమెఱుపు. దే. వి: చూ, రూ-తొలకరిమెఱుపు.

తొలుకారు. ద్వ. వి. 1. (తొలుకు + కారు): చూ, రూ-తొలకరి. 1; 2. (తొలుత + కారు) ముక్కారుపంటలలో మొదటి కారుపంట: చూ, ముక్కారుపంట.

తొలుకు. దే. స. క్రి. కురియు: చూ, వర్షించు. (వృత్తియందు అంత్యవర్ణలోపము. "తొలుకారు, తొలుమొగులు" మొ)

తొలుకుడుపు. దే. వి. (తొలుత + కుడుపు) అన్నప్రాశనము: చూ, కర్మములు. 1.

తొలుగట్టు. ద్వ. వి. (తొలుత + గట్టు) ఉదయాద్రి, పూర్వపర్వతము. వసు. 6. ఆ. 6. చూ, పర్వతము.

తొలుచేదువులు. దే. వి. బ. (తొలుత + చేదువులు): చూ, రూ-తొలిచేదువులు.

తొలుచు. దే. స. క్రి. రూ-తొల్చు. 1. నాఱులోనగువాని గ్రుచ్చు. ఆం, భా. తృ. 112: చూ, నాఱునాటు; 2. రంధ్రము చేయు: చూ, మల్చు; 3. తోఁడు, కెల్లగించు. భార. స్త్రీ. 2, ఆ. 109: చూ, విదారించు.

తొలుజాతివాఁడు. ద్వ. వి. విప్రుఁడు: చూ, బ్రాహ్మణుఁడు.

తొలుత: చూ, రూ-తొలి. 5—7—8—9. (ద్రి. పురార్ధకము.—వసు. 4, ఆ. 36.)

తొలుతొలుత. ద్వ. ద్రి. క్రి. విశే: చూ, రూ-తొలుదొల్త.

తొలుదీవి. ద్వ. వి (తొలుత+దీవి) నేరేడుదీవి. వసు. 1, ఆ. 93. దీవులు ఏడింటిలో నొకటి: చూ, ద్వీపములు. [71: చూ, హరిత్తు.

తొలుదెస. ద్వ. వి. తూరుపుదెస. ఆం, భా. ప్ర

తొలుదొల్త. ద్వ. ద్రి క్రి. విశే: చూ, తొలి. 9.

తొలునాఁడు. దే. వి: చూ, రూ-తొలినాఁడు.

తొలునీటిరిక్క. ద్వ. వి. (తొలుత + నీటిరిక్క.) పూర్వాషాఢానక్షత్రము. నీటిరిక్క-రూ-నీరురిక్క: చూ, నక్షత్రము. 1.

తొలుపంది. దే వి. (తొలుత + పంది) రూ-తొల్పంది. ఆదివరాహము. అచ్చ. బాల, కాం. 153: చూ, సూకరము.

తొలుపక్కము. ద్వ. వి. (తొలుత + పక్కము): చూ, తెలిపక్కము.

తొలుఁబలుకులు. దే. వి. బ: చూ, తొలిచేదువులు.

తొలుమినుకులు. దే. వి. బ.—పై.—

తొలుమొగులు. దే. వి. వర్షించుచున్న మేఘము. అచ్చ. యు, కాం. 65: చూ, మేఘము. 1.

తొలురిక్క. ద్వ. వి. అశ్వినీనక్షత్రము: చూ, నక్షత్రము. 1. [చూ, మాసము. 1.

తొలురిక్కనెల. ద్వ. వి. ఆశ్వయుజమాసము:

తొలువేలుపు. ద్వ. వి: చూ, రూ-తొలివేలుపు.

తొలుసంజె. ద్వ. వి: చూ, సూర్యోదయము.

తొలుఁకరి. ద్వ. వి: చూ, రూ-తొలకరి.

తొల్కరించు. దే. అ. క్రి: చూ, రూ-తొలకరించు. [చేమువులు.

తొల్పదువులు. దే. వి. బ: చూ, రూ-తొలి

తొల్చు. దే. స. క్రి: చూ, రూ-తొలుచు

తొల్జాగమయ్య. ద్వ. వి: చూ, శివుఁడు.

తొల్కారు. ద్వ. వి: చూ, రూ-తొలుకారు.

తొత్తి. దే. వి: చూ, రూ-5-7-8 తొలి.

తొల్పంది. దే. వి: చూ, రూ-తొలుపంది.

తొల్లి. దే. వి. 1: చూ, తొలి. 5; 2: చూ, తొలి. 6; 3. బిలము: చూ, రంధ్రము. 1; అవ్య. 4: చూ, తొలి. 9. ఆం, భా. తృ. 73; విశే. 5. ముందటిది. "తొల్లిఁటివారు-తొల్లింటివారు.": చూ, పూర్వము. 1.

తొల్లించు. దే. ప్రే: చూ, రూ-తొరలించు.

తొల్లింటికత. వా. వి. పురావృత్తము: చూ, సమాచారము. 2.

తొల్లింటిది. దే. విశే.పూర్వకాలసంబంధమైనది.

తొల్లిక. దే. వి. 1. ఒకరకముచేఁప: చూ, మత్స్యము. 1; 2. రూ- తొల్లిక: చూ, ముష్కరము.

తొవ. దే. వి. కలువ: చూ, రూ-తొగ.

తొవర. వై. వి.=తువర: చూ, రూ-తొగర.

తొవరి. వై. వి.=తువరి: చూ, రూ-తొగరి.

తొవరు:చూ, రూ-తొగరు. (ఎఱ్ఱనిది.—అచ్చ. యు, కాం. 323)

తొస్స. దే. వి. ఉచ్చారణలోపము. తొస్సి.

తొస్సి. వా. వి. —పై—

తొస్సె. దే. విశే. పండ్లులేనిది, బొక్కి: చూ, బోసి. [పేలవము.

తొళక. దే. విశే. పలుచనైనది, తనువు; చూ,

తొళసి. వై. వి.=తులసి: చూ, రూ-తొలసి.*

తొళ్ళిక. వా. వి: చూ, రూ-తొల్లిక. 2.

## తో

తో. దే. అవ. 1. తృతీయావిభక్తి యందువచ్చెడు ఒకానొక ప్రత్యయము: చూ, చే. 1; ద్రి. 2. కూడ. భార. భీష్మ. 1, ఆ. 112: చూ, సైకము; 3. వెంట. జై. 5, ఆ. 192: చూ, వెంబడి. [ణతోమ్."

తోమ్. వా. అవ్య. ఒకానొకరాగము. "తధకి

తోఁక. దే. పి: చూ, రూ-తొంక.

తోఁకగుంజె ద్వ. వి. ఆఁదోఁకగానేర్పఱచిన స్తంభము: చూ, స్తంభము. 1.

తోఁకచిచ్చు. ద్వ. వి. ఉపాహితము, నిప్పుదగిలించిన పిడుకలవరుస. స్వా. 1, ఆ. 37: చూ, పిడక. [నక్షత్రము. 1.

తోఁకచుక్క. ద్వ. వి. ధూమకేతువు: చూ,

తోఁక త్రెంచుక పోవుట. జా. పారిపోవుట. "నీమాటవిన్నఁదానిలుచు నే మరుతేజి తోఁక త్రెంచుక కానఁ దొలఁగి చేనక." (రసిక జన మనోరంజనము)

తోఁకతొ్రక్కినత్రాఁచువలె. లో. ఉదా.— "అనినఁ దోఁకఁద్రొక్కిన త్రాఁచుచందంబున సముత్థితుండై వళిక్ష పక్షీంద్రుండు రోషావేశంబున." (నీతిచంద్రిక—విగ్రహము.) [పురుగు.

తోఁకపురువు. ద్వ. వి. రూ-తోఁకపుర్వు:చూ,

తోఁకపుర్వు. ద్వ. వి.—పై—

తోఁకమిరియము. ద్వ. వి: చూ, చేలువ మిరియము (చూ, మిరియము) [జాబు.

తోఁకలేనిపిట్ట. తొంబై ఆమడ వెళ్ళెను. లో.

తోఁగు. దే. వి. 1. నిదుర: చూ, స్వప్నము. 2; 2. తడి: చూ, పదను. 2; అ.. క్రి. 3. మునుఁగు. పాండు. 1, ఆ. 150: చూ, సీ

శ్యాఁడు; 4. తడియు. కళా. 3, ఆ. 16: చూ, నాను.

తోఁచిగాఁడు. దే. వి. ఒకానొక డేగ. స్వా. 4, ఆ. 58: చూ, శ్యేనము. 1.

తోఁచే. వై. వి.=తుచ్ఛ. (దేశ్యమని శ. ర.) మాదిగ: చూ, కడజాతివాఁడు.

తోఁచే. దే. అ. క్రి. 1. ఉదయించు. రూ-తోతెంచే. భార. ద్రో. 5, ఆ. 128: చూ, స్ఫురించే. 2; 2. భావముదయించే: చూ, స్ఫురించే. 2; 3. ప్రత్యక్షమగు, తలచూపు: చూ, పొడచూపు; 4. ఫలపరిమితి నూహించే: అంచించే, అంచేనకట్టు, అంచేనజూచే, అంచేనవేయు, అద్దించే, అద్దు, ఉండఁజూచే, ఉజ్జగొను, ఉజ్జాయించే. (సం. ప.).- ఊహించే; ప్రే. 5.తోఁచఁజేయు. పాండు. 2, ఆ. 128.

తోఁచేట. వా. వి: చూ, ఉపస్థితి. 2.

తోఁట. దే. వి. 1. ఇంటితోఁట. కళా. 2, ఆ. 43: చూ, వనము. 2; 2. ఉపవనము, తోఁపు, పళానుతోఁట. కళా. 2, ఆ. 41. చూ, వనము. 2; 3. ఆశ్రమము: చూ, సదనము. 1.

తోఁటకాఁపు. దే. వి. రూ-తోఁటవాఁడు-తోఁటీఁడు, కక్షావేక్షకుఁడు: చూ, వనపాలుఁడు.

తోఁటకూర. దే. వి: చూ, మారిషము*.

తోఁటపోఁక. ద్వ. వి. భూపూగము.*: చూ, పోఁక.

తోఁటమాలియ. ద్వ. వి. రూ-తోఁటమాలె-తోమాలియ-తోమాలె. 1. (ఆకులుపువ్వులు కూర్చికట్టిన దండ); చూ, వనమాల; వా. వి. 2. తోఁటను పెంచేవాఁడు.

తోఁటమాలె. ద్వ. వి.—పై.—

తోఁటమొల్ల. ద్వ. వి. కుందము, మల్లియ-రూ-మల్లె*: చూ, మొల్ల.

తోఁటవాఁడు. ద్వ. వి: చూ, తోఁటకాఁపు.

తోఁటీఁడు. ద్వ. వి. (తోఁట+ఈఁడు)-పై.-

తోఁడు. దే. స. క్రి. 1. కెల్లగించే: చూ, విదారించే; 2. నూలిపోఁగుతీసి చుట్టు:చూ, చేట్టు. 5.

తోఁడుడు. దే. వి. తంతునిస్సరణము. (నిస్సరణము=వెడలఁబాటు): చూ, వెలువుడు.

తోఁడుఁబోతు. దే. వి. 1. పంపుచేయుట: చూ, హింసాకర్మ; విశే. 2. పంపుచేయువాఁడు. హింసాకర్మ చేయువాఁడు.

తోఁడెలు. దే. వి. రూ-తోఁడేలు. స్వా. 4. ఆ. 50: చూ, వృకము.

తోఁడేటికడుపుమేటి. ద్వ. వి. (తోఁడేలు+కడుపుమేటి): చూ, భీముఁడు.

తోఁడేలు. దే. వి: చూ, రూ-తోఁడెలు. (తోఁడేలువు అనిగొందఱు.) [రామము.3.

తోఁడేళ్ళకొంగ. ద్వ. వి. పెద్దదుప్పి: చూ,

తోఁతెంచే. దే. అ. క్రి. (తోఁచే+తెంచే.) 1. ఉదయించే: చూ, స్ఫురించే. 2; 2. కనఁబడు. భార. కర్ణ. 3, ఆ. 174: చూ, ప్రత్యక్షమగు; 3. కనిపించే. భార. ఆర. 4, ఆ. 226: చూ, ప్రత్యక్షమగు; 4. దూరమునుండి సమీపమునకు నడచే: చూ, వచ్చే.2.

తోఁప. దే. వి. 1. పిండికూడు, సంకటి: చూ, సాదము. (1); వా. 2. త్రొక్కు. "తోఁప రేఁగునట్లు కొట్టెను." [వాంఛ.

తోఁపిక. దే. వి. రూ-తోఁపు. తలఁపు: చూ,

తోఁపు. దే. వి. 1.—పై.—; 2. ఎఱుపు: చూ, వర్ణము. 6; 3. పెంపుడువనము: చూ, వనము. 2; 4. చీమిడి. ఆం, భా. ద్వి. 126: చూ, శింఘాణము; 5. బట్ట:చూ, వస్త్రము; 6. ఎఱ్ఱ(కపిల వర్ణము) బట్ట; అరుణవస్త్రము. ఆం, భా. ద్వి. 154: చూ, వస్త్రము; 7. నుకియలు లోనగువాని మూఁతపిండి

(బూరెలపై చోవిపిండి అనికొందఱు):చూ, సాదము. (1) [భా. ద్వి. 113.

తోఁబుట్టినది. దే. వి: చూ, సహోదరి. ఆం,

తోఁబుట్టు. దే. వి. (తోన్+పుట్టువు): చూ, రూ-తోడఁబుట్టు. అచ్చ. బాల, కాం. 6.

తోఁబుట్టుగు. దే. వి. (తోన్ + పుట్టుగు)-పై-. జై. 7, ఆ. 134.

తోఁబుట్టువు. దే. వి.—పై.—

తోకము. సం. వి. అ. న. బిడ్డ: చూ, శిశువు.

తోకొను. దే. స. క్రి: చూ, రూ-తోడికొను. భార. అర. 3, ఆ. 220.

తోక్మము. సం. వి. అ. న. 1. గులిమి: చూ, పింజూషము; పుం.2. పచ్చన: చూ, వర్ణము. 6; 3. పచ్చియవలు: చూ, ధాన్యము; విశ. 4. పచ్చనిది: చూ, వర్ణము. 6.

తోటకము. పా. ఒకానొకవృత్తము. ఒక్కొక్క పాదమునందు స-స-స-స గణములు గలిగి తొమ్మిదింట యతిగల ద్వాదశఛందోద్భవ వృత్తము. "కరుణా వరుణాలయ-కాం, తి నిధీ.": చూ, వృత్తము. 1.

తోటి. దే. వి. మాల. జై. 8, ఆ. 65: చూ, కడజాతివాఁడు. [2, ఆ. 33.)

తోడ: చూ, రూ-తో. (వెంబడికి —స్వా.

తోడంటు. దే. వి. (తోడు+అంటు.) చేమిరి: చూ, తోడు. 4.

తోడఁబుట్టు. దే. వి. (తోడన్+పుట్టు) (రూ-తోడఁబుట్టుగు-తోడఁబుట్టువు-తోఁబుట్టు-తోఁబుట్టుగు) తోడు,తోడిచూలు, సైఁదోడు. 1: చూ, సహోదరుఁడు; 2: చూ, సహోదరి.

తోడఁబుట్టుగు. దే. వి.—పై.—

తోడఁబుట్టువు. దే. వి.—పై.—

తోడనము. సం. వి. అ. న.=తుండెము, తునుక: చూ, శకలము. 4.

తోడా. దే. వి. 1. హస్తభూషావిశేషము: చూ, భూషణము. 2; 2. కాలికివేసికొను బిరుదు: చూ, భూషణము. 2; 3: చూ, బాలక్రీడ; వా. 4. శిష్టాన్ని ముంజేతులకుఁ దగిలించుసంకెల; 5. చేతికివేసికొనుబిరుదు. (బంగారుమురుగు) "తోడామురుగు"

తోడి. అం. 1. రాగాంగములు పదు మూఁడిం టిలో నొకటి: చూ, రాగాంగములు:(చూ, స్వరము. 2); 2. స్త్రీ రాగములు ఇరువది నాలుగింటిలో నొకటి: చూ, స్త్రీరాగములు. (చూ, స్వరము. 2)

తోడికొను: చూ, రూ-తోడుకొను.

తోడికోడలు. దే. వి. మగనితోడఁబుట్టినవాని భార్య, యాత: చూ, భార్య.

తోడిచూలు. దే. వి: చూ, తోడఁబుట్టు.

తోడితెచ్చు. దే. స. క్రి. 1. పిలుచుకొని వచ్చు. రూ-తోడితెచ్చు-తోడ్తెచ్చు-తోతెచ్చు; ప్రే. 2. తోడితెప్పించు: రూ-తోడ్తెచ్చు-తోతెచ్చు.

తోడిపెండ్లాము. దే. వి. ఏగలు-ఏరాలు, సవతాలు, సపత్ని: చూ, సవతి. (చూ,భార్య)

తోడియల్లుఁడు. దే. వి: చూ, షడ్డకుఁడు.

తోడివాఁడు. దే. వి: చూ, సహాయుఁడు. 1.

తోడు. దే. వి. 1. త్వక్కు. ఆం, భా. ద్వి. 37: చూ, బెరడు; 2: చూ, తోడఁబుట్టు. 1; 3: చూ, తోడఁబుట్టు. 2; 4: చేమిరి, తోడంటు. (సం. వ).—ఆతంకము, ఆతంచనము; 5. ఆన: చూ, సెలవు; 6. (శపథమునందుఁబలుకునది) మాట: చూ, శబ్దము. 2; విశ. 7. సహాయము: చూ, వెంబడి; వా. వి.8.దిక్కు,అండ "నాకునీవుతోడు"; వా. స. క్రి. 9. (నూలుపోఁగు) చుట్టు;

తోడుఁబాలు. ద్వ. వి. పాలుపిండఁబోవునపుడు పాలదుత్తలో నుంచుకొనెడు నీళ్లు: చూ, సలిలము. 1.

తోడుకొను. దే. అ క్రి. రూ-తోడ్కొను. తోడికొను. 1. (పాలు) పేరుకొను; స. క్రి. 2. పిలుచుకొను: చూ, వెంటఁదీసికొను.

తోడుచేల్ల. దే. వి. చేమిరిపెట్టు మజ్జిగ: చూ, మజ్జిగ.

తోడుత. దే. ద్ర్వి. కెంబడిని. (రూ-తోడుతో-తోడుతోడ-తోడ్తో-తోడ్తోడ) భార.విరా. 1, ఆ. 118: చూ, సైతము.

తోడుతో. దే. ద్రి.—పై.—

తోడుతోడ. దే. ద్రి.—పై.—

తోడునీడ. దే. విణ.1:చూ, సహాయుఁడు.ప్వా. 2, ఆ. 17; జా. విణ. 2: (చూ, తోడు.7) సహాయము. "అఖిలకళలందుఁదోడునీడగు చే మెలఁగు" (కళాపూర్ణోదయము)

తోడుపట్టు. ద్వ. వి: చూ, తోడు. 1.

తోడుపడు. ద్వ. అ. క్రి. రూ-తోడ్పడు. సహాయపడు. [నెంబడి.

తోడుపాటు. ద్వ. వి. రూ-తోడ్పాటు: చూ,

తోడుపాయసము. వా. మి. వి. అనుపుగావండిన పరమాన్నము.

తోడుపెట్టు. దే. స. క్రి. చేమిరిపెట్టు.

తోడులేనివాఁడు. వా. విణ. అసహాయుఁడు: చూ, విడి. 12.

తోడువోవు. దే. అ. క్రి. (తోడు + పోవు) సరియగు, సరించు: చూ, సమయు. 3.

తోడెము. దే. వి. రూ-తోలెము: చూ, స్వల్పము. [విరా. 4, ఆ. 68.

తోడ్తెచ్చు: చూ, రూ-తోడితెచ్చు. భార.

తోడ్కొను. దే. స. క్రి: చూ, రూ-తోడుకొను.

తోడ్తో. దే. ద్రి: చూ, రూ-తోడుత.

తోడ్తోడ. దే. ద్రి.—పై— [డు.

తోడ్పడు. ద్వ. అ. క్రి: చూ, రూ-తోడుప

తోడ్పాటు. ద్వ. వి: చూ, రూ-తోడుపాటు.

తోణము. దే. వి. చాపకర్షణ బలసాధనము. ఆం, భా. ద్వి. 212: చూ, బాణము. 1.

తోతెచ్చు: చూ, రూ-తోడితెచ్చు.

తోత్త్రము. సం. వి. అ. న. 1. ఏనుఁగును పొడిచెడు బరిగోల, ఈఁటె, వైణుకము: చూ, బాణము. 1; 2. పసులను దోలెడుమునికోల: చూ, మునికోల 2; అం. 3. ముప్పదిరెండాయుధములలో నొకటి: చూ, ముప్పదిరెండాయుధములు (చూ, బాణము. 1.)

తోదకము. పా. ఒకానొకవృత్తము.ఒక్కొక్క-పాదమున- జ-జ-య-గణములతోఁగూడి యెనిమిదింట యతిగల ద్వాదశ ఛందస్సునఁబుట్టిన వృత్తము. "కొలుతు, మురారి, నిగోత్కొ, లుదీర్పన్" (అప్ప. 4, ఆ. 232. పొరట)

తోదనము. సం. వి. అ. న. 1. నొప్పించుట; 2: చూ, తోత్త్రము. 2; అం. 3. హస్తక్రియలు ఇరువదింటిలో నొకటి: చూ, హస్తక్రియలు.

తోడు. దే. వి. వరుసకట్టు.

తోనకము. వై. వి.=తోరణ. ఆసుమండలదండ: చూ, తోరణము.

తోనమ్ము. దే. వి. అల్పబాణము: చూ, బాణము. 1. [నము.

తోనికాఁడు. దే. వి. పుంశ్యేనము: చూ, శ్యే

తోపరా. వా. వి. ఉలవలసంచి.

తోపాటు. దే. అవ్య. 1. వలె: చూ, సామ్యము; వా. 2. కూడ.

తోపారము. దే. వి. దేగలముఖమునకుఁగట్టెడు తోలుగంత. రూ-తొపారము: చూ,బెగడు.

తోపి. దే. వి. రూ-టోపి: చూ, సీసకము. 1.

తోపు. వా. విణ. పింగళ (అరుణ) వర్ణము, ఒకరకము ఎఱుపు "తోపు-చీర": చూ, వర్ణము. 6.

తోమకము. దే. వి: చూ, తోమఁడు.

తోమరము. సం. వి. అ. పుం, న. 1. చిల్లకోల, సర్వల: చూ, బాణము. 1; అం. 2. ముప్పదిరెండాయుధములలో నొకటి: చూ, ముప్పదిరెండాయుధములు. (చూ, బాణము.1.)

తోమాలియ. ద్వ.వి. (తోఁట + మాలియ): చూ, రూ-తోఁటమాలియ (వనమాల.— పాండు. 2, ఆ. 21)

తోమాలె. ద్వ. వి.—పై— [రుద్దు. 1

తోము. దే. స. క్రి. ముడికిపోవరుద్దు: చూ,

తోముడు. దే. వి: చూ, రుద్దుడు.

తోయగాఁడు. దే. విణ (తోయము + కాఁడు) విధముగలవాఁడు. [ట్టుగు: చూ, పద్మము.1.

తోయజము. సం. వి. అ. న. తామర, నీటిపు

తోయజాక్షి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. తామరపువ్వువంటి కన్నులు గల ఆఁడుది: చూ, స్త్రీ. (దీనికి తెనుఁగు తమ్మికంటి.) [గల్లు.

తోయడింభము. సం. వి. అ. పుం: చూ, వడ

తోయదము. సం. వి. అ. న. 1. నెయ్యి: చూ, హవిస్సు. 1; పుం. 2. మబ్బు: చూ, మేఘము. 1; 3. తుంగ*: చూ, తృణము. 1.

తోయధి. సం. వి. ఇ. పుం. మున్నీరు: చూ, సముద్రము. [చూ, శకులాదని. 2.

తోయపిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. నీరుపిప్పలి*:

తోయము. సం. వి. అ. న. 1. జలము: చూ, సలిలము; దే. వి. (1) వర్గము, తెగ. కళా. 7, ఆ. 70: చూ, సమూహము; (2) దండు: చూ, సేన. 1; (3) రీతి. భాగ. 2, స్కం. 78: చూ, విధము 1; (4) అదను. భాగ. 1, స్కం. 459: చూ, సమయము. 1; (5)పరిజనము: చూ, సంగడము.5; (6) కడవ: చూ, వెండియు. [జము.

తోయరుహము. సం. వి. అ. న: చూ, తోయ

తోయలక్ష్మీప్రయోగము. అం. తంత్రములు అయినవి నాలుగింటిలో నొకటి: చూ, తంత్రములు.

తోయలి. దే. వి: చూ, రూ-తొయ్యలి.

తోరణ. వై. వి.1 =తోరణమ్. చూ, తోరణము. 1; వా. 2. బారు: చూ, పంక్తి. 1.

తోరణము. సం. వి. అ. పుం. 1.=తోరణ-తోనకము-తోరనము-దోరణము. పుష్పమాలికాదులు గట్టుటకై గృహమునకు వెలుపల స్తంభద్వయము చేత నేర్పఱపఁబడిన ద్వారకమునకును, మంగళార్థముగా ఆతోరణమునకుఁ గట్టెడు మామిడాకులు లోనగువాని సరమునకును, రెండు స్తంభములకుఁగాని గుమ్మమునకుఁగాని కట్టినమామిడిచిగురు లోనగువాని మాలికకును పేరు; వా. 2. బారు: చూ, పంక్తి. 1; అం. 3. పాదరేఖలలో నొకటి: చూ, స్త్రీలక్షణాంగములు.

తోరణస్తంభము. సం. వి. అ. పుం. నాందీకము: చూ, స్తంభము. 1.

తోరనము. వా. వై. వి.=: చూ, తోరణము.1.

తోరమల్లి. దే. వి. వజ్రమువలె తెల్లగానుండు అల్పమణివిశేషము: చూ, రాయి, రత్నము.

తోరము. వై. వి. 1. వ్రతసూత్రము. స్కా. 3, ఆ. 88: చూ, సూత్రము. 1; విణ.=స్థూల. 2. లావైనది: చూ, స్థూలము. 4; 3. అధికము: చూ, హెచ్చు. 1; 4. మిక్కిలిబలము కలది. భార. భీష్మ. 1, ఆ. 140: చూ, బలిష్ఠము; 5. మంజులము: చూ, హృద్యము. అం, సం. మాన. 52; 6. అందము: చూ, సౌందర్యము.

తోరహత్తము. వై. వి.= స్థూలహస్త. ఒకానొకమల్లబంధము: చూ, మల్లశాస్త్రము.

తోరహత్తు. వై. విణ: చూ, సమృద్ధి.

తోరెము. దే. వి. రూ-దోరెము, డేగనుగట్టుత్రాడు: చూ, సూత్రము. 1.

తోలించె. దే. స. క్రి: చూ, తోలుచె.

తోలు. దే. వి. 1. రూ- తోలుక. చర్మము: చూ, జెరడు; 2 జంతువు లోనగువాని చర్మము: చూ, జెరడు; వా స.క్రి 3 పసులలోనగువాని నడపించే: చూ, నెలుచే.

తోలుక. దే. వి: చూ, రూ-తోలు. 1.

తోలుచే దే. పే్రి. తోలఁజేయు: తోలించే.

తోలుకాలువు. గే. వి. రూ-తోలుదాల్పు.అచ్చ. బాల, కాం. 176: చూ, శివుఁడు.

తోలుకోఁగు. వా. అ. క్రి: చూ, తోలూడ్చు.

తోలువాయిదము. ద్వ. వి.ఆనద్ధము, తోలుకప్పిన వాద్యము: చూ, వీణె.

తోలూడ్చు. వా. అ. క్రి: తోలుకోఁగు, ఒలియు. స. క్రి.—ఒలుచే.

తోలెము. దే. వి: చూ, రూ-తోడెము.

తోవ. దే. వి. 1. కలువ, అం. పదా. 6-43: చూ, పద్మము. 1; 2. కొణిగ, వలభి. అం, భా. ద్వి. పుర. 21: చూ, సదనము. 1.

తోవకము. పా. ఒకానొకవృత్తము. ఉదా.— భ, భ, భ, గగ. 7 యతి. "తోయజలోచన-తోడగుమయ్యా."

తోషణి. అం. తంత్రములు 64 లో నొకటి: చూ, తంత్రములు. [మాన. 23.

తోసము. వై. వి.=:చూ, సంతోషము. సాం.

తోసిరాజు. మి. వి. 1. తొలఁగఁదగిన రాజు విజ. 1, ఆ. 103 (చదరంగమునందలి పరిభాష. దీనిని భాషాంతరమందు షహా అందురు) "తోసిరాజు ఆటకట్టు"; జా. 2. లక్ష్యము చేయకుండుట. [కొట్టివేయు.

తోసివేయు. వా.స.క్రి.1.తీసివేయు; 2.(దావా)

## తౌ

తౌ. దే. అ. క్రి: చూ, రూ-తవు-తగు.

తౌటిపాము. దే. వి. (తౌడు + పాము): చూ, రూ. తవుటిపాము.

తౌడు. దే. వి: చూ, రూ-తవుడు.

తౌర్యత్రికము. సం. వి. అ. న. నృత్తగీతవాద్యములు మూఁడును గూడుట, నాట్యము. (చూ, ఉద్ధతము-చూ, లాస్యము)

తౌలఁబడు. ద్వ. అ. క్రి: చూ, రూ-తవులఁబడు. భార. ఉద్యో. 2, ఆ. 195.

తౌలు. దే. అ. క్రి: చూ, రూ-తగులు. (తవులునకు.—భార. ఆర. 1, ఆ. 211)

తౌలుకొను: చూ, రూ-తవులుగొను. 1-2; దే. పే్రి. 3: చూ, రూ-తవులుకొలుపు. జై. 8, ఆ. 114.

తౌలుచే దే. పే్రి: చూ, రూ-తగులుచే

తౌలువడు. ద్వ. అ. క్రి: చూ, రూ-తవులువడు.

తౌల్యము. సం: వి. అ. వ. సామ్యము: చూ, సమానము. 2. [కటి. చూ, దేశములు.

తౌళవము. అం. ఏఁబదియారు దేశములలోనొ

## త్య

త్యక్తము. సం. విశే. విడువఁబడినది, నిర్వ్యాఢము: చూ, సముజ్ఝితము.

త్యజనము. సం. వి. అ. న. వర్జనము,విడుపు: చూ, విమోచనము. [విసర్జించే.

త్యజించే. సం. స. క్రి. వర్జించే, విడుచే: చూ,

త్యజేతపంతము. సం. విశే. రూ-త్యాజితపంతము. విడిచిపెట్టినది: చూ, హీనము. 3.

## త్యా

త్యాగము. సం. వి. అ. పుం. 1.=తేగ-చౌగము, ఈవి: చూ, వితరణము.

త్యాగరత్నము. సం. వి. అ. న.=చౌగరతనము, చింతామణి: చూ, రత్నము. 1.

త్యాగరాజకృతి. వా. (సంగీతవిద్యను లోకము నకు త్యాగముచేసిన విద్వాంసుఁడను) త్యాగ రాజు చెప్పినకృతి (త్యాగరాజకృతులు పెక్కు గలవు.)

త్యాగి. సం. విశ. (న్. ఈ. న్) 1.=చేగి.దా త: చూ, వదాన్యుఁడు. [సంతము.

త్యాజితవంతము. సం. విశ: చూ, రూ-త్యజేత

త్యాజ్యము. సం. విశ. 1. విడువఁదగినది: చూ, హీనము. 2; వా. వి. 2.విడువఁదగినకాలము; 3. దోషయుక్తమైనకొద్దికాలము; (పంచాం గమునందు ప్రతిదినమును త్యాజ్యముచూపఁ బడును.)

# త్ర

త్రంగ. సం. వి ఆ. స్త్రీ: చూ, ఉద్రంగము.2.

త్రంగము. సం. వి. అ. పుం.—పై.—

త్రంపి. దే. వి: చూ, రూ-తంపి.1.

త్రచ్చన. వై. వి. 1. ఆట: చూ, పరిహాసము; 2. చిలుకుట: చూ, మథనము; 3. చెక్కుట: చూ, చెరువు 1. [-చిలుకు: చూ, మథించే.

త్రచ్చు. వై. స. క్రి.=త్వా, తక్షి. రూ-తరుచే.

త్రచ్చుట. వై. వి. చిలుకుట. ఆం, భా. ద్వి. 265: చూ, మథనము.

త్రప. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సిగ్గు; 2: చూ, అంకులాఁడి; అం. 3. సంచారిభా వములు 33 లో నొకటి. (తనవరుని నామం బుఁబలుకునంబేర్కొని తననెచ్చెలి వినెఁ గదాయని యచ్చోటి మోమువంచె): చూ, సంచారిభావములు.

త్రపిష్ఠుఁడు. సం. విశ. మిక్కిలిసిగ్గుగలవాఁడు. చూ, హ్రీమంతుఁడు. [చూ, దోవ.

త్రపుకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. ములుదోస*:

త్రపులము. సం. వి. అ. న. 1=తగరము: చూ, లోహము. 1; 2. సీసము: చూ, లోహము.1.

త్రపువు. సం. వి ఉ. న. 1.—పై.—, ఉ. న్. న. 2.—పై.— [చూ, దోస.

త్రపుస. సం. వి. ఆ. స్త్రీ. చేఁదుగలదోస*:

త్రపుసము. సం. వి. అ న. రూ-తాత్రపుసము. తగరపుబొమ్మ: చూ, బింబము. 3.

త్రమ్ము. దే. వి. 1. రూ-తుముర-తుమ్ము-దుము-దుమ్ము: చూ, రేణువు. 1; స. క్రి. 2: దుమ్ముచేయు. రాఘ. 1, ఆ. 42.

త్రయము. సం. న. అ. మూఁటిసమూహము. త్రి, త్రికము. తద్విశేషములు.— అం. మూఁడంకములుగలవి — అంతరజాతులు. (శశాది), అంబలు, అక్షులు, అగ్నులు, అను ప్రాసము (అలంకారము), అభిషేకములు, అలంకారములు, అవస్థలు, అవాంతరములు (హరిణాద్యాది), ఆదిశక్తులు, ఆనందములు (మనుష్యానందాది), ఇచ్ఛాదులు, ఈషణ ములు, ఉదయములు (క్షయాది), ఋణ ములు, కటుకములు (త్రికము), కరణములు, కర్తృత్రయము (ప్రకృత్యాది), కర్మలు (కాయికాది), కర్మలు (పుణ్యాది), కర్మలు (ఆగామ్యాది),కవులు,కాండములు,కార్యము లు,కాలములు(ఉదయాది), కాలములు(త్రిప వణము=గ్రీష్మాది), కావ్యదోషములు, కావ్య పాకములు (పాకములు), కావ్యరీతులు (రీతు లు), కుంభకారత్రయము, క్షైత్రస్తవత్రిపుటి, క్రియాకాలములు, క్రియలు, యోగములు, గజజాతులు (జాతులు), గాయత్రీమంత్రత్రి పాదములు, గుణములు (త్రైగుణ్యము), గురువులు, చిత్రమూలాది, జాతకములు (ఏలకులుమొ), జ్ఞానములు, తత్త్వములు, తాపములు, త్రికము (శొంఠిమొ), త్రిదం డము (మనోదండాది 1-2), త్రిదోషములు, దండములు (మనోదండాది),దండలు, దశలు, దీక్షలు, దేవత్రయము, దేవీత్రయము, దేహ

ములు, (లక్షణములకుఁగలిగెడు) దోషములు, ద్విజులు, ధనగతులు, నాడీక్రియలు, నాదులు, నాయకులు (దేవాది), నాయకులు (పతిమొ), నాయికలు, నేత్రములు (జ్ఞానాది), నేత్రములు (భ్రూమధ్యాది), పత్రములు (లవంగపత్ర్యాది), పాపములు, పునర్నవాత్రయము, పురుషులు, పూర్వరాగము (కుసుంభ, నీలి, మంజిష్ఠములు), ప్రకృతులు (శ్లేష్మాది), ఫలములు(త్రికము), బంధనములు, భక్తులు, భేదములు, మండలములు, మతములు, మదములు, మధువులు, ముక్తులు, మూర్తులు, మానములు, యతులు, రాజముఖ్యగుణములు, రాములు, లక్షణాలు (లక్షణములు), లక్ష్యములు, లయలు, లవణములు, లింగములు (స్త్రీలింగాది), లింగములు (శ్రీశైలాది), లోకములు (స్వర్గాది), లోకములు (పృథివ్యాది), వర్గములు, వాసనలు, విధులు, వృత్తులు, వృద్ధులు, వేదములు (త్రయి), వేదస్వరములు, వైద్యశాస్త్రస్కంధములు, వైరాగ్యములు, వ్యంజనములు, వ్యాహృతులు, శక్తులు (జేతనము మొ), శక్తులు (సిద్ధులు) (ఉత్సాహాది), శక్తులు (ఇచ్ఛాది), శక్తులు (జీవనదాత్రిత్వాది), శత్రువుతోడిసంధులు, శాస్త్రములు, శుద్ధులు, సంగములు, సంహితలు, సింహాసనములు, సిద్ధిత్రయము, సుఖములు, సూత్రత్రయము (యజ్ఞోపవీతములోనగునవి), స్థానములు, స్వరములు, స్వాధ్యాయము (వాచికాది) (ఇందుగల పదములకు 'త్రి' చేర్చి యుచ్చరింపవలెను—త్రిమూర్తులు, త్రిలోకములు, త్రిగుణములు మొ.): చూ, మూఁడు అంకములుగలవి.

త్రయరాశికము. పా: చూ, రూ-త్రైరాశికము.

త్రయి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఋగ్యజుస్సామవేదములు (చూ, వేదము): చూ, త్రయము; 2. మూఁటిసమూహము: చూ, త్రయము; 3. ఏనుఁగుకాలిసంకెల: చూ, శృంఖలము. 2; 4. కుటుంబముగల ఆఁడుది: చూ, స్త్రీ; 5. మంచివయస్సుగల ఆఁడుది: చూ, స్త్రీ; అం. 6. ధర్మాధర్మములు తెలిపెడు శాస్త్రము. రాజవిద్యలు నాలుగింటిలో నొకటి: చూ, విద్యలు (చూ, అన్వీక్షకి.)

త్రయీతనువు. సం. వి. ఉ. పుం: చూ, సూర్యుఁడు.

త్రయీధర్మము. సం. వి. అ. పుం. వేదవిహితధర్మము.

త్రయీశిత. అం. ఏకవింశతి స్థానకములలో నొకటి: చూ, ఏకవింశతి స్థానకములు.

త్రయోదశము. సం. స. పదుమూఁడవది.

త్రయోదశి. సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు పదుమూఁడవతిథి: చూ, తిథులు-తిథి; 2. పదుమూఁడు తంతులుగల పరివాదిని యను వీణె: చూ, వీణె; విణ. 3. పదుమూఁడవది; అం. 4. తతవాద్యములు ఇరువదింటిలో నొకటి: చూ, తతవాద్యములు; అం. 5. (శుక్లపక్ష-కృష్ణపక్ష) తిథులుపదునేనింటిలో నొకటి: చూ, తిథులు.

త్రవు. దే. స. క్రి: చూ, రూ-త్రవ్వు. (పుట్టుపూర్వోత్తరములనెత్తు. భార. ఉద్యో. 1. ఆ. 311)

త్రవుకోల. దే. వి: చూ, రూ-త్రవ్వుకోల.

త్రవ్వ. దే. వి. రెండుసోలలు: చూ, రూ-తవ్వ.

త్రవ్వటము. దే. వి. త్రవ్వట. కళా. 4, ఆ. 78.

త్రవ్వితలకెత్తుట. జా. నిశ్చయముగా నిచ్చుట. హెచ్చుగా నిచ్చుట, అమితలాభము గలిగించుట. "కొమరులుపుట్టి తమకేమోయట్టె త్రవ్వితలకెత్తెదగను చిత్తంబుతో" (ధర్మజ రాజ సూయము); "తమకునేమి త్రవ్వితలకెత్తి రమరులీ, యుర్విమనుజులేమి యొసఁగరైరి." (వైజయంతీ విలాసము)

త్రివ్వితలపోశికొనుట. జా. పూర్వపుసంగతులను మరలజ్ఞప్తికిఁదెచ్చుకొని యదియే యాలోచించుట." "లేనిపోనివి త్రివ్వితలపోశికొననేల." (ధర్మజరాజసూయము.)

త్రివ్వు. దే. స. క్రి. రూ-త్రివు- త్రివ్వటించు 1. ఖననముచేయు; 2. ఖండించు: చూ, సెలగు; 3. పుట్టు పూర్వోత్తరగములసెత్తు; 4. ప్రస్తావనకుఁదెచ్చు; వా. 5. (మొక్కలకు గొప్పలు) త్రివ్వు; 6. (కొంపలు కట్టుటకును తీయుటకును గోతులు) త్రివ్వు.

త్రివ్వుకోల. దే. వి. రూ-త్రివుకోల-తవుకోల-తవ్వుగోల: చూ, ముద్గరము. [వాఁడు.

త్రివ్వువాఁడు. వా. విణ: చూ, రూ-త్రివ్వెడు

త్రివ్వెడువాఁడు. వా. విణ. రూ-త్రివ్వువాఁడు (సం. వ).—ఖనకుఁడు, ఖాతకుఁడు.

త్రిసకము. సం. వి. అ. న. గడ్డిపరక: చూ, తృణము. 1. [ము. 1.

త్రిసము. సం. విణ తిరుగునది: చూ, వలమాన

త్రిసరము. సం. వి. అ. పుం. రూ-తసరము. పంటెకఱ్ఱ, నూలుచుట్టుట (అనికొందఱు): చూ, మగ్గము.

త్రిసరేణువు. సం. వి. ఉ. స్త్రీ. 1. సంజ్ఞాదేవి; పుం. 2. ముప్పదిపరమాణువుల కొలఁది.

త్రిస్త. అం. సంచారీభావమునఁబుట్టిన దృష్టులు 20 లో నొకటి: చూ, సంచారీభావమునఁబుట్టినదృష్టులు. [ము.

త్రిస్తము. సం. విణ. భయపడినది: చూ, భీత

త్రిస్తరి. దే. వి. ఆట: చూ, పరిహాసము.

త్రిస్తరించు. దే. అ. క్రి. పరిహాసమాడు: చూ, పిసాళించు. [వెఱపరి.

త్రిస్నువు. సం. విణ. భియపడువాఁడు: చూ,

త్రిస్న. దే.వి.వేదాధ్యయనముచేయునపుడునోట నుండి రాలెడు తుంపర, బ్రహ్మబిందువు: చూ, ప్రిస్న.

# త్రా

త్రాఁచు. దే, వి. రూ-తాఁచు. పడగదారి: చూ,సర్పము. (త్రాఁచులలో భేదములు-నల్లత్రాఁచు, తెల్లత్రాఁచు,గోదుమత్రాఁచు. మొ.)

త్రాగు. దే. స. క్రి: రూ-త్రావు, ఆను, ఆరగించు, కుడుచు-రూ-కుడ్చు, క్రోలు, త్రెక్కొను, నిముడు. (సం. వ.)— అనుతర్షించు.

త్రాగుఁబోతు. వా. వి. కల్లు సారాయి బ్రాంది లోనగువాని నెల్లప్పుడు పానముచేయువాఁడు. [నము. 1.

త్రాగుడు. దే. వి. రూ-త్రావుడు: చూ, పా.

త్రాడు. దే. వి. 1. కిరణము: చూ,హాయనము. 2; 2. రూ-తాడు. పేనినదారము, పాశము: చూ, సూత్రము. 1; 3. తాడి. *. సాంబ. స్థా. 3: చూ, శ్రీతాళము; 4. రూ-తాడు. చేరు: చూ, సూత్రము. 1; వా. 5. మంగళసూత్రము. "నాత్రాడుగట్టిదిగాన సాభర్త 99 ఏండ్లు జీవించెను." (బ. త్రాడులు-త్రాళులు—త్రాళ్లు.)

త్రాడుతాలుపు. దే. వి. పాశి. అచ్చ. సుం. కాం. 41: చూ, వరుణుఁడు. 1.

త్రాడుబారుట. జా. దృఢత్వమునొందుట; సముద్రేశ్యము లేకుండుట. "తావకాపరాధములకంతంబుగలదె త్రాడు బారెడు దౌష్ట్యంబుఁదవులుకతన." (శ్రీనివాస విలాసము)

త్రాడువడు. ద్వ. అ. క్రి. 1. కృశించు: చూ, సొటసొటవోవు; 2. దాగమగు. [శక్తి. 1.

త్రాణ. వై. వి.=ద్రవిణమ్. బలము: చూ,

త్రాణము. సం. వి. అ. న. 1. కలుఁగానుగు*: చూ, వార్షికము. 1; 2. కాపు: చూ, రక్షణము; విణ. 3. రూ-త్రాతము. కావఁబడినది: చూ, రక్షితము.

త్రాత. సం. వి. ఋ. పుం: చూ, రక్షకుఁడు.

త్రాతము. సం. విణ: చూ, రూ-త్రాణము. 3.

త్రాపుషము. సం. విణ. త్రపువుచేత చేయఁబడినది. సము

త్రాపుసము. సం. వి. అ న: చూ, రూ-త్రపు

త్రాయంతి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, త్రాణము. 1. *; 2.=తాయి. తల్లి: చూ, మాత 1; విణ. 3. కావఁబడుచుండునది: చూ, రక్షితము. [ము. 1. *

త్రాయమాణ. సం. వి. ఆ. స్త్రీ: చూ, త్రాణ

త్రావణ. అం. 1. పంచమజభాషలు పదిలో నొకటి: చూ, పంచమజభాషలు (చూ, భాష. 1.) ; 2. భిన్నషడ్జకజభాషలు 17 లో నొకటి: చూ, భిన్నషడ్జకజభాషలు (చూ, భాష. 1.) [ఉద్యో. 4, ఆ. 195.

త్రావు. దే. స. క్రి: చూ, రూ-త్రాగు. భార.

త్రావుడు. దే. వి: చూ, రూ-త్రాగుడు.

త్రాసము. సం. వి. అ. పుం. 1. భయము: చూ, వెఱపు; 2. మణిదోష విశేషము: చూ, రత్నము. 1; అం. 3. సంచారీభావములు 33 లో నొకటి. (చిత్తరువునందు వ్రాసిన మన్మథునిం గాంచి యయ్యింతి బెదరుచూపులతో దవ్వైనం బోవసాఁగెను): చూ, సంచారీభావములు.

త్రాసు. దే వి: రూ-తరాజు-తరాసు. (సం. ప)— ఆరాచి, ఏపణి, తుల, త్ర్యంకటము, నారాచి. తద్వి.-తక్కెడకు.-తక్కెడ— రూ-తక్కెడి-తక్కెడ, దడ. (సం. ప)— ధటము. పెద్దతక్కెడకు.— కాటా.

త్రాసురాశి. ద్వ. వి. తులారాశి: చూ, రాశి.1.

త్రాళ్ళరాశిగాఁడు. ద్వ. వి: ఎలికె: చూ, మూషికము.

# త్రి

త్రి. సం. స.=తీ: చూ, మూఁడు.

త్రింశత్తు. సం. స. త్. స్త్రీ.1: ముప్పది;అం. 2: చూ, ముడ్డిపూస.

త్రింశము. సం. స. ముప్పదవది.

త్రింశాంశ. అం. (త్రింశాంశము) 1. షోడశవర్గునందొకటి. (లగ్నమును 30 సమభాగములు చేయుటకే త్రింశాంశయని పేరు. త్రింశాంశకనుఁగొనవలసిన గ్రహమే రాశియందెన్నవభాగమునందున్నదో కనుఁగొనవలెను. బేసిరాసులయిన మేష, మి, సిం, తు, ధ, కుంభములయందు గ్రమముగా నీదిగువ వ్రాసిన భాగములకు కుజ, శని, గు, బు, శుక్రులు త్రింశాంశాధిపతులగుదురు.(అనఁగా కు5, శ5, గు8, బు7, శు5=భాగములు 30 సరిరాసులయిన వృషభ, కర్క, కన్యా, వృశ్చి, మక, మీనములయందు వరుసగా నీక్రిందిభాగములకు శుక్ర, బు, గు, శ, కుజులు త్రింశాంశాధిపతు లగుదురు. అనఁగా శు5, బు7, గు8, శ5, కు5=భాగములు30): చూ, షోడశవర్గు; అం. 2. వర్గములు ఆఱింటిలో నొకటి: చూ, వర్గములు. [రాట్నము.

త్రిక. సం. వి. ఆ. స్త్రీ నూతిగిరక: చూ,

త్రికంటకము. సం. వి. అ. పుం. 1: చూ, ములుజెముడు*; 2. పెద్దపల్లేరు*: చూ, పల్లేరు; 3. లఘుగర్గము, ఏనుఁగుపల్లేరువంటి చేఁప: చూ, మత్స్యము. 1.

త్రికకుత్తు. సం. వి. ద్. పుం. 1. త్రికూటాద్రి: చూ, పర్వతము; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 3. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజకము. 1.

త్రికటుకము. అం. సాంటిపిప్పిళ్ళిమిరియాలు: చూ

త్రయము. (గళరోగగుల్మ పీనసములనుహరిం చి దీపనపాచనశక్తి నిచ్చును.)

త్రికటువు. సం. వి. ఉ. న.—వై.—

త్రికము. సం. వి. అ. న. 1.=తిక. మూఁటి సమూహము: చూ, త్రయము. 1; 2.=తిక ము-రూ-టికను: చూ, ముడ్డిపూస; 3: చూ, త్రికటుకము; 4. కరక తాడి ధ్యుసిరికలు: చూ, త్రయము. 2; 5. మూఁడుదారులు కలయుచోటు: చూ, మార్గము. 1; పా. 6. షష్ఠాష్టమవ్యయములు; 7 కావ్యలక్షణ మున.— సంఖ్యాబద్ధమగు ముక్తకాదికముల లోనొకటి: చూ, మహాకావ్యము. (చూ, దండకము. 7.)

త్రికరణములు. అం. మనస్సు, వాక్కు, కాయ ము. (చూ, త్రయము)

త్రికావర్తి. అం. అశుభావర్తములలో నొకటి: చూ, అశుభావర్తములు [బాణము. 1.

త్రికాష్ఠి. సం. వి. ఇ. న.=త్రిక్కుటి: చూ,

త్రికూటము. సం. వి. అ. న. 1. ఇందుప్పు: చూ, లవణము. 1; పుం. 2: చూ, త్రికకృత్తు. 1.

త్రికోణము. సం. వి. అ. న. మూఁడుమొనలు కలసినరూపము, త్రిభుజము, ముక్కోణ ము: చూ, కోణము, కోణమానము.

త్రికోణములు. పా. జన్మలగ్నమునకు 5—9 రాసులు త్రికోణములు అనఁబడును. వీటికి కోణములనియు పేరుగలదు.

త్రిక్క. దే. వి: చూ, రూ-తిక్క. 1—2; దy. 3. వినార్థకము: చూ, వినా.

త్రిక్కటి. వై. వి.=: చూ, త్రికాష్ఠి.

త్రిక్కు. వై. వి. 1=తక్కు. మోసము: చూ, వంచన; దే. వి. 2. చిక్కు, బాధ: చూ, శోకము; అ. క్రి. 3. తక్కు, తప్పు, గెంటు వడు: చూ, మిడివోవు.

త్రిగతము. పా. సూత్రధార నటీమారిషులు ముగ్వురు సంభాషించుట (ఇదియుంబూర్వ రంగాంగమే)

త్రిగర్త. సం. వి. ఆ. స్త్రీ: చూ, అంకులాఁడి.

త్రిగర్తము. సం వి. ఉ. పుం. త్రిగర్తదేశము: చూ, దేశము. [*. పూ, సాలపర్ణి.

త్రిగుణ. సం. వి. ఆ. స్త్రీ. మయ్యాకుపొన్న

త్రిగుణములు. అం: చూ, త్రయము, గుణములు.

త్రిగుణాకృతము. సం. విణ. మూఁడుచాళ్లుదు న్నినది (పొలము): చూ, భూమి. 1.

త్రిఘటము. సం. వి. అ. పుం.=తెగడ*: చూ, సర్వానుభూతి.

త్రిజాతములు. (త్రిసుగంధములు.) అం. ఏల కులు, లవంగాలు, దాల్చినచెక్క. (వాతవి కారము కఫరోగము విషవికారము వీనినిహ రించి దీపనపాచనశక్తినిచ్చి శుక్లవృద్ధిని కలి గించును): చూ, త్రయము.

త్రిణత. సం. వి. ఆ. స్త్రీ. రూ-తృణత. 2.

త్రితయము సం. స: చూ, త్రి.

త్రిదండము. అం. పుం. 1. మనోదండము, వా గ్దండము, కర్మదండము అను మూఁడుదండ ములుగల సన్యాసాశ్రమము: చూ, త్రయము; అం. న. 2. మనోదండము, వాగ్దండము, క ర్మదండము: చూ, త్రయము.

త్రిదండి. సం. వి. న్. పుం. మనోదండ, వాగ్దం డ, కర్మదండములను మూఁడుదండములుగల సన్యాసి: చూ, ముని. 1.

త్రిదశాయుధము. సం. వి. అ. న. ఇంద్రుని వజ్రాయుధము: చూ, బాణము. 1. [ర్గము.

త్రిదశాలయము. సం. వి. అ. పుం: చూ, స్వ

త్రిదశుఁడు. సం. వి. అ. పుం. దేవత: చూ, వేలుపు. [చూ, నది.

త్రిదివ. సం. వి. ఆ. స్త్రీ. త్రిదివ అనుఏఱు:

త్రిదివము. సం. వి. అ. పుం: చూ, స్వర్గము.

త్రిదివేశుఁడు. సం.వి.అ. పుం: చూ, త్రిదశుఁడు.

త్రిదోషజము. అం. ఏనుఁగుయొక్క త్రిదోష జనితజ్వరము. (ఇవిమూఁడు.— పిత్తజ్వరము, పాలకము, కూటపూర్వము అనునవి)

త్రిదోషము. అం. 1. వాతపిత్తశ్లేష్మములు: చూ, త్రయము; 2. లక్షణములకు గలిగెడివి - అతివ్యాప్తి, అవ్యాప్తి, అసంభవము: చూ, త్రయము.

త్రిద్యుస్పృక్కు. సం. వి. క్. పుం. మూఁడు వారములు కూడినతిథి, అవమము: (చూ, తిథి. 5.) చూ, వారము.

త్రిధాముఁడు. సం. వి. న్. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 3: చూ, శివుఁడు; 4: చూ, యముఁడు; 5. గణపతి: చూ, వినాయకుఁడు. 1. [తెనుఁగు.

త్రినగము. సం. వి. అ. పుం.=తెనుఁగు: చూ,

త్రినేత్రక్రియ. అం. క్రియాంగములు పండ్రెండింటిలో నొకటి (చూ, అంగము 9): చూ, క్రియాంగములు.

త్రినేత్రచూడామణి. సం. వి. ఇ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

త్రిపతాకము. సం. వి. అ. న. 1. మూఁడు రేఖలుగలనొసలు; పుం. 2. అభినయహస్త విశేషము. (బొటనవ్రేలినివంచి చూపుడు వ్రేలి మొదటఁగూర్చి యుంగరపువ్రేలిని వంచి కడమవ్రేళ్ళను జాఁచిపట్టినది); అం. 3. అసంయుతహస్తములు 45 లో నొకటి: చూ, అసంయుతహస్తములు.

త్రిపథగ. సం. వి. ఆ. స్త్రీ. గంగానది, ముత్రోవదిమ్మరి: చూ, నది.

త్రిపద. పా. 1. ఒకానొకవృత్తము. ఒక్కొక్క పాదమునందు నాలుగు ఇంద్రగణములుగలిగి మూఁడవగణాద్యక్షరము యతిగాఁగలవృత్తము: చూ, వృత్తము. 1; 2. చిత్రకవిత్వమునందొకటి. ఉదా.—"దేవమునివంద్య గోవింద-దితిజహరణ, పుండరీకాక్షయ వ్యక్త-పుణ్యపురుష, యమరసన్నుతగోపాల-హరిముకుంద, దేవయవ్యక్త హరియనాఁ-దిపదయయ్యె.". చూ, వృత్తము. 1.

త్రిపది. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగుకాలిసంకెల: చూ, శృంఖలము. 2.

త్రిపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, సాలపర్ణి.*

త్రిపాత్తు. సం. వి. ద్. పుం: చూ, విష్ణువు. 1.

త్రిపుండ్రకము. సం. వి. అ. న. నొసటనుంచిన విబూదిలోనగు వాని మూఁడురేఖలు; త్రిపుండ్రము.

త్రిపుండ్రము. సం. వి. అ. న.—పై—

త్రిపుట. సం. వి. ఆ. స్త్రీ. 1. చిట్టేలకి *: చూ, పత్రిల; 2. తెల్లతెగడ*: చూ, సర్వానుభూతి; 3: చూ, మల్లె*; 4: చూ, బొల్లిబూసర*; అం. 5. సూళాదిసప్తతాళములలో నొకటి (రూ-త్రిపుటము.): చూ, సూడకములు. (ఇదెసప్తతాళములలో నొకటి: చూ, తాళములు, తాళము. 2.): చూ, స్వరము. 2.

త్రిపుటము. సం. వి. అ. పుం. 1. ఏడక్షరముల కాలము: చూ, త్రిపుట. 5; 2. తీరము: చూ, రోధస్సు; 3. నాడి: చూ, నరము.(1).

త్రిపుటీఫలము. సం. వి. అ. న. ఆముదము *: చూ, వ్యాడంబకము. [శివుఁడు.

త్రిపురదహనుఁడు. సం. వి. అ. పుం: చూ,

త్రిపురము. సం. వి. అ. న. 1. మయునిచేనిర్మింపఁబడిన మూఁడుపురములు: చూ, దేశము; పుం. 2: చూ, బంగి.*

త్రిపురాంతకుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు. (ఇతనికి త్రిపురసంహారమపుడు తేరు భూమి, చక్రములు సూర్యచంద్రులు, గుఱ్ఱములు వేదములు, చాపము మేరువు, నారి శేషుఁడు, బాణము విష్ణువు.అయ్యెను.)

త్రిపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. నల్లతెమ్మెత్త*: చూ, హాలాపుష్పము. [విహారము. 1.

త్రిప్పట. దే. క్రి. రూ-త్రిప్పు-త్రిమ్మట: చూ,

త్రిప్పరి. దే.విశే. (త్రిప్పు + అరి.)రూ-త్రిమ్మరి-త్రిమ్మరీఁడు-దిమ్మరి: చూ, దిమ్మరీఁడు.

త్రిప్పికొను. దే. అ. క్రి. 1. తిరిగికొను: చూ, సటిల్లు; ప్రే. 2: త్రిప్పికొలుపు.

త్రిప్పియాడు. దే. ప్రే. (త్రిప్పి + ఆడు) తిరుగఁజేయు, త్రిప్పు, మలపు. భార. శల్య. 1, ఆ. 317: చూ, ముంచు.(స్వార్థమునందు.)

త్రిప్పు. దే. వి. 1. తిరుగుడు. లక్ష్మి. 5, ఆ 172: చూ, విహారము. 1; ప్రే. 2: చూ, త్రిప్పియాడు. జై. 5, ఆ. 173.(తల త్రిప్పు, ఒడలు త్రిప్పు, గానుగ త్రిప్పు, చక్రము త్రిప్పు ఇత్యాదులూహ్యంబులు.)

త్రిప్పుడుత్రాడు. దే. వి: చూ, తిరుగుడుత్రాడు.

త్రిప్పుత్రాడు. దే. వి: చూ, తరిత్రాడు.

త్రిప్పుళ్ళు. వా. వి. బ. 1. తిరుగుటలు;2:చూ, బాలక్రీడ.

త్రిప్రాస. పా. హ్రస్వాక్షరమున కవ్వలనొకటి రెండక్షరములు. తక్కిన పాదములందుఁ గూడఁగూర్చి చెప్పినచో వానిని ద్విప్రాస, త్రిప్రాసములందురు. ఉదా.-"భారవిసకల కలా శోభారవి." "కుందమ్ములు చెలి రద ముల కుందమ్ములు." తద్విశేషాంశములు.- నాల్గక్షరములు వచ్చినది చతుఃప్రాస; సంయుక్తాక్షరములనేకములున్నది దుష్కర ప్రాస. ఉదా. "అస్త్రంబులతో నతని శి | రస్త్రాణముడుల్చి";విశేషణాంత్య నియమము గలది అంత్యప్రాస. ఉదా.—"రామ, మ హోద్దామ ధామ, రాజలలామా." ర, ఋ; ల, ళ, డ; ద, థ; న, ణ; ఇవిసరియైన ప్రయోగంబులం జొప్పట్టు టంబట్టి విశేషప్రాస లయ్యె. ఉదా.—కం. "అబుషి పుత్రుఁడు

గట్టిన | చీరలు మృదులములు శోభికలంజేలిన యా|బాలికలంజూచి .....చిలుకలు గూసిన చెడ ధ్వయ | పడుమేన్నది......అదగముత బాలుని సం | బోధనగాఖించ ..పోనుర్యో ముడేసిన' ప్రాయింబాయింక." (చూ,ప్రాస యతి)

త్రిఫల. సం. వి. ఆ. స్త్రీ. రూ-త్రిఫల-త్రిఫలి. 1. కరకతాడి యుసిరికలు: చూ, త్రియము; 2. ద్రాక్షాకాశ్మర్య ఖర్జూరఫలములు: చూ, త్రియము; 3 జాజికంగపూగ ఫలములు: చూ, త్రియము.

త్రిఫలములు. అం. కరకతాడి ఉసిరికలు: చూ, త్రియము. [కటి: చూ, పరిచారకులు.

త్రిబాహువు. అం. పరిచారకములు 32 లో నొ

త్రిభంగి. పా. 1. మాలికావృత్తములలో నొకటి. న, న, న, న, న, న, స, స, భ, మ, స, గ. 2—10—18 అక్షరములు ప్రాసయతి ము మ్మాఱు. "వెరమనిచెడు దొర, బిసరుహాన యనయ, నిసతము వేడ్కఁ భజంతునువ్వినుతింతు న్భక్తిఁదలంతున్.": చూ, వృత్తము. 1; అం. 2. జన్యతాళములలో నొకటి: చూ, జన్యతాళములు. [చూ, సర్వాఙ్గభూతి.

త్రిభండి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లతెగడ*:

త్రిభద్రికము. సం. వి. అ. న. రతి: చూ, సంయోగము.

త్రిభద్రము. సం. వి. అ. న. 1.—పై.—;అం. 2. చిత్రవర్ణములు 30 లో నొకటి: చూ, చిత్రవర్ణములు. [బము.

త్రిభిన్నపత్రము. పా: చూ, చిక్కుడుకుటుం

త్రిభిన్నము. అం. 1. జన్యతాళములలోనొకటి: చూ, జన్యతాళములు;2.గమకములు 15 లో నొకటి: చూ, గమకములు.

త్రిభుజము. పా. త్రికోణము: చూ, కోణము.

త్రిముఖ. సం. వి. ఆ. స్త్రీ. బుద్ధునితల్లి. చూ, బుద్ధుఁడు. 1.

త్రిమూర్తి. సం. వి. ఇ. పుం. 1. బ్రహ్మ విష్ణు మహేశ్వరులను అను పేర్లుగల మూఁడురూపములు గలవాఁడు, 2: చూ, బుద్ధుఁడు. 1

త్రిమూర్తులు. అం. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు.

త్రిమ్మట దే. వి 1· చూ, రూ-త్రిప్పట; 2. ఆపద: చూ, విపత్తు.

త్రిమ్మటకాఁడు. దే. విణ: చూ, త్రిప్పరి. భార. ఉద్యో. 4, ఆ. 273.

త్రిమ్మరి. దే. విణ.—పై—

త్రిమ్మరీఁడు. దే. విణ. (త్రిమ్మరి + ఈఁడు) —పై—వసు. 3, ఆ. 137.

త్రిమ్మరు. దే. అ. క్రి. 1: చూ, సంచరించు; స. క్రి. 2. చుట్టివచ్చు. భార. అర. 3, ఆ. 23: చూ, వలగొను.

త్రియంబకుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-త్ర్యంబకుఁడు. (వాడుక)

త్రియామ. సం. వి. ఆ. స్త్రీ. 1. రాతిరి: చూ, రాత్రి; 2. పసుపు: చూ, వర్ణము. 6; 3. యమునానది: చూ, నది. [రజస్వల.

త్రిరాత్ర. సం. వి. ఆ. స్త్రీ. ముట్టుది: చూ,

త్రిరాత్రకృచ్ఛ్రము. పా. మూఁడుదినము లుపవసించుట: చూ, కృచ్ఛ్రము.

త్రిరాత్రము. సం. వి. అ. న. 1. మూఁడురాత్రులు: చూ, రాత్రి; పుం. 2. ఒకానొక యాగము: చూ, యజ్ఞము; 3. పట్టణమునందలి వెదురుపొద.

త్రిరేఖప్రోధి. అం. చిత్రవర్ణములు 30 లో నొకటి: చూ, చిత్రవర్ణములు.

త్రిరేఖాన్వితగ్రీవ. పా. రాజుభార్యయయ్యెడు మగువకు గుఱుతు: చూ, లక్షణము. 1.

త్రిలక్షణములు. అం. జహల్లక్షణము, అజహల్లక్షణము, జహదజహల్లక్షణము.

త్రిలింగము. సం. వి. అ. పుం. 1.=తెలుఁగు· చూ, తెనుఁగు; అం. 2. ఏఁబదియాఱుదేశములలో నొకటి: చూ, దేశము.

త్రిలింగములు. అం. స్త్రీలింగ పుంలింగ నపుంసక లింగములు. (3)

త్రిలోకములు. అం. స్వర్గ మర్త్య పాతాళములు.

త్రిలోకి. సం. వి. ఇ. పుం: చూ, త్రైలోక్యము.

త్రిలోచన. సం. వి. ఆ. స్త్రీ. బౌద్ధదేవి: చూ, స్వాహా. 2

త్రిలోచనుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు. (ఇల్లుతిరిసేతుగ్రీఁడు)

త్రివత్సము. సం. వి. అ పుం. మూఁడేండ్ల కోడెదూడ: చూ, వృషభము. 1.

త్రివర్గము. సం. వి. అ. పుం. 1. ధర్మార్థ కామములు: చూ, త్రయము; 2. సత్వరజస్తమములు: చూ, త్రయము; 3. క్షయస్థానవృద్ధులు: చూ, త్రయము; 4. త్రికటుకములు: చూ, త్రయము; 5. త్రిఫల: చూ, త్రయము.

త్రివర్ణము. అం. ఆరోహితవర్ణగతాలంకారము లు 12 లో నొకటి: (చూ, అలంకారములు) చూ, ఆరోహితవర్ణగతాలంకారములు.

త్రివిక్రమాయనమః. అం. (త్రివిక్రమః=త్రిలోకాన్ విశేషేణ క్రామతి=వ్యాప్నోతి) సకలజగత్తును వ్యాపించియుండు వస్తువుకో అను నమస్కారము: చూ, ఓమ్.

త్రివిక్రము. అం. ఉత్తానకరణబంధములు 41లో నొకటి: చూ, ఉత్తానకరణబంధములు.

త్రివిక్రముఁడు. సం. వి. అ. పుం. మూఁడు లోకములను మూఁడుఅడుగులుగా కొలిచిన విష్ణువు: చూ, విష్ణువు. 1.

త్రివిష్టపము. సం. వి. అ. న: చూ, స్వర్గము.

త్రివృత. సం. వి. ఆ. స్త్రీ.=తెగడ. రూ-త్రివృత్తు. తెల్లతెగడ*: చూ, సర్వానుభూతి.

త్రివృత్తు. సం. వి. త్. స్త్రీ.=—పై.—

త్రివేణి. సం. వి. ఈ. స్త్రీ. గంగ: చూ, నది.

త్రివేదుండు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు

త్రిశంకువు. సం. వి. ఉ. పుం. 1. ఒకానొక రాజు: చూ, రాజు. 1; 2. పిల్లి: చూ, మార్జాలము; 3. మిడుత: చూ, శలభము.

త్రిశంకుజుఁడు. సం. విశే. హరిశ్చంద్రమహారాజు: చూ, రాజు. 1.

త్రిశరణుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు. 1

త్రిశిఖము. సం. వి. అ. న. 1. త్రిశూలము: చూ, ముమ్మొనవాలు; 2. సిగదండ: చూ, భూషణము. 2.

త్రిశిఖుఁడు. సం. వి. అ. పుం. త్రిశిఖుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

త్రిశిరఃపురి. సం. వి. ఈ. స్త్రీ = తిరిచినాపల్లె. ఒకపట్టణము: చూ, దేశము.

త్రిశిరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

త్రిశూలము. సం. వి. అ. న. 1: చూ, త్రిశిఖము. 1; అం. 2. ముప్పదిరెండాయుధములలో నొకటి. (ముమ్మొనవాలు) : చూ, ముప్పదిరెండాయుధములు: (చూ, బాణము. 1); 3. అసంయుతహస్తములు 45 లో నొకటి : చూ, అసంయుత హస్తములు; 4. దిక్పాలాయుధములు 8 లో నొకటి: చూ, దిక్పాలాయుధములు. [చూ, బంగి.

త్రిశూలిని. సం. వి. ఈ. స్త్రీ. గంజాయి *:

త్రిశృంగము. సం. వి. అ. పుం. పరికెగడ్డ: చూ, శృంగాటకము. 2.

త్రిశ్రము. అం. తాళజాతులైదింటిలో నొకటి: చూ, తాళజాతులు.

త్రిషవణము. అం. 1. మూఁడుసవనములు (ప్రాతస్సవనము, మధ్యందినసవనము, సాయంసవనము; (చూ, త్రియము) : చూ, సవనము; 2. మూఁడుకాలములు: చూ, త్రియము.

త్రిష్టుప్. సం. వి. ప్. స్త్రీ. రూ-త్రిష్టుకు-త్రిష్టుభము. 11 వ ఛందస్సు : చూ, ఛందస్సులు.

త్రిసంధ్యము. సం. వి. అ. న. పూర్వాహ్ణమధ్యాహ్నాపరాహ్ణసంధ్యలు: చూ, సంధ్యలు.

త్రిసర. సం. వి. ఆ. స్త్రీ. నువ్వులు బియ్యము ఉద్దులుపోసిచేసిన పులగము: చూ, పాయసము. (1)

త్రిసీత్యము. సం. విశే. మూఁడుచాళ్ళు దున్నినది (పొలము) : చూ, భూమి. 1.

త్రిసూత్రము. సం. వి. అ న 1. బ్రహ్మసూత్రము: చూ, సూత్రము. 1; పుం. 2. వజ్రమువలె ఆఱురేఖలుగల వైడూర్యము: చూ, రత్నము. 1.

త్రిస్థానగమకప్రౌఢి. అం. సుగుణములు 28లో నొకటి: చూ, సుగుణములు.

త్రిస్రోతస్. సం. వి. స్. స్త్రీ. 1. (మూఁడు ప్రవాహములుగలది) గంగానది: చూ, నది; 2. ఒకానొకనది: చూ, నది.

త్రిస్వరములు. అం. ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము. (3): చూ, త్రియము.

త్రిస్వరయుక్తరాగములు. అం. సామికములు: చూ, రాగములు.

త్రిహల్యము. సం. విశే: చూ, త్రిసీత్యము.

త్రిహాయణి. సం. వి. ఈ. స్త్రీ. మూఁడేండ్ల పెయ్య: చూ, ధేనువు.

## త్రు

త్రుంగు. దే. అ. క్రి. 1. చచ్చు. సాంబ. మా. 36: చూ, మరణించు; 2. తునుకలగు. భార. ద్రో. 5, ఆ. 339: చూ, వ్రక్కలౌ; 3: చూ, నశించు. [ద్వి. 225.

త్రుంగుట. దే. వి: చూ, మరణము. ఆం, భా.

త్రుంగుడు. దే. వి. 1. పరిక్షయము: చూ, సం వర్తము. 1; 2. నాశము: చూ, సత్తె.

త్రుంగుడువడు. ద్వి. అ. క్రి: చూ, నశించు.

త్రుంచు. దే. స. క్రి. 1. చంపు. అం, భా. తృ. 123: చూ, సంహరించు; ప్రే. 2. తును కలుచేయు; 3. చంపు: చూ, సంహరించు. 4. ఉత్తరించు: చూ, భేదిల్లు.

త్రుంచుట. దే. వి. హింస. అం, భా. ద్వి. 224: చూ, వధము.

త్రుంపు. వై. వి. = త్వష్ట. తునుక. రూ- త్రుంపుడు. జై. 5, ఆ. 192: చూ, శకలము. 4. (దేశ్యమని శ. ర.) [శ. ర.)

త్రుంపుడు. వై. వి. = —పై.— (దేశ్యమని

త్రుక్కు. దే. వి. 1. త్రుళ్లు, గర్వము: చూ, హంకారము; 2. చిలుము: చూ, లోహము. 1.

త్రుటనము. సం. వి. అ. న. తెగుట, చచ్చుట: చూ, మరణము.

త్రుటి. సం. వి. ఇ. స్త్రీ. 1. లఘ్వక్షరము యొక్క చతుర్థభాగోచ్చారణము చేయు నంతటి కాలము: చూ, తాళము; 2. ఇంచుక: చూ, స్వల్పము; 3: చూ, సంశయము; 4. చిట్టేలకి *: చూ, పత్రిల.

త్రుటితము. సం. విణ. తెగినది: క్రోధము.

త్రుట్టియ. దే. వి. రూ- త్రుట్టె. వర్గము: చూ, సమూహము.

త్రుట్టె. దే. వి. —పై.— (త్రుట్టెలుగట్టి= గుమిగూడి) పాండు. 5, ఆ. 246.

త్రుప్పు. దే. వి. 1. రూ- తుప్పు. ఇనుము మీఁది మురికి. పాండు. 1, ఆ. 182: చూ, లోహము. 1; 2. రుచిలేమి. స్వా. 2, ఆ. 11: అరుచి, అరోచకము.

త్రుప్పుడు. దే. వి. పశుపక్ష్యాదులమేని రోమము, ఉన్ని. భార. విరా. 5, ఆ. 233; జై. 1, ఆ. 45: చూ, వెండ్రుక. 1.

త్రుమ్మ. దే. వి. రూ- తుమురు- త్రుమ్మ. దుమారము, ధూళి: చూ, రేణువు. 1.

త్రుస్సు. దే వి. నీళ్లుచిమ్ముటయందవగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ

త్రుళుమింత. వా. వి. పెనుగుట: రూ- త్రుళ్ళుమింత- త్రుళ్ళగింత. [ఘించు.

త్రుళ్ళగించు. దే. అ. క్రి. ఎగురు: చూ, లం

త్రుళ్లగింత. దే. వి: చూ, రూ- త్రుళుమింత.

త్రుళ్లడంచు. దే. స. క్రి. చంపు: వేం. అం. 52: చూ, సంహరించు.

త్రుళ్ళాట. వా. వి. క్రీడ: చూ, విలాసము. 1.

త్రుళ్లింత. దే. వి. 1. ఎగిరిపాటు: చూ, విజృంభణము; 2. గర్వము: చూ, హంకారము.

త్రుళ్ళియాడు. దే. అ. క్రి. 1. ఎగిరిపడు: చూ, లంఘించు; 2. గర్వించు: చూ, హంకరించు. (స్వార్థమునఆడు)

త్రుళ్ళు. దే. వి. 1. గర్వము: చూ, హంకారము; 2. ఎగిరిపాటు: చూ, విజృంభణము; అ. క్రి. 3. గర్వించు: చూ, హంకరించు; 4. ఎగిరిపడు: చూ, లంఘించు; 5. చచ్చు. సాంబ. మాన. 33: చూ, మరణించు.

త్రుళ్లుంబోతు. దే. విణ. త్రుళ్లునట్టి స్వభావముగలవాఁడు.

త్రుళ్ళుపిండి.. ద్వి. వి. స్ఫోటకము కనిపించినప్పుడు పోలేరమ్మకు కొట్టిపెట్టెడుపిండి: చూ, సాదము. (1)

త్రుళ్ళుమింత. దే. వి: చూ, రూ- త్రుళుమింత.

# త్రె

త్రెంచు. దే. ప్రే: చూ, రూ— తెంచు.

త్రెంపు. దే. ప్రే.—పై.—

త్రొక్కట్టు. దే. అ. క్రి. ఎగఁదట్టు.

తెగ్రికొ్రను. దే. స. క్రి. 1: చెఱచు-రూ-చెఱచు. తొఱఁగు. భార. అర. 6, ఆ. 192; 2. చంపు. భార. భీష్మ. 3, ఆ. 308: చూ, సంహరించు; 3: కలఁచు, కలఁచి యాడు, కలగుండు వెట్టు, చోపు, తటుమటించు. జై. 5, ఆ. 169; 4. కబళించు: చూ, మ్రింగు; 5: చూ, త్రాగు. భార. విరా. 5, ఆ. 58.

తెగ్రికోలు. దే. వి. తెగ్రికొ్రనుట.

తెగ్రికోలుకొను. దే. స. క్రి. చంపు: చూ, సంహరించు.

తెగ్రిగు. దే. అ. క్రి: చూ, రూ-తెగు.

తెగ్రిడ్డు. వై. వి.=: చూ, రూ-తెడ్డు.

తెగ్రియ్యు. దే. అ. క్రి: చూ, రూ-తెగు.

తెగ్రివ్వన. దే. వి. చేకొ్రన: చూ, సౌందర్యము.

తెగ్రివ్వు. దే. అ. క్రి. రూ-తెగు. ఖండితమగు: చూ, వ్రక్కలాఱు.

తెగ్రిళ్లు. దే. అ. క్రి. 1: చూ, మరణించు; 2. పడు. భార. సభా. 2, ఆ. 69: చూ, దొరలు.

తెగ్రిళ్లుట. దే. వి: చూ, మరణము.

## త్రే

త్రేంచు. దే. అ. క్రి: చూ, రూ-త్రేనుచు. స్వా. 6, ఆ. 28.

త్రేఁచు. దే. అ. క్రి.—పై.—

త్రేఁపు. దే. వి: చూ, రూ-త్రేనుపు.

త్రేగుడు. దే. వి. జిగటపాటిన యెంగిలి లోనగునది: రూ-త్రేవుడు.

త్రేతాగ్నులు. అం. 1. దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయము (చూ, అగ్నులు, త్రియము): చూ, వహ్ని. 1; 2: చూ, శుభావర్తములు.

త్రేతాయుగము. అం. 1. యుగములు నాలింటిలో నొకటి: చూ, యుగములు; పా. 2. త్రేతాయుగంబున జలోదయలగ్నమే జన్మలగ్నము: చూ, జన్మలగ్నసమయములు.

త్రేనుచు. దే. అ. క్రి. రూ-త్రేంచు-త్రేఁచు-త్రేన్చు. (సం. ప).—ఉద్గారించు.

త్రేనుపు. దే. వి: రూ-త్రేఁపు-త్రేప్పు-త్రేఁపు. (సం. ప).—అస్లిక, ఉద్గరణము-రూ-ఉద్గారము.

త్రేన్చు. దే. అ. క్రి: చూ, రూ-త్రేనుచు.

త్రేన్పు. దే. వి: చూ, రూ-త్రేనుపు.

త్రేవుడు. దే. వి: చూ, రూ-త్రేగుడు.

## త్రై

త్రైగుణ్యము. సం. వి. అ. న. 1. 'సత్వరజస్తమోగుణములు: చూ, త్రియము; 2. శైత్య సౌగంధ్య మాంద్యములు: చూ, త్రియము.

త్రైగుణికుఁడు. సం. విశే. మూఁడు రెట్టింపుల వడ్డీకి ఇచ్చెడువాఁడు.

త్రైరాశికము. పా. రూ-త్రియ రాశికము. మూఁడింటిపోవు. "క. ఇడురాసిమూఁటి లోపల, కడనడుమగుణించి రాశిగైకొని మొదట, న్వడిఁబాలుగొన్న లబ్ధము, పుడమిందవియ(త్రై)రాశికంబుపొందుగవచ్చెన్."(వా)

త్రైలింగుఁడు. సం. విశే.=తెలగ. త్రిలింగదేశ శూద్రుఁడు: చూ, తెలగ.

త్రైలోక్యము. సం. వి. అ. న. రూ-త్రిలోకి. త్రిలోకముల సమాహారము.

త్రైలోక్యమోహనము. అం. రి-ధ-హీనతానములు 7 లో నొకటి: చూ, రి-ధ-హీనతానములు: (చూ, సర్వతానములు.)

త్రైవర్గికుఁడు. సం. విశే. ధర్మార్థకామముల యందిచ్ఛగలవాఁడు.

త్రైవిద్యుఁడు. సం. వి. అ. పుం. వేదము తెలిసినవాఁడు: చూ, వేదాంతి. 1.

## త్రొ

త్రొక్కట. దే. వి. రూ-త్రొక్కటము: చూ, రూ-తొక్కట.
త్రొక్కటపడు. ద్వ. అ. క్రి: చూ, రూ-తొక్కటపడు. [టపాటు.
త్రొక్కటపాటు. ద్వ. వి: చూ, రూ-తొక్క
త్రొక్కటము. దే. వి: చూ, రూ-త్రొక్కట.
త్రొక్కు. దే. వి. 1. త్రొక్కుడు. లక్ష్మి. 3, ఆ. 36: చూ, సంయోగము; స. క్రి. 2. పాదములతోనదుము; 3. (అంటు) త్రొక్కు: అంటుకట్టు, అంటుత్రొక్కు, ఒత్తు, కదియకట్టు, మట్టు, మెట్టు.
త్రొక్కుడు. దే. వి. 1: చూ, త్రొక్కు. 1. భాగ. 6, స్కం. 349; 2. పక్షిరతము: చూ, సంయోగము; 3. ఆపద: చూ, విపత్తు. [తొక్కుఁడుగమ్మి.
త్రొక్కుడుఁగమ్మి. ద్వ. వి: చూ, రూ-
త్రొక్కుడుపట్టె. ద్వ. వి. 1.—పై.—; బ. 2. సాలెవాఁడు నేయునప్పుడు త్రొక్కెడు చెక్కలు. [దిపలక.
త్రొక్కుడుపలక. ద్వ. వి. జాళ్లపనివాని క్రిం
త్రొక్కుడుబిళ్ల. దే. వి: చూ, బాలక్రీడ.
త్రొక్కుడువడు. ద్వ. అ. క్రి. నలఁగుడుపడు: రూ-త్రొక్కువడు.
త్రొక్కువడు. ద్వ. అ. క్రి.—పై.

## త్రో

త్రోచు. దే. స. క్రి. 1. చెంపు: చూ, సంహరించు; 2. త్రోయు: చూ, నిషేధించు, 3. అశ్రద్ధచేయు. భార. ఉద్యో. 4, ఆ. 302: ఒప్పరికించు, కన్నడించు, తరితీపుసేయు. (సం. ప).— ఉపేక్షించు; అ. క్రి. 4. వేగముగలుగు: చూ, వడిగొను; 5. పూను. ఉత్సహించు: చూ, యత్నించు; 6. నడచు: చూ, వెళ్లు. 3; 7. కవియు: చూ, వ్యాపించు; 8. మీఱు. జై. 1, ఆ. 89: చూ, ముమ్మరించు.
త్రోటి. సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షిముక్కు: చూ, ముక్కు; 2. చేఁపముక్కు: చూ, ముక్కు; 3. ఓఁకస*: చూ, బొరంగి.
త్రోటిక. అం. నాటికలు 18 లో నొకటి. (5-7-8-9 అంకములు దేవమనుష్యమిళితము): చూ, నాటికలు.
త్రోతలము. అం. శివప్రోక్తములగు చతుష్షష్టి తంత్రములలో నొకటి: చూ, తంత్రములు.
త్రోతలోత్తరము. అం.—పై.—
త్రోత్రోపు. దే. వి. (త్రోపు + త్రోపు) మిక్కిలిత్రోపు: చూ, వహేలనము.
త్రోత్రోపులాడు. దే. స. క్రి. (త్రోత్రోపులు + ఆడు) మిక్కిలిత్రోయు: చూ, నిషేధించు.
త్రోపడు. ద్వ. అ. క్రి. (త్రోపు + పడు) త్రోయఁబడు: చూ, రూ-త్రోపువడు. స్వా. 3, ఆ. 23.
త్రోపనంగొఱవి. దే. వి. 1. ఉభయభ్రష్టుఁడు: చూ, వెలివాఁడు. 1; విశే. 2. ఉభయభ్రష్టురాలు: చూ, వెలికత్తె.
త్రోపరి. దే. విశే. (త్రోపు + అరి): చూ, నిరాకరిష్ణువు. [చూ, విద్ధము.
త్రోపాటు. ద్వ. వి. త్రోపడుట, త్రోపు:
త్రోపాడు. దే. స. క్రి. (త్రోపు + ఆడు): చూ, త్రోయు. భార. విరా. 2, ఆ. 343.
త్రోపు. దే. వి. 1. త్రోయుట. భార. సభా.

2, అ. 41: చూ, తో్రిపాటు; 2. తిరస్కా రము: చూ, వహేలనము; 3: చూ, నిషే ధము. [ధము; 2: చూ, చిత్రిక.
తో్రిపుడు. దే. వి. 1. తో్రిపు: చూ, నిషే
తో్రిపుడు పెట్టు. దే. స. క్రి. చిత్రికతో మ్రా ను నునుపుపఱచు. [వల. 1.
తో్రిపుడువల. దే. వి. ఒకరకవువల: చూ,
తో్రిపువడు. ద్వ. అ. క్రి. చూ, రూ-తో్రి పడు [రించు.
తో్రిపుసేయు. ద్వ. స. క్రి: చూ, తిరస్క
తో్రిముడు. దే. వి: చూ, రుద్దుడు.
తో్రియు. దే. స. క్రి. చూ, నిషేధించు.
తో్రియువాఁడు. దే. విణ: చూ, తో్రివరి.
తో్రిలు. దే. స. క్రి: చూ, రూ-తోలు. 2.
తో్రిలుట. వా. వి. 1. యుద్ధమువలనఁబాఱుట, చోదనము. ఆం, భా. ద్వి. 220: చూ, విద్రా వము; 2. పసులు లోనగు వానిని నడపిం చుట. (తోలుట)
తో్రివ. దే. వి. దారి: చూ, మార్గము. 1.
తో్రివనడచుట. అం. అష్టకష్టములలో నొకటి: చూ, అష్టకష్టములు. [థుఁడు.
తో్రివరి. దే. విణ. (తో్రివ + అరి): చూ, పాం

## త్ర్య

త్ర్యంకటము. సం. వి. అ. న.=: చూ, త్రాసు.
త్ర్యంగటము. సం. వి. అ. న. ఒకరకము చిక్కము: చూ, శిక్యము. 1.
త్ర్యంగటుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
త్ర్యంబకసఖుఁడు. సం. వి. అ. పుం: ముక్కం టి చెలి, కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.
త్ర్యంబకుఁడు. సం. వి. అ. పుం. రూ-త్రియం బకుఁడు (అనికొందఱు), ముక్కంటి: చూ, శివుఁడు.

త్ర్యక్షరి. పా. శబ్దాలంకారములలో నొకటి: చూ, శబ్దాలంకారములు (చూ, హేతు వు. 2.)
త్ర్యక్షరుఁడు. సం. వి. అ. పుం. మనువ్రకుడు ర్చువాఁడు: చూ, నాగవీటుఁడు.
త్ర్యక్షుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
త్ర్యబ్ద. సం. వి. ఆ. స్త్రీ. మూఁడేండ్లపెయ్య: చూ, ధేనువు.
త్ర్యశ్రము. అం. జాతిక్రియలు అయిదింటిలో నొకటి: చూ, జాతిక్రియలు.

## త్ర్యు

త్ర్యుషణము. సం. వి. అ. న: చూ, రూ- త్ర్యూషణము.

## త్ర్యూ

త్ర్యూషణము. సం. వి. అ. న. సొంటి, పిప్పలి, మిరియాలు: చూ, రూ-త్ర్యుషణము: చూ, త్రికము. 3: చూ, త్రయము.

## త్వ

త్వమ్. సం. స. 1. (యుష్మత్) నీశబ్దమునకు ప్రథమైక వచనము: చూ, నీవు; అవ్య. 2. నీవు అనుట: చూ, అసి. 2.
త్వక్కండురము. సం. వి. అ. న: చూ, వ్రణము.
త్వక్కు. సం. వి. చ్. స్త్రీ. రూ-త్వచము.= తొలుక-తొక్కు. 1. తోలు: చూ, బెరడు; 2. చెట్టుపట్ట: చూ, బెరడు; 3. రూ- త్వచము. లవంగపుపట్ట: చూ, వరాంగకము; 4. నార: చూ, బెరడు; 5.=చెక్కు. (కొం

తలోపలిభాగము కొంతవెలుపలిభాగము గల మాత్రినితుండులోని) పొరాలుచెక్క: చూ, తెరడు; అం.6.జ్ఞానాదిపంచేంద్రియములలో నొకటి: చూ, ఇంద్రియములు; 7. త్వగాది దశేంద్రియములలో నొకటి: చూ, ఇంద్రియములు.

త్వక్పత్రిము. సం. వి. అ. న. 1. లవంగపుపట్ట చూ, వరాంగకము; 2. ఇంగువాకు: చూ, పర్ణము. 1. [చము.

త్వక్పుష్పము. సం. వి. అ. పుం: చూ, రోమాం

త్వక్పుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. శోభి: చూ, సిధ్మము. [చూ, శర్కరాంకము

త్వక్సుగంధకము. సం. వి. అ. పుం. నారింజ*.

త్వక్షీర. సం. వి. ఆ. స్త్రీ. (రూ-త్వక్షీరము-త్వక్షీరి-తుకాక్షీరి-తుగాక్షీరి-తవాక్షీరి-తవక్షీరి)*: చూ, వంశరోచన.

త్వక్షీరము. సం. వి. అ. న.—పై.— (ఇది ఆకారాంత స్త్రీలింగమును, ఈకారాంత స్త్రీలింగమును అగును.)

త్వక్సారము. సం. వి. అ. పుం. రూ-త్వచసారము. వెదురు*: చూ, వేణువు. [ష్పము.

త్వగంకురము. సం. వి. అ. పుం: చూ, త్వక్పు

త్వచము. సం. వి. అ. న. 1: చూ, రూ-త్వక్కు. పా. 2. త్వచములు.—ఆవరణత్వచము, ఆగంతుకత్వచము, తాంతవత్వచము, శ్లేష్మత్వచము, రక్తజలత్వచము మొ.

త్వచిసారము. సం. వి. అ. పుం: చూ, రూ-త్వక్సారము. [పత్రిల.

త్వచిసుగంధ. సం. వి.ఆ. స్త్రీ. ఏలకి*: చూ,

త్వర. సం. వి. ఆ. స్త్రీ.=తరవు-తుఱ్ఱు-తొందరము 1. శీఘ్రిము, వేగిరపాటు:చూ, వేగము. 3; 2: చూ, సంభ్రిమము. (త్వరత్వర=దురదుర, అతివేగము.)

త్వరపడు. మి. అ. క్రి: చూ, సంభ్రిమించే.

త్వరితము. సం. క్రి. విశే. అ. న.=ఉరుకుతు. 1. శీఘ్రిము: చూ, వేగము. 3; విశే. 2. వడి గలది: చూ, వేగము. 3.

త్వష్ట. సం. వి. ఋ. పుం. 1.=తక్షుని. వడ్లవాఁడు. త్వష్టి (అనికొందఱు): చూ, స్వర్ణకారుఁడు; 2 =తుండు-తుంపు-తునుక: చూ, శకలము. 1; విశే. 3. చెక్కఁబడినది: చూ, రుషితము; అం. 4. ద్వాదశాదిత్యులలో నొకఁడు: చూ, ఆదిత్యులు.

## త్వా

త్వాదృశము. సం. విశే. నీవంటిది.

త్వాష్ట్రిము. వా. వి. 1: చూ, తఱటు. 2; 2. మోటవాఁడు, మోటుది, మొద్దు (తాష్ట్రిము అనియు)

త్వాష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. రథ, లక్ష్మి, తేలికగాఁ బోవురథము: చూ, శకటము. 1.

త్వాష్ట్రికము. అం. అస్త్రములు 53 లో నొకటి; చూ, అస్త్రములు (చూ, బాణము. 1.)

త్వాష్ట్రుఁడు. సం. వి. అ. పుం. 1. వృత్రాసురుఁడు: చూ, వృత్రుఁడు; వా. 2: చూ, నిష్ప్రయోజకుఁడు.

## త్వి

త్విట్టు. సం. వి. ష్. స్త్రీ. రూ-త్విష-త్విషి. 1. కిరణము, జిగి (అనికొందఱు): చూ, హాయనము. 2; 2. మంట: చూ, వహ్ని. 1; 3. వెలుఁగు (ఇది త్విష అనిన ఆ. స్త్రీ. అగును): చూ, వెలుతురు. 1.

త్విషాంపతి. సం. వి. ఇ. పుం. వెలుఁగుఱేఁడు. చూ, సూర్యుఁడు.

## త్స

త్సరువు. సం. వి. ఉ. పుం. కత్తిలోనగువాని పిడి: చూ, పిడి. 2.

## థ

థ. ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. చెందమామ: చూ, హిమాంశువు: 3. అల: చూ, వీచి. 1; 4.భయమును పాఱదోలుట: చూ,రక్షణము; 5. ఒకరోగము: చూ, రోగము. 1; 6. థ యనునది గుఱుతు: చూ, లక్షణము. 1; 7.తినుట: చూ, భుక్తము. 1; ఆ.(స్త్రీ). 8. ఏఱు: చూ, నది; 9. భయమును పాఱద్రోలుట: చూ, రక్షణము; విశ. 10. తెలుపుగలది: చూ, వర్ణము. 6; 11. నలుపుగలది: చూ, వర్ణము.6; 12. పెద్దది:చూ, విపులము; అం.13.తవర్గమునందలి రెండవ యక్కరము: చూ,కవర్గము; ("థ"వత్తు.— "స" అను నక్షరముక్రింద "థ" అనునదిగాని "ధ" యెన్నఁడునుండదు. ఉదా.—అస్థి,అస్థిరము, ప్రస్థము,వ్యవస్థ,స్థానము,స్థితము,స్థిరము మొ.)

## థు

థుత్కారము. సం. వి. అ. పుం. ఉమియుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

థూథూ. సం. అవ్య.—వై.—

థైథై. సం. అవ్య.వాద్యానుకరణ శబ్దవిశేషము: చూ, హూహూ.

## ద

ద. ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1. ఈశ్వరుఁడు: చూ, శివుఁడు; 2. గురుఁడు: చూ, రాహువు. 2; 3. త్రాగుడు: చూ, పానము. 1; 4. రాగములేమి: చూ, విరక్తి; 5. చూపు: చూ, వీక్షణము; 6. పెండ్లాము: చూ, భార్య; 7. సరిగమ పదనిస యను సప్తస్వరములలో నొకయక్షరము: చూ, స్వరము. 2; అం. 8. సరళాక్షరములలో నొకటి:చూ, సరళములు;9.తవర్గమునందలి మూఁడవయక్కరము:చూ,కవర్గము;వా.వి. 10. దా, పిలుపు.

దమ్. సం. అవ్య. పెండ్లాము: చూ, భార్య.

దంగు. దే. అ. క్రి. రూ-డంగు:చూ, మెదుగు.

దంగుడు. దే. విశ. దంచినది. "దంగుడు బియ్యము."

దంగుడులు. దే. వి. బ. రూ-దంగుళ్లు: చూ, చేరడుబియ్యము

దంచేన. దే. వి. రూ-డంచేనము-దంచెనము-డంచేనము. పెద్దపిరంగి: చూ, బాణము. 1. (చూ, బాణాసంచు.)

దంచేనము. దే. వి.—వై.—

దంజోలరిబ్రాహ్మణులు. పా. నేపాళదేశపుబ్రాహ్మణులలో నొకతెగవారు: చూ, బ్రాహ్మణులు.

దంట. దే. వి. 1.=దండ. రూ-జంట. "దంట మోములవేలుపు.": చూ, చెట్టి. 1; వై. విశ. 2. నేర్పరి. కళా. 5, ఆ. 39: చూ, సమర్థుఁడు; 3.=ధృష్టః. దిట్టతనముగలవాఁడు. అచ్చ. సుం, కాం. 147: చూ, దిట్టఁడు; 4.=దండః. ద్వంద్వము: చూ, సంగడిక.

దంటపోరు. ద్వ. వి. ఎక్కటికయ్యము: చూ, యుద్ధము.

దంటమోములదేవర. ద్వ. వి. అగ్ని. అచ్చ, యు, కాం. 280: చూ, వహ్ని. 1.

దంటు. వై. వి.=దండః. 1. జొన్న లోనగువానికఱ్ఱ: చూ, సస్యము; 2. సస్యదండము. ఆం, భా. ద్వి. 238:చూ,సస్యము; 3. యావనాళాదిదండము. ఆం, భా. ద్వి. 76: చూ, సస్యము; వా. 4. సారములేమి. "చొప్ప దంటుప్రశ్నలు."

దండ. అం. 1. ఆకాశచారులలో నొకఁడు:

చూ, అకాళచారులు; వై. వి. (1) హారము: చూ, భూషణము. 2; దే. వి. (2) దగ్గఱ: చూ, సమీపము. 1; (3) అంద. హరిశ్చ. 4, ఆ. 97: చూ, పార్శ్వ. 2; (4) ఎద్దు ముడ్డిమీఁద ముల్లుకోలతో పొడువఁగా నేర్పడినమచ్చ: చూ, బొరుసు 5; (5.) తోలు సిద్దమూతికప్పు: దట్టి-రూ-దట్టా; (6.)ముష్టి యుద్ధముయొక్క మొదటిగతి:చూ,యుద్ధము.

దండకడియము. వై. వి. సందిదండ: చూ, భూషణము. 2.

దండకము. సం. వి. అ. పుం. 1. దండకారణ్యమను అడవి: చూ, విపినము (ఇది అ. స్త్రీ. అగును.); 2. దండకమను దేశము: చూ, దేశము: 3. ప్రార్థన. " శ్యామలాంబదండకము, అంజనేయదండకము "; 4. చెట్టు బోదె: చూ, మ్రాను; విణ. 5. మోసము: చూ, వంచన; పా. 6. మాలికావృత్తములు అయిదింటిలో నొకటి. ఉదా.—న, స, హ,తగణములం దేదైననొకటియాది నుంచిపిద పఁదుదిదాఁకఁ దగణములంగూర్చిగురువుతో సమాప్తి సేయునది. " శ్రీరామ, నారాయ, ణావాసు, దేవాజ, గన్నాయ, కాభక్త, చింతామ, ణీకృష్ణ, విష్ణూద, యాఘూన, మస్తేన, మః: చూ, వృత్తము. 1. (చూ, గద్య.); 7. కావ్యలక్షణమున.—చాటువు అనఁగానప్పటికప్పుడుకవిచెప్పిన పద్యములు. ఇవి గ్రంథస్థములుగావు. ఇది సంఖ్యాబద్ధము అసంఖ్యాబద్ధము అని యిరుతెఱఁగులు.(అసంఖ్యాబద్ధములో దండకమొకటి): చూ, మహాకావ్యము. [కట్ట: చూ, పుస్తకము.

దండకవిలియ. ద్వ. వి. ప్రాఁతలెక్కపుస్తకపు

దండకారణ్యము. పా. ఇక్ష్వాకువంశీయుఁడగు దండునిచేఁబాలింపఁబడి దేవేంద్రునిచే మృద్వర్షము కురిపింపఁబడుటచే నరణ్యముగామారినది. ఇదె దత్తమండలము, రాయలసీమ అనఁబడుచున్నది.)

దండగోల. దే. వి. (దండ + కోల) ఊఁత. వై. 1, ఆ. 100: చూ, ప్రాపు. 2.

దండచక్రము. అం. అస్త్రములు 53 లో నొకటి: చూ, అస్త్రములు (చూ, బాణము. 1.).

దండచే. వై. వి.=ధృష్టశయ-దృఢశయ. రూ-దండచేయి. ప్రగండము: చూ, సందిలి.

దండచేయి. వై. వి.=—వై.—

దండచేరు. ద్వ. వి. సందిటఁగట్టుకొనెడు తోరము: చూ, సూత్రము. 1.

దండక్రియము. అం. వధము, అర్థహరణము, పరిక్లేశము (చూ, త్రియము.)

దండధరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, యముఁడు; 2: చూ, రాజు. 1.

దండనము. సం. వి. అ. న. దండించుట: చూ, శిక్ష. 2.

దండనాయకుఁడు. సం. వి. అ. పుం: చూ, సైనికుఁడు.

దండనిలుకడ. అం. ఉపవీతములు 16 లో నొకటి: చూ, ఉపవీతములు.

దండనీతిశాస్త్రము. పా. (కామందకార్యర్థశాస్త్రము) అర్థశాస్త్రము నీతిశాస్త్రమనను రాజనీతియును దండనీతియును అని వాడఁబడుచున్నది. అందు దండనీతియొకటి (చతురంగబలము లనునయించుట) ఇదిరాజవిద్యలగు అన్వీక్షకి, త్రయీ, వార్త, దండనీతి యను నాలుగింటిలోను ఒకటి: చూ, రాజవిద్యలు (చూ, విద్యలు) (చూ, ప్రకరణములు) (చూ, దండము.)

దండపడు. ద్వ. అ. క్రి. 1: చూ, సమీపించు; 2. ఎద్దు ముడ్డిమీఁదముల్లు కోలతో పొడువఁగా బొరుసుగా నేర్పడు.

దండపక్షము. అం. 1. నృత్తహస్తములు 29 లో నొకటి: చూ, నృత్తహస్తములు; 2. కరణ.

ములు 108 లో నొకటి: చూ, కరణములు.

దండపరుషము. అం. 1: చూ, క్రోధజములు; 2. ధర్మశాస్త్రమునందలి వ్యవహారపదములు 18 లో నొకటి: చూ, వ్యవహారపదములు.

దండపాటు. ద్వ. వి. దండపడుట, సమీపించుట: చూ, సమీపము. 1.

దండపాదము. అం. 1. ఆకాశమండలములు 10 లోనొకటి: చూ, ఆకాశమండలములు; 2. కరణములు 108 లో నొకటి: చూ,కరణములు.

దండపాలము. సం వి. అ. న. తిమింగిలభేదము: చూ, మత్స్యము. 1.

దండపాశికుఁడు. సం. వి. అ. పుం. రక్షకభటుఁడు: చూ, పోలీసు.

దండపోరు. వా. వి. ఎక్కటికయ్యము. అం. పదా. నర. 43. చూ, యుద్ధము.

దండప్రధానహేతుకము. అం. శత్రువుతోడి సంధులు మూఁడింటిలో నొకటి: చూ, శత్రువుతోడి సంధులు.

దండము. సం. వి.అ. పుం, న. 1.=దుడ్డు. కఱ్ఱ: చూ, వేత్రము. 1; పుం. 2.=దండుగ: చూ, సేగి. 4; 3. చెట్టుబోదె: చూ, మ్రాను; 4.=దంటు. కాఁడ. ఆకుల యీనెలు (ఆనికొందలు): చూ, పర్వరీణము; 5. కవ్వము: చూ, మంథానము; 6. వాద్యమువాయించెడి కోడుపు, కొడుపు, కోణము: చూ, వీణె; 7.=దండు: చూ, సేన. 1; 8. గర్వము: చూ, హంకారము; 9. అదుముడు: చూ, పీడనము; 10. కోల: చూ, ఐధము; 11. బార: చూ, వ్యామము; 12. తట్టువా, సాధారణగుఱ్ఱము: చూ, హయము; 13. తోఁకతెగినయెద్దు: చూ, వృషభము. 1; 14. హారమునందలిపేట: చూ, భూషణము. 2; 15. కప్పము: చూ, లంచేము; 16.=దంట-దొంగు. జత: చూ, దంట. 1; 17. గుంపు: చూ, సమూహము; 18. రాజశిక్ష, దండన: చూ, శిక్ష. 2; 19. జొన్నలోనగుకఱ్ఱ: చూ, సస్యము; 20. సస్యదండము: చూ, సస్యము; 21. యానపాత్రాదిదండము: చూ, సస్యము; అం. 22: చూ, ఉద్ధతము; 23. ముష్టిదండాయుధములలో నొకటి: చూ, ముష్టిదండాయుధములు (చూ, బాణము. 1); 24. ఆసనములు 30లో నొకటి: చూ, ఆసనములు; 25. దిక్పాలాయుధములు 8 లో నొకటి: చూ, దిక్పాలాయుధములు; 26. ఉపాయములు 4 లో నొకటి: చూ, ఉపాయములు; 27. ఉపాయములు 7 లో నొకటి: చూ, ఉపాయములు; 28. వ్యూహభేదములు 4 లో నొకటి. "దండాద్యాఃయుద్ధభేదాః"=యుద్ధమందుఁజేయఁబడు దండము మొదలైనవి వ్యూహభేదములు. బలము నడ్డముగాఁదీర్చుట వ్యూహము. అది శబ్దముచేత భోగమండలా సంహతములు మూఁడును గ్రహింపఁబడును. చతురంగబలము ఒకటి వెనుక నొకటి నిలుపుట భోగము. మండలాకారముగా సర్వశరీరముపలెఁ దీర్చుటమండలము. బలమును వేఱువేఱుగాఁదీర్చుట అసంహతము. తథాచ కామందకః— "తిర్యగ్వృత్తిస్తు దండస్స్యాద్భోగోన్వావృత్తిరేవచ, మండలస్సర్వతోవృత్తిః పృథగ్వృత్తిరసంహత." ఇతి. అందు ప్రదర దృఢకాదులు 17 దండభేదములు, గోమూత్రికా హింసిక సంచారి శకట పతంతకములను నైదును భోగభేదములు. సర్వతోభద్ర దుర్జయములు మండలభేదములు. అర్ధచంద్రోత్థానాదులు అసంహతభేదములు.); పా. 29. దనుధాతువుమీఁదగాని దండధాతువుమీఁదగానిదండశబ్దముపుట్టినది. ధాతువునకుశిక్షించుటగాని అడ్డగించుటగాని యర్థము. (ఆధాతువుమీఁద

పుట్టినదండశబ్దము భావవ్యుత్పన్నము, కరణ వ్యుత్పన్నము, కర్తృవ్యుత్పన్నము అనిమూఁడువిధములు. (దండించుట, దండనము, దండము); మొ;దే. వి.(1):చూ,నమస్కారము; (2) దండు: చూ, సేన.

దండములు. అం. వధించుట, ధనము హరించుట, పీడించుట.

దండయాత్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. దిగ్విజయము: చూ, విజయము; 2. యుద్ధయాత్ర: చూ, యుద్ధము; 3. అధ్వరయాత్ర (విదురలోనగు సమయములందు శత్రువులపైఁబడుట): చూ, యుద్ధము.

దండలాసకము. అం. నృత్యవిశేషము, కోలాటము: చూ, ఉద్ధతము.

దండలు. అం. మల్లశాస్త్రములోనివి.—సమము (సమదండ), గజము (గజదండ), భృంగి (భృంగిదండ), ఎడమవరభృంగి (ఎడమవరదండ), కుడివరభృంగి (కుడివరదండ), భృంగిపటలము, పయినరము (వేసరపుదండ), సింగము (సింగపుదండ), పాదలిక (పాదలికిదండ), అడుగడుగు పాదలిక (అడుగడుగు పాదలికదండ) మద్దెలసంచే (మద్దెలసంచే దండ),కుక్కుటము(కుక్కుటపు దండ)(12)

దండవాక్పారుష్యము. అం. వివాదములు 18లో నొకటి: చూ, వివాదములు.

దండవిష్కంభము. సం. వి. అ. పుం. చేల్లరాడు: చూ, స్తంభము. 1.

దండవ్యూహములు. అం. 1 ప్రతోదరము, దృఢకేశము, శ్వావత్తు, శ్వావత్కుక్షి, ప్రతిష్టము, సుప్రతిష్టము, ధ్యానము, విజయము, సంజయము, విశాలము, అవిజయము, సూచి, స్థూణాకర్ణము, చమూముఖము, రథాస్యము, పలయము, దుర్జయము(17);2. ప్రకృతివ్యూహములు నాలుగింటిలో నొకటి:చూ, ప్రకృతివ్యూహములు.

దండసిలు. దే. అ. క్రి. రూ—దండసిల్లు. 1:చూ, మఱుఁగుపడు; 2: చూ, పీడితమగు.

దండసిల్లు. దే. అ. క్రి.—పై.—

దండాగొండెము. వా. వి. లంకె.

దండాట. ద్వ.వి. (దండ + ఆట): చూ, డేగాట.

దండాపూపన్యాయము. పా. చిలుకకొయ్యను గారెలుతగిల్చిరి. ఆచిలుకకొయ్యను ఎలుక కొట్టివేసినది. అని చెప్పినతర్వాత గారెలు తిన్నదని వేఱేచెప్ప నేల? దీనినే "కైముత్యన్యాయ" మందురు.

దండాపూపికాన్యాయము. పా.—పై.-(అపూపికములు=అప్పచ్చులు )

దండాభావన్యాయము. పా. కఱ్ఱలేనివానిని గొఱ్ఱె కఱచినదనురీతి.

దండాయుధాంశము. అం. షష్ఠ్యంశములలో నొకటి చూ, షష్ఠ్యంశములు.

దండాహతము. సం. వి. అ. న: చూ, మజ్జిగ.

దండి. సం. వి. న్. పుం. 1. దండియనుకవి; 2: చూ, యముఁడు; 3. ద్వారపాలకుఁడు: చూ, ప్రతీహారుఁడు; 4. పూర్వజైనవిశేషము: చూ, బుద్ధుఁడు. 1: విశ. 5. దండము గలవాఁడు; దే. వి. (1) పీరము: చూ, శౌర్యము. 1; (2) కోశబలమువలన గలిగిన తేజము: చూ, ప్రతాపము. 1; విశ. (3): చూ, ప్రతాపవంతుఁడు; (4): చూ, శౌర్యవంతుఁడు; భార. భీష్మ. 1, ఆ. 192; (5) సమృద్ధము: చూ, సమృద్ధి; (6) గొప్ప: చూ, మహితము.

దండించే. సం. స. క్రి: చూ, శిక్షించే.

దండిక. సం. వి. ఆ. స్త్రీ. 1.=దండె. కిన్నర: చూ, వీణె; 2. హారమునందలిపేట: చూ, భూషణము. 2; 3.=దణ్ణెము. బట్టలువేయుదండెము: చూ, దండియ. 8.

దండితుఁడు. సం. విశ. దండింపఁబడినవాఁడు: చూ, శిక్షితుఁడు.

దండియ. వై. వి. రూ-దండె. 1.=దండికా. వీణ: చూ, వీణె; 2.=దండికా. తుంబుర: చూ, వీణె, 3.=దండికా. కిన్నెర: చూ, వీణె; 4.=దండికా. పల్లకీబొంగు, కొమ్ము చూ, బొంగు; 5. తాళ్ళుపడుకోల: చూ, పుచ్చికోల; 6. పసుగుపేల రాచుకొనుండ మగ్గపు గుంతకెదుట అడ్డముగా పాతినకొయ్య; 7. ఏతపుకడనకు మీఁద నడ్డముగానుంచి కట్టెడు కొయ్య; 8.=దండికా. బట్టలువేయు దండెము (తాడు లేక వెదురులోనగునది), దండియము-రూ-దండెము-దణ్ణెము-దణ్ణెము: చూ, సూత్రము. 1.

దండియము. వై. వి. రూ-దండెము. 1.=దండికా.—వై.—పాండు. 4, ఆ 237; 2. ఒకానొక గరిడిసాధనము. "దండియములు తీయుట."

దండు. వై. వి. 1: చూ, సమూహము. అచ్చ, బాల, కాం. 152; 2.=దండః: చూ, సేన. 1.

దండుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యునకుఁ బరిచర్యసేయు నింద్రాదులు 18 లో క్రమముగా ముఖ్యులగు ముగ్గురిలో దండుఁడొకఁడు. (గండుఁడు, పింగళుఁడు, మాఠరుఁడు అని వీరు ముగ్గురు. సూర్యుఁడు దైత్యులకు వరమియ్యక విఘ్నముచేయుటకు రుగాగ్ని యములు క్రమంబుగ హైమూఁడునామములతో వర్తింతురు.); 2: చూ, యముఁడు; 3. దండించువాఁడు: చూ, శిక్షితుఁడు. 1.

దండుకొను. వా. స. క్రి. ఆడుగుకొను. "పిల్లలు భోగిమందు రోజున పిడుకలు దండుకొందురు."): చూ, యాచించు.

దండుగ. వై.వి.=దండ. (రూ-దండువ-దండుగు-దండువు.) 1. రాజాధనవంతుని బలాత్కారము చేసి పుచ్చుకొనెడు ధనము: చూ, వడుసుడి; 2. జెరిమానా: చూ, వడుసుడి; 3. నష్టము: చూ, చేసి.

దండుగు. వై. వి.=: చూ, రూ-దండుగ.

దండుదారి. దే. వి. తెట్టెన్ను: చూ, మార్గము. 1.

దండుదివియ. వై. వి.=దీపదండ. దీపపుసెమ్మె: చూ, సెమ్మె.

దండుబాట. వ్యా. వి: చూ, దండుదారి.

దండుముండ. వ్యా. వి: చూ, దండులంజె.

దండులంజె. వై. వి.=భ్రష్టలంజా. బజారి, గట్టివా: చూ, స్త్రీ.

దండువ. వై. వి.=దండ: చూ, రూ-దండుగ.

దండువు. వై. వి.=—వై.—

దండూరా. వా. వి. టముటమా: చూ, సాటింపు.

దండె. వై. వి: చూ, రూ-దండియ.

దండెత్తు. వ్యా. అ. క్రి. (దండు + ఎత్తు) యుద్ధప్రయత్నముచేయు: ఎత్తు-రూ-ఎత్తు వెంచు దాడిచేయు.

దండెపుఁబీఁటలు. వై. వి. బ. (దండెము + పీఁటలు) గడచీల తగుల్చుటకు దండెకునడుమ సుచ్ఛిద్రరంధ్రములుగల రెండు పీఁటలు.

దండెము. వై. వి.=: చూ, రూ-దండియము. శశాం. 1, ఆ. 17.

దండెములు. అ. కన్నాతలు. ఆం, భా. ద్వి- 207:. చూ, విన్నాణములు.

దండోరా. వా. వి: చూ, రూ-దండూరా.

దండ్యుఁడు. సం. విశ. దండింపఁదగినవాఁడు: చూ, శిక్షితుఁడు. 1.

దంతక్షతములు. అం. 1. ఉచ్ఛూనకము-కోలచర్చితము-ఖండాభ్రకము-ప్రవాళమణి-బిందుకము-మణిబిందుమాలిక-మూఢకము.(చూ, కామము. 8); 2: చూ, వాతెరకెంపు.

దంతధావనము. సం. వి. అ. న. 1: చూ, పలుదోముట; పుం. 2. చేండ్ర*: చూ, వెలిచేండ్ర.

దంతభాగము. సం. వి. అ. పుం. ఏనుఁగు ముందఱిభాగము: చూ, హస్తి.

దంతమధ్యము. సం. వి. అ. పుం: చూ, కటము. 12. (చూ, శంఖము. 2.)

దంతమలము. సం. వి. అ. పుం, న: చూ, పండ్లపాఁచి.

దంతము. సం. వి. అ. పుం. 1. రదనము: చూ, పల్లు 1—2; 2. కొండనడుము: చూ, పర్వతము; 3. పొదరిల్లు: చూ, సదనము. 1; 4. పొడవుఱాయి: చూ, రాయి.

దంతములు. పా. దీనికి ఉపమానములు.— మొల్లలు, ముత్యములు, దాడిమీబీజములు, వజ్రపుముక్కలు, కేసరములు, నక్షత్రములు; అం. 2. పురుష లక్షణాంగములలో నొకటి (మల్లెమొగ్గలవలె నున్న రాజగు. రక్తోవానరదంతములైన నిత్య మాఁకలిదప్పియుఁ గలవాఁడగు. ముప్పదిరెండైన రాజును భోగియునగు.): చూ, లక్షణాంగములు; 3. స్త్రీలక్షణాంగములలోనొకటి(దంతములు సమములై తెలుపుగలిగిన శుభప్రదము. దానిమ్మగింజలవలె నున్న రాజపత్నియగు. నున్నగనున్న సుఖవతియగు. విషమములైన దొంగదగు. స్థూలములైన దుఃఖియగు. కాలినరీతి నున్న మగని విడుచును. విరళములైన స్వల్పసుఖము దుఃఖముగలుగును): చూ, స్త్రీలక్షణాంగములు.

దంతరోగముగల జాతకుఁడు. పా. ద్వితీయమున శనిరాహువులుండి లగ్నాధిపతితో సంబంధించి గురుఁడు నీచపడినపుడును, అష్టమాధిపతియగు గురువును గలిసి యష్టమమందుండి లగ్నాధిపతి నీచనుబొంది యున్నపుడును దంతరోగము గలుగును.

దంతరోగములు. అం. దాలనము, క్రిమిదంతము, దంతహర్షము, కరాళము, దంతచాలనము, దంతశర్కర, ఆధితము, శావదంతము, దంతభేదము, కలిపాకము.

దంతశఠ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పులిచింత*.

దంతశఠము. సం. వి. అ. పుం. 1: చూ, నిమ్మ*; 2: చూ, వెలఁగ*; 3. చింత*: చూ, బహుపత్రి; 4. నారింజ*: చూ, శర్కరాంకము.

దంతావళము. సం. వి. అ. పుం. ఏనుఁగు (దంతములుగలది): చూ, హస్తి.

దంతి. సం. వి. ఈ. స్త్రీ. 1.=దంతిక-దంతె. జాంబవతి*: చూ, విశల్య. 5; న. పుం. 2. ఏనుఁగు: చూ, హస్తి; 3. కొండ: చూ, పర్వతము; 4: చూ, ముకూలకము*; విణ. 5. కోఱపంటివాఁడు; వై. వి. (1).=దంతి. జాంబవతి*: చూ, విశల్య. 5. (చూ, దంతి. 1.); వా. వి. (2) పండ్లకఱ్ఱ. (వ్యవసాయపు పనిముట్టు. చెత్తచెదారములను నొల్లి చేదునుగను గుల్లగను చేయును.)

దంతియ. వై. వి. రూ-దంతె. 1.= తండకః. మిద్దెటింటికి అడ్డముగా వేసెడుపట్టె (దూలము): చూ, మదనచేతులు; 2. అచ్చేకట్టుదంతె; వా. 3. కలుపు పోవునటుల దున్ను పనిముట్టు.

దంతురము. సం. విణ. ప్రక్కలణఁగినడుము పొడవైనది: చూ, పొడవు. 2.

దంతురుఁడు. సం. విణ: చూ, మిడిపండ్లవాఁడు.

దంతులు. వా. వి. మూఁడుచిన్నచిన్న గుంటకల చేరిక (మూఁడుగుంటకలును ఒకకాఁడికే కట్టఁబడి ఒకజతఎడ్లచేతనే లాగఁబడును.)

దంతె. వై. వి. 1.=: చూ, రూ-దంతి. 1.(1); 2.=తండకః: చూ, రూ- దండియ. 1; 3: చూ, రూ-దంతియ. 1; 4: చూ, రూ-దంతియ. 2; 5: చూ, రూ-దంతియ. 3.

దంత్యము. సం. విణ. దంతమునందుపుట్టినది.

దంత్యములు. పా. 1. ఌ ౡ త థ ద ధ న ల స; 2. అ-ఆ, ఉ-ఊ, ఒ, ఓ, ఔ లం గూడిన

చే జేలు దంత్యంబులు. (దంతోష్ఠములఁబుట్టి నది—వ.)

దండడి. దే. వి. 1. ఆరుపోరు: చూ, యుద్ధము; 2. తఱచే: చూ, మొత్తము; విశే. 3. తఱచైనది. భార. ఆర. 4, ఆ. 183: చూ, మొత్తము.

దండడించు. దే. అ. క్రి. తఱచేగు. భార. ఆర. 7, ఆ. 28: క్రిందుకొను, జోడుకొను, జేబుకొను.

దండడిపెట్టు. దే. స. క్రి. ఘర్షించు. భార. విరా. 4, ఆ. 184: చూ, రాయిడిచేయు.

దండన. వై. వి. 1.=దంధన. గారడము: చూ, మాయము. 1; విశే. 2. ఆలస్యము: చూ, విలంబము. 1. (రూ-దాందనము.)

దండనకత్తియ. వై. విశే. రూ-దండనకత్తె. జాలముచేయునది: చూ, స్త్రీ.

దండనకాఁడు. ద్వ. విశే. జాలముచేయువాఁడు.

దందశూకము. సం. వి. అ. పుం: చూ, సర్పము.

దందశూకుఁడు. సం. వి. అ. పుం. దందశూకుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

దండనము. సం. వి, విశే.=:చూ, రూ-దండన.

దంప. వా. వి. సాగుబడిసేల "దంపతడిసినది."

దంపకఱ్ఱ. ద్వ. వి. (దమ్ము+కఱ్ఱ): చూ, దంపనాఁగలి.

దంపతులు. సం. వి. ఇ. పుం. ద్వి.=జంపతులు. ఆలుమగలు-రూ-ఆల్మగలు. (వధూవరులు.)

దంపనాఁగలి. వై. వి. (దమ్ము+నాఁగలి) అడుసునదున్నెడు నాఁగలి. (ఇందలిభాగములు.- నాఁగటిదుంప, కఱుకోల, ఏడికోల, మేడి, పిడిసీల): చూ, లాంగలము. 1. (చూ, ఇనుపనాఁగలి, క్లైమాక్సు నాఁగలి)(దక్షిణకన్నడపునాఁగలియు ఇట్లేయుండును.)

దంపు. దే. వి. 1: చూ,దంపుడు; ప్రే. 2:చూ, దంచు. భాగ. 6, స్కం. 370.

దంపుటిల్లు. దే. వి. (దంపు+ఇల్లు) దంచెడుట్టి యిల్లు: చూ, సదనము. 1.

దంపుడు. దే. వి. దంచుట: రూ-దంపు, కొట్టుము. (సం. ప).— అవహననము.

దంపుడుబియ్యము. వా. వి: చూ, దంగుడులు.

దంపుళ్ళు. వా వి. బ.—పై.—

దంబుగము. దే. వి. రూ-తంబుర (అ): చూ, వీణె.

దంభము. సం. వి. అ. పుం. 1.=డంబు-డబ్బు. కపటము: చూ, వ్యాజము. 1; 2.=తప్పు: చూ, నేరము; అం. 3. హేయగుణములు 18 లో నొకటి: చూ, హేయగుణములు.

దంభోళి. సం. వి. ఇ. పుం. వజ్రాయుధము, ఱాతివాలు: చూ, బాణము. 1.

దంశనము. సం. వి. అ. న. రూ-దంసనము. 1: రూ-దంశము-దంసనము. ( తె. ప.).— కఱచుట, కాటు; 2. కవచము: చూ, వారవారణము; పుం. 3. రూ-దంసనము: చూ, పల్లు. 1—2.

దంశము. సం. వి. అ. పుం. 1. అడవియీఁగ: చూ, మక్షిక; 2. కాటు: చూ, దంశనము. 1; 3. కవచము: చూ, వారవారణము.

దంశి. సం. వి. ఈ. స్త్రీ. దోమ: చూ, మశకము. [సందంశము.

దంశిక. సం. వి. ఆ. స్త్రీ. పటుకాఱు: చూ,

దంశితుఁడు. సం. విశే. 1. కాటుపడ్డవాఁడు; 2. కవచముతొడిగినవాఁడు. [పల్లు. 1.

దంష్ట్రి. సం. వి. ఆ. స్త్రీ. కోఱపల్లు: చూ,

దంష్ట్రికరాళాంశము. అం. షష్ట్యంశములలో నొకటి: చూ, షష్ట్యంశములు.

దంష్ట్రాయుధము. సం. వి. అ. పుం. పంది. అడవిపంది (ఆనికొందఱు:) చూ, సూకరము.

దంష్ట్రి. సం. వి. న్. పుం.—పై.—

దంసనము. సం. వి. అ. న: చూ, రూ-దంశనము.

దక్కించే. వా. స. క్రి. చెల్లించే. "నాకుమాట దక్కించేను."

దక్కినంపుఁదో్రవ. దే. వి. దక్షిణాయనము: చూ, అయనము.

దక్కినంపురాయఁడు. వై. వి. (దక్కినము + రాయఁడు): చూ, యముఁడు (ఇట్లు దక్కినపు ఱేఁడు మొ)

దక్కినము. వై. వి.=దక్షిణా. దక్షిణపుదిక్కు: చూ, హరిత్తు.

దక్కు. దే. విణ. 1. అనుభవయోగ్యము. పా. 4, ఆ. 56; అ. క్రి. 2.=దక్కు. అనుభవయోగ్యమగు: దక్కు; వా. 3. మాటదక్కు. (చూ, దక్కించే)

దక్కొను. దే. అ. క్రి. (దక్కు + కొను) స్వతంత్రుఁడగు. భాగ. ఆది. 4, ఆ. 79: చూ, రూ-దక్కొను.

దక్కోలు. దే. వి. 1. దక్కొనుట; విణ. 2: చూ, పశము. 1.

దక్షకన్య. సం. వి. ఆ. స్త్రీ: చూ, పార్వతి.1.

దక్షస్మృతి. అం. స్మృతులు 20లో నొకటి: చూ, స్మృతులు (చూ, మూలస్మృతులు.)

దక్షాయ్యము. సం. వి. అ. పుం: చూ, రూ-దాక్షాయ్యము.

దక్షిణ. సం. వి. ఆ. స్త్రీ. 1. యజ్ఞములోనగువానియందు ఋత్విజులులోనగు వారికి ఇచ్చెడుసొత్తు: గా, సంభావన; 2.=దక్కినము. కుడిదిక్కు: చూ, హరిత్తు; అం. 3. ఘూర్జర్యుపాంగములు 4 లో నొకటి: చూ, ఘూర్జర్యుపాంగములు (చూ, అంగము. 9.)

దక్షిణకన్నడపు నాఁగలి. వా. వి: చూ, దంపనాఁగలి.

దక్షిణధృవము. అం. 1. ధృవములు రెండింటిలో నొకటి (భూమియొక్క దక్షిణపుకొన): చూ, ధృవములు, (సౌత్ పోల్)(దక్షిణ మహాసముద్రమునకు క్రిందనున్నది.)

దక్షిణనేత్రము. అం. నేత్రములు రెండింటిలో నొకటి: చూ, నేత్రములు.

దక్షిణపాదము. అం. పాదములు రెండింటిలో నొకటి: చూ, పాదములు.

దక్షిణమహాసముద్రము. అం. మహాసముద్రములు అయిదింటిలో నొకటి: చూ, సముద్రములు.

దక్షిణము. సం. విణ. 1. కుడి: చూ, వలపల; 2. కుడిదిక్కుది: చూ, హరిత్తు; వి. 3. కుడిదిక్కు: చూ, హరిత్తు; అం. 4. మార్గప్రాణములునాలుగింటిలో నొకటి: చూ, మార్గప్రాణములు. (చూ, తాళమార్గములు); 5. శివప్రోక్తములగుచతుష్షష్టితంత్రములలో నొకటి: చూ, తంత్రములు; 6. దిశలునాలుగింటిలో నొకటి: చూ, దిశలు; 7. దిక్కులు ఎనిమిదింటిలో నొకటి: చూ, దిక్కులు; 8. దిశలు పదింటిలోనొకటి: చూ, దిశలు.

దక్షిణసముద్రము. అం. సముద్రములు నాలుగింటిలో నొకటి: చూ, సముద్రములు.

దక్షిణస్థుఁడు. సం. వి. అ. పుం. తేరుగడపువాఁడు: చూ, సారధి.

దక్షిణహస్తము. అం. హస్తములు రెండింటిలో నొకటి: చూ, హస్తములు.

దక్షిణాంతిక. పా. వైతాళీయజాతివృత్తములలో నొకటి. బేసిపాదములందు స, స, జ, గురువులును, సరిపాదములందు స, భ, ర, వ గణములునుగలిగి బేసిచరణంబులయం దాఱింటను, సరిచరణంబులం దేడింటను యతిగల వృత్తము: (చూ, వైతాళీయము.) చూ, వృత్తము. 1.

దక్షిణాగ్ని. అం. అగ్నులు 5 లో నొకటి: (చూ, అగ్నులు): చూ, వహ్ని.1.

దక్షిణాగ్రశ్వేత్రి. అం. అశ్వశాస్త్రమునందలి చిత్రవర్ణములు 30 లో నొకటి: చూ, చిత్రవర్ణములు.

దక్షిణాపథము. సం. వి. అ. పుం. వింధ్యపర్వతము మొదలుకొని సేతువుపఱకుగల దేశము: చూ, దేశము.

దక్షిణాయనము. అం. 1. కర్కాటక సంక్రాంతి మొదలు ఆఱునెలల కాలము: చూ, అయనము; 2. అయనములు రెండింటిలో నొకటి: చూ, అయనములు.

దక్షిణార్హుఁడు. సం. విణ: చూ, దక్షిణ్యుఁడు.

దక్షిణీయుఁడు. సం. విణ.—పై.—

దక్షిణుఁడు. సం. విణ. రూ-దాక్షిణ్యుఁడు. 1. కుటిలముగాక చక్కనైన మనస్సుకలవాఁడు: చూ, సరళుఁడు; 2. దయకలవాఁడు: చూ, సురతుఁడు; 3. నేర్పరి: చూ, సమర్థుఁడు; అం. 4. శృంగారనాయకులు 4 లో నొకఁడు (అనేకనాయికల యందు సమస్నేహవర్తి) (చూ, పతులు): చూ, శృంగారనాయకులు.

దక్షిణేయుఁడు.సం.విణ:చూ, రూ-దక్షిణ్యుఁడు.

దక్షిణేర్మము. సం. వి. న్. పుం. వేఁటకాని చేత కుడిదిక్కున గాయము చేయఁబడిన మృగము.

దక్షిణ్యుఁడు. సం. విణ. దక్షిణకుఁదగినవాఁడు: రూ-దాక్షిణ్యుఁడు- దాక్షిణేయుఁడు-దక్షిణార్హుఁడు- దక్షిణీయుఁడు- దక్షిణేయుఁడు.

దక్షుఁడు. సం. వి. అ. పుం. 1. కల్యుఁడు. నవబ్రహ్మలలో నొక బ్రహ్మ: చూ, బ్రహ్మ.1; 2. ఒకానొకముని: చూ, ముని. 1; విణ. 3. నేర్పరి: చూ, సమర్థుఁడు.

దఖలు. వా.వి. వశము "చాకు దఖలు కాఁబడినది"

దగ. వై. వి. 1.=దాహః. దప్పి. స్వా. 4, ఆ. 58: చూ, పిపాస; 2. తాపము: చూ, సంతాపము.

దగదగ. వై. వి.=ధగద్ధగ. (దేశ్యమని శ. ర.) మెఱయుట లోనగువాని యందగు ననుకరణము: చూ, హుహూహూ.



దగదగమను. ధ్వ. అ. క్రి. దగదగ యని ప్రకాశించు: చూ, మాఱణిల్లు.

దగర. దే. వి. 1. పిశాచము: చూ, రూ-డగర.1; విణ. 2 గండు: చూ, రూ-డగర. 2.

దగరము. దే. వి. అశుభము: చూ, హాని. 2.

దగరు. దే. వి. యుద్ధసాధనములలో నొకటి: చూ, యుద్ధము.

దగులుబాజీ. వా. వి. (రూ-దగుడుబాజీ-దగుల్బాజీ) దురుద్దేశముగలవాఁడు. [ణము.

దగళా. వా. వి. కపటము: చూ, వారవాక్

దగా. వా. వి. మోసము.

దగాకోరు. వా. వి. మోసగాఁడు.

దగ్గఱ. దే వి. రూ-డగ్గఱ: చూ ,సమీపము.1.

దగ్గఱవాఁడు. వా. వి. 1. అంతేవాసి: చూ, సన్నిహితుఁడు; 2. దగ్గఱచుట్టము: చూ, సన్నిహితుఁడు; 3. జ్ఞాతి: చూ, సన్నిహితుఁడు.

దగ్గఱించు. దే. అ. క్రి: చూ, రూ-డగ్గఱించు.

దగ్గఱు. దే. అ. క్రి.—పై.—(రూ-డగ్గఱు)

దగ్గు. దే. వి. 1: రూ-డగ్గు. ఉక్కిస, ఉబ్బసము, కక్కువాయి, కుముటు, గస. (సం. ప) —కాశము-రూ-కాసము, క్షయథువు-క్షవథువు,క్షయము,క్షవకము-క్షవము, గదాగ్రిణి; తద్వి.—పొడిదగ్గునకు. (చూ, రోగము. 1); అ. క్రి. 2: చూ, రూ-డగ్గు. 2.

దగ్ధ. సం. వి. ఆ. స్త్రీ. 1.సూర్యుఁడున్న దిక్కు: చూ, హరిత్తు; 2: కర్కశదల*; విణ. 3. కాల్పఁబడినది: చూ, ప్లుష్టము.

దగ్ధజ్వలితధూమితనక్షత్రములు. పా. రవి-శకుజ-రాహువు క్రూరులుగావున వానిగ్రహము లనుభవించి విడిచిన నక్షత్రములు దగ్ధములు. వాసము చేయునక్షత్రములు జ్వలితములు. ప్రవేశింపఁబోవు నక్షత్రములు ధూమితములు.

దగ్ధపటన్యాయము. పా. మడతపెట్టినబట్ట కాలిపోయిన మడతలుమడతలుగాను నూలిపోగులు స్పష్టముగాను గాన్పించును. కానిచేతితోఁబట్టుకొనిన విడిపోవునుకీతి.

దగ్ధపదమార్జాలన్యాయము. పా. నలుగురు దూదివర్తకులుపిల్లినిఁబెంచినకథ. అందు న్యాయాధికారితీర్పుకీతి. (కాలుకాలిన పిల్లివలె)

దగ్ధమగు. మి. అ. క్రి. ఎగయు: చూ, మండు.1.

దగ్ధము. సం. విణ. కాల్పఁబడినది: చూ, ప్లుష్టము

దగ్ధిక. సం. వి. ఆ. స్త్రీ. మాఁడినవంటకము, మాఁడు: చూ, సాగము (1)

దచ్చి. దే. స. ఎనిమిది. "సీ. వడిదచ్చియేమఁగల్." సారం. 1, ఆ. 37: ఇరునాలుగు, ఎనిమిది-రూ-ఎన్మిది, దచ్చేవుక—రూ-దచ్చ్యాక. (సం. ప.).— అష్టకము, ఆయువు, గజము.

దచ్చికడలు. ద్వ. వి ఎనిమిది దిక్కులు.

దచ్చికాళ్ళమెకము. ద్వ. వి: చూ, శరభము.1.

దచ్చియడుగులమెకము. ద్వ. వి.—పై.-సాంబ. తిర్య. 4.

దచ్చేవుక. వై. స. రూ-దచ్చ్యాక (దంట+చేవుకము): చూ, దచ్చి. కళా. 3, ఆ. 131.

దచ్చ్యాక. వై. స.—పై.— "మ....దచ్చ్యాకచావంచి యి, త్రిగబారాదుగ." కళా. 3, ఆ. 31; "ద్వి....దచ్చ్యాక,మనిదాయమాడు." పండితా. పురాతన. 125. పుట.

దజిబ్రాహ్మణులు. పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు: చూ, బ్రాహ్మణులు.

దట్ట. దే. వి. రూ-దట్టా. అండ. ఆం, భా. ద్వి. 243: చూ, దండ. (6)

దట్టన. దే. వి: చూ, తర్జనము. [పించే.

దట్టమగు. వా. అ. క్రి. ఘనమగు: చూ, వ్యాపించే.

దట్టము. దే. వి. 1. పావడ. స్వా. 6, ఆ. 8: చూ, వస్త్రము; 2. తఱచే: చూ, మొత్తము; విణ. 3. తఱచైనది. "దట్టకెంపు" : చూ, మొత్తము; 4. చిక్కఁదనము: చూ, సాంద్రము. 2; 5. విరళము. భార. విరా. 3, ఆ. 161: చూ, వెలితి.1.

దట్టా. దే. వి: చూ, రూ-దట్ట.

దట్టి. వై. వి.=ఘటీ. రూ-దట్టీ 1, దిండు, కాసె: చూ, వస్త్రము; వా. 2. నడికట్టు, కాసెకోక: చూ, వస్త్రము; 3. చేలాంచము: చూ, వస్త్రము.

దట్టించే. వై. స. క్రి. 1: చూ, దట్టిఁగట్టు; దే. 2: చూ, గట్టించే. భాగ. 7. స్కం. 144.

దట్టింపు. వై. వి. దట్టించుట: చూ, ఘు. 5.

దట్టిఁగట్టు. వా. అ. క్రి: చూ, కచ్చించే. 2.

దట్టీ. వై. వి.=చూ, గూ-దట్టి. కళా.3,ఆ.265.

దట్టుఁడు. వై. వి.=ధృష్టః. ధీరుఁడు. భార.అర. 5, ఆ. 223: చూ, దిట్టఁడు.

దడ. వై. ప. 1.=ధటః. కంపము (దేశ్యమని శ. ర.): చూ, లోలము; 2.=ధటః: చూ, దాళా; 3.=ధటః. కొయ్యత్రాసు: చూ, త్రాసు.

దడకట్టు. ద్వ. స. క్రి. పాత్రాదులనుసరియెత్తు జాలతో దడతట్టనుంచితూఁచే: చూ, పడికట్టు. 4.

దడదడ. దే.వి.1. దబదబ, శీఘ్రము. ఆం, భా. ప్రి. 65: చూ, వేగము. 3; 2. నియమములేనివడి: చూ, వేగము. 3; 3. ఆటోపము: చూ, సంభ్రమము. 1; క్రి. విణ. 4. (నియమములేనిది) వడిగా.

దడదడమను. దే. అ. క్రి. దడదడకొట్టుకొను.

దడబడ. దే. వి: చూ, సంభ్రమము.1.

దడబిడ. దే. వి.—పై — "దడబిడలగ్నము, తాతకుపెండ్లి."

దడము. దే. విణ.1.దట్టము: చూ, సాంద్రము.2; వై. వి. 2.=దళ: చూ, సేన. 1; 3. గుంపు.

భార. ఉద్యో. 1, ఆ. 220: చూ, సమూహము; 4. లోహదళము: చూ, లోహము.1.

దడారి. వా. విణ. అనాయాసముగా సంపాదించువాఁడు. [లభించిన బేరము.

దడారీబేరము. వా. విణ. అనాయాసముగా

దడి. దే. వి. తడిక-రూ-తడుక-తడక-తడికె: చూ, మఱుఁగుగోడ (చూ, వాకిలి.)

దడిగ. దే. వి. ఖేటకము: చూ, హరిగ.

దడిబము. వై. వి.=తలిమ. (రూ-దడిమము-దడిపము-దలిమము) తలిమము - తలిపము: చూ, శయ్య. 1.

దడిమము. వై. వి. 1.=తలిమ.—పై.—; దే. విణ. 2. సన్నము. కళా. 7, ఆ. 65: చూ. సూక్ష్మము. 4 [చూ, భూమి. 1,

దడియ. దే. వి. ఉపత్యక, కొండచేరువనేల:

దడియఁబడు. ద్వ. అ. క్రి. (దడియన్ + పడు) రూ-దడియఁగఁబడు. దడియు. లక్ష్మి. 1, ఆ. 80: చూ, వణఁకు. 2.

దడియము. దే. వి. (రూ-దడెము-దడ్డియము-దడ్డెము.) 1. పది సేరులయెత్తు, అయిదుసేరులయెత్తు (అనికొందఱు); 2. పీసెపట్టు.

దడియు. దే. అ. క్రి: చూ, దడియఁబడు.

దడిపము. వై. వి. 1.=తలిమ: చూ, రూ-దడిమము. 1; దే. విణ. 2: చూ, రూ-దడిమము.2.

దడెము. దే. వి: చూ, రూ-దడియము.

దడ్డియము. దే. వి.—పై.—

దడ్డెము. దే. వి. 1.—పై.—; 2.మట్టికంచెము, సానిక: చూ,పాత్రము. 6.(రాయలసీమయందువాడుక)

దణా. వై. వి.=దళ: చూ, సేన. 1.

దణాయఁడు. వై. వి.=ధన్వి: చూ, సైనికుఁడు.

దణాయించు. వా. వై. అ. క్రి. నిండు, క్రిక్కిఱియు, కూర్చుండికదలకు.

దణి. వై. వి.=ధన్వి. (రూ-దణియ- దణె.దణాయఁడు) 1. జోఁడు: చూ, పరిఘవు. 2; 2: చూ, దణాయఁడు.

దణియ. వై. వి.=—పై.—

దణె. వై. వి.=—పై.—

దణ్ణము.వా.వి. నమస్కారము "దణ్ణమండి."

దణ్ణెము. వై. వి.=దండికా: చూ, దండియ.2. (దణ్ణెము అని కొందఱు.)

దత్తకముని. అం. కామశాస్త్రమువ్రాసిన మునులలో నొకఁడు: చూ, కామము. (8)

దత్తకుఁడు. సం. వి. అ. పుం.దత్తపుత్రుఁడు: చూ, పుత్రుఁడు. 1.

దత్తత. సం. వి. ఆ. స్త్రీ.=దత్తు. 1. అంగీకారము: చూ, సమ్మతము. 1; 2. పెంపు: చూ, పెంపకము. (వాడుకలోనిది.)

దత్తపుత్రశోకము. జా. దత్తుని చావునకేడ్చుట. (తెచ్చిపెట్టుకొనిన దుఃఖము.)

దత్తప్రదానికము. అం. ధర్మశాస్త్రమునందలి వ్యవహారపదములు 18 లో నొకటి: చూ, వ్యవహారపదములు.

దత్తబ్రాహ్మణులు. పా: చూ, కపూరియేబ్రాహ్మణులు. (చూ, బ్రాహ్మణులు.)

దత్తము. సం. వి. అ. న. 1. ఈవి: చూ, వితరణము; విణ. 2. ఇయ్యఁబడినది: చూ, ఇష్టము. 6.

దత్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ, దత్తము. 1.

దత్తిలుఁడు.అం. శాస్త్రప్రవర్తకులలో నొకఁడు: చూ, శాస్త్రప్రవర్తకులు.

దత్తు. వై. వి.=: చూ, దత్తత. 1—2.

దత్తుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక రాజు: చూ, రాజు. 1; 2. దత్తాత్రేయుఁడు; విణ. 3. తాకట్టుపెట్టఁబడినవాఁడు; 4. =దత్తు. దత్తపుత్రుఁడు;చూ, పుత్రుఁడు.1; 5. పురుషజాతి చతుష్టయమునందొకఁడు: చూ, పురుషజాతులు; 6. పుత్రులు 12 గురిలో నొకఁడు: చూ, పుత్రులు.

దడ్డడము. దే. వి. రూ-దడ్డళము. 1. అల్పదేవాలయము: చూ, సదనము. 1; 2. బోడిమిద్దె: చూ, సదనము.1. (రాయలసీమలోని యిండ్లు చాలవఱకు దడ్డడములే.)

దడ్డటిల్లు. దే. అ. క్రి. రూ-దడ్డిల్లు. తబ్బిబ్బుపడు. కళా. 5, ఆ. 24: చూ, భయపడు.

దడ్డఱు. దే. అ. క్రి.—పై.—

దడ్డళము. దే. వి: చూ, రూ-దడ్డడము.

దడ్డిల్లు. దే. అ. క్రి: చూ, రూ-దడ్డటిల్లు.

దద్దు. వై. వి. రూ-దద్దురు.=దద్రూ. చీమకుట్టుట లోనగువానిచే గలిగెడు బుడిపి: చూ, దద్రువు.

దద్దురు. వై. వి.=—పై.— [ప్రపున్నాటము.

దద్రుఘ్నము. సం. వి. అ. పుం. తగిరిస*: చూ,

దద్రుణుఁడు. సం. విణ.రూ-దర్ద్రుణుఁడు, (దద్రువనుకుష్ఠరోగముగలవాఁడు) దద్రురోగి.

దద్రురోగి. సం. విణ.—పై —

దద్రువు. సం. వి. ఉ. పుం.=దద్దురు: గ్రంథి. (తె. ప.)—ఆణియ-రూ-ఆణె- ఆణెము-ఆనియ-ఆనె, కంతి-రూ- కడఁతి-కణఁతి, దద్దు-రూ-దద్దురు, బొరుసు. తద్వి.—చీమ లోనగునవికుట్టిన దద్దురు.—(తె. ప)-కంతి. (చూ, మండలము. 3.) (దద్రువుకుష్ఠ రోగ జాతిలోనిది.)

దధి. సం. వి. ఇ. న. 1: చూ, పెరుఁగు. (దధి భేదములు.—అర్ఘ్యోఘ్నము, ప్రాగ్రటము, అఘనము.); 2. సరళమను ధూపద్రవ్యము: చూ, రాజార్హము; 3: చూ, మద్ది*.

దధిచారము. సం. వి. అ. పుం. కవ్వము: చూ, మంథానము. [వెన్న; 2: చూ, వెలగ*.

దధిత్థము. సం. వి. అ. పుం. 1. మిసిమి: చూ,

దధిఫలము. సం. వి. అ. పుం.—పై.—

దధిబునము. సం. వి. అ. న.మీఁగడతీసినపెరుఁగు. (మీఁగడపెరుఁగు అర్ఘ్యోఘ్నము): చూ, పెరుఁగు.

దధిమథము. సం. వి. అ. న. చిలుకుట: చూ, మథనము.

దధిసారము. సం. వి. అ. పుం: చూ, దధిత్థము.

దధిసముద్రము. అం. సముద్రములు 7 లో నొకటి (పెరుఁగుసంద్రము): చూ, సముద్రములు.

దధివీహిన్యాయము. పా. పెరుఁగును వడ్లును గలసినట్లుగా నేమియుతోఁచక యుండెనను రీతి. [ముని. 1.

దధీచి. సం. వి. ఇ. పుం. దధీచియనుముని:చూ,

దధీచిబ్రాహ్మణులు. పా. యజుర్వేదులు, వీరు గురువులుగను వైరుపెట్టెడి వారుగను యాచకులుగను ఉన్నారు. వీరికీ పేరు దధీచియను ఋషినిఁబట్టి గలిగినది: చూ, బ్రాహ్మణులు.

దధ్యాకరము. సం. వి. అ. పుం: చూ, దధిసముద్రము.

దధ్యార్ణవము. సం. వి.అ. పుం.—పై.—

దధ్యుదము. సం. వి. అ.పుం.—పై.—

దనము. వై. వి.=ధనః. ఆస్తి, సొత్తు: చూ, విత్తము. 1.

దనియము. వై. వి.=ధన్యా. కొతిమిరి*. (తాపమును వాంతిని శ్వాసమును త్రిదోషములనుపోఁగొట్టును.పచ్చిదనియాలు మాత్రము నధికపఱచును.): చూ, వితున్నకము. 1.

దనియాలు. వై. వి. బ.=ధనికా-ధాన్యాక.-కొత్తిమిరివిత్తులు. (విత్తులు చెప్పుతో రాచిన గాని మొలకలెత్తవు. "దనియాలజాతి"): చూ, వితున్నకము. 1.

దనియు. దే. స. క్రి. కూడు:చూ, సంగమించే..

దనివు. దే. వి. కూడిక, సంగమము: చూ, సంయోగము. [చూ, వఱకు..

దనుక. దే. ద్రి. రూ-దాఁక. పర్యంతార్థకము:

దనుకు.దే. స.క్రి. రూ-దన్కు.1. తాఁకు: చూ, స్పృశించే; 2. పొందు, సక్తమగు: చూ, ప్రాపించే.

దనుజుఁడు. సం. వి. అ. పుం. రక్కసుఁడు (కశ్యపునకు దనువను భార్యయందుఁగల్గిన సంతతి): చూ, రాక్షసుఁడు. 1.

దనుక్క. దే. స. క్రి: చూ, రూ-దనుకు.

దప్పము. దే. విణ. దట్టము: చూ, సాంద్రము.2.

దప్పళము. దే. వి: చూ, పులుసు.

దప్పి. దే. వి. 1. రూ-డప్పి-దప్పిక. నీరుపట్టు. భార. అర. 7, ఆ. 143: చూ, పిపాస; 2. అలసట: చూ, శ్రమము. 1. [యము.)

దప్పిక. దే. వి.—పై.— (స్వార్థమునక ప్రత్య

దఫా. వా. వి. తడవ, మరల.

దబకాయించు వా. స. క్రి. అదుము, గదమాయించు, దబాయించు, బుకాయించు.

దబదబ. దే. వి. తలుపులోనగునవి తట్టుట, పరుగెత్తుట, బాఁదుట, మొత్తుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

దబము. దై. వి.=తపస్: చూ, తపస్సు.

దబరా. వా. వి. వెడల్పయినగిన్నె, బోగిణి: చూ, పాత్రము. 6.

దబాదిబ. దే. వి: చూ, రూ-దబదబ.

దబాయించు. వా. స. క్రి: చూ, దబకాయించు.

దబాలున. వా. క్రి. ఒక్కమాఱుగా, దబుక్కున, దిబుక్కున, దిబ్బున: చూ, వేగము.3.

దబుక్కున. వా. క్రి.—పై.—

దబ్బ. వై. వి. 1.=దర్భ*: చూ, తృణము. 1; 2. కావడిబద్ద: చూ, బద్ద. 3; 3. వెదురు బద్ద: చూ, బద్ద, 2; దే.వి. 4. నాగరంగము* (దీని భేదములు:— కోలదబ్బ, తియ్యదబ్బ, దూదిదబ్బ, పుల్లదబ్బ, నాగదబ్బ మొ): చూ, శర్కరాంకము.

దబ్బడము. దే. వి. 1. రూ-దబ్బు- దబ్బడు, మూఁకుడు, సిబ్బి (మూఁతఅనియు): చూ, పాత్రము. 6; వా. వి. 2: చూ, రూ-దబ్బనము.

దబ్బడించు. దే. స. క్రి. 1: చూ, బోరగిలించు; 2. చేతులతో చేఱుచు: చూ, పటుతరించు.

దబ్బనము. దే. వి. రూ-దబ్బడము. గోనె కుట్టెడుసూది, బృహత్సూచి: చూ, సూది.

దబ్బయుంగరము. ద్వ. వి. పవిత్రముపిదప బంగారుతో చేసిన యుంగరము: చూ, భూషణము. 2.

దబ్బర. దే. వి. అరివాణము: చూ, పాత్రము.6.

దబ్బఱ. దే. వి. 1.(రూ-డబ్బఱ-దబ్బు-డబ్బు-డబ్బు) బొంకు: చూ, వితథము; వై. వి. 2. =దభ్రి. (దేశ్యమని శ. ర) మోసము. అచ్చ. బాల, కాం. 172: చూ, వంచన; దే. వి. 3. ఆపద: చూ, విపత్తు; 4. తప్పు: చూ, నేరము; విణ. 5. కల్లరి: చూ, బొంకుకాఁడు; 6. మోసకాఁడు: చూ, వంచకుఁడు. 1.

దబ్బఱకత్తియ. ద్వ. వి: దబ్బఱలాడునది. దబ్బఱి. చూ, స్త్రీ. (రూ-దబ్బఱకత్తె)

దబ్బఱకాఁడు. దే. విణ. 1. కల్లరి: చూ, బొంకులాఁడు; 2. మోసకాఁడు: చూ, వంచకుఁడు. 1.

దబ్బఱి. దే. విణ. (దబ్బఱ + ఇ) 1: చూ, దబ్బఱకాఁడు. 1; 2: చూ, దబ్బఱకాఁడు.2; 3: చూ, దబ్బఱకత్తియ.

దబ్బవాఁడు. ద్వ. వి. మేదరవాఁడు: చూ, వేణులావకుఁడు. [వేలు. 2.

దబ్బవ్రేలు. ద్వ. వి. పవిత్రపువ్రేలు: చూ,

దబ్బాటు. దే. క్రి. విణ: చూ, రూ-డబ్బాటు.

దబ్బిచిప్ప. దే. వి. కొబ్బరి, తాటి లోనగువాని తుండ్లను బ్రద్దలుచేసెడి పనిముట్టు.

దబ్బిలి. దే. వి: చూ, ధూర్తు. 1—2.

దబ్బు. దే. వి. 1. వచనము. సా. 1, ఆ. 71: చూ, శబ్దము. 2; వై. వి. 2.=దంభ (దేశ్యమని శ. ర.) బొంకు: చూ, వితథము; దే. వి. 3: చూ, రూ-దబ్బడము; 4. వేఱమట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము.

దిబ్బు: చూ, హూహూ; స. క్రి. 5. అను: చూ, వచించు.

దబ్బుడు. దే. వి. మూఁత: చూ, దబ్బడము.

దబ్బున. దే. ద్రి. క్రి. విణ. శీఘ్రముగా: చూ, వేగము. 3.

దబ్బర. దే. వి: చూ, రూ-డబ్బర.

దబ్బువెట్టు. దే. స. క్రి. కప్పు: చూ, మూయు.

దభ్రము. సం. విణ. 1.=దబ్బర. మోసము: చూ, వంచన; 2. సన్ననినూలుపోఁగు: చూ, పోఁగు. 1.

దమథము. సం. వి. అ. పుం. 1. క్లేశము నోర్చుతనము, (బ్రహ్మచర్యాది క్లేశమును సహించుట): దమము, దాంతి; 2. దండనము: చూ, శిక్ష. 2.

దమనము. సం. వి. అ. న. 1. అణఁచుట: దమము; పుం. 2.=దవనము. రూ-దవనము (అని కొందఱు): చూ, రుచి. (వాసనమొక్క); అం. 3. అస్త్రములలో నొకటి: చూ, అస్త్రములు. (చూ, బాణము. 1.); వా. 4. వ్యవహారమున — యజ్ఞాదిక్రతువులకు చేయు ధర్మము. "దానదమన విక్రయాద్యధికారములు."

దమనుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకముని: చూ, ముని. 1; 2. శూరుఁడు: చూ, హంవీరుఁడు. 2; విణ. 3. అణఁచువాఁడు: దమి.

దమము. సం. వి. అ. పుం. 1. దండోపాయము: చూ, దండము. 26; 2: చూ, దమథము. 1; 3. బ్రహ్మచర్యాదిక్లేశములనోర్చుట:దాంతి. (ఇంద్రియనిగ్రహము); 4: చూ,దమనము 1; 5.=దమ్మ. అడుసు. (నీరుపెట్టి దున్నిన నేల అనియు): చూ, బురద; అం. 6. మానసిక పూజాకుసుమములు 16 లో నొకటి: చూ, మానసిక పూజాకుసుమములు.

దమయంతి. పా. నలునిభార్య (తనయందము చేతనితరులనుదమింపఁజేయునది: చూ, భార్య.

దమి. సం. విణ. (న్.-ఈ.న్) చూ,దమనుఁడు.3.

దమించు. సం. స. క్రి. అణఁగఁద్రొక్కు: చూ, పిసుకు. 3. (రూ-దమియించు అనియు)

దమితుఁడు. సం. విణ. అణపఁబడినవాఁడు. (ఆచార్యాదులచేత శిక్షింపఁబడిన శిష్యుఁడు.): దాంతుఁడు. [డు: చూ, వహ్ని. 1.

దమునసుఁడు. సం. వి. స్. పుం.అగ్నిహోతృఁ

దమ్మఁడు. వై. విణ.=ధార్మిక. కపటములేనివాఁడు. హరిశ్చం. 4, ఆ. 101: చూ, నిష్కపటి. 2.

దమ్మము. వై. వి. 1.=ధర్మమ్:చూ,పుణ్యము1; దే. వి. 2. నాలుగుకాసుల నాణెము: చూ, తారము. (1)

దమ్మిడి. దే.వి. 1. పైస, అణాలో పండ్రెండవవంతు, అయిదుకాసుల నాణెము: చూ, రువ్వ. 1; 2. రెండుకాసుల నాణెము: చూ, రువ్వ. 2.

దమ్మ. వై. వి. 1.=దమః. అడుసు:చూ,బురద, 2. నీరుకట్టి దున్నినదుక్కి (చూ, బురద)

దమ్మగొను. ద్వ. అ. క్రి.అడుసగు,పంకిలమగు.

దమ్మపలక. వా. వి: అడపట్టె - రూ- అడ్డపట్టె. [వృషభము. 1.

దమ్యము. సం. వి. అ. పుం. వత్సతరము: చూ;

దయ. సం. వి. ఆ. స్త్రీ. 1: అనుకంప-రూ-అనుకంపము, అనుక్రోశము, ఆర్తనము. అహోబత, ఊఁ, ఓ, కరుణ, కాపేయము, కారుణ్యము, కృప, ఖంబు, ఖమ్, ఘృణ, జనని, జుగుప్స, ణ, తా, ప్రేమ-రూ-ప్రేమము. (తె. ప).—అక్కటిక-రూ- అక్కటికము, అక్కసము, ఉబలాటము, ఒగచేడము, కనికరము, జాలి, నిబ్బరము (చూ, ప్రేమము); పా. 2. దీనికి ఉపమానములు. విష్ణుమూర్తి, బుద్ధుఁడు; అం. 3. యోగయు

మాంగములలో నొకటి: చూ, యోగయమాంగములు, (చూ. అంగము.9.)

దయచేయు. మి. అ. క్రి. 1. కరుణించు. పాండు. 5, ఆ. 154: చూ, రూ-దయసేయు; స. క్రి. 2. అచ్చు, అచ్చుకొను, ఇచ్చు, ఇడు, ఒసగు, ఒసవు. నిర్వ. 3, ఆ. 81: చూ, పెట్టు. 8; వా. 3. కూర్చుండు; 4. రండు, రా; 5. పొంకు,పో.

దయసేయు. మి. అ. క్రి: చూ, రూ-దయచేయు (కరుణించుటకు.—కనికరించు, దయచేయు దయసేయు, నిబ్బరికించు. (సం. ప): కరుణించు ) [నము.

దయాధర్మవిచ్చేము. జా. దయతోఁగూడిన దా

దయాపరము. సం. విణ: చూ, కరుణాపరము.

దయాపరుఁడు. సం. విణ. దయాళువు: చూ, సురతుఁడు. [శ్రుతులు.

దయావతి. అం. శ్రుతులు 22లో నొకటి: చూ,

దయాళువు. సం. విణ. ఉ:చూ, దయాపరుఁడు.

దయిత. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రియురాలు: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

దయితము. సం. విణ. కోరఁబడినది: చూ, వాంఛ.

దయితుఁడు. సం. వి. అ. పుం 1. ప్రాణనాథుఁడు: చూ, ప్రియుఁడు; విణ. 2. ఇష్టుఁడు: చూ, స్నేహితుఁడు. 1.

దయివాఱు. దే. అ. క్రి. రూ- దైవాఱు. 1.అతిశయించు:చూ,ముమ్మరించు; 2: చూ, పొరలిపాఱు.

దయ్యపుకంటికిఁ బేలపుగింజ పెద్దది. లో. ఉదా. "అక్కటకటా ! దయ్యంబనీకంటకిం బేలపుగింజయుం బెద్దదయ్యనే." (శృంగార నైషధము)

దయ్యము. వై. వి. 1=దైవమ్. పిశాచము. రాఘు. 3, ఆ. 23: చూ, భూతము; 2.=దైవమ్. దేవుఁడు. రాఘు. 3, ఆ. 23: చూ, వేలుపు; 3. విధి: చూ, బ్రహ్మ. 1. (అని కొందఱు.) (ఇదివిచార్యము)

దయ్యు. దే. అ. క్రి. 1. రూ-డయ్యు. బలహీనముగు: చూ, వలియు; 2. కృశించు: చూ, శోషించు. [దరతెలిసికొనుట)

దర. వై. వి.=ధర: చూ, వెల. 1. (కొనఁదలఁచి

దరఖాస్తు. వా. వి. విన్నపము " వారంటుదరఖాస్తు, సీటిదరఖాస్తు, పరీక్షదరఖాస్తు" మొ.

దరణము. వై. వి.=ధరణము. ఎనిమిది డబ్బుల నాణెము. (దేశ్యమని శ. ర)

దరదము. సం. వి. అ. న. రూ-దారదము. ఇంగిలీకము: చూ, హింగుళము.

దరము. సం. వి. అ. పుం, న. 1. భయము: చూ, వెఱపు; 2. శంఖము: చూ, సంకు; 3. గొయ్యి, గుంట: చూ,రంధ్రము.1; అవ్య. 4. ఇంచుక "దరహాసము" : చూ, స్వల్పము. [హాస్యము. 1.

దరహాసము. సం. వి. అ. పుం. చిఱునవ్వు:చూ,

దరి. సం. వి. ఈ. స్త్రీ. 1. గుహ. కృత్రిమమైన (మనుజులుత్రవ్విన) గృహాకారమైన పర్వతబిలము: చూ, రంధ్రము. 1. (చూ, పర్వతము); వై. వి. (1)= తీరమ్. గట్టు. పాండు. 4, ఆ. 40: చూ, రోధస్సు:(2)= తీరమ్. దగ్గఱ. సా. 3, ఆ. 232: చూ, సమీపము. 1; (3) మేర: చూ, సీమ. 1.

దరికొను. దే. అ. క్రి. 1 ఎరియు, కాలు (అని కొందఱు): చూ, మండు. 1; ప్రే. 2. దరికొలుపు. [ముఁడు.

దరిజీ. వా. వి. కుట్రుపువాఁడు: చూ, సూచి

దరితుఁడు. సం. విణ. భయపడినవాఁడు: చూ, వెఱపరి. [నము.

దరిద్రము. సం. వి. అ. న. లేమి: చూ, బీదత

దరిద్రుఁడు. సం. విణ: చూ, బీదవాఁడు.

దరిబేసి. దే. వి. దైన్యముగలవాఁడు. దీనుఁడు. జై. 5, ఆ. 196: చూ, ప్రాయిడి.

దరిమిలా. వా. క్రి. విశ. తరువాత. "దరిమిలా యీనామ" "దరిమిలాసంగతులు"
దరియాప్తు. వా. వి. రూ-దర్యాప్తు. విచారణ.
దరిసించు. వై. స. క్రి. 1.= దర్శ. చూచు: చూ, వీక్షించు; 2. కానుకగానిచ్చు: చూ, పెట్టు. 8; వా. 3. (కోపాదులచేత) ఉచితముగానిచ్చు. "నీకేమి ? నేనువానికిదరిసించు కొనెదను"
దరిసెనము. వై. వి.=దర్శనమ్. రూ-దర్సెనము. చేదరిసెనము, చేకానుక: చూ, లంచము.
దరుజు. దే. వి. 1. గోడలకు పూయు సున్నపుగచ్చు: చూ, లేపనము. 2; 2. సున్నము జాళ్ళతో కలుపుట. [సత్యము. 1.
దరుమము. వై. వి.=ధర్మమ్. న్యాయము: చూ,
దరువు. వై. వి. 1. గీతివిశేషము; 2.=ధృవ. (మూళాది సప్తతాళములలో నొకటి): చూ, సూడకములు; వా. వి. 3. శరీరమందలి కండరాదుల బలము. "పీఁడుము నుపటివలె లేఁడు. ఒడలంతయు దరువుతీసినది"; 4. కొట్టుట. "పాఠమురానందున పంతులు పిల్లవానినొక్క దరువుతీసినాఁడు"
దరువుచేయు. వై. అ. క్రి: చూ, తాళగించు.
దరేఖానా. వా. అవ్య. 1. దిక్కులేని; 2. అంతులేని; 3. లెక్కలేని.
దరోబస్తు. వా. వి. సర్వము.
దర్జ. వా. వి: చూ, రూ- దరిజీ.
దర్దుర. సం. వి. ఆ. స్త్రీ. దుర్గ: చూ, పార్వతి. 1.
దర్దురము. సం. వి. అ. పుం. 1. కప్ప: చూ, మండూకము. 1; 2. మబ్బు: చూ, మేఘము. 1.
దర్పకుఁడు. సం. వి. అ. పుం. దుర్గతినిబొందువాఁడు: చూ, మన్మథుఁడు.
దర్పణము. సం. వి. అ. పుం. 1. అద్దము: చూ, ముకురము; అం. 2. జన్యతాళములలో నొకటి: చూ, జన్యతాళములు.
దర్పము. సం. వి. అ. పుం. 1. గర్వము: చూ, హంకారము; 2. కస్తూరి: చూ, మృగనుదము; అం. 3: చూ, అశ్వహృదయపరిజ్ఞానము; 4. అస్త్రములలో నొకటి:చూ, అస్త్రములు. [రించు.
దర్పించు. సం. అ. క్రి. గర్వించు: చూ, హంక
దర్బారు. వా. వి. 1. కచ్చేరి, కొలువుకూటము: చూ, సభ. 2; 2. దర్బారు అను రాగము: చూ, స్వరము. 2.
దర్భ. సం వి. అ. పుం. 1.=దబ్బ. కుథము, పవిత్రము, కుశము: చూ, తృణము. 1; అం.2. అర్ఘ్యములు ఎనిమిదింటిలో నొకటి: చూ, అర్ఘ్యములు.
దర్భముద్రిక. సం. వి. ఆ. స్త్రీ. దబ్బయుంగరము. పాండు. 3, ఆ. 50: చూ, భూషణము 2.
దర్భలు. అం. కుశము, కాశము, యవము, దూర్వము,విశ్వామిత్రము, ఉశీరము, కుందురము, గోధూమము, వ్రీహి, ముంజము (10)
దర్యాప్తు. వా. వి: చూ, రూ-దరియాప్తు.
దర్వి. సం. వి. ఈ. స్త్రీ. 1. మిక్కిలిచిన్నగరిఁటె, మిళ్ళి, ఖజపము: చూ, పాత్రము.6; తద్వి.— గరిఁటెకు, చిల్లుల గరిఁటెకు, కట్టుగరిఁటెకు—: చూ, పాత్రము. 6; 2. పాముపడగ: చూ, సర్పము.
దర్వీకరము. సం. వి. అ. పుం. పాము: చూ, సర్పము.
దర్వీపాకరసన్యాయము. పా. గరిఁటె సమస్తవస్తువులలోను మెలఁగుచున్నను ఆవస్తువుల రుచి దానికిఁదెలియదనురీతి.
దర్శకుఁడు. సం. వి. అ. పుం. చూచువాఁడు, ద్వారపాలకుఁడు: చూ, ప్రేక్షణికుఁడు; విశ. 2. చూపెడువాఁడు: దర్శయితృ; 3. నేర్పరి: చూ, సమర్థుఁడు.

దర్శనము. సం. వి. అ. న. 1. చూపు: చూ, వీక్షణము; 2. కన్ను: చూ, లోచనము; 3. అద్దము: చూ, ముకురము; 4. తెలివి: చూ, బుద్ధి; 5. కల: చూ, స్వప్నము: 6. శాస్త్రము: చూ, శాస్త్రములు; 7. ధర్మము: చూ, పుణ్యము. 1; 8.=దరిసెనము, కానుక: చూ, లంచము. అం. 9. దశావస్థలలో నొకటి: చూ, దశావస్థలు; 10. ద్వాదశావస్థలలో నొకటి: చూ, ద్వాదశావస్థలు.

దర్శపూర్ణమాసేష్టి. అం: చూ, హవిర్యజ్ఞములు.

దర్శని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-దర్శిని.

దర్శనీయము. సం. విణ. చూడఁదగినది: చూ, వీక్ష్యము. 2.

దర్శము. సం. వి. అ. పుం. 1. అమావాస్య: చూ, సూర్యేందుసంగమము (చూ, తిథులు); 2. అమావాస్యనాఁడు చేయఁదగినయిష్టి: చూ, యజ్ఞము; 3. చూపు; చూ, వీక్షణము; అం. 4. స—మ—హీనతానములు 7 లో నొకటి: చూ, స—మ—హీనతానములు (చూ, సర్వతానములు)

దర్శయిత. సం. విణ. (ఋ. ఈ. ఋ) చూపువాఁడు; దర్శకుఁడు. [చూ, హిమాంశువు.

దర్శవిపత్తు. సం. వి. ద్. పుం. చేందమామ:

దర్శించు. సం. స. క్రి =దరిసించు. చూచు: చూ, వీక్షించు. [క్షితము.

దర్శితము. సం. విణ. చూపఁబడినది: చూ, వీ

దర్శిని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఉపరథ్య: చూ, మార్గము. 1; వా. 2. చూపెడు ఒకానొక యంత్రము. "దూరదర్శిని"

దర్సెనము. వై. వి.=: చూ, రూ-దరిసెనము.

దలపము. సం. వి. అ. పుం. ముఖత్రాణము: చూ, వారవారణము. (చూ, తనుత్రాణము)

దలారి. దలాలి. వా. వి. తరగరి.

దళిమము. వై. వి. 1.=తలిమము: చూ, రూ-దడిబము; దే. విణ. 2. సన్నము: చూ, సూక్ష్మము. 4.

దల్లు. వై. వి.=జల: చూ, రూ-జల్లు.

దవ. దే. వి. 1. చెఱకుకోన: చూ, తలవాడి; 2. ఘూళి. అం, భా. ద్వి. 220: చూ, వేణువు. 1.

దవంతి. దే. వి. అగడిత: చూ, పరిఖ.

దవగము. వా. వి. ఎండాకు: చూ, రాలుగాకు.

దవడ. వై. వి.=: చూ, రూ-దవుడ.

దవనము. వై. వి.=దమనః. వాసనగల మూలిక.* చూ, రుచి.

దవము. సం. వి. అ. పుం. రూ-దావము. 1. కార్చిచ్చు: చూ, వహ్ని. 1; 2. అడవి: చూ, విపినము.

దవసము. వై. వి.=దాస్యమ్. కొలుచు, సిసువరకము. (దేశ్యమని శ. ర.): చూ, సేవ. 1.

దవాగ్ని. సం. వి. ఇ. పుం. ఎరగలి: చూ, వహ్ని. 1.

దవారిబ్రాహ్మణులు. పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు: చూ, బ్రాహ్మణులు.

దవిష్ఠము. సం. విణ. మిక్కిలిదవ్వైనది: చూ, సుదూరము. (చూ, విప్రకృష్టము)

దవీయము. సం. విణ.=దవ్వు. (స్. ఈ. స్) —పై.—

దవు. వై. విణ=దవీయ: చూ, రూ-దవ్వు.

దవుడ. వై. వి.=ధాడా. తౌలువు. (రూ-దవడ-దాళువ-దౌడ) బుగ్గలోపలిభాగము. (దేశ్యమని. శ. ర.): చూ, సెలవి.

దవుడనకాలుపట్టుకొను. దే. అ. క్రి: చూ, పణతలపడు. అం, భా. తృ. 104.

దవుడు. వై. వి.=రూ-దౌడు. ధౌరితకమ్. అశ్వగతి: చూ, హయము; 2.=ధావనమ్: చూ, పరుగు. 2; 3. దండయాత్ర: చూ, యుద్ధము.

దవురు. దే. వి. రూ-దౌరు. కాంతి. చూ, వెలుతురు. 1 [సు. 2.

దవురుగల్లి. వా. వి. మెరసగ: చూ, భూషణ

దవ్వ. దే. వి. మ్రానునడిమి మెత్తనిభాగము: చూ, ఏకద్విబీజదళ వృక్షములు.

దవ్వు. నై. విణ.=దవీయము. (రూ-దవు-దౌ-దౌవు) భార. ఆర. 2, ఆ. 169: చూ, రూ-దవు.

దశ. సం. వి. ఆ. స్త్రీ. 1.=దెస. కాలకృతమైనస్థితి. "శుక్రమహాదశ మహారాజయోగమునునిచ్చును": చూ, పాటు (అవస్థ): 2. దీపపువత్తి: చూ, వత్తి. 2; బ. 3. బద్దె: చూ, వత్తె. [వాఁడు: చూ, రావణుఁడు.

దశకంఠుఁడు. సం. వి. అ. పుం. పదికంఠములు

దశకము. సం. స. ఈరేను: చూ, పది.

దశకుమారచరిత్రము. అం. ఈగ్రంథమునుదండి వ్రాసెను: చూ, కావ్యనాటకములు.

దశకోటి. అం: చూ, సంఖ్యాభేదములు.

దశక్షారములు. అం. మునగ, ముల్లంగిదుంపలు, మోదుగ, చింత, చిత్రమూలము, అల్లము, వేఁప, గుమ్ముడు, ఉత్తరేణి, వాఁకుడు. (ప్లీహ అనాహగుల్మఉదర శోఫరోగములు హరించును)

దశదానములు. అం: చూ, దానములు.

దశనము. సం. వి. అ. న. 1. కవచము: చూ, వారవాణము. పుం. 2. దంతము. (దీని చేతవనితలయధరమును గొఱుకుదురు:) చూ, పల్లు. 2; 3. శిఖరము: చూ, సుద. 3.

దశనవాసస్సు. సం. వి. స్. న. పలువలువ: చూ, పెదవి.

దశబలములు. అం. బుద్ధి, క్షాంతి, వీర్యము, ధ్యానము, జ్ఞానము, కృప, శీలము, బలము, దానము, ఉపేక్ష.

దశబలుఁడు. సం. వి. అ. పుం:చూ, బుద్ధుఁడు.1.

దశభూమీశుఁడు. సం. వి. అ. పుం: చూ, దశార్హుఁడు.

దశమము. అం. లగ్నకారకత్వములు 12 లో నొకటి (రాజ్యము, ఆజ్ఞ, కర్మ, కీర్తి, ఉద్యోగము, మానము, జీవనము, వాణిజ్యము, కృషి, నిధి, యజ్ఞము, ఊరువు, జానువు, దత్తపుత్రుఁడు, ప్రభుసన్మానము, రాజాజ్ఞ): చూ, లగ్నకారకత్వములు.

దశమాంశ. అం. షోడశవర్గులో నొకటి. (లగ్నమును పది సమభాగములు చేయుటకే దశమాంశయనిపేరు. దశమాంశ కనుఁగొనవలసిన గ్రహమేరాసి యందెన్నవభాగమునందున్నదో దెలుసుకొనవలెను. గ్రహమోజరాశియందున్న యెడల నారాసి మొదలుగను, యుగ్మరాశియందున్నయెడల నారాసికి 9 వరాసి మొదలుగను బయినఁజెప్పిన రీతిని గ్రహమెన్నవభాగమందున్నదని కనుఁగొనఁబడెనో నన్నవరాసి దశమాంశయనఁబడును. ఆరాశ్యధిపతియే దశమాంశాధిపతి యగును): చూ, షోడశవర్గ.

దశమి. సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు పదియవతిథి. "విజయదశమి": చూ, తిథి. (చూ, తిథులు); విణ. న్. 2. మిక్కిలివృద్ధుఁడు:చూ,వృద్ధుఁడు.1; విణ.3. పదియవది.

దశమిస్థుఁడు. సం. విణ. 1. నష్టవీర్యుఁడు; 2. ముదుసలి: చూ, వృద్ధుఁడు. 1.

దశము. అం: చూ, సంఖ్యాభేదములు.

దశరంధ్రములు. అం. (2 ముక్కు, 2 కన్ను, 2 చెవి, 2 మూత్ర-మలద్వార, వాక్కు, బ్రహ్మరంధ్రములు; స్త్రీలకు స్తనరంధ్రములు 2, గర్భమార్గమునందొకటి అధికముగ గలవు)

దశరథుఁడు. సం. వి. అ. పుం. సూర్యవంశపురాజు (పలుదిక్కులను రథములుగలవాఁడు): చూ, రాజు. 1.

దశరూపకములలక్షణములు. అం. 1 నాటకము, 2 ప్రకరణము, 3 భాణము, 4 ప్రహసనము, 5. డిమము, 6 వ్యాయోగము, 7 సమవాకారము, 8 అంకము, 9 వీథి, 10 ఈహామృగము, (10) (వీనిలక్షణము లారూపకముల కడ వివరింపఁబడియె): చూ, రూపకములు.

దశరూపభృత్తు. సం. వి. ద్. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

దశరూపము. అం. ఈగ్రంథమును ధనంజయుఁడు వ్రాసెను: చూ, కావ్యనాటకములు.

దశలక్ష. అం: చూ, సంఖ్యాభేదములు.

దశలు. అం. 1. బాల్య, యౌవన, కౌమారములు. మఱియు వార్ధక్యము: చూ, అవస్థలు; 2. రవి, చంద్ర, అంగారక, బుధ, బృహస్పతి, శు, శని, రా, కేతు దశలు (9)

దశవిధకావ్యగుణములు. అం. శ్లేషాది: చూ, కావ్యగుణములు.

దశవిధగమకములు. అం. ఆరోహణము, అవరోహణము, ఢాలు, స్ఫురితము, కంపితము, ఆహతము, ప్రత్యాహతము, త్రిపుచ్ఛము, ఆందోళము, మూర్ఛన.(10) (చూ,15.గమకములు.)

దశవిధధాతువులు. అం: చూ, ధాతువులు.

దశవిధనాడులు. అం: చూ, నాడులు.

దశవిధనాదములు. అం: చూ, నాదములు.

దశవిధనియమములు. అం: చూ, నియమములు.

దశవిధప్రళయములు. అం: చూ, ప్రళయములు.

దశవిధప్రాణపురి. అం: చూ, పురులు.

దశవిధబ్రాహ్మణులు. అం. "దేవోమునిర్ద్విజో రాజా వైశ్యశూద్ర బిడాలకః। పశుర్మ్లేచ్ఛశ్చఛండాలో దశవిప్రాః ప్రకీర్తితాః॥ ద్రావిడ గౌడాది భేదములచే నలరుచుండు బ్రాహ్మణ శాఖలవారియందుగలగుణధర్మాదులననుసరించి దేవ, ముని, ద్విజ, క్షత్రియ, వైశ్య, శూద్ర, బిడాలక, పశు, మ్లేచ్ఛ, ఛండాలురను భేదములగలవారుగనుండెదరని స్మృతికర్తలు నిర్ణయించిరి. చూ, బ్రాహ్మణులు.

దశవిధమన్మథావస్థలు. అం: చూ, దశావస్థలు.

దశవిధశాస్త్రలక్షణములు. అం: చూ, శాస్త్రలక్షణములు.

దశవిధసద్గుణములు. అం: చూ, సద్గుణములు.

దశశీర్షము. అం: చూ, శస్త్రములు.

దశసహస్రము. అం: చూ, సంఖ్యాభేదములు.

దశాంగధూపము. అం. తేనె, మంచివాసనగల ముస్తలు, మంచినెయ్యి, గంధకము, మహిసాక్షిగుగ్గిలము, అగరుచెక్క, జాతిఫలము, సరళదేవదారుబంక, శిలారసపుజిగురు, ఆవాలు (10) వీనిని చూర్ణించి ధూపమువేసిన పసిపిల్లల వ్యాధులును, భూతబాధలును హరించును)

దశాంతమానము. పా. ఒకానొక మానము.

దశాకర్షి. సం. వి. న్. పుం. దివ్వె: చూ, స్నేహాశము. [చూ, శస్త్రములు.

దశాక్షము. అం. శస్త్రములు 47 లో నొకటి:

దశానామేకాదశన్యాయము. పా. ఏదియో కొంతమట్టుకు ఖర్చుచేయవలసి వచ్చినపుడు ఇంకొకకొంచెము సహింపవలెను. పదిలోపదునొకండు అనురీతి. [పరిమాణాదులు.

దశాపరిమాణములు. పా: చూ, గ్రహముల దశా

దశార్హుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.1.

దశాలి. సం. వి. ఈ. స్త్రీ. కంచెకోట: చూ, ప్రాచీనము. 1.

దశావతారములు. అం: చూ, అవతారములు.

దశావతారుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

దశావస్థలు. అం. దర్శనము(చూచుట), మనస్సంగమము (తలఁచుట), సంకల్పము (కోరిక), జాగరము, కార్శ్యము (అరుచి), అగతి (చిక్కుట), అలజ్జ (సిగ్గువిడుచుట), ఉన్మా

నము (అఱచేట), మూర్ఛ, మరణోద్యమము (చేష్టలుడుగుట) (10): చూ, అవస్థలు. (చూ, కామము 8)

దశాహము. సం వి. అ. పుం. మృతి పొందినవానికి పదియవనాఁడు చేయు శ్రాద్ధము: చూ, శ్రాద్ధము. [ఇంద్రియములు.

దశేంద్రియములు. అం. నేత్రాది —: చూ,

దశోపనిషత్తులు. అం: చూ, ఉపనిషత్తులు. (చూ, తైత్తిరీయ బ్రాహ్మణము)

దష్టము. సం. విశే. కఱవఁబడినది. [ములు.

దసరా. వై. వి.=దశరాత్రి. దేవీనవరాత్రి

దసిలీ. దే. వి. 1. ఒకరకముపట్టు. కళా. 2, ఆ. 15: చూ, మొగ్గపట్టు (చూ, పట్టు 17); 2. వదలు, పరిత్యాగము: చూ, విమోచనము.

దసువంది. దే. వి. గుర్రపుదుముకటను జెట్టీలను గూర్చువాఁడు. [బాణము. 1.

దసెన. దే. వి. ఒకానొక ఆయుధము: చూ,

దస్కతు. వా. వి: చూ, సంతకము.

దస్తరము. వా. వి: చూ, రూ-దస్త్రము.

దస్తా. వా. వి. 1. ఇరువదినాలుగు కాగితములు (తావులు): చూ, పటపత్రము; 2. ఇరువది నాలుగు బాణములకట్ట: చూ, బాణము. 1.

దస్తావేజు. వా. వి. వ్రాఁతపూర్వకమైన సాధనము: చూ, పత్రము.

దస్తు. వా. వి. 1. వసూలుచేసినసొమ్ము: చూ, విత్తము. 1; 2. వసూలయిన సొమ్ము: చూ, విత్తము. 1; 3. ధనము: చూ, విత్తము.1.

దస్తూరీ. వా. వి. 1. చేవ్రాఁత: చూ, వ్రాలు; 2. ఇతరులవ్రాఁత: చూ, వ్రాలు; 3. చేవ్రాలు: చూ, సంతకము.

దస్యుఁడు. సం. వి. అ. పుం. 1. పగతుఁడు: చూ, శత్రువు. 1; 2. దొంగ: చూ, ముచ్చు. 1.

దస్రులు. అం. అశ్వినీదేవతలు (రోగములను క్షయింపఁజేయువారు): చూ, అశ్వులు.

దస్త్రము. వా. వి: చూ, రూ-దస్తరము.

దహనము. సం. వి. అ. న. 1. కాల్చుట: ఓషము; పుం. 2. చిత్రమూలము *: చూ, వహ్ని సంజ్ఞికము; 3 జీడి*: చూ, భల్లాతకి.

దహనసంస్కారము. పా: చూ, అగ్నిసంస్కారము.

దహనుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; విశే. 2. దుష్టుఁడు: చూ, వ్యాఘుఁడు. 2. [లుఁగు. 5.

దహించే సం. స. క్రి. కాల్చు: చూ, వె

దళకొను. దే. అ. క్రి. రూ-దళముకొను, దళగించే, అధికమగు: చూ, హెచ్చు. 3.

దళగించే. దే. అ. క్రి.—పై —

దళనము. సం. వి. అ. న. 1. ఖండించుట: చూ, హతి; 2. చీల్చుట, భేదించుట: చూ, విదారణము. 1.

దళము. సం. వి. అ. న. 1.ఆకు: చూ, పర్ణము. 1; 2.=దడము-దణా. దండు: చూ, సేన. (తెనుఁగు అరి కొందఱు); 3: చూ, హరిదళము; 4. భాగ్యము, అదృష్టము: చూ, సంపత్తి; దే. వి. (1) ఆధిక్యము: చూ, హెచ్చు. 2; విశే. (2) అధికము. స్వా. 5, ఆ. 51: చూ, హెచ్చు. 1; (3) తఱచే, ఒత్తడము: చూ, మొత్తము; (4) దట్టము: చూ, సాంద్రము. 2.

దళముకొను. దే. అ. క్రి. 1: చూ, రూ-దళకొను; ప్రే. 2. దళముకొలుపు.

దళవరి. దే. వి. (దళము + వరి) 1. ఒకరకపు వడ్లు: చూ, ధాన్యము; వై. వి. 2.=దళవాహి. సేనాధిపతి: చూ, సైనికుఁడు.

దళవాయి. వై. వి. 1.=దళవాహి. (రూ-దళ్వాయి-దళవరి): చూ, సైనికుఁడు; 2. రూ-దళ్వాయి. సుంకరిసహాయుఁడైన యుద్యోగస్థుఁడు.

దళవాహి. సం. వి. ఇ. పుం.=దళవాయి-దళ వరి: చూ, సైనికుఁడు. [జాతి.

దళసంచే. దే. వి. (దళము + సంచే) దళము

దళసరి. న్వ. వి. (దళము + సరి) 1. ఘనత: చూ, సాంద్రము. 2; విణ. 2. తఱచే: చూ, దళము (3); 4. మందము, జోగు: చూ, విలంబనము. 1; వా 5. మొసము, (పొడవు వెడల్పు ఎత్తు అను మూఁడింటిలో నొకటి). "ఆ కమ్మి అమగున్నర దళసరికలది.", 6. చిక్కని. "అకాగిత సుదళసరి."

దళసూచి. సం. వి. ఈ. స్త్రీ. ముల్లు: చూ, సితాగ్రము; [విరేచని*.

దళస్నుహి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సుఖ

దళించే. సం. స. క్రి. 1. ఖండించే చూ, సెలగు; 2. నిర్భేదించే చూ, భేదించే.

దళితము. సం. విణ. 1. భేదింపఁబడినది. (ఖండింపఁబడినది (అనియు): చూ,విచ్ఛిన్నము. 3; 2. వికసించినది: చూ, హసితము. 1.

దళుకు. దే. వి. భయము: చూ, వెఱపు.

దళ్వాయి. వై. వి.=దళవాహి: చూ, రూ-దళవాయి.

## దా

దా. దే. విణ. 1. రూ-డా: చూ, సవ్యము. 1; వా. అవ్య. 2. రా, రమ్ము (ఉత్తరసర్కారులలో వాడుక)

దాంతి. సం. వి.ఈ. స్త్రీ:చూ, రూ-దమము.3.

దాంతుఁడు. సం. విణ. రూ-దమితుఁడు. 1. గురు శిక్షితుఁడు: చూ, శిష్యుఁడు; 2. అడపఁబడినవాఁడు; 3. తపఃక్లేశము నోర్చువాఁడు.

దాంపత్యము. సం. వి. అ. న. ఆల్మగలభావము.

దాంభికుఁడు. సం. విణ.=డాంబికుఁడు: చూ, ప్రాతిహారకుఁడు.

దాఁక దే. ద్రి: చూ, రూ-దనుక.

దాఁకొను. దే. అ. క్రి. (దాఁగు + కొను): చూ, మఱుఁగుపడు.

దాఁగనమ్రిచ్చేలు. దే వి. బ: చూ, రూ-డాఁగనమ్రిచ్చేలు. :చూ, సజ్జె).

దాఁగర. దే. వి. ప్రిసేవకము: చూ, స్యోనము

దాఁగివవాఁడు. దే. విణ: చూ, డ. 11.

దాఁగిలిమూఁతలు. దే. వి. బ: చూ, రూ-డాఁగనమ్రిచ్చేలు.

దాఁగిలిమ్రుచ్చులు. దే. వి. బ.—పై.—

దాఁగు దే. అ. క్రి: చూ, రూ-డాఁగు.

దాఁగుకొను. దే. అ. క్రి.—పై.—

దాఁగురించే దే. స. క్రి. 1. దాఁచే చూ, మఱుఁగు; 2: చూ, వంచించే.

దాఁగురింత. దే. వి.దాఁగురించుట.

దాఁగురింతలు. దే. వి. బ: చూ, రూ-డాఁగనమ్రిచ్చేలు.

దాఁగురుమూఁతలు. దే. వి. బ.—పై.—

దాఁచియుంచే. వా. అ. క్రి: ఇల్లడయిడు.

దాఁచే. దే. ప్రే: చూ, రూ-దాఁగురించే. హరిశ్చ. 3, ఆ. 20.

దాఁచుట. వా. వి: దాఁపఱికము, దాఁపుడు, దాఁపురము, బందు. (సం. ప).—ఉపగూహనము, గుప్తి, గూహనము, గోపనము. (చూ, బందు)

దాఁటడుగుపరువడి. అం: చూ, విసరులు.

దాఁటడుగుమొన. అం. 1.—పై.—; 2. మొనలు 12 లో నొకటి: చూ, మొనలు.

దాఁటరి. దే. వి. కప్ప: చూ, మండూకము. 1,

దాఁటించేవాఁడు. వా. విణ: చూ, ఉత్తారకుఁడు.

దాఁటు. వై. వి. 1. వర్గము: చూ, సమూహము; ద్వి. వి. 2. ప్లుతగతిభేదము: చూ, హయము; దే. వి. 3. లంఘనము: చూ, లంఘు; వై. వి. 4.=ధాటీ. దండయాత్ర:

చూ, యుద్ధము; 5.=ధాటీ దండు: చూ, సేన. 1; వా. 6. తప్పించుకొనిపోవుట; అ. క్రి. 7: చూ, లంఘించు; స. క్రి 8: చూ, తరించు; 9: అంగవించు, అడుగు ఔట్టు, అతకరించు, అనఘుళించు, ఒత్తరించు, కడచు, గుంపించు, జేవదాటు, తప్పు, తప్పు, తలకడచు, తుటారించు, మీఱు, మేర మీఱు, వాలు. (సం. ప).—అంతరించు, అతిక్రమించు, ఉల్లంఘించు, క్రమించు (చూ, వాలు 12.)

దాటుకట్టు. వ్యా. అ. క్రి. గుంపుగూడు: చూ, సంతనకట్టు. 1.

దాటుకొను. దే. అ. క్రి: చూ, లంఘించు.

దాటుట. వా. వి: చూ, లంఘు.

దాటుడువల. దే. వి. ఒకానొకవల: చూ, వల. 1.

దాటుపరుపడి. అం: చూ, పరుపల్లు.

దాటులు. వా. వి. బ. పేరెములు. చూ, లంఘు.

దాపన. దే. వి. దాచుట.

దాపరము. దే. వి. రూ-దావరము. దొంగిలించుట: చూ, ముచ్చిలి.

దాపరించు. దే. స. క్రి. 1. దొంగిలించు: చూ, ముచ్చిలించు; వా. 2. తగులుకొను, వెంబడించు. (వీడు నాకు దాపరించినాడు.)

దాపరీడు. దే. వి. (దాపరము + ఈడు) దొంగ: చూ, ముచ్చు. 1.

దాపటికము. దే. వి. (దాపన + టికము): చూ, దాచుట.

దాపు. దే. ప్రే: చూ, రూ-దాచు.

దాపుడు. దే. వి: చూ, దాచుట.

దాపురము. దే. వి. 1.—పై.— కళా. 6, ఆ. 255; 2. దాచినసొమ్ము. సా. 2, ఆ. 185: చూ, విత్తము. 1.

దాక. వై. వి. 1.=ద్రాక్షా*: చూ, స్వాదుఫల; దే. వి. 2. భోగిణి: చూ, పాత్రము. 6; 3. వెడల్పునోరుగలఅటిక: చూ, పాత్రము. 6.

దాకలి. దే. వి. (దాయి + కలు): చూ, రూ-డాకలి.

దాకల్లు. దే. వి. (దాపు + కల్లు) 1.—పై —; 2. బండికంటి కడకమ్మి: కమ్మి. (సం. ప.) నేమి.

దాకొను. దే. అ. క్రి. (దాపు + కొను): చూ, సమీపించు.

దాక్షాయణి. సం. వి. ఈ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. రోహిణీనక్షత్రము: చూ, నక్షత్రము. 1; 3. అశ్విన్యాదినక్షత్రములు: చూ, నక్షత్రము. 1; 4. నేల: చూ, భూమి. 1.

దాక్షాయ్యము. సం. వి. అ. పుం. గ్రద్ద, బోరువ: చూ, హరివాహనుడు. (సంపాతి తమ్ముడు.—అరుణాత్మజుడు, జటాయువు, జరాయువు: (చూ, హరివాహనుడు.)

దాక్షిణాత్య. అం. 1 చూ, పంచమజభాషలు. (చూ, భాష. 1); 2: చూ, భిన్నషడ్జకజభాషలు. (చూ, భాష. 1.)

దాక్షిణేయుడు. సం. విశే: చూ, రూ-దక్షిణ్యుడు.

దాక్షిణ్యము. సం. వి. అ. న: చూ, మొగమాటము.

దాక్షిణ్యుడు. సం. విశే: చూ, రూ-దక్షిణ్యుడు.

దాగలి. దే. వి: చూ, రూ-డాకలి.

దాచిని. వా. వి: చూ, రూ-దాల్చిని.

దాజపండాబ్రాహ్మణులు. పా. సామవేదులు. చండప్రచండులను నామాంతరముసయితము కలదు. వీరు గోభిల, ద్రాహ్యాయణ సూత్రములకు జెందినవారు. కొందఱిపుడు కృష్ణయజుర్వేదము నవలంబించుచున్నారు: చూ, ఉత్కళులు (చూ, బ్రాహ్మణులు)

దాటాయి. వై. వి: చూ, బాలక్రీడ.

దాడి. వై. వి. 1.=ధాటీ. దండయాత్ర: చూ, యుద్ధము; 2.=ధాటీ. దండు: చూ, సేన. 1; 3. గడ్డము: చూ, శ్మశ్రువు.

దాడింబ. వై. వి.=దాడిమః.(రూ-దాడినిమ్మ-దాడిమ్మ-దానిమ్మ-దాళింబ - దాళిమ్మ)*: చూ, రక్తబీజము. [లక్ష్మీ. 2,ఆ. 60.

దాడికాఁడు. వై. వి: చూ, వేగులవాఁడు.

దాడిచేయు. వై. అ. క్రి: చూ, దండెత్తు.

దాడినిమ్మ. వై. వి.= చూ, రూ-దాడింబ.

దాడిమపుష్పకము. సం. క. అ. పుం. రోహి, రోహితకము*: చూ, ములుమోదుగు.

దాడిమము. సం. వి. అ. పుం. 1.=దాడింబ*: చూ, దాడింబ; 2. ఏలకి*: చూ, పత్రిల.

దాడిమి. సం. వి. ఇ. పుం=:చూ,దాడింబ*.

దాడిమ్మ. వై. వి.=దాడిమ.—పై.—

దాడియాడు. ద్వ. స. క్రి. మార్కొను: చూ, ప్రతిఘటించు.

దాఢ. సం. వి. ఆ. స్త్రీ.=1.దౌడ. కోఱపల్లు: చూ,పల్లు. 1; 2. గుంపు:చూ, సమూహము.

దాణ. వై. వి.=ఖాదన. ఎద్దుగుఱ్ఱములులోనగువాని యొకరకముతిండి: కాణము, ఖాణము. (సం.ప )—ఖాదనము.

దాణము. దే. వి. శుల్కము: చూ, సుంకము.1.

దాణుఖోడ. అం. విసరులు 15 లో నొకటి: చూ, విసరులు. [చూ, వదాన్యుఁడు.

దాత. సం. విణ.(బు. ఈ. బు.)ఇచ్చువాఁడు;

దాతము. సం. విణ. దితము, నఱకఁబడినది: చూ, వృక్ణము. [చూ, పత్తైడ. 6.

దాతికట్టి. దే. వి. (దాయి+కట్టి) దాదుంగ:

దాత్యూహము. సం వి. అ. పుం. 1: కర్కారాంకము, కాలకంఠకము-రూ-కాలకంఠకము, కాకమద్గువు, జలరంకము, జలరంజి. (తె. ప).—కూఁకటిగుడ్డంగి- రూ-కూకురుగుండఁగి-కూకురుగుండె; 2: చూ, వానకోయిల. [లవిత్రము.

దాత్రము. సం. వి. అ. న. కొడవలి: చూ,

దాదాఁపు. దే. వి. (దాఁపు+దాఁపు) మిక్కిలి సమీపము: చూ, సమీపము. 1.

దాది. వై. వి.=ధాత్రీ: రూ-దావెలి. (సం. ప.) అంకపాళి,ఉపమాత,ధాత్రి (చూ, మాత.1.)

దావెలి. వై. వి.=—పై— [దాతికట్టి.

దాదుంగ. దే. వి. (దాయి+దుంగ): చూ,

దానపంచకము. అం. సంప్రాప్తము,ఉత్సర్గము, సంప్రాప్తధనోత్సర్గము, స్వయంగ్రాహము, అతి మోక్షము. (5) [చేయు. 2.

దానమిచ్చు. మి. స. క్రి. ఇచ్చు: చూ, దయ

దానము. సం. వి. అ. న. 1. ఈవి: చూ, వితరణము; 2. ఏనుఁగుకపోలమునదము: చూ, మదములు (చూ, హస్తి); 3. పాలనము: చూ, రక్షణము; 4. ఛేదనము: చూ, వర్ధనము. 2; 5. శుద్ధి: చూ, శోధనము. 1; అం. 6. చతురుపాయములలో నొకటి. (ఇది ఐదువిధములు.— తనకుఁగల ధనమంతయు నిచ్చుట, ఎక్కడనేని ధనముతీసుకొన్నచో దాసికిఁ దానసుకూలుఁడై యుండుట, అపూర్వవస్తువులనిచ్చుట, ఒకని ధనముఁబుచ్చుకొనఁబ్రవర్తింపఁజేయుట, అప్పు తీర్చుట): చూ, ఉపాయములు; 7. ఉపాయములు 7 లో నొకటి: చూ, ఉపాయములు; 8.నాయకుఁడు నాయికయొక్క కోపమునుపోఁగొట్టు నపుడు ఉపయోగించెడు ఉపాయములు 6 లో నొకటి: చూ, ఉపాయములు; 9:చూ, రాజ ముఖ్యగుణములు; 10. ధనగతిత్రయమునందొకటి: చూ, ధనగతిత్రయము (చూ, త్రయము); పా. 11. దీనికి ఉపమానములు.—బలి, కర్ణుఁడు, దధీచి, శిబి, మేఘము, కల్పవృక్షము, కామధేనువు, చింతామణి. [నొకటి: చూ, నియమములు.

దానముచేయుట. అం. నియమములు 10 లో

దానములు. అం. 1. దశదానములు.— గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, ఆజ్యదానము, వస్త్రదానము,

ధాన్యదానము, గుడదానము, రౌప్యదానము, లవణదానము; 2. షోడశమహాదానములు.—గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, రత్నదానము, విద్యాదానము, కన్యాదానము,దాసీదానము, శయ్యాదానము, గృహదానము, అగ్రహారదానము, రథదానము, గజదానము, అశ్వదానము, ఛాగదానము, మహిషీదానము; మఱియొకవిధము.—తులాపురుషము, హిరణ్యగర్భము, బ్రహ్మాండము, స్వర్ణము, పంచలాంగలము, స్వర్ణధేనువు, భూగోళము, కనకపర్వతము, కామధేనువు, కల్పవృక్షము, రజితపర్వతము, సహస్రధేనువు, సాలంకృతహేమవృషభము, సాలంకృత లక్ష్మీప్రతిమ, సాలంకృత సప్తాచలము, సప్తసముద్రము, గజము, సర్ణచ్ఛాయ. (18)3; చూ, దానము. 6, 8, 9, 10)

దానవారి. సం. వి. ఇ. పుం. దేవుఁడు: చూ, వేలుపు. |చూ, రాక్షసుఁడు. 1.

దానవుఁడు. సం. వి. అ. పుం. రక్కసుఁడు.

దానవులు. అం. కశ్యపునకు దనువునందుగల్గిన సంతతి. వీరునూఱుమంది ద్విమూర్ధుఁడు, శంకుకర్ణుఁడు, హయశిరుఁడు, అయోముఖుఁడు, శంబరుఁడు, కపిలుఁడు, వామనుఁడు, మారీచి, మఘవంతుఁడు, ఇల్వలుఁడు, సృమణుఁడు, విక్షోభణుఁడు, కేతువు, కేతువీర్యుఁడు, శతహ్రదుఁడు, మహాబలుఁడను తారకుఁడు, వైశ్వానరుఁడు, పులోముఁడు, విద్రావణమహాశిరుఁడు, స్వర్భానువు, వృషపర్వుఁడు, విప్రచిత్తి ఇత్యాది. స్వర్భానువునకుఁ బ్రభయు, పులోమునకు శచియు, హయశిరునకుపదానవియు, వృషపర్వునకు శర్మిష్ఠయుఁ బుత్రికలు. పులోమ, కాలకలు వైశ్వానరునకుఁ బుత్రికలై మారీచునకు భార్యలైరి. పులోమయందుఁ గల్గినవారు పౌలోములు (60000) కాలకయందలి సంతానము కాలకేయులు (1400) హిరణ్యపుర నివాసులు. శతహ్రదునకు మూషకుఁడు, హుండుఁడు కల్గిరి. సుందునివలనఁ దాటకియందు మారీచుఁడు పుట్టెను. సంహ్రాదునకు గొప్ప దపఃఫలంబుగ నివాతకవచులనఁ బడు మూఁడుకోట్లమంది పుట్టిరి. వీరు మణిమతీపుర నివాసులు (విద్యార్థికల్పతరువు)

దానశౌండుఁడు. సం. విణ. మిక్కిలియీవికాఁడు: చూ, వదాన్యుఁడు.

దానహీనుఁడగురాజు. అం. అప్రకాశములు 9 లో నొకటి: చూ, అప్రకాశములు.

దానింబ. వై. వి.=దాడిమః*: చూ, రూ-దాడింబ. (దీని వేరు చెక్క కషాయము సేవించిన పేగులలోనుండెడు పొడుగైనపాములు పడిపోవును. లేఁతకాయ అతి సారాదులకు మంచిది.)

దానిమ్మ. వై. వి.=—పై—

దాపనము. సం. వి. అ. న. దండుగగొనుట.

దాపరము. దే. వి: చూ, రూ-డాపురము.

దాపరించు. దే. అ. క్రి: చూ, సిద్ధించు.

దాపల. దే. వి. రూ-డాపల: చూ, సవ్యము.1.

దాపలించు. దే. అ. క్రి. రూ-డాపలించు. 1. చుట్టివచ్చు. భార. శల్య. 2, ఆ. 267: చూ, వలగొను; 2. చుట్టుకొను: చూ, వేష్టించు.

దాపించు. దే. అ. క్రి: చూ, సమీపించు.

దాపితుఁడు. సం. విణ. రూ-దాయితుఁడు: చూ, సాధితుఁడు.

దాపు. దే. వి. 1 భయము: చూ, వెఱపు; 2. దగ్గఱ: చూ, సమీపము. 1; స. క్రి. 3. చెక్కు: చూ, వాఱు. 1.

దాపురము. దే. అ. క్రి: చూ, సిద్ధించు.

దాపురము. దే. వి: చూ, రూ-దాపురము.

దాప్యము. సం. విశే. దండింపఁదగినది.

దాబ. వా. వి. ఒకానొకపిట్ట: చూ, పక్షి.

దామని. సం. వి. ఈ. స్త్రీ.=దామెన: చూ, సూత్రము. 1.

దామము. సం. వి. న్. పుం, న. 1. తలుగు: చూ, సూత్రము. 1; 2. హారము: చూ, భూషణము. 2.

దామర. దే. వి. 1. ఉరిత్రాడు. వసు. 4, ఆ. 132: చూ, సూత్రము. 1; 2: చూ, రూ-దామెర.

దామెన. వై. వి.=దామనీ. పెక్కు తలుగులుగల నిడివిత్రాడు: చూ, సూత్రము. 1.

దామెర. దే. వి. రూ-వలుదామెర. మండలాకారకుష్ఠవ్యాధి: చూ, మండలము. 3.

దామోదరాయనమః. అం. శమదమాది షట్కసంపత్తివలనసంస్కరింపఁబడిన శుద్ధమనస్సుచేఁ బొందఁదగిన వస్తువుకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

దామోదరుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు. (తులసీమాలిక యుదరమందు గలవాఁడు): చూ, విష్ణువు. 1.

దాయ. వై. వి.=దాయాదః. 1. సగోత్రుఁడు: చూ, సంగఢుఁడు. 2. పగతుఁడు: చూ, శత్రువు.

దాయఁగట్టు. దే. స. క్రి: చూ, ఉట్టుకట్టు.

దాయము. సం. వి. అ. పుం. 1. పంచుకొనఁదగిన తండ్రిసొత్తు: చూ, విత్తము. 1; 2. ఈవి: చూ, వితరణము; 3. అరణము: చూ, హరణము; 4. కట్నము: చూ, లంచము; 5. ఉల్లకుట్టుమాట: చూ, శబ్దము. 2; దే. వి. (1) ఆపద: చూ, విపత్తు; (2) పాచికలు గవ్వలు మొదలైనవాని యందలి పందెము: చూ, వ్యవహారము. 4; (3) గవ్వలాట: చూ, వ్యవహారము. 4.

దాయాదుఁడు. సం. వి. అ. పుం.=దాయాదః. 1. జ్ఞాతి: చూ, సగంధుఁడు; 2. కొడుకు: చూ, పుత్రుఁడు. 1.

దాయి. సం. విశే. (న్. ఈ. న్) 1. ఇచ్చువాఁడు: చూ, వదాన్యుఁడు; దే. వి. (1): చూ, దాకలి; వై. వి. (2).=ధాత్రీ: చూ, రూ-దాది;వా. క్రి. (3) దాఁచుమీ.

దాయు. దే. అ. క్రి: చూ, రూ-దాయు.

దార. సం. వి. అ. పుం. బ. 1. అగ్నిసాక్షిగా వివాహమాడిన పెండ్లాము: చూ, భార్య; వై. వి.=ధారా. (1) త్యాగము: చూ, వితరణము; (2) కత్తియంచు: చూ, వాదర; (3): చూ, నీటిచాలు. పా. 4, ఆ. 16; దే. వి. (4) క్రమము: చూ, విధము. 1.

దారకర్మ. సం. వి. న్. న: చూ, వివాహము.

దారకుఁడు. సం. వి. అ. పుం. 1. బాలకుఁడు: చూ, శిశువు; 2. కృష్ణునిసారథి: చూ, సారథి; విశే. 3. చీల్చువాఁడు: చూ, విదారకుఁడు. [వెల. 1.

దారణ. వై. వి.=ధారణ. క్రియము: చూ,

దారణము. సం. వి. అ. న. చీల్చుట: చూ, రూ-విదారణము.

దారదము. సం. వి. అ. పుం. 1. స్థావర, విషభేదము: చూ, హాలాహలము; 2. పాదరసము: చూ, సూతము; 3. ఇంగువ: చూ, హింగువు; 4 కడలి: చూ, సముద్రము; 5. రూ-దరదము: చూ, హింగుళము.

దారపదము. పా: చూ, ఆర్యాభము.

దారబందము. వై. వి.=ద్వారబంధః. రూ-దోరము. దువారము: చూ, వాకిలి.

దారము. దే. వి. 1. చౌర్యము: చూ, ముచ్చిలి; 2. నూలిత్రాడు: చూ, సూత్రము.1.

దారముగట్టుట. జా. నాదినాచనిన వానింగూర్చి నీవేదారముఁగట్టితివాయనుట (నీవేపుస్తెకట్టి

తివాయుచుట.(ప్రస్తా=ఆకారముతోఁగూడినది, ఎంగిలిసూత్రము; స్వాధీనముచేసికొనుట, సాంగలిసూత్రముగట్టుట. "ఏ దారిను మన ము దారముగట్టితిమని మీఁదిచూపు మాడ దాము" (భస్మజరాజసూర్యుఁ)

దారి. దే. వి. 1.=ద్వార్. చేయుప: చూ, మార్గ ము. 1; 2.=ధారా. రూ-దోరి.కత్తియంచు: చూ, వాదర; 3.=ధారీ. ధరించువాఁడు; 4. రూ-తారి: చూ, సూత్రధారుఁడు; వా. 5. గతి, దిక్కు. "నాకేమిదారి."

దారించు. సం. స. క్రి. చీల్చు: చూ, విదారించు

దారితము. సం. విణ. విదారితము, చీల్పఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3.

దారిదారి. వా. విణ: చూ, దారి.4. [మ్రుచ్చు.1.

దారిదొంగ. వా. వి. ఎడతెరువకాఁపరి: చూ,

దారిద్ర్యము. సం. వి. అ. న: చూ, బీదతనము.

దారిపన్ను. వా. వి: చూ, సిస్తు. 1.

దారిలేమి. వా. వి. అధ్వానము, అమార్గము, నిర్జనత్వము. [పురుగు.

దారుకీటము. సం. వి. అ. పుం. ఘుణము: చూ,

దారుణము. సం. వి. అ. పుం. 1. భయానక రసము: చూ, రసములు; విణ. 2. భయంక రము: చూ, రసములు; వా. 3. చెప్పనలవి కానిది; 4. ఊహింప తరముకానిది; 5. వ్రాయనలవికానిది.

దారున. దే. ద్రి. క్రి. విణ. తటాలున. కళా. 3, ఆ. 67: చూ, వేగము. 3.

దారుపురుషన్యాయము. పా. కఱ్ఱమొద్దునుజూచి మనుష్యుఁడని భ్రమపడినరీతి.

దారువు. సం. వి. ఉ.న. 1. కొయ్య: చూ, వంట చెఱుకు; 2. దేవదారువు*: చూ, సూక్ష్మ దారువు; 3. ఇత్తడి: చూ, లోహము. 1.

దారుహరిద్ర. సం. వి. ఆ. స్త్రీ: చూ, మ్రాని పసుపు. [డువు. 1.

దారుహస్తకము. సం. వి. అ. పుం: చూ, తెఁ

దారేషణము. అం. ఇషణత్రియమందొకటి: చూ, ఇషణము. (చూ, త్రియము)

దారోగా. వా. వి. పై యధికారి. [శక్తి. 1.

దార్ఢ్యము. సం. వి. అ. న. దిటవు: చూ,

దార్వాఘాతము. సం. వి. అ. పుం. వడ్లంగిపిట్ట: చూ, శతపత్త్రకము. 4

దార్వి. సం. వి. ఈ. స్త్రీ 1: చూ, మ్రాని పసుపు*; 2: చూ, బెండ *; 3. అడవికంద*: చూ, సూరణము

దార్వికా. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, బెండ*; 2. మ్రానిపసుపున వండిన అంజన విశే షము: చూ, రసాంజనము.

దాలి. దే. వి. పాలుకాఁచుటలోనగువానికి పేర్చిన పిడకలపొయ్యి (గుంట). "పాలదాలి"

దాలిగుంట. దే. వి. పాలుమొదలగునవికాఁచు గుంట, తంపి: చూ, రంధ్రము.1. "కుక్క దాలిగుంటసామ్యము"

దాల్చిని. వా. వి. రూ-దాచిని. సుగంధద్రవ్య ములలో నొకటి: చూ, రాజార్హము.

దావంతము. దే. వి. దుఃఖము: చూ, శోకము.

దావము. సం. వి. అ. పుం. 1. అడవి: చూ, విపినము; 2. కార్చిచ్చు: చూ, వహ్ని.1.

దావరడంగి. దే. వి: చూ, రూ-డావరడంగి.

దావరము. దే. వి: చూ, రూ-దాఁపరము.

దావరి. దే. విణ. రూ-దావరీఁడు. వీరుఁడు: చూ, శూరుఁడు.

దావరీఁడు. దే. విణ. (దావరి + ఈఁడు)-పై.

దావా. దే. వి. 1. చౌర్యము: చూ, ముచ్చిలి; వా. వి. 2. వ్యాజ్యము.

దావికము. సం. విణ. రూ-దేవిక. దేవికయను నది: చూ, నది. [చూ, తృణము. 1.

దాశపురము. సం. వి. అ. న. కయివడిముస్తె*:

దాశార్హుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

దాశేరకము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము: చూ, దేశము.

దాసనము. దే. వి. జపా*: చూ, హయజీవన మారకము. (దోహదశాస్త్రరీత్యా—అశోకము, కల్లు, రేగుపండ్లు, మాంసము మొదట వేసిన విశేషముగా ఫలించును): చూ, దోహద శాస్త్రము. [దాశపురము*.

దాసపూరము. సం. వి. అ. న: చూ, రూ-

దాసరయ్య. వై. వి. తాఁచేలు: చూ, వృత్తము. 4.

దాసరి. వై. వి.=దాస, దాసేర. రూ-దాహరి. విష్ణుసేవకుఁడైన శూద్రుఁడు. చూ, సాతాని.

దాసరికొయ్య. ద్వ. వి. ఒకానొక చేఁప: చూ, మత్స్యము. 1.

దాసరిగాఁడు. ద్వ. వి: చూ, దాసరయ్య.

దాసరిపాము. ద్వ. వి. ఒకానొకపాము: చూ, సర్పము.

దాసి. సం. వి. ఈ. స్త్రీ. 1. పనిచేయుట కేర్పాటైనదాసి, వెలకుఁగొన్న పనికత్తె, ఉంపుడుకత్తె (అనియు): చూ, పరిచారిక; 2. కాకిదొండ*: చూ, రక్తఫల; 3. నల్లగోరంట*: చూ, మహాసహా; 4. పిన్నవరగోఁగు*: చూ, పీలువు; అం. 5. మహాదానములు 16 లో నొకటి: చూ, దానములు (చూ, మహాదానములు. 2.); 6. మహాదానములు 16 లో నొకటి: చూ, దానములు (చూ, మహాదానములు2.); 7 ఐశ్వర్యములు 8 లో నొకటి: చూ, ఐశ్వర్యములు; 8. శృంగారనాయికలు 8 కి సహాయులుగనుండెడు ఎనమండ్రిలో నొకతె: చూ, నాయికలు.

దాసుఁడు. సం. వి. అ. పుం. 1. వెలకుఁగొన్న పనివాఁడు: చూ, సేవకుఁడు; 2. అడుగుపుట్టువు: చూ, శూద్రుఁడు; 3. జ్ఞాని: చూ, విద్వాంసుఁడు; 4. రూ-దాశుఁడు. చేఁపలఁబట్టుజాలరి: చూ, వలఁతుఁడు. (ఈయర్థమున నివి శబ్దార్థకల్పతరువు)

దాసేయి. సం. వి. ఈ. స్త్రీ. శంతనుని పెండ్లాము; చూ, భార్య.

దాసేయుఁడు. సం. వి. అ. పుం. 1. పనివాఁడు. రూ-దాసేరుఁడు, వ్యవహర్త: చూ, సమర్థుఁడు; విణ. 2. రూ-దాసేరుఁడు. దాసికిఁబుట్టినకొడుకు: చూ, పుత్రుఁడు. 1.

దాసేరుఁడు. సం. వి. అ. పుం. విణ.—పై—

దాస్యము. సం. వి. అ. న. 1=సేవనము. కొలుచు: చూ, సేవ; అం. 2: భక్తిలక్షణములలో నొకటి: చూ, భక్తిలక్షణములు.

దాహకుఁడు. సం విణ. కాల్చువాఁడు.

దాహము. సం. వి. అ. పుం. 1. కాలుట: ఓషము; 2.=వై. దప్పి: చూ, పిపాస.

దాహరి. వై. వి.=దాస: చూ, దాసరి.

దాళవా. వా. వి: చూ, దాసవా.

దాళా. దే. వి. 1. పడియొక్కు-యొక్కువ తక్కువలు: రూ-దాళవా-దాసవా-దాళ్వా; వై. వి. 2. నెయ్యి నూనె మొదలగునవి తీయు పాత్రములనుగాని అవియుంచియున్న పాత్రములనుగాని సరియొత్తుటాలను దడతట్టనుంచి తూఁచుట: దడ, దాళవా-రూ-దాసువా-దాళ్వా.

దాళాలు. అం. బ: చూ, మల్లశాస్త్రము.

దాళి. సం. వి. ఈ. స్త్రీ. సెనగలులోనగువాని పప్పు. [దాడింబ.

దాళింబ. వై. వి.=దాడిమః*: చూ, రూ-

దాళిమ్మ. వై. వి.=—పై—

దాళీకుఁడు. దే. వి. కార్యకర్త. వ్యవహర్త: చూ, సమర్థుఁడు.

దాళు. దే. వి. వర్ణభేదము. “పసుపుగాసు”

దాళువ. వై. వి.=తొలు: చూ, సెలవి.

దాసువా. దే. వి. రూ-దాళవా. దాళ్వా. శరదృతువు మొదలుకొని నీరాసంగానుపండెడు

పల్లపుపంట: చూ, పిక్కాలు; వా. 2: చూ, రూ-దాళా. 1; 3: చూ, రూ-దాళా. 2.

దాళ్వా. దే. వి.—పై.—

## ది

ది. దే. ఆప. సంబంధమును దెలుపునది. "నాది, నీది, వానిది, వీనిది" మొ. దీనికిబహువచనమున వి "నావి, నీవి, వానివి, వీనివి" మొ.

దింకలు. అం. బ: చూ, మల్లశాస్త్రము.

దించే. దే. క్రి: చూ, రూ-డించే.

దింటెన. దే. వి. రూ-గింటెన *: చూ, విష్ణుకాంత. [రూ-దిండీడ.

దిండన. దే. వి. అడ్డముగానమర్చిన దారువు:

దిండీడ. దే. వి.—పై.— [కట్టినవాఁడు.

దిండీఁడు. దే. విణ. (దిండు + ఈఁడు) కాసె

దిండు. దే. వి. రూ-దిండు. 1. నిడుపాటిగుండ్రపు తలగడ: చూ, లోడు; 2. నిడుపాటిగుండ్రపుతలగడ వలె చెక్కఁబడిన మ్రాను: చూ, పాపటము; 3. మెలుఁగుఓళ్లలో నగునవి యంటించెడు జాళ్లపనివాని సాన తిరుగుడు కొయ్య; 4. దట్టి: చూ, వస్త్రము; 5: అడపట్టె-అడ్డపట్టె, అడ్డమాను.

దిందిం. దే. వి. మృదంగరవము. రూ-దిమిదిమిదిమును: చూ, స్వరము. 2.

దింపు. దే. వి: చూ, రూ-డింపు.

దింపులుపోవు. దే. అ. క్రి: చూ, వ్రేలాడు.

దికామొగము. వై. విణ. రూ-దిక్కుమొగము: చూ, భయదుర్తుఁడు.

దిక్కుమొగము. వై. విణ.—పై.—విజ. 3, ఆ. 159. [ఆ. 37.

దిక్కామొగము. వై. విణ.—పై.—పా. 5,

దిక్కు. సం. వి. శ. స్త్రీ. 1.=దిస్స-దెస. రూ-దిశ-దిశి: చూ, హరిత్తు; 2. చేరుగడ: చూ, శరణము. వై. వి. (1)=దిక్కు. (చూ, దిక్కు.1): చూ, హరిత్తు; (2) ఆశ్రయము: చూ, ప్రాపు. 2; వా. (3) గతి, దారి. "నీవేనాకుదిక్కు"

దిక్కుమాలినతనము. వా. వి: ఏక్కటి, ఎగ్గతము, ఒంటరిపాటు, ఒంటి, ఒంటిపాటు, ఒంటికంటిసుఖము (సం. ప).— అసహాయత, అసహాయము, ఏకాంతము, ఏకము, ఏకలము.

దిక్కులు. అం. 1. తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తరము(4); 2. తూర్పు, ఆగ్నేయము, దక్షిణము, నైరృతి, పశ్చిమము, వాయవ్యము, ఉత్తరము, ఈశాన్యము. (8)

దిక్చక్రము. పా. భూమ్యాకాశములు కలిసినట్లు కనుపించుగీఁత (హొరైజన్)

దిక్చారిణి. సం. వి. ఈ. స్త్రీ.=దిచ్చేరి: చూ, ఱంకులాఁడి. [పాలుఁడు.

దిక్పాలకుఁడు. సం. వి. అ. పుం: చూ, ఆశా

దిక్పాలకులు. అం: చూ, దిగధిపతులు.

దిక్పాలపట్టణములు. అం. అమరావతి, తేజోవతి, సంయమన, కృష్ణాంగన, శ్రద్ధావతి, గంధవతి, అలక, యశోవతి (8)

దిక్పాలభార్యలు. అం. (దిక్పాలురభార్యలు) శచీదేవి, స్వాహాదేవి, శ్యామలాదేవి, దీర్ఘాదేవి, కాళికాదేవి, అంజనాదేవి, చిత్రరేఖ, పార్వతీదేవి. (8)

దిక్పాలవాహనములు. అం. ఐరావతము, తగరు, మహిషము, నరుఁడు, మొసలి, లేడి, గుఱ్ఱము, వృషభము. (8)

దిక్పాలాయుధములు. అం. వజ్రము, శక్తి, దండము, కుంతము, పాశము, ధ్వజము, ఖడ్గము, త్రిశూలము. (8)

దిక్స్వస్తికము. అం. కరణముల 108 లో నొకటి: చూ, కరణములు.

దిగ. దే. అప. దిగువశబ్దమునకు వృత్తియందు ఆదేశముగా వచ్చినరూపము. (వృత్తియందు ఇది అర్థవిశేషముల నిచ్చుచున్నది. " దిగఁ బోఁత. దిగరోఁజు ")

దిగంతము. సం. వి. అ. న. దిక్కులకొన, కరిశోలుకము: చూ, హరిత్తు.

దిగంతరము. సం. వి. అ. న, దిక్కులనడిమి చోటు, కీశము: చూ, హరిత్తు.

దిగంబరాంశము. అం: చూ, షష్ట్యంశములు.

దిగంబరుఁడు. సం. వి. అ. పుం. 1. దిసమొలవాఁడు: చూ, శివుఁడు; 2: చూ, భైరవుఁడు; విణ. 3: అవాససుఁడు, ఋషి, కాకరూకుఁడు-రూ-కాకలూకుఁడు, కీశుఁడు, గోరంకువు, నగ్నుఁడు. (తె. వ).—అంగమొలవాఁడు, దిసమొలవాఁడు-రూ-దిస్సమొలవాఁడు, బట్టఁగట్టనివాఁడు, బిత్తలి-బిత్తిలి. (చూ, ఓత్తలి.)

దిగరోఁజు. దే. వి. కుట్టూపిరి.

దిగఁదీయు. దే. స. క్రి. 1. దృష్టిదోషము మొదలైన వానికి ఉప్పుమిర్చిలోనగువాని చుట్టివేయు: చూ, సురాళించు; వా. 2. క్రిందకులాగు.

దిగఁదుడుచు. దే. స. క్రి.—పై.—

దిగఁదుడుపు. దే. వి: చూ, సురాళము.

దిగఁద్రావు. దే. అ. క్రి. 1: చూ, దిగు. 4; స. క్రి. 2. విడుచు. భార. అర. 7, ఆ. 480: చూ, విసర్జించు. 4.

దిగఁజోలు. వా. అ. క్రి: చూ, చిలుకు. 11.

దిగఁబోఁత. దే. వి. దిగువకు వ్యాపించుట.

దిగఁబడు. ద్వ. అ.క్రి.రూ-డిగఁబడు.1: చూ, దిగు. 4. స్వా. 4, ఆ. 20; 2. అడఁగు-లక్ష్మీ. 5, ఆ. 52: చూ, సుక్కు. 4; 3.. జోలు. భార. కర్ణ. 3, ఆ. 68: చూ, సల్లు. 2.

దిగదిగ. దే. వి. వచ్చుట, పోవుట, విసరుట, మెఱయుట లోనగువాని యందగు ననుకరణము (శ. ర.): చూ, హూహూ.

దిగధిపతులు. అం: ఇంద్రుఁడు, అగ్ని, యముఁడు, నైరృతి, వరుణుఁడు, వాయువు, కుబేరుఁడు, ఈశానుఁడు. (8) [విసర్జించు.

దిగనాడు. దే. స. క్రి. రూ-దిగ్గనాడు: చూ,

దిగవిడుచు. దే. స. క్రి.—పై.—

దిగవన. దే. క్రి. విణ. దిగువగా.

దిగు. దే. అ. క్రి. రూ-దివు. 1. మీఁదనుండి క్రిందకువచ్చు; 2. ప్రయాణమైపోవునపుడు దారిలోవిడుచు; 3. దిగుమతియగు; 4: రూ-దివు, ఎరఁగు-రూ-ఎఱఁగు, డిగఁద్రావు-రూ-డిగ్గఁద్రావు-దిగఁద్రావు-దిగ్గఁద్రావు-డిగఁబడు-రూ-దిగఁబడు, డిగు-రూ-డిగ్గు-దిగ్గు. (సం. వ).—అవతరించు, అవతరిల్లు.

దిగుచు. దే. ప్రే: చూ, రూ-డించు.

దిగుట. వా. వి. (సం. వ).— అవతారము, అవరోహణము, అవరోహము.

దిగుడు. దే. విణ. రూ-దిగ్గుడు-దిగువాయి. 1. ఆనతము: చూ, భుగ్నము. 1; 2. న్యూనము: చూ, వెలితి. [వాటు.

దిగుడల. ద్వ. వి. (దిగుడు + తల): చూ, దిగు

దిగుమతి. దే. వి. (ఓడలోనున్నసరకును రేవునందు) దించుట. [(అనియు):చూ,వెఱపు.

దిగులు. దే. వి. బ. గుండెయదరు, భయము

దిగులుపడు. ద్వ. అ. క్రి: దిగులొందు.

దిగులుపాటు. ద్వ. వి. దిగులుపడుట.

దిగులొందు. ద్వ. అ. క్రి: దిగులుపడు.

దిగువ. దే. అవ్య. 1: చూ, క్రింద; దే. వి. 2: చూ, దిగువాటు; విణ. 3. క్రిందైనది.

దిగువాటు. ద్వ. వి. (సా. 1, ఆ. 124): అడుగు-రూ-అడ్గు, డిగువ-రూ-దిగువ, దిగుదల, పాదు. (సం. వ).— అధోభాగము, తలము.

దిగువాయి. దే. విణ: చూ, రూ-దిగుడు.

దిగువాఱు. దే. అ. క్రి. (దిగుడు + పాఱు) 1. మీఁదినుండి క్రిందికిపడు; 2: చూ, స్రవించు. స్వా. 3, ఆ. 9.

దిగ్గదాఁగ్రివు. దే. అ. క్రి: చూ, దిగు. 4.

దిగ్గజభార్యలు. అం. అభ్రము, కపిల, పింగళ, అనుపమ, తామ్రకర్ణి, శుభ్రదంతి, అంగన, అంజనావతి. (8)

దిగ్గజములు. అం. ఐరావతము, పుండరీకము, వామనము, కుముదము, అంజనము, పుష్పదంతము, సార్వభౌమము, సుప్రతీకము (8): చూ, హస్తి. [గము. 3.

దిగ్గన. దే. ద్రి. క్రి. విణ. తటాలున: చూ, వే

దిగ్గనాడు. దే. స. క్రి: చూ, రూ-దిగనాడు.

దిగ్గియ. వై. వి.=దీర్ఘికా: చూ, రూ-డిగియ.

దిగ్గు: చూ, రూ-డిగ్గు.

దిగ్గుడు. దే. విణ: చూ, రూ-దిగుడు.

దిగ్గున. దే. ద్రి. క్రి. విణ: చూ, రూ-దిగ్గన.

దిగ్గురను. దే. అ. క్రి. (దిగ్గు + అను) భయముచే హృదయము దిగ్గురను (సంధియందువర్ణాధిక్యము) [చూ, సస్యము.

దిగ్గోలు. దే. వి. కోయుపైరునకు ముందుపైరు:

దిగ్ధము. సం. వి. అ. పుం. 1. లిప్తకము, విషము పూసినబాణము: చూ, బాణము. 1; విణ. 2. పూయఁబడినది: చూ, లిప్తము.

దిగ్బంధము. సం. వి. అ. పుం. 1. మంత్రముచేత కట్టెడు దిక్కులకట్టు: చూ, మంత్రము. 1; 2: చూ, సాలెపురుగు.

దిగ్బలము. అం. షడ్బలములలో నొకటి (బుధగురులు తూర్పుదిక్కున లగ్నగతులై బలవంతులగుదురు. రవికుజులు దక్షిణదిక్కున లగ్నమునకు దశమస్థానగతులై బలవంతులగుదురు. శనిపశ్చిమదిక్కున లగ్నమునకు సప్తమమందుండి బలవంతుఁడగు. చంద్రశుక్రులు ఉత్తరదిక్కున లగ్నమునకుఁజతుర్థమందున్నవారై బలవంతులగుదురు. ఏగ్రహము లెక్కడ దిగ్బలవంతులని చెప్పఁబడెనో తత్సప్తమస్థానమందు దిగ్బలశూన్యులగుదురు. పైనఁజెప్పఁబడిన స్థానములుగాక ఇతరచోట్లనున్నయెడల త్రైరాశికమువలన దిగ్బలసాధనము చేయవలయును): చూ, షడ్బలములు.

దిగ్భ్రమము. సం. వి. అ. పుం. 1.=దిఙ్మ్రో. దిక్కులతబ్బిబ్బు: చూ, హరిత్తు; వా. 2. భ్రమునొందుట, త్రిప్పు: చూ, విహారము. 1.

దిచ్చేరి వై. వి.=దిక్చారిణీ: చూ, అంకులాఁడి.

దిచ్చెమొగము. ద్వ. విణ. అదృశ్యము: చూ, కంచుమించు.

దిట. వై. వి.=దృఢ. రూ-దిట్ట. దార్ఢ్యము. భాగ. 3. స్కం. 633; చూ, శక్తి. 1.

దిటము. వై. వి.=దృఢ. (రూ-దిటవు-దిట్ట-దిట్టము) 1. ధైర్యము: చూ, స్థైర్యము; 2. దృఢము: చూ, స్థిరము; దే. విణ. 3. హెచ్చు: చూ, హెచ్చు. 2. [దేశ్యమని శ.ర.)

దిటవరి. వై. వి.=దృఢ: చూ, రూ-దిట్టఁడు.

దిటవు. వై. వి. 1.=దృఢ. దార్ఢ్యము: చూ, శక్తి. 1; విణ. 2.=దృఢ: దృఢము: చూ, స్థైర్యము.

దిట్ట. వై. వి. 1.=దృఢ: చూ, రూ-దిట; విణ. 2: చూ, సమర్థుఁడు. అచ్చ. సుం, కాం. 167; 3.=దృఢః: చూ, రూ-దిట్టఁడు; 4. దార్ఢ్యముకలవాఁడు; 5. దృఢము: చూ, స్థిరము.

దిట్టఁడు. వై. విణ.=ధృష్టః. భార. భీష్మ. 1, ఆ. 65: ఉటంకి-రూ-ఉటంకు, ఉక్కు, ఉక్కుతునియ, ఉరియ-రూ-ఉటియ, గడుసరి, గద్దఱికాఁడు, గాళకుఁడు, గుండా, తుటారికాఁడు, దంట, దట్టుఁడు, దిటవరి-దిట్ట-రూ-దిట్టఁడు-దిట్టరి, పెంకి, రణపెంకి,

(సం. ప) —అతిధృతి, అదీనుఁడు, ఏకాగ్రుఁడు, ధీరుఁడు, ధృష్టుఁడు, ధైర్యశాలి: (చూ, హంవీరుఁడు. 2)

దిట్టము. వై. వి. 1. నిర్ణయము: చూ, సత్యము. 1; 2.=ద్రిఢిమ-ద్రిఢిష్ఠ: చూ, రూ-దిట.

దిట్టరి. వై. విశ.=దృఢ: చూ, దిట్టఁడు.

దిడ్డి. దే. వి. 1. గవనిలోనగువానిప్రక్క—నుండు వాకిలి: చూ, వాకిలి (చూ, సదనము. 1.); 2. చిన్నవాకిలి: చూ, వాకిలి (చూ, సదనము. 1.) [దిడ్డి. 2.

దిడ్డిగంత. వా. వి. పెరటిగుమ్మము: చూ, [వృక్షము.

దిడ్డివాకిలి. వా. వి.—పై.—

దితము. సం.విశ. నఱకఁబడినది. దాతము: చూ,

దితి. సం. వి. ఇ. స్త్రీ. 1. అసురులతల్లి: చూ, మాత. 1; 2. నఱకుడు: చూ, హతి.

దితిసుతుఁడు. సం. వి. అ. పుం. దైత్యుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

దిద్దు. దే. స. క్రి. 1. దండించు. కళా. 2, ఆ. 34: చూ, శిక్షించు; 2: చూ, సవరించు. కళా. 3, ఆ. 174; వా. 3. బొట్టుదిద్దు; 4. అక్షరములుదిద్దు.

దిద్దుగడ. దే. వి. (రూ-దిద్దుడు-దిద్దుపాటు-దిద్దుబడి)

దిద్దుడు. దే. వి.—పై—

దిద్దుపాటు. దే. వి.—పై.—

దిద్దుబడి. దే. వి.—పై.— (వాంఛ.

దిదృక్ష. సం. వి. ఆ. స్త్రీ. చూడనిచ్చ: చూ,

దిదృక్షువు. సం. విశ. ఉ. చూడనిచ్ఛగలవాఁడు: చూ, వాంఛితుఁడు.

దిధక్ష. సం. వి. ఆ. స్త్రీ. కాలువనిచ్చ: చూ, వాంఛ. (చూ,వాంఛితుఁడు.

దిధక్షువు. సం. విశ.ఉ. కాలువనిచ్ఛగలవాఁడు:

దిధిషువు. సం. వి. ఊ. స్త్రీ. 1. మాఱుమనువుది: చూ, భార్య; ఉ. పుం. 2. మాఱుమనువుదాని మగఁడు: చూ, భర్త. 1.

దినకరుఁడు. సం. వి. అ. పుం:చూ, సూర్యుఁడు.

దినగోల. వా. వి: చూ, దినబత్తెము.

దినదినము. వా. సం. వి. ప్రతిదినము చూ, వాసరము.

దినప్రణి. సం. వి. ఇ. పుం: చూ, దినకరుఁడు.

దినబత్తెము. వా. మి. వి. (దినము + బత్తెము) ప్రతిదినమునను ఇచ్చెడుబత్తెము. హరిశ్చ. 4, ఆ. 19: చూ, పాదము (1). [ఆతుది.

దినధనము. సం. వి. అ. న. నాఁటిది: చూ,

దినభాగములు. అం. రౌద్రము, శ్వేతము, మైత్రము, శారభటము, సావిత్రము, విజయము, గాంధర్వము, కుతపము, రౌహిణేయము, విరించము, సోమము, నిర్కృతి, మహేంద్రము, వరుణము, భటము. (15)

దినమణి. సం. వి. ఇ. పుం: చూ, దినకరుఁడు.

దినము. సం. వి. అ. న. 1. పగలు (12 గంటల కాలము): చూ, వాసరము; వా. 2. పగలురాత్రికలసినకాలము(24గం.కాలము):చూ,వాసరము; 2. ఇంగ్లీషు నెలలోనితారీఖు: చూ, రోజు; 4. సౌరమానమందలి ఒకదినము, తిథి: చూ, వాసరము; వా. 5. తద్దినము. "నేఁడుమాతండ్రిగారిదినము."

దినవెచ్చము. వా. మి. వి. (దినము + వెచ్చము.) ప్రతిదినమును జరిగెడు వ్యయము. పాండు.3, ఆ. 16: చూ, వెచ్చము. 2.

దినసరి. దే. వి. ఒకరకమువరి: చూ, సస్యము.

దినసరులు. దే.వి. ఒకరకమువడ్లు:చూ,ధాన్యము.

దినుసు. దే. వి. రూ-దినుస్సు. 1. సామ్యము: చూ, సమానము. 2; 2. వస్తువు: చూ, సరకు. 2.

దినాంగములు. అం. తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము (5): చూ, పంచాంగములు. [లము.

దినాంతము. సం. వి. అ. పుం: చూ, సాయంకా

దినారి.వై.వి.=దీనారః.వఱహా.చూ,లోహము.1.

దినుసు. దే. వి: చూ, రూ-దినుసు. 1—2; 3. రీతి: చూ, విధము. 1.

దినుస్సు. దే. వి. రూ-దినుసు. 1. వస్తువు. కళా. 6, ఆ. 83: చూ, సరకు. 2; 2. రీతి: చూ, విధము. 1. [కాం. 332.

దిన్న. దే. వి: చూ, రూ-జిన్న*. అచ్చ. యు,

దిబదిబ. వా. వి. నడమట కొట్టుట లోనగు వానియందగు ధ్వన్యనుకరణము: చూ, హాహా.

దిబుక్కున. వా. దౌ: చూ, దిబ్బున.

దిబ్బ. వై. వి.=ద్వీప. 1: చూ, తిన్నె. 2; 2. మెరక నేల: చూ, భూమి. 1; 3.=ద్వీప. కుప్ప: చూ, రాశి. 1.

దిబ్బడము. దే. వి: చూ, రూ-దబ్బడము. 1.

దిబ్బు. వా. వి. రూ-దిమ్ము: చూ, దబ్బు. 4.

దిబ్బున. వా. దౌ: చూ, దబాలున. ]శము.

దిబ్బెము. వై. వి.= దీపము: చూ, స్నేహా

దిబ్బెమెత్తుట. జా. దీపముతోఁ బ్రమాణముచేయుట. "దిబ్బెమెత్తఁగవచ్చె నబ్బురంబగు కల్మి మేరమీఱినరీతి మెలఁగఁ డనుచు" (పాండురంగమాహాత్మ్యము.)

దిమాకు. వా. వి. 1. గర్వము: చూ, హంకారము; 2. బలిమి: చూ, శక్తి. 1; 3. ధైర్యము: చూ, స్థైర్యము (ధిమాకుఅనియు)

దిమిదిమి. దే. వి. 1: చూ, రూ-దిందిం; 2. మద్దెలమ్రోఁత యందగు ధ్వన్యనుకరణము: చూ, హాహా.

దిమిస. వా. వి: రూ-దిమ్మిస-దిమ్మెస, గట్టన. (సం. వ).—ఘట్టన.

దిముకు. దే. వి: చూ, దిమిదిమి.

దిమ్మ. వై. వి. 1. వర్గము: చూ, సమూహము; 2.=ద్వీప. కుప్ప. దిబ్బ. అచ్చ. బాల, కాం. 121: చూ, రాశి. 1; వా. 3.=దిగ్భ్రమ. దిగ్భ్రమనొందుట, భ్రమము: చూ, విహారము. 1.

దిమ్మరి. వై. విశే.=స్వైర. (దిమ్మ + అరి) రూ-డిమ్మరి. 1. భ్రమకలవాఁడు: రూ-దిమ్మరీఁడు; 2. భ్రమకలది: చూ, స్త్రీ; 3. మత్తుకలవాఁడు. రూ-దిమ్మరీఁడు: చూ, సోమరి; 4. మత్తుకలది: చూ, స్త్రీ.

దిమ్మరీఁడు. వై. విశే.=ధీహర. (దిమ్మరి + ఈఁడు.) 1: చూ, రూ-దిమ్మరి. 1. శశాం. 1, ఆ. 108; 2: చూ, రూ-దిమ్మరి. 3.

దిమ్మిస. దే. వి: చూ, రూ-దిమిస.

దిమ్ము. దే. వి. 1. గుంపు: చూ, సమూహము; వై. వి. 2: చూ, దిమ్మ. 3. సా. 2, ఆ. 99; 3. మత్తు: చూ, మదము. 1; వా. వి. 4: చూ, రూ-దిబ్బు.

దిమ్ముపట్టు. ద్వా. అ. క్రి.(దిమ్ము + పట్టు) 1. భ్రమగొను: చూ, పరిభ్రమించు; 2. మత్తుకొను: చూ, మబ్బుగొను.

దిమ్ముపడు. ద్వా. అ క్రి: చూ, పరిభ్రమించు.

దిమ్మె. దే. వి. 1. తామరదుద్దు: చూ, మిద్దె. 2. (చూ, పద్మము. 1.); 2. చిన్నచిన్న రాళ్ల గుట్ట: చూ, పర్వతము; 3. కొయ్యబిరడా: చూ, బిరడ.

దిమ్మెస. దే. వి. 1: చూ, రూ-దిమిస; 2. కాసెవాని ఒకానొక కొఱముట్టు.

దిరదిర. దే. వి. తిరుగుట యందగు ననుకరణము: చూ, హాహా.

దిరసన. వై. వి.=శిరీషః. (రూ-దిరిసనము-దిరిసెనము-దిరిసెము-గిరిసెము)*: చూ, శ్యామవర్ణ.

దిరిసనము. వై. వి.=—పై—.

దిరిసెనము. వై. వి.=—పై.—

దిరిసెము. వై. వి.=—పై.—

దిద్దిర. దే. వి: చూ, రూ-దిరదిర. భార. ఆది. 4, ఆ. 38.

దిలాసా. వా. వి. ధైర్యము.

దిలీపుఁడు. సం. వి. అ. పుం: చూ, రాజు, 1.

దివటి. దే. వి.=దీపయష్టికా. కాగడా: చూ, రూ-దివిటి.

దివటీ. దే. వి.=—పై.—

దివము. సం. వి. అ. న.=దివి. 1. చూ, స్వర్గము; 2. ఆకాశము: చూ, వ్యోమము; 3: చూ, దినము. 1-2-3-4.

దివసము. సం. వి. అ. పుం, న: చూ, రూ-దినము. 1-2-3-4. [వేల్పుఱేఁడు.

దివస్పతి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు: చూ,

దివాంధన్యాయము. పా. అందఱికి నిష్టముగు పగలు గుడ్లగూబకు అనిష్టముగా నుండుననురీతి.

దివాంధము. సం. వి. అ. పుం. గుడ్లగూబ: చూ, నకిలంపుఁబులుఁగు. [చూ, సూర్యుఁడు

దివాకరుఁడు. సం. వి. అ. పుం. పగటివేలుపు:

దివాకీర్తి. సం. వి. ఇ. పుం. 1: చూ, మంగలి. 2. మాలవాఁడు: చూ, మాల. 1.

దివాణము. దే. వి.=దేవాయతనమ్. 1. దర్బారు: చూ, సభ. 2; 2. కచ్చేరి. పాండు. 1, ఆ. 109: చూ, సభ. 2.

దివాతపచంద్రన్యాయము. పా. పగటిచంద్రుని వలెఁ గాంతిహీనుఁడై యుండెననురీతి.

దివాను. వా. వి. పెగ్గడ: చూ, మంత్రి 1.

దివాభీతము. సం.వి.అ.పుం. 1. గుడ్లగూబ: చూ, నకిలంపుఁబులుఁగు; 2. కలువలకొలను: చూ, సరస్సు. 1.

దివాభీతుఁడు. సం. వి. అ. పుం. 1. దొంగ: చూ, ముచ్చు. 1; వా. 2. పనికిమాలిన వాఁడు: చూ, నిష్ప్రయోజకుఁడు.

దివాలా. వా. వి. వ్యవహారముచెడి కలుగునష్టము. "దివాలాకోరు."

దివావైజయికము. అం. అశ్వశాస్త్రమునందలి చిత్రవర్ణములు 30 లో నొకటి: చూ, చిత్రవర్ణములు.

దివి. సం. వి. వ్. స్త్రీ. 1. ఆకాశము: చూ, వ్యోమము; 2.=దివ్. రూ-దివము: చూ, స్వర్గము (వైకృతమునికొండలు); 3. కొండ నాలుక: చూ, కాగము (చూ, కసన); వా. పుం. 4: చూ, పాలపిట్ట; వా. వి. 5: చూ, దినము. 3. (దేశ. 20-4-1937 సంచిక).

దివిజుఁడు. సం. వి. అ. పుం: చూ, వేలుపు.

దివిటి. దే. వి.=దీపయష్టికా. కరదీపము. రూ-దివటి- దివటీ- దివిటీ - దివ్వటి - దివ్వటీ -దివ్వెటి- దివ్వెటీ-దివ్విటి- దీటి- దీవటి-దీవిటి, దివియ-రూ-దివ్వియ-దివె-దివ్వె; తద్వి.—అగ్గిబరాశి, ఇంగిలాయ, ఇలాయ-ఇలాయి, కరదివియ-కరదివ్వెకు-కరదివ్వె, కాగడ-కాగడా, కాలుదివియ,కోలదివియ-కోలదివ్వె, చేదివియ, చేవెలుఁగు, జేగంటిజోతులు, జోంజేయి-జోంజోయు, దివియకోల-దివ్వెకోల-దివ్వెకకోల, నడదివియ, నిచ్చెన పంజె-నిచ్చెనపంజో, పగలొత్తులు, పెను పంజె, మషాలు, మోబత్తులు; తద్వి.-(సం. ప.)— ఆకాశదీపము, కరదీపము, తిమోనుత్తు, దీపయష్టిక. (చూ, స్నేహాశము).

దివిటీ. దే. వి.=—పై.—సాంబ. తిర్య. 26.

దివిదారికొమ్మ. ద్వా. వి: చూ, ఒడ్డగ.

దివియ. దే. వి.=దీప. (రూ-దివ్వియ-దీవియ-దివె-దివ్వె-దివ్య—దీబె-దిబ్బెము) 1. దీపికా. దీపము. సా. 3, ఆ. 27: చూ, స్నేహాశము; 2: చూ, రూ-దివిటి.

దివియకంబము. దే. వి.=దీపస్తంభః. దీపపు సెమ్మె. (రూ-దివెకంబము-దివ్వియకంబము-దివ్వెకంబము-దీవియకంబము): చూ, సెమ్మె.

దివియకోల. ద్వా. వి: చూ, రూ-దివిటి.

దివిషదుఁడు. సం. వి. ద్. పుం. (రూ-దివిషత్తు-ద్యుషత్తు-ద్యుషదుఁడు): చూ, వేలుపు.

దివు. దే. అ. క్రి: చూ, రూ-దిగు. రాఘ. 2. ఆ. 86.

దివె. దే. వి.=దీప: చూ, రూ-దివియ. 1-2.

దివెకంబము. వై. వి.=: చూ, రూ-దివియకంబ
ము [ము: చూ, శి. వెన్త్ర.
దివెదాడిగొమ్ము. ద్వ. వి. దొంగల దీపపుస్తంభ
దివోకసము. సం. వి. స. పుం: చూ, రూ-దివౌ
కసము. [దివౌకసుఁడు.
దివోకసుఁడు. సం. వి. స. పుం: చూ, రూ-
దివౌకసము. సం వి. స. పుం. 1. పిట్ట: చూ, పక్షి; 2. రూ-దివోకసము. చాతకము: చూ, వానకోయిల. [సుఁడు:చూ, దివిషదుఁడు
దివౌకసుఁడు. సం. వి. స. పుం. రూ-దివోక
దివ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక *: చూ, శ్రీఫలి. 1; వై. వి.(1.)=దీప. రూ-దివియ దీపము: చూ, స్నేహాశము ;(2.)=దీప.రూ-దివియ. కరదీపము: చూ, రూ-దివిటి.
దివ్యక్షేత్రము. పా. ఆక్షేత్రము: చూ, పుణ్యక్షేత్రము.
దివ్యచక్షువు. సం. వి. ఉ. పుం. 1. సుగంధవిశేషము: చూ, రాజార్హ్యము; విణ. 2. జ్ఞానదృష్టికలవాఁడు; 3. మంచికన్నులు గలవాఁడు; 4. గ్రుడ్డివాఁడు: చూ, రేచీఁకు. [బడి.
దివ్యదోహదము. సం. వి. అ. న: చూ, మొక్కు-
దివ్యము. సం. వి. అ.న. 1. మహావ్యవహారముల యందు జయింపఁదగిన సత్యము, బాస. (ఇది పంచవిధము.— : చూ, దివ్యములు.); 2: చూ, లవంగము; పుం. 3: చూ, ఉత్పాతము. 1; విణ. 4. దివియందుఁ బుట్టినది; 5. ఒప్పునది.
దివ్యములు. అం. తులాదివ్యము, అగ్నిదివ్యము, జలదివ్యము, విషదివ్యము, కోశదివ్యము. (5)
దివ్యవనములు.అం. మేరువునకుత్తరమున నందనము, తూర్పున చైత్రరథము, దక్షిణమున గంధమాదనము, పశ్చిమమున వైభ్రాజనమును గలవు: చూ, వనములు.
దివ్యాస్త్రమంత్రతంత్రప్రయోగ విస్తారప్రస్తావము. అం: చూ, ప్రమేయములు.

దివ్యోపపాదుకుఁడు. సం. విణ. (స్వర్గమందుండువారు దివ్యులు. తల్లి మొదలైనవారు లేకయే అయోనిజులై పుట్టువారు ఉపపాదుకులు) అయోని సంభవదేవాది.
దివ్వటి. వై. వి.=: చూ, రూ-దివిటి.
దివ్వటీ. వై. వి.=:—పై —విజ. 3, ఆ. 102.
దివ్వాయువుఁబ్రువ్వ. ద్వ. వి. (దివ్య + ఆయువు + ప్రువ్వ) మిడుత: చూ, శలభము.
దివ్విటి. వై. వి.=: చూ, రూ-దివిటి.
దివ్విటీ. వై. వి.=—పై— [దివియ.
దివ్వియ. వై. వి.=దీప. దీపికా: చూ, రూ-
దివ్వియకంబము. వై. వి.=: చూ, రూ- దివియకంబము.
దివ్వియకోల. ద్వ. వి: చూ, రూ-దివియకోల.
దివ్వె. వై. వి.=దీప. దీపికా: చూ, రూ-దివియ. [బము.
దివ్వెకంబము. వై. వి.=: చూ, రూ-దివియకం
దివ్వెకోల. ద్వ. వి: చూ, రూ-దివియకోల. (ఇట్లు దివ్వెనకోల) [సాంబ. మాన. 47.
దివ్వెచేమురు. దే. వి: చూ, స్నేహము. 2.
దివ్వెటి. వై. వి.=: చూ, రూ-దివిటి. సాంబ. తిర్య. 26. [బుప్రువ్వ.
దివ్వెయార్పు. ద్వ. వి: చూ, రూ-దివ్వాయువుఁ
దివ్వెసుడి. ద్వ. వి. గోడయందు దీపము పెట్టు గూఁడు. [చూ, హారిత్తు.
దిశ. సం. వి. ఆ. స్త్రీ.=దిస్స-దెస. దిక్కు-:
దిశలు. అం: చూ, దిక్కులు 8 + భూమ్యాకాశములు 2=(10) [టి: చూ, ఉపవీతములు.
దిశావదిశలు. అం. ఉపవీతములు 17 లో నొక
దిశ్యము. సం. విణ. దిక్కునందుఁబుట్టినది.
దిష్టము. సం. వి. అ. న. 1. భాగ్యము: చూ, సంపత్తి; పుం. 2: చూ, సమయము. 1; విణ. 3. ఉపదేశింపఁబడినది: అదిష్టము, ఉపదిష్టము.

దిష్టాంతము. సం. వి. అ. పుం. దైవ: చూ. మరణము.

దిస. నై. వి.=దిక్. దిక్కు. రూ-దిస్స: చూ. హరత్తు [మూలు: చూ, ఖండించు.

దిసంతడుచు. దే. స. క్రి. (దిసంతు + అడుచు)

దిసంతు. దే. వి. 1. మూలు: చూ, నింద. 1: 2. అలకింత: చూ, హాస్యము. 1.

దిసంతుకొట్టు. దే. స. క్రి: చూ, దిసంతడుచు. స్వా. 3, ఆ. 108.

దిసంతులుకొట్టు దే. స. క్రి— పై.—

దిసమొల. ద్వ. వి. రూ-దిస్సమొల:చూ,బిత్తల

దిసమొలవాఁడు. ద్వ. విణ· చూ, దిగంబరుఁడు.

దిసమొలవేల్పు. ద్వ. వి. రూ—దిస్సమొలవేల్పు. 1: చూ, శివుఁడు; 2. కాలభైరవుఁడు.

దిస్స. నై. వి.=: చూ, రూ-దిస.

దిస్సమొల. ద్వ. వి: చూ, రూ-దిసమొల.

దిస్సమొలవాఁడు. ద్వ. విణ: చూ, రూ-దిసమొలవాఁడు. పాండు. 1, ఆ. 213.

దిస్సమొలవేల్పు. ద్వ. వి: చూ, రూ-దిసమొలవేల్పు. 1—2.

దిస్సు. దే. వి. పాముబుసకొట్టుట, యందగు ధ్వన్యనుకరణము (బుస్సు): చూ, హూహూ.

# దీ

దీ. దే. అవ్య: చూ. రూ-డీ. [ఆ.91.

దీకు. దే. వి: చూ, రూ-డీకు. భార. విరా. 5,

దీకొను: చూ, రూ-డీకొను.

దీకోలు. దే. వి. రూ-డీకోలు: చూ, లూటీ. 4.

దీక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, శ్రద్ధ "తదేక దీక్ష"; 2. యజ్ఞాది క్రియారంభమందు అనుష్ఠింపఁ బూనుకొనెడు ఆచార నియమము; అం. 3: చూ, గహీనతానములు.

దీక్షాంతము. పా: చూ, అవభృథము.

దీక్షించు. సం. అ. క్రి. దీక్షవహించు.

దీక్షితబ్రాహ్మణులు. పా. 1. సోమయాజులలోని పంచవలెగలోనివారు: చూ, అనాహితాగ్ని బ్రాహ్మణులు (చూ, బ్రాహ్మణులు.); 2. కన్యాకుబ్జులందలి పంచగోత్రములలోని యొకానొక తెగవారు. వీరు యజుర్వేదులు అవస్థులు అయినారు: చూ, కన్యాకుబ్జులు (చూ, బ్రాహ్మణులు)

దీక్షితుఁడు. సం. వి. అ. పుం. సోమయాగము యజ్ఞమునందు దీక్షవహించినవాఁడు.

దీటి. నై. వి.=: చూ, రూ-దిటి.

దీటు. నై. వి. 1. సామ్యము: చూ, సమానము. 2; దే. వి. 2. ఆక్రమణము: చూ, పురి. 4; విణ ఏ. 3. చేక్కున: చూ, సరి. 11; స. క్రి. 4. సరిచేయు. లక్ష్మీ. 2, ఆ. 86: చూ, సరిపెట్టు. [దుకొను. 3.

దీటుకట్టు. దే. అ. క్రి. ఘర్షణము: చూ, మెం

దీటుకొను. దే. అ. క్రి. 1.—పై.— భార. కర్ణ. 1, ఆ. 120; భార. విరా. 5, ఆ.34; స. క్రి. 2. సవరించు. హరిశ్చ. 4, ఆ. 215: చూ, సవరణించు; 3: చూ, సరిపోలు; ప్రే. 4. దీటుకొలుపు. భార. ఉద్యో. 4, ఆ. 223.

దీదివి. సం. వి. ఇ. పుం, న. 1. అన్నము: చూ, సాదము. (1); పుం. 2. బృహస్పతి: చూ, వేల్పుటొజ్జ, [పాయనము. 2.

దీధితి. సం. వి. ఇ. స్త్రీ. కిరణము: చూ,

దీన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎలుక: చూ, మూషికము; విణ. 2. దీనురాలు: చూ, స్త్రీ.

దీనము. అం: చూ, దృష్టులు.

దీనారము. సం. వి. అ. పుం.=దినారి. పైఁడి నాణెము, గద్దియ: చూ, లోహము. 1.

దీనావస్థ. అం. గ్రహముల అవస్థలు 10 లో నొకటి. (శత్రుక్షేత్రమందున్న గ్రహము దీనావస్థను బొందును=రోగము, అనాచారము, విరోధముగలుగును): చూ, అవస్థలు.

దీనికి దే. క్రి: చూ, ఇందులకు. 2.

దీనుఁడు. సం. విణ. 1: చూ, పేదవాఁడు; 2. దుఃఖము పొందినవాఁడు; 3. భయపడిన వాఁడు: చూ, పిఱికి: 4. దైన్యముకల వాఁడు, దరిద్రుఁడు: చూ, పాపియుడి

దీపకము. సం. వి. అ. పుం. 1. ఓమము: చూ, యవాని; 2. దీపము. చూ: స్నేహాళము; 3. ఇల్లు: చూ, సదనము. 1; 4.=చూ, దీమ ము. 2; విణ. 5. వెలిఁగించునది: చూ, వెలు కురు. 1; అం. 6. అర్థాలంకారములలో నొకటి (వర్ణ్యావర్ణ్యములకు ధర్మైక్యము. ఉదా.— "మదమున గజపతి బోల్చును. ప్రతాపమున భూపతిబోల్చును."): చూ, అలంకారము 3: 7. జన్యతాళములలో నొకటి: చూ, జన్యతాళములు. [నొకటి.

దీపకలికాన్యాయము. పా. న్యాయములలో

దీపపుకొడి. వా. మి. వి. కొడి: చూ, శిగ. 4.

దీపము. సం. వి. అ. పుం. 1.=దివ్వె. రూ- ప్రదీపము. దీపిక: చూ, స్నేహాళము; 2.తీఁగె: చూ, లత. 1; 3. బయిరవాసము: చూ,వస్త్రము; 4:చూ, మయూరశిఖి*;అం. 5. షోడశోపచారములలో నొకటి: చూ, ఉపచారములు. [డా: చూ, దివిటి.

దీపయష్టిక. సం. వి. ఆ. స్త్రీ.=దివిటి, కాగ

దీపవల్లి. సం. వి. ఈ. స్త్రీ. దీపపువత్తి: చూ, వత్తి. 2. [భము.

దీపవృక్షము. సం. వి. అ. పుం: చూ, దీపస్తం

దీపశిఖ. సం. వి. ఆ. న. కోటి, దీపపుకొడి: చూ, శిగ. 4. [చూ, సెమ్మె.

దీపస్తంభము. సం. వి. అ. పుం.=దివ్వెగంటము:

దీపాగ్ని. సం. వి. ఇ. పుం. అగస్త్యుఁడు: చూ, ముని. 1. [దేవతలను బూజించుట.

దీపారాధనము. పా. దీపమును వెలిఁగించి యిష్ట

దీపావళి. సం. వి. ఇ. స్త్రీ. నరకచతుర్దశికిమ ఱునాఁటి పండుగ (దీపములసమూహము) (చూ, బాణాసంచు) [స్నేహాళము.

దీపిక. సం వి. ఆ. స్త్రీ.=దివియ. దీపము: చూ

దీప్తము. సం. విణ 1. వెలిఁగినది, ద్యుతము: చూ, వెలుకురు. 1; 2. కాలినది, ఉపచి తము: చూ, ప్రజ్వలితము; 3. మండినది: చూ, ప్రజ్వలితము; అం. 4: చూ, ఆగమ ములు.

దీప్తావస్థ. అం. గ్రహముల అవస్థలు 10 లో నొ కటి (ఉచ్చయందున్న గ్రహము దీప్తావస్థ యందుండును.=వాహనము, ఐశ్వర్యము. రాజపూజ్యత, గౌరవము, తియ్యపు కలు గును): చూ, అవస్థలు. [కురు. 1.

దీప్తి. సం. వి. ఇ. స్త్రీ. కాంతి: చూ, వెలు

దీప్యకము. సం. వి. అ. పుం. 1. ఓమము: చూ, యవాని; 2. యవలబియ్యము: చూ, బియ్య ము; 3. నెమిలిజోట్టు: చూ, శిక. 4.

దీప్యము. సం. వి. అ. పుం. (రూ-దీపము-దీప కము-దీపనీయ) ఓమము: చూ, యవాని.

దీమము. వై. వి. రూ-దీము. 1.=ధామ. ఇల్లు: చూ, సదనము. 1; 2.=దీపకః. వేఁటమృగ ములు పక్షులు లోనగునవి, దీపకము, దీము: చూ, వేఁటపిట్ట.

దీమసము. దే. వి. 1. ధైర్యము: చూ, స్థైర్యము. 1; 2. ఉపాయము. భార, విరా. 2, ఆ. 91: చూ, వెరవు.

దీము. వై. వి.=దీపకః: చూ, దీమము. 2; స్వా. 4, ఆ. 22; 2.=ధామ. ఇల్లు, "దిక్కు దీములేదు": చూ, సదనము. 1.

దీర్ఘకోశిక. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుజెలగ: చూ, బుడ్డపిడుఁదు.

దీర్ఘజంఘము. సం. వి. అ. పుం. 1. జెగ్గురు: చూ, సాగసము; విణ. 2. నిడుపాటిపిక్క గలది.

దీర్ఘదర్శి. సం. వి. న్. పుం. 1. వేమరి: చూ, విద్వాంసుఁడు; 2. గద్ద: చూ, హరివాహనుఁడు; విణ. 3. దూరప్రయోచనశీలవాఁడు.
దీర్ఘజిహ్వి. సం. వి. ఈ. స్త్రీ. పందికొక్కు: చూ, మూషికము.
దీర్ఘపత్రము. సం. వి. అ. పుం. తెల్లగరికె: చూ, వర్ణకేతువు. [రంభ. 2.
దీర్ఘపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. అరఁటి: చూ,
దీర్ఘపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. శాలేయము: చూ, సదాప. [సర్పము
దీర్ఘపృష్ఠము. సం. వి. అ. పుం. పాము: చూ,
దీర్ఘమగు. మి. అ. క్రి. పొడుగు: చూ, పొడవగు.
దీర్ఘము. సం. విణ. నిడుద: చూ, పొడవు. 2.
దీర్ఘములు. పా. పొడవులు. ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ (9)
దీర్ఘమూల. సం.వి.ఆ.స్త్రీ: చూ, తీఁగతుమిడి*.
దీర్ఘయష్టిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, చిలుగు*.
దీర్ఘరాజము. సం. వి. అ.పుం. గుండ్రతుంగ*: చూ, తృణము. 1.
దీర్ఘవృంతము. సం. వి. అ. పుం. దుండిగము*: చూ, శోణకము. (శునకము.
దీర్ఘసురతము. సం. వి. అ. పుం. కుక్క: చూ,
దీర్ఘసూత్రుఁడు. సం.విణ:చూ,చిరక్రియుఁడు.
దీర్ఘా. అం: చూ, ధారలు.
దీర్ఘాయువు. సం. వి. స్. పుం. 1. కాకి: చూ, వాయసము. 1; 2. మార్కండేయుఁడు; 3. బూరుగు*: చూ, శాల్మలి; 4. జీవకమను గంధద్రవ్యము: చూ, రాజార్హము; విణ. 5. పెక్కేండ్లుబ్రదుకువాఁడు: చూ, వృద్ధుఁడు. 1.
దీర్ఘాయుష్మంతుఁడు. సం. వి. త్. పుం: చూ, వృద్ధుఁడు. 1. (చూ, సరస్సు. 1.
దీర్ఘిక. సం. వి. ఆ. స్త్రీ.=దిగ్గియ-దిగ్గియ:
దీర్ఘైకరేఖావిశిష్టత్రిరేఖపోత్రిథి. అం: చూ, చిత్రవర్ణములు.

దీర్ణము. సం. విణ. 1. చీల్పఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3; 2. భయపడినది: చూ, భీతము.
దీలు. దే. విణ. 1: చూ, డిల్లము; అ. క్రి. 2. దీలుపడు: చూ, రూ-డిల్లపడు.
దీలుపడు. దే. అ. క్రి: చూ, రూ-డిల్లపడు.
దీవటి. వై. వి.=: చూ, రూ-దివిటి.
దీవన. దే. వి: రూ-దీవెన, దే- దేజే-జోజో. (సం. ప).— ఆశాసనము, ఆశీర్వచనము, ఆశీర్వాదము, ఆశీస్సు, జయ, మంగళాశాసనము: (చూ, మంగళాశాసనము)
దీవనఁబ్రాలు. దే. వి. బ. అక్షతలు. పా. 2, ఆ. 36: చూ, సేసఁబ్రాలు.
దీవసము. దే. వి: చూ, రూ-దివసము. 1. భార. విరా. 3, ఆ. 137. [లంక. 1.
దీవి. వై. వి.=ద్వీపః. నీటినడిమిదిబ్బ: చూ,
దీవించు. దే. స. క్రి: జేపెట్టు, తిమ్మ్రు (సం. ప).— ఆశాసించు, ఆశీర్వదించు, జయపెట్టు: (చూ, మంగళముచేయు)
దీవిటి. వై. వి.=: చూ, రూ-దివిటి.
దీవియ. వై. వి.=దీపికా. రూ-దివ్వె. దీపము. భార. సౌ. 1, ఆ. 147: చూ, స్నేహాశము.
దీవికంబము. వై. వి.=దీపస్తంభః: చూ, రూ-దివియకంబము.
దీవె. వై. వి.=దీపికా: చూ, రూ-దీవియ.
దీవెన. దే.వి:చూ,రూ-దీవన. శశాం. 5,ఆ.156.
దీవెనకోల. దే. వి. 1. నతి: చూ, నమస్కారము; 2. ఒకానొకనతి: చూ, నమస్కారము.
దీవెనఁబ్రాలు. వై. వి. బ. మంత్రాక్షతలు: చూ, సేసఁబ్రాలు. (వాడుక.)

## దు

దు. వా. వి. 1. సంబంధార్థమందు యుష్మదస్మచ్ఛబ్దములకు ఏకవచనమున వికల్పముగ వచ్చు ప్రత్యయము; 2. రూ-దూ. కుఱ్ఱను

కిలుమిటి యందలి ప్వన్వముకరణము: చూ, హాహాహా.

దుంకము. దే. వి. దెబ్బము: చూ, ఉంఘ్రిము. 1.

దుంగ. దే. వి. మాస్రి మొద్దు: చూ, మొద్దు.

దుండగము. వై. వి =దౌష్ట్య. 1: చూ, నేరము; 2. దౌష్ట్యము: చూ, వ్యలీకము. 2; 3. కీడు. జై. 1, ఆ. 92: చూ, హాని. 2.

దుండగీఁడు. వై. విశే. (దుండగము + ఈఁడు) 1. దుష్టుఁడు: చూ, వ్యాఘుఁడు. 1; 2. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. అపరాధి: చూ, రూ-దుండెకాఁడు.

దుండజీకము. వై. వి=: చూ, దుండగము.

దుండి. సం. వి. ఈ. (స్త్రీ). 1.=వొండ*: చూ, రక్తఫల; దే.వి. (1) దొరసాని:చూ,రాజ్ఞి.

దుండిగము. వై. వి.=డుండుకః *: చూ, శోణకము.

దుండిలము. వై. వి =—పై.—

దుండుకము. వై. వి.=—పై.—

దుండుబలి. దే. విశే: చూ, సోమరి.

దుండుబలితనము. దే. వి: చూ, చేండితనము.

దుండెకాఁడు. దే. వి. 1. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. దుండగములు చేయువాఁడు: చూ, రూ-దుండగీఁడు. 3.

దుంత. దే. వి. దున్న: చూ, మహిషము.

దుంతరవుతు. ద్వ. వి: చూ, యముఁడు. [గము.

దుండిలము. వై. వి.=డుండుకః*: చూ, దుండి

దుండుకము. వై. వి.=—పై.—

దుందునాభము. అం: చూ, శస్త్రములు.

దుందుభి. సం. వి. ఈ. (స్త్రీ). 1. పాచికయందలి ఇత్తిగ: ఇత్తిగ, ఇద్దుగ (చూ, షట్క—ము); పుం. 2. భేరి: చూ, వీణె; 3: చూ, వరుణుఁడు; 4. ఒకానొక రక్కసుఁడు: చూ,రాక్షసుఁడు.1:అం.5: చూ, సంవత్సరములు; 6: చూ, ఆనద్ధవాద్యములు.

సుందుము. దే. వి. రూ-సుఁదుము. చక్రాకార పుదివటీ. కళా. 8, ఆ. 10: చూ,సురుడు.

దుందుబు. దే. వి.—పై.—

దుంప. దే. వి. 1. ద్వివార్షికము. (గనసులోన గువానిగడ్డ) (చూ, ఏకబీజదళము): చూ, వేరు. 1; 2. నాఁగేటిగొడగ: చూ, లాంగలము. 1.

దుంపతీయుట. వా. వి. 1. గడ్డపెల్లగించుట; జా. 2. కొంపతీయుట;3.సమూలము పెల్లగించుట; 4. మాంసమును ఛేదించుట.

దుంపతెంపు. జా.—పై.—

దుంపబచ్చలి. దే. వి. మట్టుబచ్చలి*: చూ, బచ్చలి. [చూ, సన్నరాష్ట్రము.

దుంపరాష్ట్రము. ద్వ. వి. రూ-దుంపరాస్మ*:

దుంపరాస్మ. ద్వ. వి.—పై.—

దుంపలుదంపలు చేయుట. జా. పడరానిపాట్లు పడుట, దుంపలుఅగు మెరకనేలలు పల్లపునేలలుగాఁజేయుట. " దుంపలు దంపలుచేసికొని వచ్చితిమి." (ధర్మజరాజనూయము)

దుంబాలా. వా. వి. పన్నులేనిది (ఇనాము).

దుంబొడి. దే. వి. (దుమ్ము + పొడి) (మెంతి జీలకఱ్ఱ చేర్చి చేసిన) సున్నినికూరపిండి. రా, వి. 2, ఆ. 101: చూ, సాదము (1).

దుఃఖపడు. మి. అ. క్రి. (దుఃఖము + పడు) 1. నొగులు: చూ, రోదించు; ప్రే. 2. దుఃఖపఱచు. [ఉద్యో. 4, ఆ. 3.

దుఃఖపాటు. మి. వి: చూ, శోకము. 1. భార.

దుఃఖపెట్టు. మి. స. క్రి: అడజేడిపెట్టు, ఏపజించు, జాలిఁబెట్టు.

దుఃఖభాగులు. అం. ఈర్ష్యాళువు, జుగుప్సావంతుఁడు, నిస్సంతోషి, క్రోధనుఁడు, నిత్యశంకితుఁడు, పరభాగ్యోపజీవి. (6)

దుఃఖము. సం. వి. అ. న.=దూఁకలి. 1. పీడ, బాధ, వ్యథ. (దీనియందు ఇంద్రియములు

దుష్టములగును): చూ, శోకము; అ. పుం. 2. కుటుంబము: చూ, సంసారము.

దుఃఖాన్వితుఁడు. సం. విణ: చూ, విమనుఁడు.

దుఃఖించు. సం. అ. క్రి. 1. వగచు: చూ, సురుక్కు. 5; 2. ఏడ్చు: చూ, శోకించు.

దుఃఖితము. సం. విణ: ఆయస్తము, ఆర్తము, క్లిశితము, క్లిష్టము, క్లేశితము, ఖిన్నము. (తె. ప).— ఉంజిలి-బొ-బెంచిలి: (చూ, శోచ్యము.)

దుఃఖితుఁడు. సం. విణ: చూ, విమనుఁడు.

దుకాణము. దే. వి. 1. పసారము, సరకులమ్మెడి ఇల్లు. చూ, సదనము. 1; 2. అళము, ఉట్టు, ఉప్పరానులుండెడుచోటు: చూ, నట్టు.

దుకూలము. సం. వి అ. న. 1. తెల్లనిబట్ట: చూ, వస్త్రము; 2. సన్ననిబట్ట: చూ, వస్త్రము (వెలిపట్టుచీర)

దుక్కి. దే. వి. దున్నుట, కృషి: చూ, వ్యవసాయము(దీనిభేదములు.-రొంపిదుక్కి, వెలిదుక్కి.) (ము: చూ, వృషభము. 1.

దుక్కిటెద్దు. దే. వి. (దుక్కి + ఎద్దు) హాలిక

దుక్కిముచ్చు. దే. వి: చూ, వ్యవసాయి.

దుక్కివాలు. ద్వ. వి. నాఁగలి: చూ, లాంగలము. 1. (చూ, బలరాముఁడు.

దుక్కివాలుదాలుపు. ద్వ. వి. హలాయుధుఁడు:

దుగ. వై. స.=ద్వికమ్. రూ-దువ. ఇనుమడి. కళా. 3, ఆ. 131: చూ, రెట్టి. 1.

దుగపదిరూపుల దుండగీఁడు. ద్వ. వి: చూ, సూర్యుఁడు. వేం. ఆం. 11. [సాంబ. మా.2.

దుగపుట్టుక. వా. వి: చూ, బ్రాహ్మణుఁడు.

దుగమొగముల పులుఁగు. ద్వ. వి. గండభేరుండము. అచ్చ. అ, కాం. 77: చూ, పక్షి.

దుగమొగముచేల్పు. ద్వ. వి. నిప్పు. అచ్చ. యు, కాం. 279; చూ, వహ్ని. 1. (ఇట్లు దుగమోములయ్య—దుగమోరపాదుసా.)

దుగలము. దే. వి. రూ- దుగులము. చిప్పక, వరహాలో 1/16 భాగము, 1/4 రూపాయి.

దుగినుఁడు. వై. వి.=ద్రుహిణః: చూ, బ్రహ్మ.1.

దుగుణము వై. న.=ద్విగుణమ్. 1 దుగ: చూ, రెట్టి. 1; విణ. 2. రెండింతలు.

దుగులము దే. వి: చూ, రూ-దుగలము.

దుగ్గ. వై. వి.=దుర్గా. రూ-దుగ్గి. 1. కాళి, శక్తి: చూ, పార్వతి. 1; 2. గౌరి: చూ, పార్వతి.1.

దుగ్గతండ్రి. ద్వ. వి. హిమాద్రి. వేం. ఆం. 77: చూ, పర్వతము.

దుగ్గాని వై. వి. (దుగ+కాని) రెండుదమ్మిళ్లు. (టంకమునకు 16 డబ్బులు. ఈలెక్కనుబట్టి కానియనఁగా దమ్మిడి.)

దుగ్గి. వై. వి.=దుర్గా: చూ, రూ-దుగ్గ. 1—2.

దుగ్గికన్నయ్య. ద్వ. వి: చూ, దుగ్గతండ్రి.

దుగ్గు. దే. విణ. రూపముచెడినది (తృణము)

దుగ్ధతుంబి. సం. వి. ఈ. స్త్రీ. పాలానుగు*: చూ, సొర.

దుగ్ధము. సం. వి. అ. న. 1. క్షీరము: చూ, పాలు. 1; విణ. 2. పిదుకఁబడినది; 3. నింపఁబడినది: చూ, భృతము. 2.

దుగ్ధాకరము. సం. వి. అ. పుం పాలసముద్రము: చూ, సముద్రము. (ఇట్లు దుగ్ధార్ణవము)

దుగ్ధిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మనుపాల. *.

దుట్టుపు. దే. వి. రూ-దుట్టువు-జోట్టుపు, ఇట్టుపు*: చూ, విషాణి.

దుట్టువు. దే. వి.—పై.—ఆం, భా. ద్వి. 61. (గాఢవిరేచనకారి, పశువాతములలోవాడెదరు.)

దుడిదుడి. దే. వి. గునగున: చూ, హూహూ.

దుడుకఁడు. వై. విణ. (దుడుకు + అఁడు) 1. బాలకుఁడు: చూ, శిశువు; 2 =దుండుకః. దుష్టుఁడు. భాగ. 7, స్కం. 253: చూ, వ్యాధుఁడు. 2. (ఇట్లు చెడుగఁడు, నిడుపఁడు మొ)

దుడుకు. వై. వి. 1. తప్పు: చూ, నేరము; 2.= దుండుకు. కౌష్ట్యము: చూ, వ్యాకేకము. 2; 3. గర్వము, ఉద్ధతి: చూ, హంకారము; విణ. 4: చూ, దుష్టము. ఆచ్చ. స.౦, కాం. 167; 5. ఉద్ధతము, గర్వించినది: చూ, ఉబ్బు. 4.

దుడ్డు. వై. వి.రూ-దుడ్డు.= దండః. 1. లావుకఱ్ఱ: చూ, వేత్రము. 1; 2. గుదియ: చూ, గద; 3. గుదిగఱ్ఱ: చూ, బంక. 3; 4. ఇనుపదుడ్డు: చూ, ముద్గరము; 5. కాణి: చూ, కాని. 1; విణ. 6. పోటుకాఁడు, దిట్టఁడు (అనియు): చూ, హరిండముఁడు.

దుడ్డుగఱ్ఱ. ద్వ. వి. 1: చూ, దుడ్డు. 1; 2: చూ, దుడ్డు. 3. (ఇక్కడదుడ్డుశబ్దము స్థూలమాత్రపరము)

దుడ్డుఁగోల. ద్వ. వి.—పై.—

దుడ్డె. దే. విణ. 1. చోలి: చూ, శిశువు; 2. బాలకుఁడు: చూ, శిశువు; 3. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 4. ధూర్తురాలు: చూ, స్త్రీ.

దుత్త. దే. వి. పాలచెంబు, పాలముంత, పాలకుండ, బుంగ: భాండము. 3: (చూ, పాత్రము. 6.)

దుత్తాయి. దే. వి. కఱుచే: చూ, వస్త్రము.

దుత్తూరము. సం. వి. అ. పుం.(రూ-దుత్తురము-ధుత్తూరము-ధుస్తూరము.) 1. ఉమ్మెత *: చూ, హాలాపుష్పము; దే. వి. (1) కపటము: చూ, వ్యాజము (1)

దుద్దు. దే. వి. 1. తామరపూవులోని దిమ్మె, కర్ణిక: చూ, మిద్దె (చూ, పద్మము. 1.); 2. తాటాకు జోబుమీఁది చెంద్రిక; బ. 3. చెవినగ: చూ, భూషణము. 2; విణ. 4. అసత్యము: చూ, వితథము.

దుద్దుపెట్టుట. జా. మోసముచేయుట. "చేక్కన్నను దుద్దుపెట్టి యురకంగఁదలంచెదు." (సారంగధరచరిత్ర)

దుద్దెక్క. దే అ. క్రి: చూ, ముమ్మరించు.

దుద్రుమము. సం. వి. అ. పుం. పచ్చనీరుల్లి *: చూ, పలాండువు.

దునేఁడు. వై. విణ. (రూ-దునేదారు-దునెదారి-దునేదారి-దునుదారి) శూరుఁడు: చూ, హంవీరుఁడు.

దునీదారు. వై. విణ.—పై—

దును. దే. స. క్రి: చూ, రూ-దున్ను.

దునుకు వై. వి. బాధ, దుఃఖము: చూ, శోకము.

దునుము. వై. స. క్రి. చంపు:చూ, సంహరించు.

దునెదారి. వై. విణ: చూ, రూ-దునేఁడు; 2.= ధనుర్ధారి. కత్తిచేతధరించినవాఁడు: రూ-దునేదారి. (సం. ప)—ధనుర్ధారి.

దునేదారి. వై. విణ.—పై.—

దున్న. దే వి. 1: చూ,దుంత; 2. పురుషపశువు.

దున్నపోతు. దే. వి.—పై.—

దున్నయీనినదన దూడనుగట్టుమన్నట్లు. లో. విమర్శనలేని ప్రభుత్వము. ఉదా.— "చెప్పెడి వారొకవేళఁజెప్పినను వినెడివారికయిన వివేకముండవలెను గదా! అట్లుగాక దున్నయీనినదన దూడనుగట్టుమన్న మతిపస యొక్కటే." (నీతిచంద్రిక-విగ్రహము)

దుప్పటము. వై. వి.=ద్విపటీ. (రూ-దుప్పటి-దుప్పటీ-దువ్వటము) 1. వెలగలసన్నపాటి వెడల్పుబట్ట: చూ, వస్త్రము; 2. ముతుకనూలుతో నేసిన రెండుపొరలబట్ట; 3. కవచము: చూ, వారవాణము.

దుప్పటి. వై. వి.=—పై.—

దుప్పటీ. వై. వి.=—పై.—

దుప్పి. దే. వి. 1. జింక. ఇఱ్ఱి: చూ, హరిణము; 2. దుప్పి, కాఱుకొమ్ము మెకము: చూ, పృషతము; 3. చమ్మూరువు. పాండు. 5, అ-14:చూ,రామము.3. [ఋసంచి (గుడ్డ)-

దుబరకా. వా. వి. చినిఁగినసంచులకువేయు అస్త

దుబారా. వా. విశ. వ్యర్థమైనది.

దుబాసి. వా. వి.=ద్విభాషి. రెండుభాషలునేర్చినవాఁడు, భాషాంతరము చేయువాఁడు, వ్యవహారము జరుపువాఁడు.

దుబేబ్రాహ్మణులు. వా. వీరు కన్యాకుబ్జులు. వీరు పంచగౌడులలో నొక తెగవారు. మాధ్యందినశాఖ. శుక్లయజుర్వేదులొక కొంద ఱును నామశాఖ గోభిల సూత్రీయులొక కొంఁదఱును కలరు: చూ, కన్యాకుబ్జులు (చూ, బ్రాహ్మణులు.)

దుబ్బ. దే. వి. ఆఁడుగుఱ్ఱ: చూ, ఖగము. 12.

దుబ్బు. నై. వి.=స్తంభః. చూ, పైరుదుబ్బు.

దుమగతికేతు. నై. వి.=ధుమకేతుః. తోఁక చుక్క: చూ, నక్షత్రము. 1.

దుమదుమ. వా. వి. 1. మొగముచిట్లించుకొను టయందగుననుకరణము: చూ, హూహూ; దే. విశ. 2. మిక్కిలితడిగలది. కళా. 3, ఆ. 68: చూ, స్తిమితము. 2.

దుమా. దే. వి. వ్రాయుట చేయుట పరుగెత్తుట లోనగువాని యందగుధ్వన్యనుకరణము: చూ, హూహూ. (దుమాదుమాఅనియు)

దుమారము. దే. వి. ధూళి. స్వా. 5, ఆ. 38: చూ, రేణువు. 1.

దుమాలు. దే. విశ. సమూలము: జోడా.

దుము. దే. వి: చూ, దుమారము.

దుముకు. దే. వి. రూ-దూకు. 1. ఒకానొక ప్లుతగతి: చూ, హయము; 2. గంతు: చూ, లంఘు; అ. క్రి. 3. గంతువేయు: చూ, లంఘించు. 3; 4. దాఁటు: చూ, లంఘించు. 2; 5. ఉఱుకు: చూ, లంఘించు. 2.

దుముకులాడు. దే. అ. క్రి. గంతులువేయు: చూ, లంఘించు. 2.

దుముక్కు. దే. వి. ఉఱుకుట యందగు ధ్వన్యనుకరణము, దుబుక్కు (అనికొందఱు): చూ, హూహూ.



దుముదాఁరి. దే. వి: చూ, దుమ్మఁడు.

దుముదారు. దే. వి. దంటు. స్వా. 3, ఆ. 54: చూ, రేవ. 1.

దుముదుములాడు. దే. అ. క్రి. దుమ్ములురేఁగు, నిప్పులురేఁగు. (ఇల్లుదుమదుములాడువాడుక)

దుమ్ము. దే. వి. 1. ఎమికె: చూ, శల్యము. 1; 2. (రూ-దుమారము-దుప-దుప్ప-తుముర-తుమ్ము-త్రిమ్ము.) ధూళి: చూ, రేణువు. 1.

దుమ్ముచేయు. వా. స. క్రి: చూ, త్రిమ్ము.

దుమ్మురేఁచు. దే. స. క్రి. కోరాడు. ఆం, భా. తృ. 132: చూ, సెలగు.

దుమ్ములగండు. దే. వి. ఒకానొకమృగము: రూ-దుమ్ములగొండి-దుమ్ములగొండు, కొరవాసిగండు-కొరసానిగండు-కొర్నవగండు.

దుమ్ములగొండి. దే. వి.—పై.

దుమ్ములగొండు. దే. వి.—పై.—

దుయుముడి. దే. వి. రూ-దూముడి-దూయుముడి. సులభముగానూఁడిరానట్లు మెలిమడిచి వేసినముడి: చూ, ముడి. 3.

దుయ్యి. రూ-దూయు: చూ, రూ-దుయ్యి.

దుర్. సం. ఉప. (౧) దుర్బలుఁడు=ఇచట "దుర్" అనునది బలశబ్దముతో సమసించి అభావార్థమును చెప్పుచున్నది. ఇది తఱుచు ఈయర్థమందే యుండును. (౨) దుర్మార్గుఁడు=ఇచట మార్గశబ్దముతో సమసించి దుష్టమను నర్థముకలదియైనది. (౩) దుర్వ్యాపము=ఇచట అశక్యము అను నర్థముకలదియైనది. (౪) దుర్జనము=ఇచట దుష్టము అను నర్థముకలది యైనది. (౫) దుర్ఘటము=ఇచట ధాత్వర్థమును సంఘటన కానిది యను నర్థమునకు మార్చినది. ఇత్యాది.

దురంతము. సం. విశ. 1. అనవధి, అంతములేనిది: చూ, అపారము. 3; వా. 2. చేటు.

దురంతుఁడు. సం. విశ: చూ, అదీనవుఁడు.

దురతిక్రమము. సం. విణ. అతిక్రమింపఁగూడనిది. [శుచి. 1.

దురత్యయము. సం. విణ. చేటులేనిది: చూ, 

దురద దే. వి. 1. తీఁట: చూ, విదర్చిక; 2.నస, కనరు: చూ, మసము."దురదకంద"

దురదకంద. ద్వ. వి. కనరుగలకంద *: చూ, సూరణము.

దురదగొండి. దే. వి: చూ, శూకశింబి. *.

దురదగోవెల. దే. వి.—పై.—

దురదుర. నై. ద్రి. క్రి. విణ. వేగముగా: చూ, వేగము. 3.

దురదృష్టము. సం. వి. అ. న. దుర్భరభావము, దౌర్భాగ్యము: చూ, అదృష్టము. 1.

దురదృష్టవంతుఁడు. సం. విణ: చూ, పెట్టిపుట్టనివాఁడు.

దురధిగమము. సం. విణ. 1. కష్టముచేతఁబొందఁదగినది; 2. కష్టముచేతచేయఁదగినది.

దురధ్వము. సం. వి. అ. పుం. చెడ్డత్రోవ: చూ, మార్గము. 1.

దురపిల్లు. అ. క్రి. 1. ఏడ్చు. భార. శల్య. 2, ఆ. 369: చూ, శోకించు; 2. తపించు: చూ, సంతాపించు; 3. కలఁగు. జై. 6, ఆ. 55; చూ, సంక్షోభించు.

దురపుటోరెపు డాసరితండ్రి. ద్వ. వి. నలువ. వేం. ఆం. 4: చూ, బ్రహ్మ. 1.

దురభిగ్రహము. సం. వి. అ. పుం. 1. ఉత్తరేను*: చూ, శైఖరికము; విణ. 2. గ్రహింపఁగూడనిది

దురము. నై. వి. 1.=త్వర. శీఘ్రము. శశాం. 3, ఆ. 100: చూ, వేగము. 3; 2=ఉదర: చూ, యుద్ధము.

దురవాపము. సం. విణ. త్ర్వేడము, దురాపము, పొందఁగూడనిది.

దురా. దే. వి. ఆజ్ఞ. రూ-దురాయి. శశాం. 3, ఆ. 48:చూ, సెలవు.

దురాకృతము. సం. వి. అ. న. 1. అకృత్యము; క్రి. విణ. 2. అకృత్యముగా.

దురాచారము. సం. వి. అ. పుం. 1. చెడ్డనడవడి: అనాచారము; విణ. 2. చెడ్డనడవడి కలది: అనాచారము.

దురాచారుఁడు. సం. విణ. చెడ్డనడవడికలవాఁడు: దురాత్ముఁడు, దుర్మార్గుఁడు.

దురాడము. దే. వి. ఒఱగుదిండు:చూ, లోడు.

దురాత్ముఁడు సం. విణ. న్. చెడ్డమనస్సు కలవాఁడు:చూ, దురాచారుఁడు; వా. 2. చెడుగఁడు: చూ, వ్యాఘుఁడు. 2.

దురాధర్షము. సం. వి. అ. పుం. 1. తెల్లావలు: చూ, సర్షపము; విణ. 2. తిరస్కరింపఁదగనిది: కచాకువు. [వాఁడు.

దురాధర్షుఁడు. సం. విణ. తిరస్కరింపఁదగిన

దురాపము. సం. విణ. పొందఁగూడనిది: చూ త్ర్వేడము. 6.

దురాయి. దే. వి: చూ, రూ-దురా.

దురారోహ. సం. వి. ఆ. స్త్రీ:చూ,శాల్మలి*.

దురారోహము. సం. వి. అ. పుం. 1. తొండ: చూ, సరటము; విణ. 2. ఎక్కఁగూడనిది.

దురాలభ. సం. వి. ఆ. స్త్రీ. 1. తీఁటకసింద*: చూ, సముదాంత; విణ. 2: చూ, దురాపము. [చూ, శబ్దము.2.

దురాలాపము. సం. వి. అ. పుం. చెడుమాట:

దురాలోకము. సం. విణ. చూడఁగూడనిది: చూ, పిచ్చిమొగము. [వాంఛ.

దురాశ. సం. వి. ఆ. స్త్రీ=దురాస: చూ,

దురావదము. సం. విణ: చూ, దురాపము.

దురాస. నై. వి.=దురాశ: చూ, వాంఛ.

దురితము. సం. వి. అ. న: చూ, పాపము.

దురీక్షణము. అం: చూ, జన్యతాళములు.

దురుద్ధానము. అం: చూ, శిక్షాకాలములు.

దురుసు. దే. వి. 1. కాఠిన్యము:చూ, పరుషము;

విశే. 2. కఠినము: చూ, చెడిదము; క్రి. విశే. 3. శీఘ్రము: చూ, వేగము. 3. [యుఁడు.

దురూదరుఁడు. సం.వి.అ.న: చూ, రూ-దురోద

దురోదరము. సం. వి. అ. న. 1. జూదము: చూ, వ్యవహారము. 4; 2. పందెము: చూ, వ్యవహారము. 4.

దురోదరుఁడు. సం. వి. అ. పుం. రూ-దురూదరుఁడు. జూదరి: చూ, పందెకాఁడు.

దుర్గ. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-దుర్గి=దుర్గి గౌరి. (వనాదిదుర్గముఖు నివాసముగాగలది): చూ, పార్వతి. 1; 2. నల్లపిచ్చుక: చూ, పిచ్చుక; 3. నీలి*: చూ, రంజని.

దుర్గంధము. సం. వి. అ. పుం. 1. కంపు: చూ, వాసన; విశే. 2. కంపుగలది: చూ, వాసన.

దుర్గతి. సం. వి. ఇ. స్త్రీ. నరకము: చూ, నరకములు, 2: చూ, బీదతనము.

దుర్గతుఁడు. సం. విశే: చూ, బీదవాఁడు.

దుర్గపాలనము. అం: చూ, తంత్రములు.

దుర్గమము. సం. విశే. 1. పోకూడనిది: కఠినము, దుర్గము; 2: చూ, దురాపము.

దుర్గము. సం. వి. అ. న. 1. కోట: చూ, ప్రాకారము; విశే. 2: చూ, దుర్గమము. 1; అం.3: చూ, సప్తాంగములు; 4.అష్టవర్గములందొకటి: చూ, అష్టవర్గము.

దుర్గసంచరము. సం. వి. అ. న. పోరానిజలప్రవాహాదులయందు పోవుటకుకట్టినకట్టు మొదలగునవి: చూ, సంక్రమము.

దుర్గి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-దుర్గ. 1.

దుర్గుణము. సం. విశే: చూ, వ్యలీకము. 2.

దుర్ఘటము. సం. విశే. ఘటింపనిది.

దుర్జనుడు. సం. విశే. దుర్జాతి, దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

దుర్జయము. అం. 1: చూ, దండవ్యూహములు; 2: చూ, మండలవ్యూహములు.

దుర్జయుఁడు. సం. విశే: అజితుఁడు, అపరాజితుఁడు. [దుష్పవాము.

దుర్జాతము. సం. వి. అ. పుం: అసమంజము,

దుర్జాతి. సం. విశే. ఇ: చూ, దుర్జనుఁడు.

దుర్జ్ఞేయము. సం. విశే. ఎఱుఁగఁగూడనిది: అప్రసిద్ధి, గహనము.

దుర్దాంతము. సం. విశే. అణపఁబడనిది.

దుర్దినము. సం. వి. అ. న. 1. మబ్బుక్రమ్మినదినము: చూ, ముసురుపొద్దు; వా. 2. అపజయముకలిగిన రోజు. [స్తికుఁడు.

దుర్దురూటుఁడు. సం. వి. అ. పుం: చూ, నా

దుర్ధరము. సం. విశే. ధరింపఁగూడనిది.

దుర్ధర్ష. సం. వి. ఆ. స్త్రీ 1. నల్లయుప్పి*: చూ, లవణి; విశే. 2. తిరస్కరింపఁదగనిది: చూ, పహేలనము. [వాఁడు.

దుర్ధర్షుఁడు. సం. విశే. తిరస్కరింపఁబడని

దుర్నయము. సం. వి. అ. పుం: చూ, అన్యాయము. [చూ, బుద్ధిపిడుఁదు.

దుర్నామ. సం. వి. న్. స్త్రీ. ఏనుఁగజలగ:

దుర్నామము. సం. వి. అ. న: చూ, మాలసంక. [చూ, పిచ్చిమొగము.

దుర్నిరీక్ష్యము. సం. విశే. చూడఁగూడనిది:

దుర్నివారము. సం. విశే. నివారింపఁగూడనిది.

దుర్బలము. అం. (బలములేనిది): చూ, ఆత్మహృదయపరిజ్ఞానము.

దుర్బలస్య బలంరాజా. లో. బలములేనివానికి రాజేబలము. ఉదా.—“ రాజులకార్త రక్షణంబుంబోలు ధర్మంబులొండులేవు. “దుర్బలస్య బలంరాజా ”: యనవినవే. (నీతిచంద్రిక-విగ్రహము)

దుర్బలుఁడు. సం. విశే: చూ, బక్కవాఁడు.

దుర్భిణి. వా. వి. దూరవస్తు దర్శనయంత్రము: దూరదర్శిని.

దుర్బోధనము. సం. వి. అ. న: చూ, దుస్సలహా.

దుర్భగుఁడు. సం. విణ. ద్వేషింపఁదగినవాఁడు.
దుర్భర. సం. వి. ఆ. స్త్రీ తెల్లవాఁకుడు *: చూ, వాఁకుడు. [దుర్భాహము.
దుర్భరము. సం. విణ. భరింపఁగూడనిది: చూ,
దుర్భాగ్యుఁడు. సం. విణ: చూ, దౌర్భాగ్యుఁడు.
దుర్భిక్షము. సం. వి. అ. న. క్షామము: చూ, కఱవు.
దుర్భిణి. వా. వి: దూరదర్శిని.
దుర్మతి. సం. విణ. 1. దుర్బుద్ధికలవాఁడు: చూ, వ్యాఘుఁడు, 2; అం. 2: చూ, సంవత్సరములు. [ఘుఁడు. 2
దుర్మదుఁడు. సం. విణ. కావరుఁడు: చూ, వ్యా
దుర్మరణము. సం. వి. అ. న. (విషశస్త్రాదులచేత వచ్చెడు) చెడ్డచావు: చూ, మరణము.
దుర్మల్లిక. అం. నాటికలు 18 లో నొకటి. (4 అంకములు, క్రోధము, నాయక, స్నేహితులు, ఒకరితర్వాతనొకరు నాయకులవు దురు): చూ, నాటికలు.
దుర్మార్గతలేకుండుట. అం: చూ, నియమములు.
దుర్మార్గుఁడు. సం. విణ: చూ, దురాచారుఁడు.
దుర్ముఖి. అం: చూ, దుర్మతి. 2.
దుర్ముఖుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకరాక్షసుఁడు: చూ, రాక్షసుఁడు. 1; విణ. 2: చూ, ముఖరుఁడు. [బన్నము. 2.
దుర్యశము. సం. వి. అ. న. చెడుపేరు: చూ,
దుర్యోధనుఁడు. సం. వి. అ. పుం: 1. గాంధారేయుఁడు: చూ, సుయోధనుఁడు; అం. 2: చూ, దుష్టులు.
దుర్వర్ణము. సం. వి. అ. న. 1. వెండి: చూ, లోహము. 1; 2. నూఁగుదోస*: చూ, హరివాలుకము (చూ, దోస); విణ. 3. చెడ్డ వర్ణముగలది: చూ, వర్ణము. 6.
దుర్వహము. సం. విణ. వహింపఁగూడనిది, దుర్భరము: చూ, వెక్కసము. 4.

దుర్విధుఁడు. సం. విణ. 1: చూ, బీదవాఁడు; 2: చూ, దుర్జనుఁడు.
దుర్వినీతుడు. సం. విణ. వినయములేనివాఁడు: చూ, సముద్ధతుఁడు. [క్కసము. 3.
దుర్లభము. సం. విణ. అందరానిది: చూ, వె
దుర్లభములు. అం. ప్రియవచనములతోడి దానము, గర్వరహితమైన జ్ఞానము, క్షమాసహితమైన శౌర్యము, త్యాగయుక్తమైన విత్తము.
దుర్హృదుఁడు. సం. వి. ద. పుం. 1. పగవాఁడు: చూ, శత్రువు. 1; విణ. 2. చెడ్డమనస్సుకలవాఁడు: చూ, వ్యాఘుఁడు. 2.
దులదుల. దే. వి: చూ, సంభ్రమము. 1.
దులాబి. వా. వి. దూబరతిండి (చూ, దుబారా).
దులి. సం. వి. ఇ. స్త్రీ. 1.=ధులి. ఆఁడుతాఁబేలు: చూ, వృత్తము. 4; పుం. 2. సన్న్యాసి: చూ, ముని. 1.
దులుపు. దే. స. క్రి. 1.* పక్కలనంటుకొనియుండు గింజలనురాల్చు; 2: చూ, విదలించు; 3. తప్పులుఎంచు.
దువ. వై. స.=ద్విక. రూ-దుగ: చూ, రెట్టి 1.
దువారము. వై. వి. 1. కన్నము: చూ, రంధ్రము. 1; 2.=ద్వారమ్. గుంబము: చూ, వాకిలి.
దువాళము. అం. (చూ, అశ్వధారలు) వేగమున అంతమేరయూ సమముగాపాఱెడి యశ్వధార) ప్లుతము: రూ-దువాళి, నిబ్బరము, పుటము: చూ, హయము. (చూ, ధారలు)
దువాళి. అం.--పై.--
దువాళించు. దే. అ. క్రి. 1. దువాళముచేయు; అం. ప్రే. 2. దువాళముచేయించు.
దువ్వ. దే. వి. ధూళి: చూ, రేణువు. 1.
దువ్వగావించుజోణ. దే. స. క్రి. గాలి. సాంబ. దే. 13: చూ, వాయువు. [టము. 1.
దువ్వటము. వై. వి.=ద్విపటీ: చూ, రూ-దుప్ప

దువ్వలువ. వై.వి.=రూ-దువ్వల్వ. 1: చూ, దువ్వటము; 2. కట్టుకోక: చూ, వస్త్రము.

దువ్వల్వ. వై. వి.=—వై.—

దువ్వి. వై.వి. రూ-దువ్వు=ద్వీపి. 1. పులి: చూ, శార్దూలము 1; 2. చిఱుతపులి: చూ, శార్దూలము. 1.

దువ్వు. వై. వి.=—పై 1 2 —; దే. స.క్రి. 3. దువ్వెనతో తల చిక్కుదీయు; 4. అల్లనతడవు: చూ, నిమురు; వా. 5. ఇచ్చేకమాడు.

దువ్వెన. దే. వి. 1. పన్నె: చూ, ప్రసాధని; 2. చిక్కంటు: చూ, ప్రసాధని.

దుశ్చ్యవనుఁడు. సం వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు. [కల్లతనము.

దుశ్చేష్ట. సం. వి. ఆ. స్త్రీ. చెడుపని: కఱత, దుశ్శకునము. సం. వి. అ. న. అవశకునము, తోఁకచుక్క: చూ, నక్షత్రము. 1. [డుము.)

దుశ్శకునములు. అం. (పంచాంగమున●దుచూ

దుశ్శాసనుఁడు. అం=దుస్ససేనుఁడు: చూ, దుష్టులు. [ధుఁడు. 2.

దుశ్శీలుఁడు. సం. విణ. ఒఱటు: చూ, వ్యా

దుష్కరప్రాస. పా. సంయుక్తాక్షరముల నేకములున్నది. "అస్త్రంబులతో నతని శి । రస్త్రాణంబు దుల్చి."

దుష్కరము. సం. విణ. చేయఁగూడనిది.

దుష్కృతము. సం. వి. అ. న. 1: చూ, పాపము; విణ. 2. దుష్టముగా చేయఁబడినది.

దుష్టచతుష్టయము అం: చూ, దుష్టులు.

దుష్టచేష్ట. అం: చూ, శిక్షాకాలములు.

దుష్టము. సం విణ. చెడ్డది: (తె. ప).—అఱవ, కీడు, చెడ్డ, గొట్టు, చెరుగొండి, దుడుకు.

దుష్టావేశ. సం. వి. ఆ. స్త్రీ: కందరి-కందారి, కందము, కృతగంధ, తీక్ష్ణకంటక.*.

దుష్టుఁడు. సం. విణ.=తుంట: చూ, దుర్జనుఁడు.

దుష్టులు. అం. దుర్యోధన, దుశ్శాసన, కర్ణ, శకునులు (4)

దుష్పత్రము. సం. వి. అ. పుం. 1. నల్లకచ్చోరము*: చూ, పద్మాంఫ; 2: చూ, ఒలుకక్కెర*. [చూ, హింగుళి.

దుష్ప్రధర్షణి. సం. వి. ఈ. స్త్రీ. ములక*:

దుష్ప్రధ. సం. వి. ఆ. స్త్రీ. మొలచోయతోండ: చూ, నరటము.

దుష్ప్రాపము. సం. విణ: చూ, దురాపము.

దుష్షమము. సం. అవ్య; చూ, నిషమము.

దుస్. సం. ఉప. ఇది 'దుర్' యొక్క రూపము నే పొందును.

దుసికిలు. దే. అ. క్రి. రూ-దుసికిల్లు 1.జాఱు: చూ, నల్లు. 2; 2. తప్పించుకొను; వా. 3: అసిఁబోవు, కూరు, తప్పిపోవు, దుస్సిపోవు-దూసిపోవు. ("తప్పిపోవు" అను పదముకడ ద్వి. అ. క్రి. అని చేదువుకొనవలెను.)

దుసికిల్లు. దే. అ. క్రి.—పై.—

దుస్తరము. సం. విణ. తరింపఁగూడనిది.

దుస్తు. దే. వి. 1. బట్ట: చూ, వస్త్రము; 2. సొగసు: చూ, సౌందర్యము.

దుస్త్యజము. సం. విణ. విడువఁగూడనిది.

దుస్పర్శ. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాఁకుడు*.

దుస్పర్శము. సం. వి. అ. పుం 1. తీఁటకసింద*: చూ, సముద్రాంత; విణ. 2. తీక్ష్ణమైన స్పర్శము కలది.

దుస్సమము. సం. వి. అ. పుం: చూ, దుర్జాతము.

దుస్సర. దే. వి.రూ-దుస్సిర*: చూ, పత్సాదని.

దుస్సలహా. వా. మి. వి. చెడ్డఆలోచన. దుర్బోధనము: చూ, బోధనము (చూ, యోచన.)

దుస్ససేనుఁడు. వై. వి:=చూ, దుశ్శాసనుఁడు (దుర్యోధనుని తమ్ముఁడు)

దుస్సహము. సం. విణ. సహింపఁగూడనిది: చూ, వెక్కసము. 4. [వెక్కసి. 1.

దుస్సహాఁడు. సం. విణ. ఆక్షేపకుఁడు: చూ,

దుస్స్వర. దే. వి: చూ, రూ-దుస్సర*.
దుస్సిపోవు. వా. అ. క్రి. రూ-దూసిపోవు, కూరు: చూ, దుసికిలు. 3.
దుహిత. సం. వి. ఋ. స్త్రీ. రూ-దుహి-దుహిత. కూఁతురు: చూ, పుత్రిక.
దుహ్యము. సం. విణ. దోహనము చేయఁదగినది (దోహనము=పాలుపితుకుట.)

## దూ

దూ. వా.వి: చూ, రూ-దు. 2.("దూదూ"అని కుక్కను పిలిచితిని.)
దూఁకరి. హై. వి.=దుఃఖమ్: చూ, శోకము.
దూఁకు. దే. అ. క్రి: చూ, రూ-దుముకు.
దూఁకుడు. దే. విణ: చూ, ఎగుడుదిగుడు.
దూఁకొను. దే. స. క్రి. (దూఁటు + కొను) 1.ఆస్వాదించు: చూ, భుజించు; 2. పొందు: చూ, ప్రాపించు.
దూఁట. దే. వి. అరఁటియూఁచ: చూ, ఊచ.2.
దూఁటు. దే. స. క్రి: చూ, పొడుచు.
దూఁటుకొను. దే. అ. క్రి. ఎగురు. భార. ఆర. 4, ఆ. 386: చూ, లంఘించు.
దూఁబఱఁదిండి. దే. వి. 1. అతివ్యయము; విణ. 2. (దూయు + పఱ + తిండి) మిగులఁబెట్టక యొంతయున్నను అంతయు వెచ్చించి తిను వాఁడు: చూ, బోగుబడి.
దూఁబిడి. దే. వి. (దూయు + పిడి) నూలుతోఁ డువపుడు చీడుతగిలించుటకు నిలిపెడు పీట మమర్చెడు కొయ్య.
దూగర. దే. వి. రూ-దూగఱ-దూవర (దూపము + కఱ) 1. కఱదూపము: చూ, పొగ; 2. ధాన్యాదిపరాగము: చూ, నూక; 3. చిట్టు తవుడు కలిసిన భాగము.
దూగఱ. దే. వి.—పై.—
దూడ. దే. వి. వత్సము. (ఆవుదూడ, ఎనుప దూడ): చూ, ధేనుష్య.
దూడపాల. దే. వి. గూడపాల *: చూ, శారిబ.
దూత. సం. వి. అ. పుం. 1: చూ, రాయబారి; 2: చూ, దూతుఁడు.
దూతవికల్పము. అం. దండనీతిశాస్త్రములోని ప్రకరణములు 20 లోనొకటి: చూ, దండనీతిశాస్త్రము: (చూ, కామందకము. చూ, ప్రకరణములు)
దూతి. సం. వి. ఇ. ఈ. స్త్రీ.=జోఁజి. 1. కుంటెనకత్తె: చూ, శంభళి; అం. 2. నాయికలకు సహాయురాలు: చూ, నాయికలు.
దూతిక సం. వి. అ. స్త్రీ. 1.—పై.—; అం. 2: చూ, దూతీచతుష్టయము.
దూతీచతుష్టయము. అం. కామశాస్త్రములోని వి.—సారిక, చతురిక, సహసంచారిక, దూతిక. (దీనికి మతాంతరములు మూఁడు.—మొదటిదానిలో ఆఱు.—ప్రాతివేశిని, శిల్పిని, గారువు, లింగిని, సఖి, తనుపరిజాత; రెండవదానిలో ఎనిమిది.—పరిహిత, ఉద్విహిత, పత్రహారి, భావన, పత్రికా, మూక, స్వయం, భావదూతిక;మూఁడవదానిలో పదియాఱు.—బానిస, కన్య, చెలికత్తె, విధవ, చాకలది, గంధమమ్మునది, పువ్వులమ్మునది, మాఱుఁదల్లి, ఇంటిపెత్తనకత్తె, నీళ్లమ్ముకొనునది, చిత్తరువులను వ్రాయునది, భార్య, రతిప్రవేశముకలది, కథలుచెప్పునది, చిలుక, గోర్వంక.)
దూతీభేదములు. అం —పై.—
దూతుఁడు. సం. వి. అ. పుం: ఎడకాఁడు, కుంటెనకాఁడు, కుంటెనీఁడు, తారుచేవాఁడు-తార్చువాఁడు, పెంటిఁగూర్చువాఁడు, బడవా. (సం. ప.).—దూత:(చూ, బడవా)
దూత్యము. సం. వి. అ. న. రూ-దౌత్యము. 1.దూతభావము; 2. దూతకర్మము; 3. దూతస్వభావము.

దూది. వై. వి.=తూల. విత్తుతీసినపత్తి: చూ, పత్తి.
దూదిచెట్టు. వా. వి. ఏకు: చూ, పెంజిక.
దూదిదబ్బ. దే. వి. తోలుదళముగానుండెడు దబ్బ*: చూ, శర్కరాంకము.
దూదినిమ్మ. దే. వి: చూ, మాతులుంగము. *.
దూదిపోగ్రు. వా. వి: ఇంద్రితూలము, గ్రిష్మహాసము. [టాక్లము.
దూదిమూట. వా. వి: కంటలము-కంట్లము-కం
దూదేకులవాఁడు. వా. వి: చూ, పెంజారి.
దూనము. సం. విశే: చూ, సంతాపితము
దూప. వై. వి.=తాప. దప్పి (దేశ్యమని శ.ర): చూ, పిపాస.
దూపటిలు. దే. అ. క్రి: (రూ-దూపటిల్లు-దూపించు-దూపిలు-దూపిల్లు) 1. దప్పికొను: చూ, నీరుపట్టు; 2: చూ, సంతాపించు.
దూపటిల్లు. దే. అ. క్రి.—పై.—
దూపము. వై. వి.=ధూపః. వాసనగలపొగ: చూ, పొగ.
దూపార్తి. వై. వి. (దూపము + ఆర్తి) దూపము వేసెడు పాదము పెట్టినతట్ట: చూ, సంచి.
దూపించు. దే. అ. క్రి: చూ, దూపటిలు.
దూపిలు. దే. అ. క్రి.—పై.—
దూపిల్లు. దే. అ. క్రి.—పై.—
దూపె. దే. వి. 1. ఆఁడుగుఱి: చూ, భగము. 12; 2. అవలక్షణము.
దూబ. దే. వి. 1: చూ, సోమరిపోతు; విశే. 2. అధముఁడు: చూ, హీనుఁడు; 3: చూ, నిష్ప్రయోజకుఁడు; వై. వి. 4. ఒకరకము ఖాతము; 5. ఒకరకముగాదె: చూ, పంటపాల.
దూబూచి. ద్వం. వి. (దూయు + బూచి) రూ-దోబూచి. బాలక్రీడావిశేషమువందను నను కిరణము. పా. 1, అ. 49: చూ, హాలాహలా; ఖ. 2: చూ, బాలక్రీడ.

దూముడి. దే. వి: చూ, రూ-దాయుముడి.
దూయు. అ. క్రి. 1: చూ, రూ-దుయ్యు. 1; 2: చూ, రూ-దుయ్యు. 2; 3. ప్రక్షేపించు: చూ, సోకు. 4; స. క్రి. 4: చూ, రూ-దుయ్యు. 3; 5: చూ, రూ-దుయ్యు. 4.
దూయుతీఁగ. ద్వం. వి: చూ, మస్సర *.
దూయుముడి. దే. వి: చూ, రూ-దుయుముడి.
దూరగిరిన్యాయము. పా. దూరముగానున్న పర్వతములు నునుపుగాఁగాన్పించును. దగ్గఱకుఁబోవఁగుట్టలు మెట్టలు ముండ్లుగానుండును అను రీతి. "దూరపుకొండలు నునుపు."
దూరదర్శి. సం. వి. క. పుం. 1: చూ, విద్వాంసుఁడు; 2: చూ, హరివాహనుఁడు; విశే. 3: చూ, దీర్ఘదర్శి. 3.
దూరదర్శిని. పా. (టెలెస్కోప్) దుర్భిణి.
దూరనికటస్థలక్ష్యభేదనలక్షణములు. అం. ప్రమేయములు. [పై —
దూరపాతిశరాభ్యాస విస్తరకీర్తనము. అం.—
దూరపుచుట్టము. వా. మి. వి: చూ, బంధువు.
దూరము. సం. విశే. దవ్వు: చూ, విప్రకృష్టము.
దూరాన్వయము. అం. సంధిదోషములు 15 లో నొకటి. (వీఁడు నా మేనబావ యల్లుఁడనుటకు వీఁడు నాశిల్లితోడఁబుట్టినవానికొడుకుకూతుమగఁడని చెప్పుట. ఈతఁడుదూరపుబంధువని తోఁపఁజేయుటకై యిట్లుచెప్పుట గుణమే యగును. అట్టియుద్దేశము లేకుండినదోషము): చూ, సంధిదోషములు.
దూరు. దే. వి. రూ-దూఱు: చూ, నింద. 1.
దూరుబారు. దే. వి. ఒకానొక పావురము: చూ, పావురము.
దూర్చు. దే. స. క్రి. 1. చెక్కు: చూ, వారు. 1; వా. ప్రే. 2: చూ, రూ-తూలుచు.
దూర్వ. సం. వి. అ. స్త్రీ. గఱిక *: చూ, తృణము. 1.

దూర్వామూలన్యాయము. పా. గఱికవేరు భూమిలోనుండియుండి చినుకుపడఁగానే చిగుర్చును గానియెన్నటికిని చావదనురీతి.

దూఱు. దే. వి. 1. అపవాదము: చూ, నింద. 1; స. క్రి. 2: చూ, నిందించు; 3. ప్రవేశించు: చూ, సోఁకు. 4.

దూఱుదుంకెన. దే. వి: చూ, బాలక్రీడ.

దూఱుపడు. ద్వ. అ. క్రి. నిందింపఁబడు: చూ, వీటిబోవు.

దూల. దే. వి. 1. చూ, విచర్చిక; వా. 2. సంభోగేచ్ఛ: చూ, వాంఛ. 1. [శూకశింబి.

దూలకొండి. దే. వి. రూ-దూలగొండి*: చూ,

దూలగొండి. దే. వి.—పై.—

దూలగోవెల. దే. వి.—పై.—

దూలపోతు. దే.వి. ఎల్లప్పుడునుదూలగలవాఁడు.

దూలము. వై. వి.=తులా-స్థూల ఇంటికురుఁజాల కాదరువుగానమర్చెడు మ్రాను: చూ, మదనచేతులు.

దూలి. వై. వి.=ధూళి. రూ-దూళి. ఆంధ్రి. పదా. చర. 51: చూ, రేణువు. 1.

దూవర. దే. వి: చూ, రూ-దూగర.

దూవలువ. దే. వి. (రూ-దూవల్వ-దువ్వలువ-దువ్వల్వ-దువ్వటము) నిచోళము: చూ, వస్త్రము.

దూవల్వ. దే. వి.—పై.— [నింద. 1.

దూషణము. సం. వి. అ. న. దూషించుట: చూ,

దూషణుఁడు. సం. వి అ. పుం. ఒకరక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

దూషించు. సం. స. క్రి: చూ, నిందించు.

దూషిక. సం. వి. ఆ. స్త్రీ: 1. (రూ-దూషి-దూష్షిక-దూషము) కంటిపుసి: చూ, పుసి; 2: చూ, వాగలు; 3: చూ, సాలెపురుగు.

దూష్య. సం. వి. ఆ. స్త్రీ. రూ-చూష. వరత్ర: చూ, సూత్రము. 1.

దూష్యము. సం. వి. అ. న. 1. రాజగృహము: చూ, సదనము. 1; 2. బట్ట: చూ, వస్త్రము; విశే. 3. దూషింపఁదగినది: చూ, హీనము. 2.

దూసర. దే. వి: చూ, రూ-దుస్సర *.

దూసరి. దే. వి. 1. అపవాదము: చూ, నింద. 1; 2. దూసరిగడ్డి *: చూ, తృణము. 1.

దూసరులు. దే. వి. బ: చూ, ధాన్యము.

దూసిపోవు. హా. అ. క్రి: చూ, రూ-దుస్సిపోవు.

దూళి. వై. వి.=ధూళి: చూ, రేణువు. 1.

## దృ

దృంభువు. సం. వి. ఊ. స్త్రీ: చూ, సర్పము. జై. 1, ఆ. 10.

దృక్కు. సం. వి. చ్. స్త్రీ. రూ-దృశ. 1: చూ, లోచనము; 2: చూ, వీక్షణము; 3: చూ, బుద్ధి; విశే. 4. చూచువాఁడు.

దృగాయుధుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు. [యోజితము.

దృబ్ధము. సం. విశే. కూర్పఁబడినది: చూ, సం

దృగ్బలము. అం: చూ, షడ్బలములు.

దృఢదేశము. అం: చూ, దండవ్యూహములు.

దృఢనాభము. అం: చూ, శస్త్రములు.

దృఢము. సం. క్రి. విశే. అ. న. 1. అత్యంతము: చూ, హెచ్చు. 2; విశే. 2. అధికము: చూ, హెచ్చు. 1; 3.=దిటము. దిటవుగలది: చూ, స్థైర్యము; 4.=రుటము. గట్టిది: చూ, బెడిదము; 5. బలిసినది: చూ, స్థూలము. 2.

దృఢసంధి. సం. వి. ఇ. పుం. (దృఢమైన కీలుగల హస్తావ్యవయవము): చూ, సంహతము.

దృతము. సం. విశే. ఆదరింపఁబడినది: చూ, ప్రీతము.

దృతి. సం. వి. ఇ. పుం.=తిత్తి. కొలిమితిత్తి, తోలుతిత్తి (అనియు): చూ, భస్త్రి.

దృతాఖ్యము. అం: చూ, ఉద్ధితకరణబంధములు.
దృప్తుఁడు. సం. విణ: చూ, పొగరుఁబోతు.
దృబ్ధము. సం. విణ. స్రివ్వఁబడినది: చూ, స్యూతము.
దృశ్. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-దృక్కు.
దృశత్తు. సం. వి. చ్. స్త్రీ: చూ, రూ-దృషత్తు
దృశ్యము. సం. విణ. 1. చూడఁదగినది: చూ, వీక్ష్యము. 1; అం. 2. కావ్యము.—దృశ్యము, శ్రావ్యము అని ద్వివిధము. అందు దృశ్యము (చూడఁదగినది) నాటకము (మురారి-శాకుంతలము లోనగునవి) (దీనికే రూపకమని నామాంతరము): (చూ, అనూచ్యము) చూ, కావ్యము. 4: (చూ, నాటకము. 1.)
దృషత్తు. సం. వి. ద్. స్త్రీ. రూ-దృశత్తు 1. శిల: చూ, రాయి; 2. సన్నెకల్లు: చూ, రాయి.
దృషత్పుత్రి. సం. వి. ఈ. స్త్రీ. పొత్రము: చూ, రాయి. [పార్వతి. 1.
దృషద్వతి. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ,
దృష్టము. సం. వి. అ. న. రాజునకు తనబలము వలనను, పగవారివలనను పుట్టినబలము: చూ, శక్తి. 1; విణ. 2: చూ, వీక్షితము; అం. 3: చూ, దృష్టులు; 4. కావ్యలక్షణంబున.—ధనయశఃపరిభృతులు: చూ, అదృష్టము.
దృష్టరజ. సం. వి. ఆ. స్త్రీ: చూ, రజస్వల.
దృష్టాంతము. సం. వి. అ. పుం. 1: చూ, ఉదాహరణము; 2. శాస్త్రము: చూ, శాస్త్రములు; 3: చూ, మరణము; అం. 4. ఒకయర్థాలంకారము. (వాక్యసాధర్మ్యము. ఉపమానోపమేయముల సాధారణ ధర్మములను బింబప్రతిబింబములవలె భిన్నవాక్యములతోఁ జూపుట): చూ, అలంకారము. 3. [రించు.
దృష్టాంతీకరించు. సం. స. క్రి: చూ, ఉదాహ
దృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, వీక్షణము; 2. కన్ను: చూ, లోచనము (తద్వి.—దోషముచేత క్రూరమైనచూపునకు.—అదృష్టి.); 3: చూ, బుద్ధి; అం. 4: చూ, నాట్యోపయోగము లైన యంగములు. (చూ, అంగము. 9.)
దృష్టించు. సం. స. క్రి: చూ, వీక్షించు.
దృష్టిక్రియలు. అం. సమము, ఆలోకితము, సాచి, ప్రలోకితము, ఉల్లోకితము, అవలోకితము, అనువృత్తము, విలోకితము, పార్శ్వగతము, యాతము, నిమీలితము, అర్ధనిమీలితము, ఉన్మీలితము, అధఃస్థలము, కంపితము, అంతర్మీలితము, ఊర్ధ్వతలము, వ్యావృత్తము. (18): చూ, దృష్టిభేదములు: (మఱియు ఇందుకు సంబంధించినవి: చూ, రసదృష్టులు 8, స్థాయిదృష్టులు 8, సంచారిభావములఁబుట్టిన దృష్టులు. 20.)
దృష్టిదోషము. సం. వి. అ. న: చూ, కనుఁబాటు.
దృష్టిభేదములు. అం. సమము, ఆలోకితము, సాచి, ప్రలోకితము, నిమీలితము, ఉల్లోకితము, అనువృత్తము, అవలోకితము (అని కొందఱు) (8): చూ, దృష్టిక్రియలు.
దృష్టిలక్షణాన్వీక్షణము. అం: చూ, ప్రమేయములు.
దృష్టులు. అం. స్నిగ్ధము, హృష్టము, దీనము, క్రుద్ధము, దృప్తము, సభయము, జుగుప్స, విస్మితము (8)

## దె

దెంచేవము. దే. వి: చూ, రూ-దంచేవ.
దెందము. దే. వి: చూ, రూ-డెందము.
దెత్తి. వా. వి: చూ, ఘాతము.
దెప్పము. దే. వి. తెప్పము: చూ, లక్ష్యము. 1.
దెప్పర. దే. వి. రూ-డెప్పర. 1. అశుభము: చూ, హాని. 2; 2. అశక్యము: చూ, లావు. 7.
దెప్పరము. దే. వి. రూ-డెప్పరము. 1 అశుభము: చూ, హాని. 2; 2: చూ, విపత్తు; విణ. 3. అశక్యము: చూ, లావు. 7;

4. దుస్స్నేహము: చూ, వెక్కసము. 4; వా. 5. దుర్లభము: చూ, రూ-దెప్పరము. 6.

దెప్పరములు. దే. వి. బ. దుస్సహవచనములు. భా. సభా. 2, ఆ. 255.

దెప్పరిలు. దే. అ. క్రి: రూ-దెప్పరిల్లు: చూ, బాధపడు.

దెప్పరిల్లు. దే. అ. క్రి.—పై.—

దెప్పటీకము. దే. వి. (దెప్పరము + టీకము) దుస్సహాత్మము: చూ, హెచ్చు. 1.

దెప్పిపొడుచు. వా. స. క్రి: ఒత్తిపొడుచు, దెప్పు-దెప్పు.

దెప్పు. దే. వి. 1. ఎత్తిపొడుపు:చూ, సోత్ప్రాసము; స. క్రి. 2: చూ, రూ-దెప్పు.

దెప్పుడు. దే. వి:చూ, దెప్పు. 1. (బ. దెప్పులు)

దెబ్బ. దే. వి. కొట్టు: చూ, మొత్తు. 1.

దెబ్బసరులు. అం: చూ, ధాన్యము.

దెబ్బాటు. దే. వి. (దెబ్బ + ఆటు) బలిష్ఠమైన వాన: చూ, వాన. 2.

దెబ్బున. దే. దశ్రి. క్రి. విశ: చూ, వేగము. 3.

దెస. వై. వి. 1.=దిశా. దిక్కు. భార. ద్రో. 2, ఆ. 57: చూ, హరిత్తు. 1; 2. వైపు: చూ, పార్శ్వము. 2; 3.=దశా. అవస్థ: చూ, పాటు. 7; 4.=దశా. దురవస్థ: చూ, పీనుఁగుపెంట; 5: చూ, రక్షణము; 6. అండ: చూ, ప్రాపు. 2.

## దే

దేండ్రి. దే. వి: చూ, జేండ్రి.

దేండ్రివాఁడు. దే. వి:చూ,రూ-జేండ్రివాఁడు.

దేకి. వై. వి.=శ్రీకృష్ణునితల్లి, దేవకి: చూ, మాత. 1.

దేకిస. వా. వి: చూ, రూ-దేగిస.

దేకు. దే. స. క్రి: చూ, రూ-దేకు.

దేనరు. వై. వి.=ధ్యాన. తలంపు:చూ,స్మృతి.1.

దేబె. దే. విశ: చూ, ప్రాయిడి.

దేయము. సం. విశ. ఇయ్యఁదగినది: చూ, హీనము. 3.

దేరిజె. దే. వి. రూ-దేరీజ: చూ, సదనము. 1.

దేరీజె. దే. వి.—పై.—

దేవఋణము. అం: చూ, ఋణత్రియము.

దేవకము. సం. వి. అ. పుం. రూ-దేవనము. 1: చూ, పాచిక; 2. గెలువనిచ్ఛ: చూ, వాంఛ.

దేవకీనందనుఁడు. సం. వి. అ. పుం. కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

దేవకులోద్భవము. సం. వి. అ. పుం: చూ, కాచిమము. *

దేవకుసుమము. సం. వి. అ. న: చూ, లవంగము.

దేవకృతి. అం: చూ, గౌడకృతి.

దేవఖాతకము. సం. వి. అ. న: చూ, పరిఖ.

దేవగంగ. సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ:చూ, నది.

దేవగంధ. సం. వి. ఆ. స్త్రీ: ఆరామశీతలము, కుక్కుటమర్దకము, గంధాఢ్య. (తె. ప).—గొడసాల.*

దేవగడ్డలి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దబోడతరము *: చూ, ముండిని.

దేవగణవిశేషము. అం: చూ, దేవతాభేదము.

దేవగణాంశము. అం: చూ, షష్ట్యంశములు.

దేవచ్ఛందము. సం. వి. అ. పుం. నూఱుపేటలహారము: చూ, భూషణము. 2.

దేవజగ్ధకము. సం. వి. అ. పుం. కామంచిగడ్డి*: చూ, తృణము. 1.

దేవజగ్ధిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

దేవత. సం. వి. ఆ. స్త్రీ. దేవుఁడు: చూ, వేలుపు.

దేవతరువు. సం. వి. ఉ. పుం. 1: చూ, వేల్పుఁజెట్టు; 2: చూ, రచ్చ *.

దేవతరువులు. అం: చూ, దేవవృక్షములు.

దేవతాడి. వై. వి.=దేవతాళము. డావరడంగి *: చూ, విషనాశని.

దేవతాపంచాబ్రాహ్మణులు. అం. కృష్ణయజుర్వేదులు. శ్రీకృష్ణాది విష్ణ్వాలయ రోధకులునైయున్నారు: చూ, ఉత్కళులు (చూ, బ్రాహ్మణులు)

దేవతాభేదము. అం. (దేవతలవలనఁబుట్టినవారు) విద్యాధరుఁడు, అప్సరసలు (ఊర్వశీప్రభృతులు), యక్షులు (కుబేరాదులు), రక్షస్సులు (విభీషణాదులు), గంధర్వులు (హాహాహూహూప్రభృతులు), కిన్నరులు (గుఱ్ఱపుమోముగలవారు), పిశాచములు (మాంసాశనులు, కుబేరానుచరులు), గృహ్యకులు (మాణిభద్రుఁడు మొదలైన నిధిపాలకులు), సిద్ధులు (విశ్వావసుప్రభృతులు), భూతములు (ఇష్టమునొందెడి బాలగ్రహాదులు); తద్విశేషములు - కింపురుషుఁడు-కింపూరుషుఁడు, ద్రుమిణుఁడు,ద్రుముఁడు, క్షేత్రపాలుఁడు, క్రతువు, కుష్మాండుఁడు,కువేరుఁడు, కాలకీకాలుఁడు, ఖేచరుఁడు; (తె. ప.)—జేకిక్కు-మోరవేలుపు. (మిగత విశేషాదులకు: చూ, వేలుపు.) [దేవతాడి *.

దేవతాళము. సం. వి. అ. పుం.=: చూ, రూ-

దేవదత్తము. సం.వి. అ.పుం. 1. ఒకఉపవాయువు (జృంభప్రవర్తమానవాయువు) : చూ, వాయువు; 2. అర్జునుని శంఖము: చూ, సంకు. 1.

దేవదారి. వై. వి.=దేవదారువు*: చూ, సూక్ష్మదారువు. (చర్మరోగములలో దీని తైలమును వాడెదరు.) [వై.—

దేవదారువు. సం. వి. ఉ. పుం.=దేవదారి.—

దేవదాలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, లత. 1.

దేవద్ర్యక్కు. సం. విణ. (చ్. ఈ. చ్.) 1. దేవతలనుగూర్చిపోవువాఁడు; 2. దేవపూజకుఁడు: చూ, పూజారి.

దేవనము. సం. వి. అ. న. 1. క్రీడ: చూ, విలాసము. 1; 2. జూదము: చూ, వ్యవహారము. 4; 3. గెలువనిచ్ఛ: చూ, వాంఛ; 4. వ్యవహారము: చూ, సత్యము. 1; పుం. 5. పాచిక: చూ, వ్యవహారము. 4.

దేవనాయకుఁడు. అం: చూ, నాయకత్రయము.

దేవనాళము. సం. వి. అ. పుం. అడవి కిక్కిస కసవు*: చూ, తృణము. 1.

దేవబ్రాహ్మణులు. పా. ఉంఛవృత్తిచే సాత్వికమగు మితాహారము భుజించుచు సంతుష్టికలిగి ఇంద్రియ నిగ్రహులై వేదశాస్త్రములయందలి యథార్థార్థజ్ఞానము గలవారై తత్త్వజిజ్ఞాస గలవారగువారే దేవబ్రాహ్మణులు. (దశవిధబ్రాహ్మణులలోనివారు): చూ, బ్రాహ్మణులు.

దేవభాగాంశము. అం: చూ, షష్ట్యంశములు.

దేవభూయము. సం. వి. అ. న. దేవత్వము: చూ, సాయుజ్యము.

దేవమణి. సం. వి. ఇ. పుం. 1. కౌస్తుభము: చూ, రత్నము. 1; 2: చూ, శివుఁడు; 3. గుఱ్ఱము మెడసుడి: చూ, సుడి. 1; అం. 4: చూ, శుభావర్తములు.

దేవమాత. సం. వి. ఋ. స్త్రీ: చూ, మాత. 1

దేవమాతృకము. సం. వి. అ. పుం. వానచేపండెడు దేశము: చూ, దేశము.

దేవమానము. సం. వి. అ. పుం. గర్భాష్టమమాసము: చూ, మాసము. 1.

దేవయజ్ఞము. సం. వి. అ. పుం. 1: చూ, హోమము; అం. 2: చూ, యజ్ఞములు.

దేవయోనివిశేషము. అం: చూ, దేవతాభేదము.

దేవర. వై. వి.=దేవః. 1. ఎకిమీఁడు: చూ, ప్రభువు. 2; 2: చూ, వేలుపు.

దేవరింపు. దే. వి. బతిమాలడము. అం. భా. ప్ర. 116: చూ, వాచోరపము.

దేవరుఁడు. సం. వి. అ. పుం. రూ-దేవృఁడు, మగనితోఁబుట్టువు: చూ, సహోదరుఁడు.

దేవరుఖ బ్రాహ్మణులు. పా. అథర్వణవేదములో శౌనకశాఖకుఁ జెందినవారు రత్నగిరిజిల్లాలోను, ఉత్తరకొంకణ దేశములోను, బరోడాలోను కానంబడుదురు. శుక్లయజుర్వేదములలో నొకశాఖవారు. హిరణ్యకేశాయనసూత్రీయు: చూ, బ్రాహ్మణులు.

దేవలుఁడు. సం. వి. అ. పుం: చూ, అర్చకుఁడు. 1-2-3.

దేవలోకము. సం. వి. అ. పుం: చూ, స్వర్గము.

దేవవల్లభము. సం. వి. అ. పుం: చూ, పొన్న.*

దేవవృక్షములు. అం. (దేవతరువులు) మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరిచందనము.

దేవసత్వ. అం: చూ, ద్వాదశసత్వాలు.

దేవసరులు. దే. వి. బ: చూ, ధాన్యము.

దేవసాయుజ్యము. సం. వి. అ. న: చూ, దేవభూయము.

దేవస్వర్గము. అం: చూ, సృష్టిసర్గములు.

దేవళము. వై. వి.=దేవాలయ: చూ, సదనము. 1.

దేవళ్లు. వై. వి. బ.=దేవాః. దేవతలు: చూ, వేలుపు.

దేవాంగి. దే. వి: చూ, జేండ్రి-దేండ్రి. (దేవాంగులు సంస్కృతమని శ. ర.)

దేవాంశము. అం: చూ, షష్ట్యంశములు.

దేవాగ్న్యంశము. అం.—పై.—

దేవాజీవి. సం. వి. న్. పుం: చూ, దేవలుఁడు.

దేవాజీవుఁడు. సం. వి. అ. పుం.—పై.—

దేవాదిపర్థని. అం: చూ, టక్కుజవిభాషలు. (చూ, భాష. 1.)

దేవానాంప్రియము. సం. వి. అ. పుం. 1. మేఁక: చూ, మేషము. 1; 2. మేఁకపోతు: చూ, మేషము. 1. [డు. రాఘ. 1, ఆ. 5.

దేవానాంప్రియుఁడు. సం. విశ: చూ, మూర్ఖుఁ

దేవాలయము. సం. వి. అ. న.=: చూ, దేవళము.

దేవావాసము. సం. వి. అ. పుం: చూ, రచ్చ*.

దేవి. సం.వి. ఈ. (స్త్రీ). (క్రీడించునది) 1. దుర్గ: చూ, పార్వతి. 1; 2.=దేవేరి. రాణి: చూ, రాజ్ఞి; 3. చెరగ*: చూ, సరిన; 4. పిక్క*: చూ, స్పృక్కు.

దేవిక. సం. వి. ఆ. (స్త్రీ): చూ, దారికము.

దేవిడీ. వా. వి. కోటవాకిలి. [ను ఉత్తరువు.

దేవిడీమన్నా. వా. వి. కోటవాకిలికి రాకూడద

దేవీకోట. అం. శోణితపురము: చూ, దేశము.

దేవీమతము. అం: చూ, తంత్రములు.

దేవు. దే. స. క్రి 1. నీళ్లలోనగువానియందుండి తడవియెత్తు; 2: చూ, వెతకు. అచ్చ. సుం, కాం. 8.

దేవుఁడు. సం. వి. అ. పుం. 1=దేవర: చూ, వేలుపు; వా. 2. (నాట్యపరిభాషయందు) రాజు. భట్టారకుఁడు: చూ, రాజు. 1.

దేవునిదర్శనము. అం: చూ, శకునరహితములు.

దేవురించు. దే.అ. క్రి: చూ, వాచేయు. హరిశ్చ. 4, ఆ. 103.

దేవురింపు. దే. వి: చూ, రూ-దేవరింపు.

దేవురు. దే. వి.—పై.—

దేవురుగొట్టు. దే. విశ: చూ, దేబె.

దేవులాడు. దే. స. క్రి (దేవులు+ఆడు) 1: చూ, వెదకులాడు; వా. 2. విచారించు.

దేవృఁడు. సం. వి. ఋ. పుం: చూ, రూ-దేవరుఁడు.

దేవెరి. వై.వి.=దేవి.రూ-దేవేరి. 1.రాణి: చూ, రాజ్ఞి; వా. 2. దొరసాని: చూ, రాజ్ఞి.

దేవేరి. వై. వి.=1.—పై.—; 2.—పై.— పాండు, 1, ఆ. 239.

దేశకాలవిభజనము. అం: చూ, అంగపంచకము. (చూ, అంగము. 9) [డు.

దేశకుఁడు. సం. విశ: చూ, అవ్యవసాయవంతుఁ

దేశజధర్మములు. అం: చూ, ధర్మములు.

దేశభాషావిజ్ఞానము. అం: చూ, ఉపవిద్యలు.

**దేశము.** సం. వి. అ. పుం. 1. అనేకపట్టణములుగల గొప్పభూభాగము: ఉపవర్తనము, జ, జనపదము, జనాంతము, జానపదము, డ, ఞ, ప్రదేశము, మండలము, రాష్ట్రము, విషయము. (తె. ప.)—ఆణెయము-ఆణెము, అువ, ఊరు, ఏలుక, కటంక, నాడిక, నాడు, నాణెము, మాగాణి-మాగాణ, విలాతి, సీమ: చూ, దేశములు; (సంగతివానికి చూ, సీమ. 1); అం. 2: చూ, సంగీత విగ్రహములు; 3: చూ, రాగాంగములు. (చూ, అంగము. 9)

**దేశములు.** అం. ప్రధానమైన దేశములు. ౫౬:- ౧ అంగము; ౨ వంగము, పుండ్రము; ౩ కళింగము-కలింగము; ౪ కర్ణాటము; ౫ కేరళము-కేరలము; ౬ కామరూపము; ౭ గౌడము-గడము, పుండ్రము, వరేంద్రి; ౮ వనవాసము; ౯ కుంతలము; ౧౦ కోంకణము-కోంకణకము; ౧౧ మగధము, కీకటము; ౧౨ సురాష్ట్రజము; ౧౩ మాళవము-మాలవము; ౧౪ లాటము; ౧౫ భోటము; ౧౬ వరాటము; ౧౭ శబరము; ౧౮ కుకురము; ౧౯ కురువు, కురుక్షేత్రము, గమిష్ణువు, ధర్మక్షేత్రము, వినశనము; ౨౦ అవంతియము-అవంతి, ఉజ్జయని, విశాల. (తె. ప).—ఉజ్జేని; ౨౧ పాండ్యము; ౨౨ మద్రము; ౨౩ సింహళము; ౨౪ ఘూర్జరము, (తె. ప).—గుజెరాతి-గుజెరే-గుజెరు- గుజ్జెరాతి-గుజ్జెరి; ౨౫ పారశీకము; ౨౬ మిథిలము; ౨౭ పాంచాలము; ౨౮ శూరసేని; ౨౯ గాంధారము; ౩౦ బాహ్లీకము-బాహ్లీకము; ౩౧ హైహయము; ౩౨ తాళవము; ౩౩ సాల్వము- శాల్వము, కాగకుక్షీయము; ౩౪ పుండ్రకము; ౩౫ ప్రాగ్జ్యోతిషము; ౩౬ మత్స్యము; ౩౭ చేది-చైద్యము-చేదయము, డాహాలము; ౩౮ బర్బరము; ౩౯ నేపాళము; ౪౦ గౌళము; ౪౧ కాశ్మీరము-కశ్మీరము, కీరము, శాస్త్రశిల్పనము; ౪౨ కన్యాకుబ్జము-కన్యాకుబ్జ-కాన్యాకుబ్జము, కుశస్థలము, కౌశము, గాధిపురము; ౪౩ విదర్భ-విదర్భము; ౪౪ ఖురసాణము; ౪౫ మహారాష్ట్రము; ౪౬ కోసలము; ౪౭ కేకయము; ౪౮ అహిచ్ఛత్రము; ౪౯ త్రిలింగము, త్రిలింగక్షేత్రము, ఆంధ్రము-అంధ్రము, ఆంధ్రమండలము-ఆంధ్రమండలము (తె. ప).—తెనుగు-తెలుగు; ౫౦ పరియాత్రము; ౫౧ కరహాటకము; ౫౨ కాంభోజము- కంభోజము-కంబోజము; ౫౩ భోజము; ౫౪ చోళము-చోలము-చోడము; ౫౫ హూణము; ౫౬ కాశి, అవిముక్తము, ఆనందకాననము, కాశము, కాశిక, జిత్వరి, తపస్థలి, తీర్థరాజి, వారణాసి. (తె. ప.)—బనారసు ఇత్యాది: (చూ, సీమ.1); మఱికొన్ని ముఖ్యదేశములు. ౧. అంగలభూము-అంగలభూమి; ౨. అంబష్ఠము; ౩. అధిష్ఠానము; ౪. అరేబియా-హరబ్బి; ౫. అలక-అళక; ౬. ఆంధతి; ౭. ఆకరి; ౮. ఆభీరము; ౯. ఆరట్టము; ౧౦. ఆర్యావర్తము, కర్మభూమి, పుణ్యభూమి; ౧౧. ఆశ్రియము; ౧౨. ఉత్కలము, ఒరిస్సా, ఓఢ్రదేశము, ఓఢ్రము. (తె. ప.)—ఒడ్డాది; ౧౩. ఉదీచ్యము; ౧౪. ఉపవర్తనము; ౧౫. ఉరుమంజి- హురుముంజి-హురుముంజీ-హుర్ముంజీ; ౧౬. కచ్ఛ; ౧౭. కరూశము-కారూశము; ౧౮. కాంపిలము-కాంపిల్యము; ౧౯. కామరూపము; ౨౦. కీకటము-కీకటాము; ౨౧. కుండినము; ౨౨. కుకురము; ౨౩. కుణాలము; ౨౪. కుముద్వంతము-కుముదావాసము-కుముద్వాన్; ౨౫. కురాసాని; ౨౬. కొట్రాము; ౨౭. కోదండము; ౨౮. కోమలము; ౨౯. కోలాంశము; ౩౦. కొంగము; ౩౧. కౌశాంబి, వత్స

పత్తనము; ౩౨. ఖశము, ఖశయష్ట్రిక్కము; ౩౩. గర్తము; ౩౪. గోండము; ౩౫. ఘూర్ణాణము; ౩౬. చీనము; ౩౭. జవనము-యవనము; ౩౮. తక్షశిల; ౩౯. తామలిప్తము-తామలిప్తి, వేలాకూలము; ౪౦. తురుష్కము; ౪౧. త్రిగర్తకము; ౪౨. దండకము; ౪౩. దక్షిణాపధము; ౪౪. దశార్ణము, కుక్కురము, యదవము, సాత్వతము; ౪౫. దాశేరకము; ౪౬. దేవమాతృకము; ౪౭. నద్యంతము-నద్యాలము; ౪౮ నదీమాతృకము; ౪౯. బ్రహ్మవర్తము, తపోవటము; ౫౦. మందిరము; ౫౧. మరుభువ; ౫౨ మలయము; ౫౩.లంపాకము; ౫౪.శకము; ౫౫.సింధువు; ౫౬. సౌవీరము, కుమాలకము, ౫౭. ద్రోణి. మఱియు, అచ్చి, అచ్చిమట్టము, కలంక, కోన ఇత్యాది: చూ, సీమ. 1; ప్రధానమగు పుణ్యనగరములు.—౧. అయోధ్య, కోశలము-కోషల-కోసల-కోసలము. (తె.ప.)—అయోధ్య; ౨. మధుర; ౩. మాయ, ౪. కాశి; ౫. కాంచి.(తె. ప.)—కంచి; ౬. అవంతి-అవంతిక, ఉజ్జయిని, విశాల. (తె. ప.)—ఉజ్జేని; ౭. ద్వారతి; మఱికొన్ని ముఖ్యనగరములు.—౧. గయ; ౨. చంప; ౩. ప్రాగ్జోతిషము, కామరూపము; ౪. అశ్మనగరము; ౫. ఉపపట్టణము, గుహ్య-గుహ్యము-గృహ్య. (తె. ప.)—పెంట-పేట; ౬. రాజధాని, కటకము. (తె. ప.)—రాచవీడు. ఇత్యాది: (చూ,సీమ 1.) పట్టణమునకు.—కర్వటము, కోట్టము, ఖమ్-ఖంబు, నగరము, నగరి, పట్టణము, పురము. (తె ప.)—పట్టము-పట్నము, పోలు, సీమ; ప్రసిద్ధికెక్కిన పట్టణములు.—౧. అధిష్ఠానము; ౨. అమర, అమరోహము, అమరము, ఇంద్రనగరి, ఇంద్రలోకము, సుదర్శనము. (తె. ప.)—అమరావతి; ౩. అలక, కాంతిమతి; ౪. ఐశాని, ఐశి; ౫ కుసుమపురము; ౬ ఖపురము; ౭ ఖర్వాణ. (తె. ప).—కసుబా; ౮ గంధవతి; ౯ చంప, పుష్ప, మాలి; ౧౦ త్రిపురము; ౧౧ దుర్గము, కోట్టము. (తె. ప)—కోట; ౧౨ ధార; ౧౩ బాణపురము, బాణరాజనగరము, ఉషావనము, కోటివర్షము-కోటీవర్షము-కోట్టవీపురము, దేవికోట, శోణితము; ౧౪ బ్రహ్మపురి, అజాపత్య, అభ్రి, ఆనందిని; ౧౫ మాహిష్మతి, కధ; ౧౬ యమపురి, చిత్రితాకరి; ౧౭ (తె. ప).—రేవు (కరవాకపట్టణము); ౧౮ వైకుంఠము; ౧౯ శంఖపురి-శంభుపురి, ఏకచక్రము, హరిగృహము; ౨౦ హస్తినాపురము- హస్తినపురము-హస్తిని-హస్తినీపురము, గజసాహ్వయము-గజాహ్వ-గజాహ్వము-గజాహ్వయము; ౨౧ తిరిచినాపల్లి (త్రిశిరఃపురి) ఇత్యాది:(చూ,సీమ. 1); దిక్పాలపట్టణములు.—అమరావతి, అలక, కృష్ణాంగన, గంధవతి, తేజోవతి, యశోవతి, శ్రద్ధావతి, సంయమని; గ్రామాదులు.—౧ పట్టణమునకు దగ్గఱఊరు.-ఉపపట్టణము; ౨ గ్రామము.— ఉ ప వ స ధ ము, కసితము, కీరము, కులము, గ్రామటిక, గ్రామము, జనపదము, జానపదము, నివృత్తు-నీవృతి. (తె. ప).—ఊరు, కుప్పము, కోటిక-కొట్టిక, గామము, పల్లియ-పల్లె, పాడు, పాలెము, పాలము; ౩ బ్రాహ్మణుల ఊరు-అగ్రహారము, విప్రపురి. (తె. ప).—నల్లిండ్లు; ౪ వర్తకులపేట.—ఖేటము; ౫. పంటకాపులపల్లె.-ఖేటము; ౬. గొల్లపల్లె.-ఆభీరపల్లి, కర్వటము-ఖర్వటము-ఖర్పటము, ఖేటకము-ఖేటము, గ్రామపరిధానము, ఘు, ఘోషము. (తె. ప.)—గొల్లపల్లె, మంద, వ్రేపల్లె; ౭ బోయపల్లెకు.—కశ్మలము, నిషాదము, శబరాలయము.(తె. ప.)—పక్కణము, బోయపల్లె; ౮ సాలెపేటకు.—

తరలము; ౯. కమ్మరి పడగ్రింగులపల్లె.—కర్వాటము-ఖర్వాటము-ఖర్వటము; ౧౦. కొండపరిక్కపల్లె.— కర్వటము-ఖర్వటము-ఖర్వటము; ౧౧. నన్నూఱుగ్రామములుగల పరగణాకుముఖ్యగ్రామము.— కర్వటము-ఖర్వటము-ఖర్వటము; ౧౨.నగరమునకు దగ్గఱనున్న గ్రామము.-గృహ్యా;౧౩.మంగలిపల్లె. కలింజనము; ౧౪. చిన్నపల్లె.—ఖండిక-ఖండిక; ౧౫ అడవిలోనిఊరు.—అడవిపల్లె, కారూరు; ౧౬. మాలపల్లె.—గ్రామాంతము. (తె. ప.)—మాలపల్లె; ౧౭. గ్రామముల గుంపు.—గ్రామత, చక్రము;౧౮. గ్రామ విశేషము.—ఖేటకము; ౧౯. చెంబడిపల్లె.-(తె. ప.)—కుప్పము; ౨౦. పల్లెటూరు.—జనపదము;౨౧. మండలము, జనపదము; ఇత్యాది: (చూ, సీమ. 1); మఱికొన్నివిశేషములు.—౧. చంద్రలోకము.—ఆనందాలయము; ౨.ఇహము, ఇహలోకము ఇత్యాది: (చూ, లోకములు;) 3. ఐరావతమను ఖండము.-ఐరావతము; ౪. ఖండములు.—(చూ, ఖండములు. 1.) (చూ, ఐరోపా 572 పొరట); ౫. తనదేశము కానిదేశము.—దేశాంతరము. ఇత్యాది: (చూ, దేశము. 1) (మిగిలినవానినిఁగూర్చి "సీమ. 1." చూడుము.) . [సత్యము. 1.

దేశరూపము. సం. వి. అ. న. న్యాయము:చూ,

దేశపాండ్య. వా. వి. చిన్నజమీదారుఁడు.

దేశస్త్రీలు. అం: చూ, స్త్రీ.

దేశస్థబ్రాహ్మణులు. పా. ఋగ్వేదులు.—కొందఱు సామవేదులు కొందఱు అధర్వణవేదులు. ఈరెండుశాఖలవారు ఋగ్వేదులతో చేట్టటికము చేయుచున్నారు. వీరిలో దక్షిణ పరిగ్రహించువారు భిక్షులనియు తదితరులు గృహస్థులనియుఁ జెప్పుదురు. వీరిలో రావు, పంట్, దేశాయి, దేశపాండి, దేశముఖి, కులకరణి, పటేల్ ఇత్యాదులు శీరిబిరుదములు: చూ, బ్రాహ్మణులు. [చూ, నీరు. 3

దేశాంతరము. అం. తనదేశముకాని దేశము:

దేశాటనజచాతుర్యము. అం: చూ, సుగుణములు.

దేశి. అం: చూ, రాగాంగములు.

దేశికుఁడు. సం. వి. అ. పుం. 1. గురువు: చూ, పంతులు. 1; 2. దేశముతిరుగువాఁడు.

దేశీయ్యము. అం: చూ, ఉద్ధతము. 2.

దేశీయక్రియలు. అం. ధ్రువక, సర్పిణి, కృష్య, పద్మిని, విసర్జిత, విక్షిప్త, పతాక, పతిత.(8)

దేశీయము. పా: చూ, జాతీయము.

దేశ్యక్రియలు. అం. 1: చూ, తాళక్రియలు; 2. ధ్రువకము, సర్పిణి, కృష్యము, పద్మిని, విసర్జిత, విక్షిప్త, పతాకము, పతిత (8).చూ, దేశీయక్రియలు.

దేశ్యము. సం. విశ. దేశమునవాడఁబడునది: చూ, గ్రామ్యము. 10 (చూ, దేశ్యములు.)

దేశ్యములు. పా. 1. ఎ ఒ ఁ చే జే ఱ ఈ యక్షరంబులుగల పదంబులు దేశ్యంబులు. ఉదా.—ఎవఁడు, ఒకఁడు, కొన, అనఁటి, చేవడి, జోలు, చెఱుకు; 2. స్వార్థంచేగాగమంబులేని క్రియలు దేశ్యములు. "ఉదా.—పండు,చేయు; 3. రేఫము ద్విత్వముగలవి దేశ్యములు. ఉదా.—అఱ్ఱు, ఇఱ్ఱి, కుఱ్ఱ; 4. సర్వనామములును, కృత్తద్ధితాంతములును దేశ్యములు; 5. ఔపవిభక్తికములు దేశ్యములు. ఉదా.—కన్ను, ముల్లు, జాయి, పేను; 6. డువర్ణమునకు వెనుక ఉత్వములేని పదములు దేశ్యములు. ఉదా.—కత్తులఁడు, వెంకఁడు; 7. ప్రథమ వచనైక లోపంబుగల పున్నపుంసకంబులగుఅకారాంతములునుఅన్నియుకారాంతపదములును దేశ్యములు.ఉదా.—అన్న, పాలు, బల్లమొ; 8. హ్రస్వాంతముల బహువచనము రువర్ణంబాయెనేని యవిదేశ్య

ములు. ఉదా.—అల్లుడు, పగతుడు, 9. సంయుక్తవర్ణంబు బహువచనంబగు పదంబులు దేశ్యంబులు. ఉదా.—అంపుడ్రు, తాళ్లు, కోమట్లు, పెళ్లు, ఒటకండ్లు. ౧౦. అయి, అవు, గ, డొ, మొదలగునవి ఆదేశముగాఁగలవి దేశ్యములు. ఉదా.—ఐతి=అయితి; ఔడు=అవుడు; కాకితము=కాగితము; పోడిమి=పోణిమి; పగలు=పవలు మొ.)

దేసము. వై. వి.=ద్వేషః చూ, విరోధము. 1

దేహగంధము. అం. స్త్రీ లక్షణాంగములలో నొకటి. (సంపెంగకలిగొట్టు పువ్వులవాసన గలిగిన సౌభాగ్యముగలిగి పతివశయై యుండును. క్షీరగంధ, కటుగంధ, రక్తగంధములు దుఃఖప్రదములు. ధాన్యగంధము, వేఁపగంధము, గోమూత్రగంధము, హరిదళగంధము, దుష్టగంధము, గంధమూషికా గంధము (చేంచేవాసన), మత్స్యగంధము, ఉగ్రగంధములైన విడువ వలెను): చూ, స్త్రీలక్షణాంగములు.

దేహపుహారువు. అం: చూ, ఉపవీతములు.

దేహబాధ. వా.వి 1.మలవిసర్జనమునకు జడలుట; 2. శరీరాయాసము.

దేహము. సం. వి. అ. పుం, న. 1. మేను:చూ, శరీరము; పా. 2. దీనికి ఉపమానములు.—తీఁగె, శంపాలత; అం. 3. పురుషలక్షణాంగములలో నొకటి. (శరీరము, అంగము.—మిక్కిలిపొడవుగాక మిక్కిలిపొట్టిగాక మిక్కిలిలావుగాక మిక్కిలి సన్నముగాక యున్నఁబ్రశస్తము. భోజనము, నిదుర, రతి శీఘ్రకాలమునఁజేయుచుస్నానము అలస్యముగఁజేయుట ఆయుర్వృద్ధి. 108 అంగుళముల పురుషుండైన దివ్యపురుషుండగు): చూ, లక్షణాంగములు; 4. స్త్రీలక్షణాంగములలో నొకటి. (లావుగాక, సన్నముగాక, పొడవుగాక, పొట్టిగాకయున్న శ్రేష్ఠము. మృదువైనభోగియగు. విరిగియైనసల్పాయువగు.): చూ, స్త్రీలక్షణాంగములు; 5. (దేహము): చూ, టక్కుజభాషలు. (చూ, భాష. 1).

దేహయాత్ర. సం వి. ఆ. స్త్రీ. 1: చూ, సాపాటు, 2: చూ, మరణము.

దేహరోమము అం. 1.పురుషలక్షణాంగములలో నొకటి(రోమము.—ఒక్కటియైనరాజగు. రెండైనధనవంతుఁడగు. మూఁడైనపండితుఁడగు. బహురోమమైన దరిద్రుఁడగును): చూ, లక్షణాంగములు; 2. స్త్రీలక్షణాంగములలో నొకటి. (రోమము.—సూక్ష్మములైన సుఖవతియగు. రూక్షములైన బిడ్డలులేనిదగు): చూ, స్త్రీలక్షణాంగములు.

దేహళి. సం. వి. ఈ. స్త్రీ: గేహళి, ఉదుంబరము, కుతుపము, గృహావగ్రహణి(తె.ప).-కడప-గడప. (చూ, వాకిలి)

దేహళీదీపన్యాయము. పా. (దేహళీదత్తదీపన్యాయము) గడపమీఁద దీపముబెట్టిన నింటిలోనఁ బైఁట గూడ నుపయోగించునరీతి.

దేహి. సం. విణ (న్. ఈ. న్.) 1. దేహము కలవాఁడు: చూ, శరీరి; వా. 2. జీవాత్మ: చూ, హంసుఁడు. 2; 3. ఓచ్చేమెత్తువాని ప్రార్థనయందలి విధేయతను సూచించు శబ్దము. "భవతు భిక్షాందేహి."

# దై

దైతేయుఁడు. సం. వి. అ. పుం. రూ-దైత్యుఁడు.(బ. దైతేయులు=కశ్యపునకుదితియందుఁగల్గిన సంతతి): చూ, రాక్షసుఁడు. 1.

దైత్య. సం. వి. ఆ. స్త్రీ. కల్లు: చూ, సుర.2.

దైత్యగురువు. సం. వి. ఉ. పుం. శుక్రుఁడు: చూ, రాహువు. 2.

దైత్యము. అం: చూ, శస్త్రములు.

దైత్యారి. సం. వి. ఇ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. దేవుఁడు:చూ, వేలుపు.

దైత్యుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-దైతేయుఁడు.

దైన్యపడు. మి. అ. క్రి: చూ, వాచేరు.

దైన్యపాటు. మి. వి: చూ, వాచేరపము.

దైన్యము. సం. వి. అ. న. 1.—పై.—; అం. 2. సంచారీభావములు 33 లో నొకటి (ఓ మన్మథుఁడా ! పురవైరికిందిరగను దప్పించిన నీకీ విరిబోఁడియనెంత ! కరుణఁజూచిరక్షింపుము): చూ, సంచారీభావములు. [వు. 2.

దైర్ఘ్యము. సం. వి. అ. న. నిడుపు: చూ, పొడ

దైవఘటన. 1. భగవంతుని యేర్పాటు: చూ, సంధానము; అం. 2. అగ్నిజలాదులవలనఁ బుట్టెడు కీడులలోనొకటి:చూ, అదృష్టము.

దైవజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సోదెకత్తె; 2: చూ, బల్లి.

దైవజ్ఞుఁడు. సం. వి. అ. పుం. 1. జోస్యుఁడు: చూ, సాంవత్సరుఁడు; 2. గణకుఁడు: చూ, పంజీకరుఁడు.

దైవతభూషణ. అం: చూ, భిన్నపంచమజభాషలు. (చూ, భాష. 1)

దైవతము. సం. వి. అ. పుం, న. 1: చూ, వేలుపు; 2. దేవతది.

దైవత్వము. సం. విశే. ఈశ్వరత్వము: చూ, అనిమిషత్వము. [చూ, వినికిడి.

దైవప్రశ్నము. సం. వి. అ. పుం. ఉపశ్రుతి:

దైవము. సం. వి. అ. న. 1. భాగ్యము: చూ, అదృష్టము; 2. దయ్యము, పిశాచము: చూ, భూతము; 3: చూ, వేలుపు; పుం. 4. జ్యోతిష్టోమాది యజ్ఞముప్రారంభింపఁబడినప్పుడు యథావిధిగా తత్కర్మము నడపిన ఋత్విజుని నలంకరించి కన్యనిచ్చిచేయు వివాహము: చూ, వివాహము; అం. 5: చూ, విగ్రహములు.

దైవాఱు. దే. అ. క్రి: చూ, రూ-దయివాఱు. (అతిశయించుటకు.— లక్ష్మి. 5, ఆ. 95.)

దైవికము. సం. విశే. దైవమువలనఁగలిగినది: చూ, గుర్రిడ్డివాటు.

దైశికరాగజ్ఞానము. అం: చూ, మగుణములు.

## దొ

దొంకెన. ద్వ. వి: చూ, రూ-డొంకెన.

దొంగ. దే. వి. 1. రూ-డొంగ: చూ, మ్రుచ్చు. 1; 2.అరఁటిపువ్వులోనికాడ: చూ,మ్రుచ్చు. 2; విశే. 3: చూ, వంచనము.(దొంగచూపు, దొంగనిద్ర, దొంగభక్తి, దొంగకూడు మొ.)

దొంగకాయ. పా. 1. (వృంతపరిణామఫలము) జీడిమామిడిపండు: చూ, గుంజోకాయలు; వా. 2. దొంగిలించినకాయ.

దొంగతనము. దే. వి. (దొంగపని, దొంగతికము): చూ, ముచ్చిలి.

దొంగతొత్తులు. దే. వి. బ. 1: చూ, బాలికాక్రీడ; వా. 2. దొంగబుద్ధికలవారు.

దొంగపని. దే. వి: చూ, దొంగతనము.

దొంగతికము. దే. వి.—పై.—

దొంగిలించు. దే. స.క్రి. (రూ-దొంగిలు):చూ, ముచ్చిలించు.

దొంగిలు. దే. స. క్రి.—పై—

దొంగు. దే. అ. క్రి.—పై.—

దొంగు. దే. అ. క్రి: చూ, రూ-డొంగు.

దొండ. వై. వి.=దుండి.* (దీనిభేదములు.— అడవిదొండ, కాకిదొండ, చేఁదిదొండ, నాగదొండ, నీటిదొండ, పాముదొండ,పిండిదొండ, లింగదొండ, మరుదొండ (లేక) మర్లదొండ మొ):చూ, రక్తఫల.

దొండి. దే. వి. తూఁటు: చూ, రంధ్రము. 1.

దొండు. దే. వి. ఒకానొకచేఁప: చూ, మత్స్యము. 1. [చూ, శంఖళి.

దొంతకత్తియ. దే. వి. రూ-దొంతకత్తె. కుట్టని:

దొంతర. ద్వ. వి. (దొంతి + తరఁగ) 1. దొంతి. విజ. 3, ఆ. 196: చూ, దొర. 1; 2. పరంపర. విజ. 1, ఆ. 114; విశే. 2. పరంపరయైనది. కళా. 8, ఆ. 96; వా. 4. ఇరువది రూపాయలు "ఒకదొంతర లంచేము ఇచ్చినాను." [ముద్దు. 3.

దొంతరముద్దు. ద్వ. వి. ఒకరకముముద్దు: చూ,

దొంతరవళులు. ద్వ. వి. బ: చూ, అంటెలు. 2.

దొంతి. దే. వి. రూ-దొంతర-దొర. 1. ఒకటిమీఁదనొకటిగా నుంచిన కుండలు లోనగువాని వరుస: చూ, దొర. 1; 2. పంక్తి. లక్ష్మి. 4, ఆ. 141: చూ, వరుస. 1, విశే. 3. దొంతియైనది. ఆం, భా. ద్వి. 34.

దొంతిగనిడు. వా. స. క్రి: చూ, అడుచు. 3.

దొందడి. ద్వ. వి. (దొందు + దడి) 1. సందడి వలనగలుగు ధ్వని: చూ, స్వరము. 2; 2. రాశికొను జనసమూహము. భార. ద్రో. 4, ఆ. 129: చూ, సందడి. 1.

దొందడించే. దే. అ. క్రి: చూ, సందడించే.

దొందము. వై. వి.=ద్వంద్వ. 1. ద్వంద్వరోగము: చూ, రోగము. 1; వా. 2. జత: చూ, సంగడి. 5. [సంగడి. 5.

దొందు. వై. వి.=దండ-ద్వంద్వము. జత: చూ,

దొంపు. దే. వి. 1. మళ్లవరుస: చూ, భూమి. 1; 2: చూ, తలనట్టు.

దొంబులిగొట్టు. ద్వ. వి. (దొంము + పులి + కొట్టు) (వ్యతిరేకలక్షణచే) పిఱికి (రెండుపులులను గొట్టువాఁడు అని శబ్దార్థము: చూ, వెఱపరి.

దొగ్గలి. దే. వి: చూ, రక్తశొష్పము. *

దొడదొడ. దే. వి. కాఱుట లోనగువానియందగునను కరణము: చూ, హూహూ.

దొడవ. దే. విశే: కుడిపి. (సం. ప).-కురూపి, అనాకారి.

దొడ్డ. దే. విశే. రూ-దొడ్డు. గొప్ప. "దొడ్డమ్మ, దొడ్డవాఁడు": చూ, మహితము.

దొడ్డతనము. దే. వి. 1. గొప్పతనము: చూ, యోగ్యత. 1; 2. మంచితనము: చూ, యోగ్యత. 2.

దొడ్డయడవి. దే. వి. పెద్దయడవి: చూ, విపినము.

దొడ్డయెద్దు. దే. వి. మహోక్షము: చూ, వృషభము. 1.

దొడ్డవాఁడు. వా. వి: చూ, శ్రేష్ఠుఁడు.

దొడ్డి వై. వి=ద్రోణి. 1. పసులగొట్టము: చూ, సదనము. 1; 2. పసులు మేయుకంచె: చూ, వివీతము; 3: చూ, పెరడు; వా. 4: చూ, మఱుఁగుదొడ్డి, 5. పౌండుదొడ్డి.

దొడ్డికట్టు. ద్వ. వి. చేట్టుకొల్లారు: చూ, సదనము. 1.

దొడ్డికాళ్ళవాఁడు. ద్వ. వి: చూ, సంజ్ఞువు.

దొడ్డికాళ్లు. ద్వ. వి. బ. పంగటికాళ్లు: చూ, ముడికాళ్లు.

దొడ్డివల. ద్వ. వి. ఒకరకమువల: చూ, వల. 1.

దొడ్డివాకిలి. ద్వ. వి. పెరటిద్వారము: చూ, వాకిలి (చూ, సదనము. 1)

దొడ్డు. దే. విశే: చూ, రూ-దొడ్డ. [హెచ్చు.3.

దొడ్డువాఱు. దే. అ. క్రి. అధికమగు: చూ,

దొత్త. దే. విశే. వ్రేలాడునది.

దొద్ద. దే. వి. కొల్ల: చూ, లూటీ. 4.

దొద్దకత్తె. ద్వ. విశే. కొల్లపెట్టుఆఁడుది: చూ, ముచ్చు. 1 (చూ, స్త్రీ)

దొద్దకాఁడు. దే. వి: చూ, దొంగ. 1.

దొద్దగొను. దే. స. క్రి. కొల్లగొను: చూ, హరించే, [వోవు.

దొద్దవోవు. దే. అ. క్రి. కొల్లవోవు: చూ, పతి

దొద్దు. వై. విశే.=తుంది. పెనుబొజ్జవాఁడు: చూ, బొజ్జవాఁడు.

దొన. వై. వి. 1: చూ, తూణము. 3; 2.=ద్రుణ. దోని. కొండమీఁదిపల్లము: చూ, రంధ్రము. 1; 3.=తూణ-ద్రోణీ. అంబులపొది: చూ, బాణము. 1; 4. ఈడ్రివానికత్తిపిడక.

దొనకు. దే. వి. కీడు: చూ, హాని. 2. [యు.

దొనదొనమను. దే. అ. క్రి. దొనదొనమనిశూ

దొనయుప్పు. వ్య. వి. (దొన+ఉప్పు) సంభరిదేశమునందలి రుమ యనెడు గనియందు కట్టెలపలనఁగలుగు ఉప్పు. రౌమకము, చేవుటియుప్పు (అనికొందఱు): చూ, లవణము.

దొనరు. వా. వి: చూ, యోగ్యత.

దొనుకు. వా. వి. 1. దుఃఖము: చూ, శోకము, 2. విచారము: చూ, సంతాపము.

దొన్నియ. వై. వి=ద్రోణికా. (రూ-దొన్నె-డొప్ప-దొప్ప) పత్రిచషకము: చూ, పాత్రము. 6.

దొన్నె. వై. వి.=—పై.—

దొప్ప. వై. వి.=—పై.—

దొప్పదొప్పు. దే. వి. అడిచికొనుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హాహా.

దొబ్బ. దే. వి. రూ-ద్రొబ్బ. 1. సంజోడుముక్క: చూ, మాంసము; 2. నెత్తురుముద్ద: చూ, రక్తము. 1; 3. పిండము: చూ, ముద్ద. 2. [వెలుపరి.

దొబ్బలగొట్టు. దే. వి. అదురుగుండియ: చూ,

దొబ్బు. వా. స. క్రి. ద్రొబ్బు. 1. పడద్రోయు; 2. అపహరించు. [తనము.

దొబ్బుడాయి. వా. వి. 1. గరువము; 2. పెంకి

దొబ్బుతెగులు. వా. వి. మూర్ఖప్రపట్టుదలగలవాని స్వభావము.

దొమ్మ. దే. వి. 1: చూ, పశురోగము; 2. అవయవవిశేషము. అచ్చ. యు, కాం. 134: చూ, విశేషము. 3.

దొమ్మడోలు. దే. వి: చూ, పెన్నేరు *

దొమ్మర. దే. వి. గడకట్టియాడి జీవనముచేసెడి యొకానొకజాతి.

దొమ్మరవాఁడు. దే. వి: చూ, వంశనర్తి.

దొమ్మరి. దే. వి. (దొమ్మర + ఇ)—పై.—

దొమ్మి. వై. వి.=తుముల. 1. అంపఱుకలియఁబడిచేయు యుద్ధము. జై. 7, ఆ. 178: చూ, యుద్ధము; 2. అంపఱుకలియఁబడుట; 3. సంపడి: చూ, స్వరము. 2

దొమ్ములాడు. ద్వి. అ. క్రి (దొమ్ములు + ఆడు) 1. దొమ్మియుద్ధముచేయు; 2. పెనఁగొను: చూ, పెంటిగొను.

దొర. దే. వి. 1. రాజు: చూ, ప్రభువు. 2; 2: చూ, సైనికుఁడు; 3: చూ, యోధవరుఁడు. భార. విరా. 3, ఆ. 122; విశే. 4. సామ్యము: చూ, సమానము. 2; 5: చూ, విశ్రుతుఁడు; 6. సమసంఖ్య: చూ, సంఖ్య. 1; 7: చూ, సమానుఁడు. భార. కర్ణ. 3, ఆ. 23; వా. వి. 8. జమీందారు; 9. పద్మనాయకుఁడు: చూ, వెలమ; 10. ఐరోపా దేశస్థుఁడు: 11. ఐరోపానుండివచ్చినవాఁడు.

దొరఁకు సన్న్యాసి. ద్వ. వి. రూ- దొరకోలు సన్న్యాసి. నమ్మించి మోసపుచ్చి దొంగిలించుకొని పోయెడు దొంగ. విజ. 3, ఆ. 163. (దొరఁకు=యత్నించు): చూ, మ్రుచ్చు. 1.

దొరఁకొను. దే. అ. క్రి. 1: చూ, యత్నించు. భాగ. 1, స్కం. 7; స. క్రి. 2. మొదలుకొను: చూ, వహించు.

దొరకు. దే. అ. క్రి. 1. చిక్కు. రాఘ. 2, ఆ. 69: చూ, సిద్ధించు; ప్రే. 2. దొరకించు. [లోఁబడు.

దొరకుపడు. ద్వ. అ. క్రి. చిక్కుకొను: చూ,

దొరకొను. దే. అ. క్రి. (దొరకు+కొను) 1. లభించు. భార. అర. 6, ఆ. 137; భాగ. విరా. 4, ఆ. 77: చూ, సిద్ధించు; 2. పుట్టు. భార. సభా. 2, ఆ. 133: చూ, సంభవించు;

వా. 3. పట్టుకొను. (దొరకొని=దొరకఁ బుచ్చుకొని) [7 వటుకు.)

దొరకోలు. దే.వి:చూ,ఉపక్రమము(1 మొదలు

దొరకోలుసన్యాసి. ద్వ. వి: చూ, రూ-దొంఁగసన్యాసి. [అల: చూ, నీచి. 1.

దొరగడను. దే. వి. (దొర + కడలు) గొప్ప

దొరతనము. దే. వి: చూ, ప్రభుత్వము.

దొరయు. దే. అ. క్రి. 1. అంటు: చూ, లంకించు. 1; 2. సమానమగు. భార. కర్ణ. 1, ఆ. 251: చూ, సరిపోవు. 1; 3. కలుగు: చూ, పుట్టు. 2; 4. జేరుగు: చూ, సాగు; స. క్రి. 5. పోలు: చూ, సరిపోవు. 1.

దొరలు. దే. అ. క్రి. 1. రూ-దొర్లు: చూ, పొరలఁబడు; 2. కూలఁబడు. (చూ, వేతికిలపడు.) స్వా. 5, ఆ. 40: చూ, పడు. 5; 3. కలయు: చూ, మేళగించు. 1; 4. మాఱుకొను: చూ, ప్రతిఘటించు; స. క్రి. 5. అనుభవించు; చూ, భుజించు.

దొరవి. దే. వి. రూ-దొరువు. కొలను. జై. 5, ఆ. 97: చూ, సరస్సు. 1.

దొరసాని. ద్వ. వి. 1. రాజుభార్య:చూ, రాజ్ఞి; 2. అంతఃపురస్త్రీ:చూ, స్త్రీ; వా. 3. ఐరోపాదేశపు స్త్రీ; 4. వెలమకులజునిభార్య.

దొరుగండి. దే. వి. (దొరువు + గండి) నిండినప్పుడు నీళ్లువెలుపలకు పోవుటకై యేర్పఱచిన దొరువు తూము: చూ, మరిగొమ్మ.

దొరువు. దే. వి. 1: చూ, రూ-దొరవి. రాఘ. 2, ఆ. 6; 2. నడబావి: చూ, సరస్సు. 1.

దొరువుపట్టెడ. దే. వి.గంతయెద్దుల తోఁకక్రిందఁదగిలించెడు పట్టెడ.

దొర్లు. దే. అ. క్రి, స. క్రి: చూ,రూ-దొరలు.

దొఱట. దే. వి. రూ-దొఱ్ఱట. కోటరము: చూ, రంధ్రము. 1. [పించు.

దొఱయు. దే. స. క్రి. పొందు: చూ, ప్రాపించు.

దొఱ్ఱట. దే. వి: చూ, రూ-దొఱట.

దొలుపు. దే. పే్రి. దొర్లఁజేయు.

దొలుపుగమ్మి. వా. వి. ఇరుసుపయిదొలుపుకఱ్ఱ.

దొసఁగు. వై. వి. 1.=దోష. రూ-దొసఁగు-దొసవు: చూ, పాపము (దేశ్యమని శ. ర); దే. వి. 2 రూ-దొసవు. ఆపద: చూ, విపత్తు; 3. రూ-దొసవు, అడ్డు. అచ్చ. బాల. కాం. 7: చూ, విఘ్నము.

దొసవు.—పై.—

## దో

దో. సం. వి. న్. పుం, న. భుజము: చూ, స్కంధము. 1.

దోఃకరము. అం.=: చూ, డొక్కరము.

దోఁకిస. దే. వి. దోఁకుట: దోఁకుడు.

దోఁకు. దే. స. క్రి 1. నేలనుఎదురుగచెక్కు: చూ, వారు. 1; వా. 2. డోఁకు.

దోఁకుడు. దే. వి: చూ, దోఁకిస.

దోఁకుడుఁబాఱు. దే. వి: చూ; కోటుడుపాఱు.

దోఁకుడుబార. వా. వి: చూ, బాలక్రీడ.

దోఁగాడు. దే. అ. క్రి. (దోఁగి + ఆడు) బిడ్డ నేలఁ జేతులూఁది మోఁకాళ్లతో నడచు. రూ-దోఁగియాడు: చూ, రూ-డోఁగాడు.

దోఁగియాడు. దే. అ. క్రి.—పై.—

దోఁగిపోవు. దే. అ. క్రి: చూ, ఒరసికొనిపోవు

దోఁగు. దే. అ. క్రి. 1. మేనితోలొలయు; 2: చూ, రూ-దోఁగాడు. [చ్ఛిలి.

దోఁగురు. దే. వి. దొంగతనము: చూ, ముచ్చిలి.

దోఁచు. దే. స. క్రి. 1. అపహరించు: చూ, ముచ్చిలించు; 2. దొంగిలించు: చూ, ముచ్చిలించు; వా. 3. బలవంతముగా దొంగిలించు: చూ, ముచ్చిలించు.

దోఁటనుముక్కర. ద్వ. వి. దోఁటివంటి ముంగర: రూ-దోఁటిముక్కర.

దోఁటమ్ము. ద్వ. వి. (దోఁటి + అమ్ము) దోఁటి వంపైన అలుఁగుగల బాణము, కర్ణిశరము: చూ, బాణము. 1.

దోఁటి. దే. వి. అందనిపండ్లు కోసెడు సంకర చిల్లదోఁపిన కోల. [ముక్కర.

దోఁటిముక్కర. ద్వ. వి: చూ, రూ-దోఁటము

దోఁటు. దే. స. క్రి. ఇచ్చు: చూ, పెట్టు 8.

దోఁపరి. దే. వి. (రూ-దోఁపిడికాఁడు-దోఁపుకాఁడు- దోఁపుడుకాఁడు- దోఁచువాఁడు) (దోఁపు + అరి) 1. దొంగ: చూ, ముచ్చు. 1; 2. కొల్లకాఁడు: చూ, ముచ్చు. 1.

దోఁపిడి. దే. వి. చూ, రూ-దోఁపు.

దోఁపిడికాఁడు. దే. వి: చూ, రూ-దోఁపరి.

దోఁపు. దే. వి. (రూ-దోఁపడము-దోఁపిడి-దోఁపుడు) 1. దోఁచుకొనుట; 2. కొల్ల: చూ, లూటీ. 4; 3. దోఁపిడి: చూ, ముచ్చిలి; 4. అలుకలదోఁపు: చూ, పూర్ణానకము. 1; స. క్రి. 5: కూరుకొను-కూర్కొను, కుచ్చు, చొనుపు-చొప్పు, చొప్పరించు-చొప్పించు-చొప్పపఱచు-చొప్పఱచు

దోఁపుకాఁడు. దే. వి: చూ, రూ-దోఁపరి.

దోకెన. వా. వి. నీరుతోడు పనిముట్టు.

దోగ్ధ. సం. వి. ఋ. పుం. 1. గొల్లవాఁడు: చూ, మహాశూద్రుఁడు; 2. దూడ: చూ, ధేనువు; 3. కవిత్వముజెప్పి జీవించెడుకవి: చూ, మాటలల్లువాఁడు; విణ. 4: చూ, పిదుకువాఁడు. [ధేనువు.

దోగ్ధ్రి. సం. వి. ఈ. స్త్రీ. ఈనినఆవు: చూ,

దోణము. దే. వి. (రూ-దోణాము-ద్రోణము-ద్రోణాము-దోనము.) 1. భుజమునకుబలము వచ్చుటకై త్రిప్పెడుజెట్టివాని యుపకరణ విశేషము; 2. మ్రానుసుకరముగా చీలుటకై యక్కడక్కడచెక్కిన మేకులనుదిగఁ గొట్టెడి యుపకరణ విశేషము.

దోణాము. దే. వి: చూ, రూ-దోణము.

దోదకము. పా. (పాదపవృత్తము) ఒకానొక వృత్తము. ఒక్కొక్కపాదంబున భ, భ, భ, గ, గములుగలిగి ఏడింట యతిగల పదునొకండవ ఛందస్సునందుఁబుట్టినవృత్తము: చూ, వృత్తము. 1.

దోదమ్మి. దే. వి. (రూ-దోదుమి-దోదుమ్మి) పట్టా, పట్టాకత్తి, సైబు, ఉభయపార్శ్వధారాసి: చూ, బాణము. 1.

దోదసి. వై. వి.=ద్వాదశి, పక్షమునందు పండ్రెండవతిథి: చూ, సూర్యేందుసంగమము. (చూ, తిథులు)

దోదుమి. దే. వి: చూ, రూ-దోదమ్మి.

దోదుముదారి. దే. వి. ఒకరకముబాణము: చూ, బాణము. 1.

దోదుమ్మి. దే. వి: చూ, రూ-దోదమ్మి.

దోనము. దే. వి: చూ, రూ-దోణము.

దోనమ్ము. ద్వ. వి.(దోని + అమ్ము)అల్పశరము: చూ, బాణము. 1.

దోని. వై. వి. 1.=ద్రోణీ. నావ: చూ, హోడము; 2: చూ, దొన. 2; 3. కాలువతూము. పా. 2, ఆ. 38: చూ, మరిగొమ్ము; 4. అల్పము: చూ, స్వల్పము.

దోనియ. వై. వి. రూ-దోనె=ద్రోణీ. 1. పడవ: చూ, హోడము; 2. చిన్నపడవ: చూ, హోడము; 3. జలగడుగువాని సాధనము; 4. సాలెవాఁడు చేఁపు చేట్టెడుమ్రాను.

దోనె. వై. వి.=—వై.— [ముచ్చిలి.

దోపడము. దే. వి. దోఁచుకొనుట: చూ,

దోపుఁబోవు. దే. అ. క్రి: చూ, ముచ్చిలించు.

దోబూచి. వా. వి: చూ, రూ-దూబూచి.

దోమ. దే. వి: చూ, మశకము.

దోమటి. దే. వి. అన్నము: చూ, సాదము. (1)

దోమతెర. ద్వ. వి. దోమలుచొరకుండ మంచే

మునంటి పందిరిచేట్టు వేయు పలగుడ్డ: చూ, చతుష్కి—. 2. [దోగను. 1.

దోము. దే. వి. అజీర్తిచే పొలుకొనుట: చూ,

దోయి. వై. వి.=ద్వయీ-ద్వంద్వము. జైత. భార. ద్రోణ. 2, ఆ. 291: చూ, సంగడి.5.

దోయికట్టు. ద్వ. అ. క్రి. జతకూడు: చూ, సంధించే. 3. [శూన్యము. 1.

దోయిడి. దే. విణ. రిక్త. జై. 2, ఆ. 17: చూ,

దోయిలి. వై. వి.=ద్వయీ. వంపఁబడిన రెండు చేతుల చేరిక: చూ, రూ-దోసిలి.

దోయిలించే. వై. స. క్రి: చూ, రూ-దోసిలించే.

దోర. దే. వి. 1. దొంతర, దొంతి, అదుకు. (సం. ప)—ఉత్ప్రేక్షి. [ఆం, భా. ద్వి. 34); 2. రాసి: చూ, రాశి. 1; విణ. 2. ఎఱ్ఱపాఱినది. "దోరగాయ, దోరకాఁగినపాలు"; 4. ఒఱగినది. " "దోరపాక"

దోరగలు. దే. వి. రూ-దోరగల్లు: చూ, వాటుపడుట. [చూ, వాటుపడు.

దోరగలువడు. ద్వ. అ.క్రి. రూ-దోరగల్లువడు:

దోరగల్లు. దే. వి: చూ, రూ-దోరగలు.

దోరగల్లువడు. దే. వి: చూ, రూ-దోరగలువడు. స్వా. 5, ఆ. 35.

దోరగాయ. దే. వి. ఎఱ్ఱపాఱిఫలరసమును పూరించుకొనుచున్న శలాటువు: చూ, శలాటువు. 2.

దోరగించే. దే. ప్రే. దోరగిల్లఁజేయు.

దోరగిలు. దే. అ. క్రి. రూ-దోరగిల్లు. 1. ఎఱ్ఱవాఱు: చూ, పల్లటిల్లు; 2. ఒరగు: చూ, వ్రాలు. 3.

దోరగిల్లు. దే. అ. క్రి.—పై.—

దోరణ. వై. వి.=తోరణమ్. రూ-దోరణము. కళా. 3, ఆ. 7: చూ, తోరణము.

దోరణపుఁగమ్మి. వై. వి. (దోరణము + కమ్మి) :చూ, లచ్చికమ్మి.

దోరణపుఁబట్టె. వై. వి. కపిలె బిల్లకిందియడ్డపట్టె.

దోరణపుసాటిరిక్క—. ద్వ. వి. చెలిమిచుక్క—, అనూరాధ: చూ, నక్షత్రము. 1. [రణ.

దోరణము. వై. వి.=తోరణమ్: చూ, రూ-దో

దోరపాక. దే. వి. ఓరపాక: చూ, సదనము. 1.

దోరము. వై. వి.=ద్వారమ్. గుమ్మము: చూ, వాకిలి. (చూ, సదనము. 1.)

దోరు. దే. అ. క్రి. 1. చచ్చు. సా. 1, ఆ. 107: చూ, మరణించే; 2. ఒరగు: చూ, వ్రాలు. 3.

దోరుచే. దే. ప్రే. 1. చావఁజేయు: చూ, మరణించే; 2. వ్రాల్చు. పాండు. 3, ఆ. 92.

దోర్చు. దే. ప్రే.—పై.—

దోరు. వా. వి. ఒకరకముపిట్ట: చూ, పక్షి.

దోరెము. జే. వి: చూ, రూ-తోరెము. స్వా. 4, ఆ. 27.

దోర్మధ్యము. సం. వి. అ. న: చూ, పిడికిడిపోటు. [మడిసంది.

దోర్మూలము. సం. వి. అ. పుం. చంక: చూ,

దోల. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-డోల.

దోవతి. వై. వి.=ధౌతి. ఉదికినబట్ట. 1. మగవానికట్టుబట్ట: చూ, వస్త్రము; 2. ఆఁడుదానికట్టుకోకజేబు: చూ, వస్త్రము. (దేశ్యమని శ. ర.); వా. 3. నుడిబట్ట: చూ, వస్త్రము.

దోష. సం. వి. ఆ. స్త్రీ. 1. భుజము: చూ, స్కంధము. 1; 2: చూ, రాత్రి.

దోషకము. సం. వి. అ. పుం.=దోసె: చూ, భక్ష్యము.

దోషకారి. సం. విణ. (న్. ఈ. న్.)= దోసకారి. పాపి: చూ, వ్యాధుఁడు. 2.

దోషగ్రాహము. సం. వి. అ. పుం. ఇండుపుఁజెట్టు: చూ, సల్లకి.

దోషజ్ఞుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విద్వాంసుఁడు; 2: చూ, వైద్యుఁడు; విశే. 3. దోషమును ఎఱిఁగినవాఁడు

దోషము. సం. వి. అ. పుం.=దొసఁగు-దోసము. 1. తప్పు: చూ, నేరము; 2: చూ, పాపము; వా. వి. 3. (జ్వరాదులయందలి) సంధి.

దోషములు. అం. 1. కావ్యదోషములు త్రివిధము.—పదదోషములు. వాక్యదోషములు,అర్థదోషములు.—అందు పదదోషములు (17); వాక్యదోషములు (24); అర్థదోషములు (18); (పదదోషములకు.—:చూ, కావ్యదోషములు; వాక్యదోషములకు.—: చూ, వాక్యదోషములు; అర్థదోషములకు.— చూ, అర్థదోషములు; 2. సంధిదోషములు (15).-ఉత్సంధ్యాది: చూ, సంధిదోషములు.

దోషరహితము. పా: చూ, కావ్యస్వరూపము.

దోషాకరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, రేఱేఁడు: చూ, హిమాంశువు.

దోషాచరుఁడు. సం. వి. అ. పుం. 1.—పై.— 2: చూ, రాక్షసుఁడు. 1.

దోషి. సం. విశే. (న్. ఈ. న్)=దోసి: చూ, దోసి.

దోషించు. సం. అ. క్రి. 1. దోషముపుట్టు; వా 2. జ్వరాదులయందు వీర్యముస్ఖలనముగు; 3. సంధిచూపు; 4. సంధించు

దోస. దే. వి. కర్కటి* (దీనిభేదములు.-చేఁతిదోస, తియ్యదోస, నక్కదోస, నూఁగుదోస, ములుదోస మొ): చూ, హరివాలుకము.

దోసకారి. వై. విశే.=సబోకారి. 1. కుజనుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. పరస్త్రీ గమనాదిదోషములచే దూఱఁబడినవాఁడు: చూ, పాపిష్ఠుఁడు; 4. కుత్సితస్త్రీ: చూ, స్త్రీ; 5. దుష్టురాలు, వెంబర: చూ, స్త్రీ.

దోసఁగు. వై. వి.=దోష. కసటు: చూ, పాపము.

దోసము. వై. వి.=దోష. 1.—పై—; 2.తప్పు: చూ, నేరము.

దోసి. వై. విశే.=దోషీ. 1. తప్పుగలవాఁడు: చూ, దోసకారి. 3; 2. మిక్కిలిపాపి: చూ, దోసకారి. 3; 3. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 4. తప్పుగల ఆఁడుది: చూ, స్త్రీ; 5. పాపిష్ఠురాలు:చూ, స్త్రీ. [భృత్యము.

దోసియ. వై. వి.=దోసకా. రూ-దోసె: చూ,

దోసిలి. వై. వి.=ద్వయి· రూ-దోయిలి; అంజలి-అంజలికి. (సం. ప).—అమ్, అంజలి.

దోసిలించు. వై. స. క్రి: చూ, రూ-దోయిలించు.

దోసె. వై. వి.=: చూ, రూ-దోసియ.

దోసెడు. వా. వి. అంజలిపరిమాణము.

దోహదము. సం. వి. అ న. 1. ఇచ్ఛ: చూ, వాంఛ; 2. గంట్లము, గర్భిణికి గల వేవిళ్ళు: చూ, వేవిళ్లు; 3. ఎరువు: చూ, పిడక; 4.తరుగుల్మలతాదులకు అకాలమునందుపుష్పాదులను బుట్టించెడు స్త్రీలపాదతాడనాదిక్రియ. (అశోకమునకు దోహదము పాదతాడనము, పొగడకు ముఖసీధువు, గోరంటకు ఆలింగనము, బొట్టుగునకు వీక్షణము, మామిడికి కరస్పర్శము, సంపెఁగకు ముఖరాగము, కొండగోఁగునకు సల్లాపము, వావిలికి ఊర్పు, మోరటికి పాట, సురపొన్నకు నవ్వు)

దోహదవతి. సం. వి. ఈ. స్త్రీ. రూ-దోహళీవతి. వేవిళ్లుగల ఆఁడుది: చూ, స్త్రీ.

దోహదలక్షణము. సం. వి. అ. న. స్త్రీలవయస్సంధి; 2. గర్భము: చూ, భ్రూణము. 1.

దోహదశాస్త్రము. అం. ఆయుర్వేదము (ఋగ్వేదోపవేదము) నందుఁ జెప్పఁబడినది. వృక్షలతాదులకాలములయందుఁ బుష్పించి ఫలించుటకుఁ జేయుక్రియ. (దాడిమాదివృక్ష

దోహము— ఇందు దాడిమ, వెలగ, మారేడు, నారికేళము, పనస, మాతులుంగము, బీజపూరము, నారింజ, అరఁటి, ద్రాక్ష, మామిడి, లేఁతమామిడి, సంపెంగ, పున్నాగ, గిరిమల్లిక, వకుళము, దాసనము, రేఁగు, తిందుకము, చింత, జాజి, కరవీర, గోరింట, మాధవీలత, చిక్కుడు, పాట్ల, బీర, కాఁకర, కూశ్మాండములోనగునవి): చూ, ఉపవిద్యలు. (చూ, కాఁకర, చింత, జాజి.)
దోహనము. సం. వి. అ. న. పాలుపిదుకుట.
దోహలము. సం. వి. అ. పుం. ఉత్సాహము: చూ, యత్నము. [దోహదవతి.
దోహళవతి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-

## దౌ

దౌ. దే. విణ: చూ, రూ-దవు.
దౌడ. వై. వి.=దాఢా. (దేశ్యమని శ. ర). (రూ-దవడ-దవుడ-దాళువ.) బుగ్గలోపలి భాగము: చూ, సెలవి. [పల్లు. 1.
దౌడపల్లు. వా. వి. పార్శ్వదంతములు: చూ,
దౌడు. వై. వి.=: చూ, రూ-దవుడు.
దౌత్యము. సం. వి. అ. న: చూ, రూ-దూత్యము.
దౌరాత్మ్యము. సం. వి. అ. న. దురాత్మభావము, చెడ్డతనము: చూ, వ్యళీకము. 2.
దౌరు. దే. వి: చూ, రూ-దవురు. రా, వి. 5, ఆ. 35. [చూ, దౌరాత్మ్యము.
దౌర్జన్యము. సం. వి. అ. న. దుర్జనభావము:
దౌర్భాగ్యము. సం. వి. అ. న. దుర్భగభావము: చూ, దురదృష్టము. [గ్యుఁడు.
దౌర్భాగ్యుఁడు. వా. సం. విణ: చూ, దుర్భా
దౌర్వాసము. అం: చూ, ఉపపురాణములు.
దౌవారికుఁడు. సం. వి. అ. పుం. ద్వారపాలకుఁడు: చూ, ప్రతిహారుఁడు.
దౌవు. వై. విణ.=దవీయః: చూ, రూ-దవ్వు. జై. 2, అ. 51. [దౌరాత్మ్యము.
దౌష్ట్యము. సం. వి. అ. న.=దుండగము: చూ,
దౌహిత్రుఁడు. సం. వి. అ. పుం. దుహితకొడుకు: చూ, మనుమఁడు.
దౌహిత్రులు. అం. పిండదానకరులలో నొకరు: చూ, గయాపిండదాతార్హులు.
దౌహృదము. సం. వి. అ. న: చూ, దోహదము. 2. [భాష. 1.)
దౌహ్య. అం: చూ, టక్కుజభాషలు. (చూ,

## ద్యా

ద్యావాపృథువులు. సం. వి. ఈ. స్త్రీ. ద్వి. మిన్నుమన్ను: చూ, దరోసి. (ఇట్లు ద్యావాభూములు. ఇ. స్త్రీ.)

## ద్యు

ద్యుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2. వెలుఁగు: చూ, పోయనము. 2. [చూ, సూర్యుఁడు.
ద్యుమణి. సం. వి. ఇ. పుం. చేదలుమానికము:
ద్యుమ్నము. సం. వి. అ. న. 1. ధనము: చూ, విత్తము. 1; 2. బలము: చూ, శక్తి. 1.

## ద్యూ

ద్యూతకారుఁడు. సం. విణ: చూ, పందెకాఁడు.
ద్యూతము. సం. వి. అ. పుం. రూ-ద్యూతి. 1. జూదము (ఇందలి జగడము అక్షద్యూతికము): చూ, వ్యవహారము. 4; అం. 2. కామజంబులలో నొకటి: చూ, కామజంబులు.

3. సప్తవ్యసనములలో నొకటి (జూదమాడుట): చూ, సప్తవ్యసనములు; 4. ద్యూతము.— ప్రాణిద్యూతము, అప్రాణిద్యూతము అని ద్వివిధము (చూ, ఉపవిద్యలు)

ద్యూతసమాహ్వయము. అం: చూ, వ్యవహార పదములు.

## ద్యో

ద్యోతకము. సం. విణ. ప్రకాశింపఁజేయునది: చూ, శోభితము. 5. [చూ, వెలుతురు. 1

ద్యోతనము. సం. వి. అ. న. ప్రకాశించుట:

ద్యోతమానము. సం. విణ. ప్రకాశించుచున్నది: చూ, శోభితము. 5.

ద్యోతము. సం. వి. అ. పుం.=జోతము. ప్రకాశము, ఎండ: చూ, వెలుఁగు. 3.

ద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు: చూ, హపణిల్లు. [శోభితము. 5.

ద్యోతితము. సం. విణ. ప్రకాశితము: చూ,

## ద్ర

ద్రగడము. సం. వి. అ. న: చూ, తూర్యగంజ.

ద్రప్సము. సం. వి. అ. న. 1. అడుగుపెరుఁగు: చూ, పెరుఁగు. 1; 2. మీఁదిపెరుఁగు: చూ, పెరుఁగు. 1; 3. నీళ్ళుకలిసినపెరుఁగు: చూ, పెరుఁగు. 1; పుం. 4. నీటిబొట్టు: చూ, బొట్టు. 1.

ద్రబ్బెడ. దే. వి: చూ, భక్ష్యము.

ద్రమిడుఁడు. సం. విణ. (రూ-ద్రమిణుఁడు-ద్రామిడుఁడు-ద్రామిణుఁడు ద్రావిడుఁడు.) ద్రవిడదేశస్థుఁడు. (చూ, అణువలు): చూ, ద్రావిడులు. (చూ, బ్రాహ్మణులు)

ద్రవంతి. సం. వి. ఈ. స్త్రీ. ఎలుకజీడి*: చూ, భల్లాతకి.

ద్రవము. సం. వి. అ. పుం. 1. తడి: చూ, స్తేమము; 2. పరిహాసము: చూ, విలాసము. 1; 3: చూ, పరుగు; 4. యుద్ధమునఁబారిపోవుట: చూ, పలాయనము. [స్రవించు.

ద్రవించు. సం. అ. క్రి. కారు, చేఁపు: చూ,

ద్రవిడదేశస్త్రీ. అం. దేశస్త్రీలలోనొకతె: (చూ, దేశస్త్రీలు) : చూ, స్త్రీ.

ద్రవిడము. అం. ద్రవిడదేశము. (తెలుఁగుదేశమునకును మైసూరునకును దక్షిణముగా నుండునట్టియు కొచ్చిరాజ్యమునకును మళయాళదేశమునకును దూర్పుగానుండునట్టియు దేశమునకు ద్రవిడదేశమని పేరు): చూ, దేశము.

ద్రవిణము. సం. వి. అ. న. 1. ధనము: చూ, విత్తము. 1; 2. బంగారు: చూ, లోహము. 1; 3.=త్రాణ. బలము: చూ, శక్తి. 1.

ద్రవ్యము. సం. వి. అ. న. 1. ధనము చూ, విత్తము. 1; 2. ఇత్తడి: చూ, లోహము. 1; 3: చూ, పూఁత; 4. మందబుద్ధి: చూ, బుద్ధి; 5: చూ, లక్క; విణ. 6. భవ్యము, శుభమైనది: చూ, శుభము; 7. ద్రవికారము; అం. 8. పృథివ్యాది: చూ, ద్రవములు.

ద్రవ్యములు. అం. పృథివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు. (9)

ద్రవ్యాంగము. సం. వి. అ. న: చూ, ద్రవ్యము. 4.

ద్రవ్యావస్థలు. అం. సమస్తద్రవ్యములును రస-గుణ-వీర్య-విపాక-ప్రభావములను అయిదు అవస్థలు కలిగియుండును.

## ద్రా

ద్రాక్. సం. అవ్య. శీఘ్రముగ: చూ, వేగము. 3.

ద్రాక. పై. వి.=ద్రాక్షా. గోస్తని*: చూ, స్వాదుఫల (కుందేలు తొండ వీనిమాంసము చెట్టుమొదట వేసిన పెక్కు పండ్లు ఇచ్చును): (చూ, దోహదశాస్త్రము.) [—పై.—

ద్రాక్ష. సం. వి. ఆ. స్త్రీ.=దాక-ద్రాక.

ద్రాక్షాపాకము. అం. (అర్థగాంభీర్యము పాకమనంబడును. అది రెండు విధములు. ౧. ద్రాక్షాపాకము, ౨. నారికేళపాకము-అని.) వెలుపలను లోపలను స్ఫురించుచున్న రసము గలది ద్రాక్షాపాకము. ఉదా.— "వీనుల విందైయమృతపు సోనలపొందైయమందసుమ చలదళినీ। గానముక్రిందై యాస్యస।మానంద బ్రహ్మమైన నధిపతి పలికెన్." (వసు. 2,ఆ.14.) (చూ, నారికేళపాకము): చూ, పాకములు.

ద్రాక్షారామము. అం: చూ, త్రిలింగము.(చూ, ఆంధ్రమండలము) గోదావరీమండలములోని యొకానొక పుణ్యక్షేత్రము.

ద్రాఘిష్ఠము. సం. విణ. మిక్కిలి దీర్ఘమైనది: చూ, మూల. 2.

ద్రాబ. దే. విణ. 1. అసారము: చూ, ఫల్గువు. 2; 2. అసారుఁడు: చూ, నిష్ప్రయోజకుఁడు; 3. అధముఁడు: చూ, హీనుఁడు. 2; 4. అధమము: చూ, హీనము. 1.

ద్రావకము. సం. వి. అ. పుం. 1. గంధకపాషాణాదులయందు తీసెడు రసవిశేషము, అగఖు; 2. బరువైనతాయి: చూ, రాయి; విణ. 3. నేర్పరి: చూ, సమర్థుఁడు. (శ. ర.); 4. మోసకాఁడు: చూ, వంచకుఁడు. (శ. ర).

ద్రావిడ. అం: చూ, ఘూర్జర్యుపాంగములు. (చూ, అంగము. 9.)

ద్రావిడకము. సం. వి. అ. పుం. కచ్చోరము*- చూ, షడ్గ్రంథ.

ద్రావిడప్రాణాయామము. జా. సులభముగాని పని. (ద్రవిడ ప్రాణాయామమనియు.)

ద్రావిడము. సం. వి. అ. న. 1. ద్రవిడభాష: చూ, భాష. 1; పుం. 2: చూ, ద్రావిడకము*.

ద్రావిడవరాటి. అం: చూ, వరాట్యుపాంగములు

ద్రావిడి. అం. ఉత్కల కైశికిజభాష: చూ, భాష. 1.

ద్రావిడుఁడు. సం. విణ: చూ, ద్రమిడుఁడు.

ద్రావిడులు. అం. ద్రవిడదేశమున నివసించే బ్రాహ్మణులు ద్రావిడులు. వీరి భాష ద్రావిడము. వీరిలో కోనసీమ ద్రావిడులు; తుమ్మగుంట ద్రావిడులు; పుదూరి ద్రావిడులు; చోళివాండ్లు తిన్నాయిరము తిల్లమువ్వాయిరము అను బ్రాహ్మణులు; శ్రీ వైఖానస బ్రాహ్మణులు; శ్రీ పాంచరాత్ర బ్రాహ్మణులు; శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు; భాగవత బ్రాహ్మణులు; బృహచ్చరణ బ్రాహ్మణులు, వడమ బ్రాహ్మణులు; మాధ్వ బ్రాహ్మణులు కలరు. చూ, బ్రాహ్మణులు (చూ, అఱవలు. 1.)

ద్రాహ్యాయణము. అం: చూ, కల్పసూత్రము, కల్పము.

## ద్రి

ద్రిండు. దే. వి: చూ, రూ-దిండు.

ద్రిమ్మరి. వా. వి: చూ, రూ-తిప్పరి.

ద్రిమ్మరీఁడు. వా. వి.—పై.—

## ద్రు

ద్రుంగు. దే. స. క్రి: చూ, రూ-తుంగు.

ద్రుకిలిమము. సం. వి. అ. పుం: చూ, కిలిమము*.

ద్రుఘణము. సం. వి. అ. పుం. 1. ఇనుపగుది య: చూ, ముద్గరము; 2. గండ్రగొడ్డలి: చూ, ముద్గరము. [బ్రహ్మ. 1.

ద్రుఘణుఁడు. సం. వి. అ. పుం. నలువ: చూ,

ద్రుడ్డు. వై. వి.=దండ: చూ, రూ-దడ్డు అచ్చ. యు, కాం. 237.

ద్రుణము. సం వి. అ. న. 1. కత్తి: చూ, కత్తి. 2; 2. విల్లు; చూ, బాణము. 1. పుం. 3. ఒకగకము తుమ్మెద: చూ, షట్పదము; 4. (రూ- ద్రుణి- ద్రూణము- ద్రోణము) తేలు: చూ, వృశ్చికము. 1; 5.=దోన. అంబులపొది: చూ, బాణము. 1.

ద్రుణి. సం. వి. ఇ. (స్త్రీ): చూ, రూ-ద్రుణము. 4.

ద్రుతప్రకృతికసంధి. అం: చూ, సంధిదోషములు.

ద్రుతము. సం. క్రి. విణ. అ. న. 1. త్వరితము: చూ, వేగము. 3; విణ. 2. వడిగలది: చూ, వేగము. 3; 3. కరఁగినది: చూ, లీనము. 2; 4. చీలినది: చూ, సారవు; పా. 5. 'న' కారముద్రుతము: చూ, ను. 13; అం. 6: చూ, కాలప్రాణములు; 7: చూ, ప్రచారములు; 8: చూ, లయప్రాణములు; 9: చూ, అంగప్రాణములు.

ద్రుతమేరునష్టము. అం: చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు. (ఇట్లు ద్రుతమేరువు-ద్రుతమేరూద్దిష్టము)

ద్రుతవిలంబితము. పా. పద్యవిశేషము. ఒక్కొకపాదమున న-భ-భ-రగణములుగలిగి ఏడింట యతిగల పండ్రెండవ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము. (చూ, జాతులు) చూ, వృత్తము. 1.

ద్రునఖము. సం. వి. అ. పుం. ముల్లు: చూ, సితాగ్రము. [చూ, బోను.

ద్రుపదము. సం. వి. అ. న. బొండకొయ్య

ద్రుమము. సం. వి. అ. పుం. 1. రూ-ద్రువు- చెట్టు: చూ, వృక్షము; 2. పారిజాతము*: చూ, సురకల్పదారువు; 2. అంజీరము*: చూ, పేడి.

ద్రుమముఁడు. సం. వి. అ. పుం. రూ-ద్రుముఁడు. 1: చూ, కింపురుషుఁడు; 2. శిశుపాలుని స్నేహితుఁడు: చూ, ద్రుముఁడు.

ద్రుమరము సం. వి. అ. పుం: చూ, ద్రునఖము. [లక్క...

ద్రుమామయము. సం. వి. అ. పుం: చూ,

ద్రుముఁడు సం. వి. అ. పుం: చూ, రూ-ద్రుమముఁడు.

ద్రుమోత్పలము. సం. వి. అ. పుం. కొండగోఁగు *: చూ, మృదుద్రుమము.

ద్రువయము. సం. వి. అ. న. తూనిక మూగతూములోనగు మానము: చూ, మానము.

ద్రువు. సం. వి. ఉ. పుం: చూ, రూ-ద్రుమము 1.

ద్రుహణుఁడు. సం. వి. అ. పుం.=నలువుఁడు: చూ, రూ-ద్రుహిణుఁడు.

ద్రుహిణుఁడు. సం. వి. అ. పుం.—వై.—

## ద్రూ

ద్రూణము. సం. వి. అ. పుం. రూ-ద్రుణము. 1. ఎఱ్ఱతేలు: చూ, వృశ్చికము.1; 2. తేలు: చూ, వృశ్చికము. 1.

## ద్రే

ద్రేక్కాణము. అం. షోడశవర్గములోనొకటి. (లగ్నమును మూఁడు సమభాగములు చేసిన యెడల ద్రేక్కాణమను సంజ్ఞ కలుగుచున్నది అట్లు చేయఁగా లగ్నముయొక్క మొదటి భాగమునకు లగ్నాధిపతియును, ద్వితీయ

భాగమునకు నాలగ్నమునకుఁ బంచమాధిప తియు, తృతీయభాగమునకు నాలగ్నమునకు నవమాధిపతియును ద్రేక్కాణాధి పతులగుదురు.): చూ, షోడశవర్గు.

ద్రేక్కాణలగ్నము. సం: చూ, ద్రేక్కాణము. (జన్మలగ్నప్రమాణము ÷ 3; అట్లు చేయఁగా వచ్చిన 3 భాగములలో ప్రథమభాగములో జాతకుఁడు జననమైనయెడల జన్మలగ్నమే ద్రేక్కాణలగ్నము. ద్వితీయభాగములో జననమైనయెడల జననలగ్నమునకుఁ బంచమరాశి ద్రేక్కాణలగ్నము. తృతీయభాగములో జననమైనయెడల జననలగ్నమునకు నవమరాశి ద్రేక్కాణలగ్నము.)

## ద్రొ

ద్రొబ్బ. దే. వి: చూ, రూ-దొబ్బ.

ద్రొబ్బు. దే. స. క్రి: చూ, రూ-దొబ్బు; వా. 2. తోయు (రాయలసీమలో వాడుక)

## ద్రో

ద్రోఁచువాఁడు. వా. వి: చూ, దోఁపిడికాఁడు.

**ద్రోణాఢకము.** పా. (32 కుంచెములు ద్రోణము, 2 కుంచెములు ఆఢకము)

ద్రోణక్షీర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఇద్దుముపాలు పిండెడు ఆవు [ఇద్దుము=రెండుతూములు. (అమరము); 2. తూమెడు పాలుపిదికెడుఆవు తూము=నాలుగుకుంచములకొలఁది (శ.ర.)]

ద్రోణదుఘ. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

ద్రోణము. సం. వి. అ. పుం, న. 1. తూము; 2. నల్లము; పుం. 3. ఒక కొండ: చూ, పర్వతము; 4. తుమ్మికూర*: చూ, స్థూలర్జకము; 5. తేలు: చూ, వృశ్చికము. 1; 6. ఎఱ్ఱతేలు: చూ, వృశ్చికము 1; 7. మాలకాకి: చూ, వాయసము; దే. వి. (1): చూ, రూ-దోణము.

ద్రోణముఖము. సం. వి. అ. న. 400 గ్రామముల మధ్యనున్న గ్రామము: చూ, దేశము.

ద్రోణాము. దే. వి: చూ, రూ-దోణము.

ద్రోణి. సం. వి. ఈ. స్త్రీ. 1.=దోనె. చిన్నయోడ: చూ, హోడము; 2. పసులు మేయు కంచె: చూ, వివీతము; 3.=దొన-దోని. కొండపల్లము: చూ, రంధ్రము. 1; 4.=దొన్నె-దొప్ప: చూ, పాత్రము. 6; 5.=దోనె. అరిణ: చూ, హోడము; 6.=దోనియ-దోనె. జలగడుగువాని సాధనము: చూ, దోనియ. 3; 7. ఒక దేశము: చూ, దేశము; 8. నీలి*: చూ, రంజని; 9.=దొడ్డి: చూ, పెరడు; 10.=దొన. అంబులపొది: చూ, బాణము. 1.

ద్రోణుఁడు. సం. వి. అ. పుం. 1. ద్రోణాచార్యుఁడు: ఆచార్యుఁడు, కీర్తిభాజుఁడు, కుంభజుఁడు, కుంభయోని, కుంభసంభవుఁడు, గురువు; 2. గురువు: చూ, పంతులు. 1.

ద్రోపది. వై. వి. 1.=ద్రౌపది. రూ-ద్రోవది. పార్వతి, పాంచాలి, ద్రుపదరాజుకూఁతురు: చూ, పుత్రిక; 2. అంగన, కృష్ణ.

ద్రోయువాఁడు. వా. వి. దొంగ: చూ, ముచ్చిలి.

ద్రోవది. వై. వి.=ద్రౌపదీ. రూ-ద్రోపది: చూ, పార్వతి. 2.

ద్రోహము. సం. వి. అ. పుం. 1. చంపనిచ్ఛ: చూ, వాంఛ; 2. కీడు తలఁపు: చూ, వ్యళీకము. 2; 3. కలవాఁడు: చూ, వ్యాధుఁడు. 2.

ద్రోహి. సం. విశే. (న్. ఈ. న్). ద్రోహము

## ద్రౌ

ద్రౌణాయనుఁడు. సం. వి. అ. పుం: చూ, అశ్వత్థామ.

ద్రౌణికము సం. విణ. నల్లుమవిత్తులు విత్తఁదగినది (పొలము): చూ, భూమి. 1.

ద్రౌపది. సం. వి. ఈ. స్త్రీ.=: చూ, రూ- ద్రోపది.

## ద్వ

ద్వంద్వము. సం. వి. అ. న. 1.=దొందము. స్త్రీ పురుషులజేత: చూ, సంగడి. 5; 2. ఇద్దఱొకరితో నొకరు చేయుయుద్ధము: చూ, యుద్ధము; 3. ఏకాంతము: చూ, రహస్యము. 1; 4. శీతోష్ణాదులు; 5: చూ, రెండు; పా. 6. ఉభయపదార్థ ప్రధానము ద్వంద్వము "ద్విపద ద్వంద్వము.—" తల్లిదండ్రులు "; బహుపద ద్వంద్వము.—" రామలక్ష్మణ భరతశతృఘ్నులు; సమాహారద్వంద్వము.- 'రథగజతురగపదాతి" అయినను నడుమ వచ్చునది కర్మధారయము. విభక్తులలోసమసించునది తత్పురుష. చివర కలవాఁడు వచ్చునది బహువ్రీహి. విశేషంబు లూహ్యంబులు: చూ, సమానము.

ద్వయము. సం. వి. అ. న.= దోయి. 1. జేత: చూ, సంగడి. 5; 2: చూ, రెండు.

ద్వయాతిగుఁడు. సం. వి. అ. పుం. రజస్తమోగుణరహితుఁడు. రూ-ద్వియాతిగుఁడు.

ద్వయి. సం. వి. ఈ. స్త్రీ.= దోయి. (రూ_ ద్వయము- ద్వంద్వము - ద్వితయము- ద్వైతము) జేత: చూ, సంగడి. 5.

## ద్వా

ద్వాదశకము. సం. వి. అ. న. బారా. పండ్రెండు: చూ, ముద్వాకము. (చూ, పండ్రెండు)

ద్వాదశజ్యోతిర్లింగములు. అం. (చూ, జ్యోతిర్లింగములు.) సోమనాధము, మల్లికార్జునము, మహాకాళము, ఓంకారము, వైద్యనాధము, భీమశంకరలింగము, రామేశలింగము, నాగేశలింగము, విశ్వేశలింగము, త్ర్యంబకలింగము, కేదారలింగము, ఘృష్ణేశలింగము.

ద్వాదశాదిత్యులు. అం: చూ, ఆదిత్యులు.

ద్వాదశభావములు. అం: చూ, భావములు.

ద్వాదశము. సం. విణ. 1. పండ్రెండవది: ద్వాదశి; అం. 2. లగ్నకారకత్వములు 12 లో నొకటి (పాప, మోక్ష, నరక, చిత్తవికల, మనోవ్యధ, వామనేత్ర, వ్యయ, జారత్వ, వివాహనష్ట, శయన, శతృ, శృంఖల: అన్యదేశగమనములు.): చూ, లగ్నకారకత్వములు.

ద్వాదశరాజమండలము. అం. అరి, మిత్రుఁడు, మిత్రమిత్రుఁడు, అరిమిత్ర మిత్రుఁడు, పార్ష్ణిగ్రాహుఁడు, ఆక్రందుఁడు, ఆక్రందాసారుఁడు, పార్ష్ణిగ్రాహాసారుఁడు, విజిగీషుఁడు, మధ్యమఁడు,ఉదాసీనుఁడు.(12.)

ద్వాదశసత్వాలు. అం. దేవ, మనుజ, నాగ, యక్ష, గంధర్వ, పిశాచ, కాక, వానర, గార్దభ, ముని, రాక్షస, కిన్నరసత్వాలు.. (12): (చూ, సత్వాలు.)

ద్వాదశాంగుళము. సం. వి. అ. పుం: చూ. జేన. (శ. ర). (వాడుకయందు 12 అంగుళములు లేక అడుగు.): చూ, వితస్తి.

ద్వాదశాంశ. అం. షోడశవర్గునందొకటి (లగ్న

ము 12 భాగములు చేయుటచే ద్వాదశాంశ మనఁబడును. ద్వాదశాంశ కనుఁగొనవలసిన గ్రహ మేరాశియందెన్నవ భాగమునందున్నదో కనుఁగొనవలెను. ద్వాదశాంశ కనుఁగొనవలసిన గ్రహమున్న రాశి మొదలు పండ్రెండు రాశ్యధిపతులును ద్వాదశాంశాధిపతులగుదురు. పైనఁజెప్పిన ప్రకారము గ్రహ మేరాసి యందెన్నవ భాగమందున్నదని కనుఁగొనఁబడెనో యాగ్రహమున్న రాశి మొదలు నన్నవరాశి ద్వాదశాంశయనఁబడును. ఆరాశ్యధిపతియే ద్వాదశాంశాధిపతి): చూ, షోడశవర్గు.

ద్వాదశాఖ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు. 1. [ర్యుఁడు.

ద్వాదశాత్ముఁడు. సం. వి. న్. పుం: చూ, సూ

ద్వాదశాదిత్యులు. అం: చూ, ఆదిత్యులు.

ద్వాశశావస్థలు. అం. చక్షుఃప్రీతి, మనస్సంగము, సంకల్పము, ప్రలాపము, జాగరము, కార్శ్యము, అరతి, లజ్జాత్యాగము, సంజ్వరము, ఉన్మాదము, మూర్ఛ, మరణము(12): చూ, అవస్థలు.

ద్వాదశాహము. అం. 1: చూ, రహీనతానములు. (చూ, కూటతానములు); సం. వి. న్. న. 2.=బారసాల. నామకరణము: చూ, బారసాల; వా. 3. పండ్రెండవనాటి కర్మము.

ద్వాదశాళ్వారులు. అం: చూ, ఆళ్వారులు.

ద్వాదశి. సం. వి. ఈ. స్త్రీ.=: చూ, దోదసి; విణ. 2. పండ్రెండవది: చూ, ద్వాదశము.

ద్వాపరము. సం. వి. అ. పుం. 1: చూ, సంశయము; అం. 2: చూ, యుగములు.

ద్వాపరయుగము. అం. 1: చూ, ద్వాపరము. 2; 2. జ్యోతిష.—ద్వాపరయుగంబున శీర్షోదయలగ్నమే జన్మలగ్నము: చూ, జన్మలగ్న సమయములు. [చూ, క్షేత్రములు.

ద్వారక. అం. క్షేత్రములు 24 లో నొకటి:

ద్వారకంటకము. సం. వి. అ. న. తలుపు: చూ, వాకిలి. [ప్రతిహారుఁడు

ద్వారపాలకుఁడు. సం. వి. అ. పుం: చూ,

ద్వారబంధము. సం. వి. అ. పుం.=దారబందము: చూ, వాకిలి.

ద్వారము. సం. వి. అ. న. 1.=దువారము.—పై.—; 2. ఉపాయము: చూ, నెపు; 3.=దారి: చూ, మార్గము. 1. [ద్వారము.

ద్వారములు. అం. పాణి, ఉపస్థ, పదము, వాణి

ద్వారవతి. అం: చూ, పుణ్యనగరములు (సూ—ద్వారావతి—ద్వారకాపురము) [పాలకుఁడు.

ద్వార్థ్సుఁడు. సం. వి. అ. పుం: చూ, ద్వార

ద్వార్థ్సుఁడు. సం. వి. అ. పుం.—పై.—

## ద్వి

ద్వికము. సం. వి. అ. న. 1.=దుగ: చూ, రెండు; వి. అ. పుం 2. కాకి: చూ, వాయసము; 3. జెముడు: చూ, బటువుగువ్వ; అం. 4. సంఖ్యాబద్ధములగు ముక్తకాదికములలో నొకటి: చూ, త్రికము. 7.

ద్విక్షారములు. అం. సర్జక్షారము, యవక్షారము.

ద్విగుణము. వా.=దుగుణము: చూ, రెట్టింపు.

ద్విగుణాకృతము.సం.విణ. రెండుచాళ్లుదున్నినది (పొలము): చూ, భూమి. 1.

ద్విగువు. వా. సంఖ్యాపూర్వపదము ద్విగువు. "మూఁడులోకములు.": చూ, సమానము.

ద్విజ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, బారంగి *; 2. రేణుకయను గంధద్రవ్యము: చూ, రాజార్హము.

ద్విజబ్రాహ్మణులు. అం. షట్కర్మనిరతుఁడై యెల్లప్పుడును దేవతలను అతిథులను పూజించుచే వేదాధ్యయన నిరతులై సత్ప్రవర్తనముగలవారే ద్విజబ్రాహ్మణులు. (వీరుదశ

విధబ్రాహ్మణులలోనివారు): చూ, బ్రాహ్మణులు.

ద్విజము. సం. వి. అ. పుం. 1. పక్షి: చూ, పక్షి; 2. దంతము: చూ, పల్లు. 1: 3. పాము: చూ, సర్పము. [1—2.

ద్విజన్మము. సం. వి. న్. పుం: చూ, ద్విజము.

ద్విజన్ముఁడు. సం. వి. న్. పుం 1: చూ, బ్రాహ్మణుఁడు; 2. క్షత్రియుఁడు: చూ, రాయి. 1; 3. కోమటి: చూ, వైశ్యుఁడు.

ద్విజరాజు సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు: చూ, హిమాంశువు; 2. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు; 3. శేషుఁడు: చూ, సర్పము.

ద్విజాతి. సం. వి. ఇ. పుం. 1. పక్షి, పాము లోనగునవి; 2: చూ, బ్రాహ్మణుఁడు.

ద్విజిహ్వము. సం. వి. అ. పుం. పాము: చూ, సర్పము. [సూచకుఁడు.

ద్విజిహ్వుఁడు. సం. విశే. కొండెగాఁడు: చూ,

ద్విజుఁడు. సం. వి. అ. పుం: చూ, ద్విజన్ముఁడు.

ద్వితయము. సం. స, అ. న. 1. జత: చూ, సంగడి. 5; వా. 2: చూ, రెండు.

ద్వితలము. అం: చూ, ఉద్ధితకరణబంధములు.

ద్వితీయ. సం. వి. ఆ. స్త్రీ. 1. పెండ్లాము: చూ, భార్య; 2.=విదియ: చూ, తిథి, తిథులు (చూ, సూర్యేందుసంగమము); విశే. 3. రెండవది.

ద్వితీయకము. అం: చూ, జన్యతాళములు.

ద్వితీయము. అం. 1. లగ్నకారకత్వములలో నొకటి. (ధనము, వాక్కు, కుటుంబ, ముఖ, నేత్ర, భోజన, జిహ్వా, ఆగ్రహ, దాతృత్వ, విద్యా, వినయ, బంగార, మారక, సత్య, అనృత, లోభములు): చూ, లగ్నకారకత్వములు; 2: చూ, అసంహత వ్యూహములు.

ద్వితీయాకృతము. సం. విశే: చూ, ద్విగుణాకృతము.

ద్వితీయాతత్పురుషము. పా. విగ్రహమునందు మొదటి పదము ద్వితీయావిభక్తియందుండెనేని ద్వితీయాతత్పురుషము.

ద్వితీయావిభక్తి. అం. ని-ను-ల, కూర్చి-గుఱించి-గుఱించి: చూ, విభక్తులు.

ద్వితీయుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, పుత్రుఁడు. 1; విశే.2. రెండవవాఁడు.

ద్వితీయోత్థము. అం: చూ, క్రియాచతుష్టయము.

ద్విత్వము. పా. ఏకవిధమైన హల్లులకూడిక.

ద్విదేహుఁడు. సం. వి. అ. పుం. గణపతి: చూ, వినాయకుఁడు. 1. [చూ, వస్త్రము.

ద్విపటము. సం. వి. అ. న. కప్పడు దుప్పటి:

ద్విపటి. సం.వి.ఈ. స్త్రీ.=దుప్పటము—పై—

ద్విపద. పా. 1. ఒకానొకపద్యభేదము. మూఁడు ఇంద్రగణములు, తుదిసూర్యగణము. మూఁడవగణాదినియతి (రెండుపాదములొ.): చూ, వృత్తము. 1; 2. చిత్రకవిత్వములలో నొకటి: చూ, వృత్తము. 1; 3. కావ్యలక్షణమున.-అసంఖ్యాబద్ధములలో నొకటి: చూ, అసంఖ్యాబద్ధము. [ఏనుఁగు: చూ, హస్తి.

ద్విపము. సం. వి. అ. పుం. రెంటఁద్రావుడు,

ద్విపలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, ఇరుపలము.

ద్విపాదపశువు. జా. పనికిమాలినవాఁడు.

ద్విపాద్యము. సం. వి. అ. పుం. తగినదండుగకంటె రెట్టింపుదండుగ: చూ, సేగి.

ద్విప్రాస. పా: చూ, త్రిప్రాస.

ద్విబీజదళములు. పా. ౧. లెగుమినములు.—కంది, సెనగ, పెసర, చిక్కుడు, లూసర్న మొ; ౨. యూఫోర్బియేసులు.-ఆముదము, కఱ్ఱపెండలము, పెద్దఉసిరిక, చెముడు, క్రోటనులు మొ; 3. పెడాలినములు.—నువ్వు; ౪. కంపోజిటములు.—కుసుంబా, చేమంతి, బంతి, సెట్యూసు మొ; ౫. క్రూసిఫరములు.—ఆవ, కాబేజీ, ముల్లంగి; ౬. మాల్వేసములు.—ప్రత్తి, బెండ, గోఁగు,

౭. సొలనేసములు.—పొగాకు, ఉరలగడ్డ, వంగ, మిర్చి, మొ; ౮. అంబెలిఫరములు.—ధనియము, జీలకఱ్ఱ; ౯. కూకర్బిటములు.—గుమ్మడి, కాఁకర, ఆనబ, పొట్ల, బీఱ; ౧౦ అనాకార్డినములు.—మామిడి, జీడిమామిడి (చూ, ఏకబీజదళము, ఏక-ద్విబీజదళ వృక్షములు, గుంజోకాయలు)

ద్విభల్లకము. అం: చూ, బాణాగ్రములు.

ద్విభాషి. సం. వి. న్. పుం.=తుపాసి-దుబాసి. రెండుభాషలు తెలిసినవాఁడు.

ద్విముఖాహి. సం. వి. ఇ. స్త్రీ. రెండుతలల పాము: చూ, సర్పము. [యాతిగుఁడు.

ద్వియాతిగుఁడు. సం. వి. అ. పుం: చూ, ద్వ

ద్విరదగతి. పా. నవవిధరగడలలో నొకటి (ఇరువదిమాత్రలుగలిగి పదునొకండవ మాత్రయే యతిగాఁగల వృత్తము): చూ, రగడ (చూ, వృత్తము. 1.)

ద్విరదము. సం. వి. అ. పుం: చూ, ద్విపము.

ద్విరసనము. సం. వి. అ. పుం: చూ, ద్విముఖాహి. [భ్రమరము.

ద్విరేఫము. సం. వి. అ. పుం. తుమ్మెద: చూ,

ద్విలవణములు. అం: చూ, లవణములు.

ద్వివార్షికములు. పా. దుంపజాతిలోనివి: చూ, ఏకవార్షికములు. (చూ, గుంజోకాయలు.)

ద్వివిదారణపుటకఫలము. పా. రెండువైపులను పగులుకాయ (చిక్కుడు, అలచేంద మొ): చూ, గుంజోకాయలు.

ద్విషత్తు. సం. వి. త్. పుం. (రూ-ద్విషంతుఁడు-ద్విషదుఁడు- ద్విషుఁడు-ద్వేషణుఁడు) పగవాఁడు: చూ, శత్రువు.

ద్విషుఁడు. సం.వి. అ. ష్. పుం.—పై.—

ద్విసీత్యము. సం. విణ. రెండుచాళ్లుదున్నినది (పొలము): చూ, భూమి. 1.

ద్విహల్యము. సం. విణ.—పై.—

ద్విహాయని. సం. వి. ఈ. స్త్రీ. రెండేండ్లప్రాయముగల పెయ్య (ఇట్లు ద్వివర్ష. అ.స్త్రీ.): చూ, ధేనువు.

ద్విస్వరయుక్తరాగములు. అం. గాధికములు: చూ, రాగములు.

## ద్వీ

ద్వీపము. సం. వి. అ. పుం. 1. పులితోలు: చూ, జెరడు; పుం, న. 2.=దీవి: చూ, లంక. 1.

ద్వీపములు. అం. జంబు, ప్లక్ష, కుశ, క్రౌంచ, శాక, శాల్మలి, పుష్కరద్వీపములు (7)

ద్వీపవతి. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు: చూ, నది.

ద్వీపి. సం. వి. న్. పుం. 1. పులి: చూ, శార్దూలము. 1; 2.=సివ్వి. చిఱుతపులి: చూ, శార్దూలము. 1; 3. కడలి: చూ, సముద్రము.

## ద్వే

ద్వేషణుఁడు. సం. వి. అ. పుం: చూ, ద్విషత్తు.

ద్వేషము. సం. వి. అ. పుం.=దేసము, పగ: చూ, విరోధము. 1.

ద్వేషి. సం. విణ. (న్. ఈ.న్): చూ, ద్విషత్తు:

ద్వేషించే. సం. అ. క్రి: చూ, విరోధించే.

ద్వేష్ట. సం. విణ. (ద్వేషించువాఁడు): చూ, ద్విషత్తు.

ద్వేష్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, ద్విషత్తు; విణ. 2. పగఁగొనఁదగినవాఁడు: చూ, ద్విషత్తు.

## ద్వ్య

ద్వ్యక్షరము. అం: చూ, శబ్దాలంకారములు. (చూ, హేతువు. 2.)

ద్వ్యక్షరి. అం. —పై.—

ద్వ్యష్టము. సం. వి. అ. న. రాగి: చూ, లోహము. 1.

## ద్వై

ద్వైతము. సం. వి. అ. న. 1. ఒకానొకవనము: చూ, విపినము; వా. 2. జెత: చూ, సంగడి.5; అం. 3. మతత్రయమునందొకటి. (జీవాత్మ పరమాత్మలకు భేదము చెప్పెడి యొక మతము) చూ, మతములు. (చూ, త్రయము)

ద్వైధము. అం. (భేదము) షడ్గుణములలో నొకటి. (ఇదిత్రివిధము.— బలవంతులగు నిద్దఱుశత్రువులనడుమ నుండెడువాఁడు వారిరువురతో ప్రత్యేకముగా నీ వాఁడ నని చెప్పుట, అందొకనితో సంధిచేసుకొనుట, ఒకనితోకలహించుట): చూ, గుణములు.3.

ద్వైధీభావము. అం.—పై.—

ద్వైధీభావద్వయము. అం. స్వతంత్రము, పరతంత్రము.(2)

ద్వైపము. సం. విణ. 1.ద్వీపిచర్మముచే కప్పఁబడినది. (రథము) : చూ, శకటము. 1; 2. ద్వీపిసంబంధమైనది; 3. ద్వీపసంబంధమైనది. [వ్యాసుఁడు.

ద్వైపాయనుఁడు. సం. వి. అ. పుం: చూ,

ద్వైమాతురుఁడు. సం. వి. అ.పుం. 1. గణపతి: చూ, వినాయకుఁడు. 1: 2. జరాసంధుఁడు: చూ, బార్హద్రథి.

## ధ

ధ. ఒకయక్షరము. (వ్యాకరణవిషయము.— శబ్దాదియందున్న అక్షరములు "త" లుగాని "ధ" లుగావు. ఉదా.—ధనము, ధాన్యము మొ: సజాతీయ ద్విత్వములలో "అశ్వత్థ, అశ్వత్థామ, ఉత్థానము, ఉత్థితము" తప్పఁ దక్కినవి "ధ" లు గాని "త" లు కావు. ఉదా.—బద్ధము, రుద్ధము, యుద్ధము, సన్నద్ధము మొ.)

ధగిడిమియ్యా. వా. వి. అడ్డుగాకూర్చుండుట.

ధగిడీ. వా. వి. నీచురాలు.

ధట. సం. వి. ఆ. స్త్రీ.=వణ. వణఁకు: చూ, లోలము. [చూ, త్రాసు.

ధటము. సం. వి. అ. పుం. కొయ్యత్రాసు:

ధటి. సం. వి. ఈ. స్త్రీ. 1.=పట్టి: చూ, వస్త్రము; 2. గోఁచి: చూ, జొట్టము.

ధటిని. సం. వి. ఈ. స్త్రీ. నూలిమొలత్రాడు: చూ, సూత్రము. 1.

ధట్టి. సం. వి. ఆ. స్త్రీ. దండు: చూ, సేన. 1.

ధట్టము. సం. వి. అ. పుం.=తెట్టు: చూ, సమూహము.

ధనంజయము. సం. వి. అ. పుం. 1. ఒకానొక ఉపవాయువు (శవశరీరప్రవర్తమానవాయువు): చూ, వాయువు; 2. ఒకజాతిపాము: చూ, సర్పము; 3: చూ, మద్ది. *

ధనంజయుఁడు. సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1; 2. అగ్ని: చూ, వహ్ని. 1. [స్వాహా. 2.

ధనందద. సం. వి. ఆ. స్త్రీ. బౌద్ధదేవి: చూ,

ధనకేలుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు. [(3): చూ, త్రయము.

ధనగతులు. అం. దానము, భోగము, నాశము

ధనగ్రాహకుఁడు. సం. విణ. అప్పుపుచ్చుకొనువాఁడు: అధమర్ణుఁడు, ఋణగ్రస్తుఁడు,

ఋణి, ఋణికుఁడు, ఖాతకుఁడు-ఖాదకుఁ
డు. (తె. ప్ర.—అప్పులకాఁడు, అప్పుల
పోతు, అరవరి-అరువరి. [ెౌంగ. 4.

ధనదాయాదులు. అం. ధర్మము, అగ్ని, రాజు,

ధనదుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు:
చూ, శ్రీదుఁడు; విణ. 2. దాత: చూ, వదా
న్యుఁడు.

ధనధాన్యము. అం. 1: చూ, శస్త్రములు; వా.
2. సొమ్మున్ను ధాన్యమున్ను " ధనధా
న్యాభివృద్ధిరస్తు." (ధనధాన్యాదులు)

ధననిక్షేపము. అం: చూ, సప్తసంతానములు.

ధనమదము. అం: చూ, అర్థమదము.

ధనము. సం. వి. అ. న. 1.=దనము: చూ,
విత్తము 2. ఆవులమంద: చూ, ధేనువు;
3 =దనియము. కొతిమెర (ఇట్లు ధనీ-
ధనిక-ధనికా-ధానా-ధానక- ధానేయక-
ధానేయకా-ధాన్య-ధాన్యాక- ధన్యాక-
ధన్యా-దానీ-దానీక: చూ,వితున్నకము.1;
పా. 4. దీనికి ఉపమానము.—కుబేరుఁ
డు; అం. 5: చూ, అష్టైశ్వర్యములు, ఐశ్వ
ర్యములు; వా. వి. 6. పశుధనము.

ధనముకొల్లపోవుట. అం: చూ, నష్టములు.

ధనవంతుఁడు. సం. విణ. అచ్చేకుప్ప: చూ,
సంపన్నుఁడు. [ఋణవిద్యుత్తు.)

ధనవిద్యుత్తు. పా. అనుకూలవిద్యుత్తు (చూ,

ధనవృద్ధులు. అం. కాయికవృద్ధి, కాలికవృద్ధి,
కారితవృద్ధి, చక్రవృద్ధి. (4)

ధనహారి. సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లకచోర
ము *: చూ, షడ్గ్రంథ; 2: చూ, బలుర
క్కెస *. [చూ, శ్రీదుఁడు.

ధనాధిపుఁడు. సం. వి. అ. పుం. పైఁడికోఁడు:

ధనాపహారము. అం: చూ, వింశతివిగ్రహములు.

ధని. సం. విణ. (న్. ఈ. న్.) రూ- ధని
కుఁడు. చూ, సంపన్నుఁడు.

ధనిక. సం. వి. ఆ. స్త్రీ. 1. మంచి ఆఁడుది:
చూ, స్త్రీ; 2. యౌవనముగల ఆఁడుది:
చూ, స్త్రీ. [ధనము. 3

ధనికము. సం. వి. అ. పుం.=దనియాలు: చూ,

ధనికుఁడు. సం. విణ. 1: చూ, రూ- ధని;
2: చూ, సజ్జనుఁడు; 3: అప్పులవాఁడు.

ధనియము. వా. సం. వి. అ. పుం. = దనియ
ము: చూ, ధనము. 3.

ధనిష్ఠ. అం: చూ, నక్షత్రము. 1.

ధనుఃపటము. సం. వి. అ. పుం. (రూ-పటము-
ధనువు) మోరటి *: చూ, పేరింకణము.

ధనురూర్ధ్వాధరభాగనిర్ణయము. అం : చూ,
పరిమేయములు.

ధనుర్ధ్వయనామోద్దేశము. అం.—పై.—

ధనుర్ధరుఁడు. సం. విణ: చూ, విలుకాఁడు.

ధనుర్ధారి. సం. విణ: చూ, దుసెదారి.

ధనుర్నిర్మాణాదివిశేషము. అం: చూ, పరిమే
యములు. [ములు.

ధనుర్బంధము. అం: చూ, ఉత్తానకగణబంధ

ధనుర్విద్యావిలాసము. అం: చూ, ధనుర్వేదము.

ధనుర్వేదము. అం. ఉపవేదములు 4 లో నొకటి.
(ఇది విల్లు మొదలగువానియొక్క ధార
ణము గ్రహణము ఆకర్షణము బాణసంధా
నము బాణవిసర్జనము మొదలగు క్రియలను
బోధించును. దీనికి ధనుర్విద్యా విలాస
మనియు వాడుకకలదు:) (చూ, ఉపవేద
ములు, ఉపవిద్యలు.)

ధనుర్వేదాంగములు. అం. చారి, స్థాన, న్యాస,
పరివిచార, సౌష్ఠవ, కరణ, వ్యాయామ,
మండల, గతి, ఆసనములు. (10)

ధనువు. సం. వి. స్. పుం, న. (రూ-ధనుస్సు-
ధన్వము.) 1. విల్లు: చూ, బాణము. 1;
2. నాలుగు మూరలకొలఁది; పుం. 3. మో
రటి *: చూ, పేరింకణము; విణ. 4: చూ,

విలుకాఁడు; అం. 5. పండ్రెండు రాసులలో నొకటి: చూ, రాసులు; 6: చూ, కార్ముకము.
ధనుశ్శరపూజాప్రయోజనము. అం: చూ, ప్రమేయములు.
ధనుశ్శ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. చాఁగ*: చూ, స్రవ.
ధనుష్మంతుఁడు. సం. విణ. (త్. ఈ. త్): చూ, విలుకాఁడు.
ధనుస్సు: చూ, రూ-ధనువు.
ధనూరాకర్షణ కాలలోపన్యాసము. అం: చూ, ప్రమేయములు.
ధన్ననొప్పె తెల్రిబ్రాహ్మణులు. అం: చూ, కప్రారియెబ్రాహ్మణులు.(చూ, బ్రాహ్మణులు.)
ధన్య. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి; 2. ఉపమాత: చూ, దాది; (చూ, మాత. 1.). 3.=దనియము: చూ, ధనము. 3; విణ. 4. ధన్యురాలు:చూ, స్త్రీ.
ధన్యాసి. అం: చూ, రాగాంగములు.
ధన్యుఁడు. సం. విణ: చూ, సుకృతి.
ధన్వంతరము. సం. వి. అ. న: చూ, వింటిపట్టు.
ధన్వంతరి. సం. వి. ఇ. పుం. 1. దేవవైద్యుఁడు: చూ, వైద్యుఁడు (చూ, ఉపవిద్యలు); 2: చూ, సూర్యుఁడు, 3: చూ, శివుఁడు.
ధన్వము. సం. వి. న్. న. 1. మెట్టనేల: చూ, భూమి. 1; 2. విల్లు: చూ, రూ-ధనువు. 1; పుం. 3. నిర్జలభూమి: చూ, భూమి. 1.
ధన్వయాసము. సం. వి. అ. పుం. తీఁటకసింద*: చూ, సముద్రాంత.
ధన్వి. సం. వి. న్. పుం. 1. ఏఱుమద్ది*: చూ, మద్ది; 2. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1; విణ. 3: చూ, విలుకాఁడు; 4: చూ, సమర్థుఁడు; 5=దణి: చూ, సైనికుఁడు.
ధమనము. సం. వి. అ. పుం. కిక్కసకసవు: చూ, తృణము. 1.
ధమని. సం. వి. ఈ. స్త్రీ. 1. నాడి: చూ, నరము. 1; 2. నఖమనెడు గంధద్రవ్యము: చూ, రాజార్హము; 3: చూ, మెడ; 4. అగసాలెవాని గొట్టము; 5. సువ్వెగుత్తిక*: చూ, రాజార్హము; పా. 6. శుద్ధరక్తవాహిని, (ధమనులు.—యకృద్ధమని, పుప్పుసధమని, ధమనిప్రాహము. వై.)
ధమనుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; విణ. 2. కొలిమిత్తిసూఁదు వాఁడు; 3. క్రూరుఁడు: చూ, నిర్దయుఁడు.
ధమనులు. అం. బొడ్డును ఆశ్రయించి యుండెడి రసవాహినులను బోలువాడులు. వాతమును పూరించు నట్టులఁ జేయుటచేనవి ధమను లనఁబడును.(౧౦ అధోగాములు ౧౦ ఊర్ధ్వగాములు ౪౦ తిర్యక్కుగఁ బ్రసరించునవిగ నుండును.) (చూ, ధమని. 6.)
ధమ్మిల్లము. సం. వి. అ. పుం. రూ-ధమ్మిల్లము. కొప్పు: చూ, వేనలి.
ధమ్మిల్లము. సం. వి. అ. పుం.—పై.—
ధర. సం. వి. ఆ. స్త్రీ. 1.(రూ-ధరణి-ధారణి-ధరుశి-ధారుణి) నేల: చూ, భూమి. 1; 2. జరాయువు: చూ, మావి. 2; 3: చూ, మెదడు; వా. 4.=దర: చూ, వెల. 1.
ధరణము. సం. వి. అ. న. 1. ధరించుట: చూ, పెట్టుకోలు; 2:=చూ, దరణము.
ధరణా. వా. వి. సొమ్ము ఇమ్మని కూర్చుండుట.
ధరణి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. నేల: చూ, ధర. 1; పా. 2. ఒకానొకవృత్తము. (మొదటిపాదము పండ్రెండవదగు జగతీ ఛందస్సునందలి తోటకవృత్తచ్ఛాయను, కడమమూఁడుచరణములును కవికల్పితములై నడచును.) అప్ప. 4, ఆ. 205: చూ, వృత్తము. 1.
ధరణీధరగతి. పా. ఒకానొకవృత్తము. ఒక్కొక్కపాదమునందు న, న, న, న, న, న, న, న గురువులు గలిగి ఎనిమిదింటఁ బదునాఱింట యతిగల పంచవింశచ్ఛందస్సునందుద్భవించిన వృత్తము: చూ, వృత్తము. 1.

ధరణీకందము. సం. వి. అ. పుం. పాటికంద*: చూ, సూరణము.

ధరణీధరము. సం. వి. అ. పుం. కొండ, నేల తాల్పు: చూ, పర్వతము.

ధరణీధరుఁడు. సం. వి. అ. పుం. 1. పుడమిరా: చూ, విష్ణువు. 1; 2. శేషుఁడు: చూ, సర్పము; 3. రాజు: చూ, రాజు. 1.

ధరణీప్లవము. సం. వి. అ. న: చూ, సముద్రము.

ధరణీశ్వరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, ధరణీధరుఁడు. 3; 2: చూ, శివుఁడు.

ధరము. సం. వి. అ. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. తాఁబేటి ఱేఁడు; 3: చూ, ప్రత్తి; 4.=దర: చూ, ధర. 4.

ధరాధరము. సం. వి. అ. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. తాఁబేలు: చూ, వృత్తము. 4. [చూ, బ్రాహ్మణుఁడు.

ధరామరుఁడు. సం. వి. అ. పుం. నేలవేలుపు:

ధరాపతు. వా. వి. హామీసొమ్ము. [ణించే 2.

ధరించే. సం. స. క్రి. తాల్చు: చూ, సావ

ధరిత్రి. సం. వి. ఈ. స్త్రీ. రూ-ధారయిత్రి. నేల: చూ, భూమి. 1.

ధర్త. సం. విశ. ధరించేవాఁడు. [హితము. 2.

ధర్తవ్యము. సం. విశ. ధరింపఁదగినది: చూ,

ధర్మకర్త. పా. ఆలయములు సత్రములులోనగు వానియందలి కార్యనిర్వాహకాధ్యక్షుఁడు.

ధర్మకాయుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు. 1. [(ధర్మచక్షువు)

ధర్మచక్షుఁడు. సం. వి. అ. పుం. —పై.—

ధర్మచింత. సం. వి. ఆ. స్త్రీ. ధర్మమును చింతించుట: ఉపాధి.

ధర్మజ్ఞుఁడు. సం. విశ. ధర్మము నెఱిఁగినవాఁడు.

ధర్మదాత. వా. సం. విశ. ధర్మమంటే బుద్ధి నిలిపినవాఁడు, ఎల్లప్పుడును ధర్మము చేయువాఁడు.

ధర్మదేవతకు పాదములు. అం. అహింస, సత్యము, దయ, శాంతి. (4)

ధర్మద్రవి. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగ: చూ, నది. [కాయుఁడు.

ధర్మధాతువు. సం. వి. ఉ. పుం; చూ, ధర్మ

ధర్మధ్వజి. సం. వి. న్. పుం: చూ, తాఁటదమ్ముఁడు.

ధర్మపత్ని. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడిన పెండ్లాము: చూ, భార్య.

ధర్మపాశము. అం. (కాలపాశము, వరుణపాశము) అస్త్రములు 50 లో నొకటి: చూ, అస్త్రములు. (చూ, బాణము. 1.)

ధర్మపుత్రుఁడు. సం. వి. అ. పుం: చూ, అజమీఢుఁడు.

ధర్మపురి. అం: చూ, క్షేత్రములు.

ధర్మము. సం. వి. అ. పుం, న. 1. పుణ్యము. రూ-ధర్మువు: చూ, సుకృతము. 1; 2.=దమ్మము-దరుమము. న్యాయము: చూ, సత్యము. 1; 3. పోలిక, సమత్వము: చూ, సామ్యము; 4. స్వగత్మము: చూ, స్వభావము; 5. ఆచారము: చూ, వర్తనము. 1; 6: చూ, అహింస; 7. వేదోక్తవిధి: చూ, ఉపనిషత్తు. 2; 8. వేదాంతము: చూ, ఉపనిషత్తు 1; 9. క్రతువు: చూ, యజ్ఞము, పుం. 10. విల్లు: చూ, బాణము. 1; పా. 11. దీనికి ఉపమానములు.— ధర్మరాజు, యమధర్మరాజు; అం. 12. మీమాంసాదులు 4 లో నొకటి: చూ, ఉపాంగము. 5; 13: చూ, పురుషార్థములు

ధర్మములు. అం. ధర్మశాస్త్రములోనివి.—జాతిధర్మములు, దేశజధర్మములు, కులధర్మములు, గుణధర్మములు, ఆపద్ధర్మములు (విపద్ధర్మములు) (5)

ధర్మరాజు. సం. వి. అ. పుం. 1. పాండురాజు పెద్దకొడుకు: చూ, యుధిష్ఠిరుఁడు; 2: చూ,

యముఁడు; 3. బుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁ
డు. 1. [శివుఁడు.
ధర్మవాహనుఁడు. సం. వి. అ. పుం: చూ,
ధర్మశాస్త్రము. అం. శాస్త్రములలో నొకటి.
(ధర్మము అనఁగా యజమానుని మనస్సహి
తాత్మయందు సంస్కారరూపమున ధరింపఁ
బడు గుణమనుట. దానికి సాధనముగ శ్రుతి
స్మృతులచేత విధింపఁబడిన క్రియకూడ
ధర్మమనఁబడును. బ్రహ్మ హృదయములో
నుండి వినిపించిన శ్రుతుల తాత్పర్యమునకు
విరోధము రాకుండఁగ తనకు విధేయులగు
ప్రధానులవంటిస్వాయంభువమనువు మొదలు
గాఁగల18గురుఋషులహృదయములలోనుండి
స్మరింపఁజేసిన గ్రంథములు స్మృతులనియును
ధర్మసంహితలనియును వాటిననుసరించి కొం
దఱు మునులు స్మరించినవి ఉపస్మృతులని
యును వాడఁబడుచున్నవి. మూలస్మృతులు=
స్వాయంభువాది (చూ, స్మృతులు) స్మృతు
లుపుట్టినవి. ఇట్టి స్మృతులను ఉపస్మృతులను
అనుసరించి పురాణములందు జరిగిన దేవతా
సంవాదఋషి సంవాదవాక్యములను ఈస్మృ
తులకు మూలభూతములైన ప్రతివాక్యము
లను బాగుగ పరిశీలించి కమలాకరుఁడు
మొదలగువారు నిర్ణయసింధువు, ధర్మప్ర
వృత్తి, స్మృత్యర్థసారము, హేమాద్రి, స్మృ
తిరత్నమహోదధి, స్మృతిచంద్రిక, షడశీతి
మొదలగు ననేక స్వతంత్రగ్రంథములు చేసి
యున్నారు. వ్యాఖ్యానములు.— మనుస్మృ
తికి కుల్లూక భట్టీయము, యాజ్ఞవల్క్య
స్మృతికి విజ్ఞానేశ్వరీయము— సరస్వతీ
విలాసము, పరాశరస్మృతికి పరాశర మాధ
వీయము, అపస్తంబ స్మృతికి ఉజ్జ్వలదత్తీ
యము ఈరీతిని తక్కిన స్మృతులకును పుట్టి
యున్నవి. ప్రతిస్మృతియందును ఆచార-
వ్యవహార-ప్రాయశ్చిత్త కాండములుండును.
ఇత్యాది. (చూ, వ్యవహారపదములు, ధర్మ
ములు, శాస్త్రములు. స్మృతులు)
ధర్మసంహిత. సం. వి. ఆ. స్త్రీ. మన్వాదిధర్మ
శాస్త్రము, స్మృతి: చూ, ధర్మశాస్త్రము.
ధర్మాత్ముఁడు, సం. విశే. న్: చూ, సుకృతి.
ధర్మాధికరణము. సం. వి. అ. న. న్యాయవిచా
రణస్థలము: చూ, సభ. 2.
ధర్మాధికృతుఁడు. సం. వి. అ. పుం. న్యాయము
విచారించువాఁడు: చూ, న్యాయాధికారి.
ధర్మాసనము. సం. వి. అ. న. ధర్మాధికారి
కూర్చుండు పీఠము: చూ, పీఁట.
ధర్మి. సం. విశే. (న్. ఈ. న్.) ధర్మముగలది.
ధర్మితము. సం. వి. అ. న. రతి: చూ, సం
యోగము.
ధర్ముఁడు. సం. వి. అ. పుం. 1: చూ, యముఁ
డు; 2: చూ, సోమయాజి. 1; 3. ఒకవసు
వు: చూ, వసువులు. [ర్మము. 1.
ధర్మువు. సం. వి. ఉ. పుం: చూ, రూ-ధ
ధర్మ్యము. సం. విశే. ధర్మమువలన తొలఁగనిది.
ధర్షణము. సం. వి.అ. న. 1: చూ, పరిహాసము;
2. ధర్షించుట. [ఱంకులాఁడి.
ధర్షణి. సం. వి. ఈ. స్త్రీ. రూ-చర్షణి: చూ,
ధర్షించు. సం. స. క్రి. 1. తిరస్కరించు: చూ,
భంగించు; 2. ధర్షణముచేయు.
ధవము. సం. వి. అ. పుం. 1. ఉమ్మెత్త*:
చూ, హాలాపుష్పము; 2. చేండ్ర*: చూ,
నెలిచేండ్ర.
ధవళ. సం. వి. ఆ. స్త్రీ. ఆవు: చూ, ధేనువు.
ధవళకైరవము. సం. వి. అ. న.=తెల్లగలువ*:
చూ, పద్మము. 1. [చూ, శుక్రుఁడు. 1.
ధవళగ్రహము. సం. వి. అ. పుం.=తెలిగాము:
ధవళపక్షము. సం. వి. అ. పుం.=తెలిపక్కము:
చూ, పక్షము. 1. [పిట్ట: చూ, హంస.
ధవళపిత్సన్(న్ను). సం. వి. న్. పుం.=తెలి

ధవళము. సం. వి. అ. పుం. 1.=తెలుపు. రూ-ధవళి: చూ, వర్ణము. 6; 2. ఆఁబోతు:చూ, వృషభము. 1; విణ. 3. తెల్లనిది: చూ, వర్ణము. 6; 4. చేక్కనిది: చూ, హృద్యము; పా. 5. ఒకానొకవృత్తము:చూ,వృత్తము.1.

ధవళములు. వా. వై. వి. బ. ఒకరకముపాట: చూ, స్వరము. 2. [చూ, సింహము.

ధవళమృగము. సం. వి. అ. పుం.=తెలిమెకము:

ధవళిమ. సం. వి. న్. పుం. = తెలుపు. రూ-ధవళిమము: చూ, వర్ణము. 6.

ధవళిమము. సం. వి. అ. పుం.= —పై.—

ధవిత్రము. సం. వి. అ. న. యాగమునందు అగ్నిని ప్రజ్వలింపఁజేయుటకు కృష్ణాజినముతో చేయఁబడిన విసనకఱ్ఱ. యాగమునందు ఉష్ణపదార్థమందుఁగల యుష్ణత్వమును చల్లార్చుటకొఱకు కృష్ణాజినముతో చేయఁబడిన విసన కఱ్ఱ. (అని కొందఱు): చూ, సురటి.

ధవుఁడు. సం. వి. అ. పుం. 1. పెనిమిటి:చూ, భర్త. 1; 2. రాజు:చూ, రాజు. 1; 3:చూ, మనుష్యుఁడు.

## ధా

ధాటి. సం. వి. ఈ. స్త్రీ. 1=దాడి. దండయాత్ర: చూ, యుద్ధము; 2.=దాఁటు. దండు: చూ, సేన 1; వా. 3. ధైర్యము; 4. శక్తి. "నీధాటికి నిలువలేరు."

ధాణు. అం: చూ, విసరులు.

ధాణుకపాలు. అం.—పై.—

ధాణుధాక. అం.—పై.—

ధాణుధారు. అం —పై.—

ధాత. సం. వి. ఋ. పుం. 1=తాత. నలువ: చూ, బ్రహ్మ. 1; విణ. 2. ధరించువాఁడు; 3: చూ, రక్షకుఁడు; అం 4. ఆదిత్యులు 12 లోనొకఁడు: చూ, ఆదిత్యులు; 5.(రూ-ధాతు-ధాతృ):చూ,సంవత్సరములు.

ధాతకి. సం. వి. ఈ. స్త్రీ. ఆరె*: చూ, సుభిక్ష.

ధాతుపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ.—పై—

ధాతుభృత్తు. సం. వి. త్. పుం. కొండ: చూ, పర్వతము. [చూ, రసవాది.

ధాతువాది. సం. వి. న్. పుం. కారంధమి:

ధాతువిచక్షణత్వము. అం: చూ, సుగుణములు.

ధాతువు. సం. వి. ఉ. పుం. 1. వాతములో నగునది. (వాత, పిత్త, శ్లేష్మములు అను నాడులు); 2. వసలోనగునది. (వస, అసృక్కు, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్లము అని ఇవి యేడు. పక్షాంతరమున రోమత్వఙ్మాంసాస్థిస్నాయు మజ్జాప్రాణములు); 3. మణిశిలలోనగు శిలావికారము; 4.=జాజువు. కావి, గైరిక ధాతువు: చూ, వర్ణము. 6; 5. పృథివిలోనగునది (చూ, భూతములు); 6. శబ్దములో నగునది: (చూ, గుణములు); 7. త్వక్కులోనగునది (చూ, ఇంద్రియములు); 8. భూధాతువులో నగునది; 9. క్రియ: (చూ, ధాతువులు. 3, క్రియ, క్రియలు); పా. 10. కణసంహతి. (కణసమితి; కణజాలము; ఘటకధాతువు; పేశీజాలము, పేశీసంఘాతము).

ధాతువులు. అం. 1. శల్యములు, మాంసము, శోణితము, చర్మము, మెదడు, మజ్జము, శుక్లము (7); 2. దశవిధధాతువులు.—భ్వాది, అదాది, జుహోత్యాది, దివాది, స్వాది, తుదాది, రుధాది, తనాది, క్ర్యాది, చురాది (10); 3. అకర్మకములు (శ్లో. వృద్ధిక్షయభయ జీవితమరణం లజ్జాసత్తాస్థితి జాగరణం। శయన క్రీడారుచి దీప్త్యర్థంధాతుగణంత మకర్మకమాహుః.), సకర్మకములు

(పూర్వోక్త అకర్మక భిన్న ధాతువులు); 4. (లడాదులు) లట్-లిట్-లృట్-లుట్-లేట్-లోట్-లఙ్-లిఙ్-లుఙ్-లృఙ్. (ఇందు లేట్ వేద సంబంధము) (10); అం.5. బంగారు, వెండి, రాగి,వంగము, సీసము, యశదము, లోహము (7): చూ, లోహము. 1. [ చూ, రాయి.

ధాతూపలము. సం. వి. అ. వ. జేగురురాయి,

ధాత్రి. సం. వి. ఈ. (స్త్రీ). 1. నేల: చూ, భూమి. 1; 2.=దాది. ఉపమాత: చూ, దాది (చూ, మాత. 1); 3. తల్లి: చూ, మాత. 1; 4. ఉసిరిక *: చూ, శ్రీఫలి; విణ. 5. ధరించునది: చూ, హితము. 2; 6. ధరింపంజేయునది: చూ, హితము. 2.

ధాత్రేయి. సం. వి. ఈ. (స్త్రీ). 1. నేల: చూ, భూమి. 1; అం. 2. నాయికలకు సహాయురాలు: చూ, నాయికలు.

ధాన. సం. వి. ఆ. (స్త్రీ). 1.=దనియాలు *: చూ, ధనము. 3; 2. ముకుళము: చూ, మొగ్గ. 1; బ. 3: బొరుగులు-రూ-బొరువులు-బోరులు.

ధానుష్కుఁడు. సం. విణ: చూ, విలుకాఁడు.

ధాన్యకృతి. అం: చూ, క్రియాంగములు: (చూ, అంగము. 9.)

ధాన్యపంచకము. అం. మారేడు పిందెలు, వట్టివేరు, దనియాలు, శొంఠి,తుంగముస్తెలు.(5).

ధాన్యము. సం. వి. అ. న. వడ్లు. (ప. పరి): అక్షతలు, ఛద్మము, తండులీయము, వ్రీహి, స్తంబకరి. (తె. ప).—కొలుచు, వడ్లు. (చూ, స్తంబకరి); ధాన్యవిశేషములు.—అపసరదార్లు, ఆతపనీయము, ఆర్య, ఆశువు, ఈశ్వరప్రియములు, ఓడిక, కురువిందము, ఖండికము, ఖర్జూరము, గౌరము, పతంగము, పారిజాతము, మదనగంధులు, మన్మథబాణాలు, మల్లెశ్రీగంధులు, మోహనప్రసరులు, రత్నసరులు, రామబాణాలు, రామసాగరములు, హాయనము.(తె.ప).—అక్కాళ్ళు, అట్రికడాలు-అట్రిగడములు-అట్రిగడలు, అలుగురాజనములు, ఆకుపన్నములు, ఆరుగలు-ఆరెసన్లు, ఇప్పపూరాజనములు, ఉద్దులు, ఊదరలు, ఎద్దుకన్నులవంకెలు, ఎఱ్ఱడాలు, ఏనుగుకొమ్ములు, ఏలికిరాజనములు, ఒడివడిహార్లు, కంటుసరులు, కంబులు, కటికసరులు, కన్నెసరులు, కప్పురబోగులు, కస్తురిపట్టియలు-కస్తూరిపట్టెలు, కస్తూరినిగరాలు, కాకిరెక్కలు, కురవడాలు, కేసరులు, కొండజొన్నలు, కోడిబుడమలు, కోదండరామములు, కేవ్రిడి, గంగాజలంబులు, గందసరులు, గంబూరరాజనాలు, గరుడసరులు, గవ్వసరులు, గాజకెప్పెరలు, గుత్తిమల్లెలు, గుత్తుబుగుత్తులు,గుత్తులు, గొజ్జంగిబ్రాలు, గొబ్బికాయలు, గొలిపెలు, గోరురాజనాలు,గోరికుంకుమలు,చెందురువంకలు-చెంద్రవంకలు-చెంద్రవంకలు, చిటిముత్తెము, చిలుకముక్కులు, చెనఁగులు-చెన్నఁగులు, చేమపూరాజనములు, జెవలు, జెవ్వాజివంకెలు, జాజిరాజనములు, జిలకఱరాజనములు, జిలమలు, జీనిసరులు, జీనువముక్కులు, జొన్నఁబ్రాలు, జొన్నలు, తావి, తిరువరంగములు, తీఁగమల్లియలు-తీఁగమల్లెలు-తీఁగెమల్లియలు, తీఁగసరులు-తీఁగెసరులు-తీవెసరులు, తుమ్మిపూరాజనాలు, తెల్లచెన్నంగులు, తెల్లబుడమలు, దినసరులు, దెబ్బసరులు, దేవసరులు, నక్కతోఁకబియ్యము, నల్లచెన్నంగులు, నల్లబుడమలు, నల్లయారెలు, నాగమల్లెలు, నీరుకావులు, నెమిలివడ్లు, పగడంపుతీఁగెలు, పచ్చకప్పురపు సరులు, పచ్చగన్నెరు, పచ్చసరులు, పాలకన్ను, పాలమీఁగడలు,

పాసంగు, పిచ్చుకగోళ్లు, పునాసలు, పునాసాటకడాలు, పునుఁగు, పునుఁగురాజనాలు. పులిగోళ్లవంకెలు, పూబాళలు, పూతీకులు, పొంగుపాళ్లు, పొన్నశ్రీరాజనాలు, పోతుగంటరాజనములు, ప్రియాగలు, బంగారుతీఁగెలు, బలరామబోగులు, బలుగుత్తులు, బసంగులు, బారతసేసలు, బాహుపురులు, బీటిసరులు, బుడమలు, బొగడసరులు, మంకెనలు, మండిగండ్రిలు, మణిసరులు, మల్లెలు, మామిడిగుత్తులు, ముత్తెసరులు, ముదుకసరులు, ముద్దుపాళ్లు, మైపాలలు, మొలగులికలు, మోదుగుతోడిమెలు, మోదుగుమాడలు, రణపెండ్లికొడుకులు, రసంగులు, రాజనములు-రాజనాలు, రెడ్డిపాలవంకెలు, రెక్కపాయలు, లత్తుకబొత్తులు, వంకసన్నములు, వంగాకుబుడమలు, వజ్రింపుదళుకులు, వట్టిసరులు, వన్నెపూలు, వరగలు, వాసనరాజనాలు, వెదురుబియ్యము, వెన్నముద్దలు, వెలువడములు, సఁపంగిపూవడ్లు, సంపెఁగలు, సంబావులు, సన్నమండెగలు, సగ్గుబియ్యము, సాలంకలు, సీతాబోగసరులు, సుకబోగులు మొ (చూ, స్తంబకరి), (చూ, సస్యము. 1); ౧. ఆళ్లు.—కుద్రవము-కోద్రవము, కోరదూషము- కోరదుషు, వరకము, వర్షరీరూపము. (తె. ప).—ఆళ్లు, వరగలు; ౨. ఊఁదరలు.—ఉదారము. (తె. ప).—ఊఁదరలు; ౩. ఎండబోసినవడ్లు— (తె. ప).—ఎండుగులు-ఎండువులు; ౪. ఎగురఁబోయనివడ్లరాసి.—(తె. ప).— మండియ- మండె; ౫. ఎడ్లచేనుఁబడఁబడినవడ్లు.—అవసితము.-ఆవసితము.- ఆవసితరి, బుద్ధము; ౬. ఓవరధాన్యము.— కుల్మాషము; ౭. కాయ (పయర) ధాన్యములు.—(తె. ప).—అపరాలు, పయర-పయిగ-పయ్యర-పైర; ౮. కుసుమ.— కుసుంభము-కౌసుమము. (తె. ప).— కుసుమపూరాజనములు.-కుసుమములు- కుసుమలు; ౯. కిచిడి.—(తె. ప).—కిచిడి-కిచ్చడి, పిచికచెంబ, పిచికసన్నవరి; ౧౦. కొఱ్ఱలు.—కంగుణి, కంకువు-కంగువు-క్వంగువు, కాసారము, గౌరి, ప్రియంగువు, ప్రియంగుకము, పీతతండులము. (తె. ప).— కొఱ-కొఱ్ఱ; ౧౧. గంటెలు.— గర్ముత్తు.-(తె. ప.)—కంబు, గంటె, సజ్జ; ౧౨. గడ్డిగలపొల్లువడ్లు.—ఉమాకటము. (తె. ప).—బూగర; ౧౩. గింజెపట్టినవడ్లు. (తుచ్ఛధాన్యము).—కంకపత్రము, కటంగరము-కడంగరము, కటునిష్పావము, కాకయవము, నిష్పావము, బుసము - బుసము. (తె. ప).-ఇనుకు, కట్టు, గల్ల, చింక, తంకర, తప్ప, తప్పకాయ, తబక, తఱక, తలకపొల్లు, తాలు, తూరు, పొల్ల, పొల్లకట్టు, పొల్లుకాయలరాసి; ౧౪. గోదుమలు-గోధూమము, మ్లేచ్ఛభోజనము, సుమనము. (తె. ప).— గోదుమలు; ౧౫. అడవిగోదుమలు.— కుశిక, క్షుద్ర, గంధవిహ్వలము, గవేడువు-గవేదుక-గవేదుకము - గవేదువు-గవేదువు-గవేరుకము; గుత్సము, గోధూమము; ౧౬. చిఱువడ్లు-అణువు. (తె. ప).—చిఱువడ్లు; ౧౭. చీనకమనువడ్లు.—కాకకంగువు, చీనకము-చీనము: ౧౮. చేర్చిపెట్టినవడ్లు.—(తె. ప).—కట్టుగడ; ౧౯. చేక్కగముదరని జొన్నలోనగునవి.— (తె. ప).— ఊఁచేబియ్యము; ౨౦. చామలు.-శ్యామాకము, గజప్రియము, తృణబంధువు, మునిభక్షము. (తె. ప).—చామలు; ౨౧. జొన్నకంకులు పొగాకు లోనగునవి మ్రగ్గుటకై పెట్టినపోఁగు.—(తె. ప).—మండియ-మండె; ౨౨. జొన్నలలో భేదము.- ఉద్దాలకము, రక్తఘూర్ణము. (తె. ప).—చింక; జొన్నలు.—జూర్ణము,

గోధూమము, మ్లేచ్ఛభోజనము, యావనాళ ము; ౨౩. తుపరయావనాళము.—కేపాయ; యావనాళము, తుపరయావనాళము ౨౪. తూర్పెత్తినధాన్యము.—బహులీకృతము, పూతము; ౨౫. తృణధాన్యము.—కుడి, గర్ముత్తు, తృణధాన్యము, నీవారకము, యవ శమము. (తె. వ).—అముదలు, గునకలు-గు నుకలు, గొలిసెలు, గోళ్లగొండిలు, మానసు లు, నివరి-నివ్వరి-నీవరి, ఒరపటలు; ౨౬. తేలికయైనపాలితవడ్లు.—(తె. వ).— ఆగాడి, కాయలరాసి; ౨౭. తొవరి.— ఆఢక, తువరి, సురాష్ట్రిజము. (తె. వ) - కంది, తొవరి; ౨౮. ధాన్యములోని భాగ ము.—కణము; ౨౯. ధాన్యరాశి.—(తె. వ.)—అంబారము-అంబారు; ౩౦. నవ ధాన్యములు.—గోదుములు, యవలు, పెసలు, సెనగలు, కందులు, బొబ్బరలు, నువ్వులు, మినుములు, ఉలవలు; ౩౧. నిర్ణయములేని పంట.—(తె. వ).—గాలిపంట; ౩౨. ను ఱిచినవడ్లు.—బుద్ధము; 33. పూర్ణముగా పండని వడ్లరాసి.—(తె. వ).—ఊన రాసి ; ౩౪. మూఁడేండ్లక్రిందటి వడ్లు.— అజము; ౩౫. యవలు.—అక్షతలు, అసి పత్రికము, కుంతలము, గంధవిహ్వాలము, గోధూమము, యవ, స్థూలమధ్య-స్థూలమధ్య ము, శితశూకము; ౩౬. పచ్చియవలు.— తోక్మము; ౩౭. యవలులోనగునవి.—తో క్మము; ౩౮. రాగులు.—గుచ్ఛకణిశము. (తె. వ.).—అఱువడు, ఉద్ది, తమిఁద- తమిఁదె-తవిఁద-తవ్విఁద-తవ్విఁదె, చోడి, రాగి; ౩౯. వన్యశింబి.—ఆమ్లమల్లిక, వన్య శింబి; ౪౦. వరిపుండు.—కణము, కణికము. (తె. వ).—వరిపండు; ౪౧. వ్రీహి.— అణువు, ఆశువు, ఆశువ్రీహి, ఉద్దాలకము, కలమము, కలాబాక్షము, కలామకము, కుక్కుటాండకము, కురువిందము, కృష్ణపచ్య ము, కృష్ణపాక్యము, కృష్ణవ్రీహి, కృష్ణశాలి, గంధనము, గరుత్మతిక, జతూముఖము, పాటలము, వ్రీహి. (తె. వ).—ఎఱ్ఱజిలిమ వడ్లు, ఎఱ్ఱబుడమలు, ఎఱ్ఱవడ్లు; ౪౨. శాలి.— కలమోత్తమము, కాలశాలి, కృష్ణశాలి, కైదారము, గంధశాలి; (తె. వ).—గటిక సూదులు; (చూ, స్తంబకరి); 2.=దనియా లు: చూ, ధనము. 3; అం. 3: చూ, అష్టైశ్వర్యములు, ఐశ్వర్యములు; పా. 4. ఒంటిపలుకువిత్తనపు జాతిలోనివి: చూ, ఏకబీజదళము.



ధాన్యము కొల్లపోవుట. అం: చూ, నష్టములు.

ధాన్యములు. అం. తృణధాన్యములు (వరి, జొ న్న, గోదుమ మొ); కాయధాన్యములు. (ఉలవ, కంది, పెసర మొ); చేమురుగెంజేలు (నువ్వులు మొ); నారపంటలు (ప్రత్తి— గోఁగు మొ); రంగుపంటలు(నీలి మొ); ఓష ధులు మత్తుద్రవ్యములు(పొగాకు, నల్లమందు, గంజాయి మొ): చూ, ధాన్యము.

ధాన్యాకము. సం. వి. అ. న.=దనియాలు: చూ, ధనము. 3. [ము.1.

ధాన్యామ్లము. సం. వి. అ. న. కలి: చూ, శుక్త

ధామనిధి. సం. వి. ఇ. పుం: చూ, సూర్యుఁడు.

ధామము. సం. వి. న్. న. 1.=దీమము. ఇల్లు: చూ, పదనము. 1; 3 చోటు: చూ, స్థాన ము. 1; 3. వెలుఁగు, కాంతి (అని కొంద ఱు): చూ, వెలుఁతురు. 1; 4. కోశబలము వలన కలిగినతేజము: చూ, ప్రభావము. 1; 5. మేను: చూ, శరీరము; 6:చూ, పుట్టుక.

ధామార్గవము. సం. వి. అ. పుం. 1. ఆవడ *: చూ, బీఱ. 2; 2. ఉత్తరేను *: చూ, శైఖరికము; 3.=డావరడంగి *: చూ, విష నాశని.

ధాయ్య. సం. వి. ఆ. స్త్రీ. యాగమునందు అగ్నిని ప్రజ్వలింపఁజేయునప్పుడు పఠించెడు ఋక్కు: ధార్య.

ధార. సం. వి. ఆ. స్త్రీ. 1.=దార. పైనుండి పడు నీరులోనగువాని చాలు: చూ, నీటి చాలు; 2.=వార: చూ, వానకాలు; 3.=దార-దారి. కత్తి లోనగువాని వాదర: చూ, వాదర; 4. కుండలోనగువాని-చిల్లి: చూ, రంధ్రము. 1; 5. దండు ముందరిభాగము; 6. అశ్వగతి: చూ, ధారలు; 7. ప్రవాహము: చూ, వెల్లువ; 8: చూ, పరంపర; 9. ధారాపట్టణము: చూ, దేశము; వా. 10.=దార. ఈవి: చూ, వితరణము; 11.=దార. ఆశుకవిత్వము : చూ, మాటలల్లుట.

ధారకపాలు. అం: చూ, విసరులు.

ధారణ. సం. వి. ఆ. స్త్రీ. 1. మేర, ఎల్ల (అనికొండలు): చూ, సన్మానము; 2. క్రయము: చూ, పణము. 6; అం. 3. అంగయోగములు 8 లోనొకటి. (భగవంతునిఁ దప్ప మఱియొకటి నెఱుఁగమి): చూ, యోగాంగములు (చూ, అంగము. 9.)

ధారణము. సం. వి. అ. న. 1. ధరించుట; 2.=దారణ. వెల: చూ, వెల. 1. [భూమి. 1.

ధారణి. సం. వి. ఈ. స్త్రీ. రూ-ధరణి: చూ,

ధారపోయు. మి. స. క్రి. చేతనీళ్లుపోసికొని దత్తముచేయు.

ధారమల. సం. వి. అ. పుం. 1. అప్పు: చూ, బాకి. 2; 2. ఒక కొండ: చూ, పర్వతము.

ధారలలో భేదములు. అం. లఘ్వీ, మధ్యా, దీర్ఘా (3): చూ, ధారలు (చూ, హయము)

ధారలు. అం.(నడకలు)అశ్వశాస్త్రములోనివి.- ఆస్కందితము (గతి=రవగాలు) ధౌరితకము (పుల=జోడన), రేచితము (చతుష్క=పె రెము), వల్గితము (మధ్యజవ=చౌకళింపు), ప్లుతము (పూర్ణవేగ=మవాళము): చూ, హయము (చూ, అశ్వధారలు).

ధారాకదంబము. సం. వి. అ. పుం. నీరుకడిమి*: చూ, హాలిప్రియము.

ధారాటము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము: చూ, హయము; 2: చూ, వానకోయిల.

ధారాదత్తము. పా. మంత్రపూర్వకముగా దానముచేయఁబడినది.

ధారాధరము. సం. వి. అ. పుం. 1. మబ్బు: చూ, మేఘము. 1; 2. ఖడ్గము: చూ, రిష్టి. 2.

ధారావని. సం. వి. ఇ. పుం. గాలి: చూ, వాయువు. [చూ, వాన. 1.

ధారాసంపాతము. సం. వి. అ. పుం. జడివాన:

ధారాళము. సం. విశే. అడ్డపాటులేనిది: చూ, విశృంఖలము. [(చూ, భాష. 1.)

ధారాళి. అం: చూ, భిన్నషడ్జజ విభాషలు.

ధారి. సం. వి. ఈ. స్త్రీ. కొరింట*: చూ, ముర్మరి.

ధారిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చెనిజొరుపాము: చూ, సర్పము; 2. జెఱ్ఱి: చూ, సర్పము.

ధారు. అం: చూ, విసరులు.

ధారుభాణ. అం.—పై.—

ధార్తరాష్ట్రము. సం. వి. అ. పుం. నల్లనిముక్కుకాళ్ళుగల హంస: చూ, హంస.

ధార్తరాష్ట్రుఁడు. సం. వి. అ. పుం. 1. ధృతరాష్ట్రునికొడుకు: చూ, పుత్రుఁడు. 1; 2. ఒకానొకపాము: చూ, సర్పము. 1.

ధార్మపత్తనము. సం. వి. అ. న: చూ, మిరియము.

ధార్మికత. అం: చూ, నాయకగుణములు.

ధార్మికుఁడు. సం. విశే. 1.=దమ్మఁడు. పుణ్యాత్ముఁడు: చూ, సుకృతి; 2: చూ, ధానుష్కుఁడు.

ధార్య. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, భార్య; 2. కోరదగిన *: చూ, ముర్మురి; విశే. 3. ధరింపదగినది: చూ, హితము. 2. [శక్తి. 1.
ధార్ష్ట్యము. సం. వి. అ. న. దిట్టతనము: చూ,
ధావనము. సం. వి. అ. న. 1.= పరువు: చూ, పరుగు. 2; 2. శుద్ధి: చూ, శోధనము. 1.
ధావనమొనర్చు. మి. అ. క్రి: చూ, పరువెత్తు.
ధావని. సం. వి. ఈ. స్త్రీ. నక్కతోకపొన్న *: చూ, సృగాలవిన్న. [మము.
ధావళ్యము. సం. వి. అ. న: చూ, రూ-ధవళి

## ధి

ధిక్కారము. సం. వి. అ. పుం. తిరస్కారము, ఛీ: చూ, వహేలనము. [చూ, వహేలనము.
ధిక్కృతము. సం. విశే. ధిక్కరింపబడినది:
ధిక్కృతుడు. సం. విశే: చూ, వెలివాడు.
ధిక్క్రియ. సం. వి. ఆ. స్త్రీ: చూ, ధిక్కారము.
ధిమి. అం: చూ, కిట.
ధియాంపతి. సం. వి. ఇ. పుం. పూర్వజైన విశేషము: చూ, బుద్ధుడు. 1.
ధిషణ. సం. వి. ఆ. స్త్రీ: చూ, బుద్ధి.
ధిషణుడు. సం. వి. అ. పుం. బృహస్పతి: చూ, వేలుపుటొజ్జ.
ధిష్ణ్యము. సం. వి. అ. న. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చోటు: చూ, స్థానము. 1; 3. బలము: చూ, శక్తి. 1; 4: చూ, రిక్క.

## ధీ

ధీ. సం. వి. ఈ. స్త్రీ: చూ, బుద్ధి.
ధీంద్రియము. సం. వి. అ. న: చూ, జ్ఞానేంద్రియములు.

ధీమంతుడు. సం. వి. త్. పుం. 1: చూ, విద్వాంసుడు; 2: చూ, ధిషణుడు.
ధీర. అం. 1. మధ్యాప్రగల్భలు ధీర, అధీర, ధీరాధీరలను మూడు తెఱగులు (ధీర అనగ స్త్రీనిం బొంది వచ్చిన పతిని జూచి దండించునది): చూ, స్వీయ. (ధీర, అధీర, ధీరాధీరలు జ్యేష్ఠకనిష్ఠ భేదంబులచే రెండు తెఱంగులైరి.); అం. 2: చూ, తంత్రములు.
ధీరము. సం. వి. అ. న. రూ-ధీరము. కుంకుమ పువ్వు: చూ, వహ్నిశిఖము. 1.
ధీరలలిత. అం. (ధీరలలితుడు) (సుఖియైనవాడు): చూ, నాయకులు.
ధీరశాంత. అం. (ధీరశాంతుడు) (శాంతుడు నైనవాడు): చూ, నాయకులు.
ధీరాధీర. అం. (ధీరాధీర పతి నచ్చి విధముల దండించునది): చూ, ధీర. 1.
ధీరుడు. సం. వి. అ. పుం. 1: చూ, విద్వాంసుడు; విశే. 2: చూ, దిట్టరి; 3: చూ, స్వతంత్రుడు.
ధీరోదాత్త. అం. (ధీరోదాత్తుడు) (ధైర్యము గలిగి శాంతుడై సర్వమెఱింగి దయాశాలి యైనవాడు): చూ, నాయకులు.
ధీరోద్ధత. అం. (ధీరోద్ధతుడు) (గర్వాసూయా దంభమాయా క్రోధాదులు గలవాడు: చూ, నాయకులు. [చూ, వలతోడు.
ధీవరుడు. సం. వి. అ. పుం.=తీవరుడు. జాలరి:
ధీసచివుడు. సం. వి. అ. పుం: చూ, మంత్రి. 1.
ధీహరుడు. సం. విశే.=దిమ్మరి. మందుడు: చూ, సోమరి.

## ధు

ధుంధుమారము. సం. వి. అ. పుం. 1. కఱుమాపము: చూ, పొగ; 2. పట్టుపురుగు: చూ, పురుగు.

ధుతము. సం. విణ. రూ-ధూతము. 1. కదలింపఁబడినది: చూ, వేల్లితము; 2.విడువఁబడినది: చూ,సముజ్ఝితము;అం.3:చూ, శిరఃక్రియలు.

ధుత్తూరము. సం. వి. అ. పుం. (రూ-ధుస్తూరము-ధుర్తూరము, ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము.

ధుని. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు: చూ, నది.

ధుర. సం. వి. ఆ. స్త్రీ. రూ-ధురి. బరువు: చూ, భారము. 1.

ధురంధరము. సం. వి. అ. పుం. (రూ-ధురీణము-ధుర్యము- ధూర్వహము- ధౌరేయము) 1. బరువు మోసెడుఎద్దు: చూ, వృషభము. 1; విణ. 2. బరువుమోయునది: చూ, వృషభము. 1.

ధురంధరుఁడు. సం. విణ. (రూ-ధుర్యుఁడు_ధురీణుఁడు_ ధూర్వహుఁడు_ ధౌరేయుఁడు) బరువుమోయువాఁడు:చూ,భారవాహుఁడు.

ధురి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-ధుర.

ధురీణము. సం. వి. అ. పుం. విణ: చూ,రూ-ధురంధరము.

ధురీణుఁడు. సం. విణ: చూ, ధురంధరుఁడు.

ధురీన. మి. దశి: చూ, యుగపత్.

ధురీలున. మి. దశి.—పై — [ధుత్తూరము. *

ధుర్తూరము. సం. వి. అ. పుం: చూ, రూ-

ధుర్యము. సం. వి. అ. పుం. విణ: చూ, రూ-ధురంధరము.

ధుర్యుఁడు. సం. విణ: చూ, ధురంధరుఁడు.

ధుస్తూరము. సం. వి. అ. పుం: చూ, రూ-ధుత్తూరము.*

## ధూ

ధూంక్ష్మము. సం. వి. న్. పుం. తెల్లకాకి: చూ, వాయసము. 1.

ధూంగియాలబ్రాహ్మణులు. అం. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకతెగవారు: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు (చూ, బ్రాహ్మణులు)

ధూతము. సం. విణ: చూ, రూ-ధుతము.

ధూననము. సం. వి. అ. న. కదలించుట.

ధూనము. అం: చూ, హస్తక్రియలు.

ధూపము. సం. వి. అ. పుం.=దూపము. 1. వాసనగల (సాంబ్రాణి, గుగ్గిలములోనగువాని) పొగ: చూ, పొగ; అం. 2: చూ, ఉపచారములు. 5.

ధూపాయితము. సం. విణ. తపింపజేయఁబడినది: చూ, సంతప్తము.

ధూపితము. సం. విణ. 1. ధూపమువేయఁబడినది; 2: చూ, ధూపాయితము.

ధూమకదంబము. సం. వి. అ. పుం. బట్టకడిమి*: చూ, హలిప్రియము.

ధూమకేతువు. సం. వి. ఉ. పుం. 1.=దుమగతికేతు. తోఁకచుక్క: చూ, చుక్క 2. అగ్ని: చూ, వహ్ని. 1. [చూ,వహ్ని1.;

ధూమధ్వజుఁడు. సం. వి. అ. పుం. అగ్ని:

ధూమనాళిక. పా. పొగగొట్టము. [మేఘము.1.

ధూమయోని. సం. వి. ఇ. పుం. మబ్బు: చూ,

ధూమలము. సం. వి. అ. పుం.1. నలుపుమించేఁగలసిన యెఱుపు: చూ, వర్ణము. 6; విణ. 2. నలుపుమించేఁగలిసినయెఱుపుఁగలది: చూ, వర్ణము. 6.

ధూమశకటము. పా. పొగబండి: చూ, శకటము. 1. [చూ, హిమము.

ధూమిక. సం. వి. ఆ. స్త్రీ. మూడమంచు:

ధూము. వా. వి. కలత, జాడ్యము.

ధూమ్యా. సం. వి. ఆ. స్త్రీ. ధూమములగుంపు.

ధూమ్యాటము. సం. వి. అ. పుం. రూ-ధూమ్రాటము.కూఁకటిమూఁగ:చూ,భృంగరాజము.3.

ధూమ్రపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. పొగచెట్టు.
ధూమ్రము. సం. వి. అ. పుం. విణ: చూ, ధూమలము. [చెట్టు.
ధూమ్రశూకము. సం. వి. అ. న: చూ, లొట్టి
ధూర్జటి. సం. వి. ఇ. పుం. 1: చూ, శివుఁడు; 2. కాళహస్తిమాహాత్మ్యము వ్రాసినకవి.
ధూర్తము. సం. వి. అ. న. 1. ఒకరకముఉప్పు: చూ, లవణము. 1; పుం. 2. ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము.
ధూర్తు. సం. వి. అ. పుం. రూ-ధూర్తుఁడు. 1: చూ, పందెకాఁడు; విణ. 2: చూ, వంచకుఁడు.
ధూర్తుఁడు. సం. వి. అ. పుం. విణ.—పై.—
ధూర్వహము. సం. వి. అ. పుం. విణ: చూ, ధురంధరము.
ధూర్వహుఁడు. సం. విణ: చూ, ధురంధరుఁడు.
ధూళిధ్వజుఁడు. సం. వి. అ. పుం. గాలి: చూ, వాయువు. (ధూళిధ్వజుఁడు).
ధూళి. సం.వి.ఇ.ఈ.స్త్రీ.రూ-ధూళి=మూళి: చూ, రేణువు. 1. ]కదంబము.
ధూళికదంబము. సం. వి. అ. పుం: చూ, ధూమ
ధూసరము. సం. వి. అ. పుం. 1. బూడిదరంగు: చూ, వర్ణము. 6; 2. గాడిద: చూ, రాసభము; విణ: 3. బూడిదరంగుగలది: చూ, వర్ణము. 6.

## ధృ

ధృతపూర్ణము. సం. వి. అ. పుం. కానుఁగు*: చూ, బారంగి.
ధృతమధ్య. పా. ఒకానొకవృత్తము. ఇది దోదకవృత్తచ్ఛాయను బేసిపాదంబులున్ను తోదకవృత్తచ్ఛాయను సరిపాదంబులున్ను నడచును: చూ, వృత్తము. 1.
ధృతము. సం. విణ. ధరింపఁబడినది, గృహీతము: చూ, హితము. 2. [హంసపాది*.
ధృతరాష్ట్రపది. సం. వి. ఈ. స్త్రీ: చూ,
ధృతరాష్ట్రుఁడు. సం. వి. అ. పుం. 1. దుర్యోధనుని తండ్రి: చూ, పితరుఁడు; 2. ఒకానొక పాము: చూ, సర్పము; 3. రాజు: చూ, రాజు. 1.
ధృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ధరించుట: చూ, పెట్టుకోలు; 2. ధైర్యము: చూ, స్థైర్యము. 1; 3. ఆనందము, సౌఖ్యము (అని కొందఱు): చూ, సంతోషము; పుం. 4: చూ, యజ్ఞము; అం. 5: చూ, ఛందస్సులు; 6: చూ, యోగములు. (ధ్రుతిఅని కొందఱు.)
ధృతిర్మాలి. అం: చూ, శస్త్రములు.
ధృవ. సం వి. ఆ. స్త్రీ. ముయ్యాకుపొన్న*: చూ, సాలపర్ణి.
ధృవక. అం: చూ, దేశీయక్రియలు. [ము. 1.
ధృవకోకిల. పా. పద్యవిశేషము: చూ, వృత్త
ధృవము. అం: చూ, సశబ్దక్రియలు.
ధృవములు. అం. ఉత్తరధృవము, దక్షిణధృవము. (2)
ధృవస్థానములు. అం. అశ్వశాస్త్రమునందు.— ౨ వక్షస్థలమున, ౨ శిరమున, ౨ మలద్వారమున, ౨ మూత్రమున, ౧ లలాటమున, ౧ క్రిందిపెదవియందు (10) (ధ్రువస్థానమని కొందఱు): చూ, శుభావర్తములు.
ధృవుఁడు. సం. వి. అ. పుం, అం: చూ, రూ-ధ్రువుఁడు. (ధ్రువుఁడు అని కొందఱు)
ధృష్టలంజ. సం. వి. ఆ. స్త్రీ. = దండులంజె: చూ, అంపులాఁడి.
ధృష్టుఁడు. సం. విణ. 1. = దిట్ట - దంట - దట్టుఁడు. (రూ-ధృష్ణుఁడు-ధృష్ణువు): చూ, దిట్టఁడు; అం. 2. శృంగారనాయక చతుష్టయమందొకఁడు. (పరస్త్రీ గమనాదులచే

దప్పుచేసియు నిర్భయుఁడు.): చూ, పతులు (చూ, శృంగారనాయకులు.)

ధృష్ణువు. సం. విణ. ఉ. 1: చూ, రూ-ధృష్టుఁడు; 2. సభలో సంశయింపఁబడినది: రూ-ధృష్ణుహము.

ధృష్ణుహము. సం. విణ. ఉ. 2 =పై.—

## ధే

ధే. వా. వి. గుఱ్ఱమును తోలుటయందగు ధ్వన్యనుకరణము: కళా.8, ఆ.62: చూ, హూహూ.

ధేనుక. సం. వి. ఆ. స్త్రీ. 1. లేఁగటియావు: చూ, ధేనువు; 2. ఆఁడేనుఁగు: చూ, హస్తి; 3. ఆఁడుగుఱ్ఱము: చూ, హయము: 4. చిన్నకత్తి: చూ, రిష్టి. 2; 5. దుర్గ: చూ, పార్వతి. 1.

ధేనుకము. సం. వి. అ. పుం. చీరపేను: చూ, [యూకము.

ధేనుకసూదనుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

ధేనుకుఁడు. సం. వి. అ. పుం. ఒకరక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

ధేనువు. సం వి. ఉ స్త్రీ. (దూడకుఁబాలు పడుపునది=ఆవు) అఘ్న-అఘ్న్యా- అఘ్న్య, అనడుహి-అనడ్వాహి, అర్జుని, ఇడ-ఇల-ఇళ, ఉస్రి, కళ్యాణి, కుతపము, గవి, గోవు, ణ, తంబ, ధవళ, ధేనుక, నారాయణుఁడు, బహుళ, మహి- మాహ- మాహేయి, రోహిణి, వశ, శృంగిణి, సరస్వతి, సవిత్రి, సురభి, సౌరభేయి. (తె. వ).—ఆఁబసి, ఆవు (బ. ఆలు), కుఱ్ఱ, గిడ్డి, తొడుకు, తొఱ్ఱు, పయిరము- పైరము, పసులు, పెయ-పేయ, మొదవు, లేఁగటియావు; (చూ, సౌరభేయి); తద్విశేషములు.—౧. అడవియావు.—గవయము. (తె).—గురపిడి; ౨. అప్పుడేయీనుచున్నయావు.—గోగృష్టి; 3. ఈచుకపోయిన చూలావు.—అపతోక-అపతోక, ఉపఘాతిని, స్రివద్గర్భ; ౪. కట్టినపిదపనాఁబోతు పాఱఁగానీచుకొన్నయావు.—గర్భోపఘాతిని, వేహత్తు; ౫. ఈనుచున్నయావు (దూడతోఁగూడినయావు).—దోగ్ధ్రి; ౬. ఒకవిధమైనవన్నెగలయావు. (తె). —మోరియావు; ౭. కట్టుటకు నీడువచ్చినయావు.—కాల్యా; ౮. కామధేనువు.—కరవీరి, కామద—కామదుఘ-కామధుక్కు, కామధేనువు. (తె).—అడిగిన నొసఁగెడియావు, ఈవులమొదవు, చేపలుఁదొడుకు, జేజేగిడ్డి, తెలిమొదవు-తెల్లమొదవు, పాల్కడలికాన్పు, పుడుకుఁదొడుకు, వింటిపసి, వెదికిలఁబడు దొడుకు, వెలిగిడ్డి,-వేలుపుగిడ్డి, వేలుపుటావు; ౯. గొడ్డుఆవు.-గోవశ, వంధ్య,వశ;(తె).-గొడ్డు;౧౦.చాలాకాలమునకుముందీనిన యావు.—చిరసూత, బష్కయణి. (తె).—తరిపియావు-తఱపి, యావు; ౧౧. చిత్రివర్ణములుగలయావు.-చిత్రిగవి. (తె.)— చెమటియావు- చేమటియావు; ౧౨. తెల్లనియావు.— (తె).—అచ్చావు: ౧౩. తొలిచూలావు.—ఉపసర్య, గృష్టి-ఘృష్టి, నవసూతిక. (తె).—తొలిచూలావు; ౧౪. దూడలుబ్రతుకనియావు.-అభివాన్య; ౧౫. దేవతాదుల నుద్దేశించి యథేచ్ఛముగా విడిచినయావు. (తె)—జేన్నియ-జేన్నె; ౧౬. దానార్థమేర్పఱచిన యావు.—క్షీరధేనువు; ౧౭. నల్లావు.—నీలధేనువు. (తె).—కఱియావు; ౧౮. నీటియావు.—ఉస్రిక-ఉస్త్రీక, కాలింది-కాళింది. (తె).—నీటిఆవు-నీటియావు; ౧౯. పుల్లావు.—కపిల. (తె).—పుల్లావు; ౨౦. పొట్టిఆవు.—కుబ్జ; ౨౧. బందెవడ్డయావు.—ధేనుష్య; ౨౨. బెల్లము లోనగువానితో జేసిన ఆవు.—గుడధేనువు. (తె).—గొడ్డు

౨౩. మంచిరూపముగలిగి చాలపాలిచ్చెడి యావు.—నిచికి-దూ-నైచికి; ౨౪. తెల్లనిమైలవన్నె యావు.—శబలి-శబళి; ౨౫. యజ్ఞపశువు. అష్టవు; ౨౬. రక్కలుగలయావు.—అర్ఘ్యంగి; ౨౭. వెదరై మ్రాఁబోతుచేత రెంటాకింపఁ బడినయావు.—సంధిని. (తె).—ఎదావు-పెదావు, ఎదమొదవు; ౨౮. సవత్సధేనువు-గుడ; ౨౯. సాధువైనయావు.—అచండి, సుకర. (తె).—గంగిఆవు; ౩౦. సాధువు కానియావు.—కరట, కాధేనువు, సుకత. (తె).—అజవ-అజ్జ-నజ్జ, ఒజ్జియ-ఒజ్జె, గోవావు, పోట్లావు; ౩౧. యజ్ఞమునందు అభిమంత్రించి చంపఁబడిన పశువు.—ఉపాకృతము; ౩౨. యజ్ఞమునందు బలి యిచ్చుటకు మంత్రించఁబడిన పశువు.—ఉపాకృతము; ౩౩. ఆవులజంట.—గోగో యుగ్మము; ౩౪. ఆవులమంద.—కథాప్రసంగము, గవ్య, గోకులము, గోత్రము, గోధనము, గోబృందము, ఘోషము, ధనము, ధైనుకము. (తె).—కదుపు, కిలారము-కీలారము, కోన, జెంగిలి, పదుపు-పదువు, పసిమంద, మొదవు; ౩౫. ఆవులదొడ్డి.—గోగోష్ఠము, గోధనము (మిగిలియున్న విశేషాదులకు "సౌరభేయి" చూడుము); దూడలు. వానివిశేషములు.—౩౬. అప్పుడు పుట్టినదూడ.—తర్ణకము, నారము; ౩౭. ఏడాదిలోపు ఆవుదూడ(లేక) పెయ్య.—ఏకహాయని, ఏకాబ్ద, కటాహము, దోగ్ధ, వత్సము, శకృత్కరి. (తె).—ఆఁబద్ద-ఆఁబెయ్య, ఎనపదూడ, క్రేపు, దూడ, పెయ్య-పేయ, లేఁగ; ౩౮. రెండేండ్లపెయ్య.—ద్విహాయని, ద్వివర్ష; ౩౯. మూఁడేండ్లపెయ్య.—త్రిహాయని, త్ర్యబ్ద; ౪౦. నాలుగేండ్లపెయ్య.— చతురబ్ద, చతుర్హాయని; ౪౧. వత్సతరి. (తె).—తరిపిమాడ, తరుపు-తఱపి-తఱుపు; ౪౨. పాలుచేఁపునకు నిర్మించిన ప్రాణములేని తోలుపెయ్య. (తె).—చేపుపెయ్య- చేఁతపెయ్య. (మిగిలియున్న విశేషాదులకు "సౌరభేయి" చూడుము.)

ధేనుష్యా. సం. వి.ఆ. స్త్రీ. 1. బంధపెట్టినయావు, కుదువఁబెట్టిన యావు (అనికొందఱు): చూ, ధేనువు. ౨౧; 2. బంధపెట్టినయెనుము, కుదువఁబెట్టినయెనుము(అనికొందఱు): చూ, మహిషి.

## ధై

ధైనుకము. సం. వి. అ. న. ఆవులమంద: చూ, ధేనువు. ౩౪.

ధైర్యము. సం. వి. అ. న. 1. ధీరత్వము, దీమసము: చూ, స్థైర్యము. 1; పా. 2. దీనికి ఉపమానములు.— పర్వతము (మేరువు); అం. 3: చూ, శృంగారచేష్టలు.

ధైర్యశాలి. సం. వి. ఇ. పుం: చూ, దిట్టఁడు.

ధైవతము. అం. సప్తస్వరములలో నొకటి (నాభ్యాదిస్థానములవలనఁబుట్టినది. బుద్ధిమంతులచేఁబాడఁబడునది): చూ, సప్తస్వరములు, స్వరము. 2 (చూ ఉచ్చృతమును).

ధైవతి. అం: చూ, షడ్జజాతులు. (చూ, అంశములు).

## ధో

ధోడ. అం: చూ, విసరులు.

ధోరణము. సం. వి. అ. న. ఎక్కఁదగిన యేనుఁగు లోనగునది: చూ, వాహనము.

ధోరణి. సం. వి. ఇ. స్త్రీ. 1. పద్ధతి: చూ, విధము. 1; 2. పంక్తి: చూ, వరుస.

ధోరితకము. అం: చూ, ధారితకము.

ధోళి. సం. వి. ఆ. స్త్రీ: చూ, పాలకి.

## ధా

ధాతము. సం. విణ. కడుగఁబడినది: చూ, ప్రక్షాళితము.
ధారంధర్యము. సం.వి. అ. న ధురంధరత్వము.
ధారితకము. అం.=దవుడు. (రూ-ధోరితకము=జోడన) ఆస్కందితమునకంటె నధికమై చతురమైన యొక యశ్వధార): చూ, ధారలు.
ధారేయము. సం. వి. అ. పుం, విణ: చూ, ధురంధరము.
ధారేయుఁడు. సం. విణ: చూ, ధురంధరుఁడు.
ధార్త్యము. సం. వి. అ. న. ధూర్తత్వము.

## ధ్యా

ధ్యాత. సం. విణ. ధ్యానించువాఁడు.
ధ్యాతము. సం. విణ. ధ్యానింపఁబడినది.
ధ్యాతవ్యము. సం. విణ. ధ్యానింపఁదగినది: ధ్యేయము.
ధ్యానము. సం. వి. అ. న.=దేనము. 1. తలఁచుట: చూ, స్మృతి. 1; అం. 2. యోగాంగములలో నొకటి. (చాంచల్యము లేక భగవంతుని మనసున తలఁచుట): చూ, యోగాంగములు (చూ, అంగము. 9); 3. సంచారీభావములు 33 లో నొకటి (అమ్మహాను హుండగు రాఘువేంద్రుండు నాకన్నులకుఁగల నిప్పచ్చెరంబెట్లు తీర్చును ? ఎప్పుడు నామనంబున కాశ్వాసంబుగలుగు. ఇది యెన్నఁడేని చేకూరునో !): చూ, సంచారీభావములు.
ధ్యానించు. సం. స. క్రి: చూ, తలఁచు. 2.
ధ్యామము. సం. వి. అ. న. 1. రూ-ధ్యాయము కామంచిగడ్డి*: చూ, తృణము. 1; 2. దవనము *: చూ, రుచి. 1; విణ. 3. నల్లనిది: చూ, వర్ణము. 6. [మము. 1.
ధ్యాయము. సం. వి. అ. న: చూ, రూ-ధ్యా

## ధ్యే

ధ్యేయము. సం. విణ: చూ, ధ్యాతవ్యము.

## ధ్రు

ధ్రుతి. అం. (ధృతిఅనికొందఱు) సంచారీభావములు 33 లో నొకటి. (ఆంజనేయా ! ఇఁకనాజన్మమునకు రామునొకసారి కన్నులంగాంచినంజాలు: చూ, సంచారీభావములు.
ధ్రువ. సం. వి. ఆ. స్త్రీ. 1. స్రుగ్భేదము: చూ, స్రువము, 2. గుఱ్ఱపుసుడి: చూ, సుడి. 1; 3. గుఱ్ఱపుసుడియుండు చోటు; 4. చాఁగ *: చూ, స్రువ; 5. ముయ్యాకుపొన్న *: చూ, సాలపర్ణి; అం. 6.=దరువు (సూళాదిసప్త తాళములలోనొకటి): చూ, సూడకములు.
ధ్రువము. సం. వి. అ. న. 1. ఊహ: చూ యోచన; 2. నిశ్చయము: చూ, సత్యము. 1; పుం. 3: చూ, మఱ్ఱి *; 4. మోదుగు: చూ, వృక్షము; 5. గసిక. చూ, శూలము. 3; 6. పదునాలుగక్షరములు గలతాళవిశేషము: చూ, స్వరము. 2; విణ. 7. ఎడతెగనిది: చూ, సతతము; 8. కదలనిది: చూ, స్థావరము; 9. నిలుకడగలది: చూ, స్థిరము; అం. 10: చూ, యోగములు.
ధ్రువుఁడు. సం. వి. అ పుం. 1. ధ్రువనక్షత్రము: చూ, రిక్క; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 3: చూ, శివుఁడు;

అం. 4: చూ, వస్తుప్రలు. (ధృవుఁడు అని కొందఱు)

# ధ్వ

ధ్వంసము. సం. వి. అ. పుం. నాశము: చూ, రుత్తి.

ధ్వంసించే. సం. స. క్రి: చూ, పాడుసేయు.

ధ్వంసితము. సం. విణ. ధ్వంసముచేయఁబడినది.

ధ్వజము. సం. వి. అ. పుం, న. 1. టెక్కెము: చూ, సిడము; 2. టెక్కెపుకంబము; 3. గుఱుతు: చూ, లక్షణము. 1; 4. మగగుఱి: చూ, శిశ్నము; 5: చూ, హంకారము; అం. 6: చూ, పరిధానవ్యూహములు.

ధ్వజముఁడు. సం. వి. అ. పుం. కల్లమ్మెడు వాఁడు: చూ, సురాజీవి.

ధ్వజని. సం. వి. ఈ. స్త్రీ. దండు: చూ, సేన. 1; 2. సీమాభేదము.

ధ్వజారోహణము. పా. (దేవళాదులలో) ధ్వజ మెత్తి చేయునొక కర్మము.

ధ్వని. సం. వి. ఇ. పుం. 1. మ్రోఁత, శబ్దము: చూ, స్వరము. 2; 2. వ్యంగ్యప్రధానపదము: చూ, స్వరము. 2; అం. 3. కావ్యస్వరూపము.

ధ్వనించే. సం. అ. క్రి. 1. మ్రోయు: చూ, శబ్దించే; 2. కూయు: చూ, శబ్దించే.

ధ్వనిగ్రహము. సం. వి. అ. న. చెవి: చూ, శ్రోత్రము.

ధ్వనితము. సం. విణ. మ్రోయునది: చూ, రవణము. 2. [దిబొంగు.

ధ్వనిద్వేణువు. సం. వి. ఉ. పుం: చూ, కణా

ధ్వన్యనుకరణము. అం. ధ్వన్యనుకరణంబులు ద్వి-త్రి-చతురుక్తంబులునగు. (ఇందు-ధ్వన్యనుకరణంబులకు ననుధాతువనుప్రయుక్తం లైనపుడు క్రొత్తమొదల ముగాగమంబగు; అను ధాతువనుప్రయుక్తమైనపుడు ధ్వన్యనుకరణంబుల తుదిహల్లునకు ద్విత్వంబగు; ముగాగమంబగుచో ద్విత్వంబు విభాషనగు): చూ, హాహాహా.

ధ్వస్తము. సం. విణ. 1. నశించినది: అంతరితము; 2. జారినది: చూ, స్రస్తము.

# ధ్వా

ధ్వాంక్షపుష్టము. సం. వి. అ. పుం: కోయిల: చూ, పికము.

ధ్వాంక్షము. సం. వి. అ. పుం. 1. కాకి: చూ, వాయసము; 2. కొక్కెర: చూ, బకము.

ధ్వాంతము. సం. వి. అ. న. చీఁకటి: చూ, మేచకము.

ధ్వానము. సం. వి. అ. పుం: చూ, ధ్వని. 1.

# న

న. ఒకయక్కరము. సం. వి. అ. పుం. 1. పిళ్ళారి: చూ, వినాయకుఁడు. 1; 2. కయ్యము: చూ, యుద్ధము; 3. దానము: చూ, వితరణము; 4. మేలు: చూ, శుభము. 1; స్త్రీ. 5. పొక్కిలి: చూ, బొడ్డు. 1; 6. తెలివి: చూ, బుద్ధి. 1; 7. వాద్యము: చూ, స్వరము. 2; విణ. 8. గొడ్రాలు: చూ, స్త్రీ; 9. కొంచెపుది: చూ, స్వల్పము; 10. మిక్కిలికష్టమైనది; 11. వేఱయినది: చూ, విభాజితము. 1; 12. సుందరమైనది: చూ, హృద్యము; 13. కఠినమైనది: చూ, ఔడిదము; 14. కోరికల నీడేర్చుకొనునది (పని); అవ్య. 15. అభావార్థకము: చూ, శూన్యము. 1; 16. నఞర్థకము: చూ, లేదు. 2;

17. నిషేధార్థకము: చూ, వద్దు; 18. ఈష
దర్థకము: చూ, స్వల్పము; పా. 19. సాధా
రణముగానన్ని మంత్రములయందిమిడి యుం
డెడు ఒకానొకయక్షరము: చూ, మంత్ర
ము. 1; అం. 20: చూ, కవర్గము; దే. అవ.
(1) సప్తమ్యేకవచనమునందు వచ్చెడి యొ
కానొక ప్రత్యయము. "వనమున"

నఞ్. సం. అవ్య. 1. పోలిక; చూ, సమానము.
2; 2. కొంచెము: చూ, స్వల్పము; 3. విరో
ధార్థకము: చూ, విరోధము; 4. నిషే
ధార్థకము: చూ, వద్దు; 5. మఱియొకయర్థ
ము; 6. అభావార్థకము: చూ, శూన్యము.1.

నంకు. దే. వి. 1: చూ, వస్తు; స. క్రి. 2: చూ,
కోరాడు. [చూ, స్త్రీ.

నంగ. దే. విణ. రూ-నంగనాచి. గడుసుది:

నంగనాచి. దే. విణ. 1.—పై.—; వి. 2:
చూ, వడ్లచిలుక. [చూ, శబ్దము. 2.

నంగి. దే. వి. ముక్కుతో మాటాడఁబడుమాట:

నంగిమాట. దే. వి.—పై.—

నంగు. దే. అ. క్రి. ముక్కుతో మాటాడు.

నంచు. వా. స. క్రి: చూ, రూ-నంజు. 3.

నంజ. వా. వి. 1. మాగాణి: చూ, పొలము
(చూ, భూమి. 1.); 2: చూ, పచ్చెడి.

నంజి. వా. వి.—పై—(రూ-నంజు).

నంజు దే.వి.1. విషము. స్వా. 5, ఆ. 50: చూ,
విషము. 1; 2: చూ, రూ-నంజి; 3. నెత్తురు
చేచ్చి తెల్లపాఱుట. నజు; స. క్రి. 3. రూ-
నంచు. కూరలు లోనగు వ్యంజనములనుతిను:
చూ, సాపడు. [379: చూ, మాంసము.

నంజోడు. దే. వి. ఎఱచి. భార. అను. 4, ఆ,

నంజోడుదిండి. జే. వి. 1: చూ, రాక్షసుఁడు.
1. అచ్చ. యుం, కాం.158; విణ. 2. మాం
సమునుదినువాఁడు.

నంజోడుముక్క. వా. వి: చూ, మాంసము.

నంజోపాఱు. దే. అ. క్రి. (నంజు + పాఱు)
నెత్తురుచేచ్చి తెల్లపాఱు.

నంటు. దే. వి. 1. రూ-అంటు: చూ, స్నేహ-
ము. వసు. 4,ఆ. 36; విణ. 2: చూ, స్నేహి
తుఁడు. శశాం. 1, ఆ. 33.

నంటుకత్తె. ద్వ. విణ: చూ, రూ-అంటుకత్తియ.

నంటుకాఁడు. దే. విణ: చూ, రూ-అంటు
కాఁడు.

నండ్రకాయ. వా. వి: చూ, పీత.

నంద. సం. వి. ఆ. స్త్రీ. 1. కొన్నితిథులు కలి
సిన తిథి: చూ, తిథి; 2. ముంత: చూ,
పాత్రము. 6; 3. కలిమి: చూ, సంపత్తి;
పా. 4. ఒకానొకవృత్తము. ఒక్కొక్క
పాదము తగణ లగములతోఁగూడినదై ఐదవ
ఛందస్సునందుఁబుట్టిన వృత్తము: చూ, వృ
త్తము. 1; అం. 5: చూ, గాంధారిగ్రామ
గతమూర్ఛనలు.

నందకము. సం. వి. అ. పుం. 1. విష్ణుఖడ్గము
(దేవతలను సంతోషపెట్టునది): చూ, రిష్టి.
2; విణ 2. సంతోషించునది: చూ, సంతో
షము.

నందన. సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు: చూ,
పుత్రిక; అం. 2: చూ, సంవత్సరములు.

నందనము. సం. వి. అ. న. 1. ఇంద్రునియుద్యా
న వనము: చూ, వనము. 2; 2. ఉద్యాన
వనము: చూ, వనము. 2; అం 3: చూ,
జన్యతాళములు. [1—2.

నందనవనము. సం. వి. అ. న: చూ, నందనము.

నందనాస్త్రము. అం: చూ, అస్త్రములు.

నందనుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు:
చూ, పుత్రుఁడు. 1; విణ. 2: చూ, హృ
ష్టుఁడు. [పార్వతి. 1.

నందపుత్రి. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ,

నందబ్రాహ్మణులు. పా. ఉత్కళులలో నొక
తెగవారు. శుక్లయజుర్వేదులు. మాధ్యందిన

శాఖ: చూ, ఉత్కళ బ్రాహ్మణులు (చూ, బ్రాహ్మణులు)

నందయంతి. అం: చూ, అంశములు.

నంది. సం. వి. ఇ. న్. పుం. 1. శివునివృషభము: చూ, వృషభము. 1; 2. ఎద్దు: చూ, వృషభము. 1; న్. పుం. 3. కలజువ్వి: చూ, ప్లక్షము; 4: చూ, మఱ్ఱి *; 5: చూ, నందివర్ధనము (1)

నందిని. పా. ఒక్కొక్కపాదము ధ, త, జ, గురువులుగలిగి ఆఱింట యతిగల పదిమూఁడస్నునందుఁబుట్టిన వృత్తము:చూ,వృత్తము.1.

నందిముఖి. సం. వి. న్. పుం: చూ, నక్కతోఁకబియ్యము.

నందివర్ధనము. సం. వి. అ. న. 1. అమావాస్య (లేక) పున్నమ. (చూ, తిథులు): చూ, సూర్యేందుసంగమము; వా. వై. వి. (1).= నంద్యావర్త. గరుడవర్తనిపూవు *. ఉ, రా. 3, ఆ. 201; (పురుషోత్తమ కవీయము.): కాలపర్ణము, కాలానుసారకము, కుణి, కుబేరకము-కుబేరము - కువేరకము, తగరము, నంది, నంద్యావర్తము. (తె. ప.)—నందివర్ధనము.

నందివర్ధనుఁడు. సం. వి. అ. పుం:చూ, శివుఁడు.

నందివృక్షము సం. వి. అ. పుం.ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

నందీశ్వరుఁడు. సం. వి. అ. పుం. (నంది): చూ, శాస్త్రప్రవర్తకులు. [సుఁడు.

నందుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక గోప

నంద్యావర్తము. సం. వి. అ. పుం. 1. పడమటఁదక్కఁదక్కిన మూఁడుదిక్కుల వాకిళ్లుగల రాజగృహము: చూ, సదనము. 1; 2.=: చూ, నందివర్ధనము (1) *; అం. 3: చూ, ఏకవింశతి స్థానకములు.

నంబరు. వా. వి. 1. సంఖ్య; 2. గుఱుతు; 3. దావా; 4. ఇండ్లు భూములు లోనగువాని వరుససంఖ్య. (నెంబరు).

నంబి. దే. వి. విష్ణుపూజకుఁడు: చూ, పూజారి.

నంబెరుమాళ్లు. వా. వి. ఇ. (నమ్ + పెరుమాళ్లు) చూ, శ్రీరంగఁడు.

నకనకఁబడు. ద్వి. అ. క్రి. (నకనక + పడు) కృశించు: చూ, సొటసొటవోవు.

నకనకలాడు. దే. అ. క్రి.—పై—.

నకనకలు. దే. వి. బ: చూ, సొటసొట. స్వా. 3, ఆ. 28.

నకనకలుసడుచు. దే. అ. క్రి: చూ, నకనకఁబడు. కళా. 4, ఆ. 105. (రూ-నకనకల్గుడుచు)

నకలు. వా. వి. 1. మాతృకనుచూచి వ్రాసిన పత్రిక, ఆదర్శము: చూ, ప్రతి. 2; విశే. 2. ఒకదానినిఁజూచి అదేమాదిరిగవ్రాసినది.

నకిలీ. వా., విశే. 1. కపటముతోఁగూడినది; 2. కలుషమైనది. " నకిలీపని. "

నకీబు. దే. వి. వెండిబెత్తమువాఁడు. స్వా. 5, ఆ.42:చూ, వేత్రహస్తుఁడు. [మత్స్యము. 1.

నకులప్లవము. సం. వి. అ. పుం. నీరుపిల్లి: చూ,

నకులము. సం. వి. అ. పుం: చూ, ముంగిస.

నకులుఁడు. అం. యుధిష్ఠిరునితమ్ముఁడు: చూ, పాండవులు.

నకులేష్ట. సం. వి. అ. స్త్రీ: చూ, సర్పాక్షి *.

నక్క. వై. వి. 1.=నాక- నాక్రి: చూ, సృగాలము; విశే. 2. క్షుద్రము: చూ, సాధారణము. 2.

నక్కజిత్తులు. జా. కొంటెతనపు పనులు.

నక్కతోఁకసవు. ద్వి. వి: చూ, సింహపుచ్ఛి *. (నక్కతోఁకపొన్న అనికొందఱు).

నక్కతోఁకపొన్న. ద్వి. వి. కోష్టపుచ్ఛి *—పై—(నక్కతోఁకసవు అనియు).

నక్కతోఁకబియ్యము. ద్వి. వి. నందిముఖి, ఒకరకమువడ్లు: చూ, ధాన్యము.

నక్కదోస. ద్వ. వి. చిర్భటము *: చూ, హరివాలుకము. (చూ, దోస.)

నక్కనడుము త్రొక్కుట. జా. శుభశకునమగుట. "మనమీ దిన మిక్కడికి నక్కనడుము ద్రొక్కి వచ్చినారము." (ధర్మజ)

నక్కనేరేడు. ద్వ. వి. కాకినేరేడు *: చూ, నేరేడు. [లు *: చూ, రేఁగు.

నక్కరేఁగు. ద్వ. వి. రూ-నక్కరేను- నక్కే-

నక్కరేను. ద్వ. వి.—పై.—

నక్కవినయము. జా. 1: చూ, ఘోటకబ్రహ్మచర్యము; వా. వి. 2. కపటముతోఁగూడిన వినమ్రత

నక్కవిరిగి. ద్వ. వి. క్షుద్రశ్లేష్మాతకము*: గూ-నక్కవిరిగె.

నక్కవిరిగె. ద్వ. వి.—పై.—

నక్కి. వా. వి. మోటుజేరీ.

నక్కిళ్లు. ద్వ. వి. బ. (నక్కు + కీళ్లు) ప్రక్కపండ్లకీళ్ళు.

నక్కిళ్ళుపడుట. జా. మాటరాకుండ అంకిళ్ళునొక్కుకొనిపోవుట. "మారుతుండు దారసంబై యీరసంబునఁ బోరునప్పుడు వారి నక్కిళ్లునడును." (నీతిచంద్రిక-విగ్రహము.)

నక్కు. దే. వి. 1. మ్రానియతుకు. "ఇది నక్కు దూలము"; 2. బంగారపుబిల్ల: చూ, భూషణము. 2, 3. బంగారు నఱకఁగా నడుమ గనిపట్టెడి నిగ్గు; 4. నాఁగటికఱ్ఱు: చూ, మడక; వా. 5. చింతగింజలఅంచలి నరేసులోన గుబంకలతో బొమ్మలకీళ్లులో నగువానికిపైబైడుఅతుకు; 6. గోడ పెట్టుటకొఱకు త్రవ్వెడు పునాదులకిటునటు వేయు మొక్కలు (గసికలు); అ. క్రి. 7. ఒదుగు: చూ, విరియు. 5; వా. 8. దాఁగు; 9. మూలదాఁగు.

నక్కె. దే. వి. నక్కెర. కంది*: చూ, సురాష్ట్రిజము.

నక్కెర దే. వి.—పై.—

నక్కేలు. ద్వ. వి. (నక్క + ఏలు): చూ, రూ-నక్కరేఁగు*.

నక్తంచరము. సం. వి. అ. పుం. గుడ్లగూబ: చూ, సకినంపుఁబులుఁగు.

నక్తంచరుఁడు. సం. వి. అ. పుం. రేద్రిమ్మరి: చూ, రాక్షసుఁడు. 1.

నక్తకము. సం. వి. అ. పుం. 1. చినిఁగినబట్ట: చూ, వస్త్రము: 2. మాసినబట్ట: చూ, వస్త్రము; 3. బట్ట: చూ, వస్త్రము; 4. తడిని తుడుచుగుడ్డ: చూ, వస్త్రము; 5: చూ, నక్తంచరము. [చూ, శాదఘ్నము.

నక్తమార(ల)ము సం. వి. అ. పుం. కానుగు*:

నక్తము. సం. వి. అ. న. రేయి: చూ, రాత్రి.

నక్రము. సం. వి. అ. న. 1. అడ్డకమ్మి: చూ, లచ్చికమ్మి; 2: తొక్కుడుగమ్మి-త్రొక్కుడుగమ్మి, త్రొక్కుడుపట్టె; పుఁ. 3. మొసలి: చూ, మత్స్యము. 1.

నక్షత్రపంక్తి. అం. సంఖ్యాబద్ధములగు ముక్తకాదికములలో నొకటి: చూ, త్రికము. 7.

నక్షత్రమాల. సం. వి. ఆ. స్త్రీ. ఇరువదియేడు ముత్యములుగ్రుచ్చిన యొంటిపేటహారము: చూ, భూషణము. 2.

నక్షత్రము. సం. వి. అ. న. (నశింపనిది) 1: ఉడువు, ఋక్షము, ఖమ్, ఖుంబు, గగనేచరము, జాని, జ్యోతి, తారకము, తారము, ధిష్ణ్యము, భం. (తె. ప.)—చుక్క, రిక్క; ('రిక్క' అను పదముకడ అశ్విన్యాది నక్షత్రములయొక్క పర్యాయ పదాది వివరణములు చూచికొనవలెను.)

నక్షత్రములు, వాని వివరణములు. పా. నక్షత్రములు దక్షప్రజాపతి కుమార్తెలు. అందువలన వీటికి దాక్షాయణులని పేరుగలిగెను. (చూ, దక్ష.)

| నక్షత్రములు. | లింగములు. | రాసులు. | మహాదశలు. | సవ్యాపసవ్యములు. | త్యాజ్యములు. | తారాకృష్టములు | నక్షత్రాధిపతులు. | ఆకృతులు. | గణములు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | పు | మే 4 | కే | స | 50 | అశ్వి | అశ్వినీ దేవతలు | గుఱ్ఱపుమొగము 3. | దేవ |
| భ | స్త్రీ | మే 4 | శు | స | 24 | భ | యమ | యోని 3. | మనుష్య |
| కృ | ,, | మే1; వృ3. | ర | స | 30 | కృ | అగ్ని | మంగలికత్తి 6. | రాక్షస |
| రో | ,, | వృ 4 | చం | అ | 40 | రో | బ్రహ్మ | రథము 5. | మ |
| మృ | న | వృ 2; మి 2 | కు | అ | 14 | మృ | చంద్ర | మృగముతల 3. | దేవ |
| ఆర్ద్ర | స్త్రీ | మి 4 | రా | అ | 21 | . . | శివ | పగడాకారము 1. | మ |
| పున | పు | మి 3; క 1 | గు | స | 30 | ... | అదితి | ధనురాకారము 5. | దేవ |
| పుష్య | పు | క 4 | శ | స | 20 | పుష్య | బృహ | పుష్పం 3. | దేవ |
| ఆశ్రే | స్త్రీ | క 4 | బు | స | 32 | ... | సర్ప | సర్పము 6. | రా |
| మఖ | ,, | సిం 4 | కే | అ | 30 | మ | పితృ | పాలకి 5. | రా |
| పుబ్బ | ,, | సిం 4 | శు | అ | 20 | ... | భగుడు | మంచెపుకోళ్లు 4. | మ |
| ఉత్త | ,, | సిం 1; క 3 | ర | అ | 18 | ఉ | అర్యముడు | | మ |
| హ | పు | క 4 | చం | స | 21 | హ | రవి | అఱచేయి 5. | దేవ |
| చిత్త | స్త్రీ | క 2; తు 2 | కు | స | 20 | చి | ఇంద్ర | చేప 1. | రా |
| స్వా | ,, | తు 4 | రా | స | 14 | ... | వాయువు | మాణిక్యం 1. | దేవ |
| విశాఖ | ,, | తు 3; వృ 1 | గు | అ | 14 | వి | ఇంద్రాగ్నులు | కుమ్మరసారె 5. | రా |
| అనూ | పు | వృ 4 | శ | అ | 10 | అ | మిత్రుడు | కామవలె 3, గొడు | దేవ |
| జ్యేష్ఠ | స్త్రీ | వృ 4 | బు | అ | 14 | జ్యే | దేవేంద్రుడు | గువలె 3. | రా |
| మూల | న | ధ 4 | కే | స | 56 | మూ | రాక్షసుడు | అంకుశము 6. | రా |
| పూ | స్త్రీ | ధ 4 | శు | స | 24 | ... | గంగ | విరిగిన మంచెపు | మ |
| ఉ | ,, | ధ 1; మ 3 | ర | స | 20 | ఉషా | విశ్వేదేవులు | కోళ్ళు 4. | |
| శ్ర | పు | మ 4 | చం | అ | 10 | ... | విష్ణు | వేణునాదము 3. | మ |
| ధ | స్త్రీ | మ 2;కుం 2 | కు | అ | 10 | ధ | అష్టవసువులు | మద్దెల 4. | దేవ |
| శత | న | కుం 4 | రా | అ | 18 | శ | వరుణ | పట్టణప్రాకారము | రా |
| | | | | | | | | 100 | రా |
| పూ | పు | కుం3; మీ1 | గు | స | 16 | ... | అజైకపాద | విరివియైన మంచపు | మ |
| ఉ | పు | మీ 4 | శ | స | 24 | ఉ | అహిర్బుధ్న్యుడు | కోళ్ళు 4. | మ |
| రే | స్త్రీ | మీ 4 | బు | స | 30 | ... | పూషుడు | చేప 3 (32) | దేవ |

నక్షత్రసంధి, పా. నక్షత్రాంతమందు రెండుగడియలును నక్షత్రాదిని రెండుగడియలును కలిసిన కాలము. (చూ, రిక్త.)

నక్షత్రేశుఁడు. సం. వి. అ. పుం: చూ, హిమాంశువు.

నఖంపచము. సం. వి. అ. న: కోష్ణజలము. (తె.)—అత్తెసరు-ఎత్తెసరు, ఎసరు.

నఖక్షతము. అం. 1. అర్ధచంద్రము, అర్ధేందువు, ఛురితము. (తె.)—గిల్లు-గిల్లుడు, గోటినాటులు, గోటినెలవంకలు, గోటినొక్కులు, గోరువంకలు-గొర్వంకలు, గోరొత్తు, చెనకు, చేందురుకూనలు, చేందురువంకలు-చేంద్రవంకలు, నెలకూనలు, నెలవంకలు. తద్వి-౧.పిఱుఁదులమీఁది నఖక్షతములు.—ఉత్పలపత్రము. (తె).—కలువ రేకు-కల్వ రేకు; ౨. కంటియందుఁజేయు నఖక్షతము.-(తె.)-కలువ రేకు- కల్వ రేకు; 3 నఖక్షత భేదములు.— ఆచ్ఛురితకము, ఉత్పలపర్ణకము, ఊరువు, కంఠము, కక్షము; ౪. కపోలోరుకటోపరి ప్రదేశమందలివి.—(తె.)క్రొన్నెలలు; ౫.వీఁపుమీఁదఁజేయు నఖక్షతములు.-(తె.).—నమ్మలు; 2: చూ, కళలు.

నఖక్షతములు. అం: (చూ, నఖక్షతము) వర్ధిష్ణుత, అనువినుత, మృదుత, ఉజ్జ్వలత, నిరేఖత, స్ఫుటత (6) (చూ, కామము. 8.)

నఖక్షతస్థానములు. అం. చేతులు, తొడలు, చేంకలు, గజ్జెలు, పిక్కలు, పిఱుఁదులు, మెడ, ఱొమ్ము, చేనులు (9) (చూ, అర్ధచంద్రము. చూ, కామము. 8); తద్వి.—నఖక్షతస్థాన భేదములు.—గండము, జఘనము ఇత్యాది.

నఖము. సం. వి. అ. పుం. 1: రూ-నఖరము, కరకంటకము, కరజము-ఖరజము, కరకుట్టు, కరరుహము, కరశూకము, కరవాలము, కరేటము, కరేటువు, కామాంకుశము, ఖురరము, ఖురము, పునర్భవము. (తె).—గోరు; 2. గంధద్రవ్యవిశేషము: చూ, రాజార్హము; 3. వీణెలోనగువాని వాయించెడికొడుపు, కొడుపు: చూ, శలాక.

నఖములు. పా. దీనికి ఉపమానములు.—నక్షత్రములు, ముత్యములు, వజ్రపుపలుకులు, మొగలి రేకులు.

నఖరము. సం. వి. అ. పుం, న. 1: చూ, నఖము. 1; అం. 2: చూ, ముప్పదిరెండాయుధములు. (చూ, బాణము. 1.) [పుంజో.

నఖరాయుధము. సం. వి. అ. పుం. కోడి: చూ,

నఖోత్పాటని. సం. వి. ఈ. స్త్రీ: (తె.)—గోరుగల్లు, గోరుగొండి-గోర్గొండి.

నగ. దే. వి. 1. తొడవు: చూ, భూషణము. 2; 2. లోహపాత్రము: చూ, పాత్రము. 6; 3. పొగాకు దూపిలోనగువాని కంట్లపుమూట; 4. సిద్దెలజోడు; 5. అంగి: చూ, వస్త్రము. [చూ, ఉపగణములు.

నగగము. అం. (న + గగ) "వరములీవే":

నగణము. అం. మూఁడులఘువులు. "నృహరి": చూ, అష్టగణలక్షణము.

నగదు. వా. వి. 1. పైకము: చూ, విత్తము. 1; 2. చేతివెల, రొక్కము.(చూ,విత్తము.1.)

నగధరుఁడు. సం. వి. అ. పుం. గట్టుతాలుపు: చూ, విష్ణువు. 1. [తము.

నగపతి. సం. వి. ఇ. పుం. కొండ: చూ, పర్వ

నగము. సం. వి. అ. పుం. 1. రూ-నాగము. —పై.—; 2. రూ-నాగము. పాము: చూ, సర్పము, 3. చెట్టు: చూ, వృక్షము; అం. 4. (న + గ) "పలుకుమీ": చూ, ఉపగణములు.

నగరబ్రాహ్మణులు. అం. కర్ణాటకబ్రాహ్మణులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.

నగరము. సం. వి. అ. న. రూ-నగరి. పట్టణము: చూ, దేశము.

నగరి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

నగరు. దే. వి. (రూ- నగళు- నవరు- నవళు.) 1. రాజగృహము: చూ, సదనము. 1.

నగలచేప్పుడు. వా. వి. వస్తువులమ్రోఁత: చూ, స్వరము. 2. [చూ, ఉపగణములు.

నగలము. అం. (న+గల) "కసుఁజోడు":

నగవరి. దే. విశ. (నగవు + అరి) నవ్వఁగలవాఁడు.

నగవు. దే. వి. (రూ-నగు-నవు-నవ్వు) 1: చూ, హాసము; పా. 2. ఏనికి ఉపమానములు.— వెన్నెల, పాలు, చంద్రకాంతమణులు, నురుగు, మల్లెపూవులు, వజ్రములు, కీర్తి కిఁ జెప్పఁబడిన ఇతర వస్తువులు.

నగవైరి. సం. వి. న్. పుం. గట్టుదాయ, ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు.

నగళు. దే. వి: చూ, రూ-నగరు.

నగాధిపుఁడు. సం. వి. అ. పుం. గట్టులఱేఁడు, హిమవంతుఁడు: చూ, పర్వతము.

నగారా. వా. వి. పెద్దఢంకా.

నగాసు. వా. వి. చిత్రము.

నగిషి. వా. వి. అందముగు చెక్కడపుపని.

నగు. దే. వి. 1: చూ, రూ-నగవు. అచ్చ. బాల, కాం. 138; అ. క్రి. 2. నవ్వు: చూ, హసించు.

నగుఁబాటు. ద్వం. వి.రూ-నవుబాటు-నవ్వుబాటు. భార. అర. 6, ఆ.30:చూ,పరిహాసము.

నగౌకసము. సం. వి. స్. పుం. 1. పిట్ట: చూ, పక్షి; 2: చూ, సింహము; 3. సెరబము: చూ, శరభము. 1.

నగ్గు. దే. వి. నుగ్గు: చూ, సురుము.

నగ్నచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ. నల్లవిష్ణుక్రాంతము *: చూ, విష్ణుక్రాంత.

నగ్నహువు. సం. వి. ఉ. ఊ, పుం. నానాద్రవ్యములచేత చేయఁబడిన సురాబీజము, కిణ్వము: చూ, సుర. 2.

నగ్నిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కన్యక, సమర్తాడనిపడుచు: చూ, స్త్రీ; 2. దిసమొలయాఁడుది, ఉచ్చెమల్లి: చూ, స్త్రీ.

నగ్నుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బుద్ధుఁడు. 1; 2. బట్టువాఁడు: చూ, వంది; విశ. 3. దిసమొలవాఁడు: చూ, దిత్తిరి.

నఞ్ తత్పురుషము. పా. వ్యతిరేకార్థమునిచ్చు అకారంబుతోఁ గూడఁగలపదంబు. ఉదా.-అభవుఁడు, అజ్ఞానము, అసాధ. (చూ, సమాసము.)

నచ్చిక. దే. వి. (రూ-నచ్చిగ, నమ్మకము-నమ్మిక-నమ్మిగ.) విసువాసము: చూ,విశ్వాసము.

నచ్చిగ. దే. వి.—పై.—

నచ్చినవాఁడు. వా. వి. ఆప్తుఁడు. ఆం. భా. ద్వి. 187: చూ, స్నేహితుఁడు. 1.

నచ్చుచెప్పు. వా. స. క్రి. నచ్చునటుఁడులనువు.

నచ్చు. దే. వి. 1. బాధ, దుఃఖము: చూ, శోకము; 2. ఆలస్యము: చూ, విలంబము. 1; స. క్రి. 3. నమ్ము. భార. ఉద్యో. 4, ఆ. 234: చూ, విశ్వసించు.

నచ్చుకాఁడు. దే. విశ. 1. అలసుఁడు: చూ, సోమరి; 2. బాధకుఁడు: చూ, వేసరి.

నచ్చుకుప్ప. దే. విశ. నచ్చు పెట్టువాఁడు: నచ్చుగొట్టు.

నచ్చుగొట్టు. దే. విశ. —పై— [బాధించు.

నచ్చుపెట్టు. దే. స. క్రి. తొందరపెట్టు: చూ,

నచ్చుబాటు. వా. వి. నచ్చుట.

నజరానా. వా. వి. రాజులకిచ్చు కానుక.

నజరు. వా. వి.—పై.—

నజ్జు. దే. వి. 1. అణువు, నలుజు. స్వా. 3, ఆ. 39: చూ, స్వల్పము; వా. 2: చూ, నంజు. 3; విశ. 3. మిక్కిలి నలఁగినది: గజిబిజి.

నటనము. సం. వి. అ. న. రూ- నాట్యము. 1. ఆట: చూ, వ్యంజకము. 1; 2. నటన,

కపట పరివర్తనము: చూ, వర్తనము. 1; వా. 3. కపటనాటకము: చూ, వ్యంజకము. 1.

నటము. సం. వి. అ. పుం. 1. ఇరుగుడు*: చూ, శింశుప; 2. దుండిగము *: చూ, శోణకము; 3. అశోకము*: చూ, హేమపుష్పము.

నటవాలు. దే. వి. రేచితము. రూ-నట్వాలు-నట్టువాలు: చూ, హయము.

నటి. సం. వి. ఈ. స్త్రీ. 1. నట్టువుని పెండ్లాము (సూత్రధారునిభార్య) (ఇది సకలభాషలు కథలు చదివి మాటలాడఁదగినదైయుండవలెను): చూ, భార్య; 2. కాకినోండ *: చూ, రక్తఫల; 3. గుప్పగుత్తిక *: చూ, రాజార్హము; దే. వి. (1): చూ, వేశ్య.

నటించే. సం. అ. క్రి. 1. నర్తించే: చూ, మలపుగొను; 2. ఉండు: చూ, వర్తించే; 3. కపటముగా పరివర్తించే: చూ, వర్తించే.

నటుఁడు. సం. వి. అ. పుం. = నట్టువుఁడు: చూ, నట్టు 8. [జాబు. (నాట్ పెయిడ్డు).

నటుపెయిడ్డు. వా. విశే. (బీరింగు) బిళ్లలేని

నట్ట. దే. వి. బ. 1. పాళకము: చూ, వ్యవహారము. 4; అం. 2: చూ, పంచమపాడవజభాషలు. (చూ, భాష. 1.)

నట్టకనడుము. దే. వి. (నడుము + నడుము): చూ, రూ-నట్టనడుము.

నట్టకోఁతి. వా. వి: చూ, బాలక్రీడ.

నట్టడవి. ద్వ. వి. (నడుము + అడవి) అరణ్యమధ్యము: చూ, విపినము.

నట్టనడుము. దే. వి. (నడుము + నడుము) సరిమధ్యము. ఉ, రా. 3, ఆ. 128: నట్టకనడుము.

నట్టాడు. ద్వ. అ. క్రి. 1. నర్తించే: చూ, మలపుగొను; 2. చలించే: చూ, సళించే.

నట్టి. దే. వి. గర్భగృహము. రూ-నట్టిల్లు-అయినిల్లు: చూ, సదనము. 1. (చూ. రూ-నట్టు. 1-2-3.)

నట్టింటనుండి నాభాగ్యము దైవము తెచ్చేనా. లో. ఉదా.—“పరగనట్టింటనుండి నాభాగ్యమనిన, దైవమెక్కడఁగొని తెచ్చె తనకునిచ్చె”. (కుచేలోపాఖ్యానము).

నట్టిల్లు. దే. వి. (నడుము + ఇల్లు). 1: చూ, నట్టి; 2. గృహమధ్యము: చూ, సదనము. 1.

నట్టు. దే. వి. 1. రూ-నట్టి. చోటు. అచ్చ. యు, కాం. 27: చూ, స్థానము. 1; 2. రూ-నట్టి. ఇల్లు: చూ, సదనము. 1; 3. రూ-నట్టి. వాసస్థానము: చూ, వీడుపట్టు (చూ, సదనము. 1); 4. సస్యరోగము: చూ, నావి; 5. ఆలస్యము: చూ, విలంబము. 1; 6. రూ-నెట్టు. ఉప్పురాసులుండుచోటు: చూ, భూమి. 1; 7. నిరోధము: చూ, వారణము. 1; 8. = నటనర్తక. (రూ-నట్టుగుఁడు-నట్టువుఁడు-నట్టువకాఁడు-నట్టువాఁడు-నట్టువ-నట్టువు) నాటకుఁడు: చూ, శైలూషుఁడు; వా. 9. సీలపై బిగింపు.

నట్టుక. వా. వి: చూ, అటక.

నట్టుకొట్టు. దే. అ. క్రి. ఆలస్యముచేయు. కళా. 7, ఆ. 191: చూ, వివరించే. 3.

నట్టుకొను. దే. అ. క్రి. కుదురుకొను. స్వా. 3, ఆ. 28: చూ, మట్టుపడు.

నట్టుగుఁడు. వై. వి. =: చూ, రూ-నట్టు. 8.

నట్టుపులుఁగు. ద్వ. వి. రూ-నట్టువపులుఁగు. కేకి: చూ, మయూరము.

నట్టువ. వై. వి. =1: చూ, రూ-నట్టు. 8; 2. = నాట్య. నర్తనము: చూ, వ్యంజకము. 1.

నట్టువకాఁడు. ద్వ. వి. (వైకృతమని కొందఱు) =: చూ, రూ-నట్టు. 8.

నట్టువచావడి. ద్వ. వి. నాట్యశాల: చూ, సదనము. 1

నట్టువడు. ద్వ. అ. క్రి. (నట్టు + పడు): అంకిలిపడు, అడ్డపడు-అడ్డిపడు, అడ్డుగొను, అరి

గొను, అరిపడు, ఆఁకపడు, నిలఁబడు-నిల్వఁ
బడు-నిలువఁబడు, నిలుచు-నిల్చు. (ఓ. ప.)
—అభ్యంతరమగు.
నట్టువకొట్టు. ద్వ. వి: చూ, నట్టువపులుఁగు.
నట్టువపులుఁగు. ద్వ. వి.—పై.— [క్రమ. 1.
నట్టువము. వై. వి.=నాట్యము: చూ, వ్యంజ
నట్టువాఁడు. ద్వ. వి.=: చూ, నట్టు. 8. (వై.
అనికొందఱు). [2: చూ, బాలక్రీడ.
నట్టువాలు. దే. వి. 1: చూ, రూ-నటవాలు;
నట్టువు. వై. వి.=: చూ, రూ-నట్టువ.
నట్టువుఁడు. వై. వి.=: చూ, నట్టు. 8.
నట్టువొజ్జ. వై. వి. (నట్టువ + ఒజ్జ)=నాట్యో
పాధ్యాయుఁడు. భార. విరా. 1, ఆ. 242:
చూ, పంతులు. 1. [ము: చూ, నది.
నట్టేఱు. దే. వి. (నడుము+ఏఱు) నదీమధ్య
నట్లొట్లు. దే. వి. బ: చూ, రూ-అట్లొట్లు.
స్వా. 3, ఆ. 110.
నట్వాలు. దే.వి: చూ, రూ-నటవాలు.
నడ. దే. వి. గతి (రూ-నడక-నడయాట-
నడత-నడపు-నడుపు): చూ, ప్రయాణము.
నడక. దే. వి. 1.—పై.—; 2. నడత: చూ,
వర్తనము. 1; 3. నడవడిక: చూ, వృత్తి. 1;
పా. 4. దీనికి ఉపమానములు.—హంస,
ఏనుఁగు.
నడకలు. అం: చూ, ధారలు. (చూ, హయము.)
నడగాఁడు. దే. వి. (నడ + కాఁడు) గుఱ్ఱము.
హై. 8, ఆ. 79: చూ, హయము.
నడఁగొండ. వా. వి. జంగమపర్వతము: చూ,
పర్వతము. [వసించు.
నడగొట్టు. దే. అ. క్రి. నిలుచు, ఉండు: చూ,
నడచు. దే. అ.క్రి. 1. గమనించు. ఉ, హరి. 6,
ఆ. 66: చూ, వెళ్లు. 3; 2. ప్రవర్తించు:
చూ, వర్తించు.

నడజోదు. ద్వ. వి. కాల్బంటు. ఉ, హరి. 4,
ఆ. 229: చూ, భటుఁడు. 1.
నడత. దే. వి: చూ, రూ-నడక. (రూ-నడవడి-
నడవడిక-నడితి-నర్తి - నడువడి-నడపు.)
నడతెంచు. దే. అ. క్రి. (నడచు + తెంచు)
గమనించు. భార. కర్ణ. 1, ఆ. 46: చూ,
వెళ్లు. 3.
నడనివియ ద్వ. వి. దివిటీ, కరదీపము. భార.
విరా. 5, ఆ. 320: చూ, స్నేహాశము.
నడపీనుఁగు. ద్వ. వి: చూ, ప్రాజె.
నడపు. దే. వి: చూ, రూ-నడక. 1-2-3,
(ప్రయాణమునకు.—భార. విరా. 1, ఆ.
345.); ప్రే. 4. నడపఁజేయు: చూ, వర్తించు;
5. త్రోలు: చూ, నెలుచు.
నడపుట. వా. వి: ఉత్తేజనము.
నడబావి. ద్వ. వి: చూ, డిగియ. [ము.
నడమీనము. సం. వి. అ. పుం: చూ, చిలిచి
నడము. సం. వి. అ. పుం. రూ-నళము. కిక్కి-
సకసవు: చూ, తృణము. 1.
నడయాడు. దే. అ. క్రి. (నడ + ఆడు)
1: చూ, సంచరించు; 2: చూ, సరించు.
నడయాట. వా. వి: చూ, నడ.
నడవ. దే. వి. 1. సేతువిశేషము: చూ, సేతువు.
1; 2. దారి: చూ, మార్గము. 1; 3. తలవాకి
టికిని నడిమివాకిటికిని నడిమిచోటు: చూ,
హజారము.
నడవడి. దే. వి. రూ-నడువడి-నడవడిక. 1. ప్రవ
ర్తనము: చూ, వర్తనము. 1; 2. చరిత్రము:
చూ, సమాచారము. 2; 3. నడవడిక: చూ,
వృత్తి. 1.
నడవడిక. దే. వి.—పై.—
నడి. దే. వి. 1. నడుమునకు వృత్తియందుఁగలుగు
నడిమి అను రూపమునందు మీఁదివర్ణము
లోపింపఁగా మిగిలినది; 2. మధ్యము. (రూ-

నడిమి-నడు-నడుము): చూ, మండలము. 1; వా. 3. తాటికమ్మనుండి తీసినతడప. (బ. నల్లు.) "చేటకు నల్లుకట్టిరి."

నడికట్టు. దే. వి. (నడిమి + కట్టు) 1. కాసెకోక: చూ, వస్త్రము; వా. 2. దట్టి: చూ, వస్త్రము.

నడికట్టుత్రాడు. దే. వి. ఏనుఁగునడుమునఁ గట్టెడుత్రాడు, కక్ష్య. కళా. 8, ఆ. 85: చూ, సూత్రము. 1.

నడికిరేయి. ద్వ. వి. (నడిమికిన్ + రేయి) అర్ధరాత్రము. భార. భీష్మ. 3, ఆ. 182: చూ, రాత్రి.

నడికొప్పు. వా. వి. మొగుడు: చూ, సదనము. 1.

నడిలి. దే. వి: చూ, నడవడి. 1.

నడిసెత్తి. వా వి: చూ, మాడపట్టు.

నడిపివాఁడు. వా. వి. 1. నడిమివయస్సువాఁడు; 2. ముగ్గురు అయిదుగురులోనగు (బేసి) సోదరులలో నడిమివాఁడు.

నడిమి. దే. వి: చూ, నడి. 2.

నడిమిచోటు. వా. వి: చూ, నడి. 2.

నడిమిదిన్నె. వా. వి. ద్వీపము: చూ, లంక. 1.

నడిమివ్రేలు. దే. వి. రూ-నడివ్రేలు-నిడివ్రేలు. మధ్యమ: చూ, వేలు. 2.

నడివ్రేలు. దే. వి. (నడిమి + వ్రేలు)—పై—

నడిరెయి. ద్వ. వి. (రూ-నడికిరేయి-నడురే): చూ, రాత్రి.

నడివేటు. వా. వి: చూ, అద్ద. 3.

నడు. దే. వి. 1. వృత్తియందు నడుముశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము; 2: చూ, రూ-నడి. 2.

నడుఁకు. దే. వి. కంపము: చూ, లోలము; అ. క్రి. 2. కంపించే. నిర్వ. 2, ఆ. 5: చూ, వణఁకు. 2.

నడుకొన. వా. వి. మధ్యభాగము: చూ, మధ్యము. 1.

నడుకొను. దే. అ. క్రి. (నడుఁకు + కొను) కంపించే. భార. విరా. 4, ఆ. 84: చూ, నడుఁకు. 2.

నడుగలను. వా. వి. యుద్ధభూమిమధ్యము.

నడుగుంట. ద్వ. వి. (నడుము + గుంట): చూ, మాడపట్టు.

నడుచే. దే. అ. క్రి: చూ, రూ-నడచే.

నడుచేకటి. వా. వి: చూ, నత్తనూనకాలము.

నడుచొచ్చే. దే. అ. క్రి. (నడుము + చొచ్చే) నడుమ ప్రవేశించే: చూ, సోఁకు. 4.

నడుదింపు. దే. వి. మాంసవిశేషము: చూ, మాంసము.

నడుదీనె. దే. వి. ద్వీపము: చూ, నడిమిదిన్నె.

నడునడు. దే. వి. నడుఁకుటయందగు ననుకరణము: చూ, హూహూ.

నడుపు. దే. వి. 1. అరుగుడు: చూ, ప్రయాణము; 2. ప్రవర్తనము: చూ, వర్తనము. 1; ప్రే. 3. క్రాలు: చూ, వర్తించే.

నడుబ్రాయపుది. వా. వి. ప్రౌఢ: చూ, స్త్రీ.

నడుమ. దే. ద్రి. ఎడ: చూ, మధ్యము. 2.

నడుమంతరము. మి. వి. (నడుము + అంతరము) రూ-నడుమంత్రము. 1. కవును: చూ, మధ్యము. 1; 2. మధ్యకాలము. అని. 3, ఆ. 100: చూ, సందు; విణ. 3. మధ్యకాలమునఁ గలిగినది.

నడుమంత్రపుకల్మి. జా. (నడుమంత్రపుసిరి) మధ్యకాలములోవచ్చిన యైశ్వర్యము. "క్షితి నిటుగాదె యొక్కొకరికిన్ నడుమంత్రపు కల్మిగల్గినన్". (విజయవిలాసము.)

నడుమంత్రము. మి. వి: చూ, రూ-నడుమంతరము. (మధ్యకాలమునకు.— ఉ, రా, 2, ఆ. 9.)

నడుము. దే. వి. రూ-నడ్మ. 1. కవును. భార. కర్ణ. 1, ఆ. 202: చూ, మధ్యము. 1; పా.

2. దీనికి ఉపమానములు.—ఆకసము, సింహము, పిడికిలి, పేదతనము, ఏమియులేకుండుట.

నడుముకట్టుకొను. దే. అ. క్రి: చూ, సిద్ధమగు.

నడురవలి. వా. అవ్య. మధ్యమధ్యను.

నడురాతిరి. వా. వి: చూ, నడికిరేయి.

నడురా. ద్వ. వి.—పై.—

నడురేయి. ద్వ. వి.—పై.—

నడువడి. దే. వి: చూ, రూ—నడవడి.

నడువీది. వా. వి. ఘంటాపథము, తెట్టతెన్ను: చూ. మార్గము. 1.

నడ్డి. దే. వి. 1. వెన్నెముకయొక్క మధ్యభాగము, వీఁపునకు మధ్యభాగము; విణ. 2. చేప్పట. [రము: చూ, పిఱ్ఱి.

నడ్డిగుంట. ద్వ. వి. పిఱ్ఱిమీఁదిగుంత, కుకుంద

నడ్డిపూస. దే. వి. నడ్డియొక్కకీలు.

నడ్డిముక్కుగలాఁడు. దే. విణ: చూ, నడ్డిముక్కువాఁడు. [వాఁడు: చూ, విగ్రుఁడు.

నడ్డిముక్కువాఁడు. దే. విణ. చేప్పటముక్కు

నడ్తి. దే. వి: చూ, రూ—నడితి.

నడ్మ. దే. వి: చూ, రూ—నడుము. (నడుకొనను.—ఉ, హరి. 5, ఆ. 159.)

నడ్యా. సం. వి. ఆ. స్త్రీ. కిక్కిసవామి: చూ, తృణము.1. [కసవుగలదేశము: చూ, దేశము.

నడ్వంతము. సం. విణ. (త్. ఈ. త్.) కిక్కిస

నడ్వలము. సం. విణ.—పై.—

నఞ్తత్పురుషము. పా. అకారనకారములు సమాసాదినుండి వ్యతిరేకార్థమునుబోధించేనేని నఞ్తత్పురుషము: చూ, తత్పురుషము.

నతనాసిక. సం. వి. ఆ. స్త్రీ. చేప్పటముక్కు: చూ, ముక్కు. [డు.

నతనాసికుఁడు. సం. విణ: చూ, నడ్డిముక్కువాఁ

నతము. సం. విణ. 1. వంగినది: చూ, వక్రిమము; 2. వంకరైనది: చూ, వేల్లితము. 2; 3. లోఁతైనది: స్వా. 2, ఆ. 25: చూ, లోఁతు; అం. 4: చూ, పాశ్చ్యక్రియలు: 5: చూ, నాసికాక్రియలు; 6: చూ, జంఘాక్రియలు.

నతాగ్రము. అం: చూ, అశ్వసంచారిమార్గములు.

నతి. సం. వి. ఇ. స్త్రీ. 1. నమస్కారము. చూ, మ్రొక్కులు; అం. 2. నాయకుఁడు నాయికయొక్క కోపమును పోఁగొట్టుటకు ప్రయోగించెడు ఉపాయములు 6 లో నొకటి: చూ, ఉపాయములు. 3.

నతిజోలెళ్ళు. వా. వి. నతివిశేషము: చూ, మ్రొక్కులు. [ప్రసుసు.

నత్త. దే. వి. గుల్లయందుండు పురుగు: చూ,

నత్తగుల్ల. ద్వ. వి. క్షుద్రశంఖము: చూ, సంకు.1.

నత్తడి. దే. వి. రూ—అత్తడి: చూ, హాయసు.

నత్తి. దే. వి. తడఁబడుచు మాటాడెడు రోగము: చూ, రోగము. 1.

నత్తివాఁడు. దే. విణ: చూ, లోపాలుఁడు.

నత్తు. దే. వి. 1. ముక్కుపోఁగు: చూ, భూషణము. 2; అ. క్రి 2. తడఁబడుచే మాటాడు.

నత్రజని. పా. (నైట్రోజెన్) లవణవాయువు; సారజనకము; దహ్యాక్షారధాతువు. ఇందుకు సంబంధించిన పరిభాషాపదములు.—నత్రజ ఏకామ్లజనిదము, నత్రజద్వ్యామ్లజనిదము, నత్రజ పంచామ్లజనిదము, నత్రజత్ర్యామ్ల జనిదము, చతురమ్లజనిదము, నత్రజత్రియ ఉదజనిదము ఇత్యాది: చూ, వాయువు.

నదము. సం.వి. అ.పుం. 1. పడమరగాఁబాఱెడి యేఱు: చూ, నది; 2. నీటిమడువు: చూ, సరస్సు. 1; 3: చూ, సముద్రము; 4. రూ—నాదము.—నాదు. మ్రోఁత: చూ, స్వరము. 2.

నదరు. వా. వి. 1. ఎదురు; 2. కానుక.

నది. సం. వి. ఈ. స్త్రీ. (మ్రోయునది) ఏఱు: అన్వగ, అపగ-ఆపగ, అబ్ధి. అబ్ధివధువు,

అవి, ఆకాశగంగ, ఉగ్రశేఖర, ఋ, ఋషి కుల్య, కపింజల, కపిలధార, కమ్రి, కర్షువు, కల్యాణగోత్రి, కల్లోలిని, కిరాతి, కుమార సువు, కూలంకష, కూలపరి, ఖుజలము, ఖాపగ, గంగ-గంగక-గంగాక-గంగిక, గాందిని, గాధిని, గౌరి, చాంపిల, జహ్నుతనయ, జాహ్నవి, జ్యాని, ఝులవతి, తటిని, తరంగిణి, తరణి, తలోద, త్రిపథగ, త్రివేణి, త్రిస్రోత, దివ్యోదకము, దేవగంగ, ద్వీపవతి, ధర్మద్రవి, ధుని, నర్మద, నలిని, నిమ్నగ, నిర్ఝరిణి, భద్రము, భాగీరథి, భీష్మసువు, మందాకిని, రోధోవక్ర, లోకజనని, లోకమాత, వహ, వియద్గంగ, విష్ణుపది, శైవలిని, సరిత్తు, సాగరగామిని, సింధువు, సిద్ధసింధువు, సురదీర్ఘిక, స్రవంతి, స్రోతస్విని - స్రోతస్సు, సువర్ణముఖి-స్వర్ణది, హైమవతి, హ్రదిని-హ్రాదిని. (తె. ప.)——అంచెలవిడిది, అడుగుపుట్టువు, ఏఱు, ఏల, కడలివెలఁది, కరకంఠుతలయేఱు, కూఁకటిబిడ్డ, చేదలేఱు, జెక్కు, జెడదారి చెవిబుగ్గ, జోలంచెల విడిది, జోలు-జోలువు, తలయేఱు, తాతపనఁటిపెల్లి, తెగినయఱుపది దేవురముగితిత్రోవ, తెలియేఱు, తెలివాఁక, నేమంబుఁగన్న మన్నినితల్లి, పులుచూలిసవతితల్లి, పెరుమాళ్లడుగుబుగ్గ, పొందామరల పంట, బంగారు తామరపంటచేను, మిన్నుకొలఁకు, మిన్నువాఁక-మిన్వాఁక, మిన్నేఱు, ముత్తెరువులాఁడి, ముత్రోవద్రిమ్మరి, ముయ్యేఱు, మెట్టుచోలు, ఱెప్పవేయని మెప్పుకేళాకూళి, వినువాఁక-విన్వాఁక, వంత-వ్రంత, వరఁత-వఱఁతె-వఱఁతి, వరద, వాఁక, వెన్నునడుగుపాప, వెల్లివాఁక, వేలుపుటేఱు-వేల్పుటేఱు, సతతపసులపెంకి (మిగిలియున్న పర్యాయపదములకు "హ్రాదిని" చూడుము); తద్విశేషములు.——(౧)పంచగంగలు.——౧. కావేరి, కనకాపగ, కవేరకన్య-కవేరిజ, అర్ధగంగ, అర్ధజాహ్నవి; ౨. కృష్ణ.——కృష్ణవేణి-కృష్ణవేణ్ణ-కృష్ణావేణి; 3. గౌతమి; ౪. తుంగభద్ర; ౫. భాగీరథి; (౨) ద్వీపములలోని మహానదులు.——(ఇవి శీర్షికాపదములు కావు). ౧. జంబూద్వీపము.——అనుతప్తశిఖి, విపాశ, త్రిదివ, క్రముపు, అమృత, సుకృత (7); ౨. శాల్మలి.——శ్రోణి, తోయ, వితృష్ణ, చక్ర, శుక్ర, విమోచని, నివృత్తి (7); 3. కుశ.—— ధూతపాప, శివ, పవిత్ర, సమ్మతి, విద్యుత్తు, మహి, చాన్య. (7); ౪. క్రౌంచ.——గౌరి, కుముద్వతి, సంధ్య, రాత్రి, మనోజవ, ఖ్యాతి, పుండరీక (7); ౫ శాక.——సుకుమారి, కుమారి, నళిని, రేణుక, ఇక్షువు, ధేనుక, గభస్తి (7); ౬. ప్లక్ష; ౭. పుష్కరద్వీపమునకు మహానదులు లేవు; (3), నదులు:——అంతఃప్రవాహ-అంతర్వాహిని; అగోద, కరతోయ; అర్జుని-ఆర్జుని; అసిక్ని; ఆకాశగంగ మందాకిని; ఉత్తరపినాకిని; ఉదుంబరావతి; ఋషికుల్య; ఇరావతి-ఐరావతి; కనక; కపిశ; కల్మాషి; కస్తూరి; కాదరి; కాలరాత్రి, భీమరథి; కిరాత, గండోలి, భద్ర, మందాకిని, కుటిల; కుమార-కుమారి; కుముదవతి-కుముద్వతి; కుహూవు; కృతమాల; కౌశికి; గండకి; గండోలి; గుండిక; గోదావరి, గోదా, గోల, తపనాత్మజ, తపని; గోమతి, వాసిష్ఠి; ఘట్టగ; ఘర్ఝరిక-ఘర్ఘరిక; చండిల; చందల; చంద్రభాగ-చంద్రభాగి; చతుష్పాటి; చర్చ; చర్మణ్వతి; చాంపిల; చిత్రరథ; చిత్రసేన; జంబాలిని; జంబువు. (తె).——జెంబు-జెంబేఱు-జెమ్మెఱు-జెమ్మేఱు, నేరటేఱు; తటిని; తపతి; తరంగిణి; తామ్రపర్ణి, తీర్థము, త్రిదివ; త్రియామ; దక్షిణపినాకిని; దావి

కము, దేవిక, ద్వీపవతి; ధుని; నదము, నర్మద, మేఖలకన్యక, రేవ, సోమోద్భవ; పాతాళగంగ భోగవతి; పాలారు; బాహుద, వైతవాహిని; బ్రహ్మపుత్రి-బ్రహ్మపుత్రము; మహానది; మాలిక; యమున, కళిందకన్య, కళింద్రజ, కాలానుజ, కాళింది- కాళింద, కృష్ణ, తపనతనయ, తపనాత్మజ, తాలాంక, శమనస్వస, సూర్యతనయ. (తె. వ.)—జెమున; విపాట్-విపాశా; వేత్రవతి; శక్వరి; శతద్రువు-శతద్రు; శరావతి; శైవలిని; శోణము; సంధ్య; సరస్వతి; సింధు-సింధువు; సువర్ణముఖి, స్వర్ణది; హేల. (తె) ఏల; హిరణ్యవాహము; హ్రదిని-హ్రాదిని, (మిగిలియున్నవానికొఱకు "హ్రాదిని" చూడుము.); (౪) గోదావరీ నదిలోపుట్టిన సప్త గోదావరులు.— గౌతమి, వశిష్ఠ, కౌశిక, ఆత్రేయ (యి), తుల్య, భారద్వాజము, వైనతేయము; (౫) వీరభద్రపాదమందలినది. (తె).—కల్లేఱు; (౬) నీళ్లులేని నది. (తె).—గొడ్డేఱు; (౭) ఆమడకు మీఁదపాఱెడు ఏఱు.—నది; (౮)నదీమధ్యము. (తె).—నట్టేఱు;(౯)సెలయేఱు.—(ఉత్సము, ప్రస్రవణము= సెలయూట) ఝరము-ఝులము- ఝూలము- ఝరి- ఝూరి, నిర్ఝరము. (తె).—కొండకాలువ, జేకుఱ, వాఁక, వాఁగు, వ్రంత, సెల, సెలయేఱు; (౧౦) చిన్నయేఱు. (తె).—జొల్ల; (౧౧) స్వామి పుష్కరిణి. (తె).—కోమరేఱు; చిన్ననీటి కాలువ.— కర్షువు, కాలసారము, కుల్య. (తె).—అప్పసము, అవుజె-ఔజె, అవుదు-ఔదు, ఓడిక, ఔదగి, కాలవ-కాలువ-కాల్వ, కయ్య- క్రియ్య, చింక, బట్టె, వంక, వరవ; (౧౨) తూముకాలువ.—కుల్యము. (చూ, వాహసము.2.); (మిగిలిన విశేషాదులకు "హ్రాదిని" చూడుము) (చూ, సముద్రము, చూ, సలిలము: చూ, సెలయూట, సెలయేఱు). [సముద్రము.

నదీనము. సం. వి. అ. పుం. సముద్రము: చూ,

నదీప్రఘోషము. పా. ఒకానొకవృత్తము, ఇది స్రగ్విణీవృత్తపాదము మొదటి చరణమున్ను, వంశస్థవృత్తపాదము రెండవచరణమున్ను, భుజంగ ప్రయాతపాదము మూఁడవచరణమున్ను, ఇంద్రవంశపాదము నాలుగవచరణమున్ను నడచును: చూ, వృత్తము.1.

నదీమాతృకము. సం. వి. అ. పుం. ఏటినీళ్లచేత పండెడు పైరుగల దేశము: చూ, దేశము.

నదీసముద్రన్యాయము. పా. అన్నినదులకు సముద్రుఁడేగతి యనురీతి. [మద్ది.

నదీసర్జము. సం. వి. అ. పుం. ఏఱుమద్ది*: చూ,

నద్ధము. సం. విశే. 1. కట్టఁబడినది: చూ, సితము. 4; 2. పైకెత్తఁబడినది, నిక్కినది (అని కొందఱు): ఉన్నమితము. [వరత్రి-

నధ్రి. సం. వి. ఈ. స్త్రీ. టంగువాఱు: చూ,

నన. దే. వి. 1. చిగురు: చూ, విద్రుమము; 2. కోరకము: చూ, మొగ్గ. 1; 3. పువ్వు: చూ, సుమము.

ననంద. సం. వి. ఋ. స్త్రీ. (రూ—ననాంద-నానంద-నానాంద-ననందిని) మగనితోడఁబుట్టిన ఆఁడుది, ఆఁడుబిడ్డ: చూ, వదినె.

ననఁబోఁడి. దే. వి.(నన + పోఁడి) 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. పువ్వువలె మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ.

ననకారు. ద్వ. వి. చైత్ర వైశాఖ మాసములు, వసంతఋతువు: చూ, మాసద్వయము.

ననసీరు. ద్వ. వి. పూఁదేనె: చూ, మకరందము.

ననయు. దే. అ. క్రి. 1. పుష్పించు: చూ, వికసించు; 2: చూ, పల్లవించు.

ననవిలుకాఁడు. దే. వి. పుష్పధన్వుఁడు: చూ, మన్మథుఁడు (ఇట్లు ననవింటివాఁడు)
ననవిలుకానన్న. దే.వి. నలువ: చూ, బ్రహ్మ.1.
ననవిలుతుఁడు. దే. వి: చూ, ననవిలుకాఁడు.
ననుఁబాయి. వా. వి. రూ-నన్బ్రాయి-ననుఁబ్రాయి. చక్కఁగా ఉడుకని బియ్యము, నఱుకుబియ్యము: చూ, బియ్యము.
ననుఁబ్రాయి. దే. వి.—పై.—
ననుఁబ్రాయివడు. ద్వ. అ. క్రి. ననుఁబ్రాయి యగు. జై. 8. ఆ. 198.
ననుచు. దే. అ. క్రి. 1. పూఁచు: చూ, రూ-ననయు. 1; 2. మొగ్గయెత్తు; 3: చూ, పల్లవించు; 4. అనురాగమొందు; 5: చూ, ముమ్మరించు; 6: చూ, సాగియు; ప్రే. 7. ననిపించు.
ననుపు. దే. వి. 1. అనురాగము: చూ, స్నేహము. 1; 2. అతిశయము. నై. 7, ఆ. 161: చూ, హెచ్చు. 2; 3. ఇంపు: చూ, సౌందర్యము; వా. 4. పెంపు.
ననుపుకత్తె. ద్వ. విశే. 1. ప్రియురాలు: చూ, స్త్రీ; 2: చూ, అంకులాఁడి.
ననుపుకాఁడు. దే. విశే. 1. ప్రియుఁడు: చూ, స్నేహితుఁడు. 1; 2: చూ, విటుఁడు. స్వా. 2, ఆ. 73.
ననుపువడు. ద్వ. అ. క్రి: చూ, పొత్తుసేయు.
నన్న. దే. విశే. కుఱుచ: చూ, హ్రస్వము.
నన్నూఱు. దే. స. (నాలుగు + నూఱు) (400) చతుశ్శతము. కాశీ. 5, ఆ. 192.
నన్పుకాఁడు. దే. విశే: చూ, రూ-ననుపుకాఁడు.
నన్బ్రాయి. దే. వి: చూ, రూ-ననుఁబాయి.
నపీరు. వా. వి. ఊదువాద్యవిశేషము: చూ, స్వరము. 2.
నప్పు. వా. వి. అబ్బి: చూ, శిశువు. [దత్వము.
నపుంసకత్వము. సం, విశే. (ఊబ.): చూ, షం
నపుంసకలింగము. అం: చూ, లింగములు.
నపుంసకుఁడు. సం. వి. అ. న: చూ, షండుఁడు.
నప్త. సం. వి. ఋ. స్త్రీ. 1. రూ-నప్త్రి. (కొడుకు కూఁతురు, కూఁతుకూఁతురు): చూ, మనుమరాలు; పుం. 2. పౌత్రుఁడు (కొడుకు కొడుకు): చూ, మనుమఁడు. (దౌహిత్రుఁడు=కూఁతురుకొడుకు); 3. ప్రపౌత్రుఁడు; చూ, ముమ్మనుమఁడు.
నప్త్రి. సం. వి, ఈ. స్త్రీ: చూ, నప్త. 1.
నప్స. వా. స. క్రి. పచ్చీసులోనగు ఆటలలోని కాయలు నడిపించు.
నఫా. వా. వి. లాభము. (నభాఅనియు)
నభఃప్రాణుఁడు. సం. వి. అ. పుం. గాలి: చూ, వాయువు.
నభము. సం. వి. స్. న. 1. రూ-నభసము-నభస్సు, ఆకాశము.చూ,వ్యోమము.1; 2: చూ, స్వర్గము; పుం. 3. శ్రావణమాసము: చూ, మాసము. 1; 4. మబ్బు: చూ, మేఘము. 1; 5. వర్షాకాలము (శ్రావణ భాద్రపదములు): చూ, మాసద్వయము; 6. బిసతంతువు: చూ, పద్మము. 1; 7. తమ్మపడికము: చూ, పాత్రము. 6; 8: చూ, ముక్కు.
నభసంగమము. సం. వి. అ. పుం: చూ, పక్షి.
నభస్యము. సం. వి. అ. పుం. భాద్రపదమాసము: చూ, మాసము. [ప్రాణుఁడు.
నభస్వంతుఁడు. సం. వి. అ. పుం: చూ, నభః
నభోగజము. సం. వి. అ. పుం: చూ, నభము.4.
నమకము. పా. ప్రతిమంత్రమునకును ఆద్యంతములయందు నమశ్శబ్దమున్నందున నమకమనఁబడుచున్నది. "నమస్తే రుద్రమన్యవ ఉతోతఇషవేనమః" ఇత్యాది; (చమకము.—హెచ్చుగ చకార మకారములతోఁగూడిన ప్రార్థనమంత్రములుగలది కావున చమకము. "వాజశ్చమే ప్రసవశ్చమే." ఇత్యా

డి) (రెండును రుద్రాభిషేకమందుపయోగింతురు. గనుక చమకముగూడ నిచేట తెలుపఁబడియె). [భగ్నము. 1.

నమనము. సం. వి. అ. న. వంగుట: చూ,

నమలి. వా. వి. కేకి: చూ, మయూరము;

నమలు. దే. స. క్రి. రూ-నములు. తిను: చూ, సాపడు.

నమలుట. వా. వి. చర్వణము.

నమశ్శివాయ. పా. పంచాక్షరి: చూ, మంత్రము. 1.

నమసితుఁడు. సం. విణ. రూ-నమస్యితుఁడు నమస్కరింపఁబడినవాఁడు: చూ, పూజితుఁడు.

నమస్కరించే. సం. స. క్రి: చూ, మొ్రొక్కు.

నమస్కారము. సం.వి.అ.పుం. 1. చేమోడ్పుట: చూ, హాణిగలు; అం. 2. పంచోపచారములలో నొకటి: చూ, ఉపచారములు; 3. షోడశోపచారములలో నొకటి: చూ, ఉపచారములు.

నమస్కారసమయము. అం. గ్రహసమయములు 27 లో నొకటి (మంగళమున్నుబొందును): చూ, గ్రహసమయములు.

నమస్కారి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సోఁకుడుముడుఁగు*. [రము. 1.

నమస్కృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, నమస్కా

నమస్య. సం. వి. ఆ. స్త్రీ. పూజ:చూ, సపర్య.

నమస్యితుఁడు. సం. విణ: చూ, రూ-నమసితుఁడు.

నమస్సు. సం. వి. స్. న: చూ, నమస్కారము.1.

నమాజో. వా. వి: చూ, నిమాజో. [1, ఆ. 18.

నమించే. సం. స. క్రి: చూ, మొ్రొక్కు.శశాం.

నమితము. సం. విణ. 1. వంగినది: చూ, వక్రిమము; అం. 2: చూ, చుంబనములు.

నమిలి. దే. వి: చూ, రూ-నమలి.

నముగాములు. వా. వి: చూ, మేలుకీళ్లు.

నముచిసూదనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, వేల్పుఱేఁడు.

నములు. దే. అ. క్రి: చూ, రూ-నమలు.

నమూదు. వా. వి: చూ, రూ-నమోజో-నమోదు.

నమూనా. వా. వి. మాదిరి. రూ-నమోనా.

నమేరువు. సం. వి. ఉ. పుం: చూ, సురపొన్న*: (దీనికి దోహదము హసితము).

నమోజో. వా. వి. పేరుచేర్పుట.

నమోదు వా. వి.—పై.—

నమోనా. వా. వి: చూ, రూ-నమూనా.

నమ్మకము. దే. వి: చూ, విశ్వాసము.

నమ్మదుంప. దే. వి: చూ, సుపుష్పము.

నమ్మలు. వా. వి. బ. పిఁపుమీఁదఁజేయు నఖక్షతములు: చూ, నఖక్షతములు.

నమ్మి. దే. వి. 1: చూ, నమ్మదుంప*; 2. రూ-నెమ్మి: చూ, నమలి.

నమ్మిక. దే. వి: చూ, రూ-నమ్మకము.

నమ్మిగ. దే. వి. —పై.—భార. ఉద్యో. 1, ఆ. 315. [హితుఁడు. 1.

నమ్మినవాఁడు. వా. వి. ఆప్తుఁడు: చూ, స్నే

నమ్ము. దే. స. క్రి: చూ, విశ్వసించే.

నమ్మువాఁడు. వా. వి: చూ, నమ్మినవాఁడు.

నమ్రమగు. మి. అ. క్రి: చూ, వంగు.

నమ్రము. సం. విణ: చూ, నమితము. 1.

నయ. దే. వి: చూ, సౌందర్యము.

నయగారము. దే. వి. (నయము + కారము) 1. మృదుత్వము. స్వా. 1, ఆ. 135: చూ, సుకుమారము; 2. మృదువచనము: చూ, శబ్దము. 2; 3. కపటము:చూ, వ్యాజము. 1; 4. అనుకూలము: చూ, స్నేహము. 1.

నయగారి. దే. విణ. (నయగారము + ఇ) 1.మృదుత్వముగలవాఁడు; 2. మృదువచనముగలవాఁడు.

నయనము. సం. వి. అ. న. 1. కన్ను: చూ, లోచనము; 2: చూ, పొందింపు.

నయపుపోరువు. అం: చూ, ఉపవీతములు.

నయము. సం. వి. అ. పుం. 1. నీతి: చూ, సత్యము.1; 2: చూ, నయనము. 2; 3. జోదమునందలి భేదము: చూ, వ్యవహారము. 4; దే. వి. (1): చూ, లాభము; (2) నునుపు. భార. ఉద్యో. 2, ఆ. 110: చూ, స్నిగ్ధము. 2; (3) మృదుత్వము. నిర్వ. 8, ఆ. 36· చూ, నయగారము. 1: (4): చూ, సౌందర్యము; విశే. (5) వెలతక్కువ: చూ, వెల. 1; (6) నునుపైనది: చూ, స్నిగ్ధము.2; (7) మేలైనది: చూ, శ్రేష్ఠ్యము;(8) మృదువైనది: చూ, సాంద్రము. 3; (9) అందమైనది: చూ, సౌందర్యము; నా. (10) వ్యాధి తగ్గుచున్నదనెడు సూచన. "వానిజ్వరము నిన్నటికంటె నయము"; (11) సమస్తశాస్త్రములలోను పాండిత్యమును కొద్దికొద్దిగా యొకనికిమించి యొకఁడు సంపాదించినాఁడనెడు సూచన. (ప్రతివిషయమునందును "నయము" అను శబ్దము ఉపయోగింపఁబడును.) "వానికంటె వీఁడు చేదువు సంధ్యలలో నయము." [పించే.

నయించే. సం. స. క్రి. పొందించే: చూ, ప్రా

నర. దే. వి. 1. (రూ-నరపు-నరుపు-నెరపు): చూ, పలితము. 1; 2. ముదిమిచే తెల్లఁబాఱినవెండ్రుక: చూ, వెండ్రుక. 1.

నరకఁడు. వై. విశే.=నరకగ-నారంగ.దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2. [విష్ణువు. 1.

నరకజిత్తు. సం. వి. త్. పుం. వెన్నుఁడు: చూ, నరకమనుభవించే జాతకుఁడు. పా. ౧. శనిపంచమమందుండి రాహువుతోఁగలిసి ద్వాదశమున నున్నను; ౨. లగ్నాధిపతి షష్ఠమమందుండి అష్టమమున బుధరాహువులుండి ద్వాదశమున శనియున్నను, 3. అంగారకుఁడు ద్వాదశమందును లగ్నాధిపతిరాహువుతో కలిసి యష్టమమున నుండునపుడును నరకము కలుగును.

నరకము. సం. వి. అ. పుం. రూ-నారకము. (పాపిష్ఠులను తనసమీపమునుబొందించేవది) కుజము, దుర్గతి, నిరయము: చూ, నరకములు.

నరకములు. అం. తామిస్రము, లోహశంకువు, మహానిరయము, శల్మలి-శాల్మలి, రౌరవము, కుంభలము, పూతిమృత్తికము, కాలసూత్రము, సంఘాతము, లోహితోదము, సవిషము, సంప్రపాతనము, మహానరకము, కాకోలము, సంజీవనము, మహాపథము, అవీచి, అంధతామిస్రము, కుంభీపాకము, అసిపత్రము-అసిపత్రవనము, తపనము-తాపనము-(21). ఇవిగాక మఱికొన్ని నరకములు.—అంబరీషము, ఋజీషము, కరాళము, కల్మషము, కుట్మలము, కేనారము, ఘనవాహము, ఘనోదధి, తప్తకుంభము, తప్తపాషాణకుండము, తప్తవాలుకము, తప్త శూర్మికుండము, తప్తసురాకుండము, తమసము, దుర్గతి పరితాపము, మహారౌరవము, సంహారము. (మిగతివానికి "సంహారము 2" చూడుము.)

నరకములు. వానిని అనుభవించువారు. పా. ౧. రౌరవము (కూటసాక్షి, పక్షపాతి, అసత్యవాది, భ్రూణహంత, గురుహంత, గోఘ్నుఁడు, ఉచ్ఛ్వాసనిరోధకుఁడును); ౨. శూకరము (సురాపానము, బ్రహ్మహత్య, బంగారు దొంగిలుట మొ. చేయువారును); 3. తప్తలోహము (క్షత్రియులను, వైశ్యులను, రాజభటులను వధించువాఁడును, సోదరితో సంగమించువాఁడును, గురుతల్పగుఁడును); ౪.మహాజ్వాలము(కోడలినిగాని, కుమార్తెను

గాని కూడువాఁడు); ౫. శబలము (పర దూషకుఁడు, గురునవమానించే వాఁడు, వేదమును దూషించేవాఁడు, వేదవిక్రయుఁడు, పొందరాని స్త్రీని బొందు వాఁడు); ౬. విమోహము (మర్యాద హీనుఁడు, చోరుఁడు); ౭. కృమి భక్ష్యము (దేవ, బ్రాహ్మణ, పితరులను ద్వేషించేవాఁడు); ౮. కృమీశము (దుష్టులనాశించియాగాదులు చేయువాఁడు); ౯. లాలాభక్ష్యము (పితృదేవతలను, దేవతలను, అతిథులను సత్కరింపక భుజించెడువాఁడు); ౧౦. విశసనము. (శరకర్త, వేధకుఁడు, రంధ్రాన్వేషకుఁడు. ఖడ్గాది యుద్ధ సాధనము చేయువాఁడు); ౧౧. అధోముఖము. (పట్టరాని దానమును పట్టువాఁడు,అనర్హులచే యాగములు చేయించువాఁడు, తెలియకయే జ్యోతిశ్శాస్త్రము నెఱిఁగినట్లు నటించేవాఁడు); ౧౨. కృమిపూయము. (ఒంటరిగా తినువాఁడు, లక్క-పాదరసము-మాంసము- ఉప్పు - నువ్వులు అమ్మెడు బ్రాహ్మణుఁడు); ౧౩. రుధిరాంధము. (నాటకమువలన జీవించేవాఁడు, చేపలఁ బట్టువాఁడు, కుండలయందన్నము తినువాఁడు, విషముపెట్టువాఁడు, కుట్టుపనివాఁడు, తనభార్య వ్యభిచారమువలన జీవించేవాఁడు, పర్వములయందు స్త్రీలతో సంగమించేవాఁడు, ఇండ్లకు నిప్పుపెట్టువాఁడు, మిత్రఘ్నుఁడు, శకునములు చెప్పువాఁడు, గ్రామపురోహితుఁడు); ౧౪. వైతరణి. (కల్లమ్మువాఁడు, గ్రామములను నాశనము చేయువాఁడు, తేనెపట్టులను దీయువాఁడు); ౧౫. కృష్ణము. (కేశపానము చేయువాఁడు, మర్యాదను భేదించి వర్తించేవాఁడు, శౌచ్యములేనివాఁడు, మోసముచే జీవించేవాఁడు); ౧౬. అసిపత్రవనము. (అనవసరముగాఁజెట్లను నఱకు వాఁడు); ౧౭. వహ్నిజ్వాలము (గొఱ్ఱెలమందను పెంచెడువాఁడు, వేఁటకాఁడు); ౧౮. సందంశము. (వ్రతలోపము చేయువాఁడు, స్వాశ్రమభ్రష్టుఁడు); ౧౯. శ్వభోజనము (పగటివేళను, స్వప్నముల యందును రేతస్స్ఖలనము గావించే బ్రహ్మచారియు, పుత్రులచేఁజదివింపఁబడు తండ్రులును); (మిగతవి నరకములకు " సంహారము. 2. " చూడుము)

నరకాంతకుఁడు. సం. వి. అ. పుం. కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

నరకాసురవ్యాయోగము. అం.(ఈగ్రంథమునకు ధర్మసూరికర్త): చూ, కావ్యనాటకములు.

నరకాసురుఁడు. సం. వి. అ. పుం: చూ, మహీతుఁడు. [చూ, రాక్షసుఁడు. 1.

నరసుఁడు. సం. వి. అ. పుం. ఒకయసురుఁడు:

నగర. దే. వి. మద్దువు, గిడిగి: చూ, పీఠ.

నరగజెము. దే. వి.—వై.—

నరగతి. అం: చూ, గతులు. [రాజా. 1.

నరపాలుఁడు. సం. వి. అ. పుం. రేఁడు: చూ,

నరపు. దే. వి: చూ, నర. 1.

నరభూమి. అం: చూ, ఇలావృతము.

నరము. సం. వి. అ. న. 1: చూ, రామకర్పూరము; దే. వి. (1). నాడి: చూ, సిర. 1.

నరయు. దే. అ. క్రి. ముదిమిచే వెండ్రుకలు తెల్లపడు: రూ-నరియు, ఉరియు.

నరవ. దే. వి. అరవ: చూ, మార్గము. 1.

నరవాహనుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు. [2: చూ, సింగఁడు. 1.

నరసింగఁడు. వై. వి.=నరసింహ. కళా. 1, అ.

నరసింగము. వై. వి. 1.=—వై.—; 2: చూ, నృసింహము, నారసింహము. [—వై.—

నరసింహము. సం. వి. అ. పుం.=నరసింగము.

నరాజి. దే. వి. (రూ-నరాజీ-నారాజి-నారాజీ) కత్తి: చూ, రిష్టి. 2.

నరాజీ. దే. వి: చూ, రూ-నరాజి. [యణుఁడు.
నరాయణుఁడు. సం.వి.అ.పుం: చూ, రూ-నారా

నరిగి. దే. వి. ఒకరకము గొఱ్ఱెరంగు.

నరిడి. దే. వి. గుండెయుబ్బరపు పశురోగము: చూ, పశురోగము.

నరియఁడు. దే. వి. నక్క. ఉ, రా. 6, ఆ. 235: చూ, సృగాలము.

నరియు. దే. అ. క్రి: చూ, రూ-నరయు.

నరుఁడు. సం. వి. అ. పుం. రూ-నారుఁడు. 1: చూ, మనుష్యుఁడు; 2. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1; 3. ఒకఋషి: చూ, ముని.1.

నరుకు: చూ, రూ-నఱుకు.

నరుజో. దే. వి. చీమలచౌల్పు

నరుపు. దే. వి: చూ, రూ-నర. 1.

నరులుగనని పెద్దలు. మి. వి. బ: చూ, వేలుపు. సాం. దే. 18.

నరేంద్రుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, రాజు. 1; 2: చూ, వ్యాళగ్రాహి.

నర్కుటము. పా. (కోకిలకాకము) ఒక్కొక్క పాదమున న-జ-భ-జ-జ-వగణములు గలిగి 11వ యింట యతిగలిగి సప్తదశ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.

నర్కురము. సం. వి. అ. న. మేఁకపోతు: చూ, మేషము. 1. [నటనము. 1.

నర్తకము. సం. వి. అ. న:=నాటకము: చూ,

నర్తకి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆటకత్తె: చూ, శైలూషి; 2. ఆఁడేనుఁగు: చూ, హస్తి, 3.గువ్వగుత్తిక *: చూ, రాజార్హము.

నర్తకుఁడు. సం. వి. అ పుం. 1.=నట్టువు (ఆట చేజీవించువాఁడు): చూ, శైలూషుఁడు; 2: చూ, వ్యాళగ్రాహి; విశ. 3. ఆడెడువాఁడు: చూ, శైలూషుఁడు.

నర్తనప్రియము. సం, వి. అ.పుం. నెమలి: చూ, మయూరము.

నర్తనము. సం. వి. అ. న: చూ, నటనము. 1.

నర్తనశాల. సం. వి. ఆ. స్త్రీ. ఆటపట్టు: చూ, సదనము. 1.

నర్తించు. సం. అ. క్రి: చూ, మలపుగొను.

నర్తిల్లు. సం. అ. క్రి.—పై.—

నర్మద. సం. వి. ఆ. స్త్రీ: చూ, నది.

నర్మదుఁడు. సం. వి. అ. పుం. నర్మసచివుఁడు.

నర్మము. సం. వి. న్. న: చూ, పరిహాసము.

నర్మసఖుఁడు. అం. (విదూషకుఁడు సూత్రధారునికి నర్మసఖుఁడనం బడును).

నర్మలి. దే. వి: చూ, వాంఛ విజ. 3, ఆ. 127.

నర్మదపర బ్రాహ్మణులు. అం. ఘూర్జర బ్రాహ్మణులలో నొకతెగవారు. ఋగ్వేదులు-శుక్ల యజుర్వేదసూత్రులు- కృష్ణయజుర్వేదులునై కృష్ణదేవాలయములందు పూజారులైయుందురు. వల్లభాచార్య సంప్రదాయము వారు ఈ తెగ ఋగ్వేదులు యజుర్వేదులు సామవేదులునై యున్నారు. రాజపిపల, ధర్మపూరు సంస్థానపు రాజులకు గురువులు: చూ, ఘూర్జర బ్రాహ్మణులు (చూ, బ్రాహ్మణులు). [భార. ద్రో. 1, ఆ. 174.)

నఱకు: చూ, రూ-నఱుకు. (ఖండించుటకు.—

నఱకుడు దే. వి: చూ, రూ-నఱుకు. జై. 8, ఆ. 119. [ఉ, రా. 4, ఆ. 292.

నఱకుడువడు. ద్వ. అ. క్రి: చూ, వ్రక్కవాఱు.

నఱకువాఁడు. వా. వి: చూ, హింసకుఁడు.

నఱవ. దే. వి: చూ, రూ-అఱవ. భార. విరా. 1, ఆ. 101.

నఱుకు. దే. వి. 1. దెబ్బ. రూ-నరుకు-నఱకు: చూ, హతి; స. క్రి. 2. ఖండించు. రూ-నరుకు-నఱకు. భాగ.6, స్కం. 370: చూ, నెలగు.

నఱుకుడు. దే. వి: చూ, రూ-నఱుకు. 1.

నఱు(రు)కుడుపరువడి. అం: చూ, విసరులు. (రూ-నఱుకుపరువడి.)

నఱుకుబియ్యము. దే. వి: చూ, నుచుంబ్రాయి

నఱుకులాడు. దే. స. క్రి. నఱుకుకొను.

నఱుకులు. అం. మల్లశాస్త్రములోనివి.-లోజాలి నఱుకు, గుజ్జరిదుముకు, చోరణనఱుకు (3)

నఱుక్కు. దే. వి. దిగులుపడుట యందగు నను కరణము: చూ, హాహా

నఱుజో. దే. వి. అణువు.అచ్చ. కిష్కిం, కా, 105: చూ, స్వల్పము.

నఱుమాడు. దే. స క్రి: చూ, పొడిసేయు. భార. భీష్మ. 2, ఆ. 237.

నఱుము. దే. వి. 1: చూ, సుదుము; స. క్రి 2: చూ, నఱుమాడు. భార. ద్రో. 3, ఆ. 210

నఱ్ఱి. దే. వి. 1. ప్రియాసముచేత పిదుకఁదగిన యావు: చూ, ధేనువు; 2. ప్రియాసముచేత బండిలోనగువానికి పూన్పఁదగినయెద్దు:చూ, వృషభము. 1.

నల. అం. 1: చూ, రూ-నళ; నై. విణ. (1)= నైల్య-నీల: చూ, రూ-నల్ల. 1; (2) (రూ-నలి) నలుసు:చూ, పట్టిగడ్డి.(ఎండుకసవు.)

నలఁక. దే. వి. రూ-నలఁకువ. 1. వ్యాధి: చూ, రోగము. 1; 2: చూ, శ్రమము; 3. బాధ: చూ, శోకము; 4. అత్యంత సూక్ష్మవస్తువు: చూ, రేణువు. 1.

నలఁకువ. దే. వి.—పై.—

నలఁగు. దే. అ. క్రి. 1. నలియగు: చూ, సద మదమగు; 2: చూ, పీడితమగు. ఉ, హరి. 5, ఆ. 130; 3: చూ, నశించు; 4 శ్రమ పడు. కళా. 4, ఆ. 93: చూ, వేసరు. 2.

నలఁగుడు. దే. వి. 1: చూ, పీడనము; 2: చూ, శ్రమము.

నలఁగుడువడు. దే. అ. క్రి: చూ, పీడితమగు.

నలఁగుడుపెట్టు. దే. స. క్రి: చూ, పీడించు. ఉ, రా. 5, ఆ. 197.

నలఁచు. దే స. క్రి. నలఁగఁజేయు, శాకుం.2, ఆ 99.

నలకూబరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుని కొడుకు: చూ, పుత్త్రుఁడు. 1.

నలగము. అం. (న + లగ) "నగహయా": చూ, ఉపగణములు.

నలదము. సం. వి. అ. న. 1: చూ, వట్టివేరు; 2. పూఁదేనె: చూ, మకరందము.

నలపుట వా. వి: చూ, పీడనము.

నలపై. వా. వి: చూ, రూ-నలుబది. (40)

నలము. సం. వి. అ. న. 1: చూ, రూ-నడము; 2: చూ, నలినము. 1; అం. 3. (న + ల) "నరహరి": చూ, ఉపగణములు.

నలమేనిదొర. ద్వ. వి. కృష్ణుఁడు: చూ, కృష్ణు.1.

నలలము. అం. (న + లల) "కరిరద.": చూ, ఉపగణములు.

నలి. సం. వి. ఈ. స్త్రీ. 1. గన్నేరు తీగ*: చూ, రాజార్హము; దే. వి. (1): చూ, రేణువు. 1; (2): చూ, నలఁక.1; (3): చూ, సుదుము; విణ. (4) నలఁగినది. స్వా. 1, ఆ. 37) నలినలి. విజ. 1, ఆ. 102): (5). సన్న ము. లక్ష్మీ. 2, ఆ. 85: చూ, సూక్ష్మము. 4; ద్రి. (6) అత్యంతము: చూ, మజీమజీ; ద్రి. క్రి. విణ. (7) యోగ్యముగా. భార. అర. 7, ఆ. 333.

నలికండ్లపాము. దే. వి. నలికీఁచు:చూ, సర్పము.

నలికము. దే. వి. సన్నఁదనము. [చూ, సర్పము.

నలికిరి. దే. వి. (రూ-నలికిలి-నల్లిక-నలికీఁచు):

నలికిలి. దే. వి.—పై.—

నలికీఁచు. దే. వి.—పై.—

నలిగులి. దే. వి. మిక్కిలినలఁగినది: గజిబిజి, నజ్జు. [శీర్ణము. 2.

నలిగొట్టు. దే. విణ. సన్నమగునది: చూ,

నలితిండి. దే. వి: చూ, చిఱుదిండి.

నలితిండికాఁడు. వా. వి: చూ, సోమరి.

నలినము. సం. వి. అ. న. (రూ-నలీనము-నలము-నళికము-నాళికము-నాళీకము). 1. తామర: చూ, పద్మము. 1: 2. నీరు: చూ, సలిలము.

నలిని. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, నళినము 1; 2. తామరకొలను: చూ, సరస్సు. 1; 3. తామరతీఁగ: చూ, పద్మము. 1; 4 తామరతంపర: చూ, పద్మము. 1; 5. మిన్నేఱు: చూ, నది; పా. 6. ఒకానొక వృత్తము. ఒక్కొక్క పాదములో స-స-స-స-స గణములు గలిగి పదింట యతిగల పంచదశ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.

నలినీపద్మకోశము. అం: చూ, నృత్తహస్తములు.

నలినేశయుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1. [హరి. 3, ఆ. 80.

నలియు. దే. అ. క్రి: చూ, నలఁగు. 1. ఉ,

నలు. దే. స. వ్యక్తియందు హల్లుపరమగుచో నాలుగునకా దేశముగా వచ్చును. " నలుగడ-నలుమూల " మొ. (నాలుగు.).

నలుఁగు. వా. వి: చూ, నలుఁగుఁబిండి. భారవిరా. 2, ఆ. 22; దే. అ. క్రి. 2: చూ, రూ-నలఁగు. 1. [2: చూ, పీడనము.

నలుఁగుడు. దే. వి. 1: చూ, నలుగుఁబిండి;

నలుఁగుఁబిండి. వా. వి. సున్ని:చూ,సాదము(1)

నలుఁడు. సం. వి. అ. పుం. 1. నలమహారాజు: చూ, రాజు. 1; 2. ఒకకోఁతి: చూ,వానరము; 3. పితృదేవత: చూ, యముఁడు.

నలుకువ. దే. వి. 1: చూ, నలఁక. 1; 2: చూ, నలఁక. 3.

నలుగు. వా. వి: చూ, రూ-నలుఁగు. 1.

నలుగురినోళ్లఁబోఁబడుట. జా. అల్లరిపాలగుట, అపకీర్తినిఁబొందుట. " పసులఁగాచేచేనలుగురినోళ్లలోఁబడ్డ గుఱుతువోవ " (శ్రీనివాసవిలాసము).

నలుగురు. దే స నాలుగునకు మహన్మహత్యర్థక బహువచనాంతాదేశము: రూ-నలువురు-నల్గురు-నల్వురు. [చతుర్విం. 3—4.

నలుచేదరము. వా. వి. రూ-నల్చదరము: చూ,

నలుచే. దే. ప్రే. నలియఁజేయు: నలుపు.

నలుతుము. ద్వ. వి. (నాలుగు + తూము) చతురాఢకి: రూ-నల్తుము.

నలుపగు. వా.అ.క్రి.కఁదు: చూ, సందడించు.

నలుపలము. ద్వ. వి. చతుఃపలము: రూ-నల్పలము.

నలుపు. నై. వి.=నైల్య-నీల. రూ-నల్ల-నల్లన. 1. నీలవర్ణము:చూ, వర్ణము. 6; విశే. 2. నీలవర్ణముగలది. నై. 8, ఆ. 184: చూ, వర్ణము. 6; ప్రే. 3: చూ, నలుచు.

నలుపుయెఱ్ఱచెఱకు. ద్వ. వి. ఒకరకము చెఱకు*: చూ, రసాలము. 3. [ముఁడు.

నలుపుగింజెముదాల్పు. ద్వ. వి: చూ, బలరా-

నలుపుపాఱు. వా. అ. క్రి: చూ, కాటుకకట్టు.

నలుబది. దే. స. (40): రూ-నలభై-నలువది-నల్బది-నల్వది. [బ్రహ్మ. 1.

నలువ. ద్వ వి. (నా లు గు + వా): చూ,

నలువంగ్రు. ద్వ. స. నలువదిమంది (నలువదికి-మహన్మహత్యర్థక రూపము.)

నలువతేజి. వా. వి: చూ, హంస. [బని-

నలువది. ద్వ. స. (నాలుగు + పది):చూ, నలు-

నలువరాణి. నై. వి: రూ-నల్వరాణి. బ్రహ్మభార్య: చూ, సరస్వతి.

నలువు. దే. వి. 1. ఒప్పిదము, మంజులము:చూ, హృద్యము; 2. సొగసు: చూ, సౌందర్యము; 3: చూ, సామర్థ్యము. స్వా. 4, ఆ. 37; 4. క్రమము:చూ, విధము. 1; విశే. 5.ఒప్పిదమైనది: చూ, శ్రీమంత. 2. (హృద్యము)

నలువురు. దే. స: చూ, రూ-నలుగురు.

నలుసాల. ద్వ. వి. (నాలుగు + సాల) చేట్టు-

కొల్లారు: చూ, సదనము. 1.

నలుసంత. ద్వ. వి. నలి: చూ, రేణువు. 1.

నలుసు. దే. వి.—వై.—

నలోదయము. అం. (ఈగ్రంథమునకు కాళిదాసుకర్త): చూ, కావ్యనాటకములు.

నల్గురు. దే. స: చూ, రూ-నలుగురు.

నల్చదరము. వా. వి. చూ, రూ-నలుచేదరము.

నల్తిగ. వా. స: చూ, ఇరాలు. అం, పదా. నర. 124.

నల్తుము. ద్వ. వి: చూ, రూ-నలుతుము.

నల్పలము. ద్వ. వి: చూ, రూ-నలుపలము.

నల్బది. దే. స: చూ, రూ-నలుబది.

నల్మొముదేవర. ద్వ. వి: చూ, నలువ.

నల్ల. వై. వి.=నైల్య. నీలః 1: చూ, రూ-నలుపు. 1. భార. ఆది. 2, ఆ. 32; 2: చూ, బొగ్గు. జై. 3, ఆ. 74; విశే. 3.=నైల్య. నీలః: చూ, నలుపు. 2; దే. వి. 4: చూ, రక్తము. అచ్చ. సుం, కాం. 105.

నల్లఁబాఱు. వా. అ. క్రి: చూ, సందడించే.

నల్లఁదపము. వై. వి: చూ, చేమనచేయ.

నల్లఅగరు. వా. వి. 1. అగరువు: చూ, రాజార్హము; 2: చూ, జాపువ్వు.

నల్లఉమ్మెత్త. దే. వి. ఒకరకము ఉమ్మెత్త * (దీనిగింజలు నిమ్మపండ్లరసములో ఒకరోజు నానవేసి యెండించేటయే శుద్ధి): చూ, హాలాపుష్పము.

నల్లక. దే. వి: చూ, సురభి.

నల్లకంద. వై. వి. ఒకకంద*: చూ, సూగణము.

నల్లకచోరము. వై. వి. చోరము *: చూ, రాజార్హము. [చూ, పద్మము. 1.

నల్లకలువ. వై. వి. రూ-నల్లగలువ_నల్లగల్వ:

నల్లగగ్గెర. ద్వ. వి: చూ, పర్ణాసము. *

నల్లగజక. ద్వ. వి. పచ్చిక: చూ, హారిత (చూ, తృణము. 1.)

నల్లగలికేసు. ద్వ. వి: చూ, వర్షకేతువు *.

నల్లగింజెన. ద్వ.వి. నల్లజింజెన.(సం. ప).—నీలపుష్ప *.

నల్లగినియ. వై. వి: చూ, శిరీషపత్రి*.

నల్లగిరియ. వై. వి: చూ, శుకనాసము. 1.*

నల్లగుండె. ద్వ. వి: చూ, యకృత్తు.

నల్లగురిగింజి. ద్వ. వి: చూ, శ్వేతపాకి. *

నల్లగుఱ్ఱము. వై. వి. నీలాశ్వము: చూ, హయము.

నల్లగూబ. ద్వ. వి. కృతమాలకము: చూ, నకినంపుఁబుఱుఁగు. [మెఁగలీర.

నల్లగొలిమిడి. ద్వ. వి. నీలమూర్వ *: చూ,

నల్లగోరంట. వై. వి: చూ, మహాసహా.*

నల్లగుడ్డు. ద్వ. వి. కనీనిక: చూ, లోచనము.

నల్లగోరులునట్టి తెంకి. ద్వ. వి: చూ, మూలకేఁడు. వేం. అం. 4.

నల్లచీమ. ద్వ. వి. ఒకానొకచీమ: చూ, పిపీలిక.

నల్లచెన్నంగులు. ద్వ. వి. బ: చూ, ధాన్యము.

నల్లచెఱకు. ద్వ. వి: చూ, రసాలము. 3. *

నల్లచేమ. ద్వ. వి: చూ, శకుటము.*

నల్లచ్చిగాఁడు. ద్వ. వి. (నల్ల + లచ్చేనము + కాఁడు) 1: చూ, ఏటిరింత; 2. ఒకానొక పక్షి: చూ, పక్షి.

నల్లజీడి. ద్వ. వి: చూ, భల్లాతకము*.

నల్లజీలకఱ్ఱ. వై. వి. రూ-నల్లజిలకఱ్ఱ*: చూ, సుషవి. 2. [సర్పము.

నల్లజెఱ్ఱి. ద్వ. వి. ఒకరకముజెఱ్ఱి: చూ,

నల్లతీఁగ. వై. వి. కమ్మెరాకుతీఁగ: చూ, సురలి*. [స్ఫూర్జకము*.

నల్లతుమిక. ద్వ. వి. కాకితుమ్మికి*: చూ,

నల్లతుమ్మ. ద్వ. వి: చూ, విట్ఖదిరము.*

నల్లతెగడ. వై. వి: చూ, సర్వానుభూతి*.

నల్లతేలు. ద్వ. వి: చూ, ఎనుపతేలు.

నల్లత్రాఁచే. ద్వ. వి. (రూ- నల్లఁద్రాఁచే) కృష్ణసర్పము: చూ, సర్పము.

నల్లదాసరిగాఁడు. ద్వ. వి: చూ, తాఁబేలు.

నల్లదిరిసెనము. వై. వి. ఇరుగుడు*: చూ, శింశుప.

నల్లదింటెన. ద్వ. వి: చూ, నల్లగింటెన*.

నల్లదోమ. ద్వ. వి. తీక్ష్ణతుండము: చూ, మశకము. 1. [బుడ్డపిడుఁదు

నల్లద్రాగుడు. దే. వి. రూ-నల్లద్రావుడు: చూ,

నల్లద్రావుడు. దే. వి. 1.—పై—అచ్చ. అర, కాం. 12; 2 రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1. [ఆం. సం. దే. 20.

నల్లద్రావువాఁడు. ద్వ. వి: చూ, మూలశేఁకు,

నల్లన. వై. వి.=నైల్య-నీల: చూ, నర్ణము. 6.

నల్లనగు. వా. అ. క్రి: చూ, నలుపగు.

నల్లనయ్య. వై. వి. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు 1; 2. కృష్ణుఁడు:—పై—; 3. కోమటి. సాంబ. మా. 2: చూ, వైశ్యుఁడు; విణ. 4. నల్లనివాఁడు: చూ, అసితుఁడు. 2.

నల్లనయ్యరవాలు. ద్వ. వి. గరుడుఁడు. సాంబ. దే. 15: చూ, హరివాహనుఁడు.

నల్లనియీఁగ. వా. వి: చూ, మక్షిక.

నల్లనివాఁడు. ద్వ. వి: కత్తి. (సం. ప).—కాలుఁడు.

నల్లనేల. ద్వ. వి. కృష్ణభూమి: చూ, భూమి.1.

నల్లనేలగుమ్మడు. ద్వ. వి. పాలగుమ్మడు*: చూ, మహాఫలము.

నల్లనైదువగేస్తు. ద్వ. వి: చూ, శివుఁడు.

నల్లపిచ్చుక. ద్వ. వి. పోతకి: చూ, పిచ్చుక.

నల్లపులుగుడు. ద్వ. వి. కృష్ణకాంభోజి*: చూ, వాతంగిని.

నల్లపూస. ద్వ. వి. నల్లనిగాజుపూస.

నల్లపెసలు. ద్వ. వి. బ. శింబికము: చూ, పెసర.

నల్లబుడమలు. ద్వ. వి. బ: చూ, ధాన్యము.

నల్లబుడుసర. ద్వ. వి: చూ, వాయసి*.

నల్లమందు. ద్వ. వి. అభిని. (సం. ప).—అఫేనము, అహిఫేనము.(దీనికి విరుగుడు ఎట్రోపిన్ అను ఇంగ్లీషుమందు) (శుద్ధి.—నేతిలో నొకదినముమర్దించినశుద్ధి)

నల్లమందుపాలు. ద్వ. వి. అభినిపాలు.

నల్లమడుఁగు. ద్వ. వి. మిక్కిలిలోఁతుగల మడుగు: చూ, సరస్సు. 1.

నల్లమ్రింగ. ద్వ. వి: చూ, శ్యోనకము*.

నల్లమద్ది. ద్వ. వి: చూ, ఇనుమద్ది*.

నల్లమట్టి. ద్వ. వి: చూ, కర్మజము. 2.

నల్లమామిడి. ద్వ. వి: చూ, మామిడి*.

నల్లయారెలు. ద్వ. వి. బ: చూ, ధాన్యము.

నల్లయతివస. ద్వ. వి: చూ, విష*.

నల్లయిరుగుడు. ద్వ. వి: చూ, శింశుప*.

నల్లయుప్పి. ద్వ. వి: చూ, లవణి.*. [పుష్పము.

నల్లయుమ్మెత్త. వై. వి. హేమిక*: చూ, హాలా

నల్లయురగ. ద్వ. వి: చూ, పుంజో.

నల్లరఁటి. ద్వ. వి: చూ, రంభ. 2.*

నల్లఱాయి ద్వ. వి. నీలమణి: చూ, రత్నము.1.

నల్లవంగ. వై. వి. నీటివంగ *: చూ, వంగ.

నల్లవడు. వై. అ. క్రి: చూ, సందడించు.

నల్లవలువదాల్పు. ద్వ. వి: చూ, బలరాముఁడు.

నల్లవస. వై. వి. ఉగ్ర *: చూ, విష.

నల్లవావిలి. ద్వ. వి. శేఫాలిక *: చూ, వావిలి.

నల్లవిష్ణుక్రాంత. మి. వి. స్థూలపుష్పి *: చూ, విష్ణుక్రాంత. [వేణువు.

నల్లవెదురు. వై. వి. కృష్ణసారకము *: చూ,

నల్లవో. దే. అవ్య. రూ—నల్లవో. ఔరా. భార. విరా. 3, ఆ. 93: చూ, సంతాపము.

నల్లవో. దే. అవ్య.—పై.—

నల్లసుగంధిపాల. మి. వి: చూ, శారిబ *.

నల్లావలు. ద్వ. వి. బ: చూ, సర్షపము.

నల్లి. దే. వి. (నల్ల + ఇ): చూ, మత్కుణము.

నల్లిండ్లు. ద్వ. వి. బ. (నల్ల + ఇండ్లు) బ్రాహ్మణులపల్లె, అగ్రహారము. భార. సభా. 2, ఆ. 121: చూ, దేశము.

నల్లిక. దే. వి. రూ-నలికిరి: చూ, సర్పము.
నల్లికవరము. వా. వి: చూ, బక్క-వాఁడు.
నల్లె. దే. వి. జేన: చూ, వితస్తి.
నల్లెడు. దే. వి. జిట్టెడు: చూ, మూర. 1.
నల్లెరు. దే. వి.రూ-నల్లేరు*: చూ, హస్తిపంక్తి
నల్లేరు. దే. వి. —పై—
నల్లేరుపైబండి. జా. నిరభ్యంతరము, సులువు "నల్లేరుపై బండినడకమాకు." (నానారాజ సందర్శనము.)
నల్వాజెక్కి. ద్వ. వి: చూ,హంస. వేం. అం. 97.
నల్వది. ద్వ. స: చూ, రూ-నలుపది.
నల్వము. సం. వి. అ. పుం. నన్నూఱుమూరల దూరము.
నల్వరాణి. వై. వి: చూ, రూ-నలువరాణి.
నల్వురు. దే. స: చూ, రూ-నలువురు.
నవ. సం. స. 1. తొమ్మిది: చూ, ముమ్మాఁడు; దే. వి. (1) దురద: చూ, విదర్చిక.
నవఁత. దే. వి. 1. క్షయము: చూ, రోగము.1; 2. నవయుట; 3. దుఃఖము: చూ, శోకము
నవకము. సం. వి. అ. స. 1: చూ, తొమ్మిది; దే. వి. (1) మృదుత్వము: చూ, సుకుమారము.
నవక్షారము. సం. వి. అ. పుం.=చూ, నవాసారము.
నవఖండములు. అం. 1: చూ, ఖండములు. 4; 2. భరత, హేమకూట, నైషధ, ఇలావృత, నీల, శ్వేత, కురు, భద్రాశ్వ, కేతుమాల. (ఇవే నవవర్షములు.)
నవగోజే. దే. వి. పెద్దడేరా: చూ, సదనము. 1.
నవగ్రహములు. అం: చూ, గ్రహములు.
నవటాకు. వా. వి. అరసోల, 1/8 సేరు, పది రూపాయలఎత్తు.
నవతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, తొంబది.
నవదళము. సం. వి. అ. న: చూ, సంపత్రిక
నవద్రవ్యములు. అం: చూ, ద్రవ్యములు.
నవధాన్యములు. అం. చూ, ధాన్యములు.
నవనందిని. ఛా. ఒకానొకవృత్తము. ఒక్కొక్క పాదమునందు న-జ-స-న-గగములు గలిగి తొమ్మిదింట యతిగలిగి 14 వ ఛందస్సునం దుంబుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.
నవనము. సం. వి. అ. న: చూ, స్తోత్రము.
నవనిధులు. అం: చూ, నిధులు.
నవనీతము. సం. వి. అ. న. అప్పుడు చిలికి యెత్తిన వెన్న: చూ, వెన్న.
నవబ్రహ్మలు. అం: చూ, బ్రహ్మలు.
నవమము. సం. విశే. 1. తొమ్మిదవది; అం. 2. లగ్నకారకత్వములు 12 లో నొకటి (భాగ్యము, తీర్థయాత్ర, తపస్సు, పితృ, దాన, ధర్మ, గురుదేవతాభక్తి, విద్య, వాహనము, పుత్రులు, గుఱ్ఱము, ఏనుఁగు, మహిషము, పట్టాభిషేకము): చూ, లగ్నకారకత్వములు.
నవమల్లిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, విరజాజి*.
నవమాంశ. అం. షోడశవర్గునందొకటి. (లగ్నమును 9 సమభాగములు చేయుటయే నవమాంశ. ఏగ్రహమునకు నవమాంశకనుఁగొనవలెనో యాగ్రహ మేరాశి యందెన్నవభాగమునందున్నదో తెలిసికొనవలెను. అట్లు తెలిసికొని గ్రహము మే-సిం-ధనుస్సులయందున్న యెడల మేషాదిగను, వృష-కన్యా-మకరముల యందున్న యెడల మకరాదిగను, మి-తు-కుంభములయందున్న యెడల కర్కాటకాదిగను, గ్రహమెన్నవ భాగమందున్నదనిఁ దెలిసి కొనఁబడెనో నన్నవరాశి నవమాంశయనఁబడును. ఆరాశ్యధిపతి నవమాంశాధిపతియగును): చూ, షోడశవర్గు.
నవమాలిక. సం.వి. ఆ. స్త్రీ: చూ, నవమల్లిక*.
నవమి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, తిథులు; విశే. 2. తొమ్మిదవది.

నవము. సం. వి. అ. పుం. 1: చూ, స్తోత్రము: విణ. 2. రూ-నవీనము-నవ్యము. క్రొత్తది: చూ, నూతనము.

నవయు. దే. అ. క్రి. 1. (రోగాదులచే)చిక్కు. భార. ఆర. 5, ఆ. 330: చూ, సొటసొట వోవు; 2. శుష్కించు. భార. ఆర. 7, ఆ. 28: చూ, శోషించు.

నవరంగము. సం. వి. అ. న. ఒకానొక యిల్లు పాండు. 5, ఆ. 266: చూ, సదనము. 1.

నవరత్నములు. అం. 1: చూ, రత్నములు; 2. సంఖ్యాబద్ధములగు ముక్తకాదికములలో నొకటి చూ, త్రికము. 7.

నవరసములు. అం: చూ, రసములు.

నవరసస్థాయీభావములు. అం: చూ, రసస్థాయీభావములు. [3: చూ, సౌందర్యము.

నవరు. దే. వి.1:చూ,నగరు.1;2: చూ,నగరు. 2;

నవల. దే. వి. 1. రూ-నవలా. ఆఁడుది: చూ, స్త్రీ; 2. మానిక: చూ, సేరు. 1; వా. 3. కథయందలి చమత్కారమును దెలుపు వచనగ్రంథము: చూ, పుస్తకము.

నవలా. దే. వి. ఆఁడుది. స్వా. 2, ఆ. 25: చూ, స్త్రీ. [హ్మణులు.

నవలెబ్రాహ్మణులు. అం: చూ, కపూరిచే బ్రా

నవవర్షములు. అం: చూ, నవఖండములు. 2.

నవసూతిక. సం. వి. అ. స్త్రీ. (క్రొత్తగా ఈనినది) లేఁగటియావు: చూ, ధేనువు.

నవాంబరము. సం. వి. అ. న. క్రొత్తబట్ట:చూ, వస్త్రము.

నవాతు. దే. వి. తెల్లనిచెక్కెర: చూ, బెల్లము.

నవారు. వా. వి. మంచేముపట్టెడ: చూ, పట్టెడ. 1.

నవార్చి. సం. వి. ఇ. పుం:చూ, అంగారకుఁడు.

నవాసాగరము. వై. వి.=నవసారము, ఒకరకము ఉప్పు: చూ, లవణము.

నవాసారము. వై.వి.=చూ,రూ-నవాసాగరము.

నవి. దే వి. కరగోడ పెట్టుటకు నిడుపునత్రివ్వి గొత్తిన మట్టిపల్లము.

నవీనము. సం. విణ: చూ, నూతనము.

నవీనుఁడు. సం. విణ: చూ, నూతనుఁడు.

నవు. దే. వి: చూ, రూ-నవ్వు.

నవుకరి. వా. వి: చూ, శుశ్రూష. 2.

నవుకరు. వా. వి: చూ, సేవకుఁడు.

నవుకు. వా. వి. 1. లోఁతు: చూ, రంధ్రము. 1; 2: చూ, మొట్టి.

నవుడుకొట్టు. దే. అ. క్రి. రూ-నాడుకొట్టు. ఏమియుతోఁచక భ్రమించు: చూ, మిణుకటించు.

నవురు. దే. వి. మృదువు: చూ, సుకుమారము.

నవోఢావస్త్రము. సం. వి. అ. న. పెండ్లికూఁతునకుఁ కట్టెడుమధుపర్కము:చూ,వస్త్రము.

నవోద్ధృతము. సం. వి. అ. న: చూ, నవనీతము.

నవ్యము. సం. విణ. 1. నవీనము: చూ, నూతనము; 2. నుతింపఁదగినది: చూ, శ్లాఘ్యము.

నవ్వ. దే. వి. బాలకుఁడు: చూ, శిశువు.

నవ్వు. దే. వి. రూ-నవు. 1. అలరింత: చూ, హాస్యము. 1; 2. అపహాస్యము: చూ, హాస్యము. 1; 3: చూ, పరిహాసము; 4: చూ, వికాసము; అ. క్రి. 5: చూ, హసించు; 6:చూ,వికసించు; స. క్రి. 7. పరిహసించు. పంచ. నా. 1, ఆ. 470: చూ, వెక్కిరించు. 3; 8. అపహసించు. విజ. 1, ఆ. 150: చూ, వెక్కిరించు. 3.

నవ్వుఁబాటు. ద్వ. వి: చూ, రూ-నగుఁబాటు. ఉ, హరి. 5, ఆ. 141. [3, ఆ. 61.

నవ్వుటాల. దే. వి.—పై.—భార. ఉద్యో.

నవ్వులాట. దే. వి.—పై.—

నవ్వులబండి. దే. వి. నవ్వెడు స్వభావముగల ఆఁడుది: చూ, స్త్రీ.

నశించు సం. అ. క్రి: చూ, సమయు. 8

నశ్వరము. సం. విణ. నశించునది: చూ, భంగురము.

నష్టమగు. మి. అ. క్రి: చూ, అపక్షయమగు.

నష్టము. సం. విణ. 1 నాశము. (దుర్నాశము) నొందినది: చూ, చేగి; 2 పారుఁగుపడినది: అం. 8 చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు.

నష్టములు అం: ఇల్లుకాలిపోవుట, దొంగ్రాము చేయుట, పశులు పోవుట, మిత్రులు నశించుట, కొడుకులు చెడుట, ధనము కొల్లపోవుట, ధాన్యము కొల్లపోవుట (7)

నష్టలబ్ధి అం: చూ షట్ప్రత్యయములు

నష్టవ్రతుఁడు సం. విణ చూ, అవకీర్ణి

నష్టాగ్ని. సం వి ఇ పుం 1 వీరహా. గార్హపత్యాగ్నిని విడచినవాఁడు; 2. నష్టమైనయగ్ని గలవాఁడు:

నష్టాగ్ని స. వి ఇ పుం 1 వీరహా. గార్హపత్యాగ్నిని విడచినవాఁడు: 2. నష్టమైనయగ్ని గలవాఁడు

నష్టాశ్వదగ్ధరథన్యాయము. పా యుద్ధములో ఒకని గుఱ్ఱము చచ్చెను. ఇంకొకని రథము కాలిపోయెను. ఉభయులు గలిసిన రథికులయ్యెద రనునీతి (కష్టసమయమున పరస్పర సాహాయ్యము).

నష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. నాశము: చూ, రుత్త; 2. ద్రవ్యనాశము: చూ, సేగి.

నస. సం. వి. ఆ. స్త్రీ. (రూ-నస్-నస్య-నాస-నాసిక:) చూ, ముక్కు; 2. దురద: చూ, విచర్చిక; 3. కసరు: చూ; మసము; 4. చూ, విపత్తు.

నసగూఁటి. దే. విణ. (నసగూఁడు + ఇ): చూ, [అంకులాఁడి.

నసగూఁడు. దే. వి. కామోద్రేకము.

నసిమిరి. దే. వి. 1: చూ, నస; 2; 2. ఒకానొక చేఁప: చూ, మత్స్యము. 1.

నసీబు. వా. వి. నుదుటివ్రాఁత.

నసుకు. దే. వి. 1. అసత్యము: చూ, వితథము; విణ. 2 అబద్ధోక్తి-పై-వా 3: చూ, సణుగు.

నసువు, దే వి. ముసక: చూ, ముక్కు 1.

నస్తితము. సం. వి. అ. పుం. ముక్కుఁదాడుగట్టిన యెద్దు: చూ, వృషభము. 1.

నస్యోతము. సం. వి. అ. పుం. —పై—

నహి. సం అవ్య: చూ, న. 15 16-17.

నహినిందాన్యాయము. పా ప్రతిప్రస్తము సంక్రమించినపుడది యెల్లప్రకరణములలో నెల్ల సత్తమమని చెప్పఁబడుచుండును. ఇట్లు చెప్పుటచేఁ దక్కినవి నిందింపఁబడినవని తలంపరాదు ప్రస్తుతమును దాని స్తుతించినంతమాత్రమున దానితో సమానములను నితరములను దూషించినట్లు తలంపరాదు అనునీతి.

నహీనతానములు అం. అర్కకాంతము, యువకాంతము, నష్టకాంతము, సూర్యకాంతము, జగత్కాంతము, వలభిత్తు, నాగముక్తకము, (7): చూ. శుద్ధతానములు.

నళ. అం. (నల): చూ, సంవత్సరములు.

నళము. సం వి అ పుం: చూ, రూ-నడము.

నళి. సం. వి ఈ. స్త్రీ: తుంటికూర*.

నళికము. సం వి. అ. న: చూ, రూ-నళినము 1.

## నా

నా అం. 1: చూ, అష్టాక్షరి (అనుబంధములో); దే. స. (1) నేను అనుదానికి ప్రాతిపదికము: 2. సంబంధమున "నీ—నా" లకు బహువచనరూపం బొక్కటే యగు. ఉదా.—మా యూరు. మాతల్లి మొ.

నాంచారు వా. వి. ఒకానొక వైష్ణవదేవత. (నాంచారి అనియు).

నాంది. సం వి. ఈ. స్త్రీ 1. దేవతలు బ్రాహ్మణులు లోనగువారు చేయునట్టి ఆశీర్వాదము: చూ, మంగళాశాసనము; 2. నాటకప్రారంభమునందు జరిపెడు మంగళము; (నాందియనఁ గావ్యాది పద్యము. ఇందుఁ బదముచేఁ గాని యర్థముచేఁ గాని కథాసూచన

చేయుటాచారము. నాందికిఁ బదనియమము గలదని కొందఱు, లేదని కొందఱు, పాదమే పదమని కొందఱు, 8-12-18-22 పదము లుండవలెననియందురు. నాంది ద్వివిధము.-శుద్ధనాంది,క్రియానాందియని. కేవల పద్యపూర్వక దేవతాస్తుతి శుద్ధనాంది. ఈ స్తుతిపద్యమునం "దాశీర్నమస్క్రియా, వస్తు నిర్దేశ" ములలో నొకటియుండును అక్షతలు, పుష్పములు దోయిలించి సభ్యులమీఁద జల్లుచు మంగళగీతముఁ బాడుట క్రియానాంది. పూర్వరంగమనఁగా నాట్యోపక్రియమునఁ గుశలవులచే విఘ్నోపశాంతికొఱకుఁ జేయు కృత్యము. దీనికి పెక్కు లంగములున్నవిగాని వానిలో నాంది ముఖ్యము.); 3. భేరి: చూ, దుందుభి. 2; అం 4: చూ, స-మ-హీనతానములు. (చూ, సర్వతానములు), 5: చూ, వేసరపాడపజ భాషలు (చూ, భాష. 1); 6: చూ, జన్యతాళములు. [స్తంభము.

నాంపకము. సం. వి. అ. పుం: చూ, తోరణ

నాందీకరుఁడు. సం. విణ 1. మంగళపాఠకుఁడు: నాందీవాది; 2. భేరీవాయించువాఁడు: నాందీవాది.

నాందీవాఁది. సం. విణ. (క్.ఈ.న్.)—పై—

నాఁగటిచాలు. వా. వి: చూ, సీత 2

నాఁగటిచేలుకూర ద్వ. వి. తతిగొబ్బ*: చూ, హాలిని.

నాఁగటిచేలుపేరియతిప. ద్వ వి. శ్రీరాముని భార్య: చూ, సీత. 1. (చూ, భార్య)

నాఁగంటిచిప్ప ద్వ.వి. (నాఁగలి + చిప్ప) రూ-) నాఁగటిచిప్ప, నాగంటిదుంప - నాఁగటిదుంప, నాగంటిపడత-నాఁగటిపడత-నాగంటియారు—నాఁగటియారు. పడిత - ఫణత: చూ, లాంగలము. 1

నాఁగటిజోదు. వై. వి: చూ, బలరాముఁడు

నాఁగటిదుంప. ద్వ. వి: నాఁగటిచిప్ప.

నాఁగటిపడత. ద్వ. వి. —పై.—

నాఁగటియారు. ద్వ. వి. —పై.—

నాఁగటిసీల. ద్వ. వి. ఏడికోల జారకుండుటకై బిగించిన సీల.

నాఁగలి. వై.వి =లాంగలమ్ (రూ-నాఁగేలు-నాఁగేలు - నాఁగేరు) 1. హలము: చూ, లాంగలము 1; 2 మడక: చూ, లాంగలము. 1.

నాఁగలివాల్ జోదు: వై. వి చూ, నాఁగటిజోదు. [న్యము.

నాఁకు. దే వి. ధాన్యమునకు వడ్డీగానిచ్చు ధా

నాఁగురు. వై. వి. నాగిని *: చూ, శూలిని:

నాఁగేలు. వై. వి.=: చూ, రూ-నాఁగలి.

నాఁగేరు. వై. వి.= —పై.—

నాఁగేలు. వై వి.= —పై.—

నాఁచికోలు. దే వి అపహరించుకొనుట. భార-శల్య. 1, ఆ 49: చూ, మ్రుచ్చిలి.

నాఁచు దే. వి. 1. తీఁగపాఁచి: చూ, శైవలము; 2: చూ, మ్రుచ్చు, 1; స.క్రి 3. చూ, మ్రుచ్చిలించు అని. 2, ఆ. 136.

నాఁచేఁడు దే. వి. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1. [పద్మము. 1.

నాఁచేపగ. వా. వి. అంతరదామరి.*: చూ,

నాఁడు దే. వి. 1 తారీఖు ఆం, భా. ప్ర. 90: చూ, రోజు, 2 అదినము. జై. 8, ఆ. 65; భార. ఉద్యో. 4, ఆ. 407; ఉ, రా. 7, ఆ. 232; కళా. 4, ఆ. 131; 3. కాలము: చూ, సమయము. 1; 4: అకాలము.

నాఁడునాఁడు వా. వి రూ-నానాఁడు: చూ, ప్రతిదినము [కత్తె: చూ, స్త్రీ.

నాఁడెకత్తె. దే వి. నాణెముకలది రూ-నాణె

నాఁడెకాఁడు. దే వి. నాణెములుకలవాఁడు. రూ-నాణెకాఁడు: చూ, శ్రేష్ఠుఁడు. [ణెము.

నాఁడెము. వై. వి =నాణక: చూ, రూ-నా

నాఁపఱాయి. దే. వి. (నాఁపు + ఱాయి) విష
శిల: చూ, రాయి.

నాకబలి. సం. వి. ఇ. పుం.=నాగబ-నాగబ్ర-
నాగవలి-నాగవల్లి-నాబ. పెండ్లిచివర నాటి
తంతు. కళా. 7, ఆ, 83

నాకము. సం. వి. అ. పుం. 1: చూ, స్వర్గము;
2. ఆకాశము: చూ, వ్యోమము. 1; 3.నక్క:
చూ, సృగాలము.

నాకిని. సం. వి. ఈ. స్త్రీ =: చూ, నాగిని.(1)

నాకు. వా. స. 1. నాకొఱకు; దే. స. క్రి.
2. లేహనము చేయుట.

నాకుట. వా. వి. చూ, లేహనము.

నాకులి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సర్పాక్షి *

నాకువు. సం. వి ఉ పుం. 1. పుట్ట: చూ,
వల్మీకము; 2. కొండ. చూ, పర్వతము;
3: చూ, ముని. 1. [ఇంద్రుఁడు.

నాకేశుఁడు. సం. వి అ. పుం: చూ, వేలుపు

నాక్రియు. సం వి. అ. పుం =నక్క: చూ,
సృగాలము.

నాక్షత్రమానాబ్దము. పా. 27 లక్షత్రములయం
దుఁ చంద్రుఁడు సంచరించు కాలము నాక్ష
త్రమానము ఇది 12 మాసములుకలది, ఇది
324 దినములుగలది: చూ, మాసములు (చూ,
చాంద్రమానాబ్దము )

నాగ. వై. విశ. 1. పూజ్యము: చూ, సత్తు;
2. పెద్ద: చూ, విపులము, వా 3: చూ, నాగా. 1.

నాగఁడు. వై. వి.=నాగః శేషుఁడు: చూ,
సర్పము. [శివుఁడు.

నాగకంకణుఁడు సం. వి. అ పుం: చూ

నాగకన్నియ ద్వ. వి: చూ, ఉలూపి. 2

నాగకృతి. అం. చూ, క్రియాంగములు (చూ,
అంగము 9) [ర్ణాఖ్యము. *

నాగకేసరము. సం. వి. అ పుం: చూ, సువ

నాగకేసర చూర్ణకము. సం. వి. అ పుం:
చూ, కరికుసుంధము:

నాగకేసరలు. ద్వ. వి. బ. చూ, ధాన్యము.

నాగగన్నేరు. ద్వ. వి. ఒకరకము గన్నేరు *:
చూ, హయమారకము. [చూ, స్నుహి.

నాగచెముడు ద్వ. వి. ఒకరకము చెముడు *:

నాగజిహ్వక. సం. వి. అ స్త్రీ. మణిశిల.
చూ, రాయి. [నాసము. 3.

నాగదంతకము. సం. వి. అ. పుం: చూ, నాగ

నాగదంతి. ద్వ వి: (సం. క) —ఏరండ పత్రి
క, ఏరండఫల, కాంచేరి, కామమాతిక,
నాగస్ఫోట క.

నాగదమని. సం.వి. ఈ. స్త్రీ: చూ, ఈశ్వరి, 2.

నాగదాళి. దే. వి. ఒకానొకముండ్లచెట్టు: చూ,
వృక్షము. [చూ, నేరేడు.

నాగనేరేడు. ద్వ. వి. ఒకరకము నేరేడు *:

నాగప వై. వి.=: చూ, నాకబలి.

నాగపడగలదండ. మి. వా. వి ఆఁడువారి
మెడనగ: చూ, భూషణము. 2.

నాగపడగలు. మి. వా. వి. బ: —పై.—

నాగపసాని. వై. వి. నాకబలిచిరంటి. (రూ—
నాగప్పసాని - నాగపాని - నానాపసాని —
నాపసాని): చూ, స్త్రీ.

నాగపాశము. సం. వి అ. పుం. 1. వరుణుని
ఆయుధము: చూ, బాణము. 1; 2: చూ,
రతిబంధము; అం. 3: చూ, ఉత్తానకరణ
బంధములు [మత్స్యము. 1.

నాగపెంజెర. ద్వ. వి. ఒకరకము పెంజెర: చూ,

నాగప్ప. వై. వి.=: చూ, నాకబలి.

నాగప్పసాని. వై. వి: చూ, రూ- నాగపసాని.

నాగబందము. వై. వి =నాగబంధ. సర్పాకృతి
ముగ్గు.

నాగబంధము. సం. వి. అ. న. 1 =నాగబంద
ము.—వై.—; అం 2: చూ, కామమాన
ములు; 3: చూ, శబ్దాలంకారములు;
4: చూ, సంయుతహస్తములు.

నాగబల. సం. వి అ. స్త్రీ: చూ, బీఱ. 2. *.

నాగబలుఁడు. సం.వి అ పుం: చూ, భీమసేనుఁడు.

నాగపత్త్రము. వై. వి. పొన్ను వేసిన మంత్రపూతమైన చిన్నపేము. కళా. 2, ఆ. 48

నాగబ్రాహ్మణులు. పా సారస్వతులలో నొక తెగవారు: చూ, ఆచార్య్య అను బ్రాహ్మణులు (చూ, బ్రాహ్మణులు) [మల్లె *.

నాగమల్లిక. సం. వి ఆ. స్త్రీ.=: చూ, నాగ

నాగమల్లె. వై. వి =నాగమల్లికా. (రూ-నాగమల్లియ-నాగుమల్లియ-నాగుమల్లె) అష్టకత్రిక: చూ, మల్లె 1. (వసంతి. 2)

నాగమల్లెలు. వై. వి. బ; చూ. ధాన్యము.

నాగమాత. సం. వి ఋ స్త్రీ: చూ, ఇలా 9

నాగము. సం. వి. అ న. 1. సత్తు: చూ, లోహము. 1; 2. తగరము: చూ, లోహము 1; 3. చూ, నాగపాశము. 2; పుం. 4=నాగువు రూ-నగము: చూ, సర్పము; 5 ఏనుఁగు చూ హస్తి, 6 కొండ. రూ-నగము: చూ, పర్వతము; 7. గ్రహము, గాము చూ, రాహువు. 2; 8: చూ, నాగవాసము. (8). 9. మబ్బు: చూ, మేఘము 1; 10 ఉద్గారవర్తమానవాయువు: చూ, వాయువు: 11. ముస్తె *: చూ, తృణము 1; 12: చూ, సువర్ణాఖ్యము *; 13: చూ, సొన్న *; 14 (ఉత్తరపదమైనపుడు) శ్రేష్ఠము: చూ, శ్రైష్ఠ్యము; అం 15 అష్టనాగములు.— అనంతుఁడు, వాసుకి, తక్షకుఁడు, శంఖపాలుఁడు, కుళికుఁడు, పద్ముఁడు, మహాపద్ముఁడు, కర్కోటకుఁడు: (చూ. సర్పము); 16 చూ, భస్మములు [తృణము. 1

నాగముస్తె వై. వి భద్రముస్తకము *: చూ,

నాగయక్షకము. అం చూ, సహీనతానములు (చూ, శుద్ధతానములు.)

నాగరంగము. సం వి. అ. పుం. నారింజ *: చూ, శర్కరాంకము

నాగరము. సం. వి. అ న. 1: చూ, శుంఠి 2 ముస్తె *. చూ, హరిత, 3. నాగరదేశీయాక్షరము; పుం. 4. గోరఁట *: చూ, మహాసహ; విణ 5 నగరమున బుట్టినది; పా 6 ఒకానొకవృత్తము. ఒక్కొక్క పాదము భగణ, రగణ, నగణములతోఁ గూడినదై యష్టుపుఛందమ్మునందుఁ బుట్టినవృత్తము: చూ, వృత్తము. 1; దే: విణ (1) ఆఁడువారి శిరోభూష. చూ, భూషణము. 2.

నాగరముస్త సం. వి ఆ. స్త్రీ ఒకానొక తుంగ*. చూ, తృణము 1. [ములు.

నాగరాఖ్యము. అం. చూ, ఉత్తానకరణబంధ

నాగరికత. సం. వి ఆ. స్త్రీ. చూ. నాణెము 4.

నాగరికము. సం విణ. నాణెమైనది: చూ, శ్రైష్ఠ్యము. [చూ, లోకము 1.

నాగలోకము. సం. వి. అ పుం. పాతాళము:

నాగవము. సం వి. అ న: చూ, కరణము 14

నాగవలి. వై వి =: చూ, నాకబలి

నాగవల్లి సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, తాంబూలవల్లి, తాంబూలవల్లిక, తాంబూలి (తె) తమలపాకుతీఁగె*; వై వి.(1)=: చూ, రూ-నాగవలి.

నాగవల్లినిష్ఠురము. జా. 1. పెండ్లియెడ నాఁటి దెప్పులు; 2 ముగ్ధలాపింపి నగ్గల దెబ్బలు; 3. వసియైన పిదప పోరాటము. "లోలత నింక నాగవలిలోపల నిష్ఠురమేల కల్గెగన్." (విజయవిలాసము 3, ఆ, 72)

నాగవల్లీదళము. సం. వి. అ. న: (తె. వ.)— ఆకు, తమలపాఁకు-తములపాకు-తమలపుటాకు; తద్వి.-కారపునల్లతములపాకునకు - (తె. వ.)—కమ్మెరాకు (కమ్మనాకు తీఁగెను.—: చూ, సురలి) (వి.గతవా: కి: చూ, సురలి.)

నాగవాసము సం. వి ఆ. పుం 1: చూ, నాగలోకము; వై. వి. (1) వేశ్యాసమూహము-

స్వా. 2. ఆ. 73: చూ, శేశ్య; (2) ఆట మేశము. ఆద్ర. బాల, కాం. 33: చూ, వేశ్య; దే. వి (3) గొంట్లెము తాళించెడు రెండుకొనలువంచిన యినుపకమ్మి: నాగరం తము, నాగము, నిస్యూహము. (తె. స)— కతుటుల.

నాగపీటుడు. సం. వి. అ. పుం. మనువుకుమ ర్స్వాడు: ఘటాకుడు, టాంకపుడు, త్రి త్కరుడు.

నాగఫండి. ప. వి. ఈ స్త్రీ ఖురాసాని. పుచ్ఛే*: చూ, పుచ్ఛే.

నాగసంభవము. సం వి అ న. చూ, సిందూరము. 1

నాగసత్వ. అం: చూ, ద్వాదశసత్వలు

నాగసరము. వై వి.=నాగస్వరము. రూ-నాగసార ము. 1. పాములవాడు ఊదు బుఱ్ఱ: చూ, వీణె; 2 మంగలికొళ్ళు, సన్నాయి: చూ, వీణె

నాగసాని. పై. వి: చూ, రూ - నాగవసాని.

నాగసుగంధ. సం. వి. ఆ. స్త్రీ చూ, సర్పాక్షి*.

నాగసొరము వై. వి =చూ, నాగస్వరము 1- 2

నాగస్వరము. సం. వి. అ. పుం=: చూ, నాగ సరము. 1—2. [స్యము.

నాగా. వా. వి. 1 పనిచేయనిరోజు; 2. శూ

నాగాంతకుడు. సం. వి. అ పుం. గరుడుడు: చూ, హరివాహనుడు. [శేపరము*

నాగాఖ్యము. సం. వి. అ పుం: చూ, నాగ

నాగానందనాటకము. అం. (శ్రీహర్షుడు గ్రం థకర్త): చూ, కావ్యనాటకములు.

నాగాపసర్పితము. అం: చూ, కరణములు.

నాగాశనుడు. సం. వి. అ పుం: చూ, నాగాం తకుడు.

నాగిని. సం. వి. ఈ. స్త్రీ. 1. గొల్లజిడ్డు*: చూ, శూలిని; వై. వి. (1)=నాకిని. దేవత్వ మొందిన ముత్తైదువ: చూ, స్త్రీ.

నాగుబాము ద్వ వి: చూ, సర్పము.

నాగుమల్లె. వై. వి.=నాగమల్లికా*: చూ, రూ- నాగమల్లె.

నాగులు. వై వి. బ.=నాగాః (కశ్యపునకు గద్రువయందుఁగల్గిన సహస్రసంఖ్యాకమగు సంతతి.—శేష - వాసుకి - తక్షక - ఐరావత - కంబళ - అశ్వతర - మహాపద్మ - శంఖ - కర్కో టక - ధనంజయ - మహానీల ఏలాపత్ర - మహా కర్ణ - శ్వేతవాత్రి - బలాహక - కుమార - పుష్ప దంష్ట్రి, దుర్ముఖ, సుముఖ, శంఖపాల, కపిల, వామన, నహుష, మణి, శంఖరోమ ములు మొదలగువారు ప్రముఖులు): చూ, సర్పము.

నాగువు. వై. వి.=నాగ: చూ, సర్పము.

నాగోదము సం. వి. అ న. ఉదరత్రాణము: చూ, వారవాణము.

నాచికేతుఁడు. సం. వి. అ. పుం. చూ; వహ్ని. 1.

నాజూకు వా. విశ. సున్నితము, నాణెము.

నాట సం. వి. అ. పుం. ఒకానొక రాగము: చూ, స్వరము. 2

నాటకము సం. వి. అ. న. 1. నాట్యప్రధా నమై పద్యగద్యాత్మకమైన గ్రంథవిశేషము, (చూ, నాట్యము; చూ, ఉద్ధతము: 2; చూ, వ్యంజకము. 1.) రూపకము - రూపము, (౧ దృశ్యము నాటకము. దీనికే రూపకమని నామాంతరము; ౨. నాటకమనఁగా నాట్య ముచేఁజూపఁబడునది; 3 నాటకము త్రివర్గ (ధర్మ - అర్థ - కామ) ఫలదము. ౪ నాటకములు వస్తు, నేతృ, రసభేదములచేఁ బదియయ్యె. - నాటకము, ప్రకరణము, భాణము, ప్రహ సనము, డిమము, వ్యాయోగము, సమవాకా రము, వీథి, అంకము, ఈహామృగము (చూ, దశరూపకముల లక్షణములు); ౫ దశరూప కముల లక్షణములలో.— నాటకము.— ఇందుఁ గథ ప్రఖ్యాతము ధీరోదాత్తుఁడు, నాయకుఁడు శృంగారవీరరసములలో నొక టి ప్రధానము. ఇతరరసము లంగములు భా

రతివృత్తి సంధ్యంతరైదు ముగలవు. 5 మొదలు 10 లోపుగ నంకము లుండవలెను. అంక కథ పరిమితిదినమని కొందఱు వత్సరమని కొందఱు చెప్పుదురు; ౬ నాటకకథను నటింపించువాఁడు సూత్రధారుఁడు; ౭ నాటకములోని భాగములకు "అంక" మని పేరు; ౮ సర్వనాటకములందుఁ బ్రథమమునఁ బూర్వరంగము, తర్వాతఁ బ్రస్తావనము జరుగవలెనని సామాన్యలక్షణము) తద్విశేషములు.— ౧ నాటకాంగభేదములు.— అథమా సారితక్రియ, అవక్షిప్త, అవతరణము, ఉత్థాపము, గానము, చూలిక; ౨ నాటకపరిచ్ఛేదము — అంకము, ఉద్ఘాతము, ఆశ్రావణము, ఆశ్వాసము; 3 విలంబితనృత్యము — జీనము; ౪ జక్కిణియను ఆట.— (తె. వ) జక్కిణి; ౫ నాట్యము — ఝంఝు; ౬ నాట్యగతిభేదము.— (తె. వ).— కోపు, కొరు, తీరుకు, తీరుపు-తీర్పు, సారె; ౭ నాట్యబంధము.— (తె. వ).— కంట కట్టరము-కట్టారము; ౮ నాట్యతృతీయసంధి. . గర్భము; ౯ నాట్యచతుర్థసంధి — అవమర్శము; ౧౦ నాట్యచతుర్దశాంగభేదము.— అయారము, కలాసకము, కితువు, ఖద్యత్యము, చలి, చాల, చాలి, తూకము. (తె. వ).— కలాసికి (మిగతవానికి "వ్యంజకము. 1." చూడుము); పుం, న. 2. నాటకగ్రంథము యొక్క నాట్యము; వై. వి. (1)=నాట్యము— నర్తక— నర్తనము. ఆట. పాండు. 4, ఆ. 77; చూ, విలాసము. 1; (2) ప్రవర్తనము. ఉ, హరి 2, ఆ.70; చూ, నర్తనము. 1

నాటకరత్నకోశము. అం: చూ, కావ్యనాటకములు.

నాటకసంధులు. అం. (సంధులు) ముఖము, ప్రతిముఖము, గర్భము, విమర్శము, నిర్వ

నాటకసాల వై. వి.= నాట్యశాల. ఆటపట్టు. స్వా. 5, ఆ. 63 చూ, సదనము. 1.

నాటకావతారము. అం: చూ, కావ్యనాటకములు.

నాటామ్రము. సం. వి అ పుం: చూ, తిమిటము.

నాటిక అం. నాటికలు 16 లో నొకటి (4 అంకములు. పాత్రభేదము చే ప్రకరణిక వంటిది): చూ, నాటికలు

నాటికలు. అం. ఇవి 18 — నాటిక, త్రోటిక, గోష్ఠి, సత్తకము, నాట్యరాసకము, ప్రస్థానము, ఉపలాస్యము, కావ్యము, ప్రేంకణము, రాసకము, సల్లాపకము, శ్రీగాదితము, శిల్పకము, విలాసిక, దుర్మల్లిక, ప్రకరణిక, హల్లీసకము, భాణికము.

నాటిద. వా. వి. చూ, ఆసుర.

నాటిపెడలు. వా. అ. క్రి. చూ, ఉమ్మె. 2.

నాటు దే. వి. 1. నాటులోనగునాని నాటుట: నాట్నము; 2 నాటుట; అ. క్రి. 3. గ్రుచ్చుకొను. భార. ఉద్యో. 4, ఆ 407: చూ, స్థిరపడు; స. క్రి. 4. నాటులోనగునాని స్థాపించు చూ, మొలవేయు; అం. ప్రే 5. గ్రుచ్చు. ఉ, హరి 3, ఆ 80: చూ, మొలవేయు.

నాటుకొను. దే. అ. క్రి: చూ, నాటు 3 (ప్రే. నాటుకొలుపు. అచ్చ సుం, కాం. 31).

నాటుపురము. వా. వి. పల్లెటూరు.

నాట్నము. దే. వి: చూ, నాటు 1.

నాట్యప్రదీప. అం: చూ, కావ్యనాటకములు. (దీనిని సుందరమిశ్రుఁడు వ్రాసెను.)

నాట్యభేదములు. అం. నృత్తము. నృత్యము నను రెండును నాట్యభేదములే.

నాట్యము. సం. వి అ. న.=నట్టువ. 1. నృత్యము (నాట్యము మృదుమధురమైనచో "లాస్యమని" ఉద్ధతమైనచో "తాండవమని" చెప్పుదురు): చూ, తాండవము, చూ, లాస్యము

(చూ, వ్యంజకము.1; చూ. నాటకము 1.); నాట్యమునకు భరతసూత్రములాధారములు కాఁబట్టియే నాట్యమునకు "భరతము" అని పేరువచ్చినది: చూ, భరతము; 2 నృత్త గీతవాద్యములకూడిక: చూ. తౌర్యత్రికము; అం. 3: చూ, ఐదరులు.

నాట్యరాసకము అం. నాటికలు 18 లోనొకటి. (ఒకంకము, నాట్య, గాన, హాస్య, ప్రణయములుండవలె): చూ, నాటిక.

నాట్యాలోచన. అం: చూ, కావ్యనాటకములు

నాట్యవిలాసము. అం.—ఖై— (సాల

నాట్యశాల. సం. వి. ఆ (స్త్రీ) =: చూ, నాటకి

నాట్యశేఖరము. అం. చూ, కావ్యనాటకములు

నాట్యోపయోగములైన యంగములు. అం. ఇవి 19 - వీనిలో నొక్కొక్కదానికిఁ గల భేదసంఖ్య — శిరస్సు 17, దృష్టి 18, తారలు9 పుటలు 9, భ్రువులు 7 నాసికము 6, గండములు6, అధరము6, చిబుకము 8, ముఖము 6, కంఠము 4, హస్తములు 10, వక్షము 3, జఠరము 3, పార్శ్వములు 5, కటి 5, ఊరువులు5 జంఘలు 5, చరణములు 9 : (చూ, ఉపవిద్యలు: చూ, అంగము 9 )

నాడా. వా. వి. 1. సన్నవినూలుపట్టె; 2 గుఱ్ఱములు ఎద్దులు లోనగువాని డెక్కలకు వేసెడు ఇనుపముక్క.

నాడి. సం. వి. ఈ. (స్త్రీ). 1: చూ. వరము (1) (చూ, నాడులు); 2. చూ, నాడిక: 3 ..నారి. నారికుటుపు: చూ, వర్గము; 4 ఈ...: చూ, వర్ణనీయము; 5 కూరకాడ: చూ, శాకము. 1; 6. తెల్లగఱిక: చూ, హరితి (చూ, తృణము 1.); 7. మోసకాని నడక. [కారుడు.

నాడింధముడు. సం. వి. అ. పుం చూ, స్వర్ణ

నాడిక సం. వి. అ. (స్త్రీ). 1. గడియకాలము గడియ-గడె. సం. వ).—ఘటిక, నాడి; (మిగతవానికి "విఘటిక" చూడుము.)

నాడెము వి. (1) చూ-నాడు-నాడెము— అప్ర. శ్రు, కాం 111: చూ, దేశము.

నాడీచరణము. సం. వి. అ. న అగసాగ: చూ, స్వర్ణకారుఁడు.

నాడీదేహుఁడు. సం. వి అ. పుం. నృంగీశ్వరుఁడు: చూ, శలుఁడు.

నాడీవ్రణము. సం. వి. అ. పుం: చూ, నాడి.3.

నాడు దే. వి. 1: చూ, దేశము 2. జనపదము అ. కో 3. నాటు భా. కర్ణ. 2. అ. 243: చూ. మొలకెత్తు: స. క్రి. 4 స్థాపించే. శం, భా. 122: చూ. స్థిరపడు.

నాడుమొదలు. దే. అవ్య. అప్పటినుండియు.

నాడులు అం. 1. దేశభేదములనుబట్టి రాఁబడిన బ్రాహ్మణాది వర్ణములకు గలిగినపేర్లు. (వెలనాడు, మురకనాడు, కాసలనాడు, తెలనాడు, వేఁగినాడు మొ); 2 మండలములోని అంతర్భాగములనుబట్టి ఆయాభాగములకు రాఁబడిన పేర్లు. (బాగలునాడు, పోలునాడు మొ) (చూ, దేశములు); 3 ఇవి 10.—నాసికాద్వారములు, నేత్రద్వారములు, కర్ణద్వారములు, శంఖినీనాడి గుదనాడి, బ్రహ్మనాడి, సుషుమ్నానాడి (దశవిధనాడుల వివరము.—౧ ఇడానాడి యన చంద్రనాడి (ముక్కునకు ఎడమభాగమున నుండును. శివుఁడు అధిదేవత); ౨. పింగళనాడియన సూర్యనాడి (ముక్కునకు కుడిభాగమున నుండును. విష్ణువు అధిదేవత); 3. సుషుమ్నానాడి అన అగ్నినాడి ముక్కుమధ్యనుండును, (బ్రహ్మ అధిదేవత): ౪. గాంధారినాడి (కుడినేత్రమందుండును. ఇంద్రుఁడు అధిదేవత); ౫. అస్థినినాడి (నాలుక యందుండును. ఎడమనేత్రమందును ఉండును వరుణుఁడధిదేవత); ౬ పుషానాడి. (కుడిచెవియందుండును. దిగ్దేవత

అధిదేవత); ౭. పయశ్వినినాడి (ఎడమచెవియందుండును. బ్రహ్మ అధిదేవత); ౮. అలంబుసనాడి (శిశ్నమందుండును. అగ్ని అధిదేవత); ౯. లకుహనాడి. (గుదస్థానమందుండును. భూమి అధిదేవత); ౧౦ శంఖినినాడి (నాభిస్థానమున నుండును: చంద్రుడు అధిదేవత); (శరీరమునందు మజ్జాతంతువులు (నాడులు) దాదాపుగ 700 కలవు.)

నాడె. దే. వి. నడుము నూలికండె నుంచెడు నాడా: తొట్టియ - తొట్టె - తొట్టెనాళ - (సం. ప్ర.—ఉపర, తంతుకాష్ఠము, తురి, తుర్య.

నాణకము. సం. వి. అ. న.=నాణెము. రూపాయలోనగు నాణెము: ఆహతము (తె ప్ర.—నాణెము. (చూ, లోహము. 1)

నాణము. వా. వి. మాంసరసము. అం, భా. ద్వి. 252.

నాణిమ. దే. వి: చూ, దేశము.

నాణియము. వై. వి=నాణక: చూ, రూ-నాణెము.

నాణెకత్తె వై. విణ: చూ, రూ. నాణెకత్తె.

నాణెకాడు. వై. విణ. 1. కోమటి. సాంబమా 2: చూ, వైశ్యుడు; 2: చూ, రూ-నాణెకాడు.

నాణెము. వై. వి.=నాణక. (రూ-నాణియము-నాణెము.) 1 శుద్ధవీనారము: చూ. లోహము. 1; 2 ముద్రింపబడిన రాగి వెండి బంగారములబిళ్ల: చూ, లోహము. 1; 3 ఇచ్చిపుచ్చుకొనుటయందలి యోగ్యత; 4. నాగరికత; 5. యోగ్యతాయోగ్య పరిశీలనము: చూ, శ్రేష్ఠత; 6. మంజులము: చూ, హృద్యము.

నాతము. దే. వి బత్తెము. రా, వి. 2, ఆ. 34 చూ, సంబళము.

నాతి. దే. వి. రూ—నాతుక. ఆడుది: చూ, స్త్రీ

నాతుక. దే వి. (నాతి + ఉక): చూ, రూ-నాతి.

నాతోడు. జా. నాయాన, నాపైఒట్టు. నన్ను చేపుకొనితిన్నట్టు. "నీ నెచ్చెలితోడును మ్మా సఖి నిక్కము చెప్పుము." (ప్రభావతీ 1, ఆ 87.); "కలయట్లు చెప్పుమీ కల్లలాడిన నీకు నాతోడు నమ్ము ప్రాణసఖి నీవు" (ప్రభావతీ. 3, ఆ 107)

నాదము. సం. వి. వి. పుం.=నాదు. 1. ధ్వని, మ్రోత: చూ, స్వరము. 2; అం. 2. ఆహతము - అనాహతము. అనిద్వివిధము. (ఆహతము - హరికీర్తనాది రూపము చేత శ్రోత్రుశ్రోత్రరంజకమై భవభంజకమై యున్నది. ఈ యాహత నాదమునకే స్థానభేదములనుబట్టి 22 భేదములు కలవు. అవే వినబడునవి గనుక శ్రుతులనిపించుకొనినవి: చూ, ఉచ్ఛ్వతము), అనాహతము (ప్రాణాగ్ని సంయోగరూపమైనది); (నాదమనగా వ్యాకరణ ప్రకారము=మ్రోగెడి అస్ఫుట ధ్వనియని తాత్పర్యము. మంత్రవ్యాకరణ ప్రకారమైనచో.-న=ప్రాణము, ద=అగ్ని. ప్రాణాగ్ని సంయోగరూపమైనది గనుక నాదమని పించుకొనినది)· చూ, స్వరము. 2; 3: చూ, అష్టాదశపదార్థములు.

నాదములు. అం (దశవిధనాదములు) జల, భేరీ, మద్దెల, మృదంగ, ఘంటా, కాహళ, కింకిణీ, వేణు, భ్రమర, ఓంకారనాదములు

నాదాంతరి అం: చూ, భాషాంగములు.

నాదారు. వా. వి. 1 నిష్పత్తే: చూ, బీదతనము; 2. పేద, 3. పొట్టి, 4 శక్తిలేమి; విణ. 5. చిక్కినది; 6. పేలది.

నాది. దే. వి. నాసంబంధమైనది.

నాదించు. సం. అ. క్రి. మ్రోగు. శకాం 5, ఆ 53: చూ, శబ్దించు.

నాదు. వై. వి.=నాదః. శబ్దము, ధ్వని. సా. 2, ఆ. 98: చూ, స్వరము. 2.

నాదేయము. సం. వి. అ.పుం. 1. కైవడిముస్తె*: చూ, ముస్తకము; 2. నీరుపబ్బలి*: చూ, పబ్బలి; విశ. 3. నదీసంబంధమైనది.

నాదేయి. సం. వి. ఈ. స్త్రీ. 1. కిత్తలి *: చూ, శర్కరాంకము; 2. వారదబ్బ *: చూ, శర్కరాంకము; 3. తక్కలి *: చూ, వైజయంతి; 4. దాసనము *: చూ, హయజీవన మారకము. 5: చూ, నాదేయము. 2 *; 6. కాకినేరేడు (నేలనేరేడు)*: చూ, లికుచము. (నాగరంగపు చెట్టుఅనికొందఱు)

నాధము. సం. వి. అ. పుం: చూ, ముక్కుతాడు. [చూ, పరాధీనుఁడు.

నాధవంతుఁడు. సం. విశ. (త్. ఈ. త్):

నాథుఁడు. సం. వి. అ. పుం. 1. పెనిమిటి: చూ, భర్త. 1; 2. ఱేఁడు, ప్రభువు: చూ, స్వామి. 1; 3. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు. [3, ఆ. 137.

నాన. వై. వి.=జ్ఞాన: చూ, సిగ్గు. భార. ఆది.

నానఁబ్రాలు. దే. వి: చూ, నానబియ్యము.

నానగండ. వై. విశ. సిగ్గుమాలినవాఁడు. పాండు. 5, ఆ. 179.

నానబియ్యము. దే. వి. నానఁబెట్టిన క్రొత్త చేరుడు బియ్యము: చూ, బియ్యము.

నానాఁడు. దే. వి. రూ-నాఁడునాఁడు: చూ, ప్రతిదినము.

నానాప. వై. వి.=: చూ, నాకబలి.

నానాపసాని. వై. వి: చూ, రూ-నాగపసాని.

నానారూపము. సం. విశ. పలుదెఱఁగులుగలది; చూ, వివిధము.

నానార్థరత్నమాల. అం: చూ, నిఘంటువులు.

నాను. దే. వి. 1. నామకోలవి: చూ, భూషణము. 2; అ. క్రి. 2: చూ, ఊరు. 6.

నానుకోలి. దే. వి: చూ, నాను. 1.

నానుచే. దే. క్రి. 1: రూ-నాన్చు. నానఁజేయు. పాండు. 3, ఆ. 191.

నానుడి. దే. వి. (నాను+నుడి) 1. లోకోక్తి, గాలిమాట: చూ, శబ్దము. 2; 2. సామెత. సా. 2, ఆ. 258: చూ, శబ్దము. 2.

నానుఁడు. దే. విశ. 1.—పై—;2. తడిసినది.

నానుడువాన. దే. వి. విడువకకురిసెడు పొడిపొడి చినుకులవాన: చూ, వాన. 1.

నానుపు. దే. క్రి. (ఒట్టు) చేలువచేయు.

నానుబోర. దే. వి. మాంసముగలఱొమ్ము: చూ, వక్షము.

నానేఁత. వా. వి. ఆలస్యము: చూ, విలంబము.1.

నానోడి. వా. వి: చూ, రూ-నానుడి. అం, భా. ప్ర. 111.

నానోఁడు. వా. వి.—పై.—

నాన్చు. దే. క్రి: చూ, రూ-నానుచే.

నాన్తెల. దే. వి: చూ, భక్ష్యము.

నాన్న. దే. వి. రూ-నాయన. 1. తండ్రి: చూ, సవిత్రుఁడు. 2; 2. పూజ్యుఁడు: చూ, మహనీయుఁడు; వా. 3. (శూద్రులలో) అన్న; 4. (శూద్రులలో) మేనమామ.

నాప. వై. వి.=: చూ, నాకబలి.

నాపసాని. వై. వి: చూ, రూ-నాగపసాని.

నాపితుఁడు. సం. వి. ఋ. పుం: చూ, మంగలి.

నాభాగ్యము దేవరచిత్తము. లో. దయతోఁగూడిన లాభము. "మామకస్వాంతశేవధి, చెలువభాగ్యంబు దేవరచిత్తమధప."(పాంచా)

నాభి. సం. వి. ఇ. స్త్రీ. 1. కస్తూరి: చూ, మృగమదము; పుం, స్త్రీ. 2: చూ, బొడ్డు. 1; పుం. 3. విషవిశేషము: వత్సనాభి, వసనాభి; 4. బండికంటి నడిమితూము: చూ, పిండిక. 1; 5. తిలకము: చూ, బొట్టు. 1; 6. క్షత్రియుఁడు: చూ, రాజు.1; 7. చక్రవర్తి: చూ, రాజు. 1; పా. 8. దీనికి ఉప

మానములు —పొన్నపువ్వు, సుడి, మడుగు, నూయి, చక్రము; అం. 9. పురుషలక్షణాంగములలో నొకటి. (బొడ్డు) (దక్షిణావర్తమై వర్తులమై యతిగంభీరమైనఁ బ్రశస్తము. వామావర్తమై మిక్కిలి లోఁతుగలిగిన పాపాత్ముఁడగు. ఉత్తానవిరళమైన దుఃఖప్రదము.): చూ, లక్షణాంగములు; 10. స్త్రీలక్షణాంగములలో నొకటి. (బొడ్డు) (లోఁతుగనున్న పూజ్యురాలగు. ఏటిసుడివలె దక్షిణావర్తమైన రాజపత్నియు, పుత్రవతియు, పతిప్రియయు, భోగియునగు. ఎడమసుడియైన చచ్చుబిడ్డలు కలదియగు. లోపలసుడియున్న జారయగు. బొడ్డుకు కొంచెము క్రింద కుంకుమవర్ణగర్భితమై పద్మసమమగు చిన్నెయున్న మన్నెవాని యన్నుమిన్నయగు): చూ, స్త్రీలక్షణాంగములు; 11: చూ, అధమక్షేత్రములు; 12: చూ, కళలుండుస్థలములు; 13: చూ, హస్తక్షేత్రములు; 14: చూ, చుంబనస్థానములు; 15. నాభిశుద్ధి.
—గోమూత్రములో 3 రోజులు నానవైచి యెండించినశుద్ధి (7 రోజులనికొందఱు).

**నాభికావర్తి.** అం: చూ, అశుభావర్తములు.

**నాభిజన్ముఁడు.** సం. వి. న్. పుం. పొక్కిలిచూలి: చూ, బ్రహ్మ. 1.

**నాభిశ్విత్రి.** అం: చూ, చిత్రపర్ణములు.

**నామకరణము.** సం. వి. అ. న. 1. బిడ్డలకు పేరుపెట్టుట; అం. 2: చూ, కర్మములు.

**నామకా.** వా. క్రి. విశ. స్వతంత్రము లేకుండఁగ

**నామగుంట.** ద్వి. వి. (నామము + గుంట) గళగర్తము: చూ, రోగము. 1.

**నామధేయము.** సం. వి. అ. న: చూ, పేరు. 1.

**నామమడఁచు.** మి. స. క్రి. చంపు. భార. స్త్రీ. 2, ఆ. 54: చూ, సంహరించు.

**నామము.** సం. వి. న్. న. 1: చూ, నామధేయము; పా. 2. (నామము) పేరునకుఁ బ్రాతిపదికమని సంజ్ఞ. "రామ, కృష్ణ" మొ; దే. వి. (1) నొసట పెట్టుకొనెడుబొట్టు: చూ, బొట్టు. 1.

**నామములు.** అం: చూ, పదములు. [హారము. 4.

**నామరులు.** దే. వి. బ. పాచికలు: చూ, వ్యవ.

**నామర్దా.** వా. వి. అగౌరవము.

**నాము.** దే. వి. జొన్నలోనగువాని కొయ్యగాలున చిగిరించిన మొలక: చూ, మొక్క. 1.

**నామూషీ.** వా. వి. అవమానము.

**నాయంకరము.** ద్వి. వి. (నాయకుఁడు + కరము): చూ, ప్రభుత్వము.

**నాయఁకవాడి.** ద్వి. వి. పంటపరామరిక చేసెడు దివాణపు బంటు. రూ-నాయఁకవాళి: చూ, మహానూలుదారు.

**నాయఁకవాళి.** ద్వి. వి.—పై.—

**నాయకుఁడు.** వై. వి. 1. ప్రభువు. చూ, స్వామి. 1; 2. పన్నిద్దఱు భటులకధిపతి: చూ, స్వామి. 1.

**నాయఁడు.** వై. వి. 1. శూద్రవిశేషము: చూ, శూద్రుఁడు; 2.=నాయకః. ప్రభువు: చూ, స్వామి. 1; 3. బలిజెలోనగువాని పట్టపుఁ బేరు.

**నాయకగుణములు.** అం. కావ్యలక్షణంబున.—మహాకులీనత, మహాభాగ్యము (పరిపాలన), ఔజ్వల్యము, ఔదార్యము (దాతృత్వము), తేజస్విత (పరాక్రమ), ధార్మికత, వైదగ్ధ్యము (నేర్పు), పాండిత్యము (విద్యావివేకము) మొ. వీరికిఁదగిన నాయికలు సాధారణముగ ముగ్గురు: చూ, స్వీయ, అన్య, సామాన్య. (ఈ గుణములన్నియు పూర్తిగా గలవాఁడుత్తముఁడు. కొన్నియె కలవాఁడు మధ్యముఁడు. చాల తక్కువగలవాఁడధముఁడు.)

**నాయకత్రయము.** అం. దేవనాయకుఁడు, మనుష్యనాయకుఁడు, ఉభయనాయకుఁడు. (3.)

నాయకనర్మసచివులు. అం: చూ, నాయక సఖులు. [రత్నము: చూ, భూషణము. 2.

నాయకము. సం. వి. అ. పుం. పతకమునడిమి

నాయకసఖులు. అం. విటుఁడు, విదూషకుఁడు, పీఠమర్దుఁడు, చేటుఁడు. (4)

నాయకస్వరూపము. అం. కీర్తిప్రతాపసుభగత్వము, ఆర్తావనత్వము, సుగుణాఢ్యత్వము, భూభరణధురీణత్వము, కావ్యగీతప్రియత్వము. (5)

నాయకుఁడు. సం. వి. అ. పుం. 1.=నాయఁడు. అధిపతి (చూ, నాయకులు): చూ, స్వామి. 1; 2. శృంగార రసావలంబన పురుషుఁడు (చూ, నాయకులు); విణ. 3: చూ, శ్రేష్ఠుఁడు; వై. వి. (1).=నాయక. అధిపతి: చూ, స్వామి. 1. (పురుషోత్తమ కవీయము.)

నాయకులు. అం. 1. సర్వగస సాధారణులయిన నాయకులు నల్వురు.—ధీరోదాత్త, ధీరోద్ధత, ధీరశాంత, ధీరలలిత (4) (ధైర్యము గలిగి శాంతుఁడై సర్వమెఱింగి దయాశాలియైన వాఁడు ధీరోదాత్తుఁడు, గర్వాసూయాదంభమాయా క్రోధాదులు గలవాఁడు ధీరోద్ధతుఁడు, ప్రసన్నాత్ముఁడు ధీరుఁడు శాంతుఁడునైనవాఁడు ధీరశాంతుఁడు, నిశ్చింతుఁడు విద్యాసక్తుఁడు సుఖియైనవాఁడు ధీరలలితుఁడు); 2. శృంగార నాయకులు నల్వురు.— అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు (4) (చూ, ఉపనాయకులు) [అనుకూలుఁడు.—ఒకే నాయిక యందాసక్తుఁడు; దక్షిణుఁడు —అనేక నాయికల యందు సమస్నేహవర్తి; ధృష్టుఁడు.—పరస్త్రీగమనాదులచేఁ దప్పు చేసియు నిర్భయుఁడు; శఠుఁడు.—నాయికామాత్రవిదిత విప్రియకారి (చూ, పతులు); 3. ఉపనాయకులు నల్వురు.—పీఠమర్దుఁడు, విటుఁడు, చేటుఁడు, విదూషకుఁడు. (చూ, నాయక సఖులు. ఉపనాయకులు.)

నాయన. దే. వి. (నా + అన్న): చూ, రూ-నాన్న. [మహి.

నాయనమ్మ. వా. వి. తండ్రితల్లి: చూ, పితా

నాయబారము. వై. వి.=న్యాయభారః. 1. సత్యము నుపహించుట; 2. రాజీకిఁబ్రయత్నించుట.

నాయబారి. వై. వి.=న్యాయభారి. సత్యమూర్త.

నాయము. సం. వి. అ. పుం. 1. ప్రాపణము: చూ, లాభము. 1; 2. నీతి: చూ, సత్యము. 1; వై. విణ. (1)=న్యాయః. న్యాయయుక్తము: చూ, సత్యము. 1.

నాయిక. సం. వి. ఆ. స్త్రీ. శృంగారరసావలంబన స్త్రీ: చూ, స్త్రీ.

నాయికలు. అం. వివిధశృంగార రమణీయలైన రమణీమణులు స్వీయ, పరకీయ, సామాన్యలను ముత్తెఱంగులయి యుండిరి. అందు స్వీయ పదమూఁడు, పరకీయ రెండు, సామాన్య యొకవిధములవుటచేఁ బ్రధాననాయికలు పదునాఱ్వురైరి. అవస్థాభేదంబుచే శృంగారనాయికలష్టవిధములైరి. ౧ స్వాధీనపతిక (ప్రియునిం దనకు వశపఱచుకొన్నది): ౨ వాసవసజ్జిక (పతి వచ్చువేళకు శయనాదుల లంకరించునది); ౩ విరహోత్కంఠిత (నాయకుఁడు వేళకు రాకున్నఁ దపించునది); ౪ విప్రలబ్ధ (సంకేతస్థలమునం బ్రియునిం గానక కలఁగునది); ౫ కలహాంతరిత (ముందు కోపముచేఁ బతినివిడనాడి పిదపఁ బశ్చాత్తాపపడునది); ౬ ఖండిత (ప్రియుఁడు పరస్త్రీనిఁగూడిన చిన్నెలఁజూచి కోపించునది); ౭ ప్రోషితభర్తృక (పతి పరదేశమున నుంటచేఁ బరితపించునది); ౮ అభిసారిక (ప్రియునిఁగూర్చి సంకేతస్థలమునకేగునది) (వీరికి దూతి, దాసి, సఖి, చేటి, ధాత్రేయి, ప్రా

తివేశిని, లింగిని, శిల్పిని యనువారు సహాయలు) (ధాత్రేయి=దాదికూఁతురు. ప్రాతివేశిని=పొరుగింటిది. లింగిని=సన్యాసిది. శిల్పిని=ముచ్చిది.)

నాయికాత్రయము. అం. స్వీయ, పరకీయ, సామాన్య (3).

నార. దే. వి. 1. నడితడవ, చీల్చిన తాటిమట్ట లోనగునది: చూ, శల్కము. 2; 2. జనప నారపీఁచు: చూ, శల్కము. 2; 3. కూర మీఁదిపీఁచు, కడంబము: చూ, శల్కము. 2; 4. కొబ్బరి, ఈఁత, మొగలి, గోఁగులోనగువాని పీఁచు: చూ, శల్కము. 2; 5. చెట్టు మీఁదిపట్ట, వల్కలము. భార. అర. 2, ఆ. 326: చూ, వల్కలము. (చూ, బెరడు)

నారంగఁడు. సం. వి. అ. పుం 1: చూ, విటుఁడు; 2.=నరకఁడు. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

నారంగము. సం. వి. అ. పుం. 1. నారింజ*: చూ, శర్కరాంకము; 2. కంచెఈడ *: చూ, శర్కరాంకము; బ. 3. అమడబిడ్డలు: చూ, యమళశిశువులు; 4. పిప్పలిరసము.

నారకము. సం. వి. అ. పుం: చూ, రూ-నరకము.

నారచీరలు. దే. వి. బ. పొత్తిచీరలు.

నారట్టము. సం. వి. అ. పుం. బీటికనేల, వివీతము: చూ, భూమి. 1.

నారణపక్కి. వై. వి.=నారాయణపక్షి: చూ, పక్షి.

నారదబ్బ. వై. వి.=నారదము. (జేశ్యమని శ. ర.): చూ, శర్కరాంకము.*

నారదము. సం. వి. అ. పుం. 1=: చూ, నారదబ్బ*; 2.=నారింజ*: చూ, శర్కరాంకము. (నారంగతత్భవము నారదమని కొందఱు)

నారదస్మృతి. అం: చూ, మూలస్మృతులు, స్మృతులు.

నారదీయము. అం. 1: చూ, పురాణములు; 2: చూ, ఉపపురాణములు.

నారదీయరత్నాకరము. అం: చూ, భరతశాస్త్ర గ్రంథములు.

నారదుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక దేవముని: చూ, ముని. 1.

నారపంటలు. అం. ప్రత్తి, గోఁగు, జనుము, కిత్తనార. మొ.

నారమడి. దే. వి. నారతోనేసినబట్ట, ముకుటము-ముక్కటము: చూ, వస్త్రము.

నారము. సం. వి. అ. న. 1. నరులగుంపు; 2: చూ, రూ-నారాచము. 1; పుం. 3. అప్పుడుపుట్టినదూడ: చూ, ధేనువు; బ. 4. నీళ్ళు: చూ, సలిలము.

నారవేళ్లు. దే. వి. బ. ఏకబీజదళ వృక్షములవేళ్లు (కొబ్బరి, తాటి, ఈఁత, వరి, చోడి, జొన్న లోనగువానివేళ్లు): చూ, వేరు. 1.

నారసము. వై. వి.=నారాచము: చూ, బాణము. 1.

నారసింహోయనమః. అం. (నరసింహః=అన్యేన నరీయతే నక్షీయత ఇతి చతుర్విధ నాశరహిత ఇత్యర్థః): చూ, ఓమ్.

నారసింహీయము. అం: చూ, ఉపపురాణములు.

నారాచము. సం. వి. అ. పుం. 1.=నారాసము-నారము, అచ్చేము ఇనుప బాణము, ప్రక్ష్వేడనము: చూ, బాణము. 1; 2. నీటియేనుఁగు: చూ, హస్తి; అం. 3: చూ, ముప్పది రెండాయుధములు. (చూ, బాణము. 1); పా. 4. ఒకానొకవృత్తము. ఒక్కొక్కపాదము తగణ, రగణ, వగణములుగలదై యెనిమిదవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.

నారాచి. సం. వి. ఈ. స్త్రీ. బంగారునఱకెడుకోఁతముట్టు. అగసాలెవాని ఇరుప త్రాసు. (అనికొందఱు): చూ, సానము.

నారాజి. దే. వి: చూ, రూ-నరాజి.

నారాజీ. దే. వి.—పై.— [నారణపక్కి.

నారాయణపక్షి. సం. వి. న్. పుం.=: చూ,

నారాయణబలి. పా. సన్యాసికిఁజేయు శ్రాద్ధము (పరిషత్తు).

నారాయణము. పా. తైత్తిరీయమను వేదభాగమునందొక పన్నము (చూ, తైత్తిరీయ బ్రాహ్మణము)

నారాయణాస్త్రము. అం: చూ, అస్త్రములు.

నారాయణాయస్వాహా. అం. (నారాయణః=నారస్య-జ్ఞానస్య-ముక్తేర్వా-అయనంప్రాప్తిః=(రేఫాత్ పరనకారస్యణత్వవిధానాత్ సర్వప్రాణిబుద్ధిగుహానివాసాత్ శుద్ధచైతన్యమిత్యర్థః): చూ, ఓమ్.

నారాయణి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, పార్వతి. 1; 2: చూ, లక్ష్మి; 3: చూ, శతమూలి*.

నారాయణుఁడు. సం. వి. అ. పుం. (రూ-నారయాణుఁడు-నరాయణుఁడు- నరాయుఁడు) (౧ అవతారపురుషుఁడు, ౨ ఉదకమందు స్థానము, ౩ నరసమూహమున కునికిపట్టు, ౪ నరసమూహమునివాసము, ౫ శబ్దగమ్యుఁడు, ౬ సారూప్యముక్తికి స్థానము, ౭ తొంబదియాఱు తత్వములకు స్థానము, ౮ ఒక మన్వంతరమున నరుఁడనుఋషికిఁ గుమారుఁడు) 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2: చూ, సూర్యుఁడు; 3. చంద్రుఁడు: చూ, హిమాంశువు; 4. నలువ: చూ, బ్రహ్మ.1; 5: చూ, శివుఁడు; 6. అగ్ని: చూ, వహ్ని.1; 7: చూ, అశ్వమేధిని; 8. ఆవు: చూ, ధేనువు.

నారాశంసి. పా. నరులనుగుఱించి చెప్పెడువేదవాక్యముకలది. (పరిషత్తు)

నారి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ: వై. వి. (1)=నాడి: చూ, నరము; (2)=నాడి. నాడిపుండు: చూ, వ్రణము; దే. వి. (3) వింటియల్లెత్రాడు: చూ, మౌర్వి.1.

నారింజి. వై. వి. 1.=నారంగ*: చూ, శర్కరాంకము; అం. 2. (దోహదశాస్త్రరీత్యా.-వాయువిళంగాలు, ఆవాలు, నువ్వులు, నీళ్లు పాలతోనూరి కుంజేటిమాంసముతో మూలమందు లేపనము చేయ పెక్కుఫలముల నిచ్చును.): చూ, దోహదశాస్త్రము. (నారింజపండుతొక్కలో విటమినులున్నవి. మన ఆహారములో యీవిటమినులు లేకపోయినచో మనకు తిమ్మిరివాతము వచ్చును.)

నారికడము. వై. వి.=: చూ, నారికేళము.*

నారికాయ. దే. వి. అల్లెత్రాటి తాఁకుడువలన చేతఁగలిగిన కిణము. (చూ, కిణము 1-2.)

నారికుఱుపు. ద్వ. వి. సెలపుండు: చూ, వ్రణము.

నారికెడము. వై. వి.=: చూ, నారికేళము*.

నారికేడము. వై. వి.=—పై.—

నారికేళము. సం. వి. అ. పుం.1.=నారికడము-నారికెడము-నారికేడము. (రూ-నారీకేళము-నారికేళి-నారీకేళి- నాళీకేరము - నాడికేరము-నాళికేరము-నారికేరము) టెంకాయ*: చూ, స్కంధఫలము; అం. 2. (దోహదశాస్త్రరీత్యా.—మినుములు, పెసలు, దేవదారువిత్తులును చల్లనినీటిలో నానవేసి దబ్బిమద్యములోకలిపి ఉప్పుతోఁగూడ చెట్టువ్రేళ్ళకు మొదట రాత్రివేళ లేపనముచేసినచో మధురములగు పెక్కుఫలముల నిచ్చును.): చూ, దోహదశాస్త్రము.

నారికేళతృణన్యాయము. పా. కొబ్బరిచెట్టెందులకెక్కితివన దూడగడ్డికై యెక్కితినను రీతి.

నారికేళపాకము. అం. 1. పాకములు 2 లో నొకటి. (మిగుల కఠినమై యభేద్యమైనది): చూ, పాకములు. (చూ, ద్రాక్షాపాకము); 2. పాకములు 4 లో నొకటి: చూ, పాకములు. (చూ, వృత్తులు.)

నారికేళాంజనము. అం: చూ, అంజనములు.

నారికేళాంబున్యాయము. పా. కొబ్బరికాయ లోనికి నీరెట్లువచ్చినది తెలియదనినరీతి.

నారీ. పా. ఒకానొకవృత్తము. ఒక్కొక్కపాదమునకు ఒక మగణముగలదై మూఁడవ ఛందస్సునందుద్భవించిన వృత్తము: చూ, వృత్తము. 1.

నారీనుతము. పా. ఒకానొకవృత్తము. ఇది పదునొకండవ త్రిష్టుప్ఛందస్సునందలి శాలినీ వృత్తచ్ఛాయను బేసిపాదములున్ను ఇంద్రవజ్రచ్ఛాయను సరిపాదములున్ను నడచేను: చూ, వృత్తము. 1.

నారు. దే. వి: చూ, రూ-నాఱు.

నారుచే. దే. ప్రే. నాడఁజేయు: నార్చు.

నార్చు. దే. ప్రే.—పై.—

నాఱు. దే. వి: రూ-నారు, ఆకు, కోఁగు. (సం. ప.)—అంకురాళి.

నాఱునాటు. దే. స. క్రి: చూ, మొలవేయు.

నాఱునాటుట. దే. వి: ఊడుపు-ఊడ్పు.

నాఱుపోయు. దే. స. క్రి: ఆకుపోయు.

నాలము. వా. వి: చూ, లాడము.

నాలవకొలమువాఁడు. ద్వ. వి:చూ, శూద్రుఁడు.

నాలాయకు. వా. వి. లాయఖులేని.

నాలాయనము. పా. ద్రవిడవేదములోనిభాగము.

నాలి. దే. వి. 1. కుత్సితపుపని. స్వా. 3, ఆ. 51: చూ, వంచన; విణ. 2. కుత్సితము: చూ, హీనము. 1; 3. మందము, ఆలస్యము: స్వా. 3, ఆ. 28: చూ, విలంబము. 1; 4.తక్కువైనది: చూ, హీనము. 1.

నాలిక. దే. వి: చూ, రసన. జై. 7, ఆ. 100.

నాలికచేఱు. ద్వ. వి. 1. తృణవిశేషము: చూ, తృణము. 1; 2: చూ, పశురోగము.

నాలికతీపు లోనవిషము. లో. ఉదా.—ఆజిత్తులమారి మృగమునొక్క తేనెమాటలకు మోసపోయితిని. నాలిక తీపు లోన విషమని గుఱుంగుదునా" (నీతిచంద్రిక-మిత్రలాభము). [నాలుకలు.

నాలికలు. దే. వి. బ. సర్పజిహ్వకలు. రూ-

నాలికి. హిం. వి. పల్లకి. రూ-నాలకి-నాల్కి. (లాలకి-లాలికి- లాల్కియని వాడుక.)

నాలిగాలి. వా. వి: చూ, చిఱుగాలి.

నాలిజంఘము. సం. వి. అ. పుం. కాకి: చూ, వాయసము.

నాలిబూతము. ద్వ. విణ. 1. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. కుత్సితురాలు: చూ, స్త్రీ.

నాలిముచ్చు. దే. విణ: చూ, నాలిబూతము. 1.

నాలీషు. వా. వి: చూ, నాపుర్దా.

నాలుక. దే. వి: చూ, రూ-నాలిక.

నాలుకమిగులుట. జా. (మాటమిగులుట) దూషించుట "నాలుక మిగులరానీయకుము" (చిన్నయసూరి నీతిచంద్రిక)

నాలుకలు. దే. వి. బ. 1: చూ, రూ-నాలికలు. భాగ. 4, స్కం. 729; 2. జ్వాలలు. భార. ద్రో. 5, ఆ. 229.

నాలుగాకులెక్కువచేదువుట. జా. విశేషాంశంబులు తెలిసియుండుట. "అంతకునాలుగాకులెక్కువయే చేదివితివి." (ధర్మజ)

నాలుగు. దే. స: రూ-నాలువు-నాల్గు, అడ్డ-ఉడ్డ-ఉడ్డా, చేవు- చౌ-చేఫుకము- చౌకము, తిగవంచే- తీవంచే, ఫుంజీ, మూఁడునొకటి-మూడునొకటి. (సం. ప.).—అబ్ధి, చతుర్థము, చతుష్కము, చతుష్టయము, చరమము. (చూ, మూఁడునొకటి)

నాలుగుఅంకములుగలవి. అం. అంతఃకరణములు, అగ్నులు, అనుబంధములు, అభినయములు, అలంకారములు, అవస్థలు, ఆశ్రమములు, ఉపవేదములు, ఉపాయములు, కరణులు,

కావ్యవృత్తులు (వృత్తులు), క్రతువులు, గీత వాభేదములు, జ్ఞాతులు, తార్కికపరిమాణములు, తాళగ్రహములు, దిశలు, దుష్టులు, ద్వారములు, ధనవృద్ధులు, నాయకసర్మ సచివులు, నృత్యములు, పతులు, పాకములు, పురుషజాతులు, పురుషార్థములు, ప్రయోగములు, ప్రాణాయామములు, మనుజవృత్తులు, ముక్తులు, ముఖరతులు, మేఘములు, యుగములు, యోగములు, రతులు, రథికులు, రాజవిద్యలు, మనుష్యవర్ణములు, వర్జితములు, వాదిత్రము, వేదములు, వేదోపాంగములు, వ్యూ(హ)హభేదములు, శుశ్రూషలు, సముద్రములు, సాధనములు, సృష్టిభేదములు, సేనాంగములు, స్త్రీజాతులు ఇత్యాది.

నాలుగుకంబాలాట. ద్వ. వి: చూ, బాలక్రీడ.

నాలువు. దే. స: చూ, రూ-నాలుగు.

నాల్క. దే. వి: చూ, రూ-నాలిక.

నాల్గు. దే. స: చూ, రూ-నాలుగు.

నాల్గుకన్నులవేల్పు. దే. వి. అగ్ని. అచ్చ. బాల, కాం. 54: చూ, వహ్ని. 1.

నావ. సం. వి. ఔ. స్త్రీ.=నౌక. 1. తరణి: చూ, పోడము; వై.వి.(1)=నావ.ఓడ:చూ, పోడము.

నావి. దే. వి. సస్యరోగము: ఆవ, చీడ, నట్టు.

నావికుఁడు. సం. వి. అ. పుం: చూ, సరంగు.

నావురు. వై. వి: చూ, రూ-నాఁగురు*.

నావ్యము. సం. విణ. ఓడచేతదాఁటఁ దగినది. (నద్యాదులు)

నాశకుఁడు. సం. విణ: చూ, తుట్టు. 2.

నాశము. సం. వి. అ. పుం. 1. చేటు: చూ, రుత్త; 2. కనఁబడమి; 3. అనుభవములేమి; 4: చూ, మరణము; అం.5:చూ,ధనగతులు.

నాశిలు. సం. అ. క్రి. నవయు: రూ-నాశిల్లు.

నాశిల్లు. సం. అ. క్రి. —పై—

నాస. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, ముక్కు. 1; 2: చూ, లచ్చికమ్మి; 3. అవ *: చూ; సర్షపము.

నాసత్యులు. సం. వి. అ. పుం. ద్వి. అశ్వినీదేవతలు (అసత్యములేనివారు)

నాసాపుటావర్త్రి.అం: చూ, అసుభావర్తములు.

నాసాభరణము. సం. వి. అ. న. అడ్డబాస, ముక్కెర: చూ, భూషణము. 2.

నాసామణి. సం. వి. ఇ. పుం. —పై—

నాసి. దే. వి. పిల్లి: చూ, మార్జాలము.

నాసిక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, ముక్కు; 2. దీనికి ఉపమానములు.— తిలపుష్పము, సంపెంగపువ్వు, కోఁజేరు; అం. 3: చూ, చుంబనస్థానములు;4. పురుషలక్షణాంగములలోనొకటి(ముక్కు)(చిలుకముక్కువలెనున్న రాజగు. దీర్ఘమైన భోక్తయగు. హ్రస్వమైన ధర్మశీలుఁడగు): చూ, లక్షణాంగములు; 5. స్త్రీలక్షణాంగములలో నొకటి. (ముక్కు) (సమముగనున్న పతిని సంపన్నునిఁజేయును. నువ్వుపువ్వువలెను సంపెంగపువ్వువలెనున్న సుఖవతియగు. కుడినుడియున్న ధనవృద్ధియుఁ బుత్రవృద్ధియునగు. ఎడమనుడియున్న విధవయగు.మచ్చేయున్న హానియగు.ఊర్ధ్వమైనను హ్రస్వమైనను దాసియగు. దీర్ఘమైనకోపియగు. లంబమైన నపరిశస్తురాలగు. మిక్కిలి పొడవు మిక్కిలి లావులేకున్న సుఖపరిదురాలగు. చేట్రియైయున్న విధవయగు. నాసాబిలములే రోమమున్ననపరిశస్తురాలగు. మీసములున్న విధవయగు): చూ, స్త్రీలక్షణాంగములు; 5: చూ, నాట్యోపయోగములైన యంగములు (చూ, అంగము. 9.)

నాసికాంగుళీన్యాయము. పా. ఎవని ముక్కురంధ్రములలో వాని వ్రేళ్లేవైచను పట్టునను రీతి.

నాసికాక్రియలు. అం. భావాధ్యాయ ప్రమే యములోనివి.—స్వాభావికి, నత, మంద, సోచ్ఛ్వాస, నికూణిత, వికృష్ట. (6).

నాసికాద్వారములు. అం: చూ, నాడులు.

నాసికావేదనము. సం. వి. అ. పుం: చూ, నాస. 3. * [సమయము. 3.

నాసిరిల్లు. వై. అ. క్రి.=నాశ. వశించు: చూ,

నాసీరము. సం. వి. అ. న. 1: చూ, సేనాముఖము. 1: 2. దర్పము: చూ, హంకారము.

నాస్త. హిం. వి. చేలిదిభోజనము, ఫలహారము.

నాస్తి. వా. సం. అవ్య. లేదు.

నాస్తికత. సం. వి. ఆ. స్త్రీ. పరలోకము లేద నెడు బుద్ధి: చూ, మిథ్యాదృష్టి.

నాస్తికుఁడు. సం. వి. అ. పుం. పరలోకము లేదనెడువాఁడు.

నాస్తిక్యము. సం. వి. అ. న: చూ, నాస్తికత.

నాళము. సం. వి. అ. పుం, న. 1. రూ–నాళి. తామరలోనగువానికాడ: చూ, బిసము. 1; 2. క్రోవి: చూ, బాణము. 1; 3. చిమ్మనఁగ్రోవి: చూ, శృంగము.3;4. అగసాలెవాని ఊఁదుఁగ్రోవి: ఊఁదుఁగ్రోవి, క్రోవి, గొట్టము; 5. సస్యాదినాళము: చూ, క్రోవి. 2; (ఆకారాంతస్త్రీలింగమునగును); దే. వి. (1). రూ–నాలము: చూ, లాడము.

నాళి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, నాళము.1; 2. కూరయొక్కనార, కాడ, గొట్టము.

నాళికము: చూ, రూ–నాళీకము.

నాళికేరము. సం. వి. అ. పుం: చూ, రూ–నారికేళము*.

నాళీకము. సం. వి. అ. న. రూ–నాళికము. 1. తామర: చూ, రూ–నలినము. 1; 2. తామరతంపర: చూ, పద్మము. 1; పుం. 3.అమ్ము: చూ, బాణము.1; 4. బాణపుములికి: చూ, బాణము. 1. [బ్రహ్మ. 1.

నాళీకాసనుఁడు. సం. వి. అ. పుం. వలువ:చూ,

# ని

ని. సం. అవ్య. 1. నిశ్చయార్థకము: చూ, సత్యము.1; ఉప.2.(నికర్షణము=ఇచేట"ని" అనునది మిక్కిలి అనునర్థముకలది: నికషము=ఇచేట నిరర్థకము; నికారము–ఇచేట ధాత్వర్థమును వంచనయను నర్థమునకు మార్చినది; నికాశము= ఇచేట ధాత్వర్థమును తుల్యముఅను నర్థముకలదిగా మార్చినది; నికృంతనము=ఇచేట వ్యర్థము): అం. 3: చూ, స్వరము. 2; (చూ, గ. 1.) దే. అవ. (1) ద్వితీయైకవచనమునందువచ్చెడుఒకప్రత్యయము. "రాముని, సోముని" యు; ద్రి.(2.) చార్థకము. ఆం, భా. తృ. 67: చూ, ను (14).

నింకిరి. దే. వి. రూ–నింపిరి. ముఱికి: చూ, మలము. 1.

నింకిఱి. దే. అవ్య. క్రి. వి॰: చూ, వేగము.3.

నింగి. దే. వి. ఆకాశము. స్వా. 4, ఆ. 99: చూ, వ్యోమము. 1. [వాయువు.

నింగిచూలి. దే. వి. నభస్వంతుఁడు: చూ,

నింగిమిరి. దే. వి: సువర్చల*

నింగివడు. ద్వ. అ. క్రి.(ఉ, హరి. 5, ఆ. 84): అత్తమిల్లు, కూఁకు, క్రుంకు, పడు. (సం. ప).—అస్తమించు. [శివుఁడు.

నింగిసిగ. ద్వ. వి. వ్యోమకేశుఁడు: చూ,

నించు. దే. ప్రే: రూ–నినుచు–నింపు, నెరపు–నెఱపు.

నింజిలి, వా. వి. మనోవ్యథ: చూ, శోకము.

నింట. దే. వి. జలపూరము.

నిండఁబడు. ద్వ. అ. క్రి. (రూ–నిండారు–

నిండు-నిండుకొను) పూర్ణమగు: చూ, మెండుకొను. 3.

నిండారు. దే. అ. క్రి ___ పై.___

నిండు. దే. వి. 1. పూర్ణత. చూ, సంపూర్ణత; విణ. 2. నిండినది, పూర్ణము. భార. ఆది. 1, ఆ. 100: చూ, సంపూర్ణము; అ క్రి. 3: చూ, నిండఁబడు; వా. 4: చూ, నిండుకొను. 2.

నిండుకొను దే. అ. క్రి. 1: చూ, నిండఁబడు; వా. 2. లేకపోవు. "బియ్యమునిండుకొనెను."

నిండుజవ్వనము. వా. వి. నెలజవ్వనము. ఉం, భా. ద్వి 118: చూ, వయస్సు. 1.

నిండుమాట. వా. వి. ఆలాపము: చూ, సంభాషణము (చూ, శబ్దము. 2.)

నింద. సం. వి. ఆ. స్త్రీ. 1. దూఱు: చూ, సెగ్గింపు; 2. అపదూఱు: చూ, సెగ్గింపు.

నిందించు. సం. స. క్రి. దూఱు: చూ, సెగ్గించు.

నిందింపఁబడు. మి. అ. క్రి: చూ, పీటిఁబోవు.

నిందితుఁడు. సం. విణ. దూఱఁబడినవాఁడు: చూ, వెలివాఁడు. 1. [హీనము. 2.

నింద్యము. సం. విణ. నిందింపఁదగినది: చూ,

నింద్యములు. పా. కవులు వాడుకొనఁగూడనివి. ఉదా.—వ్రాస్తాడు, కొంటావు, ఇచ్చేని, అందాము మొ. [చూ, వ్యాధుఁడు. 2.

నింద్యుఁడు. సం. విణ. దూఱఁదగినవాఁడు:

నింపాది. దే. విణ. (నింపు + ఆది) సమృద్ధము: చూ, సమృద్ధి. [నిండఁబడు.

నింపారు. దే. అ. క్రి. రూ-నినుపారు: చూ,

నింపిరి. దే. వి: చూ, నింకిరి.

నింపు. దే. వి. 1. రూ-నినుపు. కళా. 8, ఆ. 235: చూ, సమృద్ధి; ప్రే. 2: చూ, రూ-నించు. [న్నుఁడు.

నింపువాఁడు. దే. విణ. సమృద్ధుఁడు: చూ, సంప

నింబతరువు. సం. వి. ఉ. పుం. వారిజము *: చూ, నూక్కదారువు.

నింబము. సం. వి. అ. పుం: చూ, వేము*.

నికటము. సం. వి. అ. న. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; విణ. 2. సమీపమైనది: చూ, సమీపము. 2: దే. వి. (1) నిక్కంటకము: చూ, బలరంకము. [ము. 2.

నికటస్థము. సం. విణ. సమీపస్థము: చూ, నికట

నికము. దే. వి, విణ: చూ, రూ-నిక్కము.

నికరము. సం. వి. అ. పుం. 1: చూ, సమూహము; 2: చూ, నిధి. 2; విణ. 3. శ్రేష్ఠము: చూ, శ్రేష్ఠ్యము; దే. విణ (1) తోఁపువడి పోఁగాఁబెరిగినది: చూ, సారాంశము; వా. (2) శ్రేష్ఠమైనది.

నికర్షణము. సం వి. అ. న పట్టణము చుట్టువారినబయలు: చూ, సన్నివేశము. [మాత. 1.

నికష. సం. వి. ఆ. స్త్రీ. రాక్షసులతల్లి: చూ,

నికషము. సం. వి. అ పుం. రూ-కషము. 1. ఒరగల్లు, శాణము: చూ, సాన. 1; 2 గంధము తీసెడుఱాయి: చూ, సాన. 3; 3 కత్తులు లోనగునవి నూరెడుఱాయి: చూ, సాన.2; అవ్య. 4. సమీపార్థమందు వర్తించును, హిరుక్కు: చూ, సమీపము 1.

నికషాత్మజుఁడు. సం. వి. అ. పుం. నిరృతి: చూ, సోఁకులఱేఁడు.

నికామము. సం. క్రి. విణ. అ. న: చూ, స్వేచ్ఛ.

నికాయము. సం. వి. అ. పుం. 1.(రూ-నీకాయము-నికాయ్యము-నీకాయ్యము) ఇల్లు: చూ, సదనము. 1; 2. తెగ: చూ, సమూహము; 3. గురి: చూ, లక్ష్యము. 1; 4. ప్రోగు-చూ, రాశి. 1; 5. పరమాత్మ: చూ, హంసుఁడు. [యము. 1.

నికాయ్యము. సం. వి. అ. పుం: చూ, రూ-నికా

నికారణము. సం. వి. అ. న: చూ, వధము.

నికారము. సం. వి. అ. పుం. 1: చూ, వంచన; 2: చూ, ఉత్కారము 1; 3: చూ, ఉత్కా

రము. 2; 4. దంతినిష్పీడనముచలనఁగలిగిన ముఖవికారములో నగునది: చూ, విపరీకారము. 3; వా. 5 తిరస్కారము చూ, వహేలనము.

నికాశము. సం. వి. అ. పుం. 1. నిశ్చయము: చూ, సత్యము. 1; విణ. 2. రూ-నీకాశము. తుల్యము: చూ, సమానము. 2.

నికుంచకము. సం. వి. అ. పుం: చూ, సోల.

నికుంచకార్థము. సం. వి. అ. న: అర్ధ, అరసోల.

నికుంచితము, అం. 1: చూ, శిరఃక్రియలు; 2:చూ, భ్రూక్రియలు; 3: చూ, కిరణములు.

నికుంజము. సం. వి. అ. పుం, న. రూ-కుంజము. పొదరిల్లు: చూ, సదనము. 1.

నికుంజికామ్ల. సం. వి. ఆ. స్త్రీ: కుంజిక, కుంజవల్లరి *. [విశల్య. 4.

నికుంభము. సం. వి. అ. పుం. దంతి *: చూ,

నికుంభుఁడు. సం. వి. అ. పుం. కుంభకర్ణుని కొడుకు: చూ, పుత్రుఁడు. 1.

నికుట్టనము. అం: చూ, కరణములు. [హము.

నికురుంబము. సం. వి. అ. న: చూ, సమూ

నికూణిత. అం: చూ, నాసికా క్రియలు.

నికృంతనము. సం. వి. అ. న: చూ, హతి.

నికృతము. సం. విణ. 1. దూఱఁబడినది: చూ, హీనము. 2; 2. వంచింపఁబడినది: చూ, వ్యవసితము. 3; 3. త్రోపుడు చేయఁబడినది.

నికృతి. సం. వి. ఇ. స్త్రీ. జెదరుమాట: చూ, శబ్దము. 2; 2: చూ, వంచన; 3. త్రోపుడు: చూ, నిషేధము; వా. 4. కపటము: చూ, వ్యాజము. 1.

నికృతుఁడు. సం. విణ; చూ, వంచకుఁడు.

నికృత్తము. సం. విణ. నఱకఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3.

నికృష్టము. సం. విణ. అధమము:చూ,హీనము.1.

నికృష్టుఁడు. సం. విణ. అధముఁడు: చూ, వ్యాధుఁడు. 2. (చూ, హీనుఁడు.)

నికేతనము. సం. వి. అ. న. (రూ-నికేతము-నీకేతము-కేతము) ఇల్లు: చూ, సదనము. 1.

నికోచకము. సం. వి. అ. పుం. ఊడుగ*: చూ, మహాయమళపత్రిక.

నిక్కచ్చి. దే. వి. 1. నిర్బంధము: చూ, బలపంతము; 2: చూ, శ్రమము. 1; 3. సంకటము: చూ, శోకము.

నిక్కము. దే. వి. (రూ-నికము-నిక్కువము.) 1. నిశ్చయము. లక్ష్మి. 4, ఆ. 157: చూ, సత్యము. 1; 2. యథార్థము. భార. కర్ణ. 1, ఆ. 187:చూ, సత్యము.1;3. న్యాయము: చూ, సత్యము. 1; విణ. 4. సత్యమైనది: చూ, సత్యము. 1; 5. పొసఁగినయర్థముగలది: చూ, అన్వర్థము.

నిక్కల. దే. వి. కన్నదియనుభవమునకు తెచ్చెడుకల. భార. అర. 6, ఆ. 401: చూ, స్వప్నము. 1.

నిక్కువుఁడు. వై. వి. 1. దంభములేనివాఁడు; 2.=నిష్కపటి: చూ, సత్యవంతుఁడు.

నిక్కపొడుచు. దే. అ. క్రి. (నిక్కు + అనపొడుచు) నిక్కన నిలుచు.

నిక్కాఁక. దే. వి. (నిండు + కాఁక) మిక్కిలికాఁక: చూ, వేఁడిమి.

నిక్కించు. వా. స. క్రి. నిక్కునటులఁజేయు.

నిక్కు. దే. వి. 1. గర్వము:చూ, హంకారము.1; 2. బులుపు: చూ, విలాసము. 2; 3. పడుచుతనపు టెక్కు: చూ, టెక్కు; 4. ఉన్నతి: చూ, పొడవు. 2; అ. క్రి. 5: చూ, వర్ధిల్లు. భాగ. 5, స్కం. 2, ఆ. 78; 6.అతిశయించు. ఉ, హరి. 6, ఆ. 57: చూ ముమ్మరించు; 7. గర్వించు: చూ, హంకరించు; 8. తనరారు, ఉన్నతమగు: చూ

పొడుగు.6; వా.9.ఉద్ధితమగు: చూ, లేచు.1.

నిక్కుబోతు. దే. విణ: చూ, పొగరుబోతు.

నిక్కుడు. దే. వి: చూ, నిక్కు. 4.

నిక్కువము. దే. వి: చూ, రూ-నిక్కము.

నిక్కుపీనులజెక్కి. దే. వి. ఉచ్చైశ్శ్రవము: చూ, హయము.(ఇట్లునిక్కుపీన్ వావురము)

నిక్కుపీనులజెక్కినెక్కురౌతు. ద్వ.వి. ఇంద్రుడు: చూ, సహస్రాక్షుడు.

నిక్వణము. సం. వి. అ. పుం. (రూ-నిక్వాణము-క్వాణము- క్వణము- క్వణనము) వీణ లోనగువాని మ్రోత: చూ, స్వరము. 2.

నిక్వాణము. సం. వి. అ. పుం.—వై.—

నిక్షేపము. సం. వి. అ. పుం. 1. చెప్పి చూపి యుంచిన యిల్లడ: చూ, వాశిక; 2. నిధి: చూ, లిబ్బి. 2; అం. 3: చూ, వ్యవహారపదములు; వా. 4. చేమిరి: చూ, తోడు. 4.

నిక్షేపించు. సం. స.క్రి. పాతు:చూ,పూడుచు.

నిఖాతము. సం. విణ. త్రవ్వబడినది.

నిఖిలము. సం. విణ. ఎల్ల: చూ, సర్వము.

నిగడము. సం. వి. అ. పుం, న. రూ-నిగళము. 1. ఏనుగుకాలి సంకెల: చూ, శృంఖలము. 2; 2. సంకెల: చూ, శృంఖలము. 3.

నిగణము. సం. వి. అ. పుం. హోమధూమము: చూ, పొగ.

నిగదము. సం. వి. అ. పుం. రూ-నిగాదము. స్పష్టముగా బలుకుట: చూ, ప్రస్తావము.2.

నిగదించు. సం. స. క్రి. స్పష్టముగా చెప్పు. భాగ. 2, స్కం. 37: చూ, వచించు.

నిగనిగ. దే. వి. 1. అధికప్రసిద్ధి: చూ, వెలుతురు. 1; 2. మెఱయుటయందగు ననుకరణము. వసు. 6, ఆ. 85: చూ, హూహూ.

నిగమము. సం. వి. అ. పుం. 1: చూ, వేదము; 2. అంగళ్లవాడ:చూ, మార్గము. 1; 3.దారి: చూ, మార్గము. 1; 4. పట్టణము: చూ, సీమ. 1. [నిశ్చయము.

నిగముడు. సం. వి. అ. పుం. వేపారి: చూ,

నిగరణము. సం. వి. అ. న.1. రూ-గరణము-నిగారము: చూ, మ్రింగుట; పుం. 2. కంఠము: చూ, మెడ.

నిగరము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-నిగరణము. 1; వై. విణ. రూ-నిగారము. (1)=నికరః. శ్రేష్ఠము. ఉ, రా. 7, ఆ. 297: చూ, శ్రేష్ఠము; (2)=నికరః. న్యాయము: చూ, సత్యము. 1; (3) బలము: చూ, శక్తి. 1.

ని—గ—హీనస్థానములు. అం. ధైర్యము, కామదము, గర్భదము, అష్టకపాలకము, వృష్టికృష్టి, చమత్కారము, మోక్షదము (7): (చూ, సర్వస్థానములు.)

నిగళము. సం. వి. అ. పుం, న: చూ, రూ-నిగడము. 1—2; అం. 3. గుర్రముల ద్వివర్త భావములలో చివరమూడు పాదముల యందున్న నిగళముపట్టును (చూ, పాశము, భుజంగము.)

నిగా(నిగహ్). వా. వి. 1.దృష్టి:చూ,వీక్షణము; 2. జాగరూకత; వై. వి. 3.=నికాయః:చూ, లక్ష్యము. 1.

నిగాదము. సం. వి. అ. పుం:చూ,రూ-నిగదము.

నిగారము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-నిగరణము. 1; వై. విణ. (1)=నికరః: చూ, రూ-నిగరము (1), (2), (3). (శ్రేష్ఠమనకు.—అచ్చ. అ, కాం. 83.)

నిగాళము. సం. వి. అ. పుం, న. గుఱ్ఱముమెడ సమీపప్రదేశము: చూ, హయము.

నిగిడారు. దే. అ. క్రి. (నిగిడి + ఆరు) చూ, వ్యాపించు.

నిగిరిక. దే. వి. ఇగిరిక: చూ, హవిస్సు.

నిగుడు. దే. అ. క్రి. రూ-నివుడు. 1: చూ,

వ్యాపించు. భార. ఆర. 5, ఆ. 3; ఉ. హరి. 3, ఆ. 141; 2: చూ, విజృంభించు. భార. శల్య. 1, ఆ. 129; 3. నిక్కు. భార. ఉద్యో. 2, ఆ. 146: చూ, వీఁగు. 5; 4 చోఁగు. భార. విరా. 3, ఆ. 79: చూ, పొదవను; 5: చూ, సంభ్రమించు; 6. కన్నువేయు. భార. భీష్మ. 3, ఆ. 375: చూ, దృష్టించు, 7. చేక్కఁబడు. భార. ఉద్యో. 2, ఆ. 61: చూ, సరిపడు. 2; 8. చిప్పిల్లు: చూ, బుగులుగొను. [డు-నివుడుచు-నివుడు.

నిగుడుచు. దే. ప్రే. నిగుడఁజేయు: రూ-నిగు

నిగుడుదెంచు. దే. అ. క్రి. నిక్కు: చూ, వీఁగు.5.

నిగుడ్చు. దే. ప్రే: చూ, రూ-నిగుడుచు.

నిగుఱు. దే. వి. (రూ-నివుఱు-నీఱు) కట్టెనిప్పు మీఁదిభస్మము. ఉ, రా. 5, ఆ. 58: చూ, భస్మము. [రహస్యము.

నిగూఢము. సం. విశే. మఱుఁగుపుచ్చినది: చూ,

నిగూహనము. సం. వి. అ. న. మఱుఁగుపుచ్చుట: చూ, బందు (చూ, దాఁచుట.)

నిగ్గడి. దే. విశే. కఠినము: చూ, బెడిదము.

నిగ్గు. దే. వి. 1. ఉత్కృష్టకాంతి: చూ, వెలుతురు. 1; 2. వర్ణలేశము: చూ, వర్ణము. 6; 3. కిరణము. ఆం, భా. ప్ర. 82: చూ, హాయనము. 2; 4. పస: చూ, సారాంశము; విశే. 5: చూ, నికరము. (1); అ. క్రి. 6. రూ-నెగ్గు. నిర్వహిల్లు: చూ, రవణించు

నిగ్రహము. సం. వి. అ. పుం. 1. త్రోపాటు; 2. బెదరుమాట: చూ, శబ్దము. 2; 3. చెఱ: చూ, బంధనాలయము; 4. మేర: చూ, సన్మానము; 5. రూ-నిగ్రాహము. అడ్డగింపు: చూ, వారణము. 1; ఆం.6: చూ, హస్తక్రియలు.

నిగ్రహించు. సం. స. క్రి. 1. త్రోపాడు; వా. 2. గెలుపొందు. "వానివ్యాజ్యము నిగ్రహించినది." [హము: చూ, హాగణము. 1.

నిగ్రాహము. సం. వి. అ. పుం. రూ-నిగ్ర

నిఘంటుప్రవిస్తరము. ఆం: చూ, సుగుణములు.

నిఘంటువు. సం. వి. ఉ. పుం. పదపదార్థములను పర్యాయపదాదులను తెలియఁజేసెడు ప్రమాణగ్రంథము.

నిఘంటువులు. ఆం. నిఘంటువులు నాలుగు విధములు.— ౧. పర్యాయపదములఁ దెలుపు శ్లోక (పద్య) రూప నిఘంటువులు, ౨. శ్లోక (పద్య) రూప నానార్థనిఘంటువులు, ౩. అకారాది ప్రతిపదార్థనిఘంటువులు, ౪. అకారాది ప్రతిపదార్థ పర్యాయ పద నిఘంటువులు (ఇందు సంస్కృత నిఘంటువులును, తెలుగు నిఘంటువులును, ఉభయభాషలం దెలుపు నిఘంటువులును గూడకలవు.)

నిఘట్టనము సం. వి. అ. న.=నెగ్గడము: చూ, క్షీడనము.

నిఘము. సం. వి. అ. పుం. చదరపువస్తువు.

నిఘసము. సం. వి. అ. పుం. కుడుపు: చూ, సాపాటు. [వ్యాకరణబంధములు)

నిఘాతకము. ఆం: చూ, అదూషితములు. (చూ,

నిఘాతిక. సం. వి. ఆ. స్త్రీ. డాకలి: చూ, పట్టెడ. [పరాధీనుఁడు-

నిఘ్నుఁడు. సం. విశే. లోఁకువైనవాఁడు: చూ,

నిచయము. సం. వి. అ. పుం: చూ, సమూహము.

నిచికి. సం. వి. ఈ. స్త్రీ. రూ-నైచికి. మంచి రూపముగలిగి చాల పాలిచ్చెడియావు: చూ, ధేనువు. [సారితము. 1.

నిచితము. సం. విశే. పఱపఁబడినది: చూ, ప్ర

నిచుల (ళ) ము. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱగన్నేరు *: చూ, హయమారకము; 2. రూ-(నిచోళము-చోళము.) కప్పుడు దుప్పటి, పక్కదుప్పటి (అనికొందఱు): చూ, వస్త్రము; 3. నీరుప్రబ్బలి.*: చూ, ప్రబ్బలి.

నిచోళము. సం. వి. అ. పుం. 1: కోశము-కోషము, ఖడ్గకోశము, ఖడ్గపిధానకము-ఖడ్గపిధానము. (తె. ప) —ఒఱ, గలేబు-గలీబు, గవిసెన-గవుసెన-గౌసెన: చూ, వస్త్రము; 2: చూ, నిచుల (ళ) ము 2.

నిచ్చెన. వై. వి.=నిశ్రేణిః తాప. (సం. ప).-అధిరోహిణి, ఆరోహణము, నిశ్రేణి.

నిచ్చెనపంజో. ద్వ. వి. దివిటీలకమ్ములమర్చిన నిచ్చెనవంటి సాధనము, కరదీపము: చూ, స్నేహాశము.

నిచ్చెనదివ్వెపంజో. ద్వ. వి.—పై.—

నిచ్చే. వై. అవ్య. రూ-నిచ్చేలు. 1.=నిత్య. సదార్థకము. వసు. 2, ఆ. 126: చూ, సతతము. 2; 2. ప్రతిదినము. పంచ. నా. 1, ఆ. 153: చూ, వాసరము; 3. ఎల్లప్పుడు: చూ, సతతము. 2; వా. 4. తాకీఖు. ఆం, భా. ప్ర. 90: చూ, రోజో.

నిచ్చేమల్లె. వై. వి.=నిత్యమల్లికా. ఎల్లప్పుడును బూచెడుమల్లిక. ఆం, భా. ద్వి. 51: చూ, రూ-నిత్తెమల్లె.

నిచ్చేయము. వై. వి.=నిశ్చయః.రూ-నిచ్చేలము-నిచ్చేలు: చూ, సత్యము. 1.

నిచ్చేలము. వై. వి. 1.=—పై.—; 2.=నిర్మలము. ఆం, భా. తృ. 15: చూ, సాచ్చెము. 2; విణ. 3.=నిశ్చలమ్. కళా. 3, ఆ. 198: చూ, స్థావరము; 4. నిర్దోషము. శశాం. 2, ఆ. 18: చూ, సమీచీనము. 2; 5. నిరంతరము. రాఘ. 2, ఆ. 5: చూ, సతతము .2.

నిచ్చేలు. వై. వి, అవ్య.=నిత్యః చూ, రూ-నిచ్చే. (సదార్థకము.—పాండు. 2, ఆ. 53 )

నిజము. సం. వి. అ. న.=నిజేము. 1. కలతెఱంగు: చూ, సత్యము. 1; 2. సత్యవచనము: చూ, శబ్దము. 2; 3: చూ, స్వభావము. 2; విణ. 4. నిజమైనది: చూ, సత్యము. 1; 5 యథార్థము: చూ, సత్యము. 1; 6. తనది: చూ, స్వకీయము; 7. శాశ్వతమైనది: చూ, శాశ్వతము.

నిజమోహము. ఆం: చూ, మోహచతుష్టయము.

నిజాయితీ. వా. విణ. న్యాయమైన.

నిజేరుడు. ద్వ. విణ: చూ, సత్యసంధుడు. 2.

నిజేము. వై. వి. విణ=: చూ, నిజము (కలతెఱంగునకు.-కళా. 1, ఆ. 168; నిజమైనది అనుటకు.-లక్ష్మీ. 4, ఆ 154; భాగ. కర్ణ. 3, ఆ. 60.) [మంత్రి. 1.

నిజోగి వై. వి.=నియోగి. రూ-నియ్యోగి: చూ,

నిటలము. సం. వి. అ. పుం, న.=నుదురు-నొసలు.(రూ-నిటాలము-నిటీలము-నిటిలము-నీటిలము):చూ, లలాటము.

నిటలాక్షుడు. సం. వి. అ. పుం: చూ, శివుడు.

నిటారు వా. విణ. నిలువున. [నిటలము.

నిటాలము సం. వి. అ. పుం, న: చూ, రూ-

నిటిలము. సం. వి. అ. పుం, న.—పై—

నిటీలము. సం. వి. అ. పుం, న.—పై—

నిట్ట. దే. వి. 1 ప్రవాహము. భార. విరా. 2, ఆ. 66: చూ, వెల్లువ; 2. చోటు. భార. విరా. 1, ఆ. 45: చూ, స్థానము. 1; 3. కంబము: చూ, స్తంభము. 1; 4. ఎత్తు. పాండు. 3, ఆ. 133: చూ, నిక్కు. 4; 5. ప్రక్క: చూ, పార్శ్వము. 2; 6.(రూ-నిట్రి-నిట్ర): చూ, లంకణము; విణ. 7. నిక్కినది. భాగ. 6, స్కం. 469: ఉన్నమితము, నద్ధము; 8. సరియైనది. స్వా. 4, ఆ. 73: చూ, సుషమ. 1.

నిట్టకనిలుచు. దే. అ. క్రి సరిగానిలుచు: రూ-నిట్టనిలుచు, నిట్టనిలుచుండు. [నిల్వు.

నిట్టకనిలువు. దే. వి. సరినిలువు: రూ-నిట్టక

నిట్టకనిల్వు. దే. వి.—పై.—

నిట్టగ్రుమ్ము. దే. అ. క్రి. 1. నిట్టవొడుచు.

లక్ష్మీ. 2, ఆ. 50: చూ, విజృంభించే; 2: చూ, పులకరించే.
నిట్టనిలుచే. దే. అ. క్రి: చూ, రూ-నిట్టకని లుచే. పాండు. 2, ఆ. 55.
నిట్టనిలుచేందు. దే. అ. క్రి.—పై.—
నిట్టపంట. దే. వి. నిష్కారణము. [గంజే.
నిట్టరాడు. దే. వి. రూ-నిటారిడు: చూ, తల
నిట్టలము. దే. విణ. రూ-ఇట్టలము. భాగ. 6, స్కం. 319: చూ, గొచ్చే. 1. [1, 2.
నిట్టవొడుచే. దే. అ. క్రి: చూ, నిట్టగ్రిమ్మ.
నిట్టు. దే. వి. 1. రూ-నిటుర్రి. పస్తు. రా, వి. 2, ఆ. 69: చూ, లంకణము; 2: చూ, పిపాస; 3: చూ, వలపు; విణ. 4: చూ, రాత్రి; విణ. 5. రూ-నిటుర్రి: చూ, శుష్కము. 2.
నిట్టుపాసము. ద్వ. వి. రూ-నిటుర్రిపాసము, శుష్కోపవాసము: చూ, లంకణము.
నిట్టూరుచే. ద్వ. అ. క్రి. (నిడుద+ఊరుచే) రూ-నిట్టూర్చు: చూ, వగర్చు.
నిట్టూర్చు. ద్వ. అ. క్రి.—పై.—
నిట్టూరుపు. ద్వ. వి. (నిడుద+ఊరుపు) రూ-నిట్టూర్పు. దీర్ఘనిశ్వాసము: చూ, వాయువు.
నిట్టూర్పు. ద్వ. వి.—పై.—
నిటర్రి. దే. వి. రూ-నిటర్రిము. 1. ఇల్లి: చూ, లంకణము; 2. నిలువు.
నిటర్రిము. దే. వి. —పై—
నిటారిడు. దే. వి: చూ, నిట్టరాడు.
నిటార్రియి. దే. వి. (నిట్ట+ఆయి) వాడవు ఆయి: చూ, రాయి.
నిటిర్రించే. దే. స. క్రి. నిలువుగానుంచే.
నిటిర్రిల్లు. దే. అ. క్రి. ఉపవాసముండు.
నిటుర్రి. దే. వి, విణ: చూ, నిట్టు. 1-5. [ము.
నిటుర్రిపాసము. ద్వ వి: చూ, రూ-నిట్టుపాస
నిడికుడక. ద్వ. వి: చూ, భక్ష్యము.
నిడివి. దే. వి.(రూ-నిడుద-నిడుపు.) 1. దైర్ఘ్యము: చూ, పొడవు. 2; విణ. 2. దీర్ఘము. లక్ష్మీ. 3, ఆ. 76: చూ, మూల. 2.
నిడివేర్లు. దే. వి. నడిమివేర్లు: చూ, వేలు. 2.
నిడు. దే. విణ. ప్రత్యయందునిడుద శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. "నిడుమోము, నిడువాలు" మొ.
నిడుచేట్ట. దే. వి: చూ, కుసుము.
నిడుచేను. దే. అ. క్రి. (నిడుద+చేను) చోఁగు. భాగ. ఆది. 7, ఆ. 175: చూ, పొడవగు.
నిడుద. దే. విణ: చూ, నిడివి. 2.
నిడుఁదలు. పా. దీర్ఘాచ్ఛెలు.
నిడుదవెన్ను. దే. వి: చూ, సర్పము. అచ్చ. సుం, కాం. 57.
నిడుపఁడు. దే. వి. —పై—
నిడుపకమ్మలు. ద్వ. వి. కడపకు నిరుపక్కలనుండు నిలువులు. [వు. 1.
నిడుపఁడుపాన్పుఱేఁడు. ద్వ. వి: చూ, విష్ణు
నిడుపు. దే. వి. 1: చూ, చోఁపు. 1. ఆం, భా. ద్వి. 152; 2. దీర్ఘము:చూ, పొడవు.2; విణ. 3: చూ, నిడివి. 2.
నిడుపుకాసె. దే. వి: చూ, అంగదట్టము.
నిడుముస్తె. ద్వ. వి. (నిడుద+ముస్తె) తుంగ*: చూ, తృణము. 1.
నిడువెండుక. దే. వి. (నిడుద+వెండుక) 1. గగుఱు: చూ, రోమాంచము; వా. 2.పొడవుగనుండెడు వెండుక.
నిడువెండుకపట్టు. దే. అ. క్రి: చూ, పులకరించే. భార. భీష్మ. 1, ఆ. 181.
నిడుసు. వా. వి. బారిముద్రి. ఆం. భా. ద్వి. 274: చూ, లోహము. 1.
నిడ్డ. వా. వి. దెబ్బ: చూ, హాతి.
నితంబము. సం. వి. అ. పుం. 1: చూ, పిఱ్ఱు; (స్త్రీల మొలకు వెనుక నున్న ప్రదేశము. సురతసమ్మర్దము చేత మిక్కిలిగా సిఁబొందునది); 2. మొల: చూ, శ్రోణిఫలకము; 3. కొండ

నడుము: చూ, పర్వతము; 4. మూఁపు: చూ, స్కంధము. 1; 5. దరి: చూ, కోనస్సు; అం. 6: చూ, నృత్తహస్తములు; 7: చూ, కరణములు.

నితంబిని. సం. వి. ఈ. స్త్రీ. 1. గొప్పపిఱుఁదులు గలయాఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

నితాంతము. సం. క్రి. విశే. అ. న. 1. పెల్లు: చూ, హెచ్చు. 1.

నిత్తెమల్లె. వై. వి.=నిత్యమల్లికా శ: నిచ్చమల్లె. (సం. ప).—నిత్యమల్లి-నిత్యమల్లిక.

నిత్యకళ్యాణము పచ్చతోరణము. జా. ఎడ తెగని శుభములు. " నిత్యకళ్యాణముఁబచ్చతోరణమై జనులందఱు నుల్లసిల్లఁగన్. " (విజ. 1, ఆ. 84).

నిత్యమల్లి. సం. వి. ఈ. స్త్రీ.=: చూ, నిచ్చమల్లె.*

నిత్యమల్లిక. సం. వి. ఆ. స్త్రీ.=—పై.—

నిత్యము. సం. క్రి. విశే. అ. న.=నిచ్చలు. 1. ఎల్లప్పుడు: చూ, సతతము. 2; విశే. 2. ఎడతెగనిది: చూ, సాంద్రము. 2; 3. స్థిరమైనది: చూ, శాశ్వతము.

నిత్యానిత్యవస్తువివేకము. అం: చూ, సాధనచతుష్టయము.

నిత్యైకవచనాంతములు. పా. సస్యలోహవాచక శబ్దములును, కొన్ని సంబారధాన్యవాచక శబ్దములును, గుణరసవాచకములుసమానార్థకములైన దేశ్యవిశేషణ శబ్దంబులును, కేల్వాదులును నిత్యైక వచనాంతములు.

నిదర్శనము. సం. వి. అ. న. 1. దృష్టాంతము: చూ, వృత్తాంతము. 7; పుం. అం. 2. నిదర్శనాలంకారము. (వాక్యార్థములకు సామ్యారోపణము.) " దాతకు సౌఖ్యత యొదవెయ యదెపూర్ణేందునకు నిష్కళంకత. ": చూ, అలంకారము. 3.

నిదాఘము. సం. వి. అ. పుం. 1. వెట్టకాలు: చూ, మాసద్వయము; 2. వెచ్చన: చూ, వేఁడిమి; 3. చెమట: చూ, స్వేదము.

నిదానము. సం. వి. అ. న. 1: చూ, ఆదికారణము; 2. పెయ్యకలుపు: చూ, సూత్రము. 1; 3. రోగనిర్ణయము: చూ, ఆదానము. 3; వై. వి. (1)=నిర్ధారణ. అత్రిపదక విచారించుట: (సం. వ).—నిర్ధారణ.

నిదానించు. వై. అ. క్రి: చూ, తాకు. 3.

నిదిగ్ధము. సం. విశే. (కొలఁతవెచ్చిన ధాన్యములు) పెంపఁబడినది: చూ, వర్ధితము. 1.

నిదిగ్ధిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాఁకుడు. *

నిదిధ్యాసనము. సం. వి. అ. న. మఱిమఱితలఁచుట.

నిదుర. వై. వి.=నిద్రా. రూ-నిద్దుర: చూ, స్వప్నము. 2.

నిదురపోతు. ద్వ. విశే. రూ-నిద్దురపోతు: చూ, స్వప్నకుఁడు.

నిదురవోవు. ద్వ. అ. క్రి: రూ-నిద్దురవోవు: చూ, నిద్రించు.

నిదురించు. వై. అ. క్రి.—పై.—

నిదేశము. సం. వి. అ. పుం. 1. పనుపు: చూ, సెలవు; 2. రూ-నిర్దేశము, చెప్పుట: చూ, శంసనము; 3. దాపు: చూ, సమీపము. 1.

నిదేష్ట. సం. విశే. (ఋ. ఈ. ఋ) ఆజ్ఞాపించువాఁడు.

నిద్దము. వై. విశే.=స్నిగ్ధ. 1. రూ-నిద్దా. నును పుగలది: చూ, స్నిగ్ధము. 2; 2. స్నేహము కలది: చూ, స్నిగ్ధము. 1; 3. దట్టమైనది: చూ, సాంద్రము. 2; 4. చిక్కనైనది: చూ, స్నిగ్ధము. 3.

నిద్దా. వై. విశే=స్నిగ్ధమ్: చూ, రూ-నిద్దము. 1.

నిద్దుర. వై. వి.=నిద్రా: చూ, రూ-నిదుర. రాఘ. 4, ఆ. 165.

నిద్దురపోతు. ద్వ. విశే: చూ, రూ-నిదురపోతు.

నిద్దురలేనట్టి పెద్దలు. ద్వ. వి. బ. దేవతలు. వేం, ఆం. 20: చూ, వేలుపు. [వోవు.

నిద్దురవోవు. ద్వ. అ. క్రి: చూ, దురూర-ని

నిద్రి. సం. వి. ఇ. స్త్రీ. 1.—నిదుర: చూ, స్వప్నము. 2; అం. 2. సంచారిభావములు 33 లో నొకటి. (అమ్మక్కున్నకన్నియ స్వప్నంబుననైన దబ్రియావలోకనంబు లభించునే మోయని నిద్రిం గోరి నేత్రకంజంబుల మూయుచుండెను): చూ, సంచారిభావములు; 3: చూ, శిక్షాకాలములు.

నిద్రిపోవు. మి. అ. క్రి: చూ, రూ-నిదురవోవు.

నిద్రాళుఁడు. సం. విణ: చూ, నిదురపోతు.

నిద్రాసమయము. అం. గ్రహసమయములు 27 లో నొకటి (భోగవిహీనము): చూ, గ్రహసమయములు.

నిద్రాళువు. సం. విణ. ఉ: చూ, నిదురపోతు.

నిద్రించు. సం. అ. క్రి: నిద్రిలు-నిద్రిల్లు. (తె. ప).—కునికిపడు, కునుకు, కూరుకు, తూఁగు, నిదురించు, నిదురవోవు-నిద్దురవోవు, నిద్రిపోవు.

నిద్రిలు. సం. అ. క్రి.—పై.—

నిద్రిల్లు. సం. అ. క్రి.—పై.—

నిధనము. సం. వి. అ. న. 1. కొలము: చూ, వంగడము; పుం, న. 2. చావు: చూ, మరణము; 3. చేటు: చూ, రుత్తు.

నిధానము. సం. వి. అ. న. 1. ఉంచుట: చూ, పెట్టుకోలు; 2. పాఁతఱ: చూ, లబ్బి. 2.

నిధి. సం. వి. ఇ. పుం. 1: చూ, లబ్బి. 2; అం 2: చూ, సంతానములు. [చూ, శ్రీదుఁడు.

నిధినాథుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు:

నిధులు అం. మహాపద్మము, తిద్మము, మకరము, శంఖము, కచ్ఛపము, ముకుందము, కుండము, నీలము, వరము. (9)

నిధువనము. సం. వి. అ. న. 1. కలయిక: చూ, సంయోగము; 2. వడఁకు: చూ, వేపథువు.

నిధ్యానము. సం. వి. అ. న. చూపు: చూ, వీక్షణము.

ని. జే. ద్రి. చార్థకము: చూ, రూ-ను. ఆం, భా. తృ. 67. [స్వారి: చూ, స్వరము. 2.

నినదము సం. వి. అ. పుం. రూ-నినాదము.

నినాదము. సం. వి. అ. పుం.—పై—

నిను. జే. ప్రి: చూ, రూ-నించు. స్వా. 1, ఆ. 78.

నినుపాఱు. దే. అ. క్రి: చూ, రూ-నింపాఱు.

నినుపు. దే. వి: చూ, రూ-నింపు.

నిన్న. దే. వి. (నిరు + నాఁడు) గతదినము. (సం. ప.)— అధరేద్యువు.

నిపతము. సం. వి. అ. పుం. రూ-నిపాతము. 1. పడుపుట: చూ, పతనము; వా. 2: చూ, హెచ్చరిక.

నిపతించు. సం. స. క్రి. రూ-నిపాతించు: చూ, [పడఁద్రోయు.

నిపము. సం. వి. అ. పుం. కలశము: చూ, భాండము. 3.

నిపాతము. సం. వి. అ. పుం: చూ, రూ-నిప [తము. 1—2.

నిపాతనము సం. వి. అ. న: చూ, నియాతనము.

నిపాతము. సం. వి. అ. పుం. 1. పడుట: చూ, పతనము; 2. వ్యాకరణమునందు సాధారణ విధికి సంబంధింపక విధింపఁబడినశబ్దము; 3: చూ, అవ్యయము. 4.

నిపాతించు. సం. స. క్రి: చూ, రూ-నిపతించు.

నిపానము. సం. వి. అ. న. నీళ్లగాఁడి: చూ, లట్టు. 1.

నిపీడితము. అం: చూ, ఉత్తానకరణబంధములు.

నిపుణుఁడు. సం. విణ: చూ, సమర్థుఁడు.

నిప్పచ్చె. ద్వ. వి. (నిరు + పచ్చె) రూ-నిప్పచ్చెరము. 1: చూ, బీదతనము; 2. నాశము: చూ, రుత్తు.

నిప్పచ్చెరము. వై. వి. 1: చూ, రూ-నిప్పచ్చె. 1; 2: చూ, రూ-నిప్పచ్చె. 2; విణ. 3. ఉత్తది: చూ, శూన్యము. 1.

నిప్పటి. దే. వి: చూ, భక్ష్యము.

నిప్పట్టు. దే. వి: చూ, నిప్పటి.
నిప్పన్ను. దే. వి.(నిఱు+పన్ను):చూ, లంకణము.
నిప్పు. దే. వి. రూ-నిప్పుక. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. నిప్పుకణము. భార. భీష్మ. 4, ఆ. 349: చూ, వహ్ని. 1.
నిప్పుఁదిండి. దే. వి. 1: చూ, వెన్నెలపులుఁగు; వా. 2: నిప్పుకోడి.
నిప్పుక. దే. వి: చూ, రూ-నిప్పు.
నిప్పుకలు. దే. వి. బ. రూ-నిప్పులు. స్ఫులింగములు: చూ, వహ్ని. చూ ,2.
నిప్పుకోడి. వా. వి: నిప్పుఁదిండి. 2. [దిండి. 1.
నిప్పులను మ్రింగుపులుఁగు. దే. వి: చూ, నిప్పుఁ
నిప్పులగుంపు. వా. వి: చూ, వహ్ని. 1.
నిప్పులు. దే. వి. బ: చూ, రూ-నిప్పుకలు.
నిప్పువన్నె గుత్తులకానుఁగు. ద్వ. వి: చూ, శాదఘ్నము. 1.*.
నిబంధనము. సం. వి. అ. న. 1. ఏర్పాటు: చూ, సత్యము. 1; 2. కట్టు: చూ, బంధము. 1; 3. తంతులుగట్టెడి బిరడ: చూ, బిరడ; 4. కారణము: చూ, హేతువు. 1; 5. కట్టుపాటు: చూ, సమ్మె; విణ. 6. కూర్పఁబడినది: చూ, సంయోజితము.
నిబంధము. సం. వి. అ. పుం. 1. మలమూత్రబంధము; 2: చూ, నిబంధనము. 2; 3. వర్షాశనము మొదలైనది.
నిబంధించు. సం. స. క్రి. 1: చూ, బంధించు; 2: చూ, వారించు. [చూ, సత్యము. 1.
నిబద్ది. వై. విణ.=నిబద్ధ.(రూ-నిబ్బది-నిబ్బద్ది):
నిబద్దించు.వై.స.క్రి.నిజేపఱచు:రూ-నిబద్దిలించు.
నిబద్దిలించు. వై. స. క్రి.—పై.—
నిబద్ధమగు. మి. అ. క్రి: చూ, సంధించు.
నిబద్ధము. సం. విణ. 1. బంధింపఁబడినది: చూ, సితము. 4; 2. అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1. [వధము.
నిబర్హణము. సం. వి. అ. న. చంపుట: చూ,



నిబర్హితము. సం. విణ. చంపఁబడినది: చూ, ప్రోక్షితము. 2. [ము. 2.
నిబిడము. సం. విణ. దట్టమైనది: చూ, సాంద్ర
నిబిడీకరించు. సం. స. క్రి. దట్టముచేయు.
నిబిడీకృతము. సం. విణ. దట్టముగాఁజేయఁబడినది: చూ, సాంద్రము. 2.
నిబీసము. సం విణ: చూ, నిబిడము.
నిబోధనము. సం. వి. అ. న. మేఁపు: చూ, పికుణము.
నిబ్బడి. వై. వి.=నిబద్ధ: చూ, రూ-నిబద్ది.
నిబ్బద్ది. వై. వి.=—పై.—
నిబ్బరము. వై. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. అశ్వగతివిశేషము: చూ, హయము; క్రి. విణ. 3. అత్యంతము: చూ, హెచ్చు. 1; విణ. 4.=నిర్భరమ్. తిక్కన: చూ, హృద్యము; వా. వి. 5. బెదరులేమి.
నిబ్బరించు. వై. అ. క్రి. 1: చూ, ముమ్మరించు; 2: చూ, నిదానించు. [చూ, ప్రేమము.
నిబ్బరికము. దే. వి. దయ. సా. 2, ఆ. 216:
నిబ్బరికించు. వై. అ. క్రి. 1: చూ, ముమ్మరించు; దే. అ. క్రి. 2: చూ, దయసేయు.
నిభము. సం. వి. అ. పుం. 1.=నెపము: చూ, వ్యాజము. 1; విణ. 2. సమానము: చూ, ఉపమ. 4.
నిభాయించు. వా. క్రి. తాళు.
నిభుగ్నము. అం: చూ, వక్షక్రియలు.
నిభృతము. సం. విణ. ప్రశిక్షితము, శిక్షింపఁబడినది: చూ, వినీతము.
నిమంత్రణము. సం. వి. అ. న. శ్రాద్ధభోజనాదులయందు తగిన వారిని నియమించుట.
నిమంత్రించు. సం. స. క్రి. శ్రాద్ధభోజనాదులయందు తగిన వారిని నియమించు: చూ, పిలుచు. [వాఁడు.
నిమంత్రితుఁడు. సం. విణ. నిమంత్రింపఁబడిన

నిమజ్జనము. సం. వి. అ. న. మజ్జనము: చూ, స్నానము. 1. [చూ, వృక్షము.

నిమటాయి. దే. వి. ఒకరకముతీఁగ *: చూ,

నిమయము. సం. వి. అ. పుం: చూ, వినిమయము.

నిమాజే. వా. వి. ప్రార్థన : రూ-నమాజే.

నిమితకాఁడు. ద్వ. వి. బరువుమోసెడి పని వాఁడు: చూ, భారవాహకుఁడు.

నిమితకాండ్రు. ద్వ. వి. బాణశాలజీవిజనము.

నిమితము. వై. వి. 1: చూ, బైసి; విణ. 2.=: చూ, నియమితము. 1.

నిమిత్తము. సం. వి. అ. న. 1. కారణము: చూ, హేతువు. 1; 2: చూ, జనకము. 1; 3. గుటే: చూ, లక్ష్యము. 1; 4. గుఱుతు: చూ, లక్షణము. 1; అం. 5: చూ, అశ్వహృదయపరిజ్ఞానము.

నిమిషము. సం. వి. అ. పుం. రూ-నిమేషము. =నిముసము(మినిట్) (60సెకనులకాలము ) (1/60 గంట).

నిమీలనము. సం. వి. అ. న. 1. కనుమూయుట; 2. చావు: చూ, మరణము.

నిమీలితము. అం: చూ, దృష్టిక్రియలు.

నిముకళా. దే. వి. (నిమురు+కళ్లము) 1. కైలు చేసిన కళ్లమునందలి యడుగు ధాన్యము: చూ, స్తంబకరి; 2.కొలఁత: చూ, వెలితి. 2.

నిముకు. దే. స. క్రి.స్తన్యపానము చేయు:చూ, త్రాగు.

నిమురు. దే. స. క్రి. 1. ఆకర్షించే. ఆం, భా. త్రృ. 132: చూ, రెమ్మ. 2; 2. ప్రేమచే శరీరము అల్లనతడవు: రూ-నివురు.తడవు-తడుము, దువ్వు. (సం. ప).—అభిమర్శించే.

నిమురుట. దే. వి: అభిమర్శనము.

నిముసము. వై. వి.=: చూ, నిమిషము. [యము.

నిమేయము. సం. వి. అ. పుం: చూ, నిమనిమేషము. సం. వి. అ. పుం. 1.= నిముసము: చూ, రూ-నిమిషము; అం. 2: చూ, పుటక్రియలు; 3: చూ, కాలప్రాణము.

నిమ్నగ. సం. వి. ఆ. స్త్రీ. ఏఱు: చూ, నది.

నిమ్నము. సం. విణ: చూ, లోఁతు. 2. (చూ, భూమి. 1.)

నిమ్మ. దే. వి: (సం. ప).—ఐరావతము, కరుణము, కాకఫలము, క్షుద్రాంబుపనస-క్షుద్రామ్లపనస, గంభి, గంభీరము, గిలము, జంబిరము- జంబీరము - జంభీరము, జంభము, జంభలము, జలేంద్రము, డహువు, తమాలము, దంతశఠము, దంతహర్షణము; తద్వి.—అడవినిమ్మకు.—అడవినిమ్మ. (సం. ప).—వనజంబీరము.

నిమ్మళము. వై. విణ.=నిర్మల. 1. నిశ్చింత:చూ, మదిమది; 2: చూ, శాంతము. 1; 3: చూ, స్వస్థము.

నిమ్మళి. వై. వి=: చూ, నిమ్మళము. 2.

నిమ్మళించే. వై. అ. క్రి. 1. నిశ్చింతమగు; 2: చూ, సేదదేరు.

నియంత. సం. వి. ఋ. పుం. (రూ-నియంతృఁడు-యంతృఁడు) 1. తేరునడపువాఁడు: చూ, సారథి; విణ. 2. నడపువాఁడు: చూ, సారథి.

నియంతవ్యుఁడు. సం. విణ. 1. అడ్డగింపఁదగిన వాఁడు; 2. ఆజ్ఞాపింపఁదగిన వాఁడు.

నియంత్రణ. సం. వి. ఆ. స్త్రీ. అడ్డగింత: చూ, వారణము. 1. [చూ, రుద్ధము. 1.

నియంత్రితము. సం. విణ. అడ్డగింపఁబడినది:

నియతము. సం. విణ. 1.=నీతకము. నియతి. నియమము గలది; 2. నిత్యమైనది: చూ, శాశ్వతము.

నియతశ్రావ్యము. అం. శ్రావ్యములు 2 లోనొకటి (స్వగతము) (దరినున్న వారికివినఁ

బడుట అని కొందఱు): చూ, శాశ్వతము. (శాశ్వతము.— సర్వశాశ్వతము, నియత శాశ్వతము).

నియతి. సం. వి. ఇ. స్త్రీ. 1. నియమము: చూ, సత్యము. 1; 2: చూ, సంపత్తి.

నియమనము. సం. వి. అ. న. నియమించుట: చూ, సత్యము. 1.

నియమము. సం. వి. అ. పుం. 1. రూ-నియామము.=నేమము. 1.ఏర్పాటు: చూ, సత్యము. 1; 2. కట్టు: చూ, బంధము. 1; 3. సెలవు: చూ, సెలవు; 4. పట్టుదల: చూ, స్పర్ధ. 4; 5. శరీరముకంటె భిన్నములైన మృజ్జలాదులు సాధనములుగాఁగలిగి నిత్యము సేయవలయు నను నిర్బంధములేని శౌచతపస్స్వాధ్యాయ దేవతా నమస్కారము: చూ, హాణిగలు; 6: చూ, బైసి; 7: చూ, సమ్మతి. 1; 8. శాస్త్రముచే నియమింపఁబడునది, పుణ్యకము: చూ, వ్రతము; అం. 9: చూ, యోగాంగములు (చూ, అంగము. 9.)

నియమములు. అం. 1. తపము, సంతోషము, ఆస్తికత్వము, దానము, భగవదర్చన, వేదాంతశ్రవణము, లజ్జ, మతి, జపము, వ్రతము. (10); 2. వితాన, విలోమ, వ్యుత్పన్న, అస్తిత్వ, మధ్యమాన, బహుపద, ఉత్క్రమ, శేషఫలనియమాదులు గలవు; 3. శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము (5).

నియమించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు: చూ, సెలవిచ్చు.

నియమితము. సం. విణ. 1.=నిమితము. నియమింపఁబడినది: చూ, బంధము. 1; 2. కట్టఁబడినది: చూ, సితము. 4.

నియమ్యము. సం. విణ. నియమింపఁదగినది.

నియాతనము. సం. వి. అ. న. దిగద్రొబ్బుట: రూ-నిపాతనము. అవసాయము.(తె.ప).— పడఁద్రోయుట.

నియామకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, తండెలు; విణ. 2. నియమించువాఁడు.

నియామము. సం. వి. అ. పుం.=నేమము: చూ, రూ-నియమము. 1.

నియుక్తుఁడు. సం.విణ.నియోగింపఁబడినవాఁడు: అనుజ్ఞాతుఁడు, ఆజ్ఞప్తుఁడు.

నియుతము. సం. వి. అ. న. లక్ష: చూ, సంఖ్య. 1. [చూ, యుద్ధము.

నియుద్ధము. సం. వి. అ. న. బాహుయుద్ధము:

నియోక్తవ్యము. సం. విణ. నియోగింపఁదగినది: చూ, ప్రతిసరము. 9.

నియోగబ్రాహ్మణులు. అం. ఆంధ్రులలో నొక తెగవారు. వీరిలో ఆఱువేల నియోగులనియు, ప్రాజ్ఞాటినియోగులనియు, నందవరీకులనియు భేదములుగలవు. కొందఱు కృష్ణయజుర్వేదీయులు ఆపస్తంబసూత్రులు, కొందఱు ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు, కొందఱు శుక్లయజుర్వేదులు కాత్యాయన సూత్రులునైయున్నారు. ఊర్ధ్వపుండ్రధారులు చక్రాంకనపరులొక కొందఱును, త్రిపుండ్రధారులొక కొందఱును, మీసములుంచు వారొక కొందఱును నైయున్నారు. లౌకిక వృత్తియందలి సమర్థులై గ్రామకరణములుగను లేఖకులుగను ఉన్నారు: చూ, బ్రాహ్మణులు. (పంజీకరుఁడు.) (నిజోగి)

నియోగము. సం. వి. అ. పుం: చూ, నియమము. 3. [నిజోగి.

నియోగి. సం. విణ. (న్. ఈ. న్.)=: చూ,

నియోగించు. సం. స. క్రి: చూ, నియమించు.

నియోగ్యుఁడు. సం. విణ. నియోగింపఁదగినవాఁడు. [చూ, సెలవు.

నియోజనము. సం. వి. అ. న. ఆజ్ఞాపనము:

నియోజ్యుఁడు. సం. వి. అ. పుం. పనిచేయువాఁడు: చూ, సేవకుఁడు.

నియోద్ధ. సం. వి. ఋ. పుం. బాహుయుద్ధము

నియ్యోగి. వై. వి. 1.=చూ, నియోగి; 2. నియోగిశాఖకుఁ జెందిన బ్రాహ్మణుఁడు: చూ, లేఖకుఁడు.

నిర్. సం. ఉప. (౧) నిర్గ్గమము=ఇచేట "నిర్" అనునది నిరర్థకము; (౨) నిర్ణీతము=ఇచేట ధాత్వర్థమును నిశ్చయము అను నర్థమునకు మార్చినది; (౩) నిర్దయుఁడు=ఇచేటదయా శబ్దముతో సమసించి అభావార్థముకలది యైనది; (౪) నిర్దళితము=ఇచేట నిరర్థకమైనది; (౫) నిర్దేశము=ఇచేట ధాత్వర్థమును నిర్ణయమను నర్థమునకు మార్చినది. మొ.

నిరంకుశ. సం. వి. ఆ. స్త్రీ. జిబిలిక*: చూ, హ్రస్వగవేధుక.

నిరంకుశము. సం. విణ. అడ్డములేనిది: చూ, నిరర్గళము.

నిరంజన. సం. వి. ఆ. స్త్రీ: చూ, పున్నమ.

నిరంజనము. సం. వి. అ. పుం. 1. యజ్ఞమున కుఁదగిన చిత్రవర్ణహరిణము: చూ, హరిణము. 1; విణ. 2. కాటుకలేనిది; 3. దోషములేనిది: చూ, సమీచీనము. 2.

నిరంతరము. సం. విణ. 1. దట్టము: చూ, సాంద్రము. 2; 2: చూ, సతతము. 2.

నిరంతస్థము. అం: చూ, శబ్దాలంకారములు.

నిరకు. వా. వి: చూ, రూ-నిరుకు.

నిరక్షరరేఖ. పా. భూమధ్యరేఖ.

నిరతము. సం. విణ. మిక్కిలి ఆసక్తికొన్నది: చూ, లోల. 3.

నిరతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి ఆసక్తి: చూ, వాంఛ.

నిరత్యయము. సం. విణ. నాశములేనిది: చూ, శాశ్వతము.

నిరపరాధుఁడు. సం. విణ: చూ, అనపరాధి.

నిరపాయము. సం. విణ. అపాయములేనిది.

నిరపేక్షము. సం. విణ. అపేక్షలేనిది: నిరాశము, నిస్పృహము.

నిరయము. సం. వి. అ. పుం: చూ, నరకము.

నిరర్గళము. సం. విణ.= నిరంకుశము, అడ్డములేనిది; చూ, విశృంఖలము.

నిరర్గళుఁడు. సం. విణ: అనర్గళుఁడు, అనివారణుఁడు, అబాధకుఁడు.

నిరర్థకము. సం. విణ. 1. ప్రయోజనములేనిది: చూ, వ్యర్థము; అం. 2. కావ్యదోషములలో నొకటి. పాదపూరణమునకై ప్రయోగించిన పదము. ఉదా.—"తలఁపగ వెలయుచునేలలి నుజ్జ్వలమగు నీతనివిలాస సౌష్టవమనఁగన్" విలాసమనుపదము మాత్రిమిచేట నావశ్యకము. తలఁపగన్, వెలయుచున్, లలిన్ అను శబ్దములు నిరర్థకములు.): చూ, కావ్యదోషములు, పదదోషములు.

నిరర్థకములు. అం. శీలములేని యాఁడుది; కన్నులులేని ప్రాణి, కర్మహీనుఁడగు విప్రుఁడు, ఆవులేనియిల్లు, శాంతములేని చదువు, నీళ్లులేనియేఱు, పురుషుఁడులేని స్త్రీ. (7)

నిరలంకృతి. అం. వాక్యగతదోషములలో నొకటి. (గుణములు చెప్పుటతో శూన్యమైనది. ఉదా.— "బాహుయుతుఁడు రాజు."): చూ, వాక్యగతదోషములు.

నిరవగ్రహుఁడు. సం. విణ: చూ, స్వతంత్రుఁడు.

నిరవధికము. సం. విణ: చూ, నిరర్గళము.

నిరసనము. సం. వి. అ. న. 1. (రూ- నిరాసనము- నిరాసము) : చూ, వహేలనము; 2: చూ, బెదరింపు; 3: చూ, వధము; 4. ఉమియుట: చూ, నిష్ఠీవనము.

నిరసించు. సం. స. క్రి. 1. తిరస్కరించు: చూ, భంగించు; 2: చూ, విసర్జించు.

నిరస్తము. సం. విణ. 1. త్వరితముగా చెప్పఁబడినది (మాట): చూ, శబ్దము. 2; 2. తిరస్కరింపఁ

బడినది: చూ, వహేలనము; 3. వెడలఁగొ్ట్టఁబడినది: చూ, వాంతము. 2; 4. న్యాయముచే తో్రియఁబడినది; 5. ప్రియోగిం పఁబడినది (గౌణము): చూ, ప్రయుక్తము.

నిరాకరణము. సం. వి. అ. న. తిరస్కరింపు: చూ, వహేలనము.

నిరాకరించు. సం. స. క్రి: చూ, నిషేధించు.

నిరాకరిష్ణువు. సం. విణ. ఉ. తిరస్కరించువాఁడు: క్షిప్నువు. (తె. ప)—తో్రిపరి, తో్రియువాఁడు.

నిరాకారము. సం. వి. అ. పుం. 1: చూ, నిరాకరణము; 2:చూ, వ్యోమము.1.

నిరాకారుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, హంసుఁడు; విణ. 4: చూ, నిరాకృతి. 2.

నిరాకృతము. సం. విణ: చూ, నిరస్తము. 4.

నిరాకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, నిరసనము.1; విణ. 2. రూపములేనివాఁడు: నిరాకారుఁడు; 3: చూ, అస్వాధ్యాయుఁడు.

నిరాఘాటము. సం. విణ. 1. కొలఁదిలేనిది; 2: చూ, నిరవధికము.

నిరాతంకము. సం. విణ. 1: చూ, నిర్భయము; 2: చూ, నిరామయము. 2.

నిరాధారము. పా: చూ, దిక్కుమాలినతనము.

నిరాపనింద. మి. వా. వి. అపదూఱు. పా. 3, ఆ. 51: చూ, నెగ్గింపు.

నిరాబారి. వై. వి.=నిరాహారి. ఉపవసించితపము చేయువాఁడు: చూ, సన్యాసి.

నిరామయము. సం. వి. అ. పుం. 1. రోగము లేమి; విణ. 2. రోగములేనిది: చూ, వార్తము. [చూ, వార్తుఁడు.

నిరామయుఁడు. సం. విణ. రోగములేనివాఁడు:

నిరాయాసము. సం. విణ. ఆయాసములేనిది; చూ, మైమై. 2.

నిరాశము. సం. విణ: చూ, నిరపేక్షము.

నిరాసకము. సం. విణ. నిరసించునది: చూ, వహేలనము. [సము. 1.

నిరాసనము. సం. వి. అ. న: చూ, రూ—నిరసనము. 1.

నిరాసము. సం. వి. అ. న.—పై—

నిరాహారి. సం. వి. ఇ. పుం=: చూ, నిరాబారి.

నిరీక్షణము. సం. వి. అ. న. చూపు: చూ, వీక్షణము.

నిరీక్షించు. సం. స. క్రి. చూచు:చూ, వీక్షించు.

నిరీక్షితము. సం. విణ. చూడఁబడినది: చూ, వీక్షితము.

నిరీశ(ష)ము. సం. వి. అ. న:చూ, లాంగలము.

నిరు. వై. అవ్య. గతార్థము. "నిరుడు, నిన్న, నిప్పచ్చే." మొ.

నిరుకడము. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

నిరుకళము. వై. విణ=:చూ,నిరర్గళము. పాండు. 2, ఆ. 229.

నిరుకు. దే.వి. రూ—నిరకు.1.నిర్ణయము:చూ,సత్యము.1; 2.నిర్ణయముచేసినవెల:చూ,పణము.6.

నిరుక్తము. సం. వి. అ. న. 1: చూ, వేదాంగములు.(చూ, అంగము. 7); విణ. 2. చెప్పఁబడినది: చూ, శబ్దము. 2; పా. 3. వ్యాకరణమునకు సాధ్యముగాని వ్యుత్పత్తులనుగాని కొన్నిచోట్ల నట్టిశబ్దములుగల మంత్రభాగములనుగాని వివరించెడిగ్రంథము ఇది యాస్కమహాముని వ్రాసెను. (నిరుక్తమునకు భాష్యమును పుట్టియుండుటయేగాక వేదభాష్యములోఁ జాల మంత్రార్థముల దగ్గఱగ దీనితోడను పని గలుగుచుండునని తెలిసికొనవలసినది.)

నిరుక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. అర్థనిర్వచనము; అం. 2. ఒకానొక అర్థాలంకారము. (నామసంబంధముచే ననార్థకల్పనము. ఉదా.— "నీచరిత్రములచేత నేనీవుదోషాకరుఁడవు.": చూ, అలంకారము. 3.

నిరుడిమావియావు. దే. వి. ఒకతూరి యీనిన యావు, గృష్టి: చూ, సౌరభేయి. (ధేనువు.)

నిరుఁడు. దే. వి. (నిరు + ఏఁడు) కడచినసంవత్సరము: చూ, సంవత్సరములు.

నిరుత్తరము. అం: చూ, తంత్రిములు.

నిరుద్ధము. సం. విణ. నిరోధింపఁబడినది: చూ, రుద్ధము. 1.

నిరుపద్రవము. సం. విణ: చూ, అరము. 7.

నిరుపమము. సం. విణ. ఉపమలేనిది.

నిరుపయోగము. సం. విణ: చూ, వ్యర్థము.

నిరూఢము. సం. విణ. ప్రసిద్ధికెక్కినది: చూ, రూఢము. 2. [1; 2: చూ, నియమము.

నిరూఢి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, ప్రసిద్ధి.

నిరూపణము. సం. వి. అ. న. 1. అరయిక: చూ, వెదకుడు; 2. చూపు: చూ, వీక్షణము; 3: చూ, రుజువు. [నిర్ధరించు.

నిరూపించు. సం. స. క్రి. నిరూపణముచేయు:

నిరూపితము. సం. విణ. నిరూపింపఁబడినది.

నిరూప్యము. సం. విణ. నిరూపింపఁదగినది.

నిరూహము. సం. వి. అ. పుం. 1. ముగిసినవాక్యము: చూ, శబ్దము. 2; విణ. 2. ఊహలేనిది; 3. నిశ్చయింపఁబడినది: చూ, స్థితము. 3.

నిరృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అలక్ష్మి: చూ, పెద్దమ్మ; పుం. 2. (రూ-నైరృతి-నైరృతుఁడు): చూ, సోఁకులఱేఁడు; 3. దినముయొక్క 12 వ భాగము: చూ, దినభాగములు; అం. 4: చూ, దిగధిపతులు.

నిరృతిమూల. మి. వి: చూ, రూ-నైరృతిమూల.

నిరేఖత. అం: చూ, నఖక్షతములు.

నిరోగి. సం. విణ: చూ, పటువు. 4.

నిరోధకము. సం. విణ: చూ, నిరోధము. 1.

నిరోధము. సం. వి. అ. పుం. 1. అడ్డు: చూ, వారణము. 1; 2. చేటు: చూ, రుత్త.

నిరోధించు. సం. స. క్రి: చూ, వారించు.

నిరోష్ఠ్యము. అం. 1. శబ్దాలంకారములలో నొకటి (ప, ఫ, బ, భ, మ, వ, యను నక్షరములు లేకుండఁగనుండునది): చూ, హేతువు. 2. (శబ్దాలంకారములు.)

నిర్గతము. సం. విణ. వెడలఁబడినది: చూ, వాంతము. 2.

నిర్గతి. సం. వి. ఇ. స్త్రీ. చూ, వెడలఁబాటు.

నిర్గమనము. సం. వి. అ. న.—పై.—

నిర్గమము. సం. వి. అ. పుం.—పై.—

నిర్గమించు. సం. అ. క్రి. వెడలఁబడు: చూ, వెళ్లు. 3.

నిర్గళనము. సం. వి. అ. న. వెలికిజొచ్చుట.

నిర్గళితము. సం. విణ. వెలికిజొచ్చినది: చూ, వాంతము. 2.

నిర్గుండి. సం. వి. ఈ. స్త్రీ 1: చూ, వావిలి*; 2. నల్లవావిలి*: చూ, వావిలి. ((2)

నిర్గుండీద్వయము. అం. నల్లవావిలి, తెల్లవావిలి*.

నిర్గుణుఁడు. సం. వి. అ. పుం. 1. భగవంతుఁడు: చూ, వేలుపు; విణ. 2. గుణరహితుఁడు.

నిర్గ్రంధనము. సం. వి. అ. న. చంపుట: చూ, వధము.

నిర్గ్రంథుఁడు. సం. వి. అ. పుం. 1. దిసమొలవాఁడు: చూ, బిత్తలి; 2: చూ, బీదవాఁడు; 3: చూ, మూర్ఖుఁడు.

నిర్ఘటము. సం. వి. అ. న. బహుజనసమ్మర్దముగల అంగడి, అంగడివీధి (అనికొందఱు): చూ, మార్గము. 1; విణ. 2. ఘటములేనిది.

నిర్ఘాతము. సం. వి. అ. పుం. 1: చూ, పిడుగు; 2. వజ్రము: చూ, రత్నము. 1.

నిర్ఘాతాగ్ని. సం. వి. ఇ. పుం. మేఘాగ్ని: చూ, వహ్ని. 1.

నిర్ఘృణుఁడు. సం. విణ: చూ, నిర్దయుఁడు.

నిర్ఘోషము సం. వి. అ. పుం. ధ్వని: చూ, స్వరము. 2.

నిర్జనత్వము. సం. వి. అ. న: చూ, ఏకాంతము. (వాడుక.)

నిర్జనము. సం. విణ. జనములేనిది.

నిర్జర. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సోమవల్లి*: 2. మురము, అందుగు*: చూ, సల్లకి.

నిర్జరుఁడు. సం. వి. అ. పుం. 1. దేవత: చూ, వేలుపు; విణ. 2. ముదిమిలేనివాఁడు.

నిర్జలభూమి. సం. వి ఇ. స్త్రీ. నీరులేని నేల: చూ, భూమి. 1.

నిర్జించు. సం. స. క్రి: చూ, విజయమునొందు.

నిర్జితుఁడు. సం. విణ. గెలువఁబడినవాఁడు.

నిర్జీవుఁడు. సం. విణ. జీవములేనివాఁడు. [నది,

నిర్ఝరము. సం. వి. అ. పుం. సెలయేఱు: చూ,

నిర్ఝరిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఏఱు: చూ, నది; 2. ఒకానొకనది: చూ, నది.

నిర్ణయము. సం. వి. అ. పుం. ఏర్పాటు: చూ, సత్యము. 1. [సృజించు

నిర్ణయించు. సం. స. క్రి. ఏర్పాటుచేయు: చూ,

నిర్ణయింపఁబడు. మి. అ. క్రి: చూ, ఏఱుపడు. 2. [వాఁడు: నిర్ణేత.

నిర్ణాయకుఁడు. సం. విణ. నిర్ణయము చేయు

నిర్ణిక్తము. సం. విణ: చూ, శోధితము.

నిర్ణీతము. సం. విణ. నిర్ణయింపఁబడినది: చూ, స్థితము. 3. [చూ, రజకుఁడు.

నిర్ణేజకుఁడు. సం. వి. అ. పుం. చాకలవాఁడు:

నిర్ణేత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) : చూ, నిర్ణాయకుఁడు.

నిర్ణేయము. సం. విణ. నిర్ణయముచేయఁదగినది.

నిర్దంత్యము. అం: చూ, శబ్దాలంకారములు.

నిర్దగ్ధము. సం. విణ. చక్కఁగా కాలినది: చూ, పరిజ్వలితము.

నిర్దయుఁడు. సం. విణ. దయలేనివాఁడు: అదయుఁడు, క్రూరుఁడు, ధమనుఁడు, నిర్ఘృణుఁడు. [చుట,

నిర్దళనము. సం. వి. అ. న. చక్కఁగా ఛేదిం

నిర్దళితము. సం. విణ. చక్కఁగా ఛేదింపఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3.

నిర్దహనము. సం. వి. అ. న. చక్కఁగా కాలుట.

నిర్దహించు. సం. స. క్రి. చక్కఁగా కాలుచు.

నిర్దారణము. సం. వి. అ. న. చక్కఁగా చీల్చుట. [: చూ, నిర్దళితము.

నిర్దారితము. సం. విణ. చక్కఁగా చీల్పఁబడినది

నిర్దిష్టము. సం. విణ. నిర్దేశింపఁబడినది.

నిర్దేశము. సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ: చూ, సెలవు; 2. చెప్పుట: చూ, కంపనము; 3: చూ, సమీపము. 1.

నిర్దేశించు. సం. అ. క్రి. 1. ఆజ్ఞాపించు: చూ, సెలవిచ్చు; 2 నిర్దేశముచేయు.

నిర్దేశ్యము. సం. వి. నిర్దేశింపఁదగినది.

నిర్దేష్ట. సం. విణ. (ఋ. ఈ. ఋ) నిర్దేశించువాఁడు.

నిర్దోషము. సం. విణ. దోషములేనిది: చూ, సమీచీనము. 2.

నిర్ధనుఁడు. సం. విణ: చూ, చేబోడి.

నిర్ధరించు. సం. స. క్రి. నిర్ధారణచేయు: చూ, నిరూపించు. [నము. (1)

నిర్ధారణ. సం. వి. ఆ. స్త్రీ.=: చూ, నిర్ధా

నిర్ధారణము. సం. వి. అ. న. నిశ్చయము: చూ, సత్యము. 1. [నిర్ధార్యము.

నిర్ధారణీయము. సం. విణ. నిర్ధరింపఁదగినది:

నిర్ధారితము. సం. విణ. నిర్ధరింపఁబడినది.

నిర్ధార్యము. సం. విణ: చూ, నిర్ధారణీయము.

నిర్ధార్యుఁడు. సం. విణ. ఆపత్సంపదల యందొక్కతీరున నుండెడి ధైర్యముతో పూనిన పనిని విడువక చేయువాఁడు.

నిర్ధూతము. సం. విణ. విడువఁబడినది: చూ, హీనము. 3.

నిర్నిద్రము. సం. విణ. 1. నిద్రలేనిది; 2. జాగరూకతకలది.

నిర(్బం)ధము. సం. వి. అ. పుం. 1. బలాత్కారము: చూ, బలవంతము; 2. కదలమెదలఁగూడనికట్టు: చూ, బంధము. 1.

నిర్బంధించు. సం. స. క్రి: చూ, సంధించు.

నిర్భయము. సం. విణ. భయములేనిది: అఘోరము, అభయము, నిరాతంకము.

నిర్భయుఁడు. సం. విణ: అకుతోభయుఁడు, అభయుఁడు, అభీకుఁడు.

నిర్భరము. సం. క్రి. విణ. అ. న. 1. ఎల్లు: చూ, హెచ్చు. 1; విణ. 2.=నిబ్బరము. తిక్కన: చూ, హృద్యము.

నిర్భర్త్సనము. సం. వి. అ. న. 1: అదలుపు-అదల్పు, దట్టన. (సం. ప.)—తర్జనము; 2: చూ, లక్క.

నిర్భర్త్సించు. సం. స. క్రి: చూ, బెదరించు.

నిర్భర్త్సితుఁడు. సం. విణ: చూ, బీదవాఁడు.

నిర్భిన్నము. సం. విణ: చూ, నిర్దళితము.

నిర్భేదించు. సం. స. క్రి: చూ, విదారించు.

నిర్మదము. సం. వి. అ. పుం. 1. మదముడిగిన యేనుఁగు: చూ, హస్తి;విణ. 2.మదములేనిది.

నిర్మర్యాద. అం: చూ, పరిచారగుణులు.

నిర్మలము. సం. వి. అ.న.=నిచ్చెలము. అకళంకము, నిర్మాల్యము: చూ, శుద్ధము. 3; 2. అభ్రకము: చూ, శుద్ధము. 1; విణ. 3. మయిలకానిది.

నిర్మలాంశము. అం: చూ, షష్ట్యంశములు.

నిర్మాణము. సం. వి. అ. న. 1: చూ, నిర్మితి; 2: చూ, యోగ్యత; 3.సారము: చూ, సత్యము. 1. [వాఁడు: నిర్మాయి.

నిర్మాత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) నిర్మించు

నిర్మాయి. సం. విణ. (న్. ఈ. న్.): చూ, నిర్మాత.

నిర్మాల్యము. సం. విణ. ధరించి తీసివేసినది: చూ, నిర్మలము. 1.

నిర్మించు. సం. స. క్రి: చూ, సృజించు.

నిర్మితము. సం. విణ. నిర్మింపఁబడినది: చూ, వ్యాపారము. 1. [నిర్మాణము.

నిర్మితి. సం. వి. ఇ. స్త్రీ. నిర్మించుట:

నిర్మిమీష. సం. వి. ఆ. స్త్రీ. నిర్మింపనిచ్ఛ: చూ, వాంఛ.

నిర్ముక్తము. సం. వి. అ. పుం. కుబుసము విడిచినపాము: చూ, సర్పము.

నిర్ముక్తుఁడు. సం. వి. అ. పుం. 1. సంగము విడిచినసన్న్యాసి: చూ, సన్న్యాసి; విణ. 2. సంగమువిడిచినవాఁడు.

నిర్మూర్ధన్యము. అం: చూ, శబ్దాలంకారములు.

నిర్మూలము. సం. విణ. వేరులేనిది.

నిర్మూలించు. సం. స. క్రి. 1. వేరులేనిదిగాఁ జేయు; 2. నాశముచేయు.

నిర్మూషకము. అం: చూ, శబ్దాలంకారములు.

నిర్మృష్టము. సం. విణ. తుడవఁబడినది.

నిర్మోకము. సం. వి. అ. పుం. 1. పాము కుబుసము: చూ, సీదరము. 3; 2. కుబుసము: చూ, వస్త్రము; 3. విడుపు: చూ, విమోచనము; 4. ఆకాశము: చూ, వ్యోమము.1.

నిర్యంత్రణము. సం. విణ: చూ, నిరర్గళము.

నిర్యంత్రితము. సం. విణ. అడ్డములేనిదిగాఁజేయఁబడినది.

నిర్యాణము. సం. వి. అ. న. ఏనుఁగుకడకన్ను: చూ, హస్తి; 2. చావు: చూ, మరణము; 3: చూ, మోక్షము. 1; 4: చూ,నిర్గతి.

నిర్యాతనము. సం. వి. అ. న. 1. పగతీర్చుట: 2. చంపుట: చూ, వధము; 3. అప్పులోనగువానిఁ దీర్చుట; 4. దాఁచఁబెట్టినసొమ్ము మరల నప్పగించుట; 5. ఈవి: చూ, వితరణము. [వాంతిము. 2.

నిర్యాతము. సం. విణ. వెడలఁబడినది: చూ

నిర్యాసము. సం. వి. అ. పుం: చూ, బందన.

నిర్యూహము. సం. వి. అ.పుం. 1. సిగబంతి: చూ, భూషణము. 2; 2: చూ, నాగవాసము (3); 3: చూ, నిర్యాసము; 4. వాకిలి: చూ, సదనము. 1.

నిర్లక్ష్యము. సం. విణ: చూ, పహేలనము.

నిర్లజ్జము, సం. విణ. లజ్జలేనిది: కృపణము.

నిర్లూత. వా. వి. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1.

నిర్వచనము. సం. వి. అ. న. 1. అర్థవివరణము చేసి చెప్పుట; విణ. 2. మాటలేనిది.

నిర్వచనీయము సం. విణ. నిర్వచింపఁదగినది.

నిర్వచించు. సం. స. క్రి. నిర్వచనముచేసి చెప్పు.

నిర్వపణము. సం. వి. అ. న. ఈవి: చూ, వితరణము.

నిర్వర్ణనము. సం. వి. అ. న. చూపు: చూ, వీక్షణము.

నిర్వర్తించు. సం. ప్రే. నిర్వర్తిల్లఁజేయు: చూ, సలుపు.

నిర్వర్తిల్లు. సం. అ. క్రి. నెఱవేఱు: చూ, రవణించు.

నిర్వహణము. సం. వి. అ. న. 1. ప్రస్తుతకథ యొక్క సమాప్తి: చూ, సంధి; 2: చూ, నిష్ఠ. 6.

నిర్వహము. సం. విణ. గట్టిది: చూ, బెడిదము.

నిర్వహించు. సం. ప్రే. నిర్వహిల్లఁజేయు: చూ, సలుపు. [2. నెఱవేఱు: చూ, సక్తమగు.

నిర్వహిల్లు. సం. స. క్రి. 1: చూ, జరగు. 9;

నిర్వాకము. వా. విణ. గొప్పకుచేసినపని.

నిర్వాణము. సం. వి. అ. న. 1. ముక్తి: చూ, మోక్షము. 1; 2. నాశము: చూ, చత్తు; 3. సుఖము: చూ, సంతోషము; 4. ఏనుఁగు నీళ్లలోమునుఁగుట: చూ, హస్తి; విణ. 5. చల్లారినది (దీపము నిప్పులోనగునది): 6. నీళ్ళమునిఁగినది (ఏనుఁగు): చూ, హస్తి.

నిర్వాణుఁడు. సం. వి. అ. పుం. 1. పనివాఁడు: చూ, సేవకుఁడు; 2: చూ, భారవాహుఁడు; విణ. 3. శాంతుడైనముని: చూ, సన్యాసి; 4. శాంతిఁబొందినది (వహ్ని మొ.)

నిర్వాతము. సం. వి. అ. పుం. 1. చలించని గాలి: చూ, వాయువు: విణ. 2. గాలిలేనిది (చోటు మొ.) గాలిలేని దేశాగులాసేవు (అనికొందఱు): నివాతము.

నిర్వాదము. సం. వి. అ. పుం. 1. అపవాదము: చూ, నిగ్గింపు; 2. వాదములేమి; 3. నిశ్చితవాదము.

నిర్వాపణము. సం. వి. అ. న. 1: చూ, వధము; 2: చూ, వితరణము.

నిర్వాసనము. సం. వి. అ. న. 1. రూ-నిరాసనము: చూ, వధము; 2. వెళ్లఁగొట్టుట.

నిర్వాసితము. సం. విణ. వెళ్లఁగొట్టఁబడినది.

నిర్వాస్యము. సం. విణ. వెళ్లఁగొట్టఁదగినది.

నిర్వాహకుఁడు. సం. విణ. నిర్వహించువాఁడు: చూ, భారవాహుఁడు.

నిర్వాహము. సం. వి. అ. పుం. 1. బలిమి: చూ, శక్తి. 1; 2. జరుగుఁబాటు: చూ, వృత్తి. 2.

నిర్వికారుఁడు. సం. విణ. వికారములేనివాఁడు.

నిర్విఘ్నము. సం. విణ. విఘ్నములేనిది: చూ, విశృంఖలము.

నిర్విణ్ణుఁడు. సం. విణ. నిర్వేదమునొందినవాఁడు.

నిర్వివాదము. సం. విణ: చూ, అవివాదము.

నిర్విశేషము. సం. విణ. విశేషములేనిది.

నిర్విష. సం. వి. అ. స్త్రీ. 1. అతివస*: చూ, విష; విణ. 2. విషములేనిది.

నిర్విష్టము. సం. విణ. 1. చొరఁబడినది; 2. పొందఁబడినది: చూ, వ్యాప్తము. 3; 3. నిలిచినది. [నిష్కళ.

నిర్వీర్యము. సం. విణ. వీర్యములేనిది: చూ,

నిర్వృతము. సం. వి. అ. న. 1. ఇల్లు: చూ, సదనము. 1; విణ. 2. సుఖించినది: చూ,

సంతోషము; 3. నశించినది: అంతరితము, ధ్వస్తము.

నిర్వృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సుఖము: చూ, సంతోషము: 2. ఊఱట: చూ, సమాశ్వాసము; 3. నాశము: చూ, రత్న. [సిద్ధము. 3.

నిర్వృత్తము. సం. విణ. నెఱవేఱినది: చూ,

నిర్వృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, సంతోషము; 2. ముక్తి: చూ, మోక్షము. 1; 3. నెఱవేఱుట; విణ. 4. వృత్తిలేనిది.

నిర్వేదము. సం. వి. అ. పుం. 1. తత్వజ్ఞానదుఃఖేర్ష్యాదుల చేతఁగలుగు హేయత్వబుద్ధి: చూ, బుద్ధి; అం. 2. సంచారీ భావములు 33 లో నొకటి (ఓచెలీ! యాతనింజూడకున్న మణిమయాభరణంబులు శిలలును, హారములు సముద్రపుచినుకులుగను గాన్పించుచున్నవి!): చూ, సంచారీభావములు.

నిర్వేదించు. సం. అ. క్రి. నిర్వేదపడు: చూ, విసుగు. 2.

నిర్వేశము. సం. వి. అ. పుం. 1. కూలి: చూ, వేతనము; 2. జీతము: చూ, వేతనము; 3.భోగము: చూ, భుక్తి. 2; 4. మూర్ఛపోవుట: చూ, రోగము. 1.

నిర్వైరము. సం. విణ. వైరములేనిది.

నిర్వ్యథనము. సం. వి. అ. న. బెజ్జము: చూ, రంధ్రము. 1.

నిర్వ్యాజము. సం. విణ. నెపములేనిది.

నిర్వ్యాపారాంబష్టన్యాయము. పా. పనిలేని మంగలి పిల్లితలగొఱుగుననురీతి. [జ్ఝితము.

నిర్వ్యూఢము. సం. విణ. త్యక్తము: చూ, సము

నిర్హరణము. సం. వి. అ. న. 1. నిశ్శేషముగా హరించుట; 2. పీనుఁగును కాల్చుట.

నిర్హ్రాదము. సం. వి. అ. పుం. రూ-నిర్హ్రాదము, ధ్వని: చూ, స్వరము. 2.

నిర్హారము. సం. వి. అ. పుం. నిర్హృతి: చూ, అభ్యవకర్షణము.

నిర్హారి. సం. విణ. (న్. ఈ. న్) దూరముగా వ్యాపించునట్టిది (పరిమళము): చూ, సమాకర్షి. [ముల్లులోనగునది).

నిర్హృతము. సం. విణ. ఊడఁబెఱికినది. (నాటిన

నిర్హృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, నిర్హారము.

నిర్హ్రాదము. సం.వి.అ. పుం:చూ,రూ-నిర్హ్రాదము.

నిర్హేతుకజాయమానకటాక్షము. పా. అకారణముగ కలిగినదయ (వాడుక)

నిర్హేతుకము. సం. విణ: చూ, అహేతుకము.

నిఱు. వై. ఉప.=నిర్. మిక్కిలి. "నిఱుపేద" : చూ, హెచ్చు. 1. [వాఁడు.

నిఱుపేద. వై. వి. రూ-ఇఱుపేద: చూ, బీద

నిఱునీలుగు. దే. అ. క్రి. (నీలుగు + నీలుగు) 1. మిక్కిలినీలుగు; 2. గర్వించు: చూ, హంకరించు.

నిలఁబడు. ద్వ. అ. క్రి.(రూ-నిల్వఁబడు-నిలువఁబడు.) 1. నిలుచుండు, నిలుచు: చూ, నట్టుపడు; 2. అభ్యంతరమగు: చూ, నట్టువడు; 3. ప్రతిష్ఠితమగు: రూ-నిల్వఁబడు, నిలుచు-నిల్చు.

నిలక. దే. వి: చూ, నిలుగు. 1.

నిలకడ. దే. వి: చూ, రూ-నిలుకడ.

నిలయము. సం. వి. అ. పుం. ఇల్లు: చూ, సదనము. 1. [వు: చూ, శేషము. 1.

నిలవ. దే. వి. (రూ-నిలువ-నిల్వ) నిలిచినవస్తు

నిలవరము. దే. విణ: చూ, రూ-నిలువరము.

నిలింపుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వేలుపు; 2. బోయ: చూ, వ్యాధుఁడు. 1.

నిలీనము. సం. విణ. మిక్కిలి అడఁగినది: చూ, స్తబ్ధము. 1.

నిలుకడ. దే.వి.(రూ-నిలకడ-నిల్కడ.) 1. చోటు: చూ, స్థానము. 1; 2. స్థైర్యము.భార. విరా. 2, ఆ. 315: చూ, స్థితి. 3; 3: చూ, విరామము; 4. తక్కువ:చూ,వెలితి. 2; అం. 5. మల్లబంధవిశేషము: చూ, మల్లశాస్త్రము.

నిలుగు. దే.వి. నిలుచుట: నిలక, నిలుపు-నిల్పు-నిలువు; అ. క్రి. 2. ఒళ్లువిఱుచుకొను. స్వా. 3, ఆ. 58, (రూ-నీలుగు-నీల్గు-ఈలుగు)

నిలుచు. దే. అ. క్రి. రూ-నిల్చు. 1. నిలుచుండు. చూ, మట్టుపడు; 2: చూ, నిలఁబడు. 3; 3: చూ, నిలఁబడు. 2; 4: చూ, వసించు. 5: చూ, శేషించు.

నిలుచుండు దే. అ. క్రి: చూ, నిలుచు. 1.

నిల్చుండు. దే. అ. క్రి.—పై.—

నిలుచుకొను. దే. అ. క్రి.—పై.—

నిలుచున్నవాఁడు. వా. వి: ఊర్ధ్వంధముఁడు, ఊర్ధ్వస్థుఁడు.

నిలుపు. దే. వి. రూ-నిల్పు. 1: చూ, నిలుగు. 1; 2: చూ, నిష్ఠ. 7. భార. శాం. 4, ఆ. 111; 3. ప్రతిష్ఠ: చూ, సన్మానము; 4: చూ, రూ-నిలకడ. భాగ. ద్రో. 2, ఆ. 355; విశే. 5. నిలుపునది. భార. భీష్మ. 2, ఆ. 266; 6. స్థిరమైనది: చూ, శాశ్వతము; ప్రే. 7. నిలువఁబెట్టు: నిలువరించు-నిల్వరించు; 8. అడ్డగించు: చూ, వారించు; 9. స్థిరపఱచు: చూ, స్థాపించు; 10: చూ, నిలుపుచేయు.

నిలుపుచేయు. వా. స. క్రి: ఆపు, ఆపుచేయు, నిలుపు, నిలుపుచేయు, నిలుపుదలచేయు. (సం. ప).—ఉత్తంభించు.

నిలుపుదలచేయు. వా. స. క్రి.—పై.—

నిలుపోపు. దే. అ. క్రి. (నిలుపు + ఓపు): చూ, సహించు.

నిలువ. దే. వి: చూ, రూ-నిలవ. [7,ఆ.173.

నిలువఁబడు. ద్వ. అ. క్రి: చూ, నిలఁబడు. జై.

నిలువరము. దే. విశే. 1. (నిలవరము-నిలువారము-నిల్వరము) స్థిరమైనది: చూ, శాశ్వతము; 2. (రూ-నిలవరము-నిలువారము-నిల్వరము) యాథార్థ్యము): చూ, సత్యము. 1; 3. (రూ-నిలవరము-నిలువరము - నిలువారము-నిలారము,నిలవరము-నిలువారము-నిల్వరము): చూ, సదనము. 1.

నిలువరించు. దే. అ. క్రి. రూ-నిల్వరించు. 1. వలెంపక నిలుచు. భార.విరా.5,ఆ. 181; అం. ప్రే. 2. వలెంపక నిలుపు. కళా. 8, ఆ. 121; 3: చూ, నిలుపు. 7.

నిలువారము. దే. విశే: చూ, రూ-నిలువరము.

నిలువు. దే. వి. 1: చూ, నిలుగు. 1; 2. చేయి మీఁదికెత్తుకొని నిలుచున్న పురుషుని చేయి పొడవుకొలఁది; 3. మీఁదిఅంతస్తు, వేఁక. లక్ష్మీ. 4, ఆ. 131: చూ, సదనము. 1; 4. ఆకృతి: చూ, రూపు. 3; 5. చేనిలో కొంత కోసినతర్వాత కోయఁగలభాగము.

నిలువుఁగొలువు. దే. వి. నిలుచుండిచేయుసేవ: చూ, సపర్య.

నిలువుకాళ్లు. దే. వి. బ. తాపకాళ్లకు వెనుక మాను మొదలైనవాని కాధారముగా నాటిన రాటలు: చూ, స్తంభము. 1.

నిలువుజీతము. ద్వ. వి. నిలుచుండి సేవచేయు వాని జీతము: చూ, వేతనము.

నిలువునీరగుట. జా. ఒడలంతయు కంపమొందుట. "నిలువునీరగు టెంతయనంటి కంబముల్." (కవికర్ణరసాయనము)

నిలువుబొట్టు. వా. వి. వైష్ణవభక్తులబొట్టు: చూ, బొట్టు. 1.

నిలువులు. దే. వి. బ: చూ, అరిగాళ్లు.

నిలువోపు. దే. అ. క్రి: చూ, నిలుపోపు.

నిల్కడ. దే. వి: చూ, రూ-నిలుకడ.

నిల్చు. దే. అ. క్రి: చూ, రూ-నిలుచు.

నిల్పు. దే. వి: చూ, రూ-నిలుపు.

నిల్వ. దే. వి: చూ, రూ-నిలవ.

నిల్వఁబడు. దే. అ. క్రి: చూ, రూ-నిలఁబడు.

నిల్వరము. దే. విశే: చూ, రూ-నిలువరము.

నిల్వరించే. దే. అ. క్రి, అం. ప్రే:చూ, రూ-నిలువరించే. (చలింపక నిలుచేటకు.-భార. భీష్మ. 2, ఆ. 241.)
నివరి. వై. వి.=నీవారః. రూ-నీవరి- నివ్వరి. వి త్తకపండువరి: చూ, ధాన్యము.
నివర్తనము. సం. వి. అ. న. 1: చూ, మరలఁబాటు; అం. 2: చూ, తారాక్రియలు.
నివర్తించే. సం. ప్రే. నివర్తిల్లఁజేయు: చూ, విసర్జించే.
నివర్తితము. అం. 1: చూ,ఊరూక్రియలు, విశ. 2. మరలఁబడినది: అపాస్తము, ఆవర్తితము, నివృత్తము.
నివర్తిలు. సం. అ. క్రి. రూ-నివర్తిల్లు. మరలఁబడు: చూ, పటిగ్రిల్లు.
నివర్తిల్లు. సం. అ. క్రి.—వై—
నివసతి. సం. వి. ఇ. స్త్రీ. ఇల్లు: చూ, సదనము. 1. [సీమ. 1.
నివసథము. సం. వి. అ. పుం. ఊరు: చూ,
నివసనము. సం. వి. అ. న: చూ, నివసతి.
నివసించే. సం. అ. క్రి: చూ, వసించే.
నివహము. సం. వి. అ. పుం. గుమి: చూ, సమూహము.
నివాకము. సం. వి. అ. పుం. రూ-నీవాకము. జయఘంట మొదలగువానిగుండ ధాన్యాదుల వెల ప్రసిద్ధపఱచుట. వ్యవహారాదులయందు న్యూనాధిక్యములు లేక కలిగినది పలుకుట (అనికొందఱు), మహార్ఘములైనధాన్యాదుల యందలి జనుల యాదరాతిశయము (అనికొందఱు): చూ, ప్రియామము.
నివాతకవచులు. పా. సంహ్రాదుఁడు గొప్పతనము వీలనఁబొందిన మూఁడుకోట్ల రక్కసులు. మణిమతీపుర నివాసులు. వీరిని అర్జునుఁడు సంహరించెను.
నివాతము. సం. వి. అ. పుం. 1. ఆసరా: చూ, ప్రాపు. 2; విశ. 2. కవచము: చూ, వారణము; 3: చూ,నిర్వాతము.2; 4. గట్టి. చూ, జెడిదము.
నివాపము. సం. వి. అ. పుం. పితాళ్లనుద్దేశించి నువ్వులునీళ్లు విడుచేటలోను గాఁగల కర్మము: (తర్పణము.)(తిలోదకమునువిడుచేట.)
నివారణము. సం. వి. అ. న: చూ,వారణము.1.
నివారణీయము. సం. విశ. అడ్డగింపఁదగినది.
నివారించే. సం. స. క్రి: చూ, వారించే.
నివారితము. సం. విశ. అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1.
నివాసము. సం. వి. అ. పుం. (రూ-నివాసనము-నివసము-నివసనము-వసనము-వాసము-నివస్థానము) 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చోటు: చూ, స్థానము. 1 (న్. న. అనికొందఱు.) [చేయువాఁడు.
నివాసి. సం. విశ. (న్. ఈ. న్) వాసము
నివాళి. వై. వి. (రూ-నివాళిక-నివ్వాళి-నివ్వాళిక)=నిరాజన: చూ, హారతి.
నివాళించే. వై. అ. క్రి. ఆరతెత్తు.
నివాళిక. వై. వి.=: చూ, రూ-నివాళి (స్వార్థమున కప్రత్యయము)
నివాళికరములు. వై. వి. బ: చూ, హాణిగలు.
నివాళితము. సం. విశ. చుట్టఁబడినది: చూ, వ్యావృత్తము. 1.
నివిష్టుఁడు. సం. విశ. 1. కూర్చున్నవాఁడు; 2. ప్రవేశించినవాఁడు.
నివీతము. సం. వి. అ. న. 1. కంఠలంబితము, మెడనుదండవలెవ్రేలెడు జన్నిదము: చూ, యజ్ఞోపవీతము: విశ. 2. ప్రావృతము, కప్పుకొనుకోక: చూ, వస్త్రము.
నివీతి. సం. వి. న్. పుం. నివీతముగలవాఁడు.
నివుడు. దే. అ. క్రి: చూ, రూ-నిగుడు.
నివుడుచే. దే. ప్రే: చూ, రూ-నిగుడుచే.
నివుడుచ్చు. దే. ప్రే.—వై—

నివురు. దే. స. క్రి: చూ, నిమురు. 2. భాగ.4, స్క-ం, 226.
నివులు. దే. వి: చూ, రూ-నిగులు.
నివృతము. సం. విణ. నలుప్రక్కలచుట్టఁబడినది: చూ, పరిక్షిప్తము.
నివృత్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ,మరలఁబాటు.
నివృత్తము. సం. విణ. మరలఁబడినది: చూ, నివర్తితము. 2.
నివృతి. సం. వి. ఇ. స్త్రీ. నలుప్రక్కలచేట్టుట.
నివృత్తు. సం. వి. త్. పుం:చూ, రూ-నీవృత్తు.
నివేదనము. సం. వి. అ. న. 1. ఎఱుక: చూ, బుద్ధి; 2: చూ, సమర్పణము.
నివేదించే. సం. స. క్రి. 1. ఎఱిఁగించే: చూ, బోధించే; 2: చూ, సమర్పించే.
నివేదితము. సం. విణ. 1. ఎఱిఁగింపఁబడినది; 2. సమర్పింపఁదగినది: చూ, సన్యస్తము. 2.
నివేశము. సం. వి. అ. పుం. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చొరవ: చూ, ప్రవేశము; 3: చూ, శిబిరము; 4: చూ, వివాహము; 5. ఇల్లడ: చూ, వాడిక; అం. 6: చూ, కరణములు.
నివ్వటించే. వై. ప్రే. నివ్వటిల్లఁజేయు.
నివ్వటిలు. వై. అ. క్రి. రూ-నివ్వటిల్లు. 1:చూ,వ్యాపించే.భార. శల్య. 1, ఆ. 228; 2. పూర్ణమగు. అం, భా. తృ. 101: చూ, మెండుకొను; 3. అతిశయించే: చూ, ముమ్మరించే; 4. కలుగు: చూ, సంభవించే; 5:చూ, సిద్ధించే.
నివ్వటిల్లు. వై. అ. క్రి.—వై.—
నివ్వరి. వై. వి.=నీవారః: చూ, రూ-నివరి.
నివ్వాళి. వై. వి.=నీరాజన: చూ, రూ-నివాళి.
నివ్వాళిక. వై. వి:=-వై- [కరణబంధములు.)
నివ్వీటితము. అం: చూ, అదూషితములు. (వ్యాన
నివ్వెర. దే. వి. (రూ-నివ్వెఱ- నివ్వెఱఁగు.) 1: చూ, భ్రాంతి; 2: చూ, వింత. 1; 3. పారవశ్యము. స్వా. 5, ఆ. 65: చూ, విస్మృతి; 4. నిశ్చేష్టత:చూ, వెఱవెఱపాటు; 5. మిక్కిలిభయము: చూ, వెఱపు.
నివ్వెఱ. దే. వి. —వై—
నివ్వెఱఁగు. దే. వి. —వై—(పారవశ్యమునకు. —భార. భీష్మ. 2, ఆ. 157)
నివ్వెఱపడు. దే. అ. క్రి. 1: చూ, విస్మృతినొందు; 2: చూ, వెఱఁగుపడు; 3. భ్రాంతిపడు. భార. విరా. 4, ఆ. 85; 4. మిక్కిలి భయపడు: చూ, భయపడు.
నివ్వెఱపాటు. ద్వ. వి: చూ, నివ్వెర. (పారవశ్యమునకు.—కళా. 5, ఆ. 2; మిక్కిలి భయమునకు.—భార. భీష్మ. 1, ఆ. 97)
నిశ. సం. వి. ఆ. స్త్రీ. 1.=నిసి. రేయి: చూ, రాత్రి; 2. పసుపు: చూ, వర్ణము. 6; 3: చూ, మ్రానిపసుపు; పా. 4. ఒక వృత్తము. న, న, ర, ర, ర, ర గణములు. 9 యతి.(11వ ఛందస్సు): చూ, వృత్తము.1.
నిశంకబ్రాహ్మణులు. అం. ఉత్కలులలో నొకతెగవారు. శుక్లయజుర్వేదులు. కాణ్వశాఖ: చూ, ఉత్కళబ్రాహ్మణులు. (బ్రాహ్మణులు.)
నిశాంధిక. సం. వి. ఆ. స్త్రీ. జబిలిక*: చూ, హ్రస్వగవేధుక.
నిశాంతము. సం. వి. అ. న. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2: చూ, వేగుజాము; విణ. 3. మిక్కిలి అడఁగినది: చూ, స్తబ్ధము. 1.
నిశాకరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు, రేతేఁడు: చూ, హిమాంశువు.
నిశాఖ్య. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, నిశ. 2.
నిశాచరి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రాక్షసి. 1; 2: చూ, ఱంకులాఁడి; 3: చూ, నిశాటనము. [సుఁడు. 1.
నిశాచరుఁడు. సం. వి. అ. పుం. చూ, రాక్ష
నిశాటనము. సం. వి. అ. పుం. పయిఁడికంటె: చూ, సకినంపుఁబులుఁగు.

నిశాటుఁడు. సం. వి. అ. పుం: చూ, నిశాచరుఁడు.

నిశాతము. సం. విశే. మిక్కిలివాఁడిచేయఁబడినది: చూ, శాతము. 1.

నిశాని. వా. వి. 1. సంస్థానాధిపతులు ప్రాత స్సంధ్యాకాలములయందు తమకోటముందు వాయింపించెడు మంగళధ్వని; 2. వివాహాది శుభకర్మములలో ప్రాతస్సంధ్యాకాలములయందు వాయించెడు మంగళధ్వని; 3. చేదు వురానివాని వ్రాలునకు మాఱుగా వ్రాయు (వేయు) గుఱుతు. (ఎడమచేతి బొటనవ్రేలి ముద్ర). "నిశానీదారు."

నిశాపతి. సం. వి. ఇ. పుం. 1: చూ, నిశాకరుఁడు; 2. కర్పూరము: చూ, సిరము.

నిశారణము. సం. వి. అ. న: చూ, వధము.

నిశారము. సం. వి. అ. పుం. రూ-నీశారము. చేలికప్పుడుదుప్పటి, శరీరమంతయుఁగప్పు పరికిణి (అనికొందఱు): చూ, వస్త్రము.

నిశావైజయికము. అం: చూ, చిత్రవర్ణములు.

నిశితము. సం. విశే. 1: చూ, నిశాతము; 2. సానఁబెట్టఁబడినది (పదును పెట్టఁబడిన ఖడ్గాదులు): క్ష్ణుతము, తేజితము.

నిశిపతి. సం. వి.ఇ. పుం:చూ, రూ-నిశాపతి. 1.

నిశీథము. సం. వి.అ. పుం.=నిసి. 1. నడురేయి: చూ, రాత్రి; 2. రేయి: చూ, రాత్రి.

నిశీథిని. సం. వి. ఈ. స్త్రీ. రేయి:చూ, రాత్రి.

నిశ్చయము. సం. వి. అ. పుం.=నిచ్చేయము: చూ, సత్యము. 1. [సృజించే.

నిశ్చయించే. సం. స. క్రి. నిర్ణయించే: చూ,

నిశ్చల. సం. వి. ఆ. స్త్రీ. 1. నేల: చూ, భూమి. 1; విశే. 2.=నిచ్చెలము. కదలనిది: చూ, స్థావరము.

నిశ్చలతపస్వియగుట. అం: చూ, నియమములు.

నిశ్చాయకుఁడు. సం. విశే. నిశ్చయించేవాఁడు.

నిశ్చింతుఁడు. సం. విశే. చింతలేనివాఁడు.

నిశ్చితము. సం. విశే. నిశ్చయింపఁబడినది: చూ, స్థితము. 3.

నిశ్చేష్టత. సం. విశే: చూ, వెఱవెఱపాటు.

నిశ్చేష్టాకరణము. సం. వి. అ. న. ఒకానొక మన్మథబాణము: చూ, బాణము. 1.

నిశ్చేష్టితుఁడు. సం.విశే. చేష్టలుతక్కినవాఁడు.

నిశ్రేణి. సం. వి. ఇ. స్త్రీ. 1=:చూ, నిచ్చెన.

నిశ్రేణికము. అం: చూ, శుభావగ్రములు.(చూ, ఆగంతుకములు 653 పొరట.)

నిశ్రేయము. సం. వి. అ. న: చూ, సదాప*.

నిశ్రేయసము. సం. వి. అ. న. 1. ముక్తి:చూ, మోక్షము. 1; 2. మేలు: చూ, శుభము. 1.

నిశ్రేయసుఁడు. సం. వి. అ.పుం:చూ,శివుఁడు.

నిశ్వసనము. సం. వి. అ. న. రూ-నిశ్వాసము: చూ, నిట్టూరుపు. [చూ, నిట్టూరుచే.

నిశ్వసించే. సం. అ. క్రి. రూ-నిశ్వాసించే:

నిశ్వాసనము. సం. వి. అ. పుం:చూ, నిట్టూర్పు.

నిశ్వాసము. సం. వి. అ. పుం. 1.—పై—; అం. 2: చూ, ఆగమములు.

నిశ్వాసించే. సం. అ. క్రి:చూ, రూ-నిశ్వసించే.

నిశ్శబ్దక్రియలు. అం ఆవాపము, నిష్క్రమము, విక్షేపము, ప్రవేశము. (4)

నిశ్శబ్దము. సం. వి. అ. పుం. 1. తాళమానలఘు చతుష్టయకాలము: చూ, స్వరము. 2; విశే. 2. శబ్దములేనిది (ఆకారాంతస్త్రీలింగమైనప్పుడు రాత్రి అర్థము); అం. 3: చూ, కాలప్రాణము. [రహస్యము.

నిశ్శలాకము. సం. విశే. ఏకాంతము: చూ,

నిశ్శేషము. సం. విశే. అంతయు: చూ, సర్వము.

నిశ్శోధ్యము. సం. విశే. కడుగుటలోనగు వానిచేత గరగరికైనది: చూ, శోధితము.

నిషంగము. సం. వి. అ. పుం. 1. అమ్ములపొది: చూ, బాణము. 1; 2. మిక్కిలిసంగము: చూ, సంయోగము.

నిషంగరచనాప్రవచనము. అం: చూ, ప్రమేయములు.

నిషంగి. సం. విణ. (న్. ఈ. న్): చూ, విలుకాడు. [జినది: ఆసితము.

నిషణ్ణము. సం. విణ. 1. ఉండినది; 2. కూర్చుం

నిషదము. సం. వి. అ. పుం: చూ, రూ-నిషాదము. 2. [సదనము. 1; 2. కూర్చుండుట.

నిషద్య. సం. వి. ఆ. స్త్రీ. 1. దుకాణము: చూ,

నిషద్వర. సం. వి. ఆ. స్త్రీ. రేయి: చూ, రాత్రి. [శాదము. 2.

నిషద్వరము. సం. వి. అ. పుం. అడుసు: చూ,

నిషధము. సం. వి. అ. పుం. 1. వర్షపర్వతములు 7 లో నొకటి (ఇది హరివర్షమనెడు వర్షమునకు ఉత్తరమందు బాలసూర్యప్రకాశమై యుండును.): చూ, పర్వతము; 2. ఒక దేశము: చూ, సీమ. 1; విణ. 3. గట్టి: చూ, బెడిదము.

నిషా. వా. వి. మత్తు.

నిషాదము. సం. వి. అ. పుం. 1. ఒకబోయపల్లె: చూ, దేశము; 2. ఒకస్వరము (మనస్సు దీనియందు నిషాదించును (కూర్చుండును) సప్తస్వరములలో కడపటిదగుటవలన దీనియందు స్వరములన్నియుఁ జేరియుండును): చూ, స్వరము. 2. (సప్తస్వరములు.)

నిషాది. సం. వి. న్. పుం: చూ, హస్త్యారోహుఁడు. [భాష. 1.)

నిషాదిని. అం: చూ, భిన్నషడ్జకజభాషలు. (చూ,

నిషాదుఁడు. సం. వి. అ. పుం. 1. పుల్కసుఁడను ఒకబోయ: చూ, వ్యాధుఁడు. 1; 2: చూ, మాల. (1) [సంయుతహస్తములు.

నిషిద్ధము. సం. విణ. 1. నిషేధింపఁబడినది; చూ,

నిషూదనము. సం. వి. అ. న: చూ, వధము.

నిషేకపరిస్తుతము. పా. గర్భాధానము: చూ, శోభనము. (సంయోగము)

నిషేకము. సం. వి. అ. పుం: చూ, నిషేకపరిస్తుతము.

నిషేధము. సం. వి. అ. పుం: అంగుళితోరణము, ఆచ్ఛాదనము, ఊమము, నిష్కృతి. (తె. ప.)—గెంటుట, తోసిపుచ్చు, నూకుడు.

నిషేధించు. సం. స. క్రి: నిరాకరించు. (తె. ప.).—అంగు, ఒత్తు, గెంటు, త్రోద్రోపులాడు, తోసియు.

నిషేవణము. సం. వి. అ. న. 1. చక్కఁగా సేవించుట; 2: చూ, సోమపానము.

నిషేవితము. సం. విణ. చక్కఁగా సేవింపఁబడినది: చూ, సేవితము.

నిషేవ్యము. సం. విణ. చక్కఁగా సేవింపఁదగినది.

నిష్కంక్యము. అం: చూ, శబ్దాలంకారములు.

నిష్కపటి. సం. వి. ఇ. పుం. 1. నిష్కపుఁడు: చూ, సత్యవంతుఁడు; 2. కపటములేనివాఁడు: అకౌటిల్యుఁడు, నిష్కపటుఁడు. (తె. ప.)—అంబస్తు, దమ్మఁడు.

నిష్కపటుఁడు. సం. వి. అ. పుం.—పై.—

నిష్కము. సం. వి. అ. పుం. 1. మాడ: చూ, హిరణ్యము. 2; 2. పైఁడి, టంకము: చూ, లోహము. 1; 3. నూటయెనిమిది మాడలు (సువర్ణములు): చూ, హిరణ్యము. 2; 4. పతకము: చూ, భూషణము. 2; 5: చూ, పలము. 1; 6. బంగారు: చూ, లోహము. 1; 7. వెండి: చూ, లోహము. 1.

నిష్కర్ష. సం. వి. అ. పుం. నిశ్చయము; చూ, సత్యము. 1. (శ. ర.) (ఆ. స్త్రీ. అని కొందఱు).

నిష్కర్షము. అం. 1: చూ, ఆరోహివర్ణగతాలంకారములు; 2: చూ, అవరోహి వర్ణగతాలంకారములు. [స్ఫురించు.

నిష్కర్షించు. సం. స. క్రి. నిశ్చయించు: చూ,

నిష్కళ. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-నిష్కళి. విగతార్తవ, ముట్లుడిగిన ఆఁడుది: చూ,

స్త్రీ; విణ. 2. కళలేనిది; 3. వీర్యములేని
ది: నిర్వీర్యము. [నిష్కళ. 1.
నిష్కళి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-
నిష్కాముఁడు. సం. విణ: చూ, అకాముఁడు.
నిష్కాసితము. సం. విణ. 1. ఉనుపఁబడినది;
2. వెడలింపఁబడినది: చూ, వెడలఁబాటు.
నిష్కుటము. సం. వి. అ. పుం. రూ-నిష్కూట
ము. 1. తోఁట: చూ, రంధ్రము. 1; 2. అం
తిపురము:చూ, సదనము. 1; 3. ఇంటితోఁట;
చూ, వనము. 2; 4. తలుపు: చూ, వాకిలి;
5. మడి: చూ, భూమి. 1.
నిష్కుటి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దయేలకి *:
చూ, పత్రిల.
నిష్కులి. అం: చూ, శస్త్రములు. [టము. 1.
నిష్కుషము. సం. వి. అ. పుం: చూ, నిష్కు
నిష్కుహము. సం. వి. అ. పుం.—పై—
నిష్కూజితము. అం: చూ, సంచారీవర్ణగతా
లంకారములు. [నిష్కుటము. 1.
నిష్కూటము. సం. వి. అ. పుం: చూ, రూ-
నిష్కూహము. —పై—(రూ- నిష్కుహము)
నిష్కోపి. సం. విణ: అకోపుఁడు, అక్రోధనుఁ
డు.
నిష్కృతము. సం. విణ. 1. ప్రాయశ్చిత్తము
చేయఁబడినది; 2. చేయఁబడినది: చూ,
వ్యాపారము. 1 [శ్చిత్తము; 2. చేయమి.
నిష్కృతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, ప్రాయ
నిష్క్రమము. సం. వి. అ. పుం. 1. చెడు కు
లము: చూ, పంగడము; 2. సంపత్తు: చూ,
బుద్ధి (శుశ్రూష, శ్రవణము, గ్రహణము,
ధారణము, ఊహ, అపోహము, అర్థవిజ్ఞాన
ము, తత్త్వవిజ్ఞానము అను ఎనిమిది విధము
లైన బుద్ధిసామర్థ్య విశేషములు నిష్క్రమ
మనంబడును); 3: చూ, వెడలఁబాటు.
నిష్క్రాంతము. సం. విణ. బయలువెడలినది.
నిష్క్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. బయలువెడలు
ట: చూ, వెడలఁబాటు.
నిష్క్రియము. అం. 1: చూ, తారాక్రియలు;
2: చూ, నిశ్శబ్దక్రియలు.
నిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉనికి: చూ, స్థాన
ము. 1; 2. చేటు: చూ, రత్త; 3. తుది:
చూ,నుద. 3; 4. ముగియిక:చూ, సమాప్తి.
1; 5. వేఁడికోలు: చూ, యాచన; అం.
6: చూ, నాటకసంధులు (రూ-నిష్ఠము):
చూ, నిర్వహణము. 2; వా. 7. నిలుపుట:
ఉత్తంభనము. (తె. ప.)—నిలుపు-నిల్పు.
నిష్ఠానము. సం. వి. అ. న. మజ్జిగపులుసు: చూ,
మజ్జిగ.
నిష్ఠించే. సం. అ. క్రి. స్థిరమగు.
నిష్ఠితము. సం. విణ. చేక్కఁగానుంచేఁబడినది.
నిష్ఠీవనపాత్రము. సం. వి. అ. న. పీకిదాను:
చూ, పాత్రము. 6.
నిష్ఠీవనము. సం. వి. అ. న. ఉమియుట: నిరస
నము, నిష్ఠ్యూతి, నిష్ఠేవనము, నిష్ఠేవము.
నిష్ఠురము. సం. విణ. 1. కఠినము: చూ, బెడిద
ము; 2. పరుషోక్తి, పరుషము: చూ, శబ్ద
ము. 2. [ధుఁడు. 2.
నిష్ఠురుఁడు. సం. విణ. కఠినుఁడు: చూ, వ్యా
నిష్ఠూతము. సం. విణ. రూ- నిష్ఠ్యూతము. (త్రో
యఁబడినది: చూ, విద్ధము. [నిష్ఠీవనము.
నిష్ఠేవనము. సం. వి. ఆ. స్త్రీ, అ. పుం: చూ,
నిష్ఠేవము. —పై.—
నిష్ఠ్యూతము. సం. విణ. 1. ఉమియఁబడినది;
2: చూ, రూ-నిష్ఠూతము.
నిష్ఠ్యూతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, నిష్ఠీవనము.
నిష్ణాతుఁడు. సం. విణ: చూ, సమర్థుఁడు.
నిష్పక్వము. సం. విణ. ఎనిమిదవపాలు మిగులు
నట్లు కాఁచఁబడిన కషాయాదులు, క్వథిత
ము: చూ, బృంగుడు. 1.

నిష్పత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. నెఱవేఱుట: చూ, సిద్ధి. 1; 2. పరిసమాప్తి: చూ, సమాప్తి. 1; పా. 3. (Ratio) సంబంధము; రెండు సంఖ్యలకుగల సంబంధము. (సమాంతర సంబంధము నిష్పత్తి. నిరంతరసంబంధము. సమసంబంధము; అనులోమనిష్పత్తి. వర్గసంబంధము నిష్పత్తి. అంత్యమధ్య సంబంధము నిష్పత్తి. సమగుణకసంబంధము నిష్పత్తి. విలోమ సంబంధము మొ.)

నిష్పన్నము. సం. విణ: చూ, నిర్వర్తితము.

నిష్పాదనము. సం. వి. అ. న: చూ, నిష్పత్తి.1.

నిష్పాదించు. సం. స. క్రి: చూ, సిద్ధించు.

నిష్పాదితము. సం. విణ. సిద్ధించినది: చూ, సిద్ధము. 3.

నిష్పాద్యము. సం. విణ. సిద్ధింపఁదగినది: చూ, [సిద్ధము. 3.

నిష్పావము. సం. వి. అ. పుం. 1. అనుములు: చూ, ధాన్యము; 2. చేటగాలి: చూ, వాయువు; 3: చూ, పవనము. 3; 4. పెసలు లోనగువాని పొట్టు: చూ, బరడు; 5. పొల్లు: చూ, సస్యము. 1; విణ. 6: చూ, స్థిరము.

నిష్పిష్టము. సం. విణ. చేక్కఁగానూఱఁబడినది: చూ, మర్దితము.

నిష్పేషణము. సం.వి.అ.న. చేక్కఁగానూఱుట.

నిష్ప్రభము. సం. వి. అ. వ. కాంతిలేని దివా చంద్రాదులు: చూ, అరోకము.

నిష్ప్రయోజకుఁడు. సం. విణ: చూ, వ్రాజె.

నిష్ప్రయోజనము. సం. విణ: చూ, వ్యర్థము.

నిష్ప్రవాణి. సం. విణ. ఇ. క్రొత్తది (బట్ట): చూ, వస్త్రము.

నిష్ఫలము. సం. విణ. ఫలములేనిది: అతిముక్తకము, అసంగతము, అసంబంధము, అసంబద్ధము, వలాలము.

నిష్షమము. సం. అవ్య. నిదింపఁదగినవానియందు వర్తించును: దుష్షమము.

నిస్. సం.ఉప. ఇది 'నిర్' యొక్క రూపమునే పొందును.

నిస్గణములు. అం."య-ర-త-భ-జ-స-న-మ": చూ, అష్టగణలక్షణము.

నిసర్గము. సం. వి. అ. పుం. 1: చూ, స్వభావము; 2. కలిగించుట; 3: చూ, వితరణము.

నిసి. వై. వి.=నిశా-నిశీథ: చూ, నిశీథము. 1-2.

నిసింబా. వా. విణ. తెలియకుండునటుల కలిపి వ్రాసినది. "నిసింబావ్రాంత."

నిసివెలుఁగు. వ్య. వి: చూ, నిశాకరుఁడు.

నిసుంభితము. అం: చూ, కరణములు.

నిసుఁగు. వై. వి.=శిశుకః-శిశు. రూ-నిసువు. 1. పక్షిలోనగువాని సంతతి: చూ, శిశువు; 2. స్తనపాయి. అచ్చ. యు, కాం. 146: చూ, శిశువు.

నిసువు. వై. వి.=——వై.——

నిసృష్టము. సం. విణ. 1. దాఁచఁబెట్టినది: చూ, రహస్యము; 2. మధ్యస్థము.

నిస్తంద్రము. సం. విణ. చొరవఁగలది.

నిస్తరణము. సం. వి. అ. న. 1. దాఁటుట: చూ, లంఘు; 2: చూ, వెడలఁబాటు; 3: చూ, వెరవు

నిస్తరించు. సం. స. క్రి. చేక్కఁగాదాఁటు: [చూ, లంఘించు. 1.

నిస్తర్హణము. సం. వి. అ. న: చూ, వధము.

నిస్తలము. సం. విణ. 1: చూ, వలితము. 3; 2: చూ, వృత్తము. 5.

నిస్తారకము. సం. విణ. నిస్తరింపఁజేయునది.

నిస్తారము. సం. వి. అ. పుం: చూ, నిస్తరణము.

నిస్తాలవ్యము. అం: చూ, శబ్దాలంకారములు.

నిస్తుషితము. సం. విణ. 1. చేుఁకనగా చేయఁబడినది; 2. పొట్టిపోఁగొట్టినది; 3. విడువఁబడినది: చూ, హీనము. 3.

నిస్త్రింశము. సం. వి. అ. పుం. 1. కత్తి: చూ, రిష్టి. 2; విణ. 2. కనికరములేనిది.

నిస్పందము. సం. వి. అ. పుం. మిక్కిలిచలనము: చూ, లోలము. [పేక్షము.

నిస్పృహము. సం. విణ. ఆశలేనిది: చూ, నిర

నిస్యందము. సం. వి. అ. పుం. కాఱుట.

నిస్రావము. సం. వి. అ. పుం. గంజి: చూ, వారుపుడు.

నిస్వనము. సం. వి. అ. పుం. రూ-నిస్వానము. ధ్వని: చూ, స్వరము. 2.

నిస్వానము. సం. వి అ. పుం.—పై.—

నిస్సంగుఁడు. సం. విణ. తనకుటుంబమును వర్జించి ఋషివలె సంచరించువాఁడు.

నిస్సంతతి. సం. విణ.=నిస్సంతు. సంతానము లేనిది: (తె. ప).—నిస్సంతు.

నిస్సంతు. వై. విణ.=నిస్సంతతి—పై.—

నిస్సంధి. సం. విణ: చూ, నిర్వహము.

నిస్సంపాతము. సం. వి. అ. పుం. అర్ధమరేయి: చూ, రాత్రి.

నిస్సత్తువ. వై. వి.=నిస్సత్త్వ. శక్తిలేమి: రూ-నిస్సత్తువు. (సం. ప).—అశక్తి, గ్లాని.

నిస్సత్తువు. వై. వి.=—పై.—

నిస్సత్త్వమగు. మి. అ. క్రి: అశక్తియగు. (తె. ప).—ఓటఱు-ఓటాఱు.

నిస్సరణము. సం. వి. అ. న. 1. ఇల్లులోనగువాని ముందటిభాగము: చూ, సదనము. 1; 2. చావు: చూ, మరణము; 3. ముక్తి: చూ, మోక్షము.1; 4: చూ, వెడలఁబాటు; 5: చూ, నెరవు.

నిస్సహాణము. వై. వి.=నిస్సాణ. రూ-నిస్సానము. 1. చర్మవాద్య విశేషము: చూ, వీణె; అం. 2: చూ, ఆనద్ధవాద్యములు.

నిస్సాకారము. వా. వి: చూ, నికారము. 4,

నిస్సాణము. సం.వి.అ.పుం.=:చూ,నిస్సహాణము.

నిస్సానము. సం. వి. అ. పుం.=—పై—

నిస్సార. సం. వి. ఆ. స్త్రీ. అరఁటి *: చూ, రంభ. 2.

నిస్సారకము. అం: చూ, జన్యతాళములు. [2

నిస్సారము. సం.విణ.సారములేనిది:చూ,బెండు.

నిస్సారుఁడు. సం. విణ: చూ, అబలుఁడు. 1.

నిస్స్వకుఁడు. సం. విణ: చూ, బీదవాఁడు.

నిస్స్వుఁడు. సం. విణ. —పై.—

నిహంత. సం. విణ. (ఋ. ఈ. ఋ) చంపువాఁడు: చూ, హింసకుఁడు.

నిహాక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-నిహాక.

నిహతము. సం. వి. అ. న. 1: చూ, హెచ్చవేఁత; పుం. 2. అనుదాత్తస్వరము: చూ, స్వరము. 2. (చూ, అనుదాత్తము); విణ. 3. చంపఁబడినది: చూ, సూదితము; 4. గుణింపఁబడినది: గుణితము.

నిహతి. సం. వి. ఇ. స్త్రీ. చావు:చూ, మరణము.

నిహననము. సం. వి. అ. న. చంపుట: చూ, వధము.

నిహాక. సం. వి. ఆ. స్త్రీ. రూ-నిహక. 1. ఉడుము: చూ, బిలేశయ; 2. నీటియుడుము: చూ, బిలేశయ. [మంచు: చూ, హిమము.

నిహారము. సం. వి. అ. పుం. రూ-నీహారము.

నిహింసనము. సం. వి. అ. న: చూ, నిహననము.

నిహితము. సం. విణ. ఉంచఁబడినది: చూ, వ్యూఢము. 2.

నిహీనతానములు. అం. చాతుర్మాస్యము, సంస్థ, శస్త్రశ్లోకము, చతుర్దశి, సౌత్రామణి, చిత్ర, ఉద్భిత్తు (7): చూ, శుద్ధతానములు.

నిహీనుఁడు. సం. విణ: చూ, హీనుఁడు.

నిహ్నవము. సం. వి. అ. పుం. 1: అవిశ్వాసము. (తె. ప).— అపనమ్మకము- అపనమ్మిక; 2. కపటము: చూ, వ్యాజము. 1; 3: చూ, వహేలనము; 4. దాఁపఱికము: చూ, బందు; 5. నమ్మిక: చూ, విశ్వాసము; 6. మఱుఁగుమాట: చూ, శబ్దము. 2.

నిహ్నవించు. సం. స. క్రి: చూ, మఱుఁగుపెట్టు.

నిహ్నుతి. సం. వి. ఇ. స్త్రీ.మఱుఁగుపఱచుట: చూ, నిహ్నవము. 4.

## నీ

నీ. దే. స. 1. నీవు అనుదానికి ప్రాతిపదికము; 2. సంబంధార్థమందు యుష్మచ్ఛబ్దమునకుం గల ప్రాతిపదికము; 3: చూ, నా. (2).

నీఁగు. దే. స. క్రి: చూ, నివర్తించు. భార. ఆర. 5, ఆ. 289.

నీఁడు. వై. వి. కమ్మవాఁడిరుదుకే[?]రు. [1.

నీకాయ్యము. సం.వి.అ.పుం.ఇల్లు:చూ,సదనము.

నీకాశము. సం. వి. అ. పుం. 1. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 2. నిశ్చయము: చూ, సత్యము: 1; విశే. 3. తుల్యము: చూ, సమానము. 2.

నీకులోఁబడితిని. అం: చూ, చిహ్నములు.

నీకేతనము. సం.వి.అ. న: చూ,రూ-నికేతనము.

నీగపోగిస. వై. వి: చూ, బాలక్రీడ.

నీచపాత్రిలు. అం. విటచేటీపరిష్కృతులు నీచపాత్రిలు. (చూ, సూచ్యము.) [జౌగా.

నీచమిత్రిపురుషసంబుద్ధి. అం. ఓరి-ఓరీ, జార-

నీచము. సం. విశే. తక్కువైనది:చూ, వెలితి.2.

నీచమిత్రిసంబోధన. అం. ఓసి-ఓసీ.

నీచాఃకలహమిచ్ఛంతిసంధిమిచ్ఛంతిసాధవః.లో. నీచులు జగడముంగోరుదురు. యోగ్యులు కలయికంగోరుదురు. "ఉదా.—మా చేతనయినంతదనుకం గలుపుకోలుతనంబున కడంగుదము. "నీచాఃకలహమిచ్ఛంతి సంధిమిచ్ఛంతి సాధవ" యని ధర్మజ్ఞులు వచింతురుగాదె." (నీతిచంద్రిక). [మొ.

నీచార్థకములు. అం. చీ, సీ, ఇస్సిరో, గాఁడు.

నీచుఁడు. సం. విశే.=నీచే. 1: చూ, హీనుఁడు; 2: చూ, వామనుఁడు.

నీచే. వై. వి.=నీచ. 1. ధూర్తుఁడు: చూ, వ్యామఁడు. 2; 2. అధముఁడు: చూ, హీనుఁడు.

నీచేతనము. వై. వి.=నీచత్వ. 1: లేఁతనములు చేతనము, గట్టితనము, టవళి; 2. అధమత్వము. [ణి: చూ, పక్షి. 1.

నీటికానుపు. ద్వా. వి. అగ్ని. అష్ట. బాల,కాం.

నీటికుప్ప. ద్వా. వి. 1: చూ, సముద్రము. కను. 5, ఆ. 38; వా. 2. జలమయము: చూ, పల్లము. [చూ, మత్స్యము. 1.

నీటికమ్మకపురుగు. ద్వా. వి. క్షుద్రజలచరము:

నీటికూర. వై. వి: చూ, పద్మము. 1.

నీటికెమ్మెకుప్పుట్టువు. ద్వా. వి. చేఁప. వేం, ఆం. 71: చూ, మత్స్యము. 1.

నీటిచెంబు. ద్వా. వి. నీరుగలచెంబు: చూ, పాత్రము. 6. [బుక్షరము.

నీటిచాలు. ద్వా. వి దార. (సం. ప.)— ధార,

నీటిచోాలి. ద్వా. వి. విష్వ: చూ, పక్షి. 1.

నీటితాత. వై. వి: చూ, వాయువు.

నీటితాలుపు. ద్వా. వి: చూ, మేఘము. 1.

నీటితొట్టి. ద్వా. వి: చూ, లట్టు. 1. [సు.1.

నీటిదయ్యము. వై.వి.జలగ్రహము: చూ, మత్స్య

నీటిపాఁచి. వై. వి. ఆకాశమూలి*; చూ, తృణము. 1. [1; 2: చూ, నీటియిక్క.

నీటిపుట్టుగు. ద్వా. వి. 1. తామర: చూ, పద్మము.

నీటిబిడ్డఁడు. ద్వా. వి: చూ, నీటిచోాలి.

నీటిబొట్టు. వై. వి: చూ, బొట్టు. 6.

నీటిమూట. వై. వి: చూ, నీరుముడియ.

నీటిమోపరి. దే. వి: చూ, నీటితాలుపు.

నీటియాట. ద్వా. వి. జలక్రీడ: చూ,విలాసము.1.

నీటియావు. ద్వా. వి. ఉసిరిక: చూ, ధేనువు (నీటిఆవు అనియు) [ము. 1.

నీటియిక్క. ద్వా. వి. కౌస్తుభమణి: చూ, రత్న

నీటిరాసి. వై. వి: చూ, నీటికుప్ప.

నీటిరిక్క. వై. వి. పూర్వాషాఢ, తొలునీటి రిక్క: చూ, రిక్క.(నీరురిక్క)

నీటిరిక్క—నెల. ద్వ. వి. ఆషాఢము: చూ, మాసము.1. [2: చూ, సముద్రము.

నీటిఱేఁడు. ద్వ. వి. 1: చూ, వరుణుఁడు;

నీటిఱేనిరిక్క. ద్వ. వి. శతభిషము, నూఱుచుక్కలపోగు. రూ-నీళ్లఱేనిరిక్క: చూ, రిక్క. [లఘు.

నీటిలము. సం. వి. అ. పుం, న: చూ, రూ-నిటలము.

నీటివంగ. వై. వి.=: చూ, రూ-నీరువంగ*.

నీటివ్రాలు. ద్వ. వి. 1 అసత్యము: చూ, వితథము; 2. నశ్వరము: చూ, భంగురము. 1; జా. 3. నిలిచియుండనిది. "మనయత్నంబులన్నియు నీటివ్రాలగును." (నీతిచంద్రిక-విగ్రహము.) [మత్స్యము. 1.

నీటేఁగ. ద్వ. వి. క్షుద్ర జలచరము: చూ,

నీటు. దే. వి. 1. శృంగారగర్వము: చూ, హంకారము; 2: చూ, విలాసము. 2; 3. కైసేఁత: చూ, భూషణము. 2.

నీటుకత్తియ. ద్వ. విశే. నీటుగలది: చూ, స్త్రీ.

నీటుకాఁడు. దే. విశే: చూ, సౌందర్యవంతుఁడు.

నీడ. దే.వి. 1: చూ, ప్రతిబింబము.1; 2. ఛాయ: చూ, వెలుతురు. 1; 3. ఎండలేమి; 4: చూ, రక్షకము. "తోడునీడ".

నీడము. సం. వి. అ. న. 1. చోటు: చూ, జ్ఞానము. 1; పుం, న. 2. పక్షిగూఁడు: చూ, సదనము. 1.

నీడోద్భవము. సం. వి. అ. పుం: చూ, పక్షి.

నీతకము. వై. వి.=నియత. రూ-నీతము. నియమము: చూ, బైసి. 1.

నీతము. సం. వి. అ. న. 1. ధనము: చూ, విత్తము. 1; 2. ధాన్యము: చూ, స్తంబకరి; విశే. 3. పొందింపఁబడినది; 4. శిక్షింపఁబడినది: చూ, వినీతము; 5. తేఁబడినది: ఆనీతము; వై. వి. (1)=నియత. శశాం. 3, ఆ. 69: చూ, నీతకము.

నీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. న్యాయము: చూ, సత్యము. 1; 2. పొందించుట; పా. 3. దీనికి ఉపమానము.— చాణక్యుఁడు.

నీతిశాస్త్రము. అం. (దీనిని చాణక్యుఁడువ్రాసెను.): చూ, విద్యలు.

నీనుదుటనే పొద్దుపొడిచెనా. జా. అంతయు నీకే తెలియునా? "కానిమ్ము. వేగిరింపకు! నీనుదుటనెఁ బొద్దువొడిచినే." (కళాపూర్ణోదయము.)

నీపము. సం. వి. అ. పుం. 1. కడిమి*: చూ, హలిప్రియము; 2. నీరుకడిమి*: చూ, హలిప్రియము; 3. ముంకెన*: చూ, రక్తకము; 4. నల్లయిరుగుడు*. చూ, శింశుప.

నీరంధ్రము. సం. వి. అ. న. 1. ఆకాశము: చూ, వ్యోమము. 1; విశే. 2. సందులేనిది.

నీరకము. సం. వి. అ. న. బేగడ: చూ, శుభ్రము.1.

నీరక్షీరము. అం: చూ, జాతస్మరాలింగనములు (చూ, ఆలింగనములు. 2.)

నీరజనము. సం. వి. అ. న.=నివ్వాళి. రూ-నీరాజనము: చూ, హారతి.

నీరజము. సం. వి. అ న. 1. తామర. చూ, పద్మము. 1; 2: చూ, ముత్తెము; 3. చెంగల్వకోష్టు: చూ, పారిభావ్యము; విశే. 4. నీటఁబుట్టినది.

నీరదము. సం. వి. అ. పుం. 1. మబ్బు: చూ, మేఘము. 1; 2. తుంగ*: చూ, హరిత. (తృణము. 1.)

నీరధి. సం. వి. ఇ. పుం: చూ, సముద్రము.

నీరనీరన్యాయము. పా. నీరునునీరునుగలిసినయెడల విడఁదీయుట యసాధ్యమనురీతి.

నీరము. సం. వి. అ. న.=నీరు: చూ, సలిలము. (నీరశబ్దమునకు సంబంధించినశబ్దములు.— నీరకాకము, నీరధృతి, నీరపిప్పలి, నీరబిడాల, నీరబుద్బుద, నీరమానుష, నీరవర్తిక, నీరవార్తాక, నీరశుచి ఇత్యాదులూహ్యంబులు.)

నీరసము. సం. వి. అ. పుం. 1. దానిమ్మ *: చూ, రక్తబీజకము; వా. 2. శక్తిలేమి; విణ. 3. రసములేనిది: చూ, విరసము. 1.
నీరాకు. ద్వ. వి. పాఁచి: చూ, శైవలము.
నీరాఖువు. సం. వి. ఉ. పుం: చూ, నీరుపిల్లి.
నీరాజనము. సం. వి. అ. న.= చూ, రూ-నీరజనము.
నీరాట. ద్వ. వి. రూ-నీరాటము. 1: చూ, స్నానము; 2. జలక్రీడ: చూ, విలాసము. 1.
నీరాటము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-నీరాట. 1; 2: చూ, రూ-నీరాట. 2; 3. నీటి యందు చరించెడిజంతువు: చూ, మత్స్యము. 1.
నీరాటరేవు. ద్వ. వి. (రూ-నీలాటిరేవు-నీళ్లాటరేవు.) స్నానముచేయురేవు: చూ, సరస్సు. 1.
నీరాడు. ద్వ. వి. 1. కూరాటిలో పోసెడు వేన్నీళ్ళు; అ. క్రి. 2: చూ, స్నానమాడు.
నీరామని. ద్వ. వి. వర్షఋతువు: చూ, మాసద్వయము. [నీరార్చు.
నీరారుచు. దే. ప్రే. నీరాడఁజేయు: రూ-
నీరార్చు. దే. ప్రే.—పై.—
నీరింకు. ద్వ. వి. ఎండు: చూ, మిడుకు. 8.
నీరిజ. దే. వి. ఒకఆడవిచెట్టు: చూ, వృక్షము.
నీరిప్ప. ద్వ. వి: చూ, మధూకము.*.
నీరు. వై. వి.=నీరమ్. 1. జలము: చూ, సలిలము; 2. కన్నీరు. భాగ. 1, స్కం. 430: చూ, సలిలము; 3. ఉచ్చ: చూ, మూత్రము; విణ. 4: చూ, స్వల్పము. [చూ, సర్పము.
నీరుకట్టియ. వై. వి. రూ-నీరుకట్టె-నీర్కట్టె:
నీరుకట్టు. ద్వ. వి. 1. అశ్మరి: చూ, మూత్రకృఛ్రము; అ. క్రి. 2: చూ, పాతించు.
నీరుకట్టుతెవులు. ద్వ. వి: చూ, నీరుకట్టు. 1.
నీరుకట్టె. వై. వి: చూ, రూ-నీరుకట్టియ.
నీరుకడిమి. ద్వ. వి. ధారాకదంబము *: చూ, హాలిప్రియము. [యసము. 1.
నీరుకాకి. ద్వ. వి.=నీరకాక. మద్గువు: చూ, వా
నీరుకాయ. ద్వ. వి. నీరుబుడ్డ: చూ, బుద్బుదము. 1.
నీరుకాయవాఁడు. ద్వ. వి: నీరుపాప, నీరుమానిసి. (సం. ప).-కృషకుఁడు. (చూ, మనుష్యుఁడు.)
నీరుకాయ. ద్వ వి: చూ, సంపంగకము.
నీరుకావి. దే. వి. రూ-నీర్కావి. కొంచెము ఎఱుపు: చూ, వర్ణము. 6.
నీరుకాపులు. దే. వి. బ: చూ, ధాన్యము.
నీరుకాళ్లు. ద్వ. వి. బ. కోణాకారితవర్ణములైన యూర్ధ్వయసంఖ్యలయందుఁ దోఁచెడు సూర్య కిరణములు (ఇది వర్ష సూచకము): చూ, హాయనము 2. [ము.
నీరుకుక్క. వై. వి. జలశునకము: చూ, శునక
నీరుకుప్ప. ద్వ వి: చూ, రూ-నీటికుప్ప.
నీరుకోతి. ద్వ. వి. శింశుమారము: చూ, వానరము.
నీరుకోడి. ద్వ. వి. జలకుక్కుటము: చూ, పుంజో.
నీరుగండి. ద్వ. వి. తూముకాలువ: చూ, వాహసము. 2. [లము.
నీరుగన్నేరు. ద్వ. వి. ఇలసము*: చూ, హింజ
నీరుగవిసియున్న నిప్పుఁబోలె. లో. "ఆ. మంచు మఱుఁగువడిన మార్తాండుఁడునుబోలె, నీరు గవిసియున్న నిప్పుఁబోలె." భార. విరా. 1. ఆ. 228.
నీరుగుట్టు. ద్వ. వి. ఝుషిప్రిజలచరము: చూ, మత్స్యము. 1.
నీరుగొబ్బి. ద్వ. వి: చూ, మొగలీరు*.
నీరుగొలిమిడి. ద్వ. వి: చూ, పద్మము. 1.
నీరుచిచ్చు. వై. వి.=నీరకుచి. రూ=నీర్చిచ్చు. బడబాగ్ని: చూ, వహ్ని. 1.
నీరుచిట్టి. వై. వి: రూ-నీరుచిట్టె, చెలిమిడి. (సం. ప).—జలతండులీయము. *
నీరుచిట్టె. వై. వి. —పై.— [సునిషణ్ణకము.
నీరుచెంచేలి. ద్వ. వి. ఒకానొకచెంచేలి *: చూ,
నీరుచేల్ల. ద్వ. వి: చూ, నీరుమజ్జిగ.

నీరుచుఱుకు. ద్వ్య. వి. ఉచ్చవెలువరించేటలో
కలుగుమంట: చూ, మూత్రకృచ్ఛ్రము.
నీరుటెంకి. ద్వ్య. వి: చూ, సరస్సు. 1.
నీరుడి. ద్వ్య. వి (నీరు + ఊడు) ఉచ్చఅధికము
గా దిగు రోగము:చూ, మూత్రకృచ్ఛ్రము.
నీరుడుము. ద్వ్య. వి: చూ, బిలేశయ.
నీరుతాలుపు. ద్వ్య. వి. మబ్బు. అచ్చ. అ, కాం.
188: చూ, మేఘము. 1. [కాం. 21.
నీరుతిట్ట. ద్వ్య. వి: చూ, సముద్రము. అచ్చ. అ,
నీరుతిత్తి. వై. వి.=నీరదృతి. ఉచ్చబుడ్డ: చూ,
మూత్రకోశము.
నీరుతుట్రి. ద్వ్య. వి: చూ, నీరుకట్టియ.
నీరుతుమికి. ద్వ్య. వి: చూ, స్ఫూర్జకము.*
నీరుతోఁటకూర. ద్వ్య. వి: చూ, మారిషము*.
నీరుదొత్త. ద్వ్య. వి: చూ, నీరుతుట్రి.
నీరుదోమ. ద్వ్య. వి. జలమశకము:చూ, మశకము.
నీరుద్రిమ్మరి. ద్వ్య. వి. జలజంతువు. అచ్చ. యు.
కాం. 3: చూ, మత్స్యము. 1.
నీరుపంది. ద్వ్య. వి. జలసూకరము: చూ, సూక
రము.
నీరుపట్టు. ద్వ్య. అ. క్రి: చూ, నీరువిడుచు. 1.
నీరుపట్టుదోమ. ద్వ్య. వి: చూ, నీరుదోమ.
నీరుపదును. దే. వి. కొద్దిపదును: చూ, స్తేమము.
నీరుపాది. ద్వ్య. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.
నీరుపాప. ద్వ్య. వి. 1. నిప్పు; చూ, వహ్ని. 1;
2. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1;
3: చూ, నీరుకాయవాఁడు.
నీరుపాపర. ద్వ్య. వి: చూ, నీరుపాప. 2.
నీరుపాము. ద్వ్య. వి: చూ, నీరుకట్టియ.
నీరుపాయసము. ద్వ్య.వి.జవ్వనము:చూ,వయస్సు.1.
నీరుపాటించు. ద్వ్య. అ. క్రి: చూ, నీరుకట్టు. 2.
నీరుపిప్పలి. వై. వి.=నీరపిప్పలి*: చూ, శకులా
దని. 2.
నీరుపిల్లి. వై. వి.=నీరబిడాల: చూ,మత్స్యము.1.

నీరుపుట్టువ. ద్వ్య. వి. 1. శంఖము. అచ్చ. బాల,
కాం. 3: చూ, సంకు. 1; 2. తామర: చూ,
పద్మము. 1; 3: చూ, నీటియిక్క.
నీరుపుట్టువు. ద్వ్య. వి. 1:చూ,రూ-నీరుపుట్టువ.1;
2:చూ,రూ-నీరుపుట్టువ.2;3: చూ,రూ-నీరుపు
ట్టువ. 3; 4. ఉచ్చైశ్శ్రవము:చూ, హయము;
5. నిప్పు: చూ, వహ్ని. 1; 6: చూ, హి
మాంశువు; 7. ఐరావతము: చూ, హస్తి.
నీరుపెట్టు. వా. అ. క్రి: చూ, నీరుకట్టు. 5.
నీరుపోసికొను. ద్వ్య. స. క్రి. 1: చూ, స్నాన
మాడు; 2: చూ, నీరుమోసికొను.
నీరుప్రిబ్బ. ద్వ్య. వి. రూ-నీరుప్రిబ్బలి *: చూ,
విదులము.
నీరుప్రిబ్బలి. ద్వ్య. వి. —పై.— [యు
నీరుబుగడ. వై. వి.=నీరుబుద్బుద: చూ, నీరుకా
నీరుబుగ్గ. వై. వి.=—పై.—
నీరుబుడ్డ. వై. వి.=—పై— [దారకము.
నీరుబొద్ది. ద్వ్య. వి. ఒకరకముబొద్ది *:చూ, వృద్ధ
నీరుమజ్జిగ. వై. వి.=నీరమార్జికా. మూఁడుపాళ్లు
నీళ్లుగలసిన మజ్జిగ: చూ, మజ్జిగ.
నీరుమానిసి. వై. వి.=నీరమానుష: చూ, నీరు
కాయవాఁడు.
నీరుముంపు. ద్వ్య.విణ. కీనీరునేల: చూ,భూమి.1.
నీరుముట్టు. ద్వ్య. వి. 1. ఉచ్చ: చూ,మూత్రము;
అ. క్రి. 2. నీరుముట్టుకొను; వా. 3. ఉచ్చ
వెడలించు: నీరుముట్టుకొను.
నీరుముట్టుకొను. ద్వ్య. అ. క్రి. —పై—
నీరుముడియ. ద్వ్య. వి: నీరుమూట. (సం.ప.)—
కమూతము.
నీరుమోపరి. ద్వ్య. వి. 1. కడవ:చూ, భాండము.
3; 2. బిందె:చూ, పాత్రము. 6; 3. మబ్బు:
చూ, మేఘము. 1; విణ. 4. నీరుమోచేనది.
నీరుమోరు. వై. వి.=: చూ, నీరుమజ్జిగ.

నీరుమోసికొను. ద్వ. స. క్రి. గర్భనిర్ఘరించు: నీరుపోసికొను.

నీరురాసి. వై. వి: చూ, సముద్రము.

నీరురిక్క. వై. వి. పూర్వాషాఢ, తొలుసెట్టిరిక్క: చూ, రిక్క. (సెట్టిరిక్క)

నీరుల్లి. ద్వ. వి. ఎఱ్ఱగడ్డ*: చూ, పలాండువు.

నీరువంగ. వై. వి.=నీరవార్తాక*: చూ, వంగ.

నీరువట్టివేరు. ద్వ.వి. లామజ్జకము:చూ,వట్టివేరు.

నీరువట్టు. ద్వ. వి. 1: చూ, పిపాస; అ. క్రి. 2. దప్పికొను. భార. ఆర. 3, ఆ. 202:చూ, దూపటిలు. 1.

నీరువత్తిగ. వై. వి.=నీరవర్తిక: చూ, భక్ష్యము.

నీరువరి. వై. వి.=నీవార (దేశ్యమని శ. ర.) నీవారతృణము: చూ, హరిత; 2. నీవారధాన్యము: చూ, స్తంబకరి. (సస్యము.)

నీరువామి. ద్వ. వి: చూ, సముద్రము. అచ్చ. కిష్కిం, కాం. 64.

నీరువిడుచు. ద్వ. అ. క్రి. 1: చూ, నీరువట్టు; 2. నీరువదలు; 3: చూ, వెల్వెలఁబాఱు.

నీరూరు. ద్వ. అ. క్రి: చూ, స్రవించు.

నీరెండ ద్వ. వి: చూ, ఈరెండ.

నీరెత్తువంగ. ద్వ. వి: చూ, నీరువంగ.*

నీరెన. వా. వి: చూ, నీరుగట్టు.

నీరేనుఁగు. ద్వ. వి. నీటిగజము: చూ, హస్తి.

నీరొట్టియ. ద్వ. వి. రూ- నీరొట్టు- నీరొట్టె: చూ, భక్ష్యము.

నీరొట్టు. ద్వ. వి. —పై—

నీరొట్టె. ద్వ. వి. —పై— [ఆం. 75.

నీర్కట్టె. వై. వి:చూ, రూ-నీరుకట్టియ. వేం,

నీర్కావి. దే. వి: చూ, రూ-నీరుకావి.

నీర్చవి. వా. వి: చూ, నీరెన.

నీర్చిచ్చు. వై. వి.=: చూ, రూ-నీరుచిచ్చు.

నీర్చిచ్చుకాఁడు. ద్వ. వి. ఒకానొక టిట్టిభము: చూ, లకుముకి.

నీర్పట్టు. ద్వ. వి:చూ, రూ-నీరుపట్టు. (దప్పికి. —పాండు. 5, ఆ. 168.)

నీర్వామి. ద్వ. వి: చూ, రూ-నీరువామి.అచ్చ. కిష్కిం, కాం. 31.

నీలు. దే. వి: చూ, రూ-నెగడు.

నీలంగువు. సం. వి. ఉ. స్త్రీ. 1. ఈఁగ: చూ, మక్షిక; పుం. 2. నక్క: చూ, సృగాలము; 3. రూ-నీలాంగువు: చూ, పురుగు.

నీలఁడు. వై. వి. నల్లగుఱ్ఱము: చూ, హయము.

నీలకంఠము. సం. వి. అ. న. 1: చూ, ముల్లంగి*; పుం. 2. నెమలి: చూ, మయూరము; 3. ఊరఁబిచ్చుక: చూ, పిచ్చుక; 4. బంగారు పిచ్చుక: చూ, పిచ్చుక; 6. పాము: చూ, సర్పము.

నీలకంఠుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

నీలకము. సం. వి. అ. పుం. నల్లకోఁతి: చూ, వానరము.

నీలగంధి. సం. వి. ఇ. పుం. ఒకరకము మాణిక్యము (ఇది తుంబురమునఁబుట్టినది. నల్లడాలుగలది. అధమజాతిరత్నము: (చూ, మాణిక్యము): చూ, రత్నము. 1.

నీలఝింటి. సం. వి. ఈ. స్త్రీ. నల్లగోరంట*: చూ, మహాసహ.

నీలదూర్వ. సం. వి. ఆ. స్త్రీ: చూ, నల్లగొలిమిడి*. [ధేనువు.

నీలధేనువు. సం. వి. ఉ. స్త్రీ. నల్లనిఆవు: చూ,

నీలపునర్నవ. సం. వి. ఆ. స్త్రీ. గలిజేరు. * చూ, వర్షకేతువు.

నీలపుష్పము. సం. వి. అ. న. నల్లగింటెన * చూ, విష్ణుక్రాంత.

నీలపుష్పి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

నీలమణి. సం. వి. ఇ. స్త్రీ. ఇంద్రనీలమణి: చూ, రత్నము. 1.

నీలము. సం. వి. అ. న. 1. నల్లకాయి: చూ

రాయి; 2.=నీలి*: చూ, రంజని; పుం.3.=నల్ల. నలుపు: చూ, వర్ణము. 6; 4. ఒకానొక కొండ: చూ, పర్వతము; 5. ఒకనిధి: చూ, నిధులు; విశే. 6. నల్లనిది: చూ, వర్ణము. 6.

నీలలోహితుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు. "నీలలోహితప్రాజ"

నీలవర్ణి. అం: చూ, అనువర్ణములు.

నీలసరస్వతి. సం. వి. ఈ. స్త్రీ. బౌద్ధదేవి: చూ, స్వాహా. 2. [గువు. 3.

నీలాంగువు. సం. వి. ఉ. పుం: చూ, రూ-నీలం

నీలాంజనము. సం. వి. అ. న. 1. కాటుకరాయి: చూ, సౌవీరము. 2; అం. 2: చూ, అంజనములు.

నీలాంబరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బలరాముఁడు; 2: చూ, సోఁకులఱేఁడు; 3. శని: చూ, రాహువు. 2.

నీలాంబుజన్మము. సం.వి. అ.న: చూ, నీలాబ్జము*

నీలాగ్రికర్ణి. అం: చూ, చిత్రివర్ణములు.

నీలాటిరేవు. ద్వ. వి: చూ, రూ-నీరాటరేవు.

నీలాబ్జము. సం. వి. అ. న. నల్లకలువ: చూ, పద్మము. 1. [పుతట్ట.

నీలాలి. ద్వ. వి. రెండుముఖముల దీపారాత్రిక

నీలాశ్వము. సం. వి. అ. పుం: చూ, నీలఁడు.

నీలి. సం. వి ఈ. స్త్రీ. 1. నల్లగోరంట *: చూ, మహాసహ; 2.=నీలి*: చూ, రంజని; 2: చూ, అంకుశము; వై. వి. (1).=నీలిని*: చూ, నీలి. 2; (2) నల్లనిబట్ట. నల్లమాలు (అనికొందఱు): చూ, వస్త్రము; విశే. (3) =నీల. నల్లనిది. హరిశ్చ. 2, ఆ. 8: చూ, వర్ణము. 6; (4) గాగడముగలది. పాండు. 3, ఆ. 71.

నీలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లవావిలి*: చూ, వావిలి; 2. పాచిఁతీఁగె*: చూ, శైవలము.

నీలిగోతాము. అం: చూ, మల్లశాస్త్రము.

నీలిని. సం. వి. ఈ. స్త్రీ.=నీలి: చూ, నీలి.2,(1).

నీలిమ. సం. వి. న్. పుం. రూ-నీలిమము. నలుపు: చూ, వర్ణము. 6. [నవస్తువు.

నీలిమందు. ద్వ. వి. నీలిమొక్కలు వండిచేసి

నీలిమబ్బు. ద్వ. వి. వేఁటసాధనము.

నీలిరాగము. సం. వి. అ. పుం. బయటికి విశేషముగాకనఁబడక లోపల నెప్పటికినివీడకుండెడుగాఢానురాగము. (చూ, పూర్వరాగము).

నీలుఁడు. సం. వి. అ. పుం.1. ఒకానొక కోఁతి: చూ, వానరము; 2. పూర్వజైన విశేషము: చూ, బుద్ధుఁడు. 1.

నీలుగు. దే. వి. రూ-నీల్గు. 1. గాత్రివినామము; అ. క్రి. రూ-నీల్గు 2: చూ, రూ-నిలుగు. 2; 3: చూ, మరణించు.

నీలోత్పలము. సం. వి.అ. న: చూ, నీలాబ్జము*

నీలోత్పలవర్ణి. అం: చూ, అనువర్ణములు.

నీలోత్పలి. సం. వి. ఇ. పుం. 1: చూ, నీలుఁడు. 2; అం. 2: చూ, భాషాంగములు.

నీల్గు. దే. వి, అ. క్రి: చూ, రూ-నీలుగు.

నీవరి. వై. వి.=నీవార: చూ, రూ-నివ్వరి.

నీవాకము. సం. వి. అ. పుం: చూ, రూ-నివాకము.

నీవారము. సం. వి. అ. పుం=: చూ, నీవరి.

నీవి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, సంచిమొదలు; 2: చూ, పలపుకీలు; 3: చూ, బంధనాలయము; 4. పందెపుసొమ్ము.

నీవీబంధము. సం. వి. అ. న: చూ, నీవి. 2.

నీవు. దే. వి. రూ-ఈవు. 1. ఎదుటవినువాఁడు; 2.నీశబ్దమునకుప్రథమైకవచనము: చూ, త్వమ్; 3. బ్రాహ్మణుని తిరస్కరించునపుడు పయోగించు శబ్దము: చూ, హుం.

నీవృత్తు. సం. వి. త్. పుం. రూ-నివృత్తు. 1. గ్రామము: చూ, సీమ. 1; 2. దేశము: చూ, సీమ. 1.

నీవ్రము. సం. వి. అ. న. 1. చూరు: చూ, వెలిసె; 2. ఒండికంటినడిమికమ్మి: చూ. ఒండికట్టు; 3: చూ, విపినము; 4. రేవతి: చూ, రిక్క.

నీశారము. సం. వి.అ.పుం: చూ, రూ-నిశారము.

నీహారము. సం. వి. అ. పుం: చూ, రూ- నిహారము. [తె: చూ, లక్ష్మి. 1.

నీళ సం. వి. ఆ. స్త్రీ. విష్ణుభార్యలలో నొక

నీళ్లగాఁడి. వా. వి: చూ, లట్టు. 1.

నీళ్లపాఁబుడు. వా. వి: చూ, వెల్లువ.

నీళ్లమ్మికొనునది. అం. దూతీచతుష్టయమునందలి మూఁడవదానిలోని పదియాఱింటిలో నొకటి: చూ, దూతీచతుష్టయము.

నీళ్లఱేఁడు. వా. వి: చూ, వరుణుఁడు. [రిక్క.

నీళ్లఱేనిరిక్క. ద్వి. వి: చూ, రూ- నీటిఱేని

నీళ్లవరుగు. ద్వ. వి. ఉప్పు: చూ, లవణము.

నీళ్ళాటబొద్దులు. వా.వి.బ.తొమ్మిదినెలలునిండిన పిదప ప్రసవమగు సమయమందలి సూచనలు.

నీళ్ళాటరేవు. ద్వి. వి: చూ, రూ-నీరాటరేవు.

నీళ్ళాడు. ద్వ. అ. క్రి. 1: చూ, ప్రసవించు. భార. శల్య. 2, ఆ. 160; 2: చూ, స్నానమాడు.

నీళ్ళునములుట. జా. మాంద్యము వహించుట. "నీవివి యన్నియు నీళ్లునమలక" (నీతిచంద్రిక - విగ్రహము)

## ను

ను. సం. అవ్య. 1.ప్రశ్నార్థకము: చూ, ప్రశ్నము; 2: చూ, యోచన; దే. అప. (1) నా శబ్దమునకు ప్రథమైకవచనమునందు వచ్చెడు ప్రత్యయము. "నేను"; (2) తఱచుగ అమహదర్థకశబ్దములకు ద్వితీయైకవచనమునందు వచ్చెడు ప్రత్యయము. "వనమును"; (3) క్రియలలో తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనమునందును, తద్ధర్మవర్తమాన భవిష్యద్వ్యతిరేకార్థకోత్తమ పురుషైకవచనములయందును వచ్చెడు ప్రత్యయము. "కొట్టును, కొట్టుదును, కొట్టుచున్నాను, కొట్టఁగలను, కొట్టను" మొ; అవ్య. (4) సముచ్చయార్థమును తెలుపును. (ఇది ఉకారేతరములమీఁద యువర్ణపూర్వకముగా వచ్చును. భార. ఆది. 1, ఆ. 12; అయువర్ణము ఒకానొకచో లోపించును. భార. సభా. 2,ఆ. 282; భార. భీష్మ. 1, ఆ. 31; వన.3, ఆ.173): చూ, సముచ్చయము: చూ, యు; (5) అవధారణార్థకము: చూ, సత్యము.1; (6) సహితార్థకము. స్వా. 1, ఆ. 72: చూ, సైతము; (7) వ్యతిరేకార్థద్యోతకమైన ప్రశ్నమునందు సహితార్థమును తెలుపును. హై. 1, ఆ. 85; (8) ఏమి, ఏన అను వానివలె వ్యతిరేకార్థద్యోతకమైన ప్రశ్నమునందువచ్చును. భార. ఉద్యో. 1, ఆ. 28; ఉద్యో. 4, ఆ. 285; (9) ఎటులు, ఎట్టు, ఎట్లు అనుశబ్దములు కడపటఁజేరినప్పుడు ఏవిధముచేతనైన అను నర్థమును తెలుపును. భార. అర. 1, ఆ. 49; (10) కొన్నిచోట్ల అర్థవిశేషములను తెలుపును. భార. ఆది. 1, ఆ. 14; (11) వ్యతిరేకక్రియలమీఁద వికల్పార్థమును తెలుపును. భార. ద్రో. 3, ఆ. 162; (12) పాదపూరణమందు అంతలోనగు శబ్దములమీఁద వచ్చును. (అంతఁయును, అందఱును, ఎప్పుడును, తద్దయును, నిచ్చలును, వాలాయమును, మఱియును, వెండియును మొ. "ఇవియేనునన్" అనుచో ఏనుశబ్దముమీఁదివియు పాదపూరణమునందువచ్చినదని యెఱుంగునది. ఇట్లు ఇతరస్థలములయందును తెలిసికొనవలయును. ఇది యెద్రుతమనఁబడు. దీని యుత్వమునకు తఱచుగ లోపంబగు.);

(13) "న" కారము ద్రుతము. (నకారమునకు ద్రుతమని పేరుండినను నిజమైన ద్రుతము 'ను' అను నక్షరమని యెఱుంగవలయును. ఈద్రుతము ప్రత్యయముతోఁ జేరివచ్చును. "తానుగుజ్జమును గొనెను"లు ఇందుండు 'ను' కారములు ప్రత్యయములు; "హరిచేతను,గిరిచేతను"ఇందుండు'ను'లు ఆగమములు; "రాముఁడును, లక్ష్మణుఁడును" ఇందుండు 'ను' లు సముచ్చయార్థమును దెలుపు నవ్యయములు. వీనిలో 'ను' లోపించినను దోషము లేదు, ఇట్టి 'ను' కారములు ద్రుతములగుఁ గాని చేను-పేను-మీను-బోను ఇత్యాది ప్రథమావిభక్తులయందుండు 'ను' కారములు గావు. "ఉన్నాను" ఇట్టిచోట్ల ద్రుతమునకు లోపములేదు ఇత్యాది; ద్రు. (14): చూ, ని. (2). ఆం, భా. తృ. 67.

నుంకు. దే. వి. పస్తు: చూ, లంకణము.

నుక్కటు. దే. వి. చలనము: చూ, లోలము.

నుగ్గాట. దే. వి. హింస. ఆం, పదా. నర. 115: చూ, వధము.

నుగ్గాడు. దే. స. క్రి. 1. చంపు. ఆం, భా.తృ. 123: చూ, సంహరించు; 2. ఖండించు:చూ, పెలగు.

నుగ్గు. దే. వి. 1. తునుక: చూ, శకలము. 4; 2: చూ, నురుము; బ. 3: చూ, పిడక; అ. క్రి. 4. నుగ్గగు, నలఁగు.లక్ష్మి. 4, ఆ. 114: చూ, సదమదమగు.

నుగ్గులువాఱు. దే. అ. క్రి: చూ, నుగ్గు. 4.

నుచ్చిళ్లు. దే. వి. బ: చూ, ఫేనము.

నుచ్చు. దే. వి. 1. గొఱ్ఱెల మేఁకల పెంటుక, స్వా. 3, ఆ. 60: చూ, మలము. 1; స. క్రి. 2. నుచ్చుపాఁతలుపెట్టు.

నుచ్చుపాఁత. ద్వ. వి. గొఱ్ఱెల మేఁకల చన్నులకుఁ జొట్టెడుగుడ్డ.

నుచ్చెన. వా. వి: చూ, మాడపట్టు.

నుజ్జు. దే. వి. క్షతినొందినది.

నుడి. దే. వి. (రూ-నుడికారము-నుడు-నుడుగు-నుడువు-నొడి-నొడికారము-నొడుగు-నొడువు)1: చూ, శబ్దము. 2; 2. వచనము: చూ, శబ్దము. 2; 3. చెడ్డపేరు: చూ, బన్నము. 2.

నుడికారము. దే. వి. 1. మాటచమత్కారము: రూ-నొడికారము; 2: చూ, రూ-నుడి. 1. ఆం, భా. ప్ర. 110.

నుడివోనలుఁగు. దే. వి. ముమ్మొనవాలు. ఆం, పదా. నుర. 12: చూ, బాణము. 1.

నుడు. దే. వి: చూ, రూ-నుడి. 1.

నుడుగు. దే.వి. 1.—పై—; స.క్రి. 2. చెప్పు: చూ, వచించు.

నుడుగుఱేఁడు. దే. వి: చూ, వేల్పుటొజ్జ.

నుడువరి. దే. విణ. 1. మాటలమారి: చూ, వక్త. 1; 2. చెప్పువాఁడు: చూ, వక్త. 1.

నుడువు: చూ, రూ-నుడుగు.

నుతము. సం. విణ. నుతింపఁబడినది: చూ, స్తుతము.

నుతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, స్తోత్రము.

నుతించు. సం. స. క్రి: చూ, స్తుతించు.

నుతిక. దే. వి: చూ, సమూహము.

నుత్తము. సం.విణ.త్రోయఁబడినది:చూ,విద్ధము.

నుదురు. వై. వి.=నిటల (దేశ్యమని శ. ర.) 1: చూ, లలాటము; పా. 2. దీనికి ఉపమానము.—అర్ధచంద్రుఁడు.

నును. దే. విణ. 1. వృత్తియందు నునుపు శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (వృత్తియందిది అల్పార్థకమునగును. ఉదా.— నునుఁజెక్కిలి, నునుసిగ్గు మొ) (హల్లుపరమగుచో కడపటి ఉకారము వికల్పముగలోపించును. (నున్బూది మొ.); ద్ర. 2. చార్థకము: చూ, ని. ఆం, భా. తృ. 67.

నునుపరి. దే.విం. నునుపుగలది: చూ, స్నిగ్ధము.2.

నునుపు. దే. వి. 1. నున్ననః: చూ, స్నిగ్ధము. 3; విం. 2. నున్ననిది: చూ, స్నిగ్ధము. 2.

నున్న. దే.వి. 1. నున్ననిఱవుక; విం. 2. నునుపైనది: చూ, స్నిగ్ధము. 2.

నున్నన. దే. వి.(రూ-నున్న-నునుపు-నున్నదనము): చూ, స్నిగ్ధము. 2.

నున్నము. దే. విం: చూ, నుత్తము.

నుయి. దే. వి. (రూ-నుయ్యి-నూయి-నూఁయి) చేఁదబావి. పాండు. 4, ఆ. 274: చూ, సగన్ను. 1.

నుయ్యి. దే. వి. —పై—

నురుఁగు. దే. వి.1.రూ-నురువు: చూ, నుచ్చిళ్లు. రాజ. 1.ఆ, 84; 2. గఱిలేనిశరము,సరుసు: చూ, బాణము. 1.

నురుఁగుదబ్బ. దే. వి: చూ, యకృత్తు. [గు. 1.

నురువు. దే. వి. రూ-నుర్వు: చూ, రూ-నురుఁ

నురువుడు. దే. వి. సస్యమంజరీ చూర్ణము:చూ, స్తంబకరి. [ప్రి. 154.

నుర్వు. దే. వి: చూ, రూ-నురువు. ఆం, భా.

నుఱిచివేయుడు. దే. స. క్రి. నాశముచేయు. రాఘ. 4, ఆ. 122: చూ, సరిపెట్టు.

నుఱిపిడి. దే. వి. (రూ-నూర్పిడి- నూర్పు-నూఱిపిడి-నూఱుపు.) ధాన్యాదికమునుకాళ్ల తోను దూడలతోను త్రొక్కి-నులుచేట. భార. ద్రో. 3, ఆ. 268: చూ, నూఱుపు.

నుఱుచే. దే. స. క్రి. (రూ-నుఱుపు-నూర్చు-నూఱుచే) ధాన్యాదికమును కాళ్లతోను దూడలతోను త్రొక్కి-నుఱుచే.

నుఱుపు. దే. స. క్రి. 1.—పై—; 2. చెంపు: చూ, సంహరించే; 3. పరిహరించే. ఆం, భా. కృ. 124: చూ, మొత్తు. 2.

నుఱుమాడు. దే. స. క్రి. 1:చూ, పొడిసేయు; 2.చెంపు. భార. కర్ణ.2,ఆ. 376: చూ, సంహరించే.

నుఱుము. దే. వి. 1: చూ, నురుము. భార. ఆది. 6, ఆ. 160; స. క్రి. 2: చూ, పొడిసేయు; 3: చూ, నుఱుమాడు. 2. [డు.

నుఱుముచేయు. ద్వి. స. క్రి: చూ, నుఱుమా

నులక. దే.వి.రూ-నుల్క. మంచేమల్లెడుగోఁగు, జనుము, వెంగలిలోనగువాని నారతోఁ పేనిన (త్రాడు) దారము: చూ, సూత్రము. 1.

నులి. దే. వి. 1. ప్రేగులలోనొప్పి; 2. చిక్కు. ప్రిభా. 2, ఆ. 42; కళా. 5, ఆ. 113:చూ, న్రిక్కు. 3; విం. 3: చూ, స్వల్పము. "నులివెచ్చ-నులివేఁడి."

నులించే. దే. ప్రే. నులియఁజేయు:రూ-నులుచే-నులుపు, నులివెట్టు.

నులికొమ్ములమెకము. ద్వ. వి. జింక. సాంబ. తిర్య. 4: చూ, హరిణము.1.

నులిగుల్ల. ద్వ. వి. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1. [తాపించే.

నులిగొను. దే. అ. క్రి. చిక్కుపడు: చూ, సం

నులితడ. దే. వి: చూ, మహాబలః*.

నులిపురుగు. ద్వ. వి. కడుపులోని సన్నని రొంపిడిక: చూ, పురుగు.

నులియు. దే. అ. క్రి. 1. ఏదైననొకటి తాఁకుటచే స్థానముతప్పి యిట్టట్టుతొలఁగు. భార. శల్య. 1, ఆ. 176; 2. పొడియగు: చూ, వలియు. [వసివాళ్లు.

నులివాళ్లు. దే.వి. బ. కొంచెమువాడుటలు:చూ,

నులివాళ్లువాడు. దే. అ. క్రి. కొంచెమువాడు.

నులివు. దే. వి. నులియుట. (ఉలివువంటిది)

నులివెచ్చ. దే. వి. మందోష్ణము: చూ, వేఁడిమి.

నులివెచ్చన. దే. వి. —పై—

నులివెట్టు. దే. స. క్రి: చూ, నులించే.

నులుచే. దే. ప్రే. —పై—

నులుపు. దే. క్రి: చూ, నులివెట్టు.

నులుము. దే. స. క్రి. 1. చంపు. ఆం, భా.తృ. 123: చూ, సంహరించు;2.తొడబుగ్గలోనగు వానికండ రెండువేళ్లతో అటునిటునొక్కి త్రిప్పు. కళా. 4, ఆ. 41: చూ, పడివేయు; 3. ఉన్మూలించు: చూ, భేదిల్లు.

నులుసు. దే. వి: న్యూనత: చూ, వెలితి. 2.

నుల్క. దే. వి: చూ, రూ-నులక.

నువు. దే. వి. (రూ-నువ్వు-నూ-నూవు) 1. సస్యవిశేషము: చూ, సస్యము. 1; బ. 2. తెలికలు: రా. వి. 3, ఆ. 48: చూ, నువ్వులు.

ను వ్వు. వా. వి. 1 : చూ, నీ వు. (అప్ర); 2: చూ, నువ్వు. *.

నువ్వు (నువ్వులు). దే. వి. బ. (బుతురక్తము జారీచేయును) 1: తెలకలు-తెలికలు, నువు-నువ్వు-నూ-నూగు-నూవు, బొట్టుగు-బొట్టువు. (సం. ప).—కరండము, కాకగుడము, కాకరుహము, కుతపము, కురపము, క్షురకము, ఖురకము, ఛిన్నరుహము, తిల, తిలకము, శ్రీమాన్. తద్వి.—౧. అడవి నువ్వులు. (సం. ప.)—జర్తిలము; ౨ కుతినువ్వులు - కుఱునువ్వులు; 3. పొట్టినువ్వులు. (సం. ప).—కాతిలలు, కాతువరిక; ౪.పొల్లనువ్వులు. (సం. ప.)-తిలపింజము - తిలపేజము. (మిగతవానికి "శ్రీమాన్" చూడుము); 2: చూ, నవధాన్యములు, ధాన్యము. [హము. 2.

నువ్వులనూనె. వా. వి. తిలతైలము: చూ, స్నే

నుస. దే. వి. 1. కండూతి. ఆం, భా. ద్వి. 129: చూ, విచర్చిక; వా. 2. గొంతుకలోని పొడిదగ్గు.

నుసమ. దే. వి: చూ, రూ-నుసుమ.

నుసము. దే. వి: చూ, మసము.

నుసలు. దే. అ. క్రి. 1. ఆలస్యముచేయు: చూ, విసరించు. 3; 2. ప్రాకు: చూ, వహించు; స క్రి. 3. (ఒళ్లు) విఱుచుకొను. కళాం. 4, ఆ. 62: చూ, విఱుచు.

నుసి. దే. వి. 1. పురుగులుతొలువఁగా రాలు మ్రానిపొడి: చూ, సురుము; 2: చూ, స్వల్పము.

నుసిపురుగు. ద్వ. వి. ఘుణము: చూ, పురుగు.

నుసుఁగు. దే. స. క్రి:చూ, తిరస్కరించు. నై. 7, ఆ. 130. [దోమ: రూ-నుసమ.

నుసుమ. దే. వి. కండ్లయందు ముసరెడు చిన్న

నుసుము. దే. స. క్రి. ఆకర్షించు. వసు. 4, ఆ. 23: చూ, రెమ్ము. 2.

నుసులు. దే. వి. 1. అలఁతి. భార. శల్య. 2, ఆ. 267: చూ, లాఘవము. 1; అ. క్రి. 2. కొంచెము చలించు, మెదలు. సా. 2, ఆ. 125: చూ, సలించు.

## నూ

నూ. దే. విశే. 1. వృత్తియందు నూవుశబ్దమునకు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. (ఉదా.— నూఁబిండి-నూఁబువ్వు); 2: చూ, రూ-నువ్వులు.

నూఁక. దే. వి. ఒకానొకచెట్టు:చూ, వృక్షము.

నూఁగారు. వా. వి. రూ-నూఁగాఱు. 1: చూ, రోమరాజి; పా. 2. దీనికి ఉపమానములు.- తుమ్మెదలచాలు, చీమలబారు, సలాకు, కత్తి, నల్లత్రాఁచు, ఇంద్రనీలమణులవరుస, ధూమము, మబ్బు. మొ.

నూఁగు. దే. వి. 1. కొన్నియాకులమీఁదను, కాయలమీఁదను ఏర్పడియుండు చిన చిన్న ముండ్లు: చూ, సితాగ్రము; 2. వడ్లులోనగువాని రేణువు, రూ-నూఁగుడు: చూ, సితాగ్రము; 3. లేతఁదనము. భార.విరా. 1, ఆ.

245: చూ, గాఢమార్గము. 1;విశే. 4. కేఁశ: చూ, సుకుమారము.
నూఁగుడు. దే. వి: చూ, రూ-నూఁగు. 2.
నూఁగుదోస. దే. వి. కూఁతురుబుడమకు: చూ, పారివాలుకము.
నూక. దే. వి: చూ, కంబూకము.
నూకపొట్టు. వా. వి. ఊఁక: చూ, తుషము.
నూకు. వా. స. క్రి. 1. తుడుచు, ఊడుచు (రాయలసీమలోవాడుక): చూ, సమ్మార్జించు; 2. తుడుచు, ఒత్తు: చూ, పాప్రము. 4; 3. త్రోలు. స్వా. 4, ఆ. 44: చూ, వెలుచు.
నూకుడు. దే. వి. త్రోపుడు: చూ, నిషేధము.
నూగు. దే. వి: చూ, రూ-నూవు*.
నూచే. దే. వి. రూ-నూచేము. పాడి. భార. భీష్మ. 2, ఆ. 211: చూ, నురుము.
నూచేము. దే. వి. —పై— భార. భీష్మ. 2, ఆ. 361.
నూటయెనిమిటి. వా. వి. అష్టోత్తరశతము (108).
నూతనము. సం. విశే. రూ-నూత్నము: చూ, పాస. [(తె. ప.)—క్రొత్తవాఁడు.
నూతినుఁడు. సం. విశే: ఆధునికుఁడు, నవీనుఁడు.
నూతియొఱ. వా. వి: చూ, బావియొఱ.
నూత్నము. సం. విశే: చూ, రూ-నూతనము.
నూదోస. దే. వి: చూ, రూ-నూఁగుదోస*.
నూనము. సం. క్రి. విశే, అ. న: చూ, నెట్టన.
నూనియ. ద్వ. వి. రూ-నూనె. 1. తలచేమురు. వను. 5, ఆ. 74: చూ, స్నేహము. 2; 2. తైలము: చూ, స్నేహము. 2; 3. నువ్వుల నూనె: చూ, స్నేహము. 2.
నూనె. ద్వ. వి. (నూవు + నేయి)—పై—
నూనెముడి ద్వ. వి:చూ, వేనలి. స్వా.3,ఆ.31.
నూనియగిసె. ద్వ. వి. నల్లగిసె*: చూ, శుకనాసము. 1.
నూపురపాదిక. అం: చూ, ఆకాశచారులు.
నూపురము. సం. వి. అ. పుం,న.1.అంఘ: చూ, భూషణము. 2; అం. 2: చూ, కరణములు.
నూయ. కే. వి: చూ, రూ-నుయి.
నూయి. కే. వి.—పై.—
నూరి(ఱి)పోయుట. జా. పాఠకుగబోధచేయుట. "ఆక్షణతకేకేకేనూరకులని మీరెండలెం డ లెన్ని క్లి కన్నములకో నూరి(ఱి)పోసిరి." (సతిచంద్రిక-విగ్రహము.)
నూర్చు. కే. స. క్రి: చూ, రూ-నూఱుచు.
నూర్పిడి. కే. వి: చూ, రూ-నూర్పిడి.
నూర్పు. దే. వి: చూ, రూ-నూఱుపు.
నూఱంచులకత్తిచేఁగాంచుజోదు. ద్వ. వి. వజ్రపాణి, ఇంద్రుఁడు. వేం, ఆం. 12: చూ, సహస్రాక్షుఁడు.
నూఱంచులకైదువు. దే. వి. శతకోటి, వజ్రాయుధము. లక్ష్మీ. 2, ఆ. 46: చూ, బాణము. 1.
నూఱంచులవాలు. దే. వి.—పై.—
నూఱార్లు. జా. విస్తారము. "నొచ్చినతరువాత గిరులు నూఱార్లు వడన్వచ్చునే." (రామాభ్యుదయము.)
నూఱిపిడి. దే. వి: చూ, రూ-నుఱిపిడి.
నూఱు. దే. స. 1. వంద: చూ, సంఖ్య. 1; స. క్రి. 2: చూ, వాడిచేయు; 3. సన్నెకంటమర్దించు :చూ, మర్దించు.
నూఱుచు. దే. అ. క్రి: చూ, రూ-నుఱుచు.
నూఱుచుక్కలపొడువు. వా. వి. శతభిషము:చూ, రిక్క.
నూఱుట. వా. వి. పాడిచేయుట: చూ,నురుము.
నూఱుపు. దే. వి: చూ, నుఱిపిడి.
నూఱుతాయి. వా. వి. 1. సన్నెకల్లు: చూ, రాయి; 2. మంగలికత్తినూఱుతాయి: చూ, రాయి.
నూఱువందలు. వా.స. పదివేలు: చూ,సంఖ్య.1.

నూఱువేలు. వా. వ. లక్ష, నియుతము: చూ, సంఖ్య. 1.

నూలాసు. వా. వి. సరకుపోయినవస్తువిశేషము.

నూలిగరను. దే. వి: చూ, బట్టకల.

నూలు. దే.వి. ప్రత్తివడికినపోఁగు:చూ,స్తోకము.

నూలుకండె. దే. వి: చూ, సరిగ.

నూలుకొను. దే. అ. క్రి. రూ-నూల్కొను. 1: చూ, సమ్మతించు; 2: చూ, మట్టుపడు; 3: చూ, సరిపడు. 2; 4: చూ, వ్యాపించు. (ప్రే. నూలుకొలుపు-నూలుకొల్పు. సమ్మతింపఁజేయుటకు.-కళా. 7, ఆ. 157; మట్టుపఱచుటకు.—భార. విరా. 4, ఆ. 187.)

నూలుకోలు. దే. వి. నూలుకొనుట.

నూలుపోఁగతుకు. వా. వి: చూ, క్రొత్తముట్టు.

నూల్కొను. దే. అ. క్రి: చూ, రూ-నూలుకొను. (మట్టుపడుటకు.—భార. ఉద్యో. 2, ఆ. 174.)

నూవు. గే. వి: చూ, రూ-నువ్వు.

నూవుచేను. దే. వి. తిల్యము. ఆం, భా. ద్వి. 229: చూ, భూమి. 1.

## నృ

నృగాదికము. అం. నాటికలు 18 లో నొకటి. (ఒకయేయంకము. గానము. సంభాషణము గలది): చూ, నాటికలు.

నృత్తము. సం. వి. అ. న. 1. రూ-నృత్యము. నర్తనము, కేవలభావాశ్రయము (కాళ్లతో గంతులువైచుట): చూ,వ్యంజకము.1; (చూ, నాటకము); 2.=నైత్తము. జూదము: చూ, వ్యవహారము. 4.

నృత్తహస్తములు. అం. ఉద్ధృతము, తలముఖము, విప్రకీర్ణము, గజదంతము, అరాళకటకాముఖము, ఆవిద్ధవక్త్రము, సూచీవిద్ధము, రేచితము, అర్ధరేచితము, పల్లవము, నితంబము, కేశబంధము, లత, కరిహస్తము,దండపక్షము, ఊర్ధ్వమండలము, పార్శ్వమండలము, ఉరోమండలము, నలినీపద్మకోశము, ఉరఃపార్శ్వమండలము, కపోతము, మకరము, జ్ఞానము, పరదాభయము, ముద్ర, గరుడపక్షము, ముష్టిస్వస్తికము, ముకుళస్వస్తికము, ప్రయుక్తాలపల్లవము (29)

నృత్యము. సం. వి. అ. న. తాళలయాన్వితము. (మాటలాడకుండ భావమును హస్తాద్యవయవములచేఁగనఁబఱచుట:) చూ, నృత్తము. 1.

నృత్యవిద్యావినోదము. అం: చూ, భరతశాస్త్రగ్రంథములు.

నృత్యసంగ్రహము. అం.—పై.—

నృపతి. సం. వి. ఇ. పుం. 1: రాజు: చూ, రాజు. 1; 2: చూ, శ్రీదుఁడు.

నృపపదము. అం. (దీనినేరాజ్యపదమందురు): చూ, ఆరూఢము.

నృపలక్ష్మము. సం.వి.న్. న. రాజునకుఁబట్టెడు తెల్లగొడుగు: చూ, వారిత్రి.

నృపాలుఁడు. సం. వి. అ. పుం: చూ, నృపతి.1.

నృపుఁడు. సం. వి. అ. పుం.—పై.—

నృశంసుఁడు. సం. విణ: చూ, హింసకుఁడు.

నృసింహము. అం. (నరసింగము): చూ, విస్వాణములు.

నృసింహావతారము. అం. (నారసింహము): చూ, అవతారములు.

నృసింహుఁడు.సం.వి.అ.పుం.1:చూ, విష్ణువు. 1; 2. నరశ్రేష్ఠుఁడు: చూ, సింగఁడు. 1.

నృహరి. సం. వి. ఇ. పుం.—పై.—

## నె

నె. దే. విణ. నెఱనెఱశబ్దములకు ప్రతియందు అంత్యవర్ణములోపింపఁగా మిగిలినరూపము. (వృత్తియందు దీనిమీఁది హల్లునకు ద్విత్వ

మునచ్చెనే, ఉదా.—నెఱిశబ్దమునకు.— నెచ్చెలి, నెత్తమ్మి, నెత్తురు, నెత్తామర, నెత్తావి, నెమ్మని, నెవ్వగ, నెవ్వడిమొ, నెఱిశబ్దమునకు.— నెన్నడ, నెన్నడుము, నెన్నుదురు, నెన్నొసలు, నెమ్మెయి, నెమ్మేను, నెమ్మొగము, నెమ్మోము మొ. నెన్నడ, నెన్నడము, నెమ్మేను ఇత్యాదిస్థలములయందు నెఱిశబ్దపూర్వకమై అర్థము పొసఁగి యుండునట్లు నెఱిశబ్దపూర్వకమై పొఁసగియుండదని యెఱుంగవలయును. కొన్నియెడల తత్సమపదము సమమగునప్పుడును ద్విత్వముకానఁబడుచున్నది. "నీవు నెమ్మనమున" భార. అర. 4, ఆ. 377.

నెంజిలి. దే. వి. మనోవ్యథ: చూ, శోకము.

నెక్కర. దే. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

నెక్కొను. దే. అ. క్రి. (రూ-నెట్టుకొను-నెలకొను-నెలవుకొను) 1. పాదుకొను. భార. ఉద్యో. 1, ఆ. 287: చూ, స్థిరపడు; 2: చూ, మట్టుపడు; ప్రే. 3. (రూ-నెక్కొలుపు-నెక్కొల్పు) భార. విరా. 1, ఆ. 321.

నెక్కొలు. దే. వి. నెక్కొనుట.

నెగడి. దే. వి. 1. దుష్టమృగములు బెదరుటకును, చలికాఁచుకొనుటకును వేసెడుమంట: చూ, వహ్ని. 1; 2: చూ, భూతము.

నెగడు. దే. వి. రూ-నెవడు. 1. అగడు: చూ, మత్స్యము. 1; 2: చూ, తంతునాగము; అ. క్రి. 3. బయలుమెఱయు. భార. విరా. 1, ఆ. 143; 4: చూ, వర్ధిల్లు.

నెగపు. దే. వి. 1: చూ, హుంకారము; 2. మండిపడుట: రూ-ఎగపు-ఎగసిపాటు, గోరింపు.

నెగయు. దే. అ. క్రి. రూ-నెవయు-ఎగయు. 1. ఎగురు: చూ, లఘించు; 2. పైకిలేచు. భార. విరా. 1, ఆ. 162: చూ, రేఁగు.

నెగయుదెంచు. దే. అ. క్రి.—పై.—భార. ఆది. 5, ఆ. 173.

నెగప్రు. దే. వి: చూ, సందేశము.

నెగులు. దే. వి. (రూ-నెవులు-నొగులు-నోవి-నొవ్వి-నొవ్వు-నోవు) 1. నొప్పి: చూ, శ్రమము. 1; 2. దుఃఖము: చూ, శోకము; 3. దుఃఖహేతువైనవికారము: చూ, శ్రమము. 1 (శోకము.)

నెగ్గడము. వై. వి. 1.=నిష్ఠురత: చూ, సమృద్ధము; 2.=చికటి: చూ, సాంద్రము.

నెగ్గు. దే. అ. క్రి: చూ, సహించు.

నెగ్గురు. దే. వి. గుండె యదరుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

నెచ్చు. దే. వి. మిక్కిలి సన్నమైనమూకలసమూహము: చూ, కంబుకము.

నెచ్చెలి. దే. వి. 1: చూ, స్నేహితుఁడు; 2. సఖురాలు: చూ, స్త్రీ.

నెటిక. దే. వి. రూ-నెట్టిక. వ్రేళ్ల కీళ్ళ చేప్పుడు: చూ, చిటిక.

నెటుకతట్లు. దే. వి: చూ, బాలక్రీడ.

నెటికురు. దే. వి. నెటికవిఱుఁగుట యందగు ధ్వన్యనుకరణము. వై. 8, ఆ. 17: చూ, హూహూ.

నెట్టన. దే. అవ్య. క్రి. విశ. అనివార్యముగ. భాగ. ఆది. 5, ఆ. 58: చూ, భృశము. (రూ-నెట్టనము.)

నెట్టనము. దే. అవ్య.—పై.—

నెట్టపంట. దే. అవ్య. క్రి. విశ. నిష్కారణముగ.

నెట్టము. వా. వి. వెముకలియాఁకలచేఁ జేసిన దారము. (రూ-నెట్టియము-నెట్టెము): చూ, సూత్రము. 1.

నెట్టిక. దే. వి: చూ, రూ-నెటిక.

నెట్టికసీల. వై. వి. 1.=నైష్ఠికశీల. సదాచార సంపన్నమగు స్వభావముగలవాఁడు. వై. 6, ఆ. 190: చూ, నైష్ఠికుఁడు; విశ. 2.=నైష్ఠికశీలా, సదాచార సంపన్నమగు స్వభావముగల యాఁడుది: చూ, స్త్రీ.

నెట్టియము. దే. వి.(రూ - నెట్టెము - నెట్టము) 1: చూ, రూ-నెట్టము; 2. చెట్టుకుదురు: చూ, మట్టు. 3; 3. గుండుపాగ: చూ, పాగ. 2

నెట్టు. దే. వి. 1. చోటు: చూ, స్థానము. 1; 2. ఉపద్రవము: చూ, శోకము; 3: చూ, యత్నము; 4. రూ-నట్టు. ఉప్పురాసులుంచెడుచోటు: చూ, భూమి. 1; 5: చూ, బాలక్రీడ; స. క్రి. 6. పూనిత్రోయు. భాగ. 3, స్కం. 13.

నెట్టుకొను. దే. అ. క్రి. 1: చూ, యత్నించు; 2: చూ, స్థిరపడు; 3: చూ, ముమ్మరించు. శశాం. 3, ఆ. 4; స. క్రి. 4: చూ, బలాత్కరించు; వా. 5. అడ్డుకొను.

నెట్టుడుగాయ. వా. వి: చూ, నెట్టు. 5.

నెట్టె. దే. వి. పోలిక: చూ, సమానము. 2.

నెట్టెము. దే. వి. ద్వీపము (అప్ర): చూ, లంక. 1.

నెత్తకమ్మ. దే. వి. (నెత్తము + కమ్మ) పాచికలపందెము. కళా. 6, ఆ. 118: చూ, వ్యవహారము. 4.

నెత్తంపుపలక. ద్వ. వి. (నెత్తము + పలక) రూ-నెత్తపలక: చూ, శారిఫలము. (వాడుక) (నెత్తపలము అని కొందఱు.)

నెత్తపలక. ద్వ. వి.—పై.—(వాడుక)

నెత్తము. దే. వి. 1. దెప్ప, మ్నువు. స్వా. 4, ఆ. 78: చూ, పర్వతము; 2.=నృత్త. పందెము: చూ, వ్యవహారము. 4; 3.=నృత్త. పాచికలాట. జై. 3, ఆ. 42: చూ, వ్యవహారము. 4.

నెత్తమ్మికొలనికాంపు. ద్వ. వి. గాలి. వేం, ఆం. 13: చూ, వాయువు.

నెత్తమ్మిదిమ్మల నిదురమందు. ద్వ. వి: చూ, హిమాంశువు. వేం, ఆం. 11.

నెత్తరి. వా. వి. జూజరి. ఆం, పదా. నర. 53: చూ, పందెకాండు.

నెత్తఱులు. దే. వి. బ. (నెఱ + తరులు) 1. పెద్దయలలు: చూ, వీచి. 1; 2. రూ-ముత్తరులు. ఆం, భా. ద్వి. 137: చూ, వళి. 1.

నెత్తి. దే. వి. తల. జై. 8, ఆ. 98: చూ, శిరము. 1. (తలపైభాగమనికొందఱు).

నెత్తికాయ. వా.వి.—పై.—"నీనెత్తికాయ"

నెత్తురు. దే. వి. రూ-నెత్రు: చూ, రక్తము.

నెత్తురుంబొద్దు. ద్వ. వి: చూ, సందెజాము. స్వా. 4, ఆ. 60.

నెత్తురుకందు. ద్వ. వి. రూ-నెత్రుకందు. పాండు. 3, ఆ. 156: చూ, శిశువు.

నెత్తురుగడ్డ. వా. వి: చూ, వ్రణము. 1.

నెత్తురుద్రావుడు. దే. వి: చూ, రాక్షసుడు. 1. అచ్చ. యు, కాం. 60. [సర్పము.

నెత్తురుపెనుపాడ. వా. వి. ముణ్ణుంబాము: చూ,

నెత్తురుపాడ. దే. వి.—పై.—

నెత్తురుబంక. దే. వి. మలముతో నెత్తురును బంకయును పడురోగము: చూ, రోగము. 1.

నెత్తురువాఱు. దే. అ. క్రి: చూ, పల్లటిల్లు.

నెత్రు. దే. వి: చూ, రూ-నెత్తురు.

నెత్రుకందు. ద్వ. వి: చూ, రూ-నెత్తురుకందు.

నెనడు. దే. వి: చూ, మూలగ. భార. ద్రో. 2, ఆ. 312.

నెనరు. దే. వి. 1. ప్రేమము: చూ, స్నేహము; 2. కృతజ్ఞత: చూ, శుభము. 1.

నెన్నడుము. వా. వి: చూ, మధ్యము. 1. సాంబ. మాన. 15. [ఆం. 37.

నెన్నుదురు. వా. వి: చూ, లలాటము. వేం,

నెన్నుదుర్లను వ్రాయుదునేడు. వా. వి: చూ, బ్రహ్మ. 1. ఆం. పదా. నుర. 17.

నెన్నొసలు. వా. వి: చూ, నెన్నుదురు.

నెపము. వై. వి. (రూ-నెవము-నేపము) 1.=నిభః. మిష, కపటము: చూ, వ్యాజము. 1; 2: చూ, సిగ్గు. అం, భా. ప్రి. 38; 3. కారణము. భార. ఆది. 8, ఆ. 112: చూ, హేతువు. 1; 4. తప్పు. భార. అర. 5, ఆ. 318: చూ, సొంటు. పా. 5. లేనిదిమీఁద మోపుట.

నెప్పరము. దే. వి. రూ-నెప్పళము. పా. 4, ఆ. 66: చూ, వేగము. 3.

నెప్పరి. దే. విశ. 1. ఉపాయశాలి: చూ, సమర్థుఁడు; 2. ఉపాయశాలిని: చూ, స్త్రీ.

నెప్పరించే. దే. స. క్రి: చూ, రుజోవుపజుచే.

నెప్పళము. దే. వి: చూ, రూ-నెప్పరము.

నెప్పు. దే. వి. 1. చోటు: చూ, స్థానము. 1; 2: చూ, స్థైర్యము; 3: చూ, వెరవు; 4: చూ, విధము. 1; విశ. 5: చూ, నిలువరము. 1.

నెప్పుకొను. దే. అ. క్రి: చూ, స్థిరపడు. స్వా. 34.

నెమకు. దే. స. క్రి: చూ, వెదకు. పా. 2, ఆ. 33.

నెమకుట. వా. వి. చూ, వెదకుడు.

నెమకుడు. వా. వి.—పై.—

నెమరు. దే. వి. 1: చూ, రోమంథము; 2. నెరుసు: చూ, రేణువు. 1.

నెమరుచే. దే. అ. క్రి. రూ-నెమర్చు. నెమరు వేయు.

నెమలి. దే. వి. 1. (రూ-నెమ్మి-నమలి-నమ్మి, నెమిలి—నెమ్మిలి- నెవిలి): చూ, మయూరము; 2. రూ-నెమలు*;: చూ, పూతికరజము; అం. 3. (నెమలిపలుకు): చూ, కూజితములు.

నెమలికన్ను. వా. వి: చూ, అర్ధచంద్రము. 5.

నెమలియడుగు. దే. వి. రూ-నెమిలియడుగు. 1: చూ, పూతికరజము*; బ. 2. కుచనఖక్షతములు: చూ, స్ఫుటిత. (చూ, నఖక్షతము).

నెమలు. వా. వి: చూ, రూ-నెమలి. 2. *

నెమిలి. దే. వి; చూ, రూ-నెమలి. 1. హై. 4, ఆ. 73.

నెమిలికట్లు. దే. వి. బ. శాలిధాన్యము: చూ, ధాన్యము.

నెమిలిగోరము. వా. వి. షడ్జస్వరము: చూ, స్వరము. 2.

నెమురు. వా. వి. 1. తైలలేపనము; 2. (చియ్యములోనగునవి) నెమురుట; 3. తడప్రట.

నెమ్మది. వా. వి. 1: చూ, మదిమది. అం, భా. ద్వి. 181; 2: చూ, శాంతము. 1; 3. కుదిరిక: చూ, పాదు. 3; 4. ఆరోగ్యము.

నెమ్మయి. వా. వి: చూ, శరీరము. వేం, అం. 36.

నెమ్మలిపరుఁజా. వా. వి: చూ, నెమ్మిలిపరుఁజా.

నెమ్మి. దే. వి. 1: చూ, సంతోషము; 2: చూ, శుభము. 1. అచ్చ. సుం, కాం. 86; 3.=స్నేహ: చూ, స్నేహము. 1. భార. అర. 1, ఆ. 63; 4. రూ-నెమ్మది: చూ, శాంతము. 1. భార. అర. 2, ఆ. 338; 5. రూ-నెమ్మది: చూ, మదిమది; 6.=నేమి. తినాసము *: చూ, వంజులము. 2; 7: చూ, రూ- నెమలి. 1; 8.=నేమి బండికంటికడకమ్మి. రథనేమి: చూ, శకటము. 1.

నెమ్మిక. దే. వి: చూ, రూ-నెమ్మి. 3,

నెమ్మిజోట్టు. ద్వ వి: చూ, సిక. 1.

నెమ్మిరవుతు. ద్వ. వి. శిఖివాహనుఁడు: చూ, స్కందుఁడు. (ఇట్లు నెమ్మి రేఁడు)

నెమ్మిలి. దే. వి: చూ, రూ-నెమలి.

నెమ్మిలిపరుఁజు. దే. వి. కత్తిపిడి: చూ, పిడి. 2.

నెమ్ము. దే. వి. 1. తడి: చూ, స్తేమము; 2. ఎముక: చూ, శల్యము. 1; బ. 3. పలకలు-తలుపులచెక్కలు లోనగునవి ఒకదానికొకటి చేర్చి యంటవేయలోపలఁజొప్పించెడు మేకులు; బ. 4. బండిచక్రముల రంధ్రములయందు జొప్పించెడు ఇనుపగొట్టములు; వై. వి. 5.=నేమి: చూ, రూ- నెమ్మి. 8.

నెమ్మకొను. దే. అ. క్రి: చూ, పదనుకొను.
నెమ్మేను. వా. వి: చూ, నెమ్మయి. వేం, అం. 36.
నెయి. వై. వి. (రూ-నెయ్యి-నే-నేయి)=స్నేహ. 1. ఘృతము: చూ, హావిస్సు; 2. తైలము: చూ, స్నేహము. 2.
నెయ్యపుటలుక. ద్వ. వి. ప్రణయ కోపము: చూ, రోషము.
నెయ్యపుఱేఁడు. ద్వ. వి: చూ, మన్మథుఁడు.
నెయ్యమాడు. ద్వ. అ. క్రి: చూ, స్నేహించు.
నెయ్యమి. వై. వి. రూ-నెయ్యము.=స్నేహః. 1: చూ, స్నేహము; 2: చూ, సౌందర్యము.
నెయ్యము. వై.వి.=(రూ-నేయము-నెయ్యమి-నెమ్మి-నెమ్మిక)=స్నేహ.—వై.— (సౌందర్యమునకు.—భార. ఆది. 7, ఆ. 172.)
నెయ్యరి. ద్వ. విశ. 1: చూ, స్నేహితుఁడు; 2. సఖి: చూ, స్త్రీ.
నెయ్యి. వై. వి. 1.=: చూ, రూ-నెయి; వా. స. క్రి. 2. (బట్టలు) నేయు (అప్ర)
నెయ్యుఁడు. వై. విశ.=: చూ, స్నేహితుఁడు. భార. సభా. 1, ఆ. 77.
నెయ్యురాలు. ద్వ. విశ. (నెయ్యము + ఆలు): చూ, నెయ్యరి. 2.
నెర. దే. విశ. వృత్తియందు నెరవు శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము: రూ-నెఱ-నెఱా-నేఱా.
నెరడు. దే. విశ. 1. గొగ్గి: చూ, రత్నము. 1; 2. సమముకానిది: చూ, విషమము.
నెరపు. దే. వి. .1 రూ-నెగపు: చూ, వ్యాపనము; 2: చూ, పలితము. 1; విశ. 3. అధికము: చూ, హెచ్చు. 1; ప్రే. 4. నెరఱుచు. జేయు; 5: చూ, నించు; 6. నెఱవేర్చు. లక్ష్మీ. 2, ఆ. 76; 7. పఱపు; 8. వ్యాపింపఁజేయు; 9: చూ, దువ్వు. 5.
నెరయిక. దే. వి. నెరయుట.
నెరయు. దే. అ. క్రి. రూ-నెఱయు. 1: చూ, వ్యాపించు. లక్ష్మీ. 3, ఆ. 41; 2: చూ, మెండుకొను. భార. ఆది. 3, ఆ. 157; 3: చూ, సిద్ధించు.
నెరయొంటరి. వా. వి. తుమ్మెద. వేం, అం. 98: చూ, భ్రమరము. [చూ, సరవెంద.
నెరవంజి. దే. వి. (రూ-నెరవు-నెగవెంద *):
నెరవు. దే. వి. 1. రూ-నెఱవు. పూర్తి: చూ, సంపూర్ణత; 2.రూ-నెరపు. చుట్టుట: చూ, వ్యాపనము; 3. రూ-నెఱవు, దారి: చూ, మార్గము. 1; 4:చూ,రూ-నెరవంజి *; విశ. 5. రూ-నెఱవు. పూరణము: చూ, సంపూర్ణము; 6. అధికము: చూ, హెచ్చు. 1; 7.యుక్తము: చూ, యోగ్యము. 2; 8. విశాలము: చూ, విస్తారము. 1; 9: చూ, వ్యాపకము; 10: చూ, వ్యాప్తము. వై. 5, ఆ. 161.
నెరవెంద. దే. వి: చూ, రూ-నెరవంజి *.
నెరసరి. వా. వి. 1. రూ-నెఱసరి: చూ, సింహము; 2. పూర్ణోపమానము: చూ, ఉపమ.
నెరసు. దే. వి. 1. కళంకము: చూ, లక్షణము. 1; 2. దోషము: చూ, వృజినము. 1; 3.రూ-నెరుసు. ఉ, రా. 1, ఆ. 98: చూ, రేణువు. 1; 4.తప్పు. అని. 1, ఆ. 12:చూ, సొంటు; 5. గవుండ్లవాఁడు కత్తులునూఱెడు సాడి: చూ, రేణువు. 1.
నెరి. దే. వి. రూ-నెఱి. పాండు, 1, ఆ. 117: చూ, వేల్లితము. 2.
నెరుము. దే. స. క్రి. రాచు: చూ, రుద్దు. 1.
నెఱ. దే. విశ. 1. రూ-నెఱా-నేఱా. వృత్తియందు నెఱవు శబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము. "నెఱగాణ-నెఱజాణ" మొ; అచ్చ. యు, కాం. 420; వి. 2. కేశము. అం, భా. ద్వి. 145: చూ, వెండ్రుక. 1.

నెఱఁకు. దే. వి. రూ-నెఱను. జీవస్థానము, మర్మము (అనియు). భార. విరా. 3, ఆ. 161: చూ, మర్మము. 1.

నెఱక. దే. వి: చూ, నెఱ. 2.

నెఱకాఁడు. దే. విశే. (నెఱవు + కాఁడు): చూ, పూర్ణుఁడు.

నెఱను. దే. వి: చూ, రూ-నెఱఁకు. భార. విరా. 3, ఆ. 161; ఉ, హరి. 5, ఆ. 98.

నెఱపు. దే. వి, విశే, ప్రే: చూ, రూ-నెరపు. (వ్యాపింపఁజేయుటకు.—శశాం. 3, ఆ. 102.)

నెఱమీటుమొన. అం: చూ, మొనలు.

నెఱయు. దే. అ. క్రి: చూ, రూ-నెరయు.

నెఱవాది. దే. వి: చూ, సమర్థుఁడు. [చూ, విద్య. 1.

నెఱవిద్దె. ద్వ. వి. హస్తలాఘవముగల జాలవిద్య:

నెఱవు. దే. వి: చూ, రూ-నెరవు. (అధికము.—అచ్చ. యు, కాం. 33; యుక్తము.—స్వా. 4, ఆ. 27; విశాలము.—ఉ, హరి. 4, ఆ. 272.)

నెఱవేఱు. దే. అ. క్రి: చూ, సిద్ధించు.

నెఱవేఱుచు. దే. స. క్రి: చూ, సిద్ధినొందించు.

నెఱవేఱుట. దే. వి: చూ, సమాప్తి. 1.

నెఱసరి. ద్వ. విశే. 1: చూ, శూరుఁడు; 2: చూ, రూ-నెరసరి. 1.

నెఱా. దే. విశే: చూ, రూ-నెఱ. 1.

నెఱి. దే. వి. 1. కచ్ఛభేదము: చూ, పింజె. 4; 2. క్రమము: చూ, విధము. 1. భార. ద్రో. 2, ఆ. 132; 3. న్యాయము. భార. ఉద్యో. 3, ఆ. 283: చూ, సత్యము. 1; 4. పరాక్రమము. భార. ఆది. 4, ఆ. 201: చూ, శౌర్యము. 1; 5. రూ-నెరి. వక్రత: చూ, వేల్లితము. 2; 6: చూ, సౌందర్యము. కళా. 4, ఆ. 103; 7: చూ, ఔక్కు. 1. స్వా. 4, ఆ. 58; 8. పక్షియీఁకల చిక్కు. భార. ఉద్యో. 2, ఆ. 112; 9: చూ, నెఱిక. 1; 10. ఆధారము: చూ, వర్తనము. 1; 11: చూ, నెరవు. 1; 12. ప్రజ్ఞ: చూ, బుద్ధి; బ. 13. కేశము: చూ, వెండ్రుక. 1; 14. చుట్టువెండ్రుకలు: చూ, వెండ్రుక. 1; విశే. 15. వక్రము: చూ, వేల్లితము. 2.

నెఱిక. దే. వి. 1. వస్త్రప్రకుచ్చె: చూ, వరి. 2; 2. పైఁటపొవడ. వై. 6, ఆ. 22: చూ, వస్త్రము. [డ్రుక. 1.

నెఱికుఱులు. దే. వి. బ. అలకలు: చూ, వెం

నెఱిపడు. ద్వ. అ. క్రి: చూ, సిద్ధించు.

నెఱియ. దే. వి. (రూ-నెఱె-నెఱ్ఱియ-నెఱ్ఱె) 1. చీలిక: చూ, శకలము. 4; 2. నేల పగులు: చూ, బీఁట.

నెఱె. దే. వి.—పై.—

నెఱ్ఱియ. దే. వి.—పై.—

నెఱ్ఱె. దే. వి.—పై.—

నెల. దే. వి. 1: చూ, హిమాంశువు; 2: చూ, పున్నమ; 3: చూ, మాసము. 1. (బ. నెల్లు అని యయాతిచరిత్రము); 4. చోటు. పాండు. 1, ఆ. 153: చూ, స్థానము. 1; 5. కర్పూరము. కళా. 7, ఆ. 60: చూ, సిరము; 6. ఆఁడుదానితలనగ: చూ, భూషణము. 2. [స్త్రీ.

నెలఁత. దే. వి. ఆఁడుది. రూ-నెలఁతుక: చూ,

నెలఁతుక. దే. వి.—పై—

నెలకట్టు. దే. వి. కట్టడపునేల. భార. విరా. 4, ఆ. 26: చూ, భూమి. 1.

నెలకువ. దే. వి. చోటు. నిర్వ. 2, ఆ. 11: చూ, స్థానము. 1.

నెలకూన. ద్వ. వి. 1. బాలచంద్రుఁడు: చూ, హిమాంశువు; 2. నెలవంక: చూ, నఖక్షతము.

నెలకొను. దే. అ. క్రి. రూ-నెలవుకొను. 1. నిలుకడయగు: చూ, స్థిరపడు; 2. నిలుచుండు: చూ, మట్టుపడు.

నెలగ. దే. వి. ధనము: చూ, విత్తము. 1.
నెలచూలి. దే. వి. బుధుఁడు: చూ, రాహువు. 2.
నెలచెలియలు. దే. వి: చూ, లక్ష్మి. 1.
నెలజేవ్వనము. ద్వ. వి: చూ, నిండుజేవ్వనము. ఆం, భా. ద్వి. 118.
నెలజోడు. వా. వి: చూ, సూర్యుఁడు. సాంబ. దేవ. 9. [శేఖరుఁడు: చూ, శివుఁడు.
నెలతాలుపు. దే. వి. రూ-నెలతాల్పు. చంద్ర
నెలతునియ. వా. వి. చంద్రకళ: చూ, శశికళ.
నెలతాల్రవడము. దే. వి: చూ, వెన్నెలపులుఁగు.
నెలదారిసింగిణి. వా. వి: చూ, పర్వతము.
నెలపంది. వా. వి. ముండ్లపంది: చూ, సూకరము.
నెలపట్టి. దే. వి: చూ, నెలచూలి.
నెలపట్టు. దే. వి. చంద్రగ్రహణము: చూ, గ్రహణము. 1.
నెలపాలు. దే. వి: చూ, నెలతునియ.
నెలపు. వా. వి. పరిమాత్ర భాగధేయము: చూ, రూ-నెలవు.(కు. పా.) [తాల్రవడము.
నెలపుఋఁగు. దే. వి. రూ-నెలపుల్గు: చూ, నెల
నెలమేపరి. దే. వి. 1. విధుంతుదుఁడు: చూ, రాహువు. 1; 2. శని: చూ, రాహువు. 2.
నెలయల్లుఁడు. వా. వి: చూ, మన్మథుఁడు.
నెలఱా. దే. వి. రూ-నెలఱాయి. చంద్రకాంత పుశిల: చూ, రాయి.
నెలఱాయి. దే. వి. —పై.—
నెలలు. అం. మాసములు: చూ, మాసము. 1.
నెలవంక. ద్వ. వి: చూ, నెలకూన. (నఖక్షత ము.—వసు. 1, ఆ. 75.) [బాణము. 1.
నెలవంకకోల. ద్వ. వి. అర్ధచంద్రబాణము: చూ,
నెలవత్తి. ద్వ. వి. 1. పచ్చకప్పురపుపలుకు. కళా. 7, ఆ.60: చూ, సిరము; 2. పోఁక*: చూ, స్రంసి.
నెలవరి. దే. విణ. రూ-నెళవరి. 1. పరిచయము కలవాఁడు; 2: చూ, మర్మజ్ఞుఁడు. సా. 3, ఆ. 239. [రము. 2.
నెలవారము. మి. వి. సోమవారము: చూ, వా
నెలవీసము. దే. వి: చూ, నెలతునియ.
నెలవు. దే. వి. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చోటు: చూ, స్థానము. 1; 3. వాసస్థానము: చూ, సదనము. 1; 4. పరిచయము: చూ, సంస్తవము.
నెలవుకొను. దే. అ. క్రి: చూ, రూ-నెలకొను.
నెలవెలుఁగు. దే. వి: చూ, వెన్నెల.
నెల్లి. దే. వి. 1: చూ, శ్రీపర్ణము. 1*; 2. ఉసిరిక *: చూ, శ్రీఫలి. 1.
నెల్లిబద్ద. వా. వి. చూరుకట్టుబద్ద. (విశాఖపట్టణ ప్రాంతమున వాడుక).
నెవడు. వా. వి: చూ, రూ-నెగడు. (బయలు మెఱయుటకు.—పంచ. వేం 4, ఆ. 159).
నెవము. నై. వి.=నిభ. మిష: చూ, రూ-నెప ము. (కారణమునకు.—నై. 8, ఆ. 47.)
నెవయు. దే. అ. క్రి: చూ, రూ-నెగయు. (ఎగురుటకు.—భార. సభా. 1, ఆ. 254.)
నెవిలి. దే. వి: చూ, రూ-నెమలి. (అప్ర.)
నెవులు. దే. వి: చూ, రూ-నెగులు.
నెవ్వ. దే. వి. 1. దారిద్ర్యము: చూ, సీదరము. 1; 2: చూ, విపత్తు; 3: చూ, వఱపు.
నెవ్వగ. వా. వి. రూ-నెవ్వము. అధికవిచార ము: చూ, శోకము.
నెవ్వడి. వా. వి. అతిశీఘ్రము: చూ, వేగము.3.
నెవ్వము. వా. వి: చూ, రూ-నెవ్వగ.
నెళవరి. దే. విణ: చూ, రూ-నెలవరి.
నెళము. దే. వి. 1. రూ-నెలవు. పరిచయము: చూ, సంస్తవము, 2: చూ, మర్మము. 1.
నెళవు. వా. వి. —పై—
నెళినెళి. దే. వి. విఱుగుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

# నే

నే. దే. వ. 1. నాశబ్దప్రథమైక వచనమునకు పరళస్థిరవర్ణములు పరములగునో ద్విత్వము లోపించిన రూపము. "నేఁగొలిచితిఁ" మొ; వై. వి. 2: చూ, రూ-నెయి. 1; 3: చూ, రూ-నెయి. 2.

నేఁజెల్ల. దే. అవ్య. (నేను + చెల్లె) బతాక్షకము: చూ, సంతాపము.

నేఁడు. దే. వి: చూ, ఈదినము.

నేఁత. వై. వి. 1.=వ్యూతి. నేయుట: చూ, వ్యూతి; బ. 2. సన్నబాఁగపోఁగులు: చూ, వస్త్రము (దేశ్యమని శ. ర.) [లెవాఁడు.

నేఁతకాఁడు. దే. వి. రూ-నేఁతరి: చూ, సా

నేఁతపలక. దే. వి. నేఁతకాఁడు నేయునపుడు పడుగుపేకలను ఉగ్గించేనట్టిపలక.

నేఁతపురుగు. ద్వ. వి: చూ, సాలెపురుగు.

నేఁతరి. దే. వి: చూ, రూ-నేఁతకాఁడు.

నేజ. దే. వి. (రూ-నేజా-నేజము) 1. చిల్ల కోల. శశాం. 5, ఆ. 25: చూ, సర్వల; 2. కుంతము: చూ, బాణము. 1.

నేజము. దే. వి. —పై—

నేజా. దే. వి. —పై—

నేటించే. దే. అ. క్రి. దృఢపడు: నేటుకొను, పదిలపడు, పనుగొను.

నేటు. దే. వి. 1. నిశ్చయము: చూ, సత్యము. 1; 2. నిజము: చూ, సత్యము. 1; 3. దృఢ ము. అచ్చ. యు, కాం. 128: చూ, స్థైర్య ము; 4. శ్రేష్ఠము: చూ, శ్రైష్ఠ్యము.

నేటుకొను. దే. అ. క్రి: చూ, నేటించే.

నేటుసేయు. ద్వ. అ. క్రి.నిశ్చయపఱచే: చూ, రేణికిపచ్చే.

నేత. సం. విశ. (ఋ. ఈ. ఋ.) 1. ఏలిక: చూ, స్వామి. 1; అం. 2. నేతయనఁ గాఁగ నాయకుఁడు. [(నాయకునకుఁ బ్రాభాగ్య (పరిపాలన) ఔదార్య (దాతృత్వ) తేజస్వి తా (పరాక్రమ) వైదగ్ధ్య (నేర్పు) పాండి త్య (విద్యావివేకము) ప్రముఖసుగుణములుం డవలయును. ఈగుణములన్నియు పూర్తిగాఁ గలవాఁ డుత్తముఁడు. కొన్నియె కలవాఁడు మధ్యముఁడు. చాల తక్కువగల వాఁ డధముఁ డు. సర్వాక ప్రాకారములగు నాయకులు నల్వురు (చూ, నాయకులు), శృంగార నా యకులు నల్వురు (చూ, నాయకులు), ఉప నాయకులు నల్వురు. (చూ, నాయకులు.)]

నేతి. సం. అవ్య: చూ, యుక్త్య.

నేతిపోలు. వా. వి. ఆజ్యభాగ: చూ,హవిస్సు1.

నేతిబీర (జ). ద్వ. వి. ఘృతకోశాతకి *: చూ, బీఱ. 2.

నేతిబీరకాయవాటము. జా. లోపలసారములేనిది.

నేతిసంద్రము. ద్వ. వి. సర్పిస్సముద్రము: చూ, సముద్రము.

నేత్రకూటావర్తి. అం: చూ, అనుభావ ర్తములు.

నేత్రపర్వము. జా కనులపండువు. "నేత్రంబుల కపూర్వపర్వంబులొనర్చె. "(నీతిచంద్రిక - విగ్రహము); "కన్నులపండువై ధగధగం" (కవికర్ణరసాయనము.)

నేత్రము. సం. వి. అ. న. 1. కన్ను: చూ, లోచనము; 2. శిరితాడు: చూ, నూత్రి ము. 1; 3. ఏఱు: చూ, స్వర్ణది (నది); 4. వెలిపట్టుచీర: చూ, వస్త్రము; 5. తేరు: చూ, శకటము. 1; 6. చెట్టువేరు: చూ, వేరు. 1.

నేత్రములు. పా. కండ్లు. 1. వీనికిఉపమానములు. —తామర రేకులు, లేడికన్నులు, తుమ్మెద, కలువ, చేఁపలు; అం. 2. పురుషలక్షణాంగ ములలో నొకటి. (రక్తరేఖలైన ధనవంతుఁ

డగు. వ్యాఘ్రాక్షుండైన నత్యంత కోపనుఁడగు. కుక్కుటాక్షుఁడు సదాదుఃఖియగు. మృగాక్షుఁడైన శుభలాభనుఁడగు. బిడాలాక్షుఁడైనను హంసాక్షుఁడైనను నరాధముఁడగు. మయూరాక్షుఁడును నకులాక్షుఁడును నైన మధ్యముఁడగు. నేత్రాంతము లెఱ్ఱనైన లక్ష్మీయుక్తుఁడగు. మధుపింగళ వర్ణమైన నైశ్వర్యము దీర్ఘాయువునగు. ఏకాక్షుఁడైన క్రూరుఁడగు. మిడిగ్రుడ్లుగలిగిన నైష్ఠికుఁడగు. తడికన్నులైన దుఃఖియగు. గుంటకన్నులైన దరిద్రదుఃఖియగు. రోమములున్న దరిద్రుఁడగు): చూ, లక్షణాంగములు; 2. స్త్రీలక్షణాంగములలో నొకటి (లేడి కన్నులవలెనున్న రాజభాగ్యయగు. విశాలమైనను సుఖవతియగు. పింగళవర్ణములైన బిడ్డలు లేనిదియును దుశ్శీలురాలును విధవయును నగు. కాటుకపిట్టవలెనున్న భాగ్యవంతురాలగు. ఎఱ్ఱనైన వెండ్రుకలుండిన దరిద్రురాలగు. మచ్చయున్న నశుభప్రదము. గుండ్రముగనున్న రాక్షసీసమయై దుశ్చారిణియగు. గూబకన్నులైనను పిల్లికన్నులైనను ఎనమండ్రుగురు మగలగుదురు. కదలుచున్న చూపు గలిగిన జారిణియగు.): చూ, స్త్రీలక్షణాంగములు. [రోదనము. 2.

నేత్రాంబువు. సం. వి. ఉ. న. కన్నీరు: చూ,

నేత్రామృతము. అం: చూ, అంజనములు.

నేతృఁడు. సం.విణ.ఒడయుఁడు:చూ,స్వామి.1.

నేదిష్ఠము. సం. విణ. రూ- నేదీయాంసము. మిక్కిలి దగ్గఱ: చూ, సమీపము. 1.

నేదీయాంసము. సం. విణ. —పై—

నేను. దే. స: రూ—ఏను. (సం. వ).—అహమ్.

నేపథ్యము. సం. వి. అ. న. రూ- నైపథ్యము. 1. వస్త్రాద్యలంకారము: చూ, భూషణము. 2; 2. నటినిలుచేచోటు: చూ, రంగము. 3.

నేపాళదేశపుబ్రాహ్మణులు, వారి జాతులయొక్క నామములు. అం. పార్బత్స, అధికారి, అర్జల, ఆచార్య, ఉక్నియాల, కండరియ, కప్యాల, కోయిక్యాల, కోయినాల-కోయిప్రాల, ఖనాల, ఖాండ్యాల, గజ్నియాల, గురగాయి, గైతౌల, ఘిమిరియా, చంపాగాయి, చపలాగాయి, దజి, దంజాలరి, దవారి, ధూంగియాల, నేపాలియా, పండిత, పనేరు, రిజాల, రిప్యాల, రుకాయి, లంసాల, లహోని, వాస్తగాయి, సత్యాల, సిద్ధియాల: చూ, బ్రాహ్మణులు. (నేపాళదేశము పర్వతములతో నిండినదగుటచే నిందు వసించే బ్రాహ్మణులు పార్బత్యాదినామములు కలవారై గోమాంసభక్షకులను శూద్రజాతిలో నధములగు కచోరా, భోటియాలనెడితక్కువ జాతివారలచే నీళ్లు తెప్పించి యుపయోగించుకొందురు. వీరిలో ఋగ్వేదులు, యజుర్వేదులు, మాధ్యందినులు, సామవేదులు, అధర్వణవేదులును కూడ కలరు. వీరు శాక్తేయమతమునకుఁజెందిశక్త్యుపాసనాపరులై యొకతెగవారును, తంత్రోపాసకులై యొకతెగవారునైయున్నారు. వీరిలో పార్బత్యాది బ్రాహ్మణులు బ్రాహ్మణులకును క్షత్రియులకును పురోహితులై యున్నారు. కొందఱు ఇతరజాతులవారికి పురోహితులై యున్నారు. నేపాళదేశపు బ్రాహ్మణతెగవారందఱును గొఱ్ఱెలను మేఁకలను పక్షిజాతులను భక్షించెదరు. ఆదేశపుప్రభువు క్షత్రియుఁడగుటచే బ్రాహ్మణాదిజాతులవారు కులాచారములు చెడకుండ కాపాడుచుందురు.)

నేపాళము. సం. వి. అ. పుం. 1. నేపాళదేశము: చూ, దేశము; 2. ఒకరకము చెఱకు*: చూ, రసాలము. 3; వై. వి. (1) నేపాళము*: నేపాళిక. (ఇదిద్వివిధము.—పెద్దనేపాళము, సీమనేపాళము.)(శుద్ధి.—గింజెలలోనిపప్పును పేడనీళ్లలో రెండుజాములుఉడికించినశుద్ధి.)

నేపాళవేము. సం. వి. అ. పుం: అశ్వతిక్తము, తృణనింబము. *

నేపాళిక. సం.వి.ఆ. స్త్రీ: చూ, నేపాళము(1)*.

నేబు. దే. వి. 1. పండ్రెండుకాసుల నాణెము; వా. బ. 2. డబ్బులు(కాసులు) "నేబులసంచి"

నేమంబుఁగన్న మన్నినితల్లి. ద్వి. వి. దేవగంగ. వేం, ఆం. 17: చూ, నది. [చూ, నైమి.

నేమకము. వై. వి.=నియమ. రూ-నేమము:

నేమము. సం. వి. అ. పుం. 1. కాలము: చూ, సమయము. 1; 2. పొంక: చూ, వేషము. 1; 3. ఖండము: చూ, శకలము. 4; 4: చూ, ప్రాకారము; 5. కపటము: చూ, వ్యాజము. 1; వై.వి. (1): చూ, రూ-నేమకము. కళా. 6, ఆ. 94; (2): చూ, వ్రతము.

నేమి. సం.వి. ఇ. పుం. 1.=నెమ్మి-నెమ్మ్మి. బండి కంటికడకమ్మి: చూ, శకటము. 1; 2. తినిశము*: చూ, వంజులము. 2; ఇ. స్త్రీ. 3. త్రిక. నూతియందునీరెత్తుటకు సమీపమున నుంచినరాట్నము, ఏతము మొదలైనదారుయంత్రము; వా. వి. (1): చూ, సామర్థ్యము. 1.

నేమించు. వై. స. క్రి.=నియమ: చూ, సెలవిచ్చు.

నేము. దే. స. క్రి. 1. ధాన్యముచేటలోఁబోసి కొనియిటునటుఁదిప్పు; 2. రూ-ఏము-మేము. నాశబ్దప్రథమా బహువచనమునకు రూపాంతరము.

నేయము. వై. వి. (రూ-నెయ్యము-నెయ్యమి) 1.=:చూ, స్నేహము. రస. 3, గుచ్ఛము; 2. న్యాయము. "నేయముగాదు" క్షేత్రియ: చూ, సత్యము. 1.

నేయార్థము. అం. సంధిదోషములలో నొకటి. (తనకె సంకేతమైనది): చూ, కావ్యదోషములు, సంధిదోషములు.

నేయి. వై. వి: చూ, రూ-నెయ్యి.

నేయు. వై. స. క్రి. 1. నేఁతనేయు: అనువయించు; 2: చూ, అల్లు; వా. వి. 3. జెబ్బతోమంచమువూఁడపఱచుట.

నేయుఁడు. వై. వి. (రూ-నెయ్యఁడి-నెయ్యుఁడు) =స్నేహి: చూ, స్నేహితుఁడు.

నేరఁబోతు. దే. విశే: చూ, పాపి.

నేరమి. దే. వి. 1. అజ్ఞానము. భాగ. అర. 5, ఆ. 311: చూ, మఱపు. 2; 2. పాపము. ఆం, భా. ద్వి. 131; భాగ. సభా. 2, ఆ. 224: చూ, వృజినము; 3: చూ, రూ-నేరము.

నేరము. దే.వి.తప్పు. (రూ-నేరమి-నేవము-నెవము-నెపము-నెరసు): చూ, సొంటు.

నేరాజె. దే. వి. జేరబాజె (బట్ట): చూ, వస్త్రము.

నేరిమి. దే. వి: చూ, రూ-నేరుపు. 1.

నేరుచు. దే. అ. క్రి. రూ-నేర్చు. 1. ఓపు: చూ, పర్యాప్తమగు; స. క్రి. 2: చూ, వాడుకపడు.

నేరుపరి. దే. విశే.(రూ-నేర్పరి-నేరుపుకాఁడు-నేరుపులాఁడు-నేర్పుకాఁడు): చూ, సమర్థుఁడు.

నేరుపు. వై. వి.=నైపుణ్య. రూ-నేర్పు. (దేశ్యమని శ. ర) 1: చూ, సామర్థ్యము. 1; 2. చమత్కారము, విజ్ఞానము: చూ, సామర్థ్యము. 1. ఆం, భా. ప్ర. 103; 3. అజ్ఞ: చూ, సమర్థనము; ప్రే. 4. నేఱుపఁజేయు.

నేరుపుకాఁడు. దే. విశే: చూ, రూ-నేరుపరి.

నేరుపులాఁడి. దే. విశే. జాణ: చూ, స్త్రీ.

నేరుపులాఁడు. దే. విశే: చూ, రూ-నేరుపరి. అచ్చ. బాల, కాం. 7.

నేరటేటు. దే. వి. జంబు: చూ, నది.

నేరెడు. దే. వి: చూ, రూ నేరేడు.

నేరేడల్లులు. వా. వి. బ: చూ, హణీగలు.

నేరేడు. దే. వి. (రూ-నేరెడు-నేఱెడు-నేఱే డు): చూ, సురభిపత్రి. (అతిమూత్రమును, మధుమూత్రమును తగ్గించేను. రక్తగ్రహణి కట్టును.)

నేరేడుదీవి. ద్వ.వి:చూ, తొలుదీవి.వై. 5,ఆ.76.

నేరేడుపండు. ద్వ. వి: జంబువు, జాంబవము.

నేర్చు: చూ, రూ-నేరుచే.

నేర్పరి. దే. విణ: చూ, రూ-నేరుపరి.

నేర్పు. వై. వి, పే్రి: చూ, రూ-నేరుపు (దేశ్య మని శ. ర.)

నేర్పుకాఁడు. దే. విణ:చూ,రూ-నేరుపుకాఁడు.

నేర్పువాఁడు. దే. విణ: చూ, బోధకుఁడు.

నేఱా. దే. విణ: చూ, రూ-నెఱి. 1.

నేల. దే. వి. 1. పుడమి: చూ, భూమి. 1; 2.చోటు. ఉ, హరి. 2, ఆ.204:చూ, స్థానము. 1; 3. దేశము. భార. విరా. 4, ఆ. 221: చూ, సీమ. 1. (దేశము); వా. 4.పంటపండుపొలము. “ నాకు నాలుగుపుట్ల నేలకలదు. ” [రించే.

నేలఁగలుపు. దే. అ. క్రి. చంపు: చూ, సంహ

నేలఁబెట్టికాలరాచేట. జా. మిక్కిలికష్టపెట్టుట. “ నేలఁబెట్టి కాలరాచేసట్టియాచిన్నవాండ్రు. ”(ధర్మజరాజసూయము.)

నేలకడిమి. ద్వ. వి. భూకదంబము *: చూ, హలిప్రియము. [స్థాలి. 2.

నేలకలిగొట్టు. దే. వి. భూపాటలి *: చూ,

నేలకుఁగోలకుఁదెచ్చేట. జా. మిక్కిలిబాధపెట్టుట. “ నేలకుఁగోలకుఁదెచ్చుచేన్నవాఁడు. ” (కళాపూర్ణోదయము. 7, ఆ. 35).

నేలగుమ్మడి.దే.వి:చూ,భూమికర్కారువు. *

నేలగుమ్మడు. ద్వ. వి. విదారి *. (ఇది ద్వివిధము.—తెల్లనేలగుమ్మడు, నల్లనేలగుమ్మడు. ఇదియే తెల్లనేలగుమ్మడు): చూ, భూమి కర్కారువు.

నేలగొలిమిడి. దే. వి. గోలోమి*: చూ, మొగబీర.

నేలచూలి. దే. వి. మన్నుకానుపు: చూ, సీత.

నేలజేమ్మి. ద్వ.వి. పిన్నజేమ్మి*:చూ,శమీరము.

నేలతంగేడు. దే. వి: చూ, హేమపుష్పకము*.

నేలతమ్మి. ద్వ. వి. మెట్టదామర*: చూ, సహస్రపత్రము.

నేలతాడి. ద్వ. వి. రూ-నేలతాడు: చూ, శిలింధ్రకము*.

నేలతాడు. ద్వ. వి.—పై—

నేలతామర. ద్వ. వి: చూ, నేలటమ్మి*.

నేలతాలుపు. దే.వి. 1: చూ, పర్వతము; 2.క్షత్రియుఁడు. అచ్చ.యు,కాం. 21:చూ,రాజో.1.

నేలతొళసి.ద్వ.వి. భూతులసి*:చూ,హరిప్రియము.

నేలనమలి. దే. వి. ఒకానొకపిట్ట: చూ, పక్షి.

నేలనేరేడు. దే. వి. భూమిజంబువు*: చూ, సురభిపత్రి.

నేలపట్టి. దే. వి. 1. అంగారకుఁడు: చూ, రాహువు. 2; 2. నరకాసురుఁడు: చూ, మహీసుతుఁడు; 3: చూ, నేలచూలి.

నేలపట్టిమగనిబంటు. ద్వ. వి. 1. అనుమఁడను కోఁతి. ఆం, పదా. 5—21: చూ, వానరము; 2. కోఁతి: చూ, వానరము.

నేలపడక. వా. వి. 1. చేచ్చినవానిపడుక: చూ, మృతశయ్య; 2. నేలపైపరుండుట.

నేలపల్లటీ. దే. వి. ఒకరకముపావురము: చూ, సురటీ.

నేలపొన్న.ద్వ.వి.కోలపొన్న*: చూ,పృశ్నిపర్ణి.

నేలపోఁక.ద్వ.వి. బోధాంబకము*: చూ,ప్రసంసి.

నేలబువి. ద్వ. వి: చూ, వల్మీకము.వేం,ఆం.88.

నేలమాళె. ద్వ. వి. భూమిలోపలియిల్లు. (రూ-నేలమాలియ-నేలమాళె): చూ, సదనము.1.

నేలమాలియ. ద్వ. వి.—పై.—

నేలమాళె. ద్వ. వి.—పై.—

నేలములక. దే. వి. (రూ-నేలములగ-నేలములుక) వార్తాకి*: చూ, వాఁకుడు.

నేలములగ. దే. వి.—పై.—

నేలములగచెట్టువకు డొంకెనలుకట్టుట. జా. పుట్టినది పుట్టినట్టుగానే యుండుట.

నేలములుక. దే. వి: చూ, రూ-నేలములక.*

నేలయడుగు. వా. వి. పాతాళము: చూ, లోకము. 1.

నేలయుసిరిక. దే. వి. భూమ్యాలిక*: చూ, శివ. 4. (దీనిలో "ఫైలాన్‌థిన్" అనుచేఁదుగలపదార్థముండును. దీనిసమూలముఉబ్బులలోను సెగలలోను మూత్రవ్యాధులలోను ఉపయోగింతురు)

నేలరేను. దే. వి. భూబదరి*: చూ, రేఁగు. 1.

నేలఱేఁడు. దే. వి. భూపతి: చూ, రాజా. 1.

నేలవిడిచిసాము. జా. నిరాధార వ్యాపారము. "ఊరకయేల నేలవిడిచి సాముచేసెదవు." (నీతిచంద్రిక—మిత్రభేదము)

నేలవేము. దే. వి: చూ, భూనింబము*.

నేలవేలుపు. దే. వి: చూ, బ్రాహ్మణుఁడు.

నేలసంపెఁగ. ద్వ. వి. భూమిచంపకము*:చూ, సంపెఁగ. [(రాయలసీమలో వాడుక)

నేలసెనగబుడ్డలు. వా. వి. వేరుసెనగకాయలు

నేలాఁవు. దే. వి. ఒకరకముడేగ:చూ, శ్యేనము.

నేవ. వా. వి. 1. కోపము: చూ, కోపము; 2. నింద: చూ, సెగ్గింపు.

నేవడము. దే. వి. (రూ-నేవలము-నేవళము) రత్నాలదండ:చూ,భూషణము. 2.(రాయి.)

నేవము. వై. వి: చూ, రూ-నెవము.

నేవలము. దే. వి: చూ, రూ-నేవడము.

నేవళము. దే. వి.—పై.—కళా. 7, ఆ. 66.

నేష్టుఁడు. అం: చూ, ఋత్విజుఁడు. 1.

నేస్తకత్తియ. వై. విణ. నేస్తకత్తె: చూ, స్త్రీ.

నేస్తకాఁడు. వై. విణ.=:చూ, స్నేహితుఁడు.

నేస్తము. వై. వి.=స్నేహ: చూ, స్నేహము.

నేస్తి. వై. విణ.=—పై.—

నేస్తు. వై. విణ.=—పై.—

నేస్తురాలు. ద్వ. విణ: చూ, నేస్తకత్తియ.

నేహరము. దే. వి: చూ, నేవలము.

## నై

నైకభేదము. సం. విణ: చూ, ఉచ్చావచము.

నైగనిగ్యము. సం. వి. అ. న. నిగనిగలాడుట.

నైగమము. సం. వి. అ. న. 1. వేదాంతము: చూ, వేదము; విణ. 2. పట్టణమునది.

నైగముఁడు. సం. వి. అ. పుం. 1. నాగరుఁడు; 2: చూ, నిగముఁడు.

నైచికము. సం. వి. అ. న. ఆవుయొక్క తల భాగము: చూ, సౌరభేయి. (ధేనువు.)

నైచికి. సం. వి. ఈ. స్త్రీ. చక్కనియాకారము మంచిప్రాయముగలిగి పాలపాటివెచ్చడియావు: చూ, సౌరభేయి. (ధేనువు.)

నైచ్యము. సం. వి. అ. న.(భక్త్యాదులచేఁగలుగు) అధమభావము: చూ, హీనము. 1.

నైజము. సం. విణ. 1. తనది: చూ, స్వతంత్రము; 2: చూ, స్వాభావికము.

నైపథ్యము. సం. వి. అ. న: చూ, నేపథ్యము.

నైపాలి. సం. వి. ఈ. స్త్రీ. నేపాళదేశపుమణిశిల, కుసటి: చూ, రాయి.

నైపుణము. సం. వి. అ. న.=నేర్పు. నేర్పరితనము: చూ, సమర్థనము.

నైపుణి. సం. వి. ఈ. స్త్రీ.=—పై.—

నైపుణ్యము. సం. వి. అ.న.=—పై.—

నైమిత్తికము. సం. విణ. నిమిత్తమువలనఁగలిగినది; వా. 2. పితృసంబంధమైనది.

నైమేయము. సం. వి.అ. పుం:చూ, వినిమయము.

నైయగ్రోధము. సం. వి. అ. న. మఱ్ఱిపండు.
నైయాయికుఁడు. సం. వి. అ. పుం: చూ, న్యాయాధిపతి. [అం. 2: చూ, శస్త్రములు.
నైరాశ్యము. సం. వి. అ. న. 1: చూ, వలవమి;
నైరృతి: చూ, రూ-నిర్‌ృతి. 2. 4. [(హరిత్తు.)
నైరృతిమూల. మి. వి: చూ, రూ-నిర్‌ృతిమూల.
నైరృతుఁడు: చూ, రూ-నిర్‌ృతి. 2.-4.
నైర్ఘృణ్యము. సం. వి. అ. న. దయలేనితనము.
నైర్మల్యము. సం. వి. అ. న. నిర్మలత్వము, గరగర: చూ, శుద్ధము. 3. [చూ, వర్ణము. 6.
నైల్యము. సం. వి. అ. న.=నల్ల. నల్లఁదనము:
నైవేద్యము. సం. వి. అ. న. 'రూ-నివేదనము. 1. నివేదింపఁదగినవస్తువు (దేవుని కారగింపయినది); చూ, సమర్పణము; అం. 2: చూ, ఉపచారము. 1; 3: చూ, ఉపచారము. 2.
నైషధము. అం. (దీనిని శ్రీహర్షుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.
నైషధుఁడు. సం. వి. అ. పుం. నిషధుఁడు, నలచక్రవర్తి: చూ, రాజు. 1.
నైషాది. అం: చూ, శుద్ధజాతులు (అంశములు.)
నైష్కికుఁడు. సం. వి. అ. పుం: చూ, రూపాధ్యక్షుఁడు.
నైష్ఠికుఁడు. సం. విణ.=: చూ, నైష్టికసీల. 1.
నైష్ఠుర్యము. సం. వి. అ. న. నిష్ఠురత్వము.
నైసర్గికబలము. అం. షడ్బలమునందొకటి. (శ-కు-బు-గు-శు-చం-రవులుఉత్తరోత్తరక్రమమున బలవంతులగుదురు.) ౧. రవి పూర్ణబలవంతుఁడు. 1; ౨. చం.=రవికంటె 1/7 బలముతక్కువగలవాఁడు అనఁగా 1/1—1/7=6/7; ౩. శు=చంద్రునికంటె 1/7 బలముతక్కువగలవాఁడు అనఁగా 6/7—1/7=5/7; ౪.గు=శుక్రునికంటె1/7బలముతక్కువగలవాఁడు అనఁగా 5/7—1/7=4/7; ౫. బు=గురునికంటె 1/7 బలముతక్కువగలవాఁడు అనఁగా 4/7-1/7=3/7; ౬. కు=బుధునికన్న 1/7 బలముతక్కువగలవాఁడు అనఁగా 3/7-1/7=2/7; ౭. శ=కుజునికన్న 1/7బలముతక్కువగలవాఁడు అనఁగా 2/7—1/7=1/7: చూ, షడ్బలము.
నైసర్గికము. సం. విణ: చూ, నైజము. 2.
నైస్త్రింశికుఁడు. సం. విణ: చూ, అసిహేతి.
నైస్పృహ్యము. సం. వి. అ. న. ఇచ్ఛలేనితనము: చూ, వలవమి:

## నొ

నొంచు. దే. ప్రే. నొవ్వఁజేయు. భార. కర్ణ. 1, ఆ. 192: చూ, నొగులుచు. 1, 2.
నొక్కము. దే. వి. పెద్దసదాప*: చూ, సదాప.
నొక్కు. దే. వి. 1. రూ-నొక్కుడు. అదుముడు వలనఁగలిగిన పల్లము: చూ, రంధ్రము. 1; 2. ముడుత. స్వా. 3, ఆ. 23: చూ, వళి. 2; స. క్రి. 3. పేనుచేదుపు: కుక్కు-(కుక్కు. చేదుపు; 4. పంటనొక్కు: చూ, మాకొను; 5. అదుము: చూ, పిసుకు. 1.
నొక్కుడు. దే. వి: చూ, రూ-నొక్కు. 1.
నొక్కులు. దే. వి. బ. వళులు: చూ, వళి. 1.
నొగ. దే. వి: చూ, యుగంధరము.
నొగచివర. దే. వి: చూ, పంగలగుంజె.
నొగులు. దే. వి. 1. వికలమగుట; 2: చూ,రూ-నెగులు; 3: చూ, శోకము; అ. క్రి. 4:చూ, వైకల్యమగు. ఉ. హరి. 3, ఆ.80; 5: చూ, నొచ్చు. 1; 6: చూ, నొచ్చు. 2.
నొగులుచు. దే. ప్రే. రూ-నొగుల్చు-నొంచు. 1. నొగులఁజేయు, ఎడలించు; 2. నొప్పించు: చూ, హింసించు.
నొగుల్చు. దే. ప్రే. —పై—

నొచ్చిళ్ళు. దే. వి. బ. చొంగ: చూ, లాల.
నొచ్చు. దే. అ. క్రి. 1:చూ, వేసారు; 2. దారిద్ర్యాదులచే పీడనొందు: నొగులు.
నొచ్చుకొను. దే. అ. క్రి: చూ, సుగ్రుక్కు. 1.
నొచ్చుకోలు. దే. వి: చూ, విప్రతీసారము. 1.
నొట్టి. వా. వి: చూ, రూ-నొష్ట. "నొట్టిమేక్క"
నొడలదొంతి. దే. వి: చూ, సంశయము (అప్రి)
నొడి. దే. వి: చూ, రూ-నుడి.
నొడికాఁడు. దే. విణ: చూ, నుడువరి.
నొడికారము. దే. వి: చూ, రూ-నుడికారము. (మాట చమత్కారమునకు.-కళా. 8, ఆ. 55; మాటకు.-అం, భా. ప్రి. 110.)
నొడికారి. దే. విణ. (నొడికారము + ఇ): చూ, రూ-నుడువరి. ఉ, హరి. 4, ఆ. 155.
నొడుగు. దే. వి, స. క్రి: చూ, రూ-నుడుగు.
నొడుచు. దే. స. క్రి. తప్పలుపట్టు.
నొడుపు. దే. వి. తప్పలుపట్టుట.
నొడువు. దే. వి, స. క్రి: చూ, రూ-నుడుగు.
నొప్పి. దే. వి. 1. బాధ: చూ, శోకము; 2: చూ, విపత్తు. జై. 7, ఆ.117; 3: చూ, శ్రమము.1
నొప్పించు. దే. ప్రే: చూ, హింసించు.
నొప్పిగుంటి. వా. వి: చూ, వ్యాధితుఁడు.
నొప్పియెత్తు. వా. స. క్రి: చూ, ఎత్తు. 29.
నొలి. వా. వి: చూ, శోకము.
నొల్లు. దే. స. క్రి. 1. బిడ్డలు నోటవేళ్లిడుకొని చేప్పరించు; వా. 2. గ్రహించు,నొల్లుకొను.
నొవులు. వా. వి: చూ, నొలి.
నొవ్వి.దే. వి. రూ-నొవ్వు. 1. వేదన: చూ, శ్రమము. 1;2. తెవులు. పంచ. నా. 1, ఆ. 408: చూ, రోగము. 1; 3: చూ, శోకము.
నొవ్వు. దే. వి.—వై—
నొసటిరొమ్ముక. దే. వి. అళి: చూ, శల్యము. 1.
నొసలు. వై.వి.=నిటల. రూ-నెన్నొసలు.(దేశ్య మని శ.ర) 1. నుదురు:చూ,లలాటము; అం. 2: చూ, కకలుంకుస్థలములు.
నొసలుబత్తుఁడు నోరుతోడేలు. జా. "వనఘనొసలు బత్తుఁడును నోరు తోఁడేల, టన్నకీతి దోఁచుచున్న దిప్పుడు" (వైజయంతీవిలాసము)
నొష్ట.వా.వి.నుదురు:చూ,రూ-నొట్టి.(లలాటము)

## నో

నోఁచు. దే. స. క్రి. నోము. పాండు. 2, ఆ. 30: చూ, వ్రతమాచరించు.
నోఁత. దే. వి. నోఁచుట.
నోటికితాళమువేయుట. జా. మాటాడకుండఁ జేయుట. "ఈపాటికి నోటికితాళము వేయవచ్చును." (ధర్మజరాజనూయము)
నోటిబీగము. దే. వి. దేవతాప్రార్థనకై దౌడల యందుపట్టుకొనెడు చౌకపు లోహపుకమ్మి.
నోటీసు. వా. వి: ప్రకటన.
నోటు. వా. వి. 1. బదులుపుచ్చుకొని వ్రాసి యిచ్చెడు ప్రామిస్సరీనోటు; 2. రూపాయలుగా మార్చుకొనెడు బ్యాంకినోటు; 3. జ్ఞాపకార్థము వ్రాసియుంచుకొనెడు చుక్క. [గుటక.
నోటెంఁడు. వా. వి: గుక్కెఁడు-గ్రుక్కెఁడు,
నోము. దే. వి. 1: చూ, వ్రతము; స. క్రి. 2:చూ,నోఁచు;3. పోఁగొట్టు:చూ,భంగించు.
నోయు. దే. అ. క్రి. నొచ్చు: చూ, వేసారు.
నోరు. దే. వి: చూ, వదనము. 1.
నోరుమెంగ. దే. విణ: చూ, మూఁగ. కళా. 3, ఆ. 238.
నోరుమెదల్పుట. జా. మాటలాడుట. "బ్రహ్మయు నోరుమెదల్పలేని" పాండు. 3, ఆ. 151. "మిన్నకచేననంతెనోరు మెదపక" కళా. 3, ఆ. 238.

నోరూరు. దే. అ. క్రి. 1. రుచిగలవస్తువులను తినెడుకోరికచే నోటనీళ్ళూరు; 2: చూ, వాంఛించు. పా. 3, ఆ. 51.

నోరెత్తు. దే. అ. క్రి. మాటాడయత్నించు: చూ, ఎత్తు. 23.

నోరోడక. జా. మాటాడ సందేహింపక. "అచ్చేట నోరోడకాయన రచ్చేలో" (శుద్ధాంధ్రనిరోష్ఠ్య నిర్వచన నైషధము)

నోవరి. దే. విణ: చూ, నొప్పిగుంటి.

నోవి. దే. వి: చూ, రూ-నొవ్వి. [267.

నోవు. దే. వి.—పై.—భార. ఉద్యో. 3, ఆ.

## నౌ

నౌ. సం. వి. ఔ. స్త్రీ. 1. ఓడ. (సదార్థమును గట్టును బొందించేనది): చూ, హోడము; దే. వి. (1): చూ, రూ-నవు-నవ్వు.

నౌక. సం. వి. ఆ. స్త్రీ.=నావ: చూ, నౌ. 1;

నౌకశకట న్యాయము. పా. ఓడలు బండ్లగును. బండ్లోడలగుననురీతి.

నౌకాఖ్యము. అం: చూ, ఉత్తానకరణబంధములు.

నౌకాదండము. సం. వి. అ. పుం. ఓడనడపుగడ: చూ, పీలి. 2.

నౌకు. దే. వి: చూ, రూ-నవుకు.

నౌడుకొట్టు. దే.అ.క్రి: చూ, రూ-నవుడుకొట్టు.

నౌబతు. వా. వి. మహారాజుల కోటముందు వాయించెడు వాద్యము. "ఢంకా నౌబతులు"

నౌరు. దే. విణ: చూ, రూ-నవురు.

## న్య

న్యంకువు. సం. వి. ఉ. పుం. 1. ఇఱ్ఱి (తిలవంచుకొనిపోవునది): చూ, హరిణము.1; 2. ముని: చూ, సన్యాసి.

న్యక్కారము. సం.వి.అ.పుం: చూ, పహేలనము.

న్యక్కృతి. సం. వి. ఇ. స్త్రీ.—పై—

న్యక్షము. సం. విణ. 1. అధమము; చూ, హీనము. 1; 2: చూ, సర్వము.

న్యత్షుడు. సం. విణ: చూ, హీనుడు.

న్యగ్రోధము. సం. వి. అ. పుం. 1. మఱ్ఱి: చూ, వటము. 3; 2: చూ, శమి*; 3. బార: చూ, వ్యామము. [రావి, మేడి(5)

న్యగ్రోధాదిగణము. అం. మఱ్ఱి, మామిడి, జువ్వి,

న్యగ్రోధి. సం. వి. ఇ. స్త్రీ: చూ, భల్లాతకి*

న్యర్బుదము. సం. వి. అ. న. 1. పదియర్బుదములసంఖ్య: చూ, సంఖ్య. 1; విణ. 2. పదియర్బుదములసంఖ్యగలది. [వ్యూఢము. 2.

న్యస్తము. సం. విణ. ఉంచఁబడినది: చూ,

## న్యా

న్యాదము. సం. వి. అ. పుం. కుడుపు: చూ, సాపాటు.

న్యాయము. సం. వి. అ. పుం.=నాయము. 1. తగవు, న్యాయబుద్ధి: చూ, సత్యము. 1; 2. స్వధర్మమువలన చలింపకుండుట: చూ, సత్యము. 1; అం. 3: చూ, తర్కము. 5; బ. 4: చూ, న్యాయములు.

న్యాయములు. అం. న్యాయమనఁగా పోలిక. (ఇవి సమయోచితముగాఁగొన్నిచోట్లఁ బ్రయోగించినచోఁ గావ్యము శ్రావ్యముగానుండును.) ఉదా.—అంకోల బీజన్యాయము. మొ. (గ్రంథవిస్తరభీతిచే న్యాయములనన్నిటి నిచట నుదాహరింపలేదు.)

న్యాయశాస్త్రము. పా. న్యాయమనఁగా దృష్టాంతము. దీనివలనఁదెలియఁబడని గవయాదిపదార్థములను, తెలియఁబడినగోవు మొదలగు పదార్థములనుజూపి వీటివంటివే గవయాది పదార్థములని చెప్పి తెలుపవచ్చును.

గనుక ప్రమాణము మొదలైన షోడశపదార్థములందొకటియగు దృష్టాంతపదార్థమునకు నామమైన న్యాయశబ్దముతో శాస్త్రము నకుఁ బేరేర్పఱుపఁబడినది: (చూ, ఉపవిద్యలు)

న్యాయాధికారి. సం. విణ: చూ, స్వామి. 3.

న్యాయాధిపతి. సం. విణ.—పై.—

న్యాయాన్యాయములు. పా: చూ, యుక్తాయుక్తతలు.

న్యాయ్యము. సం. విణ: చూ, యోగ్యము. 2.

న్యాసము. సం. వి. అ. పుం. 1. ఉనుచుట: చూ, విన్యాసము. 1; 2. ఇల్లడ: చూ, వాడిక.

## న్యు

న్యుబ్జఖడ్గము. సం. వి. అ. పుం. బాఁకు: చూ, బాణము. 1.

న్యుబ్జము. సం. వి. అ. న. 1. కర్మరంగమను మ్రానిపండు; పుం. 2. దర్భతోఁజేసిన సృక్కు. (శ. ర)

న్యుబ్జుఁడు. సం. విణ. 1. క్రిందుమోముగలవాఁడు; 2. తెవులుచే వంకరైనవాఁడు.

## న్యూ

న్యూంఖ. పా. పదునాఱోకారముల నుచ్చరించిన పిదప శబ్దమునుచ్చరించుట. అందు 1-7-13 ఓకారములను ప్లుతములనుగాను తక్కినవాని ననుదాత్తములఁగాను ఉచ్చరింపవలెను.

న్యూనపదము. అం. వాక్యదోషములలో నొకటి. ("శ్రీరామచంద్రుని శరణుచొరమి హతుఁడయ్యెను." ఇందు రావణుఁడను పదము న్యూనము. పదలోపము గానియెడల నర్థము న కెడమిచ్చును. "పిల్లవాండైనను వానికిం జెప్పవానికున్నంత యున్నది." ఇందు తెలివి యను పదము లుప్తము.): చూ, వాక్యదోషములు.

న్యూనము. సం. విణ. 1. తక్కువైనది: చూ, హీనము. 1; 2. నిందింపఁదగినది: చూ, హీనము. 2; వా. 3. తగ్గుదలగలది: చూ, కొఱతి. 2.

న్యూనాధిక్యము. సం. వి. అ. న: చూ, వాసి. 4.

న్యూనోపమము. అం. వాక్యదోషములలో నొకటి (ఉపమయందు న్యూనతయుండునేని న్యూనోపమము. ఉదా.—పీతాంబరుఁడైన హరి మేఘనిభుఁడు. మేఘముతోఁ బోల్పఁబడిన గుణము నీలవర్ణము హరియందుఁ జెప్పకుండుట చే నుపమ చాలదు. ఇత్యాది): చూ, వాక్యదోషములు.

## ప

ప. ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; అం. 2: చూ, కవర్గము; 3: చూ, స్వరము. 2; 4: చూ, పదపములు;

పంకక్షాళన్యాయము. పా. బురదలోదిగి కాళ్ళు కడుగుకొనుటకంటె దూరముగా నొత్తిగిలుటయే మేలనురీతి.

పంకజము. సం. వి. అ. న. అసలుఁబుట్టువు. రూ—పంకేజము: చూ, సహస్రపత్రము.

పంకప్రక్షాళనన్యాయము. పా. అడుసుతొ్రక్క నేల? కాలుకడుగనేల?.

పంకమగ్నగజన్యాయము. పా. బురదలోనేనుఁగు పడిచినచో దానినెత్తుట దుర్లభము. దానినేనుఁగే యెత్తవలెనురీతి.

పంకము. సం. వి. అ. పుం, న. 1.=పంకిః చూ, బురద; 2. పాపము: చూ, వృజిన

ము. 1; దే. వి. (1) పాలు.జై. 4, ఆ. 79.: చూ, స్తన్యము. [(రూ-పంకేరుహము.)

పంకరుహము. సం. వి. అ. న: చూ, పంకజము

పంకా. వా. వి. కఱ్ఱచెక్కడపు గుడ్డనతికి వ్రేలఁ గట్టిలాగెడు యొకానొక పెద్దవిసనఁగఱ్ఱ. "పంకాలాగుము." [బురద.

పంకి. వై. వి.=పంకము. య. 5, ఆ. 12:చూ,

పంకించు. వై. అ. క్రి. 1.=కంపః: చూ, సలించు. జై. 3, ఆ. 40; దే. స. క్రి. 2. పట్టించు. జై. 6, ఆ. 85; పాండు. 2, ఆ. 41: చూ, పూయు.

పంకిణి. వా. వి. పరిమళద్రవ్యములుంచెడు పాత్రము: చూ, పాత్రము. 6.

పంకిలమగు. మి. అ. క్రి: చూ, అసలుకొను.

పంకిలము. సం. విశ. బురదగలది (దేశము): చూ, సీమ. 1.

పంకెన. దే. వి. తడి: చూ, స్తేమము.

పంకేజము. సం. వి. అ. న: చూ, రూ-పంకజము. [పంకరుహము.

పంకేరుహము. సం. వి. అ. న: చూ, రూ-

పంక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1.=బంతి: చూ, శ్రేణి. 1; 2=పది: చూ,పది;పా. 3. పదవ ఛందస్సునందుఁబుట్టినవృత్తము. భ-భ-భ-గ 7: చూ, వృత్తము. 1; 4. పంచమఛందస్సునందుఁబుట్టినవృత్తము. ఒకభగణము రెండు గురువులుగలది: చూ, వృత్తము. 1.

పంక్తికంఠుఁడు. సం. వి. అ. పుం. (పంక్తికంధరుఁడు) 1. పదుపగాఁగంఠములు గలవాఁడు; 2. రావణుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

పంక్తికంధరుఁడు. సం. వి. అ. పుం.—పై.—

పంగ. వై. వి. 1. రూ-ప్రగ్గ, పలవకొమ్మ, పాయగొమ్మ. స్వా. 4, ఆ. 21: చూ, శాఖ; వా. 2. ఎడముగాచేయఁబడినరెండు కాళ్ళనడిమిభాగము. (అంగవంటిది.)

పంగటి. వై. విశ. ఎడముగలది.

పంగటించు. వై. స. క్రి. ఎడముగాచాఁచు.

పంగటికాళ్లవాఁడు. ద్వ. వి: చూ, సంజ్ఞువు.

పంగటికాళ్లు. వా. వి. బ: చూ, ముడికాళ్ళు.

పంగనామము. ద్వ. వి. నడుమఎడముగలుగ పంగవలెతీర్చినతిరుమణి: చూ, బొట్టు. 1.

పంగము. వై. వి. దేవబ్రాహ్మణవృత్తులమీఁద దొరతనమువారు తీసెడు చతుర్థాంశమైన కప్పము: చూ, శిస్తు. 1.

పంగలగుంజె. ద్వ. వి. 1: చూ, ఇఱుకుమ్రాను; 2: కోడిపీఁట, నొగచివర. (సం. ప).— అనుకర్షణము-అనుకర్షము.

పంగిడి. దే. వి. (రూ-పంగిడీ-పంగిణీ, పంగెన) ఓదము: చూ, వారి. 6.

పంగిడీ. దే. వి.—పై.—

పంగిడీయెత్తు. జా. మోసపుటెత్తు.

పంగు. దే. వి. 1: చూ, నెఱపు; వై. వి. 2.= భగః: చూ, భగము. 12.

పంగువు. సం. వి. ఉ. పుం. 1. శని: చూ, రాహువు. 2; విశ. 2: చూ, కలి. 4.

పంగెన.దే. వి: చూ, రూ-పంగిడి.

పంగ్వంధన్యాయము. పా. ఒకఁడుగ్రుడ్డి. మఱియొకఁడుకుంటి. కుంటివానిని గ్రుడ్డివాఁడు మోచికొనిపోవుచుండెను. కుంటివాఁడు మార్గము చెప్పుచుండెను. పరస్పరలాభమునకై పరస్పర సాహాయ్యము.

పంచకము. సం. వి. అ. న. 1. యుద్ధభూమి: చూ, భూమి. 1; స. 2. నాలుగునొకటి: ఇంద్రియము; (తె. ప.)—అయిదు-ఐదు, అరపది, ఏను, చేవ్వంచే-చొవంచే-చొవంచి; అం. 3. (అయిదు అంకములుగలవి) అంగములు, అగ్నులు (గార్హపత్యాది), అగ్నులు (పూర్వాగ్న్యాది), అమృతములు, అలంకారములు, అవయవములు (ప్రతిజ్ఞాది), అవస్థలు,

అశ్వధారలు, ఆకాశములు, ఆరామములు, ఆసనములు, ఇంద్రియములు, ఇంద్రియవిషయములు, ఉత్తరవాదములు, ఉపచారములు, ఉపవాయువులు, కన్యకలు, కన్యాదానాంగములు, కర్మేంద్రియములు, కల్పవృక్షములు, కాలములు, కావ్యములు, కృతసాక్షులు, కోలములు, కోశములు, క్రియలు, క్షారములు, క్షేత్రములు, ఖండములు, గంగలు, గవ్యములు, గురుమూలములు, గౌడులు, జ్యోతిర్లింగములు, తంత్రములు, తన్మాత్రలు, తాళకళలు, తాళజాతులు, తిక్తకగణము, తృణములు, దినాంగములు, దేవతలు, ద్రావిడులు, నాటకసంధులు, పంచాక్షరి, పంచసూత్రములు, పర్వతములు, పాకయజ్ఞములు, పితలు, పుత్రులు, ప్రకరణములు, ప్రాణములు, బౌద్ధశాస్త్రస్కంధములు, భక్ష్యములు, భూతములు, మన్మథబాణములు, మహాపాతకములు, మహాయజ్ఞములు, మహావాద్యములు, మాతలు, మార్గములు, ముఖములు (శివునివి), ముద్రలు, యానములు, రంగులు, లఘుమూలము, లవణములు, లోహములు, వర్ణములు, విలుకాని స్థానములు, విష్ణ్వాయుధములు, శక్తులు, శిఖలు, శిల్పులు, శివాననములు, సంస్కారములు, సమాధులు, సామములు, సూత్రములు, సోమయజ్ఞములు, హావిర్యజ్ఞములు, హేత్వాభాసము ఇత్యాది(సందర్భానుసారముగ ఇందుగల శబ్దములకు "పంచ" అనునది మొదట చేర్చి యుచ్చరింపవలెను.)

పంచకరహితము. పా. తిథివారనక్షత్రలగ్నముల సంఖ్యను కలిపి 9 చే భాగింపఁగా 1-2-4-6-8 సంఖ్యలు మిగులకుండుట.

పంచకళ్యాణము. అం: చూ, చిత్రవర్ణములు.

పంచకోలములు. అం. శొంఠి, చవ్యము, మోడి, పిప్పళ్లు, చిత్రమూలము. (5)

పంచక్రియలు. అం. ఉక్తి, ఆదానము, గమనము, విసర్గము, ఆనందకము. (5)

పంచక్షేత్రములు. అం. శ్రీశైలము, కాశి, కేదారము, కాళహస్తి, పట్టిసము. (5)

పంచగవ్యము. అం. ఆవుపేడ, ఆవుపంచితము, ఆవుపాలు, ఆవుపెరుఁగు, ఆవునెయ్యి (5)

పంచగూఢము. సం. వి. అ. పుం. శాఁజేలు: చూ, వృత్తము. 4. (ఇల్లుపంచగుప్తము.)

పంచగౌడులు. అం. ఉత్కల, మైథిల, కనోజ, కాన్యకుబ్జ, సారస్వతులు (5). (చూ, బ్రాహ్మణులు.)

పంచచామరము. పా. షోడశఘంటోద్భవవృత్తము. జ-ర-జ-ర-జ-గ. 10: చూ, వృత్తము. 1.

పంచజనుఁడు. సం. వి. అ. పుం: చూ, మనుష్యుఁడు. [బుద్ధుఁడు.

పంచజ్ఞానుఁడు. సం. వి. అ. పుం: చూ,

పంచతంత్రము. పా. (ఇదివిష్ణుశర్మకృతము): చూ, కావ్యనాటకములు. [రస, గంధములు(5)

పంచతన్మాత్రలు. అం. శబ్ద, స్పర్శ, రూప,

పంచతిక్తగణము. అం. మారేడుపిందెలు, వట్టివేరు, దనియాలు, శుంఠి, తుంగముస్తెలు (5)

పంచత్వము. సం. వి. అ. న. 1: చూ, మరణము; 2. పంచభావము.

పంచదశ. సం. వి. ఆ. స్త్రీ. 1.=భద్రి. పదునైదు; 2: చూ, వృత్తము. 1.

పంచదశప్రకరణములు. అం. ప్రత్యక్తత్త్వ, పంచభూత, పంచకోశ, ద్వైత, మహావాక్య వివేకములు; చిత్ర, తృప్తి, కూటస్థ, ధ్యాన, నాటకదీపములు; బ్రహ్మానందమందు యోగానందము, బ్రహ్మానందమందు ఆత్మానందము, అద్వైతానందము, విద్యానందము, విషయానందము. (15)

పంచదశి. సం. వి. ఈ. స్త్రీ. 1. అమవస: చూ, సూర్యేందుసంగమము; 2: చూ, పున్నమ.

**పంచదైవతములు.** అం. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుఁడు, రుద్రుఁడు, సదాశివుఁడు. (5)

**పంచనఖము.** సం. వి. అ. పుం. పులి: చూ, శార్దూలము. [కేశము.

**పంచనఖి.** సం. వి. ఈ. స్త్రీ. ఉడుము: చూ,

**పంచపాత్రము.** సం. వి. అ. పుం. 1. పంచపాత్రముల సమూహము: చూ, పాత్రము. 6; వా. 2. కోలగామండులోహపాత్రము (పంచపాత్రఅనియు): చూ, పాత్రము. 6.

**పంచభద్రము.** సం. వి. అ. పుం. ఐదుచోట్ల మంచిమచ్చలుగలగుఱ్ఱము: చూ, హయము.

**పంచమంగళము.** సం. వి. అ. పుం. స్తన శిర కంఠ చూళికా వక్షో మధ్యములయందు మంచి మచ్చలుగలగజము: చూ, హస్తి.

**పంచమజభాషలు.** అం. కైశికి, త్రవణ, తానోద్భవ, ఆభీరి, ఘూర్జరి, సైంధవి, దాక్షిణాత్య, ఆంధ్రి, మాంగళి, భావని.(10)

**పంచమము.** సం. వి. అ. పుం. 1. కోయిల, చూ, పికము; అం. 2. రాగవిశేషము: చూ, స్వరము. 2 (నాభి, ఉరము, హృదయము, కంఠము, శిరస్సు అను అయిదు స్థానములందును బుట్టినది. కోయిలలచే విస్తరింపఁబడునది. సప్తస్వరములలో నొకటి); విణ. 3: అయిదవది-ఐదవది; 4. ఇంపైనది: చూ, హృద్యము; పా. 5. (జ్యో):చూ, లగ్నకారకత్వములు (సంతానము,బుద్ధి,మంత్రము,మనస్సు, ఘనత, వినయము, రహస్యము, క్షేమము, అన్నప్రదానము, పాండిత్యము, ప్రజ్ఞ)

**పంచమలక్షిక.** అం: చూ, టక్కజభాషలు.

**పంచమషాడవజభాషలు.** అం. వేళావళి, శుద్ధమాళి, నట్ట (3) (భాష)

**పంచమషాడవజవిభాష.** అం: పల్లవిభాష. (1)

**పంచమషాడవజాంతరభాషలు.** అం. లలిత, కిరణావళి, శకాద్యావళి. (3) (భాష)

**పంచమి.** సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు అయిదవతిథి: చూ, తిథులు; 2. ద్రౌపది: చూ, మాన. 1; అం. 3: చూ, శుద్ధజాతులు.

**పంచమిజవిభాష.** అం. కౌసలి. (1) (భాష)

**పంచమిజవిభాషలు.** అం. భర్మాణి, అందోళిక (2).

**పంచమీవిభక్తి.** అం. (వలన, కంటె, పట్టి): చూ, విభక్తులు.

**పంచముఁడు.** సం. వి. అ. పుం. 1. మాలఁడు: చూ, మాల(1); 2. అయిదవవాఁడు; 3: చూ, సమర్థుఁడు. [స్యము.

**పంచముఖము.** సం. వి. అ. పుం: చూ, పంచా

**పంచముఖుఁడు.** సం. వి. అ. పుం. పంచాస్యుఁడు, అయిదుమోములవేలుపు: చూ, శివుఁడు. (ఈశానము, తత్పురుషము, వామదేవము, సద్యోజాతము, అఘోరము అని 5 ముఖములు) [(చూ, త్రికము. 7.)

**పంచరత్నములు.** అం: చూ, సంఖ్యాబద్ధము.

**పంచరాశికము.** పా. త్రైరాశికము మాదిరినే 5 రాసులమీఁదలెక్కించుట.

**పంచలక్షణము.** అం. (అయిదులక్షణములుగలది.) పురాణము. (పురాణమాత్రమునందెల్ల సాధారణముగ సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము అని పంచలక్షణములుండును. శ్రీకృష్ణభాగవతమునందు దశలక్షణ లక్షితత్వము చెప్పఁబడియున్నది )

**పంచవటుఁడు.** సం. వి. అ. పుం. ఉరస్కటుఁడు: చూ, మహావ్రతి.

**పంచవీరుఁడు.** సం. వి. అ. పుం. పూర్వజైన విశేషము: చూ, బుద్ధుఁడు. 1.

**పంచశరుఁడు.** సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు. (ఉన్మాదన, తాపన, శోషణ, స్తంభన, సమ్మోహనములను నైదుబాణములుకలవాఁడు.)

**పంచశాఖము.** సం. వి. అ. పుం: చూ, హస్తము.

పంచసరము. సం. వి. అ. పుం.=బన్నసరి: చూ, భూషణము. 2. [చూ, శర్కర. 1

పంచసారము. సం. వి. అ. పుం.=పంచదార:

పంచస్వరయుక్తరాగము. అం. (ఔడవము): చూ, స్వరము. 2.

పంచాంగము. సం. వి. అ. న. 1.(తిథి, వారము, నక్షత్రము, కరణము, యోగముల తెలిపెడి పొత్తము): చూ, అంగము. 9; పుం. 2. తాఁబేలు: చూ, వృత్తము. 4; 3. ఒకానొకగుఱ్ఱము: చూ, హయము; 4: చూ, హంసగలు.

పంచాంగములు. అం: చూ, పంచాంగము. 1.

పంచాంగుపుష్పితము. సం. వి. అ. పుం: చూ, పంచభద్రము. [చూ, వ్యాడంబకము.

పంచాంగులము. సం. వి. అ. పుం. ఆముదము*:

పంచాక్షరీ మహామంత్రము. అం. న-మ-శి-వా-య(లేక)న-మ-శి-వ-య: చూ, మంత్రము.1.

పంచాణుఁడు. సం. వి. అ. పుం.=పంచాణపువాఁడు. శిల్పి: చూ, స్వర్ణకారుఁడు.

పంచాదశ. అం. సంఖ్యాబద్ధమందొకటి: చూ, త్రికము. 7. [స్యము.

పంచాననము. సం. వి. అ. పుం: చూ, పంచా

పంచాననుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

పంచామృతములు. అం. 1: చూ, తంత్రములు; 2: చూ, అమృతము. 9. (వీనిమిశ్రము)

పంచాయతి. వా. వి: చూ, అయిదుగురికూటమి.

పంచార్చి. సం. వి. స. స్త్రీ. బుధుఁడు :చూ, రాహువు. 2. [స్వరము. 2.

పంచాలి. సం. వి. ఈ. స్త్రీ.=పంజేళము: చూ,

పంచావటము. సం. వి. అ. పుం. ఉరస్కూటము, పాలురకట్టుబట్ట: చూ, వస్త్రము.

పంచావయవములు. అం. ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము, ఉపనయము, నిగమనము.(5)

పంచాస్యము. సం. వి. అ. పుం. తెలనోటిమెకము: చూ, సింహము.

పంచాస్యుఁడు. సం. వి. అ. పుం: చూ, పంచముఖుఁడు.

పంచితము. దే. వి. అపురుచ్చే: చూ, మూత్రము.

పంచితిలు. దే. అ. క్రి. రూ-పంచితిల్లు గోవు మూత్రము విడుచు.

పంచియ. వై. వి. రూ-పంచె. కట్టుకొనుపెద్ద పంచె; కట్టుకొనుచిన్నపంచె; అంగవస్త్రము: చూ, వస్త్రము.

పంచివేఁత. దే. వి. 1. ఒక్కొక్కనికై వియమించినవేఁటా; వా. 2 పంచిపెట్టుట. [హుఁడు.

పంచేషువు. సం. వి. ఉ. పుం: చూ, మన్మ

పంచోత్తరవాదము. అం. సామాన్యనిరుక్తి, సవ్యభిచారము, సత్ప్రతిపక్షము, అసిద్ధము, బాధ (5)

పంచె. వై. వి.=పార్శ్వ-ప్రాంతః. రూ-పంచే పాక-పంచేపాళి-పంచోరి) ఇంటిప్రక్క ప్రదేశము, ఇంటిప్రక్క వంచి కట్టినకట్టడము (అనియు). ఉ. హరి. 4, ఆ. 270: చూ, సదనము. 1; 2. దగ్గఱ: చూ, సమీపము. 1; వా. 3: చూ, రూ-పంచియ; విణ. 4. అధికము: చూ, హెచ్చు. 1.

పంచెకము. దే. వి. 1. గుఱ్ఱముయొక్క పశ్చాత్ప్రదేశము. సా. 1, ఆ. 31: చూ, హయము; వై. వి. 2: అయిదుతూములు, ఏఁదుము, ఏనుము. (20 కుంచములు)

పంచెకరపాటులు. ద్వ. వి. బ. అత్యధిక దుఃఖములు. కాశీ. 4, ఆ. 18: చూ, శోకము.

పంచగౌడులు. అం. "సారస్వతాః కన్యకుబ్జా గౌడా ఉత్కలమైథిలాః । గౌడాః పంచవిధాః ప్రోక్తా వింధ్యాస్యోత్తరవాసినః.": సారస్వతులు, కన్యాకుబ్జులు, గౌడులు, ఉత్కలులు, మైథిలులు: చూ, బ్రాహ్మణులు.

పంచెదార. వై. వి.=పంచసారః: చూ, శర్కర. 1. [థుఁడు.

పంచెదారతింపి తేజిరౌతు. ద్వ. వి: చూ, మన్మ

పంచప్రాణములు. అం. "మహోరాత్రేష్వేకైకదా కర్ణాలాత్రైకపఞ్జరా ప్రాణికా పంచ ప్రాణోర్క్తా కర్కపద్మనాసిక" మహోరాత్రము, అంపద్రులు, ప్రాణములు, కర్ణాలులు, పరాద్రులు: చూ, ప్రాణ్యాలు.

పంచేహాక. వ్య. వి: చూ, పంచే. 1.

పంచేహాకి. వ్య. వి.—కై—

పంచేబంగారము. వై. వి. సూరము. కాశీ. 1, ఆ. 122: చూ, విపర్క్ర్షము.

పంచేకట్టే. వై. వి. అయిదుకట్టెలు. (పక్కాం గడ్డరితర్ప. 1, అ.)

పంచేపళ్లియ. వై. వి.=పంచపళ్లి. రూ-పంచే పళ్లి: చూ, పళ్లము. 6.

పంచేపళ్లిపనులు: వా. వి. బ: చూ, దా నరించే.

పంచోలంపువాఁడు. వై. వి.=: చూ, పంచా ణాఁడు. (రూ-పంచోలమువాఁడు-పంచో లపువాఁడు-పంచోలంబువాఁడు) (ద్వయము గొండలు.) [ము. 1.

పంచోలము. వై. వి.=పంచానన: చూ, శిల్ప

పంచోలె. వ్య. వి: చూ, పంచే. 1. [ఘూరతి.

పంచోరతి. వై. వి.=పంచరాత్రిక: చూ, అళ

పంచోరము. వై. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2: చూ, వ్యాపనము.

పంచోరించే. వై. అ. క్రి. 1: చూ, వ్యాపించే. పాండు. 3, ఆ. 179; 2. అతిశయించే. కాశీ. 6, ఆ. 125: చూ, సంపడించే.

పంచే దే. స. క్రి. రూ-పనుచే. 1. అజ్ఞాపించే. భార. ఆది. 1, ఆ. 30: చూ, సెలవిచ్చే; 2. పుచ్చే: చూ, సెలవిచ్చే; 3: చూ, భాగించే; 4: చూ, పంపు. 11.

పంచె. వై. వి: చూ, రూ-పంచియ.

పంజరము. సం. వి. అ. న. 1.=పంజేరము: చూ, సదనము. 1; 2. గవుసెన: చూ, పశస్త్రము; పుం. 3: చూ, శరీరము; 4. శక్తిగలుగుముక్కు మొనకలవాఁడు: చూ, శల్యము. 1.

పంజి. దే. వి: చూ, పంగము.

పంజిక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, పింజనము; 2: చూ, పింజిక. [చూ, హంజిక.

పంజియ. వై. వి.=భార్గి. రూ-పంజె.బారంగి*:

పంజికరుఁడు. సం. వి. అ. పుం. కరణము: చూ, సంపర్తి.

పంజె. వై. వి. 1: చూ, రూ-పంజియ.*; 2.దారిద్ర్యము:చూ,సేదరము.1;3.దరిద్రుఁడు: చూ, శాతుఁడు. 1.

పంజెతనము. వై. వి: చూ, పంజె. 2.

పంజే. వై. వి: చూ, అవిక. రామా. 4, ఆ. 168.

పంజేన. దే. వి. నిగరమైనది. (అప్రి)

పంజేరము. వై. వి.=:చూ, పంజరము. 1.అచ్చ. అ, కాం. 90. [చూ, స్వరము. 2.

పంజేళము. వై. వి.=పంచాళి. కాశీ.6, ఆ. 265:

పంజోయి. దే. వి. అగ్గిబొడి. హంస. 3, ఆ.28: చూ, స్నేహాళము.

పంజో. దే. వి. 1. దివటీ: చూ, స్నేహాళము; 2:చూ,పంజోయి; 3.విడవలిలోనగువానికట్టు. రామా. 5, ఆ. 41: చూ, విడవలి; 4. విడవలిలోనగువాని గంటు: చూ, విడవలి.

పంజోలకమ్మలు. దే. వి. బ. రత్నములుచెక్కిన కమ్మలు. ఉ, రా. 3, ఆ. 81: చూ, భూషణము. 2.

పంట. దే. వి. 1. పండుట;2. కృషి: చూ,వ్యవసాయము; 3: చూ, ఫలము. 1;4. వరిపైరు: చూ, సస్యము. 1. [పంటరెడ్డి.: చూ, రెడ్డి.

పంటకాఁపు. దే. వి. 1: చూ, వ్యవసాయి; 2. [illegible]

పంటపొలము. వా. వి. 1. పండిననేల: చూ, భూమి. 1;2. పండెడునేల: చూ, భూమి. 1

పంటరెడ్డి. దే. వి: చూ, పంటకాఁపు. 2.

పంటపలంతి. దే. వి. నేల: చూ, భూమి. 1. పా. 1, ఆ. 24. (ఇట్లు పంటచెలి, పంటపొలంతి.)

పంటపలంతితోడికోడలు. దే. వి: చూ, లక్ష్మి. ఆం. పదా. సుర. 14.

పంటసాల. ద్వి. వి. (ధాన్యములుపోసెడుగాదె, పాంతఱ, పురి, కొట్టు, పాణక, బోరెము లోనగు వానిస్థానము; మఱియు ధనాదికము దాఁచి కొనెడు బొక్కసములోనగువాని స్థానము): తద్వి.- గాదెకు.—కణఁజెము, గరిసె-గఱిసె, గవిసె, గాజె-గాదె, సుమ్మ. (సం. ప.)— కంతువు, కుశూలము-కుసూలము, క్మదరము, కోష్ఠము, వ్రీహ్యాగారము; పాంతఱకు.— కణఁజము, దూబ, పాంతఱ. (సం. ప).— గుప్తి; పురికి.—కూటు, పురి; పాణకకు.- కుమి-కుమ్మి, కూటము, కొట్టె, గుమి, పాడక-పాణక, బొట్ట; (సం. ప).—అవలలము; బోరెమునకు.—బోరెము; వడ్లు ఉప్పు లోనగు రాసులుండెడుచోటునకు.—కొటారము-కొటారు-కొట్టరువు, గోదాము, పంటసాల; బొక్కసమునకు.— ఉగ్రాణము, ఖజానా, పంటసాల, బండరము-బండారము-బండారు-బండరువు, బొక్కసము, మలుగు. (సం. ప).—కోశము-కోషము, గంజము, భండారము, భాండాగారము; సామగ్రిల కొట్టునకు.—ఉగ్రాణము, కొట్టిడి, కొట్టము-కొట్టాము-కొట్టు-కొఠారు, గిడ్డంగి. (సం. ప).—కోశము-కోషము-కోష్ఠము, కోష్ఠాగారము. (మిగతవిశేషాదులకు చూ, "సదనము. 1.")

పంటి. దే. వి: చూ, రూ—పనఁటి.

పంటించు. దే. అ. క్రి. 1. జోగుచేయు. భాగ. 10, స్కం. పూ. 124: చూ, వివరించు; 2: చూ, సంభ్రమించు. [అర్బుదము.

పంటితెవులు. వా. వి: పుప్పి-పుప్పిప్పి. (సం. ప).-

పంటియ. దే. వి. రూ-పంటె-పణఁటె-పంటె కోల. పంటెకఱ్ఱ. సాలెవాఁడు నూలుచే వైచుసాధనము: చూ, మగ్గము. 1.

పంటె. దే. వి.—పై.—

పంటెకఱ్ఱ. దే. వి.—పై.—

పంటెకోల. దే. వి.—పై.—

పంట్రి. దే. వి. విల్లులుగల అలుఁగులు మూఁడు నాలుగుగలకఱ్ఱ: పంట్రికోల, బల్లెగోల.

పంట్రికోల. దే. వి.—పై.—స్వా. 4, ఆ. 54.

పంట్రించు. దే. స. క్రి. పంట్రితోఁ బొడుచు.

పండ. సం. వి. ఆ. (స్త్రీ). యథార్థమెఱిఁగిన బుద్ధి: చూ, బుద్ధి.

పండగ. వా. వి: చూ, రూ-పండుగ.

పండాకు. వా. వి. రూ-పండుటాకు: చూ, సొరుగాకు.

పండాబ్రాహ్మణులు. అం: చూ, ఉత్కళులు. (ఉత్కళదేశ దేవాలయములలో పూజారులుగనుందురు. సామవేదులు, శుక్లయజుర్వేదులుగూడనున్నారు.): చూ, బ్రాహ్మణులు.

పండాలు. దే. వి. బ. (పండావారు) జగన్నాథ ప్రాంతవాసులు.

పండించు. వా. స. క్రి. 1: చూ, పంచించు; 2. పండఁబాఱిన కాయలు కావువేయు; 3. శవమును కాల్చు; 4. ఆటలో గెలుపును పొందించు. [దలఁచుకొనువాఁడు.

పండితంమన్యుఁడు. పా. తనను పండితునిగాఁ

పండితపుత్రుఁడు. పా. పండితునికొడుకు. (శుంఠయని వాడుక.)

పండితబ్రాహ్మణులు. అం. 1: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు; 2: చూ, కపూరియె బ్రాహ్మణులు.

పండితరాయశతకము. అం. (దీనినిపండితరాయఁడువ్రాసెను): చూ, కావ్యనాటకములు.

పండితుఁడు. సం. వి. అ. పుం.=పంతులు. 1: చూ, విద్వాంసుఁడు; 2. వ్యాపారి.

పండు. దే. వి. 1: చూ, ఫలము. 1; విణ. 2. పండినది; వా. 3. జయము; 4. గెలుపు; అ. క్రి. 5: చూ, ఫలించు; 6: చూ, శయనించు. పంచ. వేం. 1, ఆ. 218. [డుఁడు.

పండుఁడు. సం. వి. అ. పుం.=పేడి: చూ, షం

పండుకొను. దే. అ. క్రి: చూ, శయనించు.

పండుగ. దే. వి. (రూ-పండగ-పండుకు-పండువ-పండువు) 1: చూ, సంతోషము; 2: చూ, సంబరము; 3. సంక్రాంతిలోనగు పండుగ: చూ, సంబరము.

పండుగలు. అం. సంవత్సరాదిపాడ్యమి, భానువిదియ, అక్షత్తృతీయ, నాగులచవితి, ఋషిపంచమి, సుబ్రహ్మణ్యషష్ఠి, రథసప్తమి, కృష్ణాష్టమి, శ్రీరామనవమి, విజయదశమి, భీష్మైకాదశి, క్షీరాబ్ధిద్వాదశి, శనిత్రయోదశి, అనంతపద్మనాభచతుర్దశి, వ్యాసపౌర్ణమి, దీపావళీ అమావాస్య, సంక్రాంతి ఇత్యాది.

పండుకు. దే. వి: చూ, రూ-పండుగ. (ము.1.

పండుచేఁప. దే. వి. ఝషము: చూ, మత్స్య

పండుటాకు. వా. వి: చూ, రూ-పండాకు.

పండురతిబుడంట. ద్వ. వి. చిలుక: చూ, శుకము. వేం. అం. 99.

పండువ. దే. వి: చూ, రూ-పండుగ.

పండువంటికాఁపురము. జా. సమస్తసంపదలతో నిండియున్నకాఁపురము.

పండువు. దే. వి: చూ, రూ-పండుగ.

పండువెన్నెల. ద్వ. వి. పూర్ణచంద్రిక: చూ, వెన్నెల. [ఫ్రంజె: చూ, ఫ్రుంజె.

పండెట్టడి. ద్వ. వి. ఒకరకము పందెపుకోడి

పండేరము. వై. వి.=భక్ష్య: చూ, భక్ష్యము. సా. 1, ఆ. 23.

పండ్రెండు. ద్వ. స. (పది + రెండు): చూ ముహ్రాకము. [లము.

పండ్లపాఁచి. వా. వి. దంతమలము: చూ, శమ

పండ్లమ్రాఁప. దే. వి. రూ-పండ్లమ్రాను. 1. చేలయందుగల పైరులోని గాదముపోవునట్లు దున్నుసాధనము; 2: అవంధ్య, ఫలేగ్రహి.

పండ్లమ్రాను. వా. వి.—వై.—

పండ్లుకొరుకుట. జా. అధికముగకోపపడుట. "పాపితుంబురుడాయంచుఁ బండ్లుకొరుకు కొంచు." (కళాపూర్ణోదయము.)

పంతకాఁడు. ద్వ. విణ. (పంతము + కాఁడు). 1. పోటీచేయువాఁడు: పోటిగాఁడు; 2. ప్రతిజ్ఞకలవాఁడు; 3. పౌరుషముగలవాఁడు.

పంతగించు. వై. అ. క్రి. 1: చూ, పోటీచేయు; 2. ప్రతిజ్ఞచేయు: పట్టు, పట్టువట్టు; 3: చూ, గెలవిచ్చు.

పంతము. వై. వి. 1.=స్పర్ధా. రూ-పంతు. ఉ, హరి. 5, ఆ. 178: చూ, స్పర్ధ. 4; 2. పౌరుషము. ఉ, హరి. 3, ఆ. 47: చూ, శక్తి. 1; 3. రీతి: చూ, విధము. 1; 4. పోటి. కళా. 1, ఆ. 146: చూ, స్పర్ధ. 1.

పంతు. వై. వి. 1.=స్పర్ధా: చూ, రూ-పంతము. 1; దే. వి. 2. మేలిమి: చూ, హెచ్చు. 1; విణ. 3. మేలు: చూ, శుభము. 1. [స్త్రీ.

పంతులమ్మ. వా. వి. ఉపాధ్యాయిని: చూ,

పంతులు. వై. వి. బ.=పండిత.(దేశ్యమని శ.ర) 1: అయగారు- అయవారు- అయ్యగారు- అయ్యవారు, ఒజ్జె-ఓజె, చేదువులయ్య, ఠాకురు. (సం. వ.)—ఇజ్య, ఉపాధ్యాయుఁడు, కలాదుఁడు, గురువు, తీర్థము, తీర్థుఁడు, దేశికుఁడు, ద్రోణుఁడు; తద్వి.—నాట్యోపాధ్యాయుఁడు.—నట్టువొజ్జె; (మిగతవానికి చూ, "సూరాచార్యుఁడు."); 2. బ్రాహ్మణులలోగొప్ప యుద్యోగస్థులకును, లౌక్యులకును, నియోగులులోనగువారికినిపూజ్యవాచకము. (దేశ్యమని శ. ర.)

పంథ. సం. వి. న. పుం. త్రోవ: చూ, మార్గము. 1.
పంద. వై. విణ. 1. పిఱికి. భార. అర. 6, ఆ. 245: చూ, వెఱపరి; 2: చూ, షండుఁడు.
పంది. దే. వి: చూ, సూకరము. (దీనిభేదములు.—ఊరబంది, అడవిపంది, ముండ్లపంది.)
పందికొక్కు. దే. వి. రూ-కొక్కు: చూ, మూషికము.
పందికొమ్ము. వా. వి. పందికోఱ: చూ, పల్లు. 1.
పందికోఱ. వా. వి.—పై—
పందిగడ్డ. ద్వ. వి: చూ, శృంగాటకము*.
పందిగోరు. ద్వ. వి. వేఁటకానిసాధనము: చూ, బాణము. 1.
పందితోఁక. వా. వి. ఋషభము: చూ, వాలము. 1.
పందిపీఁట. ద్వ. వి. గాఁడీమొదలగు ఎక్కుడు బండ్ల చివరను పందిమూతివలె మూఁపునలోనగువానితోఁజేసి యమర్చిన పరికరము: పందిముక్కు, పందిమూతి, ముట్టియ-ముట్టె.
పందిపోటు. దే. వి. పందినిపొడిచెడియీఁటె. రూ-పందీఁటె: చూ, బాణము. 1.
పందిముక్కు. దే. వి: చూ, పందిపీఁట.
పందిమూతి. దే. వి. —పై—
పందియము. వై. వి.=ఘణీత: చూ, రూ-పందెము.
పందిరి. దే. వి. రూ-పందిలి. కాయమానము: చూ, సదనము. 1.
పందిలి. దే. వి.—పై—
పందిపెంట. వా. వి. ఇది గుఱ్ఱపుపెంటవలె వేఁడి చేయును. నీరుపెట్టఁబడు కూరమొక్కలు, ఉల్లి, చెఱకు, తములపాకులు మొదలగుసస్యముల కిదిమంచిది. ఈపెంటవలన తయారైన ఫలాదులను బాగుగతోమి కడిగివండనిచో వీనినంటియుండు సూక్ష్మజీవులు కీడుచేయును. ఇందుస్ఫురత్పంచామ్లజనిదముకలదు.
పందీఁటె. దే. వి: చూ, రూ-పందిపోటు.
పందుము. వై. వి. పదితూములు: చూ, రూ-పదుము.
పందెకాఁడు. ద్వ. వి. రూ-పందెపుకాఁడు. విక్రి. 7, ఆ. 124: చూ, హారకుఁడు. 2.
పందెపుకాఁడు. ద్వ. వి: చూ, రూ-పందెకాఁడు. ఆం, పదా. నర. 53.
పందెపుకోడి. వా. వి: చూ, రూ-పుంజు.
పందెనమందుము. వా. వి. పదునెనిమిది తూములు.
పందెమిడు. వా. స. క్రి: ఒడ్డు, కాయు.
పందెము. వై. వి.=ఘణీత. రూ-పందియము. 1. ఒడ్డనము, జూదములోనగు వానియందు ఓడెడువాఁడు గెలిచెడి వానికిచ్చునట్లు పంతమాడిపెట్టెడు ధనాదికము: చూ, వ్యవహారము. 4; 2. పాయము, జూదము: చూ, వ్యవహారము. 4.
పందేరము. దే. వి. ధనాదికముపంచిపెట్టుట: చూ, పంపిణి. 1.
పందొమ్మందుము. ద్వ. వి. పందొమ్మిదితూములు.
పందొమ్మిది. ద్వ. స: ఏకోనవింశతి.
పందొమ్మిదవవాఁడు. ద్వ. వి: ఏకోనవింశుఁడు.
పందా్రియెత్తు. ఆం. ఒకానొకరాగము: చూ, స్వరము. 2. (చూ, గానశాస్త్రపండితుఁడు)
పంపకము. దే. వి. 1. పంచుట: చూ, భాగము. 1; 2. పంపుట: చూ, ప్రేషణము.
పంపర. సం. వి. ఆ. స్త్రీ: పంపరపనస *.
పంపరపనస. మి. వి.—పై—; తద్వి.— ఫుల్ల పంపరపనసకు.—ఫుల్లపంపరపనస. (సం. ప).—అ (అ) మ్లపంపర, కుంతీభోజము.
పంపించు. దే. స. క్రి: చూ, పంచు. 1-2-11.
పంపిణి. దే. వి. 1: చూ, పందేరము; 2. కట్టుబడి.
పంపు. దే. వి. 1: చూ, వ్యభిచారము. ఆం, పదా. నర. 99; 2. ఆజ్ఞ. జై. 7, ఆ. 96: చూ, సెలవు; 3. ఆజ్ఞాపింపఁబడినపని. నిర్వ 8, ఆ. 82; 4: చూ, రూ-పంపకము. భార. ఉద్యో. 3, ఆ. 9; 5. దాస్యము. ఆం, పదా. నర. 67: చూ, సేవ; 6. పరిమళ్ళ పరుస. వసు. 1, ఆ. 99: చూ, భూమి. 1; వై. వి. 7. మారణకర్మము: చూ, హింస. 1;

8. పిల్లలోని కడ పంచ (15 తులములు.); 9. అభిప్రాయవాచకము; స. క్రి. 10: చూ. తెలవచ్చు. నిర్వ. 5, ఆ. 102; 11. అరుగం కేయు: అంపు-అనచే-అన్చు-అనుపు, పంచే-పంపించే-పనచే-పన్చు, ప్రచ్చు; వా. వి. 12. గాలిలోనకువాని పెక్కించేగొట్టము

పంపట. వా. వి: చూ, పేపనము.

పంపువడు. వ్య. అ. క్రి. ఆజ్ఞాపింపఁబడు. జై. 4, ఆ. 122: చూ, తెలవచ్చు. [తెలవచ్చు.

పంపుకట్టు. దే. స. క్రి. ఆజ్ఞాపించు: చూ,

పంబ. వై. వి.=పనసము. వస్త్రవాద్యవిశేషము, "పంబవాదము.": చూ, పిరా. [వాఁడు.

పంబలవాఁడు. వా. వి. బ. పంబవాయించెడు

పంబిన.వా.అవ్య.శ్లేషార్థకము:చూ, శ్లేషము. 3.

పంబు. దే. వి. 1. ఎద్దుమీఁదవేసెడు పెద్దసిద్ది: చూ, సిద్ది;2.జయము: అం, పరా. సర. 116: చూ,విజయము 1;అ. క్రి.3: చూ,నందడించు.

పంబుడాళ్లు. దే. వి. బ. దేనినేని ఈడ్చికట్టెడి త్రాళ్ళు: చూ, మోత్రము. 1. (పంబుత్రాళ్ళు అనియు)

పకపక. దే. వి. రూ-పకాపక. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము.ఉ, హరి. 2, ఆ.148:చూ, హాహా.

పకాపక. దే. వి.—పై—

పకాలి. దే. వి: చూ, రూ-పక్కాలి.

పకాలు. వా. వి: చూ, పకపక.

పకీరు. వా. వి. 1 మహమ్మదీయుల వైరాగి; 2.మహమ్మదీయుని చిహ్నము;3.బిచ్చగాఁడు.

పకీలు. దే. వి. ఏయాటయందగు ధ్వన్యనుకరణము: చూ, హాహా.

పకోడి. వా. వి. రూ-పకోడా:చూ, భక్ష్యము.

పక్క. వై. వి.=పక్ష. రూ-ప్రక్క. 1: చూ, పార్శ్వము. 2; 2: చూ, ప్రక్క. 2; 3:చూ, సహాయము; 4: చూ, పక్షము. 1; దే. వి. 5: చూ, శయ్య.

పక్కణము. సం. వి. అ. పుం. బోయపల్లె: చూ, కేరము.

పక్కణి. వై. వి.=ఫరణి. దబ్బ.రూ-పక్కిణి. (దేశ్యమంజరి. ర): చూ, పాత్రము. 6.

పక్కము. వై. వి.=పక్షము. 1: చూ, పక్క. 4; 2: చూ, స్నేహితుఁడు; 3:చూ, పక్క. 3; విణ. 4. తోడు: చూ, పక్క. 5.

పక్కా. వా. విణ. పక్వమైన, సిద్ధమైన, నిండు."పక్కారంగు" "పక్కావ్యవహారము."

పక్కాలి. దే. వి. రూ-పకాలి: చూ,తగడము.

పక్కి. వై. వి. 1.=పక్షి. పులుఁగు చూ, పక్షి; 2.=స్పృక్కా. స్పృక్కాయను గ్రంధ్యము. రూ-పక్కియ-పక్కె: చూ, రాజార్హము; వా. 3. రీతి: చూ, విధము. 1. [విష్ణువు. 1.

పక్కిరాతేల్పు. వ్య. వి.గరుడధ్వజుఁడు:చూ,

పక్కిణి. వై. వి.=: చూ, రూ-పక్కణి.

పక్కిపాప. వా. వి. పక్షిపిల్ల: చూ, పక్షి.

పక్కియ. దే. వి.రూ-పక్కె. 1.(రూ-పక్కె-ప్రిక్క-ప్రిక్కి-ప్రిక్కె)బరిమెంక*: చూ, శాఖోట; వై. వి. 2.=పక్షః. భార. అర.1, ఆ. 309: చూ, పార్శ్వము. 2; 3. పక్షము. ఆం. భా. ద్వి. 138: చూ, ప్రిక్క. 2; 4. ఒకానొక చేఁప: చూ, మత్స్యము. 1.

పక్కిరాయఁడు. వై. వి:చూ, హరివాహనుఁడు.

పక్కు. దే. వి. 1: చూ, వృద్ధుఁడు; 2. ఎండిన మెతుకు: చూ, సాదము. (1); 3. ఎండినవట్టు; 4. నవ్వుటలోనగు వానియందగు ధ్వన్యనుకరణము. స్వా. 4, ఆ. 103: చూ, హాహా (ఆమ్రేడితమందు పక్కుపక్కు)

పక్కున. దే.దప్రి. క్రి. విణ. తటాలున. స్వా. 3, ఆ. 69: చూ, వేగము. 3.

పక్కె. చూ, రూ-పక్కియ.(చేఁపలలోని భేదములు.—చందమామపక్కె, బుడ్డపక్కె, మొదలగునవి)

పక్కెర. వై. వి.=ప్రిఖరః. 1. గుఱ్ఱములోనగు వాని అంగీ, కంబళము. పా. 4, ఆ. 76; భార. ఆర. 1, ఆ. 378; భార. ద్రో. 1, ఆ. 353; భార. విరా. 3, ఆ. 131; భో. 3, ఆ. 238: చూ, ప్రిఖరము; 2. కవచము: చూ, వారవాణము.

పక్కెరాలు. ద్వ. వి. అంతఃపురకావలికత్తె. రామా. 6, ఆ. 171: చూ, స్త్రీ.

పక్త్రిమము. సం. విశ. 1. పండినది: చూ, శ్రాణ. 2; 2. పండఁబడినది:చూ,శ్రాణ.2.

పక్వమగు. మి. అ. క్రి: చూ, ఫలించు.

పక్వము. సం. విశ. 1, పరిపాకముఁబొందినది. (నశింపనాయిత్తమైనది); 2. చేటుమూఁడినది: చూ, పరిణతము. 1.

పక్షకము. సం. వి. అ. పుం. దిడ్డివాకిలి: చూ, సదనము. 1.

పక్షగ్రహణము. అం: చూ, సూర్యగ్రహణము.

పక్షచరము. సం. వి. అ. పుం. తనకదుపును బాసియొంటిఁజరించెడి యేనుఁగు: చూ, హస్తి.

పక్షచరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

పక్షజన్ముఁడు. సం. వి. న్. పుం.—పై—

పక్షతి. సం. వి. ఇ. స్త్రీ. 1. పాడ్యమి: చూ, హరివాసరము; 2: చూ, ఱెక్కమొదలు.

పక్షపరిమాణప్రశంస. అం:చూ,ప్రమేయములు.

పక్షపాతము. సం. వి. అ. పుం. 1. ఒకప్రక్కకొఱఁగుట; వా. 2. పక్షపాతబుద్ధితోవర్తించుట. (ఒకపక్షము పనిచేయుట): చూ, వలపక్షము.

పక్షపాతి. సం. వి. న్. పుం. పక్షపాతముకలవాఁడు.

పక్షభాగము. సం. వి. అ. పుం. ఏనుఁగుయొక్క పార్శ్వభాగము: చూ, హస్తి.

పక్షము. సం. వి. అ. పుం. 1.=పక్క-పక్కము, నెలయందు పదునైదుదినములు. (ఇది ద్వివిధము.—శుక్ల (శుద్ధ) పక్షము; కృష్ణ(బహుళ) పక్షము) శుక్ల పక్షమునకు.—ధవళపక్షము, శుక్లము, సితపక్షము. (తె. ప.)- తెలిపక్కము, తొలుపక్కము; బహుళపక్షమునకు.—అసితపక్షము, కృష్ణపక్షము, కృష్ణము, బహుళపక్షము. (తె. ప).—కడపక్కము, మలుపక్కము; పక్షమునకు.— (తె. ప).—పక్క-పక్కము, (మిగతవానికి "చూ, శుక్లము. 3"); 2: చూ, ఱెక్క. 1; 3.=ప్రక్క-పక్క. వైపు: చూ, పార్శ్వము. 2, 4. ప్రక్కయిల్లు: చూ, సదనము. 1; 5:చూ, విరోధము; 6. బలము: చూ, శక్తి.1; 7. రాజెక్కెడి యేనుఁగు: చూ, హస్తి; 8.ప్రియ్యనోపు: చూ, ప్రియ్య; 9: చూ, స్నేహితుఁడు; 10: చూ, సహాయుఁడు. 1, 11. తర్కవిషయసాధ్యము; 12 ఏటము: చూ, ప్రక్క. 2; 13. కేశతత్పర్యాయములకు పరమైనచో సమూహము. "కేశపక్షము" మొ: చూ, సమూహము.

పక్షములు అం. 1: చూ, పక్షము. 1; 2 కుడిఱెక్క, ఎడమఱెక్క; 3. వాదిపక్షము, ప్రతివాదిపక్షము; 4. పాండవులపక్షము, కౌరవులపక్షము. ఇత్యాదులూహ్యంబులు, 5. వ్యూహాంగములు.

పక్షవంచితము. అం:చూ, సంయుతహస్తములు.

పక్షవాతము. సం. వి. అ. పుం. శరీరమును ఒకప్రక్క శూలుగఁజేసెడి రోగము: చూ, రోగము. 1.

పక్షాంతము. సం. వి. అ. పుం. 1: చూ, పున్నమ; 2. అమవస: చూ, సూర్యేందుసంగమము.

పక్షాంతరము. వా. సం. అవ్య. 1. ఆలోచింపఁగా ఒకపద్ధతిని; 2. మఱొకప్పుడు.

పక్షి. సం. వి. న్. పుం.=పక్కి. (ఱెక్కలుగలిగినది) 1. చిలుక మొదలైనది: అండజము, అగౌకసము, అనేకజము, అభ్రగము,

ఉకము, ఉత్పతము, కటూకువు, కామాళిము, కీకశాస్యము-కీకసాస్యము, కీశము, కుతుకము, కుటరువు, కులాయస్థము, క్రాంచువు, ఖగము, ఖచరము, ఖజాకము, ఖేటము, ఖేలి, గరుత్మంతము, గాంధారరాజము, చంచుభృత్తు, తపము-తపస్సు, తరుశాయి, తుండి. దివౌకసము, ద్విజన్మము, ద్విజము, ద్విజాతి, నగౌకసము, నభస్సంగమము, నాడీచరణము, నీడోద్భవము, పతంగము-పతగము, పతత్తు-పతత్త్రి-పత్రి, పత్రిరథము, పిత్సంగము, బంధురము- బంధూరము, వాకంకము, వాజి, విహంగమము-విహంగమ- విహగము, వికిరము, విష్కిరము, విహాయము-విహాయసము, వ్యోమచారి, శకుంతము, శకుంతి, శపనము, శకుని. (తె. ప).—ఇరుంబుట్టువు, గువ్వ, గూడుకానువు; గుడ్డుకానువు, పక్కి, పిట్ట, పులుగు, పులువు; తద్విశేషములు:—పర్యాయపదములం జొపెడివి.—కొంకె, హరివాహనుండు (గరుత్మంతుండు), నకినంపుంబులుంగు (గుడ్లగూబ), డేగ (శ్యేనము), జీనువాయి, జీలుంగు, తీతువు, తైలపాయిక, దాత్యూహము, పాలపిట్ట, పావురము, పాంకుమపులుంగు (పికము), పిగిలిపిట్ట, పిచ్చుక, పిన్నగ్రద్ద, పెన్నడపులుంగు, బకము, బటువుగువ్వ, బెళగువ్వ, భారిటము, భృంగరాజము, మల్లెజేగురు, మహాపక్షము, రాబందు, లకుముకి, లావుక, వర్తిక, వానకోయిల, వాయసము, విట్భాకిక, వెన్నెలపులుంగు (చకోరము), వేసడము, వ్యాఘ్రాటము, వ్యోమనాశిక, శకునము, శతపత్రము, శారిక, శుకము, సారసము, హారితము; (మఱియు) పలురకముల పక్షులు.—అంగదీర్ఘసంతము, అట్టయోధి-అష్టయోధి, అవచక్రము, కంఠాగ్ని, కచాటురము, కతిసోలము, కరకము, కరటువు, కవి, కాష్ఠకుట్టము, కుతాకువు, కుథరము, కొంకణము, క్షుద్రచూడము, గండభేరుండము, గరేగండము, గిరివర్తికము, గుంద్రము, గూఢలక్ష్మము, చికురము, ప్లవము ఇత్యాది. (మఱియు) పలురకముల పక్షుల తెనుంగు పేళ్లు.—అంబటిజోరిగాండు, అణుజో, అలజేపిడరి, ఆసకప్పెరగాండు, ఉల్లంకి-ఉల్లంగి, ఉల్లాము, ఎఱ్ఱగ, కల్లేడు, కఱుకుకక్కి, కాటిగాండు, కుటాక, కురుజో, కేర్జము, గడ్డిపిట్ట, గావ, గుండుములుపుగాండు, గుడుగురావిలము, గున్నంగి, గొంగడికాండు, గొబడి, గోగడి, గ్రుడ్డుకానువు, చెల్లపిట్ట, చేకిబాన, చీకలవ, జిట్ట, జీనువజీనువాయి, జేమ్మ, తప్పడుగాండు, దోరువా, నల్లచ్చిగాండు, నేలనమలి, నగడంపుజిట్ట-నగిడపుజిట్ట, పరబ, పతిక, పజిగపిట్ట, పాతుకాండు, పాములనారిగాండు, పాలకాకి, పాపళము, పురిడిపిట్ట, పూరెడు-పూరేడు, పెడిసె, పొట్టిపిట్ట, పాడిపిట్ట, పొన్నంగి, పోతుకాండు, పోపిట్ట, పోలుగ-పోలువ, బంగరుపిచ్చిక, బట్టమేంక, బెలంచి, బెళగువ్వ, బెళవ, బొజ్జజిట్ట, మాస, ముల్లంగిపిట్ట, మూంగ, రివ్వ, లాటి, లావిల, లొటకజిట్ట, లొట్టకన్నుజిట్ట, వంగపండు, వరిక, వాజము, వామన, వామనపాతుకాండు, వెదురుకంపజిట్ట, వెదురుపిచ్చిక, వెన్నడాయి, వెన్నముద్దకోడి; (మఱియు) కేర్జమునకు.—గేరంజనము-గేరజము. (తె. ప).-కెర్జము-కేరజేము-కేర్జము; గండభేరుండమునకు.—గండభేరుండము-భేరుండము. (తె. ప).—ఇరుందలపులుంగు, ఇరువాయిపక్కి, ఏనుంగులతిండి, దుగమొగములపులుంగు; పదుదలపక్కికి.—డాబ-దాబ, పడదల-పదుదల; నారాయణపక్షికి.—నారాయణపక్షి. (తె. ప).—నారణపక్కి; ఈంకలురాల్చినపక్షికి.—(తె. ప).—అణుజా, కురుజా, గూంటి

-గువ్వ; గువ్వలగుంపునకు.— (తె. ప).— -గువ్వకరి; పక్షిజాతికి.— కక్షిక-కక్షీక; పక్షిపిల్లకు.— అవటము, చమసము. (తె. ప).—పక్కి-పాప; రెక్కలువచ్చి పయ స్సువచ్చిన పక్షిపిల్లకు.—(తె. ప).—ఎగు బోఁడ; ఆఁడుపక్షికి.—(తె. ప).—పక్కిణి మొదలగునవి. (మిగత విశేషాములకు "శకుం తి" చూడుము.); అం. 2: చూ, గతులు.

పక్షిణి. సం. వి. ఈ. (స్త్రీ). 1. రెండుపగళ్ల నడుమనున్న రాత్రి: చూ, రాత్రి; 2: చూ, రాత్రి; 3: చూ, పున్నమ; 4. ఆఁడుపక్షి: చూ, పక్షి; వా. 5. చేనిపోయినవానింగూ ర్చి దగ్గరబంధువులు లోనగువారికింగలుగు మృతాశౌచము: చూ, మృతాశౌచము.

పక్షివృక్షన్యాయము. అం. పక్షి చెట్టుమీఁద నిలుచునట్టిదనుకీతి. [గాశనుఁడు.

పక్షిసింహుఁడు. సం. వి. అ. పుం: చూ, పన్న

పక్షీకరించు. సం. అ. క్రి. పక్షమునుంచు.

పక్ష్మము. సం. వి. న్. న. 1. రెప్పవెండ్రుక: చూ, వెండ్రుక. 1; 2. పక్షితుప్పుడు: చూ, వెండ్రుక. 1; 3. నూలులోనగువాని సన్నపు తునక: చూ, నూత్రము. 1; 4. అక రువు, కింజల్కము: చూ, సహస్రపత్రము.

-పక్ష్మలము. సం. విశ. పక్షములుగలది.

-పక్ష్మలించు. సం. అ. క్రి: చూ, రెప్పవేయు. కాశీ. 2, ఆ. 44.

-పగ. వై. వి. 1. రూ-పగర: చూ, విరోధము. 1. నిర్వ. 5, ఆ. 139; 2: చూ, రూ-పగ తుఁడు. [ధించు.

-పగఁబట్టు. ద్వ. అ. క్రి. పగగొను: చూ, విరో

-పగకెదిరించు. వా. స. క్రి: చూ, అభియోగించు.

-పగకెదురు. వా. వి. 1: అభిగ్రహుఁడు, అభి యుక్తుఁడు; 2: చూ, లూటీ. 4.

-పగగొను. ద్వ. అ. క్రి. విరోధపడు. భార. ఉద్యో. 4, ఆ. 227: చూ, విరోధించు

పగచాలు. ద్వ. వి. మాలించుట. పంచ. వేం. 1, ఆ. 60: చూ, ద్వేషంపు.

పగటిచీఁకు. వా. వి: చూ, పగటిఁపుఁగులుఁగు.

పగటిజోతి. ద్వ. వి: చూ, సూర్యుఁడు.

పగటివేలుపు. దే. వి.-వై.-(రూ-పగటివేల్పు.)

పగటు. వై. వి. 1.=ప్రకటు. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 2: చూ, లావణ్యము; 3. విరో ధపుమాట. అం, ధా. శ. 116: చూ, పరు షము. 2; స. క్రి. 4.=ప్రకటించు. కళా. 8. ఆ. 175; హరి. 1, ఆ. 37: చూ, వెల్లడించు.

పగడ. దే. వి. 1. ఒకటి: చూ, పంచి; 2. పాచి కలమీఁది ఒంటిచుక్క: చూ, వ్యవహారము. 4.

పగడచాపంచె యడుగులుగలపక్కి. ద్వ. వి. తుమ్మెద: చూ, భ్రమరము.

పగడ పంటికోర. ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1.

పగడపుజిట్ట. ద్వ. వి. రూ-పగడంపుజిట్ట. ఒక రకముపిట్ట: చూ, పక్షి.

పగడపుతీఁగెలు. ద్వ. వి. రూ-పగడంపుతీఁగెలు. ఒకరకమువడ్లు: చూ, ధాన్యము.

పగడపురిక్క. వై. వి. రూ-పగడంపురిక్క= ప్రవాళర్క్ష. ఆర్ద్ర: చూ, రిక్క.

పగడము. వై. వి. 1.=ప్రవాళము: చూ, రత్న ము. 1; వా. వి. 2: చూ, రూ-పగడ. 1; పా. 3. పగడముశుద్ధి.- నిమ్మపండ్లరసములో నానవేయుటయేశుద్ధి.

పగడసాల. ద్వ. వి. (పగడ + సాల) 1. పాచి కలు సారెలుగల సొగటాలజేత: చూ, వ్యవ హారము. 4; 2. సొగటాలఆట, సొగటాలు: చూ, వ్యవహారము. 4.

పగతుఁడు. ద్వ. వి. (పగ + అతఁడు) (రూ- పవతుఁడు-పగ-పగఱు-పగవాఁడు): చూ, శత్రువు. 1.

పగతురాలు. వ్య. వి. (పగతుండు + ఆలు) శత్రురాలు: చూ, స్త్రీ.

పగదారి. వై. వి. 1. పగగొనఁదగినవాఁడు: చూ, శత్రువు. 1; 2. పగసాధించువాఁడు: చూ, శత్రువు. 1.

పగదించు. వా. స. క్రి. చంపు. ఆం, భా. త్రై. 123: చూ, సంహరించు.

పగదించుట. వా. వి. చంపుట. ఆం, సభా. 115: చూ, హింస. 1.

పగయూఁకుట. దే. వి. వైరవృత్తి. ఆం, భా. స్త్రీ. 224: చూ, విరోధము. 1.

పగఱు. వ్య. వి. బ. (పగ + వాలు) (శత్రువులు. భార. శాం. 1, ఆ. 120: చూ, శత్రువు. 1.

పగలింటికోర. దే. వి. (పగలు + కోర): చూ, [పగటిజ్యోతి.

పగలు. దే. వి. రూ-పవలు. 1. పట్టపగలు: చూ, వాసరము; వా. వి. 2. పండ్రెండు గంటలకాలము: చూ, వాసరము; 3. 24 గంటలకాలము: చూ, వాసరము; బ. 4. విరోధములు. "పగలుపెరిగినవి".

పగలుకాననిపుల్లు. ద్వ. వి: చూ, పగటిజ్యోతి. వెం. ఆం. 101. [ప్రమాణము.

పగలుపొద్దుకట్టువిధము. వా: చూ, అహః

పగలువత్తి. ద్వ. వి. మతాబు: చూ, బాణాసంచు.

పగలుచేయుపలంతి. వా. వి: చూ, పగలింటికోర.

పగలొత్తులు. వా. వి. బ. కరదీపికాభేదము: చూ, స్నేహాశము.

పగవాఁడు. ద్వ. వి: చూ, పగతుఁడు.

పగిడి. దే. వి. 1: కరబూజము. (సం. ప).— ఇత్రాలము*; 2. రూ-పగిది. ఉపధ: చూ, లంచము; 3. రూ-పగిది. కప్పము: చూ, శిస్తు. 1.

పగిది. దే. వి: చూ, రూ-పగిడి 2—3; 4.= ప్రకృతి, రీతి: చూ, విధము. 1.

పగులఁగొట్టు. దే. స. క్రి. పగులఁజేయు: పగులుచు-పగుల్చు. [రించు.

పగులఁబాఱు. దే. అ. క్రి. పగులు: చూ, విదా

పగులు. దే. వి. 1. చీలిక. ఆం, భా. ద్వి. 130: చూ, స్ఫోటనము; అ. క్రి. 2. రూ-పవులు. ప్రక్కలగు: చూ, పగులఁబాఱు.

పగులుచు దే. క్రి: చూ, పగులఁగొట్టు.

పగుల్చు. దే. క్రి.—పై.—

పగుల్వాఱు. దే. అ. క్రి: చూ, పగులఁబాఱు.

పగోడా. వా. వి: చూ, రూ-పకోడి.

పగ్గము. వై. వి.=ప్రగ్రహః. రూ-ప్రగ్గము. 1. గుఱ్ఱములోనగువాని కళ్ళెములోనగువాని యందు తగిల్చి యీడ్చిపట్టెడుత్రాడు. భార. విరా. 3, ఆ. 180: చూ, సూత్రము. 1; 2. సాలెవాఁడు పడుగునీడ్చికట్టెడు త్రాడు: చూ, సూత్రము. 1: 3. తరిత్రాడు. స్వా. 5, ఆ. 30: చూ, సూత్రము. 1; 4. త్రాడు. నీలా. 2, ఆ. 66: చూ, సూత్రము. 1; 5. ఎడ్లతలకుఁబెట్టెడిత్రాడు: చూ, సూత్రము. 1; వా. వి. 6. రథాదుల నులాగెడిత్రాడు: చూ, సూత్రము. 1.

పగ్గించు. వై. అ. క్రి. ప్రజ్ఞలుపలుకు.

పగ్గియ. వై. వి. రూ-పగ్గె.=ప్రజ్ఞా. 1. గర్వోక్తి: చూ, శబ్దము. 2; 2. సామర్థ్యమును తెలుపు మాట: చూ, శబ్దము: 2; 3: చూ, సామర్థ్యము. 1.

పగ్గె. వై. వి.=—పై.—(2వ యర్థమునకు.— ఉ, రా. 6, ఆ. 80, 3వ యర్థమునకు.— అచ్చ. యు, కాం. 288.) [కారము.

పచ. సం. వి. ఆ. స్త్రీ. వంట: చూ, సూప

పచంపచ. సం. వి. ఆ. స్త్రీ.= పచ్చే-పసుపు. రూ-పత్రింపచ. *: చూ, హరిద్రువు.

పచనము. సం. వి. అ. న.=బానసము: చూ, పచ. [చూ, పర్తకుఁడు.

పచారి (చో) రి. వా. వి. చిల్లరదినుసులమ్మువాఁడు:

పచి. సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1

పచేరము. వై. వి.=పరిహార. 1: చూ, పరిహారము. 1; 2: చూ, పచోరు.

పచేరు. వై. వి.=—పై.—

పచేళిమము. సం. విశే. తనంతట పక్వమైనది: చూ, శాలి. 2.

పచ్చి. దే. వి. 1. తడిగలది: చూ, స్తిమితము. 2; 2. ఉడుకనిది; 3. ఎండనిది; 4. కాలనిది; 5. తేఱనిది; 6. మఱుఁగుకేనిది; 7. ముదురనిది.

పచ్చిక. దే. వి. (పచ్చి+కలది) తాసము: చూ, హరిత.(తృణము. 1.) [పరస్సు. 1.

పచ్చికపడియ. వా. వి. అల్పసరస్సు: చూ,

పచ్చికాయ. వా. వి. 1: చూ, శలాటువు; 2. లేఁతవయస్సువాఁడు: చూ, యౌవనుఁడు.

పచ్చిగడ్డి. వా. వి: చూ, గడ్డి.

పచ్చిదేఱు. దే. అ. క్రి. పచ్చియగు.

పచ్చిదొంగ. వా. వి. గజదొంగ: చూ, చోరకుఁడు. 1.

పచ్చినెత్తురు. వా. వి. నికరమైనరక్తము: చూ, రక్తము. 1.

పచ్చిపులుసు. వా. వి. కాచేనిచింతపండురసము.

పచ్చిబియ్యపుమామిడి. దే. వి. నార లేక కండ గల మామిడి*: చూ, మామిడి.

పచ్చిబియ్యము. దే. వి. 1. నానఁబాలు: చూ, బియ్యము; 2. ఉప్పుడుచేయని బియ్యము: చూ, బియ్యము; వా. వి. 3. ఈసంవత్సరపు పంటబియ్యము: చూ, బియ్యము.

పచ్చియము. వై. వి. రూ-పచ్చెము.=పశ్యతోహరణ. చూచుచుండఁగా దొంగిలుట: చూ, ముచ్చిలి.

పచ్చీసు. వా. వి: చూ, బాలికాక్రీడ.

పచ్చెకాఁడు. ద్వ. విణ: చూ, పచ్చిదొంగ. (వైకృతము అనికొందఱు)

పచ్చెపువాఁడు. ద్వ. విణ.—పై—

పచ్చెము. వై. వి.=: చూ, రూ-పచ్చియము.

పచేరణ. వై. వి.=పరిచరణ: చూ, విహార.

పచేరించు. వై. అ. క్రి.=పరిచర. 1. పరిభ్రమించు. చు. 1, ఆ. 87: చూ, భ్రమించు; స. క్రి. 2.=పరిచర: చూ, రూ-పచోరించు. 2. హరి. పూ. 7, ఆ. 159; 3. (అంగడియందమ్ముటకు) సరకులమర్చు. భార. అను. 5, ఆ. 73; 4. వల పఱచు. ఉ, హరి. 4, ఆ. 271; 5: చూ, ప్రయోగించు. 2. కా. 5, ఆ. 243; 6. బాణము ప్రయోగించు కసు. 5, ఆ. 60: చూ, ప్రయోగించు. 4; 7. పోఁచు. మార్క. 1, ఆ. 251: ఒగ్గు, ఒడ్డు, పోఁచు, పోఁపు; 8: చూ, పచోరించు. 1. వసు. 3, ఆ. 85; 9: చూ, సవరించు. హరి. ఉ. 6, ఆ. 252; 10: చూ, పగలు. 4. [నము.

పచేరింపు. వై. వి. పరిసరణము: చూ, వ్యాపనము.

పచోరము. వై. వి.=పరిసార. అంగడి: చూ, సదనము. 1.

పచోరించు. వై. స. క్రి. (రూ- పచేరించు- పసరించు) 1. నడపు. రామా. 6, ఆ. 144: చూ, వర్తించు; 2. పరిసరింపఁజేయు. స్వా. 5, ఆ 101: చూ, వ్యాపించు.

పచోరు. వై. వి.=పరిచార (రూ-పచేరుపచేరము) మంచిపాదవిన్యాసము: చూ, ప్రయాణము.

పచ్చ. వై. వి. 1.=పచంపచ. రూ-పచ్చన. పసరువన్నె: చూ, వర్ణము. 6; 2. పసుపువన్నె. రూ-పచ్చన: చూ వర్ణము 6; 3. మరకతమణి: చూ, రత్నము. 1; 4. పచ్చనిచెట్టు మొదలైనది. పాండు. 3, ఆ. 46: హరిశ్చ. 3, ఆ. 162; 5. కరచరణాదుల యందు పొడుమేకొనుటచేత నేర్పడెడు పసరువన్నెరేఖ; విణ. 6. పసరువన్నెగలది: చూ, వర్ణము. 6; 7. పసుపువన్నెగలది: చూ, వర్ణము. 6.

పచ్చఁదనము. రై. వి.=పచంపచ: చూ, పచ్చ. 1.

పచ్చఁబ్రాలు. ద్వ. వి. బ. శోభనాక్షతలు: చూ, శేసఁబ్రాలు.

పచ్చకప్పుటెకము. ద్వ. వి: చూ, లింగము

పచ్చకప్పురతెల్లుపాఁడు. ద్వ. వి. లింగావాక్యం ము. అచ్చ. యుద్ధ, కాం. 105: చూ, దాసి మఁడు. 1. [చూ, గాత్రము.

పచ్చకప్పురపురటలు. వా. వి. ఘనసారముగట్లు:

పచ్చకప్పురమయ్యె. వా. అపురూపమాయెను. "పచ్చకప్పురమయ్యె గామపలు—." (విజయ విలాసము)

పచ్చకప్పురము. రై. వి. పచ్చిదనమును, మంచి పరిమళమును గల కర్పూరము: చూ, కర్పూరము

పచ్చగన్నేరు. ద్వ. వి. 1. పచ్చపూవులగన్నేరు*: చూ, హయమారకము; 2. కిర్రిహీర్హా న్నము: చూ, ధాన్యము.

పచ్చగజ్జము. రై. వి. కలీనము: చూ, హయము.

పచ్చగజ్జముగలాఁడు. ద్వ. వి: చూ, సూర్యుఁడు. ఆం, భా. పరి. 81.

పచ్చగోరంట. రై. వి: చూ, మహాసహ*.

పచ్చచేమంతి. రై. వి. కురంటకము *: చూ, చేమంతి.

పచ్చచేనము. రై. వి: చూ, శణపుష్పి*.

పచ్చజువ్వి. ద్వ. వి. కలజువ్వి*: చూ, ప్లక్షము.

పచ్చడము. రై. వి.=పరిచ్ఛద. 1. బట్ట యు. 2, ఆ. 68: చూ, వస్త్రము; 2. పక్కదుప్పటి. లక్ష్మీ. 3, ఆ. 89: చూ, వస్త్రము; 3. కట్టుబట్ట. కాశీ. 6, ఆ. 184: చూ, వస్త్రము; 4. అంగవస్త్రము: చూ, వస్త్రము.

పచ్చడి. దే. వి. 1. తునుక: చూ, శకలము. 4; 2. నంజో. పాండు. 4, ఆ. 184: చూ, రుచిం గాయ; 3. ఊరుఁబిండి: చూ, భక్ష్యము; వా. 4. ముద్ద: చూ, సరువడము.

పచ్చతలకమ్మిక. ద్వ. వి. బంగారుకమ్మిక: చూ, కమ్మిక.

పచ్చన రై. వి.=పచంపచ. 1: చూ, రూ-పచ్చ. 1 కి. 2: చూ, రూ-పచ్చ. 2. స్వా. 4, ఆ. 28.

పచ్చనిదుల్లి. ద్వ. వి. దుర్గ్రహము *: చూ, సుకందకము. 1. [పచ్చన: చూ, వర్ణము. 6.

పచ్చపచన. రై. వి.=పచంపచ. రూ- పచ్చ

పచ్చపచ్చన. రై. వి.=—రై.—

పచ్చపిట్ట రై. వి: చూ, హారితము. 3.

పచ్చపూమొంగలి. ద్వ. వి: చూ, హేమపుష్పిక*.

పచ్చపూమొల్ల. ద్వ. వి: చూ, మొల్ల*.

పచ్చపూసాయె. జా: చూ, పచ్చకప్పురమయ్యె. "పచ్చపూసాయెఁ బోపాలఁతియారు." (విజయ విలాసము.)

పచ్చపైకము గజ్జముచేచ్చినదాఁకనె. లో. "పచ్చపయికంబు గజ్జము, చేచ్చినదాఁకనె యట్లన్నసామెత వినవే." (నిరంకుశోపాఖ్యానము)

పచ్చముపాడు. దే. విణ. (పాడు + పాడు) మిక్కిలి శూన్యము. రై. 4, ఆ. 20: చూ, శూన్యము. 1. [మహాసహ.

పచ్చములుగోరంట. ద్వ. వి. కురంటకము*: చూ,

పచ్చయరఁటి. ద్వ. వి. మహారంభ*: చూ, రంభ.

పచ్చయిరుగుడు. ద్వ. వి: చూ, శింశుప*.

పచ్చయెన్నువిల్లు. ద్వ. వి: చూ, చిగురువిల్లు. వేం. ౨ం. 9.

పచ్చరాయి. ద్వ. వి: చూ, పచ్చ. 3.

పచ్చరెక్కలపిట్ట. ద్వ. వి: చూ, శుకము.

పచ్చవలువదారి. ద్వ. వి: చూ, విష్ణువు. 1.

పచ్చవారువపుజోదు. ద్వ. వి. రూ-పచ్చవార్వపుజోదు. 1: చూ, సూర్యుఁడు; 2: చూ, మన్మథుఁడు. అచ్చ. బాల, కాం. 3.

పచ్చవార్వపుజోదు. ద్వ. వి.—రై.—

పచ్చవిలుతుఁడు. ద్వా. వి: చూ, మన్మథుఁడు. భార. అర. 7, ఆ. 174. [జ. తిక్క. 8.

పచ్చవిలుకునితేజి. ద్వా. వి: చూ, శుకము. సాం

పచ్చసరులు. వా. వి: చూ, ధాన్యము.

పచ్చసెగ. వా. వి. ఒకానొక పెనరోగము: చూ, రోగము. 1.

పచ్చోక. ద్వా. వి: చూ, హరితపత్రిక *.

పజె. వై. వి.=పర్జా: చూ, పర్జ.

పజెనొర. ద్వా. వి. సలుప. వేం. ఆం. 4: చూ, బ్రహ్మ. 1.

పజ్జి. వై. వి.=పశ్చాత్. 1. వెనుక. భార. ఆది. 7, ఆ. 239: చూ, వెనుక. 1; 2: చూ, సమీపము. 1. ఉ, రా. 2, ఆ. 330.

పటకా. వా. వి. నడికట్టు (బెల్టు): చూ, సూత్రము. 1.

పటకారు. వా. వి: చూ, రూ-పట్టుకారు(ఱు).

పటకారుఁడు. సం. వి. అ. పుం: చూ, సాలెవాఁడు.

పటకుటీరన్యాయము. పా. డేరా యొక్కడ కావలెనన్న నచ్చోట నిల్లుగా నేర్పడుననుకీతి.

పటచ్చరము. సం. వి. అ. న. ప్రాంతిగుడ్డ: చూ, వస్త్రము.

పటపట. దే. వి. కదలుట, కొఱుకుట, పగులుట, విఱుగుట లోనగువానియందగు ధ్వన్యనుకరణము. పా. 3, ఆ. 32; స్వా. 4, ఆ. 113: చూ, హూహూ.

పటపత్రము. సం. వి. అ. న: కాకలము-కాగలము, పత్రిక. (తె. ప).—కాకితము-కాకిదము-కాగితము-కాగిదము. తద్వి.—ఒకబందుకాకితమునకు.—(తె).—టావు-తావు-తావు; ఇరువదినాలుగు కాగితములకు.—(తె).—దస్తా; ఇరువదిదస్తాలకు.-(తె).-రీము; పదిరీములకు.—(తె).—బేలు. (మిగతవానికి" చూ, సంపుటము. 3. ")

పటము. సం. వి. అ. పుం, న. 1.=వసనము-పుట్టము. బట్ట: చూ, వస్త్రము; 2. చిత్రవస్త్రాదియు వస్త్రాదికము: చూ, వస్త్రము; పుం. 3: చూ, వోరటిక; వై. వి. (1).=స్ఫటా. పాముపడగ: చూ, సర్పము.

పటలప్రాంతము. సం. వి. అ.న. చూరుకొనదెర: చూ, చెలిచె.

పటలము. సం. వి. అ. న. 1. ఇంటికప్పు: చూ, సదనము 1; 2: చూ, సమూహము; 3: చూ, పరివారము. 1; 4. గ్రంథభాగము: చూ, సర్గము. 1; 5. నేత్రరోగము: చూ, హర్షణము; 6. కంటిబొట్టు: చూ, బొట్టు. 1; 7.=పొట్లము. సేనాసమూహము: చూ, సేన. 1; పుం. 8. రత్నదోషము: చూ, రత్నము. 1.

పటలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సమూహము.

పటసణి. దే. వి: చూ, వ్యాపనము.

పటసణించే. దే. అ. క్రి: చూ, వ్యాపించే

పటవాసకము. సం. వి. అ. పుం. వస్త్రములకు వాసనకైన బుక్కాము: చూ, సంపదము.

పటహము. సం వి. అ. పుం. 1. తప్పెట: చూ, భేరి; పుం. 2. యుద్ధవాద్యప్రమోక్షత: చూ, స్వరము. 2; అం. 3: చూ, పంచమహావాద్యములు; 4: చూ, అనద్ధవాద్యములు.

పటా. వై. వి.=పట్టా. రూ-పట్టి-పట్టా. గోనెపట్టలోనగునది: చూ, సంచి.

పటాకి. వా. వి: చూ, పటాసు.

పటాణి. దే. వి. గుజ్జము. ఉ, రా. 4, ఆ. 200: చూ, హాయము.

పటాపంచే. దే. విశే. రూ-పటాపంచేము. అగోచరము. పాండు. 2, ఆ. 8: చూ, విచ్చేమొగము. [65.

పటాపంచేము. దే. వి.—వై.—విజ. 2, ఆ.

పటాపంచేలు. వా. వి. బ: చూ, కకవికలు.

పటాలము. వై. వి. దండు: చూ, సేన. 1.

పటాసు. వా. వి. తుపాకిమందుతోఁ జేసి ప్రమాదము కలుగఁజేయు ఒకానొక యంత్రవిశేషము: పటాకి.

పటిక. వై. వి.=స్ఫటిక: చూ, పటికారము. (అక్షపాలలో జేరఁబెట్టినది.)

పటికపుఖాయి. వా. వి: చూ, పటికము.

పటికబెల్లము. వ్య. వి: చూ, శర్కర. 1

పటికము. వై. వి.=స్ఫటిక: చూ, రాయి.

పటికారము. వై. వి.=స్ఫటికా. (పటిక + కారము): చూ, వెలిగారము.

పటికిరింత. దే. వి. చేఁదు: చూ, లోలము.

పటిఠరించు. దే. స. క్రి. (భా, పాది. 6, అ. 85): అప్పళించు. చెప్పఁజించు, చేయు, చేఁయు, తట్టు, చప్పుడించు. (సం. వ).— ఆస్ఫాలించు, ఆస్ఫోటించు.

పటిమ. సం. వి. ఇ. పుం. 1. నేర్పు: చూ, సామర్థ్యము. 1; 2. ఓపిక: చూ, శాంతము.1.

పటిష్ఠము. సం. విశే. మిక్కిలిపటువైనది.

పటీరము. సం. వి. అ. న. 1. చందనము: చూ, వాసన. 1; పుం. 2. చందనవృక్షము*: చూ, సుగంధము. [(లు).

పటుకారు(లు). దే. వి: చూ, రూ- పట్టుకారు

పటుకు. దే. వి. రూ-పటుక్కు. పదనైచేట, తెంచుటలోనగువాని యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

పటుక్కు. దే. వి.—వై.—(పుటుక్కు)

పటుతాళించు. దే. స. క్రి. ఆటునిటు తొలఁకం గఁజేయు. ఆం, భా. తృ. 138.

పటుపర్ణి. సం. వి. ఈ. స్త్రీ:చూ, స్వర్ణక్షీరి*.

పటువు. సం. వి. ఉ. న. 1. ఇందుప్పు: చూ, లవణము. 1; పుం. 2 చేఁతిపొట్ల*: చూ, పొట్ల; విశే. 3:చూ, సాహసికుఁడు; 4. నిరోగి; 5.=పటిమగ: చూ, సమర్థుఁడు.

పటుసాలె. వై. వి.=పట్టశాలిక. (రూ-పటుసాలియ, పట్టుసాలియ - పట్టుసాలె): చూ, సాలెవాఁడు.

పటెమంచము. వై. వి.=పట్టికామంచ. (రూ-పట్టెమంచము-పట్టెడమంచము) ఆం, భా. ద్వి. 164: చూ, మంచము.

పటేలు. వా. వి. 1. పేలుట పగులుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. ఒకానొకజాతివారి బిరుదు (పేరు) "వల్లభాయిపటేలు." మొ.

పటోలము. సం. వి. అ పుం. 1: చూ, పటువు. 2*, 2 =పొట్ల*: చూ, పొట్ల

పటోలి. సం. వి. ఈ. స్త్రీ=బొళ్ళ. రూ-పటోలిక*: చూ, పొట్ల.

పటోలిక. సం. వి. ఆ. స్త్రీ.—పై—

పట్ట వై. వి. 1. చెట్టుమీఁదితోలు: చూ, బెరడు; 2: చూ, రూ—పటా.

పట్టకము. సం. వి. అ. పుం. 1.=పడిగ. తమ్మపడిగము: చూ, పాత్రము. 6; పా. 2. మూఁడుపలకలుగల గాజుకడ్డీ.

పట్టడ. దే. వి. కమ్మరసాల: చూ, సదనము.1.

పట్టణము. సం. వి. అ. న.=పట్టము-పట్నము (రూ-పట్టనము-పత్తనము - పాట్టణము-పాత్తనము): చూ, దేశము.

పట్టపగలు. దే. వి. (పగలు + పగలు) మట్టమధ్యాహ్నము: చూ, వాసరము.

పట్టపగ్గములులేవు. జా. పట్టుటకుఁద్రాళ్లులేవు అనఁగాలొంగఁడనుట.

పట్టపుఏనుఁగు. వై. వి.=పట్టణానేకప. రాజెక్కెడియేనుఁగు: చూ, హస్తి.

పట్టపుదేవి. మి. వి. పట్టపురాణి: చూ, రాజ్ఞి.

పట్టపువాఁడు. దే. వి: చూ, వలకాఁడు.

పట్టభంగము. సం. వి. అ. పుం: చూ, సోపానము. స్వా. 2, ఆ. 21.

పట్టభద్రుఁడు. వా. సం. వి. అ. పుం. 1. పట్టా

మార్పుడి. ఒకానొకపండెపుకోడి పుంజో: చూ, పుంజో; 2. పట్టాభిషిక్తుఁడు.

పట్టమార్పుడి. వా. వి: చూ, పట్టభద్రుఁడు. 1.

పట్టము. సం. వి. అ. పుం. 1. రాజ్యాభిషేక కాలమున నొసటఁగట్టెడుపట్టె: చూ, లలామకము; 2. పట్టునూలు: చూ, సూత్రము. 1; 3. చెట్టుమీఁదిపట్ట: చూ, బెరడు; 4. (రాజు రైతులకిచ్చెడు) పట్టా (కవులు): చూ, పట్టా. 1; 5. చేదుకము: చూ, మార్గదు. 1; 6. (చర్మము మొదలైనకానికికట్టెడు) కట్టు; 7. సన్నెకల్లు: చూ, రాయి; 8: చూ, పీఁట; దే. వి. (1): చూ, బిరుదము; వై. వి. (2)=పట్టణ. రూ-పట్నము. య. 2, అ. 62: చూ, దేశము; (3)=పట్టిస. అడ్డకత్తి: చూ, బాణము. 1. (రిష్టి.2.)

పట్టసారాయి. వై. వి: చూ, సుర. 2.

పట్టా. వై. వి. 1: చూ, కవులు. 1; 2. రెండు వైపుల వాదరగల పెద్దకత్తి: చూ, బాణము. 1. (రిష్టి. 2.); 3: చూ, రూ-పటా.

పట్టాకత్తి. వై. వి: చూ, పట్టా. 2.

పట్టాభిషేకము. వా. సం. వి. అ. పుం. పట్టాభిషిక్తునిగఁజేయుట, పట్టముగట్టుట.

పట్టి. సం. వి. ఈ. స్త్రీ. 1. పలక (లలాటపట్టి): చూ, లలాటము; 2: చూ, పట్టము. 1; ఈ. స్త్రీ, న్. పుం. 3. ఎఱ్ఱలొద్దుగు*: చూ, లొద్దుగు; దే. అప. (1) పంచమీవిభక్తిప్రత్యయము; (2) అపత్యము(కొడుకు కూఁతురు): చూ, శిశువు; వి. (3) కొడుకు: చూ, సూనుఁడు. 1; (4) కూఁతురు: చూ, సూన. 1; (5) హేతువుసందును, గుణము సందును క్రియయందును వచ్చును; వా. (6): చూ, పట్టీ. 1.

పట్టించే. దే. క్రి. 1. పూయు: చూ, లేపనముచేయు; 2. విద్యార్థులకు నూతనపఠనము చేయు; 3. ప్రారంభముచేయించే; వా. 4. ఎద్దునకు బుడ్డకొట్టించే.

పట్టింపు. దే. వి. 1. (విద్యార్థులకు నూతనపుస్తకపఠనమును) ప్రారంభముచేయించేట. (అక్షరాభ్యాసానంతరము పాత్తముపట్టించేకర్మము); 2. ప్రారంభముచేయించేట; 3. కాంక్ష: చూ, వాంఛ; వా. 4. పట్టుదల.

పట్టిక. సం. వి. అ. స్త్రీ 1. పలక (ఫాలపట్టిక): చూ, లలాటము; 2. మంచేము లోనగు వాని చేట్టము: చూ, మంచేము; 3. కమ్మరివాని దాగలి: చూ, పట్టెడ. 6; వా. దే. వి. (1): పట్టి-పట్టీ, జాబితా.

పట్టికాఖ్యము. సం. వి. అ. పుం: చూ, పట్టి. 3.*.

పట్టికామంచేము. సం. వి. అ. పుం: చూ, పట్టెమంచేము.

పట్టికాలోధ్రము. సం. వి. అ. పుం: చూ, [పట్టి. 3. *.

పట్టినదెల్లబంగారు. జా. ప్రయత్నించిన ప్రతి కార్యమును సఫలమగుట.

పట్టిపట్టి. దే. వి. 1: చూ, మనుమఁడు; 2: చూ, మనుమరాలు; వా. క్రి. 3. గట్టిగానొక్కి నొక్కి.

పట్టిపల్లార్చుట. జా. వివాదముచే సిద్ధాంతము చేయుట. “ జారచోరాదులు సుజనులంబట్టి పల్లార్తురు ” (ధర్మజరాజనూయము); “పట్టిపల్లార్చినామీఁద వట్టి లేని, పోనివాదువేయఁగఁ బాడియా నెమీకు. ” (రసికజనమనోరంజనము.).

పట్టియ. వై. వి. రూ-పట్టె. 1. పలక: చూ, లలాటము; 2.=పట్టః: చూ, పట్టము. 1; 3.=పట్టికా. మంచేములోనగు వానిపట్టె. అని. 2, ఆ. 61: య. 1, అ. 97: చూ, మంచేము; 4. మిద్దెటింటిమీఁది అడ్డుదూలము: చూ, మదనచేతులు; 5. పక్క: చూ, పార్శ్వము. 2; 6. పట్టెవలెతీర్చిన ద్రవద్ర

స్త్రపురేఖ; వా. 7. కోకసరిగపట్టె: గోటు: 8. ఎఱ్ఱమట్టిపట్టె: చూ, సమాలంభము; 9: చూ, నుసటి.

పట్టియము. సై. వి.= పాటక. రూ- పట్టైము. 1, చెడ్డకత్తి: చూ, కట్టి. 2; 2. కత్తి: చూ, కట్టి. 2. [లప్పు.

పట్టిక. దే. వి. కమి, కమిటీక, కప్పు: చూ,

పట్టిసము. సం. వి. అ. పుం. 1. అడ్డకత్తి: చూ, బాణము. 1 (కట్టి.2 ); 2.ఒకదివ్యక్షేత్రము.

పట్టీ. దే. వి. 1. వస్త్రములచేర్లజాబితా: పట్టి, పట్టిక, జాబితా; వా.2.కాళ్ళపుకిల్లి,కాలాకిల్లి, కిల్లి మొదలగునవి; 3. ఇనుములోనగువాని రేకు : చూ, సరిగ; 4. (వ్రణాదులపై వేయఁబడెడు పాలాస్త్రి) పట్టీ.

పట్టు. సై. వి. 1.=పట్టు. కౌశేయము. పట్టుపురుగువలన కలిగినమాలు: చూ, సూత్రము.1; దే. వి. 2. పద్దు. భార. ఉద్యో. 4, అ. 242: చూ, స్పర్ధ. 4; 3. గ్రహణము. (చంద్రగ్రహణము=నెలపట్టు, సూర్యగ్రహణము =పొద్దుపట్టు): చూ, ప్రతిగ్రహము. 1; 4. చోటు: చూ, స్థానము. 1; 5: చూ, సైకాల్యము. స్వా. 3, ఆ. 28; 6. వాసస్థానము: చూ, సదనము. 1; 7. పూంత: పా. 1, ఆ. 93; అచ్చ. బాల, కాం. 33: చూ, సమాలంభము; 8. అవకాశము. భార. అర. 4, ఆ. 224: చూ, సందు. 6; 9. స్థైర్యము: చూ, స్థైర్యము. 1; 10: చూ, విషయము. 4. య. 3, ఆ. 115; 11. అవలంబము:చూ, ప్రాపు. 2; 12. కారణము:చూ, హేతువు. 1; 13. కోరిక: చూ, వాంఛ; 14: చూ, ఘట్టము. 4; 15. పేకాట (చీట్లాట)యందు హుకుము లోనగువానివలన పట్టినపట్టు. "కళావరు ఆనుపట్టు, ఇస్పేటు జాకీపట్టు, అకఖుతురుపుపట్టు, డైమానుహుకుముపట్టు" మొ; 16. జెట్టికిజెట్టిఁగి కరచరణాద్యవయవములను ఇటునటుకదలక యదుముట. "కుస్తీపట్టు, చూ, సమ్మర్దము; 17. చేట్టుతికము: చూ, సంబంధము; అ. క్రి. 18. చెల్లు: చూ, సిద్ధించు; 19. బహుకాలము చెల్లు; 20. పద్దుపట్టు. జై. 4, ఆ. 50; 21. ఇంపగు. భాగ. విరా. 2, ఆ. 192: చూ, రమ్యమగు; 22: చూ, యత్నించు; 23. అంటు: చూ, లంకించు.1; 24. అక్కుఱకలుగు; 25. పట్టుదలచేయు. భార. ఉద్యో. 4, ఆ. 308: చూ, పంతగించు. 2; 26. కలుగు: చూ, సంభవించు; 27. శంఖములోనగువాని నూఁదు: ఊలవిడుచు, ఊలవేయు, ఊఁదు, ఒత్తు; స.క్రి. 28. గ్రహించు. భార. విరా. 2, ఆ. 47: చూ, స్వీకరించు; 29. నిర్బంధముచేసి గ్రహించు; 30. అవలంబించు. భార. విరా. 2, ఆ. 140: చూ, ప్రాపుగొను; 31. ఊఁదు: (చూ, అ. క్రి. పట్టు. 27); 32: చూ, మూర్కొను; 33: చూ, పిసుకు. 1; 34. జెట్టికిజెట్టిఁగి కరచరణావ్యవయవములుఇటునటు కదలక యదుము. "కుస్తీపట్టు"; 35. తగులు-తవులు-తొలు (చూ, అ. క్రి. పట్టు. 23.) (గొంతుపట్టు,దెయ్యముపట్టు, గంధముపట్టు మొ; తిక్కపట్టు, నొక్కుపట్టు, నీరుపట్టు,నోటఁబట్టు, పెంకిపట్టు. మొ );అం. 36: చూ, చిహ్నములు. [ఎత్తనగోల.

పట్టుఁగొమ్మ. దే. వి: ఆనుకఱ్ఱ, ఊఁతకోల,

పట్టుఁగొమ్మలు. జా. ఆధారములు. " పట్టుకొమ్మలు రమణీయ భావములకు."(కవికర్ణరసాయనము); "నూన్యతలక్ష్మికిఁబట్టుకొమ్మలై." (పాండురంగమహాత్మ్యము); " లక్ష్మీలీలకుంబట్టుఁగొమ్మ." (రామాభ్యుదయము).

పట్టుకారు(లు). దే. వి. (రూ-పటుకారు(లు), పటుకారు(లు) ): చూ, సందంశము.

-పట్టుకొను. దే. అ. క్రి. 1. నెలకొను. నిర్వ. 10, ఆ. 115: చూ, స్థిరపడు; 2. నిలుచుండు: చూ, మట్టుపడు; 3. (వాయుగోగము మొదలగువానిచేత) బిగిసికొను: చూ, బిగిసికొను; ప్రే. 4. పట్టుకొలుపు. [2, ఆ.292.

-పట్టుకోలు. దే. వి: చూ, నిలకడ. భార. విరా.

-పట్టుగా. వా. అవ్య: ఒత్తిలి.

-పట్టుచీర. వా. వి. పట్టాంశుకము. (స్త్రీలుధరింతురు) ఆం, భా. ద్వి. 152: చూ, వస్త్రము.

-పట్టుజీనువు. ద్వ. వి: చూ, పిగిలిపిట్ట. వసు. 1, ఆ. 113.

పట్టుట. వా. వి. గ్రహణము: చూ, స్వీకారము. 2.

-పట్టుడు. దే. వి. 1.—పై.—; వా. 2. పంతము: చూ, స్పర్ధ. 4.

-పట్టుదల. దే. వి. —పై.—

-పట్టునూలు. వా. వి: చూ, పట్టు. 1.

-పట్టుపంచె. వా. వి. పట్టాంశుకము: చూ, వస్త్రము (ఇంచు అంచుగలవి పురుషులును, అంచు లేనివి విధవలును ధరింతురు.)

-పట్టుపట్టు. వా. అ. క్రి: చూ, పంతగించు. 2.

-పట్టుపురుగు. వై. వి. ఇంద్రగోపము: చూ, పురుగు.

-పట్టుబడి. దే. వి. 1. ఏదేనొకదానికిఁదవ్యయమైన సొమ్ము; వా. 2. ధాన్యాదులు సంచులలో నింపుట: బస్తాబంది.

-పట్టురబ్రాహ్మణులు. అం. శైవబ్రాహ్మణులలో నొకతెగవారు. వీరును మాత్తదుబ్రాహ్మణులు (కేరళదేశస్థులు) ను కృష్ణశుక్లయజుస్సులకును ఋగ్వేదమువకును అధర్వణశాఖలకును జెంది ఆపస్తంబ హిరణ్యకేశి సత్యాషాఢ శాంభవీయాది సూత్రములకుఁజెంది శైవ వైష్ణవాద ప్రవర్తకులై లౌక్యవైదికములయందతి సమర్థులైయున్నారు: చూ, శైవబ్రాహ్మణులు (బ్రాహ్మణులు)

పట్టువడు. ద్వ. అ. క్రి. చిక్కు. భార. అర. 7, ఆ. 102: చూ, లోఁబడు; 2: చూ, విడితమగు. భార. విరా. 2, ఆ. 47; ప్రే. 3. పట్టువఱచు. భార. సభా. 2, ఆ. 21.

పట్టుసారువ. దే. వి. మీటఁద్రొక్కువాఁడు పట్టుకొనుటకు గుంజెతో చేర్చి కట్టిన పంగల కొయ్య.

పట్టుసాలియ. వై. వి.=పట్టశాలిక: చూ, రూ-పటుసాలె. (ఇట్లు పట్టుసాలె, పట్టుసాలెవాఁడు.) [-అచ్చ. యు, కాం. 462)

పట్టె. వై. వి: చూ, రూ-పట్టియ, (పట్టమునకు.

పట్టెడ. దే. వి. 1. మంచెమునకల్లెడు నవారు. అని. 2, ఆ. 61: చూ, సూత్రము. 1; 2. ఎద్దు మెడలైనవాని మెడకుకట్టుటకు ఉపయోగముగా నూలితో నేసినపట్టె: చూ, సూత్రము. 1; 3. పట్టెవలెచోఁగఁగొట్టినతగడు: చూ, సరిగ; 4. పట్టెవలెకోసినతోలు. రామా. 2, ఆ. 21: చూ, శెరడు; 5. ఆఁడుదాని మెడనగ: చూ, భూషణము. 2; 6. చెక్కడుమ్రానికి ఊఁతగా క్రిందనుంచుకొనెడు కఱ్ఱదుంగ బల్ల ఇనుపముద్ద లోనగునది, కమ్మరదాగలి (అనియు): డాకలి-డాకల్లు-దాకలి-దాకల్లు-దాగలి, డాయి-దాయి, దాలికఱ్ఱ, దాదుంగ. (సం. ప).—ఉద్ఘనము, కర్మధారము, చతురశ్రికము, నిఘాతిక, పట్టిక; 7. ఒకానొకచెట్టు: చూ, వృక్షము. [చూ, పుంజో.

పట్టెడజొట్టుది. వా. వి. పందెపుకోడిపుంజో:

పట్టెడమంచెము. వై. వి: చూ, రూ-పట్టెమంచెము. [కొయ్యలక్రిందిచెట్టము.

పట్టెడమ్రాను. దే. వి. సానదిండు ప్రక్క-

పట్టెమంచెము. వై. వి. నవారుఅల్లినమంచెము, రూ-పటెమంచెము: చూ, మంచెము.

పట్టెమాఱుపు. ద్వ. వి. వస్త్రమునందలి చిత్రవర్ణవిశేషము: చూ, వస్త్రము.

పట్టెము. నై. వి.=: చూ, రూ-పట్టియము. (కత్తికి.—కళా. 3, ఆ. 120)
పట్టెవట్టడము. మి. వి. మగవాడు మిక్కిలి వెడల్పుగాను, దళముగాను పట్టెడలె తీర్చిన కొంటెబొట్టు. హరిశ్చ. 4, ఆ. 162: చూ, బొట్టు. 1.
పట్టెర. వా. వి: చూ, రూ-పట్టియము.
పట్నము. నై. వి.=పట్టణము: చూ, దేశము.
పట్న్యాలవాఁడు. వా. వి: చూ, పటుసాలె.
పఠరి. దే. వి. ఒకానొక కిరాతుఁడు, కిరాతుల జాతి (అధియు): చూ, వ్యాధుఁడు. 1.
పఠరివాఁడు. దే. వి. కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 1.
పఠరివి. దే. వి. ఎఱుకెత: చూ, సోదకత్తె.
పఠనము. సం. వి. అ. న. చదువు: చూ, విద్య. 1.
పఠాణి. వా. వి. 1. యవనభేదము; 2. కచ్చిదేశపు గుఱ్ఱము: చూ, హయము.
పఠాణులు. వా. వి. ఒకానొక జాతివారు.
పఠించు. సం. స. క్రి: అధికరించు, అధిగమించు, అనుసంధించు. (తె. ప్ర):—చదువు, సంతచెప్పు(చూ, సంతచెప్పు) [చెప్పువాఁడు.
పఠిత. సం. విశే. పఠించువాఁడు: చూ, సంత
పఠితము. సం. విశే. పఠింపఁబడినది: అధిగతము.
పఠితవ్యము. సం. విశే. పఠింపఁదగినది.
పడ. దే. వి. ఉ: చూ, రాశి. 1.
పడఁకు. దే. వి. రూ-పణఁకు. 1. సుహ. అచ్చయు, కాం. 384: చూ, రంధ్రము. 1; 2. సందు. స్వా. 5, ఆ. 52: చూ, సది. 9.
పడఁత. దే. వి. హనువు. కాశి. 6, ఆ. 19: చూ, పార్శ్వము. 2.
పడఁతి. దే. వి. (రూ-పణఁతి-పణఁతుక-పడఁతుక) ఆఁడుది: చూ, స్త్రీ.
పడఁతుక. దే. వి. (పడఁతి + ఉక)—పై—
పడఁద్రోయు. వా. స. క్రి: (సం. ప్ర).-నిపతించు-నిపాతించు.
పడఁద్రోయుట. వా. వి: చూ, నియాతనము.
పడక. వా. నై. వి. రూ-పడుక, పఱపు: చూ, శయ్య. 1.
పడగ. నై. వి. 1.=స్ఫటా. (రూ-పడిగ-పడిగె) పాముపడగ: చూ, సర్పము; 2.=పతాకా. టెక్కెము. నిర్వ. 6, ఆ 91: చూ, సిడము; 3 ఆఁడుదాని చెవినగ. పంచ. వేం. 4, ఆ. 416: చూ, భూషణము. 2; 4. నదిప్రాంతము. (రూ-పడిగమడ-పడిగమెడ-పడిగెమడి): చూ, మడి. 1. [సర్పము.
పడగదారి. నై. వి.=స్ఫటాధారి. పాము: చూ,
పడచు. దే. స. క్రి. రూ-పడయు. 1. పొందు: చూ, ప్రాపించు; 2: చూ, సంపాదించు; 3: చూ, ప్రసవించు.
పడచ్చు. వా. వి: చూ, పనిముట్టు.
పడత. దే. వి: చూ, రూ-పణత.
పడతామర. వా. వి: చూ, మండలము. 3.
పడదల. వా. వి. 1. ఒడ్డాణము: చూ, భూషణము. 2; 2. రూ-పడుదల: చూ, పక్షి.
పడపు. దే. వి. 1: చూ, సంపాదనము; 2. ఆర్జితము: చూ, విత్తము, 1.
పడపుఁగొమ్మ. వా. వి: చూ, వేశ్య.
పడమట. వా. వి. రూ-పడమర. 1. పశ్చిమదిక్కు: చూ, హరిత్తు. 1; విశే. 2. పశ్చిమము: చూ, హరిత్తు. 1. [పర్వతము.
పడమటికొండ. ద్వ. వి. క్రుంకుకొండ: చూ,
పడమటిగాలి. వా. వి. పడమరనుంచి వీచెడు గాలి: చూ, వాయువు.
పడమటిదొర. దే. వి: చూ, వరుణుఁడు.
పడమటిపంకతేఁడు. వా. వి.—పై.—
పడమర: చూ, రూ-పడమట. 1—2.
పడము. నై. వి. 1. అందలమున క్రిందపఱచెడు రత్నకంబళము. రా, వి. 2, ఆ. 43: చూ, రల్లకము; 2.=పట్ట. బట్ట: చూ, వస్త్రము.

పడయు. దే. స. క్రి: చూ, రూ-పడచే. (ప్రి సవించేటకు.—నిర్వ. 3, ఆ. 58; సంపా దించేటకు.—భాగ. అర. 3, ఆ. 132).

పడప. దే. వి. 1: చూ, యుద్ధము; 2. ఎక్కు టికయ్యము చేయు భూమి: చూ, భూమి. 1; 3. ప్రిళయము: చూ, హాని. 2; వై.వి.4.= ప్లవ. చిన్నదోనె: చూ, హోడము.

పడపలము. దే. వి. (పడలు + నలము) 1: చూ, సేనాముఖము. 1; వా. 2. పూజ్యాశ్వము: చూ, హయము.

పడపవాఁడు. వా. వి: చూ, సరంగు.

పడవాలు. వై. వి. రూ-పడాలు: 1. సేనాధి పతి: చూ, సైనికుఁడు; 2. స్వల్పసేనాధిపతి. అని. 4, ఆ. 23: చూ, సైనికుఁడు; వా. 3.=ప్రితీహార: చూ, వేగువాఁడు.

పడసాల. ద్వ. వి. (పడము + సాల) కూటము: చూ, సభ. 2. [పన్నాగము.

పడాల. వై. వి. అందలముమీఁది పన్నాగము:

పడాలు. వై. వి: చూ, రూ-పడవాలు.

పడి. దే. వి. రెండుసోలలకొలఁది:తప్ప-త్రివ్వ.

పడిక. వై. వి.=పతద్గ్రాహ. రూ-పడికము. తమ్మపడిగము: చూ, పాత్రము. 6.

పడికము. వై. వి.—పై—

పడికట్టు. దే. వి. 1. తూనికకట్టె: చూ,రాయి; 2. మర్యాద: చూ, సన్మానము; 3: చూ, సోపానము; వా. స. క్రి. 4: తూఁచే, తూ నికవేయు, దడకట్టు.

పడిగ. వై. వి. 1.=పట్టక. రూ-పడిగము: చూ, పడిక; 2.=స్ఫటా: చూ, పడగ. 1.

పడిగము. వై. వి.=పట్టక: చూ, రూ-పడిగ. 1.

పడిగల్లు. దే. వి. తుపాకిగుండు: చూ, పిరంగి గుండు. [చూ, సేవకుఁడు.

పడిగాపు. దే. వి. పంచేనుకాచియుండుబంటు:

పడిగాపులుండుట. జా. నిరీక్షించియుండుట. "అంకణభూమిపల్లకులు, వందలముల్పడి గా పులుండఁగన్" (వై. 2, ఆ. 71.)

పడిగె. వై. వి.=స్ఫటా: చూ, రూ-పడిగ. 1.

పడిగెమడి. వా. వి: చూ, పడగ. 4. అం, భా. ద్వి. 6. (రూ-పడిగమడ-పడిగమెడ)

పడితరము. దే. వి. 1. ఏరుపాటు: చూ, బైసి; 2. ఏఁటేఁటవచ్చేమొత్తము: చూ, వార్షి కము. 4.

పడిద. వా. వి. (రూ-పడిదియ-పడిదె-పణిది య) చోకలవాఁడు చేలువలు అద్దెకిచ్చేట.

పడిదియ. దే. వి. —పై—

పడిదియము. దే.వి.రూ-పడిదెము. 1. బజ్జి.చూ, భక్ష్యము; 2. కట్టు: చూ, యూషము.

పడిదె. దే. వి: చూ, రూ-పడిద.

పడిదెము. దే. వి. 1: చూ, రూ-పడిదియము.1. వై.3,ఆ.50;వా. 2:చూ,రూ-పడిదియము.2.

పడినవాఁడు. వా. విణ: (సం ప.)—పతితుఁడు.

పడియ. దే. వి. రూ-పడె. హరిశ్చ. 2, ఆ. 67: చూ, సరస్సు. 1.

పడియమ్చే. ద్వ. వి: చూ, గండరువు.

పడివాగె. ద్వ. వి. 1. ఎక్కుటకాయిత్తపఱుచే నపుడు పపరించెడు గుఱ్ఱపుసవరణ; వా. 2: చూ, పడపలము. 2. [ప. 2.

పడిసెము. వై. వి.=ప్రితిశ్యాయము: చూ, రొం

పడిసేటు. వా. వి: చూ, వ్యాధుఁడు. 2.

పడిహారి. వై. వి.=ప్రితిహారి. (రూ-పడిహారుఁ డు-పణిహారి-పణిహారుఁడు) 1: చూ, వేత్రి హస్తుఁడు; 2. ద్వారపాలకుఁడు: చూ, ప్రతి హారుఁడు. 2.

పడిహారుఁడు. వై. వి.—పై—

పడు. వై. అ.క్రి. 1:చూ, శయనించే; 2:చూ, మరణించే. భార. అర.4,ఆ. 401; 3. అస్త మించే. భార. అర. 2, ఆ. 67: చూ, నింగి పడు; 4. శ్రిమమునొందు: చూ, వేసరు. 2; 5.= పత్. పతనమగు: కూలఁబడు, కూలు,

కెడపయు, తుల్లు-డొల్లు, కొరలు; 6: చూ, రాలు; 7. పూను: చూ, పెంపుకొను. 3; ఆ. క్రి. 8. అనుభవించు. భార. అర. 2, ఆ. 209: చూ, భుజించు. 2; 9.=పత్. పొందు. భార. విరా. 2, ఆ. 316: చూ, ప్రాపించు.

పడుక. వై. వి: చూ, రూ-పడక.

పడుకటిల్లు. ద్వి. వి. (పడుక + ఇల్లు) శయనగృహము: చూ, సదనము. 1.

పడుకు. దే. వి. 1. శిల: చూ, రాయి; 2. రూ-పడుగు. చేతికఱ్ఱ: చూ, పర్వతము. పులుపు.2.

పడుగాయ. ద్వి. వి. రాలినకాయ: చూ, శలా

పడుగు. దే. వి. 1: చూ, పంగము. అం, పవా. చర. 48; 2. ఆతానము, వస్త్రము నేఁతయందలి నిడుపునూలు: చూ, మగ్గము; 3: చూ, రూ-పడుకు. 2; 4. పైకప్పుతీసిన జొన్న సజ్జలు పరికుప్పలోనగునది.

పడుగొమ్మ. ద్వి. వి. ఊస: చూ, శిఫ. 1.

పడుచేఁడు. వా. వి. బాలకుఁడు: చూ, శిశువు.

పడుచు. దే. వి. 1. కన్యక: చూ, స్త్రీ; 2. యువతి: చూ, స్త్రీ; 3. బాలుఁడు. మార్క. 5, ఆ. 304: చూ, శిశువు; 4. కన్నెఁటికము కానివేశ్య: చూ, వేశ్య; 5. పోఁడి. భార. ఉద్యో. 4, ఆ. 285: చూ, స్త్రీ.

పడుచుఁజేఁత. ద్వి. వి: చూ, వ్యభిచారము.

పడుచుఁదనము. వా. వి. 1. బాల్యము: చూ, శైశవము; 2. యౌవనము: చూ, వయస్సు. 1.

పడుచుది. దే. విశే. (పడుచు + అది): చూ, పడుచు. 2. [రాశి. 2.

పడుచురాశి. ద్వి. వి. కన్యారాశి: చూ,

పడుచులతిండి. దే. విశే: చూ, శిశుఘాతిని. హరిశ్చ. 5, ఆ. 130.

పడుచువాఁడు. దే. విశే: చూ, యౌవనుఁడు.

పడుట. వై. వి.=పతన: చూ, రాలుపు.

పడుదల. దే. వి: చూ, చూ, రూ-పడదల. 2. అం, భా. ద్వి. 204.

పడుపు. వా. వి: చూ, పడుచుఁజేఁత.

పడుపుకత్తియ. వా. వి: చూ, పడపుఁగొమ్మ.

పడుబాటు. వా. వి. 1. నతి: చూ, హాణిగలు; విశే. 2. శిథిలమైనది: చూ, శ్లథము.

పడువ. దే. విశే. మిక్కిలిపల్లమైనది (నేల): చూ, భూమి. 1.

పడువరి. ద్వి. వి. కోఁతకోయునప్పుడు గింజెలు రాలి మొలచిన వరిపైరు: చూ, సస్యము. 1.

పడె. దే. వి: చూ, రూ-పడియ. భాగ. 10, స్కం. ఉ. 257.

పడ్డ. వై. వి. 1. తొలిచూలియావు: చూ, సౌరభేయి (ధేనువు); 2. గేదె: చూ, మహిషి.

పణఁకు. దే. వి: చూ, రూ-పడఁకు.

పణఁతి. వా. వి: చూ, రూ-పడఁతి.

పణఁతుక. వా. వి.—పై.—

పణత. దే. వి. రూ-పడత: చూ, నాఁగటిచిప్ప.

పణఫరములు. పా. జన్మలగ్నమునకు 2, 5, 8, 11 రాసులు పణఫరములనఁబడును.

పణము. సం. వి. అ. పుం. 1.=పందెము: చూ, వ్యవహారము. 4; 2. విలువ: చూ, వెల. 1; 3. కూలి: చూ, వేతనము; 4. ధనము: చూ, విత్తము. 1; 5. జూదము: చూ, వ్యవహారము. 4; 6: చూ, విరుసు; 7: చూ, అక్షము. 8; 8. కర్షమెత్తు రాగి టంకము: చూ, లోహము. 1; 9. గవ్వయెత్తు; 10. అమ్మఁదగిన కూరలోనగువానిపిడికిలి; 11.=పన్ను: చూ, శిస్తు. 1; దే. వి. (1): చూ, విన్నాణములు.

పణవము. సం. వి. అ. పుం.=పంబ. 1. ఉడుక, వాద్యభేదములలో నొకటి: చూ, వీణె. (స్వరము. 2.); అం. 2: చూ, అనద్ధవాద్యములు; పా. 3. ఒకానొక వృత్తము. ఒక్కొక్క పాదమునందు మగణ, నగణ, యగణ గురువుతోఁగూడి యాఱింటయతి గలిగి 10 వ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.

పణస. సం. వి. అ. పుం.=పనస*: చూ, పనస.2.
పణాయితము. సం. విణ. (రూ-పనాయితము-పణితము-పనితము) పొగడఁబడినది: చూ, స్తుతము.
పణార్ఘము. సం. వి. అ. పుం: చూ, అడ్డిగ.
పణితము. సం. విణ. 1: చూ, రూ-పణాయితము; 2. పందెముగాఁజేయఁబడినది; 3. సీమయందలి యేకదేశము.
పణితవ్యము. సం. విణ. 1. పొగడఁదగినది: చూ, స్తుత్యము; 2. అమ్మఁదగినది: చూ, విక్రేయము.
పణిదము. వా. వి. గుడపాకము: చూ, శర్కర.1.
పణిదియ. దే. వి: చూ, రూ-పడిదె.
పణిహారి. వై. వి.=: చూ, రూ-పడిహారి.
పణిహారుఁడు. వై. వి.=—పై—
పణుగు. వా. వి: చూ, పడుకు. 2.
పణ్యా. సం. వి. ఆ. స్త్రీ: చూ, మానేరు*.
పణ్యము. సం. విణ. 1: చూ, పణితవ్యము. 1; 2: చూ, పణితవ్యము. 2.
పణ్యవీథి. సం. వి. ఈ. స్త్రీ. విపణి, అంగడివీధి: చూ, మార్గము. 1.
పణ్యాంగన. సం. వి. ఆ. స్త్రీ: చూ, వేశ్య.
పణ్యాజీవుఁడు. సం. వి. అ. పుం: చూ, వర్తకుఁడు.
పణ్యారము. వై. వి.=పణ్యాహార. 1. నానఁబప్పు: చూ, సూపము; 2: చూ, భక్ష్యము.
పతంగము. సం. వి. అ. న. 1. పాదరసము: చూ, సూతము; పుం. 2: చూ, పక్షి; 3: చూ, శలభము; 4: చూ, బాణము. 1; 5: చూ, మార్జాలము; 6. శాలిధాన్యము: చూ, ధాన్యము. [మక్షిక.
పతంగిక. సం. వి. ఆ. స్త్రీ. తేనెటీఁగ: చూ,
పతంగుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.
పతంతకము. అం: చూ, భోగవ్యూహములు.
పతకము. వై. వి.=పదక. హారమునడుమనుండెడు రత్నపుబిల్ల: చూ, భూషణము. 2.
పతగము. సం. వి. అ. పుం. (రూ-పతంగమము-పతంగము-పతము.): చూ, పక్షి.
పతత్తు. సం. వి. త్. పుం.—పై.—
పతత్రము. సం. వి. అ. న. పత్రము: చూ, రెక్క. 1.
పతత్రి. సం. వి. ఇ. న్. పుం: చూ, పతగము.
పతత్ప్రకర్షము. అం. అతిశయముతప్పి చెప్పుట. (ఈభటుఁడు పులులను, వరాహములను, జింకలను వధించెను. ఇందు ముందుఁజెప్పిన వానికన్న వెనుకటివి బలహీనములు కావున దోషము. పులులను జంపినాఁడని చెప్పిన తరువాత జింకలను జంపినాఁడని చెప్పుట యందు సారస్యములేదు.): చూ, వాక్యదోషములు. [పతద్గ్రాహము: చూ, పాత్రము. 6.
పతద్గ్రహము. సం. వి. అ. పుం.=పడికము. రూ-
పతద్గ్రాహము. సం. వి. అ. పుం.=—పై.—
పతనము. సం. వి. అ. న.=పడుట: చూ, రాలుపు.
పతయాళువు. సం. విణ. ఉ: చూ, పాతుకుఁడు.
పతాక. సం. వి. ఆ. స్త్రీ. 1.=పడగ. టెక్కెము: చూ, సిడము; 2. టెక్కెపుఁగంబము: చూ, స్తంభము. 1; 3: చూ, సౌభాగ్యము.
పతాకము. అం: చూ, అసంయుతహస్తములు. (భూటనవ్రేలినివంచిచూపుడు వ్రేలిమొదటఁ గూర్చి వ్రేళ్లన్ని చేక్కఁగఁజాచి పట్టినది.) [ములు.
పతాకస్వస్తికము. అం: చూ, సంయుతహస్త
పతాకి. సం. విణ. (న్. ఈ. న్) టెక్కెము గలవాఁడు: చూ, వైజయంతికుఁడు.
పతాకిని. సం. వి. ఈ. స్త్రీ. ధ్వజిని: చూ, సేన. 1.
పతి. సం. వి. ఇ. పుం. 1. మగఁడు: చూ, సామి. 2; విణ. 2. ఏలిక: చూ, స్వామి.1.
పతింవర. సం. వి. ఆ. స్త్రీ. తనంతట మగని

పతింబోవుట్టి అంమువి, పద్మ, స్వయంవర: చూ, స్త్రీ.

పతిత. అం: చూ, కేశీయక్రియలు.

పతితుండు. సం. విణ. 1: (తె. వ.)—పడిన వాండు; 2. పదవిచెడినవాండు.

పతిపత్ని. సం. వి. ఈ. స్త్రీ. రూ-పతివత్ని. మగవాలు: చూ, స్త్రీ.

పతిము. వై. వి.=ప్రతిమా: చూ, బింబము. 3.

పతివత్ని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-పతిపత్ని.

పతివ్రత. సం. వి. ఆ. స్త్రీ. సాధ్వి: చూ, స్త్రీ.

పతులు. అం. శృంగారనాయకచతుష్టయము: చూ, నాయకులు. 2.

పత్తనము. సం. వి. అ. న. రూ-పట్టణము: చూ, సీమ. 1 (దేశము)

పత్తా. వా. వి. జాడ: చూ, సూచన. 1.

పత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, ప్రయాణము; 2. సేనావిశేషము. (ఒకరథము, ఒకయేనుంగు, మూండుగుఱ్ఱములు, ఏవురుకాల్వురునుగలది): చూ, సేన.1; పుం. 3. కాల్బంటు: చూ, భటుండు; దే. వి. (1): చూ, రూ-ప్రత్తి.*

పత్తికట్టు. వా. వి: చూ, పత్తిరేకు.

పత్తిరాకు. వై. వి.=పత్త్రి: చూ, పత్తిరి.

పత్తిరి. వై. వి.=పత్త్రిమ్. 1. పూజకుపయోగించెడుబిల్వదళాదులు. కాశీ. 2, ఆ. 49: చూ, పర్ణము. 1; వా. వి. 2. గంజాయిపత్తిరి. "పత్తిరిపీల్చుచున్నాండు": చూ, పర్ణము. 1.

పత్తిరిబొట్టు. వై. వి. తిలకవిశేషము: చూ, బొట్టు. 1.

పత్తిరేకు. దే. వి. లోహాదులనొకదానితో నొకటి యదికించునపుడు పత్తివలెఁ గొట్టిపెట్టెడు సజాతీయమైన పొడిరేకు: పత్తికట్టు.

పత్తు. వా. వి. 1. నేల: చూ, భూమి. 1; 2. రూ-పస్తు: చూ, లంకణము.

పత్త్రేచ్ఛము. వై. వి.=ప్రత్యక్షము, ఐంద్రియకము: చూ, స్పష్టము.

పత్ని. సం. వి. ఈ. స్త్రీ: చూ, భార్య.

పత్త్రఝంకారము. సం. వి. అ. పుం. నీటిసుడి: చూ, సుడి.1.

పత్త్రనాడి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పారక.

పత్త్రపరశువు. సం. వి. ఉ. పుం. ఆకుజాయి: చూ, వృశ్చనము. (చీరణము-చీర్ణము అను పదములకు "వృక్షాదనము. 1." చూచునది.)

పత్త్రపాత్రము. సం. వి. అ. పుం. కుట్టుడాకు: చూ, పత్త్రము. 8.

పత్త్రపాళ్య. సం. వి. ఆ. స్త్రీ. పాపటబొట్టు: లలాటిక: చూ, బొట్టు. 1.

పత్త్రభంగము. సం వి. అ. పుం. స్త్రీలయొక్క చెక్కిలిస్తనములు లోనగువానియందు లిఖించెడుమకరికాపత్రము: పత్త్రరేఖ, పత్త్రలేఖ, పత్త్రాంగులి, పత్త్రావళి.

పత్త్రము. సం. వి.అ. న. 1.=పత్తిరాకు-పత్తిరి-పత్రి. ఆకు: చూ, పర్ణము. 1; 2. వ్యవహారముయొక్క చెల్లుబడికై యొకరికొకరువ్రాసికొనెడు ఆకు: చూ, దస్తావేజు; 3: చూ, పతత్త్రము; 4. ఎక్కందగినయేనుంగు లోనగునది: చూ, వాహనము; 5: చూ, బాణము. 1; 6. చురకత్తి: చూ, రిష్టి. 2; 7. లవంగపుపట్ట: చూ, వరాంగకము; 8. భోజనపాత్రము (కుట్టినఆకు(అడ్డాకు), కుట్టనిఆకు (తామరపాకు)లోనగునది): చూ, విస్తరి. [పక్షి.

పత్త్రరథము. సం. వి. అ. పుం. పులుంగు: చూ,

పత్త్రరేఖ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పత్రభంగము.

పత్త్రిల. సం. వి. ఆ. స్త్రీ. 1. పెద్దయేలకి: ఏల, ఐంద్రి, కటుచాతుర్జాతకము, కన్యక, గుల్మి, చంద్రబాల, త్వచిసుగంధ, దాడిమము, నిష్కుటి, పుటిక, పృథ్వీక, పృథ్వేల, బహుళ, బృహదేల. (తె వ.)—ఏలకి, పెద్ద

యేలకి, పేరేలకి; తద్విశేషములు.— సన్న యేలకికి.—ఉపకుంచిక - ఉపకుంభిక, ఏలీక, కటుక, కపోతక, కపోతపర్ణి, కోరంగి, తుచ్ఛ, త్రిపుట, తుత్రిటి, బహుళ, భద్రేల, మహాతుక, సూక్ష్మ, సూక్ష్మేల. (తె. ప).—చిట్టేలకి, పిన్నయేలకి, సన్నయేలకి, (చూ, సూక్ష్మేల); 2: చూ, శ్రీతాళము*. [చేరియ: చూ, కిష్టి. 2.

పత్రిలత. సం. వి. ఆ. స్త్రీ. మిక్కిలినిడుపు

పత్రిలేఖ. సం. వి. ఆ. స్త్రీ:చూ,పత్రిభంగము.

పత్రివాహనము. సం. వి. అ. పుం: చూ, బాణము. 1. [సితాగ్రము.

పత్రిసూచి. సం. వి. ఈ. స్త్రీ ముల్లు: చూ,

పత్రిస్నుహి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సువిరేచని*.

పత్రిస్రుక్కు. సం. వి. చ్. స్త్రీ.—వై.—

పత్రిహారి. అం: చూ, దూతీచతుష్టయము.

పత్రాంగము. సం. వి. అ. న. 1. గ క్తచందనము. చూ, వాసన.1; 2: చూ, భూర్జము*; 3: చూ, పద్మకాష్ఠము. * [భంగము.

పత్రాంగుళి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పత్రి

పత్రి. సం. వి. న్. పుం 1. డేగ: చూ, శ్యేనము; 2: చూ, పక్షి; 3: చూ, బాణము. 1; 4: చూ, పర్వతము; 5: చూ, మ్రాను; 6:చూ, రథికుఁడు; వై. వి.(1)=పత్త్రి:చూ, రూ—పత్తిరి.

పత్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కాగితము: చూ, పటపత్రము; 2: చూ, పత్రము. 2; అం. 3: చూ, దూతీచతుష్టయము; వా. 4. వార్తాపత్రిక. "ఆంధ్రపత్రిక, హిందు" మొ.

పత్రోర్ణము. సం. వి. అ. న. 1. ఉదికిన పాత్తి చీర, పట్టుచీర మొ: చూ, వస్త్రము; పుం. 2: చూ, శోణకము * [మార్గము. 1.

పథము. సం. వి. అ. పుం. త్రోవ: చూ,

పథికుఁడు. సం. విణ: చూ, పాంథుఁడు.

పథ్య. సం. వి. ఆ. స్త్రీ. కరక*: చూ, హరీతకి.

పథ్యాకందము. పా. (పద్య): చూ, కందము.3.

పదంపడి. దే. అవ్య. రూ-పదపడి. 1. వెనుక. ఉ, హరి. 4, ఆ. 17: చూ, వెనుక. 1; 2. మఱియు. భాగ. 4, స్కం. 118: చూ, వెండియు.

పదకము. సం. వి. అ. పుం. 1.=పతక. సరవిశేషము: చూ, భూషణము. 2; వై. వి. (1)=పదక. క్రమము. నిర్వ. 4, ఆ. 31: చూ, విధము. 1; వా. (2) పన్నుగడ, రచన. [ణములు.

పదకవితారచనానైపుణ్యము. అం: చూ, సుగు

పదకీర్తన. అం. ఒకానొక రాగము (చూ, గానశాస్త్రపండితుఁడు): చూ, స్వరము. 2.

పదఖండనము. అం: చూ, కాయమానములు.

పదగతము. అం: చూ, అర్థాంత సంక్రమితవాచ్యము.

పదగతములు. అం: చూ, కావ్యదోషములు.

పదగళాప్తి. అం: చూ, విన్నాణములు.

పదగుఁడు. సం. వి. అ. పుం: చూ,భటుఁడు. 1.

పదచౌళి. వై. వి. పెక్కణమను నాట్యము:చూ, వ్యంజకము. 1.

పదచ్ఛేదము. పా. పదములు విభజించుట.

పదటము. దే. వి. (రూ-పదటు-పల్లటము): చూ, సంభ్రమము. [చూ, రేణువు. 1.

పదటి. దే. వి. ధూళి. అం, ఘా. ద్వి. 220:

పదటు. దే. వి: చూ, రూ-పదటము.

పదడు. దే. వి. బూడిదె: చూ, భస్మము.

పదదోషములు. అం: చూ, కావ్యదోషములు.

పదను. దే. వి. 1: చూ, సమయము.1; 2. తడి. రామా. 4, ఆ. 176: చూ, స్తేమము; 3. వై శిత్యము, రూ-పదును. య.2, ఆ. 67:చూ,

వాఁడి. 1; 4. పరిపాకము: చూ, పదువు; వా. 5: చూ, రూ-పదును. 1. [మను.

పదనుకొను. దే. అ. క్రి. తడియు: చూ, క్లేమ

పదపడి. దే. అవ్య: చూ, రూ-పదంపడి. (పిను కఅనుటకు.—భార. ఆది. 3, ఆ.109; మఱి యు అనుటకు.—భార. ఆది. 1, ఆ. 68.)

పదభ్రమకము. పా. ఒకానొక చిత్రకవిత్వము: చూ, వృత్తము. 1.

పదము. సం. వి. అ. న. 1. పాదము: చూ, పాజ్జే; 2. పద్యపాదము, చరణము: చూ, వృత్తము. 1; 3. ఇసుకలోనగుచోట్లఁ గనఁ బడెడు పాదచిహ్నము: చూ, లక్షణము. 1; 4. చిహ్నము: చూ, లక్షణము. 1; 5. శబ్దము (ధ్వనితోఁగూడినది): చూ, స్వ రము. 2; 6. వాక్యము, పాట (అనికొం దఱు): చూ, శబ్దము. 2; 7. ప్రయత్నము: చూ, యత్నము; 8: చూ, స్థానము. 1; 9: చూ, వ్యాజము. 4; 10: చూ, సరకు. 2; 11: చూ, పేరు. 1; పుం. 12. కిరణము: చూ, పోయనము. 2; పా. 13. కర్తెము. (Term); ధనము. (దీనికి సంబంధించిన పరిభాషాపదములు.— శుద్ధపదము, తుల్య పదము, పూర్వపదము, సాధారణపదము (తర్క.), సహోపారక సాధారణపదము, శుద్ధ సాధారణపదము (తర్క.) ఇత్యాది.

పదములు. అం. 1. నామములు, క్రియలు, అవ్య యములు, విశేషణములు, సర్వనామములు అని ౫ విధములు; (పదములనఁగా (వర్ణస ముదాయము) మాటలు. ఉదా.—శివుఁడు, చిలుక, చేూచె, భళి, నల్లని, ఒకటి మొ.); 2. తత్సమము (సంస్కృతప్రాకృత తుల్యం బగుభాష), తద్భవము (సంస్కృతప్రాకృ తతద్భవంబగుభాష), దేశ్యము (త్రిలింగదేశ వ్యవహారసిద్ధంబగు భాష), గ్రామ్యము (లక్షణవిరుద్ధమగుభాష) అని ౪ విధములు; 3. పదములు.— కళలు, గుప్తికపత్రికృతికములని అనిద్వివిధము.

పదయమకము. అం: చూ, యమకము.

పదరము. వై. వి. తములపాకులయాడపము: చూ, పాడపము.

పదరు. వా. వి. 1. పదరుఁబోతుతనము: చూ, శబ్దము. 2; 2. నింద: చూ, సెగ్గింపు; బ. 3. త్వరితోక్తి. స్వా. 6, ఆ. 44: చూ, శబ్దము. 2; బ. 4. కోపోక్తి: చూ, శబ్దము. 2; 5. చలనము: చూ, లోలము; అ. క్రి. 6. రూ-పదుసు. త్వరపడు. కళా. 6, ఆ. 222: చూ, సంభ్రమించు; 7. కోపించు: చూ, రోషించు; 8. చలించు: చూ, సలించు; స. క్రి. 9. ఆక్షేపించు. భార. ఆది. 5, ఆ. 101: చూ, సెగ్గించు.

పదలము. వా.వి. అరవీసె. (½వీసె=రెండుఏబుల ములు=60 తులముల యెత్తు)

పదవి. సం. వి. ఈ. స్త్రీ. 1. త్రోవ: చూ, మార్గము. 1; వై. వి. (1) కలిమి: చూ, సం పత్తి.1; (2)=పద. ఉన్నతమగుస్థితి: "చక్ర వర్తిపదవి. మహారాజపదవి."

పదాజి. సం. వి. ఇ. పుం: చూ, భటుఁడు. 1.

పదాడము. వా. వి: చూ, బిరుదము. [గము.9.]

పదాతి. సం. వి. ఇ. పుం: చూ, పదాజి (అం

పదార్థటీక. అం: చూ, హస్తప్రాణములు.

పదార్థము. సం. వి. అ. పుం. 1. వస్తువు: చూ, సరకు. 2; 2. శబ్దములయొక్క అభిధేయము.

పదార్థములు. అం. 1. ద్రవ్యము, గుణము, కర్మ ము, సామాన్యము, విశేషము, సమవాయము, అభావము (7); 2. మాంసకృత్తులు, పిండిప దార్థములు, క్రొవ్వుపదార్థములు, ఉప్పుప దార్థములు, నీరు (5); 3. పదములయొక్క అర్థములు (టీక); 4.సరకులు.

పదార్పాళ్లదొర. ద్వ. వి. చంద్రుఁడు: చూ, హిమాంశువు. ఆం, పదా. సుర. 23.

పదాఱు. ద్వ. స. రూ-పదియాఱు-పదునాఱు, కల-కళ: చూ, షోడశము. 1.

పది. సం. వి. ద్. పుం. 1. పాదము. రా. వి. 1, ఆ. 36: చూ, పజ్జ; వై. స. (1)=పంక్తి: దశమము, పంక్తి. (తె. ప.)—ఈరేను, ఈరైదు, బంతి, రెండయిదులు-రెండైదులు.

పదింబదిగ. ద్వ. క్రి.విశే. (పదియున్ + పది + కాన్) 1. గట్టిగా, చక్కఁగా. రాఘ. 4, ఆ. 101; వా. 2. అదేపనిగ.

పదికుఁడు. సం. వి. అ. పుం: చూ, పదాతి.

పదికోట్లు. మి. వి. స. బ. అర్బుదము: చూ, సంఖ్య. 1. [(శాణము 1.)

పదినూఱంచేలవాలు. ద్వ. వి: చూ, కడిదలుఁగు

పదియార్దుము. ద్వ. వి. పదునాఱుతూములు.

పదియాఱు. ద్వ. స: చూ, రూ-పదాఱు.

పదియేడు. ద్వ. స: రూ-పదునేడు.

పదియేద్దుము. ద్వ. వి. పదియేడుతూములు: రూ-పదునేద్దుము. [దు పదిహేను)

పదియేను. ద్వ. స: రూ-పదునేను (వాడుకయం

పదిరెండు. ద్వ. స: చూ, మచ్చ్యాకము.

పదిలపడు. వై. అ. క్రి. 1: చూ, నేటించే; 2: చూ, స్థిరపడు; ప్రే. 3. పదిలపఱుచు.

పదిలము. వై. వి.=భద్ర. 1. సుఖము: చూ, సంతోషము; 2. అవధానము: చూ, హెచ్చరిక; 3: చూ, స్థైర్యము. హరి. ఉ. 10, ఆ. 147; విశే. 4: చూ, మేలుకోలు. నీలా. 2, ఆ. 59; 5. దృఢము. భో. 4, ఆ. 309: చూ, స్థైర్యము. 1. [స్థిరపఱుచు. జై. 7, ఆ. 221,

పదిలించు వై. స.క్రి. 1. దృఢపఱుచు; 2: చూ,

డిదిలుఁడు. వై. విశే. 1.=భద్ర: చూ, మేలుకొనియుండువాఁడు. హరి. ఉ. 6, ఆ. 69; 2. స్థిరుఁడు, శని: చూ, రాహువు. 2.

పదివేలకు. జా. శాశ్వతముగా. "వీరు మనవలదే పదివేలకైన" (దాశరథివిలాసము); "చాలు పదివేలువచ్చె నీచలమువిడువు" (రసికజనమనోరంజనము); "చాలుపదివేలువచ్చెఁబాంచాలిదొరకినట్టిగద."(పాంచాలీపరిణయము)

పదివేలు. ద్వ. వి. నూఱువందలు: చూ, సంఖ్య.1.

పదివేసములసామి. వై. వి: చూ, విష్ణువు. 1.

పదుండ్రు. ద్వ. స: చూ, రూ-పదుగుండ్రు.

పదుగు. దే. వి. 1. పంక్తి: చూ, శ్రేణి. 1; 2. కొలము: చూ, వంగడము; 3. రూ-పదువు. సజాతీయప్రాణి సమూహము: చూ, వంగడము.

పదుగుండ్రు. ద్వ. స. పదిమంది: (రూ-పదుగురు-పదువురు-పదుండ్రు-పదురు-పదువు).

పదుగురు. ద్వ. స.—వై.—(పదికి మహన్మహత్యర్థక బహువచనాంతాదేశము.)

పదునల్తుము. ద్వ. వి. పదునాలుగుతూములు.

పదునాఱు. ద్వ. స: చూ, రూ-పదాఱు.

పదునాలుగు. ద్వ. స: రూ-పదునాల్గు, ఈరేడు. (సం. ప).— ఇంద్రము.

పదును. దే. వి. (పది + ఊను.) రూ-పదను. 1. పదియంగుళములవఱకు నేలయందు తడిచొచ్చునంతటివర్ష ప్రమాణము; వా. 2: చూ, రూ-పదను. 3.

పదునుపెట్టు. వా. స. క్రి: చూ, వాఁడిచేయు.

పదునెనమందుము. ద్వ.వి.పదునెనిమిదితూములు.

పదునెనిమిది. ద్వ. స: అష్టాదశకము.

పదునెనిమిదివర్ణనములు. అం. ప్రబంధమన కవికల్పిత చరిత్రము. ఇందు 18 వర్ణనలనికొందఱు, 22 వర్ణనలని కొందఱు. ఈచెప్పిన వర్ణనలం దేవేని 4-5 తక్కువైననుసరే. పెక్కులు లోపించినచో దానిని ప్రబంధమనరు. 18 వర్ణనములు.—పుర, సముద్ర, పర్వత, రవి, శశి, ఋతు, వివాహ, రతి, విరహ, సుతోదయ, వన, జల, యాన, పాన, దౌత్య, నృప, మంత్రి,

సముద్రములు. టీక స్త్రీ, గాత్రుని, వృ... ము, ఋతువులు కలిపినచో 22 వర్ణనలగును.
(చూ, కావ్యము. 5.)

పదునేడు. ష్వ. స: రూ-పదియేడు.

పదునేడ్వురు. ష్వ. వి: రూ-పదియేడ్వురు.

పదునేను. ష్వ. స: రూ-పదియేను.

పదునొకటి. వై. స: చూ, ఏకాదశకము, ఏకాదశ[ము.

పదునొకొత్తుము. వై. వి: (పది + ఒకండు + తూము) పదునొకండుతూములు.

పదుపు. దే. వి: చూ, రూ-పదును. 3. అప్ప. యు, కాం. 491. (శేషుప్ప)

పదుము. వై. వి: చూ, పందుము.

పదుముత్తుము. ష్వ. వి. పదుమూఁడుతూములు.

పదురు. వై. స. 1: చూ, రూ-పదుగురు. కాశీ. 3, ఆ. 142; 2: చూ, విధము. 1; బ. 3: చూ, రూ-పదరు. 3; అ. కి. 4: చూ, రూ-పదరు. 6.

పదురుచే. దే. క్రి. రూ-పదుర్చే. పదురఁజే యు: చూ, వక్కాణించే.

పదువు. దే. వి: చూ, రూ-పదును. 3.

పదువురు. ష్వ. స: చూ, రూ-పదుగురు.

పద్గుఁడు. సం. వి. అ. పుం. (రూ-పదకుఁడు-పదికుఁడు-పత్తి-పదాతి-పదాతికుఁడు-పదాతిసుఁడు): చూ, భటుఁడు. 1.

పద్దియము. వై. వి. (రూ-పద్దె-పద్దెము.)=పద్యమ్. ఛందోబద్ధమైన కావ్యము. నీలా. 2, ఆ. 91: (చూ, వృత్తము. 1): చూ, శ్లోకము.

పద్దు. వై. వి. 1.=ప్రతిజ్ఞ: చూ, స్పర్ధ. 4; 2.=స్పర్ధా. పోటి: చూ, స్పర్ధ. 1; 3.=కడ్రి. అంకెలకట్టెము; వా. 4. (అంగడిసరుకుల) జాపితా; 5: (ఒదులు పత్రమునకు మాఱుగా వ్రాసినది) పద్దు; 6. (కూలీలను స్తరు) పద్దు; 7. తాకట్టుపద్దు; 8. సత్రమందు భోజనపుపద్దు; 9: కవుడు, చిట్టా-చితా. "పద్దులహాత్తము"; విశ. 10.=అబద్ధ. నిజముకానిది: చూ, వితథము; వా.కి. 11. వెళ్లు "నీవు పద్దు. నేను వచ్చెదను." (వాడుక. అప్రి)

పద్దె. వై. వి.=పద్యమ్: చూ, రూ-పద్దియము.

పద్దెము. వై. వి.=——పై——య. 1, ఆ. 12.

పద్ధతి. సం. వి. ఇ. స్త్రీ. 1. త్రోవ: చూ, మార్గము. 1; 2. వరుస: చూ, విధము. 1; 3. అడుసు: చూ, బురద.

పద్నాల్గు. ద్వ. స: చూ, రూ-పదునాలుగు.

పద్మ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, లక్ష్మి; 2. బారంగి*: చూ, హంజిక; 3. మెట్టతామర*: చూ, సహస్రపత్రము.

పద్మకంద సం. వి. ఆ. స్త్రీ. తామరదుంప: చూ, సహస్రపత్రము. (పద్మకందము అనియు)

పద్మకము. సం. వి. అ. న. 1: చూ, పద్మము. 5; 2: చూ, పద్మకాష్ఠము*: పా. 3. ఒకానొక వృత్తము. "న-భ-జ-జ-జ గురువులు." 11వ యింటయతి. పదునాఱవఛందస్సు: చూ, వృత్తము. 1.

పద్మకాష్ఠము. సం. వి. అ. న. ఒకానొకఓషధి*: పత్రాంగము, పద్మకము, పన్నగము.

పద్మకోశము. అం: చూ, అసంయుతహస్తములు. (అయిదువ్రేళ్లను కొనలు కూడకుండునట్లు విల్లువలెవంచి రొమ్మునకెదురుగా నుంచునది.) → "అయిదువ్రేళ్లను కొనలు కూడకుండునట్లు విల్లువలెవంచి రొడమగలవాని గాఁబట్టునది."

పద్మగర్భ. సం. వి. ఇ. పుం. (రూ-పద్మగర్భుఁడు, పద్మనాభి, పద్మనాభుఁడు): చూ, విష్ణువు. 1.

పద్మచారణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పద్మ. 3.

పద్మనాభము. అం. 1: చూ, శస్త్రములు; పా. 2. ఒకానొక వృత్తము. "త-త-త-త-త-త-త- గగములు." 13వ యింట యతి. 23వఛందస్సు: చూ, వృత్తము. 1.

పద్మనాభాయనమః. అం. (పద్మనాభః=హృదయపద్మస్యనాభౌ నాభేరీషదు పరిభాగేప్రకాశనాత్.): చూ, ఓమ్.

పద్మనాభుఁడు. సం.వి. అ. పుం: చూ, పద్మగర్భి.
పద్మనాయకుఁడు. సం. వి. అ. పుం:చూ, వెలమ
పద్మపత్రము. సం.వి.అ.న.1:చూ, తామరపాకు; 2. మెట్టతామరదుంప:చూ, సహస్రపత్రము
పద్మపాణి. సం. వి. ఇ. పుం. 1. ఒకానొక బుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు. 1; 2: చూ, సూర్యుఁడు.
పద్మపుఁదీఁగ. మి. వి.-చోరపుష్పి*:చూ, శంకిని.
పద్మబాంధవుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.
పద్మము. సం. వి. అ. పుం, న. 1. తామర, కమలము:చూ, సహస్రపత్రము; అం.బ.2:చూ, నిధులు. (లిబ్బి. 2.); 3: చూ, వ్యూహభేదములు; 4. సంఖ్యాభేదము: చూ, సంఖ్య. 1; 5. ఏనుఁగు మొగమునందలి బొట్లసమూహము, జోల, పొగరుపాడ, పద్మకము:చూ, హస్తి; పుం. 6: చూ, సర్పము.
పద్మరాగము. సం. వి. అ. పుం. తామరకెంపు, మాణిక్యము, (ఇది సింహళమున పుట్టినది. రక్తవర్ణముగలది. ఉత్తమజాతి రత్నము.): చూ, రత్నము.1. [చూ, సహస్రపత్రము.
పద్మలతాశిఫ. సం. వి. ఆ.స్త్రీ. తామరతూడు:
పద్మవెలమ. మి. వి: చూ, వెలమ.
పద్మవ్యూహము. అం: చూ, ప్రధానవ్యూహములు. (వ్యూహములు)
పద్మాంశము. అం: చూ, షష్ట్యంశములు.
పద్మాకరము. సం. వి. అ. పుం. 1. కొలను: చూ, సరస్సు. 1; 2. చెఱువు: చూ, సరస్సు. 1. [ప్రపున్నాటము.
పద్మాటము. సం. వి. అ. పుం. తగిరిస*: చూ,
పద్మాలయ. సం. వి. ఆ. స్త్రీ: చూ, లక్ష్మి.
పద్మాసనము. అం. 1: చూ,ఆసనములు; 2:చూ, ఉత్తానకరణబంధములు.
పద్మి. సం. వి. న్. పుం. ఏనుఁగు: చూ, హస్తి.
పద్మిని. సం.వి.ఈ.స్త్రీ. 1. తామరతీఁగ: చూ, సహస్రపత్రము; 2. తామరకొలను: చూ, సరస్సు. 1; 3. తామరతంపర:చూ, సమృద్ధి; 4. పద్మినీజాతి స్త్రీ. (స్త్రీలలో నత్యుత్తమమైనది. పాంచాలుఁడనుపురుషుఁడు ప్రేమింపును. నాలుగవజామునఁ బంకజాసనపద్మము. మను బంధమిష్టము. నాభి, పిఱుఁదులు, తొడలు కళాస్థానములు. పంకలైన బహుకేశములు, కుటిలములగు స్తనములు, మొల్లమొగ్గలవంటిదంతములు, పద్మగంధము, హంసస్వరము, ముఖసౌభాగ్యము, ప్రేమఁగోరుట కలిగియుండును): చూ, స్త్రీ; 5. ఆఁడేనుఁగు: చూ, హస్తి; 6: చూ, పద్మాలయ; అం. 7: చూ, స్త్రీజాతులు; 8: చూ, దేశీయక్రియలు.
పద్మినీపత్రజలబిందున్యాయము. పా. తామరపాకులోనినీరు అంటకుండుననురీతి.
పద్మినీవల్లభుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.
పద్య. సం.వి. ఆ.స్త్రీ. త్రోవ:చూ, మార్గము. 1.
పద్యకావ్యము అం. (గణయతిప్రాస నియమము గలది): చూ, కావ్యము. (తిక్కనసోమయాజి నిర్వచనోత్తరరామాయణము మొ॥ వి)
పద్యభ్రమకము. పా. చిత్రకవిత్వమునందొకటి: చూ, వృత్తము. 1.
పద్యము. సం. వి. అ. న.=పద్దెము: చూ, పద్దిము.
పద్యములు. అం:చూ, జాతులు. 5.
పద్యుఁడు. సం. వి. అ. పుం:చూ, శూద్రుఁడు.
పద్రిచే. దే. పేర్రి: చూ, రూ-పదురుచే.
పన. దే. వి. ఓదియ-ఓదె: చూ, సస్యము. 1.
పనఁటి. దే. వి. రూ-పంటి. 1. వంటకుండ: చూ, భాండము. 3; 2. కుండ: చూ, భాండము. 3.

పనవు. గ్రా. స. క్రి.=పలుకు. ప్రలాపించే: చూ, కొల్లు.

పనస. గ్రా. వి. 1.=పంచాశత్తు. పరిచ్ఛేదము. (ఏఁబదిపదముల సమూహము పంచాశత్తనం బడును. ఇది తెనుఁగుదేశమున పనసయని చెప్పఁబడుచున్నది): చూ, తైత్తిరీయ సంహిత. 1432 పాఠలు; 2. = పనస. *: చూ, కేసపనస (దోహదశాస్త్రము) (చెట్టుమొదటినుండి కొమ్మలపఱకుఁదామర పాకులుచుట్టి చెట్టుమొదట సన్న ముళ్ళకంప వేయ గొప్పఫలములు పెక్కులుపుట్టును.)

పనసలవాండ్రు. వ్యా. వి. బ. కమసాలెవారిని యాచించిబ్రతుకువారు. [యితము.

పనాయితము. సం. విణ: చూ, రూ-పణా

పని. దే. వి. 1. చేఁత: చూ, వ్యాపారము. 1; 2. కర్మము: చూ, వ్యాపారము. 1; 3: చూ, ప్రయోజనము; 4: చూ, శిల్పము; 5. ఆజ్ఞ. భార. ఆది. 2, ఆ. 46: చూ, సెలవు; వా. 6. సేవకావృత్తి. "మా అబ్బాయికి కలెక్టరు ఆఫీసులోపని."; 7. స్వతంత్రవృత్తి. "మాఅబ్బాయికి మాభూములు సేద్యము చేయించెడుపని."

పనికచ్చె. వా. వి. అధికకాంతిగల కృత్రిమ పద్మరాగము. ఆం, భా. ద్వి. 227: చూ, రత్నము. 1.

పనిగొను. దే. స. క్రి. నియోగించే. భార. విరా. 1, ఆ. 269: చూ, సెలవిచ్చే.

పనిగొరడిబంత. వా.వి. పనులుచేసెడిపలుగాకి.

పనిచెఱుచువాఁడు. వా.వి:చూ, వినాయకుఁడు. 1. (ఇట్లు పనిచెఱుపు వేల్పు)

పనిచెఱుపు. వా. వి: చూ, విఘ్నము.

పనిఁజేసిన పాతికపట్టము. లో. "ఉదా.— "మేముపనిఁజేసినపాతికపట్టమనుమాట మదిఁ బెట్టక." (ధర్మజరాజసూయము)

పనితము. సం. విణ: చూ, రూ-పణాయితము.

పనిముట్టు. దే. వి: చూ, సాధనము. 2.

పనివంచే. దే. స. క్రి: చూ, పనిగొను.

పనివడు. ద్వ. అ. క్రి. 1. అక్కఱపడు: చూ, వాంఛించే;వా. 2. పనియందునేర్పుతీయగు.

పనివాఁడు. దే. వి. 1: చూ, సేవకుఁడు; 2. కర్మకారుఁడు: చూ, వ్యవహర్త.

పనివిను. దే. అ. క్రి. 1. ఆజ్ఞావశవర్తియగు. రామా.4, ఆ. 4: చూ, విను; 2. వచ్చెదను. భో. 6, ఆ. 378; 3. పోయెదను. "ఏనుబని యెదనన్న." భార. అను. 1, ఆ.

పనుకు. దే. అ. క్రి: చూ, రోషించే. ఉ. హరి. 4, ఆ. 63.

పనుగొను. దే.అ.క్రి. (పన్ను + కొను) 1: చూ, నెటించే. భార. ఆది. 4, ఆ. 163; 2. కలుగు: చూ, సంభవించే.

పనుచే. దే.స. క్రి: చూ, రూ-పంచే. 1-2-11.

పనుపడు. ద్వ. అ. క్రి. 1. రూ-పన్నుపడు: చూ, వాడుకపడు; 2: చూ, పనుగొను. 2; 3. నాటు: చూ, మొలవేయు.

పనుపరి. దే. విణ. రూ-పన్పరి. ఆజ్ఞకులోఁబడినవాఁడు: చూ, పరాధీనుఁడు.

పనుపు. దే. వి. రూ-పన్పు. 1: చూ, పని. 5; వా. 2. దాస్యము: చూ, సేవ.

పనులసాకిరి. వా. వి: చూ, సూర్యుఁడు. ఆం, పదా. సుర. 20. [బ్రాహ్మణులు.

పనేరుబ్రాహ్మణులు. ఆం: చూ, నేపాళదేశపు

పన్పు. దే. స. క్రి: చూ, రూ-పనుచే.

పన్న. దే. విణ. 1: చూ, వృద్ధుఁడు; 2: చూ, పేరులేనివాఁడు.

పన్నకము. దే. వి. (రూ- పన్నుగడ- పన్నిక- పన్నికము): చూ, రచన.

పన్నగము. సం. వి. అ. పుం. 1. పాము: చూ, సర్పము; 2: చూ, పద్మకాష్ఠము*.

పన్నగాశనుఁడు. సం. వి. అ. పుం. పాఁపమేపరి: చూ, హరివాహనుఁడు.

పన్నము. సం. విణ. 1. జారినది: చూ, స్రస్తము; వై. వి. (1).=ప్రశ్నః. వేదమునందలి అట్టమునకు అవయవము. (వేదపరిచ్ఛేదము) (చూ, తైత్తిరీయ బ్రాహ్మణము-తైత్తిరీయ సంహిత): చూ, వేదము. [డవు వెడల్పులు.

పన్నా. వా. వి. కౌగిలము బట్టలోనగువాని పొ

పన్నాగము. దే. వి. 1: చూ, పడాల. 1; వా. 2. ఎత్తుగడ; 3. మోసము

పన్నారు. దే. వి. బాలిక లాడెడుగురిగి. య. 3, ఆ. 151. [త్రము. 6

పన్నారులోవి. వా. వి. చిన్నగిన్నె: చూ, పా

పన్నిక. దే. వి: చూ, పన్నకము.

పన్నికము. వా. వి. —పై—

పన్నిదము. వై. వి.=పణితమ్. 1. జూదమునందు ఒడ్డెడు ధనాదికము: చూ, వ్యవహారము. 4; 2. పాచికలు గవ్వలు మొదలగువాని పార్లిక: చూ, వ్యవహారము. 4.

పన్నిద్దఱు. ద్వ. స. (పది + ఇద్దఱు) (రూ-పన్నిరుగురు-పన్నిరువురు-పన్నిర్వురు) పండ్రెండు మంది. (పండ్రెండింటికి మహన్మహత్యర్థక బహువచనాంతాదేశము)

పన్నిద్దుము. ద్వ. వి. పండ్రెండుతూములు: రూ-పన్నిర్దుము.

పన్నియ. దే. వి: చూ, రూ-పన్నె.

పన్నిరుగురు. ద్వ. స: చూ, రూ-పన్నిద్దఱు.

పన్నిరువురు. ద్వ. స. —పై—

పన్నిర్దుము. ద్వ. వి: రూ-పన్నిద్దుము.

పన్నిర్లము. వా.వి. రూ-పన్నిల్లము. పండ్రెండు పలములు. ఆం, భా. ద్వి. 269.

పన్నిర్వురు. ద్వ. స: రూ-పన్నిరువురు.

పన్నిల్లము. వా. వి: రూ-పన్నిర్లము.

పన్నీరము. సం.వి. అ.న =పన్నీరు: చూ, సలిలము.

పన్నీరు. వై. వి.=పన్నీర. —పై.—

పన్ను. వై. వి. 1.=పణ. పంగము: చూ, సిస్తు. 1.(ఇందులభేదములు.—ఇంటిపన్ను, భూమిపన్ను, వృత్తిపన్ను మొ.); వా. 2: చూ, పల్లు. 1; దే. విణ. 3. ఒప్పైనది. భార. ఆది. 3, ఆ. 128: చూ, హృద్యము; దే. అ. క్రి. 4. యుద్ధమునకు సిద్ధపడు.-ఉ, హరి. 3, ఆ. 52: చూ, సిద్ధించు; 5. కలుగు.హరిశ్చ. 2,ఆ.90: చూ, సంభవించు; అం. ప్రే. 6: చూ, సిద్ధపఱచు. ఉ, హరి. 4, ఆ. 212; 7. కలుగఁజేయు. పాండు. 5, ఆ. 122; స. క్రి. 8. ఏర్పఱచు, రచించు: చూ, సృజించు; 9: చూ, ఉపదేశించు; 10. చేయు: చూ, సమకట్టు; (మాయోపాయముపన్ను; కావడిబద్దకు మట్లుపన్ను; యుక్తి పన్ను మొ.)

పన్నుండు. దే. అ. క్రి: చూ, శయనించు.

పన్నుగడ. దే. వి. 1: చూ, పన్నకము; 2 ఏతపుకడపపైదండెనుంచి త్రాళ్ళతో బిగించుట; వా. 3. కావడిమట్లుబద్దకు సన్నాహము చేయుట. [(ప్రే. పన్నుపఱచు.)

పన్నుపడు. ద్వ. అ. క్రి: చూ, రూ-పనుపడు.

పన్నె. దే. వి. రూ-పన్నియ. 1. మగ్గమునందు పడుగునూలు వేఱువేఱుచొప్పించుటకై నడుమదువ్వెనపండ్లనలె నిలువునేర్పడి యుండునట్లు వెదురుబద్దలతో అడ్డముగాఁగట్టఁబడిన సాలెవాని సాధనవిశేషము; 2. అంకపన్నె వెనుకటియినుపముల్లు; 3. దువ్వెన. ఆం, పదా. 4—31: చూ, ప్రసాధని.

పన్పరి. దే. విణ: చూ, రూ-పనుపరి.

పన్పు. దే. వి: చూ, రూ-పనుపు.

పప్ప. దే. వి. 1: చూ, భక్ష్యము; వా. 2. బండికియెడమవైపునవూసెడుఎద్దు (చూ, టిక్కి): చూ, వృషభము. 1; వా. 3. ఆఁడుగుఱ్ఱ. (అప్ర)(నీచజాతులయందు వాడుక)

పప్పణము. సం. వి. అ. పుం: చూ, పాపట*.

పప్పర. దే. వి: చూ, మోదుగు*.

పప్పళి. దే.వి. 1. వస్త్రమునందలి చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; 2. చిత్రవర్ణముగల వస్త్రము: చూ, వస్త్రము.

పప్పళిపచ్చడము. వా.వి. బొంత: చూ, వస్త్రము.

పప్పు. దే. వి. 1: చూ, సూపము; 2. పొట్టుపోయి బద్దలైన కాయధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము) [యూషము.

పప్పుకట్టు. వా. వి. పప్పువేసికాచినచారు: చూ,

పప్పుచేయు. ద్వి. స. క్రి. 1: చూ, నలుమాడు; వా. 2. కందులు, పెసలులోనగువాని పొట్టుపోయి బద్దలగునట్లుచేయు.

పబలుట. వై. వి =ప్రబల. వృద్ధినందుట.

పబువు. వై. విశే.=ప్రభువు: చూ, స్వామి. 1.

పబ్బము. వై. వి.=పర్వ. 1. ఉత్సవము: చూ, సంబరము; 2. సంక్రాంతిపండుగలోనగునది: చూ, సంబరము; 3. ఆతిథ్యము. పంచ. నా. 5, ఆ. 56: చూ, విందు. 2.

పబ్లిక్. వా.వి. బహిరంగమైన; అందరికీ చెందిన.

పమిదె. వై. వి. (రూ-ప్రమిద-ప్రమిదె-ప్రమిద) దీపముంచే పాత్రము: చూ, పాత్రము.6.

పముజో. దే. వి: చూ, రూ-పంజో. 2.

పమ్మకము. దే. వి. అంచులుమడిచి పట్టేసికట్టు: చూ, న్యాతి. 1.

పమ్మ. దే. అ. క్రి. 1. అతిశయించు. మార్క. 5, ఆ. 245: చూ, సంపదించు; స. క్రి. 2. అంచులు మడిచికట్టు: చూ, పాదుచే.9.

పయఁట. వై. వి.=పైరా (రూ-పయిఁట-పయ్యఁట-పయ్యోఁట-పైఁట, పయ్యద-పయ్యెద-పైయద) స్త్రీలఱొమ్ముమీఁదివస్త్రము. విజ. 2, ఆ. 26: చూ, వస్త్రము.

పయనము. వై. వి.=ప్రయాణ. (రూ-పయినము-పైనము): చూ, ప్రయాణము.

పయనించు. వై. అ. క్రి.=ప్రయాణించు: చూ, వెళ్లు. 3.

పయర. దే. వి. (రూ-పయిర-పయ్యర-పయ్యెర-పైర) 1. దక్షిణపుగాలి: చూ, వాయువు; 2. గాలి: చూ, వాయువు; బ.3: చూ, అపరాలు.

పయస్య. సం. వి. ఆ. స్త్రీ. 1. పాల*: చూ, రాజాదనము. 1; 2. పిన్నపాల*: చూ, రాజాదనము. 1; 3. రెడ్డివారినానఁబ్రాలు*: చూ, స్వర్ణక్షీరి; విశే. 4. పాలక. హితమైనది; 5. పాలయొక్క వికారము (నెయ్యి-పెరుఁగు-చేల్లమొ): చూ, స్తన్యము.

పయస్విని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు: చూ, సౌరభేయి (ధేనువు); 2. ఏఱు: చూ, స్రవంతి (నది); 3: చూ, పాలగొలిమిడి*.

పయస్సు. సం. వి.స్. న. (రూ-పయము-పయసము-పాయసము)=పాయి. 1. చేనుపాలు: చూ, స్తన్యము; 2. పాలు: చూ, స్తన్యము; 3. నీరు: చూ, సలిలము.

పయాట. వా. వి. రూ-పైయాట. 1: చూ, వ్యభిచారము; 2. ఉపరతి: చూ, సంయోగము; 3. చీట్లాటయందలి ఆటపై యాట.

పయి. దే. వి. 1. (రూ-పై-పైని) ఉప్పరము: చూ, మీఁదు. 2; ద్రి. 2. (రూ-పై-పైని) ఊర్ధ్వార్థకము. ఆం, భా. త్ర. 66.

పయింబక్కఁబడుట. జా. స్నేహముగానుండుట, ఎక్కువ మమతగానుండుట. "పయింబక్కఁబడంగఁ జేక్కనికుమారుని మక్కువమీఱ" (సారంగధరచరిత్ర).

పయిఁట. వై. వి.=: చూ, రూ-పయఁట.

పయిఁటకొంగు. ద్వి. వి. రూ-పైఁటకొంగు: చూ, మైజోలు.

పయిఁడి. దే. వి. రూ-పైఁడి. 1. బంగారు: చూ, లోహము. 1: 2. ధనము: చూ, విత్తము. 1; 3. ఉంకువ: చూ, శుల్కము. 2; 4. కోయి: చూ, శుల్కము. 3.

పయిఁడికంటి. దే. వి. (పైఁడి + కన్ను) (రూ- పయిఁడికంటె-పైఁడికంటి.) 1: చూ, సకినంపుఁబులుఁగు; 2 మెడనగ: చూ, భూషణము. 2; విణ. 3. బంగారుచాయకన్నులు గలది: పయిఁడికంటె.

పయిఁడికంటె. దే. వి.—పై.—

పయిఁడిచోలాలు. దే.వి. రూ-పైఁడిచోలాలు. వసుగర్భ: చూ, భూమి. 1.

పయిఁడితామర. ద్వ. వి. రూ-పైఁడితామర. మెట్టతామర: చూ, సహస్రపత్రము.

పయిఁడినెలఁత. దే. వి. రూ-పైఁడినెలఁత: చూ, లక్ష్మి. 1. [చూ, ప్రత్తి. *.

పయిఁడిప్రత్తి. ద్వ. వి. రూ-పైఁడిప్రత్తి:

పయిఁడిబాసము. ద్వ. వి. రూ-పైఁడిబాసము: చూ, గాలిమాట. (శబ్దము. 2.)

పయిఁడిముడుచే. దే. అ. క్రి. రూ-పైఁడిముడుచే. నిశ్చితార్థముచేయు.

పయిఁడిముడుపు. దే. వి. రూ-పైఁడిముడుపు, నిశ్చితార్థము.

పయిఁడియుమ్మెత్త. ద్వ. వి. రూ-పైఁడియుమ్మెత్త. కాంచనము *: చూ, యుగపత్రికము. [రుఁడు: చూ, శ్రీదుఁడు.

పయిఁడిఱేఁడు. వా.వి.రూ-పైఁడిఱేఁడు.కుబే

పయికము. దే. వి. రూ-పైకము. 1. రెండు కానుల నాణెము:చూ, హరువు. 4; 2: చూ, విత్తము. 1; 3: చూ, సమూహము.

పయికాఁపు. జా. రూ-పైకాఁపు, పైజాగ్రత్త. "కుచోత్థిత భరంబునకుం బయికాఁపువోలె." (కళాపూర్ణోదయము).

పయికూటమి. దే. వి. రూ-పైకూటమి. ఉపరిసురతము: చూ, సంయోగము.

పయికొను. దే.అ.క్రి.రూ-పైకొను. 1. మీఁదు: చూ, సందడించే; 2. కవియు: చూ, వ్యాపించే; 3: చూ, యత్నించే; 4. కలుగు: చూ, సంభవించే. (ప్రే. పయికొలుపు.)

పయిచేయి. జా. రూ-పైచేయి. అధికుఁడు. "చిల్వరాయనికిఁబైచేయియయ్యె." (శ్రీనివాసవిలాసము). [దుక.

పయిజోటు. దే. వి. రూ-పైజోటు: చూ, పా

పయిజోటుమట్టు. దే. వి. రూ-పైజోటుమట్టు: చూ, మత్స్యము. 1. [చర. 83.

పయిజౌ. వా. వి: చూ, పదరు. 1. అం, పదా.

పయిద. దే. వి. రూ-పైద. పిల్లకాయ: చూ, శిశువు. [స్త్రీ.

పయిదలి. దే. వి. రూ-పైదలి. ఆఁడుది: చూ,

పయినము. వై. వి.=ప్రయాణ: చూ, రూ-పయనము.

పయిపడు. ద్వ. అ. క్రి.రూ-పైపడు. 1: చూ, సందడించే; 2. కవియు:చూ, వ్యాపించే.

పయిపయిగ. దే. ద్రి.క్రి. విణ. (పయిపయి + కాన్) రూ-పైపైగ: చూ, సులభము. 2.

పయిపాటు. ద్వ. వి. రూ-పైపాటు. 1. (పైపడుట) కవియుట: చూ, వ్యాపనము; వా. వి. 2. చీఁకటితప్పవలన వచ్చెడు రాబడి; 3. ఇతర వృత్తివలనవచ్చెడు రాబడి.

పయిఁబూసికొనుట. జా. సంబంధములేనివి కలుగఁజేసికొనుట. "అయినదానికిఁగానిదానికి నడ్డమువచ్చి పయిఁబూసికొనక." (నీతిచంద్రిక—విగ్రహము.)

పయిర. దే. వి. రూ-పైర: చూ, రూ-పయిర.

పయిరము. దే. వి. రూ-పైరము. ఆవు: చూ, ధేనువు.

పయిరు. దే. వి. రూ-పైరు: చూ, సస్యము. 1.

పయిరుదుబ్బు. వా. వి. దుబ్బు: చూ, రూ-పైరుదుబ్బు. [వస్త్రాదు. 2.

పయిరుమాను. వా. వి. రూ-పైరుమాను: చూ,

పయిరులయొకిమీఁడు. దే. వి. రూ- పైరులయొకిమీఁడు:చూ, హిమాంశువు. [ములం

పయిశాచము. అం. (పైశాచము): చూ, అస్త్రం

పయిస. వా. వి. రూ-పైస. [(కానికి పైసలు=3; కాని=¼ అణా; పైస=దమ్మిడీ (అని కొందఱు); (కానికి దమ్మిడీలు=4 (అనికొందఱు)]: చూ, దువ్వ. 1.

పయిసలుసుఱు. వా. వి. రూ-పైసలుసుఱు. మబ్బు: చూ, మేఘము. 1.

పయిలుమాను. వా వి: చూ, రూ-పయిరుమాను.

పయిసరము. దే. వి. రూ-పైసరము. రతి: చూ, సంభోగము. [ప్యా-రము.

పయిసలా. వా. వి. రూ-పైసలా. తీర్పు, పరి

పయోజము. సం. వి. అ. న. నీటిపుట్టుగు, తామర: చూ, సహస్రపత్రము.

పయోధరము. సం. వి. అ. పుం. 1. బ. పాలిండ్లు: చూ, స్తనము; 2. మబ్బు: చూ, మేఘము. 1; 3: చూ, ముక్కంటిపండు; 4. కోరకారమను చెఱకు*: చూ, రసాలము. 3.

పయోధి. సం. వి. ఇ. పుం: చూ, సముద్రము.

పయోముఖవిషకుంభన్యాయము. పా. లోపలవిషము నోటపాలునుగలకుండ యనురీతి.

పయోరాశి. సం. వి. ఇ. పుం: చూ, పయోధి.

పయ్యా. నై. వి.=పాటల. రూ-పయ్యో. 1. పాటలవర్ణము, పల్లవన్నెగలది: చూ, వర్ణము. 6.

పయ్యాఁట. పై. వి.=పై రా: చూ, రూ-పయఁట.

పయ్యాప. ద్వా. వి.—పై.—

పయ్యార. దే. వి: చూ, రూ-పయర. (దక్షిణపుగాలికి.—స్వా. 3, ఆ. 84; గాలికి.—అచ్చ. బాల, కాం. 63.)

పయ్యో. నై. వి, విణ: చూ, రూ-పయ్యా.

పయ్యోఁట. పై. వి.=పైరా: చూ, రూ-పయ్యాఁట.

పయ్యోద. ద్వా. వి. (పయి + ఎద)—పై.—

పయ్యోర. వా. వి. 1: చూ, రూ- పయఁట; 2. పయ్యోరగాలి: చూ, రూ- పయర.

పర. సం. వి. ఆ. స్త్రీ. 1. వాగ్భేదము; దే. వి. (1) కంటిపొర: చూ, పొర. 4; (2) అరఁటిలోనగువాని పొర: చూ, పొర. 5; నై. విణ. (3) వృత్తియందు పరముశబ్దమునకు మీఁదివర్ణములోపింపఁగా మిగిలినరూపము. [చెక్క-.

పరంగి. నై. వి. 1. శ్వేతముఖుఁడు; 2. పరంగి

పరంగీలాగి. ద్వా. వి. కెంపుజాతివస్తువు.

పరంజము. సం. వి. అ. పుం. 1: తిలయంత్రము. (తె. ప).— గానిఁగ- గా ను ( గ-గానుఁగు-గాన్గు; 2. చేరకత్తియలుఁగు: చూ, రిష్టి. 2; 3. నురుగు: చూ, ఫేనము; 4.=పరుఁజో. కత్తిపిడి: చూ, పిడి. 2.

పరంజే. వై. వి. రూ-పరంజో. గోడకట్టుబాలునకెత్తుగకట్టినకట్టడము: చూ, సారువ. 3.

పరంజో. నై. వి.—పై.—

పరంజోగూఁడు. ద్వా. వి. పరంజోబొక్క: చూ, రంధ్రము. 1.

పరంపర. సం. వి. ఆ. స్త్రీ. 1.=తెరతెర. వరుస (విడువక సాగునది): చూ, వెల్లి. 4; 2. పుత్రపౌత్రపారంపర్యము: చూ, సంతానము. 2; 3. బాధ: చూ, శోకము; వా. వి. (1) వరుస: చూ, పరంపర. 1.

పరంపరాకము. సం. వి. అ. న. యజ్ఞమునందలి పశువధ: చూ, శసనము.

పరంపరావాహనము. సం. వి. అ. న. తేరుమోకు, పలువురు మోయఁదగిన యందలము, మొవలగునది (అనికొందఱు): చూ, నూత్రము. 1.

పరంపరుఁడు. సం. వి అ. పుం: చూ, ముమ్మనుమఁడు.

పరఁగు. నై. అ. క్రి. 1.=ప్రియుజ్. ఒప్పు. ఆం, భా. తృ. 83: చూ, సమ్మతించు; 2.=ప్రియుజ్. ప్రయాణమగు. మార్క. 4, ఆ. 220: చూ, వెళ్లు. 3; 3.=ప్రయుజ్; ప్రయుక్తమగు; 4.=ప్రయుజ్. ప్రవర్తిల్లు. భార. ఉద్యో. 2, ఆ. 316; 5. ప్రసరించు.

ఉ. హరి. 5, ఆ. 313: చూ, వ్యాపించు; 6. ప్రసిద్ధమగు. మార్క. 5, ఆ. 220; 7. ప్రవహించు: చూ, వెల్లిగొను; 8. విహరించు. ప్రభా. 1, ఆ. 65.

పరంజే. వా. వి: చూ, రూ-పరుంజే.

పరంట. దే. వి: చూ, పిడక.

పరంటి. దే. వి: చూ, రూ-పనంటి. 1-2.

పరంటిపుట్టువు. దే. వి. కుంభసంభవుండు, అగస్త్యుండు. య. 1, ఆ. 95: చూ, సన్యాసి.

పరంటె. దే. వి: చూ, రూ-పంటియ.

పరక. దే. వి. 1. రెండువీసములు; వా. 2. రెండు కానులు, ఆరుపైసలు, అరణా, 1/32 వంతు రూపాయ; 3. పండ్రెండు, డజను. (పండ్ల వర్తకులుపరకకొకపండుపైగా నిచ్చెదరు.); 4. గడ్డిపోంచ. స్వా. 4, ఆ. 48: చూ, మేటి.

పరకాయప్రవేశము. పా. ఒకశరీరమునుండి వేఱొక నిర్జీవశరీరమున జీవునిం బ్రవేశింపం జేయుట. [చూ, వస్త్రము.

పరకాళాగుడ్డ. వై. వి. తెల్లని నాజూకుబట్ట:

పరకీయ. అం. 1. ఇది అన్య, కన్యయని ద్వివిధము. (అన్య అతిరహస్యమైన పరపురుష భోగముకలది. కన్య వివాహముకానిది. సామాన్యవేశ్య. (ఇట్లు స్వీయ 13, పరకీయ 2, సామాన్య. 1. విధములవుటచేం బ్రధాననాయికలు పదునాఱుగురైరి. (చూ, నాయికలు, స్వీయ, అన్య, కన్య); విణ. 2. ఇతరునిది.

పరగడ. వై. వి.=పరిసర. రూ-పరవడ. ఊరి వెలుపలిపొలము: చూ, భూమి. 1.

పరగడుపు. ద్వ. వి. (పరము + కడుపు) ఆహారమువేయనికడుపు: చూ, ఘ్రాణము. 1.

పరగణా. వా. వి. జిల్లాలోనిభాగము: చూ, సీమ. 1 (దేశము). [శిశువు.

పరచేంటివాండు. వా. వి. స్తనపాయి: చూ,

పరచి. దే. వి. యాచితకము: చూ, బాకీ. 2.

పరచిత్తపరిజ్ఞానము. అం: చూ, సుగుణములు.

పరజాతుండు. సం. విణ: చూ, సేవకుండు.

పరజే. దే. వి. ఒకానొకపిట్ట: చూ, పక్షి.

పరతంత్రము. అం: చూ, ద్వైధీభావద్వయము.

పరతంత్రుండు. సం. విణ: చూ, పరాధీనుండు.

పరద. వా. వి: చూ, బకము. [ద్వి. 167.

పరదము. వా. వి: చూ, హడపము. ఆం, భా.

పరదా. వా. వి. 1. తెర: చూ, వస్త్రము; 2. బాడు. ఆం, భా. ద్వి. 199: చూ, ముసుంగు. 3.

పరదూషణము. అం: చూ, షోడశసంధులు.

పరదేశి. సం. వి. న్. పుం: చూ, విందు. 4.

పరపతి. వై. వి. 1. మాటనిలుకడ; 2.=పరభృతి. అప్పుతీసికొనుట: చూ, పరపత్తెము.

పరపత్తెము. వై. వి.=పరిభృతి: చూ, పరపతి. 2.

పరపిండాదుండు. సం. విణ: చూ, పరాన్నుండు.

పరపు. వా. వి. 1: చూ, పరిణాహము; 2: చూ, శయ్య. 1; 3. విశాలము. నిర్వ. 9, ఆ. 102: చూ, విస్తారము. 1; విణ. 4. విరివిగలది: చూ, విపులము; వై. క్రి. 5. (బాణము)ప్రయోగించు. హరి. ఉ. 10, ఆ. 89: చూ, ప్రయోగించు. 4; 6. ప్రవహింపంజేయు. హరి. పూ. 2, ఆ. 71.

పరపుకరము. వా. వి: చూ, హాణిగలు.

పరపురుషుండు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

పరబ్రహ్మము. సం. వి. అ. పుం: చూ, హంసుండు.

పరభక్షకులు. అం. మక్షికము, మశకము, వేశ్య, మూషికము, యాచకుండు, గ్రామణి, గణకుండు (7).

పరభాగము. సం. వి. అ. పుం. గుణోత్కర్షము.

పరభృతము. సం. వి. అ. పుం.=కోయిల: చూ, పాంకుడుపులుంగు. [సము.

పరభృత్తు. సం. వి. త్. పుం. కాకి: చూ, వాయ

పరమనీచ. అం: చూ, గ్రహముల దశాపరిమాణములు.

పరమపదము. సం. వి. ఇ. న. విష్ణుస్థానమైన లోకము, వైకుంఠము: చూ, స్వర్గము.

పరమభాగవతోత్తములు. అం. ప్రహ్లాదుడు, నారదుడు, పరాశరుడు, పుండరీకుడు, వ్యాసుడు, అంబరీషుడు, శుకుడు, శౌనకుడు, భీష్ముడు, రుక్మాంగదుడు, అర్జునుడు, వసిష్ఠుడు, విభీషణుడు మొ.

పరమము. సం. వి. అ. పుం. 1. పరమాత్మ: చూ, దేవుడు; విణ. 2. ఆద్యము; 3. చూ, శ్రేష్ఠ్యము; 4. ప్రధానము, ముఖ్య. 5: చూ, సమ్మతము. 1.

పరమహంస. సం. వి. అ. పుం. ఉత్తమపదము నొందిన సన్యాసి: చూ, సన్యాసి.

పరమాణువు. సం. వి. ఉ. పుం. సూక్ష్మముల కంటె సూక్ష్మమైన అణువు: చూ, రేణువు.1.

పరమాత్మ. సం. వి. న్. పుం: చూ, పరమము.1.

పరమాత్మయందలిఅవస్థలు. అం. చిత్తు, అంతర్యామి, సూత్రాత్మ, విరాట్టు.(4)

పరమాత్ముడు. సం. వి. న్. పుం: చూ, పరమాత్మ. [పరమాయింపు.

పరమానా. వా. వి. రాజాజ్ఞ, రాజసన్నదు:

పరమాన్నము. సం. వి.అ. న: చూ, పాయసము(1).

పరమాయించు. వా. స. క్రి: చూ, సెలవిచ్చు.

పరమాయింపు. వా. వి: చూ, పరమానా.

పరము. సం. వి. అ. న. 1. కేవలము: చూ, సర్వము; 2: చూ, మోక్షము. 1; విణ. 3.=పరాయి-పెర. ఇతరము: చూ, వేఱు. 3; 4. దూరము: చూ, విప్రకృష్టము; 5. మీదిది: చూ, మీదు. 1; 6: చూ, శ్రేష్ఠ్యము; దే. వి. (1) స్త్రీరథకూబరము: చూ, యుగంధరము; (2) కట్టెబండిమీదిపలువు మ్రాను: వలుగాడి; (3) చేమను. కాశీ. 5, ఆ. 205: చూ, సపాటము; వై. వి. (4).=ప్రా. అనశనవ్రతము, నిరాహారవ్రతము.

పరముపడు వై. అ. క్రి. 1.=పరిణామ: చూ, సాగిలపడు; 2. ప్రాయోపవేశము చేయు: ప్రాణాహారముపడు.

పరమేశ్వరుడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుడు; 2: చూ, విష్ణువు. 1.

పరమేష్ఠి. సం. వి. న్. పుం: చూ, బ్రహ్మ. 1.

పరమోచ్చ. అం: చూ, గ్రహముల దశాపరిమాణములు.

పరలోకములు, వానియధిపతులు. అం. దేవలోకము (దేవేంద్రుడు), బ్రహ్మలోకము (లేక) సత్యలోకము (బ్రహ్మ), కైలాసము (ఈశ్వరుడు), వైకుంఠము (విష్ణువు).

పరవంజే. దే. స. క్రి: చూ, వేష్టించు.

పరవంతుడు. సం. విణ. (త్. ఈ. త్): చూ, పరాధీనుడు.

పరవడ. వై. వి.=: చూ, రూ-పరగడ.

పరవశమగు. మి. అ. క్రి: చూ, విస్మృతినొందు.

పరవశము. సం. విణ 1: చూ, పరాధీనము; వా. వి. 2. ఒడలెఱుంగమి: చూ, విస్మృతి.

పరవా. వా. వి. 1. ప్రావరణవస్త్రము: చూ, వస్త్రము.(పరదాఅనియు); 2. రూ-పర్వా. ప్రమాదము: చూ, స్థాలిత్యము.

పరవాది. దే. విణ: చూ, వేగిరకాడు. స్వా. 3, ఆ. 84.

పరవు. దే. వి. 1: చూ, వ్యాపనము. స్వా. 4, ఆ. 115; అ. క్రి 2. రూ-పర్వు: చూ, వ్యాపించు. [శురాముడు.)

పరశురామము. అం: చూ, అవతారములు (పర

పరశురాముడు. సం. వి. అ. పుం. 1: కార్తవీర్యరిపువు, జామదగ్న్య. (పరశురాముడు జమదగ్నికి రేణుకయందు బుట్టినవాడు. అతనితండ్రిని గార్తవీర్యార్జునుడను చక్రి

వర్తించెను. అందుచేతఁ బరశురాముఁడు
రాజవంశము నాశనము చేయుచుండెను.
రాజులనందఱను ఇరువది యొక్కసారులు
యుద్ధము చేసి చంపెను. ఇతనికి గండ్రగొడ్డలి
ఆయుధము. దానిని యీశ్వరుఁడిచ్చెను.
పరశువు=గండ్రగొడ్డలి. పరశువును దాల్చిన
వాఁడుకానఁ బరశురాముఁడనఁబడెను. ఇది
యె పరశురామావతారము): చూ, అవతార
ములు; 2. జమదగ్నికొడుకు: అధ్యక్షుఁడు;
3: చిరజీవి. [ముద్గరము.
పరశువు. సం. వి. ఉ. పుం. గండ్రగొడ్డలి: చూ,
పరశ్వధము. సం. వి. అ. పుం. 1.—పై.—;
అం. 2: చూ, ముప్పదిరెండాయుధములు.
పరశ్శతము. సం. విణ. స. నూటికంటె నధికసం
ఖ్య గలది: చూ, సంఖ్య. 1.
పరస. దే. వి. ఉత్సవమునందువచ్చెడుజనము.
పరసవేది. వై. వి.=స్పర్శవేధి. రూ-పరుసవేది:
చూ, స్పర్శవేధి. (ఇనుమునంటి బంగారము
చేయు రసము.)
పరస్పరము. సం. విణ: చూ, మిథము.
పరస్పరోపకారదర్శనము. అం: చూ, సామపం
చకము. [స్త్రీ
పరస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. అన్యస్త్రీ: చూ,
పరస్సహస్రము. సం. విణ. స. వేయికంటె అధి
కమైన సంఖ్యగలది: చూ, సంఖ్య.1. [దము.
పరస్మైపదము. పా. క్రియాపదముయొక్క భే
పరా. సం. ఉప. (౧. పరాక్రమము=ఇచ్చేట
‹పరా› అనునది ధాత్వర్థమును వీర్యమనునర్థ
మునకు మార్చినది; ౨. పరాజయము=ఇచేట
ధాత్వర్థమును వ్యతిరేకార్థమునుగామార్చినది;
౩. పరాభవము-ఇచేట ధాత్వర్థమును అవ
మానమను నర్థముగామార్చినది; ౪. పరాయ
ణము.=ఇచేట ధాత్వర్థమును ఆశ్రయమను
నర్థముగా మార్చినది; ౫. పరాసువు=ఇచేట
“అసు” శబ్దముతోఁగలసి తానుకొట్టఁబడిన
యను నర్థముకలది యయినది. ఇత్యాది.)
పరాంగము. సం. వి. అ. పుం: చూ, సముద్రము.
పరాంతిక. పా. వైతాళీయజాతి వృత్తములలో
నొకటి. నాలుగుపాదములును ప్రవర్తక
వృత్తచ్ఛాయనే నడచును: చూ, వృత్తము.1.
పరాకకృఛ్రము. అం: చూ, కృఛ్రము. 5.
పరాకు. దే. వి.=పరాక్. 1: చూ, స్ఖాలిత్యము;
2. తత్పరత. విజ. 2, ఆ. 152.
పరాకుఁడు. సం. వి. అ. పుం. కుత్సితుఁడు:
చూ, వ్యాధుఁడు. 2.
పరాకుపడు. ద్వ. అ. క్రి: చూ, ప్రమాదించు.
పరాక్రమము. సం. వి. అ. పుం. 1: చూ, వీ
ర్యము. 1; 2: చూ, శక్తి. 1; 3: చూ,
సామర్థ్యము. 1; 4: చూ, యత్నము; పా.
5. దీనికి ఉపమానములు.—కుమారస్వామి,
శ్రీరామమూర్తి, అర్జునుఁడు, పరశురా
ముఁడు, బలరాముఁడు మొ. [క్రమము.
పరాక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పరా
పరాగము. సం. వి. అ. పుం. 1: చూ, పుష్పొ
డి; 2. దుమ్ము: చూ, రేణువు. 1; 3. నలు
గుఁబిండి: చూ, సాదము. (1); 4. రాహు
వు సూర్యచంద్రులఁబట్టుట: చూ, గ్రహ
ణము. 1; 5. చందనము: చూ, వాసన. 1;
6: చూ, విఖ్యాతి; 7. ఒకానొకకొండ:
చూ, పర్వతము.
పరాచీనము. సం. వి. అ. న. పెడమొగము:
చూ, వైముఖ్యము.
పరాఙ్ముఖము. సం. వి. అ. న. 1—పై.—;
అం. 2: చూ, శస్త్రములు; 3: చూ, హస్త
ప్రచారములు.
పరాఙ్ముఖత్వము. సం. విణ. విముఖత్వము:
చూ, వైముఖ్యము.
పరాఙ్ముఖుఁడు. సం. విణ: చూ, విముఖుఁడు

పరాచేకము. వై. వి.=: చూ, పరిహాసము.(వా).
పరాచితుఁడు. సం. విశే: చూ, పరజాతుఁడు.
పరాచీనము. సం.వి.అ.న: చూ, పరాఙ్ముఖము.
పరాచీనుఁడు. సం. విశే: చూ, విముఖుఁడు.
పరాజయము. సం. వి. అ. పుం: చూ, పీఁక.7.
పరాజితుఁడు. సం.విశే: చూ, పరాభూతుఁడు.
పరాత్పరుఁడు. సం. విశే. శ్రేష్ఠుఁకంటెను శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. [చూ, పరము. 1.
పరాధీనము. సం. విశే. ఒకరికి లోఁబడినది:
పరాధీనుఁడు. సం. విశే: అధీనుఁడు, ఆయత్తుఁడు, అస్వచ్ఛందుఁడు, క్షణుఁడు, గృహ్యకుఁడు, నాథవంతుఁడు, నిఘ్నుఁడు, పరతంత్రుఁడు, పరవంతుఁడు. (తె. ప.)—పోలు మానిసి, పనుపరి-పన్పరి.
పరాన్నభుక్కు. సం. విశే: చూ, పదనిక.*
పరాన్నుఁడు. సం. విశే. ఒకరింటికూడు తినువాఁడు: చూ, భక్షకుఁడు.
పరాభవ. అం: చూ, సంవత్సరములు.
పరాభవము. సం. వి. అ. పుం. 1: చూ, పరాభవము... 
లనము; 2: చూ, సంస్థ. 3.
పరాభవించే. సం. స. క్రి: చూ, భంగించే.
పరాభూతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పరాభవము.
పరాభూతుఁడు. సం. విశే. యుద్ధమందోడినవాఁడు: చూ, పరాజితుఁడు.
పరామరిక. వై. వి.=పరామర్శ. రూ-పరామరిక, స్వా. 3, ఆ. 129: చూ, పరామర్శము.
పరామరిస. వై. వి.=—పై—
పరామరిసించే. వై. స. క్రి.=పరామర్శించే. ఉ, రా. 7, ఆ. 17: చూ, విమర్శించే.
పరామర్శము. సం. వి అ. పుం.=పరామరిక: చూ, విమర్శనము. [చూ, విమర్శించే.
పరామర్శించే. సం. స. క్రి.=పరామరిసించే;
పరామృతము. సం. వి. అ. పుం: చూ, వడగల్లు.

పరాయణము. సం. వి. అ. న. 1. ఆశ్రయము: చూ, సన్నిధానము. 2; విశే. 2. అభీష్టము: చూ, వాంఛ.
పరాయణుఁడు. సం. విశే. ఒకటి ఆసక్తిగలవాఁడు: చూ, లుబ్ధుఁడు, 2. [వేఱు. 3.
పరాయి. వై. విశే.=పర. ఇతరము: చూ,
పరాయివాఁడు. వై. విశే: చూ, వేఱయినవాఁడు
పరారి. దే. విశే. ఎత్తుపడి ఊరువిడిచిపాఱిపోయినవాఁడు: చూ, పాంథుఁడు.
పరారువు. సం. వి. ఉ. పుం: చూ, పొట్లు*.
పరార్థవాది. సం. వి. న్. పుం: చూ, వకీలు.
పరార్థ్యము. సం. విశే: చూ, శ్రైష్ఠ్యము.
పరార్థ్యుఁడు. సం. వి.అ.పుం: చూ, శ్రేష్ఠుఁడు 2.
పరావతి. వా. ఒకానొక వృత్తము. బేసిపాదంబుల ర-జ-ర-జ-గురువులును, సరులను జ-ర-జ-ర-గురువులును గలిగి బేసిపాదంబుల 9, సరులను 10, యతులుగలవృత్తము: చూ, వృత్తము. 1.
పరావృతము. సం. విశే. పొర్లాడినది.
పరావృత్తము. అం. 1: చూ, శిరఃక్రియలు; 2: చూ, ఏకవింశతిస్థానకములు.
పరాశరగోత్రము. అం: చూ, గోత్రము. 13.
పరాశరస్మృతి. అం. (కలియుగధర్మములఁదెలుపునది): చూ, స్మృతులు (దీనికివ్యాఖ్యానము పరాశరమాధవీయము.)
పరాసకము. వా. వి: పరియాచేకము.
పరాసనము. సం. వి. అ. న. చంపుట: చూ, హింస. 1. [స్థితుఁడు.
పరాసువు. సం. విశే. చచ్చినవాఁడు: చూ, సం
పరాస్కందు. సం. వి. న్. పుం. దొంగ: చూ, హారకుఁడు. 1.
పరాస్తము. సం. విశే. 1. అపజయమొందినది: చూ, పీఁక.7; 2. నిరాకరింపఁబడినది: చూ, పరిత్యారిష్టము.
పరి. సం. ఉప. 1. (౧. పరిశుద్ధుఁడు=ఇచేట

"పరి" అనునదినిరర్థకము; ౨. పరిధానము=ఇచేట అంతట అను నర్థముగలది; 3. పరిదానము=ఇచేట ధాత్వర్థమునుమార్చు అను నర్థముగా మార్చినది; ౪. పరిభూతము=ఇచేట ధాత్వర్థమును తిరస్కరించే అను నర్థముగా మార్చినది; ౫. పరిభ్రమము=ఇచ్చటఅంతట అను నర్థముకలది): దే.వి. (1): చూ, సమూహము. హరి. ఉ. 6, ఆ. 179; (2).పదాతి. అం, పదా. నర. 42: చూ, భటుఁడు. 1; (3). దండు. భార. విరా. 4, ఆ. 78: చూ, సేన. 1; (4). పంక్తి. స్వా. 4, ఆ. 10: చూ, శ్రేణి. 1; (5). వేష్టనము: చూ, వ్యాపనము; (6). చతురంగబలసేన: చూ, సేన. 1; (7). పంటబోదె (లేక)ముతికిబోదె:చూ, స్వర్ణది; (8). రూ-పారి. ఆవృత్తి (ఈయర్థమందిది యేకార్థశబ్దపూర్వకముగా నేప్రయోగింపఁబడును. ఉదా.—ఒకపరి-ఒక్కపరి. మొ) [5, ఆ. 45.

పరిజించే. వై. స. క్రి. పరుఁజేతోఁబట్టు.భో.

పరిక. దే. వి. 1. ముగ్గు: చూ, రంగవల్లి; 2.ఇల్లుఅలికిపెట్టిన ముగ్గుయొక్కఅలంకారము: చూ, రంగవల్లి. [14: చూ, శాతుఁడు.

పరికట్టె. వా. వి. దరిద్రుఁడు. అం, భా. తృ.

పరికథ. అం. కావ్యభేదము. తద్వి.— అఖ్యాయిక, (ఉపలబ్ధార్థ), ఆశ్వాసము,ఉచ్ఛ్వాసము,కథ,ఖండకథ,చంపువు:చూ,సంపుటము.

పరికరము. సం. వి. అ. పుం. 1. ఉపకరణము: చూ, సాధనము. 2; 2: చూ, సమూహము; 3: చూ, పరివారము. 1; 4. నడికట్టు:చూ, వస్త్రము; 5: చూ, యోగపట్టె; 6: చూ, యత్నము; 7: చూ, మంచము; 8: చూ, స్మృతి. 3; అం. 9. పరికరాలంకారము. సాభిప్రాయ విశేషణములుగలది."ఉదా.—చతుర్భుజుఁడైనవిష్ణువేపురుషార్థములిచ్చును": చూ, అలంకారము. 3.

పరికరాంకుశము. అం. సాభిప్రాయవిశేష్యముగల యర్థాలంకారము; "ఉదా.—ఈరాజు శత్రువులకుయముఁడు. స్త్రీలకుఁగాముఁడు. యాచకులకుఁ గామధేనువునయ్యె. ఇతనిం జూచి స్త్రీలుకాముఁడని, రిపులు కాలుఁడని, దీనులు కల్పవృక్షమనియెన్నుచుండిరి.": చూ, అలంకారము. 3.

పరికరించే. వై. స. క్రి.=పరీక్షా. రూ-పరికించే. జై. 1, ఆ. 103: చూ, విమర్శించే.

పరికర్మము. సం. వి. న్. న:చూ, స్నానము.1.

పరికాఁడు. దే. వి. యూథపము: చూ, హస్తి.

పరికి. దే. వి. ఒకానొకకిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 1.

పరికించే. వై. స. క్రి. 1: చూ, రూ-పరికరించే. భార. ఆది. 3, ఆ. 130; 2: చూ, వెదకు. అం, భా. తృ. 122.

పరికించేట. వా. వి: చూ, వెదకుడు. అం. పదా. చర. 39.

పరికిణీ. దే. వి. పావడ: చూ, వస్త్రము.

పరికూటము. సం. వి. అ. పుం. గవనివాకిట నుండెడుమంటిదిబ్బ.

పరికె. దే. వి: చూ, శృంగాటకము*.

పరికెగడ్డ. దే. వి.—వై—

పరిక్రమము. సం. వి. అ. పుం. 1: చూ, విహారము. 1; అం. 2: చూ, జన్యతాళములు.

పరిక్రమసహము. సం. వి.అ.పుం. మేఁకపోతు: చూ, మేషము. 1.

పరిక్రియ. సం. వి. ఆ. స్త్రీ. 1. చుట్టుకొనివచ్చుట: చూ, వ్యాపనము; అం. 2: చూ, షోడశసంధులు.

పరిక్లేశము. అం: చూ, దండక్రియము.

పరిక్షిప్తము. సం. విశే. నలుప్రక్కలఁ జుట్టఁబడినది: చూ, వ్యాప్తము, 2.

పరిక్షేపము. సం. వి. అ. పుం. 1. చుట్టుకొనియుండుట: చూ, వ్యాపనము; 2: ఉన్నమనము-ఉన్నయము-ఉన్నాయము. (తె. వ).—ఎత్తుట.

పరిఖ. సం. వి. ఆ. స్త్రీ. అగడిత: చూ, స్వర్ణది.

పరిగణనము. సం. వి. అ. న. ఎన్నిక: చూ, సంకల్పము.

పరిగణించు. సం. స. క్రి: చూ, లెక్కించు.

పరిగణితము. సం. విశే. 1. కడచిపోయినది: చూ, శేల్లితము. 1; 2. చుట్టఁబడినది: చూ, వ్యాప్తము. 1; 3. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2; 4. పొందఁబడినది: చూ, వ్యాప్తము. 3; 5. మఱవఁబడినది.

పరిగమి. వా. వి: చూ, పరి. 6.

పరిగియ. దే. వి: చూ, రూ-పరిగె.

పరిగృహీతము. సం. విశే. ప్రియముతోఁ బుచ్చుకొనఁబడినది: చూ, స్వీకృతము. 2.

పరిగె. దే. వి. రూ-పరిగియ. 1. పరిగె*; 2. పరిగెచేఁప: చూ, మత్స్యము. 1; క్రి. విశే. 3: చూ, వేగము. 3; వా. వి. 4. కోసిన చేలో దిగఁబడిన వెన్నులు: రూ-పఱిగ.

పరిగెచేను. వా. వి. సస్యముకోసినపొలము: చూ, భూమి. 1.

పరిగెబ్రదుకు. వా. వి. పరిగెయేరుకొనువృత్తి: చూ, బ్రదుకు. 1.

పరిగొను. దే. అ. క్రి. 1. (వసు. 5, ఆ. 65): పవుఁజాలుతీరు- పొఁజాలుతీరు, బారుతీరు; స. క్రి. 2: చూ, వేష్టించు. హరి. పూ. 6, ఆ. 85.

పరిగ్రహణము. సం. వి. అ. న. ప్రియముతో పుచ్చుకొనుట: చూ, స్వీకారము. 2.

పరిగ్రహము. సం. వి. అ. పుం. 1 —పై—; 2: చూ, భార్య; 3.=బలఁగము: చూ, పరివారము. 1; 4: చూ, సంచిమొదలు; 5: చూ, శాపము. 1; 6. ఉపకరణము: చూ, సాధనము. 2; అం. 7: చూ, హస్తక్రియలు.

పరిగ్రహించు. సం. స. క్రి. ప్రియముతో పుచ్చుకొను: చూ, స్వీకరించు.

పరిఘము. సం. వి. అ. పుం. 1. (పరిఘ): చూ, రోగములు; 2: చూ, లవుడి; 3: చూ, బాణము. 1; 4. గడెమ్రాను: చూ, విష్కంభము. 2; 5. కోటగవను: చూ, వాకిలి; 6. గాజుకుండ: చూ, భాండము. 3; 7. కుండ: చూ, భాండము. 3; 8. దెబ్బ: చూ, హతి; 9. ద్వారమునందుంచు లాటీకఱ్ఱ: చూ, లాటీ; 10. చంపుట (హింసించుటయు హింసించునదియు పరిఘము): చూ, హింస. 1; అం. 11: చూ, ముప్పదిరెండాయుధములు.

పరిఘాణించు. దే. అ. క్రి: చూ, ఎదుగాడు.

పరిఘాతనము. సం వి. అ. పుం: చూ, పరిఘము. 2.

పరిఘోషము. సం. వి. అ. పుం. 1. ఉఱుము: చూ, స్తనితము; 2. సైఁగ చేఁదెలిపెడుమాట: చూ, శబ్దము. 2; 3. మ్రోఁత: చూ, స్వరము. 2.

పరిచయము. సం. వి. అ. పుం. 1. ఎఱుక: చూ, సంస్తవము; 2: చూ, స్నేహము.

పరిచయించు. సం. అ. క్రి: చూ, స్నేహించు. సై. 7, ఆ. 128.

పరిచరించు. సం. అ. క్రి: చూ, సేవించు.

పరిచరుఁడు. సం. వి. అ. పుం. పరిధిస్థుఁడు. కాచియుండు భటుఁడు, సేనగాచుభటుఁడు (అనికొందఱు): చూ, భటుఁడు. 1.

పరిచర్య. సం. వి. ఆ. స్త్రీ: చూ, సేవ.

పరిచాయ్యము. సం. వి. అ. పుం: చూ, ఉపచాయ్యము.

పరిచారకుఁడు. సం. వి. అ. పుం. బంటు: చూ, సేవకుఁడు.

పరిచారము. సం. వి. అ. పుం: చూ, పరిచర్య.

పరిచారిక. సం. వి. అ. స్త్రీ. ఊడిగపుది: కర్మకరి. (తె.ప).—ఊడిగపుకత్తె; తద్వి.—౧.వెలకుఁ గొన్నదాసి.— కుటహారిక, కుటి, దాసి. (తె. ప).— ఇంటిపాప, ఉంపుడుకత్తియ-ఉంపుడుకత్తె;౨.(శివపరిచారికలు.- కర్మమోటి, చాముండ-చాముండి, చర్మముండ, చర్చిక.)

పరిచార్యుఁడు. సం. విశే. పరిచర్య చేయువాఁడు: చూ, సేవ్యుఁడు.

పరిచితము. సం. విశే.పరిచయముగలది: చూ, సంస్తవము. 1. [చూ, సంస్తవము. 1.

పరిచితి. సం. వి. ఇ. స్త్రీ. పరిచయము, నెలవు.

పరిచ్యుతము. సం. విశే. చెక్కుఁగావిడువఁబడినది: చూ, హీనము. 3.

పరిచోళిక. దే. వి. మల్లబంధవిశేషము: చూ, మల్లశాస్త్రము.

పరిచ్ఛదనము. సం. వి. అ. పుం. 1. కప్పుడుబట్ట: చూ, వస్త్రము; 2. పరిజనము: చూ, సంఘము.

పరిచ్ఛిత్తి. సం. వి. ఇ. స్త్రీ. నిశ్చయము: చూ, సత్యము. 1. [చూ, విభాజితము.

పరిచ్ఛిన్నము. సం. విశే. పరిచ్ఛేదమునొందినది:

పరిచ్ఛేదము. సం. వి. అ. పుం. 1. గ్రంధభాగము, ఆశ్వాసము:చూ,సంపుటము; 2.మేర: చూ, సీమ. 1.

పరిజనము. సం. వి. అ. పుం:చూ,పరివారము.1.

పరిఢవము. వా. వి. అతిశయము,విశేషము:చూ, హెచ్చు. 2 (దేశ్యమని శ. ర)

పరిఢవించు. వా. ప్రే. 1. పరిఢవిల్లఁజేయు: చూ, వర్తించు; 2. అతిక్రమించు. భాగ. 6, స్కం. 369: చూ, వాలు. 12; 3. ధరించు. కాశీ. 3, ఆ. 12: చూ, వహించు. (దేశ్యమని శ. ర)

పరిఢవిల్లు. వా. అ. క్రి. 1. ఒప్పు. ఆం, భా. తృ. 83: చూ, సమ్మతించు; 2. ప్రవర్తిల్లు: చూ, వర్తించు; 3. అతిశయిల్లు. భాగ. 6, స్కం: చూ, సందడించు. (దేశ్యమని శ.ర.)

పరిణతము. సం. విశే. 1. పరిపాకముబొందినది: చూ, పక్వము. 2; 2. కొమ్ముతో నడ్డముగాఁ బొడిచినది (ఏనుఁగు): చూ, హస్తి.

పరిణతి. సం.వి. ఇ. స్త్రీ. 1. పరిపాకము;చూ, పరువు. (5); 2. త్రివిధమైన తెనుఁగుక్రియలలో నొకటి.

పరిణద్ధము. సం. విశే: చూ, సితము. 4.

పరిణమించు. సం. అ. క్రి: చూ, సంతోషించు. స్వా. 5, ఆ. 95; భాగ. 2, స్కం. 244.

పరిణయము. సం. వి.అ.పుం: చూ, వివాహము.

పరిణామము. సం. వి. అ. పుం. 1. క్షేమము: చూ, శుభము. 1; 2. అడ్డముగావిసరఁబడిన యేనుఁగుకొమ్ముదెబ్బ: చూ, హస్తి; 3. మార్పు (పాలు పెరుఁగగుట, కాష్ఠము భస్మమగుటమొ. ప్రకృతుల యన్యధాత్వము పేరు):చూ, ప్రతిబింబము.1; అం. 4. ఒకానొక యర్థాలంకారము. (ఉపమానము ఉపమేయముగాఁ బరిణమించుట. ఉదా.—మదవతి తనకనుఁదమ్ములతోఁ బతిం జూచె చూ, అలంకారము. 3.

పరిణామిన్యాయము. పా. కాలమునుబట్టి ప్రతివస్తువునకును మార్పుగలుగుననురీతి.

పరిణాయము. సం. వి. అ.పుం. సారెలయొక్క సవ్యాపసవ్య ప్రసాదము.

పరిణాహము. సం. వి. అ. పుం: చూ,వెడలుపు,

పరిణేత. సం. వి. ఋ. పుం. మగఁడు: చూ, సామి. 2.

పరితపించు. సం. అ. క్రి: చూ, సంతాపించు.

పరితము. వై. వి.=పరభృతః. కోయిల. య. 5, ఆ. 11: చూ, సాఁకుడుపులుఁగు.

పరితాపము. సం. వి. అ. పుం. రూ-పరీతాప

ము. 1: చూ, సంతాపము; 2: చూ, నర
కములు.  [షము: చూ, సంతోషము.
పరితుష్టి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిసంతో
పరితోషము. సం. వి. అ. పుం.—ౖ—
పరితోషించు. సం. అ. క్రి. మిక్కిలిసంతో
షించు: చూ, సంతోషించు.
పరిత్యక్తము. సం. విణ. పూర్తిగావిడువఁబడి
నది: చూ, హీనము. 3.
పరిత్యక్తుఁడు. సం. విణ: చూ, వెలివాఁడు.
పరిత్యజించు. సం. స. క్రి. పూర్తిగావిడుచు:
చూ, విసర్జించు.
పరిత్యాగము. సం. వి. అ. పుం. పూర్తిగావిడు
చుట: చూ, విమోచనము.
పరిత్యాజ్యము సం. విణ. పూర్తిగావిడువఁదగి
నది: చూ, హీనము. 3.  [యానములు.
పరిత్రాడు. అం. (పరిత్రాఁడు): చూ, కాయ
పరిత్రాణము. సం. వి. అ. న. 1: చూ, రక్ష
ణము; 2. చాలునెడితలఁపు: చూ, రోచ
న; 3. చంపవచ్చినవాని నడ్డగించుట, పర్యా
ప్తి: చూ, హస్తవారణము. 3.
పరిదానము. సం. వి. అ. న: చూ, వినిమయము. 1.
పరిది. వై. వి.=పరిధి: చూ, పరిధి.
పరిదేవనము. సం. వి. అ. న. దుఃఖముతోఁబలి
కెడుమాట: చూ, వాచారపము.
పరిదేశి. వా. వి. రూ-పరదేశి: చూ, బిందు 4.
పరిద్రోణి. సం. వి. ఈ. స్త్రీ. నారికడపు
పొత్తి: చూ, పొత్తి. 4.  [వస్త్రము.
పరిధానము. సం. వి. అ. న. దోవతి: చూ,
పరిధి. సం. వి. ఇ. పుం.=పరివి. సూర్యునిపరి
వేషము: చూ, వరదగుడి; 2. సున్నయొక్క
మెట్టుగీఁత: చూ, సున్న. 1; 3. యజ్ఞమునందు
పశుబంధనార్థము నాటినపైపట్టగలకొయ్య,
యజ్ఞార్థమైన మోడిచెట్టు మొదలైనదాని
కొమ్మ (అనికొందఱు).

పరిధిస్థుఁడు. సం. వి. అ. పుం: చూ, పరిచరుఁడు.
పరిపంథి. సం. వి. న్. పుం. 1: చూ, శత్రువు;
2. తెరువాటుకొంగ: చూ, హారకుఁడు. 1.
పరిపక్వము. సం. విణ. 1. పరిపాకముపొందినది:
చూ, సంస్కృతము. 5; వా. 2. జ్ఞానోదయ
మైనది.
పరిపణము. సం. వి. అ. న: చూ, పంచి మొదలు.
పరిపరి. దే. విణ. 1. బహుప్రకారము. వై. 2,
ఆ. 15; అవ్య. 2. కణకోర్థకము: ఆం, భా,
తృ. 67: చూ, చింగుఅవందల. 4.
పరిపరిగతులు. వా. వి. బ. నానావిధములు.
పరిపాకము. సం. వి. అ. పుం: చూ, పరువు. (5.)
పరిపాటి. సం. వి. ఇ. స్త్రీ.=పరువడి. సోరిది:
చూ, విధము. 1.
పరిపాలకుఁడు. సం. విణ. చక్కఁగా కాపాడు
వాఁడు: చూ, స్వామి. 1.
పరిపాలనము. సం. వి. అ. న. చక్కఁగా కాపా
డుట: చూ, రవము. 1. [డు: చూ, రక్షించు.
పరిపాలించు. సం. స. క్రి. చక్కఁగా కాపా
పరిపాలితము. సం. విణ. చక్కఁగా కాపాడఁ
బడినది: చూ, రక్షితము.
పరిపూతము. సం. విణ. చక్కఁగా పవిత్రమై
నది: చూ, శుక్లము. 3.  [ములు.
పరిపూర్ణచంద్రాంశము. అం: చూ, షష్ట్యంశ
పరిపూర్ణత. సం. వి. అ. న. ఆభోగము: చూ,
సంపూర్ణత.  [చూ, సంపూర్ణము.
పరిపూర్ణము. సం. విణ. చక్కఁగా నిండినది:
పరిపూర్తి. సం. విణ. స్త్రీ. చక్కఁగానిండుట:
చూ, సంపూర్ణత.  [చూ, ముస్తము. 1.
పరిపేలవము. సం. వి. అ. న. తుంగముస్తె *:
పరిపోవు. వా. అ. క్రి: చూ, వెల్లివిరియు. ఆం,
భా. తృ. 105. [వాఁడు: చూ, రక్షకుఁడు.
పరిపోషకుఁడు. సం. విణ. చక్కఁగా పోషించు
పరిపోషణము. సం. వి. అ. న. చక్కఁగా పో
షించుట: చూ, రక్షణము.

-పరిపోషించు. సం. స. క్రి. చక్కఁగా పోషించు: చూ, రక్షించు.

-పరిపోషితుఁడు. సం. విశే. చక్కఁగా పోషింపఁబడినవాఁడు: చూ, రక్షకుఁడు.

-పరిప్లవము. సం. వి. అ. పుం. 1. నీరుకోడి: చూ, పుంజో; విశే.2. కదలునది: చూ, లోలము.

-పరిబర్హము. సం. వి.అ.పుం. 1. శ్వేతచ్ఛత్రాది రాజార్హవస్తువు: చూ, వారిత్రి; 2. పరివారము: చూ, సంఘము.

-పరిభవము. సం. వి.అ.పుం. అవమానము. (రూ-పరిభావము-పరాభవము-పరీభవము-పరీభావము-పారాభవము): చూ, వహేలనము.

-పరిభవించు. సం. స. క్రి: చూ, పరాభవించు

-పరిభావము. సం.వి.అ.పుం: చూ, రూ-పరిభవము

-పరిభాష. సం. వి. ఆ. స్త్రీ. 1. పదార్థవివేచకాచార్యులయొక్క యుక్తియుక్తవాక్కు: చూ, శబ్దము. 2; 2.గ్రంథసంక్షేప నిర్వాహముకొఱకు చేయునట్టిసంకేత విశేషము:(చూ, కండరములు)

-పరిభాషణము. సం. వి. అ. న. 1. నిందతోఁగూడిన దుర్వాక్యము: చూ, శబ్దము. 2; 2.ఆలాపము: చూ, సంభాషణము; 3. నియమము: చూ, బైసి.

-పరిభూతము. సం. విశే. అవమానింపఁబడినది: చూ, వహేలనము (సెగ్గింపు).

-పరిభూతుఁడు. సం. విశే. తిరస్కరింపఁబడినవాఁడు: చూ, వహేలనుఁడు.

-పరిభ్రమము. సం. వి. అ. పుం. ఆంతట తిరుగుట: చూ, విహారము. 1.

-పరిభ్రమించు. సం. అ. క్రి. అంతటతిరుగు, గుబ్బటిల్లు: చూ, విహరించు. [చూ, వృత్తము. 5.

-పరిమండలము. సం. విశే. అంతటగుండ్రమైనది:

-పరిమళము. సం. వి. అ. పుం. రూ-పరీమళము. 1. మెదుపుటవలనను, రాయిడివలనను బుట్టినయొప్పిదపుతావి: చూ, వాసన. 1, 2. సురతమున నలఁగిన మేనిపూఁతలోనగువానివలనఁ బుట్టినతావి: చూ, వాసన. 1; 3.(కుంకుమాదుల) మెదుపుట: చూ, విమర్దనము.

పరిమళించు. సం.అ. క్రి. తావివీచు: చూ, విసరు.6.

పరిమాణము. సం. వి.అ. న. 1.తూములోనగు వాని కొలత: చూ, పరిమితి; వా. వి.2: చూ, సంచిమొదలు; 3. విశాలము.

పరిమాణార్థకములు. అం. "అంత, ఇంత, ఎంత." అనునవి. [లు: చూ, రుద్దుదు.

పరిమార్జనము. సం. వి. అ. న. అంతట తుడుచు

పరిమార్పు. దే. వి. చంపుట: చూ, హింస. 1.

పరిమాఱుచు. దే. స. క్రి. (పరియ + మాఱుచు) 1. ఖండించు భాగ. 10, స్కం ఉ. 444: చూ, సెలగు; 2. చంపు. భార. విరా. 2, ఆ. 193: చూ, సంహరించు. (రూ-పరిమాఱ్చు-పరిమార్చు అనియు). [చూ, వృక్షము.

పరిమికంప. వా. వి. ఒకానొక ముండ్లచెట్టు:

పరిమితము. సం. విశే. 1.కొలఁది యిడఁబడినది: ఉచితము;2. చేర్పఁబడినది: చూ, మట్టసము.

పరిమితి. సం. వి. ఇ. స్త్రీ: ఇయత్త,ఇయాన్, గరళము, పరిమాణము, పరివాపము, మితి. (తె. ప).—అలవి, కొలఁది-కొల్ది, కొలత, పాళము, మట్టము, మట్టసము, వాసి. తద్వి.-౧. అల్ప పరిమాణమునకు.— కణము; ౨. ధాన్యపు కొలతకు.—కణము.(తె .ప).-(చూ, కొలత); 3. రెండువేల పలముల పరిమాణమునకు.— శకటము. (మిగత వానికి "చూ, వాసి. 6.") (కొలత అను పదము కడనుగల వివరములు చూడుము).

పరిమేయత. పా. ఆక్రమణశక్తి.

పరియ. దే. వి: చూ, రూ-పఱియ.

పరియంకము. వై. వి.=పర్యంకః. పానుపు. విక్ర. 6, ఆ. 21: చూ, శయ్య. 1.

పరియాచకము. వై. వి.=పరిహాసః. రూ-పరేచేకము. 1: చూ, పరిహాసము; విశే. 2. పరిహాస సంయుక్తము.

పరియాచకము సేయు. వై. స. క్రి. వెక్కిరించు. కాశీ. 4, ఆ. 81: చూ, హసించు.

పరియాచకుడు. వై. వి.=పరిహాసకః: చూ, హాస్యగాఁడు.

పరియు. దే. అ. క్రి. 1. తప్పు: చూ, విడిపోవు; 2. నశించు: చూ, సమయు 3; 3. పిండిభాగము సాహీనమై చెక్కలు వాసి పోవు.

పరిరంభము. సం. వి. అ. పుం. రూ-పరీరంభము. కౌఁగిలింత: చూ, సంశ్లేషము.

పరివట్టము. వై. వి. 1. అంచుపట్టము: చూ, నూరె పాను; 2.=పరివట్టి. ఒకానొకమూలిక: చూ, వృషము; 3.=పరివేష్టన. విష్ణుప్రసాదముగా గ్రహించి తలకుఁ జుట్టుకొనెడు పట్టు బట్ట: చూ, వస్త్రము.

పరివర్జనము. సం. వి. అ. న. 1. పూర్తిగా విడుచుట: చూ, వివర్జనము; 2. చంపుట: చూ, హింస. 1. [చూ, హీనము.3

పరివర్జితము. సం. విశే. పూర్తిగావిడువఁబడినది:

పరివర్తనము. సం. వి. అ. న. 1 (రూ-పరివర్తము-పరీవర్తము.) వస్తువులమారుపు: చూ, వినిమయము. 1; 2. (రూ-పరివర్తము-పరీవర్తము.) చుట్టివచ్చుట: చూ, వ్యావర్తనము; 3. (రూ-పరివర్తము-పరీవర్తము.) వెనుకకు తిరుగుట: చూ, వైముఖ్యము; 4. కథావిభాగము: చూ, సంపుటము; అం. 5: చూ, ఉత్తానకరణబంధములు.

పరివర్తము. సం. వి. అ. పుం. 1.—పై.— 1-2-3; అం. 4: చూ, సంచారివర్ణగతాలంకారములు. (రూ-పరీవర్తము).

పరివర్తించు. సం. అ. క్రి. చుట్టివచ్చు, తిరుగు: చూ, విహరించు.

పరివర్తితము. అం. 1: చూ, తిర్యక్కరణ బంధములు (బంధములు); 2: చూ, కంఠక్రియలు; 3: చూ, హస్తకరణములు.

పరివసథము. సం. వి. అ. పుం. ఊరు: చూ, సీమ. 1. (దేశము).

పరివాదము. సం. వి. అ. పుం. రూ-పరీవాదము. 1. నింద: చూ, సెగ్గింపు; 2. వీణవాయించెడు కోడుపు: చూ, శలాక. 2.

పరివాదిని. అం: చూ, తతవాద్యములు (ఏడుతంతులుగలవీణె) (చూ, వీణె)

పరివారు. వై. వి.=పరివారః. పరిజనము: చూ, సంఘము. [ముండనము.

పరివాపనము. సం. వి. అ. న. గొఱుగుట: చూ,

పరివాపము. సం. వి. అ. పుం. రూ-పరీవాపము. 1. నెపవెట్టుట; 2. కొలఁది: చూ, పరిమితి (కొలత); 3: చూ, పాదు. 1; 4. తనివి: చూ, సాహిత్యము.

పరివాపితము. సం. విశే. 1. గొఱుగఁబడినది, ముండితము: చూ, వాపితము. 1; 2. చెక్కఁగా ఛేదింపఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3.

పరివారము. సం. వి. అ. పుం. రూ-పరీవారము. 1.=పరివారు. ప్రాణిసమూహము: చూ, సంఘము: 2. దండు: చూ, సేన. 1; 3. కత్తియొఱ: చూ, ప్రత్యాకారము; 4. తిరిగెడిప్రాణి: చూ, శరీరి.

పరివారు. వై. వి.=: చూ, పరివారము. 1.

పరివాహము. సం. వి. అ. పుం. రూ-పరీవాహము. 1. కలుఁజో: చూ, వాహసము. 2; 2: చూ, పరిబర్హము.1.

పరివాహితము. అం: చూ, శిరఃక్రియలు.

పరివిగ్నము. సం. విశే. వ్యవస్థ తప్పినది: ఉద్విగ్నము.

పరివిత్తి. సం. వి. ఇ. పుం. తమ్మునికి పెండ్లియయి తనకులేకుండెడి యన్న. రూ-పరివిత్తుఁ

డు. (వీనికి రెండు ప్రాజాపత్యకృచ్ఛ్రములు ప్రాయశ్చిత్తము. అట్లు చేయనిచో నరకము ను పొందును).

పరివిత్తుఁడు. సం. వి. అ. పుం.—పై.—

పరివృఢుఁడు. సం. విణ. ఏలిక. రూ-పరీవృఢుఁడు: చూ, స్వామి. 1.

పరివృతము. సం. విణ. రూ-పరీవృతము. 1. చుట్టఁబడినది: చూ, వ్యావృత్తము. 2; 2. పొందఁబడినది: చూ, వ్యాప్తము. 3; 3. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2.

పరివృత్తము. అం. 1: చూ, జంఘాక్రియలు; 2: చూ, కరణములు.

పరివృత్తి. అం. ఒకానొకయర్థాలంకారము(కొంచెమిచ్చి హెచ్చుగొనుటగాని హెచ్చిచ్చి యించుకగొనుటగాని పరివృత్తియౌ. ఉదా.- "ఏకవిశిఖమువిడిచి యరినృపాలపురవరముల గొనియె."): చూ, అలంకారము. 3.

పరివేత్త. సం. వి. ఋ. పుం. అన్నకన్న ముందుఁ బెండ్లాడిన తమ్ముఁడు. (వీనికిరెండు ప్రాజాపత్యకృచ్ఛ్రములు ప్రాయశ్చిత్తము. ఇవి చేయనిచో నరకము తప్పదు.)

పరివేదిని. సం. వి. ఈ. స్త్రీ. పరివేత్తయగువానిని పెండ్లిచేసికొనినస్త్రీ. (దీనికొకప్రాజాపత్యకృచ్ఛ్రము. అదిచేయనిచో నగకము సిద్ధము.) (మఱియుఅట్టి పరివేత్తకుపిల్లనిచ్చినవాఁడు, అట్టిపెండ్లికి యాజకుఁడుకూడ నరకమును పొందుదురు. కన్యాదాతకు కృఛ్రాతి కృఛ్రము, యాజకునకు చాంద్రాయణము ప్రాయశ్చిత్తములు.)

పరివేశము. సం. వి. అ. పుం.1. రూ-పరివేషము-పరీవేషము. గాలిగుడి: చూ, వలదగుడి; 2. వేష్టనము: చూ, వ్యాపనము.

పరివేషము. సం. వి. అ. పుం.—పై—

పరివేష్టనము. సం. వి. అ. న. 1.—పై—; 2: చూ, పరివట్టము. 3.

పరివేష్టించు. సం. స. క్రి: చూ, వేష్టించు.

పరివ్యాధము. సం. వి. అ. పుం. 1. కొండగోఁగు*: చూ, మృదుద్రుమము; 2.నీరుప్రబ్బ*: చూ. విదులము.

పరివ్రాజకుఁడు. సం. వి. అ పుం: చూ, సన్యాసి.

పరివ్రాట్టు. సం. వి. జ్. పుం.—పై—

పరిశిష్టము. సం. విణ. కడపట శేషించినది: చూ, శేషము. 1.

పరిశీలనము. సం. వి. అ. న: చూ, శోధన. 1.

పరిశీలించు. సం. స. క్రి: చూ, శోధించు.

పరిశుద్ధము. సం. విణ. మిక్కిలి శుద్ధిపొందినది: చూ, శుద్ధము. 3.

పరిశుద్ధి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిగరగర, తెలుపు: చూ, పరిశీలనము.

పరిశుద్ధుఁడు. సం. వి. అ. పుం: చూ, శుద్ధుఁడు.

పరిశేషన్యాయము. పా. ఆఁడువాండ్రును మగవాండ్రును గలసి పదిమంది. అందులో నలుగురు మగవాండ్రు అని చెప్పఁగా మిగిలిన ఆఱుగురు ఆఁడువాండ్రని చెప్పనక్కఱలేకుండఁగనే తెలియుననురీతి.

పరిశోధనము. సం. వి. అ. న: చూ, పరిశీలనము.

పరిశోధించు. సం. స. క్రి: చూ, పరిశీలించు.

పరిశ్రమము. సం. వి. అ. పుం. 1: చూ, స్వభావము; 2. మిక్కిలి అలపు: చూ, పొంత.

పరిశ్రాంతము. సం. విణ. మిక్కిలి యూఱటఁ జెందినది. [ఱట: చూ, శ్రాంతి.

పరిశ్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలియూ

పరిషత్తు. సం.వి. ద్. స్త్రీ. 1.=పరుస. సమితి: చూ, సభ. 2. (పరిషత్తు 5 విధపక్షములు.- ౧. వేదవేదాంగములు పఠించి యజ్ఞాదికము నాచరించిన ఆహితాగ్నులు నలుగురుండుట; ౨. వేదవేదాంగములు పఠించియజ్ఞాదికము నాచరించిన ఆహితాగ్నులు ముగ్గురుండుట;

3. అహితాగ్నులు కాకపోయినను వేదవేదాంగములు పఠించినవారలు అయిదుగురుండుట; 4. అహితాగ్నులు కాకపోయినను వేదవేదాంగములు పఠించినవారలు ముగ్గురుండుట; 5. అశక్తవిద్యావిషయమునకేని మనస కిలుఁడై అహితాగ్నియగు వాఁడొకఁడుండుట. ఇట్లు ఏక దేశల నానావిధ బ్రాహ్మణులు వేల కొలఁది యున్నను వారు పరిషత్తునకు అర్హులుకారు.; 2: చూ, సమూహము; వా 3.=సభ: చూ, సంగమము.

పరిషేచనము. సం. వి. అ.న. పుడిసిలి నీళ్లుపోసి కొని భోజనపాత్రాదుల చుట్టు విడుచుట.

పరిష్కరించు. సం. స.క్రి: చూ, సవరించు.

పరిష్కారము. సం. వి. అ. పుం. 1. చెక్కఁబెట్టుట: పరిష్కృతి; 2. తొడవు: చూ, భూషణము. 2.

పరిష్కృతము. సం.విణ.1. చెక్కఁబెట్టఁబడినది: చూ, సుకృతము. 3; 2. అలంకరింపఁబడినది: చూ, సజ్జితము. 2.

పరిష్కృతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, పరిష్కారము. 1; 2: చూ, పరిష్కారము. 2.

పరిష్కృతుఁడు. సం. విణ: చూ, భూషితుఁడు.

పరిష్వంగము. సం. వి. అ. పుం. కౌఁగిలింత: చూ, సంశ్లేషము.

పరిసంఖ్య. అం. 1.ఒకానొక యర్థాలంకారము. (ఒకచోటఁదని మఱొకచోట నియమించుట. ఉదా.—"స్నేహక్షయము చెలులయందుఁబులందుఁగాదు దీపములందుఁగాని.": చూ, అలంకారము. 3; అం. 2: చూ, విఘలు.

పరిసరము. సం. వి. అ. పుం. 1: చూ, సమీపము.1; 2.=పరగడ. ఊరుదరి పొలము: చూ, భూమి. 1; 3: చూ, మరణము.

పరిసర్పము. సం. వి. అ. పుం: చూ, పరిక్రియ.1.

పరిసర్య. సం. వి. ఆ. స్త్రీ.రూ-పరిసారము-

పరిసారము. 1. కొండ లోనగువాని సమీప మార్గము ననుసరించిపోవుట; 2. అంతటఁదిరుగుట: చూ, వ్యాపనము.

పరిసారము. సం. వి. అ. పుం.—పై.—

పరిసెనము. దే. వి. గంతు. స్వా. 4, ఆ. 27: చూ, లంఘు.

పరిస్కందుఁడు. సం. వి. అ. పుం: చూ, పరజాతుఁడు.

పరిస్తరణము. సం.వి. అ.న అగ్నిచుట్టు పఱచిన దర్భ: చూ, హరిత. 1. (తృణము.1.)

పరిస్తోమము. సం. వి. అ. పుం. ఏనుఁగుమీఁద పఱచెడియెఱ్ఱకంబళి, కుథము: చూ, రల్లకము.

పరిస్పందము. సం. వి. అ పుం. 1. మాల్యాది నిర్మాణము: చూ, రచన; 2. దర్పణాద్యుపకరణము: చూ, సాధనము. 2.

పరిస్ఫోటనము. సం. వి. అ. న. 1. చీల్చుట: చూ, విదారణము. 1; 2. ప్రకాశింపఁజేయుట: చూ, వెలుతురు. 1.

పరిస్ఫోటించు. సం. స. క్రి. 1. చీల్చు: చూ, విదారించు; 2. ప్రకాశింపఁజేయు.

పరిస్రుత. సం. వి. ఆ. స్త్రీ. 1. కల్లు: చూ, సుర. 1; విణ. 2. కాఱినది: చూ, స్రుతము.

పరిహరించు. సం. స. క్రి: చూ, విసర్జించు.

పరిహాసనము. సం. వి. అ. న.=పరియాచకము: చూ, హేళి.

పరిహసించు. సం. స. క్రి. నవ్వు: చూ, హసించు.

పరిహస్తబ్రాహ్మణులు. అం. మైథిలులలో నొక తెగవారు.(సామవేదులుకొందఱును,కృష్ణయజుర్వేదులుకొందఱును,శుక్లయజుర్వేదులొక కొందఱును నైయున్నారు: చూ, బ్రాహ్మణులు.

పరిహారము. సం. వి. అ. పుం. 1. విడుపు: చూ, విమోచనము; 2. చేయి: చూ, హస్తము. (శ. ర.)

పరిహారి. సం. విణ. (న్. ఈ. న్.) పరిహరించువాఁడు: చూ, హారకుఁడు. 1.

పరిహార్యము. సం. వి. అ. పుం. 1. హస్తవలయము: చూ, భూషణము. 2; విశ. 2. విడువఁదగినది, హేయము: చూ, హీనము. 3.
పరిహాసకులు. అం: చూ, సభాసప్తాంగములు.
పరిహాసము. సం.వి. అ. పుం. రూ-పరీహాసము: చూ, పరిహసనము.
ప-రి-హీనతానములు. అం. సౌభాగ్యకృత్తు, శారీరి, శాంతి, పుష్టికృత్తు, వైనతేయము, ఉచ్చాటనము,వశీకరణము. (7):చూ, తానములు. [చూ, హీనము. 3.
పరిహృతము. సం. విశ. పరిహరింపఁబడినది:
పరిహృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పరిహారము.1.
పరీక్ష. సం. వి. ఆ. స్త్రీ: చూ, పరిశీలనము.
పరీక్షకుఁడు. సం. విశ. కారణికుఁడు: చూ, శోధకుఁడు.
పరీక్షాతంత్రములు. అం:చూ,పంచతంత్రములు.
పరీక్షించు. సం. స. క్రి.=పరికించు: చూ, శోధించు. 1. [యుఁడు.
పరీక్షిత్తు. సం. వి. త్. పుం: చూ, జ్యోత్తరే
పరీతము. సం. విశ. చేట్టుకొనఁబడినది: చూ, వ్యావృత్తము. 2. [పరితాపము.1.
పరీతాపము. సం. వి. అ. పుం: చూ, రూ-
పరీధావి. అం: చూ, సంవత్సరములు. [భవము.
పరీభవము. సం. వి. అ. పుం: చూ, రూ-పరి
పరీభావము. సం. వి. అ. పుం.—పై—
పరీరంభము. సం. వి. అ. పుం: చూ, రూ-పరిరంభము.
పరీవర్తము. సం. వి. అ. పుం: చూ, రూ-పరివర్తము. 1—2—3; అం. 4: చూ, హస్తప్రాణములు. [వాదము.
పరీవాదము. సం. వి. అ. పుం: చూ, రూ-పరి
పరీవాపము. సం. వి. అ. పుం: చూ, రూ-పరివాపము. [వారము.
పరీవారము. సం. వి. అ. పుం: చూ, రూ-పరి
పరీవాహము. సం. వి. అ. పుం: చూ, రూ-పరివాహము. 1—2.
పరీవృఢుఁడు. సం. విశ:చూ,రూ-పరివృఢుఁడు.
పరీవృతము. సం. విశ: చూ, రూ-పరివృతము.
పరీష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. అమంత్రణార్థము వెదకుట: చూ, వెదకుడు; 2. పరిచర్య:చూ, సేవ; అం. 3. అష్టసిద్ధులలో నొకటి (ప్రాకామ్యము): చూ, సిద్ధులు (విభూతులు).
పరీసారము. సం. వి. అ. పుం: చూ, రూ-పరిసారము. [హాసము.
పరీహాసము. సం. వి. అ. పుం: చూ, రూ-పరి
పరుండు. దే. అ. క్రి. (పడి + ఉండు): చూ, శయనించు (రేఫాదేశము.)
పరుఁజో. వై. వి.=పరంజ. కత్తిపిడి. స్వా. 4, ఆ. 28: చూ, పిడి. 2.
పరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శత్రువు; 2. పరమాత్ముఁడు: చూ, హంసుఁడు. 2; విశ. 3. అన్యుఁడు: చూ, వేఱయినవాఁడు.
పరుగిడు. వా. అ. క్రి. రూ-పరువిడు. పరుగెత్తు: చూ, వెళ్లు. 1.
పరుగు. దే. వి. 1: చూ, పరువు. (1); 2.(రూ-పఱుగు-పరువు-పర్వు): చూ, ప్రధావనము.
పరుగుగొను. వా. అ. క్రి: చూ, పరుగిడు.
పరుగునేల. వా. వి: చూ, పరువు. (1).
పరుగుమెట్టు. వా. వి. —పై.—
పరుగువాఱు. వా. అ.క్రి. (రూ-పరువువాఱు-పరుగువెట్టు- పరువువెట్టు- పరుగెత్తు-పరువెత్తు-పరుగుగొను-పరువుగొను-పరుగిడు—పరువిడు): చూ, వెళ్లు. 1.
పరుగువెట్టు. వా. అ. క్రి.—పై.—
పరుగెత్తు. వా. అ. క్రి—పై.— [శయ్య. 1.
పరుపు. వా. వి. 1: చూ, వైశాల్యము; 2:చూ,
పరుము. వా. వి: చూ, సురుము.

పరువడము. దే. వి. వేగము, పరువము: చూ, వహ్ని. 1.

పరువడి. దే. వి. ఏ. 1. పర్యాయము: చూ, సమానము. 2; 2.=పరిపాటి. క్రియ. ఉ, హరి. 2, ఆ. 66: చూ, విధము. 1.

పరువము. వై. వి. 1.=ప్రాయము. హరి. ఉ, 5, ఆ. 218: చూ, వయస్సు. 1: 2.=ప్రాయ. యౌవనము: చూ, వయస్సు. 1; 3. పరిపాకము: చూ, పరువు; 4.=పర్వ. ఉత్సవము: చూ, సంబరము.

పరువళ్ళు. అం. ఎడమముడుగు పరువడి, కుడియడుగుపరువడి, కడలుపరువడి, వాలుపరువడి, కోవుపరువడి, ఒంటియడుగుకత్తెర, సర్పబంధుకత్తెర, చిట్టడుగుకత్తెర, జోగినకత్తెర, పావలికకత్తెర, పావురపు పావులు, జోగిన పావులు. (12) (మల్లశాస్త్రములోనివి.)

పరువిడు. దే. అ. క్రి: చూ, రూ-పరుగిడు.

పరువు. సం. వి. ఉ. పుం. న్. న. 1. వెదురుగనుపు, గ్రంథి, పర్వము: చూ, వేణువు; దే. వి. (1) కోనుమూరము: కూఁతనేల, కూఁతపట్టు, కూఁతపట్టునేల, కూఁతవేటు, కోను, పరుగు-పరుగునేల-పరువు-పర్వు, పరుగుమెట్టు. (సం. ప).—క్రోశము, గవ్యూ, గోమితము, గోరుతము, గోవు; తద్వి.—రెండుకోసులకు.— ఇరుపరువునేల-ఇరుపర్వునేల. (సం. ప).— క్రోశద్వయము, క్రోశయుగము, గోయుజ (మిగతవానికి "చూ, విప్రకృష్టము"); (2) ధావనము: చూ, రూ-పరుగు. 2; (3) ఇంటికప్పు: చూ, సదనము. 1; వై. వి. (4)=భర.గొప్పదనము: చూ, సన్మానము; (5)=పర్వ: కొలికి, పదను, పరువము, పరువు. (సం. ప).-పరిపాకము, పరిణతి, పాకము.

పరువుగొను. దే. అ. క్రి: చూ, రూ-పరుగుగొను. అచ్చ, యు, కాం. 90.

పర్వుదాటు. దే. అ. క్రి: చూ, పరువుగొను.

పరువువెట్టు. దే. అ. క్రి.— వై.—

పరువెత్తు. వా. అ. క్రి.— వై.—

పరుషము. సం. విశే. 1: కఠినము, నిష్ఠురము. (తె. ప).—ఈఱతాఱలు, కంకర, కరసు, కఱకు, కుఱుకు, క్రొవ్విదము, గండ్రలు, చిడిపి, దురుసు, పరుసఁదనము, పరుసన-పరుసనము-పరుసు, పలుసము, పిఱుము, ప్రిల్లదము, మొఱకు, మొఱ్ఱ; (మిగతవానికి "చూ, శబ్దము. 2."); 2. నిష్ఠురవాక్యము: చూ, శబ్దము. 2; 3. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; 4.=కరుసు, బిరుసు-బెరుసు, కఠినము: చూ, బెడిదము; అం. 5. పద దోషములలో నొకటి (శ్రుతికటువు): చూ, కావ్యదోషములు; 6. వాక్యగతదోషములలో నొకటి (కఠినార్థముగలది): చూ, వాక్యగత దోషములు (వాక్యదోషములు); 7. కావ్య దోషములలో నొకటి (వినుటకుఁగఠినము లగు పదములుగలది. ఉదా.—"కుధ్రేడ్జా పతిమూర్ధ ధృతార్థోఽస్వధి పతిక్రొల్తు".) :చూ, కావ్యదోషములు; 8: చూ, అర్థదోషములు ("ఈరాజు సౌందర్యమునకు మంటలోఁబడిన మన్మథుఁడేసాటి.")

పరుషములు. అం. 1. క-చ-ట-త-ప (ఇవికఠినోచ్చారణములు.); 2. తెలుఁగులమీఁది తత్సమశబ్దంబుల క-చ-ట-త-ప లకు గ-స-డ-ద-వ లగావు.

పరుషోక్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పరుషము.2.

పరుస. వై. వి. 1. బాటసారులగుంపు: చూ, సమూహము; విశే. 2. కఠినుఁడు. భార. ఉద్యో. 3, ఆ. 47: చూ, వ్యాధుఁడు. 2; 3.=పరిషత్: చూ, పరిషత్తు. 1; 4.=పరిషత్. కదుపు: చూ, వంగడము; 5.=పరిషత్. గుంపు: చూ, సమూహము.

పరుసదనము. వై. వి.=పరుషత. (రూ-పరుసన ము-పరుసన-పరుసు-పలుసము): చూ, పరు షము. 1.

పరుసన వై. వి.=—పై—

పరుసనము. వై. వి.=—పై—

పరుసము. వై. వి.=స్పర్శవేధి: చూ, రూ-పరస వేది; విణ. 2. రూ-పలుసము: చూ, పరుషము.

పరుసవేది. వై. వి.=స్పర్శవేధి: చూ, రూ-పర సవేది. హరి. ఉ. 5, ఆ. 238.

పరుసు. వై. వి. 1.=పరుషత: చూ, పరుషము. 1; 2. రీతి: చూ, విధము. 1.

పరూషము. సం. వి.అ.పుం. పేరీఁదు*: చూ, మధుఖర్జూరిక.

పరూషి. సం. వి. ఈ. స్త్రీ. చిట్టీఁదు*: చూ, మధుఖర్జూరిక. [సము.

పరేచేకము. వై. వి.=పరిహాసము: చూ, పరిహా

పరేతరాట్టు. సం.వి. ట్. పుం: చూ, యముఁడు.

పరేతుఁడు. సం. వి. అ. పుం. 1. భూతవిశేష ము: చూ, భూతము; విణ. 2. చచ్చినవాఁ డు: చూ, మృతుఁడు. (తద్వి— కీర్తి శేషుఁడు, మృతజీవుఁడు, జీవన్ముక్తుఁడు, జీవ న్మృతుఁడు ఇత్యాది.)

పరేద్యవి. సం. అవ్య. మఱునాటికి పేరు.

పరేష్టుక. సం. వి.ఆ.స్త్రీ. పెక్కు ఈఁత లీనిన యావు, బహుసూత: చూ, సౌరభేయి (ధేనువు). [తుఁడు.

పరైధితుఁడు. సం. వి. అ. పుం: చూ, పరజా

పరోక్షము. సం. విణ. ఇంద్రియగోచరముకానిది.

పరోఢ. సం. వి. ఆ. స్త్రీ. పరకీయా భేదము (ఒకనిఁ బెండ్లాడినది)

పరోపకారార్థమిదంశరీరమ్. లో. ఈశరీరము పరులకుపకారము చేయుటకొఱకు. "అరయ బరోపకారార్థ మిదంశరీరమ్మ'ను వాక్యసా రము గ్రహించి." (కుచేలోపాఖ్యానము)

పరోయుతులు. సం. విణ. పదివేలకంటె నధిక మైన సంఖ్యగలది: చూ, సంఖ్య. 1.

పరోష్ణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, తైలపాయిక. (తైలపాయికదగ్గఱ పరోష్ణి చేర్చిచదువుము.)

పర్కటి. సం. వి. ఈ.స్త్రీ.న్.పుం. 1.జువ్వి*: చూ, ప్లక్షము; 2. పోఁకమ్రాను లోనగు వాని క్రొత్తపండు: చూ, స్రంసి. 1.

పర్జని. సం. వి. ఈ. స్త్రీ. పచంపచ, మ్రాని పసుపు*: చూ, హరిద్రువు.

పర్జన్యన్యాయము. పా. మేఘునివలన చవిటినేల ను మంచినేలనుగూడ వానకురియును. మంచి నేలను గురిసినది యుపయోగించేను. చవి టినేలను గురిసినది వ్యర్థమగుననురీతి.

పర్జన్యము. సం. వి. అ. పుం. 1. ఉఱుము: చూ, స్తనితము; 2. ఉఱిమెడు మేఘము: చూ, మేఘము, 1.

పర్జన్యుఁడు. సం. వి. అ. పుం. 1. వర్షాధిదేవ త. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; అం. 2: చూ, ఆదిత్యులు. [సహము.

పర్ణభోజనము. సం. వి. అ. న: చూ, పరిక్రమ

పర్ణము. సం. వి. అ. న. 1. (వృక్షమున నిండి యుండునది): (చూ, ఆకు) అరరము, ఉట ము, కచపము, కవచము, ఛదనము-ఛదము, దళము, పత్రము, పర్ణము, పలాశము. (తె. ప).—ఆకు, గాదము; తద్వి.— ౧. ఎండిన ఆకునకు.—(తె).— ఎండాకు, కారాకు, చొక్కాకు, చొరుగు-చొరువు, సొరుగాకు; ౨.గంజోయిఆకునకు.—(తె).— పత్తిరాకు-పత్తిరి-పత్రి; ౩.చివికినఆకునకు.— చీకాకు; ౪. పండిన ఆకునకు.—(తె).—కా రాకు,పండుటాకు-పండాకు; ౫. పూజాదళ మునకు.—(తె).—పత్తిరాకు-పత్తిరి-పత్రి (మిగత విశేషాదులకు "చూ, సొరుగాకు"); పుం. 2: చూ, మోదుగు *.

పర్ణశాకము. సం. వి. అ. న: ఆకుకూర.
పర్ణశాల. సం. వి. ఆ. స్త్రీ. ఆకుటిల్లు: చూ, సదనము. 1. [ఆకుబుట్ట
పర్ణపుటకము. సం. వి. అ. పుం: ఆకుమొట్ట,
పర్ణాస. సం. వి. ఆ. స్త్రీ. 1. గ్రంథపర్ణి: చూ, సుగంధికము; 2. పల్లిగ్రంథి: చూ, సుగంధికము.
పర్ణాసము. సం. వి. అ. పుం.—పై.—
పర్ణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పద్మినిక.
పర్ణగాహాబ్రాహ్మణాలు. అం. ఉత్తరదేశంలో నొక తెగవారు. (శుక్లయజుర్వేదము, మాధ్యందినశాఖ): చూ, బ్రాహ్మణాలు.
పర్పటము. సం. వి. అ. పుం: చూ, పాపడు 2.
పర్పటి. సం. వి. ఈ. స్త్రీ: చూ, కృష్ణ. 14.
పర్పరము. సం. వి. అ. పుం: చూ, పర్పటము.
పర్పరీకము. సం. వి. అ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.
పర్పాటికము. పై.వి: చూ, తృణము. 1.
పర్వానా. పా. వి: చూ, సెలవు.
పర్యంకము. సం.వి. అ. పుం. 1.=పరియంకము. మంచము: చూ, మంచము; 2: చూ, పర్యస్తిక.
పర్యంతము. సం. వి. అ. పుం. వఱదాఁక, వఱకు: చూ, వఱకు. [ఆఖుకవి.
పర్యంతార్థకములు. అం. "వఱకు, దాఁక, వఱకు".
పర్యటనము. సం. వి. అ. న. పరివ్రాజ. భిక్షులోనగు వారికొఱకు తిరుగుట: చూ, విహారము.1.
పర్యటించు. సం. అ. క్రి. భిక్షులోనగువారికొఱకు తిరుగు: చూ, సంచరించు
పర్యయము. సం. వి. అ.పుం. క్రమముతప్పుట: చూ, వ్యత్యయము.
పర్యవసానము. సం. వి. అ. న. ముగియుట: చూ, సమాప్తి. 1. [మాప్తము.
పర్యవసితము. సం. విశే. ముగిసినది: చూ, స
పర్యవస్థ. సం. వి. ఆ. స్త్రీ. విరోధించుట: చూ, విరోధము .1.

పర్యస్తము. సం. విశే. 1. పడినది; 2. కొట్టఁబడినది: చూ, ప్రహతము. 1. [యోగపట్టె.
పర్యస్తిక. సం. వి. ఆ. స్త్రీ. పర్యంకము: చూ,
పర్యాప్తమగు. మి. అ. క్రి.(తె.ప).—ఆఁటు, ఉమగు, ఓపు, కలుగు-కల్గు-కలువు, నేరుచు-నేర్చు.
పర్యాప్తము. సం. వి. అ. న. 1. యథేష్టము: చూ, స్వేచ్ఛ; 2. తృప్తి: చూ, సౌహిత్యము; 3: చూ, శక్తి. 1; 4. నివారణము: చూ, వారణము. 1.
పర్యాప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, పర్యాప్తము. 2; 2: చూ, పరిత్రాణము. 3.
పర్యాయము. సం. వి. అ. పుం. 1. అవసరము: చూ, సమయము. 1; 2. క్రమము: చూ, విధము. 1; 3. పోలిక: చూ, సమానము. 2; అం.4.ఒకానొకయర్థాలంకారము. (ఒకవస్తువున కనేకసంశ్రయములఁ జెప్పుట.ఉదా.— "కామినీముఖపద్మభ తమ్మివిడిచి చంద్రుం బొందె."): చూ, అలంకారము. 3.
పర్యాయోక్తి. అం. (పర్యాయోక్తము) ఒకానొకయర్థాలంకారము (చేయవలసిన పనిని భంగ్యంతరముచేఁ దెల్పుట. ఉదా.—"సమప్రాపానము చేసిన మునికివందనము.") :చూ, అలంకారము. 3.
పర్యాలోచనము. సం. వి. అ. న. చక్కఁగా ఆలోచించుట: చూ, యోచన.
పర్యాలోచించు. సం. స. క్రి. చక్కఁగా ఆలోచించు: చూ, విమర్శించు. [బాకీ. 2.
పర్యుదంచనము. సం. వి. అ. న. అప్పు: చూ,
పర్యుదస్తము. సం. విశే: చూ, విద్ధము.
పర్యుదాసము. సం. వి. అ. పుం. త్రోయుట: చూ, విద్ధము.
పర్యుషితము. సం. వి. అ. న. 1. చలిది: చూ, సాదము. (1); విశే. 2. బహుకాలము ఉంచఁబడినది: చూ, వ్యూఢము. 2.

పర్యదస్తము. సం. విణ. తోయఁబడినది: చూ, విద్ధము. [చూ, విద్ధము.
పర్యదాసము. సం. వి. అ. పుం. తోయుట:
పర్యదాసించే. సం. స. క్రి. తోయు: చూ, రాకొట్టు.
పర్యుషితము. సం. వి. అ. న. 1. చేలిది: చూ, సాదము (1); విణ. 2. బహుకాలము ఉంచేఁబడినది: చూ, వ్యూఢము. 2.
పర్యేషణ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పరీష్టి. 1.
పర్వతమార్గము. సం. వి. అ. పుం. కొండమీఁది దారి: చూ, మార్గము. 1.
పర్వతము. సం. వి. అ. పుం. (సంధులుగలిగినది): అగము, అగము, అచలము, అద్రి, అబ్దము, అర్బుదము, అవి, అహార్యము, ఇలు, ఇరా, కందరాకరము, కటకి, కలింగము, కాలంజరము, కుంజము, కుండము, కుకీలము, కుట్టారము, కుట్టీరము, కుతి, కుత్కీలము, కుధరము, కుధ్రము, కుశీలము, కుశేశయము, కేదారము, క్షితిధరము, క్ష్మాభృత్తు, గంగాధరము, గిరి, గోత్రము, గోమేధము, గోవిందము, గ్రావము, ఘనాఘనము, చికురము, జీమూతకుటము, జీమూతము, జీమూలము, తుంగము, న, దంతి, ధరణి, ధరణీధరము, ధరము, ధరాధరము, ధాతుభృత్తు, నగము, నాకువు, నాగము, నిర్ఝరి, పతి, పృథుశేఖరము, భూభృత్తు, మహీధ్రము, మహేంద్రము, వరాహము, వలాహకము, వ్యంగకము, శిఖరి, శిలోచ్చయము, శృంగి, శైలము, సానుమంతము, స్థావరము, స్థిరము, (తె. ప).—కరువ, కొండ, గట్టు, గుండు, గుట్ట, గుబ్బలి, చేట్టు, తిప్ప, నేలతాలుపు, పుడమితాలుపు,మల, మెట్ట - మెట్టు;తద్విశేషములు.-౧.అంజనపర్వతమునకు.—అంజనాచలము,నీలము.(తె.ప).-కప్పుమల, కాటుకకొండ, కాటుకగుబ్బలి; ౨. అస్తాద్రికి.—అజ్దము, అర్బుదము, అస్తము, అస్తాచలము, అస్తాద్రి, కనకాచలము, కనకాద్రి, చరమక్ష్మాభృత్తు. (తె. ప).— కుంకుకొండ, కుంకుడుగట్టు, కుంకుమల, కుంకుమెట్ట, పడమటికొండ; ౩. ఉదయాద్రికి.— ఉదయము, ఉదయాద్రి, ఖగాసనము, పూర్వపర్వతము. (తె. ప).— తూరుపుఁగొండ, తొలుగట్టు, పుట్టుగట్టు, పొడుపుఁగొండ, మునుగట్టు; ౪. ఋక్షమునకొండకు.— ఋక్షపర్వతము, ఋక్షము; ౫. ఓఢ్రదేశస్థపర్వతవిశేషమునకు.- కిష్కింధము-కిష్కింధ్య; ౬. కవ్వపుఁగొండకు.—ఇంద్రకీలము, మందరము, మంథాద్రి. (తె. ప).—కవ్వంపుమల, కవ్వపుఁగొండ, కవ్వపుమల, తరిగట్టు, తరిగొండ; ౭. కుల (ప్రధాన) పర్వతములు.—మహేంద్రము, మలయము, సహ్యము, శక్తిమంతము, గంధమాదనము, వింధ్య, పారియాత్రము (7) (చూ, 892 పాకటు); ౮. కృతకాద్రికి.— కృతకాద్రి, క్రీడాస్థానము. (తె. ప).— ఆటతిప్ప, ఆటపట్టు, చేఁలగట్టు; ౯. కైలాసపర్వతమునకు.— అపరాహ్నత్రిలయము, అష్టాపదము, కర్పూరవేదిక, కుబేరాచలము- కుబేరాచలము, కేలాసము-కైలాసము, గణపర్వతము, గౌతమీద్వారము, రజతప్రస్థము, రజతాద్రి, శివాద్రి. (తె. ప) —తెల్లగుబ్బలి, మడికానుమలగట్టు, ముక్కంటిమల, ముక్కంటియిల్లు, విసపుమేఁతరిబలుటెంకి, వెండికొండ, వెండిగుండు, వెండిమించుకొండ, వెలిగొండ, వెలితిప్ప; ౧౦. కొండగుహకు.—(చూ, రంధ్రము.1.); ౧౧. కొండచేతియకు.—అగము,తటము, ప్రపాతము, భృగువు. (తె. ప.)—కొండచేతియ, కొండనడుము, గుబ్బపేట, చేతి-చేతియ, జోటుపు, పడుకు-పడుగు-పణుగు; ౧౨. కొండ

నడుములకు.—దంతము; ౧౬. కొండమీఁది సమమైనచోటులకు.—ప్రస్థము, స్నువు. (తె.ప).—తెప్ప, నెత్తము, పాళి; ౧౭. క్రౌంచాద్రికి.—కొంచము-క్రౌంచము. (తె. ప).-కొండే; ౧౮. చక్రవాకపర్వతమునకు.—చక్రవాళము. (తె. ప).— కనుపటిమల, చుట్టుగొండ, బయిఁపుగుబ్బలి, మేరగట్టు, నడిగట్టు; ౧౯. చిత్రకూటాద్రికి.—చక్రేశ్వరము, చిత్రకూటము; ౨౦. చిన్నచిన్న రాళ్ళగుట్టకు.— (తె. ప).— దిమ్మె; ౨౧. త్రికూటాద్రికి.—త్రికకుత్తు, త్రికూటము; ౨౨. ద్రోణాద్రికి.—ద్రోణము, ఓషధీశైలము; ౨౩. ప్రతిధ్వనించే కొండకు.— (తె. ప).—పలుకుకుబండ; ౨౪. మలయాద్రికి.—ఆషాఢము, గిరిసారము, చందనాచలము, మలయము. (తె.ప.)-గంధపుఁగొండ; ౨౫. మేరుపర్వతమునకు.—ఉరు, కనకాచలము, కనకాద్రి. కర్ణికాచలము, కల్యాణగోత్రము, కాంచనగిరి, చామీకరము, జ, మేరువు, శ్రీకూటాచలము, సుమేరువు, హేమాద్రి. (తె.ప).-కేడేగట్టు-కేడెలగట్టు, నెలదాలిసింగిణి, పొంగట్టు, బంగరుకొండ-బంగారుకొండ, వేలుపుమల-వేల్పుమల, వేలుపులయిల్లు, వేవన్నెల పసిఁడిగట్టు; ౨౬. మైనాకపర్వతమునకు.— క్రౌంచానుజము, మైనాకము. (తె. ప).— గట్టుపట్టి, గట్టురాచూలి-గట్రాచూలి; ౨౭. రైవతపర్వతమునకు.—కృష్ణాచలము, రైవతము; ౨౮. వర్షపర్వతములు.—చైత్రము, హిమవంతము, హేమకూటము, నిషధము, మేరువు, కర్ణి, శృంగి; (7) ౨౯. వృషభపర్వతమునకు.— ఋషభము, విష్ణుక్షేత్రము, వృషభము, వేంకటాచలము. (తె. ప).-తిరుపతి, తిరుమల; ౩౦. హిమాద్రికి.—అద్రిరాజు, ఉమాపితృకారము, గోవిందుఁడు, నగపతి, నగాధిప్రుఁడు, నారాయణుఁడు, మేనాధవము, హిమధాతువు, హిమవంతము, హిమాచలము, హిమాద్రి, హిమాలయము. (తె. ప).-కొండఱేఁడు, గట్టులఱేఁడు, గట్టుమొకిమీఁడు, గుబ్బలిదొర, చలిఁగొండ, చేలువగట్టు, చేలువమల, చేల్లనిజెలిదిబ్బ, తోడుకుసాహిణిమామ, మగ్గతండ్రి, మగ్గికన్నయ్య, పులుచూలితాత, జేసికంటిమామ, మంచుగుబ్బలి, మంచుగొండ, మంచుటిలఁదాల్పు, కెల్లుకానుపుతాత, వడఁకుగుబ్బలి, వడఁకుఁగొండ, వలిమల; ౩౧. పర్వతవిశేషములు.- అయోముఖము; ఋష్యమూకము; కపథము; కగోత్రులు (సముద్రము నందలి కొండలు); కళింగము; కాలాంజనము; కులాచలము; కూపిక (నీటినడిమికొండ); కూలకము (కృమిపర్వతము); కేదారము; (తె. ప).—కొండకోట (వరణాకారమైనకొండ); కోలాహలము; గులూచి-గుళూచి (పర్వతప్రాంతము); గోమంతము; గోవర్ధనము; ధారమల; (తె.ప).—నడఁగొండ (జంగమపర్వతము); పరాగము; వింధ్యము; ౩౨. శిలకు.—(చూ, రాయి); (మిగతవానికి " చూ, హిమాలయము. ")

పర్వతుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక దేవ ఋషి: చూ, సన్యాసి. [శుభ్రము. 1.

పర్వతోద్భూతము. సం. వి. అ.న. పేగడ: చూ,

పర్వము. సం. వి. న్. పుం. 1. గనుపు: చూ, బుడిపి; 2. దర్శపౌర్ణిమాసులు సంధి: చూ, పున్నమ; 3.—పబ్బము—ప్రబ్బము—పరువము, పండుగ: చూ, సంబరము; 4. విషువదాది: చూ, విషువత్తు; 5: చూ, సమూహము; 6: చూ, శంసనము; 7. లక్షణాంతరము; 8. గ్రంథ సంధి: చూ, సంపుటము (సర్గము).

పర్వములు. అం. 1. కృష్ణపక్షాష్టమి, కృష్ణపక్ష చతుర్దశి, కుహూవు (అమవస), పూర్ణిమ (పున్నమ), రవిసంక్రాంతి (5): చూ, పం

-చకము; 2. భారతపర్వములు.—ఆది, సభా, ఆర, విరా, ఉద్యో. భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, శాంతి, ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణ పర్వములు (18).

పర్వరీకుఁడు. సం. వి. అ. పుం: చూ, వహ్ని. 1.

పర్వరీణము. సం. వి. అ. న. 1. ఆకులయీనె: చూ, పౌరక; 2. జోజేమాడెడు కంబళి: చూ, వ్యవహారము. 4. (రల్లకము); 3. గను పు: చూ, బుడిపి; 4: చూ, పసరు. 2.

పర్వసంధి. సం. వి. ఇ. పుం. పున్నమకును పాడ్యమికిని, అమావాస్యకును పాడ్యమికిని మధ్యకాలము: చూ, పున్నమ.

పర్వా. వా. వి. 1. గుఱి: చూ, లక్ష్యము. 1; 2: చూ, రూ-పరవా. 2; 3: చూ, వెఱపు. "నీకుపర్వాలేదు."

పర్వు. దే. వి. 1: చూ, రూ-పరుగు. 2; 2: చూ, రూ-పరువు (1); అ. క్రి. 3. రూ-పరవు: చూ, వ్యాపించు. [చూ, శల్యము. 1.

పర్శుక. సం. వి. ఆ. స్త్రీ. ప్రక్కయెముక:

పఱ. దే. వి. 1. రూ-పఱ్ఱ. ఉప్పుపండెడు బయలు: చూ, భూమి. 1; 2. రూ-పఱ్ఱ. బయలు: చూ, భూమి. 1; 3. రూ-పఱ్ఱ. సున్నము లోనగువానిఁ గొలిచెడుమానవిశేషము; 4: చూ, సమూహము; వై. విశ. 5. =పరః. ఇతరము: చూ, వేఱు. 3; 6. మిక్కిలి. భో. 5, ఆ. 289: చూ, హెచ్చు. 1; 7. =పృథు. గొప్పది. భార. విరా. 4, ఆ. 86: చూ, విపులము. [ఉ. 7, ఆ. 34:

పఱఁగు. వై. అ. క్రి: చూ, వ్యాపించు. హరి.

పఱగడ. వై. వి. 1. =పరిసర. (రూ-పరగడ-పరవడ-పఱగడము) ఇతరస్థలము. ఉ. హరి. 4, ఆ. 48: చూ, భూమి. 1; 2: చూ, పార్శ్వము. 2. రామా. 7, ఆ. 249.

పఱగడము. వై. వి.=—పై.—

పఱగు. వై. అ. క్రి. =ప్రసర-ప్రయుజ్: చూ, వ్యాపించు.

పఱచినపాటు. వా. వి. పొందించిన దుగవస్థ.

పఱచు. దే. అ. క్రి. 1. పాఱు. భార. ఆది. 2, ఆ. 67: చూ, వ్యాపించు; 2. వలపఱచు: ఒగ్గు, ఒడ్డు; వై. ప్రే. (రూ-పఱుజో-పఱు పు.) 3. పడఁజేయు. కళా. 7, ఆ. 225; 4. దుప్పటిఁగోవగువానిపఱచు; 5. పాఱు పడఁజేయు. భార. ఉద్యో. 1, ఆ. 245.

పఱచుట. వా. వి: చూ, తోలుట.

పఱత. దే. వి. (రూ-పఱతి-పఱద-పఱవ-పఱ్ఱు, పరద-పఱద.) ప్రవాహము: చూ, వెల్లువ.

పఱతి. దే. వి.—పై.—

పఱతెంచు. దే. అ. క్రి. (పఱచు + తెంచు). పాఱివచ్చు. భార. ఆది. 5, ఆ. 255.

పఱద. దే. వి: చూ, రూ-పఱత.

పఱపఱ. దే. వి. చించుట నమలుటలోనగువాని యందగుధ్వన్యనుకరణము: చూ, హూహూ.

పఱపు. దే. వి. 1. పడక: చూ, శయ్య. 1; 2. శీఘ్రము: చూ, వేగము. 3; 3. విరివి. కళా. 2, ఆ. 133: చూ, విస్తారము. 1; విశ. 4. విరివిగలది: చూ, విపులము; దే. ప్రే. 5. పోఁగొట్టు. భార. విరా. 4, ఆ. 201: చూ, భంగించు; 6. త్రోలు: చూ, వెలుచు; 7: చూ, ప్రయోగించు; 8: చూ, పూయు. నిర్వ. 6, ఆ. 128.

పఱవ. దే. వి: చూ, రూ-పఱత. [బరువు.

పఱి. దే. వి. 1. రీతి: చూ, విధము. 1; 2. కాఁడి

పఱిక. దే. వి. 1. ఒకానొకతాయి: చూ, రాయి; 2. ఒకగకముపక్కి: చూ, పక్షి.

పఱిగ. దే. వి: చూ, రూ-పరిగె. 4. [పక్షి.

పఱిగపిట్ట. ద్వ. వి. పఱిగయేఱితినెడుపిట్ట: చూ,

పఱిగబ్రితుకు. ద్వ. వి: చూ, రూ-పరిగెబ్రదుకు.

పఱిగరి. దే. విశ. (పఱిగ + అరి) పఱిగయేఱు వాఁడు: పఱిగవాఁడు.

పఱిగవాఁడు. దే. విశే: చూ, పఱిగరి. [పడవు.
పఱిగొను. దే. స. క్రి. అపహరించే: చూ,
పఱిపఱి. దే. విశే. ఖండము. హరి. ఉ. 8, ఆ. 6; హరి. ఉ. 8, ఆ. 48: చూ, సమ్మర్దము.
పఱియ. దే. వి. రూ-పఱ్ఱియ: చూ, శకలము. 4.
పఱియవాఱు. దే. అ. క్రి. 1. చీలు: చూ, విదారించే; ప్రే. 2. పఱియవాఱ్చు. భార. విరా. 1, ఆ. 77.
పఱివోవు. దే. అ. క్రి. 1. చేజాఱిపోవు. ఉ, హరి. 3, ఆ. 44: చూ, ముచ్చెమ్మోవు; 2. నశించే: చూ, సమయు. 4.
పఱుకు. దే. వి: చూ, రూ-పఱకు.
పఱుచే. దే. ప్రే: చూ, రూ-పఱచే. 3-4-5. (పఱఁజేయుటకు — భాగ. 6, స్కం. 370).
పఱుపు. దే. వి. 1. పడక: చూ, శయ్య. 1; ప్రే. 2: చూ, రూ-పఱచే. 3-4-5.
పఱె. వా. వి. 1: చూ, రూ-పఱియ; 2. గర్తము: చూ, రంధ్రము. 1.
పఱ్ఱ. దే. వి. 1: చూ, ముడ్డి. సాంబ. మాన. 19; 2: చూ, రూ-పఱ. 1-2-3. [ము.1.
పఱ్ఱఉప్పు. వా. వి. ఊషంజరము: చూ, లవణ
పఱ్ఱపంట. వా. వి. పఱ్ఱనేలయందుపండినపంట.
పఱ్ఱియ. దే. వి: చూ, రూ-పఱియ.
పఱ్ఱు. దే. వి. చినుఁగుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
పఱ్ఱె. దే. వి. 1: చూ, రూ-పఱ్ఱియ; వా. 2: చూ, రూ-పఱ్ఱ. 1. [మత్స్యము. 1.
పఱ్ఱెవిరాను. దే. వి. పెనుచొరచేఁప: చూ,
పలంకష. సం. వి. ఆ. స్త్రీ. 1. పల్లేరు*: చూ, స్వాదుకంటకము. 1; 2. గుగ్గిలము*: చూ, మహిషాక్షి; 3: చూ, మోదుగు*; 4. రాస్న*: చూ, సన్నరాష్ట్రము; 5. బోడతరము*: చూ, పాపుష. [కులశేఁడు.
పలంకషుఁడు. సం. విణ. నైరృతి; చూ, సోఁ

పలంగు. వై. వి.=పర్యంక: చూ, శయ్య. 1.
పలండువు. సం. వి. ఉ. పుం: చూ, రూ-పలాండువు.*
పలఁకు. దే. అ. క్రి. పండు: చూ, ఫలించే(అప్ర).
పలక. వై. వి. 1.=ఫలకమ్. వ్రాయఁదగినసాధనము: (సం. ప).—ఖమ్, ఫలకము; 2.=ఫలకమ్. కేడెము: చూ, డాలు?; 3.=ఫలకమ్. జూదమాడెడుబల్ల: చూ, శారిఫలము; 4. తలుపులోనగువాని కుపయోగించెడు మ్రాని చెక్క: చూ, శకలము. 4; 5. బల్ల, మేజా, కూర్చుండుటకై కాళ్ళమర్చిన యెత్తుపలక: చూ, పీఁట; 6. సాలెవాఁడు నేఁతసరిచేయు పెట్టెడుసాధనము: చూ, మగ్గము; 7.=ఫలకమ్. నుదురు: చూ, లలాటము.
పలకపుల్ల. వా. వి. బలపము: చూ, లేఖని.
పలకము. వై. వి. 1.=పల్యంక. కుక్కి, చిన్న మంచము: చూ, మంచము; 2. ఒకానొక గుఱ్ఱము (నిలువుముడి యగ్రిభాగముగలది): చూ, హయము.
పలకసరి. వై. వి. స్త్రీపురుషుల కంఠాభరణము: చూ, భూషణము. 2.
పలగండఁడు. సం. వి. అ. పుం. సున్నముపూఁతపూయువాఁడు, లేపకుఁడు: చూ, సూనరి.
పలఘ్నము. సం. వి. అ. పుం. గుర్రిడ్డికామంచి*: చూ, తృణము. 1.
పలచే. వా. విణ: చూ, రూ-పలుచే.
పలచేన. వా. వి: చూ, రూ-పలుచేన.
పలచేము. దే. వి: చూ, పంగము. నిర్వ. 1, ఆ. 33. [ఆ. 18. (చూ, నాడులు.1.)
పలనాడు. దే. వి. రూ-పల్నాడు. ప్రభా. 1,
పలపల. దే. వి. 1. తోరఁగుట యందగునుకరణము. ఉ, రా. 5, ఆ. 308: చూ, హూహూ; 2. వేగుటయందగు ననుకరణము. కాశీ. 5, ఆ. 144: చూ, హూహూ; విణ. 3. విర-

శము. పాండు. 2, ఆ. 46: చూ, వెలితి. 1; 4. కృశము: చూ, సారవు.

*పలపలన. దే. వి. 1. నైరళ్యము: చూ, వెలితి. 1; 2. కార్శ్యము: చూ, సాటసాట; విణ. 3. విరళము: చూ, వెలితి. 1; 4. కృశము: చూ, సారవు.

పలపైతృకము. పా. శ్రాద్ధమున మాంసము నుప యోగించే పూర్వకాలపుకర్మ.

పలము. సం. వి. అ. న. 1. నిష్కము. నాలుగు కర్షములయెత్తు. (వెండిపలము=ఇరువు; బంగారుపలము=కురుబిస్తము) తద్వి.—(సం. ప).—అక్షము, అర్ధపలము, కర్షము. (తె. ప.)—అరపలము; 2. మూఁడుతులములు (లేక)1/8 శేరు: చూ, శతమానము. 1; 3.రూ–పలలము- పాలలము.=పొలసు: చూ, మాంసము; వై. వి. (1).=ఫల. మిగులు: చూ, లాభము. 1.

పలలము. సం. వి. అ. న. 1.=పొలసు: చూ, పలము. 3; 2. బురద: చూ, శాదము. 2; 3. నూవుపిండి: చూ, సాదము. (1).

పలలుఁడు. సం. వి. అ. పుం. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1. [శాఖ. 1.

పలవ. దే. వి. రెండుకొమ్మల మొదలు: చూ, పలవకొమ్మ. వా. వి. పంగ- పగ్గ, పాయగొమ్మ, ఎడముగా చీఁచినశాఖ: చూ, శాఖ.1.

పలవరము. వై. వి.=ప్రలాపము. స్వప్నభాషణము (రూ-పలువరము- పలవరింత- పలువరింత- పలవరింపు- పలువరింపు- పల్లఱపు): చూ, శబ్దము. 2.

పలవరించే. వై. అ. క్రి.=ప్రలాప. ప్రలాపించే. (రూ-పలవించే- పలవ్రు- పలుము- పల్వరించే)ఉ,హరి.5,ఆ. 282: చూ, రొల్లు. 2.

పలవరింత. వై. వి.=ప్రలాప. 1. పలవరించేట: చూ, రూ–పలవరము; 2. వ్యర్థోక్తి: చూ, శబ్దము. 2.

పలవరింపు. వై. వి.=ప్రలాప: చూ,రూ-పలవరము. ఆం. భా. ప్ర. 116.

పలవించే. వై. అ. క్రి.=ప్రలాపించే: చూ, రూ-పలవరించే. జై. 6, ఆ. 76.

పలాండువు. సం. వి. ఉ.పుం. రూ–పలండువు. నీరుల్లి* (ఇందుల భేదములు.—ఎఱ్ఱనీరుల్లి, తెల్లనీరుల్లి, పచ్చనీరుల్లి): చూ, సుకందకము. 1. (ఇది ఎఱ్ఱనీరుల్లి)

పలాములు. వా. వి. బ.నాశనము:చూ, సంస్థ.3.

పలాములుచేయుట. వా. స. క్రి. 1. పాడుచేయుట; 2. దోఁపిడిచేయుట.

పలాయనము. సం. వి. అ. న. పాఱిపోవుట: చూ, సంద్రావము. [గగ్గులుకాఁడు.

పలాయితుఁడు. సం. విణ. పాఱిపోయినవాఁడు:

పలాలము. సం. వి. అ. పుం, న. 1.=పొల్లు–పొల్లు: చూ, నిష్ఫలము; 2. కిర్మి, మోడు: చూ, తృణము. 1. (తృణము 1 అను నర్థమందు ‹ రులాలము › అను పదము "పలాలము" అని చేదువవలెను.)

పలాశము. సం. వి. అ. న. 1. ఆకు: చూ, పర్ణము. 1; పుం. 2. ఆకుపచ్చ: చూ, వర్ణము. 6; 3. గంట్లకచోరము*: చూ, షడ్గ్రంధ; 4: చూ, మోదుగు*; విణ. 5. ఆకుపచ్చనిది: చూ, వర్ణము. 6.

పలాశి. సం. వి. న్. పుం. 1. చెట్టు: చూ, వృక్షము; 2. కోరింద*: చూ, ముచపత్రి; 3. జువ్వి*: చూ, ప్లక్షము; 4: చూ, పలాశము. 3*; 5: చూ, రాక్షసుఁడు. 1.

పలాశుఁడు. సం. వి. అ. పుం: చూ, పలాశి.5.

పలాస్త్రి. వా. వి. ప్రణములకంటించే పలాముపట్టి: రూ–పాలాస్త్రి.

పలిక్ని. సం. వి. ఈ. స్త్రీ. 1. ముదిసినయాఁడుది, వృద్ధ: చూ, స్త్రీ; 2. తొలిచూలియావు: చూ, సౌరభేయి (ధేనువు).

పలితము. సం. వి. అ. న. 1: నర-నరవు–నరపు–

కెపపు. (సం. ప).—పాకము; 2. సరకెందుక్రిక: చూ, సర. 2; 3. బురద: చూ, కాపము. 2; 4: చూ, బాపువ్వ

పలియ. వై. వి.=పల్లి. రూ-పల్లె: చూ, సీమ. 1. (దేశము).

పలు. దే. వి. రూ-పల్లు. 1. పంతము. భాగ. 9, స్కం. 196: చూ, రూ-పల్లు. 1; 2. అనేకము: చూ, విస్తారము. 1; అవ్య. 3. నానార్థకము. ఆం, భా. త్రి. 68.

పలుఁగు. వై. వి.=స్ఫటికము. ఉ. హరి. 2, ఆ. 172; భార. సభా. 1, ఆ. 12: చూ, పటికము.

పలుక. వై. వి. 1. తెల్లన. హరి. ఉ. 3, ఆ. 43: చూ, వర్ణము. 6; 2.=పలక. హాలు: చూ, హరిగ. [కు. పా. 2, ఆ. 59.

పలుకఁబాఱు. ద్వ. అ. క్రి: చూ, తెల్లఁబా

పలుకన. వై. వి: చూ, రూ-పలుక. (విశేషణమగుచో.—విక్రి. 2, ఆ. 155.)

పలుకప్పు. వా. వి. రూ-పల్కప్పు. పెదవి: చూ, వాతెఱ.

పలుకమి. వా. వి: చూ, మౌనము.

పలుకరించే. దే. స. క్రి. రూ-పల్కరించే. 1. మాటాడు: చూ, వచించే; 2. పిలిచిమాటాడు: చూ, వచించే; 3. నిద్దుర లేపిమాటాడు: చూ, వచించే; అం. ప్రే. 4. మాటాడించే: చూ, వచించే; స. క్రి. 5: చూ, హెచ్చరించే.

పలుకరింత. దే. వి. (రూ-పల్కరింత- పలుకరింపు) 1. మాటాడుట: చూ, శబ్దము. 2; 2: చూ, హెచ్చరిక.

పలుకరింపు. దే. వి.—పై—

పలుకసరి. వా. వి: చూ, రూ-పలకసరి.

పలుకు. దే. వి. రూ-పల్కు. 1. తునక. య. 1, ఆ. 97: చూ, శకలము. 4; 2. మాట: చూ, శబ్దము. 2; 3. వచనము: చూ, శబ్దము. 2; 4. వేదము: చూ, విద్య; 5. నింద. భార. ఉద్యో. 2, ఆ. 286: చూ, సెగ్గింపు: 6. పక్షిధ్వని: చూ, స్వరము. 2; 7. విత్తులోపలి భాగము: చూ, బద్ద. 1; 8. వీణాదిస్వరము; చూ, స్వరము. 2; స. క్రి. 9. అను. భార. అర. 7, ఆ. 309: చూ, వచించే; 10. నిందించే చూ, సెగ్గించే; అ. క్రి. 11. మాటాడు: చూ, వచించే.

పలుకుఁజెలి. దే. వి. రూ-పల్కుఁజెలి. వసు. 1, ఆ. 3: చూ, సరస్వతి.

పలుకుఁదత్తడి. దే. వి. చిలుక: చూ, శుకము.

పలుకుఁబోఁడు. దే. విశే. మాటతోడు.

పలుకుడుబండ. వా. వి. ప్రతిధ్వనించేకొండ: చూ, పర్వతము.

పలుకుపల్లదనము. అం: చూ, సప్తవ్యసనములు.

పలుకుబంగారము. జా. అపురూపము. "చిలుకా నీతోనైనను పలుకంగారాదె పలుకుబంగారఁటవే." (విజ. 2, ఆ. 181).

పలుకుబడి. దే. వి. రూ-పల్కుబడి. 1. ఉచ్చారణము: చూ, శబ్దము. 2; 2. వచోనిబంధనము: చూ, రాజి.

పలుకుఱాయి. దే. వి. ప్రతిధ్వనినిచ్చేశిల. రూ-పలుగుఱాయి: చూ, రాయి.

పలుకులపులుఁగు. వా. వి: చూ, పలుకుఁదత్తడి.

పలుకులు. పా. దీనికిఉపమానములు.—కోకిలవాక్కులు, చిలుకవాక్కులు, చక్కెర, తేనె, కర్పూరము, అమృతము, మామిడిపండు, చెఱకు. మొ. [బ్రహ్మ. 1.

పలుకువెలఁదిమగఁడు. వా. వి. నలువ: చూ,

పలుకెంపు. దే. వి: రూ-పల్కెంపు: చూ, పలుగంటి.

పలుగంటి. వా. వి. (రూ-పలుగంటు-పల్గంటి-పల్గంటు, పలునొక్కు-పల్నొక్కు, పలుకెంపు-పల్కెంపు) దంతక్షతము: చూ, వాతెరకెంపు.

పలుగంటు. వా. వి.—పై—ఆం, భా. ద్వి. 180.

**పలుగఱ.** ద్వ. వి. పండ్లపొడి. ప్రభా. 5, ఆ. 66: చూ, సురము.

**పలుగాఁడి.** దే. వి. 1. పెండెము. పసులదొడ్డి లోనగువానికి పెట్టెడుతలుపు. ఉ, హరి. 3, ఆ. 34: చూ, వాకిలి; 2. బండిపరము. హరి. పూ. 5, ఆ. 174: చూ, పరము. (2); విణ. 3. పెక్కుగాఁడులుగలది.

**పలుగాకి.** దే. విణ. దుష్టుఁడు. హరిశ్చ. 2, ఆ. 154: చూ, వ్యాధుఁడు. 2.

**పలుగు.** దే. వి. 1. గుంటకగుజ్జెలకును, పాపటపు గుజ్జులకును తగిలించెడు దళమైన తగడు: చూ, సరిగ; వా. వి. 2. గడ్డపలుగు: చూ, పలుగుగుంటక; వై. వి. 3.= స్ఫటిక: చూ, రాయి; 4.= ఫాల. పశువు పలుపు: చూ, సూత్రిము. 1; దే. విణ. 5: చూ, పలుగాకి. హరిశ్చ. 2, ఆ. 154.

**పలుగుండ్రు.** దే. స. బ. (రూ-పలువుండ్రు-పలుగురు-పలువురు- పల్వురు, పెక్కండ్రు-పెక్కండ్రురు-పెక్కురు) అనేకులు.

**పలుగుగుంటక.** దే. వి: చూ, పలుగు. 2.

**పలుగుడు.** వా. వి. శరీరమును పగుల్చురోగము: చూ, విపాదిక.

**పలుగుడుఁబాము.** దే. వి. కట్లెడ: చూ, సర్పము.

**పలుగుఁబిట్ట.** ద్వ. వి. గుడ్లగూబ: చూ, నకీనంపుఁబులుఁగు.

**పలుగురు.** దే. స. బ: చూ, రూ-పలుగుండ్రు.

**పలుగుటాయి.** వా. వి: చూ, రూ-పలుకుటాయి.

**పలుగొమ్ములమెకము.** ద్వ. వి. ఏనుఁగు: చూ, హస్తి.

**పలుగొట్టు.** దే. వి. పలుగులోని గాదము పెల్లగించుటకై పండ్లవలె మేకులమర్చిన పలక.

**పలుచే.** దే. విణ. రూ-పలచే. 1. దళసరికానిది; 2. వెలితియైనది, వెలితి: చూ, హీనము. 1; 3. చిక్కనకానిది: చూ, వెలితి. 3; 4. చేలుకనైనది: చూ, లఘ్వీ. 2; 5. సన్నమైనది: చూ, సైకము.

**పలుచేన** దే. వి. రూ-పలచేన. 1. సన్నఁదనము, సన్నన: చూ, సూక్ష్మము. 4; 2. వెలితితనము, తక్కువ: చూ, వెలితి. 1; 3. అనుకుఁదనము: చూ, పిదపిద. 2; 4. చేలుకఁదనము. స్వా. 4, ఆ. 70: చూ, లాఘువము. 1; వా. 5. నీరు కలిసిన పాలు మజ్జిగ లోనగునవి తేటగా అగుట. ("పాలుపలుచేన, మజ్జిగపలుచేన." వెం.)

**పలుచేరిపప్పు.** వా. వి. సూపఖళము: చూ, సూపము.

**పలుదెర(ఱ).** ద్వ. వి: చూ, రూ-పలుకప్పు.

**పలుదోముట.** దే వి. (సం. ప).-ఖమ్, దంతధావనము.

**పలునొక్కు.** దే. వి. రూ-పల్నొక్కు: చూ, పలుగంటి.

**పలుపట్టెడ.** దే. వి. సంకరజాతిజనము: చూ, సంతతి. 6.

**పలుపు.** వై. వి.=ఫాల. రూ-పలుగు. 1. పసులమెడఁగట్టెడు తలుగు: చూ, సూత్రము. 1 (దేశ్యమని శ.ర); 2. గుఱ్ఱముమెడఁగట్టెడుత్రాడు. భార. విరా. 5, ఆ. 53: చూ, సూత్రిము. 1.

**పలుమరు.** దే. ద్రి. క్రి. విణ. (పలు + మారు) (రూ-పలుమారు-పలుమఱు-పలుమాఱు-పల్మఱు-పల్మారు-పల్మఱు-పల్మాఱు) మాటిమాటికి. రామా. 3, ఆ. 153: చూ, శశ్వత్తు.

**పలుమఱు.** దే. ద్రి. క్రి. విణ.—పై—

**పలుమాఱు.** దే. ద్రి. క్రి. విణ.—పై—

**పలుమారు.** దే. ద్రి. క్రి. విణ—పై—

**పలుము.** వై. వి.=ప్రలాప. 1: చూ, పలవరము; అ. క్రి. 2: చూ, పలవరించు.

**పలుమేరు.** దే. వి: చూ, వృక్షము. స్వా. 4, ఆ. 37.

**పలువ.** ద్వ. విణ. (పలు + వా): చూ, పలుగాకి; 2: చూ, పలుము. 1; వా. 3. బొంకు: చూ, వితథము.

**పలువగలు.** వా. వి. బ. ఉచ్చావచనములు: పలువితములు.

**పలువతిట్టు.** వా. వి: చూ, పలువ. 3.

పలువరము. వై. వి.=పరిలాప: చూ, రూ-పలవరము.

పలువరింత. వై. వి.=—పై.—

పలువరింపు. వై. వి.=—పై.— [కప్పు.

పలుకలుక. దే. వి. రూ-పల్వాల్వ: చూ, పలు

పలువితములు. వా. వి. బ: చూ, పలువగలు.

పలువిత్తు. దే. విశే. పలువ్రుకుఁబుట్టినవాఁడు: లంజకొడుకు: చూ, సూతుఁడు. 1.

పలువ్రందుర్రి. దే. స. బ: చూ, రూ-పలుకుందుర్రి.

పలువురు. దే. స. బ.—పై.—

పలుసము. వై. విశే.=పరుసు: చూ, రూ-పరుసము 2. హరిశ్చ. 5, ఆ, 111.

పల్కన. వై. వి: చూ, రూ-పలుకన. (ఆమేరి దీతమందు పలుపల్కన.—య. 1, ఆ.123).

పల్కప్పు. దే. వి: చూ, రూ-పలుకప్పు.

పల్కరించె: చూ, రూ-పలుకరించె. (మాటా డుటకు.—భార. అశ్వ. 4, ఆ. 68; మాటా డించుటకు.—స్వా. 4, ఆ. 41).

పల్కరింత. దే. వి: చూ, రూ-పలుకరింత.

పల్కు: చూ, రూ-పలుకు.

పల్కుఁజెలి. దే. వి: చూ, రూ-పలుకుఁజెలి.

పల్కుటల్లుమేటులు. వా. వి. బ. దేవతలు. సాంబ. దేవ. 8: చూ, వేలుపు.

పల్కుడు. వా. వి. పల్లము: చూ, రంధ్రము.1.

పల్కుబడి. దే. వి: చూ, రూ-పలుకుబడి.కళా. 3. ఆ. 163.

పల్కులచెలియత్త. వా. వి: చూ, లక్ష్మి. 1.

పల్కెంపు. దే. వి: చూ, రూ-పలుకెంపు.

పల్గంటి. వా. వి: చూ, రూ-పలుగంటి.

పల్గంటు. వా. వి.—పై.— [5, ఆ. 70.

పల్గాకి. దే. వి: చూ, రూ-పలుగాకి. రామా,

పల్నాడు. వా. వి: చూ, రూ-పలనాడు.

పల్నొక్కు. వా. వి: చూ, రూ-పలునొక్కు.

పల్పల: చూ, రూ-పలపల.

పల్పలన: చూ, రూ-పలపలన. (విరళమునకు.—భాగ. 10, స్కం. పూ. 75).

పల్మరు. దే. ద్రి. క్రి. విశే: చూ, రూ-పలుమరు. ఉ, హరి. 2, ఆ. 124.

పల్మఱు.—పై.—

పల్మారు.—పై.—

పల్మాఱు.—పై.—

పల్యంకము. సం. వి. అ. పుం. 1.=పలంకము-పలంకు: చూ, మంచము; 2. అరప: చూ, మంచె; 3. యతులులోనగువారి యానము: చూ, సవారి; 4: చూ, యోగపట్టె; 5=పల్లకి-పాలకి. రూ-పల్యంకిక: చూ, సవారి. [చూ, పల్యంకము. 5.

పల్యంకిక. సం. వి. ఆ. (స్త్రీ).=పల్లకి-పాలకి:

పల్యయణము. సం. వి. అ. న.=పల్లాయనము-పల్లము. (రూ-పల్యయనము-పల్యాణము-పళ్యాణము) గుఱ్ఱపుజీను: చూ, హయము.

పల్యయనము. సం. వి. అ. న.—పై.—

పల్యాణము. సం. వి. అ. న. 1.—పై.—;2=పల్లన. ఏనుఁగుమీఁదిఅంబారి: చూ, హస్తి.

పల్ల. వై. విశే.=పాటల. 1. పాటలవర్ణముకలది: చూ, వర్ణము. 6; 2. కపిలవర్ణముకలది.కాశీ. 4, ఆ. 158: చూ, వర్ణము. 6; 3. అరుణవర్ణముకలది, పల్లకమ్మ: చూ; వర్ణము. 6.

పల్లకట్టు. ద్వ. విశే. పల్లవన్నెచూపట్టునది.

పల్లకమ్మ. వా. వి. 1. ఒకానొక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3; 2: చూ, పల్ల. 3.

పల్లకి. వై. వి.=పల్యంకికా. రూ-పల్లకీ. ఉత్సవవిగ్రహములు వధూవరులు లోనగువారిని శుభదినములలోమనుష్యులు మోసికొనిపోయెడువాహనము. జై. 2, ఆ. 103: చూ, సవారి.

పల్లకీ. వై. వి.=—పై.—కళా. 2, ఆ. 7.

పల్లగించె. వై.స.క్రి.=పల్యాణ:చూ,పల్లించె.

-పల్లగేడె. వా. వి. తెల్లబఱ్ఱె: చూ, మహిషి.

-పల్లట. దే. వి. రూ-పల్లటము. 1: చూ, లోలము; 2: చూ, వ్యత్యాసము: 3: చూ, సంభ్రమము. [స్త్రీ. కష్టము: చూ, శోకము.

పల్లటము. దే. వి.—పై—; వై. వి. 4.=పర్య

పల్లటి. దే. వి. రూ-పల్లటీ- చేపల్లటీ- అంతరపల్లటీ. 1. ప్లుతగతిభేదము: చూ, హయము; 2. ఎగపు:చూ,సండీనము; వై. వి. 3.=పాటలాంఘ్రి.ఒకానొకపావురము; చూ, సురటీ.

-పల్లటిలు. దే. అ. క్రి. రూ-పల్లటిల్లు. 1: చూ, సలించే. భార. అర. 5, ఆ. 394; వై. అ. క్రి. 2.=పర్యస్త. తడఁబడు: చూ, వ్యత్యస్తమగు (దేశ్యమని శ. ర); 3: చూ, వెల్లఁబాఱు; 4: ఎఱ్ఱవాఱు; వా. 5: చూ, శోకించే. [విరా. 2, ఆ. 135.)

-పల్లటిల్లు.—పై.— (ఎఱ్ఱవాఱుటకు.— భార.

-పల్లటీ: చూ, రూ-పల్లటి (పారావతవిశేషమునకు.— పా. 1, ఆ. 117)

-పల్లటీల్గొను. దే. అ. క్రి. ఎగురు. కళా. 8, ఆ 98: చూ, లంఘించే. [ఆ. 41.

-పల్లటీల్గొఁటు. దే. అ. క్రి.—పై—కళా. 8,

-పల్లటీల్వైచే. దే. అ. క్రి.—పై.—

-పల్లదము. దే. వి. రూ-ప్రల్లదము: చూ, శబ్దము. 2.

-పల్లన. వై. వి.=పల్యాణ. (రూ-పల్లనము-పల్లము-పల్లాయనము) 1: చూ, పల్యయణము; 2. అంబారి. పా. 4, ఆ. 111: చూ, పల్యాణము. 2. [5, ఆ. 132.

-పల్లనము. వై. వి.=పల్యాణ.—పై.—విక్రి.

-పల్లపుఁబంట. ద్వ. వి. నీరొసరాను పండెడు పంట: చూ, వ్యవసాయము.

-పల్లము. సం. వి. అ. పుం. 1. ధాన్యముపోసెడు పెద్దగరిసె: చూ, సదనము. 1 (పంటపాల); వై. వి. (1).=పల్వల.(రూ-పల్లు-పల్లిసు-పల్కుడు) గోయి: చూ, రంధ్రము. 1; (2).=పల్యాణమ్. కోగిరి. స్వా. 4, ఆ. 28; కళా. 3, ఆ. 81; హరి. ఉ. 7, ఆ. 92: చూ, పల్లన. 1; (3).=ప్లవః. పల్లపునేల: చూ, భూమి. 1; విశే. (4) పల్లు (నేల): చూ, భూమి. 1.

పల్లఱపులు. ద్వ. వి. బ. (పలు + అఱపులు) 1: చూ, పలవరము; 2. (పలువ + అఱపులు) ఆడరాని పెక్కు మాటలు. హరిశ్చ.4,ఆ. 109.

పల్లవము. సం. వి. అ. పుం. 1. చిగురు: చూ, విదుగ్రమము; 2. చిగిరించిన కొమ్మ: చూ, శాఖ. 1; 3. కోకచెఱఁగు:చూ, మైజాఱు; 4. లత్తుకరంగు: చూ, వర్ణము. 6; 5. శృంగారము: చూ, సౌందర్యము; 6. విరివి: చూ, విస్తారము. 1; పుం. 7. వెనుకటిచరణములయందలి యర్థమునుసరించి సంగీతము మొదటచెప్పెడు వాక్యము: చూ, స్వగము. 2; అం. 8: చూ, నృత్తహస్తములు.

పల్లవి. అం. ఒకరకమురాగము:చూ,స్వరము.2. (చూ, గానశాస్త్రపండితుఁడు).

పల్లవించే. సం. అ. క్రి: (తె. ప).—ఇంకించే, ఇగిరించే-ఇవిరించే, ఇగురుకొను, ఇగురుచే-ఇగుర్చు- ఇగుర్చే, ఇగురొత్తు, ఇవురు, ఇవురుచే-ఇవుర్చు - ఇవులుచే-ఇవుల్చు, చిగిరించే, చిగురుకొను, చిగురుచే-చిగుర్చు, చిగురొత్తు, తలిరుచే-తలిర్చు, ననయు, మొగ్గతిచ్చు.

పల్లవితము. సం. విశే. 1. చిగిరించినది: చూ, సంభూతము; 2. లత్తుకచే నెఱ్ఱనైనది: చూ, వర్ణము. 6: 3. విరివియైనది: చూ, విపులము.

పల్లవుఁడు. సం. వి. అ. పుం. రూ-పల్లవికుఁడు: చూ, విటుఁడు.

పల్లా. హిం. వి. నూటయిరువది పక్కాసేరుల మానము, పందుము (శ. ర.)

పల్లాయనంబువాఁడు. ద్వ. విశే. రూ-పల్లాయన

ముపాఁడు. ఆప్తుఁడు: చూ, స్నేహితుఁడు. భార. ఉద్యో. 1, ఆ. 94.

పల్లాయనమువాఁడు. వ్యు. విశే.—వై.—

పల్లాయనము. వై. వి. 1. ఆప్తత: చూ, స్నేహము. 1; 2 =పల్యయన: చూ, పల్యన. 1.

పల్లి. సం. వి. ఈ. (స్త్రీ). 1.=పల్లె-పల్లియ: చూ, సీమ. 1 (దేశము); 2. గుడిసె: చూ, సదనము. 1; 3.=బల్లి. గౌళి: చూ, బల్లి.

పల్లించే. వై. స. క్రి. పల్లముకట్టు. పా. 4, ఆ. 66: పల్లగించే.

పల్లిక. వై. వి.=పిలక. రూ-పల్లిక. వెడల్పుగల చిన్నతట్టు: చూ, స్యూనము. [మత్స్యము. 1

పల్లికతట్టు. వా. వి. ఒకానొక చేఁప: చూ,

పల్లియ. వై. వి. 1.=పల్లి: చూ, రూ-పల్లె. 1. దే. వి. 2: చూ, రూ-పల్లె. 2; 3: చూ, రూ-పల్లె. 3.

పల్లు. దే. వి. 1: రూ-పలు, అప్పుడు-జౌను, కోఱ, పన్ను. (సం. ప).—ఖురువు, ఖాదనము, జంభము, దంతము, దశనము, ద్విజన్మము, ద్విజము, రదనము, రదము, వక్త్రఖురువు, హాసువు; తద్విశేషములు.-౧. కోఱపల్లునకు.— రూ-పలు, కోఱ, దౌడ, (సం. ప).—దంష్ట్ర, దాడ; ౨. పందికోఱకు.—కొమ్ము, కోఱ, పందికొమ్ము, పందికోఱ; 3. పాముకోఱకు.-కోఱ. (సం.ప.)-ఆశి, ఆశీస్సు, దంష్ట్ర; ౪. ఏనుఁగుదంతమునకు.—(చూ, హస్తి); (మిగతవానికి "చూ, హాసువు."); వై. వి. 2.=ప్లవ. నిమ్నము: చూ, రంధ్రము. 1. [గ్రము. 1.

పల్లుడు. వై. విశే.=ప్లవ. పల్లము: చూ, రం

పల్లె. వై. వి. రూ-పల్లియ. 1.=పల్లి. చిన్నఊరు: చూ, సీమ 1 (దేశము); దే. వి. 2.రూ-పల్లియ. అగ్నికులక్షత్రియజాతి; 3. రూ-పల్లియ. చేమువులబడి: చూ, మూలు.

పల్లెకూటము. దే. వి: చూ, పల్లె. 3.

పల్లెబూరివాఁడు. వా. వి: గ్రామేయుఁడు.-గ్రామ్యుఁడు. [బుట్టిన యాఁడుది.-

పల్లెత. దే. వి. అగ్నికులక్షత్రియజాతియందుఁ-

పల్లెమాట. దే. వి. పల్లెటూరి పలుకు: చూ, శబ్దము.2. [స్వాదుకంటకము.-

పల్లెరు. దే. వి. రూ-పల్లేరు=పలంకష*: చూ,

పల్లెరుపూవు. వా. వి. (రూ-పల్లేరుఁబూవు.) జెడయందును, చెవులయందును ధరించెడు ఆఁడుదానినగ: చూ, భూషణము. 2.

పల్లెవాఁడు. వా. వి. అగ్నికులక్షత్రియజాతియందుఁ బుట్టినవాఁడు (ఇతఁడు ఓడదాఁటించుచే సరఁగార్ణవులను మోసెడు వృత్తిగలవాఁడు): చూ, సరంగు.

పల్లేరు. దే. వి: చూ, రూ-పల్లెరు*.

పల్లేరుఁగాయ. దే. వి: చూ, పల్లెరుపూవు.

పల్లొత్తు. దే. వి: చూ, పలుగంటి. పాండు.- 3, ఆ. 10. [రెంచే. రుక్మి. 3,ఆ. 96.

పల్వరించే. వై. అ. క్రి.=: చూ, రూ-పలవ

పల్వలము. సం. వి. అ. న. పడియ: చూ, సరస్సు. 1. [బాల,కాం.135.

పల్వల్వ. దే. వి: చూ, రూ-పలువలువ. అచ్చ.

పల్వాలుగలదొర. వా. వి. సర్పరాజు. వేం.- ఆం. 102: చూ, సర్పము.

పవటిగుడ్డిగూబ. వా. వి: చూ, సకినంపుబులుఁగు. సాంబ. తిర్య. 10.

పవడగీతి. పా. ఇది ఆటవెలఁదివలె నడచును.- ప్రతిపాదమునను రెండవయక్షరముప్రాస: చూ, వృత్తము. 1. [డము.

పవడము. వై. వి.=ప్రవాళ: చూ, రూ-పగ

పవడించే. దే. అ. క్రి. (రూ-పవళించే-పవ్వడించే-పవ్వళించే): చూ, శయనించే.

పవతుఁడు. ద్వ. వి: చూ, రూ-పగతుఁడు.- పం. వేం. 4, ఆ. 181.

-పవనతనయుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, భీముఁడు. 1; 2. హనుమంతుఁడు: చూ, వానరము; 3. అగ్ని: చూ, వహ్ని. 1.

-పవనము. సం వి. అ.పుం. 1. అపము; 2. గాలి: చూ, వాయువు; 3: రూ-పవము, నిష్పావము. (తె. ప).—ఎగరఁబోఁత, తూరుపెత్తు-తూర్పెత్తు. (చూ, స్తంబకరి)

పవనాశనము. సం. వి. అ. పుం. పాము: చూ, సర్పము. [వాయువు.

పవమానుఁడు. సం. వి. అ. పుం. గాలి: చూ,

పవము. సం. వి. అ.పుం: చూ, రూ-పవనము.3.

పవర్గము. అం. "ప-ఫ-బ-భ-మ": చూ, కవర్గము.

పవలు. దే. వి: చూ, రూ-పగలు.

-పవళించు. దే. అ. క్రి: చూ, రూ- పవడించు.

పవళింత. దే. వి. పవళించుట: చూ, శయ్య. 1.

పవళింపు. దే. వి.—పై.—

-పవాడము. వై. వి. 1. రూ-పావాడము. కోరక నెఱవేఱినినాఁడు దేవునిఁజేయు నిందారోపణము; 2: చూ, బిరుదము. ఆం, భా. ద్వి. 193. [ము: చూ, బాణము. 1.

పవి. సం. వి. ఇ. పుం. రూ-భవి. వజ్రాయుధ

-పవిత్రకము. సం. వి. అ. న. 1. శణసూత్రము, జెనపనారత్రాడు: చూ, సూత్రము. 1; పుం. 2: చూ, మేడి *; 3: చూ, రావి *.

-పవిత్రము. సం. వి. అ. న. 1. జందెము: చూ, యజ్ఞోపవీతము; 2 దర్భ *: చూ, తృణము.1; 3. నీరు: చూ, సలిలము; 4. ఆవుపేఁడ: చూ, పిడక; 5. తామ్రము: చూ, లోహము. 1; విశే. 6. పరిశుద్ధమైనది: చూ, శుద్ధము. 3. [వాఁడు: చూ, శుద్ధుఁడు.

పవిత్రుఁడు. సం. వి. అ. పుం. శుచియైన

పవిది. వై. వి.=ప్రకృతి: చూ, రూ-పగిది.

పవుఁజో. వై. వి. రూ-పౌఁజో. 1. వరుస, బారు: చూ, శ్రేణి; 2. దండు: చూ, సేన.1; అం. 3. బలము, రాజ్యాంగములలోనొకటి. (చూ, అంగము. 9.)

పవుఁజోలకమ్మ. వా. వి. రూ-పౌఁజోలకమ్మ: చూ, భూషణము. 2.

పవుఁజోలుతీరు. ద్వ. అ. క్రి. రూ-పౌఁజోలు తీరు: చూ, పరిగొను.

పవుఁజోలుతీరుచు. ద్వ. స క్రి. బారుతీర్చు.(రూ-పవుఁజోలుతీర్చు - పౌఁజోతీరుచు - పౌఁజో తీర్చు-పౌఁజోలుతీరుచు - పౌఁజోలుతీర్చు - పవుఁజోలు సేయు - పౌఁజోలుసేయు-పౌఁజో సేయు, పౌఁజోలుతీరఁజేయు (అనికొండఱు)

పవులు. దే. అ. క్రి. (రూ-పగులు-పౌలు): చూ, విదారించు. [త్రము. 6.

పవ్వ. వా. వి. తతముఖభాండము: చూ, పా

పవ్వడించు దే. అ. క్రి: చూ, రూ-పవళించు.

పవ్వళించు దే. అ. క్రి.—పై.—

పవ్వళింపు. వా. వి: చూ, రూ-పవలింత.

పశుకంఠగవము. సం. వి. అ. పుం అజాపు. చూ, స్వరము. 2.

పశుపతి. సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.

పశుపాదరోగము. సం. వి. అ. న. గొరిసెగాలి: చూ, పశురోగము.

పశుబ్రాహ్మణులు. అం. "గమ్యాంగమ్యాంసజానాతి స్త్రీయంయోऽశౌచనిర్ఘృణః। కృత్యాకృత్య పరిభ్రాంత సవిప్రః పశురుచ్యతే." (గమ్యాగమ్యములను కృత్యాకృత్యములను ఎఱుఁగక పరస్త్రీలోలులగువారు): చూ, బ్రాహ్మణులు. [మక్షిక.

పశుమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. జోఱీఁగ: చూ,

పశుమార్గము. సం. వి. అ. పుం. దర్శిని: చూ, మార్గము. 1. (నక్షత్రమార్గమనియువాడుక).

పశురోగములు. సం. వి. అ. పుం. బ. పశువులకు వచ్చెడు తెవుళ్లు. పాదరోగమునకు.— అడప-అడుప, గాలికుంటు, గొరిసెగాలి, పుప్పి; మఱికొన్ని రోగములు.—అదురు

దిక్కు-అపరదిక్కు — అపరుదిక్కు; ఉంగడ-ఉంగిడి, కడపూడి; కప్పనా వడ; కింక; గుడడ; చెనుక; బొమ్మ; వడి డి; నాటకచేలు. మొ. (చూ. క్రోసము.1.)

పశువు. సం. వి. ఉ. పుం. 1.=పశలము-పశువము-నాలుగుకాళ్ల జంతువు: చూ, మృగము. 1; 2. గొఱ్ఱె: చూ, మేషము. 1.

పశ్చాత్. సం. అవ్య. 1. పడమటిదిక్కునందు వర్తించునది; 2. వెనుకదిక్కునందు వర్తించునది. [11.

పశ్చాత్తాపపడు. మి. అ. క్రి: చూ, నుదిక్కు.

పశ్చాత్తాపము. సం. వి. అ. పుం: చూ, విప్రతీసారము.

పశ్చాద్భాగము సం. వి. అ. పుం: చూ, వెనుక. 1.

పశ్చిమము. సం. విణ. 1. పడమటిది: చూ, హరిత్తు. 1; 2. వెనుకటిది: చూ, వెనుక. 1; 3. కడపటిది: చూ, కడసి 2; అం. 4: చూ, తంత్రిములు.

పశ్చిమసముద్రము. అం: చూ, సముద్రములు.

పశ్యతోహరుడు. సం.వి. అ.పుం. 1. కమసాలె: చూ, స్వర్ణకారుడు; 2.=పచ్చెపువాడు. ఎదుటదొంగిలించువాడు:చూ,హారకుడు.1.

పశ్యత్ఫలుడు. సం. వి. అ. పుం: చూ,శివుడు.

పష్ఠౌహి. సం. వి. ఈ. స్త్రీ. తొలుచూలిపడ్డ. రూ-ప్రష్ఠౌహి: చూ, సౌరభేయి (ధేనువు)

పస. వా. వి. 1. అధికపరిధ: చూ, వెలుతురు 1; 2. ఉపస్థితి, తోచుట. అం, భా. త్రి. 30; చూ, స్ఫురణము. 2; 3. సారము: చూ, సారాంశము; 4: చూ, సమృద్ధి. కళా. 1, ఆ. 33; 5: చూ, సామర్థ్యము. 1. కళా.1, ఆ. 10; వై. వి. 6.=పచంపచా. పసుపు: చూ, వర్ణము. 6.

పసందు. వా. వి: చూ, సౌందర్యము.

పసగు. దే. అ. క్రి: చూ, విశదమగు.

పసగడుగు. వా. వి. కడుగు: చూ, శుక్తము.

పసగగొను. దే. స. క్రి. పీడించు. హరి. పూ. 7, ఆ. 167: చూ, హింసించు 2.

పసదనము. వై. వి. 1.=ప్రసాదనమ్. అలంకారశోభ: చూ, భూషణము. 2; 2. తాను కోరినపని నెఱవేరినప్పుడు నెఱవేర్చుకొన్నవాడు సంతోషించి నెఱవేర్చినవానికి సంతోషముగా నిచ్చెడు వస్త్రాభరణాది ద్రవ్యము: పారితోషికము; వా. 5. (రూ-పసాదము-సాదము)భోజనము:చూ,సాదము.(1).

పసను. దే. వి. 1. ఎఱుపుమించినపసుపువన్నె: చూ, వర్ణము. 6; విణ. 2. ఎఱుపుమించిన పసుపువన్నెగలది: చూ, వర్ణము.6; 3:చూ, సౌందర్యము.

పసపస. దే. వి: చూ, నానుడువాన.

పసపు. వై. వి.=పచంపచా. రూ-పసుపు 1. హరిద్రము: చూ, వర్ణము. 6. (దీనిభేదములు —కస్తూరిపసపు, కూరపసపు, మ్రానిపసపు); 2. హరిద్రావర్ణము: చూ, వర్ణము. 6; 3. జాతిమీదజాచిపూసికొనెడుపసుపు, బండారు: చూ, వర్ణము. 6; విణ. 4 పసుపువన్నెకలది: చూ, వర్ణము. 6.

పసపుంజాయ. వా. వి. పసుపురంగు: చూ, వర్ణము. 6.

పసరము. వై. వి.=పశు: చూ, రూ-పసులము.

పసరించు. వై. అ. క్రి.=ప్రసర: చూ, వ్యాపించు.

పసరింపు. వై. వి.=ప్రసర: చూ, వ్యాపనము.

పసరిక. వా. వి: చూ, రూ-పసిరిక. 4.

పసరు. వై. వి. 1: చూ, వ్యాపనము. హరి-ఉ. 8, ఆ. 158; దే. వి. రూ-పసురు; 2. ఆకునలిపిన రసము: అసరు, ఆకుపసరు-(సం. వ).—పర్వరీణము; విణ. 3. ఆకుపచ్చని. ఉ,రా. 6, ఆ. 8: చూ,వర్ణము. 6-

పసరుగాయ. దే. వి. ముదిరినపిందె: చూ, శలాటువు. 2.
పసరుచాయ. వా. వి: చూ, పసపుంజాయ.
పసరుమొగ్గ. ద్వ. వి. (రూ-పసిమొగ్గ, పసిరికమొగ్గ) లేఁతమొగ్గ: చూ, మొగ్గ. 1.
పసలము. వై. వి.=: చూ, రూ-పసరము.
పసాదపడు. వై. స. క్రి. తిను: చూ, సాపడు.
పసాదము. వై. వి.=ప్రసాదనమ్. అన్నము: చూ, సాదము. (1.)
పసాపడు. వై. స. క్రి. (పసాదము + సాపడు): చూ, రూ-పసాదపడు. అచ్చ. బాల, కాం. 75.
పసారము. వై. వి. రూ-పసారు. 1. అంగడి. రాజ. 2, ఆ. 90: చూ, సగనము. 1; 2.=ప్రసార. సంచారము. (రూ-పసారు-పచేరు-పచారు) చూ, ప్రయాణము.
పసారు. వై. వి.—పై—అచ్చ. బాల, కాం. 34.
పసి. దే. వి. 1. పశ్వాదులమీఁదిగాలి. స్వా. 4, ఆ. 41; స్వా. 4, ఆ. 51: చూ, వాయువు; 2. పువ్వులమీఁదిగాలి. భో. 3, ఆ. 176: చూ, వాయువు; వై. వి. 3.=పశు. గోకులము: చూ, పసులము. హరి. ఉ. 8, ఆ. 285; (బ. పసులకు.— హరి. ఉ. 8, ఆ. 260); 4. ఆఁకలి: చూ, బుభుక్ష; 5: చూ, వాసన. 1; విణ. 6. లేఁత: చూ, సుకుమారము.
పసిఁడి. దే. వి. 1. బంగారు. కాశీ. 5, ఆ. 53: చూ, లోహము. 1; 2. ధనము: చూ, విత్తము. 1.
పసిఁడికంటి. దే. వి: చూ, రూ-పయిఁడికంటి.
పసిఁడికంబె. వా. వి.—పై— (రూ-పైఁడికంబె.) [2, స్కం. 51.
పసిఁడికాయ. దే. వి: పాత్తినూలికాయ. భాగ.
పసిఁడిపుట్టముదాల్పు. ద్వ. వి: చూ, విష్ణువు. 1. ఆం. సం. దే. 7. (ఇట్లు పసిఁడివలువదాల్పు.)
పసిఁడిపురుగు. ద్వ. వి. పాత్తినూలికాయపురుగు. మార్క. 2, ఆ. 118: చూ, పురుగు.
పసిఁడిఱేఁడు. దే. వి: చూ, శ్రీదుఁడు.
పసిక. దే. వి. 1. పస: చూ, సారాంశము; వా. 2: చూ, సమృద్ధి; 3: చూ, సామర్థ్యము. 1.
పసిగాఁపు. ద్వ. వి. గోపకుఁడు. పాండు. 2, ఆ. 128: చూ, మహాశూద్రుఁడు.
పసిగొను. దే. అ. క్రి. గాలిపట్టు: పసిపట్టు.
పసితిండి. ద్వ. వి. పులి. అచ్చ. బాల, కాం. 122. చూ, శార్దూలము.
పసిపట్టు. వా. అ. క్రి: చూ, పసిగొను.
పసిపాప. దే. వి. 1. లేఁతబిడ్డ: చూ, శిశువు; విణ. 2. మిక్కిలిలేఁత యైనది. వై. 8, ఆ. 12: చూ, సుకుమారము.
పసిబిడ్డ. వా. వి: చూ, పసిపాప. 1.
పసిమంద. వా. వి. పసులము, ఆవులమంద: చూ, ధేనువు.
పసిమనుపరి. వా. వి: చూ, పసిగాఁపు.
పసిమనుపు. వా. వి. గోరక్షణము: చూ, రక్షణము.
పసిమి. దే. వి. (రూ-పసిమిడి). 1. ఆకుపచ్చన. కళా. 3, ఆ. 83: చూ, వర్ణము. 6; 2. ఎఱుపుమించిన పసుపువన్నె. కళా. 3, ఆ. 204: చూ, వర్ణము. 6; 3. గోరోజనపువన్నె. హరి. ఉ. 7, ఆ. 60: చూ, వర్ణము. 6. [ది: చూ, వర్ణము. 6.
పసిమిడి. దే. విణ. (పసిమి + మిడి) పసిమిగల
పసిమొగ్గ. వా. వి; చూ, పసరుమొగ్గ.
పసిరిక. దే. వి. (పసరు + ఇక) 1. పసరువన్నె: చూ, వర్ణము. 6; 2. పచ్చేపిట్ట: చూ, హారితము. 3; 3. నల్లగటిక*: చూ, హారిత; వా. 4: రూ-పసరిక, కామాల-కామెల. (సం. ప.)—కామల-కామలము; విణ. 5. పసరువన్నెకలది: చూ, వర్ణము. 6.

పసిరికపాము. దే.వి. పచ్చపాము: చూ, సర్పము.
పసిరికపిట్ట. వ్యా. వి: చూ, పసిరిక. 2.
పసిరికమొక్క. వ్యా. వి: చూ, పసరుమొక్క.
పసివాడు. వా.వి: చూ, శిశువు. బాలకాండ మాన.5.
పసుపాడు. వ్యా. అ. క్రి. (పసుపు + ఆడు) పసుపు పూసికొని జలకమాడు: చూ, స్నానమాడు.
పసుపు: చూ, రూ-పసపు. (పసుపు ప్రయోగ మాన్యము. పసుపు ఒటిక కలిసి చెవిలోపో సిన శ్రీముగాబుటస్టడు.)
పసుపుఁపిట్ట. వై. వి: చూ, పసిరికపిట్ట.
పసుపుముద్ద. వ్యా. వి.—వై.—
పసుపుమొల్ల. వై. వి: చూ, పచ్చపూమొగలి.
పసుపులమ్మ. వా. వి: చూ, మహాలక్ష్మి. 3.
పసురము. వై. వి.=పసు: చూ, రూ-పసులము
పసురు. వా. వి: చూ, రూ-పసరు. 2.
పసులకాఁపరి. వా. వి: చూ, పసిగాఁపు.
పసులకొట్టము. వా.వి. పసువులసాల: చూ, సదనము. 1.
పసులదారి. వా. వి: చూ, పశుమార్గము.
పసులపుంత. వా. వి.—వై.—
పసులపోలిగాఁడు. వ్యా. వి. ఏటిదిరింత: చూ, వ్యాఘ్రము.
పసులము. వై. వి.=పసు. గోమహిషజాతి (శాకభక్షకజంతువుల గణము): (రూ-పసురము-పసరము-పసలము), పసి, తొడుకు, తొట్టి: చూ, సౌరభేయి (ధేనువు).
పసులవాఁడు. వ్యా. వి: చూ, పసిగాఁపు.
పసులు. వై. వి. బ.=పసు. గోవులు: చూ, ధేనువు.
పస్తాయించే. దే. అ. క్రి: చూ, పశ్చాత్తాపపడు. [లంకణము.
పస్తిల్లి. వా. వి. (రూ-పస్తు-నిప్పస్తు): చూ,
పస్తు. వై. వి —వై.—
పస్తుండు. వా. అ. క్రి: ఉపవసించే.
పస్తున్నవాఁడు. వా. వి: ఉపోషితుఁడు.
పస్త్యము. దే. వి. (రూ-వస్త్యము - వాస్త్యము - పస్త్రము-అవస్త్యము) ఇల్లు: చూ, సదనము. 1.
పస్సి. వై, వి, విణ: చూ, పయ్య. 1—2.
పళపళ. దే. వి. పళ్ళికొరికించేట యందగు ననుకరణము: చూ, పూహూహూ; వా. 2. లెంపలు వాయించేట, ఎండినఆకులు లోనగునవి విఱుచేట యందగు ధ్వన్యను కరణము: చూ, హూహూహూ.
పళశబ్రాహ్మణులు అం: చూ, మహారాష్ట్రులు. (శీరువాజసనేయ శాఖవారు. బొంబాయి రాజధానియందుఁజూడనగు. ఇతరబ్రాహ్మణులు వీరియాచారముల నిందింతురు) (చూ, బ్రాహ్మణులు).
పళ్ళాలమ్మ. వా. వి: చూ, మహాలక్ష్మి. 3.
పళ్ళిక. వా. వి: చూ, రూ-పల్లిక.
పళ్యము. వై. వి. (రూ-పళ్ళెము-పళ్ళెరము) 1 భోజనపాత్రము. కాశీ. 3, ఆ. 307: చూ, పాత్రము. 6; 2. తాంబాళము: చూ, పాత్రము. 6.
పళ్ళెము. వై. వి.—పై.—
పళ్ళెరము. వై. వి.—పై.—పా. 3, ఆ. 38.

## పా

పాంచజన్యము. సం. వి. అ. పుం. విష్ణుశంఖము: చూ, శంఖము. 1. [వహ్ని. 1.
పాంచజన్యుఁడు. సం. వి. అ. పుం. అగ్ని: చూ,
పాంచాలము. సం. వి. అ. పుం: చూ, దేశము.
పాంచాలి. సం.వి. ఈ. స్త్రీ. 1. పంచమి, ద్రౌపది: చూ, నూన. 1; 2: చూ, పుత్తడి. 2; అం. 3: చూ, రీతులు; వా. 4: చూ, పంచాలి.
పాంచాలిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, పాంచాలి. 2.

పాంచాలుఁడు. సం. వి. అ. పుం. 1. పాంచాల పురుషుఁడు: చూ, పురుషజాతులు; విణ. 2.పాంచాలదేశమునందుఁ బుట్టినవాఁడు.

పాంజేబు. వై. వి. రూ-పాఁజేబు, అందుదాని కాలినగ: చూ, భూషణము. 2.

పాండరము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-పాండురము; విణ.2:చూ, రూ-పాండురము.

పాండవబీడు. వా. మి. వి. రూ-పాడవబీడు-పాడవ. దున్ననినేల: చూ, భూమి. 1.

పాండవాభీలుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

పాండవులు. అం. ధర్మరాజు, అర్జునుఁడు,భీముఁడు, నకులుఁడు, సహదేవుఁడు (వీరియజ్ఞాతవాసమందలి పేర్లు.—(వరుసగా)కంకుభట్టు, బృహన్నల, వలలుఁడు, దామగ్రంథి, తంత్రీపాలుఁడు; (ద్రౌపది=మాలిని)

పాండితి. సం. వి. ఈ. స్త్రీ: రూ-పాండిత్యము.

పాండిత్యము. సం. వి. అ. న.—పై—

పాండిమ. సం. వి. న్. పుం. రూ-పాండిమము. తెలుపు: చూ, వర్ణము. 6.

పాండిమము. సం. వి. అ. పుం.—పై—

పాండీఁడు. వై. వి.=పాండ్యః. పాండ్యదేశపు రాజు: చూ, రాజు. 1.

పాండుకంబళి. సం. వి. న్. పుం. 1. తెల్లనికంబళిచేఁగప్పఁబడిన రథము: చూ, శకటము. 1; విణ. 2. తెల్లకంబళిగలది.

పాండుపృష్ఠుఁడు. సం. విణ. చెడుగుణములు కలవాఁడు.

పాండురము. సం. వి. అ. న. రూ-పాండరము. 1. తెల్ల పులుము: చూ, మండలము. 3; పుం. 2. తెలుపు: చూ, వర్ణము. 6; 3. తెలుపు మించిన పచ్చన: చూ, వర్ణము. 6; 4. తెలుపు పసుపు కలసినరంగు: చూ, వర్ణము. 6; విణ. రూ-పాండరము. 5. తెల్లనిది: చూ, వర్ణము. 6; 6. తెలుపుమించినపచ్చనిది:చూ, వర్ణము. 6.

పాండువు. సం. వి. ఉ. పుం. 1.=పాలుడు. పాండురోగము: చూ, రోగము. 1; 2.పేరీఁదు*: చూ, మధుఖర్జూరిక; 3. తెలుపు: చూ,వర్ణము. 6; 4: చూ, పాండురము. 3; 5: చూ, పాండురము. 4; విణ. 6:చూ, పాండురము. 5; 7: చూ, పాండురము. 6; 8. పాండురాజు. (ఇట్లుపాండుఁడు - పాండువుఁడు): చూ, రాజు. 1.

పాండ్యము. అం. పాండ్యదేశము: చూ, దేశము.

పాందాను. వా. వి: చూ, హడపము. 1.

పాంథుఁడు. సం. వి. అ. పుం. రూ—పథికుఁడు.-తెరువరి: చూ, వాటచారి.

పాంశల. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-పాంశుల.

పాంశలవణము. సం. వి. అ. పుం. ఐరిణము: చూ, లవణము. 1.

పాంశుచందనుఁడు. సం. వి. అ. పుం: చూ, [శివుఁడు.

పాంశుల. సం. వి. ఆ. స్త్రీ. రూ-పాంశల-పాంసుల: చూ, అంకులాఁడి.

పాంశువు. సం. వి. ఉ. పుం. 1. రూ-పాంసువు. దుమ్ము: చూ, రేణువు. 1; 2. ఎరువు: చూ, పిడక.

పాంసనము. సం. వి. అ. న: చూ,పరీవాలనము.

పాంసనుఁడు. సం. విణ. దూషకుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

పాంసుల. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, రూ-పాంశుల; 2. పుడమి: చూ, భూమి. 1.

పాంసువు. సం. వి. ఉ. పుం: చూ, రూ-పాంశువు. 1.

పాఁకు. వా. అ. క్రి: చూ, రూ-ప్రాఁకు.3-4.

పాఁకుడు. దే. వి. రూ-ప్రాఁకుడు. 1: చూ, ప్రాఁకుడు. 1; 2: చూ, ప్రాఁకుడు. 2;

3.నూలిపాఁకుడు: చూ, శైవలము; 4.నీళ్లమీఁదబల్సి పాఁకెడుకూర *: పాఁచి-ప్రాఁచి. (సం. ప).—గుండాలువు, జలమంటపము: (చూ, శైవలము.)

పాఁకులాడు. వా. అ. క్రి: చూ, రూ-ప్రాఁకులాడు.

పాఁకోడు. వా. వి: చూ, పాముక.

పాఁగెము. పై. వి: చూ, సంబంధము. య. 2, ఆ. 106.

పాఁచి. పై. వి. రూ-ప్రాఁచి 1. దంతమలికి: చూ, శమలము; 2. నీటియందుకలిగెడు పచ్చనిమలికి. రూ-ప్రాఁచి: చూ, శైవలము; 3. నీటియందుకలిగెడుపచ్చనితీఁగె*: చూ, శైవలము; విశ. 4. రూ-ప్రాఁచి. ప్రాఁతది: చూ, పురాతనము.

పాఁచితీఁగె. పై. వి. మజ్జిగచిక్కనజేయునొకానొకతీఁగె*: బసర.(సం. ప).-షృష్టి:(చూ, శైవలము)

పాఁజేబు. దే. వి. బ: చూ, రూ-పాంజేబు. "పాఁజేబు పట్టీలు."

పాఁడి దే. వి. 1. పాలు. కాశీ. 3, ఆ. 181: చూ, స్తన్యము; 2. పాలయొక్కవికారము: చూ, స్తన్యము.

పాఁత. పై. వి.=వస్త్ర. రూ-ప్రాఁత. 1. బట్ట: చూ, వస్త్రము; 2. జీర్ణవస్త్రము: చూ, వస్త్రము; విశ. రూ-ప్రాఁత: చూ, పురాతనము.

పాఁతగిలు. పై. అ. క్రి=ప్రాక్తన. (రూ-పాఁతగిల్లు-(పాఁతగిలు-(పాఁతగిల్లు)ప్రాఁతదియగు.

పాఁతగిలు. పై. అ. క్రి.—పై—

పాఁతడము. వా. విశ: చూ, స్థాపితము. 1.

పాఁతఱ. దే. వి. (పాఁతు + అఱ) 1. ధాన్యముంచెడుగొయ్యి: చూ, పంటసాల; 2.నిధి: చూ, లిబ్బి. 2.

పాఁతతీకము. వా. వి. ఎలుక: చూ, సంస్తవము.

పాఁతు. దే. వి. 1. భూమిలోనగువాని లోపల దిగినట్టు పర్వతములోనగువాని క్రిందిభాగము. భాగ. 5, స్కం. 2, ఆ. 11; భార. విరా. 2, ఆ. 19; స. క్రి. 2: చూ, పూడుచు.

పాఁపజేంజెములమేటి. వా. వి: చూ, వినాయకుఁడు. 1. [కము. 1.

పాఁపజేగము. ద్వ. వి. నాగలోకము: చూ, లో

పాఁపజేన్నిగట్టు. ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1.

పాఁపతూపు. దే. వి. వరుణాయుధము: చూ, బాణము. 2.

పాఁపతొడవులవేలుపు. వా. వి: చూ, శివుఁడు.

పాఁపమీను. ద్వ. వి. శృంగి, ఒకానొకఅండు చేఁప: చూ, మత్స్యము. 1.

పాఁపమేపరి. దే. వి. 1. గరుడుండు: చూ, హరివాహనుఁడు; 2. నెమలి: చూ, మయూరము.

పాఁపమేపుడు. దే. వి.—పై.—య. 4, ఆ. 106.

పాఁపర. దే. వి: చిన్నపాఁపర, పిన్నపాఁపర, (సం. ప).—గోతుంబి *.

పాఁపరబుడమ. వా. వి: చూ, శ్రీపర్ణి. *

పాఁపరమ్ము. ద్వ. వి: చూ, పాఁపతూపు.

పాఁపఱేఁడు. దే. వి. నాగుఁబాము: చూ, సర్పము. (సదనము. 1.

పాక. దే. వి. రూ-ప్రాక. సాల: చూ,

పాకకృష్ణము. సం. వి. అ. పుం. కలివి*. (రూ-కృష్ణపాకము- ఫలకృష్ణము-కృష్ణఫలము-ఫలపాకము-పాకఫలము- కృష్ణపాకఫలము-కృష్ణ ఫలపాకము-పాకకృష్ణఫలము-పాకఫలకృష్ణము): చూ, సొమ్మపుష్పఫల.

పాకత్రియము. అం. నారికేళ-కదళీ-ద్రాక్షాపాకములు. (చూ, పాకములు, త్రియము)

పాకనాటిరెడ్లు. వా. వి. ఒకానొకరెడ్డిజాతివారు: చూ, రెడ్డి.

పాకనాడు. దే. వి: చూ, నాడులు.

పాకనాడు. దే.వి. దేశవిశేషము: (చూ, నాడులు)

పాకపుచేలిమిడి. వా. వి. బెల్లపుపాకపు పిండి ముద్ద: చూ, సాదము (1)

పాకము. సం. వి. అ. పుం. 1. పరిపాకము: చూ, పరువు. (5); 2. వంట: చూ, సూపకారము; 3. నర: చూ, పలితము. 1; 4. పిల్ల: చూ, స్త్రీ; 5.=పాఁగు: చూ, శర్కర. 1; అం. 6: చూ, కావ్యస్వరూపము; అం. 7: చూ, పాకములు.

పాకములు. అం. ౧. ద్రాక్షాపాకము (మృదుమధురమై సర్వజనవేద్యమైనది), ౨. నారికేళపాకము (మిగులకఠినమై యభేద్యమైనది), మఱియు 3. కదళీపాకము, ౪. రసాలపాకము అనియు నాలుగు విధములు.

పాకలము. సం. వి. అ. న. 1: చూ, పారిభాష్యము *; పుం. 2. గుఱ్ఱము: చూ, హయము; 3. గజమునకుఁగలుగు పిత్తజ్వరము: చూ, రోగము. 1.

పాకశాసని. సం. వి. ఇ. పుం. ఇంద్రునికొడుకు: చూ, సూనుఁడు. 1.

పాకశాసనుఁడు సం. వి. అ. పుం: చూ, పాకారి.

పాకశాస్త్రము. పా. ఆయుర్వేదమున నీపాకశాస్త్ర మొకభాగము. ఇందు నల భీమపాకములు ప్రసిద్ధములు. (భీమసేనుఁడొకనాఁడు ధర్మజుసభకు వచ్చి పాకశుద్ధినొందిన చౌరు తెచ్చి తావ్రుమనిన నాతఁడు సభాస్థలమని సంశయించిన నాభీమసేనుఁడు కోపించి సభయందాచౌరు పాఱఁబోయ దానిచినుకులచ్చోటి స్తంభములయందును ద్వారములయందును సోఁకి స్తంభాది దారువులు చిగిరించెనట ఇత్యాది): చూ, ఉపవిద్యలు. [సదనము. 1.

పాకస్థానము. సం. వి. అ. న. వంటయిల్లు: చూ,

పాకాన్నము. సం. వి. అ. న.=పాకెన-పాకెన్న. సదస్యపువిందు: చూ, సాదము. (1).

పాకారి. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు: చూ, సవ్యసాచి. [యెత్తెడువాఁడు: పాకీవాఁడు.

పాకి. దే. వి. రూ-పాకీ. మఱుఁగుపెరటికుప్ప

పాకీ. దే. వి.—పై.—

పాకీవాఁడు. దే. వి. 1. —పై.—; వా. 2. నేలపైప్రాఁకెడుశిశువు: చూ, ప్రాఁకెడువాఁడు. 2. (పాఁకువాఁడు అనియు)

పాకుఁడు. వా. వి. బిడ్డ: చూ, శిశువు.

పాకెత. వా. వి. పాకీవానిభార్య: చూ, భార్య.

పాకెన. వై. వి.=పాకాన్న. రూ-పాకెన్న-ప్రాకెన-ప్రాకెన్న: చూ, పాకాన్నము.

పాకెన్న. వై. వి.=—పై.—

పాక్యము. సం. వి. అ. న. 1. ఉట్టుప్పు: చూ, లవణము. 1; పుం. 2. యవక్షారము: చూ, లవణము. 1.

పాక్షికము. సం. విణ. పక్షమునఁగలిగినది.

పాగ. దే. వి. రూ-పాగా. 1. అశ్వశాల: చూ, సదనము. 1; 2: రూ-పాగా, తలకట్టు, తలచుట్టు, తలపాగ. (సం. ప).—ఉష్ణీషము, చోలండుకము-చోలోండుకము. తద్వి.—గుండుపాగకు.— నెట్టియము-నెట్టెము. (మిగతవానికి "చూ, సీసకము. 1."); 3. గుఱ్ఱములవరుస: రూ-పాగా-బాగా. (సం. ప).—అశ్వపంక్తి, అశ్వాతరము (చూ, హయము); 4. గుఱ్ఱములగుంపు: చూ, హయము; వై. వి. బ. 5.=పాదుకా. (రూ-పాగా-పావ-పావా) పావకోళ్లు: చూ, సమ్మాళిగలు.

పాగడ. వా. వి. నూలుపిడి: చూ, సూత్రము. 1.

పాగడము. వై. వి.=పాటకః. రూ-పాడగము-పాడహము. అందుదానికాలినగ: చూ, భూషణము. 2.

పాగా: చూ, రూ-పాగ. (పావకోళ్లకు.—వై. 8, ఆ. 103; అశ్వశాలకు.—కాశీ. 1, ఆ. 35).

పాచ. వై. వి.=పాక. ఘడ (చక్కెర) పాకము: చూ, పక్కెర. 1.

పాచకి. సం. వి. ఈ. స్త్రీ: చూ, వంటలక్క.

పాచకుడు. సం. వి. అ. పుం. 1: చూ, సూపకారుడు; 2. అగ్ని: చూ, వహ్ని. 1.

పాచనము. సం. వి. అ. పుం. 1: చూ, పాచితము; 2. పులుసు: చూ, పుల్లన. 1; 3.=పాచేనము-పాచనము. ప్రాయశ్చి?: చూ, రోగము. 1. [హరీతకి.

పాచని. సం. వి. ఈ. స్త్రీ. కరక*: చూ,

పాచిక. వై. వి. 1.=పాశిక. జూదమాడెడు అక్షసాధ్య: చూ, వ్యవహారము. 4; వా. 2. దాళి: చూ, దాళిక.

పాచితము. వై. వి.=ప్రాయశ్చిత్తము. రూ-ప్రాచితము. దోషనిష్కృతి. పాండు. 5, ఆ. 47: చూ, శిక్ష. 1. [నము. 3.

పాచేనము. వై. వి.=పాచన. జేడి: చూ, పాచ

పాచు. దే. క్రి. (పాయఁజేయు) 1. తొలఁగించు. భార. ఆర. 1, ఆ. 195: చూ, విసర్జించు; 2. చిక్కుడలించు.

పాట్. సం. అవ్య: చూ, సంబోధనార్థకములు.

పాట. దే. వి. 1. సంగీతము: చూ, స్వరము. 2; 2. రీతి. భార. సభా. 1, ఆ. 127. (రూ-పాటి-పాటు-పాళము): చూ, విధము. 1; 3. ఏలము: చూ, వేలము. 4; వై. వి. 4.=పాఠా. అగలుసొంటి*: చూ, విద్ధకర్ణి.

పాటకత్తె. వా. వి. గాణ: చూ, స్త్రీ.

పాటకము. సం. వి. అ. పుం. 1=: చూ, పాగడము; 2.=పట్టియము. పట్టాకత్తి: చూ, రిష్టి. 2; 3. వాద్యము: చూ, స్వరము. 2; 4. నద్యాదితీరము: చూ, రోధస్సు; 5. అక్షాదిచాలనము: చూ, వ్యవహారము. 4; 6. సేనానివేశనము: చూ, శిబిరము; వై. వి. (1)=స్ఫోటకము. రూ-పోటకము-పోడకము, మశూచి: చూ, స్ఫోటకము; వా. (2) తక్కువ, హీనము. "పాటకపుజాతి."

పాటకాఁడు. వా. వి. రూ-పాటరి. 1. గాణ: చూ, సీకారి; 2. వేలముపాడినవాఁడు.

పాటచ్చరయామికన్యాయము. పా. దొంగకును స్త్రీ తిరుగుపని యిచ్చినయెడల వానిదొంగతనము పట్టువాఁడుండరను రీతి. [హారకుఁడు. 1.

పాటచ్చరుఁడు. సం. వి. అ. పుం. దొంగ: చూ,

పాటన. దే. వి. 1. కైసేఁత: చూ, భూషణము. 2; 2. సంస్కారము. స్వా. 3, ఆ. 53: చూ, పాతాళింపు(ఇదివిచార్యము); 3. ఆదరణము: చూ, ముద్దు. [విదారణము. 1.

పాటనము. సం. వి. అ. న. చీల్చుట: చూ,

పాటపాట. దే. విణ. కొంచెము కొంచెము. కళా. 4, ఆ. 89: చూ, స్వల్పము.

పాటపొలము. దే. వి. చిఱువేరు పైరయ్యెడు నేల: చూ, భూమి. 1.

పాటబండి. దే. వి. గాడీ: చూ, శకటము. 1.

పాటము. వై. వి. కెంపులు నాణెముచూచుటకు తగినరాయి: చూ, వెలుఁగు. 3.

పాటరి. వా. వి: చూ, పాటకాఁడు.

పాటఅవళి. వా. వి. సంగీత సప్తస్వర సమూహము: చూ, స్వరము. 2.

పాటల. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-పాటలము. కలిగొట్టు*: చూ, స్థాలి. 2; 2. పాటలగంధి: చూ, స్త్రీ.

పాటలము. సం. వి. ఆ. స్త్రీ, అ. న. 1. కలిగొట్టుపువ్వు: చూ, స్థాలి. 2; అ. పుం. 2. ఎఱ్ఱవడ్లు: చూ, ధాన్యము; 3.=పయ్యా. తెలుపుమించిన యెఱుపు: చూ, వర్ణము. 6; విణ. 4.=పయ్యా. తెలుపు మించిన యెఱుపుగలది: చూ, వర్ణము. 6.

పాటలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ముష్కము*: చూ, మొక్కము; పుం, స్త్రీ: 2.=పాదిరి:* చూ, పాటల.

పాటవము. సం. వి. అ. న. 1. ఆరోగ్యము: చూ, లాఘవము. 2; 2. నైపుణ్యము: చూ, సమర్థనము; 3. శక్తత: చూ, శక్తి. 1; 4. తైక్ష్ణ్యము: చూ, వాడి. 4; వా. 5. కేమము: చూ, వ్రణము. 1.

పాటి. దే. వి. ఏ. 1. సామ్యము. భాగ. 10, స్కం. పూ. 1598: చూ, సమానము. 2; 2. ప్రమాణము. పాండు. 1, ఆ. 148: చూ, శపథము; విణ. 3. సమము: చూ, సపాటము; 4. సామాన్యము. ఉ, హరి. 3, ఆ. 8: చూ, సాధారణము. 2; 5. న్యాయము. భార. విరా. 5, ఆ. 278: చూ, సత్యము. 1; 6. కొలఁదిది. కాశీ. 7, ఆ. 130; వా. వి. 7. రీతి: చూ, విధము. 1.

పాటించు. దే. స. క్రి. 1. ఆదరించు. భార. ఉద్యో. 2, ఆ. 89: చూ, సంబాళించు; 2: చూ, ప్రతీక్షించు; 3: చూ, విమర్శించు; 4: చూ, వహించు; 5: చూ, ప్రాపించు. నై. 1, ఆ. 95.

పాటింపు. వా. విణ: చూ, పాటన. 3.

పాటికంద. వా. వి. ఓరఁగంద*: చూ, సూరణము.

పాటిగొను. దే. స. క్రి: చూ, సరిపెట్టు.

పాటితము. సం. విణ. చీల్పఁబడినది, ఘటితము: చూ, విచ్ఛిన్నము. 3.

పాటినేల. దే. వి. ఊరెత్తుపడిపోయి పాడుపడిన నేల, పాడు: చూ, భూమి. 1.

పాటిరేవు. దే. వి. దిగినడచి దాఁటిపోఁదగిన రేవు: చూ, రేవు. 1.

పాటిలు. నై. అ. క్రి.=ప్రాప్తిః. రూ-పాటిల్లు. కలుగు: చూ, సంభవించు.

పాటిల్లు. నై. అ. క్రి.=—పై—

పాటీనము. నై. వి.=పాఠీన: చూ, పాఠీనము.

పాటీలు. దే. వి. బ. ఆఁడుదాని హస్తభూష: చూ, భూషణము. 2.

పాటు. నై. వి. 1. కష్టము: చూ, శోకము; 2: చూ, విపత్తు; 3: చూ, శ్రమము. హరి. ఉ. 4, ఆ. 98; 4: చూ, విధము. 1; 5. పడుట. కళా. 6, ఆ. 75: చూ, రాలుపు; 6. సముద్రజలోల్బణశమనము; వా. 7. ఉడుకువ: చూ, విరామము.

పాటునఁబడు. నై. అ. క్రి. యథార్థస్థితికివచ్చు.

పాటుపడు. నై. అ. క్రి: చూ, వేసరు. 2.

పాటుమానిసి. నై. వి: చూ, పాట్లమారి.

పాట్లరి. వా. వి. అట్లఁడు: చూ, వ్యాధుఁడు 2.

పాట్లమారి. ద్వ. విణ. మిక్కిలిశ్రమపడు స్వభావముగలవాఁడు: చూ, శ్రద్ధధానుఁడు.

పాఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. చిఱుబొద్ది*: చూ, విద్ధకర్ణి; 2. విసబొద్ది*: చూ, విద్ధకర్ణి.

పాఠకబ్రాహ్మణులు. అం: చూ, కపూరియొ గ్రాహ్మణులు.

పాఠకుఁడు. సం. వి. అ. పుం. వేదపాఠము చేయువాఁడు: అధ్యేత, పాఠి, పఠిత. (తె. ప.) —చదువరి, సంతచెప్పువాఁడు; తద్విశేషములు.—౧. వైదికములుకాని గ్రంథములు చదువువానికి.—అజపుఁడు; ౨. బట్టువానికి.— స్వస్తిముఖుఁడు. బ.(తె. ప).—క్రిక్కులు, చదువరులు, బట్టులు-బట్లు-బట్టువారు, బూతులు, వంది; ౩. అన్యశాఖాపాఠకునకు.— శాఖారండుఁడు (మిగతవానికి "చూ, సంతచెప్పువాఁడు.")

పాఠము. సం. వి. అ. పుం. 1. చదువు (రూ-పఠనము-పఠము-నిపాఠము): చూ, విద్య. 1; 2. వేదపఠనము: చూ, విద్య. 1; 3. బ్రహ్మయజ్ఞము: చూ, యజ్ఞము; 4. ఎచ్చరిక: చూ, హెచ్చరిక.

పాఠశాల. సం. వి. ఆ. స్త్రీ. బడి: చూ, స్కూలు.

పాఠి. సం. వి. న్. పుం. 1: చూ, పాఠకుఁడు; 2: చూ, వహ్నిసంజ్ఞకము*.

పాఠీనము, సం. వి. అ. పుం.=పాఠీనము. సహస్రదంష్ట్రము: చూ, మత్స్యము. 1.

పాఠ్యము. సం. విణ. పఠింపఁదగినది:పఠితవ్యము.

పాడకము. వై. వి.=పాటక: చూ, రూ-పాగడము.

పాడము. వై. వి.=—పై.—

పాడఱు. దే. అ. క్రి. నశించు:చూ, నమయు. 3.

పాడలి. వా. వి. గోడకుక్రిందుగా నిర్మించిన క్షుద్రశాల: చూ, సదనము. 1.

పాడవ. వా. వి. పాండవపీడు: చూ, భూమి. 1.

పాడవపీడు. వా. వి.—పై.— [డము.

పాడవాము. వై. వి.=పాటక: చూ, రూ-పాగ

పాడి. దే. వి. 1. ధర్మము: చూ, పుణ్యము. 1; 2. న్యాయము: చూ, సత్యము. 1; 3: చూ, సమానము. 2; 4: చూ, వ్యవహారము. 3; 5: చూ, స్వభావము. భా. వి.రా. 3, ఆ.42.

పాడింట్లో దీపముఁబెట్టినట్లు. లో. ఉదా.— "పాడింటికినిడిన దీపపశక్తియుఁబోలెన్" (కుచేలోపాఖ్యానము) [డము.

పాడిగము. వై. వి.=పాదాంగద: చూ, పాగ

పాడియాబ్రాహ్మణులు. అం. ఉత్కళులలో నొకతెగవారు. (సామవేదులు. గోభిలసూత్రజ్ఞులు. పౌరోహిత వృత్తిగలవారు. కాలక్రమమున కృష్ణయజుశ్శాఖనవలంబించుచున్నారు): చూ, బ్రాహ్మణులు.

పాడియావు. వై. వి. మిగులపాలిచ్చెడిగోవు: చూ, సౌరభేయి (ధేనువు).

పాడు. దే. వి. 1: చూ, పాటిసేలు; 2. శూన్యగ్రామము: చూ, సీమ. 1 (దేశము); 3. పల్లె:చూ, దేశము; 4. చేటు:చూ, సంస్థ. 3; విణ. 5. చిక్కులేని స్థితిగలది; 6. రిత్త: చూ, శూన్యము. 1; అ. క్రి. 7: పాటపాడు, ఆలపించు. (సం. స).—ఆలాపించు.

పాడునుయ్యి. దే. వి. అంధకూపము: చూ, సరస్సు. 1. [శబ్దము. 2.

పాడుమాట. వా. వి. అశుభవాక్కు: చూ,

పాడుముండ. వా. వి. పాడుపనులు చేసెడు ఆఁడుది: చూ, స్త్రీ.

పాడుపడు. ద్వ. అ. క్రి: చూ, పాడఱు.

పాడువాఱు. ద్వ. అ. క్రి.—పై.—హరి. పూ. 5, ఆ. 32. [డమోపి: చూ, స్త్రీ.

పాడువిధవ. వా. మి. వి. పాడుపనులుచేసెడుముం

పాడువెధవ. వా. మి. వి. తుంటరి: చూ, వ్యాధుఁడు. 2.

పాడుసేయు. వా. స. క్రి: అణుపఱసేయు, కాడుచేయు. (సం. స).—ధ్వంసించు.

పాడె. దే. వి: చూ, శవయానము.

పాడెగట్టు. వా. వి: చూ, వ్యాధుఁడు. 2.

పాడ్యమి. వై. వి.=ప్రతిపత్. ప్రథమా. మొదటితిథి. (ఇది సంస్కృతమనికొందఱు): చూ, ప్రతిపత్తు. [చూ, సురియాళువు.

పాణసి. దే. వి. మాల. హరిశ్చ. 2, ఆ. 174:

పాణి. సం. వి. ఇ. పుం. 1. రూ-పాణము. మణికట్టుమొదలుకొని చాఁచినవ్రేళ్లతోఁగూడిన చేయి: చూ, హస్తము; అం. 2: చూ, ఇంద్రియములు; వై. వి. (1)=పానీయ. ముత్తెపునీరు: చూ, సలిలము.

పాణింధమము. సం. వి. అ. పుం. 1. కొలిమితిత్తి: చూ, భస్త్రి; 2. చీఁకటి: చూ, మేచకము. 1; 3. ఒకానొక వాద్యము: చూ, వీణె.

పాణిగృహీతి. సం. వి. ఈ. స్త్రీ: చూ, భార్య.

పాణిగ్రహణము. సం. వి. అ. న. చేపట్టు:చూ, వివాహము.

పాణిఘుఁడు. సం. వి. అ. పుం. చేతులతో తాళమువేయువాఁడు: పాణివాదుఁడు.

పాణిని. సం. వి. ఇ. పుం. రూ-పానిని. (ఇతఁడు వ్యాకరణసూత్రకర్త. ఇతని చరిత్రము పారాశర్యమను పురాణమున విశేషముగ గలదు): చూ, సన్యాసి. [హణము.

పాణిపీడనము. సం. వి. అ. న: చూ, పాణిగ్ర

పాణిపడము. దే. వి. అమ్ములపొది: చూ, బాణము. 1. [ఘుడు.

పాణివాదుఁడు. సం. వి. అ. పుం: చూ, పాణి

పాణౌకృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, వివాహము.

పాత. సం. విణ. కాచేవాఁడు: చూ, రక్షకుఁడు.

పాతకము. సం. వి. అ. పుం. మహాపాపము: చూ, వృజినము. 1.

పాతకములు. అం. స్వర్ణస్తేయము, సురాపానము, బ్రహ్మహత్య, గురుపత్నీగమనము, ఇవిచేయువారితోడి సహవాసము (5)

పాతనము. అం: చూ, భూక్రియలు.

పాతము. సం. వి. అ. పుం. 1. పతనము: చూ, రాలుపు; 2. రాహుగ్రహము: చూ, రాహువు. 1; విణ. 3. కాపఁబడినది: చూ, రక్షితము; అం. 4: చూ, తారాక్రియలు.

పాతరకత్తె. వా. వి. ఆటకత్తె: చూ, శైలూషి.

పాతరలాడు. ద్వ. అ. క్రి: చూ, నర్తించే. భాగ. 10, స్కం. పూ. 726.

పాతరలు. వై. వి. బ.=పాత్ర. 1: చూ, పాతరకత్తె; 2. ఆట: చూ, వ్యంజకము. 1.

పాతరి. వా. వి: చూ, పాతరకత్తె. అం, భా. ప్ర. 129. [పాత్రణములు.

పాతాళకము. అం: చూ, ప్రస్తాగప్రత్యయ

పాతాళగరుడ. సం. వి. అ. స్త్రీ. దూసరి*: చూ, పత్సాదని.

పాతాళము. సం. వి. అ. న. 1. క్రిందిలోకము: చూ, లోకము. 1; 2. బడబాగ్ని: చూ, వహ్ని. 1; అం. 3: చూ, అధోలోకములు; 4: చూ, లోకములు.

పాతిక. వై. వి. రూ-పాతికె. 1=పాద-పాదిక, కాలు, ఒకటిలో నాలుగవభాగము, 1/4 వంతు; వా. 2. ఇరువది యైదు, నూఱులో నాలుగవభాగము; (ఇట్లు తూనిక, కొలత మానములయందు 1/4 వంతు పాతికఅని గ్రహించవలెను).

పాతికె. వై. వి.= —పై—

పాతివ్రత్యము. సం. వి. అ. న. 1. పతివ్రతాత్వము: ఈలువు; పా. 2. దీనికిఉపమానములు —సీత, అరుంధతి, దమయంతి, సావిత్రి, పార్వతి, సరస్వతి, లక్ష్మి.

పాతు. వై. వి.=పాత. 1. భూస్థాపనము: పాతుట; 2: చూ, లిబ్బి. 2.

పాతుకుఁడు సం. విణ: చూ, పతయాళువు.

పాతుట. వై. వి.=పాత: చూ, పాతు. 1.

పాత్రము. సం. వి. అ. న. 1. నద్యాదులయొక్క —రెండుదరులనడుము: చూ, వంకము. 1; 2. భ్రకుంసాది.- స్త్రీవేషధారియై నటనముచేయు పురుషుఁడు: చూ, భ్రుకుంసుఁడు; 3: చూ, మంత్రి. 1; 4: చూ, యోగ్యము; బ. 5. స్రువము మొదలైనయజ్ఞపాత్రము: చూ, పాత్రము. 6-ర2, (స్రుక్కు. 1); త్రి. 6. భాజనము. (ఇది తెనుఁగున భాజనార్థమునందు కొందఱిచే పాత్రి అని ప్రయోగింపఁబడియున్నది. ఒకచో నర్తకియను నర్థమందు వైకృతముగా ప్రయోగింపఁబడియున్నది " తీవెపాత్రిలకు " (య. 4, ఆ.) (పాత్రము=ఆధేయవస్తువులను రక్షించునది): పాత్రము, భాజనము, స్థాలము, స్థాలిక, హరివాణము. (తె. ప.)—అరివాణము, కంచము, కోర, చాకి, చాకీ, తట్ట, తట్టె, తలియ-తళియ, తళిగ, తెలి-, తెలిగ, తెలియ- తెల, బోనపుట్టిక; పాత్రముల భేదములు.— ౧. అండీకి.—అలంజరము-అలింజరము-అవింజరము- అళింజరము, ఆ, కర్పరము-ఖర్పరము, గోల, గోలకము-గోళకము, నందా, మందామణి, మణికము, లోహకటాహము-హండ-హండా, హండి-హండీ.(తె.ప).-అండా-అండి-అండీ, అనికి,

ఆలాయకము, కంగాళము- గంగాళము, కడవ-కడువ, కప్పెర-కొప్పెర, కళాయి, కాగు, కొప్పెర, గాబు, గోళియము-గోళెము, జేకాసి-జేగిస-జేకిసా- జేకిస, తపెల, తొట్టి, నీరువెూపరి, పళ్ళ, పెద్దబాన, బంపడము-బంపెనము-బంపెలము, బాన; ౨. అటికకు.-(తె.ప)-అటిక-అట్టిక, ఎసల, చట్టి, దాక-దాక, బోగిణి; ౩.కరాటమునకు.-కరండకము-కరండము, ఖ. (తె. ప).—కరడ, కరడటము-కరడడము-కరాటము, గుండి, డబ్బి-డబ్బి, తొపపు-తాప్పు, పక్కెణి-పక్కిణి, పూనె, బరణి-బరిణె; ౪. కల్లుత్రాగెడు గిన్నెకు.—అనుకర్షణము, అనుకర్షము, అనుతర్షణము, అనుతర్షము, గల్వర్కము, చమసము, చషకము, పాత్రి, పిష్టపత్రి, సరకము, సుర. (తె. ప).—కల్లుగిన్నె, కోర, చిప్ప; ౫. కాచపాత్రమునకు. (మాంత్రికునిది) .—(తె. ప).— ఆవిలి; ౬. కొమ్ముచెంబునకు.—జారీ-ఝారి.(తె.ప) —జారీ; ౭. కొయ్యతోఁజేసిన నీటిపాత్రమునకు.—అమ్మణి; ౮. గంధపుకుడుకకు.—(తె. ప).—కుడుక, గంధపుకుడుక; ౯. గంపవంటి పాత్రమునకు.—(తె. ప).—గుండిగ, తొట్టి; ౧౦. గరగకు.—ఘటము. (తె. ప).—గరగ-గరిగె; ౧౧. గరిఁటెకు.-(కట్టగరిఁటె).—తెండువు-తెడువు-తెడ్డువు. (తె. ప).—కొయ్యతెడ్డు, తెడ్డు-త్రెడ్డు, చేట్టువ-చేట్టువము, పొన్నకట్టు; (ఇనుపగరిఁటె).—కంబి-కంభి, కరిత్రము, కాష్ఠ, ఖజ, ఖజపము, ఖజము, ఖజాక, దర్వి. (తె. ప).—గంటె-గరిఁటె-గఱిఁటె, చేట్టువము; (మిక్కిలిచిన్నగరిఁటె).—ఖజపము, దర్వి.(తె.ప.) —మిళ్లి; (చిల్లులుగరిఁటె)—(తె. ప.)-చేట్టము, ఒత్తెడ; ౧౨. గళ్ళాకు.-(తె. ప).— గరగడ, గల్లా, గళాసు;

౧౩. గాజుగిన్నెకు(చిన్నమూతిగలనిడుపాటి కాచపాత్రము).— కటఖాదకము, కాచపాత్రము, కాచభాజనము, కున్నసము, కున్నారము, కుహనము. (తె.ప.)—కుప్పి-కుప్పియ-కుప్పె, కోవి, గాజుగిన్నె, పిడత-పిడుత, బుడిగ- బుడ్డి- బుడ్డిగ, బోడిగ; ౧౪. గిండిచెంబునకు.—ఆలుక, ఆలువు-ఆలూవు, ఆళు, కనకాలుక, కరక, కర్కరి-కర్కరిక, కర్కరి, గలంతిక-గళంతిక, చషకము, పాత్రి, భృంగారము, (తె. ప).—కలంత, కైతట్ట, గరిగ-గరిగె, గరిగెపిడత, గలఁతియ, గిండి, గిండిచెంబు, చిన్నపిడత, జారీ, వేసలు; ౧౫. గిన్నెకు.—(గిన్నె.)—కోశము-కోషము, కోశిక, గల్వర్కము, చషకము, హరివాణము. (తె. ప).-అరివాణము, కోర గిన్నె, చిప్ప, డబ్బర- దబ్బర- దబ్బర; తద్వి.—ఉగ్గుచిప్పకు.— గుండకము.(తె).-గుండక, పాదడ, పాలడ; బిచ్చగానిగిన్నెకు.-అక్షయపాత్రము, కటాహము, కమతము, కర్పరము-ఖర్పరము, కోశిక-కోషిక, భవనాసి, భాజనము.(తె.ప).-కడవ, కడుప, కప్పెర-కొప్పెర, చిప్ప; చిన్నగిన్నెకు.-(తె.ప).— పనాగులోవి; ౧౬. చుల్లకిఅనుపాత్రమునకు.-చుల్లకి; ౧౭. చెంబునకు.-(తె.ప)-చీ(చే)ముంత, చెంబు, తంబుగ, సగ్గెడ; ౧౮. జలపాత్రమునకు.-కర్కరికము, గడ్డుకము-గడ్డూకము.(తె.ప).-నీటిచెంబు; ౧౯. జాజాలపాలికకు.-, పాలిక. (తె.)-జాజాలపాలిక, పాలిక, పాలియ, ౨౦. జొడ్డవెలవంటిపాత్రమునకు.- నంద.(తె.ప).-ముంత; ౨౧. తాంబూలపాత్రమునకు.-తాంబాళము;(తె.ప).-కంపె-కుంపె, కుప్పియ-కుప్పె, జాలవల్లిక, తబుకు, పళ్యము-పళ్లెము-పళ్లెరము; (చూ, పాడపము 1); ౨౨. తైలాదిపాకపాత్రమునకు.-కటాహము, కర్షరము, కలశము, కుండము, పుటము, గుండకము, ఘటము, నిపము.

ప).—కడవ-కడువ, కుండ, నీరుమోపరి; ౨౩.దీపపాత్రమునకు.- కౌశిక,చక్రవాటము, మల్లము.(తె.ప).-కుంది-కుందియన- కుందెన, పమిదె-ప్రమిద-ప్రమిదె-ప్రమ్మిద; ౨౪.దొప్పకు.-(తె.ప).—గూడ, డొప్ప-దొప్పు, దొన్నియ-దొన్నె,పొట.(సం.ప).-పుటము, పుటి ; ౨౫. సీరుతోడెడు పాత్రమునకు.-(తె.ప).—చేద, బొక్కెన;౨౬. పంచపాత్రమునకు.—పంచపాత్రము;౨౭. పంచపాత్రములసమూహమునకు.— పంచపాత్రము; ౨౮. పచనపాత్రమునకు.— (తె. ప).—తపెల-తపేలా, పంటి- పనటి- పరటి, బానసము, లోపి, సెసల; ౨౯. పలుగకముల పాత్రములకు.. అయోముఖము, ఆవపనము, కడత్రము, కఠినము, ప్రతలాల్పభాండము, భాజనము; ౩౦. పరిమళద్రవ్యము లుంచే పాత్రమునకు.— (తె. ప).— పంకిణి; ౩౧. పళ్ళెమునకు.— కందువు.(తె.ప).-కంచేము, తబుకు, నగ, పళ్యము-పళ్ళెము-పళ్లెరము; ౩౨. పానపాత్రమునకు.—కాంస్యము, కుళపము, కోషము, కౌశిక, గల్వర్కము,చపకము,సానపాత్రము, పానభాజనము. (తె.ప).-కాసండీ;౩౩.పాలచెంబునకు.-గవి, తుంబ,దోహని,నిపానము,నిలింప,పార,పారి, రోహిణి. (తె. ప).—ఈడుముంత, గుత్త, పాలతప్పేల, పాలచెంబు, బుగ్గ; ౩౪. పింగాణి చిప్పకు.—(తె. ప).—కుప్పి-కుప్పియ-కుప్పె, పింగాణి, పింగాణిచిప్ప; ౩౫.పీకదానుకు.- ఆచామనకము,కటకోలము, కలాచి, చర్వితపాత్రము, నభము, నిష్ఠీవనపాత్రము, పట్టకము, పతద్గ్రహము, పాలము, పూగపీఠము, ప్రతిగ్రహము, ప్రోంతము. (తె. ప).—కళాంజి-కాళంజి-కాళాంజి, కళాసిక, తమ్మతనుకు, తమ్మపడిగ-తమ్మపడిగము, తనుకు, పడిక-పడికము, పడిగ-పడిగము, పీకదాను; ౩౬. పురోడాశపాత్రమునకు.-ఇడ; ౩౭. పుష్పాదులుంచెడు కరండమునకు— (చూ, సజ్జె. 1.); ౩౮. పెనమునకు.— అగ్నిష్ఠము, కందువు, స్వేదని. (తె. ప).—కంచే, పెనము; ౩౯. బూరెల మూకుడుకు.—బుచీషము-బుజీషము-ఋచీషము,ఖల్లిక,పిష్టపచనము.(తె.ప). —బాణలి,బూరెలమూకుడు-బూర్లమూకుడు,వం. బైరాగులజోలెకు.—కక్షపాల. (తె. ప.)—కకపాల- కక్కపాల-కైపాల; ౪౦. మంగలమునకు.—అంబరీషము, కందువు, భ్రాష్టము. (తె. ప).—కంచేకంటు, బాణలి, బొరుసు, మంగలము, మండ, వేపుడు, వేపుడుచేట్టి; ౪౨. మందు మర్దించేగిన్నెకు.—ఖల్లము(తె. ప).—కలువము-కల్వము: (చూ,రాయి);౪౩. మట్టి కంచేమునకు.—(తె. ప).—దడ్డెము, బట్లి-బట్లె, మల్ల, సాద, సానిక; ౪౪. మాదిగ వాడు కొ్రవ్వుంచెడు పాత్రమునకు.-(తె. ప).—కొమ్మ; ౪౫. ముడుపులు చెల్లించే డిబ్బి.— (తె. ప).—డబ్బ- డబ్బి- డిబ్బి; ౪౬. మూకుడుకు.—ఉదంచనము, కూర్మపృష్ఠకము, వర్ధమానకము, వర్ధమానము,శరావము. (తె. ప).—దబ్బడము, దబ్బు, దబ్బడు, దిబ్బడము, పలక, మూకుడు, సిబ్బి; (ఇత్తడి మూకుడు).—(తె. ప).—సిబ్బి; (చిల్లులుగల మూకుడు).— (తె. ప.)—జల్లిమూకుడు; ౪౭. యజ్ఞపాత్రవిశేషము.—ఉపభృత్తు, గ్రహము, చమనము-చమసి, జుహువు, ధ్రువ, సాత్రము-ప్రణీత, శమ్య,స్రుక్కు-స్రువము; ౪౮. రాగిపాత్రమునకు.—కిట్టాలము; ౪౯. రాగి లోనగు బిందెకు.—ప్రఘుణము (తె. ప).—బిందియ-బిందె; ౫౦. లోహదళమునకు.— (తె. ప.)—తగటు-తగడు, దళము, రేకు-రేవు; ౫౧. లోహపాత్రమునకు.— ఖరపాత్రము

ఖర్పోంపము, లోహపాత్రము, లోహిక; 22. వంటికకుగనిపాత్రమునకు.— (తె. ప).—బి. అంటులు-అంట్లు; 23. సన్యాసులపాత్రమునకు.— కరకంభము, కమండలువు, కరకము, కుండి, కమండ్ము, వైత్యాముఖము. (తె. ప).— కమండలము, జోరీ, బుడిపి-బుడ్డి, బుడ్డి-బుడ్డిగ, బోలె; 24. హుక్కాకు నిప్పుపెట్టుకొనెడు పాత్రము.(తె. ప).—చిల్లము (ఇందు వ్రాయఁబడినవానిలోఁగొన్ని మట్టితోఁజేయఁబడిన వైనను పాత్రములని వాడఁబడుటచే నిందువ్రాయఁబడియె: చూ, భాండము. 3.) (మిగతవానికి "చూ, హరివాణము.")

పాత్రిలాడు. ద్వి. అ క్రి. చూ, రూ-పాతరలాడు. రుక్మి. 3, ఆ. 96.

పాత్రిలు. అం. వేషధారులు. [సజ్జనుఁడు.

పాత్రుఁడు. సం విశే. యోగ్యుఁడు; చూ,

పాత్రేసమ్మితన్యాయము. పా. భోజనసమయమునకుసిద్ధపడువారుపనికుపయోగించేరనుకీతి.

పాథస్సు. సం. వి. స్. న. 1. జలము: చూ, సలిలము; 2. అన్నము: చూ, సాదము. (1)

పాథేయము. సం. వి. అ. న. అన్నము బియ్యముఁలోనగుదారిబత్తెము. "స్వర్గపాథేయము": చూ, సంబళము.

పాథోధి. సం. వి. ఇ. పుం: చూ, సముద్రము.

పాథోనిధి. సం. వి. ఇ. పుం.—పై.—

పాదకటకము. సం. వి. అ. పుం. అందియ: చూ, భూషణము. 2. [ద్వి. 67.

పాదకి. వా. వి: చూ, బానిస. అం, పదా.

పాదకృచ్ఛ్రము. పా: చూ, అర్ధకృచ్ఛ్రము.

పాదక్రియలు. అం. అడుగులు అడవలు గంతులు అనియును విశేషముగానైన కుప్పిలు పేరెపులు ఆల్లీలు మొగ్గలు మెఱుములు అనియును మొదలుగ వాడఁబడుచున్నవి:(చూ, ఉద్ధతము, వ్యంజకము).

పాదగ్రహణము. సం. వి. అ. న. అభివాదనము: చూ, హణిగలు. [నడ-కాల్నడ.

పాదచారము. సం. వి. అ. న: (తె.ప).—కాలి

పాదచారి. సం. వి. న్. పుం. 1. కాలిబంటు: చూ, భటుఁడు. 1; విశే. 2. నడచిపోవువాఁడు; అం. 3: చూ, గతివిశేషములు.

పాదచ్ఛాయలు. పా. మనుష్యుఁడు సూర్యునకెదురుగ నిలబడి తర్జనివేల్రు చెవియందుంచుకొని యదితననీడలో గుర్తుపెట్టుకొని అచ్చోటికి తాను నిలుచుండియున్న పాదముతోఁగూడ కలిపి కొలిచిన నెన్నియడుగులగునో అవి పాదచ్ఛాయలగును.(చూ, అహఃప్రమాణము). [చూ, శూద్రుఁడు.

పాదజుఁడు. సం. వి. అ. పుం. అడుగుపుట్టువు:

పాదట్టు. దే. వి. (పాదు + తట్టు) రూ-పాదొట్టు. వాసములకుఁబట్టెడుబూసి: బూసి.

పాదతలము. సం. వి. అ. పుం. 1: చూ, అరకాలు; పా. 2. దీనికి ఉపమానములు.— మెట్టదామర, చెంగలువలు, కెంపులు, పగడములు, చిగుళ్లు మొ.

పాదతలములు. అం. 1: చూ, లక్షణాంగములు. (పురుషుని అఱకాళ్లు —ఎఱ్ఱఁదామరలఁబోలె రక్తిమయు, మృదుత్వముగలిగి చెమటలేకయున్న నైశ్వర్యప్రదము. చేటలవలెనుండి చెమటగలిగి వేళ్లసందులుగలిగి తెల్లనైయున్న దారిద్ర్య దుఃఖము లనుభవించును.); 2: చూ, స్త్రీ లక్షణాంగములు. (ఆఁడుదాని అఱకాళ్లు.—తామరపువ్వులఁబోలి రక్తవర్ణములైన రాజపత్నియగు. అంతయు భూమినంటిన అష్టపుత్రసంపదనొంది మగనికి సంతసమొసంగును. ఛిద్రములైన ప్రవ్రజితయగు. కుఱుచలైన పతిదుఃఖితయగు. గుంటలు చెమటయు లేకున్న సుఖవతియగు. అరగుడులైన దరిద్రురాలగు.)

పాదతలరేఖలు. అం: చూ, లక్షణాంగములు. (ధ్వజ, వజ్రి, అంకుశ, ఛత్రి, శంఖ,పద్మ, కలశ, హల, మత్స్య, కుండలము మొదలగు రేఖలున్న శ్రీపతియును, భూపతియును అగును. రేఖలు రక్తవర్ణములైలోఁతుగనున్న శుభప్రదము.)

పాదనఖములు. అం. 1: చూ, లక్షణాంగములు. (పురుషుని కాలిగోళ్లు.— రక్తతామ్రివర్ణములైన రాజగును.); 2: చూ, స్త్రీలక్షణాంగములు (ఆడుఁదానికాలిగోళ్లు.— రక్తవర్ణములైన భాగ్యవతియగు. ఊర్ధ్వముఖములైన దాసియగు.)

పాదనివారణము. అం: చూ, విన్నాణములు.

పాదప. సం. వి. ఆ. స్త్రీ. పావకోళ్ళు: చూ, పాదుక.

పాదపము. సం. వి. అ. పుం. 1. చెట్టు: చూ, వృక్షము; 2. కాళ్ళుంచుకొనెడు పీట:చూ, సింహాసనము.

పాదపవృత్తము. పా: చూ, వృత్తము. 1.

పాదపుపారువు. అం: చూ, ఉపవీతములు.

పాదపరిమాణము. సం. వి. అ. పుం. (తె. ప.)- అడుగు-అడ్గు. (చూ, హజ్జ.)

పాదబంధనము. సం. వి. అ. న. ఆవుగేదెలోన గునది: చూ, సౌరభేయి (ధేనువు.)

పాదము. సం. వి. అ. పుం. 1.=పాదు. రూ-పదము: చూ, హజ్జ; 2. కిరణము: చూ, హాయనము. 2; 3: చూ, వేరు. 1; 4. పద్యమునందలి యొకచరణము: చూ, వృత్తము. 1; 5.=పాతిక-పావు.పాదిక. 1/4వ వంతు; 6. కొండతటితిప్ప, ప్రత్యంతపర్వతము: చూ,హిమాలయము(పర్వతము);అం.7:చూ, ఇంద్రియములు, [స్థలములు.

పాదములు. అం. (అడుగులు): చూ, కళలుండు

పాదయమకము. అం: చూ, యమకము.

పాదరక్ష. సం. వి. ఆ. స్త్రీ. (పాదమును రక్షించునది) పాదుక: చూ, సమ్మాళిగలు.

పాదరసము. వై. వి.=పారద: చూ, సూతము. (శుద్ధి.—కఅదూపము, ఇటికపొడుము, పెరుఁగు, బెల్లము, పసుపు వీటితో విడివిడిగా నూఱి గుడ్డలో వడపోయుటయేశుద్ధి. ఇంగిలీకములోనుండి తీసిన పాదరసము విడిగా శుద్ధులుచేసినదానికంటె శ్రేష్ఠము).

పాదరి. వై. వి.=పాటలి: చూ, రూ-పాదిరి*.

పాదరేఖలు. అం: చూ, స్త్రీలక్షణాంగములు. (వజ్రి, చక్రి, పద్మ, ధ్వజ, స్వస్తిక, వర్ధమాన, తోరణ, మకరరేఖలున్న రాజపత్నియగు. అంకుశ, కుండల, మాలికాది రేఖలున్న భాగ్యవంతులగు రాజోలకు తల్లియగును.)

పాదలి. వై. వి. 1.=—పై—; 2. ఓరపాక: చూ, సదనము. 1; విశ. 3: చూ, హీనుఁడు.

పాదవల్మీకము. సం. వి. అ. న. బోదకాలు: చూ, హజ్జ.

పాదసరము. సం. వి. అ. పుం: చూ, పాంజేబు.

పాదసేవకుఁడు. సం.వి.అ.పుం: చూ, సేవకుఁడు.

పాదస్ఫోటము. సం. వి. అ. పుం. కాళ్లుపగుల్లువాఱెడు కుష్ఠభేదము: చూ, విపాదిక.

పాదాంగదము. సం. వి. అ. న.=పాడిగము: చూ, పాదకటకము.

పాదాంగుళములు. అం. 1: చూ, లక్షణాంగములు. (పురుషుని కాలివ్రేళ్లు.—పొడుగులై సమములై నునుపులై అసితములైన సుఖియగు. వ్రేళ్లకొనలు సమమై వంకరలేకున్న రాజగు. నరములుగనిపించుచు శుష్కములై కుటిలములై విరళములైన దుఃఖియగు. బొటనవ్రేలు విస్తారమైన దుఃఖియగు. రెండవ వ్రేలు బొట్టనవ్రేలుకన్న నధికమైన స్త్రీ సంభోగియగు. మూఁడవవ్రేలధికమైన భార్యకు హానియగు. నాలవవ్రేలు హ్రస్వమైన

పరస్త్రీలోలుఁడగు. ఇవియు దీర్ఘమైనవిశాల భోగములుగలుగు. చిటికెనవ్రేలు హ్రస్వమై సన్నమైన భోగియగు. బొటనవ్రేలు రెండవమూఁడవ వ్రేళ్లకు సమములైన యుత్తముఁడగు. చిటికెనవ్రేలు పొడవై వ్రేళ్లైన ములకుచేరకుండేనైన దాసత్వమునొందును); 2: చూ, స్త్రీలక్షణాంగములు. (అడుఁగాలి కాలివ్రేళ్లు — పెసరకాయలవలెనున్న భాగ్యవతియగు. మృదువులైన సుఖవతియగు. విరళములైన దాసియగు. రెండవవ్రేలు బొటనవ్రేలికన్నఁ బొడవైన విధవయో జారయోనగు. మూఁడవవ్రేలు పొడవైయున్న దుఃఖితురాలును దౌర్భాగ్యురాలును కృపణురాలును అగును. నాలుగవవ్రేలు కుఱుచయైన కలహప్రియయగు. ఇది యెత్తుగనున్న విధవయు దరిద్రురాలును అగును. చిటికెనవ్రేలు భూమినంటకున్న విధవయో జారయో అసౌఖ్యురాలును అగు. నాలుగవవ్రేలును చిటికెనవ్రేలును భూమినంటకున్న జారిణియగు.)

పాదాంట్రిపురుగు. దే. వి: రూ-పాదాండ్రి-పాదొట్టుపురుగు: చూ, సాలెపురుగు.

పాదాండ్రి. దే. వి. —పై— [హజ్జె.

పాదాగ్రము. సం. వి. అ. న. మీఁగాలు: చూ,

పాదాతము. సం. వి. అ. న. పదాతులసమూహము: చూ, భటుఁడు. 1. [భటుఁడు. 1.

పాదాతికుఁడు. సం. వి. అ. పుం. పదాతి: చూ,

పాదాపవిద్ధకము. అం: చూ, కరణములు.

పాదావర్తి. అం: చూ, అనుభావర్తములు.

పాది. దే. వి. 1. ఏఱుదాఁటించుసాధనము: చూ, హోడము; 2. కక్కెర కోఁజో కారుకోడి పూరేడు లోనగు పెంపుడుపిట్టలను పైకివిడిచి పిట్టలనుపట్టెడు ఒకానొకవేఁట: పాదివేఁట, పారివేఁట: (చూ, వేఁట); నై.వి. 3.=పావ. కుదురు: చూ, రూ-పాదు.

పాదిక. సం. వి. ఆ. స్త్రీ. 1. చిన్నకంబము: చూ, స్తంభము. 1; 2.=పాతిక: చూ, పాదము. 5; విశే. 3. నాలుగవది.

పాదిగువ్వ. దే. వి. పాదివేఁటకుపయుక్తమైన పెంపుడుపిట్ట: చూ, శకుంతి (పక్షి).

పాదిరి. నై. వి.=పాటలి. (రూ-పాదరి-పాదిలి), కలిగొట్టు*: చూ, స్థాలి. 2.

పాదిలి. నై. వి.=—పై.— [21.

పాదివేఁట. దే. వి: చూ, ప్రౌఢ. 2. యు. 2, ఆ.

పాదు. నై. వి. 1.=పావ. (రూ-పాది.) కుదురు. కళా. 4, ఆ. 78: చూ, విల్లము; 2.=పాద. క్రింది. భాగ. 5, స్కం. 2, ఆ. 120: చూ, దిగువాటు; 3. నిలుకడ: చూ, స్థితి. 3.

పాదుక. సం. వి. ఆ. స్త్రీ. 1. (రూ-పాదప-పాదువు) పావకోళ్లు: చూ, సమ్మాళిగలు; అం. 2: చూ, ఆవర్తరూసములు.

పాదుకము. సం. వి. అ. న. ముచ్చె: చూ, సమ్మాళిగలు.

పాదుకాంతాభిషేకము. అం: చూ, అభిషేకములు.

పాదుకృతుఁడు. సం. వి. అ. పుం. రూ-పాదూకృతుఁడు: చూ, మాదిగ.

పాదుకొను. ద్వ. అ. క్రి. 1: చూ, స్థిరపడు; 2: చూ, మట్టుపడు. అని. 2, ఆ. 139; ప్రే. 3. పాదుకొలుపు.

పాదునిలుచు. ద్వ. అ. క్రి: చూ, పాదుకొను. 2. హరి. ఉ. 6, ఆ. 157.

పాదువు. సం. వి. ఉ. ఊ. స్త్రీ. 1: చూ, పాదుక. 1; 2: చూ, పాదుకము.

పాదుసా. నై. వి. (రూ-పాదుసాహి-పాదుషా): చూ, రాజు. 1.

పాదుసాహి. నై. వి.—పై.—

పాదుషా. నై.వి.—పై.—(పాదుక).

పాదూకృతుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-పాదుకృతుఁడు.

పాదూనాహుఁడు. సం.వి.అ.పుం. పాదకోశ్లను, చెప్పులను తెచ్చెడువాఁడు: చూ, మాదిగ.

పాదొట్టు. దే. వి: చూ, రూ-పాదట్టు.

పాదొట్టుపురుగు. ద్వి. వి: చూ, పాదాంట్రి పురుగు. [మేఘము. 1.

పాథోదకము. సం. వి. అ. పుం. మబ్బు: చూ,

పాథోధి. సం. వి. ఇ. పుం:చూ,రూ-పాథోధి.

పాథోనిధి. సం. వి. ఇ. పుం.—పై.—

పాద్యము. సం. విశే. 1. పాదముకొఱకైనది (జలాదికలు); అం.2: చూ, ఉపచారములు.

పానకము. సం. వి. అ. పుం. 1. బెల్లము, యాలకులగింజెలు, మిరియములకుండ మున్నగునవికలిపిన పానీయము: చూ, సలిలము; దే. వి. (1) ఫలరసము. పంచ. నా. 1, ఆ. 321; అచ్చ. అ, కాం. 105: చూ, రసము. 13; (2) పాదు: చూ, బెల్లము.

పానగోష్ఠిక. సం. వి. ఆ. స్త్రీ. కల్లుత్రాగెడు చోటు (లేక) ఇల్లు. చూ, సదనము. 1.

పానపాత్రము. సం. వి. అ. పుం. 1. కల్లుత్రాగెడుగిన్నె: చూ, పాత్రము. 6; 2. నీరు త్రాగెడుగిన్నె: చూ, పాత్రము. 6.

పానము. సం. వి. అ. న. 1. త్రాగుడు: చూ, నరకము. 3; 2. త్రాగెడుగిన్నె: చూ, పాత్రము. 6; 3: చూ, రక్షణము; అం. 4: చూ, కామజంబులు: వై. వి. (1)=:లింగపీఠము. (తె. ప).—జలేరి, పానవట్టము; (2)=పాణిము: చూ, పాణిము. 6.

పానలు. దే. వి. బ: చూ, సంశయము.

పానవట్టము. దే. వి: చూ, పానము (1).

పానసము. వా. వి. రూ-బానసము: చూ, సదనము. 1. [సుషవి. 1.

పానసి. సం. వి. ఈ. స్త్రీ. అఁగాఁకర*:చూ,

పానసీఁడు. వా. వి: చూ, పాచకుఁడు. 1.

పానారము. దే. వి. పండుపోఁక: చూ, పోఁక.

పానిని. సం. వి. ఇ. పుం: చూ, రూ-పాణిని.

పానీయము. సం. వి. అ. న. 1. నీరు: చూ, సలిలము; విశే. 2. త్రాగఁదగినది: చూ, స్వాదితము; 3: చూ, రక్షితము.

పానీయవల్లి. సం. వి. ఈ. స్త్రీ. ఆకాతీఁగె*: చూ, సుషవికాఫల.

పానీయశాలిక. సం. వి. ఆ. స్త్రీ. చలిపందిలి: చూ, సదనము. 1.

పానుపు. దే. వి. రూ-పాన్పు. 1.పడక: చూ, శయ్య. 1; 2: చూ, మంచము; 3. పఱపు. అని. 3, ఆ. 12: చూ, శయ్య. 1.

పాన్పు. దే. వి.—పై.—

పాప. దే. వి. 1. రూ-పాపఁడు. భార. ఆర. 7, ఆ. 187: చూ, శిశువు; 2. ఆబ: చూ, లోచనము.

పాపంపుమొన. అం: చూ, మొనలు.

పాపఁడు. దే. వి. రూ-పాప. 1. బాలుఁడు. భార. విరా. 5, ఆ. 284: చూ, శిశువు; 2.పురుషశిశువు. భాగ. 10, స్కం. పూ. 115: చూ, శిశువు. [చూ,విద్ధకర్ణి.

పాపచేలి. సం. వి. ఈ. స్త్రీ. అగలుసొంటి *:

పాపట. దే. వి. 1. కేశవీథి. (ఇదిపాయుధాతు కృదంతము: చూ, నేస. 3; వై. వి. 2:చూ, వృకధూమకము *. [బొట్టు. 1.

పాపటచేలు. ద్వి. వి. లాలాటిక: చూ,

పాపటపడ్డ. వా. వి. పైరుమీఁద దున్నెడుసాధనమునకు వేసిన యడ్డుకఱ్ఱ.

పాపటపుగుజ్జెలు. వా. వి. బ. పాపటపడ్డకుఁ బండ్లవలె వేసిన మేకులులోనగునవి.

పాపటపునొసలు. వా. వి. బ. పాపటపడ్డకువేసి కాఁడికిఁగట్టినవి.

పాపటప్రపాన్నులు. వా. వి. బ. పాపటపు గుజ్జెలకువేయుపాన్నులు.

పాపటబొట్టు. వ్యా. వి. 1: చూ, పాపటచేరు; 2: చూ, భూషణము. 2.

పాపటము. దే. వి. గొర్రెపైపయిఁపగాపనుపోవ దుస్సెడుపనిముట్టు. రూ-పాపనము. గుంటక-గుంటుగు, దింపు-దిగ్గింపు: చూ, హలము.

పాటపప్రచ్చు. దే. సక్రి. (పాపటనోవఁజేయు) జారవిడిచి తొలఁగించు. రామా. 8, ఆ.165: చూ, పాయపడు. 1.

పాపటవోవు. దే. అ. క్రి.—హై.—

పాపదశకము. అం. అసత్యోక్తి, దోషారోప ణోక్తి, కఠినోక్తి, నిష్ఫలోక్తి, చౌర్యకర ణము, దుష్కార్యకరణము, దుష్కార్యాపేక్ష, పరభార్యాపేక్ష, పరద్రవ్యాపేక్ష, జీవ హింస. (10). [ము).

పాపది. వా వి. పాముది: ఆహేయము. (చూ, సర్ప

పాపనము. దే. వి: చూ, రూ-పాపటము.

పాపము. సం. వి. అ. న. రూ-పాప్మము. 1.= పాత్రివ. దుష్కృతము: చూ, వృజినము. 1; 2: చూ, దయ. "పాపము వానికాలువిఱిగె [illegible] విణ. 3. దుష్కృతముగలది.

పాపరహితుఁడు. సం. విణ: అనఘుఁడు.

పాపలగనుతావు. ద్వ. వి: చూ, భగము. 12. సాం. మా. 19. [చూ, వ్యాధుఁడు. 2.

పాపాత్ముఁడు. సం. వి. న్. పుం. పాపాలముద్ద;

పాపాయపరపీడనమ్. లో. పెరవారిని బాధిం చుట పాపముకొఱకు. "పా । పాయ పర పీడన" మ్మను । న్యాయమ్మున " (కుచేలో పాఖ్యానము)

పాపాలముద్ద. మి. వి: చూ, పాపాత్ముఁడు.

పాపాసు. వై.వి.=పాదపోష: చూ, సమ్మాళిగలు.

పాపి. సం. విణ.=పావి. (న్. ఈ. న్.) 1: చూ, పాపాలముద్ద; 2: చూ, వ్యాధుఁడు. 2.

పాపిష్ఠుఁడు. సం. విణ. మిక్కిలిపాపి: చూ, పాపి.-

పాపు. దే. సక్రి. 1. పాయఁజేయు; 2: దును-ముచ్చు. జై. 8, ఆ. 174.

పాపుఁడు. సం. విణ. 1: చూ, పాపి. 1—2; 3: చూ, హింసకుఁడు; 4: చూ, హీనుఁడు.

పాపోసు. వై. వి.=పాదపోష: చూ, రూ-పా పాసు. [పాపము-

పాప్మము. సం. వి. న్. పుం, విణ: చూ, రూ-

పామ. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-పామము-

పామనుఁడు. సం. విణ. గజ్జికలవాఁడు, కచ్ఛు రుఁడు: చూ, వ్యాధితుఁడు. [వ్రణము-

పామము. సం. వి. న్. పుం, న. గజ్జి: చూ,

పామరుఁడు. సం. విణ. 1: చూ, మూర్ఖుఁడు; 2: చూ, హీనుఁడు; 3: చూ, గోండుఁడు. 1-

పాము. దే. వి. 1: చూ, సర్పము; 2. కష్టము: చూ, శోకము; స. క్రి. 3. రూ-పాత్రిము: చూ, రుద్దు. 1.

పాముచేూపు. వా. వి. ఖు: చూ, సర్పము.

పాముది. దే. వి: చూ, రూ-పావది. [ఫల-

పాముదొండ. ద్వ. వి. నాగదొండ*: చూ, రక్త-

పాముమేత. వా. వి: చూ, వాయువు.

పాములనారిగాఁడు దే. వి: చూ, పక్షి.

పాములబిడారు. వా. వి: చూ, వల్మీకము-

పాములమేతరి. వా. వి: చూ, హరివాహనుఁడు.

పాములవాఁడు. దే. వి: చూ, వ్యాళగ్రాహి. కాశీ. 2, ఆ. 87. [మేతరి-

పాములవేఁటకాఁడు. వా. వి: చూ, పాముల-

పాయ. దే. వి. 1. చీలిక. స్వా. 3, ఆ. 38: చూ, శకలము. 4; 2. ఖండము: చూ, శక లము. 4; 3. చర్మములోనగుకాని ఖండము-హరిశ్చ. 4, ఆ. 213: చూ, శకలము. 4; 4. ఒకనదిలోనుండి చీలిటిన పాయది: చూ, స్వర్ణది (నది); 5: మునుము-మున్న.

పాయఁబోఁలు. దే. అ. క్రి: చూ, పాయు. 3. పాండు. 3, ఆ. 22.

పాయకట్టు. దే. వి. ఒకముఖ్యగ్రామముతోఁ జేరిన యుపగ్రామముల సమూహము, జనపదము: చూ, సీమ. 1 (దేశము).

పాయకారి. దే. వి. భాగపరికారము భూస్వాతంత్ర్యములేని రైతు: చూ, రైతు.

పాయకానా. వా. వి: చూ, మఱుఁగుదొడ్డి.

పాయగిలు. దే. అ. క్రి.(రూ-పాయగిల్లు.తొలఁగు. నై. 3, ఆ. 83: చూ, విరియు. 5.

పాయగిల్లు. దే. అ. క్రి.—పై.—

పాయగొమ్మ. దే. వి. పంగ. ఉ, హరి. 5, ఆ. 56: చూ, శాఖ. 1.

పాయపోసు. వై. వి.=: చూ, రూ-పాపోసు.

పాయము. వై. వి.=ప్రాయ. 1. ఈడు. పర. 2, ఆ. 49: చూ, వయస్సు. 1; 2. యౌవనము: చూ, వయస్సు. 1; 3. జీవితకాలము: ఈడు. [భూషణము. 2.

పాయవట్టము. వై. వి.=పాదపట్ట, అందె: చూ,

పాయవడు. ద్వి. అ. క్రి. 1. తొలఁగు. హరి. ఉ. 4, ఆ. 33: చూ, విరియు. 5; 2. చీలు: చూ, విదారించు; 3. దారివిడిచితొలఁగు. హరి. పూ. 9, ఆ.78: చూ, పాపటపుచ్చు, పాపటవోవు; 4: చూ, వెలివడు.

పాయవాఱు. వే. అ. క్రి: చూ, పాయవడు.1. భార. విరా. 5, ఆ. 61.

పాయసము. సం. వి. అ. న. 1=పాసెము: చూ, పరమాన్నము; పుం. 2. సరళ ద్రవము: చూ, రాజార్హము.

పాయి. సం. విశే. (స్. ఈ. స్.) 1: చూ, త్రాగుఁబోతు; వై.వి. (1)=పయస్. పాలు: చూ, స్తన్యము.

పాయికానా. వా. వి: చూ, రూ-పాయకానా.

పాయిదా. వా. వి: చూ, వృద్ధి. 4.

పాయు. దే. అ. క్రి. 1: చూ, పాయవడు. 1; 2. చిక్కుడలు; 3. చూ,ముద్దకట్టు; 4: చూ, వేఱుపడు; స. క్రి. 5: చూ, విసర్జించు.

పాయువు. సం. వి. ఉ. పుం. 1: చూ, ముడ్డి; అం. 2: చూ, ఇంద్రియములు.

పాయ్యము. సం. వి. అ. న. 1. త్రాసు-మూరతూములలోనగుమానము: చూ,వర్జ; 2. నీరు: చూ, సలిలము; విశే. 3. నిందింపఁదగినది: చూ,హీనము. 2.

పార. దే. వి. రూ-పా ఆ: చూ, ముద్గరము.

పారంగతుఁడు. సం. విశే. దరిఁజేరనివాఁడు: పారగుఁడు.

పారంపరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పారంపర్యము. వై. 1, ఆ. 56.

పారంపర్యము. సం. వి. అ. న. రూ-పారంపరి. 1. కులక్రమము. (పుం.గురుక్రమముఅనికొందఱు. అనుస్యూతము అనికొందఱు): చూ, ఐతిహ్యము; 2. పరంపరాభావము.

పారఁజూచు. వా. స. క్రి. తప్పకనుజూచు.

పారఁగుఁడు సం. విశే: చూ, పారంగతుఁడు.

పారడ. ద్వి. వి. ఉగ్గుచిప్ప: చూ,పాత్రము.6.

పారణ. సం. వి. ఆ. స్త్రీ. రూ-పారణము. 1.ఉపవాసముండి మఱునాఁడు చేయుభోజనము: చూ, సాపాటు; పుం.2:చూ, మేఘము. 1;వా.3. పార్వణము: చూ,పిండము.4.

పారణము. సం. వి. అ. న.—పై—

పారతంత్ర్యము. సం. వి.అ.న. పరాధీనత:అజ్ఞ.

పారతము. సం. వి. అ. పుం.=పాదరసము: చూ, సూతము.

పారత్రికము. సం. విశే. పరలోకసంబంధమైనది: ఆముత్రికము, ఆముష్మికము, పారలౌకికము. [లేము.

పారదము. సం. వి. అ. పుం: చూ, రూ-పార

పారదారికుఁడు. సం. వి. అ. పుం. పరదార రతుఁడు. [2: చూ, వాటవారి.

పారదేశికుఁడు. సం. విశ. 1. అన్యదేశస్థుఁడు;

పారమార్థికుఁడు. సం. విశ. 1. పరమార్థబుద్ధికల వాఁడు; 2: చూ, శ్రేష్ఠుఁడు.

పారమేశ్వరము. అం: చూ, ఆగమములు.

పారమేష్ఠ్యరాజ్యము. పా. మోక్షరాజ్యము.

పారము. సం. వి. అ. న. 1. ఆవలిదరి: చూ, రోధస్సు; 2: చూ, సమీపము. 1; 3.=పాళము. కొలఁది; అం. 4. మల్లబంధవిశేషము: చూ, మల్లశాస్త్రము.

పారలౌకికము. సం. వి. అ. న. 1: చూ, పాయసము. 1; విశ. 2: చూ, పారత్రికము.

పారవతము. సం. వి. అ. పుం.=: చూ, రూ-పారావతము. 1.

పారవము. సం. వి. అ. పుం. 1.=పారువాయి-పావురాయి. : చూ, రూ-పారావతము. 1; వై. వి. (1).=పారావతము: చూ, పారవము. 1.

పారవశ్యము. సం. వి. అ. న. 1: చూ, విస్మృతి; పా. 2: చూ, ఆశ్వాహృదయ పరిజ్ఞానము.

పారవి. అం: చూ, మధ్యమగ్రామగత మూర్ఛనలు. [చూ, బాణము. 1.

పారశవము. సం. వి. అ. పుం. ఒకఆయుధము:

పారశవుఁడు. సం. వి. అ. పుం. శూద్రవనితయందు బ్రాహ్మణునివలనఁ బుట్టినవాఁడు: చూ, సూనుఁడు. 1.

పారశీకము. సం. వి. అ. పుం.=పారసి. 1.(రూ-పారసికము-పారసీకము): చూ, దేశము; 2. పారశీకదేశపుగుఱ్ఱము: చూ, హయము.

పారశ్వథికుఁడు. సం. వి. అ. పుం. రూ-పారశ్వథుఁడు: చూ, యాష్టీకుఁడు.

పారశ్వథుఁడు. సం. వి. అ. పుం.—పై.—

పారసి. వై. వి. 1: చూ, స్వర్ణకారుఁడు; 2.=పారశీక. పారశీకదేశభాష: చూ, భాష. 1; విశ. 3. పారశీకదేశమునందుఁగలిగినది. స్వా. 4, ఆ. 28. [పారశీకము.

పారసికము. సం. వి. అ. పుం: చూ, రూ-

పారసీకము. సం. వి. అ. పుం.—పై.—

పారస్త్రైణేయుఁడు. సం. వి. అ. పుం. పరస్త్రీవలనఁబుట్టినకొడుకు: చూ, సూనుఁడు. 1.

పారా. వా. వి. రూ—పహరా: చూ, రక్షణము.

పారాణి. దే. వి. 1. కుంకుమలోనగువానితో పాదములకుఁజేసెడు అలంకారము: చూ, భూషణము. 2; వా. వి. 2. పసుపుసున్నము కలిపిన వస్తువు. (పుండ్లుమాన్పును).

పారాణించే. దే. స. క్రి. పారాణిపాదములకు అలంకరించే: చూ, సింగారించే.

పారాపతము. సం. వి. అ. పుం.=: చూ, రూ-పారావతము. 1.

పారాయణము. సం. వి. అ. న. 1. అంతయు: చూ, రూ_పరాయణము; 2. అంతయుచేదువుట, 3. పారమునుపొందుట.

పారావతము. సం. వి. అ. పుం. 1.=పారువాయి-పావురాయి. (రూ-పారవతము-పారవము): చూ, సురటీ; 2. కోఁతితుమికి *: చూ, న్యాగ్రోధకము; 3. విశాలముఖముగలబాణము: చూ, బాణము. 1; అం. 4: చూ, భావదూషితములు.

పారావతాంఘ్రి. సం. వి. ఇ. స్త్రీ: చూ, మానేరు*.

పారావతాంశ. అం. ఏగ్రహంబునకైనను షోడశవర్గు చేయఁగా ఆఱువర్గంబులు స్వవర్గంబులు వచ్చెనేనిఁ బారావతాంశయగును.

పారావారము. సం. వి. అ. న. 1. ఈవలావలి దరులు: చూ, రోధస్సు; పుం. 2. (రూ_పరావరము-పారవారము-పారాపారము): చూ, సముద్రము.

పారాశరి. సం. వి. ఇ. పుం. 1. వ్యాసముని: చూ, సన్యాసి; క్షే. 2. ముని: చూ, సన్యాసి.

పారాశర్యబ్రాహ్మణులు. అం: చూ, ఘూర్జర బ్రాహ్మణులు. (యజుర్వేదులు. పరాశర ఋషినిఁబట్టిపేరిదికీనామముకలిగినది. జాస్పారు-క్షత్రియవాడలలో గానంబడియెదరు )

పారాశర్యము. అం: చూ, ఉపపురాణములు.

పారి. సం. వి. ఈ. స్త్రీ. 1. గిండి: చూ, పాత్రము. 6; 2. ఈడుముంత: చూ, పాత్రము. 6; 3.=శారి. ఏనుఁగుకాలి గొలుసు: చూ, శృంఖలము. 2; 4: (తె. ప).—మల్లచిప్ప; 5. నీరుపప్రిబ్బ*: చూ, విదులము; దే. వి. (1) తడవ. ఉ,రా. 3,ఆ. 54:చూ, వెండియు; (2) మన్ను: చూ, భూమి. 1.

పారిక. దే. వి: చూ, బానిస.

పారికాంక్షి. సం. వి. న్. పుం. 1. ముని: చూ, సన్న్యాసి; 2. తపస్వి: చూ, సన్న్యాసి;3. కృఛ్ర చాంద్రాయణాదివ్రతశీలుఁడు.

పారికాఁపు. దే. వి: చూ, పరిచరుఁడు.

పారిజాతకము. సం. వి. అ. పుం. 1.=పారిభద్ర*: చూ, నూత్క్మదారువు. (దీనిలో "నిక్టాన్టిన్ "అనేప్రాముఖ్య పదార్థముకలదు. దీనిపసరు విరేచనకారి. జ్వరహారము); 2:చూ, వేలుపుఁజెట్టు; అం.3. ఒకదేవవృక్షము. (దేవవృక్షములు.—మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరిచందనము) (5)

పారిజాతము. సం. వి. అ. పుం.—పై.—

పారిజాతములు. సం.వి.అ.పుం.బ:చూ,ధాన్యము.

పారిజాతాంశ. అం. ఏగ్రహమునకైనను షోడశవర్గుచేయఁగా రెండువర్గంబులు స్వవర్గంబులు వచ్చెనేనిఁ బారిజాతాంశయగును.

పారిణి. సం. వి. ఈ. స్త్రీ. పచ్చేయిరుగుడు*: చూ, శింశుప.

పారితథ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. జెడబిల్ల:చూ, భూషణము. 2; 2. సిగపువ్వు: చూ, భూషణము. 2.

పారితోషికము. సం. వి. అ.న:చూ,స్వర్ణము.3.

పారిపార్శ్వకుఁడు. అం. సూత్రధారుని ప్రక్కనెయుండి యతఁడుచెప్పెడుసర్వాంశములను బరిష్కరించువాఁడు. ఇతనికే మారీషుఁడని పేరు. (దండుఁడు, పింగళుఁడు, పారిపార్శ్వకుఁడు ఈ ముగ్గురును నామాంతర ధారులై సూర్యునకుఁబరిచర్యసేయు నిందాదులు 18 మందిలోఁగ్రముముగముఖులై యున్నారు.)

పారిప్లవము. సం. విణ. చలించునది: చూ, లోలము.

పారిభద్రము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-పారిజాతకము*; 2: చూ, వేము *.

పారిభావ్యము. సం. వి. అ. న. చెంగల్వకోష్టు*: చూ, వాలుకము.

పారియాత్రికము. సం. వి. అ. పుం. భారతవర్షమునందలికులపర్వతము: చూ,పర్వతము.

పారియాత్రము. సం. వి. అ. పుం.—పై.—

పారివాఁడు. దే. వి: చూ, పారికాఁపు.

పారివేఁట. వా. వి: చూ, పాది. 2.

పారిషదుఁడు. సం. వి. అ. పుం. రూ-పారిషత్తు. శివభటుఁడు. (ప్రమథగణమునందలి చండికేశ్వరాది): చూ, ప్రమథుఁడు.

పారిహారికుఁడు. సం. విణ. పరిహారము చేయువాఁడు.

పారిహార్యము. సం. వి. అ. పుం. 1. సూడిగము: చూ, భూషణము. 2; 2. కపటము: చూ, వ్యాజము. 1; 3: చూ, రూ-పరిహార్యము; విణ. 4. పరిహారము చేయఁదగినది: చూ, హీనము. 3.

పారీంద్రము. సం. వి. అ. పుం:చూ, సింహము.

పారీక(ఖ)త్తు. వా. వి: చూ, విభాగపత్రము.

పారీణుఁడు. సం. విణ. పారముముట్టినవాఁడు.

పారు. దే. అ. క్రి: చూ, రూ-పాఱు.

పారుకాడు. దే. అ. క్రి: చూ, పాఱు.1.

పారుడు. దే. వి. పాసనము: చూ, రోగము. 1.

పారుపత్తెకాఁడు. దే. విశే. దొరతనమువారికి య్యవలసిన ధనమును ప్రజలవలనరాఁబట్టెడి అధికారి. (తిరుపతిమున్నగుదేవస్థానములలో వాడుక. ఇతరచోట్ల దేవస్థానపుతహశ్శీలుదారం డురు.): చూ, స్వామి. 3.

పారుపత్తెదారు. దే. విశే. —పై—

పారుపత్తెము. దే. వి. రూ-పార్పత్తెము. దేవుని కిని దొరతనమువారికిని ఇయ్యవలసినధనమును ప్రజలవలనరాఁబట్టెడి అధికారము: చూ, రపము. 1.

పారువ. దే. వి. జాడ. ఉ, రా. 6, ఆ. 73: చూ, సూచన. 1.

పారువచూచే. వా. స. క్రి. చక్కఁగాఁజూచు: చూ, వీక్షించే.

పారువము. పై. వి.=పారావత. సా. 2, ఆ. 65: చూ, సురటీ.

పారువాయి. పై. వి. బ.=—పై—

పారువేఁట. వా. వి. ఉత్సవవిగ్రహాదులనువేఁటకు తీసికొనిపోవుట.

పారుష్యము. సం. వి. అ. న. రూ-పౌరుషము. 1: చూ, పరుషము. 1; 2. పరుసఁదనపు మాట: చూ, శబ్దము. 2.

పారె (లె) డుబండ్లకెదురుగాఁగాళ్ళు జోతురా? లో. "పారెడుబండ్లకెదురు, కాళ్లు సాతురె యోజెట్టికాన వినుము." (కువలయాశ్వచరిత్ర).

పారేవతము. సం. వి. అ.న.ఒకానొకఎత్తుకిత్తలి*: చూ, శర్కరాంకము.

పార్ఘటము. సం. వి. అ. న: చూ, భస్మము.

పార్తెంచే. దే. అ. క్రి. రూ-పాటుతెంచే. 1. పరుగెత్తివచ్చే; 2: చూ, వెళ్లిగొను.

పార్థక్యము. సం. వి. అ. న: చూ, వేఱుపాటు. 1.

పార్థివ. అం: చూ, సంవత్సరములు. (నిఘంటుకర్త కోటర్కీ శ్యామల కామశాస్త్రి జననము.—పార్థివ సం॥ర అధిక జ్యేష్ఠ బ ౯ ఆదివారము రాత్రి ౧౦ గడియలకు విశాఖానక్షత్రము శిరోవీథినిదాఁటిఅనూరాధరాస్తియుండఁగా రేవతీనక్షత్ర ప్రథమచరణ మకరలగ్నమందు జననము. బుధమహాదశా శేషము. సం 15-నె4-రో 13-గ౯).

పార్థివము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము: చూ, హయము; విశే. 2. పృథివీసంబంధమైనది: చూ, భూమి. 1.

పార్థివుఁడు. సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు; 2: చూ, రాజు. 1.

పార్థుఁడు. సం. వి. అ. పుం.—పై.—

పార్పత్తెము. దే. వి: చూ, రూ-పారుపత్తెము.

పార్పోతు. వా. వి: చూ, వెలిపరి.

పార్వణము. సం. వి. అ. పుం. 1. పార్వణమను మృగము: చూ, మృగము. 1; పుం. న. 2. పిండప్రదానము, పారణ-పారణము: చూ, పిండము. 4; విశే. 3. పర్వతసంబంధమైనది: చూ, హిమాలయము.

పార్వతి. సం. వి. ఈ. స్త్రీ. 1.(పర్వతమునకుఁ గూఁతురు): అ, అంబ, అంబిక, అగజాత, అదితి, అనంత, అపర, అపరాజిత, అపర్ణ, ఆర్య, ఇంద్రాక్షి, ఈ, ఈశాని, ఈశి, ఈశ్వర, ఈశ్వరి, ఈశ్వరేశ్వరి, ఉమ, బుద్ధి, ఏకపాటల, ఏకానంశ, ఐంద్రి, కథ, కపాలిని, కమల, కర్బరి-కర్బురి, కర్వరి, కల్యాణి, కాత్యాయని, కార్తికేయప్రసువు, కాలంజరి, కాలరాత్రి, కాలి-కాళి, కాలిక, కిరాతి, కుజ, కుమారసువు, కుమారి, కుష్మాండి, కృష్ణపింగళ, కేటభ-కైటభ-కైటభి, కోటరి, కోటవి-కొట్టవి, కౌమారి, కౌశికి-కౌషికి, క్షమ, క్షీరసాగరసుత, క్షేమ, గంగ, గణనాయిక, గిరిక, గిరిజ, గిరిసుత, గృహప్రసువు, గోమిని, గోల, గౌతమి, గౌరి, చండముండ-చండముండి, చండాలిక, చండి, చండిక, చర్చ, చర్చిక, చర్మముండ, చా

ణ్డిక (చాండిక),జయ, జయంతి, తామసి, ద క్షకన్య, దక్షజ,దర్దుర,దాక్షాయణి,దుర్గ,దుర్గి, దృషద్వతి, దేవి, ధేనుక, నందపుత్రి,నారా యణి, పింగ, ప్రభ, బర్హిర్ధ్వజి, బాభ్రవి, భవాని, భార్గవి, భ్రామరి, మంగళ, మాత, మాతృక, మారి, మృడాని, మేనకాత్మజ, యమస్వస, యమున, యాదవి, రుద్రాణి, లంబ, వారాలిక, వృషాకపాయి, శక్తి, శ ర్వాణి, శివ, శాంభవి, శివదూతి, శిఖరవా సిని, శూలన్యక్కు, శైలేయి, షష్ఠి, సతి, సర్వమంగళ, సర్వార్థానుసాధిని, సింహధరి, సినీవాలి,సో,హిండి, హైమవతి.(అవ్య).— అంతి. (తె. ప).—అమ్మిక, కతిచేడియ, కల్యాలజోరదారి, కొండచూలి, కొండరా చూలి, గట్టుపట్టి, గట్టురాచూలి-గట్రి చూలి, గయిరమ్మ- గవరమ్మ- గైరమ్మ, గవురు-గౌరు, చేండి-చెండి, జేగముతల్లి, దుగ్గ-దుగ్గి, మలయమ్మ, ముక్కంటివెలఁది, లచ్చినెచ్చెలి, వలిమలకూఁతురు, వెనకయ్య తల్లి, వేల్పుఁటేటిసవతి, సత్తి, సామితల్లి, సామిసామేను చేకొన్నచేన,సింగమునెక్కు దంట; తద్వి.— ౧. కాళికి.-కాలి-కాళి, కాలిక-కాళిక. (తె. ప).—దుగ్గ, సత్తి; ౨. పార్వతిదూతకు.—జ్వాలాజిహ్వుఁడు. (ఇందు "క్షీరసాగరసుత" పొరపాటున పడి నది. రద్దుచేయవలెను) (మిగతవానికి "చూ, హైమవతి"); 2. ద్రౌపది: చూ ,నూన. 1; 3. ఒకగోపిక: చూ, మహాశూద్రి; 4. అం దుగు*: చూ, సల్లకి; 5. పాలకూర *: చూ, సుమంగళ; అం. 6: చూ, వేసరషాడవజభా షలు; 7: చూ, శాస్త్రప్రవర్తకులు.

పార్వతీనందనుఁడు. సం. వి. అ. పుం. కుమార స్వామి: చూ, స్కందుఁడు.

పార్వతీయము. సం. వి. అ. పుం. 1. పొద్దు తిరుగుడు*:చూ, సూర్యావర్తిని; 2. ఏఱు జోజి*: చూ, సుభిక్షు; 3. కొండగోగు*: చూ,మృదు్రుమము;విశే. 4.పర్వతమునందుఁ బుట్టినది: చూ, హిమాలయము. (పర్వతము)

పార్వతీలోచనము. అం: చూ, జన్యతాళములు.

పార్వము. వై. వి.=: చూ, రూ-పారువము.

పార్శ్వక్రాంత. అం:-చూ, ఆకాశచారులు.

పార్శ్వక్రాంతము. అం: చూ, కరణములు.

పార్శ్వక్రియలు. అం: సమున్నతము, నతము, ప్రసారితము,వినివర్తితము, అపసృతము.(5)

పార్శ్వగతము. అం, 1: చూ, దృష్టిక్రియలు; 2: చూ, హస్తప్రచారములు.

పార్శ్వజానువు. అం: చూ, కరణములు.

పార్శ్వతలము. అం: చూ, హస్తప్రచారములు.

పార్శ్వతోముఖము. అం.—పై—

పార్శ్వనికుట్టనము. అం: చూ, కరణములు.

పార్శ్వభాగము. అం: చూ, పక్షభాగము.

పార్శ్వమండలము. అం: చూ, నృత్తహస్తములు.

పార్శ్వము. సం. వి. అ. న. 1. పర్శువులసమూ హము; పుం. 2.=పంచే (ఎముకలచేతపూర్ణ మై యుండునది. చేంక క్రిందిభాగము): కచ్ఛము, పక్షము. (తె. ప).—అంక, అం చేం, ఇడుపు, ఇరుగు-ఇరువు, ఇత్తియలు, ఓర, కడ-కెడ, కెలఁకు, కెడను- కెలను, కెలవు- కెళవు, కోపు, కోన, చేక్కి-చేక్కి య, చాయ,చెంప,చెరఁగు-చెఱఁగు, చేయి, తట్టు, దెస, నిట్ట, పక్క-ప్రక్క, పక్కి య-పక్కె, పట్టియ-పట్టె, పఱగడ, పొరు గు-పొర్గు-పొరువు, బగి-బగులు, బరి , బరి వాగె, మయి-మెయి-మై-మే-మేను, లెంప, వయిపు-వైపు, వలను, సంగడి, సూరెలు; తద్వి.— ౧. ఏనుఁగుకటుమరలకు.— కుంజ ము; ౨. కంటికింద మొదలుకొని చెక్కిళ్ల పార్శ్వమునకు.—కుంజము; ౩. గుమ్మముప్ర క్కకు.— (తె. ప). -ఈడుపు - ఈడ్పు; ౪. చెక్కిలిక్రిందిభాగమునకు.—ఋగి;౫. చె

క్రిందిభాగమునకు.—హనువు; ఎ. శిరః పార్శ్వమునకు.—అక్షము, కటము, కణము, కణతము. (తె. ప).—కడఁత-కణఁత, కడక. (సంగతమునకు "చూ, సూకెలు"); వి. 3: చూ, సమీపము. 1; అం. 4: చూ, తాడితాంగములు.

పార్శ్వములు. అం. 1: చూ, స్త్రీలక్షణాంగములు. (ఎండియున్న మూఁడుచేమ్మెను); 2: చూ, నాట్యోపయోగాంగములు (అంగము. 9).

పార్శ్వవేష్టితము. అం: చూ, ఉద్భిశకరణబంధములు.

పార్శ్వసంఘటితము. అం. —పై.—

పార్శ్వశక్తి. అం: చూ, అకుశావర్తములు.

పార్శ్వోన్నత. అం: చూ, అశ్వసంచారమార్గములు

పార్ష్ణి. సం. వి. ఇ. స్త్రీ. 1. వేఁడుబెత్తిన యాఁడుది: చూ, స్త్రీ; పుం, న. 2: చూ, మడమ; 3. దండువెనుక: చూ, వెనుక. 1; 4: చూ, వెనుక. 1.

పార్ష్ణిగ్రాహసారుఁడు. అం: చూ, ద్వాదశరాజమండలము(దండెత్తిపోవురాజునకు వెనుక దిక్కునందు శత్రువు): పార్ష్ణిగ్రాహుఁడు.

పార్ష్ణిగ్రాహుఁడు. అం.—పై—

పార్ష్ణిత్రి. సం. వి. ఆ. స్త్రీ. అటికాలువ్రేఁగాలు మడమను మూసికొనియుండెడు ముక్కు: చూ, సమ్మాళిగలు.

పార్ష్ణిత్రము. సం. వి. అ. న. మూఁడిటనుండి రక్షించెడుసేన: చూ, సేన. 1.

పార్ష్ణిపార్శ్వగతము. అం: చూ, ఏకవింశతిస్థానకములు.

పార్ష్ణియుద్ధము. అం: చూ, యుద్ధము.

పార్ష్ణివిద్ధము. అం: చూ, ఏకవింశతిస్థానకములు.

పార్ష్ణులు. అం: (మడమలు) 1: చూ, లక్షణాంగములు. (పురుషుని మడమలు సమములై రక్తవర్ణములైనచో నుత్తముఁడగు); 2: చూ, స్త్రీలక్షణాంగములు. (స్త్రీ మడమలు మట్టిసండ్లవలె పగడపుచాయగలిగిన పుణ్యవతియగు.)

పాఱ. దే. వి: చూ, రూ-పార.

పాఱఁజూచు. వా. స. క్రి. దృష్టించిచూచు. విజ. 1, ఆ. 95: చూ, వీక్షించు.

పాఱఁదోలు. వా. స. క్రి. తఱుము: చూ, వెంబడించు.

పాఱఁబోఁక. వా. వి: చూ, పాఱఁబోఁత.

పాఱఁబోఁత. వా. వి.—పై—

పాఱఁబోయు. దే. స. క్రి: కుమ్మరించు.

పాఱమ్మ. ద్వ. వి. (పాఱ + అమ్మ) (రూ-పాఱవాతమ్మ-పాఱవాతియమ్మ): చూ, బాణము. 1.

పాఱవాతమ్మ. ద్వ. వి.—పై— ఆం, భా. ద్వి. 213.

పాఱవాతియమ్మ. ద్వ. వి.—పై.— అచ్చ. సుం, కాం. 121.

పాఱవేయు. దే. స. క్రి. 1. విసరివేయు: పాఱవైచు; 2. వదలవిడుచు: పాఱవైచు.

పాఱవైచు. దే. స. క్రి.—పై— స్వా. 2, ఆ. 17.

పాఱాడు. దే. అ. క్రి. (రూ-పారు-పారాడు-పారుకాడు) 1. పరుగెత్తు. భాగ. 7, స్కం. 99: చూ, వెళ్లు. 1; 2: చూ, వెల్లిగొను; 3. పానము చేయు: చూ, విష్ఠించు; 4: చూ, వ్యాపించు. ఉ, హరి. 3, ఆ. 58; (ఇది కొన్ని క్రియలకు స్వార్థమందును, కొన్నిటికి ఇంచుక్త్వార్థమందును, మఱికొన్నిటికి ఆరంభార్థమందును అనుప్రయుక్తమగుచున్నది. విరియఁబాఱు, తెల్లవాఱు, పండఁబాఱు మొ.)

పాఱుఁడు. నై. వి.=విప్ర: చూ, స్వస్తిముఖుఁడు. 1.

పాఱుటక్క. ద్వ. వి. (పాఱుఁడు + అక్క) 1. బాఁపనది: చూ, స్త్రీ; 2. బ్రాహ్మణుని భార్య: చూ, భార్య.

పాఱుటసుర. మి. వి. బ్రహ్మరాక్షసుఁడు: చూ, రాక్షసుఁడు. 1. (రాక్షసి)

పాఱుటాకులు. దే. వి. బ. మునులుకట్టుకొనెడు ఆకులు. య. 1, ఆ. 120.

పాఱుడు. దే. వి: చూ, పఱత.

పాఱుత. దే. వి: చూ, పాఱుటక్క.

పాఱుతెంచు. దే.అ.క్రి:చూ, రూ-పార్తెంచు

పాఱునీరు.వా.వి.ప్రవాహజలము:చూ,సలిలము.

పాఱుపోఁగు. దే. వి. దూరదూరముగా పోయు నూలిపోఁగు: చూ, సూత్రము. 1.

పాఱులకెకిమీఁడు. వా. వి: చూ, బ్రహ్మ. 1.

పాఱువాఁడు. దే. వి: చూ,స్వస్తిముఖుఁడు. 1. భార. ఆర. 4, ఆ. 342. [సంబరము.

పాఱువేఁట. దే. వి. దేవోత్సవము: చూ,

పాల. దే. వి. 1: చూ, సుమంగళి *; వై. వి. 2: చూ, పాలగుమ్మి; 3.=పాటల: చూ, వర్ణము. 6; 4.=పాటల. కలిగొట్టు *: చూ, స్థాలి 2; విశే. 5. శ్వేతము: చూ, వర్ణము. 6. (ఇది పాలుధాతుకృదంతము).

పాలంక్య. సం. వి. ఆ. స్త్రీ. రూ-పాలుక్య. కుందురువు: చూ, రాజార్హము.

పాలకడలల్లుఁడు. ద్వ. వి: చూ, విష్ణువు. 1.

పాలకడలి. ద్వ. వి. క్షీరాబ్ధి: చూ, సముద్రము.

పాలకడలివెన్న. ద్వ. వి: చూ, హిమాంశువు.

పాలకన్నులు. దే. వి. బ: చూ, ధాన్యము.

పాలకము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగుపిత్త జ్వరము: చూ, హస్తి; 2: చూ, త్రిదోష పజము; 3: చూ, రక్షణము.

పాలకాకి. వా. వి. 1. తెల్లకాకి: చూ, వాయసము. 1; 2. ఒకానొకపిట్ట: చూ, పక్షి.

పాలకాయ. దే. వి:చూ, భక్ష్యము.

పాలకావడి చెక్కలు. వా. వి. బ:చూ, గొల్లకావడి చెక్కలు.

పాలకి. వై. వి.=పల్యంకికా. (రూ-పాలంకీ-పల్లకి-పల్లకీ-పల్లక్కి-పాల్కి) వై. 7, ఆ. 145: చూ, సవారి.

పాలకీ. వై. వి.=:చూ, రూ-పాలకి.

పాలంకీబొంగు సొక్క.ద్వ.వి.ముఘ:చూ,రిక్క.1.

పాలకుండ. వై. వి. పాలుకాచెడు కడవ:చూ, భాండము. 3.

పాలకుప్ప. ద్వ.వి. పయోరాశి: చూ,స్తన్యము.

పాలకూర. వై. వి: చూ, సుమంగళి*.

పాలకొడిస. ద్వ. వి: చూ, వత్సకము*.

పాలకొయ్య. దే. వి:చూ,యూపము. 1.

పాలగచ్చు. దే. వి: చూ, సమాలంభము.

పాలగరువు. ద్వ. వి. మీఁదయినుకగలతాతిపాఱునేల:చూ, భూమి. 1.

పాలగార. దే. వి:చూ, పాలగచ్చు.

పాలగుంజె. ద్వ. వి:చూ, పాలకొయ్య.

పాలగుమ్మి. దే. వి: చూ, పాలపిట్ట.

పాలగుమ్మడు. వై.వి.నల్లనేలగుమ్మడు*(ఇక్కడవ్యతిరేకలక్షణ): చూ, సర్వతోభద్ర.

పాలగొలిమిడి. ద్వ. వి. పయస్విని*: చూ, మొగబీర. [గంటు.

పాలగోఁకుడు. ద్వ. వి. పాలకుండ లోనియడు

పాలఘ్నము. సం. వి. అ. పుం: చూ, రూ-పలఘ్నము *. [పాత్రము. 6.

పాలచెంబు. వై. వి. పాలుపితికెడుచెంబు:చూ,

పాలచేఁప. దే. వి: చూ, మత్స్యము. 1.

పాలచేరులు. ద్వ. వి. బ. రూ-పాలచేర్లు. గజ్జెవరము. స్వా.4,ఆ.42. :చూ,సిర. 1.[ఆ. 413.

పాలచేర్లు. ద్వ. వి. బ.—వై.—ఉ, రా. 7,.

పాలచొఱ దే. వి. తెల్లనిచొఱ: చూ, మత్స్యము. 1. [పారడ.

పాలడ. ద్వ. వి. (పాలు + అడఁగు): చూ,

పాలతప్పేల. వా. వి: చూ, పాత్రము. 6.

పాలతుత్తము. ద్వ. వి: చూ, ఖర్పరి (సున్నపు నీటిలో రెండుజాములు వండిన శుద్ధి.)

పాలటేఁకు. దే. వి. రూ-పాలతేఁకు, గృహద్రుమము*: చూ, శాకోటము.

పాలతేఁప. దే వి: చూ, రూ-పాలకేఁప.*

పాలనము. సం. వి. అ. న: చూ, రక్షణము (ఆ. స్త్రీ. అగును).

పాలనేలగుమ్మడు. వా. వి: చూ, పాలగుమ్మడు*.

పాలపండ్లు. ద్వ. వి. బ. పుట్టుపంతములు: చూ, హనువు.

పాలపాపఁడు. ద్వ. వి: చూ, శిసువు.

పాలపిట్ట. వై. వి: పాల, పాలగుమ్మ.(సం.వ).- కికి-కీకి, కికిదివి-కికీదివి - కికీదివి-కికీదివము- కీకిదివి, కూటకము, క్ష్వేరము, చాషము-చాసము, చిత్రవాలము, దివి. (చూ, శకుంతి).

పాలపూస. దే.వి. తెల్లనిగాజుపూస: చూ, పూస.

పాలబుగ్గలు. ద్వ. వి. బ: చూ, లెంప. 2.

పాలమడ్డి. వా. వి: చూ, సరళద్రవము.

పాలమన్ను. ద్వ. వి: చూ, భూమి. 1.

పాలమీఁగడలు. వా. వి. బ. 1: చూ, భక్ష్యము; 2: చూ, ధాన్యము.

పాలము. సం. వి. అ.పుం. 1. కొయ్యపడిగము: చూ, పాత్రము.6 ;2. మడ్డు: చూ, లోహము.1.

పాలముంచెదరో నీలముంచెదరో. జా. మేలుచేసెదరో కీడుచేసెదరో. "సీ.నీటను ముంచెదో పాలముంచెదవో యీబాలనింక."(శశిరేఖనాటకము)

పాలమున్నీటి కూఁతురు. ద్వ. వి: చూ, లక్ష్మి. 1.

పాలమున్నీటియల్లుఁడు. ద్వ వి: చూ, విష్ణువు. 1.

పాలమున్నీరు. ద్వ.వి. క్షీరాబ్ధి: చూ, సముద్రము.

పాలరాయి. వా. వి. తెల్లరాయి: చూ, రాయి.

పాలలము.సం.వి.అ.న.=పాలసు: చూ, పలలము.1.

పాలవన్నె. వా. వి. పయ్య: చూ, వర్ణము. 6.

పాలవల్లి. వా. మి. వి. దేవునిపీఠమునకు మీఁదుగా వ్రేలాడఁగట్టెడు పాల లత.

పాలవాఁగు. వై. వి: చూ, పాలమున్నీరు.

పాలవాహనిక. అం: చూ, అంతరభాషలు.

పాలవిఱుగుడు. ద్వ. వి. కూకు: చూ, స్తన్యము.

పాలవెల్లి. ద్వ. వి: చూ, పాలమున్నీరు.

పాలసంద్రము. వై. వి: చూ, పాలవెల్లి.

పాలసత్రాళ్లు. ద్వ. వి. బ. రూ-పాలాసత్రాళ్లు. గుజ్జముకాళ్ళుగట్టెడుత్రాళ్లు: చూ, సూత్రము. 1.

పాలసుఁడు. వై. విణ.=బాలిశః. 1: చూ, హంవీరుఁడు; 2: చూ, మూర్ఖుఁడు. ఉ, రా. 7, ఆ. 484; 3: చూ, వ్యాధుఁడు.2. అచ్చ. బాల, కాం. 159; 4.=పలాశః: చూ, రాక్షసుఁడు. 1.

పాలసున్నము. ద్వ. వి: చూ, పాలగచ్చు.

పాలసురాలు. మి. వి. 1. దుష్టస్త్రీ: చూ, స్త్రీ; 2. మూర్ఖురాలు: చూ, స్త్రీ.

పాలాడు. దే. స. క్రి. ఖండించే. స్వా. 4, ఆ. 50: చూ, సెలగు.

పాలానుగు. ద్వ. వి. దుగ్ధతుంబి*: చూ, సొఱ.

పాలారుచే. దే. స. క్రి. రూ-పాలార్చు. భాగ. 3, స్కం. 670: చూ, వివరించే. 3.

పాలార్చు. దే. స. క్రి.—వై.—

పాలావు. ద్వ. వి: చూ, పాడియావు.

పాలాశదలము. పా. (త్వరితగతి) ఒకానొకవృత్తము. "న-న-న-న-న-గగములు. 11 యతి. 17 వఛందస్సు": చూ, వృత్తము. 1.

పాలాశము. సం. వి, విణః చూ, రూ-పలాశము.

పాలాసత్రాళ్లు. ద్వ. వి. బ: చూ, రూ-పాలసత్రాళ్ళు.

పాలాస్త్రీ. వా. వి: చూ, రూ-పలాస్త్రీ.

పాలించే. సం. స. క్రి: చూ, రక్షించే.

పాలిండ్లు. ద్వ.వి.బ.స్త్రీస్తనములు: చూ, స్తనము.

పాలింది. సం. వి. ఈ. స్త్రీ: చూ, పాలిని.*

పాలిందితము. సం. వి. అ. పుం, న: అశ్మంతకము, అశ్మంతము, కుళలి*.

పాలిక. సం. వి. ఆ. స్త్రీ. 1.=పాలియ: చూ, జోజోలపాలిక; అం. 2: చూ, సుషిరవాద్యములు; వై. వి. (1).=పాలికా: చూ, పాలిక. 1.

పాలికాఁపు. దే. విణ. (రూ-పాలిమేట్టము, పాలివాఁడు, పాలేరు, పాలేరువాఁడు. ఇవి రూపాంతరములని కొందఱు) 1. భాగస్థుఁడు: చూ, సగంధుఁడు; వా. 2. రైతుయొక్క పొలములో చాకిరి చేయుబంటు; 3. మేఁడిపాలికి దున్నెడు మడకవాఁడు: చూ, వ్యవసాయి.

పాలిమేట్టము. దే. విణ.—పై—

పాలితము. సం.వి.అ.పుం.1. పెద్దబేఁడు*:చూ, శాకోటము; విణ. 2:చూ, రక్షితము;3. పెంచికొనఁబడినది:చూ, వర్థితము. 1.

పాలిని. సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి;విణ. 2. పాలించునది: చూ, రక్షితము.

పాలియ. వై. వి.=: చూ, పాలిక. (1), 1.

పాలియము. వై. వి.=పాళికా. రూ-పాలెము. ఊరుదరిపల్లె:చూ, సీమ. 1 (దేశము.)

పాలివాఁడు. దే. విణ:చూ, పాలికాఁపు.

పాలు. వై. వి. 1.=పయస్సు:చూ,స్తన్యము(పాలకును తద్విశేషములకును "చూ,స్తన్యము"); 2. మఱ్ఱిలోనగు చెట్లరసము: చూ, స్తన్యము; దే.వి. 3. భాగము: చూ, పంపకము. 2; 4: చూ, వంతు. 5; 5:చూ,పళము. 1; 6:చూ,సమీపము. 1;బ.7.రూ-ప్రాలు:చూ, బియ్యము; 8: చూ, సేసఁబ్రాలు; అ. క్రి. 9:చూ, వెల్లఁబోలు.

పాలుక్య. సం. వి. అ. స్త్రీ:చూ,పాలంక్య.

పాలుగొను. దే. స. క్రి. రూ-పాల్గొను:చూ, సంవిభాగించు.

పాలుడు. వై. వి.=పాండు:చూ, పాండువు.

పాలునీరును వేఱుఁజేయుపక్కి. వా.వి:చూ,హంస.

పాలుపడు. ద్వ. అ.క్రి.రూ-పాల్పడు. 1:చూ, లోఁబడు; 2:చూ, సమకట్టు.2.నై.4,ఆ.26.

పాలుపుచ్చు. దే. ప్రే. (పాలుపోఁజేయు)1:చూ, పాలుగొను; 2. నిర్ణయించు: చూ,సృజించు.

పాలుపోవు. దే.అ.క్రి.1:చూ,విభక్తమగు;2:ఏర్పడు-ఏర్పడు. (మి. ప). నిర్ణయింపఁబడు; 3. తోఁచు: చూ,స్ఫురించు.

పాలుబాన. దే. వి. ఉభయరాశియైన అంబారములో కాఁపువానికి చేరవలసిన వర్తనధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము)

పాలుమాలిక. దే. వి. (రూ-పాల్మాలిక-ప్రాలుమాలిక-ప్రాల్మాలిక): చూ, విలంబము. 1.

పాలుమాలు. దే. అ. క్రి. (రూ-పాల్మాలు-ప్రాలుమాలు-ప్రాల్మాలు) బద్దకించు: చూ, విపరించు. 3. [1—2.

పాలువెట్టు. దే. స. క్రి: చూ, పాలుపుచ్చు.

పాలెగాఁడు. వా. వి. చిన్నజమీదారుఁడు: గుత్తగాఁడు, ఇజారాదారు-ఇజారాదారుఁడు, మొఖాసాదారు: చూ, రాజు. 1.

పాలెము. వై. వి.=: చూ, రూ-పాలియము.

పాలెలు. దే. వి. బ. బిల్లలమొలత్రాటియందలి వెండి బంగారముల బిల్లలు. భో. 4, ఆ.60: చూ, భూషణము. 2.

పాలేరు. దే.వి. 1. మేఁడిపాలికి దున్నెడు మడక:చూ,లాంగలము; విణ.2:చూ,పాలికాఁపు.

పాలేరువాఁడు. దే. విణ :చూ, పాలికాఁపు.

పాలేఱు.ద్వ.వి.1: చూ, పాలమున్నీరు; 2. క్షీరనది. పర. 4, ఆ. 233:చూ,హ్రేదిని (నది).

పాలొల్లనిపిల్లియున్నదా. లో. "పాలొల్లనిపిల్లిగలదెవరికింపంగన్" (కుచేలోపాఖ్యానము).

పాల్కడలి. ద్వ. వి: చూ, రూ-పాలకడలి.

పాల్కడలికొన్న. ద్వ. వి. కామధేనువు: చూ, ధేనువు.

పాల్కడలిపట్టి. ద్వ. వి: చూ,పాలకడలివెన్న.

పాల్కి. వై. వి.=:చూ, రూ-పాలకి.

పాల్గొను. దే. స. క్రి:చూ, రూ-పాలుగొను.

పాల్పడు. దే. అ. క్రి: చూ, రూ-పాలుపడు. రామా. 2, ఆ. 32.

పాల్మాలిక. దే. వి: చూ, రూ-పాలుమాలిక.

పాల్మాలు. దే. అ. క్రి: చూ, రూ-పాలుమాలు.

పావ. వై. వి.=పాదుకా: చూ, సమ్మాళిగలు.

పావంచే. ద్వ. వి. 1. మెట్టు: చూ, సోపానము; 2. (చెఱువు లోనగువానియందలి) మెట్టు: చూ, సోపానము; 3. (కుమ్మము లోనగువానియందలి) మీఁది: చూ, సోపానము; 4.(మేడ కొండలోనగువానియందలి) మెట్టు:చూ, సోపానము.

పావకము. సం. వి. అ. పుం. 1: చూ, వహ్ని సంజ్ఞకము*; 2. జీడి*: చూ, భల్లాతకి; 3. చెల్లి*: చూ, శ్రీపర్ణము. 1.

పావకుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2: చూ, సూర్యుఁడు; 3. మంచి నడవడి కలవాఁడు: చూ, శుద్ధుఁడు.

పావకోడు. వై. వి.=పాదుకా (రూ-పావుకోడు-పాఁకోడు) పావ-పాగ-పాగె: చూ, సమ్మాళిగలు. (ద్వయమని శ. ర.)

పావటి. దే. వి: చూ, పావంచే.

పావడ. వై. వి. 1. ధౌతవస్త్రము. కళా. 7, ఆ. 65; ఉ, రా. 6, ఆ. 125: చూ, వస్త్రము; 2.=పావన, పావార. పరికిణీ: చూ, వస్త్రము; 3. బట్ట. ప్రభా. 1, ఆ. 80: చూ, వస్త్రము.

పావడము. దే. వి. కానుక. విక్రి. 5, ఆ. 115: చూ, లంచము.

పావనము. సం. వి. అ. న. 1. సాంతపనాది వ్రతము: చూ, కృఛ్రము. 7; 2: చూ, సలిలము; 3. ఆవుపేఁడ: చూ, పిడక; 4:చూ, రుద్రాక్షము. 2; పుం. 5. అందుగు బంకతోఁజేసిన ధూపద్రవ్యము: చూ, రాజావర్తము; 6. పచ్చెగుంట గలిజేరు *: చూ, వర్షకేతువు; విశ. 7. పవిత్రము: చూ, శుద్ధము. 3.

పావని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు: చూ, సౌరభేయి (ధేనువు); 2. గంగ: చూ, త్రిదివి (నది); 3. తులసి*: చూ, హరిప్రియ; ఇ. పుం. 4: చూ, భీముఁడు; 5. హనుమంతుఁడు: చూ, వానరము; విశ. 6.పవిత్రురాలు: చూ, స్త్రీ.

పావనుఁడు. సం. విశ: చూ, శుద్ధుఁడు.

పావలా. వై.వి.=:చూ, రూ-పావులా.

పావలి. దే. వి:చూ,విచిల్లిక*

పావళము. వా. వి: చూ, పక్షి.

పావాడము. దే. వి: చూ, రూ-పవాడము. 1.

పావి. వై. వి.=పాపి. పర. 2, ఆ. 176: చూ, పాపాలముద్ద.

పావిలి. దే. వి:చూ, రూ-పావలి*.

పావు. వై. వి.1.=పాద.వరహాలో $\frac{1}{4}$ భాగము;2.=పాదుకా: చూ,సమ్మాళిగలు; వా. 3.నాలుగు సమభాగములలో నొకభాగము.

పావుకోడు. వై. వి.=పాదుకా: చూ,రూ-పావకోడు.

[పరువళ్లు.

పావురపుపావులు. అం. (పావుపావులు): చూ, పావురపుఁబలుకు. ద్వ. వి.రూ-పావురాఁబల్కు-మణితము: చూ, స్వరము. 2.

పావురము. వై. వి. 1.=పారావత. (రూ-పావురాయి -పారువము-పారవము-పార్వము-పారువాయి): చూ,సురటీ; అం. 2: చూ,కూజితములు.

[బలుకు.

పావురాఁబల్కు. ద్వ. వి: చూ,రూ-పావురపుఁ

పావురాయి. వై. వి.=:చూ, రూ-పావురము.

పావులా. వై.వి.=పాద.రూ-పావలా.(రు0-4-0)

పావుసేరు. వా. వి. 1.సోల, 20 తులములఎత్తు; 2. ఆఱుతులముల బంగారు మొదలగునది.

పాశకము. సం. వి. అ. పుం.=పాచిక. రూ-ప్రాసకము. సొగటాలకాయ: చూ, వ్యవహారము. 4.

పాశము. సం. వి. అ. పుం. 1. త్రాడు: చూ, సూత్రము. 1; 2. కేశపర్యాయములకు పరమైనచో వానిసమూహము: చూ, సిక. 4; 3. కర్ణశబ్దపూర్వక మైనపుడు సుకర్ణము; 4. ఛత్త్రపూర్వకమైనపుడు కుత్సితఛత్త్రము: అం. 5. గ్రహములు చరరాసులలో మొదటి మూఁడు పాదములయందున్న పాశముపట్టును (చూ, నిగళము, భుజంగము); అం. 6: చూ, ముప్పదిరెండాయుధములు.

పాశి. సం. వి. న్. పుం. 1: చూ, వరుణుఁడు. 1; 2: చూ, యముఁడు; 3: చూ, వ్యాధుఁడు; విణ. 4. పాశధరుఁడు: చూ, సూత్రధారుఁడు. 5.

పాశుపతము. సం వి. అ పుం. 1. పశుపతి యధిదైవతముగాఁగల యొక యస్త్రము: చూ, బాణము. 1; 2. పశుపతిమతము; 3: చూ, బకపుష్పము*; విణ. 4. పశుపతియందాసకలది.

పాశుపాల్యము. అం. గోమహిష్యాదిపోషణవృత్తి: చూ, వైశ్యవృత్తి. [చూ, వేదము.

పాశురము. పా. ద్రవిడవేదములోని భాగము:

పాశ్చాత్యము. సం. విణ: చూ, పశ్చిమము.

పాశ్చాత్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వరుణుఁడు. 1; విణ. 2. పడమటివాఁడు; 3: చూ, వెనుకటివాఁడు. 2; 4: చూ, వెనుకటివాఁడు. 1.

పాశ్య. సం. వి. ఆ. స్త్రీ. త్రాళ్ళయొక్క సమూహము: చూ, సూత్రము. 1. [తము.

పాషండము. సం. వి. అ. పుం. వేదబాహ్యామ

పాషండి. సం. వి. న్. పుం. రూ-పాషండుఁడు. వేదబాహ్యుఁడు: చూ, సర్వలింగి.

పాషండుఁడు. సం. వి. అ. పుం.—పై —

పాషాణదారుఁడు. సం. వి. అ. పుం: చూ, ఱాతిపనివాఁడు.

పాషాణదారణము. సం. వి. అ. పుం: చూ, వృక్షాదనము. 1. [బండదుబ్బు. *.

పాషాణభేది. సం. వి. ఈ. స్త్రీ: చూ, పిండి

పాషాణము. సం. వి. అ. పుం: చూ, రాయి.

పాసంగు. దే. వి. రూ-పాసఁగు.శాలిధాన్యము: చూ, ధాన్యము.

పాసనము. వై. వి.=:చూ, పాచనము.

పాసిక. వై. వి.=పాశక: చూ, రూ-పాచిక.

పాసియము. వై. వి.=పాయస. రూ-పాసెము: చూ, పాయసము. 1.

పాసెము. వై. వి.=—పై.— [ఆ. 84.

పాళ. దే. వి: చూ, పోఁకపొత్తి. స్వా. 3,

పాళము. దే. వి. 1: చూ, విధము. 1; 2: చూ, సమయము. 1. పా. 4, ఆ.16; వై.వి. 3.=ఫాల.రూ-పాళా. బంగారులోనగువానికడ్డి: చూ, శలాక; 4.=పార. కొలఁది. పాండు. 4,ఆ.211: చూ,పరిమితి.

పాళా. వై. వి.=: చూ,రూ-పాళము. 3.

పాళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. అంచు: చూ, మైజోలు; 2. గుఱుతు: చూ, లక్షణము. 1; 3. చోటు:చూ,స్థానము. 1; 4. వరుస: చూ, శ్రేణి. 1; 5.చెవితమ్మె: చూ, భూషణము. 2; 6. కొండనెత్తము, స్నువు:చూ, హిమాలయము (పర్వతము); 7. మీసములుగల ఆఁడుది: చూ, స్త్రీ; 8. పేను: చూ, యూకము; వై. వి. (1)=ప్రాళికా. జోదమాడెడి పలక, జోదము (అనికొందఱు). (రూ-పాళియ-పాళె-పాళీ): చూ, వ్యవహారము. 4; (2). = పాళికా: చూ, పాళియము. 1; (3). సారెలపోఁత: చూ, వ్యవహారము. 4; వా. వి.(4): చూ, రూ-పాళీ. 3.

పాళియ. వై. వి.=: చూ, రూ-పాళి. (1).

పాళియము. వై. వి.=పాళికా. 1. దండువిడియు చోటు (రూ-పాళె-పాళెము): చూ, శిబి

రము; 2.=బలమ్. దండు: చూ, సేన. 1; 3: చూ, రక్షణము; 4 పాళెగాని పట్టణము (రూ-పాళెము)పాళెముపట్టు: చూ, సీమ. 1 (జేరము)

పాళీ. వై. వి. రూ-పాళి 1.=పాళికా: చూ, పాళి (1); 2.=పాళికా: చూ, పాళి (2); దే. వి. 3. వ్రాసెడి ఇనుపకలమునొక్క మొన: రూ-పాళి; వా.4. పాలి.పాళీనివచ్చెడుజ్వరము: చూ, రోగము. 1.

పాళె. వై. వి.=:చూ, రూ-పాళియ.

పాళెంబుదిగు. ద్వ. అ. క్రి. 1. (దండు) విడియు: చూ, విడియు. 1; ప్రే. 2. పాళెంబుదించే. ఉ, రా. 4, ఆ. 146.

పాళెగాఁడు. ద్వ. వి. (పాళెము + కాఁడు) పాళెనుపట్టుదొర. అని. 3, ఆ. 9.

పాళెము. వై. వి.=:చూ,రూ-పాళియము (దండువిడియు చోటునకు.-రామా. 7, ఆ. 40; దండునకు.—ఉ, రా. 7, ఆ. 63; చిన్న పట్టణమునకు.—య. 1, ఆ. 87)

పాళెముపట్టు. ద్వ. వి: చూ, పాళియము. 4

# పి

పింగ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, రోచన; 2: చూ, పార్వతి. 1; 3: చూ, హింగువు. 2; 4: చూ, వృంతము.

పింగటించే. వా. స. క్రి: చూ, పింగళించే.

పింగము. సం. వి. అ. న. 1: చూ, హ్రీబేరము *; పుం. 2. రూ-పింగళము. గోరోజనమువంటి వన్నె: చూ, వర్ణము. 6; విణ. 3.రూ-పింగళము. గోరోజనమువంటివర్ణముగలది; చూ, వర్ణము. 6.

పింగలి. దే. వి. 1. వెనుకటిది; 2: చూ, వెనుకటివాఁడు. 1—2. నిర్వ. 6, ఆ. 146.

పింగళ. సం. వి. ఆ. స్త్రీ. 1. దక్షిణదిక్కునందలి ఆఁడేనుఁగు: చూ, హస్తి; 2. పింగళనాడి: చూ, నాడులు. 3; 3: చూ, సకినంపుఁబులుఁగు; 4. పింగళయను భోగముది: చూ, వేశ్య; అం. 5: చూ, సంవత్సరములు; 6: చూ, దిగ్గజభార్యలు.

పింగళము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-పింగము. 2; 2: చూ, వానరము; 3: చూ, సర్పము; 4: చూ, ముంగిస; 5: చూ, లిబ్బి. 2; విణ. 6: చూ, పింగము. 3.

పింగళాక్షుఁడు. సం. వి. అ. పుం: చూ, పచ్చకన్నులవేల్పునాఁడు.

పింగళి. వా. వి: చూ, పుంజే.

పింగళించే. వా. స. క్రి. మోసమునరాఁబట్టు: పింగటించు, పిక్కిలించే.

పింగళుఁడు. సం. వి. అ. పుం. 1. సూర్యుని ప్రక్కనుండెడు వారిలో నొకఁడు (చూ, దండుఁడు, పారిపార్శ్వకుఁడు); 2. అగ్ని: చూ, వహ్ని. 1; 3: చూ, శివుఁడు.

పింగాక్షుఁడు. సం. వి. అ. పుం:చూ, శివుఁడు.

పింగాణి. దే. వి. పింగాణిమట్టిగిన్నె: చూ, భాండము. 3.

పింగాణిచిప్ప. వా. వి.—వై.—

పింగు. వా. వి: చూ, సొమ్ము.

పించియము. వై. వి.=పింఛమ్. (రూ-పించెము-పించేము-పీఁచేము-పెంచేము) 1. నెమలిపురి. పాం.1,ఆ.213:చూ,శిఖండము; 2. నెమలిపురికన్ను: కన్ను. (సం. ప).—చంద్రికము.

పించెము. వై. వి.=—వై.—

పించే. వా. వి. బలము: చూ, శక్తి. 1.

పించేను. వా. వి: పెన్నను.

పించేమడపు. వా. వి: చూ, హింస. 1.

పించేము. వై. వి. రూ-పీఁచము=పింజ. 1:చూ, హామిక; 2: చూ, హాంకారము; 3.=పింఛః రూ-పించియము.

పించే. వా. వి. బోఁకి: చూ, శల్యము. 1.
పిఁచేమన్నిగొను. వా. స. క్రి:చూ,సంహరించే.
పింఛము.సం. వి. అ.న. 1.=:చూ,పించియము; 2 =పింజె బాణపుఁగొన: చూ, బాణము. 1; 3. శ్రీకృష్ణుని శిఖోభూషణము: చూ, భూషణము. 2.
పింజ. సం. వి. ఆ స్త్రీ. 1. మూపి: చూ, సముదాౖంత. 3; 2. పసుపు: చూ, వర్ణము. 6.
పింజనము. సం. వి. అ. న. మూ దేకస్థల్లు; చూ, బాణము. 1.
పింజము. సం. వి. అ. న. 1.=పింఛే. బలము: చూ, శక్తి. 1; 2: చూ, హింస. 1; విశ. 3. కలఁతపాఱినది. చూ, వ్యాకులము.
పింజరము. సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2: చూ, హరిదళము; పుం. 3. ఎఱుపుమించిన పసుపురంగు: చూ, వర్ణము. 6: 4. తామ్రము: చూ, లోహము. 1; విశ. 5. ఎఱుపుమించిన పసుపురంగు గలది: చూ, వర్ణము. 6;6· చూ,పింజము. 3.
పింజలము. సం. వి. అ. పుం. మిక్కిలి కలఁత పాఱిన సేనలోనగునది: చూ, సేన. 1.
పింజలి. అం: చూ, హిందోళజభాషలు.
పింజించే. దే.స. క్రి. 1. పింజెవోయు; 2 నీళ్లు చిలుకరిలఁజిమ్ము. భాగ.8, స్కం. 47:చూ, ప్రోక్షించే. [ము. 1.
పింజిక. సం.వి.ఆ. స్త్రీ. నూలిచుట్ట:చూ,సూత్ర
పింజూషము. సం. వి. అ. పుం: చూ, శమలము.
పింజె. దే. వి. 1. ముందుఁజెక్కుకొనెడివ్రస్త్రపు కుచ్చె. స్వా.3, ఆ.71:చూ, వళి. 2; 2.వెనుకకుఁజెక్కుకొనెడి దోవతికొంగు. ఉ, రా. 6, ఆ. 361:చూ, వళి. 2; 3. కచ్ఛభేదము: చూ,వళి. 2; బ. 4. కుచ్చిళ్లు:చూ, వళి. 2.
పింజె. నై. వి.=పింఛ. 1: చూ, పింఛము. 2; 2: చూ, పింజనము.

పింజెకాడ. ద్వ. వి:చూ, పింజె. 1.
పింజెనఁగ్రోవి. జే. వి. చిమ్మనగ్రోవి. జై. 2, ఆ. 69:చూ, శృంగము. 3.
పింజెపింజెఁగఱచేట. జా. ఒకదాని వెనుకనొకటి వోవుట(పింజె=బాణముయొక్క వెనుకభాగము.) "పింజెపింజెఁగఱచికొని పాఱుతూపులొక్కటియవోలె." (కళాపూర్ణోదయము)
పింజోరి. ద్వ. వి. రూ-పెంజోరి. 1. దూదేకులవాఁడు:చూ, రూ-పెంజోరి;వా. 2. తుచ్ఛుఁడు:చూ, వ్యాధుఁడు. 2; 3.తుచ్ఛస్త్రీ:చూ, స్త్రీ. [(అనికొండలు):చూ,సదనము. 1.
పింఠ. సం. వి. ఆ. స్త్రీ.=పేట. అంగళ్ళవాడ
పిండకము. సం. వి. అ. న 1 చిల్లమడ్డి: చూ, సల్లకి (రాజార్హము); 2: చూ, భూతము.
పిండఖర్జూర. సం. వి. ఆ స్త్రీ· అచ్ఛపిండ*.
పిండదానకరులు. అం: చూ, గయాపిండదానార్హులు.
పిండపాదము. సం. వి. అ. పుం: చూ, హస్తి.
పిండపుష్పము. సం. వి. అ. న. 1 మెట్లనూయి: చూ, సరస్సు. 1; 2. అశోకపుఁబువ్వు:చూ, హేమపుష్పము; 3. దాసనపుఁబువ్వు: చూ, హయజీవనమారకము. [చూ, సాఱ.
పిండఫల. సం. వి. ఆ. స్త్రీ. చేఁదుసొఱ*:
పిండము. సం. వి. అ. న. 1. బ్రదుకుఁదెరువు: చూ, వృత్తి. 2; 2. ఇనుము: చూ, లోహము. 1; పుం. 3.=పిండలి. అన్నపుపిడుచే ముద్ద: చూ, సాదనం. (1); 4. పితృదేవతలకిచ్చెడు అన్నములోనగువానిముద్ద: చూ,సాదము (1); 5. గర్భము: చూ,భూ్రణము. 1; 6:చూ,శరీరము; 7.శరీరమునందుఏకదేశము: చూ,శరీరము; 8. గృహమునందు ఏకదేశము: చూ, సదనము. 1; 9. చెండు: చూ, సరి. 3; 10. గజకుంభము: చూ, హస్తి; 11. బో

క్షము: చూ, స్తోకక్షము.3; 12 బలము: చూ, శక్తి. 1; 13: చూ, సమూహము; 14. పిట్టము: చూ, సాంద్రము. 2; 15: చూ, రూ-పిండకము. 1; 16. ప్రాసకము*: హయకేసర మాత్రకము. [హ, హరి. 4, ఆ. 229.

పిండలి. వై. వి.=పిండి: చూ, పిండము. 3

పిండాంశుకము. సం. వి. అ.న:చూ,తృణము. 1.

పిండాకూడు. వా. వి. వి: చూ, పిండము. 4. (ప్రేతని ఒకానొకతిట్టునందుపయోగింతురు) (ఇట్లుపిండాకుడు) [చూ, వాస. 1.

పిండాభ్రము. సం. వి. అ. న. వానతూర:

పిండాలువు. సం. వి. ఉ. పుం. 1.పెండలకంద*: చూ, సూరణము, 2 చూ,పిండాంశుకము *.

పిండి. సం. వి. ఈ. స్త్రీ. 1.=పిండు: చూ, సమూహము; 2. ఒకానొక ఈదు*: చూ, హింతాలము; 3. మంగ *: చూ, శ్వసనము; 4: చూ, పాఱ*; వై. వి. (1).=పిష్టము. ఓయ్యములోనగువానిపొడి: చూ, సాదము. (1). (ఉడికినపిండినిగూడ పిండిఅనివాడెదరు.) [2: చూ, పిండకము. 1.

పిండిక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, నాభి. 4;

పిండికూడు. ద్వ. వి. సంకటి.చూ,సాదము (1).

పిండికూర. వై. వి: పిండిజొద్దికూర*. జై. 4. ఆ. 96.

పిండికొండ. వై. వి. నగభేది*: కొండపిండి.

పిండితము. సం. విశే. 1. దట్టము: చూ, సాంద్రము. 2; 2. గుణింపఁబడినది:చూ,హెచ్చవేత; 3.ఎంచేఁబడినది: చూ, సంఖ్యేయము; 4. చేర్పఁబడినది: చూ, మట్టసము.

పిండిదొండ. వై. వి: చూ, రక్తఫల *.

పిండిపిఁచే. వా. వి: చూ, సంవాహనము. 1.

పిండిపోఁక. వై. వి. చిమిడిన అన్నపు ముద్ద: చూ, సాదము. (1). (లగడపిండమందురు).

పిండిబండ. వా. వి: చూ, పిండిబండదుబ్బు *.

పిండిబండదుబ్బు. వా. వి: పిండిబండ. (సర్జా-ప).—అశ్మగర్భజము, అశ్మఘ్నము, అశ్మభేది,పాషాణభేది. (చూ, వృక్షము) *.

పిండిజొద్దికూర. వా వి: చూ, పిండికూర.*

పిండిమిరియము. వై. వి:చూ, భక్ష్యము.

పిండిలము. సం. వి. అ. పుం:చూ, వంతెన.

పిండివంట. ద్వ. వి. 1. అప్పము:చూ, భక్ష్యము; 2. చేక్కిలము:చూ, భక్ష్యము;వా. బ. 3. పిండితోఁతయారైన రొట్టె మొదలగునవి.-

పిండివడియము. వై. వి:చూ, భక్ష్యము.

పిండివంటవాఁడు. వా. వి:చూ, అపూపకుఁడు.

పిండీకృతము. సం. విశే. ముద్దగాఁజేయఁబడినది.

పిండీతకము. సం. వి.అ. పుం. 1. మంగ*:చూ, శ్వసనము; 2:చూ, మరువము*.

పిండీతగర. సం. వి. ఆ. స్త్రీ: కఫవర్ధనము.*

పిండు. సం. వి. అ. పుం. 1. చెండు( తెనుఁగున ఉత్పము) భార. ఆది. 5, ఆ. 209:చూ, సరి. 3; వై. వి. (1).=బృందః:చూ, పిండి. 1; దే. స. క్రి. (2). పాలుపిండు:చూ,పిదుకు; (3) రసము పిండు: పిడుచే; (4) (తడిసినబట్ట) పిండు: పిడుచే.

పిండుగట్టు. ద్వ. అ. క్రి: చూ, సంతనకట్టు. భార. అర. 3, ఆ.13. [టువు. 2.

పింద. దే. వి. (రూ-.పిందియపి-ందె):చూ,శలా

పిందియ. దే.వి. రూ-పిందె. 1.—పై.—వసు. 1, ఆ.135; 2.రత్నాలపోఁగులులోనగువాని యందుజేపచుట్టు చేర్పఁబడెడు తదవయవము.

పిందె. దే. వి.—పై—

పింఛిణీ. దే.వి. స్త్రీ వేణీవిశేషము:చూ, వేణి.2.-

పింపిసలాడు. దే. అ. క్రి. 1. బాలికలు పెదవిమీఁదుగా నొకవిధమైనధ్వని కలిగించుచేచూనర్తించే. రుక్మి. 1, ఆ. 86:చూ, మలపుగొను; 2. నర్తించే:చూ, మలపుగొను.

పింపిసలు. దే. వి. బ:చూ, పింపిళ్లు.

పింపిళులు. దే. వి. బ:చూ, రూ-పింపిళ్లు.

పింపిళ్లాడు. దే. అ. క్రి:చూ, పింపిసలాడు.

పింపిళ్లు. దే. వి. బ. 1:చూ, బాలకాక్రీడ;వా. 2:చూ, సన్నాహము;3:చూ, లంఘు;4:చూ, హణిగలు.

పింపిళ్లుగూయు. దే.అ.క్రి.(పింపిళ్లు + గూయు) చూ, పింపిసలాడు. (1 వ యర్థమునకు.— హరి. పూ. 7, ఆ. 160; 2వ యర్థమునకు.— య. 3, ఆ. 56; కళా. 6, ఆ. 6.)

పికపికలు. దే. విశే. బ:చూ, వికావికలు. నిర్వ. 6, ఆ. 148.

పికము. సం.వి.అ. పుం:చూ, సోఁకుడుపులుఁగు.

పికవర్ధనము. సం. వి. అ. పుం:చూ, వాయసము.

పికిలి. దే. వి. రూ-పిక్కిలి:చూ, పిగిలిపిట్ట.

పికిలిపువ్వు. ద్వ.వి. పికిలిపిట్టతోఁకక్రిందిపువ్వు.

పికులు. వా. అ. క్రి చినువు: చూ,విదారించు

పిక్క. వై. వి. 1.=పిండికా:చిఱుతొడ-చిఱుఁదొడ, జంగ. (సం. ప).—జంఘ, టంక, ప్రసృత. (చూ, హజ్జె); 2.=స్పృక్కా *: చూ, రాజార్హము; వా. 3. గింజ. "జీడిపిక్క" "పనసపిక్క": చూ, విత్తనము.

పిక్కటిలు. దే. అ. క్రి. రూ-పిక్కటిల్లు. 1: చూ, వర్ధిల్లు; 2: చూ, వ్యాపించు; 3: చూ, పికులు. ఉ, రా. 6, ఆ. 45; 4: చూ, మెండుకొను. నిర్వ. 10, ఆ. 10; 5: చూ, సందడించు.

పిక్కటిల్లు. దే. అ. క్రి.—పై—(సందడించుటకు.—భాగ. 6, స్కం. 221; వ్యాపించుటకు.—ప్రభా. 1, ఆ. 68.)

పిక్కపాశము. వా. మి. వి:చూ, సొంటిపిక్క.

పిక్కలు. పా. 1. దీనికి ఉపమానములు.— మొసళ్లు, కాహళములు, వరిపొట్టలు, అంబులపొదులు, ఆవుతోఁక; అం. 2:చూ,నక్షత్ర స్థానములు.

పిక్కారు. ద్వ. వి. (పిడప + కారు) దాళవా-దాళువా-దాళ్వా:చూ, రెండవపంట.

పిక్కిలి. దే. వి. 1:చూ, రూ-పికిలి. శై. 1,ఆ. 45; వా. 2. అబద్ధము. "పిక్కిలిఆట":చూ, వితథము.

పిక్కిలించు. వా. స. క్రి:చూ, పింగళించు.

పిక్కు. దే. వి.1. కపటము;చూ, వ్యాజము. 1; 2: చూ, వంచనము; 3: చూ, మర్మము; 4. క్రొత్త బట్టమడతలోనున్నతక్కువ చెంగు: చూ, వళి. 2;దే.స. క్రి. 5:చూ, వంచించు; అ. క్రి. 6:చూ, వెనుదీయు.

పక్కుమోకము. వా.వి. నక్క:చూ, సృగాలము.

పిగిలి.వా.వి:చూ,రూ-పికిలి. [గమండలి తూలిక.

పిగిలికుచ్చు. వా. వి. పిగిలిపిట్టయొక్క పృష్ఠభా

పిగిలిపిట్ట. వా. వి: పికిలి-పిక్కిలి-పిగిలి- పీలి; తద్వి.-తురకపికిలి;పట్టుజీనువు.(చూ,శకుంతి)

పిగులు. దే. అ. క్రి: చూ, రూ-పికులు

పిచండము. సం. వి. అ. పుం. 1. కడుపు: చూ, భ్రూణము. 1; 2. పశువు: చూ, శయ్య. 1.

పిచండిలుఁడు. సం. విశే: చూ, బొజ్జవాఁడు.

పిచిండము. సం. వి. అ. పుం. 1: చూ, పిచండము. 1; 2. మృగములవీఁపు: చూ, వీఁపు.

పిచికారి. వా. వి. నూదితోమందు ఎక్కించుట.

పిచుతూలము. సం. వి. అ. న: చూ, పిచువు.1.

పిచుమందము. సం వి. అ. పుం :చూ, వేము.*.

పిచుమర్దము. సం. వి. అ. పుం.—పై.—

పిచులము. సం. వి. అ. పుం. 1. నీరుకాకి:చూ, వాయసము. 1; 2. గన్నేరు *: చూ, హయమారకము; 3. పక్క*: చూ, శాఖోట.

పిచువు. సం. వి. ఉ. పుం. 1 దూది: చూ, సముదాంత. 3; 2. కుష్ఠభేదము:చూ, విపాదిక: 3.మాడ:చూ, హిరణ్యము. 2; 4:చూ, రాక్షసుఁడు. 1.

పిచ్ఛటము. సం. వి. అ. న. 1. తగరము: చూ,

లోహము. 1; 2. సత్తు: చూ, లోహము 1; పుం. 3. కింటిచెవులు: చూ, హస్తణము.

పిచ్చి. వై. వి.=క్షిప్త: చూ, పిచ్చి.

పిచ్చిక. దే. వి: చూ, రూ-పిచ్చుక.

పిచ్చికకుంటు. దే. వి. (రూ-పిచ్చికకుంటు-పిచ్చుకకుంటు-పిచ్చుకుంటు).1. అనూరుఁడు: చూ, సూరసూతుఁడు; విశే. 2. కాళ్లులేని వాఁడు: చూ, సూరసూతుఁడు. [కి,ఆ.13.)

పిచ్చికుంటు. దే.వి.-వై—(అనూరునకు.—వై.

పిచ్చితనము. వా. వి:చూ, పిచ్చి. 1. [లుకొను.

పిచ్చిలు. దే. అ. క్రి. రూ-పిచ్చిల్లు:చూ, బుగు

పిచ్చిల్లు. దే అ.క్రి.—వై— [వాఁడు అనియు).

పిచ్చివాఁడు. ద్వ. విశే:చూ, వెఱ్ఱివాఁడు. (పిచ్చి

పిచ్చి. వై. వి. 1.=చిత్త. మతిభ్రమ:చూ, వెఱ్ఱి. 1; వా. 2:చూ, వృషణము; విశే. 3: చూ, హీనము. 1. రామా. 7, ఆ. 259.

పిచ్చికుంచము. వా. వి. కొఱతతగ్గెడు కుంచెము.

పిచ్చిపట్టు. దే.వి. 1. లుబ్ధత్వము:చూ,లోభము; వా. 2. పిడనిపట్టునల. [చూ, పెసర.

పిచ్చిపెసర. దే. వి. ఒకరకము పెసర*:

పిచ్చిలించు. దే. అ. క్రి. 1: చూ, సందడించు. ఉ, హరి. 6, ఆ. 181; 2. భయపడు. అచ్చ. యు, కాం. 170: చూ, సుభిక్ష. 6; స. క్రి. 3: చూ, ప్రశంసించు. భార. విరా. 3, అ. 205.

పిచ్చు. దే. వి. రూ-పిచ్చె. 1. చింతవిత్తు: చూ, విత్తనము; వై. వి. రూ-పిచ్చె. 2.=పిత్త. జంతువుల కడుపులోని పిత్తకోశము; వా. 3: చూ, వృషణము; 4: చూ, పిచ్చి. 1.

పిచ్చుక. దే. వి: రూ-పిచ్చిక, ఊరఁబిచ్చిక, పిట్ట. (సం. వ) —ఆటకము, కలవింకము, కలానువా(నా)ది,కలావికలము,కాలకంఠము, కాలానునాది,కులింగకము-కులింగము, గృహనీడము, గృహబలిభుక్కు-చటకము, చటాకము, చిత్రపృష్ఠము, నీలకంఠము, వృషాయణము; తద్విశేషములు.-౧.అడవిపిచ్చుకకు.—(సం. వ).— కులింగము; ౨. ఆఁడు ఊరఁబిచ్చుకకు.—(సం. వ).—అకృష్ణిక, కుమారి, చటక-చటకక, చటకోత్తమ; ౩. ఆఁడుపిచ్చుకపిల్లకు.— (సం. వ).— చటక; ౪. నల్లపిచ్చుకకు.— నల్లపిచ్చుక. (సం. వ).— కుమారి, కృష్ణిక, గాంధారరాజము, దుర్గ, పోతకి, శకుని; ౫. బంగరుపిచ్చికకు.—పచ్చతలపిచ్చుక, బంగారుపిచ్చుక. (సం. వ).—కలికారము, కావృకము, నీలకంఠము, పీతముస్తకము, పీతముండము; ౬. మగపిచ్చుకపిల్లకు. (సం.వ).—చాటకైరము; ౭. మందపిచ్చుకకు.—ఉవ్వ, ఉవ్వపిట్ట, కాటుకపిట్ట, కురవకపులుఁగు, మందపిచ్చుక, రువ్వపులుఁగు-ఉువ్వపులుఁగు. (సం. వ).—కణాటీనము, కణాటీరకము-కాకచ్ఛదము, కాకచ్ఛది, కృష్ణము, ఖంజఖేటము, ఖంజఖేలము, ఖంజనము, ఖంజరీటము, గూఢనీడము, గోలత్తిక,చంచలము, చరటము, తండకము; ౮. ఆఁడుకాటుకపిట్టకు.-(సం.వ).-ఖంజరీటి; ౯.నల్లనికడుపుగల మందపిచ్చుకకు.—(సం. వ).—కృష్ణము. (మిగతవానికి "చూ, శకుంతి")

పిచ్చుకకాలు. దే. వి. పర్పటమను తృణము*: చూ, హరిత (తృణము. 1.)

పిచ్చుకకుంటిది. వా. వి: కుంటిది. (అప్రి)

పిచ్చుకకుంటు. దే. వి, విశే:చూ, రూ-పిచ్చిక కుంటు (అనూరునకు.—కాశీ. 1, ఆ. 126.)

పిచ్చుకపైబ్రహ్మాస్త్రము. జా. కొద్దివానిమీఁద-విస్తారప్రయత్నము చేయుట. "పిచ్చుకపై బ్రహ్మాస్త్రమన్నటులు"(ధర్మజరాజనూయ).

పిచ్చుకగూఁడు. వా. వి: చూ, గూఁడు. 1.

పిచ్చుకుంటు. దే. వి, విశే: చూ, రూ-పిచ్చుక కుంటు.(అనూరునకు.—ఉ,రా. 1, ఆ.17.)

పిచ్చెగుంటివాఁడు. దే.వి. 1. కమ్మవారిని అడిగి కొని జీవించువాఁడు: చూ, యాచకుఁడు; 2: చూ, యాచకుఁడు.

పిచ్చెగుంటుమీఁద భాగీరథి ప్రవేశించినట్లు. లో. పిచ్చెకపై బ్రహ్మాస్త్రమువంటిది. (సా రం. 3, ఆ. 175.)

పిచ్చె. దే, వై. వి: చూ, రూ-పిచ్చె.

పిచ్చెత్తు. హ. అ. క్రి: చూ, వెఱ్ఱెత్తు.

పిచ్ఛ. సం. వి.ఆ. స్త్రీ.1. అరఁటి*: చూ, రంభ. 2; 3: చూ, పరిత్యాకారము; 3. గుఱ్ఱపుకాలిపుండు: చూ, వ్రణము; 4. పోఁక*: చూ, స్రంసి. 1; 5: చూ, సమూహము; 6. పాము యొక్క జోల్లు: చూ, స్యందిని; 7: చూ, శాల్మలీవేష్టనము; 8. పరుస: చూ, శ్రేణి. 1; 9. గంజిమీఁది మీఁగడ: చూ, సాదము. (1). [చూ, సదనము.1.

పిచ్ఛందనము. సం. వి. అ. న. రాజగృహరచన:

పిచ్ఛము. సం. వి. అ. న. 1: చూ, పించియము; 2: చూ, సిక. 4; పుం. 3: చూ, వాలము. 1.

పిచ్ఛిల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఇరుగుడు*: చూ, శింశుప; 2. బూరుగు*: చూ, శాల్మలి; విణ. 3. పేరినది; 4. మీఁగడకట్టినది: చూ, విజిలము.

పిటకము. సం. వి. అ. పుం, న. 1. పుండు. రూ-పీటకము: చూ, వ్రణము; పుం. 2. చిన్నపెట్టె. రూ-పేటకము: చూ, సందుకా; 3.=బుట్టిక. చిన్నగంప: చూ, సజ్జె. 1; 4.=: చూ, పిడుగు.

పిటము. సం. వి. అ. పుం: చూ, పిటకము. 3.

పిట్ట. వై. వి. 1.=పిత్సన్. పులుఁగు: చూ, పక్షి; 2: చూ, జచ్చెక; 3: చూ, గడ్డ.

పిట్టగూఁడు. ద్వ. వి. పక్షిగృహము: చూ, సదనము. 1.

పిట్టతగవుపిల్లితీర్చెను. లో. "పిట్టతగవుపిల్లితీర్చి నట్లా జఠరమార్గాలంబు కాళ్లతో నారెంటినిఁ జిక్కఁబట్టి" (నీతిచంద్రిక-సంధి).

పిట్టపిడుగు. దే. క్రి. విణ. 1. అనివార్యము: చూ, వాలాయము. 2; 2. అధికారము: చూ, రపము. 1. [పాదము. (1).

పిట్టు. వై. వి.=పిష్ట. వాసెనపోలె; చూ,

పిఠరము. సం. వి. అ. న. 1. కవ్వపుకోల: చూ, స్తంభము. 1; 2. ముస్తె*: చూ, హరిత (తృణము. 1.); పుం, న. 3 వంటకుండ: చూ, భాండము. 3; 4: చూ, ఉఖ్యము.

పిడక. వై. వి.=పిష్టక. (దేశ్యమని శ. ర.) పిసికిముద్దగాఁజేసి తట్టియెండించిన పేఁడ: రూ-పిడుక, చేఅపుఁబిడక. (సం. ప).— ఉత్పలము, ఉపలనాడి, గరిండము, గహరము, గోగణము, గోగ్రంథి, గోహలము-గోహళము, చాణము, ఛగణము, బుషము - బుసము; తద్విశేషములు.— ౧. ఎరివికి.— రూ-పిడుక, ఎరివి-ఎరువు, గత్త-గత్తము, గొబ్బరము. (సం. ప).— కరీషము-కారీషము, గోగ్రంథి, దోహవము, పాంశువు, శుష్కగోమయము; ౨. ఏరుపిడకకు.— రూ-పిడుక, ఏరు పిడక-ఏర్పిడక-ఏఱుపిడక-ఏఱ్పిడక, ఏఱునుగ్గు, నుగ్గు, పరట, వంట. (సం. ప).— కరీషము-కారీషము; 3. కాలిన పిడక తునుకకు.— కచిక-కచ్చిక; ౪. గోమయమునకు:— పెండ-పేఁడ. (సం. ప).— గోకృతము, గోపురీషము, గోమయము, గోవిట్టు, గోవిష్ఠ, గోకృత్తు, గోహన్నము; ౫. నిప్పుతగిలించిన పిడకలవరుసకు.—తోఁకచిచ్చు. (సం. ప).— ఉపాహితము; ౬. పేఁడకు.— పెండ-పేఁడ. (సం. ప).—గోమయము; (మిగతవానికి "చూ, శుష్కగోమయము.") (శమలము).

పిడకనిప్పు. వా. వి: చూ, వహ్ని. 1.

పిడకమొసలి. వా. వై. రూ-పిడుకమొసలి: చూ, మత్స్యము. 1.
పిడచే వా. వి. రూ-పిడుచే: చూ,సాదము(1).
పిడచేపాఁత. వా. వి: చూ, అలుకుమొట్టు.
పిడత. వా. వి. రూ-పిడుత. 1. మిక్కిలి చిన్న కుండ. చూ, భాండము. 3; 2. చిన్నకెన్నె: చూ, పాత్రము. 6.
పిడప. వా. వి. పిడిచినబట్ట: చూ, వస్త్రము.
పిడి. దే. వి. 1. రూ-పిడికిలి. గుప్పిలి, గవ్విలి, ముష్టి (చూ,హస్తము.)1; 2. కత్తిలోనగువాని పిడి: గాజోపిడుఁజో,జేన,పిడుఁజో,నెమ్మలిపిడుఁజో-నెమ్మలిపిడుఁజో. (సం. ప).— తలము, త్సరుక్రు, పరంజము (మిగతవానికి "చూ, దిప్పి. 2"); 3. అఁడుబెంక. ఉ, హరి. 4, ఆ. 23; హరి. ఉ. 7, ఆ. 155: చూ, హరిణము 1; వా. 4. (నాలులోనగువాని)పిడి, పాగడ: చూ, సూత్రము. 1; 5. త్రిద్ధలో వేషము లోనగువానిని పట్టించుట.
పిడికట్టు. దే. వి. రూ-పిడికిటికట్టు: చూ, లస్తకము.
పిడికిటికట్టు. వా. వి.—వై.—
పిడికిటిపోటు. వా. వి: చూ, నోర్మద్యము.
పిడికిలి. గ్రా. వి: చూ, పిడి. 1.
పిడికిలించే. దే. స. క్రి. పిడికిటఁబట్టు. భార. ఉద్యో. 2, ఆ. 180.
పిడికిలింత. వా. వి. నతి: చూ, హణిగలు.
పిడికెడు. వా వి. పిడికిలిపట్టెడు పరిమాణము: చూ, హస్తము. [చూ, మేఁడి.
పిడికోల. దే. వి. నాఁగేలులోనగువానిమేఁడి:
పిడిగంట. ద్వ. వి. నిడుపుపిడిగలగంట. రాజ. 1, ఆ. 167: చూ, పీఠె.
పిడిగంటలింగయ్య భీమలింగయ్య. వా.జా. పట్టి పట్టు వీడనివాఁడు.
పిడిగుద్దులు. దే. వి. బ. 1: చూ, బాలక్రీడ; 2. (ముష్టియుద్ధమునందలి) గుద్దులు.
పిడిగొట్టు. దే. స. క్రి: చూ, బుడ్డకొట్టు.
పిడిచెలితిమూర. దే. వి: చూ, రత్ని. (చిటికెన వ్రేఁచినపిడిమూర అరత్ని):చూ,హస్తము.1.
పిడియము. దే. వి. రూ-పిడెము. బాఁకు. స్వా. 4, ఆ. 30: చూ, బాణము. 1.
పిడిరేమఁగు. ద్వ. వి. కరిణి: చూ, హస్తి.
పిడివాలు. దే. వి. 1. పనకట్టలను చేతికోలఁది నెత్తి గింజేల రాలఁగొట్టుట : బల్లకొట్టు; 2: చూ, రాజి. 3. [బము. 1.
పిడివాదము. వా. వి: చూ, దగ్ధవాదము.
పిడివేయు. దే. అ. క్రి. 1.పసులకడిలో చేయిడి త్రిప్పు; వా. 2. (కట్టలోనగువానిని కత్తిలోనగువానికిమొదట) చెక్కివేయు.
పిడిసాన. ద్వ. వి: చూ, వైధనిక.
పిడుఁజో. వా. వి. (రూ-పిడుఁదు- పిణుఁజో) కొణుఁజో, గోమారి,చెక్కకొణుఁజు, చెక్కపిడుఁజు: చూ, బుడ్డపిడుఁదు.
పిడుఁదు. వా.వి.—పై.— [దేశ్యమని.శ.ర).
పిడుక. వై. వి.=పిష్టక: చూ, రూ-పిడక.
పిడుకమొసలి. దే. వి: చూ, రూ-పిడకమొసలి.
పిడుగు. వై. వి.=పిటక. రూ-పిడ్గు. (దేశ్యమని శ. ర.) (సం. ప).—అశని, నిర్ఘాతము, పిటకము; తద్వి.— చేలిపిడుగు.[బాణము. 1.
పిడుగుకైదువు. దే. వి. వజ్రాయుధము: చూ,
పిడుగుమొత్తినరాయి. జా. 1. పిడుగుచే అదుముడు పడినరాయి; 2. జవాబుచెప్పనివాఁడు, మూర్ఖుఁడు.
పిడుచే. దే. వి: చూ, రూ-పిడచే.
పిడుచేపాఁత. ద్వ. వి: చూ, రూ-పిడచేపాఁత.
పిడుచే. దే. స. క్రి: చూ,పిండు, (2) (3) (4).
పిడుత. దే. వి: చూ, రూ-పిడత.
పిడెము. దే. వి: చూ, రూ-పిడియము. [శ.ర.)
పిడ్గు. వై. వి.=: చూ, రూ-పిడుగు (దేశ్యమని
పిణుఁజో. వా. వి: చూ, రూ-పిడుఁజో.

**పిణ్యాకము.** సం. వి. అ. పుం, న. 1: కిణ్వము, తిలకిట్టము. (తె. ప).— గానుఁగపిండి, తెలకపిండి- తెలికపిండి; 2. ఇంగువ: చూ, హింగువు. 1; 3. చిల్లమడ్డి: చూ, సల్లకి (రాజార్హము); 4. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. [సవిత. 2.

**పిత.** సం. వి. ఋ. పుం =పితరుఁడు: చూ,

**పితర.** వై. వి.=పితృ.—వై.-మార్క.3, ఆ.177.

**పితరదొర.** ద్వ. వి: చూ, యముఁడు.

**పితరుఁడు.** వై. వి.=పితృ: చూ, పిత. భార. ఆర. 4, ఆ. 215. [రిక్క.

**పితరులచుక్క.** వై. వి.=పిత్ర్యాక్షు. మఖ: చూ,

**పితరులు.** వై. వి. బ.=పితరః. పితృదేవతలు: రూ-పెతరులు, పితాళ్లు. [లోభము.

**పితలాటకము.** దే. వి. రూ-పితలాటము: చూ,

**పితలాటము.** దే. వి.—వై.—

**పితలు.** అం. కన్నవాఁడు, వడుగుచేసినవాఁడు, చేదువుచెప్పినవాఁడు, అన్నము పెట్టినవాఁడు, వెఱపుదీర్చి కాపాడినవాఁడు. (5)(ద్వి. తల్లిదండ్రులు.) [హుఁడు. 1

**పితాపిత.** సం. వి. ఋ. పుం: చూ, పితామ

**పితామహి.** సం. వి. ఈ. స్త్రీ. తండ్రితల్లి: అయ్యమ్మ, నాయనమ్మ, బామ్మ, మామ్మ. (చూ, సవిత. 2.)

**పితామహుఁడు.** సం. వి. అ. పుం. 1. తండ్రి తండ్రి.(రూ-పీతమహుఁడు-పీతామహుఁడు-పైతామహుఁడు): ఆ, గురువు, పితాపిత-పితృపిత. (తె. ప).—తండ్రితండ్రి, తాత. (చూ, సపిత. 2); 2. తండ్రి: చూ, సవిత. 2; 3: చూ, బ్రహ్మ. 1.

**పితాళ్లు.** వై. వి. బ: చూ, పితరులు.

**పితుకు.** దే. స. క్రి: చూ, రూ-పిదుకు. హరి. పూ. 1, ఆ. 134. [చూ, యుద్ధము.

**పితూరి.** వా. వి. రాజద్రోహము, కలహము:

**పితృదేవత.** సం. వి. అ. స్త్రీ: చూ, పితరదొర.

**పితృపతి.** సం. వి. ఇ. పుం.—వై.—

**పితృపిత.** సం. వి. ఋ. పుం: చూ, పితామహుఁడు. 1.

**పితృప్రసువు.** సం. వి. ఊ. స్త్రీ. పొద్దు పొడుచుటకు ముందైదుగడియల వఱకును, ప్రొద్దుగ్రుంకినవెనుకమూఁడు గడియలవఱకును గలకాలము: చూ, సందెజాము. [త్యకర్మము.

**పితృమేధము.** పా. తల్లిదండ్రులకుఁజేసెడు అం

**పితృయజ్ఞము.** సం. వి. అ. పుం. 1. తనుపు: చూ, తర్పణము. 2; అం. 2: చూ, యజ్ఞములు.

**పితృవనము.** సం. వి. అ. న: చూ, శ్మశానము.

**పితృవ్యుఁడు.** సం. వి. అ. పుం. తండ్రితోడఁ బుట్టినవాఁడు. [ట్టినది:చూ, మేనత్త.

**పితృష్వస.** సం. వి. ఆ. స్త్రీ. తండ్రితోడఁబు

**పితృసౌమనసము.** అం: చూ, శస్త్రములు.

**పిత్ర్యాక్షము.** సం. వి. అ. పుం.=: చూ, పితరులచుక్క.

**పిత్ర్యాణము.** అం: చూ, ఋణత్రయము.

**పిత్తజ్వరము.** అం: చూ, త్రిదోషజము.

**పిత్తడి.** వై. వి.=పిత్తళి (రూ-పిత్తళి-ఇత్తడి-ఇత్తళి): చూ, లోహము. 1.

**పిత్తము.** సం. వి. అ. న. 1: చూ, ధాతువు. 1; వా. 2.=పిచ్చి: చూ, వెఱ్ఱి. 1; 3. జత్రురోగము, కాంతిదము:చూ, రోగము. 1.

**పిత్తల.** సం. వి. ఆ. స్త్రీ: చూ, శకులాదని*.

**పిత్తలము.** సం. వి. అ. న. 1.=ఇత్తడి: చూ, పిత్తడి; విశ. 2. పిచ్చిగలది.

**పిత్తళి.** వై. వి.=పిత్తళి: చూ, రూ-పిత్తడి.

**పిత్తు.** దే. వి. 1. అపానవాయువు: చూ, వాయువు; అ. క్రి. 2. అపానవాయువువిడుచు: పిత్తుకొను.

**పిత్తుకొను.** వా. అ. క్రి. 1: చూ, పిత్తు. 2; 2. అసమర్థతను వెల్లడించు. [పైత్రము-

**పిత్ర్యము.** సం. విశ. తండ్రిది: పిత్రార్జితము,

పిత్రార్జితము. సం. విశ.: చూ, పిత్ర్యము(వాడుక)
పిత్సంతము. సం. వి. త్. పుం. 1: చూ, పక్షి (ఇందుగల పిత్సంగముతప్పు. పిత్సంతము అని చేసుకవలెను); విశ. 2. పడనిచ్చేగలది.
పిదప. వా. అవ్య. 1: చూ, పిమ్మట; దే. వి. 2: చూ, వెనుక. 1; విశ. 3. వెనుకటిది:చూ, వెనుక. 1; 4. తక్కువ: చూ, హీనము. 1.
పిదపిద. దే. వి. 1:చూ, సుకుమారము.2; విశ. 2. ముద్దగాకపలుచేనైనది: రూ-పిదపిదన, అనుకు, తెనువు, తొళక, లుచేక, పేలవము, బక్క, ముదుగు-ముదుము-ఉదుపు. (మిగత వానికి "చూ, కకోకము. 3")
పిదపిదన. దే. వి. విశ.—పై—(విశ. 2వ అర్థమునకు.—భాగ. 10.స్కం. పూ. 758.)
పిదుకు. దే. స. క్రి: రూ-పితుకు, పిండు, పిదుచే, ఈడు: చూ, రెమ్మ. 2.
పిదుకువాడు. వా.వి: గోష్ఠ.
పిధానము. సం. వి.అ. న:చూ, వ్యవధానము. 3.
పిన. దే.విశ. రూ-పిన్న. చిన్న:చూ,స్వల్పము.
పినగుమ్మడు. ద్వ.వి. కేసరి*:చూ,శాకోటము.
పినతండ్రి. వా. వి. పిన్నయ్య: చూ, సవిత. 2.
పినతల్లి. వా. వి. తల్లి చెల్లెలు (మఱియు) పినతండ్రిభార్య. (మేనమామభార్య మేనత్తకాదు-పినతండ్రిభార్యపినతల్లికాదుఅనునది నిజమగు లోకోక్తి): చూ, మాత. 1.
పినద్ధము సం. విశ: చూ, రూ—అపినద్ధము.
పినాకము. సం. వి. అ. పుం, న. 1 శివునివిల్లు (త్రిపురదహనకాలమున బాణజ్వాలలచేనాకమును గప్పినది.): చూ, బాణము. 1; 2. త్రిశూలము:చూ, బాణము. 1; 3. మట్టివాన: చూ, వాన. 1.
పినాకి. సం. వి. న్. పుం: చూ, శివుడు.
పినాకిని. సం. వి. ఈ. స్త్రీ. 1.=పెన్న:చూ, హ్రాదిని (నది);2.ఒకానొకవీణె: చూ,వీణె; అం.3: చూ,తతవాద్యములు.
పినుగు. దే. వి. 1. రూ-పిలుగు. లుబ్ధకుడు: చూ, లోభి; విశ 2. రూ-పిలుగు. లుబ్ధుడు: చూ, లోభి. [రూ-పిన.
పిన్న. దే వి. 1: చూ, శిశువు; విశ. 2: చూ,
పిన్నకక్కెర. ద్వ. వి. కక్కెర: చూ, బకము.
పిన్నగోరంట. ద్వ. వి: చూ, సహా.3.* [నుడు.
పిన్నగద్దె. ద్వ. వి. చింద: చూ, హరివాహ
పిన్నచెఱకు. వా. వి: చూ, హలిని *. [రము.
పిన్నజెమ్మి. ద్వ. వి. నేలజెమ్మి*: చూ, శమీ
పిన్నటనాడు. దే. వి. రూ-పిన్ననాడు. శై. 1, ఆ. 59: చూ, శైశవము.
పిన్నతుమికి. దే. వి. కాకితుమికి*: చూ, స్ఫూర్జకము. [శూకశింబి.
పిన్నదూలగొండెల. దే. వి. కంసూర *: చూ,
పిన్ననాడు. దే. వి: చూ, రూ-పిన్నటనాడు.
పిన్ననీలి. ద్వ. వి. విషాణిక *: చూ, రంజని.
పిన్నసుదురు. దే. వి. ఏనుగునొసటి బుడిపి, వాతకుంభము: చూ, హస్తి.
పిన్ననెల్లి. దే. వి. క్షుద్రాగ్నిమంథము*: చూ, శ్రీపర్ణము. 1. [సురభిపత్రి.
పిన్ననేరేడు. ద్వ. వి. కాకినేరేడు *: చూ,
పిన్నపాంపర. దే. వి: చూ, పాంపర *.
పిన్నపాప. దే. వి. కన్యక: చూ, స్త్రీ.
పిన్నపాల. దే. వి. చిఱుపాల *: చూ, సుమంగళి. (ఓషధులు పచ్చేకామెర్లకు వాడెదరు.)
పిన్నబూరుగు. దే. వి: చూ, శాల్మలి *.
పిన్నములక. దే. వి. నేలములక *: చూ, వాకుడు. [చూ, హస్తికంద.
పిన్నముల్లంగి. ద్వ. వి. క్షుద్రమూలకము *:
పిన్నమ్మ. వా. వి:చూ, పినతల్లి. [ప్రస్థము. 2.
పిన్నయిప్ప. దే. వి. మధూలిక *: చూ, వాన
పిన్నయేలకి. వా. వి: చూ, పత్రిల*.
పిన్నయ్య. వా. వి: చూ, పినతండ్రి.
పిన్నరేగటిదూల. వా.వి:చూ, స్వల్పదురాలభ*.

పిన్నతికము. వా. వి: చూ, శైశవము. [గోఁగు.
పిన్నవరగోఁగు. దే. వి. పీలువు *: చూ, వర
పిన్నవాఁడు. వా. వి: చూ, శిశువు.
పిన్ని. వా. వి: చూ, పినతల్లి. [చూ, బొత్తాము.
పిన్నీసు. వా. వి. ఒకరకము సూదిబొత్తాము:
పిపాస. సం. వి. ఆ. స్త్రీ: అనుబంధ, ఉదన్య, ఓషము, తర్షము, తృట్టు, తృష, తృష్ణ, దాహము. (తె. ప).—దప్పి-దప్పి, దప్పిక, దగ, దూప, నిట్టు, నీరువట్టు-నీర్వట్టు.
పిపాసితుఁడు. సం. విణ. నీరుత్రావనిచ్ఛఁగొన్నవాఁడు: పిపాసువు.
పిపాసువు. సం. విణ. ఉ.—పై—
పిపీలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-పిపీలిక.
పిపీలిక. సం. వి. ఆ. స్త్రీ. రూ-పిపీలి, హీర. (తె. ప).—చీమ, సన్నగాఁడు; తద్విశేషములు.—౧. ఎఱ్ఱచీమకు.—కపింజిక, ఘృతేలిక, తైలపిపీలి-తైలపిపీలిక, రక్తపిపీలిక. (తె).—ఎఱ్ఱచీమ; ౨. చిన్న ఎఱ్ఱచీమకు.—కపిశ; 3. పెద్ద ఎఱ్ఱచీమకు.—(తె).—కొఱివిచీమ; ౪. కొండచీమకు.—ఉద్దీపకము, వజ్రిహేతువు. (తె).—కొండచీమ, గామ; ౫. నల్లచీమకు.—ఉలంగవము, కృష్ణపిపీలి, కృష్ణపులంగవము, మర్కోటపిపీలిక, మహద్వజ్రిహేతి. (తె).—కండచీమ, కండ్రి, కట్టెచీమ, గండ్రిచీమ, నల్లచీమ, పెద్దనల్లచీమ; ౬. ఒకరకము నల్లచీమకు.—(తె)—చేలిచీమ; ౭. తెట్టెపెట్టెడునల్లచీమకు.—అస్థ్యుపదేహిక, ఉద్దీపకము, ఉపజిహ్వాక, ఉపతీక, కన్యాపిపీలిక, వమ్రిము, వమ్రి, వమ్రిక; ౮. పుట్టపెట్టెడుచీమకు.—ఉపదేహిక, శిథిలి. (తె).—చెద, చెదపురుగు, చెదలు, చేకొణుకు-చేకొణుదు; ౯. బ్రాహ్మి. (తె).-బాఁపనచీమ.(చూ, హీర.)

పిపీలికాన్యాయము. పా. చీమ పండుకొఱకు చెట్టుమొదటినుండియు వ్రాఁకిపోయిపండునకు కన్నమువైచి లోని రసమానుననురీతి.
పిప్పల. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలి*: చూ, పిప్పలి. 1. [చూ, ప్లక్షము.
పిప్పలచ్ఛదము. సం. వి. అ. పుం. జువ్వి *:
పిప్పలము. సం. వి. అ. న. 1. జలము: చూ, సలిలము; పుం. 2: చూ, రావి*; 3. బాతు: చూ, శరారి.
పిప్పలాశనము. సం. వి. అ. పుం. ఏనుఁగు: చూ, హస్తి.
పిప్పలి. సం. వి. ఈ. స్త్రీ. 1: అమృత, ఉపకుల్య, ఉషణము, ఊషణ, కటి, కటుబీజ, కణ, కఫఘ్ని, కృకల, కృష్ణ, కోరంగి, కోల, కోలమూలము, కోల్య, క్రౌంచాదనము, చపల, జటిల, తండులఫల, పిప్పల, మాగధి, వైదేహి, శౌండి. (తె).—పిప్పలితీఁగె, పిప్పళ్లమోడి*; తద్విశేషములు.—౧. అడవి పిప్పలికి.—కారంభము, క్షుద్రపిప్పలి, వనపిప్పలి, వనీరము. (తె).—అడవిపిప్పలి; ౨. గజపిప్పలికి.—కచ్చటము, కపిల్లిక, కపివల్లి, కరిపిప్పలి, కాండీరము, కుంజరపిప్పలి, కృత్రిమ, కోలవల్లి, గజకణ, గజపిప్పలి, గజాహ్వ, గృహకాండము, చవికాఫల, జలపిప్పలి, వశిరము-వసిరము, శ్రేయసి. (తె).—ఏనుఁగుపిప్పలి; 3. నీరుపిప్పలికి.—కోష్ట్రి, గైరి, తోయపిప్పలి, పిత్తల, లాంగల, శకులాదని, శారది. (తె).—నీరుపిప్పలి, బొక్కెన; ౪. పిప్పలీమూలమునకు.—కోలమూలము, గ్రంథికము, చటక, పిప్పలీమూలము*. (మిగతవానికి "చూ, శౌండి"); ఇ. పుం. 2: చూ, రావి*; అం. 3: చూ, పిప్పలీద్వయము. [పిప్పలి.1*.
పిప్పలితీఁగె. వా. మి. వి. పిప్పలికట్టె: చూ,

పిప్పలీద్వయము. అం. పిప్పలి, గజపిప్పలి.

పిప్పలీమూలము. సం. వి. అ. పుం: చూ, పిప్పలి. 1 *

పిప్పల్యాదిలేహ్యము. అం: చూ, లేహ్యములు.

పిప్పళ్లమోడి. మి. వి: చూ, పిప్పలి. 1.*

పిప్పి. వై.వి.=పిప్పలీ. రసములేని తుక్కు (దేశ్యమని శ. ర): పిప్పిరి, పిసరు.

పిప్పిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, శమలము.

పిప్పిపన్ను. వా. వి. పురుగుపట్టినపన్ను. రూ-పుప్పిపన్ను: చూ, హానువు (పల్లు.)

పిప్పిరి. వై. వి.=పిప్పలీ: చూ, రూ-పిప్పి. (దేశ్యమని శ. ర.) జై. 6, ఆ. 157.

పిప్లువు. సం. వి. ఉ. పుం: చూ, పుట్టుమచ్చ.

పిమ్మట. దే. వి. 1. మనోవ్యథ. విజ. 3, ఆ. 3: చూ, శోకము; 2: చూ, అవశల. 2; దౖ. 3. అనంతరము: చూ, వెనుక. 1; 4. పరోక్షమందు. [పి్రియాలము. 1.

పియాళము. సం. వి. అ. పుం: చూ, రూ-

పియ్యి. దే. వి: చూ, రూ-పీయి.

పిర.దే.వి.కానిలోశ్లేభాగము:రూ-పిఱ, పి్రియ.

పిరంగి. వా. వి. 1. రూ-పీరంగి. కత్తి: చూ, రిష్టి. 2; 2: చూ, ఫుంజో; 3: చూ, వానరము; దే. వి. 4. (రూ-పిరంగీ-పీరంగి-పేరంగి) ఒకానొకతుపాకి: చూ, బాణము. 1.

పిరంగిగుండు. వా. వి. జొటుగుండు, పడిగల్లు: చూ, రాయి.

పిరంగిచెక్క. వా. వి: (సం. ప).—ఏలాపర్ణి, కార్సినెల్య. (ఈచెట్టు చైనా జపానుదేశములలో పెరుఁగును.హిందూదేశములోలేదు. సవాయికి పనిచేయును.)

పిరంగీ. దే. వి: చూ, రూ-పిరఁగి. 4.

పిరంగు. వా. వి. —పై.—

పిరి. దే. వి. రూ-పురి. 1. గోనెలులోనగునవి కుట్టెడు త్రాడు: చూ, సూత్రము. 1; 2. మెలి: చూ, లంకె; 3. వెంటి. కళా. 6, ఆ. 58: చూ, సూత్రము. 1.

పిరిగొను. వా.స. క్రి. 1:చూ, వేష్టించు; దే. స. క్రి. 2: చూ, మెలిపెట్టు; అ. క్రి. 3: చూ, వెంటిగొను.

పిరుపీఁకు. దే.వి. (పీఁకు + పీఁకు) రూ-పిర్వీఁకు. 1. బాధ. పరిభా. 5, ఆ. 155: చూ, శోకము; 2: చూ, పైశున్యము. కళా. 1,ఆ.176.

పిరుపీఁకులాడు. దే. అ. క్రి: చూ, పిరిగొను. 3.

పిరుపీఁకుసేయు. ద్వ. స. క్రి.1.—పై.—. పర. 5, ఆ. 54; 2: చూ, హింసించు. హరిశ్చ. 4, ఆ. 163.

పిరుపీఁకులుసేయు. ద్వ. స. క్రి.—పై.—

పిర్వీఁకు. దే. వి: చూ, రూ-పిరుపీఁకు. (బాధకు.—పాండు. 4, ఆ. 146.)

పిఱ. వా. వి: చూ, రూ-పిర.

పిఱికి. వై. విశ.=భీరుకః. భార. ఉద్యో. 3, ఆ. 57: చూ, వెఱపరి. [ఆ. 86.

పిఱికికండ. వై. వి: చూ, వెఱపు. కాశీ. 2,

పిఱికిమెకము. వై. వి.=భీరుకమృగ. ఇఱ్ఱి: చూ, హారిణము.

పిఱు. దే. వి. వృత్తియందు పిఱుఁదుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము.

పిఱుఁదు. దే. వి. 1. రూ-పిఱ్ఱ: చూ, శ్రోణి. 1; 2: చూ, వెనుక. 1. భార. ఆది. 6, ఆ. 9; అం. 3: చూ, కళలుండుస్థలములు; 4: చూ, నక్షత్రస్థానములు.

పిఱుఁదుకొను. దే. స. క్రి: చూ, వెంబడించు. ఉ, హరి. 3, ఆ. 24.

పిఱుఁదులు. అం. వీనికి ఉపమానములు.— భూమి, ఇసుకతిన్నెలు, బండిచక్రములు, గిన్నెలు.

పిఱుతివియు. దే. అ. క్రి. (పిఱుఁదు + తివియు). (రూ-పిఱుతివుచు-పిఱుదీయు-పిఱువోవు-పిఱుసను): చూ, వెనుదీయు.

పిఱుతివుచు. దే. అ. క్రి.—పై.— య.3,ఆ.34.

పిఱుదీయు. దే. అ. క్రి.—పై.— హ్యా.3,ఆ.31.

పిఱుము. దే. వి. 1. పరుషభావము. ఉ, హరి. 2, ఆ. 126; విశే. 2: చూ, పరుషము. 1. హరిశ్చ. 4, ఆ. 11.

పిఱువడు. ద్వ. అ. క్రి. 1: చూ, వెనుదీయు; 2: చూ, స్రుక్కు. 6 .జై. 8, ఆ. 156.

పిఱువెట్టు. దే. స. క్రి: చూ, రాకొట్టు.

పిఱువోవు. దే. అ. క్రి: చూ, వెనుదీయు. హరి. పూ. 6, ఆ. 165.

పిఱుసను. దే. అ. క్రి.—పై—

పిఱ్ఱ. దే. వి: చూ, రూ-పిఱుఁదు. 1.

పిలక. వై. వి.=పీలుక-పిల్లాక, రూ-పిలుక-పిల్క. 1. (కందగడ్డలోనగువాని యందుండు) మొలక: చూ, విత్తనము; 2. (మూలశంకతెవులునందలి) మొటిమ: మొటిమ, మొలక-మొల్క; 3. (తలమీఁదకొద్దిగా నుంచుకొనిన) జొట్టు: చూ, వెండ్రుక.1; 4. (పక్షిలోనగువాని)పిల్ల: చూ, శకుంతి(పక్షి).

పిలపిల. దే. వి. మూఁగుట-వచ్చుట-పోవుట-చిక్కించుట లోనగువాని యందలి అనుకరణము. సా. 3, ఆ. 117; విజ. 2, ఆ. 193: చూ, హూహూ. (బిలబిలఅనియువాడుక.)

పిలుఁగు. దే. వి, విశే: చూ, రూ-పినుఁగు. (లుబ్ధునకు-పంచ. వేం. 1, ఆ. 217.)

పిలుక. వా. వై. వి.=: చూ, రూ-పిలక.

పిలుకు. దే. వి: చూ, హుంకారము.

పిలుకుమారు. దే. అ. క్రి. (రూ-పిలుకుమాలు-పిల్కుమాలు)1: చూ, మరణించు; 2. పొకారు, నాశమగు: చూ, సమయు. 3.

పిలుకుమారుచు. దే. ప్రే. పిలుకుమారఁజేయు. (రూ-పిలుకుమార్చు-పిలుకుమాలుచు-పిలుకుమాల్చు) 1: చూ, సంహరించు. జై. 6, ఆ. 190; 2. నాశముచేయు: చూ, సమయు. 3.

పిలుకుమార్చు. దే. ప్రే.—పై.—

పిలుకుమాలు. దే. అ. క్రి: చూ, రూ-పిలుకుమారు.

పిలుకుమాలుచు. దే. ప్రే: చూ, రూ-పిలుకుమారుచు.

పిలుకుమాల్చు. దే. ప్రే.—పై.—

పిలుచు. దే. స. క్రి. రూ-పిల్చు: చూ, సంబోధించు. [సంబోధనము.

పిలుపు. దే. వి. (రూ-పిల్పు-పిలుపుడు): చూ,

పిలుపుడు. దే. వి. —పై.—

పిలువనిపేరంటము. జా. తనకుఁదాను వచ్చినది. "పిలువని పేరఁటంబనుచు" విజ. 1,ఆ. 79.

పిల్క. వా. వై. వి.=: చూ, రూ-పిలక.

పిల్కుమాలు. దే.అ.క్రి: చూ, రూ-పిలుకుమాలు.

పిల్చు. దే. స. క్రి: చూ, రూ-పిలుచు.

పిల్ల. వై. వి. 1.=పిల్లాక. 1. పక్షిలోనగువాని సంతతి: చూ, శకుంతి (పక్షి); 2. మనుష్యాదులసంతతి: చూ, శిశువు; 3. వృక్షాదులసంతతి. "అరఁటిపిల్ల": చూ, వృక్షము; 4. ఆఁడుపడుచు: చూ, స్త్రీ; బ. 5. బిడ్డలు; విశే. 6. చిన్న: చూ, స్వల్పము. [వీణె.

పిల్లఁగ్రోలు. వా. ద్వ. వి. మురళి. నీల.1,ఆ.81: చూ,

పిల్లఁగ్రోవి. ద్వ. వి.—పై.—

పిల్లకాయ. ద్వ. వి: చూ, శిశువు.

పిల్లకోడి చుక్కలు. వా. వి. బ. ఆకాశమున సంచరించెడు చుక్కలగుంపు.(ఇవి రైతులకు వేళఁదెలుపును.)

పిల్లగడ్డము. ద్వ. వి. నడుమమాత్రము కొంచెము వెండ్రుకలుగల గడ్డము: చూ, శ్మశ్రువు.

పిల్లగాఁడు. ద్వ. వి: చూ, పిల్లకాయ.

పిల్లగిఱులు. ద్వ. వి. బ: చూ, బాలక్రీడ.

పిల్లజొట్టు. ద్వ.వి.తలముందటిసిగ: చూ, సిక. 4.

పిల్లదీపు. ద్వ. వి: చూ, బాలక్రీడ.

పిల్లదీవి. వై. వి.—పై—

పిల్లనఁగ్రోలు. ద్వ. వి: చూ, రూ-పిల్లఁగ్రోలు.

పిల్లనఁగ్రోవి. ద్వ. వి.—పై—

పిల్లనూయి. వ్యా. వి. నూతిలోపలి చిన్ననూయి: చూ, చరన్ను. 1. [పిల్లపేంచేర)

పిల్లపిచ్చేర. వ్యా. వి: చూ, శతావరి* (రూ-పిల్లపేంచేర. వ్యా. వి.—పై—

పిల్లపెసర. వ్యా. వి. ముద్గపర్ణి*: చూ, పెసర.

పిల్లమిరియము. వా. వి. 1. వేశ్యాకన్య*: చూ, మిరియము; 2: చూ, పిల్లమెఱము. 1—2.

పిల్లము. సం. వి. అ. పుం. 1. తడికన్ను: చిల్లము, చుల్లము: చూ, లోచనము; విశ. 2. తడికన్నుగలది: చిల్లము, చుల్లము.

పిల్లమెఱము. వ్యా. వి. 1. తలక్రిందుగావేసెడు లాఁగు, పిల్లేరుగంతు, మెఱము: చూ, వాలుమొగ్గ; 2. లాఁగు. రామా. 6, ఆ. 72: చూ, వాలుమొగ్గ. [సాం. మా. 19.

పిల్లఁగట్టించేకామ. వా. వి: చూ, శిశ్నము.

పిల్లవేళ్లు. వ్యా. వి. చిటికెనవేళ్లు. జై. 8, ఆ. 41: చూ, వేలు. 2.

పిల్లాఁడి. దే. వి. (రూ-పిల్లాణి-గిఱపిల్లాణి) అఁడుదాని కాలి నాలుగవవ్రేలినగ. కళా. 7, ఆ. 204: చూ, భూషణము. 2.

పిల్లాకము. సం. వి. అ. పుం. 1.=పిల్ల: చూ, పిలక. 4; 2.=పిలక. బీజము: చూ, విత్తనము.

పిల్లాణి. దే. వి: చూ, రూ_పిల్లాఁడి.

పిల్లి. పై. వి.=బిడాల: చూ, మార్జాలము.

పిల్లికన్రితనము. వ్యా. వి. వైడూర్యము: చూ, రత్నము. 1.

పిల్లికూన. వా. వి. పిల్లిపిల్ల: చూ, మార్జాలము.

పిల్లిగడ్డ. వై. వి: చూ, పునుఁగుచెట్టము. నీలా. 1, ఆ. 911.

పిల్లితేగలు. వా. వి: చూ, పిల్లపిచ్చేర*.

పిల్లిపెసర. వ్యా. వి. కాకిపెసర*: చూ, పెసర.

పిల్లిశీలము. జా. కృత్రిమస్వభావము. "శీలమఖిలంబునిది పిల్లిశీలమనుచే." పాండు. 3, ఆ. 36.

పిల్లు. దే. వి. రూ-పుల్లు.*. విక్రి. 2, ఆ. 171: చూ, తృణము. 1.

పిల్లేరుగంతు. వ్యా. వి. (పిల్ల + వేరుగంతు): చూ, పిల్లమెఱము. 1.

పిశంగము. సం. వి. అ. పుం. 1. కపిలవర్ణము: చూ, వర్ణము. 6; విశ. 2. కపిలవర్ణముగలది: చూ, వర్ణము. 6.

పిశాచకి. సం. వి. న్. పుం: చూ, శ్రీదుఁడు.

పిశాచము. సం. వి. అ. పుం. 1: చూ, దేవతాభేదము; 2.=పిసాసి: చూ, భూతము; 3: చూ, పిల్లి.

పిశాచసత్వ. అం: చూ, ద్వాదశసత్వాలు.

పిశాచి. సం వి. ఈ. స్త్రీ. 1. స్త్రీపిశాచము: చూ, భూతము; 2: చూ, మాంసి.*

పిశిత. సం. వి. ఆ. స్త్రీ: చూ, పిశాచి. 2.

పిశితము. సం. వి. అ. న: చూ, మాంసము.

పిశున. సం. వి. ఆ. స్త్రీ. 1. స్పృక్క: చూ, రాజార్హము; 2: చూ, షడ్గ్రంధ. *

పిశునము. సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1; పుం. 2: చూ, వాయసము.

పిశునుఁడు. సం. వి. అ. పుం. 1. నారదుఁడు: చూ, సన్యాసి; విశ. 2: చూ, సూచకుఁడు. 1; 3: చూ, హీనుఁడు; 4: చూ, వ్యాధుఁడు. 2.

పిష్టకము. సం. వి. అ. న. 1. నూఁబోడి: చూ, శ్రీమాన్. 1; పుం. 2: చూ, భక్ష్యము; 3. కంటితెవులు: చూ, హర్షణము; 4. కించిజ్జఘనాధిక్యమును స్తనాంతవిస్తృతియు గల గజవిశేషము: చూ, హస్తి.

పిష్టపచనము. సం. వి. అ. న. బూరెలమూఁకుడు: చూ, పాత్రము. 6. [ముగ నూఱుట.

పిష్టపేషణన్యాయము. పా. నూఱినపిండినే వ్యర్థ

పిష్టప్రిమిత్య పూపన్యాయము. పా. పిండియెంతయో రొట్టెయు నంతయే యనురీతి.

పిష్టము. సం. వి. అ. న. 1.=పిండి (విసిరినది): చూ, పిండి (1); 2.=పిట్టు. వాసెనపోలె: చూ, సాదము (1); 3. సీసము: చూ, లో

హము. 1; వా. 4: చూ, పిణ్యాకము; విశే. 5. పొడిచేయఁబడినది.

పిష్టపక్త్రి. సం. వి. ఇ. న: చూ, చమసము. 1.

పిష్టసౌరభము. సం. వి. అ. పుం,న. చందనము: చూ, వాసన. 1. [కము.

పిష్టాతకము. సం. వి. అ. పుం: చూ, పటవాస

పిస. దే. వి. అవివేకము: చూ, వెఱ్ఱి. 2.

పిసక. దే. వి. తల వెంట్రుకలయందు చెమటచే బందనగొను మఱికి: చూ, మలినము.

పిసరు. దే. వి. 1: చూ, పిప్పి; 2. కడిగినధాన్యములో తోఁపుడుపడినది: చూ, స్తంబకరి (ధాన్యము); 3. లేశము: చూ, స్వల్పము. 4: చూ, శకలము.

పిసాసి. వై. వి.=పిశాచ. 1.పిశాచము:చూ,భూతము; 2. ఆఁడుదయ్యము: చూ, భూతము.

పిసాళము. దే. వి. 1:చూ,వెలుతురు. 1;2:చూ, పరిహాసము. పర. 3, ఆ. 196; 3:చూ, వ్యాపనము; 4: చూ, వికాసము. పాండు. 4, ఆ. 13; 5. దొంగటక్కరి: చూ, వంచన; 6: చూ, రోషము.

పిసాళి. దే. విశే. 1. వ్యాపనముగలది. విజ. 2, ఆ. 128: చూ, హిండితము; 2. ప్రకాశముగలది. పాండు. 4, ఆ. 132: చూ, శోభితము. 5; 3. దొంగయెత్తుగలది; వా. 4. కోపముగలది (ఆఁడుది), కోపన: చూ, స్త్రీ; 5. కుజనుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 6: చూ, మూర్ఖుఁడు; 7. కుత్సితపు ఆఁడుది: చూ, స్త్రీ.

పిసాళించు. దే. అ. క్రి. 1: చూ, వ్యాపించు. జై. 7, ఆ. 198; 2: చూ, హావణిల్లు; 3:చూ,హేళనము చేయు.కళా. 1, ఆ. 143; 4. పరిమళించు. స్వా. 2, ఆ. 55: చూ, విసరు. 6; 5. దొంగటక్కరివేయు: చూ, వంచించు; 6: చూ, రోషించు; స. క్రి. 7:చూ, హసించు.

పిసి. వా. వి. 1: చూ, రూ-పిస; దే. వి. 2.తొలయందు బిగఁగొట్టుటకై చెక్కిన స్తంభము పట్టెలోనగువానిచివర.

పిసికిళ్లు. దే. వి. బ. 1. జొన్నలులోనగువాని యూఁచేబియ్యము; చూ, స్తంబకరి (ధాన్యము); 2. పిసుకుటలు. [ఆ.84: చూ, లోభి.

పిసిడి. గే. విశే. (రూ-పిసిని-పిసినారి) జై. 1,

పిసినారి. దే. విశే. —పై.—

పిసిని. దే. విశే. —పై.—

పిసినిగొట్టు. దే. విశే. —పై.—

పిసినితనము. వా.వి. లోభత్వము:చూ,లోభము.

పిసుకు. దే. స. క్రి. 1. పిండిలోనిగువానిచేత మర్దించు: చూ, సమ్మర్దించు; 2. పాదములు లోనగువాని నొత్తు:అదుము,ఇఱుకు, ఊఁదు, ఒత్తు, కుక్కు, నొక్కు. (సం.ప).— ఘర్షించు (చూ, సమ్మర్దించు);3. అడఁగఁజేయు: అడఁచు-అణఁచు, అదుము, ఆనించు, ఆను, ఇఱుకు, ఊఁదు, ఒత్తియాడు, ఒత్తు,క్రుక్కు, దమించు-దమియించు,పట్టు. (చూ, సమ్మర్దించు).

పిసుకుట. వా. వి: చూ,పిండిపీఁచు.

పిసుకువాఁడు. వా. వి: చూ, సంవాహకుఁడు.

పిస్తాపప్పు.వా.వి.అభిషుకము(జ్ఞాపకశక్తినిచ్చును)

పిహితము. సం. వి. అ. న. 1. కనుఱెప్పమూఁత: చూ, మూఁత. 3; విశే. 2: చూ, స్థగితము; అం. 3: చూ, పుటక్రియలు; 4: చూ, ఆకాశమండలములు;5: చూ,అలంకారము.3. (ఇతర రహస్యవృత్తితానెఱిఁగినట్లు చెప్పుట. ఉదా.—“పతియుదయవేళ నింటికిరాఁగ శయ్యఁబఱచె.”) [జేర్చెడుపదము.

పిళ్ల. వా. వి. కొన్నిజాతుల పేరునకు తుదను

పిళ్ళారి. దే. వి: చూ, వినాయకుఁడు. 1.

పిళ్లు. దే. వి. బ. దూడలను కుడవనీని యావులను దూడలు చేచ్చినయావులను మరలు కొలుపుటకై తద్యోనిద్వారమునఁజొప్పించి లాగెడు తోరపుకుఱుచ కసవువెంటి,పొదుఁగుపట్టుట.

# పి

పీఁకిపించెట్టు. వా. స. క్రి. నలిపినవల్లెరుకాఁడనలెఁ జేయు, బాధించు: చూ, హింసించు.

పీఁకు. దే. స. క్రి. 1. పెఱుకు: చూ, పెఱుకు; 2. తీసివేయు: పెఱుకు-పెఱ్కు-పెఱుకు; వా. 3. లాగు: చూ, రెమ్మ. 2.

పీఁకులాట. దే. వి: చూ, పిఱపీఁకు.

పీఁకులాటపంచాంగము. జా. సాధ్యముకానిపని.

పీఁకులాడు. దే. అ. క్రి: చూ, వెంటిగొను.

పీఁకుపీఁకాడు. దే. స. క్రి. మిక్కిలి పెఱుకులాడు.

పీఁకె. దే. వి. 1. నాగసరము లోనగు వాద్యముఖమునఁ జొప్పించెడుకొవ్విపుల్ల; 2. కాశెపలెఁ జుట్టిన చిన్న ఆకుచుట్ట; 3. తాగి మిగిలినపొగచుట్ట. [త్రిము. 6.

పీఁకెదాను. వా. వి. తమ్మపడిగను: చూ, పా

పీఁకెవాలు. దే. అ. క్రి. 1: చూ, సాటసాట వోవు. అచ్చ. అర, కాం. 22; 2. చేవ్పటయగు.

పీఁచె. వై. వి.=పింఛ: చూ, రూ-పింఛియము.

పీఁచెమడపు. దే. వి: చూ, రూ-పింఁచెమడపు.

పీఁచెమణఁచు. వా. స. క్రి. (రూ- పీఁచెమడఁచు-పింఁచెమడఁచు-పింఁచెమణఁచు): చూ, సంహరించు. [4: చూ, శక్తి. 1.

పీఁచెము. వై. వి: చూ, రూ-పింఁచెము. 1-2-3;

పీఁచెర. దే. వి: చూ, శతావరి * (ఇదిద్వివిధము.-పిల్లపీఁచెర, పెద్దపీఁచర. ఇదెపిల్లపీఁచెర.)

పీఁచు. దే. వి. జీబు, నార: చూ, శల్కము. 2.

పీఁట. వై. వి.=పీఠ: చూ, సింహాసనము.

పీఁటముడి. వా. వి. దట్టముగావేయఁబడినముడి.

పీఁటవెట్టు. ద్వ. అ. క్రి. లేవక యొకచోటనే పాదుకొనియుండు. స్వా. 4, ఆ. 42; సారం. 1, ఆ. 92.

పీఁటవెట్టుమెకము. ద్వ. వి: చూ, సూకరము.

పీక. వా. వి. 1: చూ, మెడ; 2. పిల్ల. "ఆఁడపీక" (భద్రాచలప్రాంతమున వాడుక).

పీకఁడు. వా. వి. కొడుకు. "పీకఁడుపుట్టెను" చూ, సూనుఁడు. 1. (భ-ప్రాం-వాడుక.)

పీకి. వా. వి: చూ, రూ-పీక. 1-2. (భద్రాచలప్రాంతమునవాడుక).

పీకియ. వా. వి.—పై.—

పీకె. వా. వి.—పై.—

పీగ్రిద్ద. ద్వ. వి: చూ, పిన్నగ్రిద్ద.

పీఠకేళి. సం. వి. ఇ. పుం: చూ, విటుఁడు.

పీఠమర్దుఁడు. సం. విశే. 1.—పై.—; అం. 2. ధృష్టుఁడు: చూ, నాయకులు. 2; 3: చూ, నాయకులు. 3.

పీఠము. సం. వి. అ. పుం.=పీఁట: చూ, పీఁట.

పీఠి. సం. వి. ఈ. స్త్రీ.=—పై.—

పీఠిక. సం. వి. ఆ. స్త్రీ. 1: ఎగ్గురు-ఎగ్గులుతు; 2. ఉత్కృష్టపీఠము: చూ, సింహాసనము.

పీడ. సం. వి. ఆ. స్త్రీ. 1. బాధ: చూ, శోకము; 2. కరుణ: చూ, హార్దము. 2; 3. సిగదండ, కచ్చే: చూ, భూషణము. 2; 4. తెల్లతెగడ*: చూ, సర్వానుభూతి.

పీడనము. సం. వి. అ. న. 1. పరులచేఁగలుగు రాయిడి: చూ, సమ్మర్దము; అం. 2: చూ, ఆలింగనములు.

పీడాకరుఁడు. సం. విశే: చూ, కనుకట్టు.

పీడావస్థ. అం. రాశ్యంతనవాంశయందున్న గ్రహము పీడావస్థను బొందును.—బంధుమిత్రవిరోధము, బంధనము, దాసత్వము గలుగును. (చూ, అవస్థలు. 5.)

పీడించు. సం. స. క్రి. 1: చూ, పీడితమగు; 2: చూ, హింసించు; 3: చూ, సమ్మర్దించు.

పీడితమగు. మి. అ. క్రి: అణఁగు, అదుముడుపడు, అలుగులపడు, ఇఱుకు, ఈండ్రించు, ఒత్తుపడు, కమియు, కసుగు, దండసిలు—

దండసిల్లు, నలఁగు, నలఁగుడుపడు, నలఁగుడు పెట్టు, పొట్టుపొదలగు.(సం.వ).—పీడించే. (చూ, సమ్మర్దించే.)
పీడితము. సం. విణ. 1: చూ, గజబిజి. 5; 2: చూ, సమ్మర్దితము; అం. 3: చూ, ఉత్తానకరణబంధములు; 4: చూ, చుంబనములు.
పీడ్యమానము. సం. విణ. పీడింపఁబడుచున్నది.
పీత. సం. వి. ఆ. స్త్రీ. 1. పసుపు: చూ, వర్ణము. 6; వై. వి. (1)=పీతము. ఎండ్రికాయ: చూ, హరిలాంఛనము.
పీతకి. సం. వి. ఈ. స్త్రీ: అగ్నిమేడి, తిందుకిని. (తె. వ).— అగ్గిమేడి.* (చూ,వృక్షము).
పీతఘోష.సం.వి.ఆ.స్త్రీ:చూ,పీతపుష్పము.1.*.
పీతచందనము. సం. వి. అ. న: చూ, వాసన. 1.
పీతదారువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. (రూ-పూతిదారువు) 1. దేవదారువు*: చూ, సూక్ష్మదారువు; 2: చూ, హరిద్రువు *.
పీతద్రువు. సం. వి. ఉ. పుం. 1: చూ, పీతదారువు. 2; 2. సరళము*:చూ,సర్వానుభూతి.
పీతనము. సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1; 2: చూ, హరిదళము; 3: చూ, పీతదారువు. 1*. [కుపాన్న.
పీతని.సం.వి.ఈ.స్త్రీ.రూ-పీవని*:చూ, మయ్యా
పీతపుష్పము. సం. వి. అ. పుం. 1. గోఁగు, మృదుద్రిమము*:చూ, వరగోఁగు; 2: చూ, శ్వేతపుష్పము *.
పీతభద్రము. సం. వి. అ. పుం.—పై.—
పీతమస్తకము. సం. వి. అ. పుం: చూ, భృంగరాజము. 3.
పీతము. సం. వి. అ. పుం. 1.=పీత: చూ, పీత. 1; 2. పసుపురంగు: చూ, వర్ణము. 6; విణ. 3. పసుపురంగుగలది: చూ, వర్ణము. 6; 4.తాగఁబడినది: ఆపీతము. [చూ,పిచ్చుక.
పీతముండము. సం. వి.అ. పుం. పచ్చతలపిచ్చుక:
పీతమస్తకము. సం.వి.అ.పుం:చూ,పీతముండము
పీతమ్మ. వా. వి. ఆంశేద: చూ, వాగ్రెజె; 2. పనిచేయని అఁడుది: చూ, స్త్రీ. (ఉత్తరసర్కారులలోవాడుక).“చేఁతకానిపీతమ్మ”.
పీతశాఖము. సం. వి. అ. పుం. అశోకము*: చూ, హేమపుష్పము. [చూ, సర్జకము. 2.
పీతసారకము. సం. వి. అ. పుం. వేఁగిస *:
పీతసాలము. సం. వి. అ. పుం.—పై.—
పీతాంబరుఁడు.సం.వి.అ.పుం.1:చూ, పచ్చవలువదాలి; విణ. 2. పీతవస్త్రముగలవాఁడు.
పీతి.సం వి.ఇ.స్త్రీ.1.పానము:చూ,సరకము. 3; పుం. 2.గుఱ్ఱము.(రూ-వీతి): చూ, హయము.
పీతిగోరువంక. ద్వ. వి: చూ, విట్చారిక.
పీతిరిగుంట. ద్వ. వి: చూ, మఱుఁగుదొడ్డి.
పీతువు. సం. వి. ఉ. పుం: చూ, సూర్యుఁడు.
పీతోలు. వా. వి. పైనుండుసన్నని చర్మము: చూ, బెరడు. [డు; 2: చూ, వహ్ని. 1.
పీథువు. సం. వి. ఉ. పుం. 1: చూ, సూర్యు
పీనము. సం. వి. అ. న. 1: చూ, సంతోషము; పుం. 2: చూ, స్వేదము. 1; విణ. 3. బలిసినది, పీవము, పీవరము: చూ, స్థూలము. 2.
పీనశము. సం. వి. అ. పుం. రూ-పీనసము:చూ, రొంప. 2.
పీనసము. సం. వి. అ. పుం.—పై—
పీనస రోగజాతకుఁడు. పా. ౧. షష్ఠమమందు చంద్రుఁడును అష్టమమందుశనియును లగ్నాధిపతి వ్యయమందు నున్నపుడును, ౨ లగ్నాధిపతి పాపుఁడై వ్యయమందును పాపగ్రహాంశలయందును నుండి షష్ఠమమందు చంద్రుఁడును అష్టమమందు శనియును నుండునపుడును, 3 షష్ఠాధిపతిఁ జంద్రునితోఁగలిసి యష్టమమున శనిచేఁ జూడఁబడినను, ౪ ద్వాదశమందుఁ బాపగ్రహములుండి యష్టమమున శనిచంద్రులు గలిసినను పీనసరోగము గలవాఁడగును.

పీనాహము. సం. వి. అ. పుం: చూ, తాగాడి.

పీనుఁగు. దే. వి. రూ-పీన్గు చూ, శవము.

పీనుఁగుఁబెండి. దే. వి: చూ, భూతము.

పీనుఁగునకుఁ జేసిన శృంగారము రాజోలకుఁ జేసిన కొలువు. జా. వ్యర్థము.

పీనుఁగుకెంట. వా.వి. 1. శవకాలుష్యము:చూ, క్షణ్మము;2. మరణావస్థ: కొడిమె-కొడిమె, జీంజర్రము, జెన; 3. కష్టము:చూ, శోకము.

పీనోధ్ని. సం. వి. ఈ. స్త్రీ. పెద్దపొదుఁగుగల యావు, పీవరస్తని:చూ, సౌరభేయి (ధేనువు)

పీన్గు. దే. వి:చూ, రూ-పీనుఁగు.

పీయి. దే. వి. రూ-పియ్యి: చూ, శమలము.

పీయూషము. సం. వి. అ. న. రూ-పేయూషము. 1. అమృతము:చూ,సుధ. 1; 2. జున్నుపాలు: చూ, స్తన్యము.

పీరంగి. వా. వి: చూ, రూ-ఫిరంగి. 4.

పీరంగిబాణము. వా. మి. వి.—పై— [పికులు.

పీరు. దే. వి. 1: చూ, గుమ్మ.1;అ.క్రి. 2:చూ,

పీరుచు. దే. స. క్రి: చూ, రూ-పీల్చు.

పీర్లు. పా. వి. తురకల జ్ఞాపకార్థమైన గురుతు.

పీల. దే. విశ. బక్కః:చూ, సాలపు.

పీలి. దే. వి. 1:చూ, పిగిలిపిట్ట. స్వా.4, ఆ.14; 2. ఓడకుదారిచూపెడు చుక్కాని: అగప-అపక-అబక (ఇవి వాడుకలోనివి), కడపుఁజేయి, చుక్కాని-చుక్కాను. (సం.ప).—అరిత్రము, కర్ణము, కేనిపాతకము-కేనిపాతనము-కేనిపాతము; తద్వి.— గి. ఓడనడపు గెడకు.—(సం.ప).-క్షిపణి- క్షేపణి, నౌకాదండము; ౩. ఓడలోనుండు కట్టు గుద్దలికిని లవణాదులసుత్రివ్వనట్టి మ్రానుగుద్దలికిని.—(సం ప.).-అభ్రి; 3. పడవతోసెడుపలక (ఓడతెడ్డు)కు.—కొయ్యతెడ్డు, తెడ్డు-త్రెడ్డు. (సం. ప).—కృపీటపాలము, కేనిపాతకము-కేనిపాతనము-కేనిపాతము, ఖజపము, తండువు-తండువు-తడ్డు-తడ్డువు-తద్దు-తడ్డు వు. (చూ, హోడము).

పీలిక. దే. వి. గుడ్డముక్క:చూ, వస్త్రము.

పీలికాఁడు. దే. వి. కర్ణధారుఁడు:చూ, సరంగు.

పీలిదండలు. వా. వి. బ. సందిట నుంచుకొనెడు కుచ్చులమాలికలు: చూ, భూషణము. 2.

పీలు. దే. అ. క్రి:చూ, రూ-పికులు.

పీలుకము. సం. వి. అ. పుం. 1. పక్షిపిల్ల: చూ, శకుంతి (పక్షి); 2.=పిల్క. కంద*:చూ,సూరణము.

పీలుచు. దే. స. క్రి:చూ, రూ-పీల్చు.

పీలుపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. చాఁగ*:చూ, స్రివ; 2. దొండ *: చూ, రక్తఫల.

పీలువాది. సం. వి.న్. పుం. ఒకమతమువాఁడు.

పీలువు. సం. వి. ఉ. పుం. 1. గొలుగు *: చూ, వరగోఁగు; 2. ఏనుఁగు:చూ,హస్తి; 3: చూ, పరమాణువు; 4. తాటిచెక్క: చూ, శకలము. 4:5:చూ, సుమము; 6:చూ, బాణము.1.

పీల్చు. దే.స.క్రి. రూ-పీలుచు-పీరుచు-పీర్చు. 1. నీరు పాలులోనగునవి జొట్టు: జొట్టు; 2. గాలిని పీల్చు: ఎగఁగొల్లు.(సం.ప).—ఉచ్ఛ్వసించు.

పీవము. సం. విశ. (న్. ఈ. న్)బలిసినది:చూ, రూ-పీనము. 3. (స్త్రీలింగము పీవరి.)

పీవరము. సం. వి. అ. పుం. 1. తాఁబేలు:చూ, వృత్తము. 4 (తాఁబేలు); విశ. 2: చూ, పీవము. (క్రివ్వినదిఅనియు)

పీవరస్తని. సం. వి. ఈ. స్త్రీ:చూ, పీనోధ్ని.

పీవరి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దపిఁచేర *: చూ, శతావరి.

## పు

పుంఖము. సం. వి. అ. పుం.=పింజె. బాణపుపిడి: చూ, పింఛము. 2.

పుంఖానుపుంఖము. జా. పరంపరగా, ఒకదాని వెంబడినొకటి. "శంఖారవంబులు పుంఖానుపుంఖంబులుగా" (ధర్మజ రాజసూయము)

పుంఖితము. సం. విణ. 1. పుంఖానుపుంఖము గాఁజేయఁబడినది; అం. 2: చూ, హస్త ప్రాణములు. [యములు.

పుంఖోద్వేజితవిభజనము. అం: చూ, ప్రమే

పుంఖోపసంఖ్యానము. అం.—పై.—

పుంగవము. సం. వి. అ. పుం. 1. ఎద్దు: చూ, వృషభము. 1; 2. ఒకఓషధి: చూ, వృక్షము.

పుంగవుఁడు. సం. వి. అ. పుం. (ఉత్తరపద మైనచో) శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

పుంగుడు. దే. వి. 1. రూ-ప్రింగుడు: చూ, పులిపిరి; 2: చూ, పుండరీకము. 9; 3: చూ, బొప్పి. [చూ, రాశి. 1.

పుంజము. సం. వి. అ. పుం.=పుంజి. ప్రోవు:

పుంజి. వై. వి. 1: చూ, సమృద్ధి; 2. పరిమెుద లగుపైరు: చూ, సస్యము. 1; 3.=పుంజ: చూ, పుంజము;విణ. 4: చూ, సంపన్నము. 2.

పుంజికొను. ద్వ. అ. క్రి: జోజేరుకొను.

పుంజీ. దే. వి. (స): చూ, నాలుగు.

పుంజీభవించే. సం. అ. క్రి: చూ, ప్రోగువడు.

పుంజే. వా. వి. ఎద్దడినేల: చూ, భూమి. 1.

పుంజేము. వై. వి. 1. ముప్పదియెనికలనూలు: చూ, సూత్రము. 1; వా. 2. (నులకమంచే మురెుుక్క) కాళ్లకట్టుత్రాడు: చూ, సూత్రము. 1.

పుంజేలదండ. వై. వి. ఆఁడుదానిమెడనగ. పాండు. 3, ఆ. 62: చూ, భూషణము. 2.

పుంజో. దే. వి: అజ్జివాలు, అడుగువాలుపులుఁగు, ఆరణి, కొమరుడాలు, కోడి, పెట్టపోలి, మెట్టవాలుపిట్ట-మెట్టవాల్పిట్ట. (సం.ప).- అండజము, ఇంద్రనామము, ఉద్రిధము, కలావికము, కాలజ్ఞము, కావృకము, కాహళము, కికిటి-కిరీటి, కుక్కుటకము, కుక్కుటము, కుమారోపవాహము, కుహూకస్వనము, కుహూకస్వరము, కృకవాకువు, గోవృకము, చంద్రికి, చటకఘు, చరణాయుధము, జ్ఞాని, తామ్రచూడము, నఖరాయుధము; తద్వి.— ౧. అడవికోడికి.- అడవికోడి, కానపుంజో, కారుకోడి-కాఱుకోడి, గునపనకోడి, పొదకోడి. (సం.ప).- కుక్కుటము, కుక్కుభము, కులాలము, కుహూకస్వనము, కుహూకస్వరము, వనకుక్కుటము; ౨.ఆఁడుకోడికి.— పెంటి, పెట్ట, బోబు.(సం. ప).—కుక్కుటి; ౩. కుక్కుట(స్త్రీ)పురుష సామాన్యమునకు.—కోడి; ౪. గ్రామపుకోడికి.— (సం. ప).— కృకవాకువు, మయూరచటకము; ౫. తెల్లవారఁజామున మెుదట కూయు కోడికి.— తొలికోడి; ౬. నీరుకోడికి.— గుండఁగి. చిలవ, నీరుకోడి, ఫుల్లగొరక, బుడకోడి, బొల్లికోడి. (సం. ప).— అంత్రిసమావృతము, జలకుక్కుటము, పరిప్లవము, సలిలకుక్కుటము; ౭. పందెపు కోడిపుంజోనకు.— కాకి వన్నె, జెట్టి. (సం.ప).—కపిలము; ౮. పుంజోలరకములు.— అరజోట్టు, ఈఁకెలదారము, కంచుడేగమారము, కాల్చిచ్చే, కోడిడేగ, గద్దెకాకు (సు)లది, గరుడండు, గాజోలగాఁడు, తెల్లయూరగపిల్లవెళ్లది, నల్లయూరగ, పండెజ్జది, పట్టెడజోట్టుది, పింగళి, పిరంగి, మూగఁబిట్టుకోడి, పుంజోలవేరువిత్తు, రణబేరు, రాహుత్తి, వసులపాతఅ, సెలుకాలుది, (సం. ప).—పట్టభద్రుఁడు. (మిగతవానికి "చూ, సెలుకాలుది").

పుంజోదాలుపు. దే. వి: చూ, స్కందుఁడు.

పుంజోలవేరువిత్తు. వా. వి:చూ, పుంజో.

పుంట. దే. వి. (రూ-పుంటె-పురంట-పురఁట-పూఁట) సంధ్య:చూ, సందెజోము.

పుంటె. వా. వి.—పై—

పుండరీకము. సం. వి. అ. న. 1. తెల్లతామర*: చూ,సహస్రపత్రము; 2. తెల్లగొడుగు:చూ, వారిత్రా; 3. ఒకతీర్థము; 4. గంధద్రవ్యము:

చూ, రాజాస్త్రము; పుం. 5. ఆగ్నేయపు దిక్కునందలి ఏనుఁగు:చూ, హస్తి(చూ,దిగ్గజములు); 6. పులి: చూ, శార్దూలము. 1; 7.కప్పు:చూ, పాపి. 12; 8.తియ్యమామిడి*: చూ, మామిడి; 9. తెల్లపాడలపుష్పము:చూ, విపాదిక. [గకంటి: చూ, విష్ణువు. 1.
పుండరీకాక్షుఁడు. సం. వి. అ. పుం. తెలిదమ్మి
పుండరీకుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక ముని: చూ, సన్యాసి; 2. నిఘంటుకర్తలలో నొకఁడు. [డర్యము.
పుండర్యము. సం. వి. అ. న: చూ, రూ-పౌం
పుండలించు. దే. అ. క్రి. అభూతకల్పనచేయు.
పుండాకోరు. వా. వి: చూ, వంచకుఁడు. 1.
పుండికూర.వా.వి.గోఁగుకూర:చూ,పరగోఁగు.
పుండు. దే. వి. కుఱుపు: చూ, వ్రణము.
పుండ్రకము. సం. వి. అ. న. 1: చూ, పుండ్రము. 5 *; 2: చూ, పుండ్రము. 6.
పుండ్రము. సం. వి. అ. పుం. 1. నలుపుగలిసిన యెఱ్ఱచెఱకు *: చూ, రసాలము. 3; 2:చూ, పుండరీకము. 1; 3.=బొట్టు:చూ, బొట్టు. 1; 4: చూ, పురుగు; 5. పుండ్రకము, పువ్వులగురివెంద *: చూ, శ్వేతపాకి; 6. పుండ్రకము, వంగదేశము: చూ, దేశములు. [సుఁడు. 1.
పుండ్రుఁడు. సం. వి. అ. పుం: చూ, రాక్షు
పుంత. దే. వి. ఇసుకదారి: చూ, మార్గము. 1.
పుంభావము. సం.వి.అ.పుం: చూ, పౌరుషము.
పుంలింగము. అం: చూ, లింగములు.
పుంశ్చలి. సం. వి. ఈ. స్త్రీ:చూ,ఱంకులాఁడి.
పుంసవనము. సం. వి. అ. న. 1. గర్భచిహ్నము తెలినతోడనే పురుషుఁడు పుట్టవలెనని చేసెడు శుభకర్మము: చూ, కర్మములు; 2. క్షీరము: చూ, స్తన్యము.
పుంస్థానకములు. అం. వైష్ణవము, సమపాదము, వైశాఖము, మండలము, ఆలీఢము, ప్రత్యాలీఢము (6) (చూ, స్థానకములు.)
పుకారు. వా. వి. వదంతి: చూ, శబ్దము. 2.
పుకిలించు. దే. స. క్రి: రూ-పుక్కిలించు. పుక్కిలించు. గుప్పించు. (సం. ప).—గండూషించు.
పుకిలింత. దే. వి: రూ-పుక్కిలింత- పుక్కిలి, పుక్క-బుగ్గ.(సం.ప).—గండూషము.
పుక్క. దే. వి. రూ-బుగ్గ. 1: చూ, లెంప. 2; 2. నీటికాయ: చూ, స్ఫోటము. 2; 3. పర్వతాదులయందుండి సంతతధారగా పైకుబికి వచ్చెడు నీరుబుగ్గ: చూ, స్ఫోటము. 2; వా. 4: చూ, పుకిలింత. [షుఁడు.
పుక్కసుఁడు. సం. వి. అ. పుం: చూ, పుల్క
పుక్కిటిపురాణము. జా. పుక్కిటినుండి వెలువడు వ్యర్థపుపలుకులు. "పుక్కిటిపురాణములఁ బొద్దుఁబుచ్చునతఁడు." (రామలింగేశశతకము); "కన్యకయిది పుక్కిటిపురాణమై తోఁచెఁ జేమి." (రామాభ్యుదయము)
పుక్కిలి. వా. వి. 1: చూ,రూ-పుకిలింత;దే.వి. 2. బుగ్గలోపలిభాగము.
పుక్కిలించు. దే. స. క్రి: చూ,రూ-పుకిలించు.
పుక్కిలింత. దే. వి: చూ, రూ-పుకిలింత.
పుచ్చి. వా. వి. (రూ-పుచ్చియ-పుచ్చె.) 1. కొబ్బరి పూఁబిందె: చూ, స్కంధఫలము; 2. తలపుట్టె: చూ, శల్యము. 1.
పుచ్చికోలు. వా. వి. రూ-పుచ్చుకోలు: చూ, ప్రతిగ్రహము.
పుచ్చినట్టు. వా. క్రి. విశ. తప్పనిసరిగా. "నాబాకీని పుచ్చినట్టు తీర్చుము."
పుచ్చియ. వా. వి: చూ, రూ-పుచ్చి.
పుచ్చె. వా. వి.—పై—
పుచ్చె. దే. వి: పుచ్చెతీఁగె, పుచ్చెపాదు. (సం. ప).—కర్కారుకము,కలింగము- కళింగము- కాలింగము- కాళింగము-కాళింగి, కృష్ణబీజము, గోతుంబ. తద్వి.— ౧. ఖురా

-సానిపుచ్ఛేకు.—(సం. ప).—డంగరి-డాంగరి, డింగరము, నాగకుండి; ౨. తిక్తకాలింగికి.— చేఁతిస్పచ్చే. (చూ,హరివాలుకము.)

పుచ్ఛేటిక. వా. వి. (రూ-పుచ్ఛేడిక-పుచ్ఛేడీక-పుచ్ఛేడీకతనము): చూ, సిగ్గు.

పుచ్ఛేడిక. వా. వి.—పై—

పుచ్ఛేడీక. దే. వి. 1.—పై—; 2: చూ, హ్రీమంతుఁడు;3. హ్రీమంతురాలు: చూ, స్త్రీ.

పుచ్ఛేడీకతనము. వా. వి: చూ, పుచ్ఛేటిక.

పుచ్ఛేతీఁగె. వా. వి: చూ, పుచ్ఛే.*

పుచ్ఛేపాదు. వా. వి.—పై—

పుచ్ఛే. దే. వి. 1. ఆముదపుమడ్డి; చూ, మడ్డి. 2; స. క్రి. 2. ఆజ్ఞాపించే: చూ, సెలవిచ్చే; 3. ఇఱుకు. భాగ. 4, స్కం. 105—106: చూ, పీఁకు. 1; 4. గ్రహించే. పంచ. నా. 1, ఆ. 245: చూ, స్వీకరించే; అ. క్రి. 5.పుప్పిపట్టు:చూ,రూ-పుచ్చే;[పే.6.పోఁజేయు. భార. ఆర. 3, ఆ. 372 చూ, పుచ్ఛే. 2; స. క్రి. 7: చూ, పంపు. 11.

పుచ్ఛేకొను. దే. స. క్రి. 1: చూ, పుచ్ఛే. 4. భార. సభా. 1, ఆ. 143; 2. పరిగ్రహించే: చూ, స్వీకరించే.

పుచ్ఛేకోలు. దే. వి: చూ, రూ-పుచ్చికోలు.

పుచ్ఛేట. వా. వి: ఉత్తేజనము.

పుచ్ఛటి. సం. వి. ఈ. స్త్రీ. (పున్నపుంసకలింగమని కొందఱు) వెటికవిఱుచుట: చూ, వేళ్లున్నడి.

పుచ్ఛము. సం. వి.అ.పుం, న. 1. తోఁక:చూ, వాలము.1;2.వెనుకపక్క:చూ,వెనుక. 1.

పుచ్ఛావర్తి. అం: చూ, అశుభావర్తములు.

పుట. వా. వి. (సం. వి. అ. వ. అనియు, దీనికి పొరటతద్భవమనియుకొందఱు):చూ,పొరట.

పుటక్రియలు. అం. వివర్తితము, ఉన్మేషము, పిహితము, కుంచితము, సమము, వితాళితము, స్ఫురితము, నిమేషము, ప్రసృతము. (9) (చూ,ఉపవిద్యలు).

పుటపుట. దే. వి. అదురుట యందగునను కరణము: చూ, హుహూ.

పుటపుటన. దే. వి. 1: చూ, హెచ్చే. 1; విశే. 2: చూ, ప్రవృద్ధము. పాండు. 2, ఆ. 35.

పుటపుటనగు. దే. అ. క్రి: ప్రవృద్ధమగు. స్వా. 3, ఆ. 28. [సీమ. 1 (దేశము).

పుటభేదనము. సం. వి. అ. న. పట్టణము: చూ,

పుటభేదము. సం. వి. అ. న. 1. —పై—; 2. చతుర్విధవాద్యము: చూ, స్వరము. 2; 3. ఏటివంపు, చక్రాణి:చూ,హ్రదిని (నది).

పుటము. సం. వి. అ. పుం, న. 1. పూలబుట్ట: చూ, సజ్జి. 1; 2. దొప్ప:చూ, హరివాణము. (పాత్రము 6); 3. గుజ్జుపుకాలిగొరిజె: చూ, వింఖము; వై. వి. (1).=ప్లుత. అశ్వగతి: చూ, హయము; వా. (2) లోహాదులను పుటము వేయుట: రూ-పుకము.

పుటముబ్బు. ద్వ. అ. క్రి. మీఁదికుబ్బు. వసు. 2, ఆ. 39. [చూ, మల్లశాస్త్రము.

పుటఃసులు. వా. వి. బ. మల్లయుద్ధవిశేషము:

పుట(శ)ములు. అం. అంకపోత, కుక్కుటు, గజ, గోవర,మహా,వరాహపుటములు మొదలగునవి.

పుటమెగయు. ద్వ. అ. క్రి. 1. మీఁదికెగయు: చూ, రేఁగు. 1; 2. దాఁటు. రామా. 6, ఆ. 84: చూ, లంఘించే.

పుటలు. అం: చూ, నాట్యోపయోగములైన యంగములు (అంగము. 9.)

పుటి. సం.వి.ఈ. స్త్రీ. 1.=పుటికె-పుట్టిక-బుట్ట: చూ, పుటము. 1; 2: చూ, పుటము. 2.

పుటిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఏలకి*: చూ,పత్రిల; వై. వి. (1).=పిటకః. (రూ-పుటికె-పుట్టి-పుట్టిక-బుట్ట-బుట్టి-బుట్టిక): చూ, పుటము. 1.

పుటికె. వై. వి.=చూ, రూ-పుటిక. (1)

పుటితము. సం. వి. అ. న. 1. దోసిలి: చూ, హస్తము; విణ. 2. కుట్టఁబడినది: చూ, స్యూతము; 3. దొప్పఁగాఁజేయఁబడినది.

పుటుక్కు. దే. వి. తెగుటయందగు ధ్వన్యను కరణము: చూ, హూహూ.

పుట్ట. వై. వి. 1.=పుటకమ్: చూ, వల్మీకము. (దేశ్యమని శ. ర.); 2. చిన్నపొద: చూ, పొద. 2; 3. జన్మస్థానము. "రోగముల పుట్ట": చూ, స్థానము. 1; 4: చూ, పునాది; 5: చూ, రాశి. 1. [తిర్య. 10.

పుట్టకాఁపరి. వా. వి: చూ, సర్పము. సాం.

పుట్టకాఁపు. దే. వి. 1.—పై—; 2: చూ, నెలుఁగుబంటి. [దుఁడు.

పుట్టకాఁపివాఁడు. వా. విణ: చూ, వల్మీకపా

పుట్టకాలు. దే. వి. బోదకాలు: చూ, హజ్జ.

పుట్టకీలు. వా. వి. పుట్టగోడ.

పుట్టకట్టము. ఆం: చూ, ధామమండలములు.

పుట్టకూటిమెకము. వా. వి: చూ, పుట్టకాఁపు. 2.

పుట్టకూడు. దే. వి. చీమగుడ్లతోఁ గలసిన పుట్టమట్టిముద్ద. స్వా. 4, ఆ. 37.

పుట్టకూడుదిండి. వా. వి: చూ, పుట్టకాఁపు.2.

పుట్టకూడుమెక్కుమెకము. ద్వ. వి.—పై—

పుట్టకొక్కు. ద్వ. వి: చూ, పుట్టగొడుగు.*

పుట్టకోట. ద్వ. వి. కోటకు బలముకొఱకు కోట బయటవేసిన మట్టితిన్నె: చూ, వేదిక.

పుట్టకోవలు. వా. వి. పుట్టమీఁదిశిఖరములు: చూ, వల్మీకము. [సర్పాక్షి.

పుట్టగొడుగు. వా. వి. కుక్కగొడుగు*: చూ,

పుట్టగోఁచి. దే. వి. పోటముంజి: చూ, బొట్టము.

పుట్టమోలు. వా. వి. వాల్మీకిమహర్షి: చూ, సన్న్యాసి.

పుట్టచెండు. ద్వ. వి. 1. ఎగురఁగొట్టియాడెడు బంతి. రామా. 8, ఆ. 51: చూ, సరి. 3; బ. 2: చూ, బాలక్రీడ.

పుట్టచెమ్మ. వా. వి: చూ, వల్మీకశింబి *.

పుట్టచేర్పు. దే. వి: చూ, పుట్టగొడుగు.*

పుట్టతమ్మ. దే. వి: చూ, పుట్టచెమ్మ *.

పుట్టతేనె. దే. వి. (పుట్టలో పెట్టిన) పెరతేనె చూ, మధువు. 5. [చూ, వృశ్చికము. 1

పుట్టతేలు. దే. వి. మండగబ్బ-మండ్రగబ్బ

పుట్టదెట్ట. వా. వి: చూ, పుట్టకాఁపరి.

పుట్టపుట్టువు. దే. వి: చూ, పుట్టమోలు. విక్ర. 1, ఆ. 9. [సం. మా. 17.

పుట్టపెట్టైనట్టు. వా. వి: చూ, పుట్టకాఁపరి. ఆం.

పుట్టమనెడుగబ్బి. వా. వి.—పై.—

పుట్టము. వై. వి.=పటః. బట్ట: చూ, వస్త్రము.

పుట్టి. దే. వి. 1. ఏఱుదాఁటెడుసాధనము: చూ, హోడము; 2: చూ, ఖారి; 3. ఇరువది మణుగులు; వై. వి. 4.=పుటి: చూ, పుటిక. (దేశ్యమని శ. ర.)

పుట్టించే. దే. పేరి: చూ, సృజించే.

పుట్టించేట. వా. వి. కలిగించేట: చూ, సంభవము. 1. [ఆ. 156.

పుట్టిక. వై. వి: చూ, రూ-పుటిక. కళా. 6.

పుట్టినవాఁడు. వా. విణ: చూ, సంభూతుఁడు.

పుట్టినిల్లు. దే. వి. (పుట్టిన + ఇల్లు) రూ-పుట్టిల్లు, మాతృగృహము: చూ, సదనము. 1.

పుట్టిమున్గుట. జా. నష్టమగుట. (పుట్టి=ఏఱు దాఁటించేబుట్ట) రామా. 8, ఆ. 55.

పుట్టు. దే. వి. 1: చూ, రూ-పుట్టుక. 1; అ. క్రి. 2. జన్మించే: చూ, సంభవించే.

పుట్టుక. దే. వి. (రూ-పుట్టు-పుట్టుగు-పుట్టువు): చూ, సంభవము.

పుట్టుకచేల్వజోతి. వా. వి: చూ, హిమాంశువు.

పుట్టుకల్లరి. దే. విణ. పుట్టుకమొదలు కల్లలాడువాఁడు. భార. ఆర. 5, ఆ. 405: చూ, మూఖరుఁడు. [చూ, పర్వతము.

పుట్టుగట్టు. ద్వ. వి. ఉదయాద్రి. య. 3, ఆ. 143:

పుట్టుగు. దే. వి: చూ, రూ-పుట్టుక.

పుట్టుగొడ్డు. దే. విణ. పుట్టుక మొదలు గొడ్డుతన
మకలది (ఆఁడుది): చూ, స్త్రీ. [శేచీఁకు.
పుట్టుగుడ్డి. దే. విణ. జనుషాంధుఁడు: చూ,
పుట్టుచీఁకు. దే. విణ.—పై— భాగ. ఆది. 4,
ఆ. 231. [చూ, జాతకర్మము.
పుట్టుచెయువు. ద్వ. వి. రూ-పుట్టుచెయ్వు:
పుట్టుచెయ్వు. ద్వ. వి.—పై—
పుట్టుచోటు. వా. వి: (సం. ప).—అభిజనము,
ఆకరము, జన్మభూమి. [హముగలవాఁడు.
పుట్టుపాప. దే. విణ. వ్యాధిచే తెల్లఁబాఱిన దే
పుట్టుపునుఁగు. వా. వి. లోమశమృగమదము.
పుట్టుబడి. దే. వి: చూ, పుట్టుక.
పుట్టుమచ్చ. దే. వి: మచ్చ, మఱువు. (సం.ప).
—కాలకము, తిలకము, తిలకాలకము, జటు
లము-జడులము, పిప్లవు (చూ,లక్షణము.1.)
పుట్టుమూఁగ. ద్వ. వి. పుట్టుకమొదలుమూఁగ:
చూ, మూఁగ. 3.
పుట్టుమొండి. వా. వి. పుట్టుక మొదలు మొండి
వాఁడు: చూ, సూరసూతుఁడు.
పుట్టువడుగు. ద్వ. వి. 1. పుట్టుక మొదలు బ్రి
హ్మచారి: చూ, వటువు; 2:చూ, విష్ణువు.1.
పుట్టువు. దే. వి: చూ, రూ-పుట్టుగు.
పుట్టువెట్టి. దే. విణ. పుట్టుక మొదలు వెఱ్ఱివాఁ
డు: చూ, వెఱ్ఱివాఁడు.
పుట్టెడు. వా. వి. పుట్టెడుపరిమితి. (80 కుం.
అనికొందఱు, 200 కుం. అని కొందఱు)
పుట్టెడునేల. వా. వి. 20 కుంటలు (2 పందు
ములు, 4 ఏదుములు, 8 ఎకరములు,
80 కుంచెములు, 800 శెంట్లు, 38720చతురపు
గజములు) [8, స్కం. 155.
పుట్నిల్లు. దే. వి: చూ, రూ-పుట్టినిల్లు. భాగ.
పుతము. వా. వి: చూ, రూ-పుటము. (2).
పుడక. వా. వి. (రూ-పుడుక-పుల్ల) 1. తృణ
కాండము:చూ, హరిత(తృణము.1); 2. కట్టె
పుల్ల(చిన్నచిదుగు):చూ, సమిధ; 3. అడ్డము.
"పానకములోనిపుడక": చూ, సంశోధము.
పుడమి. వై. వి.=పృథ్వీ: చూ, భూమి. 1.
పుడమిచెలి. వా. వి: చూ, వల్మీకము.
పుడమితాలుపు ద్వ. వి. 1. శేషుఁడు:చూ, సర్ప
ము; 2. కొండ. అచ్చ. బాల, కాం. 40:చూ,
పర్వతము; 3. భూపతి:చూ, రాజు. 1.
పుడమితేరెక్కు-వాఁడు. వా. వి: చూ, శివుఁడు.
పుడమినంటు. వా. వి: చూ, విష్ణువు. 1.
పుడమిపట్టి. ద్వ. వి. 1. అంగారకుఁడు:చూ, రా
హువు. 2; 2: చూ, నేలపట్టి.2; 3. భూమిజ.
రామా. 5, ఆ. 65:చూ, సీత.
పుడమిపుట్టు. ద్వ. వి. 1. భూజము,చెట్టు:చూ,
వృక్షము; 2: చూ, పుడమిపట్టి. 3. రామా.
5, ఆ. 244. [సాంబ. దే. 17.
పుడమిముద్దియకోక. వా. వి:చూ, సముద్రము.
పుడమిమొలనూలు. వా. వి. —పై—
పుడమిరా. వా. వి: చూ, పుడమినంటు.
పుడమిఱేఁడు. ద్వ. వి:చూ, రాజు. 1.
పుడమివేలుపు. ద్వ. వి:చూ, బ్రాహ్మణుఁడు.
పర. 2, ఆ. 136. [ఱేఁడు.
పుడమీశుఁడు. వై. వి.=పృథివీశ: చూ, పుడమి
పుడికిరించు. దే. స. క్రి. రూ-పుణికిరించు.
1. కొంచెముగాయిచ్చు: చూ, పెట్టు. 8;
2. సన్నిపాతదోషముచేత గ్రహించు.
పుడికిరింత. దే. వి. (రూ-పుణికిరింత-పుడుక
రింత) 1. ఈవి: చూ, స్పర్శము. 3; 2. పు
ణికిరించుట. [బాలక్రీడ.
పుడికిళ్లు. దే. వి. బ. రూ-పుణికిళ్లు: చూ,
పుడిగ. వా. వి. (రూ-ప్రడుగ-పుడుకు-పుణుకు).
ఈవి: చూ, స్పర్శము. 3.
పుడిసలి. వా. వి. రూ-పుడిసిలి. కుదియఁబట్టిన
చేరలో సగము: చూ, హస్తము.
పుడిసిలి. వా. వి. —పై—

పుడిసిలించు. దే. స. క్రి. పుడికిటఁబట్టు.
పుడిసిలింత. దే. వి. పుడికిటఁబట్టుట.
పుడిసెడు. వా. వి. కుచియఁబట్టిన చేతిలో సగము పరిమాణము: చూ, హస్తము.
పుడుఁకులు. దే. వి. బ. రూ-పుణుఁకులు. కాశీ. 7, ఆ. 138: చూ, భక్ష్యము.
పుడుక. దే. వి: చూ, రూ-పుడక. [ణము. 2.
పుడుకజావిలి. దే. వి. స్త్రీ చెవిపగ: చూ, భూష
పుడుకరింత. దే. వి: చూ, రూ-పుడికిరింత.
పుడుకు. దే. వి. రూ-పుణుకు. 1. ఈవి: చూ, స్పర్శము. 3; స. క్రి. 2. కొంచెముగాయి చ్చు. విక్రి. 2, ఆ. 170: చూ, పెట్టు. 8; 3. ఇచ్చు. హరి. ఉ. 9, ఆ. 46: చూ, పెట్టు. 8; 4. (అయిదు వేళ్లతో) గ్రహించు. ఉ, హరి. 5, ఆ. 202: చూ, స్వీక రించు; 5. త్రిచ్చు: చూ, మర్దించు; 6.(చీఁకటిలో) తడవు: చూ, వెదకు.
పుడుకుఁగల్లు. దే. వి. చింతామణి. అచ్చ. బాల, కాం. 8: చూ, రత్నము. 1. [ధేనువు.
పుడుకుఁవొదుకు. దే. వి. కామధేనువు: చూ,
పుడుకుమ్రాను. దే. వి: చూ, వేలుపుఁజెట్టు. అచ్చ. బాల, కాం. 2. [ద్వి. 182.
పుడుగ. వా. వి: చూ, రూ-పుడిగ. ఆం, భా.
పుణికిపుచ్చుకొనుట. జా. పుడికి గ్రహించుట. విజ. 1, ఆ. 198; విజ. 2, ఆ. 162.
పుణికిరించు. దే. స. క్రి: చూ, రూ-పుడికిరించు.
పుణికిరింత. దే. వి: చూ, రూ-పుడికిరింత.
పుణికిళ్ళు. దే. వి. బ: చూ, రూ-పుడికిళ్ళు.
పుణుఁకులు. దే. వి. బ: చూ, రూ-పుడుఁకులు.
పుణుకు. దే. స. క్రి: చూ, రూ-పుడుకు.
పుణ్యంపుమొన. అం: చూ, మొనలు.
పుణ్యకము. సం. వి. అ. న: చూ, వ్రతము.
పుణ్యక్షేత్రము. సం. వి. అ. న: ఆక్షేత్రము, దివ్యక్షేత్రము.(చూ, క్షేత్రములు."కకారా ది" అనుబంధములో)
పుణ్యక్షేత్రములు.అం.1: చూ, పుణ్యక్షేత్రము; 2: చూ,భూమి. 1. (చూ, పుణ్యనగరములు)
పుణ్యజనుఁడు. సం. వి. అ పుం. 1. నైరృతి: చూ, సోఁకులఱేఁడు;3:చూ, రాక్షసుఁడు. 1; 3. చూ, యక్షుఁడు; 4: చూ, పుణ్యా త్ముఁడు. [శ్రీదుఁడు.
పుణ్యజనేశ్వరుఁడు. సం. వి. అ. పుం: చూ,
పుణ్యనగరములు. అం: చూ, దేశము 1516 పాఁట. [1515 పారట.
పుణ్యభూమి. సం. వి. ఇ. స్త్రీ: చూ, దేశము
పుణ్యము. సం. వి. అ. న.=పున్నియము-పున్నె ము. 1. ధర్మము: చూ, సుకృతము. 1; 2. దానము:చూ, స్పర్శము. 3;విణ. 3: చూ, శుద్ధము. 3; 4: చూ, హృద్యము.
పుణ్యవంతుఁడు. సం. విణ (త్. ఈ. త్):చూ, పుణ్యాత్ముఁడు. [కుఁడు.
పుణ్యశ్లోకుఁడు. సం. వి. అ. పుం: చూ, బాహా
పుణ్యాత్ముఁడు. సం. విణ.(న్) పుణ్యస్వరూపుఁ డు: చూ, సుకృతి. [రోజు.
పుణ్యాహము. సం. వి. అ. న. పుణ్యదినము:చూ,
పుణ్యాహవాచనము. పా. దైవాదికర్మ ప్రారం భమునందు విఘ్నేశ్వర పూజానంతరము మం గళార్థము పుణ్యాహవాచనమను శబ్దమును మూఁడుమాఱులు చెప్పెడు శుభకర్మము.
పుతపుత. దే. వి. చలనమునందగు ననుకరణము: చూ, హూహూ. [ఉ, హరి. 6, ఆ. 104.
పుతపుతపోవు. దే. అ. క్రి: చూ, వివశమగు.
పుత్త. వై. వి.=పృష్ఠ: చూ, వెనుక. 1.
పుత్తడ. వా. వి.నూలికండె:చూ,సూత్రము. 1.
పుత్తడి. వై. వి.=పుత్తళికా. (రూ-పుత్తళి-పుత్తళిక) 1. అపరంజి, మేలిమి (దేశ్యమని శ. ర): చూ, లోహము. 1; 2. బొమ్మ: చూ, సకిన. 3.

పుత్తడికాసు. వా. వి: చూ, మత్స్యము. 1.

పుత్తళి. సం. వి. ఈ. స్త్రీ.1.=:చూ,పుత్తడి.2; వై. వి. (1).=పుత్తళి:చూ,రూ-పుత్తడి. 1. (దేశ్యమని శ. ర)

పుత్తళిక. సం. వి. ఆ. స్త్రీ.=పుత్తడి. 1. కిర్మ. బంగారుబొమ్మ: చూ, సకిన. 3; 2. కిర్మి, లోహపుబొమ్మ: చూ, సకిన. 3.

పుత్తిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, పెరయీఁగ.

పుత్తెంచు. దే. ప్రే. (పుచ్చు + తెంచు)1:చూ, రూ-పుచ్చు. 6. ఉ, హరి.1, ఆ.59;స. క్రి. 2: చూ, రూ-పుచ్చు.3.ఆం, భా. తృ.121.

పుత్రంజీవకము.సం.వి.అ.పుం: చూ,పుత్రజీవి*.

పుత్రకామేష్టి. సా. పుత్రునిఁగోరి చేయుయాగము: చూ, యజ్ఞము.

పుత్రజీవము. సం. వి. అ. పుం: చూ, పుత్రజీవి*.

పుత్రజీవి. సం. వి. ఇ. పుం: అక్షఫలము, అర్థసిద్ధి, కుమారజీవము, కృతజిజ్ఞము, గర్భందము, గర్భకరము, పుత్రంజీవకము, పుత్రజీవము, నూనజీవి*. (దీని విత్తులు గర్భోత్పత్తిఁగలుగఁజేయును. (చూ, నూనజీవి).

పుత్రధాత్రి. సం. వి. ఈ. స్త్రీ: అశ్మజాత, గంధాలువు, పుత్రాలువు*.

పుత్రవతి. సం. వి. ఈ. స్త్రీ.కరవీరి:చూ,స్త్రీ.

పుత్రాలువు.సం.వి.ఊ.స్త్రీ:చూ, పుత్రధాత్రి*.

పుత్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు:చూ, నూన. 1; 2: చూ, పుత్తడి. 2; 3. లక్క దూది: చూ, ప్రత్తి; 4.=పొత్తిక. బొమ్మచీరె: చూ, వస్త్రము.

పుత్రుఁడు. సం. వి. అ. పుం.=బురకఁడు. (పున్నామ నరకమునుండి రక్షించువాఁడు) 1. కొడుకు. మార్కం. 3, ఆ. 100: చూ, నూనుఁడు. 1; అం. 2: చూ, సంతానములు; 3: చూ, పుత్రులు. 1; 4:చూ,పుత్రులు. 2.

పుత్రులు. అం. 1. (కొడుకులు) (వీరుపన్నిద్దఱు.—౧. ఔరసుఁడు (భార్యయందు తనకుఁబుట్టినకొడుకు), ౨. క్షేత్రజుఁడు (ఏదేని యొక కారణమున సంతానవిచ్ఛిత్తి కలుగఁగా పెద్దలయనుజ్ఞ చేతతనభార్యయందు దేవరుఁడులోనగువారికిఁబుట్టినకొడుకు); 3. దత్తుఁడు (దత్తుతీసికొన్నకొడుకు), ౪.కృత్రిముఁడు:(గుణజ్ఞుఁడని యభిమానించి పెంచుకొన్నకొడుకు), ౫. గూఢోత్పన్నుఁడు (భార్యయందు తనకు తెలియకుండ అంకుమగనికిఁబుట్టినకొడుకు), ౬. అపవిద్ధుఁడు (తల్లి చేతగాని తండ్రిచేతగాని యుభయుల చేతగాని విడువఁబడఁగా తెచ్చి పెంచుకొన్నకొడుకు), ౭. కానీనుఁడు (తనభార్యయందు కన్యాత్వమున రహస్యముగా నితరునికిఁ బుట్టినకొడుకు), ౮. సహోఢజుఁడు (గర్భిణిగానుండ తెలిసికాని, తెలియక కాని వివాహము చేసికొన్న భార్యయందుఁబుట్టినయాకొడుకు), ౯. క్రీతుఁడు (తల్లిదండ్రుల వద్ద వెలయిచ్చి కొనుకొన్నకొడుకు), ౧౦.పౌనర్భవుఁడు (పునర్భువునందుఁబుట్టినకొడుకు), ౧౧.స్వయందత్తుఁడు (తల్లిదండ్రులు లేక కాని తల్లిదండ్రులచేత నకారణముగ విడువఁబడికాని తనంతట నేనునీకుఁబుత్రుఁడనయ్యెదనని వచ్చినకొడుకు), ౧౨. జ్ఞాతిరేయుఁడు (జ్ఞాతికొడుకు). వీరిలో మొదటి యార్గురు బంధువులు దాయాదులు నగుదురు. వెనుకటి యార్గురు బంధువులగుదురుగాని దాయాదులు కారు. ఇది భారతమునందు వ్రాయఁబడియున్న విధము ననుసరించినది. జ్ఞాతిరేయుఁడనుదానికి మాఱుగా మనుస్మృతియందు పారశవుఁడు (లేక) శౌద్రుఁడనియు, విజ్ఞానేశ్వరీయమునందు పుత్రికాపుత్రుఁడనియు వ్రాయఁబడియున్నది): చూ, నూనుఁడు. 1; 2. పుత్రులనంబడువారు.—శిష్యుఁడు, భృత్యుఁడు, పుత్రుఁడు, దౌహిత్రుఁడు, భగినీపుత్రుఁడు (5):-

పుత్రేషణము. అం: చూ, ఈషణత్రయము.

పుదియబొట్టు. ద్వ. వి. ఊర్ధ్వపుండ్రము: చూ, బొట్టు. 1.

పుదీన. వా. వి: రూ-పుదీనా-పొదీనా, ఈఁగ యొంకిలికూర *. (జీర్ణశక్తినిచ్చునది).

పుదీనా. వా. వి.—పై.—"పుదీనాపువ్వు".

పుదూరిజాగ్రిదులు. అం: చూ, జాగ్రిదులు.

పునఃపునః. సం. అవ్య. మాటిమాటికి: చూ, తరచుగా.

పునరుక్తవదాభాసము. అం: చూ, శబ్దాలంకారములు. (మరలఁ జెప్పినట్లు దోపించునది. ఉదా.—"జిష్ణుఁడింద్రుఁడు")

పునరుక్తి. అం: చూ, వాక్యదోషములు.(చెప్పినదే చెప్పుట. ఉదా.—"చక్రమున రాక్షసులదుర్మించే చక్రధరుఁడు").

పునర్జీవితము. సం. వి. అ న: ఉజ్జీవనము.

పునర్నవ. సం. వి. ఆ. స్త్రీ. గలిజేరు *: చూ, శోథఘ్ని.

పునర్నవము. సం. వి. అ. పుం. గోరు: చూ, నఖము. 1. (నఖముకడఁ జూపఁబడినవానికి సంబంధించిన మిగతవిశేషములు.—నఖము చిప్పకు —కర్బురహము, కాలి, కేశి, కోలము; తంతిమీటుగోరునకు.—(తె).—కొండు పు, గోరు; పులియొక్క గోరునకు.—(తె).—పులిగోరు.(మిగతవానికి "చూ,హస్తము")

పునర్భవ. సం. వి. ఆ. స్త్రీ. చంద్రికళ, జో, కల, కళ: చూ, పున్నమ.

పునర్భవము. సం. వి. అ. పుం. 1. గోరు: చూ, పునర్నవము; 2. కుటుంబము: చూ, సంసారము. 1; విణ. 3. మరలఁబుట్టినది.

పునర్భువు. సం. వి. ఊ. స్త్రీ:చూ, దిధిషువు. 1.

పునర్వసు. సం. వి. ఉ. పుం. 1. పునర్వసు నక్షత్రము: చూ, రిక్క; 2.=పునాస. ముందుపంట: చూ, సస్యము. 1.

పునర్వసువు. సం. వి. ఉ. పుం. 1:చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3. కాత్యాయనముని: చూ, సన్యాసి.

పునశ్చరణము. సం. వి. అ. న. మంత్రముయొక్క పునః పఠనము.

పునస్సంధానము. సం. వి. అ. న. 1. విచ్ఛిన్నాగ్నిని మరల హోమగుండమునందుఁ గూర్చుట: చూ, వహ్ని. 1; వా. 2. కలపడము, గర్భాధానము.

పునస్సంస్కారము. సం. వి. అ. పుం. ద్వితీయ వారోపనయనాది సంస్కారము.

పునాది. దే. వి. గోడక్రింది పుట్ట: చూ, మూలబంధనము.

పునాస. పై. వి.=1: చూ, పునర్వసు. 2; బం. 2. సూర్యుఁడుపునర్వసునక్షత్రమందుండఁగా విత్తినసజ్జెలులోనగుధాన్యము: చూ, ధాన్యము

పునాసాటకడాలు. వా. వి. బ: చూ, ధాన్యము.

పునిస్త్రీ. వా. సం. వి. సువాసిని: చూ, స్త్రీ.

పునీతుఁడు. సం. విణ: చూ, శుద్ధుఁడు.

పునుఁగు. దే. వి. 1. పూతిగడ్డ, జాలిక, గంధ ఓడాలిక, పూతికోశి: చూ, రాజాన్నము; వా. 2. కమలధాన్యము: చూ, ధాన్యము.

పునుఁగుపిల్లి. ద్వ. వి. రూ-పున్గుపిల్లి: చూ, మార్జాలము.

పునుఁగురాజనాలు. దే. వి. బ. మిక్కిలివాసన గల శాలిధాన్యము: చూ, ధాన్యము.

పునుక. దే. వి. రూ-పున్క. తలచిప్పయెముక: చూ, శల్యము. 1.

పునుకకంచేమువాఁడు. దే.వి. కపాలభృత్తు: చూ, శివుఁడు.

పునుకకంచేమువానివిల్లు. ద్వ. వి. మేరునగము: చూ, పర్వతము.

పునుకచేట్టులదణి. ద్వ. వి: చూ, పునుకకంచేమువాఁడు.

పునుకతాలుపు. దే. వి.—పై.—

పునుకదారి. ద్వ. వి.—పై.—

పున్నెము. పై. వి, విణ.=పుణ్య:చూ, రూ-పున్నియము.

పున్క. దే. వి: చూ, రూ-పునుక.

పుస్గఁబిల్లి. ద్వ. వి: చూ, రూ-పునుఁగుపిల్లి.

పున్న. దే. విశ. చిన్న: చూ, స్వల్పము.

పున్నమ. వై. వి.=పూర్ణిమా. (నిండుతిథి) శుక్లపక్షమునందు పదునేనవతిథి: నెల. (సం.ప)—అశ్వత్థ, నిరంజన, పంచదశి, పక్షిణి, పూర్ణ, పూర్ణిమ, పౌర్ణమాసి, పౌర్ణిమ; తద్విశేషములు.—౧. ఒకకళతక్కువైన చంద్రుఁడుగల పున్నమకు.— (సం.ప).— అనుమతి; ౨. చంద్రునిలో పదునాఱవభాగమునకు.—(సం.).—జ్యో, కల-కళ, పునర్భవ; ౩. దర్శప్రతిపత్సంధికి.— (సం.).— పర్వము; ౪. పున్నమకును పాడ్యమికిని, అమావసకును పాడ్యమికిని నడుమ కాలమునకు.— (సం).— పర్వసంధి; ౫. చైత్రపౌర్ణమకు (వసంతోత్సవము)—(సం) —కర్దమి-కూర్దని, కామమహము, చైత్రావళి—చైత్రి, మధూత్సవము, వాసంతి, సువసంతము; ౬. జ్యేష్ఠపౌర్ణమకు.-(సం).- జ్యేష్ఠి - జైష్ఠి; ౭. ఆషాఢపున్నమకు.—(సం).- ఆషాఢి; ౮. ఆశ్వయుజపూర్ణిమకు-(సం).—ఆశ్వయుజి, కోజాగరము, కాముదీచారము, ద్యూతపూర్ణిమ, శరత్పర్వము, శారది. (మిగిలినవానికి చూ, హరివాసరము. చూ, హిమాంశువు.)

పున్నాగము. సం.వి.అ.పుం. 1.=పొన్న. సురపొన్న*(అనికొందఱు): చూ, సురపొన్న; 2. ఇంద్రుని యేనుఁగు: చూ, హస్తి; 3. పురుషశ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు; 4. తెల్లఁగలువ: చూ, సహస్రపత్రము; 5. జాజికాయ; అం. 6: చూ, దోహదశాస్త్రము.

పున్నియము. వై. వి.=పుణ్య. (రూ-పునియము-పునెము-పున్నెము). 1: చూ, సుకృతము. 1. కాశీ. 2, ఆ. 45; 2.=పుణ్యా. ఈవి: చూ, స్పర్శము. 3; విశ. 3. సుకృతముకలది.

పున్నెము. వై. వి, విశ.—పై—

పుప్పము. వై. వి.=పుష్ప: చూ, సుమము.

పుప్పి. దే. వి. రూ-ప్రిప్పి. 1: చూ, పంటితెవులు; వా. వి 2: చూ, గోరుచుట్టు.

పుప్పించే. దే. క్రి: చూ, పుచ్చే. 6. [హాసువృ.

పుప్పిపన్ను. వా. వి. రూ-పిప్పిపన్ను: చూ,

పుప్పిపురుగు. ద్వ. వి. పులిపురుగు: చూ, పురుగు.

పుప్పు. దే. వి. పశువులకొరిజెలు వ్రస్సిపురుగులుపడెడు వ్యాధి: చూ, పశురోగము.

పుప్పొడి. ద్వ. వి. (పూ+పొడి) పుష్పములయందలిధూళి: చూ, సుమరోరజము.

పుబ్బ. వై. వి.=పూర్వా. సాముకంటి చేక్కు: చూ, రిక్క (సం. అనికొందఱు)

పుమాంసుఁడు. సం.వి. స. పుం: చూ, మనుష్యుఁడు. [చూ, వస్త్రము.

పుముత్తరీయము. సం. వి. అ. న. అధోంశుకము:

పుయిలోటు. దే. వి. 1: చూ, సిగ్గు; 2: చూ, వెఱపు: 3: చూ, పిఱికికండ; 4. రూ—పుయిలోటము. జెంకు. భార. విరా. 3, ఆ. 206: చూ, సంకోచము. 3; 5: చూ, మోమోటమి.

పుయిలోటము. దే. వి: చూ, రూ-పుయిలోటు. 4. భార. విరా. 2, ఆ. 70.

పుయిలోడు. దే. అ. క్రి. 1: చూ, సంకోచించే. భార. ఉద్యో. 1, ఆ. 22; 2. ఖిన్నుఁడగు. ఆం. శే. 26: చూ, విన్నవోవు.

పురంటు. వా. వి. 1: చూ, రూ—పుంటు; 2. కాలము: చూ, సమయము. 1.

పురందరుఁడు. సం. వి. అ. పుం. రూ-పురందుఁడు. 1: చూ, రాముఁడు; 2: చూ, సహస్రాక్షుఁడు.

పురందుఁడు. సం. వి. అ. పుం.—పై—

పురంధ్రి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. కుటుంబిని: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

పురఁటు. వా. వి: చూ, రూ-పుంటు.

పురడించే. వై. అ.క్రి.=పూర. (రూ-పురణించే—

పురాణించు-పురాయించు)1: చూ, వర్ధిల్లు. హరి.పూ,6. ఆ. 174; 2: చూ, విజృంభించు.

పురణించు. వై. అ. క్రి.—పై.—

పురపుర. దే. వి. వాక్కుటయందగు ననుకరణము: చూ, హూహూ.

పురపురవాక్కు. దే.స. క్రి. మిక్కిలి వెతనొందు: చూ, శోకించు.

పురపురలాడు. దే. స.క్రి.మిక్కిలి అపేక్షపడు: చూ, వాంఛించు. [మాయించు

పురమాయించు. వా. స. క్రి: చూ, రూ-పర

పురము. సం. వి. అ. న. 1. పట్టణము: చూ, దేశములు; 2. పాటలీపుత్రమను పట్టణము: చూ, సీమ. 1. (దేశములు); 3. ఇల్లు: చూ, సదనము. 1; 4. మేడ: చూ, సదనము. 1; 5: చూ, శరీరము; 6: చూ,మూఁడు; పుం. 7: చూ, మహిసాక్షి *.

పురస్కరించు. సం. స. క్రి. 1. ముందిడుకొను; 2. పూజించు: చూ, సమర్పించు.

పురస్కారము. సం. వి. అ. పుం. (రూ-పురస్కృతి - పురస్క్రియ) 1. ముందిడుట; 2.పూజనము: చూ, సపర్య; 3: చూ,సన్మానము; 4. పరిగ్రహించుట:చూ, స్వీకారము. 2; 5. తడుపుట; 6. శత్రువులనాక్రమించుట; 7. అపదూఱుపడుట.

పురస్కార్యము. సం. విణ.పురస్కరింపఁదగినది.

పురస్కృతము. సం. విణ. 1. ముందిడఁబడినది; 2. పూజింపఁబడినది: చూ, సన్యస్తము. 2; 3. సన్మానింపఁబడినది: చూ, సన్యస్తము. 2; 4. పరిగ్రహింపఁబడినది: చూ, స్వీకృతము; 5. తడుపఁబడినది: ఉక్షితము; 6.శత్రువుచేనాక్రమింపఁబడినది;7.అపదూఱుపడినది: చూ, హీనము. 2. [రము.

పురస్కృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పురస్కా-

పురస్క్రియ. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

పురస్సరుఁడు. సం. విణ: చూ, పురోగముఁడు.

పురహరుఁడు. సం. వి. అ. పుం:చూ, శివుఁడు.

పురాకృతము. సం. విణ. పూర్వజన్మమందు చేయఁబడినది (శుభాశుభకర్మము)

పురాణగుఁడు. సం. వి. అ. పుం:చూ,బ్రహ్మ 1.

పురాణపురుషుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

పురాణము. సం. వి. అ. న. 1: చూ, పురాణములు; స. 2. పదునెనిమిది; పుం. 3. కర్ష మెత్తుటంకసాలవాలు; విణ. 4. ప్రాఁతది: చూ, పురాతనము; అం. 5: చూ, ఉపాంగము. 4; 6. (పంచలక్షణము).— వైవస్వతాది— సర్గ (సృష్టి) ప్రతిసర్గ(ప్రళయ) వంశ (సూర్య చంద్రవంశ)మన్వంతర (మనువులైన స్వాయంభువ, స్వారోచిష, రైవత, తామస, ఉత్తమ, వైవస్వత,చాక్షుష,సూర్య సావర్ణి, ధర్మసావర్ణి, రౌచ్య, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, రుద్రసావర్ణి,భౌచ్యులను పదునల్వురి కాలములోజరిగిన చరిత్ర) వంశానుచరిత (సూర్యచంద్రవంశస్థుల కథ) లను పంచలక్షణములుగలది.

పురాణములు. అం. 1. (అష్టాదశమహాపురాణములు).— ౧ బ్రాహ్మము ౧౦౦౦౦, ౨ పాద్మము=౫ ఖండములు ౫౦౦౦౦, ౩ వైష్ణవము=౬ అంశములు ౨౩౦౦౦, ౪ శైవము ౨౪౦౦౦, ౫ భాగవతము=౧౨ స్కంధములు ౧౮౦౦౦, ౬ భవిష్యోత్తరము ౧౪౦౦౦, ౭ నారదీయము౨౫౦౦౦, ౮ మార్కండేయము౯౦౦౦, ౯ ఆగ్నేయము ౧౫౦౦౦, ౧౦ బ్రహ్మకైవర్తము ౧౮౦౦౦, ౧౧ లైంగము ౧౧౦౦౦, ౧౨ వారాహము ౨౪౦౦౦,౧౩ స్కాందము=౫౦ ఖండములు ౮౧౦౦౦, ౧౪ వామనము ౧౦౦౦౦, ౧౫ మాత్స్యము ౧౪౦౦౦, ౧౬ కూర్మము౧౭౦౦౦,౧౭ గారుడము ౧౯౦౦౦,

-ణా బ్రహ్మాండము ౧౨౦౦౦;2. ఇవిద్వివిధము.— మహాపురాణములు (బ్రాహ్మ్యాది) (చూ, పురాణములు. 1.), ఉపపురాణములు (సనత్కుమారీయాది) (చూ, ఉపపురాణములు.)

పురాణించు. సం. స. క్రి. 1. పురాణముచెప్పు; వై. అ. క్రి. (1)=పూరణ: చూ,రూ-పురడించు. 1. భార. విరా.1, ఆ.285; పాండు. 4, ఆ. 77; (2): చూ, రూ-పురడించు. 2.

పురాణేతిహాసాదులను తెలియఁజేసెడివారు.అం: చూ, ఉపదేశకులు.

పురాతనము. సం.విశ.=ప్రాఁతది:చూ,ప్రాఁత.4.

పురాయించు వై. అ. క్రి.=పూరణ:చూ,రూ-పురడించు. పాండు. 4, ఆ. 77.

పురారి. సం. వి. ఇ. పుం:చూ, శివుఁడు.

పురావృత్తము. సం. వి. అ.న.తొల్లిటికథ:చూ, సమాచారము. 2.

పుర్జా. వా. వి. లెక్కలచిత్తా.

పురి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-పురము.=ప్రోలు. పాండు. 1, ఆ.107:చూ, సీమ. 1. (దేశములు); దే.వి (1) నెమిలిపింఛము. రామా. 6, ఆ. 10:చూ, శిఖండము; (2):చూ, పిరి. 1; (3): చూ, పిరి. 2; (4): అణువు, అలము, ఆవరింత, ఒత్తు, దీటు. (సం. ప).— అధిష్ఠానము, అధ్యాసనము, అభివేదనము, ఆయోగము, ఆక్రమణము, ఆక్రాంతి,క్రాంతి, (అవ్య)ఆజ్. తద్వి.—విశ. ఆక్రమింపఁబడినది అనుటకు.—(సం.)-అవష్టబ్ధము;(5) కూటు: చూ, వంటసాల; (6) గోనెకుట్టెడు త్రాడు: చూ, సూత్రము. 1; (7):చూ,పాంకారము. [2: డీకొను-దీకొను.

పురికొను. దే. అ. క్రి. 1: చూ, వ్యాపించు;

పురికొలుపు. దే. ప్రే. 1:చూ, సెలవిచ్చు; 2.ప్రేరేపించు: చూ, రేఁచు.

పురికోస. వా. వి.రూ-పురికోస. చూ,పురి.(6).

పురికోస. వా. వి. 1.—పై.—; 2 పురికోచే: చూ, పురుగు.

పురిటిల్లు. వా.వి. రూ-పురుటిల్లు:చూ, సదనము.1.

పురిపిట్ట. ద్వ. వి. పూరేడు:చూ, పక్షి.

పురిడిపిట్ట. ద్వ. వి. నెమలి: చూ, మయూరము.

పురిపులుఁగు. దే. వి.—పై—

పురిలోము. దే. స. క్రి:చూ, పురులోము.

పురివిచ్చు. దే. అ. క్రి:చూ, వేఁబుపడు.

పురివిచ్చుపిట్ట. ద్వ. వి: చూ,పురిపిట్ట.వేం. అం. 97. (ఇట్లుపురిపిప్పిచూడెడు పులుఁగు)

పురివెట్టు. వా. స. క్రి:చూ, పేఁడు.

పురీతత్తు. సం. వి. త్. న: చూ,ప్రేవు.

పురీషము. సం. వి. అ. న: చూ, శమలము. 1.

పురుగు. వై. వి.=పులక. (రూ-పుర్గు-పురువు-పుర్వు-ప్రువ్వు.(సం. ప).—కీటకము,కీటము, కృకణము, కృపణము, కృమి, కోశకారము, క్రిమి, క్రిమి, ఖర్జువు, తంతుకీణము-తందు(దూ)కీణము, నీలంగువు-నీలాంగువు,పుండ్రము,పులకము;తద్విశేషములు.—౧:ఆరుద్రపురుగు,మిడుఁగుఱుఁబురువు-మిడుఁగుఱుఁబుర్వు-మిడుఁగుఱు-మిణుఁగుఱు, మిణుఁగుఱుఁబురువు-మిణుఁగుఱుఁబుర్వు, మిణుఁగుఱుబూచి,మెఱుఁగుఁడుఁబురువు-మెఱుఁగుడుఁబుర్వు. (సం).—అర్ద్రికము, కీటమణి, కోటికము, కోటీరము, ఖద్యోతము-ఖద్యోతము,జ్యోతిరింగణము, జ్యోతిర్బీజము, జ్యోతిర్మాలి,తామ్రకృమి; ౨: ఉరిడె,కుమ్మరపురుగు. (సం).—కీటరాజము, ఘర్ఘురము, ఘుర్ఘురము, ఘుర్మరము,పృథుకంఠము, యమకీటకము; 3: (సం).—కాలిక-కాళిక, క్షీరకీటము;౪:కొంకిపురుగు, నులిపురుగు.(సం).—కీకసము; ౫: జేగురుపురుగు-జేవురుపురువు, పట్టుపురుగు, పసిఁడిపురుగు;(సం).—ఇంద్రగోపకము, ఇంద్రగోపము, కాష్ఠతంతువు

త్రోళకారము, తంతుకీటము, ఘంఘమారము; ౬: నుసిపురుగు, పుష్పిపురుగు. (సం).—కాష్ఠ కీటము, కాష్ఠభేదకము, ఘుణము, వృక్షకార్యము; ౭; పీడ, పీడపురుగు.(సం).—సస్యకీటకము, సస్యసంహారి; మరికొన్ని రకములు — ౮: కర్ణకీటి, కర్ణముంముఖి, ఖర్జువు, గోపాలిక, శకుంతము; ౯: కీచురాయి; ౧౦: కుంకుడుం బురువు; ౧౧: కృమి, పులకము; ౧౨: నెత్తురుపురుగు; ౧౩: నుసువు; ౧౪: జోఱకులు; ౧౫: తుట్టపురుగు, పెంటపురుగు; ౧౬: తృణ జలూక; ౧౭: తోంకపురువు-తోకపుర్వు; ౧౮: నత్త; ౧౯: పురికోస-పురికోసే; ౨౦: పులుకాసిపురువు; ౨౧: పూత్కరం డము; ౨౨: పేడపురుగు; ౨౩: వర్ణచిలుక, చిలకపిట్ట, చిలుకపిట్ట, సంగనాచి, పెంకె పురుగు. (సం. ప).—అశ్వాతరిము; ౨౪. సెనగలులోనగు అపరములకును చింతపండులోనగువానికినిఁ బట్టెడు పురుగు:— పెంకె పురుగు; ౨౫. పుస్తకములను తొలిచెడి క్రిమి. (సం.)— రామబాణము. (మిగతవానికి "చూ, సస్యసంహారి.")

**పురుటాలు.** దే. వి. రూ-పురుటియాలు. భాగ. 8, స్కం. 520: చూ, బాలెంతరాలు.

**పురుటితెగుపు.** వా. వి. పురుషుఁడు పురుటాలు నగుకాయపువస్తువులులోనగువానినిఁబంపుట.

**పురుటియాలు.** దే. వి.: చూ, రూ-పురుటాలు. రామా. 6, ఆ. 250.

**పురుటిల్లు.** దే. వి: చూ, రూ-పురిటిల్లు.

**పురుడించే.** దే. అ. క్రి. 1. పోలికయగు; స, క్రి. 2: చూ, సరిపోలు. భార. విరా. 2. ఆ. 330.

**పురుడు.** దే. వి. 1: (సం) జాతము, జాతాశౌచము. రామా. 3, ఆ. 124; 2. జాతాశౌచ సమయము. భార. ఆర. 3, ఆ. 241; 3. ఉపమావాచకము: చూ, సమానము. 2; విశ. ఏ. 4: చూ, సమానము. 2. హరి. ఉ. 5, ఆ. 75; 5: చూ, సమానుఁడు. (ఈయర్థము నందు పురుఁడు అని కొందఱు).

**పురుఘువు.** సం. విశ. (ఊ. ఊ. ఉ) రూ-పురుహువు. మిక్కుటము: చూ, రూ-పురువు. 3.

**పురులోము.** దే. అ. క్రి. ఘాత్రిము మొలయిం చే: రూ-పురిలోము.

**పురువు.** సం. వి. ఉ. న. 1. తల: చూ, శిరము. 1; 2: చూ, పురూరవుఁడు; విశ. 3.=పౌరి. మిక్కుటము: చూ, హెచ్చు. 1; వై. వి. (1).=పులకః. రూ-పుర్వు: చూ, రూ- పురుగు. [ము: చూ, హయము.

**పురుషకము.** సం. వి. అ. పుం. ఒకానొక గుఱ్ఱ

**పురుషకారము.** సం. వి. అ. పుం. పురుషప్రయత్నము.

**పురుషజాతులు.** అం. 1. పాంచాలుఁడు, కూచిమారుఁడు, భద్రుఁడు, దత్తుఁడు (4); 2. శశ, వృషభ, తురగజాతులు (3)

**పురుషభుజములు.** పా. దీనికి ఉపమానములు.— ఏనుఁగు తొండములు, పాములు, కాఁడి.

**పురుషము.** సం. వి. అ. పుం. 1. క్రియలమీఁది విభక్తులసంజ్ఞ: చూ, పురుషములు; 2: చూ, శాస్త్రము; 3: చూ, సురపొన్న*.

**పురుషములు.** అం. ప్రథమ, మధ్యమ, ఉత్తమ పురుషములు (3).

**పురుషమ్మగారతి.** వా. వి: చూ, అశ్వఘూరతి.

**పురుషమేధము.** అం: చూ, మహీనతానములు.

**పురుషలక్షణాంగములు.** అం: చూ, లక్షణాంగములు.

**పురుషలీల.** అం: చూ, కరణములు.

**పురుషసూక్తము.** పా. విష్ణ్వాదిదేవుల పూజావిధానము. కాశీ. 3, ఆ. 82.

**పురుషాంతరము.** పా. 1: చూ, తరబడి, తరము; అం. 2: చూ, షోడశసంధులు.

**పురుషాయితము.** సం. వి. అ. న. 1. ఉపరతి. కాశీ. 3, ఆ. 82: చూ, సంయోగము; అం. 2: (చూ, విపరీత కరణబంధములు, వ్యాన కరణబంధములు)

పురుషార్థములు. అం. 1. (పురుష ప్రయోజనములు) ధర్మార్థ కామమోక్షములు (4); 2. (పురుషార్థత్రయము) ధర్మార్థకామములు(3).

పురుషికము. సం. వి. అ. న: చూ, ఊర్ధ్వస్థితి.

పురుషుఁడు. సం. వి. అ. పుం. రూ-పూరుషుఁడు. 1: చూ, మనుష్యుఁడు; 2. అశబ్దవాది: చూ, సాంఖ్యుఁడు; 3: చూ, హంసుఁడు.

పురుషోత్తమాయనమః. అం. (పురుషోత్తమః= పురుషజీవేషు వ్యాపకత్వాదితి పురుషః సచాసావుత్తమశ్చ-పురుషోత్తమః): చూ, ఓమ్.

పురుషోత్తముఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, విష్ణువు. 1.

పురుహువు. సం. విశే: చూ, రూ-పురుభువు.

పురుహూతుఁడు. సం. వి. అ. పుం: చూ, సహస్రాక్షుఁడు. [డు: చూ, రాజు. 1.

పురూరవుఁడు. సం.విశే.రూ-పురూరవసు(వు)ఁ

పురూరవసు(వు)ఁడు. సం. విశే.—పై—

పురె. దే. అవ్య. రూ-పురే. ప్రశంసనార్థకము; చూ, సెబాసు.

పురే. దే. అవ్య.—పై.—భాగ. 3, స్కం.381.

పురోగముఁడు. సం. విశే: చూ, ముందునడచేవాఁడు.

పురోగామి. సం. విశే. (న్. ఈ. న్.)-పై.-

పురోగుఁడు. సం. విశే.—పై.—

పురోటి. సం. వి. ఇ. న. నీటినుడి:చూ, నుడి.1.

పురోడాశము. సం. వి. అ. పుం. 1. యజ్ఞార్థమైన అపూపము: అదము, ఐంద్రాగ్నేయి; 2. సోమలతరసము; 3. హుతశేషము: చూ, హుతము. [త్రిక: చూ, లేఖ. 3.

పురోణి. వై. వి. చిన్నఉత్తరము, అను,ఖండప

పురోధ. సం. వి. అ. పుం. రూ-పురోధనుఁడు: చూ, యాజ్ఞికుఁడు.

పురోధనుఁడు. సం. వి. న్. పుం.—పై.—

పురోభాగము. సం. వి. అ. న:చూ, ముందఱ.1.

పురోభాగి. సం. విశే. (న్. ఈ. న్.) ఎప్పుడును తప్పులు వెదకువాఁడు.

పురోహితుఁడు. సం. వి. అ. పుం:చూ, పురోధ.

పుర్వు. వై. వి.=: చూ, రూ-పురువు (1)

పుఱీయ. వై. వి. (రూ-పుఱ్ఱీయ-పుఱ్ఱై) ఉ. హరి. 2, ఆ. 126: చూ, శల్యము. 1.

పుఱ్ఱ. దే. విశే. ఎడమ:చూ, సవ్యము. 1.

పుఱ్ఱాకులు. వా. వి. బ.లేనిపోనిచిక్కులు:మారాముల్లు. (ఉత్తరసర్కారులలో వాడుక)

పుఱ్ఱీయ. వై. వి:చూ, రూ-పుఱీయ.

పుఱ్ఱు. దే. వి. 1. పలుచేనిమలము: చూ, శమలము; వా. 2. పలుచేనిపేఁడ: చూ, శుష్కగోమయము; 3. పలుచేని అడుసు: చూ, శాదము. 2.

పుఱ్ఱై. వై. వి: చూ, రూ-పుఱీయ.

పుల. దే. వి. పసుపుఃబుంచిన తెలుపువన్నెగలది.- రూ-పుల్ల: చూ, వర్ణము. 6.

పుల్దాల్పుటాయి. వా. వి. నీలమణి.వేం. ఆం. 84: చూ, రత్నము. 1. [శర్కర. 1.

పులకండము. ద్వ. వి. రూ-పులకండము: చూ,

పులకము. సం. వి. అ. పుం. 1.=పులగము-పులుగము-పుల్గము. పెసరపప్పుచేర్చి వండినయన్నము: చూ, సాదము(1); 2. ఏనుఁగునకిచ్చెడు యన్నపుముద్ద: చూ, సాదము. (1); 3: చూ, పురుగు; 4. కృమి, చెట్టుమీఁది నల్లపురుగు: చూ, పురుగు. ౧౧; 5. నులిపురుగు: చూ, పురుగు. ౮; 6. మణిదోషము: చూ, రత్నము. 1; 7. వజ్రము: చూ, రత్నము. 1; 8: చూ, హరిదళము; 9. కడప*: చూ, హరిప్రియము; 10: చూ, పులకము (1); వై.- వి. (1)=పులక. గగుర్పాటు: చూ, రోమాంచము.

పులకరము. వై. వి.=పులకః. 1: చూ, పుల

కము (1); 2. జ్వరము: చూ, రోగము. 1.
పులకరించే. వై. అ. క్రి: గగుర్పాటుచే, గగు పాటు, గట్టిగాఁగ్రమ్మ, గట్టపొడుచే, నిడువెం డ్రుకలెత్తు.
పులకలు. సం. వి. అ. పుం.1.=పులకలు-ప్రల్క లు. గగురు: చూ, పులకము (1) (శ. ర); వై. వి. బ. (1).=పులక. గగురు: చూ, పులకము. (1) (ఆనికొందఱు)
పులకించే. సం. అ. క్రి. గగుర్పాటుగలదియగు. (తెనుఁగు ఆనికొందఱు).
పులగము. వై. వి.=పులక: చూ, పులకము. 1.
పులగలి. వా. వి. పులికడుగు: చూ, శు క్తము.1.
పులపరము. వా. వి: చూ, పులకరము.
పులపొడుచే. దే. అ. క్రి. తెప్పవేయక చూచే రూ-పుల్పొడుచే:చూ, వీక్షించే.
పులము. సం. వి. అ. పుం. 1.=పులకలు. (రూ- పులకము-పులాకము-పూలకము) గగురు: చూ, పులకము (1); విశ. 2.=పెల్లు: చూ, హెచ్చే. 2; అం. 3: చూ, ధారలు.
పులస. వా. వి: చూ, మత్స్యము. 1.
పులసరము. దే. వి. పాకము చెడుటవలనగలిగిన పులుసు. [బుఁడు. 2.
పులసరి. దే. వి. పొగరుఁబోతు: చూ, హేరం
పులస్త్యుఁడు. అం. సప్తఋషులలో నొకఁడు: (చూ, సన్యాసి): చూ, ఋషిశ్రేష్ఠులు.
పులహుఁడు. అం.—పై—
పులాకము. సం. వి. అ. పుం. 1. పొల్లుధాన్య ము: చూ, స్తంబకరి; 2. మెతుకు: చూ, పాదము (1); 3. చయము, సంక్షేపము: చూ, సంగ్రహము. 2; 4.=పులగము: చూ, పులకము. 1.
పులావు. వా. వి. 1. మాంసాదులంజేర్చి వండిన వంటకము; 2. మాంసాహారము.
పులి. దే. వి. 1. (రూ-పులుపు-పుల్పు) పుల్లన: చూ, శు క్తము. 3, 2: చూ, శార్దూలము; విశ. 3. పులిసినది: చూ, శు క్తము. 4.
పులికడుగు. దే. వి: చూ, పులగలి.
పులికూడు. దే. వి. 1. పులిసినయన్నము: చూ, సాదము (1); 2. భిక్షాన్నము. వసు. 1, ఆ. 98: చూ, సాదము (1); 3. పులియొక్క ఆ హారము: చూ, సాదము (1).
పులికోచే దే. వి. పులిమొగమువంటి ముఖము కలిగి విషపు కోఱలుగల సాలెపురుగు వంటి యొక పెద్దపురుగు, పురికోస: చూ, పురుగు. (దీనిపోటు పాముకాటువంటిది.)
పులిగంజి. ద్వ. వి: చూ, పుల్లనీళ్ళు.
పులిగాయము. దే. వి. ఆఱినగంటిమచ్చ.
పులిగోరు. ద్వ. వి. 1. పులిగోరునుగూర్చినహార ము: చూ, భూషణము. 2; 2. పులియొక్క గోరు: చూ, పునర్నవము; 3:చూ, వ్యాఘ్ర నఖము*.
పులిగోళ్లవంకెలు. దే. వి. బ: చూ, ధాన్యము.
పులిచింతలము. ద్వ. వి. (రూ-పులిచించేల-పులి చించేలి-పులిచెంచేలి) చూ,సునిషణ్ణకము*.
పులిచించేల. ద్వ. వి.—పై—
పులిచించేలి. ద్వ. వి.—పై—
పులిచెంచేలి. ద్వ.వి.—పై— [వృక్షము.
పులిచెవులాకు. ద్వ. వి. ఒకమందు చెట్టు: చూ,
పులిజూదము. ద్వ. వి. ఒకరకముఆట: చూ, వ్య వహారము. 4. [ఆ. 165: చూ, బెరడు.
పులితోలు. వా. వి. పులిచర్మము. పాండు. 1,
పులితేఁపు. దే. వి. అజీర్ణపుతేఁపు. (చూ, తేనుపు) [హేరాళము.
పులినము. సం. విశ. ఆధిక్యముగలిగినది: చూ,
పులినీరు. ద్వ. వి. క్షుద్ర: చూ, సలిలము.
పులినాకినవాఁడు. జా. చావుఁ దప్పినవాఁడు. (నీతిచంద్రిక-సంధి)
పులినోరుకండ. జా. తప్పకవశించుటకు సిద్ధమై

నకె.(ప్రభావతీ ప్రద్యుమ్నము. 1, ఆ. 36.)

పులిపిరి. దే. వి. (రూ-పులిపిరికాయ-పులిపిలి-పులిపులి- పులిపురికాయ పుల్పిరి-పుల్పిలి) కేశము: చూ, వ్రణము.

పులిపిరికాయ. దే. వి.—పై—

పులిపిలి. దే. వి.—పై—

పులిపులి. దే. వి. 1.—పై—: విశ.2;గజిబిజి. (సం. ప).—పీడితము.

పులిపురికాయ. దే. వి: చూ, పులిపిరి.

పులిపెంజెర. దే. వి: చూ, సర్పము.

పులిమల. దే. వి: చూ, పులిపిరి.

పులిమిపుచ్చు. దే. స. క్రి. (విషయమును) తేలిక గాపోనిచ్చు. నిర్వ. 1, ఆ. 7.

పులిమీఁదపుట్ర. జా. కష్టముమీఁదకష్టము.

పులిమెకము ద్వ.వి.ఒకచేఁప:చూ, మత్స్యము.1.

పులిమెట్టు. దే. వి. తేర్చినకడుగుయొక్కయడుగుది. మెట్టు, మెడుద:చూ, శుక్తము. 1.

పురిమేర. వా. వి. (రూ-పొలిమెర-పొలిమేర) సీమ. ఆం, భా. ద్వి. 24:చూ, హద్దు.

పులియ. దే. వి. (రూ-పుల్లియ-పుల్లె) 1. విస్తరాకు: చూ, విస్తరి; 2. ఎంగిలివిస్తరి: చూ, విస్తరి.

పులియఁడు. దే. వి. పులివలెనుండుటచే కుక్కకియ్యఁబడిన పేరు: చూ, సివఁగి.

పులియఁబాఱు. దే. స. క్రి.పుల్లనగు: పులియు.

పులియాట. దే. వి: చూ, బాలక్రీడ.

పులియు. దే. స. క్రి: చూ, పులియఁబాఱు.

పులియోర. వా. వి. (రూ-పులిహోర-పులిహోర) పులుసు పసుపులోనగునవి కలిపిన అన్నము: చూ, సాదము (1).

పులిరసు. దే. వి. తొండాపుత్రిటికి అనువుదలగా నమర్చినయిరుసు; రూ-పుల్లిరుసు.

పులివరుగు. దే. వి. పులియఁబెట్టినవరుగు. కాశీ. 7, ఆ. 186:చూ, వరుగు. 1.

పులిసరి. దే. వి: చూ, వాతంగిని*.

పులిహోర. వా. వి:చూ, రూ-పులియోగ.

పులు. దే. వి. 1. రత్నమాణిక్యము. పర. 2, ఆ-31: చూ,రత్నము. 1; 2. రూ-పుల్లు.కసవు: చూ, తృణము. 1; విశ. 3. రూ-పుల్లు:చూ, స్వల్పము; వై. వి. 4.=పులక. గగురు: చూ, రోమాంచము.

పులుఁగు. దే. వి. 1. పిట్ట:చూ, పక్షి; వా. వి-2:చూ, పులుఁగుపిట్ట; 3. తీతువు. "పులుఁగు కూఁత పిల్లలకు కీడుచేయును." (దీనికూఁత దోషపరిహారమునకు.— "ఛీఛీ రేపల్లెవాఁడు మావాఁడు" అని ముమ్మాఱు స్మరింతురు)

పులుఁగుతత్తడికాతు. ద్వ. వి: చూ, విష్ణువు. 1.

పులుఁగుపిట్ట. ద్వ. వి:చూ, సకినంపుఁబులుఁగు.

పులుఁగుబొల్లఁడు. ద్వ.వి:చూ,హరివాహనుఁడు.

పులుఁగుజాయి. దే. వి. పచ్చ:చూ, రత్నము. 1.

పులుఁగుఱేఁడు. దే. వి:చూ, పులుఁగుబొల్లఁడు.

పులుఁగులదొర. దే. వి.—పై.—

పులుకండము. వా. వి: చూ, రూ-పులకండము.

పులుకానిపురువు. ద్వ. వి. 1, పచ్చెఱెక్కల పురువు: చూ, పురువు; బ. 2. అల్పులు.

పులుకానిపులుఁగు. దే. వి: చూ, శుకము.

పులుకుపులుకు. దే. వి. రూ-పుల్కుపుల్కు-ఱెప్పమూసిమూసి తెఱచుట చూచుట యందగు ననుకరణము. సా. 2, ఆ. 110: చూ, హుహూహూ.

పులుగడిగినముత్యము. జా. నిర్మలమైనది. వాసనలేకుండఁగడుగఁబడినముత్యము. పాండు. 3, ఆ. 9; పారి. 1, ఆ. 57. [పులకము. 1.

పులుగము. వై. వి.=పులక. రూ-పుల్గము: చూ,

పులుగరి. దే. విశ. రూ-పుల్గరి. జోడయొడిఁగినవాఁడు. పర. 5, ఆ. 51: చూ, వాటచారి.

పులుగాకు. దే. వి: చూ, శోకము.

ఫులుగు. దే. వి. 1. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. జాడ: చూ, సూచన. 1.

ఫులుగుడు. దే. వి: చూ, పులిపిరి* (ఇది ద్వివిధము.— నల్లఫులుగుడు, తెల్లఫులుగుడు). (గ్రహాణికట్టును).

ఫులుగులగుమఱి. వా. వి: చూ, పసులపోలిగాఁడు.

ఫులుచే. దే. వి: చూ, రూ-ఫులస.

ఫులుచోలితాత. దే. వి. హిమాలయము. సాంబ. స్థా. 1: చూ, పర్వతము. [17: చూ, నది.

ఫులుచోలి సవతితల్లి. ద్వ. వి. గంగ. వెం. అం.

ఫులుదిండిఱాయి. దే. వి. ఇంద్రనీలమణి: చూ, రత్నము. 1. [ధృక్క్యము.

ఫులుప. దే. వి. ఉలుప. కాశీ.7,ఆ.186: చూ,

ఫులుపు. వా. వి. రూ-ఫుల్పు: చూ, పులి. 1.

ఫులుమానిసి. ద్వ. వి. అల్పమనుష్యుఁడు: చూ, మనుష్యుఁడు.

ఫులుము. దే. వి. 1. కుష్ఠరోగము: చూ, విపాదిక; స. క్రి. 2. తోము: చూ, రుద్దు.1; 3: నలుచే_నలుపు; 4 ఉనుము: చూ, రుద్దు; 5: చూ, మొత్తు. 2.

ఫులుముడు. దే. వి: చూ, రుద్దుడు.

ఫులుమ్రాను. దే. వి. తాళనారికేళాదితృణద్రుమము: చూ, హరిత (తృణము. 1.)

ఫులువు. వా. వి: చూ, రూ-ఫులుఁగు (రాయలసీమయందువాడుక) [జనము. 1.

ఫులుసు. దే. వి. 1: చూ, పులి. 1; 2: చూ, వ్యం

ఫులుసుఁగూర. ద్వ. వి ఫులుసుపోసి వండినకూర. రూ-ఫుల్లఁగూర: చూ, వ్యంజనము.1. [యి

ఫులెదాల్పుఱాయి. దే. వి: చూ, ఫుల్దాల్పు ఱా

ఫులోజా. దే. వి: చూ, శర్కర. 1. [వారిణి.

ఫులోటజము. సం. వి. అ. న. గొడుగు: చూ,

ఫులోమజ. సం. వి. ఆ. స్త్రీ. శచి: చూ, భార్య. [సాత్రిఘుఁడు.

ఫులోమజిత్తు. సం. వి. త్. పుం: చూ, సహా

ఫుల్కము. వై. వి.=పులక (రూ-పులకము) గగురు: చూ, రోమాంచము.

ఫుల్కరము. వై.వి.=—పై.- (రూ-పులకరము)

ఫుల్కలు. వై. వి.=—పై.— (రూ-పులకలు)

ఫుల్కశుఁడు. సం.వి.అ.పుం.రూ-ఫుల్కసుఁడు. 1: చూ, నిషాదుఁడు. 1; 2: చూ, నిషాదుఁడు. 2; 3: చూ, హీనుఁడు.

ఫుల్కసుఁడు. సం. వి. అ. పుం.—పై.—

ఫుల్కుఫుల్కు. దే. వి: చూ, రూ-ఫులుసుపులుసు. వై. 7, ఆ. 53.

ఫుల్గము. వై. వి.=: చూ, రూ-పులగము.

ఫుల్గరి. దే. విఱ: చూ, రూ-ఫులుగరి. పర. 5, ఆ. 161.

ఫుల్పిరి. దే. వి: చూ, రూ-పులిపిరి.

ఫుల్పిలి. దే. వి.—పై—

ఫుల్పు. వా. వి: చూ, రూ-ఫులుపు.

ఫుల్పొడుచే. దే.అ. క్రి: చూ,రూ-ఫులపొడుచే.

ఫుల్ల. దే. వి. 1: చూ, పులి. 1; 2: చూ, పుడక. 1; 3. పాయినిడుకట్టె: చూ, వంటచెఱకు; విఱ 4. ఫుల్లనిది: చూ, శుక్తము. 4; 5. పసుపుమించినతెలుపువన్నెగలది: చూ, వర్ణము.6.

ఫుల్లంటుఱాయి. దే.వి.(ఫుల్ల + అంటుఱాయి). ఇంద్రనీలమణి: చూ, రత్నము. 1.

ఫుల్లఁగూర. వా. వి: చూ, రూ-ఫులుసుఁగూర.

ఫుల్లకంద. ద్వ. వి. ఒకరకమగుకంద *: చూ, సూరణము.

ఫుల్లకలివె. దే. వి: చూ, ఓఁక*. [వాడుక)

ఫుల్లకాయ. వా. వి. పొట్లకాయ(రాయలసీమలో

ఫుల్లగిలు. దే. అ. క్రి. రూ-ఫుల్లగిల్లు. భయపడు. భో. 5, ఆ. 67: చూ, స్రుక్కు. 6.

ఫుల్లగిల్లు. దే. అ. క్రి.—పై—

ఫుల్లగొరక. దే. వి: చూ, పరిప్లవము. [క్రోల.

ఫుల్లతి. దే. వి. సాదనకాండ్రు గుఱికినాడెడు

ఫుల్లతీఁగ. ద్వ. వి: చూ, సోమలత*. పాండు.5, ఆ. 289. (ఇందు 24 రకములుగలవు)

-పుల్లదానిమ్మ. ద్వ. వి: చూ, రక్తబీజము*.

-పుల్లన. దే. వి. 1: చూ, శుక్తము. 3; విశే 2: చూ, శుక్తము. 4.

-పుల్లనీళ్లు. ద్వ. వి. కూటినీళ్లు: చూ, శుక్తము. 1.

-పుల్లపంపరపనస. ద్వ. వి: చూ, పంపరపనస*. (చూ, వేరుపనస) [సముద్రాంత. 3.

-పుల్లప్రత్తి. దే. వి. ఒకానొకప్రత్తి *: చూ,

పుల్లప్రబ్బ. దే. వి. చేక్కుకూర* : చూ, సహ స్రవేధి. 2.

పుల్లప్రబ్బలి. దే. వి.—పై—

పుల్లబచ్చలి. దే. వి. 1.—పై—; 2. అత్యమ్లపర్ణ*: చూ, బచ్చలి. [మామిడి.

-పుల్లమామిడి. దే. వి. కొండమామిడి *: చూ,

-పుల్లయుసిరిక. దే. వి. కొండయుసిరిక * (దీని కాయలు పెద్దవి. ఊరుఁగాయకుప్రశస్తము) : చూ, శ్రీఫలి. 1.

-పుల్లరి. దే వి. పసులు కసవుమేయుటకై యిచ్చెడుపన్ను: చూ, లావణి.

పుల్లరజో. దే. వి. ఒకచేఁప: చూ, మత్స్యము. 1.

-పుల్లలావు. వా. వి. పులుపుహెచ్చు. "మజ్జిగలో పుల్లలావు."

పుల్లపడు. ద్వ. అ. క్రి: చూ, స్తంభించు. భార. ఉద్యో. 4, ఆ. 162; భార. ఆర. 4, ఆ. 360.

-పుల్లవావిలి. దే. వి. తెల్లవావిలి *: చూ, వావిలి.

-పుల్లవిఱుచుట. జా. దృష్టిదోషము తీర్చుట. భయము తీర్చుటకై పుల్లను విఱిచి పాఱవైచుట. పాండు. 3, ఆ. 156. [వాక్యము.

పుల్లవిఱుపుమాట. జా. కలియకుండఁజేయు భేద

-పుల్లవెలఁగ. దే. వి. ఒకవెలఁగ *: చూ, వెలఁగ.

-పుల్లసిలు. దే. అ. క్రి. రూ-పుల్లసిల్లు. 1: చూ, వెల్వెలఁబాఱు; 2: చూ, సంక్షోభించు.

పుల్లసిల్లు. దే. అ. క్రి.—పై—

పుల్లాకు. వా. వి: చూ, పులియ. 2.

-పుల్లావు. దే. వి. కపిలగోవు: చూ, ధేనువు.

-పుల్లియ. దే. వి: చూ, రూ-పులియ.



పుల్లిరుసు. దే. వి: చూ, రూ-పులిరుసు.

పుల్లు. దే. వి, విశే: చూ, రూ-పులు. 2—3.

పుల్లుడి. దే. వి. ఒకానొకప్పుడు సాగుబడికి ఉపయోగించెడు పొలము: చూ, భూమి. 1.

పుల్లురుకుపాము. దే. వి: చూ, సర్పము.

పుల్లె. దే. వి: చూ, రూ-పులియ. (పుల్లెఆకు)

పుల్లెన. దే. వి. ఒకమందుచెట్టు: చూ, వృక్షము.

పువు. సై. వి.=పుష్ప. (రూ-పువ్వు-పుష్పము-పూ-పూవు.) 1. పుష్పము. ఉ, రా. 3, ఆ. 199: చూ, సుమము; 2. కాంకరవత్తి లోనగువానియందలి పువ్వు; 3. కంటియందుపడెడు పువ్వు; 4: చూ, సౌందర్యము. [బోఁడి.

పువుఁబోఁడి. ద్వ. వి: చూ, రూ-పువ్వారుఁ

పువుటెత్తు. ద్వ. వి. (రూ-పువ్వుటెత్తు-పూటెత్తు-పూవుటెత్తు) తూలిక : చూ, పూవుల పొట్లము.

పువుఁదేనె. ద్వ. వి: చూ, మధువు. 5.

పువ్వాటు. ద్వ. వి. ముందువెనుకలనూఁగాడుట.

పువ్వార. ద్వ. వి. రూ-పువ్వారము, ఈఁదుకొబ్బరి వరిలోన గువాని చెట్లపూత: చూ, సుమము.

పువ్వారము. వా. ద్వ. వి.—పై.—

పువ్వారుఁబోఁడి. ద్వ. వి. (పువ్వు + ఆరు + పోఁడి) (రూ-పువుఁబోఁడి -పూఁబోఁడి-పూవుఁబోఁడి) 1. పువ్వువలె మిక్కిలి మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

పువ్విలుకాఁడు. ద్వ. వి. పుష్పధన్వుఁడు. ఉ, రా. 7, ఆ. 468: చూ, మన్మథుఁడు.

పువ్విలుతుఁడు, ద్వ. వి.-పై.-పాండు. 5, ఆ. 22.

పువ్వు. వై. వి.=పుష్ప: చూ, రూ-పువు.

పువ్వుటెత్తు. ద్వ. వి: చూ, రూ-పువుటెత్తు.

పువ్వులపొట్లము. వై. వి.—పై.—

పువ్వులముడుపు. ద్వ. వి. రూ-పూలముడుపు. గర్భిణికి చేయించెడు పుష్పధారణము: చూ, సీమంతము. 2.

పుష్పాలమ్మకని. అం: చూ, మాతీచతుష్టయము.
పుషితము. సం. విణ. పుష్టము. పోషింపఁబడి నవి (పక్షిమృగాదులు): చూ, రక్షితము.
పుష్కర. సం. వి. ఆ. స్త్రీ. మెట్టతామర *: చూ, సహస్రపత్రము.
పుష్కరము. సం. వి. అ. న. (చూ-పుష్కర ము-పుష్కరము) 1. ఆకాశము: చూ, వ్యోమము. 1; 2. నీరు: చూ, సలిలము; 3. తామర: చూ, సహస్రపత్రము; 4 మెట్ట తామరదుంప: చూ, సహస్రపత్రము; 5. తొండముచివర. (సం.వ).-అంగుళి-అంగుళీ-అంగు ళి, కర్ణిక, గండూషము, స్రోతస్సు (చూ, హస్తి); 6. వాద్యముఖము: చూ, వీణె; 7. కత్తివాదర: చూ, వాదర; 8. అమ్ము: చూ, బాణము. 1; 9. కుష్ఠమనెడు ఓషధి: చూ, పుష్కర మూలము; 10. పుష్కరద్వీపము: చూ, లంక. 1; 11. పుష్కరమను తీర్థము; (పండ్రెండు సం వత్సరముల కొకమారు వచ్చెడు పుణ్యనదుల తీర్థము): చూ, భూమి. 1: పుం. 12.= పెద్దపు-బెగ్గురు: చూ, సారసము; 13. పు ష్కరమను రోగము: చూ, రోగము. 1; 14. పుష్కరమను పాము: చూ, సర్పము; 15. ఏనుఁగు: చూ, హస్తి; వా.స. 16. పండ్రెండు.
పుష్కరమూలము. సం. వి. అ. న: కాశ్మీరము, పుష్కరము *. (వాలుకమనికొందఱు).
పుష్కరాహ్వము. సం. వి. అ. పుం: చూ, పు ష్కరము. 12.
పుష్కరి. సం. వి. న్. పుం. 1. మగయేనుఁగు: చూ, హస్తి; 2. ఏనుఁగు: చూ, హస్తి.
పుష్కరిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కోనేఱు: చూ, సరస్సు. 1; 2. తామరకొలను: చూ, సరస్సు. 1; 3. ఆఁడేనుఁగు: చూ, హస్తి.
పుష్కరుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకరాజు: చూ, రాజు. 1; 2. వరుణుని కొడుకు: చూ, సూనుఁడు. 1. [2: చూ, హేరాళము.
పుష్కలము. సం. విణ. 1: చూ, శ్రేష్ఠము;
పుష్టము. సం. విణ. 1: చూ, పుషితము; 2: చూ, స్థూలము. 2.
పుష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, సంరక్షణము, 2: చూ, శక్తి. 1; 3: చూ, సమృద్ధి.
పుష్టికృత్తు. అం. (చూ, తానములు. 3): చూ, ప-రి-హీనతానములు. [చూ, షట్పదము.
పుష్పంధయము. సం. వి. అ. పుం. తుమ్మెద:
పుష్పకము. సం. వి. అ. న. 1. కుబేరుని విమా నము: చూ, విమానము. 1; 2. కుసుమాంజ నము: చూ, రసాంజనము; 3. రత్నకంక ణము: చూ, భూషణము. 2; 4. కుంపటి: చూ, పొయ్యి; విణ. 5. కృష్ణుని తేరిగుఱ్ఱము లలో నొకటి: చూ, హయము. [ధయము.
పుష్పకీటకము. సం. వి. అ. పుం: చూ, పుష్పం
పుష్పకేతువు. సం. వి. ఉ. న. 1: చూ, పుష్ప కము. 2; పుం. 2: చూ, మన్మథుఁడు.
పుష్పదంతము. సం. వి. అ. పుం. 1. వాయువు దిక్కునందలి యేనుఁగు: చూ, హస్తి; అం. 2: చూ, దిగ్గజములు. (చూ, హస్తి)
పుష్పదంతుఁడు. సం. వి. అ. పుం. ఒక విద్యా ధరుఁడు: చూ, వేలుపు. [థుఁడు.
పుష్పధన్వుఁడు. సం. వి. న్. పుం: చూ, మన్మ
పుష్పపథము. సం. వి. అ. పుం: చూ, భగము. 12.
పుష్పపుటము. అం: చూ, సంయుతహస్తములు.
పుష్పఫల. సం. వి. ఆ. స్త్రీ: చూ, సొఱ.*
పుష్పఫలము. సం. వి. అ. పుం: చూ, వెలఁగ*.
పుష్పబాణవిలాసము. అం. (ఈగ్రంథమును కాళి దాసు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.
పుష్పమంజరి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ పూగుత్తి; బ. 2: చూ, ధాన్యము.
పుష్పమాలిక. అం: చూ, ఉద్ధతము. [రములు.
పుష్పమాలికాబంధము. అం: చూ, శబ్దాలంకా
పుష్పము. సం. వి. అ. న. 1.= పువ్వు: చూ,

సుమము; 2. స్త్రీరజస్సు: చూ, రజస్సు.3; 3. గండిపనము, స్థౌణేయమను గంధద్రవ్యము: చూ, రాజాస్థ్వము; 4. మాచి*: చూ, స్థౌణేయము. 2; అం. 5: చూ, ఉపచారములు; 6: చూ, అష్టభోగములు.

పుష్పరథము. సం. వి. అ. పుం. రూ-పుష్పరథము, క్రీడాయోగ్యమగు రథము: చూ, శకటము. 1. [డము.

పుష్పరసము. సం. వి. అ. పుం: చూ, మకరం

పుష్పరోచనము. సం. వి. అ. పుం: చూ, సుపర్ణాఖ్యము.*

పుష్పలావిక. సం. వి. ఆ. స్త్రీ. పూలగంతులు సరములు లోనగునవి గ్రుచ్చి యమ్మెడు ఆఁడుది: చూ, స్త్రీ. [ద్వయము.

పుష్పలిహము. సం. వి. హ. పుం: చూ, పుష్పం

పుష్పవంతులు. సం. వి. త్. పుం. ద్వి: సూర్యచంద్రులు.

పుష్పవతి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రజస్వల.

పుష్పశకటి. సం. వి. ఈ. స్త్రీ. ఉపశ్రుతి: చూ, వినికిడి. [ఘఁడు

పుష్పశరుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మ

పుష్పసమయము. సం. వి. అ. పుం. పూఁదఱి, వసంతఋతువు: చూ, మాసద్వయము. [సపండు.

పుష్పసమాహపరిణామఫలము. పా: చూ, అనా

పుష్పాంజనము. సం. వి. అ. న: చూ, పుష్పకము. 2.

పుష్పించే. సం. అ. క్రి.=పూచే: చూ, వికసించే.

పుష్పిక. సం. వి. ఆ. స్త్రీ. 1. దంతమలము: చూ, శమలము; 2. లింగమలము: చూ, శమలము.

పుష్పిణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పుష్పవతి.

పుష్పితము. సం. విణ. పూచినది: చూ, హసితము. 1.

పుష్పిమోహిని. సం. వి. ఈ. స్త్రీ. ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము. [ము: చూ, రిక్క.

పుష్యమి. సం. వి. ఈ. స్త్రీ. పుష్యమీనక్షత్ర

పుష్యము. సం. వి. అ. పుం. 1.—పై.—; 2. పౌషమాసము, సహస్యము: చూ, మాసము; 3: చూ, పుష్యరాగము; 4. కలియుగము: చూ, యుగములు. [థము.

పుష్యరథము. సం. వి. అ. పుం: చూ, పుష్పర

పుష్యరాగము. సం. వి. అ. పుం. శ్వేతమణివిశేషము: చూ, రత్నము. 1.

పుసలాయించే. హై. స. క్రి: చూ, ఉజ్జగించే.

పుసి. దే. వి. రూ-పుసె: చూ, శమలము.

పుసికండ్లవాఁడు. దే. వి: (సం. ప).— చిల్లఁడు - మల్లుఁడు.

పుసుకు. దే. వి. రూ-పుసుక్కు. తుమ్ముటలోన గువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

పుసుక్కు. దే. వి.—పై.—

పుసుగుడుగాఁడు. వా. వి. జేరములనడుమ సంధాత. (బోరుకర): చూ, సంధాయకుఁడు.

పుస్తకము. సం. వి. అ. న.=పొత్తము-పొస్తకము: చూ, సంపుటము.3. (పుస్తకమనియు)

పుస్తకవాచకము. అం: చూ, ఉపవిద్యలు. 1.

పుస్తము. సం. వి. అ. న. 1. చెక్కె: చూ, లప్పము; 2.= పొత్తము: చూ, పుస్తకము; 3. మాంసపుచెక్కలము: చూ, భక్ష్యము; 4.=పొత్తువు: చూ, సరస్వతి.

పుస్తియ. దే. వి: చూ, రూ-పుస్తె.

పుస్తు. దే. వి. దుర్గంధము: చూ, వాసన. 1.

పుస్తె. దే. వి. రూ-పుస్తియ: చూ, భూషణము. 2.

పుస్తెముడుపు. దే. వి. 1. కంటెబొట్టు: చూ, భూషణము. 2; వా. 2: చూ, లంకె. 3.

పుస్సు. వా. వి. కోపము: చూ, రోషము.

పుళిందము. సం. వి. అ. పుం. ఒకదేశము: చూ, సీమ. 1(దేశము)

పుళిందిక. అం: చూ, భిన్నషడ్జకజభాషలు.

పుళిందుఁడు. సం. వి. అ. పుం. ఇతరభాష తెలియక అడవియందుండి మిక్కిలి జీవహింసాపరుఁడై తిరిగెడు బోయ: చూ, వ్యాధుఁడు.1.

పులిహోర. వా. వి: చూ, రూ- పులియోర. (పులిహోర-పులిహోర అనియు)

## పూ

పూ. వై. వి.=పుష్పమ్. కాశీ. 1, ఆ. 2: చూ, రూ- పువ్వు.

పూంచే దే. క్రి. పూనఁజేయు. భార. విరా. 4, ఆ. 45: పూనుచే-పూన్చు.

పూఁడ్లు. దే. విణ. బ: చూ, రూ-పూఁడులు.

పూఁగమ్మ. ద్వ. వి. ఉత్తంసము: చూ, భూషణము. 2. [4, ఆ. 188.

పూఁచే. దే. అ. క్రి: చూ, పూను. 1. శశాం.

పూఁచేఁప. ద్వ. వి.ఒకచేఁప: చూ,మత్స్యము.1.

పూఁట. దే. వి. 1. రూ- ప్రొఁద్దు. కాలము: చూ, సమయము. 1; 2. దినము. భో. 4, ఆ. 254: చూ, రోజు; 3: చూ, రూ-పుంట; 4. ఒకఁడు చేయవలసిన పనిని నేను చేసెదనని మఱియొకఁడు పూనుట, ప్రతిజ్ఞాత్వము; విణ. 5: చూ, లగ్నకుఁడు. 1. [2, ఆ. 86.

పూఁటకాఁపు. దే. విణ: చూ, పూఁట.5. నై. 2,

పూఁటకాఁడు. దే. విణ: చూ, సూపకారుఁడు.

పూఁటకూళ్ళమ్మ. ద్వ. వి. వెలతీసికొని వేళవేళకు అన్నము వండిపెట్టెడు వంటలక్క: చూ, స్త్రీ. [చూ, సదనము. 1.

పూఁటకూళ్ళయిల్లు. దే. వి. వంటపూఁటియిల్లు:

పూఁటకూళ్ళవాఁడు. దే. వి: చూ, వంటపూఁటివాఁడు. 2.

పూఁటకూళ్లు. దే. వి. బ. వెలతీసికొని వేళవేళకు పెట్టెడు అన్నము: చూ, సాదము. (1).

పూఁటపడు. ద్వ. అ. క్రి. ఒకఁడు చేయవలసిన పనిని నేను చేసెదనని మఱియొకఁడు పూనికగొను: చూ, రూ-పూఁటవడు. [ఆ. 171.

పూఁటవడు. ద్వ. అ. క్రి.—పై.—పర. 4,

పూఁటపెట్టు. దే. స. క్రి. ఒకఁడుతాను చేయవలసిన పనిని మఱియొకనిని నీవుచేయుమని పూనికగొలుపు. పర. 4, ఆ. 170.

పూఁటె. వా. వి. ఘుటిక: చూ, పూస. 1.

పూఁడులు. దే. విణ. బ. రూ-పూండ్లు. (అనేకసంవత్సరములు). జై. 4, ఆ. 68; స్వా. 1, ఆ. 72: చూ. సంవత్సరములు.

పూఁత. దే. వి. 1. బచ్చెన: చూ, సమాలంభము; 2. చందనము: చూ, వాసన. 1; 3. చందనాదుల పూఁత: చూ, సమాలంభము; 4. పాలగచ్చు: చూ, సమాలంభము. [ము.6.

పూఁతపసుపు. ద్వ వి. ఓలగందము: చూ, వర్ణ

పూఁదఱి. ద్వ. వి: చూ, పుష్పసమయము.

పూఁదేనియ. ద్వ. వి. రూ-పూఁదేనె- పూవుఁదేనియ. య. 4, ఆ. 64: చూ, మకరందము.

పూఁదేనె. ద్వ. వి.—పై.— [ము. 2.

పూఁదోఁట. ద్వ. వి. పూలతోఁట: చూ, వన

పూఁపు. దే. వి. 1. యత్నము. హరి, పూ. 9, ఆ. 57: చూ, సన్నాహము. 2; 2: చూ, శక్తి. 1; 3: చూ, శౌర్యము.

పూఁబాళ. ద్వ. వి. 1. పువ్వులుగలపాళ: చూ, సజ్జ. 1; బ. 2: చూ, ధాన్యము.

పూఁబిందియ. ద్వ. వి. రూ-పూఁబిందె. లేఁతపిందె: చూ, శలాటువు. 2.

పూఁబిందె. ద్వ. వి.—పై.—

పూఁబోఁడి. ద్వ. వి: చూ, రూ-పువ్వుఁబోఁడి.

పూగఖండము. సం. వి. అ. న. వీడె: చూ, పోఁక. [శంకుల.

పూగదళని. సం. వి. ఇ. స్త్రీ. పోఁకొత్తు: చూ,

పూగఫలము. సం. వి. అ. న. పోఁకపండు: చూ, పోఁక.

పూగపీఠము. సం. వి. అ. పుం. పీఁకిదాను: చూ, పాత్రము. 6. [పాత్రి.

పూగపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, పోఁక

పూగము. సం. వి. అ. న. 1.=పోఁక *: చూ,

పోఁక; పుం. 2.=పోఁగు. సుంపు: చూ, సమూహము; బ. 3.=బొగాలు. ఒత్తినవక్కలు; 4. గంగరావి *: చూ, రావి.

పూగుత్తి. వై. వి.=పుష్పగుచ్ఛ.రూ-పూలగుత్తి, పూలగెల:చూ, సుమము. తద్విశేషములు.— ౧. పువ్వులుకాయలులోనగువాని గుత్తికి.— అత్తము,కుచ్చె,గుత్తి,గుది,గొతు, గెల, గొల. (సం).—గుంఛము- గుంజము- గుచ్ఛకము- గుచ్ఛము- గుత్సకము- గుత్సము, గులుంఛకము- గులుచ్ఛము- గుళుచ్ఛము- స్తబకము; ౨. గెలలోనొకభాగమునకు.— అత్తము-అత్తెము, అస్తము, గెల- గొల, చీపు, తీపు; 3. వికసించిన పువ్వులగుత్తికి.—(సం).—గుంఛము(గుచ్ఛము): (చూ, స్తబకము.) (చూ, సుమము).

పూచి. దే. వి. 1. రూ-పూచిక:చూ, తృణము. 1; 2. రూ-పూచీ: చూ, బాధ్యత; వై. వి. 3. రూ-పూత: చూ,వికసనము. 2.

పూచిక. దే. వి: చూ, పూచి. 1-2.

పూచినతంగేడు. వా.జా. సిరిసంపదలతో నిండిన సంసారము."వానిగృహము పూచినతంగేడు"

పూచినమావు. దే. వి. మచ్చలుగల గుఱ్ఱము: చూ, హయము. [కత్తు."

పూచీ. వా. వి: చూ, రూ-పూచి. 2. "పూచీ

పూచే. వై. అ. క్రి. 1.=పుష్ప్. పుష్పించే: చూ, వికసించే; 2. తప్పుసుల్లుపొడము. ఆము. 5, ఆ; 3. నిస్సారమగు. భార.సభా. 2, ఆ. 41: -చివుకు.

పూచెండు. వా. వి. పూలబంతి: చూ, సరి. 3.

పూజ. సం. వి. ఆ. స్త్రీ.=పూజే. 1:చూ, సపర్య; అం. 2:చూ, ఉపచారములు. 2.

పూజకుఁడు. సం. విణ:చూ, పూజారి. 1-2-3.

పూజనము. సం. వి. అ. న: చూ, పూజ.

పూజనీయుఁడు. సం.విణ:చూ, సన్మానితుఁడు.

పూజాకరుఁడు. సం. వి. అ. పుం: చూ, పూజకుఁడు.

పూజించే. సం. స. క్రి. 1: చూ, సమర్పించే; వై. స. క్రి. (1) పూజసేయు. అచ్చ. బాల. కాం. 15: చూ, సమర్పించే.

పూజితము. సం. విణ: చూ,సన్యస్తము. 2.

పూజితవ్యుఁడు.సం. విణ: చూ, పూజనీయుఁడు.

పూజితుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వేలుపు; విణ. 2: చూ, పూజనీయుఁడు.

పూజె. దే. వి. 1. ఘటాదులమీఁదిచిత్రము; వై. వి. 2.=పూజ: చూ, సపర్య; వా. 3. కరఁగిపోసినబంగారువెండిలోనగువానిపూస.

పూజెకుండలు. ద్వ. వి. అయిరేని. యు. 4, ఆ. 117: చూ, భాండము.3. [—వై.—

పూజెగులు. దే. వి. బ. (పూజె+కాఁగులు).

పూజెసేయు. ద్వ.అ.క్రి. ఘటాదులను చిత్రించే. ఉ, హరి. 6, ఆ. 60: చూ, వ్రాయు; 2: చూ, పూజించే. 1- (1)

పూజ్యము. సం. విణ. 1. గిరి, గంగ, మహితము: చూ, సత్తు. 4; వా. 2. ఉత్తది.

పూజ్యస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ: చూ, స్త్రీ.

పూజ్యుఁడు. సం. వి. అ. పుం.1:చూ, గురువు. 8. (వాడుక); 2: చూ, గురువు. 9. (వాడుక); విణ. 3. పూజింపఁదగినవాఁడు: చూ, సన్మానితుఁడు.

పూజే. వై. వి.=పూజా: చూ, పూజ. నీలా, 3, ఆ. 37.

పూజేరి. వై. వి.=పూజాకర. (ద్వయమని శ.ర) (పూజే+అరి) కళా. 4, ఆ. 80: చూ, రూ-పూజారి. (వైకృతమని కొందఱు).

పూజారి. వై. వి. రూ-పూజేరి. (విక్రి. 6, ఆ. 124.)1. పూజచేయువాఁడు:తంబళ-తంబలి-తంబిగ-తమ్మళ-తమ్మళి. (సం. ప).— అర్చకుఁడు, ఆరాధకుఁడు, దేవలుఁడు, దేవా

శివ- దేవాజీవుఁడు,పూజకుఁడు-పూజాకరుఁడు; 2. విష్ణుపూజకుఁడు:-తంబళ-తంబళి-తంబిగ-తమ్మళ-తమ్మళి,నంబి.(సం.ప).-దేవద్యక్క, దేవలుఁడు, దేవాజీవి-దేవాజీవుఁడు, పూజకుఁడు-పూజాకరుఁడు, విష్ణ్వర్చకుఁడు; 3. శివార్చకుఁడు:-తంబళ-తంబళి-తంబిగ-తమ్మళ-తమ్మళి. (సం .ప).-కరూకుఁడు,దేవలుఁడు, దేవాజీవి-దేవాజీవుఁడు, పూజకుఁడు-పూజాకరుఁడు, శివార్చకుఁడు.(ఈమూఁడు అర్థములలోను పిఁగిలినవానికి "చూ,సేవకుఁడు.")

పూజ్యార్థకములు. అం. "అయ్య,గారు,జియ్య." అనునవి.

పూటము. సం. వి. అ. పుం. 1. ఒకరకముగుఱ్ఱము: చూ, హయము; దే. వి. (1) బరువు: చూ, భారము. 1.

పూటు. వా వి: చూ, పూటము (1).

పూడెత్తు. ద్వ. వి: చూ, రూ-పుప్పెత్తు.

పూడ. దే. వి: చూ, మడ్డి.

పూడిక. దే. వి. నూయి మొదలగు వానియందు అడుగున పూడిన మన్ను: చూ, భూమి. 1.

పూడు. దే. వి. 1.—పై—; అ. క్రి.2.పల్లము మట్టిలోనగువానిచే నిండు: చూ, సంపూర్ణమగు; 3. నిండు: చూ, సంపూర్ణమగు.

పూడుఁబాము. దే. వి. మట్టిలోపూడియుండెడు ఇరుదల పాము: చూ, సర్పము.

పూడుచే. దే. క్రి. రూ-పూడ్చు. 1. పూడఁజేయు; 2. పాఁతు: చూ, మూయు. 1.

పూడ్చు. దే. క్రి.—పై— [చూ, ఓర్చు. 2.

పూడుపు. దే. వి. 1. పూడ్చుట; 2. నిక్షేపము:

పూత. దే. వి: చూ, పూచి. 3.

పూతన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకరక్కసి: చూ, రాక్షసి; 2. కరక*: చూ, హరీతకి.

పూతనము. సం. వి. అ. పుం. గజవిశేషము, (విషాణకర్ణనయన చరణములలోనే దేనియొక్కటి నొకపక్క కలుగక మఱియొక పక్క సన్నియుఁ జెక్కుఁగాఁ గలిగి మేఘమువలె నల్లనై మంజిడివన్నెగల నఖరోమములుగలిగినది. యూథనాశక మందురు.). చూ, హస్తి. [విష్ణువు. 1.

పూతనాసూదనుఁడు. సం. వి. అ. పుం: చూ,

పూతము. సం. విశే. 1. తూర్పెత్తినది: బహుళీకృతము; 2. పరిశుద్ధమైనది: చూ, సమీచీనము. 2; 3. వడకట్టఁబడినది: చూ, వడఁబోఁత; 4.=పూచి (మూలల వెలిసెలంబట్టునది): చూ, బూఁజో. 2. [చూ, శుద్ధుఁడు.

పూతాత్ముఁడు. సం. వి. అ. పుం పరిశుద్ధుఁడు:

పూతిక. సం. వి. ఆ. స్త్రీ. 1' గుడబల, (తె).—కొమ్మనగొట్టెపిండి.* (చూ, వృక్షము.) (దీని పర్ణతు కఫహరము, జ్వరహరము.); అం. 2: చూ, తైలములు; వా. వి. (1). చీఁపురుముల్లు: చూ, సితాగ్రము.

పూతికము. సం. వి. అ. పుం. 1. రూ-పూతీకము. *: చూ, పూతికరజము; 2. పూతిమార్జాలము: చూ, మార్జాలము.

పూతికరజము.సం.వి.అ.పుం: చూ,రీఠాకరజము.

పూతికాష్ఠము. సం. వి. అ. న 1. దేవదారువు*: చూ, సూక్ష్మదారువు; 2: చూ, సరళము*.

పూతికోశి. సం. వి. ఇ. న: చూ, పునుఁగు. 1.

పూతిగంధి. సం. వి. ఇ. పుం. గదురు. దుర్గంధము: చూ, పుస్తు.

పూతిగడ్డ. వా. వి: చూ, పూతికోశి.

పూతిదారువు. సం. వి. ఉ. పుం: చూ, పూతికాష్ఠము. 1 *.

పూతిపునుఁగు. వా. వి: చూ, తట్టుపునుఁగు.

పూతిఫలి. సం. వి. ఈ. స్త్రీ. కారుగచ్చె *: చూ, సోమరాజి.. [నరకములు.

పూతిమృత్తికము. సం. వి. అ. పుం: చూ,

పూతీకము. సం. వి. అ. పుం: చూ, రూ—పూతికము. 1.

పూతుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; విణ. 2: చూ, శుద్ధుఁడు.

పూ(ఫూ)త్కృతి. అం: చూ, రతిధ్వనులు.

పూత్యండము. సం. వి. అ. పుం. 1. కస్తూరి మెకము: చూ, పిఱుఁగి. 2; 2. గదురుకంపు గల ఒకపురుగు: చూ, పురుగు.

పూదంప వా. వి: చూ, పరితిసరము. 5. [ము.

పూదారము. వా. వి.అకరువు:చూ,సహస్రపత్రి

పూదియ. దే. వి. రూ-పూదె. పూదె.బంగారు పూస. కళా. 8, ఆ. 9: చూ, పూస. 1.

పూదె. దే. వి.—పై.— [డు.కళా.3,ఆ.12.

పూదెగట్టు. దే. అ. క్రి. బంగారుపూసగానేర్ప

పూనిక. దే. వి. రూ-పూనికి-పూన్కి. 1. యత్నము: చూ, సన్నాహము; వా. 2.ఒట్టు: చూ, శపథము; 3. పట్టుదల: చూ, స్పర్ధ. 4.

పూనికి.—పై.— [పూదుర్రిఁడు.

పూనిగొల్ల. ద్వ. వి. ఒకతెగగొల్ల: చూ, మహా

పూనీరు. వై.వి.=పన్నీర.పన్నీరు:చూ, సలిలము.

పూను. దే. అ. క్రి. 1. కడఁగు హరి, ఉ. 3, ఆ. 94: చూ, నడుకట్టు. 2; స. క్రి. 2. ధరించు: చూ, సవరించు. 4; 3. రూ-ఊను. వహించు. ఉ. రా. 7, ఆ. 174: చూ, సవరించు. 4; 4: సివముఎత్తు-సివమెత్తు.

పూనుచు. దే. ప్రే. పూనఁజేయు: చూ, రూ-పూంచు. భార. ఆది. 3, ఆ. 195; భార. సభా. 1, ఆ. 99. [నేసఁబాఱిలు.

పూనూక. ద్వ. వి. మిక్కిలి సన్ననూక: చూ,

పూనూనె. ద్వ. వి. సంపెంగనూనె: చూ, స్నేహము. 2.

పూనె. దే. వి. బరణి: చూ, పాత్రము. 6.

పూన్కి: చూ, రూ-పూనిక.

పూన్చు. దే. ప్రే: చూ, రూ-పూనుచు.

పూప. దే. వి. 1: చూ, రూ-పూఁబిందియ. కళా. 1, ఆ. 116; 2. అడ్డపట్టుపాప: చూ, శిశువు; 3. కంటిపాప: చూ, లోచనము; విణ. 4. లేఁత: చూ, సుకుమారము.

పూపము. సం. వి. అ. పుం. 1. అపూపము: చూ, భక్ష్యము; 2. ఒకానొక పిండివంట: చూ, భక్ష్యము.

పూపలిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

పూబంతి. ద్వ. వి: చూ, పూచెండు.

పూమేను. వా. వి: చూ, మత్స్యము. 1.

పూమొగ్గ. వా. వి: చూ, మొగ్గ. 1.

పూయము. సం. వి. అ. పుం. 1. చీము: చూ, రక్తము. 1; 2. జూదము: చూ, వ్యవహారము. 4; 3. పీనుఁగు: చూ, శవము.

పూయు. దే. స. క్రి. 1. (చందనములోనగు దానిని) అలఁదు: చూ, లేపనముచేయు; 2.(మన్నులోనగువానిని) మెత్తు: చూ, లేపనముచేయు; 3. (మొగ్గలోనగునవి) విరియు: చూ,వికసించు; వా. 4. (నాలుకలోనగునది) గఱిగలదియగు; 5. (బండికి ఎడ్లను) కట్టు.

పూరకము. సం. వి. అ. పుం. 1. ఊపిరిఁబూరించుట: చూ, కుంభకాదిత్రియము; 2. మాదిఫలము*: చూ, సుపూరము.

పూరకుఁడు. సం. విణ: నించువాఁడు.

పూరగించు. వై. స. క్రి. 1.=పూరణ.నెఱవేఱుచు: చూ, సిద్ధిపొందించు; 2: చూ, వెలుచు.

పూరగిల్లు. వై. అ. క్రి. (రూ-పూరటిల్లు-బూరటిలు) నిండు:చూ, సంపూర్ణమగు.

పూరటిల్లు. వై. అ. క్రి.—పై.—

పూరణము. సం. వి. అ. న. 1. నించుట: చూ,సంపూర్ణత; 2. గుణించుట: చూ, హెచ్చవేఁత; 3.=పూర్నము-పూర్ణము.బూరెలుకుడుములు లోనగు పిండివంటలలోపల జేర్చెడు బెల్లము పప్పులోనగువానిముద్ద:చూ,భక్ష్యము; 4.గలిజేరు*: చూ, శోధఘ్ని; విణ. 5. నించునది: చూ, సంపూర్ణము.

పూరణి. సం. వి. ఈ. స్త్రీ. 1:చూ, కేక. 1; 2. బూరుగు*: చూ, శాల్మలి.

పూరణించు. సం. స. క్రి.=:చూ, పూరగించు.1.

పూరము. సం. వి. అ. పుం. 1. జలప్రవాహము :చూ, వెల్లువ;2:చూ, భక్ష్యము; 3. వ్రణసంశుద్ధి: చూ,వ్రణము; 4:చూ, పూరణము 4*.

పూరా. వా. విణ పూరాగా:చూ, సీదా.

పూరాణము. సం. విణ: చూ, పురాతనము.

పూరాయించు. వై. అ. క్రి.=పూరా: చూ, రూ-పురాయించు.

పూరి. దే. వి. 1. గడ్డి: చూ, తృణము. 1; 2.మృగములమేయుగాలు. వై.4,ఆ. 79: చూ, ద్రవ్యము; 3. ఒకపట్టణము: చూ, సీమ. 1 (దేశము); వై. వి. 4.=పూరికా. రూ-పూరీ: చూ, భక్ష్యము.

పూరించు. సం. స. క్రి. 1: చూ, పూరగించు; 2.=ప్రకటించు: చూ,ప్రకటించు. 1; 3.=పురడించు: చూ, ప్రకటించు. 2; 4. ఊదు: చూ, పట్టు. 27.

పూరించుట. వా. అవ్య. ఊదుట: ఆజ్.

పూరిక. సం. వి. ఆ. స్త్రీ. 1.=బూరె: చూ, భక్ష్యము; 2.=పూరీ: చూ, భక్ష్యము.

పూరిగుడిసె. వా. వి: చూ, పూరిల్లు.

పూరితము. సం. విణ. 1. రూ-పూర్తము-పూర్ణము. నింపఁబడినది: చూ, సంపూర్ణము; 2.గుణింపఁబడినది:గుణితము, నిహతము, పిండితము: చూ, హెచ్చవేత.

పూరిల్లు. వా. వి. గడ్డియిల్లు:చూ, సదనము. 1.

పూరీ. వై. వి.=పూరికా: చూ, రూ-పూరి. 4.

పూరుబొన్నె. ద్వ. వి. ఒకచెట్టు:చూ,వృక్షము.

పూరుషుఁడు. సం.వి. అ. పుం:చూ,మనుష్యుఁడు.

పూరెడు. ద్వ. వి. రూ-పూరేడు:చూ, పక్షి.

పూరేకు. ద్వ. వి. రూ-పూరేకు. పుష్పదళము: చూ, సంవర్తిక.

పూరేకులు. ద్వ. వి. బ: చూ, ధాన్యము.

పూరేడు. దే. వి: చూ, రూ-పూరెడు.

పూర్ణ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పున్నమ.

పూర్ణకుంభము. సం. వి. అ. పుం: చూ, భద్రకుంభము. (చూ, గ్రహణము 1.)

పూర్ణగ్రహణము. అం: చూ,సూర్యగ్రహణము.

పూర్ణఘటన్యాయము. పా. నిండుకుండ తొణకదనురీతి.

పూర్ణపాత్రము. సం. వి. అ. న. 1. దోఁపు, ఉత్సవకాలమునందు సంతోషముచే వస్త్రాభరణాదికము దోఁచుకొనుట: చూ, పూర్ణానకము. 1; 2. వస్తుసంపూర్ణపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6.) [పూర్ణమగు.

పూర్ణమగు. మి. అ. క్రి. నిండు:చూ, సం

పూర్ణము. సం. వి. అ. న. 1. వింటినారిని చెవిదాఁక తిగుచుట: చూ,శింజిని; విణ. 2. నిండినది:చూ,సంపూర్ణము; 3. శక్తికలది:చూ, యోగ్యము. 5; 4:చూ,సర్వము; 5.=పూర్ణము: చూ, పూరణము. 3; అం. 6: చూ, గండక్రియలు; 7: చూ, జఠరక్రియలు.

పూర్ణవేగము. అం: చూ, ధారలు.

పూర్ణానకము సం. వి. అ. పుం. 1: పూర్ణపాత్రము.(శె.ప).—దోఁపు;2.తప్పెట:చూ,వీణె.

పూర్ణానుస్వారము.పా.ఇదిసిద్ధము, సాధ్యముఅని ద్వివిధము:(చూ, సున్న.1.) [వృద్ధుఁడు. 1.

పూర్ణాయుర్దాయవంతుఁడు. సం. విణ: చూ,

పూర్ణాహుతి. పా. హోమాంతమందు ప్రీతిక్లై పరిమళద్రవ్యాదులతోఁజేయుహోమము.

పూర్ణిమ. సం. వి. ఆ. స్త్రీ.=పున్నమ (అఖండచంద్రుఁడుగలిగినది): చూ, పున్నమ.

పూర్ణీభవించు. సం. అ. క్రి: చూ, పూర్ణమగు.

పూర్ణుఁడు. సం. విణ: చూ, సంపూర్ణుఁడు.

పూర్ణోపమ. అం: చూ, అలంకారము. 3 ("నీకీర్తిహంసాంగనవలెస్వర్గంగం జేలు చేండె.") (చూ, లుప్తోపమ.)

పూర్తము. సం. వి. అ. న. 1. నూతిని బావిని చెఱువును త్రవ్వించుట, గుడికట్టించుట, తోఁట పెట్టించుట, అన్నము పెట్టుట; 2. పాలనము: చూ, సంరక్షణము; విశే. 3. నింపఁబడినది: చూ, పూరితము. 1; 4. కప్పఁబడినది: చూ, స్థగితము.

పూర్తి. సం. వి. ఇ. స్త్రీ. నింపు: చూ, సమృద్ధి

పూర్ణము. వై. వి.=: చూ, పూరణము. 3.

పూర్వ. సం. వి. ఆ. స్త్రీ. తూర్పు, తొలి దిక్కు: చూ, హరిత్తు. [చూ, ప్రాచి (నది)

పూర్వగంగ. సం. వి. ఆ స్త్రీ: చూ, నర్మద:

పూర్వజ. సం. వి. ఆ. స్త్రీ. 1. అక్క: చూ, సహోదరి; విశే. 2. మొదట పుట్టినది: చూ, మొదలు. 4. [చూ, సంఘటము. 1.

పూర్వజన్మము. సం. వి. అ. పుం. అనూకము:

పూర్వజినుఁడు. సం వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

పూర్వజుఁడు. సం. వి. అ. పుం. 1. అన్న: చూ, సహోదరుఁడు; విశే. 2. మొదటపుట్టినవాఁడు: చూ, సహోదరుఁడు.

పూర్వదేవుఁడు. సం. వి. అ. పుం. తొలివేల్పు: చూ, రాక్షసుఁడు. 1.

పూర్వపక్షము. సం. వి. అ. పుం. 1. పాదము: చూ, హజ్జ:. 2. శుక్లపక్షము: చూ, శుక్లము. 3 (పక్షము.1.); వా. 4. సిద్ధాంతముకానిది.

పూర్వపర్వతము. సం. వి. అ. పుం. తూరుపుఁగొండ: చూ, పర్వతము.

పూర్వఫల్గుని. సం. వి. ఈ. స్త్రీ.=పుబ్బ: చూ, రిక్క. [పూర్వాభాద్ర.

పూర్వభద్రపదము. సం. వి. అ. పుం: చూ,

పూర్వమీమాంస. అం: చూ, గహన.

పూర్వము. సం. విశే. 1. మొదటిది: చూ, మొదలు. 4; 2. మొదటి దిక్కుది, పౌరస్త్యము: చూ, హరిత్తు; 3. మొదటి చోటుది: చూ, మొదలు. 4; 4. ముందటికాలముది: చూ, మొదలు. 4; అం. 5: చూ, తంత్రములు. 3.

పూర్వరంగము. అం: చూ, నాంది. 2.

పూర్వరాగము. సం. వి. అ. పుం. శ్రవణము వలనఁగాని దర్శనమువలనఁగాని పరస్పరము వృద్ధిఁబొందిన యనురాగముగల నాయికానాయకులకు అయోగమునందుఁగలిగెడి దశావిశేషము. (ఇది త్రివిధము.—(చూ, నీలిరాగము, కుసుంభరాగము, మంజిష్ఠారాగము).

పూర్వరాత్రము. సం. వి. అ. పుం. ముందటిదినము రాత్రి: చూ, రాత్రి.

పూర్వరూపము. అం: చూ, అలంకారము. 3. (పెరగుణములచేఁదనరూపునిల్పుట. ఉదా.—"శివుని కంఠసీమచే నల్లనయ్యె ధవద్యశముననభుజగేంద్రుఁడు తెల్లఁబడియె.)

పూర్వవాదములు. అం. పంచలక్షణి, వ్యధికరణము, సిద్ధాంతలక్షణము, అవచ్ఛేద కత్వ నిరుక్తి, పక్షత (5).

పూర్వసముద్రము. అం: చూ, సముద్రములు.

పూర్వాషాఢ. సం. వి. ఆ. స్త్రీ. నీటిరిక్క: చూ, రిక్క. [కాళ్లచుక్క: చూ, రిక్క.

పూర్వాభాద్ర. సం. వి. ఆ. స్త్రీ. ఎనిమిది

పూర్వాహ్ణము. సం. వి. అ. పుం. దినపూర్వభాగము, లేఁబగలు: చూ, వాసరము.

పూర్వులు. సం. వి. అ. పుం. బ. ముందటివారు.

పూర్వోత్తర. సం. వి. ఆ. స్త్రీ. ఈశాన్యదిగ్భాగము: చూ, హరిత్తు.

పూఱెక్క. ద్వ. వి: చూ, పూరేకు.

పూఱేకు. ద్వ. వి: చూ, రూ-పూరేకు. [పాకి.

పూలగురిగింజ. ద్వ. వి. వాసంతి*: చూ, శ్వేత

పూలతోఁట. ద్వ. వి: చూ, రూ-పూఁదోఁట.

పూలదండ. వై. వి: చూ, రూ-పూదండ.

పూలపొట్లము. వై. వి: చూ, పూవుపొత్తు.

పూలబంతి. ద్వ. వి: చూ, రూ-పూబంతి.

పూలబుట్ట. వై. వి.కటినము: చూ, పాత్రము. 6.

పూలమట్ట. ద్వ. వి: చూ, మత్స్యము. 1.

పూలము. సం. వి. అ. పుం. గడ్డికట్ట. [మపు.

పూలముడుపు. ద్వ. వి: చూ, రూ-పువ్వుల ము

పూలమ్మువాఁడు. ద్వ. వి: చూ, మాలకరి.

పూలవరహా. వా. వి: చూ, పూలి. 2.

పూలవరా. వా. వి.—పై.—

పూలి. దే. వి. 1. ఒకచెట్టు: చూ, వృక్షము; వా. 2. పూలవరహా (రు 3-8-0): చూ, వరహా. [సంమే.

పూవత్తి. వై. వి.=పుష్పవత్తి: చూ, బాణ

పూవింటి. ద్వ. వి: చూ, రూ-పువ్విలుకాఁడు. పర. 2, ఆ. 35:

పూవింటివాఁడు. ద్వ. వి.—పై.—

పూవిలుకాఁడు. ద్వ. వి.—పై.—

పూవిలుతుఁడు. ద్వ. వి.—పై.—

పూవు. వై. వి.=పుష్ప: చూ, రూ-పువు.

పూవుఁదేనియ. ద్వ. వి: చూ, రూ-పూఁదేనియ. పాండు. 1, ఆ. 182. [స్వా. 6, ఆ. 61

పూవుఁబోఁడి. ద్వ. వి: చూ, రూ-పువ్వుఁబోఁడి.

పూవుగట్టు. ద్వ. అ. క్రి. పూవుగలదియగు. రామా. 8, ఆ. 144.

పూవుబెత్తు. ద్వ. వి: చూ, రూ-పువుబెత్తు.

పూవులపొట్లము. వై. వి.—పై.—

పూవులమ్మినయంగటనేఁ గట్టెలమ్ముట. లో. "కటకటా! పూవులమ్మినంగడినె కట్టె, లమ్మఁజేసెను." వైజ. 3, ఆ. 72; "పూవులుముడిచిన యంగళ్లనె కలకల వీడెల్లనవ్వఁ గట్టెలు మోసెన్." పాండు. 3, ఆ. 21.

పూషుఁడు: సం. వి. న్. పుం. 1: చూ, సూర్యుఁడు; ఆం. 2: చూ, ఆదిత్యులు.

పూష్కరము. సం. వి. అ. న. రూ-పూష్కరము: చూ, రూ-పుష్కరము.

పూష్కరము. సం. వి. అ. న.—పై.—

పూస. దే. వి. 1. పూదియ: చూ, మాత్ర (1); 2. మణి: చూ, రత్నము. 1; 3. వ్రేలు లోనగువానికీలు: చూ, సంధి. 7; 4. రంధ్రముగలిగినమణి: చూ, రత్నము. 1; 5. రంధ్రముగలపూస. తద్వి.—౧. తెల్లని గాజుపూసకు.—పాలపూస; ౨. గాజుపూసకు.— గాజుపూస. (సం).—కాచము; 3. రంధ్రముగల ముత్యమునకు.—పూస. (మిగతవానికి "చూ, హారుమంజి.")

పూసకజ్జము. ద్వ. వి. మనోహరము: చూ, భక్ష్యము.

పూసకామంచి. ద్వ. వి: చూ, తృణము. 1.

పూసగురుగింజ. ద్వ. వి: చూ, పూలగురిగింజ*; (ఇట్లు రూ-పూసగురివెంద-పూసగురువెంద-పూసలగురివెంద-పూసలగురువెంద.)

పూసగుచ్చినరీతి. జా. వివరముగా. "పూస గుచ్చినరీతిని వినిపించెను." (నీతిచంద్రిక-సంధి); "చిలుకలకొలికి తెఱంగెల్లఁబూస గుచ్చిన రీతిన్." (విజయ విలాసము); "పూసగుచ్చినరీతి నప్పువ్వుఁబోఁడి చెప్ప, నది విని" (కళాపూర్ణోదయము). [ము. 1.

పూసయొముక. దే. వి. వెన్నుపూస: చూ, శల్య

పూసలలోదారము. జా. అభేదముగా, లోపలఁ బ్రవేశించి, ఇష్టముగా. "పూ। సలలో దారంబు పాలఁజేర్చిననీరుం। బలె." పాండు. 3, ఆ. 59. (ఇది ఉపమానము)

పూసలవాఁడు. దే. వి: చూ, సానలవాఁడు.

పూసికొను. వా. స. క్రి. 1. కలుగఁజేసికొను; 2. చందనాదుల నలఁదుకొను.

## పృ

పృక్క. సం. వి. ఆ. స్త్రీ. 1. పిక్క *: చూ, స్పృక్కా; 2. ఒకశాకము: చూ, శాకము. 1.

పృక్తము. సం. విణ. కూడుకొన్నది: చూ, సంచితము. 2.

పృక్తి. సం. వి. ఇ. స్త్రీ. తాఁకుడు: చూ, స్పర్శము. 1.

పృచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. ప్రశ్నము: చూ, సవాలు.

పృచ్ఛించు. సం. స. క్రి. ప్రశ్నించు: చూ, సవాలువేయు.

పృతన. సం. వి. ఆ. స్త్రీ. 1. దండు: చూ, సేన. 1; 2. సేనావిశేషము. (ఇన్నూటనలువదిమూఁడు రథములు అన్నియేనుఁగులు, ఏన్నూట యిరువది తొమ్మిది గుఱ్ఱములు, వేయినన్నూట పదునేను కాల్బలము గలది): చూ, సేన. 1.

పృతనాషాట్టు. సం. వి. హ. పుం. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

పృథక్పర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కోలపొన్న *: చూ, సురపొన్న.

పృథగ్జనుఁడు. సం. వి. అ. పుం. 1. నీచుఁడు: చూ, హీనుఁడు; 2. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 3: చూ, పాపాలముద్ద.

పృథగ్విధము. సం. విణ. పెక్కువిధములుగలది: చూ, వివిధము.

పృథవి. సం. వి. ఈ. స్త్రీ. రూ-పృథివి-పృథ్వి=పుడమి: చూ, భూమి. 1.

పృథివి. సం. వి. ఈ. స్త్రీ.=పుడమి.—పై.—

పృథివీపతి. సం. వి. ఇ. పుం. 1. రాజు: చూ, రాజు. 1; 2: చూ, యముఁడు; 3: చూ, వృషభము. 3.*

పృథివ్యాది పంచతత్త్వములు. అం. పృథివీతత్త్వము 8 గడియలు, జలతత్త్వము గ 4లు, అగ్నితత్త్వము గ 6లు, వాయుతత్త్వము గ 5లు, ఆకాశతత్త్వము గ7 లు=గ 30 లు. (ఆదివారము మొదలు బుధవారమువఱకు పృథివ్యాదిగా జరించును. గు-శు-శనివారముల యందు ఆకాశము మొదలుగా జరించును. ఈ 5 ను వరుసగా సంపద, సుఖము, ఆర్తి, రోగము, దారిద్ర్యము నిచ్చునవి).

పృథుకము. సం. వి. అ. పుం. 1.=బాడిగ: చూ, శిశువు; బ. 2. అటుకులు-అడుకులు, చిప్పిటిక, చిపిటకము-చిపిటము-చిప్రుటము: చూ, పాడము. (1)

పృథుకుఁడు. సం. వి. అ. పుం.=బాడిగ: చూ, పృథుకము. 1.

పృథురోమము. సం. వి. న్. పుం. 1: చూ, మత్స్యము. 1; విణ.2 పెద్దవెండ్రుకలుగలది.

పృథులము. సం. విణ. 1. పెద్దది: చూ, పుర. 3; అం 2: చూ, గణివిశేషములు.

పృథువు. సం. వి. ఉ. స్త్రీ. రూ-పృథ్వి. 1. నల్లజీలకఱ్ఱ: చూ, సుషవి. 2; 2. ఇంగువమ్రాను: చూ, హింగువు. 1; పుం. 3. అగ్ని: చూ, వహ్ని. 1; 4. పృథ్వీరాజు: చూ, రాజు. 1; విణ. 5.=పఱ. గొప్పది: చూ, సుర. 3; 6. విరివియైనది: చూ, సుర. 3.

పృథుశేఖరము. సం. వి. అ. పుం: చూ, పర్వతము.

పృథూనకము. సం. వి. అ. న. మేఁక: చూ, మేషము. 1.

పృథ్వి. సం. వి. ఈ. స్త్రీ. 1.=పుడమి: చూ, రూ-పృథివి; 2: చూ, రూ-పృథువు. 1; 3: చూ, రూ-పృథువు. 2; పా. 4. ఒక వృత్తము. "జ-స-జ-స-య-వ, 12 యతి." ఉదా.—"ప్రసన్న, వదనాం, బుజాధృ, తపర, శ్వధామా-ధవా.": చూ, వృత్తము. 1.

పృథ్వీక. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకి: చూ, పత్రిల (పృథ్వీక అనియు)

పృథ్వీపంచకము. అం. అహంకారము, అపానము, ఘ్రాణము, గంధము, గుదము (5)

పృదాకువు. సం. వి. ఉ. పుం. 1: చూ, సర్పము; 2: చూ, వృశ్చికము. 1; 3. పులి: చూ, శార్దూలము. 1; 4. చిఱుతపులి: చూ, శార్దూలము. 1.

పృశ్నేల. సం. వి. ఆ. స్త్రీ: చూ, పృశ్నిక.

పృశ్ని. సం. వి. ఇ. పుం. 1. కిరణము: చూ, హాయనము. 2; 2: చూ, పృశ్నిపర్ణి*; విణ. 3: అల్పతనువు, కిరాతుఁడు. (తె).—అలిపిరి-అల్పిరి: చూ, శకిరి. 2; 3. జోయ: చూ, వ్యాఘ్రుఁడు. 1.

పృశ్నిపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కోలపొన్న*: చూ, సురపొన్న. [వినాయకుఁడు. 1.

పృశ్నిశృంగుఁడు. సం. వి. అ. పుం: చూ,

పృషతము. సం. వి. అ. పుం. 1. దుప్పి: చూ, హరిణము, 1; 2. రూ-పృషత్తు-పృషదము. నీటిబొట్టు: చూ, విప్రుషము; విణ. 3. బిందువులతోఁగూడినది, రూ-పృషత్తు: చూ, బిందువు. [బాణము. 1.

పృషత్కము. సం. వి. అ. పుం. అమ్ము: చూ,

పృషత్తు. సం. వి. త్. న. 1: చూ, పృషతము. 2; పుం. 2: చూ, పృషతము. 1; విణ. 3: చూ, పృషతము. 3.

పృషదంశకము. సం. వి. అ. పుం. రూ-వృషదంశకము: చూ, మార్జాలము. [యువు.

పృషదశ్వుఁడు. సం. వి. అ. పుం: చూ, వా

పృషదాజ్యము. సం. వి. అ. న. పెరుఁగుతోఁ గలపఁబడిన నేయి; చూ, హవిస్సు. 1.

పృష్టము. సం. విణ: చూ, పార్థితము. 1.

పృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. తాఁకుడు: చూ, స్పర్శము. 1; 2. కిరణము: చూ, హాయనము. 2. [ము మూడ్డికిఁబెట్టినసురీతి.

పృష్ఠఖలీనన్యాయము. పా. నోటికిఁబెట్టినకళ్లె

పృష్ఠతాడనాద్దంతభంగః. లో. తుంటినిఁగొట్టినఁ బండ్లురాలినవి. "పృత్తుంబన నెక్కడ? సాక్ష్యంబు పలిచనన నెక్కడ? "పృష్ఠతాడనాద్దంత భంగ యనునట్లున్నది" (నీతి చంద్రిక)

పృష్ఠభాగము. అం: చూ, హస్తక్షేత్రములు.

పృష్ఠమాంసాదనము. సం. వి. అ. న. కడచినపనికి చింతించుట.

పృష్ఠము. సం. వి. అ. న. 1: చూ, ముడ్డి; 2.=ప్రత్త: చూ, వీఁపు; 3. వెనుకప్రక్క: చూ, వెనుక. 1; 4. యజ్ఞసంబంధి స్తోత్రవిశేషము; 5.=పెరడు: చూ, పెరడు; 6.=పోరటు: చూ, పోరటు; అం. 7: చూ, లక్షణాంగములు (వీఁపు.—పురుషుని వీఁపు.—మచ్చయున్న కోరికలొసఁగువాఁడగును); 8: చూ, స్త్రీలక్షణాంగములు. (వీఁపు.—ఆఁడుదానివీఁపు.—మాంసయుక్తమై రోమరహితమై అరఁటి యాకువలెనున్న ధనవంతురాలగు. రోమమున్నన శుభప్రదము. సుడియున్న మగఁడుచచ్చును.); 9: చూ, గురుమతమున వ్యూహాంగములు (అనుబంధములో చూడుము); 10: చూ, శుక్రమతమున వ్యూహాంగములు.

పృష్ఠస్వస్తికము. అం: చూ, కరణములు.

పృష్ఠానుసారి. అం: చూ, బాహుప్రచారములు (హస్తక్రియా భేదములు)

పృష్ఠోత్థానతలము. అం: చూ, ఏకవింశతిస్థానకములు (స్థానకములు)

పృష్ఠ్యము. సం. వి. అ. న. 1. పృష్ఠములనెడి యజ్ఞసంబంధి స్తోత్రవిశేషములసమూహము; పుం. 2. మోపుమోసెడు గుఱ్ఱము: చూ, హయము.

## పె

పె. దే. విణ. వృత్తియందు పెనుశబ్దమునకు మీఁది వర్ణములోపింపఁగా మిగిలినరూపము. (దీనికి పరుష సరళములు పరములగునపుడు ను మాగమంబగు. పెన్ గురుఁజో, పెన్ జీఁకటి, పెన్ దడి, పెన్ బులుఁగు మొ. ఇందలి

దుర్గితంబునకుఔందువునకు. పెంజీఁకటి మొ). (ఒకానొకచో స్థిరము పరమగునప్రమును బిందువు కానంబడియెడి. "పెంపూళియెసఁగ" మార్క. 6, ఆ. 107)

పెంకి. దే. వి. 1. ఒకతీఁగ. *: చూ, వృక్షము; వా. విశ. 2. మిక్కిలి ఎఱుపు: చూ, వర్ణము. 6; 3: చూ, రూ-పెంకె. 1.2-3.

పెంకితనము. వా. వి. చెప్పినమాటవినకపోవుట.

పెంకివాఁడు. వా. వి: చూ, దిట్టఁడు.

పెంకు. దే.వి. (రూ-పెంచి-పెంచిక-పెంచే). 1. తలపెంకు. ఆం, బా. ద్వి. 133: చూ, శల్యము. 1; 2. ఇంటికికప్పెడు ఓడుబిల్ల: చూ, శర్కర. 3; 3. కుండ లోనగువాని పెంకు: చూ, బోలె; వా. 4. చితికిన అద్దము లోనగువాని పెంకు; 5. కొబ్బరి లోనగువాని పెంకు; 6. ముష్టిచిప్ప.

పెంకె. దే. విశ. రూ-పెంకి. 1. మొండికట్టె: చూ, వ్యాఘుఁడు. 2; 2: చూ, మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; వా. 3: చూ, దిట్టఁడు.

పెంకెపురుగు. ద్వ. వి. 1. వడ్లచిలుక: చూ, పురుగు; 2. సెనగలులోనగు అపరడినుసులకును, చింతపండు లోనగువానికినిఁబట్టెడు క్రిమి: చూ, పురుగు.

పెంచి. వా. వి: చూ, రూ-పెంకు.

పెంచిక. దే. వి.—పై— జై. 4, ఆ. 137.

పెంచేము. వై. వి.=పింఛ: చూ, రూ-పించియము.

పెంచే. దే. వి. 1: చూ, రూ-పెంకు. రామా, 7, ఆ. 67; ప్రే. 2. రూ-పెనుచే. వర్ధిల్లఁజేయు; స.క్రి. 3. పోషించే: చూ, రక్షించే.

పెంచేకొను. దే. స. క్రి. దత్తుతీసికొను.

పెంచేలబేరీ. వా. వి: చూ, బాలక్రీడ.

పెంజోరి. ద్వ. వి:చూ,రూ-పింజోరి.(వాడుక)

పెంజీఁకటి. వా. వి. కటికచీఁకటి: చూ, మేచకము. 1.

పెంజెర. దే. వి. ఒక కొండచిలువ (దీని భేదములు:-తొస్సుపెంజెర, పొట్టపెంజెర,రక్తపెంజెర): చూ, సర్పము.

పెంట. దే.వి. 1. ఇంటిపెంట:చూ,సంకరము.2; 2. ఎరువుదిబ్బ. జై.4,ఆ.100: చూ,సంకరము. 2; 3. అవులమంద మందున్నచోటు. రూ-పెంటె: చూ, సౌరభేయి (ధేనువు); వై. వి. 4.=పింశా. రూ-పేఁట. నగరము:చూ, సీమ. 1 (దేశము); 5.=పింగా. రూ-పేఁట. అంగడి, శాఖానగరము (అనికొందఱు): చూ, సదనము. 1.

పెంటగట్టు. దే. అ. క్రి: మందకట్టు-మందగట్టు.

పెంటగాడిద. వా. వి: చూ, వాగ్రిజె.

పెంటబట్టు. దే. వి. పసులదొడ్డి. స్వా. 4, ఆ. 80: చూ, సౌరభేయి (ధేనువు)

పెంటపురుగు. వా. వి. తుట్టపురుగు: చూ, పురుగు.

పెంటబండి. దే. వి. అమశము, గంత్రిరథము: చూ, శకటము. 1.

పెంటి. దే. వి. పశుపక్ష్యాది స్త్రీజాతి. రామా. 6, ఆ. 107; భార. ఆది. 5, ఆ. 53: చూ, శకుంతి (పక్షి.)

పెంటిక. దే. వి. (రూ-పెంటిక్రి-పెంటుక్రి) మేఁకలు లోనగువానిపేఁడ:చూ, శుష్కగోమయము (శమలము. 1.)

పెంటికరడు. దే. వి. చిన్నఅల: చూ, వీచి. 1.

పెంటిగూర్చువాఁడు. వా. వి: చూ, దూతుఁడు.

పెంటిజింక. వా. వి. ఆఁడుదుప్పి: చూ, హారిణము. 1.

పెంటితాడి. వా. వి. ఆఁడుతాడి*: చూ, శ్రీతాళము.

పెంటిపడుట.ద్వ. వి కవగూడుట.

పెంటె. వా. వి: చూ, రూ-పెంట.3.

పెంటిక్రి. దే. వి: చూ, రూ-పెంటిక.

పెంటుక్రి. దే. వి.—పై—

పెండ. దే. వి. రూ-పేఁడ: చూ, పిడక.

పెంజరము. దే. వి. రూ- పెంజారము: చూ, గంజపెంజరము.
పెంజలము. దే. వి: చూ, సమష్టిలశ.
పెంజారము. దే. వి: చూ, రూ- పెంజరము.
పెంజారిమూఁక. వా. వి. దండులోని అల్లరి జనము: చూ, సేన 1.
పెంజియము. దే. వి. రూ- పెంజెము. 1:చూ, పెంజరము: 2. నొష్టి మొదలైనవానివాకిటికిఁ బెట్టెడు పెంజెము; 3:చూ, పలుగాఁడి.1.
పెండిలి. దే. వి. రూ- పెండ్లి: చూ, వివాహము.
పెండిలియగు. దే. స. క్రి. వివాహమగు: చూ, రూ- పెండ్లియగు. భార. ఆది. 8, ఆ. 144.
పెండిలియాడు. దే. స. క్రి. —పై.—
పెండిలిసేయు. దే. స. క్రి.—పై.—(అం. పే్రి. పెండ్లాడఁజేయు.—ఉ, హరి. 4, ఆ. 19)
పెండె. దే. వి. 1. ఇంటి వాసములమీఁదిఅడ్డు కొయ్య. రా, వి. 3, ఆ. 40; 2. పొగాకు మొదలైనవాని సగయందు సగము.
పెండెకట్టు. వా. వి. రెండువాసములు కలిపి కట్టినకట్టు. [గాతీర్చిన విభూతిరేఖలు.
పెండెకట్లు. వా. వి. బ. పెండెలవలె పట్టెలు
పెండెకత్తె. వా. వి. చెడుగుడులోనగు అటల యందుండెడు యజమాని: రూ- పెండేకత్తె.
పెండెము. దే. వి: చూ, రూ- పెండియము.
పెండెరము. దే. వి: చూ, రూ- పెండరము.
పెండేకత్తె. వా. వి: చూ, రూ- పెండెకత్తె.
పెండేరము. దే. వి: చూ, రూ- పెండెరము.
పెండ్లము. దే. వి. (పెండ్లి + అము) రూ- పెండ్లాము- పెళ్లము- పెళ్లాము) భాగ. 9, స్కం, 474: చూ, భార్య. [యాడు.
పెండ్లాడు. దే. స. క్రి: చూ, రూ- పెండిలి
పెండ్లాము. దే. వి: చూ, రూ- పెండ్లము.
పెండ్లి. దే. వి. రూ- పెళ్లి: చూ, రూ- పెండిలి.
పెండ్లికుండలు. ద్వ. వి. బ: చూ, భాండము.3.
పెండ్లికూఁతురు. దే. వి. రూ- పెళ్ళికూఁతురు. 1. వివాహదీక్షితురాలు: చూ, వధువు; 2 కోడలు: చూ, స్నుష.
పెండ్లికొడుకు. ద్వ. వి. రూ- పెళ్ళికొడుకు. 1. వివాహదీక్షితుఁడు: చూ, వరుఁడు; 2. అల్లుఁడు: చూ, మేనల్లుఁడు.
పెండ్లిగుమ్మడి. దే. వి. వివాహాదులలో నుప యోగించెడి పడియముల గుమ్మడి, బూడిద గుమ్మడి *: చూ, సర్వతోభద్ర.
పెండ్లిపాలకి. వా. వి. వధూవరులు ఊరేగెడు పాలకి: చూ, సవారి.
పెండ్లిపీఁట. వా. వి. వధూవరులు కూర్చుండెడి పీఁట(అరుఁగు): చూ, సింహాసనము.
పెండ్లియగు. వా. స. క్రి. రూ- పెండిలియగు. భార. ఆది. 7, ఆ. 281. [నై. 4, ఆ. 48.
పెండ్లియాడు. దే. స. క్రి: చూ, పెండిలియగు.
పెండ్లిలేనివాఁడు. వా. వి: అకృతోద్వాహుఁడు, అవివాహితుఁడు, కుంతుఁడు. [సేయు.
పెండ్లిసేయు. దే. స. క్రి: చూ, రూ- పెండిలి
పెండలకడ. దే. ద్రి. క్రి. విణ. (పెన్ + తల కడ) రూ- పెందలాడ, పొద్దుపోకమునుపు.
పెందలాడ. దే. ద్రి. క్రి. విణ.—పై.—
పెందిరుపడి. దే. వి. (వైష్ణవ పరిభాషయందు) గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.
పెందెరువు. దే. వి. రాజమార్గము. భార. ఉద్యో. 3, ఆ. 145: చూ, మార్గము. 1.
పెందొడ. దే. వి. ఊరుమూలము.
పెందోవ. దే. వి. ముక్తి: చూ, సదాగతి. 2.
పెంపకము. వా. వి: చూ, దత్తత.
పెంపగు. దే. అ. క్రి: చూ, వర్ధిల్లు. [హరించు.
పెంపరలాడు. దే. స. క్రి. చేంపు: చూ, సం
పెంపారు. దే. అ. క్రి: చూ, రూ- పెనుపారు. భార. ఉద్యో. 3, ఆ. 96.
పెంపు. దే. వి. 1: చూ, సమృద్ధి; 2: చూ, హెచ్చు. 2; 3: చూ, సన్మానము ;4: చూ,

సంస్థ. 3; 5. రూ-పెనుపు. మహత్వము; 6: చూ, పెంపకము; ప్రే. 7. నాశము చేయు. భాగ. 10, స్కం. పూ. 154; వసు. 1, ఆ. 28; స. క్రి. 8. చంపు: చూ, సంహరించు.

పెంపుడు. దే. వి. పెంపఁబడినది.

పెంపుడుగున్న.వా. వి: చూ, సాఁకుడుపులుఁగు.

పెంపుడుచిలుక. వా. వి. పంజరమునందుంచి పెంచెడు చిలుక: చూ, శుకము.

పెంపుమీఱు. దే. అ. క్రి: చూ, సందడించు పు. 1, ఆ. 202.

పెకలు. దే. అ.క్రి. 1. పెల్లగిల్లు. పా. 3,ఆ. 31: చూ, విదారించు; 2. రాలు: చూ, సడలు. 4; 3. ఉన్మూలించు: చూ, విదారించు; 4. ప్రయాణమగు. జై. 2, ఆ. 10.

పెకలించు. దే. ప్రే. పెకలఁజేయు: రూ-పెకలుచు-పెకల్చు-పెగలుచు-పెగల్చు. రామా. 8, ఆ. 92.

పెకలుచు. దే. ప్రే.—పై.—

పెకల్చు. దే. ప్రే.—పై.—

పెక్కండ్రు. వై. స. బ.=పుష్కల. (రూ—పెక్కండ్రురు-పెక్కురు) పా. 4, ఆ. 54. (పెక్కు శబ్దమునకు మహన్మహత్వార్థకరూపము): చూ, పలుగుండ్రు.

పెక్కండ్రురు. వై. స. బ.=—పై.—

పెక్కణము. వై. వి. రూ-ప్రెక్కణము.=(ప్రేక్షణ. 1. అభినయముతోడి నృత్యము. ఉ, హరి. 4, ఆ. 216: చూ, వ్యంజకము. 1; 2. మల్లరంగము: చూ, మల్లశాస్త్రము.

పెక్కిలి. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

పెక్కు. వై. స.= బహు. పుష్కల: చూ, పేరాశము. [పెక్కండ్రు.

పెక్కురు. వై. స. బ.= పుష్కల: చూ,

పెక్కువ. దే. వి. 1: చూ, వర్ధనము. 1. భారత. అర. 3, ఆ. 26; 2: చూ, హెచ్చు. 2. జై. 5, ఆ. 199.

పెగడ. దే.వి. (రూ-పెగ్గడ-ప్రెగడ-ప్రెగ్గడ-ప్రెగడ) 1: చూ, మంత్రి; 2: చూ, శ్రేష్ఠుఁడు. 2; 3. యువరాజు: చూ, రాజు.1.

పెగలు. దే. అ. క్రి: చూ, రూ- పెకలు. (పెల్లగిల్లుటకు.—భాగ. 6, స్కం. 61.)

పెగలుచు. దే. ప్రే: రూ-పెకలించు.

పెగల్చు. దే. ప్రే. —పై.—

పెగ్గడ. దే. వి: చూ, రూ- పెగడ.

పెగ్గుమ్మడు. వై. వి. (పెద్ద + గుమ్మడు.) శ్రీపర్ణి*: చూ, సర్వతోభద్ర.

పెగ్గురు. వై. వి.= పుష్కర. రూ- పెగ్గురు; చూ, సారసము. [హరి. 3, ఆ. 10.

పెచ్చారి. దే. విశే: చూ, మూర్ఖుఁడు. ఉ.

పెచ్చు. దే. వి. 1. అతిశయము. పాండు. 1, ఆ. 111:చూ,రూ-హెచ్చు.2; 2: చూ, కొసరు; 3. వెలఁగలోనగు కాయలపైపెంకు:చూ, బరడు; విశే 4. అధికము:చూ, హెచ్చు.1.

పెచ్చుపెరుగు. దే. అ. క్రి. మిక్కిలివర్ధిల్లు. ఆం, భా. తృ. 89: చూ, వర్ధిల్లు.

పెటపెట. దే. వి. పండ్లుకొఱుకుటలోనగువానియందగు ధ్వన్యను కరణము. భాగ. 6, స్కం. 249: చూ, హూహూ.

పెటపెటమను. దే. అ. క్రి. పెటపెటమనుధ్వని కలదియగు: పెటపెటలాడు.

పెటపెటలాడు. దే. అ. క్రి. —పై.—

పెటిలు. దే. అ. క్రి. కాలిధ్వని పూర్వకముగా బ్రద్దలగు. రూ- పెటులు- పెట్లు- పెడులు. పర. 3, ఆ. 229.

పెటుకు. దే.విశే: చూ,విరసము. 2. [శబ్దము. 2.

పెటుకుమాట. దే. విశే. విరసపుమాట: చూ,

పెటులు. దే. వి. 1: చూ, పెట్లుకంబము. స్వా. 5, ఆ. 44; అ. క్రి. 2: చూ, రూ-పెటిలు.

పెట్ట. దే. వి. (పశుపక్షిస్త్రీజాతి) 1. ఆఁడు కోడి: చూ, పుంజు; 2. ఆఁడుపిట్ట: చూ, పక్షి; (పశుపక్షి స్త్రీజాతికి.— కాశీ. 6, ఆ. 232); 3. గడ్డ, లోష్టము: చూ, భూమి. 1.

పెట్టపోతి. వా. వి: చూ, పుంజు.

పెట్టమారి. దే. వి.—పై.—

పెట్టి. వై. వి.=పేటిక: చూ, రూ-పెట్టియ.

పెట్టిక. వై. వి.=—పై.—

పెట్టిపుట్టనివాఁడు. వా. వి: అదృష్టహీనుఁడు.

పెట్టిపుట్టినవాఁడు. వా. వి: చూ, సంపన్నుఁడు.

పెట్టియ. వై. వి. (రూ-పెట్టి-పెట్టె-పెట్టిక-పేడె) 1.=పేటికా: చూ, సంపుకా; 2. పల్లకి నడిమిపెట్టె: చూ, సందుకా; 3. బండి పరముమీఁది పెట్టె: చూ, సందుకా; 4 పాముచుట్టుకొను పెట్టె: చూ, సందుకా.

పెట్టు. దే. వి. 1. రూ-పెట్టుడు. ఈవి: చూ, స్పర్శము. 3; 2: చూ, మాఱు. 1; 3: చూ, హతి. కళా. 7, ఆ. 255; 4: చూ, వెండియు; స. క్రి. 5: చూ, హావణించు. 4; 6. (పక్షులు లోనగునవి) గ్రుడ్లను వెలిపుచ్చు: చూ, వెలిపుచ్చు; 7. గ్రుడ్లుపొదిఁగి పిల్లలనుచేయు; 8: చూ, వహించు. హరి. పూ. 9, ఆ. 178; 9. అచ్చు, అచ్చుకొను, ఇచ్చు, ఇడు, ఒసఁగు- ఒసవు, పయచేయు- పయసేయు, దోఁటు, పుడుకు-పుణుకు, పెట్టు, విడుచు. (సం. ప).— దానమిచ్చు; తద్వి.— ౧. కానుకగానిచ్చుటకు.— దరిసించు; ౨. కొంచెమిచ్చుటకు.—పుడికిరించు-పుణికిరించు-పుడుకు-పుణుకు. (మిగత వానికి "చూ, విడుచు. 3."); 10: చూ, మోపు. 7; 11. గోడ మొదలగువాని లేపు. భార. ఉద్యో. 1. ఆ, 298; 12: చూ, మొలవేయు. రామా. 6, ఆ. 43; 13: చూ, మొత్తు. 2; అ. క్రి. 14: చూ, సంభవించు. ఉ, హరి. 6, ఆ. 96.

పెట్టుజెట్టు. దే. వి: చూ, వేలుపుఁజెట్టు.

పెట్టుకొను. దే. స. క్రి: చూ, వహించు.

పెట్టుకోలు. దే. వి. పెట్టుకొనుట: చూ, సంభృతి. 2.

పెట్టుడు. దే. వి: చూ, రూ-పెట్టు. 1.

పెట్టుబడి. దే. వి. దేనికేని వెచ్చమునకై మొదట పెట్టిన ధనము: చూ, వ్యయము.

పెట్టుమందు దే. వి: చూ, వశ్యౌషధము.

పెట్టువడు. ద్వ. అ. క్రి. దెబ్బతిను.

పెట్టె వై. వి.=పేటికా: చూ, రూ-పెట్టియ. (పల్లకి నడిమిపెట్టెను.-జై. 3, ఆ. 61.)

పెట్టెబండి. ద్వ. వి. పరముమీఁదపెట్టెవలె నమర్చిన బండి: చూ, శకటము. 1.

పెట్టెపెట్టు. ద్వ. అ. క్రి. (పాము) చుట్టుకొను. పాండు. 4, ఆ. 250: చూ, వేష్టించు.

పెట్రికొలికికట్టు. దే. స. క్రి. పెడఱెక్కలు విఱిచికట్టు: చూ, విఱిచికట్టు.

పెట్లకంబము. ద్వ. వి. అదురువేటుగొట్టము: పెట్లదిమ్మె, పెట్లుఁగ్రోవి, పెటులు.

పెట్లదిమ్మె. దే. వి. 1.—పై.—; 2. చేలయందు పక్షులను దోలుటకై సర్పాకారముగా పేనిపెట్టుకొని యుండెడు చేరు: చూ, సూత్రము. 1.

పెట్లమారి. దే. విశే. 1. దెబ్బలుతిను స్వభావము కలవాఁడు: కొట్లమారి; 2. దెబ్బలుతిను స్వభావముకలది: చూ, స్త్రీ.

పెట్లాఁగు. అం: చూ, విన్నాణములు.

పెట్లు. దే. అ. క్రి: చూ, రూ-పెటులు.

పెట్లుఁగ్రోవి. దే. వి: చూ, పెట్లకంబము. హరిశ్చ. 2, ఆ. 6.

పెట్లుప్పు. దే. వి: చూ, లవణము. 1.

పెఠిల్లు. దే. వి. 1. హతియందగు ధ్వన్యనుకరణ

ము: చూ, హాహాహా; 2. పిడుగుపడుటయందగు ధ్వన్యనుకరణము. కళా. 4, ఆ. 86: చూ, హాహాహా.

పెడ. వై. విశే. 1.=పృథు, వృద్ధ. పెద్దది. పర. 4, ఆ. 151: చూ, విపులము; 2: చూ, వెనుకటిది; 3: చూ, వ్యత్యయము. ఉ, రా. 7, ఆ. 123.

పెడఁబాయు. దే. స. క్రి. రూ-ఎడఁబాయు: చూ, వేఱుపడు.

పెడక. వై. వి. రూ-పెణక.=పృష్ఠ. 1. కత్తియొక్క పృష్ఠభాగము; 2. ఆకుయొక్క పృష్ఠభాగము. 3. ఇంటియొక్క వసారా పైకప్పు: చూ, సదనము. 1. [పెడగంటిరెడ్లు)

పెడకంటి(ఠి)రెడ్లు. వా. వి. బ: చూ, రెడ్డి(ఇట్లు

పెడకంత. వా. వి. తప్పుత్రోవ: చూ, మార్గము. 1.

పెడకట్టె. వై. విశే. రూ-పెడసరకట్టె. 1: చూ, స్తబ్ధుఁడు; 2: చూ, పాలసురాలు.

పెడకట్టెమాట. ద్వ. వి. కట్టెవిరుపుమాట: చూ, శబ్దము. 2. [కట్టుట.

పెడకట్లు. ద్వ. వి. బ. చేతులను వెనుకకు విఱిచి

పెడకేలు. వై. వి. వెనుకకుతిప్పిన భుజము: చూ, స్కంధము. 1. [చూ, హజ్జె.

పెడగాలు. ద్వ. వి. వెనుకకు మడిచినకాలు:

పెడచెవి. వై. వి. చెవివెనుకటిభాగము. భార. ఉద్యో. 4, ఆ. 76: చూ, శ్రోత్రము.

పెడచెవిఁబెట్టు ద్వ. స. క్రి. 1: వినకపోవు; వా. 2. చెక్కగావిను: చూ, విను. 2.

పెడచేయి. వై. వి. మోఁజేయి: చూ, హస్తము.

పెడతల. ద్వ. వి. తలవెనుకటి భాగము: చూ, శిరము. 1.

పెడదారి. వై. వి: చూ, పెడకంత.

పెడనెల. ద్వ. వి. తీర్పరి: చూ, స్వామి. 3 (అప్ర)

పెడబొబ్బ. ద్వ. వి. 1. యుద్ధమునం దుత్సాహముచే చేయుధ్వని: చూ, స్వరము. 2; 2. విపరీతధ్వని, మొత్తుకోళ్లు: చూ, స్వరము. 2.



పెడమరలు. స్వ. వి. (రూ-పెడమఱ్ఱు-పెడమఱు) 1. వెనుకకుతిరుగుట. వై. 6, ఆ. 116: చూ, సంద్రావము; అ. క్రి. 2. వెనుకకుతిరుగు: చూ, వెనుదీయు. 1.

పెడమఱ్ఱు.—వై— [పెడమురించే)

పెడమఱు.—వై.—నిర్వ. 3, ఆ. 27. (ప్రే)

పెడమల్లె. వై. వి. పెద్దమల్లె*: చూ, మల్లె.

పెడము. వై. వి. రూ-పెడమోము: చూ, వైముఖ్యము.

పెడమోము. వై. వి.—వై— [మొగముపడు.

పెడమోముపడు. ద్వ. అ. క్రి: చూ, మాఱు

పెడరేఁచు. వై. ప్రే: చూ, పురికొలుపు. 2.

పెడఱెక్కల గొడ్డు. వా. వి: చూ, వ్రాజె.

పెడలు. దే. వి: చూ, పెరడు.

పెడసరకట్టె. ద్వ. విశే: చూ, రూ-పెడకట్టె.

పెడసరము. వే. వి; చూ, మౌర్ఖ్యము.

పెడిసె. దే. వి: చూ, పక్షి.

పెడుచేఁడు. వా. వి: చూ, శిశువు. ఆం, భా. ద్వి. 118. [ఆది. 8, ఆ. 259.

పెడులు. దే. అ. క్రి: చూ, రూ-పెటిలు. భార.

పెడ్డ. దే. వి. మట్టిపెల్ల: చూ, భూమి. 1.

పెణక. వై. వి.=పృష్ఠ: చూ, రూ-పెడక.

పెతరులమొక్క. వై. వి: చూ, రూ-పితరులమొక్క.

పెతరులసామి. వై. వి: చూ, యముఁడు.

పెతరులు. వై. వి. బ: చూ, పితాళ్లు.

పెత్తనగాఁడు. ద్వ. వి: చూ, పారుపత్తెకాఁడు.

పెత్తనదారు. వా. వి. కొద్ది మొదరాతీసికొని రైతులదగ్గఱ శిస్తులు రాఁబట్టు వాఁడు.

పెత్తనము. వై. వి.=వృద్ధతా. (పెద్ద+తనము) 1. అధికారము: చూ, రపము. 1; 2: చూ, వార్ధకము. 1; 3: చూ, సన్మానము.

పెద. వై. విశే. రూ-పెద్ద.=పృథు, వృద్ధ. 1: చూ, వృద్ధుఁడు; 2. అన్న: చూ, సహోదరుఁడు; 3. గొప్పవాఁడు: చూ, ప్రేమా-

హెూములు; 4. అధికము: చూ, హెచ్చు. 1; 5: చూ, శ్రేష్ఠ్యము; 6. దీర్ఘము: చూ, పొడవు. 2; 7: చూ, విద్వాంసుఁడు; 8.= పృథువు: చూ, విపులము; క్రి. విశ. 9.అత్యంతము (ఇదియుపదాంత మయ్యెడి): చూ, మతీమతి. [సవిత. 2.

పెదతండ్రి. ద్వ. వి. తండ్రికిఅన్న: చూ,

పెదతల్లి. ద్వ. వి. తల్లికిఅప్ప: చూ, సవిత. 2.

పెదవి. దే. వి: చూ, వాతెఱ. [ఆం. 75.

పెదవికెంపు. వా. వి: చూ, వాతెరకెంపు. వేం.

పెదవిగంటు. వా. వి.——పై.——సాంబ.మా.51.

పెద్ద. పై. విశ.= చూ, రూ—పెద. (దీర్ఘమున కు.—భాగ. ఆది. 4, ఆ. 64)

పెద్దకక్కెర. పై. వి: చూ, బకము.

పెద్దకడుపువాఁడు. ద్వ. వి: చూ, లంబ.

పెద్దకడుపువేల్పు. ద్వ.వి:చూ,వినాయకుఁడు.1.

పెద్దకప్ప. ద్వ. వి: చూ, మండూకము. 1.

పెద్దకాఁకర. పై. వి. మహాకారవేల్లము*:చూ, సుషవి. 1.

పెద్దకాఁచి. పై. వి. కాకాదని*:చూ, వాయసి.

పెద్దకాఁపు. ద్వ. వి. కాఁపువారిలో పెద్ద.

పెద్దకూఁకటిమూఁగ. ద్వ వి. ఘూందిలవము:చూ, శృంగరాజము. 3.

పెద్దకొంగ. పై. వి. బలాకము:చూ, బకము.

పెద్దకొమ్మ. ద్వ. వి: చూ, శాఖ.

పెద్దగజీక. ద్వ. వి. గండాలి*:చూ, హరిత(తృణము.1.)(తెల్లగజికె,తీఁగెగజికెలనియు)

పెద్దగుమ్మడి. పై. వి: చూ, పెండ్లిగుమ్మడి*.

పెద్దగుమ్ముడు. పై. వి:చూ,రూ—పెగ్గుమ్ముడు*.

పెద్దగోఁచి. వా. వి:చూ, పుట్టగోఁచి.

పెద్దగోరఁట. పై. వి: చూ, సహ. 2. [శమల.

పెద్దచేఁతరాసి. పై. వి. మహాఘురసి*: చూ,

పెద్దచేమంతి. పై. వి: చూ, సేమంతి*.

పెద్దజెల్లిమెకము. ద్వ. వి. సృమరము: చూ, సవరపు మెకము.

పెద్దటేఁకమాను. ద్వ. వి: చూ, శాకోటము*.

పెద్దతనము. పై. వి. 1: చూ, సన్మానము; 2=వృద్ధత్వ: చూ, వార్ధకము. 1.

పెద్దతల. ద్వ. విశ. 1. పెద్దగానుండి కార్యము నడిపించువాఁడు. కళా. 6, ఆ. 150; వా. 2. గొప్పశిరము.

పెద్దతలవాఁడు. ద్వ. వి: అడ్డతలవాఁడు. (సం. ప).——ఉరుశిరుఁడు. [స్థూలశీర్షకము.

పెద్దతుమ్మి. పై. వి. మహాద్రోణము*: చూ,

పెద్దతోలువేలుపు. ద్వ. వి: చూ, రాక్షసుఁడు.1.

పెద్దదగు. వా. అ. క్రి. 1. గొప్పదగు; 2. (దీపము) ఆఱిపోవు. "దీపముపెద్దదగుచున్నది."

పెద్దదవనము.పై.వి.మహాదమనము*:చూ,రుచి.5.

పెద్దదుప్పి. ద్వ. వి: చూ, రామము. 3.

పెద్దదూలగోవెల. ద్వ. వి. మహాత్మగుప్త*: చూ, శూకశింబి. [హరివాలుకము.

పెద్దదోస. ద్వ. వి. రాజకర్కటి*: చూ,

పెద్దనక్క. పై.వి.గృండీరము: చూ,సృగాలము.

పెద్దనల్లచీమ. ద్వ. వి. గండ్రచీమ:చూ,పిపీలిక.

పెద్దనవు. ద్వ. వి. రూ—పెద్దనవ్వు.అట్టహాసము: చూ, హాస్యము. 1.

పెద్దనవ్వు. ద్వ. వి.——పై—— [మరణము.

పెద్దనిదుర. పై. వి. రూ—పెద్దనిద్దుర: చూ,

పెద్దనిదురపోవు. ద్వ. అ. క్రి: చూ, మరణించు.

పెద్దనిద్దుర. పై. వి:చూ, రూ—పెద్దనిదుర.భాగ. 6, స్కం. 429.

పెద్దనీలి. ద్వ. వి. అజలోమి*: చూ, రంజిని.

పెద్దనువ్వు. ద్వ. వి. మహాతిలము*:చూ,శ్రీమాన్.

పెద్దనెల ద్వ.వి.తాటిరిక్క నెల:చూ,మాసము. 1.

పెద్దనేపాళము. ద్వ. వి: చూ, నేపాళము*.

పెద్దనేరేడు. ద్వ వి. మహాజంబువు*: చూ,సురభిపత్రి. [దుకంటకము. 1.

పెద్దపల్లేరు. ద్వ. వి. మహాపలంకష*:చూ,స్వా

పెద్దపాఁచి. పై. వి:చూ,శైవలము.వేం,ఆం,74.

పెద్దపాఁపర. ద్వ. వి: చూ, సుపూరము*.
పెద్దపీఁచేర. ద్వ. వి. పీవరి*: చూ, శతమూలి.
పెద్దపులి. ద్వ. వి: చూ, శార్దూలము.
పెద్దపులుఁగు. ద్వ. వి: చూ, రకీనంపుఁబులుఁగు.
పెద్దపెన్నేరు. ద్వ. వి. మహాశ్వగంధ*: చూ, వారాహకర్ణి. [షుక్తము. 2.
పెద్దపాల. వై. వి. గోమాంసము: చూ,
పెద్దబట్ట. వై. వి. పొడుగు వెడల్పులు హెచ్చే గాగలబట్ట: చూ, వస్త్రము.
పెద్దబాడిసె. వై వి: చూ, వాశి. [గవేధుక
పెద్దబీజ. ద్వ. వి. ఏనుఁగుబీజ*; చూ, హస్తి
పెద్దబోడత (స) రము. ద్వ. వి. మహాముండిని*: చూ, హపుష. [చూ, స్వర్ణవల్లి.
పెద్దమానేరు. ద్వ. వి. మహాజ్యోతిష్మతి*:
పెద్దముత్తవపులగము. ద్వ. వి. అతిబల*: చూ, సహదేవ. [హింగుళి.
పెద్దములక. ద్వ. వి. మహావార్తాకి*: చూ,
పెద్దమ్మ. వై.వి.1:(మి.ప).-మూదేవి.(సం.ప).- అలక్ష్మి, కాలకంఠిక, కాలకర్ణి-కాలకర్ణిక, జ్యేష్ఠ, నిర్ఋతి; 2:చూ, పెదతల్లి.
పెద్దమ్రింగ. ద్వ. వి: చూ, శ్వసనము. *.
పెద్దమ్రాను. ద్వ. వి: చూ, శోణకము.*
పెద్దయల. ద్వ. వి: చూ, వీచి. 1.
పెద్దయీాడ. ద్వ. వి. స్వర్ణపారేవతము*: చూ, శర్కరాంకము. [పత్రిల.
పెద్దయేలకి. వై. వి. బృహదేల*: చూ,
పెద్దయ్య. వై. వి: చూ, పెదతండ్రి.
పెద్దరోగము. మి. వి: చూ, పులుము. 1.
పెద్దతికము. వై. వి: చూ, పెద్దతనము. 1—2.
పెద్దలచోటుది. జా. అస్వతంత్రురాలు. "తరుణీమణి, పెద్దలచోటుదాన" (ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము. [ఆ. 104.
పెద్దలు. వై. వి. బ. తెలిసినవారు. పాండు. 2,
పెద్దవరగోఁగు. ద్వ. వి. బృహత్పీలువు*: చూ, వరగోఁగు.
పెద్దవాఁడు. వ్వ. వి: చూ, వృద్ధుఁడు. 1.
పెద్దవాకిలి ద్వ వి.గోపురద్వారము:చూ, వాకిలి. వా. 2. వాకిలికిముందుండువిశాలప్రదేశము.
పెద్దవారము. మి. వి: చూ, బుధవారము.
పెద్దవిన్నపము. వై. వి. 1.చెవుడు: చూ, బాధిర్యము;వా. 2. గొప్పమనవి. [బధిరుఁడు.
పెద్దవిన్నపమువాఁడు. ద్వ. వి ణ: చూ
పెద్దవిరి. ద్వ. వి. మహానీలి*: చూ, రంజని.
పెద్దవీది. ద్వ. వి. రాజమార్గము:చూ,మార్గము.1.
పెద్దవేము. ద్వ. వి. మహానింబము*: చూ,వేము.
పెద్దవేలుపు. ద్వ. వి: చూ, బ్రహ్మ. 1.
పెద్దవ్రేలు. ద్వ. వి. బొట్టనవ్రేలు:చూ,వేలు.2.
పెద్దసదాప. వా. వి: చూ, నొక్కము.*.
పెద్దాకుచెట్టు. ద్వ. వి: చూ,వృక్షము.
పెద్దాపురి. దే. వి గోదావరీమండలమందలి పెద్దాపురము తాలూకాలో తయారు చేయఁబడెడు బెల్లము: చూ, శర్కర. 1. [(ధాన్యము)
పెద్దారుగ. ద్వ. వి. వరకము*: చూ, స్తంబకరి.
పెద్దింటమ్మ. ద్వ. వి. (పెద్ద + ఇల్లు + అమ్మ): చూ, మహాలక్ష్మి. 3.
పెన. దే. వి. 1: చూ, యుద్ధము; 2. మెలిక. పాండు. 5, ఆ. 264: చూ, లంకియ. 3; 3. కట్టు: చూ, బంధము. 1; 4. రెండు పశువులను చేర్చి కట్టెడుబంధము. చూ, లంకియ. 5.
పెనఁకువ. దే. వి. రూ-పెనుఁకువ. 1 వాదము చూ, వ్యాజ్యము; 2. కలయిక: చూ, సంయోగము; 3: చూ, యుద్ధము; 4: చూ, మేళనము; 5. చేట్టుకొనుట: చూ, వ్యాపనము; 6: చూ, యుద్ధము; 7: అల్లికబిల్లిక-అల్లిబిల్లి, పెనఁగు.
పెనఁకువలుగొను. దే. అ. క్రి. మెలివడు; చూ, వెంటిగొను. భాగ. 8, స్కం. 399.

పెనఁగఁబడు. ద్వ. అ. క్రి: చూ, పెనఁకువలుగొను. జై. 5, ఆ. 31.
పెనఁగాడు. దే. అ. క్రి.—పై—
పెనఁగియాడు. దే. అ. క్రి.—పై—
పెనఁగు. దే. వి. 1: చూ, రూ-పెనఁకువ. 7; అ. క్రి. 2: చూ, పెనఁకువలుగొను; 3: చూ, పెట్టె వెట్టు; 4: చూ, మేళగించు. భార. ఆది. 5, ఆ. 49; 5: చూ, వాటులాడు; 6. మాఱాడు: చూ, వక్కాణించు; వా.స. క్రి. 7. పొర్లించు: చూ, సక్తమగు. [డి: చూ, యుద్ధము.
పెనఁగులాట. దే. వి. రూ-పెనఁగులాటము. మల్ల
పెనఁగులాటము. దే. వి.—పై—
పెనఁగులాడు. దే. అ. క్రి. మల్లాడు: చూ, పెంటిగొను. [77: చూ, సమీపించు.
పెనఁగువడు. దే. అ. క్రి. చేరు. నిర్వ. 10, ఆ.
పెనఁగూడు. దే. అ. క్రి.—పై—
పెనఁగొను. దే. అ. క్రి. 1.—పై.—; 2: చూ, పెనఁగులాడు. భార. ఉద్యో. 2, ఆ. 9.
పెనఁచు. దే. ప్రే. క్రి. పెనఁగఁజేయు. భో. 2, ఆ. 64: పెనపు, మెలచు.
పెనపరి. దే. విశ. (పెనపు + అరి) వివాదశీలుఁడు: చూ, రెచ్చెల; 2. భేదశీలుఁడు. భార. ఉద్యో. 3, ఆ. 214.
పెనపు. దే. వి. 1. వివాదము: చూ, పెనఁకువ. 1; 2. భేదము: చూ, వేఱుపాటు. 1; ప్రే. 3: చూ, పెనఁచు; 4. కలపు.
పెనము. దే. వి. స్వేదని: చూ, పాత్రము. 6.
పెనయు. దే. అ. క్రి. 1: చూ, మేళగించు; 2: చూ, పెనఁగు. 7. [4, ఆ. 73.
పెనవెట్టు. దే. స. క్రి: చూ, పడివేయు. స్వా.
పెనవేయు. దే. స. క్రి. 1.—పై.—; 2. పశువులను ఒకటితో నొకటిఁజేర్చి ముడివేయు; చూ, లంకెవెట్టు. 1.
పెనసలు. వా. వి. (రూ-పెన్సలు-పెనిసిలు-పెన్సిలు): చూ, లేఖిని.

పెనిమిటి. దే: వి. (పెనుపు + మేటి) రూ-పెన్మిటి. మగఁడు: చూ, సామి. 2.
పెను. దే. విశ. వృత్తియందు పెనుపు శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. పాండు. 2, ఆ. 55; పాండు. 2, ఆ. 58.
పెనుఁకువ. దే. వి: చూ, రూ-పెనఁకువ.
పెనుఁగొమ్మ. దే. వి. (పెనుపు + కొమ్మ): చూ, పెద్దకొమ్మ.
పెనుఁబాము. దే. వి. (పెనుపు + పాము) కొండచిలువ. భార. అర. 2, ఆ. 88: చూ, సర్పము.
పెనుచు. దే. స. క్రి: చూ, రూ-పెంచు. 2-3.
పెనుతిండి. ద్వ. వి. అబూతి: చూ, సాదము. (1).
పెనుపంజో. ద్వ. వి: చూ, స్నేహాళము. వేం. ఆం. 70.
పెనుపడు. దే. అ. క్రి. (పెనుపు + పడు). 1: చూ, ముమ్మరించు. జై. 2, ఆ. 64; 2: చూ, వర్ధిల్లు.
పెనుపరి. దే. విశ. (పెనుపు + అరి) వృద్ధిబొందించువాఁడు: చూ, సంరక్షకుఁడు. [పెంపారు.
పెనుపారు. దే. అ. క్రి. గొప్పయగు: రూ-
పెనుపు. దే. వి. 1. వృద్ధి: చూ, హెచ్చు. 2; 2: చూ, రూ-పెంపు. 5; 3. పెంచుట: చూ, సంరక్షణము.
పెనుమసనము. ద్వ. వి. (పెనుపు + మసనము) కాశి, వారణాసి. కాశీ. 6, ఆ. 124: చూ, సీమ. 1. (దేశము.) [కులు): చూ, వేదము.
పెనుమినుకులు. దే. వి. బ. (పెనుపు + మిను
పెనుమీనువేఁటరి. ద్వ. వి: చూ, వలఱేఁడు. వేం, ఆం. 31. [చూ, పెద్దమ్రాను*.
పెనుమ్రాను. దే. వి. (పెనుపు + మ్రాను):
పెనువెల్లి. దే. వి. (పెనుపు + వెల్లి) 1. ప్రళయకాలమునందలి యేకార్ణవము: చూ, వెల్లువ. 2.

పెనువ్రేలు. దే. వి. (పెనుపు+వ్రేలు): చూ, పెద్దవ్రేలు.
పెన్న. వై. వి.=పినాకినీనది: చూ, పినాకిని. 1.
పెన్నడపులుఁగు. దే. వి(పెన్ + నడపులుఁగు): చూ, లకుముకి.
పెన్నిదుర. వై. వి: చూ, మరణము.
పెన్నెరు. దే. వి. రూ-పెన్నేరు*: చూ, వారాహకర్ణి.
పెన్నెఱులవాఁడు. ద్వ. వి: చూ, సుకేశుఁడు.
పెన్నేరు. దే. వి: చూ, రూ-పెన్నెరు*.(ఆవు పాలలో ఉడికించిన శుద్ధి.)
పెన్నేరుగడ్డ. ద్వ. వి.—వై.— [మా. 15.
పెన్నొసలు. ద్వ. వి: చూ, లలాటము. పాం.
పెన్నను. వా. వి: చూ, ఒంచేను.
పెన్మిటి. దే. వి: చూ, రూ-పెనిమిటి. కళా. 8, ఆ. 138.
పెప్పె. వా. వి. శూన్యము.
పెప్పెప్పె. వా. వి. 1. మిక్కిలి శూన్యము; 2. చేతకానివానిమాట. (తెత్తెత్తె-మెమ్మెమ్మె మొదలగునవిఈయర్థమందువాడెదరు.)
పెమ్మె. దే. వి: చూ, రూ-పెరిమె.
పెయ్య. దే. వి. రూ-పేయ.1. వత్సము: చూ, ధేనువు; 2. పాలువిడిచిన ఆఁడుదూడ:చూ, సౌరభేయి (ధేనువు); 3. ఆవు. ఉ, రా. 5, ఆ. 208: చూ, ధేనువు; 4: చూ, స్తబ్ధుఁడు; 5: చూ, హీనుఁడు.
పెయ్యదూడ. దే. వి: చూ, పెయ్య. 1-2-3.
పెయ్యమ్మ. వా. వి: చూ, వ్రాజె.
పెర. వై. స.=పరః. రూ-పెఱ.1: చూ, వేఱు. 3. మార్క. 5, ఆ. 76; దే. వి. 2. తేనెతెట్టె.పాండు.1,ఆ.181: చూ,మధుపటలము.
పెరక. దే. వి: చూ, పింఛే.
పెరజే. దే. వి: చూ, సర్పము. [చూ,వాకిలి.
పెరటిగుమ్మము. వా. వి .దొడ్డివైపు గుమ్మము.
పెరటిమందు. జా. స్వాధీనము.

పెరడు. వై. వి.=పృష్ఠ. (దేశ్యమని శ. ర) ఇంటివెనుకదొడ్డి: చూ, స్థానము.1. (బ. పెళ్లు)
పెరతేనె. వా. వి: చూ, పుట్టతేనె. వేం.ఆం.72.
పెరమ. వై. వి.=ప్రేమ: చూ, రూ-పెరిమ.
పెరయీఁగ. దే. వి. తేనెటీఁగ: చూ, మక్షిక.
పెరయు. వా. స. క్రి:చూ, పెనఁగు. 7.
పెరరేఁచు. వై. స. క్రి.=ప్రేర్. ప్రేరేపణచేయు. (రూ-పెరరేపు-ప్రేచు-ప్రేరేఁచు-ప్రేరేపు-ప్రేరేపించు) వై. 6, ఆ. 215: చూ, రేఁచు. (రేచుఅనికొందఱు).
పెరరేపు. వై. స. క్రి =—వై—
పెరవణి. వై. వి.=ప్రేరణ. భాండోపరిన్నృత్యము: చూ, వ్యంజకము. 1.
పెరసు. దే. వి. పాలు: చూ, మాంసము.
పెరిమ. వై. వి.=ప్రేమ. (రూ-పెరమ-పెరిమె) పర. 3, ఆ. 127: చూ, స్నేహము.1.
పెరిమె. వై. వి. 1.—వై—; 2. రూ-పెమ్మె. స్వా. 3, ఆ. 84: చూ, సన్మానము.
పెరుఁగాకు. దే. వి: చూ, శాకిని. 2.*.
పెరుఁగు. (రూ-పెర్గు-పెరువు-పెర్వు) దే. వి. 1. దధి: చూ, స్తన్యము; 2: చూ,వృద్ధుఁడు; 3. ఏండ్లుచెల్లినది: చూ, వృద్ధ; 4. వృద్ధిపొందినది: చూ, వృద్ధము. 2; అ. క్రి. 5. రూ-పెఱుగు: చూ, వర్ధిల్లు. మార్క. 3, ఆ. 380; 6. ఎదుగు. పాండు. 5, ఆ. 165: చూ, పొడవగు.
పెరుఁగుకడవ. ద్వ. వి: చూ, భాండము. 3.
పెరుఁగుముంత. ద్వ. వి.—వై.—
పెరుఁగుట. దే. వి. 1. తగ్గుట: చూ, వెలితి. 2; 2. ఎదుగుట, వృద్ధి: చూ, హెచ్చు, 2; 3: చూ, వర్ధనము. 1.
పెరుఁగుడు. దే. వి: చూ, పెరుఁగుట. 2—3.
పెరుఁగుతోఁటకూర. దే.వి:చూ, పెరుఁగాకు. *-
పెరుఁగుసంద్రము. ద్వ. వి. దధ్యుదము: చూ, సముద్రము.

పెరుకు. దే. అ. క్రి: చూ, రూ-పెఱ్కు.

పెరుగు. దే. అ. క్రి. తెను. పా. 4, ఆ. 37: చూ, పరిక్కువాఱు.

పెరుమాళ్కోయిల. దే. వి. (పెరుమాళ్లు + కోయిల) కాంచీపురము: చూ, సీమ. 1 (దేశము)

పెరుమాళ్లడుగుబుగ్గ. ద్వ. వి. గంగ: చూ, నది.

పెరుమాళ్ళు. దే. వి. బ: చూ, విష్ణువు. 1. పర. 2, ఆ. 173.

పెరువు. దే. వి, విణ, అ. క్రి: చూ, రూ-పెరుఁగు (వర్ధకి.—హరి. పూ. 5, ఆ. 206; ఏండ్లు చెల్లినవానికి, ఏండ్లు చెల్లినవానికి.—కాశీ. 2, ఆ. 163; వృద్ధిపొందినదిఅనుటకు.-రాజ. 2, ఆ. 46.)

పెఱ్కు. దే. అ. క్రి. రూ-పెఱుకు-పెఱుకు, 1. పీఁకు: చూ, మెఱుకు; 2. పెల్లగించు: చూ, విదారించు; 3: చూ, పహించు; అం. ప్రే. 4. మోయించు.

పెర్గు. దే. వి, అ. క్రి: చూ, రూ-పెరుఁగు. (వర్ధిల్లుటకు.—విక్ర. 7, ఆ. 50.)

పెర్వు. దే. వి, అ. క్రి.—పై.—(దధికి.-హరి. పూ. 5, ఆ. 198.)

పెఱ. దే. వి. 1: చూ, రూ-పెర. 2; పై. స. 2.=పరః. (రూ-పర-పెర-పరాయి) భార. ఆది. 2, ఆ. 67: చూ, వేఱు. 3.

పెఱగాయ. ద్వ. విణ: చూ, వ్యాఘ్రుఁడు. 2. శశాం. 3, ఆ. 78.

పెఱమగఁడు. ద్వ. వి. జారుఁడు: చూ, విటుఁడు.

పెఱిక. దే. వి: అంకియము-అంకెము, అండియము-అండెము.

పెఱికాటము. దే. వి. ఎడ్లులోనగువానిచే ధాన్యా[దులు మోయించుట.

పెఱుకు. దే. స. క్రి: చూ, రూ-పెఱ్కు. (మోయించుటకు.—భార. సభా. 1, ఆ. 268)

పెఱుకుట. వా. వి: ఉత్పాటనము.

పెఱుగు. దే. అ. క్రి. 1. కడఁగు. భార. ఆది. 6, ఆ. 202; భార. ఆది. 6, ఆ. 147: చూ, సమకట్టు. 2; 2: చూ, విజృంభించు; 3: చూ, రూ-పెరుఁగు. 5.

పెలుకులు. దే. అ. క్రి. రూ-పెల్కులు: చూ, విహ్వలించు. భార. సభా. 1, ఆ. 118.

పెలుచు. దే. వి. (రూ-పెల్చు-పెలుచన-పెల్చన-పేల్చు-పేల్చన) 1: చూ, హెచ్చు. 2. భార. ఆది. 5, ఆ. 178; 2. అధికము. య. 3, ఆ. 7: చూ, హెచ్చు. 1; 3: చూ, రోషము. భార. విరా. 2, ఆ. 54; స్వా. 4, ఆ. 86; 4. కాఠిన్యము: చూ, బెడిదము; 5: చూ, సంభ్రమము; ద్రి. 6. ఉచ్చైరర్థకము, గట్టిగా. నిర్వ. 3, ఆ. 7.

పెలుచన. దే. వి, ద్రి.—పై.— (కోపమునకు.—హరి. పూ. 1, ఆ. 182; కాఠిన్యమునకు.—హరి. ఉ. 5, ఆ. 149.)

పెల్కులు. దే. అ. క్రి: చూ, రూ-పెలుకులు.

పెల్చు. దే. వి, ద్రి: చూ, రూ-పెలుచు.

పెల్చన. దే. వి, ద్రి.—పై.—

పెల్ల. దే. వి: చూ, లోష్టము.

పెల్లగించు. దే. ప్రే: చూ, విదారించు.

పెల్లగిలు. దే. అ. క్రి. రూ-పెల్లగిల్లు. 1. ఉన్మూలితమగు: చూ, విదారించు; 2. పాఱు: చూ, వెళ్ళు. 3.

పెల్లగిల్లు. దే. అ. క్రి.—పై— (1 వ అర్థమునకు.—రామా. 5, ఆ. 312.)

పెల్లాటకత్తె. వా. వి: చూ, వేశ్య.

పెల్లిదము. ద్వ. వి. (పెల్లు + ఇదము) 1. పెల్లు. భార. విరా. 3, ఆ. 173: చూ, హెచ్చు. 2; విణ. 2. అధికము: చూ, హెచ్చు. 1.

పెల్లు. వై. వి.=పుల. 1: చూ, హెచ్చు. 2; విణ. 2: చూ, హెచ్చే. 1. [సందడించే

పెల్లుకొను. వ్య. అ. క్రి. అతిశయిల్లు: చూ,

పెసర. దే. వి. ఒకానొకసస్యము. (సం. ప).- గంధసారము, ముద్గము. (పెసలు. బ. పైసర ధాన్యము) తద్విశేషములు.—౧. అడవి పెసర, కారుపెసర - కాఱుపెసర. (సం).— వనీవకము, కృమిమాలకము, మకుష్ఠకము, మపుష్ఠకము, మయష్టకము- మయష్టికము, వనముద్గము; ౨. కాకిపెసర, కారుపెసర-కాఱుపెసర, పిల్లిపెసర-పిల్లి పెసర; (సం).—కాకపర్ణి, కాకముద్గ, కురంగిక, కోశిల, క్షుద్రసహ, మహానూపపర్ణి, మార్జాలగంధిక, ముద్గపర్ణి, సహ, హ్రస్వ; 3: కొమ్ముపెసర-కొమ్ముపెసలు; ౪: నల్లపెసలు. (సం .ప).-కృష్ణముద్గము, సంతము, శింబికము; ౫: పచ్చపెసర.(సం).—ఖుండిరము-ఖుండీరము, హరితము; ౬: పిచ్చపెసర; ౭. పెసర పప్పునకు.—(చూ, సూపము), ౮ పెసరపాటునకు.—(చూ, బరడు) (మిగతవానికి "చూ, స్తంబకరి".)

పెసరకట్టు. వా. వి. పెసరచారు.

పెసరపప్పు. దే. వి: చూ, పప్పు.

పెసరపాట్టు. వా. వి: చూ, శింబ.

పెసవము. వా.వై.వి.=ప్రసవ:చూ,ప్రసవము.1.

పెళపెళ. దే. వి. 1. విఱుచుట ఉఱుముట అర్చుట లోనగువానియందగు ధ్వన్యనుకరణము. (విఱుచుటకు.— ఉ, రా. 7, ఆ. 415; అర్చుటకు— య. 5, ఆ. 81.); 2. ఒకధ్వని: చూ, స్వరము. 2.

పెళపెళయను. దే. అ. క్రి: చూ, శబ్దించే.పా. 2,ఆ.19. [165; 2: చూ,విరసము. 2.

పెళుచే. దే. విణ.1:చూ,స్తబ్ధుఁడు.పాండు.4,ఆ.

పెళ్ళమాసు. దే. వి. దున్నినపిమ్మట సుఱ్ఱుపల్లములు సరిపడమీఁదనీడ్చెడు పలక (చూ, దిండు. 5)

పెళ్లము. వా. వి: చూ, రూ-పెండ్లాము.

పెళ్ళాము. వా. వి.—పై.—.

పెళ్ళి. వా. వి: చూ, రూ-పెండ్లి. [కుడు.

పెళ్ళికూఁతురు. వా. వి: చూ, రూ-పెండ్లికూఁ

పెళ్ళికొడుకు. వా.వి:చూ, రూ-పెండ్లికొడుకు.

పెళ్లివారు. వా. వి. పెండ్లికివచ్చిన బంధువులు.

పెళ్లు. దే. వి 1: చూ, పెళపెళ(విఱుచుటకు- హరి. పూ. 6, ఆ. 84.); బ. 2:చూ,పెరడు.

పేళ్లెము. దే. వి. మద్యముచేయుటకు అనేకవస్తువులుచేర్చి చేసినపిండి: మేదకము; 2: చూ, కిణ్వము.*.

## పే

పేఁట. వై. వి.=పింరా: చూ, పేంట. 4—5. (5 వ యర్థమునకు.-బ్ర. 4, ఆ. 132 )

పేఁటు. దే. వి: చూ, పగులు. 1.

పేఁడ. దే. వి: చూ, రూ-పెండ. [పేఁడముద్ద.

పేఁడకిడి. వా. వి. (ఒకసారి వెలువరించిన)

పేఁడగువ్వ. దే. వి: చూ, సురటీ.

పేఁడనీళ్లు. దే. వి. బ. రూ-పేన్నీళ్లు. కలయఁపి: చూ, సలిలము.

పేఁడపురుగు. ద్వ. వి: చూ, పురుగు.

పేఁడు. దే. స. క్రి. దారముపేను: పురివెట్టు.

పేక. దే. వి. 1. వస్త్రములనేఁతయందలి యడ్డనూలు:చూ, మగ్గము; వా. 2. చీట్లపేక(ఇందలి రంగులు.—అరఖు, ఇస్పేటు, కళావరు, డైమాను.)

పేగు. దే. వి: చూ, రూ-ప్రేవు.

పేచకము. సం. వి. అ.పుం.1: చూ, సకినంపుఁబులుఁగు; 2. ఏనుఁగు తోఁకమొదలు:చూ, హస్తి; 3. దానిసమీపము.

పేచకి. సం. వి. ఇ. పుం: చూ, హస్తి.

పేచిక. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

పేచిలము. సం. వి. అ. పుం. చూ, పేచకి.

పేచీ. వా. వి. తగవు. (యిగాఁడు.

పేచీకోరు. వా. వి. కలహశీలుఁడు:చూ, లడా

పేజీ. వా. వి: చూ, పుట.

పేట. సం. వి. ఆ. స్త్రీ. 1.=పెట్టె (రూ-పేట ము-పేటి-పేడ): చూ, సందుకా; దే. వి. (1) యష్టి: చూ, భూషణము. 2.

పేటకము. సం.వి.అ.న.=పెట్టె: చూ, పేట. 1.

పేటనఁబెట్టు. ద్వ. అ. క్రి: చూ, సమకట్టు. 2. కళా. 6, ఆ. 83.

పేటాడు. దే. అ. క్రి: చూ, వేఱుపడు.

పేటాపన. వా. వి. దురాలోచన.

పేటి. సం. వి. ఈ. స్త్రీ. 1.=పెట్టె: చూ, పేట. 1; వై. వి.=పట్టా. రూ-పేటీ. (1) నడికట్టు: చూ, వస్త్రము (దేశ్యమని శ. ర)

పేటిక సం. వి. ఆ. స్త్రీ. 1.=పెట్టె: చూ, పేట. 1; 2: చూ, సమూహము.

పేటీ. వై. వి.=పట్టా: చూ, రూ-పేటి. (1) (దేశ్యమని శ. ర.)

పేటు. దే. వి. 1. సరిగలోనగువానితో నేసిన పట్టె: చూ, వస్త్రము; 2. పర్వతశిఖరము: చూ, హిమాలయము.

పేడి. వై. వి.=షండః. భార. సభా. 2, ఆ. 14: చూ, పౌవిడల్లుఁడు.

పేడితనము. వై. విశే. ఊబ: చూ, షండత్వము.

పేడు. దే. వి. 1. సన్ననికట్టెచెక్క: చూ, సమిధ. 1; 2. వంటకట్టియ: చూ, సమిధ.2.

పేడె. వై. వి. 1.=పేటి: చూ, పేట. 1; విశే. 2. తూబరుఁడు: చూ, పౌవిడల్లుఁడు.

పేడెమూతి. వై. వి. గడ్డముమీసములేనిది: చూ, వదనము. 1. [2, ఆ. 38.

పేడెత్తు. దే. అ. క్రి: చూ, విరియు. 5. స్వా.

పేణి. వై. వి.=పేనికా: చూ, భక్ష్యము.

పేద. వై. వి. 1: చూ, భటుఁడు. 1. సా. 2, ఆ. 34; విశే. 2.=భీతః: చూ, వెఱపరి. స్వా. 4, ఆ. 105; 3. దరిద్రుఁడు. విక్రి. 2, ఆ. 171: చూ, బీదవాఁడు; 4. అశక్తుఁడు. భార. ఆర. 2, ఆ. 166: చూ, శాతుఁడు.

పేదకోపము పెదవులచేటు. లో. నియపయోగము. కళా. 6, ఆ. 30.

పేదరాలు వా. వి. దరిద్రురాలు: చూ, స్త్రీ.

పేదర్కి. ద్వ. వి. రూ-పేదతివి. 1. దరిద్రము. పంచ. నా. 5, ఆ. 35: చూ, సీదరము. 1; 2: చూ, వెఱపు. [చూ, సీదరము. 1-

పేదతికము. ద్వ.వి.దారిద్ర్యము.విక్రి.2,ఆ.176:

పేదతిమి. ద్వ. వి: చూ, రూ-పేదర్కి.

పేదపడు. వై. అ.క్రి 1.దారిద్ర్యమునుపొందు. భార.ఉద్యో 2,ఆ.42;2.ధైర్యమునుపొందు.

పేనా. వా. వి. కలము (పెన్): చూ, లేఖిని.

పేనిక. సం.వి. ఆ. స్త్రీ.=పేణి:చూ, భక్ష్యము.

పేను. దే. వి. 1: చూ, యూకము; స. క్రి. 2:చూ, పేఁడు.

పేనుకొఱుకుడు. దే. వి: చూ, బట్టతల.

పేనుగ్రుక్కినపాటి. జా. తేలికగా, స్వల్పకాలము లో. "పేనుగ్రుక్కినపాటిగానిష్టమైన యర్థ మెల్లఁబడసి" (ప్రభావతీ ప్రద్యుమ్నము.)

పేనుగ్రుడ్డు. దే. వి: చూ, ఈఱు.

పేనుపిల్ల. దే. వి.—పై— [పేఁడనీళ్ళు.

పేన్నీళ్లు. ద్వ.వి.బ.(పేఁడ + నీళ్లు): చూ, రూ-

పేపజోవ్వ. వా. వి: చూ, వేత్రము. 1.

పేపపొద. దే వి.వేత్రగుల్మిని*: చూ, వేత్రము.2.

పేపబెత్తము. వా. వి: చూ, పేపజోవ్వ.

పేపర. దే. వి. ఒకపక్షి: చూ, పక్షి.

పేము, దే. వి. రూ-పేత్రము: చూ, వేత్రము. 2.

పేముబొద్దు. దే. వి. గోడబొద్దు: గోలు.

పేయ. దే. వి: చూ, రూ-పెయ్య. 1-2-3.

పేయగంజి. వా. వి. మెతుకులుగలగంజి: చూ, సాదము. (1)

పేయము. సం. వి. అ. న. 1. నీరు: చూ, సలిలము; 2. పాలు: చూ, స్తన్యము; పుం. 3. అచ్చేపుఁదేట: చూ, శుద్ధము. 3; 4. వెలవ, కాఁపుడుగంజి: చూ, సాదము. (1); విణ. 5. త్రాఁగఁదగినది: చూ పానీయము.

పేయూషము. సం. వి. అ. న: చూ, రూ-పీయూషము.

పేరంగి. వా. వి. 1. కత్తి: చూ, రిష్టి. 2; 2: చూ, రూ—పిరంగి. 4.

పేరంటము. వా. వి: చూ, రూ-పేరంఁటము.

పేరంటాలు. వా. వి: చూ, రూ-పేరఁటాలు.

పేరంట్రము. దే. వి. రూ-పేరంటము-పేరఁటము. 1. పసుపుబొట్టులకు ముత్తైదువులఁ బిలుచేట. హరిశ్చ. 4, అ. 138; 2. పసుపుబొట్టులకుముత్తైదువులువచ్చిచేయుకార్యము.

పేరఁటము. దే. వి.—పై.—(1 వ యర్థమునకు.— కళా. 7, అ, 59; 2 వ యర్థమునకు.—హరి. ఉ. 8, అ. 257.)

పేరఁటలు. దే. వి: చూ, రూ—పేరఁటాలు.

పేరఁటాలికూర. వా. వి. ఒకకూరాకు.

పేరఁటాలు. దే. వి. (రూ-పేరంటాలు-పేరఁటలు) 1. పేరఁటమునకు వచ్చిన ముత్తైదువ. కళా. 7, అ. 70: చూ, స్త్రీ; 2. మృతసువాసిని, ఛేక్కిణి: చూ, స్త్రీ.

పేరడవి. ద్వ. వి. మహారణ్యము: చూ, విపినము

పేరణపద్ధతి అం: చూ, ఉద్ధతము.

పేరణము. వై. వి.=పేరిణ. (రూ-పేరణి-పేరిణి) 1: చూ, పెరవణి. ఉ. హరి. 4, అ. 215; దే. వి. 2. కవచము: చూ, వారవాణము; 3. అంగీ: చూ, వస్త్రము.

పేరణి. వై, దే. వి.—పై.—(అంగీకి.—రా, వి. 2, అ. 52; పెరవణికి.—ఉ, రా. 2, అ. 115.)

225

పేరము. దే. వి. రూ-పేరెము. 1. గుఱ్ఱపుపరుగు: చూ, హయము; 2. పరుగు: చూ, పరిధావనము.

పేరా. వా. వి. కథాభాగమునుతెలుపు విషయము.

పేరాముదపుఁజెట్టు. ద్వ. వి. రక్తైరండము *: చూ, వ్యడంబకము.

పేరాముదము. ద్వ. వి. రక్తైరండతైలము: చూ, స్నేహము. 2.

పేరాముదాలు. ద్వ. వి. బ. పేరాముదపువిత్తులు.

పేరాస. వా. వి. అత్యాశ: చూ, వాంఛ.

పేరిణి. వై, దే. వి: చూ, రూ-పేరణి.

పేరిమ. దే. వి. గుట్టు: చూ, రహస్యము. 1.

పేరిమి. దే. వి. (పేరు+ఇమి) (రూ-పేర్మి-పేరిమె-పెమ్మి) 1. అతిశయము: చూ, హెచ్చు.2; 2. గౌరవము: చూ, సన్మానము; వై. వి. 3.=ప్రేమ: చూ, స్నేహము.

పేరిమికాఁడు. దే. విణ: చూ, విశ్రుతుఁడు. అచ్చ. సుం, కాం. 184.

పేరీఁదు. దే. వి. ఖర్జూరము *: చూ, మధుఖర్జూరిక.

పేరు. దే. వి. 1. నామము: చూ, సంకేతము.1; 2. కీర్తి. హరి. ఉ. 9, అ. 141: చూ, సమాఖ్య. 1; 3. దండ. పాండు. 3, అ. 50: చూ, భూషణము. 2; విణ. 4. పెద్ద: చూ, విపులము; 5. అధికము. రామా. 3, అ. 143: చూ, హేరాళము. 1; అ. క్రి. 6: చూ, ముద్దకట్టు. హరి.ఉ. 10, అ. 206; 7. పట్టమగు: చూ, వ్యాపించు; 8: చూ, సందడించు.

పేరుంగరము. దే. వి. రూ-పేరుటుంగరము. ముద్రిక: చూ, భూషణము. 2.

పేరుకొను. దే. స. క్రి. రూ-పేర్కొను. 1. పేరుపెట్టిపిలుచు: పేరుగుర్తిచ్చు;2. పిలుచు: చూ, సంబోధించు; 3. ఉచ్చరించు ఉ.హరి. 2, అ. 128; నై. 4, అ. 94: చూ, వచిం

చే; 4: చూ, స్తుతించే; అ. క్రి. 5; చూ, పేరు. 6.

పేరుకొనుట. దే. వి. రూ-పేర్కొనుట. పేరుపెట్టికొలుచుట. ఆం, భా. ద్వి. 113: చూ, సంబోధనము.

పేరుకోలు. దే. వి. రూ-పేర్కోలు —పై.—

పేరుకొల్చే. దే. స. క్రి. 1: చూ, పేరుకొను 1; 2: చూ, పఠించే; వా. 3. నామమునకు భూతములలోనగువాని నెక్కించే.

పేరుచే. దే. అ. క్రి. రూ-పేర్చు. 1: చూ, విజృంభించే: 2: చూ, ముమ్మరించే, స. క్రి. 3. ఒకటిమీఁదనొకటి పెట్టు; 4. ఒకటి మీఁద నొకటిపెట్టి రాశిచేయు.

పేరుబుంగరము. దే. వి: చూ, రూ-పేరుంగరము.

పేరుటురము. వా. వి. పేరెద*: చూ, శాల. 4.

పేరుడు. దే. వి. ఘనీభవించినముద్ద: చూ, సాదము. (1)

పేరుపు. దే. వి. రూ-పేర్పు. 1. ఒకటిమీఁద నొకటిపెట్టుట: చూ, వరుస.1;2. కుండపెంకు: చూ, బోకె.

పేరుపెట్టు. వా. స. క్రి: చూ, సంకేతించే.

పేరులేనివాఁడు. వా. వి: పన్న. (సం). -అనామకుఁడు, అనామధేయుఁడు.

పేరె. వా. వి: చూ, రూ-పేరెము.

పేరెక్కు. వా. అ. క్రి. ప్రసిద్ధికెక్కు.

పేరెద. వా. వి: చూ, పేరుటురము. *.

పేరెము. వై. వి.=ప్రేంఖా: చూ, రూ-పేరము. 1-2. (దేశ్యమని శ. ర)

పేరెములు. అం: చూ, పాదకిర్యలు.

పేరెమువాఱు. వా. అ. క్రి. పాఱు: చూ, వెళ్లు.1.

పేరేలకి. వా. వి: చూ, పత్రిల*.

పేరైనవాఁడు. వా. వి: చూ, విశ్రుతుఁడు. 1.

పేరొజెము. వై. వి.=పిరోజః. రూ-పేరోదనము. మరకతమణి విశేషము: చూ, రత్నము. 1.

పేరోజము. సం. వి. అ. న. క్షుద్రమణివిశేషము: చూ, రత్నము. 1.(దీనితద్భవము పేరొజెము అనికొందఱు)

పేరోదనము. వై. వి.=: చూ, రూ-పేరొజెము.

పేరోలగము. వా. వి. ఒడ్డోలగము: చూ, సభ. 2.

పేర్కొను. దే. స. క్రి, అ. క్రి: చూ, రూ-పేరుకొను. (1 వఅర్థమునకు.—హరి. ఉ.9, ఆ. 115.)

పేర్కొనుట. వా. వి: చూ, రూ-పేరుకొనుట.

పేర్కోలు. దే. వి: చూ, రూ-పేరుకోలు.

పేర్చు. దే అ. క్రి, స. క్రి: చూ, రూ-పేరుచే.

పేర్పు. దే. వి: చూ, రూ-పేరుపు.

పేర్మి. దే. వి, వై. వి: చూ, రూ-పేరిమి.(అతిశయమునకు.—భార. అర.4, ఆ. 32; గారవమునకు.—భార. సభా. 1, ఆ. 7.)

పేర్మించే. వా. వి. మట్టెలీపలరానిని తాృడు. ఆం. భా. ద్వి. 151: చూ, సూత్రము. 1.

పేలపిండి. ద్వి. వి. సక్తువు: చూ, సాదము. (1)

పేలలు. దే. వి. బ. రూ-పేలాలు-ప్రేలలు-ప్రేఁబాలు: చూ, సాదము (1)

పేలవము. సం. విశే. పలుచేనిది: చూ, విరళము. 3.

పేలా. దే. వి. నీళ్లుతాగెడు ఒకానొకగిన్నె: చూ, హరివాణము. (పాత్రము, 6.)

పేలాపన. వా. వి. 1. పలవరింత: చూ, శబ్దము. 2; 2. అనవసరపు సంభాషణ: చూ, శబ్దము. 2; 3. సంధిదోషమునవాడ్డెడు పలవరింత: చూ, శబ్దము. 2. [డ్డ: చూ, వస్త్రము.

పేలిక. దే. వి. రూ-పేలికె-ప్రేలికె. చింపిగుడ్డ: చూ, వస్త్రము.

పేలికె. వా. వి.—పై—

పేలు. దే. అ. క్రి. రూ-ప్రేలు. 1. సెగచేత వేఁగి యుబుకు; వా. 2. అదేపనిగమాటలాడు: చూ, వదరు. 5.

పేలుచే. దే. ప్రే. రూ-పేల్చు. పేలఁజేయు.

పేల్చు. దే. ప్రే.—పై—

పేవు. దే. వి: చూ, రూ-ప్రేవు.

—పేశలము. సం. వి. అ. పుం. 1. కోయిల: చూ, సాఁకుడుపులుఁగు; 2: చూ, కోఁకలి; వి౼. 3. సమర్థురాలు: చూ, స్త్రీ; 4. శేక్స్పియర్: చూ, హృద్యము.

—పేశి. సం. వి. ఈ. స్త్రీ. 1. గుడ్డు (ఇకారాంతమునకు): చూ, పేశీకోశము; 2: చూ, పక్వాకారము; 3.=పేసెము. మాంసపుముద్ద: చూ, శుక్తము. 2; 4.=పేసెము. గుంజు: చూ, పేసెము. 1.

—పేశీకోశము. సం. వి. అ. పుం: అండము, ఆఘాతము, కోశము-కోషకము-కోషము, డింబము-డింభము, పేశి, (తె. ప).—గుడ్డు-గుడ్డు (చూ, శకుంతి-పక్షి).

—పేశీజాలము. పా: చూ, ధాతువు. 10.

—పేశీసంఘాతము. పా.—వై.— [సుదుము.

—పేషణము. సం. వి. అ. న. నూఱుట: చూ,

—పేషణి.సం.వి.ఈ.స్త్రీ.సన్నికల్లు: చూ, రాయి.

—పేషాకము. సం. వి. అ. న.—వై.—

—పేష్కషు. వా. వి. జమీందారులు ప్రభుత్వమువారికి కట్టెడుపన్ను: చూ, సిస్తు. 1.

—పేష్కారు. వా. వి.అమల్దారు క్రిందియుద్యోగి.

—పేసెము. వై. వి.=పేశి. (అనుకగురసద్రవ్యము) 1. పండ్లలోనిగుజ్జు: గిజారు, గుంజు, గుజ్జు, పేసెము-బేసము.(సం.).—పేశి; తద్వ.- ౧. కొబ్బెరకు.— ముడక, కురిడి-కురిడీ, కొప్పెర-కొబ్బరి-కొబ్బెర; ౨. తాటిటెంకగుంజునకు — (తె) బుజ్జగుంజు; 2.=పేశి: చూ, పేశి. 3.

# పై

—పై. దే. వి, అవ్య: చూ, రూ-పయి.1—2.

పైఁట. వై. వి.=పైఁటా: చూ, రూ-పయిఁట.

పైఁటకొంగు. ద్వ. వి: చూ, రూ-పయిఁటకొంగు.

పైఁడి. దే. వి: చూ, రూ-పయిఁడి.

పైఁడికంటి. దే. వి. (పైఁడి+కన్ను): చూ, రూ-పయిఁడికంటి.

పైఁడిచేఁలాలు. దే. వి: చూ, రూ-పయిఁడిచేఁలాలు. య. 4, ఆ.9. [తామర.

పైఁడితామర. ద్వ. వి: చూ, రూ-పయిఁడి

పైఁడిపెలఁత. దే. వి: చూ, రూ-పయిఁడిపెలఁత. య. 1. ఆ. 26.

పైఁడిప్రత్తి ద్వ. వి: చూ, రూ-పయిఁడిప్రత్తి.

పైఁడిబాసము. ద్వ. వి: చూ, రూ-పయిఁడిబాసము. [డిముడుచే.

పైఁడిముడుచే. దే. అ. క్రి: చూ, రూ-పయిఁ

పైఁడిముడుపు. దే. వి: చూ, రూ-పయిఁడిముడుపు. [యుమ్మెత్త *.

పైఁడియుమ్మెత్త. ద్వ. వి: చూ, రూ-పయిఁడి

పైఁడిఱేఁడు. దే.వి:చూ, రూ-పయిఁడిఱేఁడు.

పైకము. సం. వి. అ. న. 1. పికములగుంపు: చూ, సాఁకుడుపులుఁగు; దే. వి. (1): చూ, రూ—పయికము. (1) (2) (3).

పైకాఁపు. జా: చూ, రూ-పయికాఁపు.

పైకిఁజేల్లు. వా. స. క్రి: ఎగఁజేల్లు.

పైకిక్రిందికి. వా. అవ్య: ఎగదిగ-ఎగాదిగ.

పైకిదువ్వు. వా. స. క్రి: ఎగదువ్వు.

పైకినూఁదు. వా. స. క్రి: ఎగనూఁదు.

పైకూటమి. దే. వి: చూ, రూ-పయికూటమి.

పైకెత్తు. వా. స. క్రి: చూ, ఎత్తు. 16.

పైకెత్తుట. వా. వి. (సం).—ఉత్పాదనము.

పైకొను. దే. అ. క్రి: చూ, రూ-పయికొను. (కలుగుటకు.—మార్క. 4, ఆ. 186; శ్రే. పైకొలుపునకు —పా. 5, ఆ. 30; పయికొను అనుటకు.— కళా. 7, ఆ. 227.)

పైచేయి. జా: చూ, రూ-పయిచేయి.

పైజోలు. దే. వి: చూ, రూ-పయిజోలు.

పైజోలుమట్టు. దే.వి:చూ,రూ-పయిజోలుమట్టు.

పైఠ. సం. వి. ఆ. స్త్రీ.=పయ్యెట—పైఁట: చూ, రూ-పయ్యెట, "పైఠాపట" (మరువ్వుంపన శతకము) విజ. 3, ఆ. 32.

పైఠరము. సం. విణ. పిఠరమునందు వండఁబడినది. పిఠరము: చూ, ఉఖ్యము. [సరిగ.

పైఠాణి. వా. వి. రూ—పైఠాణీ. జరత: చూ,

పైఠాణీ. వా. వి.—పై.—

పైడాలము. వా. వి: చూ, రోషము. [మైనది.

పైతామహము. సం. విణ. పితామహసంబంధ

పైతృకము. సం. విణ. పితృసంబంధమైనది.

పైతృష్వసేయుఁడు. సం. వి. అ. పుం. రూ-పైతృష్వస్రీయుఁడు. (తండ్రితోడఁబుట్టినదాని కొడుకు) మేనత్తకొడుకు:చూ, మేనబావ.

పైతృష్వస్రీయుఁడు.—పై.—

పైత్తము. సం. విణ. పిత్తమువలనఁగలిగినది(వ్యాధి),పైత్యము(అనికొందఱు):చూ,రోగము.1.

పైత్యప్రకృతి. అం: చూ, ప్రకృతిత్రయము.

పైత్యములు. అం. ఆవర్త, వివర్ణ, సూర్యావర్త, కామల, అమ్ల, రక్త, స్వేద, ఉన్మాద, పుండరీక, భుజంగ, కరపాద, శీత, మూర్ఛ, మధుర, కుసుమ, క్రోధ, భ్రంశ, శిరః, క్షుధ, తృష్ణ, దుర్భాష, చర్మ, దుర్గంధ, మదములు. (24)

పైత్రము. సం.విణ. 1: చూ,పిత్ర్యము; 2. పితృసంబంధమైన అహోరాత్రము (మనుష్యుల యొక్క మాసము పితరులకొక యహోరాత్రము.) [138; పాండు. 5, ఆ. 159.

పైద. దే. వి: చూ, రూ-పయిద. భో. 4, ఆ.

పైదలి. దే. వి: చూ, రూ-పయిదలి.

పైనము. వై. వి.=: చూ, రూ-పయినము.

పైనాకాస్త్రము. అం: చూ, అస్త్రములు.

పైని. వా. దశ: చూ, పయి. 2.

పైపడు. ద్వ. అ. క్రి: చూ, రూ-పయిపడు.

పైపాటు. ద్వ. వి: చూ, రూ-పయిపాటు.

పైపెచ్చులు జా. ఎక్కువలు. "పైపెచ్చులదివిాకిన్." పాశి. 2, ఆ. 95. [పయిగ.

పైపైగ. దే. దశ. క్రి. విణ: చూ, రూ-పయి-

పైపొర. వా. వి: చూ, బెరడు.

పైయాట. వా. వి: చూ, రూ-పయాట. [యు).

పైర. దే. వి: చూ, రూ-పయిర (పయర అని-

పైరము. దే. వి: చూ, రూ-పయిరము.

పైరు. దే. వి: చూ, రూ-పయిరు.

పైరుదుబ్బు. వా. వి: చూ, రూ-పయిరుదుబ్బు.

పైరుమాను. వా. వి: చూ, రూ-పయిరుమాను.

పైరులయెకిమీఁడు. దే. వి: చూ, రూ-పయిరులయెకిమీఁడు. [అం, పదా.సుర. 43.

పైరులుసుఱు. వా.వి:చూ,రూ-పయిరులుసుఱు.

పైలాపచ్చీసు. జా. 1. పదుచుతనపుచేష్ట; 2. పందెపుపావుల మొదటిగెలుపు.

పైలుమాను. వా. వి: చూ, రూ-పయిలుమాను.

పైశాచము. సం. వి. అ. పుం. 1. నిద్రించియు త్రాగిమైమఱచియు శీలము సంరక్షింపకఁ బరాకుపడి యున్నదానిని సంభోగేచ్ఛచే రహస్యముగాఁజేసికొను పెండ్లి: చూ, వివాహము (ఇది యధమము); విణ. 2. పిశాచ సంబంధమైనది.

పైశున్యము. సం. వి. అ. న: (తె).—ఒరుదల, కొండెతనము, కొండియము- కొండెము, కొండెకానితనము, పిరువీఁకు- పిర్వీఁకు, పీఁకులాట.

పైస. వా. వి: చూ, రూ-పయిస.

పైసర. అం: చూ, ఉపవీతములు.

పైసరము. దే. వి: చూ, రూ-పయిసరము.

పైసలా. వా. వి: చూ, రూ-పయిసలా.

## పొ

పొ. దే. విణ. 1. వృత్తియందు పొన్నుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన-

రూపము. (దీనికి పరుషసరళములు పరముల గునపుడు నుమాగమంబగు. పొంబట్టుకొను); అవ్య. రూ-పో. 2. నిశ్చయార్థకము. పర. 4, ఆ. 178: చూ, సత్యము. 1; 3. అనాదరమును తెలుపును: చూ, హేళనము.

పొంకపడు. ద్వ. అ. క్రి: చూ, సిద్ధించే.

పొంకము. దే. వి. 1: చూ, స్నేహము; 2: చూ, సౌందర్యము.

పొంకించే దే. స. క్రి: చూ, పొందికపఱచే

పొంఖేపించే వా. సం. అ. క్రి: సొగరెక్కు.

పొంగటిసెల. దే. వి. (పొంగలి + సెల) మార్గశీర్షమాసము, జింకతల చుక్కసెల: చూ, మాసము 1.

పొంగటిపండుగ. ద్వ. వి. (పొంగలి + పండుగ) మకరసంక్రాంతి: చూ, సంక్రాంతి. 2.

పొంగట్టు. ద్వ. వి. (పొన్ను + గట్టు) హేమాద్రి. చూ, పర్వతము.

పొంగరము. దే. వి. 1: చూ, భక్ష్యము: వా. 2. ఉబ్బరము, పొంగరింపు: చూ, రోగము. 1.

పొంగలి. దే. వి. 1. పాలుచేర్చి పొంగించేనట్టి అన్నము, పాయసము (దీనిభేదములు.— పప్పుపొంగలి, చక్కెరపొంగలి): చూ, సాదము (1); వా. 2. పులగము: చూ, సానము (1).

పొంగరింపు. వా. వి: చూ, పొంగరము. 2.

పొంగలించే. దే. అ. క్రి. నిక్కు: చూ, వీఁగు.

పొంగారు. దే. అ. క్రి. 1: చూ, సందడించే. య. 3, ఆ. 54; 2: చూ, విజృంభించే. భార. ఆర. 5, ఆ. 180; 3. ఉబుకు. భార. ఆర. 4, ఆ. 229: చూ, సందడించే; 4: చూ, సంతోషించే. ఉ, హరి. 3, ఆ. 90; 5: చూ, పొంగలించే. [ఆ. 30: చూ, సాదము (1).

పొంగిలి. దే. వి. పక్షులయాహారము. మార్క.6,

పొంగు. దే. వి. 1: చూ, సంతోషము; 2: చూ, హ్రంకారము. హరి. ఉ. 8, ఆ. 207; 3. పోటు, ఉప్పెన, ఉబుకు. (సం)—ఉల్బణము: చూ, సముద్రము; 4: చూ, పొంగరము. 2; 5. అట్లమ్మ: చూ, స్ఫోటకము; అ. క్రి. 6: చూ, హంకరించే; 7: చూ, సంతోషించే; 8: ఉబ్బరించే, ఉబ్బు; కడుపుబ్బు.

పొంగుపీళ్లు. ద్వ. వి. బ. చిట్టుకుపీళ్లు: చూ, పాదము (1).

పొంగుప్రాలు. దే. వి. బ: చూ, ధాన్యము.

పొంగులమ్మ. వా. వి. 1. ఒకానొకఅమ్మవారు: చూ, మహాలక్ష్మి 3; 2: చూ, స్ఫోటకము.

పొంచిక. దే. వి: పొంచే పంచ. నా. 1, ఆ 528. [మఱుఁగుపడు.

పొంచే. దే. వి. 1.—పై.—; అ. క్రి. 2: చూ,

పొంచేవేయు. వా. అ. క్రి: చూ, పొంచే. 2.

పొంజే. దే. స. క్రి. (రూ-పోఁజే-ప్రోఁజే) వారలోనగువాని నలుసులువాయ సన్నముగాఁదీయు: ముంటఁజీల్చు.

పొంటె. దే. ద్రి. కొఱకుఅను ప్రత్యయార్థమునందు వచ్చునది. భార. ఆది. 2, ఆ. 181.

పొంత. వై. వి. 1. తీరము: భార. ఉద్యో. 4, ఆ.130: చూ, రోధస్సు; 2: చూ, మార్గము; 3.=ప్రాంతః. పు. 2, ఆ. 17; పాండు. 2, ఆ. 6: చూ, సమీపము. 1.

పొంతకడవ. వై. వి. పొయ్యిదగ్గరనీళ్ళకుండ: చూ, భాండము. 1.

పొంతకత్తె. ద్వ. వి. (పొంతము + కత్తె) కుంటెనకత్తె: చూ, శంభళి.

పొంతనము. ద్వ. వి. (పొందు + తనము) గ్రహమైత్రి. [ఉద్యో. 2, ఆ. 163.

పొంతము. దే. వి: చూ, స్నేహము. భార.

పొందనిచ్చే. వా. వి. ఆలిప్స: చూ, వాంఛ.

పొందామరలపంట. వా. వి. గంగ. సాంబ. దే. 16: చూ, నది. [సక్తమగు.

పొందించే. వా. స. క్రి. ప్రాపించే: చూ,

పొందించేట. వా: వి: చూ, పొందింపు.

పొందింపువాఁడు. వా. వి. ఆనేత: చూ, సంధాయకుఁడు. [ము. 1

పొందింపు. వా. వి. అనయము: చూ, సంధాన

పొందిక. దే. వి. 1: చూ, పొంకము; 2. చేరిక. రామా. 5, ఆ. 66: చూ, సమీపము. 1; 3. కలయిక. రామా. 5, ఆ. 133: చూ, సంయోగము; 4: చూ, స్నేహము.

పొందికపడు. వా. అ. క్రి: చూ, సిద్ధించు.

పొందికపఱచు. వా. స. క్రి. అన్వయించు: చూ, సంధించు. 2.

పొందు. దే. వి. (రూ-ఒందు-పొందిక) 1: మైత్రి: చూ, స్నేహము. అచ్చ. సుం, కాం. 72; 2. సంధి: చూ, సాప్తపదీనము; 3. ప్రాప్తి: చూ, లాభము. 1; 4. అభేదము. ఉ, హరి. 2, ఆ. 68: చూ, సమరసము; 5 అనుకూల్యము. నై. 4, ఆ. 123: చూ, పొందు. 1; విణ. 6: చూ, స్నేహితుఁడు; అ. క్రి. 7. (కన్ను) వాలు. భార. ఆది. 6, ఆ. 285; స. క్రి. 8: చూ, పొందించు.

పొందుకాఁడు. దే. విణ: చూ, స్నేహితుఁడు. భాగ. 6, స్కం. 215.

పొందుకొను. దే. అ. క్రి. నెలకొను. పంచ. నా. 1, ఆ. 310: చూ, స్థిరపడు.

పొందుట. వా. వి. కలన, పొందుపాటు, అంటుబడి: చూ, సంసక్తము. [సరిపడు. 1.

పొందుపడు. ద్వ. అ. క్రి. అనుకూలించు: చూ,

పొందుపఱచు. వా. స. క్రి: చూ, రూ-పొందికపఱచు.

పొందుపాటు. ద్వ. వి: చూ, పొందుట.

పొందువాఁడు. వా. విణ: చూ, ప్రాపకుఁడు.

పొంపిరి. దే. వి. 1. సాంద్రత: చూ, సాంద్రము. 2; విణ. 2. అచ్చము. భో. 4, ఆ. 107: చూ, సాంద్రము. 2.

పొంపిరివోవు. దే. అ. క్రి. 1. అతిశయించు. భార. అర. 7, ఆ. 433: చూ, సందడించు; 2: చూ, పర్విల్లు; 3. చూ, వ్యాపించు. నిర్వ. 3, ఆ. 65; 4: చూ, సంభవించు. నిర్వ. 7, ఆ. 62; 5: చూ, సంకోచించు. నిర్వ. 5, ఆ. 95; 6: చూ, విజృంభించు. భార. ఉద్యో. 2, ఆ. 213; 7: చూ, వెలయు 4.

పొంపు. దే. వి. 1. మెడవెనుకటిభాగము: మెడపొంపు, మెడదంపు; 2. ఉత్సాహము: చూ, సన్నాహము. 2; 3. ఒప్పు. అచ్చ. యు, కాం. 140: చూ, హృద్యము; 4: చూ, శౌర్యము. 1.

పొంపెసలారు. దే. అ. క్రి. ఒప్పగు.

పొంబోరవేల్పు. వా. వి. నలువ: చూ, బ్రహ్మ. 1. వేం. అం. 4.

పొకారు. దే. అ. క్రి. రూ-పోకారు. నాశమగు: చూ, నమయు. 3.

పొకారుచు. దే. ప్రే. రూ-పోకారుచు. నాశముచేయు. రామా. 2, ఆ. 52: చూ, నమ్మయు. 3.

పొకాలు. దే. అ. క్రి. రూ-పోకాలు. 1. వెడలు. స్వా. 6, ఆ. 45: చూ, వెళ్లు. 3; 2. పోవు. కాశీ. 2, ఆ. 156; జై. 7, ఆ. 228: చూ, వెళ్లు. 3.

పొక్కడ. వా. వి. వ్యథ: చూ, శోకము.

పొక్కలి. దే. వి. 1. ఎత్తుడుపొయ్యి: చూ, హసంతి; 2. మూఁడు రాళ్లుపెట్టినపొయ్యి: చూ, హసంతి.

పొక్కి. దే. వి. 1. గుఱుతు. పంచ. వేం. 3, ఆ. 252: చూ, లక్షణము. 1; 2: చూ, చెరవు; 3: చూ, సమీపము. 1. అం, భా. తృ. 21. [చూ, శబ్దము. 2.

పొక్కిపోవడి. వా. వి. జనశ్రుతిభేదము, ప్రాఘ్ము:

పొక్కిలి. దే. వి. 1: చూ, బొడ్డు. 1. వసు. 2, ఆ. 73; 2: గుంట. వసు. 2, ఆ. 73: చూ, రంధ్రము. 1. బ్రహ్మ. 1.

పొక్కిలిచూలి. దే. వి. నాభిజన్ముఁడు: చూ,

పొక్కిలిపాపఁడు. దే. వి.—పై.—

**పొక్కు.** దే. వి. 1: చూ, పొక్కిపోవడి; 2: చూ, శోకము. భాగ. 8, స్కం. 487; 3. ఎండిలేచినపెల్ల: చూ, భూమి. 1; 4 బొబ్బ: చూ, వ్రణము; అ. క్రి. 5. చూ, శోకించు. భాగ. 7, స్కం. 63; 6. బొబ్బ లేచు. భార. విరా. 1, ఆ 147; 7 కాలు కు. పంచ. నా. 1, ఆ 328: చూ, ప్రకృ. 6; 8. (లోకమంతు) వ్యాపించు చూ, వ్యాపించు.

**పొక్కుడు.** దే. వి: చూ, పొక్కు. 3.

**పొగ.** దే వి. రూ-పొగ. (సం).—అగ్నిశింగము, కందరాలము, కచమాలము, కరమాలము, కాలధూమము, ఖతమాలము, గృహధూమము, టి, తరి, ధూపము, ధూమము, మంధము, మరుద్వాహము, శిఖిధ్వజము; తద్వి.—౧. పొగచూరిన దూగఅను — కఅమాపము, దూగఅ.(స).-కాలధూమము, గంధపిశాచిక, గృహధూమము, ధుంధుమారము; ౨. కాయలు పండుటకు ఎలుకలులో లోనగునవి చెచ్చుటకును వేసెడు పొగకు.- ఊదర; 3. వాసనగలపొగకు.— దూపము. (సం) —ధూపము, ధూమము; ౪. పొగ పంక్తికి.—పొగగుమి- (సం).-కాలిక-కాళిక; ౫. హోమధూమము.—(సం).- నిగణము. ("మిగతవానికి : చూ, వాయువు").

**పొగకన్ను.** దే. వి. అగ్నిజనించిన శివుని ఫాల నేత్రము: చూ, లోచనము.

**పొగకట్టి.** దే. వి. ఇంటిపైకప్పుసందులయందు పొగచేతచుట్టఁబడి కట్టువలెఁగనఁ బడెడు సూర్యకిరణము: చూ, వాయనము. 2.

**పొగగుమి.** వా. వి: చూ, పొగ.

**పొగగూఁడు.** దే. వి. ఇంటికప్పునందు పొగపోవుట కేర్పఱచినసందు.

**పొగచు.** దే. ప్రే. పొగయఁజేయు. 1. పొఁగయించు. నై. 6, ఆ. 108: చూ, సాతాళించు; 2. పొగుపు. ఉ, రా. 5, ఆ. 288: చూ, పొగపు. 2. [రెట్టు.

**పొగచుట్టు.** దే. వి. పొగాకుచుట్ట: చూ, సిగ

**పొగచూరు** దే. అ. క్రి. పొగదట్టు.

**పొగచెట్టు** దే. వి. పొగాకుచెట్టు: క్రిమిఘ్నము, ధూమ్రపత్రిక.

**పొగచూరుట.** జా. చెడుట, వన్నెతగ్గుట. "హరుని కోపాగ్ని పొగచూరి" నై. 3, ఆ. 161.

**పొగడ** నై. వి.=వకుళః రూ-పొవడ: చూ, వకుళము, (దీని చెక్కచూర్ణము సంతానము కలుగుటకు పంజాబులో వాడెదరు. పండు సుంజా రక్తగ్రాహికట్టును.)

**పొగడపండ.** నై. వి. పొవడపూవులహారము.

**పొగడిక.** దే వి (రూ-పొగడిత-పొగడు-పొగడ్త-పొగడికోలు) 1: చూ, స్తోత్రము; 2 కీర్తి చూ, సమాఖ్య. 1; వా 3. స్తుతించుట.

**పొగడికోలు.** దే. వి.—పై.— (స్తుతికి.— భార. సభా. 2, ఆ. 49; కీర్తికి.— భాగ. అర. 7, ఆ. 290.)

**పొగడిత.** దే. వి.—పై.—

**పొగడు.** దే. వి.—పై.—; స. క్రి. 4: చూ, స్తుతించు భాగ. 10, స్కం. 1018; పాండు. 1, ఆ. 112.

**పొగడ్త.** దే. వి: చూ, రూ-పొగడిత (స్తుతికి.—ఉ, హరి. 6, ఆ. 23; కీర్తికి.— భార. ఉద్యో. 2, ఆ. 67.)

**పొగడ్తవడు.** ద్వ. అ. క్రి. స్తుతింపఁబడు.

**పొగపు.** దే. వి. రూ-పొగుపు. 1: చూ, సాతాళింపు; ప్రే. 2: రూ-పొగుపు. పొగచు. పాండు. 1, ఆ.190: చూ, సాతాళించు.

**పొగబండి.** వా. వి. రైలు, కమ్ముల పైబండి, కేకలబండి, ధూమశకటము: చూ, శకటము. 1.

**పొగబాణము:** మి. వి. ఒకరకము బాణము: చూ, బాణము. 1. [చూ, హిమము.

**పొగమంచు.** వా. వి. పొగతోఁగూడిన మంచు:

పొగయు. దే. అ. క్రి. 1. పొగగలదియగు; 2. కుములు. భార. ఉద్యో. 2, ఆ. 274: చూ, పొవులు.

పొగరు. దే. వి. 1: చూ, హంకారము; 2. ధైర్యము. రామా. 6, ఆ. 103: చూ, పొడవు. 2; 3. తీక్ష్ణగంధము: చూ, రూ-పొవరు.

పొగరుఁబోతు. దే. విశ: చూ, హేరంబుఁడు.

పొగరుగోయిల. వా. వి: గండుగోయిల.

పొగరుపొడ. వా. వి: చూ, పద్మము. 5.

పొగరుమాన్చు. వా. స. క్రి. చంపు: చూ, సంహరించు.

పొగరెక్కు. వా. అ. క్రి: ప్రకోపించు.

పొగాకు. దే. వి. ధూమ్రపత్త్రము. (దీనిలో "నికొటిన్" అను విషముకలదు. పాము విషమునకు పొగాకు విఱుగుడు. పొగాకుతోఁట లోనికి పాము చేరదు.):(సం).—గృధ్రాక్షి, గృధ్రాని, గృధ్రపత్త్రి.

పొగుపు. వా. వి, పేర్మి: చూ, రూ-పొగపు.

పొగులు దే. అ. క్రి. 1. పరితపించు. రామా. 5, ఆ. 241: చూ, సంతాపించు; 2: చూ, పొగయు. 2. భాగ. 10, స్కం. పూ. 239.

పొచ్చెము. దే. వి. 1. కపటము. హరి. పూ. 2, ఆ. 217; హరి. ఉ. 9, ఆ. 122: చూ, వ్యాజము. 1; 2. న్యూనత. పాండు. 2, ఆ. 53: చూ, వెలితి. 2; విశ. 3. న్యూనము. భార. ఉద్యో. 3, ఆ. 11: చూ, వెలితి. 2.

పొట. వై. వి. 1. దొప్ప: చూ, పాత్త్రము. 6: వా. 2.=పుట, పొఁట, పేజీ.

పొటకరించు. దే. అ. క్రి. 1: చూ, సందడించు కాశీ. 5, ఆ. 107; 2: చూ, వర్ధిల్లు. భాగ. 8, స్కం. 504.

పొటకలు. దే. వి. (రూ-పొటకట్టు-పొట్టకలు-పొట్టకట్టు) కమలగర్భము బయటికి రాక లోపలబలిసియుండు వరిమొదలగువాని ఎన్ను. సస్యగుచ్ఛము (అనికొందఱు).—అత్తము, కరుగు-కరువు, గంటకట్టు, పొట్ట, వరిపొట్ట-(సం).—కలమము. (చూ, సుమము).

పొటకట్టు. దే. వి.—పై.—

పొటపొట. దే. వి. రాలుట పడుట కురియుట పొడముట లోనగువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ. (పడుటకు.—రామా. 8, ఆ. 74; రాలుటకు.—భాగ. 9. స్కం. 102)

పొటమరించు. దే. అ. క్రి. 1. పొటమరిలు-పొటమరిల్లు, ఉబ్బు: చూ, లేచు; 2. చిగురు లోనగునది పుట్టు: రూ-పొటమరిలు-పొటమరిల్లు.

పొటమరిలు. దే. అ. క్రి.—పై.—

పొటమరిల్లు. దే. అ. క్రి.—పై.—

పొటము. వై. వి. 1: చూ, ముక్కుఁజెఱము; దే అ. క్రి. 2. రూ-పొడము. పుట్టు. విక్ర. 2, ఆ. 87: చూ, సంభవించు.

పొటి. వై. విశ.=వంత. (రూ-పొట్టి-పొదటి-పొదటు-పొదడు-పొనుగు) 1: చూ, వామనుఁడు; 2: చూ, వామనము.

పొటిపొటి. వై. విశ: చూ, స్వల్పము. పాండు. 5, ఆ. 49.

పొటుకు. దే. వి. రూ-పొటుక్కు. 1. చెట్టు మీఁదనుండి వానచినుకులు పడుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. ప్రొద్దు పొడుచుట యందును ప్రొద్దుక్రుంకుట యందును అగు అనుకరణము: చూ, హూహూ, (క్రుంకుటకు.—పా. 3, ఆ. 169.)

పొటుక్కు. దే. వి.—పై.—

పొటేలు. దే. వి. రూ-పొట్టేలు. గొఱ్ఱెపోతు: చూ, మేషము. 1.

పొటో. వా. వి. యంత్త్రముమీఁదతీసెడు మనుష్యాదుల ప్రతిబింబము: చూ, ప్రతి. 2.

పొట్ట. దే. వి. 1. కడుపు: చూ, భ్రూణము. 1; 2. వరిపొట్ట: చూ, పొటకలు.

పొట్టకఅ. దే. వి: చూ, రూ-పొటకఅ.

పొట్టకఉసు. దే. వి. ఎద్దుపొట్టకట్టు పరుసము.

పొట్టకజ్జ. దే. వి: చూ, రూ-పొటకఅ.

పొట్టకూటివాఁడు. వా. విణ: పొట్టపోఁకువాఁడు. (సం).— ఆత్మంభరి, ఉదరంభరి, కుక్షింభరి. [పాదము. (1)

పొట్టకూడు. దే. వి. కడుపుకూడు: చూ,

పొట్టపట్టెడ. దే. వి. టెంకువాలు: చూ, వరత్రి. [ము. 1.

పొట్టపెంజెర. దే. వి. ఒకచేఁప: చూ, మత్స్య

పొట్టపోసికొను. దే. అ. క్రి. మానావమానము లెంచేకకడుపు నించుకొను.

పొట్టము. దే. వి. రూ-బొట్టము: చూ, లంగోటి.

పొట్టలి. సం. వి. ఈ. (స్త్రీ).=పొట్లము: చూ, పొట్లము. 3.

పొట్టవాఁడు. దే. విణ: చూ, లంద.

పొట్టసాఁకువాఁడు. వా. విణ: చూ, పొట్టకూటివాఁడు.

పొట్టి. వై. విణ.=పంత: చూ, రూ-పొటి.

పొట్టింపుచీరణము. దే. వి. ఒకరకము చిన్నచీరణము: చూ, వృశ్చినము.

పొట్టికంది. ద్వ. వి. బ: చూ, సురాష్ట్రజము*.

పొట్టికాఁకర. వై. వి. కర్కోటము *: చూ, సుషవి. 1.

పొట్టిటెంకాయ. ద్వ. వి. పొట్టికొబ్బరి*: చూ, స్కంధఫలము. [లము.

పొట్టినక్క. వై. వి. ఓడినక్క: చూ, సృగా

పొట్టిపిట్ట. వై. వి. ఒకపిట్ట: చూ, పక్షి.

పొట్టిపొట్ల వై. వి. గుజ్జపొట్ల*. చూ, పొట్ల.

పొట్టిమెడ. ద్వ. వి. కురుచమెడ: చూ, మెడ.

పొట్టియ దే. వి. తేలు. అచ్చ. యు, కాం. 41: చూ, వృశ్చికము.

పొట్టివడుగు. వై వి: చూ, విష్ణువు. 1.

పొట్టు. దే. వి. 1. ఉముక: చూ, తుషము. 1; 2. కాయధాన్యములపైఁదితోలు: చూ, శింబ.

పొట్టుపువ్వులు దే. వి. ఒకరకముపువ్వులు: చూ, శ్రీవాస. 1.

పొట్టుపొడలను. దే. అ. క్రి: కీడితమగు.

పొట్లైలు. దే. వి: చూ, రూ-పొలైలు.

పొట్లేలు. దే వి.—వై.— [ము.

పొట్లేరు. ద్వ. వి. (పొట్టి+ఏరు): చూ, వృక్ష

పొట్ల. వై. వి. 1.=పటోలికా. రూ-పొట్ల-బొక్క. (సం) —జ్యోత్స్నాకీత, కర్య, కర్కోటచ్ఛద-కర్కోటచ్ఛదము, కాలిక, కుష్ఠారి, కోశాతకి, జాంగలి, జాలి, జ్యోత్స్నికా, తిలకము, పటోలము, పటోలి, పటోలిక, పరాకువు, రాజపటోలిక; తద్విశేషములు.—౧: కొమ్ముపొట్ల. (సం).—కన్యాకుబ్జము; ౨: గుజ్జుపొట్ల, పొట్టిపొట్ల. (సం).—కన్యాకుబ్జము; 3: చేఁతిపొట్ల. (సం).—అమృతఫలము, కచ్ఛఘ్న, కటుఫలము, కటువు, కటోలము, కర్కశదలము, కాసనుత్తు, కాసమర్దనము, కులకము, కులము, కుష్ఠఘ్నము, తిక్తము, పటువు, పటోలము; ౪: కేఁగుడు, లింగపొట్ల. (సం).—లింగబీజ, సిద్ధికి. (చూ, సిద్ధికి); 2. కాఁకర*: చూ, సుషవి. 1.

పొట్లపూరిక్క. వై. వి. తొండరూపురిక్క, పుష్యమి: చూ, రిక్క. [చూ, మాసము. 1.

పొట్లపూరిక్కనెల. ద్వ. వి. పుష్యమాసము:

పొట్లము. వై వి. 1.=పటల. గుంపు. అచ్చ. యు, కాం 100: చూ, సమూహము; 2.=పటల. అచ్చ. కిష్కిం, కాం. 72: చూ, సేన. 1; 3.=పొట్టలి. పువ్వులు లోనగువానిని ఆకులలోనగువానియందుంచి మడచిన మడుపు: పొతము. (సం).—పొట్టలి.

పొట్లు. దే. అ. క్రి. పొఁచిపట్టు. (అప్ర.) (శర).

పొడ. దే. వి. 1. రూపు. హరి. ఉ. 9,

ఆ. 57: చూ, స్వరూపము; 2. దృష్టి: చూ, వీక్షణము; 3. జగ్గ. పాండు. 5, ఆ. 14: చూ, సిస్మము; వా. 4: చూ, పొడపాము.

పొడక. దే. వి. రూ-పొణక: చూ, పంటసాల.

పొడకట్టు. దే. అ. క్రి. 1. కనఁబడు. ప్ర్వా. 6, ఆ. 31: చూ, సాక్షాత్కరించు; 2. ఎదురగు: చూ, సాక్షాత్కరించు. [వేం. ఆం. 2.

పొడకోకఁగట్టుపోరిడ. ద్వ. వి: చూ, శివుఁడు.

పొడకోడి. వా. వి: చూ, పుంజు.

పొడగను. దే. స. క్రి. 1: చూచు. నిర్వ. 7, ఆ. 80; ఉ, హరి. 1, ఆ. 55: చూ, వీక్షించు; ప్రే. 2. పొడగనిపించు. పాండు. 2, ఆ. 48. [డు మానిసి.

పొడగరి. వా. వి. ఉద్దంతుఁడు: చూ, సొఁగు

పొడగాంచు. దే. స. క్రి: చూ, పొడగను.

పొడగానుపు. దే. వి. రూ-పొడగాన్పు: చూ, వీక్షణము.

పొడగాన్పు. దే. వి.—పై.—

పొడగు. వా. వి. (రూ-పొడవు-పొడుగు-పొడువు). 1. రూపు: చూ, స్వరూపము; విరా. 2. నిడుపు: చూ, నోగ; 3: చూ, పొడగరి. [భార. విరా. 4, ఆ. 81.

పొడచూచు. ద్వ. స. క్రి: చూ, పొడగను.

పొడచూపు. ద్వ. అ. క్రి. 1: చూ, పొడకట్టు. 1; 2: తలచూపు, తోఁచు; 3: చూ, పొడకట్టు. 2. భార. ఆర. 4, ఆ. 284.

పొడతెంచు. దే. అ. క్రి. 1. తెలవాఱు. సై. 5, ఆ. 48: చూ, వేగు. 4; 2. పుట్టు. ఉ, హరి. 5, ఆ. 112: చూ, సంభవించు.

పొడదామర. దే. వి. 1: చూ, మండలము. 3; 2. ఒకరకముపచ్చొకు.

పొడనీడ. దే. వి: సందులగుండతోఁచి పొడపొడగానేర్పడు నీడ. (నీడకు.—చాయ, నీడ (సం).—ఛాయ): చూ, వెలుతురు. 1.

పొడపత్రి. ద్వ. వి: చూ, వృక్షము.

పొడపాము. వా. వి: చూ, సర్పము.

పొడము. దే. అ. క్రి. రూ-పొడమ్రు. జనించు.- పాండు. 1, ఆ. 157; పాండు. 2, ఆ. 55: చూ, సంభవించు. [5: చూ, హరిణము. 1.

పొడమేనుమెకము. ద్వ. వి. దుష్ప్ర. సాంబ. తి.

పొడయెండ. దే. వి. సందులగుండతోఁచి పొడపొడగా నేర్పడు ఎండ. పాండు. 5, ఆ. 14: చూ, వెలుఁగు. 3. [సాంబ. దే. 3.-

పొడలగింజెముదాల్పు. ద్వ. వి: చూ, శివుఁడు.

పొడలమెకము. ద్వ. వి: చూ, పొడమేను మెకము. [చూ, సౌరభేయి (ధేనువు).

పొడలావు. వా. వి. చిన్నచిన్నమచ్చలుగలఆవు:

పొడవగు, వా. అ. క్రి: చూ, సాఁగు. 2.

పొడవడగు. దే. అ. క్రి. 1. చెడు. కళా. 8, ఆ. 121: చూ, సమయు. 3; 2: చూ, మరణించు. ఉ. హరి. 4, ఆ. 196.

పొడవడచు. దే. ప్రే. (పొడవడఁగఁజేయు.). 1. చెఱచు. భార. ఆర. 5, ఆ. 18: చూ, హేళనముచేయు; 2. చంపు: చూ, సంహరించు.

పొడవడు. ద్వ. అ. క్రి: చూ, పొడకట్టు. 1-2.- పా. 5, ఆ. 67.

పొడవు. దే. వి: చూ, రూ-పొడగు. (రూపునకు.—ఉ, హరి. 2, ఆ. 69.)

పొడవుసూపు. ద్వ. అ. క్రి. 1: చూ, పొడవడు.

పొడసుత్తె. దే. వి. చిన్నసుత్తె: చూ, వృక్షాదనము. 1.

పొడి. దే. వి. (రూ-పొడుము-పొడ్మ) 1. చూర్ణము: చూ, సురుము; వా. 2. సారవంతమగుమాట; 3. చీట్లాటలోని చేతిముక్క. "ఇస్తోకుపొడి"; 4. అతుకుటకుపయుక్తమగు టంకములోనగువాని ముక్క, టంకపుపొడి: విణ. 5. ఎండినది: చూ, వానము. 6.

పొడిగించు. వా. స. క్రి. ఉత్తంభించు: చూ, సాఁగఁదీయు. [గఁదీయుట,

పొడిగించుట. వా. వి. ఉత్తంభనము: చూ, సాఁ

పొడిగొట్టు. దే.స. క్రి. చేనియందలి చెట్లుకొట్టు.

పొడిచీఁకటి. దే. వి. మసమసకని చీఁకటి: చూ, మేచకము. 1. [ఆ. 84

పొడిదగ్గు. వా. వి: చూ, రోఁగము. 1. కాశీ. 3,

పొడిపట్టి. వా. వి. ఒకానొకపక్షి: చూ, పక్షి.

పొడిసేయు. ద్వ.స.క్రి: చూ, నుసుము చేయు.

పొడిసేయుట. వా. వి: చూ, నుసుము.

పొడుగు. దే. వి, విశ: చూ, రూ-పొడగు. 1-2-3; వి. 4: చూ, మీఁదు. 2; విశ. 5: చూ, రూ-పొడగు. 2; అ. క్రి. 6. ఉన్నతముగు: తనరారు, నిక్కు; 7: చూ, వర్ధిల్లు.

పొడుగుమడుఁగు. దే. వి. ఆకాశగంగ: చూ, పాశ్రిదిని(నది).

పొడుచే. దే. అ. క్రి. 1. పోట్లాడు. భార. సభా. 1, ఆ. 197: చూ, వాటులాడు; 2.ఉదయించే: చూ, వేవు; స. క్రి. 3. పిడికిలి లోనగువానితో క్రుమ్ము. పంచ. వేం. 1, ఆ. 763: చూ, స్ఫోటించే; 4. బల్లెము లోనగువానితో గ్రుచ్చే: చూ, మొలవేయు; 5: చూ, వ్రేయు. 3. భార. ఆర. 1, ఆ. 159; 6. (తేలులోనగునవి) కుట్టు, అంటించే, మీటు. అచ్చ, యు, కాం. 223: చూ, కుట్టు. 7; 7.(ఆన) పెట్టు. కళా. 3, ఆ. 193; 8. (ఆకు) కుట్టు: చూ, కుట్టు. 5; 9. (గుడ్డ) కుట్టు: చూ, పమ్ము 2; 10. (చీమ) కుట్టు: చూ, కుట్టు. 10.

పొడుచేకొను. వా. స.క్రి. 1: చూ, పొడుచే.4; 2.(ఒకరినొకరుయుద్ధములో) పొడుచేకొను

పొడుచేట. వా. వి. కుట్టుట: చూ, న్యూతి. 1.

పొడుపు. దే. వి. 1.—పై.—; 2. ఉదయము: చూ, వేగుజాము; 3: చూ, పోటు. 4.

పొడుపుఁగొండ. ద్వ. వి. ఉదయాద్రి. రామా. 8, ఆ. 202: చూ, పర్వతము.

పొడుము. దే. వి. రూ-పొడ్మ.1. పొడి: చూ, నుసుము; 2. నస్యము: చూ, ముక్కు-పొడుము. (పొగాకుకాల్చి సేయు సన్నము లోనగునవి వేసినూతీనగుండ.)

పొడువ. దే. వి. (పొడుచువాఁడు) రూ-పొలుప. మర్దనుఁడు. హో. 3, ఆ. 48: చూ, వ్యాఘుఁడు. 2.

పొడువఁడు. దే. విశ.(పొడువ + అఁడు)-పై- పంచ. వేం. 1, ఆ. 604.

పొడువు. దే. వి, విశ. చూ, రూ-పొడుగు. 1-2-3-4-5. (ఉన్నతికి.— భార. ఆది. 4, ఆ. 99; ఎత్తునకు.— పాండు. 2, ఆ. 322; ఉత్కృష్టమునకు.— ఉ, హరి. 2, ఆ. 171.) [ఆర. 6, ఆ. 178.

పొడ్మ. దే. వి: చూ, రూ-పొడుము. భార,

పొణక. దే. వి: చూ, రూ-పొడక.

పొణకుకట్ట. దే. వి. తేలికయైనకట్ట: చూ, వేత్రము. 1.

పొణివి. వా. వి: చూ, హెచ్చరిక.

పొణుకుగడ్డి. వా. వి: చూ, తృణము. 1. *.

పొతక. దే.వి.1. ఆకులులోనగువానికట్ట: పొత్తర-పొత్రి; వా. విశ. 2.లావు: చూ, స్థూలము. 2.

పొతము. వై. వి. 1.=పొట్టలీ: చూ, పొట్లము. 3; 2: చూ, సమూహము.

పొతుకు. దే. వి. ధాన్యపురాశి చేట్టుగీఁచెడుగిజి: చూ, రేఖ. 3.

పొత్తము. వై. వి.=పుస్తకమ్. 1. పుస్తకము: చూ, సంపుటము. 3; 2. కావ్యము: చూ, సంపుటము. 3; 3. గ్రంధము: చూ, సంపుటము. 3. [సం. దే. 4.

పొత్తముముత్తో. వా. వి: చూ, సరస్వతి. అం.

పొత్తర. దే. వి. రూ-పొత్రి. 1: చూ, రూ-పొతక. 1; వా. 2: చూ, అనుచ్రివ్యములు.

పొత్తరము. వై. వి.=ప్రస్తర. రూ-పొత్రిము చూ, రాయి.

పొత్తరముల్లు. దే. వి. ఒకపచ్చిక*: చూ, హరిత (తృణము.1.)

పొత్తి. వై. వి. 1. కలిల్ప, చెన్నెజెఱకు*: చూ, హాలిని; 2.=ప్రతిగ్రికా. బొమ్మచీర. కళా.5, ఆ. 3: చూ, వస్త్రము; 3. పీఁక: చూ, వల్కలము; 4. పోఁకపూఁగుత్తిపిరాఁదిపట్టి, కుహళి, పాళి: చూ, పోఁకపొత్తి; 5. అనఁటిపట్టుపదళి: పొత్తిక.

పొత్తిక. వై. వి. 1.=ప్రతిగ్రిక. భార. విరా. 4, ఆ. 471: చూ, పొత్తి. 2; 2: చూ, రూ- పొత్తి. 5. (సార్థకమున క పరిత్యయము.)

పొత్తికడుపు. వై. వి. క్రిఁగడుపు: చూ, వస్తి. 1.

పొత్తిగడ్డ. వై. వి: చూ, పొత్తి. 1.*

పొత్తిగుడ్డ. వా. వి: చూ. పొత్తి. 2.

పొత్తిచీర. వై. వి. నారచీర: చూ, పొత్తి. 2.

పొత్తిదామర. వై. వి. ముడుఁగుఁదామర*: చూ, సహస్రపత్రము. [పసిఁడికాయ.

పొత్తినాళికాయ. ద్వ. వి. పొత్తినూలిసూఁడు·

పొత్తినూలు. ద్వ. వి. పట్టుపురుగుచేసెడు పట్టునూలు: చూ, నూత్రము. 1.

పొత్తియ వా. వి. 1. తడుపంచె: చూ, వస్త్రము; 2: చూ, రూ—పొత్తి. 2. అం, భా. ద్వి. 157.

పొత్తు. దే. వి. 1: చూ, స్నేహము. భార. ఉద్యో. 3, ఆ. 260; 2. సంగతి: చూ, సంయోగము; 3: చూ, పొత్తియ. 1; 4: చూ, పొత్తియ. 2; వై. 5.=పుస్తక: చూ, రూ- పొత్తువు; దే. 6: చూ, పొత్తినూలు; 7: పొత్తుగుడుపు: చూ, సజగ్ధి; విశ. 8: ఉమ్మడి. (సం).—అవిభక్తత; 9: చూ, సంగతము.5. హరి. పూ. 5, ఆ. 151.

పొత్తుకత్తె. ద్వ. విశ. నెచ్చెలి. భాగ.10,స్కం. పూ. 772: చూ, స్త్రీ.

పొత్తుకాఁడు. దే. వి: చూ, స్నేహితుఁడు.

పొత్తుగుడుపు. దే. వి: చూ, పొత్తు. 7.

పొత్తుబాలు. వా. వి: చూ, వేశ్య.

పొత్తుపడు. వా. వి: చూ, సరిపడు. 1.

పొత్తువు. వై. వి.=పుస్తక: చూ, సరస్వతి.

పొత్తుచేయు. ద్వ. అ. క్రి: చూ, స్నేహించు. వై. 1, ఆ. 111.

పొత్తె. వా. వి: చూ, రూ-పొత్తియ.

పొత్తెము. దే. వి. గరిడీసాలయందు క్రిందపఱచెడి యొఱ్ఱమన్ను: చూ, భూమి. 1.

పొత్ర. వా. వి: చూ, రూ-పొత్తర.

పొత్రము. వై. వి.=: చూ, రూ-పొత్తరము.

పొద. దే. వి. 1. పొదరిల్లు: చూ, సదనము. 1; 2. ఒకటితోనొకటి పెనఁగొన్న దాత్రికృతిఁగలోనగువానిపొద: చూ, వీరుధము. 1.

పొదక. దే. వి. పెద్దయెలుఁగు, పెద్దగొంతు: చూ, స్వరము. 2.

పొదటు. వా. విశ: చూ, వామనుఁడు.

పొదడు. దే. విశ.—పై.— [రిక్క.

పొదరిండ్లచుక్క. ద్వ. వి. పునర్వసు: చూ,

పొదరిల్లు. దే. వి. రూ- పొదరుటిల్లు : చూ, పొద. 1. [2, ఆ. 112.

పొదరు. దే. వి: చూ, పొద. 2. భార. విరా.

పొదరుటిల్లు. దే. వి: చూ, రూ-పొదరిల్లు.

పొదలాడు. దే. అ. క్రి. రూ-పొదలియాడు.

పొదలు. హరి, ఉ. 7, ఆ. 204: చూ, వర్ధిల్లు.

పొదలిక. దే. వి. 1. పెంపు: చూ, వర్ధనము.1; వా. 2. చక్రవాకము: చూ, బటువుగువ్వ.

పొదలికకత్తెర. అం: చూ, పరువళ్లు.

పొదలికదండ. అం: చూ, దండలు.

పొదలియాడు. దే.అ. క్రి: చూ, రూ-పొదలాడు.

పొదలు. దే. అ. క్రి: చూ, పొదలాడు. భార. ఆర. 4, ఆ. 223; పాండు. 2, ఆ. 55.

పొదలుకొను. దే. అ. క్రి. 1.—పై—;2. బలియు. నిర్వ. 8, ఆ. 86: చూ, స్థూలించు.

పొదవెట్టు. దే. స. క్రి. 1: చూ, సూచించు. 1. వై.5,ఆ.54;2.ఆరోపించు:చూ, మోపు. 7.

పొది. దే. వి. 1. గుంపు. నిర్వ. 8, ఆ. 58: చూ, సమూహము; 2. అమ్ములపొది. హై. 5, ఆ. 111: చూ, తూణము. 1; 3: చూ, పొదుఁగు. భో. 6, ఆ. 25: 4. (మంగలి) పొది: చూ, మాడపము. 2; 5. బరువు: చూ, భారము. 1.

పొదికట్టు. దే. వి. వాకిటిముంగటిపందిరిపాక; ఇడుపు. పర. 4, ఆ, 186: చూ. సదనము. 1.

పొదిగిలి. దే. వి. పక్కకును సందిటికిని నడిమి భాగము. హరిశ్చ. 5, ఆ. 181: చూ. పూలు. 1.

పొదిగొను. దే. అ. క్రి. 1: చూ, పొంగుకొను; స. క్రి 2: చూ, వేష్టించు. ఉ, నారి. 4. ఆ. 137.

పొగిటి. దే. విశ: చూ, వామనుఁడు.

పొదీనా. వా. వి: చూ, రూ-పుదీనా*.

పొదుఁగ. దే. వి. రూ-పొదువు. భో. 6, ఆ. 20: చూ, స్తన్యము.

పొదుఁగుచేయు. వా. అ. క్రి. (ఆవులోనగునవి యీనఁబోవు సమయమున) పెద్దపొదుఁగు గలదియగు.

పొదుఁగుపట్టుట. వా. వి: చూ, శిక్ష.

పొదుక. దే. వి: చూ, పొది. 5. (స్వార్థమునఁ క)

పొదుగు. దే. వి. 1: చూ, పొత్తి. 2; స. క్రి. రూ-పొదువు. 2. క్రిమ్మ. రూ-పొదువు. పు. 2, ఆ. 73; 3. (రత్నాదులను) చెక్కు; 4. కప్పు: చూ, మూయు. 1; 5. పక్షులు గ్రుడ్లను రెక్కలతోఁ కప్పు; 6. ఖచించు: చూ, వారు.

పొదుగుడు. దే. వి. కప్పుడు. పర. 1, ఆ. 145: చూ, వ్యవధానము. 3.

పొదుగునీళ్లు. వా. వి. బ: చూ, బాలక్రీడ.

పొదుపు. దే. వి. 1. వృద్ధి. భో. 6, ఆ. 316: చూ, హెచ్చు. 2; వా. 2. వ్యయముచేయకుండుట.

పొదురు. దే. అ. క్రి: చూ, వికసించు. (ప్రే. పొదిరించుటకు.— య. 4, ఆ. 20.)

పొదువు. దే. స. క్రి. 1: చూ, రూ-పొదుఁగు; 2: చూ, పొదుగుడు. భా. విరా. 4, ఆ. 117; అ. క్రి. 3: చూ, వ్యాపించు. పాండు. 1, ఆ. 188; స. క్రి. రూ-పొదుగు. 4: చూ, పొదుగు. 2; 5: చూ, పొదుగు. 3; 6: చూ, పొదుగు. 4. పా. 1. ఆ. 52; 7: చూ, పొదుగు. 5: 8: చూ, పొదుగు. 6.

పొద్దు. హై. వి. రూ-ప్రొద్దు=బ్రధ్న. 1: చూ, సూర్యుఁడు; 2: చూ, సమయము. 1; 3: చూ, దినము; 4: చూ, ప్రంటు; 5: చూ, వేకువ; బ. 6 ప్రసవదినములు రూ-ప్రొద్దు, ప్రొద్దు నెల-ప్రొద్దులనెల.

పొన. హై. వి. 1 =పున్నాగ: చూ, రూ-పొన్న. 1 *; దే. విశ. 2: చూ, రూ-పొన్న. 2. ఉ, రా. 6, ఆ. 61: (పొనపానకు.—స్వా. 4, ఆ. 16)

పొనఁటినది. వా. వి. రూ-పొరఁటినది: చూ, తావితోఁ బెనఁచినది. ఆం, భా. ద్వి. 252.

పొనరారు. దే. అ. క్రి. ఒప్పు. అచ్చు. యా, కాం. 499: చూ, సమ్మతించు.

పొనరు. దే. వి. 1: చూ, హృద్యము. వేం. ఆం. 56; 2. రూ-ఒనరు: చూ, సౌందర్యము; 3: చూ, స్నేహము; అ. క్రి. 4. అగు: చూ, రచించు; 5. పొసఁగు. శకాం. 4, ఆ. 191: చూ, పొనరు; 6. ఒప్పు: చూ, సమ్మతించు.

పొనరుచు. దే. ప్రే. రూ-పొనర్చు. (పొనరఁ జేయు) కావించు, కాఁజేయు; 2: పొసఁగించు.

పొనరువడు. ద్వ. అ. క్రి: చూ, సరిపడు. 1.

పొనర్చు. దే. ప్రే: చూ, రూ-పొనరుచు. (కావించుటకు.— మార్కం. 3, ఆ. 339.)

పొనలు. దే. అ. క్రి. దగదగమండు: చూ, వెలుఁగు. 5.

పొనిక. దే. వి. ముంజిగడ్డి*: చూ, తృణము. 1.

పొనుఁగు. దే. వి. 1.—పై—; విశ. 2. నిస్తేజము. భార. ఆర. 6, ఆ. 239; 3: చూ, వామనుఁడు; 4: చూ, హ్రస్వము.

పొనుఁగుచేఁప. దే. వి: చూ, మత్స్యము. 1.

పొనుఁగుపడు. దే. అ. క్రి. 1. రూ-పొనుపడు-పొన్పడు. నిస్తేజమగు. నిర్వ. 6, ఆ. 110; 2. నశించు. భాగ. అర. 5, ఆ. 152; హరి. పూ. 7, ఆ. 63: చూ, నశియు. 3; 3: చూ, వ్యర్థమగు; 4. తగ్గు: చూ, సన్నిక్కు. 9; ఆ. (ప్రే). పొనుఁగుపఱుచు-అనుటకు.—భో. 2, ఆ. 261.)

పొనుపడు. ద్వ. అ. క్రి.—పై.—(వ్యర్థమగుటకు.—హరి. ఉ. 10, ఆ. 167; తగ్గుటకు.-హరి. ఉ. 1, ఆ. 168.)

పొనుపు. దే. విణ: చూ, శౌర్యము. 1.

పొన్న. వై. వి. 1.=పున్నాగః. రూ-పొన *: చూ, సురపొన్న. (దీని విత్తులనూనెనుయూరపుదేశములో "డొంబాఆయిల్" అందురు. వాతనొప్పులను హరించును. విరేచనకారి.); 2. రూ-పొన. దృగ్గోచరమైనది. రా, వి. 3, ఆ. 83.

పొన్నంగి. దే. వి. ఒకపిట్ట: చూ, పక్షి. య. 2, ఆ. 24.

పొన్నగంటి. దే. వి. మత్స్యాక్షి *: చూ, శీతసారము*.

పొన్నట్టు. దే. వి. చేట్టువము. బహు. 4, ఆ. 99: చూ, పాత్రము. 6.

పొన్నరి. దే. విణ. రూ-పొన్నారి. మనోజ్ఞము: చూ, హృద్యము.

పొన్నాడ. దే. వి. ఒకరకము చిఱుతపులి: చూ, శార్దూలము. 1.

పొన్నారి. దే. విణ. 1: చూ, స్వర్ణకారుఁడు; 2: చూ, రూ-పొన్నరి. కాశీ. 1, ఆ. 7.

పొన్నికొమ్మ. వా. వి. మనోజ్ఞురాలు. ఆం, పదా. నర. 54: చూ, స్త్రీ.

పొన్ను. దే. వి. 1. రోఁకలిపొన్ను, బొందియ: చూ, శంబరము. 4; 2. బంగారు: చూ, లోహము. 1.

పొన్పడు. ద్వ. వి: చూ, రూ-పొనుపడు.

పొప్పర. వా. వి: చూ, బెరడు.

పొమ్మ. వా. క్రి. 1. పో, నిశ్చయమునుదెలుపును: చూ, సత్యము. 1; అ. క్రి. 2: చూ, వెళ్లు. 3.

పొయి. దే. వి. (రూ-పొయ్యి-ప్రొయి-ప్రొయ్యి.): చూ, రూ-ప్రొయ్యి.

పొయ్యి. దే. వి.—పై.—

పొర. దే. వి. 1. కపటము. అచ్చ. బాల, కాం. 106: చూ, వ్యాజము 1; 2. పొరపాటు. పంచ. నా. 3, ఆ. 328: చూ, స్ఖాలిత్యము; 3. కుబుసము: చూ, నీదరము. 3; 4. నేత్రరోగవిశేషము. పర, కీసర చూ, హర్షణము; 5. అరఁటిలోనగువానియావరణవిశేషము. పా. 3, ఆ. 139: పర; 6. బొత్తి, మడత: చూ, మడుపు. 1.

పొరంబోకు. వా. వి. రూ-పోరంబోకు. సర్కారు భూమి: చూ, భూమి. 1.

పొరఁటినది. వా. వి: చూ, రూ-పొనఁటినది.

పొరఁటు. దే. స. క్రి. కూరాకునీళ్ళగురపొర్లించివండు: చూ, సంస్కరించు. 2.

పొరక. దే. వి. 1: చూ, సమ్మార్జని; 2. పర్వరీణము: ఈన, ఈనపుడక, ఈనపుల్ల, ఈనియ-ఈనె, కాఁడ, కామ. (సం).—కాండము, దండము, నాడి, పత్రనాడి, పర్వరీణము; తద్వ.—(తె).-ఈనకు.-ఈన, ఈనపుడక, ఈనపుల్ల, ఈనియ-ఈనె, చీఁపురుపుల్ల. (చూ, శాకము. 1.); 3: చూ, హొత్తి. 3.

పొరకచేఁప. దే. వి: చూ, మత్స్యము. 1.

పొరకటి. దే. వి. వాకిటిచేరువగోడ: చూ, మఱుఁగుగోడ.

పొరకసుడి. దే. వి. ఎద్దులోనగువానిమీఁది తప్పుసుడి: చూ, సుడి. 1.

పొరచి. దే. వి. చేబదులు: చూ, బాకి. 2.

పొరట. వై. వి.=పృష్ఠమ్, పుటు: చూ, పుటం.

పొరతెరవు. వా. వి: చూ, తప్పుతోవ.

పొరపడు. ద్వ. అ, క్రి: చూ, ప్రమాదించు.

పొరపాటు. ద్వ. వి: చూ, పొర. 2.

పొరపు. దే. వి. 1. భేదము. జై. 5, ఆ. 132: చూ, వేఱుపాటు; విశ. 2. వేఱైనది. ఉ, హరి. 5, ఆ. 100: చూ, విలక్షణము. 2.

పొరపొచ్చెము. వా. వి. కపటకల్మషము.

పొరపోవు. దే. అ. క్రి. పొరదారినెక్కు.

పొరయు. దే. స. క్రి. 1. రూ—పొఱయు. పొం దు: చూ, సక్తమగు; 2. ఫలము నొందు; అ. క్రి. 3: చూ, సిద్ధించు; 4: చూ, పొంచు 2.

పొరలఁబడు. ద్వ. అ. క్రి: చూ, లుఠనమగు.

పొరలాట. దే. వి: చూ, లుఠనము.

పొరలాడు. దే. అ. క్రి. (రూ—పొరలియాడు—పొర్లాడు): చూ, పొరలఁబడు.

పొరలిక. దే. వి. రూ—పొర్లిక. 1: చూ, పొర లాట; 2: చూ, సంయోగము.

పొరలిపోవు. వా.అ. క్రి: దయివాఱు—దైవాఱు.

పొరలియాడు. దే.అ.క్రి: చూ,రూ—పొరలాడు.

పొరలు. దే. వి. 1: చూ, పొరలిక. ఉ, హరి.3, ఆ. 128; అ. క్రి. రూ—పొర్లు. 2: చూ, పొ రలఁబడు. ఉ, హరి. 6, ఆ. 134; 3. ప్రవ ర్తిల్లు: చూ, వర్తించు; 4. పశుమిథునము కూడు: చూ, సంభోగించు.

పొరలుచు. దే. ప్రే. పొరలఁజేయు. ఉ, హరి. 5, ఆ. 287: రూ—పొరలించు—పొరల్చు.

పొరలుదండము. దే. వి. పొరలుచు పెట్టెడు దం డము: చూ, హణిగలు.

పొరలువెట్టు. దే. అ. క్రి: చూ, పొరలఁబడు.

పొరల్చు. దే. ప్రే: చూ, రూ—పొరలుచు.

పొరాటు. వా. వి. చెట్టుపట్ట నంటియుండెడు లోపలిభాగము: పొరాటుచెక్క.

పొరాటుచెక్క. వా. వి. —పై—

పొరి. పై. వి. 1: చూ,రూ—పొలి 1; ప్ర.క్రి. విశ. 2.=పురు. అత్యంతము: చూ,మఱిమఱి; 3. పునరర్థకము: చూ, వెండియు (పొరిపొ రిఁ.—భో. 7, ఆ. 141); 4. క్రమముగా. భార. ఆర. 1, ఆ. 118; 5. దృఢముగాఁ: చొగ్గర, దెట్టు.

పొరిగొను. ద్వ. స. క్రి. 1. చంపు: చూ,సంహ రించు; 2. నాశముచేయు: చూ, సరిపెట్టు.

పొరిగొనుట. ద్వ. వి. చంపుట: చూ,హింస. 1.

పొరిమోపు. దే. వి. 1. ఉగ్రదృష్టి: చూ, వీక్ష ణము; 2. భేదదృష్టి: చూ, వీక్షణము.

పొరిమారుచు. దే. ప్రే. (రూ—పొరిమాఱుచు—పొరిమాఱ్చు—పొరిమాలుచు—పొరిమాల్చు) చం పు. రాజ. 1, ఆ. 49: చూ, సంహరించు.

పొరిమాఱ్చు. దే. ప్రే.—పై—

పొరిమాఱుచు. దే. ప్రే.—పై—

పొరిమాలు. దే. అ. క్రి: చూ, మరణించు.

పొరిమాలుచు. దే. ప్రే: చూ,రూ—పొరిమారుచు.

పొరిమాల్చు. దే. ప్రే. —పై—

పొరివుచ్చు. దే. ప్రే. 1.—పై.—.నిర్వ.5,ఆ. 37; 2: చూ, రూ—పొఱివుచ్చు.

పొరివోవు. దే. అ. క్రి: చూ, పొరిమాలు.

పొరుగు. దే. వి.(రూ—పొర్గు—పొరువు)1.ప్రక్కః చూ, పార్శ్వము. 2; 2. ఇరుగుపొరుగు; 3: చూ, సమీపము. 1. కాశీ. 7, ఆ. 226.

పొరువు. దే. వి.—పై.—.ఉ, హరి.6, ఆ.28.

పొర్గు. దే. వి.—పై.—

పొర్లాడు. దే. అ. క్రి: చూ, రూ—పొరలాడు.

పొర్లిక. దే. వి: చూ, రూ—పొరలిక.

పొర్లు. దే. అ. క్రి: చూ, రూ—పొరలు.

పొర్లుకట్ట దే. వి. వెల్లువపొరలిరాక అడ్డముగా వేసెడు కట్ట: చూ,సేతువు. 1. [సురపాన్న.

పొర్లుగాడి. దే. వి. క్రోష్టుపుచ్ఛిక *: చూ,

పొర్లుట. వా. వి: చూ, త్రొక్కు. 1.

పొఱడు. దే. వి: చూ, హ్రస్వము.

పొఱడువోవు. దే. అ. క్రి: చూ, గూనుగిల్లు.

పొఱయు. దే. స. క్రి: చూ, రూ—పొరయు. 1.

పొఱివుచ్చు. దే. ప్రే: రూ—పొరివుచ్చు, కలఁ

చిమూడు, కలఁచు, కలగుండుపెట్టు, పోవు, ఆలోడించు, చెలువడించు, త్రొక్కు.

పాఱిపోవు. దే. అ. క్రి. కలఁగు. నిర్వ. 8, ఆ. 73: చూ, సంక్షోభించు.

పాల. వై. వి.=పలమ్. (రూ-పాలసు-సాలి-పాలుసు) 1: చూ, మాంసము. పాండు. 5, ఆ 235; 2. మాంసపుముద్దంటము: చూ, వాసన. 1; 3. చేఁపమీఁదిపొట్టు: చూ, శల్కము. 3; దే. విశ. 4. అలి_అల్ల-ఒల్ల. పశ్చిద్దితిగెలుపును: చూ, సంభావన. 3. [(త్రైణము. 1.)

పాలఁకు. దే. వి. త్రైణశ్రేణిః: చూ, హారిత

పాలఁతి. దే. వి. (రూ-పొల్ఁతి-పాల్తి, పాలఁతుక-పాల్తుక, పొలుఁతి. పొలుఁతుక, పొల్తి-పొల్తుక-పోలి) ఆఁడుది: చూ, స్త్రీ.

పాలఁతుక. దే. వి. —పై.—

పాలస. దే. వి. కట్వాంగఫలము. (అప్ర.)

పాలసువ. దే. వి. జాడ: చూ, సూచన. 1.

పాలదిండి వ్యు. వి. రూ-పాలసుదిండి. క్రవ్యాదుఁడు. ఉ, రా.4, ఆ.306: చూ, రాక్షసుఁడు. 1.

పాలపము. దే. వి. 1: చూ, వ్యాపనము. పా. 5, ఆ. 103; 2: చూ, వాసన. 1; 3. ప్రకాశము. పాండు. 4, ఆ. 42: చూ, వెలుతురు. 1; విశ. 4. వ్యాపించినది. భార. విరా. 2, ఆ. 83: చూ, వ్యాప్తము. 1.

పాలపరి. దే. వి. (పాలము + అరి) 1. జాడ తెలిసినవాఁడు: చూ, వాటచారి; 2. దారివొంగ: చూ, హారకుఁడు. 1.

పాలపాల. దే. వి. పొక్కుటయందగు ననుకరణము: చూ, హూహూ.

పాలమరి. దే. వి. (పాలము + అరి) పాలముకాఁపు: చూ, సేద్యకాఁడు.

పాలమారు. దే. అ. క్రి: చూ, ప్రమాదించు; వా. 2. గొంతులోని పదార్థము ముక్కున కెక్కి ఉక్కిరిబిక్కిరియగు.

పాలము. దే. వి. 1. పైరుపెట్టునేల: చూ, భూమి. 1; 2. పరిపైరు పెట్టునేల: చూ, భూమి. 1; 3. పసులుమేయు కంచె: చూ, వివీతము; 4. అడవి: చూ, విపినము; 5. చోటు. పాండు. 2, ఆ.6: చూ, స్థానము. 1; 6. ఊరు. హరి. పూ 5, ఆ. 220: చూ, దేశము; 7: చూ, పాలసువ; 8. రూ-పాలుపు-పాల్పు. రీతి: చూ, విధము. 1.

పాలముపాటు. వ్యు. వి. కృషి: చూ, సేద్యము.

పాలయలుక. దే. వి (పాల్ల + అలుక) రూ-పాలయల్క: చూ, నెయ్యంపుటలుక.

పాలయల్క. దే. వి.—పై.—

పాలయిక. దే. వి. 1. మెలఁకువ: చూ, సంచారము; 2: చూ, వ్యాపనము.

పాలయు. దే. అ. క్రి. 1: చూ, సంచరించు. భార. ఆర. 6, ఆ. 324; 2: చూ, వ్యాపించు. రామా. 5, ఆ. 181; 3: చూ, సమీపించు; 4: చూ, సోఁకు.4. విక్రి. 3, ఆ. 59.

పాలస. వై. వి.=పల: చూ, మత్స్యము. 1.

పాలసాడు. దే. అ. క్రి. రూ-పాలసియాఁడు: చూ, పాలయు. 1. విక్రి. 1, ఆ. 95.

పాలసియాడు. దే. అ. క్రి.—పై.— భో. 6, ఆ. 25. [రూ-పాల. 1-2-3.

పాలసు. వై. వి.=పల. రూ-పాలుసు: చూ,

పాలసుదిండి. వ్యు. వి. 1: చూ, రూ_పాలదిండి. ఉ, రా. 5, ఆ. 198; 2: చూ, సోఁకులఱేఁడు; 3: చూ, మాంసాహారి.

పాలి. వై. వి. 1. చంపుట: చూ, హింస. 1; 2.=బలి. రూ-పాలి. "పాలివేఁగ": చూ, లాడి. 2; 3: చూ, లాభము "పాలిఁగలుగు"; 4: చూ, సేగి. "పాలివోవు"; 5. ఆహీకము, సాళీ: చూ, రోగము. 1.

పాలికట్ట. వా. వి. కళ్లముఊడ్చెడు కొండమిరపమొక్కల చీఁపురు: చూ, సమ్మార్జని.

పొలిఁతి. వా. వి: చూ, రూ-పొలఁతి. ఆం, భా. ద్వి. 104. [స్త్రీ. 237: చూ, భూమి. 1.

పొలికలను. ద్వ. వి. యుద్ధభూమి. ఉ, హరి. 5,

పొలికలుగు. వా. అ. క్రి. లాభముకలుగు. (ధా న్యాదుల కొలతప్రారంభ ప్రమాట.)

పొలికేక. వా. వి. 1. పొలిమేరలో వేయుకేక: చూ, స్వరము. 2; 2. విరుపయోగముగు కేక: చూ, స్వరము. 2; 3. పెద్దకేక: చూ, స్వరము. 2.

పొలిమెర. వై. వి. (రూ-పొలిమేర-పొలమేర) గ్రామద్వయమధ్యసీమ: చూ, హద్దు.

పొలిమేర. వై. వి. —పై.—

పొలిమోపు. వా. వి. వరికుప్పయొక్క మొదటి మోపు. [స్తోకము. చూ, సంఖ్య 3.

పొలియిక. దే. వి. 1: చూ, మరణము; 2 నా

పొలియు. దే. అ. క్రి. 1. నశించు: చూ, నను యు 3; 2: చూ, మరణించు. య. 3, ఆ. 106.

పొలివుచ్చు. దే. ప్రే: చూ, సంహరించు.

పొలివెంటి. వా. వి. కుప్పనూర్పునందు పశువులు వేయు పేడ: చూ, కుప్ప-గోమయము (పిడక).

పొలివెట్టు. దే. వి. గుడికేర్పఱచినస్థితి.

పొలివేయు. వా. స. క్రి. బలివేయు.

పొలివోవు. దే. అ. క్రి. 1: చూ, పొలియు. 1; 2: చూ, పొలియు. 2; 3: చూ, వ్యర్థమగు. స్వా. 6, ఆ. 36; 4: చూ, భంగపడు. య. 3, ఆ. 106; 5. ఉడుగు: చూ, సమ్ము. 4.

పొలు. వై. వి: చూ, పొల. 1. ఆం. పదా. నర. 70.

పొలుచు. దే. అ. క్రి. రూ-పొల్చు. 1. ఒప్పు: చూ, సమ్మతించు; 2. ఎదురగు. హరి. 5, ఆ. 172: చూ, ప్రత్యక్షమగు; 3. కనఁబడు. పా. 2, ఆ. 78: చూ, ప్రత్యక్షమగు; 4: చూ, స్థిరపడు. [ఆం. భా. ద్వి. 104.

పొలుఁతుక. వా. వి: చూ, రూ-పొలఁతుక.

పొలునోరు. దే. వి. వంకరనోరు: చూ, వదనము. 1.

పొలుపారు. దే. అ. క్రి. రూ-పొల్పారు. ఒప్పారు: చూ, సమ్మతించు.

పొలుపు. దే. వి. రూ-పొల్పు. 1. వైపు: చూ, విలాసము. 2; 2: చూ, విధము. 1; 3. చూ, హృద్యము; 4: చూ, సౌందర్యము; 5: చూ, స్థైర్యము; విశ. 6: చూ, స్థిరము. భార. అని. 7, ఆ. 3.

పొలుప. దే. విశ: చూ, రూ-పొడుప.

పొలువడు. స్వా. అ. క్రి. (రూ-పొల్లువడు-పొ ల్లువడు) 1. క్షయించు: చూ, సన్నికృ. 9; 2: చూ, నశ్వరమగు.

పొలుసు. వై. వి: చూ, రూ-పొలసు.

పొల్చు. దే. అ. క్రి: చూ, రూ-పొలుచు.

పొల్తి. దే. వి: చూ, రూ-పొలఁతి.

పొల్తుక. దే. వి.—పై—పాండు. 2, ఆ. 117.

పొల్పారు. దే. అ. క్రి: చూ, రూ-పొలుపారు.

పొల్పు. దే. వి, విశ: చూ, రూ-పొలుపు.

పొల్ల. వై. వి. 1.=పులాకకు. లోత్తిగా గింజప ట్టనిధాన్యము: చూ, ధాన్యము; 2. కల్ల: చూ, వితథము: విశ 3: చూ, వ్యర్థము; 4. తోత్రపుడైనది: చూ, విద్ధము. 2.

పొల్లకట్టు. వా. వి: చూ, పొల్ల. 1.

పొల్లతనము. వా. వి. రూ-పొల్లుతనము. 1. అప జయము: చూ, పీక. 7; 2. పౌరుషములేమి.

పొల్లవడు. వై. అ క్రి: చూ, రూ-పొలువడు. (వ్యర్థమగు.—భార. అర. 4, ఆ. 360).

పొల్లవుచ్చు. ద్వ. ప్రే. పొల్లవోఁజేయు.

పొల్లవోవు. ద్వ. అ. క్రి: చూ, పొలువడు. ఉ, హరి. 4, ఆ. 7.

పొల్లు. వై. వి, విశ: చూ, రూ-పొల్ల. 1-2-3-4.

పొల్లుఁదనము. వై. వి: చూ, రూ-పొల్లతనము. భార. అర. 6, ఆ. 62. [తృణము. 1.

పొల్లుగడ్డి. వా. వి. కడంగరము*: చూ,

పొల్లులు. అం: చూ, వ్యంజనములు.

పొల్లువడు. సై. అ. క్రి: చూ, రూ-పొల్లవడు.

పొవ. దే. వి: చూ, రూ-పొగ.

పొవడ. సై. వి: చూ, రూ-పొగడ.*

పొవడు. దే. వి, స. క్రి: చూ, రూ-పొగడు.

పొవయు. దే. అ. క్రి: చూ, రూ-పొగయు.

పొవర. దే. వి: చూ, రూ-పొగర.

పొవ్రులు. దే. అ. క్రి: చూ, రూ-పొగులు.

పొసఁగించే. వా. స. క్రి: చూ, పొసపుచే. 2.

పొసఁగు. దే. అ. క్రి. 1. ఒప్పు: చూ, సమ్మతించే; 2. చేకూఁడు. భార. ఉద్యో. 1, ఆ. 313: చూ, కలుగు. 2; 3. అనుకూలించే. భార. ఉద్యో. 4, ఆ. 167; పాండు. 2, ఆ. 55: చూ, కలుగు. 1; 4: చూ, లభించే. కాశీ. 2, ఆ. 20; 5: చూ, సిద్ధించే.

పొసగ. వా. వి: చూ, లంప.

పొసగుడు. దే. వి. 1: చూ, స్నేహము; 2. ప్రాప్తి: చూ, లాభము. 1.

పొసపొస. దే. క్రి. విశే. త్వరితముగా. (అప): చూ, వేగము. 3.

పొసరాకు. దే. వి. దగ్గుకై మూచూచేఒకానొక [ఆకు.

పొత్తకము. సై. వి.=పుస్తక. రూ-పొస్తుకము: చూ, సంపుటము. 3. (పొత్తకముఅనియు.)

పోస్తుకము. సై. వి.=—పై.—

పొళవు. వా. వి. రూ-ఒళవు. ఆం, భా. ప్రి. 126: చూ, వీణాదండము.

పొళ్ల. సై. వి.=పటోలికా. ఆం, భా. ద్వి. 60: చూ, రూ-పొట్ల*.

## పో

పో. దే. అ.క్రి.రూ-పొమ్ము:చూ,రూ-పొ.2-3. (2వఅర్థమునకు.—కాశీ.5,ఆ.116;3వ అర్థమునకు.—కళా. 2, ఆ. 73.)

పోఁక. సై. వి.=పూగమ్ *: రూ-పోఁక,పోఁకిమ్రాను, ఒప్పులు. (సం).—అకోటము,-అన్వాటికము, కజకము, కరమట్టము, కషాయము, కాండకారము, క్రిముకము,క్రముకి,-క్రిముపు, కూరము, ఖపురము, గువాకము-గూవాకము-గువాకువు, ఘ, ఘోంట, ఘోంటాఫల, చామరపుష్పము, చిక్క, చిక్కణము, ఫలాఫలము, ఝూణి, తాంబూలము,-పిప్ప, పూగము, స్రింసి; తద్విశేషములు.—౧: కాయపోఁక. (సం)— గాలేయకము, శైలపూగము; ౨: గొంటు, గొంటుపోఁక. (సం).—ఖరము: 3. తోఁటపోఁక. (సం).—భూపూగము; 4: నేలపోఁక. (సం).—క్షుద్రిఫలము, బోధాంబకము; ౫. పండుపోఁకకు:—పానారము. (సం).—పోఘము; ౬: ఆఖోటము, కీరేష్టము; (చూ, స్రింసి. 1); పూగభాగములు.—౭. పోఁకపండు,-చిక్కా. (సం.)—ఉద్వేగము, క్రిముకఫలము, క్రముకము, త్వక్పత్రము, గువాకఫలము,-చిక్కటి, పక్కటి, పూగఫలము; ౮: పోఁకగెల.(సం)-గోలకము-గోళకము; ౯: అరంగపువక్క, అరంగము, చెక్క, నెలవత్తి, పోఁకచెక్క, పోఁకవక్క, బాగ-బాగము-(బ) బాగాలు, లీయె-వీయె,వక్క. (సం).-పూగఖండము. ఇందు "ఆల్కలాయిడ్ ఎకీకులైన్" అను వేయురు నూటికి ఒకవంతును, నూటికి 14 వంతులు"టానిక్కు"నుమఱియు గాలిక్కుఆసిడ్డు"ను ఉండుటచే తాంబూలముఎఱ్ఱఁబడును); ౧౦: చోయవక్క, చికినము, చికిని. (సం).-చిక్కణము, చిక్కము; ౧౧: పోఁకపట్ట.(సం).-ఖపురము, ఖేలకము,ఖోలకము; ౧౩: పోఁకపొత్తి, పొత్తి, పొళ. (సం).-కుహాళి, పూగపుష్పిక (నారికడపు పొత్తికి.-పరిద్రోణి అందురు);

గాకె. పోఁకగంజి, కవిరి, కాఁచు. (సం). - ఖదిరోద్భూతము, ఖాదిరము; గర: పోఁకగంజియుండ, కవిరియుండ, కయిరవడి-కైరవడి, కాఁచువడియము, గరివడి, గరివడియము(సం). - ఖాదిరము, రంగదము. (చూ, స్రింపి. 1.)

పోఁకగంజి. వై. వి. కవిరి: చూ, పోఁక.

పోఁకగంజియుండ. వా. వి. కవిరియుండ: చూ, పోఁక.

పోఁకగెల. వా. వి. గోలకము: చూ, పోఁక. [పోఁక.

పోఁకచెక్క. వా. వి. పూగఖండము: చూ,

పోఁకపండు. వై. వి. పూగఫలము: చూ, పోఁక.

పోఁకపట్ట. వై. వి. ఖపురము: చూ, పోఁక.

పోఁకపేరు. ద్వ. వి: చూ, ధక్క్యము.

పోఁకపాడి. వా. వి: చూ, తమ్మ.

పోఁకపొత్తి. ద్వ. వి. పూగపుష్పిక: చూ, పోఁక.

పోఁకబంతిపువ్వు. వై. వి. ఒకరకముబంతిపువ్వు.

పోఁకమామిడి. వా. వి: చూ, మామిడి *.

పోఁకముడి. ద్వ. వి. నీవి. ఉ. రా. 6, ఆ. 61: చూ, వలపుకీలు.

పోఁకమ్రాను. వా. వి: చూ, పోఁక *.

పోఁకవక్క. వా. వి. పూగఖండము: చూ, పోఁక.

పోఁకు. దే. వి. మంచుకదిసినగడ్డి. రూ-పోఁపు. హరి. పూ. 6, ఆ. 10: చూ, హరిత (తృణము. 1.)

పోఁకొత్తు. ద్వ. వి: చూ, పూగదళని.

పోఁగు. దే. వి. రూ-ప్రోఁగు. (ప్రోఁగుఁద్రాడు) 1. తంతువు: చూ, సూత్రము. 1; 2. వేఁటాడెడుచోట చెట్టిరానేర్చెడు త్రాడు: చూ, సూత్రము. 1.

పోఁగుఁద్రాడు. దే. వి. — పై. — (2వ అర్థమునకు. — య. 1, ఆ. 111.)

పోఁగుపోఁత. దే. వి. పోఁగుపోయుట.

పోఁగుపోయు. దే. స. క్రి. సంతనకై తిన్నగా పోఁగుపాతించుచేట్టు.

పోఁగువాఱు. దే. స. క్రి. 1: ఆసుపోయు- ఆసువోయు; 2: చూ, వేష్టించు.

పోఁగొట్టు. దే. స. క్రి: చూ, ఖండించు. [పోఁచి.

పోఁచి. దే. వి. మణికట్టుమీఁదిచోటు: రూ-

పోఁచీ. దే. వి. — పై. —

పోఁచీలు. దే. వి. బ. ఆఁడువారి ముంజేతినగ: చూ, భూషణము. 2.

పోఁచె. వా. వి. రూ-ప్రోఁచె. 1. దారము: చూ, సూత్రము. 1; వా. 2. జన్నిదము. "కుఱ్ఱవానికి పోఁచెపడినదో నాకుదెంగ ఉండదు.": చూ, సూత్రము. 1. [సుఁడు. 2.

పోఁచెవాఁడు. వా. వి. దుష్టుఁడు: చూ, వ్యా

పోఁజే. దే. స. క్రి. రూ-ప్రోఁజే: చూ, పొంజే.

పోఁడి. దే. వి. (రూ-పోఁడిమి-పోణి-పోణిమి). 1. ఒప్పు: చూ, హృద్యము; విణ. 2: చూ, సౌందర్యము. భార. ఆది 3, ఆ. 111.

పోఁడిమి. దే. వి. 1. రూ-పోణి-పోణిమి. ఒప్పు: చూ, రూ-పోఁడి. 1; 2: చూ, సంపద. భార. ఉద్యో. 3, ఆ. 197: 3: చూ, సౌఖ్యము. కళా. 7, ఆ. 223; 4: చూ, విధము. 1. కళా. 3, ఆ. 159; కాశీ. 3, ఆ. 93; వా. 5: చూ, పొదుపు. 2; విణ. 5: చూ, పోఁడి. 2.

పోఁత. దే. వి. పోయుట. నిర్వ. 5, ఆ. 112, (కరగిన లోహాదులపోఁత, ధాన్యాదులపోఁత, వృక్షాదులకునీళ్లపోఁత మొ).

పోఁతఅచ్చు. వా. వి: కరుగు, కరువు.

పోఁదగినవాఁడు. వా. వి: చూ, బాటసారి.

పోఁపు. దే. వి: చూ, పోఁకు.

పోక. దే. వి. 1: చూ, రూ-పోకడ. 1; 2: చూ, రూ-పోకడ. 2; 3: చూ, రూ-పోకడ. 3; అం. 4. సంధ్యాది: చూ, గుణములు.

పోకడ. దే. వి. 1. గమనము: చూ, ప్రయా

ణము; 2. నడత: చూ, వర్తనము. 1. కాశీ. 6, ఆ. 242; 2. కపట ప్రవర్తనము: చూ, వర్తనము. 1; 3. నాశము: చూ, సంక్ష. 3.

పోకడపెట్టు. దే. స. క్రి. 1: చూ, పోఁగొట్టు. కాశీ. 5, ఆ. 48; 2: చూ, విక్రయించు.

పోకమాను. దే. వి: చూ, పోంకిమాను.

పోకలాఁడి. దే. విశే. కపటప్రవర్తనముగలది: చూ, స్త్రీ.

పోకలాఁడు. దే. విశే. (పోకలు + ఆఁడు). కపటప్రవర్తనముకలవాఁడు. కాశీ. 6, ఆ. 72: చూ. వ్యాఘుఁడు. 2.

పోకాడు. దే. అ. క్రి. నశించు. పా. 2, ఆ. 58: చూ, సమయు. 3. [-పోఁగొట్టు.

పోకాడుచు. దే. ప్రే. క్రి. రూ-పోకార్చు: చూ,

పోకార్చు. దే. ప్రే. క్రి.—పై.—

పోకాలు. దే. అ. క్రి: చూ, పోకాడు.

పోకిరి. దే. విశే. 1. దుర్మార్గప్రవర్తనముకలవాఁడు: చూ, వ్యాఘుఁడు. 2; వా. 2. వ్యభిచారి.

పోకిళ్లు. దే. వి. బ. దుర్మార్గ ప్రవర్తనము: చూ, వర్తనము. 1. [2: చూ, సేగి.

పోకు. దే. వి. 1. నడవడిక: చూ, వృత్తి. 1;

పోగండఁడు. సం. విశే: చూ, లేవజోలనివాఁడు.

పోగర. దే. వి. కమసాలెవాని పనిముట్టు.

పోగు. వై. వి.=పూగ. రూ-ప్రోగు: చూ, రాశి. 1.

పోగుపడు. వా. అ. క్రి: చూ, సందడించు.

పోచికోలు. వా. వి: చూ, రూ-ప్రోచికోలు.

పోచికోలుతిండి. జా. పనియేమియుఁజేయక తినుట. "వెండిగిన్నెలో వెన్ననించుకొని, పైఁడిగిన్నెలో పాలుపోసికొని పోచికోలు తిండ్లుతినుచు" (ధర్మజ రాజసూయము).

పోచిళ్ళు. వై. వి. బ. రూ-ప్రోచిళ్ళు. శకునము చూచుటకై యిరుగుపొరుగిండ్లమీఁద అక్షతలు నీళ్లుచల్లుట.

పోట. సం. వి. ఆ. స్త్రీ. 1. మాచకమ్మ: చూ, స్త్రీ; 2. దాసి: చూ, సేవకురాలు. (పరిచారిక); దే. విశే. (1) పెద్ద: చూ, విపులము. [స్తంబకరి (ధాన్యము).

పోటకందులు. దే. వి. బ. తెల్లకందులు: చూ,

పోటకత్తి. ద్వ. వి. అడవినఱకెడుకత్తి: చూ, కత్తి. 2. [చూ, స్ఫోటకము.

పోటకము. వై. వి.=స్ఫోటక. రూ-పొడకము:

పోటగళము. సం. వి. అ. పుం. 1. కిక్కిస కసవు*: చూ, తృణము. 1; 2. జెల్లు. *: చూ, తృణము. 1; 3: చూ, మత్స్యము. 1.

పోటనబంతి. ద్వ. వి. (పోటు + బంతి) వసు. 2, ఆ. 155: చూ, పుట్టచెండు.

పోటముంజి. ద్వ. వి: చూ, పుట్టగోఁచి.

పోటరి. దే. విశే: చూ, హంవీరుఁడు. 2. భార. విరా. 2, ఆ. 257.

పోటి. దే. వి. 1: చూ, స్పర్ధ. 1; 2. ఊఁతగా నిలిపిన స్తంభాదికము: చూ, స్తంభము. 1; విశే. 3: చూ, మాఱు. కాశీ. 6, ఆ. 304.

పోటిగాఁడు. దే. వి: చూ, పంతకాఁడు. 1.

పోటీచేయు. వా. అ. క్రి: చూ, పంతగించు. 1.

పోటు. దే. వి. 1: చూ, శౌర్యము. పాండు. 5, ఆ. 226; 2: చూ, యుద్ధము. భార. విరా. 4, ఆ. 83; 3: చూ, పొంగు. 3; 4. పొడుపు. భార. విరా. 5, ఆ. 236: ఆణిపోటు, క్రుమ్ము-క్రుమ్ముడు, పొడుపు. (సం).—ఆస్ఫోటనము; తద్వి.—మోఁచేతిపోటునకు.—(సం).—కేల. (మిగతవానికి "చూ, పోరము. 2.")

పోటుఁగంబము. ద్వ. వి: చూ, పోటి. 2.

పోటుఁగలుపు. దే. వి. రెండవసారితీయుకలుపు.

పోటుఁగోల. ద్వ. వి: చూ, పోటి. 2.

పోటుకాఁడు. దే. విశే: చూ, పోటరి. అచ్చ-యు, కాం. 232.

పోటుపడు. వా. అ. క్రి: క్రుమ్ముడుపడు.

పోటుబంటు. దే. విశే: చూ, పోటుకాఁడు. విక్ర. 4, ఆ. 59. [విరా. 5, ఆ. 89.

పోటుమగఁడు. దే. విశే.—పై.—భార.

పోటుమానిసి. ద్వి. విశే.—పై.—

పోటుముట్టు. దే. వి: చూ, బాణము. 1. విక్ర. 2, ఆ. 192.

పోటులాడు. దే. అ. క్రి. రూ-పోట్లాడు: చూ, పాటులాడు. [చేయు: పోటొడ్డు.

పోటొగ్గు. దే. అ. క్రి. యుద్ధప్రయత్నము

పోటొడ్డు. దే. అ. క్రి.—పై.—

పోట్లాట. దే. వి: చూ, యుద్ధము.

పోట్లావు. దే. వి. సుకత: చూ, ధేనువు.

పోడకము. వై. వి.=స్ఫోటక: చూ, రూ-పోటకము. [ఆ. 107: చూ, భూమి. 1.

పోడు. దే. వి. చిఱువేరు పైరగు నేల. య. 1,

పోఢము. సం. వి. అ. న. పానారము: చూ, పోఁక. [4, ఆ. 50.

పోణి. దే. వి, విశే: చూ, రూ-పోఁడి. శశాం.

పోణిమి. దే. వి: చూ, రూ-పోఁడిమి. (సౌందర్యమునకు.—రాజ. 1, ఆ. 61.)

పోతము. సం. వి. అ. పుం. 1.=పిల్ల, పక్షిపిల్ల: చూ, శకుంతి (పక్షి); 2. పదేండ్లయేనుఁగు: చూ, హస్తి; 3. మనుజులెక్కెడిఓడ: చూ, హోడము; 4. ఇంటిచోటు: చూ, సదనము. 1; 5: చూ, వస్త్రము.

పోతరము. దే. వి. 1. క్రొవ్వు. కళా. 3, ఆ. 154: చూ, హామిక; 2: చూ, హంకారము. అం, భా. ప్ర. 133. [పోతురాజు.

పోతరాజు. వా. వి. క్షుద్రపురుషదేవత: రూ-

పోతరి. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

పోతరించు. దే. అ. క్రి: చూ, మదించు. 1.

పోతలకప్రియుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు. [చూ, సాంయాత్రికుఁడు.

పోతవణిజుఁడు. సం. వి. జ్. పుం. ఓడబేరగాఁడు:

పోతవహుఁడు. సం. వి. అ. పుం. రూ-పోతవాహుఁడు: చూ, సరంగు.

పోతధానము. సం. వి. అ. న. చేఁపపిల్లలగుంపు: చూ, మత్స్యము. 1.

పోతు. దే. అప. 1. రూ-వోతు. దౌర్బల్యమునందువచ్చెడుఒకానొకప్రత్యయము “తాగుఁబోతు, తిండిపోతు” మొ; వి. 2. పశుపక్ష్యాదులలో పురుషజాతి. “ఆఁబోతు, ఎనుఁబోతు” మొ; 3. ఎద్దు: చూ, వృషభము. 1; 4. ఎనుఁబోతు: చూ, మహిషము.

పోతుఁడు. వా. వి. 1: చూ, శిశువు; అం. 2: చూ, ఋత్విజుఁడు.

పోతుకరడు. దే. వి. పెద్దఅల: చూ, వీచి. 1.

పోతుకాఁడు. వా. వి ఒకపక్షి: చూ, పక్షి.

పోతుగంటరాజన్నములు. వా. వి. బ: చూ, ధాన్యము.

పోతుగుఱ్ఱముగలాఁడు. వా. వి: చూ, యముఁడు.

పోతురాజు. వా. వి: చూ, రూ-పోతరాజు.

పోతురౌతు. ద్వి. వి: చూ, యముఁడు.

పోతులరాజో. వా. వి: చూ, సివఁగి.

పోత్రము. సం. వి. అ. న. 1. పందిమూతి: చూ, సూకరము; 2. నాఁగటిదుంపమొన: చూ, లాంగలము. 1; 3: చూ, వస్త్రము; వా. 4: చూ, రూ-పోతరము. 1.

పోత్రి. సం. వి. న్. పుం. పంది: చూ, సూకరము.

పోదు. వా. వి. 1. లేత: చూ, సుకుమారము; క్రి. 2. ధాత్వర్థమందుపొమ్ము.

పోనాడు. దే. స. క్రి. 1: చూ, పోఁగొట్టు; 2: చూ, నిందించు. పర. 2, ఆ. 27.

పోని. దే. విశే. పోలిక. భార. అర. 2, ఆ. 33: చూ, సమానము. 2.

పోపడు. ద్వి. అ. క్రి. (పోవు + పడు) పోవు: చూ, వెళ్ళు. 3.

పోపరి. వా. వి. దారిదొంగ: చూ, పారకుఁడు. 1.

పోపిట్ట. ద్వి. వి. (పోట + పిట్ట) ఒకపిట్ట: చూ, పక్షి.

పోపిడి. వా. వి: చూ, విఘము. 1.

పోబడి. దే. వి. (పోవు + బడి) రూ-పోవడి. జోస. రామా. 6, ఆ. 67: చూ, సూచన. 1.

పోబెట్టు. దే. వి. (పోటు + పెట్టు) చూ, పరిహాసము. 1.

పోయు. దే. అ. క్రి 1: చూ, సంపాదించు; స క్రి. 2. (జలాదికము) విడుచు: చూ, విసర్జించు; 3. (నాలు) విడుచు: చూ, విసర్జించు; 4. ఉపేక్షించు; 5. (ప్రాణమును) రక్షించు; 6: పలుకు, కులుకు.

పోయేకాలము. వా. వి. వి. 1. వినాశకాలము. (దీనిని పోయి (క్ర) (గాయి) కాలమని వాడు వరు); 2. గడచిపోవుచున్న కాలము.

పోరంబోకు. వా. వి: చూ, రూ-పోరంబోకు.

పోరచి. దే. వి. 1. కావుక: చూ, లంచము; విశే. 2: చూ, వ్యర్థము; 3 అసారము. భార. ఆది. 5, ఆ. 179: చూ, పల్లవ 2.

పోరాట. దే. వి. 1. కలహము: చూ, యుద్ధము; 2. పోట్లాట: చూ, యుద్ధము; 3. మల్లాడుట. మల్లట-మల్లాట. (భాగ. 8, స్కం. 19.)

పోరాటము. దే. వి.—పై.—(కలహమునకు.—

పోరాడు. దే. అ. క్రి. రూ-పోరు. 1 కలహించు: చూ, వాటులాడు; 2. యుద్ధము చేయు: చూ, వాటులాడు; 3. మల్లాడు: చూ, పెంటిగొను. భార. ఉద్యో. 3, ఆ. 242.

పోరాని. దే. విశే. అప్తమైన. భార. ఉద్యో. 3, ఆ. 329.

పోరామి. దే. వి. 1. ప్రేమము: చూ, స్నేహము. 1; 2. ఆప్తత. విక్రి. 7, ఆ 145: చూ, స్నేహము. 1; 3. సంకటము. హరి. పూ. 3, ఆ. 208; విక్రి. 7, ఆ. 145: చూ, శోకము; 4. పని: చూ, వ్యాపారము. 1.

పోరితమాడు. దే. అ. క్రి: చూ, పోరాడు. (మల్లాడు.—భార. ఉద్యో. 4, ఆ. 3.)

పోరితము. దే. వి. 1: చూ, పోరాట. 1. కాశీ. 3, ఆ. 124; 2: చూ, పోరాట. 2. భార. ఉద్యో. 1, ఆ. 305; 3: చూ, స్పర్థ. 1.

పోరు. దే. వి: చూ, రూ-పోరాట. 1-2-3; అ. క్రి. 4: చూ, రూ-పోరాడు. 1-2-3; అం. 7: చూ, గుణములు. [చూ, సన్యాసి.

పోరుదిండి. దే.వి. కలహాశనుఁడు, నారదుఁడు:

పోరుపెట్టు. దే. అ. క్రి. విడ్డుఉడుగక గట్టిగా వేడు. బ్రి. 2, ఆ. 239.

పోరువ. దే. వి. 1. నెల్లా. శశాం. 3, ఆ. 13: చూ, వస్త్రము; 2. పార. పాంసు. 4. ఆ. 233: చూ, నీచరము. 3.

పోరోగిరపుపంట. వా. వి: చూ, పోరుదిండి.

పోరోగిరపుదిండి. వా. వి.—పై—

పోఱడు. దే. విశే: చూ శిశువు.

పోఱి. దే. విశే: చూ, పడుచు. 5.

పోఱిగాఁడు. దే. విశే: చూ, పోఱడు.

పోలఁడు. దే. వి: చూ, వ్యాఘ్రీటము.

పోలక. ద్వ. వి. (పోలు + అక) పోలకమ్మ: చూ, మహాలక్ష్మి. 3.

పోలకమ్మ. ద్వ. వి.—పై—

పోలానిగంటలు. ద్వ. వి. బ. ఏనుఁగు మెడను గట్టెడు గంటలు.

పోలి. వా. వి. ఆఁడుది: చూ, స్త్రీ.

పోలిక. సం. వి. ఆ. (స్త్రీ). 1.=పోళీలు (రూ-పోలీ. ఈ. (స్త్రీ.): చూ, భక్ష్యము; దే. వి. (రూ-పోలికి-పోల్కి.) (1). సామ్యము, ఉపమ: చూ, సమానము. 2; (2): చూ, స్వరూపము.

పోలికి. దే. వి. రూ-పోల్కి: చూ, పోలిక (1)

పోలిగాఁడు. దే. వి: చూ, పోలఁడు.

పోలీసు. వా. వి. దండపాశికుఁడు: చూ, సేవకుఁడు.

పోలు. దే. వి. 1. ఒప్పు. హరి. పూ. 7, ఆ.

16: చూ, హృద్యము; 2: చూ, శిరము; అ. క్రి. 3. ఒప్పు. స్వా. 1, ఆ. 55: చూ, సమ్మతించు; 4 యుక్తమగు: చూ, సరిపడు. 2; 5. శక్యమగు. భార. ఉద్యో. 3, ఆ. 40: చూ, వసపోవు; స. క్రి 6: చూ, సరిపోలు. భార. అర. 2, ఆ. 19.

పోలుగ. దే. వి. రూ-పోలువ. ఒకపిట్ట: చూ, [పక్షి.

పోలుకట్టు. దే. వి. రూ-పోలుగట్టు. బండికాడి మీఁదితోట్టికి ఈవలావల అమర్చినకొయ్య: చూ, యుగంధరము.

పోలుగట్టు. దే. వి.—పై.—

పోలుచు. దే. సక్రి. పోలఁజేయు: రూ-పోల్చు. (చూ, నిరూపించు-నిర్ధరించు).

పోలుపొందు. దే. వి. వృత్తాంతము: చూ, సమాచారము. 2.

పోలువ. దే. వి. చూ, రూ-పోలుగ.

పోలె. దే. దవ్రి. వలె, బలె: చూ, సామ్యము.

పోలెవాఁడు. వా. వి: చూ, వ్యాధుఁడు. 2.

పోలేరమ్మ. వా. వి: చూ, పోలక.

పోలేరు. వా. వి.—పై.—

పోల్కి. దే. వి: చూ, రూ-ప్రోలిక (1)-(2).

పోల్చు. దే. సక్రి: చూ, రూ-పోలుచు.

పోవడి. దే. వి: చూ, రూ-పోబడి.

పోవు. దే. అ. క్రి. 1. సమీపమునుండి దూరమున కరుగు: చూ, వెళ్లు. 3; 2: చూ, మరణించు. భార. ఉద్యో. 2, ఆ. 258; 3. యత్నించు. భార. అర. 2, ఆ. 31: చూ, సమకట్టు. 2; 4. కడచు: చూ, సను. 3; 5. నశించు: చూ, సమయు. 3; 6. కలయు: చూ, మేళగించు; 7. అగు: చూ, రవణించు.

పోవుడంచు. దే. అ. క్రి. పోవు*. భార. అది. 2, ఆ. 195: చూ, సను. 3.

పోవువాఁడు. వా. వి. గంత: చూ, వాటచారి.

పోషకుఁడు. సం. విణ: చూ, రక్షకుఁడు.

పోషణము. సం. వి. అ. న. ప్రోది-పోసనము: చూ, సంరక్షణము.

పోషించు. సం. స. క్రి.=ప్రోచు: చూ. రక్షించు.

పోష్టృ. సం. విణ. (బు. ఈ. బు): చూ, పోషకుఁడు. [రక్షితవ్యము.

పోష్యము. సం. విణ. పోషింపఁదగినది: చూ,

పోసనము. వై. వి. 1.=పోషణము: చూ, రక్షణము; దే. వి. 2. కాంతి. ము. 4, ఆ. 13: చూ, వెలుతురు. 1; 3. పాలు: చూ, స్తన్యము; 4. వైప్రాఁత. పాండు. 3, ఆ. 113.

పోసనాలు. దే. వి: చూ, పోసనము. 3.

పోసరము. దే. వి: చూ, రూ-పోతరము.

పోసరించు. దే. అ. క్రి: చూ, రూ-పోతరించు. పాండు. 4, ఆ. 16. [ము. 1.

పోసబెక్కు. దే. వి. ఒకచేప: చూ, మత్స్య

పోసూడు. దే. వి: చూ, సమ్మాళిగలు.

పోస్టు. వా. వి. 1. తపాలాఆఫీసు; 2. ఉద్యోగస్తుని నియోగించుట కేర్పఱచిన కాళిప్రదేశము. (రూ-పోష్టు)

పోహణ. వై. వి. 1. కూరుపు: చూ, సంధానము. 1; 2. నేర్పు: చూ, సామర్థ్యము 1.

పోహణించు. వై. స. క్రి. కూర్చు: చూ, సంధించు. 2. [భత్యము.

పోళి. వై. వి.=పోలికా. ఒబ్బట్టు: చూ,

పోశి. వై. వి.=—పై—

## పౌ

పౌండరీకము. అం. 1: చూ, భావదూషితములు; 2: చూ, తానములు.

పౌండర్యము. సం. వి. అ. న. రూ-పుండర్యము: చూ, రాజార్హము.

పౌండ్రి. అం: చూ, దేశస్త్రీలు (స్త్రీ).

పౌఁజా. జై. వి.=ప్రంజ: చూ, రూ-పవ్రుఁజా.

పౌఁజాలకమ్మ. పా. వి: చూ, రూ-పవ్రుఁజాల కమ్మ. [య. 4, ఆ. 155.

పౌఁజాలుతీరు. ద్వ. వి: చూ, పవ్రుఁజాలుతీరు

పౌఁజాలుతీరుచే. ద్వ. క్రి: చూ, రూ-పవ్రుఁజాలు తీరుచే. [6, ఆ. 52; రామా. 7, ఆ. 274.

పౌఁజాలుతీర్చు. ద్వ. క్రి.—జై.—రామా,

పౌఁజాలునేయు జై. స. క్రి: చూ, రూ-పవ్రుఁజాలు నేయు. జై. 3, ఆ. 98.

పౌగండుఁడు. సం. వి. అ పుం. బాలుఁడు: చూ, శిశువు.

పౌతవము. సం. వి. అ. న. త్రాసు మూర తూ ములోనగు మానము: చూ, పడ్డు.

పౌత్తికము. సం. వి. అ. న. నేతిపోయగల తేనె: చూ, మధువు. 6.

పౌత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. కొడుకుకూఁతు రు, కూఁతుకూఁతురు. నక్షత్ర: చూ, మనుమ రాలు; 2. పంచె: చూ, నూకరము.

పౌత్రుఁడు. సం. వి. అ. పుం. కొడుకుకొడుకు: చూ, మనుమఁడు. [చెప్పుట.

పౌనఃపున్యము. సం. వి. అ. న. మరలమరల

పౌనర్భవుఁడు. సం. వి. అ. పుం. పునర్భువునందుఁ బుట్టినకొడుకు: చూ, పుత్రులు. (పుత్రుఁడు)

పౌరము. సం. వి. అ. న. కామంచి*: చూ, తృణము. 1; విణ. 2. పురమునందుపుట్టినది.

పౌరస్త్యము. సం. విణ. 1. మొదటిది: చూ, మొదలు. 4; 2. మొదటిదిక్కుది: చూ, హరిత్తు.

పౌరాణికుఁడు. సం. వి. అ. పుం: ఏకనటుఁడు.

పౌరాణికులు. అం: చూ, సభాసప్తాంగములు.

పౌరుషము. సం. వి. అ. న. 1. మగతనము: చూ, శక్తి. 1; 2. పురుషప్రయత్నము; 3. పురుషవ్యాపారము; 4. పరాక్రమము: చూ, శక్తి. 1; విణ. 5. పురుషునిచేయెత్తుపొడవు; నిలువు (సాగ).

పౌరుషేయము. సం. వి. అ. న. 1. పురుషుఁడు చేసినపని; విణ. 2. పురుషుఁడుచేసినది.

పౌరోగవుఁడు. సం. విణ. వంటయింటిఅధికారి.

పౌరోహితుఁడు. సం. వి. అ. పుం: చూ, యాజ్ఞికుఁడు. [మాసము.

పౌర్ణమాసము. సం. వి. అ. పుం: చూ, పూర్ణ

పౌర్ణమాసి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, పున్నమ; అం. 2: చూ, తానములు.

పౌర్ణము. అం: చూ, తతవాద్యములు.

పౌర్ణిమ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పౌర్ణమాసి. 1.

పౌలస్త్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శ్రీదుఁడు; 2. రావణుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

పౌలు. జే. అ. క్రి: చూ, రూ-పవులు.

పౌలోమి. సం. వి. ఈ. స్త్రీ. ఇంద్రునిభార్య, శచి: చూ, భార్య.

పౌలోములు. పా. మారీచునకుఁబులోమయందుఁ గల్గినసంతతి (60, 000 దానవులు).

పౌషము. సం. వి. అ. పుం. పుష్యమీనక్షత్రము తోఁగూడిన పున్నమగలనెల, పుష్యమాసము: చూ, మాసము. 1.

పౌషి. సం. వి. ఈ. స్త్రీ. పుష్యమాసమునందలి పున్నమ: చూ, హరివాసరము (పున్నమ)

పౌష్కరము. సం. వి. అ. న. మెట్టతామరదుంప: చూ, సహస్రపత్రము.

పౌష్పకము. సం. వి. అ. న. కుసుమాంజనము: చూ, రసాంజనము.

పౌష్పము. సం. విణ. 1. పుష్పముచే చేయఁబడినది; 2. పుష్పసంబంధమైనది.

పౌళి. సం. వి. ఇ. పుం: అభ్యూషము-అభ్యూషము-అభ్యోషము, అపక్వము, కరభర్జితము, కుల్మాసము. (తె.).-గుగ్గిళ్లు. (ఉడికినగుగ్గిళ్లు కును ఇవే.)

## ప్యా

-ప్యాట్. సం. అవ్య. చూ, సంబోధనార్థకములు.

## ప్యూ

-ప్యూషితుఁడు. సం. విణ. ఉషితుఁడు. (తె).-ఉన్నట్టివాఁడు-ఉన్నవాఁడు.

## ప్ర

-ప్ర. సం. ఉప. ప్రకర్షార్థకము. ఇదిసంస్కృత పదములకు ముందునిలిచి మిక్కిలియను నర్థమునిచ్చుచున్నది. ఉదా.—ప్రోక్తము, ప్రోజ్ఝితము, ప్రోత్తుంగము, ప్రోత్థితము, ప్రోత్సాహము, ప్రోద్దామము, ప్రోద్ధతము. మొ (౧ ప్రకంపనుఁడు=ఎక్కువగాఁ గదల్చువాఁడు; ౨. ప్రకటనము=ప్ర + కట=ఇచేట ధాత్వర్థమునుమార్చి ప్రసిద్ధమను నర్థమును దెచ్చినది; ౩. ప్రకరణము=ఇచేట "ప్ర" అనునది ధాత్వర్థమునుమార్చి ప్రస్తుతమను నర్థమును దెచ్చినది; ౪. ప్రకరము=ఇచేట సమూహమను నర్థమునుదెచ్చినది; ౫. ప్రకర్షము=ఇచేట అతిశయమను నర్థము నిచ్చుచున్నది; ౬. ప్రకాండము=ఇచేట "ప్ర" అనుదానికి కాండశబ్దముతో సమాసము; ౭. ప్రకామము=ఇదియు పైరీతినే; ౮. ప్రకారము=ఇచేట ధాత్వర్థమునుమార్చి పోలిక అను నర్థము నిచ్చినది; ౯. ప్రకాశము=ఇచేట ధాత్వర్థమున కుత్కర్షము నిచ్చినది; ౧౦. ప్రకీర్ణము=ఇచట కీర్ణశబ్దముతో సమసించి వ్యాప్తమైనదను నర్థమును దెచ్చినది; ౧౧. ప్రకృతము=చేక్కఁగాఁ జేయఁబడినది యను నర్థమందు ధాత్వర్థమున కుత్కర్షమును బ్రస్తుతము అను నర్థమందు ధాతువునకర్థాంతరము నిచ్చినది; ౧౨. ప్రకృతి=ఇచేటఁబ్రత్యయమున కాదియందుండు శబ్దస్వరూపమును దెలుపుచున్నది; ౧౩. ప్రకృష్టము=ధాత్వర్థమును అతిశయమయినదను నర్థమునకు మార్చినది; ౧౪. ప్రకోపము=ధాత్వర్థమున కుత్కర్షము తెచ్చినది. ఇత్యాది.)



ప్రంగ. సై. వి. రూ-ప్రగ్గ: చూ, రూ. పంగ. 1.

ప్రండి. వా. వి. కన్యాశుల్కము(శు.పా): చూ, శుల్కము. 2. [2: చూ, పక్షక్రియలు.

ప్రకంపితము. అం. 1: చూ, కంఠక్రియలు;

ప్రకంపనుఁడు. సం. వి.అ. పుం. మిక్కిలిబలము గల గాలి: చూ, వాయువు. [భావన. 3.

ప్రకటనము. సం. వి. అ. న.=పగటు: చూ, సం

ప్రకటము. సం. విణ.—పై—

ప్రకటించు. సం. స. క్రి: చూ, వెల్లడించు.

ప్రకటితము. సం. విణ. ప్రకటింపఁబడినది, ఆవిష్కృతము: చూ, శోభితము. 5.

ప్రకరణము. సం. వి. అ. న. 1: చూ, ప్రస్తావము. 1; 2. గ్రంథభాగము: చూ, సంపుటము; 3. నాటకభేదము. (కథకల్పితము. ధీరశాంతుఁడు నాయకుఁడు. శృంగారరసము ప్రధానము. భారతవృత్తి. తక్కిన విషయములచే నాటకమును బోలునది. నాయకుఁడు ప్రధాని. ద్విజుఁడు. నాయకకులస్త్రీ లేక వారకాంత కావచ్చును. స్త్రీపురుషు లేక మండలమున రారాదు. వచ్చినా వారకాంతయే యగును.); చూ, నాటకము, దశరూపకముల లక్షణములు. , [టిది): చూ, నాటికలు.

ప్రకరణిక. అం. (కొంచెము భేదముగ నాటికవం

ప్రకరణములు. అం. 1. కామందకుఁడను ఋషియొక నెయ్యి శ్లోకములకులోపుగా కామందకమనుదండనీతి శాస్త్రమును సూత్రించెను-

ఈ గ్రంథమునందు ప్రకరణములు.— ౧. ఇంద్రియజయాఖ్యాయము, ౨. విద్యాసముద్దేశము, ౩. ఆచార వ్యవస్థాపండసేతి, ౪. సప్తప్రకృతిభాగము, ౫. రాజధర్మము, ౬. కంటకశోధనవిధి. ౭. ఆత్మరక్షణవిధి, ౮. మండల వికల్పము, ౯. సంధివికల్పము, ౧౦. విగ్రహవికల్పము, ౧౧. యానవిధి. ౧౨. మంత్రవికల్పము, ౧౩. దూతవికల్పము, ౧౪. ప్రకృతివ్యసనవిభాగము. ౧౫. రాజవ్యసనభేదము, ౧౬. యాత్రావిధి, ౧౭. స్కంధావార నివేశవిధి, ౧౮. ఉద్యోగవిధి, ౧౯. యుద్ధసన్నాహవిధి, ౨౦. వ్యూహవిభాగాది.(కొన్నిపుస్తకములయందీ ప్రకరణములలో మరికొన్ని యంశములు చేరియున్నవి. ఇత్యాది.); 2. సంగ్రహము, న్యాయబోధిని, దీపిక, నీలకంఠీయము, ముక్తావళి (5).

ప్రకరము. సం. వి. అ. న. 1. అగలు: చూ, రాజార్గ్హము; పుం. 2: చూ, సమూహము; 3. చెదరిన పువ్వులోనగునది: ఉపకారము; 4: చూ, మేలు. 12. [ప్రాయో.

ప్రకరి. అం. 1: చూ, వస్తువు. 2; 2: చూ, ప్రా

ప్రకర్షము. సం. వి. అ. పుం. అతిశయము: చూ, హెచ్చు. 2.

ప్రకాండము. సం. వి. అ. పుం, న. 1. చెట్టు నడిమినిడుకొమ్మ: చూ, శాఖ. 1; 2. చెట్టు బోదె: చూ, శాఖ. 1; విణ. 3. ప్రశస్తవాచకము. (ఇది వృత్తియందు ఉత్తర పదమై శ్రేష్ఠతను తెలుపును. ఉదా.—గోప్రకాండము మొ): చూ, శ్రేష్ఠవాచకములు.

ప్రకామము. సం. క్రి. విణ, అ. న. ఇచ్చవచ్చినట్లు: చూ, స్వేచ్ఛ.

ప్రకారము. సం. వి. అ. పుం. 1. పోలిక: చూ, సమానము. 2; 2: చూ, వేఱుపాటు. 1.

ప్రకాశము. సం. వి. అ. పుం. 1. ఎండ: చూ, వెలుఁగు. 3; 2. వెలుఁగు: చూ, వెలుతురు. 1; 3. తలయూడించేచేనవ్వేడునవ్వు: చూ, హాస్యము. 1; విణ. 4. మిక్కిలి ప్రసిద్ధము: చూ, సంభావన. 3; 5. బయలుపడినది: చూ, వ్యంజితము: 6. సమానము: చూ, సుషమ. 2; 7. కాశరోగముగలది.

ప్రకాశయుద్ధము. సం. వి. అ. పుం: చూ, యుద్ధము.

ప్రకాశలేఖనము. పా. ఫొటోతీయువిద్య.

ప్రకాశించే. సం. అ. క్రి. 1. వెలుఁగు: చూ, హడణిల్లు. [చూ, వెలుతురు. 1.

ప్రకాశితము. సం. విణ. వెలిఁగింపఁబడినది:

ప్రకాశ్యార్థప్రకాశనము. అం: చూ, ఇతివృత్త విస్తరము. [ర్యము. 1. *.

ప్రకిరము. సం. వి. అ. పుం: చూ, రూ-ప్రకీ

ప్రకీరము. సం. వి. అ. పుం.—పై.—

ప్రకీర్ణకము. సం. వి. అ. న. 1. వింజామరము: చూ, సురఁటి; 2. విరివి: చూ, హేరాళము; పుం. 3. గుఱ్ఱము: చూ, హయము.

ప్రకీర్యము. సం. వి. అ. పుం. 1. రూ-ప్రకరము-ప్రకీరము: చూ, పూతికరజము*; విణ. 2. చెల్లఁదగినది: చూ, సేచకము. 2.

ప్రకుట్యము. సం. వి. అ. పుం. అడవిమల్లె *: చూ, హసంతి. 2.

ప్రకృతము. సం. విణ. 1. చేక్కఁగాఁజేయఁబడినది: చూ, సుకృతము. 3; 2. ప్రకరణము వలన పొందఁబడినది.

ప్రకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. (అంక॥) మొ. ప్రత్యయము రాకముందున్న శబ్దస్వరూపము: అక్షరము, ప్రధానము; 2. ఉపాదానకారణము: చూ, మాయ; 3. పౌరవర్గము, పురశ్రేణులు; 4. సత్త్వాదిగుణసామ్యావస్థ;* 5: చూ, స్వభావము; 6.=పగిది. రీతి: చూ, విధము. 1; 7: చూ, భగము. 12; అం. 8. స్వామ్యాది: చూ, ప్రకృతులు. 2; 9. అవ్యక్తాది: చూ, ప్రకృతులు. 1; 10: చూ, ఛందస్సులు; 11: చూ, తత్సమము. ప్రకృతిఅంక॥=వికృతిఅంకె-అంకియ. మొ.)(చూ, వైకృతము) చూ, పాకృతము.

ప్రకృతిత్రయము. అం. శ్లేష్మ-పైత్య-వాత ప్రకృతులు. (చూ, త్రియము.) [ములు.
ప్రకృతివ్యసన విభాగము. అం: చూ, ప్రకరణ
ప్రకృతివ్యూహములు. అం. దండవ్యూహములు, భోగవ్యూహములు, మండలవ్యూహములు, అసంహతవ్యూహములు (4).
ప్రకృతులు. అం. 1. అవ్యక్తము, బుద్ధి, అహంకారము, పంచతన్మాత్రలు; 2. స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము (7); పా. 3. ప్రకృతులయందుదంత్యములు లేవు. "ఉదా.—చంద్రుఁడు-చాంద్రము-చుబుకము-చూతము-చోరుఁడు-చైత్రము-చాలము- జనుఁడు-జాలము-జాహువు-జాటము- జోనాళములు. మొ"; అం. 4: చూ, ప్రకృతిత్రయము.
ప్రకృష్టము. సం. విణ. ప్రకర్షముగలది.
ప్రకోపము. సం. వి. అ. పుం. ముమ్మరము: చూ, హెచ్చు. 1. [హెచ్చు. 3.
ప్రకోపించు. సం. అ. క్రి. ముమ్మరించు: చూ,
ప్రకోష్ఠము. సం. వి. అ. పుం. 1. తొట్టికట్టు: చూ, ముంగిలి. 2; 2. బుజేముతుద, కలాచిక: చూ, స్కంధము. 1; 3. ముంజేయి: చూ, హస్తము; 4. ఇంటికోన, కలాచిక: చూ, సదనము. 1.
ప్రక్క. వై. వి. 1.=స్పృక్కా: చూ, పక్కియ*; 2.=పక్షః. ఏటు-ఏటము, తల, తెగ, పక్క-పక్కియ-పక్కె-ప్రక్క, బరి, రెట్ట, వంక. (సం).—పక్షము: చూ, సూరెలు (చూ, పార్శ్వము. 2); 3.=పక్షః. వైపు: చూ, పార్శ్వము. 2.
ప్రక్కగోఁచి. వా. వి. ఓరగచ్చె, వాగగోఁచి: చూ, లంగోటి. [చూ, రూ- ప్రక్క. 1. *
ప్రక్కి. వై.వి.=స్పృక్కా.(దేశ్యమని శ. ర.):
ప్రక్కె. వై. వి.=—పై.—రూ-ప్రక్కి.
ప్రక్రమభంగము. అం: చూ, వాక్యదోషములు.
(ప్రాచీన ప్రక్రమమునకు భంగముకలిగించుట. ఉదా.—"అతనికి నాకత్తికలు వస్త్రములు, కూరలు మధురాహారములు, అడవియిల్లు." తొలుతనన్నియు బహువచనములఁ జెప్పి "అడవియిల్లు" అని ఏకవచనమునఁ జెప్పుట ప్రక్రమభంగము.)
ప్రక్రమము. సం, వి. అ. పుం. 1. క్రమము: చూ, విధము. 1; 2: రూ-ఉపక్రమము, ఉపధ; 3: చూ, ప్రతిక్రియ. 1; 4. రూ-ఉపక్రమము, పనికిముందు యత్నము: చూ, సన్నాహము. 2; 5: చూ, అవసరము. 1.
ప్రక్రాంతము. సం.విణ. 1: చూ, సన్నాహము.2; 2: చూ, ఉల్లంఘితము; 3. కడపఁబడినది.
ప్రక్రియ. సం. వి. ఆ. (స్త్రీ). 1. అధికారము: చూ, రపము. 1; 2: చూ, ప్రస్తావము. 1; 3. మేలైనకార్యము: చూ, వ్యాపారము. 1; 4. శబ్దరూపముకలిగినవిధము: చూ, విధము. 1.
ప్రక్వణము. సం. వి. అ. పుం. రూ-ప్రక్వాణము, వీణాధ్వని: చూ, స్వరము. 2.
ప్రక్వాణము. సం. వి. అ. పుం.—పై.—
ప్రక్షాళకుఁడు. సం. విణ. చేక్కఁగా(చేక్కగా) కడుగువాఁడు: చూ, శోధకుఁడు.
ప్రక్షాళనము. సం. వి. అ. న. చేక్కఁగాకడుగుట, క్షాళనము: చూ, శోధనము. 1.
ప్రక్షాళితము. సం. విణ. చేక్కఁగాకడుగఁబడినది, క్షాళితము: చూ, శోధితము.
ప్రక్షిప్తము. సం. విణ. 1. చేక్కఁగాసరిచేయఁబడ్డది: చూ, సని. 1; 2. చేర్పఁబడ్డది: చూ, మట్టసము. [చూ, హీనము. 1.
ప్రక్షీణము. సం. విణ. మిక్కిలిక్షయించినది:
ప్రక్షేపణము. సం. వి. అ. పుం. చేక్కఁగా విసరివేయుట: చూ, విమోచనము.
ప్రక్షోభించు. సం. అ. క్రి. మిక్కిలికలఁతపడు: చూ, సంక్షోభించు.

పరిక్ష్వేడనము. సం. వి. అ. పుం. ఇనుపబాణము, నారాచము: చూ, బాణము. 1.

పరిఖరము. సం వి. అ. పుం. 1.=పక్కెర. గుఱ్ఱపుకవచము, కంబళము: చూ, హయము; 2. కంచేరగాడిదె: చూ, రాసభము; 3.కుక్క: చూ, శునకము; 4. ఏనుఁగుకవచము: చూ, హస్తి; విణ. 5. మిక్కిలికఠినమైనది: చూ, రూక్షము. 1.

పరిఖ్యాతము. సం. విణ. 1. మిక్కిలిప్రసిద్ధికెక్కినది: చూ, విశ్రుతము. 1; అం 2. చూ, వస్తువు. 2. [చూ, సంభావన. 3.

పరిఖ్యాతి. సం. వి ఇ. స్త్రీ మిక్కిలిప్రసిద్ధి.

పరిఖ్యుఁడు. సం. విణ. (ఉత్తరపదమైనచో) తుల్యుఁడు: చూ, సమానుఁడు.

పరిగండము. సం. వి. అ. పుం. మోఁచేతికిమీఁదిభాగము, సందిలి: చూ, హస్తము. 1.

పరిగడ. వై. వి.=ప్రధాని: రూ-పెగడ, మంత్రి: చూ, సచివుఁడు. 1. [వాఁడు.

పరిగతజానుకుఁడు. సం. విణ: చూ, దొడ్డికాళ్ల

పరిగతము. సం. విణ. 1. జాత్తిగాపోయినది: చూ, విగతము. 1; 2. ఎడముకలది: చూ, విరళము.

పరిగల్భ. సం. వి. ఆ. స్త్రీ. 1. స్వీయాంతర్భేదవిశిష్టనాయికా విశేషము. (పదునెనిమిదేండ్లకు మించినవయసుగలిగె సంపూర్ణయౌవనముచే వెలయునది. దీనికి రతికళాపరిజ్ఞానమెండు.): చూ, స్వీయ; అం. 2: చూ, యౌవనచ్ఛేదములు.

పరిగల్భుఁడు సం. విణ: చూ, ప్రౌఢుఁడు.

పరిగాఢము. సం. క్రి. విణ. అ. న. 1. పెల్లు: చూ, హెచ్చు. 2; 2. అధికము: చూ, హెచ్చు. 1; 3. దృఢము: చూ, బెడిదము.5.

పరిగుణ. అం. ఒకానొకవృత్తము. ఒక్కొక్కపాదమునకు ఒకసగణము, రెండుగురువులుగలిగి పదవఛందస్సునందుఁబుట్టిన వృత్తము: చూ, వృత్తము. 1.

పరిగుణము. సం. విణ: చూ, సరి. 7.

పర్గ. వై. వి: చూ, రూ-పరింగ-పంగ.

పర్గడ. వై. వి.=ప్రధాని: చూ, రూ-పరిగడ.

పర్గము.వై.వి.=పరిగ్రహః: చూ, రూ-పగ్గము.

పర్గెడ. వై. వి.=ప్రధాని: చూ, రూ-ప్రగడ.

పరిగ్రహము. సం. వి, అ. పుం. 1. చెఱసాల: చూ, సదనము.1; విణ.2.చెఱఁబడ్డది: ఉపగ్రహము. (తె).—బంది; వి.3. త్రాసు, తూనికకోల మొదలైనవానిత్రాడు. రూ-పరిగ్రాహము: చూ, సూత్రము.2; 4.=పగ్గము.రూ-ప్రగ్రాహము: చూ, సూత్రము.1; 5.గుఱ్ఱములోనగువానిఁగట్టెడు పగ్గము. రూ-పరిగ్రాహము: చూ, సూత్రము. 1; 6. బంగారు: చూ, లోహము. 1; 7. నియమనము: చూ, సత్యము. 1; 8: చూ, స్కంధము.1; 9: చూ, హరిద్రువు *.

పరిగ్రాహము. సం. వి. అ. పుం.=పగ్గము: చూ, రూ-పరిగ్రహము. 3—4—5.

పరిగ్రీవము. సం. వి. అ. పుం, న. 1. కలశము: చూ, హరివాణము (పాత్రము. 6); 2. ఒఱగుదిండు: చూ, లోడు; 3: చూ, మెడ; 4.ప్రాసాదమువంటికిటికీ: చూ, వాతాయనము

పరిఘణము. సం. వి. అ. పుం. 1. రూ-పరిఘాణము. తలవాకిటికి ప్రక్కనుండెడు చిన్నగది, హజారము: చూ, సదనము. 1; 2. ఇనుపగుదియ: చూ, బాణము. 1; 3. రాగిబిందె: చూ, పాత్రము. 6-ర్న. [ఘణము. 1.

పరిఘాణము. సం. వి. అ. పుం: చూ, రూ-ప్ర

పరిఘారము.సం.వి.అ. పుం. రూ-ప్రాఘారము. జలాదిధార, కాఱుట: చూ, స్రవము.

పరిఘూర్ణము. సం. విణ. మిక్కిలి తిరుగుడుగలది: చూ, వ్యాఘూర్ణితము.

పరిచండము. సం. వి. అ: పుం.1. తెల్లగన్నేరు*: చూ, హయమారకము; విణ. 2. చేరరానిది;

3. వాఁడిమిగలది: చూ, శితము. 1; 4. సాధ్యముకానిది: చూ, ముగ్గయ్య. 2.

ప్రచక్రము. సం. వి. అ. న. ప్రయాణమైన సేన: చూ, సేన. 1.

ప్రచయము. సం. వి. అ. పుం. 1: చూ, సమూహము; 2. అనుదాత్తస్వరవిశేషము: చూ, స్వరము. 2.

ప్రచలాయితుఁడు. సం. విణ. కునికిపాటుపడువాఁడు: ఘూర్ణితుఁడు.

ప్రచారము. సం. వి. అ. పుం. 1.=పచారము తిరుగుట: చూ, సంచారము. 1; 2. కులాచారము: చూ, వర్తనము. 1; 3: చూ, వ్యాపనము; 4. ప్రవేశనిర్గమమార్గము: చూ, మార్గము. 1.

ప్రచారములు. అం. (మల్లశాస్త్రములోనివి) భ్రాంతము, ఉద్భ్రాంతము, ఆప్లుతము, అవిష్కృతము, ఆహికము, అవిధము, అకరము, అవికరము, వికృతము, మిశ్రితము, మానవము, నిర్మర్యాద, చిత్రికము, ఛిన్నము, సవ్యజానువు, అపసవ్యజానువు, క్షిప్రము, దుర్ద్రుతము, సవ్యబాహువు, వినీతబాహువు, త్రిబాహువు, సవ్యోత్తరము, ఉత్తరము, సవ్యకరము, తుంగబాహువు, ప్రోధితము, యాధికము, అపృష్టప్రవాహరణము, వల్గితము, కుంచితము, స్వస్తికము, గుడంబము (32).

ప్రచాలము. సం. వి. అ. పుం: చూ, ప్రవాళము. 2.

ప్రచురము. సం. విణ. 1. అధికము: చూ, హేరాళము; వా. 2. వెల్లడియైనది, చిట్ట: చూ, స్పష్టము.

ప్రచేతసుఁడు. సం. వి. స్. పుం. రూ-ప్రచేతుఁడు-ప్రాచేతసుఁడు. 1: చూ, వరుణుఁడు; 2. వాల్మీకుఁడనుముని: చూ, సన్యాసి; విణ. 3. గొప్పమనస్సు కలవాఁడు.

ప్రచేతుఁడు. సం. వి, విణ.—పై.—

ప్రచోదనము. సం. వి. అ.న: చూ, ప్రేరేచుట.

ప్రచోదని. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వాంకుడు*; 2. సంగడితెడ్డు: చూ, హోడము (పేలి.)

ప్రచోదితము. సం. విణ: చూ, ప్రేరితము.

ప్రచ(చ్ఛ)ర్దిక. సం.వి. ఆ. స్త్రీ: చూ, వాంతి.

ప్రచ్ఛదపటము. సం. వి. అ. పుం. 1. గవుసెన: చూ, వస్త్రము; 2. పఱచెడుబట్ట: చూ, వస్త్రము

ప్రచ్ఛదము. సం. వి. అ. పుం. 1.=పచ్ఛదము: చూ, వస్త్రము; వా. 2. కప్పడము: చూ, స్థగనము.

ప్రచ్ఛన్నము. సం. వి. అ. న. 1. లోవాకిలి, అంతర్ద్వారము: చూ, వాకిలి; 2. కప్పఁబడినది: చూ, స్థగితము.

ప్రచ్ఛాదనము. సం. వి. అ. న. 1. ఉత్తరీయము: చూ, వస్త్రము; 2: చూ, ప్రచ్ఛదము. 2.

ప్రచ్ఛాదించే. సం. స. క్రి. కప్పు: చూ, స్థగనము చేయు.

ప్రచ్ఛాదితము. సం. విణ: చూ, ప్రచ్ఛన్నము.2.

ప్రజ. సం. వి. ఆ. స్త్రీ.=పజే. 1. సంతానము, కులము: చూ, సంతతి.1; 2. జనము, మంది: చూ, సంతతి. 1.

ప్రజంఘాగ్రము. సం. వి. అ. న. మోఁకాలిమొదలు: చూ, హజ్జె.

ప్రజనము. సం. వి. అ. పుం. 1. ఆవు ఎనుము లోనగువాని తొలిచూలు: చూ, వెద. 3; 2. చేలోనట్టికాలము: చూ, వెద. 3.

ప్రజవి. సం. విణ. (న్. ఈ. న్): చూ, వేగిరకాఁడు.

ప్రజాత. సం. వి. ఆ. స్త్రీ. పురుటాలు: చూ, సూతిక.

ప్రజాపతి. సం. వి. ఇ. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; అం. 2: చూ, బ్రహ్మలు.

ప్రజావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. తోడఁబుట్టి

నవానిభార్య: చూ, భార్య; 2. అన్నపెం డ్లాము, వదినె: చూ, భార్య.

ప్రజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ.=ప్రజ్ఞ 1: చూ, బుద్ధి; 2.=: చూ, ప్రజ్ఞయ.2; 3.=: చూ, ప్రజ్ఞయ. 3.

ప్రజ్ఞాకాయుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

ప్రజ్ఞానము. సం. వి. అ. న. 1: చూ, బుద్ధి; 2. గుఱుతు: చూ, లక్షణము. 1.

ప్రజ్ఞాపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. పుస్తకమందు గుఱుతువేసిన కాగితము: చూ, సంపుటము. 3.

ప్రజ్ఞుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విద్వాంసుఁడు; విశే. 2: చూ, ప్రజ్ఞువు.

ప్రజ్ఞువు. సం. విశే. (ఉ). వొడ్డికాళ్లవాఁడు: చూ, సంజ్ఞువు.

ప్రజ్వలనము. సం. వి. అ. న: చూ, జ్వలనము.

ప్రజ్వలించు. సం. స. క్రి: చూ, జ్వలించు.

ప్రజ్వలితము. సం. విశే. 1. మండినది, జ్వలితము: చూ, శోధితము; 2. ప్రకాశించినది: చూ, శోధితము. [చూ, సండీనము.

ప్రడీనము. సం. వి. అ. న. మొదటియెగురు:

ప్రణతి. సం. వి. ఇ. స్త్రీ. 1. నమ్రత: చూ, వినయము. 1; 2. నతి: చూ, హాణిగలు.

ప్రణతుఁడు. సం. విశే. 1. మిక్కిలివంగినవాఁడు: చూ, వినమ్రుఁడు; 2. నమస్కరించినవాఁడు: చూ, వినతుఁడు; 3. శిక్షింపఁబడినవాఁడు: చూ, శిక్షితుఁడు. 1.[చూ, మొ్రక్కు.

ప్రణమిల్లు. సం. అ. క్రి. ప్రణామముచేయు:

ప్రణయకోపము. సం. వి. అ పుం: చూ, పొలయలుక.

ప్రణయము. సం. వి. అ. పుం. 1. ప్రేమము: చూ, స్నేహము; 2. ప్రార్థన: చూ, స్తోత్రము; 3: చూ, వినయము. 1; 4: చూ, విశ్వాసము; 5. పరిచయము: చూ, సంస్తవము 1.

ప్రణయించు. సం. స. క్రి. జ్వలింపఁజేయు. కళా. 8, ఆ. 26.

ప్రణయిని. సం. వి. ఈ. స్త్రీ. 1. ప్రియురాలు: చూ, స్త్రీ; విశే. 2. ప్రేమగలఆఁడుది: చూ, స్త్రీ.

ప్రణవము. సం. వి. అ. పుం: అక్షరము, ఓమ్, ఓంకారము, కలాపము, తారం. (మిక్కిలి స్తోత్రము చేయఁబడునది.) (ఓ 3 మ్-ఓమ్-ఓం=ప్రణవము, ఓంకారము, ఉద్గీథము, ఏకాక్షరము, తారకము, శబ్దబ్రహ్మము) ఓంకారము పరబ్రహ్మముయొక్క నామము లన్నిటియందును సర్వోత్కృష్టమైన నామము. మిగిలిన నామములెల్ల దీనియందంతర్గతములు. "ఓంఖంబ్రహ్మ" యజుః. ౪౦. ౧౭. " అవతిరక్షతీత్యోమ్ " రక్షించుటచేత "ఓమ్"; " ఆకాశమివవ్యాపకత్వాత్ ఖమ్" ఆకాశమువలెసర్వవ్యాపకుఁడగుటచే "ఖమ్" "సర్వేభ్యో బృహత్త్వాద్బ్రహ్మ" అన్నింటికంటె గొప్పవాఁడగుటచే "బ్రహ్మము" కాన ఓంకారము సర్వవ్యాపకుఁడైన పరబ్రహ్మస్వరూపము. ఇక్కడ ఓంకారము బ్రహ్మప్రాప్తికిరూఢియైనట్టియు, పూర్ణమైనట్టియు సాధనమని స్పష్టీకరించుటకే అదిబ్రహ్మముతో అభేదముగ (తద్రూపముగ) చెప్పఁబడినది. ఏదేని ఒకసాధనమును రూఢియైనదని చెప్పవలసివచ్చినపుడు సాధనమునియే చెప్పక సాధ్యవస్తువుతో నేకరూపకముగ (తద్రూపముగ) చెప్పునాచారముగలదు. దీనికి ఔపచారిక ధర్మనుందురు. ఉదా:—ఆయుర్వృద్ధియందు ఘృతము ఉత్కృష్టమైన సాధనమని చెప్పుటకు "ఆయుర్వైఘృతమ్" "యథార్థముగ ఘృతము ఆయువే" అని చెప్పఁబడినది. అట్లే ఇక్కడ ఓంకారము బ్రహ్మమని చెప్పఁబడినది. (చూ, ఉద్గీథము) "సర్వేవేదా యత్పదమామనన్తి తపాగ్ంసి సర్వాణిచయద్వదన్తి। యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరన్తి తత్తే

దగ్ంసంగ్రహేణ బ్రవీమ్యో మిత్యేతత్॥" కఠ. ౨. ౧౫. అన్నివేదములును సమస్త ధర్మానుష్ఠాన రూపతపశ్చరణమును, ఎవనిని చెప్పుచే గౌరవించుచున్నవో, ఎవనిఁబొందఁగోరి బ్రహ్మచర్యవ్రతము నాచరించుచున్నారో అట్టి పరమేశ్వరుని యొక్క ఉత్తమ నామమే ఓంకారము. "ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్మామనుస్మరన్ । యఃప్రయాతిత్యజన్దేహం సయాతి పరమాం గతిమ్॥" భగవద్గీత. ౮. ౧౩. "ఓంతత్సదితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధః స్మృతః।" భ. గీ. ౧౭. ౨౩. (చూ, ఓమ్.) "తస్మాదోమిత్యు దాహృత్య యజ్ఞదానతపఃక్రియాః । ప్రవర్తన్తే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్." భ. గీ. ౧౭. ౨౪. "ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే । అప్రమత్తేన వేద్ధవ్యంశరవత్తన్మయోభవేత్ ॥" ముండక. ౨. ౨. ౪. "తస్యవాచకః ప్రణవః" పాతంజలి యోగదర్శనమ్. ౧. ౨౭. ఆయీశ్వరునకు "ప్రణవమే" (ఓంకారమే) నామధేయము. "తజ్జపస్తదర్థ భావనమ్." ౧. ౨౮. "తతః ప్రత్యక్చేతనాధిగమో ప్యంతరాయాభావశ్చ.॥" ౧. ౨౯. "ప్రణవః సర్వవేదేషు" భ. గీ. ౭. ౮. "తైలధారావదచ్ఛినం దీర్ఘం ఘంటానినాదవత్। అప్లుతంప్రణవస్యాంతంయస్తంవేదసవేదవిత్। "ఓమితి బ్రహ్మ । ఓమితీదగ్ం సర్వమ్।" తైత్తి. ౮. ౮. "అవతేష్టిలోపశ్చ॥" ౧. ౧౪౧ అని పాణిని యొక్క ఉణాదిసూత్రము. "ఓమభ్యాదానే ॥" ౮. ౨. ౮౭. "ఓంశబ్దస్యప్లుతః స్యాదారమ్భే। ఓ 3 మ్ అగ్నిమీళేపురోహితమ్।" మంత్రారంభమందు "ఓమ్" శబ్దముయొక్క ఉచ్చారణ ప్లుతము. ప్లుతము త్రిమాత్రికము. కాన "ఓ" తరవాత "౩" అంకెవ్రాయఁబడును; "ఓ ౩ మ్." "అప్లృ" ధాతువునుండి "తస్మాదాప్నోతేరోంకారః సర్వమాప్నోతీత్యర్థః॥" గోపథ. బ్రా. ౧, ౨౬. ఇది బ్రాహ్మణ గ్రంథకారుల మతము. "అకారం చాప్యుకారంచ మకారంచప్రజాపతిః। వేదత్రయాన్నిరదుహద్భూర్భువః స్వరితీతి చ॥" మను. ౨. ౭౬. ఇది స్మృతికర్తల మతము. "ప్రకృష్టోనవః ప్రణవః, పుష్కలస్తోత్రమిత్యర్థః, ఇస్తుతావితిధాతోః, యాద్వాప్రకర్షేణ ప్రస్తూయతే అనయాబ్రహ్మేతిప్రణవః॥" పుష్కలమైనట్టి స్తోత్రము ప్రణవము; "ప్రాణాన్ సర్వాన్ పరమాత్మని ప్రణానయతీత్యే తస్మాత్ప్రణవః। చతుర్థావస్థిత ఇతి సర్వదేవవేదయోనిః సర్వవాచ్యవస్తు ప్రణవాత్మకమ్.॥" అథర్వశిఖోపనిషత్; "దేవాశ్చేతి సంధత్తాం సర్వేభ్యో దుఃఖభయేభ్యః సంతారయతీతితారణాత్తారః." (చూ, గాయత్రి.) ఇత్యాది విశేషంబులెల్ల ప్రణవము మంత్రరాజములలోనికెల్లశిరోమణియని చెప్పుచున్నవి. (గాయత్రీమంత్రార్థవివరణము) "తే. పురుషసూక్తము శ్రీసూక్తమును జపింపఁ, బావమాని జపింపఁదత్పరతమీఱ, నర్థిశతరుద్రియంబు పంచాక్షరంబు, ప్రణవమంత్రంబు జపియింపఁబ్రతిదినంబు." కాశీ. 3, ఆ. 82.

ప్రణహితము. సం. విణ. (రూ-ప్రణిహితము) 1. పొందఁబడినది: చూ, సంసక్తము; 2. ఒప్పుకొనఁబడినది: చూ, స్వీకృతము. 1; 3. ఉంచేఁబడినది: చూ, వ్యూఢము. 2.

ప్రణాదము. సం. వి. అ. పుం. 1: చూ, పోటెట్టు; 2. గట్టిమోఁత: చూ, స్వరము. 2; 3. చెవుడు: చూ, బాధిర్యము.

ప్రణామము. సం. వి. అ. పుం: చూ, ప్రణతి. 2.

ప్రణాళము. సం. వి. అ. పుం. రూ- ప్రనాళము: చూ, రూ- ప్రణాళి.

ప్రణాళి. సం. వి. ఈ. స్త్రీ. కాలువ (లేక) తూము, నీళ్లుపోవుటకు భూమిలో త్రవ్విన త్రోవి (అనికొందఱు): చూ, వాహసము. 2.

ప్రణాళిక. సం. వి. ఆ. స్త్రీ. 1.—పై.—: వా. 2. క్రమము, ఏర్పాటు, పద్ధతి.

ప్రణిధి. సం. వి. ఇ. పుం. 1. వేగువాఁడు: చూ, సందేశహరుఁడు; 2. ప్రార్థన: చూ, స్తోత్రము. [హణము.

ప్రణిపత్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పాదగ్ర

ప్రణిపాతము. సం. వి. అ. పుం.—పై.—

ప్రణిహితము. సం. విణ: చూ, రూ- ప్రణిహితము. [చూ, పాత్రము. 6.

ప్రణీత. సం. వి. ఆ. స్త్రీ. యజ్ఞపాత్రము:

ప్రణీతము. సం. వి. అ. పుం. 1. మంత్రముచేత సంస్కరింపఁబడిన అగ్ని: చూ, వహ్ని. 1; విణ. 2. చేయఁబడినది: ఆహితము, ఉద్ధృతము, కృతము: చూ, వ్యాపారము. 1; 3. చొప్పింపఁబడినది; 4. త్రోయఁబడినది, నికృతము, పొల్లు: చూ, విద్ధము. 2; 5. నీళ్లుపోసి వండఁబడినది. [చూ, స్తుతము.

ప్రణుతము. సం. విణ. మిక్కిలిపొగడఁబడినది:

ప్రణుతి. సం. వి. ఈ. స్త్రీ. మిక్కిలిపొగడిక: చూ, స్తోత్రము. [చూ, స్తుతించు.

ప్రణుతించు. సం. స. క్రి: మిక్కిలిపొగడు:

ప్రణేయము. సం. విణ: చూ, వశ్యము.

ప్రణేయుఁడు. సం. విణ: చూ, వశ్యుఁడు.

ప్రతతి. సం. వి. ఇ. స్త్రీ. (రూ- పతతి- ప్రతిత- ప్రతతి) 1. లత*: చూ, వృక్షము; 2: చూ, విరివి. 2.

ప్రతనము. సం. విణ: చూ, పురాతనము.

ప్రతప్తము. వా. విణ. కాఁచేఁబడినది: చూ, శారిణ. 2.

ప్రతలము. సం. వి. అ. న. 1. ఒకపాతాళము: చూ, లోకము. 1; పుం. 2: చూ, పాణి. 1.

ప్రతలాల్పభాండము. సం. వి. అ. న: చూ, పాత్రము. 6-అ.

ప్రతాపము. సం. వి. అ. పుం. 1: చూ, ప్రభావము. 1; 2. వాఁడిమి: చూ, వేఁడిమి. 3; అం. 3: చూ, వేళావళ్యుపాంగములు.

ప్రతాపరుద్రీయము. అం. (విద్యానాథుఁడువ్రాసెను): చూ, కావ్య నాటకములు.

ప్రతాపవంతుఁడు. సం. విణ: దండి.

ప్రతాపవరాటి. అం: చూ, వరాట్యుపాంగములు (అంగము. 9).

ప్రతాపశేఖరము. అం: చూ, జన్యతాళములు.

ప్రతాపసము. సం. వి. అ. పుం. తెల్లజిల్లేడు*: చూ, వికీరణము.

ప్రతాపించు. సం. అ. క్రి. ప్రతాపముచూపు.

ప్రతారకుఁడు. సం. విణ: చూ, వంచకుఁడు. 1.

ప్రతారణము. సం. వి. అ. న: చూ, వంచన.

ప్రతారించు. సం. స. క్రి: చూ, వంచించు.

ప్రతారితుఁడు. సం. విణ. మోసపుచ్చఁబడినవాఁడు: చూ, వంచకుఁడు.

ప్రతి. సం. అవ్య. 1. తుల్యము: చూ, సమానము. 2; 2. ప్రతికి ప్రతి: ఆదర్శము, ప్రతిబింబము. (తె).- నకలు, కాపి, ఫొటో; 3. మారు. జై. 8, ఆ. 107: చూ, సమానము. 2; వా. 4. ఒకగ్రంథము "అనేకప్రతులు చదివితిని"; బ. 5. గ్రంథములసంఖ్య: వా అవ్య. 6. వ్యతిరేకమును తెలుపును. "యతి అనిన ప్రతియనును"; 7. (విరామములేకుండఁగ) ఒక్కొకటివంతున అను దానిని తెలుపును. "ప్రతిశబ్దము, ప్రతి విషయము, ప్రతి మనిషి, ప్రతి దినము" మొ; ఉప. 8. ౧. ప్రతికారము=ఇచట 'ప్రతి'

అనునది ధాత్వర్థమును ఒదులుచేయుట అను నర్థముగా మార్చినది; ౭. ప్రతికూలము=ఇచేట కూలశబ్దముతో సమసించి వ్యతిరేకమైన అనునర్థము నిచ్చుచున్నది; ౮. ప్రతిఘటనము=ఇచేట ధాత్వర్థమును మాఱొడ్డుట అను నర్థమునకు మార్చినది; ౯. ప్రతిజ్ఞ=ఇచేట ధాత్వర్థమును 'ప్రతిన' యను నర్థము కల దానినిగా మార్చినది; ౧౦. ప్రతిదానము=ఇచేట తిరిగి అనునర్థముకలది); ఆం. 4: చూ, ఋత్విజులు. [భూషణము. 2.

ప్రతికర్మము. సం. వి. న్. న. కైసేఁత: చూ,

ప్రతికారము. సం. వి. అ. పుం: ప్రతిక్రియ, ప్రతివిధానము. (తె)—మాఱుచేఁత-మాఱుసేఁత. (చూ, ప్రతి. 8).

ప్రతికూలమగు. మి. అ. క్రి: చూ, ఎదురుచు. 1.

ప్రతికూలము. సం. విణ. అనుకూలముకానిది: చూ, సవ్యము. 3. (చూ, ప్రతి. 8.)

ప్రతికృతము. సం. విణ. మాఱుచేయఁబడినది.

ప్రతికృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రతిమ: చూ, హరిణి. 3; 2: మాఱురూపు; 3: చూ, ప్రతికారము. [వ్యాఘుఁడు. 2.

ప్రతికృష్టుఁడు. సం. విణ. అడిబండ: చూ,

ప్రతిక్రియ. సం. వి. ఆ. స్త్రీ 1: ఉపక్రమము, చికిత్స, ప్రక్రమము, ప్రతీకారము; 2: చూ, మందు. 1. [సెకను సెకను.

ప్రతిక్షణము. సం. క్రి. విణ. అనుక్షణము: చూ,

ప్రతిక్షిప్తుఁడు. సం. విణ. 1: చూ, ప్రతికృష్టుఁడు; 2. అడ్డగింపఁబడినవాఁడు; 3. పంపఁబడినవాఁడు. [ట: చూ, సంభావన. 3.

ప్రతిఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిచెప్పు

ప్రతిగృహీత. సం. విణ. దానము పుచ్చుకొనువాఁడు: చూ, స్వీకృతుఁడు. (గ్రహీత)

ప్రతిగృహీతుఁడు. సం. విణ. దానము పుచ్చుకొన్నవాఁడు: చూ, స్వీకృతుఁడు.

ప్రతిగ్రహము. సం. వి. అ. పుం. 1. పట్టు, పుచ్చుకొనుట చూ, స్వీకారము. 2; 2. దానపరిగ్రహము; 3. సేనకు వెనుకటిబలము (ఏకాదశాహౌహిణి యందలి సైన్యము గాక వెంబడి కొంచెముబలము చేపట్టినచ్చో ఆసైన్యము వెనుక నిల్చియుండునట్టి ప్రత్యేకమైన మూఁక); 4. తమ్మపడిగము: చూ, పాత్రము. 6; 5. గ్రహదేవము; ఆం. 6: చూ, కర్మములు. 3; 7: చూ, సుదమతమున ప్రత్యాహారములు. (తకారాది అనుబంధములో చూడుము); 8: చూ, శుక్రమతమున ప్రత్యాహారములు.

ప్రతిగ్రహించు. సం. స. క్రి. దానముపుచ్చుకొను. [గ్రహము. 4.

ప్రతిగ్రాహము. సం. వి. అ. పుం: చూ, ప్రతి

ప్రతిగ్రాహ్యము. సం. విణ. పుచ్చుకొనఁదగినది, గ్రాహ్యము: చూ, స్వీకృతము. 2.

ప్రతిఘటనము. సం. వి. అ. న. ఒడ్డారము. (చూ, ప్రతి. 8): చూ, మాఱొడ్డు. 1.

ప్రతిఘటించు. సం. అ. క్రి. మాఱొడ్డు: చూ, వక్కాణించు.

ప్రతిఘము. సం. వి. అ. పుం. 1: చూ, రోషము; 2: చూ, మాఱుదెబ్బ; 3. పగతీర్చుకొనుట; 4. మూర్ఛ: చూ, రోగము. 1.

ప్రతిఘాతనము. సం. వి. అ. న. చంపుట: చూ, హింస. 1. [కొనువాఁడు.

ప్రతిఘాతి. సం. విణ. (న్. ఈ. న్.) పగతీర్చు

ప్రతిచ్ఛాయ. సం. వి. ఆ. స్త్రీ: చూ, ప్రతికృతి. 1-2-3.

ప్రతిజాగరము. సం. వి. అ. పుం: చూ, హెచ్చరిక. (కాచుట అని కొందఱు)

ప్రతిజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1.=పంతము: చూ, స్పర్ధ. 4; 2: చూ, సమ్మతము. 1.

ప్రతిజ్ఞాతము. సం. విణ: చూ, స్వీకృతము. 1.

ప్రతిజ్ఞాతవ్యము. సం. విణ. 1. అంగీకరింపఁదగి

నది: ప్రతిజ్ఞేయము; 2. ప్రతిజ్ఞచేయఁబడి
నది: ప్రతిజ్ఞేయము.
ప్రతిజ్ఞానము. సం. వి. అ. న: చూ, ప్రతిజ్ఞ. 2.
ప్రతిజ్ఞేయము. సం. విణ: చూ, ప్రతిజ్ఞాతవ్యము.
ప్రతితాళము. అం: చూ, జన్యతాళములు.
ప్రతిదానము. సం. వి. అ. న. 1. వస్తుప్రతిమాఱుపు: చూ, వినిమయము; 2 దాఁపరిచ్చిన దానిని మరల నిచ్చుట (చూ. ప్రతి. 8.)
ప్రతిదారణము. సం. వి. అ. న: చూ, యుద్ధము.
ప్రతిదినము. సం. వి. అ. న. (పాండు. 2, అ. 118): అనుదినము, ప్రత్యహము, దినదినము (తె)—నాఁడునాఁడు- నానాఁడు (చూ, రోజు) [డు
ప్రతిదివ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁ
ప్రతిధ్వని. సం. వి. ఇ. పుం: చూ, ప్రతిధ్వానము. [చూ, శబ్దించే
ప్రతిధ్వనించే. సం. అ. క్రి. మాఱుమ్రోయు:
ప్రతిధ్వానము. సం. వి. అ. పుం. మాఱుమ్రోఁత: చూ, స్వనము. 2.
ప్రతిన. వై. వి.=ప్రతిజ్ఞా: చూ, ప్రతిజ్ఞ. 1.
ప్రతినిధి. సం. వి. ఇ. పుం. 1: చూ, ప్రతికృతి. 1; 2: చూ, మాఱు. 1; వా. విణ. 3. ఒకనికి బదులుగా వచ్చినవాఁడు.
ప్రతినిక్షిప్తము. సం. విణ. పట్టుపట్టఁబడినది.
ప్రతినివేశము. సం. వి. అ. పుం. అక్కఱ, పట్టు: చూ, స్పర్ధ. 4.
ప్రతిపక్షుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శత్రువు. 1; 2: చూ, ప్రతివాది.
ప్రతిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, సన్మానము; 2: చూ, ప్రాల్లేఖము. 2; 3: చూ, సామర్థ్యము. 1; 4: చూ, సాహసము. 1; 5. ప్రాప్తి: చూ, లాభము. 1; 6. పదప్రాప్తి: చూ, లాభము. 1.
ప్రతిపత్తు. సం. వి. ద్. స్త్రీ. 1.=పాడ్యమి: చూ, పాడివాసరము; 2: చూ, ప్రాల్లేఖము. 2.
ప్రతిపదార్థము. సం. వి. అ. పుం. 1: ఖండాన్వయము, దండాన్వయము; వా. 2. ప్రతిశబ్దముయొక్క అర్థము.
ప్రతిపన్నము. సం. విణ. 1: చూ, స్వీకృతము. 1; 2: చూ, వ్యక్తము. 2
ప్రతిపాదకము. సం. విణ. 1. ఇచ్చేనది; 2. కలిగించేనది. ఆపాదకము, ఆవహము, ఉత్పాదకము, ఉపపాదకము (చూ, సంభూతము); 3. తెలుపునది: చూ, వ్యక్తము. 2; 4. నిరూపించేనది.
ప్రతిపాదనము. సం. వి. అ. న. 1. ఇచ్చుట: చూ, స్పర్శము. 3; 2. కలిగించుట: చూ, సంభవము. 1; 3. తెలుపుట (చెప్పుట): చూ, ప్రస్తావము. 2; 4. నిరూపించుట.
ప్రతిపాదించే. సం. స. క్రి. 1. కలిగించే: చూ, సృజించే; 2. తెలియచెప్పు: చూ, స్పష్టీకరించే; 3: నిరూపించే, నిర్ధరించే.
ప్రతిపాదితము. సం. విణ. ప్రతిపాదింపఁబడినది.
ప్రతిపాద్యము. సం. విణ. ప్రతిపాదింపఁదగినది.
ప్రతిపాలకుఁడు. సం. విణ: చూ, సంరక్షకుఁడు.
ప్రతిపాలనము. సం. వి. అ. న: చూ, సంరక్షణము.
ప్రతిపాలించే. సం. స. క్రి: చూ, సంరక్షించే.
ప్రతిప్రస్థాతుఁడు. సం. వి. అ. పుం: చూ, ఋత్విజుఁడు. [బింబము. 1.
ప్రతిఫలనము. సం. వి. అ. న. చూ, ప్రతి
ప్రతిఫలించే. సం. అ. క్రి. మాఱురూపము తోఁచే: ప్రతిబింబించే. [వికారము. 1.
ప్రతిఫలితము. సం. విణ. ప్రతిఫలించినది: చూ,
ప్రతిబంధకము. సం. విణ. అడ్డగించేనది, ప్రతిరోధకము: చూ, రుద్ధము. 1.
ప్రతిబంధము. సం. వి. అ. పుం. అడ్డగింత: చూ, సంరోధము. [సంరోధించే
ప్రతిబంధించే. సం. స. క్రి. అడ్డగించే: చూ,

ప్రతిబద్ధుఁడు. సం. విణ. 1. అడ్డగింపఁబడిన వాఁడు; 2. ప్రతిహతుఁడు; 3. మనసు చెడిన వాఁడు: చూ, హతుఁడు. 3.

ప్రతిబింబము. సం. వి. అ.న. 1. ప్రతిఫలనము: చూ, వికారము. 1; 2. ప్రతిమ: చూ, ప్రతికృతి.1;వా.3.ప్రతికిప్రతి:చూ, ప్రతి.2

ప్రతిబింబించు. సం. అ. క్రి: చూ, ప్రతిఫలించు

ప్రతిబింబితము. సం. విణ: చూ, ప్రతిఫలితము.

ప్రతిభ. సం. వి. ఆ. స్త్రీ. అప్పటప్పటికి వికసించెడు బుద్ధి: చూ, ప్రజ్ఞ. 2.

ప్రతిభటుఁడు. సం. వి.అ. పుం:చూ, శత్రువు.1

ప్రతిభయము. సం. వి. అ. న. 1 భయానకరసము: చూ, రసములు; విణ. 2 భయానకరసముగలది: చూ, రసములు.

ప్రతిభావిశేషశాలిత్వము. అం:చూ,సుగుణములు.

ప్రతిభువు. సం. వి. ఊ. పుం. పూఁటకాఁపు: చూ, లగ్నకుఁడు. 1.

ప్రతిభూత్వము. సం. వి. అ. న:చూ, పూఁట.4.

ప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ. 1.=పతిమ: చూ, ప్రతికృతి. 1; 2. ఏనుఁగువాహిత్థము క్రింది కొమ్ములనడిమిచోటు, ప్రతిమానము: చూ, హస్తి; 3. తడగట్టెడిఒడ్డిక: ప్రతిమానము. (తె).—ఒడ్డిక.

ప్రతిమర్థము. అం: చూ, జన్యతాళములు.

ప్రతిమానము. సం. వి. అ. న: చూ, ప్రతిమ

ప్రతిమార్గకము. సం వి. అ. పుం: ఉపస్రింగము, త్రింగ-త్రింగము, ప్రతిమార్గపురము.

ప్రతిమార్గపురము. సం. వి. అ. పుం.—పై—.

ప్రతిమాల. సం. వి.ఆ.స్త్రీ. అంతాదిగ్రంథము: చూ, సంపుటము. 3.

ప్రతిముక్తము. సం. విణ. 1. కట్టఁబడినది (వస్త్రము): చూ, వస్త్రము; 2. తొడుగఁబడినది (కవచము): చూ, వారవారణము.

ప్రతిముఖసంధి. అం.(ప్రతిముఖము)ఒక నాటకసంధి, యత్నబిందువులచే ప్రతిముఖసంధి: చూ, సంధులు.

ప్రతిమోక్షము. సం: చూ, దానపంచకము. (దానపంచకమునందలి పదములలోనిఅతిమోక్షమును ప్రతిమోక్షమని చేయుపుడు)

ప్రతియత్నము. సం. వి. అ. పుం. 1. ఇచ్ఛ: చూ, వాంఛ; 2. అనుకూల్యము: చూ, స్నేహము. 1;3: చూ,ప్రతీకారము. 1;4: చూ, సంస్కారము. 6

ప్రతియాతన. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ,ప్రతికృతి. 1; 2. తుల్యయాతన. [విరోధము. 1.

ప్రతియోగము. సం. వి. అ. పుం. పగ: చూ,

ప్రతియోగి. సం. విణ. (న్. ఈ. న్): చూ, ప్రతిపక్షుఁడు. 1. [ము. 1.

ప్రతిరోధకము. సం. విణ: చూ, ప్రతిబంధక

ప్రతిరోధము. సం. వి. అ. పుం. 1.ఎదిరించుట: చూ, లూటీ 4; 2. దొంగతనము: చూ, హరణము. 1.

ప్రతిరోధించు. సం.స.క్రి: చూ, ప్రతిబంధించు.

ప్రతిరోధి. సం. వి. న్. పుం. 1. ఎదిరించువాఁడు: చూ, ప్రతిపక్షుఁడు. 1—2; 3.దొంగ: చూ, హారకుఁడు. 1. [ముకలది.

ప్రతిలోమము. సం. విణ. అవరోహణ క్రమ

ప్రతివచనము. సం. వి. అ. న: చూ, ప్రతివాక్యము. [పరివసథము.

ప్రతివసథము. సం. వి. అ. పుం: చూ, రూ-

ప్రతివసించు. సం. అ. క్రి. ఉండు: చూ, వసించు.

ప్రతివస్తూపమ. అం: చూ, అలంకారము. 3. (ఉపమానోపమేయ వాక్య సమత్వము. "ఉదా.—చాపమున శూరుఁడుదగు. తాపమున సూరుఁడు దగు.")

ప్రతివాక్యము. సం. వి. అ. న. మాఱుమాట: చూ, సమాధానము. 4.

**ప్రతివాది.** సం. విశే. (గ్రా. ఈ. న్) వాదికి ప్రతిపక్షము వాఁడు: చూ, శత్రువు. 1.

**ప్రతివాదించు.** సం. అ. క్రి. వాదికి ప్రతిపక్షముగా మాటాడు. [గులనుండువాఁడు.

**ప్రతివాసి.** సం. విశే.(గ్రా. ఈ. న్.) ఇరుగుపొరు

**ప్రతివిధానము.** సం.వి.అ.న: చూ, ప్రతీకారము.

**ప్రతివిరోధి.** సం. వి. ఇ. పుం: ప్రతిరోధి. 2

**ప్రతివిష.** సం. వి. ఆ. స్త్రీ.(విషమునకువిరోధి) అతివస*: చూ, విష.

**ప్రతివేశము.** సం. వి. అ. పుం. ఇరుగుపొరుగు ఇల్లు: చూ, సదనము. 1.

**ప్రతిశాసనము.** సం. వి. అ.న.పిలిచిపనిపంచుట.

**ప్రతిక్ష్ణకము.** సం. వి. అ. న. కుదుప: చూ, వాంతికము. (1) [చూ, రొంప.

**ప్రతిశ్యాయము.** సం. వి. అ. పుం.=పడిసెము:

**ప్రతిశ్రయము.** సం. వి. అ.పుం. 1.=పడిసెము: చూ, రొంప; 2. ఇల్లు: చూ, సదనము. 1; 3. ప్రాపు: చూ, సన్నిధానము. 2; 4. కొలువుకూటము: చూ, సభ. 2; 5.సత్త్రమువు: చూ, సదనము. 1.

**ప్రతిశ్రవము.** సం. వి. అ. పుం: చూ, ప్రతిజ్ఞ.2.

**ప్రతిశ్రాయము.** సం. వి. అ. పుం.=పడిసెము. చూ, రొంప. [నము.

**ప్రతిశ్రుతి.** సం. వి. ఇ. స్త్రీ: చూ, ప్రతిధ్వా

**ప్రతిషిద్ధము.** సం. విశే. నిషేధింపఁబడ్డది: నిషిద్ధము, బహిష్కృతము.

**ప్రతిషేధకుఁడు.** సం. విశే. నిషేధించువాఁడు.

**ప్రతిషేధము.** సం. వి. అ. పుం. 1: చూ, ప్రతిబంధము; అం. 2: చూ, అలంకారము. 3. (ముందుచేసినపని యొగతాళి యన్నట్లు దానికి వ్యతిరిక్తముగఁజెప్పు ప్రాశ్నవాక్యము. "ఉ.- ఓయీకృష్ణ! జలక్రీడలుగాదు వాఁడిగల బాణయుద్ధమునుమీ.")

**ప్రతిషేధించు.** సం. స. క్రి: చూ, ప్రతిబంధించు.

**ప్రతిష్టంభము.** సం. వి. అ. పుం: చూ, ప్రతిబంధము. 1. [రుద్ధము. 1.

**ప్రతిష్టబ్ధము.** సం. విశే. అడ్డగింపఁబడినది: చూ,

**ప్రతిష్ఠ.** సం. వి. ఆ. స్త్రీ. 1. గౌరవము: చూ, సన్మానము; 2. చోటు: చూ, స్థానము. 1; 3. శాశ్వతముగ నిలుపుట; 4. నేల: చూ, భూమి. 1; 5: చూ, ఛందస్సులు; 6. కీర్తి: చూ, సమాఖ్య. 1.

**ప్రతిష్ఠము.** అం: చూ, దండవ్యూహములు.

**ప్రతిష్ఠించు.** సం. స. క్రి. శాశ్వతముగనిలుపు.

**ప్రతిష్ఠితము.** సం. విశే. శాశ్వతముగనిలుపఁబడినది: చూ, శాశ్వతము.

**ప్రతిసరము.** సం. వి. అ. పుం, న. 1. ఏనుఁగు కుంభముల క్రిందిచోటు: చూ, హస్తి; 2. చేతఁగట్టుకొనుతోరము,కంకణము: చూ, ప్రతిసూత్రము; 3: చూ, భూషణము. 2; పుం. 4. కడియము: చూ, భూషణము. 2; 5. పూదండ: చూ, భూషణము. 2; 6. ఒకానొకమంత్రము: చూ, మంత్రము. 1; 7. సేనవెనుకటి దిక్కు: చూ, సేన. 1; 8.వ్రణశుద్ధి: చూ, పూరము.3; విశే.9: చూ, నియోక్తవ్యము.

**ప్రతిసర్గము.** అం: చూ, పురాణము. 6.

**ప్రతిసీర.** సం. వి. ఆ. స్త్రీ: కటము, కాండపటము, యవనిక.(తె)— చాఁప, డమాను, తెరచాఁప (చూ,వస్త్రము.) [స్పర్థ. 1.

**ప్రతిస్పర్థ.** సం. వి. ఆ. స్త్రీ. పోటి: చూ,

**ప్రతిస్పర్థించు.** సం. అ. క్రి. పోటీచేయు. కాశీ. 2, ఆ. 98: చూ, స్పర్థించు.

**ప్రతిహతి.** సం. వి. ఇ.స్త్రీ: చూ, ప్రతిబంధము

**ప్రతిహతుఁడు.** సం. విశే: చూ, ప్రతిబద్ధుఁడు

**ప్రతిహర్తుఁడు.** అం: చూ, ఋత్విజుఁడు.

**ప్రతిహారకుఁడు.** సం. వి. అ. పుం. (రూ- ప్రతిహారికుఁడు - ప్రాతిహారకుఁడు.) గారడివిద్య

యందు నేర్పరియైనవాఁడు: చూ, వ్యాక్గ్రాహి.

ప్రతిహారతరము. అం: చూ, శస్త్రములు.

ప్రతిహారి. సం. వి. ఇ. పుం.=పడిహారి: చూ, ప్రతిహారుఁడు. 1-2.

ప్రతిహారుఁడు. సం. వి. అ. పుం.=పడిహారి. 1. కటికి: చూ, వేత్రహస్తుఁడు; 2: ఉపస్థితుఁడు, కక్షావేక్షకుఁడు, క్షత్త, గవ్వాలుఁడు, దండి, దౌవారికుఁడు, ద్వారపాలకుఁడు, ద్వాస్థితుఁడు, ద్వాస్థుఁడు, ప్రతిహారి-ప్రతీహారుఁడు. (తె).-గొల్ల, పడిహారి-పడిహారుఁడు, పణిహారి-పణిహారుఁడు; తత్స్త్రీ.—ద్వారపాలకురాలునకు.— ప్రతీహారి.

ప్రతిహాసము. సం. వి. అ. పుం. గన్నేరు: చూ, హయమారకము.

ప్రతీకము. సం. వి. అ. పుం. 1. అవయవము: చూ, విషయము. 3; విణ. 2: చూ, ప్రతికూలము; 3. అనుకూలము: చూ, స్నేహము. 1.

ప్రతీకారము. సం. వి. అ. పుం. 1: చూ, వైరశుద్ధి; 2. చికిత్స: చూ, ప్రతిక్రియ. 1.

ప్రతీకాశము. సం. విణ. (ఉత్తరపదము) తుల్యము: చూ, సమానము. 2. (చూ, ఉపమ. 409 వ పుటట.)

ప్రతీక్షణము. సం. వి. అ. న. (ప్రత్యాశతో) ఎదురు చూచుట: చూ, వీక్షణము.

ప్రతీక్షించు. సం. అ. క్రి (ప్రత్యాశతో) ఎదురుచూచు: చూ, వీక్షించు

ప్రతీక్ష్యుఁడు. సం. విణ: చూ, పూజ్యుఁడు. 3.

ప్రతీచి. సం. వి. ఈ. స్త్రీ. పడమర: చూ, హరిత్తు. 1.

ప్రతీచీనము. సం. విణ. పశ్చిమదిక్కునందు [పుట్టినది.

ప్రతీతము. సం. విణ. 1. ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 2. ఎఱుఁగఁబడినది, కలితము, ఉచితము: చూ, వ్యక్తము. 2; 3. ఆదరింపఁబడినది: ఆదృతము, దృతము; 4. సంతోషముపొందినది: చూ, ముదితము. 2.

ప్రతీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రసిద్ధి: చూ, సంభావన. 3; 2. ఎఱుక: చూ, సంస్తవము; 3. ఆదరము: చూ, సన్మానము; 4: చూ, సంతోషము.

ప్రతీతుఁడు. సం. విణ: చూ, విశ్రుతుఁడు.

ప్రతీపదర్శిని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుది: చూ, స్త్రీ.

ప్రతీపము. అం. 1: చూ, అలంకారము. 3. (ఉపమానమున నుపమేయత్వము కల్పించుట. "ఉదా.—నీకన్నులకు సమముతమ్మి."); విణ. 2: చూ, ప్రతికూలము.

ప్రతీపుఁడు. సం. వి. అ. పుం. 1. పగతుఁడు: చూ, శత్రువు. 1; 2. చంద్రవంశజుఁడైన ఒకానొక రాజు: చూ, రాజు. 1.

ప్రతీరము. సం. వి. అ. న. (నద్యాది) తీరము: చూ, రోధస్సు.

ప్రతీవాపము. సం. వి. అ. పుం. 1. జనోపద్రవము: చూ, విపత్తు; 2. నిక్షేపించుట; 3. రాలిన లోహపుపొడిని కాఁచి చొరఁగొట్టుట.

ప్రతీహారము. సం. వి. అ. పుం. 1. ద్వారము: చూ, వాకిలి; 2. పూర్వము నేను వీనికి మేలుచేసితిని గాన నిప్పుడు వీఁడు నాకు మేలుచేయునని యెంచి చేయునట్టి సంధి: చూ, సంధి. 1.

ప్రతీహారి. సం. వి. ఈ. స్త్రీ. 1. ద్వారపాలకురాలు: చూ, ప్రతిహారుఁడు. 2; న్. పుం. 2. ద్వారపాలకుఁడు: చూ, ప్రతిహారుఁడు. 2.

ప్రతీహారుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-ప్రతిహారుఁడు.

ప్రతున్నము. సం. విణ. మిక్కిలివ్యధపెట్టఁబడి [నది: చూ, వేధితము. 2.

ప్రతోదము. సం. వి. అ. పుం: చూ, సిల్లు.

ప్రతోదకము. అం: చూ, పంచప్రాణాహుతులు.
ప్రతోళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. పెద్దవీధి: చూ, మార్గము. 1.
ప్రత్తి. దే. వి.=పత్తి. (జెక్కమని గ. ద)విత్తుల తోనుండుదూది. (దీని భేదములు - ఎఱ్ఱప్రత్తి, జెమప్రత్తి, పుల్లప్రత్తి, పెండిప్రత్తి మొ): చూ, కపురాంతి. 3. [ప్రాంత.4.
ప్రత్నము. సం. విణ. పూ-పురాతనము: చూ,
ప్రత్యంగము. అం: చూ, జన్మతాళములు.
ప్రత్యంతపర్వతము. సం. వి. అ. పుం. పెద్దకొండ చేరువనుండు చిన్నకొండ: చూ, హిమాలయము (పర్వతము)
ప్రత్యక్శ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఎలుకచెవి*: చూ, స్ఫోటకోపఘ్న; 2. దంతి*: చూ, విశల్య. 4. [చూ, శైఖరికము.
ప్రత్యక్పర్ణి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరేణు*:
ప్రత్యక్పుష్పి. సం. వి. ఈ. స్త్రీ.—పై—
ప్రత్యక్షమగు.మి.స.క్రి: చూ, సాక్షాత్కరించు.
ప్రత్యక్షము. సం. వి. అ. పుం.=పత్తెచ్చెము. 1: చూ, స్పష్టము; అం. 2: చూ, ప్రత్యక్షాది ప్రమాణములు; 3: చూ, నసవద లంకారములు.
ప్రత్యక్షవాది. సం. వి. న్. పుం. జైనుఁడు: చూ, బుద్ధుఁడు.
ప్రత్యక్షాదిప్రమాణములు. అం. ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము. (ఇందు మొదటినుండి నాలుగు తార్కికుల మతమునందు, ఆఱు వేదాంతుల మతమునందు, ఎనిమిది పౌరాణికుల మతమునందుని క్రమముగా నెఱుంగునది.)
ప్రత్యగ్రము. సం. విణ. 1. నూతనము: చూ, హొస; 2: చూ, పరిశుద్ధము.
ప్రత్యనీకము. అం: చూ, అలంకారము. 3. (బలవంతుఁడగు శత్రువు నేమి సేయఁజాలక యత నిపక్షమువారిని బాధించుట. "ఉదా.— తమ్ముం గెల్చిన మోముల్కు లంకాకియున్న చెవులపై సెగ్గ నుత్పలములు.") [వు. 1.
ప్రత్యనీకుఁడు. సం. వి. అ. పుం: చూ, శత్రు
ప్రత్యయము. సం. వి. అ. పుం. 1. సుప్తిఙాది; 2: చూ, విశ్వాసము; 3: చూ, ప్రసిద్ధి. 1; 4. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 5. నడవడి: చూ, వర్తనము. 1; 6: చూ, శపథము; 7. అవకాశము:చూ,సంధి. 6; 8: చూ, వశము 1; 9: చూ, హేతువు. 1.
ప్రత్యయితుఁడు. సం. విణ. ఆప్తుఁడు: చూ, స్నేహితుఁడు. [2: చూ, ప్రతివాది.
ప్రత్యర్థి. సం. వి. న్. పుం. 1:చూ,శత్రువు.1;
ప్రత్యవసాయము. సం. వి. అ. న. కుడుపు: చూ, పాపాటు. [చూ, భుక్తము. 1.
ప్రత్యవసితము. సం. విణ. కుడువఁబడినది:
ప్రత్యవాయము సం. వి. అ. పుం. పాపము: చూ, వృజినము. 1; 2. దురదృష్టము. (చూ, అదృష్టము. 1.)
ప్రత్యహము. సం. అవ్య: చూ, వాసరము.
ప్రత్యాకారము. సం. వి. అ. పుం. ఖడ్గాదుల యొఱ: చూ, వస్త్రము.
ప్రత్యాఖ్యాతము. సం. విణ. కూడదని నిరాకరింపఁబడినది: చూ, ప్రత్యాదిష్టము.
ప్రత్యాదిష్టము. సం. విణ. నిరాకరింపఁబడినది: నిరస్తము, నిరాకృతము, పరాస్తము, ప్రతిషిద్ధము, ప్రత్యాఖ్యాతము, ప్రత్యాదేశము.
ప్రత్యాదేశము. సం. వి. అ. పుం: చూ, ప్రత్యాఖ్యాతము.
ప్రత్యాబ్దికము. సం. వి. అ. న. ప్రతిసంవత్సరము చేసెడు శ్రాద్ధము: చూ, శ్రాద్ధము. 1.
ప్రత్యామ్నాయము. పా: చూ, కృచ్ఛ్రము. 6.
ప్రత్యాలీఢము. సం. వి. అ. న. 1. విలుకాఁడు ఎడమకాలు ముందటికిచాఁచినిలుచుట: చూ,

స్థానము. 4; అం. 2: చూ, గతివిశేషములు; 3: చూ, పుంస్థానకములు. [వాంఛ.

ప్రత్యాశ. సం. వి. ఆ. స్త్రీ. ఆడియాస: చూ,

ప్రత్యాసత్తి. సం. వి. ఇ. స్త్రీ. చేరిక, సంగతి: చూ, సంయోగము.

ప్రత్యాసన్నము. సం. విణ. చేరికయైనది. పొత్తు: చూ, సంగతము. 5.

ప్రత్యాసారము. సం. వి. అ. పుం. వ్యూహము వెనుకనుండు మఱియొక వ్యూహము: చూ, వ్యూహభేదములు.

ప్రత్యాహారము. సం. వి. అ. పుం. 1. విషయములవలన నింద్రియముల మరలించుట: చూ, అంగము 9, యోగాంగములు; 2. (వ్యాకరణమున) వర్ణసంగ్రహము.

ప్రత్యుత్క్రమము. సం. వి. అ. పుం. ప్రయోగము, యుద్ధమునకొఱకైన భటుల యుద్యమము. (అనికొందఱు): చూ, సన్నాహము. 2.

ప్రత్యుత్తరము. సం. వి. అ. న. మాఱుత్తరము: చూ, సమాధానము. 4.

ప్రత్యుత్థానము. సం. వి. అ. న: అభ్యాగమము, అభ్యుత్థానము, ప్రత్యుద్గమము.

ప్రత్యుద్గతుఁడు. సం. విణ. ఎదురుకొనిలేచిన వాఁడు: చూ, శత్రువు. 1. [త్థానము.

ప్రత్యుద్గమము. సం. వి. అ. పుం: చూ, ప్రత్యు

ప్రత్యుద్గమించు. సం. అ. క్రి. ఎదుర్కొనిపోవు. కాశీ. 2, ఆ. 159: చూ, పక్కళించు.

ప్రత్యుషము. సం. వి. స్. న. రూ-ప్రత్యూషము: చూ, వేగుజాము.

ప్రత్యూషము. సం. వి. అ. పుం, న.—పై—

ప్రత్యూషుఁడు. సం. వి. అ. పుం: చూ, వసువులు.

ప్రత్యూహము. సం. వి. అ. పుం. చెఱుపు: చూ, విఘ్నము.

ప్రత్యేకబుద్ధుఁడు. సం. వి. అ. పుం. బుద్ధశిష్యుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

ప్రత్యేకము. సం. వి. అ. న: చూ, వేఱువేఱు.

ప్రత్యేకించు. సం. అ. క్రి: చూ, వేఱువేఱగు.

ప్రథ. సం. వి. ఆ. స్త్రీ. ప్రఖ్యాతి: చూ, సంభావన. 3.

ప్రథమచతుష్టయము. అం: చూ, క్రతుచతుష్టయము.

ప్రథమము. సం. విణ. 1. మొదటిది: చూ, మొదలు. 4; 2. ముఖ్యము: చూ, శ్రేష్ఠము; అం. 3: చూ, అసంహతవ్యూహములు.

ప్రథమావిభక్తి. అం. "డు-ము-వు-లు": చూ, విభక్తులు. [పెట్టఁబడినది.

ప్రథమాస్థితము. సం. విణ. ముందుగా ప్రవేశ

ప్రధానభైరవము. అం: చూ, తంత్రములు.

ప్రధానవాక్యము. పా. కర్తృ కర్మ క్రియలు మూఁడును గలసినది. తక్కిన పదము లంగములు.

ప్రధానవ్యూహములు. అం: చూ, వ్యూహములు.

ప్రథితి. సం. వి. ఇ. స్త్రీ: చూ, ప్రథ.

ప్రథితుఁడు. సం. విణ: చూ, ప్రతీతుఁడు.

ప్రథిమ. సం. వి. న్. పుం: చూ, విరివి. 2.

ప్రథిమము. సం. వి. అ. పుం.—పై—

ప్రదక్షిణము. సం. వి. అ. న. 1. ప్రదక్షిణించుట: చూ, సంవృతము; అం. 2: చూ, ఉపచారములు. 2.

ప్రదక్షిణించు. సం. స. క్రి: దేవతాదుల నుద్దేశించి కుడికి తిరిగివచ్చు: చూ, వలగొను.

ప్రదరము. సం. వి. అ. పుం. 1: చూ, బాణము. 1; 2: చూ, విదారణము. 1; 3: చూ, విఱుపు. 1; 4. ఆఁడుదానికి కలుగు రక్తస్రావరోగము: చూ, రోగము. 1. [డు.

ప్రదర్శకుఁడు. సం. విణ. విశదపఱచిచూపువాఁ

ప్రదర్శనము. సం. వి. అ. న. విశదపఱచి చూపుట: చూ, వీక్షణము.

ప్రదర్శితము. సం. విణ. 1. విశదపఱచిచూపఁబడినది: చూ, స్పష్టము; 2. చూడఁబడినది: చూ, వీక్షితము.

ప్రదానము. సం. వి. అ. న. గొప్పయీవి. "అన్నప్రదానము": చూ, స్పర్శము. 3.

ప్రదీపకము. సం. వి. అ. పుం. అంజనాద్రియందుఁబుట్టిన రక్తవర్ణముగల విషభేదము.

ప్రదీపము. సం. వి. అ. పుం. దీపము, దివ్వె చూ, రూ-దీపము. 1.

ప్రదేశనము. సం. వి. అ. న. కానుక: చూ, నూడిద. -దేశని.

ప్రదేశని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-ప్ర

ప్రదేశము. సం. వి. అ. పుం. 1. చోటు: చూ, స్థానము. 1; 2: చూ, దేశము; 3. రూ-ప్రాదేశము. బొటనవ్రేలు చూపుడువ్రేలు చాచిన కొలత: చూ, హస్తము; 4 రూ-ప్రాదేశము. చెత్తిలి: చూ, హస్తము.

ప్రదేశిని. సం. వి. ఈ. స్త్రీ. జెట్టవవ్రేలు: చూ, వేలు. 2.

ప్రదోషము. సం. వి. అ. పుం. 1. మునిమాపు: చూ, సంధ్యాకాలము; 2. మిక్కిలిదోషము: చూ, వృజినము. 1.

ప్రద్యుమ్నాయనమః. అం. (ప్రద్యుమ్నః=ప్రకర్షేణద్యోతయతి, స్వయంజ్యోతి రూపత్వాత్): చూ, ఓమ్. [ఘుఁడు.

ప్రద్యుమ్నుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మ

ప్రద్యోతనుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు. [ము: చూ, సంద్రావము.

ప్రద్రవము. సం. వి. అ. పుం. రూ-ప్రద్రావ

ప్రద్రావము. సం. వి. అ. పుం.—పై—

ప్రధనము. సం. వి. అ. న. 1: చూ, యుద్ధము; 2. చీల్చుట: చూ, విదారణము. 1.

ప్రధానము. సం. వి. అ. న. 1. పరమాత్మ: చూ, హంసుఁడు; 2: చూ, ప్రకృతి. 1; 3. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; ఏ. 4. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము; 5.=బయానా. ముందిచ్చెసొమ్ము: చూ, సత్యంకారము; వా. 6. వివాహోత్సవము వధువున కలంకారాదులనిచ్చి నిశ్చయించుకొనుట.

ప్రధాని. సం. వి. ఇ. పుం. కార్యసహాయుఁడు, మంత్రి: చూ, సచివుఁడు. 1.

ప్రధానుఁడు. సం. వి. అ. న. 1.—పై.—; 2. మధ్యమాధికారి; ఏ. 3. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. [యిచ్చుట.

ప్రధారణము. సం. వి. అ. న. ఫలమపేక్షించి

ప్రధావనము. సం. వి. అ. న: ధావనము, ద్రవము. (తె). -దవుడు, పరుగు-పరువు—పర్వు, పాఱుడు, పేరము-పేరెము; తద్వి.—అల్పధావనమునకు.—గునుక-గునుకు-గునుకుడు-గునుగుడు, గునుగుపరుగు; చేచ్చెనంతటి పరుగునకు.—(తె).—చౌపరువు; (చూ, సంచారము.) [వెళ్లు. 1.

ప్రధావించు. సం. అ. క్రి. పరుగెత్తు: చూ,

ప్రధి. సం. వి. ఇ. పుం: చూ, నేమి.

ప్రధితమః. అం: చూ, ప్రచారములు.

ప్రధ్వంసము. సం. వి. అ. పుం. చేటు: చూ, సంస్థ. 3. [వాహసము. 2.

ప్రనాళము. సం. వి. అ. న. నీళ్లతూము: చూ,

ప్రన్న. దే. విశ. మనోజ్ఞము: చూ, హృద్యము.

ప్రన్నఁదనము. వా. వి: చూ, సౌందర్యము.

ప్రన్నన. దే. వి. మనోజ్ఞత. (ఇది విశేషణమగుచో.—పాండు. 5, ఆ. 128; పాండు. 2, ఆ. 108.): చూ, ప్రన్న.

ప్రన్ననివాఁడు. వా. వి: చూ, సౌందర్యవంతుఁడు.

ప్రప. సం. వి. ఆ. స్త్రీ: చూ, పానీయశాలిక.

ప్రపంచము. సం. వి. అ. పుం. 1. భూలోకము: చూ, లోకము. 1; 2: చూ, సంసారము. 1; 3. శబ్దవిస్తరము: చూ, శబ్దము. 1; 4: చూ, విరివి. 2; 5. రచన: చూ, విన్యాసము. 2; 6: చూ, వ్యత్యయము; 7. మోసపుచ్చుట: చూ, వంచన.

-పరిపంచించు. సం. స. క్రి: చూ, విస్తరించు.
పరిపంచితము.సం. విణ.విస్తరింపఁజేయఁబడినది.
పరిపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. భక్తిపరులు చేయు శరణాగతి; వా. 2. గౌరవాదులు.
పరిపదము. సం. వి. అ. పుం. 1. మంగాలు: చూ, హజ్జ; 2. మోఁగాలు: చూ, హజ్జ.
-పరిపదములు. అం. (మోఁగాళ్లు) 1: చూ, లక్షణాంగములు (పురుషునికి-కూర్మోన్నతములై రక్తవర్ణములైన రాజీను; 2: చూ, స్త్రీలక్షణాంగములు) (స్త్రీకి.—తాఁబేటి వీఁపువలె నుండి మెత్తగనున్న భాగ్యవతియగు.)
-పరిపన్నుఁడు. సం. విణ. పరిపత్తిచేసినవాఁడు.
-పరిపాఠకము. పా. కొన్ని యనువాకములుగల వేదభాగము: చూ, వేదము.
-పరిపాతము. సం. వి. అ. పుం. 1. కొండచేటియ: చూ, పర్వతము. ౧౧; 2. పరికిపాటు: చూ, పరిమాల. [వర్తములు.
-పరిపానోత్తరపరిదేశావర్తి. అం: చూ, అసభా
-పరిపితామహి. సం. వి. ఈ. స్త్రీ. పరిపితామహునిభార్య: చూ, సవిత. 2.
-పరిపితామహుఁడు. సం. వి. అ. పుం. 1. ముత్తాత: చూ, సవిత. 2; 2. నలువ: చూ, బ్రహ్మ. 1. [పరిపున్నాటము.*.
-పరిపున్నటము. సం. వి. అ. పుం: చూ, రూ-
-పరిపున్నాటము. సం. వి. అ. పుం: రూ-పరిపున్నటము, ఉరణాక్షము, ఉరణాఖ్యము, ఊరణాక్షము, ఏడగజము, చక్రిమర్దకము, చక్రిమర్దనము, దద్రుఘ్నము, పద్మాటము. (తె).—తంటియము-తంటెము, తగిరిస-తగిరిస.(చూ,వృక్షము.)
-పరిఫుల్లము. వా. సం.విణ:చూ,రూ-ప్రఫుల్లము.
-పరిపౌండరీకము. సం. వి. అ. న. రూ-పుండర్యము-పౌండర్యము) పుండరీకమను గంధద్రవ్యము: చూ, రాజార్హము.

పరిప్రపౌత్రి. సం. వి. ఈ. స్త్రీ. ఇరుమనుమరాలు: చూ, మూన. 1.
పరిప్రపౌత్రుఁడు. సం. వి. అ. పుం. ముమ్మనుమఁడు: చూ, మూడుఁడు 1. -చూ, కులము. 4.
పరిప్లవ. తె. వి. ఉదక. అం, హా. ప్రి. 73:
పరిప్రపితామహుఁడు. సం. వి. అ. పుం. పరిపితామహుని తండ్రి: చూ, సవిత. 2
పరిఫుల్లము. సం. విణ. రూ-పరిపుల్లము. వికసించినది: చూ, సంఫుల్లము
పరిబంధకల్పన. సం. వి. అ. స్త్రీ: చూ, కథ 1.
పరిబంధప్రాగల్భ్యము. అం: చూ, గుణములు.
పరిబంధము సం.వి. అ. పుం.1: చూ,కావ్యము; 2. కట్టు: చూ, సంపుటము. 3; అం. 3: చూ, సంతానములు. [చూ, ఔరస్యము.
పరిబర్హము. సం. విణ. ముఖ్యము, మొదటిది:
పరిబర్హుఁడు. సం. విణ: చూ, శ్రేష్ఠుఁడు. 2.
పరిబలము. సం. వి. అ. పుం. 1. చిగురు: చూ, పల్లవము; విణ. 2. మిక్కిలి బలముకలది: చూ, యోగ్యము. 5.
పరిబలు. వై. అ. క్రి.=పరిబల. 1: చూ, సంపడించు. వై. 2, ఆ. 93; 2: చూ, వర్ధిల్లు. హరి. పూ. 6, ఆ. 79.
పరిబుద్ధము. సం. విణ: చూ, సంఫుల్లము.
పరిబుద్ధుఁడు. సం. విణ. 1: మేలుకొన్నవాఁడు; వా. 2: చూ, వాగ్రె.
పరిబోధనము. సం. వి. అ. న: అనుబోధము. (తె).—అత్తరు- అత్తరువు, తావినూనె; తద్వి.-చెందినీఅత్తరునకు:చూ,స్నేహము. 2.
పరిబోధము సం. వి. అ. పుం. 1. మిక్కిలి తెలివి:చూ,హృల్లేఖము. 2; 2:చూ, మేలుకోలు.
ప్రబోధాంజనము. అం: చూ, అంజనములు.
పరిబోధించు. సం. స. క్రి. 1. మిక్కిలి తెలుపు: చూ, బోధించు; 2: చూ, మేలుకొలుపు.
పరిబ్బ. దే. వి. రూ-పెరిబ్బ-పరిబ్బలి-పెరిబ్బలి*: చూ, సహాసద్వేధి. 2.

ప్రబ్బము. వై. వి.=పర్వ. రూ-పబ్బము: చూ, సంబరము. 3.

ప్రబ్బలి. దే. వి: చూ, రూ-ప్రబ్బ. శ.పసి. 6, ఆ. 84. [2, ఆ. 43.

ప్రబ్బికోలు. దే. వి. ప్రబ్బికొనుట. భార.సభా.

ప్రబ్బు. దే. వి. 1. నిండు. కాశీ, 5, ఆ. 163: చూ, నిగ్గింపు; స. క్రి. 2. నిండించు. భార. సభా. 2, ఆ. 49: చూ, నిగ్గించు; 3. కలయు. ఉ, రా. 5, ఆ. 203: చూ, సక్తమగు: అ. క్రి. 4: చూ, వ్యాపించు భో. 4, ఆ. 105; 5: చూ, వర్ధిల్లు; 6: చూ, సంపడించు. భాగ. 10, స్కం. పూ.352; 7: చూ, వర్తించు. భాగ. 10, స్కం. 123.

ప్రభ. సం. వి. ఆ. స్త్రీ. 1. వెలుఁగు: చూ, వెలుతురు. 1; 2. కుబేరుని పట్టణము: చూ, సీమ. (1) (దేశము.); 3. సూర్యునిభార్య: చూ, భార్య; 4.దుర్గ: చూ, పార్వతి.1; వా.5. వీరభద్రోత్సవమునకు వస్త్రాదులతో పొడవుగఁ గట్టెడి ప్రభఅనుభూష "ప్రభలసంబరము"

ప్రభంజనుఁడు. సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; విశే. 2. చేకొఁగా విఱుచువాఁడు.

ప్రభవ. అం: చూ, సంవత్సరములు.

ప్రభవము. సం. వి. అ. పుం. 1. పుట్టుక: చూ, సంభవము. 1; 2. పుట్టుటకు కారణము: చూ, హేతువు. 1; 3. తెలివికి మొదటిచోటు: చూ, స్థానము. 1; 4. ప్రభావము: చూ, శక్తి. 1. [సంభవించు.

ప్రభవించు. సం. అ. క్రి. పుట్టు: చూ,

ప్రభాకరబ్రాహ్మణులు. అం: చూ, కపూరియె బ్రాహ్మణులు.

ప్రభాకరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2: చూ, వహ్ని. 1.

ప్రభాకలిత. అం: చూ, వృత్తము. 1. ("న-జ-భ-జ-ర-స-వగణములు. 13 యతి. 20 వ ఛందస్సు.)

ప్రభాతము. సం. వి. అ. న.1.=పెలువాత: చూ, వేగుజాము; అం. 2: చూ, వృత్తము. 1. ("న-జ-జ-ర-గురువులు. 8 యతి. 13 వ ఛందస్సు.")

ప్రభాసుఁడు. అం: చూ, వసువులు. (ప్రభావసుఁడు-ప్రభావసుఁడు అని కొందఱు)

ప్రభావము. సం. వి. అ. పుం. 1: అధిష్ఠానము, ఆయతి, తేజము-తేజస్సు, దండి, ధామము, ప్రతాపము. (తె).—ఒఱపు, తేజో. (చూ, శక్తి. 1); 2: చూ, శక్తి. 1.

ప్రభావసిద్ధము. వా. సం. విశే. అలవాటైనది: చూ, సిద్ధము. 3.

ప్రభావసిద్ధి. అం: చూ, సిద్ధిత్రయము(త్రయము.)

ప్రభిన్నము. సం. వి. అ. పుం. 1. మదముపట్టిన యేనుఁగు: చూ, హస్తి; విశే. 2. మిక్కిలి భేదపడినది: చూ, వ్యస్తము. 1.

ప్రభుత్వము. సం.వి.అ.పుం: చూ, స్వారాజ్యము.

ప్రభువు. సం. వి. ఉ. పుం. 1: చూ, విష్ణువు. 1; విశే. 2.=ప్రబువు: చూ, స్వామి. 1; 3: చూ, సమర్థుఁడు.

ప్రభుశక్తి. అం. 1: చూ, శక్తిత్రయము (త్రయము); 2: చూ, వింశతివిగ్రహములు.

ప్రభువృత్తము. అం: చూ, వృత్తము. 1 ("న-న-న-జ-జ-జ-జ-జ వగణము. 9-15 యతులు. 24 వ ఛందస్సు.)

ప్రభూతము. సం. విశే. 1. అధికము: చూ, హేరాళము; 2. ఉన్నతము: చూ, సోగ.3; 3: చూ, సంభూతము.

ప్రభృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, మొదలు. 6.

ప్రభ్రష్టకము. సం. వి. అ. న. సిగనుండ్రవేలెడు దండ: చూ, భూషణము. 2.

పరిభ్వణి. సం. వి. ఈ. స్త్రీ. ఒడయురాలు: చూ, స్వామిని.

పరిమ. సం. వి. ఆ. స్త్రీ. యథార్థజ్ఞానము, రూ-పరిమితి: చూ, వ్యాక్షేపము. 2.

పరిమత్తుఁడు. సం. విశ.1. పరిమాదపడినవాఁడు; 2.మిక్కిలిమత్తుకొన్నవాఁడు:చూ,మత్తుఁడు.

పరిమథనము. సం. వి. అ.న:చూ, పరిమాపణము.

పరిమథాధిపతి. సం. వి. ఇ. పుం:చూ, శివుఁడు.

పరిమథాస్త్రము. అం: చూ, అస్త్రములు.

పరిమథితము. సం. వి. అ. న. నీళ్లుపోయక చిలికినమజ్జిగ: చూ, మజ్జిగ.

పరిమథుఁడు. సం. వి.అ.పుం:చూ,పారిషదుఁడు.

పరిమద. సం. వి. ఆ. స్త్రీ 1. యౌవనాదిమదముగలఆఁడుది:చూ, స్త్రీ; 2. ఆఁడుది:చూ, స్త్రీ.

పరిమదము. సం. వి. అ. పుం. 1. రూ-పరిమోదము. పాండు. 2, ఆ. 104: చూ, సంతోషము; విశ. 2. మిక్కిలి మదముగలది;లద్వి—మదముగలది.—మల్లరము, మిటారి.

పరిమదవనము. సం. వి. అ. న. రూ-పరిమదావనము. అంతఃపురస్త్రీలు విహరించే ఉద్యానవనము: చూ, వనము. 2.

పరిమదావనము. సం. వి. అ. న.—పై—

పరిమనుఁడు. సం. విశ. (స్): చూ,హృష్టుఁడు.

పరిమాణము. సం. వి. అ. న. 1. ప్రత్యక్షాది జ్ఞానకారణము; 2. అంగుళీమానాదిమానము; 3. అంగుళీమానము; 4: చూ, సత్యము. 1; 5. మేర: చూ, హద్దు; 6. శాస్త్రము: చూ, శాస్త్రములు; ఏ. 7. ఎఱుఁగునది; వా. 8: చూ, శపథము; 9. న్యాయస్థానమున రామాయణమును తలపైనిడుకొని యథార్థమును చెప్పుట. [ణములు.

పరిమాణములు. అం: చూ, ప్రత్యక్షాది పరిమా

పరిమాణి. అం: చూ, వృత్తము. 1. ("జ-ర-సగణములు. 8 వ ఛందస్సు".)

పరిమాణీకరించే. సం. స. క్రి. సత్యముగానెంచే.

పరిమాత. సం. విశ. (ఋ. ఈ. ఋ) ఎఱిఁగి నవాఁడు: చూ, విద్వాంసుఁడు.

పరిమాతామహి. సం. వి. ఈ. స్త్రీ. మాతామహుని తండ్రి భార్య: చూ, వనిత. 2.

పరిమాతామహుఁడు. సం. వి. అ. పుం. మాతామహుని తండ్రి: చూ, పిత. 2.

పరిమాడపడు. వి. అ. క్రి: చూ, మోసపోవు.

పరిమాదము. సం. వి.అ. పుం. 1.ఏమఱుపాటు: చూ, స్ఖాలిత్యము; వా. 2. కష్టము.

పరిమాది. సం. విశ. 1. పరిమాణముకలవాఁడు; అం. 2: చూ, సంవత్సరములు.

పరిమాదించే. సం. అ. క్రి: (తె).—ఏమఱిల్లు, ఏమఱు, పరాకుపడు, పొరపడు, పొలమారు.

పరిమాదీచ. అం: చూ, సంవత్సరములు.

పరిమాపణము. సం. వి. అ. న. చంపుట: చూ, హింస. 1.

పరిమితాక్షరము. అం:చూ, వృత్తము. 1.("స-జ-స-స గణములు.9యతి. 12వఛందస్సు.)"

పరిమితి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-ప్రమ.

పరిమిద. దే. వి. రూ-పరిమిడె. మల్లకము:చూ, పాత్రము. 6.

పరిమిడె. దే. వి.—పై—

పరిమీతము. సం. విశ. 1: చూ, ప్రోక్షితము 2; 2. చేచ్చినది:చూ, సంస్థితము. 1.

పరిమీతుఁడు. సం. విశ. చేచ్చినవాఁడు: చూ, సంస్థితుఁడు. [స్వప్నము. 2.

పరిమీల. సం. వి. ఆ. స్త్రీ. కునికిపాటు: చూ,

పరిమీలనము. సం. వి. అ. న: చూ,చావు.

పరిముఖము. సం. వి. అ. న. 1. జరుగుచున్న కాలము; పుం. 2. పున్నాగము*: చూ, పొన్న; విశ. 3. ముఖ్యము:చూ,శ్రేష్ఠము.

పరిముఖుఁడు. సం. విశ: చూ, పరిధానుఁడు. 3.

ప్రముదితవదన. అం: చూ, వృత్తము. 1. ("న-న-ర-రగణములు.8యతి. 12వ ఛందస్సు.")

ప్రముదితుఁడు. సం. విణ: చూ, హృష్టుఁడు.

ప్రమృతము. సం. వి. అ. న. 1.కృషి:చూ, వ్యవసాయము; విణ. 2.మరణించినది: అంతరితము, ఆఘ్రినము, అవసన్నము,ఉపహతము,ధ్వస్తము, నిర్వృతము. [గఁదగినది.

ప్రమేయము. సం. విణ. యథార్థముగా ఎఱుఁ

ప్రమేయములు. అం. (ధనుర్విద్యా విలాసము లోనివి): గురుసంకీర్తనము, శిష్యవరణము, విద్యాప్రభావసూచనము, ధనుర్ద్వయనామోద్దేశము, ధనుర్నిర్మాణాది విశేషము, బాణభేదపరిగణనము, బాణనిర్మాణాదికము, పుంఖోపసంఖ్యానము, పక్షపరిమాణ ప్రశంస, నిషంగరచనా ప్రపంచము, పార్శ్వవిధానకరణము, అంగుళీత్రాణకీర్తనము, జ్యారోపణ ప్రకరణము, ధనురూర్ధ్వాధరభాగ నిర్ణయము, ముష్టిప్రకరణము, స్థానోపసంఖ్యానము, శరగ్రహణ హస్తప్రతిపాదనము, సంధాన క్రమవివరణము, ఆకర్షణహస్తప్రస్తావము, బాణహస్తక్షేత్రనిరూపణము, దృష్టిలక్షణాన్వీక్షణము, ధనురాకర్షణకౌశలోపన్యాసము, పుంఖోద్వేజిత విభజనము, చాపముష్టిప్రేరణవివరము, శరమోచనప్రకారము, చాపోచ్చరణ లక్షణము, శరాభ్యాసోచితమాసోపన్యాసము, శరవ్యాపారయోగ్యతిథివారాది వివరణము, ఖురళికారంగ ప్రసంగము, రంగప్రవేశ లక్షణ నిర్దేశము, ధనుశ్శర పూజాయోజనము, గురుప్రణామస్థేమము, శరశరాసన గ్రహణ పౌర్వాపర్య సూచనము, లక్ష్యశుద్ధిలాభము, లక్ష్యవేదికారచనావివేచనము, నారాచమోచన ప్రకార సూచనము, చిత్రలక్ష్య భేదనోపాయ ప్రతిపాదనము, శాబ్దిలక్ష్య శరాభ్యాస విలాసము, దూరనికటస్థ లక్ష్యభేదన లక్షణము, రథారోహణ శరాభ్యాస విశేషభాషణము, గజారోహణ శరప్రయోగ విభాగము, హయారోహణ శరమోక్షణ లక్షణము, దూరపాతి శరాభ్యాస విస్తర కీర్తనము, శరప్రయోగ సమయాసమయనిరూపణము, శరగమనగుణ దోష విభాగము, దివ్యాస్త్ర మంత్రతంత్ర ప్రయోగ విస్తర ప్రస్తావము (46) (ఈప్రమేయములకు ఉద్దేశలక్షణములు ద్రోణాచార్య ప్రణీతమైన ధనుశ్శాస్త్రమునందుఁజూడఁదగినవి. మంత్రప్రయోగయుక్తములగునవి యస్త్రములనఁబడును. మంత్రప్రయోగములేక ప్రయోగించునవి శస్త్రములనఁబడును: చూ, అస్త్రములు, శస్త్రములు). [షము.

ప్రమోదము. సం. వి. అ. పుం: చూ, సంతో

ప్రమోదించు. సం. అ. క్రి: చూ, సంతోషించు.

ప్రమోదూత. అం: చూ, సంవత్సరములు.

ప్రమ్రిద. దే. వి: చూ, రూ-ప్రమిద. పర. 1, ఆ. 94.

ప్రమ్ము. దే. స. క్రి: చూ, వేష్టించు.

ప్రయతుఁడు. సం. విణ: చూ, శుద్ధుఁడు.

ప్రయత్నము. సం. వి. అ. పుం. మిక్కిలియత్నము: చూ, సన్నాహము. 2.

ప్రయత్నించు. సం. అ. క్రి. మిక్కిలి యత్నించు: చూ, సమకట్టు. 2.

ప్రయస్తము. సం. విణ. (నేయి నూనె లోనగువానిచేత) పాతాళింపఁబడినది: చూ, సంస్కృతము.6. [చూ, క్షేత్రములు.

ప్రయాగ. అం.రూ-ప్రయాగము. తీర్థవిశేషము:

ప్రయాగము. సం. వి. అ. పుం. 1.___పై.___; బ.2: చూ, ధాన్యములు; వి.3:చూ,యజ్ఞము; 4: చూ, హయము; అం. 5: చూ, దేశములు.

ప్రయాగలు. వా. వి. బ:చూ, ప్రయాగము.2.

ప్రయాగుఁడు. సం. వి. అ. పుం: చూ, సహస్రాక్షుఁడు.

ప్రయాణము. సం. వి. అ. న.=పయనము: చూ, సంచారము.

ప్రయాణించు. సం. అ. క్రి.=పయనించు చూ, వెళ్లు. 2. [ప్రక్షిప్తము.

ప్రయాతము. సం. విణ. ప్రయాణమైపోయినది

ప్రయామము. సం. వి. అ. పుం. 1. జయముకంటె లోనగువానికంటె ధాన్యాదులను ప్రక్షి పఱుచుట; 2. వ్యవహారాదులయందు హెచ్చుతగ్గులులేక కలిగినది కలిగినట్లు చెప్పుట; 3. మహార్ఘములైన ధాన్యాదుల యందలి జనుల యాదరాతిశయము.

ప్రయాసపడు. మి. అ. క్రి: చూ, శ్రమపడు

ప్రయాసము. సం. వి. అ. పుం.=బడలము: చూ, శ్రమము. 1.

ప్రయి. దే. వి. 1. నింద. భార. విరా. 2, ఆ. 154: చూ, నెగ్గింపు; 2. సడి, సద్దు: చూ, స్వరము. 2.

ప్రయాసపెట్టు. మి. స. క్రి: చూ, శ్రమపెట్టు.

ప్రయుక్తమగు. మి. అ. క్రి: చూ, పరఁగు. 1.

ప్రయుక్తము. సం విణ. 1. ప్రయోగింపఁబడినది; 2. మిక్కిలికూడుకొన్నది: చూ, సహితము.

ప్రయుక్తాలపల్లవము. అం: చూ, నృత్తహస్తములు.

ప్రయుతము. సం. వి. అ. న. 1. దశలక్షసంఖ్య: చూ, సంఖ్య. 1; విణ. 2. దశలక్షసంఖ్య గలది. [గించువాఁడు: ప్రయోజకుఁడు.

ప్రయోక్త. సం. విణ. (ఋ. ఈ. ఋ) ప్రయో

ప్రయోగము. సం. వి. అ. పుం. 1.=పరఁగుట. ఉత్తేజము. (తె).— నడపుట; 2. మంత్ర తంత్రాదులను నడపుట; 3. ప్రయత్నము: చూ, సన్నాహము. 2; 4. తారకాణము: చూ, ఋజువు; 5. కర్తృకర్మ క్రియల కూడిక; వా.6. భూతాదులను ప్రయోగించుట: కట్టుమోతు, చేతబడి.

ప్రయోగాతిశయము. అం: చూ, ప్రస్తావనాంగములు. (సూత్రధారుఁడీవిధమని సూచించు కథా విశేషము.)

ప్రయోగించు. సం. అ. క్రి. 1. నడపు: చూ, వర్తించు; 2. మంత్రతంత్రములను నడపు: (తె).—గుప్పించు, గుప్పు, పచేరించు, పఱపు; 3. గ్రంథమునందు వాక్యముపయోగించు; 4. బాణాదులను ప్రయోగించు చూ, వెలయు. 2.

ప్రయోజకుఁడు. సం. విణ. 1: చూ, ప్రయోక్త; 2. కార్యము నెఱవేర్పువాఁడు: చూ, సమర్థుఁడు.

ప్రయోజనము. సం. వి. అ. న. 1. పని: చూ, వ్యాపారము. 1; 2. కార్యము: చూ, వ్యాపారము. 1; 3: చూ, హేతువు. 1.

ప్రరోచన. అం: చూ, ప్రస్తావన.

ప్రరోహము. సం. వి. అ. పుం. 1: చూ, మొలక; అం. 2: చూ, ఉపసంహృతి.

ప్రలంబఘ్నుఁడు. సం. వి. అ. పుం: చూ, బలరాముఁడు.

ప్రలంబము. సం. వి. అ. పుం. 1. మిక్కిలి లంబనము: చూ, వ్రేలుడు; 2. హారవిశేషము: చూ, భూషణము. 2; 3: చూ, స్తనము; 4. కొమ్మ: చూ, శాఖ. 1; 5: చూ, హింతాలము*; 6. తగరము: చూ, లోహము. 1.

ప్రలంబుఁడు. సం. వి. అ. పుం. ఒకరక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

ప్రలంభము. సం. వి. అ. పుం: చూ, వంచన.

ప్రలాపము. సం. వి. అ. పుం. 1.=పనుపుట. పలవరము–పలుము, ఏడుపు: చూ, శోకము; 2.=: చూ, పలవరము; అం. 3: చూ, ద్వాదశావస్థలు. [రొల్లు. 2.

ప్రలాపించు. సం. అ. క్రి.=పలవరించు: చూ,

ప్రలోకితము. అం: చూ, దృష్టిక్రియలు.

ప్రలోభనము. సం. వి. అ. న. మృగములను పట్టుటకు పెట్టుమచ్చు: చూ, మచ్చు. 3.

ప్రలోభము. సం. వి. అ. పుం. మిక్కిలిలోభము: చూ, లోభము.

ప్రలోభించు. సం. స. క్రి. ఆసగొనఁజేయు. భార. అను. 6, ఆ. 323.

ప్రల్లదనము. వ్యా. వి. (ప్రల్లద + తనము) 1: చూ, రూ-ప్రల్లదము; 2: చూ, హంకారము; 3: చూ, రోషము.

ప్రల్లటీఁడు. వా. వి. (రూ-ప్రల్లటీఁడు-ప్రల్లదుఁడు): చూ, తలకొట్టుమారి. 1—2.

ప్రల్లదకాఁడు. వా. వి.—పై—

ప్రల్లదము. దే. వి. 1: చూ, రూ-ప్రల్లదనము. 1—2—3; 4. పారుష్యము. భార. ఉద్యో. 2, ఆ. 44: చూ, శబ్దము. 2; 5. దుర్భాషణము. భార. సభా. 2, ఆ. 63; భీ. 6, ఆ. 16: చూ, శబ్దము. 2; 6. దుష్కృత్యము. భార. ఆర. 6, ఆ. 246; భాగ. 7, స్కం. 225. [(దుష్టునకు.—విక్ర. 1, ఆ. 129).

ప్రల్లదీఁడు. వా. విశ: చూ, ప్రల్లటీఁడు.

ప్రల్లదుఁడు. దే. విశ. —పై.—(దుష్టునకు.— మార్క. 2, ఆ. 93; భార. ఆది.1,ఆ.125.)

ప్రల్లదురాలు. దే. విశ. (ప్రల్లద + ఆలు) దుష్టురాలు. నిర్వ. 5, ఆ. 121 (దుష్టురాలు= దుర్భాషలాడునది): చూ, స్త్రీ.

ప్రవక్త. సం. విశ. (ఋ. ఈ. ఋ) చక్కఁగామాటలాడువాఁడు: చూ, వక్త. 1.

ప్రవచనము. సం. వి. అ. న. 1: చూ, వేదము; 2. గొప్పమాట: చూ, శబ్దము. 2.

ప్రవచనీయము. సం. విశ. చక్కఁగా మాటాడదగినది: చూ, వక్తవ్యము. 2.

ప్రవణము. సం. వి. అ. పుం. 1. చతుష్పథము: చూ, మార్గము. 1; విశ. 2. వాటపు పల్లము: చూ, రంధ్రము. 1.

ప్రవణుఁడు. సం. విశ. ఆసక్తుఁడు: చూ, లుబ్ధుఁడు. 2; 2. నమ్రుఁడు: చూ, వినమ్రుఁడు; 3: చూ, సమర్థుఁడు. [వృద్ధుఁడు. 1.

ప్రవయుఁడు. సం. విశ. స్త్రీ. ముసలి: చూ,

ప్రవర. వా. అం: చూ, రూ-ప్రవరము.

ప్రవరము. సం. వి. అ. న. 1. (చూ, గోత్రము. 13) మిగిలినవి.—(1)కశ్యప.=లభింపలేదు; (2.) అత్రి.=౧. అతిథి.— ఆత్రేయ, అర్చనాన, అతిథి; మఱియు ౨. బీజావాప; ౩. వామరథ్య; ౪. సుమంగలగోత్రములు గానవచ్చుచున్నవి; (3). ఆంగీరస.=౧. ఆయాస్య.— ఆంగీరస, ఆయాస్య, గౌతమ; ౨. ఔశిజ.— ఆంగీరస, ఔశిజ, గౌతమ; మఱియు ౩. ఆరుణి; ౪ ఔపగవి; ౫. ఔపమితి; ౬. బాదరాయణ; ౭. భద్రిణ; ౮. మద్రణ; ౯. సాత్యంకామి; ౧౦. సాత్యకి; ౧౧. ద్విగోత్రికులు.—ఆంగీగస, బార్హస్పత్య, భారద్వాజ, కాత్య, ఆక్షీల(కాత్య, ఆక్షీల యనువారు విశ్వామిత్రగోత్రికులు (లేక) ఆంగీరస, కాత్య, ఆక్షీల ముగ్గురు ఋషులు. మఱియు ఆంగీరస, బార్హస్పత్య, భాగద్వాజ, మాందన, మాతవచస అయిదుగురు ఋషులు. మఱియు ఆంగీరస, మాందన, మాతవచస ముగ్గురు ఋషులు గానవచ్చుచుండె); (4). కౌశిక.=౧. ఉలూక; ౨. ఔలకి; ౩. బభ్రవ; ౪. బృహదగ్నయ; ౫.యజ్ఞవల్క; ౬. వాలకయ; ౭. శాలావత; ౮. శాలినయ గోత్రములు చూపట్టుచున్నవి; (5).వశిష్ఠ.=లభింపవయ్యె;(6).భృగు.=౧.ఆర్ష్టిషేణగోత్రికులు కొందఱు జామదగ్న్య గోత్రికుల ప్రవరమునే చెప్పుచున్నారు. కౌశికయందలి వైణ (వేణు) గోత్రికులు కొందఱు శైత్యగోత్ర ప్రవరమునే చెప్పుచున్నారు; (7). అగస్తి.=లేవు; ☞ (౧. క్షత్రియులకు పురోహితునియొక్క ప్రవరము చెప్పి

పఠింపవలెనని, (లేక) ఋషితోఁగూడపఠించు డమైనచో మానవ,ఐల (వ), పౌరూరవస అని పఠింపవలయును; ౨. వైశ్యులకు వాత్సప్రి అను ఋషిప్రవరము హోతచెప్పవలయును. వత్సప్రివత్ అని అధ్వర్యుఁడు పఠింపవలయును; ౩. పృషదశ్వులును, ముద్గలుఁడును, విష్ణువృద్ధులును, కణ్వుఁడును, అగస్త్యుఁడును, హారితుఁడును, సంకృతియును, కపియును, యస్కుఁడును పరస్పరము వివాహము ఇష్టమైనది; ౪. ఎంతవఱకు విశ్వామిత్రుఁడు ఉంచున్నాఁడో అంతవఱకు వశిష్ఠుఁడును, అత్రియును, కశ్యపుఁడును వేర్వేఱుగా ఒక గోత్రము గలవారలు అనుచున్నారు; ౫. రెండుప్రవరములు గలవారికిని మూఁడు ప్రవరములు గలవారికిని వివాహము లేదు. మూడుప్రవరములు గలవారికిని అయిదుప్రవరములుగలవారికిని వివాహము లేదు; ౬. ఋషులు — విశ్వామిత్ర, జమదగ్ని, భారద్వాజ, గౌతమ, అత్రి, వశిష్ఠ, కశ్యప మఱియు అగస్త్యుఁడు; ౭. ప్రవరములయం దెంతవఱకు ఒకేఋషిఅనువర్తించుచున్నాఁడో అంతవఱకు భృంగిరులయొక్క గణముకంటె వేఱుచోట సమానగోత్రముగలది కనుక భిన్నప్రవరముల వారితో వివాహము చేయవలయును. ఎవరు రెండు గోత్రములుగలవారో వారికి రెండు గోత్రములయందును వివాహము కూడదు. సమానఋషులుబహుమంది అగుటవలన ఋషులకు_గర్గులకు-భరద్వాజులకు పరస్పర వివాహము లేదయ్యె. ఇత్యాదివివరములు ప్రవరఖండమను గ్రంథమందుఁ జూడనగును.); 2. పేరు: చూ, సంకేతము. 1; 3. కులము: చూ, వంగడము.

ప్రవరుఁడు. సం. విణ. మేటి: చూ, శ్రేష్ఠుఁడు. 2.

ప్రవర్గ్యము. సం. వి. అ. పుం. అగ్నిష్టోమాది యాగములకు అంగభూతమైన యాగవిశేషము: చూ, యజ్ఞము.

ప్రవర్తక. అం: చూ, వృత్తము. 1. (వైతాళీయ జాతివృత్తములలో నొకటి. బేసిపాదంబులు ఉదీచ్యవృత్తిచ్ఛాయను, సరిపాదంబులుప్రాచ్యవృత్తిచ్ఛాయను నడచును: చూ, వైతాళీయము.)

ప్రవర్తకము. అం: చూ, ప్రస్తావనాంగములు. (భారతివృత్తినాశ్రయించి ప్రస్తుతమైనవసంత, శరత్ప్రకృతి ఋతువులలో నొక దానిని వర్ణించుట.)

ప్రవర్తకుఁడు. సం. విణ: నడపువాఁడు.

ప్రవర్తనము. సం. వి. అ. న: చూ, వర్తనము. 1.

ప్రవర్తించు. సం. అ. క్రి. యా-ప్రవర్తిల్లు: చూ, వర్తించు.

ప్రవర్తిల్లు. సం. అ. క్రి. — పై —

ప్రవర్ధిల్లు. సం. అ. క్రి. 1. మిక్కిలివృద్ధిబొందు: చూ, వర్ధిల్లు; 2: చూ, ప్రవర్తించు. (ప్రే. ప్రవర్ధించు.)

ప్రవల్హిక. సం. వి. ఆ. స్త్రీ. గూఢార్థముగలప్రబంధము, ప్రహేళిక: చూ, సంపుటము. 3.

ప్రవహణము. సం. వి. అ. న. బాలక్రీడాదుల శకటము: చూ, శకటము. 1; 2: చూ, యానపాత్రము.

ప్రవహము. సం. వి. అ. పుం. 1. బహిర్గమనము: చూ, సంచారము; 2. మహావాయువు: చూ, వాయువు; 3. గాలి: చూ, వాయువు.

ప్రవహించు. సం. అ. క్రి: చూ, వెల్లిగొను. 1.

ప్రవాణి. సం. వి. ఇ. స్త్రీ. లాక: చూ, మగ్గము.

ప్రవాదము. సం. వి. అ. పుం. కారణములేకయే కలిగి లోకమునందంతట వ్యాపించిన మాట: చూ, శబ్దము. 2.

ప్రవారణము. సం. వి. అ. న. 1. కామ్యదాన

ము: చూ, స్పర్శము. 3; 2. నిషేధము: చూ, వారణము. 1. [పణము.

పరివాసనము. సం. వి. అ. న: చూ, పరిమా

పరివాసము. సం. వి. అ. న. 1. పరదేశవాస ము: చూ, సరసము. 1; 2. పరదేశగమన ము, ఊరువిడిచి పోవుట: కూడి, పరిక్లేశ ము, విషాదము. (తె)—ఎడబాయుట. (చూ, విషాదము); అం. 3: చూ, విపరి లంఘము.

పరివాహము. సం. వి. అ. పుం. 1: చూ, వెల్లు వ; 2. పరివృత్తి: చూ, వర్తనము. 1; 3. పరంపర: చూ, వెల్లి. 4. [రోగము. 1.

పరివాహిక. సం. వి. ఆ. స్త్రీ. గర్భాణి: చూ,

పరివాళమణి. అం: చూ, దంతక్షతములు.

పరివాళము. సం. వి. అ. పుం. 1.=పరడము: చూ, రత్నము. 1; 2: చూ, ఫీకాదండము; 3. చిగురు: చూ, విద్రుమము.

పరివిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, ఆవోలము.

పరివిదారణము. సం. వి. అ. న: చూ, యుద్ధము.

పరివిశ్లేషము. సం. వి. అ. న: చూ, ప్రవాసము. 2.

పరివిష. సం. వి. ఆ. స్త్రీ. అతివసః: చూ, విష.

పరివిష్టుడు. సం. విశ. ప్రవేశించినవాడు: చూ, సాహసికుడు.

పరివీక్షించే. సం. స. క్రి: చూ, వీక్షించే.

పరివీణాంశము. అం: చూ, షష్ట్యంశములు.

పరివీణుడు. సం. విశ: చూ, సమర్థుడు.

పరివృత్తము. అం: చూ, సంచారి వర్ణగతాలం కారములు.

పరివృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. నడక: చూ, వర్త నము. 1; 2. పరివేశము: చూ, సాహసము. 1; 3. బ్రిదుమందెరువు: చూ, వృత్తి. 2; 4. వృత్తాంతము: చూ, సమాచారము. 2; 5. ఎడ తెగకవచ్చే జలాదుల పరంపర: చూ, ప్రవా హము. 1.

పరివృత్తుడు. సం. విశ. పరివర్తించినవాడు.

పరివృద్ధమగు. మి. అ. క్రి: పుటపుటనగు.

పరివృద్ధము. సం. విశ. 1. పెరిగినది: చూ, వృద్ధ ము. 2; 2. కొనసాగి పెరిగినది: ప్రసృతము.

పరివృద్ధుడు. సం. విశ: చూ, పౌఢుడు.

పరివేకము. సం. విశ: చూ, శైత్యము.

పరివేషుడు. సం. విశ: చూ, పరిధానుడు. 3.

పరివేశి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఏనుగుమీదిడి బఱుచెడి యొజ్జకంబళి చూ, రల్లకము; 2. సర్పాకారము గా అల్లినజడ: చూ, రూ.-వేణి2;

పరివేశకము. అం: చూ, నూచ్యము. (ఒకరుగాని ఇద్దఱుగాని లేక పెక్కండ్రుగాని నీచ పాత్రలు వృత్తివర్తిష్యమాణ కథ చెప్పుట.)

పరివేశనము. అం: చూ, నిశ్శబ్దక్రియలు.

పరివేశము. సం. వి. అ. పుం: చూ, సాహసము. 1.

పరివేశించే సం. అ. క్రి: చూ, సోకు. 4.

పరివేష్టము. సం. వి. అ పుం. బాహువు: చూ, స్కంధము. 1. (చూ, హస్తము.)

పరివ్యక్తము. సం. విశ: చూ, స్పష్టము.

పరివ్రాజితుడు. సం. వి. అ. పుం: చూ, సన్యాసి.

పరివ్రాజ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. సన్యాసాశ్ర మము: చూ, సదనము. 1; 2. తిరిప్పుట: చూ, విహారము. 1. [చూ, ఖాండము. 3.

పరివ్వ. దే. వి. కుండ. భాగ. 6, స్కం. 205:

పరిశంస. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, స్తోత్రము; వా. 2. మాటలోమాట: చూ, శబ్దము. 2.

పరిశంసార్థకములు. పా. అయ్యారె-బళా-బళి-బళీ-బళిర, భళా-భళి-భళీ-భళిర, మజ్ఝూ-మజ్ఝూరె, బాపురె.

పరిశంసించే. సం. స. క్రి: చూ, స్తుతించే.

పరిశమనము. అం: చూ, అస్త్రములు.

పరిశస్తము. సం. విశ 1. ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 2. (నేయినూనెలోనగువానిచే) పొగడబడినది: చూ, సాతాళింపు; 3: చూ, శ్రైష్ఠ్యము.

పరిశస్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పరిసిద్ధి. 1.

పరిశస్త్యము. సం. విణ. పరిసిద్ధికెక్కఁజగినది: చూ, సంభావన. 3. [చూ. శాంతి. 1.

పరిశాంతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిశాంతి:

పరిశాంతుఁడు. సం. విణ. మిక్కిలిశాంతినొందిన వాఁడు: చూ, సహనుఁడు. [పరిశ్నము.

పరిశ్న. సం. వి. ఆ. స్త్రీ.=పన్నము:చూ,యూ-

పరిశ్నకర్త. సం.వి.ఋ.పుం: చూ,కథంకథికుఁడు.

పరిశ్నము. సం. వి. అ. పుం: చూ, సవాలు.

పరిశ్నార్థకములు. అం. 1. ఏల-ఎందు-ఎట-ఎప్పుడు మొ. "ఉదా.—ఏలరావు, ఎందుఁగలదు,ఎందునుంటివి,ఎప్పుడువెళ్లెను.";అవ్య. 2. ఏ-ఏడ-ఏల-ఏలా-ఎందుకు.

పరిశ్నించు. సం. స. క్రి: చూ, సవాలుచేయు

పరిశ్రియము. సం. వి. అ. పుం. కూటము: చూ, సమాశ్యాసము.

పరిశ్రితుఁడు. సం. విణ: చూ,వినీతుఁడు 6.

పరిష్ట. సం. విణ. (బు ఈ. బు) అడుగువాఁడు: చూ, పార్శ్నికుఁడు. 2. [పార్శ్నికము.

పరిష్టవాహము. సం. వి. హ. పుం: చూ, యుగ

పరిష్ఠుఁడు. సం. విణ:చూ,ముందునడచువాఁడు.

పరిష్ఠౌహి. సం. వి.ఈ. స్త్రీ: చూ,యూ-పష్ఠౌహి.

పరిసంగము సం.వి.అ. పుం. 1. విషయవిస్తరము; 2. పరిస్తావము: చూ, శంసనము; అం. 3: చూ, యానపంచకము.

పరిసంగాసనము. అం: చూ, యానము. 2.

పరిసంగించు. సం. స. క్రి. 1. ఏదేని యొకవిషయము విస్తరించిచెప్పు: చూ, వచించు; 2: చూ,పరిస్తావించు. భో.6,అ. 130.

పరిసక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, పరిసంగము. 2; వా. 2. సంబంధము: చూ, సంయోగము.

పరిసక్తించు. సం. అ.క్రి. పరిస్తావమునకువచ్చు.

పరిసత్తి. సం. వి. ఇ. స్త్రీ:చూ,పరిపాదము. 1.

పరిసన్న. సం.వి. ఆ.స్త్రీ.కల్లు: చూ, సుర. 2.

పరిసన్నతనొందు. వి. క్రి: కేలుచు-తేరు.

పరిసన్నమధ్యము. అం: చూ, స్థాయీవర్ణగతాలంకారములు (అలంకారము. 3.)

పరిసన్నము. సం. విణ. 1. నిర్మలము: చూ, సమీచీనము. 2; 2: చూ, సంతోషము.

పరిసన్నరాఘవనాటకము. అం. (జయదేవుఁడు వ్రాసెను); చూ, కావ్యనాటకములు.

పరిసన్నాంతము. అం: చూ, పరిసన్నమధ్యము.

పరిసన్నాది. అం.—పై—

పరిసన్నాద్యంతము. అం.—పై—

పరిసభము. సం. వి. అ. పుం. బలాత్కారము: చూ, హఠము. 2.

పరిసరణము. సం. వి. అ. న. అంతట నేవ్యాపించుట: చూ, శిబిరము.

పరిసరణి. సం. వి. ఇ, ఈ స్త్రీ.—పై—

పరిసరము. సం. వి. అ. పుం. 1. వ్యాపనము: చూ, సంవృతము; 2: చూ, వినయము; 3: చూ, వేగము.3; 4. ఇనుపచువ్వగల బాణము: చూ, బాణము. 1. [వ్యాపించు.

పరిసరించు. సం. అ. క్రి. యూ-పరిసరిల్లు: చూ,

పరిసరిల్లు. సం. అ. క్రి.—పై—

పరిసర్పణము. సం. వి. అ. న: చూ,పరిసరము.1.

పరిసర్పకము.అం: చూ,కరణములు. [సవనము.1.

పరిసవగృహము. సం. వి. అ. న. పురిటిల్లు: చూ,

పరిసవజలము. సం. వి. అ. న: చూ, ఉబ్బనీరు.

పరిసవబంధనము. సం. వి. అ. న. తొడిమ: చూ, వృంతము. 1.

పరిసవము. సం. వి. అ. పుం. 1.=పెసనము. కానుపు: చూ, సూతి. 2;న. 2. పువ్వు: చూ, సుమము; 3. పండు: చూ, ఫలము. 1; పుం. 4. పుట్టుక: చూ,సంభవము. 1; 5. బిడ్డ: చూ, శిశువు; 6. పశ్వాదులయీనిక, ఈనిక: చూ, సూతి. 2. [చూ, సంభవించు

పరిసవించు. సం. స. క్రి. (బిడ్డ)కను, ఈను,కను

ప్రసవ్యము. సం. విణ: చూ, సవ్యము. 1-2-3; 4. అనుకూలము: చూ, స్నేహము. 1.

ప్రసాదనము. సం. వి. అ. న. 1. తేర్పుట; 2.=పసదనము: చూ, పసదనము. 1; 3. అన్నము: చూ, సాదము (1).

ప్రసాదని. సం. వి. ఈ. స్త్రీ: చూ, మూలుగు*.

ప్రసాదము. సం. వి. అ. పుం. 1. ప్రసన్నత. రూ-ప్రసత్తి: చూ, సాదము.(1); 2. అనుగ్రహము: చూ, సాకతము. 2; 3: చూ, స్వాస్థ్యము; 4.=పసాదము. భగవంతుఁడులోనగు వారిచే భుక్తపరిశిష్టమైన అన్నాదులు: చూ, సాదము. (1); అం. 5: చూ, గుణములు. 1; 6: చూ, స్థాయీవర్ణగతాలంకారములు(అలంకారము. 3.); 7: చూ, సంచారివర్ణగతాలంకారములు. [యిచ్చే: చూ, విడుచే. 3.

ప్రసాదించే. సం. స. క్రి. అనుగ్రహించి

ప్రసాధనము. సం. వి. అ. న. 1. వస్త్రాద్యలంకరణము: చూ, భూషణము. 2; 2: చూ, సిద్ధి. 1.

ప్రసాధని. సం. వి. ఈ. స్త్రీ: కంకతము, కంకతిక, కేశమార్జకము, కేశమార్జనము.(తె).—దువ్వెన, పన్నె. తద్వి- (తె).—ఈరు పెన—ఈర్పెన, చిక్కంటు-చిక్కంటె, చిక్కోల, దువ్వెన.

ప్రసాసితుఁడు. సం. విణ: చూ, సజ్జుఁడు. 2.

ప్రసారణము. సం. వి. అ. న. 1. చాఁచుట: చాఁపు; 2. తిగుచుట; అం. 3: చూ, హస్తప్రాణములు; 4: చూ, కర్మములు. 2.

ప్రసారణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, లంజెసవరము*.

ప్రసారము. సం. వి. అ. పుం. 1.=పసారము: చూ, సంచారము; 2. వ్యాపనము: చూ, సంవృతము.

ప్రసారి. సం. విణ.(న్. ఈ. న్) ప్రసరించేనది.

ప్రసారిణి. అం: చూ, శ్రుతులు.

ప్రసారితము. సం. విణ. 1. చాఁపఁబడినది: నిచితము; 2. తిగువఁబడినది: ఆకర్షితము; అం. 3: చూ, ఉత్తానకరణబంధములు; 4: చూ, బాహుక్రియలు; 5: చూ, పార్శ్వక్రియలు.

ప్రసితి. సం. వి. ఇ. స్త్రీ. నిర్బంధము: చూ, బంధము. 1. (కట్టెడు సాధనము అనియు)

ప్రసితుఁడు. సం. విణ: చూ, తత్పరుఁడు.

ప్రసిద్ధము. సం. విణ. 1. ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 3. అలంకరింపఁబడినది: చూ, సజ్జితము. 2.

ప్రసిద్ధి. సం వి.ఇ. స్త్రీ.1.ఖ్యాతి: చూ, సంభావన. 3; 2. అలంకారము: చూ, భూషణము. 2.

ప్రసువు. సం. వి. ఊ. స్త్రీ. 1. తల్లి: చూ, సవిత్రి. 1; 2. ఆఁడుగుఱ్ఱము: చూ, హయము; 3. అరఁటి*: చూ, రంభ. 2; 4. ఒకటితోనొకటి పెనఁగొన్న ద్రాక్షతీఁగలో నగునది: చూ, వృక్షము.

ప్రసూత. సం. వి. ఆ. స్త్రీ: చూ, సూతిక.

ప్రసూతము. సం. వి. అ. న. 1: చూ, ప్రసవము. 2; విణ. 2: చూ, సంభూతము.

ప్రసూతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, ప్రసవము. 2; 2: చూ, ప్రసవము. 4; 3: చూ, ప్రసవము. 5.

ప్రసూతిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, ప్రసూత.

ప్రసూతిజము. సం. వి. అ. న. బాధ: చూ, శోకము.

ప్రసూనము. సం. వి. అ. న. 1: చూ, ప్రసవము. 2; 2: చూ, ఫలము. 1; విణ. 3: చూ, ప్రసూతము. 2. [థుఁడు.

ప్రసూనేషువు. సం. వి. ఉ. పుం: చూ, మన్మ

ప్రసృత. సం. వి. ఆ. స్త్రీ: చూ, పిక్క.

ప్రసృతము. సం. వి. అ. పుం. 1. చేర: చూ, రూ-ప్రసృతి. 1; విణ. 2: చూ, ప్రవృద్ధము. 2; 3. తీర్పఁబడినది; అం. 4: చూ, పుటక్రియలు.

ప్రసృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేర: చూ, హస్తము; 2. పుడిసిలి: చూ, హస్తము.

ప్రసేకము. సం. వి. అ. పుం. 1. చిల్లుట: చూ, ప్రోక్షణము. 1; 2. జాఱుట: చూ, స్ఖలనము. 2.

ప్రసేవకము. సం. వి. అ. పుం. :చూ, వీణా[దండము.

ప్రసేవము. సం. వి. అ. పుం. 1.—పై—; 2: చూ, స్యూనము.

ప్రస్తరము. సం. వి. అ. పుం. 1.=పొత్తరము: చూ, రాయి; 2: చూ, రత్నము. 1; 3. కుధము: చూ, హరిత (తృణము. 1); 4. చిగుళ్లులోనగువానిచే ఏర్పఱచిన సెజ్జ: చూ, శయ్య 1.

ప్రస్తరించు. సం. స. క్రి. 1: చూ, విస్తరించు; 2. ఛందః ప్రస్తారముచేయు.

ప్రస్తవము. సం. వి. అ. పుం: చూ, విషయము. 1. భార. సభా. 1, ఆ. 39.

ప్రస్తారప్రత్యయప్రాణములు. అం. ప్రస్తారము, సంఖ్య, నష్టము, ఉద్దిష్టము, పాతాళకము, ద్రుతమేరువు, లఘుమేరువు, గురుమేరువు, ప్లుతమేరువు, సంయోగమేరువు, ఖండప్రస్తారము, ద్రుతమేరునష్టము, ద్రుతమేరూద్దిష్టము, లఘుమేరునష్టము, లఘుమేరూద్దిష్టము, గురుమేరునష్టము, గురుమేరూద్దిష్టము, ప్లుతమేరునష్టము, ప్లుతమేరూద్దిష్టము. మఱియు యతిప్రస్తారము (అనికొందఱు) (20)

ప్రస్తారము. సం. వి. అ. పుం. 1. ఛందశ్శాస్త్రమునందలి ప్రత్యయవిశేషము; 2. వృక్షవిస్తారము; అం. 3: చూ, స్థాయీవర్ణగతాలంకారములు (అలంకారము. 3.); 4: చూ, సంచారివర్ణగతాలంకారములు; 5: చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు.

ప్రస్తారములు. అం: చూ, ప్రస్తారప్రత్యయప్రాణములు. (పది అనికొందఱు)

ప్రస్తావన. అం. ప్రస్తావనద్వివిధము — ప్రరోచన, ఆముఖమునని. పూర్వరంగముచేయువాఁడొక సూత్రధారుఁడు. ప్రస్తావన ప్రవర్తకుఁడు (నటస్థాపకుఁడు) మఱియొక సూత్రధారుఁడు అని కొందఱు. ఇద్దఱు నొకరే కావచ్చునని మఱికొందఱందురు. ఎట్లయినం బ్రస్తావనతోనే కథ ప్రారంభమవును. (కవి కావ్యప్రముఖ ప్రస్తుతార్థప్రశంసచే శ్రోతృచిత్తము రంజించుట ప్రరోచన. సూత్రధారుఁడునటితో గాని, మారీషునితోఁగాని, విదూషకునితోఁగాని ప్రకృతముబోధించువాక్యములను విచిత్రముగఁ బలుకుట ఆముఖము) ప్రస్తావనయే ఆముఖమని ఆముఖమే ప్రస్తావనయని ఇదిరెండుపర్యాయపదములని మతాంతరము.

ప్రస్తావనము. అం: చూ, నాటికలు. (రెండంకములు, గాననాట్యములుగలవు. నీచపాత్రలు) (సర్వనాటకముల యందుఁ బ్రథమమునఁ బూర్వరంగము. తర్వాతఁ బ్రస్తావనముజేరుప వలెనని సామాన్యలక్షణము.)

ప్రస్తావనాంగములు. అం. (చూ) కథోద్ఘాతము, ప్రవర్తకము, ప్రయోగాతిశయము (3); అంకాదినినాంది ఋతువర్ణనమును ముఖ్యములు. ప్రస్తావనానంతరము విష్కంభమనికొందఱు, అంకద్వయమధ్యమందే విష్కంభమని కొందఱు చెప్పుదురు. దేవ, మనుష్యమిశ్రములందెట్టిదో కథయట్టివేషముతో నది సూత్రధారుఁడు వినిపింపవలయు. సాధారణముగా నాకథ ప్రశ్నోత్తరరూపమైనది. ఆసంభాషణ వచనముగాను, వర్ణనాంశము మాత్రము పద్యరూపముగాను ఉండును. కొన్నిచోట్ల గీతములును జేర్తురు. స్త్రీపాత్రలు పద్యములతో ముచ్చటించు పూర్వాచారము గానరాదు. దృశ్యప్రబంధములలోఁ గావలసినంతవఱకే తీసికొని తక్కిన కథను వదలినను లేక సంగ్రహించి చెప్పవనుదప్పు లేదు. దూరాహ్వానము, వధ, యుద్ధము, రాజ్యదేశవిప్లవము, సంరోధము, భోజనము, స్నా

నము, సంభోగము, అనులేపనము, వస్త్రవిసర్జనము, పరిష్కృతికృత్యములు ప్రత్యక్షముగఁ జూపఁగూడదు. నేపథ్యవచన, ఆకాశభాషితములుండవచ్చును. నాయకునిమృతియే చెప్పరాదు. మరలబ్రతికెనా చెప్పవచ్చును. నాటకములెల్ల సుఖాంత్యములే గాని శోకాంత్యములు లేవు.) (చూ, నాంది) (చూ, నాటకము.)

ప్రస్తావము. సం. వి. అ. పుం. 1: అవసరము, ప్రకరణము, ప్రక్రియ; పుం. 2. చెప్పుట: చూ, ప్రసంగము. 2; అం. 3: చూ, ప్రస్తావన. (ప్రస్తావనము అనియువాడుక.)

ప్రస్తావించు. సం. స. క్రి. ప్రస్తావమునకు తెచ్చు: చూ, వచించు.

ప్రస్తుత. సం. వి. ఆ. స్త్రీ. (ఈనఁబోవుసమయమున) పాడుగుచేసిన ఆవు: చూ, సౌరభేయి (ధేనువు)

ప్రస్తుతము. సం. విశే. 1. మిక్కిలిస్తుతింపఁబడినది: చూ, స్తుతము; 2. చెప్పఁబడినది: చూ, శబ్దము. 2; 3. ప్రయత్నముచేయఁబడినది: చూ, సన్నిహితము. 2; 4. సిద్ధముచేయఁబడినది: చూ, సిద్ధము. 2; వా. అవ్య. 5. ఇప్పుడు: చూ, సాంప్రతము. 2.

ప్రస్తుతాంకురము. అం: చూ, అలంకారము. 3. (ప్రస్తుతవర్ణనచే ప్రస్తుతార్థమేద్యోతకమవుట. "ఉ॥ మాలతియుండఁదేఁటి, కేతకికేగదేల?") [చూ, స్తుతి.

ప్రస్తుతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిస్తోత్రము:

ప్రస్తుతించు. సం. స. క్రి. మిక్కిలిస్తుతించు: చూ, స్తుతించు. [డు. 1.

ప్రస్తోతుఁడు. సం. వి. ఋ. పుం: చూ, ఋత్విజుఁ

ప్రస్థపుష్పము. సం. వి. అ. పుం. మరువము*: చూ, సమీరణము.

ప్రస్థమానము. సం. వి. అ. న. తూములోనగువానికొలత: చూ, మానము.

ప్రస్థము. సం. వి. అ. పుం. 1. —పై—. (కొలతలు.—ఆఢకము (తూము), ద్రోణము (నలుతుము) (ఇది తూమునకు ఇద్దుమునకుఁగూడ పేరు), ఖారి (పుట్టి), వాహము (ఇరువది పుట్లు), నికుంచకము (సోల), కుడుపము (మానెడు): చూ, కొలత; 2. నాలుగుమానికల కొలఁది: కుంచము. (తె) —కుంచెము; 3. కొండనెత్తము: చూ, పర్వతము.

ప్రస్థానము. సం. వి. అ. న. 1. (గెలువనిచ్ఛయించిన రాజుయొక్క) ప్రయాణము: చూ, సంచారము; 2: చూ, శాస్త్రము.

ప్రస్థాపించు. సం. స. క్రి. చక్కఁగాస్థాపనము చేయు: చూ, స్థాపించు.

ప్రస్థాపితము. సం. విశే. చక్కఁగాస్థాపింపఁబడినది: చూ, స్థాపితము.

ప్రస్థితము. సం. విశే: చూ, ప్రయాతము.

ప్రస్ఫుటము. అం: చూ, స్థితకరణబంధములు.

ప్రస్ఫోటనము. సం. వి. అ. న. 1. చేట: చూ, శూర్పము; 2. ప్రకాశనము; 3. దెబ్బ: చూ, హతి.

ప్రస్రవణము. సం. వి. అ. న. 1: చూ, సెలయూట; 2. చెమట: చూ, స్వేదము. 1.

ప్రస్రావము. సం. వి. అ. పుం: చూ, మూత్రము.

ప్రస్వాపనము. అం: చూ, అస్త్రములు.

ప్రస్న. వా. వి: చూ, బ్రహ్మబిందువు.

ప్రహతము. సం. విశే. 1. కొట్టఁబడినది: ఆయస్తము, ఆవిద్ధము, ఆహతము, తాడితము, పర్యవస్తము; తద్వి.—కొట్టఁదగినది. (సం).—గాఢము; 2. పాడిచేయఁబడినది; 3. విస్తరింపఁబడినది.

ప్రహరణకలిత. అం: చూ, వృత్తము. 1. (ఒక్కొక్కపాదమునందు న, న, భ, న, తగణములు, ఎనిమిదింటయతి, 14వ ఛందస్సు.)

ప్రహరణము. సం. వి. అ. న: చూ, బాణము. 1.

ప్రహరము. సం. వి. అ. పుం. 1. జాము: చూ, యామము. 1; 2. దెబ్బ: చూ, హతి.

ప్రహరి. వై. వి. రూ-ప్రహారి.=ప్రాకారము. పా. 4, ఆ. 76: చూ, ప్రాకారము.

ప్రహరించు. సం. స. క్రి కొట్టు: చూ, మొత్తు. 2.

ప్రహరిచేయించు. మి. అ. క్రి: ప్రదక్షిణించు, ప్రహరిచుట్టు, ప్రహరిదిరుగు. [ఆ. 68.

ప్రహరిచుట్టు. మి. అ. క్రి.—పై.—వసు. 4,

ప్రహరిదిరుగు. మి. అ. క్రి.—పై—కాశీ. 1, ఆ. 116.

ప్రహర్షణము. అం: చూ, అలంకారము. 3. (ఒక కార్యమునకై ప్రయత్నించునపుడు ప్రకరణములయందె ఫలసిద్ధియగుట. "ఉదా.—గని యున్నచోటు గనిపెట్ట నంజనము వేయుటకు వేరుఁ ద్రవ్వఁబోగా నక్కడ నిధి దొరికినది"

ప్రహర్షణి. అం: చూ, వృత్తము. 1. (మ, న, జ, ర, గురువులు, 8 యతి, 13 వ ఛందస్సు.)

ప్రహర్షణుఁడు. సం. వి. అ. పుం: చూ, బుధుఁడు. 1.

ప్రహసనము. సం. వి. అ. న. 1. పెద్దనవ్వు: చూ, హాస్యము; 2. పరిహాసము: చూ, హేళి; అం. 3: చూ, నాటకము. (కథకల్పితము, పాషండ చోరాదులలో నొకఁడు నాయకుఁడు. హాస్యరసము ప్రధానము. భారతవృత్తి. సేవక, భిక్షుక, వేశ్యాప్రభృతులే రాజ పరివారము. ఒకటేయంకము. ముఖనిర్వహణ సంధులు రెండే.)

ప్రహసించు. సం. అ. క్రి. పెద్దనవ్వునవ్వు: చూ, హసించు.

ప్రహసితము. సం. వి. అ. న. శిరఃకంపముతోఁ గూడిననవ్వు. (ఇదిమధ్యమము): చూ, హాస్యము. 1. [లము. 2.

ప్రహస్తము. సం. వి. అ. పుం: చూ, ప్రత

ప్రహస్తుఁడు. సం. వి. అ. పుం: చూ, రాక్షసుఁడు. 1.

ప్రహారకుఁడు. సం. విణ: చూ, ప్రహారి. 1.

ప్రహారము. సం. వి. అ. పుం. 1.=బవరము: చూ, యుద్ధము; 2: చూ, రూ-ప్రహరము. 2.

ప్రహారి. సం. విణ. (న్. ఈ. న్) 1: చూ, హారకుఁడు. 3; వా. 2: చూ, రూ-ప్రహరి.

ప్రహాసుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

ప్రహి. సం. వి. ఇ. పుం. నూయి: చూ, సరస్సు. 1.

ప్రహిత. అం: చూ, దూతీచతుష్టయము.

ప్రహితము. సం. విణ. వింటనుండి విడువఁబడినది (బాణము.): చూ, బాణము. 1.

ప్రహీతుఁడు. సం. విణ: చూ, వ్యుత్పన్నుఁడు.

ప్రహేయము. అం: చూ, వృత్తము. 1. (న, న, మ, య గణములు. 8 యతి. 12వ ఛందస్సు.)

ప్రహేళిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, ప్రవల్హిక.

ప్రహ్లత్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ, రూ-ప్రహ్లాదము.

ప్రహ్లన్నుఁడు. సం. విణ: చూ, ప్రముదితుఁడు.

ప్రహ్లాదము. సం. వి. అ. పుం: చూ, సంతోషము.

ప్రహ్లాదుఁడు. సం. వి. అ. పుం. రూ-హ్లాదుఁడు. హిరణ్యకశిపుని కొడుకు: (చూ, సూనుఁడు. 1.) చూ, పరమభాగవతోత్తములు.

ప్రహ్వము. సం. విణ. 1. నమ్రము: చూ, వక్రిమము; 2. ఆసక్తము: చూ, సహితము.

ప్రళయము. సం. వి. అ. పుం. రూ ప్రలయము. 1. కల్పాంతము: చూ. సంవర్తము; 2. అపాయము: చూ, హాని. 2; 3. చావు: చూ, సావు; 4. మూర్ఛ: చూ, రోగము. 1.

ప్రళయములు. అం. వృత్తి, అవస్థా, శరీర, మను, బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివ, విరాట్పురుషప్రళయములు (10).

## ప్రా

ప్రాఁ. వై. విణ. =పురా. వెనుకటి: చూ, రూ-ప్రాఁత. 4. (వృత్తియందు ప్రాఁతశబ్దమునకు మీఁదివర్ణ

ములలోఁ బింపఁగా మిగిలినరూపము. ఉదా.- "ప్రామఱ్ఱి, ప్రావేలుపు" మొ.) (దీనికి వృత్తియందు అచ్చుపరమగునపుడు యడాగమంబును, పరుషములు పరంబులగునపుడు నుగాగమంబునగు. ఉదా.— "ప్రాయిల్లు, ప్రాయేఱు, ప్రాఁగొంపు, ప్రాఁజెఱువు, ప్రాఁబచ్చు, ప్రాఁబసిఁడి" మొ.)

ప్రాంగణము. సం. వి. అ. న. 1: చూ, ముంగిలి. 2; 2. పణవవాద్యము: చూ, స్వరము. 2

ప్రాంతము. సం. వి. అ. పుం. 1. తీరము: చూ, రోధస్సు; 2 =పంచే-పాంత: చూ, సమీపము. 1.

ప్రాంతరము. సం. వి. అ. న. 1. అడవి: చూ, విపినము; 2. తొఱ్ఱ: చూ, రంధ్రము. 1; 3. దవ్వయిన యెడారితోవ: చూ, మార్గము. 1; 4. పొలిమేర: చూ, హద్దు. 1.

ప్రాంశువు. సం. విణ. (ఉ) పొడుగైనది: చూ, పోగ. 3.

ప్రాఁకు. దే. వి. 1: చూ, ఉపఘ్నము; 2: చూ, మలినము. భాగ. ఆర. 7, ఆ. 28; అ. క్రి. 3: రూ-పాఁకు, అల్లు, ఎక్కు; 4: రూ-పాఁకు, ఎక్కు, జేరగు-జేరుగు, తడవు, ప్రాఁకుడెంచు. (సం. ప).—అధిరోహించు, ఆరోహించు.

ప్రాఁకుడు. దే. వి. రూ-పాఁకుడు. 1: ఎక్కుడు, జేరగు-జేరుగు. (సం. ప.)—అధిరోహణము, ఆరూఢి, ఆరోహణము, ఆరోహము; 2. పండ్లపాఁచి: చూ, శమలము.

ప్రాఁకుడెంచు. దే. అ. క్రి: చూ, ప్రాఁకు. 4. పా. 2, ఆ. 38.

ప్రాఁకులాడు. దే. అ. క్రి. రూ-పాఁకులాడు. 1. ప్రాఁకియెక్కు; గా. 2. బ్రతిమాలు; 3. పేఁకులాడు; 4. వచ్చినంతరాఁబట్టు.

ప్రాఁకెడువాఁడు. దే. విణ. 1: ఎక్కెడువాఁడు. (సం).—ఆరోహకుఁడు; వా. 2: చూ, పాకీవాఁడు. 2.

ప్రాఁకొను. దే. అ. క్రి: పాఁచిపట్టు.

ప్రాఁగబ్బము. వై. వి. బ, (ప్రాఁత + కబ్బము): చూ, వేదము.

ప్రాఁచి. వై. వి, విణ: చూ, రూ-పాఁచి. (ప్రాఁతదనుటకు.— హరి. పూ.5, ఆ. 209.)

ప్రాఁచిపురుగు. వా. వి. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1.

ప్రాఁజదువులపెట్టె. ద్వ. వి: చూ, సూర్యుఁడు.

ప్రాఁజదువులు. ద్వ. వి. బ: చూ, ప్రాఁగబ్బము. స్వా. 2, ఆ. 62.

ప్రాఁత. వై. వి. రూ-పాఁత. 1. భృత్యుఁడు. ఉ, హరి. 4, ఆ. 93: చూ, సేవకుఁడు; 2. బట్ట: చూ, వస్త్రము; 3. జీర్ణవస్త్రము: చూ, వస్త్రము; విణ. 4.=పురాతన. రూ-పాఁత-ప్రా, అడువ, తుకాటము, వెనుకటి. (సం).—చిరంతనము, చిరత్నము, జీర్ణము, టికము, పురాతనము, పురాణము-పూరాణము, ప్రతనము-ప్రత్నము, ప్రాక్తనము, (అవ్య)-కిన్న; 5. మొదలు, పూర్వము: చూ, లోవిడి; 6. ప్రాఁతది. "ప్రాఁత-చీర".

ప్రాఁతగిలు. వై. అ. క్రి.=ప్రాక్తన. ప్రాఁతపడు: రూ-ప్రాఁతగిల్లు, ప్రాఁబడు.

ప్రాఁతగిల్లు. వై. అ. క్రి.=—పై.—

ప్రాఁతఁబలుకులు. ద్వ. వి. బ: చూ, ప్రాఁగబ్బము.

ప్రాఁబడు. వై. అ. క్రి. 1: చూ, ప్రాఁతగిలు; 2. అలవడు: చూ, సిద్ధించు.

ప్రాఁబలుకులకెంకి. ద్వ. వి: చూ, సూర్యుఁడు. ఆం, భా. ప్ర. 181. [చూ, ప్రాఁగబ్బము.

ప్రాఁబలుకులు. ద్వ. వి. బ. రూ-ప్రాఁబల్కులు:

ప్రాఁబల్కులు. ద్వ. వి. బ.—పై.—ఉ, రా-2, ఆ. 178. [ర్యుఁడు. సాం. దే. 9.

ప్రాఁబల్కుసొమ్ముపెట్టె. ద్వ. వి: చూ, సూ

ప్రాక. దే. వి: చూ, రూ-పాక.

ప్రాకటము. సం. విణ: చూ, ప్రకటనము.

ప్రాకామ్యము. అం. పరిశి: చూ, సిద్ధులు. (విభూతులు.)

ప్రాకారము. సం. వి. అ. పుం.=ప్రహరి: అని, కంధావాటము, కళత్రము, నేమము, వరణము. (తె).—కోట, ప్రహరి-ప్రహారి.

ప్రాకృతభవము. పా: చూ, ప్రాకృతము.

ప్రాకృతభాషాభేదములు. అం. ఇవిఆఱు.— ౧. మహారాష్ట్రదేశములో ప్రాకృతము, ౨. శూరసేనదేశములో శౌరసేని, 3. మగధదేశములో మాగధి, ౪-౫ బాహ్లీక,సహ్యా, నేపాళ, పాండ్య, కేకయ, కుంతల, చోళ, భోట, గాంధార, సుధేష్ణ, ద్రవిడ, గౌడ, లాటదేశములను పిశాచదేశములందుఁ బైశాచియు, చూళికయును, ౬. ఆభీర, ఘూర్జరాది దేశములందపభ్రంశభాషయును వాడుచున్నారు:(చూ, ప్రాకృతము. 1;భాష.1.)

ప్రాకృతము. పా. ఒకానొకభాష. (సంస్కృత పదములు రెండువిధములుగాఁ దెనుఁగునంబ్రవేశించుచున్నవి. (1) అందుఁ గొన్ని ప్రాకృతభాషలోఁజొచ్చి ప్రాకృతపదంబులై అచ్చటనుండి తెనుఁగునఁజేరుచున్నవి; (2) మఱికొన్ని సంస్కృతశబ్దములు ప్రాకృతభాషయందుఁజేరక సరిగా తెనుఁగునంబ్రవేశించుచున్నవి. ఈసంస్కృత ప్రాకృతశబ్దములు తెనుఁగునఁ జేరునపుడు చివరమాత్రముస్వల్పములగుమార్పులు చెందినంజెందుఁగానియితర భేదములనొందవు. ఈద్వివిధపదంబులే తత్సమంబులని వ్యవహరింపఁబడును. ఇట్లు తెలుఁగులోనికి వచ్చిన సంస్కృత పదములు "సంస్కృతసమము" లనియు, ఇట్లే వచ్చిన ప్రాకృతపదములు "ప్రాకృతిసమము" లనియుఁదెలియఁబడుచున్నవి. ఇట్టి పదములు గాక, సంస్కృత ప్రాకృత శబ్దంబులలోఁ గొన్ని చివర మార్పులేగాక, పదములలోని వర్ణములు పోయిగాని, వర్ణములు మాఱికాని, క్రొత్తవర్ణములు చేరికాని మాఱు రూపంబులనొంది తెనుఁగునఁజేరెడు కొన్ని సంస్కృతప్రాకృతశబ్దములు "తద్భవంబులు" అని చెప్పఁబడును. ఇట్లు సంస్కృతమునుండి పుట్టినపదములు "సంస్కృతభవములు", ప్రాకృతమునుండిపుట్టినవి "ప్రాకృతభవములు" సంస్కృతసమ, ప్రాకృతసమ, సంస్కృతభవ,ప్రాకృతభవములేకాక, "దేశ్యములు" అనెడిపదంబులును దెలుఁగునంగలవు. సంస్కృతసమంబులు గాక తక్కిననాల్గు విధములైన యాంధ్రపదంబులు "ఆచ్ఛికములు" లేక అచ్చ తెనుఁగులనియుఁ దెలియఁబడును.(ఉ॥దర్పణము.) (ఇది తెలుఁగుభాషా ప్రణాళికయైనను విషమంతయుఁ దెలుపుటకిచేట వివరింపఁబడియె): (చూ, ప్రాకృత భాషాభేదములు, భాష. 1.); అం. 2: చూ, శాకాక్రియలు.

ప్రాకృతసమము. పా: చూ, ప్రాకృతము.

ప్రాకృతుఁడు. సం. విణ. పామరుఁడు: చూ, హీనుఁడు.

ప్రాకెన. వై. వి.=పాకాన్న. (రూ-పాకెన-పాకెన్న-ప్రాకెన్న) య. 4, అ. 115: చూ, పాకాన్నము.

ప్రాకెన్న. వై. వి =—పై.—

ప్రాక్తనము. సం. విణ: చూ, ప్రాఁత. 4.

ప్రాగల్భ్యము. సం. వి. అ. న. 1. ప్రగల్భత్వము; 2. స్త్రీలయొక్క అయత్నజమైన యొకానొక శృంగారచేష్ట.

ప్రాగ్జ్యోతిషము. అం: చూ, దేశములు.

ప్రాగ్భారము. సం. వి. అ. పుం. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. పర్వతములు

లోనగువాని శిఖరము: చూ, శిఖరము. 1.

ప్రాగ్రసరుఁడు. సం. విశే.1: చూ, ముందునడచువాఁడు; 2: చూ, మొదటివాఁడు.

ప్రాగ్రహరము. సం. విశే. 1. ముందునడచునది: చూ, ప్రాగ్ర్యము; 2. మొదటిది: చూ, శ్రేష్ఠము

ప్రాగ్రహరుఁడు. సం. వి. అ. పుం: చూ, ప్రధానుఁడు.

ప్రాగ్ర్యము. సం. విశే: చూ, ప్రాగ్రహరము.

ప్రాగ్ర్యుఁడు. సం. వి. అ. పుం: చూ, ప్రాగ్రహరుఁడు.

ప్రాగ్వంశము. సం. వి. అ. పుం హవిర్గృహము నకు ముందున్నసభాగృహము: చూ, సదనము. 1. [...ము: చూ, ...ము

ప్రాఘూణము. సం. వి. అ. పుం. రూ-ప్రఘూ

ప్రాచి. సం. వి. ఈ. స్త్రీ. 1. తూర్పు: చూ, హరిత్తు. 1; 2. పశ్చ్యాకటః: చూ, హరిత పత్రిక. [నై. 7,ఆ. 133.

ప్రాచితము. నై. వి: చూ, రూ-పాచితము.

ప్రాచీన. సం. వి. ఆ. స్త్రీ. చిఱుబొద్ది*: చూ, విద్ధకర్ణి.

ప్రాచీనబర్హి. సం. వి. న్. పుం. 1. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 2. ఒకానొక రాజు: చూ, రాజు. 1.

ప్రాచీనము. సం. వి. అ. న. 1.కంపకోట:చూ, వెలుగు; విశే. 2. పూర్వదిశయందుఁగలిగినది; 3. పూర్వకాలమందుఁ గలిగినది.

ప్రాచీనావీతము. సం. వి. అ. న. కుడిభుజము మీఁదుగా ఎడమపార్శ్వమున వ్రేలెడుజందెము: చూ, యజ్ఞోపవీతము. [నము. 1.

ప్రాచీరము. సం. వి. అ. న: చూ, రూ-ప్రాచీ

ప్రాచుర్యము. సం. వి. అ. న. ప్రచురత్వము.

ప్రాచేతసుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-ప్రచేతసుఁడు.

ప్రాచ్యము. సం. వి.అ. పుం. 1. శరావతియను నది యెల్లగాఁగల ప్రాగ్దక్షిణముల మధ్యదేశము: చూ, దేశములు; విశే. 2. తూర్పుదిక్కునందలిది: చూ, హరిత్తు. 1.

ప్రాచ్యవృత్తి. అం: చూ, వైతాళీయము, వృత్తము. 1. (బేసిపాదంబులందు 14 లఘువులు సరిపాదంబులందు 16 లఘువులు గలిగి బేసిపాదంబులేడింట సరిపాదంబుల తొమ్మిదింటయు తిగల వృత్తము.)

ప్రాజనము. సం. వి. అ న. ములుకోల: చూ, సిల్లు.

ప్రాజాపత్యకాండములు. అం: చూ, తైత్తిరీయ బ్రాహ్మణము.

ప్రాజాపత్యకృచ్ఛ్రము. అం: చూ, కృచ్ఛ్రము 6.

ప్రాజాపత్యము. సం. వి. అ న. 1. అధికారము: చూ, రవము. 1; 2 ఇష్టివిశేషము: చూ, యజ్ఞము; 3 పండ్రెండుదినములలోఁ ముగింపఁదగిన వ్రతము: చూ, కృచ్ఛ్రము. 6: చూ, వ్రతము; పుం. 4. మీరిరువురుఁగూడి ధర్మము చేయుఁడని వరునితో పరిభాషించి కన్నెనిచ్చి చేయు పెండ్లి: చూ, వివాహము; అం. 4: చూ, కర్మములు; 5: చూ, తానములు (శుద్ధతానములు.) [సారథి.

ప్రాజిత. సం. వి. ఋ.పుం. తేరుపూన్పరి: చూ,

ప్రాజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. మంచిబుద్ధిగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. బుద్ధి: చూ, హృల్లేఖము. 2.

ప్రాజ్ఞి. సం. వి. ఈ. స్త్రీ. 1. లౌకికవ్యవహారమునందు మిక్కిలి తెలివిగల ఆఁడుది: చూ, ప్రాజ్ఞ. 1; 2. పండితునిభార్య: చూ, భార్య.

ప్రాజ్ఞుఁడు. సం. విశే. 1: చూ, సుధి; 2: చూ, సమర్థుఁడు. [రాశము.

ప్రాజ్యము. సం. విశే. అధికము: చూ, హే-

ప్రాడ్వివాకుఁడు. సం. వి. అ. పుం. తగవరి: చూ, స్వామి. 3. [ప్రాణహింసకము.

ప్రాణగొడ్డము. నై. విశే.=ప్రాణకుట్టు: చూ,

ప్రాణదశకముఁగొనురీతి. పా. ఎవని సూక్ష్మదే

శలో నెవని ప్రాణదశ కనుఁగొనవలెనో యట్టివాని సూక్ష్మదశాపరిమాణమును ప్రాణదశానాథుని మహాదశా సంవత్సరసంఖ్యచే గుణింపవలెను. అట్లుగుణించిన మొత్తమును 120చే భాగించినయెడల ప్రాణదశాపరిమాణము తెలియును. [భర్త; 2: చూ, యముఁడు.

ప్రాణనాథుఁడు. సం. వి. అ. పుం. 1: చూ,

ప్రాణభయము. సం. వి. అ. న. ప్రాణమునకు భంగము. (వా)

ప్రాణము. సం. వి. అ. పుం. 1.=ప్రాణము గాలి: చూ, వాయువు: 2.=పానము. హృదయమందలిగాలి: చూ, వాయువు; 3. కావ్యజీవనము; 4. బలిమి: చూ, శక్తి. 1; 5. బోళము: చూ, శశము; బ. 6.=ప్రాణము: అసువు-అసువు, చైతన్యము, జీవము, జీవితము, (తె). - ఉసుము, పానము, మందల, మిడుకు; తద్వి. -కొంచెము మిగిలియున్న ప్రాణము, - (తె).—కట్టుసురు, (మి) కొఱప్రాణము; విణ 7. నిండింపఁబడినది: చూ, సంపూర్ణము.

ప్రాణము ప్రాణముగా. జా. ఏకీభావముతో. "ప్రాణంబు ప్రాణంబుగా నిను మన్నింపఁడో" (పారి. 2, ఆ. 25.)

ప్రాణముగక్షించుట. అం: చూ, చిహ్నములు.

ప్రాణములు. అం 1. ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానవాయువులు: చూ, వాయువు; 2. ఘాతజధ్వనులతోను తన్మధ్యస్థములైన విరామకాలములతోనైన నృత్యగీతవాద్యకాల పరిచ్ఛేదనమే తాళశబ్దార్థము. ఇట్టి తాళమునకు ప్రాణములు 10. కాలప్రాణాది: చూ, తాళప్రాణములు.

ప్రాణవాయువు. సం. వి. ఉ. పుం: చూ, ప్రాణము. 1—2. [ప్రవేశము.

ప్రాణాచారము. సం. వి. అ. పుం. ప్రాయో

ప్రాణాచార్యముపడు. మి. అ. క్రి: చూ, పగముపడు. 2.

ప్రాణాయామము. సం. వి. అ. పుం. "ఓం భూః ... ... ... ... బ్రహ్మభూర్భువస్సువరోమ్.": చూ, యోగాంగములు (అంగము. 9.) (నాసికాముఖములయందు సంచరించెడు వాయువును మంత్రపూర్వకముగా నిరోధించుట.) (చూ, ఓమ్, గాయత్రి.)

ప్రాణి సం. వి. న్. పుం. 1. మనుష్యాదిజంతువు: ఆత్మ, వీరుఁడు, చేతనము; విణ. 2. ప్రాణముగలది: చూ, హంసుఁడు. 2.

ప్రాణిద్యూతము. సం. వి. అ. న. కోడిపందెలోనగునది: చూ, సమాహ్వయము. 2.

ప్రాణుఁడు. సం. వి. అ. పుం: చూ, బ్రహ్మ. 1.

ప్రాణులు. అం. ప్రాణసహాయముచేఁ బల్కఁబడుహల్లులు ప్రాణులనఁబడును. ఉదా. — "క, గి, చు, న్యా, టే, మ్లు, యొ, రౌ." మొ.

ప్రాణేశుఁడు. సం. వి. అ. పుం: చూ, ప్రాణనాథుఁడు. 1-2. [సాదము. (1)

ప్రాతరాశనము. సం. వి. అ. పుం. చద్ది: చూ,

ప్రాతర్భోజనము. సం. వి. అ. న.—పై—

ప్రాతస్స్నానము. సం. వి. అ. పుం. వేకువతానము: చూ, స్నానము. 1.

ప్రాతస్సంధ్య. అం. ప్రాతఃకాలసంధ్యావందనము: చూ, సంధ్యావందనము.

ప్రాతికూల్యము. సం. వి. అ. న. ప్రతికూలత్వము.

ప్రాతిపదికము. పా. ధాతుభిన్నంబును ప్రత్యయభిన్నంబును ప్రత్యయాంతభిన్నంబునగు అర్థవచ్ఛబ్దరూపము. దీనికినామమనియుఁ పేరుగలదు. ఉదా.—శివ-శివా, హరి, నదీ. మొ.

ప్రాతిబోధకము. అం: చూ, చుంబనస్థానములు.

ప్రాతిభావ్యము. సం. వి. అ. న. ప్రతిభూత్వము.

ప్రాతివేశిని. అం. 1. దూతికావిశేషము: చూ, నాయికలు; 2: చూ, దూతీచతుష్టయము.

ప్రాతిహారకుఁడు. సం. వి. అ. పుం. గారడీ

విద్యయందు శ్రేష్ఠుఁడైనవాఁడు: చూ, వ్యాళ గ్రాహి.

ప్రాథమకల్పికుఁడు. సం. వి. అ. పుం. క్రొత్తగా చదువ నారంభించిన శిష్యుఁడు: చూ, శైక్షుఁడు.

ప్రాథమికుఁడు. సం. విణ: చూ. మొదటివాఁడు.

ప్రాథమ్యము. సం. వి. అ. న. ప్రథమత్వము.

ప్రాథేయపడుట. సం. క్రి. వేడుకొనుట (తె. ప)

ప్రాధేయపడుట. వి. క్రి.—పై—(వాడుక)

ప్రాదుర్భవించే సం. అ. క్రి. పుట్టు: చూ, సంభవించే. [చూ, సంభవము. 1.

ప్రాదుర్భావము. సం. వి. అ. పుం. పుట్టుక:

ప్రాదుర్భూతము. సం. విణ. పుట్టినది: చూ, సంజాతము. [స్వప్నము. 3·

ప్రాదేశనము. సం. వి. అ. న. దానము: చూ,

ప్రాదేశము. సం. వి. అ. పుం: చూ, రూ-ప్రదేశము. 3—4.

ప్రాధాన్యము. సం. వి. అ. న. ప్రధానత్వము.

ప్రాపకుఁడు. సం. విణ: ఆశ్రయుఁడు (తె).— పొందువాఁడు. [లాభము. 1.

ప్రాపణము. సం. వి. అ. న.=ప్రాపు: చూ,

ప్రాపణీయము. సం. విణ. పొందఁదగినది: చూ, లభ్యము. 1. [ఆ. 244: చూ, సక్తముగు.

ప్రాపించే. సం. స. క్రి. పొందు. ఉ, రా. 6,

ప్రాపు. పై. వి. 1.=ప్రాపణమ్. ఆశ్రయము: చూ, సన్నిధానము. 2; 2: చూ, సమీపము.

ప్రాపుగొను. వా. స. క్రి: అండగొను, ఊఁత కొను, ఊఁదు,ఊను,చేపట్టు, తాచే,తొట్టు, తొడుకు, పట్టు. (సం).—అవలంబించే, ఆలంబించే, ఆశ్రయించే, ఉపసర్పించే.

ప్రాపుచెఱచేవాఁడు. వా. విణ: (సం).— ఆశ్రయాశుఁడు. [పరాసువు.

ప్రాప్తపంచత్వము. సం. వి. అ. పుం: చూ,

ప్రాప్తము. సం. విణ. 1. పొందఁబడినది: చూ, సంసక్తము; 2. కూడుకొన్నది: చూ, సహితము. [పుఁడు; 2. చూ, సుధి.

ప్రాప్తరూపుఁడు. సం. విణ. 1: చూ, సురూ

ప్రాప్త్యాశ. అం. (ఉపాయాపాయములయుక్తిచేఁ గార్యసంభవము ) (బహుదూరవ్యాపి కథ పతాక; అపాయములేమండఁ గార్యమొనర్ప యత్నించుట నియతాప్తి; కొంతవఱకేవచ్చి నిలిచిపోవుకథ ప్రకరి.)

ప్రాప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. పొందు: చూ, లాభము. 1; 2. శుభోదయము· చూ, లాభము 1; 3. అధికము: చూ, హెచ్చు. 1; అం. 4 ఒకఐశ్వర్యము: చూ, సిద్ధులు (విభూతులు) [చూ, సక్తముగు.

ప్రాప్తించే సం. అ. క్రి. కలుగు, పొందు:

ప్రాప్యము. సం. విణ: చూ, ప్రాపణీయము.

ప్రాబల్యము. సం. వి. అ. న. ప్రబలత్వము, బలిష్ఠత.

ప్రాభవము. సం. వి. అ. న:చూ, ప్రభుత్వము.

ప్రాభాతికము. సం. వి. అ. న: చూ, రూ– ప్రభాతము.

ప్రాభృతము. సం. వి. అ. న. కానుక: చూ, నూడిది.

ప్రామాణికుఁడు. సం. విణ. 1. మేరమీఱని వాఁడు; 2. సత్యముతప్పనివాఁడు; 3. శాస్త్రము నెఱిఁగినవాఁడు: చూ, శాస్త్ర విదుఁడు.

ప్రామాణ్యము. సం. వి. అ. న. 1.దృష్టాంతము: చూ, వృత్తాంతము. 7; 2:చూ,సాక్ష్యము.1.

ప్రామిడి. దే. వి. 1. క్రౌర్యము: బెట్టిదము; విణ. 2. క్రూరము: చూ, రౌరవము. 2; 3. క్రూరుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 4. క్రూరురాలు. విక్రి. 6, ఆ.73:చూ,స్త్రీ.

ప్రామినుకులు. ద్వ. వి. బ. రూ-ప్రామిన్కులు: చూ, ప్రాఁగబ్బము.

ప్రామిన్కులు. ద్వ. వి. బ.-పై.-య.1,ఆ. 16.

ప్రామిాత్యము. సం. వి. అ. న. అప్పు: చూ, వాగకము. (1).

ప్రాము. దే. స. క్రి. 1. రూ-పాము. విజ. 3, ఆ. 80: చూ, రుద్దు. 1; 2. పూయు. కాశీ. 7, ఆ. 36: చూ, లేపనముచేయు; 3. మూయు; స్వా. 4, ఆ. 106: చూ, స్థగనముచేయు; 4. తడిపోవనొత్తు. భాగ. 1, స్క-ం. 192: అప్పళించు, ఉసుము, ఒత్తు, చేఱచు. తుడుచు-తుడ్చు, నూకు; 5. చెఱుచు చూ, ఱాచు; 6. పీడించు చూ, హింసించు 2; 7 ఖండించు మార్క-. 1, ఆ. 39: చూ, సెలగు.

ప్రాముడు. దే. వి: చూ, పులుముడు.

ప్రాయశ్చిత్తము. సం. వి అ. న.—పాచితము—ప్రాచితము: చూ, శిక్ష. 1.

ప్రాయము. సం. వి. అ. పుం. 1.—పరువము—పాయము. పాండు. 2, ఆ. 27: చూ, పయస్సు. 1; 2. మరణార్థముసర్వకర్మపరిత్యాగపూర్వకమైన ఉపవాసము: చూ, లంకణము; 3. చావు: చూ, సావు; 4: చూ, బాహుళ్యము; 5. వృత్తియందుత్తరపదమైనచో సమానము. "పశుప్రాయము" మొ.

ప్రాయి. దే. వి. 1. పౌరుషము. జై. 7, ఆ. 130; చూ, శక్తి. 1; 2. భాగ్యము. పారి. పూ. 5, ఆ. 222: చూ, సంపద; 3. సౌమంగల్యము. నై. 2, ఆ. 138.

ప్రాయిడి. దే. విణ. 1: దరిచేపి. (సం).—దీనుడు; 2. భాగ్యహీనము: చూ, నీదరము. 1.

ప్రాయికము. సం. విణ: చూ, సామాన్యము. 3.

ప్రాయేఱు. ద్వ. వి. మున్నీరు: చూ, సముద్రము.

ప్రారంభము. సం. వి. అ. పుం. 1. ఆరంభము: చూ, సన్నాహము. 2; 2. దొరకోలు. చూ, సన్నాహము. 2.

ప్రారంభించు. సం. అ. క్రి: చూ, సమకట్టు. 2.

ప్రారబ్ధము సం. వి. అ. పుం. 1. శరీరమునెత్తించెడి కర్మవిశేషము. ఆగామి, సంచిత, ప్రారబ్ధములలో నొకటి: చూ, త్రియము; విణ. 2. ఆరంభము: చూ, సన్నాహము. 2.

ప్రారబ్ధి. సం. వి. ఈ. స్త్రీ: చూ, కరిబంధము.

ప్రార్థకుడు. సం. విణ. 1: కథంకథికుడు, పరిశ్నకర్త, పర్పెష్ట (తె).—అడుగువాడు; 2: చూ, వేడువాడు.

ప్రార్థన. సం. వి. ఆ స్త్రీ. రూ-ప్రార్థనము. 1 అడుగుట: చూ, వేడికోలు; 2 వేడుట: చూ, స్తోత్రము.

ప్రార్థనము. సం. వి అ. న.—పై—

ప్రార్థనార్థకము. పా. వ్యతిరేకమధ్యమపురుష చివర ఎ, ఏ, ఒ, ఓ, అయ్యా, అమ్మ అనునవిచేరి ప్రార్థనార్థకమగును. ఉదా.—పండవె, పండవే, పండవొ, పండవో, పండవయ్యా, పండవమ్మ. (ఇట్లు పండరె మొ.)

ప్రార్థనీయము. సం. విణ. 1. అడుగదగినది; 2. వేడదగినది: ఆశాస్యము.

ప్రార్థించు. సం. స. క్రి. 1. వేడు: చూ, వేడికొను; 2. కోరు: చూ, వాంఛించు.

ప్రార్థితము. సం. విణ. 1. అడుగబడినది: చూ, వాంఛితము; 2. వేడబడినది: అర్థితము—అర్దితము; 3. శత్రువుచే అడ్డగింపబడినది: చూ, రుద్ధము 1. [వేడబడినవాడు.

ప్రార్థితుడు. సం. విణ. అభ్యర్థితుడు: చూ,

ప్రాలంబము. సం. వి. అ. న. మెడనుండి సరిగా నురమున వ్రేలెడు పూలదండలోనగునగ: చూ, భూషణము. 2

ప్రాలంబిక. సం. వి. ఆ. స్త్రీ మెడనుండి సరిగా నురమున వ్రేలెడు బంగారు కాసులవండలోనగునది: చూ, భూషణము. 2.

ప్రాలు. దే. వి. బ: చూ, రూ-పాలు. 7—8.

ప్రాలుమాలిక. దే.వి: చూ, రూ-పాలుమాలిక.

ప్రాలుమాలు. దే. అ. క్రి: చూ, రూ-పాలుమాలు.

**ప్రాలేయము.** సం. వి. అ. న: చూ, హిమము.

**ప్రాల్మాలిక.** దే వి: చూ, రూ-పాలుమాలిక.

**ప్రాల్మాలు.** దే. అ. క్రి: చూ, రూ-పాలు మాలు. స్వా. 1, ఆ. 9.

**ప్రావ.** వై. వి. 1. దోషము: చూ, వృజినము. 1; 2. పద్ధతి. వై. 2, ఆ. 112: చూ, విధ ము. 1; విణ. 3. అనుకూలము కళా. 3, ఆ. 191: చూ, స్నేహము. 1; 4. యుక్తము. పర. 1, ఆ. 126: చూ, సహితము.

**ప్రావరణము.** సం. వి. అ. న. 1. ఉత్తరీయము: చూ, వస్త్రము; 2. మునుఁగు: చూ, వ్యా పనము.

**ప్రావారము.** సం. వి. అ. పుం. 1: చూ, ప్రా వరణము. 1; 2. కంబళి: చూ, రల్లకము; 3.=పావడ. అంగదట్టము: చూ, వస్త్రము.

**ప్రావీణ్యము.** సం. వి. అ. న. ప్రవీణత్వము: చూ, సామర్థ్యము. 1.

**ప్రావు.** వై. అ. క్రి: చూ, రూ-పరవు. 2.

**ప్రావృట్టు.** సం. వి. ష. స్త్రీ. వర్షర్తువు. (రూ-ప్రావృష: చూ, మాసద్వయము(ఋతువులు)

**ప్రావృతము.** సం. విణ. కప్పుకోఁబడినది (దు ప్పటి.)

**ప్రావృతుఁడు.** సం. విణ: చూ, హీనుఁడు.

**ప్రావృష.** సం. వి. ష. స్త్రీ: చూ, రూ-ప్రావృట్టు.

**ప్రావృషాయణి.** సం. వి. ఈ. స్త్రీ: చూ, శూకశింబి*.

**ప్రావృషేణ్యము.** సం. వి. అ. పుం. 1. కడప*: చూ, హలిప్రియము; 2. కోడిసె*: చూ, వత్సకము; విణ. 3. ప్రావృట్కాలమునఁ బుట్టినది.

**ప్రావేలుపు.** ద్వ. వి. (ప్రాఁత + వేలుపు) రూ-ప్రావేల్పు. అసురుఁడు, పూర్వదేవుఁడు: చూ, రాక్షసుఁడు. 1. [సాపాటు.

**ప్రాశనము.** సం. వి. అ. న. కుడుపు: చూ,

**ప్రాశస్త్యము.** సం. వి. అ. న. ప్రశస్తత్వము.

**ప్రాశించు.** సం. స. క్రి. 1: చూ, సాపడు; 2. పానముచేయు: చూ, త్రాగు.

**ప్రాశితము.** సం. విణ. 1. భుజింపఁబడినది: చూ, లిప్తము. 2; 2. త్రాగఁబడినది: ఆపీతము, పీతము.

**ప్రాశ్నికుఁడు.** సం. వి.అ. పుం. 1: చూ, సభ్యుఁ డు. 1; విణ. 2. ప్రశ్నచేయువాఁడు: కథం కథికుఁడు, ప్రశ్నకర్త, ప్రష్ట, ప్రార్థకుఁడు. (తె).—అడుగువాఁడు.

**ప్రాస.** పా. ప్రాసమనఁబ్రతిచరణముయొక్క రెండవయక్షరము. "అనంతరాక్షరంప్రాస" యని నన్నయ భట్టీయము. ప్రాసమునకు హల్లెముఖ్యముగాని స్వరము ప్రధానము గాదు. అనఁగా నొకేహల్లు ఏయచ్చుతోనై నఁగూడి యుండవచ్చుననుట. మొదటి చర ణమందలి రెండవవర్ణమేదో యదే నాల్గుచర ణములందును రావలెను. ప్రాసాక్షరమునకు ముందు హ్రస్వమున్న హ్రస్వము. దీర్ఘము న్నదీర్ఘము. సున్నయున్నసున్న. నాల్గుచో ట్ల సరిగ నుండవలసినదే. ప్రాసాక్షరములు ద్విత్వ, సంయుక్తములు గలవయ్యోనేని నాల్గుచోట్ల నట్టి ద్విత్వసంయుక్తములే రా వలెను. సున్నగాని సంయుక్తముగాని యు న్నపుడు దానికిఁబూర్వము హ్రస్వదీర్ఘము లతోఁబనిలేదు. అవి యెట్లయినను గురువులే. కం॥ చంచలలోచన లప్పుడు । గాంచిరి కమలాకరంబుఁ గాననసీమన్." రేఫసం యుక్తముగాని అఱసున్నగాని యొకపాద మందుండి తక్కినచో లేకున్నను దప్పు లేదు. "ఉ॥ క్షత్రియ వంశవర్ధనులు సర్వ జనస్తుతి పాత్రులైన మాం । ధాతృ ముఖావ నీశ్వరులు." "వాఁడు పరమాప్తుఁడని నే హీడక." సంధివలన మాఱిన సిద్ధమైన "గ, స, డ, ద, వ, బ, య" లు మిత్రములు

"ఉ. భయభక్తుల తోడనువా । నియెడలనేఁ దిరుగుచుంటి." ద్విత్వము, బిందువునుగలిసి ద్విత్వములైన "సమ"లు సిద్ధములైన "న్నమ్మ" లతో మైత్రిసందును. "ఉ. భ। క్తిమ్మురహరు పూజనములు । నెమ్మదితోఁ జేతు." ఇత్యాది. (చూ, త్రిప్రాస.) (ఛందోలక్షణము.)

ప్రాసంగము. సం. వి. అ. పుం: చూ, తలకాఁడి (కాఁడికివెనుకటికాఁడిఅనికొందఱు)

ప్రాసంగికము. అం: చూ, వస్తువు. 2.

ప్రాసంగ్యము. సం. వి. అ. పుం. కాఁడిమోసెడుఎద్దు, శాకటము: చూ, వృషభము. 1.

ప్రాసఁగు. దే. వి. ఒకసస్యము. పాండు. 3, ఆ. 3; అచ్చ. కిష్కిం, కాం. 69: చూ, స్తంబకరి (ధాన్యము.)

ప్రాసము. సం. వి. అ. పుం. 1: చూ, ప్రాసయతి; 2: చూ, ప్రాస; 3. ఈఁటె: చూ, బాణము. 1; అం. 4: చూ, ముప్పదిరెండాయుధములు.

ప్రాసయతి. పా. (ప్రాసము) ప్రాసయతియన పద్యపాదద్వితీయాక్షరమును, విశ్రిమాక్షరద్వితీయాక్షరమును, మైత్రిఁగనుట. "భానురంబగు పాత్రముచేసినాఁడ." ఇందు భా తర్వాతి "స" ప్రాస; భాను యతిచే నరి కాదు కావున, చే తర్వాతి "సి" ప్రాసకు సరిపుచ్చఁబడియె. ప్రాసయతి సీస, గీత, లయగ్రాహులందె కలదు. సీస, గీతములకుఁ బ్రాసలేదు. లయగ్రాహి లయ విభాతులకుఁ బ్రాసయతియేగాని యతిలేదు. దండకమునకు గణప్రధానమెకాని యతిప్రాసలులేవు. ఇత్యాది. [(ప్రసవము=పుష్పము.)

ప్రాసవము. సం. విణ. ప్రసవసంబంధమైనది.

ప్రాసాదము. సం. వి. అ. పుం. 1. దేవళము; చూ, సదనము. 1; 2. రాజగృహము: చూ, సదనము. 1.

ప్రాసికుఁడు. సం. విణ: కాంతికుఁడు, కొంతికుఁడు. (తె).—ఈఁటెకాఁడు.

ప్రాహ్ణము. సం. వి. అ. పుం. ఉదయాది పదిగడియలవఱకుఁ గలకాలము, లేఁబగలు:చూ, వాసరము.

# ప్రి

ప్రిదులు. వై. అ. క్రి. 1.=భిద్. విరియు.స్వా. 3, ఆ. 23: చూ, వికసించు; 2. బిగువుతగ్గు: చూ, సడలు 6; 3. తగ్గు కళా. 8, ఆ. 99: చూ, సుప్రిక్కు. 9; 4. ఊడు. మార్క. 7, ఆ. 242: చూ,సడలు. 4; 5. జాఱు: చూ, సడలు. 5; 6. తొలఁగు. హరి. పూ. 7, ఆ. 96: చూ, విరియు. 5.

ప్రియ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రియురాలు: చూ, స్త్రీ; దే. వి. (1): చూ, పిర-పిఱ.

ప్రియంగువు. సం. వి. ఉ. స్త్రీ. 1. కొఱ్ఱలు: చూ, ధాన్యము; 2. నల్లావలు: చూ, సర్షపము; 3. పిప్పలి*: చూ, శొండి (పిప్పలి); 4.=పేంకణము*: చూ, సన్నకదుర్వు; న- 5. కుంకుమము: చూ, వహ్నిశిఖము. 1.

ప్రియంపడు. మి. అ. క్రి: రూ-ప్రియపడు. ఇష్టమగు: చూ, సంధించు. 2.

ప్రియంవద. అం: చూ, వృత్తము. 1. (న, భ, జ, రగణములు. 8 యతి. 12వ ఛందస్సు.)

ప్రియంవదుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకఖేచరుఁడు: చూ, వేలుపు (దేవతాభేదములు); విణ.2.ఇచ్చకమాడువాఁడు:చూ,శ్లక్ష్ణుఁడు.2.

ప్రియకము. సం. వి. అ. పుం. 1:చూ, ప్రియంగువు. 5; 2. చిత్రవర్ణముగలజింక:చూ,హరిణము. 1; 3. తుమ్మెద: చూ, సారంగము. 3; 4. కడప*:చూ,హాలిప్రియము; 5. (పేం

కణము*: చూ, శ్యామ. 7; 6. వేఁగిస *: చూ, సర్జకము. 2.

ప్రియకాంత. అం: చూ, వృత్తము. 1. ("న, య, న, య, న గురువులు. 11 యతి 16 వ ఛందస్సు); వా. సం. వి. ఆ. స్త్రీ. 2 చూ, ప్రియురాలు.

ప్రియత. సం. వి. ఆ. స్త్రీ: చూ, స్నేహము.

ప్రియదర్శికనాటిక. అం. (శ్రీహర్షుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు. [పడు.

ప్రియపడు. మి. అ. క్రి: చూ, రూ-ప్రియం

ప్రియము. సం. వి. అ. పుం. 1. వృద్ధి *: చూ, రాజార్హము; 2: చూ, స్నేహము. మార్కం. 3, ఆ. 98; 3: చూ, సంతోషము; విణ. 4: అనురక్తము. ఇష్టము: చూ, వల్లభము. 2; 5: (తె).—గాయకము, గిరాకి; 6. కోరఁబడినది: చూ, వాంఛ; అం. 7: చూ, జన్యరాగములు.

ప్రియవాది. సం. విణ. (న్. ఈ. న్): చూ, ప్రియంవదుఁడు. 2.

ప్రియవాదిక. సం. వి. ఆ. స్త్రీ. 1. వివాహాది ప్రయుక్తమగు మంగళవాద్యము: చూ, వీణె; 2. వివాహాది ప్రయుక్తమంగళవాద్యధ్వని: చూ, స్వరము. 2.

ప్రియాల. సం. వి. ఆ. స్త్రీ. ద్రాక్ష *: చూ, స్వాదుఫల.

ప్రియాలము. సం. వి. అ. పుం. 1. రూ-పియాళము *: చూ, సన్నకదుర్వు; 2. అడవిమామిడి: చూ, మామిడి. [లము. 1. *.

ప్రియాళువు. సం. వి. ఉ. పుం: చూ, ప్రియా

ప్రియుఁడు. సం. వి. అ. పుం. 1. ప్రాణనాథుఁడు: చూ, సామి. 2; 2: చూ, స్నేహితుఁడు.

ప్రియురాలు. వా.మి. వి: చూ, ప్రేయసి.

# ప్రీ

ప్రీణనము. సం. వి. అ. న. తృప్తిఁబుట్టించుట: చూ, సౌహిత్యము.

ప్రీతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, సంతోషము. పాండు. 2, ఆ. 104: లక్ష్మీ. 3, ఆ. 108; 2 =ప్రాతి: చూ, స్నేహము; 3. మన్మథుని భార్య: చూ, భార్య; అం. 4: చూ, యోగములు; 5: చూ, వృత్తము. 1. (ఒక్కొక్క పాదమున ఒకరగణము రెండుగురువులు గలది 5వ ఛందస్సు.)

ప్రీతిదత్తము. సం. వి. అ. న. అత్తగారి చేతఁగాని మామగారిచేతఁగాని ప్రేమ చేనియ్యఁబడినదియు పాదవందన కాలమునందియ్యఁబడినదియునైన స్త్రీధనము: చూ, విత్తము. 1.

ప్రీతుఁడు. సం. విణ: చూ, హృష్టుఁడు.

# ప్రు

ప్రుంగుడు దే. వి: చూ, రూ-ప్రుంగుడు. 1—2—3. [భాగ. 7, స్కం. 12.

ప్రుచ్చు. దే. అ. క్రి: చూ, రూ-ప్రుచ్చు. 5.

ప్రుప్పి. దే. వి: చూ, రూ-ప్రుప్పి. 1—2; 3. మణిదోషవిశేషము: చూ, రత్నము. 1.

ప్రువ్వు. వై. వి.=ప్రులక: చూ, రూ-ప్రురుగు.

ప్రుష్టము. సం విణ: చూ, రూ-ప్లుష్టము.

# ప్రె

ప్రెంకడము. వై. వి.=ప్రియంగు *: చూ, సన్నకదుర్వు.

ప్రెంకణము. వై. వి.=—వై.—

ప్రెక్కణము. వై. వి.=ప్రేక్షణము: చూ, రూ-పెక్కణము. 1—2.

ప్రెగడ. వై. వి.=పరిధాని (ద్వయమని శ.ర): చూ, రూ-పెగడ. 1—2—3; అం. 4. (అమాత్యుఁడు): చూ, రాజ్యాంగములు.

ప్రెగ్గడ. వై. వి.=పరిధాని (ద్వయమని శ. ర.) (పేరు + కడ)—పై— (యువరాజునకు.-వై. 3, ఆ. 28.) [సాని: చూ, భార్య.

ప్రెగ్గడసాని. ద్వ. వి. మంత్రిభార్య, మంత్రు

ప్రెబ్బ. దే. వి: చూ, రూ-పర్బ్బ *.

ప్రెబ్బలి. దే. వి.—పై.— [నిజముగా.

ప్రెబ్బొత్తి ద్వ. క్రి. విశ. (పేరు + బొత్తి)

ప్రెవడ. ద్వ. వి: చూ, రూ-ప్రెగడ.

## ప్రే

ప్రేంకడము. వై. వి.=ప్రియంగు *. రుక్మి. 3, ఆ. 35: చూ, సన్నకదుప్రు.

ప్రేంకణపద్ధతి. అం: చూ, ఉద్ధతము.

ప్రేంకణము. వై. వి. 1.=: చూ, రూ-ప్రేంకడము. *. స్వా. 3, ఆ. 84; అం. 2: చూ, నాటికలు (ఒకంకము, యుద్ధకథ, నీచపాత్రనాయకుఁడు). [డము *.

ప్రేంకనము. వై. వి.=: చూ, రూ-ప్రేంక

ప్రేంఖ. సం. వి ఆ. స్త్రీ. 1. డోల, ఉయ్యాల: చూ, సవారి; 2. పర్యటనము: చూ, విహారము. 1; 3. నృత్యము: చూ, వ్యంజకము. 1; 4.=పేరెము. అశ్వగతి: చూ, పేరెము.

ప్రేంఖణము. సం. వి. అ. న. 1. నృత్యవిశేషము. భాగ. విరా. 1, ఆ. 233. చూ, ప్రేంఖ. 3; 2: చూ, ప్రేంఖ. 2; 3. ప్రవేశము: చూ, సాహసము. 1; 4. నాటకము: చూ, వ్యంజకము.1. [బంధములు.

ప్రేంఖాయితము. అం: చూ, ఉత్తానకరణ

ప్రేంఖావతి. అం: చూ, వ్యానకరణ బంధములు. (ఆఱువదియగు విపరీతకరణబంధములలో నొకటి).

ప్రేంఖితము. సం. విశ. 1. ఊఁచఁబడినది, ఆందోళితము: చూ, లోలితము; 2. కదలింపఁబడినది: చూ, వేల్లితము. 2; అం. 3: చూ, ఆరోహివర్ణగతాలంకారములు; 4: చూ, అవరోహి వర్ణగతాలంకారములు.

ప్రేంఖోలిక. సం. వి. ఆ. స్త్రీ. చాతాడోల: చూ, సవారి.

ప్రేంఖోళితము. అం: చూ, కరణములు.

ప్రేఁపుడు. దే. విశ. అధికుఁడు. పంచ. నా. 1, ఆ. 414: చూ, హేమాహేములు.

ప్రేఁబ్రాలు. దే. వి. బ. (ప్రేల + ప్రాలు) ప్రేలగింజలు. పాండు. 4, ఆ. 196: చూ, పేలలు.

ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 2. ఈక్షణము: చూ, వీక్షణము; 3. నృత్యేక్షణము.

ప్రేక్షణము. సం. వి. అ. న. 1. నేత్రము: చూ, లోచనము; 2: చూ, ప్రేక్ష. 2; 3.పర్యేక్షణము; 4.=పెక్కణము. సాభినయనృత్యము: చూ, వ్యంజకము. 1; 5.=పెక్కణము. జెట్టీల కుస్తీతావు, మల్లరంగము: చూ, వ్యంజకము. 1: (చూ, మల్లశాస్త్రము).

ప్రేక్షణికుఁడు. సం. విశ. 1: దర్శకుఁడు. (తె).—చూచేవాఁడు; 2: చూ, ప్రతిహారుఁడు. 2. [నీయము: చూ, వీక్ష్యము. 2.

ప్రేక్షణీయము. సం. విశ. చూడఁదగినది: దర్శ

ప్రేక్షితము. సం. విశ. చూడఁబడినది, వీక్షితము: చూ, స్పష్టము.

ప్రేగు. దే. వి: చూ, రూ-ప్రేవు.

ప్రేచే. వై. స. క్రి.=ప్రేరణ. రూ-ప్రేరేచే: చూ, రేచే.

ప్రేతపురము. సం. వి. అ. న. యమపట్టణము:

చూ, సీమ (1) (దేశములు.)

ప్రేతపురీశాంశము. అం: చూ, షష్ట్యంశములు.

ప్రేతము. సం. వి. అ. పుం. 1. నరకమందుండు జంతువు; 2. ఒకానొక భూతము: చూ, భూతము. 2; విణ. 3. పీనుఁగు: చూ, సంస్థితుఁడు.

ప్రేతవనము. సం. వి. అ. న: చూ, శ్మశానము.

ప్రేతవాలురను బ్రాహ్మణులు: అం: చూ, ఘూర్జర బ్రాహ్మణులు. (వీరు యజుర్వేదులు. కత్త్రియవారా ప్రదేశములందుఁ గానంబడియెదరు.) (చూ, బ్రాహ్మణులు.)

ప్రేతవాహితుఁడు. సం. వి. అ. పుం: ఆవిష్టుఁడు, భూతావిష్టుఁడు.

ప్రేత్య. సం. అవ్య. జన్మాంతరము: అముత్ర.

ప్రేపు. వై. వి: చూ, వేగుజాము.

ప్రేమ. సం. వి. న్. పుం, న. రూ-ప్రేమము.=పెరిమ-పెమ్మి. 1: చూ, సంతోషము; 2: చూ, స్నేహము; వా. 3. దయ: చూ, హార్దము. 2.

ప్రేమపంచకము. అం. అభ్యాసయోగము, అభిమానజము, సంప్రత్యయోగము, వైషయికము, స్వభావసాత్వము (5) [1-2-3.

ప్రేమము. సం. వి. అ. పుం: చూ, ప్రేమ.

ప్రేము. దే. వి: చూ, రూ-పేము.

ప్రేముడి. వై. వి=ప్రేమ: చూ, స్నేహము. 1.

ప్రేముడించే. వై. అ. క్రి. 1: చూ, శోకించే, 2: చూ, ప్రియంపడు. భార. ఆర. 6, ఆ. 123; 3: చూ, బాధపడు. పంచ. నా. 3, ఆ. 393:

ప్రేయసి. సం. వి. ఈ. స్త్రీ. ప్రియురాలు. పాండు. 2, ఆ. 27: చూ, స్త్రీ.

ప్రేయసుఁడు. సం. వి. స్. పుం: చూ, ప్రియుఁడు. 1-2. [రసవదలంకారములు.

ప్రేయస్సు. అం. 1: చూ, గుణములు; 2: చూ,

ప్రేరకుఁడు. సం. విణ. ప్రేరేపణచేయువాఁడు.

ప్రేరణాషేళ్లు. అం. ణిచ్చు, ణిజంతము, ణ్యంతము అనునవి.

ప్రేరణము. సం. వి. అ. న. (ఇది అ. స్త్రీ. గాను కనఁబడుచున్నదిఅనిశ.ర.): చూ, ప్రేరేపణ.

ప్రేరణి. సం. వి. ఈ. స్త్రీ.=పేరణి: చూ, రూ-పెరవణి. పు. 1, ఆ. 194.

ప్రేరణీయము. సం. విణ. ప్రేరణచేయఁదగినది.

ప్రేరి. అం: చూ, మాళవ కైశికిజభాషలు.

ప్రేరించే. సం. స. క్రి.=ప్రేరేఁచు-పెరరేఁచే: చూ, రేఁచే.

ప్రేరితము. సం. విణ. 1. ప్రేరేపఁబడినది: ఉత్తేజితము, ప్రచోదితము; అం. 2: చూ, హస్తప్రాణములు.

ప్రేరేఁచే వై. స. క్రి.=ప్రేరణ: చూ, ప్రేరించే. ఉ, రా. 2, ఆ. 129.

ప్రేరేఁచేట. వా. వి: (సం).-ఉత్తేజనకము, గర్జాఫలము, ప్రచోదనము.

ప్రేరేపకుఁడు. వై. విణ: చూ, చోదకుఁడు. 2.

ప్రేరేపణ. వై. వి.=ప్రేరణ: రూ-ప్రేరేపణము: చూ, హెచ్చరిక. 4.

ప్రేరేపణము. వై. వి.=ప్రేరణ.—పై.—

ప్రేరేపించే. వై. స. క్రి.=ప్రేరణ: చూ, ప్రేరించే.

ప్రేరేపు. వై. స. క్రి.=ప్రేరణ.—పై.—

ప్రేలడము. వై. వి.=ప్రలాప. (దేశ్యమని శ.ర): చూ, పదరు. 1.

ప్రేలరి. దే. వి. వదరుఁబోతు. హరి. ఉ. 1, ఆ. 17: చూ, వక్త. 1.

ప్రేలలు. దే. వి. బ: చూ, రూ-పేలలు(వృత్తియందేక వచనాంతము. ప్రేలగింజెలు.)

ప్రేలిక. దే. వి: చూ, రూ-పేలిక.

ప్రేలు. దే. అ. క్రి: చూ, రూ-పేలు. 1-2; 3. రజ్జో: చూ, వదరు. 5; 4. వేఁగు, తపించే:

-చూ, సంతాపించే. (సెగచేత వేఁగియుబుకు టకు.—జై. 4, ఆ. 23; అదేపనిగమాటలా డుటకు.—భార. ఉద్యో. 2, ఆ. 263.)

ప్రేలుచే. దే. ప్రే. (ప్రేలఁజేయు): చూ, వ్రేఁచే భార. ఆర. 4, ఆ. 245. (రూ-ప్రేల్చు.)

ప్రేల్చు. దే. ప్రే.—పై—

ప్రేలువాఁడు. దే. విణ: చూ, ప్రేలరి.

ప్రేవు. దే. వి: రూ-ప్రేగు-పేగు-పేవు (సం. ప.).— అంత్రము-ఆంత్రము-ఇడ, ఉచ్చారము, పురీతత్తు. తద్వి—కడుపునపుట్టినబిడ్డ కు.-(చూ, ప్రేవులోని పదములుఅన్నియు దీనికి వర్తించేను.) "ఇతఁడు నాప్రేవు" (వాడుక)

ప్రేషకము. పా. తీఁగెటపాలుపంపుయంత్రము.

ప్రేషకుఁడు. సం. విణ. పంపువాఁడు.

ప్రేషణము. సం. వి. అ.న: ప్రైషము; (తె.ప.). అంపకము, అంపుట, పంపుట.

ప్రేషణీయుఁడు. సం. విణ. పంపఁదగినవాఁడు. ప్రేష్యుఁడు. 1.

ప్రేషితుఁడు. సం. విణ. పంపఁబడినవాఁడు.

ప్రేష్ఠము. సం. విణ. మిక్కిలిప్రియమైనది: చూ, వల్లభము. 2.

ప్రేష్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, భృత్యుఁడు; విణ. 2: చూ, ప్రేషణీయుఁడు.

## ప్రై

ప్రైమరీతరగతి. వా వి. నాలుగవ(చిన్న)తరగతి.

ప్రైవేటు. వా. వి పబ్లికుకానిది.

ప్రైషము. సం. వి. అ. పుం. 1: చూ, ప్రేషణము; 2. మర్దనము: చూ, సంవాహనము; 3. క్లేశము: చూ, శోకము; 4. ఉన్మాదము: చూ, సీసము. (2).

## ప్రొ

ప్రొద్దు. నై. వి.=బ్రిధ్న: చూ, రూ-పొద్దు. (సూర్యునకు.-భార. ఆర. 2, ఆ. 118; కాలమునకు.—నిర్వ. 10, ఆ. 83; ఉషఃకాలమునకు.—భాగ 10, స్కం. 813; ప్రసవదినములకు.—రామా. 3, ఆ. 107; ఉషఃకాలము అను నర్థమునందుకొందఱు అవ్యయముగా వ్రాసియున్నారు. ఆపక్షమున ప్రొద్దిటి పూఁట, ప్రొద్దుటెండ ఇత్యాదిరూపములు సిద్ధింపవు.)

ప్రొద్దుఁగట్టుట. వా. వి: చూ, అహఃప్రమాణము.

ప్రొద్దుఁగల్లు. ద్వ. వి. సూర్యకాంతశిల. అచ్చ. సుం, కాం. 9: చూ, రత్నము. 1.

ప్రొద్దుఁగొడుకు. నై. వి. 1: చూ, యముఁడు; 2. శని: చూ, రాహువు. 2; 3. కుంతికికన్యావస్థయందు సూర్యునివలనపుట్టినవాఁడు: చూ, రాధేయుఁడు; 4: చూ, సుగ్రీవుఁడు. 1.

ప్రొద్దుఁబట్టి. నై. వి.—పై.—

ప్రొద్దుకూన. నై. వి.—పై.— (యమునకు.-సాంబ. దే. 12)

ప్రొద్దుచేూలి. ద్వ. వి.—పై.— [దే. 10.

ప్రొద్దుజేంట. నై. వి: చూ, హిమాంశువు. సాంబ.

ప్రొద్దుజోడు. నై. వి.—పై.— [దే. 15.)

ప్రొద్దుజోడుకోడె. ద్వ. వి.—పై.—(ఆం, సం.

ప్రొద్దుతిరుగుడు. ద్వ. వి: చూ, సూర్యానువర్తని*.

ప్రొద్దునెల. ద్వ. వి. 1. ప్రసవమగునెల, రూ-ప్రొద్దులనెల: చూ, మాసము. 1; వా 2. చూ, ప్రొద్దు. 6.

ప్రొద్దునెలకనుదోయి. ద్వ. వి: చూ, విష్ణువు. 1. ఆం, పదా. సుర. 14. [(గ్రహణము).

ప్రొద్దుపట్టు. ద్వ. వి: చూ, సూర్యగ్రహణము.

ప్రొద్దురిక్క. నై. వి. ఉత్తరఫల్గుని: చూ, రిక్క. [చేలినెల: చూ, మాసము. 1.

ప్రొద్దురిక్కనెల. ద్వ. వి. ఫాల్గునమాసము,

ప్రొద్దుజాయి. ద్వ. వి: చూ, ప్రొద్దుఁగల్లు.

ప్రొద్దులనెల. ద్వ. వి. 1: చూ, రూ-ప్రొద్దునెల. శశా. 5, ఆ. 125; వా. 2: చూ, పొద్దు. 6.

ప్రాయి. దే. వి: చూ, రూ-ప్రాయ్యి.

ప్రాయ్యి. దే. వి. రూ-పొయి-పొయ్యి-ప్రొయి (ఇవి త్రికరణము — గజ్జెప్రొయ్యి, గాఁడిప్రొయ్యి, గంజిప్రొయ్యి): చూ, హసంతి

## ప్రో

ప్రోంఛనము. సం. వి. అ. న. తమ్మపడిగము: చూ, పాత్రము. 6.

ప్రోఁక. వై. వి.=ప్రోగు: చూ, రూ-పోఁక. *.

ప్రోఁగు. దే. వి: చూ, రూ-పోఁగు.

ప్రోఁగులు. దే. వి. బ: చూ, రూ-పోఁగులు.

ప్రోఁచ. వా. వి: చూ, రూ-పోఁచే. [హంసో.

ప్రోఁచే. దే. స. క్రి: చూ, రూ-పోఁచే-

ప్రోక. వై. వి: చూ, రాశి. 1.

ప్రోక్షణము. సం. వి. అ. న. 1. (నీళ్లు) చిలుకరించుట: చూ, సంప్రోక్షణము. 1; 2.(యజ్ఞమునందు)పశువును వధించుట: చూ, శసనము.

ప్రోక్షించే. సం. స. క్రి. 1. (నీళ్లు) చిలుకరించే: చూ, సంప్రోక్షించే; 2. (యజ్ఞమునందు) పశువును వధించే, చంపు: చూ, సంహరించే.

ప్రోక్షితము. సం. విణ. 1. చిలుకరింపఁబడినది: ఉత్సిక్తము; 2. (యజ్ఞమునందు) వధింపఁబడినది: అపాకృతము, ఉపసంపన్నము, ప్రమీతము. (చూ, నూదితము).

ప్రోగు. వై. వి. రూ-ప్రోవు: చూ, రాశి. 1.

ప్రోగుపడు. దే. అ. క్రి: చూ, సంతనకట్టు.

ప్రోచికోలు. దే. వి. రూ-పోచికోలు. 1.(బలహీనత్వము పొందిన గవాదికమును) కాపాడి యనుభవించుకొనుట; విణ. 2: చూ, వ్యర్థము. "ప్రోచికోలుమాటలు"

ప్రోచిళ్లు. వై. వి. బ: చూ, రూ-పోచిళ్లు.

ప్రోచే. వై. స. క్రి.=పోష. అన్నపానాదు లిచ్చి పోషించే: చూ, సంతరించే. 1.

ప్రోడ. వై. విణ. 1.=ప్రౌఢా. ప్రౌఢస్త్రీ; ప్రగల్భ: చూ, స్త్రీ; వై. విణ =ప్రౌఢ 2 రూ-ప్రోడఁడు: చూ, ప్రౌఢుఁడు; 3. రూ-ప్రోడఁడు. నిపుణుఁడు,ఉపాయశాలి (అనికొందఱు)అచ్చ.యు, కాం 284;4: చూ, సమర్థుఁడు.

ప్రోడఁడు. వై. విణ.=—వై.—2-3-4.

ప్రోతము. సం. వి. అ. న. 1. బట్ట. రూ-పోతము-ప్రోత్రము: చూ, వస్త్రము; విణ. 2.=. బొంత, కుట్టఁబడినది(గంత): చూ,వస్త్రము.

ప్రోథము. సం.వి. అ పుం,న. 1.ఘోణ,గుఱ్ఱపు ముక్కు: చూ, ముక్కు; పుం. 2. గర్భపిండము: చూ,భ్రూణము.1; 3. పిఱుఁదు: చూ, శ్రోణి. 1; 4. జీర్ణవస్త్రము: చూ, వస్త్రము; విణ. 5. తెరువరి: చూ, వాటచారి; 6. ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 7.స్థాపింపఁబడినది: చూ, స్థాపితము. 1.

ప్రోది. వై. వి. 1.=పోషణ. పాండు. 2, ఆ. 12: చూ,సంరక్షణము; 2: చూ, వైభవము. య. 4, ఆ. 161. [కళా. 1, ఆ. 44.

ప్రోదిసేయు. వై. స. క్రి: చూ,సంతరించే. 1.

ప్రోద్గీతము. అం: చూ, ఆగమములు.

ప్రోద్యతము. సం. విణ. లేచినది: ఉద్ధితము.

ప్రోధావర్త్తి. అం: చూ, అనుభావవర్త్తములు.

ప్రోపడు. వై. అ. క్రి. పోషింపఁబడు (ఇది త్రోపపడువంటిది: చూ, సంరక్షింపఁబడు.

ప్రోపరి. ద్వ. విణ. పోషకుఁడు, రక్షకుఁడు (అని కొందఱు) అచ్చ. అ, కాం. 34: చూ, సంరక్షకుఁడు. [7, ఆ. 342.

ప్రోపు. వై. వి: చూ, ప్రోది. 1. భార. అర.

ప్రోయాలు. ద్వ. వి. (ప్రోలు + ఆలు) 1. ఇల్లాలు. రామా. 1, ఆ. 8: చూ, భార్య-

(ప్రోలు=ఇల్లు); 2. ఆఁడుది. అం, భా. ద్వి. 104: చూ, స్త్రీ.
ప్రోలు. వై. వి.=పురి. పట్టణము. "ఆప్రోలు" ఉ, రా. 3, ఆ. 179: చూ, దేశము.
ప్రోలుగుడుపు. దే. స. క్రి రూ-ప్రోల్గుడుపు చూ, రేఁచు
ప్రోల్గుడుపు. దే. స క్రి.—పై.—
ప్రోవడి. నా. వి. ప్రతిష్ఠ: చూ, సన్మానము.
ప్రోవు. వై వి =పోష: చూ, రూ-ప్రోగు (రాశికి,—హరి, ఉ. 9, ఆ. 215; హరి,ఉ 3, ఆ. 175.)
ప్రోవుకొను. ద్వ. అ. క్రి: చూ, రాశిపడు.
ప్రోషము. సం వి.అ.పుం. కాల్చుట: రూ-ప్లోషము, ఓషము, దహనము,
ప్రోషితభర్తృక. అం: చూ, నాయికలు. (ప్రియుఁడు దేశాంతరగతుఁడైయుండ ఖేదము నొందియుండు నాయిక.)
ప్రోష్ఠపద. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-ప్రౌష్ఠపద. [ప్రౌష్ఠపదము.
ప్రోష్ఠపదము. సం. వి అ. పుం: చూ, రూ-
ప్రోషితుఁడు. సం. విణ. దేశాంతరగతుఁడు.
ప్రోష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. ఎగిరిపడెడు చేఁప చూ, మత్స్యము. 1.
ప్రోహము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగు కాలు: చూ, హస్తి; 2. ఏనుఁగుమోఁకాలు చూ, హస్తి; 3. కూర్పు; 4. నేర్పు.
ప్రోహుఁడు. సం. విణ. 1: తార్కికుఁడు, అక్షపాదకుఁడు, ఘటశాసి; 2: చూ, సమర్థుఁడు.

## ప్రౌ

ప్రౌఢ. సం. వి. ఆ. స్త్రీ.=ప్రోఢ- బోటి. 1: చూ, స్త్రీ; అం. 2: చూ,స్వీయ-యౌవన ఖేదములు. (స్వీయాంతర్భేద విశిష్టనాయికా విశేషము, ఉరియ, పదునెనిమిదియేండ్లకు పైఁబడిన వయస్సుగలిగి సంపూర్ణయౌవనముగలది.) [ఢము. 1.
ప్రౌఢము. సం. విణ. పెరిఁగినది: చూ, ప్రవృ
ప్రౌఢి. సం. వి. ఇ. స్త్రీ. (రూ-ప్రౌఢిమ-ప్రౌఢిమము.) 1: చూ,సామర్థ్యము. 1; అం. 2: చూ, గుణములు. [ప్రౌఢి. 1.
ప్రౌఢిమ. సం. వి. న్. పుం: చూ, రూ-
ప్రౌఢిమము. సం. వి. అ. పుం.—పై.—
ప్రౌఢుఁడు. సం. విణ.=ప్రోఢ. 1. నిపుణుఁడు: చూ, సమర్థుఁడు; 2: ప్రవృద్ధుఁడు.
ప్రౌఢోక్తి. అం: చూ, అలంకారము. 3. (విశేషహేతువు లేనన్న నదే హేతువుగ చెప్పుట. "ఉదా — లేమకొప్పు యమునాతీరతమాల జాలనీలము.")
ప్రౌష్ఠపద. సం. వి. ఆ. స్త్రీ. రూ-ప్రోష్ఠపద. పూర్వాభాద్ర: చూ, రిక్ష. 1.
ప్రౌష్ఠపదము. సం. వి. అ. పుం. రూ-ప్రోష్ఠపదము. భాద్రపదమాసము:చూ,మాసము. 1.

## ప్ల

ప్లక్షము. సం. వి. అ. పుం. 1. జువ్వి *: చూ, సుపార్శ్వము; 2. కలజువ్వి *: చూ, సుపార్శ్వకము; 3. రావి *: చూ, శ్యామలము.2; అం. 4: చూ, ద్వీపములు.
ప్లవ. అం: చూ, సంవత్సరములు.
ప్లవంగ. అం: చూ, సంవత్సరములు.
ప్లవంగమము. సం. వి. అ. పుం. (రూ-ప్లవంగము-ప్లవగము) 1. కోఁతి: చూ, వానరము; 2. కప్ప: చూ,హరి. 12.
ప్లవంగము. సం. వి. అ. పుం.—పై.—
ప్లవగము. సం. వి. అ. పుం.—పై.—

ప్లవగుఁడు. సం. వి. అ. పుం. 1. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు; 2. అనూరుఁడు: చూ, సూరసూతుఁడు.

ప్లవము. సం. వి. అ. పుం. 1. కైవర్తిముస్తె*: చూ, ముస్తకము; 2. గంధతృణము*: చూ. మాలిక. (తృణము. 1); పుం. 3.=పడవ, తెప్ప: చూ, హోడము; 4. కప్ప: చూ, రూ-ప్లవంగమము. 2; 5. కోఁతి: చూ, రూ-ప్లవంగమము. 1; 6. గొఱ్ఱె: చూ, మేషము. 1; 7. నీరుకాకి: చూ, వాయసము. 1; 8. నీరుకోడి, కన్నెలేడి (అరికొంగు): చూ, ఎలుకాలువ (పుంజో); 9.=పల్లు: చూ, ప్రవణము. 2; 10. చూ, ప్లుతము. 1; 11. జాఁలు: చూ, ఉంఛు; 12 కాకిముష్టిక*. చూ, స్వార్జికము; 13 జువ్వి*: సుపార్శ్వము. [సురియారావు.

ప్లవుఁడు. సం. వి. అ. పుం. మాలవాఁడు: చూ,

ప్లస్సు. వా. వి: సంకలనపుగుఱుతు. +

## ప్లా

ప్లాక్షము. సం. వి. అ. పుం. జువ్విపండు.

ప్లాటు. ఇం. వి. 1. పద్ధతి; 2. కొలతను స్కేలు బిట్టు కంపసు అనువానితో క్లుప్తపఱచి పటముగీయుట.

ప్లాసలు. వా. వి. ఒకరకము మెత్తనిబట్ట: చూ, వస్త్రము.

ప్లాను. వా. వి. కొలతపటము.

ప్లావితము. అం: చూ, గమకములు.

## ప్లీ

ప్లీడరు. వా. వి. (వకీలు) న్యాయవాది.

ప్లీహము. సం. వి. న్. పుం. (రూ-ప్లీహము) హృదయమున యెడమప్రక్క నుండెడు మాంసగోళము: గుల్మము.

ప్లీహశత్రువు. సం. వి. ఉ. పుం. ములుమోదుగు*: చూ, రోహి. 2.

## ప్లు

ప్లుతము. సం. వి. అ. పుం. 1. మూఁడుమాత్రల కాలముగల స్వరము, ప్లవము: చూ, స్వరము. 2; అం. 2.=ప్లుతము. వేగమున అంతే వేగముతో సమముగాఁబోయెడు అశ్వధారావిశేషము, నిబ్బరము: చూ, ధారలు, చూ, హయము. [ప్రాణములు.

ప్లుతమేరునష్టము. అం: చూ, ప్రస్తారప్రత్యయ

ప్లుతమేరువు. అం.—పై.—

ప్లుతమేరూద్దిష్టము. అం, —పై.—

ప్లుష్టము. సం. విశే. కాల్పఁబడినది: ఉషితము, దగ్ధ, దగ్ధము, ప్రుష్టము.

## ప్లో

ప్లోషము. సం వి.అ.పుం:చూ, రూ-ప్రోషము.

## ఫ

ఫ. ఒకయక్షరము.

ఫక్కి. సం. వి. ఈ. స్త్రీ. రీతి: చూ, విధము.1.

ఫక్కిక. సం. వి. ఆ. స్త్రీ. ఏకగ్రంథము: చూ, సంపుటము. 3.

ఫక్తు. వా. క్రి, విశే. మాత్రము; ఊరక; ఉత్త.

ఫణ. సం. వి. ఆ. స్త్రీ, అ. పుం.రూ-ఫణము. పడగ: చూ, సర్పము.

ఫణము. సం. వి. అ. పుం.—పై.—

ఫణి. సం. వి. న్. పుం: చూ, సర్పము.

ఫణిజ్జకము. సం. వి. అ. పుం. రూ-ఫణిర్జకము. మరువము*: చూ, సమీరణము.

ఫణిర్జకము. సం. వి. అ. పుం.—పై.—

ఫణితము. సం. వి. అ. న. 1. వాక్కు: చూ, శబ్దము. 2; విశే. 2. చెప్పఁబడినది: చూ, శబ్దము. 2.

ఫణితి. సం. వి. ఇ. స్త్రీ: చూ, ఫణితము. 1.
ఫర్మానా. వా. వి. రాజాజ్ఞ: చూ, శాసనము.5.
ఫర్వానా. వా. వి.—పై.—
ఫలకము. సం. వి. అ. పుం.= పలక. 1: చూ, పలక; పుం. న. 2: చూ, రూ-ఫలము.7 8; 3. వ్రాతపలక: చూ, పలక.
ఫలకోశము. సం. వి. అ. పుం: చూ, వృషణము.
ఫలపాకాంతము. సం. విణ: ఓషధ్యము (ఒక్క పంటతోన తుదముట్టెడిఅరటి, వరి మొదలగు వాని పేరు) [చూ, సుషవి. 1.
ఫలపూరకము. సం. వి. అ.పుం. మట్టుకాకర*:
ఫలపూరము. సం. వి. అ. పుం. మాదిఫలము*. చూ, సుపూరము.
ఫలము. సం. వి. అ. న. 1: ప్రసవము, ప్రసూనము. (తె).—పంట, పండు; తద్వి — పెద్దపండునకు.—(తె). -గొబ్బంము; 2. లభించిన ప్రతిపదార్థము; 3. ప్రయోజనము: చూ, వ్యాపారము. 1; 4.=పలము: చూ, పలము (1); 5. జాజికాయ; 6. పత్త్రికాయ; 7. కేడెము: చూ. హరిగ; 8. బెత్తము తో చేసిన కేడెము: చూ, హరిగ; 9. బాణము ములికి: చూ, బాణము. 1; 10. నాఁగటి కఱ్ఱు: చూ, కఱుగోల. (హలము. 1.); 11. పందికోఱచివర: చూ, సూకరము; 12: చూ, ఫలసాయము; విణ. 13. అధికము: చూ, పేరాళము.
ఫలములు. అం. అశ్వత్థము (రావిపండు), వైణవము (వెదురుబియ్యము), ప్లాక్షము (జువ్విపండు), న్యైయగ్రోధము (మఱ్ఱిపండు), ఇంగుదము (గారపండు), బార్హతము (ములగపండు), జంబువు (నేరేడుపండు), ఫేనిలము (రేఁగుపండు) మొ. [పూరకము.
ఫలమూలకము. సం. వి. అ. పుం: చూ, ఫల
ఫలవంతము. సం. విణ. (త్. ఈ. త్.) రూ—
ఫలవతి. పండ్లుగలది (వృక్షము). ఫలీ, ఫలినము, ఫలిని: చూ, వృక్షము.
ఫలషాడబము. సం. వి. అ పుం: చూ, దాడింబ*.
ఫలసమృద్ధి సం. వి. ఇ. స్త్రీ: ఆమని.
ఫలసదనము. పా: చూ, వృత్తము. 1. (న,న,న, న, స గురువులు. 10 యతి. 16వఛందస్సు.)
ఫలసాయము. వా. వి: పండినపంట: ఫలము.
ఫలాధ్యక్షము. సం. వి. అ. న: చూ, సుమంగళ*.
ఫలానా. వా. సం. వి. పేరునకుబదులుగా నుచ్చరించెడిది, ఒకానొక, అట్టి "ఫలానావారు"
ఫలాశ్రియము. సం. వి. అ. పుం. కొండగోను గు*: చూ, మృదుద్రుమము.
ఫలి. సం వి. ఈ. స్త్రీ. 1. పేంకణము*: చూ, సన్నకదుర్వు; విణ. న్. 2: చూ, ఫలవంతము.
ఫలించు. సం. అ. క్రి. 1: పక్వమగు. (తె).- ఊరియు, పండు, పలుకు; 2. నెఱవేఱు: చూ, సిద్ధించు. [విణ. 2. ఫలించినది.
ఫలితము. సం. వి. అ. పుం. 1: చూ, వృక్షము;
ఫలినము. సం. విణ: చూ, ఫలవంతము.
ఫలిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-హలిని* (తజిగొట్టు; వెన్నవెదురుకూర; పిన్న చెఱకు. ఈమూఁడింటికిని వర్తించును); 4: చూ, సన్నకదుర్వు*; విణ. 5: చూ, ఫలవంతము.
ఫలేగ్రహి. సం. విణ. (ఇ). అవంధ్య, పండ్లమ్రాను: చూ, వృక్షము. [స్థాలి. 2.
ఫలేరుహ. సం. వి. ఆ. స్త్రీ. కలిగొట్టు*: చూ,
ఫలోదయము. సం. వి. అ. పుం: చూ, స్వర్గము.
ఫల్గునుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు.
ఫల్గువు. సం. వి ఉ. స్త్రీ.1.కుక్కమేడి*: చూ, బొమ్మమేడి; విణ. 2. సారములేనిది: చూ, బెండు. 2.
ఫసందు. వా. వి. సొగసు.
ఫసలీ. వా. వి. మహమ్మదీయుల పత్సరము.
ఫసిఫిక్కుమహాసముద్రము. అం: చూ, సముద్రములు.

## ఫా

ఫాంటము. సం. వి. అ. పుం: అనాయాసకృతము. [శర్కర. 1

ఫాణితము. సం. వి. అ. న. చేక్కెర: చూ, శర్కరము. 1.

ఫామేదా. వా. విశే. గొప్ప.

ఫాయిదా. వా. వి: చూ, ఫాయిదా.

ఫారము. వా. వి. 1. ఒకతరగతి (క్లాసు); 2. ఒకభాగము; 3. ఒకపెద్దకాకితము(షీటు).

ఫారసి. వా. వి: చూ. పారసి.

ఫాలనేత్రుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు

ఫాలము. సం. వి. అ. న. 1. నొసలు: చూ, శిరము. 1; 2: చూ, ఆలాటము; పుం. 3: చూ, రూ-ఫలము. 10; విశే. 4 నూలుతో నేయఁబడినది (వస్త్రము): చూ, వస్త్రము.

ఫాలుఁడు. సం.వి. అ. పుం. 1: చూ, బలరాముఁడు; 2: చూ, ఫాలనేత్రుఁడు.

ఫాల్గుణము. సం. వి. అ. పుం. 1. ఫాల్గునికము: చూ, మాసము. 1; 2. ఏఱుమద్ది *: చూ, సాలము. 3.

ఫాల్గుణము. వా. సం. వి. అ. పుం: చూ, రూ-ఫాల్గునము. 1. [ము. 1.

ఫాల్గునికము. సం. వి. అ. పుం: చూ, ఫాల్గుణము. 1.

ఫాల్గునుఁడు. సం. వి. అ. పుం: చూ, ఫల్గునుఁడు.

## ఫి

ఫిదిరము. సం. వి. అ. న. (రూ-ఫిదురము-భిదిరము- భిదురము-ఫిది-భిది-ఫిదువు-భిదువు.) వజ్రాయుధము: చూ, బాణము. 1.

ఫిరంగి. వా. వి: చూ, పిరంగి.

ఫిరాయించే. వా. స. క్రి. (పిరాయించే అనియు) మార్చు.

ఫిరాయింపు. వా. స. క్రి. (పిరాయింపుఅనియు) మార్పు. "ఫిరాయింపు పెండ్లి".

ఫిర్కా. వా. వి. పరిపాలనలోనిఒకభాగము.

ఫిర్యాది. వా. వి. మొఱపెట్టువాఁడు.

ఫిర్యాదు. వా. వి. మొఱ్ఱ, విన్నపము.

## ఫీ

ఫీజు. వా. వి. 1. చేయించుకొనినపనికియిచ్చెడు గౌరవద్రవ్యము. "ప్లీడరు ఫీజు"; 2. చేదువుకొనినందులకు బడికి చెల్లించెడు ద్రవ్యము. "స్కూలుఫీజు"; 3. రిజిస్ట్రేషన్ రుసుము మొ.

## ఫు

ఫురుసత్తు. వా. వి. అవకాశము, నియమితకాలము. (ఫురుసత్తుఅనియు)

ఫుల్లము. సం. విశే. 1. ప్రఫుల్లము, ఉత్ఫుల్లము: చూ, సంఫుల్లము; అం. 2: చూ, గండక్రియలు.

ఫుల్లరీకము. సం. వి. అ. పుం: చూ, సర్పము.

## ఫే

ఫేనము. సం. వి. అ. పుం. సముద్రపునురుగు: చూ, సముద్రము. (పాలనురుగునకు.—కార్కారకము. (చూ, స్తన్యము.)

ఫేనిక. సం. వి. ఆ. స్త్రీ. = పేణీ: చూ, భక్ష్యము.

ఫేనిలము. సం. వి. అ. న. 1. రేఁగుఁబండు: చూ, ఫలములు; పుం. 2. అంబుప్రసాధనము-అంబుప్రసాధము, అరిష్టము, అరిష్టసాధనము, కటకము, కాంతము, కృష్ణబీజము, క్షుణము, గర్భపాతిము, గర్భస్రావము. (తె). —కుంకుడు *; విశే. 3. నురుగుగలది.

ఫేరవము. సం. వి. అ. పుం. రూ-ఫేరవు. నక్క: చూ, సృగాలము.

ఫేరవు. సం. వి. ఉ. పుం. —పై.—

ఫేరవుఁడు. సం. వి. అ. పుం: చూ, రాక్షసుఁడు. 1.

ష్ఠేల. సం. వి. ఆ. స్త్రీ. రూ-ష్ఠేలి. ఎంగిలి: చూ, భుక్తోజ్ఝితము.

ష్ఠేలి. సం. వి. ఈ. స్త్రీ. —పై.—

## ష్ఠ్యా

ష్ఠ్యాతము. సం. విణ. 1. తినఁదగినది; 2. తినఁబడినది: చూ, భుక్తము.

## బ

బ. ఒకఅక్షరము. అం. 1: చూ, సరళములు; 2: చూ, కవర్గము. [చూ, రోగము. 1.

బంక. దే. వి. 1: చూ, బందన; 2. గ్రిహణి:

బంకమన్ను. ద్వ.వి.-చిక్కనిమన్ను: చూ, భూవి. 1

బంకముచ్చె. దే. విణ: చూ, లోభి.

బంకు. దే. వి. 1. సందువీధి: చూ, సందు. 5; 2. కూరునివలె నటించువాఁడు. ఉ, హరి 4, ఆ. 131; 3. చూ, రక్షకుఁడు.

బంకెత. దే. విణ. (బంక + ఎత) లుబ్ధురాలు: చూ, స్త్రీ.

బంకోలు. వై. వి. జన్మఖయిదీలనుఁబంపెడి యొక ద్వీపము. [వెలుపల. 1

బంగనబయలు. వా. వి. మిక్కిలిబయలు: చూ,

బంగరము. వై. వి. 1.=భృంగార. (రూ-బంగరు-బంగారు-బంగారము): చూ, లోహము. 1; 2.=భ్రిమరక: చూ, బొంగరము.

బంగరు. వై. వి. 1.=భృంగార: చూ, బంగరము. 1; 2: చూ, సంపెఁగ*. అం, పదా. 6-71.

బంగరుకొండ. వై. వి. రూ-బంగారుకొండ. 1. హేమాద్రి. బ్రి. 2, ఆ. 174: చూ, పర్వతము; వా. విణ. 2. మంచివాఁడు: చూ, సుకృతి.

బంగరుపురువు. వై. వి. క్షుద్రిజలచరము: చూ, మత్స్యము. 1.

బంగరుమొగలి. ద్వ. వి: చూ, స్వర్ణకేతకి *.

బంగరువు. వై. వి.=భృంగార: చూ, రూ-బంగరము. 1. పాండు. 1, ఆ. 106.

బంగల. దే. వి. కుంపటి: చూ, హసంతి.

బంగారము. వై. వి. 1.=భృంగార: చూ, రూ-బంగరము. 1; 2. ఒకచెఱకు*: చూ, రసాలము. 3; విణ. 3. దుర్లభము. రూ-బంగారు; చూ, వెక్కసము. 3.

బంగారు. వై. వి, విణ. —పై.— [రంభ. 2.

బంగారుఅరఁటి. ద్వ. వి. సువర్ణకదళి*: చూ,

బంగారుఇల్లు. ద్వ. వి. స్వర్ణగృహము: చూ, సదనము. 1. [ప్రుఁబులుఁగు.

బంగారుకంటె వా. వి. కనకాక్షి: చూ, సకినం

బంగారుకడుపువాఁడు. ద్వ. వి: చూ, బ్రిహ్మ. 1.

బంగారుకాళ్లయ్య జా. శుభప్రిదమైన పాదన్యాసముకలవాఁడు. "బంగారుకాళ్లయ్య జేజే వేయేడులు రాజ్యమేలు మనఁచేన్." వైజ. 2, ఆ. 851.

బంగారుకుండ. వై. వి. 1. స్వర్ణఘటము: చూ, హరివాణము. (పాత్రిము. 6); విణ. 2: చూ, హృద్యము; జా. 3. అందకత్తె, బంగారుబొమ్మ. "బళిరా తేరకు తేరదక్కనిటులీ బంగారుకుండంచు." (పాండు. 3, ఆ. 67.)

బంగారుకొండ. వై. వి, విణ: చూ, రూ-బంగరుకొండ. [అం. 17: చూ, నది.

బంగారు తామరపంటచేను. ద్వ. వి. గంగ. వేం,

బంగారుతీఁగలు. వై. వి. బ. శాలిధాన్యము: చూ, ధాన్యము. [పిచ్చుక.

బంగారుపిచ్చిక. ద్వ. వి. పచ్చతలపిచ్చుక: చూ,

బంగారుపూఁత. ద్వ. వి. బంగారపునీటితో చేసిన మలామా. (గిల్టు)

బంగారుబొమ్మ. 1. జా: చూ, బంగారుకుండ. 3; ద్వ. వి. 2: చూ, స్త్రీ.

బంగాళము. సం. వి. అ. పుం. 1. ఒకపిట్ట: చూ, శకుంతి (పక్షి); అం. 2: చూ, రాగా౦

గములు; వై. వి. (1).=వంగ. వంగదేశము: చూ, దేశములు (సం. అనికొందఱు)

బంగాళా. వా. వి. మండువాలేనియిల్లు: చూ, సదనము. 1. "బంగాళాపంక్తిసౌధములు"

బంగాళాఘాతము. వా. వి. చెన్నపురిరాజధాని కిపూర్వ్వపుల్లగపున్నసముద్రము: చూ, సముద్రములు.

బంగాళాదుంప. వా. వి. ఒకజాతిదుంప.*.

బంగాళి. సం. వి. ఈ. (స్త్రీ). 1. కొమ్మకోడి*: చూ, రంభ. 2; అం. 2: చూ, షడ్జకజ భాషలు; 3: చూ, మాళవకైశికి జ భాషలు.

బంగి. వై. వి. 1.=భంగీ. గంజా-గంజాయి-గంజాయి-గాంజే-గెంజాయి,బంగు. (సం).-కలంజము, గంఘారి.జయ, త్రిపురాలిని* ("శడ గాంజే" అనుపదముకడ నున్నపదములుగూడ దీనికి వర్తించునని కొందఱు );వా. 2. లేపాలుగా పంపెడు మూట (పార్సెల్)

బంగిముచ్చె. ద్వ. వి. బంగిత్రాగువాఁడు.

బంగు. వై. వి.=భంగీ: చూ, రూ-బంగి. 1.

బంజరు. వా. వి. బీడునేల: చూ, భూమి. 1.

బంజారి. వా. వి. లంబాడీజాతివారు.

బంటి. దే. అవ. నీళ్లకొలఁతను దెలిపెడి ప్రత్యయము. "సముద్రమును మోఁకాలిబంటి."

బంటు. వై. వి.=భట. 1: చూ, సేవకుఁడు; 2: చూ, భటుఁడు. 1; 3: చూ, భర్తృఁడు పా. 1, ఆ. 143; 4: చూ, శిష్యుఁడు. య. 1, ఆ. 132; విణ.=భట. 5. శూరుఁడు. చూ, పరాక్రమిఁడు; 6 దాసుఁడు: చూ, సేవకుఁడు. [చూ, శౌర్యము. 1

బంటుతనము. వై. వి.=భటత్వ. శూరత్వము:

బంటుమెకము. వై. వి: చూ, సూకరము.

బంటోత్రు. వా. వి. బంటు: చూ, సేవకుఁడు.

బండ. దే. వి. 1. పెడల్పుఱాయి: చూ, రాయి; 2. పొట్టిగోఁకలి: చూ, రోఁకలి; 3: చూ, గుదిగఱ్ఱ;విణ. 4. అతిరిగినది; వై. వి. 5=షండ. నెత్తిగోఁతులవాఁడు, మేనుకోసికొని పిచ్చెమెత్తువాఁడు; విణ. 6.=షండ. (రూ-బండఁడు-బండగుఁడు) అకతాయి: చూ, వ్యాఘ్రుఁడు.2.

బండఁడు. వై. వి.=షండక:చూ, రూ-బండ.6.

బండగు. వై. వి.=బంధక. 1: చూ, బోను. 2; 2: చూ, బోను. 3.

బండగుఁడు. వై. విణ.=షండక. వై. 8, ఆ. 122. చూ, రూ-బండ. 6. [శాపము. 1.

బండబూతు. వా. వి. పచ్చిబూతు: చూ,

బండము. వై. వి.=భాండమ్: చూ, సరకు. 2.

బండరము. వై. వి.=భండార. (రూ-బండారము-బండరువు): చూ. భాండాగారము.

బండరువు. వై. వి.=—పై.—

బండవలము. వై. వి.=భాండ. రూ-బండాలము. 1:చూ, సంచిమొదలు; 2: చూ,సామర్థ్యము; 3: చూ, సామగ్రి. 2.

బండాట. ద్వ. వి. తిట్టు: చూ, శాపము. 1. (రూ-బండాటము.)

బండాటము. ద్వ. వి. —పై.—

బండారము వై. వి.=భాండాగార: చూ, భాండాగారము.

బండారి. ద్వ. వి. (బండారము + ఇ) బొక్కసమున కధికారి. మార్క.1, ఆ. 43: బచ్చె.

బండారు. వై. వి. 1.=భండార: చూ, రూ-బండరము; 2. ఓలగందము: చూ,పూఁతపసుపు.

బండారుఁడు. సం. వి. అ. పుం. గేదెలనుకాచెడివాఁడు.

బండాయపిచ్చిక. దే. వి: చూ,బంగారుపిచ్చిక.

బండాలము. వై. వి.=భాండ: చూ, రూ-బండవలము.1—2—3.

బండి. దే. వి. 1. (మనుష్యాదులకుపయుక్తమగునది) తేరు:చూ,శకటము.1;2. (దేవతాదులకుపయుక్తమగునది)రథము:చూ, శకటము. 1;

(పలురకముల బండ్లు.—"ఒంటెద్దు బండి, జోడెడ్ల బండి, ఒకపోతు బండి, జోడుపోతులబండి, ఒకగుఱ్ఱముబండి (జట్కా), జోడుగుఱ్ఱాలబండి (బగ్గి), మనిషిలాగెడు బండి (రిక్షా), తొక్కుడుబండి (బైసికిలు) లేక (సైకిలు), నూనెతో నడపుబండి (మోటారు) లేక (టాక్సి) మఱియు (డీసెల్ కారు), పొగబండి ధూమశకటము (రైలు), (విమానము.)" ఇత్యాది.

బండికన్ను. దే. వి: రూ—బండికలు—బండికల్లు, చేయమేకు, చిలుక, చీల, జంజెడ, మొల. (సం).—అక్షము, అక్షాగ్రకీలము, అణి—అణీ, అధిష్ఠానము, అరి, ఉపధి, కుందము, కేశవాయుధము, రథాంగము (చూ, శకటము. 1.) (తద్వి.—౧. బండికంటి నడిమితూమునకు. (సం.)—నాభి, పిండిక; ౨ దోలుపుంగమ్మి; 3. ఇరుసు; ర. శీఘ్రము; ౫. చక్రము; ౬. పూటి; ౭. కుంచెము; ౮. బండికల్లు; ౯. బండికంటి నడిమికమ్మికి. (సం).—నీవ్రము).

బండికలు. వా. వి.—పై.—

బండికల్లు. వా. వి.1.—పై.—; 2.రథచక్రము. కన్ను, కలు—కల్లు. (సం).—గోత్రము; 3: చూ, బాలికాక్రీడ.

బండిగిల్లు. దే. అ. క్రి. 1. కడగండ్లుపడు; 2.బండితలక్రిందగు: బోలతాకొట్టు—బోల్తాకొట్టు, బోలతాపడు—బోల్తాపడు.

బండిగురిగింజ. ద్వ. వి. 1. బండిగురివెందగింజ; 2: చూ, బండిగురివెంద*.

బండిగురివెంద. ద్వ. వి: చూ, శ్వేతపాకి*.

బండిపేటిపిట్ట ద్వ. వి: చూ, బటువుగువ్వ.అం, పదా. 5—31.

బండిబయవు. వా. వి. ఆచితము: చూ, శాకటము. 2.

బండిబాట. వా. వి. బండిపోవుదారి: చూ, మార్గము. 1.

బండిమొగ్గరము. దే. వి: శకటవ్యూహము.

బండిరిక్క. ద్వ. వి. రోహిణి: చూ, రిక్క.

బండు. వై. వి.=భండః చూ, బండాట. కాశీ. 7, ఆ. 70.

బంతి. వై. వి. 1. పంక్తి: చూ, శ్రేణి.1; 2.=పంక్తి: చూ, పది (1); దే. వి. 3. చెండు: చూ, సరి. 3; 4. బంతి*: (సం).—గుచ్ఛపత్రి, గుచ్ఛపుష్ప; తద్వి.—౧. ఊకబంతి, ౨. చేమంతి; 3. నిండుబంతి; ర. రేకబంతి మొ. (చూ, వృక్షము.)

బంతికట్టు. ద్వ. వి. కుచ్చునుఅమర్చునపుడు పెట్టు వరుసకుగట్టెడి పలుపు: చూ, సూత్రము. 1.

బంతికట్టుపలుపు. ద్వ. వి.—పై.—

బంతికుడుపు. ద్వ. వి. పజ్క్తి: చూ, సాపాటు.

బంతిదూగులాట. వా. వి: చూ, బాలక్రీడ.

బంద. వా. వి. 1.బురద: చూ, శాపము.2; 2.చిన్నగుంట. హరవా. 2, ఆ.51: చూ, రంధ్రము. 1.

బందకము. వై. వి.=బంధక. తాకట్టు: చూ, నారకము (1) [డః: చూ, భాండము. 3.

బందడము. దే. వి. రూ—బందలము. దొంతికుండ

బందన. వై. వి.=బంధన, 1: గోంజో—గోందు. జిగట, జిగురు—జివురు—జీవురు, బంక, మ్రానిబంక. (సం):— కషాయము, కూర్చిక, నిర్యాసము, నిర్యూహము; 2. చిక్కన, జిగట, జిగురు—జివురు—జీవురు: చూ, స్నిగ్ధము 3; 3. బురద: చూ, శాదము. 2.

బందనగొను. ద్వ. అ. క్రి: చూ, జిగురుకొను. పా. 3, ఆ. 28.

బందము. వై. వి. 1. దూలముపై గుజ్జులకు బిగువునిమిత్తము లంకెగానమర్చిన పట్టె; 2. చెట్టెక్కువాని కాలితాడు: చూ, నూత్రము. 1; 3.=బంధ: చూ, గుదితాడు. 1; 4=బంధ: చూ, గుదితాడు. 2. (చూ, నూత్రము. 1.); 5.=బంధన: చూ, లంకియ. 2.

బందరము. వా. వి. అనికి: చూ, భాండము. 2.

బందలము. దే. వి: చూ, రూ—బందడము.

బందా. వై. విశే.=బంధీ పా.2, ఆ.73 ఖయిదీ, బందాకోరు, బందెకాడు, బందెలపోతు

గములు; వై. వి. (1) =వంగ. వంగదేశము: చూ, దేశములు (సం. అని కొందఱు)
బంగాళా. వా. వి. మండువాలేనియిల్లు: చూ, సదనము. 1. "బంగాళాపంక్తిజేశిల్లు"
బంగాళాఖాతము. వా. వి. చెన్నపట్టణరాజధానికిపూర్వపుటెల్లగనున్నసముద్రము: చూ, సముద్రములు.
బంగాళాదుంప. వా. వి. ఒకజాతిదుంప.*.
బంగాళి. సం. వి. ఈ. (స్త్రీ). 1. కొమ్మగంటిరాగ: చూ, రంధ్ర. 2; ఆం. 2. చూ, దేశ్య షడ్జకజ భాషలు; 3: చూ, మాళవకైశికిజ భాషలు.
బంగి. వై. వి. 1.=భంగా. గంజా-గంజాయి-గంజాకు-గాంజా-గంజాయి,బంగు. (సం).-కలంజము, గంధారి.జయ, త్రిలోకాంబిని* ("శేడ గాఁజా" అనుపదముకడ నున్నపదములుగూడ దీనికి వర్తించునని కొందఱు ); వా. 2. తపాలులో పంపెడు మూట (పార్సెల్)
బంగిముచ్చు. ద్వ. విశే. బంగితాగువాఁడు.
బంగు. వై. వి.=భంగా: చూ, రూ-బంగి. 1.
బంజేరు. వా. వి. బీడునేల: చూ, భూమి. 1.
బంజారి. వా. వి. లంబాడీజాతివారు.
బంటి. దే. అప. నీళ్లకొలఁతను తెలిపెడి ప్రత్యయము. "సముద్రము మోఁకాలిబంటి"
బంటు. వై. వి.=భట. 1: చూ, సేవకుఁడు; 2. చూ, భటుఁడు. 1; 3: చూ, భక్తుఁడు. పా. 1, ఆ. 143; 4: చూ, శిష్యుఁడు. య. 1, ఆ. 132; విశే.=భట. 5. శూరుఁడు. చూ, హంవీరుఁడు; 6. దాసుఁడు: చూ, సేవకుఁడు. [చూ, శౌర్యము. 1.
బంటుతనము. వై. వి.=భటత్వ. శూరత్వము.
బంటుమెకము. వై. వి: చూ, సూకరము.
బంట్రోతు. వా. వి. బంటు: చూ, సేవకుఁడు.
బండ. దే. వి. 1. వెడల్పుఱాయి: చూ, రాయి; 2. పొట్టిగొఁకలి: చూ, గొఁకలి; 3: చూ, గుడిగజ్జు; విశే. 4. అజీఁగిపడి; వై. వి. 5=భండ. నెత్తిగోతులవాఁడు, మేనుకోసికొని ఓచ్చెమెత్తువాఁడు; విశే. 6.=భండ. (రూ-బండఁడు-బండగుఁడు) ఆకతాయి: చూ, వ్యాఘుఁడు.2.
బండఁడు. వై. వి.=భండక: చూ, రూ-బండ.6.
బండకు. వై. వి.=బంధక. 1: చూ, బోను. 2; 2: చూ, బోను. 3.
బండగుఁడు. వై. విశే.=భండక. వై. 8, ఆ. 122: చూ, రూ-బండ. 6. [శాపము. 1.
బండబూతు. వా. వి. పచ్చిబూతు: చూ,
బండము. వై. వి.=భాండమ్: చూ, సరకు. 2.
బండరము. వై. వి.=భండార. (రూ-బండారము-బండరువు)' చూ. భాండాగారము.
బండరువు. వై. వి.=—పై.—
బండవలము. వై. వి.=భాండ. రూ-బండాలము. 1: చూ, సంచిమొదలు; 2: చూ, సామర్థ్యము; 3: చూ, సామగ్రి. 2.
బండాట. ద్వ. వి. తిట్టు: చూ, శాపము. 1. (రూ-బండాటము)
బండాటము. ద్వ. వి. —పై.—
బండారము వై. వి.=భాండాగార: చూ, భాండాగారము.
బండారి. ద్వ. వి. (బండారము + ఇ) బొక్కసమున కధికారి. మార్క.1, ఆ. 43: బచ్చు.
బండారు. వై. వి. 1.=భండార: చూ, రూ-బండరము; 2. ఓలగందము: చూ, పూఁతపసుపు.
బండారుఁడు. సం. వి. అ. పుం. గేదెలనుకాచెడివాఁడు.
బండారుపిచ్చుక. దే. వి: చూ, బంగారుపిచ్చుక.
బండాలము. వై. వి.=భాండ: చూ, రూ-బండవలము.1—2—3.
బండి. దే. వి. 1. (మనుష్యాదులకుపయుక్తమగునది) తేరు: చూ, శకటము.1;2. (దేవతాదులకుపయుక్తమగునది) రథము: చూ, శకటము. 1;

(పలురకముల బండ్లు.—"ఒంటెద్దు బండి, జోడెడ్ల బండి, ఒకపోతు బండి, జోడు పోతులబండి, ఒకగుఱ్ఱముబండి (జట్కా), జోడుగుఱ్ఱాలబండి (బగ్గీ), మనిషిలాగెడు బండి (రిక్షా), తొక్కెడుబండి (బైసికిలు) లేక (సైకిలు), నూనెతో నడపుబండి (మోటారు) లేక (టాక్సీ) మఱియు (డీసెల్ కారు), పొగబండి ధూమశకటము (రైలు), (విమానము.)" ఇత్యాది.

బండికన్ను. దే. వి: రూ—బండికలు—బండి కల్లు, చోయ మేకు, చిలుక, చీల, జెంజెడ, మొల. (సం).—అక్షము, అక్షాగ్రకీలము, అణి—అణీ, అధిష్ఠానము, అరి, ఉపధి, కుందము, కేశవాయుధము, రథాంగము (చూ, శకటము. 1.) (తద్వి.—౧.బండికంటి నడిమితూమునకు. (సం.)—నాభి, పిండిక; ౨ దొలుపుగమ్మి; 3. ఇరుసు; ౪. శీఘ్రము; ౫. చక్రము; ౬. పూటీ; ౭. కుంచము; ౮.బండికల్లు; ౯. బండికంటి నడిమికమ్మికి. (సం).—నీవ్రము).

బండికలు. వా. వి.—పై.—

బండికల్లు. వా.వి.1.—పై.—; 2.రథచక్రము. కన్ను, కలు—కల్లు. (సం).—గోత్రము; 3: చూ, బాలికాక్రీడ.

బండిగిల్లు. దే. అ. క్రి. 1. కడగండ్లుపడు; 2.బండితలక్రిందగు: బోలతాకొట్టు—బోల్తాకొట్టు, బోలతాపడు—బోల్తాపడు.

బండిగురిగింజ. ద్వ. వి. 1. బండిగురివెందగింజ; 2: చూ, బండిగురివెంద*.

బండిగురివెంద. ద్వ. వి: చూ, శ్వేతపాకి*.

బండిపేటిపిట్ట ద్వ. వి: చూ, బటువుగువ్వ. ఆం, పదా. 5–31.

బండిబయవు. వా. వి. ఆచితము: చూ, శాకటము. 2.

బండిబాట. వా. వి. బండిపోవుదారి: చూ, మార్గము. 1.

బండిమొగ్గరము. దే. వి: శకటవ్యూహము.

బండిరిక్క. ద్వ. వి. రోహిణి: చూ, రిక్క.



బండు. వై. వి.=భండ: చూ, బండాట. కాశీ. 7, ఆ. 70.

బంతి. వై. వి. 1. పంక్తి: చూ, శ్రేణి.1; 2.=పంక్తి: చూ, పది (1); దే. వి. 3. చెండు: చూ, సరి. 3; 4. బంతి*: (సం).—గుచ్ఛపత్రి, గుచ్ఛపుష్పి; తద్వి.—౧. ఊఁకబంతి, ౨ చేమంతి; 3. నిండుబంతి; ౪. రేకబంతి మొ. (చూ, వృక్షము.)

బంతికట్టు. ద్వ. వి. కుప్పనుఱుచేయునపుడు ఎడ్ల వరుసకు గట్టెడి పలుపు: చూ, సూత్రము. 1.

బంతికట్టుపలుపు. ద్వ. వి.—పై.—

బంతికుడుపు, ద్వ. వి. పజ్క్తి: చూ, సాపాటు.

బంతిదూగులాట. వా. వి: చూ, బాలక్రీడ.

బంద. వా. వి. 1.బురద: చూ, శాదము.2; 2.చిన్న గుంట. హరవా.రి.2, ఆ.51: చూ, రంధ్రము. 1.

బందకము. వై. వి.=బంధక. తాకట్టు: చూ, వారకము (1) [డ: చూ, భాండము. 3.

బందడము. దే. వి. రూ—బందలము. దొంతికుం

బందన. వై. వి.=బంధన. 1: గోఁజో—గోఁదు. జిగట, జిగురు—జివురు—జీవురు, బంక, మాని బంక. (సం):— కషాయము, కూర్చిక, నిర్యాసము, నిర్యూహము; 2. చిక్కన, జిగట, జిగురు—జివురు—జీవురు: చూ, స్నిగ్ధము 3; 3. బురద: చూ, శాదము. 2.

బందనగొను. ద్వ. అ. క్రి: చూ, జిగురుకొను. హ్యా. 3, ఆ. 28.

బందము. వై. వి. 1. దూలముపై గుజ్జెలకు బిగువునిమిత్తము లంకెగానమర్చిన పట్టె; 2. చెట్టెక్కువాని కాలితాడు: చూ, సూత్రము. 1; 3.=బంధ: చూ, గుదితాడు. 1; 4=బంధ: చూ, గుదితాడు. 2. (చూ, సూత్రము. 1.); 5.=బంధన: చూ, లంకియ. 2.

బందరము. వా. వి. అనికి: చూ, భాండము. 3.

బందలము. దే. వి: చూ, రూ—బందడము.

బందా. వై. విణ.=బంధీ హ్యా.2, ఆ.73 ఖయిదీ, బందాకోరు, బందెకాఁడు, బందెలదొడ్డి

బందాకోరు. వా. విణ: చూ, బందా.

బందారు. దే. వి. 1. ఒకచెట్టు: చూ, వృక్షము; 2. చూ, బాలక్రీడ.

బంది. సం. వి. ఇ. స్త్రీ. 1.=బందా. చెఱ: చూ, సదనము. 1; 2.=బందె. కైదు: చూ, శిక్ష. 2, విణ. 3: చూ, పరిగ్రహము. 2, వై. వి. (1)=బంధ. నిర్బంధము: చూ, బలవంతము; వా. (2) ఇబ్బంది, బాధ.

బందికాఁడు. ద్వ. వి. రూ-బందెకాఁడు. 1.బందిపోటు దొంగ. పా. 2, ఆ. 59: చూ, హారకుఁడు. 1; 2: చెఱఁబట్టవాఁడు:(సం) -ఉపగ్రహుఁడు.

బందికానా. వా. వి: చూ, బంది. 1. (ఉత్తర సర్కారులలో వాడుక.)

బందిగము. వై. వి.=బంధక.—వై.—

బందిపట్టు. ద్వ. వి. బందిపోటు: చూ, వారణము. 1.

బందిపోటు. ద్వ. వి.—వై.— [(రూ-బందె)

బందియ. వై. వి.=బంధక: చూ, బంది. 1.

బందు. దే. వి. 1. బోరువపిట్ట: చూ, బోరువ (శకుంతి); వై. వి. 2. ఆవరణము: చూ, ప్రగనము; 3: చూ, దాచేట; 4.=బంధ. పెట్టె మొదలగువాని మూలల బిగించెడి యినుములోనగువాని తగడు; 5.=బంధ. నిరోధము: చూ, సంరోధము.

బందుకట్టు. వై. వి: చూ, సమాఖ్య 2.

బందుగు. వై. వి.=బంధు.1.(రూ-బందుగుఁడు-బందువు-బందువుఁడు.: చూ, సంబంధి. 1; అం. 2: చూ, అష్టైశ్వర్యములు. [ఆ. 70)

బందుగుఁడు. వై. వి.=—వై—(నీలా, 3,

బందువు. వై. వి.=—వై.—

బందువుఁడు. వై. వి.=—వై.—

బందె. వై. వి.=బంధక. 1. చెఱ: చూ, బంది. 1; 2: చూ, బంది. 2; 3: పశువులచెఱ. స్వా. 3, ఆ. 128: బందెలదొడ్డి, 4. నిర్బంధము—చూ, బలవంతము. [6, స్కాం. 446:

బందెకత్తె. వై. విణ. చెఱలోవేయుఁబడి. భాగ.

బందెకాఁడు. ద్వ. విణ: చూ, బందా.

బందెకానా. వా. వి: చూ, రూ—బందికానా.

బందెగాము. ద్వ. స. క్రి. చెఱఁబెట్టు.

బందెడ. దే. వి. శ్వేతసురస*: చూ, వావిలి.

బందెలదొడ్డి. వా. వి: చూ, బందె. 3.

బందెలపోతు. ద్వ. విణ. చెఱవేయుస్వభావము గలవాఁడు: చూ, బందా.

బందోబస్తు. వా. వి. కట్టుదిట్టము, జాగ్రత్త: చూ, హుసారు.

బంధకము. సం. వి. అ. న. 1.=బందిగము: చూ, బంది. 1; 2. మాఱుపు: చూ, వినిమయము; పుం. 3 కుదువ: చూ, వారకము. (1).

బంధకవిత్వము. అం. చక్రము, ఖడ్గము, రథము లోనగువాని యాకృతులుగఁ బద్యములఁ జెప్పుట: చూ, మాటలల్లుట.

బంధకి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఱంకులాఁడి: చూ, స్వైరిణి; 2. ఆటకత్తె: చూ, స్త్రీ; 3. ఆఁడేనుగు: చూ, హస్తి.

బంధనము. సం. వి. అ. న. 1. కట్టు. ప్రసితి: చూ, బంధము. 1; 2. కట్టుటకుఁదగిన సాధనము; 3: చూ, బంధకము. 3, 4. కొలః చూ, హింస 1; 5. కైదు: చూ, బంది. 2, 6. చెఱసాల: చూ, బంది. 1; 7. తొడిమ: చూ, వృంతము 1; 8.=బందము: చూ, లంకియ. 2.

బంధనములు. అం: మూలము, ధాన్యము, జాలాంధరము. (3).

బంధనాలయము సం. వి. అ. పుం. చెఱ, చెఱసాల: చూ, సదనము. 1.

బంధము. సం. వి. అ. పుం. 1: అనుబంధము, అభిమరము, అకలనము, ఉత్థానము, ఉద్దానము, కచము, కలహము, ఝు, ఠ, నిబంధన

మూ, నిబంధము, నియమము, నిర్బంధము, పరిసితి, బంధనము, యంత్రణము, శ్రథనము, సంయమనము. అవ్య.—ఆజ్; విణ.—నియమితము. (తె).-నిమితము; వి.—(తె) — కట్టనము, కట్టు, కట్టుట, తగులము—తగులు, తవులు—తౌలు, పెన, బారి; 2 చెఱసాల: చూ, బంధనాలయము; 3. కుదువ: చూ, వారకము (1); 4. కావ్యరచనావిశేషము; 5. సంయోగవిశేషము: చూ, బంధములు.

బంధములు. అం: చూ, రతిబంధములు. (చూ, కామము.)

బంధస్తంభము. సం. వి. అ. పుం. (ఏనుఁగును కట్టెడు) కట్టుకంబము: చూ, స్తంభము. 1.

బంధించే. సం. స. క్రి: చూ, సంధించే .

బంధుకము. సం. వి. అ. పుం. రూ—బంధూకము. మంకెన*: చూ, రక్తకము.

బంధుజీవకము. సం. వి అ. పుం.—పై.—

బంధుత. సం వి. ఆ. స్త్రీ. బంధుసమూహము: చూ, సంబంధము. 1.

బంధుర, సం. వి. ఆ. స్త్రీ: చూ, వేశ్య.

బంధురము. సం. వి అ. ప రూ—బంధూరము. 1. కిరీటము: చూ, సీసకము (1); పుం. 2 కలహంస: చూ, హంస; 3: చూ, పక్షి; 4. నూనెమడ్డి: చూ, స్నేహము. 2; 5 ఆఁడుగుఱి: చూ, భగము. 12; 6. చూ, బంధుజీవకము*; విణ. 7 ఒప్పిదమైనది: చూ, హృద్యము; 8. వంగినది. రూ—బంధూరము: చూ, వక్రము; 9. మధ్యోన్నతమును పార్శ్వోన్నతమునునైనది; అం. 10: చూ, వృత్తము 1 ("న, న, న, న, స, భ, భ, భ గురువులు. 14 యతి, 25 ఛందస్సు")

బంధురితము. అం: చూ, ఉత్తానకరణబంధములు.

బంధులుఁడు. సం. వి. అ. పుం. అంకుటాలికొడుకు: చూ, నూనుఁడు. 1.

బంధువినాశము. అం: చూ, వింశతివిగ్రహములు.

బంధువు. సం వి. ఉ. పుం. 1.—బంధుగు: చూ, బంధుగు; 2. జ్ఞాతి: చూ, సగంధుఁడు. స్త్రీ, 3: చూ, స్నేహితుఁడు. 1; 4. చూ, బంధుజీవకము*.

బంధూకపుష్పము. సం. వి. అ పుం: చూ, వేగిస*.

బంధూకము. సం వి. అ. పుం. 1: చూ, రూ—బంధుకము*, 2: చూ, బంధూకపుష్పము.

బంధూరము. సం. వి. అ. పుం: చూ, రూ—బంధురము.

బంపు. దే. వి: చూ, చండ్లపాఁచి.

బంబ. దే. విణ: చూ, స్థూలము. 2.

బంబం. వా. వి. శంఖముయొక్క ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

బంబము. అం: చూ, వృత్తము. 1. (ఒక్కొక్క పాదమునకు ఒక భగణము, ఒక గురువు, 4వ ఛందస్సు).

బంబోతు. వా. విణ: చూ, బలిమికాఁడు.

బంభరము. సం. వి. అ. పుం: చూ, భ్రమరము.

బంహిష్ఠము. సం. విణ. మిక్కిలిబహువు.

బకజిత్తు సం. వి. త్. పుం భీమసేనుఁడు: చూ, వృకోదరుఁడు. [రఁటీ.

బకదారి. దే. వి పారావతవిశేషము: చూ, ను

బకపుష్పము. సం. వి. అ. పుం: చూ, శ్రీవల్లి*

బకము. సం. వి. అ. పుం. 1 —పక్కు: రూ—వకము, కహ్వము, గృహబలిప్రియము, గృహబలిభుక్కు, చండ్రివిహంగమము, జాలపాదము, బకోటము. (తె).—ఆడెలు—ఆడేలు, ఆరణపక్కి, కొంగ, కొక్కరాయి, కొక్కెర, తక్కెపకంటి, పరపబాతు, పక్కి—పక్కు, పక్కుకొంగ. పక్కుపులుఁగు, పగ్గటము, వాలుకొంగ. తద్వి:—౧. ఓదెకొంగకు.—(తె)—ఓదెకొంగ, ఓదెకొలకు, ౨. కొంగకు.— కలీకము—కాలీకము, క్రౌంచము. (తె).—కొంగ,

కొంచే-కొఱ్ఱించే; ౩:(తె)—తెడ్డుమూతికొంగ; ౪. పెద్దకొంగకు.—బలాకము. (తె).- పెద్దకొంగ; ౫. గుడ్డికొక్కెరాయికి — కోయష్టికము, జలకుక్కుటము, శిఖరి. (తె)— గుడ్డికొక్కెర— గుడ్డికొక్కెరాయి- గుడ్డికొక్కెరాయి, పీతకొక్కెర; ౬. పిన్న కక్కెరకు.—కృకణము, కృకరము, క్రికరము, క్రికణము. (తె) —పిన్నకక్కెర; ౭. పెద్దకక్కెరకు.—కరేటవ్వ, కరేటువు కర్కటము, కర్కటువు, కర్కరాటుకము, కర్కరేటువు, కారాయిక, కృకణము. ధ్వాంక్షము, బలాక, బలిపుష్పము. (తె).- కక్కెర—కక్కెర-క్రిక్కెర, పెద్దకక్కెర: ౮. పెద్దపెంటి కొక్కెరకు.— కరాయిక, బలాక; ౯. గూడబాతు. (మిగతవానికి:చూ, "శకుంతి"); 2. బకపుష్పము*. రూ. బుకము: చూ, శ్రీవల్లి.

**బకవైరి.** సం. వి. ఇ. పుం. 1. కృష్ణుడు:చూ, విష్ణువు; 2. భీమసేనుడు: చూ, వృకోదరుడు

**బకాను.** దే. వి: చిటివేరు-చిటువేరు*.

**బకాయి.** వా. వి. పాఱిఁతబాకీ.

**బకాసురుడు.** సం. వి. అ. పుం. కొక్కెరతో లివేల్పు: చూ, రాక్షసుడు. 1.

**బకుడు.** సం. వి. అ. పుం. 1.—పై.—; 2. కుబేరుడు: చూ, శ్రీదుడు.

**బకేడా.** వా. వి. 1: చూ, యుద్ధము; విణ. 2: చూ, బక్క. 2. [చూ, బకము.

**బకోటము.** సం. వి. అ. పుం. పక్కకొంగ:

**బక్క.** దే. వి. 1.బక్కవాడు:చూ, కాతుడు; విణ. 2. బకేడా, బక్కటిల్లినది: చూ సారవు.

**బక్కటిలు.** దే. అ. క్రి. రూ-బక్కటిల్లు. 1. కుస్సించు: చూ, శోషించు; 2. కృశించు: చూ, సొటసొటవోవు.

**బక్కటిల్లు.** దే. అ. క్రి.—పై.—

**బక్కనీళ్లు.** వా. వి. నీళ్లమజ్జిగ: చూ, మజ్జిగ.

**బక్కమజ్జిగ.** వా. వి.—పై.—

**బక్కలు.** దే. వి. గనికర్రివ్వవారు.

**బగబగ.** దే. వి. మండుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హలాహలా.

**బగళంబుసేయు.** ద్వి. స. క్రి రూ-బగళముసేయు-బగళమ్ముసేయు, తొలగించు: చూ, విసర్జించు.

**బగళముసేయు.** ద్వి. స. క్రి.—పై —

**బగళమ్ముసేయు.** ద్వి. స. క్రి.—పై.—

**బగళము.** దే. వి. తొలగుట: చూ, విమోచనము. [బగులు.]

**బగి.** పై. వి. పక్క: చూ, పార్శ్వము.2. (బ-

**బగిప.** దే. వి. ఒక చెట్టు: చూ, వృక్షము.

**బగిసి.** పై. వి. రూ-బవిసి-బయిసి-బైసి. 1. భవిష్య. భాగ్యము: చూ, సుకృతము. 1; 2. గౌరవము; చూ, సన్మానము.

**బగిలు.** దే. వి. సంతాపానుకరణధ్వని: చూ, హలాహలా. [హ్మణులు.

**బగిబాఱిహ్మణాలు.** అం: చూ, కపూరిరెయిబాఱి

**బగ్గుముపాడు.** దే. విణ. (పాడు + పాడు) మిక్కిలి పాడైనది.

**బగ్గరి.** దే. విణ. బగ్గనిమండిపడువాడు.

**బగ్గి.** దే. వి: చూ, బూడిద. [బండి.

**బగ్గీ.** వా. వి. గుఱ్ఱపుబండి. (జట్కా): చూ,

**బగ్గు.** దే. వి: చూ, బగబగ. [పిండి.

**బగ్గుండ.** వా. వి.రూ-బగ్గుండి.ఎఱ్ఱనిరంగుకలిపిన

**బగ్గుండి.** దే. వి.—పై.—అచ్చ. అ, కాం. 13.

**బగ్గుమను.** దే. అ. క్రి. బగ్గనమండు: చూ, వెలుగు. 5.

**బగ్గె.** వా. వి: చూ, సిబ్బియము.

**బచ్చెన.** పై. వి. 1 =పఱిచ్ఛన్న. పూఁత: చూ, సమాలంభము; 2. చాయ: చూ, వర్ణము. 6.

**బచ్చెప్ప.** వా. వి: చూ, వాఱిజె. (గోదావరీ మండలమున వాడుక)

బచ్చేలి. దే. వి. అల్లుబచ్చేలి-అల్లుడుబచ్చేలి, తీఁగబచ్చేలి. (సం).—కటంభర, కడంబి, కలంబి, జలబ్రహ్మి, హీలమోచి; తద్వి.—౧: అడవిబచ్చేలి. (సం).—చంచువు, వనోపోదక; ౨: పుల్లబచ్చేలి. (సం).— అత్యమ్లపర్ణ. అమ్లకలంబ, అరణ్యవాసిని, కందూర, కవటూతి, వల్లిసూరణము; 3: దుంపబచ్చేలి, మట్టుబచ్చేలి. (సం).—అపోదకి, ఉపోదక-ఉపోదకి-ఉపోదిక, కుపోదకి*: (చూ, హీలమోచి.)

బచ్చు. వై. వి. 1.=వైశ్య: చూ, వైశ్యుఁడు. పాండు. 1, ఆ. 111; 2: చూ, బండారి. సై 6, ఆ. 115; 3. వెండిబంగారములను నాణెముచేయువాఁడు. వసు. 3, ఆ. 136

బజంత్రి. వా. వి: చూ, మేళగాఁడు.

బజీతు. వై. విశే =భంజిత. భంగమునొందినది: చూ, భగ్నము. [చూ, స్త్రీ.

బజేగడుగుద్ధి. వా. వి. నిలుకడలేని ఆఁడుది:

బజేగేడి. వా. వి. రంగుపూసిన పాంచాలిక: చూ, వారిణి. 3.

బజోనా. వా. వి: చూ, రూ—బయూనా.

బజోఱము. వై. వి =పరిసార. రూ—బాజోఱము: చూ, వ్యభిచారము.

బజోటి. వై. విశే. (బజోఱము + ఇ.)1. ధూర్తస్త్రీ: చూ, స్త్రీ; 2 =జారిణీ-పరిసారిణీ. సా. 3, ఆ. 58: చూ, స్వైరిణి.

బజోటించు. వై. అ. క్రి: చూ, వ్యభిచరించు 2.

బజోఱు. వై. వి. 1.=పరిసార. రూ—బాజోఱు, అంగడివీధి: చూ, మార్గము. 1; 2. రూ. బాజోఱు. దుకాణము: చూ, సదనము. 1; 3. ప్రలాపము: చూ, శబ్దము. 2. [ము.2

బజోఱుమాట. ద్వ. వి. కోలాహలము: చూ, శబ్ద

బజ్జడి. దే. వి. పాదవిన్యాసవిశేషము. "బహువిచిత్రముతో బజ్జళ్లఁ ద్రొక్కు." పల్నాటిచరిత్రము. 2, భా: చూ, సంచారము

బజ్జి. దే. వి. ఎరిచిపలుచేగాఁజేసెడి వ్యంజనము: చూ, భక్ష్యము.

బటాకబయలు. వై. వి: చూ, బంగనబయలు. (స్వార్థమున కకారాగమము.) సా. 3, ఆ. 16

బటాని. వా. వి. బటానీజాతిచెట్టు: చూ, చిక్కుడు, చూ, చిక్కుడుకుటుంబము.

బటాబయలు. వై. వి: చూ, బటాకబయలు. సా. 2, ఆ. 113.

బటాబూరము. వై. వి. (బటారము + బూరము) పెద్దటికము. ఉ, హరి. 3, ఆ. 141: చూ, సన్మానము. [హేరాళము.

బటారము. వై. విశే.=పటు. గొప్ప: చూ,

బటాసాలు. వా. వి. సింధుపేషణములను భక్ష్యము: చూ, భక్ష్యము. [బాణము.1.

బటువడిదము. వా. వి. చక్రమనుబాణము: చూ,

బటువాడా. వా. వి: చూ, రూ-బట్వాడా.

బటువాలా్రయుఁడు. ద్వ. వి. ఇంద్రుఁడు. ఆం, భా. ప్ర. 26: చూ, సహస్రాక్షుఁడు.

బటువు. వై. వి =వటు (దేశ్యమని శ. ర.): 1: చూ, భూషణము. 2; దే.వి.2. గుండ్రన: చూ, వృత్తము. 5; 3: చూ, దిండు. 1; విశే. 4. గుండ్రనిది: చూ, వృత్తము. 5; వై. విశే. 5. దృఢము: చూ, స్థిరము.

బటువుఁగత్తి. ద్వ. వి: చూ, బటువడిదము.

బటువుఁగైదువు. దే. వి.—వై.—

బటువుఁగైదువుజోదు. ద్వ. వి: చూ, విష్ణువు. 1.

బటువుగుబ్బలి. దే. వి. చక్రవాళశైలము: చూ, పర్వతము

బటువుగువ్వ. దే. వి: కవపులుఁగు, గుండుపులుఁగు, మెట్టుఁబులుఁగు-మెట్టుఁబుల్గు, జక్కువ-జెక్కువ, జంటపిట్ట, పొదలిక, బండిపేరిటిపిట్ట. (సం).—కామి, కావృకము, కోకము, గోవృకము, చక్రవాకము, చక్రాంగము,

చక్రి, ద్వికము: తద్వి:- అండుజెక్కువకు.- (సం).కామిని(మిగతవానికి: చూ, "శకుంతి")

బటువుబిల్ల. దే. వి: చూ, దిండు. 1.

బటువువాలు. ద్వ. వి: చూ, బటువడిదము.

బటూకరణము. మి. వి: చూ, వడుగు.

బట్ట వై. వి. 1.=పట: చూ, వస్త్రము (స్త్రీపురుషుల కట్టు వస్త్రమునకును, పైనధరించు బట్టయందును, సాధారణముగా నూలుతో చేయఁబడిన వస్త్రమాత్రియందును వర్తించును.); 2: చూ, నురగు; 3. పశువులు లోనగువాని మేని చో ఱు. "బట్టావు."; విణ. 4 వెంట్రుకలూడినది. "బట్టతల."

బట్టఁగట్టనివాఁడు. ద్వ. విణ: చూ, దిగంబరుఁడు. 3.

బట్టకడిమి. ద్వ. వి: చూ, వాలిప్రియము.*.

బట్టగు. వా. అ. క్రి. చెఱఁగుమాయు: చూ, సపత్రాకు.

బట్టగుత్తు. వై. విణ. సిగ్గుమాలినవాఁడు

బట్టతల. దే. వి: చెంబుతల, నూలిగరను, పేను కొఱుకుడు. (సం) — ఇంద్రలుప్తకము- ఇంద్రలుప్తము, కేశఘ్నము.

బట్టతలకు మోఁకాళ్లకు ముడిపెట్టుట. లో "బట్టతలలు మోఁకాళ్లుముళ్లు పెట్టఁగలదొ కాని" (కళాపూర్ణోదయము )

బట్టతలవాఁడు.వా.విణ:(సం). ఇంద్రలుప్తకుఁడు, ఐంద్రలుప్తకుఁడు, ఖలతి-ఖలితి, ఖల్లిటుఁడు-ఖల్లీటుఁడు, ఖల్లీధుఁడు, ఖర్వాటుఁడు, బభ్రువు, శిపివిష్టుఁడు.

బట్టబయలు. వై. వి. (బయలు + బయలు) 1. మిక్కిలిబయలు. పర. 1, ఆ. 113: చూ, వెలుపల. 1; విణ. 2. మిక్కిలి బయలైనది.

బట్టమేఁక. ద్వ. వి. ఒకపక్షి: చూ, పక్షి.

బట్టలపెట్టె. వై.వి. కరోటకము: చూ, సందుకా.

బట్టావు.వా.వి. పెద్దతెల్లమచ్చలుగలఆవు: చూ, సౌరభేయి (ధేనువు.) (వా. బట్లావు.)

బట్టి. దే. వి. రూ-బట్టీ. 1. ఆదేవనిగచేసువ్రట, వాగ్ధోరణి; 2. ఆవము (చూ, కావు. 6.); 3: చూ, అధోయంత్రము. [కారిక.

బట్టికాఁడు. దే. వి. 1: చూ, శుకము; 2: చూ,

బట్టివగోల. దే. వి: చూ, ఎత్తవగోల.

బట్టీ. దే. వి: చూ, రూ-బట్టి.

బట్టు. వై. వి: చూ, పాఠకుఁడు.

బట్టువాఁడు. ద్వ. వి.—పై.—

బట్టె. దే. వి. కాలవ: చూ, నది. [ము. 6.

బట్ల. దే. వి. దడ్డెము. రూ-బట్లె: చూ, పాత్రి

బట్లె. దే. వి.—పై.—

బట్వాడా. వా. వి. రూ-బటువాడా. ఉత్తరములు. వేతనములులోనగువాని నిచ్చుట.

బడ. దే. వి. 1. పెద్ద. "బడగొండ": చూ, హెచ్చు. 1; 2. మిక్కిలి "బడబాకినోరు": చూ, హెచ్చు. 1. [లో వాడుక;

బడకా. వా. వి. బకాయి. (ఉత్తరసర్కారుల

బడగా. వా. వి —పై.—

బడగులు. వా. వి. నీలగిరిప్రాంతవాసులలో నొకజాతి: వడగరులు.

బడగొండ. ద్వ. వి. పెద్దమబ్బు: చూ, మేఘము.1. (బెడగొండ అనియు)

బడవ. దే. వి 1. ఆపద: చూ, విపత్తు; 2. కష్టము: చూ, శోకము.

బడబ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుగుఱ్ఱము: చూ, హయము; 2. బ్రాహ్మణస్త్రీ: చూ, బాఁపత; 3. తార్చుకత్తె: చూ, శంఖలి.

బడబచోలు. వా. వి: చూ, సాబను.

బడబడ. దే. వి. పాఱుట తొందరమాట లోనగువానియందగు ధ్వన్యనుకరణము.పాండు, 5, ఆ. 232; చూ, హాహాహా.

బడబాగ్ని. సం వి. ఇ. పుం బడబానలము: చూ, వహ్ని. 1.

బడబానలము. సం. వి. అ. పుం.—పై.— లక్ష్మీ. 5, ఆ. 81.

బడబాలోకనాత్సుక్యము. అం: చూ, శిక్షాకాలములు.

బడలిక. దే. వి. అలయిక: చూ, శ్రమము. 1.

బడలు. దే. వి. 1.—వై.—; అ క్రి. 2: చూ, వేసరు. 2.

బడలువడు. ద్వ. అ. క్రి: చూ, బడలు. 2.

బడవ. వై. వి.= వడవా. 1: చూ, బడబ. 3; 2. దూత. రూ - బడవా: చూ, విటదూతి; వా. 3. రూ-బడవా. ఒకతిట్టు: చూ, శాపము. 1; వా. 4: చూ, రూ—బడువ.

బడవా. వై. వి =వడవా; చూ, రూ-బడవ. 1-2-3.

బడాయి. వా. వి. 1. గర్వము: చూ, హంకారము; 2: చూ, స్తోత్రము; విణ. 3: గొప్ప, జంబోటము, డంబు-డబ్బా-డాబు. (పటాటోపమనియు వాడుక).

బడాయించే. వా. అ. క్రి. 1. అభివృద్ధియగు: వృద్ధియగు; స. క్రి. 2. అభివృద్ధిచేయు: వృద్ధిచేయు.

బడాయికోరు. వా. వి. డాంబికుఁడు: చూ, [మాయాకారుఁడు.

బడి. దే. వి. 1. కప్పము: చూ, సిస్తు. 1; 2: చూ, స్కూలు; 3. దిట్టము: చూ, సత్యము. 1; 4 క్రమము: చూ, విధము. 1; ద్రి. 5: చూ, వెంబడి. 2. వసు. 1, ఆ. 9; 6. గుణార్థకము. "ఇబ్బడి" మొ; అశ. 7. భావార్థకమునందు వచ్చెడి యొకానొక ప్రత్యయము. (బడి ఏల్వాదులకగు) "ఏలుబడి, వచ్చుబడి" మొ. [భత్యము.

బడికోడి. దే. వి. రూ—కోడిబడి: చూ,

బడికోలు. దే. వి. పోలిక: చూ, సమానము. 2.

బడిత. దే. వి. రూ-బడితె: చూ, లవుడి.

బడితపాఠము. వై. వి. చదివినపాఠము.

బడితె. దే. వి: చూ, రూ-బడిత.

బడిదివ్వె. దే. స. క్రి. (బడిమి + త్రిప్పు). (దృష్టిదోష పరిహారార్థము) దిగఁదుడుచు: చూ, సురాళించే.

బడిపెద్ద. వా. వి. 1. అన్నితరగతులకును యజమాని; 2. తనతరగతికి యజమాని (మాస్టరు); 3. పాఠశాలకు అధికారి.

బడిమి. దే. వి. 1. బడియుట; 2. చక్రాకార భ్రమణము; 3: చూ, భూతబలి.

బడియ. దే. వి. రూ-బడె. 1. చిన్నదుడ్డుకఱ్ఱ. హరి. పూ. 6, ఆ. 84: చూ, వేత్రము. 1; 2: చూ, శవయానము.

బడియు. దే. స. క్రి: చూ, బడిద్రిప్పు.

బడలి. దే. వి. బెజ్జము: చూ, రంధ్రము. 1.

బడివారడి. వా. వి. రూ-బడేవారడి. 1. చాలతేడా, రెంటికినిగల విశేషభేదము; 2. ప్రతివానికిని వేసెడు హెచ్చుపన్ను.

బడిశము. సం. వి. అ. న. (రూ-బడిశ-బడిశి-బలిశము): చూ, మత్స్యబంధనము.

బడిసిసెవాటు. దే. వి. 1: చూ, సురాళింపు; విణ. 2. దిగఁదీసివేసినది. కాశీ. 7, ఆ 51.

బడుగు. దే. వి. 1: చూ, శవము; విణ. 2: చూ, ఘాతుఁడు. కాశీ. 4, ఆ. 50: 3. కృశము. కళా. 8, ఆ. 164: చూ, సారవు.

బడువ. దే. విణ. రూ-బాడువ_బాడవ: చూ, భూమి. 1.

బడువు. దే. విణ: చూ, రూ-బడుగు. 2—3.

బడె. దే. వి: చూ, రూ-బడియ. (చిన్నదుడ్డు కఱ్ఱకు.—భో. 4, ఆ, 45.)

బడ్డి. వా. వి: చూ, రూ-బడ్డీ.

బడ్డీ. వా. వి. రూ-బడ్డి. గడమంచె-గడవంచె.

బడ్డీకాఁపు. వా. వి. ముందుజాగ్రత. (ఉత్తర సర్కారులలో వాడుక.) (వెండ్రు.

బడ్డు. దే.వి.1. మగగుఱి: చూ, శిశ్నము. వా. 2.

బణ్ణము. వై. వి. క్రొత్త యిత్తడి పాత్రముల సమూహము: చూ, హరివాణము. (పాత్రము.6.)

బత. సం. అవ్య. 1. క్షేమమునందు, 2 దయయందు, 3. సంతోషమునందు, 4. ఆశ్చర్యమునందు, 5. పిలుపుమాటయందు వర్తించును.

బతము. వై. వి.=వ్రతము: చూ, వ్రతము.

బతిసీ. వా. వి. ఒకరకము పట్టుబట్ట: చూ, వస్త్రము.

బతిమాలడము. దే. వి: చూ, వాచోరవము.

బతిమాలిక. దే. వి.—పై.—

బతిమాలు. దే. స. క్రి. దైన్యముతో వేఁడికొను. రూ—బ్రతిమాలు: చూ, వేఁడికొను.

బతిమాలుకొను. దే. స. క్రి.—పై —

బతిమాలుచే దే క్రి. బతిమాలఁజేయు. రామా. 8, ఆ. 220. [లపాడి: చూ, బాణము. 1.

బత్తడిక. దే. వి. (రూ-బత్తళిక-బత్తళి) అమ్ము

బత్తళి. దే. వి.—పై.—

బత్తళిక. దే. వి.—పై.—

బత్తాచౌప వా. వి. ఒకరకముకత్తి.

బత్తాయి. వా. వి. (బతావియ అను ద్వీపమునుండి వచ్చినది) నారింజ*: చూ, శర్కరాంకము.

బత్తాయినారింజ. వా. వి.—పై—(బత్తానారింజ.)

బత్తి. వై. వి.=భక్తి: చూ, విరాళి. 2.

బత్తియము. వై. వి.=భక్త. రూ-బత్తెము. 1: చూ, సంబళము; 2. భోజనము: చూ, సాదము (1).

బత్తీస. వా. వి. ఒకరకము అరఁటి*: చూ, రంభ. 2.

బత్తుఁడు. వై. వి. 1.=భక్త: చూ, సేవకుఁడు పాండు. 3, ఆ. 78; దే. వి. 2. కమసాలుల పట్టపుఁబేరు; 3. దేవాంగుల పట్టపుఁబేరు. "కరిణబత్తుఁడు, కైకోలబత్తుఁడు"

బత్తెము. వై. వి.=: చూ, రూ-బత్తియము.

బదట్టు. వా. వి. సురతము.

బదనామి. వా. వి. చెడ్డపేరు: చూ, నడి. 3

బదనిక. వై. వి.=వృక్షాదనీ. రూ-బవనిక-వదనిక: చూ, వృక్షాదని.

బదర. సం. వి. ఆ. స్త్రీ. 1. కారేలకి*: చూ, సన్నరాష్ట్రము; 2 పాచితీఁగ*: చూ, విష్వక్సేనప్రియ; 3 ప్రత్తి*: చూ, సముద్రాంత. 3; దే. వి. (1) వగులు: చూ, స్ఫోటము; (2) పాఁచితీఁగ*: చూ, బదర. 2

బదరము. సం. వి. అ. న. 1. రేఁగుపండు: చూ, రేఁగు. 2, 2. ప్రత్తికాయ: చూ, సముద్రాంత. 3; పుం. 3 ప్రత్తి*: చూ, సముద్రాంత. 3; 4. ప్రత్తిజెప: చూ, సముద్రాంత. 3.

బదరి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రేఁగు. 2. *; 2. గంగరేఁగు. *: చూ, శికుచము. 2; 3.=ప్రత్తి. దూది: చూ, సముద్రాంత. 3.

బదరికము. దే. వి. పెట్టియ. జై. 8, ఆ. 58: చూ, సందుకా. [చూ, మార్పు.

బదలాయించు. వా. స. క్రి. పిరాయించు.

బదలాయింపు. వా. వి. పిరాయింపు: చూ, మార్పు.

బదులిచ్చు. వా. స. క్రి: చూ, అప్పిచ్చు.

బదులు. దే. వి. 1. మాఱు: చూ, సమానము 2; 2. అప్పు: చూ, వారకము (1); 3. చేబదులు: చూ, వారకము (1).

బద్ద. వై. వి. (రూ—బద్దర-బ్రిద్ద-బ్రిద్దర)=క్షేప. 1. కాయయొక్కముక్క: చూ, శకలము. 4; 2. వెదురులోనగువానిముక్క: దబ్బ: చూ, శకలము. 4; 3. కావడి: చూ, స్కంధాటిక; 4=భిత్త. చీలిక: చూ, శకలము. 4; విశే. 5. పలుచనిది, పలచే-పలుచే: చూ, పైకము.

బద్ధకము. వై. వి.=బంధక: చూ, పాలుమాలిక.

బద్ధకించు. వై. అ. క్రి: చూ, పాలుమాలు.

బద్ధకుఁడు. వై. వి.=బద్ధక: చూ, సోమరి.

బద్దపరి. ద్వ. వి రూ—బ్రద్దపరి. (పేముతో నల్లిన కేడెము): చూ, డారిగ.

బద్దపరికి. వా. వి. పలుచేనిబిళ్ల.

బద్దర. వా. వి. చీలిక: చూ, శకలము. 4.

బద్దించే. దే. స. క్రి. 1. అంచేనావేయు; 2. (సరిగనున్నదా లేదా అని) కొలిచినది తిరుగ కొలుచే; వా. 3. నాణెము వారీని లెక్కకట్టు.

బద్దింపు. వా. వి. నాణెము వారీని లెక్కకట్టుట.

బద్దియ. వై. వి. రూ-బద్దె. 1=వస్తి. వస్త్రము మొదలు: చూ, వత్తె; 2. అపరకర్మము చేయునపుడు జెండెమువలె వేసికొనెడు వస్త్ర ఖండము; వా. 3. కొలతబద్దె: స్కేలు, నాడా.

బద్దు. దే. వి. 1. బొంకు. పంచ. నా. 1, ఆ. 557: చూ, వితథము; 2. అబద్ధపుమాట: చూ, శబ్దము. 2.

బద్దురు. దే. వి.—వై.—

బద్దె. వై. వి.=వస్తి: చూ, రూ-బద్దియ. 1-2-3.

బద్రి. వై. వి.=ద్వాదశి. ఉ. హరి. 3, ఆ. 122: చూ, ముచ్చాకము.

బదరిము. వై. విణ.=భద్ర: చూ, మేలుకోలు.

బధిరజాపన్యాయము. పా. చెవిటివాని చెవిలో నేకాంతముఁ జెప్పినయటిరీతి.

బధిరవీణాన్యాయము. పా. చెవిటివానికి వీణె వినిపించినయటిరీతి.

బధిరశంఖాన్యాయము. పా. చెవిటివాని చెవిలో శంకూదినయటిరీతి.

బధిరత. సం. వి. ఆ. స్త్రీ. చెవుడు: చూ, బాధిర్యము.

బధిరితము. సం విణ. బధిరముగా చేయఁబడినది: చూ, బాధిర్యము.

బధిరుఁడు. సం. విణ. ఆనేడమూకుఁడు, ఏడమూకుఁడు, ఏడుఁడు, కల్లఁడు, కల్యుఁడు. (తె).—చెవిటి, చెవిటిమూగ, పెద్దవిన్నపమువాఁడు, లవిటి, విననివాఁడు; తద్వి.—మూఁగచెవుడుకలవానికి.— కలంబకుఁడు. (మిగతవానికి: "చూ, విననివాఁడు.")

బద్ధ. అం: చూ, భూచారులు.

బద్ధకము. సం. వి. అ. పుం.=: చూ, బద్దకము.

బద్ధమగు. మి. అ. క్రి: కట్టుపడు.

బద్ధము. సం. విణ. కట్టఁబడినది: చూ, సందానితము. 1.

బద్ధాసనము. అం. స్వస్తికాది: చూ, ఆసనములు.

బద్ధుఁడు. సం. విణ. కట్టుపడినవాఁడు.

బధ్యమానకము. అం: చూ, గతివిశేషములు.

బధ్యము. సం. వి. అ. పుం. నీళ్లురాకుండ కట్టిన కట్ట: చూ, సేతువు. 1.

బధ్యుఁడు. సం. విణ. చావఁదగిన వాఁడు.

బనాతు. వా. వి. ఒకరకము ఉన్నిబట్ట: చూ, వస్త్రము. (బణాతు అనియు).

బనాయించే. వా. స. క్రి. 1. కల్పించే: చూ, సృజించే; వా. 2. దమాయించే: బుకాయించే.

బనారసు. వా. వి. కాశీపట్టణము: చూ, దేశములు.

బనియను. వా. వి. శరీరమును అంటియుండెడి చొక్కాయ: చూ, వస్త్రము.

బన్నపడు. వై. అ. క్రి. భంగపడు: చూ, ముక్కపోవు. 2.

బన్నము. వై. వి.=భంగ-భగ్న. 1. అవమానము: చూ, నడి. 3; 2: చూ, విపత్తు; 3. అపజయము: చూ, వీఁక. 7.

బన్నసరము. వై. వి.=పంచసరః. నానావిధ మణులు గ్రుచ్చినహారము. పాండు. 4, ఆ. 231: చూ, భూషణము. 2.

బన్నసరి. వై. వి.=—వై.—య. 4, ఆ. 100.

బభ్రాజమానము. వా. వి. తెలివితక్కువతనము.

బభ్రువు. సం. వి. ఉ. స్త్రీ. 1. కపిలగోవు: చూ, సౌరభేయి (ధేనువు.); పుం. 2: చూ, జంటుగ్రివ; 3: చూ, విష్ణువు. 1; 4: చూ, శివుఁడు; 5: చూ, వహ్ని. 1; విణ. 6. పచ్చనిది: చూ, వర్ణము. 6; 7: చూ, బట్టతలవాఁడు.

బమ. వై. వి.=భ్రమ: చూ, రూ-బమ్మ. 1-2

బమపుర్వు. వై. వి: చూ, భ్రమరము. 1.

బమి. వై. వి.=భ్రమర.—వై.—

బమ్మ. వై. వి. 1.=బ్రహ్మ. నలువ: చూ, బ్రహ్మ. 1; 2.=భ్రమ: చూ, రూ-బమ్మర; 3.=ప్రతిమ: చూ, బొమ్మ.

బమ్మచారి. వై. వి.=బ్రహ్మచారి. (రూ-బమ్మాచారి-బమ్మాసారి): చూ, వటువు. 1.

బమ్మతండ్రి. ద్వ. వి: చూ, విష్ణువు. 1.

బమ్మజేవరతండ్రి. ద్వ. వి.—పై—

బమ్మదండి. వై. వి.=బ్రహ్మదండి.*: చూ, వారాహి. 5.

బమ్మమేడి. వా. వి: చూ, రూ-బ్రమ్మమేడి*.

బమ్మర. వై. వి.=భ్రమ. రూ-బమ్మ: చూ, భ్రాంతి.1. [పాఱుటసుర.

బమ్మరక్కసి. వై. వి.=బ్రహ్మరక్షస్: చూ,

బమ్మరించే. వై. అ. క్రి.=భ్రమ. రూ-బమ్మరిలు-బమ్మరిల్లు: చూ, సంభ్రమించే.

బమ్మరిలు. వై. అ. క్రి.=—పై.— [ఆ.50.

బమ్మరిల్లు. వై. అ. క్రి.=—పై.—విక్ర. 4,

బ్రమ్మచారి.వా. వై.వి.=: చూ, రూ-బమ్మచారి.

బమ్మాసారి. వై. వి.=—పై.—

బమ్మెర. వై. వి.=భ్రమ: చూ, రూ-బమ్మర.

బమ్మెరపోక. ద్వ. వి. భ్రమపడుట: చూ, భ్రాంతి. 1. [హరి. పూ. 9, ఆ. 49.

బమ్మెరపోవు. ద్వ. అ. క్రి: చూ, బమ్మరించే.

బయకాఁడు. ద్వ. వి. (బయలు + కాఁడు) 1. గాయకుఁడు. శశాం. 4, ఆ. 131; అని. 2, ఆ. 41; విజ. 1, ఆ. 184: చూ, సీకారి; 2: చూ, వైణికుఁడు; 3. గానవిద్యోపాధ్యాయుఁడు: చూ, సురాచార్యుఁడు; వై. వి. 4.=భయకార, భోగము మేళము వెనుక శబ్దములంగొలుపువాఁడు.

బయకారము. ద్వ. వి. (బయలు + కారము) యౌవనమునందుబయలుపడు శృంగారచేష్ట: చూ, శృంగారచేష్టలు. (అలసానిపెద్దన్నగారి ఉత్పలమాలిక.)

బయకారి. ద్వ. విశ. విలాసవతి: చూ, స్త్రీ.

బయటు. వా. దర్శి. బహిరర్థకము: చూ, వెలపటు.

బయలు. వై. వి.=బహి. 1. ఆకాశము: చూ, సురవర్త్మము; 2. బహిఃప్రదేశము: చూ, వెలుపల, 1; 3. చెట్లుచేమలులేని నిర్జలభూమి: చూ, భూమి. 1; విశ. 4. ఏమియులేనిది: చూ, శూన్యము. 1.

బయలుదామర. వై. వి: చూ, నేలతమ్మి*.

బయలుదేరు. ద్వ. అ. క్రి: చూ, నిర్గమించే.

బయలుపడు. వై. అ. క్రి. రూ-బయల్పడు: చూ, సుబ్బ. 2.

బయలుపఱచే. వా. స. క్రి: చూ, వెలిపుచ్చే.

బయలుమెఱయు.ద్వ.అ.క్రి: చూ, బయలుపడు.

బయలువెడలు. ద్వ. అ. క్రి. 1: చూ, బయలుదేఱు; 2. కడకుఁబోవు: చూ, సమర్థాడు; 3: చూ, విష్ఠించే.

బయలువోవు. ద్వ. అ. క్రి: చూ, బయలుపడు.

బయల్పడు. ద్వ. అ. క్రి.—పై.— [కరువు.

బయానా. వా. వి. రూ-బజానా: చూ, సంచే

బయావారి. వా. అవ్య. వివరమైన.

బయికలు. దే. వి. బ. రూ-బైకలు: చూ, బయ్యంకలు.

బయిజే. దే. వి: చూ, రూ-బైజే.

బయిడాలము. దే. వి: చూ, రూ-బైడాలము.

బయిరవాసము. వై. వి.=బహిర్వాసము: చూ, రూ-బైరవాసము. (బయిరువాసముఅనియు).

బయిరాగి. వై. వి.=విరాగి. బ్ర. 2, ఆ. 175: చూ, రూ-బైరాగి.

బయిరి. దే. వి: చూ, రూ-బైరి.

బయిలగు. ద్వ. అ. క్రి: చూ, రూ-బైలగు. ఉ. రా. 2, ఆ. 137.

బయిలు. వై. వి.=బహి: చూ, రూ-బైలు.

బయిసణ. దే. వి: చూ, రూ-బైసణ.

బయిసి. వై. వి: చూ, రూ-బైసి. (భాగ్యమునకు.—పంచ. నా. 1, ఆ. 83.)

బయిసికిలు. వా. వి: చూ, రూ-బైసికిలు.
బయిసుక. దే.వి: చూ, బైసుక.ఉ,హరి.3,ఆ.124.
బయ్యంకలు. దే. వి. బ. బైకలు: చూ, వేవిళ్లు.
బయ్యండు. దే. విణ: చూ, సోమరి.
బరండు. వా. వి. బ్రాంది: చూ, సుర. 2:
బరక. దే. విణ. బరుసు; చూ, రూక్షము. 1.
బరకము. దే. వి. 1. దూదిబరువు; 2. నారనూలు లోనగువానితో నేయఁబడిన వస్త్రభేదము: చూ, వస్త్రము.
బరకు వా.స. క్రి.(రూ-బరుకు-బఱకు-బఱుకు). చూ, రూ-బరుకు. (గోదావరీమండల ప్రాంతమునవాడుక.) [ముద్రి.
బరగడ. దే. వి. ధాన్యపురాసిపైముద్రి: చూ,
బరగడము. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.
బరడు. వై. వి =బర్బర. 1. పెసరపొట్టు. రూ-బెరడు, ఖొప్పర-బొబ్బర, పెచ్చు. (సం)-కోశము-కోషము, నిష్పావము, బర్బరము; (మిగతవానికి "చూ, శకలము 1-2"); 2. చర్మము: చూ, రూ-బెరడు. 1; 3. చింత వెలఁగ ఆనబ లోనగువానిడొలక: రూ-బెరడు: చూ, బోలు. [పాత్రిము. 6
బరణి. వై. వి.=భరణి. పా. 4, ఆ. 49: చూ,
బరణిచుక్క. వై.వి.=భరణి.రూ-బరిణిచుక్క: చూ, రిక్క.
బరతరపు. వా. వి. సమాప్తము. [బులుఁగు.
బరతుపిట్ట. వై. వి.=భరత: చూ, సాఁకుడుఁ
బరపట. దే. వి. 1. ఒకానొకతృణము: చూ, తృణము. 1; బ. 2: చూ, ధాన్యము.
బరమా. దే. వి: చూ, పిడిసాన.
బరవసము. దే. వి. 1. స్థైర్యము: చూ, స్థైర్యము. 1; 2. ఉత్సాహము: చూ, యత్నము; 3.=పరవశ: చూ, విస్మృతి; 4: చూ, సంతోషము.
బరాడీబ్రాహ్మణులు. అం; చూ, మహారాష్ట్రులు. (వీరుశుక్లయజుర్వేదులు. మాధ్యందిన శాఖవారు. కొందఱు ఋగ్వేదులు. ఋక్ శాఖ ఆశ్వలాయన సూత్రముగలవారు. బీరారు దేశవాసులు. చాలకాలము నైజాము రాజ్యమునవసించినవారగుటచే వీరిని బీరారు బ్రాహ్మణులనియు, బంగాళీలనియు అందురు) (చూ, బ్రాహ్మణులు)
బరాతము. వా. వి. 1. లిఖితపూర్వకమైనఆజ్ఞ: చూ, సెలవు.1; 2: హుండి-హుండీ; 3. బత్తెము: చూ, సాదము (1). (ఉత్తసరర్కారులలో వాడుక).
బరాబరి. దే. వి. 1. రూ-బరాబరిక. ఎచ్చరిక: చూ, హెచ్చరిక. 1; విణ. 2. సరియైనది: చూ, సుషమ. 2; వా. 3. లక్ష్యములేనిది. "నీమాట వెండ్రుకముక్కవలె బరాబరి."; 4. నిండింపఁబడినది: చూ, పూరితము. 1.
బరాబరిక. దే. వి: చూ, రూ-బరాబరి. 1.
బరావర్జు. వా. వి. జీతములులోనగువానిబిల్లు. (అక్విటెన్సురోలు).
బరి. వా. వి. 1: చూ, రూ-బడి. 2; దే. వి. 2: చూ, ప్రక్క. 2; 3: చూ, శత్రువు. కాశీ. 6, ఆ. 294; 4: చూ, తోత్రము. 1; 5: చూ, తోత్రము. 2; 6. దొంగ.స్వా. 5, ఆ. 82: చూ, హారకుఁడు. 1; 7: చూ, ప్రక్క. 3. జై. 2, ఆ. 13; 8. గీఱు: చూ, రేఖ. 3; 9. వృత్తియందు బరిగి శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. [యీఁటె: చూ, బరిగమిన్న.
బరికట్టె. ద్వ. వి. (బరిగి + కట్టె) అలుఁగులేని
బరికాఁడు. దే. వి. మావటి. నిర్వ. 7, ఆ. 55: చూ, హస్త్యారోహుఁడు.
బరికాయ. వా. వి. కొంటె: చూ, వ్యాధుఁడు.2.
బరికె. దే వి. 1. గణుపులుగల యెండినతాటిమట్ట; వా. 2. (చింత) జోఁక. "సంతులు చింతబరికెతోకొట్టెను" చూ, వేత్రము. 1;

3. చింపిజే, జొంజెలు. మార్కం. 5, ఆ. 141: చూ, ఖండుర్క. 1.

బఱిగమ్మి. ద్వ. వి. (బఱిగి + కమ్మి): చూ, హేతి (బాణము. 1).

బఱిగి. దే. విశ: చూ, శూన్యము. 1.

బఱిగోతు. ద్వ. వి. పల్లము వేయని గుఱ్ఱము మీఁద నెక్కెడు సాదఁది: చూ, సారథి.

బఱికోల. దే. వి. 1: చూ, బఱి. 4; 2. శరము: చూ, బాణము. 1. వసు. 3, ఆ. 149.

బఱిచి. దే. వి. రూ-బఱిచీ. ఈఁటె: చూ, బాణము. 1.

బఱిచీ. దే. వి.—పై.—

బఱిజోగి. ద్వ. వి. (బఱిగి + జోగి)·చూ, పాములవాఁడు. జై. 7, ఆ. 82.

బఱిడేగవ్వ. ద్వ. వి: చూ, శక్త్యము.

బఱిడెపురుగు. ద్వ. వి. బొద్దింక: చూ, మక్షిక.

బఱిణిపురుగు. ద్వ.వి.—పై.-(రూ-బఱిణెపురుగు)

బఱిణెపురుగు. ద్వ. వి.—పై.—

బఱిణెమేక. వై.వి.=:చూ, రూ-బఱణిమేక.

బఱితము. వై. వి.=భరత: చూ, బరతుపిట్ట.

బఱితోలు. వా. వి. పార్శ్వప్రచర్మము: చూ, బెరడు.

బఱిదెగు. వా. అ. క్రి: చూ, విడివడు. 4.

బఱిపోటు. అం. (చూ, విన్నాణములు): చూ, మల్లశాస్త్రము. [శరీరము.

బఱిమేను. వా. వి. దిగంబరదేహము: చూ,

బఱివాఁగె. వా. వి. 1. పక్క: చూ, పార్శ్వము. 2; 2: చూ, పురోభాగము.

బఱివెంక. దే. వి: చూ, శాఖోట *.

బఱిస. దే. వి: చూ, బడిత.

బఱుకు. దే. స. క్రి. రూ-బరకు. 1. తోలు లేచే నట్లు గీఱు,బఱటు; 2. గీఱు:చూ, అక్క.2.

బఱుజో. దే. వి: చూ, భూషణము. 2.

బఱువడి. దే. ద్రి. మరల. భో. 3, ఆ. 253: చూ, వెండియు.

బఱువసము. వా. వి: చూ, రూ-బరవసము.

బఱువు. వై. వి.=భర. రూ-బలువు. 1: చూ, భారము. 1; 2. సరకులునింపిన కంట్లము లోనగునది. [సింహాస్యము.

బఱుసడ్డసరము. వై. వి. అంబష్ఠము*: చూ,

బఱుసు. వై. వి.=పరుష. 1: చూ, గఱుసు. 1; 2. విశ. కఱకైనది: చూ, రూక్షము. 1.

బర్కరము. సం. వి. అ. పుం. 1. ప్రాయపు పశువు: చూ, మృగము. 1; 2. మేఁక: చూ, మేషము.1; 3. పరిహాసము: చూ, హేళి.

బర్బర. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాయింట *.

బర్బరద్విజుఁడు. సం. విశ: చూ, మిడిపండ్లవాఁడు.

బర్బరము. సం. వి. అ. పుం. 1: చూ, బారంగి*; బ. 2.=బొబ్బర: చూ, ధాన్యము; 3 =బరడు: చూ, శకలము.1-2; విశ. 4. గఱుకులు గలది. జై. 1, ఆ. 14; అం. 5: చూ, దేశములు.

బర్బురము. సం. వి. అ. పుం: చూ, బొబ్బలి *.

బర్బూరము. సం. వి. అ. పుం: తుమ్మ*: చూ, విట్ఖదిరము.

బర్హధ్వజి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పార్వతి.

బర్హపుష్పము. సం. వి. అ. న. (రూ-బర్హిపుష్పము-బర్హము) 1. గండివనము*: చూ, రాజార్హము; 2. పచ్చాకు: చూ, హారితపత్రిక; 3. మాచిపత్రి*: చూ, స్థౌణేయము. 2.

బర్హము. సం. వి. అ. పుం, న.—పై.—; 4. నెమిలిపురి: చూ, శిఖండము; 5. ఆకు: చూ, సారుగాకు (పర్ణము. 1.)

బర్హి. సం. వి. న్. పుం. 1.=బర్హిణము. నెమలి: చూ, శిఖి 2; 2. దర్భ *: చూ, హరిత (తృణము. 1.); 3. అగ్ని: చూ, వహ్ని. 1; 4. కురువేరు*: చూ, హ్రీబేరము; అం. 5: చూ, తానములు.

బర్హిచూడము. సం. వి. అ. న. నెమలిజొట్టుచె
ట్టు: చూ, పూతికరజము.
బర్హిణము. సం. వి. అ. పుం: చూ, బర్హి. 1-2.
బర్హిపుష్పము. సం. వి. అ. న: చూ, రూ-బర్హ
పుష్పము. [చూ, వేలుపు.
బర్హిర్ముఖుఁడు. సం. వి. అ. పుం. నిర్జరుఁడు:
బర్హిశ్శుష్మ. సం. వి. న్. పుం: చూ, వహ్ని. 1.
బర్హిష్ఠము. సం. వి. అ. న: చూ, బర్హి. 4.*
బర్హిస్సు. సం. వి. స్. పుం: చూ, బర్హి. 2-3.
బఱకు. వా. స. క్రి: చూ, రూ-బరుకు.
బఱటు. దే.స.క్రి.గోఁను.భో.6,ఆ.383:చూ,బరు
కు 1-2; 3. పైఁగగాగోఁకు.
బఱబఱ. దే వి. ఈడ్చుటయందగుధ్వన్యనుకరణ
ము: చూ, హూహూ.
బఱుకు. వా. స. క్రి: చూ, రూ-బరుకు.
బఱ్ఱె. దే. వి. గేదె: చూ, మహిషి. [లము. 1.
బల్చోరలమెకము. వా. వి. పులి: చూ, శార్దూ
బల. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, ముత్తవ
పులగము *; 2. విద్యావిశేషము: చూ,
విద్యలు; అం. 3: చూ, తతవాద్యములు.
బలఁగము. వై.వి.=పరిగ్రహము.రూ-బలగరము-బల్గ
ము, మంది.కళా. 3,ఆ. 136:చూ, పరివార
ము.1. [రామా. 5, ఆ. 51:చూ, రక్షణము.
బలకరము. దే. వి. రూ-బళికరము. కావలి.
బలకరించే. వై. అ. క్రి: చూ, వ్యాపించే.
బలకాయించే. దే. అ. క్రి. (బలము + ఇంచే)
అతిశయించే: చూ, సందడించే. (సంధియం
దు వర్ణవికారము)
బలకొట్టు. దే. అ. క్రి. "ఆఁ" అనిశ్రుతిపట్టు.
బలకొను. దే. అ. క్రి. (బలము + కొను): చూ,
బలకాయించే. భాగ. 3, స్కం. 967.
బలగరము. వా. వి: చూ, బలఁగము. (శు.పా.)
బలదేవుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బల
రాముఁడు; 2: చూ, వాయువు.
బలపడు. ద్వ. అ. క్రి. (బలము + పడు) అధిక
మగు: చూ, హెచ్చే. 3.
బలపము. దే. వి. 1. పలకపుల్ల: చూ, లేఖిని;
2. చోరసాధనము: చూ, ములుబంతి;
3. ఖటికశిల: చూ, రాయి.
బలభద్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, వార్షి
కము. 1. * [రాముఁడు.
బలభద్రుఁడు. సం. వి. అ. పుం: చూ, బల
బలము. సం. వి. అ. న. 1. గంధము: చూ,
వాసన. 1; 2. రసము: చూ, సూతము;
3. రూపము: చూ, స్వరూపము; 4. సత్తు
వ: చూ, శక్తి. 1; 5. బలుపు: చూ, శక్తి.
1; 6. సైన్యము: చూ, సేన. 1; పుం.
7. కాకి: చూ, సకృత్ప్రజము;అం.8: చూ,
సప్తాంగములు (అంగము.9); 9: చూ, అశ్వ
హృదయ పరిజ్ఞానము; 10: చూ, గుణములు;
దే. విణ. (1) అధికము: చూ, హేరాళము.
బలముతి. వా. విణ. శరీరబలముకలవాఁడు:
చూ, బంబోతు. [వేష్టించే.
బలయు. వై. స. క్రి.=వల. పరివేష్టించే: చూ,
బలరామబోగులు. వా. వి. బ: చూ, ధాన్యము.
బలరాముడు. అం: చూ, అవతారములు.
బలవంతము. సం. విణ. (త్. ఈ. త్,) 1. బల
ముగలది: చూ, స్థౌల్యము; వై. వి. (1)=బలా
త్కారము: చూ, హఠము. 2. (వైకృతము
అనికొందఱు) [పుఁడు: చూ, లావరి.
బలవంతుఁడు. సం. విణ. (త్)=బళాయి- బలా
బలవంతువాక్రమించుట. అం: చూ, గుణములు.
బలవత్. సం. అవ్య. మిక్కిలి యనునర్థమందు
వర్తించును. (బలవత్, సుష్టు, కిముత, సు,
అతి, అతీవ ఈటనుమిక్కిలియను నర్థమందు
వర్తించును.): చూ, హెచ్చే. 1.
బలవిన్యాసము. సం. వి. అ. పుం: చూ, వ్యూహ
భేదములు. [చూ, సహస్రాక్షుఁడు.
బలసూదనుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు:

బలా. దే. అవ్య. రూ-బళా. స్వా. 4, ఆ. 33 చూ, నేబాసు.

బలాక. సం. వి. ఆ. (స్త్రీ) రూ-వలాక. 1. ఓక కంతిక, పెద్ద పెంటిక్రొక్కెర: చూ, బకము; 2. బిసకంఠిక, పెంటిక్రొక్కెర: చూ, బకము.

బలాకము. సం. వి. అ. పుం. 1. పెద్దకొక్కెర (బకము): చూ, శకుంతి. 2. కొక్కెర (బకము): చూ, శకుంతి.

బలాత్కరించు. సం. స. క్రి. (తె).—ఒత్తు, తలుము, నెట్టుకొను. [పంతము (1).

బలాత్కారము. సం. వి. అ. పుం: చూ, బల

బలాదూరు. వా. వి. దిగఁదుడుకుపు: చూ, సురాళము. 1. [ఆ. 164.

బళారా. దే. అవ్య: చూ, రూ-బలా. విజ. 3,

బలారాతి. సం. వి. ఇ. పుం: చూ, బలసూదనుఁడు.

బలారి. సం. వి. ఇ. పుం.—పై.—

బలారుఁడు. సం. వి. అ. పుం.—పై.—

బలారె దే. అవ్య: చూ, రూ-బలా.

బలారే. దే. అవ్య.—పై.—

బలాహకము. సం వి.అ. పుం. 1. రూ-వలాహకము. మబ్బు: చూ, మేఘము. 1; 2. రూ-వలాహకము. విష్ణువుతేరి గుఱ్ఱములలో నొకటి: చూ, హయము; 3. పాము: చూ, సర్పము.

బలి. సం. వి. ఇ. పుం. 1. కప్పము: చూ, సిస్తు. 1; 2. (పూజార్థమైన) కానుక: చూ, సూడిదె; 3. చామరదండము: చూ, సురఁటి 1; 4. ఒకఅసురరాజు: చూ, రాక్షసుఁడు. 1; 5: చూ, బలిచక్రవర్తి; 6. ఎర, గావు, బోరి, పోలి: చూ, లాడి; విశ. 7.(న్. ఈ. న్): చూ, బలవంతుఁడు.

బలిచక్రవర్తి. సం. వి. న్. పుం: చిరజీవి, బలి.

బలిజె. దే. వి: రూ-బజ్జె, గాజులవాఁడు.

బలితము. వై. విశ. 1=బలిష్ఠ. బలువిడి. లాఁతు: చూ, స్థూలము. 2; 2.=బలిష్ఠ. లావైనది: చూ, స్థూలము. 4; 3.=బలిష్ఠ. బలముగలది: చూ, స్థౌల్యము.

బలితుఁడు. వా. వి: చూ, బంబోతు.

బలిధ్వంసి. సం వి. న్. పుం. రూ-బలిధ్వంసుఁడు: చూ, విష్ణువు. 1.

బలిధ్వంసుఁడు. సం. వి. అ. పుం.—పై—

బలిపుష్టము. సం. వి అ. పుం. 1. కాకి: చూ, బలము. 7; 2. వస్సుకొంగ: చూ, బకము.

బలిభుక్కు. సం. వి. జ్. పుం. కాకి: చూ, బలము. 7; 2. ఊరఁబిచ్చుక: చూ, (పిచ్చుక) శకుంతి.

బలిమి. వై. వి=బల. రూ-బల్మి. 1. దేహబలము: చూ, శక్తి. 1; 2: చూ, బలాత్కారము.

బలిమికాఁడు. ద్వ. విశ. రూ-బలియుఁడు: చూ, శక్తుఁడు.

బలియు. వై. అ. క్రి 1.=బల: స్థూలించు; 2 అధికమగు. రాఘు. 1, ఆ. 61: చూ, హెచ్చు. 4.

బలియుఁడు. వై. వి. 1: చూ, బలరాముఁడు; 2.=బలవంత: చూ, బలిమికాఁడు.

బలిష్ఠము. సం. విశ. మిక్కిలిబలముకలది: చూ, స్థూలము. 4. [చూ, లోకము. 1.

బలిసద్మము. సం. వి. న్. న. పాతాళలోకము:

బలిసినవాఁడు. వా. వి: చూ, బలిమికాఁడు.

బలీయము. సం. విశ: చూ, బలిష్ఠము. [భము.1.

బలీవర్దము. సం. వి. అ. పుం. ఎద్దు: చూ, వృష

బలు. వై. విశ.=బల: చూ, పృథువు.5-6; 3. (వృత్తియందు బలువుశబ్దమునకు మీఁది వర్ణములోపింపఁగా మిగిలినరూపము. "బలువడి-బలువిడి." మొ). (హల్లుపరమగుచో ఉత్వమునకు వికల్పముగా లోపంబగు. ఉదా.—బల్వింటి. మొ.)

బలుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బలరాముఁడు.(ఇతనిని నాఁగలిసంవర్తకము. రోఁకలి సౌనందము.); 2: చూ, రాక్షసుఁడు. 1; 3. కాకి: చూ, సకృత్ప్రజము; విశ. 4: చూ, బలిమికాఁడు; వా. 5: చూ, మాంసలుఁడు.

బలుగు. వా. వి. ఉపశాఖ: చూ, శాఖ. 1.

బలుగుత్తులు. వై. వి. బ. (బలువు + గుత్తులు.) చూ, ధాన్యము.

బలునంజెమెకము. వా. వి: చూ, హస్తి.

బలుపు. వై. వి.=బల. రూ-బల్పు. 1: చూ, బలము. 4—5. [చూ, బలకాయించు

బలుపుకొను. ద్వ. అ. క్రి. రూ-బల్పుకొను:

బలురక్కసి. వై. వి. (బలువు + రక్కసి) బృహచ్ఛదము *: చూ, స్వర్ణక్షీరి.

బలురక్కస. వై. వి.—పై.—

బలువిడి. దే. వి. రూ-బల్విడి. నిర్వ. 1, ఆ. 42: చూ, విధము. 1; 2: చూ, బలాత్కారము; 3: చూ, బలితము; వై. వి. 4.=బల పతిః: చూ, యుద్ధము; వా. 5. దండు: చూ, సేన. 1.

బలువు. వై. వి. 1.=బలమ్: చూ, శక్తి. 1;విశ. 2. మిక్కుటము. జై. 5, ఆ. 103: చూ, పేరాళము; 3. పృథువు, పెద్ద: చూ, సురః (3); 4.=భర. బరువు: చూ, భారము. 1.

బలువుఁడు. వా. వై. విశ.=బలవంత: చూ, బలిమికాఁడు. (ఇదివిచార్యము).

బలుసు. దే. వి. కసింద. *: చూ, వేషణము.

బలుహజ్జెమెకము. ద్వ. వి. ఏనుఁగు:చూ, హస్తి.

బలె. దే. దృ: చూ, పోలె.

బలే. దే. అవ్య: చూ, బలా.

బల్గము. వై. వి: చూ, రూ-బలఁగము.

బల్జె. వా. వి: చూ, రూ-బలిజె.

బల్లలమెకము. వా. వి: చూ,బలునంజెమెకము.

బల్పు. వై. వి.=బల: చూ, రూ-బలుపు.

బల్పుకొను. ద్వ. అ. క్రి: చూ, రూ-బలుపుకొను. (చూ, తృణము. 1.

బల్బజము. సం. వి. అ. పుం. మొదవగడ్డి *:

బల్మి. వై. వి.=బల: చూ, రూ-బలిమి.

బల్యా. సం. వి. ఆ. స్త్రీ. పెన్నేరు *: చూ, వారాహకర్ణి.

బల్యము. సం. విశ. బలముచేయునది.

బల్ల. దే. వి. 1. కుంచెము: చూ, ప్రస్థము. 2; 2: చూ, పలక. 5; 3. కడుపులోని దుర్మాంసపుబిళ్ళ.

బల్లకట్టు. దే. వి. కాలువకు ఇటునటు మనుష్యుల దాఁటించే పడవ: చూ, హోడము.

బల్లగోల. వా. వి: చూ, పంటి-పంటికోల.

బల్లాడపట్టీ. ద్వ. వి. ఒకానొకకాసె: చూ, వస్త్రము.

బల్లి.వై.వి=పల్లి-పల్లి: చూ, హాలాహలము. 2.

బల్లిదము. వై. విశ.=బలిష్ఠ. మిక్కిలిబలముగలది: చూ, స్థూలము. 4. (వి. అనికొందఱు.)

బల్లిదుఁడు. వై. విశ.=బలిష్ఠ: చూ, శక్తుఁడు.

బల్లియము. వై. వి.=భల్ల. (అత్తలము. 1—2): చూ, బాణము. 1:

బల్లు. దే. వి. రూ-బల్లు 1. తెల్లవాఁడుట యందగు ననుకరణము: చూ, హుహూహూ; 2. విఱుగుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హుహూహూ.

బల్లెకోల. ద్వ. వి. (బల్లెము + కోల): చూ, (అత్తలము. 1): చూ, బాణము. 1.

బల్లెము. వై. వి.=భల్ల: చూ, రూ-బల్లియము. 1—2. (2 వ అర్థమునకు.—అచ్చ. యు, కాం. 364.)

బల్విడి. వా. దే. వై, వి:చూ,రూ-బలువిడి.

బవ. అం: చూ, కరణములు.

బవంతము. దే.వి. కపటము:చూ,సూక్ష్మము.12.

బవంతి. దే. వి. 1. చిత్రవర్ణముగలచీర: చూ, వస్త్రము; 2. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; 3. కొలాకము- కొల్లారము- కొల్లారు, మేట్టుకొల్లారము- మేట్టుకొల్లారు: చూ, సదనము. 1; వా.4. ఇల్లు: చూ, సదనము. 1.

బవనిక. వై. వి.=వ్యవధాని: చూ, రూ-బవనిక*.

బవరము. వై. వి.=ప్రహార: చూ, యుద్ధము.

బవరి. వా. వి. రూ-బవిరి: చూ, సాంద్రము.2.

బవనిక. దే. వి. జాతరయందలి బవనీలనృత్యము.

బవవసము. వై. వి =ప్రయాస: చూ, శ్రమము.2.

బవినీఁడు. దే. వి. జాతరయందు సుద్దులు చెప్పుచు బవిని యాడువాఁడు. కాశీ. 7, ఆ. 231.

బవిర. దే. వి. గుండ్రని కర్ణభూష. ఉ, రా. 6, ఆ. 118: చూ, భూషణము. 2.

బవిరి. దే. వి. రూ-బవ్రి. 1. రేచితము: చూ, హయము; 2: చూ, భ్రాంతి. 1; విణ. 3. గుండ్రము. విజ. 3, ఆ. 82: చూ, వర్తులము; 4. రూ-బలవరి: చూ, సాంద్రము. 2.

బవిసనము. వై. వి: చూ, బయిసణ.

బవిసి. వై. వి. 1: చూ, రూ-బగిసి. 1—2; 3.మర్యాద, గౌరవము: చూ, సన్మానము; 4. గణ్యత; 5. యశము: చూ, సమాఖ్య. 1; 6. నియతి: చూ, సత్యము.1; 7: చూ, శుభము. 1.

బవిసిన. వై. వి: చూ, బయిసణ.

బవిసెన. వై. వి.—పై.—

బవిళి. వా వి. మూర్ఛ: చూ, రోగము. 1.

బవ్రి. దే. విణ: చూ, రూ-బవిరి.

బష్కయణి. సం. వి. ఈ. స్త్రీ. తఱచీయావు: చూ, ధేనువు.

బష్కయము. సం. వి. అ. పుం. తఱపిదూడ: చూ, సౌరభేయి (ధేనువు).

బస. వై. వి.=వాస. ఉనికిపట్టు: చూ, స్థానము. 1.

బసవఁడు. వై. వి.=వృషభ. (రూ-బసవన-బసవన్న): చూ, వృషభము. 1.

బసవన. వై. వి.=వృషభ. (బసవఁడు + అన. శ. ర) (ద్వ్యయమని శ. ర): చూ, బసవఁడు.

బసవన్న. వై. వి.=—పై.—

బసవన్నాట. వా. వి: చూ, బాలక్రీడ.

బసవి. వై. వి. రూ-బసివి. 1. జారిణి: చూ, స్వైరిణి.; 2. శివదాసియై వ్యభిచరించుస్త్రీ: చూ, స్వైరిణి.

బసివి. వై. వి.—పై.—

బసుమము. వై. వి.=భస్మ: చూ, భస్మము.

బస్తకము. సం. వి. అ. న. రూ-బాస్తకము. రుమాకరలవణము, రౌమకము: చూ, లవణము. 1.

బస్తము. సం. వి. అ. పుం. 1. మేఁకపోతు: చూ, మేషము. 1; వా. వి. 2. శ్లేష్మరేచకమును తగ్గించుమందు.

బస్తా. వా. వి. ధాన్యాదులతో నింపెడు మూట. (సంచిగాక 166 పౌనులతూనికగల సరుకు)

బస్తాందిని. సం. వి. ఈ. స్త్రీ. 1. అటకమామిడి*: చూ, మామిడి; 2. ఒద్ది *: చూ, వద్ది; 3. గాడిదగడపర *: చూ, శ్వాసనము. 2; 4. మామెన *: చూ, శారిబ.

బస్తాబంది. వా. వి: చూ, పట్టుబడి.

బస్తీ. వా. వి. పెద్దపట్టణము: చూ, దేశము.

బహాదరు. వా. వి. గొప్పవారి బిరుదు: రూ-బహాదూరు-బహాద్దరు.

బహాదూరు. వా. వి.—పై.—

బహాద్దరు. వా. వి.—పై.—

బహి. సం. అవ్య. వెలుపటఅనునర్థమందు వర్తించును.

బహిత్రము. సం. వి. అ. న. ఒకరకముఓడ: చూ, హోడము.

బహిరంగపఱచు. మి. అ. క్రి: చూ, వెలిపుచ్చు.

బహిరంగము. సం. వి. అ. న. 1. వెలుపటి అవయవము; విణ. 2 =బహిరము. బయలుపడినది: చూ, వ్యంజితము.

బహిరంగవిద్యలు. అం: చూ, మహావిద్యలు. (చూ, ఉపవిద్యలు)

బహిరంధి. సం. వి. ఈ. స్త్రీ: చూ, వేరుపనస *.

బహిర్దేశము. వా. సం. వి. అ. న. 1. తనదేశము కానిదేశము; 2. చెంబట్టికకు వెడలుచోటు, బహిర్భూమి: చూ, భూమి. 1. [కిలి.

బహిర్ద్వారము. సం. వి. అ. న: చూ, తలవా

బహిర్భూమి. సం. వి. ఇ. స్త్రీ. 1. మలవిసర్జన స్థలము: చూ, భూమి. 1; 2. బయలు.

బహిర్లాపి. సం. వి. న్. పుం. ఉత్తరము వేఱు మాటలయందడఁగియుండునట్టివిషమసమస్య.

బహివడు. మి. అ. క్రి: వెలివేయఁబడు.

బహివెట్టు. మి. అ. క్రి: చూ, వెలివేయు.

బహిష్కరణము. సం. వి. అ. పుం: చూ, వెలి.2.

బహిష్కరించు. సం. స. క్రి: చూ, బహివెట్టు.

బహిష్కారము. సం. వి. అ. పుం: చూ, వెలి.2.

బహిష్కృతము. సం. విణ: చూ, ప్రతిషిద్ధము.

బహిష్కృతుఁడు. సం. విణ. బహిష్కరింపఁబడినవాఁడు. [సమర్తాఁడు.

బహిష్టయగు. మి. అ. క్రి. కడకుఁబోవు: చూ,

బహుకరుఁడు. సం. విణ: చూ, ఖలపువు.

బహుక్షముఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బుద్ధుఁడు; వా. 2. మిక్కిలిశాంతుఁడు.

బహుగర్హ్యవాక్కు. సం. విణ. చ్. కుత్సితపు మాటలాడువాఁడు: చూ, వక్త. 1.

బహుధా. సం. అవ్య. అనేకవిధములచేత.

బహుధాన్య. అం: చూ, సంవత్సరములు.

బహుపత్రి. సం. వి. ఆ. స్త్రీ. చింత *: చూ, శుక్లిక.

బహుపదద్వంద్వములు. పా. "వాపీకూపతటాకములు, ధర్మార్థకామమోక్షములు." మొ.

బహుపాత్తు. సం. వి. ద్. పుం. రూ-బహుపాదము. మఱ్ఱి *: చూ, వటము.

బహుపాదము. సం. వి. అ. పుం: చూ, బహుపాత్తు.

బహుపుత్రిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాఁకుడు*. [క్షుఁడు. 1.

బహుప్రదుఁడు. సం. విణ. చూ, స్థూలల

బహుమతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సన్మానము.

బహుమానము. సం. వి. అ. న.—పై.—

బహురంధ్రిణి. సం. వి. ఈ. స్త్రీ. (తె). కమ్మచ్చు-కమ్మెచ్చు.

బహురూపము. సం. వి. అ. పుం. 1. ఊసరవెల్లి: చూ, సరటము; 2: చూ, సర్జరసము; అం. 3: చూ, వ్యంజకము. 1.

బహురూపుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, మన్మథుఁడు; 4: చూ, బుద్ధుఁడు; విణ. 5. పెక్కురూపములు కలవాఁడు.

బహుగోగము. సం. వి. అ. న. మేఁక: చూ, మేషము. 1.

బహువచనము అం. ఒకటికన్న నెక్కువ వస్తువులను చెప్పునది. [విరిగి *.

బహువారకము. సం. వి. అ. పుం: చూ,

బహువార్షికములు. అం: చూ, ఏకవార్షికములు.

బహువిదారణపుటకఫలము. పా: చూ, ఎండుకాయలు: చూ, గుంజేకాయలు.

బహువిధము. సం. విణ: చూ, వివిధము.

బహువు. సం. విణ. (ఉ. ఊ. ఈ. ఉ). 1. అధికము: చూ, పేరాళము; 2. ఎడమగలది: చూ, సుర (3).

బహువ్రీహి. అం. అన్యపదార్థ ప్రధానము బహువ్రీహి. (నఞ్పూర్వపద, సహపూర్వపద, సంఖ్యోభయపద, దిగంతరాళ, వ్యతిహారలక్షణ, తెనుఁగున స్త్రీసమఘటితంబయొకానొకండు బహువ్రీహిచూపట్టెడు. తెలుఁగునను బహువ్రీహిని సమాసాంతకార్యంబులు గానంబడియెడి. ఇత్యాది).

బహుసుత. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, పిల్లపీఁచేర*; విశ. 2. జాతపత్యః చూ, స్త్రీ.

బహుసువర్ణము. అం: చూ, తానములు.

బహుసూతి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పరేష్టుక.

బహుళ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆవు: చూ, ధేనువు; 2. పెద్దయేలకి*: చూ, పత్రిల; 3. చిట్టేలకి*: చూ, పత్రిల; 4. నీలి*: చూ, స్త్రీ.పలి. 2; బ. 5. కృత్తికానక్షత్రము: చూ, రిక్క. [చూ, పక్షము. 1.

బహుళపక్షము. సం. వి. అ. పుం. కటిపక్కము:

బహుళము. సం. వి. అ. న. ఆకాశము: చూ, సురవర్త్మము; పుం. 2: చూ, బహుళపక్షము, (చూ, శుక్లము. 3); విశ. 3. అధికము: చూ, హేరాళము; 4. తఱచే: చూ, మొత్తము.

బహుళీకృతము. సం. విశ. తూర్పెత్తినది (ధాన్యము), పూతము: చూ, స్తంబకరి(ధాన్యము.)

బహులుఁడు. సం. వి. అ. పుం: చూ, వహ్ని. 1.

బహూకరణము. సం. వి. అ. న: చూ, బహూకృతి.

బహూకరించే. సం. స. క్రి: చూ, సన్మానించే.

బహూకృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సన్మానము.

బహ్వాశిని. సం. వి. ఇ. పుం: చూ, భక్షకుఁడు.

బళకరము. దే. వి: చూ, రూ_బలకరము.

బళా. దే. అవ్య. మెచ్చేను తెలుపును (రూ_బళారె-బళారే-బళి-బళిర- బళిరయ్యా_బళిరా-బళిరె-బళిరే-బళీరె-బళీరే-బళీ-బలా-బలారె-బలారే-బలె-బలే): చూ, సెబాసు.

బళాయి. వై. విశ.=బలవాన్. కాశీ. 7, ఆ. 253: చూ, శక్తుఁడు. [6, ఆ. 55.)

బళారె. దే. అవ్య: చూ, రూ_బళా. (రామా.

బళారే. దే. అవ్య.—పై.—

బళి. దే. అవ్య.—పై.—

బళిర. దే. అవ్య.—పై.—

బళిరయ్యా. దే. అవ్య: చూ, బళారె.

బళిరా. దే. అవ్య.—పై.—(రుక్మి.5,ఆ.59.)

బళిరె. దే. అవ్య.—పై.—

బళిరే. దే. అవ్య.—పై.—

బళీ. దే. అవ్య.—పై.—(పర. 3, ఆ. 292.)

బళీరె. దే. అవ్య.—పై.—

బళీరే. దే. అవ్య.—పై.— [బళుక్కున

బళుకు. వా. అవ్య. సారెకుసారెకు: రూ_బళుకున_

బళుకున. వా. ద్రి. 1.—పై.—; వా. వి. 2. డోఁకునందగు ధ్వన్యను కరణము: చూ, హూహూ. (రూ_బళుక్కున-బళ్లున.)

బళుక్కున. వా. ద్రి, వి.—పై.—

బళువు. వా. వి. పూటము: చూ, రూ_బలువు (కొండదొరలవాడుక)

బళ్ల. వా. వి: చూ, రూ_బల్ల. 1.

బళ్లు. వా. వి. 1: చూ, రూ_బల్లు; బ.2.బండ్లు "బళ్లుకట్టిరి" (ఇదివిచార్యము.)

బళ్లున. వా. వి: చూ, బళుకున. 2.

## బాం

బాంకి. వా. వి: చూ, రూ_బ్యాంకి.

బాంకినోటు. వా. వి: చూ, రూ_బ్యాంకినోటు.

బాండు. వా. వి. 1. పూచీపత్రము; 2: చూ, బ్యాండు. [డము. 3.

బాండవ. వై. వి.=భాండ. కుండ: చూ, భాం

బాండ్లి. వా. వి. వండెడిలోహపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6)

బాంది. వా. వి. 1. వేఁడిమినిచ్చెడి మత్తుద్రవము: రూ_బ్రాంది; 2. పనికత్తె.

బాంధకినేయుఁడు. సం. వి. అ. పుం: చూ, అంకులాఁడి కొడుకు: చూ, సూనుఁడు. 1.

బాంబు. వా. వి. ప్రాణముతీసెడు ఒకానొక బాణసంచు: చూ, బాణసంచే.

బాఁకి. వై. వి.=భక్తి. రూ_బాఁకీ. నిలువ: చూ, శేషము.1. (అరసున్నకలదనికొందఱు).

బాఁకీ. వై. వి.=: చూ, రూ-బాఁకి.

బాఁకు. దే. వి. 1. కటారి: చూ, బాణము. 1; 2. మేరకత్తి: చూ, రిష్టి. 2; 3. చేల్లాణము: చూ, బాణము. 1.

బాఁకుదారు. వా. వి. బాగుదార: చూ, రిష్టి.2.

బాఁజో. దే. వి: చూ, శ్యేనము.

బాఁతి. దే. వి. రూ-బాృఁతి. 1.=ప్రీతి: చూ, స్నేహము; విణ. 2. అధికము:చూ, హేరాళము; వై. వి.3.=(భ్రాంతి:చూ,భ్రాంతి. 1; విణ. 4. దుర్లభము: చూ, వెక్కసము. 3; 5. ప్రియము: చూ, వాంఛ.

బాఁదు. వై. స. క్రి.=బాధ. కొట్టు: చూ, మొత్తు. 2. (బాదుఅనికొందఱు)

బాఁదుకొను. వై. స. క్రి.—పై.—

బాఁపఁడు. వై. వి.= బ్రహ్మ- బ్రాహ్మణ. (రూ-బాఁపనుఁడు- బాఁపనయ్య): చూ, బ్రాహ్మణుఁడు.

బాఁపత. ద్వ. వి. (బాఁపన+త)=బ్రాహ్మణీ. బాఁపనక్క: చూ, స్త్రీ.

బాఁపన. వై. వి. బ్రహ్మకులము.

బాఁపనకొలము. వై. వి.=బ్రహ్మకులమ్, కపిలము: చూ, సంతతి. 1. [పత.

బాఁపనక్క. వై. వి.=బ్రాహ్మణీ: చూ, బాఁ

బాఁపనచీమ. ద్వ. వి.గోరోచనపురంగుగలచీమ, బ్రాహ్మి: చూ, పిపీలిక.

బాఁపనది. వా. వి: చూ, బాఁపత.

బాఁపనబూరి. వా. వి. ఒకానొకచెట్టు: చూ, వృక్షము. [89: చూ, బాఁపఁడు.

బాఁపనయ్య. వై. వి.=బ్రాహ్మణ. నీలా.1, ఆ.

బాఁపనవాఁడు. ద్వ. వి.—పై.—

బాఁపనుఁడు. వై. వి.=: చూ, రూ-బాఁపఁడు.

బాఁపతికము. ద్వ. వి. (బాఁపన+తికము)= బ్రాహ్మ్య. బ్రాహ్మణత్వము.

బాకా. వా. వి. కాహళిమను ఊఁదువాద్యము. "సమయమునకు లేనిబాకా—": చూ, వీణె.

బాకాపట్టు. వా. అ. క్రి. బాకాఊఁదు.

బాకి. దే. వి. రూ-బాకీ. 1. అప్పు: చూ, వారకము. (1); 2: చూ, శేషము. 1; విణ. 3. విస్తృతము: చూ, హేరాళము.

బాకినోటిమెకము. ద్వ. వి: చూ, సింహము.

బాకినోరుమెకము. ద్వ. వి.—పై.—

బాకిళ్ళమారి. వా. వి. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

బాకీ. దే. వి: చూ, రూ-బాకి. 1—2.

బాకీపడు. వా. అ. క్రి: ఆచ్చే, అప్పుపడు-అప్పుపడు, (మి) ఋణపడు.

బాకురుబాకురు. వా. వి. బాతుల అఱపునందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

బాగము. వై. వి.=భాగ. 1. రూ-బాగలు-బాగాలు. వక్కపొడి. రాజ. 1, ఆ. 134: చూ, పోఁక; 2: చూ, భాగము. 1.

బాగరి. ద్వ. విణ. 1: చూ, సౌందర్యవంతుఁడు; 2. అందకత్తె. విజ. 1, ఆ. 175:చూ, స్త్రీ.

బాగలు. వై. వి. బ.=భాగ; చూ, బాగము. 1. శశాం. 2, ఆ. 80; కళా. 4, ఆ. 69.

బాగా. వా. వి. 1: చూ, రూ-పాగ-పాగా; అవ్య. 2: సొగసుగా.

బాగాలు. వై. వి. బ: చూ, రూ-బాగలు.

బాగు. వై. వి.=భావుక. 1. క్షేమము: చూ, శుభము. 1; 2: చూ, విధము. 1; 3: చూ, సౌందర్యము; విణ. 4: చూ, హృద్యము; 5. అందముగలది: చూ, సౌందర్యము; 6. క్షేమముగలది: చూ, సుఖము; 7 యోగ్యమైనది: చూ, శ్రేష్ఠము; 8. యుక్తమైనది: చూ, సంగతము. 3; 9. హితమైనది: చూ, సమర్థము; 10 సఫలమైనది:చూ, సిద్ధము.3.

బాగుఓగులు. జా. మంచిచెడ్డలు.

బాగుగా. వా. క్రి. విణ. అసలార, సరిగా.

బాగుచేయు. వై. స. క్రి. చేక్కపఱచు.

బాగుదార. వై. వి.చిన్నకత్తి: చూ,బాఁకుదారు.

బాగులాండి. ద్వి. విశ. అండకర్తె. పా. 1, అ. 33: చూ, స్త్రీ.
బాజాలు. వా. వి.బ. భజంత్రీలవాద్యధ్వని:చూ, స్వరము. 2. [చారము.
బాజాబము. వై. వి.=ప్రసార: చూ, వ్యభి
బాజాబి. వా. వి: చూ, రూ-బజాబి.
బాజాబు. వై. వి.=ప్రసార:చూ,రూ-బజాబు.
బాజా. వై. వి. 1.=భా. కాంతి. అచ్చ. బాల, కాం. 26: చూ, వెలుతురు. 1; 2. ప్రక్క: చూ, నూరెలు. (పార్శ్వము. 2.)
బాజాబందు. వై. వి.=భుజబంధ: చూ, భూష ణము. 2. [మార్గము.1.
బాట. వై. వి.=బాహ్యాలి. రాజమార్గము: చూ,
బాటసారి. వై. విశ.=వాటచారి-బాహ్యాట చారి: చూ, సమీరణుడు. 2. [పని.
బాడకాచాకిరి. వా.వి. 1. వెట్టిపని; 2. ఎక్కువ
బాడబము. సం. వి. అ. న. 1. గోడిగలమూక: చూ, హయము; పుం. 2.(రూ-బాడవము-బడబము-బాడాబము): చూ, బడబానలము.
బాడవ. వా. వి. రూ-బాడువ. పల్లపునేల: చూ, భూమి. 1.
బాడబికము. అం:చూ, ఉత్తానకరణబంధములు.
బాడబుడు. సం. వి. అ. పుం: చూ, బ్రాహ్మ ణుడు. [చూ, బ్రాహ్మణము. 1.
బాడబ్యము. సం. వి. అ. న. రూ-బాడవ్యము:
బాడవ్యము. సం. వి. అ. న.—పై.—
బాడాసువు. సం. వి. ఉ. స్త్రీ.=బాడిస-బాడిత: చూ, వాశి.
బాడి. వా. వి: చూ, బురద.
బాడిగ. వై. వి.=భాటక. 1: చూ, భాటకము; 2. కూలి: చూ, సంబళము. 2.
బాడిత. వై. వి.=బాడాసు: చూ, వాశి.
బాడిద. వై. వి. 1.=—పై.—(వాడుక); 2.=పారిభద్ర*: చూ, వారిదము (1).
బాడిదము. వై. వి.=—పై.—
బాడియ. వా. వి: చూ, బాడి.
బాడిస. వై. వి. 1.=పారిభద్ర*: చూ, బాడిద. 2; 2.=బాడాసు: చూ, బాడిత.
బాడిసె. వై. వి.=—పై.—
బాడు. దే. వి. పరదా: చూ, ముసుగు. 3.
బాడుకాబంటు. వా. వి. మానహీనుడు: బాడుగోలు.
బాడుగ. వై. వి: చూ, బాడిగ.
బాడుగోలు. వా. వి: చూ, బాడుకాబంటు.
బాడుదల. దే. వి. (బాడు + తలగించేట) అవమానించేట: చూ, సడి. 3.
బాడువ. దే. వి: చూ, రూ-బాడవ.
బాడె. దే. వి: చూ, బురద.
బాఢము. సం. వి. అ. న. 1. ప్రతిజ్ఞ: చూ, స్పర్థ. 4; క్రి. విశ. 2. పెల్లు: చూ, హెచ్చు. 2; విశ. 3. అధికము: చూ, హేరాళము.
బాణ. సం. వి. ఆ. స్త్రీ. 1. బాణమూలము: చూ, బాణము. 1; అ. పుం. 2. నల్లగోరంట*: చూ, బాణము. 3.
బాణనిర్మాణాదికము.అం:చూ,పరిమేయములు.
బాణపుంఖి. సం. వి. ఈ. స్త్రీ: చూ,వెంపలి*.
బాణభేదపరిగణనము. అం:చూ,పరిమేయములు.
బాణపురము. అం. శోణితపురము: చూ, దేశములు.
బాణము. సం. వి. అ. పుం. 1. అంబకము, అజిహ్మగము, అస్త్రకంటకము, అస్త్రము, అలీకము, ఆయుధము, ఆశుగము, ఇషువు, ఈ, కంకపత్రము, కటంబము-కడంబము-కదంబము, కణము, కర్పరము, కలంబము-కళంబము, కాండము, కాదంబకము, కాదంబము, కింశారువు, కూటము, క్షిపణి, క్షురప్రము, ఖగము, గోవు, ఘు, ఘాతము, చక్రపుంఖము, చిత్రపుంఖము, నాళికము-నాలీకము, పత్రము, పత్రివా-

షము, పత్రి, పీలువు, పుష్కరము, పృషత్కము, ప్రదరము, ప్రహరణము, మార్గణము, రోపము, వాజి, వికర్షము, విపాఠము, విశిఖము, విహంగము, వీరతరము, శణము, శరము, శలాక, శల్యము, శస్త్రము, శిఖి, సరము, సాయకము, సాయము, సూచీముఖము, స్థూలక్ష్వేడము, స్వరువు, హనువు, హేతి. (తె).—అంప, అంపకోల, అంపఱ, అంబు-అమ్ము, అలుఁగు-అల్గు, ఆయిదము, కట్టియ-కట్టె, కత్తి, కయిదువు-కైదువ-కైదువు, కోల, గసిక, గిట్ట, చిలుకు, జిట్ట, జిరా, తీరు-తీఱు, తూపు, తోడుగు-తోడువు-తోడ్గు, నారసము, పోటుముట్టు, బరిగోల, ములికి-ముల్కి, లకోరి, సరము, సరుడు, సెల, సెలకట్టియ-సెలకట్టె. (మిగతవానికి "చూ, హేతి. 4."); తద్విశేషములు.—౧. అగ్నిప్రసారణాయుధములు.—దంచన, నాళము, శతఘ్ని. (తె).—కోవి, గుంటకోవ, జేంగి, జేజోయి, జేబురుజేంగి, జేవురు, తుపాకి, పిరంగి, సురకోవి; ౨. అచ్చేము ఇనుపబాణమునకు.—అమోఘు, ఏషణము, కాండగోచరము, ఖురాలకము-ఖురాలికము, నారాచము, ప్రక్ష్వేడనము, ప్రఘము, ప్రసరము, రామబాణము, లోహనాళము; (తె).—గోరక, గోరకకట్టె, నారసము; ౩. అమ్ములపొదికి.—ఇషుధి, ఇష్వాసము, ఉపాసంగము, కలాపము, తూణము, తూణీరము, ద్రోణి, నిషంగము, శరధి, శరనిధి. (తె).—అంబులపొది-అమ్ములపొది, తరకసము, తరకసా, పాణివడము, పొది, పొన, బత్తడిక-బత్తళి-బత్తళిక; ౪. అర్ధచంద్రబాణమునకు.—అర్ధచంద్రము, కరఫలము, క్షురప్రము, క్షురప్రగము. (తె).—కత్తివాతియమ్ము, కొఱపము-గొఱపము, నెలవంకకోల; ౫. అర్జునిధనువునకు.—గాండివము-గాండీవము; ౬. అలుఁగులేనియీఁటెకు. (తె).—బరికట్టె, బరిగమ్మి; ౭. అలుఁగువేసిన చేతికఱ్ఱకు.—(తె).—గోరకకట్టె; ౮. అల్పకుంతమునకు.—గోరక, గోరకకట్టె; ౯. అల్పశరమునకు.—(తె).— దోనము; ౧౦. అస్తకయనెడిబాణమునకు.-అంధకము; ౧౧. (చూ, అస్త్రములు); ౧౨. ఆకాశబాణమునకు.—ఆకాశబాణము; ౧౩. ఆగ్నేయాస్త్రమునకు.—(తె).— చిచ్చఱకోల; ౧౪. ఆయుధపు అంచునకు.—అశ్రము-అశ్రి-ఆశ్రి, కుటి, కోటి, కోణము, ధార. (తె).—దార, దారి, వా-వాయి-వాదర; ౧౫. ఆయుధవిశేషములు.— చక్రఫలము; ఆరాముఖము; కంపణము; కరముక్తము; కర్ణిక; కాకతుండము; కుంతము; కుణపము; కోంకణము; కౌక్షేయము; ఖురప్రము; గద; చక్రము; ముసుండి; విజ్జలము, శాయకము; (౧) (తె).—అంబు; ఊండసురియ; ఒడ్డగ; కట్లగుదియ; కత్తికాసు; కోల; గుమితి-గుమ్మితి; చింగోటి, చికటూరి-చిక్కటూరి; డొంకెన-దొంకెన; తగుకత్తి; దసెన; దోదుముదారి; బాణా; మొహాదా; సత్తి; సామంతరాగోల, సిరాణము; మఱియు.—౧౬. ఇంద్రధనుస్సునకు.— అధనాశ్రము, అశని-అశుని, ఇంద్రచాపము, ఇంద్రధనువు, ఇంద్రాయుధము, ఈ, ఐరావతము, కోటీరము, కౌశికాయుధము, త్రిదశాయుధము, శక్రధనువు. (తె).—కొరడు-కొఱడు, ముప్వన్నెవిల్లు, రతనపువిల్లు; (౧). చేక్కని యింద్రధనుస్సునకు.—ఋజురోహితము, రోహితము; ౧౭. ఇరువదినాలుగు బాణములకట్ట. (తె).—దస్తా; ౧౮. ఈఁటెకు.—కణయము, కుం

తము, కుంతలము, దీర్ఘాయుధము, ప్రాసాయుధము, విహంగకరము, శంకువు, శలము, శల్యము. (తె).— అత్తలము—అత్తళము, ఈఁటియ—ఈఁటె, కొంతము, చివ్వ, నేజ-నేజము-నేజా, బరిచి—బరిసె; ౧౯. ఉపనయనకాలమందు ధరించెడిది.—కార్ముకము; ౨౦. ఉభయపార్శ్వధారాసికి. (తె).—దోదమ్మి—దోదుమి—దోదుమ్మి, పట్టా, పట్టాకత్తి, సైబు; ౨౧. ఏనుఁగు కుంభస్థలము మీఁదఁ బొడిచెడిఆయుధమునకు.—అంకుశము, తోత్త్రము, సృణికము, సృణి. (తె).— అంకుసము; ౨౨. కత్తికి.—(చూ, కృష్టి. 2.); ౨౩. కత్తెరకు.—కర్తరి, కృపాణి, ఖండధార. (తె)-కత్తెర; ౨౪. కర్ణధనుస్సునకు.—కాండపృష్ఠము, కాలపృష్ఠము; ౨౫. కఱకుటమ్మునకు.(తె).—కఱి, కఱకుటమ్ము; ౨౬. కామదేవాస్త్రమునకు.— కామాయుధము, కేళటము, శోణము; ౨౭. గన్నేరాకువంటి యలుఁగుగల బాణమునకు.-(తె).—గన్నేరాకమ్ము; ౨౮. గఱిలేనిశరమునకు.(తె).—నరుఁగు, నరుడు; ౨౯. గుజ్జుమును వోమెడు గొఱపమునకు.—కరఫలము, కేశకారము.(తె)—కొడపము, కొఱపము—గొఱపము; ౩౦. చక్రాయుధమునకు.—చక్రము, చక్రాయుధము. (తె).— కంటివాలు, కడిదలుఁగు, గుదుసుకైదువ, గుదుసువాలు, చేట్టులుఁగు-చేట్టులుగ్గు, చేట్టుగైదువ, చేట్టువాలు, పదినూఅంచేలవాలు, బటువుఁగైదువ, బటువువాలు, బటువడిదము, బటువుఁగత్తి, బిల్లవాలు, వేమొనలలుఁగు, వేయంచులవాలు. సుడికత్తి, సుడియడిదము, సుడివాలు; ౩౧. చాపకర్షణబలసాధనమునకు.(తె).—తోణము-తోణమ్ము; ౩౨. చిల్లకోలకు.— కీలము, తోమరము, మండము, శక్తి, సర్వల.(తె)-చిల్లకోల, నేజ— నేజా—నేజము, తండుగోల;

౩౩. త్రికాస్థికి.— త్రికాస్థి. (తె).—తిక్కటి; ౩౪. త్రిశూలమునకు.—త్రిశూలము, పినాకము. (తె).—నుడివోనలుఁగు, మువ్మొనవాలు; ౩౫. దుష్కంటకశరమునకు. (తె).— చిలుకమ్ము—చిలుకుటమ్ము, నోఁటమ్ము; ౩౬. దూదియేకువిల్లునకు.—తూలకార్ముకము, పంజిక, పింజనము. (తె).— పింజె; ౩౭. ధనువునకు.—అజగవము—అజీగవము—అజీగావము-అజాగవము-అజగావము-ఆజగవము, అనూకము, ఇష్వాసము, కార్ముకము, కాలపృష్ఠము, కోదండము, గాండివము-గాండీవము, గుణి, చాపము, ట, తాలము, తృణత, త్రిణత, తృణీత, ద్రుణము, ధనువు, ధన్వము, పినాకము, బాణాసనము, శరావాపము, శరాసనము, స్థావరము. (తె).— విలు-విల్లు, సింగాణి-సింగణి-సింగిణీ, కమాను; ౩౮. నాలుగుమూరలవిల్లునకు.— కోదండము; ౩౯. నాలుగుపక్కలు తీరిన ఇనుపదండమునకు. (తె). చేవుకాఁడిగుదియ—చోకాఁడిగుదియ; ౪౦. నాలుగుమూరల బాణమునకు —గడ.(తె).—గుదియ, దుడ్డు; ౪౧. వైకృతిధనువునకు.— కమలము; ౪౨. పందీఁటె-పందిపోటు; ౪౩. పట్టిసమునకు.— పట్టిసము. (తె) —అడ్డకత్తి, మొహాదా; ౪౪. పాశుపతాస్త్రమునకు.—పాశుపతము; ౪౫. పెద్దపిరంగికి. (తె).—దంచేన—దంచేనము—దెంచేనము, పిరంగి, సుకాలి, సుబాణము; ౪౬. (చూ, ప్రమేయములు); ౪౭. ప్రాసాయుధమునకు — కుంతము, ప్రాసము; ౪౮. బరిగోలకు.— తోత్రము. (తె).—బరి, బరిగోల; ౪౯. బలరాముని గదాయుధమునకు.—ఖేటము; ౫౦. బల్లెమునకు.—ఖుంజము, ఖేలి, ఫల్లము. (తె).— అత్తలము-అత్తళము, బల్లియము-బల్లెము—బల్లె

కోల, బోడమ్ము; ౫౧. బాణపుకొనకు.— పింఛము, పుంఖము.(తె).—పింజె; ౫౨.బాణపుములికికి.—నాళికము-నాళీకము, ఫలము. (తె).—అలుఁగు-అల్గు, చిలుకు, ములికి-ములికి, సెల;౫౩.బాణమునకు.—(చూ, బాణము. 1.); ౫౪. బాణమునకుఁగట్టిన యీఁకలు.—(తె).—అంపగరి-అంపగఱి; ౫౫.బాణమునుసంధించుకార్ముకమునకు.— (తె).—తొడవిల్లు; ౫౬. బాణముల గుంపునకు.— కాడంబము. (తె).— అంపఱ; ౫౭. బాణమాలమునకు.—బాణ;౫౮.బాణవిశేషమునకు.—(మి). పొగబాణము;౫౯.బాణాగ్రములు.—(చూ, కార్ముకము 7, బాణాగ్రములు.);౬౦. బొమ్మదేవునివిల్లునకు.— ఘోరరూపిణి; ౬౧. భిండివాలమునకు.— కోణము, భిండిపాలము- భిండివాలము-భిందివాలము,లగుడము, సృగము;౬౨. రామబాణమునకు.-అమోఘము,ప్రక్ష్వేడనము.రామబాణము;౬౩. (చూ, మన్మథబాణములు.): ౬౪. (చూ, మల్లయుద్ధాయుధములు.);౬౫.(చూ, ముప్పదిరెండాయుధములు: చూ,ఆయుధములు.);౬౬. మెడకత్తెరకు. (తె).— గండకత్తెర-గండ్రకత్తెర; ౬౭. మొనలకు.— (చూ, మొనలు.); ౬౮. యుద్ధసాధన విశేషమునకు. (తె).—దగరు; ౬౯. ఋష్టికి.— (ఋష్టి=కత్తి) (చూ, ఋష్టి. 2.); ౭౦. వంకరఅలుఁగులయీఁటెకు.— (తె)— డొంకెన-దొంకెన; ౭౧. వంకిణికి.(తె).— చేల్లాణము, చిల్లాడము — చిల్లాణము, పిడియము-పిడెము, బాఁకు, ముప్పిడి, మొలకత్తి, వంక, వంకిణి; ౭౨. వజ్రాయుధమునకు.—అశని-అశుని, అహ్వ, అస్థికము, కులిశము, గిరికంటము, గిరిపక్షభిత్తు, గోవు, జంభారి, జసురి, దంభోళి, నిర్ఘాతము, పవి, ఛిది-భిది, ఛిదిరము-ఛిదురము-భిదిరము-భిదురము, ఛిదువు-భిదువు, భదరము, వజ్రము, వజ్రాయుధము, వజ్రాశని, శంబము-సంబము, శతకోటి, శతధారము, శతారము, శతహ్రద, స్వరువు, హ్రదిని-హ్రాదిని, (తె).-నూఱంచులకైదువు, పిడుగుకైదువు, ఱాతివాలు; ౭౩. వరుణపాశమునకు.—నాగపాశము,నాగము.(తె) —పాఁపత్రాఁపు,పాఁపరమ్ము; ౭౪.వింటనుండివిడువఁబడినబాణమునకు-విణ. ప్రహితము; ౭౫. వాయుధనువునకు.-కిణితము; ౭౬. విశాల ముఖసాయకమునకు.— (తె).— అడ్డవాతియమ్ము, పొత్రావతము - పొఱవాతమ్ము - పొఱమ్ము - పొఱవాతియమ్ము; ౭౭. విషము పూసినబాణమునకు.—దిగ్ధము, లిప్తకము; ౭౮. విష్ణుచక్రమునకు.— అరి, ఆయుధేంద్రము, కౌమోదకి-కౌమోదకి-కౌమోది, చరణము, పాంచజన్యము, సుదర్శనము. (తె)— కూఁతవాలు, లచ్చిదొరబూరఁగొమ్ము, వలమురి; ౭౯. వెదురువిల్లునకు.— కోదండము, వేణుచాపము.(తె).—వెదురువిల్లు; ౮౦.వేఁటసాధనములు.— (తె).— గెడ, తడవిల్లు, పందిగోరు, పిడియము-పిడెము, బాఁకు, ముప్పిడి, వడదోలు, వెడదవాతియలుఁగు;౮౧. శక్తియనుబాణమునకు,—కాసువు; ౮౨. శిథిలధనువునకు —(తె).—కపోదా; ౮౩.శివునివిల్లునకు.—ఖట్వాంగము, ఖింఖిరము;౮౪. శూలమునకు.—శూలము, త్రిశూలము, సీసకము;౮౫.సాముచేయువారు త్రిప్పెడు కోలకు.(తె).-చిఱుత; ౮౬. సూర్యునివిల్లునకు.-చామీకరము, చామీరము;౮౭. సూలాగ్రబాణమునకు.—గోధనము; ౮౮. (చూ, ముద్గరము); (మిగతవానికి "చూ, హేతి. 4.") (బాణము తెనుఁగు అనికొందఱు); 2. ఆవుపొదుఁగు: చూ, స్తన్యము; (చూ, సారభేయి; 3. వల్లగోరంట, బాణ*: చూ,

మహాసహ; అం. 4: చూ, అసంయుతహస్తములు; 5: చూ, ఆనద్ధవాద్యములు.

బాణలి. దే. వి. 1. కంచుకంటు: చూ, పాత్రము. 6; వా. 2. బూరెలమూఁకుడు : చూ, పాత్రము. 6.

బాణవిద్య. సం. వి. ఆ. స్త్రీ. 1. బాణసంచులను కాల్చుట; వా. 2. ధనుర్విద్య.

బాణసంచు. మి. వి. (బాణము + సంచు.) దీపావళి అమావాస్యనాటిరాత్రి (ఆశ్వయుజ బ 30 రాత్రి) తుపాకిమందుతోఁజేసి కాల్చెడు పగలు వత్తులులోనగువాని వేడుకవిశేషము: తద్భే—౧. అవాయి, అవాయిగొట్టము, చేందురజోతి, చివ్వ, జువ్వ, తారాజువ్వ. (సం).— ఆకాశబాణము, చంద్రజ్యోతి, చంద్రద్యుతి, చంద్రద్యోతి, (మి).— తేలుబాణము; ౨. కాఁకరవత్తి; ౩. కుండబిరుసులు; ౪. చిచ్చుబుడ్డి; ౫. టపాకాయ; ౬. పంచవన్నెబిరుసులు; ౭. పగలువత్తి; ౮. పూవత్తి; ౯. బాంబు, ౧౦. మతాబు-మత్తాబు; ౧౧. బాణసంచు వగ.—కురుజో, ఇత్యాదులూహ్యంబులు. (మిగతవానికి: "చూ, సీమటపాకాయలు.") [యములు.

బాణహస్తక్షేత్రనిరూపణము. అం: చూ, ప్రమే

బాణా. దే. వి. దండాయుధము. "బాణా కఱ్ఱ.": చూ, బాణము. 1.

బాణాగ్రములు. అం. ఇవి పదివిధములు.— ౧. ఆరాముఖము, ౨. ద్విభల్లకము, ౩. వత్సదంతము, ౪. కర్ణికము, ౫. కాకతుండము, ౬. క్షురప్రము, ౭. గోపుచ్ఛము, ౮. అర్ధచంద్రము (చేందురువంకలు), ౯. సూచీముఖము, ౧౦. భల్లము. ఇట్టి ప్రసిద్ధిగల బాణములయొక్క విసర్జనాది క్రియలకాస్పదమైనది కార్ముకము: చూ, కార్ముకము. 7: చూ, బాణము. 1.

బాణాత్మజ. సం. వి. ఆ. స్త్రీ. అర్జుని, ఉషః చూ, సూన. 1.

బాణాసనము. సం. వి. అ. న. విల్లు: చూ, బాణము. 1.

బాణాసురుఁడు. సం. వి. అ. పుం. 1. బాణుఁడు: చూ, రాక్షసుఁడు. 1; అం. 2: చూ, శాస్త్రప్రవర్తకులు.

బాణుఁడు. సం. వి. అ. పుం. 1.—పై.—

బాతళించు. దే. అ. క్రి: చూ, సంభ్రమించు.

బాతాకా (ఖా)ని. వా. వి. 1. వ్యర్థోక్తులు; 2: చూ, వదరుఁబోతు.

బాతిని. వా. వి. 1. గుట్టు: చూ, రహస్యము. 1; 2: చూ, వేగువాఁడు.

బాతు. దే. వి. 1. రూ-బాతువు: చూ, శరారి; 2: చూ, సాపాటు; 3: చూ, శర్కర. 1; 4. రూ-బాతువు: చూ, బకము.

బాతువు. దే. వి: చూ, రూ-బాతు. 1—4.

బాద. వై. వి.=బాధా: చూ, శోకము.

బాదము. వై. వి. రూ-బాదాము.*: చూ, వృక్షము. దరము. (1)

బాదర. వా. వి. రూ-బాదరు: చూ, రూ-బా

బాదరబందీ. వా. వి. జెంజాటము: చూ, శ్రమము. 1. (ఉత్తరసర్కారులలో వాడుక.)

బాదరము. సం. విణ. 1: చూ, ఫాలము. 4; దే. వి. (1) రూ-బాదర-బాదరు. జానకిత్రాడుంచెడు కర్ణాటకపు తుపాకిచెవి.

బాదరాయణుఁడు. సం. వి. అ. పుం: చూ, సమానుఁడు.

బాదరించు. వై. అ. క్రి.=భ్రాంతా: చూ, సరిపోవు. 1. కాశీ. 3, ఆ. 241.

బాదరు. వా. వి: చూ, రూ-బాదరము. (1)

బాదామము. సం. వి. అ. న. బాదముకాయ.

బాదాము. వై. వి: చూ, రూ-బాదము*.

బాదు. వా. స. క్రి: చూ, మొత్తు. 1.

బాదుకొను. వా. స. క్రి: చూ, బాదు.

బాధ. సం. వి. ఆ (స్త్రీ). 1.=బాద: చూ, శోకము; 2. గెంటుట: చూ, నిషేధము; అం. 3: చూ, పంచోత్తరవాదము. [సితము.

బాధకము. సం. విణ. బాధించేవది: చూ, హిం

బాధకుఁడు. సం. విణ: చూ, వేసరి.

బాధపడు. మి. అ. క్రి: కక్కసపడు, కటకటఁబడు, కుతిలపడు, కొట్టాడు, కోడాడు, గాసిఁబడు, గాసిలు-గాసిల్లు, చేడ్పడు, తట్టువడు, డెప్పరిలు-డెప్పరిల్లు, ప్రేముడించే, మెరమెరలాడు.("చూ, శ్రమపడు.")

బాధించే. సం. స. క్రి: చూ, హింసించే. 2. (ఇందు బాధపఱచే, నొప్పించే, తొందరపెట్టు మొదలగునవి చేరును.) [హింసితము.

బాధితము. సం. విణ. బాధింపఁబడినది: చూ,

బాధిర్యము. సం. వి. అ. న. కర్ణకండువ, కర్ణక్ష్వేడము, కర్ణగూధకము, కర్ణప్రతినాహము, కర్ణసంస్రావము, కల్లత్వము, క్ష్వేడము, ప్రణాదము, బధిరత. (తె).—చెముడు-చెవుడు, చెవుడుపాటు-చెవుడ్పాటు, పెద్దవిన్నపము. ("చూ, శ్రోత్రము. 1.") (విణ: చూ, బధిరితము.) [హామి

బాధ్యత. వా. సం. వి: (తె).—పూచి-పూచీ,

బాధ్యము. సం. విణ. బాధింపఁదగినది: చూ, హింసితము.

బాన. వై. వి.=భాండ-భాజన. 1. కడవ: చూ, భాండము. 3; 2. ఏతపుకడవ: చూ, భాండము. 3; వా. 3. చొకలికడవ: చూ, భాండము. 3; విణ. 4. పెద్దది. "బానకడుపు": చూ, సుర. (3). [త్కృతమగు.

బానగిలు. దే. అ. క్రి. రూ-బానగిల్లు. బలా

బానగిల్లు. దే. అ. క్రి.—పై—

బానసము. వై. వి.=పచన. 1. వంట: చూ, సూపకారము; 2.=మహానస: చూ, వంటసాల. ఉ, హరి. 4, ఆ. 196.



బానసీకుఁడు. ద్వ. విణ. 1. బంటు: చూ, సేవకుఁడు. 1; 2. పాదసేవకుఁడు: చూ, సేవకుఁడు. 1.

బానసీఁడు. ద్వ. విణ. (బానసము + ఈఁడు) 1: చూ, సూపకారుఁడు; 2: చూ, బానసీకుఁడు. 1; 3. చూ, బానసీకుఁడు. 2.

బానిస. దే. వి. దాసి: చూ, రూ-బానిసె.

బానిసము. దే. వి. దాస్యము: చూ, సేవ.

బానిసీఁడు. దే. వి. (బానిసము + ఈఁడు): చూ, బానసీకుఁడు. 1—2.

బానిసె. దే. వి. 1. రూ-బానిస, గులాము-గుల్లాము, తొత్తు, పాచిక, పాదకి, పారిక, బోనకత్తియ-బోనకత్తె, పరవు-పరవుడు, విలువరమ్మడు.(సం) -కింకర.-కింకరి("చూ, స్త్రీ."); అం. 2: చూ, దూతీచతుష్టయము.

బాపతు. వా. వి. విషయము. "నానాబాపతులు" (ఉత్తరసర్కారులలో వాడుక.)

బాపు. దే. అవ్య: చూ, బళీ. విజ. 1, ఆ. 102.

బాపురె. దే. అవ్య.—పై.—

బాపురే. దే. అవ్య.—పై.—

బాబయ్య. వా. వి. 1. తండ్రి: చూ, సవిత. 2; 2. పినతండ్రి: చూ, సవిత. 2; 3. పూజ్యుఁడు: చూ, శుద్ధుఁడు.

బాబా. వై. వి. గుఱ్ఱము. రామా. 1, ఆ. 124: చూ, హయము. [దుఁడు.

బాబారాతు. వై. వి. కుబేరుఁడు: చూ, శ్రీ

బాబు. వై. వి.=భావ: చూ, బాబయ్య 1.2.3.

బాభ్రవి. సం. వి. ఇ. (స్త్రీ): చూ, పార్వతి.

బాము. వై. వి. 1.=భవః. జన్మము: చూ, సంభవము; 2: చూ, శోకము.

బార. దే. వి. 1: చూ, వ్యామము. 1; వై. వి. 2.=ద్వాదశ. రూ-బారా. పండ్రెండు. అవ్య. బాల, కాం. 8: చూ, ముచ్చాకము.

బారంగి. వై. వి.=భార్గీ*: చూ, హంజిక.

బారకము. వై. వి.=భారక. 1. మేనిబరువు: చూ, భారము.1; వా.వి. 2. రొంపతగులుట: బారకింపు.

బారకయిపోటరి. ద్వ. వి. కుమారస్వామి. ఆం, పహా. సుర. 19: చూ, స్కందుడు.

బారకాడి. దే. వి. కోడెలను ఎద్దులతో జేర్చి మరపుటకు కట్టెడుకాడి.

బారకించే. వై. అ. క్రి.=భార. భారమగు.

బారకింపు. వా. వై.వి.=: చూ, బారకము. 1.

బారచోపు. వా. వి: చూ, రూ-బారుచోపు.

బారచోపుట. వా. వి. కుడిఎడమలకు రెండు చేతుల చోపుట.

బారతీసేసలు. వా. వి. బ: చూ, ధాన్యము.

బారపట్టె. ద్వ. వి. నిడుపుపట్టె రూ-బారు పట్టె. [వడుకు.

బారపోయు. దే. స. క్రి. చేతికొలది నూలు

బారబలావతీలు. వా. వి. బ. పండ్రెండుమంది గ్రామసేవకులు.—నంబి, రెడ్డి, కరణము, పురోహితుడు, తలారి, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి,చాకలి,మంగలి,మాల, మాదిగ (12).

బారమేనులపోద్రిడ. వా. వి: చూ, సూర్యుడు. వేం, ఆం. 11. [దేవ. 9.

బారరూపులవేలుపు. వా. వి. —వై— సాం.

బారసాల. వై. వి.=ద్వాదశాహ. బాలసారె. (చూ, నామకగణము)

బారసి. వై. వి.=ద్వాదశి: చూ, దోదసి.

బారా. వై. వి.=ద్వాదశ: చూ, రూ-బార.

బారాది. దే. విశ. 1. అధికము. స్వా. 4, ఆ. 37: చూ, హేరాళము. 2. అనేకము. పాండు. 4, ఆ. 232: చూ, హేరాళము.

బారి. వై. వి. 1: చూ, శోకము; 2.=పారీ. రూ-బారీ: చూ. శృంఖలము. 2; 3.=భార, కొల. హరి. ఉ. 8, ఆ. 99: చూ, హింస. 1; 4. కట్టు: చూ, బంధము. 1; 5. బలాత్కారము: చూ, బలవంతము (1); 6. కపిలెరయొడ్లకు నిర్బంధముగా యేర్పఱచినదారి: చూ, మార్గము. 1.

బారికె. వా. వి. దినబత్తెములేని వెట్టేడు: వెట్టివాడు-వెట్టేడు. [దము. (1).

బారిజేము. వై. వి.=పారిజాత*: చూ, వారి

బారిదము. వై. వి.=పారిభద్రిక*.—వై.—

బారిమద్రి. మి. వి ఎడబెట్టు: చూ, దీనారము.

బారిసమరు. ద్వ. స. క్రి. వెంపరలాడు: చూ, హింసించే. 3.

బారిసము. దే. వి. 1. వేషము: చూ, వేసము. 1; వై. వి. 2.=పారిభద్రిక*: చూ. వారిదము. (1). [రు, న్యాయవాది.

బారిష్టరు. వా. వి అడ్వొకేటు, వకీలు, ప్లీడ

బారీ. వై. వి. 1: చూ, రూ-బారి. 2; వా. వి. 2. హెచ్చైధర్మము; 3. వదలుట; 4.=భార. గొప్ప. "బారీమనిషి."

బారీవాడు. వా. వి. పొడగరి.

బారు. వై. వి. 1.=వార. పంక్తి. పు. 2, ఆ. 127: చూ, శ్రేణి. 1; 2: చూ, సమూహము. రా, వి. 5, ఆ. 20; 3.=భార: చూ, బారువ.

బారుచోపు. దే. వి. రూ-బారచోపు. వెన్కమూరల తెకు (తెకు=అట్ట), మూరకోక, ఱెక్కచోపు: చూ, వస్త్రము.

బారుచేయు. వా. స. క్రి. తుపాకిలోమందు గుండు వేసికూరు.

బారుడము. అం: చూ, ఉద్ధతము.

బారుతీరు. వా. అ. క్రి: చూ, పరిగొను.

బారుదూలము. వై. వి. నిడుపాటిదూలము.

బారుపట్టె వా. వి చూ, రూ-బారపట్టె.

బారువ. వై. వి.=భార. ఇరువదిమణుగుల కొలది: బారు, ఖారి, పుట్టిఅనునవి దీనికి చెల్లును.

బారెడు. వా. వి. బారకొలది: చూ, మూర.1.

బార్హతము. సం. వి. అ. న. మూలగపండు: చూ, ఫలములు.

బార్హద్రథి. సం. వి. ఇ. పుం: జరాసంధుఁడు, ద్వైమాతురుడు.

బార్హస్పత్యమానాబ్దము. పా. ఒకరాశియందు బృహస్పతి నివసించియుండు కాలము. ఇది వింధ్యపర్వతమున కుత్తరదేశమున వ్యవహరింపఁబడుచున్నది. ఇది 361 దినములుగలది.

బాల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ. (12 సం॥లు నెఱజవ్వనము మతాంతరమున 16 సం॥రముల వఱకు.); 2. కొబ్బరి*: చూ, స్కంధఫలము; 3. పసుపు: చూ, వర్ణము. 6; 4. మల్లికావిశేషము*: చూ, మాసంతి. 2; న. 5. కురువేరు*: చూ, హ్రీబేరము. [చూ, శిశువు.

బాలకుఁడు. సం. వి. అ. పుం. మాణవకుఁడు:

బాలక్రీడ. అం: (బాలబాలికలఆటలు):-ఎ. బాలక్రీడావిశేషములు.—ఖంజపాదము; హరిణక్రీడనము; మఱియు (తె).-అంపలములు; అక్కిబిక్కిదండ; అప్పచిలు-అప్పచ్చిలు, అప్పళములు; అల్లి, అల్లోనేరెడు-అల్లోనేరేడు-అల్లోనేరెడు_అల్లోనేరేడు; ఆకుపీఁకలు-ఆకుపీఁకెలు; ఆడిక, ఆడికోడలు; ఆలంకిగుడి, ఆలంకి, ఆలంకులు; ఇఱికె; ఈలకూఁతలు; ఊట్లు, ఊప్పట, ఊప్పట్లు, ఊప్పుఁబట్లు, ఊప్పనఁబట్టెలు, ఊప్పుఁగుందము; ఊవ్వాలపోటి; ఏలపాటలు; ఒక్కసికొక్కు; ఒడ్డువిడుపు; ఓటిల్లుచిండఱ; కట్టపుట్టచెండ్లు; కట్టెగుజ్జము; కాలికంచెము; కిజ్జుగానుగు; కుందికాళ్లు, కుందనగిరి, కుందెనగుడి; కుప్పిగంతులు; కుమ్మరసారెలు; కొండకోఁతి, కోఁతికొమ్మచ్చి, క్రోలకోఁతులు; గంగెద్దులాట; గంటిపోట్లాట; గచ్చకాయలాట, గచ్చకాయలు; గట్టినబోద, గడ్డెనబొద్దు; గిరిసింగన్నవృత్తి; గుంటచాళ్లు; గుడిగుడిగుంచెము-గుడుగుడుగుంచెము; గురిగింజే; గుజ్జపెక్కుడు; గుళ్లు; గూవనాలు; గొబ్బిళ్లు; గోటదోర్లుడుకాయ, గోటికాయ, గోలీ, గోలీకాయ, (సం).—గుళి, గోలకము; గోడిపట్టెలు; (మి) చక్రాలత్రిప్పుడు; చేకిబాన; చేకిమూట; చింతాకుచేఁణుడు; చిందుపరువు; చిక్కణాబిళ్ల-చిక్కనాబిల్ల; చిటికలాట; చిట్టిహాట్లకాయ; చిడుగుడు; చిమ్మతాయి; చిమ్మబిల్లలు; చిఱుతెనగోడు; చిత్తిపట్టె; చిఱ్ఱుబుఱ్ఱు; చీఁకటిమొటికిళ్లు; చేండ్రాళ్లు; చెంగనలు-చెంగనాలు; చెండు; జిరుపజాతిదాబాట; తన్నుబిల్ల; తాటాకుచేక్కర; తాళ్లపాము; తుమ్మెదరేపుడు; తూనరతుక్కము; తూనిఁగతానిగ; తూనెకొట్లాట; తూరవగోలలు, తూరనడుక్కు, తూరనతుంకము; తోడా; త్రిప్పాళ్లు; త్రొక్కుడుబిళ్ల; దాటాయి; దూబూచేలు, దోబూచి; దూఱుదుంకెన; దోకుడుబార; నట్టకోఁతి; నట్టువాలు; నాలుగుకంబాలాట; నీగిపోగిస; నెటికతట్లు, నెట్టుడుగాయ, నెట్టు, పచ్చీసు; పిడిగుద్దులు; పిల్లగిఱులు, పిల్లదీపు, పిల్లదీవి; పుటచెండు-పుట్టచెండు; పుశికిళ్లు; పులియాట; పెంచెలబేరీ; పొదుగునీళ్లు; బండికలు; బంతిదూగులాట; బందారు; బసవన్నాట; బిల్లగోళ్లు; బిల్ల్యాబిద్దెము; బుడికిస్సు; బూచికన్నులకచ్చె; బొట్టనగోలలు; బొమ్మరములు; బోటిరాళ్ళు; బోర్లపక్కె; మంకెలు; మొకమాట; రామన్నాట; విద్దియము-విద్దెము; వినాయకుపిరి; వెన్నెలకుప్పలు; వ్రేలుబొట్టన; సరిబేసులు; సింగన్నదాఁటులు; సిరిసింగణావత్తి_సిరిసింగణాలవత్తి. (ఇందు కొన్ని బాలికాక్రీడలగుటయు వాడుకయందుఁ గానవచ్చుచున్నవి); మఱియు- బాలికాక్రీడా విశేషములు.—అచ్చము; అక్షమాలవకేళి; క్రీడాదురము; గిఁయకము. మఱియు (తె).—అంజి;

అచ్చేనఁగండ్లు—అచ్చేనఁగాయలు—అచ్చేనగుండ్లు, అచ్చేనలు; అట్టచెమ్మ; అమ్మనబోంట్లు, అమ్మనములు—అమ్మనలు; ఈనెగాజులు; ఉప్పల్లంచి; ఒడ్డుగుండ్లు; ఒడ్డువిడుపు; ఒప్పులకుప్ప; ఓమనగుంటలు; కంబాలాట; కనుమూసిగంతలు (చూ, మూసిగంతలు); కుచ్చెళ్ళు; కుప్పేలు; గీరనగింజె—గీరనంగింజె—గీరనగింజె; గుజ్జనగూళ్లు—గుజ్జెనగూళ్లు; గాలిపటము, గాలిపడగ; గిలక; గుజెగుజెరేకులు; గొబ్బిళ్లు; చిఱుతనవ్విల్లలు; చెమ్మచెక్క; జోబిళ్లు; దొంగతొత్తులు; పింపిళులు—పింపిళ్ళు, పింపిసలు; బిరికీలు, బొమ్మపెండ్లిండ్లు; మూసిగంతలు, కనుమూసిగంతలు, డాఁగనమ్రుచ్చులు—డాఁగనమ్రుచ్చిళ్లు, డాఁగిలిమ్రుచ్చులు—డాఁగిలిమూఁతలు—డాఁగుడుమూఁతలు—డాఁగురింతలు—డాఁగురుమూఁతలు—దాఁగనమ్రుచ్చులు—దాఁగిలిమ్రుచ్చులు— దాఁగిలిమూఁతలు— దాఁగురుమూఁతలు; మేలిమచ్చులు (ఇందుకొన్ని బాలక్రీడలగుటయు వాడుకయందుఁగానవచ్చుచున్నవి.) (మిగతవానికి "చూ, సిరిసింగణాలవత్తి.")

బాలతనయము. సం. వి. అ. పుం. చండ్ర*: చూ, ఖదిరము. [హరిత. (తృణము. 1.)

బాలతృణము. సం. వి. అ. న. పచ్చిక: చూ,

బాలపాపచిన్నె. వా. వి: చూ, బాలారిష్టము.

బాలబందు. వా. వి. 1. దేవనాగరలిపినిబోలు లిపి; 2. సంచులు కుట్టువాఁడు.

బాలము. సం. వి. అ. పుం. 1. అయిదేండ్ల యేనుఁగుపిల్ల: చూ, హస్తి; పుం, న. 2. కురువేరు*: చూ, హ్రీబేరము; విణ. 3. పదునారేండ్లకు లోఁబడినది (ఆఁడుది): చూ, స్త్రీ.

బాలమూషిక. సం. వి. ఆ. స్త్రీ. చిట్టెలుక: చూ, మూషికము.

బాలయజ్ఞోపవీతుఁడు. సం. వి. అ. పుం. ఉరస్కుటుఁడు: చూ, మహావ్రతి.

బాలవ. అం: చూ, కరణములు.

బాలవాహ్యము. సం. వి. అ. పుం. మేఁక: చూ, మేషము. 1.

బాలవ్రతుఁడు. సం. వి. అ. పుం. పూర్వజైన విశేషము: చూ, సుగతుఁడు.

బాలశలాటువు. సం. వి. ఉ. న. లేఁతపిందె: చూ, శలాటువు. 2. [మల్లశాస్త్రము.

బాలసంగడము. అం. మల్లసాధనము: చూ,

బాలసారె. వా. వి: చూ, బారసాల.

బాలసూర్యోదయము. అం. 1: చూ, అంజనములు; వా. 2. ఒకానొకఘుటికౌషధము; 3. అరుణోదయము. (వాడుక).

బాలాజి. వై. వి. 1. తిరుపతివేంకటేశ్వరులకు బైరాగులువాడెడుపేరు; వా. 2. ఒకానొకజాతివాఁడు: చూ, సింగులు.

బాలారిష్టము. పా. (బాల + అరిష్టము) పుట్టినది మొదలు 12 సంవత్సరముల లోపున బాలురకు గలుగు కీడులు లేక మరణములు. (౧. 4 సం. లోపున తల్లిదోషములవలనను, ౨. 4 సం. మొదలు 8 సం. లోపున తండ్రి దోషముల వలనను, 3. 8 సం. మొదలు 12 సం. లోపున బాలునియొక్క దోషముల చేతను గలుగునని కొందఱు ఋషుల యభిప్రాయము). [సూతిక.

బాలింత. వా. వై. వి. రూ—బాలెంత: చూ,

బాలింతరాలు. వా. వై. వి.—పై.—

బాలింతబోలు. వా. ద్వ. వి: చూ, రూ—బాలెంతబోళము.

బాలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పదునారేండ్లకులోఁబడినపిల్ల: చూ, స్త్రీ; 2. కన్యక: చూ, స్త్రీ; 3. ఆఁడుది: చూ, స్త్రీ; 4. చెవిబాగడ: చూ, భూషణము. 2.

బాలికాక్రీడ. అం: చూ, బాలక్రీడ. [లోఁడు.

బాలిశము. సం. వి. అ. న.=బాలీసు: చూ,

బాలిశుఁడు. సం. విణ. 1.=పాలసుఁడు: చూ, స్తబ్ధుఁడు; 2. బాలుఁడు: చూ, శిశువు.
బాలీసు. వై. వి.=బాలిశము: చూ, లోడు.
బాలుఁడు. వా. సం. వి. అ. పుం: చూ, బాలకుఁడు. [3, ఆ. 84.
బాలెంత. వై. వి: చూ, రూ-బాలింత. స్వా.
బాలెంతరాలు. వా. వై. వి.—పై.—
బాలెంతబోలు. వా. ద్వ. వి: చూ, బోళము.
బాలెంతబోళము. ద్వ. వి.—పై.—
బాలెబాహ్మణులు. పా: చూ, కపూరియెబ్రాహ్మణులు.
బాలేయము. సం. వి. అ. న. 1. పిన్నముల్లంగి*: చూ, హస్తికంద; పుం. 2. గాడిద: చూ, రాసభము; విణ. 3. బాలునికి హితమైనది; 4. మెత్తనిది: చూ, సాంద్రము. 3.
బాలేయశాకము. సం. వి. అ. పుం. బారంగి*: చూ, హంజిక.
బాల్యము. అం.1: చూ, అవస్థలు2:చూ,దశలు.
బాల్వంగి సం. వి. ఈ. స్త్రీ. దోసకాయ:చూ, హరివాలుకము.
బావ. వై. వి.=భావుక. 1. తోడఁబుట్టినదాని మగఁడు,బావగారు,బావమఱఁది. (సం.)—భావుకుఁడు;వా. 2. బావగారు: చూ, మగని అన్న; 3. తనకంటె పెద్దవాఁడైన మేనత్త మేనమామల కొడుకు: బావగారు; (తద్వి.-మేనత్తకొడుకునకు.—పైతృష్వసేయుఁడు-పైతృష్వస్రీయుఁడు); 4. భార్యతోడఁబుట్టినవాఁడు:బావగారు; 5. నటుఁడు సూత్రధారునిపిలిచెడుపేరు: బావగారు.
బావంజి. వై. వి.=వాగుజీ*: చూ, సోమరాజి.
బావగారు. వా. వి: చూ, బావ. 1-2-3-4-5.
బావమఱఁది. వా. వి: చూ, బావ. 1
బావి. వై. వి. 1.=వాపీ. నుయ్యి: చూ, సరస్సు. 1; 2. చెఱువు: చూ, సరస్సు. 1; 3.=వాపీ. దిగుడుబావి: చూ, సరస్సు. 1; 4. పల్లము: చూ, రంధ్రము. 1.
బావిడీ. వా. వి. బావి. 1.
బావియొఱ. వా. వి: ఒఱ, ఒఱపెంకు, నూతియొఱ. తద్వి.-నూతిపైయొఱకు.-తల్లియొఱ.
బావిలీ. దే. వి. ఆఁడుదానికొనచెవినగ: చూ, భూషణము.2. [చూ, భూషణము. 2.
బావిలీగొలుసు. వా.వి. మగవానికొన చెవినగ:
బావుకొను. దే. స. క్రి. 1. అంతయు నాకే కావలయునని ఆతురతపడు; 2.అన్నము లోనగునది చేతినిండుగ యెత్తినోటనిడుకొను. హరి. పూ.5,ఆ.208:చూ,భుజించే.2.
బావుటా. వా. వి. జెండా.
బావురు. వా. వి. 1. బావురుఁబిల్లి: చూ, సూచకము. 5; 2. ఏడ్చుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
బావురుఁబిల్లి. వా. వి: చూ, బావురు. 1. కళా. 6, ఆ. 269.
బావురుగడ్డము. దే. వి. పిల్లగడ్డము, మేఁకగడ్డము: చూ, శ్మశ్రువు. [రా. 4, ఆ. 195.
బావురుగాఁడు. దే. వి: చూ, బావురు. 1. ఉ,
బావురుమను. దే. అ. క్రి. (బావురు + అను) 1. జనశూన్యమగుటచే బావురుమని మాఱుమోఁతకలదియగు: చూ, శబ్దించే; 2. పెద్దయేడుపుయేడ్చు: చూ, శోకించే.
బాష్పము. సం. వి. అ. న. 1. కన్నీరు: చూ, రోదనము. 2; 2. కొయ్యగూర *: చూ, మారిషము; పుం. 3. అవిరి: చూ, హర్షణము; 4. ఇనుము: చూ, లోహము. 1.
బాష్పిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంగువమారును*: చూ, హింగువు; 2. ఇంగువమారినిఆకు.
బాస్. వా. విణ. మంచిది.
బాస. వై. వి.=భాష. 1. సంస్కృతాదిభాష: చూ,భాష.1;భాషలు1;2 ప్రతిజ్ఞ.కాశీ.5,ఆ. 271: చూ, స్పర్ధ. 4; 3.=భాషా. వచనము: చూ, శబ్దము. 2; 4. ఒట్టు: చూ, శాపము.

1; 5. జెన్నియ: చూ, వ్రతము; 6. ప్రమాణము. య. 3, ఆ. 38: చూ, శపథము; 7. సంకేతము, సైగ: చూ, రహస్యము; 8: చూ, భాషణము. 2.

బాసట. దే. విణ. వీ: చూ, సహాయము.

బాసనము. వై. వి.=భాజన. పచనపాత్రము: చూ, పాత్రము 6-అర.

బాసము. వై. వి. జోలె: చూ, జోలియ. 2.

బాసవాలు. వై. వి. 1: చూ, వేలుపు; 2. ఋషి: చూ, సన్న్యాసి. య. 2, ఆ. 49.

బాసవాలుదిట్టరులు. వా. వి. బ: చూ, బాసవాలు. 1.

బాసవాల్గోర. ద్వ. వి. 1. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 2. ఋషీశ్వరుఁడు: చూ, సన్న్యాసి. [వచించే.

బాసాడు. ద్వ. అ. క్రి. మాటాడు: చూ,

బాసికదండ. ద్వ. వి. తలముందుప్రక్కనుంచేఁబడెడి పుష్పహారము: చూ, భూషణము. 2. [నపట్టు అనియు వాడుక).

బాసికపట్టు. ద్వ. వి: చూ, పద్మాసనము (బాసి

బాసికము. దే. వి. పెండ్లియందు వధూవరుల నొసటఁగట్టెడు మూఁడుప్రక్కలేర్పడిన ముక్తికాది హారము. వసు. 4, ఆ. 86: చూ, భూషణము. 2.

బాస్తకము. సం. వి. అ. న: చూ, రూ-బస్తకము.

బాహ. సం. వి. ఆ. స్త్రీ. బాహువు: చూ, స్కంధము. 1.

బాహాటము. వై. వి.=బాహ్యాట: చూ, స్పష్టము.

బాహాటము. వై. విణ.=బాహ్యాట.—పై.— (సం. అనికొందఱు).

బాహిరపోవు. ద్వ. అ. క్రి. 1: చూ, బయలుపడు; 2: చూ, సొమ్మసిల్లు.

బాహిరము. వై. విణ.=బహిరంగ. 1. బయలుపడినది, వెలియైనది (అనికొందఱు): చూ, స్పష్టము.

బాహు. సం. వి. ఉ. పుం, స్త్రీ. రూ-బాహువు: స్కంధము. 1.

బాహుకుఁడు. సం. వి. అ. పుం: అశ్వవిదుఁడు, కీచకుఁడు, పుణ్యశ్లోకుఁడు: చూ, నలుఁడు, 1.

బాహుజుఁడు. సం. వి. అ. పుం. 1. రాచవాఁడు: చూ, రాజు. 1; విణ. 2. భుజమునందుపుట్టినవాఁడు. [తనుత్రాణము.

బాహుత్రాణము. సం. వి. అ. న: చూ,

బాహుద. సం. వి. ఆ. స్త్రీ. బాహుదయనునది: చూ, నది. [భూషణము. 2.

బాహుపము. సం. వి. అ. న. జొబ్బ: చూ,

బాహుపురి. సం. వి. అ. న.—పై.—

బాహుపురులు. అం: చూ, ధాన్యము.

బాహుప్రచారములు. అం. (చూ, హస్తక్రియాభేదములు) ఊర్ధ్వము, అధోముఖము, తిర్యక్కు, అపవిద్ధము, ప్రసారితము, అంచితము, మండలగతి, స్వస్తికము, ఉద్వేష్టితము, పృష్ఠానుసారి. (10.) (చేతిమడుపు.

బాహుమధ్యము. సం. వి. అ. న: చూ, మో

బాహుమూలము. సం. వి. అ. న. చంక: చూ, మడిసంది

బాహులము. సం. వి. అ. న. 1: చూ, తనుత్రాణము; 2. కార్తికమాసము: చూ, మాసము. 1. [స్వామి: చూ, స్కందుఁడు.

బాహులేయుఁడు. సం. వి. అ. పుం. కుమార

బాహువారకము. సం. వి. అ. పుం: చూ, విరిగి*.

బాహువు. సం. వి. ఉ. పుం, స్త్రీ: చూ, రూ-బాహు

బాహుసహస్రభృత్తు. సం. వి. త్. పుం: చూ, హైహయుఁడు. [ప్రాయము.

బాహుళ్యము. సం. వి. అ. న. బహుళభావము:

బాహ్యదృశ్యానువిధము. అం: చూ, సమాధులు.

బాహ్యము. సం. విణ. 1: చూ, స్పష్టము; వా. 2: చూ, బహిర్దేశము. 2; 3: చూ, శౌచములు.

బాహ్యశబ్దానువిధము. అం: చూ, సమాధులు.

బాహ్యాషాడవ. అం: చూ, వేసరషాడవజభాషలు.

బాహ్యాసంగము. అం: చూ, సంగములు.

బాహ్లికము. సం. వి. అ. న. రూ-బాహ్లీకము. 1. ఇంగువ: చూ, హింగువు; 2. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 2; పుం. 3. ఒక దేశము: చూ, దేశములు; 4. బాహ్లికదేశపు గుఱ్ఱము: చూ, హయము.

బాహ్లిక. సం. వి. ఆ. స్త్రీ. బాహ్లికదేశస్త్రీ: చూ, స్త్రీ. (బాహ్లికము.

బాహ్లీకము. సం. వి. అ. న, పుం: చూ, రూ-

బాహ్లీకుఁడు. సం. వి. అ. పుం. బాహ్లీకదేశపు రాజు: చూ, రాజు. 1.

బాళి. దే. వి. 1: చూ, స్నేహము; 2: చూ, మూర్ఛ; 3: చూ, వాంఛ. ఉ, రా. 1, అ. 28; 4: చూ, విచారము. 2; విణ. 5: చూ, హేరాళము. (సుమము.

బాళిలు. వా. వి. బ. పుష్పవిశేషములు: చూ,

## బి

బింకము. దే. వి. రూ-బింకెము. 1. గర్వము. పర. 3, ఆ. 277: చూ, హంకారము; 2. బిగువు: చూ, లవణి; 3. గర్వోక్తి. పాండు. 2, ఆ. 41: చూ, శబ్దము. 2; 4. శూరత: చూ, శౌర్యము. 1: వా. 5. నిక్కు: చూ, లేచేట.

బింకెము. దే. వి.—పై—

బింగీలు. వా. వి. బ. బడిపిల్లల శిక్షలగు గుంజిళ్లు గోడకుర్చీ కోదండములోనగువానిలో నొకటి.

బిందము. వై. వి.=బృంద: చూ, సమూహము.

బిందియ. దే. వి. రూ-బిందె: చూ, పాత్రము. 6-ర్గ.

బిందీ. వై. వి. లలాటిక: చూ, బొట్టు. 1.

బిందుకము. అం: చూ, దంతక్షతములు.

బిందుచిత్రము. సం. వి. అ. పుం. కామంచి*: చూ, తృణము. 1.

బిందుతంత్రము. సం. వి. అ. న. 1: చూ, చతురంగము; 2: చూ, శారిఫలము.

బిందుమాలి. అం: చూ, జన్యతాళములు.

బిందువు. సం. వి. ఉ. పుం. 1. నీటిబొట్టు: చూ, బొట్టు. 1; 2. చుక్క: చూ, బొట్టు. 1; 3: చూ, సున్న. 1; 4: చూ, శుక్రము. 1, 5: చూ, భ్రూమధ్యము; 6. దంతక్షతవిశేషము: చూ, వాతెఱకెంపు; అం. 7: చూ, ఆరోహివర్ణగతాలంకారములు; 8: చూ, కాలప్రాణము; పా. 9. ఒకనాటకలక్షణము (మధ్యమధ్య నవాంతరములు వచ్చినను సామర్థ్యముచేఁ జెడకుండునట్లు పలుకుట బిందువు); అం. 10: చూ, సంచారివర్ణగతాలంకారములు.

బిందె. దే. వి: చూ, రూ-బిందియ. [సరటము.

బింబకము. సం. వి. అ. పుం. ఊసరవెల్లి: చూ,

బింబచ్ఛద. సం. వి. ఆ. స్త్రీ: చూ, శింశుప.*

బింబము. సం. వి. అ. న. 1: చూ, ప్రతిబింబము. 1; 2. దొండపండు, ఓష్ఠి: చూ, రక్తఫల; 3. ప్రతిమ: చూ, హరిణి. 3; 4: చూ, సమానము. 2; పుం. 5: చూ, బింబకము; పుం, న. 6. (చంద్రసూర్యాది) మండలము: అ, గోలము-గోళము, త, మండలము. (కై).—బిల్ల-బిల్లి-బిల్లిక-బిళ్ల ("చూ, మండలము. 9."); వా. 7: చూ, భగము. 12; అం. 8: చూ, ఆగమములు.

బింబార్ద్రికలేహ్యము. అం: చూ, లేహ్యములు.

బింబిక. సం. వి. ఆ. స్త్రీ. దొండ*: చూ, రక్తఫల. [వికారము. 1.

బింబితము. సం. విణ. ప్రతిబింబించినది: చూ,

బింబోష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. 1. దొండపండువంటి పెదవిగలఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

బికారి. వై. విణ.=వికారి. రూ-బికాసి. 1.=వికిరవాన్. బిచ్చెగాఁడు: చూ, యాచకుఁడు; 2. దరిద్రుఁడు: చూ, శాతుఁడు; 3. వికృత

వేషధారి; 4. అపప్రయోజకుఁడు: చూ, ప్రాజె.
బికాసి. వై. విణ.=—వై.—
బికారి. వై. వి.=వికారి. వికృతవేషధరుఁడు.
బికిరము. వై. వి.=వికిరమ్: చూ, పేఁడికోలు. వసు. 1, ఆ. 64.
బికిరాలమారి. ద్వ. విణ: చూ, బికారి. 1.
బిక్కు. వా. వై.విణ. 1:చూ, నిఱుపేద; 2. బలహీనము. "రయితుబిక్కు (లేక) చేను బిక్కు." [దుర్గమము.
బిక్కి. దే. వి. అక్షోటము *: చూ, మృదు
బిక్కిరించు. దే. స. క్రి: చూ, తిక్కించు.
బిగ. దే. ద్రి. క్రి. విణ: రూ-బిగ్గ. బిగియ. "బిగఁగొట్టు-బిగఁబట్టు."
బిగఁబట్టు. వా. స. క్రి. కుంచించు.
బిగాసి. దే. విణ.ధూర్తుఁడు:చూ,వ్యాఘుఁడు. 2.
బిగి. దే. వి. 1. బిగువు: చూ, లవణి; 2. గర్వము: చూ, హంకారము; 3. దృఢత: చూ, స్థైర్యము. 1.
బిగించు. దే. ప్రే. బిగువుచేయు. పా. 3, ఆ. 4· రూ-బిగియించు, బిగుచు, ఇలకఅచు-ఇల్కుఅచు-ఈలకఅచు. [చూ, బిగి. 3.
బిగితము. దే. విణ. (బిగి + ఇతము) దృఢము:
బిగిబద్ద. ద్వ. వి. రెండుగాఁడికమ్మలకు నడుమ వేయు బిగువుబద్ద: బిగువు. [వుచేయు.
బిగియు. దే. అ. క్రి. 1: బిగువుకొను; 2. బిగు
బిగిసికొను. వా. అ. క్రి: చూ, పట్టుకొను. 3.
బిగుచు. దే. ప్రే: చూ, బిగించు.
బిగుతు. దే. విణ. వదులుకానిది.
బిగువాల్లు. వా. వి. బ. కట్టెలమోపుకట్టెడు త్రాళ్లు: చూ, నూత్రము. 1.
బిగువు. దే. వి. 1: చూ, బిగి. 2; 2: చూ, బిగి. 3; 3: చూ, బింకము. 4; 4: చూ, బిగిబద్ద; 5. త్రాటికొలత; 6: చూ,బింకము. 2.

బిగువుకొను. దే. అ. క్రి: బిగియు.
బిగ్గ. దే. ద్రి. క్రి. విణ: చూ, రూ-బిగ.
బిగ్గర. దే. ద్రి. క్రి. విణ. 1: ఎత్తిలి, ఒత్తిలి, గట్టిగ; 2: పొరి, బిట్టు.
బిచేనా. వా. వి. పడక.
బిచ్చ. వా. వి.=భిక్ష: చూ, పేఁడికోలు.
బిచ్చగాఁడు. వై. విణ.=భిక్షకుఁడు. (ద్వ. అని కొందఱు) 1: చూ, యాచకుఁడు; 2: చూ, సన్న్యాసి.
బిచ్చపుజోగి. ద్వ. విణ.—వై.—
బిచ్చము. వై. వి.=భిక్షము: చూ, బిచ్చ.
బిచ్చమెత్తు. వా. వి: చూ, ఎత్తు. 26.
బిజోగు. దే. స. క్రి: చూ, బొంకు. సా. 3, ఆ. 214. [సము. 2.
బిటారము. దే. వి. ఒయ్యారము: చూ, విలా
బిటారి. దే. వి. విలాసవతి: చూ, స్త్రీ.
బిటికి. వా. వి. పలువభార్య: చూ, భార్య.
బిట్టబిట్టు. దే. వి. (బిట్టు + బిట్టు) మిక్కిలి బిగువు. భో. 4, ఆ. 309.
బిట్టు. దే. అవ్య. 1: చూ, వేగము.3; 2: చూ, హెచ్చు. 2; 3: చూ, బిగ్గర. 2; వా. 4. కొలతబద్ద: చూ, స్కాటు.
బిట్టుబిల్లు. దే. అవ్య. తటాలున. భో. 5, ఆ. 77: చూ, వేగము. 3.
బిడ. వై. వి.=అపత్య. రూ-బిడ్డ-బిడ్డె: చూ, శిశువు. (ఇది ఆ-ఈ-ఏ శబ్దములకు అనుప్రయుక్తమై స్త్రీవాచకమగును. ఉదా.— ఆబిడ-ఈబిడ-ఏబిడ మొ.) (దేశ్యమని.శ.ర.)
బిడము. సం. వి. అ. న. అట్టుప్పు: చూ, లవణము. 1. [అం.2:చూ,క్షారములు.
బిడలవణము. సం. వి. అ. న. 1. —వై.—;
బిడాయించు. వా. స. క్రి. 1. కోపముతో మూతి పెదవులు గట్టిగానొక్కి మూసికొను; 2. ఒకదానిలో మఱొకదానినుంచు.

బిడారము. దే. వి. 1: చూ, పాళియము. 1. జై. 3, ఆ. 118; 2: చూ, వీడుపట్టు.

బిడారు. దే. వి. 1: చూ, బిడారము. 2. విజ. 1, ఆ.195; 2. చేసుప:చూ,లంబాడీతండా; 3: చూ, బిడారము. 1.

బిడాలకము. సం. వి. అ. న. 1: చూ, హరివళ్ళము; 2: చూ, పునుఁగు. 1; 3. కంటిమందు: చూ, మందు. 1.

బిడాలబ్రాహ్మణులు.అం."శ్లో.యత్రకుత్రప్రగ్రామే నిత్యం భ్రమణతత్పరః, స్వకార్య ముద్దిశ్య సదాసబిడాలక ఉచ్యతే" (దురాన్న దుర్గానాదు లెచ్చెచ్చట సంప్రాప్త మగునాయని వెదకుచు స్వకార్యము కొఱకు ఎల్లప్పుడు సంచరించెడువారలు): చూ, దశవిధ బ్రాహ్మణులు.

బిడాలము. సం. వి. అ. పుం. 1. పిల్లి: చూ, సూచకము. 5; 2. కనుగ్రుడ్డు: చూ, లోచనము; 3. కంటితెవులు: చూ, హర్షణము.

బిడాలవణము. సం. వి. అ. న: చూ, రూ-బిడలవణము.

బిడాలవిణ్మోచనన్యాయము.పా. పిల్లి మలవిసర్జనము చేయునపుడు గోయిఁద్రవ్వి అందువిడిచి పూడ్చివేయుననురీతి.

బిడియము. వై. వి.=వ్రీడా. (దేశ్యమని శ.ర.) రూ-బిడెము:చూ, సిగ్గు.

బిడువు. దే. వి. 1. అవకాశము: చూ, సందు. 6; విణ. 2. అవకాశముగలది.

బిడెము. వై. వి.=వ్రీడా (దేశ్యమని శ. ర.): చూ, రూ-బిడియము.

బిడౌజుఁడు. సం. వి.స్. పుం.ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

బిడ్డ. వై. వి.=అపత్యా. (దేశ్యమని శ. ర.) 1: చూ, రూ-బిడ. భో. 1, ఆ. 70; 2. కొడుకు: చూ, సూనుఁడు. 1; 3. కూఁతురు: చూ, సూన.1.

బిడ్డఁడు. దే.వి.(వై, అనికొందఱు). 1. మగశిశువు: చూ, శిశువు; 2. కొడుకు. కాశీ. 4, ఆ. 13: చూ, సూనుఁడు. 1; 3. బాలుఁడు: చూ, శిశువు.

బిడ్డకుట్టు. దే. వి. ప్రసవవేదన: చూ, వేదన.1.

బిడ్డతల్లి. దే. వి. 1: చూ, బాలింత; 2. బిడ్డను గన్నతల్లి: చూ, సవిత 2.

బిడ్డనిచ్చిన యత్తమామలు. అం: చూ, గయాపిండదానార్హులు.

బిడ్డలతోను పెండ్లాముతోను హతాత్తుగ చనిపోవు జాతకుఁడు. పా. ౧. లగ్నముకన్యయై యచట రవియును, మకరమున కుజుఁడును, మీనమున శనియును నుండి వీరికి శుభగ్రహసంబంధములేక రాహువుచేగాని, కేతువుచేగాని చూడఁబడునపుడును, ౨. లగ్నమున రాహువుండి, శనిబుధకేతువులు మీనమున నుండి వీరిలో నెవరిదయిన మహాదశ వచ్చినపుడును గలుగును.

బిడ్డలులేనిగృహము. అం:చూ, అప్రకాశములు.

బిడ్డె. వై. వి.=.చూ, రూ-బిడ్డ.

బిత్తరపోవు. దే. అ. క్రి: చూ, సలించు.

బిత్తరము. దే. వి. 1. జోతి: చూ, వెలుతురు. 1; 2. శృంగారచేష్ట. నీలా. 3, ఆ. 10: చూ, విలాసము. 2; విణ. 3. చంచలము. స్వా. 2, ఆ. 33: చూ, చలితము. 3; 4: చూ, సరసము. అని. 2, ఆ. 27.

బిత్తరములాడు. దే. అ. క్రి: చూ,ప్రకాశించు.

బిత్తిరి. దే. వి. (బిత్తరము + ఇ) 1. శృంగారచేష్టలుగల ఆఁడుది. రాజ. 3, ఆ-64:చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

బిత్తరించు. దే. అ. క్రి. 1. సరసమాడు. కాశీ. 7, ఆ. 186; 2: చూ, బిత్తరములాడు; 3:చూ,సలించు;4.ఊఁగాడు:చూ,వ్రేలాడు.

బిత్తరిజింకదాల్పు. ద్వ. వి. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

బిత్తల. దే. వి: అంగమెుల, దిసమెుల-దిస్సమెుల.

బిత్తలి. దే. వి. 1: చూ, దిగంబరుఁడు. 3; విశే. 2. దిసమెులది.

బిత్తిరి. వా.వి. 1. మాయ. "వాఁడు నన్ను బిత్తిరి పెట్టిఆటగెలుపొందినాఁడు."; 2: చూ, కిక్కిలి. 2. (ఉత్తరసర్కారులలో వాడుక).

బిత్తిలి. దే. వి: చూ, దిగంబరుఁడు. 3. అం, భా. తృ. 12.

బిత్తెడ. దే. వి. చేక్కులములులోనగువానినెత్తెడు లోహదళము: చూ, హరివాణము (పాత్రము. 6.)

బిడ్డ. వా. వి. రూ-బిడ్డె, బిస్త, దుర్గతి, నరకము, రోవరము: చూ, సంహారము. 2.

బిద్ధము. పై. వి.=భిన్నమ్: చూ, వేఱుపాటు. 1.

బిద్దు. దే. అ. క్రి: చూ, మరణించు. సా. 1, ఆ. 107.

బిద్దె. దే. వి: చూ, రూ-బిద్ద.

బిద్దెమువాఁడు. వా. వి. ఆటలాడి జీవించువాఁడు: చూ, శైలూషుఁడు.

బిబ్బరించు. దే. అ. క్రి. (పులి) కూయు. రూ-బిబ్బరిల్లు: చూ, శబ్దించు.

బిబ్బరింత. దే. వి. పులికూఁత: చూ, స్వరము. 2.

బిబ్బరిల్లు. దే. అ. క్రి: చూ, రూ-బిబ్బరించు.

బిబ్బిలికాయ. దే. వి. ఆఁడుదానికాలి మూఁడవవ్రేలినగ. కళా. 7, ఆ. 66: చూ, భూషణము. 2. (పెల్లేళ్లుఅని కొందఱు.)

బిబ్బీ. దే. వి. 1: చూ, తోరణము; 2. తురుష్కుల యంతఃపురస్త్రీ. వసు. 1, ఆ. 45: చూ, స్త్రీ.

బిబ్బుకడుపువేల్పు. వా వి: చూ, వినాయకుఁడు. 1.

బిబ్బోకము. అం. రూ-బివ్వోకము. నాయికకు గర్వాతిశయముచేత ఇష్టవస్తువునందేనియు కలిగెడు అనాదరము: చూ, శృంగారచేష్టలు.

బివ్వోకము. అం.—పై.—

బిమ్మటి. దే. వి. 1. మనోవ్యథ: చూ, శోకము; 2. స్వవశముకానిబుద్ధి: చూ, హృల్లేఖము. 2; 3: చూ, సంకోచము. 3. పాండు. 2, ఆ. 190; విశే. 4. స్వవశముకాని బుద్ధిగలది. హరి, ఉ. 7, ఆ. 230.

బిమ్మటిగొను. దే. అ. క్రి. వివశత్వమునొందు: బిమ్మటిపోవు. [2: చూ, సొమ్మసిల్లు.

బిమ్మటిపోవు. దే. అ. క్రి. 1.—పై.—;

బియ్యము. దే. వి. పొట్టూడదంచిన ధాన్యము: పాలు-ప్రాలు. (సం).—తండులము; తద్విశేషములు.—౧ అక్షతలకు.—అక్షింతలు, తలఁబ్రాలు, దీవనఁబ్రాలు-దీవెనఁబ్రాలు, పచ్చఁబ్రాలు, పాలు-ప్రాలు, మెట్టుఁబ్రాలు, విఱుగనిబియ్యము, సేసఁబ్రాలు, సేసలు. (సం).—అక్షతలు; ౨. ఈ సంవత్సరపు పంటబియ్యమునకు.—పచ్చిబియ్యము; ౩. ఉప్పుడు చేయనిబియ్యమునకు.-పచ్చిబియ్యము; ౪. ఉప్పుడు చేసినబియ్యమునకు.—ఉప్పిళ్లు-ఉప్పుడు; ౫. చేరుళ్లకు.—చేరుడుబియ్యము, చేరుడులు-చేరుళ్లు, దంగుడులు-గంగుళ్లు; ౬. చేక్కుఁగాఁ ఉడకని బియ్యమునకు.—నముఁబాయి- నముఁబ్రాయి- నమ్ప్రాయి, నలుకుబియ్యము; ౭. తండులకణమునకు.—(చూ, శంబుకము); ౮. నానబియ్యమునకు.—నానఁబ్రాలు, నానబియ్యము, పచ్చిబియ్యము. (సం).—లాజము; ౯. పెండ్లివధూవరులపై చెరుగుబియ్యమునకు.-సుంకు; ౧౦. ప్రియాణపు బియ్యమునకు.—క్షేమతండులములు; ౧౧. యవలబియ్యమునకు.—(సం).-దీప్యకము. (మిగతవానికి "చూ, సేసఁబ్రాలు.")

బిరడ. దే. వి. 1: చూ, వీణానుబంధము;

2. మూఁతవేసెడు తతిమెవకొయ్యతునుక: గట్టు, దిమ్మె, మూఁత.

బిరబిర. దే. ద్రి. క్రి. విణ. రూ-బిఱబిఱ. అతి త్వరితముగా: చూ, వేగము. 3.

బిరాన. దే.ద్రి.క్రి.విణ. రూ-బిఱాన.—పై—

బిరికీ. దే. వి. 1. మెడనగ: చూ, భూషణము. 2; వా. వి. బ. 2: చూ, బాలికాక్రీడ.

బిరీన. దే. ద్రి. క్రి విణ: చూ, బిరబిర.

బిరీలున. దే. ద్రి. క్రి. విణ.—పై—

బిరుదము. సం. వి. అ. పుం. 1.=బిరుదు: అభిజనము. (తె).—అరిగ, పవాడము-పావాడము-పదాడము, పట్టము, బిరుదు; 2.=బిరుదు. సామర్థ్యచిహ్నము; 3.=బిరుదు శౌర్యచిహ్నము.

బిరుదాఢ్యుఁడు. సం విణ.=బిరుదాయత్తు.బిరుదారి-బిరుదు-బిరుదులాఁడు: చూ,శూరుఁడు.5.

బిరుదాయత్తు. వై. విణ.=బిరుదాఢ్య.—పై—

బిరుదారి. వై. విణ.=—పై—(శ. పా.)

బిరుదులాఁడు. వై. విణ.—పై—(ద్వ.అనియము)

బిరుదు. వై. వి. 1: చూ, ప్రతిజ్ఞ. 1; 2.=: చూ, బిరుదము.1; 3.=: చూ, బిరుదము. 2; 4.=: చూ, బిరుదము. 3; విణ. 5: చూ, సమర్థుఁడు; 6: చూ, సమర్థము. 3; 7.=బిరుదాఢ్య: చూ, శూరుఁడు. 5.

బిరుసగు. వా. అ. క్రి. 1. కఱకుగిలు, బిఱ్ఱు; వా. 2. సరిగాపచనముకానిదగు: బిఱ్ఱు.

బిరుసు. వై.వి.రూ-బిఱుసు(దేశ్యమని శ.ర.)=పరుష. 1. గట్టి. కళా. 3, ఆ. 243: చూ, బెడిదము; బ. 2. బిరుసుఁగ్రోవి, బిఱుసు; విణ. 3. కఠినము. జై. 7, ఆ. 39: చూ, బెడిదము; వా. 4. చిమ్ముడకుండునటుల ఉడకఁబెట్టుట. "బిరుసుపదును."

బిరుసుఁగ్రోవి. దే. వి: చూ, బిరుసు. 2.

బిఱబిఱ. దే. ద్రి. క్రి. విణ: చూ, రూ-బిరబిర.

బిఱాన. దే. ద్రి. క్రి. విణ: చూ, రూ-బిఱబిఱ. (రూ-బిరాన). [బిరీన).

బిఱీన. దే. ద్రి. క్రి. విణ.—పై.—(రూ-

బిఱీలున. దే. ద్రి. క్రి. విణ.—పై.—(రూ-బిరీలున).

బిఱుబిఱ్ఱు దే.వి. జాలులోనగునవి పడుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

బిఱుసు. వై. వి, విణ.=పరుష: చూ, రూ-బిరుసు.(దేశ్యమనిశ.ర.)(కాఠిన్యమునకు.—కళా. 8, ఆ. 84.)

బిఱుసైనవాఁడు. వా. వి. 1. బెట్టుసరిగలవాఁడు; 2. కఠినహృదయుఁడు: చూ, వ్యాధుఁడు. 2. [నకు.—భో. 4, ఆ. 309)

బిఱ్ఱ. దే. వి: చూ, బిగి. 1—2—3. (బిగువు

బిఱ్ఱబిగియు. దే. అ. క్రి. (బిగియు + బిగియు) మిక్కిలిబిగిసికొను. కాశీ. 7, ఆ. 50.

బిఱ్ఱు. దే. వి 1 తడిక బిగువుగానిలుచుటకై దారముగట్టియాడ్చి యూరించెడుకొయ్య: బిసి; 2. ఉద్ధతి: చూ, హంకారము; విణ. 3. గట్టి: చూ, బెడిదము; 4: ఉదుటు, దుడుకు, బెట్టిదము. (సం).—అవలిప్తము, ఉత్సిక్తము, ఉద్ధతము, ఉద్వృత్తము; అ. క్రి. 5: చూ, బిరుసగు. 1. భో. 4, ఆ. 115; 6: చూ, బిరుసగు. 2.

బిలకము. సం. వి. అ.పుం.=పల్లిక: చూ, పల్లిక.

బిలబిలలాడు. వా. అ. క్రి. ముద్దుపలుకులతో నాడుకొనుచే కలసి మెలసియుండు.

బిలబిలాక్షులు. వా. వి. బ. ఒకజాతిపిట్టలు: చూ, శకుంతి (పక్షి).

బిలమెట్లు. వా. వి. బ: చూ, బిల్లచెప్పులు.

బిలము. సం. వి. అ. న. 1.=బెలేమూ_విలము: చూ, రంధ్రము. 1; 2. గుహ: చూ, రంధ్రము. 1; పుం. 3. ఉచ్చైశ్శ్రవము: చూ. హయము.

బిలిబిలి. వా. వి: ముద్దుముద్దు.

బిలువము. వై. వి.=బిల్వ. 1: చూ, శ్రీఫలము.*; 2. మారేడుపండు: చూ, శ్రీఫలము.

బిలేశయ. సం. వి. ఆ. స్త్రీ: రూ-బిలేశయము. అండజము, కోకడము, గోధ, గోధిక, గోలి, నిహాక-నిహాక, పంచనఖి, ముసలి. (తె) — ఉడుము, ఉటుము, ఏపరి, తేలుమేపరి, తఢ్వి.— ౧. ఉడుపపిల్లకు.— గౌధారము, గౌధేయము, గౌధేరము. (తె)— ఉడుపపిల్ల; ౨. నీరుడుమునకు.— గోధిక, నిహాక- నిహాక. (తె).—నీరుడుము. (మిగతవానికి "చూ, హాలాహాలము.")

బిలేశయము. సం. వి. అ. పుం. 1. —పై.—; 2. పాము: చూ, సర్పము; 3. ఎలుక: చూ, మూషికము.

బిల్కు-మార్పు. వా. వి. కోల: చూ, హింస. 1.

బిల్మక్తా. వా. వి. 1. కొన్నిరాసులుకలిసిన మొత్తము; 2. కొన్నిసంవత్సరములమక్తా; కలిపినమొత్తము; 3. కొన్నింటిమొత్తము.

బిల్ల. దే. వి. రూ-బిళ్ల. 1. ఖండము. ఉ, హరి. 3, ఆ. 99. చూ, శకలము. 4; 2. (సూర్యచంద్రాదుల) బింబము. రూ-బిల్లి- బిల్లిక: చూ, బింబము. 6; 3. గుండ్రపుతలగడ: చూ, లోడు; 4. కపిలెరాట్నము: చూ, రాటణము. 2; 5. చెవినగ: చూ, భూషణము. 2; 6. పలుచని గుండ్రనివస్తువు; 7. ఆళ్లపనివాడు దిండునకంటించెడు చక్రము; 8. మెడలోనగుచోట్లయందు గుండ్రముగా లేచెడు నెత్తురుగడ్డ: చూ, నెత్తురుగడ్డ (సెగరోగముచే గజ్జలో పుట్టిన గడ్డఅని కొందరు); 9. తపాలుబిళ్ల; విణ. 10. రూ_బిళ్ల. గుండ్రనిది.

బిల్లకట్టు. దే. వి. రూ-బిళ్లకట్టు. 1. మెడలోనగుచోట్ల యందు నెత్తురుగడ్డకట్టు; వా. 2. పుటముపెట్టుటకుముందు మూకుళ్లలో నుంచెడు మందుబిళ్లల అమరిక.

బిల్లకఱ్ఱలు. దే. వి. బ. తమలపాకులమడెలకు క్రిందనుమీదనుసంతన చేసికట్టెడుకఱ్ఱలు.

బిల్లగోళ్లు. దే. వి. బ: చూ, బాలక్రీడ.

బిల్లచెప్పులు. దే. వి. బ. రూ-బిళ్లచెప్పులు. తోలుబిళ్లలకు కుచ్చెలమర్చిన చెప్పులు: చూ, సమ్మాళిగలు.

బిల్లతలగడ. వా. వి: చూ, బిల్ల. 3.

బిల్లవాలు. ద్వ. వి. చక్రాయుధము: చూ, బాణము. 1.

బిల్లి. వా. వి. 1. (చంద్రసూర్యుల) బింబము: చూ, రూ-బిల్ల. 2; 2. చెడుగుడు ఆటలో నికూత. "అల్లిబిల్లిచెంగలనాత్ బిల్లి బిల్లి బిల్లి (గుడుగుడుగుడు)": చూ, స్వరము. 2.

బిల్లిక. దే. వి: చూ, బిల్లి. 1.

బిల్లు. వా. వి. రావలసిన సొమ్మునకు చెక్కు. "జీతపుబిల్లు" (చూ, బరావర్జు)

బిల్లుకలెక్టరు. వా. వి: చూ, సుంకరి.

బిల్వబిద్దెము. వా. వి: చూ, బాలక్రీడ.

బిల్వము. సం. వి. అ. న.=బిలువము. 1. మారేడుపండు: చూ, శ్రీఫలము; పుం. 2. మారేడు*: చూ, శ్రీఫలము.

బిల్వాది. అం: చూ, లేహ్యములు.

బిస. దే. వి. 1. ఏతపుమ్రానిక్రింది యరభాగము: మీటు; 2. యంత్రపుకీలు. స్వా.4, ఆ. 37; 3: చూ, యంత్రము. 1.

బిసకంఠిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, బలాక: (చూ, శకుంతి.) [సహస్రపత్రము.

బిసప్రసూనము. సం. వి. అ. న. తామర: చూ,

బిసబిస. దే. వి: చూ, వేగము. 3.

బిసము. సం. వి. అ. న. 1. తామరతూడు, మృణాళము: చూ, సహస్రపత్రము; 2. తామరతీగ: చూ, సహస్రపత్రము.

బిసరుహము. సం. వి.అ.న:చూ, బిసప్రసూనము.
బిసాతు. వా. విణ.1.నిర్లక్ష్యము; 2.బలాదూరు.
బిసాదు. వా. విణ.—పై.—
బిసి. దే. వి: చూ, బిజ్జు. 1.
బిసిని. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, బిసము. 2; 2. తామరకొలను: చూ, సరస్సు.1; 3: చూ, తామరతంపము. 1. [ఆ. 27
బిసిబిసి. దే. విణ. లగువుబిగువుగలది. పర. 5,
బిసివోవు. దే. అ. క్రి. పట్టువదలు.
బిస్త. దే. వి: చూ, బిద్ద.
బిస్తము. సం. వి. అ. పుం. రూ-విస్తము-కర్షమెత్తు బంగారు, మాడ, సువర్ణము: చూ, లోహము. 1.
బిస్తి. వా. వి. తోలుసంచులతో నీళ్ళు మోయువాఁడు. (పకాళిఅని కొందఱు.)
బిస్సు. దే. వి. వేగమునందగు ధ్వన్యనుకరణము. సా. 1, ఆ. 93: చూ, హూహూ.
బిళ్ళ. వా. వి, విణ: చూ, రూ-బిల్ల.
బిళ్లకజ్జలు. వా. వి. బ: చూ, రూ-బిల్లకజ్జలు,
బిళ్లకుడుములు. వా. వి. బ. మోదకవిశేషము: చూ, భక్ష్యము. [చెప్పులు.
బిళ్ళచెప్పులు. దే. వి. బ: చూ, రూ-బిల్ల
బిళ్ళదున్న. వా. వి:చూ, ముక్కొమ్ము మెకము.
బిళ్ళు. దే. వి: చూ, సోధ్రకము *.

## బీ

బీఁట. దే. వి. రూ-బీఁటిక. అచ్చ. కిష్కిం, కాం. 103: చూ, స్ఫోటము.
బీఁటగిలు. దే. అ. క్రి. రూ-బీఁటగిల్లు: చూ, స్ఫోటించు.
బీఁటగిల్లు. దే. అ. క్రి.—పై.—
బీఁటలువాఱు. దే. అ. క్రి.—పై.—
బీఁటలువోవు. దే. అ. క్రి.—పై.—
బీఁటిక. దే. వి: చూ, రూ-బీఁట. [పీఠి.
బీకము. వా. వి. ఊఁదెడువాద్యము: చూ,
బీకర. వా. వి. బీఆ*: చూ, హ్రస్వగవేధుక.
బీగము. దే. వి: తాలము-తాళము. తద్వి.—
౧ కుంచిక-కుంచెకోల. (సం).—కూర్చిక;
౨. తాళముచెవికి.—తాళముచెవి, చెవి.
బీజకోశము. సం. వి. అ. పుం. తామరపూస: చూ, మిద్దె. 2. [సాగర *.
బీజపత్రము. సం. వి. అ. పుం: చూ, హేమ
బీజపూరము. సం. వి. అ. పుం: చూ, మాదిఫలము *. (చూ,దోహదశాస్త్రము).
బీజమాతృక. సం.వి.అ.స్త్రీ:చూ, బీజపత్రము*.
బీజము. సం. వి అ. న. 1: చూ, విత్తనము; 2. విత్తులునాటు: చూ, వెద. 2; 3.=బీరజము: చూ, వృషణము; 4: చూ, రేతస్సు. 1; 5: చూ, హేతువు. 1; 6. బలము:చూ, శక్తి. 1; అం. 7. ఫలాగమ కార్యములచే నిర్వహణసంధియేర్పడియె. గొప్పదైన ప్రయోజనము కొఱకైన యుత్సాహారంభము. మొదట స్వల్పముగ నుద్దేశింపఁబడి తర్వాతఁదర్వాత శాఖోపశాఖలుగ విస్తరించిన నాయకోపనాయకుల యుత్సాహము బీజము: చూ, సంధులు.
బీజాంకురన్యాయము.పా.(చెట్టుముందా? విత్తనము ముందా? చెట్టులేక విత్తనములేదు. విత్తనములేక చెట్టుపుట్టదు.) గింజెయందు మొలక అణఁగియున్నదనురీతి.
బీజాకృతము. సం. విణ. విత్తిదున్నినది (పొలము), ఉప్తకృష్టము: చూ, భూమి. 1.
బీజాక్షరములు. అం.(హ్రాం-హ్రీం-హ్రూం-హ్రైం-హ్రౌం-హ్రః.): చూ, మంత్రము. 1. (బీజాక్షరములు పెక్కురీతుల నుచ్చరింతురు.)
బీజావర్తి. అం: చూ, అశుభావర్తములు.

బీజావాపము. సం. వి. అ. న. విత్తుట, ఉప్తి: చూ, వెద. 2.
బీజావాపితము. సం. విణ. ఉప్తము: చూ, [భూమి. 1.
బీజోదకము. సం. వి. అ. పుం: చూ, వడగల్లు.
బీజ్యుఁడు. సం.విణ: చూ, సత్కులప్రసూతుఁడు.
బీటినేల. వా. వి. చిరకాలమునుండి దున్నని నేల. చూ, భూమి. 1.
బీటిసవులు. వా. వి. బ: చూ, ధాన్యము.
బీడు. దే. వి. 1: చూ, బీటినేల; 2. మట్టమైన యినుము (కాఁకరపువ్వువత్తులలోని మందులో బీడు కలిపెదరు): చూ, లోహము. 1; విణ. 3. నికృష్టము: చూ, హీనము. 1; 4. ఉక్త: చూ, శూన్యము 1.
బీతు. వై. వి.=భీతి: చూ, సాధ్వసము.
బీతుకొను. ద్వ. అ. క్రి. భయపడు. పు. 2, అ. 82: చూ, స్రుక్కు. 8.
బీద. వై. విణ. 1: చూ, సన్యాసి; 2: చూ, బీదవాఁడు; 3: చూ, పేదరాలు; విణ. 4.=భీత. భయమునొందినది: చూ, భీతము.
బీదతనము. వై. వి: చూ, సీదరము. 1. [దే. 13.
బీదలపెనుబాద. ద్వ. వి: చూ, వాయువు. సాం.
బీదవాఁడు. వా. వి: గాలిగుడ్డు, గుల్లకాఁడు, పంజె, పరికట్టె, పేద, బికారి - బికాసి, బీద, బొబ్బలగొట్టు, బ్రక్క, లొల్లెగాఁడు. (సం).— అకించనుఁడు, అభావుఁడు, అర్థహీనుఁడు, ఇత్వరుఁడు, కంకేరుఁడు, కటుంటుకుఁడు, కాకరూకుఁడు_కాకలూకుఁడు, కీకటము, కీనాశుఁడు, క్షుల్లకుఁడు, ఖ, ఖిద్రుఁడు, జాయాజీవుఁడు, జాయానుజీవుఁడు, దరిద్రుఁడు, దీనుఁడు, దుర్గతుఁడు, దుర్విధుఁడు, నిర్గ్రంథుఁడు, నిర్ధనుఁడు, నిర్భర్త్సితుఁడు, నిస్స్వకుఁడు, నిస్స్వుఁడు, భీతుఁడు. తద్వి.— మిక్కిలి బీదను.— ఇరుపేద.— నిఱుపేద, బుక్కాపకీరు. ("చూ, లొల్లెగాఁడు.")
బీభత్సము. సం. వి. అ. పుం: చూ, రసములు.
బీభత్సుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సుభద్రేశుఁడు; విణ. 2. వికారముగలవాఁడు: చూ, వెఱ్ఱి. 5; 3. క్రూరుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 4. కనికరముగలవాఁడు: చూ, సురతుఁడు.
బీర. వా. వి: చూ, రూ-బీఱ*.
బీరజేము. వై. వి.=బీజ: చూ, బీజము. 3.
బీరతీఁగె. ద్వ. వి. 1. కోశాతకీలత*: చూ, బీఱ; అం. 2: చూ, దోహదశాస్త్రము.
బీరనరము. వా. వి: చూ, రూ-బీఱనరము. (శు. పా.) [1; 2: చూ, హుంకారము.
బీరము. వై. వి.=వీర్యమ్. 1: చూ, శౌర్యము.
బీరాజే. వా. స. క్రి. తుడిచికుప్ప చేయు.
బీరింగు. వా. వి: చూ, నటుపెయిడ్డు.
బీరిజేము. వై. వి.=బీజ: చూ, బీజము. 3.
బీరు. వా. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. ఒకరకము సారాయము: చూ, సుర. 2.
బీరువ. వా. వి. రూ_బీరువా. లోపలఅంతస్తులమర్చిన పొడవగు పెట్టె: చూ, సందుకా. (అలమారునకు.—చూ, సందుకా)
బీరువా. వా. వి.—పై.—
బీఱ. దే. వి. రూ-బీర*: చూ, హ్రస్వగవేధుక; విణ. 2. పెద్ద. "బీఱెండ": చూ, సుర. (3). [సిర. 1.
బీఱనరము. వా. వి. రూ_బీరనరము: చూ,
బీఱు. దే. విణ: చూ, వ్యర్థము. "బీఱువడు."
బీఱువడు. ద్వ. అ. క్రి: చూ, వ్యర్థమగు. హరి. ఉ. 3, ఆ. 8.
బీఱువాఱు. దే. అ. క్రి.—పై.—
బీఱువోవు. దే. అ. క్రి. 1.—పై.—; 2. బెండువడు: చూ, వలియు. 2.

# బు

బుంగ. దే. వి. 1. చిన్నమూతిగలకుండ: చూ, భాండము. 3; వా. 2. బుట్ట: చూ, సజ్జె. 1.

బుంగనామము. దే. వి. నడుమ ఎడములేక తీర్చిన తిరుమణి: చూ, బొట్టు. 1.

బుండ్రము. వా. వి. గుడ్లగూబ: చూ, సకినం పుంబులుంగు. [ము. 2. *.

బుకము. సం. వి. అ. పుం: చూ, రూ-బక

బుకాయించె. వా. స. క్రి: చూ, బనాయించె. 2.

బుకాయింపు. వా. వి: దమాయింపు.

బుక్క. దే. వి. రూ-బుక్కా-బుక్కాము: చూ, సురము.

బుక్కసము. సం. వి. అ. న. కుక్కకూఁతి: చూ, స్వరము. 2.

బుక్కము. సం. వి. న్. న, అ. పుం. 1. శ్రోత్రమునందు ప్రసిద్ధమైన మాంసము: చూ, శుక్తము. 2; 2. మేఁకపోతు: చూ, మేషము. 1.

బుక్కా. దే. వి: చూ, రూ-బుక్క.

బుక్కాపకీరు. వా. వి. 1: చూ, బీదవాఁడు: 2. ఒకానొకతురక.

బుక్కాము. దే. వి. 1: చూ, రూ-బుక్క. స్వా. 3, ఆ. 84; 2. పుష్పాడి: చూ, సుమనోరజము. [యమ్మెడువాఁడు.

బుక్కావాఁడు. దే. వి. గందవొడిలోనగునవి

బుక్కింగుఆఫీసు. వా. వి. టిక్కెట్లుఅమ్మెడుచోటు. ["ఎక్కాలబుక్కు."

బుక్కు. వా. వి. పాత్రము: చూ, సంపుటము.

బుగడ. దే. వి. ఆఁడుదానికొన చెవినగ. రూ-బొగడ: చూ, భూషణము. 2.

బుగబుగ. దే. వి. బుగులు కొనుట యందగు ధ్వన్యనుకరణము. కళా. 2, ఆ. 78: చూ, హుూహూ.

బుగులు. దే. వి: చూ, రూ-గుబులు.

బుగులుకొను. దే. అ. క్రి. 1. గుబాళించె. పర. 3, ఆ. 239: చూ, వలచె. 1; 2: చూ, వ్యాపించె. కాశీ. 6, ఆ. 240; 3: చూ, విజృంభించె. అచ్చ. యు, కాం. 280; 4. నీటిబొట్టులోనగునవి లోపలనుండి పైకు జై. 6, ఆ. 197: ఒడ్డగిలు- ఒడ్డగిల్లు; చిదుకు, చిప్పిలు-చిప్పిల్లు, నిగుడు-నివుడు, పిచ్చిలు-పిచ్చిల్లు.

బుగులుపుచ్చె. దే. ప్రే: చూ, బయలుపఱచె.

బుగులుపోవు. దే. అ. క్రి: చూ, బయలుపడు.

బుగులుబుగులు. దే. వి. క్రిక్కుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హుూహూ.

బుగ్గ. దే. వి: చూ, రూ-ప్రిక్క. 1—2—3.

బుగ్గి. దే. వి. 1. బూడిద: చూ, భస్మము; 2. ధూళి: చూ, రేణువు. 1.

బుచ్చి. దే. విణ. చిన్న: చూ, స్వల్పము.

బుచ్చిగాఁడు. దే. విణ: చిన్నవాఁడు.

బుచ్చివాఱు. దే. అ. క్రి: చూ, చిన్నవోవు.

బుజె. దే. వి. 1 కుండలీకరణము: చూ, సున్నము. 1; వై. వి. 2.=భుజ. రూ-బుజెము: చూ, స్కంధము. 1. [నము. 3.

బుజెపత్త్రి. వై. వి.=భుజపత్ర.*: చూ, లేఖ

బుజెపత్రి. వై. వి.=—వై.—

బుజెము. వై. వి.=భుజ: చూ, రూ-బుజె. 2.

బుజెముపుట్టువు. ద్వి. వి. రాచవాఁడు. అచ్చ. బాల, కాం. 123: చూ, రాజు. 1.

బుజెముబుజెముకలుపుట. జా. కార్యమునకు సహాయమగుట, సవారిమోయువాఁడొకఁడె గుబుజెము మఱియొకఁడు దిగుబుజెము వేయక సరిగాపట్టుట. "ఎన్నిగతులఁజూచిన దను రావెన్నునితో బుజెముబుజెము గలుపుటయే మేలు." (ధర్మజరాజనూయము).

బుజ్జిగము. దే. వి. 1. ఇచ్చకము, ఉపలాలనము.

చూ, సమరసము. 2; విణ. 2. మిక్కిలిమధురమైనది: చూ, సాంత్వము. 2.

బుజ్జగించు. దే. అ. క్రి: అచ్చికబుచ్చికలాడు, ఇచ్చకమాడు, చేలివాపు, పుసలాయించు, బెల్లించు, బెల్లించుకొను. (సం)—ఉపలాలించు.

బుజ్జగింత. దే. వి: చూ, బుజ్జగము. 1—2.

బుజ్జగింపు. దే. వి.—పై.—

బుజ్జగింపుమాట. వా. వి: చూ, బెల్లింపుమాట.

బుజ్జనము. దే. వి: చూ, రూ-బుజ్జగము. 1—2.

బుటా. వా. వి. వస్త్రములమీఁదవేయుపువ్వు.

బుటుకు. దే. వి. రూ—బుటుక్కు. మునుగుట యందగు ధ్వన్యనుకరణము. పాండు. 5, ఆ. 283: చూ, హూహూ.

బుటుక్కు. దే. వి.—పై.—

బుట్ట. వై. వి.=పుట: చూ, సజ్జ. 1.

బుట్టి. వై. వి.=—పై.—పాండు. 2, ఆ 17.

బుట్టిక. వై. వి.=—పై.— [పదా. 5—36.

బుటేద్రు. వా. వి: చూ, బుండ్రము. ఆం,

బుడక. వా. వి. రూ-బుడుక: చూ, స్నానము.

బుడకోడి. ద్వ. వి. నీరుకోడి: చూ, పుంజు.

బుడగ. దే. వి: చూ, బుగ్గ.

బుడబుడ. దే. వి. నీళ్లలోనుండి వెడలుట, క్రక్కుట, పొక్కుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ. (నీళ్లలోనుండి వెడలుటకు.—స్కా. 4, ఆ. 17; క్రక్కుటకు.—భాగ. 3, స్క. 702.)

బుడమ. దే. వి. 1. (సం).—గవాక్షి, క్షుద్రఫల, గోతుంబ, గోపాలకర్కటి, గోపాలి, చిత్ర, మృగేర్వారువు; తద్వి.—౧. కారుబుడమకు.(సం).—తీవ్రగంధము; ౨. రామబుడమకు.—(చూ, రామబుడమ.);బ. 2. బుడమవడ్లు: చూ, ధాన్యము.

బుడము. దే. వి: చూ, మొదలు. 4.

బుడికిస్సు. దే. వి: చూ, బాలక్రీడ.

బుడిగ. దే. వి. 1. ఎద్దుమీఁదియొకవైపుసిద్దె: రూ-బుడిగె; 2. పిడత: చూ, పాత్రము. 6.

బుడిగి. దే. విణ: చూ, రూ—బుడుగు.

బుడిగె. వా. వి: చూ, రూ—బుడిగ. 1.

బుడిపి. దే. వి. రూ-బుడ్పి. 1. బొడప. మ్రాని యందలిముడి: చూ, ముడుత; 2. కమండలము: చూ, పాత్రము. 6.-౨౩; 3: చూ, బొప్పి; 4. చెఱకులోనగువాని కనుపు:చూ, బుడిపి. 1; 5: చూ, శిరోగ్రీవము.

బుడిబుడిదీర్ఘములు.వా. వి. బ. దొంగదొంగయేడ్పులు. (ఉత్తరసర్కారులలోవాడుక.)

బుడిబుడిపి. దే. వి. 1: చూ, సంభ్రమము. వసు. 4, ఆ. 65; విణ. 2: చూ, స్వల్పము.

బుడిబుడుక్కు. వా. వి: చూ, రూ—బుడుబుడుక్కు.

బుడివడు. ద్వ. అ. క్రి: చూ, సంభ్రమించు. ఉ, హరి. 6, ఆ. 164.

బుడుక. దే. వి: చూ, రూ-బుడక.

బుడుకు. దే. వి. బ: చూ, భక్ష్యము. కాశీ. 7, ఆ. 186.

బుడుగు. దే. విణ. పొట్టి: చూ, హ్రస్వము.

బుడుత. దే. వి. రూ-బుడుతఁడు. 1. బిడ్డ: చూ, శిశువు; 2. బాలుఁడు: చూ, శిశువు; విణ. 3. పొట్టి: చూ, బుడుగు; 4: చూ, వామనుఁడు. 2.

బుడుతఁడు. దే. వి: చూ, రూ—బుడుత.1—2. (బాలునికి.—ఉ, రా. 6, ఆ. 190.)

బుడుతనెలతాల్పు. ద్వ. వి: చూ, శివుఁడు. ఆం. దేవ. 6.

బుడుబుడుక్కు. దే. వి. రూ-డుబుడక్కు. హుటుక్కు: చూ, శీఘ్ర.

బుడుబుడుక్కువాఁడు. దే. వి: చూ,సావలీఁడు.

బుడుబుడుక్కులవాఁడు. దే. వి.—పై.—

బుడుమ. దే. వి: చూ, రూ-బుడమ.

బుడ్డ. దే.వి.1: చూ, వట్టవాఁపు; 2. నీరుకాయ: చూ, స్ఫోటము. 2.

బుడ్డకాయలు. వా. వి. వేరుసెనగకాయలు. (రాయల సీమలో వాడుక.)

బుడ్డకొట్టు. వా. స. క్రి: ఎద్దుపట్టు, పిడిగొట్టు.

బుడ్డగించు. దే. అ. క్రి: కోరాడు, కోరు.

బుడ్డగింపు. దే. వి. బుడ్డగించుట.

బుడ్డపక్కి. దే. వి: చూ, మత్స్యము. 1.

బుడ్డపిడుఁదు. దే. వి. పశువులమేనఁనంటికొని రక్తముపీల్చెడి జంతువిశేషము. తద్వి — ౧. అంబారుపిడుఁజో, కొణుఁజో-కొణుఁదు-కొనుఁదు, గోమారి; ౨. చెక్కకొణుఁజో-చెక్కకొణుఁదురు-చెక్కపిడుఁజో, పిడుఁజో-పిడుఁదు-పిణుఁదు; (సం).—బృహదస్మృక్మూర్తి; 3. జేలగ-జెలగ, నల్లదాగుడు-నల్లదాగుడు. (సం).— అర్కసు, ఉరగము, కారుండి, జలమక్షిక, జలసూచి, జలాటని, జలూక-జలౌక — జలౌకస-జలౌకసము, ఝుల-ఝూలి, పటాలుక, వేణివేధిని; ౪. ఏనుఁగుజేలగ. (సం).—గిరిక, దీర్ఘకోశిక, దుర్నామ; ("చూ, వేణివేధిని.")

బుడ్డబుడుసర. దే. వి. రూ- బుడ్డబూసర, కాఁచేర-కాఁజేర-కాసర. (సం).—కాశహర. *.

బుడ్డబూసర. వా. వి.—పై.—

బుడ్డవాఁడు. దే. వి. అండవృద్ధిగలవాఁడు.

బుడ్డి. దే. వి. చిన్నమూతిగల నిడుపాటి కాచపాత్రము: చూ, పాత్రము. 6-౧౩; 2. కమండలము: చూ, పాత్రము. 6-౫౩.

బుడ్డిగ. దే. వి.—పై.—

బుడ్పి. దే. వి: చూ, రూ-బుడిపి.

బుత్త. వా. వి. ఆఁడుగుఱి. సాం. మా. 19: చూ, భగము. 12.

బుత్తి. వై. వి.=భుక్తి. తిండి. నీలా. 1, ఆ. 118: చూ, సాపాటు.

బుదవారము. వై. వి.=బుధవాసర. సౌమ్యవారము, పెద్దవారము: చూ, వారము. 2.

బుదుఁడు. వై. వి.=బుధ. 1: చూ, నెలచూలి; 2. పండితుఁడు: చూ, విద్వాంసుఁడు; 3: చూ, వేలుపు.

బుద్ది. వై. వి.=బుద్ధి. 1. మతి. అచ్చ. సుం, కాం. 12: చూ, హృల్లేఖము. 2; అం. 2. చూ, మానసిక పూజాకుసుమములు.

బుద్దిమెకము. వై. వి. నక్క: చూ, సృగాలము.

బుద్దుఁడు. వై. వి.=బుద్ధ: చూ, బుద్ధుఁడు.

బుద్బుదము. సం. వి. అ. పుం.=బుబ్బుదము. 1. నీరుబుగ్గ: చూ, స్ఫోటము. 2; 2. గర్భమునందలి అవయవ విశేషము.

బుధవారము. సం. వి. అ. పుం.=బుదవారము: చూ, బుదవారము.

బుధితము. సం. విణ. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2. [బుదుఁడు.

బుధుఁడు. సం. వి. అ. పుం.=బుదుఁడు: చూ,

బుద్ధము. సం. విణ: చూ, బుధితము.

బుద్ధావతారము. అం: చూ, అవతారములు. (ప్రజలందఱును వేదమార్గములను, నీతిని విడిచిరి. జీవహింసల కలవాటుపడిరి. ఇదిచూచి సహింపలేక అహింసను బోధించుటకై దేవుఁడు బుద్ధుఁడై పుట్టెను. ఇదియె బుద్ధావతారము) (చూ, బుద్ధుఁడు.)

బుద్ధి. సం. వి. ఇ. స్త్రీ.=బుద్ది: చూ, బుద్ది 1-2. (అంతఃకరణ వృత్తులు నాలుగింటిలో నొకటి. ఇది పండ, మేధ, చార్వి, గృహీతి, శ్రాతి, చత్వరి అని ఆఱువిధములు.)

బుద్ధిగుణములు. అం. శుశ్రూష, శ్రవణము, గ్రహణము, ధారణము, ఊహము, అపోహము, అర్థవిజ్ఞానము, తత్వజ్ఞానము. (౮)

బుద్ధిపెడతలఁబట్టుట. జా. బుద్ధిచెడుట. "పెద్దతనముఁబోయి బుద్ధిపెడతలఁబట్టెన్." శుక. ౪, ఆ. 15; "ఉవిదలకు బుద్ధి పెడతలనుండుఁగాదె." పాండు. 3, ఆ. 81.

బుద్ధిమంతుఁడు. సం. విశే. (త్. ఈ. త్): చూ, సహృదయుఁడు.

బుద్ధిహీనుఁడు. సం. విశే: అక్కుపక్కి.

బుద్ధుఁడు. సం. వి. అ. పుం.=బుద్దుఁడు: అక్షుచరణుఁడు, అద్వయవాది, అభిమానుఁడు, అర్కబంధువు, అర్హుఁడు, అసముఁడు, కనిష్ఠగుఁడు, కరుణాకూర్చుఁడు, కారభూషణుఁడు, కులిశాసనుఁడు, కేవలి, ఖసముఁడు, గుణాకరుఁడు, గోపేశుఁడు, గౌతముఁడు, చైత్యుఁడు, జితారి, జినుఁడు, తథాగతుఁడు, తమోఘ్నుఁడు. తమోపహుఁడు, తాపి, త్రిమూర్తి, త్రిశరణుఁడు, తీర్థంకరుఁడు.– తీర్థకరుఁడు, దశబలుఁడు, దశభూమీశుఁడు, దశార్హుఁడు, ద్వాదశాక్ష్యుఁడు, ధర్మకాయుఁడు, ధర్మచక్షుఁడు, ధర్మధాతువు, ధర్మరాజు, నగ్నుఁడు, పంచజ్ఞానుఁడు, బహుక్షముఁడు, భగవంతుఁడు, భగవానుఁడు, మహాబలుఁడు, మహాబోధి, మహాముని, మహాసుఖుఁడు, మాయాదేవీసుతుఁడు, మాయాసుతుఁడు, మారజిత్తు, ముని, మునీంద్రుఁడు, మైత్రీబలుఁడు, రాగశాని, లోకజిత్తు, వజ్రి, వినాయకుఁడు, విశ్వబోధుఁడు, వీతరాగుఁడు, వ్యోమాభుఁడు, శంభువు, శాక్యముని, శాక్యసింహుఁడు, శాస్త, శౌద్ధోదని, శ్రీఘనుఁడు, శ్వేతకేతుఁడు, షడభిజ్ఞుఁడు, సంగుప్తుఁడు, సంబుద్ధుఁడు, సమంతభద్రుఁడు, సర్వజ్ఞుఁడు, సర్వదర్శి, సర్వార్థసిద్ధుఁడు, సాధువు, సుగతుఁడు, సునిశ్చితుఁడు, సుభాషితుఁడు: (చూ, సన్యాసి); తద్విశేషములు.— బుద్ధభేదములు.—అనంతుఁడు, అవలోకితుఁడు, అసితాఘ్రిశేఖరుఁడు, అహ్రికుఁడు, ఆదీచదర్శి, కన్యారాముఁడు, కారండవ్యూహుఁడు, కీరకుఁడు, కుంథువు, కృపాద్వైతుఁడు, క్షపణకుఁడు, క్షపణుఁడు, ఖజిత్తు, ఖసర్పణుఁడు, గుణసాగరుఁడు, చక్రసంవరుఁడు, చింతామణి, జంభలుఁడు, జటాధరుఁడు, జినుఁడు, పద్మపాణి, పోతలకప్రియుఁడు, బహురూపుఁడు, బౌద్ధుఁడు, భిన్నకుఁడు, మహాశ్రమణుఁడు, మహావీర్యుఁడు, లోకనాథుఁడు, లోకేశుఁడు, లోకేశ్వరుఁడు, వజ్రసూర్యుఁడు, వైనాయికుఁడు, సరోజి, సుఖావతీశ్వరుఁడు, సుధావర్షి, హాలాహలుఁడు. మఱియు ౧. కబౌద్ధుఁడు; ౨. బౌద్ధమతస్థుఁడు.— కీరకుఁడు, క్షపణకుఁడు; ౩. బౌద్ధభిక్షుఁడు.—చీవరి, ౪. బౌద్ధబ్రాహ్మణుఁడు.— చైత్యుఁడు; ౫. బుద్ధశక్తివిశేషము.— కులిశాంకుశ, ఖదూరవాసిని, మహాశ్రీ; ౬. బుద్ధుని శిష్యులు.— ఏకచారిణుఁడు, ఖడ్గుఁడు, ప్రత్యేక బుద్ధుఁడు, సుదంతుఁడు, స్వయంభువు; ౭. బుద్ధభిక్షుకశిష్యులు.— గోమి, చేలుకుఁడు, చైత్రిడు, మనాపాసకుఁడు, శ్రమణేరుఁడు; ౮. బుద్ధునితల్లి.— గౌరిపోత్రి, త్రిముఖ, రథాచన, మారాచి, వజ్రమూలిక, వజ్రవారాహి, వికట; ౯. పూర్వజైనవిశేషము.— అష్టార చక్రవంతుఁడు, కుమారుఁడు, ఖడ్గి, జ్ఞానదర్పణుఁడు– జ్ఞానదర్పుఁడు, దండి, ధియాంపతి, నీలుఁడు, నీలోత్పలి, పంచవీరుఁడు, పూర్వజినుఁడు, ప్రజ్ఞాకాయుఁడు, బాలవ్రతుఁడు, మంజుఘోషుఁడు, మంజుభద్రుఁడు, మంజుశ్రీ, మహారాజో, వజ్రధరుఁడు, వాగీశ్వరుఁడు, వాదిరాట్టు, విభూషణుఁడు, శార్దూలవాహనుఁడు. శిఖాధరుఁడు, సింహకేళి, స్థిరచక్రుఁడు: (చూ,

సన్న్యాసి.); 2: చూ, విద్వాంసుఁడు; విణ. 3. తెలియఁబడినవాఁడు.

బుధ్నము. సం. వి. అ. పుం. 1. బ్రిధ్నము: చూ, వేరు. 1; 2. ఊఁడ: చూ, శిఫ. 1.

బుధ్నుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

బుబ్బుదము. వై. వి.=బుద్బుద: చూ, బుద్బుదము. 1.

బుభుక్ష. సం. వి. ఆ. స్త్రీ: అశనాయ, క్షూరిక, క్షుతము, క్షుత్తు. క్షుధ, జిఘత్స, భోగపిశాచిక.(తె)—అంగద, ఆఁకలి, ఆఁకొంట, గొద, పసి. తద్వి.—మిక్కిలి క్షుత్తు నకు.—(తె).—అత్తాఁకలి.

బుభుక్షితుఁడు. సం. విణ: అశనాయితుఁడు, క్షుధితుఁడు, జిఘత్సువు (తె).—ఆఁకనైన వాఁడు, ఆఁకొన్నవాఁడు.

బుభుత్స. సం. వి. ఆ. స్త్రీ. బోధగానిచ్ఛ: చూ, వాంఛ.

బుయ్య. దే. వి: చూ, బుత్త.

బుయ్యారము. దే. వి: చూ, బంధనాలయము.

బురక. వా. విణ: చూ, వామనుఁడు.

బురకఁడు. వై. వి.=పుత్రిక: చూ, సూనుఁడు. 1.

బురకా. వా. వి. గవుసెన: చూ, వస్త్రము.

బురజీ. దే. వి. చిఱుగజ్జె: చూ, భూషణము.2.

బురడా. వా. వి: చూ, రూ-బురుడా.

బురద. దే. వి: చూ, సుబ్బలి.

బురదకమ్మి. ద్వ. వి. గడపక్రిందికమ్మి.

బురదఁగొట్టు. వా.అ.క్రి.బురదలోఁచిక్కుకొను.

బురదపాము. దే. వి. నీరుకట్టె: చూ, సర్పము.

బురబుర. వా. వి. 1. రొంపపట్టుట; 2. పొంగుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

బురబురలాడు. వా. అ. క్రి: చూ, బుసబుసలాడు. 2.

బురమా. వా. వి: చూ, పిడిసాన.

బురికి. వా. వి: చూ, వామనుఁడు.

బుఱక. దే. వి. 1. బిడ్డ: చూ, శిశువు; విణ. 2. పొట్టి: చూ, హ్రస్వము; 3: చూ, వామనుఁడు; 4. గుజ్జుమొదలఁగుందుండెడు తురాయి.

బురుకఁడు. వై. వి. 1.=పుత్రిక. బిడ్డ. ఉ, రా. 6, ఆ. 139: చూ, శిశువు.(దేశ్యమని శ. గ); దే. వి. 2. వేఁటకుక్క: చూ, శునకము; విణ. 3: చూ, వామనుఁడు.

బురుజా. వా. వి. 1. గడి, కోటగోడయందుండెడుదిబ్బ: చూ, సదనము. 1; 2: చూ, గజ్జియ.

బురుడా. దే. వి. బొంకు: చూ, వితథము.

బురుడు. దే. వి.—వై.—

బురుడుఁడు. సం. వి అ. పుం: చూ, మేదరి.

బురుమా. దే. వి: చూ, రూ-బురమా.

బురుసా. దే. వి. 1. ఎఱ్ఱపట్టు: చూ, సూత్రము. 1; 2. పట్టు. ఉ, రా. 6, ఆ. 128: చూ, సూత్రము. 1.

బురుసు. వా వి. రెండుప్రక్కలకుంచె.

బుఱటకొమ్ము. దే. వి. రూ-బుఱ్ఱకొమ్ము-బుఱ్ఱటకొమ్ము, చిమ్మనఁగ్రోవి: చూ, శృంగము. 3.

బుఱ్ఱ. దే. వి. 1: చూ, జీనుఁగ్రోవి; 2: చూ, పుఱియ; 3. కొబ్బెరకాయ మొదలగువాని గుల్ల; 4. ఎండినసొరకాయ; 5. వీణెలోనగు వానికాయ; 6. పాములవాని నాగసరము: చూ, నాగసరము. 1; 7. తల: చూ, శిరము. 1; 8. సొరకాయ కమండలువు: బుఱ్ఱకాయ; 9. తాటిటెంక: చూ, డొక్కబుఱ్ఱ; విణ. 10. పెద్ద: చూ, సుర. (3).

బుఱ్ఱఁడు. వా. వి. పిల్లవాఁడు. "బుఱ్ఱిబుఱ్ఱఁడుకథ": చూ, శిశువు.

బుఱ్ఱకత్తి. ద్వ. వి. మోటకత్తి: చూ, రిష్టి. 2.

బుఱ్ఱకాయ. ద్వ. వి. 1: చూ, బుఱ్ఱ. 8. ఉ, హరి. 4, ఆ. 42; 2: చూ, బుఱ్ఱ. 7.

బుజ్జకొమ్మ. దే. వి: చూ, రూ-బుజుటకొమ్మ.

బుజ్జగుంజె. వా. వి. డొక్క-బుజ్జలోనిగుంజె.

బుజ్జటకొమ్మ. దే. వి:చూ, రూ-బుజుటకొమ్మ.

బుజ్జజింక. దే. వి. బుజ్జముక్కుగలజింక: చూ, హరిణము. 1. [తలము. (2).)

బుజ్జతలము. దే. వి. బుజ్జయేతము: (చూ,

బుజ్జనోనె. వా. వి. ఏలుబాఁకెడుపుట్టి: చూ, హోడము. [చూ, సురఁటి.

బుజ్జపిట్ట. వా. వి. ఒకానొకపారావతము:

బుజ్జబాడిస. ద్వ. వి. తాళ్లుచెక్కెడుబాడిస.

బుజ్జముక్కు. దే.వి. పెద్దరంధ్రములుగలముక్కు: చూ, ముక్కు.

బుజ్జముక్కువాఁడు. దే. విణ. డొజ్జముక్కువాఁడు: చూ, వాఁడిముక్కువాఁడు.

బుజ్జి. దే. వి. 1. తఱపిఆవు: చూ, సౌరభేయి (ధేనువు.); వా. 2. ఆఁడుపిల్ల "బుజ్జిబుజ్జఁడు.": చూ, స్త్రీ. (కుట్టిపంటిది)

బుజ్జు. దే. వి. 1. పక్షియెగురుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; వా. 2. చీఁదుట యందగు ధ్వన్యను కరణము: చూ, హూహూ. [చూ, భూషణము. 2.

బులాకి. వా. వి. రూ-బులాకు: చూ, అడ్డబాస:

బులాకు. వా. వి.—పై.— [8, ఆ. 213.

బులియు. దే. అ. క్రి: చూ, సుఖించు. కళా.

బులియుచెందుట. జా. ఉబ్బుచెందుట. "ముక్తి కన్యలను పెండ్లియాడిబులియుచున్న, క్రొత్త పెండ్లికొడుకు." (కళాపూర్ణోదయము.)

బులుపు. దే. వి. 1. సుఖము. కళా. 8, ఆ. 213: చూ, సంతోషము; 2: చూ, విలాసము. 2. ఆం, భా. ప్రి. 139; వా. 3. దూల: చూ, విదర్చిక.

బుల్ల. దే. వి. మగగుఱి: చూ, శిశ్నము.

బుల్లి వా. వి. 1. పిల్ల: చూ, స్త్రీ; 2. కూఁతురు: చూ, సూన. 1; విణ. 3. చిన్న: చూ, స్వల్పము. (ఉత్తర సర్కారులలోవాడుక.)

బువి. పై. వి.=భూ: చూ, భూమి. 1.

బువ్వ. దే. వి.కూడు,అన్నము: చూ, సాదము(1)—

బువ్వంబంతి. వా. వి. వివాహమునందు బంధువులయిన మగవారు ఆఁడువారు అంపలును ఒకటిగాఁగూర్చుండి వేడుక గాభుజించుట, వివాహ చతుర్థబంధుజనసజగ్ధి: బువ్వము-హారిబువ్వము. (చూ, సాపాటు.)

బువ్వకుడుపు. దే. వి: (చూ,) అన్నప్రాశనము.

బుషము. సం. వి. అ. న: చూ, రూ—బుసము.

బుస. దే. వి. 1. పాముయొక్క ఫూత్కారము: చూ, స్వరము. 2; 2: చూ, నిట్టూరుపు. వసు. 1, ఆ. 75.

బుసకొట్టు. దే. అ. క్రి. 1: చిఱ్ఱుమను; 2: చూ, నిట్టూరుచు; 3. (ఏనుఁగుతొండముతో) ఫూత్కారముచేయు. య. 1, ఆ. 122; 4. (సింహము) ఫూత్కారముచేయు; 5. (పాము) బుస్సను; వా. 6. మైమఱచి నిద్రించు. (చూ, నిద్రించు); 7: గుఱువెట్టు-గుర్వెట్టు- గుఱ్ఱువెట్టు; 8: బుసపెట్టు, బుసబుసలాడు, బుస్సకొట్టు. [ఆం. 102.

బుసకొట్టుపుట్టువు. దే. వి: చూ, సర్పము. వేం,

బుసపెట్టు. వా. అ. క్రి: చూ, బుసకొట్టు. 8.

బుసబుస. దే. వి. నీళ్లుపొంగుటలోనగువాని యందగుధ్వన్యనుకరణము: చూ, హూహూ.

బుసబుసలాడు. దే. అ. క్రి. 1: చూ, బుసకొట్టు. 8; వా. 2. రొంపచే ముక్కుగుండా చీమిడిలోనగునదిస్రవించు: బురబుగలాడు.

బుసము. సం. వి. అ. న. రూ—బుషము. 1. పొల్లు, బుసి, బూగర: చూ, ధాన్యము; 2. మీఁగడతీసిన పెరుఁగు: చూ, స్తన్యము; 3: చూ, పిడక; 4. పొల్లుకసవు: చూ, తృణము. 1.

బుసి. సం. వి. ఈ. స్త్రీ. పశ్చిమసముద్రము నడుమనుండెడు వరుణోద్యానవది: చూ,

హ్రదిని (నది); దే. వి. (1) నిగులు: చూ, భస్మము; (2) గడ్డిగలిగిన సొల్లుధాన్యము, బూగర. (సం) ఉమాకటము: చూ, స్తంబ కరి (ధాన్యము); (3) ధాన్యముమీఁదిపొట్టు: చూ, శింబ; (4) ఇండ్లవాసములకుఁబట్టెడు బూసి: బూగర. (సం).—ఉమాకటము.

బుసివోవు. దే. అ. క్రి. చెడు: చూ, సమయు. 3.

బుసుకుజొన్న. ద్వ. వి. ఒకానొకజొన్న*: చూ, సస్యము. 1.

బుస్సకొట్టు. వా. అ. క్రి: చూ, బుసకొట్టు. 8.

బుస్సు. వా. వి. బుసకొట్టుట యందగు ధ్వన్యనుకరణము. అచ్చ. యు, కాం. 149: చూ, హూహూ.

## బూ

బూఁజేము. వై. వి.=భూత: చూ, భూతము. 2

బూఁజో. దే. వి. 1. పూతిగంధము: చూ, వాసన; 2. ఎండసోఁకమిచే తడివస్తువులమీఁదఁ గలుగు కొంచెము మాసిన తెలుపు: రూ-బూఁదు. (సం).—పూతము.

బూఁజోగులు. వా. వి. అయిరేని: చూ, భాండము. 3. [దుపాలు.

బూఁజోపట్టు. దే. అ. క్రి:బూఁదిచేఁబడు, బూఁ-బూఁదిచేఁబడు దే. అ. క్రి.—పై.—

బూఁదు. దే. వి: చూ, రూ-బూఁజో. 2.

బూఁదుపాలు. దే. అ. క్రి:చూ, బూఁజోపట్టు. పాండు. 5, ఆ. 14; పాండు. 1, ఆ. 165.

బూక. దే. విశ. 1. అబద్ధోక్తి: చూ, శబ్దము. 2; 2 బూటకము: చూ, వితథము.

బూగర. దే. వి. 1: చూ, బుసి (2); 2: చూ, బుసి (3); 3: చూ, బుసి (4).

బూగరమండె. వా. వి. నూర్చినవరిరాశి.

బూచి. వై. వి.=భూత: చూ, భూతము. 2.

బూచికన్నులకచ్చె. వా. వి: చూ, బాలక్రీడ.

బూచిగాఁడు. ద్వ. వి. బూచివలెనుండుటచే శుకునకియ్యఁబడిన పేరు: చూ, సివఁగి. 2.

బూచివాఁడు. ద్వ. వి: చూ, భూతము. 2.

బూచేలతేఁడు. ద్వ. వి: చూ, శివుఁడు.

బూటకము. దే. వి. 1: చూ, బూక. 1; 2:చూ, బూక. 2, 3: చూ, వంచనము. పు. 1, ఆ. 148; 4: చూ, మాయము. 1. నీలా. 2, ఆ. 41.

బూటకీఁడు. దే. విశ. (బూటకము + ఈఁడు) రూ-బూటకుఁడు. 1: చూ, ప్రతిహారకుఁడు; 2: చూ, వంచకుఁడు.

బూటకుఁడు. దే.విశ.—పై.—[చూ,భస్మము.

బూడిద. వై. వి. రూ-బూడిదె-బూడ్ద=భూతి:

బూడిదరంగు. వా. వి: చూ, ధూసరము. 1.

బూడిదగుమ్మడి. వై. వి: చూ, పెండ్లిగుమ్మడి*.

బూడిదపండు. ద్వ. వి: చూ, విభూతిపండు. పాండు. 5, ఆ. 14. [సుంకము. 1.

బూడిదపన్ను. ద్వ. వి. శవముపైపన్ను: చూ,

బూడిదె. వై. వి.=భూతి: చూ, రూ-బూడిద.

బూడిదెలోహోమముచేసినట్టు. లో.—పై—
"బూడిదెలోహోమమువలెఁ, బాడింటికినిడిన దీప పజ్క్తి-యుఁబోలెఁ." (కుచేలోపాఖ్యానము.) (బూడిదెలోపోసిన పన్నీరు వంటిది.)

బూడ్ద. వై. వి.=భూతి: చూ, రూ-బూడిద.

బూడ్ది. వై. వి.=—పై.—(వాడుక).

బూతనాదుఁడు. వై. వి.=భూతనాథ. 1: చూ, బూచేలతేఁడు; 2: చూ, బూచిగాఁడు.

బూతపిల్లి. వై. వి. (బూతము + పిల్లి): చూ, పూతికము.

బూతము. వై. వి. 1.=భూత. యు. 2, ఆ 80: చూ, భూతము. 2; 2.=భూత. (సం).—ప్రాణి, ఆత్మవీరుఁడు, చేతనము, భూతము.

బూతములసామి. వై. వి. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

బూతాటము. దే. వి. (బూతు + ఆడుట) బూతులాడుట: చూ, శబ్దము. 2.

బూతి. వై. వి. 1.=భూతి: చూ, బూడిద; 2.=భుక్తి. తిండి: చూ, బుత్తి.

బూతు. దే. వి. 1. కుచ్చితపుతిట్టు: చూ, శాపము. 1; 2. కుచ్చితపుతిట్టుతిట్టువాఁడు; 3. అబద్ధోక్తి: చూ, శబ్దము. 2; 4. బట్టువాఁడు: చూ, స్వస్తిముఖుఁడు. 2.

బూద. దే. వి. పాలకుండ. వసు. 4, ఆ. 20: చూ, భాండము. 3. [1, ఆ. 165.

బూది. వై. వి.=భూతి: చూ, బూడిద. పాండు.

బూదె. వై. వి.=భూత. 1. చతుర్దశితిథి: చూ, హరివాసరము; 2: చూ, శివరాత్రి.

బూబు. వా. వి. తురకస్త్రీ: చూ, స్త్రీ.

బూమి. వై. వి.=భూమి: చూ, భూమి. 1.

బూమియ. వై. వి. రూ-బూమె.=భూమికా. 1. కపటము: చూ, సూక్ష్మము. 2;2: చూ, వంచనము; 3: చూ, బూటకము; 4. మాఱువేషము: చూ, వేసము. 1; 5. అబద్ధోక్తి: చూ, శబ్దము. 2.

బూమె. వై. వి.=—పై.— (మాఱువేషము నకు.— య 2, ఆ. 58.)

బూమెకత్తియ. వై. విణ. బూమెలుకలది.రూ-బూమెకత్తె, బూమెలాఁడి. కాశీ. 5, ఆ. 316: చూ, స్త్రీ.

బూమెకత్తె. వై. విణ—పై.—

బూమెలాఁడి. వై. విణ.—పై.—

బూమెకాఁడు. ద్వ. విణ. బూమెలుకలవాఁడు: బూమెలాఁడు.

బూమెలాఁడు. ద్వ. విణ.—పై.—

బూర. వై. వి. 1.=పూర. (రూ-బూరగ-బూరా—బూరుగ) కాహళమను వాద్యము. అచ్చ. యు, కాం. 226: చూ, వీణె; విణ. 2: చూ, స్థూలము. 2.

బూరఁడు. వై. విణ. విజృంభించినవాఁడు. పంచ. వేం. 1, ఆ. 704.

బూరకాఁడు. ద్వ. విణ. ఏనుఁగుకాలివాఁడు.

బూరకాలు. ద్వ. వి. ఏనుఁగుకాలు. ఉ, హరి. 2, ఆ. 122: చూ, హస్తి.

బూరగ. వై. వి. 1. నాగసరమునకు సుతియిచ్చెడువాద్యము: చూ, బూర. 1; 2. సుషిరవాద్యము, ఆహికము, తార: చూ, స్వరము. 2.

బూరగడ్డి. ద్వ. వి: చూ, తృణము. 1.

బూరగొమ్ము. ద్వ. వి. కొమ్ము, శృంగము. రామా. 8, ఆ. 69: చూ, వీణె.

బూరగొమ్ముతుపాసి. ద్వ. వి: చూ, విష్ణువు. 1. వేం. ఆం. 2.

బూరట. వై. వి.ఉల్బణము: చూ, హెచ్చు. 2.

బూరటించు. వై. ప్రే. బూరటిల్లఁజేయు.

బూరటిలు. వై. అ. క్రి. బూరటిల్లు. 1.=పూరణ. పూర్ణమగు: చూ, సంపూర్ణమగు; 2. ఉబ్బు: చూ, లేచు.

బూరటిల్లు. వై. అ. క్రి.—పై.—

బూరదిప్పకాయ. వా. వి: చూ, భక్ష్యము.

బూరా. వై. వి.=పూర: చూ, రూ-బూర. 1.

బూరినీసు. వా. వి. రూ-బూర్నీసు. మెత్తని కంబళి: చూ, రల్లకము.

బూరియ వై. వి.=పూరికా. రూ-బూరె. వై. 6, ఆ. 124: చూ, భక్ష్యము. (పూర్ణము అని గుంటూరుప్రాంతమున వాడుక)

బూరుగ. వా. వి. 1: చూ, బూర. 1; 2.రూ-బూరుగు-బూరువు*: చూ, శాల్మలి.

బూరుగు. దే. వి: చూ, రూ—బూరుగ. 2. *

బూరుగుకాయ. ద్వ. వి. కర్కటము: చూ, శాల్మలిశలాటువు.

బూరుగుదీవి. ద్వ. వి: చూ, ద్వీపములు.

బూరుగుబంక. దే. వి. అజమోద: చూ, శాల్మలీవేష్టము.

బూరువు. దే. వి: చూ, రూ—బూరుగ. 2.*

బూరె. వై. వి.=పూరికా: చూ, రూ-బూరియ.
బూరెలమూఁకుడు. వా. వి. రూ-బూర్లెమూఁకుడు. (బూరెలు వండెడి వెడల్పు పాత్రము): చూ, పాత్రము. 6; (కొన్ని దేశములయందీ శబ్దమునకు అపార్థము నుపపాదించుచున్నారు.)
బూర్నీసు వా. వి: చూ. రూ-బూరినీసు.
బూర్లెమూఁకుడు. వా. వి: చూ, రూ-బూరెలమూఁకుడు.
బూ్బల. దే. వి. 1. తాటిమ్రానిలోనిబొంఁడు. (ఏకబీజదళ వృక్షజాతుల మ్రానులన్నియు నిట్టివే.) (చూ, ఏక, ద్విబీజదళవృక్షములు); వా విణ. 2. నిస్సారము: చూ, బెండు. 2.
బూలి. దే. విణ. నిస్సారమైనది:చూ, బెండు 2.
బూసము. దే. వి: చూ, ధాన్యము. (ఇది చింత్యము.) [2: చూ, సాలెపట్టు.
బూసి. దే. వి. 1. పాదట్టు-పాదొట్టు; వా

## బృ

బృందం. సం. వి. ఆ. స్త్రీ. తొళసి*: చూ, హరిప్రియ. 3. [చూ, సమూహము
బృందము. సం. వి. అ. న.=బిందము, పిండు:
బృందారకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వేలుపు; విణ. 2. చూ, మనోజ్ఞుఁడు; 3: చూ, శ్రేష్ఠుఁడు. 2. [చూ, హృద్యము.
బృందిష్టము. సం. విణ. మిక్కిలిమనోజ్ఞమైనది:
బృంహితము. సం. వి. అ. న. ఏనుఁగుయొక్క గీఁక: చూ, స్వరము. 2.
బృసి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-బ్రిషి-బుషి-బుసి. (బుసి అని శ. ర.)
బృహచ్చరణబ్రాహ్మణులు. అం: చూ, ద్రావిడులు. (సామవేదులు. ద్రాహ్యాయణ సూత్రముగలవారుకొందఱు).

బృహచ్ఛదము. సం. వి. అ. పుం.బలురక్కసి*: చూ, స్వర్ణక్షీరి. 2.
బృహతి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వాఁకుడు*; 2. ములక*: చూ, శిశుప్రి. 1; 3.ఉత్తరీయము: చూ, వస్త్రము; 4.విశ్వావసునివీణ: చూ, వీణె; విణ. 5. గొప్పది: చూ, సుర. (3); అం. 6. తొమ్మిది అక్షరముల పాదముగల ఛందస్సు: చూ, ఛందస్సులు; 7: చూ, తతవాద్యములు.
బృహతిక. సం. వి. ఆ. స్త్రీ: చూ,బృహతి. 3.
బృహత్కుక్షి.సం.విణ.(ఇ):చూ,బొజ్జ వాఁడు.
బృహత్తు. సం. విణ (త్. ఈ. త్). 1: చూ, బృహతి. 4; 2: చూ, వట్టివాఁపు.
బృహత్పాటలి. సం వి ఈ. స్త్రీ.ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము.
బృహత్పీలువు. సం. వి. ఉ. పుం. పెద్దవరగోఁగు*: చూ, వరగోఁగు. [బుడ్డపిడుఁదు.
బృహదసృక్మూర్తి. సం. వి. ఈ. స్త్రీ: చూ,
బృహదారణ్యకము. అం: చూ, ఉపనిషత్తులు.
బృహదేల. సం. వి. ఆ. స్త్రీ. పెద్దయేలకి*: చూ, పత్రిల.
బృహద్బీజము. సం. వి. అ. న. 1: చూ, వట్టివాఁపు; పుం. 2. అంబాళము*: చూ, మామిడి. [వహ్ని. 1.
బృహద్భానువు. సం. వి. ఉ. పుం. అగ్ని: చూ,
బృహన్నల. సం. వి. ఆ. స్త్రీ. అర్జునునికి వేషాంతరమునందలి నామము: చూ, పాండవులు: (చూ, సుభద్రేశుఁడు.)
బృహన్నలము. సం. వి. అ. పుం. పెద్దకిక్కసు*: చూ, హరిత (తృణము. 1.) [కాయ.
బృహన్మరీచము. సం. వి. అ. న: చూ, మిరెప
బృహస్పతి. సం. వి. ఇ. పుం.1: చూ, సురాచార్యుఁడు; 2. గురుఁడు:చూ, రాహువు. 2.

బృహస్పతివారము. సం. వి. అ. పుం. 1. గురువారము: చూ, వారము. 2; అం. 2: చూ, వారములు. [యజ్ఞము.

బృహస్పతిసవము. సం. వి. అ. పుం: చూ,

బృహస్పతిస్మృతి. అం: చూ, స్మృతులు.

## బె

బెంగ. దే. వి. 1. కూఁత. సా. 2, ఆ. 4: చూ, స్వరము. 2; 2. విరహవ్యథ: చూ, శోకము.

బెండ. దే. వి: ఎద్దునాలిక—ఎద్దునాలుక.(సం)—కురస, కుళస్థలి, ఖరపత్రి, గోగ్రంథి, గోజిహ్వ, గోజిహ్వక, దార్వి-దార్వ్యిక, మండూకపర్ణి; పా. 2. బహువిదారణ పుటకఫలము: చూ, గుంజేకాయలు. [1-2.

బెండగిల్లు. దే. అ. క్రి: చూ, రూ—వెల్లగిల్లు

బెండు. దే. వి. 1. జీలుగు*: చూ, స్వర్ణపుష్పి; విశే 2. సారములేనిది. హరి. పూ. 4, ఆ. 154. కాయికము, చివుకు—చీకు, జబ్బు, దాబ్రిబ, పోరచి, బూల, బూలి, మక్కి. (సం).—అసారము, నిస్సారము, ఫల్గువు.

బెండుమానిసి. ద్వ వి: చూ, బక్క. 1.

బెండువడు. ద్వ. అ. క్రి. ఎత్తుపడు; చూ. వలియు. 2.

బెండడి. వా. వి. 1. అడుసు: చూ, శాదము. 2; 2. కంకరి: చూ, లేపము.

బెంబేలు. వా వి. బెదరు: చూ, సాధ్వసము. (ఉత్తరసర్కారులలో వాడుక)

బెంబేలుపడు. వా. అ. క్రి 1. బెదరు: చూ, సృక్కు. 6; 2. నిశ్చేష్టతనొందు. (ఉ॥ స॥ లలో వాడుక). [చూ, శబ్దించే

బెకబెకలాడు. దే. అ. క్రి. (కప్పలు) కూయు:

బెకబెకలు. వా. వి. బ. (కప్పల) కూఁత: చూ, శబ్దము. 2.

బెక్కణ వై. వి.=పేంకణ: చూ, పెరపణ.

బెక్కొట్టు. దే. అ. క్రి. (బెంగ + కొట్టు) వాపోవు: చూ, శబ్దించే.

బెగడు. దే. వి. 1. రూ-బెగ్గడు. భయము: చూ, బెంబేలు; అ. క్రి. 2. (రూ—బెగ్గడు—బెగడుపడు—బెగ్గడిలు—బెగ్గడిల్లు—బెగ్గిలు—బెగ్గిల్లు—బెగ్గలించే) భయపడు: చూ, బెంబేలుపడు. 1.

బెగడుపడు. ద్వ. అ. క్రి. 1: చూ, రూ-బెగడు. 2; ప్రే. 2. బెగడుపఱుచే.

బెగద. వా. వి. భాగధేయము. ఆం. పదా. చర. 48: చూ, సిస్తు. 1.

బెగ్గడిలు. దే. అ. క్రి. రూ-బెగ్గడిల్లు: చూ, బెగడు 2. [ఆ. 66.

బెగ్గడిల్లు. దే. అ. క్రి.—పై.—మార్క. 8,

బెగ్గడు. దే. వి, అ. క్రి: చూ, రూ—బెగడు.

బెగ్గలము. వై. వి. 1.=విక్లబ: చూ, బెగడు. 1; 2:(సం) —విహ్వలత.మార్క. 1, ఆ. 239.

బెగ్గలించే. వై. అ. క్రి.=విహ్వల.1. భయపడు: చూ, బెగడు. 2; 2. వెలుకుఱు: చూ, విహ్వలించే. నిర్వ. 5, ఆ. 87.

బెగ్గలికము. వై. వి.=విక్లబ: చూ, బెగడు. 1. హరి. పూ. 9, ఆ. 49.

బెగ్గిలు. వై. అ. క్రి. రూ-బెగ్గిల్లు. 1.=విహ్వల: చూ, బెగ్గలించే. 1; 2: చూ, బెగ్గలించే. 2; 3. చింతించే: చూ, సృక్కు 11; 4: చూ, సలించే; 5. చెదరు: చూ, వెల్లివిరియు. 1

బెగ్గిలుట. వై. వి: చూ, బెగడు. 1.

బెగ్గిల్లు. వై. అ. క్రి.=: చూ, రూ-బెగ్గిలు. (చలించేటకు.— అచ్చ. బాల, కాం. 98.)

బెగ్గురము. వై. వి.=పుష్కర. సాం. తి. 11: చూ, సారసము. 2.

బెగ్గురు. వై.వి.=—పై.— [కాలుది.(పుంజే.)

బెగ్గోడి. వా. వి. ఒకానొకకోడి: చూ, సెలు

బెజ్జీము. దే. వి. తూఁటు: చూ, రంధ్రము. 1.

బెట్ట. దే. విశే. తీక్ష్ణము: చూ, వేండ్రము.

బెట్టించు. దే. స. క్రి. (నిర్బంధమునుండి) మరలించు.

బెట్టిదము. దే. వి.(బెట్టు + ఇదము.) 1. ఉద్ధతి: చూ, హంకారము; 2. క్రౌర్యము: ప్రామిడి; వై.విశే. 3. కఠినము: చూ, బెడిదము.5; 4.=భీతిదమ్. ఘోరము: చూ, బెగడు. 1; 5: చూ, బెట్ట; 6. క్రూరము. భో. 6, ఆ. 357: చూ, రౌరవము. 2; 7. ధృష్టము: చూ, స్థైర్యము. 1; 8: చూ, బిఱ్ఱు. 4; బ. 9 నిష్ఠురోక్తి: చూ, శబ్దము. 2.

బెట్టిదుఁడు. దే. విశే. (బెట్టు + ఇదుఁడు) 1. పొగరుఁబోతు: చూ, హేరంబుఁడు. 2; 2. క్రూరుఁడు: చూ, వ్యాఘుఁడు. 2; 3. కఠినుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

బెట్టిదురాలు. దే. విశే. (బెట్టిద+ఆలు) బెట్టిదముగల ఆఁడుది: చూ, స్త్రీ.

బెట్టు. దే. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. గౌరవము: చూ, సన్మానము; 3. గర్వము. ఉ, రా. 2, ఆ. 309: చూ, హంకారము; విశే. 4: చూ, బెట్టిదుఁడు. 1; క్రి విశే. 5. అత్యంతము: చూ, మతిమతే; 6. గట్టిగా; 7. దృఢముగా. హరి. పూ. 8, ఆ. 46.

బెట్టుసరి. వా. విశే. రూ-బెట్టుసరి. 1. ఘోషణ: చూ, శబ్దము. 2; 2: చూ, తెగనీలుగుట. 1; 3: చూ, తెగనీలుగుట. 2;4: చూ, బెట్టు. 1; 5. చెప్పినవిషయము సరిగా గమనింపకుండుట; 5. బింకము,తలబిరుసుతనము.

బెట్రుసరి. వా. విశే.—పై.—

బెడఁకు. దే. వి. (రూ-బెణఁకు-బెళుఁకు.) 1: చూ, తలఁగుడు; 2. చలనము: చూ, లోలము; 3. కులుకు: చూ, విలాసము. 2; అ. క్రి. (రూ-బెణఁకు-బెళుఁకు.) 4. తొలఁగు. వసు. 4, ఆ. 50: చూ, విరియు. 3; 5: చూ, సలించు. కళా. 4, ఆ. 105; వా.6. కీలుతప్పు; 7.నరముతప్పినొప్పిరొత్తు.

బెడఁగారు. దే. అ క్రి: చూ, రమ్యమగు. స్వా. 3, ఆ. 71.

బెడఁగు. దే. వి. 1: చూ, విలాసము. 2. కళా. 3, ఆ. 33; 2: చూ, సౌందర్యము; విశే. 3. అధికము. వసు. 5, ఆ. 5: చూ, హేరాళము; 4: చూ, హృద్యము; అ. క్రి. 5: చూ, బెడఁగారు.

బెడఁద. దే. వి. 1. బాధ: చూ, శోకము; 2. చూ, విపత్తు. హరిశ్చ.3, ఆ.21; 3. అశుభము: చూ, హాని. 2; వా. 4: చూ, భారము. 1; 5. గందరగోళము: చూ, రద్దు. 2.

బెడక. దే. వి. 1. ధాన్యముపోసినగోనె, బస్తా: చూ, సంచి; 2. ఉత్తగోనె: చూ, సంచి.

బెడద. దే. వి: చూ, భక్ష్యము.

బెడిగ. వా. వి. రూ-బేడిగ: చూ, సిస్తు. 1.

బెడిదము. వై. వి. రూ- బేడిదము =భీతిద. 1. భయంకరత్వము: చూ, . సాధ్వసము; 2. కఠినత్వము: చూ, బెడిదము. 5; విశే. 3.భయంకరము: చూ, సాధ్వసము;4. అధికము. పగ. 3, ఆ. 46: చూ, హేరాళము; 5. గట్టిది: విశే.—రూ-బేడిదము, కటికి, కరకసా, క్రిక్కస, గట్టి, గొట్టు, నిగ్గడి, బెట్టిదము, మొదుక, మొప్పియ-మొప్పె; వి.—కర్కశము, కడిఁది, కఱకుఁదనము, గొడ్డ, పెలుచు, బిరుసు-బిఱుసు, బెడిదము; వి, విశే.—కఱకు, గడుసు, దురుసు; వి, ద్రి —పెల్చ-పెలుచేన-పెల్చన; (సం) — విశే.—అచ్ఛిద్రము, అయోమయము. ఉపోఢము, కంఖటము, కఠరము, కఠలము, కఠినము, కఠోరము, కఠోలము, కర్కరము,

కర్కశము, కీటకము, క్రూరము, గాటము, జఠరము, జరఠము, వ, దృఢము, వ, నిర్వ్యూహము, నివాతము, నిషధము, నిష్ఠురము, నిస్సంధి, పరుషము, మూర్తము, మూర్తిమత్తు, వృత్తము; వి.—కంకణము, కార్కశ్యము, గజిగజి, మూర్తి. (మిగతవానికి "చూ, వృత్తము.6_10."); 6. పరుషోక్తి: చూ, శబ్దము. 2.

బెడిదుఁడు. వై. వి. 1: చూ, వెఱపరి. 1; 2.కఠినుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. క్రూరుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

బెడిదురాలు. ద్వ. విణ. (బెడిదము+ఆలు): చూ, బెట్టిదురాలు.

బెడియు. దే. అ. క్రి. 1. బెసుకు, తప్పు: చూ, మిడివోవు; 2. బెసుకు: చూ, వైకల్యముగు.

బెడిసికొట్టుట. వా. వి. 1. ఉగ్రదేవతలను క్రమవిరుద్ధముగా ఆరాధించినందున కలిగెడి హాని; 2. దేవతాదులు ఎదురుతిరుగుట.

బెడ్డ. వా. వి. రూ—బెడ్డు. మంటిగడ్డ: చూ, భూమి. 1.

బెడ్డు. వా. వి.—పై.—

బెణఁకు. దే. వి, అ. క్రి: చూ, రూ—బెడఁకు.

బెళుఁకు. వా. వి, అ. క్రి.—పై.—

బెత్త. వై. వి: చూ, బెత్తిలి.

బెత్తము. వై. వి.=వేత్ర: చూ, పేము.

బెత్తిక. వై. వి. లోష్టము, ఎండిలేచినమట్టిపెళ్ల: చూ, భూమి. 1.

బెత్తిలి వై. వి.=భిత్తి. తర్జని మొదలైన నాలుగువేళ్ల అడ్డకొలత. ఉ, రా. 3, ఆ. 123: చూ, హస్తము.

బెత్తు. వై. వి. 1: చూ, బెత్తిక; 2.=వేత్ర: చూ, బెత్తము; దే. వి. 3.చూ. సన్మానము.

బెత్తెడు. వా. వి: చూ, బెత్తిలి.

బెదరించు. వా. స. క్రి: చూ, వెఱపించు.

బెదరింపు. దే. వి. బెదరించుట: చూ, సంకోచము. 3.

బెదరు. దే. వి. 1: చూ, బెగడు. 1; అ. క్రి. 2: చూ, బెగడు. 2.

బెదరుచూపుట. అం: చూ, భేదోపాయములు.

బెదరుపడు. ద్వ. అ. క్రి: చూ, బెదరు. 2.

బెదరుపోతు. దే. విణ: చూ, వెఱపరి. 1—2.

బెబ్బులి. ద్వ. వి. (పెద్ద+పులి) పెద్దపులి: చూ, శార్దూలము.

బెబ్బులిఁగు. వా. వి. వడ్లంగిపిట్ట: చూ, శతపత్రము. 4.

బెబ్బె. వా.అవ్య. లేదు. "నీకుబెబ్బె-నీఅబ్బకుబెబ్బె.": చూ, శూన్యము. 1.

బెరడు. వై. వి.=బర్బర. 1: రూ—బరడు, అంటు, కడవసము-కడాసము_కళవసము-కళాసము, చేట్టు, చెక్క, తాఁట, తిత్తి, తొంట, తొక్క, తొక్కు, తొడప, తొడవసము, తొలక-తొలుక, తోడు, తోడుపట్టు, తోలు, తోలుక, నార, పట్టు, పీతోలు, పైపొర, పొప్పర; (సం).—అజినము_అజీనము, అసృగ్ధర, అసృగ్వర, ఉక, ఐ, ఐక్యము, కటుచాతుర్జాతకము, కృత్తి, ఖల్లము, ఖల్లి, ఖేటము, చర్మము, చోచకము, చోచము, చోలకము, ఛల్లి, జామ, తనువు, త్వక్కు, త్వచము, పట్టము, శకలము. (మిగతవానికి "చూ, శకలము. 1—2"); తద్వి.—౧. ఎండిన అరఁటిపట్టకు.—చోదుము; ౨.ఒలిచినసుతిపోయుటచేర్పడుచినతోలునకు.—తిత్తి. (సం).—శృతి, సుతి; ౩. చర్మఖండమునకు.—అట్ట; ౪.చర్మములసమూహమునకు. (సం).—చార్మణము; ౫. డేగలతోలుగంతకు.—తోపారము— తోపారము; ౬. దాత్రిక్షత్వక్కునకు.—కారపుఁజెక్క; ౭.పచ్చిచర్మమునకు.—కరుసు; ౮. పట్టెడవలెకోసిన తోలునకు.—పట్టెడ; ౯: పులితోలు.(సం).—ద్వీపము; ౧౦:పారాటు,పారాటుచెక్క:(సం)—

త్వక్కు; ౧౧: పక్కితోలు, బరితోలు; ౧౨. మృగచర్మమునకు.—అట్ట, తిత్తి, తోలు; ౧౩. లవంగపుపట్టకు. (చూ, వరాంగకము.1.); ౧౪. వింటినారిదెబ్బ కాపాడెడు ఉడుము తోలునకు. (సం.)—గోధ; ౧౫. సన్నగాఁగోసిన తోలునకు.-వాలు (మిగతవానికి "చూ, శకలము. 1—2."); 2: చూ, రూ-బరడు. 1; 3: చూ, రూ-బరడు. 3.

బెరయు. దే. అ. క్రి. 1: చూ, వ్యాపించే హరి. పు. 6, ఆ. 95; 2: చూ, సంఘటించే. భాగ. 2, ఆ. 250; 3. చేరు, ఒల్లు భార. స్త్రీ. 1, ఆ 73: చూ, సిద్ధించే; స. క్రి. 3. పొందు. కళా. 3, ఆ. 105. చూ, సక్తమగు.

బెరసు. వై. విణ. 1.=పరుష. కూ్రరము. నీలా. 1, ఆ. 72: చూ, గౌరవము. 2; 2. ముతుక. నీలా. 3, ఆ 49: చూ, స్థూలము. 4.

బెరికి. దే. వి. కొఱంత: చూ, సొడ్డు. 1.

బెరుకు. దే. వి. 1. భేదము: చూ, వేఱుపాటు. 1; 2. ప్రయోజనము. చూ, వ్యాపారము.1.

బెఱిక. దే. వి: చూ, బెడక. 1.

బెలంచి. దే. వి: చూ, పక్షి (అప్ర.)

బెలము. వై. వి.1.=బిల: చూ, రంధ్రము. 1; వా. 2. ఒకానొక ఎరువు. "పేడబెలముపోసిన పొలముపండును.": చూ, శుష్కగోమయము (గోదావరీమండలమున వాడుక).

బెల్లరయు. దే అ. క్రి: చూ, వ్యాపించే.

బెల్లము. దే. వి. 1. గుడము: చూ, శర్కర. 1; వా. 2 మగగుఱి: చూ, శిశ్నము (పిల్లల ముద్దునందు పయోగింతురు.)

బెల్లి. దే. విణ. 1: చూ, వంచకము. కళా. 3, ఆ. 34; 2: చూ, వంచకుఁడు; 3: చూ, జెజ్జెరకత్తియ. [అ.క్రి. 2: చూ, బుజ్జగించే

బెల్లించే. దే. స. క్రి. 1: చూ, వచించే; వా.

బెల్లించేకొను.—పై.—

బెల్లింపు. దే. వి. 1: చూ, వంచనము; 2. ఇచ్ఛకము: చూ, బుజ్జగము. 1; విణ. 3: చూ, బుజ్జగము. 2.

బెల్లింపుమాట. వా. వి. 1. ఇష్టోక్తి: చూ, శబ్దము. 2; 2: చూ, బెల్లింపు. 2.

బెసుకు. దే అ. క్రి: చూ, బెదిరియు. 1—2.

బెస్త. దే. ని. బోయ: చూ, మోపరి.

బెస్తవాఁడు. దే. వి.—పై.—

బెహారము. వై. వి.=వ్యవహార. (రూ-బేహారము-బేహారము-బేరము-బేవరము): చూ, వర్తకము

బెహారి. వై. వి.=వ్యవహార. రూ-బేహరి-బేహారి. కళా. 6, ఆ. 97: చూ, సెట్టి. 2.

బెళఁకు. దే. వి. 1. అధికప్రభ: చూ, వెలుతురు. 1; 2: చూ, విలాసము. 2; 3: చూ, లోలము. అని. 5, ఆ. 29; వా. 4. ఒకానొకడేగ. చూ, శ్యేనము; అ. క్రి. 5. రూ-బెదఁకు: చూ, సలించే; 6. ఒరయు. పాండు. 4, ఆ. 3: చూ, రుద్దు; వా. 7. తళతళమని ప్రకాశించే. రూ—బెళుఁకు: చూ, హవణిల్లు.

బెళఁగు. దే. వి: చూ, రూ-బెడఁగు.

బెళగువ్వ. దే. వి. (బెడన + గువ్వ) (ప్వా. 4, ఆ 58); కంపపులుఁగు—గంపపులుఁగు, గబ్బుగబ్బులుఁగు, డబ్బు, బెళవ. (సం).— అలజము, కుక్కుటకము, కుక్కుభము, కులాలము, జీవంజీవము, భాసంతము, లజ్జాభాసము; తద్వి.— జలకుక్కుభమునకు.—(సం).— గోభండీరము, జలకుక్కుభము. (చూ, శకుంతి.)

బెళవ. దే. వి.—పై —

బెళుకు. దే. వి, అ. క్రి: చూ, బెళకు. 1-2-3-4-5-6-7. (అధికప్రభకు.—కళా. 1, ఆ. 135; తళతళమని ప్రకాశించుటకు.—యు. 5, ఆ. 65.)

# బే

బే. వై. వి: చూ, రూ-అంబే. భో. 6, ఆ. 44.
బేటు. దే. వి. 1: చూ, జెత్తిక; (కొండ లో నగు వాలియందలి చీలిక. (పేటు అని వాడుచేన్నారు.)
బేగడ. దే. వి. కాకిబంగారు:చూ, శుభ్రము.1.
బేగరి. వా. వి. గుఱ్ఱపువాఁడు: చూ, సాది. 1. (హయము.)
బేగి. వా. క్రి. విణ. వేగముగా. "బేగిరమ్మ."
బేగీరావులు. వా. వి. బ. వేగముగావచ్చేవారు.
బేజేరూరు. వా. విణ. తొందరలేనిది.
బేజోరు. వా. వి. అలయిక, శ్రమము.
బేడ. దే. వి. పరకరూపాయ,(రు 0—2—0).
బేడలు. దే. వి. బ. కాయధాన్యములపప్పు: చూ, పప్పు. 1.
బేడిక. వా. వి. భాగధేయము: చూ, పిస్తు. 1.
బేడిగ. దే. వి.—పై.—
బేడిజేము. దే. వి. టక్కు: చూ, వంచన.
బేడిదము. వై. వి.=భీతిద: చూ, రూ-బెడిదము.
బేడిమూఁక. వా. వి. అల్లరిమూఁక. [ము. 1.
బేడిస. దే. వి. శఫరిఅనుమీను: చూ, మత్స్య
బేడిసమీను. దే. వి.—పై.—
బేడీలు. వా. వి. బ.సంకెళ్లు:చూ,శృంఖలము.3.
బేడౌలు.వా.వి.వికారరూపము,దుస్తులుధరింపమి.
బేతాహతు. వా. విణ.తౌహతులేనిది. (తౌహతు=గొప్ప.)
బేతాళము. సం. వి. అ. పుం. 1. పిశాచము: చూ, భూతము; 2. భూతావిష్టమృత శరీరము: చూ, శరీరము.
బేతాళుఁడు. సం. వి. అ.పుం: యమకింకరుఁడు.
బేది. దే. వి: చూ, పాచనము. 3.
బేపరవా. వా. విణ. లక్ష్యములేనిది.
బేబాచెయ్యి. వా. విణ.గొప్పసమర్థతకలవాఁడు.
బేబేబ్రాహ్మణులు. అం.కన్యాకుబ్జులలోనొకరు. (సామవేదులు కొందఱు యజుర్వేదులొక కొందఱు): చూ, బ్రాహ్మణులు.
బేమరమ్మతు. వా. విణ. మరమ్మతులేనిది.
బేరకత్తె. వై. విణ. (బేరము + కత్తె) బేరమాడునది: చూ, స్త్రీ.
బేరకాఁడు. ద్వ.విణ: బేరమాడువాఁడు, అమాంతగాఁడు, చిల్లరబేరగాఁడు.
బేరజేఁకు. దే. వి. 1. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 3. కుత్సితపునడక; 4.కుత్సితురాలు: చూ, స్త్రీ; బ. 5. పరుషోక్తి: చూ, శబ్దము. 2.
బేరమాడువాఁడు. ద్వ. విణ: చూ, బేరకాఁడు.
బేరము. సం. వి. అ. న. 1. ప్రతిమ: చూ, హరిణి. 3; వై. వి. (1)=వ్యవహార: చూ, బెహారము. పాండు. 1, ఆ. 111; (2) వెలకు వస్తువునిచ్చికొలఁది నడుగుట.
బేరి. వై. వి. 1.=వ్యవహార. (బేరము + ఇ.) 1: చూ, వైశ్యుఁడు; 2.=భేరీ. దుందుభి అచ్చ. యు, కాం. 205: చూ, వీణె.
బేరీజో. వా. వి. 1. రాబడిమొత్తము; 2. లెక్క వివరము.
బేరుండము. వై. వి.=భేరుండ.గజములఁదన్ను కొనిపోవు ఒకానొకపక్షి: చూ, శకుంతి (పక్షి.)
బేల. వై. విణ.=భేల. 1. మూఢురాలు, ముగ్ధ: చూ, స్త్రీ; 2: మూఢుఁడు: చూ,స్తబ్ధుఁడు.
బేలరి. దే. విణ. (బేలు + అరి): చూ, వంచకుఁడు. భాగ. 3, స్కం. 381.
బేలాయఖు. వా. విణ. తగనిది, పనికిరానిది.
బేలు. దే. వి. 1: చూ, వంచన; వా. 2. జామీను; 2 ఇరువదిరీములకట్ట: చూ, పటపత్రము.
బేలుపడు. ద్వ. అ. క్రి. రూ-బేల్పడు. 1:చూ, మోసపోవు; ప్రే. 2. బేలుపఱచు.

బేలుపోవు. దే.అ. క్రి. 1:చూ, బేలుపడు; ప్రే. 2. బేలుపుచ్చే. [వంచించే.

బేలువెట్టు. దే. స. క్రి. మోసపుచ్చే: చూ,

బేవరము. వై. వి.=వ్యవహార: చూ, బెహారము.

బేవారసు. వా. విణ. సాధుఁడు లేనిది, హక్కుదారుఁడు లేనిది.

బేషు. వా. వి. (రూ-బేసు-భేషు) మంచిది.

బేసము. వై. వి.=పేశ. 1: చూ, పేసెము. భాగ. 8, స్కం. 450; 2.=వేష. కోలము: చూ, వేసము.

బేసరి. దే. వి. 1. ఒకరకముముక్కర: చూ, భూషణము. 2; 2. అడ్డబాస: చూ, భూషణము. 2; 3. లలంతికావిశేషము: చూ, భూషణము. 2.

బేసి. వై. వి.=విషమ (దేశ్యమని శ. ర.) సమముకానిది: చూ, విషమము. (1-3-5 మొ)

బేసికంటి. దే. వి. (బేసి+కన్ను) విరూపాక్షుడు, ముక్కంటి. య. 1, ఆ. 85: చూ, శివుఁడు.

బేసికంటిమామ. ద్వ. వి: చూ, పర్వతము.

బేసికంటివేల్పు. దే. వి: చూ, బేసికంటి.

బేసికైదువుజోదు. ద్వ. వి. అసమశరుఁడు: చూ, మన్మథుఁడు.

బేస్తవారము. వా. వి: చూ, బృహస్పతివారము.

బేస్తు. వా. వి. పేక, జూదములోనగువానియందలి కొద్దిగెలుపు. "బేస్తుకన్న తగ్గిన కుదేలు, "బేస్తుకన్న హెచ్చిన ఆట" (వాడుక)

బేహరము. వై. వి.=వ్యవహార: చూ, రూ-బెహారము. [బెహారి; 2: చూ, వైశ్యుఁడు.

బేహరి. వై. వి.=వ్యవహార. 1: చూ, రూ-

బేహారము. వై. వి.=వ్యవహార: చూ, రూ-బెహారము. [చూ, రూ-బేహరి.

బేహారి. వై. వి.=వ్యవహార. (బేహారము + ఇ):

బేహరికుఁడు. వై. వి.=వ్యావహారిక. వ్యాపారము తెలిసినవాఁడు.

## బై

బైండు. వా. వి. పుస్తకమునకు అట్టకట్టుట.

బైకలు. వా. వి. బ: చూ, రూ-బయ్యంకలు.

బైజె. దే. వి: చూ, రూ-బయిజె.

బైడాలము. దే. వి: చూ, రూ-బయిడాలము.

బైరవాసము. వై. వి.=బహిర్వాస: చూ, రూ-బయిరవాసము. (బైరువాసముఅనికొండఱు)

బైరవుఁడు. వై. వి.=భైరవ: చూ, భైరవుఁడు.

బైరాగి. వై. వి.=విరాగి: చూ, రూ-బయిరాగి. బ్ర. 2, ఆ. 175.

బైరి. దే. వి: చూ, రూ-బయిరి.

బైలగు. ద్వ. అ. క్రి: చూ, రూ-బయిలగు. ఉ, రా. 2, ఆ. 137.

బైలు. వై. వి.=బహి: చూ, రూ-బయలు-బయిలు.

బైసణ. దే. వి: చూ, రూ-బయిసణ.

బైసి. వై. వి.=భవిష్య. 1. నియతి: చూ, సత్యము. 1; 2. గౌరవము, మర్యాద: చూ, సన్మానము; 3. భాగ్యము. పంచ. నా. 1, ఆ. 183: చూ, సంపద; 4. కీర్తి: చూ, సమాఖ్య. 1.

బైసికిలు. వా. వి: చూ, రూ-బయిసికిలు.

బైసుక. దే. వి: చూ, రూ-బయిసుక. రుక్మాం. 5, ఆ; ఉ, హరి. 3, ఆ. 124.

## బొ

బొంకణము. వై. వి.=బోక్కాణ: చూ, రూ-బొక్కణము.

బొంకప్ప. దే. వి. ఒకచేఁప: చూ, మత్స్యము. 1.

బొంకరి. దే. విణ. (బొంకు+అరి): చూ, బొంకులాఁడు.

బొంకి. దే. వి: చూ, రూ-బోఁకి.

బొంకించే. దే. స క్రి. 1. మోసపుచ్చే: చూ, వంచించే; ప్రే. 2. బొంకఁజేయు.

బొంకు. దే. వి. 1. కల్లమాట. హరి. పూ. 5, ఆ. 234: చూ, శబ్దము. 2; విశే. 2. కల్ల: చూ, వితథము; స. క్రి. 3. అన్నృతమాడు: డబ్బు, బిజోగు, బొల్లు. [చూ, స్త్రీ.

బొంకులాడి. దే. విశే. అసత్యములాడునది:

బొంకులాడు. దే. విశే: అన్నైకాడు, కల్లరి-కల్లరీడు, జల్లికాడు, టక్కరి, బొంకరి. (సం).— అన్యాయవాది.

బొంగ. వా. వి. 1. జలప్రసరణ విశేషము. "చేనుగట్టంతయు బొంగలే"; 2. చిన్న మూతిగలకుండ: చూ, భాండము. 3.

బొంగరము. నై. వి.=భ్రమరక. త్రాడుచుట్టి యాడెడువస్తువు: రూ-బంగరము-బొంగురము—బొమ్మరము. (సం).—గిరికము, భ్రమరకము. [ధత్తూము.

బొంగరాలు. వా. వి. బ. (పొంగరాలు): చూ,

బొంగు. దే. వి. ఎండిన లావుబోలువెదురు: చూ, వెదురు.

బొంగుగొంతుకవాడు. వా. వి. (సం).— అస్వరుడు, అసౌమ్యస్వరుడు.

బొంగురము. నై. వి.=భ్రమరక: చూ, రూ-బొంగరము.

బొంగువెదురు. ద్వ. వి. 1: చూ, బొంగు; 2. గాలిసోకుచు మ్రోగెడు బొంగువెదురు: చూ, బొంగు.

బొంచ. నై. వి =బంధ. (దేశ్యమని శ. ర.): చూ, బోను. 1.

బొండకొయ్య. వా. వి.— పై —

బొండమాను వా. వి.— పై.—

బొండము. దే. వి. పెచ్చుతోఁగూడిన టెంకాయ, కొబ్బరిబొండము: (రూ-బొండలము— బొండాము—బొండ్లము-బొండ్లాము — బొండ్లెము): చూ, స్కంధ ఫలము.

బొండలము. దే. వి.— పై.—

బొండాము. దే. వి: చూ, బొండము.

బొండిగ. దే. వి. తొడిమ: చూ, వృంతము. 1.

బొందు. వా. వి. 1. కంఠము: చూ, మెడ; దే. విశే. 2. పరిమండలము, గుండ్రమైనది: "బొందుగంటలు" : చూ. వర్తులము.

బొందుగ. దే. వి. కంఠనాళము. అచ్చ. యు. కాం. 136: రూ—బొందువ. (సం).— కృకము.

బొందుమల్లె. ద్వ. వి. గుండుమల్లె*: చూ, మల్లె.

బొందువ. దే. వి: చూ, రూ-బొందుగ.

బొండెము. దే. వి: చూ, తడుకు. 2.

బొండ్లము. దే. వి: చూ, రూ-బొండము.

బొండ్లాము. దే. వి.— పై.—

బొండ్లెము. దే. వి — పై.—

బొంత. నై. వి. 1.=కంథా: చూ, వస్త్రము; దే. విశే. 2. పెద్ద: చూ, సుర. (3)

బొంతకత్తియ. వా. వి. పట్టని: చూ, శంభళి.

బొంతకాకి. ద్వ. వి. మాలకాకి: చూ, వాయసము. [స్నుహి.

బొంతజెముడు. ద్వ. వి. బొమ్మజెముడు*: చూ,

బొంతరఁటి. దే. వి. పెద్దకాయల అరఁటి, మహేంద్రి*: చూ, రంభ. 2.

బొంతఱాయి. దే. వి: చూ, తురకఱాయి.

బొంతు. దే. వి. 1.చోడి జొన్న గంటెలోనగువాని గింజెలయడుగున నుండెడి కుదురువంటి పొట్టు; వా. 2: చూ, బొందు. 4.

బొంద. దే వి. 1: చూ, రంధ్రము. 1; 2. తాడులోనగువాని-చిన్న చెట్టు; వా. 3.తల నటికిన అరఁటిమ్రాను: బొందియ-బొందె. (దీనిదొప్పలువిస్తర్లకుపయోగించేను); విశే. 4: చూ, లంద.

బొందకోల. దే. వి. 1. సానకత్తి: చూ, రిష్టి. 2; (ఇదెమల్లయుద్ధ సాధనాయుధము).

బొంతడము. ద్వ. వి. (బొంత + దడము): రూ— బొందళము, కవచము: చూ, వారవాణము.

బొందడీఁడు. ద్వ. వి: చూ, వర్మితుఁడు.

బొందపక్కి. దే. వి: చూ, మత్స్యము. 1.

బొందపువ్వు. ద్వ. వి. తొటిమోవ్రను పట్టియుండెడు నూఁగుపూవు: చూ, సుమము.

బొందళము. ద్వ. వి. (బొంత + దలము): చూ, రూ—బొందడము. ఉ, రా. 4, ఆ. 222.

బొంది. దే. వి. 1. మేను: చూ, శరీరము; 2. ఎముకలగూఁడు: చూ, శల్యము. 1.

బొందియ. వా. వి. రూ-బొందె. 1: చూ, బొంద. 3; 2. అగఁటిఊఁచే: ఊఁచే, దూఁట. [2. బొందిలీకులస్థుఁడు.

బొందిలి. దే. వి. 1. ఒకానొకజాతి; వా.

బొందివేఁట. వా. వి. కాఁజోలు మొదలగు గూళ్ల లోనుంచెడి పక్షులతో నాడెడువేఁట.

బొందు. దే. వి. 1. చేరు. "పెండ్లి సౌధానపు బొందు.": చూ, సూత్రము. 1; 2. చొక్కాయ ముడివేసెడు సన్నదారా; 3. పుష్పసరము కళా. 4. ఆ. 82: చూ, భూషణము 2; 4. వెన్నుదీయుటకు యోగ్యముగాని వరిలోనగునది: బొందు.

బొందుపోవు. దే. అ. క్రి. 1. వరిలోనగునది వెన్నుదీయ యోగ్యముగాకపోవు; వా. 2. సూత్రము తెగు.

బొందులోపుస్తెబొంగవంటిమగఁడు. లో. పుస్తె మాత్రము కట్టి నిరుద్యోగియై భార్యను ఆదరించేని భర్త.

బొందె. వా. వి: చూ, రూ—బొందియ.

బొంపిరి. వా. వి. 1: చూ, హెచ్చు. 2; విశే. 2: చూ, సంపూర్ణము.

బొంపిరిపోవు. వా. అ.క్రి: చూ, బలకాయించే.

బొంబాయి. వా. వి. 1. ఒకానొకరాజధాని; 2. నీరువెలువరించేగొట్టము, కుళాయి-కుళ్ళాయి. (పైప్.)

బొంగయి. వా. వి: చూ, రూ—బొయ్యి.

బొక్క. వై. వి.=భూకమ్. 1. బిలము: చూ, రంధ్రము. 1; 2. కన్నము: చూ, రంధ్రము. 1; 3. గొయ్యి: చూ, రంధ్రము. 1; 4. శవమును పూడ్చెడుగొయ్యి; దే. 5. నోరునిండిన పాడియగు తినుబండము. "వాఁడుఅడుకులు రెండు బొక్కలు బొక్కినాఁడు" (శ. ర.): బొక్కు.

బొక్కణము. వై. వి.=బోక్కాణ. విబూదిసంచి: చూ, రూ-బొంకణము.

బొక్కనియ. వై. వి.=బోక్కాణ. రూ-బొక్కెన. గుఱ్ఱమునకు ఉలవలు పెట్టెడు బొక్కెన: (సం).—బోక్కరము—బోక్కాణము. [సర్పము.

బొక్కబెరడు. ద్వ. వి. ఒకపాము: చూ,

బొక్కలాఁడు. ద్వ. వి. (బొక్కలు+ఆఁడు) 1. కన్నగాఁడు: చూ, హారకుఁడు. 1; 2. దొంగ: చూ, హారకుఁడు. 1; 3: చూ, సర్పము; వా. 4. ఎలుక: చూ, మూషికము.

బొక్కసము. దే. వి. 1: చూ, పంటసాల; 2. అర్థభారము. కాశీ. 5, ఆ. 67; అం. 3: చూ, సప్తాంగములు. (అంగము. 9.)

బొక్కి. దే. వి. 1: తొస్సి, బోసి; 2. మాంసములేనిది.

బొక్కిఅమ్మువాఁడు. వా. వి: చూ, కుబ్జుఁడు.

బొక్కిస. దే. వి. 1. బట్టలపెట్టె, కరోటకము: చూ, సందుకా; 2: చూ, రూ-బొక్కిసా.

బొక్కిసా. దే. వి. 1. చిన్నమూట; వా. 2: చూ, బొక్కెన. 4.

బొక్కు. దే. వి. 1. నిండిననోరు: చూ, బొక్క. 5; స. క్రి. 2. నోటినిండతిను; చూ, బొక్కలాడు.

బొక్కులాడు. దే. స. క్రి: చూ, బొక్కు. 2.

బొక్కెన. దే. వి. 1: చూ, నీరుపిప్పలి*; వై. వి. 2.=బోక్కాణ: చూ, బొక్కనియ; 3.=బోక్కాణ. నీళ్లెత్తిపోసెడు తోలు

సంచి: (సం)—కరకపత్రిక; 4.=బొక్కె
ణ, రూ-బొక్కెస-బొక్కిసా. నీరుచేఁదెడి
పాత్రము: చూ, పాత్రము. 6—౨౫.

బొగడ. దే. వి. 1: చూ, రూ-బుగడ; 2. మం
చేపుగోడు శిఖరము; బ. 3. చూచుకము.
కళా. 1, ఆ. 131: చూ, స్తనము; 4. గం
డపట్టెమీఁది గుబ్బ: గుబ్బ; 5. చెవుపుకట్ట
లోనగువానియందు నీళ్లుమాటివచ్చెడు బొం
గ: చూ, బొంగ. [పెడు కాయ.

బొగడము. వా. వి. సొగటాల పాళిగదులు నడ

బొగడసరులు. వా. వి. బ: చూ, ధాన్యము.

బొగిణి. వా. వి: చూ, దబరా.

బొగ్గరము. వా. వి. ఉక్కుతోఁగూడినవేఁడిమి:
చూ, వేండ్రము. (ఉత్తరసర్కారులలో
వాఁడుక.)

బొగ్గు. దే. వి:నల్ల, మసి, నిప్పు.(సం).—అంగా
రము.అంగారము, అగ్నిచిత్తు, అజ్ఝల, ఇం
గాలము, ఉల్క, కాలిక-కాళిక-కాలిక
ము, కాళి, కోకిలము. (చూ, వహ్ని. 1.)

బొగ్గుగఱమేట. జా. (పూరిగఱమేటవంటిది)
నీచదశకు వచ్చుట. "వారు కట్టకడకు సిగ్గుఁ
బడి బొగ్గు గఱవకమానరు." (ధర్మజరాజ
న్యాయము.)

బొగ్గులకుప్ప. వా. వి. అంగార్య: చూ,వహ్ని.1.

బొచ్చె. దే. వి. 1. కుండలోనగువానిపెంకు.
చూ,పెంకు. 3; 2. తలపుర్రె:చూ, పించె;
3. ఒకచేఁప: చూ, మత్స్యము. 1.

బొచ్చె. వా. వి. కేశము: చూ, వెండ్రుక.

బొచ్చెమేకము. ద్వ. వి: చూ, భల్లము. 2.

బొజంగు. వై. వి.=భుజంగ. అచ్చ. ఆర, కాం.
1: చూ, విటుఁడు.

బొజ్జె. దే. వి: చూ, పొట్ట. 1.

బొజ్జెదేవర. వా. వి: చూ, వినాయకుఁడు. 1.

బొజ్జెవాఁడు. దే. విణ: చూ, లంద.

బొటనవ్రేలికొన. అం: చూ, కళాస్థానములు.

బొటనవ్రేలు. దే. వి: చూ, పెద్దవ్రేలు. (రూ-
బొట్టనవ్రేలు-బొటవ్రేలు-బొట్టవ్రేలు-పొట
వ్రేలు-పొట్టవ్రేలు.)

బొటనవ్రేలు. దే. వి.—పై.—

బొటవ్రేలు. దే. వి.—పై.— [యము.

బొటిమ. దే. వి. మొటిమ: చూ, స్థూలోచ్ఛ

బొట్ట.దే.వి.వెదురుబద్దలగాదె: చూ, పంటసాల.

బొట్టడి. దే. వి. దొర్లించెడునల్లఱాయి: చూ,
రాయి.

బొట్టనగోలలు. దే. వి. బ: చూ, బాలక్రీడ.

బొట్టనవ్రేలు. దే. వి. 1: చూ, రూ-బొటన
వ్రేలు; అం. 2: చూ, కళలుండుస్థలములు.

బొట్టము. దే. వి. గోఁచి: చూ, లంగోటి.

బొట్టవ్రేలు. దే. వి: చూ, రూ-బొటనవ్రేలు.

బొట్టి. వా. వి. బ్రాహ్మణ శ్రేష్ఠవాచకము:
చూ, స్వస్తిముఖుఁడు. 1.

బొట్టియ. వై. వి. 1.=పుత్రిక. రూ-బొట్టె.
కొడుకు. అచ్చ. యు, కాం. 70: చూ,
సూనుఁడు. 1; 2.=పుత్రిక. రూ-బొట్టె.
కూఁతురు. అచ్చ. యు, కాం. 486: చూ,
సూన. 1; వా.3. బాలకుఁడు: చూ, శిశువు;
దే. వి. 4. బాణములోనగువాని చివర
నేర్పఱచెడు తామరమొగ్గవంటి ములికి:
బొట్టె, బొట్టెకోల. [బొట్టియ. 1.

బొట్టియఁడు. వై. వి.=పుత్రిక: చూ, రూ-

బొట్టియకోల. వా. వి. దుపుడక్కవాఁడు కథ
నము చెప్పునపుడు చేతితోఁబట్టుకొను చిన్న
సన్నపుకఱ్ఱ.

బొట్టు. వై.వి.1.=పుండ్రమ్.పుండ్రము.తద్వి.—
౧. మేక-బొట్టునకు.—మేక,మేక-బొట్టు,
బొట్టు. (సం).— అపాంగము, కలాప
కము, కశేరువు, చిత్రకము, చిత్రపత్రి
ము, చిత్రము, తమాలపత్రము, తమా

-బము, తిలకము, నాభి, పుండ్రము, బిందు
-వు, విశేషకము; ౨: (సం).—అంగులితోర
ణము; ౩: అడ్డబొట్టు; ౪: కావలిబొట్టు,
కావిరిబొట్టు, కావు; ౫: చేఁదు. (సం).—
జూషము; ౬: చౌరిక - చౌటిక, పత్తిరిబొట్టు,
౭: చేరుచుక్క - చేర్చుక్క, చేలుచుక్క, చు
క్క-చేలు, పాపటచేలు, పాపటబొట్టు.
(సం).- పత్త్రపాశ్య, లలాటిక; ౮: తిరు
చూర్ణము, తిరుమణి, తిరు
మన్ను; ౯: తిరునామము, పంగనామము;
౧౦: నిలువుబొట్టు, పుదియబొట్టు. (సం).-
ఊర్ధ్వపుండ్రము; ౧౧: (సం).—పటలము,
పట్టెవర్ధనము; ౧౨. నీటిబొట్టునకు.—
(చూ, "బొట్టు. 6"); (మిగతవానికి "చూ,
విశేషకము. 1."); 2: చూ, తాళిబొట్టు.
1; 3: చూ, తాళిబొట్టు. 2; 4. అనుస్వా
రము: చూ, సున్న 1; 5: చూ, బుజే.
1; 6: నీటిబొట్టు, చుక్క. (బ) తొంగిల్లు.
(సం).—కణము. జలబిందువు, ద్రప్సము;
7 =భట్ట. విప్రనామానుబంధము, భట్టు:
చూ, స్వస్తిముఖుఁడు; వా. 8. ఒకకాని
(రు 0-0-3.) (రాయలసీమలోవాడుక);
9. నేయి నూనెలోనగు వాని వడ్డన
యందుపయోగించెడిమాట. "నేతిబొట్టు,
నూనెబొట్టు." మొ; 10. (పాయింటు).
బిందువు; 11. మధ్యము. "ఇదిపీఁడుతాగ్రిగిన
బొట్టుమహిమయే": చూ, సుర. 2;
12: పచ్చబొట్టు (అంటిపీడనిది.)

బొట్టుగు. వై. వి. రూ- బొట్టువు*: చూ, నువ్వు.
(నువ్వులు.)

బొట్టుదారము. ద్వి. వి. బొట్టునగ్రుచ్చెడు మం
గళసూత్రము: చూ, భూషణము. 2.

బొట్టుపెట్టె. వా. వి. ఆఁడువారు కుంకుమాదుల
నుంచుకొనెడు చిన్నపెట్టె: చూ, సందుకా.

బొట్టువు. వై. వి: చూ, రూ-బొట్టుగు*.

బొట్టె: చూ, రూ- బొట్టియ.

241

బొట్టెఁడు. వై. వి.=పుత్త్రి. బాలుఁడు. అచ్చ.
బాల, కాం. 201: చూ, శిశువు.

బొట్టెకోల. దే. వి: చూ, బొట్టియ. 4. కళా.
7, ఆ. 129.

బొడబొడ. దే. వి. 1. కాఱుటయందగు ధ్వన్య
నుకరణము: చూ, హూహూ; 2. మ్రో
యుటయందగు ధ్వన్యనుకరణము: చూ,
హూహూ.

బోడాబోడి. వా. విణ. వెల్లడియైనట్టి. "బోడా
బోడిమాటలు.": చూ, రూ- బొళాబొళి.

బొడిగ. వై. వి.=పృథుక: చూ, బొట్టెఁడు.

బొడిప. దే. వి: చూ, బుడిపి. 1.

బొడిమ. దే. వి. పావకోళ్ళబిరడ.

బొడియ. దే. వి. రెండుసిద్దెలకు వేసెడుపెన.

బొడ్డ. దే. వి. అత్తి*: చూ, మేడి.

బొడ్డనబావి. ద్వి. వి. నడుమ పిల్లనూయిగల
కోనేఱు. ప్రభా. 1, ఆ. 65: చూ, సర
స్సు. 1. [రూ- బోడసరము.

బొడ్డసరము. దే వి పైరులో మొలచు మొక్క*:

బొడ్డు. దే వి. 1. (లక్ష్మీ. 5, ఆ. 63): పొ
క్కిలి. (సం).— ఉదానము, గుల్మము,
తుందకూపి, తుందికరము, న, నాభి.
తద్వి — ఉఱుకుడుబొడ్డు, గోఁదబొడ్డు.
(సం) — తుండి-తుంది; అం. 2: చూ,
కిళాస్థానములు. [వాయువు.

బొడ్డుగాలి. వా. వి. సమానవాయువు: చూ.

బొడ్డుజేవిక. ద్వి. వి. చెట్టు కొల్లారము నడిమి
చోవడి: చూ, సదనము. 1. [అమల.

బొడ్డుకాఁడ. దే. వి: బొడ్డుపుడక. (సం).—

బొడ్డుపుడక. దే. వి.—వై.—

బొడ్డుతాయి. వా. వి. కోటగుమ్మమునడుమ
తాయి: చూ, రాయి.

బొడ్డువాఁడు. వా. వి: గోఁడుఁడు, తుండిభుఁ
డు- తుందిభుఁడు—తుందిలుఁడు. [సిద్ధిః.

బోణిగ. దే. వి. సరకుతోనున్న చేతిసిద్దె: చూ

బొణిగలు. దే. వి బ. 1. పొట్టుపీడి బ్రిద్దలుకాని కాయధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము); 2. బొంతుపీడనిజొన్నలోనగునవి; 3: చూ, భక్ష్యము.

బొత్త. దే. వి. 1. తామ్రిది పాత్రిములబొంక: చూ, బొంద.1; వా. 2. దండుగ: చూ, సేగి. 4; 3. నిలవసొమ్ములోని తలుగు (తక్కువ.)

బొత్తాము. వా. వి: బొత్తాసు,గుండీ. (బటన్సు.) తద్వి.—పిన్నీసు.

బొత్తాసు. వా. వి.—పై.—

బొత్తి. వా. వి: చూ, పొర. 6

బొత్తిగ. పై. ద్రి. క్రి. విణ. మొదలంట: చూ, వడారము.

బొత్తు వా. వి. బాలతాళము.

బొత్సొసాంతో బ్రాహ్మణులు. అం: చూ, సాంతో బ్రాహ్మణులు.(చూ, ఉత్కళులు.)

బొద. దే. వి. మొదవ*: చూ, తృణము. 1.

బొది. దే. వి. 1. ఓడలుచేసెడుచోటు: చూ, స్థానము. 1; వా. 2: చూ, పాదు. 1; 3. బొజియ: చూ, రంధ్రిము.1.

బొద్ది. దే. వి. 1: చూ, శ్యామము. 7. *; పై. విణ. 2.=వృద్ధ. పెద్దది: చూ, సుర. (3).

బొద్దికూర. వా. వి: చూ, బొద్ది. 1. *

బొద్దీంక. దే. వి: చూ, బరిడెపురుగు.

బొద్దీంగ. వా. వి.—పై.—

బొద్దు. దే.వి. 1.గోడలోనగువానియందలిఅంచు. తద్వి.—ం. గోడబొద్దునకు.—అడంగుబొద్దు, బొద్దు, మొలతాడు; ౨. పేముబొద్దునకు.—కమ్మి, బొద్దు; 2:చూ,గడ్డిబొద్దు;బ. 3.హస్తాభరణము: చూ, భూషణము. 2.

బొద్దుకీటు. వా.వి. పునాదిగోడపైపెట్టెడుకీటు.

బొనము. దే. వి. మెఱుంగు.

బొప్పండు. దే. విణ: చూ, బేల. 2.

బొప్పటము. వా.విణ.లేకుండంగచేయుట. "నీకు బొప్పటముఅయినదా?": చూ, శూన్యము.

బొప్పాయి. వా.వి.రూ-బొబ్బాయి*: చూ, వృక్షము.(దీనిపండుతినిన స్త్రీలకుపాలుపడును. కడుపులోని బల్లలు కరుగును. మూలశంకలుతగ్గును.)

బొప్పి. దే. వి. కంతి, కదుము, గనుపు, గాడము, గ్రివ, పుంగుడు_ప్రింగుడు, బుడిపి. బుడ్పి.(సం).—గ్రింథి.

బొబ్బ. దే. వి. 1. పెద్దఅఱపు: చూ, స్వరము. 2; 2. పొక్కు: చూ, వ్రిణము; 3. సింహనాదము: చూ, స్వరము. 2; వా. 4. త్రాగెడునీరు: చూ, సలిలము. (ఉత్తగసర్కారులలో వాడుక.) [వంకము. 3.

బొబ్బము. వా. వి. రూ-బొబ్బాము: చూ,

బొబ్బమెకము. ద్వ. వి: చూ, సింహము.

బొబ్బర. పై. వి.=బర్బర. 1: చూ, బరడు. 1; 2: చూ, బెరడు; 3. అలచేందిలను సస్యము: చూ, సస్యము. 1.

బొబ్బరబ్రాహ్మణులు. అం:చూ, కర్ణాటకులు.

బొబ్బరలు. పై. వి. బ: చూ, ధాన్యము. (చూ, రాజమాపము).

బొబ్బరించు. దే. అ. క్రి. బొబ్బవేయు.

బొబ్బరింత. దే. వి. బొబ్బరింపు: చూ, స్వరము. 2.

బొబ్బరింపు. హా. వి.—పై.—

బొబ్బలగొట్టు. వా. వి: చూ, బీదవాండు.

బొబ్బలి. పై. వి.=బర్బుర. అజభక్షము, కఫాంతకము*: చూ, పిట్టదిరము.

బొబ్బాటము. దే. వి: చూ, బొబ్బరింత.

బొబ్బాము. వా. వి: చూ, రూ-బొబ్బము.

బొబ్బాయి. వా. వి: చూ, రూ-బొప్పాయి *.

బొబ్బెట్టు. వా. వి: చూ, బొబ్బరింత.

బొమ. పై. వి.=భ్రూ: చూ, రూ—బొమ్మ. (ప్రితిమకు.—విక్రి. 7, అ. 72.)

బొమముడి. దే. వి. రూ_బొమ్మముడి: చూ, భ్రుకుటి.

బొమముడిపాటు. ద్వ. వి: (సం).—ఆకారము, ఇంగము, ఇంగితము.
బొమిక. దే. వి. ఎముక: చూ, శల్యము. 1.
బొమికలగోడ. వా. వి: (సం).—ఏడుకము—ఏడూకము.
బొమికము. దే. వి. (రూ—బొమిడికము-బొమిడీకము-బొమ్మికము - బొమ్మిడికము-బొమ్మిడీకము) కిరీటము: చూ, సీసకము. (1.)
బొమిడికము. దే. వి.—పై.—
బొమిడీకము దే. వి.—పై —
బొమ్మ. వై. వి. రూ-బొమ్మ. 1 =బ్రహ్మ: చూ, బ్రహ్మ. 1; 2.=భ్రూవు. కనుబొమ: చూ, భ్రూవు (దేశ్యమని శ. ర); 3. ప్రతిమ: చూ, హరిశే. 3; 4. బిరుదచిహ్నము: చూ, లక్షణము. 1; 5: అవమానచిహ్నము: చూ, లక్షణము. 1; విణ. 6:చూ, స్వల్పము.
బొమ్మంచే. ద్వ. వి. 1. ఎఱుపు: చూ, వర్ణము. 6; 2. ఎఱ్ఱరంగుబట్ట, ఎఱ్ఱఅంచుబట్ట (అని కొందఱు): చూ, వస్త్రము; విణ. 3. ఎఱ్ఱనిది.ఉ, రా. 7, అ. 44: చూ, వర్ణము. 6.
బొమ్మఁడు. వై. వి.=బ్రాహ్మణ. పాండు. 3, అ. 80: చూ, స్వస్తిముఖుఁడు. 1.
బొమ్మచీర. వా. వి. పొత్తి: చూ, వస్త్రము.
బొమ్మచారి. వై.వి.=బ్రహ్మచారి.(రూ—బొమ్మసారి—బొమ్మాసారి-బమ్మచారి-బమ్మాచారి—బమ్మసారి—బమ్మాసారి): చూ, వటువు.
బొమ్మచెక్క. వై. వి. అభిజిన్నక్షత్రము, కానరానిచుక్క: చూ, రిక్క.
బొమ్మజెముడు. వై. వి. సింహుండము*: చూ, స్నుహీ. [ము. 1.
బొమ్మడాయ. దే. వి. మద్గురము: చూ, మత్స్య
బొమ్మపెండ్లిండ్లు. దే. వి. బ:చూ,బాలికాక్రీడ.
బొమ్మపెట్టుట. జా. వెక్కిరించుట. “దేవతా నటీ। మణులకు బొమ్మపెట్టు క్రియ మర్దల తాళనినాద పద్ధతిన్.” (రామాభ్యుదయము.)
బొమ్మముడి. దే. వి: చూ, రూ—బొమముడి.
బొమ్మమేడి. దే. వి. కాకోదుంబరిక*: చూ, వెఱ్ఱిమేడి.
బొమ్మర. వై. వి.=భ్రమ. 1. రూ—బమెర—బొమ్మఱ: చూ, భ్రాంతి 1; 2: చూ, భ్రాంతి. 2.
బొమ్మరక్కసి. వై. వి.=బ్రహ్మరక్షస్. (రూ—బొమ్మరాకాసి—బమ్మరక్కసి). 1: చూ, బ్రహ్మరాక్షసి: చూ, రాక్షసుఁడు. 1; 2. బ్రహ్మరాక్షసుఁడు: చూ, రాక్షసుఁడు 1.
బొమ్మరము. వై. వి.=భ్రమరక: చూ, రూ—బొంగరము.
బొమ్మరములు. వై. వి. బ: చూ, బాలక్రీడ.
బొమ్మరవోవు. ద్వ. అ. క్రి: చూ, బమ్మరించు.
బొమ్మరాకాసి. వై. వి.=: చూ, రూ-బొమ్మరక్కసి.
బొమ్మరిక్క. వై. వి: చూ, బొమ్మచెక్క.
బొమ్మరిల్లు. దే. వి. (బొమ్మ + ఇల్లు) బాలికలాడుకొనెడు బొమ్మల చిన్నయిల్లు: చూ, సదనము. 1. [చూ, రాయి.
బొమ్మతాయి. దే. వి. తెల్లనిచిన్నతాయి:
బొమ్మలాట. వా. వి. 1. పాంచాలికేళి; 2. (తోలుబొమ్మల) ఆట.
బొమ్మసారి. వై. వి. 1:చూ, రూ—బొమ్మచారి; వా. వి. 2. బొమ్మలతగవు.
బొమ్మసారె. వై. వి.—పై.—
బొమ్మాసారి. వై. వి.—పై.—
బొమ్మికము. దే. వి: చూ, రూ-బొమిడికము.
బొమ్మిడికము. దే. వి.—పై.—
బొమ్మిడీకము. దే. వి.—పై.—
బొమ్మెర. వై. వి.=భ్రమ.(రూ-బమ్మెర-బమ్మురి—బొమ్మర-బ్రామిత): చూ, రూ-బొమ్మర-

బొయ్యి. వా. వి. రూ-బొంయి. కుక్కకూఁత, బుక్కనము: చూ, స్వరము. 2. ముద్గరము.

బొరిగ. వా. వి. రూ-బొరిగె. గుద్దలి: చూ,

బొరిగె. దే. వి.—పై.—

బొరియ. దే. వి: చూ, రూ-బొఱియ. (శ.పా.)

బొరిలింగకాయ. వా. వి: చూ, భత్స్యము.

బొరుగులు. దే. వి. బ: రూ-బొరువులు-బోరులు. (సం).— ధానః చూ, సాదము. (1)

బొరువులు. దే. వి. బ.—పై.—

బొరుసు. దే. వి. 1. కణితి. రాజ. 3, ఆ. 71: చూ, దదుప్రు; 2. మంగలము: చూ, పా త్రిషు.6-౧౧; వా. 3 గుత్తి: చూ, సీలమండ; 4. తాఁటిటి పీఁచుచిప్ప: చూ, చిప్ప. (సం).— కటాహము; 5: చూ, దండ. 4.

బొఱియ. దే. వి. (రూ-బొరియ-బొఱ్ఱియ-బొఱ్ఱె.) కలుఁగు. అచ్చ. యు, కాం. 418: చూ, రంధ్రము. 1; 2. గొయ్యి: చూ, రంధ్రము. 1; 3. పర్వతబిలము.అచ్చ. కిష్కిం. కాం. 26: చూ, రంధ్రము. 1; 4. లోపలి సిరింకిపోయి యెండిన నారికడపు బొండె ము. (చూ, కురిడి-కురిడీ-కుర్డీ.)

బొఱియచోలి. దే. వి: చూ, పుట్టచూలు. అచ్చ. అ, కాం. 117.

బొఱ్ఱ. దే. వి. 1. బొజ్జకడుపు. నీలా. 2, ఆ. 66: చూ, భ్రూణము. 1; 2. కడుపు: చూ, భ్రూణము. 1.

బొఱ్ఱజిట్ట. దే. వి: చూ, పక్షి.

బొఱ్ఱవాఁడు. దే. వి: చూ, బొజ్జవాఁడు.

బొఱ్ఱియ. దే. వి: చూ, రూ-బొఱియ.

బొఱ్ఱె. దే. వి.—పై.—

బొల్లఁడు. దే. వి. బొల్లిగుఱ్ఱము. వైజ. 1, ఆ. 68: చూ, హయము.

బొల్లి. దే. వి. 1. తెల్లనిది: చూ, వర్ణము. 6; 2. తెల్లనివాఁడు; వా. 3. సోబ: చూ, శోఫ. 1.

బొల్లికోడి. ద్వ. వి: చూ, నీరుకోడి.

బొల్లిగద్ద. ద్వ. వి. రూ-బొల్లిగ్రద్ద. గరుడుఁడుః చూ, హరివాహనుఁడు.

బొల్లిగ్రద్ద. ద్వ. వి.—పై.—

బొల్లిసెమ్మెగముపిట్ట. ద్వ.వి.—పై.— [ము.

బొల్లిపూస. దే. వి. ఇంద్రవల్లి*: చూ, సుపూర

బొల్లిబూసర. వా. వి: (సం)— అర్ధచంద్రిక, కర్ణస్ఫోట, కోపలత, చంద్రిక, చిత్రపర్ణి, త్రిపుట *.

బొల్లిమోరమెకము. ద్వ. వి: చూ, వెలుఁగుబంటి.

బొల్లు. దే. వి. 1. అసత్యము: చూ, వితథము; అ. కి. 2: చూ, బొంకు. 3.

బొల్లులమారి. వా. వి: చూ, ముఖరుఁడు.

బొసబొస. దే. వి. వెడలుటయందగు ధ్వన్యను కరణము. ఉ, రా. 4, ఆ. 291: చూ, హూహూ. [తోలు.

బొసిక. దే. వి. టెంకాయ మొదలగు వానిపై

బొసుక. దే. విణ. 1. బలిసినవాఁడు. జై. 8, ఆ. 98: చూ, లావరి; 2: చూ, బొఱ్ఱవాఁడు; విణ. 3. బలిసినది. జై. 8, ఆ. 98: చూ, స్థవిష్ఠము.

బొసుకు. వా. వి: చూ, సిగ్గు.

బొళాబొళి. వా. వి: చూ, రూ-బొళాబొళి.

బొళుకు. దే. వి. క్రిక్కుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము. రూ-బొళుక్కు-బొళుకుబొళుకు: చూ, హూహూ.

బొళుకుబొళుకు. దే. వి.—పై.— రామా. 7, ఆ. 115.

బొళుక్కు. దే. వి.—పై.—

బొళ్ల. పై. వి. 1.=పటోలికా*: చూ, రూ-పొట్ల; వా. విణ. 2. ఉత్తని: చూ, శూన్య ము. 1; 3: చూ, బోలు.

బొళ్ళపాయ. వా. వి. కల్లుదాగెడు తాటాకు లోనగువానిపాయ: ఎడ్డగిజేడి. (చూ, పాత్రము. 6-ర.)

## బో

బోఁకి. దే. వి. కుత్సితపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6); 2. జిలగడుగుసోనె; 3. తలపుట్టి: చూ, పించే; 4: చూ, పెంకు. 3.
బోఁకె. దే. వి. ఎముక: చూ, శల్యము. 1.
బోఁటి. దే. విణ. 1: చూ, వంటి. కళా. 7, ఆ. 222; 2: చూ, వంటివాఁడు.కళా.7,ఆ.222.
బోఁటిగాఁడు. వా. విణ: చూ, బోఁటి. 2.
బోక్కాణము. సం. వి. అ. పుం. రూ-బోక్కాణము.=బొక్కానియ-బొక్కెన. 1: చూ, బొక్కానియ; 2. నీళ్లుపోసెడుబొక్కెన.
బోగపుచేడియ. వా. వి: చూ, వేశ్య.
బోగమాట. దే. వి. బోగముదాని నృత్యము: చూ, వ్యంజకము. 1.
బోగము. వై. వి.=భోగః. 1. లంజెవెల: చూ, శుల్కము. 3; 2. విక్రయము: చూ, వెల.1. య. 4, ఆ. 75; 3. సుఖము: చూ, సంతోషము. [వేశ్య.
బోగముది. ద్వ. వి. (బోగము + అది): చూ,
బోగములేమ. ద్వ. వి.—పై.—వేం, అం. 34.
బోగి. వై. వి. 1.=భోగి. సంక్రాంతిపండుగకు తొలిదినము (వాడుక); వై. విణ. 2.= భోగి: చూ, సుఖి. 2; 3. భోగముగలది: చూ, సుఖము. 2. [పాత్రము. 6.
బోగిణి. వా. వి. ఒకరకముగిన్నె: చూ,
బోగు. దే. వి. పూనిక. నీలా. 1, ఆ. 65: చూ, సన్నాహము.
బోగుబడి. దే. విణ: చూ, దూఁబఱఁదిండి.
బోటి. దే. వి. 1. ఆఁడుది. భాగ. 3, స్కం. 31: చూ, స్త్రీ; 2. చెలికత్తె. విక్ర. 4, ఆ. 138: చూ, సఖి. 1; 3: చూ, దూతి. 1.
బోటికత్తియ. ద్వ. వి. రూ-బోటికత్తె. 1:చూ, బోటి. 2. వసు. 4, ఆ. 120; 2: చూ, బోటి. 3.
బోటికత్తె. ద్వ. వి.—పై.—
బోటిగాఁడు. వా. వి. 1: చూ, స్నేహితుఁడు; 2: చూ, సమానుఁడు.
బోటితనము. వా. వి: చూ, సమర్థనము.
బోటితాళ్ళు. వా. వి. బ: చూ, బాలక్రీడ.
బోటు. వై. వి. 1. కొండమొదలగువానియంచుబ్బుగానుండెడుచోటు: చూ, స్థానము. 1; 2.=ప్రౌఢ. ప్రౌఢుఁడు. ఉ, హరి. 2, ఆ. 171: చూ, సమర్థుఁడు; 3: చూ, దుర్మదుఁడు. కళా. 7, ఆ. 222; వా. 4: చూ, తన్నుగోల; 5. పడవ: చూ, హోడము.
బోటొగ్గు. వా. అ. క్రి. తన్నుఁగోలనానించే.
బోడ. దే. వి. (రూ-బోడఁడు-బోడి-బోడు-బోడివాఁడు): చూ, ముండితుఁడు. ఉ, హరి. 4, ఆ. 42; 2: చూ, సన్న్యాసి. పాండు. 5, ఆ. 179; 3: చూ, మోక్రము; 4. బోడిది. ఉ, హరి. 4, ఆ. 42: బోడు.
బోడఁడు. దే. విణ: చూ, రూ-బోడ. 1.
బోడతరము. దే. వి. ముండిని *: చూ, హాపుష.
బోడపత్రము. వా. వి. హామీలేనిదస్తావేజు.
బోడమ్మ. వా. వి: చూ, బాణము. 1.
బోడసరము. దే. వి: చూ, రూ-బొడ్డసరము.*
బోడసెనగలు. వా. వి. బ: చూ, కలాయము.1.
బోడి. దే. విణ. 1: చూ, రూ-బోడ; 2:చూ, సన్న్యాసి; 3: చూ, ముండితము.
బోడించే. దే. స. క్రి. బోడిచేయు.
బోడింపు. దే. వి. కోఁగటు: చూ, ముండనము.
బోడిక. దే. వి. 1. బాలకుఁడు: చూ, శిశువు. 2: చూ, సేవకుఁడు.
బోడిగ. వా. వి. 1. బిందెవంటికుండ: చూ, భాండము. 3; 2. గాజుగిన్నె: చూ, పాత్రము. 6.

బోడిగుండు. వా. వి. బోడితల: చూ, శిగము.1.

బోడితల. వా. వి.—పై.—

బోడియ. వా. వి. ఆఁడుది: చూ, స్త్రీ.

బోడివాఁడు. వా. వి: చూ, బోడ. 1.

బోడు. వా. వి. 1.—పై.—; విశే. 2: చూ, బోడ. 4.

బోణి. దే. వి: చూ, రూ-బోణీ. 1-2-3.

బోణీ. వా. వి. రూ-బోణి. 1. మొట్టమొదట సరకు అమ్మగావచ్చిన సొమ్ము: చూ, విత్తము. 1.(ఈనిఘంటు రాజమునకు పదునై దురూప్యములనొసంగిబోణీ చేసినసుకృతులు సెంబరు చందాదార్లు "మహారాజరాజశ్రీ ఆంధ్రభీష్మ న్యాపతిసుబ్బారావుపంతులుగారు." రాజమహేంద్రివరము.); 2. మొట్టమొదట గ్రంథములులోనగు వాని కొసంగినదరఖాస్తు(విజ్ఞప్తి): చూ, విన్నపము. (ఈనిఘంటు రాజమునకు దరఖాస్తునొసంగి బోణీచేసిన సుకృతులు సెం 1రుచందాదార్లు "మహారాజరాజశ్రీ రావుసాహెబ్ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు." పర్లాకిమిడి.); 3. ఆఁడుది: చూ, స్త్రీ.

బోద. వై. వి.=పోత. (రూ-బోదు-బోదులా-బోదలా-బోదె) పక్షిలోనగువానిపిల్ల: చూ, కందు. 3.

బోదకాలివాఁడు. వా.వి: చూ, వల్మీకపాదుఁడు.

బోదకాలు. వా. వి: పుట్టకాలు. (సం).—అలసము: చూ, హజ్జీ.

బోదన. వై. వి.=బోధనా.1. దుర్బోధనము.సా. 2, ఆ. 125: చూ, బోధనము. వా. 2. మంచి బోధనము: చూ, బోధనము.

బోదలా. వై. వి.=: చూ, రూ-బోద.(వాడుక.)

బోదారశింగి. వా. వి. కేదారశృంగము*: చూ, మూర్ధజకరంజము.

బోదియ. దే. వి. రూ-బోదె. 1: చూ, కాండము. 10. (శాఖ. 1.) స్వా. 2, ఆ. 23; 2. స్తంభముమీఁది అవయవ విశేషము; వా. 3. మిరెప లోనగు చేలయందు ఈవలావల కాలువ లేర్పఱచి కట్టినకట్ట; 4: చూ, పరి. 8; 5. స్తంభములమీఁది దూలములక్రింద నుండునది: బోదెపీఁట.

బోదు. వై. వి. 1.=పోత. చూ, రూ-బోద. (దేశ్యమని శ. ర.); దే. వి. 2. నాగరము మోసెడు ఎద్దుగంత; 3. గో ము. య. 4, ఆ. 148: చూ, సుకుమారము.

బోదులా వై. వి.= పోత. చూ, రూ-బోద.

బోదె. దే. వి: చూ, రూ-బోదియ.

బోదెకొయ్య. దే. వి. కడపక్రిందికమ్మి.

బోదెపీఁట. వా. వి: చూ, బోదియ. 5.

బోధకరుఁడు. సం. వి. అ. పుం. వేఁకువను రాజుల మేల్కొలిపెడువాఁడు: చూ, వైతాళికుఁడు.

బోధకుఁడు. సం. వి. అ. పుం. 1 ఉపాధ్యాయుఁడు: చూ, సురాచార్యుఁడు(పంతులు); విశే. 2. బోధించువాఁడు: అనుశాసకుఁడు, ఉపదేశకుఁడు, ఉపదేష్ట. (తె) —నేర్పువాఁడు.

బోధచేయు. మి స. క్రి: చూ, బోధించు.

బోధనము. సం. వి. అ. న.=బోదన: (ఇందుమంచిబోధనము చెడుబోధనము కలిసియుండును): అవబోధము, ఉపదేశము. (తె). కఱపుట, బోదన; తద్వి.—౧. చెడుబోధనమునకు.—దుర్బోధనము, దుస్సలహా. (తె).—బోదన; ౨. మంచిబోధనమునకు:—బోధనము. (తె).—బోదన. [బోధ్యము.

బోధనీయము. సం. విశే. బోధింపఁదగినది:

బోధపడు. మి. అ. క్రి. ఆకళింతకువచ్చు.

బోధము. సం. వి. అ. పుం. 1. తెలివి: చూ, హృల్లేఖము. 2; అం 2: చూ, సంచారిభావములు. ("రాముని విజయవార్త వినినంతనే శీతకం బొల్లింటి మాంద్యమును గెంటునవనవోద్భూతమగు తెలివి నెలకొనియె.")

బోధాయనము. అం: చూ, కల్పసూత్రము, కల్పము. [2. సమాధివిశేషము.

బోధి. సం. వి. ఇ. పుం. 1: చూ, రావి *,

బోధించు. సం. స. క్రి: నివేదించు. (తె).—ఎఱిఁగించు, కఱపు. ప్రే).—తెలుపు. (మి).—బోధచేయు. తద్వి.—మిక్కిలి తెలుపుటకు.—ప్రబోధించు.

బోధితుఁడు. సం. విశే. బోధింపఁబడినవాఁడు.

బోధిద్రుమము. సం. వి.అ.పుం: చూ, బోధి. 1.*

బోధినీ. అం: చూ, కళలు.

బోధ్యము. సం. విశే. బోధనీయము.

బోనకత్తియ. వై. వి. (బోనము + కత్తియ) రూ—బోనకత్తె. 1. అన్నమువండిపెట్టునది: చూ, వంటలక్క (చూ, స్త్రీ.); 2. దాసి: చూ, బానిసె.

బోనకత్తె. వై. వి.—పై.—

బోనకాఁడు. ద్వ. వి. (బోనము + కాఁడు.): చూ, పూఁటకాఁడు.

బోనపుటిక. వై. వి.=భోజనపుటి. రూ-బోనపుట్టిక: చూ, పాత్రము. 6. [సదనము. 1.

బోనపుటిల్లు. వా. వి: మహానసము: చూ,

బోనపుట్టిక. వై. వి.=: చూ, రూ-బోనపుటిక.

బోనము. వై. వి. 1. అన్నము. చూ, సాదము (1); 2.=భోజన: చూ, సాపాటు.

బోనముకత్తె. వై. వి: చూ, రూ-బోనకత్తియ.

బోనముపెట్టె. వై. వి. తోలుకప్పినగుండ్రని పెట్టె: చూ, సందుకా.

బోను. దే. వి. 1: బొండ, బొండకొయ్య, గొండమ్రాను, మిడిబోను. (సం).—ఉన్మాథము, కూటము, కూటయంత్రము: తద్వి.—1: ఎలికెబోను, ఎలికెవల, ఎలుకబోను; 2: కాలిబోను; 3: పులిబోను; 4: సాకిరిబోను; మొ; ("చూ, సాకిరిబోను."); 2: చూ, బందగు 1; 3: చూ, బందగు. 2. ఉ, రా. 5, ఆ. 133.

బోనుపొయ్యి. దే. వి. అటునిటు తీసికొనిపోఁదగినదుంపిపొయ్యి: చూ, హసంతి.

బోబు. వా. వి. కోడిపెట్ట: చూ, పుంజు.

బోమ. వా. వి: తిమిరి-తిమ్మిరి-తిమురు. (సం).—ఉన్మాథము, తిమిరము—తిమ్మిరము: చూ, స్వాపము. 4.

బోము. దే. వి. బలవంతము: చూ, హఠము. 2.

బోయ. దే. వి. (రూ-బోయఁడు-బోయి-బోయీ-బోయీఁడు.) 1. కైవర్తుఁడు: చూ, వలకాఁడు; 2. కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 1; 3. భారవాహుఁడు: చూ, బెస్త; వా. 4. కొమ్ముకాఁడు: చూ, బోయనేఁడు.

బోయఁడు. దే. వి.—పై.— [చూ, స్త్రీ-

బోయత. దే. వి. కిరాతస్త్రీ, రూ—బోయెత:

బోయనేఁడు. వా. వి: చూ, బోయ. 4.

బోయపల్లె. వా. వి. నిషాదులగ్రామము, కళ్ళములము: చూ, దేశము.

బోయి. దే. వి: చూ, రూ—బోయ.

బోయీ. దే. వి.—పై.— [ఈఁడు.)

బోయీఁడు. దే. వి.—పై.— (స్వార్థమున

బోయెత. దే. వి: చూ, రూ-బోయత.

బోర. దే. వి. బొమ్మ: చూ, వక్షము.

బోరగించు. దే. ప్రే). బోరఁగిల్లఁజేయు.

బోరగిలు. దే. అ. క్రి. రూ—బోరగిల్లు. 1. బొమ్మభూమినాను; 2. బొమ్మభూమి నానఁబరుండు. హరి. పూ. 5, ఆ. 193.

బోరగిల్లు. దే. అ. క్రి.—పై.—

బోరతలుపు. వా. వి. నగరులోనగువాని వాకిటి పెద్దరెక్కతలుపు. రూ-బోరుతలుపు-బోర్తలుపు: చూ, వాకిలి. [వేగము. 3.

బోరన. దే. ద్రి. క్రి. విణ. శీఘ్రముగా: చూ,

బోరపాఱకుడు. దే. వి: చూ, సర్పము. అచ్చ. బాల, కాం. 63. [దబ్బడించు.

బోరలించు. వా. స. క్రి: రూ-బోర్లించు,

బోరిసము. వా. వి. కోలము: చూ, వేసము. 1.

బోరు. దే. వి. 1. వానకురియుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; విణ. 2. పెద్దది: చూ, సుర. (3).

బోరుకలఁగు. దే. అ. క్రి. మ్రోఁగు. స్వా. 5, ఆ. 81; విజ. 3, ఆ. 112: చూ, శబ్దించు.

బోరుకాడించు. దే. ప్రే. బోరుకాడఁజేయు. రూ-బోర్కాడించు. భాగ. 10, స్కం. పూ. 189.

బోరుకాడు. దే. అ. క్రి. (బోరుక + ఆడు) (బిడ్డలు) స్నానముచేయు. రూ-బోర్కాడు: చూ, స్నానమాడు.

బోరుకొను. దే. అ. క్రి: చూ, బోరుకలఁగు.

బోరుతలుపు. వా. వి: చూ, రూ-బోరతలుపు.

బోరుమను. వా.అ. క్రి. వెక్కివెక్కి-యేడ్చు (బారుమను).

బోరులు. వా. వి. బ: చూ, రూ-బొరుగులు.

బోరువ. ద్వ. వి. (బోరు + వా.) బోరువపట్టు, బందు: చూ, హరివాహనుఁడు.

బోరెంపోతు. దే. వి. 1. తిండిపోతు: చూ, భక్షకుఁడు; 2. బలవంతుఁడు: చూ, శక్తుఁడు.

బోరెము. దే. వి. 1. దూదిలోనగువానిమూట; వా. 2. ధాన్యాదులనింపు గుండ్రని గోనె పట్టాలగాదె: చూ, పంటసాల. [కాడించు.

బోర్కాడించు. దే. ప్రే: చూ, రూ-బోరు

బోర్కాడు. దే. అ.క్రి: చూ, రూ-బోరుకాడు.

బోర్తలుపు. వా. వి: చూ, రూ-బోరతలుపు.

బోర్లగొట్టు. వా. అ. క్రి: చూ, బోల్తాపడు.

బోర్లపక్క. వా. వి: చూ, బాలక్రీడ.

బోర్లించు. వా. అ. క్రి: చూ, రూ-బోరలించు.

బోలతా. వా. వి: రూ-బోల్తా, టోకరా.

బోలతాకొట్టు. వా. అ. క్రి: చూ, బోల్తాపడు.

బోలతాపడు. వా. అ. క్రి.—పై.—

బోలము. సం. వి. అ. పుం.=బోళము: చూ, సౌరభము. 3.

బోలు. దే. విణ. లోపలయేమియులేనిది: గులక, గుల్ల, డొలక, డొల్ల, బరడు, బెరడు, బొల్ల. (ఏకబీజదళవృక్షములు బోలుగలవి.)

బోలె. దే. వి. 1. తలపుట్టె: చూ, బోఁకె .3; 2. కమండలము: చూ, పాత్రము. 6-13; 3. ఓటికుండ: చూ, భాండము. 3; 4. కుండబొచ్చె: చూ, పెంకు. 3. [సమృద్ధి.

బోలెడు. వా. విణ. లెక్కపెట్టలేనన్ని: చూ,

బోల్తా. వా. వి: చూ, రూ-బోలతా.

బోల్తాపడు. వా. అ. క్రి: బండిగిలు-బండిగిల్లు. బోర్లగొట్టు, బోలతాకొట్టు, బోలతాపడు,

బోషాణము. వా. వి: చూ, రూ-భోషాణము.

బోసనము. వై. వి.=భోజన. అన్నము: చూ, సాదము (1).

బోసి. దే. వి: బొక్కి, తొస్సె.

బోసినోరు. వా. వి. పండ్లూడిననోరు.

బోసిపడు. ద్వ. అ. క్రి. బోసివోవు.

బోసివోవు. దే. అ. క్రి. 1.—పై.—; ప్రే. 2. బోసివుచ్చు. కాశీ. 7, ఆ. 85.

బోసేయు. వై. స. క్రి. (బోనము + చేయు) భుజించు. హంస. 4, ఆ. 32: చూ, సాపడు.

బోళము. వై. వి.=బోల. గంధరసము: చూ, సౌరభము. 3.

బోళా. వై. విణ. కపటములేని, వెల్లడియైన. బోడాబోడి-బోళాబోళి-బోళాబోళి.

బోళాబోళి. వై. విణ.—పై.—

## బౌ

బౌద్ధము. అం: చూ, బుద్ధావతారము. (చూ, అవతారములు.)

బౌద్ధశాస్త్రస్కంధములు. అం. రూప, వేదనా, విజ్ఞాన, సంజ్ఞా, సంస్కారములు.

బౌద్ధుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

## బ్యా

బ్యాంకి. వా. వి. ధనాగారము: చూ, రూ-బాంకి.

బ్యాంకినోటు. వా. వి. సొమ్ముచెలామణీ పత్రము: రూ-బాంకినోటు.

బ్యాండు. వా. వి. భజంత్రీలమేళము: రూ-బాండు.

## బ్ర

బ్రక్క. దే. విణ: చూ, రూ-బక్క.

బ్రతికించు. దే. స. క్రి: చూ, పోషించు.

బ్రతిమాలు. వా. స. క్రి: చూ, రూ-బతిమాలు.

బ్రతుకు. దే. వి. రూ-బ్రదుకు. 1. జీవనము. నీలా. 3, ఆ. 24: చూ, స్థితి. 5; 2. జీవనోపాయము: చూ, స్థితి. 5; అ. క్రి. 3. (భో. 5, ఆ.268) రూ-బ్రదుకు, మను, మిడుకు. (సం).—ఉజ్జీవించు, జీవించు.

బ్రతుకుఁదెరువు. దే. వి: చూ, బ్రతుకు. 2.

బ్రదిమి. దే. వి: చూ, బ్రతుకు. 1—2.

బ్రదుకు. దే. వి, అ. క్రి: చూ, రూ-బ్రతుకు. (జీవనమునకు.—హరి, పూ. 1, ఆ. 164; జీవించుటకు.—భార. ఉద్యో. 1, ఆ. 348.)

బ్రదుకుగొడ్డేఱుగుట. జా. వ్యర్థమగుట. నీళ్లులేని కాలువయగుట. "ఏలా బిడ్డలులేని బ్రదుకు గొడ్డేఱయ్యెఁ జింతింపఁగన్." (కవికర్ణరసాయనము.)

బ్రద్ద. దే. వి. రూ-బద్ద. 1. తునుక: చూ, శకలము. 4; 2. చీలిక: చూ, శకలము. 4; వై. వి. 3.=భిత్తమ్. పేడు: చూ, సమిధ. 1; 4.=వేత్ర: చూ, పేము.

బ్రద్దపరి. ద్వ. వి. పేముతో నల్లిన కేడెము: చూ, వారిగ.

బ్రద్దర. వై. వి.=భేద (బ్రద్ద + అర): చూ, బ్రద్ద. 1—2. (ద్వయమని శ. ర.)

బ్రద్దలవారు. దే. వి. బ: చూ, వేత్రహస్తుఁడు.

బ్రధ్నము. సం. వి. అ. పుం: చూ, బుధ్నము. 1.

బ్రధ్నుఁడు. సం. వి. అ. పుం. 1.=పొద్దు—ప్రొద్దు: చూ, సూర్యుఁడు; 2: చూ, శివుఁడు.

బ్రమయు. వై. అ. క్రి.=భ్రమ్: చూ, బమ్మరించు.

బ్రమరి. వై. వి.=భ్రమణ. తిరుగుడు: చూ, సంచారము. 1.

బ్రమరిదిరుగు. ద్వ. అ. క్రి: చూ, వేష్టించు. ఉ. హరి. 3, ఆ. 62.

బ్రమరివాఱు. ద్వ. అ. క్రి.—పై.—హరి, పూ. 6, ఆ. 136.

బ్రమరులువాఱు. దే. అ. క్రి.—పై.—

బ్రమ్మమేడి. వా. వి. రూ-బమ్మమేడి*: చూ, వెఱ్ఱిమేడి.

బ్రమ్మి. వై. వి.=బ్రాహ్మీ. సోమిదె*: చూ, సోమవల్లరి.

బ్రమ్మెత. వై. వి:=బ్రహ్మహత్య. విప్రుఁజంపుట.

బ్రల్లు. దే. వి. కూలుటయందగు ధ్వన్యనుకరణము. పర. 5, ఆ. 228: చూ, హూహూ.

బ్రవేశనము (ప్రవేశనము అనికొందఱు). అం: చూ, తారాక్రియలు.

బ్రషి. సం. వి. ఈ. స్త్రీ. వ్రతస్థులు కూర్చుండు దర్భాద్యాసనము: రూ-బ్రసి—బృసి—బృషి.

బ్రహ్మ. సం. వి. న్. పుం.=బమ్మ—బొమ్మ. (ప్రజలను వృద్ధిఁబొందించువాఁడు.) 1: అ, అంబుజగర్భుఁడు, అక్షరుఁడు, అగ్రజన్ముఁడు

డు, అజితుఁడు, అజుఁడు, అబ్జజుఁడు, అబ్జభవుఁడు, అబ్జయోని, అష్టశ్రవసుఁడు, ఆ, ఆత్మభువు, ఆత్మయోని, ఆనందాత్మ, ఇరేశుఁడు, ఈశానుఁడు, ఉన్మత్తుడు, ఊ, ఓ, క, కంజజుఁడు, కంజారుఁడు, కంజుఁడు, కజజోఁడు, కజాతజుఁడు, కజాతుఁడు, కజోత్థుఁడు, కమలాసనుఁడు, కమలుఁడు, కర్త, కర్దముఁడు, కుంజరుఁడు, క్షత్త, గికీశుఁడు, గుణసాగరుఁడు, గోపతి, గోముఖుఁడు, గోవిందుఁడు, చతురాననుఁడు, చతుర్భుజుఁడు, చిరజీవి, జన్యువు, జ్ఞ, ఝు, డభీశుగుఁడు, ద్రుఘణుఁడు, ద్రుహణుఁడు—ద్రుహిణుఁడు, ధాత, నాభిజన్ముఁడు, నారాయణుఁడు, పరమేష్ఠి, పితామహుఁడు, పురాణగుఁడు, ప్రజాపతి, ప్రపితామహుఁడు, ప్రాణుఁడు, భూతాత్ముఁడు, మ, ముచికుందుఁడు, మూర్తి, మృగయుఁడు, లోకేశుఁడు, వాక్పతి, విధాత, విధాత్రుఁడు, విస, విభుఁడు, విరించనుఁడు, విరించుఁడు, విశ్వరేతసుఁడు, విశ్వసృజుఁడు, వేదగర్భుఁడు, వేది, వేదీశుఁడు, వేధ, శంభువు, శతధృతి, శతానందుఁడు, సనాతనుఁడు, సరసిజభవుఁడు, సర్వతోముఖుఁడు, సురజ్యేష్ఠుఁడు, స్వయంభువు, స్రష్ట, హంసరథుఁడు, హంసవాహనుఁడు, హిరణ్యగర్భుఁడు. (తె. ప).—అంచెగుఱ్ఱపుజోదు, అంచెరవుతు-అంచెరౌతు, ఉద్దమోము వేలుపు, చేదువుల ముదుకఁడు, చేదువువేలుపు, చేదువుల వేలుపు, జగములఁబుట్టించే జాణఁడు, జన్నిగట్టు, తనంతగలయతఁడు, తమ్మిగద్దియదళవాయి, తమ్మిచూలి, తమ్మిపుట్టు, తాత, తీవంచెమోములదిట్ట, తొలివేలుపు-తొలువేలుపు, దయ్యము, దుగినుఁడు, దురపుటోరెపుదాసరితండ్రి, ననవిలుకానన్న, నలువ, నల్మొగము దేవర, నెన్నుదుళ్లను వ్రాయుదునేదు, పజేదొర, పలుకువెలఁది మగఁడు, పాలుల కెకిషాఁడు, పెద్దవేలుపు, పొంబోరవేల్పు, ప్రాక్కొలిచూలి, ప్రాక్కొలిపాపఁడు, బంగారుకడుపువాఁడు, బమ్మ-బొమ్మ, మినుకులదణి, ముదియనివారిలోఁబెద్ద, మొదటివేల్పు, మొదలుతామరఁగన్నముద్దుకొడుకు, వేలుపుగమికాఁడు-వేల్పుగమికాఁడు, వేలుపుఁబెద్ద— వేల్పుఁబెద్ద (మిగతవానికి "చూ, హిరణ్యగర్భుఁడు".); 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 3. పాఱుఁడు: చూ, బ్రాహ్మణుఁడు; 4: చూ, ఋత్విజుఁడు. 1; వా. 5. యాజ్ఞికుఁడు, పౌరోహితుఁడు: చూ, స్థేయుఁడు. (ఆంధ్రవాచస్పత్యకర్తకు బ్రహ్మ "బ్రహ్మశ్రీ శ్రీపాద నాగావధానులు గారు." అరట్లకట్ట; 6. పీఠికాకారుఁడు. "ఆంధ్ర వాచస్పత్యముయొక్క పీఠికకు బ్రహ్మ "బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మ యను బ్రహ్మయ్యశాస్త్రి గారు." కాకినాడ; అం.6: చూ, బ్రహ్మలు; 7: చూ, శాస్త్రప్రవర్తకులు; 8: చూ, చేతనరత్నములు; 9: చూ, మూర్తులు; 10. వేదము (అని కొందఱు)

బ్రహ్మకూర్చము. పా. కృష్ణవర్ణపు గోవు మూత్రము ౧ పలము, తెల్లావుగోమయము అంగుష్ఠార్ధపరిమాణము, తామ్రవర్ణపు గోవు పాలు ౭ పలములు, రక్తవర్ణపుగోవుపెరుఁగు ౩ ప, కపిలగోవునెయ్యి ౧ ప, కుశోదకము ౧ పలము వీనిని గాయత్రిలోనగు మంత్రములతో గ్రహించిన బ్రహ్మకూర్చమనఁబడును.(అట్టి యావులపాలు లభించనిచో కపిలగోవుసంబంధమైనవి గ్రహించేది.)

బ్రహ్మకైవర్తము. అం: చూ, పురాణములు.

బ్రహ్మఘ్నుఁడు. సం. విణ. భుజింపుచుండఁగా ముందు లేచిపోయిన బ్రాహ్మణుఁడు: చూ. స్వస్తిముఖుఁడు. 1.

బ్రహ్మచర్యము. అం. 1: చూ, ఆశ్రమము. 2; 2: చూ, యోగయమాంగములు(అంగము8.): 3: చూ, సాత్త్వికగుణములు.

బ్రహ్మచారి. సం. వి. న్. పుం. 1.=బమ్మచారి—బొమ్మచారి - బొమ్మసారి: చూ, వటువు; 2. గంగరావి* చూ, రావి.

బ్రహ్మచారులు. అం. గాయత్రి బ్రహ్మచారి, ప్రాజాపత్యబ్రహ్మచారి, వైదికబ్రహ్మచారి, నైష్ఠికబ్రహ్మచారి (4): చూ, వటువు. (ముంజిత్రాడు లోనగువాని ధరించి వేదము చదివి బ్రహ్మచర్య వ్రతమునందుండువాఁడు బ్రహ్మచారి. బ్రహ్మ=వేదము.)

బ్రహ్మజట. సం. వి. ఆ. స్త్రీ: కుముదము*.

బ్రహ్మజ్ఞానము. అం: చూ, మానసికపూజా కుసుమములు.

బ్రహ్మణ్యము. సం. వి. అ. పుం: చూ, బ్రహ్మచారి. 2.*; విణ. 2. బ్రాహ్మణ్యహితము.

బ్రహ్మణ్యుఁడు. అం: చూ, ఋత్విజుఁడు. 1.

బ్రహ్మత్వము. సం. వి. అ. న: చూ, బ్రహ్మభూయము.

బ్రహ్మదండము. అం: చూ, దానములు.

బ్రహ్మదండి. సం. వి. ఈ. స్త్రీ: చూ, వారాహి. 5.

బ్రహ్మదర్భ. సం. వి. ఆ. స్త్రీ: చూ, యవాని.

బ్రహ్మదారువు. సం. వి. అ. న. గంగరావి*: చూ, రావి.

బ్రహ్మనాడి. అం: చూ, నాడులు.

బ్రహ్మపుత్రము. సం. వి. అ. పుం. 1. హిమాలయమునుండి పడమరపాఱెడి యొకయేఱు: చూ, నది; 2. విషభేదము బ్రహ్మవలన (ఇది కపిలవర్ణమై మలయాద్రియందుఁబుట్టినది): చూ, హాలాహలము.

బ్రహ్మపురి. అం: చూ, దేశములు.

బ్రహ్మబంధువు. సం. విణ. ఉ. 1. గుఱింపఁబడువాఁడు; 2. దూఱఁబడినవాఁడు: చూ, నిందితుఁడు. (ఈలాగుననే క్షత్రబంధు శబ్దము తిరస్కారమందుఁజెప్పఁబడును.)

బ్రహ్మబిందువు. సం. వి. ఉ. పుం. వేదపాఠమందలి నోటితుంపర. (తె) —తుంపర. తద్వి.—బ్రహ్మబిందువుతోఁ గూడినది.—పృషతము—పృషత్తు.(చూ, స్యందిని).

బ్రహ్మభూయము. సం. వి. అ.న. బ్రహ్మభావము నొందుట:బ్రహ్మత్వము, బ్రహ్మసాయుజ్యము.

బ్రహ్మము. సం. వి. న్. పుం. 1: చూ, హంసుఁడు; 2: చూ, వేదము; 3. తపస్సు చేయుట; అం. 4: చూ, యోగములు.

బ్రహ్మమేఖలము. సం. వి. అ. పుం. బ్రహ్మచారి ముంజితృణము: చూ, హరిత (తృణము. 1.)

బ్రహ్మయజ్ఞము. సం. వి. అ. పుం. 1. వేదపాఠము: చూ,వేదము;అం. 2: చూ, మహాయజ్ఞములు (యజ్ఞములు); 3: చూ, దానములు.

బ్రహ్మరంధ్రము సం. వి. అ. న. 1. నడునెత్తి: చూ, సోడు; అం. 2: చూ, చక్రములు.

బ్రహ్మరథము. సం. వి. అ. పుం. 1. మృతిపొందిన సన్న్యాసులను తీసికొనిపోయెడు వాహనము: చూ, శవయానము; వా. 2. బ్రహ్మ యొక్క తేరు: చూ, శకటము. 1.

బ్రహ్మలు. అం. ౧ భృగువు, ౨ పులస్త్యుఁడు, ౩ పులహుఁడు, ౪ అంగిరసుఁడు, ౫ అత్రి, ౬ క్రతువు, ౭ కల్యుఁడు, దక్షుఁడు, ౮ వశిష్ఠుఁడు, ౯. మరీచి. మఱియొక విధము.— ౧ మరీచి, ౨ భరద్వాజుఁడు, ౩ అంగిరసుఁడు, ౪ పులస్త్యుఁడు, ౫ పులహుఁడు, ౬ క్రతువు, ౭ దక్షుఁడు, ౮ వశిష్ఠుఁడు, ౯ వామదేవుఁడు.

బ్రహ్మవర్చసము. సం. వి. అ. న. సదాచారాధ్యయన సమృద్ధి.

బ్రహ్మవర్చస్సు. పా. బ్రాహ్మణరూపము.

బ్రహ్మవాదము. అం: చూ, కళలు.

బ్రహ్మవాది. సం. వి. న్. పుం: చూ, వేదాంతి. 1.

బ్రహ్మసర్పము. సం. వి. అ. న. నలికండ్లపాము: చూ, సర్పము.

బ్రహ్మసావర్ణికము అం: చూ, మనువులు.

బ్రహ్మసువర్చల. సం. వి. ఆ. స్త్రీ: చూ, ప్రొద్దుతిరుగుడు *.

బ్రహ్మసాయుజ్యము. సం. వి. అ. న: చూ, బ్రహ్మభూయము.

బ్రహ్మసువు. సం. వి. ఊ. పుం: చూ, మన్మథుఁడు.

బ్రహ్మసూత్రము. సం. వి. అ. న: చూ, యజ్ఞోపవీతము.

బ్రహ్మస్థాపనము. అం: చూ, సంతానములు.

బ్రహ్మహత్య. సం. వి. ఆ. స్త్రీ.=బ్రహ్మ్మెత. 1: చూ, బ్రహ్మ్మెత; అం. 2: చూ, మహాపాతకములు.

బ్రహ్మాంజలి. సం. వి. ఇ. పుం. వేదాధ్యయనకాలమునందలి మ్రొక్కు: చూ, హణిగలు.

బ్రహ్మాండగోళము. పా: అండకటాహము. అండకోశము.

బ్రహ్మాండము. అం: చూ, పురాణములు; చూ, ఉపపురాణములు.

బ్రహ్మారణ్యము. సం. వి. అ. న. వేదపాఠభూమి: చూ, భూమి. 1.

బ్రహ్మావర్తము. సం. వి. అ. పుం. ఢిల్లీకివాయవ్యభాగపు దేశము: చూ, దేశములు.

బ్రహ్మాసనము. సం. వి. అ. న. ధ్యానోపాయభూతమైన పద్మస్వస్తిక దండాద్యాసనము: చూ, ఆసనములు.

బ్రహ్మి. సం. వి. ఈ. స్త్రీ. పొన్నగంటికూర *: చూ, రూ-బ్రాహ్మి. 4.

## బ్రా

బ్రాంది. వా. వి: రూ-బాంది.

బ్రాఁతి. దే. వి, వై. వి, విణ: చూ, రూ-బ్రాఁతి. (ప్రేమకు.—కళా. 6, ఆ. 215; స్వా. 6, ఆ. 70; ప్రియమునకు.— ఉ. హరి. 2, ఆ. 149; లక్ష్మీ. 3, ఆ. 73; అధికమునకు.—భార. ఆర. 7, ఆ. 289).

బ్రామిక. వై. వి.=భ్రమ: చూ, భ్రాంతి.

బ్రాహ్మణజాయీలు. అం: చూ, మహారాష్ట్రులు (బ్రాహ్మణులను కొనియెదరు. వేదవిహితాచారముననే వర్తించుచున్నారు. బ్రాహ్మణులకును బ్రాహ్మణేతర స్త్రీలకును బుట్టినవారు.)

బ్రాహ్మణతిరస్కారము. పా. ('హుం' అనిగాని 'నీవ'నిగాని తనకంటె పెద్దయగు బ్రాహ్మణుని తిరస్కరించిన వెంటనే స్నానమొనర్చి ఉపవసముండి రాత్రి వారికినమస్కరించి క్షమింపుఁడని ప్రార్థించిన పాపనివృత్తి యగును. ఇదె ప్రాయశ్చితము.)

బ్రాహ్మణపూజాసమయము. అం. (రాజ్యము కలుగును): చూ, గ్రహసమయములు.

బ్రాహ్మణబ్రువుఁడు. సం. వి. అ. పుం. జాతిమాత్రోపజీవియైన బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు.

బ్రాహ్మణము. పా. 1. మంత్రాత్మకమైన వేదము బ్రహ్మమనఁబడును. దానికి సంబంధించినది బ్రాహ్మణము. I బ్రాహ్మణములందు. విధి-అర్థవాదము-ఉపనిషత్తు అని మూఁడుభాగములుండును. విధులు.— కర్మప్రతిపాదకములు, కర్మవిధాయకములు, కర్మస్వరూపబోధకములు నగు వాక్యములు; అర్థవాదములు.—కర్మప్రరోచనాపరములైన వాక్యములు; ఉపనిషత్తులు.—ఇతిహాసరూపములు— సంవాదాత్మకములు— తత్త్వవిచారపరములు— బ్రహ్మప్రతిపాదకములునగు భాగములు; II. ఋగ్వేదబ్రాహ్మణము హోతచేయు కృత్యములను, సామవేద బ్రాహ్మణముద్గాతృ

కృత్యములను,యజుర్వేదబ్రాహ్మణమధ్వర్యుకార్యములను, అథర్వ బ్రాహ్మణము బ్రహ్మకార్యములనుబోధించేను. ౧. ఋగ్వేద బ్రాహ్మణములు.— ఐతరేయ బ్రాహ్మణము, మంత్రిబ్రాహ్మణము, కౌషీతకీబ్రాహ్మణము అనునవి ముఖ్యము; ౨. సామవేద బ్రాహ్మణములు.8.— ప్రౌఢము,షడ్వింశము, సామవిధి, ఆర్షేయము, దేవతాధ్యాయము, ఉపనిషత్తు, సంహితోపనిషత్తు, వంశము అనునవి.— ఇందు (1) ప్రౌఢబ్రాహ్మణమునకు మహాబ్రాహ్మణము, తాండ్య బ్రాహ్మణము, పంచవింశతి బ్రాహ్మణము అను నామాంతరములు కలవు. ఇందు 25 అధ్యాయములు 350 ఖండములు కలవు. (2) షడ్వింశబ్రాహ్మణము.— ఇందు 6 ప్రపాఠకములు 68 ఖండములు 520 గ్రంధము గలవు. (3) సామవిధాన బ్రాహ్మణము.— మూఁడు ప్రపాఠకముల చిన్న గ్రంథము. (4) ఆర్షేయబ్రాహ్మణము.— ఆర్షేయబ్రాహ్మణము కౌథుమమనియు జైమినీయములేక తలవకారమనియు ద్వివిధము. (5) దేవతాధ్యాయబ్రాహ్మణము.— దీనికి అగ్నిబ్రాహ్మణమని నామాంతరము కలదు. (6) ఉపనిషద్బ్రాహ్మణము.— ఇదియే ఛాందోగ్యోపనిషత్తు. బ్రహ్మవిద్యకు ముఖ్యమైన దుపనిషత్తు. (7) సంహితోపనిషద్బ్రాహ్మణము.— ఇది యైదనువాకముల చిన్న గ్రంథము. (8) వంశబ్రాహ్మణము.— సామవేద సంప్రదాయప్రవర్తకుల వంశపరంపరలు వక్కాణింపఁబడియె; III. (1) కృష్ణయజుర్వేద బ్రాహ్మణము.— (దీనికి మూఁడుశాఖలు.— కఠశాఖ, మైత్రాయణీయశాఖ, తైత్తిరీయము.) (2) శుక్లయజుర్వేదబ్రాహ్మణము.— శతపథమను పేర వెలయుచున్న యీబ్రాహ్మణము గుణము నందును బరిమాణమునందునుగూడ గొప్పది. దీనికి మాధ్యం దినమనియు, కాణ్వమనియు రెండు పాఠములుగలవు. మాధ్యందినము 14 కాండములును, 6000 కండికలును, కాణ్వము 17 కాండములును, 7624 కండికలును ఉన్నట్లు కనఁబడుచున్నవి. ౧. మాధ్యందినము లోని కాండములు 14.— హవిర్యజ్ఞము, ఏకపదిక, అధ్వరము, గ్రహము, సవము, ఉఖాసంభరణము, హస్తిఘటశతము, చితి, సంచితి, అగ్నిరహస్యము, అష్టాధ్యాయి, మధ్యమము, అశ్వమేధము, అరణ్యకము; ౨.కాణ్వములోని కాండములు 17 —హవ్యవాహము, ఏకవాయువు, ఉద్ధరము, అధ్వరము,గ్రహము,వాజపేయము,రాజసూయము, ఉఖాసంభరణము, హస్తిఘటము,చితి, శతరుద్రీయము, అష్టాధ్యాయి, మధ్యమము, అశ్వమేధము,అగ్నిరహస్యము,అరణ్యకము, 17 ప కాండముకానరాదు; IV.అథర్వబ్రాహ్మణము.—గోపథము. ఇదిపూర్వభాగము, ఉత్తరభాగమునని ద్వివిధము. పూర్వభాగమునందైదును, ఉత్తరభాగమునందాఱును ప్రపాఠకములుకలవు. ఇత్యాది. (చూ, వేదము, ఉపవిద్యలు, యజుర్వేదము, తైత్తిరీయబ్రాహ్మణము,తైత్తిరీయసంహిత, ఐతరేయబ్రాహ్మణము, వాఙ్మయము, బ్రాహ్మణములు); 2. బ్రాహ్మణసమూహము: బాడబ్యము- బాడవ్యము, బ్రాహ్మణ్యము. (చూ, స్వస్తి. ముఖుఁడు.1.)

బ్రాహ్మణములు. అం. (చూ, బ్రాహ్మణము) ఇవి తత్తత్కాలమందలి మతధర్మములను వర్ణవ్యవస్థలనుసాంఘికాచారములను దెలియఁజేయుచున్నవి. మంత్రములను యజ్ఞాదిక్రియలకు సమన్వయింపఁజేయు వ్యాఖ్యానరూపమైన గ్రంథము బ్రాహ్మణము, తైత్తి-

రీయ-శతపథ-ఋగ్వేద-సామవేద- యజుర్వేద-అథర్వ (గోపథము)- ఐతరేయ-కౌషీతకీ (శాంఖాయన)-మంత్రి-కృష్ణయజుర్వేద-శుక్లయజుర్వేద (శతసథము) బ్రాహ్మణములు. మఱియు అంతర్యామి బ్రాహ్మణము: (చూ, వేదము.)

బ్రాహ్మణయష్టిక. సం. వి. ఆ. స్త్రీ. బారంగి *: చూ, హంజిక.

బ్రాహ్మణాచ్ఛంసుఁడు. అం: చూ, ఋత్విజుఁడు. 1.

బ్రాహ్మణాయనుఁడు. సం.వి. అ.పుం. విద్వాంసుఁడును సత్కర్మపరుఁడు నైనవంశకర్తవలనఁ బుట్టిన విప్రుఁడు: చూ, స్వస్తిముఖుఁడు. 1.

బ్రాహ్మణార్థము. సం. వి. అ. పితృతిథులయందాహ్వానింపఁబడినవారు మంత్రియుక్తముగఁ జేయు భోజనము: చూ, సావము (1).

బ్రాహ్మణి. సం.వి. ఈ. స్త్రీ. 1.=బాపనక్క. బ్రాహ్మణునిభార్య: చూ, భార్య; 2. నలికండ్లపాము: చూ, సర్పము; 3: చూ, బ్రాహ్మణయష్టిక *.

బ్రాహ్మణుఁడు. సం. వి. అ. పుం.=పాఱుఁడు-బాపఁడు-బొమ్మఁడు. కాశీ. 3, ఆ. 89; "సత్యం దానమథాద్రోహమానృశంస్యం త్రపాఘృణా। తపశ్చదృశ్యతే యత్ర స బ్రాహ్మణ ఇతి స్మృతః."(భారతము.): చూ, స్వస్తిముఖుఁడు. 1.

బ్రాహ్మణులు. అం. (౧. చూ, కల్పసూత్రములు) "శిక్షావ్యాకరణంఛన్దోనిరుక్తంజ్యోతిషంతథా, కల్పశ్చేతి షడంగానివేదస్యాహుర్మనీషిణః॥ శౌచాచారస్థితస్సమ్యగ్విఘసాశీగురుప్రియః। నిత్యవ్రతీ సత్యపరస్స వై బ్రాహ్మణ ఉచ్యతే॥" అట్టి బ్రాహ్మణులలో.— "మహారాష్ట్రాన్ధ్ర ద్రవిడాః కర్ణాటాశ్చైవ ఘూర్జరాః, ద్రావిడాః పంచ భాషోక్తా విన్ధ్య దక్షిణవాసినః." ౧ మహారాష్ట్రులు, ౨ ఆన్ధ్రులు, 3 ద్రావిడులు, ౪ కర్ణాటకులు, ౫ ఘూర్జరులు వీరు పంచద్రావిడులు. అందు ౧. మహారాష్ట్ర బ్రాహ్మణులు.—(చూ, మహారాష్ట్ర బ్రాహ్మణులు) వారిలో కాణ్వులు, కర్ణాటక బ్రాహ్మణులు, కీర్షంతబ్రాహ్మణులు. కొంకణస్థ బ్రాహ్మణాలు, ఝాడేబ్రాహ్మణులు, దేవ ఋక్షబ్రాహ్మణులు, పళశబ్రాహ్మణులు, దేశస్థబ్రాహ్మణులు, మాధ్యందిన-బ్రాహ్మణులు, బరాడీ బ్రాహ్మణులు, కళంకీ బ్రాహ్మణులు, పాధ్యాబ్రాహ్మణులు, బ్రాహ్మణజాయీలు, హావశాబ్రాహ్మణులు, సాపారాబ్రాహ్మణులు, గోముఖబ్రాహ్మణులు, కుండక బ్రాహ్మణులు. (వీరందఱు మహారాష్ట్ర దేశమునఁగల బ్రాహ్మణశాఖలలోనివారు.); ౨. ఆన్ధ్రులు.—(చూ, ఆంధ్రులు 653 పొరట); 3. ద్రావిడులు.—(చూ, ద్రావిడులు 1528 పొరట); ౪. కర్ణాటకులు.—(చూ, కర్ణాటకులు 755 పొరట). కన్నడభాష మాట్లాడు దేశమందలి బ్రాహ్మణులు కర్ణాటకులు. వీరిలో.—(1) అరవత్తొక్కలు అను బ్రాహ్మణులు.—ఇందు ఉరిచి బ్రాహ్మణులు, కన్నడ బ్రాహ్మణులు, కుమ్మె బ్రాహ్మణులు, నగరబ్రాహ్మణులు, బొబ్బరబ్రాహ్మణులు చేరుదురు. (2) అమలవాసీ బ్రాహ్మణులు మళయాళమున దేవాలయార్చకులు. (3) నంబూరి బ్రాహ్మణులు మళయాళదేశపువారే. (4) హొట్టిబ్రాహ్మణులు కన్నడదేశమున దేవాలయార్చకులుగనున్నారు; (5) మూత్తదుబ్రాహ్మణులు కేరళదేశస్థులు. (6) పట్టుర బ్రాహ్మణులు (చూ, పట్టుర బ్రాహ్మణులు 1663 పొరట); ౫. ఘూర్జరబ్రాహ్మణులు.— (తకారాది అనుబంధములో "చూ, ఘూర్జర బ్రాహ్మణులు.") వీరిలో అగస్త్యులువారు అను బ్రా

హ్మణులు, అక్షయమంగళులను బ్రాహ్మణులు, అనావలులను బ్రాహ్మణులు, ఔదీచ్యబ్రాహ్మణులు, కపిల బ్రాహ్మణులు, ఖదాయతీ బ్రాహ్మణులు, ఖేడావాలురను బ్రాహ్మణులు, గయావళీబ్రాహ్మణులు, గుగలీబ్రాహ్మణులు, గోమతి వాలురను బ్రాహ్మణులు, చౌబిషులను బ్రాహ్మణులు, జంబుబ్రాహ్మణులు, ఝాలోరాబ్రాహ్మణులు, తపోధనులను బ్రాహ్మణులు, తలాజీయబ్రాహ్మణులు, దధీచిబ్రాహ్మణులు, నర్సిపరబ్రాహ్మణులు, పారాశర్యబ్రాహ్మణులు, పేర్తివాలురను బ్రాహ్మణులు, భార్గవబ్రాహ్మణులు, మొతాలలు అను బ్రాహ్మణులు, యాజ్ఞికవాలురను బ్రాహ్మణులు, రజవాలురను బ్రాహ్మణులు, వటులురను బ్రాహ్మణులు, వళాంద్రి బ్రాహ్మణులు, వాల్మీక బ్రాహ్మణులు, శ్రీమలి బ్రాహ్మణులు, సజోదాబ్రాహ్మణులు; తద్విశేషములు.—(౧) శైవబ్రాహ్మణులు — (చూ, శైవబ్రాహ్మణులు—వీరిలో శాక్తేయ బ్రాహ్మణులు చేరియున్నారు: చూ, శాక్తేయ బ్రాహ్మణులు); (౨). పంచగౌడులు.—౧ సారస్వతులు, ౨ కన్యాకుబ్జులు, 3 గౌడులు, ౪ ఉత్కళులు, ౫ మైథిలులనియు పంచవిధములుగల గౌడబ్రాహ్మణులు వింధ్యకుత్తరమున వర్తింపుచున్నారు. అందు.—౧సారస్వతులు.వీరిలో మొదటి తెగకు:-(చూ, కపూరియెబ్రాహ్మణులు; రెండవ తెగకు:— చూ, ఆచార్యే అను బ్రాహ్మణులు; మూఁడవ తెగకు:—చూ,ఆమగోత్రిబ్రాహ్మణులు.); ౨ కన్యాకుబ్జులు.—(చూ, కన్యాకుబ్జులు); 3 గౌడులు.—(చూ, గౌడి (డ) బ్రాహ్మణులు); ౪ ఉత్కళులు.—(చూ, ఉత్కళబ్రాహ్మణులు); ౫ మైథిలులు.—(చూ, మైథిలులు); (౩): చూ, నేపాళదేశపు బ్రాహ్మణుల వారిజాతులయొక్క నామములు; (౪): చూ, దశవిధబ్రాహ్మణులు. ఇత్యాది; 2: చూ, మనుష్యవర్ణములు.

బ్రాహ్మణోత్తమదేవతా. లో. బ్రాహ్మణుఁడే నాదైవము. "దర్పమతి బ్రాహ్మణోత్తమ దైవమనెను, బుద్ధి" స్వా. 8, ఆ. 3.

బ్రాహ్మణ్యము సం. వి. అ. న. 1: చూ, బ్రాహ్మణము. 1; 2. బ్రాహ్మణభావము; 3. బ్రాహ్మణకర్మము.

బ్రాహ్మణ్యుఁడు. సం. వి. అ. పుం. శని: చూ, రాహువు. 2.

బ్రాహ్మము. సం. వి. అ. న. 1. పెద్దవ్రేలి మొదటనుండెడు బ్రహ్మతీర్థము; పుం. 2. విద్యయునాచారముఁగలవరునిఁదాఁ బిలిచి వధూసహితముగ వస్త్రాదులచే నలంకరించి పూజించి కన్యనిచ్చిచేయు వివాహము: చూ, వివాహము; విణ. 3. బ్రహ్మసంబంధమైనది; అం. 4: చూ, పురాణములు; 5: చూ, ఏకవింశతి స్థానకములు.

బ్రాహ్మి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, మాతృకలు; 2: చూ, సరస్వతి; 3. బాఁపనచీమ: చూ, పిపీలిక; 4. రూ-బ్రహ్మి. ఘాన్నగంటి*: చూ, శీతసారము; 5. బారంగి*: చూ, హంజిక; 6.=బ్రిమ్మి*: చూ, సోమెద. (సోమెదకూర అనియు); అం. 7: చూ, మాతలు.

బ్రాహ్మీతంత్రము. అం: చూ, తంత్రములు.

బ్రాహ్మ్యము. అం: చూ, వివాహములు.

# బ్రి

బ్రింగు. దే. అ. క్రి. 1: చూ, మెండుకొను. 3; 2: చూ, మఱుఁగుపడు; 3: చూ, స్నానమాడు; 4: చూ, మరణించు.అం,భా.తృ.87.

బ్రింగుడు. దే. విణ. 1. మజిఁగినది. (సం).— క్వాథితము, సిష్పక్వము; 2. మునిఁగినది: చూ, విగాహితము.

బ్రింగుడుపడు. ద్వి. అ. క్రి. రూ_బ్రింగు పడు: చూ, బ్రింగు. 2. (పె్రి. బ్రింగుడు పఱచు.) [భార. విరా. 2, ఆ. 192.

బ్రింగుడువాటు. ద్వి. వి. బ్రింగుడుపడుట.

బ్రింగువడు. ద్వి. అ. క్రి: చూ, రూ-బ్రిం గుడుపడు.

బ్రించు. దే. పె్రి. బ్రింగఁజేయు.

బ్రియ్యు. దే. అ. క్రి: చూ, నశించు.

బ్రిషి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-బ్రిషి.

బ్రిసి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

## బ్రే

బ్రేణీలు. వా. వి. బ: చూ, భక్ష్యము.

బ్రేవు. వా. వి. త్రేనుపునందలిధ్వని.

## బ్రో

బ్రోది. పై. వి.=వృద్ధి: చూ, వృద్ధి 4.

## బ్లా

బ్లాంకెటు. వా. వి.బడాతుపచ్ఛేడము(దుప్పటీ).

బ్లాకు. వా. వి. 1. నలుపు. "బ్లాకుబోర్డు"; 2. కొన్నిభాగములు కలిసినభూఖండము; 3.ప్రతిబింబపుబొమ్మ; 4. అగౌరవచిహ్నము. "బ్లాకుమార్కు."

## భ

భ. ఒకయక్షరము. సం. వి. అ. పుం. శుక్రుఁడు: చూ, రాహువు. 2.

భమ్. సం. వి. అ. పుం.నక్షత్రము:చూ, రిక్క.

భంగ. సం. వి. ఆ. స్త్రీ. బ. జనపవిత్తులు.

భంగపడు. మి. అ. క్రి: చూ, మొక్కపోవు.2.

భంగపాటు. మి. వి. భంగపడుట. భార. విరా. 1, ఆ. 53.

భంగపెట్టు. మి. స. క్రి: చూ, భంగించు.

భంగము. సం. వి.అ. పుం. 1.=బన్నము. చెఱు పు: చూ, హాని. 2; 2. అల: చూ, వీచి. 1; 3. అగౌరవము: చూ, నడి. 3; 4. రోగము: చూ, హానువు. 4; 5. ఒకానొకరోగము: చూ, హానువు. 4; 6: చూ, పహేలనము.

భంగి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1:చూ,విధము.1. భార. విరా. 1, ఆ. 296; ఈ. స్త్రీ. 2: చూ, భంగము. 3: 3: చూ, నేరుపు. 1; 4.=బంగి: చూ, బంగి. 1.

భంగించు. సం. స. క్రి: చూ, హేళనముచేయు.

భంగుర. సం. వి. ఆ. స్త్రీ.అతివిష*:చూ,విస.

భంగురము. సం. విణ. 1. నశించినది: అంతరి తము, ధ్వస్తము, నిర్వృతము; 2. వంకరైౖ నది: చూ, వేల్లితము. 2.

భంగ్యము. సం. విణ. రూ_భాంగీనము. భంగ లుపండునది (పొలము): చూ, భూమి. 1.

భంజకము. సం. విణ. విఱుచునది.

భంజనము. సం. వి. అ. న: చూ, విఱుపు. 1.

భంజళి. సం. వి. ఈ. స్త్రీ. పామువలె వంక రగాపోయెడి అశ్వగతి. రూ-భంజళిక: చూ, హయము. [2, ఆ. 101.

భంజళిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—పా.

భంజించు. సం. స. క్రి: చూ, విఱుచు.

భంజిక. సం. వి. ఆ. స్త్రీ. బారంగి*: చూ, హంజిక.

భంటాకి. సం. వి. ఈ. స్త్రీ: చూ, ములక. *.

భండకుఁడు. సం. విణ.=: చూ, బండగుఁడు.

భండనము. సం. వి. అ. న. 1: చూ, యుద్ధము;

2. కవచము: చూ, వారవారణము; 3: దు
శ్శ్లేష్మ. (తె).—కఱత, కల్లతనము.
భండారము. సం. వి. అ. పుం.=బండరము
బొక్కసము: చూ, పంటసాల.
భండి. సం. వి. ఈ.(స్త్రీ).రూ-భాండి. 1. మంజి
టి*: చూ, సమంగ. 1; 2. దిరిసెన*: చూ,
శ్యామవర్ణ; 3.చిట్టికూర:చూ,భండీరము. 2.
భండించే. సం. అ. క్రి. బంటాటలాడు.
భండిరము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-
భండీరము. 1—2—3.
భండీయము. సం. వి. అ.పుం:చూ,భండీరము.2.
భండీరము. సం. వి. అ. పుం. 1: చూ, భండి.1;
2:రూ-భండిరము-భండి-భండీరి-భండీలము,
అల్పమారిషము, ఊలుకము, కణమారిషము,
కీడేరము,గండీరము-గండీరి, ఘననామకము,
ఘనస్వరము,ఘోష, చిల్లి-ఛిల్లి,జీవాంతకము,
తండులి-తండులీకము-తండులీయకము-తం
డులీయము - తండులేరము, భండీయము.
(తె).—చిటి-చిట్టి, చిటికూర-చిట్టికూర,
యవంతిక.* (చూ, వృక్షము); 3: చూ,
భండి*.2.
భండీరి. సం. వి. ఈ. (స్త్రీ).—పై.—
భండీలము. సం. వి. అ. పుం.—పై.—
భండుఁడు. సం. వి. అ. పుం. ఆకతాయ: చూ,
వ్యాధుఁడు. 2.
భంబు. సం. వి. అ. న. 1. నక్షత్రము: చూ,
రిక్క; 2. ఆకాశము: చూ, సురవర్త్మము;
పుం. 3. కిరణము: చూ, పోయనము. 2.
భక్తము. సం. వి. అ. న. 1. అన్నము: చూ,
సాదము. (1); విశే. 2. భాగింపఁబడినది:
విభక్తము.
భక్తి. సం. వి. ఈ. (స్త్రీ). 1.=బత్తి. కొలువు:
చూ, సేవ. 1. (చూ, భక్తులు); 2.=బత్తి.
ఆయమతోఁగూడిన స్నేహము. లక్ష్మీ. 5,
ఆ. 150: చూ, విరాళి. 2; 3. పాలు: చూ,
భాగము. 1; వా. 4.=బత్తెము. కూలి:
చూ, సంబళము. 2, 5.=బాకి. నిలువ:చూ,
శేషము.
భక్తిలక్షణములు. అం: శ్రవణము, కీర్తనము,
స్మరణము, పాదసేవ, అర్చనము, వందనము,
దాస్యము, సఖ్యము, ఆత్మనివేదనము. (9)
భక్తుఁడు. సం. వి. అ. పుం.=బత్తుఁడు. భక్తి
గలవాఁడు, డింగరీఁడు: చూ,సేవకుఁడు.
భక్తులు. అం. 1: భక్తి ఎనిమిదివిధములు.—
భాగవత వాత్సల్యము, భగవ
త్పూజయందనుమోదము, భగవదర్చన, భగ
వద్విషయమునందదంభము, భగవత్కథా
శ్రవణేచ్ఛ, స్వరనేత్రాంగ వికారము, సదా
భగవదనుస్మరణము, అమాంసభక్షణము (8);
2: పరీక్షిత్తు, నారదుఁడు, ప్రహ్లాదుఁడు,
భార్గవి, పృథుఁడు, అక్రూరుఁడు, గరుత్మం
తుఁడు, ధనంజయుఁడు, బలిచక్రవర్తి. (9)
భక్షకుఁడు. సం. విశే: అదత్తి, అదనశీలుఁడు,
అద్మరుఁడు, ఔదరికుఁడు, ఖాద
కుఁడు, ఘసనుఁడు, ఘస్మరుఁడు, చము
లుఁడు, బహ్వాశిని, భోక్త. (తె).—ఆబూ
తికాఁడు, తిండికాఁడు, తిండిపోతు, తిండీఁ
డు, బోరెంపోతు, మింగనగొండి, మేఁతరి,
మేపరి; తద్వి.— ఒకరియింటి కూడుతిను
వాఁడు.—పరపిండాదుఁడు, పరాన్నుఁడు.
(చూ, మేపరి.)
భక్షణము. సం. వి. అ. న.తిండి:చూ,సాపాటు.
భక్షణీయము. సం. విశే: చూ, భక్ష్యము. 2.
భక్షించే. సం. స. క్రి: చూ, సాపడు. లక్ష్మీ.
4, ఆ. 103. [ము. 1.
భక్షితము. సం. విశే. తినఁబడినది: చూ, భుక్త
భక్ష్యంకారుఁడు. సం. విశే. పిండివంటవాఁడు:
చూ, సూపకారుఁడు.
భక్ష్యకారుఁడు. సం. విశే.—రూ-పై.—
భక్ష్యము. సం. వి. అ. న. 1.=పండేరము—

పణ్యాకారము. (తె).— తినుబండము, పండేరము–పణ్యారము, పిండివంట. తద్విశేషములు.—౧. పంచభక్ష్యములు:—భక్ష్యము, భోజ్యము, లేహ్యము, చోష్యము, పానీయము; ౨: అంగారపోళీ, అంగారపోణి. (తె).—అంగరపూవియ, అంగరపూలె-అంగరోలె; ౩: అతిరసము. (తె).—అరిసియ–అరిసె–అతిసియ–అజిసె; ౪: అపూపము–అపూపికము–ఆపూపికము, కాంసవము, చర్పటము, పూపము, పూపలిక, భూరిరంధ్రము. (తె).—అట్టు, అప్పచి–అప్పచ్చి, అప్పడము–అప్పళము; ౫: అవంతికము, ఉపపక్వము. (తె).—ఇడ్డెన, వాసెనకుడుము; ౬: (తె).—అప్పుఁగు–ఔఁగు; ౭: ఆఖ్య, ఉపకారిక. (తె).—ఉక్కెడ, ఉక్కెఱ; ౮: (తె).—ఆమవడ–ఆవడ; ౯: (తె).—ఇంచిమంచి; ౧౦: ఇడి, ఇడికుడక, ఇడికుడుము; ౧౧: ఉష్ణ్యము, పిశరము–పైశరము; ౧౨: ఉట్రిపడియము; ౧౩: ఉత్కారిక, కేకుందకము–కేకుందము, ఖండపాలము, ఖాండికము, మోదకము. (తె)–ఉండ్రము–ఉండ్రాలు, కుడుము; ౧౪: ఉపమ–ఉప్మ; ౧౫: ఉప్పుడుపిండి; ౧౬: ఉలుప–పులుప, ఊరుఁబిండి, ఊరుపు–ఊర్పు, తోక్కు–తోక్కుడు, పచ్చడి, పడిదియము–పడిదెము, పిండిమిరియము, బజ్జి; ౧౭: ఏలకికాయ; ౧౮: కడియపుటట్టు; ౧౯: కపోళి; ౨౦: కరంజము. (తె).—కర్జకాయ, కజాయము–కజ్జాయము–కజ్జము–కజ్జియము – కజ్జెము; ౨౧: కవణము; ౨౨: (తె).—కూళ్ళాపిడలు; ౨౩: కైకుందికము; ౨౪: కోవా; ౨౫: కాబేరము; ౨౬: (తె).—కొమ్ములు; ౨౭: ఖండఖండితము, పూరిక. (తె).—పూరి– పూరీ; ౨౮: గుడపిండము; ౨౯: ఘారిక. (తె).—గారియ–గారె, వడ; ౩౦: (తె).—గోరుమీటులు; ౩౧: చరువ్రిణము, చిత్రాపూపము; ౩౨: చర్పటి. (తె).— ఒబ్బట్టు–బొబ్బట్టు; ౩౩: చామ్యము; ౩౪: (తె).—చిరమిడి, చేలిమిడి; ౩౫: (తె).—చేగోడి; ౩౬: (తె).—చేల్లగుత్తులు; ౩౭: (తె).—చోఁపట్టు; ౩౮: (తె).—జిలేబి; ౩౯: (తె).—జిల్లేడుకాయ; ౪౦: (తె).—జీడియ–జీడె; ౪౧: దోషకము. (తె).—దోసియ–దోసె; ౪౨: (తె).—దిబ్బరొట్టె; ౪౩: (తె).—నాస్తెల; ౪౪: (తె).—నిడికుడక; ౪౫: (తె).—నిప్పటి–నిప్పట్టు; ౪౬: (తె).—నీరువత్తిగ, నీరొట్టియ–నీరొట్టు–నీరొట్టె; ౪౭: (తె).—పకోడి–పగోడా; ౪౮: (తె).—పప్పు; ౪౯: (తె).–పాలకాయ; ౫౦: (తె).—పాలమీఁగడలు; ౫౧: (తె).—పిండివడియము; ౫౨: (తె).—పుడుఁకులు–పుణుఁకులు; ౫౩: పూరణము–పూర్ణము. (తె).—పూర్ణము; ౫౪: పూరము; ౫౫: (తె).—పూసకజ్జెము; ౫౬: ఫేనిక. (తె).—ఫేణి–బేణి; ౫౭: (తె).–పొంగరము–పొంగరాలు–బొంగరాలు; ౫౮: (తె).—పోఁకపేరు–పోఁకఉండలు; ౫౯: (తె).—పోళె–పోళి–పోళె; ౬౦: (తె).—బటానాలు; ౬౧: (తె).—బడికోడి; ౬౨: (తె).—బరిడెగవ్వ; ౬౩. (తె).—బిళ్లకుడుములు; ౬౪: (తె).—బుడుసు; ౬౫: (తె).—బూరియ–బూరె; ౬౬: (తె).—బెరద; ౬౭: (తె)–బొణిగలు; ౬౮: (తె).—బొరిలింగకాయ; ౬౯: (తె).—మడత; ౭౦: (తె).—మణుఁగుబూలు; ౭౧: (తె).—మిఠాయి; ౭౨: (తె).—మినుపపోఁక, మినుపసున్ని, సుకిని–సుకియ–సుకుని–సున్ని; ౭౩: (తె).–ముక్కులు; ౭౪: (తె).—ముత్తెపుఁజిప్ప ౭౫: మాండము. (తె).—మోరుండ

కొబ్బరి యుండ; ౨౬: యంత్రిక, సంయావము. (తె).—జేంతిక, సాజెపత్తు; ౨౭: (తె).—రొట్టెయ-రొట్టె; ౨౮: (తె).—వెన్నపడిదము- వెన్నపాలకాయ-వెన్నప్పము, వెన్నమెఱుఁగు, వెన్నయుండ; ౨౯: (తె)—సడికుడక; ౩౦: (తె).—పరడాలు; ౩౧: సేవిక. (తె). సేవ-సేవియ-సేవె; ౩౨: (తె).—సొజ్జెబూరె; ౩౩: (తె)—హోళిగ-ఓళిగ; మఱియు.—౩౪: అడ్డటిక; ౩౫: అడ్డాణము; ౩౬: అమృతకలశము; ౩౭: అమృతఫలము; ౩౮: అర్పటము; ౩౯: ఖాద్యము; ౪౦: చంద్రికాంతము; ౪౧: తైతిలము; ౪౨: పిష్టకము; ౪౩: పుస్తము. ఇత్యాది భక్ష్యవిశేషంబులు గలవు. (౧౩-౨౩ కడనున్న పదములు ఒకటే అని కొందఱు)(చూ, సాపాటు: చూ, సాదము(1). (మిగతవానికి "చూ, హోళిగ."); విణ. 2. తినఁదగినది: ఖాద్యము, భక్షణీయము.

భక్ష్యఃములు. అం: చూ, భక్ష్యము. 1.

భగంధరము. సం. వి అ.పుం. మర్మస్థానమునందలివ్రణము: చూ, వ్రణము.

భగణము. అం. (ఒక గురువు-రెండు లఘువులు. ఉదా.—రాముఁడు.)చూ, అష్టగణలక్షణము.

భగము. సం. వి. అ. పుం. 1. యూ-భాగ్యము. శ్రీ: చూ, సంపత్తి 1; 2. వీర్యము: చూ, రేతస్సు. 1; 3: చూ, వాంఛ; 4. తెలివి: చూ, స్వాల్లేఖము. 2; 5: చూ, వైరాగ్యము; 6. కీర్తి: చూ, సమాఖ్య. 1; 7: చూ, మాహాత్మ్యము; 8: చూ, సన్మానము; 9: చూ, యత్నము; 10: చూ, ధర్మము. 1; 11: చూ, మోక్షము; 12.=పంగు: అంకతి, అవాచ్యదేశము, ఆవకము, ఆశము, ఇ, ఉత్తమాంగము, ఉపస్థ, ఓ, కందర్పకూపము, కామమందిరము, కర్ణకోశము, కోశము-కోషము, క్షేత్రము, గుహ్యము, గూఢము, జ, జన్మనక్షత్ర, పుష్పపథము, పరిక్రృతి, బంధురము-బంధూరము, బింబము, యోని, రతము, రతి, రతికుహరము, రతిగృహము, సంధి, సంబాధము, సంసారమార్గము, స్మరకూపకము, స్మరాంగారము. (తె) —ఆచ్చోటు-అచ్చోటు, ఆఁడుగుఱి, ఒడికట్టు, కచ్చె, కరి, గుంట, దుబ్బ, దూపె, పంగు, పాపఁటఁగనుతావు, బుత్త, ుయ్య, మరునిల్లు, సందు; తద్విశేషములు.— ౧. ఉపస్థలోపల నడుమ మొగ్గగలది:— తిర్యక్కోశము; ౨. పశుయోనికి. (తె).— ఒడి, కరి-కటి; ౩. యోని మూలము:— ఉదకము, కల్మాషి. (తె).— కచ్చెమొదలు; ౪. యోనిలోపలితావు:— కోశము; ౫. స్త్రీపురుషులగుఱి.— అవకరము, అవస్కరము, కౌపీనము, కౌలీనము, గుహ్యము, గూఢము, వరాంగము, వ్యంజనము; ౬. స్త్రీలశోణితసంచారస్థానము:— జానువు, (మిగతవానికి "చూ, స్మరాంగారము."); 13. బలము: చూ, శక్తి. 1; 14.=బాగు: చూ, యోగ్యత; అం. 15: చూ, చుంబనస్థానములు; 16: చూ, స్త్రీలక్షణాంగములు. (భగము తాఁబేటివీఁపు-ఏనుఁగువీఁపు-రోమము-చిన్నముక్కు-విస్తీర్ణము -తామరపువ్వుటేకు ఈయాఱును గల్గియున్న శుభగములు. ఖరపృష్ఠము-మండూకపృష్ఠము-రోమరహితము-దీర్ఘనాశికము-సంకీర్ణము-వికశము ఈయాఱును గలిగిన మధ్యమములు. కుడిప్రక్క నెత్తుగనున్న కొడుకులఁగనును. ఎడమప్రక్క నెత్తుగనున్న కన్యకలఁగనును. రావిచిగురాకువలెనున్న సౌభాగ్యవతియు పుణ్యాత్మురాలునునగు. కుడమడియున్న రాజపత్నియగు. ఎడమమడియున్న గొడ్రాలగు. మచ్చయున్నమగనిఁజంపును. తాఁబేటివీఁపువలెనుండి సమమైనునుపు గలిగిన

శుభప్రదమై పుత్రప్రదమై ధనధాన్యములు గలుగఁజేయును. చివరను కుంకుమవర్ణమై యొజ్జనిమచ్చేయున్న నుత్తమురాలగు. ఈమచ్చే దక్షిణభాగముననున్నను బ్రశస్తము. నిర్మాంసమై మిక్కిలిపొడవై తెల్లనినాడితోఁ గూడిన దౌర్భాగ్యురాలై దరిద్రదుఃఖమనుభవించును. దీర్ఘమైన మగని మామను మఱఁదినిఁజంపును.); 17: చూ, కళాస్థానములు.

భగవంతుఁడు. సం. వి. త్. పుం. రూ-భగవానుఁడు. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, బుద్ధుఁడు; విణ. 4: చూ, సన్మానితుఁడు.

భగవతి. సం. వి. ఈ. స్త్రీ. 1. నది: చూ, హ్రదిని (నది); 2: చూ, సరస్వతి; 3. పార్వతి: చూ, హైమవతి (పార్వతి); విణ. 4. పూజ్యస్త్రీ: చూ, స్త్రీ.

భగవత్కథాశ్రవణేచ్ఛ. అం: చూ, భక్తులు.

భగవత్పూజయందనుమోదము. అం: చూ, భక్తులు.

భగవదర్చన. అం.—పై.— [భక్తులు.

భగవద్విషయము నందలి దంభము. అం: చూ,

భగవానుఁడు. సం. వి. త్. పుం: చూ, రూ—భగవంతుఁడు.

భగిని. సం. వి. ఈ. స్త్రీ. రూ-భగ్ని. 1: చూ, సహోదరి; అం. 2: చూ, గయాపిండదానార్హులు.

భగినీపుత్రుఁడు. అం: చూ, భ్రాతృజుఁడు.

భగాలి. సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.

భగీరథుఁడు.అం:చూ,మహారాజులు (రాజు. 1.)

భగుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; అం. 2: చూ, ఆదిత్యులు.

భగురు.అం.(భ + గ. ఉదా.-మాధవుఁడా):చూ, ఉపగణములు.

భగ్నచ్ఛందము. అం: చూ, వాక్యదోషము.

భగ్నమగు. మి. అ. క్రి: చూ, మొక్కపోవు.1

భగ్నము. సం. విణ.=బన్నము. భంగము నొందినది: (తె).—బజీతు.

భగ్ని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—భగిని.

భజన. సం. వి. ఆ. స్త్రీ. రూ-భజనము. 1: చూ, సేవ. "రామభజన"; 2. భాగించుట: చూ, విభజనము.

భజనము. సం. వి. అ. న.—పై.—

భజమానము. సం. విణ. 1. సేవించునది: చూ, సేవితము; 2. భాగించునది: చూ, విభాజకము;3.న్యాయముతోఁగూడినది: చూ, యోగ్యము. 2.

భజించు. సం. స. క్రి. 1. కొలుచు: చూ,సేవించు; 2. భాగించు: చూ, విభజించు.

భజిష్యము. సం. విణ. 1. సేవింపఁదగినది: చూ, సేవ్యము;2.భాగింపఁదగినది:చూ,విభాజ్యము.

భటము. సం. వి. అ. పుం. దినముయొక్క పదునేనవభాగము: చూ, దినభాగములు (వాసరము.)

భటిత్రము. సం. విణ. ఇనుపసలాకను గ్రుచ్చి కాల్చినది: చూ, కఱకుట్లు:చూ, మాంసము.

భటుఁడు. సం. వి. అ. పుం.=బంటు. 1. అతిరథుఁడు, అస్త్రజీవి-అస్త్రజీవుఁడు, ఆరభటుఁడు, ఉష్ణుఁడు, ఊష్మలుఁడు, ఏకవీరుఁడు, క్షేపకుఁడు, పత్తి, పడికుఁడు, పదాజి-పదాతి, పద్గుఁడు,పాదాతికుఁడు,యోధ-యోధుఁడు-యోద్ధ, హంవీరుఁడు.(తె).—ఒంటరులు, కాలరి, కాలిబంటు-కాల్బంటు, కాలుమానిసి, కాలురువు—కాల్వురు, జోదు, నడజోదు, పదగుఁడు, పరి, పేద, బంటు, మానిసి, లెంక-లేఁక, సిపాయి; తద్విశేషములు.— ౧. పదాతిసేనకు.— పాదాతము. (తె).—కాలుబలము, మంది; ౨. రక్షణార్థముకూడఁబోవుబంటునకు.—అంగరక్షకుఁడు, పరిచరుఁడు, పరిధిస్థుఁడు. (తె).—

పారివాఁడు; 3: (చూ, మహారథుఁడు). (మిగతవానికి: "చూ, హంవీరుఁడు. 2."); 2. పనివాఁడు: చూ, సేవకుఁడు; వా. 3. కార్చారి: చూ, వ్యవహర్త. 2.

భట్టారకుఁడు. సం. వి. అ. పుం. 1. (నాట్యపరిభాషయందు) రాజు: చూ, రాజు. 1; 2: చూ, సన్యాసి; 3: చూ, సూర్యుఁడు.

భట్టికావ్యము. అం. (ఈగ్రంథమునుభట్టివ్రాసెను): చూ, కావ్యనాటకములు.

భట్టిని. సం. వి. ఈ. స్త్రీ. 1. (నాట్యపరిభాషయందు) రాజుభార్య: చూ, భార్య; 2. బ్రాహ్మణునిభార్య: చూ, భార్య.

భట్టు. సం. వి. ఉ. పుం.=బొట్టు:చూ,బొట్టు.7.

భట్టుఁడు. సం. వి. అ. పుం=బట్టు: చూ, పాఠకుఁడు. [ము. 9.)

భటాగ్రజులు. అం: చూ, సభాంగములు (అంగ

భద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, తిథి. 1; 2. గంగ: చూ, నది; 3. బౌద్ధదేవి: చూ, స్వాహా. 2; 4. కృష్ణుని అష్టమహిషులలో నొకతె: చూ, మహిషులు.

భద్రకము. అం: చూ, వృత్తము. 1. (౧. ర-న-ర గణములు. 9వ ఛందస్సు; ౨. న-న-ర-వగణములు. 7 యతి. 11వ ఛందస్సు; 3. భ-ర-న-ర-న-ర-న గురువులు. 12 యతి. 22వ ఛందస్సు అని త్రివిధము.)

భద్రకుంభము. సం. వి. అ. పుం: చూ, పూర్ణకుంభము.

భద్రదారువు. సం. వి. ఉ. న:చూ, దేవదారి.*

భద్రపదము. అం: చూ, భద్రము. 8.

భద్రపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. గుమ్మడు*: చూ, సర్వతోభద్ర.

భద్రబల. సం. వి. ఆ.స్త్రీ:చూ,లంజెసవరము*.

భద్రము. సం. వి. అ. న.1. కల్యాణము: చూ, శుభము. 1; 2. బంగారు:చూ, లోహము.1; 3. నాగముస్తె*: చూ, హరిత. (తృణము. 1.); అం. 4: చూ, కరణములు; పుం. 5. గజజాతివిశేషము: చూ, హస్తి. (ఈజాతిగజము శుభకార్యములయందు పురప్రచారయోగ్యమైనది); 6. ఎద్దు:చూ, వృషభము. 1; 7. కాటుకపిట్ట: చూ, శకుంతి(పిచ్చుక.); 8. రూ-భద్రపదము-భాద్రపదము: చూ, మాసము. 1; విణ. 9. శుభకరము: చూ, శుభము.1; 10 =పదిలము-బద్రము: చూ, హెచ్చరిక. 1; 11.=పద్దు. అంకెలవరుస: చూ, పద్దు. 3; 12: చూ, శైత్యము; అం. 13: చూ, గజజాతులు. [ము. 3*.

భద్రముస్తకము. సం. వి. అ. పుం: చూ, భద్ర

భద్రయవము. సం. వి. అ. న. కొడిసెకాయ, (కొడిసెపండు అనియు): చూ, వత్సకము.

భద్రరేణువు. సం. వి. ఉ. పుం. ఇంద్రుని ఏనుఁగు: చూ, హస్తి. [వాసన. 1.

భద్రశ్రీ. సం. వి. ఈ. స్త్రీ. చందనము: చూ,

భద్రసురము. సం. వి. అ. పుం. చేతికటారి: చూ, బాణము. 1.

భద్రాకరణము. సం. వి. అ. న:చూ, వపనము.

భద్రాశ్వము. సం. వి. అ. పుం. 1: చూ, నవఖండములు. 2. (చూ, ఇలావృతము); 2: చూ, వర్షములు.

భద్రాసనము. సం. వి. అ. న. మణులు మొదలగువానితోఁజేసిన రాజాసనము: చూ, ఆసనములు.

భద్రుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వీరభద్రుఁడు. (చూ, ప్రభ. 4.); 2: చూ, శివుఁడు; 3.=పదిలుఁడు: చూ, మేలుకొనియుండువాఁడు; అం. 4: చూ, పురుషజాతులు. 1. [పత్రిల.

భద్రేల. సం. వి. ఆ. స్త్రీ. సన్నయేలకి*: చూ,

భయంకరము. సం. విణ. భయమును పుట్టించునది: చూ, రౌరవము. 2.

భయంకరుఁడు. సం. విణ: చూ, వెఱపరి.

భయద్రుతుఁడు. సం-విణ: చూ, వెనుదీయువాఁడు.

భయపడు. మి. అ. క్రి: చూ, స్రుక్కు. 6.

భయపెట్టు. మి. స. క్రి: చూ, వెఱపించు.

భయము. సం. వి. అ. న. 1: చూ, సాధ్వసము; విణ. 2: చూ, భయంకరము; అం. 3: చూ, శిక్షాకాలములు; 4: చూ, స్థాయీభావములు; 5: చూ, పాశములు.

భయముడిపి యాదరించినవాఁడు. అం. 1: చూ, గయాపిండప్రదానార్హులు; 2: చూ, పితలు.

భయముదీర్చినవాఁడు. అం.—పై.—

భయశీలుఁడు. సం. విణ: చూ, వెఱపరి.

భయానకము. సం. వి. అ. పుం. 1. పులి: చూ, శార్దూలము. 1; 2. రాహువు: చూ, రాహువు. 2; విణ. 3. భయానకరసముగలది: చూ, రౌరవము. 2; అం. 4: చూ, రసములు.

భయాపహుఁడు సం. వి. అ. పుం. మండలేశ్వరుఁడు: చూ, రాజు. 1.

భరంతు. వా. వి. ఇంటిమట్టము.

భరందు. వా. వి: బ్రింది-బాంది-బరందు.

భరటుఁడు. సం. వి. అ. పుం. 1.=వరటుఁడు. కూలివాఁడు: చూ, సంబళకాఁడు; 2. కుమ్మరి: చూ, మృత్కారుఁడు.

భరణము. సం. వి. అ. న. 1. భరించుట; 2. రూ-భరణ్యము. కూలి: చూ, సంబళిక. 2; 3. జీతము: చూ, సంబళిక. 2; 4: చూ, మనోవృత్తి; 5. ఇరువదితూములమానము.

భరణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకనక్షత్రము: చూ, రిక్క; 2: చూ, భూమి. 1; 3.=బరిణె-పక్కణి: చూ, పాత్రము. 6.

భరణ్యము. సం. వి. అ. న. 1. కూలి: చూ, సంబళిక. 2; 2. జీతము: చూ, సంబళిక. 2.

భరతము. అం. 1. నాట్యమునకు భరతముని పేరు: చూ, నాట్యము. 1; 2.=బరతుపిట్ట: చూ, సాఁకుడుపులుఁగు; అం. 3: చూ, నవఖండములు; 4: చూ, కళలు; 5: చూ, ఖండములు.

భరతవాక్యము. అం: చూ, ఇతివృత్తవిస్తరము. (వివక్షితార్థ ప్రతిపాదనాదియౌ లక్షణములతో నాటకములను జరిపి తుదను దేశక్షేమము కోఱకు సూత్రధారుఁడాశీర్వాదము చేయును. ఆపద్యమే భరతవాక్యము.)

భరతశాస్త్రగ్రంధములు. అం: శార్ఙ్గదేవ ప్రోక్త సంగీత రత్నాకరము, నారదీయరత్నాకరము, స్వరరాగ సుధారసము, సోమనాథీయము, స్వరమేళకళానిధి, సంకలిత రత్నాకరము, రాగమంజూష, శ్రుతిరంజని, భరతార్ణవము, సుధాసంగ్రహము, నృత్యసంగ్రహము, అభినయ దర్పణము, కోహలీయము, నృత్తవిద్యావినోదము, భరతసూత్రములు, శిలాలిసూత్రములు, కృశాశ్వసూత్రములు, అశ్వమేధ ప్రకరణము, రంగలక్ష్మీవిలాసము, సంగీతచూడామణి, సంగీతసారసంగ్రహము మొదలగునవి.

భరతసూత్రములు. అం. 1.—పై.—; 2. నాట్యమునకు భరతసూత్రము లాధారములు. (చూ, నాట్యము.)

భరతార్ణవము. అం: చూ, భరతశాస్త్ర గ్రంధములు.

భరద్వాజము. సం. వి. అ. పుం. రూ-భారద్వాజము, ఏటిప్రింత: చూ, వ్యాఘ్రాటము.

భరద్వాజబ్రాహ్మణులు. అం: చూ, కపూరియొ బ్రాహ్మణులు. (చూ, బ్రాహ్మణులు.)

భరద్వాజుఁడు. సం. వి. అ. పుం. 1. భరద్వాజుఁడను ముని: చూ, సన్న్యాసి; 2: చూ, ద్రోణుఁడు. 1; అం. 3: చూ, సప్తఋషులు (చూ, మహర్షులు); 4: చూ, బ్రహ్మలు.

భరము. సం. వి. అ. పుం. 1.=పరువు. అతిశ యము: చూ, హెచ్చే. 2; 2.=బరువు: చూ, భారము. 1; 3.=బారు-బారువ:చూ, రూ-భారము. 3.
భరించే. సం. స. క్రి. 1. మోచే: చూ, రూ-సంభరించే; 2. పోషించే: చూ,సంతరించే.1.
భర్గుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
భర్జనము. సం వి. అ. న: చూ, వేఁపు.
భర్జించే. సం. స. క్రి. 1: చూ, వేఁచే ; 2. శరీ రమునయిముడు, ఒంటఁబట్టు.
భర్త. సం. వి. ఋ. పుం. 1. మగఁడు: చూ, సామి. 2; విణ. 2: చూ, మోచేవాఁడు; 3: చూ, సంరక్షకుఁడు.
భర్తి. వా. సం. విణ. పూర్తి: చూ, సంపూర్ణము.
భర్తృదారకుఁడు. సం. వి. అ. పుం. (నాట్య పరిభాషయందు) యువరాజు:చూ,రాజు. 1.
భర్తృదారిక. సం వి. ఆ. స్త్రీ. (నాట్యపరి భాషయందు)రాజుకూఁతురు: చూ,నూన. 1
భర్త్సనము. సం. వి. అ. న. బెదరింపుమాట: చూ, శబ్దము. 2.
భర్మము. సం. వి. అ. న్. న. 1. బంగారు: చూ, లోహము. 1; సం. వి. న్. న. 2. జీతము: చూ, సంబళిక. 2.
భర్మాణి. అం: చూ, పంచమిజవిభాషలు.
భలము. అం.(భ + ల. ఉదా.—కేశవుఁడు):చూ, ఉపగణములు.
భల్లము. సం. వి. అ. న. 1.=బల్లెము: చూ, బాణము. 1; పుం. 2. (రూ-ఫల్లము-ఫల్లు కము-ఫల్లూకము-ఫల్లూగము-అచ్ఛఫల్లము-అచ్ఛభల్లము- అచ్ఛము- భల్లి- భల్లుకము-భల్లూకము-భాలూకము-భాల్లుకము.): చూ, ఎలుఁగుబంటి; అం. 3:చూ,బాణాగ్రములు.
భల్లాతకము. అం: చూ, ముప్పదిరెండాయుధ ములు: బాణము. 1.
భల్లాతకి. సం. వి. ఈ. స్త్రీ. 1. జీడి*: చూ, స్ఫోటశోఫ; అం. 2: చూ, లేహ్యములు; 3: చూ, స్త్రీరాగములు.
భల్లాకె.వా.సం.అవ్య.రూ-భల్లాకే:చూ,నేబాను.
భల్లాకే. వా. సం. అవ్య.—పై.—
భల్లుంగము. సం. వి. అ. పుం. గట్టిపెదురు*: చూ, వెదురు. (చూ, చేపాటికఱ్ఱ)
భల్లుకము. సం. వి. అ. పుం. 1: చూ, భల్లము. 2; 2 =మల్లు. కోఁతి: చూ, వానరము.
భల్లూకము. సం. వి. అ. పుం: చూ, రూ—భల్లు కము. 1.
భల్లూకముష్టిన్యాయము. పా. ఎలుఁగుబంటి పిడి కిలి యెన్నిపిధములను విడువదనురీతి.
భవంతి. వా. సం. వి. ఇ. పుం.=బవంతి. 1.ఇల్లు: చూ, సదనము. 1; 2: చేట్టుకొల్లా రము: చూ, సదనము. 1.
భవదీయము. సం. విణ. నీది.
భవనము. సం. వి. అ. న. 1: (తె).-అగుట, కావుట; 2. ఇల్లు: చూ, సదనము. 1.
భవనాసి. వా. వి. బిచ్చేగానిగిన్నె: చూ, పాత్రము. 6—౦౫.
భవము. సం. వి. అ. పుం. 1.=బౌము.పుట్టుక: చూ, సంభవము. 1; 2: చూ, సంసారము. 1; 3. ప్రాప్తి: చూ, లాభము. 1; 4: చూ, భవికము; 5: చూ, శక్తి. 1.
భవాదృశుఁడు. సం. విణ (శ్). నీవంటివాఁడు.
భవాని. సం. వి. ఈ. స్త్రీ: చూ, పార్వతి.
భవికము. సం. వి. అ. న. (రూ-భవుకము-భావుకము-భవ్యము- భవిష్యము- భవితవ్య ము) మేలు: చూ, శుభము. 1.
భవిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) కాఁగల స్వభావముగలవాఁడు:భవిష్ణువు, భూష్ణువు-
భవితవ్యము. సం. వి. అ. న. 1.=బయిసి-బవిసి, భాగ్యము: చూ, సంపత్తి. 1; 2: చూ, భవికము; విణ. 3. కాఁదగినది.
భవిలుఁడు. సం. విణ: చూ, విటుఁడు.

భవిష్ణువు. సం. విణ. (ఉ): చూ, భవిత.

భవిష్యత్తు. సం. విణ. (త్. ఈ. త్.) కాఁగలది: భవిష్యము, భవ్యము, భావి; అం. 2: చూ, క్రియాకాలములు.

భవిష్యత్కాలము. సం. వి. అ. న. రాఁగలకాలము: చూ, సాంపరాయము. 3. (చూ, కాలత్రియము). [చూ, రాఁగలపంట.

భవిష్యత్ఫలము. సం. వి. అ. న. ఉదర్కము:

భవిష్యద్దర్శకము. అం. రాఁగలకాలమును దెలుపును. (దీనినిల్కట్టుఅందురు).

భవిష్యము. సం. వి. అ. న. 1: చూ, భవికము; విణ. 2. కాఁగలది: చూ, భవితవ్యము. 3.

భవిష్యోత్తరము. అం: చూ, పురాణములు.

భవుఁడు. సం. వి. అ పుం: చూ, శివుఁడు.

భవ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. పార్వతి: చూ, హైమవతి (పార్వతి); 2. గజపిప్పలి *: చూ, శౌండి (పిప్పలి).

భవ్యము. సం. వి. అ. న. 1: చూ-భవికము; 2. ఎముక: చూ, శల్యము. 1; విణ. 3. శుభమైనది: చూ, శుభము. 1; 4. సత్యమైనది:చూ, సత్యము. 5; 5.యోగ్యమైనది: చూ, శ్రేష్ఠ్యము; 6. కాఁగలది: చూ, భవిష్యత్తు. [శునకము.

భషకము. సం. వి. అ. పుం. కుక్క: చూ,

భషణము. సం. వి. అ. న. కుక్కయొక్కమొఱుగు: చూ, స్వరము. 2. [భ్రమరము. 1.

భసలము. సం. వి. అ. పుం. తుమ్మెద: చూ,

భసితము. సం. వి. అ. న: చూ, భస్మము.

భస్త్రా. సం. వి. ఆ. స్త్రీ: గర్భము, చర్మప్రసేవిక, దృతి, పాణింధమము, భస్త్రి. (తె).- కొలిమితిత్తి, తిత్తి, తోలుతిత్తి.

భస్త్రి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

భస్త్రికాలవిత్తన్యాయము.పా.తిత్తినేదివైచినను దానికి భంగములేదు. కాని కోడవలియుంచి వచోఁ జీల్చివేయుననురీతి.

భస్మగంధిని. సం. వి. ఈ. స్త్రీ. రేణుకయనుగంధద్రవ్యము, హరేణువు: చూ, రాజార్హము.

భస్మగర్భ. సం. వి. ఆ. స్త్రీ. 1. కంపుటిరుగుడు*: చూ, శింశుప; 2. ఇరుగుడు*: చూ, శింశుప.

భస్మచ్ఛన్నాగ్నిన్యాయము. పా. బూడిదెచేఁ గప్పఁబడిన యగ్నిపయికి లేనట్లుండి లోపల గణగణలాడు చుండుననురీతి.

భస్మము. సం. వి. న్. పుం.=బసుమము: అర్ఘటము, ఉల్క, క్రితువు, క్షారము, పార్ఘటము, భసితము, భస్మము, భూతము, భూతి, రక్ష. (తె)— కరక, నిగులు-నివులు-నీఱు, పదడు, బగ్గి, బుగ్గి, బుసి, బసుమము, బూడిద-బూడిదె-బూడ్ద, బూతి-బూది-విబూది, వెలిమిడి-వెల్మిడి-వ్రేల్మిడి, సిగరి. తద్వి.— ౧: కుట్టు; ౨: తిరునీఱు; 3: భస్మము, భావము, విభూతి. (తె.).— విబూది; 3. పీకుఁగుపెంట; (మిగిలినవానికి " చూ, సిగరి. 1.")

భస్మములు. అం. సువర్ణ, రజిత, తామ్ర, నాగ, వంగ, సత్తు, లోహ, రస, శంఖ, శృంగ, అభ్రక, తాళక, విమల, సౌవీర, ఇంగిలీక, శిలాజిత్తు, గంధక, తుత్థ, పాషాణాది భస్మములు. (ఇవి అగ్నిపుటమువలన నగును.)

భస్మాంగుఁడు. సం. వి. అ. పుం:చూ, శివుఁడు.

భస్మీకరించు. సం. స. క్రి. భస్మముచేయు.

భళిరె.వా.సం.అవ్య.రూ-భళిరే: చూ, సెబాసు.

భళిరే. వా. సం. అవ్య.—పై.—

## భా

భా. సం. వి. అ. న్. స్త్రీ. 1: చూ, సూర్యుఁడు; 2. (సూర్యుని) కిరణము: చూ, హాయనము. 2; 3. (రూ-భాస్కు-భాజము-భాసము)=బాజే, కాంతి:చూ, వెలుతురు. 1.

భాంగీనము. సం. విణ: చూ, రూ-భంగ్యము.

భాండపుష్పము. సం. వి. అ. పుం: చూ, సర్పము. (త్రికాండ శేషము).

భాండము. సం. వి. అ. న. 1. తొడవు: చూ, భూషణము. 2; 2. గుఱ్ఱపుఁదొడవు: చూ, భూషణము. 2; 3.=బాండువ: అబ్దము, ఆ, ఉఖ, కరీరము, కలశము-కలసము, కలశి-కలసి, కుంభకము - కుంభము, కుంభి, కుటము, కుహానము, క్షురిక, ఖపురము, గుల్మము, ఘటము, ఘటి, చులుకము - చులూకము, నిపము, పరిఘము, భాజనము. (తె).—అలకి, కడవ, కుండ, పనఁటి-పరఁటి, ప్రివ్వ, బాండువ, బాన, మఱువ; తద్విశేషములు.—౧. అమృతకలశము; ౨. (తె).—అయిరేని-ఐరేని, అయిరేనికడవలు-ఐరేనికడవలు, అరివెునకుండలు-అటివెునకుండలు, జాజేగులు, పూజెకుండలు, పూజెగులు, పెండ్లికుండలు, బూఁజేగులు; 3. ఉఖ, ఉష్ట్రిక, కరినము, కుండము, కుండి, కుంభము, కుంభి, పిఠరము, స్థాలి. (తె).—పంటి-పనఁటి, లోవి, వంటకుండ; ౪. ఏతపుకడవను. (తె).—బాన; ౫. కంసాల, కలశి-కలసి, గర్గరి, జాలగోణిక, మంథని. (తె).—తరిగడవ, పెరుఁగుకడవ, పెరుఁగుముంత; ౬. (తె).—కడముంత-కడుముంత; ౭. (తె).—కావుపాఁతఱ; ౮. క్షున్ననము. (తె).—సూన; ౯. కుహానము, క్షురిక. (తె).—కుప్పియ-కుప్పె, జోడి-జోడీ, పింగాణి, పింగాణిచిప్ప; ౧౦. తె).—కూటికుండ; ౧౧. (తె).—కొడుము, బోడిగ; ౧౨. క్వణనము, హండికాసుతము. (తె).—అటిక; ౧౩. గంజ, గంధవాహము. (తె).—కల్లుకుండ, లొట్టి; ౧౪. (తె).—గల్ల; ౧౫. గుండ్రనికుండను. (తె).-కుండ; ౧౬. (తె).-గురిగ-గురిగి-గురియ; ౧౭. గోలకము-గోళకము. (తె).—ఓటికుండ; ౧౮. ఘటి, చులుకము-చులూకము (తె).—గరగ-గరిగె, గరగముంత, పిడత-పిడుత; ౧౯. (తె) —చెరవ-చెరవము-చెర్వము- చెర్వి; ౨౦. (తె).—చేరికుండ; ౨౧ చరువు; ౨౨. (తె).—చేల్లకుండ; ౨౩. (తె).-చౌకిబాన, బాన; ౨౪. నిండుకుండను.—ఊు; ౨౫. నీళ్లకుండను.—కలశి; ౨౬. పరిఘము (ఇదెగాజుకుండ); ౨౭. పాలకుండ, బూద; ౨౮. (తె).—పొంతకడవ; ౨౯. (తె) —బందడము-బందలము; 3౦. (తె).—బొంగ; 3౧. మేడమీఁదికలశమునకు (తె).—కుండ; 3౨. (తె).—మండిగ. (ఇందుఁగొన్ని లోహపాత్రము లయినను భాండములని వాడఁబడుట చేనిందువ్రాయఁబడియె: చూ, పాత్రము. 6) (మిగతవానికి "చూ, హరివాణము."); 4.=బండము. వస్తువు: చూ, సరకు. 2; 5: వెుదలిసొమ్ము; 6 =బండారము: చూ, సంచి వెుదలు.

భాండశుద్ధి. అం: చూ, శుద్ధులు.

భాండాగారము. సం. వి. అ. న.=బండారము. 1. బొక్కసము, ధనముండుచోటు: చూ, పంటసాల;వా. 2. గ్రంథములుండెడియిల్లు: గ్రంథకుటి "శ్రీసత్యవతీ పుస్తక భాండాగారము. కరప"; 3: చూ, సదనము. 1.

భాండి. సం. వి. ఈ. స్త్రీ. మంజిటి*: చూ, సమంగ. 1.

భాండికము. అం: చూ, ఉద్ధతము.

భాంశ. అం: చూ, షోడశవర్గు. (లగ్నమును 27 సమభాగములు చేయవలెను. భాంశకనుఁగొనవలసిన గ్రహామే రాశియందెన్నవ భాగమునందున్నదో తెలిసికొనవలెను. అట్టిగ్రహమున్నరాశి వెుదలు బయినగ్రహ మెన్నవ

భాగమందున్నదనిఁ గనుఁగొనఁబడెనోయన్న రాసి భాంశయనఁబడును. ఆరాశ్యధిపతికే భాంశాధిపతియని పేరు.)

భాకోషుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

భాగధేయము. సం. వి. అ. న. 1. భాగ్యము: చూ, సంపత్తి. 1; పుం. 2. కప్పము: చూ, సిస్తు 1.

భాగము. సం. వి. అ. పుం. 1.=బాగము. పంపకము: అంశము-అంసము, అవచ్ఛేదము, ఏకదేశము, ఛా, కల-కళ. భక్తికంటకము, వాటము, (అవ్య).—అను, అభి. (తె).—పంపకము, పంపు, పాలు, వంతు, వాటా. (మిగతవానికి "వాటా" చూడుము.); 2.=బాగము. పాలు: చూ, వంతు. 5; (1_2 అర్థములు స్వల్పభేదము గలిగియుండును); 3. భాగ్యము: చూ, సంపత్తి. 1; వా. 4.=వాఁయు. ఱోటిలోనొకతడవవంతు: చూ, వాయ; 5.=బాగాలు. పోఁకలు; 6. ముక్క: చూ, శకలము. 4.

భాగవతబ్రాహ్మణులు. అం. (చూ, బ్రాహ్మణులు): చూ, ద్రావిడులు. (వీరిలో ఋగ్వేదులును శుక్లయజుర్వేదులును కలరు. వీరు ఆశ్వలాయన కాత్యాయన ఆపస్తంబ బోధాయనాది సూత్రప్రవర్తకులై శివమతమును సమముగా చూచుచు వైష్ణవచిహ్నములను ధరించెదరు.)

భాగవతము. అం. 1: చూ, పురాణము; 2. (ఈగ్రంధము వ్యాసముని వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

భాగస్థుఁడు. సం. విణ: చూ, పాలికాఁపు. 1.

భాగవతవాత్సల్యము. అం: చూ, భక్తులు.

భాగహారము. పా. భాగహారము చేయుట. (భాగహారపుగుఱుతు ÷): చూ, హరణము. 3.

భాగించు. సం. స. క్రి: చూ, సంవిభాగించు.

భాగినేయుఁడు. సం. వి. అ. పుం. తోడఁబుట్టినదానికొడుకు, మేనల్లుఁడు: చూ, స్వస్రీయుఁడు.

భాగీరథి. సం. వి. ఈ. (స్త్రీ). 1. గంగ: చూ, నది; అం. 2: చూ, గంగలు.

భాగ్యపదము. అం: చూ, ఆరూఢము.

భాగ్యము. సం. వి. అ. న. 1. అదృష్టము: చూ, సంపత్తి. 1; 2: చూ, అదృష్టము. 1; 3.=బాగెము: చూ, సుకృతము. 1; విణ. 4. భాగింపఁదగినది: చూ, విభాజ్యము; 5. మేలైనది: చూ, సుకృతము. 3.

భాగ్యవంతుఁడు. సం. విణ: చూ, సంపన్నుఁడు.

భాగ్యశాలి. సం. వి. ఇ. పుం.—పై.—

భాజనము. సం. వి. అ. న. 1.=బానసము: చూ, భవనాసి; 2.=బాన. కడవ: చూ, భాండము. 3; 3: చూ, యోగ్యము. 2.

భాటకము. సం. వి. అ. పుం.=బాడిగ. (తె).—అదవ, అద్దియ-అద్దె, ఇంటికప్పము, ఇంటిపన్ను, ఇల్లరి, బాడిగ_బాడుగ.

భాట్టరహస్యము. అం. (ఈగ్రంథము ఖండదేవుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

భాణము. అం: చూ, నాటకము: చూ, దశరూపకలక్షణములు; చూ, రూపకములు, (ఇతివృత్తము త్పాద్యము. ధూర్తవిటుఁడు నాయకుఁడు. శృంగారవీరములు సూచనామాత్రములు. భారతివృత్తి. ఏకాంకము. ముఖనిర్వహణములు రెండుసంధులు. ఇందుఁ బ్రణయ, కలహ, వంచనలే ముఖ్యములు. గానవాద్యములు మెండు.)

భాణికము. అం: చూ, నాటికలు. (ఒకఅంకము, హాస్యము, ప్రణయకలహము, కారణము, దూషణాదులు గలది.)

భాతి. సం. వి. ఇ. (స్త్రీ). 1. కాంతి: చూ, వెలుఁతురు. 1; 2. రీతి: చూ, విధము. 1.

భాతువు. సం. వి. ఉ. పుం: చూ, సూర్యుఁడు—

భాద్రపద. సం. వి. ఆ. స్త్రీ. ఉత్తరభద్రపదా నక్షత్రము: చూ, రిక్క.

భాద్రపదము. సం. వి. అ. పుం. భాద్రపదమాసము: చూ, మాసము. 1.

భాద్రపది. సం. వి. ఈ. స్త్రీ. భాద్రపదపౌర్ణమి: చూ, హరివాసరము.

భాద్రము. సం. వి. అ. పుం: చూ, భాద్రపదము.

భానుమంతుఁడు. సం. వి. త్. పుం. 1: చూ, సూర్యుఁడు: విశే. 2. కిరణములుగలవాఁడు.

భానువారము. సం. వి. అ. పుం. ఆదివారము: చూ, వారము. 1.

భానువు. సం. వి. ఉ. పుం. 1. సూర్యకిరణము: చూ, హాయనము. 2; 2: చూ, సూర్యుఁడు.

భానేయుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

భామ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది: చూ, స్త్రీ

భామఁడు. సం. వి. అ పుం: చూ, సూర్యుఁడు.

భామము. సం. వి. అ. పుం. 1. కోపము: చూ, కోపము; 2: చూ, భానువు. 1.

భామిని. సం. వి. ఈ. స్త్రీ. 1. కోపన. క్రీడా సమయమునందు కోపము చూపెడు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది; చూ, స్త్రీ.

భాముఁడు. సం. వి. అ. పుం: చూ, భామఁడు.

భారకము. సం. వి. అ. న.=బారకింపు. మేని బరువు.

భారకుఁడు. సం. వి. అ. పుం. బరువుమోసెడి కూలివాఁడు: చూ, భారవాహుఁడు.

భారతచంపు. అం. (ఈగ్రంథము లక్ష్మణకవి వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

భారతపర్వములు. అం: చూ, పర్వములు. 2.

భారతము. సం. వి అ. న. 1. వ్యాసప్రోక్తమైన అయిదవవేదము: చూ, వేదము; అం. 2. హిమవత్పర్వతమునకును, దక్షిణసముద్రమునకును నడుమైనఒకవర్షము. చూ, వర్షములు. (చూ, ఇలావృతము, నవఖండములు.); 3. (ఈగ్రంథము వ్యాసముని వ్రాసెను): చూ, కావ్యనాటకములు; అం. 4: చూ, వర్షములు.

భారతవర్షములు. అం: చూ, భారతము. 2.

భారతి సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, సరస్వతి; 2. వాకు: చూ, వాక్కు; 3: చూ, వ్యోమనాసిక; అం. 4: చూ, కావ్యవృత్తులు. (వృత్తులు) (ఇంచుక ప్రౌఢపద సందర్భమైనది. హాస్య శాంత అద్భుతములందుఁ బ్రవర్తిల్లు. ఇందక్షరములు మిశ్రమముగానుండును. ఉదా.— "అమ్మునివరుండు సంసారంబసారంబని తలంచి సన్న్యస్తసర్వసంగుఁడై నదీప్రాంతంబులం గుసుమిత ఫలిత వనంబుల సారంగ పతంగాదులు తనకు సహచరులుగా నుటజాంతరంబున నివసించి తపోనియమంబున నుండె.") [2: చూ, కల్పసూత్రము.

భారద్వాజ. అం. 1: చూ, గోత్రము. 13;

భారద్వాజము. సం. వి. అ. పుం. 1. ఏట్రింత: చూ, రూ-భరద్వాజము; 2: చూ, భారద్వాజ. 2.

భారద్వాజస్మృతి. అం: చూ, స్మృతులు.

భారద్వాజి. సం. వి. ఈ. స్త్రీ. అడవిప్రత్తి: చూ, సముద్రాంత. 3.

భారద్వాజుఁడు. అం: చూ, శాస్త్రప్రవర్తకులు.

భారము. సం. వి. అ. పుం. 1. బరువు: చూ, వివధము. 3; 2. ఇరువదితులముల యెత్తుగలదాని పేరు (అనిఅమరుఁడు); 3: (తె).— బారువ-బారు. (సం).—భరము.

భారయష్టి. సం. వి. ఇ. స్త్రీ. కావడిబద్ద: చూ, విహంగిక.

భారవాహుఁడు. సం. వి. అ. పుం: ఉత్కాలుఁడు, ధురంధరుఁడు, ధురీణుఁడు, ధుర్యుఁడు, ధూర్వహుఁడు, ధౌరేయుఁడు, నిర్వాణుఁడు, నిర్వాహకుఁడు, భారకుఁడు, భారికుఁడు. (తె).—ఉక్కాలుఁడు, నిమితకాఁడు.

భారవి. అం: చూ, కావ్యములు.

భారీ. వా. వి. 1. గొప్ప. "మీభారీ నే నెఱుఁగ నిది కాదు"; 2. పొడవు. "వాఁడు భారీమని షి". (బారెఁడనికొండెఱు) (ఉత్కార సర్కారులలో వాడుక).

భార్గవబ్రాహ్మణులు. అం: చూ, ఘూర్జర బ్రాహ్మణులు. (తకారాది అనుబంధములో) చూ, బ్రాహ్మణులు. (మాధ్యందినులు. శుక్లయజుర్వేదులు. భృగుమహర్షినిఁబట్టివీరికీ నామముగలిగినది.)

భార్గవము. అం: చూ, ఉపపురాణములు.

భార్గవి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, లక్ష్మి. 1; 2: చూ, పార్వతి; 3. గఱిక*: చూ, తృణము. 1; అం. 4: చూ, చక్రములు.

భార్గవుఁడు. సం. వి. అ. పుం. 1. శుక్రుఁడు: చూ, రాహువు. 2; 2: చూ, పరశురాముఁడు.

భార్గి. సం. వి. ఈ. స్త్రీ.=బారంగి*: చూ, హంజిక.

భార్య. సం. వి. ఆ. స్త్రీ. 1. (అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము.) పాండు. 3, ఆ. 11: అర్ధాంగి, ఆలి, కడత్రము-కలత్రము-కళత్రము, కులి, క్షేత్రము, గృహము, గృహిణి, గేహము, చింతాయన, జ, జమ్, జాని, జాయ, తల్పము, ద, దమ్, దార, ద్వితీయ, ధర్మపత్ని, పత్ని, పరిగ్రహము, పాణిగృహీతి, వధువు, వశ, సహచరి, సహధర్మిణి. (తె).—ఆలు, ఇల్లాలు, గరిత, గేస్తురాలు, పెండ్లము-పెండ్లాము, పెళ్లము-పెళ్ళాము, ప్రోయాలు, రాణి, రాణివాసము. (మిగత వానికి "చూ, సహధర్మిణి."); తద్విశేషములు.—౧. అగస్త్యునిపత్ని.—కౌశీతకి-కౌషీతకి, లోపాముద్ర, విదర్భజ; ౨. అగ్నిభార్య.—ఆగ్నాయి, గభస్తి, స్వాహా, హుతభుక్ప్రియ; ౩. అత్రిభార్య.—ఆత్రేయి, అనసూయ; ౪. అన్నభార్య.—ప్రజావతి, భ్రాతృజాయ. (తె).—వదిన-వదినియ-వదినె-వన్నె; ౫. అర్జునునిభార్య.—సుభద్ర; ౬. ఆచార్యునిభార్య.-ఆచార్యాణి, ఆచార్యాని; ౭. ఇంద్రునిభార్య.—ఇంద్రాణి, ఐంద్రి, చారుధార, జయవాహిని, పులోమజ, పులోమి, వృషాకపాయి, శచి, శతావరి; ౮. ఉపాధ్యాయిని. (పాకశాస్త్రము సంగీతశాస్త్రము మున్నగునవి నేర్పువాని భార్య, బడిపంతులుభార్య.) ఉపాధ్యాయాని, ఉపాధ్యాయ, ఉపాధ్యాయి, ఉపాధ్యాయిని. (తె).—ఒజ్జెసాని, పంతులమ్మ, సోమిదమ; ౯. కశ్యపునిభార్య.—అరిష్ట; ౧౦. కుబేరునిభార్య.—చార్వి, చిత్రరేఖ; ౧౧. కుశునిభార్య.—కుముద్వతి; ౧౨. కోమటిభార్య.—అర్య్యా, వైశ్య; ౧౩. గరుఁడునిభార్య.—ఉన్నతి; ౧౪. గురుపత్ని.-గుర్వి; ౧౫. గోపాలునిభార్య,—ఆభీరి, గోపాలిక, మహాశూద్రి; ౧౬. గౌతమునిభార్య.-అహల్య; ౧౭. చంద్రునిభార్య.- చారుకాంతి, చారుమతి; ౧౮. చేరివచ్చిన పెండ్లాము. (తె): చేరుగొండి; ౧౯. జరత్కారునిభార్య.—జరత్కారువు, మనసాదేవి; ౨౦. కృష్ణునిభార్య.—జాంబవతి; ౨౧. తనభార్య.—కూర్చ; ౨౨. (తాను శూద్రురాలయినను) కోమటి భార్య.—అర్యీ; ౨౩. తోడఁబుట్టినవానిభార్య.—(చూ, భార్య. 1-౪); ౨౪. దశరథుని పత్నులు.—(౧). శ్రీరామునితల్లి.—కోసలాత్మజ, కౌశల్య-కౌసల్య. (౨) భరతునితల్లి.—కేకయి-కేకేయి, కైకయి-కైకేయి. (తె).—కయిక-కైక; (౩). లక్ష్మణశత్రుఘ్నులతల్లి.—సుమిత్ర; ౨౫. ద్రోణునిభార్య.—కృపి; ౨౬. ధర్మరాజాదులభార్య.—కృష్ణ, ద్రౌపది, పాంచాలి,

సైరంధ్రి. (తె).—ద్రోపది-ద్రోవది(చూ, నూన. 1.); ౨౭. ధృతరాష్ట్రునిభార్య.—గాంధారి; ౨౮. నట్టువునిభార్య.-కారిక, నటి; ౨౯. నలునిభార్య.-దమయంతి; ౩౦. (నాట్యపరిభాషయందు) రాజుభార్య.—భట్టిని; ౩౧. నారదునిభార్య.-సత్యవతి; ౩౨. పండితునిభార్య.—ప్రాజ్ఞి; ౩౩. పట్టాభిషిక్తురాలుకాని రాజుభార్య.—భోగిని; ౩౪. పలువభార్య. (తె).—బిటికి; ౩౫. పాండురాజుభార్య.-కుంతి, మాద్రి. (తె).-గొంతి; ౩౬. పాకీవానిభార్య. (తె).—పాకెత; ౩౭. పూజ్యునిభార్య.-ఆర్యి; ౩౮. పెద్దభార్య.—అధివిన్న, అధ్యూఢ, కృతసాపత్నిక; ౩౯. బిడ్డలుగల స్వజాతిభార్య.— కులపాలిక-కులస్త్రీ; ౪౦. బుధునిభార్య.—ఇడ, ఇల-ఇళ; ౪౧. బుద్ధునిభార్య.—అనంత, ఓంకార, జయ, తార, తారిణి, త్రిలోచన, ధనందద, నీలసరస్వతి, భద్ర, మనోరమ, మహాతార, మహాశ్రీ, లోకేశ్వరాత్మజ, లోచన, వసుధార, వైశ్య, శంఖిని, శివ, శ్రీ, స్వదూరవాసిని, స్వాహా. (చూ, స్వాహా. 2); ౪౨. బృహస్పతిభార్య.—జాలిని, తార; ౪౩. బ్రాహ్మణుని భార్య.— బ్రాహ్మణి, భట్టిని. (తె).—పాఱుటక్క, పాఱుత, బాఁపత, బాఁపనక్క, బాఁపనది (చూ, స్త్రీ.); ౪౪. మంత్రిభార్య. (తె).—ప్రెగ్గడసాని, మంతుసాని; ౪౫. మగని తోడఁబుట్టినవానివానిభార్య.—యాత. (తె).—తోడికోడలు; ౪౬. మనువుభార్య.—సరస్వతి; ౪౭. మన్మథునిభార్య.—కామి, కేనతి, కేలికళావతి, ప్రీతి, రతి, రాగలత, సే; ౪౮. మాఱుమనువుది.-దిధిషువు, పునర్భువు; ౪౯. మేనమామభార్య.—మాతుల, మాతులాని, మాతులి; ౫౦. మునిభార్య.—ఐరావతి, యమపత్ని; ౫౧. రాజుభార్య.-అసూర్యంపశ్య, క్షత్రియి, రాజ్ఞి. (తె).-దొరసాని, రాణి; ౫౨. రావణునిభార్య.—(సం).—మండోదరి-మందోదరి; ౫౩. లక్ష్మణుని భార్య.— ఊర్మిళ; ౫౪. వరుణునిభార్య.—గౌరి; ౫౫. వాయుభార్య.—ఇడ, ఇల-ఇళ; ౫౬. వాలిభార్య.—తార; ౫౭. విభీషణునిభార్య.—సరమ; ౫౮. శంతనుభార్య.-కాళి, చిత్రాంగదసువు, ఝషోదరి, దాసేయి, యోజనగంధిక, విచిత్రవీర్యసువు, వ్యాసమాత, సత్యవతి; ౫౮. శుక్రునిభార్య.— శతపర్వ; ౫౯. శూద్రునిభార్య.—శూద్రి; ౬౦. శ్రీరామునిభార్య.—కుమారి, భూమిజ, సీత. (తె).—చాలు పేరంటి పూఁబోడి, నాఁగటిచాలుపేరియతివ; ౬౧. సత్యవంతునిభార్య —సావిత్రి; ౬౨. సవతి.—సపత్ని. (తె).—ఏరలు- ఏరాలు, సవతాలు, సవతి; ౬౩. సుగ్రీవునిభార్య.— రుమ; ౬౪. సూర్యునిభార్యలు.—(పద్మిని ఉష ఛాయలోనగువారు) కాళిందీసువు, ఛాయ, ప్రభ, మనుసువు, మహావీర్య, యమసువు, రాజ్ఞి, రేవంతసువు, వివస్వత, సంజ్ఞ, సువర్చల, సూర్య, స్వరేణువు, స్వాతి. మఱియు.— ఉష, తపసి, త్రిసరేణువు, త్వాష్ట్రి, దస్రసువు, ద్యుమయి, పద్మిని, ప్రియ, ఇత్యాది. (తె)—చాయ. (చూ, స్త్రీ.) (మిగతవానికి "చూ, స్వాతి. 1."); ౬౫. సోమయాజిభార్య. (తె).— సోమిదమ- సోమిదమ్మ, సోమిసాని-సోమెసాని. ఇత్యాది. (మిగిలినవానికి "చూ, సహధర్మిణి."); అం. 2: చూ, దూతీచతుష్టయము.

భార్యతల్లి. అం: చూ, మాతలు.

భార్యాటికుఁడు. సం. వి. అ. పుం. పెండ్లాముమాటజేవదాఁటనివాఁడు. [కామశాస్త్రము.]

భార్యాధికారి. అం: చూ, సప్తాధికరణములు(చూ,

భార్యాభర్తృక్రమము. అం: చూ, వివాదములు.

భార్యాభర్తృసంబంధము. అం: చూ, సంబంధములు.

భాలూకము. సం. వి. అ. పుం: చూ, ఎలుఁగుబంటి.

భావ. సం. వి. అ. పుం: చూ, సంవత్సరములు.

భావక్రియ. అం: చూ, క్రియాంగములు (అంగము. 9.) [చూ, మన్మథుఁడు.

భావజుఁడు. సం. వి. అ. పుం. తలఁపుమొలి:

భావదూతిక. అం: చూ, దూతీచతుష్టయము.

భావదూషితములు. అం. సార్గాలము, గార్దభము, ఔష్ట్రము, పౌండరీకము, విపరీతము, ఐణము, పారావతము, మాయూరము, మూషకము, శ్వైరండము, గారుడము. (చూ, అదూషితములు, వ్యాకరణ బంధములు.)

భావాధ్యాయప్రమేయము. అం: చూ, ఉపవిద్యలు (417 పుటలో 14 చూడుము.)

భావన. సం. వి. ఆ. స్త్రీ. 1. తలఁపు: చూ, యోచన; 2. వాసనకట్టుట; అం. 3: చూ, దూతీచతుష్టయము. [పంచమిజభాషలు.

భావని. అం: చూ, పంచమజభాషలు: చూ, మాళవ

భావప్రయోగము. అం: చూ, ప్రయోగములు.

భావబోధకము. సం. వి. అ. పుం: చూ, వ్యంజకము. 1.

భావము. సం. వి. అ. పుం. 1. సత్తు: చూ, శక్తి. 1; 2. మనోవికారము: చూ, వికారము. 1; 3. అభిప్రాయము: చూ, స్మృతి 1; 4. ఆత్మ: చూ, హంసుఁడు. 2; 5. పుట్టుక: చూ, సంభవము. 1; 6. ధాత్వర్థరూపక్రియ; 7: చూ, స్వభావము; 8: చూ, పదార్థము; 9: చూ, విభూతి. 1; అం. 10. రత్యాది (చూ, రతులు); 11: చూ, శుశ్రూషలు; 12. (నాటకలక్షణమున) భావమన మనోవికారము బహిర్వ్యాప్తమవుట. (చూ, భావములు) ఇది యువయువతీజనముల మనసులనుండి రసమునుబుట్టించే చేయును. రసమే నఁగాగరతి. రసములుతొమ్మిది. (చూ, రసములు); 13: చూ, శృంగారచేష్టలు; 14: చూ, శుశ్రూషలు. [స్ఫురించు.

భావముదయించు. సం. అ. క్రి. తోఁచు: చూ,

భావములు. అం. 1. (నాటకలక్షణమున) విభావ, అనుభావ, సాత్త్విక భావ, వ్యభిచారీ భావ, స్థాయీభావములని భావములైదు: చూ, స్థాయీభావములు; 2: తను, ధన, భ్రాతృ, పుత్త్ర, శత్రు, పితృ, భాగ్య, రాజ్య, లాభ, వ్యయ, వాహన, కళత్రభావములు. (చూ, లగ్నకారకత్వములు.)

భావలగ్నము. పా. జాతకునికి సూర్యోదయాది జననకాలమువఱకు నయిన ఘటికాదులను 5 చే భాగించవలెను. భాగింపఁగా వచ్చిన విభక్తము నొకచోటనుంచుకొనుము. శేషము మిగిలినదాని నొకటిగాఁజేసికొనుము. ఈ ఒకటినిఁ బయివిభక్తముతోఁ గలుపుకొని యామొత్తము నొకచోట నుంచుకొనుము. జాతకుఁడు జన్మించిన వారాధిపతి అంశచక్రములో నేరాశియందుండునో రాశిచక్రములో నారాశి మొదలు పయికలిపిన మొత్తముసంఖ్యచే లెక్కింపఁగా నేలగ్నమగునో యదియ భావలగ్నమగును.

భావవికారములు. అం: అస్తి, జాయతే, పరిణమతే, వర్ధతే, అపక్షీయతే, వినశ్యతి. (6)

భావశబలత. అం: చూ, రసవదలంకారములు.

భావి. సం. విణ. (న్. ఈ. న్) కాఁగలది: చూ, భవిష్యత్తు. [లక్ష్మీ. 3, ఆ. 128, 135.

భావించు. సం. అ. క్రి: చూ, యోచించు.

భావికము. అం. 1: చూ, అలంకారము. 3. (భూతభవిష్యద్వంబులను బ్రత్యక్షంబులుగఁ జెప్పుట. ఉదా.—ఇదిగో యిప్పటికి సురాసురులు యుద్ధమొనర్చుచుండఁజూచితి.”); 2: చూ, గుణములు.

భావితము. సం. విణ. 1. పొందఁబడినది: చూ, సంసక్తము; 2. కర్పూరాదులచేత వాసన కట్టినది: చూ, వాసితము.

భావిని. సం. వి. ఈ. స్త్రీ. రూ-మానిని. 1. భావముగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

భావుఁడు. సం. వి. అ. పుం.=బావ (నాట్యపరిభాషయందు) విద్వాంసుఁడు: చూ, విద్వాంసుఁడు.

భావుకము. సం. వి. అ. న.=బాగు: చూ, రూ-క్షవికము

భావుకుఁడు. సం. వి. అ పుం.=బావ: చూ, బావ. 1—2—3—4.

భావోదయము. అం: చూ, రసవదలంకారములు.

భావోక్తి. అం: చూ, భావికము. 1.

భావ్యము. సం. విణ. అవశ్యముకాఁదగినది.

భాష. సం. వి. ఆ. స్త్రీ. 1.=భాస. సంస్కృతాది: చూ, భాషలు; 2. మాట: చూ, శబ్దము. 2; 3: చూ, ప్రతిజ్ఞ. 1; 4. ప్రమాణము: చూ, శపథము; 5: చూ, సరస్వతి; అం. 6: చూ, అష్టాదశపదార్థములు.

భాషణము. సం. వి. అ. న.=బాస: చూ, సంభాషణము.

భాషలు. అం. (చూ, ఉపవిద్యలు 419వపొరట.) తద్విశేషములు.—౧. అంధ్రము-ఆంధ్రము. (తె).—తెనుఁగు—తెలుఁగు; ౨. అపభ్రంశము; 3. (తె).—కనోజా-కనోజా, కన్నడము; ౪. (తె).—గుజేరాతి-గుజ్జరాతి; ౫. గీర్వాణము, సంస్కృతము; ౬. ద్రావిడము. (తె).—అఱవము; ౭. (తె).—పార్శసి; ౮. ప్రాకృతాది.— సంస్కృతము, ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళికాపైశాచి, అపభ్రంశము, ఆంధ్రము; ౯. హోరువు. ఇత్యాది. (మిగిలియున్నవానికి "చూ, సంస్కృతము.")

భాషాంగములు. అం. 1. గాంధారి, కోహలి, శికిర, ఉత్పలి, గౌరి, నాదాంతరి, నీలోత్పలి, ఛాయ, తరంగిణి, గాంధారగతిని, రంజని. (11); అం. 2: చూ, అష్టాదశపదార్థములు.

భాషాలిపిజ్ఞానము. అం: చూ, కళలు.

భాషావిశేషము. అం: చూ, కళలు.

భాషించు. సం. అ. క్రి: చూ, సంభాషించు.

భాషితము. సం. వి. అ. న. 1. మాట: చూ, శబ్దము. 2; విణ. 2. మాటాడినది: చూ, శబ్దము. 2.

భాష్యము. సం. వి. అ. న. 1. సూత్రవ్యాఖ్యానగ్రంథము: చూ, సంపుటము. 3; విణ. 2. మాటాడఁదగినది: చూ, సంభాష్యము.

భాష్యసింహాసనము. అం: చూ, సింహాసనములు.

భాసంతము. సం. వి. అ. పుం. 1: చూ, జెళ్ళగువ్వ; విణ. 2. చక్కనిది: చూ, సంస్థితము. 2.

భాసమానము. సం. విణ: చూ, ద్యోతమానము.

భాసలావర్తి. అం: చూ, అశుభావర్తములు.

భాసిల్లు. సం. అ. క్రి: చూ, ప్రకాశించు. (ఇట్లు ఉద్భాసిల్లు, సముద్భాసిల్లు)

భాసుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

భాసురము. సం. వి. అ. పుం. 1: చూ, పటికపుఱాయి; విణ. 2. ప్రకాశించునది. లక్ష్మీ. 3, ఆ. 139: చూ, శుభ్రము. 5.

భాస్కరమాలిక. అం: చూ, సంఖ్యాబద్ధము.

భాస్కరవిలసితము. అం: చూ, వృత్తము. 1. ("భ, న, జ, య, భ, న, న, స గురువు గలది. 13 యతి. 25వ ఛందస్సు.")

భాస్కరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2. అగ్ని: చూ, వహ్ని. 1.

భాస్వంతుఁడు. సం. వి. త్. పుం. 1: చూ, సూర్యుఁడు; విణ. 2. ప్రకాశించువాఁడు.

భాస్వదంశ. అం. ఏగ్రహంబునకైనను షోడశవర్గుచేయఁగా ద్వాదశవర్గంబులుస్వవర్గంబులు

వచ్చునేని భాస్వదంశయగును.

భాస్వరుఁడు. సం. వి. అ. పుం: చూ, భాస్వంతుఁడు.

## భి

భిండ. సం. వి. ఆ. స్త్రీ. పొట్టి కొమ్మలూడ లుగలచెట్టు: చూ, హ్రస్వశాఖాశిఫము.

భిండిపాలము. సం. వి. అ. పుం. రూ-భిండివాలము-భిందివాలము) హస్తప్రమాణమయిన విడిచివాటుగుదియ, ఇనుపయలుఁగు కత్తి, సృగము. రెండుమూఁడు చక్రములుగల మాదిగకత్తి (అనికొందఱు): చూ, ముప్పది రెండాయుధములు: చూ, బాణము 1.

భిండివాలము. సం. వి. అ. పుం.—పై.—

భిందివాలము. సం. వి. అ. పుం.—పై.—

భిక్ష. సం. వి. ఆ. స్త్రీ.=బిచ్చెము-బికిరము, రూ-భిక్షము. 1. బిచ్చెము: చూ, వేఁడికోలు; 2. బిచ్చమెత్తినవస్తువు; 3. కడికోలఁది అన్నము: చూ, పాదము.(1);4. కూలి: చూ,సంబళిక.2; 5. కొలువు: చూ, సేవ.1.

భిక్షము. సం. వి. అ. పుం.—పై.—

భిక్షించే. సం. స. క్రి: చూ, యాచించే.

భిక్షుకసేవ. అం: చూ, శకపనరహితములు.

భిక్షుకుఁడు. సం. వి. అ. పుం.=బిచ్చగాఁడు. 1: చూ, యాచకుఁడు; 2: చూ, సన్న్యాసి.

భిక్షువు. సం. వి. ఉ. పుం. 1. బ్రహ్మచారి: చూ, వటువు; 2: చూ, సన్న్యాసి.

భిత్తము. సం. వి. అ. న.=బ్రద్ద. తునుక: చూ, శకలము. 4.

భిత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, భేదనము. 1; 2. గోడ:చూ, మఱుఁగుగోడ; 3.=బెత్త: చూ, జోట్ట.

భిత్తిక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, పిడుగు; 2: చూ, భిత్తి. 2; 3. చేల్లగడ్డ *: చూ, శతమూలి.

భిత్తిబిడాలన్యాయము. పా. గోడమీఁది పిల్లివలె నిటునటుగాక యుండెననురీతి. (గోడమీఁది పిల్లివాటము.)

భిద. సం. వి. ఆ. స్త్రీ. 1. భేదము: చూ, వేఱుపాటు. 1; 2: చూ, భిత్తి. 1; 3. భేదోపాయము (వ్రక్కలొటకును, వ్రక్కలించేటకును పేళ్ళు.): చూ, స్ఫుటనము. (చూ, భేదము. 4.)

భిదురము. సం. వి. అ. న. ఱాతివాలు, వజ్రాయుధము: చూ, బాణము. 1.

భిన్నకుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

భిన్నగ్రంథిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, పెద్దబోడతరము*.

భిన్నపంచమజభాషలు. అం. దైవతభూషణ, శుద్ధభిన్న, వరాడి, వినాత. (4)

భిన్నపంచమి. అం: చూ, కకుజభాషలు.

భిన్నపంచమిజవిభాష. అం: కౌసలి. (1).

భిన్నము. సం. వి. అ. పుం. 1. నీలరత్నదోషము: చూ, రాయి; విణ. 2.=బిద్దము, పగిలినది; 3. దారితము, చీలినది: చూ, విచ్ఛిన్నము. 3; 4. విరిసినది; 5. వేఱుపడినది: చూ, వ్యస్తము. 1; 6. కూడినది: చూ, సహితము; అం. 7: చూ, అర్థదోషములు; 8: చూ, పరిచారములు; పా. 9. భిన్నము; భాగము, అంశము; అపూర్ణము; కలాసవర్ణము. (ఇందుకుసంబంధించిన శాస్త్రపరిభాషాపదములు. ౧. సంశ్లిష్టభిన్నము, సంమిశ్రభిన్నము, చిక్కయినభిన్నము; ౨. సంయుక్తభిన్నము; 3.అవిరామభిన్నము;వితతభిన్నము;౪.దశాంశభిన్నము; ౫. అపక్రమభిన్నము; విషమభిన్నము; ౬. మిశ్రమభిన్నము; సంకరభాగానుభిన్నము; ౭. క్రమభిన్నము; సమభిన్నము; సవ్యభిన్నము; ౮. అంశబోధకభిన్నము; చిహ్నభిన్నము;౯. లుప్తభిన్నము; ౧౦.సాధారణభిన్నము.) ఇత్యాది.

భిన్నలింగము. అం: చూ, వాక్యదోషములు. (ఆఁడుదానిని మగవానితోఁగాని, మగవానిని ఆఁడుదానితోఁగానిఁబోల్చుట మొ.)

భిన్నవచనము. అం: చూ, వాక్యదోషములు. (ఒకనిని అనేకులతోఁబోల్చుట).

భిన్నవరాళి. అం: చూ, హిందోళజభాషలు.

భిన్నషడ్జకజభాషలు. అం. గాంధారపీధిక, చేల్లి. స్వరవల్లి, నిషాదిని, త్రావణ, మధ్యమ, శుద్ధ, దాక్షిణాత్య, పుళిందిక, తుంబుర, షడ్జభాష, కాళింది, లలిత, శ్రీకంఠిక, బంగాళి, గాంధారి, సైంధవి (17). (చూ, భాషలు).

భిన్నషడ్జజవిభాషలు. అం. ధారాళి, మాళవి, కాళింది, ఆదిహేవాకవర్ధని(4)(చూ, భాషలు)

భిన్నాపళిత. అం: చూ, ఉత్కలకైశికజభాషలు.

భిల్లుఁడు. సం. వి. అ. పుం. బోయఁడు: చూ, వ్యాధుఁడు. 1.

భిషక్కు. సం. వి. జ్. పుం: చూ, వైద్యుఁడు.

భిషజాత్మ. సం. వి. ఆ. స్త్రీ. అడ్డసరము*: చూ, సింహాస్యము.

భిస్స. సం. వి. ఆ. స్త్రీ. అన్నము: చూ, సాదము. (1).

భిస్సట. సం. వి. ఆ. స్త్రీ. దగ్ధిక. మాఁడన్నము: చూ, సాదము (1).

## భీ

భీ. సం. వి. ఈ. స్త్రీ. భయము: చూ, సాధ్వసము

భీకరము. సం. విణ: చూ, భయంకరము.

భీకరుఁడు. సం. విణ: చూ, వెఱపరి.

భీతము. సం. వి. అ. న. 1.=బీతు: చూ, భీ; విణ. 2. భయమునొందినది: చూ, సాధ్వసము.

భీతి. సం. వి. ఇ. స్త్రీ. 1.=బీతు: చూ, భీ; 2. వడఁకు: చూ, లోలము.

భీతిల్లు. సం. అ. క్రి: చూ, భయపడు.

భీతుఁడు. సం. విణ.=పేద: చూ, బీదవాఁడు.

భీత్యావస్థ. అం: చూ, అవస్థలు. (అతిచారమందున్న గ్రహము భీత్యావస్థను బొందును=అశుభము, ధననాశముగలుగును.)

భీభత్సము. అం. (వికృతము=వివ్వచ్చేము): చూ, బీభత్సరసము.

భీభత్సరసము. అం. (జుగుప్సవలనఁబుట్టునది): చూ, రసములు, రసదృష్టులు.

భీభత్సుఁడు. సం. వి. అ. పుం.=వివ్వచ్చుఁడు. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు.

భీమకాళేశము. అం: చూ, లింగములు.

భీమము. సం. వి. అ. పుం. 1. భయానకరసము: చూ, రసములు; విణ. 2. భయానకరసము కలది: చూ, భీషణము. 2.

భీమరథి. సం. వి. ఇ. స్త్రీ. కాలరాత్రి: చూ, నది.

భీమలక్ష్మీప్రయోగము. అం: చూ, తంత్రములు.

భీమసేనుఁడు. సం. వి. అ. పుం. మారుతి: చూ, వృకోదరుఁడు.

భీమారామము. అం: చూ, ఆరామములు.

భీముఁడు. సం. వి. అ. పుం. 1. ధర్మరాజు తమ్ముఁడు: చూ, సామీరి; 2. భీముఁడను రాజు: చూ, రాజు. 1; 3: చూ, శివుఁడు; అం. 4: చూ, పాండవులు; విణ. 5. భయంకరుఁడు: చూ, వెఱపరి.

భీమేశలింగము. అం: చూ, జ్యోతిర్లింగములు.

భీరుకుఁడు. సం. విణ.=పిఱికి. రూ-భీలుకుఁడు: చూ, వెఱపరి.

భీరువు. సం. వి. ఊ. స్త్రీ. 1. వెఱపరియగు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ; ఊ. స్త్రీ. 3: చూ, పిల్లపీఁచెం*; విణ. 4: చూ, భీరుకుఁడు.

భీలుకుఁడు. సం. విణ: చూ, రూ-భీరుకుఁడు.

భీషణము. సం. వి. అ. పుం, విణ: చూ, భీమము.

భీష్మము. సం. వి. అ. పుం, విణ.—పై.—

భీష్మసువు. సం. వి. ఊ. స్త్రీ. గంగానది: చూ, నది.
భీష్మించే. సం. అ. క్రి. మూర్ఛపుపట్టుపట్టు.
భీష్ముఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, శాంతనవుఁడు; 3: తాటిడాల్దార, తాటిపడగవాఁడు; విణ. 4: చూ, భీరుకుఁడు.

## భు

భుక్తము. సం. విణ. 1. తినఁబడినది: చూ, లీఢము. (తద్వి.—అనుభవింపఁబడినది అనుటకు.—చూ, లీఢము)
భుక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1.=బూతి. భోజనము: చూ, సాపాటు; 2.=బుత్తి: అనుభవము, అనుభుక్తి, అనుభూతి, అనుభోగము, ఆస్వదనము—ఆస్వాదనము, ఉపభోగము, ఉపలంభము, నిర్వేశము. (తె).—కుడుపు.
భుక్తోజ్ఝితము సం. వి. అ. న. ఎంగిలి: చూ, సంపర్కము.
భుగ్నము. సం. విణ. 1. వంగినది: చూ, వక్రిమము; 2. విఱిగినది, రుగ్ణము:చూ, వృక్ణము. 1; 3. వంకరైనది: చూ, వేల్లితము. 2.
భుగ్న్యాది. అం: చూ, చూర్ణములు.
భుజ. సం. వి. ఆ. స్త్రీ.=బుజెము. చేయి: చూ, హస్తము. 1.
భుజంగత్రస్తరేచితము. అం: చూ, కరణములు.
భుజంగతాస్రిసిత. అం: చూ, ఆకాశచారులు.
భుజంగప్రయాతము. పా: చూ, వృత్తము. 1. ("య, య, య, యగణములు. 8 యతి. 12వ ఛందస్సు.")
భుజంగభుక్కు. సం. వి. జ్. పుం. పాఁపమేపరి, నెమలి: చూ, శిఖి. 2.
భుజంగమము. సం. వి. అ. పుం. 1. పాము: చూ, సర్పము.
భుజంగము. సం. వి. అ. పుం. 1.—పై.—; 2: చూ, నిగళము; అం. 3. గ్రీవాముల స్థిరానులలో మధ్యమాఁడు పాదముల యందున్న భుజంగము పట్టును. (చూ, నిగళము, పాశము.)
భుజంగవిజృంభిత. అం: చూ, వృత్తము. 1. ("మ, మ, త, న, న, న, ర, స, వగణములు. 9 వ యింటను 19వయింటను యతి. 26 వ ఛందస్సు.")
భుజంగశిశురుతము. అం: చూ, వృత్తము. 1. ("ఒక్కొక్క పాదమునందు రెండునగణములు ఒక యగణము గలిగినదై 9 వ ఛందస్సునందుఁ బుట్టినది.")
భుజంగాంచితము. అం: చూ, కరణములు.
భుజంగాక్షి. సం.వి.ఈ. స్త్రీ: చూ, సర్పాక్షి*.
భుజంగుఁడు. సం. వి. అ. పుం.=బోజుఁగు. రూ—భుజగుఁడు: చూ, విటుఁడు.
భుజకీర్తి. సం. వి. ఇ. స్త్రీ: చూ, బాహుపురి.
భుజగమము. సం.వి.అ.పుం: చూ, భుజంగమము.
భుజగము. సం. వి. అ. పుం.—పై.—
భుజగాశనుఁడు. సం. వి. అ. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.
భుజపత్రము. సం. వి. అ. పుం.=బుజెపత్తిరి*: చూ, లేఖనము. 3.
భుజబంధము. సం. వి. అ. పుం.=బాజోబందు: చూ, భూషణము. 2.
భుజమధ్యమము. అం: చూ, ఉత్తమక్షేత్రములు.
భుజములు. అం. 1: చూ, లక్షణాంగములు. (పురుషునకు.—కరికరసమములై మోఁకాళ్లవఱకు పొడవులైన భూపాలుఁడగు. కుఱుచేలైనదాసజీవి.); 2; చూ, స్త్రీలక్షణాంగములు. (స్త్రీకి.—తీఁగెలవలెను తామరతూండ్లవలెను మెత్తనైన సుఖవతియగు, దక్షిణావర్తమున్నఁ బతివ్రతయగు. వామా

వృత్తమయిన దరిద్రురాలగు. రోమములేకున్న భోగియగు. రోమముగలిగి సన్నమైయున్న మగఁడు చేచ్చెను); పా. 3. వీనికిఉపమానములు.—తామరతూండ్లు, పూవులదండలు, తీఁగెలు.

-భుజశిరస్సు. సం. వి. స్. న. మూఁపు: చూ, స్కంధము. 1. [వక్షము.

-భుజాంతరము. సం. వి. అ. న. అొమ్ము: చూ,

-భుజి. సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

భుజించు. సం. స. క్రి. తిను: చూ, సాపడు.

భుజిష్య. సం. వి. ఆ. స్త్రీ. 1. పరిచారిక: చూ, స్త్రీ; 2: చూ, వేశ్య.

-భుజిష్యము. సం. వి. అ. పుం. చేతకట్టుకొనెడు తోరము: చూ, సూత్రము.1.

-భుజిష్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, పరిచారకుఁడు; విణ. 2: చూ, స్వతంత్రుఁడు.

-భువనము. సం. వి. అ. న. 1. జగము: చూ, దేశము; 2. ఉదకము: చూ, సలిలము; 3. ఆకాశము: చూ, సురవర్త్మము.

-భువనేశ్వరము. సం. వి. అ. న. చేట్టుబవంతి: చూ, సదనము. 1. [లోకములు.

-భువర్లోకము. సం. వి. అ. పుం: చూ, ఊర్ధ్వ

-భువి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, భూమి. 1; 2: చూ, స్థానము. 1.

భుసుండికి. అం: చూ, ముప్పదిరెండాయుధములు: (చూ, బాణము. 1.)

## భూ

-భూ. సం. వి. ఊ. స్త్రీ.=బువి: చూ, భూమి.1.

భూకదంబము. సం. వి. అ. పుం: చూ, నేలకడిమి*.

-భూకము. సం. వి. అ. న. 1.=బొక్క, బిలము: చూ, రంధ్రము. 1; 2. కాలము: చూ, సమయము. 1.

భూగోళము. సం వి. అ. పుం. 1. భూమండలము; 2. లోకజ్ఞానమును కలిగించు గ్రంధము: చూ, సంపుటము. 3; అం. 3: చూ, దానములు.

భూగృహము. సం. వి. అ. న: చూ, నేలమలె.

భూచారులు. అం. సమపాద, అర్ధగతి, స్థిరావర్త, త్రియాషిత, ఊరూవృత్త, తాడిత, బద్ధ, జనిత, ఉచ్ఛండిత, స్యంచెత, శకటాస్య, అవస్యందిత, సమాసాదితమత్తలీ, మత్తల్లి, ఏకాకి, క్రీడత. (16)

భూజము. సం. వి. అ. పుం. పుడమిపుట్టు: చూ, వృక్షము.

భూజాని. సం. వి. ఇ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2. రాజు: చూ, రాజు. 1.

భూజావధానము అం: చూ, కళలు. [యము.

భూతకాళము. అం. కడచినది: చూ, కాలత్రి

భూతకేశము. సం. వి. అ. పుం. 1: చూ, మరులుజేడ*; 2: చూ, మాంసి. 1.*.

భూతదయ. అం: చూ, మానసికపూజా కుసుమములు. [భూమి. 1.

భూతధాత్రి. సం. వి. ఈ. స్త్రీ. నేల: చూ,

భూతనాథుఁడు. సం. వి. అ. పుం.=: చూ, బూతనాదుఁడు. 1.

భూతబలి. అం. బడిమి: చూ, యజ్ఞములు.

భూతమంజరి. అం: చూ, హిందోళజభాషలు.

భూతము. సం. వి. అ. న. 1. పృథివ్యాది: చూ, భూతములు; 2.=బూచి-బూతము, పిశాచాది: చూ, సోఁకుడు. 1; 3. ప్రాణి: చూ, హంసుఁడు. 2; అం. పుం. 4=బూది. కృష్ణచతుర్దశి. చతుర్దశి (అని కొందఱు): చూ, తిథులు; 5. (పిశాచము): చూ, దేవతాభేదము; విణ. 6. తగినది: చూ, సమీచీనము. 4; 7. కడచినది: చూ, వృత్తము. 7; 8. నిక్కమయినది: చూ, సత్యము. 5; 9. పొందఁబడినది: చూ, సంసక్తము;

10. వెలసినది: చూ, సంభూతము; 11. (ఉత్తరపదమైనచో) సమానమైనది: చూ, సుష్మము. 2; అ. న. 12.=బూది: చూ, భస్మము; అం. 13: చూ, క్రియాకాలములు.

భూతములు. అం. పృథివి, అప్పు, తేజము, వాయువు. ఆకాశము (భూమి, నీరు, కాంతి, గాలి. ఆకసము) (5)

భూతయజ్ఞము. అం. (భూతబలి): చూ, మహాయజ్ఞములు (యజ్ఞములు).

భూతవేశి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లవావిలి*: చూ, వావిలి.

భూతశిలాపాతము. అం: చూ, కళలు.

భూతసర్గము. అం: చూ, సృష్టిసర్గములు.

భూతాత్మము. అం: చూ, ఆత్మలు.

భూతాత్మ్యము. సం.వి. అ. పుం.1:చూ,శరీరము; అం. 2: చూ, ఆత్మలు.

భూతాత్ముఁడు. సం. వి. అ. పుం: చూ, బ్రహ్మ. 1. [విగ్రహములు.

భూతానుగ్రహవిచ్ఛేదము. అం: చూ, వింశతి

భూతార్థకము. అం:చూ, భూతకాలము. (దీనిని లిట్టుఅందురు.)

భూతార్థవాదము. అం: చూ, అర్థవాదములు.

భూతావాసము. సం. వి. అ. పుం. తాండ్ర*: చూ, సంవర్తము. 3. [వాహితుఁడు.

భూతావిష్టుఁడు. సం. వి. అ. పుం: చూ, ప్రేత

భూతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఐశ్వర్యము: చూ, సంపత్తి. 1;2.సంపద: చూ, సంపత్తి.1; 3.=బూడిద-బూది: చూ, భస్మము; 4. సత్త: చూ, సత్వము. 1; 5. పుట్టుక: చూ, సంభవము. 1; 6. ఏనుఁగు శృంగారము: చూ, హస్తి.

భూతికము. సం. వి. అ. న. రూ-భూతీకము, 1. ఓమము: చూ, యవాని; 2. కర్పూరము: చూ, సిరము; 3. కామంచికసవు: చూ, హరిత (తృణము. 1.); 4. చీఁపురుకసవు: చూ, హరిత (తృణము. 1.); 5 వాసనగడ్డి *: చూ,హరిత. (తృణము. 1); 6. నేలవేము*: చూ, భూనింబము.

భూతిలకము. అం: చూ, వృత్తము. 1. ("భ,భ, ర, స, జ, జ గురువులు. 12 యతి. 19వ ఛందస్సు.")

భూతీకము. సం. వి.అ.న: చూ,రూ-భూతికము.

భూతుఁడు. సం. వి. అ. పుం: చూ,సూనుఁడు.1.

భూతులసి. సం. వి. ఈ. స్త్రీ. నేలతొళసి*: చూ, హరిప్రియ [కము. 5. *

భూతృణము. సం. వి. అ. న: చూ, భూతి

భూతేశుఁడు.సం.వి.అ.పుం:చూ,బూచులఱేఁడు

భూతోడ్డామరము. అం: చూ, తంత్రములు.

భూతోత్కృతి. అం: చూ, రతిధ్వనులు.

భూదారము. సం. వి. అ. పుం. పంది: చూ, సూకరము. [ణుఁడు.

భూదేవుఁడు. సం. వి. అ. పుం: చూ, బ్రాహ్మ

భూధరము. సం. వి. అ. పుం. నేలతాలుపు: చూ, హిమాలయము (పర్వతము.)

భూధాత్రి. సం. వి. ఈ. స్త్రీ: చూ, నేలయుసిరిక *.

భూనాగతైలము. అం: చూ, తైలములు.

భూనింబము. సం. వి. అ.పుం:చూ, నేలవేము*.

భూనుతము. అం: చూ, వృత్తము. 1. ("ర, న, భ,భ, గగములు. 10యతి. 14వఛందస్సు.")

భూపతి. సం. వి. ఇ. పుం: చూ, నేలఱేఁడు.

భూపది. సం. వి. ఈ. స్త్రీ. మల్లె*: చూ, హసంతి. 2.

భూపరీక్ష. అం: చూ, ఉపవిద్యలు. [గొట్టు.*

భూపాటలి. సం. వి. ఈ. స్త్రీ: చూ, నేలకలి

భూపుఁడు. సం. వి. అ. పుం: చూ, భూపతి.

భూపూగము. సం. వి. అ. పుం. తోఁటపోఁక*: చూ, పోఁక.

భూబదరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, నేలరేను*.

భూభరణధురీణత్వము. అం: చూ, నాయకస్వరూపము.

భూభుజుఁడు. సం. వి. జ. పుం: చూ, భూపతి.

భూభృత్తు. సం. వి.త్. పుం.1. కొండ: చూ, పర్వతము; 2: చూ, భూపతి.

భూమి. సం. వి. ఇ. స్త్రీ 1.=బూమి.(ఉదకము వలనఁబుట్టినది): అదితి, అనంత, అబ్ధిమేఖల, అవని, ఇజ్య, ఇడ, ఇర, ఇల_ఇళ, ఉర్వి, కల్యాణి, కాశ్యపి, కీటకము, కు, కుంభిని, కేదరము-కేదారము, కేలి-కేళి. క్షు, క్షమ్, క్షమ-క్ష్మా, క్షితి, క్షేత్రము, క్షోణి, క్షౌణి, ఖండిని, ఖగవతి, ఖలము, ఖస్తని, గంజ, గంధమాత, గంధవతి, గహ్వరి, గిరికర్ణిక, గిరిస్తని, గోత్ర-గోత్రము, గోవు, గౌరి, ఘు, ఘనశ్రోణి, చతురంత, చత్వరము, జగతి, జగద్వహ, జీవ, జ్యా, ట, తరి, దాక్షాయణి, ధర, ధరణి, ధరిత్రి, ధాత్రి, ధాత్రేయి, ధారణి, నిశ్చల, పాంసుల, పృథవి-పృథివి-పృథ్వి, ప్రతిష్ఠ, భరణి, భువి, భూ, భూతధాత్రి, మధ్యమలోకము, మర్త్యము, మహాకాంత, మహి, మాత, మేదిని, రత్నగర్భ, రస, వసుంధర, వసుధ, వసుమతి, విపుల, విశ్వ, విశ్వంభర, సముద్రాంబరమేఖల, సర్వంసహ, సహ, స్థిర, స్వస్తని, హరిప్రియ. (తె. ప).—నేల, పంటవలఁతి, పత్తు, పయిఁడిచూలాలు-పైఁడిచూలాలు, పుడమి, బువి-బూమి, మను-మన్ను, లచ్చిసవతి. (మిగతవానికి"చూ,హరిప్రియ.2."); తద్విశేషములు.-౧: అంతర్వేది, కుశస్థలి, కోటిఫలి, గయ, తీర్థము, పుష్కరము, ప్రయాగ-ప్రయాగము ఇత్యాది పుణ్యక్షేత్రములకు: చూ, క్షేత్రములు, దేశములు; ౨: అక్షతలు; ౩: అణవీనము, అణవ్యము; ౪: అధిత్యక; ౫: అనేకస్థము, రణఖలము. (తె).—పొలికలను; ౬: అనుపము-అనూపము. (తె).—కీసరునేల-క్రిసరునేల, నీరుముంపు; ౭: అప్రహతము, ఇంద్రాసనము, ఇరిణము-ఈరణము-ఈరిణము, ఊషము-ఊషరము-ఔషరము, క్షారమృత్తిక, క్షారభూమి, ఖిలము, గుంజ. (తె).—ఉప్పన, ఉప్పుమన్ను, ఊసర-ఊసరము, కారపుమన్ను; కారము, కాసు, చేగ_చేగడు-చేగుడు-చేవడు-చేవుడు-చౌట-చౌడు, చేపటినేల - చేవుటినేల, పాండవబీడు-పాడవబీడు, పాడవ, బంజరు; ౮: అవతారము. (తె)—కగవాఁక; ౯: (తె)—అళము; ౧౦: అజి; ౧౧: అసితము, గవీనము; ౧౨: ఖని-ఖాని, గంజ, చామీకరము (తె).—గని; ౧౩: అష్టకికము; ౧౪: ఆలూనశాలికులము; ౧౫: ఆశితము-ఆసితము, గవీనము; ౧౬: ఆనురీణము; ౧౭: ఇక్షుశాకటము, ఇక్షుశాకినము; ౧౮: (తె)—ఉట్టు, ఉప్పళము, నట్టు-నెట్టు; ౧౯: ఉద్వాహనము, శంబాకృతము - సంబాకృతము; ౨౦: ఉపకుంఠము; ఉపశల్యము, ౨౧: ఉపత్యక; ౨౨: ఉప్తకృష్ణము, ఉప్తము, బీజాకృతము, బీజావాపితము; ౨౩: ఉమ్యము; ౨౪: ఉర్వర-ఊర్వర. (తె).—పంటపొలము; ౨౫: (తె).—ఎడరు-ఎడారి-ఎడారు, పఱ-పఱ్ఱ, బయలు-బయిలు-బైలు; ౨౬: (తె).—ఒడ్డోఱకము; ౨౭: ఔమీనము; ౨౮: కక్షము, కచ్ఛము. (తె).-కసెము-కస్సెము; ౨౯: కచంగల; ౩౦: కర్మభూమి, కృష్ణభూమి, (తె).—నల్లనేల, రేగటినేల, రేగడ-రేవడ; ౩౧: (తె)—కడిమిడి; ౩౨: (తె).—కఱినేల; ౩౩: కాంగవీనము; ౩౪: కాచము, క్షారము; ౩౫: కాపృథ్వి, కామృత్తిక; ౩౬: కామలము, కుముదము, ధన్వము, నిర్జల

భూమి, మరుధరిత్రి,మరువు. (తె).—ఎద్దడి నేల, పుంజే;౩౭: కాలపాలకము; ౩౮:(తె)-కుంటనేల; ౩౯: కుట్టిమము, తలిమము, (తె).—నెలకట్టు; ౪౦: కూలకము-కూలము, జాంగలము, ధన్వము, స్థాపము, స్థలము, స్థలి. (తె).— ఇంకువ, గరవనేల-గరువనేల, గరుము-గరువు, గరుసు, దిబ్బ, మిట్ట, మిఱ్ఱు, మెండు, మెట్ట, మెరక, మేడు, వెలిగడ; ౪౧: కృష్టము, సీత్యము; ౪౨: కేదారము, క్షేత్రము, ఖంబు, గోత్రము, తటము, నిష్కుటము, వప్రము, వారటము, సీమ. (తె).— ఆవ, ఊడుపుమడి, కయ్య, గుడ్డము-గుడ్డాము, చెలక-చెలిక-చెల్క, చేను, సంజే, మడి, వరిమడి, పొలము, వేవిలి, సంజే; ౪౩: కైదారకము - కైదారము - కైదారికము - కైదారిణము - కైదార్యము, క్షైత్రము, పాంసుమధ్యము; ౪౪: (తె).—కొఱకు—కొఱను, చెలికె, పరిగచేను; ౪౫: కాద్రిపీణము; ౪౬: కాలుత్థీనము-కారుత్థీనము; ౪౭: (తె).—కీవాడ—క్రీవాడ; ౪౮: ఖండికము, హరేణువు. (తె).—కండిక, లంకనవల్లు, లంకపొలము; ౪౯: (తె).—గంజే, చేను, పొలము, మాగాణి, మాగిలి; ౫౦: గంభీరము—గభీరము, నిమ్నము.(తె).- ఆవ, ఉద్దరి, గొల్లము, బడవ—బడువ—బాడవ—బాడువ; ౫౧: (తె).—గయాళు; ౫౨: గోపిచందనము-గోపీచందనము; ౫౩: చరణము; ౫౪: చాణకీనము; ౫౫: (తె).—చిక్కుమన్ను, బంకమన్ను, రేగడి-రేవడి; ౫౬: చిల్లము; ౫౭: (తె).—చేలిగరువు, ౫౮: (తె).—జిపె; ౫౯: (తె).—జిరాయితీ; ౬౦: (తె).—జేడియ-జేడె; ౬౧: (తె).-తలపొలము; ౬౨:(తె).-తాఁకలి; ౬౩: తిల్యము, తైలీనము. (తె).—నూవుచేను; ౬౪: తృతీయాకృతము, త్రిగుణాకృతము, త్రిసీత్యము, త్రిహల్యము; ౬౫: (తె).—తోట్టు: ౬౬: (తె).—దుకాణము; ౬౭: (తె).—దొడ్డి, పెరలు, పెరడు, పెళ్ళు; ౬౮: ద్రోణికము; ౬౯: ద్వితీయాకృతము. ద్విసీత్యము, ద్విహల్యము, ద్విగుణాకృతము; ౭౦: నారట్టము, వివీతము. (తె).—కంచియ—కంచె, కర, కొరక, కొరవ, కొఱకు, కొఱను, చెలిక-చెల్క, దొడ్డి, పొలము, బీటినేల, బీడు, లంక; ౭౧: (తె).—పంపు; ౭౨: (తె).—పడవ; ౭౩: (తె).— పడువ, పల్లము; ౭౪: పరిసరము. (తె).—పరగడ—పరవడ-పఱగడ-పఱగడము; ౭౫: (తె).—పాటుపొలము; ౭౬: (తె).—పాటినేల, పాండు; ౭౭: పార్థివము; ౭౮: (తె).—పాలగరువు, పాలమన్ను, సుద్ద, డల్లి; ౭౯: (తె).— పుల్లుడి; ౮౦: (తె).—పూడిక, పూడు; ౮౧: (తె).—పొత్తెము; పొరంబోకు—పోరంబోకు; ౮౨: (తె).—పోడు; ౮౩: బ్రహ్మారణ్యము; ౮౪: భంగ్యము, భాంగీనము; ౮౫: బహిర్దేశము, బహిర్భూమి. (తె).—మఱుఁగుదొడ్డి, మఱుఁగు పెరడు; ౮౬: మృతాలకము—మృత్తాలకము, మృత్తిక, మృత్తు, మృత్స, మృత్స్న. (తె)-తోగరి—తోవరి; ౮౭: మృత్తిక, మృత్తు. (తె).-పొరి, మట్టి—మట్టియ, మను-మన్ను, మిత్తిక; ౮౮: మృత్స, మృత్స్న; ౮౯: లవణాకరము. (తె).— ఉట్టు, ఉప్పళము, ఉప్పలము, ఉప్పువాము, ఉప్పుఁబట్టి, మడాలు—మాలు, పఱ—పట్టి; ౯౦: (తె).—విగిరి, విరిగి—విరివి-వితెగి; ౯౧: వైహీర్యము; ౯౨: శర్కర, శర్కులము; ౯౩: శ్రోణిమృత్తిక. (తె).— ఎఱ్ఱగరువు, ఎఱ్ఱమన్ను; ౯౪: సమోత్రి. (తె).—చేదను-చేదును.

౯౫:సర్వోదుంబాలా; ౯౬: సికిత, సైకతము. (తె).—ఇసుకదిన్నియ—ఇసుకదిన్నె, ఇసుకదిబ్బ, ఇసుకనేల; ౯౭. స్థండిలము. ౯౮:హల్య. ౯౯: హస్తినిఖము, మూలకము. (తె).–తిన్నె,దిబ్బ. (మిగతివానికి "చూ,హరిప్రియ. 2")(ఇందలి పదముల అర్థవివరణాదులను శీర్షికాపదములకడఁజూడుము. మఱియు ఇందుగలశబ్దములుకొన్ని "ఒకానొకచోటు." అను నర్థమందుఁగూడ వర్తించును: చూ, స్థానము. 1.); 2. చోటు: చూ, స్థానము. 1; అం. 3: చూ, దానములు; 4:చూ,దిశలు.

భూమిక. సం. వి. ఆ. స్త్రీ. 1. మాఱువేషము: చూ, వేషము. 2; 2. రచన: చూ, విషయసూచిక; 3 =బూమె. కపటము: చూ, సూక్ష్మము. 2.

భూమికర్కారువు. సం. వి. ఉ. పుం. నేలగుమ్మడి* (ఇదె నల్లనేల గుమ్మడి): చూ, సర్వతోభద్ర. [గ*: చూ, సంపఁగి.

భూమిచంపకము. సం. వి. అ. పుం. నేలసంపెఁ

భూమిజ. సం. వి. ఆ. స్త్రీ. 1. సీత, శ్రీరామునిభార్య: చూ, భార్య; వా. 2: చూ, నాఁగటిచాలు;వా. 3: చూ, ప్రోదిని (నది)

భూమిప్రిధానహేతుకము. అం: చూ, శత్రువుతోడిసంధులు.

భూమిజంబుక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, నేలనేరేడు. *; 2: చూ, నారింజే*.

భూమిజంబువు. సం. వి. ఉ. పుం: చూ, నేలనేరేడు. *.

భూమిజుఁడు. సం. వి. అ. పుం. 1. అంగారకుఁడు: చూ, రాహువు. 2; 2. నరకాసురుఁడు: చూ, మహీసుతుఁడు.

భూమిస్పృశుఁడు. సం. వి. శ్. పుం. 1. కోమటి: చూ, వైశ్యుఁడు; 2: చూ,మనుష్యుఁడు.

భూమ్యాలకి. సం. వి. ఈ. స్త్రీ. నేలయుసిరిక: చూ, శివ. 4. [హేరాళము.

భూయస్సు. సం. విశే. (స్). అధికము: చూ,

భూయిష్ఠము. సం. విశే.—పై.—

భూరి. సం. వి. ఇ. న. 1. బంగారు: చూ, లోహము. 1; విశే. 2: చూ, భూయస్సు; అం. 3: చూ, సంఖ్యాభేదములు.

భూరిఫేన. సం. వి. ఆ. స్త్రీ: చూ,సంబరేను *.

భూరిమాయము. సం. వి. అ. పుం. నక్క: చూ స్రృగాలము.

భూరిమాయువు. సం. వి. ఉ. పుం.—పై.—

భూరిరంధ్రము. సం. వి. అ. పుం. అట్టు: చూ, భక్ష్యము. [చూ, హస్తిని.

భూరుండి. సం. వి. ఈ. స్త్రీ. గురుగు *:

భూరుహము. సం. వి. అ. పుం. పుడమిపుట్టు: చూ, వృక్షము. [చూ, లేఖనము. 3.

భూర్జపత్రము. సం. వి.అ.పుం.= బుజెపత్తిరి*:

భూర్జము. సం. వి. అ. పుం.—పై.—

భూలింగశకునిన్యాయము. పా. తానొకరికిఁగూడదని చెప్పినకార్యము తానే చేయుననురీతి.

భూలోకము. సం. వి. అ. పుం. 1. ప్రపంచము: చూ, లోకము. 1; అం. 2: చూ, ఊర్ధ్వలోకములు. (చూ, భూగోళము.)

భూవరుఁడు. సం. వి. అ. పుం. పుడమిఱేఁడు: చూ, రాజు. 1. [కువలయము. 3.

భూవలయము. సం. వి. అ. పుం, న: చూ,

భూశయ్య. సం. వి. ఆ. స్త్రీ: చూ, నేలపడక.

భూష. సం. వి. అ. స్త్రీ: చూ, భూషణము.2.

భూషణధ్వని. సం. వి. ఇ. స్త్రీ. అఘ్రాతము: చూ, స్వరము. 2.

భూషణము. సం. వి. అ. న. 1. అలంకరణము: చూ,భూషణము.2; 2:అ, అమ్, అంకము, అట్టము, అలంకారము, అలంకృతి, అలంక్రియ, అపలేపము, ఆకల్పము, ఆబంధము,

ఆబద్ధము, ఆభరణము, ఋ, కందళము, కలాపము, జ, నేపథ్యము—నైపథ్యము, పరిష్కారము, పరిష్కృతి, ప్రతికర్మము, ప్రతిసరము, ప్రసాధనము, భాండము, భూష, మండనము, మండము, లలామము, విభూషణము, వేషము, శ్రీ.(అవ్య).— అలము, ఆక్. (తె).-ఒడమి—ఒడమె, ఒప్పిదము, కయిసేఁత-కైసేఁత, గొప్పులు, చిన్నిగము, చిన్నిపువ్వు, చిన్నిపూరేకు, తొడవు—తొడువు—తొడుగు—తొడ్గు, నగ, సేలు, పాటన, మిన్న, రవణము, వన్నియ—వన్నె, వేసము, సొమ్ము, హావణిక. (మిగతవానికి "చూ, హావణిక. 2."); తద్విశేషములు.— ౧: అశ్వాభరణము, ఆదానము, గండము, భాండము. (తె).—గుఱ్ఱపుతొడవు; ౨: (తె)—గణెము; ౩: గ్రంథి; ౪: (తె).— తిరుకాపు; ౫: ప్రసాదనము. (తె).—పసదనము; ౬: కంఠభూషలు.—(౧): (తె).-అడ్డిగలు; (౨:) (తె)—అఱడా - అఱడు; (౩): ఆ, ఉత్సాహము, కంఠసూత్రము, మంగళసూత్రము, శతమానము, సూత్రతంతువు. (తె).— తాళి, తాళిబొట్టు, పుస్తె, బొట్టు, బొట్టుదారము, మినుకు; (౪):(తె)-ఉత్తండము—ఉత్తండాలు. (౫): ఉరస్సూత్రిక, కంఠభూష, భూషణము, కంఠమాల, కంఠసరము, కంఠాభరణము, కంఠి, కంఠిక, గ్రైవము, గ్రైవేయకము-గ్రైవేయము, చిలనీలిక-చిలిమోలిక; (౬): (తె).—కంటసరి, కంటెము-కంటె; (౭): (తె).— కట్టాణిగుండ్లు; (౮): (తె).—గజ్జెలపట్టెడ, దవురుగళ్ళీ; (౯): గలమేఖల-గళమేఖల, సూత్రాళి. (తె).—కుతికంటు-కుత్తికంటు; (౧౦): (తె).—గోధుమపూసలు; (౧౧): (తె).— గోళ్ళకుతికంటు; (౧౨): (తె).— చిలుకతాళి; (౧౩): (తె).—తరగతిగుండ్లు; (౧౪): (తె).— తీఁగ - తీఁగియ - తీఁగె — తీవ-తీవియ - తీవె, తీఁగెమెడనూలు; (౧౫): (తె).— నాగ పడగల దండ; నాగపడగలు; (౧౬): (తె).— నాను, నానుక్రోవి; (౧౭) (తె).--పట్టెడ; (౧౮) (తె).- పయిఁడికంటె—పైఁడికంటె; (౧౯:) (తె).— పలకసరి—పలుకసరి; (౨౦): (తె).—పుంజాలదండ; (౨౧):(తె).-బికిరి; (౨౨:) మకరకంఠి. (౨౩):(తె).-మల్లెమొగ్గలు; (౨౪) (తె).- మెడనూలు; (౨౫): వ్యాఘ్రనఖము. (తె).— పులిగోరు; (౨౬): (తె).—సరము, హారము, హారవిశేషములు:— (౨౭): అర్ధమాణవకము; (౨౮): అర్థరశ్మి, కలాపకము; (౨౯): అర్ధహారము; (౩౦) గుచ్ఛకము-గుచ్ఛము-గుత్సము; (౩౧): గుచ్ఛార్ధము, గుత్సార్ధము; (౩౨): గోపుచ్ఛము, గోస్తనము. (౩౩): మాణవకము; (౩౪): ఏకయష్టిక, ఏకసరము, ఏకావళి. (తె).—ఒంటిపేటదండ; (౩౫:) నక్షత్రమాల, మఱియు.— (౩౬:) కంకణము; (౩౭): కంఠసూత్రము, దామము, సరము, హారము. (తె).— క్రోవ, చేరు-చేఱు, తావడము-తావళము, జిగిని, దండ, పేరు, వడము, సరి, సరిగ-సరిగె, సోగు; (౩౮:) కకుప్పు. (తె).-సంపెంగదండ; (౩౯:)(తె).—కట్లదండ, ఉత్తరిగ, గుబ్బసరము; చీరము, బన్నసరము—బన్నసరి, ముత్తడము; ముత్తెసరము—ముత్తెసరి; మెఱుఁగునల్లులు; (౪౦): గర్భకము. (౪౧): చంద్రచ్ఛందము; (౪౨): చతుష్కి; (౪౩): చాటుకారము; (౪౪):(తె)—టీకా; (౪౫): తరలము—తరళము; (౪౬): (తె).— తిరుమణిపడము; (౪౭): దండము, దండిక; (౪౮): దేవచ్ఛందము; (౪౯): నిష్కము, పతకము—పదకము; (౫౦): (తె).— నేవడము—నేవలము - నేవళము, నేహారము; (౫౧): పంచ

పరము. (తె).—బన్నసరి:(౫౨): (తె). —
పుస్తెముడుపు; (౫౩): ప్రాలంబము-పాలం
బము; (౫౪): పాలంబిక; (౫౫): యష్టి.
(తె).— పేట. (౫౬): లంబెస-లొమ్బెస;
(౫౭): లలంతి. (తె)—గొలుసు, జంజిరి,
తాళి-తాళీ;(౫౯): (తె).-సరపణి-సరిపణ-
సరిపెణ-సరిపెన; ౭. కటిభూషలు: (౧):అం
గనము, ఈ, ఓఢ్యాణము, కక్ష్య, కటిత్రి
ము, కటిసూత్రము, కాంచి, శక్వరి. (తె)—
అంగళి, ఒడికట్టు, ఒడిదారము, ఒడ్డణము—
ఒడ్డాణము, కమరు-కమ్మరు, తీఁగ-తీఁగియ-
తీఁగె, తీవ-తీవియ-తీవె, పడదల, మొల
కట్టు, మొలనూలు; (౨) (తె).—అంగబిల్ల;
(౩):అత్యాహము, చిత్రమేఖల; (౪): కలా
పము; (౫): (తె).—గద్దగోరు-గ్రద్దగోరు;
(౬): (తె).— గు నా మొ ల నూ లు;
(౭): (తె).—పాలెలు; ౮. కర్ణభూషలు:-
(౧):(తె) —అంటుజోడు, అంటుపోఁగులు,
అవతంసము, ఉత్తంసము, కర్ణపత్రము, కర్ణ
దర్పణము, కర్ణపాలి, కర్ణపూరము, కర్ణ
ముకురము, కర్ణలత, కర్ణవేష్టకము, కర్ణవేష్ట
నము, కర్ణాందువు — కర్ణేందువు, కర్ణిక,
తా ట ం క ము — తా డ ం క ము, తాళ
పత్రము, పాళి, బాలిక; (౨): (తె).—
ఆకు;(౩):కమ్మ, చెవియాకు—చెవ్వాకు,చెవుల
పూవులు; (౪): (తె) — కుంబెన,
కుంబెనకుచ్చెలు; (౫): (తె) —ఒంట్లు;
(౬): (తె).-కంటీలు-గంటీలు; (౭):(తె).—
కత్తెరబావిలీ; (౮): (తె).— కమ్మి,
(౯): కుండలము, కుబ్రము. (తె).—గుండ
పోఁగులు, తమ్మంటు, తమ్మియ, పోఁగులు-
పోగ్రులు; (౧౦): పా లి క, రత్న
తాటంకము. (తె).— కమ్మసంజోలు,
సంజోలకమ్మలు-పోఁజోలకమ్మలు; (౧౧):
(తె).—కుంపెన, గుమ్మతీలు; (౧౨):

(తె).—కుచ్చు; (౧౩): (తె).—కుట్టుకాడ,
కుట్టుపోఁగులు, పోఁగులు; (౧౪): (తె) —
గవ్వజసరము, చెంపకట్టీ, చెంపసరులు;
(౧౫): (తె).—చెందిరిక- చెంద్రిక;
(౧౬):(తె).-చేమంతిపువ్వు;(౧౭): (తె) -
చేవుకటులు- జూకటులు, చేవుకట్టులు-
జూకట్లు; (౧౮): (తె).—జే ం పు లు;
(౧౯): (తె) —దు ద్దు లు; (౨౦):
(తె).—పడగ; (౨౧): (తె).—పూఁగమ్మ;
(౨౨): (తె).—బవిర; (౨౩): (తె).—
బావిలీ; (౨౪): (తె).—బావిలీగొలుసు;
(౨౫): (తె).—బిల్ల; (౨౬): (తె).—
బుగడ-బొగడ, (౨౭): (తె).—బుగడ
గొలుసు; (౨౮): మకరకుండలము; (౨౯):
(తె).—మద్దికాయలు, (౩౦): (తె).—
రారేకు - రావిరేక; (౩౧): (తె).—లకా—
కు; (౩౨).(తె).—విచ్చుటాకు; ౯. నాసా
భరణములు:— (౧): అర్ధచంద్రిక; (౨):
(తె).—కలావరు-కళావరు; (౩): (తె).-
కోలాటకమ్మ; (౪): (తె).—నత్తు; (౫):
నాసాభరణము, నాసామణి. (తె).—అడ్డ
బాస, ముంగర— ముక్కర- ముక్కఱ,
ముక్కుముంగర; (౬): (తె)—ముక్కు
గమ్మి-ముక్కుపోఁగు; (౭): (తె).-బులాకి,
బులాకు;(౮):(తె).-బేసరి;౧౦ పాదభూషలు—
(౧): అందుకము, తేకయము, ఝు, తండిక
ము, తులాకోటి, నూపురము, పాదకటకము,
పాదాంగదము, మంజీరము, శింజిని, హంస
కము. (తె).—అందియ-అందె, గడపెండ
రము—గండపెండారము, పాగడము-పాడ
గము—పాడము—పాడహము-పాడిగము, పెం
డరము-పెండారము—పెండియము - పెండె
ము—పెండెరము-పెండేరము;(౨): కరవర్తిక;
(౩): కింకిణము-కింకిణి, క్షుద్రఘంటిక, ఘు
ఘంటారవ, ఘర్ఘరి. (తె).—గజ్జియ-గజ్జె,
చిఱుగంట, బురుజో, బురజే.బురుజో, ముచ్చ—

మూవ; (౪): (తె).—గజ్జెగొలుసు, పాంజేబు-పాఁజేబు; (౫): (తె)—గొలుసు, జల్లి పెండెము; (౬): (తె).-చుట్టు, (౭): (తె)— జంగియ-జంగె; (౮): ఝంఝణి; (౯): (తె) — తోడా; (౧౦): పాదాంగుళీ క్రిమవిభూషలు. (తె) — చిటికెన బొద్దులు-చిటికెన బొద్దులు-చిటి బొద్దులు; పిల్లాఁడి-పిల్లాణి, నిడుపిల్లాఁడి, బొబ్బిలికాయ; మట్టియలు-మట్టెలు; (సం).— అనీకస్థము, వీరమధ్యములు. (తె) — వీరమద్దియలు - వీరమద్దెలు — వీరముద్దియలు — వీరముద్దెలు; (౧౧): (తె).—పారాణి; (౧౨): (తె).— మట్టియ-మట్టె, మించె, మెట్టియ—మెట్టె;

౧౧. శిరోభూషలు.—(౧) అవతంసము, ఆపీడము, ఉత్తంసము, కభూషణము, త్రిశిఖరము, నాగరము, నిర్యూహము, పారితథ్య, పీడ, పరిభ్రష్టకము, శిఖ, శేఖరము. (తె).—కుచ్చు, కలవాడు. కుప్పియ—కుప్పె, తలాటము, తురా-తురాయి, సిగదండ, సిగబంతి; (౨): (తె).—ఒగిదిగ, కొప్పువల; (౩): (తె).—కుచ్చు, జడగంట; (౪): (తె).-చేమంతిపువ్వు; (౫): (తె).-చేరుచుక్క-చేరుచుక్క-చేర్చుక్క; (౬): (తె) చెందురుకూనలు, చెందురువంకలు; (౭): (తె).— జడబిళ్ల; (౮): (తె).—జల్లి; (౯): (తె).— జిలిబిలిజల్లి; (౧౦): (తె).-తిరుగుడుబిల్ల, నాగసరము, నెల; (౧౧): (తె).—పల్లేరుపూవు-పల్లేరుఁబూవు, పల్లేరుఁగాయ; (౧౨): (తె).- పాపటబొట్టు; (౧౩): పింఛము; (౧౪): (తె).- బాసికము; (౧౫): మకుటము (చూ, సీసకము. 1.); (౧౬): (తె).—ముత్యాలకుచ్చు; (౧౭): (తె).— మొగలిరేకు; (౧౮): (తె).—రాగిడి; (౧౯): శంఖచరి. (తె).—తురా—తురాయి; (౨౦): (తె).—సూసకతురాయి, సూసకము;

౧౨. హస్తభూషలు:—(౧): అంగదము, కేయూరము, గుంఫము, చూడ, బాహుదము, భుజబంధము. (తె) —జబ్బ, తాయిత-తాయిత్తు-తాయెతు—తాయెత్తు, తాపిజు, దండకడియము, బాజుబందు, సందికడియము, సందిదండ, సంకిలిదండ, సరిదండ; (౨) అంగుళీయకము, అంగుళిముద్రి- అంగుళీటము, అంగుళీయకము, ఊర్మిక, కరాకోటము. ముద్రాంగుళీయకము, ముద్రిక. (తె).— ఉంగరము—ఉంగ్రము, ఉంపుటుంగరము, టాకు, పేరుంగరము, పేరుటుంగరము, బలువు, ముదుటుంగరము- ముద్దుటుంగరము - ముద్దుటుంగ్రము, వ్రేలినగ, సికాయుంగరము; (౩): (తె).— అకొత్తు, ఒత్తులు, కడియము, కడెము, సూసిగము; (౪): ఆవాపకము, ఆవాయకము, కంకణము, కంబువు, కటకము, కరభూషణము, ణ, తడాగము, పరిహార్యము-పారిహార్యము, వలయము. (తె) సూడిగము; (౫): కంబూత్తమము; (౬): (తె).—కనుపులగుండ్లు; (౭): (తె).—కయిదండ-కైదండ, కయిలాగు-కైలాగు, చేదండ; (౮): కిట్టాలము. (తె).- రాగిగాజు; (౯): కువలయము. (౧౦): (తె)— గాజు; (౧౧): (తె).—గిలుగాజులు; (౧౨): (తె).—గొలుసు; (౧౩): (తె).—గోటు; (౧౪): (తె).—చేకట్లు; (౧౫): (తె) —తేనెగాజు; (౧౬): (తె).—తోడా; (౧౭): దర్భముద్రిక. (తె).—దబ్బయుంగరము; (౧౮): (తె).--నక్కు; (౧౯): (తె).-పిలిదండలు; (౨౦): పుష్పకము. (తె).-పోఁచీలు; (౨౧): (తె).-పోటీలు; (౨౨): (తె).—బొద్దులు; (౨౩): (తె).—ముంగామురుగు; (౨౪): (తె).— మురడీగొలుసు; (౨౫): (తె).—మురుగు—ముర్గు-మురువు—మురువ్వు; (౨౬): (తె).—వంకీ; (౨౭): (తె).—సూలచేకట్లు (మిగతా

వారికి "చూ, హవణిక.2") (చూ,భూషణ ములు.)

భూషణములు. అం. (అలంకారములు) మజ్జనము, అనులేపనము, మాల్యము, వస్త్రము, ఆభరణము (5).

భూషణార్థి. అం. (అలంకారములఁబొందుపఱచెడివాఁడు): చూ, కృతికర్త.

భూషించే. సం. స. క్రి: చూ, స్తుతించే.

భూషితుఁడు. సం. విణ: చూ, సజ్జుఁడు. 1.

భూష్ణువు. సం. విణ. (ఉ). కాఁగలస్వభావము గలవాఁడు.

భూసురుఁడు. సం. వి. అ. పుం: చూ, నేలవేలుపు. [గోడుగు*.

భూస్ఫోటము. సం. వి. అ. పుం: చూ, పుట్ట

భూస్తృణము. సం. వి అ.న:చూ,తృణము.1.*.

## భృ

భృంగము. సం. వి. అ. న. 1: చూ, వరాంగకము. 1*; పుం. 2. తుమ్మెద: చూ, షట్పదము; 3: చూ, భృంగరాజము. 3; 4: చూ, భృంగరాజము. 1. *.

భృంగరాజము. సం. వి. అ. పుం. 1. అంగారకము, కుంతలవర్ధనము, కేశరంజనము, కేశ్యము, కేసరాంజనము,భృంగము,భృంగారము, మహానీలము, మార్కవము—మార్గవము, మేషవిలోచనము, రాజ. (తె).—కలగర, గుంటకలగర – గుంటగలగర — గుంటగలిజేరు.* ("చూ, రాజ".); 2. గండుతుమ్మెద: చూ, షట్పదము; 3. ఆటకము, కటము, కలవింకము, కలింగము-కళింగము, కలికారము, కాప్వకము, ధూమ్యాటము, పేతమస్తకము, భృంగము. (తె).—కూకటికువ్వ, కూఁకటిముప్వ, కూఁకటిమూఁగ, లింగరాజు. తెప్పె.—మాంజిలపము. (తె).—పెద్దకూఁకటిమూఁగ. ("చూ, కేసంతి")

భృంగరోలము. సం. వి. అ. పుం. కందురీఁగ: చూ, మక్షిక.

భృంగామలకతైలము. అం: చూ, తైలములు.

భృంగారము. సం. వి. అ పుం: చూ, భృంగరాజము. 1; 2. బంగారుగిండి: చూ, పాత్రము. 6; 3 =బంగరు: చూ, లోహము. 1.

భృంగారి. సం. వి. ఈ. స్త్రీ. ఈలపురుగు: చూ, ఝల్లి.

భృంగి. సం. వి. ఈ. స్త్రీ. 1. అతివస*: చూ, విష; న్. పుం. 2. భృంగీశ్వరుఁడు: చూ, శివుఁడు; అం. 3: చూ, దండలు (భృంగి దండ)

భృంగిదండ అం: చూ, దండలు. (భృంగి. 3.)

భృంగిపటలము. అం: చూ, దండలు.

భృంగిరిటుఁడు. సం. వి.అ. పుం:చూ, భృంగి.2.

భృంగీశ్వరుఁడు. సం. వి. అ. పుం.—వై—

భృంగుఁడు. సం. వి. అ. పుం: చూ, విటుఁడు.

భృంగుర. సం. వి. ఆ. స్త్రీ. అతివస*: చూ, విష.

భృగుమతము. అం: చూ, కళలు.

భృగువల్లి. అం: చూ, ఉపనిషత్తులు.

భృగువు. సం. వి. ఉ. పుం. 1. కొండచేఱియ: చూ, పర్వతము; 2. ఒకముని: చూ, సన్న్యాసి; 3. శుక్రుఁడు: చూ, రాహువు. 2; 4: చూ, శివుఁడు.

భృగుస్మృతి. అం: చూ, స్మృతులు.

భృతకుఁడు. సం. వి. అ. పుం. కూలివాఁడు: చూ, సంబళకాఁడు. [దుర్గము.

భృతము. సం. విణ. 1. భరింపఁబడినది; 2:చూ,

భృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. మోచుట.2. కూలి: చూ, సంబళిక. 2; 3. విలువ: చూ, వెల.1.

భృతిభుజుఁడు. సం. వి. జ్. పుం. కూలివాఁడు: చూ, సంబళకాఁడు.

భృత్యా. సం. వి. ఆ. స్త్రీ: చూ, భృతి. 2.
భృత్యుఁడు. సం. వి. అ. పుం. 1. పనివాఁడు, బంటు: చూ, సేవకుఁడు; అం. 2. (స్వపక్షమువాఁడు.): చూ, అభిషేచయము; 3. (ఐశ్వర్యములు.): చూ, అష్టైశ్వర్యములు; 4: చూ, ప్రకృతులు.
భృశము. సం. క్రి. విశే. అ. న. 1. మెల్లు: చూ, హెచ్చు. 2; విశే. 2. అధికము: చూ, హెరాళము; అవ్య. 3: అగత్యము. అవశ్యము, నూనము. (లె)—సెట్టన-సెట్టనను.
భృష్టము. సం. విశే. వేఁచేఁబడినది.
భృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, భర్జనము; 2. పాడువని: చూ, విపినము.

## భే

భేకము. సం. వి. అ. పుం. 1. కప్ప: చూ, హరి. 12; 2: చూ, మేఘము. 1.
భేకి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుకప్ప: చూ, హరి. 12.
భేతాళమతము. అం: చూ, కళలు.
భేదకుఁడు. సం. విశే. భేదించువాఁడు.
భేదతంత్రము. అం. (మిత్రభేదము): చూ, తంత్రములు. 1.
భేదత్రయము. అం. స్నేహరాగాపనయము, సౌందర్యోత్పాదనము, సంతర్జనము. (3)
భేదనము. సం. వి. అ. న. 1. భేదించుట: చూ, స్ఫోటము. 1; పుం. 2. పుల్లబచ్చలి*: చూ, హీలమోచి; అం. 3: చూ, హస్తక్రియలు.
భేదపఱచుట. అం: చూ, గుణములు.
భేదము. సం. వి. అ. పుం. 1.=బద్ద: చూ, భేదనము. 1; 2. వేఱిమి: చూ, వేఱుపాటు. 1; 3: చూ, విశేషము. 2; అం. 4: చూ, భేదములు; 5: చూ, ఉపాయములు. 1; 6 చూ, ఉపాయములు. 3; 7: చూ, ఉపాయములు. 4.
భేదములు. అం: చూ, భేదోపాయములు.
భేదించు. సం. క్రి. భేదిల్లఁజేయు: చూ, స్ఫోటించు [విచ్ఛిన్నము. 3.
భేదితము. సం. విశే. భేదింపఁబడినది: చూ,
భేదిల్లు. సం. అ. క్రి. ఎడఁబాయు: చూ, వేఱుపడు; 2. చీలు: చూ, భేదించు.
భేదోపాయములు. అం. ఒండొరుల మైత్రి చెఱుచుట, ఒండొరులకు రాయిడి పుట్టించుట, బెదరు మోపుట. (3)
భేద్యము. సం. విశే. భేదింపఁదగినది.
భేరి. సం. వి. ఈ. స్త్రీ. 1:=బేరి: చూ, వీణె; అం. 2: చూ, ఆనద్ధవాద్యములు; 3: చూ, ప్రణవ నాదములు.
భేరుండము. సం. వి. అ. పుం. 1.=బేరుండము: చూ, పక్షి; విశే. 2: చూ, భయంకరము; అం. 3: చూ, భావదూషితములు; 4: చూ, సంయుతహస్తములు.
భేల. సం. వి. ఆ. స్త్రీ.=బేల. ముగ్ధ: చూ, స్త్రీ.
భేలుఁడు. సం. విశే. 1. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 2: చూ, వెఱపరి; 3. చలించువాఁడు.
భేషజము. సం. వి. అ. న. 1. ఔషధము: చూ, మందు. 1; 2. అల్లము*: చూ, శృంగబేరము.

## భై

భైక్షము. సం. వి. అ. న. భిక్షాసమూహము, భిక్షాద్రవ్యము.
భైరవము. సం. విశే. 1: చూ, భయానకము. 3; అం. 2: చూ, భయానకము. 4; 3: చూ, తానములు; 4: చూ, రాగాంగములు.
భైరవాంజనము. అం: చూ, అంజనములు.

భైరవాదిప్రయోగము. అం: చూ, తంత్రములు.

భైరవి. సం. వి. ఈ. స్త్రీ. 1. పార్వతి: చూ, హైమవతి (పార్వతి); 2 ఒకానొక రాగము (ఇందుకుసంబంధించినరాగముఆనందభైరవి)· చూ, స్వరము. 2; వా. 3 కండ్లు చీఁకట్లు క్రమ్ముట. "వానికండ్లు భైరవిక్రమ్మినవి."; 4. ఒకమందు. (భైరవులు.—ఆనందభైరవి, సన్నిపాతభైరవి, స్వచ్ఛందభైరవి మొ.)

భైరవుఁడు. సం. వి. అ. పుం =బైరవుఁడు. 1: చూ, శివుఁడు; 2. కుక్క: చూ, శునకము; 3. మద్రిపుత్త్రుఁడు: చూ, నూఘుఁడు. 1; విణ 4. భయానకరసముగలవాఁడు: చూ, దిగంబరుఁడు. 2.

భైషజ్యము. సం. వి. అ. న: చూ, భేషజము.1

## భో

భో. సం. అవ్య. (భోః): చూ, సంబోధనార్థకములు.

భోక్త. సం. విణ. (ఋ. ఈ. ఋ.) 1. భుజించేవాఁడు: చూ, భక్షకుఁడు; 2.అనుభవించేవాఁడు; వా. 3.బ్రాహ్మణార్థము చేయువాఁడు.

భోక్తవ్యము. సం. విణ. 1. భుజింపఁదగినది: ప్రాసితము, భోజ్యము; 2. అనుభవింపఁదగినది: భోగ్యము.

భోక్తృభోగ్యసంబంధము. అం: చూ, సంబంధములు.

భోగగృహము. సం. వి. అ. న. పడకఇల్లు: చూ, సదనము. 1.

భోగము. సం. వి. అ. పుం. 1.=బోగము. సుఖము: చూ, సంతోషము; 2. భోజనము: చూ, సాపాటు, 3. పాముయొక్క పడగ: చూ, సర్పము; 4. పాముయొక్క శరీరము: చూ, సర్పము; 5. ధనము: చూ, హిరణ్యము. 3; 6. వేశ్యాదులకిచ్చెడు వెల: చూ, శుల్కము; 7. పాలనము: చూ, సంరక్షణము; అం. 8: చూ, వ్యూహభేదములు; 9: చూ, ధనగతులు.

భోగములు. అం: చూ, అష్టభోగములు: ఇవి చతుర్విధము.— ౧. గంధ, తాంబూల, పుష్ప, భోజన, వస్త్ర, సతి, స్నాన, సంయోగములు; ౨. గంధ, తాంబూల, పుష్ప, అన్న, వస్త్ర, స్త్రీ, పానువు, గానములు; ౩. గంధ, తాంబూల, పుష్ప, గృహ, వస్త్ర, స్త్రీ, ఆభరణ, శయ్యలు; ౪. ధన, ధాన్య, వాహన, భోజన, వస్త్ర, సతి, స్నాన, సంయోగములు

భోగవతి. సం. వి. ఈ స్త్రీ. 1. పాతాళము: చూ, లోకము. 1; 2. పాతాళమునందలి యేఱు: చూ, నది; విణ. 3. భోగముగలది.

భోగవర్ధిని. అం: చూ, కకుజవిభాషలు.

భోగవ్యూహములు. అం. 1: చూ, ప్రకృతివ్యూహములు; 2.గోమూత్రికము, అభిసారి, శకటము, మకరము, పతంతకము. (5).

భోగసమయము. అం. (భార్యాపుత్త్రులుఁగలుగుదురు): చూ, గ్రహసమయములు.

భోగి. సం. వి. న్. పుం. 1. పాము: చూ, సర్పము; 2. రాజు: చూ, రాజు. 1; 3: చూ, మంగలి; విణ. 4.= బోగి: చూ, బోగి. 1; 5.=బోగి. సుకవాసి: చూ, బోగి. 2.

భోగించే. సం. అ. క్రి. 1: చూ, సుఖించే: వా. 2.కావలసినంతభుజించే:చూ, సాపడు; 3: చూ, సంభోగించే.

భోగికాంతుఁడు. సం. వి. అ. పుం: చూ, వాయువు.

భోగిని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుఁబాము: చూ, సర్పము; 2: చూ, వేశ్య; 3. పట్టాభిషిక్తురాలుకాని రాజుభార్య: చూ, భార్య.

భోగివిలసితము. అం. (చూ, విలసితము): చూ,

వృత్తము. 1. ("భ, స, జగురువులు. 7యతి. 10 వ ఛందస్సు.)

భోగ్యము సం. వి. అ. న. 1. ధనము: చూ, హిరణ్యము. 3; 2. ధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము); విణ. 3. భోగింపఁదగినది: భోక్తవ్యము.

భోజచరిత్ర. అం. (ఈగ్రంథమును వల్లాలుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

భోజనపుటి. సం వి. ఈ. (స్త్రీ)=బోనపుటిక. కంచెము: చూ, హరివాణము (పాత్రము. 6.)

భోజనము. సం. వి. అ. న. 1.=బోనము-బోసనము: చూ, సాపాటు; అం. 2: చూ, భోగములు; 3: చూ, శకునసమయములు.

భోజనసమయము. అం. (భోగముకలుగును): చూ, గ్రహసమయములు.

భోజము. అం: చూ, దేశములు.

భోజ్యము. సం. విణ. 1. భుజింపఁదగినది: చూ, భోక్తవ్యము. 1; అం. 2: చూ, భక్ష్యములు.

భోటజభాష. అం.మాంగళి: చూ, సంస్కృతము.

భోటము. అం: చూ, దేశములు.

భోషాణము. పా. వి. పెద్దపెట్టె: చూ, సందుకా.

## భౌ

భౌచ్యమనువు. అం: చూ, మనువులు.

భౌతికము. సం. వి. అ. న. 1. ముత్తెము: చూ, రత్నము. 1; విణ. 2. భూతసంబంధమైనది.

భౌతికుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

భౌమవారము. సం. వి. అ. పుం. మంగళవారము: చూ, వారము. 2.

భౌమమండలములు. అం. భ్రమరము, శకటాస్యము, సమము, స్ఫురితము. అధ్యర్ధము, పుట్టపట్టము, ఏకక్రీడితకము, ఆస్కందితము, ఆవర్తము, అధోగతము. (10).

భౌముఁడు. సం. వి. అ. పుం.1. అంగారకుఁడు: చూ, రాహువు. 2; 2. నరకాసురుఁడు: చూ, మహీసుతుఁడు; విణ. 3. భూమియందుఁబుట్టినవాఁడు; అం. 4: చూ, రుద్రులు.

భౌరికుఁడు. సం. వి. అ. పుం: చూ, కనకాధ్యక్షుఁడు.

## భ్ర

భ్రంశము. సం. వి. అ. పుం. 1. చలించుట: చూ, లోలము, 2. జాఱుట: చూ, స్ఖలనము. 2. [భ్రూకుంసుఁడు.

భ్రకుంసుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-

భ్రకుటి. సం. వి. ఇ. (స్త్రీ): చూ, రూ-భ్రూకుటి. [గుప్రచ్ఛేటు.

భ్రక్షము. సం. వి. అ. పుం. తనతప్పును మఱుఁ

భ్రమ. సం. వి. ఆ. (స్త్రీ). 1. మైకము: చూ, మోమిక; వా. 2: చూ, సందేహము; 3: చూ, స్ఖాలిత్యము, 4: చూ, భ్రాంతి. 1.

భ్రమణము. సం. వి. అ. న. 1.=బ్రిమరి: చూ, విహారము. 1; పుం. 2. తుమ్మెద: చూ, షట్పదము; అం. 3: చూ, తారాక్రియలు; 4: చూ, కళలు.

భ్రమణాంశము. అం: చూ, షష్ట్యంశములు.

భ్రమము. సం. వి. అ. పుం. 1.=బమ్మెర: చూ, భ్రాంతి. 1; 2.=బొమ్మర. తిరుగుడు: చూ, భ్రాంతి. 2; 3. బండికంటి తిరుగుడు; 4: జలనిర్గమము: చూ, వాహనము. 2.

భ్రమరకము. సం. వి. అ. పుం. 1: చూ, భ్రమరము. 1; 2.=బంగరము: చూ, బొంగరము; 3: చూ, భ్రమరము. 2.

భ్రమరకీటన్యాయము. పా. ఒకపదార్థమును దీవ్రముగా భావించిన దానియట్లే తానునగు రీతి. (తుమ్మెదపురువుం దెచ్చి తనగూటిలోనుంచి దానిచుట్టు తిరిగి ధ్వని చేయుచో నది

డఁగానుండఁగా వాపురుగు డీసియుండే మన నునిల్చి తుమ్మెదయగుననుకేతి.)

భ్రమరము. సం. వి. అ. పుం. 1.=బమి. తుమ్మెద: చూ, షట్పదము; 2. ముంగురులు: చూ, పెండ్రిక. 1; 3. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజకము. 1; అం. 4: చూ, జౌమమండములు; 5: చూ, కరణముబు; 6: చూ, అసంయుతహస్తములు; 7: చూ, విపరీత కరణబంధములు.

భ్రమరవిలసితము. అం: చూ, వృత్తము. 1. ("మ, భ, న,నగణములు 6 యతి. 11ఛందస్సు")

భ్రమరాంబ. సం. వి. ఆ. స్త్రీ: చూ,అంబ. 5

భ్రమరి. అం: చూ, ఆకాశచారులు.

భ్రమరించే. సం. అ. క్రి తిరుగు. పారిజా. 1, ఆ. 2: చూ, సంచరించే.

భ్రమి. సం. వి. ఇ, ఈ. స్త్రీ: చూ, భ్రమణము. 1. [సంభ్రమించే

భ్రమించే. సం. అ. క్రి.=బమ్మరిల్లు: చూ,

భ్రష్టము. సం. విణ. జారినది: చూ, సృస్తము.

భ్రష్టు. సం. విణ. రూ-భ్రష్టుఁడు. 1: చూ, వెలివాఁడు; 2. చూ, వ్యాధుఁడు. 2.

భ్రష్టుఁడు. సం. విణ.—పై.—

## భ్రా

భ్రాంతము. సం. విణ. 1. భ్రాంతినొందినది; అం. 2: చూ, చుంబనములు. 1; 3: చూ, పరిచారములు; 4: చూ, చుంబనములు. 2

భ్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. 1.=బాఁతి-బ్రాఁతి. మిథ్యామతి, ఉన్నదిలేనట్టును లేనిది ఉన్నట్టును తలఁచేట. లక్ష్మీ. 4, ఆ. 129: చూ, విభ్రమము. 1; 2: చూ, భ్రమణము. 1; అం. 3: చూ, అలంకారము. 3. (వస్తుభేదము తెలియక భ్రమించేట." తుమ్మెద నీ మొంగమఁగని పద్మమనుకొన్నది." "నల్లనగు రాముని దేహచ్ఛాయంజూచి మేఘమను నూహచే చాతకములు సంచరించేచేందెను.")

భ్రాంతిమత్తు అం చూ, భ్రాంతి 3.

భ్రాజితము. సం. విణ. ప్రకాశమునొందినది: చూ, శోభితము.

భ్రాజిష్ణువు. సం. విణ. (ఈ). ప్రకాశించే వాఁడు, రోచిష్ణువు: చూ, విభ్రాట్టు.

భ్రాత సం. వి. ఋ పుం. 1. తోడఁబుట్టినవాఁడు: చూ, సహోదరుఁడు; అం. 2: చూ, గయాపిండదానార్హులు

భ్రాతృజాయ. సం. వి ఆ. స్త్రీ. ప్రజావతి: చూ, భార్య. 1-ప-౨౩. [తీ్రయుఁడు.

భ్రాతృజుఁడు. సం. వి. అ. పుం: చూ, భ్రా

భ్రాతృవ్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, భ్రాతీ్రయుఁడు; 2: చూ, శత్రువు.

భ్రాతృసౌదాయికము. అం: చూ, స్త్రీధనములు.

భ్రాతీ్రయుఁడు సం. వి. అ. పుం. తోడఁబుట్టినవాని కొడుకు: చూ, సూనుఁడు. 1.

భ్రామరము సం. వి. అ. న. 1. భ్రమరములఁ గూర్చిన తెల్లనితేనె: చూ, మధువు. 5; పుం. 2. భ్రామరమనుతాయి: చూ, రాయి; విణ. 3. భ్రమరసంబంధమైనది; అం. 4: చూ, మధువులు.

భ్రామరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పార్వతి.

భ్రాష్ట్రము. సం. వి. అ. పుం. మంగలము: చూ, పాత్రము. 6.

## భ్రు

భ్రుకుంసుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-భ్రూకుంసుఁడు.

భ్రుకుటి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, రూ-భ్రూకుటి; అం. 2: చూ, భ్రూక్రియలు.

భ్రువులు. అం. రూ-భ్రూవులు. (కనుబొమలు) 1: చూ, లక్షణాంగములు (పురుషునికి.—కనుబొమలచివర గుండ్రముగా పక్షిణావర్తములుగలిగిన నాతేండ్లు బ్రదికి యేకచ్ఛత్రాధిపతియగు. పార్శ్వశిరోజములనంటిన ముప్పదేండ్లు బ్రతుకును; 2: చూ, స్త్రీలక్షణాంగములు. (బాలచంద్ర సమములైన మగని ధనవంతునిఁజేయును. చంద్రార్ధముపలెనున్న సుఖభోగియగు. మచ్చయున్నఁబుత్రనాశనమగు. మధ్యనుడియున్న జంపలాఁడియగు. బొమలనడుమ వెండ్రుకలున్న మగనిఁజంపును. కలిసియున్న దరిద్రురాలగు.)

# భ్రూ

భ్రూకుంసుఁడు. సం. వి. అ. పుం. స్త్రీవేషధారియైనటనము చేయుపురుషుఁడు: రూ-భ్రకుంసుఁడు-భ్రుకుంసుఁడు — భృకుంశుఁడు-భ్రూకుంశుఁడు - భృకుంసుఁడు — భ్రూకుంసుఁడు, కచర, పాత్రము. (చూ, నాటకము.)

భ్రూకుటి. సం. వి. ఇ. స్త్రీ: రూ-భ్రుకుటి-భ్రకుటి, భ్రూభంగము. (తె).—బొమముడి-బొమ్మముడి.

భ్రూక్రియలు. అం. భ్రుకుటి, కుంచితము, రేచితము, పాతనము, ఉత్క్షేపము, సహజము, చతురము. (7)

భ్రూణ. సం. వి. ఆ. స్త్రీ: చూలాలు. తద్వి.— చూలాండ్రగుంపునకు.— గార్భిణము-గార్భిణ్యము.

భ్రూణము. సం. వి. అ. పుం. 1. శుక్లశోణిత పిండము: అర్భకము, ఉదరము, కబంధము, కృత్స్నము, కోశము, గరభము-గర్భము, చటువు, జరత, దోహదలక్షణము, పిండము. (తె).—కడుపు-కడ్పు, కరువు, చూఁడి, వేఁకటి-వ్రేఁకటి(మిగతవానికి "చూ, వ్రేఁకటి."); తద్విశేషములు.—౧. కడుపు (గర్భకుహరము)నకు.—ఉదరము, కంజరము-కంజారము, కుక్షము, కుక్షి, కృత్స్నము, కృపిటకము- కృపీటము, జఠర-జఠరము, తుందము, తుంది, పిచండము. (తె).—కడుపు-కడ్పు, డొక్క, పొట్ట, బొజ్జ, బొజ్జ, వాలుగడుపు-వాల్గడుపు. ౨. కడుపులోనిపిండమునకు.—గర్భము, ప్రోషము. (తె).—చూలు; ౩. క్రిఁగడుపునకు.—(చూ,వస్తి.2);౪. గుఱ్ఱముయొక్క-గర్భస్థపింఢమునకు (తె).—చొబలము; ౫. జఠరకోశమునకు.-జఠరము;౬. తిండివేయనిఁగడుపునకు.-(తె) పరగడుపు; ౭. బొజ్జకడుపునకు. (తె).—పొట్ట,బొజ్జ, బొజ్జ; ౮. బ్రాహ్మణస్త్రీగర్భమునకు.-ఖరువు; ౯.లోఁగడుపునకు.—కోష్ఠము. (మిగతవానికి "చూ, వ్రేఁకటి.")

భ్రూభంగము. సం. వి. అ. పుం: చూ, భ్రూకుటి.

భ్రూమధ్యము. సం. వి. అ. న: బిందువు.

భ్రూమధ్యావర్తి. అం: చూ, అనుభావర్తములు.

భ్రూవు. సం. వి. ఊ. స్త్రీ.=బొమ. 1: ఆవి, కూర్చిక, కోదండము. (తె.)—కనుబొమ, బొమ-బొమ్మ; అం. 2: చూ, చక్రములు.

భ్రూవులు. అం: చూ, రూ-భ్రువులు.

# మ

మ. ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, బ్రహ్మ. 1; 3: చూ, హిమాంశువు; 4: చూ, వహ్ని. 1; 5.ప్రాణి: చూ, సంతతి.1; 6: చూ, యముఁడు; 7: చూ, సమయము. 1; 8: చూ,

షిషము; 9: చూ, విష్ణువు. 1; అం. 10: చూ, కవర్గము; 11. మధ్యమస్వరస్థానము. మధ్యమము (మ): చూ, సంగీతస్వరములు (స్వరము. 2). [సంతతి. 1.

మమ్. సం. వి. అ. న. జనము. మంది: చూ,

మంకు. దే. విణ. 1.=మూర్ఖ: చూ, స్తబ్ధుఁడు; 2: చూ, మొండి. 1.

మంకుతనము. దే. వి. 1. చేండితనము: చూ, విలంబము. 1; 2. మూర్ఖత్వము: చూ, మౌర్ఖ్యము.

మంకెన. దే. వి. 1: చూ, రక్తకము. 3.*. పాండు. 2, ఆ. 41; 2 ఎద్దుమీఁద నీళ్ళ బిందెలు తెచ్చునపుడు ఆబిందెలక్రింద కుదురుగా నంతనచేసి యుంచేబడు బెత్తపుబుట్ట లజేత: చూ, మట్టు. 3.

మంకెనలు. దే. వి. బ: చూ, ధాన్యము; 2: చూ, బాలక్రీడ.

మంక్షు. సం. అవ్య. శీఘ్రముగ: చూ, వేగము.3.

మంక్షుణము. సం. వి. అ. న. పిక్కలకుఁదొడిగికొను కవచము: చూ, వారవాణము.

మంగ. దే. వి: చూ, శ్వసనము.*. (మంగలది)

మంగల. దే. వి. క్షౌరకజాతి. (మంగలవాఁడు,

మంగలకత్తి. ద్వ. వి. క్షురము: చూ, రిష్టి. 2.

మంగలకత్తిరూపు. ద్వ. వి. కృత్తిక: చూ, రిక్క.

మంగలపక్కి. దే. వి: చూ, మత్స్యము. 1.

మంగలపిట్ట. ద్వ. వి: చూ, వ్యాఘ్రాటము.

మంగలము. సం. వి. అ. న: చూ, రూ-మంగళము. 1-2; దే. వి. (1) వేఁపుడుచేట్టి: చూ, పాత్రము. 6-౪౧.

మంగలవాఁడు. దే. వి: చూ, మంగలి.

మంగలి. దే. వి. 1: రూ-మంగలవాఁడు, మంగి. (సం)-అంతావసాయి-అంతేవసాయి, అంబష్ఠుఁడు, కల్పకుఁడు, కేశచ్ఛిత్తు, క్షురమర్ది, క్షురి, క్షౌరికుఁడు, చండిలుఁడు, చండాలుఁడు_చాండాలుఁడు, దివాకీర్తి, నాపితుఁడు, ముండి ("చూ, శిల్పులు."); అం. 2: చూ, శిల్పులు. [7, ఆ. 75: చూ, వీణె.

మంగలికొళ్ళు. దే. వి. బ. సన్నాయి. కళా.

మంగలిపని. దే. వి. క్షౌరము: చూ, ముండనము.

మంగళ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, పార్వతి; 2. తెల్లగరిక*: చూ, హరిత (తృణము. 1)

మంగళకౌశిక. అం: చూ, స్త్రీరాగములు.

మంగళదేవత. సం. వి. ఆ. స్త్రీ: చూ, లక్ష్మి.

మంగళమహాశ్రీనృత్తము. అం: చూ, నృత్తము. 1. ("భ, జ, స, న, భ, జ, స, న, గగములు. 9_17 యతులు. 16వ ఛందస్సు.)

మంగళము. సం. వి. అ. న. 1: చూ, శుభము. 1; వా. 2. ధ్వంసము.

మంగళముచేయు. వా. మి. స. క్రి. 1. శ్రేయస్సుకోరు: చూ, దీవించు; 2. ధ్వంసము చేయు. [జోహారు-జోహారు.

మంగళవాచకములు. అం: (తె)._జేజే.

మంగళవారము. అం: చూ, వారములు.

మంగళసూత్రము. సం. వి. అ. న: బొట్టుదారము. కళా. 7, ఆ. 75: చూ, భూషణము. 2; 2. మాంగల్యము, పుస్తె: చూ, భూషణము. 2.

మంగళహారతి. వై. వి.=మంగళార్తి. రూ-మంగళారతి: చూ, హారతి.

మంగళారతి. వై. వి.=_వై._

మంగళార్తి. సం. వి. ఈ. స్త్రీ.=మంగళహారతి._వై._

మంగళాశాసనము. సం. వి. అ. న. (వైష్ణవపరిభాషయందు) ఆశీర్వాదము: చూ, దీవన.

మంగళుఁడు. సం. వి. అ. పుం. కుజుఁడు: చూ, రాహువు. 2.

మంగళ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. గోరోజనము. చూ, రోచన.1; 2. జెమ్మి*: చూ, శమి. 1;

3. తెల్లవస*: చూ, విష; 4: చూ, సదాప. * [మంగళ్యము. 6.

మంగళ్యకము. సం. వి. అ. పుం: చూ, రూ—

మంగళ్యము. సం. వి. అ న. 1. మల్లెపూవాసన గల అగలు, మల్లెపూవాసనగల కృష్ణాగరు (నల్లఅగలు) (అనికొందఱు): చూ, రాజార్హము; 2: చూ, మీఁగడపెరుఁగు; పుం. 3. కలుకాఁత *: చూ, పాక్షికము. 1; 4: చూ, మారేడు*; 5: చూ, రావి*; 6. మంగళ్యకము, చిఱుసెనగలు: చూ, సెనగలు; విశే. 7: చూ, శుభకరము.

మంగి. దే. వి: చూ, రూ—మంగలి.

మంగు. దే. వి. రూ—మంగుడు—వాఁగు. ముఖసిధ్మము: చూ, సిధ్మము.

మంచకము. సం వి. అ. పుం: చూ, మంచె.

మంచము. సం. వి. అ. పుం.=మంచేము. 1: చూ, మంచేము; 2: చూ, మంచె.

మంచి. దే. వి. 1. యోగ్యత: చూ, సామర్థ్యము. 2; 2. ఇష్టోక్తి: చూ, శబ్దము. 2; 3. బుజ్జగింపు: చూ, సమరసము. 2; అం. 4. సామము: చూ, ఉపాయములు. (1_2_3_4); విశే. 5: చూ, సజ్జనుఁడు; 6: చూ, శ్రైష్ఠ్యము; 7: చూ, యోగ్యము. 2. (మఱియు దీనికి సందర్భానుసారముగా ననేకార్థములు చెప్పెదరు.) [వాసన. 1.

మంచిగందము. ద్వ. వి. శ్రీచందనము: చూ,

మంచిచెడ్డలు. దే. వి. బ: అవుగాములు_ఔగాములు, కలిమిలేములు, సముగాములు, బాగు ఓగులు, మేలుగీళ్లు.(సం).—ఉచ్చనీచములు, సుఖదుఃఖములు, (వ్య) కష్టసుఖములు మొ.

మంచితనముచేయుట. అం: చూ, సామము. 3.

మంచితెలివి. అం: చూ, రాజలక్షణములు.

మంచిత్రోవ. దే. వి. సత్పథము: చూ, మార్గము. 1.

మంచిదారి. దే. వి: చూ, మంచిత్రోవ.

మంచిది. దే. అవ్య. మాబాగు: చూ, సమ్మతి. 1.

మంచినడత. దే. వి. 1: చూ, శీలము. 2; 2: చూ, వర్తనము. 1.

మంచినీరు. ద్వ. వి. కుడినీరు: చూ, సలిలము. 1.

మంచినూనె. ద్వ. వి. అంటునూనె: చూ, స్నేహము. 2.

మంచిపని. దే. వి: చూ, హితము. 1.

మంచిపాము. దే. వి. నాగుఁబాము: చూ, సర్పము.

మంచిబెల్లము. దే. వి. చెఱకురసముతోఁజేసిన బెల్లము: చూ, శర్కర. 1.

మంచిమాట. వా. వి. 1. పరిభాష: చూ, శబ్దము. 2; 2. ఇష్టోక్తి: చూ, శబ్దము. 2.

మంచిముత్తెము. ద్వ. వి. అకృత్రిమమైన మౌక్తికము: చూ, రత్నము. 1.

మంచియ. వై. వి.=మంచ: చూ, రూ—మంచె.

మంచివాఁడు. దే. వి. 1: చూ, మంచి. 5; 2: చూ, సుకృతి. 1. [చూ, శయ్య. 1.

మంచె. వై. వి.=మంచ. రూ—మంచియ. అరప:

మంచేము. వై. వి.=మంచ. పానుపు: చూ, శయ్య. 1.

మంచు. దే. వి. 1: చూ, హిమము; పేరి. 2. (రూ-మనుచు-మనుపు) మనఁజేయు.

మంచుఁగొండ. ద్వ. వి. హిమవత్పర్వతము: చూ, పర్వతము. [మాసద్వయము.

మంచుకారు. దే. వి. హేమంతఋతువు: చూ,

మంచుగుబ్బలి. ద్వ. వి: చూ, మంచుఁగొండ.

మంచుటిలదాల్పు. దే. వి.—పై.—

మంచుతటి. దే. వి: చూ, మంచుకారు.

మంచుతాఁగుడుపులుఁగు. దే. వి: చూ, వెన్నెలపులుఁగు.

మంజరి. సం. వి. ఇ, ఈ: స్త్రీ. 1. చిగిరించిన లేఁతకొమ్మ: చూ, శాఖ. 1; 2. బొట్టుగు*: చూ, శ్రీమాన్. (నువ్వు); 3. పెద్దముత్తెము: చూ, రత్నము. 1; 4. పూగుత్తి: చూ, స్తబ

-కము; అం. 5: చూ, మహాకావ్యము; 6: చూ, క్షుద్రప్రబంధము; పా. 7: చూ, వృత్తము. 1. (ఒక్కొక్క పాదమున మూఁడింద్రగణంబులును ఒక సూర్యగణంబును గలిగి మూఁడవ గణాద్యక్షరము యతిగాగల వృత్తము. ద్విపదవలెనే నడచును కాని ప్రాసములేదు. యతియున్న చాలును.)

మంజిడి. వై. వి. 1.=మాంజిష్ఠమ్. చిత్రవర్ణ వస్త్రము. పాండు. 1, ఆ 110; వై. 6, ఆ. 108: చూ, వస్త్రము; 2. నీలవస్త్రము. ఉ, హరి. 2, ఆ. 171: చూ, నీలి (2)

మంజిమ. సం వి. న్. పుం. రూ-మంజిమము: చూ, మనోజ్ఞత.

మంజిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. 1.=మంజెటి: చూ, సమంగ. 1; 2. మిక్కిలి ప్రకాశించెడి రొలుపు: చూ, వర్ణము. 6.

మంజిష్ఠారాగము. సం. వి. అ. పుం. బయటికిని విశేషముగ కనఁబడుచు లోపలను ఎప్పటికిని వీడకుండెడు గాఢానురాగము (చూ, పూర్వరాగము.)

మంజీరము. సం. వి. అ. పుం. అందె: చూ, భూషణము. 4. [బుద్ధుఁడు.

మంజుఘోషుఁడు. సం. వి. అ. పుం: చూ,

మంజుభద్రుఁడు. సం. వి. అ. పుం.—వై.—

మంజుభాషిణి. పా: చూ, వృత్తము. 1. ("స-జ-స-జ గురువులు.9యతి. 13 వ ఛందస్సు)

మంజులము. సం. వి. అ. న. 1. పాఁచి: చూ, శైవలము. 1; 2. పొదరిల్లు: చూ, సదనము. 1; పుం. 3. ఒకరకము తీతువుగుండెంగ: చూ, దాత్యూహము (చూ, శకుంతి); విశే. 4. ఒప్పిదమైనది: చూ, హృద్యము; అం. 5: చూ, సంయుతహస్తములు.

మంజువు. సం. విశే. (ఉ): చూ, మంజులము.4.

మంజుశ్రీ. సం. విశే: చూ, బుద్ధుఁడు.

మంజూష. సం. వి. ఆ. స్త్రీ.=మంజెస. పెట్టియ: చూ, సందుకా.

మంజెటి. వై. వి.=మంజిష్ఠా*: చూ, సమంగ. 1.

మంజెస. వై. వి.=మంజూష: చూ, మంజూష.

మంజోడి. దే. వి. రూ-మంజోళ్లి. 1. వజ్రముల తూనిక; వా. 2. బట్టతలతూనిక.

మంజోళి. వా. వి.—వై.— [ల్లుబడి.

మంజోరు. వా. వి 1: చూ, సమ్మతి. 1; 2. చె

మంట. దే. వి. 1: చూ, కోపము; 2. జ్వాల: చూ, వహ్ని. 1; 3. చేఁబుకుమనెడునొప్పి. "గాయముమంట యెత్తుచున్నది."

మంటకము. సం. వి. అ. పుం.=మండెగ: చూ, భక్ష్యము. [మంటనేయి.

మంటచేమురు. దే. వి. కాలిన గరిఁటెచేమురు:

మంటనేయి. దే. వి.—వై.— [సదనము. 1.

మంటపము. సం. వి. అ. న. రమ్యభవనము. చూ,

మంటఁబెట్టు. వా. స. క్రి: చూ, మండఁబెట్టు.

మంటమారి. దే. విశే. 1. జ్వలనశీలుఁడు; 2. కోపశీలుఁడు. వసు. 4, ఆ. 44.

మంటిగడ్డ. ద్వ. వి. గడ్డ: చూ, భూమి. 1.

మంటిగోడ. ద్వ. వి: చూ, రూ-మట్టిగోడ.

మంటినూనె. ద్వ. వి. (మన్ను + నూనె): చూ, మట్టితైలము.

మండ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; దే. వి. (1). కొమ్మ: చూ, శాఖ.1; (2). చిన్నకొమ్మ. స్వా.4, ఆ.37: చూ, శాఖ.1; (3). వితతశాఖ: చూ, శాఖ.1; (4): చూ, సీలమండ.

మండఁబెట్టు. వా. స. క్రి. దహింపఁజేయు: చూ, వెలుఁగు. 5. (కోపమువచ్చినపుడుఁగూడ వాడెదరు.)

మండకంచెము. ద్వ. వి. అంచుకట్టిన కంచెము: చూ, హరివాణము (పాత్రము. 6)

మండగబ్బ. వా. వి. రూ-మండ్రగబ్బ: చూ, వృశ్చికము. 1.

మండనము. సం. వి. అ. న. 1: చూ, భూష ణము. 2; 2. అలంకరించుట: చూ, భూష ణము. 2; విణ. 3. అలంకరించునది.
మండనుఁడు. సం. విణ:అలంకరిష్ణువు, అలంకర్త.
మండపము. సం. వి. అ. పుం, న. 1. చేవిక: చూ, సదనము. 1; 2. చౌవడి: చూ, సదనము. 1; వై. వి. (1).=మంట పము. చేవికె· చూ, మండపము. 1.
మండపి. సం. వి ఈ. స్త్రీ. చిన్నమండపము: చూ, సదనము. 1.
మండము. సం. వి. అ. న. 1. మీఁగడ రూ-మండామము: చూ, స్తన్యము; పుం, న. 2. గంజి: చూ, సాదము. (1); 3. నెయ్యి నూనె లోనగువాని పైతేట: చూ, హవిస్సు. 1; పుం. 4. ఆముదము*: చూ, వ్యడంబక ము; 5: చూ, భూషణము. 2; 6. ఒక కూరాకు; దే.వి. (1). రూ-మండామ. చేఁప లఁబొడుచు చిల్లకోల: చూ, సర్వల.
మండలకము. సం. వి. అ. న. ఎఱ్ఱపులుము: చూ, మండలము. 3.
మండలగతి. అం: చూ, బాహుపరిచారములు.
మండలచ్ఛదము. సం. వి. అ. న. ఆటకమామిడి. *: చూ, మామిడి. [లు (3).
మండలత్రియము. అం. సూర్య, చంద్ర, అగ్ని
మండలదూషణము. అం: చూ, విశాంతివిగ్ర హములు.
మండలము. సం. వి. అ. న. 1: చూ, వటుద గుడి; తద్వి.—మధ్యము. (తె).—నడి-నడిమి_నడిమిచోటు; 2.=మాడెము: చూ, దేశములు; 3. కుష్ఠము: చూ, సితము. 1; 4. విలుకాఁడు రెండుకాళ్లతో మండలాకా రముగా నిలుచుట: చూ, స్థానము. 4. (చూ, విలుకాని స్థానములు.); 5 పన్నెద్ద ఱురాజులు (చూ, ద్వాదశరాజమండలము); పుం. 6: చూ, సమూహము; 7. పలయాకా రముగఁదీర్చినయొక వ్యూహము: చూ, వ్యూ హాభేదములు; 8: చూ, శునకము; త్రి. 9.సూర్యచంద్రాదుల బింబము: చూ, బింబ ము. 6. (చూ, వర్తులము); 10: చూ, పుంస్థానకములు.
మండలవికల్పము. అం: చూ, పరికరణములు.
మండలవ్యూహములు. అం: చూ, పరికృతి-వ్యూహములు.
మండలస్వస్తికము. అం: చూ, కరణములు.
మండలాగ్రము. సం. వి. అ. పుం. కత్తి: చూ, రిష్టి. 2.
మండలి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, సమూ హము; వా. 2. సమితి: చూ, పరిషత్తు; న. పుం. 3: చూ, సర్పము; 4: చూ, మం డలేశ్వరుఁడు; 5:చూ, సూర్యుఁడు; 6. పిల్లి: చూ,సూచకము. 5; 7.కుక్క: చూ,శునకము.
మండలూటి. దే. వి. రూ-మండిలూటి. మర్మ వర్ణము: చూ, వర్ణము.
మండలేశుఁడు. సం. వి. అ. పుం. అధీశ్వర సార్వభౌములకంటె ఇతరుఁడైనరాజు: చూ, రాజు. 1.
మండలేశ్వరుఁడు. సం. వి. అ. పుం.—వై.—
మండవాయి. ద్వ. వి. గుల్మమారుతము: చూ, వాయువు.
మండహారకుఁడు. సం. వి. అ. పుం. కల్లమ్ము వాఁడు: చూ, శౌండికుఁడు.
మండాటము. దే. వి. దైన్యముతో యాచిం చుట: చూ, యాచన.
మండాడు. దే. స. క్రి. దైన్యముతో యాచిం చు: చూ, వేఁడు. 4.
మండామ. సం. వి. అ. న. 1: చూ, రూ_మండము. 1: దే. వి. (1): చూ, రూ-మండము (1). [రూ_మండీ.
మండి. దే. వి. ఒకకాలు నేలమోఁకరించుట:

మండిగ. వా. వి. 1. కుంపటి: చూ, హసంతి; 2. బాణసంచులు మందులనూరెడు మట్టిపాపాత్రము: చూ, భాండము. 3.—కె.
మండిగండ్రలు. దే. వి. బ: చూ, ధాన్యము.
మండిగము. దే. వి. వాకిటి క్రిందిఅడ్డుకొయ్య: చూ, శిల. 2.
మండిఁగలు. వై. వి. బ.=మంటక. రూ-మండెఁగలు. చేక్కెరవేయని గోధుమపూరి: చూ, భక్ష్యము. [సజ్జుఁడు. 2.
మండితుఁడు. సం. విణ. అలంకృతుఁడు: చూ,
మండిపడు. దే. అ. క్రి: చూ, మండు. 1.
మండిపాటు. దే. వి: చూ, సంభ్రమము.
మండియ. దే. వి. రూ—మండె. 1. జొన్నకంకులు పొగాకు లోనగునవి మగ్గుటకై ప్రోగు వేసి మీఁదకప్పిపెట్టుట. 2. ఎగురఁబోయక ముందు కళ్లములో ప్రోగుచేసినధాన్యపురాసి.
మండిలూటి. దే. వి: చూ, రూ-మండలూటి.
మండీ. దే.వి: చూ, రూ—మండి. [మల్లశాస్త్రము.
మండీలు. దే. వి. బ. మల్లవిద్యాభేదము: చూ,
మండు. దే. అ. క్రి. 1. జ్వలించు. పాండు. 2, ఆ. 109; స్వా. 4, ఆ. 88: చూ, వెలుఁగు. 5 (చూ, మండు. 3.); 2. చురుకుమనినొచ్చు. "గాయము మండుచున్నది."; 3 ఈర్ష్యాదులచే తపించు: అడిచిపడు, ఎగసిపడు. (చూ, మండు. 1.)
మండునెల. దే. వి. వసంతఋతువు. ఉ. హరి. 2, ఆ. 194: చూ, మాసద్వయము.
మండువా. వై. వి. 1.=మండురా. ఒక తట్టు గోడలేని స్తంభాలసాల. స్వా. 1, ఆ. 40: చూ, సదనము. 1; 2. చతురముగా స్తంభములమీఁద దించినది; 3. పాక: చూ, సదనము. 1; వా. 4. నాలుగిండ్ల బవంతినడుమను వెలుఁగువచ్చుటకును వాననీరు పడుటకును తగిన కాళీభాగము. "మండువాలోగిలి."
మండువాలోగిలి. వా. వి. నాలుగిండ్ల బవంతి: చూ, సదనము. 1.
మండూకతులాన్యాయము. పా. కప్పలనుతక్కెడలోఁబెట్టఁగా నిలువక పారిపోవుచుండు ననురీతి. [ము*: చూ, శోణకము.
మండూకపర్ణము. సం. వి. అ. పుం. దుండిగ
మండూకపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. పొన్నగంటి*. చూ, శీతసారము; 2: చూ, వెండి*; 3: చూ, మంజిష్ఠ* 1.
మండూకప్లుతిన్యాయము. పా. కప్ప దాఁటులు వేసినట్లు కొంచెముపనిచేసి యడవిడిచి మఱికొంత చేయుటయనురీతి.
మండూకమక్షికాన్యాయము. పా. కప్ప పాము నోటనుండియు నీఁగను మ్రింగఁబోవుననురీతి.
మండూకము. సం. వి. అ. పుం. 1. కప్ప: చూ, హరి. 12; 2: చూ, మండూకపర్ణము.
మండూకుఁడు. సం. వి. అ. పుం. ఒకఋషి: చూ, సన్యాసి.
మండూరము. సం. వి. అ. న. 1. ఇనుపచిట్టెము: చూ, శింఘాణము. 1; 2. ఇనుపచిట్టెముతోఁజేసినసిందూరము: చూ, శింఘాణము. 1.
మండె. దే. వి: చూ, రూ—మండియ.
మండెఁగలు. వై. వి. బ.=మంటక: చూ, రూ-మండిఁగలు. వై. 8, ఆ. 204; వై. 6. ఆ. 134.
మండెచేటనలుఁగు. వా. వి. ఎగురఁబోసిన వడ్లరాసిపైన చేటతో నునుపుఁబెట్టుట.
మండెము. వై. వి. 1: చూ, రూ-మాడెము. దుర్గమస్థలము: చూ, స్థానము. 1; 2: చూ, మాన్యము. 1.
మండెవెంటినలుఁగు. వా. వి. ఎగురఁబోయని వడ్లరాసిపైన చేటతో నలుఁగుఁబెట్టుట. చూ, వెంటినలుఁగు. [క్షము.
మండ్రి. దే. వి. ఒకముండ్లచెట్టు: చూ, వృ
మండ్రిగబ్బ. దే. వి: చూ, పుట్టతేలు.
మండ్రాటము. దే. వి: చూ, సంతాపము. ఉ. హరి. 2, ఆ. 167.

మండ్రాడు. దే. అ. క్రి: చూ, సంతాపించే.

మంత. సం. విణ. (ఋ. ఈ. ఋ) ఆలోచించు చేవాఁడు.

మంతనము. వై. వి.=మంత్రణమ్. 1. ఆలోచన, హరి. ఉ. 1, ఆ. 14: చూ, యోచన; 2. ఏకాంతము. అచ్చ. సుం, కాం. 98: చూ, రహస్యము. 1; అం. 3. త్రిశక్తులలో మూఁడవది: చూ, జేతనము; 4 (చూ, తర్రియము.)

మంతరము. వై. వి.=మంత్రమ్. రూ-మంతు-మంత్రము. 1. ప్రసవోపాయము; 2. జాల విద్య: చూ, విద్యలు, 3. గాయత్రిలోనగు నది: చూ, గాయత్రి(చూ, మంత్రము. 1;) 4.=: చూ, మంత్రము. 1.

మంతరసాని. వై. వి.=మంత్రస్వామినీ. ప్రసవ మంత్రజ్ఞ: రూ-మంతురసాని-మంత్రసాని.

మంతవ్యుఁడు. సం. విణ. ఆలోచింపఁదగినవాఁడు.

మంతిరి. వై. వి.=మంత్రీ. ప్రధానుఁడు. ఉ. రా. 2, ఆ. 220: చూ, సచివుఁడు. 1.

మంతిరించే. వై. అ. క్రి. 1. మంత్రమువేయు: మంత్రించే; వా.*2. మంత్రించే: చూ, పిలుచే.

మంతు. వై. వి. 1.=మంత్రి. అచ్చ. కిష్కిం, కాం. 6: చూ, రూ-మంతిరి; 2. చదరంగము లోని రాజుతర్వాతనుండెడుకాయ, ద్యూత మంత్రి; 3: చూ, రూ-మంతరము. 1.కళా. 2, ఆ. 48; 4: చూ, రూ-మంతరము. 2; దే. వి. 5: చూ, ప్రసిద్ధి. 1.

మంతుకెక్కినవాఁడు. ద్వ. వి: చూ, దొర. 5. అం, భా. తృ. 4.

మంతురసాని. వై. వి.=మంత్రస్వామినీ: చూ, రూ-మంతరసాని.

మంతువు. సం. వి. ఉ. స్త్రీ. 1. తెలివి: చూ, హృల్లేఖము. 2; పుం. 2: చూ, నేరము; 3: చూ, మనుష్యుఁడు; 4. రాజు: చూ, రాజు. 1.

మంతుసాని. వై. వి.=మంత్రస్వామినీ: చూ, రూ-మంతరసాని.

మంత్రకాఁడు. ద్వ. వి. (మంత్రము + కాఁడు) ఇంద్రజాలవిద్య నెఱిఁగినవాఁడు. అచ్చ. యు, కాం. 448: చూ, వ్యాళగ్రాహి.

మంత్రణ. సం. వి. ఆ. స్త్రీ.=మంతనము. రూ-మంత్రణము. రహస్యాలోచన: చూ, యోచన.

మంత్రణము. సం. వి. అ. న.—వై.—

మంత్రదీధితి. సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

మంత్రపదము. అం: చూ, అరూఢము.

మంత్రబ్రాహ్మణము. అం. ఋగ్వేదబ్రాహ్మణ ములలోనొకటి. ఇందలి మొత్తము 4000. (దీనివ్యాపకముగానరాదు): చూ, బ్రాహ్మణము.

మంత్రము. సం. వి. అ. పుం. (విచారింపఁబడునది). 1.=మంతరము: అంకము, అస్త్రము, క్షిపణి, గుహ్యభాషితము, మనువు. (తె). —మంతరము. తద్విశేషములు.—౧. అన్నపూర్ణపంచదశాక్షరి (ఐం హ్రీం సౌః శ్రీం క్లీం ఓం నమోభగవత్యన్నపూర్ణే); ౨. దేవీపంచాక్షరి (ఓం ఈం ఈం నమః); ౩. నారాయణాష్టాక్షరి. (అష్టాక్షరి) (ఓమ్ నమోనారాయణాయ); ౪. రామాష్టాక్షరి(ఓమ్ శ్రీం రాంరామాయ నమః); ౫. వాసుదేవ ద్వాదశాక్షరి (ఓమ్ నమోభగవతే వాసుదేవాయ); ౬. శివషడాక్షరి (షడక్షరి) (పంచాక్షరి) (ఓమ్నమశ్శివాయ); ౭. శ్రీరాజరాజేశ్వరీ పంచదశాక్షరి (క, ఏ, ఈ, ల, హ్రీం, హ, స, క, హ, ల, హ్రీం, స, క, ల, హ్రీం); ౮. సూర్యాష్టాక్షరి (సౌరాష్టాక్షరి) (ఓమ్ ఘృణిసూర్యాయ ఆదిత్యోమ్.); ౯. సౌభాగ్యవిద్యేశ్వరీపంచాక్షరి.(శ్రీం క్లీం హ్రీం బ్లూం

వి౦); ౧౦.హయగ్రీవద్వాదశాక్షరి(ఓమ్నమో భగవతేహయగ్రీవాయ) ఇత్యాది మంత్రంబులెల్ల యంత్రంబులతో నుపాసింపఁదగినవి; మఱియు.—౧౧. అ; ౧౨. అఘమర్షణము; ౧౩. అజప; ౧౪ అపసరము; ౧౫. అర్ఘము; ౧౬. అవమ్రిర్చన; ౧౭. అసృతము; ౧౮. అసురి; ౧౯. ఉపాంశువు; ౨౦. ఋజ్మంత్రము; ౨౧.ఐంద్రము; ౨౨.గాయత్రి; ౨౩.గారుడము.(తె)–గారడము; ౨౪. జప్యము; ౨౫.తారకమంత్రము; ౨౬.దిగ్బంము (మంత్రముచేకట్టెడు దిక్కులకట్టు); ౨౭.ప్రతిసరము; ౨౮.బీజాక్షరములు; ౨౯. హంస; ౩౦.హృద్యము.ఇత్యాది(మిగతవానికి "చూ,హృద్యము.5."); 2. ఏకాంతము: చూ, రహస్యము. 2; 3. అథర్వవేదము: చూ, వేదములు; అం. 4: చూ, యోగములు (యోగచతుష్టయము); 5: చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి; 6: చూ, శక్తులు; 7: చూ, క్రియలు; వై. వి. (1): చూ, రూ-మంతరము.1; (2):చూ, రూ-మంతరము. 2. [త్రికుఁడు.

మంత్రివాది. సం. వి. న్. పుం: చూ, మాం

మంత్రవికల్పము. అం: చూ, ప్రకరణములు.

మంత్రశక్తి. అం. 1: చూ, శక్తిత్రయము; 2: చూ, విశంతి విగ్రహములు.

మంత్రసాని. వై. వి.=మంత్రస్వామినీ. మంతరసాని-మంతురసాని_మంతుసాని.

మంత్రసిద్ధి. అం. 1: చూ, కళలు; 2: చూ, సిద్ధిత్రయము (త్రయము).

మంత్రాంగము. సం. వి. అ. న. మంత్రిత్వము.

మంత్రావృత్తి. సం. వి. ఇ. స్త్రీ. జపము: చూ, తపము. 2.

మంత్రి. సం. వి. న్. పుం =మంతిరి_మంతు. 1. ధీసచివుఁడు: చూ, సచివుఁడు; 2: చూ, సహాయుఁడు. 1. [1—2.

మంత్రించు. సం. అ. క్రి=: చూ, మంతిరించు.

మంత్రిసింహాసనము. అం: చూ, సింహాసనములు.

మంత్రోపదేశము చేసినవాఁడు. అం: చూ, గయాపిండ దానార్హులు.

మంథజము. సం. వి. అ. న: చూ, కలంబుటము.

మంథదండము. సం. వి. అ. పుం: చూ, మంథానము.

మంథనము. సం. వి. అ. న. 1: చూ, మథనము; పుం. 2: చూ, మంథానము. [త్రియము. 6.

మంథని. సం.వి.ఈ. స్త్రీ. తరిగడవ: చూ, పా

మంథము. సం. వి. అ. పుం. 1: చూ, మంథానము; 2. కంటినొప్పి: చూ, హర్షణము; 3. అంబలి: చూ, సాదము (1); 4. వధము: చూ, హింస. 1.

మంథరజ్జువు. సం. వి. ఉ.పుం:చూ, తరిత్రాడు.

మంథరము. సం. వి. అ. పుం. 1: చూ, మంథానము; విణ. 2. చొరవలేనిది:జిహ్మము, మందము. (తె).—మసలిక; 3. మెల్లగాఁబోవునది: జిహ్మగము, మందము. (తె).—మసలిక; 4. వంకరైనది: చూ, వేల్లితము. 2; 5. విరివియైనది: చూ, సుర. 3.

మంథరుఁడు. సం. వి. అ. పుం. మెల్లగానడచువాఁడు: మందగామి.

మంథరువు. సం. వి. ఉ. పుం. చామరపుగాలి: చూ, వాయువు. [చూ, పర్వతము.

మంథాద్రి. సం. వి. ఇ. పుం. కవ్వపుఁగొండ:

మంథానము. సం. వి. అ. పుం. రూ-మంధనము-మంథరము, మంథము, కవ్వము: చూ, వైశాఖము. 2; తద్వి.—(కవ్వపుగుత్తికి.—చూ, వైశాఖము. 2.)

మంథుఁడు. సం. వి. అ. పుం:చూ, సూర్యుఁడు.

మంద. దే. వి. 1. గొల్లపల్లె: చూ, దేశములు; 2. పసులమంద: చూ, సౌరభేయి(ధేనువు); 3. ఊరికివెలుపల పసులుండుచోటు; 4. గోవుల్మంద యుండుచోటు, పశువులసాల (అని కొందఱు): చూ, సదనము. 1.

మందకట్టు. దే. వి. 1. గొల్లపల్లెవారు ఏర్పఱచుకొన్న యేర్పాటు: మందగట్టు. వా. 2: చూ, పెంటగట్టు; 3. వరిమళ్ళయందు బలమునకై పశువులను నిలుపుట: మందగట్టు.

మందగట్టు. దే, వా.వి.—పై.— [మంథరుఁడు.

మందగామి. సం. విశే. (న్. ఈ. న్.): చూ,

మందగించు. వై. అ క్రి. 1. మందమగు. "ఆఁకలిమందగించెను.": జెంపారు. (సం).—మందీభవించు; వా. 2: చూ, సన్నగిలు. "నాడిమందగించినది.".3 తగ్గు "ధరమందగించెను."

మందగొను. దే. అ. క్రి. మందగాఁగూడు.

మందట. దే. వి. 1.వ్యవహారయోగ్యము; 2: చూ, సమీపము. 1. పంచ. నా. 1, ఆ. 562; 3: చూ, వినయము. 1. హరి,ఉ. 7, ఆ.39.

మందటిలు. దే. అ. క్రి. రూ–మందటిల్లు. అహఁగు. య. 4, ఆ. 81: చూ, సుక్కు. 9.

మందడి. వై. వి. 1.=మందురా. లాయము: చూ, సదనము. 1; వా. 2. ఉమ్మడి. "మీకునుమాకును వ్యవహారపుమందడివిడిపోవలయును." "గోడమందడి." మొ.

మందడీఁడు. దే. వి. (మందడి + ఈఁడు) గుత్తపువాఁడు: చూ, సాహిణి.

మందపిచ్చుక. దే. వి. కురవకపులుఁగు: చూ, పిచ్చుక. [ఆ. 15: చూ, వేత్రిత.

మందపోరియాలు. ద్వ. వి. గొల్లది. పాండు. 2,

మందము. సం. వి. అ. పుం. 1. గజజాతి విశేషము. (యుద్ధకాలమందు వాహనయోగ్యమైనది): చూ, హస్తి; విశే. 2. చొరవలేనిది: చూ, మంథరము. 2; 3. మెల్లనిది: చూ, మంథరము. 3; అం. 4: చూ, గజజాతులు; 5: చూ, ముఖరజ్జువులు; 6: చూ, నాసికాక్రియలు; 7: చూ, శ్రుతులు; దే. విశే. (1). దట్టము: చూ, సాంద్రము. 2; (2). లావు: చూ, స్థూలము. 2.

మందరము. సం. వి. అ. పుం. 1. కవ్వపుఁగొండ: చూ పర్వతము; 2. మందారమను కల్పవృక్షము: చూ, కల్పవృక్షములు; 3: చూ, స్వర్గము; విశే. 4. అలసము: చూ, విలంబము. 1; 5. బహుళము: చూ, హేరాళము.

మందరావర్తి. అం: చూ, అనుభావర్తములు.

మందరి. దే. వి: చూ, వైద్యుఁడు.

మందల. దే. వి. 1. ఉనికి: చూ, ప్రాంతము. 6; 2. మేర: చూ, విధము. 1; 3: చూ, సమీపము. 1; వా. 4. హద్దు: చూ,సీమ. 1.

మందలించు దే. స. క్రి. 1. చెప్పు: చూ, వచించు; 2. ఆజ్ఞాపించు. భాగ. 2, స్కం. 186: చూ, సెలవిచ్చు; 3 మనవిచేయు. అని. 3, ఆ. 25: చూ, విన్నవించు; 4:చూ, హెచ్చరించు; 5. తలఁచు: చూ, యోచించు; వా. 6. అదమాయించు. (కొద్దిగాశిక్షించు.): చూ, శిక్షించు [2: అదమాయింపు.

మందలింపు. దే. వి. 1: చూ, వ్యవహారము. 3;

మందస. వై. వి.=మంజూషా రూ–మందసము. పెట్టె: చూ, సందుకా. [83.

మందసము. వై. వి.=—పై.— నీలా. 3, ఆ.

మందస్మితము. సం. వి. అ. పుం. చిఱునగవు: చూ, హాస్యము. 1.

మందహాసము. సం. వి. అ. పుం.—పై.—

మందాకిని. సం. వి. ఈ. స్త్రీ. 1. గంగ: చూ, నది; 2. ఆకాశగంగ: చూ, నది; 3. అఱువదేండ్ల ఆఁడుది: చూ, స్త్రీ; పా. 4: చూ, వృత్తము. 1. [చూ, వృక్షము.

మందాకు. దే. వి. (మందు + ఆకు) ఓషధి:

మందాక్రాంతము. పా: చూ, వృత్తము. 1. ("మ, భ, న, త, త, గగములు. 11 యతి. 15 వ ఛందస్సు.")

మందాక్షము. సం. వి. అ. న: చూ, సిగ్గు.

మందాగ్ని. సం. వి. ఇ. పుం: అగ్నిమాంద్యము.

మందాత్మజాంశము. అం: చూ, షష్ట్యంశములు.

మందామణి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దబావ: చూ, పాత్రము. 6—౧.

మందారము. సం. వి. అ. పుం. 1. ఈగిమ్రాను: చూ, వేలుపుఁజెట్టు; 2. జిల్లేడు*: చూ, ఐక్కిరణము; 3. పారిభద్రము*: చూ, వారిదము. (1); అం: 4: చూ, కల్పవృక్షములు; దే.వి. (1) మేఘావరణము: చూ, మేఘము.1.

మంది. దే. వి. 1. జనము: చూ, సంతతి. 1, వా. 2. సంతానము: చూ, సంతతి. 1, 3. గుమి. ఉ, రా. 6, ఆ. 105: చూ, పరివారము. 1; 4. కాలుబలము. య. 4, ఆ. 155: చూ, భటుఁడు; వా. బ. 5. చేట్టములు. "పెండ్లివారు ఎంతమందివచ్చిరి. (ఎంతమంది=ఎందఱు చేట్టములు.)": చూ, సంబంధి. 1.

మందిరము. సం. వి. అ. న. 1. ఇల్లు: చూ, సదనము. 1, 2. పట్టణము: చూ, దేశములు; వా. 3. దేవగృహము: చూ, సదనము. 1; 4. అల్పదేవాలయము, ఇంటిలోని దేవుని పీఠము (అని కొందఱు) "రామమందిరము": చూ,సదనము. 1; పుం. 4: చూ,సముద్రము

మందీభవించు. సం. అ. క్రి. 1: చూ, మందగించు. 1; వా. 2: చూ, మందగించు. 2.

మందు. దే.వి. 1.(ఇందు(చూ)భస్మములు,చూర్ణములు, లేహ్యములు, రసాయనములు, ఘృతములు, తైలములు, ద్రావకములు, ఘుటికౌషధములు, అంజనములు, కషాయములు, ఆసవములు మొదలగునవి చేరును) (సం).— అగదము, అజాయువు, ఔషధము, కమలము, గదారాతి, జయువు-జాయువు, తంత్రము, ప్రతిక్రియ, భేషజము-భైషజ్యము, యోగము; తద్విశేషములు. ౧. అతికించు మందునకు. (సం).—జీవగఱ్ఱ, జీవనౌషధము, జీవాతువు; ౨. కంటి మందునకు. (సం).—బిడాలకము; ౩. కుష్ఠుము మందునకు. (సం).—కుత్సితము,కుష్ఠఘ్నము, కుష్ఠహంత్రి, వాకుచి, హితావళి; ౪. పుంటిమందునకు (సం).—ఉపనాహము. (తె) —మలాము-మొలాము-మొల్లాము; ౫. బాలెంతమందునకు.(తె).-కాయము.(సం) -సర్వత్ర; ౬. ఓడ్డలమందునకు. (సం).— కారము; ౭. ఔల్లములో పండిన మందునకు. (సం)—గుడకము, గుడేరము; ౮. విషమునకు —(మా, సంగరము 6.); (మిగతవానికి "చూ, సంగరము. 6."); 2. వశ్యౌషధము. బుద్ధి: చూ, రాజార్హము; వా. 3 చావునకు ఇచ్చెడి ఔషధము. "మందులవాఁడు మందుపెట్టి కాకిని చేంపెను.": చూ, సంగరము. 6; 4: చికిత్స, ఉపక్రమము, ప్రక్రమము, ప్రతిక్రియ, ప్రతీకారము; 5: చూ, ఎరవు; విణ. 6: చూ, వెక్కసము. 3.

మందుఁడు. సం. వి. అ. పుం. 1. శని: చూ, రాహువు. 2· 2: చూ, సోమరి: 3: చూ, హీనుఁడు; 4. ఇచ్ఛవచ్చినట్లు తిరుగువాఁడు: చూ, సంచారి. 2; 5. నిర్భాగ్యుఁడు: చూ, వ్రాజె; 6: చూ, స్తబ్ధుఁడు; 7: చూ, వ్యాధితుఁడు. [చూ, సదనము. 1.

మందుపట్టెన. దే. వి. బాణసంచు చేసెడుశాల:

మందుభాయి. వా. వి. నల్లమందుతినెడి తెవులుగొంటు: చూ, వ్యాధితుఁడు.

మందుమల. ద్వ. వి. మందుచెట్లుండుకొండ: చూ, హిమాలయము (పర్వతము.)

మందుర. సం. వి. ఆ. స్త్రీ. 1.=మందువాలాయము: చూ, సదనము. 1; 2. పడక: చూ, శయ్య. 1.

మందురకుఁడు. సం. వి. అ. పుం: చూ, ష్టంపడీఁడు. విక్రి. 3, ఆ. 17. [కువు.

మందురా. దే. వి. చంద్రుఁడు: చూ, హిమాం

మందులమారి. దే. విశే. 1. మర్లుమందుపెట్టునది; 2. మర్లుమందుపెట్టువాఁడు: మందులవాఁడు.

మందులవాఁడు. వా. విశే. 1: చూ, మందులమారి. 2; 2: మందులు అమ్మెడువాఁడు; 3. మందులుచేయువాఁడు; 4: చూ, మందరి; 5. ఒకానొకకిరాతుఁడు: చూ, వ్యాధుఁడు.1.

మందెమేలము. దే. వి. 1. ఉపేక్ష: చూ, సయాటు; 2: చూ, పరిహాసనము; 3. ప్రేమము, స్నేహము (అనికొందఱు). భో. 4. ఆ. 157: చూ, స్నేహము. 1.

మందోదరి. సం. వి. ఈ. స్త్రీ. 1. రావణుని భార్య: చూ, భార్య; అం. 2: చూ, కన్యకలు. [చూ, వేఁడిమి.

మందోష్ణము. సం.వి. అ. న, విశే. ఇంచుకవేఁడి:

మంద్రతారప్రసన్నము. అం: చూ, అలంకారము. 3 [లంకారములు.

మంద్రమధ్యము. అం: చూ, సంచారివర్ణగతా

మంద్రము. సం. విశే. 1. గంభీరమైనది (స్వరము): చూ, స్వరము. 2; అం. 2: చూ, స్థాయి.

మంద్రస్థాయి. అం: చూ, ఉచ్చతమము. (హృదయమునందుండెడి మొదటి 7 శ్రుతుల గుంపు.) [లంకారములు.

మంద్రాంతము. అం: చూ, సంచారివర్ణగతా

మంద్రాది. అం.—పై.— [మబ్బుకొను.

మంపిలు. దే. అ. క్రి. రూ-మంపిల్లు: చూ,

మంపిల్లు. దే. అ. క్రి.—పై.—సా. 1,ఆ.88.

మంపు. దే. వి. మత్తు, మైకము. విజ. 1, ఆ. 147: చూ, హామిక.

మంపుగొను. దే. అ. క్రి. 1: చూ, మంపిలు. ఉ, హరి. 4, ఆ. 26; ప్రే. 2. మంపుగొలుపు. [ము, దహనము.

మంబరము. దే. వి. కాల్చుట. (సం).—ఓష

మంబరముసేయు. దే. స. క్రి: చూ, దహించు. ఉ, హరి. 3, ఆ. 153.

మంజె. దే. వి: అటకడ—అటకడము, మచ్చె.

మంథము. సం. వి. అ. న: చూ, పొగ. (హా).

మకతక్రియ. అం: చూ, క్రియాంగములు. (అంగము. 9.)

మకరందము. సం. వి. అ. పుం. 1: ఆసవము, కౌసుమము, పుష్పరసము, మరందము. (తె).—కమ్మనీరు, పూఁదేనియ-పూఁదేనె—పూవుఁదేనియ. ("చూ, సుమనోరజము."); అం. 2: చూ, జన్యతాళములు.

మకరకంఠి. సం. వి. ఈ. స్త్రీ. నడుమ మొసలి ముఖమేర్పఱచిన కంఠభూష: చూ, భూషణము. 2.

మకరకుండలము. సం. వి. అ. న. మొసలి ముఖమేర్పడఁజేసిన పురుషునికర్ణభూష: చూ, భూషణము. 2. [రధ్వజుఁడు.

మకరకేతనుఁడు. సం. వి. అ. పుం: చూ, మక

మకరతము. సం. వి. అ. న. రూ-మరకతము, ఉ, రా. 6, ఆ. 76: చూ, రత్నము. 1.

మకరతోరణము. సం. వి. అ. పుం, న. మొసలి రూపమేర్పడఁజేసిన తోరణము. (చూ, తోరణము.) [నములు.

మకరతోరణములు గట్టించుట. అం: చూ, శోభ

మకరధ్వజుఁడు. సం. వి. అ. పుం: చూ, మకరాంకుఁడు.

మకరము. సం. వి. అ. పుం. 1. పెద్దచేఁప: చూ, మత్స్యము. 1; 2. మొసలి: చూ, మత్స్యము. 1; అం. 3. మకరమనునిధి: చూ, నిధులు: చూ, లిబ్బి. 1—2; 4. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజకము. 1; 5. మొసలిరాసి: చూ, రాసులు; 6: చూ, ఆసనములు; 7: చూ, శస్త్రములు; 8: చూ, భోగవ్యూహములు; 9: చూ, ప్రధానవ్యూహములు; వా. వి. అ. పుం. 10. మట్టమధ్యాహ్నము, ఎండవేళ. "నెత్తిమాడుచుండఁగా మకరములోవచ్చితిని."

మకరాంకుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు. [సముద్రము.

మకరాలయము. సం. వి. అ. పుం: చూ,

మకరిక. సం. వి. ఆ. స్త్రీ. స్త్రీలకు చెక్కిళ్ళ లోనగు తావులయందు లత్తుకతో వ్రాసెడు మకరరూపమగు రేఖ. ఉ, రా. 1, ఆ. 44: మకరికాపత్త్రము.

మకరికాపత్త్రము. సం. వి. అ. న.—పై.—

మకరివల. మి. వి. మృగములనుబట్టెడువల: చూ, వల. 1. [స్థలము, బస.

మకాము. హా. వి. ప్రయాణమందునిలుచే

మకిల. వై. వి. 1. నలుపు: చూ, వర్ణము. 8; 2.=మలిన. మాలిన్యము: చూ, మలినము. 1.

మకిలి. వా. వి: చూ, మకిల.2. [సీసకము.(1.)

మకుటము. సం. వి. అ. న. కిరీటము: చూ,

మకురము. సం. వి. అ. పుం. 1. అద్దము: చూ, ముకురము; 2: చూ, పొగడ*; 3: చూ, మల్లెపువ్వు; 4. కుమ్మరిసారెఁద్రిప్పెడుకఱ్ఱ.

మకురు. దే. వి: చూ, మౌర్ఖ్యము.

మకురుతనము. దే. వి,—పై.—

మకుష్ఠకము.సం.వి.అ.పుం.బ.(రూ—ముకుష్ఠకము-మపుష్ఠకము-మయష్టకము- మయ్యష్టకము) అడవిపెసలు: చూ, పెసర. [విశల్య. 4.

మకూలకము. సం. వి. అ. పుం. దంతి*: చూ,

మకూలము. సం. వి. అ. పుం.—పై.—

మక్క. వై. వి. 1. నితంబైక పార్శ్వము: మలుగు-మల్లు; 2. బిడ్డలతల్లి పొత్తికడుపునఁ బుట్టెడి అపాయకరమగునెత్తురుగడ్డ. మక్కనగాయ: చూ, వ్రణము. 1; 3. కాలఖండము: చూ, యకృత్తు.

మక్కనగాయ. ద్వ. వి: చూ, మక్క. 2.

మక్కలు. వై. వి.=ముఖీ. మొక్కజొన్నలు: చూ, స్తంబకరి (ధాన్యము).

మక్కల్లము. సం. వి. అ. పుం: చూ, మక్క.2.

మక్కళించు. దే. అ. క్రి. 1. తిరుగుకొను: చూ, వెనుదీయు; 2: చూ, పరిపడు. 2. పై. 6, ఆ. 108; 3: చూ, పరిపోలు. ఉ, హరి. 6, ఆ. 250; అం. క్రి. 4. తిరుగు కొనఁజేయు స్వా. 1, ఆ. 53; 5. సరిపడు చు కాశీ. 3, ఆ. 118; 6. పరిపోల్చు. ఉ, హరి. 5, ఆ. 50.

మక్కా. వై వి.=మఘ. యవనదేశమందలి ముఖ్యపట్టణము:చూ,పీఠ.(1) (దేశములు.)

మక్కి. దే. వి. విస్వారము: చూ, రెండు. 2.

మక్కికిమక్కి. జా. 1. ఉన్నదున్నట్లు. "తెల్గు సేయుచో, మక్కికిమక్కియన్నటుల మార్చినకావ్యము శ్రావ్యమెట్లగున్." (శ్రీనివాసవిలాసము); వా. 2. వారుచేసినట్లు వారుచేయుట. "దెబ్బకుదెబ్బ యన్నటుల మక్కికిమక్కిచేసెను."; 3. అసలుకు సరియగునకలు.

మక్కు. దే. వి. 1. మాలిన్యము: చూ, మలినము. 1; 2. చింతఅంబలితో బొమ్మలకు పెట్టిన అతుకు; అ. క్రి. 3. కాంతిహీనమగు: చూ, మ్రక్కు; 4: చూ, శోషించు. పంచ. నా. 2, ఆ. 179; 5: చూ, మరణించు. య. 3, ఆ. 123; స. క్రి. 6, గీలు. అచ్చ. యు, కాం. 423: చూ, అక్కు; వా. వి. బ. 7. పువాదులయొక్క నూలిత్రాటికొనను కట్టెడు కఱ్ఱపుల్లలు; బ. 8. పువాదులయొక్క అద్యంతముల నిటునటుగుచ్చెడుకొయ్యతునకలు; బ. 9. ఎముకలు: చూ, శల్యము. 1.

మక్కువ. దే. వి. కూరిమి: చూ, స్నేహము. 1.

మక్కె. దే. వి. బ: చూ, మక్కు. 9

మక్తా. వా. వి. రైతు ఈనాందారునకిచ్చెడు ధాన్యాదికము.

మక్షిక. సం. వి. ఆ. స్త్రీ: క్రిమిలూనము, క్షుద్ర, గంధలోలుప, చర్వణ, నీలంగువు-

(తె).—ఈఁగ-ఈఁగె, ఈవ-ఈవె, నల్లని యీఁగ; తద్విశేషములు.—౧. అడవి యీఁగకు.—క్షుద్రి, క్షుద్రిక, గోమక్షిక, దంశము, వనమక్షిక. (తె).—అడవి యీఁగ-అడవీఁగ, జోఱీఁగ-జోరీఁగ-జోఱుటీఁగ; ౨. కణుఁదురీఁగకు.—కంటక, కంటకాసన, కణ, కాష్ఠకారి, గండోలి-గంఢోలి, గృహిణి, తృణషట్పదము, భృంగరోలము, వరటము, వరోలము, విషస్పృక్కు, శూకకీటము. (తె).—కందురీఁగ-కందురు- కడుఁదురీఁగ-కణుఁదురీఁగ, కడుఁదురు — కణుఁదురు-కనుఁదురు; ౩. చిన్న యీఁగకు.—క్షుద్రదంశిక; ౪. తేనెటీఁగకు.—క్షుద్రి, పతంగిక, పుత్తిక, మధుమక్షిక, సరఘ. (తె).—జుంటీఁగ, తేనెటీఁగ-తేనీఁగ, తూనిఁగ-తూనీఁగ, తెరయీఁగ, పెరయీఁగ; ౫. నీరుపట్టు యీఁగకు.—ఘోణి; ౬. నూటిపట్టుయీఁగకు.—కుంభీరమక్షిక, ఘోణి; ౭. పశుమక్షికకు.-పశుమక్షిక. (తె).—జోఱీఁగ-జోరీఁగ-జోఱుటీఁగ; ౮. బొద్దీఁగకు. (తె).—బరిడె పురుగు-బరిణెపురుగు—బరిణె పురుగు, బొద్దీఁక—బొద్దీఁగ; ౯. వల్మీకమక్షికకు. (తె).—ఈసలు. (మిగతవానికి "చూ, సరఘ") [యజ్ఞము

మఖము. సం. వి. అ. పుం. రూ—మఘము: చూ,

మఖవంతుఁడు. సం. వి న్. పుం. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

మఖవుఁడు. సం. వి. న్. పుం.—వై.—

మగ. దే. వి. పుంస్త్వము. "మగవాఁడు."

మగఁటమి. దే. వి: చూ, పౌరుషము. 1. (ఇది చింత్యము.) [శౌర్యము. 1.

మగఁటిమి. దే. వి. 1.—వై.—; 2: చూ,

మగఁడు. దే. వి. 1. పురుషుఁడు. నిర్వ. 1, ఆ. 4: చూ, మనుష్యుఁడు; 2. భర్త: చూ, సామి. 2; 3. ప్రభువు. రామా. 5, ఆ. 204: చూ, స్వామి. 1; 4. శూరుఁడు: చూ, మహావీరుఁడు. 2; (వృత్తియందంత్యవర్ణలోపము. "మగపాలు, మగపాండు.") మొ.

మగఁడులేనియాఁడుది. అం: చూ, అప్రకాశములు.

మగచెయ్యులు. ద్వ. వి. బ: చూ, సంయోగము.

మగణము. అం. మూఁడుగురువులు. "వైకుంఠా": చూ, అష్టగణలక్షణము.

మగతనము. దే. వి. 1: చూ, పౌరుషము. 1; 2: చూ, శౌర్యము. 1.

మగది. దే. వి. మొగది.

మగధము. అం: చూ, దేశములు.

మగధుఁడు. సం. వి. అ. పుం వంశావళి చేదివెడువాఁడు: రూ—మాగధుఁడు, మధుకుఁడు: చూ, వంది. [పతిపత్ని.

మగనాలు. దే. వి. (మగని + ఆలు): చూ,

మగనిఅన్న. వా. వి: బావ, బావగారు.

మగనిపేరెదనున్న వగలాఁడి. దే. వి: చూ, లక్ష్మి. 1.

మగనిపైఁదోడు. వా. వి: చూ, దేవరుఁడు.

మగపనులు. వా. వి. బ: చూ, మగచెయ్యులు.

మగపాటి. దే. వి: చూ, మగఁటిమి. 2.

మగపాడి. దే. వి.1.—వై.—; 2: చూ, పయికూటమి.

మగపోడుములు. దే. వి.బ: చూ, మగచెయ్యులు.

మగపోల్క-కూటమి. దే. వి: చూ, మగపాడి.2.

మగమానికపువాలు. ద్వ. వి. వజ్రాయుధము. నీలా. 3, ఆ. 8: చూ, హేతి. 4 (బాణము. 1.)

మగమానికము. ద్వ.వి.వజ్రము: చూ, రత్నము. 1.

మగజాతివాలు. ద్వ.వి: చూ, మగమానికపువాలు.

మగజాయి. దే. వి: చూ, మగమానికము.

మగలాగు. దే. వి: చూ, పయికూటమి.

మగవాఁడు. దే. వి. 1: చూ, మగఁడు. 1. విజ. 1, ఆ. 78; 2: చూ, మగఁడు. 4.

మగవానినడక. పా. (దీనికి ఉపమానములు.— ఏనుఁగు, ఎద్దు, సింహము.)

మగవానివక్షము. పా. (దీనికి ఉపమానము.— తలుపు.) [ము: చూ, నాగసరము. 1

మగిడి. దే. వి. పాములవాఁడు ఊఁదెడువాద్య

మగియించు. దే.స.క్రి. చంపు: చూ, సంహరించు.

మగుడ. దే. క్రి. పునరర్థకము: చూ, వెండియు

మగుడఁబడు. ద్వి. అ క్రి మరలు: చూ, వట్రిల్లు.

మగుడు. దే. అ. క్రి.—పై— [డ్చు.

మగుడుచు. దే. ప్రే. క్రి. మగుడఁజేయు. రూ-మగు

మగుడ్చు. దే. ప్రే.—పై— [మదులు

మగులు. దే. వి. గోడమీఁదికప్పు: మదురు-

మగులుగోడ. ద్వి. వి. మదురుపెట్టినగోడ, మదురుగోడ. కళా. 3, ఆ. 66: చూ, మఱుఁగుగోడ.

మగువ. దే. వి. ఆఁడుది: చూ, స్త్రీ.

మగ్గపుగుంత. ద్వి. వి. సాలెవాఁడు నేయుటకుఁ గూర్చున్నపుడు కాలుచోఁచుకొనెడు పల్లము. హంస. 2, ఆ. 11.

మగ్గము. దే. వి. సాలెవాఁడు నేసెడుయంత్రము. తద్విశేషములు(ఉపకరణములు).-౧. అచ్చు; ౨. అను; అనుఁగోవి; 3. కారపుఁబడుగు; ౪. కుంచియ-కుంచె; ౫. (సం).—తంత్వాతర్చవము; ౬. పంటియ-పంటె, పంటికఱ్ఱ, పంటెకోల, పరఁటె. (సం).—తసరము-త్రిసరము; ౭. పడుగు. (సం).—ఆతానము, తంత్రము; ౮. పలక; ౯. పేక; ౧౦. లాక, లాకచేయి, లాకబద్ద. (సం).—ప్రవాణి; ౧౧. లాకకట్టు; ౧౨. సరి; (మిగతవానికి "చూ, సరి. 2.") ((౧) మగ్గము యొక్క ఉపకరణములు.—(ఇందుకొన్ని శీర్షికలుకానేరవు.) అచ్చు అతుకుట; అచ్చుబద్ద; అచ్చుత్రాడు; అరిక (తడుపుట); అప్పుట (చేయుట); ఊడితెలు; కండె; గడ్డపాఱ, గడ్డపలుగు; చేము; చేముముల్లు; చేట్టుకఱ్ఱలు, చేట్టుబద్దలు, గుదిబద్దలు; గోఁజే, గంజి; జోవ్వలు-నువ్వలు; నోనియ-నోనె; నాడె; నాడెముల్లు; నేఁతలాకలు; బండె; మొలలాకలు; మోకు; మోకుగిలక; సుద్దకడ్డి. (౨) రాట్నములోని భాగములు.—అడ్డ; ఆకులు; ఇరుసు; ఊఁచేలు; కదురు; గుంజేలు; చెవులనడుమ దారము; చెవులపీఁట; తొక్కుడుపీఁట; దారము, పోగు, తంతువు. (మిగతవానికి "చూ, సరి. 2.") [వాఁడు.

మగ్గరి. దే. వి. (మగ్గము + అరి): చూ, సాలె

మగ్గు. దే. అ. క్రి. ఉక్కచే చెమ్మగిల్లిచెడు: మగ్గుడుపాఱు.

మగ్గుడు. దే. వి. మగ్గుట.

మగ్గుడుపాఱు. దే. అ. క్రి: చూ, మగ్గు.

మగ్దూరు. వా. వి. అధికారము. [హితము.

మగ్నము. సం. విశే. మునిఁగినది: చూ, విగా

మఘ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, మక్కలు; అం. 2: చూ, పితరులచుక్క.

మఘము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-మఖము; 2. ఒకదీవి: చూ, లంక (1).

మఘవంతుఁడు. సం. వి. న్. పుం: చూ, రూ-మఖవంతుఁడు.

మఘవుఁడు. సం. వి. న్. పుం.—పై.—

మఘాభువు. సం. వి. ఊ. పుం. శుక్రుఁడు: చూ, రాహువు. 2.

మచర్చిక. అం: చూ, శ్రేష్ఠవాచకములు.

మచ్చిక. దే.వి. రూ-మచ్చికె-మచ్చిగ. 1. ప్రేమము: చూ, స్నేహము. 1; 2. మోహము. భాగ. 7, స్కం. 46; మార్క. 5, ఆ. 200: చూ, వలపు. 2; 3: చూ, వాంఛ; 4: చూ, బుజ్జగము. 1.

మచ్చికపడు. ద్వ. అ. క్రి. 1: చూ, మరులుకొను. 1; 2: చూ, స్నేహించు.

మచ్చికె. దే. వి: చూ, రూ_మచ్చిక.

మచ్చిగ. దే. వి.—సై—(వాంఛకు.—విక్ర. 6, ఆ. 76.)

మచ్చెకంటి. ద్వ. వి. (మచ్చెము + కన్ను) 1 చేపలవంటి కన్నులుగల ఆడుది: చూ, స్త్రీ; 2 ఆడుది. కళా. 3, ఆ. 139: చూ, స్త్రీ.

మచ్చెము. సై. వి =మచ్ఛ. 1. చేప: చూ, మత్స్యము. 1; 2. చిహ్నము: చూ, లక్షణము. 1; 3. చంద్రకళంకము: చూ, లక్షణము. 1.

మచ్చ. దే. వి.1. రూ—మచ్చెము. గాయపుగురుతు: చూ, లక్షణము. 1; 2: చూ, పుట్టుమచ్చ; 3: చూ, రూ—మచ్చెము. 3.

మచ్చమాయు. దే. అ. క్రి: చూ, నశించు.

మచ్చెము దే. వి: చూ, రూ_మచ్చ. 1. వసు, 6, ఆ. 73.

మచ్చరము సై. వి.=మత్సరః. 1: చూ, మాత్సర్యము. 1; 2: చూ, విరోధము.

మచ్చరి. సై.విశ.(మచ్చరము + ఇ)1.=మత్సర. ద్వేషి: చూ, శత్రువు; 2. చోరుడు: చూ, హారకుడు. 1; 3: చూ, మాత్సర్యశీలుడు. భాగ. 6, స్కం. 273.

మచ్చరించు. సై అ. క్రి. 1. చేలపట్టు: చూ, సూడుకొను. 3; 2: చూ, ద్వేషించు. భాగ. 1, స్కం. 332.

మచ్చరికము. సై. వి.=మత్సర. 1: చూ, మచ్చరము. 1. పారిజా. 1, ఆ. 84; 2: చూ, మచ్చరము. 2; 3: చూ, పోటి. 1. విక్ర. 5, ఆ. 62.

మచ్చరికించు. సై. అ. క్రి. 1: చూ, రూ_మచ్చరించు. 1. విక్ర. 8, ఆ. 8; 2: చూ, రూ—మచ్చరించు. 2. సై. 8, ఆ. 65.

మచ్చరీడు. సై. విశ.=మత్సర. (మచ్చరి + ఈడు): చూ, మచ్చరి. 3. ప్రభా. 1, ఆ. 77. (స్వార్థమున ఈడు.)

మచ్చెకన్నుడు. ద్వ. వి: చూ, ఫల్గునుడు.

మచ్చు. దే. వి. 1. మీదకట్టడములేని మిద్దెటిల్లు. అచ్చ.ఆ, కాం. 10: చూ, సదనము. 1; 2. చొక్కపొడి: చూ, మైదు; 3: చూ, ప్రలోభనము. భాగ. 10, స్కం. పూ. 1297; 4. వన్నె సరిచూచేకొనుటకు అగసాలెవాడిచ్చెడు వెండిబంగారముల ముక్క, మచ్చుముక్క: చూ, లోహము. 1; 5. మాదిరి: చూ, సామ్యము.

మచ్చుకత్తి. ద్వ. వి. మోటకత్తి: చూ, రిష్టి. 2.

మచ్చుముక్క. దే. వి: చూ, మచ్చు. 4.

మచ్చులు. దే. వి. బ. వెండిబంగారముల మచ్చుకమ్ములు. హంస. 2, ఆ. 181: చూ, లోహము. 1.

మచ్ఛము. సం. వి. అ. పుం.=మచ్చెము: చూ, మత్స్యము. 1.

మజ్జ. సం. వి.ఆ. స్త్రీ, న్. పుం. 1. చెట్టుచేవ: చూ, సారము; న్. పుం. 2. ఎముకలయందలి నేయి, అస్థిస్నేహము: చూ, స్నేహము.

మజ్జనము. సం. వి. అ. న. 1.=మజ్జనము. పాండు. 2, ఆ. 108: చూ, స్నానము; అం. 2: చూ, భూషణము. 2.

మజ్జము. అం: చూ, ధాతువులు.

మజ్జిగ. సై. వి.=మార్జికా: చల్ల, మోరి. (సం).—అరిష్టము, కాలశేయము—కాలసేయము, గోరసజము, గోరసము, ఘనరసము, ఘోలము—ఘోళము, దండాహతము. తద్విశేషములు.—౧. చల్లతోతడిపినది. (సం).—ఔదశ్విత్తము—ఔదశ్విత్కము; ౨. చేమిరిపెట్టుచల్లకు—తోడుచల్ల; ౩. నీళ్లుకలియనిచల్లకు—కాను. (సం).—శోధము, ప్రమథితము, మథితము; ౪. పాతికపాలునీళ్లుచేర్చినచల్లకు (సం).—కంకతి

ము, కచ్చ్రగము, కటురము-కట్వరము, తక్రి ము; ౫. మూఁడుపాళ్లు నీళ్లుకలిసినచల్లకు.- నీరుచల్ల, నీరుమజ్జిగ, నీరుమోరు, బక్కనీళ్లు, బక్కమజ్జిగ; ౬. చల్లపులుసు, తిమ్మనము, మెంతిమజ్జిగ. (సం).—తేమనము, మార్జిక; ౭. సగమునీళ్లుచేర్చినమజ్జిగకు. (సం). ఉదశ్విత్తు-ఉదస్విత్తు. (మిగతవానికి "చూ, స్తన్యము.")

మజే. దే. అవ్య. (రూ-మజో-మజ్జె-మజ్జెరె-మజ్జెరే-మజ్జో-మజ్జోరె- మజ్జోరే- మఝో-మఝోరే.) ప్రశంసవార్థకము. ఉ, హరి. 5, ఆ. 270: చూ, సెబాసు.

మజో. దే. అవ్య. —పై.—విక్రి. 8, ఆ. 18.

మజోకా. వా. వి. తమాషా, శక్తి.

మజోకూరు. వా.వి. పైనఉదహరించినగ్రామము.

మజోబతు. వా. విశే: గట్టి.

మజోరి. వా. వి: చూ, మళాఖత్తు.

మజ్జే. దే. అవ్య:చూ, రూ-మజే.

మజ్జనము. వై. వి.=మజ్జన: చూ, మజ్జనము.

మజ్జిరి. దే. వి: చూ, నైచికి.

మజ్జెర. దే. అవ్య: చూ, రూ-మజే.

మజ్జెరే. దే. అవ్య. —పై.—

మజ్జో. దే. అవ్య. —పై.—

మజ్జోరె. దే. అవ్య. —పై.—

మజ్జోరే. దే. అవ్య. —పై.—

మఝో. మి. అవ్య. —పై.—

మఝోరే. మి. అవ్య. —పై.—

మటమట. దే. వి: చూ, రూ, మలమల.

మటమటలాడు. దే. అ. క్రి. మండు: చూ, వెలుఁగు. 5.

మటము. వై. వి.=మఠము. పరదేశులు సన్యాసులు లోనగువారువసించే గృహము: చూ, సదనము. 1. [చూ, మొక్కచిక్కుడు.

మటిక. దే. వి: రూ-మట్టిక, గోరుచిక్కుడు*:

మటిమము అం. (మత్స్యము) పదియక్షరముల కాలము: చూ, తాళములు.

మటుమాయ. దే.విశే. (మాయము + మాయము) రూ-మటుమాయము. 1. మిక్కిలిమాయ; వా. 2. బొత్తిగా కనఁబడకుండఁజేయుట.

మటుమాయము. దే. విశే. —పై.— వా. 2, ఆ, 114.

మటుమాయకాఁడు. దే. విశే. మిక్కిలిమాయలు గలవాఁడు: చూ, వ్యాకగ్రాహి.

మటుమాయలాఁడు. దే. విశే.—పై.—

మట్ట. దే. వి. 1.తాటి, కొబ్బరిలోనగువానిఆకులకొమ్మ(వృంతము): చూ, శాఖ. 1; 2. ఆవులోనగువానితోఁక. భార. విరా. 4,ఆ.264: చూ, వాలము. 1; వై. వి. 3.=మత: చూ, వామనుఁడు; 4. గోడకు సున్నముకొట్టెడు కుంచె: కుంచియ-కుంచె.

మట్టగించే. వై. స. క్రి.=మత. 1. మట్టుచేయు; వా. 2: మట్టముచేయు.

మట్టగిడుసు. దే. వి: చూ, మత్స్యము. 1.

మట్టపలక. వై. వి. (మట్టము + పలక) శిల్పులు మట్టము చూచెడుపలక.

మట్టపుబంగారు. వై. వి: చూ, కోరాబంగారు.

మట్టమధ్యాహ్నము. మి. వి. (మధ్యాహ్నము + మధ్యాహ్నము.): చూ, పట్టపగలు.

మట్టము. దే. వి. 1: చూ, పరిమితి; వై. విశే. 2.=మత. పెలితి: చూ, సొద్దు. 1; 3.=మత-పొట్టి. భాగ. 8, స్కం. 542: చూ, హ్రస్వము; 4. చేరను, సమము: చూ, సపాటము (వృత్తియందు హల్లుపరమగుచో మువర్ణము లోపించేను.—మట్టపలక మొ.)

మట్టముచేయు. వా. స. క్రి. 1: చూ, మట్టగించే; 2. ఎన్నటికిని పైకిరాకుండఁగ అడఁగఁద్రొక్కు.

మట్టసము. వై. విశే.=మత. 1. కులుచైనది:చూ,

హ్రస్వము; 2: చూ, పరిమితి. య. 2, ఆ. 87; 3: చూ, పరిమితము. 2.

మట్టసి. వై. విశ.=మత: చూ, వామనుఁడు.

మట్టాడు. దే. అ. క్రి. (మట్టి + ఆడు) 1. గమనించు. భాగ. 3, స్కం. 414: చూ, వెళ్లు. 3; 2: చూ, సంచరించు; 3: చూ, వ్యాపించు.

మట్టి. వై. వి.=మృత్తికా. మన్ను: చూ, భూమి. 1.

మట్టిక. దే. వి: చూ, రూ-మటిక.

మట్టిగోడ. వా. వి: చూ, మఱుంగుగోడ.

మట్టితైలము. అం. మట్టిపలనఁదీసెడుధృతి: చూ, తైలములు.

మట్టినూనె. అం. —పై.—

మట్టిపగడము. వై. వి: ఇటికపగడము. (సం).- ఇష్టకప్రవాళము, తిక్కటిక — తిక్కణిక. (చూ, రత్నము. 1)

మట్టియ. వై. వి. రూ-మట్టె. 1.=మృత్తికా: చూ, మట్టి; దే. వి. 2. మగవానికాలి రెండవవ్రేలిమించు, రూ_మట్టె, మించు, మెట్టియ-మెట్టె: చూ, భూషణము. 2; బ. 3. ఆఁడుదానికాలి రెండవవ్రేలిమెట్టె. కళా. 7, ఆ. 66: చూ, భూషణము. 2.

మట్టు. వై. వి.=మిత. పాండు. 2, ఆ. 161: చూ, మితి 2; 2. పర్యంతము: చూ, వఱకు; 3. కుదురు. భార. విరా. 4, ఆ. 264: కుదురు, గడ్డిబొద్దు, చేట్టకుదురు-చేట్టుకుదురు, సెట్టియము_సెట్టెము. (సం).—ఆధారకుండము; తద్వి.—ం. గుండుగాచేట్టినచేట్టకు —చేట్ట; ౪. మోఁపుక్రిందతలమీఁదుగానుంచుకొనెడుచేట్టకు._చేట్ట; 4. తక్కువ: చూ, సొడ్డు. 1; దే. వి. 5: చూ, వామనుఁడు; 6: చూ, తొక్కుడు. 3. పా. 1, ఆ. 23; 7. ప్రదేశము: చూ, స్థానము. 1; 8. ఇల్లు: చూ, సదనము. 1; విశ. 9. మప్పితము: చూ, మితము. 1; స. క్రి. 10: చూ, ఒత్తు. 20. హరి. పూ. 6, ఆ. 88.

మట్టుకాఁకర. ద్వ. వి: చూ, పొట్టికాఁకర*.

మట్టుకొను. దే. అ. క్రి. 1: చూ, మట్టుపడు. విక్రి. 1, ఆ. 139; ప్రే. 2. మట్టుకొలుపు.

మట్టుచేయు. వై. స క్రి: చూ, మట్టగించు.

మట్టుపడు. వై. అ. క్రి. 1.అడఁగు. శై. 5, ఆ. 145: చూ, సుప్రక్కు. 4; ద్వ. అ. క్రి. 2. ఇరవుకొను, ఇరవుపడు, ఇఱుకుకొను, కుదురుకొను, కుదురుపడు_కుదుర్పడు, కొను, నట్టుకొను, నిలఁబడు-నిలువఁబడు_నిల్వఁబడు, నిలుచు-నిల్చు, నిలుచుండు-నిల్చుండు, నిలుచుకొను, నూలుకొను-నూల్కొను, నెక్కొను, నెప్పుకొను, నెలకొను-నెలవుకొను, పట్టుకొను, పాదుకొను, పాదునిలుచు, మట్టుకొను (మిగతవానికి "చూ, స్థిరపడు."); ప్రే. 3. మట్టుపఱచు శై. 6, ఆ. 30.

మట్టుపెట్టు. ద్వ. స. క్రి. చంపు. ఉ, రా. 5, ఆ. 11; ఉ, రా. 2, ఆ. 13: చూ, సంహరించు.

మట్టుబచ్చెలి. ద్వ. వి: చూ, దుంపబచ్చెలి*.

మట్టుబీఱ. ద్వ. వి. ఒకబీఱ*: చూ, హ్రస్వక వేధుక.

మట్టుమిగులు. ద్వ. అ. క్రి. అతిక్రమించు: చూ, వాలు. 12 (దాఁటు 6.)

మట్టుమీఱు. ద్వ. అ. క్రి. —పై.—

మట్టె. వై. వి. 1: చూ, రూ-మట్టియ. 1. కాశీ. 4, ఆ. 97; దే. వి. 2: చూ, రూ_మట్టియ. 2; బ. 3: చూ, రూ-మట్టియ. 3; విశ. 4. బట్టచౌలుగలది. "మట్టెయావు మొ."

మట్రి. ద్వ. వి. దున్నునపుడు కొండ్రతిరుగకనడుమనిలిచెడుకొంచెముతావు. పాండు. 3, ఆ. 24.

మఠము. సం. వి. అ. పుం.=మటము. ఆశ్రమము: చూ, సవనము. 1.

మత్యము. అం. 1: చూ, మటిమము; 2: చూ, జన్యతాళములు.

(మ)డ(గ). దే. వి. 1. ప్రవాహమార్గము. హరి. పూ. 8, ఆ. 37: చూ, మార్గము. 1; 2. మడచెట్టు: చూ, వృక్షము. [లాంగలము.

(మ)డఁక. దే. వి. 1: మడత, మడుపు; 2: చూ,

(మ)డఁగు. దే. అ. క్రి. రూ–మణఁగు. 1: చూ, వంగు; 2. చూ, నివర్తిలు. మార్క. 6, ఆ 200

(మ)డఁచు. దే. ప్రే. మడఁగఁజేయు: మడుఁచు–మణుఁచు. [ఆఁడుది: చూ, స్త్రీ

మడఁతి. వై. వి.=మడపతి. (దేశ్యమని. శ. ర.)

మడఁతుక. వై. వి.=—పై.— (దేశ్యమని శ. ర.) (స్వార్థమున ఉక.)

మడకట్ట. దే వి. 1. లంపుకట్ట. చూ, వేత్రము. 1; వా. 2. వంటకట్టియ. "మీ అడుకులలో మడకట్టలుకలవా?": చూ, సమిధ. 2; 3. మడ, మడకట్టచెట్టు: చూ, వృక్షము.

మడత. దే. వి. 1. చేలువ, దాతవస్త్రము: చూ, వస్త్రము; 2. బట్టమడుపు: చూ, మడఁక. 1; 3. కడుపుమీఁదిమడుపు: చూ, తోన. 1; 4: చూ, భక్ష్యము; వా. 5: చూ, మతకము. 1.

మడఁద్రొక్కు. దే. స. క్రి. (మడఁగన్ + త్రొక్కు) తాటాకులు పంక్తిపలె వరుసగా అణఁగఁద్రొక్కు.

మడమ. దే. వి: గుదికాలు. (సం).— పార్ష్ణి, ఘుటి. (ఉ, హరి. 6, ఆ. 108.) చూ, పాజ్జ. (దీనికి ఉపమానము.—మట్టిపండు.)

మడమపొల్లు. దే. వి. గాలిపాటు సరిగా లేక వరివెన్నులలో గింజెలుకట్టినవిగాక పొల్లుఅయినది: మడవపొల్లు.

మడయు. దే. అ. క్రి: చూ, మరణించు.

మడవ. దే. వి. (మడ + వా.) మళ్ళకు పాదులకు నీళ్ళుపారెడి కాలువముఖము. కళా. 4, ఆ. 96. [మా. 1.

మడవచేఁప. దే వి. ఒకచేఁప: చూ, మత్స్య

మడవపొల్లు. దే. వి: చూ, రూ–మడమపొల్లు.

మడవు. దే. అ. క్రి. 1. విముఖమగు: చూ, కోటమెంగముకను; 2. నిష్ఫలమగు.

మడి. దే వి. 1. పడిగ–పడిగమడ–పడిగమొడ–పడి–మడి: చూ, హ్రివిరి (వడి); 2: చూ, మడత. 1; 3 వరిపొలము చూ, భూమి. 1, వి. 4. వరిగ్ధము: చూ, రుద్ధము. 3; 5. ఆచారము, శుచి: చూ, వర్తనము. 1; 6. (వృత్తియందు ఉత్తరపదమైన మడుఁగు శబ్దమునకు ఆదేశముగా వచ్చెడిరూపము. "ఇనుమడి—ముమ్మడి. మొ.")

మడికట్టు. ద్వ. వి. 1. రూ—మణికట్టు–మనికట్టు: చూ, హస్తము. 1; వా. అ. క్రి. 2. రూ–మడిగట్టు. ఆరవేయఁబడినవస్త్రము ధరించు: మడిగట్టుకొను; 3 రూ–మడిగట్టు. నలుపక్కలను గట్టువేసి మడిగాయేర్పఱచు: మడిగట్టుకొను.

మడికాసు. దే. వి. వెండి: చూ, లోహము. 1.

మడికాసుగట్టు. దే. వి. కైలాసము: చూ, పర్వతము.

మడికాసుమలజేఁడు. దే. వి: చూ, శివుఁడు.

మడిగట్టు. వా. వి. 1. చేనుగట్టు; అ. క్రి. 2: చూ, రూ–మడికట్టు. 2; 3: చూ, రూ–మడికట్టు. 3. [2–3.

మడిగట్టుకొను. వా. అ. క్రి: చూ, మడికట్టు.

మడిచేలు. ద్వ. వి. (మణిచిన + చేలు) వైష్ణవస్త్రీలు ముందనుండిమొత్తి వెనుకకు చెక్కుకొనుకోకచేలు: చూ, మైజోలు.

మడిపెసలు. దే. వి. మడియందు పైరగు నల్లపెసలు: చూ, స్తంబకరి (పెసర)

మడిమ. అం: చూ, కళాస్థానములు.

మడిపంచె. వా. వి. ఆరవైచినబట్ట: చూ, వస్త్రము.

మడిబట్ట. వా. వి.—పై.—

మడిమంచె. దే. విణ. బలహీనము. స్వా. ఆ. 6,

28: రూ-మడిమంచేము, నిస్సత్తువ-నిస్సత్తువు. (సం).—ఆశక్తి, గ్లాని.

మడిసంచేము. దే. విశ.—పై.—

మడియడు. దే. విశ. మూర్ఖుడు. సా. 2, ఆ. 127: చూ, స్తబ్ధుడు.

మడియాలు. దే. వి. రూ-మడేలు: చూ, రజకి.

మడియించే. దే. స. క్రి. చేంపు. సా. 2, ఆ. 37: చూ, సంహరించే.

మడియు. దే. అ. క్రి. 1: చూ, మరణించే; 2: కివ్వ, తునుగు.

మడియుట. దే. వి: చూ, మరణము.

మడియుగాలి. వా. వి: చూ, మృత్యు. 1.

మడివాలు. దే. వి: చూ, రజకుడు.

మడిసంచి. దే. వి. (ఇతరులు అంటగూడనిది) ఆరవైచినబట్టలు దేవుడు లోనగునవిగల సంచి: చూ, సంచి.

మడిసంది. దే. వి. (రామా. 6, ఆ. 164): చెంక-చెంకిలి-చెక్కిలి. (సం).—కక్షము, కక్ష్య, దోర్మూలము, బాహుమూలము. (చూ, హస్తము.)

మడుగు. దే. వి. (రూ-మడువు-మడ్గు-మణుగు-మణువు) 1. గుణము. "దీనికది యెన్ని మడుగులు హెచ్చు.": చూ, రెట్టి; 2. హ్రదము: చూ, సరస్సు. 1; 3. కొలను. పంచ. నా. 3, ఆ. 340: చూ, సరస్సు. 1; 4. పరిశుద్ధి: చూ, సుద్ది. 2; 5. పరిశుద్ధవస్త్రము. పా. 2, ఆ. 14: చూ, వస్త్రము; 6. ఎనిమిదివీసెల కొలది, బారువలో ఇరువదవవంతు; 7. అడుకువ: చూ, విషయము. 1; బ. 8. ఆకుమడుపు. రుక్మి. 5, ఆ. 57: చూ, వృత్తపర్ణము; విశ. 9: చూ, మడి. 4; అ. క్రి. 10: చూ, వంగు. హరిశ్చ. 1, ఆ. 73; 11: చూ, సురిక్కు. 4. ఉ, హరి. 2, ఆ. 58; ఉ, హరి. 5, ఆ. 103.

మడుచే. దే. ప్రే: చూ, రూ-మడచే.

మడుపు. దే. వి. 1: చూ, మడుగు. 5. అని. 5, ఆ. 31, 2: చూ, మడంక. 1; బ. 3: చూ, రూ-మడుగు. 8; స. క్రి. 4. చేంపు: చూ, సంహరించే.

మడువు. దే. వి, అ. క్రి: చూ, రూ-మడుగు.

మడేలు. వా. వి: చూ, రూ-మడియాలు.

మడ్గు. దే. వి, అ. క్రి: చూ, రూ-మడుగు. (గుణమునకు.—పాండు. 3, ఆ. 137.)

మడ్డి. దే. వి. 1: చూ, బంధురము. 4; విశ. 2: చూ, స్తబ్ధుడు.

మడ్డిపాలు. దే. వి. బంకగానుండు నొకరసము.

మడ్డు. దే. వి. ఇనుపగుండు. పరిభా. 5, ఆ. 60: చూ, రాయి.

మడ్డుకత్తి. ద్వ. వి: చూ, మచ్చుకత్తి.

మడ్డువు. సం. వి. ఉ. పుం. 1. గుమ్మెట, తుడుము: చూ, వీణె; అం. 2: చూ, ఆనద్ధవాద్యములు. [1-2.

మణగు. దే. అ. క్రి: చూ, రూ-మడగు.

మణి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. రూ-మాణి. పచ్చరాయి లోనగునది (అశ్మజాతి): చూ, రత్నము. 1; 2. ముత్యములోనగునది (అనశ్మజాతి): చూ, రత్నము. 1; 3. రతనము: చూ, రత్నము. 1; 4. నంద, ముంత: చూ, పాత్రము. 6; 5.=మని: చూ, మడికట్టు; 6. గొర్రెమెడచన్ను: చూ, స్తన్యము; 7. మగవాని కామచివర: చూ, శిశ్నము; 8. ఒకానొకపాము: చూ, సర్పము; అం. 9: చూ, క్రియలు; 10: చూ, అసంయుతహస్తములు.

మణికట్టు. వా. వి: చూ, రూ-మడికట్టు.

మణికము. సం. వి. అ. పుం. 1. కాగు, ముంత (అని కొందఱు); చూ, పాత్రము 6; అం. 2: చూ, రదక్షతములు.

మణికాచము. సం. వి. అ. పుం: చూ, వెంపలి*.

మణికారుఁడు. సం. వి. అ. పుం. రత్నములను సానఁబట్టువాఁడు: చూ, సానలవాఁడు.

మణిగ. దే. వి. (రూ—మళిగ—మళిగె—మళిగె.): చూ, దుకాణము. 1.

మణిగణనికరము. పా: చూ, వృత్తము. 1. ("న-న-న-న-స. 9 యతి. 15 వ ఛందస్సు.")

మణిగము. దే వి. రూ—మణివము. అధికారము: చూ, రపము. 1 [చూ, సమాలంభము.

మణిగానసము. దే. వి. సన్నసన్న పుపూఁడి:

మణితము. సం. వి. అ. న. రూ—మాణితము. 1. రతికాలమునందలి గళరవము: చూ, స్వరము. 2; 2. కోకిలధ్వని: చూ, స్వరము. 3; అం. 3: చూ, రతిధ్వనులు.

మణిదీపిక. పా: చూ, వృత్తము. 1. (మొదటి పాదము.—"న-భ-భ-న-భ-స గణములు. 13 యతి; రెండవపాదము—"న-న-న-స-జ-భ సగణములు. 14 యతి; మూఁడవపాదము.—"న-భ-ర-స-న-స-న-స గణములు. 12 యతి; నాలుగవపాదము—"న-భ-ర-స-జ-జ-గురువు. 12 యతి.)

మణిపూరకము. అం: చూ, చక్రములు. (వెన్నెముకయందలి షట్చక్రములలో నొకటి.)

మణిపూరము. అం.—పై.—

మణిప్రవాళము. సం. వి. అ. పుం, న. రెండు భాషలుకలిసిన కవిత్వము: చూ, మాటలల్లుట.

మణిబంధము. సం వి. అ. పుం. 1.=మని. చేతి మనికట్టు: చూ, హస్తము. 1; అం. 2: చూ, అధమక్షేత్రియులు.

మణిబంధములు. అం. (ముంజేతులు) 1: చూ, లక్షణాంగములు (పురుషునకు—ముడుసులు కనిపించుచున్న దుఃఖి. మిక్కిలి కుఱచేయైన రాజౌ. మూఁడు రేఖలున్న మణిఖచితభూషణములధరించును.); 2: చూ, స్త్రీలక్షణాంగములు. (లావైనపతిచేచచ్చును.)

మణిబిందుమాలిక. అం: చూ, దంతక్షతములు.

మణిభూషణము. పా: చూ, వృత్తము. 1. ("ర-న-భ-భ-ర గణములు. 10 యతి. 15 వ ఛందస్సు.")

మణిమంత్రౌషధాదిసిద్ధి. అం: చూ, కళలు

మణిమాల. పా: చూ, వృత్తము. 1. ("త-య-త-య గణములు. 7 యతి. 12వ ఛందస్సు.")

మణిరంగము. పా: చూ. వృత్తము. 1. ("ర-స-స-గురువులు. 6యతి. 10వ ఛందస్సు.")

మణిరంజనము సం. వి. అ. న. వర్ణపుతేను.

మణివకాఁడు. దే. విశే. (మణివము + కాఁడు) చూ, పాడుపత్తెపుకాఁడు.

మణివము. దే. వి. చూ, రూ—మణిగము.

మణిసరులు. దే. వి. బ: చూ, ధాన్యము.

మణిసిల వై. వి =మనశ్శిలా. కటంబర. (శుద్ధి.—సున్నపుతేర్పతో రెండుజాములు డోలాయంత్రమున వండినశుద్ధి): చూ, రాయి.

మణిసూత్రన్యాయము. పా. పూసలలో దారిమువలె లోపలకలిసి యుండుననునీతి.

మణిసానప్రయోగము. అం: చూ, తంత్రములు.

మణీచకము. సం. వి. అ. పుం. చౌడిసీసెండి: చూ, లోహము. 1.

మఱుఁగు. దే. వి, అ. క్రి: చూ, రూ—మడుఁగు.

మఱుఁగుఁబూలు. ద్వ. వి. బ. కుబేరమూలమను భక్ష్యము: చూ, భక్ష్యము.

మఱుఁచు. దే. ప్రే: చూ, రూ—మడఁచు.

మఱువు. దే. వి, అ. క్రి: చూ, రూ—మడుఁగు.

మణేజారు. వా. వి. మునసబునకుసహాయకారి.

మతంగజము. సం. వి. అ. పుం. ఏనుఁగు: చూ, హస్తి.

మతంగుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకఋషి: చూ, సన్యాసి; 2. రూ—మాతంగుఁడు: చూ, మాదిగ.

మతకము. దే. వి. 1. కపటము: చూ, సూక్ష్మము. 2; 2: చూ, మాయము. 1; 3: చూ, స్నేహము. 1. [వి: చూ, వ్యాళగ్రాహి.

మతకరి. దే. విశే. (మతకము + అరి) మాయా

మతము. సం. వి. అ. న. 1. అభిప్రాయము: చూ, స్మృతి. 1; 2. అంగీకారము: చూ, సమ్మతి. 1; 3: చూ, శాస్త్రము. 1; 4. సమ్మతము: చూ, స్వీకృతము. 1; 5. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2; 6. పూజింపఁబడినది: చూ, సన్యస్తము. 2; 7. కులాచారపద్ధతి: తద్వి.—జైనము మొదలగుమతములు పెక్కులుగలవు (చూ, మతములు, హిందూమతము.)

మతములు. అం. 1. వైష్ణవము, మాధ్వము, స్మార్తము; 2. వైష్ణవము, శైవము, శాక్తము, గాణపతము (గాణాపత్యము), సౌరము, కాపాలికము (కాపాలము); 3. ద్వైతము, అద్వైతము, విశిష్టాద్వైతము. (చూ, త్రయము.)

మతలబు. వా. వి. 1. ఉత్తరము పైవిలాసము వ్రాయురీతి: చూ, శిరోనామ. "మహారాజశ్రీ... వారికి, బ్రహ్మశ్రీ...వారికి." ఇత్యాది; 2. ఉత్తరములోని అంశములగమనిక; 3: ముసాయిదా.

మతల్లిక. అం. రూ-మాతల్లిక: చూ, శ్రేష్ఠవాచకములు. [సంచే.

మతాబు. దే. వి. రూ-మత్తాబు: చూ, బాణ

మతి. సం. వి. ఇ. స్త్రీ. 1.=మది. శాస్త్రచింతనాదులచేఁగలుగు నర్థనిర్ణయ జ్ఞానము: చూ, హృల్లేఖము. 2; 2: చూ, వాంఛ; 3. తలఁపు: చూ, స్మృతి. 1; అం.4: చూ, సంచారిభావములు. ("ఔనౌను. దాశరథి పరతత్త్వరూపమే కాకున్న నిల్లిల్లెడలం గాన్పించేనే? యోసరమా! యిదియు నాకించుక భాగ్యమనియే తలంచెద.")

మతోత్తము. అం: చూ, తంత్రములు.

మత్కుణము. సం. వి. అ. పుం. 1.=మొగటి. నల్లి: చూ, రక్తాంగము. 4; 2. కొమ్ములు లేని యేనుఁగు: చూ, హస్తి; 3. నారికేళము *: చూ, స్కంధఫలము.

మత్కుణుఁడు సం. వి. అ. పుం. గడ్డము మీసము లేనివాఁడు: చూ, సౌవిదల్లుఁడు.

మత్త. పా. (హంసశ్రేణి): చూ, వృత్తము. 1. ("మ-భ-స- గురువులు. 7 యతి. 10వ ఛందస్సు.")

మత్తకాశిని. సం. వి. ఈ. స్త్రీ. రూ-మత్తకాసిని. 1. మదముచేత ప్రకాశించునట్టి ఆఁడుది: చూ, స్త్రీ; 2.ఆఁడుది: చూ, స్త్రీ.

మత్తకాసిని. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

మత్తకోకిల. పా: చూ, వృత్తము. 1. ("ర-స-జ-జ-భ-ర. 11 యతి. 18వ ఛందస్సు.")

మత్తగిలు. వై.అ.క్రి.=మత్త: చూ, మదించు. 1.

మత్తత. వా. వి: మదటతనము.

మత్తమయూరము. పా: చూ, వృత్తము. 1. ("మ-త-య-స-గురువులు. 8 యతి. 13 వ ఛందస్సు.")

మత్తము. సం. వి. అ. పుం. 1. మదముపట్టిన యేనుఁగు: చూ, హస్తి; విశే. 2. మదముపట్టినది.

మత్తల్లిక. అం: చూ, రూ-మతల్లిక.

మత్తల్లి. అం. 1: చూ, కరణములు; 2: చూ, భూచారులు.

మత్తవారణము. సం. వి. అ. పుం. 1. ఒఱఁగుదిండు: చూ, లోడు; 2: చూ, మత్తము.1.

మత్తహంసిని. పా: చూ, వృత్తము. 1. ("జ-త-స-జ-గురువులు.7యతి.13వఛందస్సు.")

మత్తా. వై. వి.=మద, మత్తు: చూ, మంపు.

మత్తాక్రీడ. పా: చూ, వృత్తము. 1. ("మ-మ-త-న-న-న-న వగణములు. 9-17యతులు. 23 వ ఛందస్సు.")

మత్తాబు. దే. వి: చూ, రూ-మతాబు.

మత్తాలంబము. సం. వి. అ. న: ఉపాశ్రయము.

(తె).—కటకబాలు, కటకటాకమ్మలు (మత్తాలంబము చింత్యము.)

మత్తి. వై. వి. మదము: చూ, మత్తా.

మత్తికాఁడు. ద్వ. వి: చూ, వలపుకాఁడు. ఉ, హరి. 5, ఆ. 149.

మత్తిల్లు. వై. అ.క్రి.=మత్త: చూ, మదించు 1.

మత్తు. వై. వి.=మత్త-మద: చూ, మత్తి.

మత్తుఁడు. సం. విణ. 1. మదట: చూ, కొండుఁడు; 2: చూ, హృష్టుఁడు; 3: చూ, సోమరి.

మత్తుద్రవ్యములు. పా. (ఓషధులు) పొగాకు, కల్లు, గంజాయి, నల్లమందు మొదలగునవి.

మత్తేభవిక్రీడితము. పా. (మత్తేభము): చూ, వృత్తము. 1. ("స-భ-ర-న-మ-య-వ 14 యతి. 20వఛందస్సు.") [మూర్ఛనలు.

మత్సరకృత్తు. అం: చూ, షడ్జగ్రామ గత

మత్సరము. సం. వి. అ. పుం. 1.=మచ్చరము: చూ, హంస. 7; 2. క్రోధము: చూ, రోషము; విణ. 3. ఈర్ష్యకలది; 4. క్రోధము గలది: చూ, రోషము; అం. 5: చూ, హేయగుణములు; 6. (మాత్సర్యము): చూ, అరివర్గములు.

మత్స్యండి. సం. వి. ఈ. స్త్రీ. రూ-మత్స్యంది. కండచక్కెర: చూ, శర్కర. 1.

మత్స్యంది. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

మత్స్యధాని. సం. వి. ఈ. స్త్రీ. చేఁపలబుట్ట, కువేణి: చూ, వల. 1.

మత్స్యపిత్త. సం. వి. ఆ. స్త్రీ. కటుకరోహిణి*: చూ, శకులాదని.

మత్స్యబంధనము. సం. వి. అ. న: చూ, వల.1.

మత్స్య బంధము. అం: చూ, శబ్దాలంకారములు.

మత్స్యము. సం. వి. అ. పుం. 1. (రూ-మచ్ఛము-మత్సము)=మచ్చెము. (మాంసముహరించునిచ్ఛచేత హర్షించునది.): అండజము, అనిమిషము - అనిమేషము, అప్సుచరము, ఆత్మాశి, కచరము, క్షుద్ర, గోనర్దము, చపలము, జలపిప్పకము, ఝషము, పృథురోమము, పోటగళము, మీనము, విసారము, వైసారిణము, శంబరము, శకలి. (తె).— చేఁప, (బ) తెలుగంటి, నీటికెమ్మెకప్ప, ప్రుట్టువు, మచ్చెము-మచ్చెము, మఱుబిడాలు, మీలు-మీను-మీలు, వాలుగ; తద్విశేషములు.—౧. అండాలువు; ౨. అంబుకీశము, అనసాక్ష్యము, ఉలూపి, జలకూర్మము, శిశుకము, మీనసింహము. (తె).—ఊలచేఁప, ఊలచేమీను, ఉలప-ఉలుచే, ఉలుచేమీను; 3. అంబుగజము, అంబుమర్కటము, అపహారము-అవహారము, అసిదంష్ట్రము, ఆరామము, కుంభి, కుంభీరము, క్షీరశుక్లము, గిలగ్రాహము, గ్రాహము, చపలాంగము, చులుక, జలకంటకము, జలకపి, జలజిహ్వము, జలరూపము, జలసూకరము, జలసూచి, ఝషము, ఝషాశనము, నక్రము, మకరము, మహోలి, మాయాదము, మీనరము, వార్ఘటము, శింశుమారము, శిశుకము, హ్రదగ్రాహము. (తె).—కడలిరాతత్తడి, పిడకమొసలి - పిడుకమొసలి, మరునిడాలు, మొసలి; ౪. కుంభీరము - కుంభీలము, గిలగ్రాహము, గోముఖము, నక్రము. (తె).—కాలుమొసలి; ౫. అకూపారము, అపహారము-అవరాహము, అవహారకము, కూర్మరాట్టు, జలకిరాటము, జలగ్రహము, జలహస్తి, జలాంటకము, జలాండకము, తంతునాగము, తంతువు. (తె).— అగడు — నెగడు-నెవడు — నీటిదయ్యము; ౬. అతిశృంగకము, శృంగి. (తె).—కొమ్ముచేఁప, పాఁపమీను; ౭. (తె).-అరిజే. అరుజే. తద్వి.-కల్లరుజే, ఫుల్లరుజే మొ; ౮. అర్ధశఫరము, తిమింగిలము, పండపాలము; ౯. అవహారము,

గ్రాహము; ౧౦. అసిపుచ్ఛకము, చపలాంగము, జలకపి, జలచరము, జలౌకసము, నీరాటము, శింశుమారము. (తె).— నీరుదిరిమ్మరి; ౧౧. ఆలస్యము, కఫోణి, జలసూకరము. (తె).— నీరుపంది; ౧౨. ఇంచాకము, జలవృశ్చికము. (తె).— చిఱుచేఁప, రెయ్య-రొయ్య; ౧౩. ఇల్లిశము-ఇల్లీశము, ఇల్వలము, గాంగేయము, జలతాలము, జలవాపికము, ప్రోష్ఠి, రాజశఫరము, వారికర్పూరము, శఫరాధిపము, శఫరి. (తె).— ఇల్లస, ఇల్లిసె, ఇల్లెము, ఇల్లెస, జేడిస; ౧౪. ఉచ్చింగటుఁడు, తృణగంధము; ౧౫. ఉద్దండపాలము; ౧౬. ఉద్రము-ఉధ్రము, జలమార్జారము, జలాఖువు—జలాఘువు, జలనకులము, జలబిడాలము, జలప్లవము, నకులప్లవము, నీరాఖువు. (తె).— నీరుపిల్లి; ౧౭. ఉరగము; ౧౮. ఎఱ్ఱమీను (చూ, సర్పము); ౧౯. ఏరంగము; ౨౦. కంకత్రోటము, జలవ్యధము, జలసూచి. (తె).— గద్దముక్కుచేఁప; ౨౧. కంటకాష్ఠీలము, కుజ్జిశము, కుడిశము, కులిశము-కులీశము, కులీరము-ఖలిశము-ఖలేశము- ఖలేశయము, ఖశేటము. (తె).—గుడి, గుడిజెల్ల; ౨౨. కజ్జలి; ౨౩. కరండి, జలేశయము, మూకము, శంబరము; ౨౪. (తె).—కరవాడు—కఱవాడు, పట్టిచేఁప, వరుగుఁజేఁప; ౨౫. కర్ణఫలము; ౨౬. కలకము, గండోలము, గజోత్సాహము, శకిలి-శకులి, శకులము, శకులార్భకము. (తె).—కచ్చేమీను, బేడిస, జేడిసమీను, లంజెబేడిస; ౨౭. కలభము; ౨౮. కవయి, కవిక, క్రకచపృష్ఠి, రాజీవము. (తె).—కొలువాసములు, చొఱ—చొఱ్ఱ—చోఱ, చొఱబుడుత, సొఱ—సొఱ్ఱ, సొఱచేఁప; ౨౯. కశ్యపము-కాశ్యపము; ౩౦. కాకోచి, కాకోచికము, జలవాపికము; ౩౧. కాతరము, కాశలము; ౩౨. కుంచిక, కుంభిలము, కుంభీరము, కుచికము; ౩౩. కుసుంగము; ౩౪. క్షుద్రజలచరములు.— కుబాటము. (తె).—ఎఱచిల్లపురుగు; కత్తెరి; కురుమిండ; కొయ్య; గవ్వము; చెట్టుడుగుల్ల; తలకప్ప; తెలిదెమ్మకరి, నసిమిరి, వాఁచేను, విర్లూత, నీటిసమ్మెరపురుగు; నీటిఁగె; నీరుగుట్టు; నీరుపాప; నీరెస; నీర్చలి; నులిగుల్ల; పాచిపురుగు; బంగరుపురుగు; రుండము; వెల్లపోలిక; ౩౫. కోంకణము; ౩౬. క్రోష్టముఖము, ఖడ్గము, గండకము—గడకము, గడము, గలానిలము, శకులార్భకము. (తె) — గెండ-గెండె; ౩౭. క్షుణనిశ్వాసము. శింశుమారము—శిశుమారము; ౩౮. క్షుద్రాండమత్స్యసంఘాతము, పోతాధానము; ౩౯. గాంగటకము—గాంగటము-గాంగటేయము, గాంగేయము; ౪౦. గరఘ్ని; ౪౧. గండూపది. (తె).—ఆఁడుఎఱ్ఱ (ఆఁడెఱ్ఱ) (చూ, సర్పము.); ౪౨: గర్గరము, గర్గాటము, యోగనాలిక; ౪౩. గర్జకము; ౪౪. గవాచి; ౪౫. గుడము; ౪౬. గుల్మము; ౪౭. గోమీనము; ౪౮. గ్రాహమద్గురిక, మద్గురము, మద్గువు. (తె).—బొమ్మడాయి; ౪౯. ఘర్ఘోటము; ౫౦. చంద్రచంచల; ౫౧. చిత్రఫలకము, చిత్రఫలము, చిత్రఫలి, ఫలకి; ౫౨. చిరిచిమము—చిరీచిమము—చిలిచిమము—చిలీచిమము—చిలీచీమము. (తె).— తేలుమీను; ౫౩. చులుంపి; ౫౪. చులుకి; ౫౫. చిత్రవదాలము, చిత్రవల్లికము, పాఠీనము, సహస్రదంష్ట్రము. (తె).— కొఱ-కొఱ్ఱ, కొఱ్ఱమీను, పాటీనము, బేడిస; ౫౬. చీరము; ౫౭. ఛాగలకము; ౫౮. డాత్యూటము; ౫౯. తిమి; ౬౦. త్రికంటకము; ౬౧. నీరుకోడికి.—(చూ, పుంజె); ౬౨. నీటిగుఱ్ఱమునకు.—(చూ, హయము.); ౬౩. శాలము; ౬౪. సిధ్మల. (తె).—ఉప్పుఁజేఁప; మఱి

కొన్ని చేఁపలరకములు (తెలుఁగుపదములతో వ్యవహరింపఁబడునవి.).—అంచు పక్కెర; అల్లెదము-అల్లెదమ్మ; ఆకుజెల్ల; ఇంగిలాయి; ఇసుకదొందు; ఈసకిట్ట; ఉలుజో; ఉల్లాకుఁజేఁప; ఉల్లిశుచ్చెదము; ఒల్లెంక; కడిసెలి; కదిర; కనుగుఁజేఁప; కల్లుజో; కాగిస; కుంటుముక్కు; కూగముక్కు; కొరడు, కొరద; గెజ్జ; గొల్లదొందు; గుడ్డింగిలాయి, చేంద మామపక్కె; చేందువాచేఁప; చౌజ, చౌజ మీను; చిత్తర; చీరచింపు; చుక్కకార, చుక్కపిల్ల; జెల్ల; జేఁకి; తిమిరమీను, తిరిర, తిజేకి; తూర-తూల; పండుఁజేఁప; తెల్లనార; తొల్లిక; దాసరికొయ్య, దొందు. నాగపెంజెర; నీరుపాపర; పక్కె; పయిజోలుతట్ట; పల్లికతట్ట; పరిగియ—పరిగె, పట్టెమీను; పాలచేఁప, పాలచౌజ, పుత్తడికాను; పులస, పులుమే, పుల్లరుజో, పులిమెకము; పూఁజేఁప, పూమేను, పూలమట్ట; పైజోలుమట్ట; పొట్టపెంజెర; పొనుఁగుఁజేఁప; పొరకచేఁప; పొలస; పోసకొక్కె; బుడ్డపక్కె; బొంకప్ప; బొందపక్కె; బొచ్చె; మంగలిపక్కె; మట్టగిడుసు; మడవచేఁప; మలుఁగు, మాచెనపక్కె; మాతగొరక; మిసి; మిసికల్లు; ముకుదొమ్మ; ముచ్చెంగి; ముట్టెచేఁప; ములువాలుగ; మెత్తడి; మేవ; మొట్టె; మోరపక్కె; రాతిగొరక; రామ, ఒత్తిచేఁప; వంజేరము — వజ్జిరము, వంజో, వందొందు; వడగవ్వ; వాలుగ, వాలుగకెంకి, వాలుగపాము, వాలువు; వింజిలి; వెలిమొట్ట; సొరంగి. (మిగతవానికి "చూ, సొరంగి.") అం. 2. మత్స్యదేశము: చూ, దేశములు; 3: చూ, మత్స్యావతారము; 4: చూ, ఆసనములు.

మత్స్యాక్షి. సం. వి. ఈ. స్త్రీ. 1. పొన్నగంటికూర: చూ, శీతసారిమ్మ; 2: సోమెదకూర.

మత్స్యావతారము. అం: చూ, అవతారములు. (దేవతలకు రాఁగు ఇంద్రుఁడును బ్రహ్మయును శ్రీమహావిష్ణువును ప్రార్థించిరి. శ్రీమహావిష్ణువు చేఁపరూపమును దాల్చి సముద్రమున నడఁగియున్న సోమకాసురుని జంపెను. సోమకుఁడు దొంగిలించిన నాలుగు వేదములనుకూడ విష్ణుదేవుఁడు తీసికొని బ్రహ్మకిచ్చెను. ఇదియె మత్స్యావతారము.)

మథనము. సం. వి. అ. న: ఉన్మంథము, దధిమథనము, దధిమథము, మంథనము. (తె).—చిలుకుట, చిలుకుడు, తరి, తరుమేలు—త్రిచ్చుట, త్రిచ్చెన.

మథించు. సం. స. క్రి: (తె).—గిలకరించు, చిలుకు, తరుచు-తర్చు-త్రిచ్చు, పుడుకు.

మథితము. సం. వి. అ. న. 1. నీళ్ళుకలియని మజ్జిగ: చూ, మజ్జిగ; విణ. 2. త్రిచ్చఁబడినది; 3. ఒరయఁబడినది.

మదంతి. అం: చూ, పుత్రికులు.

మదకలము. సం. వి. అ. పుం. 1: చూ, మదపుటేనుఁగు; విణ. 2. మత్తుచేత వ్యక్తముకాని మాటలుకలది.

మదట. వై. విణ. 1.=మద: చూ, మత్తుఁడు. 1; 2. మత్తురాలు, డిమ్మరి-దిమ్మరి: చూ, స్త్రీ.

మదటతనము. వై. వి.=మత్తత్వ: మత్తత.

మదటయేనుఁగు. ద్వ. వి. గంభీరవేది: చూ, మదపుటేనుఁగు.

మదనకంటకము. సం. వి. అ. పుం: ఉదర్కము. (తె).—ఉప్పొంగుముల్లు. [ములు.

మదనకామేశ్వరలేహ్యము. అం: చూ, లేహ్య

మదనగంధులు. దే. వి. బ: చూ, ధాన్యము.

మదనచేతులు. దే. వి. బ: తనాబి, దంతియ—దంతె, దూలము. (సం).—తండకము (చూ, స్తంభము.)

మదనదర్పణము. పా: చూ, వృత్తము. 1.

("భ, స, జ, ర, జ, గురువులు. 11యతి. 16వ ఛందస్సు.)

మదనము. సం. వి. అ. పుం. 1. ఆమని: చూ, సంబరము. 3; 2. ఉమ్మెత్త *: చూ, హాలాపుష్పము; 3. మంగ*: చూ, శ్వేసనము. 3; 4.=మయినము: చూ, సిక్థకము; 5. ఒకపక్షి: చూ, కంజలము; 6: చూ, మర్లమాతంగి *; అం. 7: చూ, జన్యతాళములు.

మదనవిలసితము. పా: చూ, వృత్తము. 1. ("న, న, గ. యతిలేదు. 17వఛందస్సు")

మదనవృత్తము. పా: చూ, వృత్తము. 1. (ఇది వసంత తిలకవలెనేనడచును. 9యతి.)

మదని. సం. వి. ఈ. స్త్రీ. జవాదిపిల్లి: చూ, సంకువు. [థుఁడు.

మదనుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మ

మదపుటేనుఁగు. ద్వి. వి: చూ, మదటయేనుఁగు.

మదమడఁచే. మి. స. క్రి. (మదము + అడఁచే.) చంపు. జై. 5, ఆ. 58: చూ, సంహరించే.

మదము. సం. వి. అ. పుం. 1.=మత్తు. క్రొవ్వు: చూ, హామిక; 2. ఏనుఁగుక్రొవ్వు: చూ, హామిక; 3. పాఁడు: చూ, రేతస్సు. 1; 4. ఏనుఁగురేతస్సు: చూ, రేతస్సు. 1. (చూ, హస్తి.); 5. కస్తూరి: చూ, మదాహ్వము; 6: చూ, హంకారము; 7: చూ, సంతోషము; అం. 8: చూ, సంచారి భావములు. ("అమ్మధువనంబునఁ గపివరులు మధురమధుపాన వ్యామత్తులైతూలుచుఁ దేలుచు సోలుచు వివిధగతులఁ జెలంగం దొడంగిరి."); 9: చూ, హేయగుణములు; 10: చూ, గజమదములు; 11: చూ, అరివర్గములు.

మదములు. అం. 1. (ఏనుఁగునకు మదము ఎనిమిదిచోట్లఁబుట్టును.) – ౧. చెక్కిళ్లకు.–దానము, ౨. కన్నులకు.–సీధువు, ౩. చెవులకు.–సాగరము, ౪. తొండముచివరకు.–శీకరము, ౫. చేతుమొనలకు.–శిక్యము, ౬. మేహామునకు.–మదము, ౭. హృదయమునకు.–ఘర్మము, ౮. చరణములకు.—మేఘము పుట్టును: చూ, హస్తి; 2. (త్రిమదములు).– ౧. విద్యామదము, ౨ ధనమదము, ౩. కులమదము; 3. (అష్టమదములు).—౧. అన్నమదము, ౨. అర్థమదము, ౩. స్త్రీమదము, ౪. విద్యామదము, ౫. కులమదము, ౬. రూపమదము, ౭. ఉద్యోగమదము, ౮. యౌవనమదము. (లేక) ౧. ధాన్యసంగ్రహ, ౨. ధన, ౩. మాన్యక్షేత్ర, ౪ విద్య, ౫. సత్కులప్రసూత, ౬. సౌందర్య, ౭. ఉత్తమగ్రామనివాస, ౮. యౌవనమదములు. [ము. 1.

మదయిత్నువు. సం. వి. ఉ. పుం: చూ, మేఘ

మదరేఖ. పా: చూ, వృత్తము. 1. ("మగణ సగణ గురువులతోఁగూడినది. 7వఛందస్సు.)

మదల. వా. వి. అలుచే: చూ, సోమరి.

మందలతనము. వా. వి: చూ, విలంబము. 1.

మదస్ఖలితము. అం: చూ, కరణములు.

మదస్థానము. సం. వి. అ. న. కల్లుత్రాగెడియిల్లు: చూ, సదనము. 1. [చూ, హస్తి.

మదహత్తి. వై. వి.=మదహస్తి. మదపుటేనుఁగు:

మందావరము. సం. వి. అ. పుం. ఇంద్రునిఏనుఁగు: చూ, హస్తి. [హస్తి.

మదావళము. సం. వి. అ. పుం. ఏనుఁగు: చూ,

మదాహ్వము. సం.వి.అ.పుం: చూ, మృగమదము.

మది. వై. వి. 1. గుండె: చూ, హృదయము. 2; 2=మతి. బుద్ధి. ఉ, హరి. 5, ఆ. 191: చూ, హృల్లేఖము. 2.

మదించే. సం. అ. క్రి. 1. క్రొవ్వు: చూ, మబ్బుకొను; వై. అ. క్రి. (1) తలఁచే. రా, వి. 3, ఆ. 52: చూ, సంకల్పించే; స. క్రి. (2) మదింపువేయు: చూ, తోఁచే. 4.

మదింపు. వై. వి: అంచేన-అంచేనా, డప్పులు-డోలు. [సాంబ. తిర్య. 7.

మదికోలంకపులుఁగు. ద్వ. వి: చూ, హంస.

మదికోలనుసెక్కనుపిట్ట. ద్వ. వి.—వై.—

మదిమది. వై. వి. నెమ్మది. ఉ, హరి 5, ఆ. 43: చూ, శాంతము. 1.

మదిర. సం. వి. ఆ. స్త్రీ. 1. కల్లు: చూ, సుర. 2; 2. కుబేరుని కూఁతురు, కటమాలిని: చూ, సూన. 1; అం. 3: చూ, సంచారిభావమునఁ బుట్టినదృష్టులు.

మదిరాక్షి. సం. వి. ఈ. స్త్రీ. 1. మదముకప్పిన కన్నులుగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

మదిరాగృహము. సం. వి. అ. న: చూ, మదస్థానము.

మదీయము. సం. విణ. (తె) —వాది

మదుగు. దే. వి. మదుము-మదుపు. భాగ. 10, స్కం. పూ. 758: చూ, పిదపిద. 2.

మదుపు. దే. వి. 1. ఆకుపచ్చ: చూ, వర్ణము. 6; వా. 2. మదుపుపెట్టినసొమ్ములోనగునది.

మదుము. దే వి: చూ, రూ—మదుగు.

మదురు. దే. వి. 1: చూ, మగులు; అ. క్రి. 2: చూ, మూఁగు. 3.

మదురుకమ్మ. వా. వి. గతికమ్మ-గతిగమ్మ: చూ, వృంతము. 1.(మట్ట.)

మదురుగోడ. ద్వ. వి: చూ, మగులుగోడ.

మదురువు. వై. వి. 1. మత్తు: చూ, హేమిక; 2.=మధు. కల్లు: చూ, సుర. 2.

మదువు. దే. వి: చూ, రూ—మదుగు.

మదోత్కటము. సం. వి. అ. పుం. 1: చూ, మదపుటేనుఁగు; 2. కపోతము: చూ, సురటీ.

మద్గురము. సం. వి. అ. పుం. బొమ్మడాయి: చూ, మత్స్యము. 1.

మద్గువు. సం. వి. ఉ. పుం. 1. నీరుకాకి: చూ, వాయసము. 1; 2: చూ, మద్గురము.

మద్దత్తు. వా. వి: చూ, సహాయము.

మద్దల. వై. వి.=మర్దల. మృదంగము. రూ—మద్దెల: చూ, పీకె.

మద్ది. దే. వి: చూ, పాలము. *. (దీనిభేదములు.—ఇనుమద్ది, ఏఱుమద్ది.) (దీనిని డిజిటాలిస్ అనుఇంగ్లీషుమందునకు బదులుగా నుపయోగింతురు. గుండెనొప్పికిమందు.)

మద్దికాయలు. దే. వి. బ. చెవితమ్మెఆనునగ: చూ, భూషణము. 2.

మద్దెల. వై. వి.=మర్దళ: చూ, రూ-మద్దల.

మద్దెలరూపురిక్క. వై. వి.=మర్దళరూపర్క్ష. ధనిష్ఠ: చూ, రిక్క.

మద్దెలసంచే. అం: చూ, దండలు.

మద్దెలసంచేవండ. అం.—వై.—

మద్దెళన. అం.—వై.—

మద్యము. సం. వి. అ. న. కల్లు: చూ, సుర. 2.

మద్రంకరుఁడు. సం. విణ: చూ, శుభంకరుఁడు.

మద్రకము. పా: చూ, వృత్తము. 1. ("భ, ర, న, ర, స, స, న గురువులు. 11 యతి. 22వ ఛందస్సు.")

మద్రము. అం: చూ, దేశములు.

మధుక. సం. వి. ఆ. స్త్రీ. తిప్పతీఁగ*: చూ, సోమపల్లి.

మధుకంఠము. సం. వి. అ. పుం. కోయిల: చూ, పాఁకుడుపులుఁగు.

మధుకము. సం. వి. అ. న. 1: చూ, యష్టిమధుకము*; 2. రూ—మధూకము. ఇప్ప *: చూ, వానప్రస్థము. 2; 3. నెమలి: చూ, శిఖి. 2.

మధుకరము. సం. వి. అ. న. 1. భిక్షాన్నము: చూ, సాదము. (1); పుం. 2. తుమ్మెద: చూ, షట్పదము; 3. జీవకము, సర్జకము*: చూ, రాజార్హము.

మధుకరి. అం: చూ, సుషిరవాద్యములు.

మధుకుఁడు. సం. వి. అ. పుం: చూ, మగధుఁడు.

మధుకేశటము. సం. వి. అ. పుం. తుమ్మెద: చూ, షట్పదము. [వారము.

మధుక్రమము. సం. వి. అ. పుం: చూ, మధు

మధుతృణము. సం. వి. అ. న. చెఱకు*: చూ, ససాలము. 3. [ఘుఁడు.

మధుదీపుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మ

మధుద్రుమము. సం. వి. అ. పుం: చూ, మధుకేశటము. [మధుకము. 2.

మధుద్రుమము. సం. వి. అ. పుం. ఇప్ప*: చూ,

మధుపటలము. సం. వి. అ. న. కరండము, క్షౌద్రపటలము. (తె).—తుట్టియ—తుట్టె, తెట్టియ—తెట్టె, తేనెతుట్ట, తేనెతెర, పెర-పెఱ. తద్వి.—మధుపర్కము. ("చూ, సారఘుము").

మధుపము. సం. వి. అ. పుం. 1. తుమ్మెద, తేనెతిండి: చూ, షట్పదము; విశే. 2. మద్యపానము చేయునది.

మధుపర్కము. సం. వి. అ. న. 1. పెరుఁగుతో కలిసిన తేనె: చూ, సారఘుము; 2. పెండ్లిలో వధూవరులకిచ్చెడు నూతన వస్త్రము: చూ, వస్త్రము.

మధుపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రూ—మధుపర్ణిక; 2: చూ, మధుక*; 3. నీలి*: చూ, రంజని. [చూ, సర్వతోభద్ర.

మధుపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ. రూ—మధుపర్ణి.*:

మధుపుష్పము. సం. వి. అ. పుం: చూ, మధుద్రుమము*.

మధుపుష్పవర్ణి. అం: చూ, అనువర్ణములు.

మధుప్రియుఁడు. సం. వి. అ. పుం: చూ, బలరాముఁడు. [చూ, మక్షిక.

మధుమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. తేనెటీఁగ:

మధుమక్షికాన్యాయము. పా. ఈఁగలు చేర్చిన తేనె మనుష్యుల యధీనమగునను రీతి.

మధుమతి. పా: చూ, వృత్తము. 1. ("నగణ భగణ గురువులు. 7 వ ఛందస్సు.")

మధుమేహము, సం. వి. అ. పుం. మూత్రరోగము: చూ, మూత్రకృచ్ఛ్రము. [ము. 1.

మధుయష్టిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మధుక

మధుర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకపట్టణము, కాశీ. 3, ఆ. 47: చూ, దేశములు; 2: చూ, సదాప.*; 3. అడవిసదాప*: చూ, సదాప; పా. 4: చూ, వృత్తము. 1. (ప్రభాత వృత్తచ్ఛాయను మొదటిచరణమును, అపరాజిత వృత్తచ్ఛాయను రెండవచరణమును, మాలినీవృత్తచ్ఛాయను మూఁడవచరణమును, నాలవచరణముకలికల్పితమును); అం. 5: చూ, క్షేత్రములు; 6: చూ, పుణ్యనగరములు.

మధురకవియాళ్వారు. అం: చూ, ఆళ్వారులు.

మధురగతి. పా: చూ, వృత్తము. 1. (నవవిధ రగడలలో నొకటి. పదునాలుమాత్రలు. 9 వ మాత్రయతి.) (చూ, రగడ)

మధురమీనాక్షి. అం: చూ, అక్షులు.

మధురము. సం. వి. అ. న. 1: చూ, విషము; 2. తుమ్మెద: చూ, షట్పదము; పుం. 3. తియ్యన: చూ, మాధుర్యము. 1; విశే. 4. తియ్యనిది: (తె).— తియ్య—తీయ, తీఁపి—తీఁపు. తద్వి.—మిక్కిలితియ్యనిది.—అతిమధురము; 5. ఇంపైనది: చూ, హృద్యము.

మధురస, సం. వి. ఆ. స్త్రీ. 1. చోఁగ*: చూ, స్రవ; 2. ద్రాక్ష*: చూ, స్వాదుఫల; 3. పిన్నపాల*: చూ, సుమంగళ.

మధురాక్కర. పా: చూ, వృత్తము. 1. ("ఒక సూర్యగణమును, మూఁడింద్రగణంబులును, ఒక చంద్రగణమును గలది. నాలవగణాద్యక్షరంబుయతి.") [దానింబ.*

మధురామ్లఫలము. సం. వి. అ. పుం: చూ,

మధురిక. సం. వి, ఆ. స్త్రీ. 1. అడవిసదాప*: చూ, సదాప; 2: చూ, సదాప*; అం. 3: చూ, కకుజవిభాషలు.

మధురిపుఁడు. సం. వి. ఉ. పుం: చూ, విష్ణువు.1.

మధురిమ. సం. వి. న్. పుం. తియ్యన: చూ, మాధుర్యము. 1. [(రూ-మధురిమ.)

మధురిమము. సం. వి. అ. పుం.—పై.—

మధులిహము. సం. వి. హ్. పుం: చూ, మధుపము. 1. [క్రిమము, మధుక్రిమము

మధువారము. సం. వి. అ. పుం. మద్యపాన

మధువాసిని. సం. వి. ఇ. స్త్రీ. ఏలుజోజి *. చూ, సుభిక్ష.

మధువు. సం. వి. ఉ. స్త్రీ. 1. పాఁకూర *: చూ, సుమంగళి; న. 2. నీరు. చూ, సలిలము; 3. పాలు: చూ, స్తన్యము; పుం, న. 4.=మదువు. కల్లు: చూ, సుర. 2. తద్వి-ఇప్పకల్లునకు —మధ్వాసవము, మాధవకము-మాధ్వకము, మార్ద్వీకము; 5. తేనె (ఇది త్రివిధము.— మాక్షికము, భ్రామరము, సారఘము, పౌత్తికమనికొందఱు) మిగత విశేషములకు:—చూ, సారఘము; 6. పూఁదేనె: చూ, సారఘము; పుం. 7. చైత్రము, చైత్రికము: చూ, మాసము. 1; 8. వసంతఋతువు: చూ, మాసద్వయము; 9. ఇప్ప.*: చూ, మధుకము. 2; 10. గోఁటి *: చూ, సహ. 2; 11. పుష్పాడి: చూ, సుమనోరజము. (ఈయర్థమునకు మధుకము—మాధుకము-మధూళి-మాధూళి— మధూళిక-మాధూళిక రూపాంతరములనికొందఱు ఇది చింత్యము.); అం. 12: చూ, మాసములు.

మధువులు. అం. మాక్షికము, భ్రామరము, సారఘము. (3) [లిహము.

మధువ్రతము. సం. వి. అ. పుం: చూ, మధు

మధుశిగ్రువు. సం. వి. ఉ. పుం. తేనెవర్ణము గల పూవులుండెడు ఎఱ్ఱపువ్వుల మునగ *: చూ, శిగ్రువు. 1. [చూ, శ్వేతపాకి.

మధుశర్కర. సం. వి. ఆ. స్త్రీ. తెల్లగురిజె*:

మధుశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. రూ-మధుశ్రేణి. 1. పోఁగొ*: చూ, స్రవ. 2; 2. పిన్నయి ప్ప*: చూ, వానప్రస్థము. 2.

మధుస్రీల. సం. వి. ఆ. స్త్రీ. ఇప్ప*: చూ, వానప్రస్థము. 2.

మధుస్రవము. సం. వి. అ. పుం.—పై.—

మధుసారథి. సం. వి. ఇ. పుం: చూ, మన్మథుఁడు. [మా; వ్రతము.

మధుసూదనము. సం. వి. అ. పుం: చూ,

మధుసూదనాయనమః. అం. (మధుసూదనః= మధుంసూదయతి=నాశయతి అసురస్వభావ సంహారకత్వాత్.): చూ, ఓమ్.

మధుసూదనుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

మధుస్రవ. సం. వి. ఆ. స్త్రీ: చూ, మధువు.1.*

మధూకము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-మధుకము. 2. *, 2. నీరిప్ప*: చూ, మధూలకము.

మధూచ్ఛిష్టము. సం. వి. అ. న: చూ, మయినము.

మధూలకము. సం. వి. అ. పుం: మధూకము. (తె) -నీరిప్ప*(కొండయిప్పఅనికొందఱు): చూ, సుమంగళి.

మధూలిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పుష్పాడి: చూ, సుమనోరజము; 2. పోఁగ*: చూ, స్రవ. 2.

మధూళి. సం. వి. ఇ. స్త్రీ. 1. కల్లు: చూ, సుర. 2; 2. పూఁదేనె: చూ, మధువు. 6.

మధూళిక. సం. వి. ఆ. స్త్రీ. పిన్నయిప్ప *: చూ, వానప్రస్థము. 2.

మధ్య. అం. 1: చూ, ఛందస్సులు; 2. స్వీయాంతర్భేద విశిష్టనాయికావిశేషము. (ఉదయించిన యౌవనముగలది. పదుమూఁడేండ్లు మొదలు పదునెనిమిదేండ్లపర్యంతము వయసుగలది.) (ఇది పతి యన్య సతీసక్తుఁడైనను గోపింపక తనపాతివ్రత్యభావము తప్పక

యుండును): చూ, స్వీయ. (చూ, మధ్యాప్రగల్భలు.)

మధ్యజప. అం: చూ, ధారలు.

మధ్యదేశము. అం. కురుక్షేత్ర ప్రయాగ హిమాద్రి వింధ్యములకు నడిమిదేశము: చూ, సీమ. (1) (దేశములు).

మధ్యమ. సం. వి. ఆ. స్త్రీ. 1. దుద్దు: చూ, మిద్దె. 2; 2. వాగ్భేదము: చూ, శబ్దము. 2; 3: చూ, నడిమివేలు; 4. క్రొత్తగసమర్తాడినది (ఆఁడుది) దుష్టరజ: చూ, రజస్వల.

మధ్యమకాలము. అం. మూఁడవరాగము: చూ, స్వరము. 2. (చూ, గానశాస్త్రపండితుఁడు, చూ, సప్తస్వరములు.)

మధ్యమక్షేత్రములు. అం. కపోలములు, అధరము, పృష్ఠము, కటి, ఊరులు. (5)

మధ్యమగ్రామగతమూర్ఛనలు. అం. సౌవీరి, హారిణాశ్వము, కలోపనతము, శుద్ధమధ్యము, మార్గి, పౌరవి, హృష్యకము. (7).

మధ్యమగ్రామము. అం. 1: చూ, గ్రామములు; 2: చూ, కవుజభాషలు; 3: చూ, టక్కజభాషలు.

మధ్యమపాత్రలు. అం: పురోహిత బ్రాహ్మణాదులు: చూ, నూచ్యము.

మధ్యమము. సం. వి. అ. పుం, న. 1. నడుము, కవును: చూ, పిఁగు. 1; పుం. 2: చూ, మధ్యదేశము; 3: చూ, మధ్యమ. 3; విణ. 4. నడిమిది; అం. 5: చూ, మధ్యమకాలము; 6. (మ): చూ, మ. 11; 7: చూ, హస్తక్షేత్రములు; 8: చూ, ఉత్తమక్షేత్రములు; 9. నడుము: చూ, లక్షణాంగములు (పురుషునకు.—సింహసమమైనఁ బ్రశస్తము); 10. నడుము: చూ, స్త్రీలక్షణాంగములు. (పిడికిటిలో నిమిడి సూక్ష్మమైయున్న నుత్తమము. సింహమధ్యమైన రాజపత్నియగు. మచ్చెయున్న సంతతిఁ జేచ్చును. ఎడమనుడియై యల్పమై లోతుగనున్న దుఃఖవతియగు); 11: చూ, శుద్ధజాతులు. (అంశములు); 12: చూ, కవుజభాషలు.

మధ్యమనుమత్స్యమోహము. అం: చూ, మోహచతుష్టయము.

మధ్యమస్థాయి. అం: చూ, ఉచ్చతమము. (కంఠమునందుండెడు రెండవశ్రుతిసప్తకము).

మధ్యమాది. అం: చూ, రాగాంగములు.

మధ్యము. సం. వి. అ. న. 1. అవకాశము: చూ, సందు. 6; పుం, న. 2: చూ, మధ్యమము. 1; 3: చూ, మండలము. 1; పుం. 4. మానమున అరత్ని పరిమాణము హీనమైన యేనుఁగు: చూ, హస్తి; విణ. 5. నడితరముది; 6. నడిమిది: చూ, మండలము. 1; అం; 7: చూ, లయలు; 8: చూ, పురుషములు; 9: చూ, గురుమతమున వ్యూహాంగములు. (తకారాది అనుబంధమున చూడుము); 10: చూ, శుక్రమతమున వ్యూహాంగములు; 11: చూ, స్థాయి. (చూ, మధ్యమస్థాయి); 12: చూ, లయప్రాణములు; (చూ, స్వరము. 2) (విలంబిత, ద్రుత, మధ్యంబు నెడి లయ విశేషములు వరుసగా తత్వ, ఓఘ, ఘనములనఁబడును. (విలంబిత ద్రుతములయొక్క కూడికచేత రెంటినడుమనుండునది మధ్యము.)

మధ్యముఁడు. అం: చూ, ద్వాదశరాజమండలము.

మధ్యమోదీచ్యవ. అం. (జాతులు): చూ, అంశములు.

మధ్యరాత్రము. సం. వి. అ. న: చూ, నడికిరేయి.

మధ్యలోకము. అం. భూలోకము: చూ, లోకము. 1.

మధ్యవిత్తు. అం: చూ, హిందోళజభాషలు.

మధ్యావృత్తము. అం: చూ, ఊర్ధ్వవృత్తము.

మధ్యస్థుఁడు. సం. విశే. ఇరుపక్షములకు న్యాయము చెప్పువాఁడు: తగవరి. (జడ్జి)

మధ్యా. అం: చూ, ధారలు.

మధ్యాక్కర. పా: చూ, వృత్తము. 1. (రెండు ఇంద్రగణములు, ఒకసూర్యగణము, తిరిగి రెండు ఇంద్రగణములు, ఒకసూర్యగణము. నాలవగణాద్యక్షరముయతి.)

మధ్యాప్రగల్భలు. అం. మధ్యాప్రగల్భలు ధీర, అధీర, ధీరాధీరలను మూఁడుతెఱఁగులైరి. (ధీర.—ఇతరస్త్రీనిఁ బొందివచ్చిన పతినిఁ జూచి దండించునది. అధీర.—అన్యాసక్తుఁడైనను పతినేమియనక పరాఙ్ముఖియగునది. ధీరాధీర.—పతిని అన్నివిధములచేత దండించునది. ధీర-అధీర-ధీరాధీరలు జ్యేష్ఠకనిష్ఠభేదంబుచే నిరుదెఱంగులైరి. (చూ, స్వీయ, ముగ్ధ, మధ్య, ప్రగల్భ, పరకీయ, సామాన్య.)

మధ్యాహ్నము. సం. వి. అ. పుం. 1. (తె).—పట్టపగలు, మిడసరలగ్గము. (మి).—మట్టమధ్యాహ్నము: చూ, వాసరము; తద్వి.—మిడసరలగ్గము; అం. 2: చూ, కాలములు. 1; 3: చూ, కాలపంచకము.

మధ్వాసవము. సం. వి. అ. పుం. 1. ఇప్పపువ్వుకల్లు: చూ, మధువు. 5; అం. 2: చూ, ఆసవములు. [కము.

మన. దే. స. మనము అనుదానికి ప్రాతిపది

మనఃప్రభవుఁడు. సం. వి. అ. పుం. తలఁపుచూలి: చూ, మన్మథుఁడు.

మనన. వా. వి. ఆయుస్సు: చూ, వయస్సు. 1.

మననము. సం. వి. అ. న. 1. చింతన, గమనము: చూ, సంత. 4; అం. 2: చూ, యోగాంగములు.

మనమఁడు. దే. వి. 1. కొడుకుకొడుకు: రూ-మనుమఁడు-మన్మఁడు, పట్టిపట్టి. (సం).—నప్తః చూ, సూనుఁడు 1; 2. కూఁతుకొడుకు: రూ-మనుమఁడు-మన్మఁడు, పట్టిపట్టి. (సం).—దౌహిత్రుఁడు, నప్తః చూ, సూనుఁడు. 1.

మనమరాలు. దే. వి. 1. కొడుకుకూఁతురు: రూ-మనుమరాలు, పట్టిపట్టి. (సం).—నప్త్రి, నప్త్రి: చూ, సూన. 1; 2: కూఁతుకూతురు: రూ-మనుమరాలు, పట్టిపట్టి. (సం).—దౌహిత్రి, నప్త, నప్త్రి: చూ, సూన. 1.

మనము. సం. వి. స్. న. రూ-మనస్సు-1. గుండె: చూ, హృదయము. 2; 2. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; బ. దే. వి. (1) నీవును నేనును; వా. (2). వితంతువునకిచ్చెడు భరణము: చూ, మనవృత్తి.

మనవృత్తి వా. సం. వి. ఇ. స్త్రీ: మనోవృత్తి, మనువృత్తి, మనోవర్తి (తె).—మనము.

మనవి. దే. వి: చూ, విన్నపము. రాఘు 1, ఆ. 34.

మనశ్శిల. సం. వి. ఆ. స్త్రీ.=మణిసిల: చూ, రాయి.

మనశ్శుద్ధి. అం: చూ, శుద్ధులు.

మనసరి. మి. విశే. (మనసు + అరి) 1. శూరుఁడు: చూ, పాంపీరుఁడు. 2; 2. బుద్ధిమంతుఁడు: చూ, సహృదయుఁడు. [భవుఁడు.

మనసిజుఁడు. సం. వి. అ. పుం: చూ, మనఃప్ర

మనసు. సం. వి. స్. న. (రూ-మనస్సు-మనము) 1: చూ, మనము. 1; 2: చూ, మనము. 2. విశే. 3. ఇష్టము: చూ, వల్లభము. 2; అం. 4: చూ, మానసికపూజాకుసుమములు; 5: చూ, ఇంద్రియములు; 6: చూ, ద్రవ్యములు; 7: చూ, అంతఃకరణములు; 8. చూ, కరణములు; వై. వి. (1): చూ, మనసు. 1.

మనసుంచు. మి. అ. క్రి: చూ, మనస్కరించు.

మనసురగులుట. అం: చూ, మన్మథావస్థలు.

మనసువిఱుగుట. జా. ఇష్టముపోవుట. "అంత నామాట మనసు విఱిగె." (నీతిచంద్రిక—విగ్రహము).

మనస్కరించు. సం. అ. క్రి: చిత్తగించు, మనసుంచు.

మనస్కారము. సం. వి. అ. పుం. మనఃప్రియత్నము, మనఃపూర్తి (అనికొందఱు): చిత్తాభోగము.

మనస్వి. సం. విశే. (న్. ఈ. న్.) మంచిమనస్సుగలవాఁడు: చూ, సహృదయుఁడు.

మనస్సంగమము. అం. (మనస్సంగము) 1: చూ, ద్వాదశావస్థలు; 2: చూ, దశావస్థలు.

మనస్సంగము. అం.—పై.— [1—2.

మనస్సు. సం. వి. స్. న: చూ, రూ-మనసు.

మనాయించు. వా. స. క్రి: చూ, విను. 2.

మని. పై. వి.=మణి: చూ, మడికట్టు. [108.

మనికట్టు. ద్వ. వి.—పై.—ఉ, హరి. 6, ఆ.

మనికి. దే. వి. రూ—మన్కి, 1: చూ, స్థానము. 1. వసు. 2, ఆ. 4; 2. జీవనము. మార్క. 7, ఆ. 169: చూ, వర్తనము 2; 3. వాసస్థానము: చూ, వీడుపట్టు; 4. జీవించుట: చూ, మనికి. 2; 5. వసించుట: చూ, మనికి. 3; 6. వాసగృహము: చూ, సదనము. 1.

మనికితపడు. ద్వ. అ. క్రి: చూ, శోకించు. విక్రి. 6, ఆ. 142.

మనికితపాటు. ద్వ.వి. మనోవ్యథ: చూ, శోకము.

మనికిపట్టు. దే. వి. 1. వాసగృహము: చూ, సదనము. 1; 2. చోటు: చూ, స్థానము. 1.

మనికికాఁడు. దే. వి. గృహస్థుఁడు: చూ, యజమానుఁడు (ఇంటికాఁపు.) [వ్యక్తము. 2.

మనితము. సం. విశే. తెలియఁబడినది: చూ,

మనియకాఁడు. దే. వి. పాడుపత్తెకాఁడు: చూ, స్వామి 3. [లోపంపెడు పైకము.

మనియార్డరు. వా. వి. విలాసదారునకు తపాలు

మనిసి. పై. వి.=మనుజ. (రూ—మానిసి-మాసి.) :చూ, మనుష్యుఁడు. [ఖము. 2.

మనీష. సం. వి. ఆ. స్త్రీ. బుద్ధి: చూ, ప్రజ్ఞ

మనీషి. సం. వి. న్. పుం. 1: చూ, విద్వాంసుఁడు; విశే. 2: చూ, బుద్ధిమంతుఁడు.

మను. పై.వి. రూ-మన్ను.= మృత్స్న. 1. నేల. స్వా. 2, ఆ. 11: చూ, భూమి. 1; 2.మట్టి: చూ, భూమి. 1; దే. 3: చూ, ముక్కొమ్ము మెకము; 4. ఋశ్యవాచకమైన మన్ను శబ్దమునకు వృత్తియందు ద్విత్వములోపించిన రూపము "మనుఁబోతు." మొ; అ. క్రి. 5. జీవించు. మార్క. 7, ఆ. 169: చూ, బ్రదుకు. 3; 6. మెలఁగు: చూ, వర్తించు.

మనుఁగు. దే. అ. క్రి. చెచ్చు: చూ, మరణించు.

మనుకువ. దే. వి. 1. వాసస్థానము. య. 1, ఆ. 51: చూ, సదనము. 1; 2. ఇక్క: చూ, స్థానము. 1; 3. చెలిమి: చూ, స్నేహము.1.

మనుగడ. దే. వి. 1. జీవనము: చూ, మనికి. 2; 2. జీవనోపాయము: చూ, స్థితి. 5.

మనుగుడుపు. దే. వి. (మనువు + కుడుపు) అల్లియము: చూ, విందు. 2.

మనుచు. దే. స. క్రి. 1: చూ, పోషించు; ప్రే. 2. మనఁజేయు: చూ, మంచు. 2.

మనుజసత్వ. అం: చూ, ద్వాదశసత్వాలు.

మనుజాసనుఁడు. సం. వి. అ. పుం: చూ, మానిసిదిండి. [మనుష్యుఁడు.

మనుజుఁడు. సం. వి. అ. పుం.=మనిసి: చూ,

మనుజేంద్రుఁడు. సం. వి. అ. పుం: చూ, మానిసిఱేఁడు.

మనుదిండి. ద్వ. వి: చూ, మాలుధానము.

మనుపరి. దే. విశే. (మనుపు + అరి): చూ, రక్షకుఁడు.

మనుపాల. దే. వి: చూ, పాలకూర*.

మనుపీనుఁగు. దే. వి. జీవచ్ఛవము: చూ, శవము.

మనుపు. దే. వి. 1: చూ, రక్షణము; ప్రే. 2: చూ, రూ-మనుచు. 2.

మనుపెంటి. ద్వ. వి. ఆఁడుఋశ్యమృగము: చూ, ముక్కొమ్ము మెకము. [మ్ము మెకము.

మనుబిల్ల. ద్వ. వి. బిళ్ళదున్న: చూ, ముక్కొ

మనుఁబోతు. ద్వ: చూ, మనుబిళ్ల.
మనుమఁడు. దే. వి: చూ, రూ_మనమఁడు. అని. 5, ఆ. 45.
మనుమరాలు. దే. వి. (మనుమ + ఆలు): చూ, [రూ—మనమరాలు.
మనురాట్టు. సం. వి. జ్. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.
మనువృత్తి. వా.సం.వి. ఇ. స్త్రీ: చూ, మనవృత్తి.
మనువు. సం. వి. ఉ. పుం. 1: చూ. మంత్రము. 1; 2. చూ, విష్ణువు. 1; బ. 3. కాలాగ్నిజుఁడు: (చూ, మనువులు=వైవస్వతాది); దే. వి. (1): చూ, మగఁడు. 2, (2). జీవనము. మార్క. 5, ఆ. 199: చూ, వర్తనము. 2, (3). మగనివరించుట;(4). నడవడి. భాగ. 2, స్కం. 74: చూ, వర్తనము. 1; అ. క్రి. (5). రూ-మనుఁగు: చూ, మరణించు; స. క్రి. (6): చూ, పోషించు. సాంబ. స్తా. 123.
మనువులు. అం: స్వాయంభువుఁడు, స్వారోచిషుఁడు, ఉత్తముఁడు, తామసుఁడు, రైవతుఁడు, చాక్షుషుఁడు, వైవస్వతుఁడు, సూర్యసావర్ణి (సూర్యసావర్ణిక), దక్షసావర్ణి (దక్షసావర్ణిక), బ్రహ్మసావర్ణి (బ్రహ్మసావర్ణిక), ధర్మసావర్ణి (ధర్మసావర్ణిక), రుద్రసావర్ణి (రుద్రసావర్ణిక), రౌచ్యుఁడు, భౌచ్యుఁడు. (14). [రాట్టు.
మనుష్యధర్ముఁడు. సం. వి. న్. పుం: చూ, మను
మనుష్యనాయకుఁడు. అం: చూ, నాయకత్రయము.
మనుష్యయజ్ఞము. సం. వి. అ.పుం. అతిథిపూజ: చూ, మహాయజ్ఞములు (యజ్ఞములు)
మనుష్యవర్ణములు. అం. బ్రాహ్మణ (బ్రహ్మ), క్షత్రియ, వైశ్య, శూద్రులు. (4)
మనుష్యసర్గము. అం: చూ, సృష్టిసర్గములు.
మనుష్యుఁడు. సం. వి. అ. పుం.=మనిసి: ఊ, ఏధతుఁడు, కర్మార్హుఁడు, కర్మి, కుండీరుఁడు, జనపముఁడు, జానపముఁడు, జాపాలుఁడు, ధవుఁడు, నరుఁడు, నాయుఁడు, పంచజనుఁడు, ప్రమాంసుఁడు, పురుషుఁడు, ప్రారుషుఁడు, భూమిస్పృశుఁడు, మంతువు, మనుజుఁడు, మర్త్యుఁడు, మానవుఁడు, మానుషుఁడు, మానుష్యుఁడు, విశుఁడు. (తె).—మగఁడు, మగవాఁడు, మనిషి-మానిసి-మాసి, మిండగాఁడు, మిండకాఁడు, మిండఁడు. తద్వి.—ం (తె).—అడవిమానిసి; ౨: (సం.)—అతికాయుఁడు; ౩: (తె).—పులిమానిసి; ర. పుట్టినవానికి.—(చూ, సంభూతుఁడు.) (మిగిలినవానికి "చూ, సంభూతుఁడు.)
మనెదారి. దే. వి. ప్రభువు, ఏకిమీఁడు: చూ, స్వామి. ౧.
మనోగుప్త. సం. వి. ఆ. స్త్రీ: చూ, మనశ్శిల.
మనోజన్మ. సం. వి. న్. పుం: చూ, మనోజుఁడు.
మనోజవసుఁడు. సం. విణ. రూ-మనోజవుఁడు, తండ్రిని బోలినవాఁడు (కొడుకు): చూ, సూనుఁడు. 1.
మనోజవుఁడు. సం. విణ.—పై.—
మనోజుఁడు. సం. వి. అ. పుం. తలఁపుచూలి: చూ, మన్మథుఁడు.
మనోజ్ఞ. పా: చూ, వృత్తము. 1. ("న_జ_జ—భ_రగణములు. 10 యతి. 15వ ఛందస్సు")
మనోజ్ఞత. సం. వి. అ.న: మంజిమ-మంజిమము.
మనోజ్ఞమగు. మి. అ. క్రి: మనోరమమగు. (తె).—ఇంచు.
మనోజ్ఞము. సం. విణ: చూ, హృద్యము.
మనోజ్ఞుఁడు. సం. విణ: చూ, సౌందర్యవంతుఁడు.
మనోదండము. అం: చూ, త్రిదండము. 1—2.
మనోభవుఁడు. సం. వి. అ. పుం: చూ, మనోజుఁడు.
మనోమయకోశము. అం: చూ, కోశములు.
మనోరథము. సం. వి. అ. పుం. కోరిక: చూ, వాంఛ.

మనోరమ. సం. వి. ఆ. స్త్రీ. 1. బౌద్ధదేవి: చూ, భార్య; పా. 2: చూ, వృత్తము. 1. ("న-ర-జ-గురువులు. 7 యతి. 10వ ఛందస్సు.")

మనోరమమగు. మి. అ. క్రి: చూ, ఇంచు. 3.

మనోరమము. సం. విణ: చూ, హృద్యము.

మనోవర్తి. వా. సం. వి. ఇ. స్త్రీ: చూ, మనవృత్తి.

మనోవృత్తి. వా. సం. వి. ఇ. స్త్రీ —పై.—

మనోహతుఁడు. సం. విణ. మనసుచెడినవాఁడు: చూ, హతుఁడు. 3.

మనోహరము. సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2: చూ, భక్ష్యము; విణ. 3: చూ, హృద్యము.

మనోహరవృత్తము. పా: చూ, వృత్తము. 1. ("ఇదికలితాంత వృత్తచ్ఛాయను బేసిపాదములున్ను తోటకవృత్తచ్ఛాయను సరిపాదములున్నూ నడచును.")

మనోహరుఁడు. సం. విణ: చూ, మనోజ్ఞుఁడు.

మనోహ్వా. సం. వి. ఆ. స్త్రీ: చూ, మణిసిల.

మన్కి. దే. వి: చూ, రూ—మనికి.

మన్దిండి. ద్వ. వి: చూ, రూ-మనుదిండి.

మన్న. దే. వి. 1: చూ, సంరోధము. 1; వై. వి. 2.=మన్యా. పడతలయందుండు నరము: మన్ని. (సం).—మన్యా: చూ, సిర. 1.

మన్నఁడు. దే. వి: చూ, మనెదారి.

మన్నన. వై. వి.=మానన. 1. బహుమానము, గౌరవము (అనికొందఱు): చూ, సన్మానము; వా. 2. అపరాధక్షమము: చూ, మన్నింపు. 2.

మన్నా. వా. వి. ఆటకాయింపు. "దేవిడీ మన్నా.": చూ, సంరోధము. 1.

మన్ని. వై. వి. 1.=మన్యా: చూ, మన్న. 2; దే. వి. 2: చూ, మనికి. 2.

మన్నించు. వై. స. క్రి. 1: చూ, సమ్మానించు; 2. ఆదరించు: చూ, సంభాళించు; వా. 3. అపరాధమును క్షమించు: చూ, సహించు.

మన్నింపు. వై. వి. 1. మన్నించుట: చూ, మన్నన. 1; 2: చూ, మన్నన. 2.

మన్నిక. వై. వి.=మానన: చూ, మన్నన. 1.

మన్నిగొను. దే. స. క్రి. వేంపు. ఉ, హరి. 5, ఆ. 288. చూ, సంహరించు.

మన్నియ. వై. వి.=మాననీయ: చూ, మనెదారి. అచ్చ. అర, కాం. 73. [మన్నెఁడు)

మన్నియఁడు. వై. వి.=—పై.—(రూ-

మన్నియము. వై.వి.=మాన్య. (రూ-మన్నెము-మండెము-మన్యము) 1: చూ, మాన్యము. 1; వా. 2. కొండలనడుమనున్న భూమి, రోగభూయిష్టమగునేల (అనికొందఱు). "గడుమన్నియములోకాఁపురంబు.": రూ-మన్నెము. (సం).—మన్యము.

మన్నీఁడు. వై. వి.=మాననీయ. (ద్వ. అనికొందఱు): చూ, రూ-మన్నియ. అచ్చ. కిష్కిం, కాం. 56.

మన్ను. వై. వి.1.=మృత్స్న. నేల: చూ, రూ-మను. 1; 2.=మృత్. మట్టి: చూ, రూ-మను. 2; దే. వి. 3: చూ, ముక్తిమోక్షము. స్వా. 4, ఆ. 20; 4. యుద్ధసాధనము. ఉ, హరి. 3, ఆ. 35:చూ, హేతి. 4.

మన్నుకానుపు. ద్వ. వి: సీతాదేవి. అచ్చ. యు, కాం. 109: చూ, సీత. 1.

మన్నుమిన్ను. వా. వి: చూ, రోదసి. 3.

మన్నుమిన్నుఁగానకుండుట. జా. క్రిందుమీఁదులు తెలియకుండుట. "వీరు మన్నుమిన్నుఁగానకున్నారు." (ధర్మజరాజనూయము)

మన్నుఱేఁడు. ద్వ. వి: చూ, మన్నియ.

మన్నె. వై. వి.=మాన్య. (దేశ్యమని శ. ర) —పై.—

మన్నెఁడు నై. వి.=: చూ, మన్నీఁడు.

మన్నెకాఁడు. ద్వ. వి.=—పై.—అప్ప. సుం, కాం. 11. [దేశమునకు దొర.

మన్నెడి. నై. వి. 1.=—పై.—; 2. అరణ్య

మన్నెము. నై. వి. 1.=మాన్య: చూ, మాన్యము. 1; 2: చూ, రూ-మన్నియము. 2.

మన్నెముల్లు. ద్వ వి. మేఁకలకాలిగిట్టలలోని ముల్లుతీసెడు పెద్దసూది: చూ, సూది.

మన్నెవాఁడు. ద్వ. వి.=మాన్య: చూ, మన్నియ.

మన్నెటికము. ద్వ. వి. మండలేశ్వరత్వము.

మన్నెలు. దే. వి. బ. జతివిశేషము: చూ, హాణిగలు.

మన్మఁడు. దే. వి: చూ, రూ—మనమఁడు.

మన్మథ. అం: చూ, సంవత్సరములు.

మన్మథబాణములు. అం: ౧.అరవిందము.(ఉన్మాదనము) (ఐక్షవధనువు) (చెఱకువిల్లు) (స్త్రీ స్తనములయందుఁ బ్రయోగము); ౨. అశోకము. (రోదనము) (ప్రయోగస్థలము అధరము); 3. చూతము. (సమ్మోహనము) (ప్రయోగస్థలము శిరస్సు); ౪. మల్లిక, నవమల్లిక. (శోణము) (ప్రయోగస్థలము నేత్రములు); ౫. నీలోత్పలము.(మారణము) (ప్రయోగస్థలము గుహ్యము.) (5): చూ, బాణము. 1—౬3.

మన్మథబాణాలు. అం: చూ, ధాన్యము.

మన్మథము. సం. వి. అ. పుం. 1: కామచింత*; 2: చూ, వెలఁగ *.

మన్మథావస్థలు. అం. కనులఁజూచుట, మనసు రగులుట, సంకల్పించుట, నిద్రపట్టకుండుట, చిక్కిపోవుట, అన్నింట విసుగుపుట్టుట, సిగ్గువిడుచుట, చిత్తభ్రమనొందుట, మూర్ఛనొందుట, మరణమునకు యత్నించుట.(10).

మన్మథుఁడు, సం. వి. అ. పుం.(బుద్ధినిఁగలియఁబెట్టువాఁడు.): అంగజుఁడు, అంగభవుఁడు, అంగహీనుఁడు, అజుఁడు, అతనుఁడు, అనంగుఁడు, అన్యజుఁడు, అసమశరుఁడు, అసమేషువు, ఆత్మభువు, ఆత్మయోని, ఆశయేశయుఁడు, ఇ, ఇక్షుధన్వుఁడు, ఇక్షుశరాసనుఁడు, ఇక్షుసాయకుఁడు, ఈర్ష్యారుఁడు, ఋశ్యకేతువు, కంజనుఁడు, కంతుఁడు, కందర్పుఁడు, కమనుఁడు, కలాకేళి—కలాకేళి, కామజుఁడు, కామదేవుఁడు, కాముఁడు, కాయజుఁడు, కార్ష్ణి, కింకిరాటుఁడు, కింకిరాతుఁడు, కింకిరుఁడు, కుసుమాయుధుఁడు, కుసుమేషువు, క్రోధనుఁడు, గృత్సుఁడు, గృధువు, చేతోభవుఁడు, చోరుఁడు, జరాభీరువు, ఝషకేతుఁడు, ఝషధ్వజుఁడు, పంచశరుఁడు, పంచేషుఁడు, పుష్పకేతువు, పుష్పధన్వుఁడు, పుష్పశరుఁడు, ప్రద్యుమ్నుఁడు, ప్రసూనేషువు, బహురూపుఁడు, బ్రహ్మసువు, భావజుఁడు, మకరకేతనుఁడు, మకరధ్వజుఁడు, మకరాంకుఁడు, మదనుఁడు, మధుదీపుఁడు, మధుసారథి, మనసిజుఁడు, మనోజన్ముఁడు, మారుఁడు, మీనకేతనుఁడు, ముర్మురుఁడు, రణరణకుఁడు, రతిపతి, రతిరమణుఁడు, రమణుఁడు, రవీషుఁడు, రాగరజ్జువు, రాజమిత్రుఁడు, రూపాస్త్రుఁడు, వాముఁడు, విధాత-విధాతృఁడు, విశ్వకేతువు, వీరధన్వంతుఁడు, శంబరారి—సంబరారి, శమాంతకుఁడు, శ్రీపుత్రుఁడు, సంకల్పజన్ముఁడు, సంకల్పజుఁడు, సంకల్పభవుఁడు, సంకల్పయోని, సంసారగురువు, సురభిసాయకుఁడు, స్మరుఁడు, స్వయంభువు, స్వాదుధన్వుఁడు. (తె. ప):—అంచెయేనుఁగుమావంతు, అలరువిలుకాఁడు-అలరువిల్కాఁడు, అలరువిలుతుఁడు—అలరువిల్తుఁడు, ఇంచువిలుకాఁడు - ఇంచువిల్కాఁడు, ఇంచువిలుతుఁడు—ఇంచువిల్తుఁ

డు, ఇగురువిలుతుఁడు - ఇగురువిల్తుఁడు, ఎల్ల పువు విల్తుమ్మురు తేరువాఁర, కందుఁడు, కన్నులవిలుకాఁడు-కన్నులవిల్కాఁడు, కన్నులవిలుతుఁడు- కన్నులకిల్తుఁడు, కమ్మవిలుకాఁడు-కమ్మవిల్కాఁడు, కమ్మవిలుతుఁడు-కమ్మవిల్తుఁడు, కలుములగరితబిడ్డ, కోయిల తెగడణి, క్రొంజిగురులవిల్కాఁడు, గాడ్పుటరదపుదొర, గాలితేరెక్కు మన్నీఁడు, గొరవంక తెగడణి, చేకట్టనయ్య, చెక్కెర విలుకాఁడు, చిగురాకువిలుకాఁడు - చిగురు విలుకాఁడు, చిలుకరవుతు- చిలుకరౌతు, చెఱకువిలుకాఁడు, చావంచేతూఁపుజోదు, జేమిలి ముక్కాలివిలుకాఁడు, జాబిల్లియల్లుఁడు, డెందమ్ముచూలి, తలఁపుచూలి, తలిరు విలుతుఁడు, తామరతూపరి, తావివిలుకాఁడు, తియ్యవిలుకాఁడు, తీఁగవిలుకాఁడు, తుంటవిలుతుఁడు, తూఁడువిల్తుఁడు, తెలి విల్తుఁడు, తేఁటి తెగడణి, తేఁటియల్లెవాఁడు, తేఁటియల్లెవింటిదొర, ననవిలుకాఁడు, నన విలుతుఁడు, నెయ్యఁపుఱేఁడు, నెలయల్లుఁడు, పంచేదారతిండి తేజిరౌతు, పచ్చేవారు వపుజోదు-పచ్చేవార్వపుజోదు, పచ్చేఁకలుతుఁడు, పువ్విలుకాఁడు, పూలవిలుతుఁడు, పూవింటి, పూవింటివాఁడు, పూవిలుకాఁడు, పూవిలుతుఁడు, బేసికైదువజోదు, మయి సున్నవజీరు, మరుఁడు, మీను మొసలి సిడెంబులమేటి, రాచిల్కనెక్కురౌతు, లేమావిలాయపుతేజిరౌతు, వలపురాయఁడు, వల దొర, వలరాజు, వలఱేఁడు, వాలుగడాలు, విరివిలుకాఁడు-విరివివిలుకాఁడు, వెడవింటి, సత్తిరాపగఱు, సిరిచూలి-సిరిపిల్ల, సాగసరి. (మిగతవానికి "చూ, స్వాదుధన్వుఁడు.")

మన్మనము. సం. వి. అ. పుం. ఆలుమగలు సురతకాలమునందు దేశభాషతోఁ జెవిలో మెల్లఁగా చెప్పుకొనుమాట: చూ, శబ్దము. 2.

మన్య. సం. వి. ఆ. స్త్రీ.=మన్ని: చూ, సిర. 1.

మన్యము. వా. సం. వి. అ. న.=మన్నియము-మన్నెము. 1: చూ, మన్నియము. 1; 2: చూ, మన్నియము. 2.

మన్యావస్థ. అం: చూ, అనుభావర్త్మములు.

మన్యువు. సం. వి. ఉ. పుం. 1. క్రోధము: చూ, రోషము; 2: చూ, శోకము; 3. దైన్యము: చూ, వాచోరసము; 4: చూ, యజ్ఞము.

మన్వంతరము సం. వి. అ న. 1. డెబ్బది యొక్క దివ్యయుగములు: చూ, పురాణము. 6; అం. 2. మనుకాల మధ్యచరిత్రము: చూ, పంచలక్షణము.

మపుస్తకము. సం. వి. అ. పుం: చూ, మసుస్తకము.

మప్పితము దే. వి. మట్టు: చూ, మితము. 1.

మప్పు. దే. స. క్రి: చూ, రూ-మరపు.

మబ్బు. దే. వి. 1: చూ, మేఘము. 1; 2. మద్యపానమదము: చూ, హామిక; 3. చీఁకటి. రామా. 6, ఆ. 23: చూ, శ్యామిక. 1; 4. అజ్ఞానము: చూ, స్వాపము. 3.

మబ్బుకొను. దే. అ. క్రి: కావరించు, క్రొవ్వు, క్రొవ్వుగొను, దిమ్ముకొను, దిమ్మపట్టు, పొతరించు, పొసరించు, మంపిలు-మంపిల్లు, మంపుగొను, మత్తిల్లు, మత్తుకొను; (సం).- మదించు-మదియించు. (మిగతవానికి "చూ, హంకరించు.") [సత్త్రము.

మబ్బుతోవ. దే. వి. ఆకాశము: చూ, సుర

మబ్బుపగ. దే. వి: చూ, వాయువు. అం. పదా. సుర. 35.

మబ్బుపువ్వులవెల్లి. ద్వ. వి: చూ, సముద్రము.

మబ్బుపూనిసువు. ద్వ. వి. అగ్ని. ఆం, భా. ప్ర. 47: చూ, వహ్ని. 1.

మబ్బుమేపరి. దే. వి: చూ, మబ్బుపగ. అచ్చ. సుం, కాం. 121.

మబ్బురవుతు. ద్వ. వి. మేఘవాహనుఁడు, ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

మబ్బురావుంటనము. వా. వి. మత్తువస్తువులు కలిపిచేసినమందు: మబ్బురావుంటు.

మబ్బురావుంటు. వా. వి.—పై.—అం, భా. స్వ. 303.

మబ్బురూపరి. దృ. వి. ఐరావతము: చూ, హస్తి

మబ్బువిప్పు. దే. వి: చూ, మబ్బుపగ.

మభ్యపెట్టు. మి. స. క్రి. 1: మోసపుచ్చు; 2. కప్పిపెట్టు.

మమకారము. వా సం. వి. అ. న. 1. ప్రేమ, దయ (అనికొందఱు): చూ, స్నేహము. 1; అం. 2: చూ, హేయగుణములు.

మమత. సం. వి. ఆ. స్త్రీ. మమత్వము: చూ, మమకారము. 1.

మమ్మ. దే. అవ్య. (రూ-మమ్మరె- మమ్మరే- మమ్మా- మమ్మారె- మమ్మారే.): చూ, సేబాసు.

మమ్మరె. దే. అవ్య.—పై.—

మమ్మరే. దే. అవ్య.—పై.—

మమ్మా. దే. అవ్య.—పై.—రామా.5,ఆ.225.

మమ్మాయము. వా.వి. సుహమ్మాయమను లేహ్యము

మమ్మారె. దే. అవ్య: చూ, రూ-మమ్మ.శశాం. 5, ఆ. 29.

మమ్మారే. దే. అవ్య.—పై.—

మమ్ము. దే. వి. 1. సముద్రముమీఁదిఓడలకు విఘాతముగా వీచెడు సుడిగాలి: చూ, వాయువు; 2. (రూ-మము-మమ్ములను) అస్మదర్థక ద్వితీయా బహువచనము.

మయటము. సం. వి. అ. న. గడ్డిమేడ, గడ్డియిల్లు (అనికొందఱు): చూ, సదనము. 1.

మయము. సం. వి. అ. పుం. 1. ఒంటె: చూ, లొట్టిపిట్ట; 2. కంచరగాడిద: చూ, రాసభము; హా.వి.(1). కపుసు; (2). మధ్యభాగము, నట్టనడుము. [మయష్టకము.

మయష్టకము. సం. వి. అ. పుం. బః చూ, మయష్ఠ్రికము: చూ, మయష్టకము.

మయి. దే వి. రూ-మై. 1. చూ, శరీరము; 2. చూ, కాయము. 1; 3 తడవ: చూ, సారె. 7; 4: చూ, పార్శ్వము. 2; 5. వెన్నడి: చూ, వెంబడి. 2; అవ. 6. కొన్నియెడల తృతీయావిభక్తియందువచ్చెడుప్రత్యయము: రూ-మై. [మంప్ర.

మయికము. దే. వి. రూ-మైకము. మత్తు: చూ,

మయికొను. దే. అ. క్రి. (రూ-మెయికొను- మేకొను-మైకొను): చూ, సమ్మతించు.

మయికోలు. దే. వి. రూ-మైకోలు. ఇచ్ఛగింపు: చూ, సమ్మతి. 1.

మయిజాలు. దే. వి. కొంతయెడమెడముగా అడ్డకమ్ములు వాటించిన అంచుదాని-చీరకొంగు: చూ, రూ-మైజాలు.

మయితాలుపు. దే. వి. (రూ-మైతాలుపు-మెయితాలుపు- మేతాలుపు- మేనుతాలుపు) పాణి: చూ, శరీరి.

మయిద. వై. వి. రూ-మైద. 1.=మాంద్య: చూ, మాయికము; దే. వి. 2. రూ-మైద. గోరంట*: చూ, సహ. 2.

మయిదానము. వా. వి. రూ-మైదానము. బహిఃప్రదేశము: చూ, వెలుపల. 1.

మయిదు. వై. వి.=మాంద్య. రూ-మైదు. 1. మంపు: చూ, హామిక; 2. మాయ: చూ, వంచన; 3. చొక్కుపొడి: చూ, రూ-మైదు. 3.

మయినపువత్తి వై. వి. మధూచ్ఛిష్టవర్తి. రూ-మైనపువత్తి: చూ, వర్తి. 1. [సిక్థకము.

మయినము. వై. వి.=మదన.రూ-మైనము: చూ,

మయిమయి.దే. వి. 1: రూ-మైమై-మెయిమెయి-మేమెయి-మైమయి. (సం).-అనాయాసము; క్రి.విశ. 2. అనాయాసముగా: రూ-మైమై-మెయిమెయి-మేమెయి-మైమయి.

మయిమఱపు. దే. వి. రూ—మైమఱపు: చూ, విస్మృతి. [వారవారణము.
మయిమఱువు. దే. వి. రూ—మైమఱువు: చూ,
మయిల. వై. వి. రూ—మైల. 1. నలుపు: చూ, వర్ణము.6; 2. చీకటి: చూ, మబ్బు 3; 3.=మలిన. (రూ-మకిల—మైల.) మాలిన్యము: చూ, మలినము. 1; 4. అశుచిత్వము: చూ, రూ-మైల. 4; 5. మైలకోక: చూ, వస్త్రము; విణ. 6: చూ, మలినము. 1; 7. అశుచి: చూ, రూ-మైల. 4.
మయిలకోక. ద్వ. వి. రూ—మైలకోక: చూ, మయిల. 5.
మయిలపడు. వా. అ. క్రి. రూ—మైలపడు: చూ, మలినమగు. [లారు.
మయిలారు. దే. వి. ఒకక్షుద్ర దేవత: రూ—మై
మయిలారువాఁడు. దే. వి. కోమట్లనడిగికొని జీవించువాఁడు: రూ-మైలారువాఁడు.
మయిలు. వా. వి. ఆరకోసుదూరము: రూ-మైలు.
మయిలుతుత్తము. వై. వి.=మయూరతుత్థము. రూ—మైలుతుత్తము. (పెరుఁగుతో నూఱి పుటము వేసినశుద్ధి.): చూ, రసాంజనము.
మయివడి. దే. వి. రూ—మైవడి. 1: చూ, సమ్మతి. 1; 2: చూ, స్నేహము. 1; 3: చూ, విధము. 1; 4: చూ, సౌమ్యత.
మయిసున్నవజీరు. వా. వి: చూ, మన్మథుఁడు.
మయుఁడు. సం. వి. అ. పుం. అసురశిల్పి: చూ, స్వర్ణకారుఁడు.
మయువు. సం. వి. ఉ. పుం. 1. కిన్నరుఁడు. (చూ, దేవతాభేదము.); 2. మయువను మృగము.
మయూఖము. సం. వి. అ. పుం. 1. కిరణము: చూ, హాయనము. 2; 2. కాంతి: చూ, వెలుతురు. 1; 3. జ్వాల: చూ, వహ్ని. 1.
మయూరకము. సం. వి. అ. న. 1. మయిలుతుత్తము: చూ, రసాంజనము; పుం. 2. ఉత్తరేను*: చూ, శైఖరికము.
మయూరతుత్థము. సం. వి. అ. న.=మయిలుతుత్తము: చూ, మయూరకము.
మయూరము. సం. వి. అ. పుం. 1. నెమలి: చూ, శిఖి. 2; 2. నెమలిజుట్టు: చూ, శిఖ. 1; 3. ఓమము: చూ, యవాని; 4: చూ, మయూరకము. 2.*; 5. గురుంటకము, తిలమయూరము; అం. 6: చూ, ఆసనములు; 7: చూ, అసంయుతహస్తములు.
మయూరలలితము. అం: చూ, కరణములు.
మయూరవిదళ. సం. వి. ఆ. స్త్రీ: చూ, నల్లతెగడ*.
మయూరశిఖి. సం. వి. ఈ. స్త్రీ: చూ, దీపము. 4*
మయూరసారి. పా: చూ, వృత్తము. 1. ("ర-జ-ర గురువులు. 7యతి. 10వ ఛందస్సు")
మయూరాసనము. అం: చూ, ఆసనములు.
మయూరాస్యము. అం: చూ, అసంయుతహస్తములు.
మయ్యాంకి. దే. వి: చూ, తాళము. 5.
మర. దే. వి. రూ—మఱ. 1. కీలు: చూ, మర్మము. 1; 2. తిరుగుడునొక్కు: చూ, హిండనము; 3. తిరుగుడుచీల: చూ, హిండనము.
మరందము. సం. వి. అ. పుం: చూ, రూ-మకరందము. 1.
మరక. దే. వి: చూ, రూ-మఱక.
మరకతము అం. (రూ-మరతకము—మకరతము): చూ, రత్నము. 1.
మరకత్తి. దే. వి. కీలుకత్తి: చూ, రష్టి. 2.
మరకత్తిపీఁట. వా. వి. మరకత్తిని ఆడించే అనికపీఁట (మామిడికాయలు తఱుఁగుటకు సులువుగనుండును.)
మరకము. వా. వి. ఎనిమిదిపళ్ళు, తూము.
మరకాఁడు. దే. వి. 1. నావికుఁడు. స్వా. 5, ఆ. 47: చూ, సరంగు; 2. మరకమలస్థుఁడు.

మరగాలు. దే. వి.కృత్రిమపాదము:చూ, హజ్జె.

మరగు. దే. అ. క్రి. 1. పరిచితమగు. మార్క. 3, ఆ. 319:చూ, స్నేహించు; 2. ఆశపడు: చూ, వాఛించు; స. క్రి. 3. ఆశించు, ఇచ్ఛించు: చూ, వాంఛించు.

మరగొమ్ము. దే. వి. గుజ్జుమీఁద పల్లమునకు ముందు వెనుకలనా నిక్కై యెత్తుగా నేర్పడి చియుండు భాగము. కళా. 3, ఆ. 81.

మరచెట్టు. దే. వి: చూ, తిరుగడ.

మరణము. సం. వి. అ. న. 1. చావు: చూ, సావు; అం. 2: చూ, ఊర్ములు; 3: చూ, అవస్థలు; 4: చూ, ద్వాదశావస్థలు.

మరణమునకు యత్నించుట. అం. 1: చూ, మన్మథావస్థలు; (ఇందుకు ప్రాయశ్చిత్తము.— మరణప్రియత్నము చేసి మానినవారిలో బ్రాహ్మణునకు అడవిలో నాలుగుత్రోవలు కలియుచోట శిఖతోఁగూడ వపనము చేయించుకొని ప్రాజాపత్యద్వయము నాచరించి గోద్వయము దక్షిణగా నొసంగవలెను. క్షత్రియుఁడు ప్రాజాపత్యద్వయము నాచరింపవలయును. వైశ్యుఁడు పుణ్యతీర్థయాత్రసలుపవలయును. శూద్రుఁడు పదిఆవులను ఒక యెద్దును దానమొనర్పవలయును.)

మరణించు. సం. అ. క్రి చచ్చు:చూ, సమయు.

మరణోద్యమము. అం. 1:చూ, ద్వాదశావస్థలు; 2: చూ, దశావస్థలు. (తము.

మరతకము. సం. వి. అ. న: చూ, రూ—మరక

మరపు. వా. వి. 1: చూ, రూ—మఱపు; దే. ప్రే. 2. మరఁగఁజేయు. భాగ.6,స్కం.89.

మరమేకు. దే. వి. రూ—మరామేకు. తిరుగుడు చీల: చూ, మర. 3.

మరమ్మతు. వా. వి. భూమి లోనగువానిని బాగుచేయుట: చూ, మసాఖత్తు. 1.

మరల. దే. అవ్య: రూ—మఱల:చూ, వెండియు. ఆం, భా. తృ. 69. [వటిప్రిలు.

మరలఁబడు. ప్వా. అ. క్రి. నివర్తిల్లు: చూ,

మరలుఁబాటు. ద్వ. వి. రూ—మరలుఁబాటు—మరలుఁబాటు,మాపట,తిరుగుదల.(సం).— అపప్రివృత్తి, అర్థము, ఆవర్తనము—ఆవర్తము, ఆవృత్తి, ఉపసంహారము,నివర్తనము,నివృత్తి, (అవ్య).—అతి; తద్వి.—ం. పనసయొక్క ఆవృత్తులకు.-(సం). ఘన; ౨. పనసయొక్క ఆవృత్తికి. (సం).—జట. (ఇట్లు శీర్షికాపదములకడచేదువుకొనుము.) (చూ,వెండియు.)

మరలించు. దే. స. క్రి, ప్రే.—మరలుచు—మరల్చు, మలపు, క్రిమ్మఱుచు. (సం).— ఉపసంహరించు

మరలు. దే. అ. క్రి. రూ—మఱలు. 1: చూ, మరలఁబడు; 2. వెనుకకుఁదిరుగు. రాఘ. 3, ఆ. 84. [లించు.

మరలుచు. దే. ప్రే. రూ—మరల్చు: చూ, మర

మరల్చు. దే. ప్రే.—పై.—భో. 2, ఆ. 253.

మరలుఁబాటు. ద్వ. వి:చూ,రూ—మరలఁబాటు.

మరవలి. దే. వి. మనుఁగుడుపు: చూ, విందు.2.

మరసాన. ద్వ. వి ఔళ్ల పనివాని సాధనము.

మరాటము. దే. వి. లాంగలి అను చెట్టు: చూ, లాంగలి. 1.

మరాటి. వై. వి.=మహారాష్ట్రి.రూ—మరాటీ, మరాటివాఁడు-మరాటీవాఁడు: చూ, మహారాష్ట్రుఁడు.

మరాటిమొగ్గ. వై. వి. ఒకానొకఅంగడివస్తువు.

మరాటివాఁడు. వై. వి: చూ, మరాటి.

మరాటీ. వై. వి.=: చూ, రూ—మరాటి. (డు.

మరాటీవాఁడు. వై.వి: చూ, రూ—మరాటివాఁ

మరామేకు. వా. వి: చూ, రూ—మరమేకు. "నిలుచుండిన మరామేకు, కూర్చుండినమరామేకు." (ఉత్తరసర్కారులలోవాడుక.)

మరి. దే. వి. ఏ. రూ—మఱి. 1. తడవ, వారము: చూ, వెండియు; అవ్య. 2. ఇంకను:

చూ, మృజీ. 2; 3. అనంతరము: చూ, వెనుక. 1.
మరించే. సం. అ. క్రి: చూ, రూ-మరణించే
మరిగొమ్మ. దే. వి. కలుఁజో: చూ, వాహనము 2.
మరిచము. సం. వి. అ. న. మరీచము=మిరియము: చూ, వేల్లజము. [మహాలక్ష్మి.3
మరిడిమహాలక్ష్మి. మి. వి. ఈ. స్త్రీ: చూ,
మరిడివ్యాధి. మి. వి. కలరా: చూ, విషూచిక.
మరిడెమ్మ. వా. వి. చూ, మహాలక్ష్మి. 3. "మరిడెమ్మతీర్థము."
మరియాది. వై. వి. 1. న్యాయము: చూ, సత్యము. 1; 2.=మర్యాదా. కట్టుపాటు: చూ, మర్యాద; 3: చూ, విధము. 1.
మరీచము. సం. వి. అ.న=: చూ, రూ-మరిచము.
మరీచి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. కిరణము: చూ, హాయనము. 2; పుం. 2. మరీచి అను ఋషి: చూ, సన్యాసి; అం. 3: చూ, ఋషిశ్రేష్ఠులు (గోత్రము 13);4 చూ, బ్రిహ్మలు.
మరీచిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మృగతృష్ణ.
మరీచికాద్వయము. అం: మిరియములు, తెల్లమిరియములు (2). [దేశరూపము. "వేమరు".
మరు. దే. వి. వృత్తియందు మారుశబ్దమునకా
మరుండ. సం. వి. ఆ. స్త్రీ: ఉచ్చలలాటిక.
మరుఁడు. వై. వి.=స్మర: చూ, మన్మథుఁడు.
మరుతేజి. ద్వ. వి. చిలుక: చూ, శుకము.
మరుతేరు. ద్వ. వి: చూ, వాయువు. సాంబ. దే. 13.
మరుత్తు. సం. వి. త్. స్త్రీ. 1. పిక్క*: చూ, స్పృక్క: చూ, రాజార్హము; పుం. 2. (రూ-మరుతము- మారుతము- మరుత్వంతము): చూ, మరుతేరు; 3: చూ, వేలుపు; అం. 4: చూ, మహారాజులు.
మరుత్మంతుఁడు. అం: చూ, మహారాజులు.
మరుత్వంతుఁడు. సం. వి. త్. పుం: చూ, మబ్బురవుతు.

మరుదర్థిధము. సం. వి. అ. న. గుఱ్ఱము: చూ, హాయము.
మరుద్వాహము. సం. వి. అ. న: చూ, పొగ.(హా°).
మరుధరిత్రి. సం. వి. ఈ. స్త్రీ. ఎడ్డడి నేల: చూ, భూమి. 1. [హరివాహనుఁడు.
మరునయ్యతేజీ. ద్వ. వి. గరుడుఁడు: చూ,
మరునల్లె. ద్వ. వి: చూ, భ్రమరము.
మరునాఁడు. వా. వి: చూ, రూ-మఱునాఁడు.
మరునిడాలు. ద్వ. వి. 1. చేఁప: చూ, మత్స్యము. 1; 2. మొసలి: చూ, మత్స్యము. 1.
మరునిల్లు. ద్వ. వి. (మరుని + ఇల్లు): చూ, భగము. 12 [పదా. సు. 10.
మరునిసూడు. ద్వ. వి: చూ, శివుఁడు. అం,
మరున్మాల. సం. వి. ఆ. స్త్రీ చూ, మరుత్తు. 1.*.
మరుపత్రి. సం. వి. ఈ. స్త్రీ. ఇంగువు*: చూ, హింగువు.
మరుపని. ద్వ. వి. సురతము: చూ, సంయోగము.
మరుపు. దే. వి. రూ-మఱుపు: చూ, విస్మృతి.
మరుభువ. సం. వి. ఆ. స్త్రీ: చూ, దేశములు. ౫౧.
మరుమరీచికన్యాయము. పా. ఎడారిలో నెండమావులు నీళ్ళవలెఁగాన్పించి యెంతమూరము పోయినన ట్లె యుండుననురీతి. [శువు.
మరుహామ. వై. వి. చంద్రుఁడు: చూ, హిమాం
మరులు. దే. వి. 1. పిశాచము: చూ, సోఁకుడు. 1; 2. మోహము: చూ, వలపు; 3 తీరని ప్రేమ. ఆం, భా. ప్ర. 136: చూ, స్నేహము. 1.
మరులుఁదీఁగ. ద్వ. వి: చూ, మరులుజేడ. *.
మరులుఁబోటు. దే. వి: చూ, రూ-మరలఁబోటు.
మరులుకొను. దే. అ. క్రి. 1. కామించే: చూ, వలచే. 2; ప్రే. 2. మరులుకొలుపు.
మరులుజేడ. ద్వ. వి: చూ, మర్లమాతంగి. *.
మరులుమాతంగి. దే. వి.—వై.—
మరులుమ్మెత. దే. వి.—వై.—

మరులుకొలుపు. దే. వి. పిశాచపల్లభుఁడు: చూ, సోఁకుడు. 1.

మరువకము. సం. వి. అ. పుం. 1.=మరువము*: చూ, వాసనమొలక; 2. మంగ*: చూ, శ్వసనము.

మరువము. పై. వి.=మరువకము*. రామా. 1. ఆ. 48: చూ, మరువకము. 1.

మరువు. సం. వి. అ. పుం. 1: చూ, మరుధరిత్రి; 2. కొండ: చూ, హిమాలయము (పర్వతము). [వాసిని*

మరుహేతువు. సం. వి. ఉ. పుం: చూ, మధు

మరోలి. సం. వి. ఇ. పుం. మొసలి: చూ, మత్స్యము. ౧—౩.

మర్కటకము. సం. వి. అ. పుం. 1. కోఁతి: చూ, వానరము; 2: చూ, సాలెపురుగు.

మర్కటకిశోరన్యాయము. పా. కోఁతిపిల్ల తల్లి యెంత యజాగ్రత్తగనున్నను తల్లికడుపును బట్టుకొని విడువదనురీతి. (స్వప్రయత్నము లేక భగవంతుఁడు కాపాడఁడు.)

మర్కటగృహము. సం. వి. అ. న. కోఁతిసెంకి: చూ, సదనము. 1. [చీమ: చూ, పిపీలిక.

మర్కటపిపీలిక. సం. వి. ఆ. స్త్రీ. పెద్దనల్ల

మర్కటము. సం. వి. అ. పుం. 1. కోఁతి: చూ, వానరము; 2: చూ, సాలెపురుగు; అం. 3: చూ, గతులు. [మర్కటగృహము.

మర్కటవాసము. సం. వి. అ. పుం: చూ,

మర్కటి. సం. వి. ఈ. స్త్రీ. 1.తీఁగకానుగ*: చూ, శాదఘ్నము; 2. దూలగొండి*: చూ, శూకశింబి. [చూ, సరంగు.

మరాకారి. వా. వి. పడవనడిపించేవాఁడు:

మర్తబు. వా. విశే. రూ—మర్తరబు.సమాప్తము.

మర్తరబు. వా. విశే.—పై.— [ములు.

మర్త్యము. అం. (భూలోకము): చూ, లోక

మర్త్యుఁడు. సం. వి.అ.పుం:చూ, మనుష్యుఁడు.

మర్దనము. సం. వి. అ. న. 1. పిసుకుట: చూ, సంవాహనము; 2. నూఱుట:చూ, సురుము.

మర్దలబంధము. అం. ఒకానొక శబ్దాలంకారము: చూ, హేతువు. 2.

మర్దలము. సం. వి. అ. పుం. 1.=మద్దెల (దీని ధ్వని కుండిలము): చూ, పేరి; అం. 2: చూ, వాద్యములు.

మర్దలాదులావద్ధములు. అం: చూ, వాద్యములు.

మర్దళరూపక్షు. అం.=మద్దెలరూపురికిక్క, ఫనిష్ఠ: చూ, రిక్క. [ర్దించే.

మర్దించే. సం. స క్రి. నూఱు: చూ, సమ్మ

మర్దితము. సం. విశే. నూఱఁబడినది, పీడితము: చూ, సమ్మర్దితము.

మర్దిని. అం: చూ, కళలు. [పర. 5, ఆ. 35.

మర్నాఁడు. దే. వి: చూ, రూ—మఱునాఁడు.

మర్మజ్ఞుఁడు. సం. వి. అ. పుం: (తె).—ఆణికాఁడు—ఆణీకాఁడు, ఒళవరి, కీలరి, నెలవరి.

మర్మము. సం. వి. న్. న. 1. జీవస్థానము: ఆయువు-ఆయుస్సు. (తె).—అనరు, ఆణి-ఆణీ, ఆను, ఆయము, ఒళవు, కిటుకు, కీలకము, కీలు, కొఱసంది, గాయకము, గుట్టు, గురుసు, గుటికొండి, తాపి—తాపీ, నెఱఁకు, నెఱను, నెళవు, పిక్క, మర, మారాటము, మఱువు, లోచెయి-లోచెయ్యి. ("చూ, లోచెయ్యి."); 2: చూ, రహస్యము. 1.

మర్మరము. సం. వి. అ. పుం.=మొఱమొఱ ఆకులు లోనగువానియొక్క మ్రోఁత: చూ, స్వరము. 2.

మర్మస్పృక్కు. సం. విశే. (శ. ఈ. శ.)మర్మమును దాఁకునది (మాట), అరుంతుదము: చూ, శబ్దము. 2.

మర్యాద. సం. వి. ఆ. స్త్రీ. 1. పొలిమేర: చూ, హద్దు. 1; 2. తీరము:చూ, రోధస్సు; 3.=మరియాద, కట్టుపాటు; 4.=మరియాద: చూ, సత్యము. 1; 5: చూ, సన్మానము.

**మర్లమాతంగి.** వా. వి. ముట్టినతోడనే మరులు పుట్టించెడి యోషధి*: రూ_మరులుమాతంగి, మరులుఁదీఁగ, మరులుజెడ, మరులుమ్మెత. (సం).—గోలోమి, భూతకేశము, మదనము.

**మర్లుఁబాము.** దే. వి: చూ, మనుదిండి. [తము.1.

**మర్షము.** సం. వి. అ. పుం. ఓరుపు: చూ, శాం

**మఱ.** దే. వి: చూ, రూ-మర. 1-2-3.

**మఱఁదలు.** దే. వి. (మఱఁది + ఆలు) 1. తమ్ముని భార్య: చూ, రిత్తిక; 2. భార్యచెల్లెలు; 3. తనకంటె చిన్నదగు మేనత్తమేనమామల కూఁతురు.

**మఱఁది.** దే. వి. 1. చెల్లెలిమగఁడు; 2. భార్యతోఁబుట్టువు; 3. మేనమామకొడుకు; 4. మగనితమ్ముఁడు. (సం) — ఋ, దేవరుఁడు.

**మఱక.** దే. వి. 1: చూ, రూ-మరక; 2. మేఁకపడ్డ. పంచ. నా. 5, ఆ. 11: చూ, మేపము. 1. [ఆ. 326: చూ, స్వాపము.3.

**మఱకువ.** దే. వి. అజ్ఞానము. భార. అర. 1,

**మఱగుజ్జే.** ద్వ. విః: చూ, రూ-మఱుగుజ్జె.

**మఱచే.** దే.స.క్రి. మఱపుఁజెందు. పా. 4,ఆ.16.

**మఱపు.** దే. వి. రూ-మఱుపు. 1: చూ, విస్మృతి; 2: చూ, మఱకువ; 3: చూ, పారవశ్యము. ఉ, హరి. 5, ఆ. 73; 4: చూ, ప్రమాదము. స్వా. 4, ఆ. 63.

**మఱల.** దే. అవ్య: చూ, రూ_మరల.

**మఱలు.** దే. అ. క్రి: చూ, రూ-మరలు. 1-2.

**మఱి.** దే. అవ్య. రూ_మరి. 1: చూ, రూ—మరి. 1; 2. ఇంకను. రూ-మరి. అన-అనఁగ-అనఁగా-అనాఁగ-అనా; 3: చూ, మరి.3.

**మఱిగ.** దే. వి. జోడ్తనెలవలె బలపపు ఱాతితోఁజేయఁబడినపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6).

**మఱిమఱి.** దే. అవ్య. 1. మఱియు మఱియు: అందంద, ఆడాడ, అనయము. (సం).—అత్యంతము; 2. అనయము, అతిమఱి, ఎస, ఏప్రొద్దు, కడు, తరమిడి, నలి, పెద-పెద్ద, పొరి, బెట్టు, హాలెము. (సం).—అనిశము. (మిగతవానికి "చూ, హాలెము.")

**మఱియు.** దే. అవ్య. 1: అదిగాక, ఇంతేకాకుండ, కాక; 2: చూ, వెండియు.

**మఱియొకటి.** ద్వ. స. (మఱి + ఒకటి)అన్యము: చూ, వేఱు. 3.

**మఱియొకఁడు.** ద్వ. స: చూ, వేఱయినవాఁడు.

**మఱియొకనాఁడు.** ద్వ. వి. మఱియొకదినము.

**మఱు.** దే. వి. వృత్తియందు మఱుఁగు-మఱుస-మాఱుశబ్దముల కాదేశరూపము. ("మఱుపడు, మఱునాఁడు, మఱుమాట." మొ.)

**మఱుఁగు.** దే. వి. 1. చాటు. కళా. 4, ఆ. 102: చూ, స్థగనము; 2: చూ, మఱుఁగుచోటు, అ. క్రి. 3: ఏమరించే, కనుమొఱఁగు, డాఁగు, డాఁగురించే, దాఁగియుండు; 4. చోటగు: చూ, లాఁచే. 2; 5: చూ, సంతాపించే

**మఱుఁగుగోడ.** వా. వి. మన్ను ఇటుక ఱాయిలోనగువానిచే పెట్టఁబడినగోడ. తద్వ.— ౧. అండగోడ, తన్నుగోడ, ముట్టుగోడ; ౨. అడ్డగోడ, అరగడి, మఱుఁగుగోడ. (సం).—అర్ధకుడ్యము; 3. అలవ, గోడ. (సం).—ఓ, కుడ్యకము, కుడ్యము, కూడ్యము, కుద్యము, క్షేత్రము, భిత్తి-భిత్తిక; ౪. కణాతిగోడ-కనాతిగోడ, సరాతి; ౫. తడికను.—తడిక-తడుక-తడక—తడికె, దడి, అంతిక-అంతికె. (చూ, వాకిలి); ౬. తల్లిగోడ; ౭. పునాది; ౮. పొరకటి; ౯. మంటిగోడను.— (సం).— కంథ; ౧౦. మగలుగోడ, మదురుగోడ; ౧౧. వెలుగునను.—(చూ, వెలుగు.) (మిగతవానికి "చూ, సరాళి.")

మఱుఁగుదొడ్డి. దే. వి. విష్ఠావిసర్జనస్థానము: పాయకానా- పాయిఖానా, కీతికెగుంట, మఱుఁగుపెరడు. (బోరుహోలు మఱుఁగు దొడ్డి అనిమఱియొకటి). [ఓలము

మఱుఁగుచోటు. దే. వి: అంతరువు, అంతస్తు,

మఱుఁగుపడినవాఁడు. వా. వి: (సం).—తిరో హితుఁడు. [లాఁచే.

మఱుఁగుపడు. ద్వ. అ. క్రి. మఱుఁగు: చూ,

మఱుఁగుపెరడు. దే. వి: చూ, మఱుఁగుదొడ్డి.

మఱుఁగుమాట. దే. వి. అపలాపము: చూ, శబ్దము. 2.

మఱుఁగుపెట్టు. దే. స. క్రి: చోటుపెట్టు, మఱు పెట్టు, మాటు. (సం).—అపలపించే, నిహ్న వించే.

మఱుకువ. దే. వి: చూ, సంతాపము.

మఱుగుజ్జే ద్వ. విశే. (మాఱు + గుజ్జే) గూని వాఁడు, గూనిది: చూ, వామనుఁడు.

మఱునాఁడు దే. వి. (మఱుస + నాఁడు): (సం).—అపరదినము, అన్యేద్యువు, ఇత రేద్యువు.

మఱుపడు. ద్వ. అ. క్రి: చూ, రూ_మఱుఁగుపడు,

మఱుపు. దే. వి: చూ, రూ_మఱపు.

మఱుమాట. దే. వి. (మాఱు + మాట): చూ, ప్రతివాక్యము.

మఱుమ్రోఁత. దే. వి. (మాఱు + మ్రోఁత) రూ-మాఱుమ్రోఁత: చూ, స్వరము. 2.

మఱువ. ద్వ. వి. (మఱుఁగు + వా) 1. కుండ: చూ, భాండము. 3; విశే. 2: చూ, మూఁగ. 1.

మఱువకందు. ద్వ. వి. కుంభసంభవుఁడు, అగ స్త్యుఁడు. అచ్చ. అర, కాం. 7: చూ, సన్యాసి.

మఱువు. దే. వి. 1. కవచము. మార్క. 8, ఆ. 107: చూ, వారవారణము; 2. చోటు: చూ, స్థగనము; 3: చూ, మర్మము. 1; 4: చూ, పుట్టుమచ్చ.

మఱుపెట్టు. దే. స. క్రి: చూ, మఱుఁగుపెట్టు.

మఱుస. దే. విశే. అపరిది. కై. 8, ఆ. 93. (వ్యుత్పత్తియందు అంత్యవర్ణంబునకు వికల్పం బుగా లోపంబగు. "మఱునాఁడు, మఱు ప్రొద్దు, మఱుమేనువు." మొ)

మఱుసంజె. ద్వ. వి. (మఱుస + సంజె) సాయం సంధ్య, మలుసంజె: చూ, సాయంకాలము.

మల్లి దే. వి. 1. రూ-మల్లెక. హో. 2, ఆ. 61: చూ, పటము. 3; 2. రూ-మల్లెయ. అజకము: చూ, రోగము. 1. [ఫలములు.

మల్లిపండు. వా. వి. నైయగ్రోధము: చూ,

మల్లె. దే. వి: చూ, రూ_మల్లి. 1.

మల్లెయ. దే. వి: చూ, రూ_మల్లి. 2.

మల. వై. వి: చూ, పర్వతము.

మలఁక. దే. వి. 1. చిక్కు: చూ, సుద్రిక్కు. 3; 2. మెలిక: చూ, లంకె; 3. చేట్టు. కాశీ. 5, ఆ. 284: చూ, సంవృతము; విశే. 4 వంకర: చూ, వేల్లితము. 2.

మలఁకతూము. ద్వ. వి. పదికుంచేములకొలఁది గల మానవిశేషము.

మలఁకపుట్టి. దే. వి. ఇన్నూఱుకుంచేముల కొలఁ దిగల మానవిశేషము.(గరిసెకు మూఁడుమలఁ కపుట్లు) [మెఱుపు: చూ, విద్యుత్తు. 1.

మలఁకమెఱుపు. దే. వి. ధనురాకారమగు

మలఁకవాలు. దే. వి. పాదరక్షః: చూ, సమ్మా ళిగలు. [చూ, సంచి.

మలఁగ. దే.వి. ఎద్దుపైగంతతోడి సరుకుగోనె:

మలఁగు దే. అ. క్రి. 1. తిరుగు: చూ, సంచ రించే; 2: చూ, మరలఁబడు; 3: చూ, వం కరవోవు.

మలఁచే. దే. ప్రే. 1. మలఁగఁజేయు: మలఁ పు; స. క్రి. 2: చూ, తొలుచే.

మలఁపు. దే. వి. 1. నర్తనము: చూ, వ్యంజ కము. 1; ప్రే. 2: చూ, మలఁచే. 1.

**మలఁపుగొను.** దే. అ. క్రి: ఆడు, గునియు, గునిసాడు, చిందాడు, చిందుద్రొక్కు-చిందులుద్రొక్కు, తుంపెసలాడు, నట్టాడు, పాతరలాడు-పాత్రిలాడు, పింపిళ్ళాడు, పింపిసలాడు, పింపిళ్లుగూయు. (సం).—నటించె, న_ర్తించె. న_ర్తిలు-నర్తిల్లు.

**మలక.** దే. వి. రూ-మల్క. 1. మూఁకుడు; చూ, పాత్రిము. టీక (టీకలో గల "పలక" ను "మలక" గా సవరింపుము.); 2. ఘరక: చూ, మ్లేచ్ఛుఁడు.

**మలకడము.** దే వి: చూ, మలఁకవాలు.

**మలగొంగ.** ద్వ. వి. నగవైరి, ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

**మలగొను.** దే. అ. క్రి. (మలఁక + గొను) పెనఁగొను. జై. 5, ఆ. 32; కళా. 2, ఆ. 48: చూ, పెంటిగొను.

**మలచేము.** దే. వి. 1. అధికము: చూ, హెచ్చు. 1; 2. గొప్పది. ఉ, రా. 3, ఆ. 128: చూ, సుర. (3)

**మలదూషితము.** సం. విణ: చూ, మలినము. 3.

**మలప.** దే. వి. దూడచేచ్చి పాలిచ్చెడుధేన్వాదికము: చూ, సౌరభేయి (ధేనువు.)

**మలపబెట్టె.** దే. వి. దూడచేచ్చి పాలిచ్చెడు గేదె: చూ, హేరంబము.

**మలపు.** దే. వి. 1. ఆధిక్యము. ఉ, హరి. 6, ఆ. 29: చూ, హెచ్చు. 2; క్రి. 2. మరలఁజేయు: చూ, మురించె; 3: చూ, మరలించె. అచ్చ. అర, కాం. 100.

**మలపువు.** సం. వి. ఊ. స్త్రీ: రూ-మలయువు. కుక్కమేడి*: చూ, వెఱ్ఱిమేడి.

**మలమనికి.** ద్వ. వి. రూ-మలమన్కి. కోఁతి. అచ్చ. యు, కాం. 88: చూ, వానరము.

**మలమన్కి.** ద్వ. వి.—పై.—

**మలమల.** దే. వి. రూ-మటమట. మాఁడుట మఱుఁగుటల యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

**మలమాసము.** సం. వి. అ. పుఁ: అధికమాసము, మలిమ్లుచము. (మాసము. 1.)

**మలము.** సం. వి. అ. పుం, న. 1. విష్ఠ: చూ, శమలము; 2: చూ, కిట్టము. (చూ, మలములు); 3. దోషము: చూ, వృజినము; అం. 4. (మ + ల.) "రాధానాధ.": చూ, ఉపగణములు.

**మలములు.** అం. వస, శుక్లము, రక్తము, మజ్జము, మూత్రము, విష్ఠ, పింజూషము, నఖము, శ్లేష్మము, అశ్రువు, దూషి—దూషిక—దూషీక—దూషము, స్వేదము (క్రొవ్వు, రేతస్సు, నెత్తురు, మెదడు, ఉచ్చ, పేరుగడము, గులిమి, గోరు, తెమడ, కన్నీరు, కంటిపుసి, చెమట) (12) (చీమిడి 13వ దని కొందఱు ): చూ, శమలము.

**మలయ.** సం. వి. ఆ. స్త్రీ. తెల్లతెగడ*: చూ, సర్వానుభూతి.

**మలయస్త్రీ.** అం. ఒకస్త్రీ: చూ, స్త్రీ.

**మలయజము.** సం. వి. అ. పుం. 1. చందనము*: చూ, సుగంధము; 2. చందనము: చూ, వాసన. 1; పా. 3: చూ, వృత్తము. 1. ("న-జ-న-స-న-న-భ-న-వణగము. 8-15-22 యతులు. 26 వ ఛందస్సు.")

**మలయమారుతము.** సం. వి. అ. పుం. కమ్మగాడ్పు: చూ, వాయువు.

**మలయము.** సం. వి. అ. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. ఆరామము: చూ, వనము. 2; 3: చూ, దేశములు; అం. 4. కులపర్వతము: చూ, పర్వతము. 2.

**మలయమ్మ.** వై. వి. (మల + అమ్మ): చూ, పార్వతి. య. 2, ఆ. 3.

**మలయిక.** దే. వి: చూ, విహారము. 1.

మలయు. దే. అ. క్రి. 1. తిరుగు. కాశీ.7,ఆ. 96, చూ, సంచరించు; 2. పెనయు. పా. 1, ఆ 22: చూ, పెంటిగొను; 3: చూ, వ్యాపించు; 4: చూ, యత్నించు; 5: చూ, విజృంభించు. వసు. 3, ఆ. 96; 6. తపించు య. 5, ఆ. 115. చూ, సంతాపించు.

మలయువు. సం. వి. ఊ. స్త్రీ. చూ, మలప్రవృక్.

మలవిలుకాని తేరు. ద్వ. వి. గోపతి. వేం, ఆం. 96: చూ, వృషభము. 1.

మలహరి అం. 1: చూ, స్త్రీరాగములు; 2: చూ, ఉపాంగము. 6. (అంగము. 9); 3: చూ, స్వరము. 2.

మలాక. దే. వి. శ్రీఖండము: చూ, వాసన. 1.

మలామ. దే. వి. బంగారు నీరు మొదలగువాని పూత: చూ, సమాలంభము. 1.

మలాము. దే. వి: చూ, రూ—ములాము. 1-2

మలారము. దే. వి. 1. రూ-మల్లారము. మట్టి గాజులగుది; 2. నిడుపు కొయ్యకొనను రెల్లు కట్టి వీధిలోనగునది ఊడ్చెడు సాధనము: చూ, సమ్మార్జని. [ఆ. 62.

మలికితము. దే. వి: చూ, సందేహము. య. 4,

మలిగ. దే. వి. ఆపణము: చూ, సదనము. 1.

మలిగండ్లు. దే. వి. బ. మలిచి తీయదగినరాయి: చూ, రాయి.

మలినత. సం. వి. ఆ. స్త్రీ: చూ, మలినము. 1.

మలినమగు. మి. అ. క్రి: కందుబాఱు-కందువాఱు, మయిలపడు-మైలపడు, మాగుడువాఱు, మాగువడు, మాగువాఱు, మాయు.

మలినము. సం. విశ.=మకిల. 1: అశుచి, అశుద్ధము, కచ్చరము. (తె).—కసుమాలము. మయిల-మైల; విశేష్యములు.-అనాచారము, అశుద్ధత, పిసక, మలినత, మాలిన్యము.(తె).-కసటు, క్రొచ్చు, ప్రాచు, మకిల-మకిలి, మక్కు, మయిల—మైల, మలుకువ, మసటు-మస్టు, మసడు, మసి, మాగు—మాగుడు, మాపు—మాపుడు, మాసి,కి ముఱికి—ముఱికి, రొచ్చు.("చూ, రొచ్చు. 4."); 2. నల్లనిది: చూ, వర్ణము. 6; 3. దూషితమైనది: అనచ్ఛము, ఆలోడితము, ఆవిలకము, ఆవిలము, ఉద్వేజితము, కలుషము-కల్మషము, కశ్మలము-కస్మలము, మలదూషితము, మలీమసము. (తె).— కారాకూరము; అం: 4: చూ, సంచారిభావమునఁ బుట్టిన వృత్తులు.

మలిని. సం. వి. ఈ. స్త్రీ. చూ, ముట్టుత.

మలిమిడి. దే వి. పశుపాదరోగము: చూ, హానువు. 4 (రోగము. 1.)

మలిమ్లుచము. సం. వి. అ. పుం. 1. దోమ: చూ, మశకము. 1; 2: చూ, మలమాసము.

మలిమ్లుచుఁడు. సం. వి. అ. పుం. 1. దొంగ: చూ, హారకుఁడు. 1; 2. అగ్ని: చూ, వహ్ని. 1. [వారము. 2.

మలివారము. వా. వి. సోమవారము: చూ,

మలీమసము. సం. వి అ. పుం. 1. ఇనుము: చూ, లోహము. 1; 2: చూ, మలినము 3.

మలు. దే. విశ. మఱుసకు ఆదేశరూపమైన మఱుశబ్దమునకు రూపాంతరము. ("మలుకారు—మలుపంజే" మొ.)

మలుఁగు. దే. వి. ఒక చేఁప: చూ, మత్స్యము. 1.

మలుకారు. ద్వ. వి. 1. చేలికారు: చూ, మాసద్వయము; 2. ముక్కారు పంటలో రెండవ కారు.

మలుకు. దే. వి రూ.-మల్కు. దారములోనగువాని నెదురెదురుగ తగిలించి మరల పెడమర్ల త్రిప్పినది.

మలుకువ. దే. వి. ముఱికి: చూ, మలినము. 1.

మలుగు. దే. వి. రూ-మల్లు. 1. తుంటరి: చూ, రొండి; 2: చూ, మక్కు. 1;అ.క్రి. 3. ఉపశమిల్లు: చూ, సురుక్కు. 4; 4: చూ, నశించు.

**మలుచే.** దే. స. క్రి. రూ_మల్చు. 1: కోడు, చెరుగు; 2: తఱిమెనఁబట్టు-తఱిమెనఁజెట్టు; 3: చూ, తాచే. 2.

**మలుచోలు.** దే. వి. రెండవచోటు.

**మలుపక్కము.** ద్వ. వి. కతెపక్కము: చూ, పక్షము. 1.

**మలుపు.** దే. ప్రే. మలుగఁజేయు. 1. ఆర్చు; 2. నశింపఁజేయు. అచ్చ. యు, కాం. 314; 3. (దూగలు లోనగు వానిని) మల్లించే—మళ్ళించే, మఱలోలు.

**మలుసంజె.** ద్వ. వి: చూ, రూ_మఱుసంజె.

**మల్క.** దే. వి: చూ, రూ-మఱక

**మల్కు.** దే. వి: చూ, రూ-మలుకు. శశాం. 5, ఆ. 7.

**మల్గు.** దే. వి: చూ, రూ—మలుగు.

**మల్చు.** దే. స. క్రి: చూ, రూ-మలుచే. (తఱిమెనఁజెట్టుటకు.—విజ. 1, ఆ. 132 )

**మల్ల.** వై. వి. = మల్లక. మట్టికంచెము: చూ, హరివాణము (భాండము. 3.)

**మల్లకము.** సం. వి. అ. పుం, ఆ. స్త్రీ. 1. = మల్ల._పై.—; 2. దీపపు ప్రమిద: చూ, హరివాణము (పాత్రము. 6.); వా. 3. అపరకర్మమందలి పిండివంట (చూ, చతురంగులము.) [ధుఁడు. 2.

**మల్లకుఁడు.** దే. విశే. కలినుఁడు: చూ, వ్యా

**మల్లగుల్లము.** దే. వి: వాదులాట.

**మల్లచిప్ప.** వా. వి: (సం).—పారి.

**మల్లచేఱుచే.** ద్వ. అ. క్రి. (మల్లట + చేఱుచే) భుజాస్ఫాలనము చేయు. హరి. పూ. 6, ఆ. 136. [చేఱుపు.

**మల్లచేఱుచేట.** ద్వ. వి. భుజాస్ఫాలనము: మల్ల

**మల్లచేఱుపు.** ద్వ. వి.—పై.—

**మల్లట.** ద్వ. వి: రూ_మల్లాట, పోరాట.

**మల్లడి** దే. వి. 1: చూ, సంతాపము; 2. పెనఁకువ, గుద్దులాట: చూ, యుద్ధము.

**మల్లడించే.** దే. అ. క్రి. 1: చూ, వెంటిగొను; 2. అతిశయించే. భాగ. 4, స్కం. 515: చూ, సందడించే.

**మల్లడిగొను.** దే. అ. క్రి. 1: చూ, వెంటిగొను. హరి. పూ. 7, ఆ. 156; 2: చూ, పరితపించే; ప్రే. 3. మల్లడిగొలుపు. పాండు. 4, ఆ. 292.

**మల్లతాళము.** అం: చూ, జన్యతాళములు.

**మల్లబంధములు.** అం. కుస్తీలు, జెట్టిపోరాటములు. భాగ. దశమస్కం. పూ. 138: ఇవి ౧౦౦.—(వీనిని శీర్షికలలో చేర్చలేదు. ఇవి ఒకదానితరువాత నొకటిఁ దోడుగ సంబంధించియు సక్రమముగనుండును. అట్లు దీనికిఁదోడుఅని ఒకదానికొకటి కలిపి చేయువలెను.): ౧ దస్తీ (హస్తము), ౨ ఒకయించి (కత్తెరి), ౩ ఉల్‌రాదూప్ (బోరగిలవేసి ముంచేట), ౪ పఛాడ్ (నిపాతనము), ౫ కస్తీబాక్ (పాదసంఘర్షణము), ౬ ఉల్‌తా బద్‌లీ (వ్యతిరేకముగా మార్చుట), ౭ పిఛలీ (పృష్టము), ౮ ఫర్‌షీ (సమీకరణము), ౯ ఫరేబా-ఫరేదా (మోషణము), ౧౦ లుకాస్ (ఊఁపు), ౧౧ ఝూలీ (ఉద్ధారణము), ౧౨ డగ్‌బేక్ (గుల్ఫశృంఖుల), ౧౩ కసోటా (గ్రీవాతాడనము), ౧౪ దూప్ (నిమజ్జనము) ౧౫ ఉల్‌రాకఫా (పర్యామర్షము), ౧౬ ఉల్‌తాలుకాన్ (వ్యతిరేకముగా నూఁపుట), ౧౭ లప్టీ (చుట్టచుట్టుట), ౧౮ దూకీ (కూర్పరాకర్షణము), ౧౯ కోనిటాల్ (కూర్పరాపనయనము), ౨౦ భైరా (బధిరము), ౨౧ భితర్ (బాహ్యము), ౨౨ ఉతార్ (అవతారణము), ౨౩ ఝూలీ, ౨౪ డగ్‌బేటీ (చరణశృంఖుల), ౨౫ కొన్యా (న్యో) భర్నా (కూర్పరాపూరణము), ౨౬ ఉల్టాబిభాన్ (ఉత్తానపాతనము), ౨౭ కిలావర్ (ఆకస్మికోపవేశనము), ౨౮ గిర్దబాన్

(కక్షపరివేశము), ౨౯ గావ్‌పఛాడ్ (ఆకస్మికనిపాతనము), ౩౦ గందవా (గార్దభనిపాతనము), ౩౧ ఛాపా (అగ్రిహము), ౩౨ కిలావర్ (ఆకస్మికోపవేశనము) (౨౭-౨౯). ౩౩ ఉల్టాజేడీ (ప్రతిశృంఖల). ౩౪ ఛాబన్ (చతుర్దిశావరణము), ౩౫ చాబూక్ (విస్మారణము), ౩౬ ఉల్టాపట్టి (వెనుకకుఁజొట్టుట), ౩౭ పయిరేకేదస్తీ (పాదతాడనము), ౩౮ ఉల్టాకసోటా (పృష్ఠనిబంధనము), ౩౯ డుప్కీ (అవగాహనము), ౪౦ సరేకసోటా-సర్కసోటా (శిరోబంధనము), ౪౧ అఘేరాపట్ — అఘోరాపట్ (ద్విగుణబంధనము), ౪౨ బగేలీ (కక్షము), ౪౩ ఉలబ్‌దాన్ (శాతనిపాతనము), ౪౪ షత్‌రంజి (చతురంగము), ౪౫ ఉల్టాదూప్ (వామ పాదన్యాసము), ౪౬ కస్తీబార్ (౭౯) (అనలగ్రాకర్షణము), ౪౭ బహిర్వా (బధిరము), ౪౮ దడ్‌భరానా (కబంధపూరణము), ౪౯ రూమ్ (పరివేషము), ౫౦ గోదీ (బడి), ౫౧ బహిరా (శ్రీవము), ౫౨ డుఫ్ (ముంపు), ౫౩ రూమ్ (౪౯ పరివేషము), ౫౪ పాంభరానా (చరణపరివేషము), ౫౫ చౌకస్తీ (కవుప్పరివేషము), ౫౬ బహిర్వా (౪౭) (బధిరము), ౫౭ ధడ్‌భరాతి (వక్షత్యాగము), ౫౮ సీనేబన్ (ఊరోనిరోధము), ౫౯ నక్‌సూటా (ముక్కునొక్కుడు), ౬౦ కిలావర్ జంగ్ (జానువిన్యాసము), ౬౧ సీనేతడుఖ్ (ఊరోభగ్నము), ౬౨ నాగిన్ (నాశికానిరోధము), ౬౩ పాంభరానా (వామపాదతాడనము), ౬౪ బందోటా (నిర్బంధము), ౬౫ లప్టీ (పరివేషము), ౬౬ దూలీ (ఉయ్యాల), ౬౭ ధోబిఘాట్ (రజకధావనము), ౬౮ సవారి-ధపా (పరివేశము), ౬౯ సకోతా (హస్తాకర్షణము), ౭౦ ఘాటాల్‌ఛరానా (చతుష్కరణబంధము), ౭౧ దగ్‌జేడీ (౧౨-౨౪) (పదశృంఖల), ౭౨ గజ్‌జేడీ (గజశృంఖల), ౭౩ కస్తీబాక్ (అపసుదిపాదము), ౭౪ బాగ్లీ-బగ్లీ (కక్షము), ౭౫ గంధడా-గధడా! (సవ్యపాదతాడనము), ౭౬ ఉల్టాగజ్‌జేడీ (వ్యతిరేకగజశృంఖల), ౭౭ పంజమొరోడి (కరనిపీడనము), ౭౮ ఉల్టాగజ్‌జేడీ (వ్యతిరేకద్విపశృంఖల), ౭౯ గిర్దహాన్ (౨౮), ౮౦ ఉల్టాముట్ఠా (ప్రతికూలబంధము), ౮౧ ఛాక్లీ (కరతాడనము), ౮౨ చాబక్ (౩౪) (విశావరణము), ౮౩ లప్టీ (౧౭-౬౫) (పరివేషణము), ౮౪ ఉల్టాపఛేడీ (పృష్ఠనియాతనము), ౮౫ పన్టిట్ (ఉద్ఘాతపాదము), ౮౬ కుర్చి (౧౦౦) (సింహాసనము), ౮౭ ఝూలీ (డోల), ౮౮ పన్టిట్టా (చరణవిమయము), ౮౯ కిలావర్ (౨౭-౩౨) (ఆకస్మికోపవేశనము), ౯౦ ఖుప్‌ఛడ్ (కక్షన్యాసము), ౯౧ వన్ (ఏకము), ౯౨ భహాటీ (తిరుగుడు), ౯౩ ఆదాధడ్‌కా (అర్ధకంకాళము), ౯౪ ఏక్‌లంగ్ (ఒంటికుంటి), ౯౫ లప్టీదాబ్ (నిహింసనము), ౯౬ జన్‌ధడా (పార్శ్వాకర్షణము), ౯౭ గజ్‌మహార్ — గజ్‌మహిర్ (గజచంద్రుఁడు, ౯౮ నయ్‌ఫరా (ప్రకోష్టపీడనము), ౯౯ డుప్‌కీ (పాదద్వయాకర్షణము), ౧౦౦ సుడీ.) "కుస్తీమల్లయుద్ధబోధిని" అను గ్రంథమునందు వీనివివరణములన్నియు చూడవలయును. కిమ్మతు రు 0-8-0 గ్రంథకర్త భాగవతుల లక్ష్మీపతి శాస్త్రి గారు, తాలూకా రామచంద్రపురము.); (ఈ శాస్త్రవిషయములంతరించినను గొన్నిలోకాచారంబుగానున్నవి ఇందువివరింపఁబడియె.)

శద్వి.—౧. దండెలు 12, ౨. గతులు 12, ౩. పరువప్పు 12, ౪. మొనలు12, ౫. కాయ మానములు 12, ౬. విసరులు 14, ౭. ఉప పీఠములు 16, ౮. విన్నాణములు 32, (ఆం, భా. ద్వి. కు. 209), ౯. పరిచార ములు 32, ౧౦. నలుకులు 3, ఇట్టి లక్షణము లనేక ములీమల్లశాస్త్రసాంప్రదాయమువలనఁ దెలియఁదగు. (వీని వివరములకు శీర్షికలం జూడుము.) న మఱియు కొన్ని తెనుఁగుఁ బేళ్ళఁ బరగుచున్నవాని నిటఁ బొందుపఱు పఁబడును. వానిని సందర్భమునుఁబట్టి పైవా నితో సమన్వయించుకొనవలయును.—౧. ఆయు ధము.—చేతాౖడు; ౨ ఆయుధాగ్రము—ము లు— మల్లు; ౩. పరికరములు.—కం బము, కటిక-కట్టిక, కొణత—కొణతము-కొణిత, నీల గోతాము, బాలసంగడము, మోడు, లోడీ-లోడు, సంగడము; ౪. కుస్తీలతావునకు.- పెక్కణము-పైక్క ణము. (సం)- ప్రేక్షణము; ౫. యుద్ధక్రి యలు.- ఉప్పరించే, ఉప్పళించే, కలయు మెలఁకువ; ౬. మెలఁకువలకు.- ఇంగళింపు, కాలిపాదువ, జెంపు, టెక్కు; ౭. విజ్ఞానము నకు.—ఉపతాయి; ౮. విద్యాభేదములు.— కన్నాత, గస్తాలు, తాళాలు-దాళాలు, దం డెములు, దింకలు, పావుపావులు, పుట ములు, మండీలు, లాగులు ఇత్యాది. (చూ, ఉపవిద్యలు.) (సర్వార్థసారసంగ్రహము).

మల్లము. సం. వి. అ. పుం: చూ, మల్ల.

మల్లయుద్ధము పా: చూ, మల్లబంధములు.

మల్లగము. దే. వి. 1. గర్వము: చూ, హం కారము; విశే. 2. మదించినది. కళా. 6, ఆ. 222.

మల్లశాస్త్రము. అం: చూ, మల్లబంధములు.

మల్లసాల. వై. వి. భోజనశాల. హరిశ్చ. 4, ఆ. 193: చూ, సదనము. 1.

మల్లాట. ద్వ. వి: రూ, మల్లట, పోరాట: చూ, యుద్ధము. [4, ఆ. 115.

మల్లాడు. ద్వ. అ. క్రి: చూ, వెంటిగొను. స్వా.

మల్లామడి. దే. విశే. 1: చూ, పీడితము; 2. పీడితుఁడు. ఉ. హరి. 5, ఆ. 166.

మల్లారము. దే. వి: చూ, రూ-మలారము. 1.

మల్లిక. సం. వి. ఆ. స్త్రీ. = మల్లియ *: చూ, మల్లె. 1; 2. మట్టిపాత్రము: చూ, భాండము. 3; అం. 3. (శోషణము): చూ, మన్మథబాణములు; 4. (మర్త్రిక): చూ, జన్యతాళములు.

మల్లికము. సం. వి. అ. పుం. మాసిన ముక్కు కాళ్లుగల హంస: చూ, హంస. 1.

మల్లికాక్షము. సం. వి. అ. పుం. 1. మాసిన ముక్కు-కాళ్లుగలహంస: చూ, హంస; 2. తెల్లని కన్నులుగల గుఱ్ఱము: చూ, హయము.

మల్లికాఛదనము. సం. వి. అ.న: చూ, మల్లెఆకు.

మల్లికామోదము. అం: చూ, జన్యతాళములు.

మల్లికార్జునలింగము. అం: చూ, జ్యోతిర్లింగములు.

మల్లియ వై. వి.=మల్లికా. రూ-మల్లె, మల్లె తీఁగె*: చూ, వాసంతి. 2.

మల్లు వై. వి. 1.=భల్లుక. కోఁతి· చూ, వాన రము; 2 జెట్టిపెనఁకువ: చూ, యుద్ధము; వా. 3. మల్లుతాను: చూ, వస్త్రము.

మల్లుఁడు. సం. వి. అ. పుం. 1. జెట్టి: చూ, సాదనకాఁడు. 1; విశే. 2: చూ, శ్రేష్ఠుఁడు.

మల్లుకట్టు. ద్వ. స. క్రి. అడ్డగించే: చూ, సంరోధించే.

మల్లుతాను. వా. వి. మల్లుబట్ట: చూ, మల్లు. 3.

మల్లుపెనఁగు. ద్వ. అ. క్రి. జెట్టిపెనఁకువగా పెనఁగు.

మల్లె. వై. వి.=మల్లికా. రూ-మల్లియ. 1: చూ, వాసంతి. 2; 2.=మల్లక: చూ, మల్ల; 3 ఉప శాఖ: చూ, శాఖ. 1. [మల్లికాఛదనము.

మల్లెఆకు. వా. వి. (సం). —అళ్మంతకము,

మల్లెజేగులు. ద్వి. వి: చూ, రాబందు.

మల్లెపువ్వు. వై. వి: (సం).—మకురము: చూ, వాసంతి. 2.

మల్లెమొగ్గలు. ద్వి. వి. బ. 1. మెడనగ: చూ, భూషణము. 2; 2. కుందముకుళములు, గువాకము-గూవాకము: చూ, వాసంతి. 2.

మల్లెలగుది. ద్వి. వి. మల్లెపూగుత్తివలె మనోజ్ఞ మగుటచే కుక్కకియ్యఁబడినపేరు. స్వా. 4, ఆ. 32: చూ, శివఁగి. 2.

మల్లెలు. దే. వి. బ. 1: చూ, ధాన్యము; 2. స్ఫోటకజనితక్రియు.

మల్లెశ్రీగంధులు. మి. వి. బ: చూ, ధాన్యము.

మవురి. దే. వి. రూ-మూరి: చూ, నాగసరము. 1.

మవ్వము. దే. వి. 1. కోమలత. నిర్వ. 5, ఆ. 105: చూ, సౌకుమార్యము. 1; విణ. 2. కోమలము. కళా. 7, ఆ. 174: చూ, సుకుమారము. 2.

మశకము. సం. వి. అ. పుం. 1. ఘోషము, దంశి, మలిమ్లుచము, రణరణము. దోమ; తద్వి.—౦. ఘోణి. (తె).—ఏనికదోమ, తొండపుదోమ; ౩. చిన్నదోమకు.-(తె)-చీఁకటియీఁగ. (చూ, సరఘు); 2. దేహము విరియురోగము: చూ, రోగము. 1.

మశహరి. సం. వి. ఈ. స్త్రీ: చతుష్కి, జాలిక. (తె).—దోమతెర: చూ, వస్త్రము.

మశాఖుత్తు. వా. వి. 1. భూమికిపెట్టిన ఎరువు: రూ-మషాఖుత్తు, మరమ్మతు-మరమ్మత్తు; 2. శిల్పులుచేసిన వస్తువులకు మజూరి: మషాఖుత్తు, మజూరి.

మషాఖుత్తు. వా. వి.—పై.—

మషాతు. వా. వి. నేలకొలుచుచేట, సర్వే.

మషాలు. వా. వి. కరదీపిక: చూ, స్నేహాశము.

మషాల్జీ. వా. వి. దివిటీపట్టువాఁడు, దీపము వెలిగించువాఁడు.

మషి. సం. వి. ఇ, ఈ. స్త్రీ.=మసి రూ-మసి. కాకితమువ్రాసెడుమసి: మసి.(తె).—మసి.

మషీమణి. సం. వి.ఇ. స్త్రీ. (తె).—మసిబుడ్డి.

మస. దే. వి: చూ, విలాసము. 2.

మసఁగు. దే. అ. క్రి: చూ, విజృంభించు. హరి, పూ. 7, ఆ. 167.

మసక. వై. వి. రూ-మసకన. 1.=మేచకః చూ, మునిచీఁకటి. జై. 7, ఆ. 193; స్వా. 4, ఆ. 37; 2.=మేచకః. ఇంచుకనలుపు: చూ, వర్ణము. 6.

మసకన. వై. వి.=మేచక.—పై.—(ఆమ్రేడితమందు మసమసకన.)

మసకపుఁబాము. దే. వి. సురతమొనరించుపాము: చూ, సర్పము.

మసకము. దే. వి. 1. రతి. భో. 5, ఆ. 118: చూ, సంయోగము; 2 సంభోగేచ్ఛ. ఉ, హరి. 3, ఆ. 64: చూ, వాంఛ; 3. అహిరతి: చూ, మసకలుపాముట. [ప్రయోగము.

మసకలుపాముట. దే. వి. అహిరతి: చూ, సం

మసకొను. దే. అ. క్రి. (మసకము + కొను) 1. సంభోగేచ్ఛఁగొను; ప్రే. 2. మసకొల్పు. అచ్చ. అ, కాం. 34.

మసటు. దే. వి. రూ-మస్టు 1. మురికి. పాండు. 5, ఆ 41: చూ, మలినము. 1; 2. నింపిరి: చూ, మలము. 1.

మసడు. దే. వి.—పై.—

మసనము. వై. వి.=శ్మశానమ్: చూ, శ్మశానము.

మసమసకన. వై. వి: చూ, మసక. 1—2. (మునిచీఁకటికి.—జై. 2, ఆ. 101.)

మసర. దే. వి. 1. ధూసరవర్ణము: చూ, వర్ణము 6; విణ. 2. ధూసరవర్ణముగలది.

మసరు. దే. వి. ఆవేశము. మార్క. 6, ఆ. 66.

మసలిక. దే. వి. 1. మాంద్యము, ఆలస్యము: చూ, విలంబము. 1; విణ. 2: చూ, మంథరము. 2; 3: చూ, మంథరము. 3.

మసలు దే. అ. క్రి. ఆలస్యముచేయు: చూ, విలంబించు. 3; 2. నీళ్లుమలమల(సలసల) కాగు; 3. చూ, విహరించు; 4: చూ, వెనుకదీయు; 5 చూ, సంచరించు.

మసలుకొను. దే. అ. క్రి. —పై.—(విహరించుటకు.—భాగ 3, స్కం. 508).

మసారము. సం. వి. అ. పుం. ఇంద్రనీలము. పాండు. 2, ఆ. 44: చూ, రత్నము. 1.

మసాల. వా. వి. రూ-మసాలా. 1. పోగపు సరకులు: చూ, సంబారము; 2 పశువులు లోనగువాని వ్యాధులకిచ్చెడు మందు; 3. తాంబూలములోని పరిమళ ద్రవ్యముల గుండ; 4. కారపుసరకులు.

మసాలా. వా. వి.—పై.—

మసి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1.=మసి: చూ, రూ—మషి; ఈ. స్త్రీ. 2. పెద్దసదాప*: చూ, సదాప; వై. వి. (1) నలుపు: చూ, వర్ణము. 6; (2)=మషి: చూ, బొగ్గు; (3): చూ, మలినము 1; (4).=మసి: చూ, మసి. 1.

మసికట్టు. ద్వ. వి. బంగారులోనగువానిచిలుము.

మసికోఁతి. ద్వ. వి. నల్లకోఁతి: చూ, వానరము.

మసిబుడ్డి. మి. వి. (సం).—మషీమణి.

మసిలె. దే. వి. టాకుబండి: చూ, శకటము. 1.

మసీదు. దే. వి. తురకల ప్రార్థనామందిరము: చూ, సదనము. 1.

మసుర. సం. వి. ఆ. స్త్రీ. రూ-మసూర. 1: చూ, వేశ్య; పుం. స్త్రీ. 2. చిఱుసెనగలు: చూ, సెనగలు.

మసూర. సం. వి ఆ. స్త్రీ, పుం. స్త్రీ-పై.-

మసూరము. సం. వి. అ. పుం. బిల్లతలగడ: చూ, లోడు. [చూ, సర్వానుభూతి.

మసూరవిదళ. సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ*:

మసూరి. సం. వి. ఈ. స్త్రీ. రూ-మసూరిక. ఒకరకముగజ్జి: చూ, విదర్చిక. (చూ, వ్రణము).

మసూరిక. సం. వి. ఆ. స్త్రీ 1: చూ, మసూరి; 2. (రూ-మసూచిక-మశూచిక): చూ, స్ఫోటకము. [పకనాపము. 1.

మసృణ. సం. వి. ఆ. స్త్రీ. నల్లగిసె*: చూ,

మసృణము. సం. విశే. 1. చిక్కనిది: చూ, స్నిగ్ధము. 3; 2. నున్ననిది: చూ, స్నిగ్ధము. 2. (మసృణఅనికొందఱు).

మసెల. దే. వి. అటక: చూ, సదనము. 1.

మసోదా. వా. విశే. చిత్తువ్రాసినది: చూ, ముసాయిదా. [వేణువు.

మస్కరము. సం. వి. అ. పుం. వెదురు*. చూ,

మస్కరి. సం. వి. న్. పుం. 1: చూ, సన్యాసి; 2: చూ, యాచకుఁడు. 1.

మస్టు. దే. వి: చూ, రూ—మసటు.

మస్తకము. సం. వి. అ. పుం, న. రూ—మస్తము. తల: చూ, శిరము. 1.

మస్తకి. వా. వి. ఒకరకముమందు.

మస్తము. సం. వి. అ. న: చూ, రూ—మస్తకము.

మస్తరించు. దే. స. క్రి. లోఁబఱచు. కాశీ. 5, ఆ. 236: చేతులప్పళించు.

మస్తరు. దే. వి. 1. లోఁకువ: చూ, వశము. 1; వా. 2. పనివాండ్ర మొత్తముపద్దు.

మస్తి. వై. వి.=మదహస్తి. మదించినయేనుఁగు: చూ, హస్తి. [మెదడు.

మస్తిష్కము. సం. వి. అ. న. తలమెదడు: చూ,

మస్తీ. వై. వి.=మదహస్తి: చూ, రూ-మస్తి.

మస్తు. వై. వి. 1.=మత్త. మదము: చూ, హామిక; దే. వి. 2: చూ, సమృద్ధి; 3. మీఁగడ: చూ, స్తన్యము; 4. చదరంగమందు రాజు తరువాత నొక జంతువును ఉంచియాడెడు ఆట.

మస్తువాఁడు. ద్వ. వి. మత్తుఁడు: చూ, సోమారి.

మస్తువు. సం. వి. ఉ. న: చూ, మండము. 1.

మస్థికాస్థి. సం. కపికంఠుకము, శిరోస్థి: చూ, శల్యము. 1.

మహంతు. హి. వి. దేవస్థానమునకు ధర్మకర్తృత్వము జేరిగించే బైరాగి, మఠాధిపతిగా నుండు బైరాగి (అని కొందఱు): చూ, సన్యాసి.
మహాజేరు. వా. వి. పెక్కుమంది చేరి వ్రాసికొను ప్రార్థనాపత్రము. (పిటీషను, అర్జీ.)
మహజ్జోతులు. వై. వి. బ. దీపభేదము: చూ, స్నేహాశము.
మహతి. సం. వి. ఈ. స్త్రీ. 1. నూఱు తంతులుగల నారదుని వీణ: చూ, వీణె; 2 తెలుఁగు వ్యాకరణమున తిర్యగితర స్త్రీ వాచకశబ్దములకు సంజ్ఞ; విణ. 3. గొప్పది: చూ, నుర. (3); అం. 4: చూ, తతవాద్యములు.
మహత్తత్త్వము. అం; చూ, ఆవరణములు.
మహత్తు సం. వి. త్. న. 1. దొరతనము: చూ, స్వారాజ్యము; పుం. 2 బుద్ధి తత్త్వము: చూ, స్వభావము; 3. పురుషవాచక శబ్దములకు సంజ్ఞ: పుంలింగము; విణ.4. మహత్త్వమును తెలుపును: అఁట; 5: చూ, మహతి. 3;అం. 6: చూ, ఆకాశములు. [ఔదార్యము.
మహత్త్వము. సం, వి. అ. పుం: ఉదారత్వము,
మహత్సర్గము. అం: చూ, సృష్టిసర్గములు.
మహదాత్మ అం: చూ, ఆత్మలు.
మహద్భయము. సం. వి. అ. న: చూ, రూ—మహాభయము. [సన్మానితుఁడు.
మహనీయుఁడు. సం. విణ. గొప్పవాఁడు: చూ,
మహమహానాఁడు. వా. వి. ఇప్పుడును కాదు గదా ఎల్లప్పుడును (ముందు వెనుకలయందును) [మహస్సు.
మహము. సం. వి. అ. పుం: చూ, రూ—
మహర్లోకము. అం: చూ, ఊర్ధ్వలోకములు.
మహలక్ష్మి. అం:చూ,రూ—మహాలక్ష్మి(వాడుక).
మహలయము.వా.సం.వి:చూ,రూ-మహాలయము.
మహర్షులు. అం. 1: చూ, గోత్రము. 13; 2: చూ, ఋషిశ్రేష్ఠులు.

మహాలు. వా. వి. 1. దేశములోని భాగము; 2: చూ, రాజమందిరము; 3. ఉప్పుపండుభూభాగము: చూ, భూమి.1. [చూ, సేద్యము.
మహాసూలు. వా. వి. రూ-మహసూల్లు. పంట:
మహాసూలుదారు.వా. వి: చూ, నాయఁకవాడి.
మహస్సు. సం. వి. స్. న. 1. తేజము: చూ, వెలుతురు. 1; 2. ఉత్సవము: చూ, సంబరము. 3.
మహసూలు. వా. వి: చూ, రూ—మహసూలు.
మహసూలుదారు. వా. వి: చూ, రూ-మహసూలుదారు.
మహాంగము. సం. వి. అ.పుం:చూ, లొట్టిపిట్ట.
మహాకందము. సం. వి. అ. పుం. 1: చూ, వెల్లుల్లి*; 2. దుంపకంద*: చూ, సూరణము.
మహాకరంజము. సం. వి. అ. పుం. కానుగు*: చూ, శాదఘ్నము.
మహాకారము. అం: చూ, లక్ష్యములు
మహాకారవేల్లము. సం. వి. అ. పుం పెద్దకాఁకర*: చూ, సుషవి. 1.
మహాకాల. సం. వి. ఆ. స్త్రీ: చూ, కపిముష్టి*.
మహాకాలుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2. ఒక శివభటుఁడు.
మహాకాళీమతము. అం: చూ, తంత్రములు.
మహాకావ్యము. అం. (అప్పుడప్పుడు కవి చెప్పిన పద్యములు (గ్రంథస్థములుగావు.) ఇదిసంఖ్యాబద్ధము, అసంఖ్యాబద్ధము అని యిఱుతెఱంగులు (౧)సంఖ్యాబద్ధము ముక్తకాదికము.— ౧. ముక్తకము, ౨. ద్వికము, ౩. త్రికము, ౫. పంచరత్నములు, ౮. వారణమాల, ౯. నవరత్నములు, ౧౨. భాస్కరమాలిక, ౧౬. శశికళ, ౨౭. నక్షత్రపంక్తి, ౩౦. త్రిశంతి, ౩౨. రాగమాల, ౫౦. పంచాదశ, ౧౦౦. శతకము, ౧౦౮. అష్టోత్తరశతము, ౭౦౦. సప్తశతి;(౨) అసంఖ్యాబద్ధము రగడ, గద్య, ద్విపద, దండక, మంజర్యాదులు. పైనిఁ

జెప్పిన లక్షణములుగలది మహాకావ్యము. (చూ, క్షుద్రప్రబంధము.)
మహాకులీనత. అం: చూ, నాయకగుణములు.
మహాకులుఁడు. సం. విశే: చూ, సాధువు. 3.
మహాకోశాతకి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పెద్ద బీర*.
మహాక్కర. పా: చూ, వృత్తము. 1. ("ఒక ఇనగణమును, అయిదింద్రగణములును, ఒక చంద్రగణమును గలిగి యయిదవగణాద్యక్షరము యతిగాఁగల వృత్తము.)
మహాక్షితి. అం: చూ, సంఖ్యాభేదములు.
మహాక్షోణి. అం.—పై.—
మహాక్షోభము. అం.—పై.—
మహాగణులు. పా. జంగాల గురువులబిరుదు.
మహాజంబువు. సం. వి. ఉ. పుం: చూ, పెద్ద నేరేడు*.
మహాజాలి. సం. వి. ఈ. స్త్రీ. పచ్చ పువ్వుల ఆవడ*: చూ, హ్రస్వగవేధుక.
మహాజ్యోతిష్మతి. సం. వి. ఈ. స్త్రీ. లతావిశేషము: చూ, లత. 1.
మహాఝురసి. సం. వి. ఈ. స్త్రీ: శమల*.
మహాతండువు. సం. వి. ఉ. పుం, ఊ. స్త్రీ. పెద్దతెడ్డు: చూ, హరివాణము(పాత్రము. 6.)
మహాతలము. అం: చూ, అధోలోకములు.
మహాతార. సం. వి. అ. స్త్రీ: చూ, మనోరమ. 1.
మహాతిలము. సం. వి. అ. పుం: చూ, పెద్దనువ్వు*.
మహాతుక. సం. వి. అ. స్త్రీ. సన్నయేలకి*: చూ, పత్రిల.
మహాత్మగుప్త. సం. వి. ఆ. స్త్రీ: చూ, పెద్ద దూలగోవెల*. [చూ, పల్లు. 1.
మహాదంతము. సం. వి. అ. పుం. ఏనుఁగుదంతము:
మహాదమనము. సం. వి. అ. పుం: చూ, రుచి. 5.
మహాదశలకు అంతర్దశలను గట్టు విధము. పా. ఎవని మహాదశలో నెవనియంతరము కనుఁగొనవలెనో నామహాదశానాధుని దశా సంవత్సర సంఖ్యను అంతర్దశానాధుని మహాదశా సంవత్సర సంఖ్యచే గుణించవలెను. అట్లు గుణించేఁగా వచ్చినయంకెలు మూఁడింటికన్న నెప్పుడు హెచ్చుండనేరవు. అట్లు గుణించేఁగావచ్చిన యంకెలలో మొదటి యంకెలను నెలలను కొనుము. చివరయంకెను మూఁడింటిచేత గుణించవలెను. గుణించేఁగా వచ్చినవి రోజులను కొనుము. మొ. (ఇందుకు మఱియొక సూత్రముకొఱకు "చూ, అంతర్దశ.")
మహాదశాశేషము. పా. జన్మనక్షత్ర ఏష్యఘటికలను జననకాల మహాదశసంఖ్యచేత గుణించవలెను. గుణించేఁగావచ్చిన మొత్తమునుబుక్తాద్యంతము చేతనుభాగించవలెను. భాగించేఁగా వచ్చినవిభక్తము సంపత్సరములగును. శేషము మిగిలిన, దానిని 12చేతను గుణించి బుక్తాద్యంతము చేతను భాగించవలెను. భాగించేఁగావచ్చిన విభక్తము నెలలగును. శేషముమిగిలిన, దానిని 30 చేతను గుణించి బుక్తాద్యంతము చేతను భాగించినయెడలవచ్చే విభక్తము దినములగును. శేషముమిగిలినదానిని60 చేతను గుణించి బుక్తాద్యంతముచేతను, భాగించినయెడల వచ్చే విభక్తముగడియలగును. మొ.
మహాదానములు. అం: చూ, దానములు.
మహాదేవతంత్రము. అం: చూ, తంత్రములు.
మహాదేవతలు. అం: చూ, దేవతలు.
మహాదేవుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
మహాదైత్యుఁడు. సం. వి. అ. పుం. పెద్దతొలివేలుపు: చూ, రాక్షసుఁడు. 1.
మహాద్రావకము. అం: చూ, ద్రావకములు.
మహాద్రోణము. సం. వి. అ. పుం: చూ, పెద్దతుమ్మి*.
మహాధనము. సం. వి. అ. న. 1. చిల్లమడ్డి: చూ, సల్లకి; 2. బంగారు: చూ, లోహము. 1; 3. కృషి: చూ, సేద్యము; 4. గొప్పవెలగలబట్ట: చూ, వస్త్రము; 5. గొప్పవెలగలవస్తువు: చూ, సరకు. 2; విశే. 6. గొప్ప వెలగలది.

మహానటుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

మహానరకము. అం: చూ, నరకములు.

మహానసము. సం. వి. అ. న.=పానసము. వంట యిల్లు: చూ, సదనము. 1.

మహానసశశన్యాయము. పా. వంటయింటి కుందేలు ఎక్కడికి పోఁగలదనురీతి.

మహానాటకము. అం. (ఈగ్రంథమును హనుమంతుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

మహానాభము. అం: చూ, శస్త్రములు.

మహానిధి. అం: చూ, సంఖ్యాభేదములు.

మహానిరయము. అం: చూ, నరకములు.

మహానిశ. సం. వి. ఆ. స్త్రీ. రాత్రియొక్క రెండుమూఁడు జాములవేళ: చూ, రాత్రి.

మహానీలము. సం. వి. అ. పుం. 1. సింహళద్వీపమునందుఁ గలిగిన యింద్రనీలమణి: చూ, రత్నము. 1; 2: చూ, భృంగరాజము*.

మహానీలుఁడు. సం. వి. అ. పుం. దేవయోని సర్పము: చూ, సర్పము. [చూ, సుగృహము.

మహాపక్షము. సం. వి. అ. పుం. కన్నెరేడి:

మహాపథము. సం. వి. అ. పుం. 1. ప్రాణాంతము; 2. రాజమార్గము: చూ, మార్గము. 1; అం. 3: చూ, నరకములు.

మహాపద్మము. అం. 1: చూ, నిధులు; 2: చూ, సంఖ్యాభేదములు; 3. దేవయోని సర్పవిశేషము: చూ, సర్పము. [పల్లేరు. *.

మహాపలంకష. సం. వి. ఆ. స్త్రీ: చూ, పెద్ద

మహాపాతకములు. అం. స్వర్ణస్తేయము, సురాపానము, బ్రహ్మహత్య, గురుపత్నీగమనము, మహాపాతకసహవాసము (చూ, పంచకము.)

మహాపాతకసహవాసము. అం.—పై.—

మహాపారేవతము. సం. వి. అ. పుం: చూ, పెద్దయీడ*. [పెద్దమ్రింగ. *.

మహాపిండీతకము. సం. వి. అ. పుం: చూ,

మహాప్రతజీవి సం. వి. ఈ. స్త్రీ: చూ, పెద్దముంగ*.

మహాపురాణములు. అం: చూ, పురాణములు.

మహాప్రళయము. సం. వి. అ. పుం. లోకనాశనము, బ్రహ్మక్షయము: చూ, సంవర్తము. 1. (చూ కల్పము 1) [పర్వములు.

మహాప్రస్థానగమనము. అం: చూ, కలియుగ

మహాప్రస్థానికము. అం: చూ, భారతపర్వములు.

మహాప్రాచీరము. సం. వి అ. పుం: చూ, సముద్రము. [చూ, సురభిపత్రి.

మహాఫల. సం. వి. ఆ. స్త్రీ. రాజజంబువు*.

మహాఫలము. సం. వి. అ పుం: చూ, పిరుగుమ్మడు*.

మహాబల. సం. వి. ఆ. స్త్రీ. అవర్తని, చర్తరంగ. (తె).—సాబతస, నులితస; తద్వి.—గాత్రిస్ఫుకము. (తె).—తస.

మహాబలము. సం. వి. అ. న. సీసము: చూ, లోహము. 1.

మహాబలుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వాయువు; 2: చూ, బుద్ధుఁడు; విశ. 3. మిక్కిలిబలము కలవాఁడు: చూ, శక్తుఁడు.

మహాభయము. సం. వి. అ. న. రూ-మహద్భయము. మిక్కిలివెఱపు: చూ, సాధ్వసము.

మహాభాగ్యము. సం. వి. అ. న. 1. గొప్పసంపద. "ఆరోగ్యమే మహాభాగ్యము": చూ, సంపత్తి. 1; అం. 2: చూ, నాయకగుణములు.

మహాభూరి. అం: చూ, సంఖ్యాభేదములు.

మహాభైరవము అం: చూ, తంత్రములు.

మహామాత్రుఁడు. సం. వి. అ. పుం. 1. కార్యసహాయుఁడు: చూ, వ్యవహర్త. 2; 2. మావటివాఁడు: చూ, హస్త్యారోహుఁడు; 3: చూ, సంపన్నుఁడు. [బోడతరము *.

మహాముండిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, పెద్ద

మహామాయాశంబరము. అం: చూ, తంత్రములు.

మహామిద. సం. వి. ఆ. స్త్రీ: అనుధారిణి, మహామేద. *.

మహాముని. సం. వి. ఇ. పుం: చూ, బుద్ధుఁడు.

మహామూలము. సం. వి. అ. పుం: చూ, పెద్ద ముల్లంగి*: చూ, ముల్లంగి. [హస్తి.
మహామృగము. సం. వి. అ. పుం. ఏనుఁగు:చూ,
మహామేద. సం. వి. ఆ. స్త్రీ:చూ,మహామిద*.
మహాయజ్ఞములు. అం.(చూ, యజ్ఞములు; చూ, పంచకము) బ్రహ్మ, దేవ, భూత, పితృ, మనుష్యయజ్ఞములు. (ఇంకను జ్యోతిష్టోమాది యజ్ఞములును గలవు.) [చూ, రంభ. 2.
మహారంభ. సం. వి. ఆ. స్త్రీ. పచ్చయరఁటి*:
మహారజతము. సం. వి. అ. న. బంగారు: చూ, లోహము. 1.
మహారజనము. సం. వి. అ. న. 1.—వై.—; 2. కుసుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 2.
మహారణ్యము. సం. వి. అ. న: చూ, పేరడవి.
మహారథుఁడు. సం. వి. అ. పుం. 1. పదునొకండువేలమంది విలుకాండ్రతోఁ బోరెడి యోధుఁడు. తనను సారథిని గుఱ్ఱములను కాపాడుకొనుచు పోరెడియోధుఁడు (అని కొందఱు)(చూ, భటుఁడు): చూ, హంవీరుఁడు; విణ. 2. గొప్పరథముగలవాఁడు.
మహారాజపోషకులు. వా. ఏదేని యొక ఘనకార్యమునకు చేయూఁతనొసంగెడి సుకృతులు. "ఆంధ్ర వాచస్పత్యమునకు మహారాజపోషకులు మహారాజరాజశ్రీ శ్రీసాహిత్యసామ్రాట్టు డాక్టర్ ఆఫ్ లెటర్సు జయపురాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మహారాజా శ్రీశ్రీశ్రీ విక్రమదేవవర్మ బహద్దరువారు జయపురము." ఇత్యాది.
మహారాజికులు. అం: చూ, గణదేవతలు.
మహారాజు. సం. వి. అ. పుం. 1: చూ, బుద్ధుఁడు; 2. చక్రవర్తి: చూ, రాజు. 1.
మహారాజులు. అం: గయుఁడు, అంబరీషుఁడు, శశిబిందువు, అనంగుఁడు, పృథువు, మరుత్మంతుఁడు, మరుత్తు, సుహోత్రుఁడు, పరశురాముఁడు, శ్రీరాముఁడు, దిలీపుఁడు, నృగుఁడు, రంతిదేవుఁడు, యయాతి, మాంధాత, భగీరథుఁడు. (16) (చూ, రాజు. 1.)
మహారాత్రము. సం. వి. అ. పుం. అర్ధమురేయి: చూ, రాత్రి. [గములు (అంగము. 9.)
మహారాష్ట్రఘూర్జరి. అం: చూ, ఘూర్జర్యుపాం
మహారాష్ట్రబ్రాహ్మణులు. అం. (మహారాష్ట్రులు): చూ, బ్రాహ్మణులు. (ఘూర్జరదేశమునకు దక్షిణమునను, కన్నడదేశమునకుత్తరమునను, ఆంధ్రదేశమునకు పశ్చిమమునను నుండు దేశము మహారాష్ట్రదేశము. ఈదేశమున ప్రచారముగల భాషయు మహారాష్ట్రమే. ఆదేశమందలి బ్రాహ్మణులు మహారాష్ట్రులనంబడుదురు.)
మహారాష్ట్రము. అం: చూ, దేశములు.
మహారాష్ట్రస్త్రీ. అం. మహారాష్ట్రదేశపు ఆఁడుది: చూ, స్త్రీ.
మహారాష్ట్రుఁడు. సం. వి. అ. పుం.=మరాటి-మరాటీ,మరాటివాఁడు-మరాటీవాఁడు,అరె.
మహారౌరవము. అం: చూ, నరకములు.
మహాలయము. వా. సం. వి: చూ, మాలయము. "మహాలయ అమావాస్య".
మహాలక్ష్మి. సం. వి. ఈ. స్త్రీ. రూ-మహలక్ష్మి (వా).1:చూ,సరస్వతి; 2. కర్ణునిపెంపుడుతల్లి: చూ, రాధ. 2; 3. నారాయణశక్తి. తద్విశేషములు.— గ్రామదేవతలు. (తె).—అంకమ్మ-అంకాలమ్మ-అంకు; (తె)-ఆసిరమ్మ; (తె).—ఉప్పాలమ్మ; (సం).-ఊతి; (తె).—ఎఱ్ఱపోతమ్మ; (తె).—ఎఱ్ఱమారికమ్మ; (తె).—ఎల్లమ్మ; (సం).—కనకదుర్గ; (సం).—కర్ణసుత; (తె).—కాటెట్టి-కాటేటి; (సం).—కామేశ్వరి; (సం).—కాలిక-కాళిక; (సం).—కులాంకుర; (తె).—గంగనమ్మ-గంగమ్మ-గంగా

నమ్మ; (తె).—గంటలమ్మ-గంటాలమ్మ; (తె).-గొంతెమ్మ-గొంతేనమ్మ-గొంతేలమ్మ; (తె).—గొట్టాలమ్మ;(మి)-ధనమ్మ;(తె).-నూకాలమ్మ; (తె).—పల్లకమ్మ; (తె).—పళ్లాలమ్మ; (తె).—పసుపులమ్మ; (తె).—పెద్దింటమ్మ; (తె).—పోలక—పోలకమ్మ; (తె).—పోలేరమ్మ-పోలేరు; (సం).—మారి; (మి).—మరిడిమహాలక్ష్మి. (తె) మరిడెమ్మ-మారెమ్మ; (తె).-అమ్మవారు, అమ్మోరు, ఆటలమ్మ—ఆట్లమ్మ, పొంగులమ్మ; (తె).— ముత్యాలమ్మ; (తె) —ముసళ్లమ్మ; (సం).—మూలదేవి, మూలభద్రి; (తె).—మొగదారమ్మ; (సం).—శ్యామలాంబ. (తె).-సోమాలమ్మ. మొ (మిగత వానికి "చూ, సోమాలమ్మ."); వా. 4. లచ్చి: చూ, లక్ష్మి. 1.

మహావర్తి. అం: చూ, అశుభావర్తములు.

మహావాక్యము. పా. రెండుసామాన్యవాక్యముల సంబంధముగలది.

మహావాతగజన్యాయము. పా. గొప్పగాలిలో నేనుఁగులే కొట్టుకొని పోవుచుండఁగా నిఁక యల్పజంతువులలెక్క యేమిటనుకీతి.

మహావాతము. సం. వి. అ. న. 1. గాలితోఁ గూడినపెద్దవాన: చూ, వాన. 1; వా. 2. చేచ్చేవాతము. (చంపివేయునది.)

మహావాద్యములు. అం. భేరి, కాహళము, పటహము, శంఖము, జయఘంట. (5). (చూ, వీణె). [ములక. *.

మహావార్తాకి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పెద్ద

మహావిద్యలు. అం. వేదములు ౪, ఉపవేదములు ౪, అంతరంగవిద్యలు ౪, బహిరంగవిద్యలు ౬—మొత్తము ౧౮. (ఈమహావిద్యలవలన ౬౪ ఉపవిద్యలుగలిగి అన్నియు ౮౨ విద్యలయ్యె. ఈ ఉపవిద్యలయందొక్కొక్క దానియందవాంతరభేదములను గలిగియుండునట్టికిక్షాదిఉపవిద్యలను 41½ పొరటలో "ఉపవిద్యలు" అనుశబ్దముక్రిందఁజూచుకొనవలెను.)

మహావీరచరిత. అం. (ఈగ్రంథము భవభూతి వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

మహావీర్యుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు. [రహీనతానములు)

మహావ్రతము. అం: చూ, తానములు (చూ,

మహావ్రతి. సం. వి. ఇ. పుం: ఉరస్కుటుఁడు, జోటింగుఁడు, పంచపటుఁడు, బాలయజ్ఞోపవీతుఁడు.

మహాశంఖము. సం. వి. అ. న. 1. నొసలు: చూ, లలాటము; 2. మనుష్యునియెముక: చూ, శల్యము. 1; అం. 3: చూ, సంఖ్యాభేదము.

మహాశతావరి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దపిల్లపీఁచర*: చూ, శతావరి. [ద్రము.

మహాశయము. సం. వి. అ. పుం. చూ, సము

మహాశయుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సముద్రము; విణ. 2. గొప్ప యభిప్రాయముగలవాఁడు.

మహాశూద్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. గొల్లది: చూ, వేశ్రిత; 2. గొల్లవానిభార్య: చూ, ఆభీరి. 2.(చూ, భార్య.) [చూ, వేశ్రుఁడు.

మహాశూద్రుఁడు. సం. వి. అ. పుం. ఎఱ్ఱగొల్ల:

మహాశ్యామ. సం. వి. ఆ. స్త్రీ. జంతుకారి*: చూ, సురలి. [ముండిని*.

మహాశ్రావణిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మహా

మహాశ్రీ. సం. వి. ఈ. స్త్రీ. బౌద్ధదేవి: చూ, బుద్ధుఁడు. [పెన్నేరు*.

మహాశ్వగంధ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పెద్ద

మహాశ్వేత. సం. వి. ఆ. స్త్రీ. నల్లనేలగుమ్ముడు*: చూ, సర్వతోభద్రి.

మహాసంమోహనము. అం: చూ, తంత్రములు.

మహాసర్పము. సం. వి. అ. పుం. పెద్దపాము (సర్పరాజు): చూ, సర్పము.

మహాసహా. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, మాషపర్ణి*; 2: చూ, గొజ్జెంగ*; 3: చూ, పెద్దగోరంట*.

మహాసుఖుఁడు. సం. వి.అ.పుం: చూ, బుద్ధుఁడు.

మహాసూపపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లపెసర*: చూ, పెసర.

మహాసేనుఁడు. సం. వి. అ. పుం. 1. కుమారస్వామి: చూ, స్కందుఁడు; విణ. 2. గొప్పసేనగలవాఁడు: చూ, సైనికుఁడు.

మహాస్రగ్ధర. పా. చూ, వృత్తము. 1. ("స, త, త, న, స, ర, గ గురువులు. 9-16 యతులు. 22వ ఛందస్సు.")

మహాస్థానము. సం. వి.అ.న: చూ, పేరోలగము.

మహి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. పుడమి: చూ, భూమి. 1; 2. ఆవు: చూ, ధేనువు.

మహిక. సం. వి. ఆ. స్త్రీ. (రూ—మిహిక, హిమిక): చూ, హిమము.

మహితము. సం. వి. అ. న. 1. శివునిశూలము: చూ, హేతి (బాణము. 1-ర3.); విణ. 2. గొప్పది: చూ, నుర (3); 3. పూజ్యము: చూ, సత్తు. 4.

మహిమ. సం. వి. న్. పుం. 1. గొప్పతనము: చూ, యోగ్యత; అం. 2. ఒక ఐశ్వర్యము: చూ, సిద్ధులు (విభూతులు.)

మహిమము.—పై.—

మహిరుఁడు. సం. వి. అ. పుం. (రూ - మిహిరుఁడు): చూ, సూర్యుడు.

మహిషము. సం. వి. అ. పుం. 1. (బలముగలదౌటవలన నాదరింపఁబడునది): అనూపము, కక్షము, కటాహము, కలుషము, కాలితనయము, కాసరము, కృష్ణము, కృష్ణశృంగము, క్రోణము, క్రోధము, గజచ్ఛాయము, గద్గదస్వరము, జడాత్మ, జరంతము, రక్తాక్షము, రజస్వలము, లులాయము, వాహద్విషము, సైరిభము. (తె).-ఎనుపోతు, కారెనుపోతు, జేమునెక్కిరింత, దుంత, దున్న, దున్నపోతు, పోతు; తద్వి —౧. కోడెఎనుపోతునకు—(తె) -కుఱ్ఱ, కోడియ—కోడె, కోడెదూడ: (చూ, వృషభము); ౨. నల్లఎనుపోతునకు.—గవలము. (మిగతవానికి "చూ, సైరిభము."); అం. 2: చూ, గతులు; 3: చూ, దిక్పాలవాహనములు.

మహిషవాహనుఁడు. సం. వి. అ. పుం. పోతురాతు: చూ, యముఁడు.

మహిషాక్షము. సం. వి. అ. పుం. కాలరసము*.

మహిషి. సం. వి. ఈ. స్త్రీ. 1. పట్టపుదేవి: చూ, రాజ్ఞి. 1; 2. బఱ్ఱె: చూ, హేరంబము; 3. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

మహిషాక్షి. సం. వి. ఈ. స్త్రీ: గుగ్గులువు, జంబుకము, టుందుకము, పలంకష. (తె).-గుగ్గిలపుఁజెట్టు, గుగ్గిలము*.

మహిషులు. అం. శ్రీకృష్ణుని అష్టమహిషులు. (భద్రలోనగువారు.)

మహిళ. సం. వి. ఆ. స్త్రీ. రూ—మహేలా. 1. ఆఁడుది. (24 ఏండ్లుగల ఆఁడుది): చూ, స్త్రీ; 2. ప్రేంకణము*: చూ, సన్నకదుర్వు.

మహీక్షితుఁడు. సం. వి. త్. పుం. 1. పుడమిఱేఁడు: చూ, రాజు. 1; 2. ఱేఁడు: చూ, రాజు. 1. [చూ, పర్వతము.

మహీధ్రము. సం. వి. అ. పుం. పుడమితాలుపు:

మహీనతానములు. అం: (చూ, తానములు) ఇడ, పురుషమేధము, శ్యేనము, వజ్రము, ఇషువు, అంగిరస్సు, కంకము (7).

మహీరుహము సం. వి. అ పుం. పుడమిపుట్టు: చూ, వృక్షము.

మహీలత. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱ, గండూపదము: చూ, సర్పము. [పేత. I.

మహీసుత. సం. వి. ఆ. స్త్రీ. భూమిజ: చూ,

మహీసుతుఁడు. సం. వి. అ. పుం. 1. అంగారకుఁడు: చూ, రాహువు.2; 2. నరకాసురుఁడు.

కుజుఁడు, భూమిజుఁడు, భౌముఁడు.(తె).- నేలపట్టి, పుడమిపట్టి.
మహేంద్రగిరి. అం: చూ, లింగములు.
మహేంద్రజాలము. అం. 1: చూ, కళలు; 2: చూ, అవాంతరములు; వి. 3. గారడీవిద్య: చూ, మాయము. 1.
మహేంద్రము. అం. కులపర్వతములలో నొకటి: చూ, పర్వతము. (చూ, కులపర్వతములు.) [చూ, రంభ. 2.
మహేంద్రి. సం. వి. ఈ. స్త్రీ. బొంతరటి*:
మహేంద్రుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.
మహేచ్ఛుఁడు. సం. విణ. గొప్పయభిప్రాయముగలవాఁడు. [సల్లకి.
మహేరణ. సం. వి. ఆ. స్త్రీ. అందుగు*: చూ,
మహేశ్వరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2. గొప్పప్రభువు: చూ, స్వామి. 1; అం. 3: చూ, మూర్తులు.
మహోక్షము. సం. వి. అ. పుం. ఆఁబోతు: చూ, వృషభము. 1. [సహస్రపత్రము.
మహోత్పలము. సం. వి. అ. న. తామర: చూ,
మహోత్సాహుఁడు. సం. విణ. అద్భుతకార్యారంభముకలవాఁడు.
మహోదయము. సం. వి. అ. న. 1: చూ, కన్యాకుబ్జము. 2; పుం. 2. ఆధిపత్యము: చూ, స్వారాజ్యము; 3. అభివృద్ధి: చూ, హెచ్చు, 2; 4: చూ, మోక్షము. 1.
మహోదరము. సం. వి. అ. పుం. ఒకరోగము: చూ, రోగము. 1.
మహోద్యముఁడు. సం.విణ.మహోత్సాహుఁడు.
మహౌషధము. సం. వి. అ. న. 1. అతివస*: చూ, విష; 2: చూ, వెల్లుల్లి*; 3. రూ- మహౌషధి. ఉషణము: చూ, సొంటి.
మహౌషధి. సం. వి. ఈ. స్త్రీ: చూ, మహౌషధము. 3.
మళయాళ(స్త్రీ). అం. మళయాళదేశపు ఆఁడుది: చూ, స్త్రీ.
మళయాళము. అం. మళయాద్రి చుట్టునుగల దేశము: చూ, దేశములు. [సదనము. 1.
మళిగ. వై. వి. అంగడి. రూ-మళిగె: చూ,
మళిగె. వై. వి.—వై.—
మళ్ళా. వా.వి.మరల,తిరుగ,మళ్లీ. [మలుపు. 3.
మళ్లించే. వా. ప్రే:రూ-మళ్లించే.చూ, రూ-
మళ్లీ. వా. వి: చూ, రూ-మళ్లా.
మళ్లు. వా. వి. బ. 1. వరిమళ్లు; దే. అ. క్రి. రూ-మరలు: చూ, వట్రిల్లు.

## మా

మా. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, లక్ష్మి. 1; వై. విణ. (1)=మహత్. మిక్కిలి. "మా బాగాయె.": చూ, మజిమతి; దే. అవ్య. (2) బళిరే. వై. 6, ఆ. 95: చూ, సెబాసు; స. బ. (3) మాయొక్క. "మారాజ్యము."
మాంగల్యము. సం. వి. అ. న. 1.మంగళత్వము; 2: చూ, తాళిబొట్టు. 1; 3: చూ, తాళిబొట్టు. 2.
మాంగళి. అం. 1: చూ, పంచమజభాషలు; 2: చూ, మాళవకైశికిజభాషలు.
మాంజిష్ఠము. సం. వి. అ. న. 1. ఎఱుపుమించిన పసుపువన్నెగలచీర: చూ, వస్త్రము; పుం. 2. ఎఱుపుమించిన పసుపువన్నె: చూ, వర్ణము. 6; 3.=మంజిటి*: చూ, సమంగ. 1; విణ. 4. ఎఱుపుమించిన పసుపువన్నెగలది: చూ, వర్ణము. 6.
మాండూక్యము. అం: చూ, ఉపనిషత్తులు.
మాంత్రికుఁడు. సం. వి. అ.పుం: కాలింగుఁడు-కాళింగుఁడు, మంత్రజ్ఞుఁడు, మంత్రవాది, మంత్రికుఁడు-మాంత్రికుఁడు.
మాంధాత. అం: చూ, మహారాజులు (రాజు.1.)
మాందాళి. దే. వి. 1. రవా-రవాయి. "మాందాళిపచ్చ.": చూ, రత్నము. 1; 2. పచ్చ

పట్టుచీర. పంచ. వేం. 4, ఆ 342: చూ, వస్త్రము. [మూఁగ: చూ, భృంగరాజము. 3

మాందిలవము. సం. వి. అ. పుం. పెద్దకూఁకటి

మాంద్యము. సం వి. అ. న. 1.=మయిదు. ఆలస్యము: చూ, విలంబము. 1; 2.=మయిదు: చూ, రూ-మయికము.

మాంసభక్షకుఁడు. సం. వి. అ. పుం: క్రవ్యాత్తు-క్రవ్యాదుఁడు. క్రవ్యాశి.

మాంసము. సం. వి. అ. న. 1. పొలసు. (మాంసమునకును ఇందుల విశేషములకును గల పర్యాయపదములకు "చూ, శుక్తము.2."; అం. 2: చూ, ధాతువులు.

మాంసలుఁడు. సం. విశే. 1. బలిసినవాఁడు: చూ, శక్తుఁడు; 2. బలిమిగలవాఁడు: చూ, బలుఁడు. 4. (చూ, శక్తుఁడు.)

మాంసాశనుఁడు. సం. విశే: చూ, మాంసాహారి.

మాంసాహారి. సం. విశే: మాంసాశనుఁడు. (తె).— కాచుమేపరి, పొలసుదిండి.

మాంసి. సం. వి. ఈ. స్త్రీ. 1. (మాంసమువంటి అవయవములుగలది.): అంబార్థవాచక, అమిషి, కాలిక, కృష్ణజట, కేశి, కోలవస, గంధమాంసి, గోలోమి, జట, జటామాంసి, జటిల, తపస్విని, పిశాచి, పిశిత, ఘూతకేశము, మిసి, లోమశ*. (చూ, లోమశ); 2. కారుకొల్లి*: చూ, వాయసోలి. [కుఁడు.

మాంసికుఁడు. సం. వి. అ. పుం: చూ, సంహార

మాఁకు. దే. వి. రూ-మ్రాఁకు. మ్రాను: చూ, వృక్షము.

మాఁగాయ. దే. వి. (మావి + కాయ) 1. మామిడికాయ; వా. 2. మామిడికాయపొప్పరగీఁచి రెండువైపులను తఱిగి ఉప్పుతో ఊరఁబెట్టిన ఊరఁగాయ: చూ, రుచిఁగాయ.

మాఁగు. దే. వి. 1: చూ, మలినము.1; 2: చూ, రూ-మంగు. హరి. పూ. 5, ఆ. 120; అ. క్రి 3: కనియు, కమియు, మదురు.

మాఁగుడు. దే. వి. 1. నలుపు: చూ, వర్ణము.6; 2. కసటు: చూ, మాఁగు. 1; వా. 3. మబ్బు. "ఆకాశము మాఁగుడు గానున్నది.": చూ, మేఘము. 1.

మాఁగుడువాఱు. దే. అ. క్రి. (మాఁగుడు + పాఱు) (రూ-మాఁగువడు-మాఁగువాఱు.) మాయు. పరిభా. 5, ఆ 57: చూ, మలినమగు.

మాఁగువడు. ద్వ. అ. క్రి. (మాఁగు + పడు). —పై.— మార్క. 1, ఆ. 169.

మాఁగువాఱు. దే. అ. క్రి. (మాఁగు + పాఱు) —పై.—ఉ, హరి. 6, ఆ. 157.

మాఁటినంగ. దే. వి. (మాఁటిన + నంగ) కాముకి. కాశీ. 3, ఆ 62; కాశీ. 3, ఆ. 171: చూ, స్త్రీ.

మాఁటు. దే. వి. 1. కాంక్ష: చూ, వాంఛ; 2: చూ, మాఁతు; అ. క్రి. 3. తగులముగొను: చూ, మాఁటువడు.

మాఁటుమడఁగు. దే. అ. క్రి. జెంజాట ముడిగి నిశ్శబ్దమగు. (రూ-మాఁటుమడుఁగు-మాఁటుమణఁగు-మాఁటుమణుఁగు.)

మాఁటుమడుఁగు. దే. అ. క్రి.—పై.—

మాఁటుమణఁగు. దే. అ. క్రి.—పై.—

మాఁటుమణుఁగు. దే. అ. క్రి.—పై.—

మాఁటువడు. ద్వ. అ. క్రి: చూ, వాంఛించు.

మాఁడించు. దే. ప్రే: మాఁడుచు.

మాఁడు. దే. వి. 1: చూ, దగ్ధిక; 2. ఇంటియొకభాగపుకప్పు: చూ, సదనము. 1; అ. క్రి. 3: చూ, దగ్ధమగు.

మాఁడుచు. దే. ప్రే. మాడఁజేయు. రామా. 7, ఆ. 242: మాఁడించు. [వాయసోలి*.

మాఁడె. వై. వి. 1: చూ, రూ-మండెము; 2: చూ,

మాఁడెము. వై. వి. రూ-మండెము. మండలాధిపతుల భూమండలము స్వా. 1, ఆ. 37: చూ, రూ-మండెము.

మాఁతు. దే. వి. చతురంగపు ఆటయందు బంటుతోఁగాక తక్కినవానితో రాజేనుగట్టుట: మాఁటు.

మాకందము. సం. వి. అ. పుం: చూ, మామిడి* (దీనికి దోహదక్రియకరస్పర్శము). [కరి.

మాకరి. వై. వి.=మాలాకర: చూ, రూ-మాల

మాకలి. సం. వి. ఇ. పుం: చూ, రూ-మాతలి.

మాకొను. దే. స. క్రి. కాటుచేయు. హరిశ్చ. 5, ఆ. 46. కఱచు, కొఱుకు.

మాక్షీకము. సం. వి. అ. న. 1. తైలవర్ణముగల తేనె: చూ, సారఘము; అం. 2: చూ, మధువులు.

మాఖము. సం. వి. అ. పుం:చూ,రూ_మాఘము.

మాగధి. సం. వి. ఈ. స్త్రీ. 1. అడవిమొల్ల*: చూ, యూథిక; 2: చూ, పిప్పలి*; 3: చూ, ప్రాకృతభాషా భేదములు; అం. 4: చూ, వ్యాకరణములు; 5: చూ, భాషలు.

మాగధుఁడు. సం. వి. అ. పుం: మగధుఁడు, మధుకుఁడు. [దేశము.

మాగాణి. దే. వి. 1: చూ, నంజే; 2: చూ,

మాగాని. దే. వి.—పై.—

మాగిలి. దే. వి: చూ, దేశము.

మాఘము. సం. వి. అ. పుం. 1. మాఘమాసము: చూ, మాసము. 1; అం. 2:చూ,కావ్యములు.

మాఘుఁడు. అం.(ఇతఁడుశిశుపాలవధవ్రాసెను): చూ, కావ్యనాటకములు.

మాఘ్యము. సం. వి. అ. న: చూ, మొల్ల *.

మాచి. సం. వి. ఈ. స్త్రీ. 1. కాఁచి*: చూ, వాయసి. 1; దే. వి. (1): చూ, మాచిపత్రి. *.

మాచిపత్త్రి. ద్వ. వి: చూ, రూ-మాచిపత్రి*.

మాచిపత్రి. ద్వ. వి: చూ, స్థౌణేయము. 2.

మాచెవపక్షి. దే. వి: చూ, మత్స్యము. 1.

మాచేకమ్మ. ద్వ. వి. (మాచే + అక + అమ్మ). రూ-మాసకమ్మ: చూ, పోట. 1.

మాజోం. వా. వి. గంజాయి. (బెల్లము మొదలగునవిచేర్చి సిద్ధముచేసినమత్తువస్తువు.)

మాట. దే. వి. 1. పలుకు: చూ, శబ్దము. 2; 2. వచనము: చూ, శబ్దము. 2; 3: చూ, వార్త. 1; 4: చూ,నింద. 1; 5: చూ, నింద. 2; 6. ప్రతిజ్ఞావచనము: చూ, శబ్దము. 2.

మాటకాఁడు. దే. విం. (రూ-మాటకారి-మాటలమారి.): చూ, వాచాటుఁడు.

మాటకారి. దే విం. 1: చూ, వాగ్మి; 2: చూ, వాచాటుఁడు. [పోవుట.

మాటతప్పుట. వా. వి. వాగ్దత్తము నెఱవేర్పక

మాటతేడా. వా. వి: తేడామాట. (సం).—ఇ.

మాటదాఁటువివాఁడు. దే.విం:చూ,విధేయుఁడు.

మాటపట్టింపు. జా. వివాదము. "మాటపట్టింపుఁ బట్టి." (రసికజనమనోరంజనము).

మాటయిచ్చుట. జా. కరారుచేయుట. "తమ లంకారాజ్య పట్టాభిషిక్తుని గావింపఁగ మాటయిచ్చి." (రామాభ్యుదయము).

మాటలమారి దే. విం: చూ, వాచాటుఁడు.

మాటలల్లుట. వా. వి: కయిత-కయితము-కైత-కైతము,కుది,కుదికూర్పు. (సం).-కవిత్వము, గద్యము, గుంఫనము- గుంభనము-గుంభము, గ్రంథనము, వచనము. (ఇదిచతుర్విధము.— ౧.ఆశుకవిత్వము, ౨.బంధకవిత్వము,౩. గర్భకవిత్వము, ౪. చిత్రకవిత్వము.). తద్వి.— ౧. రెండుభాషలు కలిసిన కవిత్వమునకు.— (సం) —మణిప్రవాళము; ౨: (చూ, అవధానములు.); 3. గణపాదరహితకవిత్వము.— (సం).—గద్యము, చూర్ణకము —చూర్ణి— చూర్ణిక, సక్తువు; ౪. గద్యపద్యాది సందర్భము. (సం).—గ్రంథనము.

మాటలుచెవినినాటుట. జా. తెలియనట్లు దృష్టాంతముగాఁజెప్పుట. "ఏవియో నాలుగు మాటలు నీచెవినాటఁబూనుకొన్నాఁడ." (ధర్మజరాజసూయము.)

మాటవరుసకు. జా. సంగతి తెలియుటకు. "నీవు కల్లుత్రాగుదువని మాటవరుసకుఅన్నాఁడు."

మాటాడు. దే. అ. క్రి. 1. పలుకు: చూ, వచించు; స. క్రి. 2. అను: చూ, వచించు.

మాటికి. దే. దస. 1: చూ, రూ-మాటిమాటికి; 2: చూ, వెండియు. [శశ్వత్తు. 1.

మాటిమాటికి. దే. దస. ముహుర్ముహుర్థకము: చూ,

మాటు. దే. వి. 1: చూ, మఱుఁగు. 1; 2: చూ, వెండియు; 3. వేఁటకాని దాగుడుపల్లము: అనుప. (సం).— ఉపశయము: చూ, రంధ్రము. 1; 4: చూ, టంకపుపొడి; స. క్రి. 5: చూ, మఱుఁగుపెట్టు; 6. అతికించు: చూ, సంధించు. 3.

మాటువడు. ద్వ. అ. క్రి: చూ, మఱుఁగుపడు.

మాఠరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, దండుఁడు; 2: చూ, వ్యాసుఁడు.

మాడ. దే. వి. 1. పణదశకము; 2. అరవరా: చూ, సువర్ణము. 2.

మాడపట్టు. దే. వి: చూ, సోడు. [సోలి.

మాడి. దే. వి. అడవియులవ*: చూ, వాయు

మాడికి. దే.దస.రూ-మాడ్కి: చూ, విధము. 1. (ఇది వేఱుగా ప్రయోగింపఁ బడదు. "అమ్మాడికి, ఇమ్మాడికి, చెప్పినమాడికి" ము.); వి. 2. ఉపమావాచకము. (చూ, ఉపమ 2.).

మాడు. దే. అ. క్రి. మెలయు: చూ, వర్తించు.

మాడుగు. వై. వి.=మాలికా. (రూ-మాడువు). 1. మేడ: చూ, సదనము. 1; 2. రాజగృహము: చూ, సదనము. 1.

మాడువు. వై. వి.=మాలికా.—వై.—(మేడకు.—మార్క. 2, ఆ. 292).

మాడె. వై. వి.=మండల. (రూ-మాడెము): చూ, మన్నెము.

మాడెము. వై. వి.=—వై.—

మాడ్కి. దే. దస: చూ, రూ-మాడికి.

మాడ్పు. దే.వి.ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

మాణవకము. సం. వి. అ. పుం. ఇరువదిపేటల మణిహారము: చూ, భూషణము. 2.

మాణవకుఁడు. సం. వి. అ. పుం. (మనువుయొక్క అల్పమైన అపత్యకము) బాలకుఁడు: చూ, శిశువు. [చూ, శిశువు.

మాణవ్యము. సం. వి. అ. న. బాలురగుంపు:

మాణిక్యము. సం. వి. అ. పుం. 1.=మానిక. కెంపు. (దీనికిసింహళము, కాలపురము, ఆంధ్రము, తుంబురము ఇవి నాలుగు జన్మదేశములు. సింహళమునందు పుట్టిన కెంపు రక్తవర్ణముకలది. అది పద్మరాగము. అది ఉత్తమము; కాలపురమునందు పుట్టినది పసుపుడాలుకలది. అదికురువిందము. అది మధ్యమము; ఆంధ్రమునందు పుట్టినది అశోకపుచిగురుడాలుగలది. అది సౌగంధికము. అదియుమధ్యమము. తుంబురమునఁ బుట్టినది నీలపుడాలుగలది. అదినీలగంధి. అదిఅధమము.): చూ, రత్నములు; (చూ, రత్నము. 1.)

మాణితము. సం. వి. అ. న: చూ, రూ-మణితము. 1-2.

మాణిబంధము. సం. వి. అ. న. రూ-మాణిమంథము. సైంధవలవణము: చూ, లవణము. 1.

మాణిమండ. అం: చూ, చూర్ణములు.

మాణిమంథము. సం. వి. అ. న: చూ, రూ-మాణిబంధము.

మాత. సం. వి. ఋ. స్త్రీ. 1. (గర్భమీమెయందిమిడియుండును.): అంబ, అంబిక, అక్క, అత్త, ఆర్య, ఇజ్య, ఙా, జనని, జనయిత్రి, జామ, జ్యా, త్రాయంతి, ధాత్రి, ప్రసువు, మాతృక, సవిత్రి. (తె).— అప-అప్ప, అమ-అమ్మ, అవ-అవ్వ, కన్నది, తలి-తల్లి, తాయి; తద్విశేషములు.—

౧. అసురులతల్లికి.—దితి; ౨. ఉపమాతకు.—అంకపాళి, ఉపమాత, ధన్య, ధాత్రి, మాతృక. (తె).—దాది—దాదిలి; ౩. దేవతల తల్లికి.—అదితి, ఋ, ఋనామ, ఋా, ౠ, కరవీరి, దేవమాత; ౪. ధృతరాష్ట్రునితల్లికి.—అంబిక; ౫. పినతల్లి (తల్లిచెల్లెలు, పినతండ్రిభార్య)కి. (తె).—పినతల్లి, పిన్నమ్మ, పిన్ని; ౬. రాక్షసుల తల్లికి.—నికష; ౭. శ్రీకృష్ణునితల్లికి.—దేవకి. (తె).—దేకి; ౮. వ్యాసునితల్లికి.—సత్యవతి. (మిగతవానికి "చూ, సవిత్రి.1."); బ. 2. బ్రాహ్మ్యాది: చూ, మాతృకలు; 3. చూ, లక్ష్మి. 1; 4. చూ, పార్వతి; 5. నేల: చూ, భూమి. 1; 6. ఆవు: చూ, సౌరభేయి (ధేనువు); పుం. 7: చూ, కాలగాఁడు; అం. బ. 8: చూ, మాతలు.

మాతంగజాతి. అం: చూ, జాతులు. [హస్తి

మాతంగము. సం. వి. అ. పుం. ఏనుఁగు: చూ,

మాతంగి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, హైమవతి (పార్వతి); 2. వశిష్ఠునిభార్య: చూ, భార్య.

మాతంగుఁడు. సం. వి. అ. పుం.=మాదిగ: రూ—మతంగుఁడు: చూ, మాదిగ.

మాతగొరక. దే. వి: చూ, మత్స్యము. 1.

మాతరపితలు. సం. వి. ఋ. పుం. ద్వి: రూ-మాతాపితలు, పితలు. [వాయువు

మాతరిశ్వుఁడు. సం. వి. న్. పుం. గాలి: చూ,

మాతలి. సం. వి. ఇ. పుం. రూ—మాకరి. ఇంద్రునిసారథి: చూ, సారథి.

మాతలు. అం. 1: చూ, మాతృకలు; 2: రాజభార్య, అన్నభార్య, గురుభార్య, తనతల్లి, భార్యతల్లి (5) (చూ, పంచకము.)

మాతాపితలు. సం. వి. ఋ. పుం. ద్వి: చూ, రూ—మాతరపితలు. [వస్త్రము.

మాతాబి. దే. వి. జిలతారు, జరబాజే: చూ,

మాతామహుఁడు. సం. వి. అ. పుం: (తె).—అమ్మయ్య, తల్లితండ్రి, తాత.

మాతామహి. సం. వి. ఈ. స్త్రీ: (తె).—అమ్మమ్మ, తల్లితల్లి.

మాతుల. సం. వి. ఆ. స్త్రీ. మేనమామభార్య: మాతులాని, మాతులి: చూ, భార్య.

మాతులము. సం. వి. అ. పుం. 1. ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము; 2. మఋ్ఱుఁబాము: చూ, సర్పము; బ. 3. కుసుమలు: చూ, స్తంబకరి (ధాన్యము.) [కాయ.

మాతులపుత్రకము. సం. వి. అ. పుం. ఉమ్మెత్త

మాతులపుత్రకుఁడు. సం. వి. అ. పుం. మేనమామకొడుకు: బావ, బావగారు.

మాతులాని. సం. వి. ఈ. స్త్రీ, 1.=మాత్రిజనము, భంగ, కుసుమలు (అనికొందఱు): చూ, ధాన్యము; 2. మేనమామభార్య: చూ, మాతుల (చూ, అత్త. 4); 3. లంకలు. (ఇది-చింత్యము.)

మాతులాహి. సం. వి. ఇ. పుం. నెత్తురుపెను పొడ, మఋ్ఱుఁబాము: చూ, సర్పము.

మాతులి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, మాతులాని. 2; 2: చూ, మాతులాని. 1.

మాతులుంగము. సం. వి. అ. పుం. రూ—మాలుంగము=మాదీఫలము*: చూ, సుపూరము.

మాతులుఁడు. సం. వి. అ. పుం: చూ, మేనమామ.

మాతులేయుఁడు. సం. వి. అ. పుం: చూ, మాతులపుత్రకుఁడు.

మాతృక. సం. వి. ఆ. స్త్రీ. 1. తల్లి: చూ, మాత. 1; 2. దాది: చూ, మాత. 1—౨; 3; చూ, పార్వతి; 4: చూ, వర్ణమాల; 5. అసలుగ్రంధము: చూ, సంపుటము. 3; బ. 6: చూ, మాతృకలు.

మాతృకము. సం. వి. అ. పుం. ఎడమపక్క కొమ్ము చెవిలోనగువానిచే కొఱపడిన

యేనుఁగు: చూ, హస్తి. (దీనిచేరాజునకు దారిద్ర్యము కలుగును.)

మాతృకలు. అం: బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ. (౭)

మాతృష్వసేయి. సం. వి. ఈ. స్త్రీ. తల్లితోడఁ బుట్టినదానికూఁతురు: చూ, సూన. 1.

మాతృష్వసేయుఁడు. సం. వి. అ. పుం. రూ - మాతృష్వస్రీయుఁడు. తల్లితోడఁ బుట్టిన దానికొడుకు: చూ, సూనుఁడు. 1.

మాతృష్వస్రీయ. సం. వి. ఆ. స్త్రీ. తల్లితోడఁ బుట్టినదాని కూఁతురు: చూ, సూన. 1.

మాతృష్వస్రీయుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ - మాతృష్వసేయుఁడు.

మాతృసౌదాయకము. అం: చూ, స్త్రీధనములు.

మాత్ర. సం. వి. ఆ. స్త్రీ. 1 అక్షరావయవము (బాణాకృతిగలది. లఘువు, లఘువే మాత్ర, మాత్రయన నొక చిటికాలము పలుకఁబడునది.); 2. వృత్తాంశము: చూ, వృత్తము. 5; 3: చూ, స్వల్పము; 4. కొలఁది. రూ—మాత్రము: చూ, వాసి. (6) (పరిమితి); 5: చూ, త్రుటి. 1; 6: చూ, సంఘము. 1; 7. తొడవు: చూ, హావణిక (భూషణము. 2.); 8. ధనము: చూ, హిరణ్యము. 3; అ. న. 9. అవధారణము: చూ, వినుము; 10: చూ, సర్వము; దే. వి. (1) చిన్న మందుంట: మందుకొప్పెకు.-కటివ, కుహనము, గుడము, గులిక—గుళిక—గుళిగ, గోలము—గోళము, ఘనరసము, ఘుటిక. (తె).—ఉంట,ఉండ, కొప్పియ-కొప్పె,గుండు, పూఁటె,పూడియ-పూదె, పూస; (2)=మాతులాని. జనపనార సంచి: చూ, సంచి.

మాత్రము. వా. సం. వి. అ. న. 1: చూ, మాత్ర. 4; అవ్య. 2. ఇతర వ్యవచ్ఛేదము.

మాత్సర్యము. సం. వి. అ. న. 1. =మచ్చరము: చూ,హంస. 7; అం. 2: చూ, అరివర్గములు.

మాత్సర్యశీలుఁడు. సం.విణ: (తె).-అంకకాఁడు, చేలపకారి, చేలపాది, తేలమరి, మచ్చరి, మచ్చరీఁడు.

మాత్స్యన్యాయము. పా. పెద్దచేఁప చిన్నచేఁపను దినుననురీతి.

మాత్స్యము. అం. (౧౮౦౦౦ కలది): చూ, పురాణములు.

మాద. దే. వి. వాఁపురోగము: చూ, వ్రణము.

మాదము. సం. వి. అ. పుం: చూ, రూ - మదము. (విద్యాధనాదులవలన వచ్చినగర్వము)

మాదగోష్ఠీ. వా. వి. దగా, మోసము. (ఉత్తర సర్కారులలో వాడుక.)

మాదవళము. దే. వి. (రూ-మాదళము-మాదావళము-మాదావళి.) .1. కపిలవర్ణము: చూ,వర్ణము.6; 2. కపిలవర్ణముగలచీర: చూ,వస్త్రము.

మాదళము. దే. వి.—పై.—

మాదావళము. దే. వి.—పై.—(కపిలవర్ణమునకు.—కళా. 8, ఆ. 139.)

మాదావళి. దే. వి.—పై.—

మాదిగ. వై. వి.=మాతంగ: ఆసాది, గూఁబరి, గొడగరవాఁడు, గొడగరి, గొడారి, గొడారివాఁడు, గోసంగి-గోసఁగి, చెమ్మడి, ముచ్చెవాఁడు. (సం).—కురటుఁడు, గోహింసకుఁడు, చర్మకారుఁడు, చర్మరువు, పాదుకృతుఁడు-పాదూకృతుఁడు, పాదూవాహుఁడు, మతంగుఁడు-మాతంగుఁడు. తద్వి.—మాదిగజాతికి.—గొడగర, మాదిగ. ("చూ, శిల్పులు".)

మాదిగకత్తి. వై.వి.మాదిగవానికత్తి: చూ, రిష్టి. 2.

మాదిపలము. వై. వి.=మాతులుంగ. రూ-మాదీపలము: చూ, సుపూరము.

మాదిఫలము. మి. వి.—పై.—ఉ, రా. 6, ఆ. 61; య. 2, ఆ. 47; య. 1, ఆ. 36.

మాదిరి. దే. వి. ఏ. రూ-మాదిన్రి. 1: చూ, సామ్యము; 2: చూ, విధము. 1; 3. ఉపమావాచకము: చూ, సామ్యము; విణ. 4: చూ, సమానము. 2.

మాదీఫలము. వై. వి.=:చూ, రూ-మాదిఫలము.

మాదీఫలము. మి. వి: చూ, రూ-మాదిఫలము.

మాదృశుఁడు. సం. విణ. నావంటివాఁడు.

మాదెన. దే. వి: చూ, నూలపుష్పము. *. [విష.

మాద్రి. సం. వి. ఈ. స్త్రీ. అతివస*: చూ,

మాద్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. పాండురాజు భార్య: చూ, భార్య; దే.శి. ఏ. (1): చూ, రూ-మాదిరి. 1; వి. (2): చూ, రూ-మాదిరి. 2; (3): చూ, రూ-మాదిరి. 3; విణ. (4): చూ, రూ-మాదిరి.4. [మాధవకము.

మాద్వీకము. సం. వి. అ. పుం: చూ, రూ-

మాధవకబళము. వా. సం. వి. అ. పుం. మధుకరసంబంధమైన ముద్ద, భగవంతుని స్మరించుచు అడిగెడి భిక్షాన్నపుముద్ద (అని కొందఱు) (మాదాకబళము అనియు వాడుక): చూ, సాదము (1).

మాధవకము. సం. వి. అ. పుం. 1. ఇప్పపువ్వు కల్లు: చూ, మధువు. 4; 2. కల్లు: చూ, సుర. 2; 3. ద్రాక్షకల్లు: చూ, సుర. 2.

మాధవకరము. వా. సం. వి. అ. న: చూ, మాధుకరము.

మాధవచంపు. అం. (ఈగ్రంథము భట్టాచార్యుఁడువ్రాసెను): చూ, కావ్యనాటకములు.

మాధవము. సం. వి. అ. పుం. 1. వైశాఖమాసము: చూ, మాసము. 1; 2. వసంతఋతువు: చూ, మాసద్వయము.

మాధవాయస్వాహా. అం. (మాధవః=మాయా విద్యాయాస్తస్యాః, ధునోతి= కంపయతి; మానాద్ధ్యానాచ్చ యోగాచ్చ విద్ధిభారత మాధవమ్,): చూ, ఓమ్.

మాధవి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, పూల గురిగింజ*; 2: చూ, మాదిఫలము*; 3:చూ, సదాపశ*; 4. కల్లు: చూ, సుర.2; 5. తేనె: చూ, సారఘము; 6. చెక్కెర: చూ, శర్కర. 1; 7: చూ, లక్ష్మి. 1; 8. గోమహిష్యాది సమృద్ధి: చూ, సమృద్ధి; 9. కుంటెనకత్తె: చూ, కంటకి.

మాధవుఁడు. సం. వి. అ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

మాధుకరము. సం. వి. అ. న. మధుకరవృత్తి. భో. క, అ. 33: మాధవకరము.

మాధురి. సం వి. ఈ. స్త్రీ. 1: చూ, మాధుర్యము. 1; 2. కల్లు: చూ, సుర. 2.

మాధుర్యము. సం. వి. అ. న. తీఁపు: (ఇందుల విశేష్య విశేషణంబులకు: "చూ, సురసము. 2"); 2. పక్షులులోనగువవి వచ్చుటకు జోయవేసెడు ఈల: చూ, స్వరము. 2; అం. 3: చూ, కావ్యగుణములు; 4: చూ, గుణములు; 5: చూ, శృంగారచేష్టలు.

మాధ్యందినబ్రాహ్మణులు. అం: చూ, మహారాష్ట్రులు. (శుక్లయజుర్వేదమునకుఁ జేరినవారు, వీరు శతపథ బ్రాహ్మణము కాత్యాయన సూత్రము మాధ్యాహ్నికసంధ్య ప్రధానముగా గలవారు. మాధ్యాహ్నమునకు ముందు వీరినిఁ జూడఁగూడదని కొందఱందురు. ఇది చింత్యము. కోలాపూరు, నాసికా, దక్షిణమహారాష్ట్రదేశములందు వీరినిఁజూడనగు): చూ, బ్రాహ్మణులు.

మాంధ్యదినము. అం. చూ, కల్పసూత్రము.

మాధ్యస్థము. సం. వి. అ. న. మధ్యస్థుఁడుచేయు తీర్పు. [ధ్యావందనము.

మాధ్యాహ్నికసంధ్యావందనము. అం: చూ, సం

మాధ్వబ్రాహ్మణులు. అం: చూ, ద్రావిడులు, (వీరు శుద్ధముగ ఆఱువలు. వీరు ఇతరబ్రాహ్మ

ణులనుండి పడుచులను తీసికొందురు గాని వారిపడుచులను ఇతరులకియ్యనొల్లరు. వీరు కృష్ణయజుర్వేదులు, ఆపస్తంబ సూత్రులు. వీరినే వీరవైష్ణవులని కూడ చెప్పుదురు. వీరు ద్వైతమతమునకుఁ జెందినవారు: చూ, బ్రాహ్మణులు.)

మాధ్వీ. సం. వి. ఈ. స్త్రీ. 1. మద్యము: చూ, సుర. 2; 2. మకరందము: చూ, సుమనోరజము.

మాధ్వీకము. సం. వి. అ.న. (రూ-మాద్వీకము-మార్ద్వీకము-మాధవకము): చూ, రూ—మాధవకము. 1—2—3.

మాన. వై. వి.=మానమ్. (రూ-మానిక-మానికె) రెండుతవ్వలు, కుడపము-కుడుపము: చూ, సేరు.

మానన. సం. వి. ఆ. స్త్రీ =మన్నిక. 1: చూ, మన్నన. 1; 2: చూ, వినయము.

మాననీయము. సం. విశ. మన్నింపఁదగినది, క్షమింపఁదగినది: మాన్యము.

మానము. సం. వి. అ. న. 1. త్రాసు, మూర, తూములోనగునవి: ద్రవ్యము, పాయ్యము, మాయ్యము, పౌతవము: చూ, (తె).—వర్జ. (ఇది త్రివిధము.—తులామానము, అంగుళీమానము, ప్రస్థమానము) (ఇందు ౧ టాయి లేక వెండిబంగారు, ౨ వ్యాపార, ౩ వైద్య, ౪ చెన్నపురిగార్నమెంటు, ౫ దొరలవ్యాపార, ౬ సామ్రాజ్య, రైలుకాటా, ౭ ఫ్రెంచితూనికలును. మఱియు ౧ వైద్యుల ద్రవమానపు, ౨ ఇంగ్లీషు పరిమాణపు, ౩ చెన్నపురి, ౪ దేశవాళీ, ౫ దైర్ఘ్యమాన, ౬ ధరాతల, ౭ ఘన, ౮ భూగోళ, నావిక, ౯ కోణ, ౧౦ ఫ్రెంచి పరిమాణపు కొలతలును మున్నగునవి గలవు); 2. కొలఁది: చూ, వాసి (6) (పరిమితి); 3. మానిక: చూ, సేరు; పుం. 4. చిత్తోన్నత్యము; 5. గర్వము: చూ, హంకారము; 6. స్త్రీలకు పురుషులయెడఁగలుగు కోపము: చూ, కోపము; అం. 7: చూ, హేయగుణములు; 8. (విశంతి విగ్రహము): చూ, విగ్రహములు.

మానములు. అం. 1: ౧ చాంద్రమానాబ్దము, ౨ నాక్షత్రమానాబ్దము, ౩ సౌరమానాబ్దము, ౪ బార్హస్పత్యమానాబ్దము, ౫ సావనమానాబ్దము; 2: చూ, మానము, 1.

మానవతి. సం. వి. ఈ. స్త్రీ. 1. మానముగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: మా, స్త్రీ; 3: చూ, స్వీయ.

మానవము. అం. 1: చూ, ఉపపురాణములు; 2: చూ, ప్రచారములు.

మానవాస్త్రము. అం: చూ, అస్త్రములు. (బాణము. 1.).

మానవుఁడు. సం.వి.అ.పుం: చూ, మనుష్యుఁడు.

మానసము. సం. వి. అ. న. 1: చూ, మనసు.1; 2 మానససరస్సు: చూ, సరస్సు. 1.

మానసించు. సం. అ. క్రి. తలంచు. ఉ, రా. 5, ఆ. 181: చూ, యోచించు.

మానసికపూజాకుసుమములు. అం: మనస్సు, బుద్ధి, వాక్కు, శమము, దమము, అక్రోధము, మానము, నిరాహారము, నిద్రాత్యాగము, భూతదయ, అభినివేశము, నైర్మల్యము, అచాంచల్యము, వేదాంతవిచారము, బ్రహ్మజ్ఞానము. ఆనందము. (16.)

మానసికము. అం. 1: చూ, స్వాధ్యాయము; 2: చూ, కర్మములు (కర్మలు.)

మానసౌకసము. సం. వి. స. పుం: చూ, హంస.

మానా. హా. వి. పరవడి, నెఱవడి: చూ, మేలుబంతి.

మానాపతి. హా. మి. వి. తనలోపములను కప్పిపుచ్చి మాటలాడెడు స్త్రీ.

మానావమానములు. అం: చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి.

మాని. సం. విణ.(న్.ఈ.న్)మానముగలవాఁడు.

మానిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మాన.

మానికదారి. వై. వి.=మాణిక్యధారిణీ. (మానికము + దారి): చూ, వేశ్య.

మానికము. వై. వి.=మాణిక్య. కెంపు. వసు. 1, ఆ. 2: చూ, రత్నము. 1; 2. మణి: చూ. రత్నము. 1.

మానికె. వై. వి. 1.=మాన: చూ, మాన; 2.=మాన. మణి: చూ, రత్నము. 1.

మానితము. సం. విణ.1. మన్నింపఁబడినది: చూ, సన్మానితము; అం. 2: చూ, తిర్యక్కరణబంధములు.

మానిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, మానవతి. 1—2; అం. 3: చూ, వృత్తము. 1. ("భ, భ, భ, భ, భ, భ, భ గురువులు. 13 యతి. 22 వ ఛందస్సు.)

మానిపసుపు. ద్వ. వి. రూ—మ్రానిపసుపు: చూ, హరిద్రువు. (ఇదె ఎఱ్ఱకసిందవేరు లేక కాలేయకము.)

మానిపుక్కిటిపులుఁగు. దే.వి: చూ, బెబ్బులుఁగు.

మానిపోటుపులుఁగు. దే. వి.—వై.—

మానిసి. వై. వి. 1.=మానుష: చూ, మనుష్యుఁడు; 2.=మానుషీ. మనుష్యస్త్రీ: చూ, స్త్రీ; 3: చూ, భటుఁడు. పర. 5, ఆ. 62.

మానిసిదిండి. ద్వ. వి: చూ, రాక్షసుఁడు. ఉ, హరి. 4, ఆ. 263.

మానిసిరాతు. వై. వి.=మానుషరాహుత్త. నరవాహనుఁడు, కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

మానిసిఱేఁడు. ద్వ. వి. మనుజేంద్రుఁడు: చూ, రాజు. 1.

మానిసిసింగము. వై. వి.=మానుషసింహ. అచ్చ. యు, కాం. 466: చూ, సింగఁడు. 1.

మానీఁగ. దే. వి. భృంగవిశేషము: చూ, సారంగము. 3.

మాను. దే. వి. 1. రూ—మ్రాను. చెట్టు. వసు. 1. ఆ. 45: చూ, వృక్షము; 2. బోదె: చూ, రూ—మ్రాను; 3. మనోజ్ఞత: చూ, హృద్యము; 4. విసర్జనము: చూ, విమోచనము; విణ. 5. మనోజ్ఞము: చూ, హృద్యము; స. క్రి. 6. విడుచు: చూ, విసర్జించు; వా. 7. (పుండు) హరించు: చూ, సుస్రుక్కు (9); 8. (బడికి) రాకుండఁగపోవు.

మానుచు. దే. ప్రే. మానఁజేయు, మాన్పించు: రూ—మాన్చు—మానుపు.

మానుట. దే. అవ్య. నివృత్తి, ఆజ్: చూ, మదలఁబాలు.

మానుపు. దే. ప్రే: చూ, రూ—మానుచు.

మానుపసుపు. ద్వ. వి: చూ, రూ—మానిపసుపు.

మానుపోటువు. దే. వి: చూ, బెబ్బులుఁగు.

మానుషి. సం. వి. ఈ. స్త్రీ.=మానిసి. మనుష్యస్త్రీ: చూ, స్త్రీ.

మానుషుఁడు. సం. వి. అ. పుం.=మానిసి: చూ, రూ—మనుష్యుఁడు.

మానుష్యకము. సం. వి. అ. న. మనుష్యులసమూహము.

మానెఁడు. ద్వ. వి. కుడపపరిమాణము.

మానెరు. దే. వి. రూ—మానేరు*: చూ, స్వర్ణపల్లి.

మానేజరు. వా.వి. కార్యనిర్వాహకుఁడు: రూ—మేనేజరు.

మానేరు. దే. వి: చూ, రూ—మానెరు.*

మాన్చు. దే. ప్రే: చూ, రూ—మానుచు.

మాన్వైనవాఁడు. దే. విణ: చూ, సౌందర్యవంతుఁడు.

మానోజ్ఞకము. సం. వి. అ. న. మనోజ్ఞత: చూ, మాను. 3.

మాన్యక్షేత్రములు. అం: చూ, మదములు.

మాన్యము. సం. వి. అ. న. 1.=మన్నియము—మన్నెము. (తె).— ఇనాము- ఈనాము, కట్టుబడి, క్విటిరెంటు, మండేము— మన్నియము—మన్నెము; 2. కొండల నడమను అరణ్యమధ్యమునను గలభూమి,

రోగభూయిష్ఠమగుభూమి (అనికొందఱు): (తె).- మండెము_మన్నియము_మన్నెము; విశ. 3: చూ, మాననీయము.
మాపు. దే. వి. 1: చూ, పుంట; 2: చూ, రాత్రి. భాగ. 10, స్కం. పూ. 1050; 3. మైల: చూ, మలినము. 1; పే్రి. 4. మాయఁజేయు, పోఁగొట్టు.
మాపుడు. దే. వి. మైల: చూ,మలినము. 1.
మాఫు. వా. వి. మన్నింపు, క్షమింపు.
మాఫుచేయు. వా. స. క్రి. 1. క్షమించు; 2. కనఁబడకుండఁగఁజేయు.
మాబాగు ద్వ. వి. 1: చూ, సమ్మతి. 1; అవ్య. 2. మిగులమంచిది: చూ, సమ్మతి. 1.
మామ. వై. వి. 1.=మామక. తల్లిసోదరుఁడు: చూ, మేనమామ; 2. అలుమగల తండ్రి: చూ, శ్వశురుఁడు; 3. తండ్రితోఁబుట్టువు యొక్క భర్త, మేనత్తమగఁడు. (శూద్రులుకొందఱు తల్లిసోదరుని (మేనమామను) "నాన్న" అని పిలుచుచున్నారు.)
మామకీనము. సం. విశ. నాది, నాయది.
మామకుఁడు. సం. వి. అ. పుం.=మామ. 1:చూ, మామ. 1; విశ. 2. నావాఁడు; వా. 3. పూజ్యుఁడు: చూ, సన్మానితుఁడు.
మామమామ. వై. వి. 1: చూ, విష్ణువు. 1. (లక్ష్మీదేవిని పెండ్లాడుటచే తనకు మామయైన సముద్రునికి పెండ్లామగు గంగాదేవి తనకు కూఁతురు వరుసయగుటచే విష్ణువు సముద్రునకు మామ ఆయెనని యెఱుంగునది.); 2. సముద్రుఁడు: చూ, సముద్రము.
మామమామబావ. వై. వి. చంద్రుఁడు. ఆం, పదా. సు. 23: చూ, హిమాంశువు.
మామా. దే. అవ్య. మానుమాను.
మామాటయేమాట. జా. నిజము. "మాభోగంబులె యాత్మభోగములుగా మామాటయేమాటగా.". కళా. 5, ఆ. 215.
మామిడి. దే. వి: రూ-మావిడి-మావి: (సం).- అమ్రము-ఆమ్రము, కాంతము, కామవల్లభము, కామశరము, కామాంగము, కీరేష్టము, కేశవాయుధము, కోకిలానందము, కోకిలావాసము, గంధబంధువు, చామరపుష్పము, చూతకము-చూతము, మాకందము, రసాలము*; తద్విశేషములు.— ౧. అంటుమామిడి; ౨. అంబాళము, నల్లమామిడి. (సం.)- అంబరీషము, అమ్రాతకము, ఆమ్రపాటలము, ఆమ్రాతకము, కపి, కపిచూడ, కపిచూతము, కపిప్రియము, కపిరసాఢ్యము, కపీతనము, కీరము, గుడబీజకము, టంకము, పీతనకము, పీతము, బృహద్బీజము, స్తనక్షీరము, స్నిగ్ధవృక్షము; ౩. అటకమామిడి – అటికమామిడి. (సం).—కుండలచ్ఛదము, బస్తాంద్రి, మండలచ్ఛదము, రక్తపుష్పము, విశాలము, శ్వానాడికము; ౪. అడవిమామిడి. (సం).—ప్రియాలము; ౫. ఎలమావి, తియ్యమామిడి, తేనెమామిడి. (సం).- అతిసౌరభము, పుండరీకము, సహకారము; ౬. కట్టుమామిడి; ౭. కొండమామిడి, ఫుల్లమామిడి. (సం).—కుశ, కుశామ్లిక, కోశామ్రము, క్షుద్రామ్రకము, ఘనస్కంధము, జంతువృక్షము, రక్తకము, లాక్షావృక్షము; ౮. కోఁతిపిత్తమామిడి, కోఁతిమామిడి; ౯. గుజ్జుమామిడి, రాచమామిడి. (సం).— కామఫలము, కామాయుధము, కామేష్టము, కోకిలానందము, కోకిలోత్సవము, రాజామ్రము; ౧౦. తుమ్మెదమామిడి. (సం).— కోశామ్రము, క్రిమిదుర్గు; ౧౧. పచ్చిబియ్యపుమామిడి; ౧౨. పోఁకమామిడి. (సం).— క్షుద్రామము, తూదసస్యకము; ౧౩. ముంతమామిడి. (సం).—అగ్రిబీజము, ౧౪. (సం).—అక్షిబము-అక్షీబము; ౧౫. (సం).—అర్బుదఫలము. (ఇట్లేపలురకముల

అంటుమామిళ్లు, పలురకములమొక్క-మామిళ్లు కలవు.) (మిగతవానికి "చూ, సహకారము.")

మామిడిఅల్లము దే. వి. అల్లములో భేదము, కస్తురిపసుపు (అని కొందఱు)*: చూ, శృంగబేరము.

మామిడిగుత్తులు. ద్వ. వి. బ: చూ, ధాన్యము.

మామిలీతు. వా. వి. పద్ధతి: మామిలీయతు.

మామిలీయతు. వా. వి— పై.—

మామూలు. వా. వి. 1. వాడుక, అలవాటు: చూ, స్వభావము; 2. వాడుకగాఁ జెల్లెడు విత్తము; 3. లంచేము గాని చెల్లెడు విత్తము; 4. బహుమతి.

మామెన. దే. వి; చూ, శారిబ*.

మాయ. సం. వి. ఆ. స్త్రీ. 1: అజ, ఉపాదానము, ప్రికృతి, ప్రిత్యాహారము, ప్రిధానము, (తె).=మాయము; 2.=మాయము. ఇంద్రజాలాది విద్య: చూ, మాయము. 1; 3. =మాయము: చూ, వంచన; 4. ఒక పట్టణము. కాశీ. 3, ఆ. 87: చూ, దేశములు; 5. బుద్ధి. చూ, హృల్లేఖము. 2; 6: చూ, విష్ణువు. 1; అం. 7: చూ, ఉపాయములు. 1; 8: చూ, పుణ్యనగరములు; పా. 9. దీనికి ఉపమానము.- రాక్షసులు.

మాయకాఁడు. దే. విశ. (పై. =మాయావి అని కొందఱు); 1: చూ, వంచకుఁడు. 1; 2. ఇంద్రజాలికుఁడు: చూ, వ్యాళగ్రాహి.

మాయదారి. ద్వ. విశ.— పై.—

మాయపోతు. దే. విశ.— పై.—

మాయము. వై. వి. 1 =మాయ: (దేశ్యమని శ ర.) కనికట్టు-కనుకట్టు, కయిలాటము-కైలాటము, గారడము-గారడి, దందన, బూటకము, బూమియ, మతకము, మాయము, వేడబము. (సం).-కుహరము, కూటము, చింతాయన, -ౖకత్రి, జంత్రము, జాలము, మాయ, మాయోపాయము; తద్వి-కర్కటముఖము, కాకుటము, కుసృతి, కృష్ణాంగము, నాగకుండము, జాంగలి, మహేంద్రజాలము, శాంబరి: (చూ, ఐంద్రజాలికము.) ఇత్యాది (మిగతవానికి "చూ, వేడబము."); 2.=మాయ: చూ, మాయ. 1; 3.=మాయ. చూ, వంచన; విశ. 4. అదృశ్యము. వై. 3, ఆ. 82: చూ, విచ్చేమొగము; అం. 5: చూ, మాయ. 7.

మాయలమారి. మి. విశ. (వై. అని కొందఱు = మాయావి) చూ, మాయకాఁడు. 1-2.

మాయలాఁడి. మి. విశ. టక్కులాఁడి: చూ, స్త్రీ.

మాయలాఁడు. మి. విశ: చూ, మాయకాఁడు. 1-2. పాండు. 5, ఆ. 206.

మాయాంశము. అం: చూ, షష్ట్యంశములు.

మాయాకారుఁడు. సం. వి. అ. పుం: చూ, మాయకాఁడు. 1-2.

మాయాదేవీసుతుఁడు. సం. వి. అ. పుం. రూ- మాయాసుతుఁడు. శాక్యబుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు.

మాయావి. సం. విశ. (న్. ఈ. న్).=మాయదారి: చూ, మాయకాఁడు. 1—2.

మాయాసుతుఁడు. సం. వి. అ. పుం: చూ, మాయాదేవీసుతుఁడు.

మాయి. సం. విశ. (న్. ఈ. న్): చూ, మాయకాఁడు. 1-2; దే. వి. (1) నలుపు: చూ, వర్ణము. 6; 2. మఱుఁగు. చూ, స్థగనము.

మాయికుఁడు. సం. వి. అ. పుం: చూ, మాయకాఁడు. 1-2.

మాయు. దే. అవ్య. 1. రూ-మాయురే: చూ, సెబాసు; అ. క్రి. 2: చూ, మలినమగు; 3: చూ, నశించు.

మాయుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2. అసురుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

మాయుకము. సం. వి. అ. పుం. సేనాపతికిని రాష్ట్రమునకును నాశము కలుగఁజేయు ఏనుఁగు. (నల్లని శరీరమును, నల్లని నాలుకయును, కుఱుచ దేహమును, అల్పములైన కర్ణవాల మేహనములును, దీర్ఘమగు తొండమును, కృశమగు గ్రీవమును, దుర్గంధమును గలది): చూ, హస్తి.

మాయురె. దే. అవ్య: చూ, మాయ. 1.

మాయువు. సం. వి. ఉ. స్త్రీ. పిత్తము: చూ, రోగము. 1.

మాయూరము. సం. వి. అ.న. 1. నెమిళ్ళగుంపు: చూ, శిఖి. 2; విశ. 2. మయూరసంబంధమైనది; అం. 3: చూ, భావదూషితములు.

మాయోపాయము. సం. వి. అ. పుం: చూ, మాయము. 1.

మాయ్యము. సం. వి. అ. న: చూ, మానము. 1.

మారకజిత్తు. సం. వి. త్. పుం: చూ, బుద్ధుఁడు.

మారకము. సం. వి. అ. న. 1.=మార్కము: చూ, మరణము; వా. 2. (రూ-మారుగడ-మారకము-మార్కము- మార్పు-మాఱుపు.) ఒకటియిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట: చూ, వినిమయము; 3. పెద్ద నాణ్యమును యిచ్చి దానికి సరిపడు చిన్న నాణ్యములను కోరువారు ఇచ్చెడురుసుము. "రూపాయకు పైస మారకము." మొ; వా. 4.బంధకము, తాకట్టు: చూ, వారకము. 1.

మారకస్థానములు. పా. జన్మలగ్నమునకు ౨-౭ స్థానములు, అనఁగా ఆయుస్థానములకు వ్యయస్థానములు గనుక మారకస్థానములయినవి ౭వస్థానముకంటె ౨వమారకస్థానము ప్రబలమైనది వ్యయస్థానముకూడ నొకప్పుడుమారకస్థానమగును. [హింసకుఁడు.

మారకుఁడు. సం. విశ. చంపువాఁడు: చూ,

మారజిత్తు. సం. వి. త్. పుం: చూ, మారకజిత్తు.

మారణము. సం. వి. అ. న. చంపుట: చూ, హింస. 1; 2: చూ, మారకము. 1; 3. మారణమనువిద్య; అం 4. (నీలోత్పలము): చూ, మన్మథబాణములు; 5: చూ, విద్యలు; 6: చూ, కళలు; 7: చూ, అస్త్రములు; 8: చూ, ఉపవిద్యలు.

మారదుఁడు. సం. వి. అ. పుం 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, సంబంధి. 1.

మారాకు. వా. వి. మొలకకు మొదటపుట్టిన ఆకునకు తరువాత పుట్టినఆకు.

మారాటము. దే. వి. రూ-మాఱాటము. కలహము: చూ, యుద్ధము.

మారాము. వై. వి.=మర్మము. 1: చూ, మర్మము. 1; వా. 2. గారాబము. "మావాఁడు గారాముచే బడికిపోవుటలేదు.": చూ, గారము. 3.

మారాముల్లు. వా. వి. బ: చూ, పుల్లాకులు.

మారి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, మారకము; 2. మసూరిక: చూ, స్ఫోటకము; 3. వర్షము: చూ, వాన. 1; ఈ. స్త్రీ. 4. జనక్షయము; 5: చూ, పార్వతి; అం. 6: చూ, మధ్యమగ్రామగత మూర్ఛనలు; దే. వి. (1) ఒకగ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3; అప. 2. తాచ్ఛీల్యమునందు వచ్చెడియొకానొక ప్రత్యయము. "కొట్లమారి, మొట్లమారి."

మారిణి. అం: చూ, తంత్రములు.

మారిమసలు. దే. స. క్రి. చంపు: చూ, హింసించు. [సవిత్రి. 1.

మారిష. సం. వి. ఆ. స్త్రీ. దక్షునితల్లి: చూ,

మారిషము. సం. వి. అ. పుం: ఆరామశాకము. (తె).—తోఁటకూర. తద్విశేషములు.— ౧: అంబుబాష్పము, అనువక్రోష్టి, జలకూర్చిక. (తె).—నీరుతోఁటకూర; ౨. ఎఱ్ఱతోఁటకూరకు.—తైలపాయిక; ౩. కుణుం

షము, ఛిక్కాని–ఛిక్కిక–ఛిక్లిక, ఛిల్లిక, జీవంతిక–జీవాంతిక, జీవాంతకము, బాష్పము, రక్తనాళము, రోమశ. (తె)—కోయు గూర–కోయుగూర–కొయ్యాగూర–కొయ్యాగూర, కొయ్యతోటకూర–కోయతోటకూర, తఱుగాకు; ౨: మహాబాష్పము, జీవశాకము, శాకిని. (తె).–చిలుకతోటకూర, చెరుఁగాకు, పెరుఁగుతోటకూర; ౩: ముళుతోటకూర. (మిగతవానికి "చూ, శాకిని. 2")

మారిషుఁడు. అం. రూ–మార్షుఁడు. 1: చూ, పారిపార్శ్వకుఁడు; 2 పూజ్యుఁడు: చూ, సన్మానితుఁడు.

మారీచము. అం: చూ, ఉపపురాణములు.

మారీభత్తు. వా. వి. రూ–మారీబత్తు. 1: చూ, వశము. 1; 2. ద్వారా, పరంగా, గుజార్తున.

మారీబత్తు. వా. వి.—పై.—

మారు. దే. వి. 1. రూ–మాఱు. ప్రతి: చూ, సమాసము. 2; 2: చూ, మజ్జిగ; వా. స. క్రి. 3. రూ–మాఱు. (కఱ్ఱతో) కొట్టు: చూ, మొత్తు. 2. [చూ, మన్మథుఁడు.

మారుఁడు. సం. వి. అ. పుం. రూ–మరుఁడు:

మారుగడ. దే. వి: చూ, మారకము. 2.

మారుతము. దే వి. గాలి: చూ, వాయువు.

మారుతాపహ. సం. వి. ఆ. స్త్రీ. ఉలిమిడి *: చూ, శ్వేతపుష్పము.

మారుతి. సం. వి. ఇ. స్త్రీ. 1. స్వాతీనక్షత్రము: చూ, రిక్క; ఇ. పుం. 2: చూ, భీమసేనుఁడు; 3. హనుమంతుఁడు: చూ, వానరము. [తుఁడు: చూ, శత్రువు. 1.

మారుతుఁడు. వా. వి. రూ–మార్తుఁడు–మాఱు

మారెడు. వై. వి.=మాలూర. రూ–మ్మారేడు*: చూ, శ్రీఫలము.

మారెమ్మ. వా. వి: చూ, మహాలక్ష్మి. 3.

మారేడు. వై. వి.=మాలూర: చూ, రూ–మారెడు.*

మార్కండేయము. అం. (కెట్టంటం కలది): చూ, పురాణములు. [చిరజీవి. 4.

మార్కండేయుఁడు. సం. వి. అ. పుం: చూ,

మార్కటకము. అం: చూ, స్థితకరణబంధములు.

మార్కము. వై. వి=మారక: చూ, రూ–మారకము. [చూ, భృంగరాజము. 1.

మార్కవము. సం. వి. అ. పుం. గుంటగలగర*:

మార్కు. వా. వి. 1. గుఱుతు; ఐ. 2. బడిపిల్లలు గెలుపునందు పొందెడు గుణములు.

మార్కొను. దే. అ. క్రి. రూ–మాఱుకొను; 1: చూ, ప్రతిఘటించు; స. క్రి. 2: చూ, స్పృశించు.

మార్గక్రియలు. అం: చూ, తాళక్రియలు.

మార్గణ. సం. వి. ఆ. స్త్రీ. (రూ–మార్గణము–మృగణ) 1: చూ, వెదకుట; 2: చూ, యాచన; అ. పుం. 3: చూ, బాణము. 1.

మార్గణము. సం. వి. అ. న, పుం.—పై.—

మార్గణుఁడు. సం. విణ: చూ, యాచకుఁడు.

మార్గప్రాణము. అం: చూ, తాళమార్గములు.

మార్గము. సం. వి. అ. పుం. (దీనిచేతఁబదార్థమును వెదకుదురు. తెరువరుల యడుగులచేత దుడవఁబడునది.) 1: అధ్వము, అయనము, ఋతి, నిగమము, కాయస్థ, ఖనకము, ఖల్లమము, గతి, గమము, గృహాతటి, గోత్రము, ద్వారము, పంథ, పథము, పదవి, పద్య, పద్ధతి, పథ్య, వర్తని, వర్త్మము, వహము, వాటము, వివథము, విశిఖ, వీథి, వ్రజము, సరణి, సానువు, సృతి. (తె).—చేనుప, చొప్పు, జాడ, డొంక, తెన్ను, తెరఁగు–తెఱవు–తెరువు–తెర్వు, తెరుకువ, త్రోవ, దారి, నడవ, నెరవు–నెఱవు, పొంత, వాడ, వాడకట్టు, రస్తా, వీది, వెంట, సడవ, సరవి. (మిగతవానికి "చూ, సృతి. 1."); తద్విశేషములు.–౧. (తె).–అక్కలవాడ; ౨. అతి

పథము, కల్యాణగోత్రము, సత్పథము, సన్మార్గము, సుపథము. (తె).-మంచిత్రోవ; ౩. అపథము, ఉన్మార్గము. (తె) తప్పుత్రోవ, తప్పుదారి, పెడకంత, పెడదారి, పొరతెరవు, మాలుదారి; ౪: అశ్వీనము–ఆశ్వీనము–ఆశ్వీనము; ౫: (తె) ఇఱుకువీది, కంత–క్రంత–గంత, గల్లి, సందు ("చూ, సందు. 5"); ౬: ఉపనిష్కరము–ఉపనిష్కరము, గుల్మము. (తె) –ఉక్కళము; ౭: ఉపరథ్యా, దర్శిని, పశుమార్గము. (తె).- పసులదారి, పసులపుంత, పుంత, వాళి; ౮: ఏకపది. (తె) కాలిత్రోవ; ౯: కదధ్వము, కాపథము, దురధ్వము, వధ్వ, విపథ; ౧౦: కరాంగణము, నిగమము, నిర్ఘటము; ౧౧: కాంతారము; ౧౨: క్రియారోహము, గ్రామముఖము, చంగలము, జన్యము, నిగమము, పణ్యవీధి, విపణి, హట్టము. (తె) బజారు–బాజారు, ౧౩: గృహాంతరము, త్రికము, (తె).-ముయ్యేలగుట్ట; ౧౪: గూఢమార్గము; ౧౫: ఘంటాపథము, రథ్య, విశిఖ, సంసరణము. (తె) తెట్టతెన్ను, తెట్టతెరువు, దండుదారి, దండుబాట, నడువీది, పెందెరువు, పెద్దవీది, బండిబాట, బాట, రచ్చ, రహదారి; ౧౬: ఘర్ఘరము, పర్వతమార్గము. (తె) అరవ–నరవ, కురవ–కురువు; ౧౭: అధ్వము, చతుష్కము, చతుష్పథము, చత్వరము, జంఘాపథము, జలసూచి, పట్టము, ప్రవణము, శృంగాటకము. (తె) వేదుకము; ౧౮: ఛాయాపథము, దేవపథము, నభస్సరిత్తు, సోమధార; ౧౯. (తె)—చేట్టు, చేట్టుదారి; ౨౦: పరిచారము; ౨౧: ప్రాంతరము; ౨౨: (తె) బారి; ౨౩: (తె) మడ, ౨౪: మహాపథము; ౨౫: ముఱుత్రోవ; ౨౬: (తె) వంకదారి; ౨౭: వెలుపలకు పోవ దారిలేని సందునకు.- (తె) ముట్టుసందు: (మిగతవానికి "చూ, సృతి. 1."); 2 మృగశీర్షానక్షత్రము: చూ, రిక్క; 3. మార్గశీర్ష మాసము: చూ, మాసము. 1; 4: చూ, వెదకుడు; 5. కస్తూరి: చూ, మృగమదము; అం. 6. తాళమునకు ప్రాణములు పది. అందిది యొకటి: చూ, తాళప్రాణములు: (చూ, తాళమార్గములు);

మార్గములు. అం: కపిమార్గము, విహంగమార్గము, మార్జాలమార్గము, మీనమార్గము, కూర్మమార్గము (5).

మార్గవము. సం. వి. అ. పుం: చూ, మార్కవము*.

మార్గశీర్షము. సం. వి. అ. పుం: చూ, రూ-మార్గము. 3. [మృగితము.

మార్గితము. సం. విణ. వెదకఁబడినది: చూ,

మార్గ్యము. సం. విణ. 1. వెదకఁదగినది: మృగ్యము; 2. తుడువఁదగినది: మార్జనీయము.

మార్చు. దే. స. క్రి. 1: వడ్డించు; పేరి. 2. నాశనముచేయు: చూ, సమయు. 3; 3: తొరలుచు–తొరల్చు, బదలాయించు, పిరాయించు-ఫిరాయించు. [స్వరము. 2.

మార్జన. సం. వి. ఆ. స్త్రీ. మురజధ్వని: చూ,

మార్జనము. సం. వి. ఆ. స్త్రీ, అ. న. 1. తోముడు: చూ, శుద్ధి 2; పుం. 2. లొద్దుగు*: చూ, లోధ్రము.

మార్జని. సం. వి. ఈ. స్త్రీ. 1. చీఁపురుకట్ట: చూ, సమ్మార్జని; అం. 2: చూ, శ్రుతులు.

మార్జనీయము. సం. విణ: చూ, మార్గ్యము. 2.

మార్జారకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కర్ణమోటి, చాముండాదేవి: చూ, మాతృకలు.

మార్జారము. సం. వి. అ. పుం. 1. పిల్లి: చూ, రూ-మార్జాలము; అం. 2: చూ, వ్యాసకరణబంధములు. [చూ, మార్జాలము.

మార్జారిక. సం. వి. ఆ. స్త్రీ. పునుఁగుపిల్లి:

మార్జాలకబళన్యాయము. పా. పిల్లి భోజనము చేయువారియొద్దఁగూర్చుండి వారెత్తు కబళములన్నియుఁ దన నిమిత్తమేయని తలంచుచుండునను రీతి.

మార్జాలకిశోరన్యాయము. పా. పిల్లితననోటితోఁ బండ్లు తగులకుండ నతి జాగ్రతతోఁ బిల్లను దీసికొని పోవునను రీతి. (స్వప్రయత్నము లేకున్నను భగవంతుఁడే రక్షించును)

మార్జాలగంధిక. సం. వి. ఆ. స్త్రీ. పిల్లి పెసర: చూ, పెసర.

మార్జాలము. సం. వి. అ. పుం. (మూషకగ్రహణము చేతగృహము నుశుద్ధిచేయునది) 1 రూ-మార్జారము, ఆఖుభుక్కు, ఓతువు, కాహళము, కుందమము, క్రందనము, గాత్రసంకోచి, జహరము, త్రిశంకువు, పతింగము, పిశాచము, వృషదంశకము, బిడారకము, బిడాలము, మండలి, మేనాదము, వృషదంశకము, వృషాహారము, సూచకము. (తె).—చీలి, నాసి, పిల్లి; తద్విశేషములు.—౧: కోహకము, హిహకము; ౨: కళము, కస్తూరి, గంధమృగము, పూతికము, మార్జారిక, మృగపాలిక. (తె) ఒత్తెడుపిల్లి, కమ్మఁబిల్లి, కస్తురిపిల్లి, చేట్టపుమెకము, చెట్టపుమెకము, పునుఁగుపిల్లి-పున్గుపిల్లి, బూతపిల్లి; ౩: గంధలేశిక-గంధవేశిక, వేదముఖ్య, సంసువు. (తె) జవాజిపిల్లి జవాదిపిల్లి-జవ్వాజిపిల్లి; ౪. పిల్లిమొగము నకు.—భద్రువు; ౫: జవ్వాదిపిల్లి; చివుకపిల్లి, చుక్క పిల్లి; ౬: జెంగలబిడాలము-జాంగలబిడాలము. (తె) జెంగపిల్లి-జెంగుపిల్లి; ౭: (తె) పిల్లికూన; ౮. (తె) బావురు-బారువుగాఁడు, బావురుఁబిల్లి: ౯. మానుఁబిల్లి. (మిగతవానికి "చూ, సూచకము.5."); అం. 2: చూ, గతులు.

మార్జాలపర్ణి. అం: చూ, చిత్రవర్ణములు.

మార్జించు. సం. స. క్రి. తుడుచు, తోడయు: చూ, సమ్మార్జించు.

మార్జిక. సం. వి. ఆ. స్త్రీ.=మజ్జిగ. 1. చేల్లి: చూ, మజ్జిగ; 2. కొన్ని సంబారువులు చేర్చి పక్వముచేసిన పెరుగు: చూ, స్తన్యము; వా. 3 మెంతిమజ్జిగ పొగుపుపెట్టినది: చూ, మజ్జిగ.

మార్తండుఁడు. సం. వి. అ. పుం. రూ-మార్తాండుఁడు: చూ, సూర్యుఁడు.

మార్తాండుఁడు. సం. వి. అ. పుం.—పై.—

మార్తుఁడు. దే. వి: చూ, రూ—మారుతుఁడు.

మార్తురు. పై. వి. బ.=మారక. శత్రువులు.

మార్దంగికుఁడు. సం. వి అ. పుం. మృదంగము వాయించువాఁడు: పారజికుఁడు.

మార్దవము. సం. వి. అ. న. మృదుత్వము: చూ, మెత్తన. 1.

మార్దవానుగుఁడు. అం. (మృదుపదములలోనే విరళార్థమును రసమును జూపువాఁడు): చూ, కృతికర్త.

మార్ద్వీకము. సం. వి. అ. న. 1: చూ, రూ-మాధ్వీకము; విశ. 2. ద్రాక్షసంబంధమైనది.

మార్పడు. ద్వ. అ. క్రి. రూ-మాఱుపడు: చూ, వేఱుపడు. నై.1, ఆ. 62.

మార్పు. దే. వి. రూ—మాఱుపు.1. ఒకదియిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట: చూ, మారకము. 2; వా. 2. బంధకము: చూ, వారకము. (1).

మార్పెట్టు. దే. అ. క్రి. రూ—మాఱుపెట్టు. ఎదిరించు: చూ, ప్రతిఘటించు.(చూ,వచించు).

మార్మాట. దే. వి. రూ—మాఱుమాట. ప్రతివాక్యము: చూ, సమాధానము. 4.

మార్ష్టి. సం. వి. ఇ. స్త్రీ. రూ-మార్ష్ణి: చూ, మార్జనము. 1.

మార్ష్ణి. సం. వి. ఇ. స్త్రీ.—పై.—

మాఱకము. దే. వి: చూ, మార్పు. 1—2.

మాఱట. దే. వి: చూ, మాఱు. 1. ఉ, హరి. 5, ఆ. 133; భార. ఉద్యో. 3, ఆ. 107.

మాఱాకు. దే. వి. ప్రాఁకుడుఁగొయ్య. భాగ. 8, స్కం, 65: ప్రాఁకు (సం). —ఉపఘ్నము

మాఱాట. దే. వి: చూ, రూ-మారాటము.

మాఱాటము. దే. వి.—పై.—భాగ. 8, స్కం. 321.

మాఱాడు. దే. అ. క్రి. 1: చూ, మార్పెట్టు; 2: చూ, మాఱుమ్రోయు.

మాఱి. వా. వి: చూ, రూ-మారి.

మాఱు. దే. వి. (రూ-మఱు) 1: ఈడు, ఉత్తి, బదులు, పెట్టు. (సం).—ప్రతినిధి; 2. తడవ: చూ, వెండియు; 3. పలుమాఱు: చూ, శశ్వత్తు. 1; 4. రెండవతూరి పెట్టఁదగిన భోజ్యపదార్థము. సై. 6, ఆ. 133: చూ, సాదము (1); 5: చూ, శత్రువు. 1; 6. ప్రతి: చూ, సమానము. 2; 7. అన్యము: చూ, వేఱు. 3; అ. క్రి. 8: చూ, నశించు; 9: చూ, మార్పడు; 10. వేఱురూపమగు: తొరలు; వా. 11: చూ, రూ—మారు. 3.

మాఱుంచు. దే. స. క్రి: చూ, ఎడపెట్టు. 2.

మాఱుఁదల్లి. దే. వి. 1. విమాత: చూ, సవతి. 1; అం. 2: చూ, గయాపిండదానార్హులు; 3: చూ, దూతీచతుష్టయము. [మాఱ్కొను.

మాఱుకొను. దే. అ. క్రి, స. క్రి: చూ, రూ-

మాఱుగడ. దే. వి: చూ, మారకము. 1-2.

మాఱుచెలఁగు. దే. అ. క్రి: చూ, ప్రతిధ్వనించు.

మాఱుచేఁత. వా. వి: చూ, ప్రతికారము.

మాఱుచు. దే. ప్రే. మాఱఁజేయు.

మాఱుతుఁడు. దే. వి: చూ, రూ-మారుతుఁడు.

మాఱుదల. దే. వి. మాఱుపాటు: చూ, వ్యత్యయము.

మాఱుదెబ్బ. వా. వి. ప్రతిఘము: చూ, హతి.

మాఱునీళ్లు. ద్వ. వి. బ. ముట్టునీళ్ళకు మఱునటి నాఁటి స్నానము: చూ, ముట్టునీళ్లు.

మాఱుపడు. ద్వ. అ. క్రి: చూ, రూ—మార్పడు.

మాఱుపలుకు. దే. అ. క్రి. ఎదురాడు: చూ, వచించు.

మాఱుపాటు. ద్వ. వి: చూ, మాఱుదల.

మాఱుపు. దే. వి: చూ, రూ—మార్పు. 1-2.

మాఱుపెట్టు. దే. అ. క్రి: చూ, రూ—మార్పెట్టు.

మాఱుబేరము. దే. వి. చిల్లరవర్తకము: చూ, వర్తకము. 1.

మాఱుమగఁడు. దే. వి. ఉపపతి: చూ, సామి. 2.

మాఱుమనువు. దే. వి. ఆఁడుదాని ద్వితీయవరణము: చూ, వివాహము.

మాఱుమనువుది. దే. వి. (మాఱుమనువు + అది): చూ, దిధిషువు. 1.

మాఱుమసలు. దే. అ. క్రి. సమత్వముగా కలహించు: చూ, వాటులాడు.

మాఱుమాట. దే. వి: చూ, రూ-మాఱ్మాట.

మాఱుమూల. దే. వి. ఎదురుమూల: చూ, మూల (1).

మాఱుమొగము. ద్వ. వి: చూ, పెడము.

మాఱుమొగముపడు. ద్వ. అ. క్రి: పెడమోముపడు.

మాఱుమ్రోఁత. దే. వి: చూ, ప్రతిధ్వానము.

మాఱుమ్రోయు. దే. అవ్య: చూ, మాఱుపలుకు.

మాఱురూపు. వా. వి. 1. (సం.). ప్రతికృతి; 2. ప్రతిబింబము: చూ, వికారము. 1.

మాఱుసేఁత. వా. వి. ప్రతివిధానము.

మాఱొడ్డు. దే. వి. 1. ఒడ్డారము. (సం). ప్రతిఘటనము. (చూ, ప్రతి. 8.); అ. క్రి. 2: చూ, ప్రతిఘటించు.

మాఱొత్తు. దే. వి: చూ, ఎదురొత్తు.

మాఱొత్తులు. దే. వి. బ: చూ, ఎదురొత్తులు.

మాల. సం. వి. ఆ. స్త్రీ. 1.=మాలె. పూదండ. చూ, భూషణము. 2; 2. పిక్క*: చూ,

రాజార్హము; వై. వి. (1) చండాలుఁడు: చూ, సురియాళువు. తద్వి.—చండాలస్త్రీ. కి.- మాలెత. (సం).—చండాలి.

మాలంకషము. సం. వి. అ. పుం: చూ, సముద్రము.

మాలఁడు. వై. వి: చూ, మాల. (1).

మాలకము. సం. వి. అ. పుం. 1: చూ, వేము*; 2. గగ్గెర*: చూ, సుగంధికము; 3 తిన్నె, దిబ్బ: చూ, హస్తినఖము.

మాలకరి. వై. వి. 1.=మాలాకార: రూ_మాకరి. పూలమ్మువాఁడు. (సం). మాలకరుఁడు- మాలాకారుఁడు, మాలి, మాలికుఁడు; 2. వనపాలకుఁడు. భో. 5, ఆ. 192. [కరి. 1.

మాలకరుఁడు. సం. వి. అ. పుం=: చూ, మాల

మాలకాకి. వై. వి: చూ, బొంతకాకి.

మాలగఁబోతు. దే. వి. రూ-మాలుగఁబోతు: చూ, సోమరి. [ము: చూ, తొండులతనము.

మాలగుడు. దే. వి. రూ-మాలుగుడు. ఆలసత్వ

మాలతి. సం. వి. ఈ. స్త్రీ. 1. జాజి*: చూ, సుమన; 2. ఒకానొకఆఁడుది: చూ, స్త్రీ.

మాలతీమాధవీయము. అం. (ఈగ్రంథమును భవభూతివ్రాసెను.): చూ, కావ్యనాటకములు.

మాలనూలు. ద్వ. వి. మాలలునేయు సన్ననూలు: చూ, సూత్రము. 1.

మాలపల్లె. వై. వి: చూ, వెలివాడ.

మాలము. సం. వి. అ పుం. 1. చండాలజాతి విశేషము; పుం, న. 2. దిబ్బ: చూ, మాలకము. 3.

మాలయము. సం. వి. అ. పుం, న. చందనము, ఏకాంగము: చూ, సుగంధము. (హా).

మాలవము. అం: చూ, రూ—మాళవము.

మాలవీణె. వై. వి. కిన్నెర: చూ, వీణె.

మాలాకందము. సం. వి. అ. న. అడవికంద*: చూ, సూరణము. [చూ, రూ- మాలకరుఁడు.

మాలాకారుఁడు. సం. వి. అ. పుం.=మాలకరి:

మాలాతృణకము. సం. వి. అ. పుం. (మాలాతృణము) చిప్పకసవు: చూ, తృణము. 1.

మాలాదీపకము అం: చూ, అలంకారము. 3. (దీపకము, ఏకావళి కలిసి యగుచున్నది. "మదనుఁడు దాని మదినుండె. దాని మది నీయందుండె")

మాలాయము. హా. వై. వి.=మహాలయము. భాద్రపద బహుళపాడ్యమి మొదలు అమావస వఱకును పితృకర్మల నాచరించెడి పుణ్యకాలము: (సం) మహాలయము.

మాలి. సం. వి. న్. పుం. 1: చూ, మాలకరి. 1; 2. సుకేశుఁడను రాక్షసుని కొడుకు: చూ, సూనుఁడు. 1; విశ. 3. మాలగలవాఁడు: చూ, హారి. 5; వై. వి. (1) తోఁటకాపువాఁడు: చూ, వనపాలుఁడు; వా. (2).=మహాలక్ష్మి: చూ, మహాలక్ష్మి. 1—2—3.

మాలిక. సం. వి. ఆ. స్త్రీ. 1.=మాలియ. రూ- మాలికము. దండ, పూదండ, పూదండల గుంపు (అనికొందఱు): చూ, హావణిక. 2 (భూషణము. 2.); 2. మెడఁదీఁగ: చూ, హావణిక. 2 (భూషణము. 2 ); 3: చూ, విరజాజి*; 4: చూ, మాడుగు. 1; 5: చూ, మాడుగు. 2; 6. ఒకనది: చూ, హ్రాదిని (నది); 7. కూఁతురు: చూ, సూన. 1; పా. 8. పెక్కు—చరణములుంచి చెప్పిన దానిని మాలికయందురు. (తఱుచుగ నీమాలికలు గీత, సీస, చంప, కోత్పల, ద్విపద, రగడల యందె కన్పట్టుచున్నవి.) (చూ, మాలికావృత్తములు).

మ్మాలికాఁడు. ద్వ. వి. జాలరి. ఆం, భా. ప్రీ. 159: చూ, వలతేఁడు; వా. 2. పడవనడపువాఁడు: చూ, సరంగు.

మాలికాగోళము. అం: చూ, రదక్షతములు.

మాలికావృత్తములు. అం. లయగ్రాహి, లయవిభాతి, లయవిహారి, త్రిభంగి, దండకము. (5).

మాలికుఁడు. సం. వి. అ. పుం: చూ, మాలకరి.

మాలిగ. వై. వి.=మాలికా: చూ, రూ-మాళిగ.
మాలిని. పా: చూ, వృత్తము. 1. (౧.—"న, న, మ, య, య, య. 9 యతి."; ౨.— "ఏడుభగణములు గురువు. 13 యతి"); 2: చూ, క్షుద్రప్రబంధము.
మాలినీవిద్య. అం: చూ, తంత్రములు.
మాలిన్యము. సం. వి. అ. న. మలినత: చూ. మలినము. 1.
మాలిమి. దే. వి. 1. ప్రేమము: చూ, స్నేహము. 1; 2: చూ, వాత్సల్యము; 3. ఓడనడపు శాస్త్రము; 4: చూ, మాలిమికాఁడు.
మాలిమికాఁడు. దే. వి. మాలిమిశాస్త్రము నెఱిఁగినవాఁడు: చూ, సరంగు.
మాలియ. వై. వి. రూ-మాలె. 1.=మాలికా. దండ: చూ, హావణిక. 2 (భూషణము. 2.); 2. మిద్దెటిల్లు: చూ, సదనము. 1; 3. రాజగృహము: చూ, సదనము. 1.
మాలియెబ్రాహ్మణులు. అం: చూ, కవూరియెబ్రాహ్మణులు (బ్రాహ్మణులు).
మాలీషు. వా. వి. గుఱ్ఱమును తోముట: చూ, హయము.
మాలు. వా. వి. 1: చూ, రూ-మహాలు. 2; దే. అ. క్రి. 2. చెడు. భాగ. విరా. 2, ఆ. 192: చూ, నశించు.
మాలుంగము. సం. వి. అ. పుం: చూ, రూ—మాతులుంగము. [చూ, సోమరి.
మాలుగఁబోతు. దే. విణ. రూ-మాలుగుఁబోతు:
మాలుగు. దే. వి. రూ-మాల్గు. 1: చూ, పాలుమాలిక; 2. బెత్తల బుజేనుమీఁది తడిమడతలపొత్తులు; అ.క్రి.3. సోమరితనముఁబొందు: చూ, రూ-మాల్గు. [బోతు.
మాలుగుఁబోతు. దే. విణ: చూ, రూ—మాలుగఁ
మాలుగుడు. దే. వి: చూ, రూ—మాలగుడు.
మాలుగులు. దే. వి. బ. రూ-మూలుగులు: చూ, మెత్త. 5.
మాలుచు. దే. ప్రే. మాలఁజేయు: రూ-మాల్చు.
మాలుధానము. సం. వి. అ. పుం: చూ, ముఱ్ఱుఁబాము.
మాలూరము. సం. వి. అ. పుం: 1.=మారెడు*: చూ, శ్రీఫలము; 2: చూ, వెలఁగ*.
మాలె. వై. వి. = : చూ, రూ-మాలియ.
మాలెత. ద్వ. వి. (మాల + ఎత) మాలది.(సం). చండాలి: చూ, మాల. (1). [1—2—3.
మాల్గు. దే. వి, అ. క్రి: చూ, రూ—మాలుగు.
మాల్చు. దే. ప్రే: చూ, రూ—మాలుచు.
మాల్యము. సం. వి. అ. న. 1. (రూ-మాలమాలి.): చూ, హావణిక. 2 (భూషణము 2); 2: చూ, పుష్పము. 1;అం. 3: చూ, భూషణములు.
మాల్యవంతము. సం. వి. త్. పుం. 1. క్రౌంచపర్వతము (ఇది మేరుపర్వతమునకు పడమట గంధమాదన సమప్రయాణమైయుండును.): చూ, హిమాలయము (పర్వతము ౧౮); అం. 2: చూ, కులపర్వతములు. [మావటి.
మావంతి. వై. వి.=మావంత. ఏన్గుకాపరి: చూ,
మావంతు.వై.వి.1=పై.—వా. 2. మావియొక్క భాగము.
మావతుఁడు. వై. విణ.=మావంత.—పై.— (రూ-మావుతుఁడు-మావంతు-మావటి—మావటీఁడు-మావటివాఁడు.) [59.
మావటము. దే. వి: చూ, మోద కళా. 7, ఆ.
మావటి. వై. వి.=మావంత. పా. 2, ఆ. 31: చూ, హస్త్యారోహుఁడు. [కొందఱు.)
మావటికాఁడు. ద్వ. వి.—పై.— (వై. అని
మావటీఁడు. ద్వ. వి.—పై.—మార్క. 3, ఆ. 318. (స్వార్థమునఈఁడు.)
మావలి. దే. వి: (సం) సుగంధిమూల*.
మావి. దే. వి. 1: చూ, రూ-మామిడి*; 2. గర్భస్థపిండమునకు రక్షకముగా మీఁదక్రమ్ముకొని యుండు తోలునంచి: (సం) అపర—అమర—అవర, ఉల్బము, కలలము, గర్భాశ

యము, జరాయువు, ధర. తద్వి.—గర్భోత్పత్తిస్థానమునకు.— (సం) గర్భాశయ్య, గర్భాశయము; (చూ, భూ్రిణము. 1: చూ, వే్రేకటి.)

మావికొమ్మయిలుపులుఁగు. ద్వ. వి. కోకిలము. సాంబ. తి. 7: చూ, సాఁకుడుపులుఁగు.

మావిడి. దే. వి: చూ, రూ—మామిడి.*

మావు. దే. వి. 1. గుఱ్ఱము: చూ, హయము; 2. అశ్వసంగమము: చూ, సంయోగము; 3. చేఁపలవల: చూ, వల. 1. [మావతుఁడు.

మావుతుఁడు. నై. విశే.=మావంత: చూ, రూ—

మావుమోమువాఁడు. ద్వ. వి. కింపురుషుఁడు, తురంగవదనుఁడు (చూ, దేవతాభేదము.)

మావెలఁగ. ద్వ. వి. ఉలిమిరి*: చూ, శ్వేత పుష్పము. [చూ, మినుము.

మాషపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కారుమినుము*:

మాషము. సం. వి. అ. పుం. 1. మినుములు: చూ, ధాన్యము; 2. అయిదు గురిగింజెలయెత్తు; 3. త్వగ్దోషభేదము; 4. మూర్ఖము: చూ, మూర్ఖ్యము.

మాషీణము. సం. విశే. రూ—మాష్యము. మాషములు పండునది(పొలము): చూ, హరిప్రియ.2. (భూమి. 1.) ["మాలమాష్టివాండ్రు."

మాష్టి. దే. వి. మాలవాండ్రలో నొకజాతి.

మాష్యము. సం. విశే: చూ, రూ—మాషీణము.

మాస. దే. వి: చూ, పక్షి.

మాసకమ్మ. ద్వ. వి: చూ, రూ—మాచేకమ్మ.

మాసటి. దే. వి. (రూ-మాసటీఁడు-మాస్టీఁడు) 1. శూరుఁడు: చూ, హంవీరుఁడు. 2; 2. శస్త్రవిద్యాదక్షుఁడు: చూ, సాదనకాఁడు. 2; 3. మల్లుఁడు: చూ, సాదనకాఁడు. 1; విశే. 4: చూ, శ్రేష్ఠుఁడు.

మాసటీఁడు. దే. వి, విశే.—పై.—(మల్లునకు.—స్కా. 5, ఆ. 47).



మాసద్వయము. ఆం: (చూ, ఋతువులు) ౧. వసంత (చైత్ర వైశాఖ):—పుష్పసమయము, మధువు, మాధవము, వసంతము, సురభి. (తె).— ఆమని, ననకారు, పూఁవకతె; ౨. గ్రీష్మ (జ్యేష్ఠ ఆషాఢ):—ఉష్ణకము, ఉష్ణము, ఉష్ణోపగమము, ఊష్మకము, ఊష్మము, ఊష్మాగమము, ఊష్మోపగమము, గ్రీష్మము, ఘర్మము, తపనము, తపము-తపస్సు, నిదాఘము, శుచి. (తె).—ఆమని, ఎండకారు, వినటి, వెట్ట, వెట్టకారు, వెట్టికారు, వేఁగివేసవి; ౩. వర్ష (శ్రావణభాద్రపద):—ఘనకాలము, ఘనాకరము, జలార్ణవము, నభము, ప్రావృట్టు-ప్రావృష-ప్రావృషము, వర్షము. (తె).—కారు, చిత్తడి, చిత్తతె, తొలకరి—తొలుకరి-తొల్కరి, తొలుకారు-తొల్కారు, నీరామని, వాన, వానతతె; ౪. శరత్తు (ఆశ్వయుజ కార్తిక):—సునాత్యయము, శరత్తు. (తె).—వెన్నెలకారు; ౫. హేమంత (మార్గశిర పుష్య):—హేమంతము, సహ-సహము. (తె).—మంచుకాలు, మంచుతతె; ౬. శిశిర (మాఘఫాల్గుణ).—తపము, తపస్సు, శిశిరము. (తె).—చేలికారు, చేలితతె, జలుబుకారు, మలుకారు, సీతు-సీతువు. (మిగతవానికి "చూ, సంవత్సరము.") [చూ, సంవత్సరము.

మాసమానము. సం. వి. అ. పుం. ఏఁడాది:

మాసము. సం. వి. అ. పుం. 1. (చూ, మాసములు): అహర్గణము, కలుషము, వర్షాంగము, వర్షాంశకము, శ్రామము. (తె).—చేందు, నెల. తద్వి.—౧. అధికమాసమునకు.—అధికమాసము, అధిమాసము, మలమాసము; ౨. బిడ్డలకనునెలకు.—ఉల్బము, వైజననము. (తె).—పొద్దునెల- పోద్దులనెల. (మిగతవానికి "చూ, సంవత్సరము"); 2. మాష

పరిమాణము; వై. వి. (1) రెండునన్నర చిన్నమెత్తు.

మాసములు. అం. (ఇవిపండ్రెండు. ౧. చైత్ర:— చైత్రికము, చైత్రము, చైత్రికము, చైత్రి, సురభి. (తె). ముత్తెపురిక్కనెల; ౨. వైశాఖ:—మాధవము, రాధము, వైశాఖము. (తె) చేటరిక్కనెల; ౩. జ్యేష్ఠ:—జ్యేష్ఠము, జ్యేష్ఠామూలీయము, మిధునమాసము, శుక్రము, శుచి. (తె)తాటిరిక్కనెల, పెద్దనెల; ౪. ఆషాఢ:—ఆషాఢము, శుచి. (తె) నీటిరిక్కనెల; ౫. శ్రావణ:—నభము. శ్రావణము. (తె) తూపురిక్కనెల; ౬. భాద్రపద:—నభస్యము, ప్రోష్ఠపదము-ప్రౌష్ఠపదము, భద్రము- భాద్రము, భద్రపదము- భాద్రపదము; ౭. ఆశ్వయుజ:— ఆశ్వయుజము, ఆశ్వినము, ఇషము. (తె) తొలురిక్కనెల; ౮. కార్తిక:—ఊర్జము, కార్తికము-కార్తికికము, కౌముదము, బాహులము. (తె) కత్తెరనెల; ౯. మార్గశీర్ష :—అగ్రహాయణికము, మార్గము, మార్గశిరము, మార్గశీర్షము, సహ, సహము, హైమనము. (తె) జింకతలచుక్కనెల, పొంగటినెల; ౧౦. పుష్య:—తిష్యము, తైషము, పౌషము, సహస్యము, ౧౧. మాఘ:—కుంభమాసము, కుసుమాకరకరము, గోద్దాలము, తపము-తపస్సు, మాఘము, సమాలి. (తె) చలినెల, జున్నపురిక్కనెల; ౧౨. ఫాల్గుణ:—తపస్యము, ఫాల్గుణము-ఫాల్గునము-ఫాల్గునికము. (తె). చలినెల, పొద్దురిక్కనెల. (మిగతవానికి "చూ, సంవత్సరము.")("చూ, మాసము.1.")

మాసరము. సం. వి. అ. పుం. వారుపుడు: చూ, పాదము (1); విణ. 2: చూ, వ్యాప్తము. 1; 3. దీర్ఘము. సై. 1, అ. 75: చూ, సోగ. 3. [మసారము.

మాసారము. సం. వి. అ. పుం: చూ, రూ—

మాసి. వై. వి. 1.=మలిన: చూ, మలినము. 1; వా. 2.=మానుష: చూ, రూ-మానిసి.

మాసిక. దే. వి. 1. అతుకు: చూ, సంధానవసనఖండము; 2. చిక్కు: చూ, సుక్కు. 3.

మాసికము. సం. వి. అ. న. అన్వాహార్యము, అబ్దికమువఱకు నెలనెలకు చేసెడి శ్రాద్ధము: చూ, సాంవత్సరికము.(శ్రాద్ధము.1.); 2.ప్రతి అమవసయందు చేసెడి శ్రాద్ధము: చూ, సాంవత్సరికము (శ్రాద్ధము. 1); విణ. 3. మాససంబంధమైనది.

మాస్టీఁడు. దే. వి, విణ: చూ, రూ-మాసటి. (శూరునకు.—రామా. 8, ఆ. 91.)

మాహ. సం. వి. ఆ. స్త్రీ: చూ, మాహేయి.

మాహాత్మ్యము. సం. వి. అ. న. 1. గొప్పతనము: చూ, సామర్థ్యము.2; అం. 2: చూ, ఐశ్వర్యములు. [ములు.

మాహిష్మతి. అం. మాహిష్మతీపురము: చూ, దేశ

మాహిష్యుఁడు. సం. వి. అ. పుం. అంతఃపురకావలికి తగినవాఁడు: చూ, సౌవిదల్లుఁడు.

మాహేంద్రము. అం. దినముయొక్కపదుమూఁడవభాగము: చూ, దినభాగము (వాసరము).

మాహేంద్రుఁడు. సం. విణ. మేదరి: చూ, వేణులావకుఁడు. [ధేనువు.

మాహేయి. సం. వి. ఈ. స్త్రీ. ఆవు: చూ,

మాహేశ్వరి. అం: చూ, మాతృకలు.

మాహేశ్వరీతంత్రము. అం: చూ, తంత్రములు.

మాళవ. అం: చూ, ఉత్కలకైశికజభాషలు (రెండవది భిన్నావళిత.)

మాళవకైశికజభాషలు. అం. 1. బంగాళి, మాంగళి, హర్ష, పేరి, మాళవవేసరి, ఖంజరి, ఘూర్జరి, గౌడి, పౌరవి, అర్ధవేసరి, శుద్ధమాళవి, సైంధవి, ఆభీరిక (13); 2: కాంభోజి, హేవాకవర్ధని (2)

మాళవపంచమిజభాషలు. అం: వేదవతి, భావని, విభావని. (3) [ములు.

మాళవము. అం. (రూ-మాలవము): చూ, దేశ

మాళవవేసరి. అం. 1: చూ, టక్కజభాషలు; 2: చూ, హిందోళజభాషలు; 3: చూ, మాళవకైశికిజభాషలు.

మాళవశ్రీ. అం: చూ, రాగాంగములు (అంగము. 9)

మాళవి. అం. 1: చూ, టక్కజభాషలు; 2: చూ, భిన్నషడ్జజవిభాషలు.

మాళిగ. వై. వి.=మాలికా. 1: చూ, మాడుగు. 1. పరిభు. 1, ఆ. 66; 2: చూ, మాడుగు. 2.

## మి

మింగడ. దే. వి. (రూ-మీఁగడ-మీగడ) 1. కాఁగినపాలమీఁది తెట్టె, సంతానిక: చూ, స్తన్యము; 2. పెరుఁగుమీఁది తెట్టె, మస్తువు: చూ, స్తన్యము.

మింగనగొండి. దే. వి: చూ, భక్షకుఁడు.

మించినదానికి త్రవ్వుకొనుట. జా. వెనుకటిగాథలను మరలఁ దలపోసికొనుట. "చెవిం, బెట్టక యూరకొంటినిటు మించినదానిని ద్రవ్వుకొంటి." (రసికజనమనోరంజనము)

మించిలి. దే. వి: చూ, నిశాంకుశ*.

మించు. దే. వి. 1: చూ, విద్యుత్తు. 1; 2. కిరణము. ఆం, భా. ప్రి. 82: చూ, హాయనము. 2; 3. ప్రకాశము. హరి. ఉ. 7, ఆ. 55: చూ, వెలుతురు. 1; 4. ఆధిక్యము. రామా. 7, ఆ. 192: చూ, సొచ్చు. 2; 5. పురుషపాదతర్జన్యాభరణము. మట్టె- మెట్టియ- మెట్టె: చూ, భూషణము. 2; ఆ. క్రి. 6: చూ, వర్ధిల్లు; 7. అతిక్రమించు: చూ, మట్టుమిగులు; 8. అతిశయించు: చూ, సందడించు.

మించుఁగాలు. దే. వి. కుడిపాదము. రామా. 5, ఆ. 19: చూ, హజ్జె.

మించుఁబోఁడి. దే. వి. రూ-మించుఁబోణి. 1. మెఱుపువలె మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

మించుఁబోణి. దే. వి.—పై.—

మించువల. దే. వి. 1. అతిక్రమణము: చూ, వ్యత్యయము; 2: చూ, మించు. 4.

మింజామలె. వా. అవ్య. మొత్తములో నొకపాలు.

మింటఁబెట్టినదీపము. జా. గొప్పతనము, ప్రసిద్ధము. "వాఁడు మింటఁబెట్టిన దీపమువలె మిటమిట లాడుచున్నాఁడు." (ధర్మజరాజసూయము).

మింటముక్కడివల. దే. వి. ఒకవల: చూ, వల. 1.

మింటిఁజెట్టు. దే. వి. కల్పవృక్షము*: చూ, వేలుపుఁజెట్టు.

మింటికి మంటికి సూత్రము పన్నుట. జా. అసందర్భాలోచన సేయుట.

మింటిచూలి. దే. వి: చూ, వాయువు.

మింటితెరువరి. దే. వి. 1: చూ, సూర్యుఁడు; 2: చూ, వేలుపు. [విటుఁడు.

మింతుఁడు. సం. వి. అ. పుం.=మిండఁడు: చూ,

మిండ. వై. విణ. 1. వ్యుత్తియందు మిండఁడు నకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలినరూపము. ("మిండతపసి=విటతపస్వి. రామా. 2, ఆ. 110; మిండతుమ్మెద=మగతుమ్మెద. పాండు. 2, ఆ. 11; మిండవడ్డి=అధికవడ్డి. పాండు. 3, ఆ. 16); దే. వి. 2: చూ, వలికండ్లపాము.

మిండఁడు. వై. వి. 1.=మింత. (రూ-మిండగాఁడు—మిండగీఁడు): చూ, మింతఁడు; 2. పురుషుఁడు: చూ, మనుష్యుఁడు; విణ. 3. అధికుఁడు: చూ, స్వామి. 3.

మిండకోర. ద్వ. వి. కులట: చూ, స్వైరిణి.

మిండగాఁడు. ద్వ. వి: చూ, మిండఁడు. 1—2.

మిండగీఁడు. ద్వ. వి.—పై.—

మిండత. ద్వ. వి. (మిండఁడు + త): చూ, రూ-మిండకోర.

మిండజీకము. ద్వ. వి. (మిండఁడు + జీకము) జారత్వము: చూ, అంకు.

మిండలకోర. ద్వ. వి: చూ, రూ-మిండకోర (36 ఏండ్లుగలస్త్రీ.)

మిండలకోరి. ద్వ. వి.—పై.—

మిక్కుటము. దే. విణ. (రూ-మిక్కుటము-మిక్కిలి-మిగిలి-మిమ్ముటము) 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. అధికము: చూ, హేరాళము; 3: చూ, శ్రైష్ఠ్యము.

మిక్కిణ. దే. వి: చూ, పతిపత్ని.

మిక్కిలి. దే. విణ: చూ, మిక్కుటము.1-2-3.

మిక్కిలికంటివేల్పు. దే. వి. ముక్కంటి: చూ, శివుఁడు.

మిక్కిలికను. దే. వి. రూ-మిక్కిలికన్ను. శివుని ఫాలనేత్రము: చూ, లోచనము.

మిక్కిలికన్ను. దే. వి.—పై.— [స్వామి. 3.

మిక్కిలివాఁడు. దే. విణ. అధికుఁడు: చూ,

మిక్కిలు. దే. అ. క్రి. అతిశయించు. ఉ, హరి. 6, ఆ. 106: చూ, సందడించు.

మిక్కుటము. దే. వి: చూ, రూ-మిక్కుటము.

మిగత. దే. వి. (రూ-మిగిలి-మిగులు-మివులు) 1. ఒడుపు: చూ, లాభము. 1; 2. అధికము: చూ, హేరాళము; 3. మిగులు: చూ, శేషము. 1.

మిగిలి. దే. వి.—పై.—

మిగిలినది. దే. విణ. అవశిష్టము: చూ, శేషము. 1.

మిగులు. దే. వి: చూ, రూ-మిగత. 1-2-3; అ. క్రి. 4. అతిశయించు: చూ, సందడించు; 5. అతిక్రమించు. కళా. 6, ఆ. 265: చూ, మట్టుమిగులు; 5: చూ, శేషించు.

మిగులుచు. దే. ప్రే. మిగులఁజేయు: రూ-మిగుల్చు.

మిగుల్చు. దే. ప్రే: చూ, రూ-మిగులుచు. పర. 1, ఆ. 149.

మిటమిట. దే. వి. 1. కాయుటయందగు ధ్వన్యనుకరణము. కళా. 6, ఆ. 265: చూ, హూహూ; 2. మండుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

మిటమిటన. దే. వి. క్రిందుమీఁదులఁ గానకుండుట. (విణ. మిటమిటని.) [క్ష్యము.

మిటాయి. వా. వి. రూ-మిఠాయి: చూ, భ

మిటారము. దే. వి. 1. అతిశయము. అచ్చ. బాల, కాం. 144: చూ, హెచ్చు. 2; 2. నిక్కు. నీలా. 2, ఆ. 24: చూ, విలాసము. 2.

మిటారి. దే. వి. 1. మదముగల యూఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ; 3. విలాసవతి, ఎమ్మెలాఁడి: చూ, స్త్రీ; 4. మదముగలది. "మిటారితొత్తు" మొ; 5. ఉన్నతిగలది. "మిటారిబల్పిఱుఁదు."; 6. నిక్కుగలది. "మిటారిగుబ్బ" మొ.

మిటారించు. దే. అ. క్రి. 1. నిక్కు. కళా. 7, ఆ. 76: చూ, వీఁగు; 2: చూ, విజృంభించు. య. 1, ఆ. 112; 3. అతిశయించు. ఉ, రా. 1, ఆ. 130: చూ, సందడించు.

మిటారింపు. దే. వి: చూ, మిటారము. 2.

మిట్ట. దే. వి. 1. ఉన్నతభూమి. చిన్నకొండ (అనికొందఱు). "మిట్టనేల": చూ, భూమి. 1; విణ. 2: చూ, తీక్ష్ణము. 1. "మిట్టకోల"; 3. ఉన్నతము. "మిట్టపండ్లు": చూ, సోగ.

మిట్టపండ్లవాఁడు. దే. వి. మిడిపండ్లవాఁడు. (సం).—దంతురుఁడు. [మిడిపండ్లు.

మిట్టపండ్లు దే. వి. బ. ముందఱికి వచ్చినపండ్లు:

మిట్టపెత్తనములు. జా. మెరకను గూర్చుండి చేయుపెత్తనము, కట్టుపెత్తనము. "మిమ్మి మిట్టపెత్తనములకు విడిచిపెట్టుట యిదిమాతప్పే." (ధర్మజరాజసూయము.)

మిట్టమిట్టు. దే. వి. (మిట్టు + మిట్టు.) 1. అత్యున్నతమగు నేల: చూ, భూమి. 1; విణ. 2. అత్యున్నతము.

మిట్టాడు. దే. అ. క్రి. (మిట్టి + ఆడు): చూ, సంచరించు. కాశీ. 5, ఆ. 267; స్వా. 4, ఆ. 68.

మిట్టించు. దే. అ. క్రి. మిట్టు, ఎగురు. కళా. 6, ఆ. 228: చూ, లంఘించు. [లంఘించు.

మిట్టిపడు. ద్వ. అ. క్రి. ఎగిరిపడు: చూ,

మిట్టిపాటు. ద్వ. వి. మిట్టిపడుట, గర్వము: చూ, హంకారము. [5, ఆ. 23.

మిట్టు. దే. అ. క్రి: చూ, మిట్టించు. కాశీ.

మిరాయి. వా. వి: చూ, రూ-మిటాయి.

మిడసరలగ్నము. వా. వి. 1: చూ, మధ్యాహ్నము. 1; 2. మట్టమధ్యాహ్నమందుండిన ముహూర్తము: చూ, మధ్యాహ్నము. 1.

మిడి. దే. వి. 1: చూ, మిట్టిపాటు. ఉ, హరి. 5, ఆ. 295; విణ. 2. మిడిసిపాటుగలది. "మిడిబోను"; 3. ఉన్నతము "మిడిపండ్లు": చూ, మిట్ట. 3; 4: చూ, తీక్ష్ణము. 1. "మిడిమధ్యాహ్నము."

మిడిగ్రుడ్లవాఁడు. దే. విణ. ఉన్నేత్రుఁడు.

మిడిగ్రుడ్లు. దే. వి. బ. ముందఱికురికిన కనుగ్రుడ్లు. [పడు పాము: చూ, సర్పము.

మిడినాగు. ద్వ. వి. రూ-మిడునాగు. ఎగిరిఎగిరి

మిడిపండ్లవాఁడు. దే. విణ: చూ, మిట్టపండ్లవాఁడు.

మిడిపండ్లు. దే. వి. బ: చూ, మిట్టపండ్లు.

మిడిబోను. దే. వి: చూ, బోను.

మిడిమాసి. ద్వ. వి: చూ, శూరుఁడు.

మిడిమేలము. దే. వి. 1: చూ, దుస్సహము; 2. గర్వము. ఉ, రా. 6, ఆ. 273: చూ, హంకారము. [చూ, వేదము.

మిడియ. దే. వి. వేదవాక్యము. పర. 2, ఆ. 113:

మిడియు. దే. అ. క్రి. 1: చూ, మిట్టించు; 2. వెలికుఱుకు.

మిడిపోవు. దే. అ. క్రి. (మిడిసి + పోవు) 1: చూ, తొలఁగఁబోవు; 2. తప్పు. రాఘ. 4, ఆ. 198: గెంటుపడు, చిక్కు, తక్కు, తప్పు, త్రొక్కు, పడియు, చెడియు, జెసుకు.

మిడిసిపడు. ద్వ. అ. క్రి: చూ, మిట్టిపడు.

మిడిసిపాటు. ద్వ. వి: చూ, మిట్టిపాటు.

మిడుఁగు. దే. వి. అగ్నికణము: చూ, వహ్ని. 1.

మిడుఁగురుపురువు. దే. వి. ఖద్యోతము: చూ, పురుగు. [మిడుఁగు.

మిడుఁగుఱు. దే. వి. 1.—పై.—; 2. చూ,

మిడుఁగుఱుంబురువు. దే. వి: చూ, రూ-మిడుఁగురుపురువు.

మిడుఁగుఱుంబుర్వు. దే. వి.—పై.—

మిడుకు. దే. వి. 1: చూ, పరిదేవనము; 2. జీవము. ఉ, హరి. 3, ఆ. 53: చూ, హంసుఁడు. 2; అ. క్రి. 3. జీవించు. భాగ. 8, స్కం. 216: చూ, బ్రదుకు; 4. తుళ్లు: చూ, లంఘించు; 5: చూ, చలించు. నిర్వ. 10, ఆ. 28; ఉ, హరి. 4, ఆ. 44; 6: చూ, సంచరించు. మార్క. 2, ఆ. 291; 7. పరితపించు: చూ, సంతాపించు; 8: ఆఱు, ఎండు, క్రిల్లపడు, డొంకు, తడితీయు, నీరింకు. ("చూ, శోషించు. 2.")

మిడుకుమాలు. దే. అ. క్రి: చూ, మిట్టిపడు.

మిడుగు. దే. వి. కఠినశిల: చూ, రాయి.

మిడుగురాయి. దే. వి.—పై.—

మిడుచు. దే. స. క్రి. 1. అధిక్షేపించు: చూ, వడ్డించు; 2. నెటికవిఱుచు.

మిడుత. దే. వి: చూ, శలభము. [నెఱవేఱుట.

మిడుతంభొట్లు శకునము. జా. అనుకొనని పని

మిడునాగు. ద్వ. వి: చూ, రూ-మిడినాగు.

మిడుమిడుకను. దే. అ. క్రి. (మిడుకు + మిడుకు + అను): చూ, మిడుకు. 7. భాగ. 8, స్కం. 291.

మిణకరము. దే. వి. ఏమియుతోఁచేక భ్రమించుచేట. [కొట్టు.
మిణకరించే. దే. అ. క్రి. నవుడుకొట్టు—నాడు
మిణుఁగు. దే. వి: చూ, రూ-మిడుఁగు.
మిణుఁగురు. దే. వి: చూ, రూ-మిడుఁగురు.
మిణుఁగురుఁబురువు (బుర్వు). దే.వి:చూ,రూ-మిడుఁగురుఁబురువు.
మిణుఁగురుబూచి. దే. వి.—పై.—
మితంపచుఁడు. సం. విణ: చూ, లోభి.
మితద్రువు. సం. వి. ఉ. పుం:చూ,సముద్రము.
మితము. సం. విణ. 1.=మట్టు. కొలఁదియిడఁబడినది: ఉచితము, పరిమితము; (తె).—మట్టు, మప్పితము; 2. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2. [(అంగము. 9.)
మితాహారము. అం: చూ,యోగమమాంగములు.
మితి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, పరిమితి. (తె) ఎడ, కంతు, గడువు,గుతి, గుతికట్టు, మట్టు. [అచ్చ. యు, కాం. 219.
మిత్త. వై. వి.=మిత్రమ్: చూ, స్నేహితుఁడు.
మిత్తి. వై. వి. 1.=మృత్యు: చూ, యముఁడు; 2: చూ, శంఖుపుష్పి*; 3: చూ, మరణము.
మిత్తిక. వై. వి.=మృత్తికా. మన్ను: చూ, భూమి. 1. [శివుఁడు.
మిత్తిగొంగ. ద్వ. వి. మృత్యుంజయుఁడు: చూ,
మిత్తిచోలు. ద్వ. వి.కేతువు:చూ,రాహువు. 2.
మిత్తిమిత్తి. వై. వి: చూ, మిత్తిగొంగ. సాంబ. దే. 3. [అ, కాం. 116.
మిత్తివేఁటకాఁడు. ద్వ. వి.—పై.—అచ్చ.
మిత్తిసూఁడు. ద్వ. వి.—పై.—
మిత్రకార్యతంత్రము.అం:చూ, పంచతంత్రము.
మిత్రబలము. అం. (స్వపక్షమువారు): చూ, అహితయము.
మిత్రభేదము. అం: చూ, తంత్రములు.
మిత్రుఁడు. సం. వి. అ. న. 1.=మిత్త. హితుఁడు : చూ, స్నేహితుఁడు; న. 2. దండెత్తిపోవువాని శత్రుదేశమునకావలి దేశపు రాజు:చూ, రాజు. 1; 3:చూ, సూర్యుఁడు; అం. 4: చూ, ఆదిత్యులు; 5. (అరిమిత్రుఁడని కొందఱు): చూ, ద్వాదశ రాజమండలము; 6: చూ, తారలు.
మిత్రమిత్రుఁడు. అం: చూ, ద్వాదశరాజమండలము. [లు మిత్రములు.
మిత్రములు. పా. దంత్యతాలవ్యములైన చేజ
మిత్రలక్ష్మీప్రయోగము. అం: చూ,తంత్రములు.
మిత్రలాభము. అం: చూ, తంత్రములు:
మిత్రులునశించుట. అం: చూ, నష్టములు.
మిత్రోత్సంగము. అం: చూ, సంయుతహస్తములు.
మిథము. సం. అవ్య. ప్. 1: అన్యోన్యము, ఇతరేతరము,పరస్పరము.(తె).-(సర్వ).—ఒండొకటి. (ద్ర).— ఒండొరు-ఒండొరుల. (అవ్య.).— చెరి-చెతి; 2. ఏకాంతము: చూ, రహస్యము. 1.
మిథిలము. అం.=మిదిల: చూ, దేశములు.
మిథునము. సం. వి. అ. న. 1. ఆలుమగలజేత, ద్వంద్వము, దొందము: చూ, సంగడి. 5; 2.ద్వయము:చూ, రెండు. 2; అం. 3. మిథునరాశి: చూ, రాసులు.
మిథ్య. సం. అవ్య. అ, మృష, అసత్యము (మిథ్యాదృష్టి = నాస్తికత్వము. మిథ్యామతి= భ్రాంతి): చూ, వితథము.
మిథ్యాదృష్టి. సం. వి. ఇ. స్త్రీ. ఇహలోకమేకాని పరలోకము లేదనెడిబుద్ధి: నాస్తికత.
మిథ్యామతి. సం. వి. ఇ. స్త్రీ. ఒకదానింజూచి మఱొకటియని తలంచుట: చూ, భ్రాంతి.1.
మిదిల. వై. వి.=మిథిలా. జనకరాజుపట్టణము: చూ, దేశములు.
మిద్దియ. దే. వి. రూ-మిద్దె. 1. మాడువుమీఁద చేదునుగా పలకలుకప్పి గచ్చుపూసినకప్పు- (రాయలసీమలో దద్దళములందురు) అచ్చ-

యు, కాం. 280: చూ, సవనము. 1; 2. తామరపూవు లోనగువానిలోపలిదిమ్మె. శాకాం. 2, ఆ. 7: చూ, సహస్రపత్రము; 3. ఉంగరముమీఁద దిమ్మెవలె నేర్పఱచెడి తడవయవవిశేషము. [శాకాం, 2, ఆ. 7.

మిద్దె. దే. వి.—పై.—(2 వ యర్థమునకు.—

మిథస్సంభాషణము. పా. రహస్యసంభాషణము, అన్యోన్యసంభాషణము.

మిథ్యాధ్యవసితి. అం: చూ, అలంకారము. 3. (ఒకబద్ధమును స్థిరపఱచుట కింకొకబద్ధముఁ గల్పించుట. "గగనకుసుమముదాల్చినవాఁడు సుమీ వేశ్యనువశపఱచుకొనును.")

మిథ్యాభియోగము. సం. వి. అ. న. కల్లజేగడము: చూ, యుద్ధము.

మిథ్యాభిశంసనము. సం. వి. అ. పుం. అపదూఱు: చూ, నింద. 1—2.

మిన. దే. వి. కాంతి: చూ, వెలుతురు. 1.

మినమిన. దే. వి. అధికప్రభ: చూ, వెలుతురు. 1.

మినమిననివాఁడు. దే. వి: గరగరనివాఁడు. (సం).—మేదురుఁడు.

మినమినలాడు. దే. అ. క్రి. మినమినయని మెఱయు: మినుకు-మినుకుమినుకు మనుమినుకు మినుక్కుమను-మినుక్కురను-మినుమినుకను, మిలమిలలాడు.

మినహాయింపు. వా. వి. తగ్గింపు, తీసివేత, వ్యవకలనము. (మైనస్.—)

మిను. దే. వి. (రూ-మిన్ను, విను-విన్ను) ఆకాశము: చూ, సురవర్త్మము.

మినుకు. దే. వి. రూ-మినుక్కు. 1. కిరణము. రామా. 6, ఆ. 42: చూ, హాయనము. 2; 2. తాళిబొట్టు: చూ, భూషణము. 2; 3. చిన్న బంగారునాణెము. పాండు. 4, ఆ. 165: చూ, లోహము. 1; 4. మినుకు మినుక్కుమనుకాంతి: చూ, మినుకు. 1. (ఆమ్రేడితమందు మినుమినుకు.); అ. క్రి 5: చూ, మినమినలాడు.

మినుకుఁజేడియ. ద్వి. వి: చూ, సరస్వతి. పాండు. 5, ఆ. 171. [(వేం, ఆం. 20).

మినుకుతెరువరులు. దే. వి. బ: చూ, వేలుపు.

మినుకుమినుకుమను. దే. అ. క్రి: చూ, రూ-మినుకు. 5.

మినుకుమినుక్కుమను. దే. అ. క్రి.—పై.—

మినుకులదండి. ద్వి. వి: చూ, బ్రహ్మ. 1.

మినుకులబరణి. ద్వి. వి. త్రియాతనువు. పాండు. 5, ఆ. 185: చూ, సూర్యుఁడు.

మినుకులయిక్కు. దే. వి.—పై.—అచ్చ. కిష్కిం, కాం. 31.

మినుకులు. దే. వి. బ. రూ-మినుక్కులు. 1: చూ, వేదము; 2. వాక్కు: చూ, శబ్దము. 2.

మినుక్కురను. దే. అ. క్రి: చూ, మినుకు. 5. వసు. 4, ఆ. 128.

మినుఁగుఱు. దే. వి: చూ, రూ-మిడుఁగుఱు.

మినుచోలు. దే. వి. నభస్వంతుఁడు: చూ, వాయువు. [చూ, భక్ష్యము.

మినుపపోఁక. ద్వి. వి. (మినుము+పోఁక):

మినుమినుకను. దే. అ. క్రి: చూ, మినుకు. 5. ఉ, హరి. 5, ఆ. 166.

మినుము. దే. వి. 1. (సం).—కాకాండోలము, కురువిందము, ఘున, మాషము. తద్వి.—కారుమినుము-కాఱుమినుము. (సం).-కల్యాణి, కాంభోజి, కుల్మాషము-కుల్మాసము, కృష్ణవృంత, మహాసహా, మాషపర్ణి, యవకము_యావకము, హయపుచ్ఛి. ("చూ, హయపుచ్ఛి"); అం. 2: చూ, ధాన్యము.

మినువాఁకతోఁబుట్టువు. ద్వి. వి: చూ, శూద్రుఁడు. సాంబ. మా. 3.

మినుసికగలాఁడు. ద్వి. వి. వ్యోమకేశుఁడు. ఆం. భా. పరి. 37: చూ, శివుఁడు.

మినుసిగవేల్పు. ద్వ. వి: చూ, మినుసికగలాఁడు.

మిన్కులచేదుపరి. దే. వి: చూ, బ్రాహ్మణుఁడు.

మిన్ను. వై. వి. 1. ఒకానొకనగ: చూ, భూషణము. 2; 2.=మణి: చూ, రత్నము. 1; 3. పదోత్తరఘటిత శ్రేష్ఠవాచకము; విణ. 4: చూ, శ్రైష్ఠ్యము.

మిన్నందుట. జా. ఉప్పొంగుట. "మిన్నందివేఁగఁగైకొని." పారి. 1, ఆ. 77. [ఊరక

మిన్నక. దే. అవ్య. తూష్ణీమర్థకము: ఉరక-

మిన్ను. దే. వి: చూ, రూ-మిను.

మిన్నుకొలఁకు. ద్వ. వి. ఆకాశగంగ. రామా. 5, ఆ. 19: చూ, నది.

మిన్నుమన్ను. ద్వ. వి: చూ, ద్యావాపృథువులు.

మిన్నువాఁక. ద్వ. వి. రూ-మిన్వాఁక: చూ, మిన్నుకొలఁకు. [చూ, శివుఁడు.

మిన్నువాఁకతాలుపు. ద్వ. వి. గంగాధరుఁడు:

మిన్నువిరిఁగిమీఁదఁబడుట. జా. ఆపత్తు తటస్థించుట. "ఇప్పుడేమి మిన్నువిఱిగి మీఁదఁబడునని యెన్నుకొనుచే." (ధర్మజ రాజసూయము.) [తాలుపు.

మిన్నేటితాలుపు. దే. వి: చూ, మిన్నువాఁక

మిన్నేఱు. దే. వి: చూ, మిన్నుకొలఁకు. పాండు. 1, ఆ. 148.

మిన్వాఁక. దే. వి.—పై.—నీలా. 2, ఆ. 76.

మిమ్మటము. దే. విణ: చూ, మిక్కుటము. పాండు. 5, ఆ. 275.

మిర. సం. వి. ఆ. (స్త్రీ)=మేర. మర్యాద, హద్దు: చూ, సీమ. 1.

మిరాశీ. వా. వి. రూ-మిరాసీ. 1. స్వల్పతీరువగలభూమి. "మిరాశీయీనాములు"; 2. పారంపర్యముగ వచ్చినసొత్తు.

మిరాసీ. వా. వి.—పై.—

మిరిమిడి. దే. వి: చూ, తళతళ. 1.

మిరియము. వై. వి.=మరీచమ్. రూ-మిరెము-మిర్యము: చూ, శ్యామము. 2. తద్వి.—చేలువమిరియము, తోఁకమిరియము.

మిరియాలు. అం: చూ, కటుకములు.

మిరెప. వై. వి. మిరెపచెట్టు; మిర్చి, [ఇదిద్వివిధము.—పొట్టిమిరెప, పొడుగుమిరెప (ఎఱ్ఱమిరెప.) [వృక్షము.

మిరెపకాండ్రి. ద్వ. వి. ఒకముండ్లచెట్టు: చూ,

మిరెపకాయ. ద్వ. వి. బృహన్మరీచము.

మిరెము. వై. వి.=: చూ, రూ-మిరియము.

మిర్చి. వై. వి: చూ, మిరెప.

మిర్మిట్లు. దే. వి. బ: చూ, రూ-మిఱుమిట్లు. అచ్చ. యు, కాం. 183.

మిర్యము. వై. వి.=: చూ, రూ-మిరియము.

మిఱిమిఱి. దే. వి. 1: చూ, మించే. 1: ఆం. పద. సుర. 45; 2: చూ, తళతళ. 1. ఆం, పద. సుర. 22.

మిఱు. దే. విణ. మిఱుమిట్లుగలది. భాగ. 8, స్కం. 722. (ఆమ్రేడితమందు మిఱుమిఱు.)

మిఱుమిట్టులు. దే. వి. బ. (మిట్లు + మిట్లు.) (కన్నులు) మిక్కిలి మిట్టుటలు: రూ-మిర్మిట్లు-మిఱుమిట్లు.

మిఱుమిట్లు. దే. వి. బ.—పై.—

మిఱుమిట్లుగొను. దే. అ. క్రి. కన్నులు మిక్కిలిచెదరు. పు. 1, ఆ. 99: చిరుతలుకవియు, చిరుతలుక్రమ్ము, చిరుతలుపాఱు.

మిఱ్ఱు. దే. వి. 1. ఉన్నతభూమి: చూ, భూమి. 1; విణ. 2. ఉన్నతము: చూ, సోఁగ.

మిఱ్ఱుచూపు. దే. వి. ఊర్ధ్వదృష్టి.

మిఱ్ఱెడు. దే. వి: చూ, శిఖరము.

మిలమిల. దే. వి. 1. అధికకాంతి. వసు. 4, ఆ. 23: చూ, వెలుతురు. 1; 2. మెదలుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 3. మెలఁగుటయందగు ధ్వన్యనుకరణము. ఉ. హరి. 3, ఆ. 27: చూ, హూహూ.

మిలమిలన. దే. వి. మినమినలాడుట. (విణ. మిలమిలని.)

మిలమిలలాడు. దే.అ.క్రి (మిలమిలలు + ఆడు): చూ, మినమినలాడు. అచ్చ.సుం, కాం.22.

మిలాయించే. వా. స. క్రి. కలుపు.

మిలు. వై. వి. బ.=మీన.రూ-మీలు. చేఁపలు. సాం. స్థా. 12: చూ, మత్స్యము. 1.

మిల్లి. దే. వి. రూ-మిళ్ళి. మిక్కిలి చిన్నగదఁ బె: చూ, పాత్రము. 6-౧౦.

మిల్లు. వా. వి. మర, యంత్రము, మిషను.

మివులు. దే. అ. క్రి: చూ, రూ-మిగులు. (మట్టుమీఱుటకు.—కళా. 7, ఆ. 80.)

మిశ్రకావ్యము. అం: చూ, కావ్యములు.

మిశ్రణము. సం. వి. అ. న. కలుపుట.

మిశ్రదధి. సం. వి. ఇ.న.కలపు: చూ, స్తన్యము.

మిశ్రద్విగువు. అం. మిశ్రద్విగువునవిశేషణం బేకాంతంబై విశేష్యం బమహద్వాచకం బైనచో నేకవచనమేయగు. [గించే. 1.

మిశ్రమగు. మి. అ. క్రి. కలయు: చూ, మేళ

మిశ్రమము. అం. పరిసిద్ధకథకుఁగొంత కల్పితము చేర్చుట: చూ, వస్తువు. 2.

మిశ్రము. సం. విణ. 1. కలిసినది: చూ, సంస్పృష్టము 1; అం. 2: చూ, తాళజాతులు (తాళము); 3: చూ, గమకములు; 4: చూ, కవిజభావములు; 5: చూ, జాతిక్రియలు; 6: చూ, సమాసములు (సాంస్కృతికము, ఆచ్ఛికము, మిశ్రము అని సమాసములు త్రివిధము).

మిశ్రలక్ష్మీపరియోగము. అం: చూ,తంత్రములు.

మిశ్రసంధి. అం. అచ్చేనకుహల్లుగాని,హల్లునకు అచ్చేగాని పరమగునపుడు వచ్చేసంధి.

మిశ్రసమాసము. అం. తత్సమాంధ్రంబులు కలసినది. "ముక్కంటిబలము.": చూ, సమాసములు.

మిశ్రితము. సం. విణ. 1: చూ, మిశ్రము. 1; అం. 2: చూ, పరిచారములు. [ధించే. 3.

మిశ్రీకరించే. సం. స. క్రి. కలుపు: చూ, సం

మిశ్రీబ్రాహ్మణులు. అం. 1: చూ, కన్వశుజులు (శుక్లయజుస్సు కాణ్వశాఖా ఋగ్వేదులు ఆశ్వలాయనులొక కొందఱు కలరు.); 2: చూ, ఉత్కళులు. (శుక్లయజుర్వేదులు. మాధ్యందినశాఖవారు.) [చూ, సదాప.

మిశ్రేయ. సం. వి. అ. స్త్రీ. అడవిసదాప*:

మిశ్రేయము. సం. వి. అ. పుం.—పై.—

మిష. సం. వి. అ. న. కపటము: చూ, సూక్ష్మము. 2.

మిషను. వా. వి. మర, యంత్రము, మిల్లు.

మిషి. సం. వి. ఈ. స్త్రీ. జటామాంసి*: చూ, మాంసి. 1.

మిస. దే. వి. కాంతి: చూ, వెలుతురు. 1 (ఆమ్రేడితమందు మిసమిస.-శశాం.2, ఆ.61.)

మిసమిస. దే. వి. మెఱుచుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

మిసమిసను. దే. అ. క్రి. కాంతిగలదియగు: రూ-మిసమిసమను.

మిసమిసమను. దే. అ. క్రి.—పై.—

మిసి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1: చూ, మిషి.*; 2. ఓమము: చూ, యవాని. 1; 3. మధుర: చూ, సదాప*; ఇ, ఈ. స్త్రీ. ఇ, పుం. 4. అడవిసదాప*: చూ, సదాప; దే. వి. (1) మిసికల్లు అను చేఁప. హంస. 4, ఆ. 187: చూ, మత్స్యము. 1.

మిసికల్లు. దే. వి: చూ, మిసి. (1)

మిసిమి. దే. వి. 1. నూతనకాంతి: చూ, వెలుతురు. 1; 2: చూ, నవనీతము. పాండు. 1, ఆ. 213; 3. మృదుత్వము:చూ,సుకుమారము.

మిసిమింతుఁడు. దే. విణ. అలసినవాఁడు. హరి. ఉ. 7, ఆ. 225: చూ, శ్రాంతుఁడు. 3.

మిసిమింతురాలు. దే. విణ. అలసినది, శ్రాంతురాలు. హరిశ్చ. 3, ఆ. 140: చూ, స్త్రీ.

మిసుకు. దే. అ. క్రి: చూ, సలించు.

మిహి. దే. విణ. 1: చూ, శైత్యము. స్వా. 4, ఆ. 28; 2: చూ, మిసిమి 3; 3. నవము. ఆం, భా. త్ర. 23: చూ, హొస; 4. నటన, పచరణ: చూ, వర్తనము. 1

మిహిక. సం. వి. ఆ. స్త్రీ. మంచు: చూ, హిమము.

మిహిరాణుఁడు. సం. వి.అ.పుం: చూ, శివుఁడు.

మిహిరుఁడు. సం. వి. అ.పుం: చూ, సూర్యుఁడు.

మిళిందము. సం. వి. అ. పుం. తుమ్మెద: చూ, షట్పదము.

మిళితము. సం. విణ.=మెలిక. 1. పేనఁబడినది; 2. కలిసినది: చూ, మిశ్రము. 1.

మిళ్ళి. దే. వి. 1: చూ, రూ—మిల్లి; వా. 2. మోసము: చూ, మిల్లింతలు.

మిళ్ళింతలు. వా. వి. బ. దగా, మోసము. "మిల్లింతలు చేయుచున్నాఁడు": చూ, వంచన.

## మీ

మీ. దే. విణ. వృత్తియందు మీఁదుశబ్దమునకు మీఁదివర్ణములోపించఁగా మిగిలినరూపము. (దీనికిపరుపములు పరములగునపుడు నుగాగమంబగు. "ఉ. మీఁగడ, మీఁజెయి మొ.)

మీఁగండ్లమెకము. ద్వ. వి. (మీఁదు+కన్నులు+మెకము) ఊర్ధ్వలోచనము: చూ, శరభము. [మింగడ:

మీఁగడ. ద్వ. వి. (మీఁదు + కడ) చూ, రూ-

మీఁగడపెరుఁగు. ద్వ. వి. మంగళ్యము, శ్రీఘనము; చూ, స్తన్యము.

మీఁగాలు. దే. వి. (మీఁదు+కాలు)1. పాదోపరిభాగము: చూ, పాజ్జె; పా. 2. దీనికి ఉపమానములు:—తాఁబేలు.

మీఁజెయి. ద్వ. వి. (మీఁదు+చెయి) కరోపరిభాగము, పెడచేయి: చూ, హస్తము.

మీఁదికెదువ్వు. దే. స. క్రి: ఎగదువ్వు, పైకెదువ్వు.

మీఁదికిఁబ్రాఁకు. దే. అ. క్రి: ఎగఁబ్రాఁకు.

మీఁదికెత్తు. వా. స. క్రి: ఎగవెత్తు, ఎత్తికొను, ఎత్తు, పైకెత్తు. (సం).— అభ్యుద్ధరించు, ఉత్పాదించు, ఉద్ధరించు.

మీఁదిగాలి. దే. వి. కించులికము-కించులుకము: చూ, వాయువు. [రసాక్షి: చూ, సాక్షి.

మీఁదిసాకిరి. ద్వ. వి. (మీఁదు+సాకిరి) ఉత్త

మీఁదు. దే. వి. 1. పరము: చూ, మోక్షము. 1; 2 ఉపరిభాగము: అపరము ఉత్తరము. ఊర్ధ్వము. (అవ్య).—ఉపరి, ఉపరిష్టాత్తు. (తె).—ఉప్పరము, ఎగుదల, ఎగువ,పయి-పై; 3. భవిష్యత్కాలము. స్వా. 3, ఆ. 134: చూ, సాంపరాయము. 3; 4: చూ, ముదుపు. 3; 5: చూ, ముదుపు. 1.

మీఁదుచూచువాఁడు. దే. విణ: (సం).— ఉత్ప్రేక్ష్యుఁడు. [3, ఆ. 158.

మీఁదుమిక్కిలి. దే. విణ. కడుమిక్కిలి. విజ.

మీట. దే. వి. వీతవుమానిక్రిందియరభాగము. (వీతవుమానిమీఁది యరభాగము మునస.)

మీటింగు. వా. వి. కూటమి, సమావేశము, సభ.

మీటు. దే. వి. 1. ఉద్రేకము: చూ, విజృంభణము; 2. పెంపు. య. 2, ఆ. 120: చూ, హెచ్చు. 2; విణ. 3. అధికము: చూ, హేరాళము; స. క్రి.4. ఎగఁజిమ్ము, ఉత్క్షేపించు; వా. 5: చూ, పొడుచు 2; 6: చూ, పొడుచు. 6; 7. (వీణె పిడేలు లోనగువాని తంతులుగోరుతో) మీటించు; 8. (రూపాయలు లోనగునాణ్యములను గోరుతో) మీటించు.

మీఢము. సం. విణ. విడువబడిన మూత్రము: మూత్రితము: (చూ, మూత్రము. 1.)

మీఁద్ద. దే. వి. నలికండ్లపాము: చూ, సర్పము.

మీనకేతనుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు. [చూ, మత్స్యము. 1.

మీనడింభము. సం. వి. అ. పుం. ఒకచేఁప:

మీనము. సం. వి. అ. పుం.=మీలు. 1. చేఁప: చూ, మత్స్యము. 1; అం. 2: చూ, రాసులు.

మీనరము. సం. వి. అ. న: చూ, మొసలి.

మీనరూపర్క్ష. సం. వి. ఆ. స్త్రీ.=మీనురూపురిక్క, రేవతి: చూ, రిక్క.

మీనవల్లంకి. వై. వి.=మీనవల్లికా. నీటిపక్షికి మత్స్యములను బట్టెడు ఒకానొక పక్షి. (రూ-మీనుల్లంకి-మీనువల్లంకి): చూ, వర్తిక.

మీనవల్లిక. సం. వి. ఆ. స్త్రీ.=మీనవల్లంకి — పై.—

మీను. వై. వి.=మీన-చేఁప: చూ, మత్స్యము. 1. (హల్లు పరమగుచో ఇందలి యుత్వము నకు వికల్పంబుగ లోపంబగు. "తనువు మీనొల్పలవల్చు." భార. ఆది. 3, ఆ. 39.)

మీనురూపురిక్క. వై. వి.=మీనరూపర్క్ష. రేవతీనక్షత్రము: చూ, రిక్క.

మీనుమొసలిసిడెంబులమేటి. ద్వ. వి: చూ, మన్మథుఁడు. సాంబ. దేవ. 8.

మీనుల్లంకి. వై. వి.=మీనవల్లికా: చూ, వర్తిక. (పురుషోత్తమ కవీయము)

మీమాంస. సం. వి. ఆ. స్త్రీ. 1. (విచారణ) కర్మప్రతిపాదక శాస్త్రము: చూ, ఉపవిద్యలు; అం. 2; చూ, విద్యలు; 3: చూ, కళలు; 4: చూ, వేదోపాంగములు.

మీమాంసకుఁడు. సం. వి. అ. పుం: చూ, అపూర్వవాది. [మీమాంస. (2)

మీమాంసలు. అం: ఉత్తరమీమాంస, పూర్వ

మీఱు. దే. అ. క్రి. 1: చూ, వర్ధిల్లు. అం, భా. తృ. 99; 2: చూ, సందడించు; 3. కడచు: చూ, సను. 3; స. క్రి. 4. అతిక్రమించు: చూ, దాఁటు. 9.

మీఱుట. దే. వి: చూ, పర్యాయము.

మీలకొంగ. ద్వ. వి: చూ, మీనవల్లంకి.

మీలనము. సం. వి. అ. న. 1. కనుమూయుట; అం. 2. ఒక యర్థాలంకారము: చూ, అలంకారము. 3. (చూ, మీలితము.)

మీలముచ్చు. ద్వ. వి: చూ, మీనవల్లంకి.

మీలవల్లంకి. ద్వ. వి.=మీనవల్లికా — పై.—

మీలితము. సం. విశే. 1. మూయఁబడినది: చూ, స్థగితము; అం. 2: చూ, అలంకారము. 3. (సామ్యమువలననైన భేదము దెలియకుంట. "ఉ. సహజశోణములైన నీచరణముల లాక్ష గానఁబడదు:")

మీలినేశము. అం: చూ, తంత్రములు.

మీలు. వై. వి. బ: చూ, రూ-మీలు.

మీవడ. ద్వ. వి: చూ, రూ-మీగఁడ. పంచ. వేం. 1, ఆ. 590.

మీస. దే. వి.=శ్మశ్రు. రూ-మీసము: చూ, శ్మశ్రువు. [యొక్క యేర్పాటు.

మీసకట్టు. దే. వి (మీసము + కట్టు) మీసము

మీసము. దే. వి.=శ్మశ్రు: చూ, రూ-మీస. అని. 3, ఆ. 44. (తద్వి.—అరపమీసము.)

మీసర. వై. వి.=మృగశీర్ష. జోబిలిరిక్క: చూ, రిక్క. (4, ఆ. 119.

మీసరము. దే. విశే: చూ, శ్రైష్ఠ్యము. శశాం.

మీసాలపైఁదేనియల్. జా. అల్పసుఖము. "మీసాలపైఁదేనియల్." స్వా. 2, ఆ. 65. "మీసాలపైఁదేనియ, లాసలపుంజంబులిట్టి యైశ్వర్యంబుల్." (కుచేలోపాఖ్యానము.)

మీసాలబువ్వ. జా. పైకిపటారము. లోపల లొటారము. (మీసాలకు పెరుగుతోఁగూడిన బువ్వపట్టించుకొని బయటకువచ్చి మీసములు దువ్వుకొనుచు పెరుగుజిడ్డును వర్ణించుట)

# ము

ము. దే. అప. 1. అమహత్తులకును, మహన్న పుంసకములకును ప్రథమైక వచనమునందు వచ్చెడు ప్రత్యయము. "డుమువులు" ప్రథమా విభక్తి. "వనము,అపత్యము,కళత్రము" మొ; విశ. 2. వృత్తియందు మూఁడుశబ్దమునకు ఆదేశముగావచ్చెడి రూపము. "ముక్కాక, ముజ్జగము." మొ; 3. ముందుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. "ముంగడ, ముంజెయి."; 4. నెట్టవాదులు స్త్రీక్లీబసమంబులు. "ఉదా.— నెట్టన-నెట్టనము, అక్కటిక, అగ్గలిక, ఈరస, అచ్చిక, అటమట, అరమర" మొ. నెట్టనాదులు వీనికి మువర్ణముతోడ నొక రూపము; మువర్ణకము లేక యొకరూపము; 5. కుశాదులకు (ము) లోపంబు, "కుశ, దర్భ, కుండ, పనస" మొ.

ముంగ. వై. విశ. 1.=మూక. (రూ-మూఁగ-మూవ-మూఁక- మూకు- మూగి.): చూ, మూఁగవాఁడు. 1; దే. వి.2. ఎన్నులసోపు.

ముంగడ. ద్వ. వి. (ముందు + కడ) 1. ముందు చోటు, ఎదురు. పంచ. వేం. 1, ఆ. 765: చూ, ముందర. 1; 2. పూర్వకాలము, ముందు, తొలి: చూ, మొదలు. 4.

ముంగతనము. వా. వి: చూ, మౌర్ఖ్యము.

ముంగమురము. దే. వి. (ముందు + కయి + మురము.) ముంజేత ధరించెడు కటక విశేషము. (రూ-ముంగమురాము-ముంగమురారి-ముంగయిమురారి- ముంగామురము- ముంగాము రారి-ముంగామురుగు-ముంగామురువు-ముంగైమురారి) చేతినగ: చూ, భూషణము. 2-౧౨-(౨3).

ముంగమురాము. దే. వి.—పై.—

ముంగమురారి. దే. వి: చూ, ముంగముగము.

ముంగయిమురారి. దే. వి.—పై.—

ముంగర. దే. వి. రూ-ముక్కర. అడ్డబాస. వసు. 5, ఆ. 122: చూ, భూషణము. 2. ౯-(౫)(ముంగెర-ముక్కెరఅని కొందఱు).

ముంగల. ద్వ. వి. (ముందు + కలను) 1: చూ, రూ-ముంగడ. 1—2; దే. ద్రి. 3. పురార్థ పురోర్థము: చూ, మొగి. 4.

ముంగలి. దే. విశ. 1.ముందునడచునది;2: చూ, ముందునడచువాఁడు. నిర్వ. 6, ఆ. 146; 3. మీఁదటి. కాశీ. 5, ఆ. 161.

ముంగలు. దే. అ. క్రి. ముందునడచు.

ముంగాము. దే. వి. 1. పొట్లముగా మడచిన తొటాకుమట్ట;(మంగముఅనివాడుక ) 2. బెల్లము మొదలగువాని నించిన బరువులో సగము.

ముంగాముచీర. ద్వ. వి. ఆఁడువారు కట్టుకొనెడు ఒకరకము నారచీర: చూ, వస్త్రము.

ముంగామురము. దే. వి: చూ, రూ-ముంగమురము.

ముంగామురారి. దే. వి.—పై.—

ముంగామురుగు. దే. వి. (ముందు + కయి + మురుగు)—పై.— (చూ, భూషణము. 2-౧౨-(౨3).

ముంగామురువు. దే. వి.—పై.—

ముంగాలు. దే. వి. (ముందు + కాలు) ప్రపదము: చూ, హజ్జె.

ముంగి. దే. వి: చూ, రూ-ముంగిస.

ముంగిమూసానమ్మ. వా. విశ. మాటలాడనిది: మూఁగిమూసానమ్మ.

ముంగిలి. దే. వి. (ముందల + ఇల్లు) 1. నలుచేదరమునకు నడిమిచోటు. అని. 1, ఆ.42; 2. నలుచేదరపుచోటు: అంకణము, అంగళ, అంతస్తు, కట్టు, తొట్టికట్టు, లంక, లోవరి. (సం).—(అవ్య).– అ; (వి).అ, అమ్, అంగ

ణము—అంగనము, అజిరము, ఇయాంసము, ఉత్థానము, ఊః, కక్ష్య, కలంబిక, కలాచిక, చత్వరము, జలగుల్మము, జాము, ప్రకోష్ఠము, ప్రాంగణము. ("చూ, సదనము. 1."); 3. నడిమిచోటు: చూ, స్థానము. 1.

ముంగిస. దే. వి. రూ—ముంగి. (సం).—కోటీరము, కౌశికము, నకులము, పింగళము. తద్వి.—ఊరముంగిసకు.— (సం).—వంచకము ("చూ, పంచకము. 2.")

ముంగిసమ్రాను. దే. వి. ముంగిసరూపుగల మునసచివర: చూ, మునస.

ముంగురులు. ద్వ. వి. (ముందు + కురులు) 1. నొసటిపై గునిసియాడెడు ఉంగరపు వెండ్రుకలు, భ్రమరకము. విజ. 1, ఆ. 106: చూ, వెండ్రుక. 1; పా. 2. వీనికి ఉపమానములు.—ఇంద్రనీలములు, తుమ్మెదలు, చీఁకటి, నాచు, నీలమేఘము.

ముంగేలు. దే. వి. (ముందు + కేలు): చూ, ముంజెయి. [ము. స్వా. 6, ఆ. 114.

ముంగైమురారి. దే. వి: చూ, రూ—ముంగమురర

ముంగొంగు. దే. వి. (ముందు + కొంగు) చెఱఁగుకొన. అని. 1, ఆ. 42: చూ, రూ—మునిగొంగు.

ముంగొంగుపసిఁడి. జా. (ముంగొంగు బంగారము, కొంగుపసిఁడి.) ముంగొంగున నున్న బంగారమువలె సులభముగా నభీష్టమును తీర్చునది. "ముంగొంగుపసిఁడి శ్రీగంగశాయి." (కవికర్ణరసాయనము); "ముంగొంగు బంగారంబవై" (ధర్మజరాజసూయము); "బుధకోటికిఁగొంగుపసిండి." (విజయవిలాసము); "ముంగొంగుపసిండిగాదె." (సారంగధరచరిత్ర.); "మాటముంగొంగు బంగారు మూటమాకు." (రసికజనమనోరంజనము.)

ముంగొన. ద్వ. వి. (ముంపు + కొన) ముందటికొన. రామా. 2, ఆ. 80.

ముంగోపము. మి. వి. (ముందు + కోపము) రూ—ముక్కోపము, ఓర్పులేక తటాలునవచ్చు కోపము. ఉ, రా. 3, ఆ. 7: చూ, రోషము. [మువాఁడు: ముక్కోపి.

ముంగోపి. మి. వి. ఓర్పులేక తటాలున కోపిం

ముంగోలు. దే. విశే. (ముందు + కోలు) మొదటిది, ప్రాథమికము.

ముంచు. దే. ప్రే. 1. మునుఁగఁజేయు: రూ—మునుచు; స. క్రి. 2: అద్దించు, అద్దు.

ముంచుకొను. దే. స. క్రి. ఆక్రమించుకొను: చూ, మొగరించు.

ముంజకేశుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

ముంజము. సం. వి. అ. పుం. 1. ముంజెగడ్డి. బానిక: చూ, తృణము. 1; అం. 2: చూ, దర్భలు.

ముంజి. వై. వి. 1.=మౌంజి. బ్రహ్మచారికట్టుకొనెడు ముంజదర్భమొలత్రాడు, గడ్డిమొలత్రాడు: చూ, సూత్రము. 1; 2: చూ, ముంజె.

ముంజికాఁడు. ద్వ. వి: చూ, బ్రహ్మచారి.

ముంజియ. దే. వి. లేఁతతాటికాయలోని గిజురు. రూ—ముంజె: చూ, రుంజె. 2.

ముంజె. దే. వి.—పై.—

ముంజెమొలనూలు. ద్వ. వి: (సం) అష్ఠీలము, ఆదర్శము.

ముంజెయి. ద్వ. వి. (ముందు + చెయి) (రూ—ముంజెయ్యి—ముంజే—ముంజేయి) ముంగేలు, ప్రకోష్ఠము: చూ, హస్తము.

ముంజెయ్యి. ద్వ. వి.—పై.—

ముంజెరమ. ద్వ. వి. (ముందు + చెరమ): చూ, రూ—ముంజెఱమ.

ముంజే. ద్వ. వి: చూ, రూ—ముంజెయి.

ముంజేయి. ద్వ. వి.—పై.—

ముంజేయి యాడిన మోచేయి యాడును. లో. "ముంజేయియునునాడె నేని మోచేయాడున్." (కుచేలోపాఖ్యానము.)

ముంజోరు. దే. వి. (ముందు+చోరు) చోరు ముందటిభాగము. కొణిగ: చూ, వాచోరు.

ముంటజేల్చు. వా. స. క్రి: పొంజో-పోఁజో-పోఱ్రఁజో.

ముండ. సం. వి. ఆ. స్త్రీ. 1. బోడతరము*: చూ, హాపుష; దే. వి. (1): చూ, ముండమోపి; వా. (2): చూ, అంకులాఁడి. "అంకుముండ.": చూ, స్వైరిణి; (3). తలవెండ్రుకలు తీయించుకొన్న ఆఁడుది; (4). మగఁడుచేనిపోయిన ఆఁడుది; 5: చూ, వేశ్య.

ముండకము. అం: చూ, ఉపపత్తులు.

ముండనము. సం. వి. అ. న. 1: చూ, వపనము. 1; 2: చూ, సంరక్షణము.

ముండము. సం. వి. అ. పుం. 1. తల: చూ, శిరము. 1; 2.=మొండెము: చూ, మొండెము.

ముండమోపి. దే. వి. (వైధవ్యము నొందినది ముండ): చూ, విధవ.

ముండమోయు. దే. అ. క్రి. 1. వైధవ్యము నొందు; 2: చూ, వ్యర్థమగు.

ముండరి. సే. విశ. (ముండలు+అరి) వేశ్యాసంగమశీలుఁడు: చూ, వైశికుఁడు. 1.

ముండరిక. సం. వి. ఆ. స్త్రీ: కదంబపుష్పం, ముండలిక*.

ముండలిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

ముండలు. దే. వి. బ. వేశ్యలు: చూ, వేశ్య.

ముండి. సం. వి. న్. పుం. 1: చూ, మంగలి. 1; 2: చూ, బోడతరము.*.

ముండితము. సం. విశ. పరివాపితము, బోడి: చూ, వాపితము. 1.

ముండితుఁడు. సం. విశ. (రూ—ముండుఁడు) 1. తల బోడియైనవాఁడు; 2. తలగొఱుఁగఁబడినవాఁడు.

ముండిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, ముండి. 2.

ముండుఁడు. సం. వి. అ. పుం. 1: రాహుగ్రహము: చూ, రాహువు. 1; 2. ఒకరక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1; విశ. 3: చూ, బోడ. 1; 4. తెగినకాళ్ళు చేతులు లోనగునవి కలవాఁడు.

ముండెము. దే. వి: చూ, మొండెము.

ముండ్లకంచె. దే. వి. అలవ: చూ, వెలుగు.

ముండ్లగుంపు. దే. వి. 1. ముండ్లపొద: చూ, సితాగ్రము; 2. లంజెలసమూహము: చూ, వేశ్య.

ముండ్లడొంక. వా. వి: చూ, ముండ్లగుంపు. 1.

ముండ్లపంది. దే.వి.రూ—ముళ్లుపంది. ఏదుపంది, శల్యము: చూ, సూకరము.

ముండ్లమండ. దే. వి: చూ, ముండ్లకంచె.

ముండ్లముస్తె. వా. వి: చూ, ముండ. 5.

ముండ్లయుచ్చుఁత. దే. వి.—పై.—

ముంత. దే. వి. 1. జోడ్డవెలపంటి మానిపాత్రము, నండ: చూ, పాత్రము. 6; 2. మానిక: చూ, సేరు. 1.

ముంతపాగ. దే. వి. మూతికికట్టుటకు కాల్చి ముంతలోవేసిన మిరెపకాయలపొగ.

ముంతమామిడి. దే. వి. అగ్రబీజము*: చూ, మామిడి.

ముందర. దే. వి. రూ—ముందఱ. 1. పురోభాగము: ఎదురు, తల, తిరుగుమొగము, తోడరు, బరివాఁగె, ముంగడ—ముంగల, ముందు, మునుము—మున్ను, మొకము—మొగము—మోము, మొగదల, మ్రోల. (సం).—అగ్రము, అభితము, అభిముఖము, ఇ, పురోభాగము. (అవ్య).—అగ్రత, అభి, అ, అజ్; 2. పూర్వకాలము: చూ, మొదలు. 4; 3. ఆరంభము: చూ, మొదలు. 1.

ముందరడుగువెనుకపెట్టు. దే. అ. క్రి: చూ, వెనుదీయు. ఆం, భా. త్వ. 105.

ముందఱ. దే. వి: చూ, రూ-ముందర. 1-2-3 (ఎదురునకు.—కళా. 3, ఆ. 119.)

ముందఱికాళ్లకు బంధములువేయుట. జా. రాఁబోవుదానికి అడ్డుచెప్పుట. "ముందఱికాళ్లకు బందాలువేయుట యెంచెవరినేని ముందుగా నిన్నుఁజెప్పి చెప్పవలయును." (ధర్మజరాజసూయము.)

ముందఱిమార్గము. దే. వి. అరిణనిలుపుటకై అడ్డముగా గట్టఁబడినమార్గము.

ముందల. దే. వి. (ముందు+తల.): ఆవుదల-జొదల.

ముందిడుకొను వా. స. క్రి. (సం) పురస్క-[రించే.

ముందు. దే. వి, ద్రి: చూ, ముంగడ. 1-2-3.

ముందునడచేవాఁడు. వా. వి: ముంగలి. (సం) అగ్రతస్సరుఁడు, అగ్రసరుఁడు, అగ్రిముఁడు, అగ్రేసరుఁడు, అగ్ర్యుఁడు, పురస్సరుఁడు, పురోగముఁడు, పురోగామి, పురోగుఁడు, ప్రష్ఠుఁడు, ప్రాగ్రసరుఁడు.

ముందుపడు. ద్వ. అ. క్రి. ముందగు; మునుకొను-మున్కొను, మునుచే, మునుపడు.

ముందువెనుకలు. దే. అవ్య. ఎడతెగక: చూ, సదా.

ముంపు. దే. వి. 1. ముంచేట. రామా. 6, ఆ. 86: ముణుగుడు; 2. గుంపు: చూ, సమూహము. [8, స్కం. 513.

ముంపుగొను. దే. అ. క్రి: దాఁటుకట్టు. భాగ.

ముకద్దమా. వా వి. గ్రామవ్యవహారము: రూ-మొకద్దమా. [కాబిలా.

ముకాబిలా. వా. వి. సంప్రతింపు: రూ-మొ

ముకాసా. వా. వి. పన్నులేకుండఁగ నియ్యఁబడినగ్రామము. రూ-మొఖాసా.

ముకు. వై. వి. రూ-ముక్కు. 1. నాసిక: చూ, రూ-ముక్కు. 1; 2. పక్షిముక్కు, చంచువు: చూ, రూ-ముక్కు. 2; 3. చేనుమొన: చూ, స్తనము;అ.క్రి.4. రూ-ముక్కు.శ్వాస ఓగఁబట్టు;జే. అ క్రి. 5:చూ, నశించే; వా. 6. శ్లేష్మదేర్చికమున ఊపిరాడకశ్వాసించే.

ముకుందము. సం. వి. అ. న. 1. ఎఱ్ఱదామర: చూ, సహస్రపత్రము; 2. రూ-కుందము. పాలంక్య-పాలుక్య, సుంయురుప్రః: చూ, రాజార్హము; 3: చూ, పాదరసము;4. ఒకానొకమణి: చూ, రత్నము. 1; అం. 5:చూ, నిధులు; 6: చూ, జన్యతాళములు.

ముకుందుఁడు. సం. వి. అ. పుం:చూ, విష్ణువు.1.

ముకుఁగోళ్ళు. ద్వ. వి.బ (రూ-ముక్కుఁగోళ్లు-ముక్కుఁగొర్లు-ముకుఁగొర్లు) నాసాపుటము: చూ, ముక్కుఁజెఱమ. [4, ఆ. 272.

ముకుఁగొర్లు. ద్వ. వి. బ.—వై.—కాశీ.

ముకుఁజెఱమ. ద్వ. వి.—వై.—

ముకుఁదారిడు. ద్వ. వి. (ముకు+త్రాడు) నాథము: చూ, రూ-ముక్కుఁదారిడు.

ముకుటము. సం. వి. అ. న. 1: చూ, రూ-మకుటము; దే. వి. (1). రూ-ముక్కుటము. నారమడి, నారచీర, క్షౌమము:చూ,వస్త్రము.

ముకుదూలము. వై. వి. ముక్కునడిమియెముక, రూ-ముక్కు దూలము, ముక్కుకంబము: చూ, శల్యము. 1.

ముకుబొమ్మ.ద్వ.వి.ఒకచేఁప:చూ, మత్స్యము.1.

ముకుబంతి. వై. వి. ధేనువులకు శైత్యముచే నాసారంధ్రములందుఁగలిగెడు కేశావృతపిండరూపవ్యాధి. (దీనిని సేకరించి యుంచుకొని మఱియొకదానికి ఆవ్యాధి కలుగునప్పుడు తన్నివారణార్థము దీనిఁగొని బడిసివేయుదురు.) హరి. పూ. 2, ఆ. 143.

ముకురము. సం. వి. అ. పుం. 1. రూ-మకురము, అబ్దము, ఆత్మదర్శకము, ఆత్మదర్శము, ఆదర్శనము, ఆదర్శము, కర్కరము, కర్కము, కర్ఫరము, కురువిందము. (తె).—అద్దము, గ్లాసు; 2. పొగడ, మకురము*: చూ, వకుళము; 3. మల్లెపువ్వు, మకురము: చూ,

హాసంతి. 2; 4. కుమ్మరిలాతము: చూ, ముకురము. 4.

ముకులి. అం: చూ, సుషిరవాద్యములు.

ముకుష్ఠకము. సం. వి. అ. పుం: చూ, మకుష్ఠకము.

ముకుళము. సం. వి. అ. పుం, న. 1.=మొగడ-మొగ్గ. రూ-మకుళము: చూ, మొగ్గ. 1; పుం. 2. అభినయ హస్తవిశేషము (అయిదు వేళ్లను కొనలుకూర్చి పట్టినది): చూ, వ్యంజకము. 1; అం. 3: చూ, అసంయుత హస్తములు; 4: చూ, సంచారీభావమునఁ బుట్టినదృష్టులు; 5: చూ, ఆవర్తరూపములు. (అశ్వశాస్త్రములోనివి.)

ముకళస్వస్తికము. అం: చూ, నృత్తహస్తములు.

ముకుళించు. సం. అ. క్రి.=ముడుఁగు. 1: చూ, ముడుఁచు 1; అం. ప్రే. 2. మొగుడ్చు.

ముకుళితము. సం. విశే ముకుళించినది: ముద్రితము.

ముకుళీభవించు. సం. అ. క్రి: చూ, ముకుళించు. 1.

ముకూలకము. సం. వి. అ. పుం: చూ, మకూలకము*.

ముక్క. దే. వి. తునుక: చూ, శకలము. 4.

ముక్కంటి. దే. వి. (మూఁడు+కన్ను) త్రిలోచనుఁడు: చూ, శివుఁడు.

ముక్కంటిచెలి. దే. వి. త్ర్యంబకసఖుఁడు. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

ముక్కంటిచుక్క. ద్వ. వి. ఉత్తరభద్రపదా నక్షత్రము: చూ, రిక్క.

ముక్కంటితల. దే. వి. శివునిశిరస్సు: (సం)-ఉ.

ముక్కంటితలపువ్వు. ద్వ. వి. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

ముక్కంటితొలిపట్టి. దే. వి: చూ, వినాయకుఁడు. 1.

ముక్కంటిపండు. దే. వి. కొబ్బరికాయ.

ముక్కంటి పండుల మెక్కెడు దిండీఁడు. ద్వ. వి: చూ, ముక్కంటితొలిపట్టి.

ముక్కంటిమల. ద్వ. వి. కైలాసము: చూ, పర్వతము. (వృషభము. 1.

ముక్కంటియావు. దే. వి. అచ్చుటెద్దు: చూ,

ముక్కంటియమ్మలపాది. ద్వ. వి: చూ, సముద్రము.

ముక్కంటియిల్లు. దే. వి: చూ, ముక్కంటిమల.

ముక్కంటివెలఁది. దే. వి: చూ, పార్వతి.

ముక్కంటిసొమ్ము. దే. వి: చూ, సర్పము. వేం, ఆం. 102.

ముక్కఁడి. దే. వి. (మూఁగు+కాఁడి.) 1. ఆసేకులకు ఒకపెట్టున తగిలెడివ్యాధి. సాంక్రమికామయము: ముంగడి, ముడిచె; 2. దుక్కిచేలించి ఆహారమునకు పోవునపుడు అరకలన్నిటి నొక్కచోఁప్రోగుచేసి యొక్కటిగాఁ జేర్చి నిలిపినట్టియాఅరకలకాండ్ల మొత్తము.

ముక్కద్దము. సై. వి. (ముక్కు+అద్దము): చూ, సులోచనము. (డపకన్ను.

ముక్కన్ను. దే. వి. (మూఁడు+కన్ను) మూఁ

ముక్కపురుగు. ద్వ. వి. తవుటిపురుగు: చూ, సస్యసంహారి (పురుగు).

ముక్కర. ద్వ. వి: చూ, రూ-ముక్కఱ.

ముక్కరమాను. దే. వి. పుల్లిరుసుతిరుగుచట్రము.

ముక్కరము. ద్వ. వి. (ముక్కు+కారెము): చూ, ముక్కుఁగోళ్లు.

ముక్కఱ. ద్వ. వి. (ముక్కు+ఱాయి) రూ-ముక్కర, అడ్డబాస: చూ, భూషణము. 2.

ముక్కలిపీఁట. ద్వ. వి: చూ, రూ-ముక్కాలిపీఁట. [ముక్కుస

ముక్కస. దే. వి. మూఁడుకుంచములు: రూ-

ముక్కాక. ద్వ. వి. మూఁడుకాకలసమాహారము.

ముక్కాని. ద్వ. వి. (మూఁడు+కాని) మూఁడుకానులు.

ముక్కారు. ద్వ. వి. (మూఁడు+కారు) 1. మూఁడుకారులు; 2: ముక్కారుపంట, తొలుకారు.

ముక్కారుపంట. వా. వి: చూ, ముక్కారు. 2.

ముక్కాలిపీఁట. ద్వ. వి. (మూఁడు+కాలు+పీఁట) రూ-ముక్కలిపీఁట. మూఁడుకాళ్లమర్చిన యెత్తుబల్ల: చూ, సింహాసనము.

ముక్కాలు. దే. వి. (మూఁడు+కాలు) 1. మూఁడుకాళ్లు; 2. మూఁడుపాతికెలు.

ముక్కాలుగడియ. ద్వ. వి. త్రిపాదఘటిక.

ముక్కిఁడి. ద్వ. విణ.(ముక్కు+ఇఁడి)ముక్కు పోయినవాఁడు: చూ, విగ్రిఁడు.

ముక్కిడి. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

ముక్కు. వై. వి. 1: రూ-ముకు. (సం). గంధనాళి, గంధనవా- గంధవాహా-ఘోరణ, ఘ్రాణము, ఘ్రాతి, ణ, తనుభస్త్ర, నభము, నస, నాసిక. తద్వి — ౧. ఈఁగముక్కునకు.-తొండము; ౨.ఏనుఁగుముక్కునకు.—తొండము. (సం) తుండము; 3. గుఱ్ఱపుముక్కునకు -(సం)ఘోరణ, ప్రోథము; ౪. చేఁపముక్కునకు.—త్రోటి; ౫. చేప్పటముక్కునకు.—చేప్పటముక్కు. (సం) అవటీట-అవటీటము, అవనాట, అవభ్రిట, నతనాసిక; ౬. పందిముక్కునకు.-పందిపీఁట్, పందిముక్కు, పందిమూతి, ముట్టియ-ముట్టె;౭.పక్షిముక్కునకు.—తొండము, త్రోటి. (సం) చంచువు, తుండము; ౮. బుఱ్ఱముక్కునకు.-డొఱ్ఱముక్కు, బుఱ్ఱముక్కు:("చూ,వదనము.2.")2:చూ,ముకు,2; బ 3. చేనుమొన:చూ, స్తనము;అ.క్రి.4:చూ, రూ-ముకు. 4; దే. అ. క్రి. 5: చూ, రూ-ముకు. 5; వా. 6: చూ, రూ-ముకు. 6. "శిశువు ముక్కుచీందెను."

ముక్కుఁగమ్మి. వై. వి: చూ, ముక్కుపోఁగు.

ముక్కుఁగోళ్ళు. ద్వ.వి. బ: చూ, రూ-ముకుఁగోళ్లు.

ముక్కుఁజెఱమ. ద్వ. వి: రూ-ముకుఁజెఱమ, ముకుఁగోళ్లు- ముకుఁగోళ్లు- ముక్కుఁగోళ్ళు-ముక్కుఁగోళ్ళు.(సం) నాసాపుటము.

ముక్కుఁదాడు. ద్వ. వి: రూ-ముకుఁదాడు. (సం) నాథము: చూ, సూత్రము. 1.

ముక్కుఁబట్టుకొనికూర్చుండుట. జా. జపము చేయుచుఁగూర్చుండుట. "ముక్కుఁబట్టుకొనికూర్చున్నట్టి." రామా. 8, ఆ. 182.

ముక్కుకంబము. ద్వ. వి: చూ, ముకుమూలము.

ముక్కుకొయ్య.ద్వ.వి.బాపాకపుఁడు:చూ,వేసరి.

ముక్కుకోలికి. ద్వ. వి: (సం) —ఘంటాపథము, చక్రితము.

ముక్కుకోఁతలు. జా. చిక్కులుపెట్టుట. "అవుచేన్ రైతులు ముక్కుకోఁతలకు లోనై మిక్కిఁగాదిక్కులేకునికిన్." (ధర్మజరాజసూయము.)

ముక్కుటము. దే. వి: చూ, రూ-ముకుటము.(1)

ముక్కుతెవులు. ద్వ. వి. ముక్కురోగము: చూ, శ్వాసము. 1. [క్షము.

ముక్కుదాడిమ. వై. వి. ఒకచెట్టు: చూ, వృ

ముక్కుదూలము. వై. వి: చూ, రూ-ముకుదూలము. [చూ, శకుంతి (పక్షి.)

ముక్కుపూరెడు. ద్వ. వి. ఒకరకముపూరెడు:

ముక్కుపై వ్రేలువేసికొనుచే .జా. ఆశ్చర్యపడుచే. "యెంతటివారును ముక్కుపై వ్రేలువేసికొనరు." (ధర్మజరాజసూయము.)

ముక్కుపొడి. వా. వి. పొడుము, ముక్కుపొడుము. (సం) నస్యము.

ముక్కుపొడుము. వా. వి.—పై.—

ముక్కుపోఁగు. ద్వ. వి. ముక్కుఁగమ్మి: చూ, భూషణము. 2-ౘ. [వృక్షము.

ముక్కుముంగర. ద్వ. వి. ఒకఅడవిచెట్టు: చూ,

ముక్కుమొగముఁజూడక. జా. మొగమోటమి ఆలోచింపక. "ముక్కుమొగంబుఁ జూడకటుముట్టను బొబ్బనెదేల." విజ.3,ఆ.30.

ముక్కులు. దే. వి. బ. 1 చూచుకములు:చూ, ముక్కు.3; బ. 2. చీరు, మిక్కిలి చిన్నమూకలు: చూ, శంబుకము; 3: చూ, భక్ష్యము. కాశీ. 7, ఆ. 186.

ముక్కువిఱుచుట. జా. ఇష్టపడకపోవుట, ఆక్షే

పించుట. "బాంధవులు ముక్కుసవిరువం, బుత్త్రులు వేసరంగళత్రంబులు వేసరింప." (కవికర్ణరసాయనము.) [రూ-ముక్కుస.

ముక్కుస. ద్వ. వి. (మూఁడు+కుంచెము): చూ,

ముక్కురు. దే. అ. క్రి. అజ్ఞానమును పొందు.

ముక్కెర. వా. వి. రూ-ముంగర: చూ, భూషణము. 2. [పురములు.

ముక్కోటిక. ద్వ. వి. (మూఁడు+కోటిక) త్రి

ముక్కొను. దే. అ. క్రి. (మును+కొను) ముందుకొను.

ముక్కొమ్ముమేకము. ద్వ. వి. (ముందు+కొమ్ము మేకము): బిళ్లదున్న, మను-మన్ను, మనుఁబోతు, మనుబిళ్ళ. (సం).—ఋశ్యము—ఋష్యము. తద్వ.—అఁడు ఋశ్యమృగమునకు.—(తె).—మను పెంటి. [ప.1-10.

ముక్కోటికలకంటు. ద్వ. వి: చూ, శివుఁడు.ఆం.

ముక్కోణము. మి. వి. (మూఁడు+కోణము): చూ, త్రిభుజము.

ముక్కోపము. మి. వి: చూ, రూ-ముంగోపము.

ముక్కోపి. మి. వి: చూ, రూ-ముంగోపి.

ముక్కోల. దే. వి. (మూఁడు+కోల): చూ, త్రిదండము. 1—2.

ముక్త. సం. వి. ఆ. స్త్రీ. 1.=ముత్తెము. రూ-మౌక్తికము: చూ, రత్నము. 1; 2. అంకులాఁడి: చూ, స్వైరిణి; విణ. 3. ముక్తినొందినది; 4. విడువఁబడినది: చూ, హీనము. 3.

ముక్తకంచుకము. సం. వి. అ. పుం: చూ, నిర్మ్ముక్తము.

ముక్తకము. సం. వి. అ. న. 1: చూ, కరయంత్రము; అం. 2: చూ, మహాకావ్యము.

ముక్తపదగ్రస్తము. అం: చూ, అలంకారము.3. (విడిచిన పదమే యవ్యవధానముగా మరల మరల వచ్చుట. "ఉదా.—మేరుధరాధర ధీరా । ధీరాళ్యానందకర."; "వానికీర్తి లోకమాక్రమించె, మించెను మించె తేజంబు, జంబునదీజంబాలంబుం బోలుఁదను కాంతిచే నాతఁడు రంజిల్లు, జిల్లుల్వడఁజేయు మదనుని గర్వంబురూపు, రూపుమాపు శత్రుయశంబుల నాతనిశక్తి.")(చూ, హేతువు.2.)

ముక్తసరి. వా. వి. రూ-ముక్తసరు: చూ, సంగ్రహము. 2.

ముక్తసరు. వా. వి.—పై.—

ముక్తాయింపు. దే. వి. 1: చూ, ముగింపు; వా. 2. వాద్యముతోను ఆటతోను గూడిన (ముక్తాయింపు) పాట; 3. పాటవెనుక వాద్యము.

ముక్తావళి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. ముత్యాల దండ: చూ, హావణిక. 2 (భూషణము. 2. ౬—(౩౯) )

ముక్తాసనము. అం: చూ, ఆసనములు.

ముక్తాస్ఫోటము. సం. వి. అ. పుం. ముత్తెపుఁజిప్ప: చూ, శుక్తి. 1.

ముక్తాహారము. సం. వి. అ. పుం: చూ, ముక్తావళి.

ముక్త్యారు. వా. వి: చూ, స్వతంత్రాధికారమును పొందిన వాఁడు.

ముక్త్యారునామా. వా. వి. అధికారపత్రము.

ముక్తి. సం. వి. ఇ. స్త్రీ.=మంగిలి-ముత్తి. 1: చూ, సదాగతి. 2; 2. విడుపు: చూ, విమోచనము.

ముక్తిచతుష్టయము. అం: సామీప్యము, సాలోక్యము, సారూప్యము, సాయుజ్యము. (4)

ముక్తిత్రయము. అం. జీవన్ముక్తి, విదేహముక్తి, క్రమముక్తి (3). [ముక్తిచతుష్టయము.

ముక్తులు. అం. 1: చూ, ముక్తిత్రయము; 2: చూ,

ముఖక్రియలు. అం: భుగ్నము, వ్యాభుగ్నము, ఉద్వాహము, విధుతము, వివృతము, వినివృత్తము. (6)

ముఖచపల. అం: చూ, వృత్తము. 1. (కందపద్యభేదము లాఱింటిలో నొకటి) (చూ, కందము. 3) [చూ, వారవారణము.

ముఖత్రాణము. సం. వి. అ. న. కవచభేదము:

ముఖము. సం. వి. అ. న. 1 = మొగము: చూ, వదనము. 2; 2. నోరు: చూ, వదనము. 1; 3. మాట: చూ, శబ్దము 2; 4: చూ, నిస్సరణము. 1; 5. ఉపాయము: చూ, వెరవు; 6. ప్రయత్నము: చూ, సన్నాహము. 2; అం. 7: చూ, ముఖసంధి; 8. (మొగము): చూ, లక్షణాంగములు. (పురుషునికి—ముఖము పూర్ణచంద్రసమమయిన జ్ఞానధర్మశీలుఁడగు. కరాళమయిన దరిద్రుఁడగు. హయవక్త్రమయిన దుఃఖదరిద్రములనుభవించును; 9. (మొగము): చూ, స్త్రీలక్షణాంగములు. (స్త్రీకి.—నిర్మలమై పూర్ణచంద్రసమమైన రాజపత్నియగు. రక్తిమగల్గిన భాగ్యవతియగు. పద్మసమమై నునుపుగలిగిన సుఖవతియగు. వికృతమయినను ఎండియున్నను విధవయగు. చక్రమువలెనున్నను గుజ్జుమొగమైనను దుర్గంధముగలిగినను దరిద్రురాలగు. పెద్దపులిమొగమైన దాసియగు. రోమములును మొటిమలును గలిగి నుదురు మొగమును మించియున్నను వ్రేలుచున్నను దుర్లక్షణియగు. నోరుపెద్దదియైన మగనిఁజంపును.)

ముఖములు. అం. ఈశాన, తత్పురుష, వామదేవ, సద్యోజాత, అఘోరములు. (5)

ముఖరజ్జువులు. అం. (వాగె): ఉత్క్షిప్తము, శిథిలము, ఉత్తరవతి, మందము, వైహాయసి, విక్షిప్తైకకరము, అర్ధకంధరము, సమము, ఉత్కీర్ణము, విభక్తము, అత్యుత్క్షిప్తతలము, ఉద్ధృతము, వ్యాగూఢము, గోకర్ణిక. (14)

ముఖరము. సం. విణ. 1 = మొగరి. మ్రోఁగునది, ధ్వనితము: చూ, రవణము. 2; 2. అసంబద్ధవచనములాడునది.

ముఖరుఁడు. సం. విణ: అబద్ధముఖుఁడు, అసత్యుఁడు, అహతుఁడు, దుర్ముఖుఁడు, వంచకుఁడు. (తె).—కల్లరి, కల్లరీఁడు, జెల్లికాఁడు, టక్కరి, టకళికాఁడు, తాటోటు, డబ్బఱ—డబ్బఱ—డబ్బఱి—డబ్బఱకాఁడు, బొంకరి, బొంకులాఁడు, రజోలాఁడు. తద్వి.—(తె)—పుట్టుకల్లరి ("చూ, వంచకుఁడు3.")

ముఖవాసన. సం. వి. ఆ. స్త్రీ, అ. పుం, న. కర్పూరాదివాసన: చూ, వాసన. 1. [పైకె.

ముఖవీణ. సం. వి. ఆ. స్త్రీ మొగపీకె: చూ,

ముఖశాల. సం. వి. ఆ. స్త్రీ = మొగసాల—మోసల.1. తలవాకిటికోవడి: చూ, సదనము 1; వా. 2: చూ, మొగవాకిలి. 2.

ముఖసంధి. అం. (ఆరంభబీజములచే ముఖసంధి): చూ, నాటకసంధులు (సంధులు).

ముఖస్తము. వా. సం. అవ్య: ముఖాముఖి. (తె). ఎట్టయెదురు, చెక్కనియెదురు.

ముఖాముఖి. వా. సం. అవ్య. (ఇ)—పై—

ముఖాస్త్రము. సం. వి. అ. పుం. పీత: చూ, హారిలాంఛనము.

ముఖ్యకళాప్రాణము. అం: ౧. సద్యోజాతముఖమునఁబుట్టిన చంచత్పుటతాళము, ౨. వామదేవముఖమునఁబుట్టిన చర్చపుట తాళము, 3. అఘోరముఖమునఁబుట్టిన షట్పితాపుత్ర తాళము, ౪. తత్పురుషముఖమునఁబుట్టిన సంపద్వేష్టకతాళము, ౫. ఈశానముఖమునఁబుట్టిన యుద్ఘట్టతాళము. (5) (ఈ యైదింటియందే 96 తాళములుఁబుట్టి 101 తాళమయ్యెను): (చూ, జన్యతాళములు).

ముఖ్యము. సం. విణ. గామిడి: చూ, శ్రేష్ఠము.

ముఖ్యాంశము. అం: చూ, షష్ట్యంశములు.

ముఖ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, ప్రధానుఁడు. 3.

ముగండి. దే. వి: చూ, ముక్కిఁడి. 1.

ముగము. వై. వి. = ముఖమ్. (రూ- మొగ - మొగము - మోము.) మూతి: చూ, వదనము. 1.

ముగతి. దే. వి: చూ, పతిపత్ని.

ముగింపు. దే. వి: చూ, సమాప్తి. 1. [సదాగతి. 2.

ముగితి. వై. వి. = ముక్తి. య. 2, ఆ. 44: చూ

ముగియిక దే. వి. చూ, ముగింపు.
ముగియు. దే. అ. క్రి. 1: చూ, మరణించు. అం, భా. తృ. 87; 2. అయిపోవు: చూ, సరిపోవు. 3; ప్రే. 3. ముగించు.
ముగుద. వై. వి.=ముగ్ధా. 1. ఆఁడుది. రాఘ. 3, ఆ. 85: చూ, స్త్రీ; 2. పండ్రెండేండ్ల పర్యంతమైన వయసుగల ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 3. తెలివితక్కువది.
ముగురు. దే. స.బ. మూఁడుశబ్దమునకు మహన్మ హత్యర్థక బహువచనాంతాదేశము: రూ- ముగ్గురు-మువురు- ముగుఱు- మువ్వురు-మూగురు-మూవురు.
ముగుఱు. వా. స. బ.—పై.—
ముగ్గ. దే. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.
ముగ్గు. దే. వి. 1. రూ-మ్రుగ్గు. ఇల్లుఅలికినపిమ్మట ముత్యములు లోనగువానితో లతాద్యాకారముగా చేయు అలంకరణము: చూ, రంగవల్లి; వా.అ.క్రి.2.కాయపండు, కాయఫలించు.
ముగ్గుబెనిగూర్చెను ముండదయ్యము. లో. (పెండ్లికొమారునికిన త్తి — పెండ్లికొమా ర్తెకున త్తి— పౌరోహితునకున త్తి. వీరి సంభాషణలనడుమ బాకావాఁడు బాకాపట్టుట. అను చిత్రకథ దీనికి ముడిపెట్టుచేందురు.) "ముగ్గురం, గూర్చెను ముండదయ్యమని కుందిరి."(రామాభ్యుదయము.5,ఆ.146.) [రూ-ముగురు.
ముగ్గురు. దే. స. బ. (మూఁడు+గురు): చూ,
ముగ్గుఱు. దే. స. బ.—పై.—
ముగ్గులు. వా. వి. బ: చూ, చిక్కులు. 1.
ముగ్గొయ్య. దే. వి. (ముందు+కొయ్య) 1. అగ్రదండము; 2: గండు, గడ్డు, గడుసు. (సం). అసంభావ్యత, అసంభావ్యము, అసాధ్యత, అసాధ్యము, ప్రచండము.
ముగ్ధ. సం. వి. ఆ. స్త్రీ. 1.=ముగుద-ముద్దియ, ముదిత. స్వీయాంతర్భేద విశిష్ట నాయికా విశేషము. (ఉదయించుచున్న యౌవనము నముగలది. పండ్రెండేండ్ల వయస్సుగలిగి యౌవనోదయమందుచున్నది: చూ, స్వీయః (చూ, యౌవన భేదములు); విణ. 2.=ముద్దు. చక్కనిది:చూ, హృద్యము; 3. తెలివిలేనిది: స్థూలము. 3; 4. క్రొత్తది: చూ,శారదము.5.
ముగ్ధుఁడు. సం. విణ.=ముద్దుఁడు, గోల: చూ, ముద్దుఁడు.
ముచిక: ద్వ. వి. రూ-ముచ్చిక. కొబ్బరి తాటి మామిడిలోనగువాని తొడిమక్రింది బిల్ల. (కాయపండిన వెంటనే రాలిపోవుట కనువుగ విభాజ్యకణములీ బిల్లనంటియుండును.)
ముచికకుడికి. వా.వి. చిట్టచివఱకు, అంతమునకు.
ముచికుందుఁడు. సం. వి. అ. పుం: చూ, బ్రహ్మ. 1. [చూ, హసంతి 2.
ముచుండ. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱమల్లె *:
ముచ్చి. దే. వి. 1: అంచులవాఁడు, జీనిగిరివాఁడు.(సం).-ఆలేఖ్యకృత్తు,కృణువు,చిత్రకరుఁడు,చిత్రకారుఁడు,చిత్రికుఁడు, చిత్రకృత్తు, రంగాజీవుఁడు. ("రూ_రంగాజీవుఁడు."); అం. 2: చూ, శిల్పులు.
ముచ్చిక. ద్వ. వి. (ముందు+సిక): చూ, రూ- ముచిక (సంధినివర్ణవికారము).
ముచ్చిచ్చు. ద్వ. వి. (మూఁడు+చిచ్చు). త్రేతాగ్ని: చూ, వహ్ని. 1. [మార్లు.
ముచ్చిముమ్మాటికి. జా. తప్పనిసరిగా మూఁడు
ముచ్చిరి. దే. విణ. 1. కోపి: చూ, రోషణుఁడు; 2. శోకమునొందినవాఁడు; 3. దుఃఖము నొందినవాఁడు: చూ, విమనుఁడు.
ముచ్చిరితనము. దే. వి.మనోవ్యధ: చూ, విపత్తు.
ముచ్చిరు. దే. అ. క్రి: చూ, శోకించు.
ముచ్చిలకా. వా. వి. రూ-ముచ్చిలికా. 1: రయితు భూమిఖామందునకువ్రాసియిచ్చెడుసాగుపరతుపత్రము: కదపా; 2. ఉభయవాదుల నడుమపుట్టెడు ఒడంబడిక.
ముచ్చిలి. దే. వి. పెడతలయందలిగుంట: ముచ్చిలిగుంట (చూ, అవటువు).

ముచ్చిలించే. దే. స. క్రి. రూ—ముచ్చిలించే. దొంగిలించే: చూ, సడపు.

ముచ్చిలిగుంట. దే. వి: చూ, ముచ్చిలి.

ముచ్చిలికా. వా. వి: చూ, రూ-ముచ్చిలకా.

ముచ్చిలిపాటు. ద్వ. వి. కునికిపాటు, ప్రమీలః చూ, స్వప్నము. 2.

ముచ్చిలు. దే. స. క్రి. రూ-ముచ్చిలు: చూ, రూ-ముచ్చిలించే. [ద్దుగులము.

ముచ్చివుక. దే. వి. (మూఁడు+చివుక): ము

ముచ్చె. వై. వి.=మోచకా. 1: చూ, పార్ష్ణిత్ర.

ముచ్చెబంగారు. వై. వి: చూ, బేగడ.

ముచ్చెలక. వా. వి. (మూఁడు+చెలక) దుగులము బేడ.

ముచ్చెవాఁడు. ద్వ. వి: చూ, మాదిగ.

ముచ్చే. దే. వి. (ముడ్డి+పూస) 1: చూ, ముడ్డిపూస; (సంధినివర్ణవికారము);2. తిగ: చూ, మూఁడు. [187: చూ, మత్స్యము. 1.

ముచ్చేంగి. దే. వి. ఒకచేఁప. హంస. 4, ఆ.

ముచ్చేట. దే. వి. 1. వృత్తాంతము: చూ, సమాచారము. 2; 2. గుసగుస: చూ, సల్లాపము; 3. ప్రేమము. వసు. 4, ఆ. 9: చూ, స్నేహము; 4. కోరిక. ఉ, రా. 8, ఆ. 178: చూ, వాంఛ; వా. 5. అల్లికతోఁగూడిన సికముడి, ముచ్చేటముడి: చూ, సిక. 2.

ముచ్చేటకాఁడు. దే. విణ. కోరికగలవాఁడు. పంచ. వేం. 4, ఆ. 442.

ముచ్చేటపడు. దే. అ. క్రి. కోరు. కళా. 3, ఆ. 101: చూ, వాంఛించే.

ముచ్చేటముడి. వా. వి: చూ, ముచ్చేట. 5.

ముచ్చేటలాడు. దే. అ. క్రి: చూ,ముచ్చేటించే.

ముచ్చేటించే. దే. అ. క్రి. 1.—పై.—; వా. 2. సమాచారమును చెప్పె.

ముచ్చేట్లు. దే. వి. బ. (మూఁడు+చోట్లు) 1.మూఁడుప్రదేశములు: చూ, స్థానము. 1; వా. 2 భార్యాభర్తలుగాని తదితరులుగాని అనురాగముతో నాడుకొనెడు సంభాషణాదికము. "అచ్చేట్లు ముచ్చేట్లు చెప్పుకొనుచున్నారు."

ముచ్చేముడుఁగు. సై. అ. క్రి. (ముడుఁగు+ముడుఁగు) మిక్కిలిముడుఁగు. భో. 4, ఆ. 165; కై.3,ఆ.112. [మూఁడుచేవలములు.

ముచ్చేవలము. దే. వి. (మూఁడు+చేవలము)

ముచ్చేవుక. వా .వి: చూ, రూ-ముచ్చివుక.

ముచ్చ్యే. దే. వి. 1: చూ, ముచ్చే. 2; 2. రూ—ముచ్చ్యే. దొంగ: చూ, హారకుఁడు. 1; 3. అరఁటిపువ్వులోని కాడ. (ఇదే స్త్రీకేసరము) దొంగ: చూ, రూ—ముచ్చ్యే. 2.

ముచ్చోకము. ద్వ. వి: ఇరాఋ-ఈరాఋ, నల్లిగ, పండ్రెండు, పదిరెండు, బార—బారా, రెండాఋలు. (సం).—జగతి, ద్వాదశకము. ("చూ, రెండాఋలు.")

ముజ్జిడ్డు. వా. వి. తెలిపికానిచిక్కు, ఇబ్బంది.

ముజెరా. వా.వి. 1. తిరిగిరావలసిన పైకములోనగునది; 2. పెత్తనదారీముదరా. [ఉద్యోగి.

ముజేముదారు. వా. వి. లెక్కలను పరిశీలించే

ముజ్జేగము. ద్వ. వి. మూఁడుజేగములు.

ముఝాలబ్రాహ్మణులు. అం: చూ, కపూరిరెయెబ్రాహ్మణులు.

ముటము. దే. వి. రూ—మూటము. ముద్దపిడుకః చూ, శుష్కగోమయము (పిడుక.)

ముటాలు. వా. వి. బ. వంటకట్టియలు: చూ, సమిధ.

ముట్టఁబడు. ద్వ. అ. క్రి. ఎత్తుపడు, బలహీనమగు. భో. 6, ఆ. 188; నిర్వ. 4, ఆ. 76: చూ, వలియు.

ముట్టడము. వై. వి.=ముదర్శి. (దే. అని శ. ర.) 1. నిర్బంధము, కట్టు: చూ, హఠము. 2; 2. ముట్టడి: చూ, యుద్ధము.

ముట్టడి. వై. వి.=ముద్రిణ. (దే. అని శ. ర): చూ, ముట్టడము. 2. బ్రి. 3, ఆ. 190.

ముట్టడించే. దే. స. క్రి. (కోటలోనగువాని) ముట్టడివేయు: చూ, సంరోధించే.

ముట్టణము. దే. వి: చూ, రూ-ముట్టడము. (ముట్టడికి.—భాగ. 10,స్కం.పూ. 1533.)

ముట్టనీయకుండును. అం: చూ, చిహ్నములు.

ముట్టించే. దే.ప్రే. 1.ముట్టఁజేయు, 2. కాల్చు: చూ, దహించే; 3. రగుల్చు: చూ,రవులుచే.

ముట్టికాళ్ళవాఁడు. దే. విణ: చూ, సంజ్ఞావు.

ముట్టికాళ్లు. దే. వి: చూ, ముడికాళ్లు.

ముట్టికోలు. వా. వి: చూ, రూ-ముట్టుకోలు.

ముట్టియ. దే. వి: చూ, రూ—ముట్టె.

ముట్టు. దే. వి. 1. ఆఁడుదానిరజస్సు, ముట్టునెత్తురు: చూ, రేతస్సు. 1; 2 తాఁకుడు. భార. శల్య. 1, ఆ. 337: చూ, స్పర్శము.1; 3. కొలముట్టు: చూ, సాధనము. 2, విణ. 4. ముట్టుది: చూ, రజస్వల; స. క్రి. 5: చూ, స్పృశించే; 6. శత్రువులను దాఁకు. నిర్వ. 7, ఆ. 46: చూ, స్పృశించే; 7. మర్మము దాఁకు. చూ, స్పృశించే; 8: చూ, ముట్టడించే. నిర్వ. 6, ఆ. 14; 9. కడముట్టు. నిర్వ. 3, ఆ. 33: చూ, సరిపోవు. 3

ముట్టుకట్ట. వా. వి. ముట్టఁగూడనికట్ట: చూ, అంటుకట్ట.

ముట్టుకొను. దే. స. క్రి. 1: చూ, ముట్టడించే. నిర్వ. 3, ఆ. 6; 2. ఆక్రమించే: చూ, మొగరించే; ప్రే. 3. ముట్టుకొలుపు.

ముట్టుకోలు. దే. వి: చూ, ముట్టడము. 2.

ముట్టుకోలుగొను. దే. స. క్రి. రూ-ముట్టుకోల్గొను: చూ, ముట్టడించే.

ముట్టుకోలుపట్టు. దే. స. క్రి. రూ-ముట్టుకోల్పట్టు.—పై—(రామా. 6, ఆ. 249.)

ముట్టుకోలుపఱచే. దే. స. క్రి.—పై.—[3, ఆ. 168.)

ముట్టుకోల్గొను. దే. స. క్రి: చూ. ముట్టడించే. (సా. 3, ఆ. 166.)

ముట్టుకోల్పట్టు. దే. స. క్రి.—పై.—(సా.

ముట్టుగోడ. ద్వ. వి. అండగోడ, తన్నుగోడ: చూ, మఱుఁగుగోడ.

ముట్టుత. దే. వి: చూ, ముట్టు. 4.

ముట్టునీళ్లు. ద్వ. వి. బ. బహిష్ఠ యయిన ఆఁడుది నాలవనాఁడుచేయు స్నానము: చూ, స్నానము. 1; (తద్వి.—మాఱునీళ్ళు: చూ, స్నానము. 1.)

ముట్టుపడు. ద్వ. అ. క్రి: చూ, సంతాపించే.

ముట్టుపాటు. ద్వ. వి: చూ, సంకటపాటు.

ముట్టుమోఁకాళ్లవాఁడు. వా. వి: చూ,సంజ్ఞావు.

ముట్టుసందు. దే. వి. వెలుపలకు పోవదారిలేని సందు: చూ, మార్గము. 1.

ముట్టె. దే. వి.రూ—ముట్టియ. 1. పంది ముక్కు: చూ, ముక్కు. 1—ట; 2. పశ్వాదుల మూతి.

ముట్టెచేఁప. దే. వి.ఒకచేఁప: చూ,మత్స్యము.1.

ముట్టెతోఁపు. వా. వి నిదానములేనితొందర.

ముట్టెమెకము. ద్వ. వి: చూ, పంది.

ముట్టెమోపు. దే. వి. కార్యనిర్వాహకసమయము. (శ. ర.)

ముట్టెనది. వా. వి: చూ, ముట్టుత.

ముట్లచేవిక. దే. వి. ముట్టువాండ్రుండెడియిల్లు (గది): చూ, సవనము. 1. (ముట్లగది.)

ముట్లుడిగినది. వా.విణ.నిష్కళస్త్రీ: చూ, స్త్రీ.

ముఠా. వా. వి. 1. కొన్నిగ్రామములు కలిసిన సంస్థానము; 2. జనులగుంపు: చూ,సమూహము.

ముడత. వా. వి: చూ, మడత. 3.

ముడి. దే. వి. 1. గ్రంథి, చెట్టులోనగువాని ముడి: చూ, ముడుత; 2. దారములోనగువానిముడి: గంటు. (సం).— గ్రంథి; 3. వెండ్రుకలముడి. పా. 1, ఆ. 124. గంటు, దుయ్యముడి-దూముడి-గూయుముడి. (సం).—కేశకలాపము,గ్రంథి: చూ, సిక.1;

తద్వి.—(రాజోలముడికి.—చూ, శిక. 1.); 4. రూకలముడి: గంటు; 5: గొంతుముడి. (సం).—కంఠమణి; 6. ఎద్దుమూఁపురము. "ముడిగిబ్బ.": చూ, స్కంధము. 1; 7. కలహము: చూ, యుద్ధము; 8. ముడివలె వ్రాసెడి కొన్ని వ్రాల్లు రూపాంతరము. "తాముడి, నాముడి, మాముడి."; 9. సంధి: చూ, సాప్తపదీనము; 10: చూ, రూ-ముడ్డి; విశే. 11. ఖండముకానిది: అఖండము; 12. వికసింపనిది.

ముడికాఁడు. దే. విశే. 1. ధూర్తుఁడు: చూ, వంచకుఁడు; 2. దంభశూరుఁడు: చూ, శూరుఁడు. 3; 3: చూ, సంధాయకుఁడు.

ముడికాళ్లవాఁడు. దే.వి: చూ, మట్టికాళ్ళవాఁడు.

ముడికాళ్ళు. దే. వి: కంగటికాళ్లు, మట్టికాళ్లు.

ముడికొక్కు. దే. వి. ఒకానొకపురుగు: చూ, సస్యసంహారి (పురుగు). [చూ, వాయువు.

ముడిగాలి. దే. వి. రూ-మూడిగాలి, అపానము:

ముడిగిబ్బ. దే. వి. ఆఁబోతు: చూ, వృషభము. 1.

ముడిగొను. దే. స. క్రి: చూ, ముడుచు.

ముడిచె. దే. వి: చూ, ముక్కుఁడి. 1.

ముడికట్ట. వా. వి: విత్తనాలకట్ట.

ముడినువ్వులు. వా. వి. బ. పప్పుచేయని నువ్వులు.

ముడిబట్ట. ద్వ. వి. అంచుకమ్ములులేనిబట్ట: చూ, వస్త్రము.

ముడిబొమ. దే. వి. ముడివడ్డబొమ.

ముడియ. దే. వి. 1; చూ, మూట. రామా. 6, ఆ. 230; 2: చూ, పందెము. 1.

ముడియవిడుపు. దే. వి. రూ-ముడియవిడ్పు. ముడియవిడుచుదొంగ: చూ, హారకుఁడు. 1.

ముడియవిడ్పు. దే. వి.—పై.—

ముడివడు. ద్వ. అ. క్రి. 1. ముడిగలదియగు; 2: చూ, సంధించు. స్వా. 3, ఆ. 34; 3. పెనఁగొను: చూ, వెంటగొను; 4. అతిశయించు: చూ, సందడించు; 5. కలుగు: చూ, సంభవించు.

ముడివాటు. ద్వ. వి. ముడివడుట.

ముడివెట్టు. దే. స. క్రి. 1. ముడివేయు. స్వా. 5, ఆ. 94; వా. 2. భార్యాభర్తలకు ముడిపెట్టు; 3. ప్రస్తికట్టు; 4. లంకెవేయు.

ముడివేయు. దే. స. క్రి.—పై.—

ముడివేయుట. జా. వాదమునకు బట్టముడివైచి ప్రతిజ్ఞచేయుట. "ముడియ వైవఁగవచ్చె మొన దారకించిన శూరత్వమున వెన్నుఁ జూపఁడనుచు." (పాండు. 1, ఆ. 63.)

ముడుంబ (బా). వా. వి. 1. చిక్కు, తకరరు; 2. ఉమ్మడి. "ముడుంబా వదలలేదు." (ఉత్తరసర్కారులలోవాడుక.)

ముడుఁగఁబాఱు. ద్వ. అ. క్రి: చూ, ముడుఁచు. 1. నై. 2, ఆ. 119.

ముడుఁగు. వై. అ. క్రి=ముకుళి. (రూ-ముడుగు-ముగ్గు, మొగ్గు.) 1.—పై.—సా. 2, ఆ. 30; 2. తగ్గు: చూ, సురుక్కు. 9; 3: చూ, సంకోచించు. వసు. 2, ఆ. 44; 4. చేష్టలుడుగు: చూ, వెఱఁగుపడు.

ముడుఁగుఁదామర. ద్వ. వి. (రూ-ముడుఁగుఁదామర-మొగడఁదామర): చూ, పొత్తిదామర.

ముడుఁచు. వై. ప్రే. 1.=ముకుళి. ముడుఁగఁజేయు. వసు. 3, ఆ. 161: చూ, సురుక్కు. 8; 2: ముడివెట్టు. (ఈయర్థమావచారికము), గంటువెట్టు, ముడిగొను, ముడివేయు.

ముడుకు. దే. వి: చూ, మోఁకాలు. జం, పదా. నర. 74.

ముడుచు. దే. స. క్రి: చూ, సురుక్కు. 8.

ముడుచుకొను. దే. అ. క్రి: చూ, సంక్షేపించు.

ముడుచుట. దే.వి. ముడివేయుట: రూ-ముడ్చుట.

ముడుత. దే. వి. 1: కంతి, కడింది, కణుపు-కనుపు-కన్ను, కొడుపు, గంటు, గనుపు, గుబ్బ, చిట్టియ-చిట్టె, బుడిపి-బుడ్పి, బొడప, బోటు, ముడి. (సం).—కాండసంధి, కుటి, గడువు, గ్రంథి, పర్వము, పర్వరీణ

ము; 2. వస్త్రపునెఱి: చూ, వళి. 2; 3. కడుపుమీఁదివళి: చూ, వళి. 1.

ముడుతపడు. దే. అ. క్రి: ఉగ్గుపడు.

ముడుపరి. దే. వి. (ముడుపు + అరి) ముడుపు పట్టినవాఁడు.

ముడుపు. దే. వి. 1. (శుభకార్యాదుల ఆరంభమునందు) ధనము ముడిచి మీఁదుకట్టిన మూట: మీఁదు, ముల్లియ-ముల్లె; 2. ధనము: చూ, హిరణ్యము. 3; వా. 3. దేవతాదుల నుద్దేశించి చెల్లించెడు ధనాదికము: మీఁదు, ముల్లియ-ముల్లె.

ముడుము. దే. వి: చూ, ముడుసు.

ముడుసు. దే. వి. 1. ఎముక: చూ, శల్యము. 1; 2. గ్రంథిఁలాస్థి: చూ, శల్యము. 1; 3: చూ, ముడ్డిపూస.

ముడేకము. దే. వి: ఏగాని, అరకాని.

ముడ్చుట. దే. వి: చూ, రూ-ముడుచేట.

ముడ్డి. దే. వి. రూ-ముడి-మూడి, కుట్టియ-కుట్టె, గాఁడు, పట్టి-పట్టె, పూడ. (సం).—అపానము, అవస్కరము, ఆధారము, ఉపస్థ, కల్మాషి, గుదము, గుహ్యము, తనుహ్రదము, పాయువు, పృష్ఠము. తద్వి.—గుదద్వారమునకు.—(సం) చుతము, చుతి.

ముణుకరాములు. వా. వి. బ. ఎటుతోఁచేని స్థితి. (విశాఖ పట్టణ ప్రాంతమున వాడుక.)

ముణుఁగుఁదామర. ద్వ. వి: చూ, రూ-ముడుఁగుఁదామర. [శుకనాసము.

ముతంగి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లగిసె*: చూ,

ముతరాచే. ద్వ. వి. సవారీలు వాహనములు లోనగువాని మోయు నొకశూద్రజాతి: రూ-ముత్తరాచే- ముత్తిరాచే, ముత్తిరాచేవాఁడు, ముత్తిరాజోలు.

ముతుక. దే. విశ. 1: చూ, రూ-ముదుక. 1; 2: చూ, రూ-ముదుక. 2.

ముత్త. దే. విశ: చూ, ముదుక. 1. పాండు, 3, ఆ. 50. [ము. 2.

ముత్తడము. దే. వి. ఉత్తరిగ: చూ, భూషణ

ముత్తనియవ్రేలు. దే. వి. జోటైనవ్రేలు: చూ, వేలు. 2. [ముత్తో: చూ, స్త్రీ.

ముత్తయిదువ. దే. వి. రూ-ముత్తైద-ముత్తైదువ-

ముత్తర. అం. రూ-ముత్తెర-మెత్తర: చూ, విన్నాణములు. (మల్లశాస్త్రము.)

ముత్తరంగలు. దే. వి. బ. కడుపుమీఁది త్రివళులు: చూ, వళి. 1.

ముత్తరము. దే. వి. బ. మూఁడుతరములు.

ముత్తరాచే. ద్వ. వి: చూ, రూ-ముతరాచే.

ముత్తవపులగము. ద్వ. వి. చిట్టాముదపుఁజెట్టు: చూ, సహదేవ. [చూ, సవిత. 2.

ముత్తవ. ద్వ. వి. వృద్ధపితామహి. రూ-ముత్తవ్వ:

ముత్తవ్వ. ద్వ. వి. (ముత్త + అవ్వ)—పై.—

ముత్తాత. దే. వి. (ముత్త + తాత) 1. వృద్ధపితామహుఁడు: చూ, ప్రపితామహుఁడు; అం. 2: చూ, గయాపిండదానార్హులు.

ముత్తి. వై. వి.=ముక్తి. మోక్షము. నీలా. 1, ఆ. 118: చూ, సదాగతి. 2.

ముత్తిగ. ద్వ. వి. (మూఁడు + తిగ) తొమ్మిది: చూ, ముమ్మూఁడు. [చూ, రత్నము. 1.

ముత్తియము. వై. వి.=మౌక్తిక. రూ-ముత్తెము:

ముత్తిరాచే. ద్వ. వి: చూ, రూ-ముతరాచే.

ముత్తిరాచేవాఁడు. ద్వ. వి.—పై.—

ముత్తిరాజోలు. ద్వ. వి. బ.—పై.—

ముత్తూము. ద్వ. వి. (మూఁడు + తూము) మూఁడుతూములు.

ముత్తువ. దే. వి: చూ, ముత్తవపులగము *.

ముత్తెపుఁజిప్ప. ద్వ. వి. (ముత్తెము + చిప్ప) 1: చూ, ముక్తాస్ఫోటము; 2: చూ, భక్ష్యము.

ముత్తెపుఁబంట. ద్వ. వి. (ముత్తెము + పంట) చెఱకు*: చూ, రసాలము. 3.

ముత్తెపుఁదీఁగ. ద్వ. వి: రూ-ముత్తెపుతీఁగె.(సం) కటశర్కర, గాంగేష్ఠి. *.

ముత్తెపుతీఁగె. ద్వ. వి.—పై.—

ముత్తెపురిక్కనెల. అం. చైత్రమాసము: చూ, మాసములు. [రిక్క.

ముత్తెపుసవతు. వై. వి. చిత్రానక్షత్రము: చూ,

ముత్తెము. వై. వి.=: చూ, రూ-ముత్తియము.

ముత్తెర. అం: చూ, రూ-ముత్తెర. [నది.

ముత్తెరపులాఁడి. దే. వి. ఆకాశగంగ: చూ,

ముత్తెసరము. వై. వి=ముక్తాహార. రూ-ముత్తెసరి. ముత్యాలదండ: చూ, భూషణము. 2. [విశేషము: చూ, సస్యము. 1.

ముత్తెసరి. వై. వి. 1.=—పై.—; 2. సస్య

ముత్తెసరులు. వై. వి. బ: చూ, ధాన్యము.

ముత్తైద. దే. వి: చూ, రూ-ముత్తయిదువ.

ముత్తైదువ. దే. వి.—పై.—

ముత్త్రోవ. దే. వి: చూ, ముత్తువ*.

ముత్తో. దే. వి. (ముత్త+తోయలి): చూ, ముత్తయిదువ.

ముత్యమంతమాట. జా. కొలఁదిమాట. "సత్యమగు నీముత్యమంతమాట." (ధర్మజరాజ)

ముత్యము. వై. వి.=ముక్తా. 1: చూ, రూ-ముత్తియము. పాండు. 2, ఆ. 171; అం. 2: చూ, రత్నములు.

ముత్యాలకుచ్చె. ద్వ. వి. పారితథ్యావిశేషము, వాలపాశ్యావిశేషము: చూ, భూషణము. 2—౧౦—౧౬. [మహాలక్ష్మి. 3.

ముత్యాలమ్మ. వై. వి. ఒకగ్రామదేవత: చూ,

ముత్త్రోవ. దే. వి. మూఁడుత్రోవలు.

ముత్త్రోవదిమ్మరి. దే. వి. (మూఁడు+త్రోవ+తిమ్మరి) త్రిపథగ: చూ, నది.

ముదము. సం. వి. న్. స్త్రీ. 1. రూ-ప్రమదము: చూ, సంతోషము; అం. 2. (మోదము): చూ, సంచారిభావములు. "(అహోహో! ముస్ను నేనొనర్చిన నోములు నేఁటికిఁబండె. నిట్టి సమయంబు చేకూరునని తలంచనైతి. నాఘవేంద్రుండుసురనైరందుని మెనఁట..")

ముదముడ. దే. వి. కొతుకు: చూ, సంకోచము.

ముదల. దే. వి. 1. ఆజ్ఞ. ప్రభా. 5, ఆ. 203: చూ, సెలవు; 2. గణుతి. ఉ, హరి. 4, ఆ. 263: చూ, లక్ష్యము. 1; 3. గనిమచేరిక నేల: చూ, హరిప్రియ. 2. (భూమి. 1.)

ముదలకించే. దే. స. క్రి: చూ, మార్కొను. 1. రామా. 5, ఆ. 198.

ముదలవెట్టు. దే. స. క్రి. ఆజ్ఞాపించే. కళా. 1, ఆ. 188: చూ, సెలవిచ్చే.

ముదలించే. దే. స. క్రి. 1. అడుగు. ఉ, హరి. 3, ఆ. 64: చూ, సవాలువేయు; 2: చూ, ముదలకించే. నిర్వ 7, ఆ. 78.

ముది. దే. వి. (రూ-ముదిమి-ముదితనము.) 1. వార్ధకము. స్వా. 1, ఆ. 50: చూ, స్థావిరము; విశ. 2. వృద్ధ, వృద్ధుఁడు. ఉ, రా. 4, ఆ. 306: చూ, స్థవిరుఁడు.

ముదికాకి. ద్వ. వి ఆశ్లకోస: చూ, వాయసము. 1.

ముదిగారము. దే. వి: చూ, పార్ష్యము.

ముదిత. సం. వి. ఆ. స్త్రీ. 1=ముద్దియ. పరకీయాభేదము: చూ, ముగ్ధ. 1; దే. వి. (1). ఆఁడుది. య. 2, ఆ. 100: చూ, స్త్రీ.

ముదితము. సం. విశ. ఉల్లాఘము, ప్రీతము, నిర్వృతము: చూ, హ్లాదనము.

ముదితనము. దే. వి: చూ, ముది. 1.

ముదితావస్థ. అం. మిత్రక్షేత్రములయందున్న గ్రహము ముదితావస్థను బొందును. దీనివలన సంగీతము, సాహిత్యము, పుత్రసంతోషము గలుగును: చూ, అవస్థలు. 5.

ముదిమి. దే. వి: చూ, ముది. 1.

ముదిమివాఁడు. దే. వి: చూ, ముది. 2.

ముదియ. వై. వి.=ముగ్ధా. (రూ-ముద్ద-ముద్దియ-ముద్దుగుమ్మ): చూ, ముగ్ధ. 1.

ముదియది. వై. వి. ముసలిది, ముద్ది:చూ, వృద్ధ.
ముదియనివారిలోఁబెద్ద. ద్వ.వి:చూ,బ్రహ్మ. 1.
ముదియనివారు. ద్వ. వి. బ దేవతలు. ఆం, పద. సుర. ౩౮: చూ, వేలుపు.
ముదియు. దే. అ. క్రి: చూ, డొక్కు. 3.
ముదిరము. సం. వి. అ. పుం:చూ,మేఘము. 1
ముదిరుఁడు. సం. వి. అ. పుం: చూ, విటుఁడు.
ముదివాఁడు. దే. విణ: చూ, ముది. 2.
ముదిసినవాఁడు దే.విణ.—వై.—సాం.మా. 4.
ముదుక. దే. విణ. 1: చూ, ముది. 2. జై. 4. ఆ. 44; 2. రూ-ముతుక. హరి, పూ. 5, ఆ. 143: చూ, బెరసు. 2.
ముదుకఁడు. దే. విణ: చూ, ముది. 2.
ముదుకసరులు. దే. వి. బ: చూ, ధాన్యము.
ముదుగు. దే. విణ: చూ, ముదుక. 2.
ముదుగునూకలు. దే. వి. బ. గండ్రనూకలు: చూ, శంబుకము.
ముదుటుంగరము. వై. వి=ముద్రాంగుళి. (ద్వ. అని శ. ర.) రూ-ముద్దుటుంగరము: చూ, భూషణము. 2—౧౨-(౨).
ముదురు. దే. విణ. 1: చూ, ముది. 1. పాండు. 2, ఆ. 109; 2: చూ, ముది. 2; అ. క్రి. 3. (కాయలోనగునది) పరిణమించు: చూ, వికసించు; 4: చూ, వర్ధిల్లు.
ముదురుమొగ్గ. దే. వి. పుష్పించుటకు సిద్ధమైన మొగ్గ: చూ, మొగ్గ. 1.
ముదుసరి. దే. విణ: చూ, ముది. 2.
ముదుసరితనము. దే. వి: చూ, ముది. 1.
ముదుసలి. దే. విణ: చూ, రూ-ముదుసరి.
ముదుసరిది. దే. విణ: చూ, ముదియది.
ముద్గపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లిపెసర*: చూ, పెసర. [హాయము.
ముద్గభుక్కు. సం. వి. జ్. న. గుఱ్ఱము: చూ,
ముద్గము. సం.వి.అ.పుం.బ. పెసలు: చూ,పెసర.

ముద్గరము. సం. వి. అ. పుం. 1: అపదారణము, ఉద్ఘాతము, కర్కరము, కుద్దారము- కుద్దాలము- కూద్దాలము, ఖనిత్రము, ఖాత్రము, ఘనము, టంక-టంకము—టంగము. (తె).—గుద్దలి, త్రవ్వుకోల-త్రవ్వుకోల, గొరిగ-బొరిగ. తద్విశేషములు.—౧. అభ్రి (చూ,పీలి. 2.౨.), కాష్ఠకుద్దాలము, రదని. (తె).-కత్తిగుద్దలి; ౨. (తె).—కోలుడుపాఱ—గోఁకుడుపాఱ, చెక్కుడుపాఱ, తవ్వుకోల-తవ్వుగోల, దోఁకుడుఁబాఱ; 3. కర్కరము, కలిలము, కుఠారము, గాఢముష్టి, ఛిదిరము, ద్రుఘణము, పరశువు, పరశ్వథము, స్వధితి. (తె).-గండగొడ్డలి-గండ్రగొడ్డలి, గొడ్డలి; ౪. కాష్ఠలోహి, కూటము, ఖనిత్రము,ద్రుఘణము, వాతర్థి. (తె).—ఇనుపగుదియ-ఇనుపదుడ్డు,గుదుప,గుదియ-గుదె, గునపము-గునుపము,దుడ్డు;౫.(సం).— ముసుండము, ముసుండి; ౬. (తె).—కుర్చిక. (చూ, కుర్చిక); ౭. (తె).— చిప్పగుద్దలి, చిప్పగొడ్డలి; ౮. కాఫాలము; ౯. ఖనిత్రము, ఖనిత్రి, విశిఖ. (తె).—గడ్డపాఱ,పార-పాఱ; ౧౦. (తె).—కొండగుద్దలి. (మిగతవానికి "చూ, స్వధితి."); 2: చూ, సమ్మెట.1; 3. మల్లె*:చూ,హాసంతి. 2; 4: చూ, ఆసనములు; 5: చూ, ముప్పది రెండాయుధములు (బాణము. 1).
ముద్గలుఁడు. సం. వి. అ. పుం. జీవాత్మ: చూ, హంసుఁడు. 2.
ముద్ద. వై. వి. 1.=ముగ్ధ: చూ, రూ-ముదియ; దే. వి. 2. కబళము: చూ, పిండము. 3; 3. పిడుచే: చూ, పిండము. 4.
ముద్దకట్టు. దే. అ. క్రి: అడకట్టు-అడగట్టు, అడగొను, కరుడుగట్టు, ఘనము, పాయఁబాఱు, పాయు, మెత్తఁబడు. (సం) ఘనీభవించు.

ముద్దకమ్మరి. ద్వ. వి. జాయికరఁగి యినుము చేసెడు కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు.
ముద్దకవ్వము. దే. వి. మ్రానిబిల్లతగిలించినకవ్వము: చూ, వైశాఖము. 2 (మంథానము.)
ముద్దకొలిమి. దే. వి. జాయి యినుముగా కరఁగెడుకొలిమి (పల్లము): చూ, రంధ్రము. 1.
ముద్దతు. వా. వి. కాలపరిమితి (ముద్దతుకవులు=కరారునామా; ముద్దతుక్రియము=అవధిక్రియము.)
ముద్దపప్పు. దే. వి. వండినపప్పు: చూ, సూపము.
ముద్దబీగము. దే. వి: కప్పుతాళము (చూ, బీగము.) [దుఁడు.
ముద్దయ్య. వై. వి. కుమారస్వామి: చూ, స్కం
ముద్దర. వై. వి.=ముద్రా. అమ్మె, చేప్ప, ముద్దు, మొహరు: చూ, సికా.
ముద్దరాలు. ద్వ. విణ. ముగ్ధ: చూ, ముదియ.
ముద్దాడు. దే. స. క్రి. 1. చుంబనాది పూర్వకముగా లాలనముచేయు. హరిశ్చ. 3, ఆ. 136: ముద్దిడు, ముద్దుపెట్టుకొను; 2. ఆదరించు. ఉ, హరి. 5, ఆ. 6: చూ, సంబాళించు. [ప్రతివాది.
ముద్దాయి. వా. వి. నేరముమోపఁబడినవాఁడు:
ముద్ది. దే. వి. 1. ఆపద: చూ, విపత్తు; 2: చూ, ముదియది. [విజ. 1, ఆ. 137.
ముద్దిడు. దే. స. క్రి: చూ, ముద్దాడు. 1.
ముద్దియ. వై. వి.=ముగ్ధా: చూ, రూ-ముదియ.
ముద్దీఁటె. దే. వి. తోత్రము: చూ, ముల్లుకోల.
ముద్దు. వై. వి. 1. ప్రేమము. ఆం, పదా. చర. 7: చూ, స్నేహము; 2. తామరదుద్దు ఆం, భా. ప్ర. 165: చూ, మిద్దియ. 3; (సం)—చుంబనము. తద్వి.—దొంతర ముద్దు; 4.=ముద్రా: చూ, ముద్దర. "ముద్దుటుంగరము."; విణ. 5. ప్రియమైనది. (ఉ, హరి. 4, 7): అనుఁగు, పాటన, పాటింపు. (సం);—ఆదరము, ఆదృతి: చూ, సౌందర్యము; 6.=ముగ్ధ. మనోజ్ఞత: చూ, హృద్యము; విణ. 7. మనోజ్ఞము. "అలుక మిగుల ముద్దుగానున్నది.": చూ, హృద్యము.
ముద్దుఁడు. వై. విణ.=ముగ్ధ. ఉ, హరి. 3, ఆ. 100: చూ, స్తబ్ధుఁడు. [చూ, షట్పదము.
ముద్దుగలకాళ్లపురువు. ద్వ. వి. జెంటముకాలి:
ముద్దుగలతల్లులబిడ్డఁడు. ద్వ. వి: చూ, ముద్దయ్య.
ముద్దుగుమ్మ. ద్వ. వి. (రూ-ముద్దులగుమ్మ.) 1. మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.
ముద్దుగురియుట. జా. మనోహరముగానుండుట. "ముత్యాలసరులతో ముద్దుగురిసె" (శృంగారనైషధము.); "ముద్దులుగురియరా ముదిపెండ్లికొడుకా అనిన పెండ్లికివచ్చిన స్త్రీలందఱు నాభార్యలే" అన్నట్లు. (లోకోక్తి.)
ముద్దుగులను. వా. వి: చూ, ముచ్చివుక.
ముద్దుటుంగరము. వై. వి.=. చూ, రూ-ముదుటుంగరము. రామా. 6, ఆ. 186.
ముద్దుటుంగ్రము. వై. వి.=—పై.— [బించు.
ముద్దుపెట్టుకొను. ద్వ. స. క్రి: (సం).— చుం
ముద్దుప్రాలు. ద్వ. వి: చూ, ధాన్యము.
ముద్దుముద్దు. వా. విణ: చూ, జిలిబిలి. 4
ముద్దురాలు. ద్వ. వి. (ముద్దులు+ఆలు): చూ, ముద్దుగుమ్మ.
ముద్దులగుమ్మ. ద్వ. వి: చూ, రూ-ముద్దుగుమ్మ.
ముద్దులాఁడి. ద్వ. వి. 1.—పై.—; విణ. 2. మనోజ్ఞురాలు: చూ, స్త్రీ.
ముద్దులాఁడు. ద్వ. విణ: చూ, మనోజ్ఞుఁడు. భాగ. 10, స్కం. పూ. 1253.
ముద్దులుగులుకుట. జా: చూ, ముద్దుగురియుట. "ముద్దులుగులుకు నీభువనమోహన కుండల రత్న దీధితుల్." (కవికర్ణరసాయనము); "ముద్దులుగులుకుచున్నయుగ్మలి." (రసికజనమనోరంజనము).

ముద్దులుమూటఁగట్టుట. జా: చూ, ముద్దుగురియు ట. "మఱికొన్ని సంగతులు ముద్దులుమూటఁ గట్టఁజాలు". (శ్రీనివాసవిలాసము).

ముద్దె. దే. వి: చూ, ముద్దు. 2.

ముద్ర. సం. వి. ఆ. స్త్రీ.=ముద్దు. 1: చూ, ముద్దర; 2. ఉంగరము లోనగువానియందుఁ గల సంజ్ఞాక్షరములు; 3. ధాన్యపురాశిపై ముద్ర: బరగడ: అం. 4: చూ, అలంకారము. 3. ("చెప్పఁదలఁచినది పదములందుఁ జూపుట. ఉదా.—నితంబగుర్వీతన్వీ."); 5: చూ, నృత్తహస్తములు.

ముద్రగడ. మి. వి. రాజోదండము.

ముద్రణము. సం. వి. అ. న. 1. ముద్రించుట; 2.=ముట్టడి. ఆక్రమించినిర్బంధించుట: చూ, ముట్టడి. [పాత్తము: చూ, సంపుటము. 3.

ముద్రపత్రసంపుటము. సం. వి. అ. పుం. అచ్చు

ముద్రపలక. వా. మి. వి. (ధాన్యపురాశిపైన వేయు) ముద్రబల్ల: ముద్రబల్ల.

ముద్రబల్ల. వా. మి. వి.—పై.—"ముద్రబల్లవద్ద దెబ్బతిన్నట్లు"

ముద్రలు. అం: ఖేచరి, భూచరి, మధ్యమ, షణ్ముఖి, శాంభవి. (5).

ముద్రాంగుళీయకము. సం. వి. అ. న.=ముద్దుటుంగరము: చూ, ముదుటుంగరము.

ముద్రాక్షరశాల. సం. వి. ఆ. స్త్రీ. ముద్రాశాల, అచ్చుఁగూటము_అచ్చుకూటము: చూ, సదనము. 1.

ముద్రారక్షకము. అం: చూ, కళలు.

ముద్రారాక్షసము. అం. (ఈగ్రంథమును విశాఖదత్తుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు. [క్షరశాల.

ముద్రాశాల. సం. వి. ఆ. స్త్రీ: చూ, ముద్రా

ముద్రించు. సం. స. క్రి. 1. ముద్రాంకితము చేయు: అచ్చువేయు; వా. 2. చక్రాంకితము చేయు; 3. ఉత్తరములోనగువానిమీఁద సీలునొక్కు (కొట్టు.) [గరము.

ముద్రిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, ముదుటుం

ముద్రికము. అం: చూ, ఆసనములు.

ముద్రితము. సం. విణ. 1. ముద్రింపఁబడినది; 2. ముకుళింపఁబడినది: ముకుళితము; అం. 3: చూ, గమకములు.

ముధ. సం. వి. ఆ. స్త్రీ: చూ, వ్యర్థము.

మున్. దే. అవ్య: చూ, ముంగల. 3.

మునక. దే. వి. రూ-మునుక: చూ, స్నానము. 1.

మునగ. నై. వి.=మురంగి. రూ-మునుగ.*: చూ, శిగ్రువు.

మునస. దే.వి. ఏతపుమ్రానిమీఁదియరభాగము. (ఏతపుమ్రానిక్రింది యరభాగము మీఁట); తద్వి.—ముంగిసమ్రాను.

మునసపు(బు). వా. వి. రూ-మున్సపు. 1. (గ్రామాధికారి: అధ్యక్షుఁడు; 2: న్యాయాధికారి. "డిస్ట్రిక్టుమునసబు."

ముని. సం. వి.ఇ.పుం. 1. ఋషి(వశిష్ఠాది): చూ, సన్యాసి; 2: చూ, బుద్ధుఁడు; 3. అగిసియ*: చూ, శుకనాసము; దే. వి. (1) అత్యగ్రము; (2) యత్నము: చూ, సన్నాహము. 2; విణ. (3) వృత్తియందు మునుశబ్దము యొక్క అంత్యోకారమునకు ఇకారము వచ్చినరూపము. "మునివేళ్లు, మునిముచ్చు."

మునిఁగించు. దే. స. క్రి. 1. స్నానము చేయించు; వా. 2. (కనఁబడకుండునటుల పడవ లోనగునవి) నీటిలోమునుఁగునట్లు చేయు.

మునిఁగినవాఁడు. దే. విణ. ఆప్లుతుఁడు: చూ, స్నాతుఁడు.

మునికొంగు. దే. వి: చూ, రూ-ముంగొంగు.

మునికోల. దే. వి. 1: చూ, రూ-ముల్లుకోల; 2: కక్కసము, కమిచీ, కసము, కొరడా, చెబుకు, చేవుకు-చాకు, చేరుకోల-

చేకోల-చేఱుకోల-చేఱులకోల-చేర్లకోల, జోటి, తరటు-తఱటు, సంపెట-సమ్మెట, సాటి. (సం).—అర్కృషి, కశ, క్రికచారకము, తోత్త్రము, తోదనము, ప్రాజనము. (మిగతవానికి "చూ, సమ్మెట. 2.")

మునిచీఁకటి. దే. వి. (మును + చీఁకటి) ప్రొద్దుక్రుంకినతోడనే పర్వెడుపలుచేని చీఁకటి, మునిమునిచీఁకటి (అనికొందఱు.): చూ, మేచకము. 1.

మునిబ్రాహ్మణులు. అం: చూ, దశవిధబ్రాహ్మణులు. (కందమూలాదు లశనముగ గ్రహించి దాంతుఁడై తపోనిష్ఠగలిగి వేదశాస్త్రములను కర్తవ్యా కర్తవ్యములను గుర్తెఱింగి విశేషజ్ఞానముచే సత్యవాక్కుగలవారే బ్రాహ్మణులు. "శ్లో. ఫలమూలాశనో దాంతో తపస్వీ వేదశాస్త్రవిత్, కృత్యాకృత్య విశేషజ్ఞో సత్యవాఙ్మునిరుచ్యతే.").

మునిమనుమఁడు. దే. వి. (మును+మనుమఁడు.) ప్రపౌత్రుఁడు, పరంపదుఁడు. రూ—ముమ్మనుమఁడు: చూ, నూనుఁడు. 1.

మునిమనుమరాలు. దే. వి. ప్రపౌత్రి. రూ—ముమ్మనుమరాలు: చూ, నూన. 1.

మునిమాపు. దే. వి. (మును + మాపు): చూ, ప్రదోషము. 1. పా. 1, ఆ. 49.

మునిముంగల. ద్వి. వి. (ముంగల+ముంగల) ఎట్టఎదుట: చూ, మొట్టమొదలు.

మునిముచ్చు. దే. వి. (మును+ముచ్చు) 1: చూ, పశ్యతోహరుఁడు. 2. కళా. 3, ఆ. 188: చూ, చోరకుఁడు. 1; 2. పశ్యతోహరురాలు: చూ, చోరకుఁడు. 1. ("చూ, స్త్రీ.")

మునియేఁడు. దే. వి. (మును+ఏఁడు) రూ—మున్నేఁడు. నిరుటికి తొలియేఁడు: చూ, సంవత్సరములు. [2: చూ, వ్రతకాఁడు.

మునిషి. వా. వి. 1. తురకవేదువు చెప్పువాఁడు;

మునిసత్వ. అం: చూ, ద్వాదశసత్వాలు.

మునీంద్రుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, బుద్ధుఁడు; 2: చూ, సన్యాసి (ఋషి).

మును. దే.వి. 1.(రూ-మునుపు-మున్ను) ప్రాగ్వకాలము: చూ, మొదలు, 4; 2.(రూ-మునుపు-మున్ను) ఆరంభము: చూ, మొదలు 4; 3. అంతము, తుది. హరి. పూ. 7, ఆ. 198: చూ, నుద; అవ్య. 4: చూ, ముంగల.

మునుఁగు. దే. అ. క్రి. రూ-మున్గు. 1: చూ, మరణించు. సాం. మా. 36; 2. మునుక వేయు: చూ, స్నానమాడు; 3. అడఁగు. భో. 1, ఆ. 101: చూ, సుప్రిక్క. 4; 4: చూ, నశించు; 5. మఱుఁగుపడు: చూ, లాఁచు.

మునుఁగువాఁడు. దే. విశే. ఆప్లుతుఁడు: చూ, స్నాతుఁడు.

మునుక. దే. వి. రూ—మునుక. మునుఁగుట. 1: చూ, స్నానము. 1; 2. మునుక వేయుట. విజ. 1, ఆ. 121: చూ, స్నానము. 1.

మునుకు. దే. అ. క్రి. 1: చూ, సంతాపించు. జై. 7, ఆ. 115; 2. మాఱుపలుకు. భో. 5, ఆ. 66; 3. పలుకు. నై. 3, ఆ. 44: చూ, వచించు. [సన్నాహము.2.

మునుకువ. దే. వి. పూనిక. య. 3, ఆ.16: చూ,

మునుకొను. దే. అ. క్రి. రూ—మున్కొను: చూ, ముందుపడు,

మునుకోలు. దే. వి. మునుకొనుట. [నగ*.

మునుగ. వై. వి.=మురంగీ: చూ, రూ—ము

మునుగట్టు. ద్వి. వి. తూరుపుఁగొండ: చూ, పర్వతము.

మును-చీఁకటులవిచ్చు మొగ్గ. ద్వి. వి. చంద్రుఁడు. వేం. ఆం. 11: చూ, హిమాంశువు.

మునుచు. దే. ప్రే: చూ, రూ—ముంచు.

మునుపడు. ద్వి. అ. క్రి: చూ, మునుకొను.

మునుపు. దే. వి. రూ—మున్పు: చూ, రూ—మును. 1—2.

మునుము. దే. వి. రూ—మున్ము 1. పైరుపండిన పిదప కోయుటకేర్పఱచుకొనిన పరిమితి: పాయ; 2. వరుస, పంక్తి: చూ, శ్రేణి. 1; 3. ఎదురు: చూ, మంపర.1;4.ఎదుటిచోటు; 5: చూ, సేనాముఖము; 6:తలచేదనము-తలుచేదనము,ఒత్తడి, ఒత్తు,జేవరము; విణ. 7. తలచే. హరి. ఉ. 9, ఆ. 46: చూ, మొత్తము; వా.వి. 8. నాలునాలెడువరుస.

మునుముకొను. దే. అ. క్రి. వరుసపెట్టు.

మునులయిల్లు. వా. వి. ఆకుటిల్లు:చూ,సదనము.1.

మున్కొను. దే. అ. క్రి:చూ, రూ—మునుకొను.

మున్గు. దే. అ. క్రి:చూ, రూ—మునుఁగు. (మును కవేయుటకు.—పాండు. 4, ఆ. 196.)

మున్నడి. దే. అవ్య. క్రి. విణ. (మున్ను + అడుగు) ముందుగా: రూ—మున్నాడి.

మున్నరక. దే. వి. 1. తొలిదుక్కి: చూ, లాంగలము.1;2.ధైర్యము.విజ.3, ఆ. 144: చూ, స్థైర్యము. 1. [మున్నడి. పా.1, ఆ. 103.

మున్నాడి. దే. అవ్య. క్రి. విణ: చూ, రూ—

మున్నీటిచూలి. ద్వ. వి. క్షీరసాగరకన్యక:చూ, లక్ష్మి. 1. [దే. 10.

మున్నీటిపట్టి. ద్వ. వి:చూ, హిమాంశువు. సాం.

మున్నీటియగ్గి. ద్వ. వి: చూ, బడబానలము.

మున్నీరు. ద్వ. వి. (మును+నీరు): చూ, సముద్రము. పాండు. 2, ఆ. 109.

మున్ను. దే. వి: చూ, రూ—మును. 1—2.

మున్నూలు. దే. స. బ. (మూఁడు+నూలులు) మూఁడునూలులు.

మున్నూలు. దే.వి.త్రినూత్రి:రూ—మూన్నూలు. ముప్పిరి, ముప్పేట: చూ, నూత్రము. 1.

మున్నెరిక. దే. వి. పూర్వరాగమువలనఁ గలిగిన విరహతాపము.

మున్నేఁడు. దే. వి: చూ, రూ—మునియేఁడు.

మున్పు. దే వి: చూ, రూ—మునుపు.

మున్ము. దే. వి: చూ, రూ—మునుము.

మున్విపు. వా. వి: చూ, రూ—మునసపు (బు.)

ముప్పండ్రు. ద్వ. వి. బ. ముప్పదిమంది.

ముప్పటిలు. దే. అ. క్రి. రూ—ముప్పటిల్లు. చెల్లారు: చూ, సుక్కు. 4.

ముప్పటిల్లు. వా. అ. క్రి.—పై.—

ముప్పది. ద్వ. స.(మూఁడు+పది):ముప్పై(30).

ముప్పదియాకొండ్లది. ద్వ. వి. నిరతము, లోల, మిక్కిలియిచ్చగలది: చూ, స్త్రీ. [రిక్క.

ముప్పదిరెంటిగుంపు. ద్వ. వి. రేవతి: చూ,

ముప్పదిరెండాయుధములు. అం: (చూ, బాణము. 1. ఒ౫) బాణము, ఖడ్గము (కటారి); తోమరము (కోదండము), స్తోమము, చేరి, సృగము, శక్తి, యష్టి, భిండివాలము, పరిఘము, పరశ్వధము, గద, పాశము, ముద్గరము, ముసలము, శూలము, పాశము, చక్రము, ముసుండి, దండము, వజ్రము, అశని, హలము, అరిష్టము, క్రకచము, కుంతము, పరశువు, శంకువు, వేణువు, తోత్రము, కునూలము,త్రిశూలము.(32).(చూ, ఆయుధనామవిశేషములు. 657 పారట.)

ముప్పదిరెండు. ద్వ. వి: (సం).—ఆకృతి.

ముప్పరువునేల.దే. వి. క్రోశత్రయము: రూ—ముప్పర్వునేల. [పద్దుల పాత్రము.

ముప్పర్లు. వా. వి. చిరాలవర్ణాలులేని వరుస

ముప్పర్వునేల. దే.వి: చూ, రూ—ముప్పస్వనేల.

ముప్పలము. ద్వ. వి. (మూఁడు + పలము.) మూఁడుపలములు. [మూఁడుపాతికలు.

ముప్పాతిక. ద్వ. వి. (మూఁడు + పాతిక)

ముప్పావు. ద్వ. వి. (మూఁడు + పావు) మూఁడుపావులు. [మూఁడుపావులాలు.

ముప్పావులా. ద్వ. వి. (మూఁడు + పావులా)

ముప్పిడి. దే. వి. (మూఁడు+పిడి) చోఁకు: చూ, రిష్టి. 2. [పిడలు.

ముప్పిర. దే. వి. (మూఁడు + పిర) మూఁడు

ముప్పిరి. దే. వి. (మూఁడు + పిరి): చూ, మున్నాలు; విణ. 2. మూఁడుపిరులుగలది.
ముప్పిరిగొను. దే. అ. క్రి. 1. మూఁడుపిరులుగా పెనఁగొను; 2. పెనఁగొను. సర్వ. 10, ఆ. 140: చూ, వెంటిగొను.
ముప్పు. దే. వి. 1. వార్ధకము: చూ, స్థావిరము; 2: చూ, విపత్తు. రామా. 7, ఆ. 119.
ముప్పూఁట. దే. వి. (మూఁడు+పూఁట) మూఁడుపూఁటలు.
ముప్పె. వా. వి: చూ, వ్యాధుఁడు. 2.
ముప్పేట. దే. వి: చూ, ముప్పిరి.
ముప్పేటపేరు. దే. వి. త్రిసరము: చూ, హూపణిక. 2. (చూ, భూషణము.2.)
ముప్పై. వా. వి: ముప్పది. (30).
ముప్పొంగు. దే. అ. క్రి. (మూఁడు + పొంగు) మూఁడుపొంగులు పొంగు.
ముప్పొత్తులు. దే. వి. బ. (మూఁడు+పొత్తులు) అసడ్డ: చూ, సయాట.
ముప్పోకలాఁడు. దే. వి. (మూఁడు + పోకలు + ఆఁడు.) త్రిగుణాత్మకుఁడు: చూ, వేలుపు.
ముబ్బడి. దే. విణ: చూ, రూ—ముమ్మడుగు.
ముబ్బడించు. దే. అ. క్రి. ముమ్మడియగు: రూ—ముమ్మడించు.
ముబ్బాసవాల్గీము. ద్వ. వి: చూ, సూర్యుఁడు. ఆం, పదా. సుర. 21. [మంబె.
ముబ్బె. దే. వి. నితంబపార్శ్వము: చూ,
ముబ్బేడ. వా. వి. మూఁడు + బేడ) మూఁడు బేడలు.
ముముక్షుత్వము. అం: చూ, సాధనచతుష్టయము.
ముముక్షువు. సం. విణ. (ఉ). విడువనిచ్ఛగలవాఁడు.
ముమూర్ష. సం. వి. ఆ. స్త్రీ. చావనిచ్ఛ: చూ, వాంఛ. [గలవాఁడు.
ముమూర్షువు. సం. విణ. (ఉ). చావనిచ్ఛ
ముమ్మడి. దే. విణ: చూ, రూ—ముమ్మడుగు.
ముమ్మడించు. దే. అ. క్రి: చూ, రూ—ముబ్బడించు.
ముమ్మడుగు. దే. విణ. మూఁడురెట్లు: ముబ్బడి—ముమ్మడి.
ముమ్మనుమఁడు. దే. వి: చూ, రూ—మునిమనుమఁడు. [మునుమరాలు.
ముమ్మనుమరాలు. దే. వి: చూ, రూ—ముని
ముమ్మరము. దే. విణ. 1. అధికము. పంచ. నా. 3, ఆ. 84: చూ, హేరాళము. 2: చూ, విజృంభణము. [సందడించు.
ముమ్మరించు. దే. అ. క్రి. అతిశయించు: చూ,
ముమ్మాఱు. దే. వి. (మూఁడు + మాఱు) మూఁడుమాఱులు.
ముమ్మూఁడు. దే. స. (మూఁడు + మూఁడు). మూఁడుమూఁళ్లు: రూ—ముమ్మూడు. తొమ్మిది, ముత్తిగ. (చూ, ఓమ్.)
ముమ్మూడు. దే. స. (మూడు + మూడు)—పై.—
ముమ్మూల. దే. వి. మూఁడుమూలలుగలది.
ముమ్మొన. అం: చూ, మొనలు.
ముమ్మొనవాలు. ద్వ. వి. (మూఁడు + మొనవాలు) త్రిశిఖము, త్రిశూలము: చూ, బాణము. 1_3ర.
ముమ్మొనవాలుదాలుపు. ద్వ. వి. శూలి: చూ, శివుఁడు.
ముమ్మొనవాల్దంట. ద్వ. వి.—పై.—
ముమ్మోటు. దే. విణ. (మును + మోటు) మూఢశిరోమణి.
ముయ్యంచు. ద్వ. వి. (మూఁడు+అంచు) 1. మూఁడుమూలలు; విణ. 2. మూఁడుమూలలుగలది. [చూ, తృణము. 1.
ముయ్యంచుతుంగ. ద్వ. వి. మూఁడంచులతుంగ*:
ముయ్యగ్గి. ద్వ. వి. అగ్నిత్రయము: చూ, వహ్ని. 1. [నికలు, కుడపషట్కము.
ముయ్యడ. ద్వ. వి (మూఁడు+అడ) ఆఱు మా
ముయ్యాకుఁబొన్న. ద్వ. వి. (మూఁడు + ఆకు + పొన్న.) మువ్వంచొకు*: చూ, సాలపర్ణి.
ముయ్యాఱు. దే. స. (మూఁడు + ఆఱు) మూఁడుఆఱులు. 3 × 6=18.

ముయ్యేలగట్టు. ద్వి. వి. (మూఁడు + ఎల్ల + గట్టు) 1. మూఁడు ఎల్లలుకలియుచోటు: చూ, స్థానము. 1; 2. మూఁడుదారులుకలియుచోటు, త్రికము. స్కా. 3, ఆ. 34: చూ, మార్గము. 1. [దేశ్యం. 3 x 7=21.

ముయ్యేఁడు. దే. స. (మూఁడు + ఏఁడు) మూఁ

ముయ్యేఱు. దే. వి. (మూఁడు + ఏఱు) త్రిపథగ, గంగ: చూ, నది.

ముర. సం. వి. ఆ. స్త్రీ.=మరువము. వాసనగల మొక్క: చూ, రాజార్హము.(చూ, సల్లకి).

మురంగి. సం. వి. ఈ. స్త్రీ.=మునగ. కారు మునగ*: చూ, శిగ్రువు.

మురకనాటిబ్రాహ్మణులు. అం: చూ, ఆంధ్రులు. 653పొరట. (మురకనాడులు, చెన్నూరు ముగకనాడులు అని రెండువిధములు. శుక్లయజుర్వేదులు. కాత్యాయనసూత్రమువారు).

మురజబంధము. అం. (మర్దలబంధము): చూ, శబ్దాలంకారములు. (హేతువు. 2.)

మురజము. సం. వి. అ. పుం. 1. మృదంగము (దీనిమోఁతమూర్జన.): చూ, వీణె; అం. 2: చూ, ఆనద్ధవాద్యములు.

మురటి. దే. వి: చూ, పుచ్ఛము. ఆం. పదా. 5-7.

మురదారుసింగు. వా. వి: శంఖద్రావకము, కంకుష్ఠువు. (నిమ్మపండ్లరసమున నూతి ఎండించిన శుద్ధి.)

మురబ్బ. వా. వి. మురబ్బా. 1. పెంకితనము. మురబ్బీ; 2. అల్లపుమురబ్బాఅనులేహ్యము.

మురబ్బా. వా. వి.—పై.—

మురబ్బీ. వా. వి: చూ, మురబ్బ. 1.

మురమర్దనుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1. [(చూ, ముర).

మురము. దే. వి. అందుగు *: చూ, సల్లకి.

మురమురు. దే. వి. 1. మూల్గుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. అణుఁగుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

మురళి. సం. వి. ఈ. స్త్రీ. 1. పిల్లనఁగ్రోవి. పాండు. 1, ఆ. 164: చూ, వీణె; 2. అశ్వధారావిశేషము. పా. 2, ఆ. 101: చూ, హయము. [హేళనముచేయు.

మురళించు. దే. స. క్రి. తిరస్కరించు: చూ,

మురళ్యాదులుసుషిరములు. అం: చూ, వాద్యములు. [మొరాయింపు.

మురాయింపు. వా. వి. బుకాయింపు: చూ,

మురారి. సం. వి. ఇ. పుం. 1. కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1; 2. ఒకానొకకవి.

మురాళము. దే. వి. దిగదుడుపు: చూ, సురాళము. 1. [సురాళించు.

మురాళించు. దే. స. క్రి. దిగఁదుడుచు: చూ,

మురి. దే.వి. 1. కండకావరము, గర్వము. అచ్చ. కిష్కిం, కాం. 32: చూ, హంకారము; 2. నడకయందలి కులుకు: మురిపము - మురిపెము.

మురించు. దే. ప్రే: అంకించు, త్రిప్పు, త్రిప్పియాడు, మలపు, ముఱకటించు. తద్వి — కడుపులోత్రిప్పునకు.— గుండిగ్రించు-గూండిగ్రించు.

మురికాఁడు. దే. విశే. గర్విష్ఠుఁడు. అచ్చ. బాల, కాం. 199: చూ, హేరంబుఁడు.

మురికి. దే. వి. రూ-ముఱికి. మాలిన్యము: చూ, మలినము. 1.

మురికొను. దే. స. క్రి. (మురియు + కొను.) ఖండించు. ఉ, హరి. 6, ఆ. 10: చూ, సెలగు.

మురిడీగోలుసు. దే. వి. ముంజేతవేసికొనెడి బంగారు మెలికలగొలుసు: చూ, భూషణము. 2-౧౨-(౨౪)

మురిపము. దే. వి: చూ, మురి. 1-2. (గర్వమునకు.—ఉ, హరి. 1, ఆ. 57.)

మురిపెము. దే. వి.—పై.—; 3: చూ, విలాసము. 2; 4. శృంగారగర్వము: చూ, హంకారము.

మురియ. దే. వి. ముక్క: చూ, శకలము. 4.

మురియఁబడు. ద్వ. అ. క్రి. అతిశయించే. పంచ. నా. 1, ఆ. 282: చూ, సందడించే. 2.

మురియు. దే. అ. క్రి. 1. వడుమేనప్పుడు కులుకు; 2. గర్వించే: చూ, హంకరించే; 3. నివతిల్లు: చూ, పటిల్లు; 4. తెగు. హరి. ఉ. 2, ఆ. 60: చూ, వ్రక్కవాఱు; 5. పాకము చెడు: చూ, విఱుగు. 5.

మురుఁడు. సం. వి. అ. పుం మురుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

మురుగు. దే. వి. (రూ-మురు్గ-మురువు-మురు్వ.) 1. ముంజేతినగ: చూ, భూషణము. 2-౧౨-(౨౫); 2. అల్లిక వేసిన బంగారుకమ్మి.

మురము. దే. వి. అంచుగు*: చూ, సల్లకి. (రూ-మురమ.)

మురవనడ. దే. వి: చూ, మురళి. 2.

మురువు. దే. వి. రూ-మురు్వ. 1. గర్వము. య. 2, ఆ. 52: చూ, హంకారము; 2: చూ, సౌందర్యము; 3. శృంగారగర్వము: చూ, హంకారము; 4: చూ, రూ-మురుగు. 1; 5: చూ, రూ-మురుగు. 2; 6: చూ, విలాసము. 2; విశే. 7. సుందరము. బ్ర. 5, ఆ. 29: చూ, సౌందర్యము; 8. మంజులము: చూ, హృద్యము.

మురు్గ. దే. వి: చూ, రూ-మురుగు.

మురు్మరము. సం. వి. అ. పుం. 1. కుమ్ము; 2. సూర్యునిగుఱ్ఱము: చూ, హయము.

మురు్మరుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.

మురు్వ. దే. వి, విశే: చూ, రూ-మురువు.

ముఱకటము. దే. వి. ముఱకటించుట.

ముఱకటించే. దే. స. క్రి: చూ, మురించే.

ముఱకము. దే. వి. నిక్కు: చూ, హంకారము.

ముఱముఱమను. దే. అ. క్రి. కోపవికారము చూపు: ముఱముఱలాడు.



ముఱముఱలాడు. దే. అ. క్రి: చూ, ముఱముఱమను.

ముఱి. దే. వి. 1: చూ, శౌర్యము; విశే. 2. అల్పము: చూ, స్వల్పము; 3. కుత్సితము: చూ, హీనము. 1.

ముఱికి. దే. వి. 1. నింకిరి: చూ, మలము. 1; 2. కల్మషము: చూ, మలినము. 1.

ముఱికికాలువ. వా. వి. ముఱికినీరుపోవుకాలువ. (ఇది పంటకుపనికిరాదు) [గుసొడ్డి.

ముఱికిగుంట. వా. వి. పీతిరిగుంట; చూ, మఱుఁ

ముఱికిచెమట. దే. వి. కొంచే: చూ, స్వేదము.

ముఱికినాడు. దే. వి. ఒక దేశము. రూ-ములికినాడు-మురికినాడు (అనికొండఱు) (చూ, మురకనాటి బ్రాహ్మణులు.) [చకము. 1.

ముఱిచీఁకటి. దే. వి. గబ్బుచీఁకటి: చూ, మే

ముఱిముఱి. దే. విశే. కొంచెముకొంచెము: చూ, స్వల్పము.

ముఱిముఱిచీఁకటి. దే. వి: చూ, ముఱిచీఁకటి.

ముఱియు. దే. అ. క్రి. గర్వించే, రూ-మురియు. అచ్చ, కిష్కిం, కాం. 72: చూ, హంకరించే. [యు; 2: చూ, పీయూషము.

ముఱు. దే. వి. రూ-ముఱ్ఱు. 1: చూ, మురి

ముఱుగు. దే. అ. క్రి. 1: కుళ్ళు-క్రుళ్ళు; 2: చూ, సదమదమగు. మార్క. 2, ఆ. 41.

ముఱుగుడు. దే. విశే. ముఱిగినది. స్వా. 4, ఆ. 37: చూ, వి. ముంపు.

ముఱుతోవ. దే. వి. (ముఱుగు+తోవ.) దుర్గంధమగుదారి: చూ, మార్గము. 1.

ముఱ్ఱు. దే. వి: చూ, రూ-ముఱు.

ముఱ్ఱుఁబాము. దే. వి: చూ, ఖాతులాహి.

ముఱ్ఱుఁబాలు. ద్వ. వి: చూ, రూ-ముఱు. 2.

ముఱ్వు. దే. వి: చూ, రూ-మురువు. 2.

ములక. దే వి. రూ-ములుక*: చూ, సింహి. 2. (ఇదికప్రిములక, తెల్లములక, పెద్దములక అని త్రివిధము.)

ములకాలకఱ్ఱ. వా. వి: చూ, ములుకోల. (ఉత్తర సర్కారులలో వాడుక.)

ములికి. దే. వి. రూ—ముల్కి. 1. అంప: చూ, బాణము. 1; 2. బాణపుటలుఁగు: చూ, బాణము. 1; 3. బొంగరపుముల్లు; వా. 4. మనసుననాటిన మాట: చూ, శబ్దము. 2

ములు. దే. వి. రూ—ముల్లు. 1. కంటకము: చూ, సితాగ్రము; 2. నీవారాదిశూకము: చూ, సితాగ్రము; 3. త్రాసుముల్లు, మొల: చూ, సితాగ్రము; 4. మల్లయుద్ధాయుధాగ్రము: (బ) ముళ్లు.

ములుక. దే. వి: చూ, రూ—ములక*.

ములుకత్తి. ద్వ. వి. ముల్లుతీసెడుకత్తి: చూ, రిష్టి. 2.

ములుకోల. దే. వి. 1. (ములకాలకఱ్ఱ): చూ, రూ—ముల్లుకోల; 2. తోత్త్రము: చూ, రూ—ముల్లుకోల.

ములుగ. దే. వి: గరియ-గరుగు-గఱుగు*.

ములుగు. వై. వి. 1.=మూలక. బొక్కసము: చూ, పంటసాల; దే. వి. 2: చూ, రూ—మూలుగు. 1; అ. క్రి. (రూ—మూలుగు—మూల్గు.) 3. నొప్పిచే ధ్వనించు. ఉ, హరి. 6, ఆ. 77: చూ, రూ—మూలుగు. 3; 4. అఱచు: చూ, శబ్దించు. [మొగబీర.

ములుగొలిమిడి. దే. వి. ఇక్షురము*: చూ,

ములుగోరంట. ద్వ. వి. ఝింటి*: చూ, సహ. 2.

ములుచీఁత. దే. వి: చూ, రూ—ముల్లుచీఁత*. పర. 5, ఆ. 185.

ములుచే. దే. విణ. 1. ధూర్తుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2: చూ, మూఢుఁడు. కళా. 6, ఆ. 267; 3. తక్కువ: చూ, వెలితి. 2. [వృత్తము. 6 (బెడిదము. 5.)

ములుచేఁదనము. దే. వి. గట్టిదనము: చూ,

ములుజెముడు. ద్వ. వి: (సం).—అలంబుషము, త్రికంటకము*. [15: చూ, వల. 1.

ములుతారు. దే. వి. ఒకవల. హరిశ్చ. 2, ఆ.

ములుతోఁటకూర. దే. వి. ముళ్లతోఁటకూర*: చూ, మారిషము. [త్రాసు.)

ములుత్రాసు. దే. వి. చిన్నత్రాసు: చూ,

ములుదోస. దే.వి. రోమశి*: చూ, హరివాలుకము.

ములుదోసతీఁగె. దే. వి.—పై.— [సూకరము.

ములుపంది. దే. వి. ఏదు, శల్యము: చూ,

ములుబంతి. ద్వ. వి. ఒకానొకచోరసాధనము, గద్దగోరు-గ్రద్దగోరు, గరుడిగోరు, తలముళ్లు, బలపము: చూ, రిష్టి. 2.

ములుము. దే. వి. బావులనీళ్ళు పాఱించిపండించెడుపొలము: చూ, హరిప్రియ. 2 (భూమి. 1.)

ములుమోదుగు. దే. వి: చూ, రోహి. 2.*.

ములువాలుగ. దే. వి. ఒకచేఁప: చూ, మత్స్యము. 1. [వెంపలి.

ములువెంపలి. దే. వి. కంటకపుంఖి*: చూ,

ములువెలఁగ. దే. వి. ఫుల్లవెలఁగ- చతురశ్రికము, గ్రంథిలము, కశేరుకము, కంటకకపిత్థము*: చూ, వెలఁగ.

ములువెఱమ. దే. వి: చూ, వికంకతము. 1*.

ములునూపు. దే.అ.క్రి. 1.అతిశయించు: చూ, సందడించు; వా. 2.త్రాసుముల్లుబరువువైపుఒరగు.

ముల్కి. దే. వి: చూ, రూ—ములికి.

ముల్చ. దే. విణ. 1: చూ, రూ—ములుచే. 2. పర. 3, ఆ. 198; 2: చూ, ములుచే. 3.

ముల్లంగి. వై. వి.=మూలకమ్: చూ, హస్తికంద. *.

ముల్లంగిపిట్ట. ద్వ. వి: చూ, పక్షి.

ముల్లముస్తె. దే. వి: చూ, ముల్లుచీఁత*.

ముల్లాకుటాయి. దే. వి. ఒకరకముపత్రిపరశువు: చూ, వృశ్చినము.

ముల్లియ. వై. వి. 1.=మూత. రూ—ముల్లె: చూ, మూట; 2: చూ, ముడుపు. 1; 3: చూ, ముడుపు. 2; 4: చూ, ముడుపు. 3.

ముల్లియవిప్పు. ద్వ. వి. మూటలదొంగ: చూ, హారకుఁడు. 1.

ముల్లు. దే. వి: చూ, రూ-ములు. [సిళ్ళు

ముల్లుకోల. వా. వి. రూ-ములుకోల: చూ,

ముల్లుచీఁత. దే. వి. (ముల్లు+ఉచ్చిఁత) రూ-ములుచీఁత*: చూ, శంఠ. 5.

ముల్లుమోపుట. జా. పక్షపాతము లేకుండుట. "నెలయంగ నశ్వమేధంబులు......ధర్మము వలనన ములుమూపు." (భారతము.) (చూ, ములుమూపు. 2.)

ముల్లువుచ్చికొట్టడచే. వా. అ. క్రి. మునుపటి కంటె నెక్కువబాధకలుగు.

ముల్లె. వై. వి.=మూఁత: చూ, రూ-ముల్లియ.

ముల్లెవిప్పువాఁడు. ద్వ. వి: చూ, ముల్లియవిప్పు.

మువురు. దే. స. బ: చూ, రూ-ముగురు.

మువ్వ. ద్వ. వి. (మూఁడు + వా) 1. మొనలో మూఁడుసందులుగల పెద్దగజ్జె, గజ్జియ: చూ, భూషణము. 2-౧౦-(3); 2. ఒకపట్టణము. రూ-మువ్వ: చూ, సీమ (1) (దేశములు.)

మువ్వంచె. ద్వ. వి. (మూఁడు + పంచె)1: మూఁడుపంచెలు; విణ. 2. మూఁడుపంచెలుగలది.

మువ్వంచాకు. ద్వ. వి.(మూఁడు+పంచె+ఆకు): చూ, ముయ్యాకుఁబొన్న*.

మువ్వంటు. దే. వి. (మూఁడు+అంటు) నెలకు లోపలి మూఁడుపురుడులు. హరి, ఉ. 4, ఆ. 251.

మువ్వకోడె. దే. వి. మువ్వపసరము, కాఁడికిని గంతకును క్రొత్తగాఅలవరించెడియెద్దు: చూ, వృషభము. 1. [శార్దూలము. 1.

మువ్వగలవన్నెమెకము. ద్వ. వి. పెద్దపులి: చూ,

మువ్వదోనె. ద్వ. వి. అడుగునఒంటిపలకగల దోనె: చూ, పడోడము.

మువ్వన్నె. ద్వ. విణ. మూఁడురంగులుగలది.

మువ్వన్నెకాఁడు. ద్వ. వి: చూ, సూర్యుఁడు.

మువ్వన్నెమెకము. ద్వ. వి. పెద్దపులి: చూ, శార్దూలము. 1. [బాణము. 1.

మువ్వన్నెవిల్లు. ద్వ. వి. ఇంద్రధనుస్సు: చూ,

మువ్వపసరము. దే. వి: చూ, మువ్వకోడె.

మువ్వీసము. దే. వి. మూఁడువీసములు.

ముష్వురు. దే. స. బ: చూ, రూ-మువురు.

మువ్వేలుపులయిక్క. దే. వి: చూ, సూర్యుఁడు.

ముషిణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, విషముష్టి* (వీనిగింజలు చిత్తవేళ్లగసమున రెండుజాములు వండినశుద్ధి.)(చర్మరోగములుహరించును),

ముషితము. సం. విణ. 1. దొంగిలఁబడినది: రూ-మూషితము: చూ, హృతము; 2. వఞ్చకఁబడినది.

ముష్కకము. సం. వి. అ. పుం.=మొక్కము. (రూ-ముష్కరము-ముష్కళము)*: చూ, మొక్కము.

ముష్కము. సం. వి. అ. పుం. 1:—పై—; 2: చూ, వృషణము; 3: చూ, మొత్తము. 2.

ముష్కరము. సం. వి.అ.పుం.=మొక్కరము *: చూ, మొక్కము.

ముష్కరుఁడు. సం. విణ.=మొక్కలుఁడు: చూ, వ్యాఘుఁడు. 2. [ముష్కరము.

ముష్కళము. సం. వి. అ. పుం: చూ, రూ-

ముష్టి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. కత్తిపిడి: చూ, రిష్టి. 2. (పిడి. 2.); 2. పిడికిలి, సంగ్రాహము: చూ, పిడి. 1; 3: చూ, సమృద్ధి; 4.=ముసిఁడి*: చూ, ముషిణి; పుం. 4. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజకము. 1; వా. వి. 5. బిచ్చము: చూ, వేఁడికోలు; అం. 7: చూ, అసంయుత హస్తములు.

ముష్టితాడనము. అం: చూ, తాడనములు.

ముష్టింపచుఁడు. సం. విణ. దరిద్రుఁడు: చూ, లొల్లెగాఁడు (బీదవాఁడు.)

ముష్టిప్రికరణము. అం: చూ, ప్రమేయములు.

ముష్టిబంధము. సం. విణ. 1. గట్టిగాపిడికిలించుట, సంగ్రాహము: చూ, హస్తము. 1; 2. పిడికిలి, సంగ్రాహము: చూ, హస్తము. 1.

ముష్టిస్వస్తికము. అం: చూ, నృత్తహస్తములు.

ముసగెస. దే. వి: చూ, గుసగుస.

ముసద్ది. వా. వి. 1: చూ, లెక్కవాఁడు; 2: చూ, లేఖకుఁడు.

ముసద్దీపేచి. వా. వి. 1. వ్రాఁతరుసుము ముట్టనివిషయములో వ్రాఁతకాఁడు వ్రాఁతయందు చూపెడులోపము. "ముసద్దీపేచీయుండరాదు."; 2. మధ్యవర్తియొక్క మడతసంభాషణము; 3. ఉభయవాదులయొక్క భావములు విడకపోవుట.

ముసనాబు. దే. వి. అందలముప్రక్క తెర.

ముసముస. దే. వి. 1. ముసురుట లోనగువానియందలిధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. కోపమునఁగలుగు చిఱచిఱ; 3. పందిమూర్కొనుట యందగు ధ్వన్యనుకరణము. భాగ. 3, ఆ. 413: చూ, హూహూ.

ముసముసమను. దే. అ. క్రి. రూ-ముసముసయను. 1. ముసముసయనిశబ్దించు: చూ, శబ్దించు; 2. చిఱచిఱలాడు, మండు: చూ, వెలుఁగు. 5.

ముసముసయను. దే. అ. క్రి.—పై.—

ముసరు. దే. అ. క్రి: చూ, వ్యాపించు. భో. 3, ఆ. 176.

ముసలము. సం. వి. అ. పుం, న. రూ-ముషలము. 1: చూ, రోఁకలి; అం. 2: చూ, ముప్పది రెండాయుధములు; 3: చూ, అస్త్రములు.

ముసలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఉడుము: చూ, బిలేశయ; 2. ఎలుకజీడి*: చూ, స్ఫోటశోఫ; 3: చూ, నేలతాడి*; 4. రూ-ముషలి. బల్లి: చూ, హాలాహలము. 2; న. పుం. 5: చూ, బలరాముఁడు; దే. విణ. (1) వృద్ధు: చూ, స్థావిరము.

ముసలితనము. వా. వి: చూ, ముసలి (1).

ముసలిది. దే. విణ: చూ, ముదియది.

ముసలివాఁడు. దే. విణ: చూ, స్థవిరుఁడు.

ముసల్మాను. వా. వి. తురక, మ్లేచ్ఛుఁడు.

ముసల్యుఁడు. సం. విణ. రోఁకటిచేతఁ జంపఁదగినవాఁడు. [చూ, రాజార్హము.

ముసాంబ్రము. దే. వి. ఒకానొకమందువస్తువు:

ముసాబు. వా. వి: చూ, నానుడువాన.

ముసాయిదా. వా. వి. చిత్తువ్రాఁత, మతలబు, మసోదా. [రామా. 8, ఆ. 230.

ముసి. దే. విణ. బొంకు: చూ, వితథము. 1.

ముసించు. దే. అ. క్రి: చూ, నశించు.

ముసిఁడి. వై. వి.=ముష్టి: చూ, ముష్టిణి*.

ముసిణి. వై. వి.=—పై.— [ము. 1.

ముసినగవు. దే. వి. చిఱునగవు: చూ, హాస్య

ముసిముసినగవు. దే. వి.—పై.—

ముసిముసినవ్వు. దే. వి.—పై.—

ముసుండము. సం. వి. అ. పుం. కొయ్యగుదియ: చూ, ముద్గరము.

ముసుండి. సం. వి. ఈ. స్త్రీ. 1.—పై.—; అం. 2: చూ, ముప్పదిరెండాయుధములు.

ముసుఁగు. దే. వి. కప్పుడు: చూ, వ్యవధానము. 3.

ముసుఁగుడు. దే. వి.—పై.—

ముసుఁగుడుపడు. ద్వి. అ. క్రి. కప్పుడుపడు: రూ-ముసుఁగుపడు, ముసుఁగువాఱు.

ముసుఁగుబొంద. దే. వి. మట్టలుఊడని చిన్నతాడి*: చూ, శ్రీతాళము.

ముస్సుఁగుపడు. ద్వి. అ. క్రి: చూ, రూ-ముసుఁగుడుపడు. నిర్వ. 10, ఆ. 140. [ఆ. 101

ముసుఁగువాఱు. దే. అ. క్రి.—పై.— వు. 1,

ముసురు. దే. వి. రూ-ముసువు. 1: చూ, నానుడువాన; 2. వర్షము: చూ, వాన. 1.

ముసురుకవియు. దే. అ. క్రి: చూ, వ్యాపించు.

ముసురుకొను. దే. అ. క్రి.—ప్రై.—

ముసురుమూతి. దే. వి. కోపవికారముగల మొగము: చూ, వదనము. 2.

ముసురుమూతివాఁడు. దే. విశ. కోపవికారముగల మూతివాఁడు.

ముసువు. దే. వి: చూ, రూ-ముసురు. 1—2.

ముస్త. సం. వి. ఆ. స్త్రీ. (రూ-ముస్తకము-ముస్తియ-ముస్తె.) 1. నిడుముస్తె*: చూ, ముస్తకము. 2; 2. కైవడిముస్తె*: చూ, ముస్తకము. 1.

ముస్తకము. సం. వి. అ. పుం,న.1.=ముస్తా. తుంగముస్తె. (చూ, తృణము 1లో తుంగముస్తె)*. 1: కుటంనటము-కుటన్నటము, కైవర్తము, కైవర్తముస్తకము-కైవర్తముస్తకము, కైవర్తి-కైవర్తిక, కైవర్తిముస్తకము-కైవర్తీముస్తకము, గోనర్దము, గోపురము, ఘనము, జలదము, దాశపురము, నాగము, నాదేయము, పరిపేలవము, ప్లవము,ముస్త, మేఘనామము, మేఘము, వానేయము. (తె).—కయివడి (చూ, 1330పొరట)-కైవడి,కయివడిముస్తె-కైవడిముస్తె, ముస్తియ-ముస్తె. *; 2. నిడుముస్తె (చూ, తృణము 1లో తుంగగడ్డి)*: ముస్త, మేఘనామము, మేఘము, రాజకశేరుక. (తె).—తుంగ,తుంగముస్తె, నిడుముస్తె, ముస్తియ-ముస్తె. తద్వి.—౧. భద్రము, భద్రముస్తకము; ౨. చక్రిల.(తె).—పటుప్రముస్తె (చూ, తృణము 1లో గుండ్రతుంగ); (మఱియు పచ్చతుంగముస్తె, కోలతుంగముస్తె మున్నగునవి.): చూ, హారిత. (తృణము.1.)

ముస్తాదు. వా. విశ. 1. సిద్ధమైనది:రూ-ముస్తాబు; 2. ఆయత్తము: చూ, సన్నాహము. 2.

ముస్తాబు. వా. విశ.—ప్రై.—వి. 3.దుస్తులులో నగునవి ధరించుకొనుట.

ముస్తియ. వై. వి.=ముస్తక: చూ, ముస్తకము. 1—2.*.

ముస్తీదు. దే. విశ: చూ, ముస్తాదు. 2. ఉరా. 4, ఆ. 278.

ముస్తీబు. వా. విశ: చూ, రూ-ముస్తీదు.

ముస్తె. వై. వి.=ముస్తక:చూ, రూ-ముస్తియ.* (నిడుముస్తెకు.—స్వా. 2, ఆ. 7.)

ముస్తెలమేపరి. ద్వి. వి. పంది: చూ, సూకరము.

ముహుః. సం. అవ్య: చూ, మాటిమాటికి.

ముహుర్తము. సం. వి. అ. పుం, న: రూ-ముహూర్తము.= మూరతము-మూరుతము-మూర్తము. 1. పండ్రెండుక్షణముల కాలము; 2. రెండుగడియల కాలము.

ముహుర్భాష. సం. వి. ఆ. స్త్రీ. అనులాపము: చూ, శబ్దము. 2.

ముహూర్తభాగము. పా. యాత్రి పరీక్ష గృహారంభాదులకును, షోడశమహాకర్మములు మొదలగువానికిని మంచిచెడ్డలు దీనివలనఁ దెలిసికొనఁబడును. కాలామృతము మొదలగు గ్రంథములిందుకొఱకేర్పడియున్నవి.

ముహూర్తము. సం. వి. అ. పుం, న: చూ, రూ-ముహుర్తము.

ముళ్ళమాటలు. జా. మాయమాటలు. "పలుదెఱఁగు ముళ్లమాటల, కలహమెకల్యాణమని." పారి. 1, ఆ. 85.

ముళ్లయతి. మి. వి. నారదుఁడు:చూ, సన్యాసి.

ముళ్లపంగ. దే. వి. కత్తెరపంగ*: చూ, వంగ.

ముళ్లు. వా. వి బ. 1: చూ, ములు. 4; వా. 2. చిక్కులు. "మారాముళ్లు."

## మూ

మూ. దే. విశ. వృత్తియందు మూఁడుశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. "మూనాళ్ళు".

మూఁక. దే. వి. 1: చూ, సమూహము; 2.దండు: చూ, సేన. 1;అం.3: చూ, దూతీచతుష్టయము.

మూఁకవిప్పు. దే. విణ. చెదరఁగొట్టునది. స్వా. 4, ఆ. 108.

మూఁకుడు. ద్వ. వి. (మూఁత + కుటుక) 1. తట్టువంటి మట్టిపాత్రము: చూ, పాత్రము. 6-రట; 2. ఇత్తడిమూఁకుడు. పాండు. 3, ఆ. 201: చూ, పాత్రము. 6-రట; 3. మూయుటకుఁదగిన మూఁకుడులోనగునది: మూఁత.

మూఁగ. దే. వి. 1: చూ, దోమ; 2: చూ, పక్షి; వై. విణ. 3.=మూక: నోరుమెంగ, మఱువ, మెుంగ, మూఁగవాఁడు, మూఁగి, మూత.(సం).—అభాషణుఁడు, అవాచీనుఁడు, మూకుఁడు. తద్వి.—ం: పుట్టుమూఁగ; -అ: (సం) కలంబకుఁడు. [ఉ,హరి.4,ఆ.92.

మూఁగఁబాఱు. దే. అ. క్రి: చూ, వ్యాపించు.

మూఁగతీఁట. ద్వ. వి. ఒడలిపై దట్టముగా పేలిన తీఁట: చూ, విదర్చిక.

మూఁగబోతు. ద్వ. వి. తుషసమేత ధాన్యములు: మూన, మూస: చూ, స్తంబకరి (ధాన్యము)

మూఁగబిట్టుకోడి. ద్వ. వి: చూ, పుంజు.

మూఁగమొగ్గలు. ద్వ. వి. వికసించేని మొగ్గలు.

మూఁగవాఁడు. ద్వ. వి. నాలుక లేనివాఁడు, కొండనాలుక లేనివాఁడు (అనికొండఱు): చూ, మూఁగ. 3.

మూఁగి. వై. విణ: చూ, మూఁగ. 3.

మూఁగిమూసానమ్మ. వా. వి: చూ, రూ-ముంగిమూసానమ్మ. [కళా. 3, ఆ. 16.

మూఁగు. దే. అ. క్రి: చూ, వ్యాపించు.

మూఁడు. దే. స. రూ-మూడు: చూ, రెండొకటి; అ. క్రి. 2. కలుగు: చూ, సంభవించు; 3. ముగియు: చూ, సరిపోవు. 3.

మూఁడుఅంకములుగలవి. అం: చూ, త్రియము.

మూఁడుచు. దే. ప్రే. మూఁడఁజేయు, కలిగించు: రూ-మూడ్చు.

మూఁడునొకటి. వా. స: చూ, నాలుగు.

మూఁడుపూవులాఱుకాయలు. జా. అభివృద్ధిప్రతిపువ్వున కొక్కొకకాయ సహజము. ఇచ్చట పువ్వునకు (రెండుకాయలు చెప్పుట అతిశయకథనము. "మూఁడుపూవులాఱు కాయలుగా నున్నదని" (ధర్మజ రాజసూయము.)

మూఁడుమాటలాఱుతప్పులు. జా. ఎక్కువ తప్పులు. (కళాపూర్ణోదయము.)

మూఁత. దే. వి. 1. అడ్డపాటు: చూ, స్థగనము; 2: చూ, మూఁకుడు. 3; 3. కనుతెప్ప మూఁత: చూ, పిహితము; వా. 4. (సీసాకు వేయు) బిరడ: చూ, బిరడ. 2.

మూఁతబల్ల. దే. వి. వాచోవుపట్టె.

మూఁపు. దే. వి. అంసము, భుజశిరము: చూ, స్కంధము. 1. [స్కంధము. 1.

మూఁపురము. దే. వి. ఎద్దుభుజశిరము: చూ,

మూకాంబ. అం: చూ, అంబ. 5.

మూకుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకరకరాక్షసుఁడు: చూ, రాక్షసుఁడు. 1; విణ. 2.=మూఁగ—మెుంగ: చూ, మూఁగ. 3.

మూగురు. దే. స: చూ, రూ-ముగ్గురు.

మూగేలు. దే. వి. చెంచు: చూ, మూషికము.

మూచూచు. దే. స. క్రి. (మూతి + చూచు): చూ, మూర్కొను.

మూచూచుట. దే. వి: చూ, మూర్కొనుట.

మూజోవాని. వా. వి. నోటిమాట.

మూట. వై. వి.=మూత: చిప్పము-చిప్పెము, ముల్లియ-ముల్లె, బొక్కసా.(సం)..మూతము.

మూటఁగట్టుకొనుట. జా. సొగసుగానుండుట. "ముద్దులమూటఁగట్టుతనపట్టి" (ధర్మజరాజసూయము); "ముద్దులమూటఁగట్టి." (రసికజనమనోరంజనము).

మూటికిముడివేయుట. జా. మొండికెత్తుట. "మూటికి ముడివేసినవారికి సిగ్గేమి, యెగ్గేమి." (ధర్మజరాజసూయము.)

మూటము. దే. వి: చూ, రూ-ముటము.

మూటికి. వా. వి. దాహమునకు. "పంతులు గారూ! మూటికివెళ్లెదము అని బాలబాలికలు మూఁడువేళ్లుచూఁపి చూపెదరు."

మూడమంచు. దే. వి. దట్టమైనమంచు,హిమాని: చూ, హిమము.

మూడవకోలము. ద్వ. వి. వైశ్యకులము.

మూడవకోలమమనిసి. ద్వ. వి: చూ,వైశ్యుఁడు.

మూడవమూల. దే. వి: (సం).—అనంత, వాయవ్యము: చూ, పొరిత్తు. 1. [ఆ. 79.

మూడి. దే. వి: చూ, రూ—ముడ్డి. కళా. 2,

మూడిగాలి. దే. వి: చూ, రూ—ముడిగాలి.

మూడు. దే. స. (రూ-మూఁడు-మూన్): చూ, రూ—మూఁడు. [నొకటి.

మూడునొకటి. వా. స: చూ, రూ—మూఁడు

మూడ్చు. దే. ప్రే: చూ, రూ—మూఁడుచు.

మూఢకము. అం. 1: చూ, రదక్షతములు; 2: చూ, దంతక్షతములు.

మూఢత్వము. పా: చూ,అశ్వహృదయపరిజ్ఞానము.

మూఢుఁడు. సం. విణ.=మొండి-మోటు-మొద్దు. 1. తెలివి లేనివాఁడు: చూ, స్తబ్ధుఁడు; 2. బాలుఁడు: చూ, శిశువు.

మూతము. సం. వి. అ. న. 1. రాజోలు చేతిక్రిఁద నుంచుకొను తలగడ: చూ, లోడు; 2.=ముడి, బొక్కిసా, ముల్లె:చూ, మూట; విణ. 3. కట్టఁబడినది: చూ, సితము. 4.

మూతి. దే. వి. 1. నోటిపైభాగము: చూ, వదనము. 1; 2. ముఖము: చూ, వదనము. 2.

మూత్తదుబ్రాహ్మణులు. అం. వీరు కేరళదేశస్థులు: చూ, కర్ణాటకులు.

మూత్రకృచ్ఛ్రము. సం. వి. అ. న: అశ్మరి. (తె).—ఉబ్బరము, నీరుకట్టు, నీరుకట్టుతెవులు; తద్వి.—౧. ఆనాహము, నిబంధము. (తె).—ఇరువాయికట్టు; ౨. నీరుచుఱుకు; ౩. నీరుడి; ౪. మధుమేహము.

మూత్రకోశము. సం. వి. అ. న: క్లోమము. (తె).—ఉచ్చబుడ్డ, నీరుతిత్తి.

మూత్రపిండము. సం. వి. అ. న. బ.(కిడ్నీస్): చూ, వృక్కా. 2. [చూ, దోస.

మూత్రఫల. సం. వి. ఆ. స్త్రీ. చేఁదిదోస*:

మూత్రము. సం. వి. అ. న: ఉత్సము, ఏకాంగులము, కల్కము, కాయజలము, గుహ్యనిష్యందము, జలము, ప్రస్రావము, మేహము. (తె).—ఉచ్చ, కాలుమడి-కాల్మడి, నీరు, నీరుముట్టు తద్వి.-౧. ఆవుఉచ్చకు.—గోంబు, గోజలము, గోద్రవము, గోనిష్యందము, గోమూత్రము, గోవిరేచనము, పంచితము; ౨. విడువఁదగిన మూత్రమునకు.— మీఢము, మూత్రితము; అం. 2: చూ, లక్షణాంగములు. (ఉచ్చ)—పురుషునకు.- విరివిగ దక్షిణావర్తముగ నొకధారయైనరాజగు. రెండుధారలైన ధనియగు. బహుధారలైన దరిద్రుఁడగు. ధ్వనియుక్తమైన సుఖియగు. నిశ్శబ్దమైన దరిద్రుఁడగు.)

మూత్రగంధ్రము. అం: చూ, రంధ్రములు.

మూత్రల. సం. వి. ఆ. స్త్రీ: చూ, మూత్రఫల.*.

మూత్రించు. సం. అ. క్రి: చూ, కాలుమడుచు.

మూత్రితము. సం. వి. అ. న: చూ, మూత్రము.

మూత్రితుఁడు. సం. విణ. నీరు (ఉచ్చ)విడిచిన వాఁడు. [రుజోవు-

మూదల. దే. వి. (మూల+తల) తారకాణ: చూ,

మూదలించు. దే. స. క్రి. 1: చూ, తారకాణించు. హరి. ఉ. 6, ఆ. 236; కళా. 8, ఆ. 197; 2: చూ, హెచ్చరించు. 1.

మూదలిక. దే. వి: చూ, రూ-మూదల.

మూదేవి. వా. వి: చూ, పెద్దమ్మ. 1.

మూన. దే. వి. 1. వస్త్రగాలితముచేయఁగా

రాలక నిలిచినది; 2. రాగులు, ఆముదాలు, మేలు రాసికాఁగా మిగిలినపొల్లు; 3: చూ, మూఁగబోతు.

మూను. దే. స. క్రి. వస్త్రగాలితము చేయు.

మూన్నాళ్ళపట్టపగలు. జా. మూఁడురోజుల మధ్యాహ్నము, స్వల్పకాలము. "మూన్నాళ్ల పట్టపగటి సిరికే పట్టపగ్గములు లేవు." (ధర్మజ రాజసూయము.)

మూన్నూలు. దే. వి: చూ, రూ-మున్నూలు.

మూయి. దే. వి. అడ్డపాటు: చూ, స్థగనము.

మూయు. దే. స. క్రి. కప్పు, మూఁతపెట్టు (అని కొందఱు): చూ, స్థగనముచేయు.

మూయుట. దే. వి కప్పుట: చూ, స్థగనము.

మూర. దే. వి. 1. రెండుజేనలకొలఁది: చూ, హస్తము; విణ. 2. నిడుపైనది: చూ, సోఁగ.3.

మూరకోక. దే. వి: చూ, బారుచేఁపు.

మూరకోల. వా. వి. అరగజేముబద్ద.

మూరతము. వై. వి.=ముహూర్తము: చూ, ముహుర్తము.

మూరిఁబోవు. దే. అ. క్రి. 1: చూ, విజృంభించు. హరి. ఉ. 4, ఆ. 45; 2: చూ, సందడించు; 3: చూ, వర్ధిల్లు. మార్క. 6, ఆ. 235; 4: చూ, సిద్ధించు. మార్క. 7, ఆ. 185; 5: చూ, నశించు. భాగ.6, స్కం.135.

మూరు. దే. అ. క్రి: చూ, సందడించు. వి, పు. 7, ఆ. 100. [చూ, రూపగంధ *.

మూరుకొండ. ద్వ. వి. రూ-మూర్కొండ:

మూరుకొను. దే.స.క్రి: చూ, రూ-మూర్కొను.

మూరుకొనుట. దే.వి: చూ, రూ-మూర్కొనుట.

మూరుతము. వై. వి.=ముహూర్తము: చూ, ముహుర్తము. 1—2.

మూరెఁడు. దే. అప. మూరపరిమాణము.

మూర్కొండ. ద్వ.వి: చూ, గ్రా-మూరుకొండ*.

మూర్కొను. దే. స. క్రి. (రామా. 4, ఆ. 66.): రూ-మూరుకొను, మూచూచు, పట్టు-(సం).—ఆఘ్రాణించు.

మూర్కొనుట. దే. వి. రూ-మూరుకొనుట, మూచూచుట. (సం).—ఆఘ్రాణము.

మూర్ఖము. సం. విణ: చూ, మౌర్ఖ్యము.

మూర్ఖు. సం. విణ.=మంకు, మొఱకు-మొఱకుఁడు-మొఱటు: చూ, స్తబ్ధుఁడు.

మూర్ఖుఁడు. సం. విణ.—పై.—

మూర్ఛ. సం. వి. అ. స్త్రీ. 1. రోగాదులచేత స్మృతిఁదప్పుట: చూ, సొమ్మ; అం. 2: చూ, దశావస్థలు; 3: చూ, ద్వాదశావస్థలు; 4: చూ, అవస్థలు.

మూర్ఛన. సం. వి. అ. స్త్రీ. 1. సంగీతమునందు క్రమముగా సప్తస్వరములయొక్క ఆరోహణావరోహణములు: చూ, స్వరము. 2; అం. 2: చూ, అష్టాదశపదార్థములు.

మూర్ఛనొందుట. అం: చూ, మన్మథావస్థలు.

మూర్ఛాలుఁడు. సం. విణ. మూర్ఛరోగముగలవాఁడు, ప్రయాణపు బడలికలోనగు వానిచేసొమ్మసిలినవాఁడు (అనికొందఱు): చూ, సొమ్మసిలినవాఁడు.

మూర్ఛితుఁడు. సం. విణ.1.—పై.—; 2: చూ, మూర్ఖు.; 3. వృద్ధిఁబొందినవాఁడు.

మూర్ఛిల్లు. సం. అ. క్రి: చూ, సొమ్మసిల్లు.

మూర్ణము. సం. విణ: చూ, రూ-మూతము. 3.

మూర్తము. సం. విణ. 1. గట్టిది: చూ, బెడిదము. 5; 2. మూర్ఛరోగముగలది; 3. స్వరూపముగలది; వై. వి. రూ-మూరుతము. (1): చూ, ముహూర్తము. 1; (2): చూ, ముహూర్తము. 2.

మూర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, శరీరము; 2. కాఠిన్యము; చూ, బెడిదము. 5; 3. ప్రతిమ: చూ, హరిణి.3; వా.బ.4. బట్టలసంఖ్య. "మూర్తులెన్ని?"; 5. దేవునిస్వరూపము.

మూర్తిమత్తు. సం. వి. త్. న. గట్టిది: చూ, బెడిదము. 5.

మూర్తుఁడు. సం. విణ: చూ, మూర్ఛాలుఁడు.

మూర్తులు. అం. 1: పృథివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము, సూర్యుఁడు, చంద్రుఁడు, సోమయాజి. (8); 2. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుఁడు. (3)

మూర్ధజకరంజము. సం. వి. అ. పుం: కేదార శృంగము. (తె).—బోదారసింగి*.

మూర్ధము. సం. వి. న్. పుం: చూ, మూర్తి. 1.

మూర్ధములు. అం. (మూర్ధన్యములు) ఋ-ౠ-ర-ఱ-ష-ట వర్గములు.

మూర్ధాభిషిక్తుఁడు. సం. వి. అ. పుం. 1. క్షత్రియుఁడు: చూ, రాజు 1; 2. చక్రవర్తి: చూ, రాజు. 1; 3. మంత్రి: చూ, సచివుఁడు. 1; వా. విణ. 4. శిరస్సునందు అభిషేకము చేయఁబడువాఁడు.

మూర్వ. సం. వి. ఆ. స్త్రీ. చాగ*: చూ, స్రివ.

మూల. సం. వి. ఆ స్త్రీ. 1. మూలానక్షత్రము: చూ, రిక్క—; దే. వి. (1) రెండుదిక్కులనడుము: చూ, హరిత్తు. 1. తద్వి.—మాఱుమూల.(చూ, ఏంగిలు,కోణము.1.);(2) గొంది: చూ, హరిత్తు. 1;(3) కొప్పు: చూ, వేనలి.

మూలకము. సం. వి. అ. పుం, న.=ముల్లంగి*: చూ, హిలమోచిక; 2. ములుగు: చూ, బొక్కసము.

మూలకర్మము. సం. వి. న్. న. కార్మణము, చిల్లంగి: చూ, హింసాకర్మము.

మూలక్రిమిన్యాయము. అం. వేరులో పురుగుఁ బుట్టిన చెట్టంతయు చేచ్చేనమరీతి.

మూలగ. దే. వి. నెనడు: చూ, మజ్జ. 2.

మూలత్రికోణములు. అం: చూ, గ్రహముల దశాపరిమాణములు.

మూలదుంప. మి. వా. వి. (మూలము + దుంప) 1. మొదటిగడ్డ; 2. మొదటికారణము.

మూలదేవి. సం. వి. ఈ. స్త్రీ. ఒక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3.

మూలదేవుఁడు. సం. వి. అ. పుం: ఉగ్రసేనజుఁడు, కంసుఁడు, కర్ణిసుతుఁడు, కలాంకురుఁడు, మూలభద్రుఁడు.

మూలధనము. సం. వి. అ. న: చూ, సంచిమొదలు.

మూలనున్నవాని ముంగిటఁబెట్టుట. లో. ఎదుటఁబెట్టుట. "మూలనున్నవాని ముంగిటఁ బడవైచి." (కుచేలోపాఖ్యానము.)

మూలఫల. సం. వి. ఆ. స్త్రీ. (తె).—కొమ్మనగొలిమిడి*: చూ, మొగబీర.

మూలబంధము. సం. వి. అ. పుం: (తె).—పుట్టి, పునాది.

మూలబలము. అం. (స్వపక్షమువారు) చూ, అహిభయము.

మూలభద్రి. సం. వి. ఆ. స్త్రీ. ఒక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3.

మూలభద్రుఁడు. సం. వి. అ. పుం: చూ, మూలదేవుఁడు.

మూలము. సం. వి. అ. న. 1: చూ, వేరు. 1; 2. మెట్టదామరదుంప: చూ, సహస్రపత్రము; 3. ఊడ: చూ, శిఫ. 1; 4. మొదలు: చూ, హజ్జ; 5: చూ, సంచిమొదలు; 6. చూ, సమీపము. 1; 7. అడవికంద*: చూ, సూరణము; వా. 8. పద్యకావ్యము; 9. అసలుసంగతి; అం. 10. మూలానక్షత్రము: చూ, రిక్క—; 11: చూ, బంధనములు.

మూలమట్టము. దే. వి. గోడలమూలలను సరిచూచెడు మూఁడుమూలల సుట్టుపలక : చూ, సపాట.

మూలముట్టు. మి. అవ్య. క్రి. విణ. ఆమూలము. స్వా. 3, ఆ. 134.

మూలయేలుసేర్పరి. దే. వి: చూ, నిర్ఋతి. 2.

మూలరోగి. సం. విణ. మొలరోగముగలవాఁడు: అర్శసుఁడు.

మూలజా. దే. వి. రూ-మూలజాయి. వజ్రము. వసు. 2, ఆ. 58: చూ, రత్నము. 1.

మూలజాయి. దే. వి.—పై.—

మూలతేఁడు. దే. వి: చూ, నిర్ఋతి. 2. అచ్చ. సం, కాం. 41.

మూలలు. అం: చూ, హారిత్తు.1.(చూ, మూల. 1.)

మూలవాటు. దే. వి. అయిమూల-ఐమూల. (సం) అపదిశము, విదిక్కు: చూ, హారిత్తు.1.

మూలసంకె. వా.వి.పిలక-పిలుక-పిల్క, మొటిమ, మొలకె-మొల్క. (సం).-అర్శము-అర్శస్సు, గుదకీలకము-గుదకీలము,గుదాంకురము,దుర్నామము,(వా)మూలశంఖ (చూ, రోగము.1)

మూలస్మృతులు. అం. (స్మృతులు) (చూ, ధర్మశాస్త్రము): మను (స్వాయంభువ), బృహస్పతి, వశిష్ఠ, కస్యప,భారద్వాజ,గౌతమ, యాజ్ఞవల్క్య, భృగు(ఉశన),నారద,కపిల, పరాశర, వ్యాస, కాత్యాయన, అపస్తంబ, అశ్వలాయన, కణ్వ, అత్రి, హారీత స్మృతులు. (18) (చూ, స్మృతులు.)

మూలాధారము. అం. గుదస్థానమునందుండెడు నాడులకాధారమైన చక్రము: చూ, చక్రములు.

మూలిక. సం. వి. అ. స్త్రీ. 1: చూ, మందాకు*; 2.=మొలక. చూ, మొక్క. 1.

మూలికుఁడు. సం. వి. అ. పుం. 1. వృక్షమూలమునఁగూర్చుండి తపముచేయుటయే వ్రతముగాఁగలవాఁడు: చూ, వ్రతి. 2; అం. 2: చూ, గతిభేదములు.

మూలుగు. దే. వి. రూ-మూల్గు. 1. రూ-ములుగు: పీడాధ్వని,కుంథనము: చూ, స్వరము.2; 2: (సం).—అంబుదఫలి, అనీలయష్టిక, క్లీబని, ప్రసాదని*; అ. క్రి. 3: చూ,రూ-ములుగు. 3; 4: చూ, రూ-ములుగు. 4.

మూలుగులు. దే. వి. బ: చూ, మాలుగులు.

మూల్గు. దే. వి, అ. క్రి: చూ, రూ-మూలుగు. 1—2—3—4. [విలువ:చూ,వెల.1.

మూల్యము. సం. వి. అ. పుం.=మొల్లము.

మూవ. వై. విఙ. 1.=మూక: చూ, రూ-మూఁగ. 3; దే. వి. 2.=చూ, రూ-మువ్వ. 1; 3: చూ, రూ-మువ్వ. 2.

మూవురు. దే. స: చూ, రూ-మూగురు.

మూష. సం. వి. ఆ. స్త్రీ.=మూస: చూ, మూస. 1. [చూ, సుతశ్రేణి.

మూషకపర్ణి. సం. వి. ఇ. స్త్రీ. ఎలుకజీడి*:

మూషకము. సం. వి. అ. పుం.=మూసకము: రూ-మూషికము, అవి, ఆఖునికము, ఆఖువు, ఇలి, ఇలికము, ఉందురము-ఉందురువు-ఉదురువు, కర్వము, కాండము, కాచిఘము, ఖనకము, కుహానము, గర్తాటము, చండువు,తుటుమము, దీన, బిలేశయము, రంధ్రబభ్రువు,వృషము (తె).—మూసకము, ఎలక-ఎలికె-ఎలుక, గోడదొల్కులపోత్రిజ, తొళ్ళరాసిగాఁడు, రాళ్లరాసిగాఁడు, బొక్కలాఁడు,లాఁగడాఁగుడు.తద్విశేషములు.—౧.చిట్టెలుకకు.—గిరిక, బాలమూషిక. (తె).—అరిపె, చిట్టెలుక, చూరెల్క; ౨. పందికొక్కునకు.— రూ-మూషికము, ఆఖువు, ఉందురము - ఉందురువు-ఉదురువు, ఖనకము- ఖానకము, గర్తాటము, గృహభూదారము, దీర్ఘదేహి, రోమశము.(తె).-కొక్కు,పందికొక్కు, మూసకము; 3. రాజమూషకమునకు.—రాజమూషకము. (తె).-ఎల్లెలుక-ఎల్లెల్క, గరిమిడి, రాళ్ళరాసిగాఁడు,వెల్లయెలుక-వెల్లెలుక; ౪. చేంచెనకు.-అంజనిక,గంధమూషి,గంధమూషికము, గంధశుండిని, గంధాఖువు, చిక్కము, చుచుందరి - ఛుఛుందరి. (తె).—కంపెలుక, కల్లెలుక-కల్లెల్క, చేంచే, చేంచెలుక, చేండు, చేండెలుక, చెంచే, మూగెలు. (మిగతవానికి "చూ, వృషము. 3.")

మూషకాహిమంజూషాన్యాయము. పా. ఎలుక

పాముగలపెట్టెయందే మోకలదనికొత్తికిపాము చేఁదినఁబడెననుకీతి.

మూషణము. సం. వి. అ. న: చూ, మిరియము.

మూషికము. సం. వి. అ. పుం.=మూసకము. 1. ఎలుక: చూ, రూ-మూషకము;2. పందికొక్కు: చూ, రూ-మూషకము. ౨.

మూషికాంచనుఁడు. సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు.

మూషితము. సం. విశే. రూ—ముషితము: చూ, [హృతము.

మూస. వై.వి.1.=మూషా:క్రోవి.(సం)అంగారకర్పరము, అగ్నిష్టము, తైజసావర్తిని, మూష. వా .2: చూ, మూఁగబోతు.

మూసకము. వై. వి.=మూషక: చూ, మూషకము.

మూసనమురికి. దే. విశే: చూ, వాజ్రె.

మూసిక. దే. వి. మంగళసూత్రమునందు తాళిబొట్టునకు ఈవలావల గ్రుచ్చికట్టుకొనెడు నానుక్రోవి. నీలా. 1,ఆ.102. [బాలక్రీడ.

మూసిగంతలు. దే.వి.బ.కనుమూసిగంతలు: చూ,

మూసినముత్తెము. జా. ఎక్కువజాగ్రత్తగా సంపుట. "మూసినముత్తెమై వెలుఁగు ముద్దుకుమారునిమీఁద." సారం. 3, ఆ. 53.

# మృ

మృగణ. సం. వి. ఆ. స్త్రీ: చూ, వెదకుడు.

మృగతృష్ణ. సం. వి. ఆ. స్త్రీ: ఝల-ఝూలి, మరీచిక. (తె).—ఎండమావులు.

మృగదంశకము. సం. వి. అ. పుం. 1. కుక్క: చూ,శునకము;2.ఎలుగు: చూ, వెలుగుబంటి.

మృగధూర్తకము. సం. వి. అ. పుం. నక్క: చూ, సృగాలము.

మృగనాభి. సం. వి. ఇ. పుం: చూ, మృగమదము.

మృగపాలిక. సం. వి. ఆ. స్త్రీ. కమ్మఁబిల్లి: చూ, మార్జాలము.

మృగప్లుతము. అం: చూ, ఆకాశచారులు.

మృగబంధని. సం. వి. ఈ. స్త్రీ. మృగములఁ బట్టువల: చూ, వాగుర.

మృగమదము. సం. వి. అ. పుం.=మెకపుటాము: అండజ, కస్తూరి, కామాంధ, కురంగనాభి, గంధకేలిక, గంధచేలిక, గంధమాళి, గంధవంతిము, దర్పము, నాభి, నాభిజము, మదము, మదాహ్వము, మృగనాభి, శ్వేతము, శ్వేతమృగాండజము. (తె).—ఇజ్జగోరజేము, కస్తురి, జింకపొక్కిలి, మదము, మెకపుటాము. తద్వి.—(తె).—కస్తురిపీణియ; (మిగతవానికి "చూ, శ్వేతమృగాండజము.")

మృగమదవాస. సం. వి. ఆ. స్త్రీ: చూ, కస్తూరిమల్లిక.

మృగము. సం. వి. అ. పుం. 1.=మెకము-మెగము. నాలుగుకాళ్ల జంతువు: గయము, పశువు. (తె).— మెకము_మెగము. తద్వి.—౧. పశుకులమునకు.—: (చూ, పసులము);౨.ప్రాయపుపసువునకు.— బర్కరము; ౩. వేటునకుం జిక్కని పశువునకు.-(తె).—గడిమెకము;౪. మృగవిశేషములు.-కాశ్యపము, ఖురాకము, పార్వణము. ఇత్యాది("చూ, సింహము");2.జింక: చూ, హరిణము. 1; 3. అడవియందు తిరిగెడి యేనుఁగు: చూ, హస్తి; 4. మృగశీర్షము: చూ, రిక్క; 5: చూ, మృగణ; 6: చూ, మృగయు. 1; 7: చూ, వేఁడికోలు; అం. 8: చూ, గజజాతులు.

మృగమోహము. అం. (ఇదిఅధమము): చూ, మోహచతుష్టయము.

మృగయ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, వేఁట.3; 2: చూ, మృగణ.

మృగయుఁడు. సం. వి. అ. పుం. 1. బోయ:

చూ, వ్యాధుఁడు. 1; 2: చూ, బ్రిహ్మ. 1; 3: చూ, వేఁటకాఁడు.
మృగరాజ్, వా.సం.వి.న్.పుం: చూ,సింహము,1.
మృగరిపువు. సం. వి. ఉ.పుం.—పై.—
మృగరోమజము. సం. వి. అ పుం. మృగరోమ. ములచేతఁ జేయఁబడినశాలువ, శాంకవము: చూ, వస్త్రము. [మృగయుఁడు. 1—3.
మృగవధాజీవుఁడు. సం. వి. అ. పుం: చూ,
మృగవాహనుఁడు. సం. వి. అ. పుం. జింకరాతు: చూ, వాయువు.
మృగవ్యము. సం. వి. అ. న: చూ, మృగయ.1.
మృగవ్యాధుఁడు. అం: చూ, రుద్రులు.
మృగశిర. సం. వి. ఆ. స్త్రీ.=మీసర. రూ-మృగశిరము-మృగశీర్షము: చూ, రిక్క.
మృగశిరము. సం. వి. స్. న.=—పై.—
మృగశీర్షకము. అం. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజకము. 1.
మృగశీర్షము. సం. వి. అ. న.=1: చూ, మృగశిర; అం. 2: చూ, అభినయహస్తములు.
మృగస్వామి. సం. వి. ఇ. పుం.= మెకముల సామి: చూ, సింహము.
మృగాంకుఁడు. సం. వి. అ. పుం. జింకతాలుపరి, చంద్రుఁడు: చూ, హిమాంశువు.
మృగాజీవము. సం. వి. అ. పుం: చూ, సివఁగి.1.
మృగాజీవుఁడు. సం. వి. అ. పుం. బోయ: చూ, వ్యాధుఁడు. 1.
మృగాదనము.సం. వి.అ.పుం:చూ,మృగాజీవము.
మృగాదనుఁడు. సం. వి. అ. పుం: చూ, మృగాజీవుఁడు.
మృగితము. సం. విణ.వెదకఁబడినది: అన్విష్టము, అన్వేషితము, గవేషితము, మార్గితము.
మృగీ. అం: చూ, వృత్తము. 1. (ఒక్కొక్కపాదమునకు ఒకరగణము గలదై తృతీయఛందస్సునందుఁ బుట్టినవృత్తము.) [స్వామి.
మృగేంద్రము. సం. వి. అ. పుం: చూ, మృగ
మృగేంద్రుఁడు.సం.వి.అ.పుం:చూ,మృగేంద్రము.
మృగోర్వారువు.సం.వి. ఉ. పుం:చూ,బుడమ.*.
మృగ్యము. సం. విణ. వెదకఁదగినది: మార్గ్యము.
మృచ్ఛకటిక. అం. (ఈగ్రంథమును శూద్రకుఁడువ్రాసెను): చూ, కావ్యనాటకములు.
మృజ. సం. వి. ఆ.స్త్రీ:చూ,రూ—మార్జనము. 1.
మృడాని. సం. వి. ఈ. స్త్రీ: చూ, పార్వతి.
మృడుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
మృణాలము. సం. వి. అ. న. 1 వట్టివేరు: చూ, సేవ్యము. 1; పుం, న. 2. బిసము: చూ, సహస్రపత్రము.
మృతండుఁడు. సం. వి. అ. పుం. (రూ—మృతాండుఁడు-మార్తండుఁడు-మార్తాండుఁడు): చూ, సూర్యుఁడు. [చినవాఁడు.
మృతజీవుఁడు. సం. విణ. చేచ్చినను కీర్తివహిం
మృతము. సం. వి. అ. న. 1: చూ, మృతి. 1; 2. యాచితవృత్తి:చూ, యాచితము;3.చేచ్చినది: చూ, సమాప్తము. 2.
మృతశయ్య. సం. వి. ఆ. స్త్రీ: అంకశయ్య, అంతశయ్య, ఖుమవు, భూశయ్య. (తె).—నేలపడక.
మృతసంజీవని. అం: చూ, కళలు.
మృతస్నానము. సం. వి. అ. న: అపస్నానము. (తె).—చూ,చావుమునుక.
మృతస్నాతుఁడు. సం. విణ: అపస్నాతుఁడు.
మృతాలకము. సం. వి. అ. న: చూ, రూ—మృత్తాలకము.
మృతాశౌచము. సం. వి. అ. న. 1: అస్పృష్టి, ఆశౌచము. (తె).—చావుమయిల - చావుమైల. తద్వి.— పక్షిణి; అం. 2: చూ, ఆశౌచములు.
మృతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చావు: చూ, సావు; అం. 2: చూ, సంచారిభావములు. (ఇన్సిరో! యీమేనేల ? నీ వేణీభరంబు

కుత్తుకకు హత్తించిచుట్టిరాఁజెట్టియొక్కపె ట్టున బిగియలాగి యీడొసఁగుటునురలఁ దొలఁగించక నిలుపనేల !)

మృతుఁడు. సం. విణ. చూ, పరేతుఁడు. 2. మార్క. 8, ఆ. 175: (చూ, స్వర్గస్థుఁడు).

మృత్కారుఁడు. సం. విణ: కుంభకారుఁడు, కులాలుఁడు, ఘటకుఁడు. (తె).—కుమ్మర వాఁడు, కుమ్మరి.

మృత్తాలకము. సం. వి. అ. పుం. రూ-మృతా లకము: చూ, సురాష్ట్రజము. 1—2—3.

మృత్తిక. సం. వి. ఆ. స్త్రీ.=మట్టి. 1. తొగరి మన్ను: చూ, భూమి. 1—౭౬;2. మన్ను: చూ, భూమి. 1—౭౭.

మృత్తు. సం. వి. ద్. స్త్రీ.=మిత్తిక.—పై.—

మృత్యంశము. అం: చూ, షష్ట్యంశములు.

మృత్యుంజయుఁడు. సం. వి. అ. పుం. మిత్తి గొంగ: చూ, శివుఁడు. [రంభ.2.

మృత్యుఫల. సం. వి. ఆ. స్త్రీ. అరఁటి*: చూ,

మృత్యుబీజము. సం. వి. అ.న:చూ, వేణువు. 1.

మృత్యువు. సం. వి. ఉ. పుం, న.=మన్ను. 1.చావు:చూ, సావు;పుం.2. మరణాదిదేవత.

మృత్స. సం. వి. ఆ. స్త్రీ.=మన్ను. 1. మంచి మన్ను: చూ, భూమి. 1—౭౫; 2. తొగ రిమన్ను: చూ, భూమి. 1-౭౬.

మృత్స్న. సం. వి. ఆ. స్త్రీ.=—పై.—

మృధము. సం. వి. అ. న. రూ—మృథము: చూ, యుద్ధము.

మృదంగము. సం. వి. అ. పుం. 1.=మద్దెళ: చూ, వీణె; 2. తప్పెట:చూ,వీణె; 3. సద్దు: చూ, స్వరము. 2; 4. వెదురు*: చూ, వేణువు. 1.

మృదుత. అం: చూ, నఖక్షతములు.

మృదుత్వక్కు. సం. వి. చ్. పుం: చూ, బుజె పత్తిరి*. [చూ, పరగోఁగు.

మృదుద్రుమము. సం. వి. అ. పుం. గోఁగు*:

మృదులము. సం. విణ. మెత్తనిది:చూ,మృదువు.1.

మృదువు. సం. విణ. (ఉ. ఈ. ఉ.) 1.=మెదు కు, మెత్తనిది: చూ, సుకుమారము. 2; 2: చూ, సోమరి. [బ్రిద్దలగుననుకీతి.

మృద్ఘటన్యాయము. అం. మట్టికుండ తేలికగా

మృద్వంశము. అం.1:చూ, షష్ట్యంశములు. ౧౫; 2: చూ, షష్ట్యంశములు. ౪౭.

మృద్వికా. సం. వి. ఆ. స్త్రీ. రూ—మృద్వీక. ద్రాక్ష*: చూ, స్వాదుఫల.

మృద్వీక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

మృధము. సం. వి. అ. న: చూ, రూ-మృధము.

మృష. సం. అవ్య. బొంకు: చూ, వితథము.

మృషావాదము. అం: చూ, కళలు.

మృష్టము. సం. విణ. కడుగుటలోనగువానిచేత గరగరికైనది: చూ, శోధితము. "మృష్టా న్నము."

## మె

మెంచే. వై. వి.=మ్లేచ్ఛ. తురక, మహమ్మదీ యుఁడు: చూ, మ్లేచ్ఛుఁడు.

మెండియము. దే. వి. రూ—మెండెము. చూపు డువ్రేలవేసికొనెడి యుంగరము: చూ, హవ ణిక. 2 (భూషణము. 2.)

మెండీఁడు. దే. వి. (మెండెము + ఈఁడు.) చూపుడువ్రేలు: చూ, వేలు. 2.

మెండు. దే. వి. 1. ఆధిక్యము:చూ, హెచ్చు.2; 2. అతిశయము. స్వా. 3, ఆ. 28: చూ, హెచ్చు. 2; 3: చూ, మిక్కు. 1: విణ. 4. అధికము: చూ, పేరాశము.

మెండుకొను. దే. అ. క్రి. 1. అతిశయించు; శశాం. 2, ఆ. 90: చూ, సందడించు; 2: చూ, విజృంభించు;3. నిండుకొను. ఉ, హరి. 5, ఆ. 84: చూ, సంపూర్ణమగు; పేర్చి. 4. మెండుకొలుపు.

మెండెము. దే. వి: చూ, రూ—మెండియము.

మెండొడ్డు. దే. అ. క్రి. (మెండు + ఒడ్డు) ఎదిరించు. శశాం.4, ఆ.32: చూ, వక్కాణించు.

మెంతి. వై. వి.=మేంథి. కుంచిక*: చూ, మేంథి*.

మెంతిమజ్జిగ. వా. వి. చల్లకడి, తిమ్మనము, తేమనము, సిగర—సిగరి: చూ, మజ్జిగ.

మెంతులు. వై. వి. బ.= మేంథి: చూ, మెంతి.

మెంబరు. వా. వి: చూ, సభికుఁడు.

మెకపుటాము. వై. వి.=మృగమద: చూ, మృగమదము. అచ్చ. అ, కాం. 10.

మెకము. వై. వి.=మృగ. 1. రూ—మెగము: చూ, మృగము. 1; 2. జింక. అచ్చ. అర, కాం. 37: చూ, మృగము. 2. [ములతేఁడు.

మెకములకొలముసామి. వై. వి: చూ, మెక

మెకములతిండి. ద్వ. వి. 1: చూ, మృగాజీవము; 2: చూ, పెద్దపులి. [సింహము.

మెకములతేఁడు. ద్వ. వి. మృగేంద్రుఁడు: చూ,

మెకములసామి. వై. వి.=మృగస్వామి.—పై.—

మెకమెకపడు. ద్వ. అ. క్రి. గర్వించు: చూ, హుంకరించు.

మెకమెకపాటు. ద్వ. వి. 1. గర్వము. స్వా. 3, ఆ. 38: చూ, హుంకారము; 2. ఆఁకలి యార్వఁబట్టి యార్తి.

మెక్కు. దే. స. క్రి. తిను: చూ, భక్షించు.

మెగము. వై. వి=మృగ: చూ, రూ—మెకము. 1-2.

మెగ్గ. దే. వి. ఊట: చూ, సెలయూట.

మెచ్చు. దే. వి. 1. శ్లాఘన: చూ, స్తోత్రము; 2. ప్రేమము: చూ, స్నేహము; 3: చూ, బహుమానము; విశ. 4: చూ, శ్లాఘ్యము; స. క్రి. 5: చూ, శ్లాఘించు: 6. గణించు: చూ, లక్ష్యపెట్టు; ప్రే. 7: మెచ్చించు—మెప్పించు.

మెచ్చులచెట్టు. దే. వి: చూ, పెట్టుఁజెట్టు.

మెచ్చులాఁడి. దే. వి. (మెచ్చులు+ఆఁడి) 1. మెచ్చుకొనఁదగినఆఁడుది. ఉ, రా. 5, ఆ. 248: చూ, స్త్రీ; విశ. 2. మెచ్చుకొనఁదగినది [మెచ్చుకొనఁదగినవాఁడు.

మెచ్చులాఁడు. దే. విశ. (మెచ్చులు + ఆఁడు)

మెటిక. దే. వి. రూ—మెటికె—మెట్టిక. తంతియ: చూ, సోపానము.

మెటికకాయ. వా. వి. గోరుచిక్కుడుకాయ. (రాయలసీమలో వాడుక.)

మెటికె. దే. వి. 1: చూ, రూ—మెటిక; 2. కీళ్లువిఱుగుటచేకలుగుధ్వని: చూ, స్వరము. 2; 3. పాదము: చూ, హజ్జ.

మెట్ట. దే. వి. 1: చూ, భూమి. 1; 2: చూ, పర్వతము; 3: చూ, మెటికె. 3; 4. నీరాసలేక పండెడుచేను, మెరకపొలము: చూ, భూమి. 1.

మెట్టజీలుగు. దే. వి. ఒకసస్యము: చూ, సస్యము. 1.

మెట్టతమ్మి. ద్వ. వి: చూ, నేలతమ్మి*.

మెట్టదామర. ద్వ. వి.—పై.—

మెట్టనాఁగలి. వా. వి. మెరకనుదున్నెడు నాఁగలి (చూ, దంపనాఁగలి.)

మెట్టపంటలు. దే. వి. బ. చోడి, జొన్న మొదలగునవి. [మాటలు.

మెట్టపొంకఁడములు. జా. నిరుపయోగమగు

మెట్టవంగ. ద్వ. వి. పెద్దవంగ*: చూ, వంగ.

మెట్టవాలుపిట్ట. ద్వ. వి. రూ—మెట్టవాల్పిట్ట. కోడి: చూ, పుంజు. [కాం. 8.

మెట్టవాల్పిట్ట. ద్వ. వి.—పై.—అచ్చ. బాల,

మెట్టిక. దే. వి: చూ, రూ—మెటిక.

మెట్టినిల్లు. దే. వి: (మెట్టిన + ఇల్లు.) ఆఁడుదాని అత్తవారియిల్లు: చూ, సదనము. 1.

మెట్టియ. దే. వి. రూ—మెట్టె: చూ, మట్టియ. 2.

మెట్టు. దే. వి. 1. వీణాసోపానము: చూ, సోపానము; 2: చూ, సోపానము; 3: పులికడుగు, పులిమజ్జిగ: చూ, శుక్తము. 1; బ. 4—

ఆకుచెప్పులు. వసు. 5, ఆ. 77: చూ, సమ్మాళిగలు; 5. సుంకము పుచ్చుకొనెడుఘట్టము: చూ, స్థానము. 1; 6. కొండ: చూ, పర్వతము; 7. చిన్నకొండ: చూ, పర్వతము; 8. త్రొక్కుట. య. 2, ఆ. 56. "వాఁడు కాలితో మెట్టుటనేర్చెను"; 9. అనరు: చూ, సంకటము; 10. అంకెలయొక్క వెరసి: చూ, వెరసి. 1; స. క్రి. 11. మట్టు, ఒత్తు: చూ, త్రొక్కు. 3.

మెట్టుఁబ్రాలు. దే. వి. బ. తలఁబ్రాలు. స్వా. 5, ఆ. 79: చూ, సేసఁబ్రాలు.

మెట్టుకు. దే. ద్రి. 1. తుదకు, చివరకు; 2. ముత్తమునకు.

మెట్టుచోలు. దే. వి. గంగ: చూ, నది.

మెట్టె. దే. వి. రూ-మెట్టియ: చూ, రూ—మట్టియ. 2.

మెట్లగుంటక. దే. వి. గుంటక భేదము: చూ, హలము (పాపటము).

మెడ. దే. వి. 1: అఱు—అఱ్ఱు, కుతిక—కుతుక—కుత్తిక—కుత్తుక, కొలికి, గొంతు—గొంతుక, పీక—పీకి—పీకె—పీకియ, బొండు, మెడకాయ. (సం).—ఊ, కంఠము, కంధర-కంధరము, కంధి, కంబువు, కుహరము, కృకము, గళము, గాత్రము, గిరి, గ్రీవ, ధమని, నిగరణము, ప్రగ్రీవము. తద్విశేషములు.—౧: అంగిలి, లోకుత్తుక; ౨: అంటుమెడ, ఇఱుకుమెడ, పొట్టిమెడ; 3: (సం).—గల్య; ౪: (సం).—కంబుగ్రీవ; ౫: (సం).— గ్రీవ("చూ, శిరము."); అం. 2: చూ, నఖక్షతస్థానములు.

మెడకాయ. దే. వి.—పై.—

మెడకొంకి. దే. వి. మెడముందటియడ్డయెముక: చూ, శల్యము. 1.

మెడఁజొట్టుకొనుట. జా. అలుముకొనుట. "మెడఁజొట్టుకొనియెనూరక." పాండు. 5, ఆ. 235; "కొమ్మనీమెడఁజొట్టుకొనకున్నె." రామా. 1, ఆ. 147. [చూ, భూషణము.2.

మెడనూలు. దే. వి. బంగారు తీఁగెల హారము:

మెడపాంపు. దే. వి. గ్రీవాగ్రభాగము: పాంపు, మెడపంపు.

మెడపంపు. దే. వి.—పై.—

మెడవల. దే. వి. ఒకరకమువల: చూ, వల.

మెడవాలు. దే. వి. 1. చాకలత: చూ, రజకి; 2. చాకలవాఁడు: చూ, రజకుఁడు. [మ.2.

మెడిదము. దే. వి ధ్వని. య. 1, ఆ. 116: చూ, స్వర

మెడుద. దే. వి: చూ, మెట్టు. 3. [26.

మెణకరి. దే. వి: చూ, బ్రహ్మచారి. ఉ, హరి. 5, ఆ.

మెణత. దే. వి: చూ, మెల్లె.

మెతక. వై. విణ.=చూ, రూ-మెతుక. 1-2.

మెతుక. వై. విణ. రూ-మెతక.= మృదు. 1. మృదువైనది, మెత్త: చూ, మెదువు. 1; 2. మందము: చూ, మెదువు. 2.

మెతుకు. దే. వి. 1. అన్నము: చూ, సాదము (1); 2. అన్నముయొక్క కణము, సిక్థము: చూ, సాదము (1). [తుక. 1—2.

మెతువు. వై. విణ.=మృదు: చూ, రూ-మె

మెత్త. వై. వి. 1: చూ, శయ్య. 1; 2. గుఱ్ఱపుపల్లము: చూ, హయము; 3. పఱుపు: చూ, శయనము; 4. సాగరముమోసెడియెద్దుగంతమీఁదిపఱుపు; బ. 5. పల్లకిమోయువారు భుజముపైవేసికొను దూదివేసి కుట్టిన బిళ్లలు: మాలుగులు—మూలుగులు; విణ. 6: చూ, మెతుక. 1.

మెత్తఁబడు. వై. అ. క్రి. (మెత్తన + పడు) 1. మృదువగు. భాగ. 7, స్కం. 288; 2. నమ్రమగు. విజ. 3, ఆ. 107; భార. విరా. 2, ఆ. 54: చూ, వంగు; వా. 3. చిమడు: చూ, ముద్దకట్టు. [ఉద్యో. 3, ఆ. 199.

మెత్తఁబడుట. దే. వి. లొంగిపోవుట. భార

మెత్తఁబాటు. వై. వి. 1. మృదుత్వము: చూ, సుకుమారము. 2; 2. ఆలస్యము: చూ, విలంబము. 1. [చూ, మెత్తఁబడు. 1.

మెత్తఁబాఱు. ద్వ.అ. క్రి.(మెత్తన + పాఱు):

మెత్తగిల్లు. వై. అ. క్రి. మెత్తనగు.

మెత్తదనము. దే. వి. మెత్తుట.

మెత్తడి. దే. వి. ఒకచేఁప:చూ, మత్స్యము. 1.

మెత్తన. వై. వి. 1.=మృదు. మార్దవము: చూ, మెత్తఁబాటు. 1; 2: చూ, శాంతి. 1.హరి. పూ. 3, ఆ. 148; విశ. 3. మృదువు: చూ, సుకుమారము. 2; క్రి. విశ. 4: తిన్నగా: చూ, మెల్ల. 3.

మెత్తనిది. వై. విశ: చూ, మెత్తన. 3.

మెత్తపఱచు. ద్వ. అ. క్రి: చూ, ఊను. 5.

మెత్తర. దే. వి: చూ, ముత్తర.

మెత్తినగోడ. ద్వ. వి: భూమికలగోడ. (సం).- ఏకుకము—ఏడూకము.

మెత్తు. దే. వి. 1. మన్నులోనగువాని దళముగా పూసినపూఁత: అలుకుట. (సం).—ఉపలేపనము, గోముఖము; స. క్రి. 2. మన్నులో నగువాని దళముగాపూయు, అలుకు-అల్కు: చూ, లేపనముచేయు.

మెదడు. వై. వి.= మేదస్. తలయందుండుక్రొవ్వు: క్రొవ్వు. (సం).—మస్తిష్కము, మేదస్సు. (ఇది చిన్నమెదడు, పెద్దమెదడు అని ద్వివిధము) (చూ, శిరము. 1.)

మెదలిక. దే. వి. మెదలుట.

మెదలు. దే. అ. క్రి. కొంచెము చలించు:చూ, సలించు; 2: చూ, సంచరించు. [మెదల్చు.

మెదలుచు. దే. ప్రే. మెదలఁజేయు: రూ— మెదల్చు. దే. ప్రే. —వై.—

మెదించు. వై. స. క్రి:=మర్దించు. రూ—మేదించు. రుక్మి. 2, ఆ. 26: చూ, సమ్మర్దించు.

మెదికాళ్ళు. దే. వి. మానికాళ్ళు.

మెదుక. వై. వి. 1: చూ, పిసక; 2.మందుఁడు. పాండు. 5, ఆ. 61: చూ, సోమరి; 3. మందము: చూ, విలంబము. 1.

మెదుకగొను. ద్వ. అ. క్రి. పిసకపట్టు. హరి. పూ. 5, ఆ. 143. [చూ, రూ—మెతుకు.

మెదుకు. వై. వి.=మృదు (దే. అని శ ర):

మెదుగు.దే.అ.క్రి 1: డంగు-వంగు; 2. నలఁగు: చూ, నగమదమగు. [19: చూ, వస్త్రము.

మెదుగుడు. దే. వి.పాఁతబట్ట. పాండు.2, ఆ.

మెదుచు. వై. స. క్రి.=మృద్. మర్ద: చూ, మెదించు. కాశీ. 7, ఆ. 5; ఉ, హరి. 5, ఆ. 56. [5, ఆ. 21.

మెదుపు. దే. ప్రే. మెదుగఁజేయు. పాండు.

మెదువు. వై. విశ.1.=మృదు: చూ,మృదువు.1; 2. మందము: చూ, మెదుక. 3.

మెనుపు. దే. స. క్రి. కప్పముతో ఎనుచు.

మెప్పు. దే. వి. 1: చూ, మెచ్చు. 1; 2: చూ, మెచ్చు. 2; 3. వరము. అచ్చ. అర, కాం. 21: చూ, వరము. 3.

మెయి. దే. వి. (రూ—మయి-మై—మే—మేను.) 1. దేహము. హరి. ఉ. 10, ఆ. 78: చూ, శరీరము; 2: చూ, పార్శ్వము. 2. కళా. 1, ఆ. 162; 3: చూ, విధము. 1; 4: చూ, వెంబడి; అప. 5. కొన్నియెడల తృతీయావిభక్తియందు వచ్చెడుప్రత్యయము.(ఉదా.- అలుకమెయి, చేలముమెయి.)

మెయికొను. దే. అ. క్రి. రూ—మయికొను. 1: చూ, సమ్మతించు. 2. కలుగు. భో. 1, ఆ. 103: చూ, సంభవించు; 3. పొందుపడు: చూ, సరిపడు. 1; స. క్రి. 4: చూ, సమ్మతించు. భార. అను. 4, ఆ. 202.

మెయికోలు. దే. వి: చూ, రూ-మయికోలు.

మెయితాలుపు. దే.వి : చూ,రూ-మయితాలుపు.

మెయిపాలు. దే. వి. సమభాగము.

మెయిమఱుపు. దే. వి: చూ, మూర్ఛ. 1.

మెయిమరుగు. దే. వి. కవచము. (రూ—మెయి

మఱవు-మెయిమర్వు-మెయిమఱువు-మేమఱగు-మేమఱవు- మేమర్వు- మేమఱుగు): చూ, వారవారణము.

మెయిమఱవు. దే. వి.—పై.—

మెయిమర్వు. దే. వి.—పై.—

మెయిమఱపు. దే. వి: చూ, రూ-మయిమఱపు.

మెయిమఱువు. దే. వి: చూ, రూ-మెయిమఱవు

మెయిమెయి. దే.వి, విణ: చూ, రూ-మయిమయి.

మెయిపడి. దే. వి, విణ. రూ-మైపడి: చూ, రూ-మయివడి. [సేబాసు.

మెర. దే. అవ్య. ప్రశంసనార్థకము: చూ,

మెరక. వై. వి.=మరక: చూ, భూమి. 1-వం

మెరమెర. దే. వి. 1: చూ, సంశయము; 2. మనోవ్యథ: చూ, శోకము; 3: చూ, ఖేదము. 2.

మెరమెరపడు. ద్వ. అ. క్రి: చూ, సంశయించు.

మెరమెరలాడు. దే. అ. క్రి: చూ, బాధపడు.

మెఱఁగు. దే. వి. 1. మించు: చూ, విద్యుత్తు; 2. అధికప్రభ: చూ, వెలుతురు. 1.

మెఱచు. దే. అ. క్రి. తళుక్కని ప్రకాశించు. ఉ, హరి. 3, ఆ. 144: చూ, హవణిల్లు.

మెఱపు. దే. వి: చూ, మెఱఁగు. 1—2. (విద్యుత్తునకు.—పాండు. 4, ఆ. 286.)

మెఱపుఁదీఁగ. ద్వ. వి. 1. జ్యోతిష్మతీలత*: చూ, మానేరు; 2. తీఁగవంటి మెఱపు: చూ, విద్యుత్తు.

మెఱము. దే. వి. 1: చూ, పిల్లమెఱము. 1. జై. 3, ఆ. 103; స. క్రి. 2. నాటినశల్యాదికము ఇటునటు మెదల్చు.

మెఱమెచ్చు. దే. వి. (మెచ్చు + మెచ్చు) మిక్కిలిమెచ్చు. పా. 1, ఆ. 118.

మెఱయు. దే. అ. క్రి. 1: చూ, ప్రకాశించు; 2: చూ, వెలువడు; అం. పే్ర. 3. బయలుపఱచు.

మెఱవడి. దే. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. గౌరవము: చూ, సన్మానము; 3: చూ, విజృంభణము. భాగ. 8. స్కం. 333; 4: చూ, రూ-మెఱవళ్ళ; 5 చేవ: చూ, స్థైర్యము. 1; 6: చూ, సామర్థ్యము. ఉ, రా. 4, ఆ. 231; విణ. 7. ప్రకాశితము. విక్ర. 6, ఆ. 64.



మెఱవడిపోవు. దే. అ. క్రి: రూ-మెఱవణిపోవు, ఊరేగు. [ఏగుపెండ్లి.

మెఱవణి. దే. వి: రూ-మెఱవడి, ఊరేగింపు,

మెఱవణిపోవు. దే.అ.క్రి: రూ-మెఱవడిపోవు.

మెఱికలు. దే. వి. బ. పొట్టుపీడిపడనిబియ్యము. రూ-మెఱుకులు: చూ, నేసఁబ్రాలు (బియ్యము.) ["పేఁడుతినతరగతిలో మెఱికె."

మెఱికె. వా. వి. అందఱికంటెను అధికుఁడు.

మెఱియ. దే. వి. గుండ్రాయి: చూ, రాయి.

మెఱియఁడు. దే. విణ. చలింపనివాఁడు: చూ, రూ-మడియఁడు.

మెఱియత. దే. విణ. చలింపనిది: చూ, స్థావరము. 3.

మెఱుఁగు. దే. వి. (రూ-మెఱఁగు-మెఱపు-మెఱము-మెఱుపు) 1: చూ, విద్యుత్తు; 2. కాంతి. అం, పదా. సు. 22: చూ, వెలుతురు. 1, 3 కిరణము: చూ, హాయనము. 2; 4. ప్రభ. అం, భా. ప్ర. 32: చూ, వెలుతురు. 1; 5. అధికప్రభ: చూ, వెలుతురు. 1; 6. నెయ్యి మొదలైనవానిజిడ్డు, చెమురు: చూ, స్నేహము; వా. 7. బంగారు వెండిలోనగునగలకు పెట్టు తళుకు; 8. వేషములులోనగువానిపైగోఁటు. "సాని మెఱుఁగు-సంత మెఱుఁగు"; 9. పొంగరింపు. "కాళ్లు మెఱుఁగు చూపినవి.".

మెఱుఁగుఁబోఁడి. దే.వి. (మెఱుఁగు + పోఁడి.) 1. మెఱుపువలె మనోజ్ఞురాలగు ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది. ప్రభా. 3, ఆ. 47: చూ, స్త్రీ.

మెఱుఁగుడుఁబుఱవు. ద్వ. వి: చూ, రూ-మిడుఁగుఱుఁబుఱవు. రామా. 6, ఆ. 107.

మెఱుఁగుడుఁబుర్వు. ద్వ. వి.—పై.—

మెఱుఁగుజెఱ్ఱి. దే.వి.కుటరాజము: చూ, సర్పము.

మెఱుఁగుడునూనె. ద్వ.వి.రూ—మెఱుఁగునూనె. మెఱుఁగునకై పెట్టెలులోనగు వానిమీఁద పూసెడు పూఁతనూనె, వార్నీషు: చూ. స్నేహము. 2. [భూషణము. 2.—3ె౯.

మెఱుఁగునల్లలు. ద్వ. వి. బ. కట్లవండ: చూ,

మెఱుఁగునూనె. వా. వి: చూ, రూ—మెఱుఁగుడునూనె.

మెఱుఁగురిక్క. ద్వ. వి. 1. ప్రవాళము: చూ, రత్నము. 1; 2. కాంతిగలచుక్క: చూ, రిక్క.

మెఱుఁగుఱాయి. దే. వి. వెండికి మెఱుఁగు పెట్టురాయి: చూ, రత్నము. 1.

మెఱుఁగుసున్నము. ద్వ. వి. మంచిసన్నని గచ్చు సున్నము: చూ, సున్నము. [చూ, విదారించు.

మెఱుకు. దే. స. క్రి. పెల్లగించు. కాశీ.5, ఆ.152:

మెఱుకులు. వా. వి. బ: చూ, రూ—మెఱికలు.

మెఱుపు. వా. వి. రూ—మెఱుము: చూ, విద్యుత్తు.

మెఱుసు. దే. వి. 1.—పై.—; అ. క్రి. 2: చూ, మెఱచు; స. క్రి. 3. పొడుచు. ఉ, హరి. 3, ఆ. 64: చూ, స్ఫోటించు; అం. 4: చూ, పాదక్రియలు.

మెలఁకువ. దే. వి. 1. (రూ—మెలుకువ, మేలుకాంచుట—మేలుకొంచుట—మేలుకొంట—మేల్కొంట—మేల్కనుట—మేల్కొనుట): చూ, మేలుకోలు; 2. నడక: చూ, వర్తనము. 1; 3. నడక: చూ, వర్తనము. 1. ఉ, హరి.5, ఆ.198; 4. జీవనము: చూ, బ్రదుకు. 1; 5: చూ, పాలయిక. 1.

మెలఁకువవాఁడు. దే. విణ: చూ, మేలుకొనియుండువాఁడు.

మెలఁగు. దే. అ. క్రి. 1: చూ, వర్తించు. ఉ, హరి, 5, ఆ. 59; 2. జాగరూకతతోవర్తించు: చూ, మెలయు. 3; 3: చూ, సంచరించు; 4. జరగు. హరి. పూ. 5, ఆ. 193: చూ, సాగు. [చూ, రూ—మెలుచు.

మెలఁచు. దే. ప్రే. మెలఁగఁజేయు. స్వా.4, ఆ.115:

మెలఁత. దే. వి. రూ—మెల్త. 1. ఆఁడుది. నెలఁత: చూ, స్త్రీ; వా. 2. కపటము: చూ, సూక్ష్మము. 2. "మెలఁతబుద్ధి."

మెలఁతుక. దే. వి. (మెలఁత + ఉక.) (రూ—మెలఁత—మెల్త—మెల్తుక: చూ, మెలఁత. 1.

మెలక. దే. వి. కపటప్రవంచన: చూ, సూక్ష్మము. 2. [216: చూ, వెలుఁగు. 5.

మెలకు. దే. అ. క్రి. జ్వలించు. భాగ.8, స్కం,

మెలన. దే. వి. గ్రామముచుట్టునుండుబయలు: చూ, వెలుపల. 1.

మెలపు. దే. వి. రూ—మెలుపు—మెల్పు. 1: చూ, మేలుకోలు; 2: చూ, మెత్తఁబాటు. 1; 3: చూ, పర్యటనము. అని. 2, ఆ. 26; 4. చలింపమి. విక్ర. 4, ఆ. 17; ప్రే. 5: చూ, మెలుచు. పంచ. నా. 3, ఆ. 308.

మెలయు. వై. అ. క్రి. 1.=మిల్. పెనఁగు: చూ, సక్తమగు; దే. అ. క్రి. 3. ఉండు: చూ, వర్తించు; 3. జాగరూకతతో వర్తించు: చూ, వర్తించు. [పెన: చూ, లంకె.

మెలి. వై. వి.=మిళిత. (రూ—మెలిక—మెలుసు.)

మెలిక. వై. వి.=—పై.—

మెలిగొను. ద్వ. అ. క్రి: చూ, వెంటగొను.

మెలిగుక్క. ద్వ. వి. కూకీపలుకు, మణితము: చూ, స్వరము. 2.

మెలిదారము. ద్వ. వి. తాళ్లపనివారు దిండు ప్రక్కకొయ్యలకుఁ గట్టెడి బిగిదారము: చూ, సూత్రము. 1. [మెలివెట్టు. పిరిగొను.

మెలిపెట్టు. ద్వ. స. క్రి. మెలివేయు: రూ—

మెలియు. వై. అ. క్రి: చూ, మెలయు. 1.

మెలివడు. వై. అ. క్రి. పెనవేయు: చూ, వడివేయు. [లంకెపెట్టు. 1.

మెలివెట్టు. ద్వ. స. క్రి. మెలిపెట్టు: చూ,

మెలుకువ. దే. వి: చూ, రూ మెలఁకువ. 1.

మెలుచే వై. ప్రే. మెలియఁజేయు: రూ—మెలఁచు, పెనఁచు, పెనపు, మెలపు; మెలుపు.

మెలుపు. వా. వి. పేరి: చూ, రూ_మెలపు.
మెలుసు. వై. వి.=మిళిత: చూ, మెలి. భాగ. 10, స్కం. పూ. 143.
మెల్త. దే. వి: చూ, రూ-మెలఁత.
మెల్తుక. దే. వి: చూ, రూ-మెలఁతుక.
మెల్పు. దే. వి. పేరి: చూ, రూ-మెలపు.
మెల్ల. దే. విశ. 1. కంటికడకొఱగినది (చూపు). "మెల్లకన్ను.": చూ, వీక్షణము; 2. మెల్లైనది. "వానిపని యిప్పుడు మెల్ల".; 3. నెమ్మదిగా. "మెల్లగారమ్మ": చూ, మెల్లన; 4. నిశ్శబ్దముగా. "మెల్లగా మాట్లాడుము." 5. కొంచెము మెల్లైనది. "వానిపని గుడ్డిలో మెల్ల."
మెల్లకంటి. దే. విశ. (మెల్ల+కన్ను.) 1. కేకరాక్షుఁడు, కేకరాక్షి: చూ, రేచీఁకు; 2. కాకి: చూ, వాయసము.
మెల్లకంటివాఁడు. దే. వి. కేకరుఁడు: చూ, వళిరుఁడు.
మెల్లకన్ను. దే.వి.అపాంగము:చూ,లోచనము.
మెల్లచూపు. దే. వి.గిల్లచూపు: చూ,వీక్షణము.
మెల్లన. దే. వి. 1. తిన్నన; 2: అల్లన, ఒయ్యన-ఓయన, ఒల్లన. (విశ).— ఒయ్య, మెల్ల. (విశేషణమైనచో "మెల్లనినగవు, మెల్లనిమాట" మొ.); దరి. 3. శనైరర్థకము. ఆం. భా. తృ. 76.
మెల్లము. దే. వి: ఎళ్ళము, ఒళ్ళము.
మెల్లా. వా. వి. చేవిక: చూ, సదనము. 1.
మెల్లిగా. వా. విశ. నెమ్మదిగా.
మెల్లె. దే. వి. చివక, మెణత: చూ, శాఖ. 1.
మెసఁగు. దే. స. క్రి. తిను. రుక్మి. 2, ఆ.136: చూ, సావడు.
మెసవు. దే. స. క్రి.—పై.—
మెసవుట. దే. వి: చూ, భుక్తి. 1. (భుక్తి 2వ అర్థమునను వర్తించును.)
మెహాదా. దే. వి. ఒకబాణము:చూ,బాణము.1.
మెహానతు. వా. వి. బహుమతి. "కానులసండ మెహానతుగా యిచ్చెను." [సుక. (3).
మెహార్బాని. వా. వి. గొప్ప, ఘనత: చూ,

## మే

మే. దే. వి: చూ, రూ-మెయి. 1-2-3-4.
మేండము. సం. వి. అ. పుం. పొట్టేలు: చూ, మేషము. 1.
మేండ్రించు. దే. స. క్రి. ఛేదించు. భాగ. 10, స్కం. పూ. 124: చూ, స్ఫోటించు.
మేంథి. సం. వి. ఇ. స్త్రీ.=మెంతి*: కుంచిక, గంధఫల. (తె).— మెంతి.
మేఁక. వై. వి.=మేక, మేష. 1. ఆఁడుమేఁక: చూ, మేషము. 1; 2. మగమేఁక: చూ, మేషము. 1. [చూ,శ్మశ్రువు.
మేఁకగడ్డము. వా. వి. మేఁకయొక్క గడ్డము:
మేఁకతిండి. ద్వ. వి. తోఁడేలు: చూ, వృకము.
మేఁకపడ్డ. ద్వ. వి. మఱక: చూ, మేషము. 1.
మేఁకపోతు. ద్వ. వి.ఛాగము:చూ,మేషము. 1.
మేఁకపోతుగాంభీర్యము. జా. మేఁకపోతువంటి ధైర్యము,లోపలపసలేనిది."మేఁకపోతుగాంభీర్యము నభినయించుచున్నాఁడు" (ధర్మజ రాజసూయము).
మేఁకరాసి. వై. వి.=మేషరాశి: చూ,రాసులు.
మేఁకలఁగాపరి. ద్వ. వి.కురుప, కురుమవాఁడు, కులిపి. (సం).—అజాజీవి—అజాజీవుఁడు—ఆజాజీవి—ఆజినుఁడు, జాబాలుఁడు.
మేఁకలమంద. వా. వి. ఆజకము, ఆజము: చూ, మేషము. 1.
మేఁకవన్నెపులి. జా. సాధువుగాఁ గాన్పించెడి యసాధువు. "ఈసర్వజ్ఞుఁడు మేఁకవన్నెపులి" (నీతిచంద్రిక-విగ్రహము.)
మేఁకసారము. వై. వి. మేఁకయొక్క "మేఁ" అనుఅఱపు: చూ, స్వరము. 2.

మేఁగు. దే. స. క్రి. రూ-మ్రేఁగు.1. పూయు. భో. 2, ఆ. 107: చూ, లేపనముచేయు; 2: చూ, వేష్టించే
మేఁడి. వై. వి. నాఁగటిదుంపవెనుక నిలిపిన కొయ్య: చూ, లాంగలము. 1.
మేఁడికఱ్ఱ ... వి.—పై.—
మేఁడికొయ్య. వా. వి.—పై.—
మేఁడికోరు. వై. వి: చూ, మేఁడిపాలు.
మేఁడికోల. ద్వ. వి. ఈశ: చూ,లాంగలము. 1.
మేఁడిచీల ద్వ. వి. మేఁడిజాతి రాకుండ వేసిన చీల: చూ, లాంగలము. 1.
మేఁడితోఁక. ద్వ. వి. మేఁడిచివరకొయ్య: చూ, లాంగలము. 1.
మేఁడిపాలు. ద్వ. వి. 1. సేద్యగానిభాగము: చూ, సిస్తు. 1; 2. నేలయొడయునిభాగము: చూ, సిస్తు, 1. (చూ, సంగోరు.)
మేఁడిసోగ. ద్వ. వి: చూ, మేఁడితోఁక,
మేఁత. దే. వి. పశ్వాద్యాహారము: మేపు. తద్వి.—దొంగమేఁతకు.—తొడుకు.
మేఁతరి. దే. వి. (మేఁత + అరి) 1. కొందటి శిల్పులలో ముఖ్యుఁడు; విణ. 2.తిండిపోతు: చూ, భక్షకుఁడు. [మేఁతాడు.
మేఁతలాడు. దే. అ. క్రి. మేఁతమేయు: రూ—
మేఁతాడు. దే. అ. క్రి.—పై.—
మేకము. సం. వి. అ. పుం.=మేఁక. ఛాగము: చూ, మేషము. 1.
మేకు. దే. వి. చీల: చూ, శూలము.
మేకుతల. దే. వి: (సం).—కుంభము=గుబ్బ.
మేకొను. దే. అ. క్రి. (రూ-మైకొను-మయి కొను-మెయికొను.) 1: చూ, సమ్మతించే; 2: చూ, సంభవించే; 3: చూ, యత్నించే; స. క్రి. 4: చూ, సక్తమగు. ఉ, రా. 7, 167; ప్రే. 5. మేకొలుపు.
మేకోలు. దే. వి. (రూ—మెయికోలు—మయి కోలు—మైకోలు.) 1. అంగీకారము: చూ, సమ్మతి. 1;2.యత్నము:చూ, సన్నాహము.
మేఖల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుదాని యెనిమిది పేటల మొలనూలు: చూ,హావణిక. 2. (భూషణము. 2.); 2. కొండనడుము: చూ, హిమాలయము (పర్వతము); 3. ఆయుధము జొఱకుండఁగమణికట్టునఁగట్టుకట్టు,చిలుకడ త్రాడు: చూ, సూత్రము. 1.
మేఖలకన్యక.సం.వి.ఆ.స్త్రీ.నర్మద: చూ, నది.
మేఖలికాతంత్రము. అం: చూ, తంత్రములు.
మేగలి. దే. వి. యత్నము: చూ, సన్నాహము.
మేఘచాతకన్యాయము. అం. చాతకపక్షి మేఘమిచ్చినదే కాని త్రాగదనురీతి.
మేఘజ్యోతి. సం. వి. స్. పుం: చూ, ఇరమ్మదము. [సురవర్త్మము.
మేఘద్వారము. సం. వి. అ. న. విన్ను: చూ,
మేఘనాదము. సం. వి. అ. పుం. 1. ఉఱుము: చూ, స్తనితము; 2. చిత్తిమూరకు: చూ, భండీరము. 2 (చూ, వృక్షము.) [నెమలి.
మేఘనాదానులాసి. సం. వి. న్. పుం: చూ,
మేఘనాథుఁడు. సం. వి. అ. పుం. 1. రావణునికొడుకు:చూ, సూనుఁడు. 1; 2. ఒకానొక రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1; 3: చూ, వరుణుఁడు.
మేఘనామము. సం. వి.న్.పుం.1. నిడుముస్తె*: చూ, ముస్తకము. 2; 2. ముస్తె*: చూ, ముస్తకము. 1. [నాదము. 1.
మేఘనిర్ఘోషము. సం. వి. అ. పుం: చూ, మేఘ
మేఘపుష్పము. సం. వి. అ. న. 1. నీరు: చూ, సలిలము; 2. తూర: చూ, వాన. 1; పుం. 3. కృష్ణుని తేరిగుఱ్ఱము: చూ, హయము; అం. 4: చూ, రథ్యములు.
మేఘమాల. సం. వి. ఆ. స్త్రీ. 1. మబ్బు:చూ, మేఘము. 1; 2. మేఘపంక్తి: చూ, మేఘము. 1.

మేఘము. సం. వి. అ. పుం. (తడుపునది.)1.= మొగులు: అంబుదము, అంబుభృత్తు, అంభోదము, అబ్దము, అభ్రము, ఉద్గ్రీవము, ఓ, కండము, కంధము, కంధరము, కజ్జలము, కమలాసనము, కరమాలము, కరము, కేతుధము, క్షరము, ఖచరము, ఖతమాలము, ఖద్యోతము-ఖద్యోతము, గడేరము, గగనధ్వజము, గడయింతము, గదాంబరము-గదాంవరము, గాడబము, ఘు, ఘనము, చరయువు, చషకము, జలకరంకము, జలదము, జలధరము, జలపోటనము, జలమసి, జలముచము, జీమూతము, జీవమూతము, తటిత్పతి, తటిత్వంతము, తరి, తోయదము, దర్దురము, ధారాధరము, ధూమయోని, నభము, నభోగజము, నాగము, నీరదము, పయోధరము, పాదోదకము, పారణ-పారణము, బలాహకము, భేకము, మదయిత్నువు, ముదిరము, వనదము, వర్షము, వలాహకము, వాతరథము, వాయుదారము, వాయుదారువు, వారిమసి, వారివాహము, వ్యోమధూమము, శ్యామము, సేచకము, స్తనయిత్నువు. (తె. ప).— గాలిసూడు, జోలుదొడుకు, జేజేతేరి యురదము, నీటితాలుపు, నీటిమోపరి, నీరుతాలుపు, పయిరులునుఱు-పైరులునుఱు, మబ్బు-మ్రబ్బు, మాఁగుడు, మించుదారి, మొగిలు-మొగులు, మొయిలు-మొయులు. తద్విశేషములు.— మేఘములకు.— ౧: చూ, మేఘములు; మఱికొన్నింటికి.— ౨: అగ్నివర్షకము, ఆవర్తము; ౩: అపవరకము; ౪: ఆనకము; ౫: ఇంద్రచాపము; ౬: ఐరావతము, రాజమేఘము; ౭: కాళి, కాలిక (క్రొత్తమబ్బు); ౮: కాలిక (మబ్బుగుంపు); ౯: కౌశేయము; ౧౦: ఖండాభ్రము; ౧౧: ఘనాఘనము. (తె) తొలిమొగులు; ౧౨: జలవర్షకము; ౧౩: వర్షవ్యము; ౧౪: (తె).- బడగొండ; ౧౫. మేఘములవరుసకు.— కాదంబిని. మేఘపంక్తి, మేఘమాల, మేఘశ్రేణి. (తె).- అగడపలు, అడెపలు—అడెబలు, అడెలు-అడేలు, మొగిలుదొంతికలు, మోడము. ౧౬. మేఘావరణమునకు.- (తె) మందారము, మోడము. (ఉఱుముటకు "చూ, స్తనయిత్నువు. 1."); 2. ఏనుఁగు కాలియందలి మదము: చూ, హామిక; 3. ముస్తె: చూ, ముస్తకము. 1; 4. నిడుముస్తె: చూ, ముస్తకము. 2; అం. 5: చూ, గజమదములు.

మేఘములు. అం: ఆవర్తము, సంవర్తము, పుష్కలము, ద్రోణము, కాలజము, నీలము, వరుణము, వాయువు, తమము (9). (ఆవర్తము, సంవర్తము, పుష్కలావర్తము, ద్రోణము, కాళమేఘము, నీలమేఘము (7) అని కొందఱు.) [653 పొరట]

మేఘుల. అం: చూ, ఆగంతుకములు. (చూ,

మేఘవర్ణి. అం: చూ, అశుభావర్తములు.

మేఘవహుఁడు. సం. వి. అ. పుం. (రూ-మేఘవాహనుఁడు-మేఘవాహుఁడు): చూ, మబ్బుర్రాతు.

మేఘవాహనుఁడు. సం. వి. అ. పుం.—పై.—

మేఘవాహుఁడు. సం. వి. అ. పుం.—పై.—

మేఘవిలసితము. అం: చూ, వృత్తము. 1. (మ-న-న-నగణములు. 6యతి. 12వ ఛందస్సు.)

మేఘవిస్ఫూర్జితము. అం: చూ, వృత్తము. 1. (య-మ-న-స-ర-ర గురువులు. 13యతి. 19 వ ఛందస్సు.)

మేఘశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, మేఘము. 1—౧౬.

మేఘసందేశము. అం. (ఈగ్రంథమును కాళిదాసు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

మేఘాస్థి. సం. వి. ఇ. స్త్రీ: చూ, వడగల్లు.

మేచకము. సం. వి. అ.న. 1.=మసకన. చీఁకటి. (చీఁకటికిని, ఇందుల విశేషములకును "చూ, శ్యామిక. 1."); పుం. 2. నెమలిపురికన్ను: చంద్రికము, మేచకము. (తె.) కన్ను, పించియమ్ము-పించెము; 3.నలుపు: చూ, వర్ణము. 6; విణ. 4. నల్లనిది: చూ, వర్ణము. 6.

మేచే. దే. వి. పడియ: చూ, పల్వలము.

మేజా. వా. వి. బల్ల: చూ, సింహాసనము.

మేజువాణి. వా. వి. రూ-మేజువాని. 1. భోగమువాండ్రమేళము, నాగవాసము: చూ, వేశ్య; 2. భోగమువాండ్ర ఆటస్థలము: చూ, స్థానము. 1; 3: విందు.

మేజువాని. వా. వి. —పై.—

మేజోడు. వా. వి. పాదరక్షలకు లోపలఁగాలికి వేయుజోడు: చూ, సమ్మాళిగలు.

మేట. దే. వి: చూ, ఎక్కలి."ఇసుకమేట."

మేటరి. దే. విణ. (మేటి + అరి) మేటి: చూ, శ్రేష్ఠుఁడు.

మేటి. దే. వి. 1. ఏలిక. హరి. పూ. 7, ఆ. 206: చూ, స్వామి 1: 2:రూ—మేటు. కసవుఁగుప్ప, గడ్డిమేటి,గడ్డివామి. (సం).—గరళము: చూ, వెంటి; విణ. 3: చూ, శ్రేష్ఠుఁడు; 4: చూ, శ్రైష్ఠ్యము; వా. 5. చిల్లరపనులు చేయుబంటు: చూ, సేవకుఁడు. 1.

మేటినీరుచూలిమెయి దాలుపులసామి. ద్వ. వి: చూ, వరుణుఁడు. అం. సం. దే. 21.

మేటిల్లు. దే. అ. క్రి. అతిశయించు. హరి. పూ. 9, ఆ. 13: చూ, నందడించు.

మేటు. వా. వి: చూ,రూ—మేటి.

మేడ. దే. వి. సౌధము. కళా. 6, ఆ. 133: చూ, సదనము. 1.

మేడము. వై. వి. 1.=మేళ. కూడిక. ఉ, రా. 3, ఆ 186: చూ, సంయోగము; 2: చూ, యుద్ధము.

మేడముపొడుచు. ద్వ. అ. క్రి. పెనఁగు: చూ, వాటులాడు.

మేడమెట్టు. వా.వి. మేడచీడీ: చూ, సోపానము.

మేడి. దే. వి. 1: అంజూరు, అత్తి, బొడ్డ. (సం).—అపుష్పము, ఉదుంబరము, కాంచనము, కృమికంటకము-క్రిమికంటకము-క్రిమికంటకము, క్షీరవృక్షము, క్షేమఫల-క్షేమాఫల, జంతుఫలము, ద్రుమము, పవిత్రకము, యజ్ఞాంగము, హేమదుగ్ధకము. తద్వి.—౧: (సం) కలిమోహనము; ౨: (సం) కుంకుమప్రియము; 3: (సం) ఆద్యుదంబరి. (సంగతవానికి "చూ, హేమదుగ్ధకము."); వై. వి. 2.=మేళ. నాఁగటికిఁజేతికిఁగల్గుకొయ్య: చూ, లాంగలము. 1.

మేడియము. దే. వి. చెక్కడపు జోమికీయంచు పనితరము: రూ-మేడెము.

మేడు. దే. వి. మిట్ట. చూ, భూమి. 1.

మేడుపడు. ద్వ. అ. క్రి. అజ్ఞతఁబొందు: రూ-మేడ్పడు.

మేడెము. దే. వి: చూ, రూ-మేడియము.

మేడ్పడు. ద్వ. అ. క్రి: చూ, రూ-మేడుపడు.

మేఢ్రము. సం. వి. అ. పుం: చూ, మగగుఱి.

మేఢ్రశ్విత్రి. అం: చూ, చిత్రవర్ణములు.

మేతాలుపు. దే. వి: చూ, రూ-మయితాలుపు.

మేదకము. సం. వి. అ. పుం. పెల్లైము: చూ, సుర. 2.

మేదకుఁడు. దే.విణ.అంబస్థు, దమ్మఁడు.(సం).—అకౌటిల్యుఁడు, నిష్కపటి—నిష్కపటుఁడు.

మేదతనము. దే. వి. సాధుత్వము.

మేదర. దే. వి. చేఁపలు లోనగువానిని అమ్మి జీవించెదుజాతి.

మేదరవాఁడు. దే. వి. (వై.=మేంధ్ర). అనికొందఱు): చూ, మేదరి.

మేదరసాని. ద్వ. వి. మేదరవానిభార్య: చూ, సహధర్మిణి(భార్య.)

మేదరి. వై. వి.=మాహేంద్ర.(దేశ్యమని శ.ర.) (మేదర + ఇ): చూ, వేణులావకుఁడు. పర. 1, ఆ. 126.

మేదస్సు. సం. వి. స. న.=మెదడు—మేదుః చూ, మెదడు.

మేదావి. దే. వి. ఔపాసనాగ్ని మనీ. కళా. 4, ఆ. 44: చూ, సిగరి. 1(భస్మము.) [కాశీ. 3, ఆ. 118.

మేదించే. వై. స. క్రి: చూ, రూ—మెదించే

మేదిని. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, భూమి. 1; అం. 2: చూ, వృత్తము. 1. (న-జ-భ-జ-ర గురువులు. 11 యతి. 16వఛందస్సు.)

మేదు. వై. వి.=మేదస్: చూ, మేదస్సు.

మేదురము. సం. విణ. చిక్కనైనను పైనది.

మేదురుఁడు. సం. విణ. (తె).—గరగరనివాఁడు, మినమిననివాఁడు. [హృల్లేఖము. 2.

మేధ. సం. వి. ఆ. స్త్రీ. అపలభ: చూ,

మేధము. సం. వి. అ. పుం: చూ, యజ్ఞము.

మేధావి. సం. వి. న్. పుం. 1. చిలుక: చూ, శుకము. 2; విణ. 2. ధారణాశక్తిగల గొప్ప బుద్ధిగలవాఁడు: చూ, విద్వాంసుఁడు.

మేధి. సం. వి. ఇ. పుం. కట్టుగొయ్యి: చూ, స్తంభము.

మేధ్యము. సం. వి. అ. పుం. 1. ముంజికసవు*: చూ, హరిత (తృణము. 1.); విణ. 2. పవిత్రమైనది. (వస్తువు): పవిత్రము, పూతము: చూ, సమీచీనము.

మేన. సం. వి. ఆ. స్త్రీ. 1: మేనక; దే. వి. (1) తోడఁబుట్టినదానియొక్కయు, తండ్రి తోడఁబుట్టిన దాని యొక్కయు, తల్లి తోడఁబుట్టిన వానియొక్కయు దేహసంబంధము. ఉదా.—మేనఁగోడలు (తోడఁబుట్టినదానికూఁతురు), మేనత్త (తండ్రితోడఁబుట్టినది), మేనబావ (తనకంటె పెద్దవాఁడైన మేనత్తమేనమామలకొడుకు), మేనమఱఁదలు (తనకంటె చిన్నదైన మేనత్తమేనమామలకూఁతురు), మేనమఱఁది (తనకంటె చిన్నవాఁడైన మేనత్త మేనమామల కొడుకు), మేనమామ (తల్లితోడఁబుట్టినవాఁడు), మేనల్లుఁడు (తోడఁబుట్టినదానికొడుకు), మేనవదిన (తనకంటె పెద్దదైన మేనత్తమేనమామలకూఁతురు) (చూ, మేనతీకము.)

మేనక. సం. వి. అ. స్త్రీ: చూ, మేన. 1.

మేనకాత్మజ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పార్వతి.

మేనఁగోడలు: చూ, మేన. (1).

మేనత్త. దే. వి: అత్త అత్తమ్మ, అత్తయ్య. (సం).—అంబిక. (చూ, మేన (1).)

మేనత్తకొడుకు. వా. వి: చూ, మేనబావ.

మేనత్తమగఁడు. వా. వి: చూ, మామ 3. (మేనత్తమగఁడు మేనమామకాఁడు. పినతల్లిమగఁడు పినతండ్రికాఁడు. అనిలోకోక్తి.)

మేనబావ. దే. వి: మేనత్తకొడుకు. (సం).—పైతృష్వసేయుఁడు —పైతృష్వస్రీయుఁడు. (మేన. (1).)

మేనమఱఁదలు. వా. వి. (చూ, మేన, (1).)

మేనమఱఁది. వా. వి: (చూ, మేన (1).)

మేనమామ. దే. వి. 1. తల్లితోడఁబుట్టినవాఁడు: మామ. (సం).—ఆధీగవ్యుఁడు, కలాదుఁడు, గురువు, పూజ్యుఁడు, మాతులుఁడు, మామకుఁడు; అం. 2: చూ, స్త్రీరక్షకులు; 3: చూ, గయాపిండదానార్హులు.

మేనయల్లుఁడు. వా. వి: చూ, రూ—మేనల్లుఁడు.

మేనతీకము. దే. వి. తోడఁబుట్టినదానియొక్కయు, తండ్రితోడఁబుట్టినదానియొక్కయు, తల్లితోడఁబుట్టినవానియొక్కయు దేహసంబంధభావము, శరీరసంబంధబంధుత్వభావము: చూ, మేన. (1).

మేనల్లుఁడు. దే. వి. రూ—మేనయల్లుఁడు: చూ, స్వస్రీయుఁడు. (చూ, మేన. (1).)

మేనవదిన. దే. వి: (చూ, మేన. (1).)

మేనా. వా. వి. పల్లకి: చూ, సవారి.

మేనాదము. వా. వి. 1. పిల్లి: చూ, మార్జాలము; 2. మేఁకపోతు: చూ, మేషము. 1.

మేనాధవము. సం. వి. అ. పుం. హిమాద్రి: చూ, పర్వతము. [మయి-మై-మే.]

మేని. దే. వి. కాంతి: చూ, వెలుతురు. 1. (రూ—

మేను. దే. వి. (రూ-మయి-మై-మే.) 1: చూ, శరీరము; 2: చూ, సంభవము; 3: చూ, పార్శ్వము. 2. [అచ్చ. బాల, కాం. 54.

మేనుతాలుపు. దే. వి: చూ, రూ-మయితాలుపు.

మేనుతాలుపులసామి. ద్వ. వి: చూ, వరుణుఁడు.

మేనేజరు. వా. వి. పైయధికారి.

మేపచ్చెన. ద్వ. వి. చిహ్నము: చూ, లక్షణము. 1.

మేపరి. దే. విణ. (మేపు+అరి): చూ, భక్షకుఁడు.

మేపు. దే. వి. 1. పశుపక్ష్యాద్యాహారము. పాండు. 4, ఆ. 227; 2. దోసెపిండి మొదలైనదానికి నూఁటికూడఁజేర్చెడుమినుప పప్పులోనగునది; ప్రే. 3. మేయఁజేయు.

మేపుట్టువు. దే. వి. 1. కూఁతురు: చూ, నూన. 1; 2. కొడుకు: చూ, సూనుఁడు. 2.

మేపుమేయు. దే. అ. క్రి: గర్వాడు. (భక్షించే)

మేమరుగు. దే. వి. (రూ-మేమరువు-మేమర్వు-మేమఱువు) కవచము: చూ, వారవారణము.

మేమరుపు. దే. వి: చూ, మూర్ఛ.

మేమరువు. దే. వి: చూ, రూ-మేమరుగు.

మేమర్వు. దే. వి.—పై.—

మేమఱువు. దే. వి.—పై.—

మేము. దే. స. బ. అస్మచ్ఛబ్దప్రథమాబహువచనము.

మేముడు. దే. వి. మేకోలు: చూ, సమ్మతి. 1.

మేమెయి. దే. వి. క్రి. విణ. (రూ-మెయిమెయి-మైమై-మైనుయి-మయిమయి): చూ, రూ-మయిమయి.

మేయు. దే. స. క్రి. పశ్వాదులు మేఁతఁదిను. భాగ. 7, స్కం. 61; కాశీ. 6, ఆ. 257; హరిశ్చ. 1, ఆ. 140.

మేర. పై. వి. =మిరా. 1. సీమాస్థలము: చూ, సీమ. 1; 2. మర్యాద: చూ, సన్మానము; 3. క్రమము: చూ, విధము. 1; 4. ఏర్పాటు. రాజ, 3, ఆ. 18: చూ, సత్యము. 1.

మేరగట్టు. ద్వ. వి. చక్రవాళాద్రి: చూ, పర్వతము. ౧౫.

మేరతప్పు. వా. స. క్రి హద్దుమీఱు. ఆజ్ఞమీఱు.

మేరమీఱు. ద్వ. స. క్రి: చూ, దాఁటు. 9.

మేరు. దే. వి. రూ-మేరువు. 1. ఎక్కుటకును బరువెక్కించుటకును పొడుగుగా కట్టవలె వేయించెడి యిసుకలోనగువాని దిబ్బ: చూ, సారువ. 1; 2. శిఖరమునందుండెడిమణి: చూ, సారువ. 4; 3. హారమధ్యమందు వ్రేలెడుమణి: చూ, సారువ. 5.

మేరువ. దే. వి. వీణాగ్రము: చూ, వీణె.

మేరువు. సం. వి. ఉ. పుం. 1. హేమాద్రి: చూ, పర్వతము; అం. 2. వర్షపర్వతములలో నొకటి: చూ, పర్వతము. ౨౫; దే. వి. (1): చూ, రూ-మేరు. 1. య. 4, ఆ 82; (2): చూ, రూ-మేరు. 2. పసు. 2, ఆ. 42; (3): చూ, రూ-మేరు. 3.

మేల్. దే. వి. రూ-మేలు. 1. క్షేమము. అం. భా. ప్రి. 98: చూ, శుభము. 1; అవ్య. 2: చూ, సెబాసు.

మేలమాడు. దే. స. క్రి. (మేలము + ఆడు) పరిహాసముచేయు: చూ, హాసించు.

మేలము. దే. వి: చూ, పరిహాసనము.

మేలిచ్చెపులుఁగు. సే. వి. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

మేలిమి. దే. వి. 1. అపరంజి: చూ, లోహము. 1; 2. ఆధిక్యము: చూ, హెచ్చు. 2; 3. గౌరవము: చూ, సన్మానము.

మేలిమిమెట్టువిల్కాటి. సే. వి: చూ, శివుఁడు.

మేలిల్లు. దే. వి. (మేలు + ఇల్లు): చూ, మేడ.

మేలు. దే. వి. 1. క్షేమము: చూ, శుభము. 1; 2. ప్రేమము. అం. భా. ప్రి. 136: చూ, స్నేహము; 3. చొక్కు. స్వా. 6, ఆ. 66: చూ, పలపు. 2; 4. ఒడుపు: చూ, లాభము. 1; 5. మదము: చూ, హామిక; 6: చూ, సౌందర్యము; 7. పుణ్యము: చూ, సుకృతము. 1; 8. ధర్మము, బాగు; చూ, సుకృ

తము. 1:౩, విశేషము. కళా. 2, ఆ. 12 చూ, విశేషము. 4; విశే. 10. బాగు: చూ, శ్రైష్ఠ్యము; 11. అధికము. విర్వ. 3, ఆ. 31: చూ, పేరాళము; వి. 12: చూ, ఉపకారము, ఉపకృతి, వరికరణము; విశే 12. ఉపరి: చూ, మీఁదు. 2; 14. సంధి: చూ, శ్రైష్ఠ్యము; 15: చూ, మంగళము. 7. అశ్వ. 16: చూ, సేబాసు. (ఆమ్రేడితమందు మేలుమేలు.—వసు. 1, ఆ. 5)

మేలుకట్టు. దే. వి. 1: చూ, వితానము; 2. మెట్టు: చూ, సోపానము.

మేలుకను. దే. అ. క్రి. రూ—మేల్కను. నిద్రి తెలియు. విక్రి. 4, ఆ. 74: చూ, లేచు. 2.

మేలుకనుపు. దే. ప్రే. రూ—మేల్కనుపు. భో. 1, ఆ. 20: చూ, మేలుకొలుపు.

మేలుకమ్మిచీర. ద్వ. వి. ఓగమాఁడంగుళముల వెడల్పు చేయనూలితో నేసిన అంచులుగల కోక: చూ, వస్త్రము.

మేలుకాంచు. దే. అ. క్రి: చూ, మేలుకను.

మేలుకాంచుట. దే. వి: చూ, మేలుకోలు.

మేలుకాఁడు. దే. వి: చూ, శుభంకరుఁడు.

మేలుకొంచుట. దే. వి: చూ, మేలుకాంచుట

మేలుకొంట. దే. వి.—పై.—

మేలుకొనియుండువాఁడు. వా. విశే: వదలుఁడు, మెలఁకువవాఁడు. (సం)—జాగరికుఁడు, జాగరిత, జాగరూకుఁడు, భద్రుఁడు.

మేలుకొను. దే.అ.క్రి రూ—మేల్కొను. 1: చూ, లేచు. 2; స. క్రి. 2: చూ, మోహించు.

మేలుకొలుపు. దే. ప్రే. రూ—మేల్కొలుపు: చూ, శుభోదయము. "మేలుకొలుపులు పాడుచుండెను." [ధనుఁడు.

మేలుకొలుపువాఁడు. దే. విశే:(సం).—ఉద్బో

మేలుకోలు. దే. వి: ఉపవడము–ఉప్పవడము, కనువిప్పు, జేకనము, పదిలము, బవరిము. మెలఁకువ–మెలుకువ, మెలకువ, మేలుకాంచుట–మేలుకొంచుట–మేలుకొంట–మేల్కంట–మేల్కనుట–మేల్కొనుట, హుసారు (సం)—అవబోధము, ఉద్బోధము, జాగర–జాగర్య–జాగరణము–జాగరము, జాగరిత–జాగర్తి, ప్రబోధము. తత్స.—రాత్రి మేలుకొనుటకు.—జాగారము. (సం).—జాగరము. ("చూ, హుసారు. 2.")

మేలుగి(కీ)ళ్లు. వా. వి. బ: మంచిపెద్దలు.

మేలుచేయు. ద్వ. వి. 1 అధిక్రమము: చూ, హెచ్చు. 1; విశే. 2. హెచ్చైనవాఁడు. నై. 1, ఆ. 28: చూ, సమర్థుఁడు; 3. హెచ్చైనది: 4. గెలుపుగలది; 5. గెలుపుకాఁడు; విజయి: చూ, సమర్థుఁడు.

మేలుచేయువాఁడు. దే. విశే: చూ, మేలుకాఁడు

మేలుతరము. దే. విశే: చూ, శ్రైష్ఠ్యము.

మేలుపడు. ద్వ. అ. క్రి. రూ—మేల్పడు. విరా. 3 ఆ. 31: చూ, వలపుఁగొను.

మేలుబంతి. ద్వ. వి. 1: ఒజ్జబంతి–పేజీబంతి, ఒరవడి. తత్స.—మూనా, నెఱవడి–వఱవడి; 2 మోదియే దేవి యొకపని నేర్చుకొనుటకుఁగాని చేయుటకుఁగాని మొదట నేర్పిన మాదిరి; 3: చూ, శ్రైష్ఠ్యము. "తోరణ కాంతికి మేలుబంతి." (కవికర్ణరసాయనము); విశే 4: చూ, శ్రైష్ఠ్యము, 5: చూ, శ్రేష్ఠుఁడు.

మేలుమచ్చు. దే. వి. 1. మేడ: చూ, సదనము. 1; 2. చంద్రశాల. జై 2, ఆ. 97: చూ, సదనము. 1.

మేలుమచ్చులు దే వి. బ: చూ, బాలికాక్రీడ.

మేలురాసి. ద్వ.వి. తూర్పుతిరిగినధాన్యము, పొల్లు: చూ, రాశి. 1.

మేలువాఁడు దే. విశే. 1: చూ, పెఱుసుగఁడు; 2: చూ, సుకృతి; 3: చూ, వలపుకాఁడు.

మేలైవచ్చు. వా. అ. క్రి: చూ, అచ్చివచ్చు.

మేల్కంట. దే. వి: చూ, మేలుకోలు.

మేల్కనఁబోవు. దే.అ. క్రి.1: చూ, వ్యర్థమగు. వా. 2. మేలుమాసఁబోవు.

మేల్కను. దే. అ. క్రి: చూ, రూ-మేలుకను.

మేల్కనువు. దే. ప్రే: చూ, రూ- మేలుకనువు.

మేల్కాను. దే. అ. క్రి, స. క్రి: చూ, రూ- మేలుకొను. [కొలుపు.

మేల్దావరి. దే. వి: చూ, వేశ్య.

మేల్పడు. ద్వ. అ. క్రి: చూ, రూ- మేలుపడు. ఉ, రా. 4, ఆ. 193.

మేల్బంతి. ద్వ. వి. విణ: చూ, రూ- మేలుబంతి.

మేల్మచ్చు. దే. వి: చూ, రూ_మేలుమచ్చు.

మేవ. దే. వి. 1: చూ, సూడిద; 2: చేఁప: చూ, మత్స్యము. 1.

మేవడి. దే. వి. 1. నమ్రత: చూ, వంగుట; 2. ఉపాయము: చూ, వెరవు; 3. చూ, వినయము; విణ. 4: చూ, యోగ్యము.

మేవడికాఁడు. దే. విణ. 1: చూ, విధేయుఁడు; 2: చూ, సమర్థుఁడు; వా. 3. ఉపాయము గలవాఁడు. [మేప్రు-మేప్రుఁగు.)

మేవు. దే. స క్రి: చూ, రూ-మేఁగు. (రూ-

మేస్టరు. వా. వి. 1. బడిపంతులు: చూ, సురాచార్యుఁడు (పంతులు.); 2. పని చేయువాండ్రమీఁద పెద్ద, మేస్త్రీ: చూ, యజమానుఁడు. 3

మేషము. సం. వి. అ. పుం. 1.=మేఁక: అజము, అతిరోమశము, అమిఢ, అమిధురము, అల్పాయువు, ఇడిక్కము, ఉరణము, ఉరభ్రము, ఊర్ణము, ఊర్ణాయువు, ఋజ్ఞాసనము, ఏడకము, ఏరకము, కేశటము, ఛగలము, ఛాగము, ఛాగలకము, తగరము, తుభము, దేవానాంప్రియము, నర్కురము, పరిక్రమసహము, పర్ణభోజనము, బస్తము, బర్కరము, బాలవాహ్యము, బుక్కము, మేండము, మేనాదము, లంబకర్ణము, లఘుకాయువు, వర్కరము, వల్గువు, వృష్ణి, శివాప్రియము. (తె. వ).—అగ్గితత్తడి, ఇరుదల తేజి, ఏడిక, చింబోతు, తగరు, నేమపు, పొట్టేలు-పొట్టెలు-పొట్టేలు, మేఁక, మేఁకపోతు, వేఁట. తద్విశేషములు.—౧. ఆఁడుమేఁకకు.—అజ, గలస్తని-గళేస్తని, చులుంప, ఛాగి-ఛాగిక, దేవానాంప్రియము, మేష్య, సంజాచులుంప. (తె). ఆఁడుమేఁక, చింబు, చేమ్చు; ౨: అజౌఘము, ఆజకము, ఆజము. (తె).—మేఁకలమంద; 3: (తె).—కంచిమేఁక; ౪. కుల్మాషము—కుల్మాసము; ౫: (తె). కొదము: ౬: (తె) పొట్టేక, మేఁకవడ్డ; ౭: వనచ్ఛాగము. (తె) —అడవిమేఁక; మఱి ౮:—౮. మగగొఱ్ఱెకు.—పశువు, బహురోగము, మేషము, రోమశము, లోమశము, సంస్ఫాలము, హుడువు; ౯. ఆఁడుగొఱ్ఱెకు.—అవి, ఏడక, ఏరక, కురరి, గడ్డరిక, జాలకిని, ప్లవము, మేషి. (తె) —ఆఁడుగొఱ్ఱె, ఏలిక, గొఱియ-గొఱె-గొఱ్ఱియ-గొఱ్ఱె; ౧౦: ఔరణము, ఔరభ్రకము, ఔరభ్రము. (తె).—గొఱ్ఱెలమంద; ౧౧: (తె). కురుపగొఱ్ఱె-కురుమగొఱ్ఱె; ౧౨: కణ్వము, రోహిషము-రౌహిషము. (తె).-కొండగొఱియ-కొండగొఱ్ఱియ - కొండగొఱ్ఱె. (మిగతవానికి "చూ, హుడువు") (మేషము=మగమేఁక, మగగొఱ్ఱెయనియు, మేషి=ఆఁడుమేఁక, ఆఁడుగొఱ్ఱెయనియు రెండువిధములుగ వాడుచున్నారు.); 2.=మేఁకరాసి, మొదటిరాసి. "మీనమేషములు లెక్కించుచున్నాఁడు.": చూ, రాసులు; 3. ఒక మందు: చూ, సంగరము 6. (చూ, మందు 1.)

మేషయుద్ధన్యాయము. అం. పొట్టేళ్లుదెబ్బలాడుచుండఁగా మధ్యను నక్కపడిచచ్చెననురీతి.

మేషి. వా. సం. వి. ఈ. స్త్రీ. 1. గొఱ్ఱె, ఆఁడుగొఱ్ఱె: చూ, మేషము. 1; 2. మేఁక, ఆఁడుమేఁక: చూ, మేషము. 1.

మేస్త్రీ. వా. వి. పనివాండ్రమీఁదపెద్ద: మేస్త్రు, యజమానుఁడు. [2: చూ. మూత్రిము.

మేహనము. సం. వి. అ. న. 1: చూ, శిశ్నము;

మేహము. సం. వి. అ. పుం. ఇరువది విధములు గల మేహము: చూ, రోగము. 1.

మేళకము. సం. వి. అ. పుం. కూడిక: చూ, సంయోగము.

మేళగాఁడు. దే. విశే. (మేళము + కాఁడు) 1. మేళము వాయించేవాఁడు: బజంత్రి; 2. వేశ్యకాంతలవెనుక మేళము వాయించే వాఁడు. పరిభా. 1, ఆ. 51.

మేళగించే. వై. అ. క్రి.= మేలగ: రూ-మేళ వించే. 1. స్నేహముకలిగియుండు: రూ- మేళవించే, అనఁగిపెనఁగు, అనఁగు, ఒరుము, కదంబించే, కలయు, తగులు-తవులు-తాలు, తొడరు, దొరలు, పెనఁకువ, పెనఁగు, పెనయు, పొవు (మి).—మిళ్రిమగు, సక్తము గు; 2. పొందు, కలియు: చూ, సక్తముగు. 1; అం. ప్రే 3. జతగూర్చు. స్వా. 3, ఆ 57: రూ- మేళవించే; 4. కలుపు: రూ- మేళవించే; 5. శ్రుతులఁగలుపు: మేళవించే.

మేళనము. సం. వి. అ. న: చూ, మేళకము.

మేళము. సం. వి. అ పుం. 1: చూ, మేళకము; 2. రాగానుగుణముగ స్వరస్థానములయందు మెట్లుకుదుర్చుట. వసు. 2, ఆ. 30: చూ, స్వరము. 2; 3.= మేళము. నటులగుంపు "భోగపుమేళము, బజంత్రీమేళము, సానాయిమేళము" మొ: చూ, మేళము. (3); దే. వి. (1) నాగసరములోనగు వాద్యముల జత: చూ, వీణె; వా. (2). గుంపు: చూ, సమూహము; (3)= మేళము. నటులగుంపు: చూ, మేళము. 3; వా. (4) దొంగఁజేట్టు.

మేళవించే. వై. అ. క్రి. అం. ప్రే: చూ, రూ- మేళగించే. (స్నేహముకలిగి యుండు పకు.—వై. 5, ఆ. 111: కలియుటకు.— వై. 7, అ 93; కలంపుటకు.—వై 8, ఆ. 162.;

మేల్లు. వా. వి. ఉ. మంచివి. "హయములు కొన మేళ్లగలవని యెంచు వసుభాగములఁగ దద మేకొనిరి." (చూ, సేబులు, క్రిష్ణ.)

## మై

మై. దే. వి. అవు: చూ, రూ-మయి. (దేహము నకు.—ఉ, రా. 4, అ. 115.)

మైఁగను రా. వ్య. వి. ఇంద్రుఁడు. అం, పహా. నుర. 26: చూ, సహస్రాక్షుఁడు.

మైకము. దే. వి: చూ, రూ-మయికము.

మైకొను. దే. అ క్రి: చూ, రూ-మయికొను.

మైకోలు. దే. వి: చూ, రూ-మయికోలు.

మైజోడు. దే. వి: రూ-మయిజోడు, అంసే, ఏకన, ఓర, కొంగు, గుతికట్టు, చెంగు- చెంగు, చెరఁగు-చెఱఁగు, జాకు, పయ్యెద కొంగు-పైఁటకొంగు. (సం).—అంకపాళి, అంచలము, అశ్రి, అసి, కటము, కోటి, పాళి, యంతకము. తద్విశేషములు.—గఃకవి చిట్టియ-చిట్టె; 3. జేవ; 3: (సం)—పల్లవము; ర: మడిచేలు.

మైతాలుపు. దే. వి: చూ, రూ-మయితాలుపు.

మైత్రము. సం. వి. అ. పుం. దినముయొక్క మూఁడవభాగము: చూ, వాసరము.

మైత్రావరుణి. సం. వి. ఇ. పుం. అగస్త్యుఁడు: చూ, సన్యాసి.

మైత్రావరుణుఁడు. అం: చూ, ఋత్విజుఁడు. 1.

మైత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. మిత్రభావము, మైత్ర్యము: చూ, స్నేహము; 2. మిత్రకర్తృ ము, మైత్ర్యము: చూ, స్నేహము; 3. అనూ రాధ: చూ, రిక్క; అం. 4: చూ, యతి మైత్రి: చూ, యతి. 1.

మైత్రిబలుఁడు. సం. వి.అ.పుం: చూ, బుద్ధుఁడు.
మైత్ర్యము. సం. వి. అ. న: చూ, మైత్రి.1.2.
మైథునము. సం. వి. అ. న. 1. గ్రామ్యధర్మము: చూ, సంయోగము; 2. కూడిక: చూ, సంయోగము.
మైద. వై. వి. దే, వి: చూ, రూ-మయిద. 1-2.(మయికమునకు.-హరి. పూ. 8,ఆ.40.)
మైదగోరంట. వై. వి. కురంటకము*: చూ, సహ. 2. (మైనగోరంట అని కొందఱు)
మైదానము. వా. వి: చూ, రూ-మయిదానము.
మైదు. వై. వి.=: చూ, రూ-మయిదు.
మైథిలులు. అం: చూ, బ్రాహ్మణులు.(లక్ష్మ్యంశ సంభవురాలగు శ్రీసీతాదేవియొక్క జనకుఁడగు జనకమహారాజు పరిపాలించిన మిథిలారాజ్యమందలి బ్రాహ్మణులు మైథిలులనం బడుదురు. ఈమిథిల గండకి, కౌశికీనదుల మధ్యమునను్నది. మైథిలులు పంచగౌడులలో నొకతెగవారు. వీరిలో ఒఝ్ఝబ్రాహ్మణులు, కుమారబ్రాహ్మణులు, ఖాన్ బ్రాహ్మణులు, ఠాకూరుబ్రాహ్మణులు, పరిహస్త బ్రాహ్మణులు, రాయబ్రాహ్మణులు, క్షత్రియబ్రాహ్మణులు కలరు. (ఈమైథిలబ్రాహ్మణులగదఱును మత్స్యములను మాంసమును మద్యమును స్వీకరించువారై యున్నారు. ఇపుడిపుడు మానుకొనినట్లువదంతి.)
మైనపుగుడ్డ. ద్వ. వి. అత్తు: చూ, వస్త్రము.
మైనపుజిడ్డు. ద్వ. వి.—వై.—
మైనపువత్తి. వై.వి.=: చూ, రూ-మయినపువత్తి.
మైనము. వై. వి.=మదన. 1: చూ, రూ-మయినము; అం. 2: చూ, తైలములు.
మైనరు. వా. వి. స్వాతంత్ర్యమునకుఁ దగిన ఈడు రాని బాలుఁడు, వ్యవహారజ్ఞానము లేనిపది యారు సంవత్సరముల లోపువాఁడు. (18 సం. దాఁటవలెనని న్యాయచట్టము.)

మైనస్సు. వా. వి: చూ, వ్యవకలనము. '—'
మైనాకుఁడు. సం. వి. అ. పుం. హిమవంతుని కొడుకు, మేనకాత్మజుఁడు. [వల కేఁడు.
మైనికుఁడు. సం. వి. అ. పుం. జాలరి: చూ,
మైపాలలు. అం: చూ, ధాన్యము.(వా మైపాళలు).
మైపూఁత. దే. వి. అంగరాగము: చూ, సమాలంభము.
మైపోక. దే. విణ. తేలిక: చూ, లాఘవము. 1.
మైమయి. దే.వి క్రి.విణ: చూ, రూ-మయిమయి.
మైమై. దే. వి. క్రి. విణ.—వై.—
మైమఱచు. దే. అ. క్రి: చూ, సొమ్మసిల్లు.
మైమఱపు. దే. వి: చూ, రూ-మయిమఱపు.
మైమఱువు. దే వి: చూ, రూ మయిమఱువు.
మైమోజా. దే. వి. గగురు: చూ, రోమాంచము.
మైరేయము. సం. వి. అ.న. 1. చెఱకురసమునఁ జేసినకల్లు: చూ, సుర. 2; 2. ఆరెపువ్వు బెల్లము కడుగునీళ్ళు వీనితోఁ జేసినకల్లు: చూ, సుర. 2.
మైల. వై. వి.=మలిన: చూ, రూ-మయిల.
మైలకోక. వా. వి: చూ, రూ-మయిలకోక.
మైలకోవి. ద్వ. వి: చూ, మురళి.
మైలచేయుతొండ. ద్వ. వి: చూ, దుప్ప్రిభి.
మైలతుత్తము. వై. వి.=మయూరతుత్థ: చూ, మయూరకము. 1.
మైలపడు. వై. అ. క్రి: చూ, రూ-మయిలపడు.(మలినముగుఅనుటకు.—జై.6,ఆ. 28)
మైలవాఁడు. వై. విణ: చూ, అఘుఁడు. 3.
మైలారి. దే. వి. కోమటులనడిగికొని జీవించువాఁడు: మయిలారువాఁడు - మైలారువాఁడు.
మైలారు. దే. వి: చూ, రూ-మయిలారు.
మైలారువాఁడు. దే. వి: చూ, మైలారి.
మైలావు. ద్వ. వి. (మైల+ఆవు) పొగచాయ గలఆవు, శబలి—శబళి: చూ, సౌరభేయి (ధేనువు. ౨౮.)

మైలు. వా. వి: చూ, రూ. మయిలు. [తుత్తము.
మైలుతుత్తము. వై. వి.=: చూ, రూ_మైల
మైవడి. దే. వి: చూ, రూ-మయివడి. (విధము నకు.—సై. 6, ఆ. 115.)
మైసాక్షి. వా. వి. పొగ వేయుటకు ఉపయోగించే ఒకమందువస్తువు. (దీనిచెట్టు.—మహిసాక్షము, కాలరసము *.)

# మొ

మొంగ. దే. వి. ఎన్నులపోఁపు, ముంగ: చూ, సస్యము. 1.
మొంటి. దే. వి. (రూ-మొంటె-మొరిఁటె-మొఱఁటి, జాలికలాడుకొను చిన్న చేట: చూ, శూర్పము. 1.
మొంటె. దే. వి — పై — [మొండికట్టె 3.
మొండరి. ద్వ. విశే. (మొండి+అరి): చూ,
మొండాడు. ద్వ. అ. క్రి. (మొండి+ఆడు) మొండాటలాడు. య. 3 ఆ. 16.
మొండి. వై. విశే.=ముండ. (రూ-మొండియము-మొండెము) 1. చేతులుకాళ్లు తెగినవాఁడు. భో. 5, ఆ. 98: చూ, మొండియము; 2. ఛిన్నత్వము: మొండు, మొండుమొల, మొట్టి; 3.=మూఢ. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 4. కొంత తెగినది. (చేయికాలులో నగునది): మొండు; 4. మొక్కపోయినది. "మొండిగంటము": మొండు; 6 వట్టిది. "మొండి మెడ=నగలు లేనిది.": మొండు.
మొండికట్టె. వై. విశే. 1. కుజనుఁడు: చూ, వ్యాధుఁడు: 2;2: చూ, మొండి. 3;3 మొండితనము కలవాఁడు: మొండరి. [మొండెము,
మొండియము. వై. వి.=ముండ: చూ, రూ.
మొండు వై. విశే: చూ, రూ-మొండి. 2.4.5 6
మొండుమొల. ద్వ. వి: చూ, మొండి. 2
మొండె. వై. వి =ముండ: చూ, రూ-మొండెము.
మొండెపుగాము. వై. వి. రాహువు: చూ, రాహువు. 1.
మొండెపురక్కసుఁడు. వై. వి. కబంధుఁడు. అచ్చ. అర, కాం. 118: చూ, రాక్షసుఁడు. 1.
మొండెము. వై. వి.=ముండ: రూ-మొండి-మొండియము-మొండె-ముండెము_మొండెము, మొట్టె. అట్టి. (సం) —కబంధము, కమంధము, ముండము, రుండము.
మొండెము. వా. వై వి.=—వై.—
మొకద్దమా. వా. వి. వ్యవహారము.
మొకములు దే. వి. మేఁకువట్టు, రూ-మొహములు-మొకమూలు: చూ, సూత్రము. 1.
మొకమాట. దే వి. చూ, బాలక్రీడ.
మొకమూలు. దే. వి: చూ, రూ- మొకములు.
మొకము. వై. వి =ముఖ: చూ, రూ-మొగము. ఉ. హరి. 4, ఆ. 216.
మొకరము. వై. వి.=ముష్కర. (దే. అని కొ.ర) రూ-మొక్కరము. 1: చూ, స్తంభము. వసు. 6, ఆ. 76; 2. గడ్డమాను: చూ, విష్కంభము. 2.
మొకరరు. వా. విశే. 1. ఎదురు. "వాఁడు మొకరరై మాట్లాడెను"; 2. నిర్ణయింపబఁడినది; 3: చూ, రుజువు.
మొకరి. వై. విశే.=ముఖర. 1. మ్రోఁగునది: ధ్వనితము: చూ, రవణము. 2; 2. అసంబద్ధవచనములాడునది.
మొక్క. వై. వి. 1.=మాలికా: ఇగురు—ఇవురు, ఈరిక, నను వు, మొటిక-మొట్టిక, మొలక-మొల్క—మొలవ—మోశ, మోటిక, మోసు-మోసుడు, మోసరిక-మోసేరిక-మోసు. (సం).—అంకిలము, అంకురము—అంకూరము, అభినవోద్భిజ్జము, అరోహణము, ఉద్భిజ్జము, ఉద్భిత్తు, ఉద్భిదము, ఔద్భిదము, కందళము, కందరము, కలమము.

ప్రరోహము, మూలిక, రోహము. తద్విశేషములు — ౧ కొయ్యకాలునుండి మొలిచిన మొలకకు.— నామ: ౧. చిగురుమొలకకు.— మొక్క, మొలక - మొల్క, మొలవ - మోక; ౩. తాటివిత్తునకు.— తెంగట - గెంగెట, తేగ. (సం) — అగ్నిశిఖ; ౪. తాటిమొలక; ౫ వెదురుమొలకకు.- వెదురుమొలక. (సం) — కమతము, కరీరము, చోళకి. (మిగతవానికి "చూ, వృక్షము."); 2. చిగురుమొలక. హరి. 6, ఆ. 64; చూ, మొక్క. 1-౨; విశే. 3.=మోఘ: చూ, వ్యర్థము; 4. మొనమడఁగినది: మొఱక.

మొక్కఁడు. దే. విశే. 1. బలిసినవాఁడు; చూ, లావరి; వై. విశే. 2.=ముష్కర. కఠినుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

మొక్కచిక్కుడు. వా. వి: గోరుచిక్కుడు, మటిక - మట్టిక*.

మొక్కచెడు. ద్వ. అ. క్రి: చూ, మొక్క[పోవు. 2.

మొక్కజొన్నలు. ద్వ. వి. బ: చూ, మక్కలు.

మొక్కటీఁడు, దే. వి. 1. చిన్నకొమ్ములుగల యేనుఁగు; చూ, హస్తి; వై. 2 =ముష్కర రూ. మొక్కడీఁడు - మొక్కఁడి. కఠినుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

మొక్కట్టు. ద్వ. వి. (మొకము + కట్టు) ముఖ[వైఖరి)

మొక్కడము. వై. వి.=ముష్కర. 1. దిట్టతనము; 2. కాఠిన్యము: చూ, మొక్కలము. 5.

మొక్కఁడి. వై. వి.=ముష్కర: చూ, రూ- మొక్కటీఁడు. 2.

మొక్కడీఁడు. వై. వి.=ముష్కర.— పై—

మొక్కపడు. వై. అ. క్రి. 1: చూ, మొక్కపోవు. 2; ప్రే. 2. మొక్కపఱుచు. పా. 1. ఆ. 50.

మొక్కపోవు. ద్వ. అ. క్రి. 1. మొనమడఁగిన దగు: మొక్కలుపోవు, మొద్దువోవు, మొఱవవోవు, మోడువడు - మొండువడు, ఎడ దు. (సం).— భగ్నముఖ; 2: సిగ్గుపడు, చేటులుపడు, గాలిపోవు, బన్నపడు, మొక్కచెడు, మొక్కపడు. మొక్కవోవు - మొక్కలుపోవు, మొఱవవోవు, మోసపడు; (సం).— అవమానపడు, భంగపడు; ప్రే. 3 మొక్కపుచ్చు.

మొక్కపోవుట. ద్వ. వి: (సం).— కుంఠనము.

మొక్కమామిడి. ద్వ. వి. 1. అంటుమామిడి*: చూ, సిరివ. (చూ, సహకారము); వా. 2. విత్తువలనఁబుట్టినమామిడి: చూ, మామిడి.

మొక్కము. వై వి —ముష్కక.* (సం.వ) — కాలముష్కకము, క్షారద్రుము, క్షారవృక్షము, క్షారాఖ్యము ఘంట, ఘంటాపాటలము, ఘంటాపాటలి, గోలీఢము, గోలిహము, ఝాటలము, ముష్కకము - ముష్కము, మోక్షకము - మోక్షము, శిఖరి. ("చూ, శిఖరి. 4.")

మొక్కమొలచిపోవుట. జా. చెడుట. గింజ మొలచుటచేత చెడుట. "ఒక్కసారి యక్కడి కాలిక్కడను వేసితినో మొక్క మొలచి పోరుగాని రండి." (ధర్మజరాజసూయము.)

మొక్కరము. వై. వి.=ముష్కర. (దే. అని శ. ర.): చూ, రూ- మొకరము. 1 — 2.

మొక్కలము. వై. వి 1. ఉత్సాహము. భో. 5, ఆ. 260: చూ, సన్నాహము. 2; 2. రూ- మొగ్గలము. జై. 6, ఆ. 116: చూ, శౌర్యము. 1-3. ధైర్యము. ఉ, హరి. 5, ఆ. 87: చూ, స్థైర్యము; 4 అప్రతిహతము, ముష్కరత్వము. కాశీ. 7, ఆ. 74. రూ- మొక్కళము, మొగ్గలము; విశే. 5.=ముష్కర. కాఠిన్యము. అచ్చ, కిష్కిం, కాం. 64: మొక్కడము, మొగ్గరము. (చూ, బెడిదము); 6. అప్రతిహతము, మొగ్గలము: చూ, శౌర్య

తము; బ. 7. నమస్కారవచనములు. జై 1, ఆ. 87: చూ, శబ్దము. 2.

మొక్కలి. వై. విశే. (మొక్కలము + ఇ) 1 = ముష్కర. ముష్కరుఁడు: చూ, వ్యాఘ్రుఁడు. 2; 2. = మూర్ఖ. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 3. శూరుఁడు: చూ, వాంఛీకుఁడు

మొక్కలించు. వై. అ. క్రి. 1. ముష్కరము చేయు; 2. ఉత్సహించు: చూ, పనుకట్టు. 2

మొక్కలించుట. వై. వి. ముష్కరము చేయుట

మొక్కలికాఁడు. ద్వ. విశే: చూ, మొక్కలి 1.

మొక్కలీఁడు. వై. విశే. = ముష్కర. (ద్వ అని శ. ర.): చూ, మొక్కలి. 1—2—3.

మొక్కలు. వై. వి. బ 1. పలుగకముల చిన్న చెట్లు; 2. ఒకరకపు జొన్నలు; చూ, స్తంబకరి (ధాన్యము).

మొక్కలుఁడు. వై. విశే. = ముష్కర: చూ, మొక్కలి. 1—2—3. [క్కపోవు.

మొక్కవోవు. ద్వ. అ. క్రి: చూ, రూ-మొ

మొక్కలుపోవు. ద్వ. అ. క్రి.—వై.—

మొక్కళము. వై. వి. = ముష్కర: చూ, రూ-మొక్కలము. 4.

మొక్కళి. వై. వి. 1: చూ, పనికుచ్చె; 2. ఈడిగ: చూ, సురాజీవి; 3. ముందు వెనుకలఁ జూడనివాఁడు; 4. తళుకు, కాంతి: చూ, వెలుతురు. 1.

మొక్కు. దే. వి. 1. రూ-మ్రొక్కు. నతి: చూ, వాణిగలు; బ. 2. పునాదుల మొక్కలు: (చూ, మక్కు. 7. చూ, నక్కు. 6): అ. క్రి. 3: స్త్రీరూ-మ్రొక్కు, అయిదుపడి చేయు-ఐదుపడి చేయు, ఎఱఁగు-ఎఱఁగు, చేమోడుచు-చేమోడ్చు, చేవిచ్చు, జోగిలు. (సం).—నమస్కరించు, నమించు; 4. ముకుళించు. భో. 1, ఆ. 101: చూ, మ్రొక్కు. 8;

మొక్కుబడి. దే. వి. రూ-మ్రొక్కుబడి. 1. దేవతలకిచ్చెదనని మ్రొక్కుకొనినకానుక. “తిరుపతి దేవునకు నిలుప్పా ప్ర మొక్కుబడిచెల్లించితిని.”: (చూ, ముడుపు): 2. దైవప్రార్థనాగంధ, యాచికము. (చూ, ముడుపు) [దు: సాంబ. దే. 9)

మొక్కు-సొక్కు-సామి ద్వ. వి. చూ, సూర్యుఁ

మొఖాసా. వా. వి. 1. తీరువలేనిభూమి; 2. చిన్న జమీందారి. [2. చిన్నజమీందారుఁడు.

మొఖాసాదారు. వా. వి. 1: చూ, పాలెగాఁడు;

మొగ. వై. వి. 1. ద్వారము: చూ, వాకిలి; 2. = ముకుళ. రా. 4, ఆ. 26. చూ, రూ-మొగ్గ. 1; 3 = ముఖ: చూ, మొగము; 4. అప్రాణివస్తుముఖము. “మొగముక్కలి.”: 5. తొలి. జై. 2, ఆ. 42: చూ మొదలు. 4; 6. నదీసముద్రాదులముఖము: మొగాళము; 7. చూ, మొన. 1. [102: చూ, శబ్దించు.

మొగకట్టు. ద్వ అ. క్రి. ప్రోఁగు. వై. 6, ఆ.

మొగకొను. ద్వ. అ. క్రి. 1. ఎదురగు: చూ, మోహరించు. 1; ప్రే 2. మొగకొలుపు.

మొగచేలు. ద్వ. వి. వెగలు: చూ, విరసము 2.

మొగడ. వై. వి. గణికాదుల వెలికిలమొగ్గ: చూ, రూ-మొగ్గ; 2. = ముకుళ. రామా. 4, ఆ. 88: చూ, రూ-మొగ్గ. 1.

మొగడదామర. వై. వి: చూ, సోఁకుడుమడుఁగు*.

మొగడించు వై. అ క్రి: చూ, మొక్కు. 4.

మొగడు. దే. వి. కొప్పు, ఇంటినడికొప్పు. భాగ. 3, స్కం. 809: చూ, సదనము. 1.

మొగతనము. వా. వి: చూ, రూ-మగతనము.

మొగతప్పు. ద్వ. అ. క్రి. పిఱుతివియు: చూ, మ్రొక్కు. 7.

మొగతిరుగు. ద్వ. అ. క్రి.— వై —

మొగదల. ద్వ. వి. 1. ఎదురు: చూ, ముందఱ. 1; 2. ముందఱభాగము.

మొగదారవ్వ. అం: చూ, మహాలక్ష్మి. 3.

మొగవాళము. ద్వ. వి. రూ-మొగపాళము-మొగవాళము: చూ, నిస్సరణము.

మొగపడు వై. స. క్రి. చేమహే హరి. పూ 8, ఆ. 205: చూ, వీక్షించు:

మొగపాళము. ద్వ. వి: చూ, రూ- మొగసాళము.

మొగపిడికి. ద్వ.వి. (మొగము+పిడికి) తాఁచేలు: చూ, వృత్తము. 4.

మొగపు. ద్వ. వి. (మొగ+పూస) హారాదుల ముఖభాగము. పరిభా. 1, ఆ. 3: చూ, హావణిక.2. (చూ, భూషణము. 2.).

మొగపుతీఁగె. ద్వ. వి. ముఖభూష: చూ, హావణిక. 2. (చూ, భూషణము). [కూటమి.

మొగపోల్కి-కూటమి. ద్వ. వి: చూ, పయి

మొగపుముత్యము. ద్వ. వి. కొలికిముత్యము. (చూ, కొలికిపూస.): చూ, రత్నము. 1

మొగబీర. ద్వ. వి.*: కొలిమిడి-గొలిమిడి-గొల్మిడి, గొబ్బి. (సం).—ఇక్షుగంధ, ఇక్షురము, కాండేక్షువు, కోకిలనయనము, కోకిలాక్షకము- కోకిలాక్షము, క్షురము, క్షురకము, క్షురము. తద్విశేషములు.— ౧: కొమ్మనగొలిమిడి. (సం).—మూలఫల; ౨: నల్లగొలిమిడి; (సం).—నీలదూర్వ ౩: నీరుగొబ్బి; ౪: నేలగొలిమిడి. (సం).—గోలోమి: ౫: పాలగొలిమిడి. (సం).—తూలకంటకము, స్థూలకంటకము. ("చూ, స్థూలకంటకము.")

మొగమాట. ద్వ. వి. (రూ- మొగమాటము- మొగమోట- మొగమోటము- మోమోట- మోమోటము) 1. దాక్షిణ్యము: చూ, హార్దము. 2 (చూ, దయ. 1); 2. ముఖప్రీతి: చూ, మోమోటమి; 3: చూ, సంకోచము.

మొగమాటము. ద్వ. వి.—వై.—

మొగమిచ్చు. ద్వ. వి.—వై.—

మొగమిచ్చు. ద్వ. అ. క్రి. సుముఖుఁడగు.

మొగము. వై. వి.=ముఖ. 1. ద్వారము: చూ, వాకిలి; 2. రూ- మొగము: చూ, వదనము. 2. 3 ఎగువ ఉ, రా. 4. ఆ. 130: చూ, ముందఱ 1; వి౦ 4 ముఖ్యము: చూ, శ్రేష్ఠము.

మొగముట్టు. వై. వి.=ముఖకట్టు. (ద్వ. అని కొందఱు.) అశ్వముఖభూష. ఉ, రా. 7, ఆ. 397: మొగసరి, మోముముట్టు: చూ, హావణిక 2 (భూషణము.2—౨.) [భల్లూకము.

మొగముతెలుపుఎలుగము ద్వ. వి: చూ,

మొగమున. వై. అవ్య తోడుతో, కూడ. చూ, సైతము. [1—2—3.

మొగమోట. ద్వ. వి: చూ, రూ- మొగమాట—

మొగమోటము. ద్వ. వి.—వై.—(సంకోచమునకు.—ఉ. హరి. 4, ఆ. 133)

మొగమోడు. ద్వ. అ. క్రి. రూ- మోమోడు. 1. దాక్షిణ్యపడు; 2; చూ, సంకోచించు.

మొగరంబము. దే. వి తుమ్మెద చూ, షట్పదము.

మొగరము. దే. వి. రూ- మొగ్గరము. 1 నికేతనాగ్రిమస్తంభము చూ, స్తంభము. 1; 2. ఒడ్డణము: చూ వ్యూహము. 2.

మొగరాడు. దే వి: చూ, మెంగరము. 1.

మొగరించు. దే. స. క్రి. (ఉ, హరి. 4. ఆ. 167): అప్పళించు, అలుము, అలము, ఇడుముకొను, ఒత్తరించు, ఒత్తు, ఒత్తుకొను, కదుము, చేఱుచు. ముట్టుకొను. (సం).—ఆక్రమించు, క్రమించు. ("చూ, వ్యాపించు.")

మొగలి దే. వి.*. (య. 4, ఆ. 26): గేదంగి- గేదఁగి, వన్నియ-వన్నె.(సం).—కంటదళ, కనకచ్ఛద, కృష్ణసర్పము, కేతకము, కేతకి, కైతకము, కైరవము, గంధపుష్ప, క్రకచ, క్రకచచ్ఛదము, గుప్తరాగము, చతుష్ప్యము, చామరపుష్పము, జంబుకము, రజఃపుష్పము, వర్ణపుష్పము, వర్ణపుష్పి, మలీనకము, సుగంధము, సుపత్రికము, సూచీ

పుష్పము.* తద్వి.—గ: పచ్చపూమొగలి. (సం).—కనకచ్ఛద, కనకప్రసవ; ౨: మొగలిపండు. (సం).—తృణశూన్య—తృణశూన్యము. ("చూ, సూచీపుష్పము.")

మొగలిపండు. ద్వ. వి: చూ, మొగలి. ౨.

మొగలింగ. దే. వి. వరుణము*: చూ, శ్వేతపుష్పము.

మొగలిపనస. ద్వ. వి. ఒకానొక పనస *. తద్వి.—అనాస, అనాసపనస. (సం) — అనాసిక, గోపిత, శీతల. ("చూ, శీతల.2.")

మొగలిరేకు. దే. వి. 1. కంఠనఖక్షతము: చూ, శారిక. 2 (నఖక్షతము); 2. తములపాకు అను నగను వెనుక బ్రహ్మరంధ్రము వంటి యద్దుగనుండు స్త్రీశిరోభూషణము: చూ, పావటిక. 2. (భూషణము. 2.)

మొగలివాకిలి. ద్వ. వి: చూ, తలదువారము.

మొగలేఱు. దే. వి. (మొగలి+ఏఱు) సువర్ణముఖీనది: చూ, హ్రీదిని (నది.)

మొగపడము. వై. వి. (మొగ+పడము.) ఏనుఁగుమీఁదకప్పెడు నల్లకంబళము. హరి. పూ. 6, ఆ. 110: చూ, రల్లకము.

మొగవాళము. ద్వ. వి: చూ, మొగనాళము.

మొగవీణె. వై. వి.=ముఖవీణ: చూ, వీణె.

మొగసరి. వై. వి.=ముఖహార (మొగము+సరి): చూ, మొగమట్టు.

మొగసల. వై. వి.=ముఖశాలా. (రూ- మొగసాల- మోసల- మోసాల.) 1. నగరితలవాకిటి చావడి: చూ, సదనము. 1; 2. తలవాకిటి పంచె: చూ, సదనము. 1; 3. ఏనుఁగుసాల: చూ, సదనము. 1.

మొగసాల. వై. వి.=—పై.—

మొగసిరి. వై. వి. పశ్యశ్రీయు. [మొగ.

మొగాళము. వా. వి. నదీసముద్రాదులముఖము:

మొగి. వై. వి. 1. మొత్తము: చూ, సమూహము; 2. యత్నము: చూ, సన్నాహము; 3: చూ, విధము. 1. ఉ, హరి. 6, ఆ. 63; ద్రి. 4. పురోగ్రపురోగకము: ఇఁక, ఇఁకమీఁద- ఇఁకమీఁదట, తలికె, ముంగల, ముందఱ, ముందు, మును- మున్ను.

మొగిటి. వై. వి.=మత్కుణ. (సాం. తి. 13): గోడపురుగు, నల్లి, మొగిటిపురువు. (సం)— ఉత్కుణము, ఉద్దంశము, చుద్దంశము, మత్కుణము.

మొగిటిపురువు. వై. వి.—పై.—

మొగియు. వై. అ. క్రి. 1. యత్నించు: చూ, సమకట్టు. 2; 2: చూ, వ్యాపించు.

మొగిలివిరునీరు. ద్వ. వి. ప్రశస్తజలము: చూ, సలిలము.

మొగిలుదోంతికలు. వా. వి. బ. ఆగడపలు: చూ, చూ, మేఘము. 1.

మొగుచు. వై. ప్రే.=ముకుళన. మొగుడఁజేయు. వై.2, ఆ.7: రూ- మొగుడుచు- మొగుడ్చు- మోడుచు- మోడ్చు, ముడుగు.

మొగుడు. వై. అ. క్రి.=ముకుళన. ముడుగు: చూ, సుర్కు. 8.

మొగుడుచు. వై. ప్రే.=ముకుళన. రూ- మొగుడ్చు: చూ, మొగుచు. [మర*

మొగుడుఁదామర. వై. వి: చూ, ముడుఁగుఁదా

మొగుడ్చు. వై. ప్రే.=: చూ, రూ- మొగుడుచు.

మొగుపు. వై. వి. నతి: చూ, వాలిగలు. (రూ- మొగువు.)

మొగులు. దే. వి. 1. కదంబము*: చూ, హలిప్రియము; వై. వి. 2.=మేఘ. మబ్బు. రామా. 6, ఆ. 16 (రూ- మొగిలు- మొయిలు- మొయీలు.): చూ, మేఘము. 1.

మొగులుకడిమి. ద్వ. వి. ధారాకదంబము, నీరుకడిమి*: చూ, హలిప్రియము. [ము.

మొగులుదారి. ద్వ. వి. ఆకసము: చూ, సురవర్త్మ

మొగులుపిరి. దే. వి. జలము: చూ, సలిలము.

మొగులువిరిపొడి. దే. వి: చూ, సముద్రము. వేం, ఆం. 16. [చూ, సహస్రాక్షుఁడు.

మొగులెక్కుపోడ. ద్వ. వి. ఇంద్రుఁడు:

మొగుల్పుట్టువు. దే. వి: చూ, మించు. 1.

మొగువు. దే. వి: చూ, రూ-మొగుపు.

మొగ్గ. వై. వి.=ముకుళ: రూ-మొగ-మొగడ, నన, పూమొగ్గ. (సం).—కలిక, కూర్చిక, కోరకము, కోశము-కోషము, జాలకము, జాలము, ధాన, ముకుళము. తద్వి.—౧. పసరు మొగ్గకు.— పసరుమొగ్గ—పసిమొగ్గ-పసిరిక మొగ్గ, లేఁతమొగ్గ. (సం).—క్షారకము, జాలకము; ౨. వికసించుటకు సిద్ధమైన మొగ్గకు.—అరవిరి, ముదురుమొగ్గ. (సం).—కలి, కుట్మలము-కుడ్మలము; కోరకము; ౩. మొగ్గలగుంపునకు.-(సం). జాలకము;. ౪ మోదుగుమొగ్గకు.-మోదుగుమొగ్గ. (సం).-అంగారిక, అంగారిత-అంగారితము, ఉత్కలిక (చూ, మోదుగు); ౫. పసరు మొల్లగ గుత్తికి. (సం):—జాలకము; 2. గణికాదులు శిరము పాదములతోఁ జేర విల్లువలె వెలికిలవంగుట: రూ-మొగడ. పిల్లమెఱము, మెఱము, డింకీలు.

మొగ్గ ట్టు. వై. వి: చూ, దసిలీ. 1.

మొగ్గరము. దే. వి: చూ, రూ-మొగరము. 1—2. (భార. విరా. 3, ఆ. 180.)

మొగ్గలము. దే. విణ: చూ, రూ-మొక్కలము. (అప్రతిహతమునకు.—నిర్వ. 8,ఆ. 87.)

మొగ్గలు. అం: చూ, పాదక్రియలు.

మొగ్గవాలు. ద్వ. అ. క్రి. గణికాదులు శిరము పాదముతోఁ జేర విల్లువలె వెలికిలవంగు: చూ, వంగు.

మొగ్గవిచ్చు. ద్వ. అ. క్రి. 1: చూ, వికసించు; 2. యథాయథలగు; వా. 3. పుష్పవతియగు: చూ, సమర్తాడు.

మొగ్గు. వా. వి. 1. గౌరవము. "ఎందుకు చెప్పితినో మొగ్గునిలుపుకొనుము.": చూ, సన్మానము; వా. అ. క్రి. 2. బరువువైపు వంగు. "త్రాసుమొగ్గెను."; 3. చూపునిలుచు. "దృష్టిమొగ్గదు".

మొటిక. దే. వి. 1. తునుక: చూ, శకలము.4; 2. రూ-మొట్టిక: చూ, మొక్క. 1.

మొటిమ. దే. వి. 1: రూ-మొటిమె-బొటిమ. (సం).—అవగండము, యువగండము, కచ్ఛపి, వదనఖర్జువు. (" చూ, వదన ఖర్జువు.")గ్: విణ. 2. పొట్టి. రూ-మొటిమె: చూ, హ్రస్వము.

మొటిమె. దే. వి.—వై.—

మొట్ట. దే. వి. రూ-మొట్టె. ప్రోష్ఠి. నీటిలో నుండి యెగిరిపడెడు చేఁప: చూ, సారంగి (మత్స్యము. 1-౧౩ చూ, మొట్టె.)

మొట్టమొదలు. దే. వి. (మొదలు + మొదలు) అన్నిటికి మొదలు: మునిముంగల.

మొట్టి. వై. విణ.=మత (దే. అని శ. ర.): చూ, వామనుఁడు.

మొట్టిక. దే. వి: చూ, రూ-మొటిక.

మొట్టికాయ. దే. వి. తలమీఁదఁ బిడికిటి పోటు: మొట్టు.

మొట్టికాయలమెప్పు. దే.వి: చూ, వినాయకుఁడు.

మొట్టిమెకము. ద్వ. వి. (రూ-మోటుమెకము-మోటువామెకము) అడవిపంది: చూ, సూకరము.

మొట్టు. దే. వి. 1: చూ, మొట్టికాయ; అ. క్రి. 2. తలమీఁద పిడికిటఁ బొడుచు.

మొట్టె దే. వి. 1: చూ, మొండెము. అం, పదా. నర. 98; 2: (చూ, రూ-మొట్ట) (దీని భేదములు.— బడిమొట్టె). వానమొట్టె) చూ, మత్స్యము. 1.

మొట్లమారి. దే. విణ. మొట్టికాయలుతినువాఁడు.

మొతాలులను బ్రాహ్మణులు. అం. (చూ, ఘూర్జర బ్రాహ్మణులు. చూ, బ్రాహ్మణులు.) (వీరిలో యజుర్వేదులును, ఋగ్వేదులును కలరు. సూరతు దేశములోని మొతాయను పట్టణములోనుండి వచ్చుట వలన వీరికీ పేరు వచ్చినదై యుండును.): చూ, బ్రాహ్మణులు. ౫.

మొత్త దే. వి. 1. వాకిటిలోపలి ప్రక్కగోడ: చూ, సరాతి (మలుఁగుగోడ.); 2. గూడతోడువాని కాలిక్రింది మిట్టు; బ. 3. మొలస్థానము, పిఱ్ఱ (అనికొందఱు): చూ, శ్రోణి. 1.

మొత్తపిరి. దే. వి. ఏతపుకడపక్రింద మెత్తగానుండుటకై అరిణమొదటనుంచెడుఅల్లికపిరి

మొత్తము. వై. వి. 1: చూ, సమూహము; 2. తఱచు: చూ, హేరాళము; 3. వెరసి: చూ, సంకలనము; విణ. 4.టోకు. తఱచైనది: చూ, హేరాళము.5.

మొత్తు. దే. వి. 1.రూ-మోదు. దెబ్బ: చూ, హతి; స. క్రి. 2. రూ-మోదు. కొట్టు. భాగ. 2, స్కం. 25: చూ, వేయు. 1; 2. నలుకు: చూ, సెలకు.

మొత్తుకోళ్లు. దే. వి. బ: చూ, పెడబొబ్బ. 2.

మొత్తులాడు. దే. అ. క్రి: చూ, వాటులాడు.

మొత్తువడు.ద్వ.అ క్రి.కొట్టువడు.నై 8,ఆ. 74.

మొదటిచూపు. దే. వి. ఎలగోలచూపు: చూ, వీక్షణము. [లోచను.2.

మొదటిది. దే. విణ: మొదలు, ఆది: చూ,

మొదటిదిక్కుసుబాదారి. ద్వ. వి. ఇంద్రుఁడు. సాంబ. దే. 11: చూ, సహస్రాక్షుఁడు.

మొదటిసంట. వా. వి: చూ, సారువా.

మొదటిపలుకులు. దే. వి. బ: చూ, వేదము.

మొదటిపుట్టుక. దే. వి. సంతు: చూ, సంతతి.1.

మొదటిపెండ్లాము. దే. వి: (సం).—అధివిన్న, అధ్యూఢ, కృతసాపత్నిక: చూ, సహధర్మిణి (భార్య.)

మొదటివాఁడు. దే. వి. 1. అన్న: చూ, సహోదరుఁడు; 2. అగ్రగణ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 2; వా. విణ. 3: ప్రాగ్రసరుఁడు, ప్రాథమికుఁడు.

మొదటివేల్పు. దే. వి. (మొదలు + వేల్పు) 1: చూ, బ్రహ్మ. 1. స్వా. 1, ఆ. 50; 2: చూ, వినాయకుఁడు. సాంబ. దే. 1.

మొదటిహస్తి. ద్వ. వి. ఐరావతము: చూ,హస్తి.

మొదలాకి. దే. వి. అరవశూద్రులలో నొకతెగవాఁడు. [ఆం, పవా. సుర. 21.

మొదలిగాము. ద్వ. వి: చూ, సూర్యుఁడు.

మొదలిసొమ్ము. వా. వి: చూ, భాండము. 5.

మొదలు. దే. వి. 1. రూ-మొద్దు: చూ, ప్రకాండము; 2. మూలధనము: చూ, సంచిమొదలు; 3. మొదటిది. జై. 7, ఆ. 213: చూ, లోను. 2; 4. పూర్వము, తొలి: చూ, లోను. 2; 5. మూలము, ఆను: చూ, లోను. 2; 6: ఉండి. (సం).—ప్రభృతి.

మొదలుకొను. దే. అ. క్రి. 1. యత్నించు: చూ,సమకట్టు.2;స. క్రి. 2. మొదలుచేయు, తొట్టు: చూ, వహించు. [చూ, బ్రహ్మ.1.

మొదలుతామరఁగన్న ముద్దుకొడుకు. దే. వి:

మొదలుపెట్టు. దే. అ. క్రి: చూ, ప్రారంభించు.

మొదవ. దే. వి: చూ, రూ-మొదవు.

మొదవు. దే. వి. 1. పాఁడియావు: చూ, ధేనువు; 2. కదుపు, పదుపు: చూ, ధేనువు 3ర. 3. ప్రథమగర్భిణియగు ఆవుపెయ్య. ఆం, భా. ద్వి. 264: చూ, ధేనువు.

మొదుక. దే. విణ 1. కఱకు: చూ, బెడిదము; 2. దట్టము: చూ, సాంద్రము. 2.

మొదుకన. దే. వి 1. కఱకుఁదనము. హరి. పూ. 5, ఆ. 143; 2. బరువు: చూ, వివధము. 3. [తృణము. 1,

మొదువు. దే. వి. జల్బజము, బొద: చూ,

మొద్దఁడు. వై. విణ. 1. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 2: చూ, లావరి.

మొద్దు. వై. వి. 1.=స్థాణువు. మ్రానిమోడు: చూ, వృక్షము; విణ. 2.=మూర్ఖ: చూ, మొద్దఁడు; 3. మూర్ఖురాలు, మోట: చూ, స్త్రీ; 4. వాఁడిలేనిది, మోట; 5. లావు: చూ, స్థూలము.

మొద్దువోవు. ద్వ. అ. క్రి. వాఁడిలేనిదగు. నై. 8, ఆ. 139: చూ, మొక్కపోవు.

మొన. దే. శ. 1. మొగ. అగ్రము: చూ, నుద. 3; 2. దండు: చూ, సేన. 1; 3. సేనాముఖము: చూ, సేన. 1; 4: చూ, వ్యూహము. 1; 5. ముందు: చూ, మొదలు. 4; 6: సూదిమొన; 7: కటిమొన.

మొనకట్టు. దే. వి. 1. ఉత్సాహము: చూ, సన్నాహము; 2. ఒకానొక స్తంభనమూలిక: చూ, వృక్షము; విణ. 3. ఉత్సాహకరము; అ. క్రి. 4. ఉత్సహించు. హరిశ్చ. 1, ఆ. 141: చూ, సమకట్టు. 2.

మొనకాఁడు. దే. వి. 1. సేనాధిపతి: చూ, సైనికుఁడు; విణ. 2. శూరుఁడు: చూ, హంవీరుఁడు; 3. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 2

మొనకొను. దే. అ. క్రి: చూ, మొనకట్టు. 4

మొనగాలు. దే. వి. అస్కందితవిశేషము: చూ, హయము. [మోహరించు

మొనచేయు. దే. అ. క్రి. అభిముఖమగు: చూ,

మొనదప్పు. దే. అ. క్రి. విముఖమగు: చూ, సృక్కు. 7.

మొనపు. దే. వి. 1. పూనిక. విక్రి. 6, ఆ. 73: చూ, సన్నాహము; ప్రే. 2. పూనఁజేయు; 3. కలుగఁజేయు. రామా. 1, ఆ. 190.

మొనయించు. దే. స. క్రి: చూ, ఒడ్డు. 15.

మొనయు. దే. అ. క్రి. 1: చూ, మొనకట్టు. 4; 2: చూ, సంభవించు. పా. 4, ఆ. 12.

మొనరు. దే. అ. క్రి. ఒప్పు. కళా. 6, ఆ. 194: చూ, సమ్మతించు.

మొనలు. అం. (చూ, కాయమానములు.): లోమొన, వెలిమొన, ఉసిమొన, చతురుమొన, పుణ్యంపుమొన, పాపంపుమొన, చోటడుగుమొన, దాఁటడుగుమొన, కదలుమొన, అరమీటుమొన, నెఱమీటుమొన, సరితాళింపుమొన (12) (అనికొందఱు.)

మొనసరి. దే. విణ. శూరుఁడు: చూ, హంవీరుఁడు.

మొన్న. దే. వి. (మొదలు + నాఁడు) కడచిన దినమునకు ముందుదినము: చూ, వాసరము.

మొప్పలు. దే. వి. బ. చేపమెడ కిరుప్రక్కల నుండు ద్వారములు.

మొప్పియ. దే. విణ. రూ-మొప్పె. 1. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 2. కఱకు: చూ, బెడిదము.

మొప్పు. దే. వి. కీడు: చూ, హాని. 2.

మొప్పె. దే. విణ: చూ, రూ-మొప్పియ. 1—2; 3. ముష్కరురాలు: చూ, స్త్రీ.

మొయమొయ్యగా. వా. అవ్య. కచ్చాపచ్చాగా. తగిలీతగులునట్లుగా. [(దే. అని. శ. ర.)

మొయిలు. వై. వి.=మేఘు: చూ, మేఘము. 1.

మొయిలుతేఁడు. దే. వి: చూ, వరుణుఁడు.

మొయులు. వై. వి.=మేఘు: చూ, మొయిలు. (దే. అని శ. ర.)

మొర. దే. వి. రూ-మొరసు-మోర. 1. పశ్వాదుల దీర్ఘముఖము: చూ, వదనము. 2; 2. నిందయందు మనుష్యముఖము: చూ, వదనము. 2.

మొరడు. దే. వి. మ్రోడు: చూ, వృక్షము.

మొరప. దే. వి. (రూ-మొరము-మొర్రు-మొరసు.) శర్కరాశిల: చూ, రాయి.

మొరపనేల. దే. వి. శర్కిల-శర్కిలము: రూ-మొరపునేల-మొరసునేల: చూ, హరిప్రియ. 2 (భూమి. 1—౨.)

మొరపము. దే. వి. మ్రోఁత: చూ, స్వరము. 2.

మొరపునేల. దే. వి: చూ, రూ-మొరపనేల.

మొరము. దే. వి: చూ, రూ-మొరప.

మొరయిక. దే. వి: చూ, మొరపము.

మొరయు. దే. అ. క్రి: చూ, శబ్దించు.

మొరలి. దే. వి. మోరటి: చూ, సన్నకదుర్వు *.

మొరసు. దే. వి. 1: చూ, రూ-మొరప; 2: చూ, మొర. 1; 3: చూ, మొర. 2; 4: చూ, మొప్పియ. 1; 5. మూర్ఖము: చూ, మోటు. 6.

మొరసునేల. దే. వి: చూ, రూ-మొరపనేల.

మొరిఁటె. దే. వి: చూ, రూ-మెంటె.

మొర్మ్ర. దే. వి: చూ, రూ-మొరము. హరి. ఉ. 7, ఆ. 20.

మొఱ. దే. వి. రూ-మొఱ్ఱ. ఆర్తధ్వని. కాశీ. 4, ఆ. 64: చూ, స్వరము. 2.

మొఱఁగు. దే. వి. రూ-మొఱ్ఱ. 1. కుక్కకూఁత: రూ-మొఱుఁగు-మొఱుఁగుడు-మొఱువు: చూ, బొయ్యి; 2. మోసము. రూ-మొఱఁగుడు. భాగ. 10, స్కం. పూ, 86: చూ, వంచన; విణ. 3: చూ, వంచకుఁడు. భాగ. 8, స్కం. 87; స. క్రి. 4: చూ, వంచించు. కాశీ. 4, ఆ. 36; 5. పొంచు. రామా. 5, ఆ. 313: చూ, లాఁచు.

మొఱఁగుడు. దే. వి: చూ, వంచన.

మొఱఁటి. వా. వి: చూ, రూ-మొంటి.

మొఱక. దే. వి. 1. న్యూనత: చూ, హీనము. 1; విణ. 2. న్యూనము: చూ, హీనము. 1.

మొఱకడము. దే. వి. దౌష్ట్యము: చూ, వ్యళీకము. 2.

మొఱకు. వై. విణ. 1.=మూర్ఖ (రూ-మొఱ్ఱ-మొఱకుఁడు-మోఱకు-మోఱకుఁడు.): చూ, స్తబ్ధుఁడు; 2. పరుషము: చూ, శబ్దము. 2.

మొఱకుఁడు. వై. విణ: చూ, రూ-మొఱకు. 1.

మొఱకుతనము. వై. వి.=మూర్ఖత్వ. (దే. అని శ. ర.): చూ, మూర్ఖ్యము. [శునకము.

మొఱఁగుసాగుమెకము. దే. వి. కుక్క: చూ,

మొఱటు. వై. విణ.=మూర్ఖ. (దే. అని శ. ర.): చూ, రూ-మొఱకు. 1. [కుతనము.

మొఱటుతనము. వై. వి.=: చూ, రూ-మొఱ

మొఱపు. దే. వి: చూ, మొఱ.

మొఱపెట్టు. దే. అ. క్రి: రూ-మొఱ్ఱపెట్టు. (సం).—ఉద్ఘోషించు.

మొఱమొఱ. వై. వి.=మర్మర. 1: చూ, మర్మరము; 2. కోపవికారము, చిఱచిఱ, రవరవ: చూ, కోపము.

మొఱమొఱలాడు. ద్వ. అ.క్రి. వస్త్రములలో నగునవి మొఱమొఱయని మ్రోయు.

మొఱయిడు. దే. అ. క్రి. రోదనముచేయు: చూ, శోకించు.

మొఱవ. దే. విణ: చూ, మొక్క. 4.

మొఱవవోవు. దే. అ. క్రి: చూ, మొక్కవోవు. కాశీ. 6, ఆ. 83.

మొఱసడము. దే. వి: చూ, ఉడుపకుక్క.

మొఱి. దే.వి. (రూ-మొఱికి-మొఱ్ఱి) 1. అంగన్యూనత: నవుకు-నాకు; విణ. 2. అంగన్యూనము: నవుకు-నాకు.

మొఱికి. దే. వి, విణ.—పై.—

మొఱుఁగు. దే. వి. రూ-మొఱువు. 1. కుక్కకూఁత: చూ, రూ-మొఱఁగు.1; 2. కూఁత: చూ, స్వరము. 2; అ. క్రి. రూ-మొఱవు. 3. కుక్కకూయు: చూ, శబ్దించు; 4. కూయు: చూ, శబ్దించు. [రూ-మొఱఁగు. 1.

మొఱుఁగుడు. దే. వి. కుక్కకూఁత: చూ,

మొఱుములు. వా. వి. బ. చేటచే తనవైపు కోడఁగావచ్చిన పెద్దగింజెలు నూకలులోనగునవి: గుండ్రలు: చూ, శంబూకము.

మొఱువు. దే. వి, అ.క్రి: చూ, రూ-మొఱుఁగు.

మొఱ్ఱ. దే. వి. 1: చూ, రూ-మొఱ. పర. 4, ఆ. 110; 2: చూ, మొండి. 2; విణ. 3: చూ,

మొఱకు. 1; 3: చూ, మొఱకు. 2; వా. వి. 4: చూ, విన్నపము. " నా మొఱ్ఱవినిరి. "

మొఱ్ఱపెట్టు. దే. అ.క్రి: చూ, రూ— మొఱపెట్టు.

మొఱ్ఱి. దే. వి, విణ: చూ, రూ— మొఱి. 1-2.

మొఱ్ఱిపోవు. దే. అ. క్రి. అంగన్యూనమగు. "కంఠమొఱ్ఱిపోయినది."

మొల. దే. వి 1. కటిప్రదేశము: (సం):— కటము, కటి, కటీగము, జఘనము; 2. చీల: చూ, బండికన్ను; 3. త్రాసుముల్లు, చుంబకము: చూ, సితాగ్రము.

మొలక. వై. వి.=మూలికా. రూ— మొల్క: చూ, మొక్క. 1-2.*; 3. ఆసనమునందలి దుర్మాంసవిశేషము: రూ— మొల్క, పిలక: చూ, మూలసంక; 4. వ్రణమునందలిదుర్మాంసవిశేషము: మొల్క; విణ. 5. లేఁత. " మొలకనవ్వు.": చూ, సుకుమారము.

మొలకకట్టు. ద్వ. స. క్రి. రొంపియందు చెల్లుటకుగాను విత్తనము మొలకలెత్తతడిపి ముడియకట్టు. పాండు. 3, ఆ. 194.

మొలకట్టు. దే. వి. 1: చూ, మొలనూలు; 2. కట్టుకోక: చూ, వస్త్రము.

మొలకత్తి. ద్వ. వి. చిల్లాడము. శశాం. 5, ఆ. 14: చూ, బాణము. 1.

మొలకబంగారు. వై. వి. పుట్టలలోపురుగులవల్ల కలిగెడు బంగారు, పుట్టబంగారు: చూ, లోహము. 1. [కోల.

మొలకిడిముమ్మ. ద్వ. వి. మొలఁదోపుకొనుగుజ్జె

మొలకెత్తు. ద్వ. అ. క్రి. అంకురించు: చూ, సంభవించు.

మొలకోలికి. వా. వి. బ: చూ, మొలగులికలు.

మొలగులికలు. దే. వి. బ.— పై.—

మొలగులికి. దే. వి. (మొల + కులికి): చూ, సస్యము. 1.

మొలచు. వై. అ. క్రి.=ముల్: చూ, మొలకెత్తు.

మొలతెంచు. ద్వ. అ. క్రి (మొలచు + తెంచు.) పుట్టు. కాశీ. 7, ఆ. 33: చూ, సంభవించు.

మొలత్రాడు. దే. వి. 1. పురుషుని కటిసూత్రము. (సం): అందుకము, కటిసూత్రము; 2: చూ, అడఁగుబొడ్డు; 3: చూ, మొలనూలు. 2.

మొలత్రాసు. దే. వి. మొలగలత్రాసు. హంస. 2, ఆ. 181: చూ, త్రాసు. [వస్త్రము.

మొలదట్టి. దే. వి. మొలకట్టుకాసె: చూ,

మొలనూలు. దే.వి.1. ఆఁడువాండ్రు అలంకారార్థము ధరించెడు కటిసూత్రము. కళా. 7, ఆ. 66: చూ, భూషణము. 2; వా. 2: చూ, మొలత్రాడు. 3. [మొక్క.1 —2.

మొలవ. వై. వి=మూలికా: చూ, రూ—

మొలవేయు. ద్వ. స. క్రి. (మొలక + వేయు) ఆడు, ఊడుకొను, ఊడుచు-ఊడ్చు, ఒత్తు, ఒత్తుకొను, కాఁడు—గాఁడు, కీలుకొను, కొను, గ్రుచ్చు, చెరువు, తొట్టు, తొలుచు, నాటు, నాడు, నాటునాటు, పనుపడు— పన్నుపడు, పెట్టు, పొడుచు.

మొలాము. దే. వి. (రూ—ములాము— మొల్లాము— మోళము-మోలము); 1. బంగారులోనగువానిపూఁత: చూ, సమాలంభము. 1; 2. పంటికిపూసెడుమందు: చూ, మందు.1—ర.

మొలుగు. దే. వి. నల్లచాయచెక్క: రూ— మోలుగు. [మొలక.

మొల్క. వై. వి.=మూలికా: చూ, రూ—

మొల్చు. వై. అ. క్రి: చూ, రూ— మొలచు.

మొల్ల. వై. వి:=ముల్ల. కుందము*. (దే. అని శ. ర.) (మొల్లకును మిగతి విశేషములకును " చూ, హసంతి. 2 ")

మొల్లతీఁగె. ద్వ. వి.కుందలత*: చూ, హసంతి. 2.

మొల్లమి. దే. వి. రూ— మొల్లము. 1: చూ, సమూహము; 2. సాంద్రత. కళా. 6, ఆ. 222: చూ, సాంద్రము. 2; విణ. 3. అచ్చు

ము. స్వా. 3, ఆ. 28: చూ, సౌందర్యము.2; వై. వి. 4.=మూల్య. వెల: చూ, విక్రయము; 5.=మూల్య. పందెము: చూ, వ్యవహారము. 4.

మొల్లము. వై. వి. 1.=మూల్య. ధనము: చూ, హిరణ్యము. 3; దే. వి. 2: చూ, మొల్లమి. 1; 3: చూ, మొల్లమి. 2; 4. తఱచు. స్వా. 4, ఆ. 37: చూ, పేరాళము; విశ. 5. తఱచైనది. పర. 2, ఆ. 144: చూ, పేరాళము; 6. అధికము. రుక్మి. 4, ఆ. 44: చూ, పేరాళము; వై. వి. 7.=మూల్య: చూ, మొల్లమి. 4; 8.=మూల్య: చూ, మొల్లమి. 5.

మొల్లాము. దే. వి: చూ, రూ—మొలాము.

మొవు. దే. వి. తాళతరుణపత్రము: రూ—మోవు—మొవ్వ, మోసు. [మొగుడు.

మొవుడు. వై. అ. క్రి.=ముకుళన: చూ, రూ—

మొవ్వ. దే. వి: చూ,రూ—మొవు.

మొసలి. దే. వి. నక్రము: చూ, మత్స్యము. 1—3. (బ. మొసలులు-మొసళులు-మొసళ్లు-మొసళ్లులు.) [వాయి.

మొసలికాటు. దే. వి. చిమటా: చూ, మొసలి

మొసలిగుజ్జుపురాతు. దే. వి: చూ, వరుణుఁడు. సాం. దే. 19. [ణము.

మొసలిదోరణము. ద్వ. వి: చూ, మకరతోర

మొసలిరాసి. ద్వ. వి: చూ, మకరము. 5.

మొసలివా. ద్వ. వి: చూ, రూ-మొసలివాయి.

మొసలివాపోఁగులు. ద్వ. వి. బ. మకరకుండలములు. అచ్చ. బాల, కాం. 62: మొసలివాయొంట్లు: చూ, హావణిక. 2, (భూషణము. 2—అగా.)

మొసలివాయి. ద్వ. వి. 1. రూ-మొసలివా, చిమటా, మొసలికాటు; 2: చూ,చిమటా.1.

మొసలివాయొంట్లు. ద్వ. వి: చూ, మొసలివాపోఁగులు.

మొసలివాయొంట్లదాల్పు. ద్వ. వి: చూ,విష్ణువు.1.

మొహతాదు. వా. వి. గ్రామసౌఖరు: చూ, మోతాదు 1.

మొహదా. దే. వి: చూ, పట్టిసము. 1.

మొహమలు. వా. వి: చూ, రూ—మొకమలు.

మొహరము. వా. వి. తురకలపీర్ల పండుగ:(చూ, పీర్లు.) [రించు. 1—2—3.

మొహరించు. వా. అ. క్రి: చూ, రూ-మోహ

మొహారీ. దే. వి. (రూ-మొహురి-మోహారీ.) తులమెత్తు స్వర్ణముద్రిక, ముప్పదిచిన్నముల యెత్తు బంగారునాణెము.

మొహరు. వా. వి. ముద్ర: చూ, సికా.

మొహాళము. దే. వి. కూరాకుచెట్టు: మోహానము.

మొహురి. దే. వి: చూ, రూ-మొహారీ.

## మో

మోఁకటించు దే. అ. క్రి. మోఁకాళ్లు నేలనాని ముందటికొఱగు: మోఁకటిలఁబడు—మోఁకటిల్లఁబడు, మోఁకటిలు—మోఁకటిల్లు, మోఁకారించు, మొగ్గతిలఁబడు-మొగ్గతిల్లఁబడు, మొగ్గతిలు-(మొగ్గతిల్లు, (మొగ్గఁబడు, మొగ్గు: చూ, వంగు.

మోఁకటిలఁబడు. ద్వ. అ. క్రి —వై.—భాగ. 8, స్కం. 363. [3. ఆ. 65.

మోఁకటిల్లఁబడు. ద్వ. అ. క్రి.—వై.—హరి.

మోఁకటిలు. దే. అ. క్రి.—వై.—

మోఁకటిల్లు. దే. అ. క్రి.—వై.—

మోఁకారించు. దే. అ. క్రి.—వై.—

మోఁకాలు. దే. వి. (మోఁద + కాలు) 1. ముడుకు, ముడుము. (సం).—జానువు: చూ, హజ్జె; అం. 2: చూ, కళలుండుస్థలములు.

మోఁకాలుచిప్ప. దే. వి. మోఁకాలిఎముక: చూ, కల్యము.

మోఁచెయి. దే. వి. (మోఁద+చేయి) రూ—

మోఁచెయ్యి-మోఁచేయి, కూర్పరము: చూ, హస్తము.

మోఁచేతిమడ్పుటిల్లు. ద్వ. వి. రెండిండ్లుకలిపి కట్టిన కట్టడము: చూ, సదనము. 1.

మోఁచేతివంపుటిల్లు. ప్వ. వి.—పై.—

మోఁచేయి. ద్వ. వి: చూ, రూ-మోఁచెయి.

మోఁత. దే. వి. బరువు: చూ, వివధము. 3.

మోఁద. దే. వి. మోఁదుచేతకట్టిన నెత్తురుగడ్డ: చూ, వ్రణము. 1. [గడ్డకట్టు.

మోఁదకట్టు. దే. అ. క్రి. మోఁదుచేతనెత్తురు

మోఁదు. దే. వి. 1. దెబ్బ: చూ, హతి; స. క్రి. 2. కొట్టు. ఉ, హరి. 6, ఆ. 108: చూ, వేఁయు.

మోక. వై. వి.=మూలికా: చూ, మొక్క.1-2.

మోకు. దే. వి. లావుతాఁడు: చూ, మూత్రము. 1.

మోక్షణము. అం: చూ, హస్తక్రియలు.

మోక్షదము. అం: చూ, తానములు (ని-గ-హీనతానములు.)

మోక్షము. సం. వి. అ. పుం. 1. అక్షరము, అపవర్గము, అపవర్జనము, అపునర్భవము, అమృతము, కలాపము, కైవల్యము, నిర్యాణము, నిర్వాణము, నిర్వృత్తి, నిస్సరణము, పరము, భగము, ముక్తి, మోచనము, శివము, శ్రేయము, సదాగతి, స్థిరము, స్వర్గము. (తె).—పెందోవ, మీఁదు, ముగితి-ముత్తి. (మిగతవానికి "చూ, స్వర్గము.2.") 2. విడుపు: చూ, విమోచనము; 3.=మొక్క-ము. రూ-మూంక్షము *: చూ, మొక్క-ము; అం. 4: చూ, పురుషార్థములు.

మోఘ. సం. వి. ఆ. స్త్రీ. రూ-అమోఘ. కలిగొట్టు. *: చూ, స్థాలి. 2.

మోఘము. సం. విణ.=మొక్క. 1: చూ, వ్యర్థము; 2: చూ, దీనము.

మోచ. సం. వి. ఆ. స్త్రీ. 1. అగఁటి*: చూ, రంభ. 2; 2: చూ, బూరుగు *; 3. చిల్ల*: చూ, సల్లకి. [సమ్మాళిగలు.

మోచక. సం. వి. ఆ. స్త్రీ. ముచ్చె: చూ,

మోచకము. సం. వి. అ. పుం. 1: చూ, మోచ.*. 1; 2: చూ, మునగ *; విణ. 3. విడుచేనది; 4. వినుగునది.

మోచనము. సం. వి. అ. న: చూ, మోక్షము. 1.

మోచని. సం. వి. ఈ. స్త్రీ: చూ, మోచక.

మోచము. సం. వి. అ. పుం: చూ, మోచకము. 2. *. [(ఇట్లు పరిమోచితము.)

మోచితము. సం. విణ. విడిపింపఁబడినది.

మోచే. దే. అ. క్రి. 1. ఆను: చూ, సంధరించే; స. క్రి. 2. ఊను: చూ, వహించే; 3. మొదలుకొను, మొదలఁజేయు. స్వా. 5, ఆ. 44: చూ, వహించే.

మోచేవాఁడు. వా. విణ. మోపుకాఁడు. (సం).—భర్త. (చూ, భారవాహుఁడు.)

మోజో. వా. వి. ఆకుచెప్పులు: చూ, సమ్మాళిగలు. [1; 2: చూ, వాంఛ.

మోజో. వా. వి. 1. ఇష్టము: చూ, సమ్మతి.

మోట. వై. విణ.=మూఢ: చూ, మొద్దు. 2-3-4-5; దే. వి. 5: చూ, మొద్దు. 1; 6. చూ, కపిలె.

మోటకత్తి. వై. వి: చూ, మచ్చెకత్తి.

మోటగూన. వా. వి: చూ, మోటబాన.

మోటజోరుమేకము. ద్వ. వి: చూ, రూ-మొట్టిమేకము.

మోటనము. సం. వి. అ. న. 1. ఆక్షేపించుట; 2. పొడిచేయుట; అం. 3: చూ, హస్తక్రియలు. [కామాటము.

మోటపని. ద్వ. వి. కర్మాగారపుపని: చూ,

మోటపాటిరెడ్లు. ద్వ. వి. బ: చూ, రూ-మోటాటెర్లు. [చూ, వృషభము. 1.

మోటబరి. ద్వ. వి. బరువు మోసెడియెద్దు:

మోటబాన. ద్వ. వి. ఏతమునకుగట్టి నీళ్లు తోడుగునాన (ఏతపుకడవ, బాన: చూ, భాండము. 3—ర): చూ, హరివాణము.

మోటవాఁడు. వా. వి. 1. బండగుఁడు: చూ, వ్యాధుఁడు.2; 2: చూ, శక్తుఁడు; 3. రసగ్రహణములేనివాఁడు: చూ, వాగ్రిజె. [ర్కా—రు).

మోటారు. వా. వి: చూ, బండి. (రూ-మోటా

మోటార్కారు. వా. వి.—షై.—(ఇదేబస్)

మోటించే. జే. స. క్రి. పోటీగానిలుపు. "దూలముక్రింద స్తంభమును మోటించెను".

మోటిక. దే. వి: చూ, రూ—మొటిక.

మోటు. వై. వి. 1: చూ, మొద్దు. 1; 2. తట్టువ: చూ, హయము; 3. మూఢకగుఱ్ఱము: చూ, హయము; 4. పందికెదుటను మనుష్యాకారముగా నిలిపిన కపటలక్ష్యము. స్వా. 4, ఆ. 34; విణ. 5.=మూఢః: చూ, మొద్దు. 2; 6. మొరసు: చూ, మౌర్ఖ్యము.

మోటుకాఁడు. ద్వ.వి.దళపతి: చూ, సైనికుఁడు.

మోటుతనము. వై. వి.=మూఢత్వ: చూ, మౌర్ఖ్యము. [మేకము.

మోటుమెకము. వై. వి: చూ, రూ-మొట్టి

మోటువామెకము. వై. వి.—షై.—

మోట్టాయితము. సం. వి. అ. న. ప్రియుని కథాదులయందు మనసుతగిలి యుండుటను తెలియఁజేసెడు స్త్రీలయొక్క కర్ణకండూయనాది శృంగార చేష్టావిశేషము.

మోడము. దే. వి. మేఘావరణము: చూ, మేఘము. 1—ఒ.

మోడి. దే. వి. బిగువు, బింకము. శకుం. 4,ఆ. 62: చూ, లవణి; 2. గణికాదులు మొగ్గవాలి కాలికి సమీపమందుంచిన వస్తువునెత్తుట; 3. వాగ్రీతయొక్క వైఖరి, జిలుగు, గొలుసు మోడివాగ్రీత: చూ, వాగ్రీత.

మోడు. దే. వి. రూ—మోగ్రిడు.1: చూ, మొద్దు.1; 2. కిస్మి: చూ, పలాలము. 2; వా. 3. మొలక: చూ, మొక్క—. 1; 4. తలనరికినచెట్టు; 5. (చేసుకోసిన) కొయ్యగాలు; అం. 6: చూ, మల్లబంధములు (తద్విశేషములలో 3 చూడుము.) [కాశీ.6, ఆ.5.

మోడుచే. వై. ప్రే: చూ, రూ-మొగడుచే.

మోడుపడు. ద్వ. అ. క్రి. రూ-మోడ్పడు: 1. మోడగు: చూ, మొక్కపోవు; 2. మొక్కయగు; 3. ముడుఁగు. హరి. ఉ. 8, ఆ. 186: కిప్పు, మడియు; 4. ఖండితమగు: చూ, వ్రక్కవాఱు; ప్రే. 5. మోడుపఱచే.

మోడుపు. దే. వి. రూ—మోడ్పు. 1. నతి: చూ, హణిగలు; 2. ముకుళుట.

మోడ్చు. వై. ప్రే: చూ, రూ-మోడుచే.

మోడ్పడు. ద్వ.అ. క్రి: చూ, రూ-మోడుపడు.

మోతాదు. వా. వి. 1: చూ, రూ-మొహతాదు; 2. గౌరవము. "ఎందుకుచెప్పితినోవినియామోతాదు నిలుపుకొనుము.": చూ, మొగ్గ. 1; 3. ఒక్కసారి యిచ్చెడు మందుకొలత.

మోతుబరీ. వా. వి. మంచిస్థితి.

మోతుబరు. వా. వి. స్థితిపరుఁడు.

మోద. సం. వి. ఆ. స్త్రీ. 1.కదళి*: చూ, రంభ. 2; దే. వి. (1) తమలపాకులకట్ట: మావటము.

మోదకము. సం. వి. అ. పుం. 1. కుడుము: చూ, భక్ష్యము. (చూ, ఉండ్రము);2.లడ్డు: చూ, భక్ష్యము. [ముల్కి.

మోదకీగద. అం. (గద, శిఖరిగడ.): చూ, అస్త్ర

మోదమానము. సం. విణ. సంతోషించుచున్నది: చూ, హ్లాదనము. 2. [సంతోషము.

మోదము. సం. వి. అ. పుం. ముదము: చూ,

మోదయము. దే.వి. బల్బజము*: చూ, తృణము.1.

మోది. వా. వి. వెచ్చెనిచ్చువాఁడు: రూ-మోదీ.

మోదీ. వా. వి.—షై.—

మోదించే. సం. అ. క్రి: చూ, సంతోషించే.

మోదిలు. సం. అ. క్రి. రూ—మోదిల్లు —పై.—

మోదిల్లు. సం. అ. క్రి.—పై:—

మోదుగు. దే. వి. (య. 4, ఆ. 5,)* రూ—మోదువు, పప్పర. (సం).—కనకము, కాష్ఠద్రువు, కింశుకము, కింశులుకము, కిర్మి, క్షారద్రువు, క్షారశ్రేష్ఠము, జుహూతరువు, పర్ణము, పలంకష, పలాశము, బీజస్నేహము, బ్రహ్మతరువు, రక్తపుష్పము, రుమ, వాతపోథము, సమిత. ("చూ, సమిత.")

మోదుగుతొడిమలు. దే. వి. బ. శాలిధాన్యము: చూ, ధాన్యము. [2. మోదుగువిత్తులు.

మోదుగుమాడలు. దే. వి. బ. 1.—పై.—;

మోదుగుమొగ్గ. వా. వి: చూ, మొగ్గ. 1—2.

మోదుగుమొగ్గపల్లు. ద్వి. వి: చూ, శుకము. వేం, ఆం. 99.

మోదువు. దే. వి: చూ, రూ—మోదుగు*.

మోదెన. దే.వి. రూ—మోదెనము: చూ, శివమల్లి*.

మోదెనము. దే. వి.—పై.—

మోపరి. దే. విశే. (మోపు + అరి) 1. మోపు మోయువాఁడు; 2: చూ, బెస్త. ఆం, భా. ద్వి. 288. [చూ, హాని. 2.

మోపాది. దే. వి. (మోపు + అది) అపాయము:

మోపి. దే. వి: చూ, ముండమోపి.

మోపించే. వా. ప్రే: చూ, మోపు. 8.

మోపిక. దే. వి. భారము (ఓపికవంటిది): చూ, వివధము. 3. [ఎక్కిడు: చూ, మోపెట్టు.

మోపిడు. దే. స. క్రి. (మోపు + ఇడు.) విల్లు

మోపు. దే.వి. 1. (పుల్లల)కట్ట; 2: చూ, మోపిక; 3: చూ, మార్వి. 1; 4: చూ, మోపుగల. 1; 5: చూ, (సం).—తృణ్యా; విశే. 6: అధికము: చూ, పేరాశము; ప్రే. 7: కట్టు, పొదవెట్టు, పెట్టు, (సం).—ఆరోపించే; 8. మోయఁజేయు: మోపించే; 9. ఆనించే: (చూ, పిసుస. 2—3): చూ, సమ్మర్దించే.

మోపుకాఁడు. దే. విశే: చూ, మోచేవాఁడు.

మోపుదల. దే. వి. 1: మోపు. (సం). —ఆరోపణము, ఆరోపము. (అవ్య).—అతి; 2: చూ, మోపిక.

మోపెట్టు. దే. స. క్రి. (మోపు + పెట్టు ): ఎక్కిడు, ఎక్కుడుపెట్టు-ఎక్కుపెట్టు—ఎక్కువెట్టు, మోపిడు. [స్నేహాశము.

మోబత్తులు. వా. వి. బ. ఒకకరదీపిక: చూ,

మోమిచ్చే. వా. వి: చూ, మోమోటమి.

మోము. త్సై. వి.=ముఖ: చూ, రూ—మొగము.

మోముముట్టు. ద్వి. వి: చూ, రూ-మొగముట్టు. రామా. 2, ఆ. 20.

మోమోట. ద్వి. వి: చూ, రూ-మొగమోట. (దాక్షిణ్యమునకు.—శశాం. 4, ఆ. 25.)

మోమోటము. ద్వి. వి.—పై.—(సంకోచించుటకు.—ఉ, హరి. 6, ఆ. 102 )

మోమోటమి. ద్వి. వి. ముఖప్రీతి: రూ-మొగమాట—మొగమాటము, మొగమోట—మొగమోటము, మోమోట-మోమోటము, మొగమిచ్చే—మోమిచ్చే, గరుసు, పుయిలోట.

మోమోడు. ద్వి. అ. క్రి: చూ, రూ-మొగమోడు.(దాక్షిణ్యపడుటకు.—కాశీ.2, ఆ.37.)

మోయిను. వా. వి. 1. రీతి: చూ, విధము. 1; 2: చూ, బత్తియము. 1. [వహించే.

మోయు. దే. స. క్రి. (భారము) ఊను: చూ,

మోర. దే. వి: చూ, రూ-మొర. 1-2 (పశ్వాదుల దీర్ఘముఖమునకు.—కాశీ. 4, ఆ. 271; స్వా. 4, ఆ. 27.)

మోరచెంగు. వా. విశే. చిన్నముఖవీణ. రూ—మోర్చింగు: చూ, వీణ.

మోరట. సం. వి. ఆ. స్త్రీ. 1. చెఱకు*: చూ, స్రవ; 2.=మోరు. మజ్జిగ: చూ, స్తన్యము (మజ్జిగ)

మోరటి. దే. వి: చూ, ప్రియాలము. 1.*.

మోరటిలు. దే. అ. క్రి. రూ-మోరటిల్లు. మోము మీఁదికెత్తు.

మోరటిల్లు. దే. అ. క్రి.—పై.—

మోరతోఁపు. దే. వి: చూ, వైముఖ్యము.

మోరపక్కె. దే. వి: చూ, మత్స్యము. 1.

మోరపాక. దే. వి. (రూ—ఓరపాక-దోరపాక) చోపిడి,చిన్నగోడలయిల్లు:చూ,సదనము. 1.

మోరా. వా. వి. కాళ్లపీఁట:చూ, సింహాసనము.

మోరి. వా. వై. వి.=మోరట. రూ-మోరు: చూ, మజ్జిగ.

మోరు. వై. వి. 1.=మోరట.—పై.—ఉ, శా. 6, ఆ. 122; దే. వి. 2. పర్వత శిఖరము, పేటు. ఉ, హరి. 6, ఆ. 76: చూ, హిమాలయము (పర్వతము).

మోరుండ. ద్వ. వి: చూ, భక్ష్యము.

మోర్చెంగు. వా. వి: చూ, రూ-మోరచెంగు.

మోలకము. వై. వి.=మౌర్ఖ్య. 1. మూర్ఖత్వము: చూ, మౌర్ఖ్యము; విశ. 2. మూర్ఖము: చూ, మౌర్ఖ్యము. [మూర్ఖురాలు: చూ, స్త్రీ.

మోలకకత్తె. వై. విశ (మోలకము + కత్తె.)

మోలకు. వై. విశ.=మూర్ఖ. మూర్ఖుఁడు. భో. 1, ఆ. 115: చూ, స్తబ్ధుఁడు.

మోలకుఁడు. వై. వి.=—పై.— [మొలాము.

మోలము. దే. వి. రూ-మ్రోళము: చూ, రూ-

మోలుగు. దే. వి: చూ, రూ—మొలుగు.

మోవి. దే. వి. 1. పెదవి: చూ, వాతెఱ; 2. మోవిఅను చెట్టు: చూ, వృక్షము.

మోవు దే. వి: రూ-మొవు-మొవ్వు, మోసు.

మోష.సం.వి.ఆ.స్త్రీ.=మోసము.1.దొంగతనము: చూ, హరణము. 1; 2. కీడు: చూ, హాని. 2.

మోషకుఁడు. సం. వి. అ. పుం. 1. దొంగ: చూ, హారకుఁడు. 1; వా. 2. కంసాలి:చూ, స్వర్ణకారుఁడు. (ఇట్లుమూషకుఁడు వాడుక).

మోస. వై. వి.=మోషా.రూ-మోసము. 1:చూ, మోష. 1. కాశీ. 5, ఆ. 67; 2: రూ, ప్రమాదము. 1. కాశీ. 6, ఆ. 6; 3: చూ, వంచన.

మోసగాఁడు. ద్వ. విశ: చూ, వంచకుఁడు.

మోసపుచ్చు. వా. స. క్రి. మభ్యపెట్టు. వేం, ఆం. 65: చూ, వంచించు.

మోసపోవు. ద్వ. అ. క్రి. 1: ఓటుపడు, జేలుపడు-బేల్పడు, బేలుపోవు. (సం).—ప్రమాదపడు; 2: చూ, వంచింపఁబడు.

మోసము. వై. వి.=మోషా: చూ, రూ-మోస. (ప్రమాదమునకు.—మార్క. 7, ఆ. 203)

మోసరిక. వా. వి. అంకురము: చూ, రూ-మోసేరిక.

మోసల. వై. వి.=ముఖశాలా: చూ, రూ-మొగసల. 1—2—3. (నగరితలవాకిటిచావడికి.—సా. 3, ఆ. 199.)

మోసాల. వై. వి.=—పై.—(నగరితలవాకిటిచావడికి.—కాశీ. 2, ఆ. 41.)

మోసు. దే. వి. 1. తునుక: చూ, శకలము. 4; 2.అంకురము.పర.3,ఆ.153: చూ, మొక్క. 1; 3: చూ, మూలము. 1; 4: చూ, మోవు.

మోసేను. వా. వి. పిటీషను.

మోసేరిక. వా. వి: చూ, మోసు. 2.

మోస్తరు. వా. వి. 1. మాదిరి; 2. స్వభావము.

మోహచతుష్టయము. అం: లజ్జామోహము, విభవమోహము, కరుణామోహము, నిజమోహము. (4) (మతాంతరమున.—ఉత్తమము కూర్మమోహము, మధ్యమము మత్స్యమోహము, అధమము మృగమోహము.)

మోహన. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొకరాగము: చూ, స్వరము. 2.

మోహనము. సం. వి.అ. న. 1: చూ, మూర్ఛ.1; అం. 2: చూ, విద్యలు; 3: చూ, మన్మథబాణములు; 4: చూ, అస్త్రములు;

5: చూ, ఉపవిద్యలు; వా. వి. (1): చూ, మొహళము.

మోహనపుసరులు. అం: చూ, ధాన్యము.

మోహనబ్రాహ్మణులు. అం: చూ, కర్పూరియె బ్రాహ్మణులు.

మోహము. సం. వి. అ. పుం. 1. అజ్ఞానము: చూ, స్వాపము. 3; 2: చూ, మూర్ఛ. 1; 3: చూ, వలపు. 2; అం. 4: చూ, ఊర్ములు; 5: చూ, సంచారిభావములు. (ఓరసికశేఖరా! ఆసరసిజాక్షి మరుశర హతులచే ధరణికి నొరఁగి మమ్మెల్లఁబలు మారువెతలం గుందించుచుండె.); 6: చూ, అరిషడ్వర్గములు.

మోహరము దే. వి: చూ, వ్యూహము. 1.

మోహరించు దే. అ. క్రి. (సై. 4, అ. 23). 1. రూ-మొహరించు, ఎదురగు, ఎదురుకొను-ఎదుర్కొను, ఎదురుపడు-ఎదుర్పడు, ఎదుశేగు, తేలు, తోఁచు, పొడసూపు, మొగకొను, మొనచేయు. (మి).—అభిముఖమగు; 2. వ్యూహముపన్ను: రూ-మోహరించు; స. క్రి. 3. మాఱొడ్డు: చూ, వక్కాణించు.

మోహరీ. దే. వి: చూ, రూ-మొహరీ.

మోహించు. సం. అ. క్రి. 1. అజ్ఞానముపొందు; 2. మూర్ఛిల్లు: చూ, సొమ్మసిల్లు; 3. కామించు: చూ, వలచు. 3.

మోహితుఁడు. సం. విశే: చూ, వలపుకాఁడు.

మోహిని. సం. వి. ఈ. స్త్రీ. 1. మోహింపఁజేసెడు స్త్రీదేవతా విశేషము: చూ, స్త్రీ; 2. పిశాచస్త్రీ విశేషము: చూ, స్త్రీ; 3. నల్లఉమ్మెత్త. *: చూ, హాలాపుష్పము.

మోళంగి. దే. వి: చూ, ములక *.

మోళము. వా. వి: చూ, రూ-మొలాము.

మోళా. వా. వి. 1. రీతి; 2. తరగతి. [ము. 1.)

మోళీ. వా. వి. గారడీవానివిద్య. (చూ, మాయ

## మౌ

మౌంజి. సం. వి. ఈ. స్త్రీ. = ముంజి. ముంజదర్భమొలత్రాడు: చూ, సూత్రము. 1.

మౌంజె. వా. వి. (మవుంజె.) గ్రామముక్రిందచేరినపల్లె: చూ, సివారు. [మొత్తము.

మౌంటు. వా. వి. 1. మొత్తము; 2. సొమ్ము

మౌండము. సం. వి. అ. న. కొబ్బరియుండ, మోరుండ: చూ, భక్ష్యము. 1—24.

మౌకలి. సం. వి. ఇ. పుం. కాకి: చూ, వాయసము. [చూ, లవణి. 2.

మౌక్తికఫల. సం. వి. ఆ. స్త్రీ. తెల్లయుప్పి*:

మౌక్తికమాల. అం: చూ, వృత్తము. 1. (భ, త, న, గగములు. 7—11 యతులు. 11వఛందస్సు.)

మౌక్తికము. సం. వి. అ. న. = ముత్తియము: చూ, రత్నము. 1. (ముత్తెములు ఏనుఁగుకుంభస్థలము, మేఘము, పందికోఱ, శంఖము, మత్స్యశిరము, పాఁపపడగ, ముత్తెపుచిప్ప, చెఱకు, బొంగువెదురు సీసియందు పుట్టును. ముత్తెపుచిప్పయందు పుట్టినవే తఱచుగా వాడఁబడును.); అం. 2: చూ, రత్నములు.

మౌఖరి. సం. వి. ఈ. స్త్రీ. రూ-మౌఖర్యము. ముఖరభావము, ముఖరత్వము, అప్రయోజకత.

మౌఖర్యము. సం. వి. అ. న.—పై.—

మౌఢ్యము. సం. వి. అ. న. మూఢభావము, మూఢత్వము.

మౌద్గలి. సం. వి. ఇ. స్త్రీ: చూ, మౌకలి.

మౌద్గీనము. సం. విశే. పెసలుపండునది(పొలము): చూ, హరిప్రియ. 2 (భూమి. 1.)

మౌనత్రియము. అం: వాఙ్మౌనము, అక్షమౌనము, కాష్ఠమౌనము. (3)

మౌనము. సం. వి. అ. న. అభాషణము. (అవ్య)—తూష్ణీకామ్, తూష్ణీమ్. (తె).—పలుకమి-

మౌని. సం. వి. న్. పుం. మౌనవ్రతుఁడు, ముని: చూ, సన్యాసి.

మౌరజికుఁడు. సం. వి. అ.పుం: మార్దంగికుఁడు. (తె). మద్దెలకాఁడు.

మౌరి. దే. వి.రూ-మవురి. 1. నాగసరము:చూ, పీణె; 2. జీనుఁగోవ్రి: చూ, వీణె.

మౌరీబ్రాహ్మణులు. అం: చూ, ఉత్కళబ్రాహ్మణులు (మౌరీ, వహతే, వాఘీబ్రాహ్మణులు సామవేదులు. ద్రాహ్యాయణ గోబిలసూత్రములకుఁ జెందినవారు. పండాబ్రాహ్మణులలో చేరిన తెగవారు. శుక్లయజుర్వేదులు. మాధ్యందినశాఖకుఁజెందినవారు.): చూ, బ్రాహ్మణులు.

మౌర్ఖ్యము. సం. వి. అ. న.=మొఱకము. మూర్ఖభావము, మూర్ఖత్వము:మూపము, మూర్ఖము. (తె).—తఱటు, త్వాష్ట్రము, పెడసరము, ముదిగారము, మొఱకుతనము-మొఱటుతనము, మంకుతనము, మకురు, మకురుతనము, ముంగతనము, మోటు, మోటుతనము, మోఱకము, విడ్డూరము. తద్వి.—౧. (తె).—మొగసు, మోటు; ౨.(విశే)మూర్ఖమునకు.-(తె) తఱటు, విడ్డూరము ("చూ, విడ్డూరము. 1—2".)

మౌర్వి. సం. వి. ఈ. స్త్రీ. 1. అల్లియః చూ, స్థావరము. 1; 2: చూ, వస. (1). [ములు.

మౌర్వీవిధానకరణములు అం: చూ, పరిమేయ

మౌల్యము. సం. వి. అ. న. మూలబలము.

మౌషకము. అం: చూ, భావదూషితములు.

మౌష్కర్యము. సం. వి. అ. న. ముష్కరభావము, ముష్కరత్వము.

మౌసలము. అం: చూ, అస్త్రములు.

మౌహూర్తికుఁడు. సం. వి. అ. పుం: రూ-మౌహూర్తుఁడు, మౌహూర్తుఁడు; జోస్యుఁడు.

మౌహూర్తుఁడు. సం. వి. అ.పుం.—పై.—

మౌళి. సం. వి. ఇ. స్త్రీ. 1. నేల: చూ, హరిప్రియ (భూమి. 1.); పుం. స్త్రీ. 2: చూ, సిగ. 2; 3. కొప్పు: చూ, వేనలి. 2; 4. కిరీటము: చూ, సీసకము. (1); పుం. 5. అశోకము*: చూ, హేమపుష్పము.

## మ్ర

మ్రంగ. దే. వి.రూ-మంగ*:చూ,శ్వసనము. 3.

మ్రంగఁబడు. ద్వ. అ. క్రి. మ్రంగు, క్రుంగు, హరి, ఉ. 2, ఆ. 122: చూ, సురుక్కు. 4.

మ్రంగు. దే. అ. క్రి —పై.—

మ్రందిలి. దే. విశే. నొచ్చినది.

మ్రందు. దే. అ. క్రి. 1. చెచ్చు: చూ, మరణించు; 2. చెదియు: చూ, సదమదమగు; 3. నొచ్చు: చూ, వేసరు. 4; 4: చూ, సోలు. మార్క. 1, ఆ. 246.

మ్రక్కు. దే. అ. క్రి: చూ, రూ-మక్కు. 1.

మ్రక్షము. సం. వి. అ. పుం. తనతప్పునుమఱుఁగుపుచ్చుట.

మ్రగ్గు. వై. అ. క్రి.=మృజ్. 1. చెచ్చు: చూ, మరణించు; 2. నష్టమగు: చూ, పమ్మిపోవు; 3: చూ, విహ్వలించు. పంచ. నా. 3,ఆ.86.

మ్రదిమము. సం. వి. న్. పుం:చూ,మెత్తన. 1.

మ్రబ్బు దే. వి: చూ, రూ-మబ్బు. రా. వి. 2, ఆ. 60.

## మ్రా

మ్రాఁకు. దే. వి. రూ-మాకు, మాఁను-మ్రాను, చెట్టు*:చూ, వృక్షము.

మ్రాఁగన్ను. దే. వి. (మ్రాఁగు + కన్ను) సోలినకన్ను. భో. 5, ఆ. 117:చూ, లోచనము.

మ్రాఁగన్నుపడు. ద్వ. అ. క్రి. మ్రాఁగన్నగు, కొద్దినిద్దుర మొదలిడు.

మ్రాఁగు. దే. అ. క్రి: చూ, సోలు.

మ్రానిపసుపు. దే. వి: చూ, రూ-మానిపసుపు*.

మ్రానిపోటుపులుఁగు. దే. వి: చూ, బెబ్బులుఁగు.

మ్రానిబంక. వా. వి. నిర్యాసము: చూ, బందన.

మ్రాను. దే. వి. 1: చూ, రూ-మ్రాఁకు*; 2: చూ, కాండము. 10.

మ్రానుగోయిల. దే వి: చూ, మ్రానిపోటుపులుఁగు.

మ్రానుతోలుచేపిట్ట. ద్వ. వి -పై.-సాం.తి.11.

మ్రానుదేఱు. దే. అ. క్రి: చూ, మ్రానుపడు. విక్రి. 4, ఆ. 219.

మ్రానుదిమ్మరి. దే. వి. రూ-మ్రాన్దిమ్మరి: చూ, వానరము.

మ్రానుపడు. ద్వ. అ. క్రి: చూ, స్తంభించు.1.

మ్రానుపాటు. ద్వ. వి: చూ, స్తంభనము. ఉ, హరి. 5, ఆ. 112.

మ్రానుపిలు. దే. అ. క్రి. రూ-మ్రానుపిల్లు: చూ, మ్రానుపడు.

మ్రానుపిల్లు. దే. అ. క్రి.—పై.—

మ్రానుపెట్టు. దే. స. క్రి. మ్రానుపడఁజేయు. భాగ. 8, స్కం. 32.

మ్రానుమనికి. దే. వి. రూ-మ్రాన్మనికి. కోఁతి. అచ్చ. యు, కాం. 101: చూ, వానరము.

మ్రానుసెందు. దే. అ. క్రి: చూ, మ్రానుపడు.

మ్రాన్పడు. ద్వ. అ. క్రి.—పై.—

మ్రాన్దిమ్మరి. దే.వి: చూ, రూ-మ్రానుదిమ్మరి.

మ్రాన్మనికి. దే. వి.—పై.—

మ్రాలు. దే. అ. క్రి: చూ, సోలు. మార్కం. 5, ఆ. 82.

మ్రాలుదెంచు. దే. అ. క్రి.—పై.— విక్రి. 7, ఆ. 102.

మ్రాలుచు. దే. ప్రే. మ్రాలఁజేయు: రూ-మ్రాల్చు.

మ్రాల్చు. దే. ప్రే.—పై.—

# మ్రి

మ్రింగు. దే. స. క్రి: ఎరగొను, కడిగొను, కముచు, కవ్వు, గ్రుక్కగొను, తెక్కొను, (సం).—కబళించు, గ్రసించు; తద్వి.—గుటకవేయుటకు.—(సం). గ్రసించు. (మిగతవానికి "చూ, సాపడు.").

మ్రింగుడు. దే. వి: కమి, మ్రింగుట_మ్రింగుడు. తద్వి.—గుక్క-గ్రుక్క. (సం).—ఉద్గిరి, ఉద్గిరణము, కబళనము, గిరణము, నిగరణము, నిగరము. (చూ, సాపాటు.)

మ్రింగుడుపడు. ద్వ. అ. క్రి. కబళితమగు.

మ్రింగువాఁడు. వా. వి. నమలకనే తినువాఁడు: చూ, గ్రసిష్ణువు. తద్వి.-నమలితినువానికి.—(తె) తినువాఁడు. (సం).—గ్రసిష్ణువు.

# మ్రు

మ్రుక్క. దే. విశే. ముక్కిపోయినవడ్లు. పాండు. 4, ఆ. 147: చూ, స్తంబకరి (ధాన్యము.) "మ్రుక్కపాయలకు ధరతక్కువ." (ముక్కపాయలనియే వాడుక.)

మ్రుక్కడి. దే. విశే. క్షుద్రము: చూ, స్వల్పము.

మ్రుగ్గు. దే. వి. రూ—ముగ్గు. పరిక: చూ, రంగవల్లి.

మ్రుగ్గులు. వా. వి. బ. (రూ-ముగ్గులు.) 1. పేచీలు; 2. చిక్కులు; 3. తంత్రములు.

మ్రుచ్చిమి. దే. వి. దొంగతనము: చూ, హారణము. 1.

మ్రుచ్చిలి. దే. వి.—పై.—

మ్రుచ్చిలించు. దే. స. క్రి. (రూ-ముచ్చిలించు, ముచ్చిలు-మ్రుచ్చిలు.) అపహరించు: చూ, సడపు.

మ్రుచ్చిలిపోటు. దే. వి. నిద్రపోవు చెండఁగా

పైఁబడి చేయుయుద్ధము: చూ, యుద్ధము.

మ్రుచ్చిలు. దే. స. క్రి. 1: చూ, ముచ్చిలించు; 2: చూ, వంచించు.

మ్రుచ్చు. దే. వి. 1. దొంగ: చూ, చోరకుఁడు. 1; 2. అరఁటిపువ్వులోని స్త్రీకేసరము: చూ, దొంగ. 2.

మ్రుచ్చుగొర. దే. వి. పెద్దదొంగ: చూ, చోరకుఁడు. 1. [రాత్రి.

మ్రుచ్చుప్రొద్దు. ద్వ. వి. అర్ధరాత్రము: చూ,

మ్రుచ్చుపోవు. వా. అ. క్రి: కొల్లపోవు, చెడు, చూఱపోవు, దొద్దవోవు, వటివోవు.

## మ్రే

మ్రేఁగు. దే. స. క్రి. చూ, రూ—మేఁగు. (ఆవరించుకొనుటకు.— ర్వ. 3, ఆ. 7.)

మ్రేవు. దే. స. క్రి. —పై.—(రూ—మేవు) (పూయుటకు.—క 5, ఆ. 195.)

## మ్రొ

మ్రొక్కు. దే. వి, స. క్రి: చూ, రూ—మొక్కు. 1—3. (అ. క్రి. మ్రొక్కు; స. క్రి. మ్రొక్కు అని శ.ర.) (నమస్కరించుటకు.—జై. 5, ఆ. 169.)

మ్రొక్కుడు. దే. వి: చూ, రూ—మొక్కు. 1.

మ్రొక్కుబడి. దే. వి: చూ, మొక్కుబడి. 1—2.

మ్రొక్కువాఁడు. వా. వి: చూ, వందారువు.

మ్రొగ్గఁబడు. ద్వ. అ. క్రి: చూ, మోఁకరించు.

మ్రొగ్గతిలఁబడు. ద్వ. అ. క్రి. రూ—మ్రొగ్గతిల్లఁబడు: చూ, మోఁకరించు.

మ్రొగ్గతిల్లఁబడు. ద్వ. అ. క్రి.—పై.—

మ్రొగ్గతిలు. దే. అ. క్రి: చూ, మోఁకరించు. (రూ—మ్రొగ్గతిల్లు.)

మ్రొగ్గతిల్లు. దే. అ. క్రి.—పై.—

మ్రొగ్గు. దే. వి. 1. ఎక్కువ. కళా. 3, ఆ. 264: చూ, హేరాళము; అ. క్రి. 2: చూ, మోఁకరించు. ఉ, హరి. 6, ఆ. 168; 3. అడఁగారు, డిందు: చూ, సుక్కు. 4.

## మ్రో

మ్రోఁగు. దే. అ. క్రి: చూ, మొరయు. రామా. 8, ఆ. 117.

మ్రోఁగుడు. దే. వి. మ్రోఁత: చూ, స్వరము. 2.

మ్రోఁత. దే. వి.—పై.—భో. 4, ఆ. 6.

మ్రోడు. దే. వి. రూ—మొరడు. 1: చూ, మొక్క. 1; 2: చూ, మొద్దు. 1. స్వా. 3, ఆ. 46; 3. మూర్ఖుఁడు. రామా. 8, ఆ. 149: చూ, స్తబ్ధుఁడు; 4: చూ, రూ—మోడు. 5.

మ్రోడుపడు. ద్వ. అ. క్రి: చూ, మొక్కపోవు. 1.

మ్రోయు. దే. అ. క్రి: చూ, రూ—మొరయు.

మ్రోల. దే. వి. 1. ఎదురు. విజ. 3, ఆ. 126: చూ, ముందఱ. 1; ద్రి. 2. పురోర్థకము: ఎదుట, ఎదురుకట్టల—ఎదురుకట్ల. [చూ, వీణె.

మ్రోలు. వా. వి. ఉరుము, ఊఁదెడువాద్యము:

మ్రోవు. దే. అ. క్రి: చూ, రూ—మ్రోఁగు.

## మ్లం

మ్లంక్షణము. సం. వి. అ. న. తలయంటు: చూ, స్నానము. 1.

## మ్లా

మ్లానము. సం. విణ. వాడినది: మ్లిష్టము.

మ్లాని. సం. వి. ఇ. స్త్రీ. (పుష్పాదులు) వాడుటః క్లమథము, క్లమము.

## మ్లి

మ్లిష్టము. సం. విణ. 1: చూ, మ్లానము; 2. స్పష్టముకానిది (మాట), అవిస్పష్టము: చూ, శబ్దము. 2.

## మ్లే

మ్లేచ్ఛదేశము. సం. వి. అ. పుం. భారతవర్షమునకు తుదనుండెడు కామరూపాది ప్రత్యంతదేశము: చూ, సీమ (1) (దేశములు.)

మ్లేచ్ఛముఖము. సం. వి. అ. న. రాగి: చూ, లోహము. 1.

మ్లేచ్ఛుఁడు. సం. వి. అ. పుం. 1.=మెంచే. గోమాంసభక్షకుఁడై సమస్తాచారములను వదలి యవ్యక్తముగా మాటలాడుచునే వర్తించువాఁడు. తురుష్కుఁడు, మహమ్మదీయుఁడు. (తె).—తురక, మలక, మెంచే; 2. పాపరతుఁడు: చూ, వ్యాధుఁడు.2.

---

# అనుబంధము.

ఘూర్జరబ్రాహ్మణులు. అం. ఉత్తరమున కచ్ఛసింధుశాఖయు పశ్చిమమున సముద్రమును దక్షిణమున కాంబేసింధుశాఖయు తూర్పున అంబాభవాని మొదలు నర్మదానదివఱకుండు కనుమల వఱకును గల దేశము ఘూర్జరదేశమనఁబడును. వింధ్యపర్వతమునకును నర్మదా నదమునకును ఉత్తరముననుండు విస్తారప్రదేశము ఘూర్జరములోఁ జేరియుండినను ఇందలి బ్రాహ్మణులు ఘూర్జరులనఁబడి పంచద్రావిడులలో జేరినవారై యున్నారు. వీరిలో అగస్త్యులువారు అను బ్రాహ్మణులు, అక్షయమంగళులను బ్రాహ్మణులు, అనావలులను బ్రాహ్మణులు, ఔదీచ్యబ్రాహ్మణులు, కపిల బ్రాహ్మణులు, ఖదాయతీ బ్రాహ్మణులు, ఖేడావాలురను బ్రాహ్మణులు, గయావళీ బ్రాహ్మణులు, గుగలీబ్రాహ్మణులు, గోమతివాలురను బ్రాహ్మణులు, చావిషులను బ్రాహ్మణులు, జంబుబ్రాహ్మణులు, ఝాలోరా బ్రాహ్మణులు, తపోధనులను బ్రాహ్మణులు, తలాజీయ బ్రాహ్మణులు, దధీచి బ్రాహ్మణులు, నర్సిపర బ్రాహ్మణులు, పారాశర్య బ్రాహ్మణులు, [illegible]తవాలురను బ్రాహ్మణులు, భార్గవ బ్రాహ్మణులు, మోతాలలు అను బ్రాహ్మణులు, యాజ్ఞికవాలురను బ్రాహ్మణులు, రజ[illegible]లురను బ్రాహ్మణులు, వటులులను బ్రాహ్మణులు, వశాంద బ్రాహ్మణులు, వాల్మీకి బ్రాహ్మణులు, శ్రీమలి బ్రాహ్మణులు, సజోదా బ్రాహ్మణులు, ఇత్యాది. (వీనివివరములాయాపదములకడఁ జూపబడలేదు. చూ, బ్రాహ్మణులు.)

తాజో:—"క" మొదలు "మ" చివరవఱకుగల అనుబంధము, "అ" మొదలు "భ" తుదవఱకు నాలుగు భాగముల అనుబంధము "మ్లి" చివరను చూడుము.